ఈనాడు
అల్లూరి సీతారామరాజు

మంగళవారం 10 ఫిబ్రవరి 2026

ఆంధ్రా కశ్మీరం.. కుంకుమపువ్వు సింగారం!

★ ప్రయోగాత్మక సాగులో మంచి ఫలితాలు

★ పీపీపీ విధానంలో సాగుపై ప్రభుత్వం ఆసక్తి

ఈనాడు డిజిటల్ - పాడేరు

ఆంధ్రా కశ్మీర్ లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఆచార్య ఎన్జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా చేపట్టిన సాగు ప్రయత్నాల్లో మంచి ఫలితాలు వచ్చినట్లు శాస్త్రవేత్తలు అప్పట్లో గుర్తించారు. దీంతో లంబసింగిలో కుంకుమపువ్వు పంటను గిరిజనులకు పీపీపీ విధానంలో పరిచయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.

జిల్లాలోని లంబసింగి ప్రాంతంలో శీతాకాలంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. లంబసింగికి సమీపంలోని చింతపల్లిలోనూ ఆదేరకమైన వాతావరణం ఉంటుంది. దీంతో అత్యంత శీతల వాతావరణంలోనే కుంకుమపువ్వు పండుతుంది. దీంతో స్థానికంగా ఉన్న ఆచార్య ఎన్జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మూడేళ్ల క్రితం ఈ పంటపై పరిశోధనలు ప్రారంభించారు. వర్మివెల్ (స్ప్రింగ్స్) సంస్థ ప్రతినిధులు సాంకేతిక సహకారం అందించారు. దీంతో అప్పటి పరిశోధన స్థానం సంచాలకులు డాక్టర్ ప్రశాంతి ఎదుట శాస్త్రవేత్తలు కుంకుమపువ్వు సాగుకు సంబంధించిన ప్రతిపాదనలు ఉంచారు. దీనిపై పైనుంచి అనుమతులు రావడం, నిధులు విడుదలవడంతో ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రయోగాత్మక సాగు కోసం కశ్మీర్ నుంచి దాదాపు 200 కేజీల విత్తనాలను అప్పట్లో తీసుకొచ్చి నాటారు. 90 రోజుల వ్యవధిలోనే మంచి ఫలితాలు సాధించారు.

గిరిజనుల ఆదాయం మెరుగు..

కుంకుమపువ్వు సాగుపై మూడు విడతలుగా పరిశోధనలు చేశారు. గ్లాస్ హౌస్, షేడ్‌నెట్, ఓపెన్ ఫీల్డ్‌లో అప్పట్లో నాట్లు వేశారు. దీంట్లో షేడ్‌నెట్‌లో నాటిన మొక్కలు ఏపుగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అల్లూరి జిల్లా కుంకుమపువ్వు సాగుకు అనుకూలమేనని అప్పటి పరిశోధన స్థానం ఏడీఆర్ ఎం.సురేష్ కుమార్ ప్రకటించారు. తాజాగా మంత్రులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు చేపట్టనున్నట్లు చెప్పడంతో.. సాగుకు అవసరమైన ప్రణాళికను జిల్లా యంత్రాంగం సిద్ధం చేస్తోంది. గిరిజన రైతులకు ఇందుకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రభుత్వమే అందించనుంది. ఎంతో విలువైన ఈ పంట గిరిజనులకు మరింత ఆదాయ వనరుగా మారనుంది.

ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..

లంబసింగి, చింతపల్లి, ఆర్.వి. నగర్ ప్రాంతాలు కుంకుమపువ్వు సాగుకు అనుకూలం. ఈ మేరకు గతంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం చేసిన ప్రయోగాలు సత్ఫలితాలిచ్చాయి. వెయ్యి ఎకరాల్లో దీన్ని సాగు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నాం. దశలవారీగా సాగును పెట్టాలనుకున్నాం.

- దినేష్ కుమార్, కలెక్టర్

గోధుమ పిండి.. గోదాముల వరకేనా..

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే: కార్డుదారులకు అందాల్సిన గోధుమ పిండి ఈనెల ఇప్పటికీ నిల్వ కేంద్రాలకు చేరలేదు. దీంతో కార్డుదారులకు ఈనెల ఒక్క బియ్యం మాత్రమే అందుతోంది. కూటమి ప్రభుత్వం బియ్యం, పంచదారతోపాటు గోధుమ పిండిని గతనెల నుంచి సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 11,990 వరకు ప్యాకెట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈసరకు ఇప్పటికే గోదాముల్లో అందుబాటులో ఉంది. గతనెలలో సంక్రాంతి కారణంగా ప్రతి రేషన్ దుకాణానికి నిల్వలను సకాలంలో అందించారు. ఈనెల ఇప్పటివరకూ గోధుమ పిండిని డిపోలకు చేరలేదు. దీనిపై పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. గోదాముల్లో గతనెల వచ్చిన సరకు పూర్తిస్థాయిలో ఉందని పేర్కొన్నారు. గోధుమ పిండి ఎక్కడ అందడం లేదో సమాచారం ఇస్తే అక్కడికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సాయుధ రక్షణ.. నైపుణ్య శిక్షణ

గిరిజన గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ సేవలు

చింతపల్లిలో దత్తత గ్రామమైన డెయిరీ నగర్ గ్రామస్తులతో సీఆర్‌పీఎఫ్ పోలీసులు

చింతపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర పారామిలిటరీ దళమైన సీఆర్‌పీఎఫ్ బలగాలు ఒకప్పుడు మన్యంలో జరిగే ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించేవి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఏజెన్సీ హింసాత్మక ఘటనలు, ప్రముఖుల పర్యటనలు వంటి సందర్భాల్లో.. అది కూడా ప్రభుత్వ విజ్ఞాపనల మేరకు పరిమితంగా ఈ బలగాలు జిల్లాకు వచ్చేవి. భద్రతాపరంగా తమ విధులు నిర్వహించేవి. ఇప్పుడు కాలంలోనే ఇదే కేంద్ర ప్రభుత్వానికి చెందిన పారామిలిటరీ బలగాలు అల్లూరి జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో తమ సేవలను విస్తృతం చేస్తున్నాయి. గిరిజనులకు మేమున్నాం అన్నట్లుగా తామున్నామంటూ భరోసా కల్పిస్తున్నాయి.

★ స్థానిక పోలీసులతోపాటు భద్రతా బలగాలు గిరిజనులతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ వారికి చేరువ అవుతున్నాయి. సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు, మహిళలకు చీరలు, వంటపాత్రలు, వృద్ధులకు దుప్పట్లు, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసేవారు. ఇప్పుడు చదువుకుని ఖాళీగా గ్రామాల్లో ఉంటున్న గిరిజన యువతకు వారి అభిరుచుల ఆధారంగా పలు రంగాల్లో వృత్తి నైపుణ్యాలపై శిక్షణ అందిస్తున్నారు.

★ చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు సర్కిళ్లు ఉన్నాయి. వీటి పరిధిలో చింతపల్లి, అన్నవరం, గూడెంకొత్తవీధి, సీలేరులో పోలీస్‌స్టేషన్లతోపాటు రాళ్లగెడ్డ, పెదవలసలో ఆర్మ్‌డ్ పోలీస్ అవుట్ పోస్టులు కొనసాగుతున్నాయి. ఇక్కడ భద్రతా విధులను సీఆర్‌పీఎఫ్ పోలీసులు చేపడుతున్నారు. సీఆర్‌పీఎఫ్ బీ-234 దళాలు స్థానిక పోలీసులతో కలిసి మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణతోపాటు వారపుసంతల్లో ప్రత్యేక తనిఖీలు, వాహన తనిఖీలు, శాంతి భద్రతల పర్యవేక్షణతోపాటు పోలీస్ స్టేషన్లు, ఆర్మ్‌డ్ అవుట్ పోస్టులవద్ద సాయుధ రక్షణ కల్పిస్తున్నారు.

★ యువతకు కంప్యూటర్, టైలరింగ్, తేనెటీగల పెంపకం నిర్వహణ వంటి పలు రంగాల్లో వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇప్పిస్తున్నారు. మరికొందరిని విశాఖ తీసుకువెళ్లి అక్కడ వివిధ పరిశ్రమల్లో అవసరమైన శిక్షణ ఇప్పిస్తున్నారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా గతంలో గిరిపుత్రులకు ప్రోత్సాహకాలు అందించేవాళ్లం. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చదువుకున్న యువతకు వారి అభిరుచిని బట్టి పలు రంగాల్లో శిక్షణలు అందించి వారికి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే ప్రయత్నాలు చేపడుతున్నామని చింతపల్లి బీ-234 బెటాలియన్ సహాయ కమాండెంట్ డి.వినీత తెలిపారు.

ఆన్‌లైన్‌లోనూ అర్జీ ఇవ్వొచ్చు

అనంతగిరి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిపత్రాలు ఇచ్చేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)కు వెళుతుంటారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి కచ్చితంగా పీజీఆర్ఎస్ నిర్వహించే రోజే వెళ్లాల్సి ఉంటుంది. మారుమూల గ్రామాల్లో ఉన్నప్పటికీ ఎంత సుదూర ప్రాంతమైనా తప్పక జిల్లా కేంద్రానికి చేరుకోవాల్సిన పరిస్థితి. ఈరోజు వెళ్లిన తరువాత వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారితో కార్యాలయం నిండిపోయి ఉండటంతో గంటల తరబడి వరుసలో ఎదురుచూసి అర్జీని అందించాల్సి ఉంటుంది. దీనికి అదనపు ఖర్చులు కూడా పడతాయి. ఇకపై ఇటువంటి ఇబ్బందులు పడకుండా ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే ఫిర్యాదు చేసేందుకు వీలు కలిగించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది.

★ గూగుల్‌లో https://pgrs.ap.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందజేసి రసీదు పొందవచ్చు. పీజీఆర్ఎస్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి హోంను క్లిక్ చేసిన అనంతరం రిజిస్టర్ అర్జీ, సిటిజన్ ఆప్షన్ ఎంపిక చేసుకుని ఆధార్ నంబరును నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అవ్వాలి. ఫిర్యాదుదారు వ్యక్తిగత సమాచారం, సమస్యకు సంబంధించిన వివరాలను తెలియజేయాలి.

★ ఫిర్యాదు చేయగానే సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారికి చేరుతుంది. విచారణ చేసి నిర్దేశిత గడువులోగా సమస్య పరిష్కరిస్తారు. ★ గొడవలు, నేరాలకు సంబంధించినదైతే ఆ అర్జీ సంబంధిత పోలీసుస్టేషన్‌కు వెళుతుంది. ★ ట్రోల్‌ఫ్రీ నంబరు ద్వారా కూడా సమస్యలు తెలియజేయవచ్చు. 1100కి ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారు.

మారని రాత.. తప్పని మోత!

జ్వరబాధితులను డోలీమోతతో డౌనూరు పీహెచ్‌సీకి తరలిస్తున్న గిరిజనులు

లంబసింగి పంచాయతీ గోగులబంద గ్రామానికి రహదారి సౌకర్యం లేదు. గర్భిణులు, జ్వర బాధితులను డోలీమోతలతో ఆసుపత్రికి తరలించాల్సి వస్తోంది. గ్రామానికి చెందిన జర్సింగి సావిత్రి, మర్రిచెట్టు చిన్నయ్య రెండురోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. సోమవారం ఉదయం గోగులబంద నుంచి బచ్చింత వరకు రాళ్లు తేలిన రహదారి, అడవి మార్గంలో సుమారు 3 కిలోమీటర్లు డోలీమోతతో తీసుకొచ్చి అక్కడి నుంచి డౌనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని, ఇప్పటికైనా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు మన్మథరావు, మచ్చిరాజు, కృష్ణారావు తదితరులు కోరారు. – చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

తోటల అభివృద్ధికి మన్యం అనుకూలం

పాడేరు, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు, గిరిజన ప్రాంతాల ఆర్థికాభివృద్ధిపై సీఎం చంద్రబాబు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ దినేష్‌కుమార్, ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మన్యంలో కాఫీ, మిరియాలు, పసుపు తోటల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఉన్నందున.. అదనంగా పంచాయతీరాజ్, ఉపాధి హామీ ద్వారా పనులు చేపట్టేందుకు అనుమతులు ఇప్పించాలని కోరారు. శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి చిదానందం డీఆర్ఓ అంబేడ్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు, పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చిత్రంలో ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ,సహాయ కలెక్టర్ సాహిత్, తదితరులు

రైతు భగీరథ యత్నం

కాలువ నిర్మాణం చేపడుతున్న గిరిజనులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఏటా వర్షాకాలంలో కాలువ దిగువన ఉన్న పంట పొలాల్లోకి భారీగా నీరు చేరి నష్టపోతున్న ఆ రైతు.. సొంత ఖర్చులతో కాలువ నిర్మాణానికి నడుం బిగించారు. గుంటగన్నెల పంచాయతీ డోమంగి గ్రామానికి చెందిన పొలాలు కొన్ని కల్వర్టు దిగువన ఉన్నాయి. వర్షాలు కురిస్తే నేరుగా పొలాలకు చేరి పంట నీట మునిగి నష్టం వాటిల్లితోంది. పొలాల నుంచి నీటిని మళ్లించేందుకు గ్రామంలోని 20 మందితో కలిసి.. తన సొంతంగా రూ.70 వేలు వెచ్చించి కాలువ నిర్మాణాన్ని చేపట్టారు. కాలువ నిర్మించాలని పలుమార్లు పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని.. తప్పనిసరి పరిస్థితుల్లో సొంత డబ్బులతో పనులు చేయాల్సి వచ్చిందని రైతు పేర్కొన్నారు.

రూ.12 కోట్లతో మౌలిక వసతులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12 కోట్లు వ్యయం చేస్తున్నట్లు సమగ్ర శిక్షా డీఈఈ కర్రి గణేష్ పేర్కొన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 2.05 కోట్లతో జరుగుతున్న బాలికల వసతి గృహనిర్మాణ పనుల్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ నిధులతో అదనపు గదుల నిర్మాణం, భవిత భవనాలు, రసాయన ప్రయోగశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేస్తున్నామన్నారు. పీఎంశ్రీ పథకం కింద మూడు విడతల్లో 40 పాఠశాలల్లో అధునాతన సదుపాయాలు కల్పించామన్నారు. ఇంటర్మీడియట్ బాలికలున్న 12 కస్తూర్బా విద్యాలయాల్లో రూ. 21.52 కోట్లతో వసతి గృహాల నిర్మాణపనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో దేవరాపల్లి, అచ్యుతాపురం, బుచ్చెయ్యపేట, కె.కోటపాడు, కశింకోట, కోటవురట్ల, మాకవారపాలెం, నర్సీపట్నం, నాతవరం, రావికమతం, రోలుగుంట, వి.మాడుగుల, ఎస్.రాయవరం మండలాల్లో పనులు జరుగుతున్నాయన్నారు.

ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన నిర్ణయాలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారులు

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే ఆర్థిక అక్షరాస్యత అత్యంత కీలకమని కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. భారతీయ రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ కె.సాహిత్ సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని తెలిపారు. ఆర్థిక అవగాహన లేకపోవడంతో చాలామంది మోసాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ మాతునాయుడు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబు అంతంతమాత్రమే

ఆరంభశూరత్వంగా కార్యక్రమం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల 'ముస్తాబు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బడిలో తరగతులకు హాజరయ్యే ముందు శుభ్రంగా.. ఆరోగ్యంగా ఉండటంపై అవగాహన కల్పించాలి. 'శుభ్రతతోనే ఆరోగ్యం.. ఆరోగ్యమే ఆయుష్షు' అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాల్లో ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. ఇది ఆరంభశూరత్వంగా మారింది.

చేతులు శుభ్రం చేసుకునే చోట కానరాని కుళాయిలు

కొన్ని పాఠశాలల్లో అంతంత మాత్రంగా అమలవుతోంది. అల్లూరి జిల్లాలోని 11 మండలాల్లో 117 ఆశ్రమ పాఠశాలలు, 3,214 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ 9 జూనియర్ కళాశాలలు, కస్తూర్బా బాలికా విద్యాలయాలు 12 ఉన్నాయి. వీటిలో లక్షమందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం

కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాల సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. ప్రారంభంలో ఏర్పాటు చేసిన వస్తువులు ప్రస్తుతం చాలాచోట్ల కనిపించడం లేదు. ఫలితంగా దీని అమలు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

★ ముస్తాబు కార్యక్రమంలో విద్యార్థుల కోసం అద్దం, దువ్వెన, సబ్బు, గోళ్ల కత్తెర, హ్యాండ్ వాష్, బక్కెట్, తువ్వాలు తదితర వస్తువులు అందుబాటులో ఉంచాలి. ఇంటి నుంచి క్రమశిక్షణ లేకుండా సరిగా ముస్తాబు కాని వారిని గుర్తించి పాఠశాలలకు ఎలా రావాలో నేర్పించాలి. ఈ కార్యక్రమం ప్రారంభంలో ఎంతో ఉల్లాసంగా ప్రారంభించారు. కొద్దిరోజుల్లోనే దీనిని అటకెక్కించేశారు.

★ ఈ విషయమై సహాయ గిరిజన సంక్షేమాధికారి జయనాగలక్ష్మిని వివరణ కోరగా.. పరిశుభ్రత అంశాలు చిన్నతనం నుంచే నేర్చుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. సక్రమంగా అమలు చేయని పాఠశాలల్లో తనిఖీలు చేసి అమలయ్యేటట్టు చూస్తామన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు 17 మంది ఎంపిక

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

కొయ్యూరు, చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొయ్యూరు పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఐటీడీఏ కుస్తీ అకాడమీ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. అండర్-15, 17, 20 విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించడంతోపాటు ఏకంగా 17 మంది విద్యార్థులు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. చిత్తూరులోని ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు ఈనెల 5 నుంచి 8 వరకు జరిగాయి. అండర్- 20 విభాగంలో వి.మహేష్, పి.ధార వీరప్రసాద్, ఎం.రమణబాబు, సీహెచ్ మహేష్, కె.రూతు, కె.సుజాత, కె.కెజియా, కె.కమల, బి.భార్గవి, అండర్- 17లో కె.తబిత, పి.సురేష్, వి.శ్రీనుబాబు, ఎస్.రాజు, జి.దుర్గాప్రసాద్, అండర్- 15 విభాగంలో జి.బుజ్జిబాబు, పి.శ్రీను, జి.ఆదినారాయణ బంగారు పతకాలు సాధించి.. జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అండర్- 15లో జి.చరణ్, కె.చందు, వి.రాజేష్ సిల్వర్ పతకాలు సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ అంబటి నూకరాజులను సహాయ గిరిజన సంక్షేమాధికారి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. వచ్చే నెల దిల్లీలో జరిగే జాతీయ పోటీల్లో ఈ 17 మంది పాల్గొంటారని శిక్షకుడు నూకరాజు తెలిపారు.

పట్టుదలతో పతకాల వేట

చీడికాడ, న్యూస్‌టుడే

కుస్తీపై మక్కువ ఆ బాలుడిని గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయికి తీసుకెళ్లింది. తన ఆసక్తికి సాధనను జోడించి దృఢసంకల్పంతో మల్లక్రీడలో ఎదుగుతున్నాడు. వచ్చిన అవకాశాలను ఒడిసిపట్టుకొని జయకేతనం ఎగురవేస్తున్నాడు.

చీడికాడ మండలం వింటిపాలెం గ్రామానికి చెందిన సిరుసుపల్లి లక్ష్మీనారాయణ వరహాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈ బాలుడికి బాల్యం నుంచీ కుస్తీ అంటే ఇష్టం. ఉన్నత పాఠశాలలో ఇతడి అభిరుచిని గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడు సింహాచలం ఆ దిశగా ప్రోత్సహించి, ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అండర్-14 విభాగంలోని కుస్తీ పోటీల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ వరసగా ప్రథమస్థానంలో నిలిచి స్వర్ణపతకం కైవసం చేసుకున్నాడు. దీంతో జాతీయస్థాయిలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది.

ప్రత్యర్థితో కుస్తీ పోటీలో తలపడుతున్న లక్ష్మీనారాయణ

ఏషియన్ గేమ్స్ ఆడాలని లక్ష్యం.. నాకెంతో ఇష్టమైన కుస్తీలో రాణించాలన్నది కోరిక. జాతీయ స్థాయిలో కొద్దిపాటి తేడాతో ఓడిపోవడంతో మరింత పట్టుదల పెరిగింది. వ్యాయామోపాధ్యాయుడు సింహాచలం సహకారంతో కుస్తీలో మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాను. ఈ క్రీడకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లోనూ మరింత మంది క్రీడాకారులు రాణించేందుకు అవకాశం లభిస్తుంది. ఎప్పటికైనా ఏషియన్ గేమ్స్ ఆడాలనేది లక్ష్యం.

– సిరుసుపల్లి లక్ష్మీనారాయణ

■ ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 విభాగంలో కుస్తీ పోటీలో పాల్గొన్నాడు. మొదటి, రెండో రౌండులో బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల క్రీడాకారులపై విజయం సాధించాడు. మలివిడతలో మధ్యప్రదేశ్ క్రీడాకారుడితో పోటీపడగా.. స్వల్ప తేడాతో లక్ష్మీనారాయణ ఓటమి చెందాడు. జాతీయస్థాయి పోటీలో చక్కటి ప్రతిభ చూపిన లక్ష్మీనారాయణను వరహాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరహామూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు సింహాచలం, గ్రామపెద్దలు, స్కూల్ కమిటీ ప్రతినిధులు అభినందించారు.

హుకుంపేటలో 6.3 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. సోమవారం హుకుంపేటలో 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయ 6.7, ముంచంగిపుట్టు7, పెదబయలు 7.7, చింతపల్లి 8.5, జి.మాడుగులలో 10.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

తక్కువ వడ్డీకే రుణాలు

డీసీసీబీ ఛైర్మన్ తాతారావుకు కల్యాణ మండపానికి స్థలాన్ని చూపిస్తున్న పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ శ్రీనివాసరావు తదితరులు

కశింకోట, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (డీసీసీబీ) ప్రాసెసింగ్ ఛార్జీలు లేకుండా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఛైర్మన్ కోన తాతారావు చెప్పారు. కశింకోట, నర్సింగబిల్లి పీఏసీఎస్‌లను సోమవారం సందర్శించారు. యూరియా సరిపడా అందడం లేదని, రుణ పరిమితి పెంచాలని, కౌలు రైతులకు రుణాలివ్వాలని పలువురు రైతులు కోరారు. మార్క్‌ఫెడ్‌తో చర్చించి మూడు రోజుల్లో యూరియా నిల్వలు పంపేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల దుకాణాలకు యూరియా సరఫరా నిలిపివేసి పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. వ్యవసాయ రుణ పరిమితి పెంపుపై ప్రభుత్వంతో చర్చిస్తామని, ఎస్సీ, ఎస్టీలకు ఎకరాకు రూ. 5 లక్షల నుంచి అవసరాన్ని బట్టి పెంచుతామని హామీ ఇచ్చారు. గతంలో రైతులు మరణిస్తే బీమా పరిహారం రూ. 15 వేలు మాత్రమే ఉండగా.. ప్రస్తుతం రూ. 50 వేలకు పెంచామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సిదిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘానికి 50 సెంట్ల భూమి ఉందని, కల్యాణ మండపం నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. నర్సింగబిల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు నిరంజన్‌కుమార్ సంఘానికి ప్రహరీ గోడ అవసరమని కోరగా, నిధులు కేటాయిస్తామని తెలిపారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి 'డయల్ యువర్ సీఎండీ'

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పర్యవేక్షణ ఇంజినీరు జి.ఎన్.ప్రసాద్ తెలిపారు. అల్లూరి, పోలవరం జిల్లాల పరిధిలో వినియోగదారుల కోసం సోమవారం పాడేరులోని విద్యుత్తు కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 86884 00499 నంబరును సంప్రదించి.. ఫిర్యాదులను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

దివ్యాంగులకు ఉచితంగా మోటారు వాహనాల పంపిణీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని దివ్యాంగులకు ఈనెల 11న మోటారు వాహనాలను పంపిణీ చేయనున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు(ఏడీ) కె.కవిత తెలిపారు. సోమవారం ఆమె 'ఈనాడు'తో మాట్లాడుతూ ఇప్పటికే వాటి కోసం దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఒక్కో బైకు ధర రూ.1.25 లక్షలని, ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 50 శాతం మహిళలకు కేటాయించినట్లు చెప్పారు.

ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక: మోటారు వాహనాల పంపిణీకి ఈనెల 11న జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఏడీ తెలిపారు. విశాఖ జిల్లాకు 60 బైకులు మంజూరు కాగా 76 దరఖాస్తులు, అల్లూరి సీతారామరాజు (ఎ.ఎస్.ఆర్.) జిల్లాకు 30 బైకులు మంజూరు కాగా 66 దరఖాస్తులు వచ్చాయన్నారు. జేసీ విద్యాధరి, డీఆర్డీఏ పీడీ, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, ఎముకల వైద్యులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైనవారికి మోటారు వాహనాలు ఉచితంగా అందజేస్తారన్నారు.

(c) eenadu

ఈ బండికి దూకుడెక్కువ!!

అదుపు చేయలేని స్థాయిలో వేగం
ప్రమాదాల బారిన చోదకులు

ఈనాడు–విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యం వల్లే అని అధికారులు గుర్తించారు. భారీ వాహనాలను అధిగమించటానికి (ఓవర్‌టేక్) ద్విచక్ర వాహన చోదకులు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళుతూ అదుపు తప్పి డివైడర్లను ఢీకొని మృతి చెందిన ఘటనలూ ఎక్కువే ఉన్నాయి.

» 2025లో జరిగిన ప్రమాదాలు: 1,086
» అతివేగం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్, నిబంధనల ఉల్లంఘనలతో జరిగినవి: 143
» 2023 ఘటనలపై విశ్లేషణ: అతివేగంతో 270 మంది మృతి చెందగా, 976 మంది గాయపడ్డారు
» ప్రమాదాల్లో చనిపోయిన వారిలో పాదచారులు: దాదాపు 17 శాతం మంది.

రద్దీ సమయంలో భారీ వాహనాలు, బస్సులను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కిందపడుతున్నవారి మీదుగా వాహనాలు వెళ్లి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనలు నగరంలో ఏటా పదుల సంఖ్యలో జరుగుతున్నాయి. ‘బీఆర్‌టీఎస్’లో బస్సులు వెళ్లాల్సిన మధ్య దారిలో కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించడమే కాకుండా, బస్సులను ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లంకెలపాలెం నుంచి గాజువాక-శీలానగర్-ఎన్‌ఏడీ మధ్య పోర్టు లారీలు, పరిశ్రమలకు వెళ్లే వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. బొగ్గు, రాళ్లు పడిన చోట.. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రద్దీలో లోడు లారీలను ఓవర్‌టేక్ చేస్తూ ద్విచక్ర వాహనాల హ్యాండిళ్లు లారీలను తాకి అదుపు తప్పుతున్నారు. కొందరు టైర్ల కింద పడిపోయిన ఘటనలూ గతేడాది జరిగాయి.

అంచనా వేయలేక

సిగ్నల్స్ వద్ద ‘గ్రీన్ లైట్’ పడగానే అతివేగంతో ద్విచక్ర వాహనాలను దూకిస్తూ కొందరు నడుపుతున్నారు. దీంతో ఇతర వాహనాలు ఢీకొంటున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్, పోలీసులు ఉండని నగరంలోని అంతర్గత కూడళ్ల వద్ద కార్ల ముందుకెళుతున్న ద్విచక్ర వాహన చోదకులు ఒక్కసారిగా మలుపు తిరుగుతున్నారు. అతివేగంతో ప్రయాణించే సమయంలో ముందున్న వాహనాలు ఆపినప్పుడో, సిగ్నల్స్ వేయకుండా లేన్ క్రాస్‌చేసినప్పుడో, రోడ్లపై గుంతలు ఉన్నప్పుడో అంచనా వేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా బీచ్ రోడ్డులో పలు చోట్ల మలుపులు గుర్తించక, చీకట్లో వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్స్) గమనించక ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పుతున్నారు. ఎన్‌ఏడీ-గాజువాక మధ్య కొన్ని చోట్ల సెల్ఫ్ ప్రమాదాలు (కంటైనర్లు జారిపోవడం), లోడు వాహనాల బ్రేక్‌లు ఫెయిల్ కావడం, వేగం అదుపు చేయలేక ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు.

రాంగ్‌రూట్ ప్రయాణం.. తీసింది నిండు ప్రాణం

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఒక్క రాంగ్ రూట్ ప్రయాణం రెండు కుటుంబాల జీవితాలను చీకటిలోకి నెట్టింది. పేదరికంతో పోరాడుతున్న రెండు పేద కుటుంబాల ఆశలను చిదిమేసింది. అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు ప్రాణాలతో పోరాటం చేస్తున్నాడు. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు అందించిన కథనం మేరకు... అచ్యుతాపురం మండలం యర్రవరానికి చెందిన అప్పికొండ సాయి(23), రావాడ శ్రీను (28) స్నేహితులు. ఇద్దరూ అచ్యుతాపురంలోని దుస్తుల కంపెనీలో పనిచేస్తూ కుటుంబాలకు ఆదరువుగా ఉంటున్నారు. విధులు ముగించుకొని ఆదివారం రాత్రి తిరిగి వస్తూ అచ్యుతాపురం-సెజ్ రోడ్డులో అమూల్ డెయిరీ వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చిన పాల వ్యాను వీరిని నిర్లక్ష్యంగా ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో సాయి తలకి తీవ్రగాయమై మృతిచెందగా, శ్రీను కొన ఊపిరితో విశాఖలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాల కోసం పోరాడుతున్నాడు.

★ ఆదివారం రాత్రి స్నేహితుడు పుట్టినరోజు వేడుక కోసం స్నేహితులిద్దరూ ముందుగా పని ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. మరో అరగంటలో స్నేహితులను కలుస్తున్నామనే ఉత్సాహంతో ఉన్న వీరి ఆనందాన్ని వ్యాను రూపంలో విధి చిదిమేసింది. శిరస్త్రాణం ధరించినా ఉపయోగం లేకుండా పోయింది. వ్యాను ఢీకొన్న వేగానికి ద్విచక్రవాహనం ముందు భాగం అంతా నుజ్జయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావాడ శ్రీనుది నిరుపేద కుటుంబం. తల్లి ఆశా వర్కర్‌గా పనిచేస్తున్నారు.

శ్రీను (పాతచిత్రం) సెజ్ రహదారిలో బైఠాయించిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు

ఆదుకునే కొడుకు అందనంత దూరాలకు..

అప్పికొండ సాయి తండ్రి సూరిబాబు కిడ్నీ వ్యాధితో రెండేళ్ల క్రితం మరణించారు. తల్లి పద్మ, చెల్లి భవానీలకు సాయి సంపాదనే ఆధారం. బీమా లేని వ్యానుతో పాల రవాణా చేయించారని, పరిహారం అందివ్వాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ముందురోజు డెయిరీ కార్యకలాపాలను అడ్డుకున్నారు. సెజ్ రోడ్డులో వాహనాలను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించారు. చాలాకాలంగా రాంగ్ రూట్‌లో పాల వ్యాన్లు రాకపోకలు సాగిస్తున్నా డెయిరీ యాజమాన్యం పట్టించుకోలేదని మండిపడ్డారు. గ్రామ పెద్దలు డెయిరీ ప్రతినిధులు, వ్యాను యాజమానితో జరిపిన చర్చలు ఫలించి రూ. 15 లక్షల పరిహారం అందివ్వడానికి అంగీకారం కుదిరింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖరరావు తెలిపారు.

ఉద్యాన శాస్త్రవేత్తల నియామకం

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ఉద్యాన పరిశోధనాస్థానంలో ఇద్దరు శాస్త్రవేత్తలను నియమిస్తూ వెంకటరామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు డాక్టర్ ఎం. మాధవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 8న ‘ఈనాడు’లో ‘పడకేసిన పరిశోధన’ శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఉద్యాన వర్సిటీ ఉన్నతాధికారులు స్పందించారు. ఉద్యాన పరిశోధనాస్థానంలో సీనియర్ సైంటిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ వి. రమణితో పాటు, అన్నమయ్య జిల్లా అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో బోధనా విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వెంకటసతీష్‌ను చింతపల్లి ఉద్యాన పరిశోధనాస్థానంలో శాస్త్రవేత్తలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రెండు, మూడు రోజుల్లో విధుల్లో చేరే అవకాశాలున్నాయని చింతపల్లి ఉద్యాన పరిశోధనాస్థానం ఇన్‌ఛార్జి శాస్త్రవేత్త డాక్టర్ వెంగయ్య తెలిపారు.

పాడేరు ఎంఈవో-1గా విశ్వనాథం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు మండల విద్యాశాఖాధికారి(ఎంఈవో)-1గా విశ్వనాథంను నియమిస్తూ ప్రాంతీయ సంచాలకులు(ఆర్‌జేడీ) భాస్కరరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన విశాఖపట్నం జిల్లా గాజువాక ఎంఈవో-1గా విధులు నిర్వహిస్తుండగా పలు అభియోగాలు రావడంతో ఉన్నతాధికారులు వేటు వేశారు. దీనిని సవాల్ చేస్తూ ఈయన హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశానుసారం విచారణ కాలం పూర్తయిన తర్వాత.. రీ-పోస్టింగ్‌లో భాగంగా పాడేరు ఎంఈవో-1గా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. పాడేరు ఎంఈవో-1గా పనిచేసిన రామచంద్రరరావు రెండేళ్ల క్రితం పదవీ విరమణ చేయగా.. అప్పటినుంచి ఇన్‌ఛార్జులతోనే నెట్టుకొచ్చారు. ఒకట్రెండు రోజుల్లో విశ్వనాథం బాధ్యతలు స్వీకరించనున్నారు.

రైతేరాజు

లాభాల.. పూబంతి

విరుల సాగులో సత్ఫలితాలు

బొప్పాయిలో అంతర పంటగా..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సత్ఫలితాలు సాధిస్తున్నారు పాయకరావుపేట మండలం అరట్లకోటకు చెందిన రైతు గర్లంక గోవిందు. ఆధునిక పద్ధతులు, సేంద్రియ విధానాలు ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పది ఎకరాల విస్తీర్ణంలో ఐదేళ్లుగా బంతి, బొప్పాయి సాగు చేస్తున్నారు. బొప్పాయి తోట చుట్టూ బంతి మొక్కలు నాటడం వల్ల తెగుళ్లు ఆశించకుండా రక్షణగా ఉండటంతోపాటు అదనపు ఆదాయం వస్తోంది. బిందు సేద్యంతో సాగునీరు ఆదా అవుతోంది. ఎకరాకు 15 ట్రాక్టర్ల పశువుల గెత్తం వేస్తున్నారు. వేపనూనె పిచికారీ, పొలం చుట్టూ ధాన్యపు పొట్టుకు మంట పెట్టి పొగ పెడుతున్నారు. బొప్పాయి పంట సైతం ఐదు నెలల్లోనే కాపునకు వస్తోంది.

బెంగళూరు నుంచి బంతి నారును ఒక్కో మొక్క రూ. 4 చొప్పున కొనుగోలు చేసి తీసుకువస్తున్నారు. ఎకరాకు రూ. 60 వేల పెట్టుబడి అవుతుండగా రోజుకు సగటున 500 కేజీల చొప్పున నెల రోజులపాటు పూల దిగుబడి వస్తోంది. కేజీ రూ. 60 చొప్పున విశాఖపట్నం, అనకాపల్లి మార్కెట్లకు పంపుతున్నారు.

క్రిమిసంహారక మందులకు దూరం: పంటలకు ఏమాత్రం క్రిమిసంహారక మందులు వాడను. పొలం చుట్టూ తారు అట్టలు పెడుతుంటా. బిందు సేద్యంతో మంచి ఫలితాలొచ్చాయి. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నా. కలుపు సమస్య పెద్దగా లేదు. కూలీల ఖర్చు తగ్గింది. – గోవిందు, రైతు

భూసార పరీక్ష చేయించారా?

ఈనాడు మీతోడు — సందేహాలుంటే ఫోన్ చేయండి

అనకాపల్లి జిల్లాలో వరి, చెరకు, అల్లూరి జిల్లాలో వరితోపాటు కాఫీ, కూరగాయలు అధికంగా సాగు చేస్తున్నారు. వరి పంటకు ఎకరాకు 32 కేజీల నత్రజని వేస్తే సరిపోతుంది. ఇంతకు రెండింతలు అధికంగా 67 కేజీల చొప్పున రైతులు వేస్తున్నారు. చెరకు పంటకు 45 కేజీల అవసరం కాగా 101 కేజీలు వేస్తున్నారు. అధిక నత్రజని వేయడం వల్ల భూసారం దెబ్బతింటోంది. పంటల సాగుకు ముందే భూసార పరీక్షలు చేయించి, ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే ఈ పరిస్థితి తలెత్తదు. మట్టి నమూనాల సేకరణ, ఎప్పుడు తీయాలి, పరీక్ష చేయించాలంటే ఎంత ఫీజు చెల్లించాలి తదితర సందేహాల నివృత్తికి ‘ఈనాడు-మీతోడు’ భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచాలకులు ప్రసాద్‌తో ఫోన్ ఇన్ నిర్వహిస్తోంది. – న్యూస్‌టుడే, అనకాపల్లి

తేదీ: 10.02.26, మంగళవారం | 8331056365, 8008574721
సమయం: ఉదయం 11 నుంచి 1 గంట వరకు

జాఫ్రా @ రూ. 250

మన్యంలో జాఫ్రా సాగు గిరిజనులకు ఆదాయ వనరుగా మారింది. ఈ గింజల ధర గతంలో కేజీ రూ. 40 నుంచి రూ. 50కి మించి లేదు. రెండేళ్లుగా డిమాండు పెరగడంతో ప్రస్తుతం రూ. 250 వరకు పలుకుతోంది. ఒకప్పుడు పెరటి మొక్కగా, పొలం గట్లపై పెంచే రైతులు నేడు ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల, పాడేరు మండలాల్లో కొందరు రైతులు కాఫీ తోటల్లో అంతర పంటగా జాఫ్రాను ఎంచుకుంటున్నారు. – న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి

మూడు గంటల్లో.. చెరకు నాట్లు వేయొచ్చు

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? ఎకరా విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నా. మొవ్వు చనిపోతుంది. – సీహెచ్ నర్సింగరావు, పెదపాడు
✔: కాండం తొలిచే పురుగు ఆశిస్తే ఇలా జరుగుతుంది. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు పది కేజీలు వేయాలి.

? చెరకు నాట్లు వేసేందుకు యంత్రం ఉందా. – ఆడారి లక్ష్మణరావు, మంగళవరపుపేట
✔: ట్రాక్టరుతో నడిచే యంత్రం అందుబాటులో ఉంది. ముందుగా పొలాన్ని లోతుగా, మెత్తగా దున్నుకోవాలి. ఎత్తుపల్లాలు లేకుండా చూసుకోవాలి. యంత్రంతో ఒకే సారి రెండు వరసల్లో నాటుకోవచ్చు. ఎకరా విస్తీర్ణంలో మూడు గంటల్లో నాట్లు పూర్తి చేయవచ్చు. ముగ్గురు మనుషులు అవసరమవుతుంది.

? చోడిలో అంతర పంట వేయవచ్చా. ఏ పంటను సాగు చేయవచ్చు. – దాసుపాత్రుని రమణ, కుమారపురం
✔: చోడిలో అంతర పంటగా కంది సాగు చేయవచ్చు. ఎనిమిది వరసలు చోడి, రెండు వరసలు కంది వేసుకోవాలి. హెక్టారుకు రూ. పది వేల వరకు అదనంగా ఆదాయం రావచ్చు.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త పి.శ్రీదేవి సమాధానాలు ఇచ్చారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి

స్వల్పంగా పెరిగిన.. బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు స్వల్పంగా పెరిగాయి. రంగులు వంద కేజీలకు 60 ధర పెరిగగా, మధ్య రకాలు రూ. 35, నాసి రకాలు రూ. 125 ధరలు పెరిగాయి.

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,900	3,960
మధ్య	3,785	3,820
నాసి	3,350	3,475

సరుగుడులో.. అంతర పంటగా టమాటా

గొలుగొండ, న్యూస్‌టుడే: యువ రైతుకు వచ్చిన వినూత్న ఆలోచన రూ. లక్షల్లో ఆదాయం తెచ్చిపెట్టింది. గొలుగొండ మండలం లింగంపేటకు చెందిన గొంతిన తాతాజీ 1.5 ఎకరాల విస్తీర్ణంలో సరుగుడు తోట వేశారు. ఏడాది వయసున్న మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటగా టమాటా సాగు చేశారు. గతేడాది ఏడాది సెప్టెంబరులో నారు నాటగా నవంబరులో దిగుబడి వచ్చింది. మొదటి కోతలో 25 కేజీల క్రేట్‌కు మార్కెట్లో రూ. 1300 ధర పలికింది. రోజుకు 15 క్రేట్ల చొప్పున ఈ ఏడాది జనవరి వరకు ఇదే ధరకు టమాటా విక్రయించారు. ప్రస్తుతం రూ. 300కు మించి ధర రావడం లేదు. మార్చి మొదటి వారం వరకు పంట చేతికొస్తుందని తాతాజీ చెబుతున్నారు. సరుగుడు, టమాటాకు కలిపి వారానికి ఒకసారి నీరు పెడుతుండటం వల్ల మొక్కల ఎదుగుదల బాగుందని పేర్కొన్నారు.

పెట్టుబడి పోను రూ.4.5 లక్షల ఆదాయం: ఎకరాన్నర పొలంలో సరుగుడు తోట వేసి అంతర పంటగా ముందు బెండ, తర్వాత టమాటా సాగు చేశా. మార్కెట్‌లో మంచి ధర ఉన్నపుడు బెండ, టమాటా దిగుబడులు చేతికొచ్చాయి. రెండు పంటలకు సుమారు రూ. 1.25 లక్షల వరకు పెట్టుబడి అయింది. నవంబరు నుంచి ఇప్పటివరకు పెట్టుబడి ఖర్చులన్నీ పోను రూ. 4.5 లక్షల ఆదాయం వచ్చింది. – తాతాజీ, రైతు

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్‌లు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూ సంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 131 వినతులు వచ్చాయి. ప్రత్యేక ఉప కలెక్టర్ రమామణితో కలిసి వాటిని స్వీకరించారు.

★ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఉప కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, భూ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. వివిధ రకాల భూ సమస్యలపై 197 అర్జీలు వచ్చాయి. వీటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వో ఆదేశించారు.

★ ముందస్తు సమాచారం లేకుండా ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములపై సర్వే చేస్తున్నారని సబ్బవరం మండలం రాయపుర అగ్రహారం రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు రాము, సోమేశ్వరరావు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి గ్రామసభ నిర్వహించలేదని, రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే ఏపీఐఐసీకి అవసరమైన భూములకు సంబంధించి సర్వే చేస్తున్నామని చెబుతున్నారని సమాధానం ఇచ్చారన్నారు. గతంలో పోలవరం ఏర్పాటులో సర్వే చేసి కొంత భూములు తీసుకున్నారన్నారు. ఏళ్ల తరబడి జీడి, మామిడి, యూకలిప్టస్ తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు భూములు తీసుకుంటే జీవనాధారం చూపాలని డిమాండ్ చేశారు.

వినతులు తీసుకుంటున్న ప్రత్యేక ఉపకలెక్టర్ సుబ్బలక్ష్మి

★ ఎలమంచిలి మండలం తెరువుపల్లి ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గ్రామ అవసరాలు, ఆటస్థలానికి మాత్రమే వినియోగించాలని మాజీ సర్పంచి పీలా సత్యనారాయణ గ్రామ యువకులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆ స్థలాన్ని క్రీడలకు వినియోగిస్తున్నారని, ఇక్కడ మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన అడ్డుకుంటామని డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సాగర పంచాయతీ కిల్లోగుడ దాటార కొసొంగుడ మలుపులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. ఎస్సై సురేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిల్లోగుడ గ్రామానికి చెందిన కిల్లో నర్సింగ్(16), దామోదర్ బైకుపై ఆదివారం రాత్రి 9 గంటలకు పొడ్డగుడ గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలోని కొసొంగుడ మలుపులో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో నర్సింగ్ (16) అక్కడికక్కడే మృతి చెందగా.. దామోదర్ తీవ్ర గాయాలతో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన నర్సింగ్ ఏడో తరగతి వరకు చదివాడు. కూలి పనులు చేసుకుంటూ అన్న, చెల్లికి తోడుగా ఉండేవాడు. కిల్లోగుడలో జరిగిన శుభకార్యంలో అందరితో కలిసి ఆనందంగా గడిపిన ఆయన మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

అక్కడ యూనిట్.. ఇక్కడ బిల్లింగ్

అనకాపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లు అధికంగా వస్తున్నా పీఎం సూర్యఘర్ పథకంలో సౌర విద్యుత్తుకు ఏర్పాటుకు అవసరమైన స్థలం లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ అవకాశం కల్పించింది. సొంత ఊరులో లేదా మరోచోట సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని తద్వారా వచ్చే సౌర విద్యుత్తును ఈపీడీసీఎల్ తీసుకుంటుంది. వినియోగదారు నివాసం ఉంటున్న బహుళ అంతస్తుల భవనాల్లో వినియోగించే విద్యుత్తు బిల్లుకు దీనిని సర్దుబాటు చేస్తారు. రూఫ్ టాప్‌లు అందుబాటులో లేని అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లు, వాణిజ్య సముదాయాలకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఒక కిలోవాట్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు సుమారు రూ. 50 వేల ఖర్చవుతుందని, వీటికి ఎటువంటి రాయితీ ఉండదని పర్యవేక్షక ఇంజినీర్ జి.ప్రసాద్ తెలిపారు. వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రిజిస్ట్రేషన్ ఇలా : పీఎం సూర్యఘర్ వెబ్‌సైట్‌లో వినియోగదారుడి విభాగంలో లాగిన్ అవాలి. నాన్ సబ్సిడీ ఆప్షన్‌కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడు దశల్లో అవసరమైన వివరాలు నమోదు చేసుకోవచ్చు. వెండర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం, ఇతర వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. సందేహాలను టోల్ ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా త్రినాథ్

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తమరాన త్రినాథ్ ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన బుచ్చెయ్యపేట మండలం కందిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. గత రెండుసార్లుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా మూడోసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఫీజులు చెల్లించి.. ప్రవేశాలకు ఎదురుచూపులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ దూరవిద్య ఆన్‌లైన్ ఎంబీఏ కోర్సులో ప్రవేశాల (అడ్మిషన్లు)పై సందిగ్ధత నెలకొంది. అక్టోబరు 15తో గడువు ముగిసింది. ఫిబ్రవరి రెండో వారం వచ్చినా ప్రవేశాలు కల్పించలేదు. 106 మంది దరఖాస్తు చేసి ఒక్కొక్కరు సుమారు రూ. 60వేల వరకు చెల్లించారు. ఇప్పటికే తరగతులు ప్రారంభమై ఏప్రిల్ లేదా మే నెలలో మొదటి సెమిస్టర్ పరీక్షలు జరగాల్సి ఉంది. ఏయూ దూరవిద్య, ఆన్‌లైన్ కేంద్రం సంచాలకులు డి.ఎ. నాయుడిని సంప్రదించగా యూజీసీ, డెబ్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. విద్యార్థులు ఎవరైనా వెనక్కి వెళ్లాలనుకుంటే ఫీజు మొత్తం ఇచ్చేస్తామన్నారు.

ప్రాచీన విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ ప్రాచీన విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ఏయూ సంస్కృత విభాగ విశ్రాంత ఆచార్యులు జీపే శర్మ కోరారు. ఏయూ మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఇంటిగ్రేషన్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్(ఐకేఎస్) ఇన్ కరిక్యులం అంశంపై నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని ఏయూ ప్రాంగణంలోని ఐఐఎంలో భవనంలో సోమవారం ప్రారంభించారు. సత్యాన్ని తెలుసుకోవడమే జ్ఞానమన్నారు. సంస్కృతంలో ఉన్న అనేక శాస్త్రీయ అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో భారతీయ జ్ఞాన సంపదపై అందరికీ గౌరవం పెరుగుతుందన్నారు. యూజీసీ ఆర్థిక సలహాదారు సుదీప్ సింఘ్ జైన్ మాట్లాడుతూ 2023 నుంచి భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 8వేల మందికి ఉపాధ్యాయులు, 200 మంది మాస్టర్ ట్రైనర్లు, వెయ్యి మంది పరిశోధకులకు శిక్షణ అందించామన్నారు. ఇప్పటివరకు 64 పరిశోధన ప్రాజెక్టులు పూర్తి చేశామని, ఒక్కో ప్రాజెక్టుకు రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలు అందించామన్నారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ వేద గణితంలోని సూత్రాల గురించి వివరించారు.

వైకాపా హయాంలో తిరుమల పవిత్రత నాశనం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తిరుమల పవిత్రతను గత జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని జిల్లా తెదేపా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. అచ్యుతాపురంలో సోమవారం తెదేపా నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో వీరు మాట్లాడుతూ వైకాపా చేసిన పాపాన్ని ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైకాపా దుర్మార్గపు ఆలోచనలు ప్రజలకు వివరించాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్‌కుమార్, రంగనాయకులు, పీలా తులసీరామ్, పతివాడ చిన్నయ్యనాయుడు, పెంటకోట విజయ్, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, ప్రగడ నాగేశ్వరరావు

భూములకు పరిహారం చెల్లింపుల్లో కొర్రీలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: తమ భూములు సంబంధించిన అన్ని ఆధారాలు సమర్పించినా పరిహారం చెల్లించేందుకు ఏపీఐఐసీ అధికారులు లేనిపోని కొర్రీలు వేస్తున్నారని జడ్.చింతువ గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) రెండో విడత భూసేకరణలో ఉన్న తమ భూములకు పరిహారం చెల్లించమని ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరగడంతోపాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశామని రైతులు చెప్పారు. అడంగల్‌లో భూమిలేని రైతుల పేర్ల నమోదుతో కొందరు రైతులు దరఖాస్తు చేశారని.. అందువల్లే పరిహారం ఇవ్వడం లేదని చెబుతున్నారని చెల్లూరి దేముడమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. జడ్.చింతువలో సర్వే నంబరు-173-2లో 1.56 ఎకరాల విస్తీర్ణంలో తనతోపాటు మరో ముగ్గురు వాటాదారులు ఉన్నారని, ఆ భూమికి సంబంధించి అన్ని యాజమాన్య హక్కులు కలిగినట్లు పత్రాలతోపాటు బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డులు అధికారులకు సమర్పించామని చెప్పారు. రెండు నెలలుగా ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఏపీఐఐసీ ఆర్ఐ ఈశ్వరరావును ఫోన్‌లో సంప్రదించగా జడ్.చింతువలో 35 ఎకరాల వరకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. కొందరు రైతులు అడంగల్ దస్త్రాలతో పరిహారానికి దరఖాస్తు చేయడంతో తహసీల్దారు కార్యాలయానికి వాటిని పంపించామని చెప్పారు. సాగులో చాలా మంది రైతులు ఉన్నట్లు నివేదిక అందడంతో పరిశీలిస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన రైతులకు పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక ఉపకలెక్టర్ దృష్టిలో పెడతామని ఆయన పేర్కొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLI

E.P.94/2023 in O.S.944/2021

Between:
D.V.R.R.N. Guptha ...D.Hr
And:
Smt. Peela Venkata Vijaya Lakshmi and others ..J.Drs

వేలం ప్రకటన

పై నెంబర్ డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాది- J. Drకు హక్కు అనుభవములు గల ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని శ్రీ కోర్టు వారు తే.27-02-2026దిన పగలు గం.10:30నిలకు లగాయతు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుదురు. గావున కావలసినవారు వేలం రోజున పై కోర్టుకు హాజరు అయి వేలంపాట పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

SCHEDULE

Survey No. 158/11, extent of 338 sq.yds Site, Desapatrunipalem, Parawada Mandal, Visakhapatnam-21, ward no.55, being un devided and un specified share with residence. Boundaries by: **EAST:** Karri Satya Rao, Seeramsetty Narayana's Land; **SOUTH** : Peela Appala Surya Siva Satya Rao's Land; **WEST** : Peela Appala Surya Siva Satya Rao's Land; **NORTH** Road
D.Hr value : 30,00,000/-
Amin Value: 50,00,000/-
Market Value: 33,88,500/-

// By Court Order //

RAPETI GOVINDA RAJU
Advocate,
Anakapalle
Anakapalle
09-02-2026
Cell: 9247236244

ద్రవరూప గంజాయి పట్టివేత

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్త వీధి మండలం సీలేరులో ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న ద్రవరూప గంజాయిని స్వాధీనం చేసుకుని.. ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్సై ఎండీ యాసీన్ తెలిపారు. సోమవారం ఉదయం తమకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో సీలేరు- చిత్రకొండ కూడలి వద్ద తనిఖీలు చేయగా.. 7 కేజీల లిక్విడ్ గంజాయి పట్టుబడిందని పేర్కొన్నారు. ఒడిశాలోని చిత్రకొండ సమీపంలోని డబుల్ పహాడ్ వద్ద కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి తరలిస్తుండగా పట్టుబడ్డారని పేర్కొన్నారు. డబుల్ పహాడ్‌కు చెందిన బికును, ధారకొండకు చెందిన బాలరాజు, రింతాడకు చెందిన వీరయ్యను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు చెప్పారు.

అనంతగిరిలో ..

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరిలో సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. అరకులోయ నుంచి మైదాన ప్రాంతానికి కారులో తరలిస్తున్న 30 కేజీల గంజాయి పట్టుబడిందని ఎస్సై శంకరరావు తెలిపారు. ముందస్తు సమాచారంతో వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నిందితులు, ద్విచక్రవాహనాలతో ఎస్సై యాసీన్, సిబ్బంది

‘యుఫోరియా’ అందరూ చూడాల్సిన సినిమా

విశాఖపట్నం: మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల ఎదురయ్యే సమస్యలపై చిత్రీకరించిన ‘యుఫోరియా’ అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా అని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. నగరంలో ఓ థియేటర్‌లో సోమవారం సీపీ చిత్రాన్ని వీక్షించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల యువతి జీవితం ఏ విధంగా నరకప్రాయం అయ్యిందో, ధనవంతులైన నిందితుల్ని పోలీసులు ఏ విధంగా అరెస్ట్ చేశారో చిత్రంలో చూపించారన్నారు.

ఆధ్యాత్మిక సేవకు ముందుకు రావాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు హిందువులు ముందుకు రావాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు రాధా మనోహర్ దాస్ కోరారు. అనకాపల్లిలో వేద సంస్కృతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి సమీపంలో నిర్మిస్తున్న రాజ రాజేశ్వరి, వారాహీ, రాజశ్యామలా దేవి ఆలయాల ప్రాంగణాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అనకాపల్లి కృష్ణ మందిరాన్ని సందర్శించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం, ఆలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతలు, భక్తులు కృషి చేయాలన్నారు. ఈ ఆలయాల ప్రాంగణం అన్ని విధాలా అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఒక మంచి ఆధ్యాత్మిక, సేవా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రస్ట్ ప్రతినిధులు నందన్ శర్మ, కాండ్రేగుల నాయుడు, కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్

పోలీసు సేవలు సకాలంలో అందించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ సేవలను సకాలంలో అందించి ప్రజలకు సత్వర న్యాయం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ మోహనరావు తెలిపారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో 55 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను పరిశీలించి ఏడు రోజుల్లోగా నివేదికను ఎస్పీ కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు ఆదేశాలు జారీచేశారు. భూతగాదాలు 25, కుటుంబ కలహాలు 2, మోసం కేసులు 4, ఇతర విభాగాలకు చెందినవి 24 ఫిర్యాదులు అందాయి.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మోహనరావు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.ల్లో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్‌డ్	206	230
స్కిన్‌లెస్	234	240

అంతర పంటలతో రైతులకు అధికాదాయం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

పాడేరు, న్యూస్‌టుడే: అనువైన ప్రాంతాల్లో కాఫీతోపాటు అంతర పంటలను ప్రోత్సహిస్తే రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ పేర్కొన్నారు. పాడేరులో సోమవారం సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. కాఫీ తోటల్లో మిరియాలు, పసుపు, అల్లం వంటి మిశ్రమ పంటలు సాగు చేయాలని, నీడ కోసం సిల్వర్ ఓక్ వంటి చెట్లు పెంచితే అదనపు లాభాలు వస్తాయని సూచించారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రాసెసింగ్, సేంద్రియ ఎరువుల వినియోగంపై శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వరరావు, కాఫీ డీడీ హెచ్‌ఆర్ మురళీధర్, కాఫీ ఏడీ బొంజుబాబు పాల్గొన్నారు.

ఐటీడీఏలో ఆధార్ నమోదు కేంద్రం

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ శ్రీపూజ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 150 ఆధార్ కిట్లు మంజూరయ్యాయన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆధార్ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి.. ఒక్క దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికాకుండా చూస్తామన్నారు. ఐటీడీఏ ఏపీఓ వెంకటేశ్వరరావు, పీఏయూ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ అధికారి రాంగోపాల్, సహాయకులు రాజేష్ పాల్గొన్నారు.

హెచ్‌టీఎంఎల్‌పై వర్క్‌షాప్

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెచ్‌టీఎంఎల్‌పై (హైపర్ టెక్స్ట్ మార్క్ లాంగ్వేజ్) వర్క్‌షాప్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ టి.సత్యవరప్రసాద్ మొదటి రోజు శిక్షణ ఇచ్చారు. కోఆర్డినేటర్‌గా కామర్స్ అధ్యాపకులు బి.శేఖర్ వ్యవహరించారు.

లంబసింగి ఘాట్ విస్తరణకు అడుగులు

చింతపల్లి, న్యూస్‌టుడే

వంపుల వయ్యారిలా ఉండే లంబసింగి ఘాట్‌రోడ్డు విస్తరణకు నోచుకోవడంలేదు. అటవీశాఖ అభ్యంతరాల కారణంగా ఈ రహదారి విస్తరణకు ముందడుగు పడటం లేదు. తాజాగా కూటమి ప్రభుత్వం తాళ్లపాలెం నుంచి సీలేరు వరకు 250 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చే ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. ఇప్పటికే డీపీఆర్‌లు సిద్ధంచేసే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. లంబసింగి ఘాట్‌రోడ్డు విస్తరణపై ఈ ప్రాంతీయుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

సముద్రమట్టానికి సుమారు 3,600 అడుగుల ఎత్తులో.. ప్రకృతి అందాల మధ్య నిత్యం అలరారే లంబసింగి తెలియని వారుండరు. ఎటుచూసినా ఎత్తయిన పచ్చని కొండలు, పాలసముద్రాన్ని తలపించే పొగమంచు, జలపాతాలు.. ఇవన్నీ లంబసింగి సొంతం. అందుకే ఇది ఆంధ్రాకశ్మీరంగా పేరు తెచ్చుకుంది. పర్యాటక పరంగా లంబసింగిలో ఎటువంటి అభివృద్ధి ఇప్పటివరకూ లేకపోయినా.. కేవలం ఇక్కడ సహజసిద్ధంగా ఉండే ప్రకృతి అందాలు, ఎముకలు కొరికే చలి, దట్టంగా వర్షంలా కురిసే పొగమంచును ఆస్వాదించేందుకే సందర్శకులు ఉవ్విళ్లూరుతుంటారు. అందుకే ఏటా అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు లంబసింగి వచ్చి వెళ్లేవారి సంఖ్య లక్షల్లో ఉంటుంది.

ఇరుకు రోడ్లో రాకపోకలకు ఇబ్బందులు

★ ఉమ్మడి జిల్లాగా విశాఖ ఉన్నప్పుడు లంబసింగి ఘాట్‌రోడ్డు నర్సీపట్నం ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలో ఉండేది. జిల్లాల పునర్విభజన జరిగిన తరువాత లంబసింగి ఘాట్‌రోడ్డును అల్లూరి జిల్లాలోనే విలీనం చేశారు. 516-ఈ జాతీయ రహదారి విస్తరణతోపాటు లంబసింగి ఘాట్‌రోడ్డును అభివృద్ధి చేయాలని ఈప్రాంతీయులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా...

నర్సీపట్నం నుంచి లంబసింగి వెళ్లే ఘాట్‌మార్గం ప్రమాదకరంగా మారింది. ఇటీవల కాలంలో పరిస్థితి మరింత భయానకంగా తయారైంది. విడవకుండా నాలుగు రోజులు వర్షాలు పడితే చాలు ఘాట్‌రోడ్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. కొద్దిపాటి వర్షానికే తురబాల గెడ్డ పొంగి ప్రవహిస్తోంది. గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రమాదకర మలుపుల్లో రక్షణ గోడలు శిథిలమయ్యాయి. పలుచోట్ల కొండలపై నుంచి దొర్లివచ్చిన బండరాళ్లు ప్రయాణికులు, వాహన చోదకుల పాలిట గుదిబండలుగా మారాయి. మలుపులు ఉన్నచోట సూచీలు సరిగా కనిపించడం లేదు. నిర్వహణ చర్యలు చేపట్టకపోవడంతో ఇవి తుప్పల మధ్య దర్శనమిస్తున్నాయి.

ప్రాణాలు నిలిపేది రక్తదానం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడాలని ఎంపీడీవో డేవిడ్‌రాజు, తహసీల్దారు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 29 మంది రక్తదానం చేశారు. పోలీసులు, అధికారులు, ఉపాధ్యాయులు, యువత రక్తదానం చేసిన వారిలో ఉన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఎస్.గంగరాజు, సీఐ శ్రీనివాసరావు, ఎంఈవో బాబూరావు, ఎస్సై సాయిరాం పడాల్, ఏటీడబ్ల్యూవో నాగశిరీష, సీడీపీవో కె.బి.చంద్రమణిదేవి, తెదేపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్రా నాగరాజు, ఎంపీపీ అప్పలరాజు, న్యాయవాది తమర్బ ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న పోలీసులు, వెనుక అధికారులు, ప్రజాప్రతినిధులు

అ వీ ఇ వీ

సామాజిక తనిఖీ ప్రజావేదిక 11న

అరకులోయ, న్యూస్‌టుడే: ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లవరాజు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మండలంలో ఏడాది పాటు జరిగిన ఉపాధిహామీ పనులపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్తు సౌకర్యం కల్పించరూ..

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రొంపల్లి పంచాయతీ డబ్బురపాడులో సుమారు 8 గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామానికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన యువకుడు అప్పన్నబాబు తదితరులు కోరారు. సోమవారం డయల్ యువర్ సీఎండీకి ఫోన్ చేసి సమస్య వివరించారు. కాగడాలతో కాలం వెళ్లదీస్తున్నామని పేర్కొన్నారు.

జన్‌మన్ బకాయిలు చెల్లించాలి

సీలేరు, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ లబ్ధిదారులకు బకాయి సొమ్ములను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్ చేశారు. గూడెంకొత్తవీధిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. లబ్ధిదారులకు మొదట విడత బిల్లులు మాత్రమే చెల్లించారు, రెండో విడత ఇవ్వలేదన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు రూ.150 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ప్రకటించిన రూ.లక్ష కూడా చెల్లించడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎ.బుజ్జిబాబు, సత్యనారాయణ, బాలయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పనసపుట్టు పంచాయతీలోని గ్రామాల్లో వృద్ధులు, వితంతువులకు భాగ్యలక్ష్మి సేవాసంఘం ప్రతినిధి పూర్ణారావు చీరలు పంపిణీ చేశారు. గిద్దలపుట్టు, బొడ్డపద, ముళిపుట్టు, పనసపుట్టు, బండిపుట్టు, పోతురాజుపుట్టు గ్రామాల్లో 50 మందికి వీటిని అందించారు.

వందేళ్ల వేడుకలకు సన్నాహాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ ప్రభుత్వ పాఠశాల వందేళ్లు పూర్తి కావడంతో గ్రామంలో వేడుకలు నిర్వహించేందుకు గ్రామస్థులు సన్నాహాలు చేస్తున్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో సమావేశమయ్యారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, గ్రామస్థుల సమన్వయంతో ఏప్రిల్‌లో సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచి శివశంకర్ తెలిపారు. గ్రామస్థులు కేశవరావు, బాబూరావు, సూర్యనారాయణ, రాంబాబు, నరేంద్రబాబు, రాంప్రసాద్, ఉద్యోగులు సంఘ నాయకులు శ్రీనివాస్‌పడాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

పాడేరు, న్యూస్‌టుడే: డి.గొందూరు పంచాయతీ పరిధిలోని పాలమానుసంక గ్రామంలో ఇటీవల ఓ ఇంటిపై విద్యుత్తు స్తంభం పడి ఇద్దరు గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఈఈ వేణుగోపాల్ హుటాహుటిన గ్రామాన్ని సందర్శించి స్తంభం పడిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. కాలం చెల్లిన స్తంభాలు ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందని గుర్తించి వెంటనే గ్రామంలో ఐదు నూతన స్తంభాలు ఏర్పాటు చేయించారు.

కల్వర్టు లేక కష్టాలు

పెదబయలు మండలం బొండాపల్లి పంచాయతీ బూసిపుట్టు నుంచి ఎగువ బొండాపల్లి వెళ్లే మార్గంలో పొలాల నుంచి నీరు నిత్యం సీసీ రోడ్డుపైకి రావడంతో రహదారి ఛిద్రమైంది. గ్రామస్థులు నీటిలో దిగి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. ఇక్కడ కల్వర్టు నిర్మించాల్సిన పోయి.. సీసీ వేయడంతో రోడ్డుపై నీరు చేరుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించారు. పంచాయతీకి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి జరగలేదు. కూటమి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

అస్తవ్యస్త పనులతో అవస్థలు

వైకాపా ప్రభుత్వంలో నాడు- నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటు స్థాయిలో తీర్చిదిద్దామని అప్పటి నేతలు గొప్పలు చెప్పుకున్నారు. క్షేత్రస్థాయిలో భిన్న పరిస్థితులున్నాయి. పెదబయలు మండలం ఎగువ బొండాపల్లి పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడులో భాగంగా బడి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఈ పనులు అసంపూర్తిగా వదిలేశారు. పైపులు పాడై నీరు రాని పరిస్థితి. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని, వంట షెడ్డు నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.
– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

పొంచి ఉన్న ప్రమాదం

ఘాట్‌రోడ్డులో సగం ఒరిగి మరో చెట్టుకు ఆనుకుని నిలిచిన వృక్షానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మరింత ప్రమాదకరంగా తయారైంది. అనంతగిరి ఘాట్‌రోడ్డులో ఒకటో నంబరు మలుపునకు కూతవేటు దూరంలో ఓ వృక్షం రహదారి పక్కకు ఒరిగింది. మరోచెట్టు ఆసరాతో ఉన్నట్లు ఉంది. సగం కూలిన చెట్టుకు కింది భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో చాలా వరకు మొదలు భాగం కాలిపోయింది. దీంతో ఏ సమయంలో అది కూలిపోతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.
– అనంతగిరి, న్యూస్‌టుడే

కోసంగికి రాచబాట

గత ఆర్థకంతో ఇన్నాళ్లు అభివృద్ధికి నోచుకోని కోసంగి గ్రామానికి త్వరలోనే రాచబాట కలగనుంది. గతేడాది ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా పెదపాడులో గిరిజనులతో మమేకమయ్యారు. పెదపాడుకు సమీపంలోనే కోసంగి గ్రామం ఉండడంతో.. ఆ గ్రామస్థులు పవన్‌ను కలిసి శాశ్వత రహదారి కల్పించాలని వేడుకున్నారు. స్పందించిన ఆయన పెదపాడుతోపాటు కోసంగి గ్రామానికి బీటీరోడ్డు వేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో బీటీరోడ్డు పనులు ఊపందుకున్నాయి. త్వరలోనే పనులు పూర్తి కానున్నాయి.
– డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

ఏకీకృత సర్వీసుతోనే ఉపాధ్యాయులకు భరోసా

డుంబ్రిగుడలో కేకు కోస్తున్న ఉపాధ్యాయినులు

చింతపల్లిలో పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ మత్స్యలింగంను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసు అమలు చేస్తే ఉపాధ్యాయులకు భరోసా ఉంటుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు అన్నారు. డుంబ్రిగుడలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం సాయంత్రం పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. జెండా ఆవిష్కరించి.. ఉపాధ్యాయినులతో కేకు కట్ చేయించారు. ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్‌టీయూ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. సంఘ నాయకులు శ్రీనివాస్, మధు, రాంప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లిలో పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ జిల్లా అధ్యక్షుడు యూవీ గిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులకు సేవలందిస్తున్న పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కొర్రు మత్స్యలింగంను సత్కరించారు. ఉపాధ్యాయులు శామ్యూల్, సత్తిబాబు, నగేష్‌కుమార్, చలపతిరావు, గిరిజారాణి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. గిరి కిరణం ఆగ్రో ఫారెస్టు ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ తాపులు వెంకటరమణ ఆధ్వర్యంలో మడిగుంట గ్రామంలో కుట్టుశిక్షణ పొందిన గిరిమహిళకు కుట్టుమిషన్లు సోమవారం అందజేశారు. 50 మందికి వీటిని అందజేశారు. సర్పంచి శాంతికుమారి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ సర్పంచి సత్యనారాయణ, సంస్థ డైరెక్టర్ రత్నం, కోఆర్డినేటర్లు శ్యామల, హరిప్రియ, శిక్షకులు యువగీత, నాగలక్ష్మి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు రుక్మిణి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని.. పోషకాహారం తీసుకోవాలని వైద్యులు రుక్మిణి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద సోమవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మందికి వైద్యపరీక్షలు, అల్ట్రా స్కానింగ్ చేశారు. గర్భిణులు స్కానింగ్ చేయించుకోవాలని, దీనివల్ల ప్రమాదకర ప్రసవాలు ముందుగా గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. ప్రసవ సమయానికి పది రోజుల ముందుగా చింతపల్లి వసతిగృహంలో చేరాలని చెప్పారు. నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై క్విజ్‌పోటీలు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై యువతలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు జాతీయస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు విశాఖ మైభారత్ డిప్యూటీ డైరెక్టరు జి.మహేశ్వరరావు అన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, మైభారత్ ఆధ్వర్యంలో క్విజ్‌పోటీలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆన్‌లైన్ వేదికగా ఈ పోటీలు నిర్వహించనుండగా.. క్షేత్రస్థాయిలో ప్రతిభ చూపిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ భరత్‌కుమార్‌నాయక్, ఎన్ఎస్ఎస్ పీఓలు నాగబాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ నాయక్, మైభారత్ డీడీ మహేశ్వరరావు

బాల్యవివాహాలు నేరం

వనుగుమ్మలో అవగాహన కల్పిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి తదితరులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వీటిని ప్రోత్సహించరాదని వైస్ ఎంపీపీ భాగ్యవతి అన్నారు. వనుగుమ్మ గ్రామంలో సోమవారం ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వధువు వయస్సు 18, వరుడు వయస్సు 21 ఏళ్లు నిండి ఉండాలని, తక్కువ వయస్సులో వివాహాలు జరిపితే అనర్థాలుంటాయన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది విజయలక్ష్మి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా సచివాలయ సేవలు

చింతపల్లి, న్యూస్‌టుడే: సచివాలయ సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించాలని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. తాజంగిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని సర్పంచి వంతల మహేశ్వరితో కలసి సోమవారం ప్రారంభించారు. అసంపూర్తిగా ఉండిపోయిన భవనానికి పంచాయతీ నుంచి రూ.7 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ. 2 లక్షలు కేటాయించి పనులు పూర్తిచేసినట్లు ఎంపీపీ తెలిపారు. తాజంగి నీటి సంఘం అధ్యక్షుడు బోనంగి బాలయ్య పడాల్, ఉప సర్పంచి రవి, వార్డు సభ్యులు సదాశివ, దేవి, పూర్ణిమ గోపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి, పక్కన తాజంగి సర్పంచి మహేశ్వరి

క్రీడలతో మానసికోల్లాసం

అనంతగిరి/గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జనసేన మండలాధ్యక్షుడు మురళి, తెదేపా యువత విభాగం అధ్యక్షుడు దుడ్డు శ్యామ్ అన్నారు. పెద్దబిడ్డ గ్రామంలో ఆదివాసీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో పెద్దబిడ్డ పంచాయతీ జట్టు విజయం సాధించింది. విజేతలకు రూ. 20 వేల నగదు బహుమతితోపాటు షీల్డ్‌ను సోమవారం అందించారు. శ్యామ్, మురళి మాట్లాడుతూ... గిరిజన యువత క్రీడలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. క్రీడాపోటీలు నిర్వహించిన ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్‌ను అభినందించారు. సోమెల స్వామి తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

మత్స్యలింగేశ్వరుడికి నాగాభరణం బహూకరణ

వెండితో చేయించిన నాగాభరణాన్ని మోసుకొస్తున్న చిట్టినాయుడు కుటుంబ సభ్యులు

హుకుంపేట, న్యూస్‌టుడే: మత్స్యగుండంలోని మత్స్యలింగేశ్వరుడి విగ్రహానికి మూడు కేజీల వెండితో తయారుచేసిన నాగాభరణాన్ని దాత బహూకరించారు. మఠం గ్రామానికి చెందిన చిట్టినాయుడు కుటుంబ సభ్యులతో సోమవారం దీన్ని అందించారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ దీన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. రూ.12లక్షలతో దీన్ని చేయించినట్లు దాత తెలిపారు.

వెట్టి చాకిరీ లేని సమాజమే లక్ష్యం

పాడేరులో ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా కార్మిక శాఖ ఇన్‌ఛార్జి అధికారి గోవిందు

పాడేరు, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీ కార్మిక వ్యవస్థ రద్దు చట్టం అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాడేరులో సోమవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్మిక శాఖ ఇన్‌ఛార్జి అధికారి ఎస్.గోవిందు దీన్ని ప్రారంభించారు. పాత బస్టాండు నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. పాతబస్టాండు కూడలిలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. గోవిందు మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమన్నారు. దీన్ని నిర్మూలించడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో ర్యాలీ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: బానిస కార్మిక వ్యవస్థ నేరమని, బలవంతంగా పని చేయిస్తే శిక్షార్హులవుతారని తహసీల్దార్ త్రివేణి అన్నారు. డుంబ్రిగుడలో సోమవారం నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన అవగాహన ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, అధికారులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకూ పోరాటం

చింతపల్లి గ్రామీణం, నూస్‌టుడే: నూతన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలన్నారు. చింతపల్లి ఏరియా ఆసుపత్రి కార్మికులు సంబంధిత అధికారులకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్మికులు సత్యనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: ఈనెల 12వ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు కరపత్రాలతో ప్రచారం చేశారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీవో సువర్ణమ్మకు వినతిపత్రం అందించారు. ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకు పోరాడుతుంటామని పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

హుకుంపేటలో సీడీపీవోకు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఏపీ జెన్‌కో ఎస్‌ఈలకు వినతిపత్రం ఇస్తున్న సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు జేఏసీ సభ్యులు

నిర్వాసితులకు న్యాయం చేయండి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణంతో నష్టపోయేవారిని ఏపీ జెన్‌కో ఆదుకోవాలని జేఏసీ సభ్యులు కోరారు. సోమవారం ఏపీ జెన్‌కో ఎస్ఈ(సివిల్)జాకీర్ హుస్సేన్, ఎస్ఈ(పంప్డ్ స్టోరేజీ) హనుమాలతోపాటు మెగా ఇంజినీరింగ్ కంపెనీ ఏజీఎం రవిబాబుకు వినతిపత్రాలు అందజేశారు. ఈప్రాంతంలో అన్నివర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని విన్నవించారు. శ్మశానానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	చింతపల్లి: 94404 07658

పెదబయలు, న్యూస్‌టుడే: ఆశ్రమ వసతిగృహాల్లో విద్యార్థులకు వేడినీళ్ల స్నానం కోసం అమర్చిన సౌరపలకలు మూలకు చేరాయి. విద్యార్థులకు చన్నీళ్ల స్నానమే దిక్కవుతోంది. – **రాంబాబు, విద్యార్థి తండ్రి, పెదబయలు** ✔: ఈ విషయాన్ని డీడీ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తాం. – **జగత్‌రాయ్, ఏటీడబ్ల్యూవో, పెదబయలు**

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కాశీపట్నం గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లే దారి అధ్వానంగా తయారవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
– మహేష్, చినబాబు, రాంబాబు, గ్రామస్థులు
★ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం.
– రామ్‌శంకర్, పంచాయతీ కార్యదర్శి

హుకుంపేట, న్యూస్‌టుడే: దుర్గం పంచాయతీ సంపంగిపుట్టులో తాగునీటి కోసం ఊటగెడ్డలను ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ గ్రావిటీ పథకం ఏర్పాటు చేయాలి. – **చిట్టిబాబు, సంపంగిపుట్టు.** ✔: తాగునీటి పథకం ఏర్పాటుకు నివేదిక పంపిస్తాం. నిధులు విడుదల కాగానే పనులు చేయిస్తాం. – **జగదీష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ**

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ఉపాధిహామీ పథకం కార్యాలయం గోడలు, స్లాబు బీటలు వారి ప్రమాదకరంగా మారింది. మరమ్మతులు చేయించండి. – **మహేష్, చింతపల్లి.** ✔: త్వరలో మరమ్మతు పనులు చేయిస్తాం. – **రాజు, ఏపీఎం, చింతపల్లి.**

(c) eenadu

అన్నదాత చెంతకు అద్దె డ్రోన్లు

అవగాహన పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేడీఏ ఎం.పద్మావతి తదితరులు

న్యూస్‌టుడే-కలెక్టరేట్ : ఎలాంటి సేవలు కావాలన్నా.. ఆన్‌లైన్ ద్వారానో యాప్‌లు ఉపయోగించో పొందుతున్నాం. ఇదే తరహాలో సాంకేతికత సహాయంతో రైతన్నల చెంతకు అద్దె డ్రోన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇందుకు వారు చేయాల్సిందల్లా ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసి వివరాలు నమోదు చేసుకోవడమే.

ఉబర్, ఓలా, ర్యాపిడో సేవలను వినియోగించుకుంటున్నట్లుగానే రైతులు కూడా సాగులో ఎరువులు, పురుగు మందుల పిచికారీకి డ్రోన్లను ఉపయోగించుకోవచ్చు. ఇందుకు ప్లేస్టోర్ నుంచి ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ మేరకు కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. అధిక డ్రోన్ సేవలు రైతులకు సమీపంలోనే అందుబాటులో ఉన్నాయని, వీటి వినియోగంతో కూలీల అవసరం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. కచ్చితత్వంతో ఎరువులు, పురుగు మందులు చల్లేందుకు సాధ్యపడుతుందని చెప్పారు. ☛ ప్రభుత్వం జిల్లాకు రాయితీపై 48 డ్రోన్లను రైతులకిచ్చింది. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వ డ్రోన్ దీదీ పథకంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా వాటిని ఇచ్చింది. అదికాక ప్రైవేట్ డ్రోన్లు అనేకం ఉన్నాయి. వీటికి అద్దె చెల్లించి రైతులు వినియోగించుకోవచ్చు. ☛ రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు.. లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ప్రదర్శనలో ఉంచిన పోస్టర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకుని డ్రోన్లను అద్దెకు తీసుకోవచ్చు.



విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావుతో కలిసి జూబిలేరియన్ గురువులు మద్దాల జోసఫ్, నేలటూరి ఫ్రాన్సిస్ తదితరులు వేడుకల ప్రారంభ సమష్టి దివ్య పూజాబలి సమర్పించారు. - న్యూస్‌టుడే, పటమట

సేవల రంగంలో భేష్

వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో మరింత వృద్ధి అవసరం

అట్టడుగున పశ్చిమ నియోజకవర్గం

ఈనాడు – అమరావతి: సేవల రంగంలో దూసుకుపోతున్న జిల్లా... వ్యవసాయం-అనుబంధ రంగాలు, పరిశ్రమల రంగంలో మరింతగా దృష్టి సారించాల్సి ఉంది. తద్వారా వృద్ధి రేటు పెరుగుదలకు ప్రయత్నం చేయాల్సిన పరిస్థితి. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ వర్చువల్‌గా హాజరయ్యారు. వివిధ అంశాల్లో జిల్లాలు సాధించిన ప్రగతి, వెనుకబడడానికి కారణాలు, తీసుకోవాల్సిన చర్యలు ప్రస్తావనకు వచ్చాయి.

"పురోగతి, వివిధ అంశాల ప్రాతిపదికన నియోజకవర్గాలకు ర్యాంకులు ఇవ్వగా.. గుంటూరు పశ్చిమ రాష్ట్రంలో అట్టడుగు స్థానంలో నిలిచింది. 127 ఇండికేటర్లతో 73 స్కోర్‌తో బి గ్రేడ్ దక్కింది. రాష్ట్రంలో బి గ్రేడ్‌లో ఉన్న నియోజకవర్గం ఇదొక్కటే కావడం గమనార్హం. ఈ విషయమై జిల్లా అధికారి ఒకరు మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా అర్బన్ ప్రాంతమైనందున వ్యవసాయం, అనుబంధ రంగాలు లేనందున వెనుకబడినట్లు వివరించారు."

ప్రగతి నివేదిక

జిల్లాలో వివిధ రంగాలవారీగా సాధించిన ప్రగతి.. రాష్ట్రంలో జిల్లా వాటా.. ర్యాంకులు ఇలా ఉన్నాయి.

తలసరి ఆదాయం (రాష్ట్రంలో 7వ స్థానం)
సవరించిన అంచనా: రూ.2,90,685
వృద్ధిరేటు: 9.61%
ముందస్తు అంచనా: రూ.3,28,534
వృద్ధిరేటు: 13.02%

సేవల రంగం (జిల్లా ర్యాంకు: 3)
సవరించిన అంచనా: రూ.40,207 కోట్లు
వృద్ధిరేటు: 13.66%
మన భాగస్వామ్యం: 6.48%
ముందస్తు అంచనా: రూ.45,344 కోట్లు
జిల్లా ర్యాంకు: 3 వృద్ధిరేటు: 12.77%
భాగస్వామ్యం: 6.47%

పరిశ్రమల రంగం (జిల్లా ర్యాంకు: 8)
సవరించిన అంచనా: రూ.17,675 కోట్లు
వృద్ధిరేటు: 4.92%
మన భాగస్వామ్యం: 5.04%
ముందస్తు అంచనా: రూ.21,090 కోట్లు
జిల్లా ర్యాంకు: 5 వృద్ధిరేటు: 19.33%
మనవాటా: 5.49%

జిల్లా స్థూల ఉత్పత్తి (2024-25) (రాష్ట్రంలో 7వ స్థానం)
సవరించిన అంచనా: రూ.73,632 కోట్లు
వృద్ధిశాతం: 9.95
రాష్ట్రంలో మన వాటా: 4.63%
ముందస్తు అంచనా: రూ.83,618 కోట్లు
వృద్ధి: 13.56% రాష్ట్రంలో వాటా: 4.74%

వ్యవసాయ, అనుబంధ రంగాల్లో... (ఏపీలో 25వ స్థానం)
సవరించిన అంచనా: రూ.10,222 కోట్లు
వృద్ధిరేటు: 3.71% రాష్ట్రంలో వాటా: 2.04%
ముందస్తు అంచనా: రూ.10,650 కోట్లు
వృద్ధి రేటు: 4.19% రాష్ట్రంలో వాటా: 1.97%

జిల్లాలో ప్రధాన రంగాల్లో పనితీరు సూచికలు ఇలా..

రంగం	ఇండికేటర్లు	స్కోరు	గ్రేడ్
వ్యవసాయ, అనుబంధ	37	89	ఏ
పరిశ్రమలు	6	87	ఏ
సేవలు	7	97	ఏ+

Sri Venkateswara Bala Kuteer, Guntur.
Brodiepet :: Syamalanagar :: Chowdavaram
Estd. 1965

CBSE and State Schools - Staff Recruitment 2026

Are you a passionate and skilled educator looking for a new opportunity? We are currently seeking talented teachers / co-scholastic / support staff till **Senior Secondary** to join our team. As a Kuteerian, you'll have the chance to make a real difference in the lives of young learners and hence society.

How to Apply....

1. Please visit website for detailed notification with vacancies at **www.svbk.in** or **www.svbk.edu.in**
2. To Fill online form **scan QR** →
3. Submit filled form by hand at our 3rd Lane, Syamala Nagar School, Guntur or mail to **info@svbk.in**
4. For details contact **0863-2232405, 9390115480**

OFFICE TIMINGS : 9:30 am to 4:30 pm

Last Date to Apply : **18 February 2026**
Demo & Interviews from : **13 February 2026** onwards

- Secretary, Sri Venkateswara Bala Kuteer, Guntur.

నల్లమడ... విస్తరణ దిశగా అడుగులు

ఈనాడు–అమరావతి

గుంటూరు, బాపట్ల జిల్లాల రైతులపాలిట దుఃఖదాయిని నల్లమడ వాగు విస్తరణకు అడుగులు పడుతున్నాయి. కొన్ని దశాబ్దాలుగా వానాకాలంలో అన్నదాతల కంటిమీద కునుకు లేకుండా చేసిన ఈ వాగు పనులకు ప్రస్తుత ధరల ప్రకారం రూ.370 కోట్లు, భూసేకరణకు రూ.180 కోట్లు కలిపి మొత్తం రూ.550 కోట్లు అవసరమని అధికారులు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈసారి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే.. విస్తరణ పట్టాలెక్కుతుంది. ఇప్పటికే భూసేకరణకు రూ.180 కోట్లు మంజూరైనందున జలవనరులశాఖ ఎల్‌పీ షెడ్యూల్స్ తయారు చేసి రెవెన్యూ యంత్రాంగానికి అందించింది. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని బాపట్ల రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రజాప్రతినిధులు చొరవ చూపితే అన్నదాతల కష్టాలు గట్టెక్కుతాయి.

గతేడాది అక్టోబరులో వాగు ఉగ్రరూపం

పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిస్తే.. పొంగి వేలాది ఎకరాల్లో పంటను నీట ముంచేసి అపారనష్టం కలిగిస్తోన్న ఈ వాగు ప్రస్తుతం 300 సీవాల్యూతో ఉంది. దీన్ని 500 సీవాల్యూకు విస్తరించాలని దశాబ్దం కిందటే ప్రతిపాదనలు రూపొందించినా.. ప్రభుత్వాలకు పట్టలేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో భూసేకరణకు రూ.180 కోట్లతో పరిపాలనా అనుమతులొచ్చాయి. అనంతరం అధికారంలోకొచ్చిన వైకాపా హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదు.

భూసేకరణ ఎకరాల్లో..
అవసరమైన భూమి: 436.47
గుంటూరు జిల్లాలో సేకరించాల్సింది: 163.56
బాపట్ల జిల్లాలో సేకరించాల్సింది: 272.91

గణాంకాల్లో.. 2025-26 అంచనా
నాల ప్రకారం విస్తరణకు వ్యయం : రూ.370 కోట్లు
పొడవు : గుంటూరు జిల్లాలో 15, బాపట్ల జిల్లాలో 17.40 కిలోమీటర్లు
ప్రస్తుత వెడల్పు : 80 మీటర్లు
విస్తరణ ప్రతిపాదన : 140 మీటర్లు

ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనలు

14 వాగుల కలయిక.. నల్లమడకు చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, ప్రత్తిపాడు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలోని 14 వాగుల నుంచి వర్షపు నీరు చేరుతుంది. ☛ పల్నాడు జిల్లాలో నక్కవాగు, ఓగేరు వాగు కలిసి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించేక్రమంలో నల్లమడ వాగుగా మారుతుంది. తర్వాత 39.69 కిలోమీటర్లు ప్రయాణించి సూర్యలంక సమీపంలో సముద్రంలో కలుస్తోంది. ☛ ప్రవాహ సామర్థ్యం 22,012 క్యూసెక్కులు. గతేడాది అక్టోబరులో 42,335 క్యూసెక్కుల నీరు ప్రవహించడంతో పలుచోట్ల గట్టు తెగిపోయాయి. ☛ అత్యధిక ప్రవాహం నమోదు 2016లో 43,234 క్యూసెక్కులు. ☛ గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని 1.05 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మిర్చిని ముంచేస్తోంది. పంట భూములను కోతకు గురి చేస్తోంది.

అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాం. భూసేకరణకు నిధుల విడుదలకు అనుమతి ఉన్నందున ఆ ప్రక్రియ చేపట్టాం. **- వెంకటరత్నం, గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు**

వైద్యుడిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: లంచం తీసుకున్న కేసులో దోషిగా తేలిన ప్రత్తిపాడు పీహెచ్‌సీలో పనిచేసిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్. జి.రామకృష్ణను ప్రభుత్వం ఉద్యోగ సేవల నుంచి తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2009 జూన్‌లో గుంటూరు నగరానికి చెందిన చీర్ల శ్రీనివాసులు భార్యకు ప్రత్తిపాడు పీహెచ్‌సీలో ఏఎన్ఎం-2 పోస్టుకు నియామక ఉత్తర్వులు ఇప్పించేందుకు, ఆర్డీవో నుంచి అనుమతులు ఇప్పించేందుకు రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. నేరం రుజువు కావడంతో విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం 2023 ఫిబ్రవరి, 21న రెండేళ్ల కఠిన, ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. అవినీతి కేసులో శిక్ష పడిన వారిని ఉద్యోగం నుంచి తొలగించాలన్న ఏసీబీ డైరెక్టర్ జనరల్ సూచనల మేరకు తాజాగా రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. రామకృష్ణ 2033, మే 31న ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది.

పేరుకే సూపర్.. సేవలకు రెఫర్..!

గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో దయనీయ పరిస్థితి

ఈనాడు–అమరావతి

పేదల పెద్దాసుపత్రి జీజీహెచ్‌లో పేరుకే సూపర్ సేవలు.. వైద్యుల కొరత వల్ల నిత్యం రెఫర్లకే పరిమితమవుతోంది. . నెలల తరబడి ఇదే పరిస్థితి. సమస్య చక్కదిద్దాలని ఉన్నతంగా నివేదించినా ఫలితం శూన్యం. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు విజయవాడ, హైదరాబాద్‌కు పరుగు పెట్టాల్సి వస్తోంది.

35 విభాగాలుండగా.. ఇందులో మూడొంతుల్లో వైద్యుల కొరత ఉంది. అత్యంత కీలకమైన సూపర్ స్పెషాలిటీ సేవల పరంగానూ ఇదే పరిస్థితి. మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి రోగులు వచ్చాక... ఆ సేవలు అందుబాటులో లేవని చెబుతుండటంతో ఏం చేయాలో అర్థం కావడం లేదు. కొందరు తప్పనిసరై విజయవాడకు... మరికొందరు ఎయిమ్స్‌కు వెళ్తున్నారు. అక్కడా పడకల కొరతను సాకు చెబుతుండడంతో హైదరాబాద్ దిక్కవుతోంది.

ఇదీ పరిస్థితి.. జీజీహెచ్‌లో పలువురు వైద్యులు బదిలీలపై వెళ్లిపోవడం, ఎప్పటికప్పుడు ఖాళీలు భర్తీ కాకపోవడంతో సమస్య జటిలంగా మారింది. ☛ నెఫ్రాలజీలో ఒకరు, న్యూరాలజీలో ఇద్దరు ఉండగా.. ఇటీవల ఒకరు వచ్చారు. కార్డియాలజీ, సీటీవీఎస్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీల్లో ముగ్గురు చొప్పున, న్యూరోసర్జరీ, మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, గ్యాస్ట్రో, రేడియేషన్ థెరపీలలో ఇద్దరేసి చొప్పున, సర్జికల్ గ్యాస్ట్రోలో ఒకరు ఉన్నారు. ఒకరు సెలవులో ఉంటే.. ఒకరు లేదా ఇద్దరు వందలాదిమందికి చికిత్స చేయాల్సిన పరిస్థితి. వారూ తమ షిఫ్ట్ టైమ్ అవ్వగానే వెళ్లిపోతుంటారు. రోజూ ఒక్క న్యూరాలజీ విభాగానికే 400 మంది వరకు రోగులు వస్తుంటారంటే ఎంత రద్దీ ఉంటోందో అర్థం చేసుకోవచ్చు.

నెఫ్రాలజీలో మరీ దారుణం .. పాయిజన్, పాముకాటు కేసులతోపాటు అతిసారం తదితర ఇబ్బందులతో వచ్చే రోగులు నిత్యం రెండొందలమందికిపైగానే ఉంటారు. 24 గంటలూ వీరి తాకిడి ఉంటుంది. నెఫ్రాలజీ వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. ఇక్కడ ఒక్కరే ఉండడంతో అధికారులు తలపట్టుకుంటున్నారు. కార్డియాలజీ, సీటీవీఎస్‌లోనూ ఇబ్బందులున్నాయి.

స్పందించరాయె .. వైద్యుల కొరత పరిష్కరించాలని ఆసుపత్రి ఉన్నతాధికారులు రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా.. ఖాళీలు భర్తీ కావడం లేదు. ఉన్న వైద్యుల్లో కొంతమంది సమయపాలన పాటించకపోవడం మరో సమస్య. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. వైద్యుల ఖాళీల అంశం ఉన్నతస్థాయిలో నివేదించామని, త్వరలోనే భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోగులకు ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజీ ఆఫీస్, కృష్ణా జిల్లా వారు శ్రీకాకుళం ఇసుక రీచ్, సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com,
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: మధ్యాహ్నం 1:00 గం॥కు ప్రదేశము: గ్రామ సచివాలయం కార్యాలయము ఆవరణయందు, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఏపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
o.	తాశీల్దారు వారి కార్యాలయములు పమిడిముక్కల మండలం, ఘంటసాల మండలం కృష్ణా జిల్లా.	
p.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
q.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు మేడూరు (గ్రామం), కూడేరు (గ్రామం), ఐనపూరు (గ్రామం), చోరగుడి (గ్రామం), కృష్ణాపురం (గ్రామం), పెనుమత్స (గ్రామం), ఐలూరు (గ్రామం), పటమటలంకపల్లి (గ్రామం), శ్రీరంగాపురం (గ్రామం), పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు అచ్చంపాలెం (గ్రామం), సూరపనేనిపాలెం (గ్రామం), శ్రీకాకుళం (గ్రామం), ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు అన్నవరం (గ్రామం), అన్నవరపులంక (గ్రామం), ఆవులవారిపాలెం (గ్రామం), కొత్తూరులంక (గ్రామం), కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు చిలుమూరులంక (గ్రామం), చిలుమూరు (గ్రామం), ఐపూరు (గ్రామం), ఐపూరులంక (గ్రామం), సుగ్గుణలంక (గ్రామం), చింతాలలంక (గ్రామం), పెదలంక (గ్రామం), గాజుల్లంక (గ్రామం), కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఒ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

మిర్చియార్డు పాలకవర్గంలో ఏడుగురు మహిళలు

అన్ని వర్గాలవారికి చోటు

జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు పాలకవర్గం ఖరారైంది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికవర్గాలవారీగా సమతూకం పాటించి... ఈ నెల 3న సీఎం కార్యాలయం నుంచి పాలకవర్గం ఛైర్మన్, వైస్‌ఛైర్‌పర్సన్, డైరెక్టర్ల పేర్లతో జాబితా మార్కెటింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శికి పంపించారు. అక్కడి నుంచి మార్కెటింగ్‌శాఖ కమిషనరేట్‌కు వివరాలు వచ్చాయి. కమిషనర్ ఆదేశాల మేరకు ఏడీఎం, మిర్చియార్డు అధికారులు... జాబితాలోని పేర్లకు సంబంధించి సర్టిఫికెట్లు సేకరించి సీఎంవోకు పంపించారు. జాబితాను ఖరారు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

గౌరవ ఛైర్‌పర్సన్: పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి
ఛైర్మన్: కుర్రా అప్పారావు **వైస్ ఛైర్‌పర్సన్:** బిట్రగుంట మల్లిక

డైరెక్టర్లు: కొనకళ్ల వెంకట సత్యనారాయణ, ముడావత్ మంగాబాయ్, మహమ్మద్ హఫీజ్, మేళం సైదయ్య, షేక్ ఖాదర్‌బీ, బత్తుల జాన్‌సైదా, దర్శనపు విజయమ్మ, ఇమ్మడి వెంకటలక్ష్మి, డక్కుమళ్ల భాగ్యారావు, కొత్తూరు శ్రావణకుమారి, కాటంశెట్టి విజయలక్ష్మి, చంద్రగిరి బాబు, నక్కల వంశీకృష్ణ.

సభ్యులు: డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, పశుసంవర్ధకశాఖ ఏడీ, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, మార్కెటింగ్‌శాఖ ఏడీ.

20న ప్రమాణ స్వీకారం

పాలకవర్గం ఈ నెల 20న స్తంభాలగరువులోని చేబ్రోలు చలమయ్య కంపెనీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవలందిస్తాం. అధికారులు, మిర్చి ఎగుమతి, దిగుమతి వ్యాపారులు, హమాలీలు... ఇలా అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాం. **- నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు**

అద్భుత సృజన... ఎ వెరీ సింపుల్ స్టోరీ...

మనిషిలోని స్వార్థం.. జంతువుల్లోని నిస్వార్థ ప్రేమకు మధ్య ఉన్న సన్నని గీతను సృజనాత్మకంగా ఆవిష్కరించింది రష్యన్ నాటకం... ఎ వెరీ సింపుల్ స్టోరీ. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో భారత్ రంగ్ మహోత్సవ్ వేదికపై ప్రదర్శించారు. **- గుంటూరు సాంస్కృతికం**

రేపు షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

గుంటూరు క్రీడలు: లాలుపురంలోని కాటూరి పబ్లిక్ పాఠశాలలో ఈ నెల 11న అండర్-17 సబ్ జూనియర్ షూటింగ్‌బాల్ జిల్లా జట్లను ఎంపిక చేస్తామని షూటింగ్‌బాల్ జిల్లా ఛైర్మన్ మార్కపూడి రవిబాబు, కాటూరి పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. 2010, జనవరి 1లోపు జన్మించిన వారు అర్హులన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. 86399 22978 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నృసింహ సన్నిధికి మహర్దశ

■ 'ప్రసాద్' పథకంలో అభివృద్ధికి ప్రణాళిక ■ రూ.140 కోట్ల అంచనాతో డీపీఆర్

మంత్రి నారా లోకేశ్ చొరవ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రసిద్ధ మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి మహర్దశ రానుంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 'ప్రసాద్' పథకంలో ఆలయ అభివృద్ధికి సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నారు. దాదాపు రూ.140 కోట్లతో ఈ పనులు చేపట్టాలని సంకల్పించారు. ఇందుకుగానూ దేవాదాయశాఖ కమిషనర్‌ను ప్రత్యేకాధికారిగా నియమించారు. ఈ పథకంలో సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, అమరావతి ఆలయాలను ఇప్పటికే చేర్చారు. వారసత్వ సంపదను, గత వైభవం దెబ్బతినకుండా ఉన్న ఆలయాలను అదే రీతిలో కొనసాగిస్తూ దేశం నలుమూలల నుంచి నృసింహుని దర్శించుకునే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు పలు అంశాలను పొందుపరిచారు. సంబంధిత సమాచారాన్ని కేంద్రానికి పంపారు. చిన్నచిన్న మార్పులతో డీపీఆర్ పూర్తిచేసి టెండర్లు ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.

ప్రతిపాదిత అంశాలు ఇలా.. కొండ శిఖర భాగాన గండాలయస్వామి ఆలయ అభివృద్ధితోపాటు నేరుగా కొండపైకి వెళ్లేందుకు రోప్‌వే ☛ కొండపై పార్కింగ్, ఉద్యానవనాలు ఏర్పాటు ☛ దిగువ భాగాన భక్తుల సౌకర్యార్థం వసతి గదుల నిర్మాణం, కొండపై శిఖరాన 18 అడుగుల ఎత్తులో 'మంగళగిరి' అనే పేరుతో అక్షరాలు. ☛ దేవాలయానికి వెళ్లే మార్గంలోని పోలీసులు క్వార్టర్స్ స్థలాన్ని ఆలయానికి తీసుకుని భక్తులు సౌకర్యార్థం అభివృద్ధి చేయడం ☛ ఆలయ ప్రాశస్త్యం, చారిత్రక అంశాలతో మ్యూజియం ☛ ఎయిమ్స్ రహదారి నుంచి పానకాలస్వామి కొండపైకి మరో ఘాట్‌రోడ్డు నిర్మాణం ☛ అసంపూర్తిగా నిలిచిన పడమర గాలిగోపురం నిర్మాణం పూర్తి చేయడం.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా,
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 35.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com,
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: ఉదయం 11:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఏపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
o.	తాశీల్దారు వారి కార్యాలయములు పమిడిముక్కల మండలం, ఘంటసాల మండలం కృష్ణా జిల్లా.	
p.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
q.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు మేడూరు (గ్రామం), కూడేరు (గ్రామం), ఐనపూరు (గ్రామం), చోరగుడి (గ్రామం), కృష్ణాపురం (గ్రామం), పెనుమత్స (గ్రామం), ఐలూరు (గ్రామం), పటమటలంకపల్లి (గ్రామం), శ్రీరంగాపురం (గ్రామం), పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు అచ్చంపాలెం (గ్రామం), సూరపనేనిపాలెం (గ్రామం), శ్రీకాకుళం (గ్రామం), ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు అన్నవరం (గ్రామం), అన్నవరపులంక (గ్రామం), ఆవులవారిపాలెం (గ్రామం), కొత్తూరులంక (గ్రామం), కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు చిలుమూరులంక (గ్రామం), చిలుమూరు (గ్రామం), ఐపూరు (గ్రామం), ఐపూరులంక (గ్రామం), సుగ్గుణలంక (గ్రామం), చింతాలలంక (గ్రామం), పెదలంక (గ్రామం), గాజుల్లంక (గ్రామం), కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఒ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

(c) eenadu

రెవెన్యూ క్లినిక్‌కు 112 వినతులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఇందులో 112 అర్జీలు నమోదయ్యాయి. మండల తహసీల్దార్లు ఆయా సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ అర్జీలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి సూచించారు.

DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No: OA 1263 OF 2025
Summons Under Sub-section (4) Of Section 19 Of The Act, Read With Sub-rule (2a) Of Rule 5 Of The Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
Bank of Baroda
VS
Varikuti Vijaya Sravani

To
1. Ms. Varikuti Vijaya Sravani, D/o. Sri Varikuti Venkateshwara Rao, Aged 25 years, Occ: Student, R/o D No 3-29/73/1, 1st Line Krishna Nagar, Guntur, Andhra Pradesh-522006.
2. Sri Varikuti Venkateshwara Rao, S/o Sri Ramaiah Varikuti, Aged 46 Years, Occ: Business, R/o D No 3-29/73/1, 1st Line Krishna Nagar, Guntur, Andhra Pradesh-522006. Also at: 28-02-2023, Sai Baba Temple, Kankargutta, Guntur Andhra Pradesh-522006.

SUMMONS BY WAY OF PUBLIC PUBLICATION
WHEREAS, OA 1263 OF 2025 is listed before Hon'ble Presiding Officer/Registrar on 26-02-2026.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 42,08,457/- (Rupees Forty Two Lakhs Eight Thousand Four Hundred and Fifty Seven only) (Application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account-maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **26-02-2026 at 10:30 A.M.** Filing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date : 21-01-2026
Signature of the Officer
Authorized to issue Summons

అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 245 అర్జీలు అందాయి. కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ గంగరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి

సబ్‌ప్లాన్ నిధులు పెంచాలని వినతి

2026-27 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీలకు పెరిగిన జనాభా అనుగుణంగా బడ్జెట్‌లో సబ్‌ప్లాన్ నిధులు పెంచాలని అంబేడ్కర్ యూత్ పోస్టల్ సంఘాల వ్యవస్థాపకుడు రాజసుందర్‌బాబు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులను ఇతరులకు ఖర్చు చేసి అన్యాయం చేసిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ 42 సిఫార్సులు అమలు చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐక్య సంఘం నాయకులు నాసమ్మ, ఎం.వీరయ్య, కె.ఆనంద్, బి.రాజకుమార్, సత్యవతి ఉన్నారు.

పసుపు రైతులకు పరిహారం ఇప్పించాలని..

దుగ్గిరాల శుభమ్ మహేశ్వరి శీతల గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో బాధిత రైతులకు పరిహారం ఇప్పించాలని పీజీఆర్ఎస్‌లో రైతులు, రైతు సంఘాల నాయకులు వి.వెంకట్రామయ్య, జి.వి.సుబ్బారావు వినతిపత్రం అందించారు. గతేడాది జులైలో బీమా కింద రూ.20.54 కోట్లు రైతులకు చెల్లించారని, ఇంకా రూ.20 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. యజమాని రూ.7 కోట్లు చెల్లించేందుకు అంగీకరించినట్లు తెలిపారని, ఇంత వరకు సొమ్ము చెల్లించలేదన్నారు.


పీజీఆర్ఎస్‌కు వచ్చిన పసుపు రైతులు, రైతు సంఘం నాయకులు

నకిలీ కుల ధ్రువీకరణతో విద్యుత్తు శాఖలో ఉద్యోగం

నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో యనమదల గ్రామానికి చెందిన సీహెచ్.నవీన్ విద్యుత్తు శాఖలో ఉద్యోగం పొందాడు. తెలగ కులానికి చెందిన ఆయన మీసేవ ద్వారా ఎస్టీగా కులధ్రువీకరణ పత్రం పొంది ఉద్యోగంలో కొనసాగుతున్నాడు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. అతడిపై ఇప్పటికే పలు కేసులు నమోదవగా.. అందులో పోక్సో కేసు కూడా ఉంది. నకిలీ ధ్రువపత్రంతో ఉద్యోగం పొందిన విషయమై అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశా. - శివంగుల వెంకటేశ్వరరావు, యనమదల

అంతర్జాతీయ స్థాయికి తెలుగు నాటకం

విద్యార్థినుల కూచిపూడి నృత్యం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ రంగ్ మహోత్సవ్-అంతర్జాతీయ నాటకోత్సవాలు నాలుగో రోజైన సోమవారం వైభవంగా జరిగాయి. ఉత్సవ సభకు వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ ముత్తవరపు భార్గవ చౌదరి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలుగు నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు నాటకం అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆనందదాయకమన్నారు. భారత్ రంగ్ మహోత్సవ్ ఈ విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ గతంలో సినిమా, టీవీలకే పరిమితమైన 'నంది' అవార్డులను నాటక రంగానికి కూడా విస్తరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రితో మాట్లాడి ఎన్ఎస్‌డీ శాశ్వత కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థల కేటాయింపునకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలం నాటక రంగానికి సేవలందిస్తున్న సుబ్బరాయశర్మ, బుద్దల వెంకట్రావు, వి.పురుషోత్తం, దేవేంద్రలను సత్కరించారు. ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడుతూ ఎన్ఎస్‌డీలో మాడ్యూల్ డిగ్రీ కోర్సు ప్రారంభానికి అనుమతులు లభించాయని, రాష్ట్రంలో ఎన్ఎస్‌డీ శాశ్వత కేంద్రం ఏర్పాటుకు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఏ వెరీ సింపుల్ స్టోరీ' అనే రష్యన్ నాటకం ప్రదర్శితమైంది. దర్శకుడు అలెక్సీ ఖిశాక్ అద్భుత సృజనగా నాటకం నిలిచింది. మనుషుల స్వార్థానికి, జంతువుల నిస్వార్థ ప్రేమకు మధ్య ఉన్న సన్నని గీతను నాటకం ఆవిష్కరించింది. పలు కళాశాలల విద్యార్థులు శాస్త్రీయ, జానపద నృత్య అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

స్వచ్ఛ రథాల ప్రారంభంపై ఎంపీడీవోలకు అవగాహన నేడు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్వచ్ఛ రథాల వాహనాలను ప్రారంభించడంపై గుంటూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీడీవోలకు అవగాహన కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు ఏర్పాటు చేశారు. ఇప్పటికే స్వచ్ఛ రథం వాహనాలు నడుపుతున్న 22 మండలాల్లో ఎంపీడీవోలను మినహాయించి.. మిగిలిన 35 మండలాల అధికారులను ఆహ్వానించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ స్వచ్ఛ రథం వాహనాలను ఈనెల 21వ తేదీ లోపు ప్రారంభించాలని స్పష్టం చేయడంతో జిల్లాపరిషత్తు, జిల్లా పంచాయతీ అధికారులు.. ఎంపీడీవోలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి వారికి మార్గదర్శకం చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

వెల్కమ్‌లోని ప్రముఖ యూనివర్సిటీ నందు పనిచేయుటకు టెలికాలర్స్, PRO'S, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెంట్స్, హాస్టల్ వార్డెన్స్, కుకింగ్ మాస్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం: ₹12-30వేలు ✆ 9848061289, 9848473635

బంగారం బ్యాంకులలో / ఫైనాన్సు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 81422 92071.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th/Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. ✆ 93944 47117, 92477 45046.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గ్రేటర్ గుంటూరుకు అనుకొని లాల్‌పురంలో ఇళ్లకు అనుకూలం ఇల్లు నిర్మించుకొను అనువైన 167 గజాల స్థలం అమ్మబడును. కలదు. సం॥ 78938 61980.

JOBS

Mirchi Godown In-charge. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

LADY Staff Wanted. B.Tech / Degree Study Abroad Consultancy, Sal. upto 15k, Good Communication skills. Exp / Freshers ✆ 93819 85468.

తాడేపల్లిలో వున్న మెడికల్ డిస్ట్రిబ్యూషన్ నందు బిల్లింగ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. మంగళగిరి, తాడేపల్లి వారికి. ✆98568 83399 / 72878 83399

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కట్ చేయడానికి జంట్స్ కటింగ్ మాస్టర్ కావలెను. కాంటాక్ట్. ✆ 73370 64784.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించే ముందు తగిన రీతిలో విచారించుకోవలెను. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం. యస్.ఓ. 1533 తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా జిల్లా మైన్స్ & జియాలజీ, కృష్ణాజిల్లా వారు నార్త్‌వల్లూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 336 & 445, నార్త్‌వల్లూరు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణంలో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన, ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్ట్ కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింది పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటి నెం. M.I.G-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము	నార్త్‌వల్లూరు-2 ఇసుక రీచ్ సర్వే నెం. 336 & 445, నార్త్‌వల్లూరు గ్రామము, తోట్లవల్లూరు మండలము, కృష్ణాజిల్లా నందు గల 30.0 హెక్టార్ల విస్తీర్ణం.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించ వలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు,చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఇంటి నెం. M.I.G-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. ఫోన్ : 9100688004 ఇ-మెయిల్ : dmgomachilipatnam@gmail.com
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (By Semi Mechanized method of Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం), సమయం : సాయంత్రం 4-00 గంటలకు ప్రదేశము : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ) ప్రాంగణం, తోట్లవల్లూరు (గ్రామము & మండలము), కృష్ణాజిల్లా
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ కార్యాలయాల నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఏపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ రోడ్, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల రెడ్డి రోడ్, విజయవాడ.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
m.	తహశీల్దార్ వారి కార్యాలయం, తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దార్ వారి కార్యాలయం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
o.	గ్రామ పంచాయితీ కార్యాలయములు : తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, పాములలంక, చాగంటిపాడు, బద్రిరాజుపాలెం, పిల్లివానిలంక, తోటవల్లూరు మండలం, కృష్ణా జిల్లా	
p.	గ్రామ పంచాయితీ కార్యాలయములు : వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, గుదిబండివారిపాలెం, బొమ్మువారిపాలెం, దావులూరిపాలెం, కొల్లిపర, తూములూరు, పిడపర్రు, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533, తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేవి ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలిపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయం, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయంగా పాల్గొని, తమ అభిప్రాయములు, సూచనలు, అభ్యంతరాలు, సలహాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం : విజయవాడ
తేది: 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలను నివారించి.. యువత జీవితాలను కాపాడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని సూచించారు. మత్తుకు బానిసలైతే యువత జీవితం చిత్తు అవుతుందని, కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని, ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. విద్యా సంస్థల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు 118 మందిపై కేసులు నమోదు చేశామని, గుంటూరు నగరంలో 28 హాట్‌స్పాట్‌లు, ఉపయోగంలో లేని భవనాలు 92 గుర్తించామన్నారు. యువతకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఐసీడీఎస్ పీడీ పి.ప్రసూన, డీఆర్డీఏ పీడీ వి.విజయలక్ష్మి, డీఈవో షేక్ సలీంబాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో త్రికోటేశ్వరుని దర్శన టికెట్లు

నరసరావుపేట అర్బన్: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శనానికి టికెట్లను ఆన్‌లైన్‌లో తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు ఈవో చంద్రశేఖర్ రావు తెలిపారు. ఈనెల 10వ తేదీ మంగళవారం నుంచి టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. మండప అభిషేకాలు రూ.500, వీఐపీ దర్శనాలు రూ.300, శీఘ్ర దర్శనం రూ.200, ప్రత్యేక దర్శనం రూ.100 టికెట్లను ఆన్‌లైన్‌లో aptemples.ap.gov.in లాగిన్ అయి పొందవచ్చని తెలిపారు.

సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు

మాట్లాడుతున్న ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రాప్ పెస్ట్ డయాగ్నోసిస్, క్రాప్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్ కోర్సులను యూజీ ప్రోగ్రాంలో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయో రిసోర్సెస్ ఇంటర్నేషనల్ సంస్థ వెబినార్ సోమవారం జరిగింది. ఆ సంస్థ గ్లోబల్ లీడర్ డాక్టర్ మాళవిక చౌదరి, ప్రతినిధి డాక్టర్ మధు మంజరి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం కోసం మూక్స్ కోర్సు అనే అంశంపై వివరించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ విభాగాల డీన్లు చెరుకూరి శ్రీనివాసరావు, ఎ.మణి, పి.సాంబశివరావు, ఎ.వి.రమణ, లైబ్రేరియన్ జి.కరుణసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.సంపత్ కుమార్, శాస్త్రవేత్తలు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం. యస్.ఓ. 1533 తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ, కృష్ణాజిల్లా వారు రొయ్యూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 270/2, 314, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణంలో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన, ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్ట్ కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింది పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటి నెం. యం.ఐ.జి-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి.న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము	రొయ్యూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 270/2, 314, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించ వలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఇంటి నెం. యం.ఐ.జి.-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. సెల్ : 9100688004, ఇ-మెయిల్ : dmgomachilipatnam@gmail.com
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు / 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (By Semi Mechanized method of Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం), సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రదేశము : గ్రామ సచివాలయం కార్యాలయం ఆవరణ యందు, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు APPCB వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఏపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ రోడ్, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల రెడ్డి రోడ్, విజయవాడ.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణాజిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రాంతీయ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, గుంటూరు.	
m.	తహశీల్దార్ కార్యాలయములు, పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు, కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దార్ కార్యాలయములు, కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా.	
o.	గ్రామ పంచాయితీ కార్యాలయాలు : చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం. రొయ్యూరు (గ్రామము), వల్లూరుపాలెం (గ్రామము), బొద్దుపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.	
p.	గ్రామ పంచాయితీ కార్యాలయాలు : మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం. గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533, తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేవి ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలిపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయం, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయంగా పాల్గొని, తమ అభిప్రాయములు, సూచనలు, అభ్యంతరాలు, సలహాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం : విజయవాడ
తేది: 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	94,459
అమ్మకాలు:	90,847
నిల్వలు:	18,299

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-22,500
273	14,000-22,000
341	14,000-25,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,000-27,000
ఆర్మూర్	13,000-18,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-21,500
నెంబర్5	13,000-21,000
341	14,000-24,000
సూపర్10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,000
బాడిగ	14,000-24,500
దేవనూరు డీలక్స్	15,000-25,000
తాలు	7,200-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

బిల్లులు అప్‌లోడ్ అయ్యేలా చూడాలని వినతి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంస్థ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్తు జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు తాడేపల్లిలోని పంచాయతీరాజ్ శాఖ అదనపు కమిషనర్ ఎం.సుధాకర్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందించారు. పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించి మెజర్‌మెంట్ బుక్ పూర్తయినా, స్థానిక నాయకుల జోక్యంతో అనేక చోట్ల బిల్లులను అప్‌లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. తక్షణం అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి బిల్లులు అప్‌లోడ్ అయ్యేలా చూడాలని కోరారు.

అదనపు కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న పాపారావు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

21 నుంచి విజయకీలాద్రిపై విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో చినజీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ నెల 21 నుంచి 26 వరకు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు సోమవారం తెలిపారు. లక్ష్మీనృసింహ స్వామి, భూనీళాసమేత వైకుంఠనాథ పెరుమాళ్ల, లక్ష్మీహయగ్రీవ స్వామి, యోగాంజనేయస్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:31-01-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.1,67,75,972.77 పై (అక్షరాల ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.26-02-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ అస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : శ్రీ దేవి ఇండస్ట్రీస్ (ఋణగ్రహీత), సర్వే నెం.258-ఇ, గండవరం పంచాయితీ ఏరియా, గొడవర్రు గ్రామం, గాయత్రి అమ్మవారు గుడికి ఎదురుగా, గుండవరం పోవు రోడ్డుకు దగ్గరగా, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా - 522212. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ తెల్ల గాంధీ (ప్రొప్రయిటర్ & తనఖాదారు), తండ్రి : తెల్ల వీర రాఘవయ్య, శాశ్వత చిరునామా: ఇంటి నెం.5-92-30/4, జయశ్రీ నిలయం, దేవపురం, బ్రాడీపేట 4వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. నివాస చిరునామా: డోర్ నెం.4-24-11/ఎ, 8వ లైన్, ముత్యాలరెడ్డి నగర్, గుంటూరు సిటీ, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522007.

NPA తేది. 31.03.2025 — డిమాండ్ నోటీసు తేది : 22.05.2025
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.1,54,81,467.67/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.
స్వాధీనత నోటీసు తేది: 26.08.2025, — స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 27.08.2025
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.1,54,81,467.67/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: గుంటూరు జిల్లా, చేబ్రోలు సబ్ డిస్ట్రిక్ట్, గుండవరం ఏరియా, గొడవర్రు గ్రామం, సర్వే నెం. 258ఇ లోని ఎ.1.80 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 2117.5 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 119.19 చ॥గ॥లు విస్తీర్ణం గుండవరం పంచాయితీకు బహుమతిగా ఇచ్చిన తదుపరి మిగిలిన విస్తీర్ణం 1998.31 చ॥గ॥లు (ఎసిసి షెడ్)తో కలిపి విస్తీర్ణంలో "శ్రీ దేవి ఇండస్ట్రీస్" నందు 8559.13 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, సమీప డోర్ నెం.3-598తో, గాయత్రి అమ్మవారు గుడి అనగా గాయత్రి శక్తిపీఠమునకు ఎదురుగా గల యావత్తు ఆస్తి శ్రీ తెల్ల గాంధీ (ప్రొప్రయిటర్), తండ్రి : టి. వీర రాఘవయ్య గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : సర్కారు డొంక, దక్షిణం: సర్కారు డొంక, పడమర : జంపాని భాస్కరరావు గారికి చెందిన అస్తి, ఉత్తరం : వెలగ ప్రకాశరావు గారికి చెందిన అస్తి. ఈ నాలుగు హద్దులలోని విస్తీర్ణం 1998.31 చ॥గ॥లు లేదా 1670.78 చ॥మీ॥ల స్థలం అందు గల ఎసిసి షెడ్.

రిజర్వుధర: రూ.1,77,24,000/- ధరావత్తు ధర : రూ.17,72,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టిడిఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.26-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లింపువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 26-02-2026, మధ్యాహ్నం 01.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బిడ్ పెంపుదల : పైన తెలుపబడినది — బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.10-02-2026 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:10-02-2026 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.26-02-2026, మ॥ 01.00 గం॥ వరకు
* (ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in/e-Auctions.aspx మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178 & E-Mail : iob1178@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET), రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet @psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 09-02-2026, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు 28వ వార్డులో సిమెంటు రహదారి నిర్మించలేదు. రాకపోకలు నిర్వహించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. - **షేక్ రియాజ్, 28వ వార్డు** ✔ రహదారి నిర్మాణ పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు 2వ వార్డులో చెత్త పేరుకుపోయింది. - **కె.నాగలక్ష్మి, 2వ వార్డు** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - **పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

స్పందన: పట్టణ పరిధిలోని నిడుబ్రోలు ప్రధాన మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు. ★ ముబారక్‌నగర్‌లో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు. సమస్యను పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

? తెనాలి పట్టణ నందులపేట లెనిన్ రోడ్డులో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. - **జగన్‌మోహన్, నందులపేట** ✔ మరమ్మతులు చేయిస్తాం. - **మున్సిపల్ కమిషనర్, రామఅప్పలనాయుడు** ? తెనాలి పట్టణంలోని చెంచుపేట, ప్రధాన వంతెన వద్ద వాహనాలు అతి వేగంగా వస్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయించగలరు. - **రాము, చెంచుపేట** ✔ అనుబంధ విభాగాల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. - **కమిషనర్ రామ అప్పలనాయుడు** ? తెనాలి పట్టణ ఆర్ఆర్‌నగర్ రెండో లైనులో భూగర్భంలోని పైపులు పగిలి తాగునీరు వృథా అవుతోంది. - **నరేంద్ర, ఆర్ఆర్‌నగర్** ✔ మరమ్మతులు చేయిస్తాం - **కమిషనర్ రామఅప్పలనాయుడు** ? కొల్లిపర మండలం వల్లభాపురంలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **స్థానికులు** ✔ సమస్యను పరిష్కరిస్తాం. - **విజయలక్ష్మి, ఎంపీడీవో, కొల్లిపర**

స్పందన: తెనాలి పట్టణ బోసురోడ్డులో ఇసుక గుట్ట వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఈ నెల 6న 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. దీనిపై వారు స్పందించి సిబ్బందితో తీయించారు.

★ తెనాలి పట్టణ గాంధీనగర్ పాలాద్రి కాలువ వద్ద వ్యర్థాల గుట్టల సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా ఈ నెల 8న మున్సిపల్ అధికారులకు తెలియజేయగా వాటిని తరలించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

13న మంగళగిరిలో ఉద్యోగ మేళా

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేశ్ సంకల్పించారు. ఈ మేరకు మంగళగిరిలో ఈ నెల 13వ తేదీ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంకల్పించారు. పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే మెగా జాబ్‌మేళాలో 15 కంపెనీలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. ఆయా కంపెనీల్లో దాదాపుగా 590 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వనున్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ వంటి అర్హత ఉన్న 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగులు హాజరుకావచ్చు. ఆధార్, విద్యా ధ్రువీకరణ, ఫొటోలు, బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని నిర్వాహకులు ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 50 వేల వరకు వేతనం లభించనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరగనున్నాయి. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 'నైపుణ్యం' పోర్టల్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రత్యక్షంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం : 6,800
అత్యల్పం : 5,200
సగటు : 6,400

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

నిధులు మళ్లించారని ఫిర్యాదు

కొల్లిపర, న్యూస్‌టుడే : పల్లె పండగ పనులు పక్కదారి పడుతున్నాయి. దళితవాడల్లో ప్రారంభించిన పనులను కొందరు పొరుగు ప్రాంతాలకు మళ్లించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పల్లె పండగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దీంతో చెముడుబాడులోని స్థానిక నేతలు పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని స్థానికులకు భరోసా కల్పించారు. ఆయా వివరాలను భవన్ యాప్‌లో(జీపీఎస్) నమోదు చేశారు. కానీ కార్యక్రమం ఆర్భాటానికే పరిమితమైంది. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. సంబంధిత నిధులను చెముడుబాడు పాలెంలో వినియోగించారు. పనులు ప్రారంభంలో చేసిన జీపీఎస్ ఎంపిక ఒక చోట, నిర్మాణ పనులు మరో చోటని క్షేత్ర స్థాయి సిబ్బంది గుర్తించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి నేడు గ్రామంలో విమర్శలకు తావిచ్చింది. మండల పరిధిలోని మున్నంగి, కొల్లిపర, వల్లభాపురంలో జరిగిన పనుల తీరులోనూ ఇదే తంతు నడిచిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకే వర్కు ఐడీతో నాలుగు ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. దళితవాడలో పనులు ప్రారంభోత్సవం చేసి సంబంధిత నిధులు పొరుగు ప్రాంతాలకు మళ్లించడంపై మాజీ ఎంపీటీసీ సభ్యుడు సిద్దెల రత్నబాబు ఎంపీడీవో విజయలక్ష్మికి సంబంధిత చిత్రాలతో సోమవారం ఫిర్యాదు చేశారు.

వసతులు కల్పించాలని వీరు.. స్థలాలు చూపాలని వారు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

వైకాపా హయాంలో తెనాలి మండల పరిధిలో సేకరించిన భూమిలో పట్టణ, గ్రామాల్లోని పేదలకు పట్టాలు ఇచ్చి ఆరేళ్లు అయ్యింది. లేఔట్లు వేసి వీరిలో సగం మందికి స్థలాలు చూపగా, మరో సగం మందికి చూపలేదు. అప్పటి నుంచి సొంతంగా గృహాలు నిర్మించుకోవడానికి వసతులు కల్పించాలని ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు, ఇళ్ల స్థలాలు చూపాలని పట్టాదారులు ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

ఎన్ని నెలలైనా అంతే..

గత ప్రభుత్వం పట్టణ పేదల కోసం పెదరావూరు, నేలపాడు, జగ్గడిగుంటపాలెం పరిధిలోని

వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు

వ్యవసాయ భూములను సేకరించింది. వీటిలో 20 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసింది. తొలి విడతలో 10 వేల మందికి గృహాలు మంజూరు చేసి, వీరు నిర్మించుకున్నాక మిగిలిన వారికి మంజూరు చేయనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్ని నెలలైనా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టని 1,500 మందికి మంజూరైన గృహాలను రద్దు చేసింది. మిగిలిన 8,500 మంది లబ్ధిదారులు ఆప్షన్ త్రీ 7 వేల మంది నిర్మాణ పనులు చేపట్టగా ఇప్పటికి వెయ్యి పూర్తి అయ్యాయి. మిగిలిన ఆప్షన్ 1, 2లోని 6 వేల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. కాగా మిగిలిన పది వేల మంది ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు ఇంత వరకు స్థలాలు చూపలేదు. దీనిపై లబ్ధిదారులు స్థానిక మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి సమస్యను వివరించగా గత ప్రభుత్వం మిమ్మల్ని మోసం చేసిందని చెప్పారు. త్వరలో కూటమి సర్కారు ఆ లేఔట్లలో మౌలిక వసతులు కల్పించనున్నట్లు, స్థలాలు చూపనున్నట్లు ఆయన తెలిపారు.

లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం సులభతరం

పొన్నూరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను సులభంగా పరిష్కరించుకునే వెసులుబాటు ఉందని పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి పేర్కొన్నారు. సోమవారం పట్టణ సాంబశివనగర్‌లోని సివిల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. కేసుల పరిష్కారం ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీసాహెబ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి రుక్మిణి

వెంకట నాగేశ్వరరావు ప్రస్థానం స్ఫూర్తిదాయకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : అడపాల ఓంకార వెంకట నాగేశ్వరరావు ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని డీఎస్పీ జనార్దనరావు పేర్కొన్నారు. గ్రూప్- 1 విజేతగా నిలిచి డీఎస్పీగా ఎంపికైన తెనాలికి చెందిన ఓంకారను సోమవారం తెనాలి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. సచివాలయంలో ఉద్యోగం చేస్తూనే గ్రూప్- 1 పరీక్షలకు సిద్ధమవుతూ మూడుసార్లు ముందడుగు పడక పోయినా నిరుత్సాహ పడకుండా నాలుగోసారి పరీక్షలు రాసి లక్ష్యాన్ని సాధించిన తీరు ప్రశంసనీయమన్నారు. అతని వెన్నంటే నిలిచి ప్రోత్సహించిన సతీమణి గాయత్రి, కూరగాయల వ్యాపారిగా ఉండి కుమారుడి విజయానికి బాటలు వేసిన తండ్రి కోటేశ్వరరావులను సన్మానించారు. సీఐలు మల్లికార్జునరావు, రాముల నాయక్, సాంబశివరావు, నాయబ్ రసూల్, ఎస్సై ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకట నాగేశ్వరరావు దంపతులను, తండ్రిని సత్కరిస్తున్న డీఎస్పీ, సీఐలు

కొల్లిపర, న్యూస్‌టుడే : పంచాయతీ కార్యదర్శి నుంచి గ్రూప్- 1లో డీఎస్పీగా 'సేవలందిస్తున్న' వెంకట నాగేశ్వరరావు దంపతులకు ఆత్కూరు గ్రామస్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. సోమవారం శాలువాలు కప్పి సత్కరించారు. కార్యదర్శిగా అందించిన సేవలను కొనియాడారు. జనసేన మండల అధ్యక్షుడు వెంకయ్య నాయుడు, నర్సయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని వినతి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : మున్సిపల్ పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులకు కొనసాగుతున్న ఆప్కాస్ పద్ధతిని రద్దు చేసి ఒప్పంద విధానాన్ని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు సీఐటీయూ నాయకుడు ఎస్‌కే హుస్సేన్ వలి ఆరోపించారు. సోమవారం మున్సిపల్ కార్మికుల హాజరు కార్యాలయం వద్ద సార్వత్రిక సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ నెల 12న నిర్వహించనున్న సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

కొల్లిపర, న్యూస్‌టుడే : దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు శివనాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. నాయకులు జయప్రద, నిర్మలజ్యోతి, సంతోష కుమారి, లావణ్య, రమేష్ పాల్గొన్నారు.

తెనాలి: మాట్లాడుతున్న హుస్సేన్ వలి

కొల్లిపర: ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

తల్లికి తెలియకుండా ఆన్‌లైన్‌లో పేరు మార్పు

చేబ్రోలు, న్యూస్‌టుడే: తన పొలాన్ని తనకు తెలియకుండా ఆన్‌లైన్‌లో పేరు మార్పు చేయించుకున్నాడని కుమారుడిపై తల్లి ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసింది. సుద్దపల్లికి చెందిన మంగమ్మ భర్త పేరయ్య నాలుగు సంవత్సరాల కిందట మృతి చెందారు. భర్త పేరుపై ఉన్న 83 సెంట్ల పొలాన్ని కుమారుడు, రెండవ కుమార్తెకు, తనపై సమ భాగాలు చేయాలనుకుంది మంగమ్మ. పొలం ఇవ్వడం ఇష్టం లేని కుమారుడు బాబాయి శ్రీనివాసరావు, వీఆర్వో కలిసి నాటకీయంగా కుటుంబ మెంబర్ ధ్రువపత్రం తీసుకోవాలని నమ్మించి అందరి వేలిముద్రలు తీసుకుని ఆన్‌లైన్‌లో పొలం పేరు మార్చుకున్నాడని మంగమ్మ తెలిపారు. దీంతో కుమారుడైన నాగరాజును నిలదీయగా.. దాడి చేసి ఇంట్లో నుంచి బయటకు పంపించాడని.. తన బంగారం కూడా మాయం చేశాడని వాపోయింది. పది రోజుల పాటు తన చెల్లి ఇంటి వద్ద ఉన్న ఆమె సోమవారం కుమార్తెల సహకారంతో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

తహసీల్దారుకు ఫిర్యాదు చేసేందుకు కుమార్తెలతో వచ్చిన మంగమ్మ

సమస్యలపై అర్జీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 13 అర్జీలు వచ్చాయి. భూ సంబంధ, ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత అంశాల అర్జీలతో వచ్చిన వారితో ఏవో శ్రీధర్‌బాబు మాట్లాడారు. తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే తదితర అంశాలపై వచ్చిన అయిదు అర్జీలను ఎంపీడీవో దీప్తి స్వీకరించారు.

దరఖాస్తు స్వీకరిస్తున్న ఏవో శ్రీధర్ బాబు

అంతర్జాతీయ సదస్సులో ఏఎన్‌యూ విద్యార్థులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫారెస్ట్రీ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు మనోజ్‌రెడ్డి, తన్నీరు శ్రీనివాస్ నిర్వహించిన ట్రీస్ప్రో 2026, మొదటి సౌత్ ఏషియన్ ఆగ్రోఫారెస్ట్ అండ్ ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్‌లో పాల్గొన్నారు. వ్యవసాయ అటవీ విస్తీర్ణంలో సామర్థ్య నిర్మాణం, విస్తరణ, నూతన ఆవిష్కరణలు, అటవీ ధ్రువీకరణ, చిన్నకారు రైతులకు సుస్థిర విలువ తదితర అంశాలపై చర్చించినట్లు అధ్యాపకులు మనోజ్ రెడ్డి తెలిపారు. అటవీ రంగంలో పరిశోధన అంతరాలు, నూతన ఆవిష్కరణలు, అవకాశాలపై చర్చలు నిర్వహించారని చెప్పారు. సదస్సులో పాల్గొనేందుకు తమకు అవకాశం కల్పించిన ఏఎన్‌యూ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విధుల నుంచి తొలగిస్తారు.. అంతే కదా..!

న్యూస్‌టుడే, పొన్నూరు

వైకాపా పాలనలో పేద మహిళలకు చెందాల్సిన రుణాలను ఆ పార్టీ నాయకులు, మెప్మా అధికారులు, ఆర్పీలు కలిసి పంచుకున్నారు. గతేడాది డిసెంబరు 6న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మెప్మా ఉన్నతాధికారులతో అక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండు నెలల గడువు లోపు బినామీ పేరుతో తీసుకున్న రుణాలను చెల్లించాలని మెప్మా పీడీ విజయలక్ష్మి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆ గడువు నేటితో ముగుస్తుంది. ఇప్పటి వరకు ఎక్కువ భాగాన్ని ఆర్పీలు జమ చేయలేదని మెప్మా అధికారులు వెల్లడించారు.

రుణాలను స్వాహా చేసిన వారి తీరిది
నేటితో ముగియనున్న జమ గడువు

నోటీసులు ఇవ్వరా..?: సొమ్ము స్వాహా చేశాం.. ఏం చేస్తారు.. విధుల నుంచి తొలగిస్తారు, అంతే కదా? ఇంకా ఏం చేస్తారు.. గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఏం చేశారని కొంత మంది ఆర్పీలు మాట్లాడుతున్నారు. బ్యాంకు, కోర్టు నుంచి నోటీసులు రావడంతో కొందరు ఆందోళన చెందుతున్నారు. లక్షలాది రూపాయిలు స్వాహా చేసిన వైకాపా మహిళ నేత బ్యాంకులో తీసుకున్న రుణాలకు తనకు ఎటువంటి సంబంధం లేదని, తన పేరు చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పొదుపు సంఘ సభ్యులను హెచ్చరిస్తున్నట్లు సమాచారం. కోట్లు స్వాహా చేసే ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన అప్పటి మెప్మా అధికారులకు ఒక్క నోటీసు కూడా ఇవ్వకపోవడంతో ఉన్నతాధికారులు నుంచి వారికి అండ దండలు ఉన్నాయనే విమర్శలు వెలువడుతున్నాయి.

ఉన్నతాధికారులకు నివేదిక...: దీనిపై మెప్మా విభాగం సిటీ మిషన్ మేనేజర్ సజ్జా వెంకటశివనాగేశ్వరమ్మను న్యూస్‌టుడే వివరణ కోరగా.. రెండు నెలలు గడువు నేటితో ముగిస్తుందని, రుణాలు జమ చేయని వారిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు.

పొంచి ఉన్న ఆపద..

పట్టణ పరిధిలోని క్యాబిన్‌పేటలో నిర్మించిన కల్వర్టు ప్రమాదకరంగా మారింది. దీనికి ఇరువైపులా రక్షణ గోడలు విరిగిపోయాయి. వాహనాలు ఎదురుగా వచ్చిన సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

కర్రలే ప్రమాద హెచ్చరికలు

తెనాలి జిల్లా ఆసుపత్రిలో ఓపీ కేంద్రానికి వెళ్లే కూడలిలోని పేవర్స్ కుంగి గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. వీటికి మరమ్మతులు చేయించాల్సిన అధికారులు చుట్టూ కర్రలు కట్టి సరిపుచ్చారు. దీంతో రోగులు, సహాయకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

నేటి నుంచి సీతారామ గాన సభ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : పట్టణ బోసు రోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం నుంచి శ్రీసీతారామ గాన సభను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు సభ అధ్యక్ష, కార్యదర్శులు పిరాట్ల రమణి, దుర్భా హరిబాబు శాస్త్రి, ఉపాధ్యక్షుడు దుర్భా కౌండిన్య సాయి, సహాయ కార్యదర్శి కె.వి.రామకృష్ణ, కోశాధికారి పరుచూరి సుబ్బారావు, సభ్యురాలు చింతలపాటి మంజుల సోమవారం తెనాలిలో వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న సభ అధ్యక్ష, కార్యదర్శులు

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

కొల్లిపర, న్యూస్‌టుడే : పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని డాక్టరు గంటా నేహ అన్నారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. పీహెచ్ఎన్ సుమతి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు నేహా

కార్యక్రమంలో కొత్త సుబ్రహ్మణ్యం తదితరులు

లక్ష్మీనిత్య కల్యాణికి కళావతి పురస్కారం ప్రదానం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : జ్యోతి, రేరాణి, కినిమా పత్రికలు, కళాజ్యోతి ముద్రణాలయాన్ని ఆలపాటి రవీంద్రనాథ్ నడిపినట్లు వక్తలు గుర్తు చేశారు. పట్టణ శాఖ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన రవీంద్రనాథ్, కళావతి సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం ఆలపాటి కళావతి పురస్కారాన్ని సంఘ సేవకురాలు కూరపాటి లక్ష్మీనిత్య కల్యాణికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఠం అధ్యక్షుడు అయినాల మల్లేశ్వరరావు, పీఠం శాశ్వత సభ్యుడు పావులూరి శ్రీనివాసరావు, విశ్రాంత హెచ్ఎం. ఇ.ఎల్.వి. అప్పారావు, పూర్ణచంద్రరావు, లావణ్య సుధ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : డీఎస్సీ, టెట్, కానిస్టేబుల్, ఎస్సై తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ బేగ్ తెలిపారు. సోమవారం తెనాలిలోని తన కార్యాలయంలో స్థానిక మత పెద్దలతో కలిసి ప్రచార గోడప్రతులు ఆవిష్కరించారు. అనంతరం జామియా మసీదు ఇమామ్, మౌజన్‌లకు వేతనాల చెక్కులు అందించారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఇస్మాయిల్ బేగ్, మత పెద్దలు

బీటీ రోడ్డు నిర్మాణ పనులు పునరుద్ధరించండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : కాలనీలో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులు పునరుద్ధరించాలని, సామాజిక భవనానికి మరమ్మతులు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడును కోరినట్లు అమరావతి కాలనీ గృహ యజమానుల సంక్షేమ సంఘం నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందించి త్వరలో ఆయా పనులు చేయిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు.

కొత్త సినిమాల పేర్ల నమోదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : నూతన చిత్రాల టైటిల్ రిజిస్ట్రేషన్‌ను తెనాలిలోనే చేసుకోవచ్చని, సీమాంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా అనుమతి వచ్చిందని మా ఏపీ వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. తెనాలి మండలం పెదరావూరు స్టూడియోలో ఆయన సోమవారం మాట్లాడారు.

22న శాలివాహన వధూవరుల పరిచయ వేదిక

తెనాలి(కొత్తపేట): శాలివాహన సంఘం తెనాలి వారి ఆధ్వర్యంలో శాలివాహన వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 22న ఎన్జీవో కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు సంఘం తెనాలి శాఖ గౌరవ అధ్యక్షుడు పసుపులేటి త్రిమూర్తి తెలిపారు. ఆయన సోమవారం తెనాలిలో మాట్లాడారు. ఆసక్తి గల వారు నమోదు చేసుకునేందుకు 72044 95747 నంబరును సంప్రదించాలని కోరారు.

చోటు చూపించండి.. సమస్య తీర్చండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

పట్టణ పరిధిలోని క్రైస్తవ శ్మశాన వాటికల్లో సమస్యలు వేధిస్తున్నాయి. వీటి నిర్వహణ కుంటు పడింది. సుమారు దశాబ్దంపై నుంచి మృతదేహాల ఖననానికి స్థలం కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటికి పరిష్కారం చూపాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను కలసి పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఫలితం లేకపోయింది.

కాలయాపన చేస్తూ..

ఐతానగర్ క్రైస్తవ శ్మశాన వాటిక పరిధిలోని ఎస్సీ కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు అదే వాటికలోని పాత సమాధులను తవ్వి

ఐతానగర్‌లో ఖాళీ లేని క్రైస్తవ శ్మశాన వాటిక

ఖననం చేస్తున్నారు. ఈ సందర్భంగా బయటపడిన ఎముకలను చూసి పలువురు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రత్యామ్నాయ స్థలం చూపక కాలయాపన చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా రూ.1.64 లక్షల్లో ఎస్సీలు 24 వేలు కాగా ఎస్టీలు ఏడు వేలు మంది ఉన్నారు. పట్టణంలోని ఐతానగర్, చినరావూరు తదితర చోట్ల క్రైస్తవ శ్మశాన వాటికలు ఉన్నాయి. గతంలో మృతదేహాలు ఖననం చేసేందుకు ఇచ్చిన స్థలాలు సమాధులతో నిండి పోవడంతో కొత్త స్థలం కావాలని జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లారు మున్సిపల్ అధికారులు. భూసేకరణ జరిపి శ్మశాన స్థలాన్ని అందించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. ఇది అమలుకు నోచుకుంటే మృతదేహాల ఖననానికి ఎస్సీలు పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. వైకాపా ప్రభుత్వం వేసిన లేఔట్లలో కొందరు ఇళ్లు నిర్మించుకోగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. వీటిలో శ్మశాన వాటికల ఊసే లేదు. దీనిపై మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడును సంప్రదించగా ఇప్పటికే ఈ సమస్యను గత కమిషనర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

క్రైమ్ కార్నర్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెదకాకాని: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై మిరాజ్ కథనం ప్రకారం.. కాజ గ్రామానికి చెందిన మండెపూడి వీరాస్వామి(58) ఏఎన్‌యూలో టైమ్ స్కేల్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. జనవరి 13న కంతేరు అడ్డరోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన అతన్ని స్థానికులు చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఆయన మృతి చెందారు. అతని భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాపారవేత్తకు నివాళి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి ఆటోనగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జనసేన నాయకుడు భావన రామచంద్రరావు(56) గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన జనసేన పట్టణ అధ్యక్షుడిగా గతంలో పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.



రామచంద్రరావు (పాత చిత్రం)

విద్యార్థుల మధ్య ఘర్షణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థుల ఘర్షణతో పోలీసులు రంగంలో ప్రవేశం చేశారు. పదిలో వెనుకబడిన విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో పరీక్షలకు సన్నద్ధం చేయడానికి విద్యా శాఖ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో స్థానిక పాఠశాలల్లోని బాలురకు చెంచుపేటలోని కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాల కేంద్రంగా నిర్ణయించారు. దీంతో సోమవారం పలు పాఠశాలల విద్యార్థులు ఇక్కడకు వచ్చారు. వారిలో పెదరావూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఇక్కడి విద్యార్థులకు క్రికెట్ ఆడుకునే విషయంలో వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసి కొట్టుకున్నారు. ఈ గొడవలో కొందరు బయటి వారు కూడా ప్రవేశించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులను పిలిపించారు. బయటి వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : తెనాలి మండలం గుడివాడకు చెందిన నాగరాజు సోమవారం పని నిమిత్తం తన గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై గుంటూరు వెళ్తున్నారు. మార్గం మధ్యలో ఖాజీపేట మలుపు వద్ద ఎదురుగా ఊకతో వస్తున్న లారీ పక్క భాగం తగిలి విసురుగా రోడ్డు వెంబడి ఉన్న నివాస గృహ గట్టుపై పడ్డారు. గట్టుకు తల తగలడంతో తీవ్ర గాయమైంది. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైకాపా ఎంపీటీసీ సభ్యుడిపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : బార్‌లో జరిగిన ఘర్షణపై తెనాలి త్రీటౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. చుండూరు మండలం మండూరుకు చెందిన వెంకటేశ్వరరావు ఆదివారం మధ్యాహ్నం పట్టణ నందులపేటలో ఒక కార్యక్రమంలో భోజనాలకు హాజరైనప్పుడు అక్కడ వైకాపా ఎంపీటీసీ మైలా భానుతో వాగ్వాదం జరగ్గా అక్కడి వారు సర్ది చెప్పారు. అటుపై వెంకటేశ్వరరావు మరి కొందరితో కలిసి అదే రోజు రాత్రి మైలా భాను నిర్వహణలోని బార్‌కు వెళ్లి అక్కడ మద్యం తాగి, మధ్యాహ్నం జరిగిన ఘటనపై భానుతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో భాను, అక్కడి సిబ్బంది తమను కొట్టారని వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరు సీసాలతో దాడి, బాధితుల వద్ద కొన్ని వస్తువులు లాక్కున్నారు అన్న ప్రచారం కూడా జరిగింది. అదేమి లేదని తమ దర్యాప్తులో తేలిందని పోలీసులు వివరించారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మసీదు అభివృద్ధికి ఆర్థిక సాయం

నిర్వాహకులకు నగదును అందజేస్తున్న కిరణ్‌చంద్

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో పెదవడ్లపూడి గ్రామ రైలుపేట సమీపంలో నిర్మాణంలో ఉన్న మక్కా మసీదుకు మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సోమవారం రూ.60,000 ఆర్థిక సాయం అందించారు. మసీదు కమిటీ పెద్దలకు ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాదల రమేష్‌బాబు, అన్నె చంద్రశేఖర్, జవ్వాది అంకినీడు, ఎండి కరిముల్లా, షేక్.జాన్‌సైదా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: వేములూరిపాడు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు ఇద్ద జ్యోతిర్మయి, భీమనాధుని అనుశ్రీ, ఆదివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యంగ్ సైంటిస్ట్ అవార్డు అందుకున్నట్లు హెచ్‌ఎం ఎల్. సాంబయ్య సోమవారం తెలిపారు. వీరి తయారు చేసిన ప్రాజెక్టు ఈ నెల 16న పుణెలో జరిగే జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైనట్లు చెప్పారు. బాలికలు, గైడ్ టీచర్ పీఎస్ రామాంజనేయులును కేడీపీపీ స్కూల్ సెక్రటరీ దేవానంద్ రెడ్డి సన్మానించారు.

పురస్కారం స్వీకరిస్తున్న జ్యోతిర్మయి, అనుశ్రీ, గైడ్ టీచర్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 85564 తాడికొండ: 97053 99233

స్పందన: మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: బేతపూడి గ్రామ ట్యాంక్ సెంటర్‌లో డ్రైనేజీ స్తంభించింది. 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ ఇందు దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందించి ఆ ప్రాంతాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు. ✤ కురగల్లు గ్రామ ఎస్సీ ఏరియా సమీపంలో డ్రైనేజ్ పూడిపోయి దుర్వాసన వస్తోందని ప్రయాణికులు పంచాయతీ అభివృద్ధి అధికారి దూళిపాళ్ల శేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు.

సాంకేతిక ఉషస్సు.. సమాజానికి శ్రేయస్సు

✤ వినూత్న సైన్స్ ప్రాజెక్టులతో విద్యార్థుల ప్రతిభ

తాడికొండ, న్యూస్‌టుడే

సృజనకు సాంకేతికత తోడైతే నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు చేయవచ్చని నిరూపిస్తున్నారు చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు. ఏఐ, రోబోటిక్స్ సాయంతో వారు రూపొందించిన ప్రొటోటైప్ ప్రాజెక్టులు మన్ననలు అందుకుంటున్నాయి.

స్కిల్ గ్యాప్ అనాలిసిస్ ప్లాట్‌ఫాం

సామాన్యుడికి రక్షణ కవచం..

కళాశాలకు చెందిన కొండసాని ప్రణీత్ కుమార్ సమాజానికి ఉపయోగపడే మూడు వినూత్న ప్రాజెక్టులను రూపొందించాడు. ✤ 'సైబర్ ఫ్రాడ్ ప్రివెన్షన్ అండ్ లైన్ సిస్టం' అప్లికేషన్‌ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకుంటే అనుమానాస్పద నంబర్ల నుంచి ఫోన్‌లు వస్తే అప్రమత్తం చేస్తుంది. ఒకవేళ సైబర్ నేరగాళ్ల నుంచి ఆ కాల్ వస్తే.. నేరుగా పోలీసులకు సమాచారం వెళ్లేలా ఆప్షన్ ఉంటుంది. తద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది. ✤ 'క్విక్ సాస్' అప్లికేషన్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో కేవలం ఒక క్లిక్‌తోనే సాయం పొందవచ్చు. పోలీస్, ట్రాఫిక్, అంబులెన్స్, ట్యాక్సీ రైడర్లు, ఆసుపత్రి, వాలంటీర్లకు సమాచారం వెళ్తే. లైవ్ లొకేషన్ ద్వారా బాధితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుంటారు. ✤ 'స్కిల్ గ్యాప్ ఎనాలసిస్ ప్లాట్‌ఫాం' ఏఐ ఆధారంగా పనిచేసే యాప్. నిరుద్యోగ యువతలోని నైపుణ్యాల ఆధారంగా లోపాలను గుర్తించి.. ఉద్యోగ అవకాశాలు పొందేందుకు కావాల్సిన అదనపు నైపుణ్యాలను సూచిస్తుంది. పలురకాల కోర్సులను వివరిస్తుంది.

విద్యార్థులకు దిక్సూచి..

సీఎస్ఈ డేటా సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థి చిన్నం శివాజీ ఏఐ టెక్నాలజీతో పనిచేసే 'న్యాయవాద్,' 'బుజ్జి ఆరోగ్య సంరక్షణ' అనే రెండు యాప్‌లకు రూపకల్పన చేశాడు. 'న్యాయవాద్' ద్వారా చట్ట సంబంధిత అంశాలు, తీర్పులు, హక్కులు తదితర వివరాలను సామాన్యులకు అర్థమయ్యేలా తెలుసుకోవచ్చు. 'బుజ్జి ఆరోగ్య సంరక్షణ' యాప్‌లో ఆరోగ్య సమస్యల ఆధారంగా ఆహారంలో, జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులను తెలుసుకోవచ్చు. సంబంధిత విభాగ వైద్యనిపుణులను సంప్రదించే అవకాశం కూడా ఉంటుంది.



డిజిటల్ న్యాయవాద్

ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టేలా..

సీఎస్ఈ మూడో సంవత్సరం చదువుతున్న నీలం నందకిషోర్ 'అటానమస్ డిజాస్టర్ రెస్పాన్స్ సిస్టం'ను అభివృద్ధి చేశాడు. వరదలు, భూకంపం, అగ్నిప్రమాదాలు, తుపాన్లు వంటి విపత్కర పరిస్థితులను ముందుగానే అంచనా వేస్తుంది. ఇది ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండా పనిచేస్తుంది. ఉపగ్రహ ఆధారిత జీపీఎస్‌ను ఉపయోగించి ప్రమాదాల్లో చిక్కుకున్న వారి లొకేషన్‌ను స్థానిక రెస్క్యూ టీంలకు చేరవేస్తుంది. దీని ద్వారా వారికి సాయం అందుతుంది.



అటానమస్ డిజాస్టర్ రెస్పాన్స్ సిస్టం

13న మంగళగిరిలో ఉద్యోగ మేళా

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేశ్ సంకల్పించారు. ఈ మేరకు మంగళగిరిలో ఈ నెల 13వ తేదీ మెగా జాబ్‌మేళా నిర్వహణకు సంకల్పించారు. పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే మెగా జాబ్ మేళాలో 15 కంపెనీలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. ఆయా కంపెనీల్లో దాదాపుగా 590 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ వంటి అర్హతలున్న 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగులు హాజరుకావచ్చు. ఆధార్, విద్యా ధ్రువీకరణ, ఫొటోలు, బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని నిర్వాహకులు తెలిపారు. రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభించనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం నైపుణ్యం పోర్టల్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రత్యక్షంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

వసతి గృహం నిర్మించాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ మహిళ వసతి గృహాన్ని నిర్మించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన సోమవారం తాడేపల్లిలోని సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు చదువు నిమిత్తం జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ జాయింట్ డైరెక్టర్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు, ఉపాధ్యక్షులు పణీంద్రకుమార్, శివకుమార్, రంజిత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వేదమాతా.. నమోస్తుతే

గుంటూరు రూరల్: దాసరిపాలెంలోని పంచముఖి గాయత్రీ మాత ఆలయంలో బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని వెండి పట్టు చీరలతో అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కోలాటం, భక్తి, భజన పాటలు ఆకట్టుకున్నాయి. ఆ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేశారు.

ప్రత్యేక అలంకరణలో గాయత్రీదేవి

ఆదిశేషుడిపై మల్లేశ్వరుడు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి శివాలయంలో మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. మూడో రోజైన సోమవారం స్వామివారికి శేషవాహన సేవ నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు దర్శించుకుని పులకించారు. ఈ వాహన సేవను తిలకిస్తే గ్రహదోషాలు తొలగి శాంతిస్తాయని, వంశాభివృద్ధి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఆలయ పాలకవర్గ సభ్యులు ఉత్సవాన్ని పర్యవేక్షించారు.

'బీసీ సింహగర్జన సమ్మేళనం' ఏర్పాట్ల పరిశీలన

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ఈ నెల 22న నిర్వహించనున్న బీసీ సింహగర్జన సమ్మేళనం ఏర్పాట్లను బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్య పోరాటంతో తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 44 శాతం ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, హక్కులు, సంక్షేమ దక్కాలనే లక్ష్యంతో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వంతెనలు ఇలా.. రాకపోకలు ఎలా..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పాత మద్రాసు రోడ్డుగా పేరున్న గుంటూరు- పర్చూరు రహదారి కొన్నేళ్ల నుంచి ఆధునికీకరణకు నోచుకోవట్లేదు. ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి వందలాది వాహనాలు గుంటూరు, విజయవాడలకు ఇటుగా వెళ్తుంటాయి. రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ మార్గంలో కోయవారిపాలెం, బొర్రావారిపాలెం, ప్రత్తిపాడు, వరగాని, పెదనందిపాడు, చిననందిపాడు గ్రామాల సమీపంలో 12 నేల వంతెనలు ఉన్నాయి. ఇవి పల్లంగా ఉండటంతో వర్షాకాలంలో పల్నాడు జిల్లా నల్లమడ వాగు, కొండవీడు కొండల నుంచి వచ్చే వరద నీరు వీటి మీదుగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రజలు గంటలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి. కొందరు వాహనదారులు వరద నీటిలో వెళ్తూ అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను గుంటూరు ఆర్‌అండ్‌బీ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీర్ సి.విశ్వనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. నేల వంతెనల స్థానంలో కొత్తవాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

ప్రత్తిపాడులో చప్టా మీదుగా ప్రవహిస్తున్న వరద (పాత చిత్రం)

'13 గంటల పని విధానం తగదు'

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న నాయకులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణంలోని న్యూ ఇండియా సెంటర్‌లో 12న జరిగే సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, ఎం.బాలాజీ, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ చొరవ.. బాధితులకు ఊరట

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి నగదు మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారు తమను ఆదుకోవాలని మంత్రి లోకేశ్‌ను కోరగా స్పందించిన ఆయన ఆర్థికసాయం మంజూరు చేయించారు. తాడేపల్లి ఒకటో వార్డుకు చెందిన నారాయణమూర్తికి రూ.40,100, రెండో వార్డుకు చెందిన ధనలక్ష్మికి రూ.41,870, మూడో వార్డుకు చెందిన అనితకు రూ.17,541 చొప్పున చెక్కులను పట్టణ తెదేపా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, అటవీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగేశ్వరరావు, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్ తదితరులు పంపిణీ చేశారు.

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న వెంకట్రావు

ప్రజా సమస్యలు పరిష్కరించండి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం భాజపా చేపట్టిన జనతా వారధి కార్యక్రమాన్ని సోమవారం పార్టీ కార్యాలయంలో మునగాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నగరపాలక కమిషనర్ అలీంబాషాను కలిసి అందజేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి కోవెలకారు రాకేష్, ఉపాధ్యక్షుడు బద్దంటి రవికిరణ్, కార్యదర్శి కమలకృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ జంజనం కార్తికేయ పాల్గొన్నారు.

గోతులు పడి.. ట్రాఫిక్ నిలిచి..

లైబ్రరీ సెంటర్‌లో రహదారిపై గోతులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి నిర్మాణ పనుల కోసం వస్తున్న వాహనాల రద్దీ కారణంగా తుళ్లూరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. లైబ్రరీ సెంటర్‌లో గోతులు పడి వాహనాలు నిలిచి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. రోడ్డు కింద వేసిన తాగు నీటి పైపులు తరచూ పగిలిపోయి నీరు వృథా అవుతోంది. సీఆర్డీఏ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇలా వదిలేశారేంటో..!

మేడికొండూరు, న్యూస్‌టుడే: గత తెదేపా ప్రభుత్వం హయాంలో మేడికొండూరులో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణాన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత వైకాపా అధికారంలోకి రావడంతో ఆ పనులు నిలిచిపోయాయి. ఇప్పటికీ అదే పరిస్థితి. ఎండకు, వానకు ఇనుప చువ్వలు పాడైపోతున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు ప్రారంభ దశలో ఆగిపోయి ఇలా

భయం గుప్పెట్లో విధులు

చినకొండ్రుపాడు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: చినకొండ్రుపాడులో రైతులకు నిత్యం సేవలు అందించే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ భవనం శిథిలావస్థకు చేరింది. ఎరువులు నిల్వ చేసే గది, ఛైర్మన్, కార్యదర్శి గదుల్లోనూ స్లాబు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో లోపలికి వెళ్లేందుకు అధికారులు, రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

వంతెనలపై వెలుగుల్లేవ్..!

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు ప్రధాన రహదారిలో వీధి దీపాలు లేవు. దీంతో రాత్రిళ్లు అంధకారం నెలకుంటోంది. ముఖ్యంగా వంతెనపై రాకపోకలు సాగించే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతులు కళ్లలోపడి ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మేడికొండూరు పరిధిలో 3, పేరేచర్ల, కొర్రపాడు పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 5 వంతెనలకు వీధి దీపాలు వసతి లేదు.

తటాకం.. శుభ్రత మాయం

మేడికొండూరు, న్యూస్‌టుడే: కొర్రపాడు తాగు నీరు చెరువు అపరిశుభ్రంగా మారింది. దాంట్లో జమ్మి ఏపుగా పెరిగింది. నీరు రంగు మారి దుర్వాసన వస్తూ తాగడానికి అనువుగా ఉండటం లేదు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద క్యాను నీళ్లు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు కలగజేసుకుని శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.లక్ష విరాళం అందజేత

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో చేనేత విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీకి గుంటూరుకు చెందిన గుర్రం చినవీరయ్య రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈమేరకు పట్టణంలోని మార్కండేయ పద్మశాలీ కల్యాణ మండపంలో సోమవారం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మురుగుడు హనుమంతరావుకు అందజేశారు. ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ప్రెగడ రాజశేఖర్, గౌరవాధ్యక్షుడు మంచా విజయమోహన్‌రావు, ఉపాధ్యక్షుడు గంజి రవీంద్రరావు పాల్గొన్నారు.

NOTICE

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు

I.A.No. 661/2024 in O.S. No. 70/2022

Between:

పొమిడి శ్రీనివాసరావు ....పిటీషనర్/వాది

మరియు

తాళ్ళ శ్రీనివాసరావు, తాళ్ళ సాంబయ్య (డైడ్), తాళ్ళ సీతారావమ్మ @సీతామహాలక్ష్మీ

....రెస్పాం డెంటు/ ప్రతివాది

ఇందలి పిటీషనర్ ఐ.ఎ.నెం.661/2024 నెంబరు పిటీషన్‌ను ఓ.యస్.నెం.70/2022రు దావాలో 2వ ప్రతివాది చనిపోయినందున వారి పిల్లలు వారసులు కావున పైదావాలో ప్రతివాదులుగా చేయమని కోరుతూ దాఖలుచేసియున్నారు. హాజరు నిమిత్తం ది.20-02-2026

వారి వివరములు:

1) కుర్రా వెంకటేశ్వరమ్మ (ప్రతివాది నెం.4), W/o. శంకరరావు, R/o.ద్వారకానగర్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా.-522508.

2) మర్రి మంగమ్మ (ప్రతివాది నెం.5), W/o. వెంకటేశ్వర రావు, R/o.తిరపతమ్మ దేవాలయం వీధి, చినకాకాని, మంగళగిరి(మం), గుంటూరు జిల్లా.-522508.

3) తాడిబోయిన వెని (ప్రతివాది నెం.6), W/o. రోశయ్య, R/o.పోస్టుఆఫీసుప్రక్కన, కృష్ణాయపాలెం, మంగళగిరి(మం), గుంటూరు జిల్లా-522502.

కావున యిందలి ప్రతివాదులు(రెస్పాండెంట్లు) ది. 20-02-2026న హాజరై వారి అభ్యంతరములు తెలియజేసుకొనవలయును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానంజరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశాలతో)

వాయిదా తేది:20-02-2026

అన్నపురెడ్డి వెంకట రెడ్డి,

పిటీషనర్/వాది తరపు న్యాయవాది, మంగళగిరి

సొంతంగా ఎదిగేలా.. శక్తిగా మారేలా..

మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఒక వైపు నైపుణ్య శిక్షణ మరో వైపు వివిధ వ్యాపారాలు నిర్వహణకు తోడ్పాటునందిస్తూ మహిళల జీవనోపాధుల కల్పనకు కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వివిధ స్వయం సమృద్ధి ప్రాజెక్టుల ద్వారా డ్వాక్రా సంఘాల మహిళ అభ్యున్నతికి వెలుగు విభాగం కృషి చేస్తుంది. తుళ్లూరు మండలంలో మొత్తం 1275 స్వయం సహాయక మహిళా సంఘాలు ఉన్నాయి. సుమారు 12 వేల 700 మంది సభ్యులు ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.35 కోట్ల రుణాలు మంజూరు చేయించాలని లక్ష్యంగా పెట్టుకోగా. .ఇప్పటి వరకు రూ.30 కోట్లు బ్యాంకు లింకేజీ నిధులు మంజూరు చేశారు. మండలంలోని మహిళలకు ఇప్పటి వరకు సుమారు 400 యూనిట్లు మంజూరు చేశారు. శ్రీనిధి పథకంలో రూ. 9.96 కోట్లు అందించారు. ఉన్నతి పథకంలో ఎస్సీ ఎస్టీ మహిళలకు రూ. 1.2 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేశారు.

హైకోర్టు వద్ద మహిళలు ఏర్పాటు చేసిన అరకు ఫిల్టర్ కాఫీ స్టాల్

✤ నేలపాడు సమీపంలోని రాష్ట్ర హైకోర్టు వద్ద అరకు కాఫీ స్టాల్, మందడంలో చిరుధాన్యాల జావ, చపాతి మేకింగ్ మిషన్‌లతో దుకాణాలు, అనంతవరం, రాయపూడి, లింగాయపాలెం గ్రామాల్లో భోజనం చిరు ధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, టీ, కాఫీ, అల్పాహారం హోటళ్లు, పచ్చళ్ల తయారీ, దుస్తులు, టైలరింగ్, పిండిమరలు, ఆటోలు, నాలుగు చక్రాల సరకు రవాణా వాహనాలు, వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలు, సంచుల తయారీ వంటి యూనిట్లను మంజూరు చేశారు.

ఆదాయ వనరుగా నాటు కోళ్ల పెంపకం

ప్రజలకు పౌష్టిక విలువలు ఉన్న మాంసాహారం, కోడిగుడ్లు ఉత్పత్తి చేస్తూ ఆదాయం పొందేలా మండలంలో ఉన్న 106 యూనిట్లకు ఒక్కో యూనిట్‌కు 8 పెట్టలు, రెండు పుంజులను సరఫరా చేయటంతో పాటు సబ్సిడీతో మందులు, దాణా అందజేశారు. ఆర్గానిక్ కూరగాయలు ఉత్పత్తి చేయటానికి 1000 విత్తనాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. 'మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నాం. ఉత్పత్తుల తయారీకి రుణాలు అందించి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం' అని ఏపీఎం చినవీరయ్య తెలిపారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో సత్తా

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈ నెల 8న నిర్వహించిన జాతీయ స్థాయి వెడ్డింగ్ ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో తాను వెండి పతకం సాధించినట్లు పెదవడ్లపూడి గ్రామానికి చెందిన గోలి వెంకట శివకుమార్ సోమవారం తెలిపారు. ఇండియన్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ఫెస్టివల్, సిగ్మా ఆర్ట్ ఫొటోగ్రఫీ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ పోటీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఫొటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజేతను అభినందించారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ వెంకట రామారావు

తాడికొండ, న్యూస్‌టుడే: స్థానిక మోతడక చలపతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఆనంద్ చెస్ వింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీలు ఆదివారంతో ముగిశాయని ప్రిన్సిపల్ నల్లాని వెంకటరామారావు తెలిపారు. ఈ పోటీలలో తిరుపతికి చెందిన స్వర్ణ నిహాల్ 7.5పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచాడని తెలిపారు. ఆ తర్వాత స్థానాల్లో విజయవాడకు చెందిన జె.మల్లేశ్వరరావు, కె.సీతాసాగర్ నిలిచారన్నారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. యాజమాన్యాన్ని, విద్యార్థులను ఛైర్మన్ వైవీ ఆంజనేయులు అభినందించారు.

విద్యాభివృద్ధికి సాయం అభినందనీయం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: విద్యావ్యాప్తికి సహకరిస్తున్న ఎన్‌ఆర్‌ఐ ఆళ్ల వెంకట్ అభినందనీయుడని వక్తలు పేర్కొన్నారు. పెదనందిపాడులోని కొత్తపాలెం ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అదనపు తరగతులు బోధించే ట్యూటర్ల వేతనాల నిమిత్తం తన సోదరుడు శేషుమాధవ్‌తో కలసి ఇప్పటి రూ. 3.50 లక్షలు విరాళం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. సోమవారం దాతను ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో ఎంఈవోలు రమేష్, జాకబ్, ఉపాధ్యాయులు సత్కరించారు.

దాత వెంకట్‌ను సన్మానించిన ఎంఈవోలు, ఉపాధ్యాయులు

రెజ్లింగ్ పోటీల్లో పతకాల పంట

విజేతలతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

తాడికొండ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో ఈ నెల 6న జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తాడికొండ గురుకుల పాఠశాల విద్యార్థులు పి.మణికంఠ, వి.అజయ్ కుమార్ రెడ్డి, వి.వి యోగేశ్వరరావు, పి.కార్తీక్‌లు బంగారు పతకాలు దక్కించుకున్నారు. మరో ఆరుగురు రజత, తొమ్మిది మంది కాంస్య పతకాలు సాధించారని హెచ్‌ఎం మధుసూదనరావు తెలిపారు. విజేతలను వ్యాయామ ఉపాధ్యాయుడు పి.నాగరాజు, పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం

దుగ్గిరాల: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ముర్తుజానగర్‌లోని షాదీఖానాలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు ఈమని అప్పారావు, ఈశ్వరరావు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

దుగ్గిరాల: దుగ్గిరాల-చింతలపూడి మధ్య సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. యూపీకి చెందిన షహజాద్, గుల్‌ఫాన్ ఇద్దరూ ద్విచక్రవాహనంపై వస్తుండగా వీరిని దాటి వెళుతున్న పెద్ద వాహనం తగిలింది. క్షతగాత్రులను 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఫిరంగిపురం: ఆటో, కారు ఢీకొన్న ఘటన సోమవారం ఉదయం వేములూరిపాడులో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న ఫిరంగిపురం శాంతిపేటకు చెందిన డిప్లొమా విద్యార్థి జ్యోతిరాజు కాలికి తీవ్ర గాయమైంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంటూరు రూరల్: జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు సోమవారం నల్లపాడు పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వ్యక్తి ఈ నెల 5న రత్నగిరినగర్ సమీపంలో స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గుర్తించి జీజీహెచ్‌కి తరలించారు. వివరాలకు 86888 31376 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ప్రభుత్వ రంగ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వట్టిచెరుకూరు బ్రాంచి (7016), వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522212. ఫోన్: 0863-2285244, 9100910474.

బంగారు నగల వేలము నోటీసు

దిగువ తెలియపరచినవారు తమ ఆభరణములు హామీపై తాకట్టు పెట్టి మా బ్యాంక్ నుండి ఋణములు పొంది సకాలములో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను ది.20-02-2026, శుక్రవారం సాయంత్రం 4-00 గం॥లకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. వేలం నందు పాల్గొనువారు ధరావత్తు రూ.5,000/- మ॥ 12-30 గం॥ల లోపు చెల్లించవలెను.

క్ర.సం	అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	స్థూల బరువు
1	701630049214772	శ్రీమతి ఉండ్రాసి సంతోషమ్మ, భర్త: సింగయ్య, 10-66,	17.400
2	701630049224382	వట్టిచెరుకూరు గ్రామం & మండలం, పిన్‌కోడ్-522212.	15.900

ముఖ్య నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది, 2) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) ధరావత్తును బ్యాంకువారు మ॥ 12.30 గం॥ల వరకు మాత్రమే స్వీకరించెదరు. 4) విజయవంతమైన పాటదారుడు ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను, 5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు, 6) ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండానే వేలంను పాక్షికముగా గాని, పూర్తిగా గానీ రద్దుచేయుటకు బ్యాంక్‌కు అధికారము కలదు. 7) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసరి. 8) రిజర్వు ధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు దిగువ బ్రాంచ్ నందు సంప్రదించగలరు. 9) బిడ్ మొత్తంపై GST పన్నును చెల్లించవలెను.

తేది : 09-02-2026, ప్రదేశం: వట్టిచెరుకూరు — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, వట్టిచెరుకూరు బ్రాంచి గుంటూరు జిల్లా.

ప్రకటన

నా క్లయింటుయైన శ్రీమతి దీనదయాల్ గాయత్రి భర్త రవి, నివాసము పోచారము, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణరాష్ట్రం సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయనది ఏమనగా...

నా క్లయింటుయైన దీనదయాల్ గాయత్రి గారు షెడ్యూల్ దాఖాలా ఆస్తులను 5 వాటాలుగా విభజించి ఒక వాటాను ఆమెకి ఎలాట్ చేయమని మరియు 6-11-2006న వ్రాసుకొని రిజిస్టరు చేయించిన పార్టీషన్ దస్తావేజు, నామినల్ పార్టీషన్ దస్తావేజు అనియు, ఆ దస్తావేజుకు విలువ లేదనియు, సదరు పార్టీషన్ దస్తావేజులో ఒక వాటాదారు సంతకము చేయలేదనియు మరియు ఆ వాటాదారు సమ్మతి కూడా లేదనియు గుంటూరు రెండవ అదనపు జిల్లా కోర్టులో ఒ.ఎస్. నెంబరు 245/2016 దావా దాఖలు చేయగా సదరు దావా పెండింగులో ఉన్నది. గత రెండు రోజుల నుంచి పై దావాలోని 4వ ప్రతివాదియైన చెన్నుపాటి చైతన్య షెడ్యూలు దాఖాలా ఆస్తులను విక్రయించుటకు ప్రయత్నం చేయుచున్నారని తెలిసినది. సదరు చైతన్యకు పూర్తి హక్కులు లేవనియు, కావున క్రయవిక్రయాలు చెల్లవనియు ఎవరైన షెడ్యూలు ఆస్తులను కొనుగోలు చేసిన ఎడల నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియపరచటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి.ప్రత్తిపాడు సబ్ డి. యిలాకా చమళ్ళమూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని చమళ్ళమూడి గ్రామ డి.నె.159రుసి గుర్తు య 2.76 సెంట్లు పురాకు హద్దులు తూర్పు: గోరంట్ల బేబి తండ్రి కొడాలి కోటేశ్వరావు గారి భూమి హద్దు, దక్షిణము: అరెకెపూడి సీతారామయ్య గారి భూమి హద్దు, పడమర: సర్కారు డొంకహద్దు, ఉత్తరం: అంకమ్మ చెరువు కట్ట హద్దు, యీ నాలుగు హద్దుల మధ్యగల య.2-76 సెంట్లు లేక హె 1-13 ర్లుల మాగాణి భూమి మాత్రం

2వ వాటా: గుంటూరు డి.ప్రత్తిపాడు సబ్ డి. యిలాకా చమళ్ళమూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని చమళ్ళమూడి గ్రామ డి.నెం.167రు ఎబి1 గుర్తు య5-21 సెంట్లుకు హద్దులు, తూర్పు: పంట కాలువ హద్దు, దక్షిణము: దేవుని మాన్యం భూమి హద్దు, పడమర: కాకుమాను ఆదినారాయణ భూమి హద్దు, ఉత్తరం: అంగిరేకుల రామారావు భూమి హద్దు. యీ నాలుగు హద్దుల మధ్యగల య5-21 సెంట్లు లేక హె2-09ర్పుల మాగాణి భూమి మాత్రం

జి. సీతారామిరెడ్డి, అడ్వకేట్, గుంటూరు. సెల్: 9885035785

గుంటూరు తూర్పు

వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్లకు ఉద్యోగోన్నతులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో పలు విభాగాల్లోని అసోసియేట్ ప్రొఫెసర్లకు స్క్రీనింగ్ కమిటీ సిఫార్సుల మేరకు ఉద్యోగోన్నతులు ఇస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్‌గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.స్వరూపరాణి, సి.సునీత, కేవీఎన్ మాధవి, ఎ.సాధన, ఎ.సతీష్‌కుమార్, వి.వెంకటకిరణ్, కె.మరియకుమార్, పి.నీలిమ, పి.రమణకుమారి, బీవీ శివమ్మకు ఉద్యోగోన్నతి లభించింది.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 19, బెండ 29, పచ్చిమిర్చి 37, కాకర 45, క్యారెట్ 27, క్యాబేజీ 18, బీర 24, దొండ 42, బంగాళదుంప 19, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 34, దోస 29, పొట్ల 24, చామ 22, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 22, కీర 45, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 65, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందన: వినోభానగర్ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు రెండు రోజులుగా తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు వాసు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేశారు. ఆయన స్పందించి సిబ్బందిని పంపి చెత్తకుప్పలు తీయించి తరలించారు. ☛ ఆదిత్యనగర్ మూడోలైన్‌లోని సైడుకాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదల కాక సమస్యలు వస్తున్నాయని స్థానికుడు చరణ్ సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు సిబ్బందిని పంపి కాలువల్లో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

అనుమతుల పేరిట అతిక్రమణలు

అనధికార హోర్డింగ్‌లపై కానరాని నియంత్రణ
ముడుపుల మత్తులో ప్రణాళిక అధికారుల సహకారం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరపాలక సంస్థ పరిధిలో ఓ ప్రకటనల ఏజెన్సీ... భారీ హోర్డింగ్ (గ్యాంట్రీబోర్డులు)ల ఏర్పాటుకు అనుమతులు తీసుకుంది. వీటిపై అనధికారికంగా ఎలక్ట్రానిక్ స్క్రీన్ డివైజ్‌లు ఏర్పాటు చేసి ప్రకటనలిస్తూ ప్రతి నెలా రూ.లక్షల్లో ఆర్జిస్తోంది. కొన్ని ప్రకటనల ఏజెన్సీలు భారీ హోర్డింగ్‌ల కింద అనధికారికంగా చిన్న బోర్డులు ఏర్పాటు చేస్తున్నాయి...

గత కమిషనర్ హయాంలో వార్డు సచివాలయాల వారీగా ప్రణాళిక కార్యదర్శులతో సర్వే చేయించగా... 1,200కు పైగా చిన్నా, పెద్దా ప్రకటనల బోర్డులు ఉన్నాయని లెక్క తేలింది...

అనధికారికంగా ఉన్నవి సుమారుగా వెయ్యి.. నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగం అనుమతి ముద్రవేసిన ప్రకటనల వ్యవహారం ఒకటి. అనిశా కేసుల్లో ఉన్న ఓ అధికారి మంత్రాంగం నడుపుతూ జీఎంసీకి ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారు. ముడుపులిస్తే చాలు.. ఎవరైనా.. ఎక్కడైనా బోర్డులు ఏర్పాటు చేసుకోవచ్చన్న రీతిలో వ్యవహారాలు నడిపిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా కొంతమంది వ్యక్తులు బోగస్ ఏజెన్సీలు సృష్టించి... జీఎంసీకి రూ.కోట్లలో ఫీజులు ఎగ్గొడుతున్నారు. ఏళ్లుగా కేవలం కొంతమంది వ్యక్తులకే అధికారులు అనుమతులిస్తున్నారు.

చొరవ చూపని ప్రణాళికాధికారులు.. గతంలో కమిషనర్‌గా కీర్తి చేకూరి ఉన్న సమయంలో 'ఈనాడు' ఇచ్చిన కథనాలకు స్పందించి క్షేత్రస్థాయిపై దృష్టి పెట్టారు. అంతవరకు రూ.4 కోట్లుగా ఉన్న డిమాండ్‌ను రూ.9 కోట్లకు చేరుకునేలా చేశారు. కానీ.. ఫీజుల వసూళ్లలో అధికారులు మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదు.

☛ నగర పరిధిలో పలుమార్లు హోర్డింగ్‌లు కుప్పకూలిపోయిన సందర్భాలున్నాయి. గతేడాది, అంతకు ముందు భారీ గాలులకు హౌసింగ్ బోర్డు కాలనీ, మార్కెట్ కూడలి తదితర ప్రాంతాల్లో అవి పడిపోయాయి. ఆయా సందర్భాల్లో వాటి కింద ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదాలే తప్పాయి.

క్రమబద్ధీకరణకు చర్యలు శూన్యం.. ప్రతి బోర్డును క్రమబద్ధీకరించేందుకు క్యూఆర్‌కోడ్, బార్ కోడ్ ఇవ్వాలని నిర్ణయించినా.. కొంతమంది అధికారులు ముందుకు సాగనివ్వలేదు. మొత్తం ఎన్ని బోర్డులున్నాయో లెక్క తీయాలని గత డిసెంబరులో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు, నిబంధనలు జారీ చేసింది. నిబంధనలు అతిక్రమించిన ఏజెన్సీలపై రూ.50 వేల వరకు జరిమానా విధించాలని ఆదేశించింది. దేవాలయాలు, మసీదులు, పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారుల మధ్య డివైడర్లతో పాటు వంతెనలు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రకటనల బోర్డులు ఉండకూడదని స్పష్టం చేసింది. కానీ.. జీఎంసీ అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. ☛ కమిషనర్ మయూర్ అశోక్ వచ్చిన తరువాత అనధికార బోర్డుల వివరాలు లెక్క తేల్చాలని ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. ఫీజులు ఎగ్గొట్టిన ఏజెన్సీలను కనుగొని వ్యవహరించాలని స్పష్టం చేశారు. అధికారులు ఈసారి ఏం మాయ చేస్తారో మరి!

గుజ్జనగుండ్ల కూడలిలోని భారీ హోర్డింగ్

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర

నగరపాలక సంస్థ: ప్రతివారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం జీఎంసీ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక-18, ఇంజినీరింగ్-16, రెవెన్యూ-15, ప్రజారోగ్య-3, ఉపాసెల్-3, అకౌంట్స్ విభాగం-3 చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. వాటిని ఆయా విభాగాలకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఆక్రమణలు వంటి సమస్యల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీ సీహెచ్ శ్రీనివాస్, సీపీ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దు

ఏటుకూరురోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న లాలాపేట పోలీసులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని లాలాపేట సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. ఏటుకూరురోడ్డు మూడుబొమ్మలసెంటర్‌లో సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీలు చేశారు. సీఐ శివప్రసాద్ మాట్లాడుతూ బాలలు వాహనాలను నడపరాదని చెప్పారు. ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణం చేయకూడదన్నారు. తనిఖీల్లో లాలాపేట ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుశాఖలో ఏఆర్ విభాగం కీలకం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్మ్‌డ్ రిజర్వు (ఏఆర్) విభాగం జిల్లా పోలీసుశాఖకు వెన్నెముకవంటిదని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఏఆర్ పోలీసులకు గత 12 రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా సోమవారం పోలీసు కవాతు మైదానంలో వారి కుటుంబ సభ్యులకు విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీలు హనుమంతు, రమణమూర్తి, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలకు ఎస్పీ అభినందన

నెహ్రూనగర్: జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు రాజస్థాన్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ అథ్లెటిక్స్ పోటీల్లో ఏఆర్ హెచ్‌సీ ఎండీ షాహుల్లా, ఏఎస్సై ఎం. సాంబశివరావు, కానిస్టేబుల్ ఎం. లక్ష్మయ్య బంగారు, వెండి పతకాలు గెలుచుకున్నారు. వారిని సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో అభినందించారు.

ఎస్పీ వకుల్ జిందాల్‌తో పోలీసులు

ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

గోడపత్రులు ఆవిష్కరిస్తున్న అరుణ్‌కుమార్, హనుమంతరావు, అజయ్‌కుమార్, చిన ఆంజనేయులు, అంజిబాబు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కుతోపాటు ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్, హనుమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ కార్యాలయంలో విస్తృత సమావేశం నిర్వహించారు. లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మె గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్‌కుమార్, చిన ఆంజనేయులు, అంజిబాబు, వీరాంజనేయులు, పూర్ణ, జగన్నాథం, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు విజిలెన్స్ దాడుల్లో రూ.5.44 లక్షల జరిమానా

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు అక్రమ వినియోగంపై పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి జరిమానా విధించామని విద్యుత్తు శాఖ విజిలెన్స్ విభాగం అధికారులు తెలిపారు. సోమవారం విద్యుత్తు భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎస్ఈ రమేష్ ఆధ్వర్యంలో డీఈ గుంటూరు సెక్షన్, కృష్ణనగర్, లక్ష్మీపురం, బృందావన్ గార్డెన్స్ ప్రాంతాల్లో తనిఖీలు చేసి అనుమతించిన కేటగిరీకి బదులు ఇతర కేటగిరీలో విద్యుత్తు వినియోగిస్తున్న, ఒకరు, తీసుకున్న లోడ్ కంటే అదనంగా వాడుతున్న 102 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. 110 మందికి రూ. 5.44 లక్షల అపరాధ రుసుం విధించామన్నారు. భారత విద్యుత్తు చట్టం కింద సెక్షన్ 135 ప్రకారం పనిచేయని మీటరు నుంచి విద్యుత్తు వాడుకున్నా, ఉండవలసిన మీటరు బదులు వేరే మీటర్ పెట్టి వాడుకున్నా చౌర్యం జరిగినట్లు భావిస్తామని తెలిపారు. విద్యుత్తు చౌర్యం అక్రమంగా వినియోగిస్తే 9440812263, 9440812361 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఏఎస్ఈ రామిరెడ్డి, డీఈఈలు గురవయ్య, మల్లికార్జున ప్రసాద్, శ్రీనివాసరావు, రవిప్రసాద్, ఏఈలు నాగరాజకుమార్, శివశంకర్, కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను పనుల పరిశీలన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు హెడ్‌వాటర్‌వర్క్స్ పంపింగ్ లైన్‌పై నీరుకొండ రహదారి వద్ద పడిన లీకేజీ మరమ్మతు పనులను మంగళవారం ఎస్ఈ వెంకటేశ్వరరావు పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గడువు కంటే ముందే పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించడంతో మరమ్మతు పనులను డీఈఈ స్థాయి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు.

కాపులను రాజకీయ లబ్ధికి వాడుకోవటం దుర్మార్గం

పట్నంబజారు, న్యూస్‌టుడే: వైకాపా నాయకుడు అంబటి రాంబాబు అరెస్టును మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి కాపుల పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకోవటం దుర్మార్గమైన చర్య అని జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుంటుంటే జగన్ కులం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైకాపా చేస్తున్న చౌకబారు రాజకీయాల్ని ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అల్లర్లు, అరాచకం సృష్టించిన వై.ఎస్.జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

ముగిసిన మూట్ కోర్టు పోటీలు

విజేతలకు బహుమతి చెక్కు అందజేస్తున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో జరుగుతున్న 5వ జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు ఆదివారం ముగిశాయి. తమిళనాడుకు చెందిన సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఈరోడ్ న్యాయ కళాశాల విద్యార్థులు వరుసగా మొదటి, ద్వితీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ పాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి వేమన కుప్పుస్వామి, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర బాబు తదితరులు పాల్గొన్నారు.

చెరువు నీరు గోదాములోకి చేరకుండా గోడలపై ఏర్పాటు చేసిన ఇసుక బస్తాలు

వర్షాకాలం రాకముందే గోడను నిర్మించరూ..

బస్టాండు సెంటర్‌లోని పౌరసరఫరాల గోదాముల్లోకి వ్యర్థపు నీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇక్కడ గోదాముల్ని ఆనుకొని ఉన్న చెరువులోని వ్యర్థపు నీరు గోదాము చుట్టు పక్కల ప్రాంతాల్లోకి చేరుతోంది. నిత్యావసర సరకుల్ని ఎగుమతులు, దిగుమతులు చేస్తున్న కూలీల కాళ్లు దెబ్బతిని రోగాలు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని నీరు గోదాములోకి చేరకుండా గోడపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. వర్షాకాలం రాకముందే అధికారులు ఇక్కడ శాశ్వత గోడను నిర్మించాలని కూలీలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

కదలిరండి... పన్ను కట్టండి

● జీఎంసీ ప్రత్యేక కార్యాచరణ ● అధిక బకాయిదారుల ఇళ్లకు డీసీ స్థాయి అధికారులు

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల పన్నులు వందశాతం వసూలు చేసేందుకు జీఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కమిషనర్ మయూర్ అశోక్ సమీక్ష సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉన్న ఆర్ఐలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలంగా బకాయిలు ఉన్నవారి ఇళ్లకు ఆర్వోలతో కలిసి డీసీలు వెళ్లి వసూలయ్యేలా చూడాలని ఆదేశించారు. అప్పటికీ స్పందించకపోతే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, కుళాయి, డ్రెయినేజీ కనెక్షన్లు తొలగించాలన్నారు.

అక్రమాలకు ప్రైవేటు సిబ్బంది.. రెవెన్యూ విభాగంలో కొంతమంది ఆర్ఐలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని ఆస్తి పన్ను విధింపు.. మదింపు.. వసూళ్లలో అక్రమాలకు పాల్పడుతున్నారు.

తాజా పరిస్థితి ఇలా.. గతేడాది ఇదే సమయానికి రూ. 76.69 కోట్లు వసూలు కాగా... ఈ ఏడాది 15 శాతం అధికంగా వసూలైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. ☛ 2025 ఫిబ్రవరి 9 నాటికి 96,843 మంది పన్ను చెల్లించగా.. ఈ ఏడాది 1,05,733 మంది చెల్లించారు. ☛ కమిషనర్ ఆదేశాల మేరకు బకాయిదారులందరికీ అసెస్‌మెంట్ నంబర్లతో లింకైన ఫోన్ల నంబర్లకు ఎంత మొత్తం బకాయి చెల్లించాలో తెలియజేస్తూ ఎస్ఎంఎస్‌లు పంపించారు.

ప్రైవేట్ అసెస్‌మెంట్లు:	2,07,192
డిమాండ్:	రూ.192.09 కోట్లు
వసూలు:	రూ.88.29 కోట్లు
వసూలు శాతం:	46

జీఎంసీ సిటిజన్ ఛార్టర్ కౌంటర్ల వద్ద ప్రజలు

ప్రత్యేకంగా నగదు కౌంటర్ల ఏర్పాటు.. చెల్లింపుదారుల కోసం జీఎంసీ ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో నగదు కౌంటర్లతోపాటు ఆరు వార్డు సచివాయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ☛ భారత్‌పేట 6వ లైన్ (వార్డు సచివాలయం నం.140), ఎల్ఆర్. కాలనీ(53), వసంతరాయపురం ప్రధానరోడ్డులో(148), గోరంట్ల పంచాయతీ కార్యాలయం రోడ్డు(183), గుజ్జనగుండ్ల(106), సుద్దపల్లిడొంక(26) సచివాలయాల్లో సిబ్బంది ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ☛ నగరపాలక సంస్థ, సర్కిల్ కార్యాలయాల్లో కౌంటర్లు మార్చి 31 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు తెరచి ఉంటాయి. ఆన్‌లైన్‌లో cdma.ap.gov.in సైట్‌లో బకాయి చెల్లించొచ్చు.

ప్రజా సహకారంతో చెత్త సేకరణ

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త వందశాతం సేకరించాలని.. దీనికి ప్రజలు సహకరించాలని కమిషనర్ మయూర్ అశోక్ కోరారు. సోమవారం ఆయన 14, 19 డివిజన్లలోని ఏటుకూరు రోడ్డు, నల్లచెరువు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. సేకరించిన వ్యర్థాలకు ఏటుకూరురోడ్డులో పక్కాగా తూకం వేయాలని చెప్పారు. మంగళవారం నుంచి ఏయే డివిజన్ల నుంచి తక్కువ చెత్త వస్తుందో ఎంహెచ్‌వో, వెహికల్‌షెడ్ డీఈఈ పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడా బ్లాక్‌స్పాట్‌లు ఉండడానికి వీల్లేదన్నారు. వాణిజ్య చెత్త సేకరణ పూర్తిస్థాయిలో జరగడంలేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. పర్యటనలో సీపీ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈలు, డీసీపీ తదితరులు పాల్గొన్నారు. ☛ కమిషనర్ మయూర్ అశోక్ నల్లచెరువు ప్రధానరోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

జూదరుల అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరురోడ్డులోని వర్కర్స్ కాలనీలో జూదం ఆడుతున్న ఐదుగురు యువకులను సోమవారం లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.19,500 స్వాధీనం చేసుకున్నట్టు లాలాపేట సీఐ శివప్రసాద్ తెలిపారు.

ట్రాఫిక్ పోలీసుల తీరు.. నగరవాసులు బేజారు

తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసుల తీరు నగరవాసులను ఇబ్బంది పెడుతున్నారు. స్టేషన్ ముందు రోడ్డును ఆక్రమించి పబ్లిసిటీ బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో బస్టాండు నుంచి ఎన్టీఆర్ ఐలాండ్ వైపు మీదుగా విజయవాడకు వెళ్లే బస్సులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ అధికంగా ఉన్నప్పుడు వాహనదారులు కింగ్స్ హోటల్ సెంటర్ నుంచి బీఆర్ స్టేడియం వైపునకు రాంగ్ రూట్‌లో వెళుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడి పరిస్థితిని వీక్షించి వీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఆర్టీసీ విద్యుత్తు బస్సులు ప్రైవేట్‌కు అప్పగించొద్దు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు బస్సులు నడపడానికి పుణేకు చెందిన పినాకిల్ ఎలక్ట్రికల్ ప్రైవేటు కంపెనీకి ఆర్టీసీ డిపోలను అప్పగించవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 11 డిపోలకు చెందిన 12 స్థలాలను ఆ ప్రైవేట్ సంస్థకు అప్పగించాలని ఆర్టీసీ అధికారులు జీవో జారీ చేయడం సరికాదన్నారు. విద్యుత్తు బస్సులను ఆర్టీసీ సంస్థే నడిపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలని కోరారు. ఆర్టీసీ సిబ్బందికి శిక్షణ ఇచ్చి వాటి నిర్వహణ అప్పగించాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీనివాసరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, సాంబశివరావు

తవ్వారు.. వదిలేశారు..

అధికారుల నిర్లక్ష్యం పాత గుంటూరు వాసులకు శాపంగా మారింది. నందివెలుగు రోడ్డులోని మణిహోటల్ సెంటర్‌లో పైపులైన్ల ఏర్పాటుకు ఇటీవల గుంతలు తవ్వారు. రోజులు గడుస్తున్నా.. వాటిని పూడ్చకపోవడంతో అటుగా రాకపోకలు చేసే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఆకట్టుకున్న మెడికల్ ఎగ్జిబిషన్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్ విద్యార్థులు, సందర్శకులను ఆకట్టుకుంటోంది. సోమవారం వివిధ పాఠశాలల నుంచి భారీగా వచ్చారు. మత్తు వినియోగ విభాగం నిర్వహించిన ఎగ్జిబిషన్ విద్యార్థులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఇక్కడ ఫొటో బూత్ వద్ద విద్యార్థులు ఫొటోలు దిగేందుకు పోటీలు పడ్డారు. నరాలను ఉత్తేజితం చేసినప్పుడు శరీరంలోని అవయవాలు ఎలా స్పందిస్తాయో చూపించే ఎగ్జిబిట్‌కు విశేష ఆదరణ లభించింది. ఎగ్జిబిషన్‌కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి చెప్పారు.

ప్రతేక ఆకర్షణగా నిలిచిన ఫొటో బూత్

17న డీవార్మింగ్ డే



ఈ నెల 17న జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు డీవార్మింగ్‌డే పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. జిల్లాలోని 4,71,937 మంది బాలబాలికలకు.. వారి వయసుకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ వకుల్‌జిందాల్, నగర కమిషనర్ మయూర్ అశోక్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, కలెక్టరేట్**

IN THE COURT OF THE HON'BLE ADDL, CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM MOBILE COURT, AT: GUNTUR
O.S. NO. 441 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Shirdi Sai Mahila Swayam Sahayaka Sangham, Rep. by it's President Gajula Praneeta, W/o. Venkata Narayana & Secretary, Settipalli Padma, W/o. Nageswara Rao, R/o. Door No.4-8-28, 8/2 Lane, Brodipet, Guntur-522002.
2) Gajula Praneeta, W/o. Venkata Narayana, Age about 37 Years, R/o. Door No.5-16-64, 4/2 Lane, Brodipet, Guntur-522002.
3). Settipalli Padma, W/o. Nageswara Rao, Age about 40 Years, R/o. Door No.4-8-32, 8/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
4). Chruguri Ankamma, D/o. Charles, Age about 44 Years, R/o. Door No.2-63-2, 6/3 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
5). Devarakonda Devamani, W/o. Bhaskara Rao, Age about 50 Years, R/o. Door No.2-119-2, 9/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
6). Kukkamalla Sujatha W/o. Mariyadasu, Age about 51 Years, R/o. Door No.2-71-2, 5/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
7). Pandipati Sarada, W/o. Suresh Babu, Age about 42 Years, R/o. Door No.1-50-5, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). Mannam Nirmala, W/o. Abraham, Age about 39 Years, R/o. Door No.6-3-148, 8/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
9). Kuchipudi Mariya Rani @ Bartilla D/o. Balaswamy, Age about 46 Years, R/o. Door No. 1-25-5, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). Ravi Margaret, W/o. Sundara Rao, Age about 46 Years, R/o. Door No.2-50-2, 5/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
11). Kommu Mary Narasa @ Narasamma, W/o. Balaiah, Age about 48 Years, R/o. Door No.2-71-2, 7/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు ది.19.02.2026 తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం 10.30 ని.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.19.02.2026

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాడీపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

ప్రకటన

నా క్లయింటుయైన శ్రీమతి దీనదయాల్ గాయత్రి భర్త రవి, నివాసము పోచారము, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణరాష్ట్రం సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయనది ఏమనగా...

నా క్లయింటుయైన దీనదయాల్ గాయత్రి గారు షెడ్యూల్ దాఖలా ఆస్తులను 5 వాటాలుగా విభజించి ఒక వాటాను ఆమెకి ఎలాట్ చేయమని మరియు 6-11-2006న వ్రాసుకొని రిజిష్టరు చేయించిన పార్టీషన్ దస్తావేజు, నామినల్ పార్టీషన్ దస్తావేజు అనియు, ఆ దస్తావేజుకు విలువ లేదనియు, సదరు పార్టీషన్ దస్తావేజులో ఒక వాటాదారు సంతకము చేయలేదనియు మరియు ఆ వాటాదారు సమ్మతి కూడా లేదనియు గుంటూరు రెండవ అదనపు జిల్లా కోర్టులో ఒ.ఎస్. నెంబరు 245/2016 దావా దాఖలు చేయగా సదరు దావా పెండింగులో ఉన్నది. గత రెండు రోజుల నుంచి పై దావాలోని 4వ ప్రతివాదియైన చెన్నుపాటి చైతన్య షెడ్యూలు దాఖలా ఆస్తులను విక్రయించుటకు ప్రయత్నం చేయుచున్నారని తెలిసినది. సదరు చైతన్యకు పూర్తి హక్కులు లేవనియు, కావున క్రయవిక్రయాలు చెల్లవనియు ఎవరైన షెడ్యూలు ఆస్తులను కొనుగోలు చేసిన ఎడల నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియపరచటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి.ప్రత్తిపాడు సబ్ డి. యిలాకా చమళ్ళమూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని చమళ్ళమూడి గ్రామ డి.నె.159రుసి గుర్తు య 2.76 సెంట్లు పురాకు హద్దులు తూర్పు: గోరంట్ల బేబి తండ్రి కొడాలి కోటేశ్వరావు గారి భూమి హద్దు, దక్షిణము: అరెకపూడి సీతారామయ్య గారి భూమి హద్దు, పడమర: సర్కారు డొంకహద్దు, ఉత్తరం: అంకమ్మ చెరవు కట్టి హద్దు, యీ నాలుగు హద్దుల మధ్యగల య.2-76 సెంట్లు లేక హె 1-13 ర్రుల మాగాణి భూమి మాత్రం

2వ వాటా: గుంటూరు డి.ప్రత్తిపాడు సబ్ డి. యిలాకా చమళ్ళమూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని చమళ్ళమూడి గ్రామ డి.నెం.167రు ఎబి1 గుర్తు య5-21 సెంట్లుకు హద్దులు, తూర్పు: పంట కాలువ హద్దు, దక్షిణము: దేవుని మాన్యం భూమి హద్దు, పడమర: కాకుమాను ఆదినారాయణ భూమి హద్దు, ఉత్తరం: అంగిరేకుల రామారావు భూమి హద్దు, యీ నాలుగు హద్దుల మధ్యగల య5-21 సెంట్లు లేక హె2-09ర్రుల మాగాణి భూమి మాత్రం

జి. సీతారామిరెడ్డి, అడ్వకేట్, గుంటూరు. సెల్: 9885035785

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ప్రజా సహకారంతో చెత్త సేకరణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త వంద శాతం సేకరించాలని. దీనికి ప్రజలు సహకరించాలని కమిషనర్ మయూర్ అశోక్ కోరారు. సోమవారం ఆయన 14, 19 డివిజన్లలోని ఏటుకూరు రోడ్డు, నల్లచెరువు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. సేకరించిన వ్యర్థాలకు ఏటుకూరురోడ్డులో పక్కాగా తూకం వేయాలని చెప్పారు. మంగళవారం నుంచి ఏయే డివిజన్ల నుంచి తక్కువ చెత్త వస్తుందో ఎంహెచ్‌వో, వెహికల్‌షెడ్ డీఈఈ పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడా బ్లాక్‌స్పాట్‌లు ఉండడానికి వీల్లేదన్నారు. వాణిజ్య చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగడంలేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. పర్యటనలో సీపీ రాంబాబు, ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్ వేముల జ్యోతిపద్మజ, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈలు, డీసీపీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందన: కాలువల్లో పూడికతీత: నగరంపాలెం జెండా చెట్టు వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.

చెత్త, వ్యర్థాల తొలగింపు: శ్రీరామనామక్షేత్రం ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

17న డీవార్మింగ్ డే

ఈ నెల 17న జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు డీవార్మింగ్‌డే పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. జిల్లాలోని 4,71,937 మంది బాలబాలికలకు.. వారి వయసుకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ వకుల్‌జిందాల్, నగర కమిషనర్ మయూర్ అశోక్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్

విద్యార్థుల చదువుకు సంస్థల చేయూత అభినందనీయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల చదువుకు సేవా సంస్థల చేయూత అభినందనీయమని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. పరుచూరి వీర రాఘవులు సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు సంజీవరావు సౌజన్యంతో రామిరెడ్డితోటకు చెందిన వెంకటేశ్వరరావుకు అవసరమైన న్యాయ విద్య పుస్తకాలను ఎమ్మెల్యే మాధవి అందజేశారు. ఆమె మాట్లాడుతూ చదువుపై ఆసక్తి కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. పరుచూరి సంజీవరావు, కిరణ్, సాంబశివరావు, సుబ్బారావు, శివ పాల్గొన్నారు.

పైపులైను పనుల పరిశీలన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తక్కెళ్ల పాడు హెడ్‌వాటర్‌వర్క్స్ పంపింగ్ లైన్‌పై సీతానగరం వద్ద పడిన లీకేజీ మరమ్మతు పనులను మంగళవారం ఎస్‌ఈ వెంకటేశ్వరరావు పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గడువు కంటే ముందే పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించడంతో మరమ్మతు పనులను డీఈఈ స్థాయి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు.

విజేతలకు ఎస్పీ అభినందన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు రాజస్థాన్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీసు అథ్లెటిక్స్ పోటీల్లో ఏఆర్ హెచ్‌సీ ఎండీ షాహిదుల్లా, ఏఎస్సై ఎం. సాంబశివరావు, కానిస్టేబుల్ ఎం. లక్ష్మయ్య బంగారు, వెండి పతకాలు గెలుచుకున్నారు. వారిని సోమవారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో అభినందించారు.

కృష్ణనగర్ రైతుబజార్‌లో ధర వరలు



కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 24, బెండ 29, పచ్చిమిర్చి 37, కాకర 45, బీర 43, క్యాలీఫ్లవర్ 22, క్యాబేజి 18, క్యారెట్ 27, దొండ 42, బంగాళదుంప 19, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 34, దోస 29, సొర 14, పొట్లకాయ 24, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 46, బీట్‌రూట్ 22, మునగ 16, కీరదోసకాయ 45, బీన్స్ 65, క్యాప్సికం 65, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 37, అల్లం 75, వెల్లుల్లి 160. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

నిలిచిన సుందరీకరణ పనులు

కంకరగుంట వంతెన కింద అపరిశుభ్రత

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో గుంటూరు నగర సుందరీకరణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సిటీలుక్ తీసుకొచ్చే క్రమంలో భాగంగా అంతకుముందు తెదేపా హయాంలో కంకరగుంట పైవంతెన కింద ఫౌంటెయిన్ అభివృద్ధి చేయడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రిల్స్ ఏర్పాటు చేసి మొక్కలు పెట్టి పచ్చదనంతో నింపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం.. వీటి సంగతి పట్టించుకోలేదు. ఫౌంటెయిన్ అభివృద్ధి పనుల్ని నిలిపివేసింది. ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అధికారులు నిర్వహణను గాలికి వదిలేయడంతో అపరిశుభ్రత తాండవిస్తోంది. గతంలో పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండే ఆ ప్రాంతం ఇప్పుడు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిన నేపథ్యంలో ఇక్కడ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

నిర్వహణ లేక అపరిశుభ్రత తాండవిస్తుందిలా..

ప్రణాళికలు పట్టించుకునేవారేరీ..

★ అంతకుముందు తెదేపా హయాంలో కంకరగుంట వంతెన కింద కొన్ని కానాల్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసి ఫౌంటెయిన్‌ను అభివృద్ధి చేసి సుందరీకరణ పూర్తి చేయాలని సంకల్పించారు.

★ ఇంతలో ప్రభుత్వం మారడం.. వైకాపా అధికారంలోకి రావడంతో.. ఆ ప్రాంతంలో అభివృద్ధి అటకెక్కింది. అంతకుముందు అభివృద్ధి చేసిన పనులన్నీ పాడైపోయాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గ్రిల్స్ సైతం ఊడిపోయాయి. గోడలు ధ్వంసమైపోతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. దీంతో రాత్రయితే చాలు.. ఆకతాయిలు ఆ ప్రాంతంలో చేరి మద్యం తాగి గందరగోళం చేస్తున్నారని స్థానికులు వాపోయారు.

★ అంతకుముందు పచ్చని చెట్లతో కనువిందు చేసిన ఆ ప్రాంతం ప్రస్తుతం పిచ్చి చెట్లతో చిట్టడవిని తలపిస్తోంది. ఓపెన్ జిమ్ ఏర్పాటు అటకెక్కింది. సుందరీకరణ సంగతి అధికారులు మరచిపోయారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి కంకరగుంట వంతెన కింద నిలిచిపోయిన సుందరీకరణ, అభివృద్ధి పనుల్ని ప్రారంభించాలని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలో ఆకతాయిల బెడద కూడా తప్పుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఫౌంటెయిన్ అభివృద్ధి పనులు ఆగిపోయాయిలా..

రూ.లక్ష విరాళం అందజేత

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో చేనేత విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న మార్కండేయ ఎడ్యుకేషన్ సొసైటీకి గుంటూరుకు చెందిన గుర్రం చినవీరయ్య రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈమేరకు పట్టణంలోని మార్కండేయ పద్మశాలీ కల్యాణ మండపంలో సోమవారం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మురుగుడు హనుమంతరావుకు అందజేశారు. ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ప్రెగడ రాజశేఖర్, గౌరవాధ్యక్షుడు మంచా విజయమోహన్‌రావు, ఉపాధ్యక్షుడు గంజి రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో నిత్యాన్నదానానికి..

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో నిత్యాన్నదానానికి గుంటూరుకు చెందిన భక్తులు విరాళం అందజేశారు. గుంటూరు పట్టణానికి చెందిన గంటా కృష్ణమూర్తి, ప్రభావతి దంపతులు తమ పిల్లలు ప్రశాంత్, రుద్రాణి పేర్ల మీద రూ.20 వేలు విరాళంగా అందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు, అర్చకులు దంపతులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అసోసియేట్ ప్రొఫెసర్లకు ఉద్యోగోన్నతులు

నగరపాలక సంస్థ: గుంటూరు వైద్య కళాశాలలో పలు విభాగాల్లోని అసోసియేట్ ప్రొఫెసర్లకు స్క్రీనింగ్ కమిటీ సిఫార్సుల మేరకు ఉద్యోగోన్నతులు ఇస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్‌గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.స్వరూపరాణి, సి.సునీత, కేవీఎన్ మాధవి, ఎ.సాధన, ఎ.సతీష్‌కుమార్, వి.వెంకటేశ్వర్లు, కె.మరియదాసు, పి.శిరీష, పి.రమణకుమారి, బీవీ శివ మల్లిక ఉద్యోగోన్నతి లభించింది.

ఆకట్టుకున్న మెడికల్ ఎగ్జిబిషన్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ఎగ్జిబిషన్ విద్యార్థులు, సందర్శకులను ఆకట్టుకుంటోంది. సోమవారం వివిధ పాఠశాలల నుంచి భారీగా వచ్చారు. మత్తు వినియోగ విభాగం నిర్వహించిన ఎగ్జిబిషన్ విద్యార్థులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఇక్కడ ఫొటో బూత్ వద్ద విద్యార్థులు ఫొటోలు దిగేందుకు పోటీలు పడ్డారు. నరాలను ఉత్తేజితం చేసినప్పుడు శరీరంలోని అవయవాలు ఎలా స్పందిస్తాయో చూపించే ఎగ్జిబిట్‌కు విశేష ఆదరణ లభించింది. ఎగ్జిబిషన్‌కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి చెప్పారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఫొటో బూత్

పగలూ విద్యుత్తు వెలుగులే..

కోదండరామయ్యనగర్ ఒకటో లైన్ లోని వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటున్నాయి. దీంతో విద్యుత్తు వృథాతో పాటు, దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయి. నెలలుగా రాత్రి, పగలు నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నా విద్యుత్తు సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పరిశీలించి వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

పేరుకున్న చెత్త.. మురుగు వెళ్లేదెలా..?

చుట్టుగుంట సెంటర్‌లోని రైతు బజార్ దగ్గరున్న డ్రెయిన్‌లో చెత్త పేరుకుపోయింది. దీంతో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసనతో సతమతమవుతున్నామని రైతుబజార్‌కు వచ్చే ప్రజలు పేర్కొంటున్నారు. ఈ డ్రెయిన్‌లో మురుగు రోజులుగా నిలిచిపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రంగా తయారైంది. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి డ్రెయిన్‌లోని చెత్త తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

విద్యుత్తు విజిలెన్స్ దాడుల్లో రూ.5.44 లక్షల జరిమానా

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు అక్రమ వినియోగంపై పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి జరిమానా విధించామని విద్యుత్తు శాఖ విజిలెన్స్ విభాగం అధికారులు తెలిపారు. సోమవారం విద్యుత్తు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏఈ రమేష్ ఆధ్వర్యంలో డీఈ గుంటూరు సెక్షన్, కృష్ణనగర్, అత్తిపల్లి, బృందావన్ గార్డెన్స్ ప్రాంతాల్లో తనిఖీలు చేసి అనుమతించిన కేటగిరీకి బదులు ఇతర కేటగిరీకి విద్యుత్తు వినియోగిస్తున్న ఒకరు, అనుమతించిన లోడు కంటే అదనంగా వాడుతున్న 102 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. 103 మందికి రూ. 5.44 లక్షల అపరాధ రుసుం విధించామన్నారు. భారత విద్యుత్తు చట్టం కింద సెక్షన్ 135 ప్రకారం పనిచేయని మీటరు నుంచి విద్యుత్తు వాడుకున్నా, ఉండవలసిన మీటర్‌కు బదులు వేరే మీటర్ పెట్టి వాడుకున్న చౌర్యం జరిగినట్లు భావిస్తామని తెలిపారు. విద్యుత్తు అక్రమంగా వినియోగిస్తే 9440812263, 9440812361 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ముగిసిన మూట్ కోర్టు పోటీలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో జరుగుతున్న 5వ జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు ఆదివారం ముగిశాయి. తమిళనాడుకు చెందిన సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఈరోడ్ న్యాయ కళాశాల విద్యార్థులు వరుసగా మొదటి, ద్వితీయ బహుమతులు సొంతం చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ పాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి వేమన కుప్పుస్వామి, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకరబాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు చెక్కు అందజేస్తున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణ

జనరల్ నోటీసు/ప్రకటన

[illegible]

లోని రేకుల యిల్లును సదరు రేకుల యింటికి సంబంధించిన కప్పు, కలప, ద్వారబంధములు యావద్విశిష్టములతో సహా మరియు సదరు యింటికి అమర్చిన యస్.సి.నెం.099875రు గల కరెంటు కనెక్షన్, మున్సిపల్ మంచినీ. కుళాయి కనెక్షన్‌హక్కు డిపాజిట్‌తో సహా ఆస్తి.

నాయుడు విజయభాస్కర్, అడ్వకేట్, నాయుడు పేట 1వలైను, గుంటూరు, సెల్:98480 57541

శిథిలావస్థలో పోలీస్ గృహ సముదాయం

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ఏళ్ల క్రితం నిర్మించిన పోలీస్ గృహ సముదాయం శిథిలావస్థకు చేరింది. పరిసర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యానగర్ రెండో లైన్‌లోని పోలీస్ గృహసముదాయంలో 30 కుటుంబాలు నివాసాలు ఉండేవారు. నిర్వహణ లోపంతో గృహాలు పూర్తిగా పాడయ్యాయి. భవనాలు పెచ్చులూడుతూ ఒకచోట నిర్మాణానికి మర్రి చెట్టు వేళ్లు పాకి దర్శనమిస్తుంది. ప్రస్తుతం ఈ గృహ సముదాయం వద్ద రెండు వాటాల్లోనే నివాసాలు ఉంటున్నారు. ఈ భవనాలు శిథిలావస్థకు చేరడంతో పాములు, విష పురుగులు పక్కనున్న నివాసాల్లోకి వచ్చి ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో అవస్థలు ఎక్కువగా ఉంటున్నాయని ఇక్కడి వారు చెబుతున్నారు. అరండల్‌పేట, కన్నావారితోట ఏడు లైన్ల పోలీస్ క్వార్టర్స్ వద్ద పరిస్థితి ఇలాగే ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలి.

భవన సముదాయం అధ్వానంగా ఇలా..

అనుమతుల జాప్యంతో..

పోలీస్ గృహ సముదాయం సమస్య పలు మార్లు అధికారుల దృష్టికి వెళ్లినా నిధుల లేమి, ప్రభుత్వం నుంచి అనుమతులు, నిర్ణయాల్లో జాప్యం వంటి కారణాలతో పరిష్కారం కాలేదు. విద్యానగర్, బ్రాడీపేట, కన్నావారితోట ప్రాంతాల్లో పోలీస్ గృహసముదాయాలకు విశాలమైన స్థలాలు ఉన్నందున ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పాత, శిథిల గృహసముదాయాలను పూర్తిగా తొలగించి వాటిస్థానంలో నూతన నిర్మాణాలు చేపడితే రక్షకభటులకు ఉపయోగపడతాయి.

నిరుద్యోగ సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యపై చర్చించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా మాట తప్పిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వడంలేదన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై చర్చించి తీర్మానాలు చేయాలన్నారు. నిరసనలో జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.యశ్వంత్, నాయకులు బన్నీ, అజయ్, ఏఐవైఎఫ్ నాయకులు రెహమాన్, సుభాని, ఖాసీం వలి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ నాయకుల నిరసన

వక్ఫ్ ఆస్తుల జోలికొస్తే సహించం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల జోలికొస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే, వైకాపా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ హఫీజ్‌ఖాన్ అన్నారు. మంగళగిరిలో అంజుమన్ సంస్థకు చెందిన భూములను ప్రభుత్వం తీసుకోవడంపై సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమిలోని ముస్లిం మైనార్టీలు ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని తీవ్రంగా ఖండించాలన్నారు. వక్ఫ్‌బోర్డు మాజీ ఛైర్మన్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా కూటమి ప్రభుత్వం ఖాతరు చేయడం లేదన్నారు. వైకాపా నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంజుమన్ భూముల జోలికి వస్తే ఊరుకోబోమన్నారు. అంజుమన్ భూములను పీపీపీ విధానంలో తీసుకోవడాన్ని రాష్ట్రంలోని ముస్లిం సామాజికవర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడు సిరాజ్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందించిన హఫీజ్‌ఖాన్, ఫాతిమా తదితరులు

ఏఆర్ విభాగం కీలకం

గుంటూరు నేరవార్తలు: ఆర్మ్‌డ్ రిజర్వు (ఏఆర్) విభాగం జిల్లా పోలీసుశాఖకు వెన్నెముకవంటిదని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఏఆర్ పోలీసులకు గత 12 రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా సోమవారం పోలీసు కవాతు మైదానంలో వారి కుటుంబ సభ్యులకు విందు ఏర్పాటు చేశారు. ఏఎస్పీలు హనుమంతు, రమణమూర్తి, డీఎస్పీలు, సీఐలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

అద్దెకు కావలెను
ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ గుంటూరు-2 కార్యాలయమునకు భవనము అద్దెకు కావలెను.
సంప్రదించండి:
9440902468

ప్రథమ వర్ధంతి
"మంచి పోరాటము పోరాడితిని నా పరుగు కడముట్టించితిని. విశ్వాసము కాపాడుకొంటిని" II తిమోతి 4:7

గాయకులు, స్వరశిల్పి, శాంతి సువార్త పరిచర్య స్థాపకులు
కీ.శే. పీటర్‌పాల్ చిక్కాల గారు
Rtd. MEO & Project Officer
జననం: 08-12-1937, మరణం: 10-02-2025
కుమారులు - కోడళ్ళు
మనుమలు, మనుమరాళ్ళు

IN THE COURT OF THE HON'BLE ADDL, CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM MOBILE COURT, AT: GUNTUR O.S. NO. 441 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Shirdi Sai Mahila Swayam Sahayaka Sangham, Rep. by it's President Gajula Praneeta, W/o. Venkata Narayana & Secretary, Settipalli Padma, W/o. Nageswara Rao, R/o. Door No.4-8-28, 8/2 Lane, Brodipet, Guntur-522002.
2) Gajula Praneeta, W/o. Venkata Narayana, Age about 37 Years, R/o. Door No.5-16-64, 4/2 Lane, Brodipet, Guntur-522002.
3). Settipalli Padma, W/o. Nageswara Rao, Age about 40 Years, R/o. Door No.4-8-32, 8/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
4). Chruguri Ankamma, D/o. Charles, Age about 44 Years, R/o. Door No.2-63-2, 6/3 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
5). Devarakonda Devamani, W/o. Bhaskara Rao, Age about 50 Years, R/o. Door No.2-119-2, 9/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
6). Kukkamalla Sujatha W/o. Mariyadasu, Age about 51 Years, R/o. Door No.2-71-2, 5/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
7). Pandipati Sarada, W/o. Suresh Babu, Age about 42 Years, R/o. Door No.1-50-5, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
8). Mannam Nirmala, W/o. Abraham, Age about 39 Years, R/o. Door No.6-3-148, 8/4 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
9). Kuchipudi Mariya Rani @ Bartilla D/o. Balaswamy, Age about 46 Years, R/o. Door No. 1-25-5, 5/2 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
10). Ravi Margaret, W/o. Sundara Rao, Age about 46 Years, R/o. Door No.2-50-2, 5/5 Lane, Brodipet, Guntur, Guntur District -522002.
11). Kommu Mary Narasa @ Narasamma, W/o. Balaiah, Age about 48 Years, R/o. Door No.2-71-2, 7/7 Lane, Brodipet, Guntur, Guntur District -522002. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ పనులు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు ది.19.02.2026 తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం 10.30 ని.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరఫున లాయరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ.19.02.2026
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాడీపేట బ్రాంచి, గుంటూరు వారి తరఫున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్, ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

నిత్యం గంటసేపు వ్యాయామం చేయండి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం వార్షిక క్రీడా దినోత్సవం ముగింపు ఘనంగా నిర్వహించారు. పిల్లల వైద్యులు డాక్టర్ టి.చంద్రశేఖర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరంలో సాధించిన విజయాలను భవిష్యత్తు ప్రణాళికలను వ్యాయామ ఉపాధ్యాయులు వివరించారు. పోటీల్లో గెలుపొందిన పృథ్వి హౌస్ బృందానికి కప్ అందజేశారు. డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్యం గంట పాటు వ్యాయామం చేయాలన్నారు. యోగాసనాలు, కర్రసాము, కరాటే విన్యాసాలు, స్కేటింగ్, నృత్యాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. క్రీడా విజేతలను నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ కె. బసవపున్నయ్య, కరస్పాండెంట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

పృథ్వి హౌస్ విజేతలకు కప్ అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థినుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపల్ సంధ్య, అధ్యాపకులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు సోమవారం జరిగాయి. వీటిలో కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కంపెనీ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, ప్రిన్సిపల్ సంధ్య. టి పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థినులను ఈ సందర్భంగా అభినందించారు.

రాష్ట్రంలో పరిణామాలతో ప్రజల్లో గందరగోళం

బ్రాడీపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొందని గౌడ ప్రజా సంక్షేమం రాష్ట్ర అధ్యక్షుడు జీవీఆర్ నారగోని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు.. తెదేపా నాయకులపై దాడులు చేశారని, కేసులు పెట్టారని, తిరిగి తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలపై అదే పంథా అనుసరిస్తుందన్నారు. వైకాపా హయాంలో జోగి రమేష్ దుందుడుకుగా వ్యవహరించారని, దానికి ఆయన్ను జైల్లో పెట్టారని, తిరిగి ఆయనపై దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ముఖ్యమంత్రులు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ ప్రజా సంక్షేమ సంఘం నాయకులు జె.హనుమంతరావు, అయ్యనబాబు, మల్లికార్జునరావు, శంకరరావు, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌడ ప్రజా సంక్షేమం రాష్ట్ర అధ్యక్షుడు జీవీఆర్ నారగోని

అర్జీల పరిష్కారానికి చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రతివారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం జీఎంసీ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక-18, ఇంజినీరింగ్-16, రెవెన్యూ-15, ప్రజారోగ్య-3, ఉపాసెల్-3, అకౌంట్స్ విభాగం-3 చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. వాటిని ఆయా విభాగాలకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఆక్రమణలు వంటి సమస్యల సత్వర పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీ సీహెచ్ శ్రీనివాస్, సీపీ రాంబాబు, ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మేయర్ రవీంద్ర

ప్రకటన

[illegible]

ఇ. సీతారామిరెడ్డి, అడ్వకేట్, గుంటూరు. సెల్: 9885085785

బాలుడి పేగులో పిన్నీసు

● బయటకు తీసిన వైద్యులు



పేగుల్లో ఇరుక్కున్న పిన్నీసు బయటకు తీశాక..

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బాలుడి పేగులోకి చేరిన పిన్నీసును వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బయటకు తీశారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పెద్ద అంబడిపూడికి చెందిన బాలుడు రెహాన్ (5) సోమవారం ఉదయం ఆడుకుంటూ నోట్లో పిన్నీసు పెట్టుకున్నాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో నుంచి లోపలకు జారిపోయింది. వెంటనే తల్లిదండ్రులు నరసరావుపేటలోని యశ్వర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ నిఖిలేష్ యండమూరి బాలుడి ఉదర భాగంలో ఎక్స్‌రే తీసి పిన్నీసు పేగు లోపల ఇరుక్కుపోయిందని గుర్తించారు. అధునాతన పద్ధతిలో ఎండోస్కోపీ సాయంతో దానిని బయటకు తీసి బాలుణ్ని కాపాడారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. నిఖిలేశ్ సూచించారు.

స్వర్ణ కార్యాలయాలపై నిరంతర పర్యవేక్షణ

● అమల్లోకి మూడంచెల వ్యవస్థ
● డిప్యుటేషన్లపై 2,778 మంది అధికారుల నియామకం
● విధులు, బాధ్యతలపై మార్గదర్శకాలు విడుదల

ఈనాడు, అమరావతి: స్వర్ణ గ్రామ, వార్డు శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన మూడంచెల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో ఈ కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారుల నియామక ప్రక్రియను పూర్తిచేసిన ఆ శాఖ.. వారికి సంబంధించిన విధులు, బాధ్యతలపై సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ/వార్డు సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పలు ఇబ్బందులు తలెత్తడంతో కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాటిని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలుగా పేరు మార్పుచేయడంతో పాటు పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం డిప్యుటేషన్లపై ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 2,778 మంది అధికారులను నియమించింది.

జిల్లాస్థాయి అధికారుల విధులు

● జిల్లాలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలి ● ప్రజలకు నిర్దేశిత కాల వ్యవధిలో సేవలందేలా చూడాలి ● కార్యాలయాల తనిఖీలు చేసి లోపాలు సరిదిద్దాలి ● స్వర్ణ గ్రామ, వార్డు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగులు ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై వెళ్లకుండా చూడాలి ● హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల బయోమెట్రిక్ నమోదు చేయాలి ● ప్రజలకు అందించే సేవలపై వసూలు చేసే రుసుములు అదే రోజు, తప్పనిసరి పరిస్థితుల్లో మరుసటి రోజు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలి ● ఉద్యోగులపై ఫిర్యాదులు, అక్రమాలపై విచారణ చేసి.. క్రమశిక్షణ చర్యల కోసం కలెక్టర్, రాష్ట్ర స్వర్ణ గ్రామ, వార్డు శాఖకు నివేదికలు పంపి, వారి నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయాలి.

మండల, పట్టణ స్థాయిలో ఇలా..

● మండల, పట్టణ స్థాయి పర్యవేక్షణ అధికారులు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతుల పరంగా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి ● ఐటీ సేవల పరంగా పరికరాలు (కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్) సక్రమంగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి ● ఆధార్ కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలి. ప్రతి ఆరు నెలలకు ఒక ఆధార్ కేంద్రం తనిఖీ చేయాలి ● ప్రతి పౌరుడూ ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలి ● ఆధార్ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాలి.

యూరప్ పర్యటనకు ఇద్దరు మహిళా రైతులు

నరసమ్మ, జ్యోతి

ఈనాడు, అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా దురుబిలికి చెందిన ఆరిక నరసమ్మ, అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సంతపాలేనికి చెందిన లాలం జ్యోతి అనే ఇద్దరు మహిళా రైతులకు యూరప్ పర్యటించే అరుదైన అవకాశం దక్కింది. వీరు జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోలాండ్, బెల్జియం సహా ఏడు దేశాల్లో 30 రోజుల పాటు పర్యటించనున్నారు. ఆయా దేశాల్లోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్గానిక్ ట్రేడ్ ఫెయిర్‌లను సందర్శిస్తారు. అక్కడ అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ ఇద్దరు రైతులను ఎంపిక చేసినట్లు రైతు సాధికార సంస్థ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రైతులతో పాటు అధికారులు యర్రకొండ సుధాకర్, స్వాతి మంగళవారం యూరప్ బయల్దేరనున్నారు. బెర్లిన్‌కు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ఈ పర్యటన నిర్వహిస్తోంది.

బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా పటిష్ఠ చర్యలు

● ప్రజలు ఆందోళన చెందొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

ఈనాడు, అమరావతి: బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ఠమైన నియంత్రణ చర్యలు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 'అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని పుత్తవారి పల్లె, అమ్మగారిపల్లెలో బర్డ్ ఫ్లూని గుర్తించిన వెంటనే అప్రమత్తమై అవసరమైన సహాయ బృందాలను మోహరించాం. వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకున్నాం. సదుం మండలంలోని మరో గ్రామం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం నుంచీ నమూనాలను భోపాల్ ప్రయోగశాలకు పంపాం, వాటిపై నివేదికలు రావాల్సి ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోని కోళ్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పశువైద్యులు సూచనలిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ సంచాలకులు దామోదర్‌నాయుడు కార్వేటినగరం మండలంలో పర్యటించి, ఫ్లూ నియంత్రణకు పాటించాల్సిన చర్యలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు' అని మంత్రి తెలిపారు. 'ఈ ఫ్లూ పక్షులకు మాత్రమే సంబంధించినది. బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లు వినియోగం సురక్షితమే. కోళ్ల పెంపకందారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలి. వాటిలో ఏవైనా అసాధారణ మరణాలు గమనిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులకు సమాచారం అందించాలి' అని మంత్రి నిర్దేశించారు.

శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన

● ఆలస్యంగా స్పర్శ దర్శనాలకు అనుమతించడంతో ఆగ్రహం
● గేట్లు ఎక్కి ప్రధాన ద్వారం వైపు చొచ్చుకెళ్లిన వైనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. సాధారణ, శివదీక్షా భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనానికి శివదీక్షా భక్తులు తెల్లవారుజామున 2 గంటల నుంచి చంద్రావతి కల్యాణ మండపంలో గంటల తరబడి ఎదురుచూశారు. ఉదయం 10 గంటలైనా దర్శనం జరగకపోవడం, క్యూలైన్లు నిలిచిపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. చంద్రావతి కల్యాణ మండపం వైపు క్యూలైన్ల నుంచి శివదీక్షా భక్తులు, పుష్కరిణి ఇనుప గేటు వద్ద సాధారణ భక్తులు గేటుపైకి ఎక్కి నేరుగా కృష్ణదేవరాయ గోపురం వైపు ఒకేసారి రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. వందల సంఖ్యలో భక్తులు ఇనుప గేటును బలవంతంగా నెట్టేసి ఆలయంలోకి చొచ్చుకెళ్లారు. వీరిని యంత్రాంగం కట్టడి చేయలేకపోయింది. సాయంత్రం 5 గంటల వరకూ పరిస్థితి అదుపులోకి రాకపోవడం గమనార్హం. కొందరు భక్తులు గోపురం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దేవస్థానం ఈవో, ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏర్పాట్ల కరవు: బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ తరపున ఉత్సవాల ప్రత్యేక అధికారిగా రీజనల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమించారు. ఆయన ధ్వజారోహణంలో పాల్గొన్న తర్వాత తిరుగుముఖం పట్టారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నప్పటికీ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అందుబాటులో లేరు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయం వద్దకు వచ్చి రద్దీని చక్కదిద్దే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఆలయ పరిసరాల్లో సరిపడా పోలీస్ అధికారులు, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం, క్యూలైన్లు, ఇంజినీరింగ్ అధికారులు ఆలయం వైపు గేట్లను సక్రమంగా నిర్మించక పోవడం వంటి లోపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కృష్ణదేవరాయగోపురం ఎదుట నిరసన తెలుపుతున్న శివదీక్షా భక్తులు

శివభక్తులపై ఏఎస్పీ లాఠీఛార్జ్

స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుండడంతో శివదీక్షా భక్తులు నిరసన వ్యక్తం చేస్తూ గోపురం వద్దకు చేరుకోగా, ఆఘమేఘాల మీద తన సిబ్బందితో సాయంత్రం అక్కడికి వచ్చిన ఏఎస్పీ యుగంధర్‌బాబు శివదీక్షా భక్తులపై లాఠీ ఛార్జ్ చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో భక్తులు అక్కడే బైఠాయించి ఏఎస్పీ తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న భక్తులపై దాడి చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శివదీక్షా భక్తులపై లాఠీఛార్జి చేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

గతి లేదని వస్తే గెంటేస్తామన్నారు!

ఒకరి భుజంపై ఒకరు చేయి వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ కార్యాలయం మెట్లు ఎక్కుతున్న వీరంతా అంధులు. తిరుపతిలోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో వసతి పొందుతున్నారు. హాస్టల్‌లో సౌకర్యాల లేమి, నాసి రకం భోజనంపై ఫిర్యాదు చేయడానికి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రయాసపడి వచ్చినా ఇక్కడి సిబ్బంది తమ సమస్యలను పట్టించుకోలేదని, శరణాలయం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని కార్యాలయం నుంచి తిరిగి వెళిపోతూ వాపోయారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ-ప్యాంట్రీ సేవలకు శ్రీకారం

దిల్లీ: రైల్లో నుంచే ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు ఈ-ప్యాంట్రీ సేవలను ఐఆర్‌సీటీసీ ప్రవేశపెట్టింది. తొలుత వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రారంభించగా.. 25 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో విశాఖపట్నం నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ ఉంది. ప్యాంట్రీ కారు కలిగిన ఎంపిక చేసిన రైళ్లలో ఈ సేవలను పొందొచ్చు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ 'టికెట్ హిస్టరీ' సెక్షన్‌లో ఈ-ప్యాంట్రీ మీల్ ఆప్షన్ కనిపిస్తుంది. మీల్ బుక్ చేసుకున్నాక వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాన్ని డెలివరీ సమయంలో చూపించాలి.

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం



మేరీమాత విగ్రహంతో వేదిక వద్దకు వస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు తదితర గురువులు

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడలో ప్రసిద్ధ క్రైస్తవ క్షేత్రం గుణదల కొండపై మేరీమాత మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ముఖ్యఅతిథులుగా జూబిలేరియన్ ఫాదర్ నేలటూరి ఫ్రాన్సిస్, సిల్వర్ జూబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసఫ్ హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మత పెద్దలు ప్రారంభ పవిత్ర సమష్టి దివ్యపూజాబలి సమర్పించి, భక్తులకు దివ్య సత్ప్రసాదం అందజేశారు. సాయంత్రం గుణదల వీధుల్లో మేరీమాత స్వరూపాన్ని ఊరేగించారు. కొండ కింద ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల మైదానంలో పూజా వేదికపై మేరీమాతను ప్రతిష్ఠించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా విశ్వాసులు తరలివచ్చారు.

వేడుకలకు హాజరైన విశ్వాసులు

నగర వనం.. ఆహ్లాదం ఘనం

జంతువుల బొమ్మలతో ఆకర్షణీయంగా..

గ్రానైట్ రాయిపై..

గుంటూరు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పేరేచర్ల నగరవనాన్ని రూ.1.40 కోట్ల వ్యయంతో సుందరీకరించారు. గత వైకాపా హయాంలో దీన్ని పట్టించుకునే నాథుడే లేకపోయాడు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పలు హంగులు సమకూర్చారు. చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు, జంతువుల బొమ్మలు ప్రదర్శన, వ్యాయామశాల, యోగా కేంద్రం అందుబాటులోకి తెచ్చారు. పెద్ద పులి, చిరుత, ఎలుగుబంటి, అడవి నక్క, తోడేలు, ఏనుగు తదితర బొమ్మలు, కోయంబత్తూరు కళాకారులతో గ్రానైట్ రాళ్లపై చెక్కిన పాము, కప్ప, ఉడుత తదితర 25 రకాల వన్యప్రాణుల శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి. **- ఈనాడు అమరావతి, మేడికొండూరు, న్యూస్‌టుడే**

సమస్యల పరిష్కారానికి సమ్మెకు సిద్ధం

అర్ధనగ్న ప్రదర్శనతో రోడ్లు ఊడుస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి అవసరమైతే సమ్మెకు సిద్ధమని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక నాయకులు నినదించారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన వంటావార్పు కార్యక్రమాలు సోమవారం పదో రోజు కొనసాగాయి. నిరసనలో భాగంగా జేఏసీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శనతో చీపుర్లు పట్టి.. రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. నిరసనలో జేఏసీ నాయకులు మొవ్వా వెంకటేశ్వరరావు, తోట వెంకటరామయ్య, పి.సత్యనారాయణ, అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, కోశాధికారి బొబ్బా సుబ్రహ్మణ్యం, మట్టపర్తి జయరాం, కుంపట్ల అయ్యప్ప నాయుడు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు కె.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పూజారి సుబ్బారావు పాల్గొన్నారు. నిరసనకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు అంజిబాబు సంఘీభావం తెలిపారు.

'దాడుల సంస్కృతి సరికాదు'



అంబటి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వనిత, మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా నాయకులపై కూటమి ప్రభుత్వం చేయిస్తున్న దాడులకు మూల్యం చెల్లించుకునే సమయం దగ్గర్లోనే ఉందని మాజీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను సోమవారం ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'పోలీసు వ్యవస్థ ఉందా.. లేదా అనే అనుమానం కలుగుతోంది. పోలీసులు దగ్గరుండి దాడులు చేయిస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని కేసులు పెట్టి జైలుపాల్జేస్తున్నారు. అంబటి రాంబాబు కార్యాలయం, ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు లేవు. నామమాత్రంగా స్టేషన్‌కు పిలిచి బెయిల్ ఇచ్చి పంపించారు. రాజకీయంగా బలమైన నాయకులను ఇబ్బందులు పెట్టాలని కూటమి ప్రభుత్వం దాడి చేసే సంస్కృతిని తీసుకొచ్చింది. తిరుమల లడ్డూ విషయం అడ్డు పెట్టుకుని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం'.. అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాంబాబు ఇల్లు, కార్యాలయంపై దాడి చేశారన్నారు. రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో వైకాపా నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా, నాయకులు పాల్గొన్నారు.

మేలైన విధానాలతో సాగు ఖర్చులు ఆదా



మాట్లాడుతున్న ఆంగ్రూ విస్తరణ సంచాలకుడు శివనారాయణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులు పంటల సేద్యంలో పెట్టుబడి వ్యయం తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకుడు జి.శివనారాయణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలో సమగ్ర పోషక యాజమాన్యంపై నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. శివనారాయణ మాట్లాడుతూ కోర్సులో నేర్చుకున్న పాఠ్యాంశాల ఆధారంగా రైతులకు సాగు ఖర్చు తగ్గించి మేలైన విధానాలు చెప్పాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో లాంఫాం ఏడీఆర్ ఎన్వీవీఎస్ దుర్గాప్రసాద్, వెస్టిజ్ సంస్థ ప్రాంతీయ మేనేజర్ ఎస్.ఆనంద్‌ప్రసాద్, సమేతి ఏవో మంగమ్మ, గుంటూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎ.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సమసమాజం సాకారం

ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, పక్కన కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఆషారాణి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సమాజంలో వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమష్టి కృషితో సమసమాజం సాధ్యం అవుతుందన్నారు. వెట్టిచాకిరీ వ్యవస్థ ఒక సామాజిక దురాచారమని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవప్రద జీవనానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ఎక్కడైనా బలవంతపు కార్మిక వ్యవస్థ, బానిసత్వం వంటి ఘటనలు కనిపిస్తే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఆషారాణి, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, కార్మిక శాఖ డీసీ ఎ.గాయత్రీదేవి, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, డీపీవో నాగసాయికుమార్, కార్మిక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు మద్దూరు ఇసుక రీచ్, సర్వే నెం. 233-1, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 6.00 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 60,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 90,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.233-1, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 6.00 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com,
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 6.00 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 60,000 క్యూబిక్ మీటర్లు లేక 90,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం) సమయం: మధ్యాహ్నం 12:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
f.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
m.	తహశీల్దారు వారి కార్యాలయములు పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దారు వారి కార్యాలయములు కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా	
o.	గ్రామ పంచాయితి కార్యాలయములు చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం, రొయ్యూరు (గ్రామము), పల్లూరుపాలెం (గ్రామము), బొడ్డుపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
p.	గ్రామ పంచాయితి కార్యాలయములు మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం, గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు పోతవరం-2 ఇసుక రీచ్, సర్వే నెం. 01, పోతవరం గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేక) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.01, పోతవరం (గ్రామం), పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com,
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేక) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం) సమయం: ఉదయం 10:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, పోతవరం గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
f.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
m.	తహశీల్దారు వారి కార్యాలయములు పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దారు వారి కార్యాలయములు కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా	
o.	గ్రామ పంచాయితి కార్యాలయములు చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం, రొయ్యూరు (గ్రామము), పల్లూరుపాలెం (గ్రామము), బొడ్డుపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
p.	గ్రామ పంచాయితి కార్యాలయములు మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం, గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

(c) eenadu

ఈనాడు అమరావతి
కృష్ణా
మంగళవారం ఫిబ్రవరి 10, 2026 5

విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావుతో కలిసి జూబిలేరియన్ గురువులు మద్దాల జోసఫ్, నేలటూరి ఫ్రాన్సిస్ తదితరులు వేడుకల ప్రారంభ సమష్టి దివ్య పూజాబలి సమర్పించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పటమట

విద్యుత్తు వెలుగుల్లో గుణదల కొండ

కట్టలే కావాల... కష్టాలు మాకేల?

- రహదారుల విస్తరణ కథ మొదటికి...
- అయినోళ్ల కోసం రోడ్ల టెండర్ల రద్దు

ఈనాడు - అమరావతి

"విజయవాడ నగరంపై ట్రాఫిక్ రద్దీ తగ్గించే ప్రత్యామ్నాయ రహదారుల విస్తరణ పనుల కథ మళ్లీ మొదటికి వచ్చింది. పిలిచిన టెండర్లను ప్రజారోగ్య శాఖ రద్దు చేసింది. సాంకేతిక బిడ్లను తెరిచిన తర్వాత రోజుల తరబడి నాన్చి చివరకు అధికారులు రద్దు చేశారు. ఈ పనులను రద్దు చేయడం ఇది రెండోసారి. పనులు ప్రారంభించి ప్రజల కష్టాలు తొలగించడంపై కాకుండా.. అయిన వారికి పనులు కట్టబెట్టేందుకే రద్దు బాటపట్టారు. కొందరు కాంట్రాక్టర్ల మేలు కోసమే ఇలా రద్దు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి."

లెస్‌కు కోట్ చేసినా..

నగరంలోని ప్రధాన మార్గాలకు మూడు ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధి కోసం గత ఏడాది డిసెంబరులో సీఆర్డీఏ నిధులతో ప్రజారోగ్య శాఖ ఇంజినీరింగ్ విభాగం కోట్లతో టెండర్లు పిలిచింది. రూ.25.40 కోట్లతో బల్లెంవారివీధి నుంచి నిడమానూరు మెయిన్‌రోడ్డు కూడలి వరకు రహదారి విస్తరణ, రూ.25.21 కోట్లతో మహానాడు రోడ్డును బల్లెం వారివీధి నుంచి పోరంకి-నిడమానూరు మెయిన్‌రోడ్డు వరకు, రూ.22.35 కోట్లతో బందరు రోడ్డు నుంచి హైటెన్షన్ లైన్ రోడ్డు కూడలి వరకు విస్తరించేందుకు రూ.72.96 కోట్లతో అధికారులు టెండర్లు పిలిచారు. మూడు పనులకూ కొన్ని సంస్థలు లెస్‌కు కోట్ చేశాయి.

బల్లెం వారి వీధి నుంచి మహానాడు రోడ్డు మీదుగా హైటెన్షన్ లైన్ రోడ్డుకు వెళ్లే మార్గం

40 రోజుల తర్వాత తీరిగ్గా..

బిడ్ల పరిశీలన పేరుతో ప్రజారోగ్య శాఖ అధికారులు దాదాపు 40 రోజులు ఏ నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలబించారు. సాంకేతిక బిడ్లను తెరిచిన తర్వాత టెండర్లను రద్దు చేశారు. ఈ పనులకు తొలిసారి గత ఏడాది సీఆర్డీఏ టెండర్లు పిలిచి సాంకేతిక బిడ్లను తెరవకుండానే రద్దు చేశారు. రెండుసార్లు పిలిచిన టెండర్లను రద్దు చేయడం వెనుక తమకు కావాల్సిన గుత్తేదారులకు పనులు కట్టబెట్టేందుకు అనే విమర్శలు ఉన్నాయి.

తాజాగా మరోసారి...

రహదారుల విస్తరణ పనుల టెండర్లను పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు ఈనెల 7న రద్దు చేశారు. అదే రోజు తిరిగి మూడోసారి టెండర్లు పిలిచారు. బిడ్ల దాఖలుకు ఈనెల 21 వరకు గడువు ఇచ్చారు. అధికారులు టెండర్లను రద్దు చేసి.. హడావుడిగా అదే రోజు మరోసారి పిలవడం కొసమెరుపు. దీనిపై గుంటూరు ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఎస్‌ఈ శ్రీనివాస్ వివరణ కోరగా.. బిడ్లు దాఖలు చేసిన సంస్థలకు సరైన పత్రాలు లేనందున కమిటీ నిర్ణయం మేరకు రద్దు చేసినట్లు చెప్పారు.

ఈ-నారీ.. అక్రమాలకు లేదిక దారి..!

డ్వాక్రా సంఘాల్లో సంస్కరణలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

డ్వాక్రా సంఘాల కార్యకలాపాలు పక్కాగా ఉండేలా, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఉండేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో పొదుపు సొమ్ము పక్కదారి పట్టడం, రుణ వాయిదాలను కొందరు సంఘ నిర్వాహకులు స్వాహా చేయడం వంటివి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యులపై పోలీసు కేసులు పెట్టడం మినహా బాధితులకు చేయగలిగిందేమీ లేకుండా పోయింది. సెర్ప్, డీఆర్డీఏ నుంచి కూడా ఘటనలపై విచారణ చేయడం మినహా పెద్దగా రికవరీ చేసిన దాఖలాల్లేవు. వీటన్నింటికీ పరిష్కారంగా 'ఈ-నారీ' విధానం, 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో యాప్‌ను ప్రవేశపెట్టారు.

సమస్త సమాచారం అందుబాటులో: పొదుపు సంఘాల కార్యకలాపాలు, రుణాలు, వాయిదాలు, పొదుపు మొత్తాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని పుస్తకాలతో పాటు, ఆన్‌లైన్‌లో కూడా పొందుపరిచేలా వెలుగు ఆధ్వర్యంలో సంస్కరణలు చేపట్టారు. దీని కోసం ఈ-నారీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. 10 సంఘాలకు ఒక ఈ-నారీ చొప్పున నియమిస్తున్నారు. ప్రతి నెల 8 రోజుల పాటు వీరు తమకు కేటాయించిన సంఘాల పుస్తకాలు రాయడం, గ్రామైక్య సంఘాలు(వీఓఏ) పర్యవేక్షణలో వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటివి నిర్వహిస్తారు. దీనికి ఏఐ సాయం కూడా తీసుకుంటారు. ఇందుకు గాను ఒక్కో ఈ-నారీకి రోజుకు రూ.300 చొప్పున పారితోషికం చెల్లిస్తారు.

బాపులపాడులో శిక్షణ పొందుతున్న ఈ-నారీ ప్రతినిధులు

జిల్లాలో ఇదీ పరిస్థితి:

జిల్లా	డ్వాక్రా సంఘాలు
కృష్ణా	29,302
ఎన్టీఆర్	25,006

అరచేతిలో సమాచారం

సాధారణంగా మొన్నటి వరకు డ్వాక్రా సంఘాల్లో కార్యకలాపాలన్నీ వీఓఏల బాధ్యులు, సీఆర్పీల కనుసన్నల్లోనే జరిగాయి. బ్యాంకు నుంచి రుణాలు తీసుకునేటప్పుడు, తప్పనిసరి సమావేశాలప్పుడు మాత్రమే సంఘ సభ్యులు హాజరయ్యేవారు. పొదుపు మొత్తాలు, రుణ వాయిదాల లెక్కలు కూడా అంతగా తెలుసుకునేవారు కాదు. దీంతో చాలా మండలాల్లో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటికి అడ్డుకట్ట వేస్తూ, తమ సంఘానికి సంబంధించిన లెక్కలన్నీ తెలుసుకునేందుకు వీలుగా 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో ఓ యాప్‌ని రూపొందించారు. దీని ద్వారా సంఘానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఇంట్లో ఉండే తెలుసుకునే వెసులుబాటు లభిస్తుంది. కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలో ప్రస్తుతం దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. త్వరలోనే అంతటా అమల్లోకి రానుంది.

నౌకల తయారీ, మరమ్మతుల కేంద్రానికి ప్రభుత్వం పచ్చజెండా

బందరు పోర్టు అభివృద్ధికి కీలక నిర్ణయాలపై ఎంపీ హర్షం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మచిలీపట్నంలో నౌకల తయారీ.. వాటి మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంపై ఎంపీ బాలశౌరి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 'మచిలీపట్నం ఓడ రేవుకు మరిన్ని అవకాశాలు తెచ్చేందుకు ఈ అనుమతులు కీలకం. ఇది ప్రాంతీయ అభివృద్ధికి దోహద పడుతుంది. రాష్ట్ర మారిటైమ్ బోర్డుకు అవసరమైన అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పోర్టు జాబితా, అంతర్జాతీయ సంస్థలతో పోర్టు గుర్తింపు పొందుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా మచిలీపట్నంలో నౌకల తయారీ.. ఓడల మరమ్మతు సౌకర్యం ఏర్పాటుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఇవి కార్యాచరణలోకి వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికాభివృద్ధికి పోర్టు కీలకంగా మారుతుంది. బందరు పోర్టు ప్రజల దీర్ఘకాలిక కల నెరవేరే దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు' అని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు.

ప్రగతి పరుగులో మేటి పథం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

జిల్లా ప్రగతి సోపానాన్ని చకచకా అధిరోహిస్తోంది. వ్యవసాయం, సేవా రంగాల్లో మంచి వృద్ధి రేటు సాధిస్తోంది. జీడీడీపీ, తలసరి ఆదాయం విషయంలో మెరుగుదలతో దూసుకెళుతోంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

వృద్ధి రేటు పరుగులు : గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమస్టిక్ ప్రొడక్ట్ (జీడీడీపీ) ర్యాంకుల్లో 2024-25లో రూ.83,584కోట్లతో రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్న జిల్లా 2025-26లో రూ.98,801కోట్లకు చేరుకుని 3వ స్థానంలో నిలిచింది. మొదటి ర్యాంక్ విశాఖ, తర్వాత ర్యాంకులో ఎన్టీఆర్ ఉన్నాయి. తలసరి ఆదాయంలో రూ.4,08,829 నుంచి రూ.4,82,078కు చేరుకుని గతంలో ఉన్న రెండో ర్యాంకులో నిలిచింది. ★ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 2024-25లో రూ.39,028 కోట్ల నుంచి రూ.48,499 కోట్లతో అదే రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది. ★ సేవా రంగంలో రూ.28,973కోట్ల నుంచి రూ.32,558కోట్లు చేరుకుని ఆరో ర్యాంకులో నిలిచింది. ★ పరిశ్రమల రంగంలో రూ.9,307కోట్ల నుంచి రూ.10,024కోట్లు సాధించి 13వ స్థానంలో ఉంది.

★ రాజధానికి మట్టి తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విషయంపై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడారు. ఎలాంటి అవాంతరాలు రాకుండా కలెక్టర్లే పర్యవేక్షించాలని ఆయన సూచించారు. కలెక్టర్ బాలాజీ స్పందిస్తూ.. గన్నవరం ప్రాంతం నుంచి మట్టి తరలిస్తున్నారని.. బాపులపాడు మండలంలో మరో 80 ఎకరాల భూములు గుర్తించామని తెలిపారు. అక్కడ నుంచి కూడా మట్టి తరలించేందుకు చర్యలు చేపడతామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తామని బదులిచ్చారు.

వర్చువల్ విధానంలో సమావేశానికి హాజరైన కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై నోటీసులు

'ఈనాడు' కథనాలతో అధికారుల్లో కదలిక

ఈనాడు, అమరావతి: పెనుగంచిప్రోలు, రామవరప్పాడు, ముక్త్యేశ్వరపురం పంచాయతీల్లో వైకాపా పాలనలో అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేసిన పలువురు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు సోమవారం పంచాయతీ రాజ్ అధికారులు షోకాజ్‌లు జారీ చేశారు. నిధుల దుర్వినియోగంపై తగు వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. తొలుత ఈ మూడు పంచాయతీల అక్రమాలపై గ్రామస్థులు పోరాడినా ఎవరికీ పట్టించుకోలేదు. 'ఈనాడు'లో 'అక్రమం మేసింది... అధికారం దాచింది', 'పాత పనుల్లో గుట్టు.. కొత్త బిల్లుల్లో కనికట్టు' శీర్షికలతో కథనాలు ప్రచురించగా అధికారులు విచారణ చేపట్టారు. అయినా కొలిక్కి తేకుండా తాత్సారం చేయగా 'నిధులు మెక్కి.. విచారణ తొక్కి' శీర్షికన కథనం ఇవ్వగా నామమాత్ర నిధుల దుర్వినియోగం అని మళ్లీ మసిపూసే ప్రయత్నం చేశారు. ఆపై 'అంతు చూస్తారంటే.. అంత లేదన్నారు' శీర్షికతో మరో కథనం ప్రచురించగా కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహించడంతో ఎట్టకేలకు అక్రమాలపై ప్రాథమిక నివేదిక సిద్ధం చేసి నోటీసులు జారీ చేశారు.

అంత గోప్యమా? మూడు పంచాయతీల్లో ఫిర్యాదుల మేరకే రూ.13 కోట్ల అక్రమాలు జరిగాయి. రాజకీయ ఒత్తిడితో నిధుల దుర్వినియోగం సమాచారం అధికారులు బయటపెట్టడం లేదు. పెనుగంచిప్రోలులో రూ.1.33 కోట్లు, ముక్త్యేశ్వరపురంలో రూ.3.5 కోట్లు, రామవరప్పాడులో రూ.4.43 కోట్లు అక్రమాలు జరిగాయని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

గ్యాస్ డెలివరీ బాయ్స్ ఆచూకీ లభ్యం!

భవానీపురం - న్యూస్‌టుడే: విద్యాధరపురంలోని రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీలో తుపాకీ చూపించి నగదు దోచుకెళ్లిన కేసులో పురోగతి సాధించినట్లు తెలిసింది. ముగ్గురు నిందితుల జాడను కనిపెట్టినట్లు సమాచారం. రాజస్థాన్‌కు చెందిన భజరంగ్, దినేష్, దీరజ్‌లు ఇటీవల గ్యాస్ ఏజెన్సీ నుంచి రూ.1.50 లక్షలు, రెండు ఫోన్లతో బైక్‌పై పరారైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి వారికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ఆచూకీ లభించలేదు. నిందితుల ఫోన్లు ఇంకా స్విచాఫ్‌లోనే ఉన్నాయి. ఘటన అనంతరం వీరు తమ స్వస్థలాలకు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో వీరిని పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాజస్థాన్‌లోని వీరి ప్రాంతాలకు వెళ్లాయి. అక్కడి స్థానిక పోలీసుల సాయం తీసుకున్నారు. నిందితులు అక్కడే ఉన్నట్లు గుర్తించారు. నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. వీరిని ఒకటి, రెండు రోజుల్లో అదుపులోకి తీసుకునే వీలుంది.

అంతిమయాత్ర

జననం 05-06-1944

మరణం 08-02-2026

కీ॥శే॥ వేగే శేషగిరిరావు గారు

ది. 08-02-2026 ఆదివారం నాడు పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
శోకతప్త హృదయాలతో.... కుటుంబ సభ్యులు

అంతిమయాత్ర: ది. 11-02-2026 బుధవారం (రేపు) ఉ॥ 9 గంటలకు విజయవాడ, మాచవరం డౌన్, Ch.రామబ్రహ్మం స్ట్రీట్‌లోని మా స్వగృహము నుండి బయలుదేరును.
ఫోన్: 78932 12504, 90328 28288

ముక్కులదిరే వేదన.. ముద్ద పోరుకు యాతన

మ్యాన్‌హోల్స్‌లో దిగి మురికిని బకెట్లతో తోడి తరలించే రోజువారి కూలీలు వీరు. నగరపాలకసంస్థ పరిధిలో మురుగునీరు సరిగా ప్రవహించని మ్యాన్‌హోల్స్‌లోకి దిగి పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను బకెట్లతో తోడి శుభ్రం చేస్తారు. వీరికి కనీసం నోటికి మాస్కులు, చేతులకు గ్లౌజులు కూడా లేని దుస్థితి. వాసన భరిస్తూనే బతుకు పోరాటం వీరిది. బందరురోడ్డులో కలెక్టర్ కార్యాలయం సమీపంలో డ్రైనేజీలో మురికిని తోడుతున్న కూలీల బతుకు చిత్రం ఇది.

- ఈనాడు అమరావతి

నీతిపాఠం.. తలకెక్కలేదేం?

ద్విచక్రవాహన ప్రమాదాల్లో మరణాలు తగ్గించేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు. ఇప్పటికే తనిఖీలు కూడా చేస్తున్నామని స్పష్టం చేశారు. అధికారుల ఆదేశాలను పోలీసులే పాటించడం లేదు. శిరస్త్రాణం లేకుండా తిరుగుతున్నారు. సాధారణ జనం శిరస్త్రాణం పెట్టుకోకుండా వస్తే ట్రాఫిక్ పోలీసులు కేసులు రాస్తున్నారు. సీసీ కెమెరాల్లో చూసి, ఫొటోలు తీసి చలానాలు పంపిస్తున్నారు. తమ సహచర పోలీసులను మాత్రం వదిలేస్తున్నారు. నిబంధనలన్నీ సాధారణ ప్రజలకే వర్తిస్తాయా? సీసీ కెమెరాలు పోలీసుల వాహనాలకు ఫొటోలు తీయవా? అని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పోలీసులంతా శిరస్త్రాణాలు ధరించి ఆదర్శంగా నిలిచేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - ఈనాడు, అమరావతి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం. యస్.ఒ. 1533 తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా జిల్లా మైన్స్ & జియాలజీ, కృష్ణాజిల్లా వారు నార్త్‌వల్లూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 336 & 445, నార్త్‌వల్లూరు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణానదిలో 30.0 హెక్టార్లు విస్తీర్ణంలో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన, ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్ట్ కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింది పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటి నెం. M.I.G-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము	నార్త్‌వల్లూరు-2 ఇసుక రీచ్ సర్వే నెం. 336 & 445, నార్త్‌వల్లూరు గ్రామము, తోట్లవల్లూరు మండలము, కృష్ణాజిల్లా నందు గల 30.0 హెక్టార్ల విస్తీర్ణం.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించ వలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు,చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఇంటి నెం. M.I.G-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. ఫోన్ : 9100688004 ఇ-మెయిల్ : dmgomachilipatnam@gmail.com
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (By Semi Mechanized method of Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం), సమయం : సాయంత్రం 4-00 గంటలకు ప్రదేశము : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీఓ) ప్రాంగణం, తోట్లవల్లూరు (గ్రామము & మండలము), కృష్ణాజిల్లా
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ కార్యాలయాల నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ రోడ్, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల రెడ్డి రోడ్, విజయవాడ.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
m.	తహశీల్దార్ వారి కార్యాలయం, తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దార్ వారి కార్యాలయం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
o.	గ్రామ పంచాయితీ కార్యాలయములు : తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, పాములలంక, చాగంటిపాడు, బద్రిరాజుపాలెం, పిల్లవానిలంక, తోటపల్లూరు మండలం, కృష్ణా జిల్లా	
p.	గ్రామ పంచాయితీ కార్యాలయములు : వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, గుడిబండివారిపాలెం, బొమ్మువారిపాలెం, దావులూరిపాలెం, కొల్లిపర, తూములూరు, పిడపర్రు, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఒ.1533, తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేవి ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలిపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయం, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయంగా పాల్గొని, తమ అభిప్రాయములు, సూచనలు, అభ్యంతరాలు, సలహాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం : విజయవాడ
తేది: 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

దుర్గమ్మ.. నీటి బాటిళ్లు తాగొచ్చిక..!

- రూ.1.10 కోట్లతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు
- ఏటా దుర్గగుడికి రూ.2.5 కోట్లపైగా ఆదా

పాలక మండలి సభ్యులతో చర్చిస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ, పక్కన ఈవో శీనానాయక్

ఈనాడు, అమరావతి-ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

'దుర్గగుడిలో దసరా, భవానీదీక్షలు.. ఈ రెండు వేడుకలకు మంచినీటి బాటిళ్లను కొని భక్తులకు ఇచ్చేందుకు ఏటా రూ.3 కోట్లు ఖర్చవుతోంది. గత పదేళ్లలో వేడుకల వేళ.. వాటర్ బాటిళ్లు, మంచినీటి ప్యాకెట్లకే రూ.25 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఈ డబ్బు వృథాను అరికట్టేందుకు.. దుర్గగుడి ఆధ్వర్యంలోనే ఓ వాటర్ ప్లాంట్ నెలకొల్పాలని నిర్ణయించారు. ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన పాలక మండలి భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న దేవస్థానానికి చెందిన సి.వి.రెడ్డి ఛారిటీస్ స్థలంలో రూ.1.10 కోట్లతో వాటర్ ప్లాంట్ నెలకొల్పేందుకు పాలక మండలి ఆమోదించింది. ఏటా ప్లాంట్ నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల జీతాలు కలిపినా.. రూ.50 లక్షల లోపే అవుతాయి. దీంతో ఏడాదికి కనీసం రూ.2.5 కోట్ల వరకూ ఆదా కానుంది.'

తిరుపతి తరహాలో లడ్డూ తయారీ...

తిరుపతిలో లడ్డూ ప్రసాదం తయారీ విధానాన్నే దుర్గగుడిలోనూ అమలు చేయాలని నిర్ణయించారు. యంత్ర పరికరాలను కొననున్నారు. ★ ప్రసాదాల తయారీ భవనానికి రూ.1.70 కోట్లతో నాలుగు లిఫ్టులు, రూ.70 లక్షలతో అన్నప్రసాద భవనానికి రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ★ లడ్డూ, పులిహోర ప్రసాదాల ప్యాకింగ్ కవర్లు ఏటా కనిష్ఠ ధరకు సరఫరా చేసే గుత్తేదారుకు ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. ★ దత్తత ఆలయమైన.. అమరలింగేశ్వర దుర్గా నాగేశ్వరస్వామి ఆలయానికి మరమ్మతులు, దుర్గగుడిలో రాయబార మండప మార్గం రూ.8.25 లక్షలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ★ రూ.14.50 లక్షలతో చలువ పందిళ్లు, రూ.6.50 లక్షలతో మహా కుంభాభిషేకం ఏర్పాట్లకు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం. యస్.ఒ. 1533 తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ, కృష్ణాజిల్లా వారు రొయ్యూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 270/2, 314, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణానదిలో 30.0 హెక్టార్లు విస్తీర్ణంలో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేదా) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన, ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్ట్ కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింది పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	ది జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇంటి నెం. యం.ఐ.జి-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి.న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క ప్రదేశము	రొయ్యూరు-2 ఇసుక రీచ్, సర్వే నెం. 270/2, 314, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించ వలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం, ఇంటి నెం. యం.ఐ.జి.-116, వీధి నెం. 220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణాజిల్లా. సెల్ : 9100688004, ఇ-మెయిల్ : dmgomachilipatnam@gmail.com
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణానదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు / 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (By Semi Mechanized method of Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం), సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రదేశము : గ్రామ సచివాలయం కార్యాలయం ఆవరణ యందు, రొయ్యూరు గ్రామము, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు APPCB వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ రోడ్, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల రెడ్డి రోడ్, విజయవాడ.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణాజిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం. 41, శ్రీ కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ప్రాంతీయ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, గుంటూరు.	
m.	తహశీల్దార్ కార్యాలయములు, పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు, కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దార్ కార్యాలయములు, కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా.	
o.	గ్రామ పంచాయితీ కార్యాలయాలు : చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం. రొయ్యూరు (గ్రామము), వల్లూరుపాలెం (గ్రామము), బొడ్డపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.	
p.	గ్రామ పంచాయితీ కార్యాలయాలు : మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం. గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఒ.1533, తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేవి ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలిపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయం, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయంగా పాల్గొని, తమ అభిప్రాయములు, సూచనలు, అభ్యంతరాలు, సలహాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం : విజయవాడ
తేది: 09-02-2026

ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

(c) eenadu

ప్రకటన

నా క్లయింటు M/s. Lolla Overseas India LLP rep. by its Designated Partner Cherukuri Veera Venkata Satyanarayana Murthy S/o. Sri Rayudu వారి సలహామేరకు పొంది తెలియచేయునది ఏమనగా... [illegible] ... 6678/2011 ... [illegible] ... ద.10/11/2025వ తేదీన ... [illegible] ... 11593/2025 ... [illegible]

[illegible]

హద్దులు: తూర్పు: [illegible] దక్షిణం: [illegible] పడమర: [illegible] ఉత్తరం: [illegible]

V. RAJA SURESH, M.Com., LL.B.
Advocate
41-18-53, Tirumala Rao Street,
Krishnalanka, Vijayawada - 520 013
Cell : 93462 21022

వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలకు హాజరవ్వాలి

జయపురంలో మైక్రో ఫిల్టర్ కం ప్లాట్‌ఫామ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

జయపురం(కోడూరు), న్యూస్‌టుడే: వైకాపా 11 మంది ఎమ్మెల్యేలు రాజ్యాంగాన్ని గౌరవించి ఈ నెల 11వ తేదీ నుంచి జరగనున్న శాసనసభ సమావేశాలకు హాజరు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు మండలం జయపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్య, గౌతు లచ్చన్న, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలో తమ సంఖ్య తక్కువగా ఉన్నా... అసెంబ్లీ సమావేశాలకు వచ్చి తమ గళం వినిపించేవారని గుర్తు చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనకుండా, ప్రజా సమస్యలను వినిపించకుండా జీతభత్యాలు మాత్రం తీసుకోవడం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తోందన్నారు. జయపురం గ్రామంలో సీసీ రహదారులను, కల్వర్టులను ప్రారంభించారు. రామకృష్ణాపురంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సర్పంచులు పాలడుగు భార్గవి, దేవనబోయిన శ్రీకనకదుర్గ, నేతలు దేవనబోయిన వెంకటేశ్వరరావు, ముక్కు వెంకటేశ్వరరావు, మర్రే గంగయ్య, కొండవీటి సునీత, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

నెక్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

చికిత్స పొందుతూ ఏఎన్ఎం మృతి

దాసి సబిత

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించిన చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన దాసి సబిత(40) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సబిత మోపిదేవి సచివాలయం-1లో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం మంగళాపురంలో తన ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నం చేశారు. అప్పుడే ఇంటికి వచ్చిన చిన్న కుమారుడు సోహిత్‌కృష్ణ చూడటంతో స్థానికుల సహకారంతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు. పిల్లలు చిన్నతనంలోనే భర్త మృతి చెందగా, మంగళాపురంలోనే ఆమె నివసిస్తోంది. వ్యక్తిగత కారణాలు, కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని బంధువులు అంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశ రక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఏఎస్పీ సత్యనారాయణ, డిప్యూటీ కమాండెంట్ హిౖశభ్ తదితరులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: దేశ రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో తీరప్రాంత ప్రాధాన్యతపై చైతన్యం కల్పించే లక్ష్యంతో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన కొనసాగుతున్న ర్యాలీ సోమవారం మచిలీపట్నం చేరుకున్న నేపథ్యంలో ఆయన కొద్ది దూరం ర్యాలీలో పాల్గొని సిబ్బందికి అభినందనలు తెలిపారు. కోనేరు సెంటరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులే తొలి రక్షణ కవచంగా నిలుస్తారన్నారు. తీరప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులు, భద్రతా బలగాలకు సమాచారం అందించే దిశగా వారిని చైతన్యపరుస్తూ సీఐఎస్ఎఫ్ సిబ్బంది ర్యాలీ కొనసాగుతుందన్నారు. కేవలం రక్షణ అంశాలే కాకుండా మత్స్యకారుల సమస్యలు తెలుసుకుంటూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలుపుతూ దేశ భద్రతలో వారి పాత్రను వివరిస్తున్నట్లు చెప్పారు. సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ హిౖశభ్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ 9 రాష్ట్రాల మీదుగా దాదాపు 6,500 కి.మీ ప్రయాణించి కేరళలోని కొచ్చి చేరుకుంటుందన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో ప్రజలంతా ఏకతాటిపై నిలవాలని కోరారు.

నైపుణ్యాభివృద్ధికి నిధుల వెచ్చింపు ముదావహం

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

రుద్రవరం(మచిలీపట్నం రూరల్): యువతలో నైపుణ్యం పెంచేందుకు కార్పొరేట్ సంస్థలు నిధులు వెచ్చించడం ఆహ్వానించదగ్గ పరిణామమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రాంజీ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బజాజ్ ఫిన్‌సర్వ్ సంస్థ నిర్వహించిన బ్యాంకింగ్, బీమా సర్టిఫికెట్ కార్యక్రమాన్ని వీసీ ప్రారంభించారు. గతంలో కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యం ఇచ్చేవన్నారు. బ్యాంకింగ్, బీమా వంటి ఆర్థిక సంస్థల్లో అధిక వేతనాలు లభిస్తాయని, విద్యార్థులు ఆయా రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. దేశంలో యువత పెద్ద సంపద అని, వారిలో నైపుణ్యం జోడిస్తే ప్రపంచంలో ఉన్నత స్థానానికి చేరుకోవడం సాధ్యమే అన్నారు. రెక్టర్ ఆచార్య ఎం.వి.బసవేశ్వరరావు మాట్లాడుతూ 2009 నుంచి కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నైపుణ్యం పెంచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ ప్రోగ్రాంలో ఇతర విభాగాల విద్యార్థులను కూడా భాగస్వాములను చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా.ఎం.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రతినిధులు రాజశేఖర్, పవన్‌కుమార్ సర్టిఫికెట్ ప్రోగ్రాం గురించి వివరించారు. కార్యక్రమంలో సహ ఆచార్యులు డా.పద్మజ, సహాయ ఆచార్యులు డా.భువనేశ్వరి, డా.జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీ పరీక్ష ఫలితాల విడుదల

రుద్రవరం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎల్ఎల్‌బీ-V సెమిస్టర్, బీఏఎల్ఎల్‌బీ-IX సెమిస్టర్, ఎల్ఎల్ఎం-III సెమిస్టర్, బి.టెక్-III సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం విడుదల చేసినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి కె.రాంజీ, పరీక్షల నియంత్రణాధికారి పి.వీరబ్రహ్మచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత విద్యార్థులు తమ ఫలితాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా పరిశీలించుకోవచ్చన్నారు. పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు ఈనెల 18వ తేదీ లోపు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో తగిన రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పునఃమూల్యాంకనానికి సంబంధించిన పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో(www.kru.ac.in) ఉంచినట్లు తెలిపారు.

మార్చి 3న గ్రహణం కారణంగా ఆలయం మూసివేత

మోపిదేవి, న్యూస్‌టుడే: మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తామని ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు సోమవారం తెలిపారు. ఉదయం 5గంటలకు స్వామికి సుప్రభాత సేవ, నిత్యాభిషేకం ఏకాంతంగా నిర్వహించి, ఉదయం 6 గంటలకు మహానివేదన అనంతరం ఆలయాన్ని మూసివేస్తామని, 4వ తేదీ ఉదయం 6గంటలకు తెరచి సంప్రోక్షణ, గ్రహణ శూల శుద్ధి జరిపి, భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

నాగాయలంకలో యానాదులతో వెట్టిచాకిరీ..?

కలెక్టరేట్‌లో ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చిన నాగాయలంక మండలవాసులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: నాగాయలంక మండలంలో పలుగ్రామాల్లో పీతలు, రొయ్యలు, చేపలు సాగు చేసే రైతులు యానాదులను పనిలో పెట్టుకొని వెట్టిచాకిరీ చేయిస్తున్నారని గ్రామస్థులు కలెక్టరేట్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈలచెట్లదిబ్బ, నాచుగుంట తదితర గ్రామాల్లో పలువురు ఆక్వా సాగు చేసే రైతులు పదుల సంఖ్యలో యానాదుల కుటుంబాలను పనిలోపెట్టుకుని బయటకు వెళ్లకుండా నిర్బంధించారని బాధితులు తెలిపారు. కుటుంబ సభ్యులు చనిపోయారని చెప్పినా చెరువుల వద్ద నుంచి బయటకు రానివ్వలేదని.. మహిళలు, బాలికలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొందరు యానాదులను తీసుకొని పలు గ్రామాల నుంచి సుమారు 60 మంది సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీ ఇచ్చి వెళ్లిపోయారు.

దాడులు చేస్తున్నారు

పీతలు పట్టిస్తే డబ్బులు ఇస్తామని నమ్మించి పనిలో ఓ వ్యక్తి పెట్టుకున్నారు. కొద్ది రోజులు డబ్బులు, సరుకులు కావాల్సినవి ఇచ్చి నమ్మించారు. తర్వాత మద్యం పోయిస్తూ మేమే వారికి అప్పులు ఉన్నట్టు లెక్కలు రాసుకున్నారు. మేం వెళ్లిపోతామని కొడుతున్నారు. మగ వారిని వేరేచోట పని ఆడవారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. కొంతకాలం కిందట మేం కొందరం అవనిగడ్డ వచ్చేశాం. మావారు వాళ్ల వద్దే ఉండిపోయారు. - **ఆదిలక్ష్మి కుటుంబం**

భిన్న వాదనలు... తీర గ్రామాల్లో ఎక్కువ మంది లేని పనిలో పెట్టుకొని వేట చేయించుకుంటుండటంతో మిగిలిన వారికి పీతలు దొరకట్లేదని యానాదులను గ్రామాల నుంచి పంపించాలని కొందరు జీవాలు ఒత్తిడి చేయడంతో ఎస్సై, తహసీల్దార్ ఆపుకొని సర్దిచెప్పి పంపినట్లు సమాచారం.

☛ వర్గపోరు నేపథ్యంలో.. కొందరు యానాదులను వెంటపెట్టుకొని అసత్యాలు చెప్పిస్తున్నారని మరికొందరు ఆరోపిస్తున్నారు. ☛ పనిలో చేరిన వారు సైతం ఒక్కొక్కరితో ఒక్కో మాట చెబుతుండటంతో గందరగోళం నెలకొంది. దీనిపై పోలీసులు, అధికారులు విచారణ చేస్తే అసలు విషయాలు బహిర్గతం అయ్యే వీలుంది.

వరకట్న వేధింపుల నుంచి రక్షణ కల్పించండి

ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ వీవీ నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: వరకట్న వేధింపుల నుంచి రక్షణ కల్పించాలంటూ ఓ వివాహిత జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వేడుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సోమవారం పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ వీవీ నాయుడు, అదనపు ఎస్పీ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. కంకిపాడు ప్రాంతానికి చెందిన కవిత ఎస్పీకి తన బాధ చెప్పుకుంటూ తనకు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం అయ్యిందని, అప్పటినుంచి అదిక కట్నం కోసం భర్త, అత్తింటి వారు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనిపై తగు న్యాయం చేయాలని వేడుకున్నారు. గుడివాడకు చెందిన నాని ఉద్యోగం పేరుతో నగదు తీసుకున్న తన స్నేహితుడు నమ్మించి మోసం చేశాడని, అడిగితే బెదిరిస్తున్నాడంటూ ఫిర్యాదు ఇచ్చారు. కూచిపూడికి చెందిన విశ్వేశ్వరరావు తన వ్యవసాయ భూమిని సరిహద్దుదారు ఆక్రమించుకోవాలని చూస్తూ, అడిగితే దాడులకు పాల్పడుతున్నారని విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు 40 ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ విచారించి చట్టపరిధిలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

11న సుఫల రైతు పాదయాత్ర ప్రారంభం



మాట్లాడుతున్న విజయ్‌రామ్ తదితరులు

మోపిదేవి, న్యూస్‌టుడే: ఈనెల 11న మోపిదేవి నుంచి అయోధ్య వరకు నిర్వహించే సుఫల రైతు పాదయాత్రను ఉదయం 8 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి క్షేత్రం నుంచి శ్రీశ్రీ త్రిదండి చినజీయర్‌స్వామి ప్రారంభిస్తారని 'సేవ్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు విజయ్‌రామ్ పేర్కొన్నారు. మోపిదేవిలో సోమవారం సమావేశంలో మాట్లాడుతూ 'మన మట్టి - మన పంట' కార్యక్రమం ద్వారా సంప్రదాయతను భావితరాల వారికి తెలియజేయాలనే సంకల్పంతో చేస్తున్నారు. పాదయాత్ర దాదాపు 8 కిలోమీటర్ల మేర జరిగి అయోధ్యలోని కోనేరు కరుణాకర్ ప్రకృతి వ్యవసాయక్షేత్రం సందర్శనతో ముగుస్తుందన్నారు. ప్రతి రైతు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కోనేరు కరుణాకర్, గోళ్ల మల్లికార్జునరావు, రావి దుర్గాసాగర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతి ఘటనలో బాధ్యుల తొలగింపు

రుద్రవరం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: రుద్రవరం బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతిచెందిన ఘటనలో బాధ్యులను విధులనుంచి తొలగించారు. పాఠశాల ప్రస్తుత ప్రిన్సిపల్ డి.శింగయ్యను విధుల నుంచి తప్పించి నూతన ప్రిన్సిపల్ సూర్యచంద్రరావుకు బాధ్యతలు అప్పగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ మురళీకృష్ణ సోమవారం తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న వ్యాయామోపాధ్యాయుడు, సెక్యూరిటీ గార్డులను విధుల నుంచి శాశ్వతంగా తొలగించామన్నారు. ఘటనపై శాఖా పరమైన విచారణ కొనసాగుతోందని, నివేదిక వచ్చిన తరువాత అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు మద్దూరు ఇసుక రీచ్, సర్వే నెం.233-1, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 6.00 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 60,000 క్యూబిక్ మీటర్లు లేక 90,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.233-1, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 6.00 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com.
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 6.00 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 60,000 క్యూబిక్ మీటర్లు లేక 90,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం) సమయం: మధ్యాహ్నం 12:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, మద్దూరు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
m.	తహశీల్దారు వారి కార్యాలయములు పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దారు వారి కార్యాలయములు కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా	
o.	గ్రామ పంచాయితి కార్యాలయములు చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం, రొయ్యూరు (గ్రామము), పల్లూరుపాలెం (గ్రామము), బొద్దుపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
p.	గ్రామ పంచాయితి కార్యాలయములు మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం, గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు శ్రీకాకుళం ఇసుక రీచ్, సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com.
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: మధ్యాహ్నం 1:00 గం॥కు ప్రదేశము: గ్రామ సచివాలయం కార్యాలయము ఆవరణయందు, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, [illegible]	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
o.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] కృష్ణా జిల్లా.	
p.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] గుంటూరు జిల్లా.	
q.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు చోడవరం-2 ఇసుక రీచ్, సర్వే నెం.01, చోడవరం గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేక) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.01, చోడవరం గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com.
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు (లేక) 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 12-03-2026 (గురువారం) సమయం: ఉదయం 10:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు చోడవరం గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
e.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
f.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
g.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
i.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.	
j.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
k.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
l.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
m.	తహశీల్దారు వారి కార్యాలయములు పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు మండలములు కృష్ణా జిల్లా.	
n.	తహశీల్దారు వారి కార్యాలయములు కొల్లిపర, దుగ్గిరాల మండలములు, గుంటూరు జిల్లా	
o.	గ్రామ పంచాయితి కార్యాలయములు చోడవరం (గ్రామము), పెనమలూరు మండలం, మద్దూరు (గ్రామము), గొడవర్రు (గ్రామము), ప్రొద్దుటూరు (గ్రామము), కంకిపాడు (గ్రామము), కంకిపాడు మండలం, రొయ్యూరు (గ్రామము), పల్లూరుపాలెం (గ్రామము), బొద్దుపాడు (గ్రామము), తోట్లవల్లూరు (గ్రామము), తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా.	
p.	గ్రామ పంచాయితి కార్యాలయములు మున్నంగి (గ్రామము), వల్లభాపురం (గ్రామము), కొల్లిపర మండలం, గొడవర్రు (గ్రామము), దుగ్గిరాల (గ్రామము), పెదకొండూరు (గ్రామము), దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 35.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com.
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: ఉదయం 11:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటీ డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, [illegible]	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, [illegible]	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.	
o.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] కృష్ణా జిల్లా.	
p.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] గుంటూరు జిల్లా.	
q.	తహశీల్దారు వారి కార్యాలయములు [illegible] బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు [illegible]	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

(c) eenadu

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

పరిహారం పెంచాలని వినతి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఏపీ ట్రాన్స్‌కో టవర్‌ల ఏర్పాటులో భాగంగా ఇచ్చే పరిహారాన్ని పెంచాలని బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామ రైతులు కోరారు. సోమవారం పలువురు రైతులు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లలో అర్జీలు అందించారు. తామంతా చిన్నకారు రైతులమని తెలిపారు. ఉన్న కొద్దిపాటి భూముల్లో టవర్ల ఏర్పాటు వల్ల నష్టపోవాల్సి వస్తుందని, పరిహారం కూడా మార్కెట్ ధర కన్నా తక్కువ ప్రకటించారన్నారు. కనీసం పరిహారాన్ని పెంచి న్యాయం చేయాలని గౌరిశెట్టి నాగబాబు, కోటేశ్వరరావు తదితరులు వేడుకున్నారు.

టమాట 15, వంగ 20, బెండ 30, పచ్చిమిర్చి 35, కాకర 38, క్యాబేజీ 16, క్యారట్ 16, దొండ 43, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 34, దోస 30, సొర 10,, అరటికాయ 7,6, చిక్కుళ్లు 28, బీర 28, చామదుంప 26, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 26, కీరదోస 45, బీన్స్ 55, క్యాప్సికం 65, అలసందలు 30, చిలకడదుంప 30, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 మంగళవారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరల వర్తిస్తాయి. సమస్యలుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 91823 61295 నంబరులో సంప్రదించొచ్చు.

సినిమాలు

రేవతి: ఓం శాంతి శాంతి శాంతిః **మినీరేవతి:** అనగనగా ఒక రాజు **సిరికృష్ణ:** మన శంకరవరప్రసాద్‌గారు **సిరివెంకట్:** బరాబర్ ప్రేమిస్తా
– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: నగరంలోని నిజాంపేట వనవలమ్మ ఆలయానికి వెళ్లే రహదారి పక్కన వేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని ఇంగ్లీషుపాలెంలో రహదారి పక్కన అంతర్గత డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈసమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
– మచిలీపట్నం కార్పొరేషన్, గూడూరు, న్యూస్‌టుడే

కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. కనికరించండి

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

భూ సంబంధిత సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీలు వెల్లువెత్తాయి. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన క్లినిక్‌లకు వివిధ ప్రాంతాల ప్రజలు హాజరై తమ అర్జీలు అందించి పరిష్కరించాలని వేడుకున్నారు. కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నామని, కనికరించాలంటూ వేడుకున్నారు.

★ బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామంలో తమ తల్లి పేరిట ఉన్న రెండెకరాల భూమి ఆక్రమణకు గురైందని ఆ భూమిని స్వాధీనం చేయాలని కోరుతూ అర్తమూరు పంచాయతీ బాసినపాడు గ్రామానికి చెందిన ధర్మరాజు, ఆయన సోదరులు, కుటుంబ సభ్యులు అర్జీ అందించారు. గత 20 ఏళ్లుగా తిరుగుతున్నామని, పట్టాదారు పాస్ పుస్తకాలు, చెల్లించిన శిస్తు రసీదులు అన్నీ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ వాపోయారు.

ఎన్నాళ్లు తిరగాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ధర్మరాజు, కుటుంబ సభ్యులు

స్థలం ఆక్రమించారు

చల్లపల్లి మండలం నూకలవారిపాలెంలో స్థలం ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం మేము మచిలీపట్నంలో ఉంటున్నాం. సరిహద్దులో ఉన్న వ్యక్తి స్థలాన్ని ఆక్రమించారు. దీనిపై అనేకసార్లు ఫిర్యాదు చేశాను. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కూడా అర్జీ అందించాను. స్థలాన్ని సర్వేచేసి మా భూమిని మాకు అప్పగించాలి.
- టి.సుబ్బారావు

న్యాయం చేయరూ..



బంటుమిల్లి మండలం మల్లంపూడిలో నా భార్య పేరిట ఉన్న 4.30 ఎకరాల భూమికి వేరే వ్యక్తులు శిస్తు కట్టించుకుని వారి పేరిట మార్చుకునే కుట్ర చేస్తున్నారు. దానికి అక్కడి వీఆర్వో సహకరిస్తున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలి.
- ఎ.నరసింహమూర్తి

పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలి

బంటుమిల్లి మండలం బండ్లగూడెం గ్రామంలో నాకు ఎకరం పొలం ఉంది. దానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం కోసం ఎప్పటి నుంచో తిరుగుతున్నాను. మండల స్థాయి అధికారులకు కూడా అర్జీలు అందించాం. ఉన్నతాధికారులకు వివరిస్తే స్పందిస్తారని, కుటుంబసభ్యుల సాయంతో వచ్చాను. - జయపాల్

డ్రాప్ నిర్మాణం అవసరం



బంటుమిల్లి మండలం చోరంపూడి కాల్వపై ఏర్పాటు చేసిన డ్రాప్ శిథిల స్థితికి చేరడంతో దాని ఎగువన ఉన్న 1500 ఎకరాల ఆయకట్టుకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవిలో అయినా డ్రాప్ నిర్మించి పంట పొలాలను కాపాడాలి. **- గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

ఎన్‌వోసీ అందించరూ

మా తాతకు మాజీ సైనికుల కోటాలో 93 సెంట్లు భూమి కేటాయించారు. అది మా నాన్న, తరువాత నాకు సంక్రమించి కూడా 20 ఏళ్లు దాటిపోయింది. ప్రస్తుతం మా కుటుంబం ఆర్థికపరంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఆ భూమిని విక్రయించుకునేందుకు ఎన్‌వోసీ ఇప్పించాలని ఏళ్లతరబడి తిరుగుతున్నాం. కలెక్టర్ చొరవ తీసుకోవాలి.
- కిరణ్‌కుమారి, పెదపారుపూడి

ఉచిత విద్యుత్తుకు 2,848 కుటుంబాలు అర్హత

పెడన గ్రామీణం: చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు 2,848 కుటుంబాలు ప్రాథమికంగా అర్హత సాధించాయని జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకుడు సీహెచ్.సాయి ప్రసాద్ తెలిపారు. సొంత మగ్గం ఉండి.. విద్యుత్తు మీటరు ఉన్న కుటుంబాలను సచివాలయాల అధికారులు సర్వే చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ డీకే బాలాజీ.. చేనేత జౌళి శాఖ కమిషనర్‌కు తెలిపినట్లు చెప్పారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 2017-18 నుంచి చేనేత కార్మికులకు రూ.2.80 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిపారు. వీటిలో మూడు త్రైమాసికాలకు రూ.88 లక్షలు విడుదలైనట్లు తెలిపారు.

మండల పరిషత్తు సమావేశం నేడు

పెడన: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీవో అరుణకుమారి తెలిపారు. అభివృద్ధి, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై చర్చ నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ప్రత్యేక అవసరాల చిన్నారులకు అనేక వసతులు

బహుమతులు అందుకున్న చిన్నారులతో ఎంఈవోలు, తదితరులు

మచిలీపట్నం(గొడుగుపేట): ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో దుర్గాప్రసాద్ అన్నారు. ఇటీవల నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభచాటిన స్థానిక భవిత కేంద్ర విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. ఆయనతోపాటు ఎంఈవో-2 గురుప్రసాద్, సహిత విద్య జిల్లా సమన్వయకర్త కె.ఏడుకొండలు తదితరులు చిన్నారులకు బహుమతులు అందించి అభినందించారు. ఐఈఆర్పీలు జి.స్వాతి, పీవీ రాధ, రమణ తదితరులు పాల్గొన్నారు.

రూ.4 లక్షలతో ఆలయ ముఖమండప నిర్మాణం

గుడిదిబ్బ(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: సీతనపల్లి పంచాయతీ ఒంటిల్లు గ్రామానికి చెందిన మాగాపు సుబ్రహ్మణ్యం దంపతులు అందించిన రూ.4 లక్షలు ఆర్థిక సాయంతో కృత్తివెన్ను గుడిదిబ్బ శ్రీదుర్గాపార్వతి సమేత నాగేశ్వరస్వామి ఆలయం ముఖమండప పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే.. ఆలయ ముఖద్వారం వద్ద వరుసలో ఉన్న భక్తులకు నీడ ఏర్పడనుందని ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రంగులు వేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని ఆలయ ఛైర్మన్ చేకూరి వెంకట్రావు తెలిపారు.

తుది దశలో నాగేశ్వరస్వామి ఆలయ ముఖమండపం

వేసవిలో పూర్తి స్థాయిలో తాగునీటి సరఫరా

పెడన, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. 2025-26 సవరణ పద్దులు, 2026-27 అంచనాల బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. 2026-27 నాటికి రూ.5.34 కోట్ల మిగులు చూపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు, జనరల్ ఖాతాలను బడ్జెట్‌లో పొందుపర్చి విభాగాల వారీగా ఖర్చులకు ఆమోదం తెలిపారు. సభ్యులు పద్దుల వారీగా అజెండాపై చర్చించారు. రూ.5.34 కోట్ల మిగులు బడ్జెట్‌తో తమ పదవీ కాలం మార్చి 17తో ముగియడం సంతోషకరమన్నారు. నిధులను పొదుపుగా వినియోగిస్తూ పట్టణ ప్రగతికి కృషి చేశామని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు.

ప్రజారోగ్యంపై చర్చ: ప్రజారోగ్య విభాగం పనితీరు అధ్వానంగా మారిందని వైస్‌ఛైర్మన్ ఖాజా తెలిపారు. కార్మికుల్ని ప్రధాన రహదార్లకు కేటాయిస్తుండడంతో.. వార్డుల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. పారిశుద్ధ్యం సమర్థంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ కొండయ్యకు సూచించారు. రంజాన్ నెలలో మసీదుల వద్ద తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాల్లో పారిశుద్ధ్య విభాగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ కటకం ప్రసాద్, కమిషనర్ కొండయ్య, టీపీవో సాంబశివరావు, మేనేజర్ కేడీఎస్ సుందరం తదితరులు పాల్గొన్నారు.

సభాధ్యక్ష స్థానంలో ఛైర్‌పర్సన్ నాగకుమారి, పక్కన అధికారులు

తగలబెట్టొద్దు.. తరలించండి!

బందరు మండలం హుస్సేన్‌పాలెం నుంచి చిట్టిపాలెం వెళ్లే రహదారి పక్కన కుప్పలుగా పేరుకుపోయిన చెత్తకు తరచూ నిప్పు పెడుతుండటంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ చెత్తను తరలించకుండా అక్కడే తగలబెట్టడం వలన ఇంకా తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

నిర్వహణ లోపం.. ప్రమాదాలకు కారణం

బంటుమిల్లి : జాతీయ రహదారి- 216 నిర్వహణ లోపంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముంజులూరు వద్ద టోల్‌ప్లాజా నుంచి సుమారు కి.మీ దూరం వరకు దీపాలు వెలగడం లేదు. రోజూ సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది టోల్‌ప్లాజా వద్దకొచ్చి వెళ్తున్నా.. సమస్యను పట్టించుకోవడం లేదు. టోల్‌ప్లాజా వద్ద ద్విచక్ర వాహనాలు వెళ్లే లైనులో అడ్డుగా కర్రలు ఉండడంతో దగ్గరకు వచ్చే వరకు అవి కన్పించడం లేదు. ముంజులూరు- కంచడం నాలుగు రోడ్ల కూడలి వద్ద, నారాయణపురంలో రెండు రహదారులు కలిసే కూడలి వద్ద అంధకారం నెలకొంది. సర్వీసు రోడ్డు కలిసే ప్రాంతంలో హెచ్చరిక కోసం ఏర్పాటు చేసిన పసుపు లైట్లు కూడా పలుచోట్ల పని చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో దీపాలు వెలిగేలా చేసి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ముంజులూరు- కంచడం రోడ్డు కలిసే చోట వెలగని దీపాలు

ఆక్రమణలు.. ప్రజలకు అవస్థలు

మచిలీపట్నం- గుడివాడ ప్రధాన రహదారి నుంచి 16వ వార్డు విశ్వభారతీ హైస్కూలుకు వెళ్లే రోడ్డు ఆక్రమణకు గురైంది. ఈ రహదారిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి వారికి షెడ్లు, బీరువాల తయారీ సామగ్రి ఏర్పాటు చేశారు. ఫలితంగా 30 అడుగుల విస్తీర్ణం ఉండాల్సిన రోడ్డు తగ్గిపోయింది. కొంతమంది కారు పార్కింగ్ కోసం రేకులతో షెడ్లను కూడా నిర్మించారు. మున్సిపల్ కార్యాలయానికి సమీపంలోని ఈ రోడ్డుపై ఆక్రమణలు కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కట్టడికి చర్యలు చేపట్టకపోవడంపై ఆ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. - న్యూస్‌టుడే, పెడన

బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత అని కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. వాసవ్య మహిళామండలి ఆధ్వర్యంలో 100 రోజులపాటు ప్రచారం చేసేందుకు ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా కోర్టులో న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శులు వేర్వేరుగా జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ రథంపై ఉన్న బోర్డులో సంతకం చేశారు. న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. న్యాయవాది చీలి ముసలయ్య, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా.బి కీర్తి, ప్రతినిధులు ఎం.దివ్య, సీహెచ్ ఉషారాణి, లీగల్ అడ్వైజర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రథాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు

నిర్వాసితులకు తక్షణం ఇళ్ల పట్టాలివ్వండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న దాదాపు 2,400 మంది నిర్వాసితులకు ఇళ్లపట్టాలు ఇప్పించాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జేసీ ఎం.నవీన్‌ను కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన అర్జీ అందజేశారు. మల్లవల్లి గ్రామంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 2,400 ఇళ్ల పట్టాలను సత్వరమే లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. గన్నవరం ఎయిర్‌పోర్టు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీ మేరకు అమరావతిలో పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు సూచించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యాన ఈ నెల 9 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి ఆర్థిక అక్షరాస్యత ఎంతో కీలకమన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లు, ఆర్థిక మోసాల నుంచి రక్షణ తదితరాలపై పరిపూర్ణ అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. జేసీ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, ఎల్డీఎం రవీంద్రారెడ్డి తదితర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ, అధికారులు

అభివృద్ధిని చూసి ఓర్వలేక అల్లర్లు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అల్లర్లు సృష్టిస్తున్నారని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ అన్నారు. సోమవారం ఆయనతోపాటు తెదేపా నాయకులు గంజాల రవికుమార్ సమావేశం నిర్వహించి వైకాపా నాయకుల తీరును విమర్శించారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇది తట్టుకోలేక ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్న వైకాపా నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలని పేర్కొన్నారు.

చింతలేని కుటుంబంపై విధి చిన్న చూపు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: విధి చూసిన చిన్నచూపుతో ఓ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి భోరున విలపిస్తోంది. పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంటాడ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మచిలీపట్నం ఈడేపల్లికి చెందిన ఆళ్ల జగన్మోహనరావు(38) మృతిచెందారు. ఈవిషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు విలపిస్తున్న తీరు చూసిన వారు కంటనీరు పెట్టారు. ఉయ్యూరు కోర్టులో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జగన్మోహనరావు రోజుమాదిరిగానే విధులకు వెళ్లి శవమై ఇంటికి తిరిగిరావడంతో కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఆయనకు భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలిద్దరిలో పాపకు ఐదు సంవత్సరాలు, బాబుకు రెండున్నరేళ్లు. ఇద్దరు చిన్నపిల్లలు కావడంతో వారిని చూసిన వారు కూడా అయ్యో అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. జగన్మోహనరావు అందరితో కలిసిమెలిసి ఉంటూ, స్నేహభావంతో మెలుగుతారని, అలాంటి వ్యక్తి చిన్న వయసులో చనిపోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈడేపల్లిలోని మృతుని ఇంటి పరిసరాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. దేవుడా ఇలా చేసావేంటయ్యా అంటూ కన్నీరు పెడుతున్నారు.


జగన్మోహనరావు (పాతచిత్రం)

కొత్త స్తంభం ఏర్పాటు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని వలందపాలెంలో 3/118 విద్యుత్తు స్తంభానికి సపోర్టుగా ఏర్పాటు చేసిన స్తంభం మధ్యలో విరిగి కూలిపోయేలా ఉంది. రహదారి పక్కన ఉండటంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసమస్యపై సోమవారం ఈనాడులో 'పట్టించుకోకుంటే ప్రమాదమే' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై విద్యుత్తు శాఖ అధికారులు వెంటనే స్పందించి విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో ఆ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా ఆరోగ్య కేంద్రాల నిర్మాణం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘ నిధులతో కొంకేపూడి, కమలాపురం, చెన్నూరు, ఉరివి గ్రామాల్లో వీటి నిర్మాణాలు సాగుతున్నాయి. ఒక్కొక్క ఆరోగ్య కేంద్రానికి రూ.36 లక్షలు వంతున మంజూరయ్యాయి. ఉపాధి హామీ నిధులు రూ.1.25 కోట్లతో నందమూరు-జింజేరు ప్రధాన రహదారి రెండో దశ, రూ.75 లక్షలతో జింజేరు నుంచి అచ్చయ్యవారిపాలెం రహదారి వరకు నిర్మాణాలు సాగుతున్నాయి. మార్చి నెలాఖరు లోపు ఈ పనులు పూర్తి చేయాల్సి ఉందని పీఆర్ ఏఈ ధర్మయ్య తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

పెడన, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ పెడన శాఖ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ప్రతి నెలా 9న ప్రధానమంత్రి మాతృత్వ సంరక్షణ యోజన ద్వారా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. దానిలో భాగంగానే పౌష్టికాహార కిట్లను సోమవారం అందజేశామని లయన్స్ క్లబ్ పెడన శాఖ అధ్యక్షుడు బెజవాడ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో మామిడి ప్రసాద్, యర్రపోతు నాగేశ్వరరావు, సీహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందజేస్తోన్న లయన్స్ ప్రతినిధులు

విశ్వేశ్వరాలయంలో విశేష పూజలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని బలరామునిపేటలో వేంచేసియున్న అన్నపూర్ణా సహిత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో మాఘ మాసం సోమవారం సందర్భంగా మీసాల గోపి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవదర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

దోమల నివారణ చర్యలు చేపట్టాలి

గూడూరు, న్యూస్‌టుడే: దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది నినదించారు. మల్లవోలు పీహెచ్‌సీ సిబ్బంది మండల పరిధిలోని లెల్లగరువులో స్థానికులతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం భవాని, ఆశా కార్యకర్త సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది, స్థానికులు

శివాలయ నిర్మాణానికి విరాళం

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులో శివాలయం నిర్మాణానికి బాపట్లలో స్థిరపడిన కడవకొల్లు వేణుగోపాలస్వామి, నాగమణి దంపతులు, వారి కుమారులు పవన్ సాయి (యూఎస్ఏ), డాక్టర్ భానుసాయి రూ.111116 అందించారు. ఈ మొత్తాన్ని నాగమణి సోదరి పుప్పాల సత్యవాణి జ్ఞాపకార్థం అందించినట్లు తెలిపారు. వేణుగోపాలస్వామి దంపతులను కమిటీ వారు సన్మానించారు. సభ్యులు వెంకట సుబ్బారావు, రామ్మోహనరావు, సుభాస్ చంద్రబోస్, భావన్నారాయణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతంగా ఎదగాలి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఎదగాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ అన్నారు. విద్యాలయంలో 10, 12 తరగతులు పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం వెళ్తున్న విద్యార్థులకు సోమవారం ఆశీర్వాద వేడుక నిర్వహించారు. సమాజంలోకి అడుగిడుతున్న తరుణంలో సామాజిక అంశాలపై అవగాహనతో ఉండాలని సూచించారు. ఎవరు ఏ కోర్సు ఎంచుకున్నా అందులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నృత్యప్రదర్శనతో ఆకట్టుకున్న బాలికలు

అప్రోచ్ రోడ్లు లేక అవస్థలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరం నుంచి పోతేపల్లి వెళ్లే రహదారి వెంబడి ఉన్న డ్రెయిన్‌పై పెయింటర్స్ కాలనీ పరిధిలో అనేక చోట్ల అప్రోచ్‌లు లేకపోవడంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. స్థానికులు ఈసమస్యను అనేక అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కొన్ని చోట్ల అప్రోచ్‌లు అభివృద్ధి చేసినా, ఇంకా చాలా ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని వాపోతున్నారు. అధికారులు స్పందించి మిగిలినవి కూడా త్వరితగతిన అభివృద్ధిచేసి రాకపోకలకు అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న అప్రోచ్

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జేసీ ఎం.నవీన్ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రుద్రవరంలోని డా.బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు ప్రహరీ లేకపోవడం వల్ల ఏడో తరగతి విద్యార్థి రాజకుమార్ మృతిచెందాడని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన వినతిపత్రం అందచేశారు. గురుకుల పాఠశాలకు వెంటనే ప్రహరీ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బంటుమిల్లి మెయిన్ కాల్వ పరిధిలోని చోరంపూడి కాల్వపై శిథిల స్థితికి చేరుకున్న డ్రాప్‌ను తక్షణం పునర్నిర్మాణం చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, నాగమధుసూదనరావు తదితరులు కోరారు. పెడన మండలం ముచ్చర్ల గ్రామ పరిధిలోని నిబంధనలకు విరుద్ధంగా తవ్విన ఉప్పునీటి చెరువుల వల్ల పంటలు నాశనమవుతున్నాయని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విచారించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అర్జీ అందచేశారు. వక్ఫ్ భూములను ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అన్యాక్రాంతం చేయాలని చూస్తోందని, వాటిని పరిరక్షించాలని కోరుతూ వైకాపా మైనార్టీ సెల్ ఆధ్వర్యాన వినతిపత్రం సమర్పించారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ నవీన్, అధికారులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అంతర్గత దారి.. అధ్వానంగా మారి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: బందరు మండలం పోతేపల్లి జ్యూయలరీ పార్కులో అనేక రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కొన్ని రహదారులు అభివృద్ధి చేసినా ఇంకా చాలా అస్తవ్యస్తంగా మారాయి. కొన్ని చోట్ల రహదారుల మధ్య ఉన్న గుంతల్లో మురుగు చేరింది. వందలాది పరిశ్రమలు ఉండటంతో నిత్యం కార్మికులతోపాటు పరిశ్రమలకు వచ్చే వ్యాపారులతో రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రాంతంలో కూడా రహదారులు అభివృద్ధి చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా రోడ్లు అభివృద్ధి చెందుతాయన్న ఆశతో ఎదురు చూస్తున్నారు.

గుంతల్లో మురుగుచేరి అధ్వానంగా ఉన్న రోడ్డు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

◆ ఉంగుటూరు మండల కేంద్రం నుంచి తేలప్రోలు వెళ్లే మార్గంలో వ్యర్థాలు ఎక్కువగా ఉన్నాయన్న స్థానికుల సమస్యను అధికారి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. ◆ గన్నవరం మండలం దుర్గాపురం శివారులో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని నివాసితులు చేసిన ఫిర్యాదును ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి వీధిదీపాలు వెలిగేలా చర్యలు చేపట్టారు. ◆ గన్నవరం పట్టణంలోని రామానగర్‌లో డ్రెయిన్ పూడిక కారణంగా మురుగు పారడంలేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదుపై ఈవో చెన్నకేశవులు స్పందించారు. సిబ్బందితో మురుగు సమస్యకు పరిష్కారం చూపారు. -గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సాధారణ నిర్వహణ, మరమ్మతుల నేపథ్యంలో మురళీపురం, ముందడుగు కాలనీ, చక్కెర కర్మాగార యార్డు, విజయ డెయిరీ ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలకు మంగళవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సీపీడీసీఎల్ గుడివాడ ఈఈ జి.బి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కస్టమర్ కేర్, ఎగ్జిక్యూటివ్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. పది ఆపైన చదివిన యువత అర్హులన్నారు. ఉచితంగా అందించే శిక్షణ అనంతరం ధ్రువపత్రం అందించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 94940 05725 నంబరుకు సంప్రదించాలని కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న యార్లగడ్డ దంపతులు

ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరీ దంపతులు సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని.. అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా ఏపీ ప్రభుత్వంపై దీవెనలు ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. యార్లగడ్డ దంపతులకు రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. - గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

'లడ్డూ కల్తీ పాపం వైకాపాదే'

పోరంకి: కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి లడ్డూని కల్తీ చేసిన ఘనత వైకాపాకే చెందుతుందని జనసేన నాయకులు సమ్మెట సుధాకర్ అన్నారు. సోమవారం పోరంకిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

అంచులు అల్లాడిస్తున్నాయ్

ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు

రూ.66లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ సీసీ రహదారి అంచులో పేర్చిన బండరాళ్లు

కంకిపాడు, న్యూస్‌టుడే

పెనమలూరు నియోజకవర్గంలో సుమారు రూ.75 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారులు వివిధ దశల్లో ఉన్నాయి. గతంలో రూ.50 కోట్ల 'నరేగా' ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేశారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న సిమెంట్ రహదారుల అంచులపై మాత్రం దృష్టి పెట్టడంలేదు. అంచనా, వర్కార్డర్ మేరకు ఒకటి నుంచి నుంచి ఒకటిన్నర అడుగుల ఎత్తున ఆర్‌సీసీ శ్లాబ్ వేస్తున్నారు. అంచుల్లో నింపుతున్న రబ్బీష్, ఎర్రమట్టి వర్షాలు, వాహనాల తాకిడికి కొట్టుకుపోతోంది. ఎదురుగా వస్తోన్న వాహనాలు తప్పుకునే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. 90 శాతం సీసీ రోడ్ల దుస్థితి ఇలానే ఉంది.

ఎదురెదురుగా రావాలంటే హడలే.. ఇటీవల ప్రొద్దుటూరు శివారు కొణతనపాడులో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించే యత్నంలో ఆటో బోల్తా కొట్టింది. ప్రయాణికులు స్వల్పగాయాలతో బయట పడ్డారు. ✸ కంకిపాడు అంకమ్మతల్లి వీధిలో సైకిల్‌పై వెళుతున్న బాలుడు కాల్వలో పడగా స్థానికులు కాపాడారు. ✸ పునాదిపాడు ఎస్సీ కాలనీలో చాలాచోట్ల రోడ్డు ఎక్కిదిగడానికి ఇంటి ఎదురుగా మెరకపోసుకున్నారు. ✸ రూ.66లక్షల వ్యయంతో నిర్మించిన కంకిపాడు మండల పరిషత్ రహదారికి చెరువు వైపు అంచుల్లో బండరాళ్లు పేర్చి రబ్బీష్ కప్పారు. ✸ రూ.3.5కోట్ల అంచనాతో అభివృద్ధి చేసిన కంకిపాడు-రొయ్యూరు (వయా గొడవర్రు) రహదారి అంచులూ.. కుంగాయి.

సమన్వయంతో చేస్తేనే: రహదారికి తన్నుడుగా ఉండడంతోపాటు ప్రమాదాల నివారణకు అంచులను రోడ్డుతో సమానంగా అభివృద్ధి చేయాల్సిఉంది. దీనికి నాణ్యమైన రబ్బీష్ ఉపయోగించాలి. నీరు పోసి పటిష్ఠంగా రోలింగ్ చేయాలి. ఇలా చేయకపోవడంతోనే సమస్య ఎదురవుతోందని ప్రజలు చెబుతున్నారు. గతంలో నిర్మించిన రహదారుల అంచుల్లో తారు వ్యర్థాలతో నింపడం మంచి ఫలితాలనిస్తోంది. తొలగించిన తారు, కంకర మిశ్రమం అందుబాటులో పెద్ద పరిమాణంలో అందుబాటులో ఉంది. రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచిస్తున్నారు.

తెదేపా బలోపేతానికి కృషి చేస్తాం

కామేశ్వరరావు, హరికృష్ణను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపా బలోపేతానికి మరింత కృషి చేస్తామని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, కార్యదర్శి బత్తుల కామేశ్వరరావు పేర్కొన్నారు. మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వీరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దేవినేని రాజా, తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, మండల ప్రతినిధులు జంపని వెంకటేశ్వరరావు, మేడసాని రత్నకుమారి, జరుగు శ్రీనివాసరావు, యేనుగ జయప్రకాష్, తెన్నేరు నీటి సంఘం (డీసీ) అధ్యక్షుడు యార్లగడ్డ రాజారావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొండవీటి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల చేయూతకు అభినందన

కుట్టు శిక్షణ ప్రారంభిస్తున్న నాయకులు, నిర్వాహకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత మహిళల స్వావలంబనకు చేయూతనివ్వడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో దంటగుంట్ల గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం సర్పంచి యజ్జవరపు రంగారావు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, నాయకులు శిబిరాన్ని ప్రారంభించారు. వీరవల్లి కేంద్రంగా రెండేళ్ల వ్యవధిలో 172 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారి ఉపాధికి మమతల పందిరి దోహదపడిందన్నారు. త్వరలోనే వీరవల్లిలో వృత్తి శిక్షణ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు లంక రమేష్, కరుట్ల గణేష్ నాయుడు తెలిపారు.

విద్యార్థులు గ్లోబల్ సిటిజన్‌లుగా ఎదగాలి

విద్యార్థులతో వాలెంటిన్ జెబ్‌షాప్కిన్, పర్జిత్‌కౌర్ తదితరులు

నున్న, న్యూస్‌టుడే: విద్యార్థులు గ్లోబల్ సిటిజన్‌లుగా ఎదగాలని ఉక్రెయిన్ దేశ పరిశోధకుడు వాలెంటిన్ జెబ్‌షాప్కిన్ అన్నారు. సోమవారం నున్న వికాస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉక్రెయిన్-ఇండియా దేశాల సాంస్కృతిక అనుబంధాలు, చారిత్రక సంబంధాలు, గ్లోబెల్ దృక్కోణాలపై అంతర్జాతీయ సాంస్కృతిక సంభాషణల కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సంక్షోభంలోనూ విద్యతో ముందుకు సాగాలని సూచించారు. అంతర్జాతీయ కవయిత్రి, నారేటివ్ స్ట్రాటజిస్టు పర్జిత్‌కౌర్ మాట్లాడుతూ...ఇటువంటి అంతర్జాతీయ వేదికలు విద్యార్థుల్లో గ్లోబల్ దృష్టి పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ నరెడ్ల కీర్తి తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతులతో అధిక ఆదాయం

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త మంజువాణి

హనుమాన్‌జంక్షన్: సాగులో అధునాతన పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు, ఆదాయం సాధించవచ్చని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వి.మంజువాణి సూచించారు. జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సోమవారం రేమల్లెలో ఆయిల్‌పామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పోషక లోపాలు, రసాయనేతర ఎరువుల వాడకం, తెగుళ్ల నివారణ, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఉద్యానాధికారి జోసెఫ్ సుందరం, పతంజలి ప్లాంటేషన్ మేనేజర్ పావులూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు

పూజల్లో శంకరబాబు, శ్రీనివాస్

యనమలకుదురు, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని యనమలకుదురులోని కచేరి సెంటర్లో ఉన్న జమ్మిచెట్టుకు దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకరబాబు నేతృత్వంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జమ్మిచెట్టు దిమ్మెకు స్థానిక తెదేపా నాయకులు మొక్కపాటి శ్రీనివాస్ రూ.65 వేలతో గ్రానైట్ వేయించారు. కార్యక్రమంలో కొడాలి ఉమ, విజయలక్ష్మి, బొప్పన లక్ష్మి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుడి బలవన్మరణం

వెంకటేశ్వరరావు (పాతచిత్రం)

గన్నవరం గ్రామీణం: గన్నవరం దళితవాడ శివారు చెరువులో దూకి ఒకరు బలవన్మరణం చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన బొజ్జ వెంకటేశ్వరరావు(45) విద్యుత్తు కార్మికుడిగా పనిచేస్తున్నారు. కుటుంబ వివాదాలతో కొంతకాలంగా భార్య, పిల్లలకు దూరంగా ఉంటున్నాడు. విజయవాడలో ఖర్జూరం, జీడీలు విక్రయించేందుకు కొందరు వ్యాపారులు వెంకటేశ్వరరావును రెండ్రోజుల కిందట తీసుకువచ్చారు. విజయవాడ నుంచి గన్నవరం వచ్చిన అతడు ఉదయం స్థానిక ఎస్సీ కాలనీలోని సింగన్నగుంట చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్లతో చెరువులో గాలింపు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

కరకట్టపై ఆక్రమణల తొలగింపు

నేలమట్టం చేస్తున్న జేసీబీ

పెనమలూరు, న్యూస్‌టుడే: కరకట్టపై ప్రమాదాలకు కారణమవుతున్న ఆక్రమణలను సోమవారం తొలగించారు. పెదపులిపాక వంతెన నుంచి శ్రీనగర్‌కాలనీ వరకు కరకట్ట రెండు వైపులా ఉన్న నీటిపారుదలశాఖ స్థలాలను కొందరు ఆక్రమించి బడ్డీ కొట్లు, చిల్లర, మాంసం దుకాణాలు ఏర్పాటు చేశారు. వీటి వల్ల తరచూ కరకట్టపై రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనిపై గ్రామస్థులు, ప్రయాణికులు రెవెన్యూ, పంచాయతీ, నీటిపారుదలశాఖ అధికారులకు ఫిర్యాదులు చేయగా వారు స్పందించారు. సోమవారం పోలీసు బందోబస్తుతో ఆక్రమణలను నేలమట్టం చదును చేశారు. కొంతసేపు అధికారులకు, ఆక్రమణదారుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి.

బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన అవసరం

మాట్లాడుతున్న ఇండియన్ బ్యాంకు మేనేజర్ అజయ్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: యువతలో బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన ఎంతో అవసరమని, ఆర్థిక ప్రణాళిక, సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని ఇండియన్ బ్యాంకు ఉయ్యూరు ప్రధాన శాఖ మేనేజర్ అజయ్ అన్నారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ఆర్థికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు' సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఆయన బ్యాంకింగ్ విధివిధానాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, బ్యాంకు ఆర్డీవో ఆషా, అధ్యాపకులు గోపిచంద్, శేఖర్‌బాబు, స్వర్ణలతలు పాల్గొన్నారు.

118 మందికి జరిమానా

వివరాలు తెలుపుతున్న ఈఈ హరిబాబు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: ఎనికేపాడు సెక్షన్ పరిధిలో సోమవారం పలు పరిశ్రమలు, నివాసాలు, షాపుల్లో విజిలెన్స్ ఈఈ విజయ కుమారి, గుణదల డివిజన్ ఈఈ హరిబాబు ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. 39 బృందాలుగా ఏర్పడి పలు సర్వీసులు తనిఖీ చేసి, అదనపు లోడు వాడుతున్న 118 మంది వినియోగదారులకు జరిమానా విధించారు. డిప్యూటీ ఈఈలు నాగేశ్వరరావు, రామ్మూర్తి, బి.నవీన్, ఎం.రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజినీరు పరమేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇళ్ల పట్టాలివ్వండి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 2,400 ఇళ్ల పట్టాలను సత్వరమే లబ్ధిదారులకు అందజేయాలని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ..జేసీ ఎం.నవీన్‌ను కోరారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన అర్జీ అందజేశారు. గన్నవరం ఎయిర్‌పోర్టు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీ మేరకు అమరావతిలో పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తిరునాళ్లలో ప్రసాదాల పంపిణీ

ఉయ్యూరు: ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్ల రెండు రోజులే ఉండడంతో సోమవారం వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణికుమార్ మిత్ర బృందం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

నాణ్యతా ప్రమాణాలు మెరుగుపడాలి

విద్యార్థులకు సూచనలిస్తున్న డీవైఈవో రవికుమార్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నాణ్యతా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీవైఈవో రవికుమార్ సూచించారు. గన్నవరం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలోని పది, ఇంటర్ విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలను హెచ్‌ఎం వినీలాతో కలిసి ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.

త్వరలో రోడ్డు పనులు పూర్తి

కానూరు: సనత్‌నగర్‌లో ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో రంజాన్ పర్వదినం నాటికి ప్రధాన రహదారి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. సోమవారం అక్కడ జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. త్వరితగతిన రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే

ర్యాలీని ప్రారంభిస్తున్న నరసింహారావు

తాడిగడప, న్యూస్‌టుడే: లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వై.నరసింహారావు అన్నారు. సోమవారం పోరంకి, తాడిగడప సెంటర్లలో సమ్మెకు మద్దతుగా జరుగుతున్న బైక్‌ర్యాలీలను జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు ఖాశిం, మస్తాన్‌వలి, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను బలపరుస్తూ పట్టణ మెప్మా అధికారిణి దయావతికి ప్రతినిధులు సోమవారం సమ్మె నోటీసు అందించారు. పట్టణ సీఐటీయూ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

చాటింగ్‌తో మాయ చేసి.. సొమ్మంతా దోచి

పెనమలూరు, న్యూస్‌టుడే: ఓ యాప్‌లో సభ్యత్వం డెలివరీ బాయ్‌ని ఇబ్బందుల్లోకి నెట్టింది. అదే యాప్‌లో ఉన్న మరో సభ్యుడు చేసిన చాటింగ్ నమ్మి మోసపోయాడు. పెనమలూరు ఎస్సై బీఎస్‌డీఆర్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురుకు చెందిన ఓ వ్యక్తి డెలివరీ బాయ్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 7వ తేదీ రాత్రి ఇతనికి అదే యాప్‌లో సాయి అనే పేరుతో ఉన్న వ్యక్తి ఇతనితో చాటింగ్ చేశాడు. తాను సుగాలీ కాలనీలో ఉన్న వాటర్‌ప్లాంటు వద్ద ఉన్నానని అక్కడకు రావాల్సిందిగా చాటింగ్‌లో పేర్కొన్నాడు. డెలివరీబాయ్ వెంటనే వాటర్‌ప్లాంటు వద్దకు వెళ్లగా ఇద్దరూ సమీపంలోని కృష్ణానదిలోని ఇసుకతిన్నెల వద్దకు వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత చాటింగ్ చేసిన వ్యక్తి తన స్నేహితులను పిలిచి డెలివరీబాయ్‌పై దాడి చేసి తన చరవాణి లాక్కుని ఫోన్‌పే ద్వారా రెండు విడతలుగా రూ.27 వేల నగదును బదిలీ చేసుకొని ఎవరికైనా చెబితే చంపేస్తామంటూ బెదిరించారు. బాధితుడు ఆదివారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ఈ సంఘటనకు పాల్పడింది అదే గ్రామానికి చెందిన బత్తుల మహేష్, మున్నాగి దీపక్ చంద్, రెబ్బ ఉజ్వల్, షేక్ సమీర్, నావి నబీ, బాణావత్ బుజ్జిబాబు, రెబ్బసంజయ్, మద్దెల పవన్‌లని గుర్తించి సోమవారం అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చారు. న్యాయస్థానం వీరికి రిమాండ్ విధించడంతో నెల్లూరు జైలుకు తరలించారు. కాగా కేసులో ప్రధాన నిందితుడు, సాయి పేరుతో డెలివరీబాయ్‌తో చాటింగ్ చేసిన సంపత్ అనే యువకుడు పరారీలో ఉండగా గాలిస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

బహుమతుల అందజేత

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం మండలం కేసరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి వార్షిక పరీక్షలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు..పాఠశాలకు దాతలు, గ్రామస్థులు ఎఫ్‌డీ నిధులతో వచ్చిన వడ్డీతో సోమవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్రామపెద్ద, పుణ్యా ఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్ కుమార్, రోటరీక్లబ్ అధ్యక్షుడు జీవీ రవికుమార్, గన్నవరం ప్రథమశ్రేణి గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు, హెచ్‌ఎం జగదీశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు తోపుడు బండ్లు..

పెనమలూరు, న్యూస్‌టుడే: గోసాల, ఈడుపుగల్లు గ్రామాలకు చెందిన నిరుపేదలు చెట్టిపల్లి సంధ్య, షేక్‌ఖాసింబీల జీవనోపాధి నిమిత్తం బోడే ప్రసాద్ ఛారిటబుల్ ట్రస్టు రెండు తోపుడు బండ్లను సమకూర్చగా.. తెదేపా నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌లు పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారికి సోమవారం అందజేశారు. దేవినేని రాజా, అంగిరేకుల మురళి పాల్గొన్నారు.

నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు

పటమట, న్యూస్‌టుడే: వేగంగా మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ అన్నారు. నైపుణ్యాలు ఉన్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఎంఎన్‌సీ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా జరుగుతున్న డేటా విజువలైజేషన్ టూల్స్ అంశంపై వర్క్‌షాప్ సోమవారంతో ముగిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఉచిత వైద్య శిబిరం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బొమ్ములూరులో చిన్నఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 220 మందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మాత్రలు, దంత సంరక్షణకు ఉపయోగపడే ప్రత్యేక కిట్లు ఉచితంగా అందజేశారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, సర్పంచి కాటూరి విజయభాస్కర్, డీసీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద నిర్మిస్తున్న శ్రీహరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయానికి హనుమాన్‌జంక్షన్‌కు చెందిన అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు సోమవారం రూ.50,116 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, గూడవల్లి చిన్నా, వీరమాచనేని నాగయ్య, కొల్లి వెంకట్రావు, కాకుల శ్రీను తదితరులు అభినందించారు.

జాతీయ కార్యవర్గంలో స్థానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్‌కు చెందిన జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రాజనాల సురేష్, అఖిల భారత భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య జాతీయ కార్యవర్గంలోకి ఎంపికయ్యారు. ఇటీవల రాజస్థాన్‌లో నిర్వహించిన 11వ మహాసభల్లో సురేష్‌ని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం బాపులపాడు మండలానికి చెందిన కార్మిక నాయకులు అబ్దుల్ బారి, నల్లి ఆంజనేయులు, తోట సాంబశివరావు తదితరులు అభినందించారు.

దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కౌలురైతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రతి కౌలురైతుకు అందేలా చూడాలని రాష్ట్ర కౌలురైతు సంఘ ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మద్దూరులో పర్యటించిన ఆయన ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో రైతులు, కౌలురైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యాసంస్థల డైరెక్టర్, సివిల్స్ టాపర్ మల్లవరపు బాలలత అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు పరిధిలోని హెచ్‌ఎంకే పాఠశాలలో సోమవారం జరిగిన అభివృద్ధి చెందిన భారత్ దిశగా ధనిక్ భారత్ విద్యా ఉద్యమం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ధనిక్ విద్యాసంస్థల డైరెక్టర్స్ అజయ్, విక్రం, రవీంద్రబాబు, రాంబాబు, సలీం, పాఠశాల డైరెక్టర్ వసంత్‌కుమార్, ప్రిన్సిపల్ సుకుమిత్‌కౌర్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లైన గుంటూరు జిల్లా, అత్మకూరు గ్రామం. డోరు నెం. కె-502, మిడ్‌వ్యాలీ సిటీ, ఎన్.హెచ్-16, కాపురస్తులైన శ్రీ తోటా మల్లిఖార్జునగారి కుమారుడు తోటా శరత్ చంద్ర గారు నాకిచ్చిన సంజాయిషీపై తెలియ చేయునది ఏమనగా.., ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ అర్బన్, భారతీనగర్ కాపురస్తురాలైన కళ్ళం బశివిరెడ్డి గారి భార్య కళ్ళం శివరాణి అను వారి నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని, కొనుగోలు నిమిత్తం 04/02/2026 నందు, విక్రయ ఎగ్రిమెంట పొంది వున్నరు. కావున ఈ దిగువ ఆస్థి పై ఎవరికైన, ఏమైనా హక్కులు గాని, ఆక్షేపణలు గాని, క్లయిమ్స్ గాని, మరి ఏ విధమైన అభ్యంతరాలు గాని ఉన్న యెడుల, ఈ ప్రకటన వెలువడిన వారం రోజులు (7) ఎట్టి అభ్యంతరాలైన మాకు తెలియపరచగలరు, లేనియెడల ఈ దిగువ షెడ్యూల్ ఆస్థి, నిర్వివాద, నిష్పేచి గల ఆస్థి అని భావించి, నా క్లయింట్ రిజిస్టర్ చేయించుకొందురు. గడువు తరుపరి ఈ ఆస్థిపై క్లయిమ్సును, మా క్లయింటును భైండను చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది. షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కంకిపాడు మండలం, దావులూరు గ్రామ పంచాయితీ, దావులురు గ్రామ ల్యాండ్ పార్సిల్ నెం.339, రు దాఖలా, ఆర్.ఎస్.నెం. 148/1, 149రు, దాఖాలా ఏ.సి. 0.5180ట్ల గల వ్యవసాయ భూమికి హద్దులు: తూర్పు: బొమ్ము శైలజ గారి భూమి. దక్షిణం: దొంతిరెడ్డి సుబ్బారెడ్డి గారి భూమి. పడమర: వంటబోదె వెంట దావులురు - ప్రొద్దుటూరు పోలిమేర డొంక రోడ్డు. ఉత్తరం: తమ్మా లక్ష్మీరాణిగారి భూమి. ఈ యు 0.5180ట్ల, వ్యవసాయ. భూమి, నాకు గల యావత్తు యిజిమెంటు హక్కులతో వ్రాయించి పచ్చిన విక్రయ ఎగ్రిమెంట్.
నున్న., తేది: 07-02-2026
మాధవ కుమార్ మండవెల్లి,
వెంకటేశ్వరరావు సాతులూరి, న్యాయవాదులు,
డోర్ నెం.2-11, యాలాల బజార్, నున్న-521212,
ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్: 9849304162, 9491733832

ప్రకటన

నా క్లయింట్లైన గుంటూరు జిల్లా, అత్మకూరు గ్రామం. డోరు నెం. కె-502, మిడ్‌వ్యాలీ సిటీ, ఎన్.హెచ్-16, కాపురస్తులైన శ్రీ తోటా మల్లిఖార్జునగారి కుమారుడు తోటా శరత్ చంద్ర గారు నాకిచ్చిన సంజాయిషీపై తెలియ చేయునది ఏమనగా.., తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, రామచంద్రాపురం, కాకతీయనగర్ గ్రామ కాపురస్తుడైన బొమ్మారెడ్డి లేటు నాగిరెడ్డి గారి కుమారుడు బొమ్మారెడ్డి రాహుల్‌రెడ్డి అను వారి నుండి ఈ దిగువ [illegible] 04/02/2026 నందు, [illegible] షెడ్యూల్: [illegible] ల్యాండ్ పార్సిల్ నెం.337, [illegible] 148/1, 149రు, [illegible] 0.5150ట్ల [illegible]
నున్న., తేది: 07-02-2026
మాధవ కుమార్ మండవెల్లి,
వెంకటేశ్వరరావు సాతులూరి, న్యాయవాదులు,
డోర్ నెం.2-11, యాలాల బజార్, నున్న-521212,
ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్: 9849304162, 9491733832

ప్రకటన

నా క్లయింట్లైన గుంటూరు జిల్లా, అత్మకూరు గ్రామం. డోరు నెం. కె-502, మిడ్‌వ్యాలీ సిటీ, ఎన్.హెచ్-16, కాపురస్తులైన శ్రీ తోటా మల్లిఖార్జునగారి కుమారుడు తోటా శరత్ చంద్ర గారు [illegible] 04/02/2026 [illegible] ల్యాండ్ పార్సిల్ నెం.338, [illegible] 148/2, 149రు, [illegible] 0.5170ట్ల [illegible]
నున్న., తేది: 07-02-2026
మాధవ కుమార్ మండవెల్లి,
వెంకటేశ్వరరావు సాతులూరి, న్యాయవాదులు,
డోర్ నెం.2-11, యాలాల బజార్, నున్న-521212,
ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్: 9849304162, 9491733832



(c) eenadu

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ప్యాకేజీలు

ఎంపీడీవోతో మేనేజర్లు

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర శాశ్వత ఉద్యోగులకు ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తున్నట్లు మండలంలోని ఆ బ్యాంక్ మేనేజరు సోమవారం మొవ్వ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సుహాసినికి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివిధదానాలను ఆమెకు వివరించి సంబంధిత కరపత్రాలను అందజేశారు. బ్యాంక్ మేనేజర్ సీహెచ్ పరమేష్ (పెదపూడి), దిలీప్‌రెడ్డి (భట్లపెనుమర్రు), ధనకుమార్ (నిడుమోలు), బి యాకన్న (కాజ) పాల్గొన్నారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రముఖ నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ అక్టోబర్ 2025లో నిర్వహించిన పరిశోధనాత్మక అంశంలో స్థానిక నారాయణ స్కూలు విద్యార్థులు 'స్పేస్‌లో వ్యవసాయం చేయడం' అనే ప్రాజెక్టు చేసి ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ చందన బాబూరావు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విద్యార్థులను అభినందించారు. నారాయణ విద్యా సంస్థల ఏజీఎం ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపల్ చందన బాబూరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

కోడూరు, న్యూస్‌టుడే: ? కోడూరులోని 11వ నంబర్ బస పంటకాల్వలో వ్యర్థాలు వేస్తూ, మురుగుదొడ్ల నీరు వదులుతుండడంతో కలుషితమవుతోంది. ఉల్లిపాలెం రక్షిత మంచినీటి పథకానికి ఈ నీరే ఉపయోగిస్తుంటారు. సమస్యను పరిష్కరించాలి. -ఉల్లిపాలెం గ్రామస్థులు

✔ సమస్యను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తాం. - కోడూరు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు

పెదపారుపూడి, న్యూస్‌టుడే : పెదపారుపూడి మండలం వెంట్రప్రగడలో బోయపాటి సెంటర్‌లో డ్రైనేజ్ అధ్వానంగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి సాగరరావు స్పందించి వెంటనే డ్రైనేజ్‌పై కల్వర్టు ఏర్పాటు చేయించారు. ★ వెంట్రప్రగడ బి.సి. కాలనీలో వీధిలైట్లు వెలగక పోవడంతో కార్యదర్శి స్పందించి వెంటనే వీధిలైట్లు వేయించారు. ★ వెంట్రప్రగడలో పంచాయతీ చెత్త వ్యాను వీధులలోకి పంపి చెత్త సేకరణ చేయించారు. ★ మోపర్రులో పంచాయతీ కార్యాలయం వద్ద చెత్త పేరుకుపోవడంతో స్పందించిన కార్యదర్శి పుల్లారావు చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. ★ మోపర్రులో పంచాయతీ చెరువు దగ్గర వీధిలైట్లు వెలగకపోవడంతో కొత్తవి వేయించారు. ★ మోపర్రులో అంగన్‌వాడి కేంద్రం పక్కన వాటర్ పైపులైను పగిలి మురుగునీరు అంగన్‌వాడి కేంద్రంలోకి వెళ్తుండటంతో మరమ్మతులు చేయించారు.

లబ్ధి పొందాలంటే... రైతు గుర్తింపు తప్పనిసరి

నాగాయలంక, న్యూస్‌టుడే

ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' తప్పనిసరి చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అసైన్‌మెంట్ పొలాలు మినహా వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట దిగుబడులతో పాటు విక్రయాలు, బ్యాంకు నుంచి వ్యవసాయ రుణాలు పొందటానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంఖ్య తప్పనిసరి.

అవనిగడ్డ నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ వివరాలు ఇలా..

మండలం	మొత్తం రైతులు	చేయించుకున్నవారు
నాగాయలంక	9,097	5,631
మోపిదేవి	6,358	4,344
కోడూరు	8,637	6,268
అవనిగడ్డ	3,337	2,793
ఘంటసాల	6,852	6,174
చల్లపల్లి	6,955	4,505

నమోదు ఇలా..: రైతు సేవా కేంద్రాల్లో నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ నంబరు, పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయ శాఖ సహాయకులకు అందజేస్తే వారు నమోదు చేస్తారు. ఆ తర్వాత ఆధార్‌తో దీన్ని అనుసంధానించాక రైతుల ఫోన్‌కు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీసేవా కేంద్రాలలో స్మార్టు కార్డును డౌన్‌లోడ్ చేయించుకోవచ్చు.

ఏటిమొగలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

రిజిస్ట్రేషన్ ప్రామాణికం..

ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు అర్హతలు ఉన్న రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. భవిష్యత్తులో పీఎం కిసాన్‌తోపాటు ఇతర పథకాల్లో లబ్ధి పొందాలంటే దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. వ్యవసాయశాఖ కొత్తగా ప్రారంభించిన రైతు మొబైల్ యాప్(ఏపీఏఐఎంఎస్ 2.0)ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని స్వయంగా అన్నదాతలే పంట నమోదు చేసుకోవచ్చు. లేదా సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలి.

-జేఎస్.జయప్రద, వ్యవసాయశాఖ ఏడీ, అవనిగడ్డ

కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాలి

వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

నాగాయలంక, న్యూస్‌టుడే: కుటుంబ వ్యవస్థ బలోపేతం కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం నాగాయలంకలోని వృద్ధాశ్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కోడె గౌరీశంకర్ ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్లు మల్లెల రామచంద్రరావు, మండవ బాలవర్ధిరావు, తలశిల స్వర్ణలత, తన్నీరు శ్రీనివాసబాబు, బండ్రెడ్డి హరి, ఆశ్రమ నిర్వాహకులు తలశిల లీలా మనోహర్, తలశిల రఘుశేఖర్ పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

పెదకళ్లేపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం పెదకళ్లేపల్లి, మోపిదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీ సమావేశం ఇన్‌ఛార్జి ఎంపీపీ నడకుదిటి జననీకుమారి అధ్యక్షతన జరిపారు. వైద్యులు డాక్టర్ శ్రీరామ్‌సాయి, లక్ష్మీనాథ్, తహసీల్దార్ హరనాథ్, ఎంపీడీవో స్వర్ణభారతి, నడకుదిటి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

కొడుకు ఆక్రమించాడు.. ఖాళీ చేయించరూ..!

గుడివాడ, న్యూస్‌టుడే: 'నా కొడుకు నా స్థలం ఆక్రమించాడు. నేను కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నాను. ఖాళీ చేయించండి' అంటూ ఓ వృద్ధ తండ్రి తీవ్ర ఆనారోగ్యంతో జిల్లా కలెక్టరుకు ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం.. గుడివాడ పట్టణంలోని బేతవోలు ఇందిరానగర్ కాలనీకి చెందిన కటికల బాబూరావు చిన్న కుమారుడు ఆనంద్ కుమార్ తన ఇంటిని స్వాధీనం చేసుకుని ఖాళీ చేయడం లేదని వాపోయారు. తాను క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నానని, వైద్యం చేయించుకోవడానికి కనీసం నగదు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై కలెక్టర్ ఆదేశాల మేరకు గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం ఈనెల 12వ తేదీన తహసీల్దారు కార్యాలయంలో విచారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

❖ గుడివాడ ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన రెవెన్యూ క్లినిక్‌కి ఐదు ఫిర్యాదులు వచ్చాయి. గుడివాడ మండలం మల్లాయపాలెం గ్రామ పరిధిలో ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారని ఫిర్యాదు అందింది. తనకు టిడ్కో కాలనీలో ఫ్లాటు వస్తే.. అప్పులు ఉన్నాయంటూ తాళాలు ఇవ్వడం లేదని, గృహ నిర్మాణ రుణం ఇవ్వలేమని ఆపుతున్నారని పట్టణానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. పెదపారుపూడి మండలం వానపాములలో స్థలం రీ సర్వే చేయాలని కంచర్ల సునీత రెవెన్యూ క్లినిక్‌లో ఫిర్యాదు చేశారు.

గ్రూప్-1 విజేతకు సత్కారం

భానుప్రకాష్‌ను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక రెండో వార్డుకు చెందిన న్యాయవాది నరహరిశెట్టి ఈశ్వర్ రావు కుమారుడు భానుప్రకాష్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 పరీక్షలలో ప్రతిభ చాటి రాష్ట్ర పన్నుల శాఖలో సహాయ కమిషనర్‌గా ఎంపికైన సందర్భంగా సోమవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అవనిగడ్డ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గరికిపాటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాలు

శ్రీకాకుళం(ఘంటసాల), న్యూస్‌టుడే: ఘంటసాల మండలం శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయల మహోత్సవాలు ఈ నెల 10, 11వ తేదీలలో జరగుతాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. 10న సాయంత్రం 4గంటలకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర హైపవర్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ యూవీ దుర్గాప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్సవాల్ని ప్రారంభిస్తారన్నారు. దివంగత వేటూరి సుందరరామమూర్తి రచించిన 'సిరికొలను చిన్నది' నృత్య నాటికను హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ స్మితా మాధవ్ బృందం ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వేటూరి సతీమణి సీతా మహాలక్ష్మమ్మను సత్కరించనున్నట్లు తెలిపారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన రాయలు వారి అభిప్రాయం మేరకు తెలుగు భాషా పరిరక్షణకు ఈ మహోత్సవాలు దోహద పడతాయన్నారు. శ్రీకాకుళం పరిసర ప్రాంతాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

కూచిపూడి విద్యుత్తు ఉపకేంద్రానికి శంకుస్థాపన

శిలాఫలక ఆవిష్కరణలో ఎమ్మెల్యే వర్ల, నాయకులు, అధికారులు

పెదపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే: రూ.4 కోట్ల వ్యయంతో నిర్మింపనున్న ఏపీసీపీడీసీఎల్ 33/11 కేవీ కూచిపూడి విద్యుత్ ఉప కేంద్రానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా పెదపూడిలో సోమవారం శంకుస్థాపన చేశారు. కూచిపూడి, పెదపూడి సర్పంచులు కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, తాతా రజని, రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ డైరెక్టరు లింగమనేని రామలింగేశ్వరావు, తెదేపా నాయకులు తులసీదాస్, వీరేంద్ర, మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ శివరామయ్య, బాబూరావు రోటరీ అధ్యక్ష కార్యదర్శులు హనుమకుమార్, అమర బాలేశ్వరరావు విద్యుత్ అధికారులు ఎస్ఈ చిరంజీవి, ఈఈ(ఆపరేషన్) గోవిందరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి పరామర్శ

లక్ష్మీపురం(చల్లపల్లి), న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ సాలిపేటకు చెందిన క్యాన్సర్ బాధితురాలు కారుమూరి సుమతిని అవనిగడ్డ నియోజకవర్గ తెదేపా పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. సాలిపేటకు చెందిన యార్లగడ్డ ట్రేడర్స్ అధినేత యార్లగడ్డ శ్రీనివాసరావు-నాగరాణి దంపతులు రూ.5వేలు సాయాన్ని బాధితురాలికి అందించారు. మోర్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పాత ఎడ్లంకలోని బాలకోటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 15న జరిగే మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఈవో యార్లగడ్డ వాసుదేవరావు, ఇన్‌ఛార్జి తహసీల్దారు ఏ. శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసరావులతో కూడిన బృందం సోమవారం పర్యవేక్షించారు. కృష్ణానది వద్ద ప్రమాద హెచ్చరికలు, పడవల ఏర్పాట్లను సమీక్షించారు. ఆర్.ఐ. బచ్చు బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో రోహిత్‌కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆలయ పునఃనిర్మాణ పనులకు వినతి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలోని ప్రసన్న మల్లికార్జునస్వామి వారి ఆలయ పునఃనిర్మాణానికి గ్రామస్థుల వాటాగా రూ.1.25 కోట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు అందించారని, పనులు మొదలు పెట్టించమని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు గ్రామస్థులు వినతి పత్రం అందించారు. తమ కృషితో రూ.3.75 కోట్లు మంజూరు చేశారన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులో శివాలయం నిర్మాణానికి బాపట్లలో స్థిరపడిన కడవకొల్లు వేణుగోపాలస్వామి, నాగమణి దంపతులు, వారి కుమారులు పవన్‌సాయి (యూఎస్ఏ), డాక్టర్ భానుసాయి రూ.111116 అందించారు. ఈ మొత్తాన్ని నాగమణి సోదరి పుప్పాల సత్యవాణి జ్ఞాపకార్థం అందించినట్లు తెలిపారు. వేణుగోపాలస్వామి దంపతులను కమిటీ వారు సన్మానించారు. సభ్యులు వెంకట సుబ్బారావు, రామ్మోహనరావు, సుభాస్ చంద్రబోస్, భావన్నారాయణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ వడ్డీ నగదు జమ

బడేవారిపాలెం(కోడూరు), న్యూస్‌టుడే: బడేవారిపాలెం పీఏసీఎస్ బ్యాంకు పరిధిలో ఉన్న 640 మంది రైతులకు మంజూరైన మూడు శాతం రాయితీ వడ్డీ మొత్తాన్ని వారి సేవింగ్స్ ఖాతాల్లోకి బదిలీ చేసినట్లు సోమవారం బ్యాంకు వద్ద జరిగిన కార్యక్రమంలో జనసేన నేత మండలి వెంకట్రామ్ పేర్కొన్నారు. నేతలు మర్రే గంగయ్య, పిట్టల్లంక సర్పంచి కనగాల వెంకటేశ్వరరావు, బావిశెట్టి ప్రభాకరరావు, కరుణకుమార్ పాల్గొన్నారు.

అదనపు భారంగా నీటి తడుపులు

తుంగలవారిపాలెం వద్ద దక్షిణకాలువలో చమురు యంత్రంతో నీటిని పంట బోదెలోకి తరలిస్తున్నారిలా..

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

దివిసీమలోని రైతులు ఆరుతడి పంటగా రబీలో సాగు చేస్తున్న మినుము పంటకు నీటి తడుపులు ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నారు. పంట కాలువల్లో సాగునీటి ప్రవాహం అడుగంటి పోవడంతో చమురు యంత్రాల సహాయంతో తడుపులు ఇస్తున్నారు. ఇందుకు అదనపు భారం పడుతోందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు అదనంగా రూ.1200 నుంచి రూ.1500 వరకు భరించాల్సి వస్తోంది. అవనిగడ్డ మండలం తుంగలవారిపాలెం, వేకనూరు ఆయకట్టు ప్రాంతంలో ఈ విధమైన చర్యలు రైతులు చేపట్టారు. జలవనరుల శాఖ ఉన్నతాధికారులు మరో 15 రోజులపాటు కాలువలకు తగినంత నీటిని సరఫరా చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను చర్చించాలి

తెదేపా కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పిస్తున్న యూటీఎఫ్ నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు జరుగుతున్న ఆర్థిక నష్టం నివారణపై అందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని యూటీఎఫ్ నేతలు ఎమ్మెల్యే రాము కార్యాలయంలో సోమవారం తెదేపా నేత చేకూరు జగన్ మోహన్‌రావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు నీలం ప్రభాకర్, సతీష్ కుమార్, మీరా హుస్సేన్, శేషగిరి, పాషా, రామాంజనేయులు, చలసాని శ్రీనివాస్, శ్రీనాద్, రామకృష్ణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలు

పామర్రు, న్యూస్‌టుడే: ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ద్వారా నడుపుతున్న.. ఉరుటూరు శివారు పాతనల్లకుంటలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2026-2027 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని, మార్చి 1న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. సీటు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో పాటు పాఠ్యపుస్తకాలు అందిస్తామన్నారు.

చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు

గుడివాడ, న్యూస్‌టుడే: వాహనాలను నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదాలకు కారణం అని గుడివాడ టూటౌన్ సీఐ జేఆర్‌కె.హనీష్ పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. శిరస్త్రాణం తప్పని సరిగా వాడాలని, సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. ఎస్సైలు పి. లోవరాజు, పి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

రహదారి పైకి మురుగు వస్తున్నా స్పందించరా!

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సీతారామ పరిషత్ వేద మందిరం ఎదురుగా ప్రధాన రహదారిపైకి మురుగునీరు వస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి పైపు పగిలి రహదారిపైకి మురుగు నీరు చేరడం వల్ల ఆ ప్రదేశంలో గుంతలు పడి, రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఆటోనగర్‌లో ఎల్ఈడీ దీపాల ఏర్పాటు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ ఆటోనగర్‌లో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో పనులు ముగించుకుని ఇళ్లకు చేరాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని శ్రామిక హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో పలు నిరసనలు చేపట్టారు. స్పందించిన ఐలా అధికారులు 50 ఎల్ఈడీ లైట్లను సోమవారం ఏర్పాటు చేశారు.

ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తుండగా పట్టివేత

ముగ్గురి అరెస్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా గుర్తేడు మండలం ఎడ్లకొండ వద్ద గుర్తేడు పోలీసులు సోమవారం వాహన తనిఖీలు చేపట్టి సుమారు 23 కిలోల గంజాయి పట్టుకున్నారు. స్థానిక ఎస్సై ఎన్. రాజ్‌కోటి తెలిపిన వివరాల మేరకు. . వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ద్విచక్రవాహనాన్ని ఆపి పరిశీలించగా గంజాయి దొరికింది. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన పంది నాగయుగంధర్‌బాబు, మేరుగుమల భార్గవ్, తోట నాగనాని పెద్దిరాజు ఒడిశాలో కొనుగోలు చేసి గుడివాడకు అక్రమంగా తరలిస్తున్నారు. దీని విలువ సుమారు రు.1.15లక్షలు ఉంటుంది. ముగ్గురుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

కంపెనీ ప్రతినిధులకు విజ్ఞప్తి పత్రాలు అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ నేతలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పలు వ్యాపార యాజమాన్యాలకు సమ్మె విజ్ఞప్తులు ఇచ్చారన్నారు. ఆయన మాట్లాడుతూ 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ఈనెల 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. సమ్మెలో పాల్గొనే కార్మికులకు ఆయా కంపెనీల యాజమాన్యం సహకరించాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి గంగాధరప్రసాద్, మండల అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకుడు గంగాధర ప్రసాద్ అన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకురాలు అనూష పిలుపునిచ్చారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ఎంఈవో శ్రీనివాసరావుకు సమ్మె నోటీసును అందజేశారు. విజయ, సమాధానం, శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం నిర్వహణకు దరఖాస్తుల స్వీకరణ

పెదపారుపూడి, న్యూస్‌టుడే: స్వచ్ఛరథం నిర్వహణ కోసం మొబైల్ డిస్పోజింగ్ యూనిట్ (ఎండీయూ) నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విమాదేవి తెలిపారు. గ్రామాలలో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా పొడి చెత్తను సేకరించడానికి ప్రభుత్వం స్వచ్ఛరథం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సేకరించిన పొడిచెత్తకు ఒక రేటును నిర్ధారించి నిత్యావసర వస్తువులను అందిస్తారన్నారు. ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో కొటేషన్‌లు సమర్పించాలన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

కోసూరు (కూచిపూడి), న్యూస్‌టుడే: కోసూరులో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ డైరెక్టరు లింగమనేని రామలింగేశ్వరరావు, మాజీ ఎంపీపీ కిలారు మంగమ్మ, నాయకులు అధ్యక్షుడు రమేష్, సుబ్బారావు, చౌటపల్లి వాసు పాల్గొన్నారు.

లేగదూడల అందాల పోటీలు నేడే

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ ప్రాంతీయ పశువైద్యశాలలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి లేగదూడల అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కోసూరు రవీంద్రరావు తెలిపారు. సంవత్సరంలోపు ఆడ దూడలను తీసుకొచ్చి అందాల పోటీల్లో పాల్గొని రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఇచ్చే బహుమతులు అందుకోవాలన్నారు. ప్రతి దూడకు అవసరమైన నట్టల మందు, విటమిన్స్ అందజేస్తామని పేర్కొన్నారు.

ఊరిబడిని కాపాడుకుందాం

గుడివాడ: ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి మన ఊరి బడులను మనమే కాపాడు కోవాలని యూటీఎఫ్ నేతలు సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పట్టణంలోని పలు పాఠశాల్లో ఈ పోస్టర్‌లను అతికించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యూటీఎఫ్ ముద్రించిన ప్రచార గోడ పత్రికను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం సంఘ నేతలు ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావలసిన బకాయిల విడుదలకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు, కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, నేతలు జీవేంద్రరావు, శ్రీనివాసరావు, కె.అశోక్, ఎన్.ఎన్.స్వామి, యు.నాంచారయ్య, కె.రాజశేఖర్, ఆర్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తీర భద్రతపై ప్రజల్లో అవగాహన

మొక్కలు నాటుతున్న దృశ్యం

మోపిదేవి, న్యూస్‌టుడే: తీర ప్రాంత భద్రత దేశానికి ఎంతో ముఖ్యమని, ఆ ప్రాంతాల ప్రజలను భాగస్వాములను చేయాలనే దృఢ సంకల్పంతో సైకిల్ ర్యాలీ చేస్తున్నట్లు కేంద్ర ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) పర్యవేక్షణ అధికారి డిప్యూటీ కమాండెంట్ హృషబ్ దేవాంగన్ పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సోమవారం మచిలీపట్నం-మోపిదేవి మీదుగా చీరాల చేరుకుంది. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడకుండా కట్టడి చేయటమే లక్ష్యమన్నారు. వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026 ర్యాలీ ఈనెల 22న కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ముగుస్తుందన్నారు. మోపిదేవి శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్.ఐ గౌతమ్‌కుమార్, ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు ఘన స్వాగతం పలికారు. స్వామిని దర్శించారు. ర్యాలీలో 130 మంది మహిళలు, పురుషులున్నారు. మోపిదేవి గురుకుల పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో మొక్కలు నాటారు. మత్స్యకారులతో భేటీ అయ్యారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పామర్రు, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్.ఐ విజయభాస్కర్ అన్నారు. సోమవారం ప్రసన్న జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల నష్టాలు, పిల్లల సంరక్షణ, సైబర్ నేరాలు, రహదారి భద్రతలపై అవగాహన కల్పించన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఐ సత్యనారాయణ పాల్గొని రోడ్డు భద్రత, బాలికల భద్రత, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ఏదైనా ఆపద ఎదురైతే 112, 1930 నెంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు.

వాహనాల రద్దీ.. విద్యార్థుల అవస్థలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి దేవాలయానికి భక్తుల రద్దీ పెరగటం, వాహనాల సంఖ్య అంతకంతకూ ఎక్కువకావటం, వేగంగా డ్రైవ్ చేస్తున్న తీరుతో మోపిదేవి జిల్లా పరిషత్ విద్యార్థులకు పెద్ద సమస్యగా మారుతోంది. ప్రధాన రహదారి పక్కనే పాఠశాల ఉంది. పాఠశాల ప్రారంభ సమయం, సాయంత్రం పూర్తి అయి రోడ్డుదాటే సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించటం లేదు. విద్యార్థులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలనని తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోగులకు ఆప్యాయతతో వైద్య సేవలందించండి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రోగులకు ఆప్యాయతతో వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి కమిటి సమావేశంలో పాల్గొని సమస్యలు తెలుసుకున్నారు. సూపరింటెండెంటు జయకుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు కృష్ణకుమారి, ఎంపీడీవో మరియాదేవి, కార్యదర్శి తోట శ్రీనివాసరావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు సాయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమి రోజు జరిగే అన్న ప్రసాద వితరణకోసం సింహాద్రి హరిప్రసాద్, శ్రీలక్ష్మీ దంపతులు సోమవారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామికి అందించారు. సభ్యులు పాల్గొన్నారు.

పోయినది

దూళిపూడి సరళ, D/O. వెంకటేశ్వరరావు, మంటాడ గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా అను పేరుమీద గల ఒరిజినల్ టెన్త్ మార్క్ లిస్ట్, T.C. మంటాడ గ్రామం నుండి ఉయ్యూరు జిరాక్స్ తీయుటకు బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దొరికినవారు దయచేసి ఈ నెంబర్‌కి తెలియజేయగలరు. ✆ 88854 49312

బాలుడి పేగులో పిన్నీసు

● బయటకు తీసిన వైద్యులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బాలుడి పేగులోకి చేరిన పిన్నీసును వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బయటకు తీశారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పెద్ద అంబడిపూడికి చెందిన బాలుడు రెహాన్ (5) సోమవారం ఉదయం ఆడుకుంటూ నోట్లో పిన్నీసు పెట్టుకున్నాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో నుంచి లోపలకు జారిపోయింది. వెంటనే తల్లిదండ్రులు నరసరావుపేటలోని యశ్వర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ నిఖిలేశ్ యండమూరి బాలుడి ఉదర భాగంలో ఎక్స్‌రే తీసి పిన్నీసు పేగు లోపల ఇరుక్కుపోయిందని గుర్తించారు. అధునాతన పద్ధతిలో ఎండోస్కోపీ సాయంతో దానిని బయటకు తీసి బాలుడ్ని కాపాడారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా.నిఖిలేశ్ సూచించారు.



పేగులో ఇరుక్కున్న పిన్నీసు / బయటకు తీశాక..

స్వర్ణ కార్యాలయాలపై నిరంతర పర్యవేక్షణ

- అమల్లోకి మూడంచెల వ్యవస్థ
- డిప్యుటేషన్లపై 2,778 మంది అధికారుల నియామకం
- విధులు, బాధ్యతలపై మార్గదర్శకాలు విడుదల

ఈనాడు, అమరావతి: స్వర్ణ గ్రామ, వార్డు శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన మూడంచెల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో ఈ కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారుల నియామక ప్రక్రియ పూర్తిచేసిన ఆ శాఖ.. వారికి సంబంధించిన విధులు, బాధ్యతలపై సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ/వార్డు సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పలు ఇబ్బందులు తలెత్తడంతో కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాటిని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలుగా పేరు మార్చడంతో పాటు పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం డిప్యుటేషన్లపై ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 2,778 మంది అధికారులను నియమించింది.

జిల్లాస్థాయి అధికారుల విధులు

● జిల్లాలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలి ● ప్రజలకు నిర్దేశిత కాల వ్యవధిలో సేవలందేలా చూడాలి ● కార్యాలయాల తనిఖీలు చేసి లోపాలు సరిదిద్దాలి ● స్వర్ణ గ్రామ, వార్డు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగులు ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై వెళ్లకుండా చూడాలి ● హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల బయోమెట్రిక్ నమోదు చేయాలి ● ప్రజలకు అందించే సేవలపై వసూలు చేసే రుసుములు అదే రోజు, తప్పనిసరి పరిస్థితుల్లో మరుసటి రోజు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలి ● ఉద్యోగులపై ఫిర్యాదులు, అక్రమాలపై విచారణ చేసి.. క్రమశిక్షణ చర్యల కోసం కలెక్టర్, రాష్ట్ర స్వర్ణ గ్రామ, వార్డు శాఖకు నివేదికలు పంపి, వారి నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయాలి.

మండల, పట్టణ స్థాయిలో ఇలా..

● మండల, పట్టణ స్థాయి పర్యవేక్షణ అధికారులు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతుల పరంగా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి ● ఐటీ సేవల పరంగా పరికరాలు (కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్) సరిగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి ● ఆధార్ కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలి. ప్రతి ఆరు నెలలకు ఒక ఆధార్ కేంద్రం తనిఖీ చేయాలి ● ప్రతి పౌరుడూ ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలి ● ఆధార్ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాలి.

యూరప్ పర్యటనకు ఇద్దరు మహిళా రైతులు

నరసమ్మ, జ్యోతి

ఈనాడు, అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా దురుబిలికి చెందిన నరసమ్మ, అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సంతపాలెంకి చెందిన లాలం జ్యోతి అనే ఇద్దరు మహిళా రైతులకు యూరప్‌లో పర్యటించే అరుదైన అవకాశం దక్కింది. వీరు జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోలండ్, బెల్జియం సహా ఏడు దేశాల్లో 30 రోజుల పాటు పర్యటించనున్నారు. ఆయా దేశాల్లోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్గానిక్ ట్రేడ్ ఫెయిర్‌లను సందర్శిస్తారు. అక్కడి అనుభవాలను పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ ఇద్దరు రైతులను ఎంపిక చేసినట్లు రైతు సాధికార సంస్థ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రైతులతో పాటు అధికారులు యర్రకొండ సుధాకర్, స్వాతి మంగళవారం యూరప్ బయల్దేరనున్నారు. బెర్లిన్‌కు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ఈ పర్యటన నిర్వహిస్తోంది.

శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన

- ఆలస్యంగా స్పర్శ దర్శనాలకు అనుమతించడంతో ఆగ్రహం
- గేట్లు ఎక్కి ప్రధాన ద్వారం వైపు చొచ్చుకెళ్లిన వైనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. సాధారణ, శివదీక్షా భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనానికి శివదీక్షా భక్తులు తెల్లవారుజామున 2 గంటల నుంచి చంద్రావతి కల్యాణ మండపంలో గంటల తరబడి ఎదురుచూశారు. ఉదయం 10 గంటలైనా దర్శనం జరగకపోవడం, క్యూలైన్లు నిలిచిపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. చంద్రావతి కల్యాణ మండపం వైపు క్యూలైన్ల వద్ద సాధారణ భక్తులు, పుష్కరిణి ఇనుప గేటు వద్ద శివదీక్ష భక్తులు గేట్లపైకి ఎక్కి, నేరుగా కృష్ణదేవరాయ గోపురం వైపు ఒక్కసారిగా రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. వందల సంఖ్యలో భక్తులు ఇనుప గేటును బలవంతంగా నెట్టేసి ఆలయంలోకి చొచ్చుకెళ్లారు. వీరిని యంత్రాంగం కట్టడి చేయలేకపోయింది. సాయంత్రం 5 గంటల వరకూ పరిస్థితి అదుపులోకి రాకపోవడం గమనార్హం. కొందరు భక్తులు గోపురం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దేవస్థానం ఈవో, ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏర్పాట్ల కరవు: బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ తరఫున ఉత్సవాల ప్రత్యేక అధికారిగా రీజినల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమించారు. ఆయన ధ్వజారోహణంలో పాల్గొన్న తర్వాత తిరుగుముఖం పట్టారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నప్పటికీ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అందుబాటులో లేరు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయం వద్దకు వచ్చి రద్దీని చక్కదిద్దే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఆలయ పరిసరాల్లో సరిపడా పోలీస్ అధికారులు, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం, క్యూలైన్లు, ఇంజినీరింగ్ అధికారులు ఆలయం వైపు గేట్లను సక్రమంగా నిర్మించక పోవడం వంటి లోపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కృష్ణదేవరాయగోపురం ఎదుట నిరసన తెలుపుతున్న శివదీక్షా భక్తులు

శివభక్తులపై ఏఎస్పీ లాఠీఛార్జ్

స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుండడంతో శివదీక్షా భక్తులు నిరసన వ్యక్తం చేస్తూ గోపురం వద్దకు చేరుకోగా, ఆఘమేఘాల మీద తన సిబ్బందితో సాయంత్రం అక్కడికి వచ్చిన ఏఎస్పీ యుగంధర్‌బాబు శివదీక్షా భక్తులపై లాఠీఛార్జ్ చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో భక్తులు అక్కడే బైఠాయించి ఏఎస్పీ తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న భక్తులపై దాడి చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శివదీక్షా భక్తులపై లాఠీఛార్జి చేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా పటిష్ఠ చర్యలు

● ప్రజలు ఆందోళన చెందొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

ఈనాడు, అమరావతి: బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్లను, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ఠమైన నియంత్రణ చర్యలు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 'అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారిపల్లెలో బర్డ్ ఫ్లూను గుర్తించిన వెంటనే అప్రమత్తమై అవసరమైన సహాయ బృందాలను మోహరించాం. వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకున్నాం. సదుం మండలంలోని మరో గ్రామం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం నుంచి నమూనాలను భోపాల్ ప్రయోగశాలకు పంపాం, వాటిపై నివేదికలు రావాల్సి ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోని కోళ్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పశువైద్యులు సూచనలిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ సంచాలకులు దామోదర్‌నాయుడు కార్వేటినగరం మండలంలో పర్యటించి, ఫ్లూ నియంత్రణకు పాటించాల్సిన చర్యలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు' అని మంత్రి తెలిపారు. 'ఈ ఫ్లూ పక్షులకు మాత్రమే సంబంధించినది. బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్ల వినియోగం సురక్షితమే. కోళ్ల పెంపకందారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలి. వాటిలో ఏవైనా అసాధారణ మరణాలు గమనిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులకు సమాచారం అందించాలి' అని మంత్రి నిర్దేశించారు.

గతి లేదని వస్తే గెంటేస్తామన్నారు!

ఒకరి భుజంపై ఒకరు చేయి వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ కార్యాలయం మెట్లు ఎక్కుతున్న వీరంతా అంధులు. తిరుపతిలోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో వసతి పొందుతున్నారు. హాస్టల్లో సౌకర్యాల లేమి, నాసి రకం భోజనంపై ఫిర్యాదు చేయడానికి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రయాసపడి వచ్చినా ఇక్కడి సిబ్బంది తమ సమస్యలను పట్టించుకోలేదని, శరణాలయం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని కార్యాలయం నుంచి తిరిగి వెళిపోతూ వాపోయారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ-ప్యాంట్రీ సేవలకు శ్రీకారం

దిల్లీ: రైల్లో నుంచే ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు ఈ-ప్యాంట్రీ సేవలను ఐఆర్‌సీటీసీ ప్రవేశపెట్టింది. తొలుత వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రారంభించగా.. 25 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో విశాఖపట్నం నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ ఉంది. ప్యాంట్రీ కారు కలిగిన ఎంపిక చేసిన రైళ్లలో ఈ సేవలను పొందొచ్చు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ 'టికెట్ హిస్టరీ' సెక్షన్‌లో ఈ-ప్యాంట్రీ మీల్ ఆప్షన్ కనిపిస్తుంది. మీల్ బుక్ చేసుకున్నాక వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాన్ని డెలివరీ సమయంలో చూపించాలి.

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడలో ప్రసిద్ధ క్రైస్తవ క్షేత్రం గుణదల కొండపై మేరీమాత మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ముఖ్యఅతిథులుగా జూబిలేరియన్ ఫాదర్ నేలటూరి ఫ్రాన్సిస్, సిల్వర్ జూబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసఫ్ హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మత పెద్దలు ప్రారంభ పవిత్ర సమష్టి దివ్యపూజాబలి సమర్పించి, భక్తులకు దివ్య సత్ప్రసాదం అందజేశారు. సాయంత్రం గుణదల వీధుల్లో మేరీమాత స్వరూపాన్ని ఊరేగించారు. కొండ కింద ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల మైదానంలో పూజా వేదికపై మేరీమాతను ప్రతిష్ఠించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా విశ్వాసులు తరలివచ్చారు.

మేరీమాత విగ్రహంతో వేదిక వద్దకు వస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు తదితర గురువులు

వేడుకలకు హాజరైన విశ్వాసులు

15న జిల్లా స్థాయి రగ్బీ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న గన్నవరంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి అండర్-12 బాలబాలికల రగ్బీ పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం అధ్యక్షుడు బొప్పన హరికృష్ణ, కార్యదర్శి నాగళ్ల చంద్రకళ తెలిపారు. 2013, 2024, 2015 సంవత్సరాల్లో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల జట్లు తమ ఎంట్రీలను ఈ నెల 10వ తేదీ సాయంత్రం లోపు పంపాలని చెప్పారు. మరిన్ని వివరాలకు కార్యనిర్వాహక కార్యదర్శి జి.రాంబాబు (సెల్ నంబరు 99487 76941)ను సంప్రదించాలని తెలిపారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులోఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 8142292071

EDUCATION

Prabhas College, Vja: Dist/Online: MBA/MCA-(63k), BBA/BCA.(78K), MA, M.Com, M.Sc, M.LIS, BA, B.COM, Adms. L.dt : 28-2-26. ✆ 94418 02525, 9963472819

REAL ESTATE

LAND FOR SALE

Industrial Land Sale. 2.60 Acrs (SG) Nidadavole, E.G. Dist. ✆ 9440143154, 8142961443.

PLOT FOR SALE

AP రాజధాని అమరావతి ప్రక్కన కంతేరులో శ్రీభ్రమరా ఆనంద విహార్-2లో CRDA అప్రూవ్డ్ 50x62 344 చ॥గ W/F ప్లాట్ అమ్మకం 96763 58196

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

LAND REQUIRED

విజయవాడ సిటీలో కార్ డీటైలింగ్ మరియు కార్ వాష్‌కు 350 నుండి 700 గజముల స్థలము లీజ్ కి కావలెను. ✆ 9676098391

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

Wanted Female Telecallers. Freshers / Exp. Qul: Inter / any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30 ✆ 99080 98305.

Wanted Female Telecallers & Councellors. Qly: B.Tech Exp: Freshers & Experienced. Salary: 15to20K ✆ 97045 64441

VJA PVP Mall, Bhavanipuram our Salon Franchisee need Good Looking E/H Spoken & Degree 30Y. Lady Receptionist Attractive Salary. ✆ 80191 11999.

బ్యాంకు లోన్స్ వసూలు చేయుటకు (MS) ఆఫీసులో అనుభవం కలిగిన (ఫీమేల్) టెలికాలర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 98855 96666.

నేతాజీ ఇన్ఫ్రా సంస్థలో CRDA & ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ - EMIలో సేల్స్ చేయుటకు సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం+కమీషన్. మాదవి. ✆ 90637 57879.

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి లేడీస్ హాస్టల్‌లో వంట చేయడానికి వంట మనిషి (ఆడ, మగ)కావలెను. భోజనము, వసతి ఇవ్వబడును. 78938 12114, 96667 20434.

NTR, కృష్ణాలలో, జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం: 40K, 50K, 60K. ✆ 89195 20094

WANTED
CMR TVS
Authorised Dealer for TVS TWO Wheeler Requires
1) SERVICE MANAGERS
2) SPARE PARTS MANAGERS
3) TECHNICIANS / HELPERS
4) SERVICE ADVISORS
5) SERVICE FLOOR SUPERVISOR
6) SPAREPARTS EXECUTIVES
7) SALES MANAGERS
8) ACCOUNTANTS/ CASHIERS
Branch Location :
★ PAYAKAPURAM ★ BHAVANIPURAM
★ IBRAHIMPATNAM ★ NUZVIDU
★ ONE TOWN
E-mail: cmrtvshr@gmail.com
9154164883

తెలుగు/ఇంగ్లీష్/హిందీ డి.టి.పి (F) ఆపరేటర్లు కావలెను. పేజ్‌మేకర్‌లో బుక్‌వర్క్ చేయటంలో అనుభవం ఉన్నవాళ్ళకి ప్రాధాన్యత. 77028 02426, 98484 07654

ఫీమేల్ నర్స్ కావలెను. విజయవాడ సీతారామపురం, ఏలూరు రోడ్డులో డైలీ ఇంటికి వచ్చి (2Legs) డ్రెస్సింగ్ చేయుటకు ఫిమేల్ నర్స్ కావలెను. ✆ 92472 88381.

కంప్యూటర్ ఆపరేటర్ Female Excelలో అనుభవం, జూనియర్ అకౌంటెంట్ F/M, EEE డిప్లొమా/ గ్రాడ్యుయేషన్. స్విచ్‌గేర్స్, ఎనికేపాడు. ✆ 99081 78777

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నకిలీ మద్యం కేసులో సెంథిల్‌కు రిమాండ్

పీటీ వారెంట్‌పై కోర్టులో హాజరుపర్చిన ఎక్సైజ్ పోలీసులు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో సీసాలను సరఫరా చేసిన కోయంబత్తూరుకు చెందిన సెంథిల్ (ఏ22)కు కోర్టు రిమాండ్ విధించింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి జైలులో ఉన్న నిందితుడిని పీటీ వారెంట్‌పై సోమవారం విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. సెంథిల్‌కు న్యాయాధికారి ఈనెల 19 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీంతో విజయవాడలో జిల్లా కారాగారానికి తరలించారు. ఈ కేసులో నిందితుడు సుదర్శన్ (ఏ21) దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్.. సోమవారం ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పు నిమిత్తం ఈనెల 17కు కోర్టు వాయిదా వేసింది.

28న మహాధర్నా జయప్రదానికి పిలుపు

మాట్లాడుతున్న నారగోని, ప్రతినిధులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: బీసీ రిజర్వేషన్లు కులగణనపై ఈ నెల 28న తలపెట్టిన మహాధర్నా జయప్రదం చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు మాదిరిగా ఓబీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. మండల్ కమిషన్‌ను అమలుచేస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. పాలక, ప్రతిపక్షాలు కక్షపూరిత చర్యలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. సంఘం నాయకులు పి.దేవిశ్రీ, వి.అయ్యన్నబాబు, ఎల్.జైబాబు, విజయబాబు, వేల్పుల శ్రీనివాస్, పూర్ణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

13న ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికలు ఈ నెల 13న జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో బెజవాడ బార్ అసోసియేషన్ నుంచి దాదాపు 17 మంది పోటీలో ఉన్నారు. బీబీఏ నుంచి సిట్టింగ్ సభ్యులైన సుంకర రాజేంద్రప్రసాద్, చలసాని అజయ్‌కుమార్‌లు తిరిగి పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలోని 152 బార్ అసోసియేషన్ల నుంచి సుమారుగా 200 మంది బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ల నుంచి దాదాపు 42 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఒక్కో న్యాయవాది 25 మందికి ఓటు వేయాలి

ఒక్కో న్యాయవాది పోటీలో ఉన్న 25 మంది న్యాయవాదులకు ఓటు వేయాలి. మొదటి ప్రిఫరెన్షియల్ ఓట్లు ఎవరికి ఎక్కువ పడతాయో వారే గెలిచినట్టు. సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీసింగ్ చేసిన వారికే ఓటు వేసే హక్కు ఉంది. దేశంలోని అన్ని బార్ కౌన్సిళ్లకు నిర్ణీత సమయంలో ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం విదితమే. దీనికి తగ్గట్టుగా ఏపీ బార్ కౌన్సిల్‌కు ఈ నెల 13న ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

నువ్వు సాగుకు కేవీకే ప్రోత్సాహం

నందిగామ గ్రామీణం, వత్సవాయి, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేందుకు అవకాశం ఉన్న నువ్వు సాగుకు గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రోత్సాహం అందిస్తోంది. ఇందులో భాగంగా రబీ సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సైతం పంపిణీ చేస్తోంది. పంట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేవీకే శాస్త్రవేత్తలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త వెంకటరెడ్డి

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి, గోళ్లమూడి, పెనుగంచిప్రోలు మండలం శనగపాడు, వత్సవాయి మండలం కన్నెవీడు, గ్రామాల రైతులకు శాస్త్రవేత్తలు నువ్వు విత్తనాలు సరఫరా చేసి సాగు చేయిస్తున్నారు. గత ఏడాది రబీ సీజన్‌లో వైఎల్ఎం-66 రకం విత్తనాలను 50 మంది రైతులు పంపిణీ చేయగా.. వారు 50 ఎకరాల్లో సాగు చేశారు. క్వింటా విత్తనాలు ఉచితంగా ఇచ్చారు. ఎకరానికి మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. విజయనగరం జిల్లా యలమంచిలి ఆర్ఏఆర్ఎస్ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఈ రకం విత్తనాన్ని మరింతగా అభివృద్ధి చేసి వైఎల్ఎం-146 రకం విత్తనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుత రబీ సీజన్‌లో గతంలో ఎంపిక చేసిన గ్రామాలతో పాటు జగ్గయ్యపేట మండలం పోచంపల్లి రైతులకు ఈ విత్తనం ఉచితంగా పంపిణీ చేశారు. వైఎల్ఎం-146 రకం నువ్వు విత్తనాలు 50 ఎకరాల్లో సాగు చేయిస్తున్నారు.

హెక్టారుకు 7 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి: వైఎల్ఎం-146 రకం నువ్వు హెక్టారుకు 7-10 క్వింటాళ్ల దిగుబడినిస్తుందని గరికపాడు కేవీకే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త ఐ.వెంకటరెడ్డి తెలిపారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కింద వీటిని ఇచ్చామన్నారు. తక్కువ పెట్టుబడితో సాగుచేసే ఈ పంట ద్వారా రైతులకు రాబడి బాగుంటుందని చెప్పారు. సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను ఎంపికచేసి ఆసక్తి ఉన్న రైతులతో సాగు చేయిస్తున్నామని వివరించారు. గత ఏడాది రబీ సీజన్‌లో వైఎల్ఎం-66 రకం విత్తనాలను సాగుచేసిన కొంతమంది రైతులు మాట్లాడుతూ ఎకరాకు రెండు కిలోల విత్తనాలు వేశామని, సాగు ఖర్చులు సుమారు రూ.15 వేలు అయ్యాయని తెలిపారు. మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, క్వింటా రూ.8 వేలకు పైగా విక్రయించగా.. మూడు క్వింటాళ్లపై ఖర్చులన్నీ పోను రూ.10 వేలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌లో వైఎల్ఎం-146 రకం వేశామని అంతకంటే ఎక్కువ దిగుబడి వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రశ్న: మిరప పంటలో రకాలను వివరించండి?

- ఎం.రంగయ్య, రైతు, శ్రీకాకుళం

సమాధానం: మిరపపంటలో రకాలు: జి-3: పొడవు కాయలు, వర్షాధారపు పైరుకు అనుకూలం. దిగుబడి వర్షాధారంగా హెక్టారుకు 6-7 క్వింటాళ్లు. నీటి వసతి కింద హెక్టారుకు 15-18 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది.

జి-4(భాగ్యలక్ష్మి): కాయలు సన్నగా, పొడవుగా ఉంటాయి. పచ్చిమిర్చి, ఎండుమిర్చికి అనుకూలం. వైరస్‌ను తట్టుకుంటుంది. దిగుబడి హెక్టారుకు 40-45 క్వింటాళ్లు వస్తుంది.

సి.ఎ.(సింధూరు): కాయలు పొడవుగా, లావుగా ఉంటాయి. పచ్చిమిర్చికి, ఎండుమిర్చికి అనుకూలం. నీటి వసతి కింద వేయదగిన రకం. త్వరగా కాపునకు వస్తుంది. కారం తక్కువ. వేసవి పైరుకు అనుకూలమైన రకం. దిగుబడి హెక్టారుకు 50-55 క్వింటాళ్లు వస్తుంది.

యల్.సి.ఎ.235 (భాస్కర్): కాయలు పొడవు తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో వర్షాధారంగా, నీటివసతి కింద సాగుకు అనుకూలం. వైరస్‌ను బాగా తట్టుకుంటుంది. అన్ని జిల్లాలకు అనుకూలం. దిగుబడి హెక్టారుకు 50-60 క్వింటాళ్లు వస్తుంది.

- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల

- ఘంటసాల, న్యూస్‌టుడే

మేలైన దిగుబడికి ఊతం

టమాటా సాగులో ఇదే కీలకం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: టమాటా సాగుకు సమయం ఆసన్నమైంది. మెట్ట ప్రాంతాల్లో కూరగాయలు పండించే రైతులు దీని సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తన ఎంపిక, శుద్ధి, నేలను సిద్ధం చేయడంలో తగు జాగ్రత్తలతో పాటు, మొక్కలకు కర్రలతో ఊతం ఏర్పాటు చేయడం అత్యంత కీలకమని చెబుతున్నారు బాపులపాడు **మండల ఉద్యానాధికారి సుందరం జోసెఫ్.**

మొక్కలకు దన్నుగా ఏర్పాటు చేశారిలా..

(పాత చిత్రం)

☛ పొడవుగా పెరిగే హైబ్రిడ్ రకం మొక్కలతో పాటు, దేశవాళీ టమాటా మొక్కలకు సైతం ఊతం ఏర్పాటు చేయాలి. ☛ ప్రతి మొక్క పక్కన ఓ కర్ర పాతి, పురికొసతో కడితే..దానిని ఆసరాగా చేసుకుని పెరుగుతుంది. ☛ దీని వల్ల కాయలు నేలకు తగిలి పాడవకుండా ఉండడంతో పాటు, మంచి పరిమాణంతో దిగుబడి వస్తుంది. ☛ గాలి, వెలుతురు బాగా తగిలి తెగుళ్ల బెడద తగ్గుతుంది.

40శాతం వరకు రాయితీ: టమాటా సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సాహం అందిస్తుంది. హైబ్రిడ్ వెజిటబుల్ కల్టివేషన్ పథకంలో భాగంగా, విత్తనాలు, నారు, సేంద్రియ, రసాయన ఎరువుల కొనుగోలు, సమీకృత తెగుళ్ల నివారణకు అవసరమయ్యే మందుల ఖర్చులో 40 శాతం వరకు రాయితీ అందిస్తున్నారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా హెక్టారుకు రూ.24 వేల వరకు ప్రోత్సాహం లభిస్తుంది. సాగుకు సమాయత్తమయ్యే ముందు సమీపంలోని ఉద్యానాధికారుల్ని సంప్రదించి, తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

వంగలో తెగుళ్లు అరికడదాం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: వంగలో సస్య రక్షణ చర్యల ద్వారా తెగుళ్లను సులువుగా అరికట్టవచ్చని ఉద్యాన శాఖ అధికారిణి మానస తెలిపారు. ప్రస్తుతం వంగ తోటలో రసం పీల్చే పురుగు ఉంది. అది ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చేస్తుంది. దీంతో ఆకులు పసుపు రంగులోకి మారి పైకి ముడుచుకుని ఎండిపోతాయి. దిగుబడులపై ప్రభావం చూపుతాయి. వీటి నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తెల్లదోమ అధికంగా ఉంటే ఎసిఫేట్ 1.5 గ్రాముల మందు.. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పంటలో ఎర్రనల్లి ప్రభావంతో ఆకులు పాలిపోయి తెల్లగా మారతాయి. ఆకులపై సాలె గూడు వంటి తీగలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

(c) eenadu

విజయవాడ గుణదల మేరీమాత ఉత్సవాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావుతో కలిసి జూబిలేరియన్ గురువులు మద్దాల జోసఫ్, నేలటూరి ఫ్రాన్సిస్ తదితరులు వేడుకల ప్రారంభ సమష్టి దివ్య పూజాబలి సమర్పించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పటమట

విద్యుత్తు వెలుగుల్లో గుణదల కొండ

వృద్ధే ముద్దు.. ఆకాశమే హద్దు

- వేగంగా జీడీపీ పెరుగుదలలో విజయ'దశ'
- కీలక ప్రగతి సూచికలో 'పశ్చిమ' ప్రథమం

ఈనాడు, అమరావతి

ఎన్టీఆర్ జిల్లా ప్రగతి పథ సోపానాన్ని చకచకా అధిరోహిస్తోంది. పారిశ్రామిక, సేవా రంగాల్లో మంచి వృద్ధి రేటు సాధిస్తోంది. కీలక ప్రగతి సూచికలో మొదటి ఐదు నియోజకవర్గాల్లో రెండు స్థానాలు సాధించగా.. తలసరి ఆదాయం విషయంలో మెరుగుదలతో దూసుకెళుతోంది. సోమవారం సీఎం ఆధ్వర్యంలో మంత్రులు, కార్యదర్శుల సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వర్చువల్‌గా హాజరయ్యారు.

సమావేశానికి వర్చువల్‌గా హాజరైన కలెక్టర్, సీపీ

వృద్ధి రేటు పరుగులు...

విజయవాడ ప్రపంచంలో వేగంగా జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) పెరుగుతున్న నగరాల జాబితాలో (ఫాస్టెస్ట్ గ్రోతింగ్ సిటీస్) విజయవాడ పదో స్థానంలో నిలిచింది. 2019 నుంచి ఇప్పటి వరకు జీడీపీలో పెరుగుదలను ప్రామాణికంగా తీసుకోగా 9.17 శాతంతో సూరత్ మొదటి స్థానంలో ఉంటే.. విజయవాడ 8.16 శాతం సాధించింది.

భళా.. పశ్చిమ, తూర్పు

కీలక ప్రగతి సూచిక ప్రకారం రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో విజయవాడ పశ్చిమ 93 స్కోర్ పాయింట్లతో ప్రథమ, 91 పాయింట్లతో విజయవాడ తూర్పు నాలుగో స్థానంలో నిలిచాయి. విద్య, వైద్యం, పర్యాటకం, పరిశ్రమలు, ఆధ్యాత్మికం, సేవారంగం వంటి 69 నుంచి 75 ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ఈ స్కోర్లు ఇచ్చారు.

'అద్వితీయ' సేవ సేవారంగం ద్వారా జిల్లాకు వచ్చే ఆదాయం ఒక్క ఏడాదిలో రూ.8 వేల కోట్లు పెరిగి రూ.65,291 కోట్లకు చేరింది. రాష్ట్రంలో రెండోస్థానంలో నిలిచింది.

తలసరి.. చక్కని సిరి తలసరి ఆదాయం విషయంలో మంచి వృద్ధి కనబర్చింది. గత భేటీలో విశాఖ, కృష్ణా, ఏలూరు తొలి మూడు స్థానాల్లో ఉండగా.. ఈసారి రూ.3,91,390 తలసరి ఆదాయంతో ఏలూరును వెనక్కి నెట్టి మూడో స్థానంలో నిలిచింది.

భళారే... జీడీడీపీ జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) విషయంలో పురోగతి బాగుంది. 2024-25లో రూ.93,132 కోట్లు ఉండగా.. ప్రస్తుతం రూ.1,05,173 కోట్లకు పెరిగింది. అప్పటితో పోలిస్తే 12.93 శాతం పెరుగుదల ఉంది.

మట్టి తరలింపుపై గట్టి హెచ్చరిక..

జిల్లా నుంచి అమరావతి నిర్మాణాల కోసం తరలిస్తున్న మట్టి విషయంలో తమకు చెప్పటం లేదని కొందరు ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ విషయం సీఎం దృష్టికి రావడంతో కలెక్టర్ లక్ష్మీశతో మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి మట్టి తరలిస్తే ప్రజాప్రతినిధులకు ఇబ్బంది ఏంటి? దీనిని కలెక్టర్లే స్వయంగా పర్యవేక్షించాలి. ఎలాంటి అవాంతరాలు రాకుండా చూడాలని ఆదేశించారు.

సాంకేతికతతో నేరాల కట్టడి

సీపీ రాజశేఖరబాబుకు సీఎం ప్రశంస

ఈనాడు - అమరావతి: విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో విస్తృతంగా సీసీ కెమెరాల వినియోగం ద్వారా నేరాలను కట్టడి చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పలు కేసులను ఛేదించారు. ఈ విషయంలో మంచి పురోగతి సాధించినందుకు సీపీ రాజశేఖరబాబును సీఎం చంద్రబాబు ప్రశంసించారు. అత్యుత్తమ ఆధారాలు దొరికిన పోలీసు యూనిట్లలో అనుసరించాలని సూచించారు. అమరావతిలోని సచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాంతి, భద్రతల అంశం చర్చకు వచ్చినప్పుడు పురోగతి గణాంకాలను ప్రదర్శించారు.

శిక్షల శాతం పెరిగింది: జిల్లాలో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పలు కేసుల్లో ఆధారాలు దొరికాయి. ఫలితంగా కోర్టుల్లో శిక్షలు 52 శాతం పెరిగాయి. ప్రాపర్టీ నేరాలు 39.8 శాతం, మహిళలపై నేరాలు 15.1 శాతం తగ్గించగలిగారు. నేరాల ఛేదన రేటు 8.35 శాతం పెరిగింది. ప్రాపర్టీ నేరాల్లో రికవరీ 22.1 శాతం పెరిగింది.

అంచనాలు ఆకాశంలో.. అమలు పాతాళంలో..!

- వైకాపా పాలకపక్షం చివరి బడ్జెట్.. కోట్లను దాటింది
- గతసారితో పోలిస్తే.. ఏకంగా రూ.660 కోట్ల పెంపు

"విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనాలు.. ఏటా కోట్లకు దాటిపోతున్నాయి. అంచనాలు ఆకాశంలో ఉంటే.. అమలు పాతాళంలో ఉందని తీవ్ర విమర్శలు వచ్చినా.. వైకాపా పాలకపక్షం సంపం మారడంలేదు. ఏటా స్థాయీ సంఘం ఆమోదించి.. కౌన్సిల్‌లో ప్రవేశపెడుతున్న బడ్జెట్ అంచనాల్లో.. కనీసం మూడో వంతైనా అమలుచేసే పరిస్థితి లేదు. అయినా.. వరుసగా ఏటా బడ్జెట్ అంచనాలను పెంచుతూ పోయారు."

ఈనాడు - అమరావతి

2024-25లో రూ.1123.90 కోట్లే ఎక్కువ వసూలైతే.. 2025-26లో రూ.1,309.53 కోట్ల బడ్జెట్‌ను కౌన్సిల్ ముందుకు తెచ్చారు. ఈసారి 2026-27కు.. ఏకంగా ఆదాయం రూ.1968.13 కోట్లు, వ్యయం రూ.2,093.65 కోట్లు అంచనా వేసి.. స్థాయీ సంఘంలో ఆమోదించారు. దానినే నేడు కౌన్సిల్ ముందుకు తెస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఏకంగా రూ.660 కోట్లు అధిక అంచనాలు చూస్తే.. అంకెల గారడీకే హంగామా చేస్తున్నట్లుంది.

"తాజాగా పాలకంలో వైకాపా పాలకపక్షానికి ఇదే చివరి బడ్జెట్ కావడంతో.. ఈసారి ఏకంగా రూ.2 వేల కోట్లకు చేర్చేశారు. ఎలాగూ వెళ్లిపోతున్నాం కదా.. మనం మునిగిపోయి ఇబ్బందిలో పెట్టడం తప్పదన్నట్టే తప్ప. వాస్తవంగా దీనిలో మూడో వంతైనా అమలు చేసే పరిస్థితి లేదని తెలిసినా.. అంకెల గారడీకే మేయర్ భాగ్యలక్ష్మి నేతృత్వంలో పాలకపక్షం పాకులాడుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి."

ఆదాయానికి తగ్గట్లు ఖర్చులు..

పాలకపక్షం ప్రజల నుంచి పన్నుల రూపేణా రూ.350 కోట్ల ఆదాయం వస్తోంది. మిగతా.. పట్టణ ప్రణాళిక అనుమతులు, లైసెన్స్ రుసుములు, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు, అమ్మకాలు, వాణిజ్య సముదాయాలు, పార్కింగ్ అద్దెలు, నీటి సరఫరా, యూజీడీ, జరిమానాలు, ఇతర పన్నులు కలిపి.. రూ.800 కోట్ల ఆదాయం వస్తోంది. దీనిలో ఉద్యోగుల జీతాలకే రూ.250 కోట్లు, నిర్వహణ, మరమ్మతులు, పరిపాలన ఖర్చులు, ఇతర అన్నీ కలిపితే రూ.700 కోట్ల వరకు అవుతోంది. మొత్తం ఆదాయంపై రూ.100 కోట్లే మిగులుతోంది.

★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పనులకు నిధులు తేవడంలో వరుసగా పాలకపక్షం విఫలమైంది. బడ్జెట్ అంచనాలను పెంచామా.. కౌన్సిల్‌లో పెట్టామా.. మమ అనిపించామా.. అనేలా గడిపేశారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

సజావుగా ఏపీపీఎస్సీ పరీక్షలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ పరీక్షలు నగరంలో సజావుగా జరుగుతున్నాయని అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని సీవీఆర్ స్కూలులోని పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అటవీ, దేవాదాయ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తోందని, ఈ నెల 13 వరకు జరుగుతాయన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో 15 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పూర్తి భద్రత మధ్య పరీక్షలు రాసేలా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ వివరించారు.

ముక్కులదిరే వేదన.. ముద్ద పోరుకు యాతన

మ్యాన్‌హోల్స్‌లో దిగి మురికిని బకెట్లతో తోడి తరలించే రోజువారి కూలీలు వీళ్లు. నగరపాలకసంస్థ పరిధిలో మురుగునీరు సరిగా ప్రవహించని మ్యాన్‌హోల్స్‌లోకి దిగి పేరుకుపోయిన చెత్త, మట్టి, వ్యర్థాలను బకెట్లతో తోడి శుభ్రం చేస్తుంటారు. వీరికి కనీసం నోటికి మాస్కులు, చేతులకు గ్లౌజులు కూడా లేని దుస్థితి. వాసన భరిస్తూనే బతుకు పోరాటం వీరిది. బందరురోడ్డులో కలెక్టర్ కార్యాలయం సమీపంలో డ్రెయినేజీలో మురికిని తోడుతున్న కూలీల బతుకు చిత్రం ఇదీ. - ఈనాడు అమరావతి

ఈ-నారీ.. అక్రమాలకు లేదిక దారి..!

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

డ్వాక్రా సంఘాల్లో సంస్కరణలు

డ్వాక్రా సంఘాల కార్యకలాపాలు పక్కాగా ఉండేలా, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఉండేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో పొదుపు సొమ్ము పక్కదారి పట్టడం, రుణ వాయిదాలను కొందరు సంఘ నిర్వాహకులు స్వాహా చేయడం వంటివి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యులపై పోలీసు కేసులు పెట్టడం మినహా బాధితులకు చేయగలిగిందేమీ లేకుండా పోయింది. సెర్ప్, డీఆర్డీఏ నుంచి కూడా ఘటనలపై విచారణ చేయడం మినహా పెద్దగా రికవరీ చేసిన దాఖలాల్లేవు. వీటన్నింటికీ పరిష్కారంగా 'ఈ-నారీ' విధానం, 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో యాప్‌ను ప్రవేశపెట్టారు.

బాపులపాడులో శిక్షణ పొందుతున్న ఈ-నారీ ప్రతినిధులు

జిల్లాలో ఇదీ పరిస్థితి:

జిల్లా	డ్వాక్రా సంఘాలు
కృష్ణా	29,302
ఎన్టీఆర్	25,006

సమస్త సమాచారం అందుబాటులో: పొదుపు సంఘాల కార్యకలాపాలు, రుణాలు, వాయిదాలు, పొదుపు మొత్తాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని పుస్తకాలతో పాటు, ఆన్‌లైన్‌లో కూడా పొందుపరిచేలా వెలుగు ఆధ్వర్యంలో సంస్కరణలు చేపట్టారు. దీని కోసం ఈ-నారీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. 10 సంఘాలకు ఒక ఈ-నారీ చొప్పున నియమిస్తున్నారు. ప్రతి నెల 8 రోజుల పాటు వీరు తమకు కేటాయించిన సంఘాల పుస్తకాలు రాయడం, గ్రామైక్య సంఘాలు(వీఓఏ) పర్యవేక్షణలో వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటివి నిర్వహిస్తారు. దీనికి ఏఐ సాయం కూడా తీసుకుంటారు. ఇందుకు గాను ఒక్కో ఈ-నారీకి రోజుకు రూ.300 చొప్పున పారితోషికం చెల్లిస్తారు.

అరచేతిలో సమాచారం

సాధారణంగా మొన్నటి వరకు డ్వాక్రా సంఘాల్లో కార్యకలాపాలన్నీ వీఓఏల బాధ్యులు, సీఆర్పీల కనుసన్నల్లోనే జరిగాయి. బ్యాంకు నుంచి రుణాలు తీసుకునేటప్పుడు, తప్పనిసరి సమావేశాలప్పుడు మాత్రమే సంఘ సభ్యులు హాజరయ్యేవారు. పొదుపు మొత్తాలు, రుణ వాయిదాల లెక్కలు కూడా అంతగా తెలుసుకునేవారు కాదు. దీంతో చాలా మండలాల్లో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటికి అడ్డుకట్ట వేస్తూ, తమ సంఘానికి సంబంధించిన లెక్కలన్నీ తెలుసుకునేందుకు వీలుగా 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో ఓ యాప్‌ని రూపొందించారు. దీని ద్వారా సంఘానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఇంట్లో ఉండే తెలుసుకునే వెసులుబాటు లభిస్తుంది. కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలో ప్రస్తుతం దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. త్వరలోనే అంతటా అమల్లోకి రానుంది.

నీతిపాఠం.. తలకెక్కలేదేం?

ద్విచక్రవాహన ప్రమాదాల్లో మరణాలు తగ్గించేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి వాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఇకపై ప్రత్యేక తనిఖీలు కూడా చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల ఆదేశాలను పోలీసులే పాటించడం లేదు. శిరస్త్రాణం లేకుండా తిరుగుతున్నారు. సాధారణ జనం శిరస్త్రాణం పెట్టుకోకుండా వస్తే ట్రాఫిక్ పోలీసులు కేసులు రాస్తున్నారు. సీసీ కెమెరాల్లో చూసి, ఫొటోలు తీసి చలానాలు పంపిస్తున్నారు. తమ సహచర పోలీసులను మాత్రం వదిలేస్తున్నారు. నిబంధనలన్నీ సాధారణ ప్రజలకే వర్తిస్తాయా? సీసీ కెమెరాలు పోలీసుల వాహనాలకు ఫొటోలు తీయవా? అని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పోలీసులంతా శిరస్త్రాణాలు ధరించి ఆదర్శంగా నిలిచేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

గ్యాస్ డెలివరీ బాయ్స్ ఆచూకీ లభ్యం!

భవానీపురం - న్యూస్‌టుడే: విద్యాధరపురంలోని రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీలో తుపాకీ చూపించి నగదు దోచుకెళ్లిన కేసులో పురోగతి సాధించినట్లు తెలిసింది. ముగ్గురు నిందితుల జాడను కనిపెట్టినట్లు సమాచారం. రాజస్థాన్‌కు చెందిన భజరంగి, దినేష్, ధీరజ్‌లు ఇటీవల గ్యాస్ ఏజెన్సీ నుంచి రూ.1.50 లక్షలు, రెండు ఫోన్లతో బైక్‌పై పరారైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పరారీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ఆచూకీ ఇంకా లభించలేదు. నిందితుల ఫోన్లు ఇంకా స్విచాఫ్‌లోనే ఉన్నాయి. ఘటన అనంతరం వీరు తమ స్వస్థలాలకు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో వీరిని పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాజస్థాన్‌లోని వీరి ప్రాంతాలకు వెళ్లాయి. అక్కడ స్థానిక పోలీసుల సాయం తీసుకున్నాయి. నిందితులు అక్కడే ఉన్నట్లు గుర్తించారు. నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. వీరిని ఒకటి, రెండు రోజుల్లో అదుపులోకి తీసుకునే వీలుంది.

దుర్గమ్మ.. నీటి బాటిళ్లు తాగొచ్చిక..!

- రూ.1.10 కోట్లతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు
- ఏటా దుర్గగుడికి రూ.2.5 కోట్లపైగా ఆదా

ఈనాడు, అమరావతి- ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

'**దు**ర్గగుడిలో దసరా, భవానీదీక్షలు.. ఈ రెండు వేడుకలకు మంచినీటి బాటిళ్లను కొని భక్తులకు ఇచ్చేందుకు ఏటా రూ.3 కోట్ల ఖర్చవుతోంది. గత పదేళ్లలో వేడుకల వేళ.. వాటర్ బాటిళ్లు, మంచినీటి ప్యాకెట్లకే రూ.25 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఈ డబ్బు వృథాను అరికట్టేందుకు.. దుర్గగుడి ఆధ్వర్యలోనే ఓ వాటర్ ప్లాంట్ నెలకొల్పాలని నిర్ణయించారు. ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన పాలకమండలి భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న దేవస్థానానికి చెందిన సి.వి.రెడ్డి ఛారిటీస్ స్థలంలో రూ.1.10 కోట్లతో వాటర్ ప్లాంట్ నెలకొల్పేందుకు పాలక మండలి ఆమోదించింది. ఏటా ప్లాంట్ నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల జీతాలు కలిపినా.. రూ.50 లక్షల లోపే అవుతాయి. దీంతో ఏడాదికి కనీసం రూ.2.5 కోట్ల వరకూ ఆదా కానుంది.'

పాలక మండలి సభ్యులతో చర్చిస్తున్న ఛైర్మన్ రాధాకృష్ణ, పక్కన ఈవో శీనానాయక్

తిరుపతి తరహాలో లడ్డూ తయారీ...

తిరుపతిలో లడ్డూ ప్రసాదం తయారీ విధానాన్నే దుర్గగుడిలోనూ అమలు చేయాలని నిర్ణయించారు. యంత్ర పరికరాలను కొననున్నారు.

★ ప్రసాదాల తయారీ భవనానికి రూ.1.70 కోట్లతో నాలుగు లిఫ్టులు, రూ.70 లక్షలతో అన్నప్రసాద భవనానికి రెండు లిఫ్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

★ లడ్డూ, పులిహోర ప్రసాదాల ప్యాకింగ్ కవర్లు ఏటా కనిష్ఠ ధరకు సరఫరా చేసే గుత్తేదారుకు ఇవ్వడానికి ఆమోదం తెలిపారు.

★ దత్తత ఆలయమైన.. అమరలింగేశ్వర దుర్గానాగేశ్వరస్వామి ఆలయానికి మరమ్మతులు, దుర్గగుడిలో రాయబార మండప మార్గం రూ.8.25 లక్షలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ★ రూ.14.50 లక్షలతో చలువ పందిళ్లు, రూ.6.50 లక్షలతో మహా కుంభాభిషేకం ఏర్పాట్లకు ఆమోదించారు.

వాయిదా వేసిన తీర్మానాలు...

గూడవల్లిలో కోదండ రామస్వామి దత్తత ఆలయ.. 7.66 ఎకరాల భూమి లీజు విషయం ప్రభుత్వ పరిశీలనకు పంపాలని నిర్ణయించారు. ● రామరవప్పాడులోని 8.71 సెంట్లను.. 30 శాతం లీజు పెంచి ఎం.పెదవెంకయ్య పేరుతో రెన్యూవల్ చేయాలనే ప్రతిపాదన వాయిదా వేశారు. ● పోరంకి వేద పాఠశాలలో బ్రాహ్మణులకు సామూహిక ఉపనయనాలు నిర్వహించే ప్రతిపాదనపై పూర్తి నివేదిక సమసర్పించాలని సూచించారు. ● సీవీరెడ్డి ఛారిటీస్ స్థలంలో 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రతిపాదనను సభ్యులు తిరస్కరించారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై నోటీసులు

'ఈనాడు' కథనాలతో అధికారుల్లో కదలిక

ఈనాడు, అమరావతి: పెనుగంచిప్రోలు, రామవరప్పాడు, ముక్త్యేశ్వరపురం పంచాయతీల్లో వైకాపా పాలనలో అడ్డగోలుగా నిధులు దుర్వినియోగం చేసిన పలువురు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు సోమవారం పంచాయతీ రాజ్ అధికారులు షోకాజ్‌లు జారీ చేశారు. నిధుల దుర్వినియోగంపై తగు వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. తొలుత ఈ మూడు పంచాయతీల అక్రమాలపై గ్రామస్థులు పోరాడినా ఎవరికీ పట్టించుకోలేదు. 'ఈనాడు'లో 'అక్రమం మేసింది.. అధికారం దాచింది', 'పాత పనుల్లో గుట్టు.. కొత్త బిల్లుల్లో కనికట్టు' శీర్షికలతో కథనాలు ప్రచురించగా అధికారులు విచారణ చేపట్టారు. అయినా కొలిక్కి తేకుండా తాత్సారం చేయగా 'నిధులు మెక్కి.. విచారణ తొక్కి' శీర్షికన కథనం ఇవ్వగా నామమాత్ర నిధుల దుర్వినియోగం అని మళ్లీ మసిపూసే ప్రయత్నం చేశారు. ఆపై 'అంతు చూస్తారంటే.. అంత లేదన్నారు' శీర్షికతో మరో కథనం ప్రచురించగా కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహించడంతో ఎట్టకేలకు అక్రమాలపై ప్రాథమిక నివేదిక సిద్ధం చేసి నోటీసులు జారీ చేశారు.

అంత గోప్యమా? మూడు పంచాయతీల్లో ఫిర్యాదుల మేరకే రూ.13 కోట్ల అక్రమాలు జరిగాయి. రాజకీయ ఒత్తిడితో నిధుల దుర్వినియోగం సమాచారం అధికారులు బయటపెట్టడం లేదు. పెనుగంచిప్రోలులో రూ.1.33 కోట్లు, ముక్త్యేశ్వరపురంలో రూ.3.5 కోట్లు, రామవరప్పాడులో రూ.4.43 కోట్లు అక్రమాలు జరిగాయని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

కట్టలే కావాల... కష్టాలు మాకేల?

- రహదారుల విస్తరణ కథ మొదటికి...
- అయినోళ్ల కోసం రోడ్ల టెండర్ల రద్దు

ఈనాడు - అమరావతి

"విజయవాడ నగరంపై ట్రాఫిక్ రద్దీ తగ్గించే ప్రత్యామ్నాయ రహదారుల విస్తరణ పనుల కథ మళ్లీ మొదటికి వచ్చింది. పిలిచిన టెండర్లను ప్రజారోగ్య శాఖ రద్దు చేసింది. సాంకేతిక బిడ్లను తెరిచిన తర్వాత రోజుల తరబడి నాన్చి చివరకు అధికారులు రద్దు చేశారు. ఈ పనులను రద్దు చేయడం ఇది రెండోసారి. పనులు ప్రారంభించి ప్రజల కష్టాలు తొలగించడంపై కాకుండా.. అయిన వారికి పనులు కట్టబెట్టేందుకే రద్దు బాటపట్టారు. కొందరు కాంట్రాక్టర్ల మేలు కోసమే ఇలా రద్దు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి."

లెస్‌కు కోట్ చేసినా..

నగరంలోని ప్రధాన మార్గాలకు మూడు ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధి కోసం గత ఏడాది డిసెంబరులో సీఆర్డీఏ నిధులతో ప్రజారోగ్య శాఖ ఇంజినీరింగ్ విభాగం కోట్లతో టెండర్లు పిలిచింది. రూ.25.40 కోట్లతో బల్లెంవారివీధి నుంచి నిడమానూరు మెయిన్‌రోడ్డు కూడలి వరకు రహదారి విస్తరణ, రూ.25.21 కోట్లతో మహానాడు రోడ్డును బల్లెంవారివీధి నుంచి పోరంకి-నిడమానూరు మెయిన్‌రోడ్డు వరకు, రూ.22.35 కోట్లతో బందరు రోడ్డు నుంచి హైటెన్షన్ లైన్ రోడ్డు కూడలి వరకు విస్తరించేందుకు రూ.72.96 కోట్లతో అధికారులు టెండర్లు పిలిచారు. మూడు పనులకూ కొన్ని సంస్థలు లెస్‌కు కోట్ చేశాయి.

బల్లెం వారి వీధి నుంచి మహానాడు రోడ్డు మీదుగా హైటెన్షన్ రోడ్డుకు వెళ్లే మార్గం

40 రోజుల తర్వాత తీరిగ్గా..

బిడ్ల పరిశీలన పేరుతో ప్రజారోగ్య శాఖ అధికారులు దాదాపు 40 రోజులు ఏ నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంబించారు. సాంకేతిక బిడ్లను తెరిచిన తర్వాత టెండర్లను రద్దు చేశారు. ఈ పనులకు తొలిసారి గత ఏడాది సీఆర్డీఏ టెండర్లు పిలిచి సాంకేతిక బిడ్లను తెరవకుండానే రద్దు చేశారు. రెండుసార్లు పిలిచిన టెండర్లను రద్దు చేయడం వెనుక తమకు కావాల్సిన గుత్తేదారులకు పనులు కట్టబెట్టేందుకు అనే విమర్శలు ఉన్నాయి.

తాజాగా మరోసారి...

రహదారుల విస్తరణ పనుల టెండర్లను పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు ఈనెల 7న రద్దు చేశారు. అదే రోజు తిరిగి మూడోసారి టెండర్లు పిలిచారు. బిడ్ల దాఖలుకు ఈనెల 21 వరకు గడువు ఇచ్చారు. అధికారులు టెండర్లను రద్దు చేసి.. హడావుడిగా అదే రోజు మరోసారి పిలవడం కొసమెరుపు. దీనిపై గుంటూరు ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ శ్రీనివాస్ వివరణ కోరగా.. బిడ్లు దాఖలు చేసిన సంస్థలకు సరైన పత్రాలు లేనందున కమిటీ నిర్ణయం మేరకు రద్దు చేసినట్లు చెప్పారు.

అంతిమయాత్ర

జననం 05-06-1944
మరణం 08-02-2026

కీ॥శే॥ వేగే శేషగిరిరావు గారు

ది. 08-02-2026 ఆదివారం నాడు పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
శోకతప్త హృదయాలతో.... కుటుంబ సభ్యులు

అంతిమయాత్ర: ది. 11-02-2026 బుధవారం (రేపు) ఉ॥ 9 గంటలకు విజయవాడ, మాచవరం డౌన్, Ch.రామబ్రహ్మం స్ట్రీట్‌లోని మా స్వగృహము నుండి బయలుదేరును.
ఫోన్: 78932 12504, 90328 28288

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

పరిశ్రమలకు పెద్దవరం

న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

పరిశ్రమల ఏర్పాటుకు నందిగామ మండలం పెద్దవరంలో వందలాది ఎకరాల భూములు సిద్ధంగా ఉండటంతో పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్లలో పట్టించుకోకపోవడంతో ఒక్కటీ ఏర్పాటు కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు భూముల ధరలు తగ్గించి కొంత వెసులుబాటు కల్పించింది. దీంతో జనవరిలో ఏపీఐఐసీ నుంచి పెద్దవరంలో 25 ఎకరాలు కొనుగోలు చేశారు.

నందిగామ మండలం పెద్దవరం రెవెన్యూ పరిధిలో ఏపీఐఐసీకి 2016లో 515 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఆర్‌ఎస్ నంబర్లు-1/4, 666, 667, 668, 669లో ఉన్న ఈ భూముల్లో సంస్థ సుమారు రూ.4 కోట్లతో తారు రోడ్లు, విద్యుత్తు స్తంభాలు వంటి మౌలిక వసతులు కల్పించింది. పారిశ్రామిక వాడ గుంటలో ఇక్కడి గ్రామీణ యువతకు ఉపాధి లభిస్తుంది.

పారిశ్రామికవేత్తల్లో కదలిక..

■ భూముల ధర తగ్గించడంతో తాజాగా ఎకరం రూ.35 లక్షలు, రూ.40 లక్షల వంతున 25 ఎకరాలను పారిశ్రామికవేత్తలు కొనుగోలు చేశారు. ■ ఒకరు నాలుగెకరాలు కొని ఆసుపత్రుల్లో వైద్య ఉత్పత్తుల తయారీ పరిశ్రమకు శ్రీకారం చుట్టారు. ■ కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి.. ■ ఏపీఐఐసీ భూముల సమీపంలో గతంలో క్రిభ్‌కో బయో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటైంది. ఈ పరిశ్రమ రెండో యూనిట్‌ను ఏర్పాటుచేసి కొనసాగిస్తోంది. పరిశ్రమకు ముడిసరుకుగా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేస్తుంటారు. ఈ పరిశ్రమలతో వందల మంది యువకులకు ఉపాధి లభించింది. ■ తాజాగా కొండ్ర స్పెక్ట్రం నాన్ ఫెర్రస్ పరిశ్రమ ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ పరిశ్రమ వస్తే మరింత మందికి ఉపాధి దొరుకుతుంది.

రైతులకు అందని పరిహారం

ఏపీఐఐసీ కోసం ప్రభుత్వం తొలుత పెద్దవరం, చెర్వుకొమ్ముపాలెం గ్రామాలకు చెందిన పేదల నుంచి 116 ఎకరాల కొండభూములను సేకరించింది. ఇందుకుగాను 184మంది రైతులకు ఇవ్వాల్సిన సుమారు రూ.12 కోట్ల పరిహారం ఇప్పటివరకు రాలేదు. దీనిపై తహసీల్దారు ఎన్.సురేష్ బాబు మాట్లాడుతూ కొందరు రైతులు కోర్టును ఆశ్రయించడం వల్ల పరిహారం మంజూరులో జాప్యం ఏర్పడిందని చెప్పారు.

స్పెక్ట్రం నాన్‌ఫెర్రస్ పరిశ్రమ పనులు

ముందుకొస్తున్న ఔత్సాహికులు..

పెద్దవరం ఏపీఐఐసీ భూముల కొనుగోలుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. పెద్ద, మధ్య, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన భూములున్నాయి. ఇప్పటికే మౌలిక వసతులు కల్పించాం. ఇప్పటికే కొన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యాయి, చాలా మంది ఔత్సాహికులు ముందుకొస్తున్నారు.
- కె.బాబ్జి, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు

సంపూర్ణ దైవత్వానికి కేంద్ర బిందువు మేరీమాత

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: సమస్త జాతులను ఐక్యపరిచే శక్తి స్వరూపిణి దేవుడికి ఉందని, ఆ దిశగా ప్రతిబింబమే గుణదల మేరీమాతని వేదమూర్తి దామని జుబిలేరియన్ ఫాదర్ నేలపాటి ఫ్రాన్సిస్, సిల్వర్ జుబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసఫ్ అన్నారు. గుణదల కొండ బిషప్ గ్రాసీ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కళా వేదికపై ప్రారంభమైన మేరీ మాత ఉత్సవాల్లో విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్ర రెక్టర్ ఏలేటి విలియం జయరాజు, వికర్ జనరల్ ఫాదర్ గాబ్రియేలు తదితర గురువులతో కలిసి జుబిలేరియన్ ఫాదర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేరీమాత సంపూర్ణ దైవత్వానికి కేంద్ర బిందువుగా నిలిచిందని అన్నారు. దేవుని మార్గంలో నడిపించడానికి మరియమాత అనేక ప్రాంతాల్లో భక్తులకు దర్శనమిచ్చారని పేర్కొన్నారు. మొదటి రోజు ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 6 గంటలకు కడప పీఠాధిపతులు బిషప్ సగినాల పాల్ ప్రకాష్ తదితర గురువులు సమిష్టి దివ్య పూజాబలి సమర్పించారు. భక్తులకు దివ్యసత్ప్రసాదం అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నేటి ఉదయం 7, 11:30 గంటలకు, మధ్యాహ్నం 3, సాయంత్రం 6 గంటలకు సమిష్టి దివ్యపూజాబలి ఉంటుంది. తొలిరోజు విశ్వాసులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

11న ఎన్టీఆర్ వర్సిటీ మహిళా చెస్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీలో ఈ నెల 11వ తేదీన ఎన్టీఆర్ వర్సిటీ మహిళల చెస్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, ఫిజియోథెరపీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు విశాఖలోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ వర్సిటీ చెస్ పోటీల్లో వర్సిటీ జట్టుకు ఆడతారని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 11వ తేదీ ఉదయం 10 గంటలకు వర్సిటీ ప్రాంగణంలో హాజరు కావాలని సూచించారు.

నౌకల తయారీ, మరమ్మతుల కేంద్రానికి ప్రభుత్వం పచ్చజెండా

బందరు పోర్టు అభివృద్ధికి కీలక నిర్ణయాలపై ఎంపీ హర్షం


ఎంపీ బాలశౌరి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మచిలీపట్నంలో నౌకల తయారీ.. వాటి మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంపై ఎంపీ బాలశౌరి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 'మచిలీపట్నం ఓడరేవు పనులను వేగవంతం చేసేందుకు ఈ అనుమతులు కీలకం. ఇది ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుంది. రాష్ట్ర మారిటైమ్ బోర్డుకు అవసరమైన అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పోర్టు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా మచిలీపట్నంలో నౌకల తయారీ.. ఓడల మరమ్మతు సౌకర్యాలు ఏర్పాటుపై జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఇవి కార్యాచరణలోకి వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికాభివృద్ధి పోర్టు కీలకంగా మారుతుంది. బందరు ప్రజల దీర్ఘకాలిక కల నెరవేరే దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు' అని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు.

గోనె సంచుల సొమ్ము చెల్లించాలని వినతి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రేషన్ డీలర్లకు కమీషన్‌తో పాటు, గోనె సంచులు వారికే మిగులుతాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబరు నుంచి డిసెంబరు 21 వరకు కరోనా తరుణంలో రేషన్ డీలర్ల నుంచి గోనె సంచులను తీసుకున్నారు. సంచికి రూ.20 చొప్పున చెల్లిస్తామని సర్క్యులర్ విడుదల చేశారు. ఇంటింటా బియ్యం పంపిణీకి ఎండీయూ వాహన విధానం అమలు జీవోలో డీలర్ల వద్ద నుంచి గోనె సంచులు వాపస్ తీసుకుని, వేలం వేసుకోవాలని 'క్లాజు' పెట్టారు. తీరా డీలర్లకు సొమ్ము చెల్లించలేదు. దీనిపై 2022లో హైకోర్టులో రెండు పిటిషన్లు వేసినట్టు జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ తెలిపారు. అప్పటి ప్రభుత్వ జీవోను కొట్టి వేస్తూ.. కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో జిల్లాలో 5 లక్షల గోనె సంచులకు సంబంధించి రూ.కోటి ఇవ్వాలని కోరుతూ.. నగరంలోని కలెక్టరేట్‌లో జేసీ ఎస్.ఇలక్కియాకు డీలర్లు సోమవారం వినతి పత్రం సమర్పించారు. డీలర్ల వినతిని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారులను జేసీ ఆదేశించారు. రేషన్ డీలర్ల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు, నగర శాఖ కోశాధికారి పూర్ణ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ సమస్యపై అసెంబ్లీలో చర్చకు డిమాండ్

నిరసన తెలుపుతున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నేతలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిరుద్యోగ సమస్యపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి, మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.గోవిందరాజులు నేతృత్వంలో నగరంలోని కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం జేసీ ఎస్.ఇలక్కియాకు వినతిపత్రం సమర్పించారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎ.యుగంధర్, పరుచూరి రాజేంద్ర మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి రూ.3,000 ఇవ్వాలని, గతంలో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కింద పనిచేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బందిని, పౌరసరఫరా విభాగంలో పని చేసిన బియ్యం రవాణా వాహనాల డ్రైవర్లను, సహాయకులకు న్యాయం చేయాలని కోరారు. సమాఖ్య నేతలు కంచర్ల భార్గవ్, శింగంశెట్టి మోహనప్రసాద్, శీరం రవి, ఎస్.వెంకటేశ్వరరావు, పందర్ల విజయ్, గాడి ఆజయ్, బత్తా ఆదినారాయణ, షైని, స్వప్న, రాంబాబు, శివ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.సాయికుమార్, కార్తిక్, శివకుమార్, సాయికిరణ్, రంజిత్, జగదీష్, రాజు, అఖి, యశ్వంత్, దీపక్, పలువురు విద్యార్థి, యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

సిమెంట్ దిమ్మెల ఏర్పాటు

గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్డులో పుల్లేటికాల్వ కాలువ రక్షణగా వేసి పోయి ప్రమాదకరంగా ఉందని 'కంచె నిలిచేనా.. ఆపద ఆపేనా' శీర్షికన ఈనెల 1వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. పడిపోయిన రెయిలింగ్‌ను తొలగించి రక్షణగా సిమెంటు దిమ్మెలు ఏర్పాటుచేశారు. - ఈనాడు, అమరావతి

పడిపోయిన రెయిలింగ్ తొలగించి సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేశారిలా..

చిత్తశుద్ధితో అర్జీల పరిష్కారం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న జేసీ ఇలక్కియా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీదారులు సంతృప్తి చెందేలా వారి సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జేసీ ఇలక్కియా సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ ద్వారా సోమవారం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ.. అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. మొత్తం 192 వినతి పత్రాలు స్వీకరించినట్టు తెలిపారు. వీటిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా 54, పీజీఆర్ఎస్‌లో 138 అందినట్టు వివరించారు. పీజీఆర్ఎస్‌లో పురపాలక శాఖ 31, పోలీస్ శాఖ 27, డీఆర్డీఏ 25, పంచాయతీరాజ్ శాఖకు 12, సీఆర్డీఏ నాలుగు చొప్పున, మిగతా వినతులు వివిధ శాఖలకు అందినట్లు పేర్కొన్నారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారి జి.జ్యోతి, కేంద్ర ప్రత్యేక ఉప కలెక్టర్ కె.పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదుల వెల్లువ

బాధితుల గోడు వింటున్న డీసీపీ ఉదయరాణి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం 87 మంది తమ ఫిర్యాదులు సమర్పించారు. డీసీపీ ఉదయరాణి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదుల్లో అత్యధికంగా భూ/ఆస్తి, నగదు లావాదేవీల ఫిర్యాదులు 49 వచ్చాయి. ఇవికాక వివిధ మోసాలపై 12, కుటుంబ కలహాలపై 4, మహిళా సంబంధ నేరాలపై 5, దొంగతనాలపై 1, కొట్లాటలపై 1, ఇతర ఫిర్యాదులు 15 వచ్చాయి. వీటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఇక అన్నీ శుభ ఘడియలే!

గంపలగూడెం, న్యూస్‌టుడే

మాఘమాసం శుభప్రదం కావడంతో ప్రజలు శుభ కార్యక్రమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల వరకు మూఢం ఉందని కార్యక్రమాలను ఆపేశారు. మాఘమాసం రెండో పక్షం నుంచి అనువైన ముహూర్తాలు కూడా సమీపించడంతో శుభ కార్యక్రమాల సందడి వాతావరణం నెలకొంది. ఈ మాసంలో వివాహాలు, నూతన గృహ ప్రవేశాలు, నూతన కట్టడాలు, వ్యాపార ప్రారంభోత్సవాలు, నిశ్చితార్థాలు, శంకుస్థాపనలు ఇలా ఒక్కటేంటి అన్నింటా వేడుకలకు ప్రజలు సిద్ధమవుతున్నారు. వరుసగా ఆరు నెలల పాటు మంచి ముహూర్తాలు ఉండడంతో ఇప్పటికే అన్ని కల్యాణ మండపాలను ఖరారు చేసుకుంటున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆరు నెలల్లో వందల సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. శుభ ముహూర్తాలతో పురోహితులు, మంగళ వాయిద్యాలు, కుల వృత్తిదారులు, విద్యుత్తు, వేదిక అలంకరణ, మైక్ సెట్లు, విందు భోజనాలు, షామియానా, బంగారం, వెండి, ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలు తదితరాలకు గిరాకీ ఏర్పడనుంది. పూలు, పండ్లు, పూలదండలు, కళాకారులు ఇలా వివిధ వృత్తుల వారికి పని దొరకనుంది. ముఖ్యంగా మార్చి, ఏప్రిల్, జూన్‌లో అత్యధిక సంఖ్యలో శుభ ముహూర్తాలు ఉండడంతో పెద్ద సంఖ్యలో జంటలు ఏకం కానున్నాయి. ఆగస్టు నుంచి అక్టోబరు వరకు చాతుర్మాసం, శూన్యమాసం వల్ల ముహూర్తాలు లేవు. తిరిగి నవంబరు, డిసెంబరు నెలలో మళ్లీ ముహూర్తాలు రానున్నాయి.

ముహూర్త తేదీలివే..

ఫిబ్రవరి	: 19 నుంచి 21 వరకు, 24 నుంచి 26 వరకు
మార్చి	: 1, 3, 4, 7-9, 11, 12
ఏప్రిల్	: 15, 20, 21, 25-29
మే	: 1, 3, 5-8, 13, 14
జూన్	: 3-7, 10-12, 21-27, 29
జులై	: 1, 6, 7, 11

దూరాన సాగరం.. రైతన్న భగీరథ యత్నం

ఎన్నెస్పీ 3వ జోన్‌లో సాగునీటి అవస్థలు

మైలవరం, న్యూస్‌టుడే

ఈ చిత్రంలో రహదారి పొడవునా కనిపిస్తున్న పైపు సుమారు 150 మీటర్లకు పైగా ఉంది. అది తాగునీటి అవసరాలకో, నిర్మాణ పనులకో ఏర్పాటు చేశారనుకుంటే పొరపడినట్లే. రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్న బాడవకు చెందిన ఓ రైతు పడుతున్న పాట్లకు ప్రత్యక్ష నిదర్శనమిది. తనకున్న వ్యవసాయ బోరు నీరు చాలక సమయానికి సాగర్(ఎన్నెస్పీ) నుంచి నీరు విడుదల కాకపోవడంతో సమీప తోటలో ఖాళీగా ఉన్న బోరు నుంచి ఇలా పైపుల ద్వారా మొక్కజొన్నకు తడులు అందిస్తున్నాడు.

ప్రత్యామ్నాయంగా.. : మెట్ట ప్రాంతమైన పశ్చిమ కృష్ణాలో మూడు నియోజకవర్గాల పరిధిలో రబీ పంటలకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు(ఎన్నెస్పీ) ఎడమ కాలువ పరిధిలో 3వ జోన్‌లోని మైలవరం బ్రాంచి కాలువే ఆధారం. ప్రాజెక్టు నిర్వహణ, నియమాల మేరకు ప్రతి ఏటా నవంబరు మొదటి వారం నుంచి మార్చి చివరి వరకు సాగు నీరు అందించాలి. రాష్ట్ర విభజన అనంతరం మొదలైన నీటి సరఫరా కష్టాలు ఏయేటికాయేడు పెరుగుతూనే ఉండటంతో, కాలువల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. దాంతో దశాబ్ద కాలంగా దాళ్వా వరి సాగు తగ్గింది. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్న అధికారుల సూచనలతో కొన్నేళ్లుగా రైతులు మొక్కజొన్న వేస్తున్నారు. ఈ పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉండడంతో నీటి అవసరం ఉంటోంది. నీటి ఎద్దడి తలెత్తితే దిగుబడులపై ప్రభావం చూపుతుంది.

బోర్లపైనే ఆధారం..: మైలవరం, తిరువూరు నియోజకవర్గాలు, నందిగామలో కొంత మేర మైలవరం బ్రాంచి కాలువ ద్వారా సుమారు వెయ్యి క్యూసెక్కుల నీరు సరఫరా చేస్తే తడులకు ఇబ్బంది ఉండదు. కానీ పది రోజులుగా చుక్కనీరు కూడా కాలువల ద్వారా రాకపోవడంతో రైతులు బోర్లపైనే ఆధారపడుతున్నారు. పైగా రబీలో సాగు పెరగడం, మోటర్ల వినియోగం అధికమవగా, భూగర్భ జల లభ్యత తగ్గింది. సాగర్ ద్వారా నీరు సరఫరా చేస్తే తడులందించడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని పలువురు అంటున్నారు.

మైలవరం బ్రాంచి కాలువ పొడవు- 37.5 కి.మీ	
సరఫరా సామర్థ్యం- సుమారు 1200 క్యూసెక్కులు	
అనుబంధ మేజర్లు- 5	**ఆయకట్టు-** సుమారు లక్ష ఎకరాలు

మైలవరం: బాడవ వద్ద మొక్కజొన్నకు నీరు పెట్టేందుకు ఏర్పాటు చేసిన పైపు

ప్రయత్నిస్తున్నాం..

గత నెలలో మూడు రోజులే నీరు సరఫరా చేశారు. ప్రస్తుతం మొక్కజొన్నకు నీటి అవసరం ఉందని రైతుల నుంచి ఒత్తిడి వస్తోంది. ఉన్నతాధికారులు నీటి సరఫరా కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు.
- ప్రభు, ఎన్నెస్పీ డీఈ, మైలవరం

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

* 58 ఏళ్ల తరువాత కలయిక
* దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికీ ఇప్పటికీ చోటు చేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, దిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

దేహదారుఢ్య పోటీలు... ఉత్తమ క్రీడాకారుడిగా గోపి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం జరిగిన కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల 'బెస్ట్ ఫిజిక్' (ఉత్తమ దేహదారుఢ్యం) పోటీల్లో ఆతిథ్య కళాశాలకు చెందిన సీహెచ్ గోపి ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికై ప్రత్యేక బహుమతి గెలుపొందాడు. ఈ పోటీలో 20 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో తలపడ్డారు. 60 కేజీల కేటగిరీలో డి.చంద్రమౌళి (కేబీఎన్ కళాశాల), ఎ.సాకేత్ (ఆంధ్రా లయోల), టి.రవితేజ (శ్రీబాలసాయి కళాశాల), 65 కేజీల కేటగిరీలో సీహెచ్ దినేష్‌రెడ్డి (నలంద), రౌత్ గిడెన్ (కేబీఎన్), ఇ.వేణు (పీబీ సిద్ధార్థ), 70 కేజీల కేటగిరీలో ఎం.దినేష్ (పీబీ సిద్ధార్థ), ఎ.శోభనాచారి (శారద కళాశాల), కె.లోవకుమార్ (ఆంధ్రా లయోల) వరుస స్థానాల్లో నిలిచారు. 75 కేజీల కేటగిరీలో సీహెచ్ గురు బ్రహ్మం(పీబీ సిద్ధార్థ), 90+ కేజీల కేటగిరీలో సీహెచ్ గోపి (పీబీ సిద్ధార్థ) ప్రథమ స్థానాల్లో నిలిచారు. పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ మేకా రమేష్ విజేతలకు బహుమతులు అందించారు. డి.హేమచంద్రరావు టి.అశోక్ పరిశీలకులుగా వ్యవహరించారు.

విజేతలతో అతిథులు రమేష్, హేమచంద్రరావు, అశోక్ తదితరులు

సామాజిక అంశాలపై చైతన్యం అవసరం

మాచవరం, న్యూస్‌టుడే: సామాజిక అంశాలపై అవగాహన ర్యాలీ విజయవంతం చేయాలని కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా పేర్కొన్నారు. కళాశాల విద్య కమిషనరేట్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన పెడల్ ఫర్ ఫ్రీడమ్ ర్యాలీని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎన్.నగేష్‌బాబులతో కలిసి నారాయణ భరత్‌గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. నారాయణ భరత్‌గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలకు చెందిన 11 మంది విద్యార్థులు ఆరు జిల్లాల్లో ఆరు రోజుల పాటు ఆరు వందల కిలోమీటర్లు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారని, విజయవాడ నుంచి విశాఖ వరకు కొనసాగుతుందన్నారు. మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సు, మానవ అక్రమ రవాణా, సురక్షిత వలసలు, మాదకద్రవ్యాల నివారణ, లైంగిక విద్య, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలను సమాజంలోకి తీసుకెళ్లడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈగల్ ఐజీ రవికృష్ణ, ఈగల్ ఎస్పీ కె.నగేష్‌బాబులు మాట్లాడుతూ సమాజానికి కావాల్సిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోడానికి విద్యార్థులు ఎప్పుడూ ముందుంటారన్నారు. కళాశాల విద్య అకడమిక్ అధికారి తులసి మస్తానమ్మ, కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల(మహిళలు) ప్రిన్సిపల్ వి.నీరజ, రెడ్ రోప్ సమన్వయకర్త క్రిస్టోలెట్, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కొల్లేటి రమేష్, కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త నాగేశ్వరరావు, అధ్యాపకులు బాలసుబ్రహ్మణ్యం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నారాయణ భరత్‌గుప్తా, రవికృష్ణ, నగేష్‌బాబు

బ్రాయిలర్ ధరలు (కిలో /కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

వంకాయలు-20/24, టమాటా-14, బెండ-30, పచ్చిమిర్చి-35, కాకర-38, బీర-30/28, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-26, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-34, దోస-20/30, సొర-12/14, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్‌రూట్-26, కీర దోస-45, బీన్స్-60/55, క్యాప్సికమ్-65, చింతకాయలు-65, నిమ్మ (డజను)-30/24, కొత్తిమీర- 5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు(కిలో రూ.ల్లో) వర్తిస్తాయి.
- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION
(A State Government Undertaking)
55-17-3, Stalin Corporate Building, 2nd Floor, Behind Autonagar Bus Stand, VIJAYAWADA - 520 007. A.P. Phone: 0866-2556244
AGC58-OPOM0OFPR(STAT)/1/2024-MQC, Date:09-02-2026
NOTICE INVITING E-TENDER
We are inviting e-Tenders in Two Bid (Technical Bid & Price Bid) Printing & Supplying of Printed Stationery Items On ARC Basis to APSWC. Interested Bidders may contact at our Head Office on Phone No. 0866-2556244 / 87126 55449 or view on Website https://tender.apeprocurement.gov.in. Tender Notice may also be viewed in our website: https://apswc.ap.gov.in Tender id for Printing & Supply of printed Stationery Items on ARC basis to APSWC : 897158.
Sd/- Managing Director

పిల్లల విక్రయం కేసులో సూత్రధారి మధాభాయ్‌కేర్ బాబు!

నిందితురాలు కవిత విచారణలో వెలుగులోకి

చిట్టినగర్, న్యూస్‌టుడే: పిల్లల విక్రయం కేసులో కొత్తగా మధాభాయికేర్ బాబు పేరు వెలుగులోకి వచ్చింది. అతడే పిల్లల విక్రయ ముఠాకు ప్రధాన సూత్రధారిగా పోలీసుల విచారణలో వెలుగుచూసింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి రాజమహేంద్రవరం జైలులో ఉన్న ముంబయికి చెందిన కవితను విచారణ నిమిత్తం ఈ నెల 7, 8, 9 తేదీల్లో కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. కొత్తపేట పోలీసులు 8వ తేదీన జైలు నుంచి తీసుకొచ్చి విచారించగా మధాభాయికేర్ బాబు అసలు సూత్రధారిగా వెల్లడైంది. కవితకు సంబంధించిన ఇంట్లో అనిల్ ఉండేవాడని, అతనికి వరసకు బాబాయి అయిన బాబు పరిచయమైనట్లు చెప్పింది. బాబు దఫాలుగా ఇద్దరు పిల్లల్ని తీసుకొచ్చి తనకు అప్పగించినట్లు వివరించింది. కవిత మొదటిగా 45 రోజుల పసిపిల్లను నూరి ద్వారా సరోజినికి అప్పగించింది. ఆ శిశువును శ్రీనివాసరావు, యోహాలకు అప్పగించగా గత ఏడాది నవంబరులో వించిపేటలోని జ్యోతి దంపతులకు రూ.3.75 లక్షలకు విక్రయించారు. రూ.75 వేలు తీసుకుని మిగతా రూ.3 లక్షలు సరోజినికి ఇచ్చారు. సరోజిని రూ.25 వేలు తీసుకుని కొంత డబ్బు నూరి తీసుకుని కవితకు రూ.2 లక్షలు ఇచ్చినట్లు గత విచారణలో సరోజిని చెప్పింది. ఆ లావాదేవీల విషయమై కవితను ప్రశ్నిస్తే తనకు డబ్బులు ఇవ్వలేదని, సరోజిని ఎవరో తెలియదని చెప్పింది. అయితే వారిద్దరి మధ్య ఫోన్ సంభాషణ, డబ్బులు ఇచ్చిపుచ్చుకున్నట్లు సాంకేతిక ఆధారాలు ఉన్నాయని చెప్పినా ఒప్పుకోలేదు. 8వ తేదీన విచారించిన అనంతరం పోలీసులు కవితను సోమవారం రాజమహేంద్రవరం కారాగారానికి తీసుకెళ్లి అప్పగించారు.

బాబుని అదుపులోకి తీసుకుంటే ఓ కొలిక్కి వచ్చేనా..? ఈ కేసులో సూత్రధారిగా బాబు పేరు కొత్తగా బయటకు రావడంతో అతడిని నిందితుడిగా చేర్చనున్నారు. అదుపులోకి తీసుకుని విచారిస్తే నిజంగా బాబు కుటుంబ సభ్యుల్లోని పిల్లలైతే కేసు ఓ కొలిక్కి వస్తుంది. కుటుంబ సభ్యుల పిల్లలైతే డీఎన్ఏ పరీక్షల ద్వారా నిర్ధారించాల్సి ఉంది.

తవ్వే కొద్దీ బయటపడుతున్న కొత్తపేర్లు .. ఈ కేసులో మొదటిగా పాటి శ్రీనివాసరావు, సంకా యోహాను పేర్లు వచ్చాయి. వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే బలగం సరోజిని పేరు బయటకు వచ్చింది. ఆమెను కస్టడీకి తీసుకుని విచారిస్తే కవిత, నూరి పేరు వచ్చాయి. ఈ నెల 8న పోలీసులు కస్టడీకి తీసుకుని కవితను విచారించగా మధాభాయికేర్ బాబు పేరు చెప్పింది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

(c) eenadu

నైపుణ్యాలపై దృష్టి

కార్యశాలలో మాట్లాడుతున్న సుందరరాజన్

మైలవరం, న్యూస్‌టుడే : ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రస్తుతం డిమాండ్ ఉన్న ప్రోగ్రామింగ్ అంశాలపై దృష్టి సారించాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. కళాశాలలో బీబీ విభాగం ఆధ్వర్యంలో రెండ్రోజుల కార్యశాలను ఆయన సోమవారం ప్రారంభించారు. జావా, పైథాన్ ప్రోగ్రామింగ్‌లో ప్రాథమిక అంశాలను గ్రాఫిక్ టెక్నాలజీ టెక్నికల్ ట్రైనర్ సుందరరాజన్, టెక్నికల్ లీడ్ శ్రీకాంత్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి రత్నకిషోర్, ప్రొఫెసర్లు నాగాంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మృతుని కుటుంబానికి సాయం

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి నల్లావ వార్డుకు చెందిన జి.నాగరాజు(45) సోమవారం మృతి చెందారు. ఈ మేరకు మృతుని కుటుంబాన్ని తెదేపా పురపాలిక నాయకులు పరామర్శించారు. మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్, స్థానిక నాయకులు అందించిన రూ.21 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

పేపర్ క్రాఫ్ట్ ఉత్పత్తులపై శిక్షణ

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే : గుంటుపల్లి రైజ్ కేంద్రంలో ప్రపంచాసాయ్ సాంకేతిక చెందిన పారిశ్రామిక వేత్త వరలక్ష్మి 20 మంది బొబ్బాసాన స్వయం సహాయక మహిళలకు పేపర్ క్రాఫ్ట్ విభాగంలో వివిధ ఉత్పత్తుల తయారీపై సోమవారం శిక్షణ ఇచ్చారు. ఆసక్తి ఉన్న మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటి నుంచే ఉపాధి పొందే అవకాశాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నాంచారరావు, అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? జి.కొండూరు ఆత్కూరు క్రాస్ రోడ్డు సమీపంలోని ప్రధాన రహదారి వెంబడి మురుగు కాలువల్లో పూడిక పేరుకుని దోమలతో అవస్థలు పడుతున్నాం. - షేక్ మస్తాన్, గ్రామస్థుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించి దోమల నివారణకు చర్యలు చేపడతాం. - బసవ లింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

స్పందన • మైలవరం పంచాయతీలోని బాలయోగి నగర్‌లో నీటి కుళాయి పైపులైను పగలడంతో నీటి సరఫరాకు ఇబ్బందిగా ఉందని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి పగిలిన పైపులైనుకు మరమ్మతులు చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. - మైలవరం

★ జి.కొండూరు సాయిబాబా సెంటర్ సమీపంలోని నాగేంద్రస్వామి పుట్ట బజారులో కాలువల్లో మురుగు పారక దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు అధికారులకు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బసవ లింగేశ్వరరావు పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

విద్యార్థులకు క్రీడా పరికరాల అందజేత

కార్యక్రమంలో రమాదేవి, మూర్తి, తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే : చెవుటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రజాప్రగతి ట్రస్ట్(విజయవాడ) ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను వితరణ చేశారు. వీటిని ఆ సంస్థ ప్రతినిధి వి.మూర్తి పాఠశాల హెచ్‌ఎం ఎ.రమాదేవికి సోమవారం పాఠశాల ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ యాజమాన్యానికి పాఠశాల తరఫున ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు వాసు, నాగరాజు, ఆంజనేయులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. ఆయకట్టు సాగు ప్రశ్నార్థకం

జి.కొండూరు, న్యూస్‌టుడే

విజయవాడ థర్మల్ విద్యుత్తు కేంద్రం(వీటీపీఎస్) నుంచి బయటకు వచ్చే వేడి జలాలను ఎత్తిపోసి తద్వారా మైలవరం నియోజకవర్గంలోని మాగాణి, మెట్ట భూములను సస్యశ్యామలం చేసే ఉద్దేశంతో 1988 ఫిబ్రవరి 20న అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జి.కొండూరు మండలం పినపాక శివారు విద్యానగరంలో శంకుస్థాపన చేశారు. తర్వాత కొంత కాలానికి తెదేపా హయాంలో వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఉన్న కాలంలో ఎత్తిపోతల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించారు. మూడు విడతలుగా నిర్మాణం చేయాల్సి ఉండగా, రెండు విడతల మాత్రమే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి, ఎడమ కాలువపై తాడేపల్లి కొత్తూరు వరకు 6.6 కి.మీ వరకు గ్రావిటీ ద్వారా అక్కడి నుంచి రెండు సబ్ లిఫ్టులతో వెలగలేరు, కొత్తూరు తాడేపల్లి చెరువులకు, కుడి కాలువపై నాలుగు పంపు హౌస్‌లు జి.కొండూరు మండలం వరకు నిర్మాణం చేసి కొంతకాలం సజావుగా నీరందించారు. దీంతో ఎత్తిపోతల పథకంలో దాదాపు 13,500 ఎకరాల భూముల్లో రైతులు పంటలు పండించుకున్నారు. కాలక్రమేణ ఎత్తిపోతల నిర్వహణ లోపంతో ప్రస్తుతం దుస్థితికి చేరిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


కట్టుబడిపాలెంలో నిరుపయోగంగా తారకరామ పంపుహౌస్

కేటాయింపులు శూన్యం

వైకాపా ప్రభుత్వం తారకరామ ఎత్తిపోతల పథకం మరమ్మతులకు కేటాయింపులు చేసిందే లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పంపు హౌస్‌లో నాలుగు మోటార్లు ఉండగా ఒక్కొక్కటి మాత్రమే పని చేస్తుండడంతో రబీ సాగు ప్రశ్నార్థకంగా మారిందని కర్షకులు వాపోతున్నారు. ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు చేపట్టినా.. రబీ అంతంత మాత్రంగానే ఉందని ఆవేదన చెందుతున్నారు. ఐటీపల కొండూరు రైతులు సమావేశమై 17 మందితో తారకరామ ఎత్తిపోతల పరిరక్షణ సంఘంగా ఏర్పడ్డారు. ఈ నెల 2న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశను కలిసి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు తక్షణమే రూ.5 కోట్లు కేటాయించి వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సాగు నీరందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై తారకరామ సహాయక ఇంజినీరు 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆయన ఇలా స్పందించారు. మరమ్మతులకు రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. అవి మంజూరు కాగానే పనులు ప్రారంభించి ఖరీఫ్‌కు సాగు నీరందిస్తామని చెప్పారు.

ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో..

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ప్రీ స్కూల్‌కు సంబంధించి అంగన్‌వాడీలకు శిక్షణ ఇచ్చేందుకు ప్రజాప్రగతి ట్రస్ట్ ముందుకు రావడం మంచి పరిణామమని సీడీపీవో పుష్పలత అన్నారు. ఇబ్రహీంపట్నం బీసుగాబు గుట్ట సామాజిక భవనంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పురపాలిక సంఘం ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్ దేవరశాల పాల్గొన్నారు.

మహిళకు కుట్టుమిషన్ వితరణ

రాజవరం (గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని రాజవరంలో పేద కుటుంబానికి చెందిన అనంత సీతామహాలక్ష్మికి సోమవారం తెదేపా చెందిన ఉక్కు మార్గదర్శి ఆవార్డు (గుడి), ఎన్నారై నీటి సంఘం అధ్యక్షుడు చెన్నపై సహకారంతో రూ.10 వేల విలువైన కుట్టుమిషన్, సామగ్రిని వితరణ చేశారు. ఆ పార్టీకి చెందిన ఎం.గోపి, ఏ.వెంకటేశ్వరరావు, ఐ.పీఎస్, బి.వీరయ్య, జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం

జి.కొండూరు, న్యూస్‌టుడే : డ్రగ్స్ నిర్మూలనతో దేశ ఉజ్వల భవిష్యత్తుకు యువత మార్గనిర్దేశంగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా డీసీపీ అడ్మినిస్ట్రేషన్ కేజీవీ సరిత కోరారు. సీపీ ఎస్వీ రాజశేఖరబాబు ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై చేపట్టిన సైకిల్ ర్యాలీ సోమవారం జి.కొండూరు చేరిన సందర్భంగా జరిగిన అవగాహన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని సూచించారు. విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల దరి చేరనీయకుండా యువత కృషి చేయాలని కోరారు. తొలుత జి.కొండూరు వై జంక్షన్ వద్దకు చేరుకున్న సైకిల్ యాత్రకు విద్యార్థులు, పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ చంద్రశేఖర్, జి.కొండూరు ఎస్సై కె.సతీష్ కుమార్, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, ప్రజాప్రతినిధులు

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని కొండపల్లి పురపాలిక సంఘం ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. ఇబ్రహీంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. అందులో భాగంగానే విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం స్టడీ అవర్స్ అవసరమైన అల్పాహారాన్ని తాను అందిస్తానని చెప్పారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలబాలికలను సూచనలిస్తున్న చిట్టిబాబు

శివుని కళ్యాణానికి చురుగ్గా ఏర్పాట్లు

తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్సై అర్జున్‌రాజు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండల పరిధి కొండపర్వలోని శ్రీభ్రమరాంబిక మల్లేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 15,16,17 తేదీల్లో మల్లయ్య స్వామి తిరునాళ్లు అంగరంగ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా భక్తులకు చేపట్టాల్సిన ఏర్పాట్లను విస్సన్నపేట ఎస్సై అర్జున్ రాజు క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. గ్రామ ప్రముఖులు మట్ట వేణుగోపాలరావు, కొత్తపల్లి మహేష్, ఆళ్ళగడ్డ ఉమామహేశ్వరరావు, కారం గుంట శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త బొట్ల శివ సత్యనారాయణ పాల్గొన్నారు.

శివాలయాల్లో విశేష పూజలు

గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపల్లి, పెనుగొలను, మేడూరు, గంపలగూడెం గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం అర్చకులు గంగా పార్వతీ సమేత పరమేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. శివలింగాలకు పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు. ఎ.కొండూరు మండలం కంభంపాడు గంగా విజయదుర్గ సమేత నాగమల్లేశ్వర స్వామి గుడిలో అర్చకులు ప్రత్యేక అభిషేకాలు జరిపించారు.

కొత్తపల్లి గుడిలో..

ఘనంగా దేవాలయ వార్షికోత్సవం

భక్తులకు అన్నదానం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట పరిధి ద్వారకా నగర్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

కొండపల్లి, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతతో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అడ్డుకోవాలని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ అన్నారు. మాదక ద్రవ్యాలతో ఏర్పడే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని కొండపల్లి ఏబీఎంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో ఆ వ్యక్తి ఒక్కరే నష్టపోవడం లేదన్నారు. ఇది సామాజిక రుగ్మతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశలోనే కొందరు వాటికి బానిసలుగా మారిపోవడంతో కుటుంబాలు పతనమవుతున్నాయని చెప్పారు. ఇలాంటి వాటిని తొలగించేందుకు డీ-ఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం కోఆర్డినేటర్ సాయిబాబు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించండి

తిరువూరు, న్యూస్‌టుడే : రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తిరువూరు పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి బోసుబొమ్మ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

ట్రాఫిక్.. రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ట్రాఫిక్, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఎన్టీఆర్ జిల్లా ఏఎస్పీ మహమ్మద్ ఆలీ అన్నారు. స్థానిక శ్రీసిద్ధార్థ విద్యాసంస్థల మీటింగ్ హాల్‌లో సోమవారం జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. శ్రీసిద్ధార్థ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మేడా మోహన్‌రావు, మండలంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

ట్యాంకు శిథిలం... కూలితే ప్రమాదం

ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం దాములూరులోని తాగునీటి ట్యాంకు ప్రమాదకరంగా మారింది. శిథిలావస్థకు చేరుకోవడంతో ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉంది. దీని సమీపంలో నివాసాలు ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం ట్యాంకుపైకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన ఇనుప మెట్లు కూడా విరిగిపోవడంతో ట్యాంకు శుభ్రం చేయడం లేదని, దీంతో తాగునీరు కలుషితంగా వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఇబ్రహీంపట్నం గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ సహాయక ఇంజినీరు సునీత వివరణ ఇస్తూ జడ్పీ నిధుల నుంచి ట్యాంకు మరమ్మతులకు రూ.5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

పెరిగిన పొదలు.. నీటి ప్రవాహానికి అడ్డంకులు

ఎన్నెస్పీ కుదప మేజర్ కాల్వలో దట్టంగా పిచ్చి చెట్లు, ముళ్ల పొదలు పెరగడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీంతో కాల్వ చివరి భూములకు సాగర్ జలాల సరఫరా సక్రమంగా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ కాల్వ ఆయకట్టులో అన్నదాతలు మొక్కజొన్న, వరి పంటలు సాగు చేపట్టారు. ఎన్నెస్పీ అధికారులు స్పందించి మేజర్ కాల్వలో పెరిగిన పొదలను తొలగించి నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

సమస్య పరిష్కారానికి హామీ

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : కేతనకొండలోని రోడ్లపై ప్రవహిస్తున్న మురుగుతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామానికి చెందిన మహిళలు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సోమవారం తీసుకెళ్లారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఎంపీడీవో శకుంతల, పంచాయతీ కార్యదర్శి స్వాతిలతో పాటు నాయకుడు దుర్గప్రసాద్ గ్రామానికి వచ్చి సమస్య పరిశీలించారు. గ్రామంలోని రహదారులను సర్వే చేసి ఆక్రమణలు తొలగించి సీసీ రోడ్లతో పాటు మురుగు కాలువలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామస్థులతో చర్చిస్తున్న అధికారులు

పొంచి ఉన్న ఆపద

రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని పశు వైద్యశాలకు వెళ్లే రహదారిలోని కల్వర్టు కూలి ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోలేదు. ఈ రోడ్డు మొదట్లోనే కాల్వపై ఉన్న కల్వర్టు సగం పడిపోయింది. ప్రమాదకరంగా ఉన్న దానిపై నుంచే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పితే పక్కనే ఉన్న వాగులో పడిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

రహదారిని అభివృద్ధి చేయరూ..

రెడ్డిగూడెం పంచాయతీలోని ఒకటో వార్డు దగ్గర నుంచి జగ్గన్న కుంట వైపు వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. జగ్గన్న కుంటలోని శ్మశాన వాటికకు ఈ మార్గం నుంచే వెళ్తారు. వర్షాకాలంలో ఈ రోడ్డు బురదగా మారడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే : ఊరిలోని ప్రభుత్వ బడిని బలోపేతం చేయడానికి అంతా కృషి చేయాలని ఎంఈవో బండి రాజు పేర్కొన్నారు. 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం- ఊరి బడిని కాపాడుకుందాం' పేరిట యూటీఎఫ్ రూపొందించిన గోడప్రతులను స్థానిక ఎంఈవో కార్యాలయ ప్రాంగణంలో ఆయన సోమవారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.గంగరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, వసంతరావు, కార్యదర్శులు శ్రీనివాసరావు, కృష్ణప్రసాద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : జూపూడిలోని ఎస్ఆర్‌కే గృహ సముదాయంలో అక్కడి నివాసులతో పాటు పరిసర వాసులకు సోమవారం నిమ్రా దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత సమస్యలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు సాహిత్య రెడ్డి వారికి వివరించారు. వైద్యులు రామానంద్, బాక్టరు బెనుష్లాలతో పాటు దంత వైద్య విద్యార్థులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఎస్‌కేఆర్ హోమ్స్ రెసిడెంట్స్ అసోసియేషన్‌కు చెందిన నాగభూషణం, జోగేశ్వరరావు, వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వినతి

జి.కొండూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న వీబీ జీ రాంజీ పథకాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని మైలవరం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి బుడ్డి రమేష్, మండల ఏపీవోకు వినతిపత్రం అందజేశారు. షేక్ రాజ్‌బుడే, మస్తానవలి, లింగాల చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరులో ఏపీవోకు వినతిపత్రం ఇస్తున్న రమేష్, రాజ్‌బుడే తదితరులు

గొల్లపూడి, న్యూస్‌టుడే : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గొల్లపూడిలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం, విజయవాడ గ్రామీణ మండలం కార్యాలయాల వద్ద నిరసన చేపట్టారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు, బి.రమేష్, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వ్య.కా.స నాయకులు

'ప్రత్యేక' చిన్నారులకు అభినందన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల పిల్లలకు రెండు రోజులుగా విజయవాడలోని స్టెల్లా కళాశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రెడ్డిగూడెం భవిత కేంద్రం విద్యార్థులు పి.సృజన్, ఎం.సందీప్, పి.రవీంద్ర, ఎం.ప్రవల్లిక, ఎన్.యశ్వంత్ బహుమతులు సాధించారు. ఈ మేరకు సోమవారం ఎంఈవో పి.రమేష్ బాబు, రెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఐ.ధర్మశీల వీరిని అభినందించారు.

చర్చకు దారి తీసిన కొలికపూడి పోస్టు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన చరవాణిలో పెట్టుకున్న వాట్సప్ స్టేటస్ మళ్లీ వివాదానికి దారి తీసింది. 'మూడు రోజుల్లో 35 గ్రామాలు, 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలతో పల్లె కన్నీరు పెడుతోంది' అంటూ తన వాట్సప్‌లో పెట్టుకున్నారు. ఈ వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని పెట్టినట్లు స్థానిక అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. ప్రతిసారి ఇలా వివాదాలను సృష్టించాలని చూస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఫోన్‌లో పెట్టుకున్న వాట్సప్ స్టేటస్

పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుక

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాచవరం అమ్మనాన్న వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు షేక్ నవాబ్‌జానీ, ప్రధాన కార్యదర్శి రాఘవరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గేదెలను ఢీకొన్న లారీ

గొల్లపూడి: గొల్లపూడి సమీపంలో విజయవాడ బైపాస్‌పై వెళ్తున్న గేదెలను లారీ సోమవారం రాత్రి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గేదె, దూడ సంఘటనా స్థలంలోనే చనిపోగా మూడు గేదెలకు గాయాలయ్యాయి.

'విధులు బహిష్కరిస్తాం'

కొండపల్లి, న్యూస్‌టుడే : పురపాలిక సంఘ ఆర్వోను సస్పెండ్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అన్నారు. ఈ మేరకు ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం, సహాయక ఇంజినీరు మౌస్మిలకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య మహిళా కార్మికులపై ఆర్వో రామకృష్ణ ఫోన్ సంభాషణలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరంగా ఉన్నాయన్నారు. ఆయనపై చర్యలు తీసుకోకపోతే కార్మికులందరూ విధులు బహిష్కరిస్తామన్నారు. సీఐటీయూ నాయకుడు మహేష్, యూనియన్ నాయకులు టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనుల పరిశీలన

జల సేవ అధ్యయనంలో విద్యార్థుల బృందం, అధికారులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : కంభంపాడు గ్రామంలోని శుద్ధ జలాలను కేంద్ర ప్రభుత్వం నియమించిన విద్యార్థుల బృందం తనిఖీ చేసింది. వీరు జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులు, గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిశీలనకు 'జల సేవా అధ్యయనం' నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వర్ధన్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సహాయ ఆచార్యులు దుర్గాశ్రీలక్ష్మి పర్యవేక్షణలో ఆరుగురు విద్యార్థులు సోమవారం ఇక్కడ పర్యటించారు. కుళాయిల నుంచి వస్తున్న నీటిలో నాణ్యతను పరీక్షించేందుకు నమూనాలు సేకరించారు. ఎ.కొండూరు, ఇబ్రహీంపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సీహెచ్.సాయివెంకటలక్ష్మి, దయానంద్ పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడులో సోమవారం నిర్వహించిన ఏపీ ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు విచారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. దళిత మహిళలపై జరుగుతున్న దాడులను ప్రశ్నించేందుకే కర్నూల్ జిల్లా బొందిమడుగల గ్రామానికి చెందిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎం.రమేష్ హతమార్చారని ఆరోపించారు. ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎం.ఏలియాబాబు, బి.వెంకటరత్నం, కె.కృష్ణ, మల్లయ్య, ఏసురత్నం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంభంపాడులో సమావేశమైన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వరంగ సంస్థ
పెనుగొలను బ్రాంచి
పెనుగొలను, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి, పిన్: 521401. సెల్: 7799242967
e-mail: ubin0804118@unionbankofindia.bank.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెనుగొలను బ్రాంచికు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జిలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది.13-03-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

ఈ వేలం తేది మరియు సమయం : 13-03-2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1. ఋణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: ఋణగ్రహీతలు: 1. శ్రీ పఠాన్ సైదా, తండ్రి: హసన్ (దరఖాస్తుదారు), డి.నెం. 4-145 సమీపంలో, ఉటుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521401. 2. శ్రీమతి పఠాన్ హమీదా, భర్త: పఠాన్ సైదా (సహ దరఖాస్తుదారు), డి.నెం. 4-145 సమీపంలో, ఉటుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -521401. హామీదారులు: శ్రీమతి జవ్వాజీ సునీత, భర్త: జవ్వాజీ సురేష్, సౌత్ బజార్, ఉటుకూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521401.
బకాయి మొత్తం: ది. 31.12.2025 నాటికి రూ. 11,17,581.87 (అక్షరాలా పదకొండు లక్షల పదిహేడు వేల ఐదు వందల ఎనభై ఒక్క రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్-521401, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, గంపలగూడెం మండలం, ఉటుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్.ఎస్.నెం. 288/4, డి.నెం. 4-145 సమీపంలో ఉన్న 229.99 చదరపు గజాల విస్తీర్ణంలోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం శ్రీ పఠాన్ సైదా, తండ్రి: హసన్ గారికి చెందినది. ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: షేక్ ఖాజా గారి ఖాళీ స్థలం, పడమర: మంగినీడు విజయ్ కుమార్ గారి ఆస్తి, దక్షిణం: ఆర్ & బీ రోడ్డు, ఉత్తరం: 13 అడుగుల వెడల్పు గల రోడ్డు.
ఎన్‌కంబ్రెన్సెస్ లిస్ట్: లేవు.

రిజర్వు ధర (రూ.): రూ. 22,00,000/-, ధరావత్తు ధర : రూ.2,20,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx. or https://baanknet.com. లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 09.02.2026
ప్రదేశము: పెనుగొలను
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

విజయవాడ తూర్పు

దివ్యాంగులకు అండ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దివ్యాంగులకు వివిధ రూపాల్లో ఆర్థిక సాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నామని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో సోమవారం కృష్ణలంకకు చెందిన దివ్యాంగుడికి కృత్రిమ కాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆయన రూ.15 వేల ఆర్థిక సాయం చేశారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, వీరవసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ, నారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

తడి.. పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య విభాగం అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, ఈఎస్‌ఐ ఆసుపత్రి రోడ్డు, పుల్లేటి కట్ట కాలువ తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి, హానికర వ్యర్థాలను విడివిడిగా సేకరించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా.. అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ధర్నా చౌక్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సూచనలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
80085 74652

❖ మూడో డివిజన్ కరెన్సీనగర్ డీవీ రావు వీధిలోని ఓ ఖాళీ స్థలంలో చెత్త పేరుకు పోయిందని స్థానిక నివాసి ప్రణీత్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్రం సాయంతో వ్యర్థాలను తీయించివేశారు. ❖ 4వ డివిజన్ గురునానక్ రోడ్డు అంబేడ్కర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి జశ్వంత్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ❖ మూడో డివిజన్ శ్రీరామచంద్రనగర్, నాగార్జున నగర్ ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి సీతారామయ్య మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్. శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు పిచికారీ చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

పనులు కాలయాపన.. ప్రజల నరకయాతన

పంట కాలువ డ్రెయిన్ కుదింపు ఎప్పుడో?

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

విజయవాడ తూర్పు నియోజకవర్గానికి కీలకమైన పంట కాలువ డ్రెయిన్ కుదింపు ప్రక్రియ ప్రారంభం కావడం లేదు. డ్రెయిన్ కుదించి రహదారి విస్తరిస్తామని సార్వత్రిక ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చిన హామీ నేటికీ నెరవేరడం లేదు. పరిస్థితి చూస్తే ఆ అంశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పక్కన పెట్టేసినట్లుంది. ముఖ్యంగా శాఖల మధ్య సమన్వయం కొరవడింది. కాలువ నిర్మాణానికి కావాల్సిన మార్కింగ్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఫలితంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక..

◆ పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 3 అడుగుల వెడల్పుతో ప్రారంభమయ్యే పంట కాలువ డ్రెయిన్ కరెన్సీనగర్ బాయన బాబూజీ రహదారికి వచ్చే సరికి 20 అడుగులకు చేరింది.

◆ డ్రెయిన్ కుదించి రహదారి వెడల్పు చేయాలని అధికారులు భావించారు. ఆ ప్రక్రియ 8 ఏళ్లగా ప్రతిపాదనలకే పరిమితం కాగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కదలిక వచ్చింది.

◆ మహానాడు రోడ్డుకు ఇరువైపులా 7 అడుగులు చొప్పున డ్రెయిన్ నిర్మించి మురుగు మళ్లిస్తే... అక్కడి నుంచి బాయన బాబూజీ రహదారి వరకు 20 అడుగులు ఉన్న పంట కాలువ డ్రెయిన్‌ను ఆరు అడుగులకు కుదించాలన్నది అధికారుల ప్రణాళిక.

◆ మహానాడు రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. కొన్ని చోట్ల మార్కింగ్ చేశారు. స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చింది. ప్రజాప్రతినిధులు స్థల యజమానులతో చర్చించారు. సహకరిస్తామని కొందరు చెప్పారు. ఆయా ప్రాంతాల్లోనూ పనులు మొదలు కావడం లేదు.

◆ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక, సివిల్ విభాగం అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. డ్రెయిన్ నిర్మాణానికి సివిల్ అధికారులు ముందుకు వస్తే.. మార్కింగ్ ఇవ్వడానికి సిద్ధమని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తరచూ డ్రెయిన్‌లో వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. పూడిక తీయడం కష్టమవుతోంది. పంట కాలువ డ్రెయిన్ కుదింపు ఎప్పుడు చేస్తారోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

కరెన్సీ నగర్ బాయన బాబూజీ రోడ్డులో డ్రెయిన్ ఇలా..

మార్కింగ్ వాయిదా పడింది

మహానాడు రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణానికి మార్కింగ్ చేయమన్నారు. కొన్ని చోట్ల ఆ ప్రక్రియ పూర్తి చేశాం. కొంత మంది ప్రైవేటు స్థలాల యజమానులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. దాంతో మార్కింగ్ వాయిదా పడింది. సివిల్ ఇంజినీర్లు ఎప్పుడు మొదలు పెట్టమంటే అప్పుడు మళ్లీ మార్కింగ్ ఇస్తాం.

- మోహన్‌బాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్

'బడ్జెట్... అంకెల గారడీ'

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ బడ్జెట్ అంకెల గారడీగా ఉందని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, మాజీ ఫ్లోర్‌లీడర్ సిద్ధం నాగేంద్రరెడ్డి పేర్కొన్నారు. నగరపాలక సంస్థలోని తెదేపా చాంబర్‌లో వారిద్దరూ మాట్లాడుతూ.. ప్రస్తుత పాలకవర్గం ఆరో బడ్జెట్‌ను వాస్తవ అంకెలతో రూపొందిస్తుందని అనుకున్నాం..... అందుకు భిన్నంగా అంచనాలు పెంచేశారు. నగర పాలక సంస్థకు రాని ఆదాయాన్ని కూడా వస్తుందని చూపించి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు విజయకుమార్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యూసీడీ ప్రాజెక్టు అధికారిగా విజయలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ యూసీడీ ప్రాజెక్టు అధికారిగా ఎం.విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. కమిషనర్ ధ్యానచంద్రను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. యూసీడీ ప్రాజెక్టు అధికారిగా సమర్థంగా బాధ్యతలు నిర్వహించాలని కమిషనర్ ఆమెకు సూచించారు.

వ్యర్థాల తొలగింపు

కరెన్సీనగర్: జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు కరెన్సీ నగర్ బస్టాపు వద్ద సైడు కాలువలో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తోందని 'వ్యర్థాల తిష్ఠ... ముందుకు పోని మురుగు' శీర్షికన ఈ నెల 8న ప్రచురితమైన కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. మలేరియా, శానిటరీ అధికారులు సమన్వయంతో పూడిక తీయించి మందులు చల్లించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పటమట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం అశోక్ నగర్‌లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలుకు మార్గదర్శకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే రామ్మోహన్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మేరీమాత ఉత్సవాల్లో నగర పాలక సంస్థ సేవలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుణదల మేరీ మాత ఉత్సవాలకు వచ్చే భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు జరిగే వేడుకల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 440 మంది కార్మికులను నియమించినట్లు చెప్పారు. 2 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన స్టీల్ ట్యాంకర్లు, 50 వేల తాగునీటి సీసాలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండు ప్రదేశాల్లో 20 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. నీటి ట్యాంకర్లతో రహదారులను తడుపుతూ కాలుష్యాన్ని నివారిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాగునీటి సీసాలను సిద్ధం చేస్తున్న అధికారులు

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డి-అడిక్షన్ సెంటర్ వైద్యురాలు స్వర్ణలక్ష్మి అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే 'లుమినా-2కె26' సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె సామాజిక మాధ్యమాలతో కలిగే నష్టాల గురించి వివరించారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. బహుమతులు మంగళవారం అందజేస్తారు. జంతు శాస్త్ర విభాగాధిపతి టి.సంధ్యశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.కె.చాంద్‌బాషా పర్యవేక్షించారు.

సదస్సు ప్రారంభిస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో, మిల్కియోర్ తదితరులు

పీజీఆర్ఎస్‌కు 26 ఫిర్యాదులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ... ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలకు భరోసా కలిగించాలని పేర్కొన్నారు. మొత్తం 26 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళికా విభాగానికి ఎనిమిది, ఇంజినీరింగ్‌కు 9, రెవెన్యూకు 4, ఆరోగ్యానికి 4, ఎస్టేట్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు డి.చంద్రశేఖర్, ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సంజయ్ రత్నకుమార్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

లక్ష మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలే లక్ష్యం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు చేయించాలనేది లయన్స్ క్లబ్ లక్ష్యమని జిల్లా గవర్నరు వి.వి.పి.ఎస్.ఆంజనేయులు అన్నారు. మూడో డివిజన్ గణేష్ కాలనీలో సోమవారం నగరంలోని వివిధ నేత్ర వైద్యశాలల వైద్యులను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 85 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేశామని, దాదాపు 8 వేల మందికి కళ్లజోళ్ల పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు చేయడానికి సహకరించిన నేత్ర వైద్యులకు అభినందనలు తెలిపారు. జిల్లా మాజీ గవర్నరు మిరియాల వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎన్.వి.వి.ఎస్.ప్రసాద్, దుర్గామల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఆంజనేయులు

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పంజాబ్ రాష్ట్రం లూథియానాలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన 2వ ఏషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2026లో రాష్ట్ర క్రీడాకారులు ఒక పసిడి, రెండు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ చూపిన ఏఎస్ వైశాలి, పీవీ చిన్మాస్, ఎం.రేవంత్ సోమవారం ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో ఛైర్మన్ రవినాయుడిని కలిశారు. క్రీడాకారులను ఆయన అభినందిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో మరింత రాణించాలని సూచించారు. సంఘం ఛైర్మన్ దారం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను సన్మానించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

గొయ్యి తవ్వారు... పనులు మరిచారు..

జాతీయ రహదారి పక్కన మహానాడు రోడ్డు కూడలి వద్ద గ్రీనరీలో వాటర్ ఫౌంటెయిన్ ఏర్పాటుకు గోతులు తవ్వారు. నెలలు గడుస్తున్నా.. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. తవ్విన మట్టిని పక్కన వేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కూడలి నుంచి సెంటినీ హాస్పిటల్ సర్వీస్ రోడ్డుకు వెళ్లాలంటే ముందు వచ్చే వాహనాలు కనిపించడం లేదు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

మురుగు పరుగు.. రాకపోకలకు ఇబ్బంది

స్థానిక 14వ డివిజన్ మర్రి చెట్టు వీధిలో మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది. స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూడిక తొలగించి మురుగు సజావుగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- పటమట, న్యూస్‌టుడే**

ఇష్టానుసారం ఆటోల నిలిపివేత

ఆర్టీసీ సిటీ టెర్మినల్ లోపలికి ప్రయాణికులను ఎక్కించుకోవడానికి వస్తున్న ఆటోలను ఇష్టానుసారం ఆపుతున్నారు. ప్రయాణికులు, బస్సులు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గతంలో దూరంగా నిలిపేవారు. ప్రస్తుతం పర్యవేక్షణ కొరవడి లోపలికి వచ్చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, బస్ డ్రైవర్లు కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

కొమ్మలు నరికేసి... మోడుగా మార్చేసి...

ఎనిమిదో డివిజన్ రఘురామవీధిలో చెట్ల కొమ్మలను నరికేస్తున్నారు. మోడుగా మార్చేస్తున్నారు. విద్యుత్తు తీగలు, వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నాయని చెప్పి తొలగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పచ్చని చెట్లతో కళకళలాడే వీధిని అలా చేయడంపై పర్యావరణ ప్రేమికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. **- మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

దెబ్బతిన్న రహదారి... వాహనదారుల ఇక్కట్లు

ఎనిమిదో డివిజన్ ఆదర్శ నగర్‌లోని గౌస్ వీధికి వెళ్లే రహదారి కొంత వరకు దెబ్బతింది. రాకపోకలకు అసౌకర్యంగా ఉంటోందని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. ఒక్కోసారి వాహనాలు అదుపు తప్పుతున్నాయని వాపోతున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించి రహదారికి వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. **- మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

185 మంది కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ప్రతినిధి సత్యరత్నం ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్ సోమవారం నిర్వహించారు. సి.ఐ.ఎస్. టెక్నాలజీస్ సంస్థలోని యు.ఎస్. ఐటీ రిక్రూటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగాయి. వివిధ కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 185 మందిని కొలువులకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తెలిపారు. కొలువులు సాధించిన విద్యార్థులకు సంస్థ మేనేజర్ బి.కార్తీక్, సుదర్శన్, అనిత నియామక పత్రాలు అందజేశారు.

నియామక పత్రాలు చూపిస్తున్న విద్యార్థినులు

సజావుగా ఏపీపీఎస్సీ పరీక్షలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా నగరంలోని బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ ఇలక్కియా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మరమ్మతులు లేక... పారిశుద్ధ్యం పడక

కృష్ణలంక, న్యూస్‌టుడే

కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు దెబ్బతింటున్నాయి. పరిరక్షణ చర్యలు కనిపించడం లేదు. అవి దీర్ఘకాలం మన్నితే ప్రజల అవసరాలకు ఉపయోగపడతాయి. నిర్వహణ లోపాలు తలెత్తితే ఎందుకూ పనికిరాకుండా పోయే పరిస్థితి నెలకొంటుంది. 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా కృష్ణలంక పరిధిలో నిర్మించిన పద్మావతి ఘాట్... పుష్కర కాలం పూర్తవకుండానే అధ్వాన స్థితికి చేరుకుంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపాలు తలెత్తి చెత్తాచెదారంతో నిండిపోతోంది. దీర్ఘకాల ప్రయోజనాన్ని ఆశించి చేపట్టిన నిర్మాణం దెబ్బతింటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సుమారు 1.9 కి.మీ. పొడవు

◆ సుమారు 1.9 కి.మీ. మేర నిర్మించిన ఘాట్‌లో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. టైల్స్‌తో సుందరంగా తీర్చిదిద్దితే... అవి పలుచోట్ల ధ్వంసమయ్యాయి. మరమ్మతులు లేవు.

◆ వీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది గతంలో నిత్యం శుభ్రం చేసే వారు. ప్రస్తుతం చేయడం లేదు. ఫలితంగా చెత్త పేరుకుపోయింది.

◆ 22వ డివిజన్ నుంచి వచ్చే మురుగును ఘాట్‌లోకి వదులుతున్నారు. దోమలు వృద్ధి చెందుతున్నాయి. జనావాసాలపై దండెత్తుతున్నాయి. కంటిమీద కునుకు ఉండడం లేదని సమీప ప్రజలు వాపోతున్నారు.

◆ బస్‌స్టేషన్‌కు ఘాట్ చేరువలో ఉంది. ఆకతాయిలు రాత్రి వేళ అక్కడికి చేరుకొని బహిరంగంగా మద్యం తాగుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

◆ కృష్ణలంక ప్రాంతవాసులు రోజూ నడిచేందుకు ఇక్కడికి వస్తారు. రోజూ పారిశుద్ధ్య పనులు చేపడితే నడకకు అనుకూలంగా ఉంటుందని, అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పలుచోట్ల ధ్వంసమైన టైల్స్

సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థినుల ప్రతిభ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: వివిధ పోటీల్లో సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తెలిపారు. సాయిదివ్య గుంటూరు సమీపంలోని విజ్ఞాన్ మహోత్సవ్ నిర్వహించిన చెస్ పోటీలో బంగారు పతకం సాధించిందని చెప్పారు. సుష్మ, అభ్యాస నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డులో ఇటీవల శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌లో ఫినిషింగ్ మెడల్స్ అందుకున్నారని వివరించారు. విద్యార్థినులను అభినందించి సత్కరించారు. పీడీ రాము, వైస్ ప్రిన్సిపల్స్ ప్రశాంతి, గోవిందు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

విద్యార్థినులతో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, పీడీ రాము

పరేడ్‌లో క్యాడెట్ల రాణింపు

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రమేశ్, డైరెక్టర్ బాబూరావు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): ఇటీవల దిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పీబీ సిద్ధార్థ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఐదుగురు పాల్గొన్నారని ప్రిన్సిపల్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. విద్యార్థులు ఉమామహేశ్, స్నేహాంజలి, ఎం.భవానీ, మహేంద్ర, లోహిత్‌ప్రసన్న వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఎన్‌సీసీ-4 ఆంధ్ర బాలికల ఏఎన్ఓ లెఫ్టినెంట్ రోహిణి కుసుమ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో బహుమతులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : జాతీయ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో మొగల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య సోమవారం తెలిపారు. ప్రైమరీ విభాగం నుంచి 11 మంది, సెకండరీ నుంచి 14 మంది గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులు సాధించారని వెల్లడించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతారామయ్య

మహిళ మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళ మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజీవ్‌గాంధీ పార్క్ ఎదురు... కృష్ణా నదిలో సోమవారం మృతదేహం తేలియాడుతోందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు మృతదేహాన్ని వెలికితీసి మహిళదిగా నిర్ధారించారు. ఆమె వివరాలు లభించలేదు. ఆమె వయసు సుమారు 50 ఏళ్లు. పచ్చని జాకెట్, పింక్ రంగుపై పూల డిజైన్ కలిగిన చీర ధరించి ఉంది. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

వెట్టిచాకిరి విముక్తి చట్టానికి 50 ఏళ్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి (బాండెడ్ లేబర్) విముక్తి చట్టం(1976) అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద జేసీ ఎస్.ఇలక్కియా ప్రచార పత్రాలు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి అవగాహనా ర్యాలీ ప్రారంభించారు. ఈ ప్రదర్శన బందరు రోడ్డులోని అంబేడ్కర్ స్మృతి వనం వరకు సాగింది. కార్మిక శాఖ ఉప కమిషనర్ జి.ధనలక్ష్మి, వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ బి.కీర్తి, పీడీ రామానుజయ్య, సమన్వయకర్త హృదయరాజు, ఎన్జీవో ఎఫ్ఆర్ఆర్ సమన్వయకర్త రామకృష్ణ, ఫోరం ఫర్ ఛైల్డ్ రైట్స్ సమన్వయకర్త అరవ రమేష్, డీబీఆర్సీ సమన్వయకర్త జమీ రమాదేవి, ఎస్సీ, ఎస్టీల ప్రతినిధి కోట కల్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'సరదాగా కాసేపు పాడుకుందాం'

విజయవాడ సాంస్కృతికం: ప్రిన్స్ డిజిటల్ మీడియా, వారి అనుబంధ సంస్థల సహకారంతో ప్రిన్స్ మెలోడీస్ సమర్పించిన 'సరదాగా కాసేపు పాడుకుందాం' కార్యక్రమం సంగీత ప్రియులను ఆకట్టుకుంది. సోమవారం గాంధీనగర్‌లోని ఆశిష్ స్టూడియోస్‌లో ప్రిన్స్ డిజిటల్ మీడియా స్థాపించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంస్థల అధినేత ప్రిన్స్ వంజా ఈ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడలోని పలు కళా సంస్థల గాయకులు పాల్గొని పాత, కొత్త సినిమా పాటలు ఆలపించారు. సీనియర్ గాయకులు, కళా సంస్థల అధినేతలైన పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, ప్రసూనా రామన్, కె.డేవిడ్‌రాజు, చంద్రశేఖర్ తదితరులను ప్రిన్స్ వంజా శాలువాతో సత్కరించారు. గాయకులు జయప్రభ, జోషి, మీనాకుమారి, అమూల్య, కల్పన సినీగేయాలను ఆలపించారు.

సన్మానం అందుకున్న గాయకులు, కళా సంస్థల నిర్వాహకులతో ప్రిన్స్ వంజా

'అవార' మహిళా స్విమ్మర్లకు పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: 'అవార' మహిళా స్విమ్మర్లు ఈ నెల 8న జరిగిన కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీల్లో పతకాలు కైవసం చేసుకున్నారని వ్యవస్థాపకుడు అజయ్ కాట్రగడ్డ తెలిపారు. ఆక్వాడెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీ... 71+ కేటగిరీలో సీతామహాలక్ష్మి అడుసుమిల్లి ప్రథమ, 61-70 కేటగిరీలో పద్మప్రియ నర్రా పసిడి, 51-60 కేటగిరీలో ఇందిరాణి గోపిశెట్టి ద్వితీయ, 41-50 కేటగిరీలో శకుంతలాదేవి దోనవల్లి ప్రథమ, సౌజన్య వెలినేని ద్వితీయ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు.

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

మహిళా కార్మికులను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆందోళన చేస్తున్న కార్మికులు

నందిగామ, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలక సంఘం పారిశుద్ధ్య మహిళా కార్మికులను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నందిగామలో ఆందోళన చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. మహిళా కార్మికులను ఫోన్లో మున్సిపల్ రెవెన్యూ అధికారి దూషించారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కటారపు గోపాల్ తెలిపారు. వారి వ్యక్తిగత గౌరవం దెబ్బతినేలా వ్యవహరించిన ఆర్ఐపై కేసు నమోదు చేసినా.. అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. వెంటనే ఆర్ఐను సస్పెండ్ చేయాలని, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దసవరపు సైదా, సలికేటి నరేష్, మాణిక్యం, రాజారావు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న సిస్టర్ విజయలక్ష్మి, కోచ్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ డీబీహెచ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కుంగ్ ఫూ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ నెల 8న హైదరాబాద్‌లో జాతీయస్థాయి ఓపెన్ ఆల్ స్టైల్స్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్-26 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర జూనియర్ కటాస్ విభాగంలో నందు ప్రథమంగా నిలిచి బంగారు పతకం, బాలికల జూనియర్ కటాస్ విభాగంలో హెలెన్‌రోజ్ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించారు. సోమవారం వీరిని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సిస్టర్ కవిత, కోచ్ డి.నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

విద్యార్థులతో నాగేశ్వరరావు, రాంబాబు తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ అంధత్వ, దృష్టిలోపనివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. తొమ్మిది, పది తరగతులు చదువుతున్న 125 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి వారిలో 23 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వారికి నందిగామ ఏరియా ప్రభుత్వాసుపత్రి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, పీఎంవోఏ శేషుకుమారి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. విటమిన్ 'ఏ' లోపం వల్ల దృష్టిలోపం వస్తుందని, విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. అడవిరావులపాడు సొసైటీ ఛైర్మన్ గర్మిడి సురేష్, నీటి సంఘం అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి శ్రీను, జనసేన నాయకుడు మధుసూదనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశలు రేకెత్తిస్తున్న మొక్కజొన్న..
మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తే మద్దతు ధర

మాగల్లు వద్ద లేత కండె దశలో పంట..

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

రబీ మొక్కజొన్న సాగు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ప్రస్తుతం పంట లేత కండె దశలో ఉంది. ఈ నెలాఖరుకు పంట నూర్పిడికి వస్తుంది. ఖరీఫ్‌లో సాగుచేసిన మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోయారు. మరలా రబీ సీజన్ పంట దిగుబడి చేతికొచ్చే సమయంలో ధర ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు తెరిస్తే మద్దతు ధర వస్తుందని కర్షకులు ఆశిస్తున్నారు.

6267 ఎకరాల్లో సాగు.. నియోజకవర్గంలో 6267 ఎకరాల్లో రబీ పంటగా మొక్కజొన్నను సాగుచేస్తున్నారు. నీటి తడులు అందడం, వాతావరణం అనుకూలంగా ఉండడంతో ప్రస్తుతం పంట ఆశాజనకంగా ఉంది. లేత కండెల దశలో ఉన్న పంట ఎకరానికి 30 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని రైతుల అంచనా. డివిజన్లో గత ఖరీఫ్‌లో 3840 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేసిన మొక్కజొన్న పంటలో తుపాను, అకాల వర్షాలతో దిగుబడి తగ్గింది. సరాసరి ఎకరానికి 15-20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటా రూ.2400 ఉండగా దళారులు రైతుల నుంచి క్వింటా రూ.1700కు కొనుగోలు చేశారు. ప్రస్తుతం క్వింటా రూ.1850 వరకూ కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల పెట్టుబడి ఖర్చులు చేతికందక రైతులు నష్టపోయారు.

☛ కంచికచర్ల, నందిగామ మండలాల్లో మొక్కజొన్న ఆధారంగా ఇథనాల్ తయారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈ కంపెనీలు రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసేలా జాయింట్ కలెక్టర్, ఏఎంసీ ఛైర్మన్లు చర్యలు తీసుకున్నారు. ఈ పరిశ్రమలు క్వింటా రూ.2100కు కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. మార్క్‌ఫెడ్ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయించాలని రైతులు కోరుతున్నారు.

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
నందిగామ	2155
కంచికచర్ల	1535
వీరులపాడు	1422
చందర్లపాడు	1155

ఎస్సీ సామాజిక భవనాన్ని నిర్మించాలి

ఆందోళన చేస్తున్న కొణకంచి గ్రామస్థులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని కొణకంచిలో ఎస్సీ కమ్యూనిటీ హాలుకు ప్రతిపాదించిన స్థలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడంపై స్థానికులు అభ్యంతరం తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ సామాజిక భవనాన్నే నిర్మించాలని సోమవారం ఆందోళన చేశారు. దీనికి విరుద్ధంగా విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి ప్రయత్నిస్తుండటం సరికాదన్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయని వాటిల్లో నిర్మించుకోవాలని తెలిపారు. దీనికి విరుద్ధంగా జరిగితే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని కొండపల్లి పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. ఇబ్రహీంపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలోని పది విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. అందులో భాగంగానే విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం స్టడీ అవర్స్‌లో అవసరమైన అల్పాహారాన్ని తాను అందిస్తానన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.3 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 1, 2వ వార్డుల్లో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.3 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. సోమవారం ఆయన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.3 కోట్లు కేటాయించినట్లు తెలియజేసి.. రానున్న 10 రోజుల్లో పూర్తిస్థాయిలో పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారావు, నాయకులు లక్ష్మణరావు, రామలక్ష్మి, మైనేని రాధాకృష్ణ తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

కొండపల్లి, న్యూస్‌టుడే : సామాజిక బాధ్యతతో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అడ్డుకోవాలని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ అన్నారు. మాదక ద్రవ్యాలతో ఏర్పడే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని కొండపల్లి ఏబీ ఎంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో ఆ వ్యక్తి ఒక్కరే నష్టపోవడం లేదన్నారు. ఇది సామాజిక రుగ్మతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశలోనే కొందరు వాటికి బానిసలుగా మారిపోవడంతో కుటుంబాలు పతనమవుతున్నాయని చెప్పారు.

న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

నందిగామలో నిరసన...

జగ్గయ్యపేటలో..

నందిగామ: దాడులు, హత్యాయత్నాలను నిరసిస్తూ నందిగామలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. సోమవారం స్థానిక కోర్టు భవనాల సముదాయం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. న్యాయవాదులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు, హత్యాయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వరదబోయిన విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, న్యాయవాదులు మాడుగుల స్టాలిన్‌బాబు, షేక్ ఆజాద్, చావలి సాంబశివరావు, వేల్పుల కిశోర్, కాంతారావు, బండి మల్లికార్జునరావు, జీవరత్నం పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాది స్వప్నకుమారి హత్య, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాది మహమ్మద్ అల్తామాస్‌పై దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ.. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని కోరారు.

ఏకీకృత సర్వీసు రూల్స్ సాధనకు పీఆర్టీయూ కృషి

కేకు కోస్తున్న నారాయణరావు, నవాబ్‌జాని తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసు రూల్స్ సాధనకు పీఆర్టీయూ కృషి చేస్తోందని ఆ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణరావు తెలిపారు. సోమవారం రాత్రి నందిగామ ప్రాంతీయ కార్యాలయంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. నారాయణరావు మాట్లాడుతూ.. తమ సంఘం ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా 010 పద్దు ద్వారా జీతాలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా, మహిళా ఉపాధ్యాయులకు అయిదు ప్రత్యేక సెలవులు(సీఎల్), కారుణ్య నియామకాలు, అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు తదితర సౌకర్యాల సాధనకు కృషి చేసిందన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు షేక్ నవాబ్‌జాని మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్-2026 ముసాయిదాలోని లోపాలను సరిచేసి అన్ని సంఘాలకు ఆమోదయోగ్యమైన పెన్షన్ రూల్స్‌ను రూపొందించాలని కోరారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మర్రి ప్రభాకరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్షుడు మార్కపూడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య పరీక్షలు

పరీక్షలు చేస్తున్న వైద్యురాలు వాణి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో రోగులకు ఉచిత ఆయుర్వేద వైద్య పరీక్షలు చేశారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొణకంచిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యురాలు కె.వాణి శిబిరం నిర్వహించారు. 67 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోండి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో హుండీల లెక్కింపు, సేవ చేయడానికి ఆసక్తి ఉన్న సేవాదళ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. సేవా దృక్పథం కలిగి.. ఆసక్తి ఉండి ఎటువంటి కేసులు లేని భక్తులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, విద్యార్హతలు, సేవాదళం గ్రూపు వివరాలు, ఫోన్ నంబర్‌తో సమర్పించాలని కోరారు. వీటన్నింటిని పరిశీలించిన అనంతరం అర్హత ఉన్న సభ్యులకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. వివరాలను ఆలయ తనిఖీ దారులు బద్దుల కృష్ణమోహన్, పి.లక్ష్మీనవీన్‌కుమార్‌కు అందజేయాలని కోరారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమంచిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, రామచంద్రునిపేట, గరికపాడు, బలుసుపాడు, అన్నవరం గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చిల్లకల్లు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పన్నులు అందక.. పనులు సాగక!

నందిగామ, న్యూస్‌టుడే:

నందిగామ పురపాలక సంఘానికి పన్నుల ఆదాయమే ప్రధాన వనరు. ఈ నిధుల నుంచే ఉద్యోగులకు జీతాలు చెల్లింపు, అభివృద్ధి పనులు చేపడుతుంటారు. ఈ నేపథ్యంలో ఇంటి, ఖాళీ స్థలాలు పన్నులు, నీటి కుళాయిల ఫీజుల బకాయిలు చాంతాడులా పేరుకుపోయాయి. ఏళ్ల తరబడి మొండి బకాయిలు చెల్లించట్లేదు. ప్రభుత్వ భవనాల అధికారులు పన్నులు జమ చేయట్లేదు. దీంతో పురపాలికలో రోజువారీ నిర్వహణ సైతం కష్టంగా ఉంది.

ఇదీ మున్సిపల్ పరిస్థితి..

నందిగామలో ఇళ్లు 13465 ఉన్నాయి. వీటి ద్వారా గతంలో బకాయిలతో కలిపి ఈ ఏడాది రూ.6.21 కోట్లు ఇంటి పన్నులు రావల్సింది. ఇప్పటి వరకు 2.98 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. అదే విధంగా గుర్తించిన ఖాళీ స్థలాలు 553 ఉన్నాయి. వీటి ద్వారా ఏడాదికి రూ.65 లక్షలు పన్నులు రావాలి. ఇప్పటి వరకు రూ.17 లక్షలు మాత్రమే చెల్లించారు. అదే విధంగా ప్రభుత్వ భవనాలు 34 ఉండగా ప్రస్తుత డిమాండ్ రూ.28 లక్షలు ఉంది. దీనిలో కేవలం రూ.మూడు లక్షలు మాత్రమే చెల్లించారు. ఇంకా రూ.25 లక్షలు పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో పాటు మున్సిపల్ పరిధిలో నీటి కుళాయిలు 6642 ఉన్నాయి. వీటి ద్వారా ఏడాదికి రూ. 2.55 కోట్లు పన్నులు రావాలి. ఇప్పటి వరకు రూ. 31 లక్షలు మాత్రమే వసూలయ్యాయి.

రోజువారీ ఖర్చులకు నిధుల్లేవు..

ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో రోజు వారీ ఖర్చులకు నిధుల్లేని దుస్థితి. పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతోపాటు ఇతర మౌలిక వసతులను మున్సిపల్ సాధారణ నిధులతోనే చేయాల్సి ఉంది. ఇతర పనులకు ప్రభుత్వం ఇచ్చే నిధులు కేవలం అభివృద్ధి పనులకే కేటాయించాల్సి ఉంది. ఇప్పటి వరకు వసూలైన పన్నులు ఉద్యోగులు జీతాలకే సరిపోని పరిస్థితి ఉంది. దీంతో మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

సహకరించాలి: లోవరాజు, మున్సిపల్ కమిషనర్

పన్నుల బకాయిల వల్ల కనీస మౌలిక వసతుల కల్పన పనులు కూడా చేపట్టలేకున్నాం. బకాయిలు ఉంటే రెండు శాతం వడ్డీ భారం పడుతుంది. రెండు విడతలుగా చెల్లించని వారిపై వడ్డీ పడుతుంది. వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలి. మార్చి 31లోపు చెల్లించాలి.

భూసేకరణతో తీవ్ర అన్యాయం

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: అవుటర్ రింగు రోడ్డు కోసం చేస్తున్న భూసేకరణతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మున్నలూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మున్నలూరులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న తహసీల్దారు నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. తమలో అత్యధికులు చిన్న, సన్నకారు రైతులే అని, తరాలుగా తమ జీవనాధారంగా ఉన్న భూములను కోల్పోతున్నామని వాపోయారు.

నివాసాల మధ్య మృత్యుతీగలు

తాటిగుమ్మి(వీరులపాడు), న్యూస్‌టుడే : తాటిగుమ్మి ఎస్సీ కాలనీలో సుమారు 25 ఇళ్ల మీదగా విద్యుత్తు తీగలు వెళ్తుండడం ప్రమాదానికి సంకేతంగా ఉంది. 400 మంది నివసించే చోట 11 కేవీ విద్యుత్తు లైను వెళ్తుండడం కాలనీవాసులను కలవరపెడుతుంది. ప్రమాదాలు జరగకముందే ఈ తీగలను మరో వైపు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

★ 1977 తుపాను తర్వాత వైరా, కట్టలేరు పక్కనే ఉన్న తాటిగుమ్మి గ్రామ ఎస్సీ కాలనీ వాసులు ముంపు ప్రాంతాన్ని వదిలి వచ్చినందుకు ప్రభుత్వం నాడు ఒక్కో కుటుంబానికి 4 సెంట్ల భూమి కేటాయించింది. అప్పటి నుంచి అక్కడే నివాసం ఉంటున్న ఇళ్ల మీదుగా ఎత్తు తక్కువలో 11 కేవీ విద్యుత్తు తీగలు వెళ్తుండడంతో, స్థలం ఉన్నప్పటికీ చిన్న ఇంటి నిర్మాణానికే పరిమితమయ్యారు. అదికూడా ఎత్తు తక్కువతో నిర్మించాల్సి వచ్చిందని బాధితులు తెలిపారు. కనీసం ఇంటి పైన రక్షణ గోడ(పిట్ట గోడ)ను నిర్మించుకోలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు తీగలను మార్చాలని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఎప్పటికప్పుడు విద్యుత్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెబుతున్నారేగాని కార్యరూపం దాల్చడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కె.అగ్రహారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన నివాసంలో ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందన్ మాట్లాడుతూ.. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థులను పెంచే విధంగా తయారు చేసిన కరపత్రాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వైరా ఏటిలో కోళ్ల వ్యర్థాల తొలగింపు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొణతమాత్మకూరు గ్రామం వద్ద వైరా ఏటిలో కొందరు కోళ్ల ఫారాల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యర్థాలు, చనిపోయిన కోడి పిల్లలను బస్తాల్లో మూటకట్టి పడేస్తున్నారు. దీంతో నీరు కలుషితం వల్ల పశువులు తాగేందుకు వీలుపడటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, మాగల్లు పశు వైద్యశాల వీఏఎస్ సాగరిక వైరా ఏటిలో పడేసిన కోళ్ల వ్యర్థాల బస్తాలను తొలగింపజేశారు. తెలంగాణ సరిహద్దు గ్రామం ఇల్లూరు వద్ద కోళ్ల ఫారం నిర్వహించే ఓ వ్యక్తి ఇలా వ్యర్థాలను వేశారని, వాటిని తీయించామని వీఏఎస్ తెలిపారు. వ్యర్థాలను వైరా ఏటిలో పడేయవద్దని ప్రజలను కోరారు.

హుండీల ఆదాయం లెక్కింపు రేపు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీల కానుకలను 11వ తేదీ బుధవారం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆలయంలో ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమౌతుందని చెప్పారు

నిత్యాన్నదానానికి విరాళం

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో నిత్యాన్నదానానికి గుంటూరుకు చెందిన భక్తులు విరాళం అందజేశారు. గుంటూరు పట్టణానికి చెందిన గంటా కృష్ణమూర్తి, ప్రభావతి దంపతులు తమ పిల్లలు ప్రశాంత్, రుద్రాణి పేర్ల మీద రూ.20 వేలు విరాళంగా అందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు, అర్చకులు దంపతులకు వేదఆశీర్వచనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : జూపూడిలోని ఎస్ఆర్‌కే గృహ సముదాయంలో అక్కడి నివాసులతో పాటు పరిసర వాసులకు సోమవారం నిమ్రా దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత సమస్యలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు సాహిత్య రెడ్డి వారికి వివరించారు. వైద్యులు రామానంద్, బాక్టరు బెనుష్షాలతో పాటు దంత వైద్య విద్యార్థులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఎస్‌కేఆర్ హోమ్స్ రెసిడెంట్స్ అసోసియేషన్‌కు చెందిన నాగభూషణం, జోగేశ్వరరావు, వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

ఎంఈవో-2 పద్మకు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

నందిగామ గ్రామీణం: ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని ఆ సంఘం మండల కార్యదర్శి ఆదూరి సుశీల కోరారు. సోమవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 ఎం.పద్మకు సీఐటీయూ మండల కార్యదర్శి కటారపు గోపాల్‌తో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులూ ఎంఈవో-2కు సమ్మె నోటీసు ఇచ్చారు. ప్రతీనెలా 5వ తేదీకల్లా వేతనాలు విడుదల చేయాలని కోరారు.

చందర్లపాడు: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు చందర్లపాడులో సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10 లక్షలు అందించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరికృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 12న దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కీసరలో సోమవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు.

లడ్డూ కల్తీ అవాస్తవం

జగ్గయ్యపేట గ్రామీణం: తిరుపతి లడ్డూ కల్తీ అయిందని చెబుతున్న మాటలు పూర్తిగా అవాస్తవం అని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. చిల్లకల్లులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా హయాంలో ఎక్కడా లేని విధంగా దేవాలయాల అభివృద్ధి జరిగిందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 దేవాలయాలకు టీటీడీ నుంచి రూ.10 లక్షల చొప్పున అందించారని తెలిపారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలో ఆదివారం నిర్వహించిన ఈనాడు ప్రతిభాపాటవ పోటీల్లో వ్యాసరచన విభాగంలో జగ్గయ్యపేట విజ్ఞాన్ పాఠశాల విద్యార్థిని ఎం.దీక్షిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాలలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపల్ అలెక్స్ జోసెఫ్ సోమవారం అభినందించారు.

కల్తీ నారు.. రైతులను కాపాడేదెవరు..?

పంట కాపు లేదని చెబుతున్న రైతు సాంబశివరావు

కంచికచర్ల, న్యూస్‌టుడే:

రైతులను ఏటా ప్రకృతి విపత్తులు ఆర్థికంగా కుంగదీస్తుంటే.. మూలిగే నక్కపై తాటి పండులా నకిలీ విత్తనాలు కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. నకిలీ విత్తనాలతో వేల రూపాయల పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరులా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ గత కొన్నేళ్లుగా మిర్చి రైతులను నకిలీ విత్తనాలు, నారు తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. 2023లో వీరులపాడు మండలం పెద్దాపురానికి చెందిన నాగవరపు చిన్న ఏడుకొండలు, ఎన్.స్వామి, ఎన్.శివయ్య, ఎన్.నాగరాజు, ఎన్.పెద్ద ఏడుకొండలు, ఉన్నం ఏడుకొండలు, ఎన్.జ్వాలా నరసింహారావు అనే రైతులు చందర్లపాడులోని ఓ ప్రైవేటు నర్సరీలో మిర్చి నారు కొనుగోలు చేసి నాటారు. 40 రోజులు దాటినా పంట ఎదుగుదల లేకపోవడం, పూత, కాయలు లేకపోవడంతో నకిలీ విత్తనాల నారును అంటగట్టారని గ్రహించి నర్సరీ యజమానులను సంప్రదించగా, నర్సరీ యాజమాన్యం నుంచి సరైన స్పందన రాలేదు. దీంతో మోసపోయామని, పెట్టుబడి రూపంలో ఎకరానికి సుమారు రూ.3 లక్షల వరకు ఖర్చు చేశామని తమను ఆదుకోవాలని కోరుతూ అప్పటి అధికారులకు, కలెక్టరుకు ఫిర్యాదు చేసినా వారికి ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు.

రూ.2 లక్షలకు పైగా నష్టం..

తాజాగా వత్సవాయి మండలం శింగవరానికి చెందిన కౌలు రైతు మేళం సాంబశివరావు స్థానికంగా ఓ నర్సరీలో మిర్చి నారు కొనుగోలు చేసి రెండెకరాల్లో నాటారు. నర్సరీ యజమానులు అధిక దిగుబడి వస్తుందని చెప్పారని.. తీరా పంట సరైన ఎదుగుదల లేకపోవడం, పూత, పిందె లేకపోవడంతో మోసపోయామని గ్రహించి నర్సరీ యజమానిని సంప్రదించినప్పటికీ సరైన స్పందన రాలేదని వాపోయాడు. పంటను పరిశీలించిన అధికారులు, శాస్త్రవేత్తలు విత్తనాల లోపమే కారణమని తేల్చినప్పటికీ తనకు న్యాయం జరగలేదని.. ఎకరానికి రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టానని ఆవేదన వ్యక్తం చేశాడు.

మొక్కుబడిగా పర్యవేక్షణ..

ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు స్పందించడం లేదని.. అధికారుల మొక్కుబడి పర్యవేక్షణ కారణంగానే నర్సరీ యజమానులు ఇష్టారాజ్యంగా నకిలీ విత్తనాలు, నారు రైతులకు విక్రయిస్తూ నట్టేట ముంచుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి నకిలీ విత్తనాల నుంచి రైతులను కాపాడాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

నా క్లయింటున్నూ, NTR జిల్లా నందిగామ పట్టణ గ్రామ కాపురస్తుడున్నూ అయిన లేటు ఆకుల పర్వతాలు కుమారుడు శ్రీనివాసరావు గారి సంజాయిషీ పొంది యావన్మంది ప్రజలకు తెలియచేయునది ఏమనగా..

నా క్లయింటున్నూ, వారి అన్నగారైన ఆకుల దుర్గాప్రసాద్ గారున్నూ విజయవాడ నగరం అజిత్‌సింగ్‌నగర్‌లో R.S.No 17 పార్టులో ఇండ్ల స్థలమును కొనుగోలు చేసి జాయింటు క్రయ దస్తావేజును పొందియున్నారు. సదరు దస్తావేజు రిజిస్టరు సమయమున విక్రయదారు అయిన కొమ్ము రామారావు గారు తన పేరున రిజిస్టరు కాబడిన నెం. 2510/ 1989రు గల క్రయ దస్తావేజు ఒరిజినల్ కాపీని నా క్లయింటుకు ఇచ్చియున్నారు. అయితే సదరు దస్తావేజును జిరాక్స్ కాపీ కొరకు నందిగామ మెయిన్ బజారుకు వచ్చుచుండగా ది.30-1-2026వ తేదీన సదరు దస్తావేజు పోయినది. నా క్లయింటుకు సదరు దస్తావేజులు కనబడియుండలేదు. కనుక నా క్లయింటు, వారి అన్న దుర్గాప్రసాద్ పేర్ల జాయింటుగా రిజిస్టరు కాబడిన నెం. 2510/ 1989రు గల క్రయ దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియపర్చగలరు. తెలియపర్చవలసిన సెల్ నెంబరు: 85007 28053.

నందిగామ
ది. 8-2-26

కె.వి. సుబ్బారావు
న్యాయవాది, నందిగామ,
NTR జిల్లా. సెల్: 94400 14934.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

బైక్‌ను ఢీకొన్న ఆటో
నలుగురికి గాయాలు

నందిగామ, న్యూస్‌టుడే: మాగల్లు వద్ద సోమవారం బైక్‌ను ఆటో ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. నందిగామ నుంచి మధిర వెళ్తున్న ఆటో మాగల్లు మసీదు సమీపంలోని టర్నింగ్ వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తి కాలు విరగడంతో విజయవాడకు తరలించారు. మరో ముగ్గురికి గాయాలు కాగా నందిగామ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

యూసీడీ ప్రాజెక్టు అధికారిగా విజయలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ యూసీడీ ప్రాజెక్టు అధికారిగా ఎం.విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. కమిషనర్ ధ్యానచంద్రను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. యూసీడీ ప్రాజెక్టు అధికారిగా సమర్థంగా బాధ్యతలు నిర్వహించాలని కమిషనర్ ఆమెకు సూచించారు.

ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రం పరిశీలన

విజయవాడ సిటీ: ఏపీపీఎస్సీ నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా నగరంలోని బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సందర్శించారు.

ఈనాడు మీతోడు — ట్రాఫిక్ సమస్యలా? తెలియజేయండి — డయల్ యువర్ ఏసీపీ నేడు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలోని వన్‌టౌన్, టూటౌన్, భవానీపురం పోలీసుస్టేషన్ల పరిధిలో ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలపై సూచనలు, సలహాలను ఈనెల 10న నిర్వహించనున్న ఫోన్‌ఇన్ కార్యక్రమంలో వన్‌ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు వివరించనున్నారు. 'ఈనాడు మీతోడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ట్రాఫిక్ సమస్యలు ఎక్కడ తలెత్తుతున్నాయి.. ట్రాఫిక్ ఇంజినీరింగ్, ఆక్రమణలు, నిబంధనల ఉల్లంఘన, వాటికి సంబంధించిన కారణాలు, పరిష్కరించేందుకు ఉన్న అవకాశాలను నేరుగా వన్ ట్రాఫిక్ ఏసీపీతో ఫోనులో సంప్రదించవచ్చు.

94406 27062 | తేదీ: మంగళవారం (10-2-2026) | సమయం: ఉదయం 11 గంటల నుంచి 12 వరకు

ప్రగతి సూచికలో పశ్చిమకు ప్రథమ స్థానం

భవానీపురం, న్యూస్‌టుడే: కీలక ప్రగతి సూచికలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విజయవాడ పశ్చిమానికి మొదటి స్థానం లభించింది. శాసనసభ్యుడు సుజనాచౌదరి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపడుతున్న పలు కార్యక్రమాలు మొదటి స్థానం సాధించటానికి కారణమయ్యాయి. శాసనసభ్యుల పనితీరును తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్నాళ్లుగా సర్వేలు చేయిస్తున్నారు. అందులో 93 మార్కులతో సుజనా చౌదరి మొదటి స్థానంలో నిలిచారు. ఫైల్స్ క్లియరెన్స్, ఎమ్మెల్యే పనితీరు, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.

మొబైల్ వాహనం ద్వారా వైద్య పరీక్షలు

ప్రతి డివిజన్‌కు సుజనామిత్ర నియామకం..

పశ్చిమ నియోజకవర్గంలో 22 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్‌కు ఒక సుజనామిత్రను నియమించారు. వారికి చరవాణి, ఎలక్ట్రికల్ వాహనాన్ని అందించారు. సుజనా మిత్రలు ప్రతి రోజు వారి డివిజన్‌లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవటం, వాటిని కార్యాలయ కార్యదర్శి శ్రీధర్, శాసనసభ్యుడు సుజనాచౌదరికి తెలియజేస్తుంటారు. ఆ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించటం కొన్నాళ్లుగా జరుగుతోంది. అనారోగ్యంతో బాధపడే వారికి చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ పత్రాల ద్వారా సాయం అందేలా చర్యలు చేపడుతున్నారు. ఎవరైనా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని బిల్లులను సమర్పిస్తే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా ప్రభుత్వం నుంచి సాయం అందించేలా కృషి చేస్తున్నారు.

మెరుగైన వైద్య సేవలు

నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా వైద్య శిబిరాలను గత కొన్నాళ్లుగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సుజనా ఫౌండేషన్ ద్వారా మొబైల్ వాహనం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి రోగులను పరీక్షిస్తున్నారు. అందుకోసం రెండు వాహనాలను సిద్ధం చేశారు. ప్రతి రోజు ఒక్కో డివిజన్‌కు వాహనం వెళ్తుంది. వాహనంలో నిపుణులైన వైద్యులు పరీక్షించనున్నారు. వీటితో పాటు ఈసీజీ, రక్త పరీక్షలు, తదితర సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వాహనం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల విశేష స్పందన లభిస్తోంది. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా కూడా సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ముఖ్యంగా పారదర్శకంగా సేవలు అందించటం కూడా మొదటి ర్యాంకు సాధించేందుకు దోహదపడింది.

కూటమి నాయకుల సంబరాలు

భవానీపురంలో కేకు కోస్తున్న నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పెర్ఫార్మెన్స్ సర్వేలో పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి మొదటి స్థానంలో నిలవటంతో కూటమి నాయకులు సోమవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. భవానీపురం శివాలయం సెంటర్ వద్ద బాణసంచా కాల్చి కేకు కోసి పంచారు. మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు రామయ్య, వెంకటసుబ్బయ్య, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి రూ.5,00,116 విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గొల్లపూడి వాసి వెనిగళ్ల కృష్ణకుమారి రూ. 5,00,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత కృష్ణకుమారికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, విరాళం రసీదు అందుకుంటున్న రవికిరణ్ దంపతులు

అభివృద్ధి పనులకు రూ.1,01,116..

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అభివృద్ధి పనులకు బాపట్ల జిల్లా చిన్న గంజాం మండలం సంతరావూరు గ్రామానికి చెందిన కొప్పుల రవికిరణ్ రూ. 1,01,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు పద్మావతి ఠాకూర్, సరోజినీదేవి, సరిత వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

రూ.19.88 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొండ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రూ. 19.88 లక్షల నిధులు కేటాయించినట్లు సీపీఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండప్రాంతంలో కాలువలు, మెట్లు, ల్యాండింగ్‌ల మరమ్మతులకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఆయా సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా స్పందించి నిధులు కేటాయించారన్నారు. గుత్తేదారుడికి వర్క్ ఆర్డర్ ఇవ్వాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారని వివరించారు. ఈ క్రమంలో నాణ్యతతో, సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను కోరినట్లు సత్యబాబు వివరించారు. సచివాలయం ఇంజినీరింగ్ విభాగం కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

భూమి పూజలో సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు తదితరులు

'బడ్జెట్... అంకెల గారడీ'

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ బడ్జెట్ అంకెల గారడీలా ఉందని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, మాజీ ఫ్లోర్‌లీడర్ సిద్ధం నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరపాలక సంస్థలోని తెదేపా ఛాంబర్‌లో వారిద్దరూ మాట్లాడుతూ.. ప్రస్తుత పాలకవర్గం ఆఖరి బడ్జెట్‌నైనా వాస్తవ అంకెలతో రూపొందిస్తుందని అనుకుంటే.... అందుకు భిన్నంగా అంచనాలు పెంచేసిందని అన్నారు. నగర పాలక సంస్థకు రాని ఆదాయాన్ని కూడా వస్తుందని చూపించి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు విజయ్‌కుమార్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? చిట్టినగర్ విమలా బేకరీ పక్క వీధిలోని స్కూల్ కాలువలో పూడిక పేరుకుపోయింది. - శ్రీకృష్ణ, స్థానికుడు ✔ పూడిక తీయిస్తాం. - వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి

? చిట్టినగర్ ఇమ్మనుయేల్ స్కూల్ పంపుహౌస్ బూస్టర్ వద్ద కుక్కల బెడద అధికంగా ఉంది. - విక్మిన్, స్థానికుడు ✔ వాటిని పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి

స్పందన: సామారంగం చౌక్ శివాలయం వీధిలో కాలువ పూడిక తీయలేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ● పాత రాజరాజేశ్వరీ పేట జనప్రియ అపార్ట్‌మెంట్ రోడ్డులో పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎప్పుడు మెడకు చుట్టుకుంటాయో!

న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

పాతబస్తీ వ్యాప్తంగా అనేక కూడళ్లలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్నాయి. వాటి పక్కనే విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయం లేకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు, రాకపోకలు సాగించే వాహనచోదకులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. పాతబస్తీకి చెందిన రమేష్‌బాబు సామారంగం చౌక్‌లో వస్తువులు కొనేందుకు దుకాణాల వద్దకు వెళ్తుండగా, కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగ తగిలి షాక్ కొట్టింది. ఆయన కాసేపు సొమ్మసిల్లిపోయారు. సుమారు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన తీగలు కావడంతో ఎంత గట్టిగా లాగి బిగించినా వాటి సామర్థ్యం తగ్గి వేలాడుతున్నాయి. పాతబస్తీ వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా దారిన వెళ్లేవారికి తగిలేలా ఉన్నాయి. రక్షణ కంచెలు లేకపోవడంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తోందనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పాతబస్తీ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న తీగలస్థానే కొత్తవి ఏర్పాటుచేయడం, విద్యుత్తు నియంత్రికల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటువంటి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

✧ మొత్తం సమస్యాత్మక కూడళ్లు: 28 కూడళ్లు
✧ తీవ్ర సమస్య ఉన్నవి: సామారంగం చౌక్, కొత్తపేట, కేఆర్ మార్కెట్

పీజీఆర్ఎస్‌కు 26 ఫిర్యాదులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ... ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలకు భరోసా కలిగించాలని పేర్కొన్నారు. మొత్తం 26 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళికా విభాగానికి ఎనిమిది, ఇంజినీరింగ్‌కు 9, రెవెన్యూకు 4, ఆరోగ్యానికి 4, ఎస్టేట్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు డి.చంద్రశేఖర్, ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సంజయ్ రత్నకుమార్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

మేరీమాత ఉత్సవాల్లో నగరపాలక సంస్థ సేవలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుణదల మేరీ మాత ఉత్సవాలకు వచ్చే భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు జరిగే వేడుకల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 440 మంది కార్మికులను నియమించినట్లు చెప్పారు. 2 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన స్టీల్ ట్యాంకర్లు, 50 వేల తాగునీటి సీసాలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండు ప్రదేశాల్లో 20 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. నీటి ట్యాంకర్లతో రహదారులను తడుపుతూ కాలుష్యాన్ని నివారిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాగునీటి సీసాలను సిద్ధం చేస్తున్న అధికారులు

ధ్వంసమైన మెట్లు.. ఎక్కిదిగాలంటే ఇక్కట్లు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొండ ప్రాంతం 46వ డివిజన్‌లో మెట్లు, ల్యాండింగ్, కాలువలు బాగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల ర్యాంపులు నిర్మించగా, మరికొన్ని చోట్ల వదిలేశారు. ఆయా ప్రాంతాల్లో మెట్లు పగిలిపోయి, పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. మరి కొన్ని చోట్ల పగుళ్లు వచ్చి వాటిల్లోకి విషపురుగులు చేరి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'న్యూస్‌టుడే'తో ఆవేదన వ్యక్తం చేశారు.

డివిజన్:	46
జనాభా:	సుమారు 20 వేలు
పాడైన మెట్లు:	6 ప్రాంతాలు
ఇబ్బంది:	2 వేల మందికి
ఏం చేయాలి:	మరమ్మతులు చేపట్టాలి

ఎక్కి దిగేందుకు ఇబ్బంది: షేక్ మీరావలి

కొండప్రాంతంలో ఏర్పాటు చేసిన మెట్లు పాడయ్యాయి. ఏడేళ్లుగా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. మెట్ల మీద అడుగు తీసి అడుగేయాలంటే ఇబ్బందిగా ఉంటోంది. రాత్రి వేళ వృద్ధులు, పిల్లలకు అవస్థలు తప్పడం లేదు. పాడైన మెట్లకు మరమ్మతులు చేయాలి.

మరమ్మతులు చేయండి: రాజా

ఎస్‌డీఏ చర్చి వీధి, కరుణామయి వీధి, లంబాడీపేట అడ్డరోడ్డు పైభాగం లోని అన్ని వీధుల్లో మెట్లు దెబ్బతిని ఎక్కి దిగేందుకు ఇబ్బందిగా ఉంది. మెట్లకు మరమ్మతులు చేసి, ర్యాంపులు నిర్మిస్తే మేలు.

బస్తీ కుక్కలు.. ప్రజలు బెంబేలు

న్యూస్‌టుడే, విజయవాడ వన్ టౌన్

పాతబస్తీలో కుక్కలు స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రుళ్లు ఇంటికి వస్తున్న వారిని, ద్విచక్రవాహనంపై రాకపోకలు సాగించే వారిని గాయపరుస్తున్నాయి. ఇటీవల బ్రాహ్మణ వీధి, మల్లికార్జునపేట ప్రాంతాల్లో అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఇంటికి వస్తున్న ఇద్దరిపై కుక్కల గుంపు దాడిచేసి గాయపరిచాయి. మరుసటి రోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుక్కకాటు ఇంజెక్షన్ వేయించుకున్నారు.

వించిపేటలో రాత్రి వేళ కుక్కల గుంపు

పట్టుకుని మరలా అక్కడే వదిలేస్తూ..

ఇటీవల కాలంలో కుక్కల బెడదపై నగరవాసులు పెదవి విరుస్తుండటంతో నగరపాలక సంస్థ వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టుకుని వాటికి కు.ని. చికిత్సలు నిర్వహించి మరలా వాటిని పట్టిన చోటే విడిచిపెడుతున్నారు. దీంతో వాటి బెడద అధికమైంది. చికిత్స అనంతరం మరో చోటకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

వీటి బెడద ఎక్కడ ఎక్కువంటే..

జమ్మిదొడ్డి వారి వీధి, బ్రాహ్మణవీధి, సామారంగం చౌక్, నెహ్రూబొమ్మ కూడలి, వించిపేట, పంజా సెంటర్, పాత రాజరాజేశ్వరీపేట

పరిష్కారం చూపరూ..

కుక్కల బెడద నివారణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలను పట్టిన తరువాత దూర ప్రాంతానికి తరలించాలని, వాటి సంఖ్యను తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి వీధిలో వీటి బారినపడుతున్న వారెందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలే లక్ష్యం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు చేయించాలనేది లయన్స్ క్లబ్ లక్ష్యమని జిల్లా గవర్నరు వి.వి.పి.ఎస్.ఆంజనేయులు అన్నారు. మూడో డివిజన్ గణేష్ కాలనీలో సోమవారం నగరంలోని వివిధ నేత్ర వైద్యశాలల వైద్యులను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 85 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేశామని, దాదాపు 8 వేల మందికి కళ్లజోళ్ల పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు చేయడానికి సహకరించిన నేత్ర వైద్యులకు అభినందనలు తెలిపారు.

మహిళ మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళ మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజీవ్ గాంధీ పార్క్ ఎదురు... కృష్ణా నదిలో సోమవారం మృతదేహం తేలియాడుతోందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు మృతదేహాన్ని వెలికితీసి మహిళదిగా నిర్ధారించారు. ఆమె వివరాలు లభించలేదు. ఆమె వయసు సుమారు 50 ఏళ్లు. పచ్చని జాకెట్, పింక్ రంగుపై పూల డిజైన్ కలిగిన చీర ధరించి ఉంది. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారునికి అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: లూథియానాలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు జరిగిన 2వ ఏషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో కస్తూరిబాయిపేటకు చెందిన ఎం.రేవంత్ కాంస్య పతకం కైవసం చేసుకొని సోమవారం నగరానికి విచ్చేశాడు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో కుటుంబ సభ్యులు, బంధువులు, క్రీడాకారులు స్వాగతం పలికారు. అండర్-18 బాలుర విభాగంలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రేవంత్.. డబుల్స్ కేటగిరీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌తో జత కట్టి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. సోమవారం రాత్రి రేవంత్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పలువురు పాల్గొని రేవంత్‌ను అభినందించారు. రేవంత్ కేకు కోసి కుటుంబ సభ్యులు, క్రీడాకారులు, బంధువులు, శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు.

రేవంత్‌ను అభినందిస్తున్న బంధువులు

ట్రాఫిక్ సమస్యలకు చెక్..

కేదారేశ్వరపేటలో వాహన చోదకులకు తప్పిన ఇబ్బందులు

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు మూడో ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టారు. 34వ డివిజన్ పరిధిలోని కేదారేశ్వరపేట పండ్ల, మార్కెట్, రైతు బజార్ వద్ద వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఉదయం నుంచి దుకాణాల వద్ద ఎగుమతులు, దిగుమతులతో నిత్యం రద్దీగా ఉండేది. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగేవి. గతంలో ఇక్కడ జరిగిన ప్రమాదం కారణంగా ఓ విద్యార్థి మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. వన్‌టౌన్ ఎర్రకట్ట మీదుగా కేదారేశ్వరపేట, సత్యనారాయణపురం, గాంధీనగర్, అయోధ్యనగర్‌కు నిత్యం పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధాన రహదారి కావడంతో ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడేవి. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిన మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిషోర్‌బాబు చేసిన సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి. నెల రోజులు శ్రమించి రైతుబజార్, పండ్ల మార్కెట్‌కు వచ్చే వాహన చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చి వాహనాలను క్రమపద్ధతిలో పెట్టేలా చర్యలు తీసుకున్నారు. దీనికి వ్యాపారులు, ప్రజలు కూడా సహకరించారు. ఇక్కడ ట్రాఫిక్ సిబ్బందిని శాశ్వతంగా ఏర్పాటు చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించేవారు. తాజాగా పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసుల చర్యలపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో రైతుబజార్ వద్ద వాహనాలు

ప్రస్తుతం క్రమపద్ధతిలో..

వెట్టిచాకిరి విముక్తి చట్టానికి 50 ఏళ్లు

ప్రదర్శనలో జేసీ ఇలక్కియా తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి (బాండెడ్ లేబర్) విముక్తి చట్టం(1976) అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద జేసీ ఎస్.ఇలక్కియా ప్రచార పత్రాలు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి అవగాహనా ర్యాలీ ప్రారంభించారు. ఈ ప్రదర్శన బందరు రోడ్డులోని అంబేడ్కర్ స్మృతి వనం వరకు సాగింది. కార్మిక శాఖ ఉప కమిషనర్ జి.ధనలక్ష్మి, వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ బి.కీర్తి, పీడీ రామానుజయ్య, సమన్వయకర్త హృదయరాజు, ఎన్జీవో ఎఫ్ఆర్సీఆర్ సమన్వయకర్త రామకృష్ణ, ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ సమన్వయకర్త అరవ రమేష్, డీబీఆర్సీ సమన్వయకర్త జమీ రమాదేవి, ఎస్సీ, ఎస్టీల ప్రతినిధి కోట కల్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత వైద్యుడిపై దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: కేదారేశ్వరపేటకు చెందిన విశ్రాంత వైద్యుడు సీహెచ్ హనుమంతరావుపై ఒక వ్యక్తి దాడి చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. హనుమంతరావు 2007-12 మధ్యకాలంలో రాజమండ్రిలోని ఒక వైద్య కళాశాల సూపరింటెండెంట్‌గా పనిచేశారు. ఆ సమయంలో అక్కడ ఒక పీజీ విద్యార్థినికి, మరో ప్రొఫెసర్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ పీజీ విద్యార్థినికి హనుమంతరావు సూచించారు. కొద్ది రోజులకు ఆయన అక్కడ నుంచి విజయవాడకు బదిలీ అయ్యారు. ఆ తరువాత పీజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. నాటి సంఘటనపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు కేసు కోర్టులో విచారణ జరుగుతోంది. రాజమండ్రిలో పనిచేసే సమయంలో ఏం జరిగిందో చెప్పాలంటూ పీజీ విద్యార్థిని తండ్రి భవానీ శంకర్(రాజమండ్రి) అడుగుతున్నారు. ఆదివారం ఆయన విజయవాడకు వచ్చి హనుమంతరావుతో మాట్లాడారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో భవానీశంకర్ తనపై దాడి చేసినట్లు హనుమంతరావు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తడి.. పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి

నగరపాలక సంస్థ: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య విభాగం అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్డు, పుల్లేటి కట్ట కాలువ తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి, హానికారక వ్యర్థాలను విడివిడిగా సేకరించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా.. అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ధర్నా చౌక్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సూచనలు చేశారు.

అలరించిన 'సరదాగా కాసేపు పాడుకుందాం'

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రిన్స్ డిజిటల్ మీడియా, వారి అనుబంధ సంస్థల సహకారంతో ప్రిన్స్ మెలోడీస్ సమర్పించిన 'సరదాగా కాసేపు పాడుకుందాం' కార్యక్రమం సంగీత ప్రియులను ఆకట్టుకుంది. సోమవారం గాంధీనగర్‌లోని ఆశిష్ స్టూడియోస్‌లో ప్రిన్స్ డిజిటల్ మీడియా స్థాపించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంస్థల అధినేత ప్రిన్స్ వంజా ఈ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడలోని పలు కళా సంస్థల గాయకులు పాల్గొని పాత, కొత్త సినిమా పాటలు ఆలపించారు. సీనియర్ గాయకులు, కళా సంస్థల అధినేతలైన పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, ప్రసూనా రామన్, కె.డేవిడ్ రాజు, చంద్రశేఖర్ తదితరులను ప్రిన్స్ వంజా శాలువాతో సత్కరించారు. అనంతరం గాయకులు జయప్రభ, జోషి, మీనాకుమారి, అమూల్య, కల్పన తదితరులు సినీ గేయాలను రమ్యంగా ఆలపించారు.

సన్మానం అందుకున్న గాయకులు, కళా సంస్థల నిర్వాహకులతో ప్రిన్స్ వంజా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

అల్పాహారం అందిస్తున్న డీఈవో చంద్రకళ

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులకు తమవంతు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ సూచించారు. సోమవారం స్థానిక ఏకే టీపీఎం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చుని పేర్కొన్నారు. రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఉమర్‌అలీ, మస్తాన్‌రావు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజా సేవే తన లక్ష్యమని, పదవి అలంకారం కాదు.. బాధ్యతగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తన కార్యాలయంలో 23, 59వ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు రాజాన బంగారు నాయుడు, ప్రధాన కార్యదర్శి బుదాల సురేష్ పాల్గొన్నారు.

19న ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈ నెల 19న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఛత్రపతి శివాజీ స్మారక సమితి కార్యదర్శి నాగలింగం శివాజీ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానించి శివాజీ ప్రతిమ అందజేశారు. నాగలింగం మాట్లాడుతూ సత్యనారాయణపురంలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరిస్తారని తెలిపారు. స్మారక సమితి గౌరవ అధ్యక్షుడు యాబలూరి లోకనాథ శర్మ, కర్రీ నాగలక్ష్మి, బాచిమంచి రవికుమార్, బొమ్మదేవర రత్నకుమారి, బొగరపు సత్యనారాయణ, వీరభద్రం, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 26 ఫిర్యాదులు

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ... ఫిర్యాదులను శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలకు భరోసా కలిగించాలని పేర్కొన్నారు. మొత్తం 26 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి ఎనిమిది, ఇంజినీరింగ్‌కు 9, రెవెన్యూకు 4, ఆరోగ్యానికి 4, ఎస్టేట్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు డి.చంద్రశేఖర్, ఎ.రవీంద్రరావు, కె.అర్జునరావు, సంజయ్ రత్నకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల దృష్టికి ఉద్యోగుల సమస్యలు

ఎమ్మెల్సీ రుహుల్లాకు వినతిపత్రం అందజేస్తున్న సంఘ నేతలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రంలోని 58 మంది ఎమ్మెల్సీలు, 175 మంది ఎమ్మెల్యేలకు ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చేపట్టింది. ఈ క్రమంలో నగరంలోని కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్సీ రుహుల్లాకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు జి.కిశోర్‌కుమార్, ఇబ్రహీం, పీవీ రామారావు, హాష్మిన్ తదితరులు వినతి పత్రం అందజేశారు. వీరు మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్ విధానాలపై పునః సమీక్షించి అధికారంలోకి వచ్చిన ఏడాది లోగా ఆమోద యోగ్యమైన పరిష్కారం చూపుతామన్న ఎన్నికల హామీని బడ్జెట్ సమావేశం లోపే ప్రభుత్వం తన విధాన నిర్ణయాన్ని ప్రకటించాలని కోరినట్టు వివరించారు.

యూసీడీ ప్రాజెక్టు అధికారిగా విజయలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ యూసీడీ ప్రాజెక్టు అధికారిగా ఎం.విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. కమిషనర్ ధ్యానచంద్రను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. యూసీడీ ప్రాజెక్టు అధికారిగా సమర్థంగా బాధ్యతలు నిర్వహించాలని కమిషనర్ ఆమెకు సూచించారు.

ఉండి ఏం ప్రయోజనం?

నత్తనడకన డ్రైనేజీ కనెక్షన్లు ☛ దృష్టి సారించని అధికారులు

మధురానగర్, న్యూస్‌టుడే

దేవీనగర్ 8వ రోడ్డు వద్ద డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణం పూర్తయినా ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి రాలేదు. 30వ డివిజన్‌లోని గద్దె వెంకట్రామయ్యనగర్, దావుబుచ్చయ్య కాలనీ, వినాయక్‌నగర్ ప్రజలకు భూగర్భ డ్రైనేజీ సౌకర్యం కల్పించారు. దీనికి సంబంధించిన పైపు లైను నిర్మాణం పూర్తిచేసి మ్యాన్‌హోల్స్ నిర్మాణం చేపట్టారు. వీటిన్నింటిని అనుసంధానం చేసి దేవీనగర్ 8వ రోడ్డు వద్ద నిర్మించిన పంపింగ్ స్టేషన్‌కు పైపులైన్లు కలిపారు. మురుగును పంపింగ్ చేసేందుకు నాలుగు మోటార్లు బిగించాల్సి ఉంది. ఇప్పటికి మూడు మోటార్లు బిగించి వినియోగంలోకి తెచ్చారు. ఇంకో మోటారును బిగించాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయితే పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుంది. పంపింగ్ స్టేషన్ పూర్తయినా డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వడంలో జాప్యం నెలకొంది.

- మొత్తం కాలనీలు: 3
- డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వాల్సిన నివాసాల సంఖ్య: 1,115
- ఇప్పటి వరకు ఇచ్చినవి : 90

నిర్మాణ సంస్థ తప్పిదాలతో తప్పని ఇబ్బందులు

భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లు, మ్యాన్‌హోల్స్‌ను నిర్మించిన నిర్మాణ సంస్థ చేసిన తప్పిదాలు శాపంగా మారాయి. పంపింగ్ స్టేషన్ పూర్తిగా అందుబాటులోకి రాకముందే పైపు లైన్ల నుంచి మురుగునీరు రాకుండా ఉండేందుకు పలుచోట్ల మూసివేశారు. నిర్మాణం పూర్తయిన తరువాత వాటిని తొలగించాల్సిన నిర్మాణ సంస్థ పట్టించుకోలేదు. ఫలితంగా డ్రైనేజీ కనెక్షన్లు ఇచ్చే టప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూసివేసిన పైపులైన్లను సరి చేసుకుంటూ ఒక్కో ఇంటికి కనెక్షన్లు ఇచ్చుకుంటూ వస్తున్నారు.

దేవీనగర్ 8వ లైనులోని డ్రైనేజీ పంపింగ్ స్టేషన్

త్వరగా పూర్తి చేస్తే మేలు

పంపింగ్ స్టేషన్‌లో నాలుగో మోటారు బిగించాల్సి ఉంది. ఆ తరువాత విశాఖపట్నం రైల్వేట్రాక్ కింద నుంచి అజిత్‌సింగ్‌నగర్‌లోని డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌కు అనుసంధానం చేయాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయితే మూడు కాలనీలకు భూగర్భ డ్రైనేజీ సమస్య తీరుతుంది. ఇవన్నీ పూర్తయితేనే మురుగునీటి పన్నును వసూలు చేయవచ్చు. తద్వారా నగరపాలకసంస్థకు ఆదాయం వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి.

'మైనార్టీలకు అన్యాయం జరిగితే సహించం'

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని జిల్లా వైకాపా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. వక్ఫ్ బోర్డు, అంజుమన్ తదితర సంస్థల భూములను ప్రభుత్వం పరిరక్షించాలని కోరారు. కమీషన్లకు కక్కుర్తిపడి రాష్ట్రంలో వక్ఫ్, అంజుమన్ తదితర మైనార్టీ సంస్థలకు సంబంధించిన ఆస్తులను లీజుల పేరిట అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులను సంరక్షించాలని కోరుతూ వైకాపా మైనార్టీ జిల్లా విభాగం నేతృత్వంలో నగరంలోని కలెక్టరేట్‌లో జేసీ ఎస్.ఇలక్కియాకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ రూ.కోట్లు విలువ గల వక్ఫ్ ఆస్తులు ముస్లిం అవసరాలకు వినియోగించేలా చూడాలన్నారు. మైనార్టీ సంస్థల ఆస్తుల పరిరక్షణ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్కడా? అని ప్రశ్నించారు. వైకాపా మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్, మైనార్టీ విభాగ నేతలు మీర్ హుస్సేన్, అలీమ్, సుభానీ ఖాన్, ఎస్కే బడే మియా, మహ్మద్ దస్తగిరి పాల్గొన్నారు.

తడి.. పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య విభాగం అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఏలూరు రోడ్డు, ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్డు, పుల్లేటి కట్ట కాలువ తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి, హానికారక వ్యర్థాలను విడివిడిగా సేకరించాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా.. అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ధర్నా చౌక్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సూచనలు చేశారు.

మేరీమాత ఉత్సవాల్లో నగరపాలక సంస్థ సేవలు

తాగునీటి సీసాలను సిద్ధం చేస్తున్న అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుణదల మేరీ మాత ఉత్సవాలకు వచ్చే భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు జరిగే వేడుకల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 440 మంది కార్మికులను నియమించినట్లు చెప్పారు. 2 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన స్టీల్ ట్యాంకర్లు, 50 వేల తాగునీటి సీసాలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండు ప్రదేశాల్లో 20 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. నీటి ట్యాంకర్లతో రహదారులను తడుపుతూ కాలుష్యాన్ని నివారిస్తున్నట్లు పేర్కొన్నారు.

వెట్టిచాకిరి విముక్తి చట్టానికి 50 ఏళ్లు

ప్రదర్శనలో జేసీ ఇలక్కియా తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి(బాండెడ్ లేబర్) విముక్తి చట్టం(1976) అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద జేసీ ఎస్.ఇలక్కియా ప్రచార పత్రాలు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి అవగాహనా ర్యాలీ ప్రారంభించారు. ఈ ప్రదర్శన బందరు రోడ్డులోని అంబేడ్కర్ స్మృతి వనం వరకు సాగింది. కార్మిక శాఖ ఉప కమిషనర్ జి.ధనలక్ష్మి, వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ బి.కీర్తి, పీడీ రామానుజయ్య, సమన్వయకర్త హృదయరాజు, ఎన్జీవో ఎఫ్ఆర్సీఆర్ సమన్వయకర్త రామకృష్ణ, ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ సమన్వయకర్త అరవ రమేష్, డీబీఆర్సీ సమన్వయకర్త జమీ రమాదేవి, ఎస్సీ, ఎస్టీల ప్రతినిధి కోట కల్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారునికి అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: లూథియానాలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు జరిగిన 2వ ఏషియన్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో కస్తూరిబాయిపేటకు చెందిన ఎం.రేవంత్ కాంస్య పతకం కైవసం చేసుకుని సోమవారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో కుటుంబ సభ్యులు, బంధువులు, క్రీడాకారులు స్వాగతం పలికారు. అండర్-18 బాలుర విభాగంలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రేవంత్.. డబుల్స్ కేటగిరీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌తో జత కట్టి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. సోమవారం రాత్రి రేవంత్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పలువురు పాల్గొని రేవంత్‌ను అభినందించారు. రేవంత్ కేక్ కోసి కుటుంబ సభ్యులు, క్రీడాకారులు, బంధువులు, శ్రేయోభిలాషులకు పంచిపెట్టారు.

పతకం సాధించిన రేవంత్‌ను అభినందిస్తున్న బంధువులు

ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రం పరిశీలన

విజయవాడ సిటీ: ఏపీపీఎస్సీ నాలుగు నోటిఫికేషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా నగరంలోని బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సందర్శించారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

విశ్రాంత వైద్యుడిపై దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: కేదారేశ్వరపేటకు చెందిన విశ్రాంత వైద్యుడు సీహెచ్ హనుమంతరావుపై ఒక వ్యక్తి దాడి చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. హనుమంతరావు 2007-12 మధ్యకాలంలో రాజమండ్రిలోని ఒక వైద్య కళాశాల సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఆ సమయంలో అక్కడ ఒక పీజీ విద్యార్థినికి, మరో ప్రొఫెసర్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ పీజీ విద్యార్థినికి హనుమంతరావు సూచించారు. కొద్ది రోజులకు ఆయన అక్కడ నుంచి విజయవాడకు బదిలీ అయ్యారు. ఆ తరువాత పీజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. నాటి సంఘటనపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు కేసు కోర్టులో విచారణ జరుగుతోంది. రాజమండ్రిలో పనిచేసే సమయంలో ఏం జరిగిందో చెప్పాలంటూ పీజీ విద్యార్థిని తండ్రి భవానీశంకర్(రాజమండ్రి) అడుగుతున్నారు. ఆదివారం ఆయన విజయవాడకు వచ్చి హనుమంతరావుతో మాట్లాడారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో భవానీశంకర్ తనపై దాడి చేసినట్లు హనుమంతరావు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికతో అసభ్య ప్రవర్తన

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ దుకాణంలో పనిచేస్తున్న బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న చందు అనే యువకుడిపై సూర్యారావుపేట పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఆమె పనిచేస్తున్న దుకాణంలో మేనేజర్‌గా పనిచేసే చందు బాలికతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా మానసికంగా వేధించడం ప్రారంభించాడు. దుకాణ యజమానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో బాలిక తండ్రి సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా జాతీయ స్థాయి నృత్య పోటీలు

బహుమతులు అందుకున్న కళాకారిణులతో కృష్ణ తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య పోటీల విజేతలకు అజిత్‌సింగ్‌నగర్‌లోని వివేకానంద సెంటినరీ హైస్కూల్ వేదికపై సోమవారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఐదు విభాగాల్లో మూడు కేటగిరీలుగా నిర్వహించిన పోటీల్లో 650 మంది పాల్గొన్నారు. కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నాట్యం, జానపద బృంద నృత్యం, శాస్త్రీయ బృంద నృత్య విభాగాల్లో విజేతలను ఎంపికచేసి బహుమతులు అందించారు. కూచిపూడి సీనియర్స్ విభాగంలో సాయివర్షిత వర్మ, భావన, నిఖితలక్ష్మి, భరతనాట్యంలో మధుర్నిమా, సన్విశ్రీ, నమోనిక, ఆంధ్రనాట్యంలో షేక్ షర్మిళ, దేవార్షిణి ప్రథమ స్థానంలో నిలిచారు. జానపద, శాస్త్రీయ బృంద నృత్య పోటీల్లో మధురిమ బృందం, శ్రీకనకదుర్గా నాట్య మందిర్ తదితర బృందాలు విజేతలుగా నిలిచాయి. ప్రముఖ నాట్యాచార్యులు హేమంత్ కుమార్, సుధీర్‌రావు తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ కృష్ణ, సుమధుర అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు తదితరులు పర్యవేక్షించారు.

దోమల నివారణ చర్యలు తీసుకోరేం?

మాట్లాడుతున్న గోవిందరాజులు

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్‌లోని 29వ డివిజన్‌లో పారిశుద్ధ్యం పడకేసిందని, దోమల విజృంభణతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు లంకా గోవింద రాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మధురానగర్ నేతాజీ రోడ్డులోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో జమ్ముల సాంబశివరావు అధ్యక్షతన సీపీఐ డివిజన్ శాఖ సమావేశం జరిగింది. గోవింద రాజులు మాట్లాడుతూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దోమల వల్ల రాత్రి కంటిమీద కునుకు లేకుండాపోతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని వివరించారు. యాంటీ లార్వా ఆపరేషన్ చేయడం మరిచిపోయారని ధ్వజమెత్తారు. ఫాగింగ్ చేసి దోమలను నివారించాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం: డివిజన్ కార్యదర్శిగా మల్లికార్జునరావు, కోశాధికారిగా సాంబశివరావు, సహాయ కార్యదర్శులుగా షేక్ సుభానీ, గోగ నవీన్, కమిటీ సభ్యులుగా కృష్ణకుమారి, సూర్యకుమారి, షేక్ సాదిక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 14న రాష్ట్రంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా జరిగే నిరసనలో పెద్ద ఎత్తున డివిజన్ నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతుల కారణంగా గవర్నర్‌పేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కోకా చలపతిరావు వీధి, రామస్వామి వీధి, గార్లపాటి వారి వీధి, లిక్కి పుల్లయ్య వీధి తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

సీతారాంపురం, న్యూస్‌టుడే: సీతారాంపురం సబ్ స్టేషన్ 11 కేవీ సూర్యారావుపేట ఫీడర్ పరిధిలోని విద్యుత్తు లైన్ల మరమ్మతులు, నిర్వహణకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రవీంద్ర తెలిపారు. దుర్గా అగ్రహారం కాలువ గట్టు, సీతారాంపురం వీఎంసీ డ్రైనేజీ పంప్‌హౌస్, కొత్త వంతెన రోడ్డు, జనతా ప్రెస్ రోడ్డు, బోడేపూడివారి వీధి, కాట్రగడ్డవారి వీధి, అంకమ్మతల్లి గుడి ప్రాంతం, అయ్యన్నాయుడు వీధి, బోయపాటివారి వీధి, విజయ ఆసుపత్రి ప్రాంతం, జడగం వారి వీధి, ఏలూరు రోడ్డు ఆంజనేయస్వామి గుడి ప్రాంతం, డోర్నకల్ రోడ్డు వీధిరాజు మేడ ప్రాంతం, గోపరాజు రామచంద్రరావు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తామని పేర్కొన్నారు.

న్యాయవాది స్వప్నను హత్య చేసిన వారిని శిక్షించాలి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీబీఏ న్యాయవాదులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాది స్వప్న దారుణహత్యను బెజవాడ బార్ అసోసియేషన్ ఖండించింది. సోమవారం బీబీఏ హాలులో ఆమె చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. బీబీఏ అధ్యక్షుడు ఏకే బాషా, ప్రధాన కార్యదర్శి కేవీ రంగారావు, సీనియర్ న్యాయవాది చేకూరి శ్రీపతి తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు. బీబీఏ అధ్యక్షుడు మాట్లాడుతూ స్వప్న తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించలేదన్నారు. చివరకు దుండగుల చేతిలో ప్రాణం కోల్పోయిందని వివరించారు. విదేశాల్లో న్యాయవాదిగా పనిచేస్తున్న కావేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పిల్లా శ్రీనివాసరావు, ముద్దాడ సత్యనారాయణ, సోమ కృష్ణమూర్తి, చలసాని అజయ్‌కుమార్, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ఆ లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

పాయకాపురం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఈ నెల 12వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ మధ్య నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు ప్రజలను కోరారు. సోమవారం ప్రకాష్‌నగర్ కూడలిలో జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. సీఐటీయూ నాయకులు మోహన్‌రావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం లెనిన్ సెంటరులో కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులకు లేబర్ కోడ్స్ నష్టం కలిగిస్తాయని వివరించారు. బీసెంట్ రోడ్డులోని హాకర్స్, హమాలీ, షాపు వర్కర్లు, యజమానులు సమ్మెలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. నాయకులు మూలి సాంబశివరావు, కె.ఆర్.ఆంజనేయులు, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.ఈశ్వర్, మరీదు ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు

'బడ్జెట్... అంకెల గారడీ'

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ బడ్జెట్ అంకెల గారడీలా ఉందని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి, మాజీ ఫ్లోర్‌లీడర్ సిద్ధం నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు. నగరపాలక సంస్థలోని తెదేపా ఛాంబర్‌లో వారిద్దరూ మాట్లాడుతూ.. ప్రస్తుత పాలకవర్గం ఆఖరి బడ్జెట్‌నైనా వాస్తవ అంకెలతో రూపొందిస్తుందని అనుకుంటే.... అందుకు భిన్నంగా అంచనాలు పెంచేసిందని అన్నారు. నగరపాలక సంస్థకు రాని ఆదాయాన్ని కూడా వస్తుందని చూపించి ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు.

మహిళ మృతదేహం స్వాధీనం

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళ మృతదేహాన్ని కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజీవ్‌గాంధీ పార్క్ ఎదురు... కృష్ణా నదిలో సోమవారం మృతదేహం తేలియాడుతోందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు మృతదేహాన్ని వెలికితీసి మహిళదిగా నిర్ధారించారు. ఆమె వివరాలు లభించలేదు. ఆమె వయసు సుమారు 50 ఏళ్లు. పచ్చని జాకెట్, పింక్ రంగుపై పూల డిజైన్ కలిగిన చీర ధరించి ఉంది. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గొల్లపూడి వాసి వెనిగళ్ల కృష్ణకుమారి రూ.5,00,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

లక్ష మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలే లక్ష్యం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు చేయించాలనేది లయన్స్ క్లబ్ లక్ష్యమని జిల్లా గవర్నరు వి.వి.పి.ఎస్.ఆంజనేయులు అన్నారు. మూడో డివిజన్ గణేష్ కాలనీలో సోమవారం నగరంలోని వివిధ నేత్ర వైద్యశాలల వైద్యులను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 85 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేశామని, దాదాపు 8 వేల మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు చేయడానికి సహకరించిన నేత్ర వైద్యులకు అభినందనలు తెలిపారు. జిల్లా మాజీ గవర్నరు మిరియాల వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎన్.వి.వి.ఎస్.ప్రసాద్, దుర్గామల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఆంజనేయులు

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డి-అడిక్షన్ సెంటర్ వైద్యురాలు స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే 'లుమినా-2కే26' సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె సామాజిక మాధ్యమాలతో కలిగే నష్టాల గురించి వివరించారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. బహుమతులు మంగళవారం అందజేస్తారు. జంతు శాస్త్ర విభాగాధిపతి టి.సంధ్యశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.కె.చాంద్‌బాషా పర్యవేక్షించారు.

సదస్సు ప్రారంభిస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో, మిల్కియోర్ తదితరులు

ప్రకటన

నా క్లయింట్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, విజయవాడ 1 town main branch వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. విజయవాడ గుణదల కాపురస్తులు శ్రీ బండి శివరామయ్య గారికి గుణదల రీ:సర్వే నెం.161/1 నందున య.0.93 ట్లు రిజిస్టర్డ్ హక్కు విడుదల దస్తావేజు నెం.1666/1956 ద్వారా చెందినదని తదుపరి శ్రీ బండి శివరామయ్య గారు వారి జీవిత కాలంలో ఒక రిజిస్టర్డ్ వీలునామా నెం.31/2012 ద్వారా సదరు పైన తెలిపిన స్థిరాస్తిని వారి కోడలు శ్రీమతి బండి భారతి గారు, కుమారులు శ్రీ బండి సుబ్బారావు గారు మరియు బండి మల్లిఖార్జునరావు గార్లకు చెందచేసినారని తదుపరి బండి భారతి గారు ఇంటెస్టేట్‌గా మరణించారని తదుపరి సదరు పైన తెలిపిన ఒరిజినల్ హక్కు విడుదల దస్తావేజు నెం.1666/1956 గైర్వర్సమైనదని పోలీస్ వారికి కంప్లైంట్ చేయగా వారు సదరు ఒరిజినల్ దస్తావేజు దొరకలేదని ఒక సర్టిఫికేట్ మంజూరు చేసినారని తదుపరి శ్రీ బండి శ్రీనివాసరావు, బండి వెంకట సుబ్బారావు, బండి మల్లిఖార్జునరావు, కోగంటి అపర్ణ గార్లు సదరు దిగువ షెడ్యూలు దాఖలా గుణదల రీ సర్వే నెం.161/1 దాఖలా చ.గ. 4121.62ల నందున అపార్ట్‌మెంట్స్ నిర్మించుటకు విజయవాడ కాపురస్తులు M/s. Krishnagodavari Constructions తరపున Managing Partners శ్రీ పొట్లూరి రాజ్‌కుమార్ మరియు ద్రోణవల్లి శ్రీనివాసరావు గార్లతో ఒక రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ నెం. 2092/2025 వ్రాసుకొనినారని మరియు సదరు అపార్ట్‌మెంట్స్ నిర్మాణం నిమిత్తం నా క్లయింట్ బ్యాంకు వారిని ఋణము మంజూరు చేయమని కోరుచున్నారు. కావున సదరు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి హక్కులు గాని, క్లయిములు గాని, చట్టప్రకారం చెల్లదగిన అభ్యంతరములు గాని ఉన్నయెడల నాకు 7 దినములలోగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి సదరు ఆస్తిని తనఖాగా ఉంచుకుని నా క్లయింట్ బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురు. తదుపరి వచ్చు క్లయిములు గాని లేక అభ్యంతరములు గాని లా ప్రకారం చెల్లవు మరియు నా క్లయింట్ బ్యాంకు వారిని బైండ్ చేయజాలవు.

షెడ్యూల్: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలోని విజయవాడ గుణదల గ్రామ ఆర్.ఎస్.నెం.161/1 దాఖలా చ.గ.4121.62లకు **హద్దులు: తూర్పు:** వల్లూరు సుబ్బారావు గారు ఇతరులకి విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** బండి శ్రీనివాసరావు వగైరాల ఆస్తి, **పడమర:** సంజీవ రాఘవయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** అ.33-0లు వెడల్పు గల రోడ్డు.

ఇట్లు: **పాదర్తి పూర్ణచంద్రరావు,** అడ్వకేట్
F.F-1, LRK టవర్స్, రామాలయం వీధి, కృష్ణలంక, విజయవాడ-13.
Ph. 98482 30004

(c) eenadu

బాలుడి పేగులో పిన్నీసు

● బయటకు తీసిన వైద్యులు


పేగులో ఇరుక్కున్న పిన్నీసు
బయటకు తీశా..

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బాలుడి పేగులోకి చేరిన పిన్నీసును వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బయటకు తీశారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పెద్ద అంబడిపూడికి చెందిన బాలుడు రెహాన్ (5) సోమవారం ఉదయం ఆడుకుంటూ నోట్లో పిన్నీసు పెట్టుకున్నాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో నుంచి లోపలకు జారిపోయింది. వెంటనే తల్లిదండ్రులు నరసరావుపేటలోని యశ్వర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ నిఖిలేశ్ యండమూరి బాలుడి ఉదర భాగంలో ఎక్స్‌రే తీసి పిన్నీసు పేగు లోపల ఇరుక్కుపోయిందని గుర్తించారు. అధునాతన పద్ధతిలో ఎండోస్కోపీ సాయంతో దానిని బయటకు తీసి బాలుణ్ని కాపాడారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. నిఖిలేశ్ సూచించారు.

స్వర్ణ కార్యాలయాలపై నిరంతర పర్యవేక్షణ

● అమల్లోకి మూడంచెల వ్యవస్థ
● డిప్యుటేషన్లపై 2,778 మంది అధికారుల నియామకం
● విధులు, బాధ్యతలపై మార్గదర్శకాలు విడుదల

ఈనాడు, అమరావతి: స్వర్ణ గ్రామ, వార్డు శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన మూడంచెల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో ఈ కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారుల నియామక ప్రక్రియ పూర్తిచేసిన ఆ శాఖ.. వారికి సంబంధించిన విధులు, బాధ్యతలపై సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ/వార్డు సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పలు ఇబ్బందులు తలెత్తడంతో కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాటిని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలుగా పేరు మార్చడంతో పాటు పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం డిప్యుటేషన్లపై ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 2,778 మంది అధికారులను నియమించింది.

జిల్లాస్థాయి అధికారుల విధులు

● జిల్లాలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలి ● ప్రజలకు నిర్దేశిత కాల వ్యవధిలో సేవలందేలా చూడాలి ● కార్యాలయాల తనిఖీలు చేసి లోపాలు సరిదిద్దాలి ● స్వర్ణ గ్రామ, వార్డు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగుల్ని ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై వెళ్లకుండా చూడాలి ● హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల బయోమెట్రిక్ నమోదు చేయాలి ● ప్రజలకు అందించే సేవలపై వసూలు చేసే రుసుములు అదే రోజు, తప్పనిసరి పరిస్థితుల్లో మరుసటి రోజు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలి ● ఉద్యోగులపై ఫిర్యాదులు, అక్రమాలపై విచారణ చేసి.. క్రమశిక్షణ చర్యల కోసం కలెక్టర్, రాష్ట్ర స్వర్ణ గ్రామ, వార్డు శాఖ నివేదికలు పంపి, వారి నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయాలి.

మండల, పట్టణ స్థాయిలో ఇలా..

● మండల, పట్టణ స్థాయి పర్యవేక్షణ అధికారులు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతుల పరంగా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి ● ఐటీ సేవల పరంగా పరికరాలు (కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్) సరిగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి ● ఆధార్ కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలి. ప్రతి ఆధార్ కేంద్రం నెలకు ఒక ఆధార్ కేంద్రం తనిఖీ చేయాలి ● ప్రతి పౌరుడూ ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలి ● ఆధార్ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాలి.

యూరప్ పర్యటనకు ఇద్దరు మహిళా రైతులు

నరసమ్మ, జ్యోతి

ఈనాడు, అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా దుడుబిలికి చెందిన నరసమ్మ, అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సంతపాలెనికి చెందిన లాలం జ్యోతి అనే ఇద్దరు మహిళా రైతులకు యూరప్‌లో పర్యటించే అరుదైన అవకాశం దక్కింది. వీరు జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోలండ్, బెల్జియం సహా ఏడు దేశాల్లో 30 రోజుల పాటు పర్యటించనున్నారు. ఆయా దేశాల్లోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్గానిక్ ట్రేడ్ ఫెయిర్లను సందర్శిస్తారు. అక్కడ అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ ఇద్దరు రైతులను ఎంపిక చేసినట్లు రైతు సాధికార సంస్థ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రైతులతో పాటు అధికారులు యర్రకొండ సుధాకర్, స్వాతి మంగళవారం యూరప్ బయల్దేరనున్నారు. బెర్లిన్‌కు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ఈ పర్యటన నిర్వహిస్తోంది.

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం

మేరీమాత విగ్రహంతో వేదిక వద్దకు వస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు తదితర గురువులు

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడలో ప్రసిద్ధ క్రైస్తవ క్షేత్రం గుణదల కొండపై మేరీమాత మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ముఖ్యఅతిథులుగా జూబిలేరియన్ ఫాదర్ నేలటూరి ఫ్రాన్సిస్, సిల్వర్ జూబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసఫ్ హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మత పెద్దలు ప్రారంభ పవిత్ర సమష్టి దివ్యపూజాబలి సమర్పించి, భక్తులకు దివ్య సత్ప్రసాదం అందజేశారు. సాయంత్రం గుణదల వీధుల్లో మేరీమాత స్వరూపాన్ని ఊరేగించారు. కొండ కింద ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల మైదానంలో పూజా వేదికపై మేరీమాతను ప్రతిష్ఠించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా విశ్వాసులు తరలివచ్చారు.

వేడుకలకు హాజరైన విశ్వాసులు

బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా పటిష్ఠ చర్యలు

● ప్రజలు ఆందోళన చెందొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

ఈనాడు, అమరావతి: బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ఠమైన నియంత్రణ చర్యలు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 'అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారిపల్లెలో బర్డ్ ఫ్లూని గుర్తించిన వెంటనే అప్రమత్తమై అవసరమైన సహాయ బృందాలను మోహరించాం. వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకున్నాం. సదుం మండలంలోని మరో గ్రామం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం నుంచీ నమూనాలను భోపాల్ ప్రయోగశాలకు పంపాం, వాటిపై నివేదికలు రావాల్సి ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోని కోళ్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పశువైద్యులు సూచనలిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ సంచాలకులు దామోదర్‌నాయుడు కార్వేటినగరం మండలంలో పర్యటించి, ఫ్లూ నియంత్రణకు పాటించాల్సిన చర్యలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు' అని మంత్రి తెలిపారు. 'ఈ ఫ్లూ పక్షులకు మాత్రమే సంబంధించినది. బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్ల వినియోగం సురక్షితమే. కోళ్ల పెంపకందారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలి. వాటిలో ఏవైనా అసాధారణ మరణాలు గమనిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులకు సమాచారం అందించాలి' అని మంత్రి నిర్దేశించారు.

శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన

● ఆలస్యంగా స్పర్శ దర్శనాలకు అనుమతించడంతో ఆగ్రహం
● గేట్లు ఎక్కి ప్రధాన ద్వారం వైపు చొచ్చుకెళ్లిన వైనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. సాధారణ, శివదీక్షా భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనానికి శివదీక్షా భక్తులు తెల్లవారుజామున 2 గంటల నుంచి చంద్రావతి కల్యాణ మండపంలో గంటల తరబడి ఎదురుచూశారు. ఉదయం 10 గంటలైనా దర్శనం జరగకపోవడం, క్యూలైన్లు నిలిచిపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. చంద్రావతి కల్యాణ మండపం వైపు క్యూలైన్ల నుంచి శివదీక్షా భక్తులు, పుష్కరిణి ఇనుప గేటు వద్ద సాధారణ భక్తులు గేటుపైకి ఎక్కి నేరుగా కృష్ణదేవరాయ గోపురం వైపు ఒకేసారి రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. వందల సంఖ్యలో భక్తులు ఇనుప గేటును బలవంతంగా నెట్టేసి ఆలయంలోకి చొచ్చుకెళ్లారు. వీరిని యంత్రాంగం కట్టడి చేయలేకపోయింది. సాయంత్రం 5 గంటల వరకూ పరిస్థితి అదుపులోకి రాకపోవడం గమనార్హం. కొందరు భక్తులు గోపురం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దేవస్థానం ఈవో, ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏర్పాట్ల కరవు: బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ తరఫున ఉత్సవాల ప్రత్యేక అధికారిగా రీజినల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమించారు. ఆయన ధ్వజారోహణంలో పాల్గొన్న తర్వాత తిరుగుముఖం పట్టారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నప్పటికీ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అందుబాటులో లేరు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయం వద్దకు వచ్చి రద్దీని చక్కదిద్దే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఆలయ పరిసరాల్లో సరిపడా పోలీస్ అధికారులు, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం, క్యూలైన్లు, ఇంజినీరింగ్ అధికారులు ఆలయం వైపు గేట్లను సక్రమంగా నిర్మించకపోవడం వంటి లోపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కృష్ణదేవరాయగోపురం ఎదుట నిరసన తెలుపుతున్న శివదీక్షా భక్తులు

శివభక్తులపై ఏఎస్పీ లాఠీఛార్జ్

స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుండడంతో శివదీక్షా భక్తులు నిరసన వ్యక్తం చేస్తూ గోపురం వద్దకు చేరుకోగా, ఆఘమేఘాల మీద తన సిబ్బందితో సాయంత్రం అక్కడికి వచ్చిన ఏఎస్పీ యుగంధర్‌బాబు శివదీక్షా భక్తులపై లాఠీఛార్జ్ చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో భక్తులు అక్కడే బైఠాయించి ఏఎస్పీ తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న భక్తులపై దాడి చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శివదీక్షా భక్తులపై లాఠీఛార్జి చేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

గతి లేదని వస్తే గెంటేస్తామన్నారు!

ఒకరి భుజంపై ఒకరు చేయి వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ కార్యాలయం మెట్లు ఎక్కుతున్న వీరంతా అంధులు. తిరుపతిలోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో వసతి పొందుతున్నారు. హాస్టల్‌లో సౌకర్యాల లేమి, నాసి రకం భోజనంపై ఫిర్యాదు చేయడానికి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రయాసపడి వచ్చినా ఇక్కడి సిబ్బంది తమ సమస్యలను పట్టించుకోలేదని, శరణాలయం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని కార్యాలయం నుంచి తిరిగి వెళిపోతూ వాపోయారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ-ప్యాంట్రీ సేవలకు శ్రీకారం

దిల్లీ: రైల్లో నుంచే ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు ఈ-ప్యాంట్రీ సేవలను ఐఆర్‌సీటీసీ ప్రవేశపెట్టింది. తొలుత వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రారంభించగా.. 25 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో విశాఖపట్నం నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ ఉంది. ప్యాంట్రీ కారు కలిగిన ఎంపిక చేసిన రైళ్లలో ఈ సేవలను పొందొచ్చు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ 'టికెట్ హిస్టరీ' సెక్షన్‌లో ఈ-ప్యాంట్రీ మీల్ ఆప్షన్ కనిపిస్తుంది. మీల్ బుక్ చేసుకున్నాక వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాన్ని డెలివరీ సమయంలో చూపించాలి.

15న జిల్లా స్థాయి రగ్బీ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న గన్నవరంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి అండర్-12 బాలబాలికల రగ్బీ పోటీలు నిర్వహిస్తామని ఆ సంఘం అధ్యక్షుడు బొప్పన హరికృష్ణ, కార్యదర్శి నాగళ్ల చంద్రకళ తెలిపారు. 2013, 2024, 2015 సంవత్సరాల్లో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల జట్లు తమ ఎంట్రీలను ఈ నెల 10వ తేదీ సాయంత్రం లోపు పంపాలని చెప్పారు. మరిన్ని వివరాలకు కార్యనిర్వాహక కార్యదర్శి జి.రాంబాబు (సెల్ నంబరు 99487 76941)ను సంప్రదించాలని తెలిపారు.

నకిలీ మద్యం కేసులో సెంథిల్‌కు రిమాండ్

పీటీ వారెంట్‌పై కోర్టులో హాజరుపర్చిన ఎక్సైజ్ పోలీసులు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో సీసాలను సరఫరా చేసిన కోయంబత్తూరుకు చెందిన సెంథిల్ (ఏ22)కు కోర్టు రిమాండ్ విధించింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి జైలులో ఉన్న నిందితుడిని పీటీ వారెంట్‌పై సోమవారం విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో హాజరుపరిచారు. సెంథిల్‌కు న్యాయాధికారి ఈనెల 19 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీంతో విజయవాడలో జిల్లా కారాగారానికి తరలించారు. ఈ కేసులో నిందితుడు సుదర్శన్ (ఏ21) దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్.. సోమవారం ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పు నిమిత్తం ఈనెల 17కు కోర్టు వాయిదా వేసింది.

28న మహాధర్నా జయప్రదానికి పిలుపు

మాట్లాడుతున్న నారగోని, ప్రతినిధులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: బీసీ రిజర్వేషన్లు కులగణనపై ఈ నెల 28న తలపెట్టిన మహాధర్నా జయప్రదం చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలు మాదిరిగా ఓబీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని, ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. మండల్ కమిషన్‌ను అమలుచేస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. పాలక, ప్రతిపక్షాలు కక్షపూరిత చర్యలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. సంఘం నాయకులు పి.దేవిశ్రీ, వి.అయ్యన్నబాబు, ఎల్.జైబాబు, విజయబాబు, వేల్పుల శ్రీనివాస్, పూర్ణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

13న ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికలు ఈ నెల 13న జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో బెజవాడ బార్ అసోసియేషన్ నుంచి దాదాపు 17 మంది పోటీలో ఉన్నారు. బీబీఏ నుంచి సిట్టింగ్ సభ్యులైన సుంకర రాజేంద్రప్రసాద్, చలసాని అజయ్‌కుమార్‌లు తిరిగి పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలోని 152 బార్ అసోసియేషన్ల నుంచి సుమారుగా 200 మంది బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ల నుంచి దాదాపు 42 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఒక్కో న్యాయవాది 25 మందికి ఓటు వేయాలి

ఒక్కో న్యాయవాది పోటీలో ఉన్న 25 మంది న్యాయవాదులకు ఓటు వేయాలి. మొదటి ప్రిఫరెన్షియల్ ఓట్లు ఎవరికి ఎక్కువ పడతాయో వారే గెలిచినట్లు. సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీసింగ్ చేసిన వారికే ఓటు వేసే హక్కు ఉంది. దేశంలోని అన్ని బార్ కౌన్సిళ్లకు నిర్ణీత సమయంలో ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం విదితమే. దీనికి తగ్గట్టుగా ఏపీ బార్ కౌన్సిల్‌కు ఈ నెల 13న ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 8142292071

EDUCATION

Prabhas College, Vja: Dist/Online: MBA/MCA-(63k), BBA/BCA.(78K), MA, M.Com. M.Sc, M.LIS, BA, B.COM. Adms. L.dt : 28-2-26. ✆ 94418 02525, 9963472819

REAL ESTATE

LAND FOR SALE

Industrial Land Sale. 2.60 Acrs (SG) Nidadavole, E.G. Dist. ✆ 9440143154, 8142961443.

PLOT FOR SALE

AP రాజధాని అమరావతి ప్రక్కన కంతేరులో శ్రీభ్రమరా ఆనంద విహార్-2లో CRDA అప్రూవ్డ్ 50x62 344 చ॥గ W/F ప్లాట్ అమ్మకం 96763 58196

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

LAND REQUIRED

విజయవాడ సిటీలో కార్ డీటైలింగ్ మరియు కార్ వాష్‌కు 350 నుండి 700 గజముల స్థలము లీజ్ కి కావలెను. ✆ 9676098391

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

Wanted Female Telecallers. Freshers / Exp. Qul: Inter / any Graduate. Sal: 10K to 18K, Timing: 9.30 to 6.30 ✆ 99080 98305.

Wanted Female Telecallers & Councellors. Qly: B.Tech Exp: Freshers & Experienced. Salary: 15to20K ✆ 97045 64441

VJA PVP Mall, Bhavanipuram our Salon Franchisee need Good Looking E/H Spoken & Degree 30Y. Lady Receptionist Attractive Salary. ✆ 80191 11999.

బ్యాంకు లోన్స్ వసూలు చేయుటకు (MS) ఆఫీసులో అనుభవం కలిగిన (ఫీమేల్) టెలికాలర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 98855 96666.

నేతాజీ ఇన్ఫ్రా సంస్థలో CRDA & ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ - EMIలో సేల్స్ చేయుటకు సేల్స్ మేనేజర్స్ కావలెను. జీతం+కమీషన్. మాదవి. ✆ 90637 57879.

నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి లేడీస్ హాస్టల్‌లో వంట చేయడానికి వంట మనిషి (ఆడ, మగ)కావలెను. భోజనము, వసతి ఇవ్వబడును. 78938 12114, 96667 20434.

NTR, కృష్ణాలలో, జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం: 40K, 50K, 60K. ✆ 89195 20094

WANTED
CMR TVS
Authorised Dealer for TVS TWO Wheeler Requires
1) SERVICE MANAGERS
2) SPARE PARTS MANAGERS
3) TECHNICIANS / HELPERS
4) SERVICE ADVISORS
5) SERVICE FLOOR SUPERVISOR
6) SPAREPARTS EXECUTIVES
7) SALES MANAGERS
8) ACCOUNTANTS/ CASHIERS
Branch Location :
★ PAYAKAPURAM ★ BHAVANIPURAM
★ IBRAHIMPATNAM ★ NUZVIDU
★ ONE TOWN
E-mail: cmrtvshr@gmail.com
9154164883

తెలుగు/ఇంగ్లీష్/హిందీ డి.టి.పి (F) ఆపరేటర్లు కావలెను. పేజ్‌మేకర్‌లో బుక్‌వర్క్ చేయటంలో అనుభవం ఉన్నవాళ్ళకి ప్రాధాన్యత. 77028 02426, 98484 07654

ఫీమేల్ నర్స్ కావలెను. విజయవాడ సీతారామపురం, ఏలూరు రోడ్డులో డైలీ ఇంటికి వచ్చి (2Legs) డ్రెస్సింగ్ చేయుటకు ఫీమేల్ నర్స్ కావలెను. ✆ 92472 88381.

కంప్యూటర్ ఆపరేటర్ Female Excelలో అనుభవం, జూనియర్ అకౌంటెంట్ F/M, EEE డిప్లొమా/గ్రాడ్యుయేషన్. స్విచ్‌గేర్స్, ఎనికేపాడు. ✆ 99081 78777

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నువ్వు సాగుకు కేవీకే ప్రోత్సాహం

రైతేరాజు

నందిగామ గ్రామీణం, వత్సవాయి, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేందుకు అవకాశం ఉన్న నువ్వు సాగుకు గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రోత్సాహం అందిస్తోంది. ఇందులో భాగంగా రబీ సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సైతం పంపిణీ చేస్తోంది. పంట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేవీకే శాస్త్రవేత్తలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త వెంకటరెడ్డి

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి, గోళ్లమూడి, పెనుగంచిప్రోలు మండలం శనగపాడు, వత్సవాయి మండలం కన్నెవీడు, గ్రామాల రైతులకు శాస్త్రవేత్తలు నువ్వు విత్తనాలు సరఫరా చేసి సాగు చేయిస్తున్నారు. గత ఏడాది రబీ సీజన్‌లో వైఎల్ఎం-66 రకం విత్తనాలను 50 మంది రైతులు పంపిణీ చేయగా.. వారు 50 ఎకరాల్లో సాగు చేశారు. క్వింటా విత్తనాలు ఉచితంగా ఇచ్చారు. ఎకరానికి మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. విజయనగరం జిల్లా యలమంచిలి ఆర్ఏఆర్ఎస్ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఈ రకం విత్తనాన్ని మరింతగా అభివృద్ధి చేసి వైఎల్ఎం-146 రకం విత్తనాన్ని అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుత రబీ సీజన్‌లో గతంలో ఎంపిక చేసిన గ్రామాలతో పాటు జగ్గయ్యపేట మండలం పోచంపల్లి రైతులకు ఈ విత్తనం ఉచితంగా పంపిణీ చేశారు. వైఎల్ఎం-146 రకం నువ్వు విత్తనాలు 50 ఎకరాల్లో సాగు చేయిస్తున్నారు.

హెక్టారుకు 7 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి: వైఎల్ఎం-146 రకం నువ్వు హెక్టారుకు 7-10 క్వింటాళ్ల దిగుబడినిస్తుందని గరికపాడు కేవీకే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త ఐ.వెంకటరెడ్డి తెలిపారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కింద వీటిని ఇచ్చామన్నారు. తక్కువ పెట్టుబడితో సాగుచేసే ఈ పంట ద్వారా రైతులకు రాబడి బాగుంటుందని చెప్పారు. సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను ఎంపికచేసి ఆసక్తి ఉన్న రైతులతో సాగు చేయిస్తున్నామని వివరించారు. గత ఏడాది రబీ సీజన్‌లో వైఎల్ఎం-66 రకం విత్తనాలను సాగుచేసిన కొంతమంది రైతులు మాట్లాడుతూ ఎకరాకు రెండు కిలోల విత్తనాలు వేశామని, సాగు ఖర్చులు సుమారు రూ.15 వేలు అయ్యాయని తెలిపారు. మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, క్వింటా రూ.8 వేలకు పైగా విక్రయించగా.. మూడు క్వింటాళ్లపై ఖర్చులన్నీ పోను రూ.10 వేలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌లో వైఎల్ఎం-146 రకం వేశామని అంతకంటే ఎక్కువ దిగుబడి వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న: మిరప పంటలో రకాలను వివరించండి?

- ఎం.రంగయ్య, రైతు, శ్రీకాకుళం

సమాధానం: మిరపపంటలో రకాలు: జి-3: పొడవు కాయలు, వర్షాధారపు పైరుకు అనుకూలం. దిగుబడి వర్షాధారంగా హెక్టారుకు 6-7 క్వింటాళ్లు. నీటి వసతి కింద హెక్టారుకు 15-18 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది.

జి-4(భాగ్యలక్ష్మి): కాయలు సన్నగా, పొడవుగా ఉంటాయి. పచ్చిమిర్చి, ఎండుమిర్చికి అనుకూలం. వైరస్‌ను తట్టుకుంటుంది. దిగుబడి హెక్టారుకు 40-45 క్వింటాళ్లు వస్తుంది.

సి.ఎ.(సింధూరు): కాయలు పొడవుగా, లావుగా ఉంటాయి. పచ్చిమిర్చికి, ఎండుమిర్చికి అనుకూలం. నీటి వసతి కింద వేయదగిన రకం. త్వరగా కాపునకు వస్తుంది. కారం తక్కువ. వేసవి పైరుకు అనుకూలమైన రకం. దిగుబడి హెక్టారుకు 50-55 క్వింటాళ్లు వస్తుంది.

యల్.సి.ఎ.235 (భాస్కర్): కాయలు పొడవు తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో వర్షాధారంగా, నీటివసతి కింద సాగుకు అనుకూలం. వైరస్‌ను బాగా తట్టుకుంటుంది. అన్ని జిల్లాలకు అనుకూలం. దిగుబడి హెక్టారుకు 50-60 క్వింటాళ్లు వస్తుంది.

- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల

- ఘంటసాల, న్యూస్‌టుడే

మేలైన దిగుబడికి ఊతం

టమాటా సాగులో ఇదే కీలకం

మొక్కలకు దన్నుగా ఏర్పాటు చేశారిలా..
(పాత చిత్రం)

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: టమాటా సాగుకు సమయం ఆసన్నమైంది. మెట్ట ప్రాంతాల్లో కూరగాయలు పండించే రైతులు దీని సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తన ఎంపిక, శుద్ధి, నేలను సిద్ధం చేయడంలో తగు జాగ్రత్తలతో పాటు, మొక్కలకు కర్రలతో ఊతం ఏర్పాటు చేయడం అత్యంత కీలకమని చెబుతున్నారు బాపులపాడు మండల ఉద్యానాధికారి సుందరం జోసెఫ్.

☛ పొడవుగా పెరిగే హైబ్రిడ్ రకం మొక్కలతో పాటు, దేశవాళీ టమాటా మొక్కలకు సైతం ఊతం ఏర్పాటు చేయాలి. ☛ ప్రతి మొక్క పక్కన ఓ కర్ర పాతి, పురికొసతో కడితే.. దానిని ఆసరాగా చేసుకుని పెరుగుతుంది. ☛ దీని వల్ల కాయలు నేలకు తగిలి పాడవకుండా ఉండడంతో పాటు, మంచి పరిమాణంతో దిగుబడి వస్తుంది. ☛ గాలి, వెలుతురు బాగా తగిలి తెగుళ్ల బెడద తగ్గుతుంది.

40శాతం వరకు రాయితీ: టమాటా సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సాహం అందిస్తుంది. హైబ్రిడ్ వెజిటబుల్ కల్టివేషన్ పథకంలో భాగంగా, విత్తనాలు, నారు, సేంద్రియ, రసాయన ఎరువుల కొనుగోలు, సమీకృత తెగుళ్ల నివారణకు అవసరమయ్యే మందుల ఖర్చులో 40 శాతం వరకు రాయితీ అందిస్తున్నారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా హెక్టారుకు రూ.24 వేల వరకు ప్రోత్సాహం లభిస్తుంది. సాగుకు సమాయత్తమయ్యే ముందు సమీపంలోని ఉద్యానాధికారుల్ని సంప్రదించి, తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

వంగలో తెగుళ్లు అరికడదాం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: వంగలో సస్య రక్షణ చర్యల ద్వారా తెగుళ్లను సులువుగా అరికట్టవచ్చని ఉద్యాన శాఖ అధికారిణి మానస తెలిపారు. ప్రస్తుతం వంగ తోటలో రసం పీల్చే పురుగు ఉంది. అది ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చేస్తుంది. దీంతో ఆకులు పసుపు రంగులోకి మారి పైకి ముడుచుకుని ఎండిపోతాయి. దిగుబడులపై ప్రభావం చూపుతాయి. వీటి నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తెల్లదోమ అధికంగా ఉంటే ఎసిఫేట్ 1.5 గ్రాముల మందు.. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పంటలో ఎర్రనల్లి ప్రభావంతో ఆకులు పాలిపోయి తెల్లగా మారతాయి. ఆకులపై సాలె గూడు వంటి తీగలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

మమ్మేలు మరిడిమాంబకు వందనం

అనకాపల్లి విజయరామరాజుపేట మరిడిమాంబ జాతరలో భాగంగా సారె ఊరేగింపు సోమవారం ఘనంగా జరిగింది. నోరూరించే వంటకాలను మహిళలు పురవీధుల్లో ఊరేగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. –అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

కల్వలే దిక్కు.. కష్టాలు ఎప్పటికి గట్టెక్కు?

కాలువలో స్లూయిస్ కుప్పకూలింది. కల్వలే అధ్వాన్నంగా మారాయి. సాగునీటిని పొలాలకు మళ్లించుకునేందుకు అన్నదాతలు పడుతున్న అవస్థలకు అద్దం పడుతుంది చిత్రం. రబీ సీజన్‌లో తాండవ

జలాశయం నుంచి పొలాలకు వచ్చే నీరు అంతంతమాత్రమే. కొద్దిపాటి జలాలను జాగ్రత్తగా మళ్లించుకోవాల్సిందే. సక్రమంగా నీరు చేరాలంటే స్లూయిస్‌లే కీలకం. ఎక్కడ చూసినా కాలువల్లో శిథిలావస్థకు చేరి కుప్ప కూలి స్లూయిస్‌లే దర్శనమిస్తున్నాయి. పాయకరావుపేట మండలం శ్రీరాంపురం శివారులో స్లూయిస్ తలుపు ఊడిపోవడంతో నీటికి అడ్డుకట్ట వేసేందుకు రైతులు యూరియా సంచులు, కర్రలను అడ్డుగా ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

కొన ఊపిరులకు కొత్త జీవమిచ్చేలా..

ఐసీయూల మాదిరి ఆధునిక అంబులెన్సులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఆపద సమయంలో ఆగమేఘాలపై వచ్చే 108 అంబులెన్స్‌ల్లో కూటమి ప్రభుత్వం చలవతో సదుపాయాలు మరింత మెరుగయ్యాయి. ఆరోగ్య పరిస్థితి విషమించి ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి తిరిగి ఊపిరిపోసే విధంగా ఐసీయూల్లో ఉండే పరికరాలు కొత్త అంబులెన్స్‌ల్లో సమకూర్చారు. ఈ వాహనల్లో కొత్తగా సమకూర్చిన వెంటిలేటర్, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్ (ఏఈడీ) తదితర పరికరాలతో ఎక్కువ మంది ప్రాణాలు కాపాడే వీలుకలిగింది. ప్రమాదాల్లో గాయపడిన వారికి మరిన్ని వైద్య సేవలు దగ్గరయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

జాతీయ రహదారిపై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే నక్కపల్లి, ఎలమంచిలి, అనకాపల్లి, కశింకోట ప్రాంతాల్లో సేవలందించే వాహనాల్లో వీటిని సమకూర్చారు. పెద్దగా వైద్య సదుపాయాలు లేని మారుమూల ప్రాంతాల్లో సేవలందించే వాహనాల్లోనూ వీటిని ఏర్పాటు చేశారు. కొత్తగా సదుపాయాలతో వచ్చిన ఈ వాహనాలు మంచి సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాయి.

వాహనాల సంఖ్య: 22

ఐసీయూ, ఏఈడీతో ఉన్న వాహనాలు: 6

వెంటిలేటర్ సదుపాయంతో వచ్చిన కొత్త అంబులెన్స్

జిల్లాలోని 24 మండలాల్లో 108 వాహనాలు సేవలు అందిస్తున్నాయి. ఇటీవల పాత వాహనాలను తొలగించి కొత్త వాటిని సమకూర్చారు. వీటిలో వెంటిలేటర్, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్ పరికరాలు ఉండటంతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వారిని ఆసుపత్రికి చేరేవరకూ ప్రాణాలు నిలబెడతాయి. గుండెపోటుకు గురైన వారికి ఇందులో పరికరాలు బాగా ఉపయోగపడతాయి. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి శ్వాస తీసుకోడానికి ఇబ్బంది పడుతున్న వారికి, కోమాలోకి వెళ్లిపోయే పరిస్థితులు ఎదురైన వారిని కాపాడేందుకు ఈ పరికరాలు అవసరం. ఆకస్మికంగా గుండె ఆగిపోయినప్పుడు విద్యుత్ షాక్ ఇవ్వడం ద్వారా గుండె లయను పునరుద్ధరించి ప్రాణాలు కాపాడే పరికరాన్నీ ఈ వాహనాల్లో అందుబాటులో ఉంచారు. వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తిని ఒక చోటు నుంచి మరో చోటుకి తరలించడానికి ఇవి బాగా ఉపయోగపడతాయి.

ఆరు వాహనాల్లో ప్రత్యేక సదుపాయాలు

జిల్లాలోని అనకాపల్లి, నక్కపల్లి, వి.మాడుగుల, చోడవరం, నర్సీపట్నం, రావికమతం ప్రాంతాల్లో ఉన్న 108 అంబులెన్స్‌లలో వెంటిలేటర్‌తోపాటు ఏఈడీ సదుపాయాలు ఉన్నాయి. ఐసీయూలో ఉన్న అన్ని సదుపాయాలు ఇందులో ఉంటాయి. వాహనంలో ఉన్న బ్యాటరీ సాయంతో షాక్ ఇచ్చి గుండెపోటుకు గురైన వారిని బతికించే అవకాశం ఉంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆధునిక సెక్షన్ ఆపరేటర్ పరికరాలూ ఇందులో ఉన్నాయి. ప్రమాద స్థలానికి 20 నిమిషాల్లోనే ఈ వాహనాలు చేరుకుంటున్నాయి.
– ఎం.సురేష్, విశాఖ, అనకాపల్లి జిల్లాల మేనేజర్

ఆగని మృత్యుఘోష

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జనవరి నెలలో రహదారి ప్రమాదాల నివారణ మాసోత్సవాలు నిర్వహించారు. రోడ్డుపై ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించేలా నెలరోజుల పాటు విస్తృత ప్రచారం చేశారు. కానీ రహదారులపై మృత్యుఘోష ఈనాటికీ ఆగకపోవడంపై ఎస్పీ తుహిన్‌సిన్హా అసహనం వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణపై పోలీస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలిచ్చారు.

✦ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించారు. ఇక్కడ రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ చేయాలని నిర్ణయించారు. ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించే కార్యక్రమం ప్రారంభించారు. నిబంధనలు పాటించేలా వాహనదారులకు జరిమానాలు విధించాలని, రాత్రివేళల్లో డ్రైవర్లతో ముఖం కడిగించే కార్యక్రమం చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ మోహనరావు జాతీయ రహదారి మొబైల్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జనవరి నెలలో దుర్ఘటనలివీ..

మొత్తం రహదారి ప్రమాదాలు : 64 మృతులు : 34

శిరస్త్రాణం లేక మృతిచెందిన ద్విచక్రవాహనదారులు : 10

ఎక్కువ ప్రమాదాలు జరిగింది : 16వ నంబరు జాతీయ రహదారిపై ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య, రాత్రి 6 నుంచి 9 గంటల మధ్య

జిల్లాలో జాతీయ రహదారి పొడవు : 94 కిలోమీటర్లు

రూ.12 కోట్లతో మౌలిక వసతులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సమగ్ర శిక్ష డీఈఈ కర్రి గణేష్ పేర్కొన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 2.05 కోట్లతో జరుగుతున్న బాలికల వసతి గృహనిర్మాణ పనుల్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ నిధులతో అదనపు గదుల నిర్మాణం, భవిత భవనాలు, రసాయన ప్రయోగశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేస్తున్నామన్నారు. పీఎంశ్రీ పథకం కింద మూడు విడతల్లో 40 పాఠశాలల్లో అదనపు సదుపాయాలు కల్పించామన్నారు. ఇంటర్మీడియట్ బాలికలకు 12 కస్తూర్బా విద్యాలయాల్లో రూ. 21.52 కోట్లతో వసతి గృహాల నిర్మాణపనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో దేవరాపల్లి, అచ్యుతాపురం, బుచ్చెయ్యపేట, కె.కోటపాడు, కశింకోట, కోటవురట్ల, మాకవారపాలెం, నర్సీపట్నం, నాతవరం, రావికమతం, రోలుగుంట, వి.మాడుగుల, ఎస్.రాయవరం మండలాల్లో పనులు జరుగుతున్నాయన్నారు.

కోతులు కిచకిచ.. నిధులు కటకట!

★ మున్సిపాలిటీకి భారంగా మర్కటాలు

★ గత ఏడాదిలో 400 మందికి పైగా గాయాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఎలమంచిలి పట్టణంలో ప్రజలకు ఇప్పుడు ప్రధాన సమస్య ఏంటనే ప్రశ్న వస్తే... అత్యధికుల నుంచి వచ్చే సమాధానం ఒకటే. అది కోతుల బెడద. పట్టణంతో సహా పురపాలక సంఘం పరిధిలోని విలీన గ్రామాల్లో వానరాల సంఖ్య పెరిగిపోయింది. దొంగల కంటే వీటికే ఎక్కువగా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో వందల సంఖ్యలో ఉండే కోతుల సంఖ్య ఇప్పుడు వేలకు పెరిగింది. తొలుత కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ సమస్య అన్ని వార్డులకు పాకింది. ప్రతినెలా 30 నుంచి 40 మంది గాయాల పాలవుతున్నారు. గత ఏడాది 400 పైనే గాయపడ్డారు. జామ, కొబ్బరి, మామిడి, అరటి, కూరగాయలు, అరటి జామ కొబ్బరి బొప్పాయి రైతులను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయి.

కోతుల పట్టివేత ప్రజలకే కాదు.. ఎలమంచిలి పురపాలక సంఘానికీ భారంగా మారింది. వీటిని పట్టుకుని అటవీ ప్రాంతాల్లో వదిలిపెట్టాలని పట్టణంలోని అని ప్రాంతాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అయితే వీటిని పట్టుకునే వారు కోతుల్లో పెద్దవాటికి రూ.1800, చిన్న వాటికి రూ. 1600 కూలీలు అడుగుతున్నారు. ఇంత సొమ్ము ఇచ్చే పరిస్థితి మున్సిపాల్టీలో లేదని.. రూ. 600 మించి ఇవ్వలేమని అధికారులు చెబుతున్నారు.

ఎలమంచిలిలోని ఓ వీధిలో కోతుల గుంపు

కోతుల సంఖ్య : 2000 పైనే	
	ఒక్కో కోతిని పట్టడానికి కూలీలు అడుగుతున్నది: రూ. 1600 నుంచి రూ. 1800 (రూ.32 లక్షలకు పైగా)
	మున్సిపాలిటీ ఇస్తామన్నది రూ. 600 నుంచి రూ. 800 వరకూ (రూ. 12 లక్షలకుపైగా)

రూ.600 మించి ఇవ్వలేం... కోతులు పట్టి అడవిలో విడిచిపెట్టడానికి బాగా ఎక్కువ డబ్బులు అడుగుతున్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని అంత చెల్లించడం సాధ్యం కాదు. ఇతర జిల్లాల వారితో మాట్లాడుతున్నాం. త్వరలోనే ఈ సమస్య పరిష్కరించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రజల నుంచి ఒత్తిడి బాగా పెరిగింది. వీటి బాధితులు పెరుగుతున్నారు.
– బాకూరి ప్రసాదరాజు, మున్సిపల్ కమిషనర్

కోతి కరిస్తే ప్రత్యేక మందులు లేవు ... కోతులు కరిస్తే ప్రత్యేకంగా మందులు ఏమీ ఉండవు. కుక్కకాటుకు వేసే ఏంటీ రేబిస్ వ్యాక్సిన్ మాత్రమే ఇవ్వగలుగుతున్నాం. కోతులకు స్వైన్‌ఫ్లూ ఎక్కువగా ఉంటుంది. అది కరవడం వల్ల ఇది సోకే అవకాశం ఉంటుంది. దీనికి మందులు వాడినా ఊపిరితిత్తులు పాడైపోయే ప్రమాదం ఉంది. వీటి దాడిలో గాయపడిన వారు ఎక్కువ మంది ఆసుపత్రికి వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఆసుపత్రి తలుపులన్నీ మూసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.
– నీహారిక, వైద్యాధికారి, ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి

అక్కడ యూనిట్.. ఇక్కడ బిల్లింగ్

అనకాపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లు అధికంగా వస్తున్నా పీఎం సూర్యఘర్ పథకంలో సౌర విద్యుత్తుకు ఏర్పాటుకు అవసరమైన స్థలం లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ అవకాశం కల్పించింది. సొంత ఊరులో లేదా మరోచోట సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని తద్వారా వచ్చే సౌర విద్యుత్తును ఈపీడీసీఎల్ తీసుకుంటుంది. వినియోగదారు నివాసం ఉంటున్న బహుళ అంతస్తుల భవనాల్లో వినియోగించే విద్యుత్తు బిల్లుకు దీనిని సర్దుబాటు చేస్తారు. రూఫ్ టాప్‌లు అందుబాటులో లేని అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లు, వాణిజ్య సముదాయాలకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఒక కిలోవాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు సుమారు రూ. 50 వేల ఖర్చవుతుందని, వీటికి ఎటువంటి రాయితీ ఉండదని పర్యవేక్షక ఇంజినీర్ జి.ప్రసాద్ తెలిపారు.

రిజిస్ట్రేషన్ ఇలా : పీఎం సూర్యఘర్ వెబ్‌సైట్‌లో వినియోగదారుడి విభాగంలో లాగిన్ అవాలి. నాన్ సబ్సిడీ ఆప్షన్‌కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడు దశల్లో అవసరమైన వివరాలు నమోదు చేసుకోవచ్చు. టోల్ ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

అన్నదాతకు గుర్తింపు.. పథకాలన్నీ వర్తింపు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీకి చర్యలు ముమ్మరమయ్యాయి. యూనిక్ ఐడీగా పేర్కొంటున్న దీని ఆధారంగానే ప్రభుత్వ పథకాలన్నీ వర్తించనున్నాయి. గతంలో 78 శాతం మందికి జారీ చేశారు. మిగిలిన వారికి 'ఫార్మర్ రిజిస్ట్రీ'ని యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేయాలని ఆదేశాలొచ్చాయి. రైతులకు ఏఏ ప్రాంతాల్లో ఎన్ని సర్వే నంబర్లలో భూములు ఉన్నా.. వాటన్నింటికీ ఒకే విశిష్ట సంఖ్య కేటాయించనున్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) సిబ్బంది అంతా ఇప్పుడీ పనుల్లో నిమగ్నమయ్యారు.

రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ల కోసం వేచి ఉన్న రైతులు

▶▶ జిల్లాలో 2.8 లక్షల మంది రైతులకు ఈ రిజిస్ట్రేషన్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఏడాది 2.26 లక్షల మందికి పూర్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో గత పది రోజుల్లో నాలుగు వేల మందికి విశిష్ట సంఖ్య కేటాయింపునకు చర్యలు తీసుకున్నారు. ఇంకా మిగిలిన 50 వేల మందికి చేయనున్నట్లు జిల్లా వ్యవసాయాభివృద్ధి అధికారిణి **ఆశాదేవి** చెప్పారు. రైతులు ఆధార్ నంబరు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబరుతో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

▶▶ సాగు భూమి ఉన్న ప్రతి రైతు వివరాలు నమోదు చేసి 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తున్నారు. పీఎం కిసాన్‌తోపాటు భవిష్యత్తులో పథకాలన్నీ ఈ నంబరు ఆధారంగానే అందనున్నాయి. బ్యాంకు రుణాలు పొందేందుకూ తప్పనిసరి చేయనున్నారు. పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు, రాయితీలు, బీమా వర్తింపునకు ఈ సంఖ్యనే ప్రామాణికంగా తీసుకుంటారు. అన్ని ఆర్ఎస్‌కేల్లో వ్యవసాయ సహాయకులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. గత ఏడాది చాలా మంది రైతుల తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఇప్పుడు ఎక్కడెక్కడో ఉంటున్న వారు, ఫోన్ నంబర్లు మారిపోయిన వారికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

మాడుగుల భేష్!

దేవరాపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ పథకాల సమర్థ అమలు... పాలనలో మాడుగుల నియోజకవర్గం జిల్లాలో ముందంజలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా పాలన తీరుపై ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు ప్రభుత్వ 132 అంశాలను కొలమానంగా తీసుకుంది. అందులో 91 అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన నియోజకవర్గానికి A+ గ్రేడు దక్కింది.

బండారు సత్యనారాయణమూర్తి

✦ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు పాల్గొనగా కలెక్టర్లు వర్చువల్ పద్ధతిలో హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం పనితీరుపై విశ్లేషించిన సీఎం రాష్ట్రంలోని 13 నియోజకవర్గాలను ఎప్లస్‌గా ప్రకటించారు.

ఇందులో జిల్లాలోని మాడుగులకు 9వ స్థానం దక్కింది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితోపాటు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, అధికారుల పనితీరు బాగుందంటూ సీఎం కితాబు నిచ్చారు. పరిపాలనలో ఇదే దూకుడుతో అందరూ సమష్టిగా పనిచేయాలని సీఎం సూచించారు.

✦ **అందరి సహకారంతోనే :** కలెక్టరు విజయకృష్ణన్ సహకారంతో జిల్లా అధికారులు మెరుగైన పనితీరు కనబరిచారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాల అధికారులు, ఉద్యోగుల నిబద్ధత, కూటమి నాయకుల సమష్టి కృషి వల్ల ప్రజలకు మెరుగైన ప్రభుత్వ పాలన అందించగలిగాం. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం ఎంతో ఉంది. ముమ్ముందు ఇదే తరహాలో అందరితో కలిసి ముందుకు సాగుతాం. ప్రభుత్వ సేవల్ని ప్రజలకు మరింత చేరువ చేస్తాను. – **బండారు సత్యనారాయణమూర్తి, మాడుగుల ఎమ్మెల్యే**

గురుకుల బోధన.. 'పది'ంతల సాధన

పాయకరావుపేట, నక్కపల్లి, న్యూస్‌టుడే

పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ శ్రమిస్తోంది. చదువులో మెరికల్లా తీర్చిదిద్దేందుకు విద్యాసంవత్సరం ఆరంభం నుంచే ప్రభుత్వం విద్యార్థులపై దృష్టిసారించింది. అందరూ ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం తోడ్పాటుతో విద్యాబుద్ధులు నేర్పించే క్రతువుకు జులై నుంచి శ్రీకారం చుట్టింది. తాజాగా కనీసం 35 మార్కులు తెచ్చుకోలేని వారికి గురుకుల బోధన చేయాలని సంకల్పించింది.

ఈ ఏడాది ఆది నుంచి విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులను, అధికారులను ప్రణాళిక అమలులో భాగస్వాములను చేశారు. మార్కుల ఆధారంగా ఎ, బి, సి, డి గ్రేడులుగా విభజించారు. ఆ తర్వాత షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా ఎంపిక చేసి ముఖ్యమైన ప్రశ్నలను సాధన చేయించడం మొదలుపెట్టారు. గతేడాది డిసెంబరు 6 నుంచి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నారు. పర్యవేక్షణ బాధ్యతలను మండల స్థాయి అధికారులకు అప్పగించారు.

రోజువారీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

వసతిగృహాల్లో..: జిల్లాలో ఈ ఏడాది 20 వేల మంది పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం 35 మార్కులు తెచ్చుకోలేకపోతున్న వారిని ఇటీవల గుర్తించారు. సుమారు 2,500 మంది చదువులో వెనుకబడి ఉన్నట్లు తేలింది. వీరికి గురుకుల విధానంలో బోధించాలని నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో పాఠశాలలో సగటున ఐదుగురు విద్యార్థులు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్నారు. వీరిని పాయకరావుపేట, నక్కపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం, అనకాపల్లిలోని వసతిగృహాల్లో ఉంచి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే పాయకరావుపేటలోని వసతిగృహంలో పది మంది చదువుకుంటున్నారు. వసతిగృహాలకు పంపేందుకు కొన్నిచోట్ల తల్లిదండ్రులు అంగీకరించడం లేదు. వారిని ఒప్పించి వంద శాతం ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

ప్రత్యేక పర్యవేక్షణ... ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో తల్లిదండ్రుల ఆమోదంతో సుమారు 300 విద్యార్థుల నివాస శిబిరాల్లో ఉండేందుకు అంగీకారం తెలిపారు. నెలరోజులకు ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన సిలబస్‌ను బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యాయుల బోధిస్తారు. దీనిపై హెచ్.ఎం.లతో ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. జిల్లా అధికారులు మానిటరింగ్ చేస్తారు.– **గిడ్డి అప్పారావునాయుడు, డీఈఓ**

'డయల్ యువర్ సీఎండీ'కి స్పందన

విశాఖపట్నం: విద్యుత్తు వినియోగదారుల సమస్యలకు సత్వరం పరిష్కారం చూపేందుకు ఈపీడీసీఎల్ సోమవారం ప్రారంభించిన 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 48 మంది తమ విద్యుత్తు సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడిలో జాప్యం, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల అంచనాలు, లైన్ల మార్పు, బిల్లులు, స్తంభాల మార్పిడి వంటి పలురకాల సమస్యలపై ఫిర్యాదులు రాగా వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పట్టుదలతో పతకాల వేట

చీడికాడ, న్యూస్‌టుడే

కుస్తీపై మక్కువ ఆ బాలుడిని గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయికి తీసుకెళ్లింది. తన ఆసక్తికి సాధనను జోడించి దృఢసంకల్పంతో మల్లయుద్ధంలో ఎదుగుతున్నాడు. వచ్చిన అవకాశాలను ఒడిసిపట్టుకొని జయకేతనం ఎగురవేస్తున్నాడు.

చీడికాడ మండలం వింటిపాలెం గ్రామానికి చెందిన సిరుసుపల్లి లక్ష్మీనారాయణ వరహాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈ బాలుడికి మొదటి నుంచీ కుస్తీ అంటే ఇష్టం. ఉన్నత పాఠశాలలో ఇతడి అభిరుచిని గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడు సింహాచలం ఆ దిశగా ప్రోత్సహించి, ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. అండర్-14 విభాగంలోని కుస్తీ పోటీల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ వరసగా ప్రథమస్థానంలో నిలిచి స్వర్ణపతకం కైవసం చేసుకున్నాడు. దీంతో జాతీయస్థాయిలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది.

ప్రత్యర్థితో కుస్తీ పోటీలో తలపడుతున్న లక్ష్మీనారాయణ

ఏషియన్ గేమ్స్ ఆడాలని లక్ష్యం.. నాకెంతో ఇష్టమైన కుస్తీలో రాణించాలన్నది కోరిక. జాతీయ స్థాయిలో కొద్దిపాటి తేడాతో ఓడిపోవడంతో మరింత పట్టుదల పెరిగింది. వ్యాయామోపాధ్యాయుడు సింహాచలం సహకారంతో కుస్తీలో మరిన్ని మెలకువలు నేర్చుకుంటున్నాను. ఈ క్రీడకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లోనూ మరింత మంది క్రీడాకారులు రాణించేందుకు అవకాశం లభిస్తుంది. ఎప్పటికైనా ఏషియన్ గేమ్స్ ఆడాలనేది లక్ష్యం.
– సిరుసుపల్లి లక్ష్మీనారాయణ

■ ఇటీవల దిల్లీలో జరిగిన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 విభాగంలో కుస్తీ పోటీలో పాల్గొన్నాడు. మొదటి, రెండో రౌండులో బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల క్రీడాకారులపై విజయం సాధించాడు. మలివిడతలో మధ్యప్రదేశ్ క్రీడాకారుడితో పోటీపడగా.. స్వల్ప తేడాతో లక్ష్మీనారాయణ ఓటమి చెందాడు. జాతీయస్థాయి పోటీలో చక్కటి ప్రతిభ చూపిన లక్ష్మీనారాయణను వరహాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరహామూర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు సింహాచలం, గ్రామపెద్దలు, స్కూల్ కమిటీ ప్రతినిధులు అభినందించారు.

తక్కువ వడ్డీకే రుణాలు

డీసీసీబీ ఛైర్మన్ తాతారావుకు కల్యాణ మండపానికి స్థలాన్ని చూపిస్తున్న పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ శ్రీనివాసరావు తదితరులు

కశింకోట, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో (డీసీసీబీ) ప్రాసెసింగ్ ఛార్జీలు లేకుండా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఛైర్మన్ కోన తాతారావు చెప్పారు. కశింకోట, నర్సింగబిల్లి పీఏసీఎస్‌లను సోమవారం సందర్శించారు. యూరియా సరిపడా అందడం లేదని, రుణ పరిమితి పెంచాలని, కౌలు రైతులకు రుణాలివ్వాలని పలువురు రైతులు కోరారు. మార్క్‌ఫెడ్‌తో చర్చించి మూడు రోజుల్లో యూరియా నిల్వలు పంపేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ రుణ పరిమితి పెంపుపై ప్రభుత్వంతో చర్చిస్తామని, ఎస్సీ, ఎస్టీలకు ఎకరాకు రూ. 5 లక్షల నుంచి అవసరాన్ని బట్టి పెంచుతామని హామీ ఇచ్చారు. గతంలో రైతులు మరణిస్తే బీమా పరిహారం రూ. 15 వేలు మాత్రమే ఉండగా.. ప్రస్తుతం రూ. 50 వేలకు పెంచామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సిదిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘానికి 50 సెంట్ల భూమి ఉందని, కల్యాణ మండపం నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. నర్సింగబిల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు నిరంజన్‌కుమార్ సంఘానికి ప్రహరీ గోడ అవసరమని కోరగా, నిధులు కేటాయిస్తామని తెలిపారు.

(c) eenadu

ఈ బండికి దూకుడెక్కువ!!

అదుపు చేయలేని స్థాయిలో వేగం
ప్రమాదాల బారిన చోదకులు

ఈనాడు-విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యం వల్లే అని అధికారులు గుర్తించారు. భారీ వాహనాలను అధిగమించటానికి (ఓవర్‌టేక్) ద్విచక్ర వాహన చోదకులు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళుతూ అదుపు తప్పి డివైడర్లను ఢీకొని మృతి చెందిన ఘటనలూ ఎక్కువే ఉన్నాయి.

» 2025లో జరిగిన ప్రమాదాలు: 1,086
» అతివేగం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్, నిబంధనల ఉల్లంఘనలతో జరిగినవి: 143
» 2023 ఘటనలపై విశ్లేషణ: అతివేగంతో 270 మంది మృతి చెందగా, 976 మంది గాయపడ్డారు
» ప్రమాదాల్లో చనిపోయిన వారిలో పాదచారులు: దాదాపు 17 శాతం మంది.

రద్దీ సమయంలో భారీ వాహనాలు, బస్సులను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కిందపడుతున్నవారి మీదుగా వాహనాలు వెళ్లి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనలు నగరంలో ఏటా పదుల సంఖ్యలో జరుగుతున్నాయి. 'బీఆర్‌టీఎస్'లో బస్సులు వెళ్లాల్సిన మధ్య దారిలో కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించడమే కాకుండా, బస్సులను ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లంకెలపాలెం నుంచి గాజువాక-షీలానగర్-ఎన్ఏడీ మధ్య పోర్టు లారీలు, పరిశ్రమలకు వెళ్లే వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. బొగ్గు, రాళ్లు పడిన చోట.. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రద్దీలో లోడు లారీలను ఓవర్‌టేక్ చేస్తూ ద్విచక్ర వాహనాల హ్యాండిళ్లు లారీలను తాకి అదుపు తప్పుతున్నారు. కొందరు టైర్ల కింద పడిపోయిన ఘటనలూ గతేడాది జరిగాయి.

అంచనా వేయలేక

సిగ్నల్స్ వద్ద 'గ్రీన్ లైట్' పడగానే అతివేగంతో ద్విచక్ర వాహనాలను దూకిస్తూ కొందరు నడుపుతున్నారు. దీంతో ఇతర వాహనాలు ఢీకొంటున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్, పోలీసులు ఉండని నగరంలోని అంతర్గత కూడళ్ల వద్ద కార్ల ముందు కెళుతున్న ద్విచక్ర వాహన చోదకులు ఒక్కసారిగా మలుపు తిరుగుతున్నారు. అతివేగంతో ప్రయాణించే సమయంలో ముందున్న వాహనాలు ఆపినప్పుడో, సిగ్నల్స్ వేయకుండా లేన్ క్రాస్‌చేసినప్పుడో, రోడ్లపై గుంతలు ఉన్నప్పుడో అంచనా వేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా బీచ్ రోడ్డులో పలు చోట్ల మలుపులు గుర్తించక, చీకట్లో వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్స్) గమనించక ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పుతున్నారు. ఎన్ఏడీ-గాజువాక మధ్య కొన్ని చోట్ల సెల్ఫ్ ప్రమాదాలు (కంటైనర్లు జారిపోవడం), లోడు వాహనాల బ్రేకులు ఫెయిల్ కావడం, వేగం అదుపు చేయలేక ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు.

రాంగ్‌రూట్ ప్రయాణం.. తీసింది నిండు ప్రాణం

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఒక్క రాంగ్ రూట్ ప్రయాణం రెండు కుటుంబాలను చీకటిలోకి నెట్టింది. పేదరికంతో పోరాడుతున్న వారి ఆశలను చిదిమేసింది. అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు ప్రాణాలతో పోరాటం చేస్తున్నారు. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు తెలిపిన వివరాల మేరకు... అచ్యుతాపురం మండలం యర్రవరానికి చెందిన అప్పికొండ సాయి (23), రావాడ శ్రీను (28) స్నేహితులు. ఇద్దరూ అచ్యుతాపురంలోని దుస్తుల కంపెనీలో పనిచేస్తూ కుటుంబాలకు ఆదరువుగా ఉంటున్నారు. విధులు ముగించుకొని ఆదివారం రాత్రి తిరిగి వస్తుండగా.. అచ్యుతాపురం-సెజ్ రోడ్డులో అమూల్ డెయిరీ వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చిన పాల వ్యాను వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయి తలకి తీవ్రగాయమై మృతి చెందగా, శ్రీను కొన ఊపిరితో విశాఖలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాల కోసం పోరాడుతున్నాడు.

★ ఆదివారం రాత్రి స్నేహితుడి పుట్టినరోజు వేడుక కోసం స్నేహితులిద్దరూ ముందుగా పని ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. మరో అరగంటలో స్నేహితులను కలుస్తున్నామనే ఉత్సాహంతో ఉన్న వీరి ఆనందాన్ని వ్యాను రూపంలో విధి చిదిమేసింది. శిరస్త్రాణం ధరించినా ఉపయోగం లేకుండా పోయింది. వ్యాను ఢీకొన్న వేగానికి ద్విచక్రవాహనం ముందు భాగం అంతా నుజ్జయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావాడ శ్రీనుది నిరుపేద కుటుంబం. తల్లి ఆశా కార్యకర్తగా పనిచేస్తున్నారు.

శ్రీను (పాతచిత్రం) సెజ్ రహదారిలో బైఠాయించిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు

ఆదుకునే కొడుకు అందనంత దూరాలకు..

అప్పికొండ సాయి తండ్రి సూరిబాబు కిడ్నీ వ్యాధితో రెండేళ్ల క్రితం మరణించారు. తల్లి పద్మ, చెల్లి భవానీలకు సాయి సంపాదనే ఆధారం. బీమా లేని వ్యానుతో పాల రవాణా చేయించారని, పరిహారం అందివ్వాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డెయిరీ కార్యకలాపాలను అడ్డుకున్నారు. సెజ్ రోడ్డులో వాహనాలను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించారు. చాలాకాలంగా రాంగ్ రూట్‌లో పాల వ్యాన్ల రాకపోకలు సాగిస్తున్నా డెయిరీ యాజమాన్యం పట్టించుకోలేదని మండిపడ్డారు. గ్రామపెద్దలు డెయిరీ ప్రతినిధులు, వ్యాను యాజమానితో జరిపిన చర్చలు ఫలించి రూ. 15 లక్షల పరిహారం అందివ్వడానికి అంగీకారం కుదిరింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖరరావు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLI
E.P.94/2023 in O.S.944/2021
Between:
D.V.R.R.N. Guptha ...D.Hr
And:
Smt. Peela Venkata Vijaya Lakshmi and others ...J.Drs

వేలం ప్రకటన

పై నెంబర్ డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాది- J. Drకు హక్కు అనుభవములు గల ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని శ్రీ కోర్టు వారు తే.27-02-2026దిన పగలు గం.10:30నింటు లగాయతు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుదురు. గావున కావలసినవారు వేలం రోజున పై కోర్టుకు హాజరు అయి వేలంపాట పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

SCHEDULE

Survey No. 158/11, extent of 338 sq.yds Site, Desapatrunipalem, Parawada Mandal, Visakhapatnam-21, ward no.55, being un devided and un specified share with residence. Boundaries by: EAST: Karri Satya Rao, Seeramsetty Narayana's Land; SOUTH : Peela Appala Surya Siva Satya Rao's Land; WEST : Peela Appala Surya Siva Satya Rao's Land; NORTH Road
D.Hr value : 30,00,000/-
Amin Value: 50,00,000/-
Market Value: 33,88,500/-
// By Court Order //
RAPETI GOVINDA RAJU
Advocate,
Anakapalle
Cell: 9247236244
Anakapalle
09-02-2026

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మపాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంపై వస్తున్న బి.వీర్రాజును క్వారీ లారీ ఢీకొట్టింది. తీవ్రగాయాలతో క్షతగాత్రుడు విశాఖపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

यूनियन बैंक ऑफ़ इंडिया यూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి బ్రాంచ్ (06501) మెయిన్ రోడ్డు, యలమంచిలి, అనకాపల్లి జిల్లా-531055. ఫోన్: 08931-231042, 6281700466

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి బ్రాంచ్ వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి బ్రాంచ్‌కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేదీ. 13-03-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 13-03-2026, ము॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తును సమర్పించుటకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనే ముందుగా ధరావత్తును డిపాజిట్ చేయాలి

ఋణగ్రహీత : 1) శ్రీ కట్టుమూరి సురేష్, S/o. కట్టుమూరి అర్జునుడు, డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. 2) శ్రీమతి కట్టుమూరి శిరీష, W/o. కట్టుమూరి సురేష్, డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. హామీదారు : శ్రీ ధనమంతరావు గంగాధరావు, S/o. ది సత్యనారాయణ, హెచ్.నెం. 1-7, కర్నాల వీధి, కట్టబోలు, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061.
బకాయి మొత్తం: తేది.06.02.2026 నాటికి రూ. 42,51,628.07 (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఒక వెయ్యి ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు: ప్రైమరీ సెక్యూరిటీ : అనకాపల్లి జిల్లా, యలమంచిలి యస్ఆర్ఓ, రాంబిల్లి మండలం, దిమిలి గ్రామం & పంచాయితీ, రాజీవ్‌వీధి పడమర వైపు, సర్వే నెం.214/2 లో 205.33 చ॥గ॥లో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (జిఎఫ్+ఎఫ్+యస్ఎఫ్). హద్దులు: తూర్పు: నాగిరెడ్డి మోజేష్ యొక్క స్థలం, దక్షిణం: సిగిరెడ్డి కృష్ణ యొక్క స్థలం, పడమర: డబ్బిరి సుబ్రహ్మణ్యం యొక్క ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 50,30,000/-	ధరావత్తు: రూ. 5,03,000/-	బిడ్ పెంపుదల: రూ. 51,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింకును దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.
తేది : 06.02.2026, స్థలం: యలమంచిలి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దివ్యాంగులకు ఉచితంగా మోటారు వాహనాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఈ నెల 11న మోటారు వాహనాలను ఉచితంగా అందజేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు (ఏడీ) కె.కవిత తెలిపారు. మహిళలకు 50 శాతం కేటాయించినట్లు చెప్పారు.

అర్హతలివీ.. : అభ్యర్థుల వయసు 25-45 ఏళ్లలోపు ఉండాలి. వార్షికాదాయం రూ.3 లక్షల్లోపు ఉండి, సదరం ధ్రువపత్రంలో వైకల్యం 70 శాతం ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. గతంలో మోటారు వాహనం పొంది ఉండకూడదు. సహాయ పరికరం లేకుండా నడవాల్సి ఉంటుంది.

11న ఇంటర్వ్యూలు: మోటారు వాహనాల పంపిణీకి ఈనెల 11న జేసీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరగనున్నాయి. విశాఖ జిల్లాకు 60 బైకులు మంజూరు కాగా 76 దరఖాస్తులు, అల్లూరి సీతారామరాజు జిల్లాకు 30 బైకులు మంజూరు కాగా 66 దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఉపకరణాలకు దరఖాస్తులు: ఉపకరణాలు అవసరమైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏడీ కవిత చెప్పారు. వినికిడి పరికరాలు, చంక కర్రలు, మూడు చక్రాల వాహనాలు, కృత్రిమ కాళ్లు, లింబ్స్ అందజేస్తామన్నారు.

రైతేరాజు

లాభాల.. పూబంతి

బొప్పాయిలో అంతర పంటగా..

విరుల సాగులో సత్ఫలితాలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సత్ఫలితాలు సాధిస్తున్నారు పాయకరావుపేట మండలం అరట్లకోటకు చెందిన రైతు గర్లంక గోవిందు. ఆధునిక పద్ధతులు, సేంద్రియ విధానాలు ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పది ఎకరాల విస్తీర్ణంలో ఐదేళ్లుగా బంతి, బొప్పాయి సాగు చేస్తున్నారు. బొప్పాయి తోట చుట్టూ బంతి మొక్కలు నాటడం వల్ల తెగుళ్లు ఆశించకుండా రక్షణగా ఉండటంతోపాటు అదనపు ఆదాయం వస్తోంది. బిందు సేద్యంతో సాగునీరు ఆదా అవుతోంది. ఎకరాకు 15 ట్రాక్టర్ల పశువుల గెత్తం వేస్తున్నారు. వేపనూనె పిచికారీ, పొలం చుట్టూ ధాన్యపు పొట్టుకు మంట పెట్టి పొగ పెడుతున్నారు. బొప్పాయి పంట సైతం ఐదు నెలల్లోనే కాపునకు వస్తోంది. బెంగళూరు నుంచి బంతి నారును ఒక్కో మొక్క రూ.4 చొప్పున కొనుగోలు చేసి తీసుకువస్తున్నారు. ఎకరాకు రూ.60 వేల పెట్టుబడి అవుతుండగా రోజుకు సగటున 500 కేజీల చొప్పున నెల రోజులపాటు పూల దిగుబడి వస్తోంది. కేజీ రూ.60 చొప్పున విశాఖపట్నం, అనకాపల్లి మార్కెట్లకు పంపుతున్నారు.

క్రిమిసంహారక మందులకు దూరం: పంటలకు ఏమాత్రం క్రిమిసంహారక మందులు వాడను. పొలం చుట్టూ తారు అట్టలు పెడుతుంటా. బిందు సేద్యంతో మంచి ఫలితాలొచ్చాయి. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నా. కలుపు సమస్య పెద్దగా లేదు. కూలీల ఖర్చు తగ్గింది. - గోవిందు, రైతు

భూసార పరీక్ష చేయించారా?

ఈనాడు మీతోడు
సందేహాలుంటే ఫోన్ చేయండి

అనకాపల్లి జిల్లాలో వరి, చెరకు, అల్లూరి జిల్లాలో వరితోపాటు కాఫీ, కూరగాయలు అధికంగా సాగు చేస్తున్నారు. వరి పంటకు ఎకరాకు 32 కేజీల నత్రజని వేస్తే సరిపోతుంది. ఇంతకు రెండింతలు అధికంగా 67 కేజీల చొప్పున రైతులు వేస్తున్నారు. చెరకు పంటకు 45 కేజీల అవసరం కాగా 101 కేజీలు వేస్తున్నారు. అధిక నత్రజని వేయడం వల్ల భూసారం దెబ్బతింటోంది. పంటల సాగుకు ముందే భూసార పరీక్షలు చేయించి, ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే ఈ పరిస్థితి తలెత్తదు. మట్టి నమూనాల సేకరణ, ఎప్పుడు తీయాలి, పరీక్ష చేయించాలంటే ఎంత ఫీజు చెల్లించాలి తదితర సందేహాల నివృత్తికి 'ఈనాడు-మీతోడు' భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచాలకులు ప్రసాద్‌తో ఫోన్ ఇన్ నిర్వహిస్తోంది. - న్యూస్‌టుడే, అనకాపల్లి

తేదీ: 10.02.26, మంగళవారం
8331056365, 8008574721
సమయం: ఉదయం 11 నుంచి 1 గంట వరకు

జాఫ్రా @ రూ. 250

మన్యంలో జాఫ్రా సాగు గిరిజనులకు ఆదాయ వనరుగా మారింది. ఈ గింజల ధర గతంలో కేజీ రూ.40 నుంచి రూ.50కి మించి లేదు. రెండేళ్లుగా డిమాండు పెరగడంతో ప్రస్తుతం రూ.250 వరకు పలుకుతోంది. ఒకప్పుడు పెరటి మొక్కగా, పొలం గట్లపై పెంచే రైతులు నేడు ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల, పాడేరు మండలాల్లో కొందరు రైతులు కాఫీ తోటల్లో అంతర పంటగా జాఫ్రాను ఎంచుకుంటున్నారు. - న్యూస్‌టుడే, గూడెంకొత్తవీధి

మూడు గంటల్లో..

చెరకు నాట్లు వేయొచ్చు

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? ఎకరా విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నా. మొవ్వు చనిపోతుంది. - సీహెచ్ నర్సింగరావు, పెదపాడు

✔: కాండం తొలిచే పురుగు ఆశిస్తే ఇలా జరుగుతుంది. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు పది కేజీలు వేయాలి.

? చెరకు నాట్లు వేసేందుకు యంత్రం ఉందా. - ఆడారి లక్ష్మణరావు, మంగళవరప్పుపేట

✔: ట్రాక్టరుతో నడిచే యంత్రం అందుబాటులో ఉంది. ముందుగా పొలాన్ని లోతుగా, మెత్తగా దున్నుకోవాలి. ఎత్తుపల్లాలు లేకుండా చూసుకోవాలి. యంత్రంతో ఒకేసారి రెండు వరసల్లో నాటుకోవచ్చు. ఎకరా విస్తీర్ణంలో మూడు గంటల్లో నాట్లు పూర్తి చేయవచ్చు. ముగ్గురు మనుషులు అవసరమవుతుంది.

? చోడిలో అంతర పంట వేయవచ్చా. ఏ పంటను సాగు చేయవచ్చు. - దాసుపాత్రుని రమణ, కుమారపురం

✔: చోడిలో అంతర పంటగా కంది సాగు చేయవచ్చు. ఎనిమిది వరసలు చోడి, రెండు వరసలు కంది వేసుకోవాలి. హెక్టారుకు రూ.పది వేల వరకు అదనంగా ఆదాయం రావచ్చు.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త పి.శ్రీదేవి సమాధానాలు ఇచ్చారు. - న్యూస్‌టుడే, అనకాపల్లి

స్వల్పంగా పెరిగిన..

బెల్లం ధరలు

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,900	3,960
మధ్య	3,785	3,820
నాసి	3,350	3,475

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు స్వల్పంగా పెరిగాయి. రంగులు వంద కేజీలకు 60 ధర పెరగగా, మధ్య రకాలు రూ.35, నాసి రకాలు రూ.125 ధరలు పెరిగాయి.

సరుగుడులో..

అంతర పంటగా టమాటా

గొలుగొండ, న్యూస్‌టుడే: యువ రైతుకు వచ్చిన వినూత్న ఆలోచన రూ.లక్షల్లో ఆదాయం తెచ్చిపెట్టింది. గొలుగొండ మండలం లింగంపేటకు చెందిన గొంతిన తాతాజీ 1.5 ఎకరాల విస్తీర్ణంలో సరుగుడు తోట వేశారు. ఏడాది వయసున్న మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటగా టమాటా సాగు చేశారు. గతేడాది ఏడాది సెప్టెంబరులో నారు నాటగా నవంబరులో దిగుబడి వచ్చింది. మొదటి కోతలో 25 కేజీల క్రేట్‌కు మార్కెట్లో రూ.1300 ధర పలికింది. రోజుకు 15 క్రేట్ల చొప్పున ఈ ఏడాది జనవరి వరకు ఇదే ధరకు టమాటా విక్రయించారు. ప్రస్తుతం రూ.300కు మించి ధర రావడం లేదు. మార్చి మొదటి వారం వరకు పంట చేతికొస్తుందని తాతాజీ చెబుతున్నారు. సరుగుడు, టమాటాకు కలిపి వారానికి ఒకసారి నీరు పెడుతుండటం వల్ల మొక్కల ఎదుగుదల బాగుందని పేర్కొన్నారు.

పెట్టుబడి పోను రూ.4.5 లక్షల ఆదాయం: ఎకరాన్నర పొలంలో సరుగుడు తోట వేసి అంతర పంటగా ముందు బెండ, తర్వాత టమాటా సాగు చేశా. మార్కెట్‌లో మంచి ధర ఉన్నపుడు బెండ, టమాటా దిగుబడులు చేతికొచ్చాయి. రెండు పంటలకు సుమారు రూ.1.25 లక్షల వరకు పెట్టుబడి అయింది. నవంబరు నుంచి ఇప్పటివరకు పెట్టుబడి ఖర్చులన్నీ పోను రూ.4.5 లక్షల ఆదాయం వచ్చింది. - తాతాజీ, రైతు

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్‌లు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూ సంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 131 వినతులు వచ్చాయి. ప్రత్యేక ఉప కలెక్టర్ రమామణితో కలిసి వాటిని స్వీకరించారు.

★ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఉప కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, భూ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. వివిధ రకాల భూ సమస్యలపై 197 అర్జీలు వచ్చాయి. వీటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వో ఆదేశించారు.

★ ముందస్తు సమాచారం లేకుండా ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములపై సర్వే చేస్తున్నారని సబ్బవరం మండలం రాయపుర అగ్రహారం రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు రాము, సోమేశ్వరరావు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి గ్రామసభ నిర్వహించలేదని, రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే ఏపీఐఐసీకి అవసరమైన భూములకు సంబంధించి సర్వే చేస్తున్నామని చెబుతున్నారని సమాధానం ఇచ్చారన్నారు. గతంలో పోలవరం ఏర్పాటులో సర్వే చేసి కొంత భూములు తీసుకున్నారన్నారు. ఏళ్ల తరబడి జీడి, మామిడి, యూకలిప్టస్ తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు భూములు తీసుకుంటే జీవనాధారం చూపాలని డిమాండ్ చేశారు.

వినతులు తీసుకుంటున్న ప్రత్యేక ఉపకలెక్టర్ సుబ్బలక్ష్మి

★ ఎలమంచిలి మండలం తెరువుపల్లి ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గ్రామ అవసరాలు, ఆటస్థలానికి మాత్రమే వినియోగించాలని మాజీ సర్పంచి పీలా సత్యనారాయణ గ్రామ యువకులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆ స్థలాన్ని క్రీడలకు వినియోగిస్తున్నారని, ఇక్కడ మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా అడ్డుకుంటామని డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు.

ఫీజులు చెల్లించి.. ప్రవేశాలకు ఎదురుచూపులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ దూరవిద్య ఆన్‌లైన్ ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాల (అడ్మిషన్లు)పై సందిగ్ధత నెలకొంది. అక్టోబరు 15తో గడువు ముగిసింది. ఫిబ్రవరి రెండో వారం వచ్చినా ప్రవేశాలు కల్పించలేదు. 106 మంది దరఖాస్తు చేసి ఒక్కొక్కరు సుమారు రూ.60వేల వరకు చెల్లించారు. ఇప్పటికే తరగతులు ప్రారంభమై ఏప్రిల్ లేదా మే నెలలో మొదటి సెమిస్టర్ పరీక్షలు జరగాల్సి ఉంది. ఏయూ దూరవిద్య ఆన్‌లైన్ కేంద్రం సంచాలకులు డి.ఎ. నాయుడిని సంప్రదించగా యూజీసీ, డెబ్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. విద్యార్థులు ఎవరైనా వెనక్కి వెళ్లాలనుకుంటే ఫీజు మొత్తం ఇచ్చేస్తామన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

అద్భుత అవకాశం:పెట్టుబడిలేకుండా నచ్చినటైమ్‌లో మీబిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందండి. అనుభవం, అర్హత అవసరంలేదు. 9705877799,8096225555

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

NH-5 కు అతిదగ్గరలో Bhogapuram Airport ఆనుకొని ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 9014367399.

TO LET

COMMERCIAL

PENDURTHI

Commercial Space for Rent Banks/ Shops/ Stores Sree Challapalli Enclave, Pendurthi, Pulagavanipalem Road. 2934 Sft. Contact: 8886672207, 6281261043.

JOBS

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

Urgent Requirement for Civil engineers Exp. 3-5 Yrs to work on site in & Around Vizag for Company Located at Yendada. Cont: 8977458111.

WALK-IN-INTERVIEW
A multi crore org. starts new projects & new groups. Urgently wanted staff for main office, Seethammadhara, Vizag.
❖PROJECT MANAGERS: 5 Posts (M/F)
❖ASST. GENERAL MANAGERS: 10 Posts (M/F)
❖PRO'S: 5 Posts (M/F)
❖BRANCH DEVELOPMENT OFFICERS: 2 Posts (M/F)
❖CLIENT SUPPORTING MANAGER: 1 Post (Only Female)
Qlf: Working/Retd. at State/ Central/ Pvt. Organisations from any dept.
Monthly Package: Rs. 80,000/- to 2,40,000/- (As per Norms)
Decide above posts & packages depend on previous experience. Interviews@Office recruitment board on 10th, 11th & 12th Feb 2026
Con: VISWESWARA RAO, DGM
✆ 9985461280 9014559021

HYDలో కేర్‌టేకర్స్ కావలెను. జీతం 18-20వేలు, సం॥లోపు 22-25కి పెరిగే అవకాశం వయస్సు 20-45లోపు ఉచిత భోజన వసతి. ✆ 7680922316.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్ మరియు టెలికాలర్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Con: 9030542929.

ప్రముఖ కంపెనీలో క్యాషియర్, అకౌంటెంట్, డేటాఎంట్రీ, రిసెప్షనిస్టు, టెలికాలర్స్, కౌన్సిలర్స్, సూపర్‌వైజర్స్, స్టోర్‌మేనేజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ (18K-26K). 8341177761.

మెస్‌లో పనిచేయుటకు స్త్రీ పురుషులు, క్లీనింగ్, సప్లయింగ్‌కు వెజిటబుల్ కటింగ్స్ అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 8500675462.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీలో అన్ని ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్స్, ఆఫీస్ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం: 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వైకాపా హయాంలో తిరుమల పవిత్రత నాశనం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తిరుమల పవిత్రతను గత జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని జిల్లా తెదేపా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. అచ్యుతాపురంలో సోమవారం తెదేపా నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో వీరు మాట్లాడుతూ వైకాపా చేసిన పాపాన్ని ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైకాపా దుర్మార్గ ఆలోచనలను ప్రజలకు వివరించాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్‌కుమార్, రంగనాయకులు, పీలా తులసీరామ్, పతివాడ చిన్నయ్యనాయుడు, పెంటకోట విజయ్, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, ప్రగడ నాగేశ్వరరావు

'యుఫోరియా' అందరూ చూడాల్సిన సినిమా

విశాఖపట్నం: మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల ఎదురయ్యే సమస్యలపై చిత్రీకరించిన 'యుఫోరియా' అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా అని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. నగరంలో ఓ థియేటర్‌లో సోమవారం సీపీ చిత్రాన్ని వీక్షించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల యువతి జీవితం ఏ విధంగా నరకప్రాయం అయ్యిందో, ధనవంతులైన నిందితుల్ని పోలీసులు ఏ విధంగా అరెస్ట్ చేశారో చిత్రంలో చూపించారన్నారు.

ఆధ్యాత్మిక సేవకు ముందుకు రావాలి

మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు హిందువులు ముందుకు రావాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు రాధా మనోహర్ దాస్ కోరారు. అనకాపల్లిలో వేద సంస్కృతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి సమీపంలో నిర్మిస్తున్న రాజ రాజేశ్వరి, వారాహి, రాజశ్యామలా దేవి ఆలయాల ప్రాంగణాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అనకాపల్లి కృష్ణ మందిరాన్ని సందర్శించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం, ఆలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతలు, భక్తులు కృషి చేయాలన్నారు. ఈ ఆలయాల ప్రాంగణం అన్ని విధాలా అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఒక మంచి ఆధ్యాత్మిక, సేవా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రస్ట్ ప్రతినిధులు నందన్ శర్మ, కాండ్రేగుల నాయుడు, కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

భూ పరిహారం చెల్లింపులో కొర్రీలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: తమ భూములు సంబంధించిన అన్ని ఆధారాలు సమర్పించినా పరిహారం చెల్లించేందుకు ఏపీఐఐసీ అధికారులు లేనిపోని కొర్రీలు వేస్తున్నారని జడ్.చింతువ గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) రెండో విడత భూసేకరణలో ఉన్న తమ భూములకు పరిహారం చెల్లించమని ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరగడంతోపాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశామని రైతులు చెప్పారు. అడంగల్‌లో భూమిలేని రైతుల పేర్ల నమోదుతో కొందరు రైతులు దరఖాస్తు చేశారని.. అందువల్లే పరిహారం ఇవ్వడం లేదని చెబుతున్నారని చెల్లూరి దేముడమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. జడ్.చింతువలో సర్వే నంబరు-173-2లో 1.56 ఎకరాల విస్తీర్ణంలో తనతోపాటు మరో ముగ్గురు వాటాదారులు ఉన్నారని, ఆ భూమికి సంబంధించి అన్ని యాజమాన్య హక్కులు కలిగినట్లు పత్రాలతోపాటు బ్యాంకు ఖాతాలు, ఆధార్‌కార్డులు అధికారులకు సమర్పించామని చెప్పారు. రెండు నెలలుగా ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై ఏపీఐఐసీ ఆర్ఐ ఈశ్వరరావును ఫోన్‌లో సంప్రదించగా జడ్.చింతువలో 35 ఎకరాల వరకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. కొందరు రైతులు అడంగల్ దస్త్రాలతో పరిహారానికి దరఖాస్తు చేయడంతో తహసీల్దారు కార్యాలయానికి వాటిని పంపించామని చెప్పారు. సాగులో చాలా మంది రైతులు ఉన్నట్లు నివేదిక అందడంతో పరిశీలిస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన రైతులకు పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక ఉప కలెక్టర్ దృష్టిలో పెడతామని ఆయన పేర్కొన్నారు.

పోలీసు సేవలు సకాలంలో అందించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ సేవలను సకాలంలో అందించి ప్రజలకు సత్వర న్యాయం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ మోహనరావు తెలిపారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 55 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను పరిశీలించి ఏడు రోజుల్లోగా నివేదికను ఎస్పీ కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు ఆదేశాలు జారీచేశారు. భూతగాదాలు 25, కుటుంబ కలహాలు 2, మోసం కేసులు 4, ఇతర విభాగాలకు చెందినవి 24 ఫిర్యాదులు అందాయి.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మోహనరావు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **చిదంబరం గారు** రామచంద్ర: **సుమతీ శతకం** వెంకటేశ్వర: **హని** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు**, స్క్రీన్2: **యుఫోరియా** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు** షిర్డిసాయి: **విత్‌లవ్**
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్‌గారు** స్క్రీన్-2: **అనగనగా ఒకరాజు**

రాత్రి వేళ చెత్త సేకరణ

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలో రాత్రి వేళ చెత్త సేకరణ కార్యక్రమానికి సోమవారం జీవీఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. నాలుగు ప్రధాన రహదారుల్లో నేరుగా దుకాణాల నుంచి చెత్త సేకరిస్తామని జోనల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. ఇందుకు రెండు వాహనాలను కేటాయించారు. రాత్రి దుకాణం మూసి వేసే సమయంలో చెత్తను రహదారి పక్కన, కుండీల్లో వేస్తున్నారని, దీనివల్ల ఉదయం పూట చెత్త సేకరణ ఇబ్బందిగా మారుతుందన్నారు.

స్క్రబ్ టైఫస్ జ్వరంపై అప్రమత్తం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ జ్వరం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ డీడీ నాయుడు అన్నారు. ఆసుపత్రిలో జ్వర లక్షణాలతో చికిత్స పొందుతున్న రోగిని సోమవారం పరిశీలించారు. కొండ ప్రాంతాలు, చెదలు, గడ్డి ఎక్కువగా ఉన్న చోట ఇది పెరుగుతుందన్నారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, కొంతమందిలో వాంతులు, విరోచనాలు, శరీరంపై దద్దుర్లు వస్తాయన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో జ్వర పరీక్ష నిర్వహిస్తామని, ఈ వ్యాధి నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రోగిని పరామర్శిస్తున్న డీడీ నాయుడు

తీర గ్రామాల్లో రీసర్వేపై వివాదం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తీరప్రాంత గ్రామాల్లో భూముల రీసర్వేపై రెవెన్యూ అధికారులు, రైతుల మధ్య సోమవారం వాగ్వాదం చోటుచేసుకుంది. కుమారపురం రెవెన్యూలో సర్వే నంబరు 318 నుంచి 361 వరకు సుమారు 150 ఎకరాల డీపట్టా భూమి ఉంది. ఈ భూములు రైతుల మధ్య ఒప్పందాలతో చేతులు మారాయి. తహసీల్దారు మహేశ్వరరావు భూములు రీసర్వే చేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేందుకు కుమారపురం వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఇరువర్గాలకు చెందిన రైతులు భూముల వద్దకు చేరుకున్నారు. సర్వే చేయాలని సాగులో ఉన్న రైతులు, గ్రామసభ తర్వాతే చేయాలని కొందరు డిమాండు చేస్తూ సిబ్బందిని అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

రెవెన్యూ అధికారులతో రైతుల వాగ్వాదం

పెరుగుతున్న పనిభారం.. విభజిస్తే ప్రయోజనం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లి జిల్లా కేంద్రంగా మారడంతో తహసీల్దార్ కార్యాలయంపై పనిభారం పెరిగింది. అవసరమైన సిబ్బంది లేక పనులు నత్తనడకగా సాగుతున్నాయి. పనుల కోసం వచ్చే వారు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాల కోసం పడిగాపులు పడుతున్నారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఎన్ని రోజులు పడతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా సకాలంలో సేవలు అందని పరిస్థితి నెలకొంది.

పట్టణ ప్రాంతం, గ్రామీణప్రాంతానికి కలిపి ఒకటే తహసీల్దార్ కార్యాలయం ఉన్న కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్ని రెండుగా విభజించాలన్న ప్రతిపాదనలు ఏళ్ల తరబడి ఉన్నా.. అమలుకావడంలేదు.

ఇటీవల జిల్లాల విభజన జరగ్గా రెవెన్యూ డివిజన్‌ను విభజించి అడ్డురోడ్డులో ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మండలాల విభజనలో భాగంగా అనకాపల్లి పట్టణ, మండలకు వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయాలను ఏర్పాటుచేస్తే సత్వర సేవలుఅందేందుకు అవకాశం వీలు కలుగుతుంది.

వెంటాడుతున్న ఇబ్బందులు..: ప్రజలకు రెవెన్యూ సేవలు కీలకం. ఈ సేవల్లో తీవ్ర జాప్యం నెలకొంటోంది. భూ సమస్యలు అడుగుడుగునా ఉన్నా వీటి పరిష్కారంలో జాప్యం ఎదురవుతోంది. అనకాపల్లి పట్టణ పరిధిలోని సచివాలయాల్లోని వీఆర్‌ఓలు దరఖాస్తులు తీసుకుంటున్నా.. వీటికి అనుమతులు తహసీల్దారే ఇవ్వాల్సి ఉంటుంది. వచ్చే దరఖాస్తులను తహసీల్దార్ లాగిన్‌కు పంపుతారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వాటిని పరిశీలన చేసి అనుమతులు ఇవ్వడానికే తహసీల్దార్ అధిక సమయం కేటాయించాల్సి వస్తోంది. నెలకు 300 నుంచి 400కిపైగా కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తున్నాయి. ఇవన్నీ ఆన్‌లైన్‌లో వచ్చేవి. నేరుగా వచ్చే దరఖాస్తులు వందల్లోనే ఉంటాయి.

విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

అనకాపల్లి తహసీల్దార్ కార్యాలయ పరిధిలో 1,86,937 జనాభా ఉన్నారు. ఇదే చీడికాడ మండలంలో 46,643, రాంబిల్లి- 53,939, దేవరపల్లి- 58,114, మునగపాక- 55,520 జనాభా ఉన్నారు. మూడింతలకు పైగా జనాభా ఉన్న అనకాపల్లిలో ఒకే కార్యాలయం ఉన్న కారణంగా సకాలంలో సేవలు అందించలేకపోతోందని చెబుతున్నారు.

పనిభారం అధికం..: అనకాపల్లి తహసీల్దార్ కార్యాలయం పరిధి పట్టణ, మండల ప్రాంతాల్లో ఉంది. ఈ ప్రాంతాల్లో భూములు ఎక్కువగానే ఉన్నాయి. రెవెన్యూ పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెండు కార్యాలయాలుగా విభజించాల్సి ఉందని గతంలో నివేదికలు పంపారు. ఇది అమలైతే పట్టణం, మండల ప్రాంతాలకు వేర్వేరుగా కార్యాలయాలు ఏర్పడి ప్రజలకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందుతాయి. – ఆనందరావు, తహసీల్దార్

అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించండి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జనసేన కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అంశాల వారీగా చర్చించారు. ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ చక్రవర్తి, నాయకులు పాల్గొన్నారు.

కలిసి చేరికపై స్పష్టత ఇచ్చారు.

మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కష్టంగా భావించకుండా ఇష్టంగా చదివి పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. టి.సిరసపల్లి నుంచి నాగులపల్లి వరకు రూ.3 కోట్లతో చేపట్టిన తారురోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పాటిపల్లి కుష్ఠుపల్లి పాఠశాలను సందర్శించారు. పరీక్షలకు నెల రోజులు మాత్రమే ఉందని, మొక్కుబడిగా కాకుండా శ్రద్ధతో చదవాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రిన్సిపల్ రాణి, సర్పంచ్ మద్దాల దనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు మద్దాల వీరినాయుడు, నాయకులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ సమస్యలను సభలో ప్రస్తావించాలని సంఘం నాయకులు అచ్యుతాపురంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

ఎమ్మెల్యేతో వైకాపా కార్పొరేటర్ భేటీ

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 81వ వార్డు వైకాపా కార్పొరేటర్ పీలా సౌజన్య తన భర్త రాంబాబు, పీలా శ్యామ్‌తో కలిసి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణను

ఎమ్మెల్యే విజయకుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

చెత్త తొలగించరూ..!

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రేవు పోలవరం-బంగారమ్మపాలెం ఆర్అండ్‌బీ రహదారి పక్కనే భారీగా చెత్త నిల్వ చేయడంతో గ్రామస్థులతోపాటు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రేవు పోలవరంలో సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు సంపద తయారీ కేంద్రానికి తరలించకుండా రహదారి పక్కనే పోగులు వేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్రమైన దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చెత్తలో పందుల సంచారం ఎక్కువగా ఉండటంతో అటుగా వెళ్లాల్సి వస్తే భయాందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు చెత్త పోగులు తొలగించి, పారిశుద్ధ్యం మెరుగు పరచాలని కోరుతున్నారు.

రోజూ విద్యార్థులకు ఇబ్బందే!

నక్కపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తరం విద్యార్థులు చేతులు కడిగేందుకు, నీటిని తాగేందుకు వెళ్లినప్పుడు వద్ద నాచుపట్టి ప్రమాదకరంగా ఉంది. పొరపాటున నాచుపై కాలు వేస్తే జారి పడతారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు. కొద్దిగా దృష్టిసారిస్తే సమస్య పరిష్కారమవుతుంది. కుళాయిల ట్యాప్‌లు విరిగిపోవడంతో నీరు వృధాగా పోతోంది. వీటికి మరమ్మతు చేయించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, నక్కపల్లి

శుద్ధజల కేంద్రం ఉన్నా.. లేనట్లే!

డెక్కన్ పరిశ్రమ సీఎస్ఆర్‌లో భాగంగా వెంకటనగరంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ నిరుపయోగంగా మారింది. ఐదేళ్ల కిందట రూ.3 లక్షల వ్యయంతో రహదారి పక్కన ఈ ప్లాంటు ఏర్పాటైంది. దీని నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పరిశ్రమకు చెందిన కార్మికులు, గ్రామస్థులు సమీపంలోని ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నుంచి తాగునీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. అధికారులు స్పందించి శుద్ధజల కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని వారంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట గ్రామీణం

శిరస్త్రాణం తప్పనిసరి

అనకాపల్లి పట్టణం, కశింకోట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం నడుతున్న వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా శిరస్త్రాణం ధరించాలని అనకాపల్లి ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అనకాపల్లి పూడిమడక రోడ్డులో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు అర్జున్, సత్యనారాయణ పాల్గొన్నారు. కొత్తపల్లి లో రోడ్డు భద్రతపై సీఐ అల్లుస్వామినాయుడు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. ఎస్సై పి.మనోజ్‌కుమార్, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: బైకులు నడిపిన మైనర్లకు సోమవారం రాత్రి సీఐ అప్పన్న కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇంటర్ విద్యార్థులు లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతుండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలోనే సూచనలు ఇచ్చారు. మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపైనా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కొత్తపల్లిలో అవగాహన కల్పిస్తున్న సీఐ స్వామినాయుడు

శుద్ధజల ప్లాంట్ వితరణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల జడ్పీ పాఠశాల విద్యార్థులకు శుద్ధ జలాల ప్లాంట్‌ను హైదరాబాద్‌కు చెందిన తమ్మిరాజు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సోమవారం అందించారు. స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేయించామని విశ్రాంతి ఉపాధ్యాయుడు కేవీ రమణ తెలిపారు. సంస్థ ప్రతినిధి తమ్మిరాజు తిరుమలరావు, హెచ్ఎం శ్రీనివాసరావు, గణపతిరావు, ఉప్పాడ రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తురంగలపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన ర్యాలీ

కోటవురట్ల, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యానికి పెట్టుబడి తక్కువ అవుతుందని, మేలైన దిగుబడులు సాధించవచ్చని ఏపీసీఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ రామలక్ష్మి రైతులకు సూచించారు. సుంకపూరులో ప్రకృతి వ్యవసాయంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి ర్యాలీ చేశారు. ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి విధానం, యాజమాన్య పద్ధతులను వివరించారు. సిబ్బంది సన్యాసినాయుడు, నాయుడు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాపు ఉద్యమ నేత ముద్రగడపై అదే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది కూటమి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని చిక్కాల రామారావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు పేర్కొన్నారు. మాసాహెబ్‌పేటలో సోమవారం మాట్లాడుతూ.. కాపు రిజర్వేషన్ల సాధనకు ఉద్యమాలు చేసిన ఘనత ముద్రగడదన్నారు. ఆయనపై దూషణలు మానుకోవాలని హితవు పలికారు.

గొడవలు సృష్టిస్తే కేసులు

మునగపాక, న్యూస్‌టుడే: పలు సందర్భాల్లో గొడవలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న మునగపాకకు చెందిన పెంటకోట గోవర్ధన్‌పై సోమవారం రెండు కేసులు నమోదు చేశామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు. సంక్రాంతి సమయంలో, గౌరీపరమేశ్వరుల ఉత్సవంలో ఇతనిపై రెండు కేసులు నమోదు చేశామని చెప్పారు.

ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: సీఎస్ఆర్ కింద రాంబిల్లి ఎస్‌బీఐ బ్రాంచి రూ. 3 లక్షలు విలువైన 23 రకాల వైద్య పరికరాలను సోమవారం పీహెచ్‌సీకి అందజేశారు. ఇక్కడికి వచ్చే రోగులకు ఉపయోగపడే పరికరాలను బ్రాంచి మేనేజరు పి.ఆశాకిరణ్ వైద్యాధికారి కె.అనిల్‌కుమార్‌కు అప్పగించారు. ఎస్.ఎ.ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరికరాలను అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజరు ఆశాకిరణ్

సమ్మె విజయవంతం చేయాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్రావు, రాజాన దొరబాబు కోరారు. అనకాపల్లి సీఐటీయూ భవనంలో సోమవారం జరిగిన అఖిల పక్ష కార్మిక సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, కోరిబిల్లి శంకరరావు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిబిల్లి జగదీష్ ఆధ్వర్యంలో కార్మికులు అనకాపల్లిలో ధర్నా చేపట్టారు. ఈ నెల 12న ఆటో డ్రైవర్లంతా సమ్మెలో పాల్గొవాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శంకరరావు జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తికి సంఘ ప్రతినిధులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

గోడ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

కనీస వేతనాలకు ఆందోళన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తమకు నెలకు రూ. 26 వేల వేతనం అందించాలని వీఆర్‌ఏల సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. అర్హులకు పదోన్నతి కల్పించాలని నినాదాలు చేశారు. సంఘం నాయకులు గాలి పరదేశీనాయుడు, కృష్ణారావు, మహాలక్ష్మి, అప్పారావు, నూకరాజు పాల్గొన్నారు.

సంఘ నాయకుల ఆందోళన

110 మందికి కంటి పరీక్షలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎం.జగన్నాథపురంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. శంకర్ ఫౌండేషన్‌కు చెందిన వైద్యులు చేసి 26 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. సర్పంచి కరెడ్ల బులమ్మ, వైద్యులు సత్యవతి, మేనేజర్ అరుణకుమార్, ఆదిలక్ష్మి, కరెడ్ల ప్రకాశ్, పతివాడ చిన్నయ్యనాయుడు పాల్గొన్నారు.

విశాఖకు రోగుల తరలింపు

వ్యాసరచన పోటీల్లో రామాపురం విద్యార్థిని ప్రతిభ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: రామాపురం జిల్లా పరిషత్తు పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎ.భూమిశ్రీ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. గత ఏడాది సెప్టెంబరులో ఈ పోటీలు జరిగాయని బాధ్యురాలు బీవీపీ మహేశ్వరి తెలిపారు. సోమవారం సత్యసాయి మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఈమెకు బహుమతి, ధ్రువపత్రం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

భూమిశ్రీకి బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని డి.పుష్పలత మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 'సమాజంలో పరివర్తన రావాలంటే ముందు నీలో మార్పు రావాలి' అంశంపై ఇటీవల వ్యాసరచన పోటీ జరిగింది. ఈ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన పుష్పలతకు ప్రిన్సిపల్ డాక్టర్ శివయ్య, భజన మండలి ప్రతినిధులు విశ్వేశ్వరరావు, భగవాన్ సోమవారం ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు.

రైతులతో నిరసన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న తమ భూములను సర్వీసు ఇనాంగా మార్చేశారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ఆరోపించారు. హరిపాలెం-అందాలపల్లిలో సోమవారం రైతులతో కలిసి నిరసన తెలిపారు. దీనిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవడంలేదని విమర్శించారు. నాయకులు బుద్ద రంగారావు, రామసదాశివరావు, బుద్ద నాగేశ్వరరావు పాల్గొన్నారు. ▮ పూడిమడకలో 22ఏ జాబితాలో ఉండే భూములను వైకాపా పాలనలో జిరాయితీగా మార్చుకొని కొట్టేశారని ఈ గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుడు మేరుగు రాజుబాబు విజయవాడలో జరిగే తెదేపా ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ఘనంగా అడవి రాజులబాబు జాతర

కోటవురట్ల, న్యూస్‌టుడే: సుంకపూరు, కైలాసపట్నంలో అడవి రాజులబాబు జాతర సోమవారం ఘనంగా జరిగింది. దర్శనానికి భక్తులు బారులుదీరారు. పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి.

మునగపాక, న్యూస్‌టుడే: గవర్ల అనకాపల్లి గౌరీగిరిపై సీతారామచంద్రస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు దర్శించుకొన్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధనను సర్పంచి దొడ్డి మంగవేణి ప్రారంభించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రాపేటి పరమేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, విశ్రాంత తహసీల్దార్ కాండ్రేగుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తండాలదిబ్బ చెరకు కాటా వద్ద వినాయక ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సుంకపూరులో దర్శనానికి బారులు తీరిన భక్తులు

సకాలంలో వినతుల పరిష్కారం

ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు సమస్యలపై వచ్చే వినతులను సకాలంలో పరిష్కరిస్తున్నట్లు అడ్డరోడ్డు కూడలి రెవెన్యూ కార్యాలయ ఏఈ నాగరాజు చెప్పారు. కార్యాలయంలో సోమవారం వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, ఎన్ఏటీబీలో డీపట్టా భూములకు పరిహారం సమస్యలపై వినతులు వచ్చాయి. వీటిని తహసీల్దార్ పంపి పరిష్కరిస్తామన్నారు. సీతానగరంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు కరణం ఈశ్వరరావు, కాకర వెంకటరావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ చైతన్యకు వినతిపత్రం అందించారు. మోటారు పాడైపోయిందన్నారు. బోర్లు మరమ్మతుకు గురయ్యాయన్నారు. గోవింద్, జమీల్, సుజాత, భాస్కరమ్మ, నూకరత్నం, దేవి, దుర్గ, సీత, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ చైతన్యను కలిసిన సీతానగరం గ్రామస్థులు

మునగపాక, న్యూస్‌టుడే: తమ ఇంటి స్థలాలకు ఎల్‌పీసీలతోపాటు పక్కా గృహాలు మంజూరుచేయాలని తోటాడ శివారు గవర్ల అనకాపల్లి లబ్ధిదారులు సోమవారం ప్రజా పరిష్కార వేదికలో తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబరు 400 కొండపోరంబోకు స్థలంలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని ఆళ్ల చిన్నారిలక్ష్మి, నూకరత్నం తెలిపారు. కొందవాలు స్థలాలు నేటికీ పునాదులుగానే మిగిలాయన్నారు. ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఆళ్ల మహేశ్వరరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్ శివారు భూమి కాలువపై కల్వర్టు గోడ పడిపోయింది. – **నారాయణరావు, స్థానికుడు**, ✓: పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. – **వై.సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలోని రహదారిలో ప్రమాదకరంగా ఉన్న ఎండు కొమ్మలను తొలగించాలి. గాలులు వీస్తే కొమ్మలు విరిగి వాహన చోదకులపై పడుతున్నాయి. – **పెద్దిరాజు, స్థానికుడు**, ✓: ప్రమాదాలు చోటుచేసుకోకుండా కొమ్మలు తొలగిస్తాం. – **వై.సత్యనారాయణ, ఈవో**

అనకాపల్లి, న్యూస్‌టుడే అనకాపల్లి సంతోషిమాత కోవెల రహదారి గోతులు పడింది. – **గోగుల సాగర్, అనకాపల్లి**, ✓: రహదారిని బాగు చేయిస్తాం. – **కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే పట్టణంలోని లక్ష్మీనారాయణనగర్ 5వ వీధిలో కాలువ పనులు అసంపూర్తిగా వదిలేశారు. – **కాండ్రేగుల సర్వేశ్వరరావు, అనకాపల్లి**, ✓: కాలువ పనులు పూర్తిచేస్తాం. – **చక్రవర్తి, జోనల్ కమిషనర్**

ఎలమంచిలి న్యూస్‌టుడే ఎలమంచిలిలోని దిమిలి రోడ్డులో ఆక్రమణలు పెరిగిపోయాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – **పి.గాయత్రి, ఎలమంచిలి**, ✓: దిమిలి రోడ్డులో ఆక్రమణలన్నీ తొలగిస్తాం. – **కె.పద్మావతి, పట్టణ ప్రణాళికా విభాగం**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే తిమ్మరాజుపేటలో రోడ్డు ప్రమాదానికి కారణమైన కారును రోడ్డుమీదే వదిలేశారు. దీని వల్ల ట్రాఫిక్ స్తంభిస్తోంది. – **లక్ష్మీనారాయణ, గణపర్తి**, ✓: వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. – **చంద్రశేఖరరావు, సీఐ**

పేద మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు

రాంబిల్లి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)లో పేద మహిళలు ఆర్థిక అభివృద్ధి చెసేందుకు కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్నుబాబు) చెప్పారు. మండలంలో భోగాపురంలో సోమవారం ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు ఎండమూరి పద్మకు అందజేసిన ఆమ్లెట్ బండి (ఎగ్ కార్ట్)ను ఆయన ప్రారంభించారు. సంఘాల్లో పేద మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీతో (ఎన్ఈసీసీ) ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఈ ఎగ్ కార్ట్ ఏర్పాటుకు ఎన్ఈసీసీ సమకూర్చిన రూ. 50 వేలలో ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. రాబోయే రోజుల్లో మరింత పేద మహిళలకు వీటిని అందించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. వెలుగు ఏపీఎం ఎం.పద్మ, కూటమి నాయకులు, వెలుగు సీసీలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఆమ్లెట్ బండిని ప్రారంభిస్తున్న తెదేపా మండల కమిటీ మాజీ అధ్యక్షుడు దిన్నుబాబు

అహోబిల ఆలయంలో విగ్రహాలు ధ్వంసం

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ద్వారపాలకుల విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. కొండపై ఈ ఆలయం గర్భ గుడికి ఇరువైపులా ఉన్న ద్వారపాలకుల విగ్రహాలు ఏర్పాటుచేశారని అర్చకులు తెలిపారు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వెళ్లే సమయానికి ఒక విగ్రహం ఆలయ ప్రధాన ద్వారంపై పడి ఉందన్నారు. దారుణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

టైం టేబుల్ రూపొందించుకోండి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఎవరికి వారు టైం టేబుల్ రూపొందించుకుని ప్రణాళిక ప్రకారం చదవాలని ఉప విద్యాశాఖాధికారి అప్పారావు సూచించారు. పెదఉప్పలం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సోమవారం పరిశీలించారు. రెగ్యులర్ తరగతుల అనంతరం ఉపాధ్యాయులు రమేష్, లోవరాజు విద్యార్థుల కోసం సమయం కేటాయించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం అభినందనీయన్నారు.

బహిరంగ ప్రకటన

శ్రీ శిష్టి సత్యనారాయణ తండ్రి అప్పలనాయుడు, తిమ్మాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నక్కపల్లి మండలం, అనకాపల్లి జిల్లా నివాసుల సూచనల మేరకు ఈ బహిరంగ ప్రకటన జారీచేయబడుచున్నది. ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ శిష్టి సత్యనారాయణ గారు సేల్‌డీడ్ 2304/2008 ప్రకారం సదరు ఆస్తిని తన విక్రయదారు శ్రీమతి ఎస్. నాగరత్నం నుండి పొందారు మరియు దాని ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ అనగా 20.11.1996 తేదీ నాటి విక్రయ డీడ్ 3076/1996ను [illegible]

సం/- డి. నాగేశ్వరరావు, కె. సుధామాధురి, అడ్వకేట్స్, 9676300007, 9703430509.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

పెదబొడ్డేపల్లి కూడలిలో పరిశీలన చేస్తున్న కమిషనర్ తదితరులు

రెండు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అబీద్ కూడలి, పెదబొడ్డేపల్లి కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వమే నేరుగా ఏజెన్సీ ద్వారా వీటిని ఏర్పాటు చేయిస్తోంది. ఇందుకోసం మున్సిపాలిటీ పదిశాతం నిధులు భరించనుంది. మిగతా నిధులు ప్రభుత్వం చెల్లిస్తుంది. దాదాపు రూ.40 లక్షల ఖర్చుతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. కమిషనర్ సురేంద్ర, ఎస్సై రమేష్, ప్రైవేటు ఏజెన్సీ సిబ్బంది సోమవారం వీటి ఏర్పాటుపై పరిశీలన చేశారు. నెలాఖరు నాటికి పూర్తి చేయిస్తామన్నారు.

విద్యుత్తు సరఫరా నిలుపుదల నేడు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సీతయ్యపేట ఫీడర్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు నర్సీపట్నం డివిజన్ ఈఈ ఎస్.రామకృష్ణ సోమవారం తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం త్రిపురం, చిట్టియ్యపాలెం, తురకలపూడి, చిన్నయ్యపాలెం, కరక, సీతయ్యపేట, చింతపాక, పెదపూడి, ఎస్.ఎల్. నగర్, పంగిడి, ఉప్పరగూడెం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా నిలిపేస్తామన్నారు.

నర్సీపట్నం అర్బన్, చోడవరం: వెంకన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో గవరవరం, జగన్నాథపురం పంచాయతీలకు ఉండదన్నారు. ★ బలిఘట్టం, బయ్యపురెడ్డిపాలెం, కృష్ణాపురం, మెట్టపాలెం, గొలుగొండ మండలం గుండుపాల, చీడిగుమ్మల ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

మూగజీవాలకు ఊపిరి.. పోషకులకు ఊరట

పశు సంవర్ధక శాఖ ఏడీ రాంబాబు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు విజయవంతంగా ముగిశాయి. కూటమి ప్రభుత్వం చొరవతో జనవరి 19 నుంచి పది రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 455 గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటయ్యాయి. 13,738 మూగ జీవాలకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. 5,576 ఆవులు, గేదెలకు గర్భకోశ పరీక్షలు చేశారు. కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్లు 863 చేయగా వీటిలో ప్రత్యేకంగా 185 పెయ్య దూడల కోసం చేసినట్లు పశువైద్యాధికారులు చెబుతున్నారు. 3,856 లేగ దూడలకు, 91,879 గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ మందు తాగించారు. 26,459 గొర్రెలు, 49,839 పెరటి కోళ్లకు టీకాలు వేశారు. గతేడాది కంటే ఈసారి 20 శాతం అధికంగా పశుపోషకులకు ప్రయోజనం చేకూరిందని నర్సీపట్నం పశు సంవర్ధకశాఖ ఏడీ రాంబాబు పేర్కొన్నారు.

ఎవరికీ పట్టని అనాథ!



నర్సీపట్నం పురపాలక సంఘం 28వ వార్డు అయ్యన్న కాలనీలో ఎనిమిదేళ్ల కిందట సౌరశక్తితో పనిచేసేలా ఐదు వేల లీటర్ల సామర్థ్యంతో నీళ్లకుండీని ఏర్పాటు చేశారు. రెండు నెలల కిందట మోటారు మరమ్మతుకు గురై నిరుపయోగంగా మారిన మోటార్‌ను బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు. ఈ కుండీకి, మున్సిపాలిటీకి సంబంధం లేదని అధికారులు చెబుతున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులను అడిగితే మున్సిపల్ పరిధిలో ఉన్న ట్యాంకుకు, ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధం ఉండదంటున్నారు. రెండు నెలలుగా తాగునీటికి చుట్టుపక్కల వారంతా ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ ట్యాంకర్ ఎప్పుడొస్తుందా అని వీధుల్లో మహిళలు ఎదురుచూడాల్సి వస్తోంది. వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా గతంలో ఒకసారి మరమ్మతుకు గురైతే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులే మరమ్మతు చేయించారన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి నీళ్లకుండీని వినియోగంలోకి తీసుకువస్తానని చెప్పారు.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

ఇంటింటికీ ఏలేరు ఎప్పుడొచ్చేనమ్మా?

ముందస్తు నిధుల కోసం గుత్తేదారు చూపు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం పురపాలక సంఘానికి భారీ తాగునీటి ప్రాజెక్టు మంజూరై ఇప్పటికే ఏడేళ్లు గడిచింది. రెండు ప్రభుత్వాలు మారి మూడో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు.

★ తెదేపా అధికారంలో ఉన్నప్పుడు 2019లో అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.142 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పనులకు కొబ్బరికాయ కొట్టారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అంచనాలను రూ.166.89 కోట్లకు పెంచింది. 2022లో నాటి ఎమ్మెల్యే గణేష్ పనులను ప్రారంభానికి సంబంధించిన పెద్దచెరువు వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అప్పట్లో పలుచోట్ల రోడ్లను తవ్వి పైపులు మాత్రం వేసి పనులు ఆపేశారు.

★ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. రూ.125 కోట్లతో పనులు కొనసాగించేందుకు నాగార్జున నిర్మాణ కంపెనీకి అనుమతి ఇచ్చింది. సంక్రాంతి తరువాత పనులు పట్టాలెక్కుతాయని అంతా భావించినా ఇప్పటికీ పనులు మొదలు కాలేదు. పూర్తి పని విలువలో కనీసం పదిశాతం ముందస్తుగా చెల్లిస్తే పనులు ప్రారంభించేందుకు కంపెనీ యాజమాన్యం ప్రతిపాదన పంపినట్లు సమాచారం. దీనికి ఆమోదం రాకపోవడంతో పనులు ముందుకు వెళ్లడం లేదు.

పైపులు పనికొచ్చేనా?

పైపులైన్ కోసం మునుపటి గుత్తేదార్లు పంపింగ్ మెయిన్, గ్రావిటీ లైన్ల కోసం పైపులు తీసుకొచ్చి కొన్ని ప్రాంతాల్లోనే వేశారు. జోగునాథునిపాలెం, బలిఘట్టం తదితర ప్రాంతాల్లో పైపులు ఇప్పటికీ గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. ఏళ్లుగా ఎండకు ఎండి, వానకు తడిసిన ఈ పైపులు ఇప్పుడు వినియోగానికి అనుకూలంగా ఉన్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి ప్రజారోగ్యశాఖ అధికారులు నమూనాలను పరీక్షించేందుకు పంపించారు.

★ బలిఘట్టం పాత పంచాయతీ కార్యాలయం ఆవరణలో భారీ తాగునీటి నిల్వ రిజర్వాయర్ నిర్మాణానికి ఇనుప చువ్వలు వేసి ఏళ్ల ఆరేళ్లుగా వదిలేశారు. నర్సీపట్నం 121 ఎకరాల గర్భం కలిగిన నర్సీపట్నం పెద్దచెరువుని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా వినియోగించాలని ప్రతిపాదన ఉంది. ఈ చెరువులో

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మార్పు చేయనున్న పెద్దచెరువు

మురుగునీరు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సివుంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు 50 ఎకరాలు సరిపోతుందని, దీన్ని తమకు చూపితే మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటామని ప్రజారోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నర్సీపట్నం వాసులకు ఒక్కొక్కరికి 50 లీటర్ల మించి తాగునీరు అందడం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఒక్కరికీ 135 లీటర్ల చొప్పున శుద్ధజలం అందుతుంది.

★ కోటవురట్ల మండలం యండపల్లి వద్ద ఏలేరు కాలువ నుంచి నీరు తీసుకుని పెద్దచెరువులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు తీసుకువచ్చి ఇక్కడ శుద్ధి చేసి రిజర్వాయర్లకు పంపిస్తారు. కొత్త ప్రాజెక్టులో పాతమున్సిపల్ కార్యాలయం వెనక, చర్చిల సముదాయం ప్రాంతం, కొత్తమున్సిపల్ కార్యాలయం వద్ద నాలుగు కొత్త రిజర్వాయర్లు నిర్మించాలని ప్రతిపాదించారు. పనుల విషయం మున్సిపల్ ప్రజారోగ్యశాఖ ఈఈ దక్షిణామూర్తి వద్ద ప్రస్తావించగా కొత్త గుత్తేదారు విజ్ఞాపన మేరకు ముందస్తు నగదు చెల్లింపునకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన సూచించారు. ఆయన అధ్యక్షతన సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. ఇప్పటి నుంచీ గ్రామాల్లో పర్యటించి తాగునీటి వనరులన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. లంకవానిపాలెం ఆరోగ్య కేంద్రంలో నైట్‌వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున చర్యలు తీసుకోవాలని సర్పంచి వేచలపు దొరబాబు పేర్కొన్నారు. ఈ మేరకు తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపీపీ చెప్పారు. భూ సమస్యల గురించి చైడువాడ ఎంపీటీసీ సభ్యుడు రాజేష్ ప్రస్తావించారు. ఇంతవరకు జరిపిన సర్వేలు సరిగా లేవని ప్రభుత్వం సూచించిన ప్రకారం మరోసారి చేయాలని సర్పంచి ఆదిరెడ్డి సన్యాసినాయుడు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సాంబశివరావు తహసీల్దారు భుజంగరావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా త్రినాథ్

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తమరాన త్రినాథ్ ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన బుచ్చెయ్యపేట మండలం కందిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. గత రెండుసార్లుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా మూడోసారి ఎన్నికయ్యారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ 55వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. శివపురం పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ పతాకాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి మరింత కృషి చేస్తామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటామని చెప్పారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు అడిగర్ల వరహాల నాయుడు, జీవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ ఆక్రమణ అడ్డగింత

మాకవరపాలెం, న్యూస్‌టుడే: సాగు భూములకు నీరందించే పంట కాలువను ఆక్రమించి చేపట్టిన రహదారి పనులను రైతులు అడ్డుకున్నారు. కాలువ వెడల్పును తగ్గించి కల్వర్టు నిర్మాణం చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాలువపై కల్వర్టు నిర్మాణం చేస్తే అధికారులు పట్టించుకోకుండా వదిలేయడంతో మరోచోట నిర్మాణం చేసేందుకు పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి కాలువపై నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు.

పనులు అడ్డుకున్న రైతులు

పాత సామగ్రి ఇచ్చి సరకులు తీసుకోండి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇళ్లలో పనికిరాని పాత సామగ్రి స్వచ్ఛ రథానికి అందజేసి వాటి విలువకు సరిపడా కందిపప్పు, మినపప్పు, షాంపు, గోధుమ పిండి తదితర సరకులు తీసుకోవచ్చని సభాపతి అయ్యన్నపాత్రుడు చెప్పారు. నర్సీపట్నం మండలానికి మంజూరైన స్వచ్ఛరథాన్ని సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. రెండు నెలలపాటు ఈ కార్యక్రమంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

★ గ్రూప్-2కి ఎంపికై సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా నియమితులైన గొలుగొండ మండలం పాకలపాడు గ్రామానికి చెందిన దుంగల సతీష్‌ను సభాపతి అయ్యన్న అభినందించారు. గ్రామీణ యువత ఈసారి అధికంగా గ్రూప్-2లో సత్తా చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.

స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న అయ్యన్నపాత్రుడు

బాధితులకు న్యాయం చేయాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ (డీవీఎంసీ) సభ్యులు బొడ్డేడ అప్పారావు, గాతాడ సహదేవుడు, సూదికొండ మాణిక్యాలరావు డీఎస్పీ శ్రీనివాసరావుకు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎక్కువ ఉన్న గ్రామాల్లో అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం ఆర్డీవో వి.వి.రమణను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రాంతీయ కమిటీ పూర్వ సభ్యుడు చలపతిరావు పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

నేడు మెగా ఉద్యోగ మేళా

చీడికాడ, కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు అయ్యన్న డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా ఉద్యోగ మేళా జరుగుతుందని, అర్హులైన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చని ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు.

కోర్టు తీర్పులు అమలు చేయరూ..

మాడుగుల గ్రామీణం : సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని జిల్లా యూనిట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్కిరెడ్డి నాగరాజు, కార్యదర్శి ఎలుసూరి సముద్రం అన్నారు. సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పార్ట్ టైమ్ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్న వీరిని రెగ్యులర్ చేయాలని కోరారు.

సర్వేకి సహకరించకూడదని తీర్మానం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం భూసేకరణ, సర్వే పనులకు సహకరించకూడదని అఖిలపక్ష కమిటీ తీర్మానించింది. ఆర్.శివరామ్, ఆర్.శివరాంపురం, మల్లాం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి సోమవారం అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. మండల సర్వేయరుకు వినతిపత్రాన్ని అందజేశారు. సర్వే పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు. తమ భూములను సర్వే చెయ్యడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించేది లేదని స్పష్టం చేశారు. పరిశ్రమల కోసం భూములను ఇవ్వమని తేల్చిచెప్పారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోనమోహన రావు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వేయరుకు వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

కాస్త చూడండి.. కనికరించండి

చోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పింఛను సాయం ఎందరికో బాసటగా నిలుస్తోంది. శరీరం సహకరించక మంచాన పడిన వారికి ఎంతో మేలు జరుగుతోంది. పాలకుల ఆశ్రద్ధతోనో, సాంకేతిక కారణాలతోనో ప్రభుత్వం నుంచి అందాల్సిన పింఛను నగదు అందట్లేదు. దీంతో వారి బాధ్యతలను చూస్తున్నవారు సైతం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు.

★ మండలంలోని గంధవరానికి చెందిన బొంతు రాజు (21) పుట్టినప్పటి నుంచి మంచానికి పరిమితమయ్యాడు. తిండి నుంచి కాలకృత్యాల వరకు అన్నీ మంచంపై నుంచే జరుపుకోవాల్సిన స్థితిలో ఉన్న ఇతని బాగోగులన్నీ అమ్మానాన్నలు రామయ్యమ్మ, ఈశ్వరరావు చూసుకుంటారు. బిడ్డను విడిచి ఎక్కడికీ వెళ్లకుండా కంటికిరెప్పలా కాచుకుంటున్నారు. ప్రస్తుతం రాజుకు రూ.6వేలు ప్రభుత్వ పింఛను అందుతోంది. పూర్తిస్థాయి దివ్యాంగుల పింఛను రూ.15,000 మంజూరు చేయాలని కోరుతున్నారు.

★ చెవిటి, మూగ సమస్యతోడు కాళ్లు చచ్చుబడి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న మొల్లి రవితేజ (21)కు గతంలో దివ్యాంగుల పింఛను వచ్చేది. ఇది కొంత కాలంగా నిలిచిపోయింది. గతంలో వైకాపా పాలనలో ఇతనికి పింఛను నిలిపివేశారు. ఇబ్బందులు గుర్తించి కూటమి పాలకులు పింఛను మంజూరు చేయించాలని ఆయన కోరుతున్నారు.

★ చోడవరం పట్టణంలో యడ్లవీధిలో నివాసముంటున్న పోలినాటి కొణక్, కోరుప్రోలు సురేష్, దివ్యాంగులు. వీరిద్దరూ మంచానికే పరిమితం. పేదవాళ్లు. వీరిద్దరికి రూ.6వేలు చొప్పున పింఛను వస్తోంది. దీన్ని పూర్తి స్థాయి దివ్యాంగుల పింఛను రూ.15 వేలు చేయాలంటూ తాత తండ్రులు పోలినాటి మోహన్, కొరుప్రోలు సుబ్బారావులు అధికారులను వేడుకుంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మా పిల్లల భవిష్యత్తుపై ప్రభుత్వమే భరోసా కల్పించాలని కోరుతున్నారు.

మంచానికి పరిమితమైన బొంతు రాజు

పోలీస్ బందోబస్తుతో గ్రామసభ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: లూలూరు భూముల సర్వే నిమిత్తం సోమవారం పోలీస్ బందోబస్తు మధ్య గ్రామసభ నిర్వహించారు. లోపూడి దగ్గర డీఆర్‌డీఓ కేంద్రానికి అదనంగా భూములను సేకరించాలని అధికారులు ప్రతిపాదించారు. లూలూరు, నిమ్మలోవ రెవెన్యూ గ్రామాల పరిధిలో భూములను సేకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనెల 5న ఎటువంటి సమాచారం లేకుండా భూములను సర్వే చేయడాన్ని రైతులు, స్థానికులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామసభ నిర్వహించిన తర్వాతే సర్వే ప్రారంభిస్తామని అధికారులు ప్రకటించారు. లోపూడి సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులంతా హాజరయ్యారు. 2010లో తీసుకున్న భూములకు సంబంధించి నిర్వాసితులకు ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదని, దక్కాల్సిన ప్రయోజనాలు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేపేరుతో మభ్యపెట్టి భూములను లాక్కోవడానికే వస్తున్నారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసీల్దారు శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం భూసేకరణకు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసులు ముందుజాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చప్పా చిట్టిబాబు, త్రినాథ్, దొండా శ్రీను, వేపాడ మధు, ఆదిరెడ్డి నాయుడు బాబు, మేరుగు బాబూరావు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దారు శ్రీరామమూర్తి

పసుపు కలిపిన నీటితో కల్లాపి!

మున్సిపల్ తాగునీటి సరఫరా ట్యాంకరు నీటిని సీసాల్లో పట్టి అందులో పసుపు కలిపి కల్లాపిలా రోడ్డుపై చల్లుతూ భక్తులు ముందుకుసాగారు. అడవిరాజులబాబు పండగ సందర్భంగా పెదబొడ్డేపల్లి కూడలిలో సోమవారం మొక్కులు చెల్లించేందుకు డప్పుల చప్పుళ్లు, కోలాటాల సందడి మధ్య భక్తులు ఊరేగింపు నిర్వహించారు. – న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

మున్సిపల్ ట్యాంకర్ నుంచి నీళ్లు పట్టుకుంటున్న భక్తులు

ఘనంగా సారె ఊరేగింపు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గౌరీపరమేశ్వరుల జాతర సందర్భంగా సోమవారం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. ప్రతి ఇంటి నుంచి పిండివంటలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం పెట్టారు.

గౌరమ్మకు సారె తీసుకువెళుతున్న భక్తులు

నేడు పైడిమాంబ పండగ

బుచ్చెయ్యపేట, చీడికాడ, చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నప్పన్నపాలెం గ్రామంలో మంగళవారం పైడిమాంబ అమ్మవారి పండగ ఘనంగా జరగనుంది. ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ★ ఎం.గదబూరులో బుధవారం కోదండ సీతారామ తీర్థం జరగనుంది. ఈ సందర్భంగా మధ్యాహ్నం మండలస్థాయి వాలీబాల్ పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ★ అంబేరుపురంలో మంగళవారం మహాలక్ష్మి తీర్థమహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు జిల్లాస్థాయి గుర్రం పందేలు నిర్వహిచనున్నారు.

ముస్తాబు చేసిన ఆలయం

పంట నమోదు మీరే చేసుకోవచ్చు

దేవరాపల్లి : పంటను స్వయంగా ఫోనులోనే నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారిణి వై.కాంతమ్మ రైతులకు సూచించారు. మండలంలోని రైవాడ శివారు శంభువానిపాలెంలోని పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. పంట నమోదును ఏవిధంగా చేసుకోవాలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో సత్తాచాటాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: పదో తరగతిలో నామమాత్రపు పాస్‌తో సరిపెట్టుకోకుండా మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కుసర్లపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు పేర్కొన్నారు. తమ పాఠశాల పరిధిలోని జె.పి.అగ్రహారం, కుసర్లపూడి, తమరానపాలెం తదితర గ్రామాల్లోని విద్యార్థుల ఇళ్లకువెళ్లి వారు పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును సమీక్షించారు. సబ్జెక్టులోని సందేహాలు నివృత్తి చేశారు.

సమీక్షిస్తున్న ఉపాధ్యాయులు

బాల్య వివాహాల కట్టడికి ప్రచారం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం డివిజన్ పరిధిలో బాల్య వివాహాల నిరోధానికి ప్రచార రథంతో సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ రథాన్ని సబ్ కలెక్టరేట్‌లో ఏఓ ముజీబ్ జెండా ఊపి ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వీరజ్యోతి తదితరులు పాల్గొన్నారు. సీడ్ సంస్థ సమన్వయ కర్త మహాలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారతదేశం నినాదంతో ముందుగా మాకవరపాలెం మండలంలోని గ్రామాల్లో ఈ రథంతో ప్రచారం చేపట్టారు.

ప్రచార రథంతో అవగాహన పత్రాలను ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

గోకుల షెడ్ల నిర్మాణం

చోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పించిన గోకుల షెడ్లను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సీతారామస్వామి పేర్కొన్నారు. మండలంలోని గంధవరంలో నిర్మించుకున్న గొంప సత్యవతి, మొల్లి రాముతో కలిసి సోమవారం ఆయన మాట్లాడారు. మండలంలో 42 గోకుల షెడ్లను రూ.95.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి సన్యాసిరావు, ఫీల్డ్ అసిస్టెంట్ నంబారు శ్రీను పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పీయస్‌పేట నుంచి జన్నవరం వైపు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా కల్వర్టులు నిర్మించి రహదారి పనులు వదిలేశారు. – నాగేశ్వరరావు, వాహన చోదకుడు, ✔: ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమే. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేస్తాం. – సత్యప్రసాద్, జేఈ, ఆర్అండ్‌బీ

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కోఆపరేటివ్‌కాలనీలో చెత్త పేరుకుపోయింది. కాలువల్లో పూడికలు తొలగించట్లేదు. – అప్పారావు, స్థానికుడు, ✔: పారిశుద్ధ్యకార్మికులతో చెత్తను తొలగించి కాలువలో పూడికలు తీయిస్తాం. – శ్రీనివాసరావు, కార్యదర్శి

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రధానరోడ్డు నుంచి కోనాం జలాశయానికి వేళ్లే మార్గం అధ్వానంగా ఉంది. గుంతలతో రాళ్లు తేలి ఉండటంతో రైతులు సందర్శకులు ఇబ్బంది పడుతున్నారు. – బాబూరావు, కోనాం ✔: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పరిష్కరిస్తాం. – సత్యానారాయణదొర, జేఈఈ, కోనాం

అపూర్వం.. ఆప్యాయం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పది, ఇంటర్ చదివిన పూర్వపు విద్యార్థులు అందరూ ఓ చోట ఆత్మీయంగా కలుసుకొని నాటి ముచ్చట్లు నెమరువేసుకున్నారు. 1979-81లో చదివిన విద్యార్థులు కొండకర్ల ఆవ వద్ద సమావేశమయ్యారు. ఆత్మీయ కలయికలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి.ఎ.బి.నందాజిన తోటివారంతా సన్మానించారు. నిధి పోగు చేసి కళాశాల ఆవరణలో నిర్మాణం చేపట్టాలని తీర్మానించుకున్నారు. గుప్త, చంద్రరావు, హారికా రామకృష్ణ, శ్రీనివాసరాజు, లక్ష్మణరావులు ఈ కార్యక్రమానికి సహకరించారు.

★ ఇదే కళాశాలలో 1975-77లో చదివిన పూర్వ విద్యార్థులంతా కంబాల కొండ వద్ద సమావేశమయ్యారు. దాదాపు యాభై ఏళ్ల తర్వాత కలవడంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. సమావేశంలో నావల్ డాక్‌యార్డు హెచ్ డ్రాఫ్ట్స్‌మేన్ (గెజిటెడ్) ఓ.వి.జి.కృష్ణారావును స్నేహితులు సన్మానించారు. ఏడిద వెంకట సత్య ప్రసాదు, బోనం సాంబయ్య, కుంచం మల్లేశ్వరరావు, మంధా గౌరీశంకర్, రహేమన్, ఉగ్గిన వెంకటరావు పాల్గొన్నారు.

1979-91 బ్యాచ్ మిత్రబృందం

1975-77 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

భూసమస్యలపై వినతులు పునరావృతం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రతి నెలా రూ.200 వచ్చే విద్యుత్తు బిల్లు ఈ నెల రూ.14 వేలు వచ్చిందని నర్సీపట్నంకు చెందిన డేవిడ్‌రాజు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సబ్ కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు పది వినతులు వచ్చాయి. కార్యాలయ ఏఓ ముజీబ్ వినతులు స్వీకరించారు. వీటిలో ఎక్కువగా గతంలో పరిష్కారం కాని భూసమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. వెబ్‌ల్యాండ్‌లో తప్పుగా నమోదైన భూమి వివరాలను సరిచేయాలని నాతవరం మండలం వేటపాలెంకు చెందిన అశోక్‌కుమార్ విన్నవించారు. పంచాయతీకి చెందిన చెరువు స్థలాన్ని ఆక్రమించేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కొత్తకోటకు చెందిన చేబోలు కృష్ణ వినతిపత్రం అందజేశారు.

అర్జీలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టరేట్ ఏఓ ముజీబ్

రోలుగుంటలో షూటింగ్ సందడి

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈప్రాంతానికి చెందిన సినీ దర్శకుడు గవిరెడ్డి శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందుతున్న కొత్తసినిమా చిత్రీకరణ మండలంలోని పలు ప్రాంతాల్లో జోరుగా సాగుతోంది. ఇందులో పలు సన్నివేశాలను రోలుగుంట, కొంతలం, వడ్డిప తదితర ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నారు. షూటింగ్ చూడటానికి పరిసర ప్రాంతాల నుంచి జనం వస్తున్నారు.

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శ్రీ చిదంబరం గారు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

విద్యార్థులకు అభినందన

ఆర్.ఆర్.వెంకటాపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మద్రాస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ సంస్థ చేపట్టిన ఉద్యోగ మేళాలో అర్హత సాధించిన 50మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం సోమవారం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్, క్యాంపస్ కోఆర్డినేటర్ భగవాన్, ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

పెందుర్తి

వేపగుంట-పినగాడి రోడ్డు పనుల పురోగతిపై ఎమ్మెల్యే ఆరా..

పెందుర్తి, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన రహదారి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. విద్యుత్ స్తంభాల మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కల్వర్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రహదారి నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పెందుర్తి జోన్ ఈఈ దిలీప్, డీఈ పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వవార్డు చింతలగ్రహారం కాలనీలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -నారాయణరావు ✓:కాలువలను సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. -రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ తహసీల్దార్ కార్యాలయ సమీప కల్వర్టు రక్షణగోడలు దెబ్బతినడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలను తప్పించుకొనే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. -రమణ, పరవాడ ✓: త్వరలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -లలిత, ఏఈ, ఆర్అండ్‌బి

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం చింతల్‌నగర్‌లో వారం రోజులుగా వ్యర్థాలు తరలించడం లేదు. -ఎం.వెంకటేశ్, సబ్బవరం ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -కొటాన రామునాయుడు, మల్లునాయుడు పాలెం ✓: వెంటనే పరిశీలించి సిబ్బందితో శుభ్రత పనులు చేపడతాం. -చైతన్య, మండల వార్డు సచివాలయాధికారి, సబ్బవరం

స్వచ్ఛతకు ప్రాధాన్యం.. పర్యావరణ పరిరక్షణ..

లంకెలపాలెం పాఠశాలకు 'ఎస్‌హెచ్‌వీఆర్' గుర్తింపు

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే

లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2025 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్) అవార్డును సొంతం చేసుకుంది. భారత విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక వినూత్న కార్యక్రమం ఇది. ఎస్‌హెచ్‌వీఆర్ కార్యక్రమంలో మంచి పనితీరు కనబరచినందుకు సంబంధిత విద్యాలయానికి ఇది వరించింది. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గత నెలలో అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు చేతులమీదుగా పాఠశాల నిర్వాహకులు సంబంధిత అవార్డు అందుకున్నారు.

పాఠశాలలో మొక్క నాటుతున్న విద్యార్థులు

ఈ పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు 462 మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా 21మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. గురువుల పర్యవేక్షణలో ఇక్కడి బాల బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి పడుతున్నారు. ఇక్కడి పదో తరగతి విద్యార్థులు ఏటా 90శాతానికి పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నారు. గడచిన అయిదేళ్లలో 14 మంది ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా మరో 8మంది ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి అర్హత సాధించారు.

అవార్డు రావడానికి తోడ్పడిన అంశాలేమిటంటే..: పాఠశాలలోని విద్యార్థులకు ఆర్వో ప్లాంటు ద్వారా సురక్షిత తాగునీటి సరఫరా, అధునాతన మరుగుదొడ్లు, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, వ్యర్థాల తొలగింపు, వాడుక నీటిని ఇంకుడు గుంతల్లో ఇంకించి భూగర్భ జలవనరుల వృద్ధికి పాటు పడడం, సక్రమంగా వంటగది నిర్వహణ, విశాలమైన క్రీడా మైదానం, తరగతి గదులు, భోజనం చేసే పరిసరాలు శుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, ఆహ్లాదకర వాతావరణం, 'గ్రీన్ పాస్‌పోర్టు'లో మొక్కల ఎదుగుదల వివరాలు నమోదు చేయడం వంటివి పక్కాగా చేపట్టడంతో ఈ అవార్డు సొంతమైంది.

పాఠశాలకు ఎస్‌హెచ్‌వీఆర్ అవార్డు రావడం మా బాధ్యతను మరింత పెంచింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. రాష్ట్రంలో 20 పాఠశాలలు ఈ పురస్కారాన్ని దక్కించుకోగా అందులో మా విద్యాలయం కూడా ఉండడం సంతోషాన్ని ఇచ్చింది. రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపికైనందున మా పాఠశాలను జాతీయస్థాయికి నామినేట్ చేశారు. త్వరలో కేంద్ర బృందం పాఠశాలను సందర్శించనుంది. జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నాం.

-లౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రహ్లాదపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ప్రహ్లాదపురం సత్యసాయి కృపాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. భక్తులు ఆలయానికి ఉదయాన్నే చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం నారాయణసేవ నిర్వహించారు. కన్వీనర్ రాజు, బృంద సభ్యులు ముత్యాలనాయుడు, సమితి పెద్దలు రామారావు, ప్రకాశరావు, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాంలోని శ్రీవినాయక ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, సర్పంచి కస్తూరు దేవి, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఐదవాడ శివారు గాంధీనగరంలో సోమవారం సంపత్ వినాయకుని తీర్థమహోత్సవం రేసుపాక రమణ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గణపతికి పంచామృతాభిషేకం

సింహపురికాలనీ (వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలోని గణపతి ఉపాలయంలో పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● 58 ఏళ్ల తరువాత కలయిక ● దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

విజయవాడ, న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికీ ఇప్పటికీ చోటుచేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, ఢిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రైతులకు గుర్తింపు కార్డులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని రైతులంతా ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు) కార్డులను వ్యవసాయశాఖ ద్వారా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులంతా ఆధార్ కార్డు, భూమి ఖాతా నంబరు, భూమికి లింకైన ఫోన్ నెంబరు తీసుకుని మండల వ్యవసాయ కార్యాలయానికి లేదా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి గుర్తింపు కార్డులు పొందాలన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ పథకాలు పొందాలంటే సంబంధిత కార్డుల అవసరం ఎంతైనా ఉంటుందని, అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పొడి వ్యర్థాలకు నిత్యావసర వస్తువులు

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో మన వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ప్రతి మండలంలో స్వచ్ఛరథాల పేరిట వాహనాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇళ్లలోని పొడి వ్యర్థాలను సేకరిస్తారు. వివిధ రకాల వ్యర్థాలకు కిలోల చొప్పున ధర నిర్ణయించి దానికి సమానమైన విలువైన వస్తువులు అందజేస్తారు. ఈ మేరకు పెందుర్తి మండలంలో స్వచ్ఛరథం సేవలకు శ్రీకారం చుట్టారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛరథం సేవలను ప్రారంభించారు. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్న సంకల్పంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛరథాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్లాస్టిక్‌తో పాటు ఇతర పొడి వ్యర్థాలకు వివిధ రకాల వస్తువులు అందిస్తారన్నారు. తద్వారా పరిసరాల శుభ్రత మెరుగుపడి ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు.

పెందుర్తి మండలంలో స్వచ్ఛరథం సేవలకు శ్రీకారం

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ

■ **రోజుకో గ్రామంలో..:** పెందుర్తి మండలంలోని 15గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ రథం సంచరిస్తుందని ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. ప్రజలు పొడి వ్యర్థాలను తొట్టెల్లో నిల్వ చేయాలని ఇప్పటికే అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో వారంలో రెండుసార్లు వ్యర్థాలు సేకరించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

■ **తూకానికి తగ వస్తువులు:** ప్రజలు అందించిన వ్యర్థాలను తూకం వేసి నిర్ణయించిన ధరకు సమాన విలువ గల వస్తువులను అందజేస్తారు. ఇంట్లో నిత్యావసరాలైన పప్పులు, సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూలు, డిటర్జెంట్ పౌడర్లు, తదితర వస్తువులను ప్రజలు తీసుకోవచ్చు. డబ్బుతో పని లేకుండా వస్తు మార్పిడి తరహా విధానాన్ని అమలు చేస్తున్నారు.

■ ప్రజల నుంచి సేకరించే పొడి వ్యర్థాలకు నిర్ణయించిన కిలో ధర పరిశీలిస్తే.. ఇనుము-రూ.20, పేపర్లు-రూ.15, పుస్తకాలు-రూ.10, అట్టపెట్టెలు-రూ.10, ప్లాస్టిక్ సీసాలు-రూ.20, గాజు సీసాలు- రూ.2, స్టీల్ వస్తువులు-రూ.40, అల్యూమినియం-రూ.120.

కూటమి ఖాతాలోకి పెందుర్తి మండలాధ్యక్ష పీఠం

ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ అధ్యక్షురాలు మధుపాడ నాగమణిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బలపరీక్ష జరిగింది. విశాఖ ఆర్డీవో సుధాసాగర్ ఈ ప్రక్రియ చేపట్టారు. మండలంలోని తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులకు గాను మండలాధ్యక్షురాలు నాగమణితో కలిపి ఎనిమిది మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. పినగాడి ఎంపీటీసీ సభ్యురాలు, ఉపాధ్యక్షురాలు దాడి వరలక్ష్మి గైర్హాజరయ్యారు. బలపరీక్షలో పాల్గొన్న వారిలో ఏడుగురు ప్రాదేశిక సభ్యులు ఎంపీపీకి వ్యతిరేకంగా చేతులెత్తడంతో ఆర్డీవో సుధాసాగర్ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం ఆర్డీవో విలేకరులకు సంబంధిత వివరాలు వెల్లడించారు. ఏడుగురు సభ్యులు ఎంపీపీపై వ్యతిరేకత వ్యక్తం చేసినందున అవిశ్వాసాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. అక్కడి నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చాక కొత్త మండలాధ్యక్ష ఎన్నిక జరుగుతుందన్నారు. కొత్త అధ్యక్ష ఎన్నిక జరిగే వరకు ప్రస్తుత ఎంపీపీ కొనసాగుతారని, దీనిపై జిల్లా పరిషత్ ఛైర్మన్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మాన ఘట్టంలో ఎంపీటీసీ సభ్యులు చిరికి దేముడు(గొరపల్లి), నందవరపు అప్పలరాజు (పెదగాడి), ముదపాక దేవి(రాజయ్యపేట), గండి హిమబిందు(రాంపురం), గొల్లవిల్లి రమణ(సరిపల్లి), సయ్యపురాజు స్వప్న(వాలిమెరక), గండ్రెడ్డి మాలతి(గుర్రమ్మపాలెం) పాల్గొన్నారు. పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పెందుర్తి మండల ఉప తహసీల్దార్ కిశోర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.

సత్కారం పొందిన ఎంపీటీసీ సభ్యులతో ఎమ్మెల్యే పంచకర్ల, గండి బాబ్జీ తదితరులు

★ **వైకాపాకు బుద్ధి చెప్పాలనే.. :** అభివృద్ధికి సహకరించాలని కోరినా ప్రజల అవసరాలను పక్కన పెట్టి రాజకీయాలు చేయాలని చూసిన వైకాపాకు బుద్ధి చెప్పాలన్న ఉద్దేశంతోనే ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పార్టీలకతీతంగా ఎంతో అభివృద్ధి చేశానని, ఈ ప్రక్రియలో సహకరించిన ఎంపీటీసీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గండి బాబ్జీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాలకవర్గం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్‌లో మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యులను ఎమ్మెల్యే రమేశ్‌బాబు, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితరులు ఘనంగా సత్కరించారు.

రామచంద్రమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి దర్శనాలు, ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. జాతరకు భారీఎత్తున భక్తులు తరలి రానుండడంతో ప్రత్యేక క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. ఆలయ ముఖద్వారాన్ని పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఉచిత ప్రసాదం, మజ్జిగ, తాగునీరు సమకూర్చుతామని, అన్నసమారాధన ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రి 7 గంటలకు బాణసంచా కాల్పుల పోటీలు, రాత్రి 8 గంటల నుంచి భారీ వేదికలపై ప్రదర్శనలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారి ఆలయ ముఖద్వారానికి పుష్పాలంకరణ

అందరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

పరవాడ, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. ఈ.బోనంగి ఇండస్ట్రియల్ పార్కులోని వెసువియస్ కంపెనీలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నియంత్రణ తదితర వాటిపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రహదారి నిబంధనలు పాటించి రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టు తదితర ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితిలోనూ వాహనాలు ఇవ్వరాదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, యూనిట్ హెడ్ బిశ్వజిత్‌సేన్, హెచ్ఆర్ హెడ్ సీతారాం రెడ్డి, సీనియర్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

డీఆర్ బకాయి విడుదలకు సహకరించాలి

ఏటీవో తారక రామారావును సత్కరిస్తున్న పింఛనుదారుల సంఘం ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సీతమ్మధారలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తారక రామారావును ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. డీఆర్ బకాయిల విడుదలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు, అసోసియేట్ అధ్యక్షుడు ఎంవీఎస్ఎస్ఎస్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఆరుగురు చిన్నారులు ఎంపికైనట్లు పెందుర్తికి చెందిన శారదా అబాకస్ సంస్థ నిర్వాహకురాలు క్రాంతిసుధ తెలిపారు. ఈ నెల 8న స్టీల్ ప్లాంటు సమీప ఉక్కునగర్ క్లబ్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో వీరు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థులను ఆమె అభినందించారు.

ధ్రువపత్రాలు అందుకున్న బాలలతో నిర్వాహకులు

రహదారి నిర్మించి.. వ్యర్థాలు వదిలేశారు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి రత్నగిరినగర్ ప్రధాన మార్గంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. సుజాతనగర్ ప్రధాన రహదారి నుంచి రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఇటీవల అధికారులు బీటీ రహదారి నిర్మించారు. ఈ క్రమంలో కాలువల్లో రాళ్లు, మట్టి వంటివి ఎక్కడికక్కడ పడిపోయాయి. ఈ మార్గంలోని సాయి బాలాజీ టవర్స్ వద్ద కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి నీరు ప్రవహించని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ మార్గంలోని కాలువలను శుభ్రం చేయించాలని నివాసితులు కోరుతున్నారు.

కాలువలో పేరుకుపోయిన మట్టి, రాళ్లు

జిల్లా స్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లాస్థాయి మహిళా కోలాటం ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు వీటిని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలను, కళలను కాపాడుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని పలు కోలాటం బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. సర్పంచి శివలంక లక్ష్మి, ఉపసర్పంచి కూండ్రపు శ్రీను, రమణమూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వినతుల స్వీకరణ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకరరావు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సోమవారం జరిగింది. జోనల్ కమిషనర్ శంకరరావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణరాయపురంలో కాలువలు నిర్మించాలని, ప్రహ్లాదపురంలో కాలువలపై దుకాణాలు ఉన్నందున రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, దొగ్గవానిపాలెంలో వేగనిరోధకాలు వేయాలని, వేపగుంట బీసీ కాలనీలో రహదారులు నిర్మించాలని, శ్రీసాయినగర్‌లో రోడ్లు, కాల్వలు నిర్మించాలని పలువురు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల పక్వాడా

సబ్బవరం, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ సోమవారం నుంచి స్మార్ట్ మీటర్ల పక్వాడా కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఆధునిక ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ప్రయోజనం గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లను అమర్చడంలో ఏపీఈపీడీసీఎల్ సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని కశింకోట ఆపరేషన్ డివిజన్ ఈఈ పి.మురళీకృష్ణ కోరారు.

'ఏపీఐఐసీకి మా భూములివ్వం'

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం రాయపుర అగ్రహారం గ్రామంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు భూ సర్వే చేపట్టడం తగదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ఏపీఐఐసీ ద్వారా తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తాము భూములిచ్చేందుకు సుముఖంగా లేమని, సర్వే ప్రక్రియ నిలుపుదల చేయాలని అన్నారు. ఈ మేరకు సబ్బవరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ అప్పారావుకు వినతిపత్రం అందించారు. సర్పంచి పిల్లల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ **గొబ్బిళ్ల విద్యాధరి** అన్నారు. ఇంటర్‌నెట్ సురక్షిత దినం పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రాథమిక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కృత్రిమ మేధ వినియోగంలో జాగ్రత్తలు అవసరమని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, వీడియోలు, చిత్రాలు నిర్లక్ష్యంగా అప్‌లోడ్ చేయకూడదని అన్నారు. ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపుల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

ప్రణాళిక విభాగం దైనందిని ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం డైరీ, క్యాలెండరును జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. ఈ మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్యల్లేని నగరాన్ని రూపొందించడంలో ప్రణాళిక విభాగం ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి భవనం ప్రణాళిక మేరకు నిర్మించడం ద్వారా అందమైన నగరాన్ని రూపొందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, డీసీపీ కె.వెంకటేశ్వరరావు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, అదనపు కమిషనర్లు నల్లనయ్య, రమణమూర్తి, డీసీపీలు మధుసూదనరావు, రామ్మోహనరావు, అసోసియేషన్ సభ్యుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

వ్యసనాలు, జల్సాలకు బానిసలై మత్తు పదార్థాల విక్రయం

❑ పోలీసులకు చిక్కిన యువతి, ముగ్గురు యువకులు ❑ 18.15 గ్రాముల మెథ్ స్వాధీనం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యసనాలు, జల్సాలకు బానిసలై డబ్బుల కోసం మత్తు పదార్థాలు విక్రయిస్తూ ఒక యువతి, ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ వివరాల ప్రకారం. . బెంగళూరు నుంచి హైదరాబాద్ మీదుగా రాజమహేంద్రవరానికి మెథ్ (మెథంపెటమిన్) అనే మత్తు పదార్థం కారులో తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పట్టణ సీఐ పి.విశ్వం, ఎస్సై వంశీ అలెగ్జాండర్ సోమవారం మధ్యాహ్నం గామన్ వంతెన టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. దొమ్మేరు వైపు సర్వీసు రోడ్డు వద్దకు విజయవాడ వైపు నుంచి ఓ కారు రాగా రాజమహేంద్రవరానికి చెందిన కొహిరి తేజ, మరొకరు మత్తుపదార్థం కోసం వచ్చి ఆగారు. ఆ సమయంలో దాడి చేయగా వారిద్దరూ పరారయ్యారు. కారులో ఉన్న 18.15 గ్రాముల మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని కాటూరి సూర్యకిషన్(కోలమూరు), ముమ్మిడి విజయలక్ష్మి (విశాఖలోని నాయుడుతోట), నొక్కు మహిదీప్ (అంబేడ్కర్ కాలనీ, కోరుకొండ), ఇసుకపట్ల వివేక్‌వర్ధన్(ధవళేశ్వరం పరిధి రాజవోలు)ను అదుపులోకి తీసుకుని, మూడు చరవాణులు, రూ.600 విలువ చేసే విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థం విలువ రూ.60 వేల వరకు చెబుతున్నా బయటి మార్కెట్లో రూ.లక్షల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రధాన నిందితుడు సూర్యకిషన్‌పై గతంలో రెండు కేసులు ఉండగా బెయిల్‌పై తిరుగుతున్నాడు. బెంగళూరు, గోవా తదితర ప్రాంతాల్లో గ్రాము మెథ్ రూ.2 వేల లోపు కొనుగోలు చేసి రాజమహేంద్రవరం, తణుకుతో పాటు పరిసర ప్రాంతాల్లో రూ.4 వేల వరకు వీరంతా అమ్ముతుంటారు. మెథ్‌కు బానిసలైన వీరు విద్యార్థులకు అధిక ధరకు అమ్మి జల్సాలు చేస్తుంటారన్నారు. ఒక గ్రాము మత్తు పదార్థం ఒక్కసారి పీలిస్తే మూడు రోజులపాటు ఆ ప్రభావం ఉంటుందన్నారు. వీరు తెచ్చే మత్తు పదార్థాలను తరచూ కొనుగోలు చేసే పది మంది వివరాలు బయటపడ్డాయి. వీరికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు, అవసరమైతే డీ అడిక్షన్ సెంటర్లకు పంపించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని డీఎస్పీ తెలిపారు.

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
E.P. 33/2023 IN O.S. 234/2015
పెదిశెట్టి వెంకట సత్యారావు ...D.Hr.
VS
బుద్ధరాజు సన్యాసిరాజు ...J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా D.Hr.కు చెల్లించవలసిన అమలు బాకీ J.Dr. చెల్లించకపోవుటచే, J.Dr. యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని **10-03-2026** వ తేదీన ఉ॥ గం॥ 10:30 ని॥ నుండి సాయంత్రం 5.00 గంటల లోపు వేలం వేయించాలని పై కోర్టు వారు నిర్ణయించుకున్నారు. కావున వేలం పాటలో పాల్గొనేవారు కోర్టువారి ఇస్తిహార్ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తి వివరములు:

Anakapalli District, Lankalapalem Sub Register, Parawada Mandal, Bharnikam Village, vacant site of extent of 275.33 Sq.Yards covered under S.No. 72 bounded by: **East:** R&B Road leading from Parawada to Anakapalle. **South:** Site belongs to Siruvuri Narayanaraju, **West:** Site belongs to Siruvuri People, **North:** R&B Road leading from Parawada to Anakapalle.

D.Hr. Value : **Rs. 3,00,000/-**
J.Dr. Value : **Not Submitted**
Amin Value : **Rs. 3,00,000/-**
Market Value : **Rs. 2,48,500/-**
EP Claim Amount is **Rs. 4,75,205/-**

P.V. RAMANARAO
ADVOCATE, ANAKAPALLE.
Cell: 9848456859

(c) eenadu

ఈనాడు అనంతపురం

మంగళవారం ఫిబ్రవరి 10, 2026

ఫలరాజుపై ఆశలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో రాత్రిళ్లు చల్లగా ఉండటం.. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో మామిడి తోటలకు అనుకూల వాతావరణం కారణంగా పూత విరగ్గాసింది. ఆకులు కనిపించని స్థాయిలో పూత పట్టింది. ఈసారి భారీగా దిగుబడులు వస్తాయని అన్నదాతల్లో ఆశలు రేకెత్తాయి. ఇప్పటికే పూత, పిందె నిలబడేందుకు పలు యాజమాన్య పద్ధతులు ఆచరిస్తున్నారు. డిసెంబరులో వచ్చే పూత నిలబడి... ఏప్రిల్‌లో పంటకోతకు వస్తుంది. ఉమ్మడి జిల్లాలో 85,026 ఎకరాల్లో మామిడి సాగులో ఉంది. అందులో సుమారు 75 వేల ఎకరాల్లో కాతకొచ్చింది. బేనిషా, తోతాపురి, అల్ఫాన్సో మల్లిక, చిన్న, పెద్ద రసాలు వంటి రకాలు ఎక్కువగా సాగు చేశారు. వంద పువ్వుల్లో రెండు శాతం పూత నిలిచినా కాయలు వస్తాయి. ఈ లెక్కన ఎకరాకు నాలుగైదు టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

12న గుత్తి మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీని అధిగమించడానికి ఈనెల 12న కాచిగూడ నుంచి తిరుపతికి గుత్తి, తాడిపత్రి మీదుగా ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు డివిజన్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు కాచిగూడలో (07511) రాత్రి 10.40కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు కర్నూలు, డోన్ మీదుగా వెళ్తుంది.

అనంత పురోగతిపై చర్చ!

వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్, జేసీ విష్ణుచరణ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ (వీసీ)లో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్, జేసీ విష్ణు చరణ్, జిల్లా అధికారులు హాజరయ్యారు. అమరావతి నుంచి సీఎం.. అన్ని శాఖల కార్యదర్శి, కమిషనర్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ ఎక్కడికక్కడ వీసీకి హాజరయ్యారు. డివిజన్, మండల స్థాయిల్లోనూ అన్ని స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంత జిల్లా అభివృద్ధిపై స్వల్ప చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని కీలక అంశాలపై కలెక్టర్ ఆనంద్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అంశాల వారీగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. డీఆర్‌ఓ మాలోల, సీపీఓ అశోక్‌కుమార్, జడ్పీ సీఈఓ శివశంకర్, సైనిక్ సంక్షేమాధికారి తిమ్మప్ప, ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి, గృహ నిర్మాణ పీడీ శైలజ, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డీఈఓ ప్రసాద్‌బాబు, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, పీఆర్ ఎస్‌ఈ సుబ్బరాయుడు, జేడీఏ రవి తదితరులు పాల్గొన్నారు.

నృసింహుడి చెంత.. మట్టి దందా

బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం

నృసింహస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయానికి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడి పరిసర ప్రాంతాల్లో ఐదారు రోజులు తాత్కాలిక టెంట్లు వేసుకుని ఉంటారు. మట్టి బకాసురులు ఎక్కడపడితే అక్కడ మట్టిని తవ్వేయడంతో ఏర్పడిన గుంతల నడుమ భక్తుల వసతికి అవకాశం లేకుండాపోతోంది. దీన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నా ఆలయాధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం.

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం చెంత మట్టి మాఫియా చెలరేగిపోతోంది. భక్తులు పవిత్రంగా భావించే ఆలయ పరిసరాల్లో ఎర్రమట్టిని అక్రమంగా తవ్వి జేబులు నింపుకుంటున్నా పట్టించుకునే నాథులు కరవయ్యారు. ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో కొన్నాళ్లుగా అక్రమార్కులు ఎర్రమట్టిని కరిగించేస్తున్నారు. దేవాలయం ముందు జాతీయ మార్గం ఆనుకుని, వెనుక ఆమిద్యాలకు వెళ్లే దారి అంచున ఈ తతంగాన్ని సాగిస్తున్నారు. ఇక్కడి ఎర్రమట్టికి ఎక్కువ విలువ ఉంది. ఇదే అదనుగా అక్రమార్కులు పొక్లెయిన్ సాయంతో మట్టిని తవ్వి స్థానికంగా విక్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకూ తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టరు మట్టి రూ.800 పైగా పలుకుతోంది. గిరాకీని బట్టి అడ్డదిడ్డంగా తవ్వేస్తుండడంతో ఆ పరిసరాల్లో పెద్ద పెద్ద గుంతలు పడుతున్నాయి.

ఆలయ పరిసరాల్లో మట్టిని తవ్వుతున్న పొక్లెయిన్

అక్రమార్కులపై చర్యలు ఏవీ?

పెన్నహోబిలం ఆలయ పరిసరాలు పచ్చదనంతో నిండి ఉంటాయి. ఈ నేపథ్యంలో పర్యాటక అభివృద్ధికి నడుం బిగించిన అధికారులు కనీసం అక్రమ మట్టి దందా నివారణ దిశగా ఎందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవడం లేదని భక్తులు, పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. మరికొన్ని రోజులు మట్టిని ఇలాగే తవ్వుకుంటూ పోతే ఆలయ పరిసరాలు ఆహ్లాదకర వాతావరణాన్ని కోల్పోవడమే కాకుండా క్షేత్రం పవిత్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. దీనిపై ఆలయ ఈవో తిరుమలరెడ్డి దృష్టికి తేగా స్పందించారు. ఎర్రమట్టి అక్రమ తవ్వకాల వ్యవహారం తమవరకు వచ్చిందని, దాన్ని పూర్తిగా కట్టడి చేయడానికి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

దూరం తగ్గాలని.. ప్రమాదాలకు దగ్గరవకు

అనంతపురం-అమరావతి రహదారిలో శింగనమల క్రాస్ వద్ద పలు వాహనాలు సుమారు పావు కిలోమీటరు అపసవ్య (రాంగ్‌రూట్) మార్గంలో వస్తున్నాయి. అనంతరం అక్కడున్న యూటర్న్‌లో అనంతపురం వెళ్లే రోడ్డుకు మళ్లుతున్నాయి. అనంతపురం-అమరావతి జాతీయ మార్గం కావడంతో అటువైపుగా సాగే వాహనాలు చాలా వేగంగా వస్తుంటాయి. ఈ క్రమంలో ప్రమాదాలకు దారితీసే అవకాశం పొంచి ఉంది. శింగనమల నుంచి వచ్చే దాదాపు ప్రతి వాహనం ఇలా రాంగ్‌రూట్‌లో వస్తున్నాయి. యూటర్న్ చేరుకోవడానికి దగ్గరగా ఉంటుందని చోదకులు ఇలా చేస్తున్నారు. ఇది తప్పు కదా అని అడిగితే అటువైపుగా కిలోమీటరు వెళ్లి యూటర్న్ తీసుకొని మళ్లీ కిలోమీటరు రావాలి కదా అని సమాధానం ఇస్తుండటం గమనార్హం.

- ఈనాడు, అనంతపురం

రాంగ్‌రూట్‌లో వస్తున్న జీపు అనంతపురం రోడ్డులో కలవడానికి ప్రయత్నిస్తుండగా, తాడిపత్రి నుంచి వస్తున్న కారు శింగనమల వైపు వెళ్లేందుకు యూటర్న్ తీసుకుంటోంది. అవి రెండూ ఒకదానికొకటి ఢీకొట్టే పరిస్థితి. త్రుటిలో బ్రేకు వేయడంతో ప్రమాదం తప్పింది.

శింగనమల నుంచి అనంతపురం వెళ్లే ఆర్టీసీ బస్సు అనంతపురం-అమరావతి మార్గంలో రాంగ్ రూట్‌లో వస్తోంది. అదే సమయంలో సవ్య దిశలో లారీ వస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే 1033 నంబర్‌కు ఫోన్ చేయండని రాసి ఉన్న సూచిక కనిపిస్తోంది.

13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుతం సమాజంలో తలెత్తుతున్న డిజిటల్ ఆర్థిక భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం ఈ నెల 9 నుంచి 13 వరకు కొనసాగనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ ప్రచారపత్రాలను ఎల్‌డీఎం నరేష్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే కుటుంబ పురోగతి సాధ్యమవుతుందన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ తదితర వాటిపై అవగాహన కలిగేలా ప్రచారం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

విద్యుత్తు మీటర్లకు మరమ్మతులు కరవు

గుంతకల్లు, న్యూస్‌టుడే : విద్యుత్తు మీటర్లు సక్రమంగా పనిచేయకపోతే వాటి పరిస్థితిని గుర్తించడానికి గుంతకల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ నిర్వీర్యమవుతోంది. ఏడాదిన్నరగా విద్యుత్తు మీటర్ల పరీక్ష కేంద్రం మూలనపడింది. రూ.కోటి విలువచేసే కంప్యూటర్లు, ఇతరత్రా పరికరాలు పని చేయడం లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

సమస్య తలెత్తితే అనంతపురానికే..

మీటర్లు పని చేయకపోయినా, మీటర్ రీడింగ్ ఎక్కువగా ఉంటోందని వినియోగదారులు భావించినా వాటిని పరీక్ష కేంద్రానికి తీసుకెళ్తారు. సిబ్బంది పరీక్షించి మీటర్లు సక్రమంగా లేవని తేల్చి బాగున్న మీటర్లు ఇస్తారు. ఇప్పుడా వ్యవస్థ లేకుండాపోయింది. ప్రతి నెలా దాదాపు 400 మంది వరకు విద్యుత్తు మీటర్లను మరమ్మతుల కోసం తీసుకొస్తున్నారు. వీరంతా అనంతపురానికి వెళ్లాల్సి వస్తోంది. పరీక్ష కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మూలకు చేరిన మీటర్లను పరీక్షించే పరికరాలు

జనఔషధికి తప్పని నిరీక్షణ

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకే కాకుండా ఇతరులకు నాణ్యమైన మందులను తక్కువ ధరలకు అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో ‘ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి’ యోజన రూపొందింది. ఇందులో భాగంగా అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో నాలుగు నెలల క్రితమే మందుల దుకాణాలకు ఏర్పాట్లు చేశారు. నాణ్యమైన మందులతో పాటు శస్త్రచికిత్సలకు అవసరమైన సామగ్రిని మార్కెట్ ధరలకన్నా 50 నుంచి 90 శాతం తక్కువకు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈక్రమంలో రైల్వే వాణిజ్య అధికారులు గుంతకల్లు జంక్షన్‌లో ఓ గదిని కేటాయించారు. రైళ్ల ప్రయాణికులు అస్వస్థతకు గురైతే ఆయా స్టేషన్లలో మందులు అందుబాటులో ఉంటూ ప్రాణాపాయం నుంచి బయటపడటానికి ఇవి దోహదం చేస్తాయి. వీటి గురించి కమర్షియల్ విభాగానికి చెందిన అధికారులను అడగ్గా, గుంతకల్లు మందుల దుకాణానికి టెండరు వేసిన గుత్తేదారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదన్నారు. అందుకే ప్రారంభించడంలో జాప్యం జరుగుతోందన్నారు. ప్రస్తుతం అనంతపురం రైల్వేస్టేషన్‌లో గది అందుబాటులోకి వచ్చిందన్నారు. గుంతకల్లు, అనంతపురం మందుల దుకాణాల నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం టెండరు ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వివరించారు.

గుంతకల్లు జంక్షన్‌లో తెరుచుకోని మందుల దుకాణం

వ్యాఘ్ర వాహనంపై మహేశ్వరుడు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయంలో సోమవారం రాత్రి జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో దీక్షా హోమం అనంతరం ఉమా మహేశ్వరుడు వ్యాఘ్రం (పులి) వాహనంపై విహరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో పలువురు యువతులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. ధర్మకర్తలు రాజు, చరణ్‌తేజ్, విష్ణువర్ధన్, ఆదిశేషయ్య, అనంతకుమారి, రాధ, వెంకటరమణమ్మ, శ్రీదేవి, రత్నమ్మ, వనితాబాయి, ఎక్స్ అఫీషియో సభ్యుడు కిషోర్ కుమార్, దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

‘వైకాపాలో గుర్తింపు లేదు.. తెదేపాలో చేరుతున్నా’

తాడిపత్రి, న్యూస్‌టుడే: సీనియర్ వైకాపా నాయకుడు, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు గయాజ్‌బాషా (మున్నా) తెదేపాలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి వైకాపాలో అనేక సేవలందించి తాడిపత్రిలో గెలుపునకు ఎంతో కృషి చేశానని తెలిపారు. పార్టీలో తనకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు. ఐదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నారని, అందుకు తెదేపాలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈనెల 11న పెద్దఎత్తున మైనార్టీలతో కలిసి జేసీ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకోనున్నట్లు ఆయన ప్రకటించారు.

గుట్ట చదును చేసి.. గుట్టుగా కట్టేసి!

పామిడి, న్యూస్‌టుడే: అక్రమార్కులు దేన్నీ వదలడం లేదు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాటిని కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా చాలా చోట్ల జరుగుతున్నా.. పామిడి మండలంలో మాత్రం కొందరు ఏకంగా గుట్టను చదును చేసి నిర్మాణాలు చేపడుతుండటం కబ్జాపర్వానికి పరాకాష్ఠగా నిలిచింది. కొందరు వంక రాజుకాలువ గ్రామసమీపంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న గుట్టను ఏకంగా చదును చేసి అక్రమ కట్టడం చేపట్టారు. ప్రధాన రహదారి పక్కనే నిర్మాణం చేపడుతున్నా అధికారులకు ఏమాత్రం పట్టడం లేదు. చదునుతోపాటు నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా కొందరు నేతల అండతో ఇదంతా జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని.. కబ్జాలకు అడ్డుకట్ట వేసి, ప్రకృతి వనరులను సంరక్షించాలని పలువురు కోరుతున్నారు.

కృత్రిమమేధతో ఫార్మారంగంలో ఉపాధి అవకాశాలు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధతో ఫార్మారంగంలో అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య వెంకటనాయుడు పేర్కొన్నారు. ఎస్కేయూ ఫార్మసీ కళాశాలలో కృత్రిమమేధపై కార్యశాల సోమవారం ఆరంభమైంది. 6 రోజుల పాటు కార్యశాల నిర్వహించనున్నారు. ఆయన మాట్లాడుతూ వర్క్‌షాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య, పరిశోధన, ఔషధ రంగాల్లో ఏఐ ద్వారా మందుల తయారీ కాలాన్ని తగ్గించవచ్చన్నారు. ఏఐ నిపుణులు ఉమ మాట్లాడుతూ ఫార్మా రంగంలో ఏఐ టూల్స్ నేర్చుకొని ఎన్నో రకాల ప్రాజెక్టులు సాధించవచ్చని తెలిపారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఆచార్య వెంకటరమణ, ప్రిన్సిపల్ సోమశేఖర్ పాల్గొన్నారు.

కార్యశాలలో మాట్లాడుతున్న రెక్టార్ వెంకటనాయుడు

చుక్క చుక్కా.. లాభాల లెక్క

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఆర్టీసీలో కొందరు చోదకులు ఇంధనం వాడకంలో పొదుపు పాటిస్తూ సంస్థకు ఆదాయం మిగిలిస్తున్నారు. ఆదాచేసే ప్రతి చుక్క లాభాలను పంచుతోంది. ఇంధన పొదుపుపై ప్రజారవాణా విభాగం చోదకులకు రకరకాల శిక్షణ ఇస్తోంది. కొందరు పొదుపు మార్గంలో పయనిస్తుండగా మరికొందరు పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా ఎక్కువ పొదుపు చేసిన చోదకుల చిత్రాలను ఫ్లెక్సీలో వేసి మిగిలినవారిలో స్ఫూర్తి రగిలిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్నారు. ఎక్కువగా ఇంధనం వాడిన మరో పది మంది చోదకుల వివరాలు పొందుపరిచి, ఎలా పొదుపు చేయాలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి నెలలో మొత్తంగా లీటరుకు ఎక్కువ కిలోమీటర్లు (కేయంపీఎల్) బస్సును నడిపిన డ్రైవర్ల వివరాలు వెల్లడిస్తున్నారు.

అందరూ ఇలా చేస్తే..

జనవరిలో యం.ఆర్.దాస్ అనే చోదకుడు లీటరు డీజిల్‌కు 6.42 కి.మీ నడిపితే, కె.లక్ష్మయ్య అనే డ్రైవరు 4.72 కి.మీ నడిపారు. రాజు అనే డ్రైవరు జనవరి నెలలో 114.91 లీటర్లు పొదుపు చేసి నెలకు రూ.10,746లు మిగిల్చారు. ప్రతి డ్రైవరు ఇలా చేస్తే నెలకు రూ.2.20 కోట్లు ఇంధనంతోనే ఆదా చేయవచ్చు.

జిల్లాలో ఆర్టీసీ డిపోలు: 6
మొత్తం బస్సులు: 470
రోజుకు తిరుగుతున్న కిలోమీటర్లు: 1.90 లక్షలు
ఖర్చవుతున్న డీజిల్: 35 వేల లీటర్లు
డ్రైవర్లు: 2050 మంది

పంచసూత్రాలే మంత్రం



బస్సు కండిషన్, పంపు బాగుందా లేదా చూడాలి. అనవసరంగా గేరు వేయకూడదు, మార్చకూడదు. స్టేజ్ కంటే ముందే వేగం తగ్గించాలి. ఎక్స్‌లేటర్ ఎక్కువగా తొక్కకూడదు. టైర్లలో గాలి తగు మోతాదులో ఉండేలా చూసుకోవాలి. డీజిల్ ఆదాలో కండక్టర్ల చొరవ అవసరం. ప్రయాణికులకు ముందుగానే స్టేజీ వస్తోందని చెబితే, వారు తలుపు దగ్గరకు చేరుకుంటారు. బస్సు ఎక్కువసేపు ఆగకుండా దిగిపోవచ్చు. అలా చెప్పకుండా ఉంటే స్టేజీ వద్ద దిగేవారు, ఎక్కేవారు పోటీపడితే వాహనం ఎక్కువ సమయం ఆపాల్సి ఉంటుంది.

- రాజు, చోదకుడు

రాయితీ పట్టు రైతన్న..

- మల్బరీ సాగుకు ప్రోత్సాహం

ఏవి.. ఎలాగంటే..

కొత్తగా మల్బరీ సాగు చేసేవారికి.. (రూ.లలో)

యూనిట్(ఎకరా) ధర : 30,000
రాయితీ : ఎస్సీ, ఎస్టీలకు.: 27,000
ఇతరులకు.. : 22,500

పట్టు పురుగుల పెంపకానికి షెడ్డు-1 నిర్మాణానికి (రూ.లో)

యూనిట్ ధర : 4,50,000
రాయితీ : ఎస్సీ, ఎస్టీలకు : 4,05,000
ఇతరులకు : 3,37,500

షెడ్డు-2 నిర్మాణానికి (రూ.లో)

ఒక్కో దానికి : 3,25,000
రాయితీ: ఎస్సీ ఎస్టీలకు : 2,92,500
ఇతరులకు : రూ.2,43,750

మడకశిర, హిందూపురం, న్యూస్‌టుడే : మల్బరీ రైతులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యమైన పట్టుపరిశ్రమను కూటమి ప్రభుత్వం జవసత్వాలు అందిస్తోంది. పట్టు రైతులకు రాయితీపై సాగు యంత్ర పరికరాలతో పాటు మందులు కూడా అందిస్తూ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రైతు పండించిన పట్టుగూళ్లను విడిపిస్తున్న కూలీలు

పరికరాలు సైతం..

పవర్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, పవర్ టిల్లర్లు అందజేస్తోంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, ఇతర రైతులకు రూ.50శాతం రాయితీ ఇస్తోంది. మొదటి విడతగా 200 యూనిట్లు మంజూరైనట్లు పట్టు పరిశ్రమ శాఖ ఏడీ హనుమంతనాయక్ తెలిపారు.

మందులూ ఇస్తున్నారు

పంట తెగుళ్ల బారిన పడకుండా రోగ నిరోధక మందులనూ రాయితీపై ఇస్తున్నారు. విజేత, బ్లీచింగ్, సున్నం, హస్త్ర, సరిపోషణ్ మందులు రూ.5020 కాగా ఎస్సీ, ఎస్టీలు రూ.502, ఇతరులు రూ.1270 కడితే ఇస్తున్నారు. ప్రస్తుతం మడకశిర 1600 యూనిట్లు, హిందూపురం నియోజకవర్గంలో 1180 యూనిట్లు మంజూరయ్యాయి.

నెరవేరిన సీఎం హామీ..

ముఖ్యమంత్రి చంద్రబాబు గుండుమల పర్యటనకు వచ్చినప్పుడు మల్బరీ షెడ్డు, పట్టుగూళ్ల పెంపకాన్ని పరిశీలించారు. అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాయితీలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన పట్టు రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు నెరవేర్చారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మడకశిరలో ఎక్కువ..

రాష్ట్రంలోనే పట్టు గూళ్ల ఉత్పత్తిలో మడకశిర నియోజకవర్గం రెండో స్థానంలో ఉంది. 5 మండలాల్లో 3150మంది రైతులు 6వేల ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తూ ప్రతి నెలా ఒక్క ఈ నియోజకవర్గంలోనే 450 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నారు.

రహదారి మధ్యలో వాహనాలు నిలిపారు ఇలా..

నడిరోడ్డుపై పార్కింగ్

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో పలు ప్రధాన రహదారుల మధ్యలో భారీగా వాహనాలను నిలుపుతున్నారు. మలుపులు, రోడ్డు మధ్యలో వాహనాలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా యల్లనూరు రోడ్డు, నంద్యాల రోడ్డులో లారీలు, జీపులు, ఇతరత్రా వాహనాలను ఆపుతున్నారు. సీబీ రోడ్డులోని కర్ణాటక బ్యాంకు, మార్కండేయ, పొలిమేర పెద్దమ్మ దేవాలయాల వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంది ఈ అంశంపై పట్టణ సీఐ ఆరోహణరావు స్పందిస్తూ ఆయా ప్రాంతాల్లో వాహనాలను నిలపకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వేడుక ఏదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు
పూర్తి వివరాలకు: 8008709784

(c) eenadu

సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు వేళాయె!

అలంకరణలో సేవాలాల్ మహరాజ్

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో వెలసిన సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధమవుతోంది. ఏటా ఫిబ్రవరి నెల 13, 14, 15వ తేదీల్లో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ కావడంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆయన భక్తులు పెద్ద ఎత్తున సేవాఘడ్‌కు తరలివస్తారు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు విశేషంగా తరలివస్తారు.

జయంతి కార్యక్రమాలు ఇలా..

13న సేవాలాల్ ఆలయంలో జయంతి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. సేవాలాల్, మాతా జగదాంబ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 14న ఉదయం నుంచి సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, మహామంగళ హారతి ఇస్తారు.

- మాతా జగదాంబ దేవి ఆలయంలో హోమం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం సేవాలాల్ మహరాజ్ ప్రతిమను తోలు గుర్రంపై కొలువుదీర్చి కాళోకుండ్ చుట్టూ ఊరేగిస్తారు. బంజారాల మహిళలు సంప్రదాయ వేషధారణతో నృత్యాలు చేస్తారు. రాత్రి 7గంటలకు సేవాలాల్ మాలధారులు ఆలయంలో ప్రత్యేక భజనలు చేస్తారు. రాత్రి 8గంటలకు ఆలయ ప్రాంగణం వద్ద వేలాది మంది భక్తుల సమక్షంలో జ్యోతిని వెలిగిస్తారు. 15న ఉదయం 6 నుంచి 8 గంటల వరకు 101 మంది బాలికలతో కలశ ప్రదర్శన ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు మహాభోగ్ వద్ద యాగం నిర్వహిస్తారు.

సేవాఘడ్‌లో ఆలయం

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం మంగళవారం ఉదయం 6 నుంచి 6.45గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7గంటల నుంచి 9గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు ఉంటాయి. తర్వాత 9గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. రాత్రి 7.30 గంటలకు స్వామివారి వెండిరథ ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు.

అశ్వర్థ ఆలయ హుండీ ఆదాయం రూ. 14.76 లక్షలు

కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మండలంలోని ప్రసిద్ధి చెందిన అశ్వర్థ ఆలయంలో మాఘమాసం మూడో ఆదివారం సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ కానుకలను అధికారులు సోమవారం లెక్కించారు. అశ్వర్థనారాయణ స్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వామి ఆలయాల్లోని హుండీల ద్వారా రూ. 14,76,240 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. గతేడాది కంటే రూ.1,41,859 ఆదాయం ఎక్కువ వచ్చిందన్నారు. ఆలయ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జట్టుకు ఎస్కేయూ విద్యార్థినుల ఎంపిక

విద్యార్థినులతో ప్రిన్సిపాళ్లు రామచంద్ర, బాలసుబ్రహ్మణ్యం తదితరులు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జాతీయ మహిళల బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యారు. సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న దీపిక, స్నేహ, జ్యోతి జాతీయ జట్టుకు ఎంపికైన వారిలో ఉన్నారు. చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరిగే బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వీరు పాల్గొననున్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు రామచంద్ర, బాలసుబ్రహ్మణ్యం, బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తిమ్మప్ప, వ్యాయామ అధ్యాపకులు శివానంద విద్యార్థినులను అభినందించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం!

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడంతో యువకులు మధ్యవర్తులకు డబ్బులు ఇచ్చి మోసపోయిన ఘటన వజ్రకరూరులో చోటుచేసుకుంది. ఎస్సై నాగస్వామి తెలిపిన వివరాలిలా.. వజ్రకరూరు మండలంలోని వెంకటంపల్లి, కొనకొండ్ల గ్రామాలకు చెందిన శ్రావణి, తులసి, రాజు, నవీన్‌లు 2024లో బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో బంధువుల ద్వారా మహేష్ అనే వ్యక్తి.. అతడి ద్వారా బెంగళూరుకు చెందిన అన్వేష్‌రెడ్డి, రాకేష్‌లు పరిచయం అయ్యారు. ఉద్యోగం కావాలంటే డబ్బులు ఖర్చవుతాయని వారు చెప్పగా నలుగురు 2025 అక్టోబర్‌లో విడతలవారీగా ఒక్కొక్కరు రూ. లక్ష చొప్పున మధ్యవర్తుల అకౌంట్లలో నగదు జమచేశారు. ఇప్పటివరకు వారికి ఉద్యోగాలు ఇప్పించకపోగా.. డబ్బులన్నా ఇవ్వాలని కోరగా పట్టించుకోకపోవడంతో సోమవారం వీరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కృత్రిమ మేధస్సు వినియోగంపై జాగ్రత్త

ఇంటర్నెట్-2026 పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, జేసీ విష్ణు చరణ్ తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కృత్రిమ మేధస్సును(ఏఐ) సురక్షితంగా బాధ్యతాయుతంగా వినియోగించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ పేర్కొన్నారు. 10న 'సేఫర్ ఇంటర్నెట్ డే-2026 సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో అవగాహన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సేఫర్ ఇంటర్నెట్ డేను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న జరుపుకొంటారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సైబర్ హైజీన్‌కు సంబంధించి ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం, సైబర్ ముప్పు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యువత, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఏఐ డీప్‌ఫేక్‌లు, ఏఐ వాయిస్ మోసాలు వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జేసీ విష్ణు చరణ్, డీఆర్‌ఓ మాలోల, ఎన్ఐసీ అదనపు డీఐఓ టి.భారతి, ఈ-జిల్లా మేనేజర్ రమణారెడ్డి, అసోసియేట్ అనిల్ యాదవ్ పాల్గొన్నారు.

అరటి కలిసొచ్చింది!

■ ఆశాజనకంగా ధరలు, దిగుబడులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బ మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి అరటి సాగుతో లాభాలు గడిస్తున్నారు. ఐదేళ్లుగా అరటి సాగు చేస్తూ తెగుళ్ల నియంత్రణ, పోషక యాజమాన్యంలో మంచి పట్టుసాధించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించి రూ. లక్షల్లో లాభాలు గడిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు.

హైదరాబాద్ నుంచి మొక్కల కొనుగోలు

అరటి సాగులో ముందుగా గొర్రె పెంట వేసి రెండు మడకలతో ఒకటిన్నరలోతు దున్నించారు. తర్వాత ఐదు మడకలతో ఇరుసాళ్లు దున్ని రోటావేటర్‌తో చదును చేశారు. తెలిసిన రైతుల ద్వారా హైదరాబాద్ నుంచి ఏసీ రకానికి చెందిన అరటి మొక్క రూ. 15తో 4వేల మొక్క కొనుగోలు చేశారు. ఎకరానికి 1300 మొక్కల చొప్పున మూడు ఎకరాల్లో 5.5*5.5 దూరంతో బిందుసేద్యం పద్ధతిలో గతేడాది మార్చిలో సాగు చేశారు. రెండు నెలల తర్వాత పేడ ఎరువులు మొక్క మొదల్లో చల్లించడంతో మొక్క ఎదుగుదల బాగొచ్చింది.

తెగుళ్లను నివారించి...

అరటిలో సిగటోక, ఆకుపై నల్లమచ్చ, ఆకులు ఎండిపోవడం వంటివి గుర్తించి వెంటనే మందులు పిచికారీ చేశారు. అరటి గెల ఏర్పడి తర్వాత కాయపై గార రావడం, కాయ కుళ్లు తెగుళ్ల సోకకుండా లక్షణాలు కనిపించిన వెంటనే మందులను డ్రిప్పుద్వారా వదలడం, పిచికారీ చేసి తెగుళ్లను నివారించారు. మొక్క కొనుగోలు నుంచి కోత కోసే వరకు కూలీ, సేద్యం, మందులు, ఇతరత్రా పెట్టుబడికి రూ. 2లక్షలు ఖర్చు చేశారు.

అరటి గెల చూపుతున్న వెంకటరెడ్డి

11 నెలలకు కోత...

ఎర్రనేలలో సాగు చేయడం, ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో అరటి గెల పొడవుతోపాటు కాయ నాణ్యత బాగా పెరిగింది. సాగు చేసిన 11నెలలకు పంట కోతకొచ్చింది. మొదటి కోతలో 23 టన్నులు, రెండో కోతలో 20 టన్నుల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో ధరలు బాగుండటంతో కలిసొచ్చింది. టన్ను రూ. 18వేలతో పులివెందుల వ్యాపారులకు తోట దగ్గరే కొనుగోలు చేయగా రూ. 7 లక్షలు వచ్చింది. అందులో పెట్టుబడి ఖర్చులుపోయి రూ. 5లక్షలు లాభం మిగిలింది. ఇంకా 10-12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని, ధర ఇలానే ఉంటే మరో రెండు లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్య- సమాధానం

రైతేరాజు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : రాగి పంట 30 రోజుల దశలో ఉంది. పంటకు అగ్గి తెగులు వ్యాపించింది. ఈ తెగులు నివారణకు మార్గం తెలపండి.- నాగేంద్ర, గార్లదిన్నె

సమాధానం : రాగిపంటలో అగ్గి తెగులు నివారణకు రైతులు కార్బండిజిమ్ ఒక గ్రాము, సైకలాజోల్ ఒక గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

సమస్య : టమాటా పంటకు ఆకుమాడు తెగులు ఆశించింది. తెగులు నివారణకు ఎలాంటి సస్యరక్షణ చేపట్టాలి.-ఏసయ్య, జంతులూరు

సమాధానం : టమాటా పంటలో ఆకుమాడు తెగులు నివారణకు స్పైనోసాయిడ్ 0.3 మి.లీ, ఇండాక్సాకార్బ్ 0.2 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

శనగపంటకు పచ్చపురుగులా?

చిట్కా

నార్పల, న్యూస్‌టుడే : రబీలో శనగ పంట సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందాలంటే సస్య రక్షణ చర్యలు అవసరమని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. శనగ పంటను ప్రధానంగా పచ్చ పురుగులు పంట ఆకులు, పూతపై గుడ్లు పెట్టి తినేయడం వల్ల తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. దీంతో పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. ప్రారంభంలోనే పురుగులు గుర్తించి మొక్కలు తొలగించి కాల్చివేయాలన్నారు. తెగులు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ, ఎసిఫేట్ 0.3 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు ఉద్ధృతి తగ్గుతుందని శాస్త్రవేత్త తెలిపారు.

పంటకు ఆశించిన పచ్చపురుగు

కనకాంబరం, లిల్లీ సాగు.. రాబడి బాగు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గానికి చెందిన లోకేశ్ తన వ్యవసాయ క్షేత్రంలో కనకాంబరం, లిల్లీ పంటలు సాగు చేస్తూ దిగుబడులతో పాటు ఆదాయాన్ని పొందుతున్నారు. రెండేళ్ల నుంచి పూల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.

కనకాంబరం, లిల్లీ పూల సాగు

లోకేశ్, రైతు

కనకాంబరం పంట..

అర ఎకరాలో కనకాంబరం పూల సాగు చేశారు. ఒక్కో మొక్క రూ. 2లతో కర్ణాటకలోని రైతుల నుంచి కొనుగోలు చేశారు. 6వేల మొక్కలకు రూ. 12 వేలు వెచ్చించారు. పురుగు మందులు, కూలీల కోసం నెలకు రూ. 15వేలు ఖర్చు చేశారు. ఏడాది కిందట పూల సాగు చేపట్టగా, మూడు నెలలకు పంట కోతకొచ్చింది. రోజూ 2 కిలోల వంతున దిగుబడి వస్తోంది. ప్రస్తుతం కిలో రూ. 400 ధర పలుకుతోంది. నెలకు రూ. 12 వేల నుంచి రనూ. 14వేల వరకు ఆదాయం వస్తోంది. రెండేళ్ల వరకు పంట కాలం ఉంటుంది.

లిల్లీ పంట.. : ఆరు నెలల కిందట అర ఎకరాలో లిల్లీ పూల సాగు చేపట్టారు. మూడు నెలల తరువాత పంట కోతకొచ్చింది. రోజూ 4-6 కిలో వంతున దిగుబడి వస్తోంది. రూ. 50-80 వరకు ధర ఉంటోంది. ఇప్పటి వరకు 60 కిలోల వరకు దిగుబడి, రూ. 15వేల వరకు ఆదాయం వచ్చింది. మూడు సంవత్సరాల వరకు పంట కాలం ఉంటుంది.

తెగుళ్ల నివారణ.. జాగ్రత్తలు

కనకాంబరం, లిల్లీ పంటల సాగు సమయం నుంచి సస్యరక్షణ చర్యలు పాటిస్తున్నారు. పశువుల ఎరువులు రెండు ట్రాక్టర్లు, జీవామృతం, వేపనూనె స్ప్రే, పురుగు మందులకు రూ. 4వేలు, కూలీలకు నెలకు రూ. 8 వేలు వెచ్చించారు. నెలలో రెండు సార్లు జీవామృతం, పురుగు దశను బట్టి పిచికారీ చేశారు.

కడప ఆర్టీసీ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్

ఆర్టీసీ ఈయూ జోనల్ నూతన కమిటీ సభ్యులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ జోనల్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్ (అనంతపురం), జోనల్ కార్యదర్శిగా ఎన్.రాజశేఖర్ (కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం), కోశాధికారిగా పీఎన్‌పీ రెడ్డి, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడిగా సి.మధు, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, ప్రచార కార్యదర్శిగా ఓబుల్‌రత్నంతో పాటు 20 మంది జోనల్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరందరిని యూనియన్ నాయకులు సన్మానించారు.

'ఆర్డీటీపై ఆంక్షలు విధిస్తే ఊరుకోం' కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల నిరసన

నిరసన తెలుపుతున్న దివ్యాంగులు, ప్రజాసంఘాల నాయకులు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్డీటీ సంస్థపై ఆంక్షలు విధించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ తీవ్రస్థాయిలో ఆక్షేపించింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ రెన్యూవల్ చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. జేఏసీ సారథ్యంలో సోమవారం కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు నిరసనకు దిగారు. తొలుత అక్కడికి సమీపంలో ఉన్న ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలతో హోరెత్తించారు. దివ్యాంగులు, పలు రాజకీయ, ప్రజా సంఘాల నేతలు నిరసనలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్‌కు వినతిపత్రం అందజేశారు. జేఏసీ కన్వీనర్ సాకే హరి, సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణయ్య, ఆశ్రయ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ ఇమామ్, టీవీరెడ్డి, మహబూబ్ బాషా, అల్లీపీరా, ఈశ్వరయ్య, రామకృష్ణ, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఆశల దీపం ఆరిపోయింది

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అరుణ్

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: ఒక్కగానొక్క కొడుకు... ఆశలన్నీ అతడిపైనే. పదో తరగతి తప్పాక కూలీ పనులు చేసుకొంటూ తల్లిదండ్రులకు ఆర్థిక సాయంగా నిలుస్తున్నాడు. ఇంతలో సోమవారం రాత్రి కూడేరు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ యువకుడు మృతిచెంది కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చాడు. వైఎస్సార్ కడప జిల్లా కొండాపురం మండలం వెంకయ్యకాల్వ గ్రామానికి చెందిన గువ్వల చంద్రకళ- ఆంజనేయులు దంపతుల కుమారుడు గువ్వల అరుణ్(18) తెలిసిన వారి సాయంతో కొన్నాళ్ల కిందట ఇక్కడికి ఉపాధి నిమిత్తం వచ్చాడు. సోమవారం స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై అనంతపురం వెళ్లి తిరిగొస్తుండగా బ్రాహ్మణపల్లి వద్ద ఎదురుగా వచ్చిన కారు వీరి వాహనాన్ని ఢీకొనడంతో అరుణ్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతిని తట్టుకోలేక తల్లి రోదించిన తీరు అందరినీ కలిచివేసింది. మరో క్షతగాత్రుడు శివయ్యను అనంతపురం తరలించారు. కారులో ఎయిర్ బెలూన్‌లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి ఏమీ కాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.

మరో ఘటనలో కుక్క అడ్డం వచ్చి మృత్యువాత..

అనంత నేరవార్తలు: అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. వివరాల మేరకు నగరంలోని ఆదర్శనగర్‌కు చెందిన జలాలపురం మారుతి శ్రీనివాసులు కుమారుడు తనూజ్ (22) బీటెక్ పరీక్షలు పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. ఈ క్రమంలో స్నేహితులతో బృంద చర్చల కోసం రోజూ రుద్రంపేటకు ద్విచక్ర వాహనంలో వెళ్లేవాడు. ఆదివారం సాయంత్రం స్నేహితుల వద్దకు వెళ్లి, ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా సవీరా ఆసుపత్రి సమీపంలో రోడ్డుకు అడ్డంగా కుక్క హఠాత్తుగా రావడంతో బ్రేక్ వేశాడు. దీంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో యువకుడి తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు క్షతగాత్రున్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలిక అపహరణకు యత్నం

తనకల్లు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(13)ను ముగ్గురు యువకులు అపహరణకు యత్నించిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాల మేరకు.. బాలిక గ్రామంలోని దుకాణం నుంచి ఇంటికి వెళుతుండగా, యువకులు ద్విచక్రవాహనంలో ఆమెను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా కేకలు వేసింది. సమీపంలో వ్యక్తులు మద్యం తాగుతుండటం గమనించిన యువకులు దొరికిపోతామని భయపడి పారిపోయారు. బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి'

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సమాఖ్య సారథ్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పనపై ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ప్రతినెలా రూ.3 వేలు ఇస్తామని చెప్పి రెండేళ్లు కావస్తున్నా ఇప్పటికీ స్పష్టత లేదని విమర్శించారు. అనంతరం డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొట్రేష్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధనుంజయ్, రాంబాబు, సురేంద్ర, తేజ, రియాజ్, తనూశ్, లలితా నాయక్, గౌతమ్, జశ్వంత్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

పీఈటీల రాష్ట్ర త్రోబాల్ ట్రోఫీ అనంతకే

ట్రోఫీ అందుకుంటున్న జిల్లా పీఈటీల జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో వ్యాయామ ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో జిల్లా మహిళల జట్టు విజేతగా నిలిచింది. మహిళా పీఈటీలు అద్భుతమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి ట్రోఫీని అందుకున్నారు. ఫైనల్లో అనంతపురం జట్టు ఏలూరు జట్టుపై 25-19, 17-25, 15-9తో సంచలన విజయం సాధించింది. తొలి సెట్‌ను గెలిచిన అనంతపురం జట్టు రెండో సెట్‌ను కోల్పోయింది. కీలకమైన మూడో సెట్‌లో స్వల్ప తేడాతో అనంతపురం జట్టు గెలిచింది. పీఈటీలకు ఈసారి అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా జట్టు రాష్ట్ర పోటీల్లో గెలిచి జిల్లా పతాకను రెపరెపలాడించారు. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన లక్ష్మిని డీఈఓ ప్రసాద్‌బాబు, ఉప డీఈఓ శ్రీనివాసరావులు అభినందించారు.

ప్రేమే ఉరితాడైంది! భర్త వేధింపులతో వివాహిత ఆత్మహత్య

నువ్వంటే ఇష్టం.. నీవు లేని జీవితం వ్యర్థం.. ఎన్ని కష్టాలొచ్చినా చేయి వదలనంటూ నమ్మబలికాడు. అమ్మ తర్వాత అంత ప్రేమను చూపించిన వ్యక్తి మరొకరు ఉండరనుకుంది. తల్లి వారించినా ప్రేమించిన వ్యక్తే సర్వస్వం అనుకొని వెళ్లింది. పెళ్లితో ఇద్దరూ ఒక్కటయ్యారు. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చాక నచ్చలేదంటూ నరకం చూపించాడు. చావమన్నాడు.. రెండో పెళ్లి చేసుకుంటానని సూటిపోటి మాటలతో జీవితాన్ని విడిచి వెళ్లేలా చేశాడు.

రుక్సార్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులోని భాగ్యనగర్‌లో దండుమిట్టకు చెందిన షేక్ భాను కుమార్తె షేక్ రుక్సార్‌ను అనంతపురానికి చెందిన సయ్యద్ షాహీర్ 8ఏళ్ల కిందట ప్రేమవివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. ఏడాది కిందటే అనంతపురం నుంచి గుంతకల్లుకు వచ్చి భాగ్యనగర్ దండుమిట్ట వద్ద అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సయ్యద్ షాహీర్ ఆటో నడిపేవాడు. కొన్ని రోజుల నుంచి పిల్లల బాగోగులు, సంసారం గురించి పట్టించుకోకుండా వ్యసనాలకు బానిసయ్యాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి నువ్వంటే నాకు ఇష్టం లేదు, నీవు చచ్చిపో నేను రెండో పెళ్లి చేసుకుంటానని ఆత్మహత్యకు ప్రేరేపించాడు. తీవ్ర మనోవేదనకు గురైన ఆమె ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

[illegible]

REAL ESTATE

PLOT FOR SALE

[illegible]

Contact: 9440944517

గమనిక

[illegible]

వివరాలకు : 8008709784

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ [illegible]

తేదీ : 09.02.2026 ప్రదేశం: తిరుపతి

సం/- అధీకృత అధికారి కెనరా బ్యాంక్

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ కె.ఎస్.ఎ.ఆర్ గఫూర్ హాస్పిటల్స్

Founder & Chairman

24 గంటల ఎమర్జెన్సీ సేవలు

K.S. Abdul Jabbar (HYD)

M.B.B.S, Clinical Trials-Diabetes

అందరికి అందుబాటులో నాణ్యమైన వైద్యసేవలు

(c) eenadu

నీటి కుంటలు.. సేద్యానికి బాటలు

నీంట కుంట తవ్వుతున్న ఉపాధి కూలీలు

న్యూస్‌టుడే, ఉరవకొండ: పంట కుంటలు వ్యవసాయంలో రైతుల సాగుకు ఉపకరిస్తాయి. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ పొలాల్లో 294 నీటి కుంటలు తవ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. రైతు తన పొలంలో అనుకూలమైన కొలతల ప్రకారం వీటిని తవ్వించుకోవచ్చు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 34 కుంటల తవ్వకం పనులు ప్రారంభం అయ్యాయి. మరో 260 కుంటల పనులు ప్రారంభించాల్సి ఉంది. ఉపాధి హామీ అధికారులు ఈ దిశగా రైతులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది.

మండలం	కుంటల మంజూరు	ప్రారంభం	పూర్తయినవి	మొదలవ్వాల్సినవి
ఉరవకొండ	111	14	4	97
వజ్రకరూరు	144	07	2	137
విడపనకల్లు	39	13	2	26

ఒడిసి పట్టుకోవడమే లక్ష్యం

పొలాల్లో తవ్వుకునే కుంటల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చు. దీంతోపాటు దగ్గరలో కాలువలు, వంకలు ఉంటే అక్కడి నుంచి నీటిని తోడుకుని సైతం నిల్వ చేసుకునే అవకాశం ఉంది. దీనివల్ల పొలంలో భూగర్భ జలాలు పెరగడమే కాకుండా వర్షాభావ పరిస్థితుల్లో నీటితో పంటలకు తడులు అందించుకోవడానికి వీలుంటుంది. ఇప్పటి తవ్వుకున్న కుంటల్లో మూడు నెలల పాటు నీళ్లు నిల్వ ఉంటున్నాయి.

సద్వినియోగం చేసుకోవాలి

- ఆయేషా, ఏపీడీ, ఉపాధి హామీ పథకం, గుంతకల్లు డివిజన్

నీటి కుంటలతో భవిష్యత్తులో భూగర్భ జల పరిరక్షణకు బాటలు పడతాయి. కూలీల సంఖ్య పెంచి ఆసక్తి ఉన్న రైతులంతా కుంటలు తవ్వుకునేలా ప్రోత్సహిస్తున్నాం. కొన్నాళ్లుగా ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య కూడా పెరుగుతోంది. వీరి ద్వారా నిర్దేశించిన లక్ష్యం మేరకు కుంటల తవ్వకాలు పూర్తిచేస్తాం.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న విప్ కాలవ

బొమ్మనహాళ్, రాయదుర్గం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం బొమ్మనహాళ్ మండలం శింగనహళ్లిలో 'మీ భూమి- మీహక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాసు పుస్తకాల పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాస్‌పుస్తకాలతో పాటు భూమిపై శాశ్వత హక్కులు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునివేలు, ఎంపీడీవో విజయ భాస్కర్, రాయదుర్గం మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు బొంబాయి ఈరన్న, కొత్త పల్లి మల్లికార్జున, శివసాయిబాబు , ఎంపీపీ ముల్లంగ నాగమణి, జగన్నాథ్ రెడ్డి, కేశవ రెడ్డి, కుమ్మరి మల్లికార్జున,శివసాయిబాబు, తిమ్మరాజు, మహేంద్ర, కేపీ వన్నూరుస్వామి, గోపాల్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

● నియోజకవర్గంలోని పది మందికి రూ.12.72లక్షల చెక్కులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సోమవారం ఆయన స్వగృహంలో పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాళు పురుషోత్తం, తెదేపా నాయకులు వెంకటేశులు, సంపత్‌కుమారి, బండి భారతి, గంగాధర్, రమేష్, ఎం.బాషా, గోపాల్‌లు పాల్గొన్నారు.

విరిగిన స్తంభం.. తప్పిన ప్రమాదం

కుందుర్పి: కుందుర్పి మండల కేంద్రంలోని శ్రీరామస్వామి అలయం వద్ద మలుపులోని విద్యుత్తు స్తంభాన్ని కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో బస్సు సోమవారం ఢీకొనడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. స్తంభం పక్కనున్న ఇనుప దుకాణంపై ఒరిగింది. విద్యుత్తు సరఫరా అవుతున్న స్తంభం బస్సుపై పడి ఉంటే ఘోర ప్రమాదం జరిగేదని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

మధ్యంతర భృతిని ప్రకటించండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం వేతన సవరణ సంఘాన్ని నియమించడంలో తగిన చొరవ చూపడం లేదని, తక్షణం 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షుడు రామప్ప చౌదరి, జిల్లా కార్యదర్శి శేఖర్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాసిన పోస్టు కార్డులను ప్రభుత్వానికి పంపించారు. అసెంబ్లీ సమావేశాల్లో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు బందయ్య, ప్రసన్నకుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, మధుబాబు, నాగరాజు, ఎర్రిస్వామి, విశ్వనాథ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సేవాభావం పెంపొందించుకోవాలి

రాయదుర్గం పట్టణం: ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని మెడికల్ సూపరింటెండెంట్ జ్ఞానసుధ పేర్కొన్నారు. సోమవారం ప్రాంతీయ ఆస్పత్రికి వినాయక అసోసియేషన్, హిందూ మహాగణపతి భక్తమండల సభ్యులు రూ.1.7 లక్షల శుద్ధజల యంత్రం, నగదు వితరణ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పూగునూలు కల్యాణ్ చక్రవర్తి, జయంతి సురేశ్, కొండాపురం శ్రీనివాసులు, సంపత్‌కుమారి, వినాయక అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం కోనాపురం సమీపంలో సోమవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కూడేరు మండలం జల్లిపల్లికి చెందిన సుబ్బరాయుడు, శివ, మండలంలోని మోపిడికి చెందిన సుంకన్న తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు.

చోరీ కేసులో ఇద్దరు మైనర్లపై కేసు

కణేకల్లు: మండలంలోని హులికెరలో గత నెల 23న చాకలి రామన్న ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా సోమవారం దర్యాప్తు వివరాలు ఎస్సై నాగమధు వెల్లడించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ట్యాంకు నుంచి నీటిని తోడే విద్యుత్తు మోటారు చోరీకి గురైందన్న ఫిర్యాదు మేరకు చేపట్టిన దర్యాప్తులో ఇద్దరు అనుమానాస్పద బాలురను విచారించి నిందితులుగా గుర్తించారు. వారి నుంచి 5 గ్రాముల బంగారు ఉంగరం, రూ.11 వేలు నగదుతో పాటు, రెండు మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం మధ్యవర్తుల సమక్షంలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం!

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడంతో యువకులు మధ్యవర్తులకు డబ్బులు ఇచ్చి మోసపోయిన ఘటన వజ్రకరూరులో చోటుచేసుకుంది. ఎస్సై నాగస్వామి తెలిపిన వివరాలిలా.. వజ్రకరూరు మండలంలోని వెంకటంపల్లి, కొనకొండ్ల గ్రామాలకు చెందిన శ్రావణి, తులసి, రాజు, నవీన్‌లు 2024లో బీటెక్ పూర్తిచేసి ఇంటి వద్దే ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో బంధువుల ద్వారా మహేష్ అనే వ్యక్తి.. అతడి ద్వారా బెంగళూరుకు చెందిన అన్వేష్‌రెడ్డి, రాకేష్‌లు పరిచయం అయ్యారు. ఉద్యోగం కావాలంటే డబ్బులు ఖర్చవుతాయని వారు చెప్పగా నలుగురు 2025 అక్టోబర్‌లో విడతలవారీగా ఒక్కొక్కరు రూ.లక్ష చొప్పున మధ్యవర్తుల అకౌంట్లలో నగదు జమచేశారు. ఇప్పటివరకు వారికి ఉద్యోగాలు ఇప్పించకపోగా.. డబ్బులన్నా ఇవ్వాలని కోరగా పట్టించుకోకపోవడంతో సోమవారం వీరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆశల దీపం ఆరిపోయింది

అరుణ్

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: ఒక్కగానొక్క కొడుకు... ఆశలన్నీ అతడిపైనే. పదో తరగతి తప్పాక కూలీ పనులు చేసుకొంటూ తల్లిదండ్రులకు ఆర్థిక సాయంగా నిలుస్తున్నాడు. ఇంతలో సోమవారం రాత్రి కూడేరు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ యువకుడు మృతిచెంది కన్నవారికి తీరని శోకాన్ని మిగిల్చాడు. వైఎస్సార్ కడప జిల్లా కొండాపురం మండలం వెంకయ్య కాల్వ గ్రామానికి చెందిన గువ్వల చంద్రకళ-ఆంజనేయులు దంపతుల కుమారుడు గువ్వల అరుణ్(18) తెలిసిన వారి సాయంతో కొన్నాళ్ల కిందట ఇక్కడికి ఉపాధి నిమిత్తం వచ్చాడు. సోమవారం స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై అనంతపురం వెళ్లి తిరిగొస్తుండగా బ్రాహ్మణపల్లి వద్ద ఎదురుగా వచ్చిన కారు వీరి వాహనాన్ని ఢీకొనడంతో అరుణ్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతిని తట్టుకోలేక తల్లి రోదించిన తీరు అందరినీ కలిచివేసింది. మరో క్షతగాత్రుడు శివయ్యను అనంతపురం తరలించారు. కారులో ఎయిర్ బెలూన్‌లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి ఏమీ కాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.

జూడో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉరవకొండ: ఉరవకొండ మండలం షేక్షానుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సమంత, పల్లవి బంగారు, సుమిత్ర, తనూజ, కిశోర్, మణికంఠలు జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం స్వర్ణలత, పీడీ హలీమా సోమవారం పేర్కొన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ విజయభాస్కర్ వారిని అభినందించారు.

కౌకుంట్లలో ఘనంగా మాతృత్వ అభియాన్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉరవకొండ మండలం కౌకుంట్ల పీహెచ్‌సీలో గర్భిణులకు మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుల సహకారంతో అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రాకెట్లలో డాక్టర్ ముత్తులూరి భారతలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు, కూడేరులో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కూడేరు సీఐ రాజు, పెన్నహోబిలం ఆలయ మాజీ ఛైర్మన్ అశోక్‌కుమార్, వైద్యాధికారులు వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు.

పీఈటీల రాష్ట్ర త్రోబాల్ ట్రోఫీ అనంతకే

ట్రోఫీ అందుకుంటున్న జిల్లా పీఈటీల జట్టు

డి.హీరేహాళ్: గుంటూరులో వ్యాయామ ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో జిల్లా మహిళల జట్టు విజేతగా నిలిచింది. మహిళా పీఈటీలు అద్భుతమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి ట్రోఫీని అందుకున్నారు. ఫైనల్లో అనంతపురం జట్టు ఏలూరు జట్టుపై 25-19, 17-25, 15-9తో సంచలన విజయం సాధించింది. పీఈటీలకు ఈసారి అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా జట్టు రాష్ట్ర పోటీల్లో గెలిచి జిల్లా పతాకను రెపరెపలాడించారు. జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన లక్ష్మిని డీఈఓ ప్రసాద్‌బాబు, ఉప డీఈఓ శ్రీనివాసరావులు అభినందించారు.

● ఓబుళాపురం పాఠశాలకు చెందిన వి.సునీత,హెచ్.సునీతలు జిల్లా జట్టు తరపున ఆడి విజయం చేకూర్చడం గర్వకారణమని ఏపీటీఎఫ్ జిల్లా, మండల శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

'మన పాఠశాల, మన బాధ్యత'

గుమ్మఘట్ట: గ్రామాల్లోని పాఠశాలలను 'మన పాఠశాల, మన బాధ్యత'గా తీసుకోవాలని ఎంఈఓ సోమశేఖర్ సూచించారు. సోమవారం అడిగుప్పలోని ప్రాథమిక పాఠశాలకు రూ.20 వేల విలువైన కుర్చీలు, క్రీడా సామగ్రిని దాతలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల అభివృద్ధిలో బసవరాజు, వన్నారెడ్డి, పరిమళ, అంగన్‌వాడీ వర్కర్ తులసమ్మల ఔదార్యం గొప్పదని కొనియాడారు.

ఆదాయం పెంపొందించుకోవాలి

కణేకల్లు: స్త్రీనిధి రుణాలతోపాటు కేంద్ర ప్రభుత్వం 35 శాతం రాయితీ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, ఆదాయం పెంపొందించుకోవాలని ఐకేపీ అధికారులు పేర్కొన్నారు. సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధి కల్పించండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద చనిపోయిన కార్మికుల చిత్రపటాలతో నిరసన తెలిపారు. కమిషనర్ వంశీకృష్ణభార్గవ కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి నెలాఖరిలోపు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సీఐటీయూ మండల కార్యదర్శి రంగనాథ్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నటరాజ్, వన్నూరస్వామి, దుర్గమ్మ, శివ, మధు పాల్గొన్నారు.

'అమెరికాతో ఒప్పందం తగదు'

ఉరవకొండ: కేంద్రం అమెరికాతో చేసుకున్న ఫ్రీట్రేడ్ ఒప్పందంతో వ్యవసాయానికి నష్టం ఎదురు కానుందని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్ నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు విరుపాక్షి పేర్కొన్నారు. 12న దేశ వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మె గోడ పత్రాలు ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు.

హంద్రీనీవా కాలువలో మృతదేహం!

వజ్రకరూరు: రాగులపాడు హంద్రీనీవా కాలవ పంప్ హౌస్ వద్ద సోమవారం గుర్తుతెలియని మహిళ(45) మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ © 7382114647.

REAL ESTATE

PLOT FOR SALE

ప్లాట్‌ఫర్ సేల్ ప్లాట్ నం.28, 5సెంట్లు అమ్మకానికి కలదు. సర్వేనెం. 94/1, East Facing ఉప్పరపల్లి (V), నియర్ TVటవర్, అనంతపురము. Contact: 9440944517

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

(ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును)

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు తేది.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన కమీషనర్ తేది.07/02/2026 న M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సాలరాజు) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. ప్రజలు ఈ ఆస్తిలోకి అనధికారంగా ప్రవేశించవద్దని లేదా పైన పేర్కొన్న వేర్‌హౌస్ విషయంలో జోక్యం చేసుకోకూడదని దీని ద్వారా హెచ్చరించడమైనది, అలా చేస్తే అది నేరపూరిత చర్య అవుతుంది.

రైతులకు మరియు స్టాక్ యజమానులకు సూచన

భౌతికంగా స్వాధీనం చేసుకుంటున్నప్పుడు, వేర్‌హౌస్‌లో బస్తాల స్టాక్ ఉన్నట్లు కనుగొనబడింది. పైన పేర్కొన్న వేర్‌హౌస్‌లో తమ సరుకు నిల్వ చేసిన రైతులు లేదా ఇతర వ్యక్తులు ఈ క్రింది విధంగా చేయాలి:

వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.

సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).

కావలసిన డాక్యుమెంట్: మీ క్లెయిమ్‌ను నిరూపించడానికి ఒరిజినల్ వేర్‌హౌస్ రసీదును సమర్పించండి.

చివరి తేదీ: ఈ రోజు నుండి 3 రోజులలోపుగా తెలియజేయవలెను.

వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, కోటపాడు గ్రామం, శిరివెల్ల మండలం, నంద్యాల జిల్లా.

క్లెయిమ్ ప్రక్రియ మరియు వేలం నోటీసు

ఇలాంటి క్లెయిమ్‌లు అందిన తర్వాత, సంతృప్తికరమైన ఆధారాల ఆధారంగా అవి సరైనవని తేలితే, ఆ వ్యక్తులు తమ సరుకును ఖాళీ చేయడానికి ఒక తేదీ నిర్ణయించబడుతుంది. పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే, బ్యాంక్ ఆ సరుకును బహిరంగ వేలం వేయడానికి స్వేచ్ఛ కలిగి ఉంటుంది మరియు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంక్ వద్ద ఉంచుతుంది. తమ సరుకును నిల్వ చేసి, 3 రోజులలోపు క్లెయిమ్ చేయని అసలైన వ్యక్తులు, తాము నిల్వ చేసిన వస్తువులకు అనులోమానుపాతంలో ఉన్న మొత్తాన్ని తర్వాత పొందగలరు.

తేది : 09.02.2026
ప్రదేశం: తిరుపతి

సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్



రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

గోడపత్రాల ఆవిష్కరణ

ఉరవకొండ: గుత్తి మండలం సేవాఘడ్‌లో ఈనెల 13 నుంచి జరుగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల గోడపత్రాలను సోమవారం ఉరవకొండలో ఎస్సై జనార్దన్ నాయుడు బంజార నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

నిందితులను శిక్షించాలి

కళ్యాణదుర్గం గ్రామీణం: కరీంనగర్‌లో జ్యోతిరావు పులే విగ్రహాన్ని కూల్చాలని యత్నించిన వారిని శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ ఐకాస తాలూకా అధ్యక్షుడు చెలిమప్ప డిమాండ్ చేశారు. సోమవారం అంబేడ్కర్ వద్ద చేపట్టిన నిరసనలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏళ్లుగా ఎదురుచూపులే

■ నియంత్రికలు, స్తంభాలు వృథా
■ కనెక్షన్ల కోసం అన్నదాతల అవస్థలు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: వ్యవసాయానికి విద్యుత్తు కనెక్షన్ల కోసం రైతులు దరఖాస్తులు చేసి డీడీలు చెల్లించినా... నేటికీ కనెక్షన్లు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో డీడీలు చెల్లించిన వారిలో కొందరు రైతులకు స్తంభాలు మాత్రమే ఇచ్చి మిగిలిన పరికరాలు ఇవ్వకపోవడంతో నియంత్రిక, స్తంభాలు పొలాలు, దారుల పక్కన వృథాగా పడి ఉన్నాయి. దీంతో రైతులు బోరుబావులకు విద్యుత్తు కనెక్షన్లు లేక పక్క తోటల నుంచి అరువుకు తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కార్యాలయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా నేటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

గోళ్లలో వృథాగా స్తంభాలు

రెండేళ్లుగా తిరుగుతున్నా

- ఎర్రన్న, రైతు, గోళ్ల

ఆరెకరాల తోటలో రెండు బోరుబావులు తవ్వించా. నియంత్రిక కోసం రెండేళ్ల కిందట డీడీ రూ.65,452 చెల్లించా. ఏడాది తరువాత నియంత్రిక, 10 స్తంభాలు మాత్రమే ఇచ్చారు. మిగిలిన పరికరాలు ఇవ్వలేదు. దీంతో ఇచ్చినవి నిరుపయోగంగా మారాయి. విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి ఉంటే సాగు చేసుకునేవాడిని.

సమస్యలు పరిష్కరించేలా చూస్తాం

- శేషాద్రిశేఖర్, ఎస్ఈ

డిసెంబరు లోపు 3,500 మంది రైతులకు విద్యుత్తు నియంత్రికలు ఇచ్చాం. స్తంభాలు, విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసుకున్న వారికి నియంత్రిక బిగించి కనెక్షన్ ఇచ్చేలా చూస్తున్నాం. ఈ ఏడాది 1000 నియంత్రికలు, 30 వేల కిలోమీటర్ల కండక్టర్లు రావాల్సి ఉంది. పాత దరఖాస్తులు పరిశీలించి అందరికి అందేలా చర్యలు తీసుకుంటాం.

జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించిన వివరాలు

డివిజన్	దరఖాస్తులు	ఇచ్చిన నియంత్రికలు	డీడీ చెల్లించినవారు	ఇవ్వాల్సినవి
అనంతపురం	2,701	1,696	1,828	777
గుత్తి	2,206	1,327	1,665	736
కళ్యాణదుర్గం	6,129	2,465	3,939	1,630

ఎట్టకేలకు కుట్టు శిక్షణ ప్రారంభం

రాయదుర్గం, న్యూస్‌టుడే: నెలరోజుల కిందట అట్టహాసంగా ప్రారంభించి ఆ తర్వాత మూతపడిన సీఎఫ్‌సీలోని కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎట్టకేలకు సోమవారం ప్రారంభించారు. ఈనెల 6న 'స్వావలంబన అన్నారు.. సాగదీస్తున్నారు.' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితం కావటంతో కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులను సంజాయిషీ కోరారు. వెంటనే డీఆర్‌డీఏ, వెలుగు శాఖల అధికారులు సోమవారం ఉదయం కుట్టు శిక్షణ ప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. 20 మంది మహిళలకు అవగాహన కల్పించినట్లు ఏపీఎం గోవిందప్ప తెలిపారు. మొదటి బ్యాచ్‌కు 45 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు పరుశురాం, వెంకటేశులు, తిప్పేస్వామి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

స్పందనకు వందనం

నైపుణ్యం పెంపునకు కృషి

రాయదుర్గం: పిల్లల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెంచటానికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 'మస్జిద్ ముతవల్లి హాజీ అబ్దుల్ హమీద్ సాబ్, ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ శర్మాస్‌లు పేర్కొన్నారు. పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

గవిమఠం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ గవిమఠంలో ఈనెల 26న నిర్వహించే మహా రథోత్సవానికి హాజరు కావాలని తెదేపా జిల్లా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులకు మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, సిబ్బంది సోమవారం ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపి, అర్చకుడు విరుపాక్షి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రం ఇస్తున్న మఠం సహాయ కమిషనర్ తదితరులు

ఎలుగుబంటి సంచారం.. ఆందోళనలో రైతులు

కర్తనపర్తిలోని ఓ పొలంలో ఎలుగుబంటి

కంబదూరు, న్యూస్‌టుడే: ఎలుగుబంట్ల సంచారంతో మండలంలోని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం ఏదోచోట వ్యవసాయ క్షేత్రాల్లో ఎలుగుబంట్లు లేదా చిరుతలు సంచరిస్తూ అన్నదాతలతోపాటు ఆ ప్రాంత ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. సోమవారం పట్ట పగలు మండలంలోని కర్తనపర్తిలో రైతు కురువ ఎర్రిస్వామికి చెందిన పొలంలో ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. అక్కడ పనులు చేస్తున్న రైతులు భయంతో కేకలు వేయడంతో అది పరుగులు తీసింది. ఇప్పటికైనా సంబంధిత సంబంధిత అటవీ శాఖ అధికారులు అడవి మృగాలు జనారణ్యంలోకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

రాతి దూలాన్ని లాగుతున్న వృషభాలు

ఉత్సాహంగా బండలాగు పోటీలు

గుంతకల్లు పట్టణం: ఎన్.వెంకటంపల్లి గ్రామంలో పెద్దకదిరప్పస్వామి రథోత్సవం సందర్భంగా సోమవారం వృషభాలకు బండలాగు పోటీలు నిర్వహించారు. నారాయణపురం గ్రామానికి చెందిన వృషభాలు ప్రథమ స్థానం, కర్నూలు జిల్లా పీఆర్‌పల్లి గ్రామానికి చెందిన వృషభాలు ద్వితీయ, గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన వృషభాలు తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రథమ స్థానానికి రూ.40వేలు అందించినట్లు సర్పంచి సి.శ్రీనివాసులు తెలిపారు. ద్వితీయ, తృతీయ స్థానాలకు రూ30వేలు, 20వేలు నగదు బహుమతులను అందించారు.

పుట్టగొడుగుల పెంపకంతో ఉపాధి

శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : పుట్టగొడుగుల పెంపకంతో మహిళలు ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. సోమవారం కేవీకేలో గ్రామీణ యువత, మహిళలకు మూడు రోజుల పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం గంగాధర్, శాస్త్రవేత్తలు సుధారాణి, శిక్షకులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: తరిమెల గ్రామం నుంచి శింగనమల, కల్లుమడి గ్రామాలకు వెళ్లే గ్రామ రహదారులన్నీ కంకరతేలి, గోతులుపడి అధ్వానంగా మారాయి.
- షేక్షావలి, తరిమెల

సమాధానం: పంచాయతీరాజ్ ఇంజినీరుతో మాట్లాడి మరమ్మతులకు ప్రణాళికలు తయారు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.
-భాస్కర్, ఎంపీడీవో
– న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

సమస్య: గుడ్డాలపల్లి గ్రామంలో దాదాపు 20 కుటుంబాలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. **- తిరుపాల్‌రెడ్డి, గుడ్డాలపల్లి**

సమాధానం: గ్రామంలోని తాగునీటి సమస్యను తీర్చేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను పంపి నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.
- గోపాల్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, గార్లదిన్నె
– న్యూస్‌టుడే, గార్లదిన్నె

రూ.కోట్ల స్థలం.. అప్పగింతకు జాప్యం!

అంబేడ్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రంలో రూ.కోట్లు విలువ చేసే స్థలం విషయంలో ఆక్రమణలకు యత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఆ స్థలం అంబేడ్కర్ భవన నిర్మాణానికి కేటాయించారు. అందులో భాగంగా స్థలాన్ని ఎస్సీ వెల్ఫేర్ అధికారులకు అప్పగించాల్సి ఉంది. ఈవిషయంలో అడుగు ముందుకు పడటం లేదు. మరో వైపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

విపణిలో రూ.7 కోట్లపైగా విలువ

స్థలం విలువ మార్కెట్లో రూ.7 కోట్లు పైగానే ఉంటుంది. దీంతో కొందరు స్థలం తమదంటూ ఆర్డీవోకు ఫిర్యాదు చేయడంతో 10 నెలల పాటు ఆర్డీవో కోర్టులో విచారణ జరిగింది. స్థలం ప్రభుత్వానిదేనని, ఎవరూ సాగులో లేరని, అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం ఎస్సీ వెల్ఫేర్ అధికారులకు అప్పగించాలని ఆర్డీవో 6 నెలల క్రితమే తహసీల్దారుకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆరు నెలలు గడుస్తున్నా బుక్కరాయసముద్రం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎమ్మెల్యే హామీల్లో భాగంగా..

● 2024 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి తాను ఎమ్మెల్యేగా గెలిస్తే బుక్కరాయసముద్రంలోని సర్వేనంబరు 539, 540లో ఉన్న 71 సెంట్ల స్థలంలో అంబేడ్కర్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈక్రమంలో ఎమ్మెల్యే చెప్పినా ఫైలు ముందుకు కదలడం లేదని తెలుస్తోంది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని దళితసంఘాల నాయకులు తహసీల్దారును కోరుతున్నారు.

● దీనిపై తహసీల్దారు శ్రీధర్‌మూర్తిని వివరణ కోరగా ఎస్సీ వెల్ఫేర్ అధికారులకు ఐదు రోజుల కిందట సమాచారమిచ్చామని, కలెక్టరు నుంచి ఆదేశాలు రాగానే స్థలాన్ని అప్పగిస్తామని సమాధానమిచ్చారు.

పట్టణ పరిశుభ్రతకు విశేష కృషి

కమిషనర్ నయీం అహమ్మద్‌ను సత్కరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవానీ

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్ పట్టణ అభివృద్ధికి చాలా కృషిచేశారని ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవానీ అన్నారు. ఆయన ఆదోని మున్సిపాలిటీకి బదిలీ కావడంతో కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మట్లాడారు. పట్టణ పరిశుభ్రతకు చాలా కష్టపడ్డారని ప్రశంసించారు. కమిషనర్ కృషిఫలితంగానే ధర్మవరం రైల్వే గేటు వద్ద వంతెనను నిర్మించే ప్రదేశంలో ఇళ్లను కోల్పోయేవారికి పరిహారాన్ని ఇచ్చేందుకు రూ. 2.30 కోట్లను చెల్లించడం జరిగిందని మున్సిపల్ అధికారులు చెప్పారు. మున్సిపల్ సహాయ కమిషనర్ లక్ష్మి, ఈఈ ఇంతియాజ్, డీఈ షబానా, ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఐలు ఎర్రిస్వామి, రామాంజనేయులు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమల మండలవ్యాప్తంగా స్వర్ణ పంచాయతీ సర్వే నత్తనడకన సాగుతోంది. దీనిపై కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ, అక్షరాంధ్ర సర్వే సకాలంలో పూర్తి చేయని వారి జాబితాను పరిశీలించిన కలెక్టర్ మండల సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో 38 సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ అక్బర్‌వలి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

క్రీడా పరికరాలు మాయం

గుంతకల్లు పట్టణం భాగ్యనగర్‌లో భాగమైన కొత్తకొట్టాలలోని పార్కులో పిల్లలు ఆడుకునే క్రీడా పరికరాలు మాయమైపోయాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుర్తు తెలియని దొంగలు ఇక్కడున్న అన్ని పరికరాలను సంవత్సరం కిందట ఎత్తుకు పోయారు. పిల్లలు ఊగే ఊయలకు చెందిన ఇనుప గొలుసులు, ఇనుప ప్లేట్లను కూడా మాయం చేశారు. దీంతో పార్కు అంతా బోసిపోయి పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. పిల్లలు ఆడుకోవడానికి ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, గుంతకల్లు

కాలువలు లేక అగచాట్లు

గుత్తి మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో మురుగు కాలువలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్ల కిందట కొంతమేర కాలువలు నిర్మించి వదిలేశారు. దీంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. మరో వైపు పారిశుద్ధ్య కార్మికులు పనులు చేయడానికి రావడం లదు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

మురుగు తొలగించరూ!

యర్రగుంట్ల గ్రామంలోని పశువైద్యశాల సమీపంలో దారిపై మురుగు ప్రవహిస్తుండటంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉందని జనం వాపోతున్నారు. పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

వృథాగా బస్‌షెల్టర్

యర్రగుంట్ల నుంచి కె.కె.తండాకు వెళ్లేందుకు కూడలిలో బస్‌షెల్టర్ ఏర్పాటు చేశారు. కాకపోతే ఇక్కడ ప్రయాణికులు కూర్చోవడానికి వేసిన బండలు, కిటికీలు కొందరు ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం అపరిశుభ్రంగా మారి నిరుపయోగం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి షెల్టర్‌లో ప్రయాణికులు కూర్చోవడానికి బండలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

అధ్వానంగా రహదారి

గుత్తి- వజ్రకరూరు రహదారి అధ్వానంగా తయారైంది. గుత్తి నుంచి నాగసముద్రం మీదుగా వజ్రకరూరు వరకు సుమారు 30 కి.మీ.లు ఉంది. ఈదారిలో ఉరవకొండ, వజ్రకరూరుకు వెళ్లాలంటే సమయం కలిసొస్తుంది. గుత్తి నుంచి గుంతకల్లు మండలంలోని నాగసముద్రం వరకు రెండువరుసల తారురోడ్డు బాగుంది. నాగసముద్రం నుంచి వజ్రకరూరు వరకురోడ్డు అధ్వానంగా ఉంది. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, గుత్తి

ఆక్రమణదారులను హెచ్చరిస్తున్న జేసీ

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోండి

యాడికి, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖకు చెందిన భూములను ఆక్రమించుకుని, నిర్మాణాలు చేపట్టిన వారందరూ స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన భూములు, కట్టడాలను సోమవారం జేసీ పరిశీలించారు. పలువురు ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సమీక్షించి, ఇకపై ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దారు కె.ప్రతాప్‌రెడ్డి, ఈవోఆర్డీ బీవీ శశికళ, మాజీ ఎంపీపీ రంగయ్య, కన్వీనర్ ఆది, చలమారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

బుక్కరాయసముద్రం: హైరిస్క్ గర్భిణులు కాన్పు సమయం దగ్గరకు వచ్చే సమయానికి ఆరోగ్యంపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కొర్రపాడు వైద్యశాల డాక్టర్ ఇందిరాప్రియదర్శిని తెలిపారు. సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఆకుకూరలు, పాలు, గుడ్లు, మాసం, చేపలు ఆహారంగా తీసుకోవాలన్నారు. ఐరన్‌మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే పూర్తి ఉచితంగా కాన్పు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొర్రపాడు గ్రామానికి చెందిన బాలనాగిరెడ్డి గర్భిణులకు ఉచితంగా ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పర్వీన్, శ్రీదేవి, శ్యామల, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్.. కార్నర్

కారు బోల్తా... యువకుడి దుర్మరణం

విష్ణుభార్గవ్

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: డీజీపేట - తుంగూడు ఘాట్ రోడ్డులో కారు లోయలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై ఎం. వెంకటేశ్వర నాయక్ తెలిపిన వివరాల మేరకు.. కురిచేడుకు చెందిన ఎల్లకర విష్ణుభార్గవ్ యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్నారు. గత నెల 17న బేస్తవారపేట మండలం కోనపల్లిలో జరిగిన తిరుమలనాథ స్వామి తిరునాళ్లకు వచ్చారు. తరువాతి రోజు ఉదయం కారులో తిరిగి వెళ్తూ.. తుంగూడు ఘాట్‌లో అదుపుతప్పి వాహనంతో సహా లోయలో పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఆదివారం సాయంత్రం అటుగా వెళ్లిన మేకల కాపరులు లోయలో పడిన కారు, మృతదేహాన్ని గుర్తించారు. విష్ణుభార్గవ్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి మృత్యువాత

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం పంచాయతీలో చిక్కవడియార్ చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి చిన్న ఆంజనేయులు(65) అనే వృద్ధుడు మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అనంతపురానికి చెందిన చిన్న ఆంజనేయులుకు భార్య గౌరమ్మ ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న చిక్కవడియార్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చెరువుగట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడటంతో బురదలో కూరుకుపోయి మృతి చెందారు. ఈఘటనపై బుక్కరాయసముద్రం పోలీసులు విచారణ చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో సంద్యాల రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు యల్లనూరు మండల కేంద్రానికి చెందిన రాజు కూలిపని నిమిత్తం తాడిపత్రికి వచ్చారు. పనిముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో ద్విచక్రవాహనంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

మరో ఘటనలో విద్యార్థికి..

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : రోటరీ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులు ఆట ఆడుకుంటూ ఒక విద్యార్థి మరో విద్యార్థిని ఎత్తుకుని కిందకు వేయడంతో నడుము దగ్గర గాయం అయింది. పాఠశాల విరామ సమయంలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి, 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎత్తుకుని కింద వేయడంతో దెబ్బతగిలింది. ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి వైద్యులు అనంతపురం రెఫర్ చేశారు. ప్రధానోపాధ్యాయిని వరలక్ష్మిని వివరణ కోరగా విద్యార్థికి నడుమ దగ్గర దెబ్బ తగిలిందని, చికిత్స కోసం అనంతపురంలో ప్రైవేటు ఆసుపత్రికి పంపించామన్నారు. వైద్య ఖర్చులను ఖర్చు స్కూల్ మేనేజ్‌మెంట్ భరిస్తుందని హెచ్‌ఎం పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నె గ్రామానికి చెందిన జయలక్ష్మి సోమవారం పొలం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గత కొంత కాలంగా ఆమె పొలం సమస్యతో సతమతమవుతున్నారు. ప్రస్తుతం పొలం కోర్టులో ఉన్నందున పలుమార్లు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని, పొలం వద్దే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడంతో కుటుంబసభ్యులు అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మంత్రాలయం (కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి (43) చనిపోయారు. అతని చొక్కాపై బాషా టైలర్స్. గుంతకల్లు అని ఉందని ఎస్సై మల్లికార్జున సోమవారం తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే మంత్రాలయం స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

ఆలయంలో వెండి ఆభరణాల చోరీ

శింగనమల: మండలంలోని లోలూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురంలోని రామస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి స్వామి వెండి ఆభరణాల,, రెండు గ్రాముల బంగారు తాళిబొట్టు చోరీకి గురైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలను ఆఫ్ చేసి ఆలయ తాళాలను పగలకొట్టి, అందులో స్వామి వారికి వేసిన కిలోకు పైగా ఉన్న వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. దీనిపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో శింగనమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుత్తిలో రెండిళ్లల్లో..

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి-పత్తికొండరోడ్డులోని రెండు ఇళ్లల్లో సోమవారం చోరీ జరిగింది. ఇళ్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన గుర్తుతెలియని దుండగులు పథకం ప్రకారం చోరీకి పాల్పడ్డారు. సరస్వతి భర్త నరేంద్రరెడ్డి మిలటరీలో పని చేస్తున్నారు. సరస్వతి గుత్తిలోనే ఓ పాఠశాలలో పని చేస్తున్నారు. ఆమె విధులకు వెళ్లగా దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.4వేలు నగదుతోపాటు రెండు తులాల బంగారు నగలు చోరీ చేశారు. మరో ఘటనలో ప్రవీణ్ అనే వ్యక్తి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆయన విధులకు వెళ్లగా ఆయన భార్య పనిమీద బయటకు వెళ్లింది. ఇది గమనించిన దుండగులు ఇంట్లో రూ.18 వేలు నగదు, తులం బంగారు నగలు చోరీ చేశారు. చోరీ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ సురేశ్‌బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైతుల పొలాల్లో తీగలు..

నార్పల, న్యూస్‌టుడే: నార్పల పంచాయతీ సుల్తాన్‌పేట శివారులో గుర్తుతెలియని దుండగులు పొలంలోని మోటార్లకు అమర్చుకున్న విద్యుత్తు తీగలు చోరీచేశారు. సుల్తాన్‌పేటకు చెందిన రైతులు వెంకటారామిరెడ్డి, దామోదర్, భాస్కర్, విష్ణువర్ధన్, రాజరెడ్డి తమ పొలాల్లో పంటల సాగుకోసం మోటారుకు విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి దుండగులు మోటార్లకు ఉన్న విద్యుత్తు తీగలను కత్తిరించి ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని బ్రహ్మారెడ్డి ప్రజావైద్యశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జవివే నాయకుడు ఇస్మాయిల్ తెలిపారు. ఈఎన్‌టీ, గుండె, ఊపరితిత్తులు, నరాలు, కండరాలు, ఎముకల వైద్య నిపుణులు శిబిరానికి వస్తున్నట్లు చెప్పారు. రోగులకు ఉచితంగానే అన్ని పరీక్షలు చేస్తారన్నారు.

ఉత్తమ పనితీరుతోనే గుర్తింపు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం, నార్పల మండలాల్లోని రైతుసేవా కేంద్రాల్లో పని చేస్తున్న పశువైద్య సహాయకులు ఉత్తమ పనితీరుతో గుర్తింపు సాధించాలని ఏడీఏ రత్నకుమార్ సూచించారు. సోమవారం ఆయన బుక్కరాయసముద్రంలో రైతుసేవా కేంద్రాలను సందర్శించారు. రికార్డులు, హాజరుపట్టిక పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా సీతారాముల ఉత్సవం

ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణ స్వామి

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: పెద్దపప్పూరులోని రామకోటి కాలనీలో సీతారామస్వామి ఆలయంలో మాఘమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని స్వామి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని అలంకరించారు. పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొని మొక్కులు చెల్లించారు.

మార్చిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి

యాడికి: మార్చి నెల చివరికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని గుంతకల్లు డివిజన్ గృహ నిర్మాణ శాఖ ఈఈ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాడికిలోని పిన్నేపల్లి, చందన రస్తాలోని లేఅవుట్లను ఆయన పరిశీలించారు. ఇప్పటిదాక ఎన్ని పూర్తి అయ్యాయి, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పరిశీలించి, నిర్దేశించిన సమయం లోపల పూర్తి చేసుకోవాలని అబ్ధిదారులను ఆదేశించారు. ఏఈ లోకేశ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్‌రఫీ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

నార్పల: బి.పప్పూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చెన్నకేశవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

విహారయాత్రలో జాగ్రత్తలు తీసుకోండి

మహిళా ఉద్యోగులతో మహిళా సంక్షేమసంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా

గుంతకల్లు, న్యూస్‌టుడే : మహిళా సాధికారతలో భాగంగా మహిళా ఉద్యోగులు విహార యాత్రలు చేయడానికి రైల్వే అవకాశం కల్పిస్తోందని గుంతకల్లు డివిజన్ రైల్వే మహిళా సంక్షేమసంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా అన్నారు. గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న 38 మంది మహిళలు వారం రోజుల పాటు చేయనున్న విహార యాత్రను అధ్యక్షురాలు సోమవారం రైల్వే జంక్షన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె యాత్రికులను ఉద్దేసించి మాట్లాడారు. మహిళా ఉద్యోగులు పర్యాటక ప్రదేశాలను చూడటానికి రైల్వే స్టాఫ్ బెనిఫిట్ ఫండ్‌కింద నిధులను వ్యయం చేస్తోందని చెప్పారు. ఉద్యోగులు విధినిర్వహణలో ఒత్తిళ్లకు గురై ఉంటారని, వారిని ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించడానికే యాత్రను ఏర్పాటు చేశారన్నారు. కాగా మహిళలకు రైలులో ప్రత్యేక బోగీని కేటాయించారు. కేరళ, తెక్కడి, అలెప్పి, ఎర్నాకులం, త్రివేంద్రంలో వారు పర్యటించనున్నారు.

కొత్త కాలనీలు.. తాగునీటికి తిప్పలు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని జగనన్న లేఅవుట్లలో నీటి ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. చెట్నేపల్లి, నేమితాబాదు లేఅవుట్లలో సుమారు 500 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. కొత్తపేట లేఅవుట్‌లో 400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.

ట్యాంకుల నిర్వహణ గాలికి..

నేమితాబాదు, చెట్నేపల్లి లేఅవుట్లలో ప్రజలకు సౌకర్యాల పేరుతో ప్రజాఆరోగ్యవిభాగానికి చెందిన ఇంజినీర్లు బోర్లు వేసి ట్యాంకులు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణను గాలికి వదిలేశారు. దీంతో ట్యాంకులు వృథాగా దర్శనమిస్తున్నాయి.

● రెండు లేఅవుట్లలో సుమారు 20 ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. ట్యాంకులకు ఏర్పాటు చేసిన పైపులు ఊడిపోయాయి. మరోవైపు మోటార్లు పని చేయడం లేదు. కొత్తపేట లేఅవుట్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవు.

నేమితాబాదు రోడ్డులోని కాలనీలో వృథాగా నీటిట్యాంకు

గుట్టమీద కాలనీ నిర్మించడంతో బోర్లు వేస్తున్నా నీరు పడటంలేదు.

మూడేళ్ల కిందటే ప్రతిపాదనలు

రూ.కోటితో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు మూడేళ్ల కిందటే ప్రతిపాదించారు. ఇప్పటికీ నిధులు విడుదల కాలేదు.

● చెట్నేపల్లి, కొత్తపేట, నేమితాబాదు లేఅవుట్లు పట్టణానికి దూరంగా ఉండటంతో ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకుందాం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : యర్రగుంట్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది అక్టోబర్‌లో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిచూపు సమస్యలున్న విద్యార్థులను గుర్తించారు. ఇలాంటి వారికి సోమవారం వైద్యాధికారిణి హనీషా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. వీరితోపాటు కొప్పలకొండ, కృష్ణాపురం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లోనూ 26 మంది విద్యార్థులకు అందజేశామని వైద్యురాలు తెలిపారు. నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య, కంటి పరీక్షల అధికారి హరిప్రసాద్, యర్లగుంట్ల, కొప్పలకొండ, ప్రధానోపాధ్యాయులు గురుకుమార్, శాంతాబాయి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ మణిమాల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యులు

'ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నారు'

గుంతకల్లు: ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని సోమవారం గుంతకల్లులో ఎంపీడీవో కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర మండల నాయకులు రాము మాట్లాడారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వలసలను నివారిస్తుందన్నారు. దీన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పెద్దవడుగూరు: ఉపాధిహామీ పనుల్లో యంత్రాలను కట్టడి చేసి, గుత్తేదారుల అవినీతికి తావులేకుండా చేయాలని, పథకం పేరు మార్పును రద్దు చేయాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, నాయకులు హుసేన్‌పీరా, శ్రీనివాసరెడ్డి, రంగనాయకులు, సుధాకర్, నాగేంద్ర తదితరులు పాల్గొని కార్యాలయం వద్దకు ర్యాలీగా తరలివెళ్లి ఆందోళన కొనసాగించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో బారన్‌సాహెబ్‌కు అందజేశారు.

తాడిపత్రి: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని సీపీఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగయ్య పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చిరంజీవి, మండల కార్యదర్శి నాగరంగయ్య, నాయకులు నాగేంద్ర, శ్రీరాములు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI
EP No: 15/2025 in O.S.No:86/2024

Between
Talari Jayaramudu. ... **Petitioner/ D.Hr**
Vs
Talari Balarangaiah @ Neyye Balarangaiah ....**Respondent/ J.Dr**

వేలం ప్రకటన

అర్జీదారుడు తన E.P. మొత్తం రాబట్టుటకు J.D.R.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలంనకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 16-02-2026 తేదీ 10.30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

The Property is Situated in R.D of Ananthapuram S.R.D. of Tadipatri forming Part of Peddapodamala Village fileds with following Particulars.

S.No.	Sy.No	Full Extent	Actual Extent
1	1180-A	AC 1.60 Cents	Act-1-60 Cents

Nature
Govt dry

Boundaries: East: Land of G.Kondaiah, **West:** Rastha **North:** Land of Sree Rangaiah, **South:** Land of Venkata Rangaiah

D.Hr Value: 3,00,000/-
Amin Value: 16,00,000/-
(కోర్టువారి ఉత్తర్వులు మేరకు)

B.Sadasiva Reddy, Advocate for D.Hr
Cell: 9441587088, Tadipatri

(c) eenadu

'ఆర్టీసీ సాధనకు మరో ఉద్యమం తప్పదు'

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఆర్టీసీ సంస్థ ఏపీఎస్ఆర్టీసీ రెన్యూవల్ సాధన కోసం మరో పోరాటానికి సిద్ధమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ బీసీఆర్ దాస్ హెచ్చరించారు. సోమవారం ఆర్టీసీ ప్రోగ్రాం డైరెక్టర్ కాంతారావు, పెద్దారెడ్డిలను కలిసి ఏపీఎస్ఆర్టీసీ కుల సంఘాల నాయకులు కలిసి చర్చించారు. ఏపీఎస్ఆర్టీసీ కానందున సంస్థ నిర్వహణ కష్టంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారని బీసీఆర్ దాస్ తెలిపారు. అనంతరం దాస్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను సంరక్షించే బాధ్యత ప్రజాసంఘాలు, కుల సంఘాలపై ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే రెన్యూవల్ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఓబ్బయ్య, నాగరాజు, శేఖర్, హరి, రాజ్‌గోపాల్, దొడ్డప్ప, రాయుడు, లింగప్ప, తిప్పేస్వామి, గోవింద, గొరయ్య, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

ఇంటర్న్‌షిప్‌నకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూలోని ఇద్దరు విద్యార్థులను కియా సంస్థ ఇంటర్న్‌షిప్‌నకు ఎంపిక చేసింది. కియా ప్రతినిధి హెంగ్‌సంగ్‌పార్క్ సోమవారం జేఎన్‌టీయూకు వచ్చారు. డిసెంబరులో విద్యార్థులకు ప్రాంగణ నియామకాలకు సంబంధించి రాతపరీక్షలు నిర్వహించారు. మౌఖిక పరీక్ష అనంతరం ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేశారు. 3 నెలల ఇంటర్న్‌షిప్ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.

జేఎన్‌టీయూలో కియా ప్రతినిధి హెంగ్‌సంగ్ పార్క్, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: హౌసింగ్ బోర్డు కాలనీ 41వ సచివాలయం పరిధిలో బండపాయింట్ వద్ద అపరిశుభ్రంగా ఉంది. **- హరిప్రసాద్**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.

సమస్య: సాయినగర్ 3, 4వ క్రాస్ మధ్య ప్రధాన రోడ్డులో మాత్రమే ఊడుస్తున్నారు. వీధుల్లోని రోడ్లపై ఊడ్చడం లేదు. పది రోజులు నుంచి కాలువలో మురుగు తీసేవారు రావడం లేదు. **-సావిత్రి**

సమాధానం: చర్యలు తీసుకుంటాం.

(ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకుందాం

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: యర్రగుంట్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది అక్టోబరులో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిచూపు సమస్యలున్న విద్యార్థులను గుర్తించారు. ఇలాంటి వారికి సోమవారం వైద్యాధికారిణి హాసిప్రా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. వీరితోపాటు కొప్పలకొండ, కృష్ణాపురం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లోనూ 26 మంది విద్యార్థులకు అందజేశామని వైద్యురాలు తెలిపారు. నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరయ్య, కంటి పరీక్ష అధికారి హరిప్రసాద్, యర్రగుంట్ల, కొప్పలకొండ, ప్రధానోపాధ్యాయులు గురుకుమార్, శాంతాబాయి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ మణిమాల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త తొలగదు.. కష్టాలు తీరవు

నగరంలో అరకొరగా సాగుతున్న సేకరణ

అనంతపురం(అశోక్‌నగర్), న్యూస్‌టుడే: నగరంలో చెత్త సేకరణ సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. బ్యాంకులో తీసుకున్న రుణం చెల్లించకపోవడంతో క్లాప్ ఆటోలను గతంలో బ్యాంకర్లు తీసుకెళ్లారు. కొన్ని నెలల పాటు సమస్య ఉండటంతో అద్దె ట్రాక్టర్లను తెరపైకి తీసుకొచ్చారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి టెండర్‌లో చేసుకున్న ఒప్పందం మేరకు ట్రాక్టర్ల ద్వారా చెత్తను ఇంటింటా సేకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ సంవత్సరం పాటు సజావుగా సాగింది. మొదటి ఆరునెలలకు బిల్లులు ఇవ్వగా మిగతావి రాకపోవడంతో అవస్థలు మొదలయ్యాయి. కచ్చితంగా ప్రతి రోజూ వస్తేనే అద్దె లేని పక్షంలో మినహాయించుకొని బిల్లులు చేస్తుండటం ట్రాక్టర్ల యజమానులకు ఇబ్బందిగా మారింది. గత నెల 10న నుంచి నాలుగు సార్లు టెండర్లు పిలిచినా అద్దె ట్రాక్టర్లు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. నగరంలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా సాగకపోవడంతో చెత్త ఎక్కడపడితే అక్కడ పోగుపడుతోంది.

పోగవుతున్న చెత్త:	140 మెట్రిక్ టన్నులు
నివాసాలు:	62,000
గతంలో అద్దె ట్రాక్టర్లు:	36
ప్రస్తుతం నడుస్తున్నవి:	16
ట్రాక్టర్‌కు రోజు అద్దె:	రూ.2100
అద్దె బకాయి:	రూ. 1.50 కోట్లు

ఈ-ఆటోలపైనే ఆశ: నగరంలో ప్రస్తుతం అరకొరగా చెత్త సేకరణ సాగుతోంది. ఉన్న నగరపాలక వాహనాలు, సిబ్బందితోనే నెట్టుకొస్తున్నారు. నగరంలో 62 ఈ-ఆటోలకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఇవి వస్తే సమస్య తీరే అవకాశం ఉంది. ఆలోగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

● నగరంలో ఎక్కడ ఖాళీ ప్రదేశం కనిపిస్తే అక్కడ చెత్తను పడేస్తున్నారు. రోజుల తరబడి చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. నగరంలోని శ్రీనివాసనగర్‌లో సెంట్రల్ స్పోర్ట్స్ వద్ద ఆదాయపు పన్ను శాఖకు చెందిన ఖాళీ ప్రదేశంలో నెల రోజుల నుంచి చెత్త పేరుకుపోతోంది. దీనికి సమీపంలో మురుగు కాలువ ఉంటే అందులో చెత్తను పడేస్తుండటంతో మురుగు వెళ్లేందుకు అడ్డంకిగా మారింది.

దుకాణ సముదాయాల చెంత అధ్వానం

కమలానగర్‌లో ఉదయం లేవగానే రోడ్డుపై చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. దుకాణాల వద్ద చెత్త ఎక్కువగా నిల్వ ఉండటంతో రహదారులపై, పక్కనే ఖాళీ ప్రదేశంలో వేస్తున్నారు. వ్యాపార సముదాయాలు అధికంగా ఉండటంతో సమస్య ఎక్కువగా ఉంది.

భోజనంలో పురుగులు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కామన్‌మెస్‌లో ఆదివారం రాత్రి వడ్డించిన అన్నంలో పురుగులొచ్చాయి. ఓ విద్యార్థి భోజనం చేస్తుండగా జెర్రి లాంటి పురుగు అన్నంలో వచ్చింది. గతంలో కూడా ఇలాగే బొద్దింకలు, మిడతలు ఆహార పదార్థాలలో కనిపించిన సందర్భాలున్నాయని విద్యార్థులు వాపోయారు. అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లిన కొద్దిరోజులు మాత్రమే జాగ్రత్తలు పాటించి తర్వాత మళ్లీ మామూలుగానే వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడాలని విద్యార్థులు కోరుతున్నారు.

'దళారులను నమ్మి మోసపోవద్దు'

అనంతపురం (మూడో రోడ్డు), న్యూస్‌టుడే : జిల్లా న్యాయసేవ అధికార సంస్థలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ బయటి వ్యక్తుల ప్రమేయం లేకుండా జరుగుతోందని, దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా జడ్జి భీమారావు తెలిపారు. అర్హత, అనుభవం ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయన్నారు. కొన్ని రోజులుగా ఇతర జిల్లాల్లో జరుగుతున్న మోసపూరితమైన ఘటనలను గమనించాలన్నారు. దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటే నమ్మి మోసపోవద్దన్నారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే భర్తీ చేస్తున్నామన్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: బైబిల్ మిషన్ వ్యవస్థాపకులు ఫాదర్ ముంగమూరు దేవాదాస్ జ్ఞాపకార్థ కూడికను టీవీ టవర్ సమీపంలోని సంత్ గురు రవిదాస్ కాలనీలో నిర్వహించారు. జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు ఆర్.నెహమ్యా నాగరాజు, రాష్ట్ర ప్రభుత్వ క్రైస్తవ ప్రతినిధి ప్రొఫెసర్ విజయ్‌కుమార్, సంఘం గౌరవ అధ్యక్షుడు రాజు, కార్యదర్శి ఆనంద్, కోశాధికారి జీవన్‌బాబు, ఈసీ సభ్యులు శాంతవర్ధన్, జీవప్రకాశ్, శాంసన్‌నాయక్ పాల్గొన్నారు. కళ్యాణదుర్గం చర్చి నిర్మాణం కోసం రూ. 30వేల ఆర్థిక సాయం నెహమ్యా నాగరాజు అందజేశారు.

ఆర్టీఐపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

కమలానగర్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని సమాచార హక్కు చైతన్య వేదిక నగర అధ్యక్షుడు నగరూరు చంద్రమహేష్ పేర్కొన్నారు. సోమవారం ఆ సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రాయల్ కొండయ్య ఆధ్వర్యంలో అనంత నగర అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

జీవనోపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రతి మహిళ మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో సోమవారం 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేయడం వల్ల వంటింటికే పరిమితమైన మహిళలు నేడు కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదిగారని చెప్పారు. ఎలాంటి హామీ లేకుండా బ్యాంకులు డ్వాక్రా రుణాలు అందిస్తున్నాయన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ఐదు సంఘాలకు సంబంధించిన రూ. 50లక్షలు, చెన్నేకొత్తపల్లిలో రూ. 32లక్షల వరకూ యానిమేటర్లు మోసం చేసి కాజేశారని తెలిపారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు సీఎం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీని ద్వారా మహిళలు తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. ఆత్మకూరు మండలంలోని 956 సంఘాల్లో ఉన్న 8,767 మంది మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 31.5కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ. 7.21కోట్లు, సీఐఎస్ఎఫ్ ద్వారా రూ. 60లక్షలు మొత్తం రూ. 44.80కోట్లు మంజూరయ్యాయని వివరించారు. అనంతరం మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించి జండర్ రీసోర్స్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల ఛైర్మన్ నారాయణ స్వామి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటనారాయణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సుభద్రమ్మ పి.యాలేరు సొసైటీ ఛైర్మన్ కృష్ణమోహన్, తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఏపీఎం పద్మావతి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

నగర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

గుల్జార్‌పేటకాలనీ, న్యూస్‌టుడే: అనంత నగర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 18వ డివిజన్ పరిధిలోని గుల్జార్‌పేట కాలనీలో డివిజన్ అధ్యక్షుడు మణికంఠబాబు ఆధ్వర్యంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, ముస్తక్‌వలి, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, నాయకులు నారాయణస్వామి యాదవ్, ఖలందర్ కలిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. ఏళ్లుగా నగరంలో అభివృద్ధికి నోచుకోలేని కాలనీలు నేడు కొత్త కాలువలు, రోడ్లతో కొత్త రూపు దాల్చుతున్నాయని అన్నారు.

జాప్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామచంద్రారెడ్డి

కమలానగర్, న్యూస్‌టుడే: జాప్ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనంతపురం జిల్లాకు చెందిన కటారు రామచంద్రారెడ్డిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం విజయవాడలోని శ్రీపాద కన్వెన్షన్ సెంటర్‌లో జాప్ ఫౌండర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని వివరించారు. త్వరలో జాప్ యూనియన్ కమిటీలు ఏర్పాటు చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటాలు చేస్తామని వెల్లడించారు.

రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న జాప్ ఛైర్మన్ లక్ష్మణ్

సర్వేశ్వరుడి శోభ ఉట్టిపడేలా వేడుకలు

అనంత సాంస్కృతికం: నగరంలో ఈనెల 15న శ్రీనగర్‌కాలనీ నీరుప్రగతి పార్క్ ఎదురుగా శివశక్తి శోభలతో అనంతమైన ఆధ్యాత్మిక ఉత్సవంగా 'శివ మహోత్సవం' వైభవోపేతంగా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. శివరాత్రికి 12 వేల మంది మహిళా భక్తులు సామూహిక రుద్రాభిషేకంలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉజ్జయిని నర్మదా నదిలోని రాయితో 12వేల బాణ లింగాలు తయారు చేయించామని, 12 వేల రుద్రాక్షలు తెప్పించామని ఆయన చెప్పారు. రుద్రాభిషేకంలో పాల్గొన్న వారికి బాణ లింగం, రుద్రాక్ష, విభూది, పసుపు, కుంకుమ గంగా జలం, పాల ప్యాకెట్లు గల కిట్‌ను ఇవ్వనున్నారు. సామూహిక రుద్రాభిషేకం చేసేందుకు, 20 వేల మందికి పైగా వేడుకలు చూసేందుకు అనువుగా 21 ఎకరాల సువిశాల స్థలాన్ని చదును చేశారు. భక్తులందరూ తిలకించేలా భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు.

కిట్ ఏర్పాటులో నిమగ్నమైన మహిళలు

కాలువ ఛిద్రం.. జర భద్రం

ప్రకాశ్‌రోడ్డులో నుంచి కోర్టు రహదారిలోకి వచ్చే మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. మురుగు కాలువకు సమాంతరంగా ఉన్న కల్వర్టు తెబ్బతిని కడ్డీలు బయటకు కనిపిస్తున్నాయి. రాకపోకలు సాగించే వాహనాలు చివరకు వెళ్లి మలుపు తిరగాల్సి ఉంటుంది. కార్లు, ద్విచక్రవాహనదారులు మలుపు వద్ద ఉన్న పలంగా వాహనం చివరకు వెళ్తే కింద పడే పరిస్థితి. ఓ వైపు మురుగు కాలువ ఛిద్రం కాగా మరోవైపు కల్వర్టు దెబ్బతింది. మరమ్మతులు చేసి ప్రమాదం నుంచి తప్పించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

పుట్టగొడుగుల పెంపకంతో ఉపాధి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : పుట్టగొడుగుల పెంపకంతో మహిళలు ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. సోమవారం కేవీకేలో గ్రామీణ యువత, మహిళలకు మూడు రోజుల పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం గంగాధర్, శాస్త్రవేత్తలు సుధారాణి, శిక్షకులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణకు విరాళం

అనంత సాంస్కృతికం: నగరంలోని ఒకటో రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి సోమవారం పలువురు దాతలు రూ. 8,99,276 చెక్కుల రూపంలో విరాళాలు అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి తెలిపిన మేరకు ఎస్ఆర్ఎం, డెవలపర్స్ అధినేతలు శివ రామానుజుల రెడ్డి, ముప్పరపు హరిప్రసాద్ సంయుక్తంగా రూ. 5,00,116, సుభాష్ చంద్రబోస్ రూ. 1,11,116, ఆదెమ్మ రూ. 1,11,116, నవయుగ లాడ్జి నారాయణ రెడ్డి రూ. 1,01,116, దాసరి హరిశ్చంద్ర రూ. 25,116, మల్లెంపూటి నారాయణస్వామి, తాళంకి వెంకటేశ్‌గుప్త, పొన్నగంటి రవిమోహన్, వెంకటేశ్వరప్రసాద్‌లు ఒక్కొక్కరు రూ. 10,116 చొప్పున మొత్తం రూ. 40,464, శాంతకుమార్, వెంకట్‌రెడ్డి ఒక్కొక్కరు రూ. 5,116 విరాళం అందించారని తెలిపారు. దాతలకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నిర్వాహకులకు చెక్కు అందజేస్తున్న దాతలు రామానుజుల రెడ్డి, హరిప్రసాద్

ఈతకు వెళ్లి వ్యక్తి గల్లంతు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : అనంతపురం నగర శివారులోని హెచ్చెల్సీ కాలువలో ఈతకు వెళ్లి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టాలిన్‌నగర్‌కు చెందిన నాగేంద్ర సోమవారం ఈతకు వెళ్లాడు. ఈత కొడుతుండగానే నీటి ప్రవాహం ఒక్కసారిగా అధికమై కొట్టుకుపోయాడు. దీంతో అక్కడ ఉన్న యువకులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న సిబ్బంది అతడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

బాలుడిపై పోక్సో కేసు నమోదు

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణ పరిధిలోని ఓ కాలనీకి చెందిన మైనర్లు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామీణ పరిధిలోని ఓ కాలనీలో ఉంటున్న బాలుడు(17) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే కాలనీలో ఉన్న బాలిక(15) పదో తరగతి చదివి ఇంటి పట్టునే ఉంటోంది. ఒకరిపై ఒకరు ఇష్టం పెంచుకున్నారు. విషయం తెలిసిన పెద్దలు మందలించారు. దీంతో ఈనెల 3న ఇళ్లు విడిచి పారిపోయారు. ఇరువురి కుటుంబసభ్యులు వారి కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం ఇరువురిని కనిపెట్టారు. బాలుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదుచేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

శశాంక్

ప్యాపిలి న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని వెంగళాంపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శశాంక్(5) అనే బాలుడు మృతి చెందగా, మరో నలుగురు గాయాలపాలైన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నగరానికి చెందిన ధనుంజయ, చంద్రరేఖ దంపతులతో పాటు ధనుంజయ సోదరి యమున, ఆమె పిల్లలు శశాంక్, లాస్యశ్రీలతో కలిసి సొంత పని నిమిత్తం ఆదివారం హైదరాబాద్‌కు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి అనంతపురం వస్తుండగా వెంగళాంపల్లి వద్ద వెనుక నుంచి వచ్చిన మినీ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు పల్టీలు కొట్టడంతో శశాంక్ కారు నుంచి బయట ఎగిరిపడి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి గాయాలు కావడంతో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో చంద్రరేఖ పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వృద్ధుడి..

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం పంచాయతీలో చిక్కవడియార్ చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి చిన్న ఆంజనేయులు(65) అనే వృద్ధుడు మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అనంతపురానికి చెందిన చిన్న ఆంజనేయులుకు భార్య గౌరమ్మ ఇద్దరు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న చిక్కవడియార్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చెరువుగట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడటంతో బురదలో కూరుకుపోయి మృతి చెందాడు. ఈఘటనపై బుక్కరాయసముద్రం పోలీసులు విచారణ చేపట్టారు

'ఉపాధిహామీ పథకం కొనసాగించాలి'

కమలానగర్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలనే డిమాండ్‌తో సోమవారం డ్వామా కార్యాలయం వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కొత్త పథకం ద్వారా రాష్ట్రం 40 శాతం, కేంద్రం 60 శాతం నిధులు ఇవ్వటం అసాధ్యమన్నారు. అనంతరం ఏపీడీ సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు నారాయణస్వామి పాల్గొన్నారు.

సిండికేట్‌నగర్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పు చేయడం కూలీల హక్కులపై దాడి చేయడమేనని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రామకృష్ణ అన్నారు. ఉపాధి హామీ పథకం యథావిధిగా కొనసాగించాలని రాప్తాడు మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఆత్మకూరు: ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని సీపీఐ నియోజకవర్గం సహాయక కార్యదర్శి రామకృష్ణ, మండల కార్యదర్శి శివ పిలుపునిచ్చారు. పథకం పేరు మార్చకూడదంటూ సోమవారం తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఎంపీడీవో లక్ష్మీనరసింహకి వినతి పత్రం అందజేశారు. సీపీఐ నాయకులు రామాంజనేయులు, ఓబుళేసు, గోపాల్ నాయక్, నల్లమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

డ్వామా కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న నాయకులు

ఇద్దరు స్వర్ణ వార్డు పరిపాలనా కార్యదర్శులకు తాఖీదులు

అనంత నగరపాలక: ఇద్దరు స్వర్ణ వార్డు పరిపాలనా కార్యదర్శులకు ఉన్నతాధికారులు తాఖీదులు జారీచేశారు. సోమవారం ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించడం, తదితరాలపై నగరంలోని అన్ని స్వర్ణ వార్డు ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బందికి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరపాలక ఎస్ఈ రాజశేఖర్ స్వర్ణ వార్డుల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 40, 41 స్వర్ణ వార్డులకు చెందిన పరిపాలనా కార్యదర్శులు అశోక్, నాగార్జున హాజరుకాలేదు. 24 గంటల్లోగా సంజాయిషీ ఇవ్వాలని లేని పక్షంలో వేతనం ఆపాలని ఎస్ఈ తాఖీదులు జారీ చేశారు.

శింగనమల : మండలవ్యాప్తంగా స్వర్ణ పంచాయతీ సర్వే నత్తనడకన సాగుతోంది. దీనిపై కలెక్టర్ సీరియస్‌గా ఉన్నారు. కుంటుంబ, అక్షరాంధ్ర సర్వే సకాలంలో పూర్తి చేయని వారి జాబితాను పరిశీలించిన కలెక్టర్ సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. 38 సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ అక్బర్‌వలి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

తెరపై ఈనాడు

కమలానగర్: గౌరి : **విత్ లవ్,** గాయత్రి : **శ్రీచిదంబరం,** గౌతమి : **బరాబర్ ప్రేమిస్తా,** నీలిమ : **3,** త్రివేణి : **సుమతీ శతకం,** తరంగిణి : **అనగనగా ఒక రాజు,** తేజశ్విని : **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** శాంతి : **మన శంకర వరప్రసాద్.** ఎస్వీ సినిమా, సుధా : **ఆరెంజ్, హనీ.**

నగరంలో నేడు

కమలానగర్ : ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని చంద్ర ఆసుపత్రి వెనక ఉన్న ఫిజియోథెరపి క్లినిక్‌లో సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉచిత ఫిజియో థెరపి సేవల కార్యక్రమం.

ఏపీ ఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చోటు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీఓ రాష్ట్ర కార్యవర్గంలో అనంతపురం జిల్లాకు చోటు లభించింది. వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవనారి వెంటేశ్ బాబుకు ఏపీ ఎన్జీఓ సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి ఎంపిక య్యారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు శ్రమిస్తానని తెలపారు. వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న వెంకటేశ్ బాబు సేవలను రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ప్రశంసించారు.

వెంటేశ్‌బాబును అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, తదితరులు

'ఒకేసారి సర్వేలు చేయడమే ఒత్తిళ్లకు మూలం'

అనంత నగరపాలక,న్యూస్‌టుడే: ఒకేసారి పలు రకాల సర్వేలు చేయడం వల్ల స్వర్ణ వార్డు ఉద్యోగులు ఒత్తిడికి లోనై ప్రాణాలు కోల్పోతున్నారని పలువురు నేతలు పేర్కొన్నారు. సోమవారం రాత్రి నగరంలోని స్వర్ణ వార్డు సచివాలయం ఉద్యోగులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన వారి చిత్రపటాలకు నివాళి అర్పించి ర్యాలీ చేపట్టారు. మృతి చెందిన వారి కుటుంబంలోని వారి వారసులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలంటే యాప్‌లు సక్రమంగా పని చేయడం లేదని వాపోయారు. చిన్నార్ప, వీరనారప్ప, సుధాకర్, వరప్రసాద్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ఎర్రపరెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీగా వస్తున్న స్వర్ణ వార్డు ఉద్యోగులు

రవూఫ్ ఆశయాలు కొనసాగిద్దాం

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: నగరంలో ఎస్ఎ రవూఫ్ 12వ వర్ధంతిని ఆయన మిత్రం వీకే ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. రవూఫ్ చిత్రపటానికి కేరళ సీపీఎం నాయకుడు అజిత్, విరసం రాష్ట్ర నాయకుడు అరసవెల్లి కృష్ణ, పాణి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అజిత్ మాట్లాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రకాశ్, వేమన, సోమర రాహుల్, మల్లేశ్, హరి, వెంకటేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేరళ సీపీఎం నాయకుడు అజిత్

ఆధార్ పత్రాలను అందజేస్తున్న ప్లాస్మా కళాశాల ప్రిన్సిపాల్

ఆధార్ శిబిరానికి అనూహ్య స్పందన

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: బెంగళూరు రోడ్డు, హార్మనీ సిటీ ఎదురుగా ప్లాస్మా నీట్, ఐఐటీ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్న కోచింగ్ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థుల కోసం నిర్వహించిన ఆధార్ శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోందని ప్రిన్సిపల్ నాగేంద్రబాబు పేర్కొన్నారు. దాదాపు 110 మంది విద్యార్థులు ఆధార్‌లో తమ పేరు సవరణ, బయోమెట్రిక్ నవీకరణ, కొత్తగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకున్నారని తెలిపారు. మరో రెండ్రోజులు ఆధార్ శిబిరం కొనసాగుతుందని చెప్పారు. తపాలాశాఖ, అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.



(c) eenadu

ఖాకీ వనంలో అవినీతి జలగ

గుమస్తా సస్పెన్షన్.. 15 మంది పోలీసులపై కేసు

రాయచోటి, న్యూస్‌టుడే: ఎక్కడ ఏ అక్రమం జరిగినా వెంటనే గుర్తుకు వచ్చేది పోలీసుశాఖ.. అవినీతికి పాల్పడినట్లు తెలిసినా ఆశ్రయించేది వారినే.. అక్రమాలు జరగకుండా కంచెలా వ్యవహరించాల్సిన ఆ శాఖ సిబ్బందే అక్రమాలకు అలవాటు పడ్డారు. సిబ్బంది పేరిట అక్రమంగా బిల్లులు చేసుకుని తమ ఖాతాలకు మళ్లించుకున్నారు. చనిపోయిన హోంగార్డు పేరుతో జీతం డ్రా చేసుకుని అడ్డంగా దొరికిపోయారు. వంద.. వేలు కాదు ఉన్నతాధికారుల కళ్లు గప్పి ఏకంగా రూ.30 లక్షలకు పైగా కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ■ జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న ఓ గుమస్తా సిబ్బందికి వేతనాలు, ఇతర అలవెన్సుల బిల్లులు చేసే క్రమంలో గుట్టుచప్పుడు కాకుండా అదనంగా బిల్లు చేసి సుమారు ఎనిమిది నెలలుగా చేతులు మార్చుకొంటూ వచ్చారు. ఈ తిమింగళం తనతో సన్నిహితంగా ఉంటున్న జిల్లాలోని సుమారు 20 మంది పోలీసులను కూడా జట్టుగా చేసి తలాపాపం తిలాపిడికెడులా పంపకాలు చేశారు. ■ దొంగ బిల్లుల బాగోతంపై విచారించిన ఏఎస్పీ బాధ్యుడైన గుమస్తా జయకుమార్‌తో పాటు ఆయనతో చేతులు కలిపిన వారందరిపై చర్యలకు ఉపక్రమించారు. ఈ వ్యవహారానికి ఆద్యుడైన జయకుమార్‌ను సస్పెండ్ చేయగా పోలీసు సిబ్బందిపై కేసు నమోదు చేశారు.

■ ప్రతి నెలా ఒక్కొక్కరి పేరిట సుమారు రూ.30 వేలు తగ్గకుండా దొంగ బిల్లులు సృష్టించి తమ ఖాతాల్లో ఆ డబ్బు జమయ్యేలా చేస్తూ వచ్చారు. జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఓ హోంగార్డు ఖాతాకు వేతనం జమ చేస్తూ రావడంతో ఈ విషయం ఎస్పీ ధీరజ్ దృష్టికి వెళ్లడంతో వెంటనే అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించారు.

అక్రమాలు వాస్తవమే

బిల్లుల వ్యవహారంలో అక్రమాలు వాస్తవమే. దీనిపై విచారణ నిర్వహించి గుమస్తా జయకుమార్‌ను సస్పెండ్ చేయడంతో పాటు బాధ్యులైన 15 మంది పోలీసులపై కేసు నమోదు చేశాం. బాధ్యులపై త్వరలోనే ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. **- ఎం.వెంకటాద్రి, అదనపు ఎస్పీ (పరిపాలన)**

శేషుడిపై తేజసం.. శ్రీహరి రాజసం!

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం చిన్న శేషవాహనంపై శ్రీవేణుగోపాలస్వామి రూపంతో, రాత్రి హంస వాహనంపై వీణాపాణిగా శ్రీహరి తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం విశేష అలంకరణలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు ఊంజల్‌సేవలో భక్తులను తన్మయపరిచారు. రాత్రి సరస్వతీదేవి రూపంలో హంస వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు. ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 81,894 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.91 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పదిగంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

కట్టలు చేతికి... కట్టడి కంచికి

☛ విచ్చలవిడిగా వాణిజ్యానికి వినియోగం
☛ నిద్రాణంలో పౌర సరఫరాల శాఖ

రాయచోటిలో చికెన్ దుకాణంలో బహిరంగంగా వినియోగిస్తున్న రాయితీ సిలిండర్

జిల్లాలో రాయితీ వంట గ్యాస్ విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతోంది. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ పుడ్ సెంటర్ల నిర్వాహకులు, వీధి వ్యాపారులు, ప్రధాన రహదారుల వెంబడి నిర్భయంగా వాడుతున్నారు. కళ్లెదుటే అక్రమ దందా సాగుతున్నా.. చర్యలు చేపట్టాల్సిన పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించడం లేదు. కట్టలు చేతులు మారుతుండడంతో కట్టడి మరిచారన్న విమర్శలు విన్పిస్తున్నాయి.
- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పరిస్థితి ఇలా..
గ్యాస్ ఏజెన్సీలు **35**
వంట గ్యాస్ కనెక్షన్లు : **3,02,925**
దీపం లబ్ధిదారులు : **2,03,085**

ముందే సమాచారం

సిలిండర్ల అక్రమ వినియోగంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమాచారాన్ని అక్రమార్కులకు సిబ్బందే చేర వేస్తున్నారు. వారు అప్రమత్తమై సిలిండర్లను మార్చేయడం, దుకాణాలను మూసివేయడం చేస్తున్నారు. సిబ్బందికి మామూళ్లు ముడుతుండడంతో తిన్నింటి వాసాలు లెక్క పెడుతున్నారు.

■ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో హోటళ్లు, ఫాస్ట్ పుడ్ సెంటర్లు, టీ కొట్లు, టిఫిన్ సెంటర్లు సుమారు 12 వేలకు పైగా ఉన్నాయి. వీరిలో 20 శాతం కూడా వాణిజ్య సిలిండర్లు వినియోగించడం లేదు. పైకి కన్పించేలా పెట్టి గ్యాస్ పొయ్యిల కిందేమో రాయితీ సిలిండర్లను వినియోగిస్తున్నారు. ■ రాయచోటి, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె ప్రాంతాల్లో రాయితీ దుర్వినియోగం ఎక్కువగా ఉంది.

ఎక్కువ ఎందుకంటే..

■ ప్రస్తుతం రాయితీ సిలిండర్ ధర రూ.900గా ఉండగా రూ.950 వసూలు చేస్తున్నారు. వాణిజ్య సిలిండర్ ధర రూ.1,891గా ఉండగా రూ.1,950 వరకు వసూలు చేస్తున్నారు. వాణిజ్య సిలిండర్‌తో పోలిస్తే.. రాయితీ సిలిండర్ ధర సుమారు రూ.1000 తక్కువ. దీంతో వ్యాపారులు ఉజ్వల, దీపం పథకం కింద రాయితీ కనెక్షన్లు కలిగిన లబ్ధిదారులను ఆశ్రయిస్తున్నారు. ■ గ్యాస్ సరఫరా చేసే వారు రూ.200 నుంచి రూ.400 ఎక్కువకు వీటిని దొడ్డిదారిన అమ్ముకుంటున్నారు. కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, గ్యాస్ డెలివరీ బాయ్స్ సహకారంతో అక్రమ గ్యాస్ సిలిండర్ల వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. **ఈ పరిస్థితి ఎక్కువగా రాయచోటి, మదనపల్లె ప్రాంతాల్లో ఉంది.**

కఠిన చర్యలు తీసుకుంటాం

రాయితీ గ్యాస్ సిలిండర్లను అక్రమ మార్గాల్లో వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వ్యాపారానికి తప్పనిసరిగా వాణిజ్య సిలిండర్‌నే వినియోగించాలి. రాయితీ సిలిండర్లను వ్యాపారానికి వినియోగించే వారిపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తాం. కేసులు నమోదు చేస్తాం. **- సుమతి, డీఎం, పౌర సరఫరాల శాఖ**

అదిరె నృత్యకేళి! అందెల రవళి..

అఖిల భారతీయ సంస్కృత విద్యార్థుల సాంస్కృతిక యువ మహోత్సవంలో భాగంగా సోమవారం పద్మ విభూషణ్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం నాట్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. భగవద్గీతలోని విశేషాలను నృత్యం మాధ్యమంలో అభినయించి ఆహూతుల నుంచి ప్రశంసలు పొందారు. ఎస్వీయూలో మూడురోజులపాటు జరిగిన న్యాయోత్సవం-2026 అట్టహాసంగా ముగిసింది. అంతకుముందు విద్యార్థుల నాటక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో శ్రీనివాస ఆడిటోరియం హోరెత్తింది. ఆయా చిత్రాలే ఇవి. **- ఈనాడు, తిరుపతి, - న్యూస్‌టుడే, బైరాగిపట్టెడ**

స్వనిధి.. వీధి వ్యాపారుల పెన్నిధి

తోపుడు బండిపై వ్యాపారం చేస్తున్న వృద్ధుడు

పుంగనూరు, మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పని చేస్తే తప్ప పూటగడవని స్థితిలో ఉన్న వారికి చేయూతనందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నాయి. పేద వర్గాలకు ఆర్థిక భరోసా ఇవ్వాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. కష్టకాలంలో కాస్త ఊరటనిచ్చేలా బ్యాంకుల నుంచి రుణం మంజూరు చేయించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు పీఎం స్వనిధి పథకం ద్వారా చిరు వ్యాపారులకు చేయూతనివ్వాలని సంకల్పించారు. వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తి పొందేందుకు ఈ పథకం దోహదపడుతోంది. పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ద్వారా జిల్లాలో ఈ పథకం అమలవుతోంది. వీధి వ్యాపారులకు భరోసా ఇవ్వడంతో పాటు కొండంత ఆసరా అవుతోంది. వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయం చేయడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం.

● జిల్లాలో పుంగనూరు, మదనపల్లె, రాయచోటి పురపాలికల్లో 8,333 మందికి రుణాలివ్వాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 4,913 మందికి ఇచ్చారు. 2020 నుంచి 2024 వరకు పీఎం స్వనిధి 1.0గా రుణాలు మంజూరు చేశారు. 2025 నుంచి పీఎం స్వనిధి 2.0 పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంలో మొదటి విడత రూ.15 వేలు, రెండో విడత రుణం రూ.25 వేలు, మూడో విడత రూ.50 వేలు మంజూరు చేయనున్నారు. మొదటి విడత రుణాన్ని ఎలాంటి పూచీకత్తు లేకుండా మంజూరు చేస్తాయి.

జిల్లాలో రుణాల పంపిణీ వివరాలివి

పురపాలక	లక్ష్యం	పంపిణీ
పుంగనూరు	1,293	947
మదనపల్లె	3,971	2,018
రాయచోటి	3,069	1,948

క్రెడిట్ కార్డుల సౌకర్యం

రెండో విడత రుణం చెల్లిస్తే వారికి మెప్మా అధికారులు బ్యాంకుల ద్వారా క్రెడిట్ కార్డులు మంజూరు చేయించడానికి ప్రతిపాదించారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో, ముందస్తు చెల్లింపులపై 7 శాతం వార్షిక రాయితీ, నిర్దిష్ట సంఖ్యలో డిజిటల్ లావాదేవీలు చేసినందుకు క్యాష్ బ్యాక్ అందిస్తోంది.

రైతేరాజు 6లో

కృషి ఉంటే.. ఖుషీ వెంటే

రూ.లక్షల్లో వేతనానికి ఎంపికైన విద్యార్థులు

ఎంతో మంది ఇంజినీరింగ్ విద్యార్థులు చదువు పూర్తి చేసి ఉద్యోగాలు రాక అవస్థలు పడుతున్నారు. అయితే కొందరు విద్యార్థులు కళాశాలల్లో ఉండే సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని తమలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటున్నారు. చదువు పూర్తయ్యే సరికే రూ.లక్షల్లో వేతనం వచ్చే ఉద్యోగాల్లో చేరి భవిష్యత్తును బంగారు మయం చేసుకుంటున్నారు. ఇటీవల మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఇద్దరు విద్యార్థులు ప్రత్యేక కృషితో అందరినీ అబ్బురపరిచారు. ఒకరికి ఏడాదికి రూ.29.53 లక్షలు, మరొకరికి రూ.23.27 లక్షలు వేతనం అందజేసే ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించారు.
న్యూస్‌టుడే, కురబలకోట (మదనపల్లె విద్య)

ప్రాంగణ నియామకాలకు హాజరైన విద్యార్థులు

ప్రత్యేక శిక్షణతో సాధ్యం

కళాశాలలో సీఎస్ఈ నాలుగో సంవత్సరం చదువుతున్నా. ఇటీవల హైదరాబాదుకు చెందిన కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ, ఆంగ్ల భాషాలో ప్రావీణ్యం, యాటిట్యూడ్ వంటి అంశాల్లో సత్తా చాటాం. ఏడాదికి రూ.23.27 లక్షలు వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి ఎంపికయ్యా. ఏడాదికి రూ.7 లక్షలతో కాగ్నిజెంట్‌లో మరో ఉద్యోగం సాధించాను. ఈ ఏడాది చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరతా.
- షేక్ మైనుద్దీన్, సీఎస్ఈ విద్యార్థి

సాంకేతికతపై పట్టు అవసరం

సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడంతో ఉన్నతోద్యోగం సాధించాను. కళాశాలలో నేర్పించే కమ్యూనికేషన్ స్కిల్స్, సబ్జెక్టు నైపుణ్యం, ఇంటర్వ్యూల్లో ఏవిధంగా వ్యవహరించాలన్న అంశాలను నేర్చుకున్నాను. గత ఏడాది బెంగళూరుకు చెందిన అమెజాన్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగం సాధించాను. ప్రస్తుతం ఏటా రూ.29.53 లక్షలు వేతనం వచ్చే ఉద్యోగానికి ఎంపికయ్యాను. ఈ ఏడాది బెంగళూరులో ఉద్యోగంలో చేరాను. మారుతున్న సాంకేతికతపై అవగాహన పెంచుకోవడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవడం వల్లే ఉద్యోగం సాధించాను.
- టి.ఆర్.దీక్ష, సీఎస్ఈ విద్యార్థిని

ప్రతి సమస్యకు పరిష్కారం చూపుదాం: జేసీ

మదనపల్లె గ్రామీణ: ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక ఇవ్వాలని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని జేసీ శివనారాయణశర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల సమస్యలపై జేసీ విచారణ చేపట్టారు. సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, డీఆర్వో మధుసూదన్, జిల్లా భూసర్వే అధికారి భరత్‌కుమార్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల పర్యవేక్షణాధికారి లక్ష్మీపతి అర్జీదారులను విచారించారు. భూవివాదాలు, పాసు పుస్తకాలు, సర్వే సమస్యలపై ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. వీటిపై రెవెన్యూ దస్త్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని మండలాల అధికారులను ఆదేశించారు.

అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న జేసీ శివనారాయణశర్మ, సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, డీఆర్వో మధుసూదన్‌రావు, అధికారులు

భూమికి సారం.. ఆరోగ్యానికి ఆహారం!

నేడు ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవం

ఆహార అలవాట్లలో మార్పుల వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి.. అయితే ఆరోగ్యకర జీవితాన్ని గడపడంలో పప్పుధాన్యాలు పాత్రకీలకంగా మారింది. సాగుతో నేలకు సారం అందించే పప్పు దినుసులు ఆహారంలో వినియోగించడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి. అందుకే సర్కారు సైతం వీటి సాగును ప్రోత్సహిస్తోంది. పోషకాహార భద్రత, సుస్థిర వ్యవసాయం, భూమి ఆరోగ్యం పెంచడంలో కందులు, మినుములు, శనగలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పప్పుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించి ఫిబ్రవరి 10వ తేదీని ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవంగా ప్రకటించింది.
- న్యూస్‌టుడే, చిన్నమండెం, కలకడ

వచ్చే ఖరీఫ్‌లో రూ.1.66 కోట్లు

ప్రధాన మంత్రి ధన్ ధాన్య కిసాన్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం జిల్లాను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా పప్పుధాన్యాల సాగుకు రూ.1.66 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో వచ్చే ఖరీఫ్‌లో కందులు, మినుములు, పెసలు, శనగలు, ఉలవలు తదితర పంటలను రైతులు సాగు చేసేందుకు ప్రోత్సహిస్తాం. పప్పు ధాన్యాల సాగు వల్ల భూమికి, ప్రజలకు కలిగే ప్రయోజనాలు క్షేత్రస్థాయిలో వివరిస్తాం. ఈ ఏడాది కందులు, మినుములు చిరు సంచుల రూపంలో రైతులకు ఇచ్చి సాగు చేయించాం.
- శివనారాయణ, డీఏవో

ఇవీ ప్రయోజనాలు

జిల్లాలో కందులు, మినుములు, శనగలు, ఉలవలు వంటి ధాన్యాలు విరివిగా పెరుగుతున్నాయి. వీటిలో ప్రొటీన్లు, ఐరన్, జింక్, పొటాషియం, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువు తగ్గడం, జీర్ణక్రియను మెరుగుపరిచి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. పప్పుధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక లాభాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. కొవ్వు స్థాయి నియంత్రణలో ఉండటంతో పాటు క్యాన్సర్ కణాలను అడ్డుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. వారంలో ఐదు రోజులు వీటిని వివిధ రకాలుగా తినాలని సూచిస్తున్నారు.

జిల్లాలో పప్పు ధాన్యాల సాగు వివరాలు

పంట	ఖరీఫ్	రబీ (హెక్టార్లలో)
కంది	482	7
మినుములు	53	219
పెసలు	8	18
ఉలవలు	240	15,429
అలసందలు	267	205

టమాట మార్కెట్లలో 15 కిలోల క్రేట్లు

సమావేశమైన జేడీ రామాంజనేయులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని టమాట మార్కెట్లలో మార్చి 2 నుంచి 15 కిలోల క్రేట్లు అమల్లోకి వస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ కడప రీజనల్ అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మదనపల్లె, ములకలచెరువు, గుర్రంకొండ, అంగళ్లు పరిధిలోని వ్యాపారులు, మండీ యజమానులతో ఆయన సమావేశమయ్యారు. మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో రూ.3 కోట్ల విలువైన 2 లక్షల చిన్న క్రేట్లు తెప్పిస్తున్నామన్నారు. రైతులకు ఏరోజుకారోజు బిల్లులు చెల్లించాలని సూచించారు. జాక్‌పాట్ నిర్వహిస్తే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. మదనపల్లె మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు వేయింగ్ యంత్రాలను తొలగిస్తున్నట్లు చెప్పారు. మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి త్యాగరాజు, మదనపల్లె, వాల్మీకిపురం ఏఎంసీ ఛైర్మన్లు జె.శివరాం, చంద్రమౌళి, కార్యదర్శులు జగదీశ్, నవీన్, మదన్‌మోహన్, సునీల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య, చంద్రప్రభ.. ఆధ్యాత్మిక శోభ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై పురవీధుల్లో ఊరేగుతూ హారతులు అందుకుంటూ భక్తులను కటాక్షించారు. భజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవలు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం సూర్యప్రభ వాహనం అనంతరం సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.

సూర్యప్రభ వాహనంపై శ్రీ కపిలేశ్వర స్వామి



కన్నీటి వీడ్కోలు

మా జీవిత గమ్యాలకు మార్గదర్శకులుగా, మా అందరి ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఆరాధ్యులు కీ॥శే॥ డా॥ శ్రీ వేల్పుల ఉత్తన్న గారు తేది: 09-02-2026న స్వర్గస్థులైనారని తెలియజేస్తూ.. దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. మీ..

కీ॥శే॥ డా॥ శ్రీ వేల్పుల ఉత్తన్న గారు
Retd. లెక్చరర్, కడప
మరణం: 09-02-2026

భార్య: శ్రీమతి వేల్పుల వెంకటలక్ష్మి మరియు సమస్త బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, కడప

గమనిక: కీ॥శే॥ డా॥ శ్రీ వేల్పుల ఉత్తన్న గారి పార్థివదేహం 11-02-2026వ తేది బుధవారం ఉదయం 11 గంటల వరకు కడప, డి.నెం. 41/450/1/5, గంజికుంట కాలనీ, సూరజ్ సదన్‌లోని మా స్వగృహం నందు ఉంచబడును.

అంత్యక్రియలు: 11-02-2026వ తేది బుధవారం ఉదయం 12 గంటల నుండి కడప టౌన్, డి.నెం. 41/450/1/5, గంజికుంట కాలనీలోని సూరజ్ సదన్ మా స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమగును.

విన్నపము: సకాలంలో సమాచారం అందనివారు ఇదే మా మనవిగా భావించగలరు.
సెల్: 7993984761, 9398382609

తోరణాలు కట్టవచ్చు.. పాలు పొంగించుకోవచ్చు!

ఉగాదికి నూతన గృహ ప్రవేశాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. గృహ నిర్మాణాలు పూర్తిచేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వ పాలనలో వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది.
- న్యూస్‌టుడే, కంభంవారిపల్లి, చౌడేపల్లె

లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ హరిబాబు

■ జిల్లాలో ఉగాది నాటికి 16,795 నిర్మాణాలు పూర్తిచేసి, గృహ ప్రవేశాలు చేయాలన్నదే జిల్లా అధికారుల లక్ష్యం.. ఆ దిశగా గృహనిర్మాణశాఖ అధికారులు వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ప్రతి లబ్ధిదారుడి వద్దకు వెళ్లి, నిర్మాణం పూర్తి చేయాలని అవగాహన కల్పిస్తున్నారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ■ సిమెంటు సకాలంలో పంపిణీ చేయడం, బిల్లులు జాప్యం లేకుండా చెల్లించడం తదితర చర్యలు చేపట్టారు. ఇళ్ల నిర్మాణానికి చాలినంత డబ్బులు లేక పోవడమే కారణమని గుర్తించిన ప్రభుత్వం అదనపు సాయం అందిస్తోంది. ఒక్కో ఇంటికి గత ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు చొప్పున చెల్లించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధిదారులకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అందిస్తోంది.

నియోజకవర్గం	లక్ష్యం
మదనపల్లె	4,082
తంబళ్లపల్లె	2,543
రాయచోటి	5,755
పీలేరు	3,161
పుంగనూరు	1,254

వేగంగా పనులు

ఉగాది నాటికి 16,795 గృహాలు పూర్తిచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. గతేడాది నవంబరులో సామూహిక గృహ ప్రవేశాలు జరిగాయి. తాజాగా మార్చి 19న ఉగాది నేపథ్యంలో మరో విడత గృహప్రవేశాలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్ని మండలాలు, నియోజకవర్గాల వారీగా లక్ష్యాలు కేటాయించారు. ■ జిల్లాలో 16,795 గృహాలు పూర్తి చేసి, గృహప్రవేశాలు చేయాలని అధికారులు సిద్ధమయ్యారు. గృహనిర్మాణశాఖ అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి, ఇంటి నిర్మాణం పూర్తిచేసేలా అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 708 ఇళ్ల నిర్మాణాలే పూర్తయ్యాయి. ■ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని గృహ నిర్మాణశాఖ పీడీ రమేష్‌రెడ్డి తెలిపారు. బిల్లులు సకాలంలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదనపు సాయం వారి ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు సకాలంలో అందజేస్తున్నామని చెప్పారు.

యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ
యశోద వైద్యనిపుణులు మన కడపలో
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్
ప్రతి నెల 2వ గురువారం, ఉ॥ 10 గం॥ నుండి సా॥ 4 గం॥ల వరకు
యశోద మెడికల్ సెంటర్
డోర్ నెం.: 1/746-1, ఎర్రముక్కపల్లి, SBI సర్కిల్ దగ్గర, శ్రీనివాస హాస్పిటల్ ఎదురుగా, కడప - 516004.
సంప్రదించవలసినవారు:
✓ కిడ్నీ మార్పిడి అవసరం ఉన్నవాళ్ళు ✓ డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు ✓ అధిక రక్తపోటు ✓ మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు ✓ క్రానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్య ✓ హీమో డయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు ✓ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ ✓ గ్లోమెరులర్ వ్యాధి ✓ ప్రోటీన్ లాస్ ఇన్ యూరిన్ ✓ కిడ్నీ స్టోన్స్ & కిడ్నీ సిస్ట్

డా॥ దిలీప్ యం. బాబు
MD, DM (Nephrology, KEM Hospital Mumbai)
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్
యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ
అపాయింట్మెంట్ కొరకు: 9502005511 / 9052112220

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PILER
S.O.P.No. 01 of 2026
Kandula Padamavathi ... Petitioner
VS
1) Kandula Vijaya Kumar, 2)Kandula Gunasekhar, 3) Kandula Venkata Subba Rao, 4) Kandula Subashini, 5) Kandula Sarada Devi ... Respondents
GENERAL NOTICE
The petitioner has filed the above petition to Grant Succession Certificate in her favour by declaring him as the sole legal heir of the deceased Late Kandula Venkata rathanamma to enable him to receive amounts lying to the credit of Savings Account No. 35444720 in Andhra Pradesh Grameena Bank, Gurramkonda and fixed deposit bearing No.35478421 with the Respondents mentioned above respectively and anybody have got objections, you should attend before the Honorable Court on **27.02.2026 at about 10.30 AM** in person or through Advocate and submit objections if any failing which necessary orders will be passed by the Honorable Court.
//By Order of the Court//
THOTA PRAVEEN KUMAR
SHAIK MOHAMMED ALI, M.A. L.L.B.
Advocate, Piler, Annamayya Dist.
Cell.No.8143111117, 9948194675

అప్పు కుప్పయింది.. ఊయల ఉరైంది

సచివాలయ ఉద్యోగి బలవన్మరణం

బి.సుబ్రహ్మణ్యం (పాత చిత్రం)

బి.కొత్తకోట, రామసముద్రం, న్యూస్‌టుడే: చేస్తున్నది ప్రభుత్వ ఉద్యోగమే.. అయినా జీతం సరిపోవడం లేదని ఆ కుమారుడు తల్లి వద్ద ఎన్నోసార్లు మొరపెట్టుకున్నాడు. అవసరానికి చేసిన అప్పులు కుప్పగా మారడంతో తీర్చలేక విలవిల్లాడాడు. ముందు రోజే కుమార్తె పుట్టిన రోజు చేసి నూరేళ్లు బతకాలని దీవించాడు. అలా ఇంటికి వచ్చి.. పిల్లలను నిద్ర పుచ్చేందుకు కట్టిన ఊయలనే ఉరిగా మార్చుకుని.. భార్య చీర మెడకు బిగించుకొని శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయాడో సచివాలయ ఉద్యోగి. ఈ హృదయ విదారక ఘటన బి.కొత్తకోట మండలంలో సోమవారం చోటుచేసుకుంది. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి.

● రామసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయ కాలనీకి చెందిన నీలమ్మ కుమారుడు సుబ్రహ్మణ్యం (36) బి.కొత్తకోట నగర పంచాయతీ సచివాలయం-1లో సంక్షేమ సహాయకుడిగా పనిచేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని నాగిరెడ్డి పల్లెకు చెందిన సౌమ్యతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఐశ్వర్య, హైందవి ఉన్నారు. పెళ్లి, తర్వాత అవసరాల నిమిత్తం పలువురి వద్ద అప్పులు చేశాడు. జీతం సరిపోక తీర్చలేకపోతున్నానని తల్లికి చెప్పడంతో రెండుసార్లు భూమి విక్రయించి అప్పు తీర్చినా ఇంకా మిగిలే ఉంది. గతేడాది బదిలీపై బి.కొత్తకోట వచ్చి కుటుంబంతో కలిసి బైపాస్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. ఆదివారం కుమార్తె పుట్టిన రోజు చేసేందుకు అత్తగారింటికి వెళ్లాడు. అక్కడ వేడుకల అనంతరం ఒంటరిగా ఇంటికి వచ్చి ఊయలకు ఉరేసుకొని ప్రాణం తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న బంధుమిత్రులు సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని చూసి రోదించారు. ఆయన తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై భాస్కర్ నాయక్ తెలిపారు. కమిషనరు రమాదేవి, తహసీల్దారు ఎ.బావాజాన్, ఆర్ఐ వీరాంజనేయులు సంతాపం తెలిపారు.

● సుబ్రహ్మణం కుటుంబాన్ని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పరామర్శించారు. ఆత్మహత్యకు కారణాలు తెలుసుకున్నారు. విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు. రామసముద్రం మండల తెదేపా అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. దిగుబడులు అధికం

రైతేరాజు

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం(ఏపీసీఎన్ఎఫ్) జిల్లాలో విస్తారంగా అమలు చేస్తున్నారు. రబీలో 180 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం అమలవుతోంది. ముఖ్యంగా మహిళా రైతులే ఇందులో భాగస్వాములై పంటల సాగులో రాణిస్తూ ఆర్థికంగా అడుగులు వేస్తున్నారు. నవధాన్యాల సాగు, ఏటీఎం, ఏ గ్రేడు, ఘనజీవామృతం, కషాయాల తయారీ వంటి వాటిల్లో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కువగా కూరగాయలు, ఏడు రకాల ఆకు కూరలు, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, అలసంద, అనప, బీర, కాకర, సొరతో పాటు సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జ సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా పంటలు ఉండేటట్లుగా రైతులు దృష్టి సారిస్తున్నారు. దీంతో ప్రతి నెలా సాగు చేసిన కుటుంబానికి రూ.10వేల వరకు ఆదాయం లభిస్తోంది. వీరికి ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ కుటుంబాలకు తమ వంతు సాయ పడుతున్నారు. పండించిన దిగుబడులను చిన్నమండెంలో సోమ, బుధ, గురు వారాల్లో పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజలకు అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. పశువుల ఆసుపత్రి ఎదురుగా ప్రతి రోజు కూరగాయలను, ఇతర ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రజలు వీటివైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ చిత్రంలో ముల్లంగి గడ్డలు చూపుతున్న మహిళా రైతు చిన్నమండెంకు చెందిన ఎం.వినీత. ఆమె ఏటీఎం పద్ధతిలో 20 సెంట్ల విస్తీర్ణంలో గడ్డజాతి, తీగజాతి, ఆకు కూరలతో పాటు కూరగాయలను పండిస్తున్నారు. 2025 నవంబరు రెండో వారంలో సాగు చేశారు. మొదట ఆకు కూరలు, తర్వాత కాయగూరలు, ముల్లంగి, క్యారెట్, బీర, కాకర, సొర తదితరాలన్నీ వరుసగా దిగుబడులు వస్తున్నాయి. సాగు ఖర్చు రూ.2500 రాగా ఇప్పటి వరకు ఇంటి అవసరాలు పోను విక్రయం ద్వారా రూ.15వేలు ఆదాయం లభించింది. ఇంకా దిగుబడులు వస్తున్నాయి. నెలకు రూ.10వేల ఆదాయం ఉంటుందని వినీత తెలిపారు.

క్యారెట్‌తో ఉన్న మహిళా రైతు దేవగుడిపల్లెకు చెందిన వసుంధర. మూడు నెలల కిందట 20 సెంట్లలో ఏటీఎం, ఎకరా విస్తీర్ణంలో ఏ గ్రేడు పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేసింది. రెండు పంటలకు రూ.ఐదు వేలు ఖర్చు అయినట్లు తెలిపింది. భర్త చలపతినాయుడు ప్రకృతి వ్యవసాయ శాఖలో పని చేస్తుండడంతో ఏడాది పొడవునా పంటల సాగు చేస్తున్నట్లు వివరించింది. ఎలాంటి రసాయనిక మందులు వాడకుండా కేవలం ప్రకృతి వ్యవసాయ పద్ధతులనే పాటిస్తున్నట్లు చెప్పారు. స్టాల్స్‌కు, హోటళ్లకు విక్రయిస్తున్నారు. రూ.50వేల వరకు ఆదాయం వచ్చిందని పెట్టుబడి పోను రూ.45వేలు మిగిలినట్లు తెలిపారు.

రీల్ చూసి వెళ్లాడు.. మృత్యువుకు ఎరయ్యాడు

క్వారీ గుంతలో పడి బాలుడి మృతి

మహమ్మద్ ఆనస్ (పాతచిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వీడియో చూసి ఆ ప్రాంతానికి వెళ్లిన బాలుడు గుంతలో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటన మదనపల్లె మండలంలో సోమవారం వెలుగు చూసింది. అప్పారావుతోటకు చెందిన మహమ్మద్ ఆనస్ (14) 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో సాయంత్రం స్నేహితులతో కలిసి జినినికొండ పంచాయతీలోని ఓ క్వారీకి వెళ్లాడు. క్వారీ గుంతలో ఉన్న నీటిలో దిగి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు రాత్రి వరకు గాలించినా ఆచూకీ లభించలేదు. సోమవారం సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారి శివప్ప, సిబ్బంది చేరుకుని గాలించారు. 50 అడుగుల లోతున్న గుంత మధ్య ఇరుక్కుపోయిన మృతదేహాన్ని బయటకు తీశారు. ఆడుతూ పాడుతూ ఉండే తమ కుమారుడు అకారణంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు భోరున విలపించారు. మూడు రోజుల క్రితం ఓ వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో ఈ ప్రాంతం గురించి వీడియో పెట్టారని, దాన్ని చూసేందుకు వెళ్లినట్లు స్నేహితులు తెలిపారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

కుక్క కాటు.. అలక్ష్యం వద్దు

పుంగనూరు, న్యూస్‌టుడే: పిచ్చి కుక్క కాటుతో పాడి ఆవులు, జీవాల్లో వచ్చే రేబిస్ వ్యాధిపై పశుపోషకులు అలక్ష్యం చేయరాదని పుంగనూరు పశువైద్య సహాయ సంచాలకులు మనోహర్ తెలిపారు. కుక్క కాటుకు గురైన పశువు గాయాలను సబ్బుతో పది సార్లు శుభ్రంగా కడిగి కుక్కకాటుకు గురైన పశువుకు ప్రథమ చికిత్స అందించాలన్నారు. వెంటనే సమీపంలోని పశు వైద్యునికి చూపించి టీకాలు వేయించాలని సూచించారు.

రేబిస్ లక్షణాలు.. కుక్కకాటుకు గురైన పశువు లేదా జీవాల్లో తీవ్ర జ్వరం ఉంటుంది. నోటి నుంచి అధిక చొంగ కారుతుంది. ఆహారం తీసుకోక పోవడం, నీటిని చూసి భయ పడుతుంటాయి. శరీరం అదరడం, కన్నులు పెద్దవి చేసి చూడటం, పశువు కొరకడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. యజమానిని గుర్తించకపోవడం, రాత్రింబవళ్లు అరవడం, పక్షవాతం వచ్చి పశువు చనిపోయే ప్రమాదమున్నది.

చికిత్స ఇలా.. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యం అందించాలి. మొదటి రోజుతో పాటు 3, 7, 14, 28, 90 రోజుల్లో వరుసగా టీకాలు వేయించాలి. గాయమైన చోట కట్టు వేయకుండా చికిత్స అందించాలి. చిన్న దూడలు పెట్ల అప్రమత్తత అవసరం. వీధికుక్కల వరకు పెంపుడు కుక్కలు పశువులతో ఉండ కుండా చూడాలి. ఏటా జులై 6వ తేదీ ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి. పశువైద్యశాలల్లో రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. దీనిపై అవగాహన కల్పిస్తున్నామని పశువైద్యశాఖ ఏడీ తెలిపారు.

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే

ప్రశ్న: నేను వరి పంట సాగు చేస్తున్నాను. పంట కోతకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చా? - **ధరణి జయ, రైతు, గాజులమండ్యం**

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏపీఎఫ్ఎంఐఎస్ 2.0 యాప్‌ని రూపొందించింది. ఇందులో స్వయంగా రైతు తనకు నచ్చిన హార్వెస్టర్‌ను ఎంచుకుని పంట కోత సమయాన్ని నమోదు చేసి ఫోన్ నంబర్‌తో సంప్రదించి ధరను తెలుసుకుని బుక్ చేసుకోవచ్చు. ఈ విధంగా రైతే తన పంట కోత కోసుకునే యంత్రాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కలుగచేసింది. **- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట**

మామిడిపూత దశలో సస్యరక్షణ

పుత్తూరు: మామిడి పూత దశల్లో రైతులు తగిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పుత్తూరు ఉద్యానశాఖాధికారి వెంకటసౌజన్య సూచించారు. పూత వచ్చిన అనంతరం ప్రతి 10-15 రోజుల కొకసారి భూమిలో తేమను బట్టి క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి. చలి వాతావరణం ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి పది గ్రాముల మల్టి-కె పొటాషియం నైట్రేట్(13-0-45) కలిపి కొమ్మలు బాగా తడిసేటట్లు పిచికారీ చేయాలి. పూత బాగా రావడానికి, అధికంగా పిందె కట్టడానికి, కాయలు మంచి పరిమాణంలో నాణ్యంగా ఎదగడానికి ఇది దోహదం చేస్తుంది. పూత దశలో తెగులు కనిపిస్తే హెక్సాకొనజోల్ 2మి.లీ. లేదా ప్రొపికొనజోల్ ఒక మి.లీ లేదా డిఫెనోకొనజోల్ ట్రైమాల్స్ ఒక మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొగమంచు అధికంగా ఉన్నప్పుడు ఆకులపై, పూత మాడు, నల్లమచ్చ తెగుళ్లు ఆశిస్తే ఆకుల మీద గోధుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేపీ పెరిగి ఆకులు, పూగుత్తులు, పూలు మాడిపోయి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక శాతం బోర్డో మిశ్రమం కలిపి పిచికారీ చేయాలి. పిచ్చిపూత లేదా ఒక గ్రాము కార్బెండజిమ్, ఒక గ్రాము థయోపినేట్ మిథైల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పిందె దశలో లీటరు నీటికి 2.5గ్రాముల మండోజెల్ లేదా రెండు గ్రాముల ఆంట్రాకాల్ కలిపి పిచికారీ చేయాలి.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు తేదీ.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన కమీషనర్ తేదీ.07/02/2026 న M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సాలరాజు) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. ప్రజలు ఈ ఆస్తిలోకి అనధికారంగా ప్రవేశించవద్దని లేదా పైన పేర్కొన్న వేర్‌హౌస్ విషయంలో జోక్యం చేసుకోకూడదని దీని ద్వారా హెచ్చరించడమైనది, అలా చేస్తే అది నేరపూరిత చర్య అవుతుంది.

రైతులకు మరియు స్టాక్ యజమానులకు సూచన

భౌతికంగా స్వాధీనం చేసుకుంటున్నప్పుడు, వేర్‌హౌస్‌లో బస్తాల స్టాక్ ఉన్నట్లు కనుగొనబడింది. పైన పేర్కొన్న వేర్‌హౌస్‌లో తమ సరుకు నిల్వ చేసిన రైతులు లేదా ఇతర వ్యక్తులు ఈ క్రింది విధంగా చేయాలి:

వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.

సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).

కావలసిన డాక్యుమెంట్: మీ క్లెయిమ్‌ను నిరూపించడానికి ఒరిజినల్ వేర్‌హౌస్ రశీదును సమర్పించండి.

చివరి తేదీ: ఈ రోజు నుండి 3 రోజులలోపుగా తెలియజేయవలెను.

వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, కోటపాడు గ్రామం, శిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా.

క్లెయిమ్ ప్రక్రియ మరియు వేలం నోటీసు

ఇలాంటి క్లెయిమ్‌లు అందిన తర్వాత, సంతృప్తికరమైన ఆధారాల ఆధారంగా అవి సరైనవని తేలితే, ఆ వ్యక్తులు తమ సరుకును ఖాళీ చేయడానికి ఒక తేదీ నిర్ణయించబడుతుంది. పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే, బ్యాంక్ ఆ సరుకును బహిరంగ వేలం వేయడానికి స్వేచ్ఛ కలిగి ఉంటుంది మరియు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంక్ వద్ద ఉంచుతుంది. తమ సరుకును నిల్వ చేసి, 3 రోజులలోపు క్లెయిమ్ చేయని అనర్హులైన వ్యక్తులు, తాము నిల్వ చేసిన వస్తువులకు అనులోమానుపాతంలో ఉన్న మొత్తాన్ని తర్వాత పొందగలరు.

తేది : 09.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

'నా తమ్ముడిని.. డంబెల్‌తో కొట్టి చంపేశారు'

యువకుడి మృతిపై అక్క ఆందోళన

విలపిస్తున్న కిరణ్‌కుమార్ సోదరీమణులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: తన సోదరుడు కిరణ్‌కుమార్‌ను సురేష్, కుటుంబ సభ్యులు డంబెల్‌తో కొట్టి చంపేశారని గంగాపురానికి చెందిన గంగాదేవి విలపించారు. గొంతుకు ఉరితాడు బిగించి చంపేందుకు యత్నించారని తీవ్రగాయాలతో ఇంటికి వచ్చి చెప్పాడని ఆమె బోరుమన్నారు. ఆసుపత్రికి వెళ్లాలని కోరినా నిరాకరించడంతో ప్రాణాలు కోల్పోయాడన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల వివరాల మేరకు.. మదనపల్లె మండలంలోని సీటీఎం పంచాయతీ గంగాపురానికి చెందిన కిరణ్‌కుమార్ (26) ట్రాక్టర్ చోదకుడు. ఆయనకు అక్క గంగాదేవి, చెల్లి రజిత ఉన్నారు. కిరణ్‌కుమార్ అదే గ్రామానికి చెందిన ఓ యువతి వెంట పడుతున్నారని ఈనెల 7న రాత్రి సురేష్, ఆయన కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టారు. ఆయన చికిత్స చేసుకోకుండా ఇంటికి వెళ్లిపోయాడు. దీంతో సోమవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. విషయం గోప్యంగా ఉంచేందుకు, మృతదేహానికి వేగంగా అంత్యక్రియలు చేసేందుకు సురేష్ కుటుంబం, కొందరు గ్రామస్థులు లాలూచీ పడ్డారు. మృతుడి అక్క, చెల్లిని ఒప్పించేందుకు యత్నించారు. వారు అంగీకరించకపోవడంతో విషయం వెలుగు చూసింది. గ్రామీణ ఎస్సై చంద్రమోహన్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఉమ్మడి కడపలో సీఐల బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారందరూ కేటాయించిన ఠాణాల్లో వెంటనే రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు.

❖ అన్నమయ్య వీఆర్‌లో ఉన్న వి.ప్రభాకర్‌రెడ్డిని నంద్యాల సైబర్ ఠాణాకు పంపించారు. కడప వీఆర్‌లోని కె.దస్తగిరిని అన్నమయ్య ఎస్సీ, ఎస్టీ సెల్, మన్నూరు సీఐ జె.ప్రసాద్‌బాబును అన్నమయ్య ఎర్రచందనం, మదనపల్లె ఒకటి, రెండో పట్టణ సీఐలు పి.మహమ్మద్‌రఫీ, కె.రాజారెడ్డి ఠాణాలు మార్చారు.

ఆర్.ఓ.సి.నెం.1394/MGF/E1/2025 తేది: 09.02.2026

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	కాల్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Esst. మొత్తము
1	1st Call	15th FCG (పనులు)	897105,897106,897107, 897108,896981,896995, 897004,897013,897015, 897016,897020,897023, 897103,896895,896897, 896954,896959,896967, 896975,896892,896885, 896830,896837,896822, 896785,896784,896781, 896777,896772,896769, 896766,895765,895747, 895720,895753	రూ. 286.23 లక్షలు
02	1st Call	సాధారణ నిధులు (పనులు)	897109,897111,897113 897125,897126,8971727, 897128,897129,897130, 897131,897180	రూ. 119.19 లక్షలు
03	1st Call (Short tender)	15th FC & సాధారణ నిధులు (పనులు)	897133,897132	రూ. 26.90 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.1 to 2
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 09.02.2026 : 11:10 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివర తేది : 26.02.2026 : 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 26.02.2026 : 11:15 AM

వరుస నెం.3
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 09.02.2026 : 11:10 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివర తేది : 12.02.2026 : 11:00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 12.02.2026 : 11:15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనరు, మదనపల్లె పురపాలక సంఘము

భార్యను మోసగించిన కేసులో భర్తకు ఏడేళ్ల జైలు

వెంకటేశ్వర్లు

రాయచోటి, సంబేపల్లె, న్యూస్‌టుడే: భార్యను మోసం చేసి రెండో వివాహం చేసుకుని కులం పేరుతో వేధించిన కేసులో ఓ వ్యక్తికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.4 వేలు జరిమానా విధిస్తూ కడప నాలుగో అదనపు జిల్లా కోర్టు(స్పెషల్ ఎస్సీ, ఎస్టీ కోర్టు) న్యాయమూర్తి జి.దీనా బాబు తీర్పు చెప్పారు. సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామానికి చెందిన దేవరింటి రాధను వివాహం చేసుకున్న వెంకటేశ్వర్లు ఆమెకు తెలియకుండా రెండో వివాహం చేసుకున్నాడు. అదనపు కట్నం కోసం వేధిస్తూ కులం పేరుతో అసభ్యకరంగా దూషిస్తున్నాడని బాధితురాలు 2018 జనవరి 6న సంబేపల్లె పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాయచోటి డీఎస్పీ, దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో సోమవారం విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలతో నేరం రుజువు కావడంతో నిందితుడు వెంకటేష్‌కు ఏడేళ్ల జైలుశిక్ష, రూ.4 వేలు జరిమానా విధించారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీసు అధికారులను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అభినందించారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి..

రాయచోటి: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఆర్.ఇంద్రకు ఏడు రోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి వెంకటరమణమూర్తి తీర్పు ఇచ్చారు. పట్టణంలోని మంగళవీధిలో ఉంటున్న కర్ణాటక రాష్ట్రం చిక్‌బల్లాపూర్‌కు చెందిన ఇంద్ర ఈ నెల ఏడో తేదీ రాత్రి 9 గంటల సమయంలో మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని పోలీసులు తెలిపారు.

స్పెషల్ జేఎస్‌సీఎంగా వెంకటరమణమూర్తి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా చెరువు వెంకటరమణమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. రాయచోటిలో న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయన్ను స్పెషల్ జేఎస్‌సీఎంగా నియమిస్తూ ప్రభుత్వం నియమించింది.

13 నుంచి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న మనోజ్‌కుమార్, సభ్యులు, అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ తిరుమల మనోజ్‌కుమార్ కోరారు. ఈనెల 13 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడప్రతులను కమిటీ సభ్యులు, అధికారులతో ఆయన సోమవారం ఆవిష్కరించారు. 11 రోజుల పాటు జరగనున్న వేడుకలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారని ఆయన తెలిపారు. ఈవో వెంకటరమణారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సేవలపై కేంద్ర కమిటీ పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సోమవారం ముగ్గురు వైద్యుల కమిటీ విచ్చేసింది. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వైద్యులు షీజీ, పి.జె.కెతుల్ ప్రమోద్, శ్రీధర్ సుబ్రమణియన్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, ఓపీ, ఇన్‌పేషెంట్లు, సిబ్బంది, మందులు, రోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమగ్ర నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయనున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి ఆసుపత్రికి గ్రేడ్ నిర్ణయించి, నిధులు కేటాయించనున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సేవలను వివరించారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం : రాయచోటి

రాయచోటి ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ)లో రిజిష్టర్డు కాబడిన పత్రం నెం. 752/2024లోని శ్రీమతి పప్పిరెడ్డి నిషిత రెడ్డి గారికి చెందిన **స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 17.12.2025**న జారీ చేసిన **ఉద్దేశిత అమ్మకం ప్రకటన** జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము **తేది: 09.06.2025 నాటికి రూ.1,65,74,450/-** లను + **తేది:10.06.2025** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు **తేది 09.06.2025**న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను **"ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 27.03.2026 ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య** విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: *RAYCHTF2401220022:* రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా :-1) **పప్పిరెడ్డి నిషితారెడ్డి,** తండ్రి పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, డి.నెం.19/89, పప్పిరెడ్డిగారిపల్లి, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా 2) **పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి,** తండ్రి పప్పిరెడ్డి గంగిరెడ్డి డి.నెం.19/89, పప్పిరెడ్డిగారిపల్లి, రామాపురంమండలం, అన్నమయ్య జిల్లా 3) **బెల్లం చక్రపాణి రెడ్డి** తండ్రి బెల్లం రంగారెడ్డి, డి.నెం.1-79, కొత్తపల్లి మెయిన్ బజారు, చిన్నమండెం(మండలం), అన్నమయ్య జిల్లా

స్థిరాస్తుల యొక్క వివరణ: (రాయచోటి ఎస్.ఆర్.ఓ(ఆర్.ఓ) నందు పప్పిరెడ్డి నిషితరెడ్డి పేరున రిజిష్టరు కాబడిన పత్రంనెం.752/2024 ప్రకారం):-అన్నమయ్య జిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట డి.నెం.273/2 లో ఎ.8.65 సెంట్లు మరియు ఇందున ఖాళీ స్థలం విస్తీర్ణం 1777.77 చ.గ. లేదా 1486.216 చ.మీ. హద్దులు: తూర్పు: దాత పి.మహేశ్వరరెడ్డి వద్దనున్న స్థలం, పడమర: దాత పి.మహేశ్వరరెడ్డి వద్దనున్న స్థలం, ఉత్తరం: దాత పి.మహేశ్వరరెడ్డి వద్దనున్న స్థలం, దక్షిణం: రాయచోటి - మదనపల్లి రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర:160అ. లేదా 48.77 మీ. మరియు ఉత్తరం - దక్షిణం: 100అ. లేదా 80.48 మీ. వెరశి 1777.77చ.గ లేదా 1486.216చ.మీ.ల ఖాళీ స్థలం మాత్రమే. **తాకట్టు రుణభారాలు: లేవు.**

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
RAYCHTF 24012200022	రూ.88,00,000/- (ఎనభై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	రూ.8,80,000/- (ఎనిమిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000/-	27.03.2026	26.03.2026	25.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941,** ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.ఎం.గంగాధర, సెల్: +91 9959463246** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ మరియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు. **గమనిక:** ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము: కడప, తేది: 09.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
AP-39-WD-9883 MAKE: Leyland 3525, 12Tyre Tiper, Model-2025 Vehicle For Sale. Sundaram Finance LTD, TPT. ✆ 94409 09784, 94409 09785.

BUSINESS SERVICES
BUSINESS OFFER
శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ Opp: తుడా అప్రూవల్ లేఔట్‌లో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు. 1 sq.ft 1500 రూ. సంప్ర:99660 66111.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS
WANTED MALE Process Associates Qual: Degree/ Diploma with Typing Skills of 25 NWPM, Sal: 14K to 18K. Mob: 80967 30137.

Wanted B.Com/ M.Com/ MBA Finance to be work as Field Executive in Chittor/ Tirupati in a Reputed Audit Firm Interested persons (Male Only) Cont.70135 11502 or mail to: kowthahr@gmail.com

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 no. (టౌన్‌లో డెలివరీ చేయుటకు) Tally బిల్లింగ్ person-1no. సేల్స్ పర్సన్స్ -2 no's కావలెను. Cont: 97034 02722

MGB బజాజ్ టూవీలర్ షోరూమ్ కలికిరికి టెక్నీషియన్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పీలేరు& మదనపల్లె నుండి కూడా రాగలరు. ✆ 92467 77131.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీ 12-15వేలు, 8గం॥లు ✆ 9701437166.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE Ec WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

రాయచోటి
• రాయచోటి • పీలేరు

దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశ్వనాథ్

రామాపురం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా దేవాలయ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 30 మండలాల్లో 9,690 ఎకరాల భూములు ఉండగా.. అందులో 310 ఎకరాలు సక్రమంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మూడు వేల ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో గుర్తించామన్నారు. రెవెన్యూ సిబ్బంది ఆయా మండలాల్లో ఉన్న దేవాదాయశాఖ భూములను గుర్తించాలన్నారు. దేవుడి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో నూతన ఆలయాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ సమస్యలపై వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువు లోగా పరిష్కరించాలని తహసీల్దార్ శివకుమార్ ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

సమస్య: పట్టణంలోని నాలుగు కూళ్ల వీధిలో తాగునీటి పైపులైన్ వాల్వు రెండేళ్ల నుంచి లీకవుతోంది.
-రాజు, స్థానికుడు

సమాధానం: లీకును మరమ్మతులు చేయించి నీటి వృథా అరికడతాం. -విశ్వకీర్తి, ఏఈ, పురపాలక సంఘం

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

సమస్య: పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో మురుగుకాలువల్లేక మార్కెట్‌కు వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. -రఘు, వ్యాపారి

సమాధానం: మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి మురుగు దొడ్డ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.
-రవి, పురపాలక కమిషనర్

న్యూస్‌టుడే, గుర్రంకొండ

సమస్య: స్థానిక తాళింవీధిలోని కాల్వల్లో చెత్తాచెదారం నిండి మురుగు ప్రవహించడానికి ఇబ్బందిగా ఉంది.
-రహీంబాషా, తాళింవీధి

సమాధానం: కాల్వల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. మురుగునీరు ప్రవహించడానికి చర్యలు తీసుకుంటాం.
-శ్రీహరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, గుర్రంకొండ

వినతులు సకాలంలో పరిష్కరించాలి: ఆర్డీవో

అర్జీ పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. పాత కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీదారులు విచ్చేసి ఆయనకు వినతులు అందజేశారు. ఆర్డీవో.. అర్జీదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏవో తులశమ్మ, డీటీలు పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక

ప్రసాద్ యాదవ్‌ను సత్కరిస్తున్న కార్యవర్గ సభ్యులు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లెకు చెందిన ప్రసాద్‌యాదవ్ ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన ఎన్నిక అనంతరం ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల బకాయిల కోసం పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గంలో నాలుగోసారి కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించినందుకు నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గోడప్రతుల ఆవిష్కరణ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వగళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బడి మనదే-బాధ్యత మనదే గోడప్రతులను ఎంఈవో రెడ్డిబాషా సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రుల వద్దకు తీసుకుపోవాలన్నారు. బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంఈవో-2 సుబ్రహ్మణ్యంరెడ్డి, యూటీఎఫ్ నాయకులు రమణారెడ్డి, వెంకట్రమణారెడ్డి, ఉదయ్ కిరణ్, చంద్రయ్య, ప్రభాకర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లుగా తిరుగుతున్నాం..

❖ మండలాల్లో ఆలకించట్లేదు
❖ వ్యయప్రయాసలకోర్చి వచ్చాం ❖ బాధితుల కన్నీటి వేదన

న్యూస్‌టుడే, రాయచోటి

చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ఏళ్లు పడుతోంది.. మండల కార్యాలయాలకు వెళ్తే కనీసం తమ గోడు ఆలకించే నాథుడే కరవయ్యాడు.. అందుకే తమ బాధ చెప్పుకొనేందుకు వ్యయప్రయాసలకోర్చి ఆర్డీవో కార్యాలయానికి వచ్చామని పలువురు అర్జీదారులు కన్నీటిపర్యంతమయ్యారు.. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అవస్థలు పడుతున్నామని, తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు.

పరిహారం అందించరూ..

తమకున్న 1.09 ఎకరాల భూమిని తొమ్మిదేళ్ల కిందట సోలార్ ప్రాజెక్టు కోసం తీసుకున్నారు. రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్తే భూమి వివరాలు కావాలన్నారు. అప్పట్లో ఇల్లు కాలిపోవడంతో పత్రాలు సైతం దగ్ధమయ్యాయి. ఆయా' పత్రాలు తీసుకునేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ రెండేళ్ల పాటు తిరిగి నకళ్లు తెచ్చుకున్నా. పరిహారం ఇప్పించాలని వీఆర్వోలను కోరినా పట్టించుకోలేదు. సాగు భూమిని సోలార్ ప్రాజెక్టుకు తీసుకోవడంతో జీవనాధారం కష్టమైంది. ఇప్పుడైనా పరిహారం ఇప్పించాలని విన్నవించా.
-వెంకటేష్, తూముకుంట, గాలివీడు మండలం

పదేళ్లుగా ఎదురుచూపులు..

మాది చిన్నమండెం మండలం కేశాపురం. నా పొలానికి వెళ్లే రస్తాను కొందరు ఆక్రమించి దారి లేకుండా చేశారు. కాలువ పోరంబోకు(డీకేటీ) భూమిలో వెళ్లాలన్నా అడ్డుకుంటున్నారు. రస్తా ఇప్పించాలని 2015 నుంచి అధికారులను వేడుకుంటున్నా. వీఆర్వో, తహసీల్దార్లకు ఎన్నిసార్లు అర్జీలు సమర్పించినా కనీసం పట్టించుకోలేదు. ఆర్డీవో అయినా పరిష్కారం చూపుతారని ఆశించి అర్జీ అందజేశా. **-పెద్దరాజన్న, రైతు, కేశాపురం, చిన్నమండెం మండలం**

వయస్సు పైబడింది.. ఓపిక లేకుంది..

1960 నుంచి సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి ఆరో విడత భూ పంపిణీలో డి. పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నా. అసైన్‌మెంట్ కమిటీలో సిఫార్సు చేసినా నేటికి సదరు భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలని 2011 నుంచి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. ఇప్పుడు నా వయస్సు 65 ఏళ్లు. తిరిగేందుకు ఆరోగ్యం సహకరించడం లేదు. అధికారులు దయ చూసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి. **-మోపూరి నారాయణమ్మ, రైతు, దేవపట్ల, సంబేపల్లె మండలం**

అనారోగ్యమని చెప్పినా కనికరించడం లేదు..

మాది గాలివీడు మండలం మర్రికుంట పల్లి. 2016లో మా గ్రామంలోని భూములను ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు తీసుకుంది. మేం సాగు చేసుకుంటున్న మూడెకరాల భూమిని ప్రాజెక్టుకు తీసుకున్నారు. పరిహారం చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ భారమైంది. ఇటీవల తనకు అనారోగ్యంతో పెద్ద శస్త్రచికిత్స జరిగింది. స్థానిక రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం ఇప్పించాలని కోరినా పట్టించుకోలేదు. చేసేదేమీలేక ట్రైసైకిల్‌లో ఆర్డీవో కార్యాలయానికి వచ్చి అర్జీ అందజేశా. ఇకనైనా పరిహారం అందించాలి. **-బయారెడ్డి, మర్రికుంటపల్లి, గాలివీడు మండలం**

ప్రసాద్‌బాబును సత్కరిస్తున్న నాయకులు

చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

రాయచోటి, న్యూస్‌టుడే: చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన్ను.. పార్టీ మదనపల్లె చేనేత కార్మిక విభాగ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఏప్రిల్ నుంచి చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజ, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, రాజా, స్వామి, గంగిరెడ్డి, చంద్రశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్‌కు స్థలం చూపండి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: అంబేడ్కర్ భవన్‌కు స్థలం చూపాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధరణీకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో గూడరేవుపల్లె పంచాయతీ సర్వే నంబరు 198లో స్థలం కేటాయించారని, అక్కడ అనువుగా లేకపోవడంతో దొడ్డిపల్లె పంచాయతీ సర్వే నంబరు 1414లోని ప్రభుత్వ భూమిలో స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదే విషయాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్‌రెడ్డికి విన్నవించగా ఆయన ఇదే స్థలాన్ని అంబేడ్కర్ భవన్‌కు కేటాయించాలని రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ చేశారని గుర్తుచేశారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సీఆర్‌డీఎస్ అధ్యక్షురాలు రాజమ్మ, ప్రధాన కార్యదర్శి గట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఆడబిడ్డను రక్షించుకుందాం

చింతపర్తి(వాల్మీకిపురం),న్యూస్‌టుడే: 'ఆడశిశువును కాపాడుదాం-సృష్టిని రక్షిద్దామని' మండల వైద్యాధికారి జులేఖబేగం అన్నారు. చింతపర్తి పీహెచ్‌సీ ఆసుపత్రి ఆవరణలో.. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణులకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై.. ఆమె అవగాహన కల్పించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం 0-6 లింగ నిష్పత్తి మన జిల్లాలో 916 ఉందని.. వెయ్యి మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారన్నారు. అంతకు ముందు ఆడశిశువును కాపాడుదాం, సృష్టిని రక్షిద్దాం అంటూ పుర వీధుల్లో వైద్యసిబ్బంది ప్లకార్డులు చేబూని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అరుణ, భానుబి, బహుద్దీన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

హైవేకు మరమ్మతులు మొదలు

గుంతల్లో తారు వేస్తున్న హైవే సిబ్బంది

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై రెండ్రోజులుగా గుంతలను తారుతో పూడుస్తూ మరమ్మతులు చేస్తున్నారు. 2017లో రాయచోటి నుంచి పీలేరు వరకు రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేశారు. ఈ జాతీయ రహదారి కర్నూలు నుంచి తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట వరకు ఉంది. మండలంలో 23 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దీంతో రహదారిపై గుంతలు పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల రోడ్డు కుంగి తరచూ వాహనాలు మరమ్మతుకు గురవుతున్నాయి. స్పందించిన జాతీయ రహదారుల సంస్థ.. ఈ రహదారిపై మరమ్మతులకు శ్రీకారం చుట్టింది.

ఎట్టకేలకు సిగ్నళ్లు

దినదినాభివృద్ధి చెందుతున్న పీలేరు పట్టణం నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల రద్దీ నియంత్రించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ఏర్పాటుకు కూడలిలో సోమవారం సిమెంటు దిమ్మె నిర్మాణ పనులు ప్రారంభించారు. నాలుగు రోడ్ల కూడలి.. నిత్యం మదనపల్లె, తిరుపతి, చిత్తూరు, రాయచోటి పట్టణాలకు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇప్పటివరకు పోలీసులు కూడలిలో ఉండి ట్రాఫిక్ నియంత్రిస్తున్నారు. ఒక్కోసారి వివాహాల సీజన్‌లో నాలుగు మార్గాల్లో కల్యాణ మండపాలు ఉన్నందున వాహనాల రద్దీతో పాటు, ద్విచక్ర వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయి. దీంతో పోలీసుశాఖ సిగ్నళ్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. **-న్యూస్‌టుడే, పీలేరు**

ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా వెంకటేశ్వర్లు

కంభంవారిపల్లి(న్యూస్‌టుడే): గంగమ్మ జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా వెంకటేశ్వర్లును నియమిస్తూ దేవాదాయశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా జాతర ప్రశాంతంగా నిర్వహిస్తామని చెప్పారు.

ముక్కంటికి మాఘమాస పూజలు

అలంకారంలో లింగరూప పశుపతి నాథుడు

సంబేపల్లె, న్యూస్‌టుడే: మాఘ మాస సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ గుహేశ్వరి పశుపతినాథ ఆలయంలో లింగ రూప పశుపతి నాథుడికి సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశుపతి నాథుడికి అర్చకులు అభిషేకం, అర్చన, బిళ్వార్చన, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయంలోని పార్వతీదేవి, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, నందీశ్వరుడికి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గానం చేసిన హరికథ, అన్నమాచార్య సంకీర్తనలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

రోడ్డుపైనే మురుగు- ఇబ్బందుల్లో ప్రజలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకిపురంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. కొత్త ఇందిరమ్మ కాలనీ పేరిట దాదాపు 1,500 ఇళ్లు నిర్మించింది. ఈ కాలనీలో సీసీరోడ్లు వేసి కాలువల నిర్మాణం మరిచారు. అప్పటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న పరిస్థితి చక్కదిద్దలేదని స్థానికులు వాపోతున్నారు. కాలువలు లేక మురుగు నివాసాల ఎదుటే ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ ఈవో రవీంద్రనాథ్‌ను వివరణ కోరగా.. ఇక్కడ వసతుల కల్పనకు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి రూ. 30 లక్షలు మంజూరు చేయించారని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. **-న్యూస్‌టుడే, వాల్మీకిపురం**

పెద్దూరు దారి.. అడుసు తొక్కాలి

గాలివీడు ప్రధాన రోడ్డు కాలువ బస్టాండు సమీపంలో పొంగి మురుగునీరు దారిలో ప్రవహిస్తోంది. కాలువ దిగువన పెద్దూరు దారి ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. వాణిజ్య సముదాయాలు, నివాసాలు అధికంగా ఉన్నాయి. అడుసు తొక్కుకుంటూ వెళ్లాల్సి వస్తుందని పాదచారులు వాపోతున్నారు. ఈ రహదారిలోనే దానంరెడ్డిగారిపల్లి, బండ్రేవు, తంబళ్లపల్లికి రాకపోకలు సాగిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది కాలువలో పూడికతీత పనులు చేసినప్పటికీ అరికట్టలేకున్నారు. ఉన్నతాధికారులు దృష్టిపెట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, గాలివీడు

ఈ అడ్డంకులు తొలగేదెన్నడో..?

పట్టణంలోని రహదారులపై ఆవులు, ఎద్దులు వాటి పిల్లలు గుంపులుగుంపులుగా ఎర్పడి రాత్రివేళ రహదారిపై వెళ్లే వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గతంలో మాసపేట ప్రధాన రహదారి దగ్గర సమూహంగా ఉన్న దూడలు చీకటి వల్ల గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందాయి. మూగజీవుల యజమానులకు ఈ విషయమై కఠిన ఆదేశాలిస్తేనే పరిస్థితి మారుతుందని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, రాయచోటి

అగ్నిమాపక కేంద్రంలో ఆక్రమణల తొలగింపు

రాయచోటి, న్యూస్‌టుడే: స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయాన్ని సోమవారం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆదినారాయణరెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయ ప్రాంగణంలోకి చొచ్చుకొచ్చిన ఆక్రమణలను తొలగింపజేశారు. కేంద్రానికి సంబంధించిన 79 సెంట్ల స్థలాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. హద్దులు గుర్తించి ఆక్రమణలు తొలగించాలన్నారు. అగ్నిమాపక కేంద్ర స్థలంలో ఉన్న ప్రైవేట్ నీటి ట్యాంకుకు రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్ జారీచేయగా, విద్యుత్తు మీటర్లు ఇతర అనుమతులు ఎలా ఇచ్చారని ఆరా తీశారు. ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకట్రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు పటిష్ఠ బందోబస్తు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 18, 19 తేదీలలో అనంతపురంలో జరగనున్న గంగమ్మ జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ కృష్ణంరాజునాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాందినీబండ్లు కట్టే వారు ముందుగానే తమ అనుమతి తీసుకోవాలన్నారు. చిరు వ్యాపారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, ఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి.. మహిళలకు పెన్నిధి

❖ రుణాలతో యూనిట్ల స్థాపన ❖ కుటుంబాలకు ఆదరువు ❖ రాణిస్తున్న అతివలు

న్యూస్‌టుడే, చిన్నమండెం

నేటి సమాజంలో భార్యాభర్తలిద్దరూ కష్టపడితేనే జీవనం సాఫీగా సాగుతుంది. ఒక్కరి ఆదాయంతో కుటుంబాన్ని పోషించడం కష్టమే.. ఈ తరుణంలో మహిళలు సంఘాల్లో చేరి ప్రభుత్వం ఇస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా భర్తకు అండగా నిలిచి కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసుకుని నెలవారీ కంతులు చెల్లిస్తూ, నెలకు రూ.10 వేలకు తగ్గకుండా సంపాదిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. తమ పిల్లల్ని చక్కగా చదివించి పదుగురికి ఆదర్శంగా నిలిచారు.

పిల్లల్ని చదివిస్తున్నా..

మందుల దుకాణం నిర్వహిస్తూ చాకిబండ గ్రామంలో మందుల దుకాణం నిర్వహిస్తున్నా. ఇందుకు స్త్రీనిధి కింద రూ.లక్ష రుణం తీసుకున్నా. రోజు వారీగా రూ.1,500 వరకు మందులు విక్రయిస్తున్నా. పెట్టుబడి పోను నెలకు రూ.25 వేలు ఆదాయం వస్తోంది. తన భర్త సంపాదనకు తోడు తన ఆదాయంతో ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటున్నాం.
-ఎం.వరలక్ష్మి, చాకిబండ

ఎలక్ట్రికల్ దుకాణంతో ఉపాధి..

తన భర్తకు ఎలక్ట్రికల్ సామగ్రి దుకాణం ఉంది. దీని విస్తరణకు స్త్రీనిధి కింద రూ. 75 వేలు రుణం తీసుకుని మరింత సామగ్రి పెంచాం. రైతులకు సంబంధించిన అన్ని పరికరాలతో పాటు కరెంటు పరికరాలు విక్రయించడంతో నెలకు రూ.30 వేలు ఆదాయం గడిస్తున్నాం. తమ ఇద్దరు పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తున్నాం. నెలవారీ కంతులు సరిగా చెల్లిస్తున్నాం. **-అనిత, చిన్నమండెం**

నర్సరీ నిర్వహణతో పోషణ..

కేశాపురంలో కూరగాయల నారు నర్సరీ నిర్వహిస్తున్నా. ఇందుకు రూ.75 వేలు రుణం తీసుకున్నా. సీజను వారీగా నారుకు మంచి గిరాకీ ఉంటుంది. మేమే నారు పోసి విక్రయించడంతో పాటు రైతు తెచ్చుకున్న విత్తనాలు పెంచి బాడుగ తీసుకుంటాం. ప్రతి నెలా రూ.15 వేలకు తగ్గకుండా ఆదాయం వస్తోంది. భర్తతో కలిసే నర్సరీ నిర్వహిస్తున్నా. **-ప్రమీల, కేశాపురం**

అందివచ్చిన అవకాశం..

తమ గ్రామంలో టైలరింగ్ చేస్తూ భర్తకు చేదోడుగా ఉన్నా. స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని బొటిక్ నడుపుతున్నా. రోజుకు రూ.500 నుంచి రూ. వెయ్యి వరకు టైలరింగ్ ద్వారా ఆదాయం పొందుతున్నా. బొటిక్‌ను మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. తన భర్త షామియానాలు అద్దెకిచ్చే వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఇద్దరం కష్టపడి వచ్చిన ఆదాయంతో పిల్లల్ని చదివిస్తున్నాం.
-టి.రాజేశ్వరి, పడమటికోన

ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తూ..

చిన్నమండెంలో సొంత ఇంట్లోనే ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తున్నా. స్త్రీనిధి ద్వారా రూ. లక్ష రుణం తీసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నా. రోజువారీ విక్రయాలతో నెలకు రూ.20 వేలు ఆదాయం పొందుతున్నాం. ఇంట్లోనే ఉంటూ వ్యాపారం చూసుకుంటున్నా. భర్త సహకారంతో ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటూ సంతోషంగా ఉన్నాం. **-ఎం.భాగ్యలక్ష్మి, చిన్నమండెం**

బాధితురాలికి బంగారు ఆభరణం అప్పగింత

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరులో జరిగిన ఓ చోరీ కేసులో బంగారు ఆభరణం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ లోకేశ్ సోమవారం తెలిపారు. కంభంవారిపల్లె మండలం చింతమాకులపల్లెకు చెందిన అపర్ణ జాకెట్లు కుట్టించుకోవడానికి శనివారం రాత్రి పీలేరు పట్టణం సాయిరాం వీధిలో టైలరింగ్ నిర్వహిస్తున్న లక్ష్మీదేవి వద్దకు వచ్చింది. తన చేతి సంచిలో బంగారు ఆభరణం పెట్టి జాకెట్‌కు అవసరమైన వస్త్రం తేవడానికి వెళ్లింది. ఇదే సమయంలో ఈ సంచిలో ఉన్న బంగారు ఆభరణాన్ని టైలర్ లక్ష్మీదేవి కాజేసింది. అపర్ణ తిరిగి వచ్చి అక్కడి నుంచి ఇంటికెళ్లే సమయంలో తన సంచిలో చూడగా 41 గ్రాముల బంగారు నగ లేకపోవడంతో వెనక్కివచ్చి టైలర్‌ను ప్రశ్నించగా తనకేమీ తెలియదని బుకాయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని, సదరు నగ టైలర్ లక్ష్మీదేవి వద్ద దొరికిందని, దాన్ని బాధితురాలికి అందజేశామని ఎస్సై పేర్కొన్నారు.

క్రైం కార్నర్

వాహనంలో బ్యాటరీ చోరీ

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో మలమూత్రాదులు సేకరించే వాహనంలో బ్యాటరీ చోరీకి గురైంది. రెండేళ్ల క్రితం నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ రూ.10 లక్షల విలువజేసే యంత్రాన్ని పురపాలికకు అందజేసింది. డంపింగ్‌యార్డులో బురద శుద్ధి కర్మాగారం పనులు చేపట్టి ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాలేదు. దీంతో వాహనాన్ని పురపాలక కార్యాలయ ఆవరణలోనే ఉంచారు. ఇంత జరిగినా అధికారులు పట్టించుకోక పోవడంతో వాహనంలోని విలువైన బ్యాటరీని కొందరు దొంగిలించారు

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములకు గాయాలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: చిన్నమండెం మండలం దిగువ గొట్టివీడు గ్రామం ముండ్లావారిపల్లెకు చెందిన అన్నదమ్ములు జయపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి.. బోరు మెకానిక్‌లు. వీరు దేవపట్లలో బోరు రిపేరు చేసి తమ ద్విచక్ర వాహనంపై రాయచోటికి వెళ్తుండగా నారాయణరెడ్డిపల్లె గ్రామం జగన్నన కాలనీ క్రాస్ వద్ద యర్రగుంట్లకు చెందిన సయ్యద్ సాబ్ ఆటో వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. జయపాల్‌రెడ్డికి కంటికి గాయాలయ్యాయి. ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్‌సాబ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నినదిస్తూ స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో సోమవారం కార్మిక సంఘాలు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ ఈ నెల 12న సార్వత్రిక సమ్మె చేపట్టనున్నామన్నారు. దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

లక్కిరెడ్డిపల్లె: సైబరు నేరాలపై అవగాహన పెంచుకోవాలని దిశా టీం లీడర్ విద్యా సాగర్‌రెడ్డి అన్నారు. సోమవారం అనంతపురం దిశా టీం ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లెలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆడ పిల్లల రక్షణ కోసం దిశ చట్టం ఉందని, దిశా యాప్ నుంచి పోలీసులకు ఫోన్ చేస్తే వెంటనే మీ ముందుంటామని చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గండిమడుగు క్షేత్రాన్ని పట్టించుకోరా..?

గాలివీడు సమీప గండిమడుగు క్షేత్రంలోని పాలేటి గంగమ్మ గుడిని 2022లో వెలిగల్లు జలాశయం గేట్లు ఎత్తినప్పుడు నీటి పరవళ్లు తాకాయి. నది ఉద్ధృతంగా ప్రవహించడంతో దిగువన ఉన్న గుడి, ఆవరణ ధ్వంసమైంది. దీంతో నెల రోజులు పూజలు నిలిపివేశారు. అనంతరం దాతల సహకారంతో ఆధునికీకరణ చేశారు. ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రహరీ, విరిగిపడిన ఆవరణ మరమ్మతులు మాత్రం నేటికీ చేపట్టలేదు. ఆలయం వద్ద శివరాత్రి ఉత్సవాల నిమిత్తం తాజాగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గాలివీడు**

రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి, లక్కిరెడ్డిపల్లి కోర్టులో
O.S.No.88/2024

Between:
షేక్ ఇర్ఫాన్ ... వాది
మరియు
షేక్ గంధోడి మహబూబ్ బాష మరియు ఇతరులు ప్రతివాదులు

2, 3వ ప్రతివాదులకు సమను

D-2) షేక్ గంధోడి అక్రమ్ బాషా. S/o గంధోడి మహబూబ్ బాష, వయస్సు 36 సం॥లు,
D-3) షేక్ గంధోడి ఇక్రమ్ బాషా. S/o గంధోడి మహబూబ్ బాష, వయస్సు 29 సం॥లు, ఇరువురు నివాసము 3-38, వెలిగల్లు, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.

అయిన మీకు తెలియజేయడమేమనగా పై కేసు మీ హాజరు నిమిత్తము 02-03-2026వ తేదిన కలదు. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు పై కోర్టువారు ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల తెలుపుకొనవచ్చును అట్లు హాజరు కానీ యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియబరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
స్థలము: లక్కిరెడ్డిపల్లి, వాయిదా: 02-03-2026

పఠాన్ జాఫర్‌ఖాన్, వాదిపరము వకీలు,
కదిరి, శ్రీసత్యసాయి జిల్లా, సెల్: 9440988774

మహారాజ రాజశ్రీ రాయచోటి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 113/2024

The State Bank of India, Chinnamandem Branch by its branch Manager A.Anji Reddy, S/o Hanuma Reddy, age 40 years, Hindu and Successor in Office.
..Plaintiff

Vs

Yangathoti Geetha, W/o Kannemadugu Sreenivasulu, aged about 36 years, Hindu, Branch Post Master, Pandollapalli, R/o D.No. 05/102, Devarapalli, H/o Pandikunta (Vi & Po), Galiveedu Mandal, Annamaiah Dt.,
....Defendant

దావా సమను

పై నెంబరు యొక్క దావాలోని వాది అయిన SBI చిన్నమండెం వారు, ప్రతివాది అయిన మీపైన దావా లోను బాకీ నిమిత్తం పై కోర్టులో మీపైన దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో నీవు హాజరు అగుటకుగాను వాయిదా 10.04.2026వ తేదిన ఉన్నది. ఆ దినం నీవు ఉదయం 10.30 గం॥లకు వకీలు ద్వారా గానీ, స్వయముగా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

" By Order of the Court "
రాయచోటి శ్రీ బి.శ్రీనివాసరెడ్డి, M.A., LL.B.,
తేదీ : 10.02.2026 వాది తరఫున న్యాయవాది

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ట్రస్టు సభ్యులకు నగదు అందజేస్తున్న దాతలు

అన్నదాన ట్రస్టుకు రూ.2.40 లక్షలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టు అభివృద్ధికి దాతలు రూ.2.40 లక్షలు అందజేశారు. యర్రగుంట్లపల్లికి చెందిన సిద్ధారెడ్డి కుమారుడు, మదనపల్లె ఆద్య ఆసుపత్రి వైద్య నిపుణుడు సనత్‌రెడ్డి, భార్య పావనిరెడ్డి అన్నదాన సత్రం నిర్మాణం కోసం నగదు అందజేశారు. ట్రస్టు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

మల్లయ్యకొండకు భక్తుల తాకిడి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని మల్లయ్యకొండ సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కడప, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు వచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

మల్లికార్జునస్వామి సన్నిధిలో భక్తులు

మడికయ్యల శివాలయం కమిటీ ఎన్నిక

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మడికయ్యల శివాలయం కమిటీ ఛైర్మన్‌గా అంకిశెట్టిపల్లెకు చెందిన కొప్పుల వెంకటరమణ నియమితులయ్యారు. సభ్యులుగా పి.వరప్రసాద్, భవాని, నాగరమ్య, డి.మల్లికార్జున్, సి.మల్లిక, కె.ప్రకాష్‌నాయుడు, ఎస్.అశ్వీనరసింహ, బి.శివకుమార్, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా అర్చకుడు టి.విశ్వేశ్వరప్రసాద్ ఎన్నికయ్యారు. వీరితో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ సోమవారం ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మాజీ ఎమ్మెల్యే డి.రమేష్, ఈవో రమణ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందుబాటులో వసతిగృహాలు

విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఇంట్లో సమస్యలతో పాఠశాలకు రాలేని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా జిల్లాలో నాలుగు వసతి గృహాలను ఏర్పాటు చేసినట్లు డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం మదనపల్లె పట్టణంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో వసతి గృహాన్ని పరిశీలించారు. పది పరీక్షలు పూర్తయ్యే వరకు వినియోగించుకోవాలని చెప్పారు. మదనపల్లె, రాయచోటి, పీలేరు, ఓబులవారిపల్లెలో 182 మంది విద్యార్థులు చేరారన్నారు. డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి, ఎంఈవోలు రాజగోపాల్, ప్రిన్సిపల్ రంగనాయకులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మంచి భవిష్యత్తు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని రాస్ సంస్థ కౌన్సెలర్ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే మంచి భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని సూచించారు. మత్తుకు బానిసైనవారు ఉంటే ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట పునరావాస కేంద్రానికి తరలించాలన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి రామాంజనేయులు, అధ్యాపకులు రెడ్డప్ప, నాగేశ్వరరావు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు చెల్లించాలి

నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. సాంబశివ మాట్లాడుతూ.. 500 మంది కార్మికులు పనులు చేస్తున్నారని, మదనపల్లెలో 2 నెలలు, పుంగనూరులో 6 నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. నాయకులు ముబారక్, తిరుమల, ఇంద్రాణి, అన్నపూర్ణ, శ్రీదేవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో రూ.30 లక్షల పనులకు అనుమతులు

నెమలివీధిలో పాడైన రోడ్డు, కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమీల, అధికారులు

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

ఈనాడు మీతోడు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఏమ్మా.. తాగునీరు వస్తుందా.. రోజుకు ఎన్ని గంటలు వదులుతున్నారు.. వీధుల్లో పారిశుద్ధ్య పనులు ఎలా చేస్తున్నారు.. వీధి దీపాలు సక్రమంగా వెలుగుతున్నాయా అంటూ మోతీనగర్ ప్రజల నుంచి మదనపల్లె పురపాలక కమిషనర్ ప్రమీల వివరాలు సేకరించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన 'వాక్‌విత్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం వారి ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వాటికి పరిష్కారాలు చూపాలని పురపాలిక అధికారులను ఆదేశించారు.

ఇవీ పర్యటన వివరాలు..

ఉదయం 6.30 గంటలకు మోతీనగర్ చేరుకొని అన్ని వీధుల్లో పర్యటించారు. కొత్తయిండ్లకు వెళ్లే మార్గంలో పది ఇళ్లకు నీరు రావడం లేదని స్థానికులు చెప్పారు. మిట్ట ప్రాంతం కావడంతో సమస్య ఎదురవుతోందని విన్నవించారు. దీనిపై కమిషనర్ స్పందించి కొత్త పైపులు ఏర్పాటు చేసి రోజూ నీరు సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

✪ ఎన్టీఆర్ వీధి ప్రధాన మార్గంలో దెబ్బతిన్న రహదారి, కాలువను పరిశీలించారు. బాగుకు అంచనాలు తయారు చేయాలని సూచించారు.

✪ ఆర్ ఆర్ క్యాటరింగ్ వీధిలో నిర్మించిన మురుగు కాలువలను పరిశీలించారు. వీధిలో కొత్త రోడ్డు వేసేందుకు అంచనాలు తయారు చేయాలన్నారు.

✪ ఉర్దూ పాఠశాల వెనుక వీధిలో పాడైన కాలువలను కమిషనర్ చూశారు. వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదని స్థానికులు కమిషనర్‌కు తెలియజేశారు. పారిశుద్ధ్య పనులు చేయడం లేదని పలువురు ఫిర్యాదులు చేశారు. కాలువల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సచివాలయ ఇంజినీరుకు సూచించారు. కాలువలను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య అధికారి వేణుగోపాల్‌కు సూచించారు.

వీలైనంత వేగంగా పనులు..

వార్డులో పర్యటించిన అనంతరం సీసీ రోడ్లు, కాలువలు, తాగునీటి పైపులైన్ల పనులకు రూ.30 లక్షలు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఈ నిధుల మంజూరుకు కమిషనర్ అనుమతి ఇచ్చారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

కోళ్ల వ్యర్థాలు ఆరుబయట వేయకుండా చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని కోళ్ల ఫారాలను పశు సంవర్ధక శాఖ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. సీటీఎం పెద్దచెరువులో కోళ్ల కళేబరాలు వేశారని 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమవగా డీపీవో రాధమ్మ స్పందించారు. ఆమె ఆదేశాలతో కోళ్లఫారాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యర్థాలు ఆరుబయట వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ప్లాస్టిక్ దుకాణాల్లో తనిఖీలు

పుంగనూరు: పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలపై పుర అధికారులు దాడులు నిర్వహించారు. ఈనెల 8న 'ఈనాడు'లో 'ప్లాస్టిక్ రాచపుండు.. పొంచివున్నా గమ్మునుండు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన పుర పారిశుద్ధ్య అధికారి మునివెంకటప్ప, సిబ్బంది 25 దుకాణాల్లో తనిఖీలు చేశారు. 7 కిలోల ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుని రూ.2,100 అపరాధ రుసుము విధించారు.

విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు డివిజన్ల పరిధిలో విద్యుత్తు సమస్యలపై ఏడు ఫిర్యాదులు అందాయని ఆ శాఖ ఎస్ఈ కె.సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రామసముద్రం మండలం చెంబకూరులో ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు, తెట్టులో వైర్లను మీటర్ నంబర్ కేటాయింపు, నెల్లూరు గ్రామానికి చెందిన వినియోగదారుడి సోలార్ కనెక్షన్ల మీటరు ఏర్పాటు తదితర సమస్యలు తెలిపారని ఎస్ఈ చెప్పారు. ● సోమల: ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని తహసీల్దారు మధుసూదన్ సూచించారు. ప్రజల నుంచి సోమవారం అర్జీలు స్వీకరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జేసీ శివనారాయణశర్మ, అధికారులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని జేసీ శివనారాయణశర్మ సూచించారు. ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. సంబంధిత గోడప్రతులను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. జేసీ మాట్లాడుతూ.. సంపద, ఆర్థిక నిర్ణయాలు, పొదుపు, బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎల్‌డీఎం ఆంజనేయులు, డీఆర్‌వో మధుసూదన్‌రావు, సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనకు కృషి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, సభ్యులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించారు. వెట్టిచాకిరి జిల్లా విజిలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్లు ఆవిష్కరించారు. కమిటీ కన్వీనర్, పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ.. సోమవారం నుంచి ఈనెల 15 వరకు మదనపల్లె పరిసర ప్రాంతాలను సందర్శిస్తామన్నారు. బాల కార్మికులు ఎక్కడైనా పనిచేస్తే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పియర్స్ సంస్థ సభ్యులు జీవీస్ బాబు, చైతన్య సర్వీస్ సొసైటీ కార్యదర్శి కవిత, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి స్వాతి, పోర్డ్ సంస్థ సభ్యులు సుబ్బమ్మ, స్వర్ణకుమారి, జయలక్ష్మి, జలజాక్షి, నరసింహా ఉన్నారు.

CHANGE OF SURNAME AND NAME

I, KASA VYSHNAVI, D/o Kasa Reddeppa, Residing at 10-238, Balaji Nagar, Opp. Ganesh Temple, Madanapalle Town & Mandal, Annamayya Dist., AP., here declare that my daughter name has changed to KASA HADVITHA (New Name) from Afkhan Azma Khanam.

CHANGE OF SURNAME AND NAME

I, KASA VYSHNAVI, D/o Kasa Reddeppa, Residing at 10-238, Balaji Nagar, Opp. Ganesh Temple, Madanapalle Town & Mandal, Annamayya Dist., AP., here declare that my daughter name has changed to KASA MANVITHA (New Name) from Afkhan Aqsa Khanam.

ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని పలువురు బాధితులు ఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్రకు అర్జీలు ఇచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు స్థానిక ఠాణాల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ★ మదనపల్లె మండలం ఎనమలవారిపల్లె ఎస్సీ కాలనీ వెళ్లే దారిని పట్టణానికి చెందిన వెంకటరమణ మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ వెంకటాద్రి

వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడాలి

మదనపల్లె గ్రామీణం, పట్టణం, న్యూస్‌టుడే: వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వైకాపా మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌ఖాన్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో వైకాపా మైనార్టీ నాయకులతో కలిసి జేసీ శివనారాయణశర్మకు అర్జీ ఇచ్చారు. భూముల్లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. పుర ఉపాధ్యక్షుడు నూరే ఆజాం, ఎస్పీ కరీముల్లా, రఫీక్‌అహ్మద్ తదితరులున్నారు. ★ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గురుప్రసాద్, కార్యదర్శి గంగయ్య, నాయకులు కోరారు. సోమవారం వినతిపత్రం అందజేశారు.

పేదలకు ఉపాధి దూరం చేయొద్దు

ములకలచెరువు, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించడంతో పాటు వీబీ జీరామ్‌జీ బిల్లును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ములకలచెరువులో నిరసన తెలిపారు. కొత్త చట్టంతో రాష్ట్రంపై భారం పడుతుందని, పేదలు ఉపాధి పనులకు దూరం అవుతారన్నారు. డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరికుమార్, కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రెడ్డెప్ప, వెంకటరమణ తదితరులున్నారు.

కోర్కెలు తీర్చే స్వామి.. పుంగనూరు అగస్త్యేశ్వరుడు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పుంగనూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. కోరిన కోర్కెలు తీర్చడంతో పాటు సంతాన ప్రాప్తి కలిగిస్తారని స్వామి ప్రసిద్ధి చెందారు. రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల భక్తులు తరలివస్తారు. ఏటా మహా శివరాత్రికి బ్రహ్మోత్సవాలు, తెప్పోత్సవం నిర్వహిస్తారు.

ఆలయంలో మూలవిరాట్

ఇదీ చరిత్ర.. పుంగనూరు మండలం నెక్కుంది సమీపంలోని కొండ శిఖరాగ్రంలో క్రీ.శ.1329లో గంగ వంశ రాజులు శివలింగాన్ని ప్రతిష్ఠించారని, అగస్త్య మహాముని తన తపోశక్తి ప్రభావంతో, మనోనేత్రంతో గిరిజాకల్యాణ వైభవం చూడగలిగారని ప్రచారం. పరమేశ్వరుడు స్వయంగా లింగాకారంలో మహాముని ఎదుట ఉద్భవించడంతో అగస్త్యులు సంతోషించి పూజలు చేశారని చెబుతున్నారు. 120 అడుగుల వెడల్పు, పొడవుతో ప్రహరీ, గాలిగోపురం నిర్మించారు. ఆవరణలో సుబ్రహ్మణ్య స్వామి, వినాయక ఆలయం, చౌడేశ్వరి, ప్రసన్నపార్వతీ దేవి, కాశీవిశ్వేశ్వర స్వామి, చండీశ్వరాలయం, వీరభద్ర, భద్రకాళి ఆలయాలు ఉన్నాయి.

అపురూప శిల్పకళ..

ఆలయం చుట్టూ చోళరాజుల కాలంలో ప్రాకారం, గాలిగోపురం, వసంత మండపాలు నిర్మించారు. కొండపైకి ఇటుకనెల్లూరు, బత్తలాపురం, మంచినీళ్లపల్లె, కొత్తకోట, గవమరం మార్గాల నుంచి దారులున్నాయి. కొండపైన, కింద పుష్కరిణులు, కల్యాణ మండపాలున్నాయి. ఇక్కడ ఈనెల 10న అంకురార్పణ, 11న వృషభయాగం, ధ్వజారోహణం, 12న కలశ ప్రతిష్ఠ, అగ్ని ప్రతిష్ఠాపన, 13, 14 తేదీల్లో ఉత్సవాలు, హోమాలు 15న అభిషేకాలు, హోమాలు, 16న పార్వతి, పరమేశ్వరుల కల్యాణం, 17న రథోత్సవం, 18న దీపోత్సవం, తిరునాల, 19న వసంతోత్సవం, ధ్వజావరోహణం, శయనోత్సవం నిర్వహిస్తామని అర్చకులు మంజునాథ దీక్షితులు తెలిపారు. భక్తులు తరలివచ్చి స్వామి దీవెనలు అందుకోవాలని సూచించారు.

శివపురంలో గంగమ్మ జాతర

బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

శివపురం (పెద్దమండ్యం), న్యూస్‌టుడే: మండలంలోని శివపురం పంచాయతీలో ఎలకమాను గంగమ్మ జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. బుసిరెడ్డిగారిపల్లె, కనకంటివారిపల్లె, గొల్లపల్లె, పోరెడ్డిగారిపల్లె, కురవపల్లె, శివపురం గ్రామాలకు చెందిన మహిళలు బోనాలు ఊరేగించి మొక్కులు చెల్లించారు.

వర్ణ శోభితం... మల్లేశ్వరుని రూపం

నిమ్మనపల్లె మండలంలోని తవలం సుందర అటవీ ప్రాంతంలో వెలసిన స్వయంభు యోగ నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాఘమాస పూజలు నిర్వహించారు. ఈవో మంజుల పర్యవేక్షించారు. - నిమ్మనపల్లె

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: గర్భిణులు ప్రతి నెలా తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి వినయ్‌కుమార్ సూచించారు. సోమవారం రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు.

జిలెటిన్ స్టిక్‌లు స్వాధీనం

పుంగనూరు గ్రామీణ: మండలంలోని పాలెంపల్లి సమీపంలో జిలెటిన్ స్టిక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్.కుమార్, ముస్తఫాను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై రమణ తెలిపారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంలో మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రథమ బహుమతి వచ్చినట్లు వీసీ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కడపలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో సెరికల్చర్ దిగుబడి కోసం ఐఓటీ ఆధారిత పర్యావరణ పర్యవేక్షణ అంశంపై పోటీలు జరిగాయన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజ్వాన్ పర్యవేక్షణలో విద్యార్థులు మహమ్మద్ తహీర్, షేక్ చాంద్ తౌసిఫ్, ఎస్.అష్రఫ్, ఎస్ఎండీ జైద్, జి.హేమంత్‌నాయుడు మొదటి బహుమతి గెలిచారన్నారు. వారిని అభినందించారు.

దేవాదాయ భూములు ఆక్రమిస్తే చర్యలు

రామాపురం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా దేవాలయ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 30 మండలాల్లో 9,690 ఎకరాల భూములు ఉండగా.. 310 ఎకరాలు సక్రమంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం మూడు వేల ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో గుర్తించామన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజా ● గంగరాజు (పాతచిత్రాలు)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో గాయాలపాలై ఇద్దరు మృతి చెందారు. వైఎస్సార్ కడప జిల్లా దిగువ లింగాలకు చెందిన టి.రాజా (32) బొలేరో చోదకుడు. ఈనెల 6న కడప నుంచి అరటికాయల లోడుతో కుప్పం వెళ్లాడు. తిరిగి వస్తుండగా మదనపల్లె మండలం బసినికొండ కూడలిలో లారీ ఢీకొంది. తీవ్రగాయాలైన ఆయనను తిరుపతి తరలించారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనకు తల్లిదండ్రులు, భార్య సుదీనా, పిల్లలు రషీదాబాను, ఫరీదా, జుబేదా ఉన్నారు. ● వాల్మీకిపురం మండలం మెరవపల్లెకు చెందిన గంగరాజు (50) కుటుంబ సభ్యులు నాగమణి, దీప, దివ్య, సునీత, రమణ, జ్యోతితో కలిసి ఈనెల 8న ఆటోలో సీటీఎం గంగమ్మ దర్శనానికి వచ్చారు. రాత్రి తిరిగి ఇంటికి వెళ్తుండగా కాశీరావుపేట వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. గంగరాజు తీవ్రగాయాలతో మదనపల్లెలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స సోమవారం మృతి చెందారు.

ఉపాధికి వెళ్లారు.. విగతజీవులై వచ్చారు

పూలకుంట్లపల్లెలో మృతదేహాల వద్ద గుమిగూడిన గ్రామస్థులు

రామసముద్రం, న్యూస్‌టుడే: చింతపండు కోసం దుకు వెళ్లిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో మండలంలోని పూలకుంట్లపల్లె, పాతూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసులు (26), వెంకటమ్మ (60), మునెప్ప (61) మృతి చెందారు. వారి మృతదేహాలను సోమవారం ఆయా గ్రామాలకు తీసుకు వచ్చారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. చెట్టంత ఎదిగిన బిడ్డవు పోషిస్తావనుకుంటే పేగు బంధం తెంచుకొని పోయావా అంటూ తల్లిదండ్రులు వెంకటరమణ, సావిత్రమ్మ గుండెలవిసేలా రోదించారు. వెంకటమ్మ, మునెప్ప మృతదేహాల వద్ద వారి కుటుంబ సభ్యులు కన్నీరుకార్చారు. శ్రీనివాసులు మృతికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు సంతాపం తెలిపారు. కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

అట్టపెట్టెలో పురిటిబిడ్డ మృతదేహం

ఎవరు కన్నారో.. ఎందుకు వదిలించుకోవాలనుకున్నారో.. ఇష్టం లేదో.. ప్రాణం పోయిందో తెలీదు.. ఓ పసి బిడ్డ మృతదేహాన్ని అట్టపెట్టెలో పెట్టి కాలువలో పడేశారు. అలా కొట్టుకువచ్చిన పెట్టెను కొందరు తెరిచి చూసి భయాందోళనకు గురైన ఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. కొత్తపల్లె సమీపంలోని హంద్రీనీవా కాలువలో కొందరు చేపలు పడుతుండగా సోమవారం సాయంత్రం వేళ కాలువలో కొట్టుకువచ్చిన ఓ అట్టపెట్టె వారిని ఆకర్షించింది. గాలంతో లాగి ఏముందో అని దగ్గరకు వెళ్లి తెరిచేసరికి పురిటి బిడ్డ మృతదేహం కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. నెలలు నిండకనే బిడ్డ పుట్టి మృతి చెంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. పేగు ఇంకా అలానే ఉండటంతో సోమవారమే పుట్టి ఉండొచ్చని భావిస్తున్నారు. మదనపల్లె పరిసర ప్రాంతానికి చెందిన వారే ఇలా చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. పోలీసులు విచారణ చేపడుతున్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

ఆస్తి తగాదా: ముగ్గురిపై కేసు

ములకలచెరువు, న్యూస్‌టుడే: భూ తగదా ఘటనలో ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రతాప్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. పాత ములకలచెరువుకు చెందిన చిన్నరెడ్డెప్ప, కుమారుడు సతీష్ పొలం వద్ద పని చేస్తుండగా.. అదే గ్రామానికి చెందిన విజయలక్ష్మి, సునీల్, విజయ్ రాళ్లతో దాడికి పాల్పడ్డారు. గాయాలైన తండ్రీకుమారులు తిరుపతి ఆసుపత్రిలో చేరారు. వారి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

కారు, ద్విచక్రవాహనం ఢీ.. (((ఇద్దరికి గాయాలు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మదనపల్లె నుంచి బోయకొండ వెళుతున్న కారు పుంగనూరు మండలంలోని కృష్ణాపురం వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. చౌడేపల్లె మండలం మర్రిమాకులపల్లెకు చెందిన గంగిరెడ్డి, బాలకృష్ణకు గాయాలవగా మదనపల్లె ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అన్సార్ బాషా తెలిపారు.

(c) eenadu

తలసరి ఆదాయంలో ఎనిమిదో స్థానం

18.59 శాతం వృద్ధి రేటుతో బాపట్ల అగ్రస్థానం

బాపట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో జిల్లా వేగంగా ప్రగతి దిశగా పయనిస్తోంది. వ్యవసాయ, ఆక్వా, పర్యాటక రంగాల్లో పురోగతి కనిపిస్తోంది. తలసరి ఆదాయంలో 13వ స్థానం నుంచి ఎనిమిదో స్థానానికి చేరింది. 2024-25తో పోల్చుకుంటే 2025-26లో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వెల్లడించారు. తలసరి ఆదాయంలో ఐదు స్థానాలు మెరుగవడంతో పాటు అత్యధిక జీడీపీ వృద్ధి రేటు సాధించినందుకు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. వికసిత భారత్ - వికసిత ఆంధ్రప్రదేశ్ 2047 లక్ష్యాలు చేరుకోవాలని మార్గనిర్దేశం చేశారు. నేర పరిశోధన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు, చోరీలు, హత్య కేసుల ఛేదన, శాంతి భద్రతల పరిరక్షణ, కేసుల సత్వర విచారణ జరిగి కోర్టుల్లో నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడేలా చేయడం, శక్తి యాప్, గంజాయి నిర్మూలన తదితర అంశాల్లో జిల్లా పోలీసు శాఖ రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించింది. సైబర్ నేరాల్లో వేగంగా నిందితుల అరెస్టు, రూ.కోటికి పైగా నగదు రికవరీ, అత్యధిక గంజాయి పట్టివేత ద్వారా మెరుగైన పనితీరు కనబరచారని ఎస్పీ ఉమామహేశ్వర్‌ను ప్రశంసలు దక్కాయి. రోడ్డు ప్రమాదాలు, మృతుల సంఖ్య మాత్రం పెరిగింది. వీటి నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజల తలసరి ఆదాయం ఏడాది వ్యవధిలో రూ.46,718 పెరిగింది. పారిశ్రామిక, సేవా రంగాల పరంగా జిల్లా వెనుకబడి ఉంది. పారిశ్రామిక వృద్ధి పరంగా 23, సేవారంగంలో 24 స్థానంలో ఉంది. గతేడాది కన్నా ఒక స్థానం మాత్రమే మెరుగుపడింది.

వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జేసీ భావన

వివరాలు ఇలా..

సంవత్సరం	ఆదాయం (రూ.)	ర్యాంకు	వృద్ధి శాతం
2024-25	2,57,337	13	10.33
2025-26	3,04,055	08	18.59

వృద్ధి పరంగా 18.59 శాతం పెరుగుదలతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అమరావతి సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సోమవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జేసీ భావన పాల్గొన్నారు. జీడీపీ, తలసరి ఆదాయం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో ఏడాది కాలంలో సాధించిన ప్రగతి వివరాలు

సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు

గుంటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రాప్ పెస్ట్ డయాగ్నసిస్, క్రాప్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్ కోర్సులను యూజీ ప్రోగ్రాంలో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయో రిసోర్సెస్ ఇంటర్నేషనల్ సంస్థ వెబినార్ సోమవారం జరిగింది. ఆ సంస్థ గ్లోబల్ లీడర్ డాక్టర్ మాళవిక చౌదరి, ప్రతినిధి డాక్టర్ మధు మంజరి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం కోసం మూక్స్ కోర్సు అని అంశాలను వివరించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ విభాగాల డీన్లు చెరుకూరి శ్రీనివాసరావు, ఎ.మణి, పి.సాంబశివరావు, ఎ.వి.రమణ, లైబ్రేరియన్ జి.కరుణసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.సంపత్‌కుమార్, శాస్త్రవేత్తలు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరదొస్తే పోలేరు.. రాలేరు!

సూర్యలంక దారిలో పొంగుతున్న పరవాగు

న్యూస్‌టుడే, బాపట్ల

సూర్యలంక బీచ్‌లో పర్యాటక శాఖ రిసార్టులను రూ.6 కోట్లు వెచ్చించి ఇటీవల ఆధునికీకరించారు. ప్రస్తుతం 32 గదులు అందుబాటులో ఉన్నాయి. తీరంలో ఉదయాన్నే సూర్యోదయం, సాయంత్రం సూర్యాస్తమయం దృశ్యాలు తిలకించడానికి పర్యాటకులు పెద్దసంఖ్యలో వస్తున్నారు. లెమన్‌ట్రీ, ఐటీసీ, హిల్టన్ వంటి హోటల్ గ్రూప్‌లు 318 గదులతో రిసార్టులు, కన్వెన్షన్ కేంద్రాలు, ఈత కొలనులు, రెస్టారెంట్ల నిర్మాణానికి ముందుకు వచ్చాయి. త్వరలో పనులకు శ్రీకారం చుట్టనున్నాయి. ప్రభుత్వం సూర్యలంక నుంచి పాండురంగాపురం, వాడరేవు, రామాపురం వరకు 15 కి.మీ. శుభ్రమైన బీచ్ ప్రాంతంను అభివృద్ధి చేసి హౌసింగ్ సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించింది. పర్యాటక ప్రాజెక్టులకు శంకుస్థాపన, పనుల పరిశీలనకు త్వరలో సీఎం బాపట్ల రానున్నారు.

సూర్యలంకను ప్రభుత్వం పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతోంది. స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు కింద రూ.97.52 కోట్లతో బీచ్‌లో మౌలిక వసతుల కల్పన, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. రూ.వందల కోట్లతో మూడు, ఐదు నక్షత్రాల హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి ప్రముఖ సంస్థలు ఏపీటీడీసీతో ఒప్పందం చేసుకున్నాయి. ప్రభుత్వం భూములు కేటాయిస్తోంది. సూర్యలంక చేరుకోవడానికి ఒకటే మార్గం ఉంది. ఈ దారిలో పరవాగుకు వరదొస్తే నీటి ఉద్ధృతికి లోలెవల్ చప్టా మునిగి రాకపోకలు నిలుస్తున్నాయి. ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మించాల్సి ఉంది.

మొంథా తుపాను సమయంలో చప్టాపై వరద ప్రవాహం

నాలుగు వరుసల దారికి రూ.50 కోట్లు

బీచ్ మధ్య రవాణా అనుసంధానత పెంచుతూ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను సీఎం ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి ఇటీవల పంపించారు. 216ఏ జాతీయ రహదారి నుంచి మరుప్రోలువారిపాలెం వయా పాండురంగాపురం వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేశారు. అధికారులు కీలకమైన ఓ అంశాన్ని గుర్తించలేదు. సూర్యలంక మార్గంలో వాయు సేన కేంద్రానికి సమీపం నుంచి పరవాగు వెళ్తుంది. పోటు ఎక్కువగా ఉన్నప్పుడు సముద్రం నీరు వాగులోకి ప్రవహిస్తుంది.

భారీ వర్షాల వేళ..

సూర్యలంకకు తుపానులు, వాయుగుండాల ముప్పు ఎక్కువ. వీటి ప్రభావంతో భారీవర్షాలు కురిసిన సమయంలో పరవాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో వాగుపై లోలెవల్ చప్టా మునుగుతుంది. గత అక్టోబరులో మొంథా తుపాను ప్రభావానికి కురిసిన భారీ వర్షానికి వరద నీరు చప్టాపై మూడు, నాలుగు అడుగుల ఎత్తున ప్రవహించి రాకపోకలు 24 గంటలకు పైగా నిలిచిపోయాయి. సూర్యలంకతో సంబంధాలు తెగిపోయాయి. తుపానుల సమయంలో భారీవర్షాలు కురిసి వాగు వరద నీటితో పోటెత్తినా బీచ్ వాహనాల్లో వెళ్లడానికి ఇబ్బంది లేకుండా పైవంతెన నిర్మించాలని నిపుణులు సూచిస్తున్నారు.

చీరాల చేరిన కోస్టల్ సైక్లోథాన్

చీరాల, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ సోమవారం చీరాల చేరింది. సైకిల్ యాత్రకు ఎమ్మెల్యే ఎం. మాల్లాడుతూ మాదకద్రవ్యాలతో పాటు అక్రమ ఆయుధాల రవాణాను ఎలా అరికట్టాలి, తీర రక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పిస్తూ దేశ ప్రజల్లో ఐక్యత చాటడానికి యాత్ర చేపట్టామన్నారు. తొమ్మిది తీర ప్రాంత రాష్ట్రాల్లో 6,553 కిలోమీటర్లు మేర సాగుతుందని.. ఫిబ్రవరి 22న కేరళ కొచ్చిలో ముగుస్తుందని తెలిపారు. ఇందులో 130 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నారని, వారిలో 65 మంది మహిళలు ఉన్నారన్నారు. అనంతరం సీఐఎస్ఎఫ్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొండయ్య ర్యాలీగా రామాపురం వెళ్లి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు కె.బంగారుబాబు, మువ్వల వెంకటరమణ, దేవరాజు, ఏఎంసీ ఛైర్మన్ కె.అగస్టిన్, చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు. ఎం.కొండయ్య, నాయకులు మనస్ఫూర్తిగా పలికారు. సీఐఎస్ఎఫ్ ప్రతినిధులు

సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే కొండయ్య, సీఐఎస్ఎఫ్ సిబ్బంది

ప్రధాని మోదీతో మాట్లాడతారా?

కేంద్ర బడ్జెట్‌పై క్విజ్ పోటీలు

చెరుకుపల్లి గ్రామీణ, భట్టిప్రోలు, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే సదవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. కేంద్ర బడ్జెట్-2026పై ప్రాథమిక అవగాహన, కేటాయింపులపై ప్రజల అభిప్రాయాల్ని క్విజ్ ద్వారా తెలుసుకునేప్రయత్నం చేస్తోంది. వికసిత్ భారత్-2047 విజన్‌ను అర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి ప్రజా భాగస్వామ్యం పెంచడం, యువతలో నాయకత్వం పెంపొందించడం, బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు. ❖ మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ (క్విజ్)-2026 పోటీలో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదు. 15 నుంచి 29 ఏళ్ల వయసులోపు వారెవరైనా పాల్గొనవచ్చు. ❖ క్విజ్‌లో బహుళ-ఎంపిక ప్రశ్నలుంటాయి. 30 ప్రశ్నలుంటే ఒక్కో 30 మార్కులుంటాయి. 15 నిమిషాల్లోపు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. 10 భాషల్లో ఈ ఉత్తీర్ణులైనట్లు పరిగణిస్తారు. ❖ ఈ నెల 17లోపు ఎప్పుడైనా ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనవచ్చు. క్విజ్‌లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తారు. ❖ క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారితో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు. ❖ మై భారత్ వెబ్‌సైట్‌లో క్విజ్ వివరాలున్నాయి. నేరుగా క్విజ్‌లో పాల్గొనేందుకు https:// mybharat.gov.in /quiz/quizdashboard/aDZUXhjy2zhL2wzaXNhofZwQko2QT09 లింక్ చేయాల్సి ఉంటుందని మై భారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా బాధ్యులు కిరణ్మయి తెలిపారు.

బీసీ గురుకులాలు పిలుస్తున్నాయ్

5వ తరగతిలో చేరితే నిశ్చింతగా చదువు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: బీసీ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల సందడి మొదలైంది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మహాత్మా జ్యోతిబా ఫులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. గురుకులాల్లో అధునాతన విద్య బోధిస్తుండటంతో ప్రవేశాలకు విద్యార్థుల మధ్య పోటీ ఉంటుంది. ఐదో తరగతిలో చేరితే పదో తరగతి వరకు నిశ్చింతగా చదువుకునే అవకాశం వీలుంది. ఉచిత వసతి, పౌష్టికాహారం, ఆంగ్ల మాధ్యమంలో డిజిటల్ బోధన అందిస్తారు. పరీక్షలో ప్రతిభ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. బీసీ బాలబాలికలు ప్రవేశాలకు పోటీపడేందుకు ఇదే సరైన తరుణం.

❖ 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో https://mjpabcwreis.apcfss.in // ద్వారా మార్చి 4వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహిస్తారు. ❖ 6, 7, 8 తరగతుల బ్యాగ్‌లాగ్ ఖాళీ అప్లికేషన్లకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వచ్చే నెల 4వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉంది. ఏప్రిల్ 19న పరీక్ష నిర్వహిస్తారు.

❖ పల్నాడు జిల్లా నరసరావుపేట మహాత్మా జ్యోతిబా ఫులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 40 సీట్లు, సత్తెనపల్లి (మాదల) బాలికల గురుకుల పాఠశాలలో 40, వినుకొండ, గురజాల బాలుర గురుకుల పాఠశాలల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయి. ❖ బాపట్ల జిల్లా నిజాంపట్నం బాలుర గురుకుల పాఠశాలలో 80, నక్షత్రనగర్ బాలికల పాఠశాలలో 40, వేటపాలెం బాలుర పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో త్రికోటేశ్వరుని దర్శన టికెట్లు

నరసరావుపేట అర్బన్: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శనానికి టికెట్లను ఆన్‌లైన్‌లో తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు ఈవో చంద్రశేఖరరావు తెలిపారు. ఈనెల 10వ తేదీ మంగళవారం నుంచి టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. మండప అభిషేకాలు రూ.500, వీఐపీ దర్శనాలు రూ.300, శీఘ్ర దర్శనం రూ.200, ప్రత్యేక దర్శనం రూ.100 టికెట్లను ఆన్‌లైన్‌లో aptemples.ap.gov.in లాగిన్ అయి పొందవచ్చని తెలిపారు.

రైతులకు అందుబాటులో యూరియా

బాపట్ల, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో పంటల సాగుకు సరిపడా యూరియా రైతులకు అందుబాటులో ఉంచినట్లు జేడీఏ విజయనిర్మల తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ రబీలో 21 రోజులకు 7,137 టన్నుల యూరియా అవసరం ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలోని పీఏసీఎస్‌లు, రైతు సేవా కేంద్రాలు, జీడీసీఎంఎస్, ప్రైవేటు వ్యాపారుల వద్ద 7,824 మెట్రిక్ టన్నులు ఉందన్నారు. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 ధర చెల్లించాలన్నారు. అంతకు మించి ఎవరైనా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేషన్ బియ్యం.. విక్రయిస్తే పోషకాలు దూరం

న్యూస్‌టుడే, అంకమ్మచెట్టు (రేపల్లె అర్బన్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని చాలామంది రూ.10, రూ.20కు విక్రయిస్తున్నారు. చౌక బియ్యంలో శరీరానికి అవసరమైన పోషకాలున్నాయని, ఆ విషయం తెలియక వాటిని పలువురు విక్రయిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ప్రజలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వాలు రైతులు, రైస్ మిల్లర్ల నుంచి ధాన్యం కొని బియ్యంగా మారుస్తున్నాయి. ఇందుకు రూ.కోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఆదేమీ తెలియక అంకమ్మ చాలామంది విక్రయిస్తున్నారు. ❖ ఇతర రకాల బియ్యంలో మాదిరే రేషన్ బియ్యంలోనూ శరీరానికి శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. ఐరన్, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బి12 వంటి సూక్ష్మ పోషకాలుంటాయి. పాలిష్ చేయని బియ్యం సాధారణ తెల్లబియ్యం కంటే ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లు కలిగి ఉంటాయి.

జిల్లాలో ఇలా..

చౌక దుకాణాలు:	1123
రేషన్ కార్డులు:	4.71 లక్షలు
నెలకు బియ్యం పంపిణీ:	720 టన్నులు

సమస్యలు అధిగమించేందుకు..

దేశ వ్యాప్తంగా పిల్లలు, మహిళలు, గర్భిణులు 50 శాతానికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నట్లు కేంద్రం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించే స్వభావం రేషన్ బియ్యంలో ఉంది. వీటితో ఇడ్లీ, దోశ, ఉప్మా, పొంగల్ వంటివి చేసుకుని తింటే మంచి పోషక విలువలు శరీరానికి అందుతాయి. అన్నింటికంటే జీర్ణశక్తి పెరిగి మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి

పేదలకు ప్రభుత్వాలు రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి. వ్యాపారులు, దళారులు ఈ బియ్యాన్ని కొని పాలిష్ పట్టించి సన్నబియ్యంగా మార్చి మళ్లీ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఆకర్షణీయ సంచుల్లో నింపి 25 కిలోల బస్తా రూ.1200 వరకు అమ్ముతున్నారు. రూ.కోట్లు ఖర్చు చేసి సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాలశాఖ అధికారులు సూచిస్తున్నారు.

పేరుకే సూపర్.. సేవలకు రెఫర్..!

గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో దయనీయ పరిస్థితి

ఈనాడు-అమరావతి

పేదల పెద్దాసుపత్రి జీజీహెచ్‌లో పేరుకే సూపర్ సేవలు.. వైద్యుల కొరత వల్ల నిత్యం రెఫర్లకే పరిమితమవుతోంది. నెలల తరబడి ఇదే పరిస్థితి. సమస్య చక్కదిద్దాలని ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం శూన్యం. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు విజయవాడ, హైదరాబాద్‌కు పరుగు పెట్టాల్సి వస్తోంది. వచ్చాక... ఆ సేవలు అందుబాటులో లేవని చెబుతుండటంతో ఏంచేయాలో అర్థం కావడం లేదు. కొందరు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తుండగా మరికొందరు ఎయిమ్స్‌కు వెళ్తున్నారు. అక్కడా పడకలు ఖాళీగా లేకపోతే విజయవాడ, హైదరాబాద్ దిక్కవుతోంది.

35 విభాగాలుండగా.. మూడొంతుల్లో వైద్యుల కొరత ఉంది. కీలకమైన సూపర్ స్పెషాలిటీ సేవలకురోగాలున్నా ఇదే పరిస్థితి. మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి రోగులు

ఇదీ పరిస్థితి.. జీజీహెచ్‌లో పలువురు వైద్యులు బదిలీలపై వెళ్లిపోవడం, ఎక్కువకాలం పోస్టులు భర్తీ కాకపోవడంతో సమస్య జటిలంగా మారింది. ☛ నెఫ్రాలజీలో ఒకరు, న్యూరాలజీలో ఇద్దరు ఉండగా.. ఒకరు బదిలీపై వచ్చారు. కార్డియాలజీ, సీటీవీఎస్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీల్లో ముగ్గురు చొప్పున, న్యూరోసర్జరీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, గ్యాస్ట్రో, రేడియేషన్ విభాగాల్లో ఇద్దరేసి చొప్పున, సర్జికల్ గ్యాస్ట్రోలో ఒకరు ఉన్నారు. ఒకరు సెలవులో ఉంటే.. ఒకరు లేదా ఇద్దరు అందరు మందికి చికిత్స చేయాల్సిన పరిస్థితి. వారూ తమ షిఫ్ట్ టైమ్ అవ్వగానే వెళ్లిపోతున్నారు. రోజూ ఒక్క న్యూరాలజీ విభాగానికే 400 మంది వరకు రోగులు వస్తుంటారంటే తీవ్ర రద్దీని అర్థం చేసుకోవచ్చు.

త్వరలో భర్తీ అయ్యే అవకాశం.. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. వైద్యుల ఖాళీల అంశం ఉన్నతస్థాయిలో నివేదించామని, త్వరలోనే భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోగులకు ఇబ్బందులు కుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఎగ్‌మార్ట్‌లు వస్తున్నాయ్!

న్యూస్‌టుడే, బాపట్ల, కొల్లూరు

ఆదివాసి ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం సంకల్పం అందులోభాగంగా కోడిగుడ్లతో తయారు చేసే ఉత్పత్తుల అమ్మకాలు ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసి ఆదాయం ఆర్జించేలా ఏర్పాటుచేస్తోంది. జిల్లాలోని పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌లు ఏర్పాటుకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ(నెక్)తో మెప్మా ఒప్పందం కుదుర్చుకుంది. ఆ మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు.

విక్రయ కేంద్రం

ఒంటరి మహిళలకు ప్రాధాన్యం.. స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో ఒంటరి మహిళలకు ఎగ్ మార్ట్ల ఏర్పాటుకు సంబంధించి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కోడిగుడ్లు ఉత్పత్తులు తయారీలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. అల్పాహార విక్రయ కేంద్రాలుగా వీటిని రూపొందిస్తారు. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద వినియోగదారులను ఆకర్షించేలా తక్కువ స్థలంలో విక్రయ కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు.

❖ జిల్లా కేంద్రం బాపట్లలో మూడు, చీరాలలో మూడు, రేపల్లెలో రెండు చొప్పున ఎగ్‌మార్ట్‌లు ఏర్పాటుకు ప్రతిపాదించి ప్రభుత్వానికి పంపామని మెప్మా పీడీ ఆనంద సత్యపాల్ తెలిపారు. జిల్లాలో అనుకూలత ఉన్న పట్టణాలను పరిశీలించి, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను ఎంపిక చేసి వారిద్వారా త్వరలో కోడిగుడ్ల ఆహార ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించనున్నట్లు వివరించారు.

మిర్చి యార్డు పాలకవర్గం ఖరారు

జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

20న ప్రమాణ స్వీకారం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు పాలకవర్గం ఖరారైంది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికవర్గాలవారీగా సమతూకం పాటించి... ఈ నెల 3న సీఎం కార్యాలయం నుంచి పాలకవర్గం ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, డైరెక్టర్ల పేర్లతో జాబితాను మార్కెటింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శికి పంపించారు. అక్కడి నుంచి మార్కెటింగ్‌శాఖ కమిషనరేట్‌కు వివరాలు వచ్చాయి. కమిషనర్ ఆదేశాల మేరకు ఏడీఎం, మిర్చియార్డు అధికారులు.. జాబితాలోని పేర్లకు సంబంధించిన సర్టిఫికెట్లు సేకరించి సీఎం వోకు పంపించారు. జాబితాను ఖరారు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. పాలకవర్గం ఈ నెల 20న సంతాళాయంపేటలోని చేబ్రోలు చలమయ్య కంపెనీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలందిస్తాం. అధికారులు, మిర్చి ఎగుమతి, దిగుమతి వ్యాపారులు, హమాలీలు.. ఇలా అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాం. – నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు

గౌరవ ఛైర్మన్: పత్తిపాడు ఎమ్మెల్యే గళ్లా మాధవి
ఛైర్మన్: కుర్రా అప్పారావు
వైస్ ఛైర్మన్: బిట్రగుంట మల్లిక
డైరెక్టర్లు: కొసక్ష వెంకట సత్యనారాయణ, ముద్దావత్ మంగానాయక్, మహమ్మద్ హఫీజ్, మేళం సైదయ్య, షేక్ ఖాదర్‌బీ, బత్తుల జాన్‌సైదా, దర్శనపు విజయమ్మ, ఇమ్మడి వెంకటలక్ష్మి, దక్కుమళ్ల భాగ్యారావు, కొత్తూరు గ్రామణి మారి, కాటంశెట్టి విజయలక్ష్మి, చంద్రగిరి బాబు, నక్కల ఎంకిశ్వరిబాబు.
సభ్యులు: డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్డాణం హరిబాబు, పశుసంవర్ధక శాఖ ఏడీ, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, మార్కెటింగ్‌శాఖ ఏడీ.

12 పంచాయతీల్లో నూరు శాతం

పన్ను వసూలులో రేపల్లె డివిజన్ ముందంజ

న్యూస్‌టుడే, బేతపూడి (రేపల్లె అర్బన్)

ఆర్థిక సంఘం నిధులతో పాటు పంచాయతీలకు ఇంటి పన్ను రూపేణా వసూలయ్యే మొత్తమే ఆదాయ వనరు. ఏటా ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పంచాయతీలు శత శాతం పన్ను వసూలుకు చర్యలు చేపడతాయి. 2025-26 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో ఇంటి పన్ను రూపేణా రూ.34.27 కోట్లు రావాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.11.76 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. మార్చి 15లోగా వంద శాతం వసూలు చేయాలన్నది లక్ష్యం.

❖ బాపట్ల జిల్లాలో 20 మండలాల్లో 175 పంచాయతీలున్నాయి. గడువుకు ముందే 12 పంచాయతీల్లో శత శాతం పన్ను వసూలైంది. రేపల్లె డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో బోడపాడు, కొరుడబద్దిపర్రు, కూచిపూడి, వాయునగుంటపాలెం, కన్నెగంటివారిపాలెం, జిల్లేళ్లపల్లి, న్యూఅంబేడ్కర్‌నగర్, వెనిగళ్లవారిపాలెం, బొంతలగరువు, వడ్డివారిపాలెం, తాతినిపాలెం, పల్లెపాలెం పంచాయతీలు లక్ష్యాన్ని చేరుకున్నాయి. బాపట్ల, చీరాల డివిజన్ల పరిధిలోని ఒక్క పంచాయతీలోనూ నూరు శాతం వసూలు కాలేదు.

❖ ఇటీవల బాపట్లలో పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో 100 శాతం పన్ను వసూలు చేసిన కార్యదర్శులను సన్మానించారు. రేపల్లె డివిజన్ అభివృద్ధి అధికారి పద్మ మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో నిర్దేశిత గడువులోగా 100 శాతం పన్ను వసూలు చేసేలా దృష్టి సారించాలని ఎంపీడీవోలకు సూచించామని, ప్రజలు సకాలంలో పన్ను చెల్లించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

నల్లమడ... విస్తరణ దిశగా అడుగులు

ఈనాడు – అమరావతి

గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని పాలిట ముఖద్వారాన్ని నల్లమడ వాగు విస్తరణకు అడుగులు పడుతున్నాయి. కొన్ని దశాబ్దాలుగా వానాకాలంలో అన్నదాతల కంటి మీద కునుకు లేకుండా చేసిన ఈ వాగు పనులకు ప్రస్తుత ధరల ప్రకారం రూ.370 కోట్లు, భూసేకరణకు రూ.180 కోట్లు కలిపి మొత్తం రూ.550 కోట్లు అవసరమని అధికారులు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈసారి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే.. విస్తరణ పనులు చేపట్టడానికి వీలుంటుంది. భూసేకరణకు రూ.180 కోట్లు మంజూరైనందున జలవనరుల శాఖ ఎల్ఏ షెడ్యూల్ తయారు చేసి పంపాల్సిన భూసేకరణ కింద రూ.180 కోట్లతో పరిపాలనా అందించింది. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని బాపట్ల రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రజాప్రతినిధులు చొరవ చూపితే రైతులకు కష్టాలు గట్టెక్కుతాయి.

గతేడాది అక్టోబరులో వాగు ఉగ్రరూపం

❖ పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిస్తే.. పొంగి వేలాది ఎకరాల్లోని పంటలు నీటముంచేసి అపారనష్టం కలిగిస్తోంది. ప్రస్తుతం 300 సీవాల్యూంతో ఉంది. దీన్ని 500 సీవాల్యూకు విస్తరించాలని దశాబ్దం కిందటే ప్రతిపాదనలు రూపొందించినా... ప్రభుత్వానికి చేరాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అనుమతులొచ్చాయి. అనంతరం అధికారంలోకొచ్చిన వైకాపా హయాంలో ఒక్కడుగూ ముందుకు పడలేదు. పరి, పత్తి, మిరప పంటల రూపంలో భూములను కోతకు గురిచేస్తోంది. పంట

భూసేకరణ ఎకరాల్లో..
అవసరమైన భూమి: 436.47
గుంటూరు జిల్లాలో సేకరించాల్సింది: 163.56
బాపట్ల జిల్లాలో సేకరించాల్సింది: 272.91

గతంలో.. 2025-26 అంచనాల ప్రకారం విస్తరణకయ్యే వ్యయం: రూ.370 కోట్లు
పొడవు: గుంటూరు జిల్లాలో 15, బాపట్ల జిల్లాలో 17.40 కిలోమీటర్లు
ప్రస్తుత వెడల్పు: 80 మీటర్లు
విస్తరణ ప్రతిపాదన: 140 మీటర్లు

ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనలు

14 వాగుల కలయిక.. నల్లమడ చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, ప్రత్తిపాడు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో 14 వాగుల నుంచి వచ్చే నీరు చేరుతుంది. ☛ పల్నాడు జిల్లాలో నక్కవాగు, ఓగేరు వాగు కలిసి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించేటప్పటికి నల్లమడ వాగుగా మారుతుంది. తర్వాత 39.69 కిలోమీటర్లు ప్రయాణించి బాపట్ల జిల్లాలో సూర్యలంక సమీపంలో సముద్రంలో కలుస్తోంది. ☛ ప్రవాహ సామర్థ్యం 22,012 క్యూసెక్కులు. గతేడాది అక్టోబరులో 42,335 క్యూసెక్కుల నీరు ప్రవహించడంతో పలు చోట్ల గట్టు తెగిపోయాయి. ☛ అత్యధిక ప్రవాహం నమోదు 2016లో 43,234 క్యూసెక్కులు. ☛ గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని 1.05 లక్షల ఎకరాల్లో

అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాం. భూసేకరణ నిధుల విడుదలకు అనుమతి ఉన్నందున ఆ ప్రక్రియ చేపట్టాం. - వెంకటరత్నం, గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు

Sri Venkateswara Bala Kuteer, Guntur.
Brodiepet :: Syamalanagar :: Chowdavaram
CBSE and State Schools - Staff Recruitment 2026
Are you a passionate and skilled educator looking for a new opportunity? We are currently seeking talented teachers / co-scholastic / support staff till **Senior Secondary** to join our team. As a Kuteerian, you'll have the chance to make a real difference in the lives of young learners and hence society.
How to Apply....
1. Please visit website for detailed notification with vacancies at **www.svbk.in** or **www.svbk.edu.in**
2. To Fill online form **scan QR** →
3. Submit filled form by hand at our 3rd Lane, Syamala Nagar School, Guntur or mail to **info@svbk.in**
4. For details contact **0863-2232405, 9390115480**
OFFICE TIMINGS : 9:30 am to 4:30 pm
Last Date to Apply : **18 February 2026**
Demo & Interviews from : **13 February 2026** onwards
- Secretary, Sri Venkateswara Bala Kuteer, Guntur.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE CUM VI AMSJ CUM ADDL. FAMILY COURT, RANGAREDDY DISTRICT, AT KUKATPALLY
F.C.O.P. No. 518 of 2024
BETWEEN:
Kuncha Ajit, S/o Kuncha Ramana Kumar Aged About 31 years, Occ: Private Employee R/o Flat No. 309, Magnum OPS Apartment, Old Mumbai Highway, Telecom Nagar Extension, Gachibowli, Hyderabad, Telangana – 500 081. ...Petitioner
AND
Veerisetty Kavya Sri, D/o Veerisetty Siva Prasad Aged About 25 Years, Occ: Private Employee/Student R/o 4-6-9, SNP Agraharam, 2nd lane, Bapatla, Guntur, Andhra Pradesh-522101. ...Respondent
Please take notice that the above Petitioner had filed a Petition under Section 13(1) (ia) of Hindu Marriage Act, 1955 vide F.C.O.P. No. 518 of 2024 before the Hon'ble VI Additional District Judge Cum VI AMSJ Cum Addl. Family Court, Rangareddy District, At Kukatpally.
The Hon'ble VI Additional District Judge Cum VI AMSJ Cum Addl. Family Court, Rangareddy District, At Kukatpally has directed the Respondent herein i.e., Veerisetty Kavya Sri, D/o Veerisetty Siva Prasad with address at 4-6-9, SNP Agraharam, 2nd lane, Bapatla, Guntur, Andhra Pradesh-522 101 to appear before this Hon'ble Court on 24-02- 2026 at 10.30 AM in person or through counsel. Hence this notice.
// By order of the Hon'ble Court //
Sd/- M/s. Gandiva Legal LLP (Advocates)
O/o H.No.8-2-684/11/8, 2nd Floor, Bhavani Nagar, Road No 12, Banjara Hills, Hyderabad, Telangana -500 034.
Hyderabad,
Date: 07-02-2026

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

అమరేశ్వరుని సేవలకు సిద్ధం చేసిన వాహనాలు

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి అమరేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి 21 వరకు జరగనున్నాయి. 15న మహాశివరాత్రి, 17న దివ్య రథోత్సవానికి భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. 12న స్వామిని పెండ్లి కుమారుని చేయుట, 13న అంకురార్పణ, ధ్వజారోహణం, 14న రుద్రహోమం, పులివాహన సేవ, పల్లకి గ్రామోత్సవం, 15న ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్ధరాత్రి స్వామి ఎదురుకోలోత్సవం, తెల్లవారుజామున స్వామి కల్యాణం, 16న చిలుక, నంది, మిద్దె, రథ వాహన సేవలు, కీలుగుర్రంపై గ్రామోత్సవం, 17న దివ్య రథోత్సవం, 18న పూర్ణాహుతి, ధ్వజారోహణ, 19 నుంచి 21 వరకు స్వామివారి ఏకాంత సేవలు జరగనున్నాయి.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

పదింటిలో రెండు పీసీవోడీ కేసులే!

ఉడ్‌నగర్, దర్బార్ రోడ్డు, ముంతావారి సెంటర్ (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

నేడు మహిళలను ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్య పీసీవోడీ (పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్). ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులు, పని ఒత్తిడి, అధిక బరువు, వాహనాల్లో రాకపోకలు, శారీరక శ్రమ లేకపోవడంతో పాటు జన్యుపరమైన లోపాలతో బాధితుల సంఖ్య క్రమేపీ పెరుగుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు విద్యా సంస్థల్లో చదువుకే అత్యంత ప్రాధాన్యం ఇస్తుండటంతో బాలికలు ఆటలకు దూరమవుతున్నారు. దీనివల్ల 13, 14 ఏళ్ల బాలికల నుంచి మహిళల వరకు సమస్యను ఎదుర్కొంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

విజయమ్మ, డీఎంహెచ్‌వో.

◆ జిల్లాలోని బాపట్ల, చీరాల ప్రాంతీయ ఆసుపత్రులకు గర్భిణులు, బాలింతలే కాకుండా గైనిక్ సమస్యలతో నిత్యం 50 మంది వరకు వస్తుంటారు. వీరిలో ప్రతి పది మందిలో ఇద్దరు పీసీవోడీ సమస్యతో వస్తున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎక్కువ మంది అధిక బరువు, హార్మోన్ల అసమతుల్యత, హైపరోయాంటోజనిక్ స్థితి, అండాశయంలో నీటి బుడగలు ఉండటంతో ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.

మంచి జీవనశైలి అలవరచుకోవాలి..

'ఈ సమస్య ఉన్నవారు సకాలంలో వైద్యులను సంప్రదించి స్కానింగ్, హార్మోన్ల పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలి. ఆరోగ్యకర ఆహారం, మంచి జీవనశైలి అలవాటు చేసుకోవాలి. నిత్యం వాకింగ్ చేయడం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది' అని డీఎంహెచ్‌వో డాక్టరు విజయమ్మ అన్నారు.

'త్రిపురనేని' పురస్కారానికి మేడూరి ఎంపిక


మేడూరి సత్యనారాయణ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: భారత హేతువాద సంఘం కార్యదర్శి మేడూరి సత్యనారాయణ త్రిపురనేని రామస్వామి జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. మేడూరి హేతువాద ఉద్యమంపై రాసిన గ్రంథాలు, సాహితీసేవలకు గుర్తుగా గుంటూరులోని కవిరాజు త్రిపురనేని రామస్వామి సాహితీ సమితి ఎంపిక చేసింది. మేడూరి మూడు దశాబ్దాలుగా హేతువాద ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. హేతువాది మాస పత్రికలో 330 వ్యాసాలు రాశారు. హేతువాదం, మానవవాదంపై రచించిన 72 పుస్తకాలు ముద్రణకు నోచుకున్నాయి. 90 ఏళ్ల హేతువాద ఉద్యమ సారాన్ని 944 పేజీల పుస్తక రూపంలో తీసుకొచ్చి చరిత్ర సృష్టించారు. రావిపూడి వెంకటాద్రి మరణానంతరం 2021 నుంచి హేతువాది మాస పత్రిక ఎడిటర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2012లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి త్రిపురనేని రామస్వామి కీర్తి పురస్కారం అందుకున్నారు. ఈ నెల 13న గుంటూరు రాయపాటి రంగారావు వైద్య కళాశాల ప్రాంగణంలో పురస్కారంతో పాటు రూ.50 వేల నగదు, పారితోషికం అందుకోనున్నారు. మేడూరికి హేతువాద సంఘాల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ప్రగతిలో మొదటి మూడు స్థానాలే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: అభివృద్ధిలో బాపట్ల జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలపటమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో జేసీ భావన, ఎస్పీ ఉమామహేశ్వర్‌లతో కలిసి జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు సమష్టిగా కృషి చేస్తే లక్ష్యాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అన్ని విభాగాల్లో కలిపి గతంలో జిల్లా 13వ స్థానంలో ఉండేదని, అధికారులు సమన్వయంతో పని చేసిన ఫలితంగా పదో స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సీపీవో ఏఎస్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి రహిత జిల్లాగా బాపట్ల

బాపట్ల, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనపై కార్మికశాఖ, డీబీఆర్సీ, ఎస్‌ఎఫ్‌ఐఆర్‌డీ స్వచ్ఛంద సంస్థలు రూపొందించిన కరపత్రాలను కలెక్టరేట్లో సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు గౌరవంగా, స్వేచ్ఛగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. వెట్టిచాకిరీ చేయించడం చట్టవిరుద్ధమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. వెట్టిచాకిరి ముక్త సమాజాన్ని ఏర్పాటు చేయాలంటే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీని నిర్మూలనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ శివప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజా సల్మాన్, భాగ్యలక్ష్మి, అలేఖ్య, శ్రీలత, భగవాన్‌దాస్, కిశోర్, తిరుపతిరావు పాల్గొన్నారు.

కార్మికుల భద్రతే ప్రామాణికం

రొయ్యల పరిశ్రమలో కార్మికుల భద్రత, పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. చట్టం గోడ ప్రతులను ఆయన సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రొయ్యల పరిశ్రమల్లో కార్మికుల భద్రతకోసం అన్ని చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలపై ఎలాంటి వేధింపులు లేకుండా చూడాలన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పరమేశ్వరం పాల్గొన్నారు.

సేవాసేతుతో మెరుగైన సౌకర్యాలు

భట్టిప్రోలు పీహెచ్‌సీకి వాటర్‌ఫిల్టర్ అందజేస్తున్న జేసీ భావన

బాపట్ల, న్యూస్‌టుడే: సేవా సేతుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, సంక్షేమ వసతిగృహాల్లో దాతల సహకారంతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జేసీ భావన అన్నారు. బాపట్ల సేవా సేతు కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు పీహెచ్‌సీకి జేసీ వ్యక్తిగతంగా రూ.20 వేలతో వాటర్ ఫిల్టర్ కొనుగోలు చేసి డీఎంహెచ్‌వో విజయమ్మకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ రోగులు, సిబ్బందికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ జిల్లా సమన్వయకర్త ప్రవీణ్ పాల్గొన్నారు.

క్రికెట్‌లో సాతులూరు విద్యార్థిని సత్తా

గమిడి రాగచౌడరి

సాతులూరు (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన గమిడి రాగచౌడరి జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్- 19 సెలక్షన్స్‌లో సెంచరీ సాధించడంతో పాటు స్కూల్ గేమ్స్‌లో ఓపెనర్‌గా ఆయిదు మ్యాచ్‌లలో 159 పరుగులు చేసి ప్రతిభ చాటి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళగిరి వీజే జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న తాను తన సోదరి, బాస్కెట్ బాల్ క్రీడాకారిణి నుంచి స్ఫూర్తి పొంది క్రికెట్‌లో సత్తా చాటేందుకు వేసవిలో శిక్షణ శిబిరానికి హాజరైనట్లు చెప్పారు. ఎమ్మెస్కే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, కిసాన్ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రామకోటేశ్వరరావు, గ్రామ నాయకులు నర్రా వెంకట్రావు, ఫిరంగిపురం డిప్యూటీ ఎంపీడీవో కొల్లి విష్ణువర్ధనరావు తదితరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం

నక్కల గోపి

చినగంజాం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందారు. ఎస్సై ఎస్.రమేష్ అందించిన వివరాల ప్రకారం... చినగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన నక్కల గోపి (20) విజయవాడలోని ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వారం రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. సోమవారం రాత్రి గోపి తన స్నేహితులతో కలిసి గ్రామం నుంచి ఒంగోలుకు వెళుతున్నాడు. గోపి ఒక్కడే ఓ ద్విచక్ర వాహనంపైన, మరో ఇద్దరు మిత్రులు మరో బండిపై వెళుతున్నారు. చినగంజాం-ఉప్పుగుండూరు గ్రామాల మధ్య 216 జాతీయ రహదారిపై బొలేరో వాహనం వెనుకవైపునకు ఇద్దరు స్నేహితులు ముందుకు వెళ్లారు. వెనకాల గోపి వస్తున్నాడని వారు వెనక్కి వచ్చి చూడగా రోడ్డుపై ప్రమాదానికి గురై ఉన్నాడు. 108 వాహనంలో చీరాల వైద్యశాలకు తరలిస్తుండగా గోపి మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్సై రమేష్, సిబ్బంది సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు గోపి తల్లిదండ్రులు నక్కల వెంకట్రావు, సుభాషిణి. వెంకట్రావు విశ్రాంత మిలటరీ ఉద్యోగి. ప్రస్తుతం నెల్లూరు జిల్లా పొందూరు పోస్టాఫీసులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. వెంకట్రావుకు ఇద్దరు కుమారులు కాగా గోపి పెద్దవాడు. మిగతా ఇద్దరు కుమారులు వెంకటేష్, శివ తరగతి చదువుతున్నారు. గోపి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్నారు. ప్రమాదానికి కారణాలు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పురుగు మందు తాగి వృద్ధుడి మృతి

పర్చూరు, న్యూస్‌టుడే: మనస్తాపంతో పురుగుమందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధి ఇనగల్లులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....గ్రామానికి చెందిన పి.వెంకట్రావు(70), ఉదయకుమారి దంపతులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో నరసాయపాలెంలో నివసిస్తున్న కుమార్తె జి.ఉమ వద్ద వీరు ఉంటున్నారు. పింఛను నగదు కోసం వెంకట్రావు గతనెల 28న స్వగ్రామానికి వచ్చారు. అనారోగ్య బాధలు తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం గ్రామ శివారులోని పొలాల్లో పురుగుమందు తాగి ఉండటాన్ని స్థానికులు గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం పర్చూరు సీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కుమార్తె ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పర్చూరు ఎస్సై పులి గోపి పోలీసులు తెలిపారు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.

అత్తింటి వారు దాడి చేశారని ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: అత్తింటివారితో పాటు భర్త తనపై దాడిచేశారని వివాహిత సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన డి.అనూషను నాగులుప్పలపాడు మండలం మాచవరం సమీపంలో నివసించే వీరాంజనేయరెడ్డితో వివాహం చేశారు. వీరికి ఒక బాబు. భార్యాభర్తల మధ్య వివాదంతో అనూష తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం పిల్లాడ్ని తండ్రి తీసుకెళ్లాడు. బాబుకు ఆరోగ్యం బాగోలేదని పక్కింటి వారు ఫోను చేయడంతో తీసుకురావడానికి అక్కడికి వెళ్లగా భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు దాడిచేశారని ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ ఎస్సై వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

రేపు షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరు లాలుపురంలోని కాటూరి పబ్లిక్ పాఠశాలలో ఈనెల 11న అండర్-17 సబ్ జూనియర్ షూటింగ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని షూటింగ్ బాల్ జిల్లా ఛైర్మన్ మార్కపూడి రవి బాబు, కాటూరి పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2010, జనవరి 1వ తేదీ లోపు జన్మించిన వారు అర్హులన్నారు. అభ్యర్థులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 86399 22978 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, రిటైల్ ధర - 147, చికెన్ విత్‌స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE
PLOT FOR SALE

గ్రేటర్ గుంటూరుకు ఆనుకొని లాల్‌పురంలో ఇళ్లకు అనుకూల ఇల్లు నిర్మించుకొనుటకు అనువైన 167 గజాల స్థలం అమ్మకానికి కలదు. సం|| 78938 61980.

GENERAL

JOBS

Mirchi Godown Incharge. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

LADY Staff Wanted. B.Tech / Degree Study Abroad Consultancy, Sal. upto 15k. Good Communication skills. Exp / Freshers ✆ 93819 85468.

తాడేపల్లిలో ఉన్న మెడికల్ డిస్ట్రిబ్యూషన్ నందు బిల్లింగ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. మంగళగిరి, తాడేపల్లి వారికి. ✆98568 83399 / 72878 83399

గుంటూరు, అమరావతి రోడ్డులోని హోటల్‌కి లేడీస్ టైలర్స్, ఐరన్ మాస్టర్, కటింగ్ మాస్టర్ కావలెను. కాంటాక్ట్. ✆ 73370 64784.

చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ నందు పనిచేయుటకు టెలీకాలర్స్, PRO'S, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెంట్‌లు, హాస్టల్ వార్డెన్స్, కుకింగ్ మాస్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీ:12-30వేలు ✆9848061289, 9848473635

గుంటూరు పరిసరాల్లోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th/Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. ✆ 93944 47117, 92477 45046.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు అన్ని రకాలుగా క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచన చేస్తున్నాం. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసే క్లెయిములకు ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం ఉండదు. ప్రకటనల్లో సరుకులు, ఉత్పత్తులు, సేవలు, అమ్మకం లేదా ఇతర సేవల విషయంలో ప్రజలు ఎవరైనా నష్టపోయినా ప్రకటనదారులు బాధ్యులవుతారు. చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు శ్రీకాకుళం ఇసుక రీచ్, సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	సర్వే నెం.176, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 30.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com.
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 30.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,00,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 4,50,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: మధ్యాహ్నం 1:00 గం॥కు ప్రదేశము: గ్రామ సచివాలయం కార్యాలయము ఆవరణయందు, శ్రీకాకుళం గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
o.	తాశీల్దారు వారి కార్యాలయములు పమిడిముక్కల మండలం, ఘంటసాల మండలం కృష్ణా జిల్లా.	
p.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
q.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు మేడూరు (గ్రామం), కూడేరు (గ్రామం), ఐనపూరు (గ్రామం), చోరగుడి (గ్రామం), కృష్ణాపురం (గ్రామం), పెనుమత్స (గ్రామం), ఐలూరు (గ్రామం), పటమటలంకపల్లి (గ్రామం), శ్రీరంగాపురం (గ్రామం), పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు అచ్చంపాలెం (గ్రామం), సూరపనేనిపాలెం (గ్రామం), శ్రీకాకుళం (గ్రామం), ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు అన్నవరం (గ్రామం), అన్నవరపులంక (గ్రామం), ఆవులవారిపాలెం (గ్రామం), కొత్తూరులంక (గ్రామం), కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు చిలుమూరులంక (గ్రామం), చిలుమూరు (గ్రామం), ఐపూరు (గ్రామం), ఐపూరులంక (గ్రామం), సుగ్గునలంక (గ్రామం), చింతాలలంక (గ్రామం), పెదలంక (గ్రామం), గాజుల్లంక (గ్రామం), కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేదీ, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
Union Bank of India
A Government of India Undertaking
యస్‌బియమ్‌సి బ్రాంచి
శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.
ఫోన్: 87792 17831, e-Mail ID: ubin0817830@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకము కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్ వారిచే ఇ-వేలం" ద్వారా ది.27.02.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. రిజర్వుధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1. ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీకాంత్ ట్రెండ్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ దామ వెంకటనారాయణ, పార్టనర్ శ్రీ దామ శ్రీకాంత్, డోరు నెం.37-1-256, ట్రంక్ రోడ్, వార్డు నెం.5, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001, బ్రాంచ్ అడ్రస్ : 1వ స్టెప్, డి.నెం.13/3/40, దర్బార్ రోడ్, చీరాల-523155, 2) శ్రీ దామ వెంకటనారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లు, కొత్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, 3) శ్రీ దామ శ్రీకాంత్, తండ్రి : వెంకట నారాయణ, డి.నెం.13-11-23/2, కొత్రవారి వీధి, దర్శి కాంపౌండ్, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, 4) శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకట నారాయణ, డి.నెం.23/2, కొత్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101.

బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి రూ.1,01,68,658.64/- (అక్షరాల ఒక కోటి ఒక లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి -1 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, పాత కబేళా ఏరియా, కొత్రవారి వీధి, లొకాలిటి నెం.13, కొత్త వార్డు నెం.26, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-21/2కు ఉత్తరం వైపునగల శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 96.80 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం: దర్శి నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలము, తూర్పు: 12 అడుగుల వెడల్పు గల ఉమ్మడి బజారు, పడమర: కొత్ర రామారావు యొక్క ఇంటి స్థలము, దక్షిణం: అభ్యర్ధులు (దామ పుష్పలత) ఇల్లు.

రిజర్వు ధర(రూ) : 13,51,000/- ధరావత్తు ధర(రూ) : 1,35,100/- బిడ్ పెంపుదల : 13,510/-

ఆస్తి -2 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, కొత్రవారి వీధి, లొకాలిటి నెం.13, కొత్త వార్డు నెం.23, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-23/2కు ఎదురుగా గల శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 100.22 చ॥గ॥ల యాడ్ విస్తీర్ణముగల ఖాళీస్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం: దర్శి రామారావు యొక్క స్థలము, తూర్పు: ఉమ్మడి రోడ్డు, పడమర: కొత్ర రామారావు మరియు ఇతరుల యొక్క ఇంటి స్థలము, దక్షిణం: దర్శి వెంకటరమణ యొక్క మిగిలిన స్థలము.

రిజర్వు ధర(రూ) : 23,36,000/- ధరావత్తు ధర(రూ) : 2,33,600/- బిడ్ పెంపుదల : 23,360/-

ఆస్తి -3 : గుంటూరు జిల్లా, తూర్పు బాపట్ల గ్రామము, మూర్తి రక్షణ నగరం, కొత్త వార్డు నెం.9, తూర్పు బ్లాక్ నెం.2, డి.నెం.716-12, సమీప డోరు నెం.2-5-60 నందు శ్రీ దామ వెంకట నారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లుకు చెందిన 423.50 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థల యాడ్ మునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : ఉత్తరం: వల్లగొర్ల శివయ్య మరియు ఇతరుల భూమి, తూర్పు: బోయిన కోటయ్య యొక్క భూమి, పడమర: దొడ్డక పూర్ణచంద్రరావు యొక్క భూమి, దక్షిణం: అమ్మకముదారుల యొక్క భూమి.

రిజర్వు ధర(రూ) : 24,94,000/- ధరావత్తు ధర(రూ) : 2,49,400/- బిడ్ పెంపుదల : 24,940/-

వేలము తేది మరియు సమయం : 27.02.2026, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఈ- వేలం వెబ్‌సైట్ website- https://baanknet.com

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైటు : www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం ప్రొవైడర్స్ వెబ్‌సైట్: website https://baanknet.com. నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచ్ మేనేజర్ అయిన శ్రీ సైదయ్య, బీమగణి మొబైల్ నెం.87792 17831, e-mail : ubin0817830@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 05.02.2026 సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌బియమ్‌సి బ్రాంచ్, ఒంగోలు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం. 41,యస్.బి.ఐ. ఎదురుగా, గురునానక్ రోడ్, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ.

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి గెజిట్ నోటిఫికేషన్ ప్రకటన నెం యస్.ఒ.1533, తేది: 14.09.2006 అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ వారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జిల్లా మైన్స్ మరియు జియాలజి ఆఫీస్, కృష్ణా జిల్లా వారు లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకమునకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన. ప్రతిపాదికులు ఇచ్చిన ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1.	కంపెనీ పేరు మరియు చిరునామా	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.	ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశము	లంకపల్లి-2 ఇసుక రీచ్, సర్వే నెం.270/2, 314, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా నందు ఉన్న 35.0 హెక్టార్ల విస్తీర్ణము.
3.	ఏదైనా అవసరమైన ఎడల సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్	ది అసిస్టెంట్ జియాలజిస్ట్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము ఇంటి నెం.యం.ఐ.జి.-116, వీధి నెం.220, ఎ.పి.హెచ్.బి. న్యూ కాలని, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. సెల్: 9100688004, ఇ-మెయిల్: dmgomachilipatnam@gmail.com,
4.	ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	కృష్ణా నదిలో 35.0 హెక్టార్ల విస్తీర్ణములో సంవత్సరమునకు 3,50,000 క్యూబిక్ మీటర్లు లేక సంవత్సరమునకు 5,25,000 టన్నులు ఇసుక త్రవ్వకము (by open cast Semi Mechanized Mining)
5.	ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించు ప్రదేశము, తేది మరియు సమయము	తేది : 13-03-2026 (శుక్రవారం) సమయం: ఉదయం 11:00 గం॥లకు ప్రదేశము: గ్రామ సచివాలయ కార్యాలయము ఆవరణయందు, లంకపల్లి గ్రామం, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.
6.	ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యనిర్వాహక సారాంశములు (తెలుగు మరియు ఆంగ్లము) మరియు పర్యావరణ ప్రభావ అంచనా రిపోర్టులు ప్రజల పరిశీలనార్థం దిగువ ప్రదేశము నందు మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్ www.pcb.ap.gov.in నందు పొందుపరచబడినవి.	
a.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
b.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
c.	కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, బాపట్ల, బాపట్ల జిల్లా.	
d.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
e.	ముఖ్య కార్య నిర్వహణాధికారి కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.	
f.	మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలని రోడ్, గురునానక్ కాలని, విజయవాడ.	
g.	డిప్యూటి డైరెక్టర్ (S), పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ (IRO), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
h.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
i.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, గుంటూరు, గుంటూరు జిల్లా.	
j.	జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయము, బాపట్ల, బాపట్ల జిల్లా.	
k.	రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.	
l.	జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీసు, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
m.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, ప్లాట్ నెం.41, శ్రీ కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.	
n.	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు జిల్లా.	
o.	తాశీల్దారు వారి కార్యాలయములు పమిడిముక్కల మండలం, ఘంటసాల మండలం కృష్ణా జిల్లా.	
p.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
q.	తాశీల్దారు వారి కార్యాలయము కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	
r.	గ్రామ పంచాయితి కార్యాలయములు మేడూరు (గ్రామం), కూడేరు (గ్రామం), ఐనపూరు (గ్రామం), చోరగుడి (గ్రామం), కృష్ణాపురం (గ్రామం), పెనుమత్స (గ్రామం), ఐలూరు (గ్రామం), పటమటలంకపల్లి (గ్రామం), శ్రీరంగాపురం (గ్రామం), పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా.	
s.	గ్రామ పంచాయితి కార్యాలయములు అచ్చంపాలెం (గ్రామం), సూరపనేనిపాలెం (గ్రామం), శ్రీకాకుళం (గ్రామం), ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా.	
t.	గ్రామ పంచాయితి కార్యాలయములు అన్నవరం (గ్రామం), అన్నవరపులంక (గ్రామం), ఆవులవారిపాలెం (గ్రామం), కొత్తూరులంక (గ్రామం), కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.	
u.	గ్రామ పంచాయితి కార్యాలయములు చిలుమూరులంక (గ్రామం), చిలుమూరు (గ్రామం), ఐపూరు (గ్రామం), ఐపూరులంక (గ్రామం), సుగ్గునలంక (గ్రామం), చింతాలలంక (గ్రామం), పెదలంక (గ్రామం), గాజుల్లంక (గ్రామం), కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా.	

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ ప్రతిపాదిత మైనింగ్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు ఏవేని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేదీ, సమయము, వేదిక నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణ (EPH) కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 09-02-2026
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ

(c) eenadu

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

డ్రోన్ మార్ట్ యాప్‌పై అవగాహన

రేపల్లె అర్బన్: రేపల్లె రైతు సేవా కేంద్రంలో సోమవారం ఏపీ ఎమ్స్ 2.వో, డ్రోన్ మార్ట్ యాప్‌పై రైతులకు శిక్షణ నిర్వహించారు. వ్యవసాయశాఖ రేపల్లె సహాయ సంచాలకురాలు అద్దేపల్లి లక్ష్మి ఏపీ ఎమ్స్ 2.వో, డ్రోన్ మార్ట్ యాప్‌లపై అవగాహన కల్పించారు. వ్యవసాయానికి హార్వెస్టర్లు, యంత్ర పరికరాలు, డ్రోన్లు అద్దెకు తీసుకునే ప్రక్రియ వివరించారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవోలు మహేష్‌బాబు, బుష్, రమేష్‌బాబు, విజయరాజు, ఫరూక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ అద్దేపల్లి లక్ష్మి

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

కర్లపాలెం: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాపాయం తప్పుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్లపాలెం శాఖ ఛైర్మన్ ఇనకొల్లు పోలీసురావు తెలిపారు. కర్లపాలెం ఐలాండు కూడలిలో హెల్మెట్ ప్రాధాన్యం వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. వైస్ ఛైర్మన్ పరమానందకుమార్, కోశాధికారి రాజేష్, సభ్యులు విజయకుమార్, ధనుంజయరావు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

చెరుకుపల్లి: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ సభకు అధ్యక్షత వహించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ? బావాజీపాలెం ఊరుబయట రోడ్డు పక్కన చెత్త గుట్టలుగా పేరుకుని దుర్వాసన వస్తోంది. - **సుభాని, బావాజీపాలెం** ✔ సిబ్బందిని పంపి చెత్త తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - **రహ్మతుల్లా, పంచాయతీ కార్యదర్శి, బావాజీపాలెం**

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె ఏడోవార్డు అగ్రహారం రోడ్డులో రెండు, పెదమసీదు సమీపంలో మూడు చేతిపంపులు పనిచేయడం లేదు. - **కిశోర్, ప్రసాదరావు** ✔ వెంటనే చేతిపంపులకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం. - **శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె**

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? మండలంలోని కోమలిలో పొలాలకు, శ్మశాన వాటికకు వెళ్లే సీసీ రహదారిపైకి ముళ్లపొదలు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **రమేష్, కోమలి** ✔ పరిశీలించి వెంటనే తొలగిస్తాం. - **శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, కోమలి**

వేమూరు, న్యూస్‌టుడే: ? జంపని పదోవార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాల్వల్లో పూడిక ఉండటంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. - **స్థానికులు** ✔ వెంటనే పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. - **రవికుమార్, ఎంపీడీవో**

వీధి దీపాల ఏర్పాటు

స్పందన: రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం పేటేరు గొడపాలెం, బేతపూడి పంచాయతీ అంబేడ్కర్ విగ్రహం ఏరియాలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ఈనెల 8న 'ఈనాడు' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన కార్యదర్శులు ప్రసాద్, నాగేశ్వరరావు సోమవారం కార్మికులను పంపి 10 విద్యుత్తు స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయించారు.

ఎదురెదురుగా వాహనాలు... తొలగడానికి తిప్పలు

న్యూస్‌టుడే, భట్టిప్రోలు, కొల్లూరు

మండల కేంద్రాలైన భట్టిప్రోలు, కొల్లూరుల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. జనాభాకు అనుగుణంగా రహదారుల విస్తరణ లేకపోవడం, వాహనాలు పెరగడం వంటి కారణాలతో సమస్య జటిలమవుతోంది. బస్సుకు ఎదురుగా మరో వాహనం వస్తే తప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా భట్టిప్రోలులోని చావలి సెంటరులో ఉదయం, సాయంత్రం వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకుదారికి తోడు ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉండటం ప్రమాదకరంగా మారింది. ట్రాఫిక్ స్తంభించినప్పుడు ద్విచక్ర వాహనదారులు పక్క వీధుల్లో నుంచి ఆగుతూ.. సాగుతూ వెళ్లాల్సి వస్తోంది. రోడ్ల మలుపుల

భట్టిప్రోలులో ఆర్టీసీ బస్సు ఇలా..

వద్ద చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించడంతో వాహనాలు సక్రమంగా వెళ్లలేకపోతున్నాయి. ఈ క్రమంలోనే భారీ లారీలు వస్తుండటంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడే స్తంభిస్తోంది.

సర్వేలతో కాలయాపన

భట్టిప్రోలు గ్రామంలో ఆక్రమణలను తొలగించేందుకు నాలుగేళ్ల క్రితం పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. అనంతరం అధికారులతో సర్వే చేయించారు. స్థానిక రైల్వేగేటు వద్ద నుంచి అద్దేపల్లి మసీదు వరకు సర్వే చేసి ఏ మేరకు ఆక్రమణలున్నాయో గుర్తించారు. కాలం గడుస్తుండటమే తప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల బస్సులు వచ్చినప్పుడు తప్పుకోలేని పరిస్థితి ఉంది. స్థానిక రథం సెంటరు, పాత ఆంధ్రా బ్యాంకు, చావలి సెంటర్లలో ప్రధాన రోడ్ల వెంబడి వ్యాపార దుకాణాలు ఉండటంతో రాకపోకలు స్తంభిస్తున్నాయి. వాహనాల రద్దీతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రయాణించేటప్పుడు కొద్దిసేపు విధులను నిర్వహించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తున్నారు. ఈ విషయమై ఎస్సై శివయ్య మాట్లాడుతూ వాహనాలు రద్దీగా ఉండే సమయాల్లో రోడ్లపై వాహనాలు నిలిపితే అపరాధ రుసుం విధిస్తామని వాహనదారులు గమనించాలన్నారు. రాకపోకలు సజావుగా సాగేలా చూస్తామని చెప్పారు.

తీర ప్రాంత భద్రతపై అవగాహన అవసరం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: తీరప్రాంత భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ చేపట్టిన(సీఐఎస్ఎఫ్) సైకిల్‌ర్యాలీ స్ఫూర్తిదాయకమని తహసీల్దార్ పద్మావతి అన్నారు. వందేమాతరం గేయం ఆమోదించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ విశాఖపట్నం నుంచి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్న సైకిల్‌యాత్ర సోమవారం చెరుకుపల్లికి చేరుకుంది. యాత్ర బృందానికి మండల అధికారులు, తెదేపా నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంస్థ గ్రూప్ కమాండెంట్ రోషన్ రాజా మాట్లాడుతూ ఆయుధాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ చొరబాట్లు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై తీరప్రాంత ప్రజలకు అవగాహన కల్పించటం, ప్రజల్లో జాతీయసేవా భావం పెంపొందించటం ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. డిప్యూటీ కమాండెంట్ రిషబ్ దేవాంగన్, అసిస్టెంట్ కమాండెంట్ అరవింద్‌కుమార్ శర్మ, ఎస్సై అనిల్‌కుమార్, తెదేపా నాయకులు రాధాకృష్ణమూర్తి, రామకృష్ణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ సభ్యులతో అధికారులు, నేతలు

రైతులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా పని చేస్తోందని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె పశుసంవర్ధకశాఖ కార్యాలయం ఎదుట సోమవారం రెండు నూతన సంచార వాహనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రేపల్లె, నిజాంపట్నం, చెరుకుపల్లి, నగరం మండలాలకు కలిపి రెండు సంచార వాహనాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వాహనాల ద్వారా పశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెదేపా నేత పిచ్చయ్య, పశుసంవర్ధకశాఖ తెనాలి డిప్యూటీ డైరెక్టర్ నాంచారయ్య, సీఐ మల్లికార్జునరావు, వైద్యులు ప్రవీణ్‌కుమార్, హేమప్రియ, రంజిత సిబ్బంది పాల్గొన్నారు.

సంచార వాహనం ప్రారంభిస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్

బాలిక అదృశ్యం

వేమూరు: పదోతరగతి చదువుతున్న బాలిక అదృశ్యమైంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక భట్టిప్రోలు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోలీసులు బాలిక ఆచూకీ కోసం రెండు బృందాలుగా ఏర్పడి వెతుకుతున్నట్లు సమాచారం. భట్టిప్రోలుకు చెందిన ఓ యువకుడు ప్రేమ పేరుతో బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

పనులు నిలిపేసి.. సిమెంట్ గడ్డ కట్టించి..

న్యూస్‌టుడే, వేమూరు: పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉన్నాయి. అప్పట్లో వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. చాలాచోట్ల పనులు దక్కించుకున్న గుత్తేదారులు కమీషన్ల కోసం కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభంకాక మునుపే అవసరానికి మించి సిమెంటు, ఇనుము తదితరాలను సరఫరా చేశారు. ఆ సామగ్రిని ఆరుబయటే పడేసి పట్టలు కప్పారు. దీంతో వందలాది బస్తాల సిమెంటు గడ్డ కట్టి పనికి రాకుండా పోయింది. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అధికారులు మాత్రం తమకేమీ తెలియదన్నట్లు మిన్నకుండి పోయారు. నేటికీ వాటిని పట్టించుకున్న నాథులు లేరు.

● రెండో విడత నాడు-నేడు ద్వారా మండల పరిధిలోని 18 పాఠశాలల ప్రాంగణాల్లో అదనపు గదుల నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం రూ.3.27కోట్ల నిధులు కేటాయించింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు అందులో రూ.2.97 కోట్ల నిధులు ఖర్చు చేశారు. కానీ ఎక్కడా పనులు పూర్తి చేసిన దాఖలాలు లేవు. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తయ్యేదెప్పుడు.. విద్యార్థుల వెతలు తీరేదెప్పుడని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎంఈవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అసంపూర్తి నిర్మాణాల వివరాలు ఇప్పటికే ఉన్నతాధికారులకు అందజేశాం. వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జంపని ఉన్నత పాఠశాలలో గడ్డకట్టిన సిమెంటు

చావలి ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా భవనం

పదిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పదిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యమని జిల్లా విద్యాశాఖాధికారి డి.శ్రీనివాస్ అన్నారు. పదిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 30 రోజుల కార్యక్రమాన్ని మొదలు పెట్టగా సోమవారం మండలంలోని గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. బాపట్ల డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో పదవ తరగతిలో వెనుకబడిన 180 మంది విద్యార్థులకు ఇక్కడ 30 రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. నిత్యం పాఠ్యాంశాల వారీగా ఉపాధ్యాయులు ఈ విద్యార్థులకు బోధిస్తారు. దానికి తగిన ప్రశ్నలు, జవాబులపై సాధన చేయిస్తారు. పరీక్షలు నిర్వహించి మార్కుల ఆధారంగా వీరందరినీ ఇతర విద్యార్థులతో పాటు చదువులో ముందుకు తీసుకెళ్లేలా కార్యక్రమం ఉంటుందన్నారు. భట్టిప్రోలు, నిజాంపట్నం, చెరుకుపల్లి ఎంఈవోలు దేవరాజు, శేషగోపాలం, నవీన్‌కుమార్, లాజర్, హెచ్‌ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

పునశ్చరణలో విద్యార్థులు

సైన్సు ప్రాజెక్టుల్లో విద్యార్థుల ప్రతిభ

కొల్లూరు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో రేవతి సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న జరిగిన సైన్సు ప్రాజెక్టుల్లో కొల్లూరు శ్రీరామ సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 15 మంది తొమ్మిది ప్రాజెక్టులను ప్రదర్శించారు. సీనియర్స్ విభాగంలో పాస్‌వర్డ్ బేస్డ్ ఎలక్ట్రికల్ లైనమ్యాన్స్ సేఫ్టీ సిస్టమ్ ప్రాజెక్టులో కె.శ్రీజ, టి.కీర్తిశ్రీ కుసుమ మొదటి బహుమతికి ఎంపికై రూ.4 వేలు నగదు, జ్ఞాపిక అందుకున్నారు. జూనియర్స్ విభాగంలో అబ్‌స్టాకిల్ అవైడెన్స్ రోబోట్ ప్రాజెక్టులో బి.వైష్ణవి, జె.హరిప్రియ ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు నగదు అందుకున్నారు. పలువురు విద్యార్థినులు కన్సోలేషన్ బహుమతులు, అరవింద గుప్త అవార్డులు సాధించారు. రేవతి సైన్స్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ బి.శ్రీనివాస్, రామానుజన్ మ్యాథ్స్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ, మోడరన్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ ఛైర్మన్ ఎస్.వి.రావులు విజేతలకు బహుమతులు అందించారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ తులసి విష్ణు ప్రసాద్, ప్రిన్సిపల్ కె.శ్రీకాంత్, ఉపాధ్యాయులు, ప్రాజెక్టు గైడ్ ఐతిరెడ్డి సురేష్ అభినందించారు.

ప్రశంసాపత్రం, బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పెదపల్లి పంట కాలువలో గుర్రపు డెక్క

నీరు ముందుకు కదిలేదెలా..!

నగరం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పంటలకు సాగు నీరందించేందుకు పెదపల్లి, గొల్లపాలెం, చినమట్లపూడి గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెదపల్లి గొల్లపాలెం నుంచి చినమట్లపూడి వరకు కాలువలో తూటికాడ, గుర్రపుడెక్క పెరిగి సాగు నీరు ముందుకు కదలడం లేదు. దీంతో దిగువ రైతులు మోటార్ల సాయంతో పంటలను కాపాడుకుంటున్నారు. గుర్రపు డెక్క, తూటికాడను తొలగించాలని అధికారులను కోరుతున్నారు.

సంపద కేంద్రం.. పిల్లర్లకే పరిమితం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద తయారు చేసి పంచాయతీలో ఆదాయం పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెంలో సంపద తయారీ కేంద్ర నిర్మాణం అయిదేళ్ల నుంచి పిల్లర్ల దశ దాటలేదు. దీంతో గ్రామం నుంచి వచ్చే చెత్తను కాల్చుతున్నారు. అధికారులు స్పందించి సంపద కేంద్రాన్ని పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సచివాలయ భవన నిర్మాణం వద్ద ఇలా..

పనులు పూర్తి చేయరూ..

నగరం, న్యూస్‌టుడే: యేలేటిపాలెంలో రేపల్లె రహదారి పక్కన సుమారు రూ.80 లక్షల వ్యయంతో సచివాలయ భవనంతో పాటు రైతుసేవా కేంద్ర భవనాల నిర్మాణానికి 2022లో పునాదులు వేశారు. అనంతరం పనులు నిలిచిపోవడంతో పిల్లర్లకు పిచ్చిమొక్కల తీగలు అల్లుకుంటున్నాయి. ఇనుప చువ్వలు తుప్పు పట్టిపోతున్నాయి. అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకుని రేపల్లె మండలం చినఅరవపల్లి శ్రీబాలకోటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 15న జరిగే తిరునాళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 14న పశుపోషకులు పశుసంపదతో గుడిచుట్టూ ప్రదక్షణలు చేసి స్వామివారిని దర్శించుకుంటారని ఈవో వెంకటప్పలాచార్యులు తెలిపారు. 15న తిరునాళ్ల జరుగుతుందన్నారు.

ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు

పతకాలు గెలిచిన విద్యార్థులు

జాతీయ కరాటే పోటీల్లో పతకాలు

బాపట్ల, బాపట్ల వెస్ట్: తాడేపల్లిలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపి పలు విభాగాల్లో పతకాలు గెలిచారు. బాలికల విభాగంలో పి.చైత్ర, ఎ.తన్వి బంగారు పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ఎస్‌కే షాహిర్ రజతం, అండర్-40 కిలోల విభాగంలో యామిని శ్రీనిధి పసిడి, అండర్-30 కిలోల విభాగంలో వరుణ్‌తేజ్ రజత పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు గెలిచిన క్రీడాకారులను కరాటే సంఘ రాష్ట్ర నేత రవిబాబు, శిక్షకుడు భావనారాయణ అభినందించారు.

రెసిడెన్షియల్ శిక్షణకు 19 మంది విద్యార్థులు

అమృతలూరు: పదో తరగతిలో రైజింగ్ స్టార్స్‌గా గుర్తించిన 19 మంది విద్యార్థులను రెసిడెన్షియల్ శిక్షణ నిమిత్తం సోమవారం బాపట్ల పంపినట్లు ఎంఈవోలు రమేష్‌బాబు, వనజాక్షి తెలిపారు. వీరిలో 18 మంది బాలురు బాపట్లలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఒక బాలిక యాజలి జడ్పీ ఉన్నత పాఠశాలలోని శిక్షణ తరగతులకు వెళ్లారన్నారు.

బాపట్ల వెళుతున్న పదో తరగతి విద్యార్థులతో ఎంఈవోలు రమేష్‌బాబు, వనజాక్షి

వాలీబాల్ పోటీలు విజయవంతం చేయండి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: పులికొండ రాధాకృష్ణ గుప్త, కొసన సుబ్బారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటును విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. టీఎంరావు ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు పర్యవేక్షణలో ఈనెల 14, 15 తేదీల్లో పాఠశాల ఆవరణలో పోటీలు జరుగుతాయన్నారు. ముఖ్యఅతిథిగా అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఇండియన్ వాలీబాల్ కోచ్ ఆరికపూడి రమణరావు హాజరవుతారని చెప్పారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి జట్లు పాల్గొంటాయని చెప్పారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు చొప్పున క్రీడాకారులకు అందిస్తామని చెప్పారు. టోర్నమెంట్ కమిటీ ప్రతినిధులు పులికొండ మల్లికార్జునరావు, అల్లాభక్షు, సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ కమిటీ ఎంపిక

కొల్లూరు, న్యూస్‌టుడే: మండల రెవెన్యూ శాఖ నూతన కమిటీ ఎంపిక సోమవారం జరిగింది. అధ్యక్షులుగా చిలకా సుధీర్, ఉపాధ్యక్షుడిగా గాలి రాజేష్, కార్యదర్శులుగా మోపర్తి మోజీలత, అన్నపురెడ్డి మేరీజ్యోతి, కమిటీ సభ్యులను నియమించారు.

మత్తుకు బానిస కావొద్దు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: మత్తుకు ప్రజలు బానిసలు కావొద్దని వెదుళ్లపల్లి ఎస్సై భాగ్యరాజు అన్నారు. వెదుళ్లపల్లి కూడలిలో సోమవారం మత్తు పదార్థాలు, ఎన్‌డీపీఎస్ యాక్ట్‌పై ప్రజలకు సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తుకు బానిసైతే ఆరోగ్యంతో పాటు కుటుంబాలు సర్వనాశనం అవుతాయన్నారు. డ్రగ్స్ విక్రయించే, కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న భాగ్యరాజు, పోలీసులు

లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాటం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని చేనేత కార్మిక సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరూ కలిసి కట్టుగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఒప్పంద ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనం పెంచాలని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చకుండా కొనసాగించాలని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు పప్పల మనోజ్, మురుగుడు సత్యనారాయణ, నాగరాజు, దీపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పందుల సంచారంతో అవస్థలు

న్యూస్‌టుడే, చెరుకుపల్లి గ్రామీణ

చెరుకుపల్లిలో పందుల సంచారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో వీటి సంఖ్య మరింత పెరిగింది. పెంపకందారులు వదిలేస్తుండటంతో యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. వ్యర్థాలను చిందర వందర చేయడంతో దుర్వాసన వస్తోంది. సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో ఇదే పరిస్థితి ఎదురైతే పంచాయతీ అధికారులు పందుల పెంపకందారులకు నోటీసులు ఇచ్చారు. సమావేశాలు నిర్వహించి వాటిని కట్టడి చేయాలని ఆదేశించారు. వినకపోవడంతో చివరికి పందులను రాత్రి సమయంలో పట్టించి అడవులకు తరలించారు. తర్వాత మూడేళ్ల వరకు చెరుకుపల్లిలో సమస్య రాలేదు. మళ్లీ ఇప్పుడు సమస్య అధికమైంది. దీనిపై ఈవోపీఆర్‌డీ శ్రీనివాసన్ మాట్లాడుతూ సమస్య మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే పందుల పెంపకందారులకు పలుమార్లు చెప్పాం. విషయం ఉన్నతాధికారులకు చెప్పి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

చెరుకుపల్లి కొత్తపేటలో ఇళ్ల వద్ద పందులు..

పరిసరాల్లో తిరగడంతో దుర్వాసన

ఇళ్ల పరిసరాల్లో పందులు సంచరిస్తుండటంతో దుర్వాసన వస్తోంది. అనారోగ్యకర పరిస్థితులు ఎదురవుతున్నాయి. వాటి సంఖ్య పెరగడంతో వ్యర్థాల్లో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. అధికారులకు చెప్పినా సమస్య తీరలేదు. ఉన్నతాధికారులు స్పందించాలి. ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి. పందులను కట్టడి చేయాలి. -కె.లక్ష్మి, శాంతినగర్, చెరుకుపల్లి

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

బాపట్ల, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన వెటరన్ క్రీడాకారులు పలు విభాగాల్లో ప్రతిభ చూపి పతకాలు గెలిచారు. 60 ఏళ్ల పైబడిన విభాగంలో బత్తుల సాంబశివరావు హైజంప్‌లో రజత పతకం, 50 ఏళ్ల విభాగంలో మురళీకృష్ణారెడ్డి పోల్‌వాల్ట్‌లో రజతం, 75 ఏళ్ల విభాగంలో రామారావు 5 కి.మీ. నడక పోటీల్లో కాంస్య పతకాలు సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ల అథ్లెట్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కే నజీర్, కుంభా సాంబశివరావు సోమవారం అభినందించారు.

పతకాలతో మురళీకృష్ణారెడ్డి, రామారావు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: కాకుమాను మండలం కొమ్మూరుకు చెందిన మూకిరి రత్నరాజు(38) బాపట్ల పట్టణం శారదాపురికాలనీలోని బంధువుల ఇంటికి సోమవారం వచ్చాడు. నోటినుంచి నురుగ వచ్చి పడిపోయాడు. చికిత్స నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రికి బంధువులు తరలించగా అప్పటికే మృతి చెందాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

ఫొటోగ్రాఫర్‌కు అవార్డు

బాపట్ల, న్యూస్‌టుడే: ఇండియన్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ఫెస్టివల్, సిగ్మా ఆర్ట్ ఫొటోగ్రఫీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వెడ్డింగ్ ఛాయాచిత్రాల పోటీల్లో బాపట్ల మండలం ముత్తాయపాలేనికి చెందిన ఫొటోగ్రాఫర్ పీవీఎస్ నాగరాజు తీసిన వివాహ వేడకల్లో వధూవరుల చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా నాగరాజు అవార్డు అందుకున్నారు. ఆయనను బాపట్ల ప్రగతి ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులు పులుగు నాగేశ్వరరావు, జూలకంటి కృష్ణారావు, అధ్యక్షుడు ఎం.సుధాకర్, కార్యదర్శి బీఎం జయరావు అభినందించారు.

ప్రతిభావంతులకు సన్మానం

కొల్లూరు: గ్రూప్-1 ఫలితాల్లో కొల్లూరుకు చెందిన కనపాల రాజా మ్యాథ్యు, ఇటీవల డాక్టరేట్ అవార్డు అందుకొన్న పులివర్తి సోమయ్యలను సోమవారం ఆది జాంబ సేవా సంఘం, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రత్యేక వాహనంపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సేవా సంఘం నాయకులు కొండూరు సురేష్, కొమ్మూరి సుబ్బారావు, చొప్పర చింతయ్య, కనపాల బాబు, తదితరులున్నారు.

ఎంజీనరేగాను కొనసాగించాలి

బాపట్ల: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని(ఎంజీనరేగా) అదే పేరుతో కేంద్రం కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. ఏపీవో కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. వీబీజీరామ్‌జీ పేరుతో ఏప్రిల్ ఒకటి నుంచి కేంద్రం అమలులోకి తెస్తున్న పథకం వద్దన్నారు. ఎంజీనరేగాలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు ఇస్తుందన్నారు. వీబీజీరామ్‌జీలో కేంద్రం వాటా 60 శాతానికి పరిమితం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. నిధుల కొరతతో పనులు నిలిచి కూలీలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ నేతలు అశోక్, యలమంద, నరసింహ పాల్గొన్నారు.

వెట్టి చాకిరి నిషేధం.. ర్యాలీ

బాపట్లటౌన్: వెట్టిచాకిరి వ్యవస్థను ప్రభుత్వం నిషేధించి 50 ఏళ్లు అవుతుందని తహసీల్దారు షేక్ షలీమా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషోత్తంరావు అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (సిఫార్ట్) ఆధ్వర్యంలో పట్టణంలోని గడియారస్తంభం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీడీపీవో శివపార్వతి, అసిస్టెంట్ లేబర్ అధికారి సాయిజ్యోతి, సిఫార్ట్ కోఆర్డినేటర్ బి.కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది
నేను అనగా కొల్లి శేషకృష్ణ, తండ్రి: కొల్లి లక్ష్మణరావు, వయస్సు: 63 సం॥లు, నల్లూరు గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా తెలియజేయునది ఏమనగా!
నా తండ్రిగారైన కొల్లి లక్ష్మణరావు గారి పేరుతో రేపల్లె సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన నెం.551/1981 విక్రయ దస్తావేజును నేను నల్లూరు గ్రామం నుండి బయల్దేరి రేపల్లెలో జిరాక్స్ తీసుకొని తిరిగి వెళుతుండగా దస్తావేజుల కవర్ రేపల్లె పరిధిలో ఎక్కడో పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.
✆ 9550349552

(c) eenadu

చీరాల

•చీరాల •పర్చూరు

కళ్లజోళ్ల పంపిణీ

కళ్లజోళ్లు అందుకున్న విద్యార్థులు

కారంచేడు, న్యూస్‌టుడే: మండల పరిధి కొడవలి వారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలోని 16 మంది విద్యార్థులకు సోమవారం ఉచిత కళ్లజోళ్లు అందజేశారు. గతేడాది సెప్టెంబర్‌లో కంటి పరీక్షలు నిర్వహించగా కళ్లజోళ్లు అవసరమైన వారికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు దగ్గుబాడు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, కె.మాధవరావు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊరి బడిని కాపాడుకుందాం

మార్టూరు, న్యూస్‌టుడే: మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం' అనే గోడపత్రికను సోమవారం తహసీల్దార్ ప్రశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో వస్రామ్‌నాయక్‌లు ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కందిమళ్ల రవి, సభ్యులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు, యూటీఎఫ్ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

చీరాల, న్యూస్‌టుడే: ? వైఎంతైనా దిగి కారంచేడు గేటు వైపు వెళ్లే రోడ్డులో లైట్లు వెలగడం లేదు. - ఇమ్మానియేల్,
✔వెంటనే సమస్య పరిష్కరిస్తాం. - ఎలక్ట్రిసిటీ ఇన్‌ఛార్జి బాషా

వెలిగిన వీధి దీపాలు

✤ **స్పందనకు వందనం** చినగంజాం, న్యూస్‌టుడే: పెద గంజాం పరిధి దళితవాడలో వీధి దీపాలు వెలగడం లేదని ఈ నెల 6న 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి స్థానికులు సమస్యను తీసుకురాగా, వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి కె.కృపారావు సోమవారం ఒప్పంద విద్యుత్తు కార్మిక సిబ్బందిని పంపించి, వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

ఇంకొల్లులో కాగడాల ప్రదర్శన

ఇంకొల్లు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇంకొల్లులో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న పాల, పప్పుదినుసులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విధానాలకు నిరసనగా ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం, రైతు సంఘాలు, సీఐటీయూ నాయకులు రామకోటేశ్వరరావు, వెంకట్రావు, యేసయ్య, గంగయ్య, సాంబయ్య, లింకన్, గోవిందరాజులు, ఆదెయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చెరువుల్లో నీరు ఇలాగేనా ఉండేది?

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే

ఆ తాగు నీటి చెరువులు.. ఎప్పటికప్పుడు శుద్ధపరచకపోవడంతో ఆకుపచ్చ రంగులో మారి దుర్వాసన వెదజల్లుతున్నాయి.. వేసవిలోనే నీటిని కొనుక్కుంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పర్చూరు మండలంలో-19, కారంచేడు మండలంలో-13 చొప్పున ప్రజల తాగునీటి సౌకర్యార్థం చెరువులు ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 50 శాతానికి పైగా నీటి నిల్వలు ఉండగా వేసవి సమీపిస్తున్న దృష్ట్యా నీటి వినియోగం పెరిగే అవకాశం ఉంది.

కారంచేడు లైబ్రరీ వద్ద చెరువులో రంగుమారిన నీరు

కారంచేడులోని గ్రంథాలయం వద్ద గల చెరువు(ఆరెకరాలు), పర్చూరు మండలం చినగర్నేపూడిలోని చెరువు(మూడెకరాలు), అన్నంబొట్లవారిపాలెంలోని చెరువు(సుమారు పదెకరాలు)ల్లో నీరు పూర్తిగా రంగుమారింది. ప్రధానంగా వీటికి అవుట్‌లెట్ లేకపోవడమే ఇందుకు కారణంగా కానొస్తుంది. కొంతకాలంగా అన్నంబొట్లవారిపాలెంలోని చెరువుకు కొమ్మమూరు కాలువ నుంచి నీరు అందడంలేదు. దీంతో ఉన్న నీరు పూర్తిగా దుర్వాసన వెదజల్లుతోంది. దీని నుంచి 12 గ్రామాలకు నీటి సరఫరా అవుతోంది. ఇక చినగర్నేపూడిలోనూ ఇదే పరిస్థితి తలెత్తడంతో ప్రజలు వేసవి లేక తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నామని చెబుతున్నారు. కారంచేడులోని లైబ్రరీ వద్ద గల చెరువులో నీరు ఆకుపచ్చ రంగులోకి మారింది. వీటిని శుభ్రపరిచి కొన్నేళ్ల గడిచిందని, నీటిని తొలగించేందుకు అవుట్‌లెట్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో వేసవి సమయంలో మళ్లీ చెరువుల్లోకే నీరు నింపుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. చెరువులోని నీటిని మొత్తం బయటకు తరలించి, క్లోరినేషన్‌తో పాటు ఎండబెట్టి మళ్లీ నింపడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు.

❖ ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చంద్రను వివరణ కోరగా కారంచేడులోని చెరువుకు అవుట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు కోరుతూ ప్రతిపాదనలు పంపామని, చెరువుల్లో నీటిని నింపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రత్యేక తరగతులకు తరలిన విద్యార్థులు

కారంచేడు, న్యూస్‌టుడే: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. చీరాల ఇంజినీరింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో పది విద్యలో వెనుకబడిన మండలంలోని 18 మందిని సోమవారం ప్రత్యేక తరగతులకు పంపామని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని హెచ్ఎం ఎస్.సుబ్రహ్మణ్యం సూచించారు.

12న విద్యుత్తు అదాలత్

చీరాల, న్యూస్‌టుడే: ఈనెల 12న ప్రత్యేక విద్యుత్తు వినియోగదారుల అదాలత్ జరుగుతుందని ఈఈ కె.జాన్‌థామస్ తెలిపారు. పాపరాజుతోటలోని బాపనమ్మ కల్యాణ మండపంలో ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకు జరిగే అదాలత్‌లో సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

సోపిరాల శివాలయం సందర్శన

కమిటీ ప్రతినిధులతో దేవాదాయ శాఖాధికారి నాగయ్య

చినగంజాం, న్యూస్‌టుడే: సోపిరాల శివాలయాన్ని బాపట్ల జిల్లా దేవాదాయ శాఖాధికారి ఎం.నాగయ్య సోమవారం రాత్రి సందర్శించారు. ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్ల ఏర్పాట్లపై వివరాలను ఆలయ కమిటీ ప్రతినిధులు తుమ్మలపెంట సీతారామయ్య, నున్నా హరినాథ్‌బాబులను అడిగి తెలుసుకున్నారు. తిరునాళ్ల నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ కమిటీకి పలు సూచనలు ఇచ్చినట్లు నాగయ్య తెలిపారు. అనంతరం పూజల్లో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు పి.పద్మనాభయ్య, వి.రామసుబ్బారావు, యువకులు ఉల్చి అంజినాయుడు, ఎన్.గోపి, పి.శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వరరావు, ఈవోలు పోతిన శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, లెనిన్ రెడ్డి, శంకరమంచి హనుమంతరావు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలు సత్వరమే పరిష్కరించండి

పర్చూరు, కారంచేడు, చినగంజాం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల రెవెన్యూ కార్యాలయాల్లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌కు నాలుగు అర్జీలు అందాయి. పర్చూరు రెవెన్యూ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌కు రెండు, కారంచేడు రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, జి.నాగరాజులు తెలిపారు. వీటిని నిర్దేశిత గడువులోపు పరిష్కరిస్తామని వివరించారు.

✤ పీజీఆర్ఎస్‌కు ప్రజల నుంచి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ జె.ప్రభాకరరావు పేర్కొన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో పీజీఆర్ఎస్‌కు వస్తారని, వారి సమస్యలను మనం వారం రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. సర్వేకు సంబంధించి సోమవారం ఒక అర్జీ వచ్చిందన్నారు. ఎంపీడీవో కె.ధనలక్ష్మి, ఏపీఎం జి.పెద సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బసవరాణి పాల్గొన్నారు.

16 నుంచి ఆధార్ శిబిరాలు

పర్చూరు, న్యూస్‌టుడే: మండలంలోని విద్యార్థుల సౌకర్యార్థం ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్ సోమవారం తెలిపారు. 17 ఏళ్ల వయసు లోపు ఉండి బయోమెట్రిక్ అవసరమైన విద్యార్థుల సౌకర్యార్థం ఇవి చేపడుతున్నట్లు చెప్పారు. ఉప్పుటూరు, నూతలపాడు-2, పర్చూరు-3 సచివాలయాల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

చెట్లు తొలగించండి.. దారి బాగు చేయండి

భవంతి చుట్టూ పెరిగిన చెట్లు

కడవకుదురు (చినగంజాం), న్యూస్‌టుడే: కడవకుదురు రైల్వేస్టేషన్‌లో కొద్ది నెలల క్రితం నూతన భవనం నిర్మించారు. దానికి ఆనుకొని దక్షిణం వైపు దట్టంగా పెద్ద చెట్లు, ఉత్తరంగా చిల్ల చెట్లు పెరిగాయి. వీటిమధ్య పాముల సంచారం ఉంది. పగలు, రాత్రి అని తేడా లేకుండా పాముల వల్ల భయంగా ఉందని పలువురు ప్రయాణికులు అంటున్నారు. ఇక్కడ ప్యాసింజర్ రైళ్లు మాత్రమే ఆగుతాయి. ఆ సమయంలో బుకింగ్‌లో టిక్కెట్లు విక్రయిస్తారు. అప్పుడు వచ్చే ప్రయాణికులు భవనానికి ఉత్తరం వైపు నుంచి రైలు ఎక్కాలంటే నడిచి వెళ్లేందుకు సరైన సదుపాయం లేదు. సన్నటి కంకర రాళ్లు కాళ్లకు తగులుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు. భవనంలోకి వెళ్లాలంటే ఎత్తుగా మెట్లు నిర్మించారు. మెట్లు ఎక్కాలంటే ఊబకాయులు, వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారు. తమ బాధలను దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు రైల్వేస్టేషన్‌ను పరిశీలించి ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలు, చిల్లచెట్లను తొలగించాలని, నడిచి ప్లాట్‌ఫారంపైకి వెళ్లేలా దారిని బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎంజీనరేగాను కొనసాగించాలి

బాపట, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని(ఎంజీనరేగా) అదే పేరుతో కేంద్రం కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. ఏపీవో కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. వీబీజీరామ్‌జీ పేరుతో ఏప్రిల్ ఒకటి నుంచి కేంద్రం అమలులోకి తెస్తున్న పథకం వద్దన్నారు.

దుర్గ గుడి అభివృద్ధి పనులకు రూ.1,01,116 విరాళం

దాత రవికిరణ్‌కు విరాళం రసీదు అందజేస్తున్న దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, సభ్యులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అభివృద్ధి పనులకు బాపట్ల జిల్లా చినగంజాం మండలం సంతరావూరు గ్రామానికి చెందిన కొప్పుల రవికిరణ్ రూ.1,01,116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు పద్మావతి ఠాకూర్, సరోజనీదేవి, సరిత వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మురుగు కాలువపై చప్టా నిర్మించరూ

చప్టా నిర్మించాల్సిన ప్రాంతాన్ని చూపిస్తున్న వార్డు సభ్యుడు నాని

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు బస్‌స్టేషన్ దక్షిణం వైపు ముఖ ద్వారంలో మురుగు కాలువపై చప్టా శిథిలావస్థకు చేరింది. 1990లో నిర్మించినది కావడం, వాహనాల రద్దీ పెరుగుతున్న కారణంగా చప్టా కుంగిపోయింది. రక్షణ గోడలు పదేళ్ల క్రితమే కూలిపోయాయి. ఆర్టీసీ బస్సులతో పాటు 50 టన్నుల బరువుతో మార్టూరు ప్రాంతం నుంచి గ్రావెల్, కంకర, చినగంజాం ప్రాంతం నుంచి ఇసుక, ఉప్పు రవాణా వాహనాలు దీని మీదుగానే ప్రయాణిస్తున్నందున బలహీనంగా తయారైంది. గ్రామంలోని మురుగు చప్టా కిందుగా ప్రవహిస్తున్నందున గోడలు దెబ్బతిన్నాయి. ఇది ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నా నిర్వహణ పంచాయతీ చేపట్టింది. ఇది పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోకముందే విశాలంగా మరో చప్టా నిర్మించాలని 3వ వార్డు సభ్యుడు నాని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పర్చూరు, న్యూస్‌టుడే: ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ధర్మ నిధిని సమర్పించాలని సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పి.గోపికృష్ణ, సహ కన్వీనర్ ఎ.కృష్ణ కోరారు. సోమవారం స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మండలంలో ధర్మ రక్షణకు చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. సభ్యులు వాసుదేవరాజు, కె.అర్చన, పర్చూరు ఖండ ధర్మ ప్రచారక్ టి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణం

వైకుంఠపురం, విఠల్‌నగర్, పాపరాజుతోట(చీరాల, చీరాల అర్బన్), న్యూస్‌టుడే: అగ్నిమాపక కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇది పూర్తయి అందుబాటులోకి వస్తే ఎన్నో ఏళ్లుగా సిబ్బంది పడుతున్న ఇబ్బందులు తొలగినట్లే.

చీరాల అగ్నిమాపక కేంద్రం 1959లో నిర్మించారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వాహనాలు పెట్టడానికి ఒక పెద్దషెడ్, సిబ్బందికి ఒక గది, అధికారికి ఒక గది అంతే... ఆరు దశాబ్దాలు దాటడంతో అది పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో ఎక్కడ శిథిలాలు ఊడిపడతాయోనని సిబ్బంది ఆందోళన చెందేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉండేది. వర్షం పడితే నీరంతా లోపలే ఉండేది. దీనికితోడు రోజంతా ఉండే సిబ్బందికి సరైన వసతుల్లేవు. చీరాల, పర్చూరు నియోజకవర్గాలకు ఇదే అగ్నిమాపక కేంద్రం కావడంతో వాహనాలు పెట్టేందుకు సరైన వసతిలేక, సిబ్బంది అక్కడ ఉండలేక ఇబ్బంది పడేవారు. ఎన్నిసార్లు నూతన భవనం కోసం విజ్ఞప్తి చేసిన ప్రభుత్వాలు స్పందించలేదు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే చీరాల అగ్నిమాపక కేంద్రం పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేసింది. గత నవంబర్‌లో మంత్రి పార్థసారథి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య దీనికి శంకుస్థాపన చేశారు. పనుల ప్రారంభం నుంచి తొమ్మిది నెలల్లో దీన్ని పూర్తి చేయాలి. ఆరు నెలల్లోనే పూర్తి చేసి భవనాన్ని అగ్నిమాపక శాఖకు అప్పగించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయి. మధ్యలో ఇసుక కొరతతో పనులు కొంత నెమ్మదించినప్పటికి ప్రస్తుతం శ్లాబ్ వరకు వచ్చాయి.

భవనం గ్రౌండ్ ఫ్లోరుతో పాటు ఒక అంతస్థు నిర్మిస్తారు. కిందిభాగంలో వాహనాల పార్కింగ్‌తో పాటు కంట్రోల్‌రూం, సిబ్బంది గది ఉంటాయి. సామగ్రి నిర్వహణకు మరో గది ఉంటుంది. పైన అధికారి ఛాంబర్, కార్యాలయం, దస్త్రాలకు సంబంధించిన గది ఉంటాయి. భవిష్యత్తులో వాహనాలు పెరిగిన ఇబ్బంది లేకుండా నిర్మిస్తున్నారు. ఇక్కడ దాదాపు 17 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

నీటి సమస్యకు చెక్

ప్రస్తుతం ప్రధాన సమస్య నీటి లభ్యత. ఈ భవన నిర్మాణం పూర్తయితే ఆ సమస్య పరిష్కారం అవుతుంది. ఇక్కడే లక్ష లీటర్ల నీరు అందుబాటులో ఉండేలా ట్యాంకు మోటార్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిద్వారా ప్రమాదం జరిగిన వెంటనే నీటికి ఇబ్బంది లేకుండా సంఘటన స్థలానికి చేరుకోవచ్చు. అంతేకాదు భవిష్యత్తులో మరిన్ని ఆధునిక వాహనాలు అందుబాటులోకి వస్తాయి. పనులు మరో ఆరు నెలల్లో పూర్తవుతాయని అగ్నిమాపక కేంద్రం అధికారి వి.వి.రామకృష్ణ తెలిపారు. మంచి భవనంతో పాటు వసతులు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

కమ్మేసిన హిమం.. కనపడని మార్గం

చీరాల-ఒంగోలు రోడ్డుపై ఉదయం 9 గంటల సమయంలో మంచు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాంలో సోమవారం ఉదయం 9 గంటల వరకు మంచు కమ్మేసింది. దీని కారణంగా 216 జాతీయ రహదారి, చీరాల, ఒంగోలు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వాహనాలు చాలా నెమ్మదిగా నడిచాయి. పలు రైళ్లు తక్కువ వేగంగా వెళ్లాయి. గూడ మంచు కారణంగా రహదారులపై దగ్గరికి వచ్చే వరకు ఎదురుగా వచ్చే ఏ వాహనం అర్థం కాలేదని పలువురు వాహన చోదకులు తెలిపారు. మంచు కారణంగా చలికి ఇబ్బంది పడ్డామని వృద్ధులు తెలిపారు.

విద్యుదాఘాతంతో పేలిన టీవీ

కారంచేడు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దార్ కార్యాలయాల సమీపంలో నివసించే పేరం అంజమ్మ నివాసంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో టీవీ వద్ద మంటలు చెలరేగి, పేలింది. వెంటనే స్థానికులు ఆ శాఖ ఏఈ రాంబాబుకు సమాచారం అందించారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేసి మరింత ప్రమాదం సంభవించకుండా చర్యలు చేపట్టారు.

గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

గర్భిణులను పరీక్షిస్తున్న సాయిప్రశాంతి

కారంచేడు, న్యూస్‌టుడే: గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని పర్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆర్.సాయిప్రశాంతి సూచించారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులకు బీపీ, షుగర్, రక్తహీనత, హెచ్ఐవీ వంటి పలు రక్త పరీక్షలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం వారికి ఐరన్, క్యాల్షియం మాత్రలు అందజేశారు. వైద్యులు పి.పృథ్వీ, సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

నూతన వస్త్రాల పంపిణీలో రక్షణ సైన్యం మహిళా ప్రతినిధులు

వేటపాలెం, న్యూస్‌టుడే: మహిళలు జ్ఞానం కలిగి, సమాజ సేవలో పాలుపంచుకోవాలని రక్షణ సైన్యం చెన్నై ప్రతినిధులు ఆనందరాణి, కల్నల్ సాత్వికం, మేజర్ సువర్ణ కుమారి పేర్కొన్నారు. ఇదే సమయంలో మానవ అక్రమ రవాణాను అరికట్టాలని, దీనిపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం రక్షణ సైన్యం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన గృహసమితి ర్యాలీలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరానికి వంద కుర్చీలను విశ్రాంత ఉపాధ్యాయులు లేళ్ల దేవవరం కుమారుడు దేవకుమార్, రాణి అందజేశారు. కట్టా గంగయ్య వంద మంది పేద మహిళలకు ఉచితంగా వస్త్రాలు బహూకరించారు. నాయకులు విల్సన్ బొద్దుల, మేజర్ పద్మ విల్సన్, సంఘ పెద్దలు, స్త్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీరామ్ పరబ్రహ్మాచారికి సత్కారం

పరబ్రహ్మాచారి దంపతులను సన్మానిస్తున్న సభ్యులు

యద్దనపూడి, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిశోధనలో ఐవోటీ సెక్యూరిటీ, సాఫ్ట్ కంప్యూటింగ్ రంగాల్లో శ్రీరామ్ పరబ్రహ్మాచారి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించటం విశ్వబ్రాహ్మణ సమాజానికి ఎంతో గర్వకారణమని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణిదపు శ్రీనివాసరావు చెప్పారు. పరబ్రహ్మాచారిని సోమవారం యద్దనపూడి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి చేబ్రోలు రవిచంద్రాచారి, మండల సంఘం గౌరవాధ్యక్షుడు ఉండవల్లి సత్యనారాయణ, మండల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధి ఆత్మలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి ఎడ్లకు ప్రథమ స్థానం

ఆరుపళ్ల విభాగంలో మొదటి స్థానం గెలుపొందిన ఎంకేఎం బుల్స్ ఎడ్ల జత

యద్దనపూడి, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా నాదెండ్లలో జరిగిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శనలో యద్దనపూడికి చెందిన ఎంకేఎం బుల్స్ ఎడ్ల జత ప్రథమస్థానం సాధించాయి. ఆరు పళ్ల విభాగంలో ఇవి 4240 అడుగుల దూరాన్ని 15 నిమిషాల్లో లాగి రూ.50 వేల బహుమతిని గెలుచుకున్నట్లు యజమాని ఖాదర్‌మస్తాన్ సోమవారం తెలిపారు. ఈ విజయంతో 40 ఏళ్ల తర్వాత తమ గ్రామానికి చెందిన ఎడ్లు జాతీయస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వాలీబాల్ పోటీలు విజయవంతం చేయండి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: పులికొండ రాధాకృష్ణ గుప్త, కొసన సుబ్బారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటును విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. టీఎంరావు ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు పర్యవేక్షణలో ఈనెల 14, 15 తేదీల్లో పాఠశాల ఆవరణలో పోటీలు జరుగుతాయన్నారు. ముఖ్యఅతిథిగా అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఇండియన్ వాలీబాల్ కోచ్ ఆరికపూడి రమణరావు హాజరవుతారని చెప్పారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి జట్లు పాల్గొంటాయని చెప్పారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు చొప్పున క్రీడాకారులకు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ ప్రతినిధులు పులికొండ మల్లికార్జునరావు, అల్లాభక్షు, సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

బాపట్ల, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన వెటరన్ క్రీడాకారులు పలు విభాగాల్లో ప్రతిభ చూపి పతకాలు గెలిచారు. 60 ఏళ్ల పైబడిన విభాగంలో బత్తుల సాంబశివరావు హైజంప్‌లో రజత పతకం, 50 ఏళ్ల విభాగంలో మురళీకృష్ణారెడ్డి పోల్‌వాల్ట్‌లో రజతం, 75 ఏళ్ల విభాగంలో రామారావు 5 కి.మీ. నడక పోటీల్లో కాంస్య పతకాలు సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ అథ్లెట్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కే నజీర్, కుంభా సాంబశివరావు తదితరులు సోమవారం అభినందించారు.

తిరుపతి లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కలియుగ దైవం తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్ పేర్కొన్నారు. రామకృష్ణాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇకనైనా ఈ అసత్య ప్రచారాలు మానుకొని, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చీరాల బ్రాంచ్-01009, వుటుకూరి బిల్డింగ్, దర్బార్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా-523155. ఇ-మెయిల్ : sbi.01009@sbi.co.in

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

NPA: EB-MSME-CC A/c No: 38289743309

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.04.11.2025** నాటికి **రూ.7,36,844/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : 1) M/s జయలక్ష్మి ట్రేడర్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ నీరుకట్టు నరేంద్ర బాబు,** తండ్రి : రామారావు, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గాజుల వెంకటేశ్వర్లు, తండ్రి : వెంకయ్య, డి నెం. 1-11/106, VVS రైస్ మిల్, పాపాయిపాలెం రోడ్, కొత్తపేట, చీరాల, బాపట్ల జిల్లా-523157. **2) శ్రీ నీరుకట్టు నరేంద్ర బాబు, తండ్రి : రామారావు, మేనేజింగ్ పార్ట్‌నర్ కమ్ హామీదారు :** M/s జయలక్ష్మి ట్రేడర్స్, డి నెం. 13-7-14, జేస్సాపాలెం, చీరాల, బాపట్ల జిల్లా-523155. వార్లను కోరుతూ **తేది.04.11.2025** న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. డిమాండ్ నోటీసును **తేది.30.11.2025** న ఈనాడు మరియు ది హాన్స్ ఇండియా దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 సందలి రూల్ 8 ప్రకారం అతడు/ఆమె దిగువ వివరించిన ఆస్తిని తేది **04.02.2026** న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **రూ.7,36,844/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.04.11.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

శ్రీ నీరుకట్టు నరేంద్రబాబు, తండ్రి : రామారావు గారి పేరున ఉన్న ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.3218/2008, తేది.15.07.2008, రిజిష్టర్డ్ ఎస్.ఆర్.ఓ చీరాల

పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల ఎస్.డి., వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామ పంచాయితీ, కొత్తపేట గ్రామం సర్వే నెం.112/9, సమీప డోర్ నెం.13-121, బ్లాక్ నెం.13, ప్లాట్ నెం.46 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 1.05 ½ సెంట్లులోని విస్తీర్ణం 204 చ॥గ॥లు (లేదా) 170.5 చ॥మీ॥లు స్థలం. **హద్దులు : తూర్పు** : ఇంటూరి సుబ్బారావు ఇతరుల స్థలం – 43-06 అ॥లు, **దక్షిణం** : ప్లాట్ నెం.45 స్థలం – 42-09 అ॥లు, **పడమర : 20.00 అ॥ల** వెడల్పు రోడ్డు – 43-06 అ॥లు, **ఉత్తరం** : ప్లాట్ నెం.47 స్థలం – 41-09 అ॥లు. పై హద్దుల యందు విస్తీర్ణం 204 చ॥గ॥లు (లేదా) 170.5 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం మాత్రమే.

తేది : 04.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : చీరాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల బ్రాంచ్, బాపట్ల జిల్లా

(c) eenadu

ఈనాడు
చిత్తూరు
మంగళవారం ఫిబ్రవరి 10, 2026 5

ఒక్కో క్షేత్రంలో.. ఒక్కో రీతిలో భోళాశంకరుడికి బ్రహ్మోత్సవాలు జరుపుతుండటం సంప్రదాయంగా వస్తోంది. భక్తులు భూకైలాసంగా భావించే శ్రీకాళహస్తిలో ద్వాదశ రాత్రుల దివ్య వైభవంగా నిర్వహించడం విశేషం. 10న భక్తరాత్రి భక్తకన్నప్ప కొండపై ధ్వజారోహణం, 11న దేవరాత్రి ముక్కంటి ఆలయంలో ధ్వజారోహరణం, 12న భూత రాత్రి భూత, శుక వాహన సేవలు, 13న గాంధర్వరాత్రి రావణ, మయూర వాహన సేవలు, 14న నాగరాత్రి శేష, యాళీ వాహన సేవలు, 15న మహాశివరాత్రి నంది, సింహ వాహన సేవలు, 16న బ్రహ్మరాత్రి ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 17న స్కందరాత్రి స్వామి, అమ్మవార్ల కల్యాణం, గజ, సింహ వాహన సేవలు, 18న ఆనందరాత్రి శివకామసుందరి, నటరాజస్వామి కల్యాణం, 19న రుషిరాత్రి కైలాసగిరి ప్రదక్షిణ, అశ్వ, సింహ వాహనసేవలు, 20న దేవరాత్రి వసంతోత్సవం, ధ్వజావరోహణం, 21న పల్లకీరాత్రి పల్లకీసేవ మహోత్సవం, 22న శయనరాత్రి.. శయనమందిరంలో శయనోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు వేళాయె

■ నేటి నుంచి శివరాత్రి వేడుకలు

దక్షిణా మూర్తి సన్నిధికి అలంకరణ

సువర్ణముఖీ తీరంలో విద్యుత్తుకాంతులతో శోభిల్లుతున్న ముక్కంటి ఆలయం

నేటి కార్యక్రమాలు..

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఆర్జిత సేవలన్నీ రద్దు. అభిషేక సేవలు అన్నీ ఏకాంతం. మంగళవారం మాఘ బహుళ అష్టమి సందర్భంగా భక్తకన్నప్ప ధ్వజారోహణం జరుగుతుంది. స్థానిక బోయకులస్థులు ఉభయదాతలుగా వ్యవహరిస్తారు. **మధ్యాహ్నం:** ■ 3.00: కన్నప్ప కొండమీదకు ఉత్సవమూర్తి ఊరేగింపు ■ 4.15: శ్రీభక్తకన్నప్ప ధ్వజారోహణం ■ 8.00: మృత్సంగ్రహణం, అంకురార్పణ, వాస్తు శాంతి 9.30: పల్లియర పూజ

కరి.. కట్టడిపై ఏదీ గురి

- జనావాసాల్లోకి ఏనుగులు
- నియంత్రణ ప్రకటనలకే పరిమితం

● 2012-13 నుంచి 2025 వరకు జిల్లాలో 6,989.63 ఎకరాల్లో పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. 9,483 మంది రైతులు పంట లను నష్టపోయారు. రూ.6.21 కోట్లు పరిహారం చెల్లించారు.

● అటవీ ప్రాంతం చుట్టూ కందకాలు, సౌర విద్యుత్తు కంచె, నీటి వసతి, ఆహార సౌకర్యాలు కల్పించేందుకు రూ.17 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

● ప్రస్తుతం పలమనేరు, కుప్పం ప్రాంతాల్లో 18 కి.మీ. మేర మాత్రమే సౌర కంచెను ఏర్పాటు చేశారు.

● 2007లో 28 ఏనుగులుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 150-160కి చేరింది.

ఏనుగులు, మనుషుల మృతుల వివరాలిలా..

సంవత్సరం	మనుషులు	ఏనుగులు
2021	5	4
2022	7	5
2023	9	10
2024	4	5
2025	5	3

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాలో ఏనుగుల దాడులు నిత్యకృత్యమయ్యాయి. ఆహారం, నీటి కోసం అడవులను వీడి పంట పొలాలు, జనావాసాల్లోకి వస్తున్నాయి. పంటలు, వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేస్తున్నాయి. పాడి పశువులు, అడ్డొస్తే మనుషుల ప్రాణాలను సైతం బలిగొంటున్నాయి. ఈ క్రమంలోనే దీకట్ల విద్యుదాఘాతంతో ఏనుగులు మృత్యువాత పడుతున్నాయి.

పలమనేరు ప్రాంతంలో తవ్విన కందకాలు, సౌర కంచె

వేసవిలో ఎక్కువ..

వేసవి ప్రారంభం కావడం, అడవుల్లో నీటి ఎద్దడి ఆహార కొరత ఏర్పడితే ఏనుగులు పంట పొలాలు, జనావాసాల్లోకి వస్తాయి. జిల్లాలో వరి, మామిడి, అరటి, కొబ్బరి పంటలుండటంతో కరి కదలికలు పంట పొలాల్లో ఎక్కువ కానున్నాయి. జిల్లాలో కుప్పం, రామకుప్పం, పలమనేరు, పెద్దపంజాణి, బంగారుపాళ్యం, యాదమరి, గుడిపాల, ఐరాల, తవణంపల్లె, పులిచెర్ల మండలాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి.

తమిళనాడులో తరుముతుండటంతో..

జిల్లాలో 1905 చదరపు కి.మీ. విస్తీర్ణంలో అడవులున్నాయి. తమిళనాడులో అటవీ ప్రాంతాల్లో చింత చెట్లు, అటవీ ఉత్పత్తుల కాంట్రాక్టు పొందిన వారు, స్థానికులు ఏనుగులపై దాడులు చేస్తున్నారు. తారుముద్దలకు నిప్పంటించి విసరడంతో మంటలకు అల్లాడిపోతాయని, అలాగే నాటు తుపాకుల్లో రవ్వలు వేసి ఏనుగులపై కాల్పులు జరుపుతూ అవి పొరుగున ఉన్న తాళలేక జిల్లాలోకి ప్రవేశిస్తున్నట్లు అటవీశాఖ అధికారులంటున్నారు. కర్ణాటక, తమిళనాడుల్లో ఏనుగుల సంతతి ఎక్కువ కావడంతో వాటిని ఇటుగా పంపేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో కౌండిన్య ప్రాంతంలో ఏనుగుల సంతతి పెరగడం, వలస వచ్చే ఏనుగులతో ఏటా వాటి సంఖ్య గణనీయంగా పెరిగిపోతోంది.

రేడియో కాలర్ ఎక్కడ..?

జిల్లాలోని ఆరు ఏనుగులకు రేడియో కాలర్ అమర్చడానికి కేంద్ర అటవీశాఖ అనుమతినిచ్చినా, మత్తు ఇచ్చేందుకు అవసరమైన డ్రగ్ కొనుగోలుకు ఇంకా అనుమతి రాలేదు.

కట్టడి చేయలేకున్న కుంకీలు

ఏనుగుల కట్టడికి కూటమి ప్రభుత్వం కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తెప్పించి పలమనేరు సమీపంలోని ముసలిమడుగు క్యాంపులో ఉంచారు. ఎక్కడైనా ఏనుగులు సృష్టిస్తే గుర్తించి కుంకీలను రప్పించేలోపే అవి అక్కడి నుంచి దిశను మార్చుకుని మరో ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్నాయి. సౌర కంచె, కందకాల తవ్వకానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలున్నాయని.. పలమనేరులో 18 కి.మీ మేర సౌర కంచె ఏర్పాటు చేశామని.. అడవుల నుంచి ఏనుగులు వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌వో సుబ్బరాజ్ తెలిపారు.

ఎత్తిపోతలు.. ఎండమావులు..!

- దుస్థితికి చేరుకున్న నిర్మాణాలు
- పాలారు జలాల వినియోగంలో నిర్లక్ష్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో సహజ సాగునీటి వనరుగా పాలారు నది 42 కి.మీ.ల మేర విస్తరించింది. ఈ జలాలను సద్వినియోగమే లక్ష్యంగా చేపట్టిన నిర్మాణాల ఉద్దేశం నెరవేరడం లేదు. ఎత్తిపోతల పథకాల ద్వారా పాలారు జలాలను చెరువులకు మళ్లించాలన్న ఆశయం ఆచరణలో నీరుగారిపోయింది. ఏటా వర్షాకాలంలో పొంగి ప్రవహించే పాలారు నీటిని స్థానికంగా నిల్వ చేసుకోవాలనే సంకల్పంతో 20 ఏళ్ల కిందట తెదేపా హయాంలో పాలారు ఎత్తిపోతలను నిర్మించారు. శాంతిపురం మండలంలో పొన్నేపల్లె, శివరామపురం వద్ద పంప్‌హౌస్‌లు నిర్మించారు. నది నుంచి సమీప చెరువులకు పైపులైన్లు ఏర్పాటు చేశారు. వి.కోట మండలంలోని ఎల్లగరం, రామకుప్పం మండలంలో కొళ్లుపల్లె వద్ద ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. కొన్నేళ్ల పాటు నదీ జలాలను చెరువులకు మళ్లించారు.

పొన్నేపల్లె ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ చుట్టూ అల్లుకున్న ముళ్లకంప

కూటమి ప్రభుత్వం చొరవ చూపితేనే..

ఏటా వర్షాకాలంలో పాలారు జలాలు వృథాగా తమిళనాడుకు చేరుతున్నాయి. నదికి సమీపంలోనే చెరువులు, కుంటలు ఉన్నా.. వాటిలోకి నీరు చేరని పరిస్థితి కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని.. పాలారు ఎత్తిపోతలను పునరుద్ధరిస్తే.. చెరువుల్లో జలకళ ఏర్పడి.. ఆయకట్టు భూములకు సాగునీటి వసతి సాకారమవుతుందని అన్నదాతలు ఆశిస్తున్నారు.

ఎత్తిపోతల పథకం నిర్వహణను స్థానికంగా సాగునీటి సంఘాలకు అప్పగించారు. నిధుల సమస్య.. నిర్వహణ భారంతో మూలన చేరాయి. పంప్‌హౌస్‌ల చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరుగుతున్నాయి. విద్యుత్తు నియంత్రికలు దెబ్బతి

నిర్వహణ భారమై..

న్నాయి. పలుచోట్ల మోటార్లు, స్టార్టర్లు, ఇతర సామగ్రి చోరుల పాలైనట్లు రైతులు పేర్కొంటున్నారు. వైకాపా హయాంలో నీటిపారుదల శాఖ అధికారులు పలుమార్లు ఎత్తిపోతల నిర్మాణాలను పరిశీలించి.. హడావుడి చేసినా.. పునరుద్ధరణ జరగలేదు.

ఆందోళనకరంగా టీనేజర్ల గర్భధారణ

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్రంలో ఎస్పీ తుషార్ డూడి

ఈనాడు- తిరుపతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో టీనేజర్ల గర్భధారణ ఆందోళనకరంగా ఉంది. రెండు జిల్లాల్లో 10 నుంచి 12 శాతం మధ్యలో ఇలాంటి గర్భం దాలుస్తున్నారు. ఈ అంశంలో రాష్ట్ర సగటు 8.8 శాతం కాగా కుప్పంలో ఏకంగా 14.9 శాతంగా ఉంది. సంతానోత్పత్తిని పెంచడానికి కుప్పంలో 'మాతృత్వ' పేరుతో పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు.. సోమవారం జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు.. దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

● కుప్పం నియోజకవర్గంలో కేర్ అండ్ గ్రో ప్రాజెక్టు సమర్థంగా అమలవుతోందని.. తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారని సీఎం అధికారులకు చెప్పారు. తిరుపతి జిల్లాలో గో ఆధార్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి సత్ఫలితాలు సాధించామని పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు.

● గత ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయంలో చిత్తూరు జిల్లా 20వ స్థానంలో ఉండగా ప్రస్తుతం ఇది 18వ స్థానానికి చేరింది. 2024- 25లో తలసరి ఆదాయం రూ.2,16,603గా ఉండగా 2025- 26లో తలసరి ఆదాయం రూ.2,52,077గా పెరిగింది.

● తిరుపతి జిల్లా తలసరి ఆదాయంలో యథాతథంగా 5వ స్థానంలో ఉంది. తిరుపతి జిల్లాలో 2024- 25లో తలసరి ఆదాయం రూ.3,18,036గా ఉండగా ప్రస్తుతం రూ.3,53,351కు చేరింది.

● కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను మార్చి 15 లోపు ఖర్చు చేస్తామని చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్.. వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.

కలెక్టరేట్ ఆవరణలో మూర్ఛ రావడంతో సపర్యలు చేస్తూ..

గంగోత్రి.. గంటగంటకూ గండమే

ఆడుతూ.. పాడుతూ.. తోటి మిత్రులతో సరదాగా ఆడుకునే అభం శుభం తెలియని వయసు.. చదువులో దిట్ట అయినా పాఠశాల మానేయాల్సిన పరిస్థితి. ఆమె పాలిట మూర్ఛ వ్యాధి శాపంగా మారింది. పెనుమూరు మండలం ఎర్రమట్టిపల్లెకు చెందిన 14 ఏళ్ల గంగోత్రి 7వ తరగతి వరకు పాఠశాలకు వెళ్లి వచ్చేది. అప్పుడే జ్వరం వచ్చి మూర్ఛ ప్రారంభమైంది. రోజుకు 8 సార్లు అలా పెరుగుతూ ఇప్పుడు గంట గంటకు మూర్ఛ రావడంతో జీవన పోరాటం చేస్తోంది. పాఠశాలలో ఎప్పుడు పడితే అప్పుడు పడిపోతుండటంతో పాఠశాలకు వెళ్లటం మానేసింది. తల్లిదండ్రులు అమరావతి, చిన్నబ్బ వైద్య ఖర్చుల నిమిత్తం ఉన్న ఇళ్లు, పొలం తాకట్టు పెట్టి వచ్చిన సొమ్ము, మరికొంత అప్పు చేసి సుమారు రూ.25లక్షలు వైద్య ఖర్చులకు వెచ్చించారు. కుమార్తె పరిస్థితి చూసి తట్టుకోలేని తండ్రి చిన్నబ్బ దిగులుతో గతేడాది మృతి చెందారు. తల్లి అమరావతికి వితంతు పింఛను కూడా రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. గంగోత్రికి కేవలం మందులకే ప్రతి నెల రూ.20 వేలు ఖర్చవుతోందని అమరావతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ చేస్తే వ్యాధినయమవుతుందని.. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించాలని కలెక్టర్‌కు విన్నవించేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. **- ఈనాడు, చిత్తూరు**

రాయంచ తేజసం.. వీణాపాణి రాజసం

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం చిన్న శేషవాహనంపై శ్రీవేణుగోపాల స్వామి రూపంతో, రాత్రి హంస వాహనంపై వీణాపాణిగా శ్రీహరి తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం విశేష అలంకరణలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు ఊంజల్‌సేవలో భక్తులను తన్మయపరిచారు. రాత్రి సరస్వతీ దేవి రూపంలో హంస వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు. మంగళవారం ఉదయం సింహవాహనసేవ, సాయంత్రం ఊంజలసేవ, రాత్రికి ముత్యపు పందిరి వాహనసేవ జరగనుంది.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 81,894 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.91 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు.

ఉగాదికి పాలు పొంగిద్దాం

☛ పండగ నాడు టిడ్కో గృహాలు అప్పగించేందుకు కసరత్తు
☛ వేగంగా మౌలిక వసతుల కల్పన

చిత్తూరులో టిడ్కో గృహ సముదాయాల వద్ద పూర్తయిన సిమెంట్ రోడ్డు

ఈనాడు- చిత్తూరు: సొంతిల్లు.. ప్రతి పేద, మధ్య తరగతి ప్రజల కల. 2014- 19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేగంగా గృహ నిర్మాణాలు సాగాయి. పట్టణ ప్రాంతాల్లోని వ్యక్తుల కోసం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. 25 శాతం లోపు జరిగిన నిర్మాణాలు ఏకంగా రద్దు చేశారు. 2024 ఎన్నికలకు ముందు కొన్నిచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా లబ్ధిదారులకు తాళాలు అప్పగించారు. ప్రస్తుతం ఇక్కడ పెండింగ్ పనుల పూర్తితోపాటు మిగతాచోట్ల అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టారు. ఉగాది నాటికి రెండు జిల్లాల్లో 12,604 గృహాలు పూర్తి చేసి.. పండుగ రోజు వారికి అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

శ్రీకాళహస్తి, వెంకటగిరి, చిత్తూరులో పూర్తి

కూటమి ప్రభుత్వం వచ్చాక టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. గుత్తేదారులకు పాత బిల్లులు చెల్లించారు. రోడ్లు, డ్రైనేజీ, ఉపరితల ట్యాంకులు, విద్యుత్తు, తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. శ్రీకాళహస్తి, వెంకటగిరి మున్సిపాలిటీలతోపాటు చిత్తూరులో పెండింగ్ పనులు 95 శాతం పూర్తయ్యాయి. ఈ మూడుచోట్ల కలిపి ఇప్పటికే 5,120 గృహాలు అందుబాటులోకి వచ్చినట్టయ్యింది. చిత్తూరులో ఈఎల్ఆర్ఎస్ పనులే మిగిలాయి. పుత్తూరు పురపాలికలోనూ అంతర్గత రహదారులు, విద్యుత్తు, ఇతర సదుపాయాలు పూర్తయ్యాయి.

మిగతాచోట్లా త్వరగా చేయాలని లక్ష్యం

శ్రీకాళహస్తి- 2లో దాదాపు పనులు జరిగాయి. శ్రీకాళహస్తి- 1తోపాటు నాయుడుపేట, సూళ్లూరుపేటలోనూ త్వరగా పెండింగ్ నిర్మాణాలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. గత వారం తిరుపతి కలెక్టరేట్‌లో టిడ్కో ఎండీ, కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ కూడా వేగంగా చేయాలని ఆదేశించారు. కొన్నిచోట్ల గుత్తేదారులు.. కార్మికుల కొరత ఉందని చెప్పారు. ఈనేపథ్యంలో టిడ్కో అధికారులు.. ఈ సమస్యను పరిష్కరించడానికి కసరత్తు చేస్తున్నారు.

వ్యర్థం.. అద్భుతం



ఆలోచన ఉంటే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పడానికి ఈ బొమ్మలే నిదర్శనం. గుడుపల్లె మండలం అగస్త్య ఫౌండేషన్‌లో వ్యర్థాలతో తయారు చేసిన బొమ్మలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ప్లాస్టిక్, లోహపు వ్యర్థాలతో రకరకాల బొమ్మలు, నమూనాలు తయారు చేస్తూ తమలోని ప్రతిభను చాటుతున్నారు. ఇనుప కమ్మీలు, పాత టైర్లతో ఏనుగు బొమ్మ, కొంత దూరంలో భవనానికి అలంకరించిన పాత ప్లేట్లు, పాత్రలతో మనుషులు, చీమలు, పక్షులు, దారులు, ఎలుకలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో... ఎన్నెన్నో.. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం, (గుడుపల్లె)**

కొరత లేదు.. పంపిణీలోనే గందరగోళం

- రైతులకు అందించడంలోనే విఫలం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాకు సరిపడా యూరియా కేటాయింపు జరుగుతున్నా.. రైతులు దాన్ని పొందడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో వర్షాలు కురవడం.. భూగర్భజలాలు సమృద్ధిగా ఉండడంతో రబీ పంటల సాగు ఊపందుకుంది. యూరియా నిల్వలను మండలాలకు కేటాయించడంలో సరైన ప్రణాళికలు లేకపోవడంతో గందరగోళం నెలకొంటోంది.

జోరందుకున్న సాగు

రబీ సీజన్‌లో సాధారణ సాగు 28,586 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 19వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారు. వరి 5 వేల హెక్టార్లలో సాగవుతుండగా.. మిగిలిన వ్యవసాయ, ఉద్యాన పంటలు, మామిడి, పశుగ్రాసం పండిస్తున్నారు.

పంపిణీలో అసమానతలు

ఆర్ఎస్‌కే సహాయకుల నిర్లక్ష్యం, సరైన సమయంలో పంపిణీ చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నిచోట్ల స్థానిక రాజకీయ నాయకుల జోక్యం మితిమీరుతుందనే విమర్శలున్నాయి. యాదమరి, తవణంపల్లె తదితర మండలాల్లో రాజకీయ నాయకులు పంపిణీ టోకెన్లు చేజిక్కించుకొని వారికి కావాల్సిన వ్యక్తులకు ఇస్తున్నారు.

ఏం చేయాలంటే..

ఏ మండలంలో ఏ పంటలు సాగవుతున్నాయి? ఎంత యూరియా అవసరం..? ప్రస్తుతం రైతుసేవా కేంద్రాల్లో, ప్రైవేటు డీలర్లు, హోల్‌సేల్ డీలర్ల వద్ద ఎంత నిల్వ ఉంది..? తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రణాళికలు రచించుకోవాలి. ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్ఎస్‌కేలు, సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి ఒకే దఫా పంపిణీ చేపట్టాలి. తరచూ ఏడీలు, ఏవోలు పర్యవేక్షించాలి. ఈ నెల 15 లోగా మరో 2,500 టన్నుల యూరియా జిల్లాకు రానుందని జిల్లా వ్యవసాయాధికారి మురళీ తెలిపారు.

వివరాలు (టన్నుల్లో..)
- జిల్లాకు కేటాయింపు: 20,183
- ఇప్పటివరకు వచ్చింది: 12,307
- పంపిణీ చేసింది: 10,195
- ప్రస్తుత నిల్వ: 2,112
- రెండ్రోజుల్లో రానున్నది: 1,225

సూర్య, చంద్రప్రభ.. ఆధ్యాత్మిక శోభ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై పురవీధుల్లో ఊరేగుతూ హారతులు అందుకుంటూ భక్తులను కటాక్షించారు. భజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవలు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం సూర్యప్రభ వాహనం అనంతరం సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సాంకేతికత.. నకిలీల కలత

■ నోయిడా కేంద్రంగా దందా

ఆలయంలో నకిలీ పత్రాలను పట్టించిన స్కానింగ్ యంత్రం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సాంకేతికత పెరుగుతున్న కొద్దీ అందుకు తగ్గట్లుగా అక్రమాలు విస్తరిస్తున్నాయి. తాజాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి ఆన్‌లైన్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు ఇస్తామని భక్తులను మోసాలకు గురిచేసిన నకిలీ వెబ్‌సైట్‌ను ఇక్కడి అధికారులు గుర్తించారు. ఇక్కడి టికెట్ స్కానింగ్ యంత్రాలతో ఈ విషయం బహిర్గతమైంది. ఈ మోసంపై ఆలయ సీఎస్‌వో ఫిర్యాదుతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్‌క్రైం పోలీసులు విచారణలో ఇక్కడ తీగ లాగితే అక్రమాల డొంక నోయిడాలో తేలింది.

'శివరాత్రి'తో.. గుట్టు రట్టు..

ఈ నకిలీ వెబ్‌సైట్ దేశవ్యాప్తంగా అన్నీ క్షేత్రాలకు సంబంధించి ప్రాశస్త్యం, అక్కడి వివరాలతో https:///devdham.com వెబ్‌సైట్, యాప్‌ను నిర్వహిస్తున్నారు. ఏళ్లుగా అంతర్జాలంలో ఈ వెబ్‌సైట్ నడుస్తోంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇక్కడి ఆలయంలో దర్శనం, పూజా టికెట్లు ఇస్తామని నమ్మబలకడంతో భక్తులకు అనుమానం వచ్చి ఈ అంశాన్ని ఆలయ అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఈ మోసం గుట్టురట్టయింది. ఈ వెబ్‌సైట్‌లో ఇంకా ఎన్ని ఆలయాల అక్రమాలు జరిగాయన్నది కూడా పోలీసులు పరిశీలన చేస్తున్నారు.

అధికారిక వెబ్‌సైట్
https:///www.aptemples.ap.gov.in

అప్రమత్తత అవసరం..

ప్రస్తుతం ఆఫ్‌లైన్ కంటే ఆన్‌లైన్ టికెట్లు తీసుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ తరహా సాంకేతిక అక్రమాలకు అవకాశాలు లేకుండా పకడ్బందీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. నకిలీ వెబ్‌సైట్లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వస్తే తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పెళ్లి పరిణయ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, పెద్దకర్మ, వర్ధంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

ప్రకృతి వ్యవసాయం.. దిగుబడులు అధికం

రైతేరాజు

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం(ఏపీసీఎన్‌ఎఫ్‌) జిల్లాలో విస్తారంగా అమలు చేస్తున్నారు. రబీలో 180 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం అమలవుతోంది. ముఖ్యంగా మహిళా రైతులే ఇందులో భాగస్వాములై పంటల సాగులో రాణిస్తూ ఆర్థికంగా అడుగులు వేస్తున్నారు. నవధాన్యాల సాగు, పీఎండీఎస్‌, ఏ గ్రేడ్‌, మనటీఎంలతో పాటు కషాయాల తయారీ వంటి వాటిల్లో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కువగా కూరగాయలు, ఏడు రకాల ఆకు కూరలు, క్యారెట్‌, బీట్‌రూట్‌, ముల్లంగి, అలసంద, అనప, బీర, కాకర, సజ్జ సాగు చేస్తున్నారు. ఏదైనా పొదుపుగా పంటలు ఉండేటట్లుగా రైతులు దృష్టి సారిస్తున్నారు. దీంతో ప్రతి నెలా సాగు చేసిన కుటుంబానికి రూ.10వేల వరకు ఆదాయం లభిస్తోంది. వీరికి ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ కుటుంబాలకు తమ వంతు సాయ పడుతున్నారు. పండించిన దిగుబడులను చిన్నమండెంలో సోమ, బుధ, గురు వారాల్లో పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజలకు అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. పకృతిలో అనుసరిస్తే ఎవరూ ప్రతి రోజు కూరగాయలను, ఇతర ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రజలు వీటివైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ చిత్రంలో ముల్లంగి గడ్డలు చూపుతున్న మహిళా రైతు చిన్నమండెంకు చెందిన ఎం.వనిత. ఆమె ఏటీఎం పద్ధతిలో 20 సెంట్ల విస్తీర్ణంలో గడ్డజాతి, తీగజాతి, ఆకు కూరలతో పాటు కూరగాయలను పండిస్తున్నారు. 2025 నవంబరు రెండో వారంలో సాగు చేశారు. మొదట ఆకు కూరలు, తర్వాత కాయగూరలు, ముల్లంగి, క్యారెట్‌, బీర, కాకర, సొర తదితరాల్ని వరుసగా దిగుబడులు వస్తున్నాయి. సాగు ఖర్చు రూ.2500 రాగా ఇప్పటి వరకు ఇంటి అవసరాలు పోను విక్రయం ద్వారా రూ.15వేలు ఆదాయం లభించింది. ఇంకా దిగుబడులు వస్తున్నాయి. నెలకు రూ.10వేల ఆదాయం ఉంటుందని వనిత తెలిపారు.

క్యారెట్‌తో ఉన్న మహిళా రైతు దేవ గుడిపల్లెకు చెందిన వనుపరిత. మూడు నెలల కిందట 20 సెంట్లలో ఏటీఎం, ఎకరా విస్తీర్ణంలో ఏ గ్రేడ్‌ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేసింది. రెండు పంటలకు రూ.ఐదు వేలు ఖర్చు అయినట్లు తెలిపింది. భర్త చలపతినాయుడు ప్రకృతి వ్యవసాయ శాఖలో పని చేస్తుండడంతో ఏదైనా పొదుపుగా పంటల సాగు చేస్తున్నట్లు వివరించింది. ఎలాంటి రసాయనిక మందులు వాడకుండా కేవలం ప్రకృతి వ్యవసాయ పద్ధతులనే పాటిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా, హోటళ్లకు విక్రయిస్తున్నారు. రూ.50వేల వరకు ఆదాయం వచ్చిందని పెట్టుబడి పోను రూ.45వేలు మిగిలినట్లు తెలిపారు.

కుక్క కాటు.. అలక్ష్యం వద్దు

పుంగనూరు, న్యూస్‌టుడే: పిచ్చి కుక్క కాటుతో పాడి ఆవులు, జీవాల్లో వచ్చే రేబిస్‌ వ్యాధిపై పశుపోషకులు అలక్ష్యం చేయరాదని పుంగనూరు పశువైద్య సహాయ సంచాలకులు మనోహర్‌ తెలిపారు. కుక్క కాటుకు గురైన పశువు గాయాలను సబ్బుతో పది సార్లు శుభ్రంగా కడిగి సకాలంలో ప్రథమ చికిత్స అందించాలన్నారు. వెంటనే సమీపంలోని పశు వైద్యుడిచే టీకాలు వేయించాలని సూచించారు.

రేబిస్‌ లక్షణాలు.. కుక్కకాటుకు గురైన పశువు లేదా జీవాల్లో తీవ్ర జ్వరం ఉంటుంది. నోటి నుంచి జల్లు కార్చడం, ఆహారం తీసుకోక పోవడం, నీటిని చూసి భయ పడటం, శరీరం అదరడం, కన్నులు పెద్దవి చేసి చూడడం, పళ్లు కొరకడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. యజమానిని గుర్తించకపోగా రాత్రింబవళ్లు అరవడం, కుక్కలను చూస్తే పొడిచే స్వభావం ప్రదర్శిస్తుంది.

చికిత్స ఇలా.. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యం అందించాలి. మొదటి రోజుతో పాటు 3, 7, 14, 28, 90 రోజుల్లో వరుసగా ఐదు డోసులు టీకాలు వేయించాలి. గాయమైన చోట కుట్లు వేయకుండా చికిత్స అందించాలి. చిన్న దూడల పట్ల అప్రమత్తత అవసరం. వీలైనంత వరకు పెంపుడు కుక్కలను పశువుల్లో ఉండకుండా చూడాలి. ఏటా జూలై ఆరవ తేదీ ప్రపంచ జూనోసిస్‌ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్‌ టీకాలు వేయించాలి. పశువైద్యశాలల్లో రేబిస్‌ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. దీనిపై అవగాహన కల్పిస్తున్నామని పశువైద్యశాఖ ఏడీ తెలిపారు.

మామిడిపూత దశలో సస్యరక్షణ

పుత్తూరు: మామిడి పూత దశలో రైతులు తగిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పుత్తూరు ఉద్యానశాఖాధికారిణి వెంకటసౌజన్య సూచించారు. పూత వచ్చిన అనంతరం ప్రతి 10-15 రోజులకొకసారి భూమిలో తేమను బట్టి క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి. చలి వాతావరణం ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి పది గ్రాముల మల్టి-కె(పొటాషియం నైట్రేట్‌)కి ఐదు గ్రాముల యూరియా కలిపి కొమ్మలు బాగా తడిసేటట్లు పిచికారీ చేయాలి. పూత బాగా రావడానికి, అధికంగా పిందె కట్టడానికి, కాయలు పరిమాణంలో పెరగడానికి ఇది దోహదం చేస్తుంది. పూత దశలో తేనెమంచు పురుగు నివారణకు 2మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్‌ ఒక మి.లీ లేదా డెల్టామెత్రిన్‌ ఒక మి.లీ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పొగమంచు అధికంగా ఉన్నప్పుడు బూడిద తెగులు, నల్లమచ్చ తెగులు ఆశిస్తే ఆకుల మీద గోధుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేపి పెరిగి ఆకులు, పూరెమ్మలు, పూలు మాడిపోయి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్‌ ఆక్సీక్లోరైడ్‌ లేదా ఒక శాతం బోర్డో మిశ్రమం కలిపి పిచికారీ చేయాలి. పచ్చిపూత మీద ఒక గ్రాము కార్బెండజిమ్‌, ఒక గ్రాము థయోఫినేట్‌మిథైల్‌ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పిందె దశలో లీటరు నీటికి 2.5గ్రాముల మండో జెల్‌ లేదా రెండు గ్రాముల ఆంట్రాకాల్‌ కలిపి పిచికారీ చేయాలి.

రేణిగుంట, న్యూస్‌టుడే

ప్రశ్న జవాబు

ప్రశ్న: నేను వరి సాగు చేస్తున్నాను. పంట కోత కోసం హార్వెస్టర్‌ బుక్‌ చేసుకోవచ్చా? **- ధనంజయ, రైతు, గాజులమండ్యం**

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏపీఏఐఎంఎస్‌ 2.0 యాప్‌ని రూపొందించింది. ఇందులో స్వయంగా రైతు తనకు నచ్చిన హార్వెస్టర్‌ని ఎంచుకుని పంట కోత సమయాన్ని నమోదు చేసి ఫోన్‌ నంబర్‌లో సంభాషించి ధరను తెలుసుకుని బుక్‌ చేసుకోవచ్చు. ఈ విధంగా రైతే తన పంట కోత కోసుకునే యంత్రాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కలుగచేసింది. **- సునీల్‌కుమార్‌, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట**

బర్డ్‌ఫ్లూపై ఆందోళన అక్కర్లేదు

తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: బర్డ్‌ఫ్లూ వ్యాధి ఇప్పుడు సామాన్యులను సైతం కలవరపెడుతోంది. మందులు లేని ఈ వ్యాధిని అవగాహనతో ఎదుర్కోవచ్చని, కోళ్లరైతులు, మాంసం వినియోగదారులు అప్రమత్తంగా ఉంటే చాలని తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీలోని ఆ విభాగం హెడ్‌ డా.షకీలా బేగం వెల్లడించారు. కోడి మాంసం, గుడ్లను నిర్భయంగా వినియోగించవచ్చన్నారు. మాంసం 75-80 సెంటీగ్రేడ్‌ వద్ద, గుడ్లు 5-10 నిమిషాలు ఉడికిస్తే వైరస్‌ చనిపోతుందని, పచ్చిమాంసాన్ని తినడం, పచ్చి గుడ్లను తాగడం వంటి అలవాటు ఉన్నవారు ప్రస్తుతానికి ఆపాలన్నారు. మాంసం, గుడ్లను కడిగే సమయంలో చేతికి గ్లౌజులు ధరించడం మంచిదన్నారు.

డా.షకీలా

- కోళ్లలో జ్వరం, జలుబు, దగ్గు, కంటి నుంచి నీరు కారడం, గుడ్ల ఉత్పత్తి తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధి నాటుకోళ్లకు కూడా సోకుతుంది. కొక్కెర వ్యాధి లక్షణాలు పోలి ఉంటుంది.
- కోళ్లఫారాలు వాటి పరిసరాలకు వలస పక్షులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మేత, నీటితొట్టెలు, ఇతర పరికరాలను క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.
- కోళ్ల ఫారాల్లోకి ఇతరుల రాకపోకల్ని నిషేధించాలి.

నియంత్రణకు సూచనలు ఇలా..

- పరిసరాల్లో బాతులు, టర్కీ కోళ్లు, పందుల ఫారాలు ఉండకూడదు.
- సిబ్బంది వ్యక్తిగత శుభ్రతతోపాటు ఫారం పరిశుభ్రతకు సంబంధించి బయో సెక్యూరిటీ అంటే ఫుట్‌పాత్‌ ఏర్పాటు చేయడం, కోళ్ల రెట్టలను తొలగించడం, వాటిని కాల్చివేసి శుభ్రం చేయడం వంటి జాగ్రత్తలు పాటించాలి.
- వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంలో భాగంగా కి.మీ. పరిధిలోని ఫారాల నుంచి గుడ్లను, కోళ్లను, నిల్వ చేసిన మేతను, పరికరాల తరలించడం నిషేధం.
- క్రిమిసంహారక మందులను (2 శాతం సోడియం హైపోక్లోరేట్‌ లేదా 4 శాతం ఫార్మాలీన్‌) తరచుగా పిచికారి చేయాలి.
- మాంసం విక్రయ కేంద్రాల్లోనూ ఉదయం, రాత్రి క్రిమిసంహారక మందులు వినియోగించి శుభ్రం చేయాలి.
- కోళ్లను డ్రెస్సింగ్‌ చేసిన తరువాత ఈకలు, ఇతర వ్యర్థాలు కాల్చివేయాలి.

మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామికి శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ట్రస్టుబోర్డు ఛైర్మన్‌ కొట్టే సాయిప్రసాద్‌, ఈవో బాపిరెడ్డి దంపతులు పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఇక్కడి ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అక్కడి ట్రస్టుబోర్డు ఛైర్మన్‌, సభ్యులతో పాటు అధికారులకు అందజేశారు.

శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ ఛైర్మన్‌, ఈవోలు

జాతీయ ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయాదవ్‌ నియామకం

పాలసముద్రం, న్యూస్‌టుడే: అఖిల భారతీయ యాదవ్‌ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయాదవ్‌ను నియమించారు.. ఆ మేరకు ఏబీవైఎం జాతీయ అధ్యక్షుడు మహేష్‌యాదవ్‌ నుంచి సోమవారం నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు. పట్టణానికి చెందిన రామచంద్రయాదవ్‌ కొన్నేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ కీలక బాధ్యత అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని యాదవ సంఘం సభ్యులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

రామచంద్రయాదవ్‌

శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: శివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ జిల్లా డిప్యూటీ చీఫ్‌ మెకానికల్‌ ఇంజినీర్‌ (సీటీఎం) విశ్వనాథ్‌ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి- తలకోన, గుడిమల్లం, జీవకోన, కపిలతీర్థం, కోడూరు- తలకోన, ముక్కోటి- తిరుపతి, రాజంపేట- గుండ్లకోన, శ్రీకాళహస్తి- తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, తడ, గుడిమల్లం, పుత్తూరు- సదాశివకోన, కైలసకోన, మూలకోన, ఉతుకోట- సదాశివకోన, వరదయ్యపాలెం- అవంతి, నాయుడుపేట- యకసిరితిప్ప మీదుగా ఈనెల 15, 16వ తేదీల్లో మొత్తం 435 బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

మెల్‌బోర్న్‌ గ్లోబల్‌ సెంటర్‌తో ఐసర్‌ ఒప్పందం

ఏర్పేడు, న్యూస్‌టుడే: సంయుక్త పరిశోధనలు, ఉన్నత విద్యా సహకారానికి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌ గ్లోబల్‌ సెంటర్‌.. తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణ పరిశోధన సంస్థ(ఐసర్‌)తో ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం మెల్‌బోర్న్‌ గ్లోబల్‌ సెంటర్‌ దిల్లీ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ ముత్తు పాండియన్‌ అశోక్‌ కుమార్‌ ఐసర్‌కు చేరుకుని డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ ఎస్‌ భట్టాచార్యతో చర్చలు జరిపారు. ఉత్తమ పరిశోధనలు ప్రపంచస్థాయికి విస్తరించడానికి విద్యా సహకారం, పీహెచ్‌డీ స్కాలర్లు, అంతర్జాతీయ పరిశోధనలకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. విద్య, పరిశోధనలు మరింతగా విస్తరించి ఆదర్శవంతంగా నిలిచేందుకు చర్యలు చేపడతామని భట్టాచార్య పేర్కొన్నారు.

ప్రొఫెసర్‌ ముత్తుపాండియన్‌ అశోక్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఐసర్‌ డైరెక్టర్‌ భట్టాచార్య

లక్ష్యం మేరకు పన్నులు.. వసూలు చేయకుంటే చర్యలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పంచాయతీల్లో పన్నుల వసూళ్లపై కార్యదర్శులకు ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. ఆన్‌లైన్‌ విధానంతో ఈ నెలాఖరు లోపు వంద శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయకుంటే సంబంధిత కార్యదర్శులపై చర్యలు ఉంటాయని పంచాయతీరాజ్‌ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15 లోపు 50 శాతం, నెలాఖరులోపు వంద శాతం వసూళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. గతేడాది రూ.24 కోట్లు లక్ష్యానికి గాను రూ.22.5 కోట్లు 88 శాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. ఈ సంవత్సరం రూ.32 కోట్లు పంచాయతీల్లో పన్నులు వసూలు చేయాలని లక్ష్యాన్ని విధించారు. అందులో ఇప్పటివరకు రూ.14 కోట్లు వసూలు చేశారు. గడువులోపు లక్ష్యాన్ని అధిగమించని వారిపై చర్యలు ఉంటాయని డీపీవో సుధాకర్‌రావు స్పష్టం చేశారు.

పబ్లిక్‌ గ్రీవెన్స్‌ రిడ్రెస్సల్‌కు 52 ఫిర్యాదులు

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్‌ గ్రీవెన్స్‌ రిడ్రెస్సల్‌కు 52 ఫిర్యాదులు అందాయి. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డీఎస్పీ సాయినాథ్‌లు ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఏఎస్పీ జూమ్‌ సమావేశం ద్వారా పోలీసు అధికారులతో మాట్లాడారు. పబ్లిక్‌ గ్రీవెన్స్‌ రిడ్రెస్సల్‌కు వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం ఉండకూడదని చెప్పారు. ప్రతి ఫిర్యాదును స్వీకరించి ఎఫ్‌ఐఆర్‌ నమోదు చేయాలని చెప్పారు. బాధితులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని దర్యాప్తును ప్రారంభించాలన్నారు. ఫిర్యాదులు పరిశీలించి, పరిష్కరించి వారం రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

నేడు పశువైద్య కళాశాలలో కిసాన్‌ మేళా

తిరుపతి (పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ కళాశాలలో మంగళవారం కిసాన్‌ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్‌ డీన్‌ డా.పి.జగపతి రామయ్య తెలిపారు. ఐసీఏఆర్‌ పరిధిలోని జాతీయ మాంస పరిశోధన సంస్థ సహకారంతో మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తుల మార్కెటింగ్‌, రుణ సదుపాయాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని, మేలుజాతి కోళ్లు, పశువులు ప్రదర్శనలో ఉంటాయన్నారు. 600 మంది వరకు రైతులకు ఖనిజలవణ మిశ్రమాన్ని ఉచితంగా అందజేస్తామని, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, ఇన్‌ఛార్జి ఉపకులపతి డా.జె.వి.రమణ హాజరుకానున్నట్లు తెలిపారు.

12 నుంచి మొగిలీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: దక్షిణకాశీగా పేరు గాంచిన మొగిలి గ్రామంలో వెలసిన స్వయంభు మొగిలీశ్వరస్వామి వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఆలయ ఈవో మునిరాజా, ఆలయ ధర్మకర్త విజయకుమార్‌ తెలిపారు.

మొగిలీశ్వరస్వామి ఆలయ రాజగోపురం

చిత్తూరు నగరపాలక సంస్థ

ROC NO.90/2014/A1 తేది : 28/01/2026

పత్రికా ప్రకటన

చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన **కూరగాయల మార్కెట్,ప్రైవేటు బస్సు స్టాండ్ సముదాయములు మరియు జంతు వధశాల** 2026-27వ సంవత్సరమునకు గాను తేది 01.04.2026 నుండి 31.03.2027 వరకు(12 నెలల కాల పరిమితి మాత్రమే) రుసుములు(ఫీజులు) వసూలు చేసుకొను హక్కు కొరకు ఈ నగరపాలక సంస్థ కార్యాలయము నందు తేది 18.02.2026 ఉదయం 11.00 గంటలకు నగర పాలక సంస్థ కమీషనరు వారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర.సం	వివరము	సాల్వెన్సీ రూ.	డిపాజిట్ రూ.
1	కూరగాయల మార్కెట్	20,00,000/-	5,00,000/-
2	ప్రైవేటు బస్సుల సముదాయము	10,00,000/-	1,00,000/-
3	స్లాటర్ హౌస్(జంతు వధశాల)	5,00,000/-	50,000/-

*ASM, MSR, FISH MARKET COMPLEX ల నందలి షాపు రూములు మరియు ఇతర ఖాళీగా యున్న రూములకు బహిరంగ వేలం నిర్వహించబడును.

పైన తెలిపిన వేలము పాటను ఏ కారణములు చూపకనే వేలమును వాయిదా వేయుటకు లేక నిలుపుదల చేయుటకు కమీషనరుగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయపు పని వేళలయందు రెవిన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

పై తెలిపిన డిపాజిట్ మొత్తమును తేది.17-02-2026వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు నగరపాలక సంస్థ ఖజానాలో చెల్లించి మరియు సాల్వెన్సీ ధృవపత్రముతో పాటు ఆధార్ కార్డు జిరాక్సు మరియు 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు ఏ1 గుమస్తాకు అందజేయగలరు.

కమిషనర్,చిత్తూరు నగరపాలక సంస్థ

శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని తిరుపతి కలెక్టర్‌ వెంకటేశ్వర్‌ పేర్కొన్నారు. పుత్తూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల జాతీయస్థాయిలో హరిత పాఠశాలగా గుర్తింపు పొందింది. ఉపాధ్యాయురాలు శ్యామలత జనవరి 30న అవార్డు అందుకున్నారు. సోమవారం తిరుపతిలో కలెక్టర్‌ వెంకటేశ్వర్‌, ఎస్పీ సుబ్బరాయుడు, డీఈవో కుమార్‌, సమగ్ర శిక్షా కోఆర్డినేటర్‌ గౌరీశంకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని, ప్రకృతి పెంపకంలో భాగస్వాములైన విద్యార్థినులు వైష్ణవి, శ్రీలక్ష్మి, గీతికను అధికారులు అభినందించారు.

ఉపాధ్యాయిని, విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్‌ వెంకటేశ్వర్‌, ఎస్పీ సుబ్బరాయుడు

మౌలిక వసతుల కల్పనకు రూ.కోటి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మౌలిక వసతుల కల్పనకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌కు చెందిన మీనాక్షి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ అధినేత కె.శ్రీనివాసరావు రూ.కోటి విరాళాన్ని సోమవారం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ఆలయ ఈవో పెంచల కిశోర్‌కు అందించారు. ఆలయాధికారుల సూచన మేరకు పనులు ప్రారంభిస్తామని దాత ప్రకటించారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

అంగీకార పత్రాన్ని ఈవో పెంచల కిశోర్‌కు అందజేస్తున్న దాత శ్రీనివాసరావు

గంజాయి స్మగ్లర్‌ అరెస్టు

త్వరలో పీడీయాక్టు ప్రయోగం

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: వైజాగ్‌ నుంచి వివిధ మార్గాల్లో గంజాయిని దిగుమతి చేసుకుని.. పొట్లాలుగా మలచి.. జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు చిత్తూరు డీఎస్పీ సాయినాథ్‌ తెలిపారు. చిత్తూరు డీఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుడి అరెస్టు చూపి.. నేరాల వివరాలు వెల్లడించారు. పూతలపట్టు మండలం బండపల్లికి చెందిన మోహన్‌బాబు కొంత కాలంగా గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. భారీ మొత్తంలో దిగుమతి చేసుకుని.. గంజాయి వ్యాపారం చేసే వారికి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కొంత కాలంగా ఇతను ఇదే వ్యాపారం చేస్తున్నాడని, పలుమార్లు అరెస్టు చేసి జైలుకు పంపినా.. మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల నిఘా పెట్టడంతో పరారీలో ఉన్నాడన్నారు. పలు పోలీసుస్టేషన్లలో కేసులు ఉన్నాయని.. అతనిపై అరెస్టు వారెంట్‌లు కూడా ఉన్నాయన్నారు. ఈ క్రమంలోనే పూతలపట్టు సీఐ గోపి తన బృందంతో పరారీలో ఉన్న మోహన్‌బాబు కదలికలను కనిపెట్టి.. సోమవారం చిత్తూరు-పీలేరు హైవేలో అరెస్టు చేసినట్లు వివరించారు. ఇతనిపై ఇప్పటివరకు పూతలపట్టు, గంగాధరనెల్లూరు, యాదమరి, తూర్పుగోదావరి జిల్లాలోని తుని, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం పోలీసు స్టేషన్లలో గంజాయి, జూదం కేసులున్నాయన్నారు. అరెస్టు అయ్యి విడుదలైనా మళ్లీ అతను గంజాయి వ్యాపారం చేస్తుండంతో త్వరలో అతనిపై పీడీ యాక్టు ప్రయోగించనున్నట్లు వివరించారు.

నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ సాయినాథ్‌

మరో ఇద్దరి అరెస్టు..

రామకుప్పం: గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాలిలా.. మండల పరిధిలోని బందార్లపల్లి గ్రామ పంచాయతీ భగలనతం గ్రామ సమీపంలోని చెరువు వద్ద గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. వి.కోట మండలం నాయకనేరికి చెందిన విజయ్‌తో కలిసి విక్రయించేవాడు. ఆదివారం రాత్రి వెంకటరామిరెడ్డి, విజయ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ఏడు గంజాయి మొక్కలు, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

'క్రైస్తవులపై దాడులు ఆపాలి'

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: క్రైస్తవులపై దాడులను అరికట్టాలని అఖిల భారత పాస్టర్ల సమాఖ్య జాతీయ కార్యదర్శి జీవన్‌కుమార్‌ అన్నారు. చిత్తూరు నగరం గిరింపేటలో సోమవారం చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తున్నారని, మిగిలిన వారికి న్యాయం చేయాలన్నారు. క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు రూపొందించాలన్నారు. ఏఐసీఎఫ్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెవరెండ్‌ జోబ్‌, సీజర్‌, రవికుమార్‌, మైఖేల్‌, శామ్యూల్‌ పాల్గొన్నారు.

తప్పుడు సాక్ష్యం కేసు వాయిదా

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: చిత్తూరు నగర మేయరు దంపతులు కఠారి అనురాధ, మోహన్‌ హత్య కేసు విచారణలో తప్పుడు సాక్ష్యం కేసును ఆరో అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి శ్రీనివాసరావు ఈనెల 20కి వాయిదా వేశారు. తప్పుడు సాక్ష్యం చెప్పిన 14 మంది నగరపాలక సంస్థ ఉద్యోగులు సోమవారం కోర్టుకు హాజరయ్యారు. వారిని విచారించి వాంగ్మూలాలు నమోదు చేశారు.

వెట్టిచాకిరి లేని జిల్లాగా మారుద్దాం

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: చిత్తూరును వెట్టిచాకిరి లేని జిల్లాగా సాకారం చేయాలని కలెక్టర్‌ సుమిత్‌ కుమార్‌ అన్నారు. వెట్టిచాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రోప్స్‌ సంస్థ, ఏపీ వెట్టి విమోచన సమాఖ్య రూపొందించిన ప్రచార రథాన్ని కలెక్టర్‌ సోమవారం ప్రారంభించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ప్రచార యాత్ర సాగుతుందన్నారు. అంతకుముందు జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్‌ జడ్జి భారతి ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. రోప్స్‌ సంస్థ ఛైర్మన్‌ ధనశేఖరన్‌, డీఆర్వో మోహన్‌కుమార్‌, అధికారులు ఉన్నారు.

జెండా ఊపి వాహనం ప్రారంభిస్తున్న కలెక్టర్‌ సుమిత్‌కుమార్‌

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జేసీ ఆదర్శ్‌ రాజేంద్రన్‌, అధికారులు

చిత్తూరు కలెక్టరేట్‌, న్యూస్‌టుడే: ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 13 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను జేసీ ఆదర్శ్‌ రాజేంద్రన్‌ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. సురక్షిత బ్యాంకింగ్‌ విధానాలు, డిజిటల్‌ లావాదేవీలు, పొదుపు, బీమా, పింఛన్‌ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ కలెక్టర్‌ నరేంద్రపడాల్‌, డీఆర్వో మోహన్‌కుమార్‌, ఎల్‌డీఎం హరీష్‌ పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-WD-9883 MAKE: Leyland 3525, 12Tyre Tiper, Model-2025 Vehicle For Sale. Sundaram Finance LTD, TPT. ✆ 94409 09784, 94409 09785.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ Opp: తుడా అప్రూవల్ లేఔట్‌లో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు. 1 sq.ft 1500 రూ. సంప్ర:99660 66111.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS

WANTED MALE Process Associates Qual: Degree/ Diploma with Typing Skills of 25 NWPM, Sal: 14K to 18K. Mob: 80967 30137.

Wanted B.Com/ M.Com/ MBA Finance to be work as Field Executive in Chittor/ Tirupati in a Reputed Audit Firm Interested persons (Male Only) Cont.70135 11502 or mail to: kowthahr@gmail.com

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 no. (టౌన్‌లో డెలివరీ చేయుటకు) Tally బిల్లింగ్ person-1no. సేల్స్ పర్సన్స్ -2 no's కావలెను. Cont: 97034 02722

MGB బజాజ్ టూవీలర్ షోరూమ్ కలికిరికి టెక్నీషియన్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పీలేరు& మదనపల్లె నుండి కూడా రాగలరు. ✆ 92467 77131.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీ 12-15వేలు, 8గం॥లు ✆ 9701437166.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-

Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

క్రీడాకారులకు అభినందన

నగరి, న్యూస్‌టుడే: బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ విభాగంలో ప్రతిభ చాటి జాతీయ జట్టుకు ఎంపికైన తేజేష్, సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన లక్ష్మీనారాయణ, రక్షిత్, కోన్ గోపీని నగరి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయిలో నగరికి గుర్తింపు తేవాలని అసోసియేషన్ ఛైర్మన్ ఎం.వి.రవిబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.మోహన్, కార్యదర్శి నిజాం, మురుగన్, క్రీడాకారుల సద్దిక్, జశ్వంత్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

నియామకం

తవణంపల్లె: భాజపా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా జొన్నగొరకులకు చెందిన ఎస్. బాలచంద్రను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చిన భాజపా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని బాలచంద్ర వెల్లడించారు.

బాలచంద్ర

ఓబీసీ జిల్లా మీడియా కన్వీనర్‌గా సోమనాథ్

గుడిపాల: భాజపా ఓబీసీ మోర్చా జిల్లా మీడియా కన్వీనర్‌గా మండలానికి చెందిన బండి సోమనాథ్ గౌడ్ నియమితులయ్యారు. సోమవారం చిత్తూరులోని పార్టీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియమించినట్లు తెలిపారు.

ఆలకించి.. పరిష్కరించండయ్యా..!

✦ వ్యయప్రయాసలకోర్చి వచ్చాం ✦ బాధితుల వేడుకోలు

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం. పట్టించుకునే వారే లేరు.. చేసేదేమీలేక విసిగిపోయాం.. ఎంతో శ్రమకోర్చి.. ఇక్కడకు వచ్చాం. మీరైనా తమ బాధలను ఆలకించి.. న్యాయమైన సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు బాధితులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ విన్నవించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, డీఆర్వో మోహన్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆలయ భూమిని కాపాడండి

గుర్రప్పస్వామి ఆలయ భూమిని కాపాడాలంటూ వెదురుకుప్పం మండలం మాంబేడు గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. గ్రామంలోని 1.44 ఎకరాల గుర్రప్పస్వామి ఆలయ భూమిని మట్టపు వున్న వారు కబ్జా చేశారు. ఆలయ భూమిని కాపాడి.. న్యాయం చేయాలని వేడుకున్నారు.

మాంబేడు గ్రామస్థులు

పట్టా రద్దు చేయండి

గొల్లపల్లె గ్రామస్థులు

అక్రమ దరఖాస్తు పట్టాను రద్దు చేయాలని గంగాధరనెల్లూరు మండలం పాది కుంట పంచాయతీ గొల్లపల్లె గ్రామస్థులు వేడుకున్నారు. గ్రామానికి చెందిన కొందరు గ్రామంలోని రక్షిత మంచి నీటి ట్యాంకు స్థలం, సీసీ రోడ్డు స్థలం, మరో కొంత ఖాళీ స్థలానికి అక్రమంగా దరఖాస్తు పట్టా పొందారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పట్టాను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

వీధి ఆక్రమణను తొలగించండి

వీధిని ఆక్రమించడంతో.. ఇంటికెళ్లేందుకు అవస్థలు పడుతున్నామంటూ ఐరాల మండలం ముదిగోళం పంచాయతీ గాజులపల్లె వాసి రూపేష్ ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వీధిని ఆక్రమించి కట్టడాలు నిర్మించారన్నారు. వీధిలో ఎవరూ వెళ్లకుండా ఉండేందుకు రాళ్లు, ముళ్లకంచె అడ్డం పెట్టారని వాపోయారు.

పింఛను మంజూరు చేయండి

85 శాతం వైకల్యం ఉన్న తన మనవడు విష్ణుకుమార్‌కు పింఛన్ మంజూరు చేయాలని పెద్దపంజాణి మండలం కెలవాతికి చెందిన బాలుడి కుటుంబ సభ్యులు విన్నవించారు.

12 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

తవణంపల్లె, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకాళభైరవేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారు రోజు ఒక్కో వాహనంపై పురవీధుల్లో ఊరేగుతారని నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి రోజున శివ కోటి భజన, అన్నదాన కార్యక్రమం, పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

అష్టబంధన మహాకుంభాభిషేకం

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పట్టణ పరిధిలోని చిన్నపుత్తూరునాయుడు కండ్రిగలో శ్రీఅంబికా సమేత చలమేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ, అష్టబంధన, పుష్కర మహాకుంభాభిషేకం సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం గణపతి పూజ, గణపతి హోమం, ప్రత్యేక హోమం నిర్వహించి ఆలయ గాలి గోపురంపై అభిషేక జలాలతో సంప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేక పూలతో అలంకరించారు.

శ్రీకాళభైరవస్వామికి అష్టమి పూజలు

నగరి, న్యూస్‌టుడే: శ్రీకామాక్షి సమేత కరకంఠేశ్వరస్వామి ఆలయంలో శ్రీకాళభైరవస్వామికి సోమవారం అష్టమి ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. స్వామి వారిని చందనాలంకరణ, వడమాల, పుష్పాలంకరణతో పూజలు చేశారు. సాయంత్రం స్వామి వారి ప్రసాదాలు, వడమాలలోని వడలను భక్తులకు పంపిణీ చేశారు.

అడవి బాట పట్టిన ఏనుగులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), తవణంపల్లె, ఐరాల, న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో రోజంతా తిష్ఠ వేసిన ఏనుగులు ఆదివారం రాత్రి అడవి బాట పట్టాయి. సాయంత్రం చీకటి పడ్డాక సంతపేట బుడ్డమాను చెరువు నుంచి వెలుపలకు వచ్చిన ఏనుగులను స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బందితో పాటు పలమనేరు నుంచి రప్పించిన ట్రాకర్ల ద్వారా బాణాసంచా పేలుస్తూ వాటిని సీతమ్స్ కళాశాల సమీపంలోని అడవిలోకి, అటు నుంచి సోమవారం తవణంపల్లె మండలంలో కాణిపాకం, అరగొండ, సరకల్లు అటవీ ప్రాంతంలోకి మళ్లించినట్లు పేర్కొన్నారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణబాబు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

యాదమరి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అండర్-18 బాస్కెట్ బాల్ పోటీలకు పీఈఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం చిత్తూరు మెసానికల్ మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో చిత్తూరు, తిరుపతి, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల బాలబాలికలు 120 మందికి పైగా పాల్గొన్నారు. అందులో పీఈఎస్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చేతన్, సాయి ప్రణీశ్వర్, పృథ్వి, జశ్వంత్, కృతిన్, లలిత్‌కల్యాణ్, కిష్వంత్, భవజ్ఞ, ధరణి ఎంపికయ్యారు. పీఈటీ అరవింద్, విద్యార్థులను ప్రిన్సిపల్ వై.వి.కృష్ణబాబు సోమవారం అభినందించారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

నింద్ర, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న పంచాయతీ రాజ్ పనులను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన నింద్ర మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. పలు పంచాయతీల్లో చెత్త సేకరణకు ఈ-ఆటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, తహసీల్దారు ఈశ్వర్, ఏవో కృష్ణయ్య, ఎంఈవో వసుమతిదేవి, పీఆర్ ఏఈ వీరభద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

విజయపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాయితీపై దీపం పథకం కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన గ్యాస్ బండ, స్టౌలను మహిళలకు, డ్వాక్రా సంఘాలకు ఈ-సైకిల్‌ను పంపిణీ చేశారు. ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నాయకులు రమేష్‌రాజు, బాబు యాదవ్, బాలసుబ్రమణ్యంరాజు పాల్గొన్నారు.

నింద్ర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

అధికారులు అభివృద్ధికి సహకరించాలి

గుడిపాల: మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి అధికారులు సహకరించాలని ఎంపీపీ గోల్ల హరిప్రసాద్ అన్నారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఎంపీడీవో, వ్యవసాయ, ఉపాధి హామీ, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు.. ఎమ్మెల్యే జగన్మోహన్ అభివృద్ధికి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయా కార్యక్రమాలపై అధికారులు వేగంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, వ్యవసాయాధికారి సంగీత, హౌసింగ్ డీఈ శ్రీధర్, ఈవోపీఆర్డీ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

సమీక్షలో ఎంపీపీ గోల్ల హరిప్రసాద్

పోరాటం ఆగదు

పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పుత్తూరులో సోమవారం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అన్ని కార్మిక వర్గాలు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూ నాయకులు చంద్రబాబు, హైమావతి, మహేష్, గోపీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీలో నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 80085 74568
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 80085 74601

పాలసముద్రం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని సింహరాజుపురం పంచాయతీ మరవలంలో ప్రధాన వీధుల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. వీధిలైట్లు లేక గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. **- హరి, గ్రామస్థుడు**

సమాధానం: వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేస్తాం.
- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

పతకాలు సాధించిన విభిన్న ప్రతిభావంతులతో కలెక్టర్ సుమిత్‌కుమార్

విజేతలకు కలెక్టర్ అభినందన

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: నెల్లూరులో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పారా క్రీడల్లో పతకాలు సాధించిన జిల్లాకు చెందిన విభిన్న ప్రతిభావంతుల్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ అభినందించారు. జిల్లా తరపున తలపడిన 16 మంది ఆటగాళ్లు అథ్లెటిక్స్ ఈవెంట్లలో.. రెండు స్వర్ణాలు, 10 రజతాలు, 11 కాంస్య పతకాల్ని సాధించడం హర్షణీయమన్నారు. శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, డీఎస్‌డీవో ఉదయభాస్కర్, పారా క్రీడల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌బాబు పాల్గొన్నారు.

కళ చెదిరింది

నాడు కళగా వెలిగిన ఎస్సీ బాలుర వసతి భవనం నేడు ముళ్ల పొదలతో దర్శనమిస్తోంది. మండలంలోని ఎస్సీ బాలుర విద్యాభివృద్ధి కోసం ఏళ్ల కిందట శ్రీరంగపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అన్ని వసతులతో భవనాన్ని నిర్మించారు. పది సంవత్సరాల క్రితం వందల కొద్ది పేద విద్యార్థులు ఈ వసతి భవనంలో ఉండి సమీప పాఠశాలలో చదువుకునే వారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం ఇది మూతపడింది. భవనంలోని వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఉన్నతాధికారులు పునః ప్రారంభానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుడిపాల

ఆరోగ్య కేంద్రం.. పూర్తిచేస్తే ప్రయోజనం

పుత్తూరులో వైకాపా హయాంలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేశారు. ఒక్కో కేంద్రానికి రూ.80 లక్షలు మంజూరు చేశారు. పట్టణంలోని గోవిందపాళెం పట్టణ ఆరోగ్య కేంద్రం ఎన్నికలకు ముందు ఆగమేఘాలపై పూర్తి చేసి ప్రారంభించారు. ముద్దుకృష్ణాపురంలోని పట్టణ ఆరోగ్య కేంద్రం అసంపూర్తిగా పనులను గుత్తేదారు మధ్యలోనే ఆపేశాడు. ప్రస్తుతం ఆ కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అసంపూర్తి భవనాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. **- పుత్తూరు, న్యూస్‌టుడే**

అవకతవక పనులు.. నాణ్యతా లోపాలు

మండలంలోని ఆలపాకం పంచాయతీ ఓరూరు వద్ద నాగలాపురం-తిరుత్తణి రోడ్డు నాణ్యత లోపంతో పక్షం రోజులకే రాళ్లు తేలి దుస్థితికి చేరుకుంటోంది. రాళ్లు తేలడంతో ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. నాణ్యతతో కూడిన రోడ్డును వేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, విజయపురం

అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

సమస్యలకు పరిష్కారం చూపాలి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు.. చిత్తూరు (జిల్లా పంచాయతీ): బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు జరుగుతాయని, బాలల భవిష్యత్తు చితికిపోతుందని ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి అన్నారు. సోమవారం చిత్తూరు గాంధీ విగ్రహ కూడలిలో హరియాణా అంకుర్ కళాజాత బృందంతో కలిసి బాల్య వివాహాలు, మహిళా సమస్యలపై అవగాహన కల్పించారు.

ప్రయోగాలతో విజ్ఞానం అభివృద్ధి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కర పుస్తకాల ద్వారా విద్యార్థులు పాఠశాల స్థాయిలో చేసే ప్రయోగాలతో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని డీఈవో రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని జిల్లా సైన్స్ మ్యూజియంలో సోమవారం పుస్తకాలను ఆవిష్కరించారు. సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. డీఈవో మాట్లాడుతూ.. ఏటీఎల్ ప్రయోగశాలల్లో రోబోటిక్స్, అధునాతన సాంకేతిక అంశాలపై దృష్టి సారించామన్నారు. జిల్లా సైన్స్ అధికారి మోహన్‌సింగ్, సైన్స్ సెంటర్ క్యూరేటర్ జయంతి, పలువురు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కరపుస్తకాలు ఆవిష్కరిస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

కళ్లజోడు వినియోగం తాత్కాలికం కావాలి

వెదురుకుప్పం: విద్యార్థి దశలో కళ్లజోడు వినియోగించాల్సి రావడం కొందరికి అవసరమైనప్పటికీ వాటి వినియోగం తాత్కాలికం కావాలని జనసేన నియోజకవర్గ బాధ్యుడు యుగంధర్ పొన్న పేర్కొన్నారు. సోమవారం పాతగుంట ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం తరపున విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. యుగంధర్ మాట్లాడుతూ.. సరైన పోషక విలువలు కలిగిన ఆహారం, ఆకుకూరలు తిని కంటి చూపును మెరుగుపరచుకోవాలన్నారు. పెనుమూరు మండల వైద్యాధికారి శ్రీధర్‌బాబు, సర్పంచి భువనేశ్వరి పాల్గొన్నారు.

ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరంలేదు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఆర్‌కేవీబీపేట పంచాయతీ పరిధిలోని కోళ్ల ఫారంలో వరుసగా కోళ్లు మృతి చెందడం పట్ల ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్యాధికారి సుధారాణి అన్నారు. ఇందిరా కాలనీలోని కోళ్ల ఫారంను ఆమె సోమవారం పరిశీలించారు. కోళ్ల ఫారం పరిసరాల్లోకి ఎవరూ వెళ్లకూడదని సూచించారు. జిల్లా అధికారులు సంఘటనా స్థలాన్ని పర్యవేక్షిస్తున్నారన్నారు. మృతి చెందిన కోళ్ల నమూనాలను వైద్య పరీక్షలకు పంపారని, వ్యాధి నిర్ధారణ నివేదిక అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకొంటామన్నారు. ఆమె వెంట డీపీవో సుధాకర్, ఎంపీడీవో చంద్రమౌళి, పశు వైద్యాధికారి హేమకుమార్ ఉన్నారు.

కోళ్ల ఫారంను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి సుధారాణి

విభిన్న ప్రతిభావంతుల ప్రతిభ

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: చిత్తూరులో శనివారం నిర్వహించిన ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమంలో ఎస్.ఆర్.పురం మండలం 49కొత్తపల్లిమిట్టకు చెందిన విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రతిభ చూపారు. వారికి సోమవారం జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందించినట్లు ప్రధానోపాధ్యాయిని శాంతి సోమవారం తెలిపారు.

సాహితీ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కుప్పం రెడ్డెమ్మ జాతీయ సాహితీ పురస్కారాల కోసం రచయితల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రోజాప్రియ, నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కథలు, నవలలు, కవిత్వాల విభాగాల్లో పురస్కారాలు అందిస్తామన్నారు. దరఖాస్తుతో పాటు 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు ముద్రితమైన పుస్తకాలను మార్చి 10లోపు చిత్తూరులోని కార్యాలయానికి పంపించాలన్నారు.

అర్జీల స్వీకరణ

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 12 అర్జీలు అందాయని తహసీల్దార్లు కులశేఖర్, కల్యాణి తెలిపారు. భూ వివాదాలు, పట్టదారు పాసు పుస్తకాలు, భూ సర్వేకు సంబంధించిన వినతులు ఉన్నాయన్నారు. ✦ **చిత్తూరు నగరం:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏడు వినతులు అందాయని కమిషనర్ నరసింహప్రసాద్, ఎంఈ వెంకటరామిరెడ్డి, అధికారులు తెలిపారు. ✦ **చిత్తూరు(మిట్టూరు):** 'డయల్ యువర్ ఎస్ఈ'కు నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. విద్యుత్తు స్తంభాలు, లైన్ల మార్పు, కొత్త సర్వీసులు, అధిక బిల్లుల సమస్యలపై వినతులు వచ్చాయన్నారు.

ఇళ్ల నిర్మాణాలు ఉగాదికి పూర్తి చేయాలి

గుడిపాల, న్యూస్‌టుడే: మండలంలో అసంపూర్తిగా నిలిచిన పక్కా ఇళ్ల పనులు ఉగాది నాటికి పూర్తి చేయాలని ఎంపీడీవో శిరీష సూచించారు. సోమవారం హౌసింగ్, ఇంజినీరింగ్ సహాయకులతో సమీక్షించారు. మండలంలో 1291 ఇళ్లు మంజూరవగా 1,055 పూర్తయ్యాయని, 236 పూర్తి కావాల్సి ఉందన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులుంటే స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. హౌసింగ్ డీఈ శ్రీధర్, ఏఈ గణేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ తదితరులున్నారు.

మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

చిత్తూరు కలెక్టరేట్: ఈపీఎఫ్‌వో సేవలకు సంబంధించి పనుల కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-2 సతీష్‌కుమార్ తెలిపారు. మరణ క్లెయిమ్స్, జాయింట్ డిక్లరేషన్స్, డీఎస్‌సీ/ఈసైన్, పీవోహెచ్‌డబ్ల్యు దరఖాస్తులు ఇతర సేవల కోసం లబ్ధిదారుల్ని మధ్యవర్తులు సంప్రదించి డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సేవలకు సంబంధించి సందేహాలుంటే తిరుపతి, కడపలోని కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

చిత్తూరు విద్య: పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘ నాయకులు చిత్తూరులో సోమవారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. కనకాచారి, భాస్కర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్, ఏకాంబరరెడ్డి, రేఖ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

భూ ఆక్రమణలపై చర్యలకు డిమాండ్

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని మాదిగ కులస్థులకు సంబంధించిన భూములను రెవెన్యూ అధికారుల అండతో అగ్రవర్ణ కులాలకు చెందిన వారు ఆక్రమణలకు పాల్పడ్డారని మాదిగ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి రమణ ఆరోపించారు. పెనుమూరు, యాదమరి, చిత్తూరులో సుమారు ఐదెకరాలు ఆక్రమించినట్లు ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. నాయకులు విజయ్, గురుశంకర్‌ప్రసాద్, పురుషోత్తం ఉన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకుందాం

నగరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య పేర్కొన్నారు. నగరి సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వేలన్, చందామర్రై, మురళి, రాజేంద్ర, మస్తాన్, ఉషారాణి, సూర్యప్రభ, నీరజ పాల్గొన్నారు.

లబ్ధి కావాలా.. గుర్తింపు తప్పనిసరి

లేకుంటే పథకాలు హుళక్కే

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రైతులు

పెనుమూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. దరఖాస్తు భూములు మినహా సాగు భూములు ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకాల ఆధారంగా రైతు సేవా కేంద్రాల్లో రైతు నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీ, పంట బీమా, సాగు చేసిన పంట విక్రయాలకు ఈ సంఖ్య అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రాయితీ రుణాల కోసం కూడా రైతు రిజిస్ట్రేషన్ సంఖ్య తప్పనిసరి చేశారు.

రైతు సేవా కేంద్రాల్లో నమోదు

రైతులు సమీపంలోని రైతు సేవాకేంద్రాలకు వెళ్లి అక్కడ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేసుకోవచ్చు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌తో అనుసంధానం చేసిన చరవాణి వివరాలను వ్యవసాయ సహాయకులకు అందిస్తే వారు నమోదు చేస్తారు. భూమి కూడా ఆధార్‌తో అనుసంధానం అయి ఉండాలి. ఆధార్‌తో అనుసంధానం తరువాత రైతు చరవాణికి 11 అంకెలు ఉన్న విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. అనంతరం మీ-సేవా కేంద్రాల్లో విశిష్ట సంఖ్యకు సంబంధించిన స్మార్ట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

79 శాతం పూర్తి

జీడీనెల్లూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 79.28 శాతం మాత్రమే పూర్తైంది. ఇంకా 30 శాతం మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉంది. నియోజకవర్గంలో మొత్తం 45,310 మంది ఉండగా 36,077 మంది రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకున్నారు. అంటే 9,233 మంది చేసుకోవాల్సి ఉందని వ్యవసాయశాఖ అధికారుల నివేదిక ద్వారా తెలుస్తోంది.

నియోజకవర్గంలో వివరాలు..

మండలం	రైతులు	నమోదు	శాతం
పెనుమూరు	7159	5926	82.77
జీడీనెల్లూరు	10724	8556	79.78
కార్వేటినగరం	7608	5779	75.95
వెదురుకుప్పం	8839	7182	81.25
ఎస్సార్‌పురం	6975	5800	83.15
పాలసముద్రం	3945	2834	71.83

రాయితీలు, సంక్షేమ పథకాలు వర్తించవు..

ప్రభుత్వ పథకాలను పొందాలంటే ప్రతి రైతు విశిష్ట రిజిస్ట్రీ తప్పకుండా చేసుకోవాలి. ఏపీ రైతు ఫార్మర్ సంఖ్య లేకుంటే వారికి ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉండదు. ఈ విషయమై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. భవిష్యత్తులో పీఎం కిసాన్ సహా ఇతర పథకాలు పొందేందుకు ఈ సంఖ్య ఉండాలి. లేకుంటే పథకాలు అందే పరిస్థితి ఉండదు.
- ఉమ, ఏడీఏ చిత్తూరు

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

కాలమానిని ఆవిష్కరణ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ విశ్వవిద్యాలయం అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ ఇన్‌ఛార్జి రాజేష్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను వర్సిటీ వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్, అకడమిక్ డీన్ శ్యామల చేతులమీదుగా సోమవారం ఆవిష్కరించారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

రామకుప్పం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతున్న సంఘం పీఆర్‌టీయూ అని ఆ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు శంకర్ తెలిపారు. మండల కేంద్రంలో పీఆర్‌టీయూ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నారాయణ, రామకుప్పం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఈ-సైకిళ్లు

సైకిళ్లు అందజేస్తున్న నాయకులు

కల్లూరు (పులిచెర్ల), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన పొదుపు లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ-సైకిళ్లను పంపిణీ చేస్తోందని సింగిల్ విండో మండలాధ్యక్షుడు ధనంజయనాయుడు తెలిపారు. సోమవారం పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో 41 ఈ-సైకిళ్లు, 20 చెత్త సేకరణ వాహనాలు పంపిణీ చేశారు. సర్పంచి రాజీ, తెదేపా నాయకులు వేలుమల్లై, అబ్దుల్ నజీర్, మహేష్, రమేష్, నారాయణస్వామినాయుడు, వెంకటరమణ, ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, ఏపీఎం చంద్రమోహన్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల

పేదల బతుకుల్లో పీ-4 వెలుగులు

రామకుప్పం, న్యూస్‌టుడే: పీ-4 కార్యక్రమంతో పేదల జీవితాలు బాగు పడతాయని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బంగారు కుటుంబాల దత్తతలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో తోపుడు బండి, ఇస్త్రీ దుకాణం, ఆటోమొబైల్ దుకాణాలను ప్రారంభించారు. ఆదివిదంగా బాలసుబ్రహ్మణ్యానికి చెందిన వరలక్ష్మికి చీర దుకాణం నిర్వహణకు రూ.70వేల ఆర్థిక సాయం అందించారు. మండల పరిధిలోని వీర్లమల, బల్ల గ్రామ పంచాయతీ నుంచి 50 వైకాపా కుటుంబాలు తెదేపాలో చేరారు. అనంతరం 8 మందికి రూ.4.06లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించారు. శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అరిమానుపెంట ప్రధాన రహదారి నుంచి నల్లరాళ్లచేను బీటీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఏపీయస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీయస్ మునిరత్నం, రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మునస్వామి, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, మాజీ ఎంపీటీసీ అలివేలుమంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అవరోధాలు దాటించి.. నీరు అందిస్తారా..?

తమిళనాడు ప్రభుత్వ అనుమతులకు నిరీక్షణ

పలమనేరు, న్యూస్‌టుడే: మన రాష్ట్రంలో కురిసే వర్షపు నీరు ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తోంది. అక్కడి రైతాంగానికి 2 లక్షల ఎకరాల సాగు నీరు అందిస్తోంది. మన నీటిని మనం కొంత మేర నిలుపుదల చేసుకోవడానికి అక్కడి నుంచి అనుమతులు రావాల్సి ఉంది. గత తెదేపా హయాంలో అధికారులు ఇందుకోసం బీజం వేశారు. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం లక్ష్యాన్ని నీరుగార్చారు. దీంతో కదలిక లేకపోవడంతో దస్త్రాలు ఎక్కడివేసిన గొంగళి అనే చందంగా నిలిచిపోయింది.


తమిళనాడులోని మోర్దాన చెక్‌డ్యామ్

కూటమితో పనుల్లో కదలిక

నియోజకవర్గంలోని పరిధిలోని గంగన్న శిరస్సు అనే ప్రాజెక్టును తెదేపా ప్రభుత్వం 2014 సంవత్సరంలో చేపట్టింది. ఇక్కడ ఒక జలాశయాన్ని నిర్మించి ఆ నీటిని కౌండిన్య ప్రాజెక్టుకు కాలువ ద్వారా సరఫరా చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ.50 కోట్లు మంజూరు చేసింది. అయితే దీన్ని నిర్మించడానికి తమిళనాడు అటవీశాఖ కేంద్ర కార్యాలయం నుంచి అనుమతులు అవసరం. ఆ తరువాత ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పనుల్లో కదలిక మొదలైంది. అనుమతులకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

వర్షపు నీరు వృథాగా..

అడవుల నుంచి ఒక్క చుక్క కూడా ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు ఉపయోగపడటం లేదు. పైగా కింది భాగంలో ఉన్న తమిళనాడు రాష్ట్ర రైతాంగం ఆ నీటిని ఉపయోగించుకుంటోంది. ఇక పలమనేరు అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు రెండు ప్రధాన జలపాతాల ద్వారా కింది భాగంలోని గుండ్యాతాళికే చేరుతోంది. అటు నుంచి అదే రాష్ట్రంలోని పాలారు నదికి చేరి అక్కడ రాష్ట్రంలో సాగు, తాగు నీరు అందిస్తోంది. దీంతో మనకు అందాల్సిన నీరు వృథాగా పోతున్నాయి.

రూ.100 కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం

గతంలో తమిళనాడు ప్రభుత్వం పలమనేరు మండల సరిహద్దులోని కాలోపల్లెకు కింది భాగంలోని తమిళ భూమిలోని మోర్దాన వద్ద రూ.100 కోట్లతో 1999 సంవత్సరం 100 మీటర్ల ఎత్తుతో చెక్‌డ్యామ్‌ను నిర్మించింది. దాంతో ప్రతియేటా 200 ఎంసీఎఫ్‌టీ నీటిని వారు నిలువ చేసుకుంటున్నారు. మన ప్రాంతంలోని కల్యాణరేవుల, గంగన్నశిరస్సు జలపాతాల నుంచి నీరు అక్కడికి వచ్చి చేరుతుంది. ఈ రెండు జలపాతాల నుంచే కాకుండా పలమనేరు కౌండిన్య ప్రాజెక్టు నుంచి ప్రవహించే అదనపు నీటిని కూడా వాడుకుంటున్నారు.

ఇసుకాసురులు దోచేశారు..

రాష్ట్రాల నడుమ ఉన్న జల ఒప్పందాలను అనుసరించి అంతకంటే ఎక్కువ ఎత్తు చెక్‌డ్యామ్‌ను మనం నిర్మించరాదు. కనీసం ఉన్న వాటిని బాగు చేసుకోవాల్సి ఉంటే ఇక్కడ ఇసుక కోసం ఉన్న చెక్‌డ్యామ్‌లను పాడు చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టణానికి సమీపంలోని క్యాటిల్‌ఫారం వద్ద చెక్‌డ్యామ్‌ను ఇసుకాసురులు దోచేసుకున్నారు. దాంతో చుక్క నీరు నిలిచే పరిస్థితి లేదు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం..

పెంగలలో ఉన్న గంగన్న శిరస్సు చెక్‌డ్యామ్ నిర్మాణంతో పాటు పెద్దపంజాణి నుంచి పలమనేరు వరకు పాడైనా చెక్‌డ్యామ్‌లను మరమ్మతు చేయాల్సి ఉంది. మరమ్మతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అటవీశాఖ అనుమతులు తీసుకుంటున్నాం. ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతున్నాం.

- లక్ష్మీ నారాయణ, జేఈ ఇరిగేషన్

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ సంయుక్తంగా చేపట్టనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. నియోజకవర్గం పరిధిలోని ప్రతి మండల సచివాలయం నుంచి కనీసం 50 మంది నిరుద్యోగ యువత తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈనెల 18న శ్రీవిద్యా డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఈ మేళాలో 25 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, డీఫార్మసీ అర్హత కలిగిన వారు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖరరెడ్డి, జిల్లా ప్లేస్‌మెంటు అధికారి చైతన్య, స్కిల్‌హబ్ కోఆర్డినేటర్లు, సిసింద్రి, రసూల్ పాల్గొన్నారు.

భగవాన్ ధన్వంతరి ఉత్సవాలు నిర్వహించాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: నాయీబ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధన్వంతరి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరినట్లు తితిదే పాలకవర్గ సభ్యుడు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు శాంతారామ్ తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో కలిసి నాయీబ్రాహ్మణుల సమస్యలను చర్చించారు. ఆ సంఘ నాయకులు ప్రభాకర్, శ్రీనివాసులు, దాస్యం ప్రసాద్, భజంత్రి, రామాంజనేయులు, వెంకటరావు, వంగపాటి వాసు, తరిగొప్పల హుస్సేన్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

2605 మంది నిరక్షరాస్యులు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలో 2605 మంది నిరక్షరాస్యులను గుర్తించామని మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి వెల్లడించారు. సోమవారం మున్సిపల్ హాలులో సమావేశాన్ని నిర్వహించారు. 260 మంది వాలంటీర్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రోజు ఒక గంటపాటు వయోజన విద్య ద్వారా చదువులేని వారికి సాయంత్రం సమయంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 12 వార్డు సచివాలయాల్లో వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వయోజన విద్యా సూపర్‌వైజర్లు కందేశ్వరరావు, గుణశేఖరరెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్వీ రమణారెడ్డి

ఎటు వెళ్లాలో అర్థం కాక.. ప్రమాదాలు తప్పించుకోలేక..!

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పలమనేరు- క్రిష్ణగిరి జాతీయ రహదారి కుప్పం బైపాస్ మార్గంలోని ఫ్లైఓవర్ వంతెన ప్రమాదాలకు కేంద్రంగా మారుతోంది. బైపాస్ మార్గంలో ఫ్లైఓవర్ వంతెన కూడలి, కుప్పం ఆర్టీసీ రోడ్డు కూడలి కలుస్తోంది. వాహనాలు వేగంగా వస్తుండటం.. ఎదురుగా వచ్చే వాహనాలు ఆర్టీసీ బస్టాండు కూడలి మీదుగా వెళ్తుండగా.. లింకు రోడ్డు నుంచి మరో వైపు వాహనాలు వస్తుంటాయి. దీని కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్నపాటి ఏమారుపాటు ప్రాణాలను కోల్పోతున్నారు. ఆరు నెలల క్రితం ఆర్టీసీ ఈ వంతెన వైపు ద్విచక్ర వాహన చోదకుడు దాటుతుండగా.. వంతెన పై నుండి వస్తున్న లారీ అదుపు చేయలేక వారిని ఢీకొనగా, దీంతో సంఘటనా స్థలంలోనే ఓ యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు చికిత్స పొందుతూ మరణించాడు. ఇలా ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలకు కేంద్రంగా మారినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దీంతో ఫ్లైఓవర్ వంతెన కూడలి గుండా ప్రయాణమంటే వాహనచోదకులు భయంభయంగా ప్రయాణిస్తున్నారు. ఈ విషయమై కుప్పం అర్బన్ సీఐ శంకరయ్యను వివరణ కోరగా.. ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

కూడలిలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనాలు

నీటి తొట్టె.. పాచిపట్టి

పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెలను నిర్మించారు. నీటి సరఫరా అవుతున్నప్పటికీ తొట్టెలను శుభ్రం చేయకపోవడంతో పాచికట్టి అధ్వానంగా తయారైంది. పురపాలిక పరిధిలోని తంబంకొట్టాలు గ్రామంలో పాచికట్టి, నీరు పొంగి వృథాగా మురుగునీటి కాలువలా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి పగిలిన పైపును బాగు చేయించి, నీటి వృథాను అరికట్టించి, తొట్టెను శుభ్రం చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

సూచిక కనుమరుగు

పట్టణంలోని పెద్ద చెరువు కట్టమీద సూచిక బోర్డు కనిపించకుండా ఉంది. చెట్టు చిన్నగా ఉన్న సమయంలో ర.భ అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. కాలక్రమంలో చెట్టు పెద్దగా పెరగటంతో బోర్డు వెనక్కు వెళ్లిపోయింది. బెంగళూరు నుంచి తిరుపతి వెళ్లే ప్రయాణీకులకు కట్టమీద మలుపు తిరిగే చోటు సూచిక బోర్డు కనిపించకుండా ఇబ్బందులు పడుతున్నారు. మలుపు తెలియకుండా ప్రయాణీకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు బోర్డును కనిపించేలా చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పలమనేరు**

నిర్మించారు.. మరిచారు

మండలంలోని కూర్మాయి గ్రామం వద్ద గత వైకాపా ప్రభుత్వం నిర్మించిన ఓ గిడ్డంగి ప్రస్తుతం ఎందుకూ పనికి రాకుండా ఉంది. పంట ఉత్పత్తులను నిలువ చేసుకుని ధరలు ఆశాజనకంగా ఉన్న సమయంలో రైతులు విక్రయించుకునే వెసులుబాటు కోసం దీన్ని నిర్మించారు. ఈ గోదాము నిర్మాణం పూర్తయినా అప్పటి ప్రభుత్వం ఎందుకో దీన్ని ఉపయోగంలోకి తీసుకురాలేదు. అధికారులు ఇప్పటికైనా ఈ గోదాము ఉపయోగపడేలా ప్రయత్నాలు చేయాలని రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పలమనేరు

నీలాలివ్వడానికి నీడలేదు..

శ్రీకోనేటిరాయస్వామి ఆలయంలో భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంగవరం మండలం కీలపట్ల గ్రామంలో తితిదే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆలయంలో తలనీలాలు ఇవ్వడానికి కల్యాణకట్ట లేదు. దాంతో రోడ్లమీద కూర్చుని ఇలా తలనీలాలను ఇవ్వాల్సి వస్తోంది. అది పూర్తిచేసి ఆలయానికి అప్పగిస్తే భక్తులకు ఈ అవస్థలు తప్పుతాయి. ఈ విషయమై దేవస్థానం అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పలమనేరు**

వందనమల్లేశ్వరస్వామికి అభిషేకాలు

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని జగమర్ల అడవిలో వందన మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా 14న రాత్రి రెండు గంటలకు అభిషేకం, రుద్రాభిషేకం చేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

← పూజలు అందుకుంటున్న స్వామివారు

శివాలయాల్లో అభిషేక పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని శివాలయాల్లో సోమవారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పాతపేట శ్రీచెన్నమల్లికార్జునస్వామి, నాగిరెడ్డిపల్లె శ్రీసోమేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీచెన్నమల్లికార్జునస్వామి →

14 నుంచి శ్రీకాళభైరవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తీర్థం, కోట్రేపల్లె గ్రామాల మధ్య వెలసిన శ్రీకాళభైరవేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 14 నుంచి 19 తేదీ వరకూ స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రాజారెడ్డి తెలిపారు. 14న ఉత్సవాలకు అంకురార్పణం, మృత్యుంగ్రహణం, అభిషేక పూజలు, 15న ధ్వజారోహణం, కలశస్థాపన, గిరిజా కల్యాణం, 16న బ్రహ్మరథోత్సవం, 17న ప్రాకారోత్సవం, నిత్యహోమం, దోపోత్సవం, 18న వసంతోత్సవం, ధ్వజావరోహణం, పుష్పపల్లకీసేవ, 19న గ్రామోత్సవం, ప్రతి రోజూ ఆలయం వద్ద అన్నదానం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

ప్రతిభా అవార్డులకు విద్యార్థుల ఎంపిక

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీ ఎంపిక చేసిన ప్రతిభా అవార్డులకు కుప్పం డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల వైస్ చైర్మన్ సాగర్ తెలిపారు. రేవంత్, చరణ్, అజిజున్నిసా ఎంపికైయ్యారన్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కేడీసీ వైస్ చైర్మన్ సాగర్ రాజ్

గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గర్భిణులు ఆరోగ్య సూత్రాలను పాటిస్తే మాతాశిశు మరణాలను నివారించవచ్చని బైరెడ్డిపల్లె, తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70 మంది గర్భిణులకు భోజనం, గుడ్డు, యాపిల్, ఖర్జూరం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈలు సావిత్రి, కాంతమ్మ, సంస్థ నిర్వాహకులు శాంతమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

రామకుప్పం, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం వడ్డించాలని రామకుప్పం తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి రవిరెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని గొరివిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మండల విద్యాధికారి-2 నారాయణ, ప్రధానోపాధ్యాయుడు నారాయణ, రెస్కో డైరెక్టర్ సతీశ్ పాల్గొన్నారు.

ఆశాలపై వేధింపులు మానుకోవాలి

కుప్పం పట్టణం: ఆశాలపై వేధింపులు మానుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో గంగాదేవికి ఏపీ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగరాజు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ సోమవారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మంగమ్మ, నారాయణమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

రెండు ఉన్నా.. నిరుపయోగం..!

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ పరిధిలో రెండు పార్కులున్నాయి. రెండూ కూడా ప్రస్తుతం నిరుపయోగంగానే ఉన్నాయి. కార్యాలయం వద్ద బాపూజీ పార్కులో అయితే సమీపంలో ప్రవహిస్తున్న మురుగు కారణంగా భరించలేనంతగా దుర్గంధం ఏర్పడింది. ప్రజలు లోపలికి రావడానికి వీలు లేనంతగా వాసన వెదజల్లుతుంది. పైగా సమీపంలోని దుకాణాల నుంచి వచ్చే మురుగు ప్రహరీ నుంచి పార్కు లోనికి వచ్చేసి భూమిలో ఇంకిపోతుంది. దాంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి.

బాపూజీ పార్కు

వసతుల కల్పనలో నిర్లక్ష్యం

ప్రత్యేకంగా నిధులు లేవు..

పార్కులో చెత్తాచెదారం తొలగిస్తున్నాం. ఎవరైనా పిల్లలు ఆడుకోవడానికి వస్తే అనుమతిస్తున్నాం. పార్కు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తాం.

- ఎన్వీ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్, పలమనేరు

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

పట్టణంలోని మదనపల్లె రోడ్డులో గుండుబావి వద్ద ఉంది. ఈ పార్కు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ప్రహరీ గోడ లేకపోవడంతో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఒకప్పుడు ఈ పార్కులో మధ్యలో ఉన్న బావి నుంచి తాగునీటిని పట్టణవాసులు తీసుకెళ్లేవారు. ఇప్పుడు బావి ఉన్నా అందులో నీరు కలుషితంగా ఉంటుంది.

ఆటవస్తువులు ఉన్నా ఎవరూ వెళ్లరు

మున్సిపల్ కార్యాలయం సమీపంలోని బాపూజీ పార్కులో పిల్లలు ఆడుకోవడానికి ఆట పరికరాలను కూడా ఏర్పాటు చేశారు. అయినా ఎవరూ అక్కడికి వెళ్లడం లేదు. ఎందుకంటే దానికి ప్రవేశద్వారం మున్సిపల్ కార్యాలయం ప్రహరీలోపల ఉంటుంది. దాంతో అందులోకి ఒకరో ఇద్దరు మాత్రమే లోనికి వెళ్తుంటారు. అధికారులు పట్టించుకోక అభివృద్ధి పనులు అన్నీ నిలిచిపోయాయి. దీంతో రెండు పార్కులు కూడా నిరుపయోగంగానే ఉన్నాయి.

టైం బాగాలేదు గురూ..!

పట్టణ పరిధిలోని రాధా క్రిష్ణ రోడ్డు కూడలిలోని టవర్ క్లాక్ అలంకార ప్రాయంగా మారింది. పట్టణవాసులు, రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం.. దాదాపు 50 ఏళ్ల కిందట మహాత్మాగాంధీ విగ్రహం పక్కన నిర్మించిన టవర్ క్లాక్‌లో గడియారం మరమ్మతులకు గురైంది. కొన్నేళ్ల కిందట స్థానికంగా ప్రైవేటు విద్యా సంస్థ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం గడియారం మొరాయించడంతో.. టవర్ క్లాక్‌లో నాలుగు వైపులా నాలుగు రకాల సమయాలను సూచిస్తోంది. **- న్యూస్‌టుడే, కుప్పం**

గుర్తు తెలియని వాహనం ఢీకొని.. ముగ్గురికి గాయాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మఠం వద్ద కుప్పం- పలమనేరు జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకున్న ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. మఠం గ్రామానికి చెందిన మునివెంకటప్ప కాలినడకన, పొన్నేపల్లెకు చెందిన లక్ష్మయ్య, ఎల్లప్ప ద్విచక్రవాహనంపై గుండిశెట్టిపల్లె వైపు వెళ్తుండగా.. ఎదురుగా కుప్పం వైపు వెళుతున్న గుర్తు తెలియని కారు ఢీకొంది. క్షతగాత్రులను కుప్పం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని పైబాట నుంచి సోమేశ్వరస్వామి దేవాలయం వరకు నూతన సీసీ రోడ్డును నిర్మించారు. అయితే రోడ్డు పక్కన మట్టిని నింపక గుంతలు ఏర్పడ్డాయి. **- ప్రకాష్, కుప్పం**

సమాధానం: గుంతలు మట్టితో నింపేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం పురపాలిక

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ? శెట్టిపల్లెలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పంచాయతీ బోరు మరమ్మతుకు గురికావడంతో నీటి సమస్య నెలకొంది. **- స్థానికులు, శెట్టిపల్లె**

సమాధానం: మరమ్మతు పనులు చేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. **- ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శి, లక్కనపల్లె**

లీకేజీలను అరికట్టిన యంత్రాంగం

స్పందనకు వందనం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని యమనాసనపల్లిలో పైపులైన్ల లీకేజీతోపాటు జనావాసాల నుంచి వచ్చే వృథా నీరు సీసీ రోడ్లపై ప్రవహిస్తూ పాచిపట్టి ప్రమాదకరంగా మారిన విషయంపై 'ఈనాడు'లో సోమవారం 'వృథాజలం.. ఆదమరిస్తే ప్రమాదం' అనే శీర్షికన వార్తాకథనం ప్రచురితమైంది. దీనిపై వెంటనే స్పందించిన కార్యదర్శి తులసీరాం మరమ్మతులు చేయించి నీటిలీకేజీలను అరికట్టారు.

సద్వినియోగం చేసుకోవాలి.. కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు పీఎంకేవీవై నైపుణ్య కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. స్థానిక కడా కార్యాలయంలో శిక్షణా కార్యక్రమానికి సోమవారం దరఖాస్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిరుద్యోగులు, యువత తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మార్చి మొదటి వారం నుంచి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు.

అపోలో డయాలసిస్ కేంద్రానికి ఉత్తమ అవార్డు కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ కేంద్రానికి ఉత్తమ డయాలసిస్ అవార్డు వచ్చినట్లు కేంద్రం ఇన్‌ఛార్జి సుబ్రహ్మణ్యం తెలిపారు. చెన్నైలో నిర్వహించిన అపోలో వార్షికోత్సవ దినోత్సవంలో భాగంగా ఈ అవార్డు సాధించినట్లు వెల్లడించారు.

భారతీయ స్టేట్ బ్యాంక్
వి.కోట శాఖ, చిత్తూరు జిల్లా. సెల్: 81421 36950

బంగారు నగల వేలము ప్రకటన

ఈ దిగువ కనబరిచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణము గడువు తీరినను చెల్లించని కారణంగా వారి బంగారు నగలు బ్యాంకు నిబంధనలను అనుసరించి 13-02-2026వ తేది శుక్రవారము సా॥ 5.00 గం॥లకు బ్యాంకు ఆవరణలో బహిరంగముగా వేలము వేయుటకు నిర్ణయించడమైనది.

షరతులు: 1. నోటీసులు చేరనివారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. 2. ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వేయుటకుగాని, నిలుపుదల చేయుటకు, పూర్తిగా/పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు. 3. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారుడే భరించవలెను. 4. వేలములో పాల్గొనువారు తప్పనిసరిగా రూ. 10,000/- ధరావతు సొమ్ము చెల్లించవలెను. వేలము పాడినవారు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి నగలను స్వాధీనము చేసుకొనవలెను. లేనిచో ధరావతు సొమ్ము కోల్పోవుదురు.

వ.నెం.	లోన్ అకౌంట్ నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	తీసుకున్న అప్పు	బంగారు బరువు గ్రా॥
1	41257159892	డి. భాగ్యమ్మ, W/o ఎస్. విజయకుమార్, వెల్లకుంట (గ్రా), వి.కోట (మం).	64,000	22.3

సం॥ బ్రాంచ్ మేనేజర్, భారతీయ స్టేట్ బ్యాంక్, వి.కోట శాఖ.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

సామర్లకోట, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లిలో ఈ నెల 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేద్దామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె.గంగవరం మండలం కోటిపల్లి శ్రీ ఛాయాసోమేశ్వరస్వామి వారి ఆలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. శివలింగ్ తీసుకొని పూజలు చేశారు. అర్చకులు, ఈవో భీమశంకరం ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శివరాత్రి ఏర్పాట్లపై ఈవోతో చర్చించారు. ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పప్పుల మనోజ్ వెంకన్న (రెడ్డ శ్రీను), రామచంద్రపురం ఆగ్రో స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ పల్లి గణేశ్ శర్మ, గ్రామ పెద్దలు ఏమ్మడి సత్తిబాబు, ముళ్ల, గోదవర్తి రామకృష్ణ, సుందరపల్లి ఎంపీటీసీ సభ్యుడు రాజు, ఈవో జొన్నాద భీమశంకరం, అర్చకులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి సుభాష్

పూర్ణాహుతితో ముగిసిన సహస్ర చండీయాగం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న శక్తిపంచాయతన పూర్వక సహస్ర చండీయాగము సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మండం ఆంజనేయమూర్తి(చినబాబు) చిరంజీవి వెంకట సత్యవం దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.

పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

తలసిరిలో వెనుక.. సేవల్లో ముందు

ప్రభుత్వం కేటాయించిన ర్యాంకుల్లో కోనసీమ జిల్లా పరిస్థితి

ప్రగతి పరుగులు ఇలా..

ఈనాడు, అమలాపురం; రాజమహేంద్రవరం: ప్రాథమిక, పారిశ్రామిక, సేవా రంగాల్లో జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) ఆధారంగా కేటాయించిన ర్యాంకుల్లో కాకినాడ జిల్లా ఎ+ గ్రేడ్‌లో నిలిచింది. అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు ఒక్కో రంగంలో ఒక్కో గ్రేడ్‌లో నిలిచి మిశ్రమ వృద్ధి కనబర్చాయి. పోలవరం జిల్లా అన్నింటా వెనుకబడి ఉంది. సోమవారం సీఎం చంద్రబాబు అమరావతిలో మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశాలను నివేదికలో పొందుపర్చారు. సేవల వారీ సూచికల్లో జిల్లాల ప్రగతి ఆధారంగా ఈ గ్రేడ్లు కేటాయించారు.

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

■ కాకినాడ జిల్లాలో గ్రీన్ అమ్మోనియా తయారీ సంస్థకు ఇటీవల శంకుస్థాపన చేశారు. దేశంలో ఇక్కడే మొదట ఉత్పత్తితో పాటు ఎగుమతి జరగనుంది. జీఎస్‌డీపీతో పాటు రాష్ట్ర జీడీపీలోనూ గణనీయ వృద్ధికి ఆస్కారం ఉంది. ■ కాకినాడ జిల్లాలో సెజ్, పోర్టు అనుబంధంగా మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జీఎస్‌టీ ద్వారా ఆదాయం పెరగనుంది. ■ కాకినాడ, కోనసీమల్లో సీపోర్ట్ పర్యాటకానికి చర్యలు తీసుకుంటున్నారు. రాజమహేంద్రవరంలో ఆసుపత్రుల్లో శిక్షణ ఇస్తారు. తద్వారా సేవల రంగంలో వృద్ధికి అవకాశం ఉంటుంది.

☛ జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో కాకినాడ, తూర్పుగోదావరిలు గతేడాది పోల్చితే ర్యాంకుల్లో స్థిరంగా ఉన్నాయి. కోనసీమ రెండుస్థానాలు వెనుకబడింది.
జీడీడీపీ (రూ.కోట్లలో)

☛ తలసరిలో కాకినాడ ఒక స్థానం మెరుగైంది. తూర్పు గతేడాది ర్యాంకునే నిలబెట్టుకోగా కోనసీమ వెనుకబడింది.
తలసరి ఆదాయం (రూ.లలో)

☛ వ్యవసాయానుబంధ రంగాల్లో కాకినాడ జిల్లా 41 సూచికల్లో 94 మార్కులతో రాష్ట్రంలో మొదటి స్థానం. కోనసీమ 92 మార్కులతో 3, తూర్పు 84 మార్కులతో 'ఎ' గ్రేడ్‌లో ఉంది.
వ్యవసాయ అనుబంధ రంగం (రూ.కోట్లలో)

☛ పరిశ్రమలరంగంలో కాకినాడ 92 మార్కులతో నాల్గో స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్. కోనసీమ 89, తూర్పు 76 మార్కులతో 'ఎ' గ్రేడ్‌లో నిలిచాయి.
పారిశ్రామిక రంగం

☛ సేవల రంగంలో తూర్పు 95, కాకినాడ, కోనసీమలు 93 మార్కులు పొంది ఎ+ గ్రేడ్‌లో నిలవడం విశేషం.
సేవల రంగం

జిల్లా	జీడీడీపీ 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	తలసరి ఆదాయం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	వ్యవసాయ అనుబంధ రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	పారిశ్రామిక రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	సేవల రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు
కాకినాడ	66,855	10	75,342	10	2,64,008	10	2,97,328	9	17,897	11	20,961	10	17,779	7	19,384	8	26,159	7	29,379	8
తూర్పు	63,962	12	70,512	12	2,54,004	14	2,81,510	14	21,779	7	23,109	8	11,297	11	12,275	11	26,083	8	29,618	7
కోనసీమ	41,920	21	44,859	23	2,41,139	15	2,57,126	17	15,972	16	17,155	14	9,963	12	9,716	16	12,837	22	14,483	22
పోలవరం	6,176	28	6,723	28	1,48,489	27	1,61,605	27	3004	28	3217	28	628	28	597	28	2,080	28	2,384	28

ఉత్తమ గ్రేడ్‌లలో మనవే 5

కాకినాడ నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

రామచంద్రపురం, పిఠాపురం, జగ్గంపేట, గోపాలపురానికి ఎ+లు

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, రామచంద్రపురం: రంగాల వారీగా జిల్లాలకు ర్యాంకింగ్‌లు, గ్రేడ్లు ఇచ్చినట్లే వివిధ అంశాల్లో పనితీరు ఆధారంగా నియోజకవర్గాలకూ కేటాయించారు. 92 మార్కులతో కాకినాడ నగర నియోజకవర్గం రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. రంగాల వారీగా 69 నుంచి 141 సూచికల్లో (ఇండికేటర్స్) ఉత్తమ స్కోర్ సాధించిన మొదటి 15 నియోజకవర్గాల్లో ఉమ్మడి జిల్లా నుంచి 5 ఉన్నాయి.. కాకినాడ నగరం (మూడో స్థానం), 91 మార్కులతో పిఠాపురం.. రామచంద్రపురం, జగ్గంపేట, గోపాలపురం వరుసగా 10, 11, 12, 13 స్థానాల్లో నిలిచి ఎ+ గ్రేడులు సాధించాయి.

విజన్ ప్రణాళిక అమలులో..

నియోజకవర్గాల వారీగా స్వర్ణాంధ్రా 2047 విజన్ ప్రణాళిక ఇదివరకే తయారుచేశారు. ఇందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. వీటికి స్థానిక ఎమ్మెల్యేలు కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. ❖ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడలో ప్రత్యేక వాహనంతో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రచారం చేశారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో పీ4 చేపట్టారు. ప్రజా దర్బారును వార్డుల్లో నిర్వహించారు. ❖ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వం వహించిన పిఠాపురం 91 మార్కులతో పదో స్థానంలో నిలిచి మంచి గ్రేడ్ సాధించింది. అభివృద్ధి పనులకు భారీ నిధులిచ్చారు. రంగాల వారీగా వృద్ధి నమోదులోనూ పనితీరు చూపింది. ❖ మంత్రి సుభాష్ నియోజకవర్గం రామచంద్రపురం 11వ స్థానం.. ఎమ్మెల్యే నెహ్రూ ప్రాతినిధ్యం వహిస్తున్న జగ్గంపేట 12.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గం గోపాలపురం 13వ స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్‌లలో నిలిచాయి.

డెల్టాకు అదనంగా 3.8 టీఎంసీల సాగునీరు విడుదల

మోతుగూడెం: ఇప్పటి వరకు డొంకరాయి ప్రధాన ఆనకట్ట గేట్ల ద్వారా 3.8 టీఎంసీల నీటిని డెల్టాలో రబీ పంటలకు అదనంగా విడుదల చేసినట్లు సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు కె.వెంకటరాజా రావు సోమవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో విద్యుదుత్పత్తి ద్వారా 4 వేలు, డొంకరాయి ప్రధాన ఆనకట్ట ద్వారా 3,500 చొప్పున మొత్తం 7,500 క్యూసెక్కుల నీటిని నిత్యం విడుదల చేస్తున్నామన్నారు. ఈ నెల 28 వరకు నీటి విడుదల కొనసాగుతుందన్నారు. బలిమెల జలాశయం నుంచి మన వాటాగా 6,500 క్యూసెక్కుల నీటిని రోజూ వాడుకుంటున్నామని తెలిపారు. పొల్లూరు జలవిద్యుత్కేంద్రం ద్వారా 3.724, సీలేరు నుంచి 3.5, మాచ్‌ఖండ్ ద్వారా 2.6 మిలియన్ యూనిట్లు చొప్పున నిత్యం 8 నుంచి 9 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం సీలేరు బేసిన్‌లో 70 టీఎంసీల వరకు నీటి నిల్వలున్నాయని, రబీ పంటలకు అదనంగా నీటిని విడుదల చేసినా జలవిద్యుత్కేంద్రాల విద్యుదుత్పత్తికి వేసవిలో కొరత ఉండదన్నారు.

డొంకరాయి ఆనకట్ట నుంచి నీటి విడుదల

సమస్యలు లేవా..? నమ్మకం లేకనా..!

మండలాల్లోని పీజీఆర్ఎస్‌ల్లో అర్జీలు కరవు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నారు. సంబంధిత అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపి, ఒకే సమస్యపై మళ్లీమళ్లీ రాకుండా చూడాలని కలెక్టర్ మహేష్‌కుమార్ తరచూ అధికారులను ఆదేశిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. చిన్నచిన్న సమస్యలకూ గ్రామాల నుంచి ఎక్కువగా నేరుగా జిల్లా కేంద్రానికి వచ్చి వినతులు అందిస్తుండటం గమనార్హం.

అధికారుల గైర్హాజరుతో..

మండల స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు అన్నిశాఖల అధికారులు హాజరు కావడం లేదు. తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖలకు చెందిన వారు మాత్రమే వస్తున్నారు. ఇతర శాఖలపై ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన అర్జీదారులకు నిరాశే మిగులుతోంది. అక్కడి అధికారులకు వినతులు ఇచ్చి వెనుతిరుగుతున్నారు. తర్వాత వాటికి పరిష్కారం లభించడం లేదు.

గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి..

జిల్లా కేంద్రంలో ప్రతి వారం 250 నుంచి 300 వరకు అర్జీలు వస్తున్నాయి. ఈ లెక్కన సరాసరి ప్రతి మండలం నుంచి 15 మంది వరకు కలెక్టరేట్‌కు వస్తున్నారు. ఇక్కడ ఇచ్చిన వాటిని తిరిగి మండలాలకు పంపుతున్నారు.

రాజోలు తహసీల్దార్ కార్యాలయంలో అర్జీదారుల కోసం నిరీక్షిస్తున్న అధికారులు

ఈ సోమవారం మండలాల్లో ఇలా..

◆ సోమవారం మండల కేంద్రాల్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి కేవలం 14 అర్జీలు మాత్రమే వచ్చాయి. ◆ అల్లవరం, అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయాల్లో ముగ్గురు చొప్పున వినతులు అందజేశారు. ◆ రాజోలు తహసీల్దార్ కార్యాలయంలో ఒకే వినతి అందింది. ◆ మామిడికుదురు, రామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయాలకు ఒక్క అర్జీదారూ వెళ్లలేదు.

గైర్హాజరైతే చర్యలు

డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌ను ప్రజలు వినియోగించుకోవాలి. ఎక్కడ వినతులు ఇచ్చినా పరిష్కార మార్గాలు చూపాలి. మండల స్థాయిలో కొన్ని శాఖల అధికారులు గైర్హాజరవుతున్నట్లు సమాచారం ఉంది. అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవు.

-కె.మాధవి, డీఆర్వో

రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు: 3 మండలాలు: 20 పంచాయతీలు: 343 కలెక్టరేట్‌లో వచ్చిన అర్జీలు: 200 మండలాల్లో అందినవి: 14

శ్రమ దోపిడీ నిలువరించాలి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కార్మిక వర్గాల శ్రమ దోపిడీ నిలువరించాలంటే అందరి సహకారం అవసరమని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. కార్మిక వెట్టి చాకిరీ నిర్మూలనా చట్టంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వర్గాల సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. వెట్టి చాకిరీ చట్ట విరుద్ధమన్నారు. రుణ విముక్తి కోసం పేదలతో బలవంతంగా పనిచేయించుకోవడం చట్ట విరుద్ధమన్నారు. వారి స్వేచ్ఛకు భంగం కలిగించే ఏవిధమైన చర్యలూ చేపట్టకూడదన్నారు. డీఆర్వో మాధవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మిక సంక్షేమశాఖ అధికారి నాగలక్ష్మి, మాధవి, మనోజ్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ట్రాఫిక్ మళ్లింపు

పి.గన్నవరం: పి.గన్నవరం వద్ద డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులు నేటి (మంగళవారం) నుంచి మొదలు పెడతారు. దీనిపై పూర్తిగా ట్రాఫిక్‌ను నిలుపుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో దీని చెంతనే ఉన్న కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై నుంచి ఆటోలు, ద్విచక్రవాహనాలు, చిన్నకార్లు వంటివి మాత్రమే అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలను అనుమతించేది లేదని జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికే వెల్లడించారు. దీనికి ఒక వైపున పిట్టగోడ ఉంది. సుమారు పది మీటర్ల మేర రెండున్నర దశాబ్దాల క్రితం ఒక ఆంగ్లచిత్రం చిత్రీకరించేందుకు పగులకొట్టారు. అప్పటి నుంచి తిరిగి నిర్మించకుండా వదిలేశారు. ఈ ఖాళీ ప్రదేశంలో ఎవరైనా అదుపుతప్పితే నేరుగా గోదావరి నదిలో పడిపోతారు. ఇక్కడ పిట్టగోడ నిర్మించడంతో పాటు ఇరువైపులా భారీ వాహనాలు వెళ్లకుండా గడ్డర్లు ఏర్పాటు చేసేందుకు రూ.3.05 లక్షలు అవసరం ఉంటుంది. అయిదు నెలల క్రితమే జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. 42 రోజుల పాటు దీనిపై ట్రాఫిక్‌ను మళ్లించే పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రతిపాదిత నిధులు మంజూరు కాలేదని డీఈఈ భూపతిరాజు రవి ప్రసాద్‌రాజు, ఏఈఈ బెహర రమేష్‌బాబు వివరించారు.

తీరం.. తీరు మారుతోంది!

■ కోనసీమలో 22.72 కి.మీ. మేర భూమి కోత
■ నిర్ధారించిన ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్

ఈనాడు, అమలాపురం: జిల్లాలోని తీర ప్రాంతంలో భౌగోళికంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ జిల్లాలో 85.85 కిలోమీటర్ల పొడవున తీరప్రాంతం ఉంది. ప్రతి ఐదేళ్ల కాలపరిమితితో పరిశీలిస్తే.. కొన్నిచోట్ల సముద్ర కోతతో కొంత భూమి నీటిలో కలిసిపోతుండగా.. మరి కొన్నిచోట్ల కొత్త భూభాగం ఏర్పడుతోందని ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ) పరిశీలనలో తేలింది. తీర ప్రాంతంలో మార్పులపై జిల్లా యంత్రాంగం నివేదిక కోరడంతో ఏపీఎస్ఏసీ 1989 నుంచి 2021 వరకు ప్రతి ఐదేళ్లకోసారి శాటిలైట్ చిత్రాలను విశ్లేషించి వెల్లడించింది.

ఎస్.యానాం పరిధిలో సముద్ర కోత

ఏడాదికి 5 మీటర్లకు పైగా..

జిల్లాలోని తీర ప్రాంతంలో 22.72 కి.మీ. పొడవు (33.35 శాతం) కోతకు గురైనట్లు నిర్ధారణైంది. కోత తీవ్రత 18.99 కి.మీ. వరకు అధికంగా (ఏడాదికి అయిదు మీటర్లకు పైగా) ఉంది. 6.65 కి.మీ. వరకు ఓ మాదిరిగా (ఏడాదికి 2 నుంచి 5 మీటర్లు), 3.08 కి.మీ. (రెండు మీటర్ల కంటే దిగువన) తక్కువగా ఉంది.

✦ అంతర్వేది, వాడలరేవు, ఎస్.యానాం, బెండమూరులంక పరిధిలో దాదాపు 6.65 కి.మీ. మేర (ఏడాదికి 5 నుంచి 2 మీటర్లు) సముద్ర గర్భంలో కలిసిపోతోంది. కొన్నిచోట్ల ఏటా అర మీటరు నుంచి రెండు మీటర్ల వరకు కోత ప్రభావం ఉంటోంది.

✦ గౌతమి గోదావరి సమీప కొత్తపాలెం, అంతర్వేది గ్రామాల పరిధిలో తీర ప్రాంతం ఏడాదికి 5 మీటర్లకు మించి సాగరంలో కలిసిపోతోంది.

52.14 కి.మీ. అదనంగా..

సముద్ర తీరంలో మార్పుల కారణంగా 52.14 కి.మీ. మేర (60.70 శాతం) కొత్త భూభాగం ఏర్పడింది. 27.85 కి.మీ. మేర ఏటా ఐదు మీటర్లకు మించి ఉంటే.. 13.6 కి.మీ. పరిధిలో రెండు నుంచి అయిదు మీటర్లు, 4.99 కి.మీ. పరిధిలో అర మీటరు మేర అదనంగా భూభాగం కలుస్తోంది.

✦ కొత్త భూభాగం పెరుగుదల గౌతమి గోదావరి పరీవాహకంలో ఏటా 5 మీటర్లకు మించి ఉంటోంది. ఇది కేశవదాసుపాలెం-గొల్లపాలెం, చిర్రయానాం-పోర గ్రామాల మధ్య, మాసానితిప్ప (రిజర్వ్ ఫారెస్ట్)లో 27.85 కి.మీ. నమోదైంది.

✦ వాసాలతిప్ప, అంతర్వేది, గొల్లపాలెం, చిర్రయానాంలో 13.6 కి.మీ. మేర.. అంటే ఏటా రెండు నుంచి అయిదు మీటర్ల కొత్త భూభాగం ఏర్పడుతోంది. చిర్రయానాం, వాసాలతిప్ప, గొల్లపాలెం సమీపంలో 10.69 కి.మీ. మేర రెండు మీటర్ల లోపు పెరుగుదల ఉంది. కేవలం 4.99 కి.మీ. పరిధిలో స్థిరంగా ఉంది.

రైతేరాజు
అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

ఈపీఎస్ పింఛను పెంచాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఈపీఎస్-95 పింఛనుదార్లకు కనీస పింఛను రూ.9వేలు డీఏతో కలిపి చెల్లించాలని, ప్రభుత్వ విరమణ ఉద్యోగులకు హయ్యర్ పింఛను మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలాపురం నల్లవంతెన దిగువున ఆల్ ఇండియా 95 పింఛనర్ల ఆర్గనైజేషన్ పిలుపు మేరకు పింఛనుదారులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఐవీ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరించాలని, 12వ పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు.

పేరుకుపోతున్న మొండి బకాయిలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆయా పురపాలికల్లో పన్నుల బకాయిలు పెరిగిపోతున్నాయి. కొన్ని చోట్ల 50 శాతం కూడా వసూళ్లు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుంది. ఈ లోపు ఏ మేర దీనిని పూర్తి చేస్తానేది ప్రశ్నార్థకంగా మారింది. స్వయం ప్రతిపత్తి కలిగిన పురపాలికల్లో అభివృద్ధికి పన్నులే కీలకం.

బృందాలు ఏర్పాటు చేసినా: ప్రభుత్వం ఆయా పురపాలికలకు లక్ష్యాలను నిర్దేశించింది. బృందాలను ఏర్పాటు చేసి నిర్ణీత వ్యవధిలో కార్యాచరణ అమలు చేసినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. ఆస్తి, కుళాయి, ఖాళీ స్థలాల నుంచి నిర్దేశిత రాబడి రావడం లేదు. వాణిజ్య విభాగంలో వ్యాపార సంస్థలు భారీగా పన్నులు చెల్లించడం లేదు. పరిశ్రమలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, వ్యాపార విభాగాలు ఎగవేత జాబితాలో ఉన్నాయి. పదేళ్లకు పైగా చెల్లించని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. వారందరినీ గుర్తించి నోటీసులు జారీ చేయనున్నారు.

పురపాలక సంఘం	డిమాండ్ (రూ.కోట్లలో)	ఇప్పటికి వసూళ్లు
అమలాపురం	17.54	6.74
రామచంద్రపురం	8.06	3.65
ముమ్మిడివరం	2.14	1.24

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

విద్య.. మరో మెట్టు ఎక్కాల్సిందే

ఈనాడు, అమలాపురం

పాఠశాల స్థాయిలో ఆంగ్లం, తెలుగు, గణితంపై విద్యార్థులు పట్టు సాధించేందుకు ఎఫ్ఎల్ఎన్ విధానం అమలు చేస్తున్నారు. 40 శాతం కంటే తక్కువ సామర్థ్యం ఉన్నవారిపై దృష్టి సారించాలని అమరావతిలో నిర్వహించిన సదస్సులో సూచించారు. ఈ విధానంలో కోనసీమ జిల్లా మంచి ఫలితాలు నమోదు చేసింది.


"ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పాఠశాల, ఇంటర్ విద్యపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది.

-ముఖ్యమంత్రి చంద్రబాబు

(విద్యా ప్రగతి సూచికల్లో వెనుకబాటు ఉండడంతో సీఎం సోమవారం నాటి సమీక్షలో పైవిధంగా స్పందించారు. కలెక్టర్లు కాస్త దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆ శాఖ కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు.

ప్రగతి సూచికల్లో వెనుకబాటు

వందరోజుల ప్రణాళికలో..

❖ పదోతరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పరీక్షల్లో 35 శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కాకినాడ జిల్లాలో 3143 మంది (రాష్ట్రంలో నాలుగో స్థానం) ఉన్నారు. తూర్పు 2014 మందితో ఫర్వాలేదనిపించగా, కోనసీమలో కేవలం 604 మందితో మెరుగైన స్థానంలో ఉన్నారు. ❖ ఇంటర్ ప్రీఫైనల్ (రెండో ఏడాది) పరీక్షల ఉత్తీర్ణతలో కాకినాడ 7వ స్థానం (77.62 శాతం).. తూర్పు 20 (69.13 శాతం) ఉండగా కోనసీమ 22వ స్థానంలో (67.71 శాతం)తో వెనుక.

విద్యార్థుల్లో 40%కంటే తక్కువ సామర్థ్యాలను పరిశీలిస్తే..

జిల్లా	ఆంగ్లం	తెలుగు	గణితం
కాకినాడ	17	15	15
తూర్పుగోదావరి	21	18	15
కోనసీమ	14	10	10

*వరుసగా ఈ మూడు సబ్జెక్టులకు రాష్ట్ర సగటు శాతాలు 16, 12, 12 ఉండడం గమనార్హం

సమగ్ర శిక్ష నిధుల వినియోగంలో..

సమగ్ర శిక్ష ద్వారా విద్యాలయాల్లో వసతులు, భవనాలు వంటి 296 పనులకు తూర్పులో రూ.18 కోట్లు రాగా 50 పనులు పూర్తయ్యాయి. 202 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 44 ప్రారంభానికి నోచుకోలేదు. ❖ కోనసీమలో 376 పనులకు రూ.21.48 కోట్లు కేటాయించారు. 93 పనులు పూర్తవగా 228 వివిధ దశల్లో ఉన్నాయి. ❖ కాకినాడ జిల్లాలో 374 పనులకు రూ.26.93 కోట్లు వస్తే 115 పనులు పూర్తయ్యాయి. 93 ప్రారంభించలేదు.

జీజీహెచ్‌లో జీఎన్ఎం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

చూసుకో.. రాసుకో!

ఒక్కో నర్సింగ్ కళాశాల నుంచి రూ.20 వేలు వసూళ్లు?

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కేంద్రంగా జరుగుతున్న జీఎన్ఎం (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ) పరీక్షలు తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు కళాశాలల నుంచి వస్తున్న విద్యార్థులు చూచిరాతకు వీలుగా ఇక్కడి అధికారులతోపాటు పరిశీలకులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి ఒక్కో కళాశాల యాజమాన్యం నుంచి రూ.20 వేల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం.

● 6న రహస్య సమావేశం
మాతాశిశు విభాగం పైఅంతస్తుల్లో పరీక్షలు ఈ నెల 5 నుంచి ప్రారంభమయ్యాయి. 13 వరకు జరగనున్నాయి. 20 ప్రైవేటు నర్సింగ్ కళాశాలల నుంచి సుమారు 900 మందికిపైగా పరీక్షలు రాస్తున్నారు. వసూళ్లకు సంబంధించి ఈ నెల 6న ప్రైవేటు నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు, అసోసియేషన్ నాయకులతో జీజీహెచ్ అధికారులు రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. దీనిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీపీ సత్యనారాయణ స్పందిస్తూ..' ఈ విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి, నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

● ప్రయోగ పరీక్షలదీ ఇదే దారి నెల కిందట నర్సింగ్ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ ప్రయోగ పరీక్షలకు కాకినాడ కేంద్రంగా రూ.15 వేలు చొప్పున తీసుకున్నారని సమాచారం.

(c) eenadu

ఆన్‌లైన్‌లో వైద్య పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో వివిధ పోస్టులకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్టును ఎన్ఐసీ వెబ్‌సైట్లలో పొందుపరిచామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. eastgodavari.ap.gov.in, kakinada.ap.gov.in, konaseema.ap.gov.in వెబ్‌సైట్లలోనూ జాబితా చూడవచ్చని చెప్పారు. అభ్యర్థులు అభ్యంతరాలు ఉంటే కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అందజేయవచ్చని చెప్పారు.

కార్డయినా, కాగిత మైనా.. పాత పంథానే!



కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా వైద్య సేవల దిశగా ఇంకా పాత పంథా పూర్తిగా పోవడం లేదు. గ్రామాల్లో వారానికో సారి వైద్యమందించే 104 వాహనం ద్వారా జరిగే సేవల్లో ఉపయోగించే కార్డులు, మందుల వివరాలు రాసే ఓపీ కాగితాలు ఇంకా వైకాపా హయాంలోని బొమ్మలు, పేర్లతో ఉన్నవే కావడంతో పలువురు విస్మయం చెందుతున్నారు. వాటిపై తాజా మార్గదర్శకాలు, ఇతర వివరాలు లేకపోవడం ఇబ్బందికరంగా మారుతోందని విమర్శిస్తున్నారు. తమకు గతంలో ఇచ్చిన కార్డులపైనే కాకుండా మందులు రాసే కాగితాల పైనా పాత ముద్రలే ఉన్నాయని మండలంలోని ఆదుర్రుకు చెందిన పలువురు వాపోయారు. ఈ విషయాన్ని నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి జాన్‌లెవీ దృష్టికి సోమవారం తీసుకువెళ్లగా వాటిపై వెంటనే పరిశీలన చేసి పాత కార్డుల స్థానే కొత్తవి అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, మామిడికుదురు

పీఎంశ్రీ పాఠశాల.. ప్రతిభతో మెరిసేలా

కోర్సుల్లో నైపుణ్యాలతో..

న్యూస్‌టుడే, మామిడికుదురు

పీఎంశ్రీ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రయోగ, వార్షిక పరీక్షలు నిర్వహించి వారి అభివృద్ధికి బలమైన పునాది వేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. ఇందులో భాగంగా ఇంటర్న్‌షిప్, విజ్ఞానదాయక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోంది. ప్రతిభ చూపిన వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసి సాంకేతికతతో తీర్చిదిద్దుతున్నారు.

మామిడికుదురులో విద్యార్థులకు వృత్తివిద్య శిక్షణ

ఆటోమోటివ్, అగ్రికల్చర్, రిటైల్, ఐటీఈఎస్, కుట్లు, అల్లికలు, దుస్తుల తయారీ, హార్డ్‌వేర్, ఆహార సామగ్రి తయారీ, ఎలక్ట్రానిక్ తదితర వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. ఆయా కోర్సుల వారీగా ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. విజ్ఞాన, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలకు సంబంధించి పలు చిన్న, మధ్యతరహా పరిశ్రమల వద్దకు తీసుకువెళ్లి ప్రత్యక్ష సందర్శన ద్వారా ప్రావీణ్యాన్ని పెంచారు. సమగ్ర వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా తీర్చిదిద్దారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుర్తించిన 121 పీఎంశ్రీ పాఠశాలలు, కళాశాలల్లో 9 రకాలైన వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. 9, 10 తరగతులతో పాటు ఇంటర్ విద్యార్థులకు వీటిని అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు 270 మంది శిక్షకులను నియమించారు. ఈ ఏడాది 12,701 మంది ప్రయోగ, వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి త్వరలో నిర్వహించే ప్రయోగ పరీక్షలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యవేక్షకుల సమక్షంలో జరుగనున్నాయి. ప్రాక్టికల్స్‌కు 50, థియరీకి 30, 20 చొప్పున అంతర్గత మార్కులు ఉంటాయి.

జిల్లా	పీఎంశ్రీ పాఠశాలలు	పదోతరగతి	ఇంటర్
కోనసీమ	40	3,255	288
తూర్పుగోదావరి	37	3,106	170
కాకినాడ	44	5,150	732

అభివృద్ధికి పునాది

నిర్దేశించుకున్న వృత్తివిద్యా కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన నమూనా పరీక్షలు నిర్వహించాం. ఇంటర్న్‌షిప్, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. ప్రయోగశాలల ద్వారా నైపుణ్యాలు పెంచాం. త్వరలో జరిగే ప్రయోగ, వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది నుంచి వృత్తివిద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారి వివరాలను పదోతరగతి మార్కుల జాబితాలో పొందుపరుస్తారు.

- ఎం.ఎ.కె.భీమారావు, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి, సమగ్రశిక్ష. - కె.రమేష్, వృత్తివిద్య జిల్లా కోఆర్డినేటర్

రైతేరాజు

అంతర పంట.. ఆదాయమంట

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మామిడికుదురు

కొబ్బరి సాగులో ఎదురయ్యే ఒడుదొడుకులను అంతర పంటలతో వచ్చే అదనపు రాబడితో ఎదుర్కోవచ్చు. మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన రైతు పాటి గంగాసత్యనారాయణ ఇదే ఆలోచనతో తనకున్న రెండెకరాల కొబ్బరి తోటలో వక్క, ఎకరాలో అరటి పంటలను సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. ఎక్కడా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ విధానం అవలంబించడం విశేషం.

సేంద్రియ ఎరువు వినియోగం

దాదాపు నాలుగున్నరేళ్ల క్రితం రెండెకరాల్లో మొక్కల మధ్య ఏడు అడుగుల దూరంలో 700 వరకు వక్క మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇవన్నీ దిగుబడికి సిద్ధంగా ఉన్నాయి. కొబ్బరి తోటలో సరైన ఉష్ణోగ్రత, చల్లని వాతావరణం ఉండటంతో సాగుకు అన్నివిధాలా బాగుంది. భూగర్భ జలాలతో సాగునీటి సౌకర్యం కల్పించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, మురుగునీరు బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేశారు. అధిక ఉష్ణోగ్రత పడకుండా

కొబ్బరిలో అంతర పంట వక్క తోటలో రైతు గంగాసత్యనారాయణ

నేలపై కొబ్బరి ఆకులను ముక్కలుగా కోసి వేయడం ద్వారా మల్చింగ్ విధానం పాటిస్తున్నారు. ఒక్కో వక్క చెట్టు నుంచి సుమారుగా 20 కిలోల వరకు పచ్చికాయలు వచ్చాయి. మరో అంతర పంట అరటి సాగులోనూ మెలకువలు పాటిస్తున్నారు. ప్రతిచెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం, అరటిగెల తయారయ్యే సమయంలో పిలకలను కోసి వేయడం, గెలలు వాలిపోకుండా కర్రలతో ఊతమివ్వడం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. గెలలు కోసిన తర్వాత అరటి చెట్లను కూడా ముక్కలుగా కోసి భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడంతో మరింత సారవంతం చేస్తున్నారు.

నాణ్యమైన ఉత్పత్తుల దిగుబడి

కొబ్బరి పంట ద్వారా ఏడాదిలో ఎకరాకు రూ.80 వేల వరకు ఆదాయం వస్తోంది. అరటి నుంచి ఏడాదిలో రూ.లక్ష వస్తోంది. వక్క నుంచి సుమారు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాను. రసాయన ఎరువులను పూర్తిగా విడనాడి పచ్చిరొట్ట, పశువుల పెంట వేసి నేలను సారవంతం చేస్తున్నాను. నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతాం.

- పాటి గంగాసత్యనారాయణ, రైతు, పాశర్లపూడి

పట్టు పురుగుల పెంపకంలో మెలకువలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వేసవిలో పట్టు పురుగులను పెంచి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శాస్త్రవేత్త భువనేశ్వరి సూచనలిచ్చారు.

పట్టు పురుగులు

- వేసవికి అనుకూలంగా ఉండే, అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే హైబ్రిడ్ పట్టు పురుగులను పెంచడం ద్వారా వంద గుడ్లకు 75 కేజీల పట్టుగూళ్ల దిగుబడి లభిస్తుంది.
- షెడ్లలో సరైన గాలి ప్రవాహం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. లోపల 26-28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉండేలా చూడాలి.

తెలుసుకుందాం..

- పురుగులను కిక్కిరిసి పెంచకుండా నిర్ణీత సంఖ్యలో ఉండేలా చూడాలి.
- తాజా మల్బరీ ఆకులను తగిన మోతాదులో మాత్రమే ఆహారంగా అందించాలి. మల్బరీ తోటకు నీటి యాజమాన్యం సక్రమంగా ఉంటే నాణ్యమైన ఆకు లభిస్తుంది.
- అధిక వేడి ఉండే సమయంలో షెడ్డు చుట్టూ గోనె సంచులు కట్టి తరచూ నీటితో తడుపుతూ ఉండాలి. నిరంతరం చల్లదనం ఉండేలా పర్యవేక్షించాలి.
- పురుగుల్లో రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే పట్టు శాఖ సిబ్బందిని సంప్రదించాలి.

వేరుశెనగలో చీడపీడలను గుర్తిద్దాం

మీ కోసం

గోపాలపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం వేరుశెనగ పూత దశలో ఉంది. ఆకుమచ్చ, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎదుగుదల, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సకాలంలో సస్యరక్షణ, సంరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తి పొందొచ్చని ఏవో ఏసుబాబు చెబుతున్నారు.

రెండు రకాలుగా..

వేరుశెనగ పంట

వేరుశెనగను ముఖ్యంగా రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 25-40 రోజుల సమయంలో గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో ఎక్కువగా కనిపిస్తాయి. వాతావరణం అనుకూలించకపోతే మచ్చలు బాగా పెద్దవిగా మారి ఒకదానితో మరొకటి కలిసి ఆకంతా వ్యాప్తి చెంది ఎండిపోతుంది. దీని నివారణ కోసం కార్బండిజం+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. తుప్పు తెగులు ఒకేసారి ఆకు అంతాసోకి ఎండిపోయి రాలిపోతుంది. దీనిని ముందుగా గుర్తించి ఒక ఆకు నుంచి మరోదానికి విస్తరించక ముందే నివారణ కోసం క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వరిలో కలుపు నివారణతో మేలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సూర్యరశ్మి, నీరు, పోషకాలు, ఎరువుల వినియోగం కోసం కలుపు మొక్కలు ప్రధాన పంటతో పోటీపడటంతో దిగుబడులపై ప్రభావం చూపుతుంది. వరిపైరు జీవిత కాలంలో మూడో వంతు అంటే 40 నుంచి 50 రోజుల వ్యవధిలో కలుపును పూర్తిగా నివారించాలని అయినవిల్లి వ్యవసాయాధికారి శోభ రైతులకు సూచించారు. నాట్లు వేసిన 20 రోజుల తరువాత కలుపు సమస్య అధికంగా ఉంటే బిస్‌పైరిబాక్ సోడియం అనే మందును 80 నుంచి 120 మి.లీ. 200 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఊద ఎక్కువగా ఉంటే సైహలోఫాప్‌బ్యుటైల్ మందును 400 మి.లీ., వెడల్పాటి ఆకు ఉన్న కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే 2, 4డి సోడియం లవణం 400 గ్రాముల చొప్పున ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపు మొక్కలపై పిచికారీ చేయాలి. అక్కడక్కడా కలుపు కనిపిస్తే కూలీలతో ఏరివేయించడం ఉత్తమం.

చేలో పెరుగుతున్న కలుపు మొక్కలు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీనివాస్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. శాఖ చిరునామా: డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

1) ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ, హిందూ, వయస్సు: 64 సం॥, కొబ్బరికాయల వ్యాపారం, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) ముత్యాల నాగలక్ష్మి, భర్త: ఆదినారాయణ, హిందూ, వయస్సు: 58 సం॥, గృహిణి, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) గుబ్బల వెంకట సత్య జయప్రకాశ్, తండ్రి: దక్షిణామూర్తి, హిందూ, వయస్సు: 36 సం॥, నివాస చిరునామా: డి.నెం. 1-409, యర్రన్నగొట్ట నగర్, రంపచోడవరం-533288, తూర్పు గోదావరి జిల్లా.

సర్/మేడమ్,

విషయం: SARFAESI చట్టం, 2002 కింద స్వాధీనం చేసుకున్న హామీ ఆస్తి నుండి చరాస్తులను తొలగించడం-విక్రయించాలని ఉద్దేశంతో - గురించి.

సూచిక : లోన్ అగ్రిమెంట్ నెం.RAZOLTF1602180001, RAZOLTF1802280003.

పై ఋణ ఒప్పందానికి సంబంధించి, మేము శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మా అధీకృత అధికారి ద్వారా బకాయిలను వసూలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు ప్రారంభించినాము. ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం తీసుకోవడానికి మేము గౌరవనీయ కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినాము. గౌరవనీయ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కమ్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు వారు, CRLMP నెం.449/2025 క్రింద 29-10-2025 నాటి తమ ఉత్తర్వుల ద్వారా అడ్వకేట్ కమిషనర్‌ను నియమించారు మరియు తదనుగుణంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అప్పగించేందుకు, క్రింద వివరించిన సెక్యూర్డ్ అసెట్ (హామీ ఆస్తి)ని విక్రయించే ఉద్దేశంతో 29-10-2025 నాడు అడ్వకేట్ కమిషనర్ స్వాధీనం చేసుకున్నారు:

ఆస్తి యొక్క షెడ్యూలు

RAZOLTF1602180001 & RAZOLTF1802280003 – మలికిపురం యస్ఆర్ఓ నందు డాక్యుమెంట్ నెం. 627/2016 & 760/2018 (MOD) ద్వారా ముత్యాల ఆదినారాయణ గారిచే తనఖాపుంచబడిన స్థిరాస్తి యొక్క వివరములు

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజు లంక పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, అసెస్‌మెంట్ నెం.705, డి.నెం.5-152, ఆర్.యస్.నెం.160/17 నందు మొత్తం య॥ 0.52 సెంట్లలో య॥ 0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** యమ్.నాగేశ్వరరావు యొక్క స్థలము; **దక్షిణం:** యమ్.కృష్ణమూర్తి యొక్క స్థలము; **పడమర:** గవర్నమెంట్ పుంత; **ఉత్తరం:** యమ్.వెంకట నరసింహారావు యొక్క స్థలము.

సదరు ప్రాంగణంలో మీకు సంబంధించిన కొన్ని చరాస్తులు / వ్యక్తిగత వస్తువులు ఉన్నట్లు గమనించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి కేవలం హామీగా ఉన్న స్థిరాస్తిని మాత్రమే స్వాధీనం చేసుకున్నారు మరియు మీకు సంబంధించిన చరాస్తుల పైన ఎటువంటి హక్కు, టైటిల్ లేదా ఆసక్తిని క్లెయిమ్ చేయడం లేదు.

కావున, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి, ఈ లేఖ అందిన తేదీ నుండి 07 రోజులలోపు, కార్యాలయ వేళలలో దిగువ సంతకం చేసిన వారికి ముందుగా తెలియజేసి, సదరు ప్రాంగణం నుండి మీ చరాస్తులన్నింటినీ తొలగించుకోవలసిందిగా దీని ద్వారా మిమ్మల్ని కోరుతున్నాము.

దయచేసి గమనించగలరు, నిర్ణీత సమయంలోగా సదరు చరాస్తులను తొలగించడంలో మీరు విఫలమైన యెడల, అట్టి చరాస్తులను తొలగించు నిమిత్తం, వాటికి వాటిల్లే ఏదైనా నష్టానికి లేదా డ్యామేజీకి ఎటువంటి బాధ్యత లేకుండా, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి నిర్బంధించబడతారు.

SARFAESI చట్టం, దాని కింద ఉన్న నిబంధనలు మరియు ఇతర వాటి కింద సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారికి అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కార మార్గాలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఇది జారీ చేయబడింది.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 31.01.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అక్విడక్టు మరమ్మతుల నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనకు మరమ్మతుల కారణంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సులు నడుపుతామని జిల్లా ప్రజారవాణాధికారి ఎం.శ్రీనివాసరావు, రాజోలు డిపో మేనేజర్ జి.వీవీఎస్ కుమార్ వెల్లడించారు. 'ప్రత్యామ్నాయం చూపండి.. ఇబ్బందులు తీర్చండి' శీర్షికన ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. రాజోలు డిపో నుంచి అక్విడక్టు వరకు ఉన్న లంకలగన్నవరం వరకు, అవతల ఉన్న పి.గన్నవరం నుంచి రాజమహేంద్రవరం వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక సర్వీసు ఉండేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. పి.గన్నవరం నుంచి అమలాపురం వరకు షటిల్ సర్వీసు తిప్పుతున్నామన్నారు. శంషాబాద్, జీడిమెట్ల వెళ్లే సర్వీసుల విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లంకలగన్నవరం, పి.గన్నవరం మధ్యలో ఆయా బస్సులను చేరుకునేందుకు ప్రయాణికులు కాటన్ అక్విడక్టుపైకి రావాల్సి ఉంటుందన్నారు. కాటన్ అక్విడక్టుపై ఆటోలు, ద్విచక్రవాహనాలు, చిన్నకార్లు వంటివి అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో లంకలగన్నవరం, పి.గన్నవరం నుంచి ఆయా ఆర్టీసీ బస్సుల వద్దకు ఆటోల్లో చేరుకోవాల్సి ఉంటుంది.

మానవతా మూర్తి డొక్కా సీతమ్మ

సినీ రచయిత విజయేంద్రప్రసాద్

పి.గన్నవరం, న్యూస్‌టుడే: డొక్కా సీతమ్మ మానవతా మూర్తి అని సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం లంకలగన్నవరంలోని ఆమె నివాస గృహాన్ని ఆయన సందర్శించారు. సీతమ్మ పేరిట ఏదైనా కార్యక్రమం నిర్వహిస్తే తనవంతు సాయం ఉంటుందని హామీ ఇచ్చారు. ఆకలితో ఉన్న వారికి అన్నంపెడితే ఆమె స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లినవారవుతారన్నారు. అంతర్వేది నుంచి తీసుకొచ్చిన వస్త్రం, అద్దాన్ని చిత్రపటం వద్ద ఉంచి నివాళి అర్పించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచించిన విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వివరించారు. సినిమాలు, రచనల్లో సీతమ్మ పేరుతో ఏదైనా పాత్ర కల్పిస్తారా అన్న 'న్యూస్‌టుడే' ప్రశ్నకు స్పందిస్తూ.. తప్పక చేస్తానని వివరించారు. తెదేపా నాయకుడు డొక్కా బాబులు విజయేంద్రప్రసాద్‌ను సత్కరించారు. సినీ దర్శకుడు, రచయిత స్వర్ణ సుబ్బారావు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, డొక్కా లక్ష్మీప్రభ, మహ్మద్ రిజ్వి, యన్నాబత్తుల వెంకటేశ్వరరావు, కొపనాతి సీతారామస్వామి, డొక్కా గోపి, చిట్టాల రామజోగేశ్వరరావు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సినీ రచయిత విజయేంద్రప్రసాద్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పీఆర్సీ ఏర్పాటు చేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీని ఏర్పాటు చేయాలని ఏపీటీఎఫ్ 1938 జిల్లా శాఖ సమావేశం కోరింది. ముమ్మిడివరంలోని ఆ శాఖ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్ మునేశ్వరరావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, డీఏలు సకాలంలో చెల్లించాలని, 2022లోని సరెండర్ లీవులు విడుదల చేయాలని తీర్మానించారు. పీఎఫ్, ఇతర ఆర్థిక అంశాలను తక్షణం ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కాలంలో ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలను సంఘం పరిష్కరించిందని, పెండింగ్ అంశాలపై పోరాడుతామని అన్నారు. మండపేటలో పనిచేస్తున్న జిల్లా కార్యవర్గంలోని ప్రధాన కార్యదర్శి యు.వెంకట్రావు స్థానంలో (మండపేట తూర్పుగోదావరి జిల్లాలో కలిసిన నేపథ్యంలో) మడికి నాగభూషణంను ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జీవీవీ సత్యనారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎన్.సత్యనారాయణ, పి.మోహనరావు, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన యు.వెంకట్రావును సన్మానిస్తున్న నాయకులు

11, 12 తేదీల్లో దివ్యాంగుల సాంస్కృతిక కార్యక్రమాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్ష, సహిత విద్య ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లా స్థాయి ఆర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అదనపు పథక సంచాలకులు జి.మమ్మీ తెలిపారు. అమలాపురంలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాలకు జిల్లాలోని ఒకటి నుంచి 12వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీసీ సూచించారు.

విభేదాలు సృష్టించే పోస్టులు పెడితే కఠిన చర్యలు: డీఎస్పీ

మలికిపురం, న్యూస్‌టుడే: వివిధ వర్గాలు, కులాల మధ్య విభేదాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్ హెచ్చరించారు. లక్కవరం, కేశనపల్లి, మలికిపురం గ్రామాలకు చెందిన వారు ఒకరి మీద ఒకరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టుకుంటూ దాడులకు పాల్పడుతున్న క్రమంలో ఎస్పీ రాహుల్‌మీనా సూచనలతో డీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం కవాతు నిర్వహించారు. మలికిపురం, లక్కవరం, కేశనపల్లి గ్రామాల్లో సెక్షన్ 30 పోలీసు చట్టం అమల్లో ఉందని, ముందస్తు పోలీసు అనుమతి లేకుండా ఎవరూ రాస్తారోకోలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని చెప్పారు. రాజోలు సీఐ టి.వి.నరేశ్‌కుమార్, ఎస్సైలు పి.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందిస్తున్న ఎస్‌బీఐ సిబ్బంది

పీహెచ్‌సీకి వైద్య పరికరాల అందజేత

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) సామాజిక సేవల్లోనూ ముందుంటుందని బ్యాంకు రీజనల్ మేనేజర్ అశోక్ నాగరాజన్ పేర్కొన్నారు. బ్యాంకు సామాజిక సేవల్లో భాగంగా సోమవారం ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి(పీహెచ్‌సీ) రూ.2 లక్షల విలువైన వైద్య సామగ్రి అందజేశారు. ఈసీజీ మిషన్, వైద్య పరికరాలు, కంప్యూటర్, ఇన్వర్టర్, ఇతర సామగ్రి సమకూర్చారు. కార్యక్రమంలో అమలాపురం బ్యాంకు చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, హెచ్ఆర్ మేనేజర్ వెంకటసత్యనారాయణ, బ్రాంచి మేనేజరు ఎన్.ఉదయ్ శంకర్, వైద్యాధికారులు డిల్లీ ప్రసాద్, లోవ సుధ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఆర్వో కె.మాధవి సూచించారు. సోమవారం అమరావతి నుంచి ముఖ్యమంత్రి కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమీక్షకు కలెక్టర్ మహేష్‌కుమార్ హాజరయ్యారు. డీఆర్వో ఇతర అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. 200 మంది వినతులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

సమస్య తెలుసుకుంటున్న డీఆర్వో కె.మాధవి

11న కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళా... అమలాపురం కలెక్టరేట్: నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, సేవా రంగాల సమన్వయంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మేళాలు నిర్వహిస్తున్నట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు. 11న కలెక్టరేట్‌లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10 కంపెనీలతో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 550 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరిశేషు, వికాస సంస్థ ప్రతినిధి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

JOBS

FEMALE TELECALLERS Needed NextStep Education Services Good Communication Skills Required. Contact: 90590 53337

WANTED ATTENDERS to work in School at Kakinada. Contact Cell: 98858 72666.

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dip) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. GK Ltd. ✆ 81066 30488

HYDలో కేర్‌టేకర్స్ కావలెను. జీతం 18-20వేలు, సం॥లోపు 22-25కి పెరిగే అవకాశం వయస్సు 20-45లోపు ఉచిత భోజన వసతి. ✆ 7680922316.

సైదా కాలేజీ పటవల, కాకినాడ యందు పని చేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact Cell: 73823 15999, 73824 56539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్సుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవంగల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థనందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) ★ సీనియర్ అకౌంటెంట్ (Male) కావలెను. Contact: 80991 91919.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

తల్లడిల్లిన తల్లి హృదయం

ద్విచక్రవాహనం నుంచి రోడ్డుపై పడిపోయిన చిన్నారులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరగడంతో తల్లిదండ్రులు, పిల్లలు రహదారిపై పడిపోయారు. తమ ఇద్దరు పిల్లలకు ఏం జరిగిందోనని ఆ తల్లి తల్లడిల్లిపోయింది. సోమవారం చినవలసల రహదారిపై జరిగిన ప్రమాదంలో నలుగురూ గాయాలతో బయటపడ్డారు. కాకినాడకు చెందిన భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. చినవలసల సమీపంలో వాహనానికి పక్కన తగిలించిన సంచి రహదారిపై ఉన్న వేగ నిరోధకానికి తగిలింది. అందులోని సీలింగ్ ఫ్యాన్ రాడ్డు చక్రం ఫోక్స్‌లోకి వెళ్లడంతో వాహనం బోల్తా పడింది. తల్లి ఒడిలోని పసికందుతో పాటు రెండేళ్ల బాలిక ఎగిరి కొంతదూరంలో పడ్డారు. బిడ్డలకు ఏమైందోనని భయంతో తల్లి ఘటనా స్థలం వద్ద గుండెలు బాదుకుంటూ విలపించిన తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. పసికందు తలపై రెండు చోట్ల, మరో బాలిక చెయి, కాలికి గాయాలయ్యాయి. ఆ సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న పాత్రికేయులు, వాహనచోదకులు వారికి సపర్యలు చేసి ఆసుపత్రికి పంపించారు. తల్లికి ధైర్యం చెప్పి ఓ మహిళ సాయంతో ఆటోలో తాళ్లరేవు సీహెచ్‌సీకి పంపించారు. అక్కడి వైద్యులు పసికందును పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ తీసుకెళ్లాలని సూచించారు. బాలిక చేతికి కట్టు వేశారు.

రోడ్డుపై పడిన పసికందును ఎత్తుకుని విలపిస్తున్న తల్లి

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

కమిటీలో కోకో రైతులకు ప్రాధాన్యం ఏదీ?

అంబాజీపేట, న్యూస్‌టుడే: కోకో పంటకు ధరల నిర్ణయ కమిటీలో తమకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం సరికాదని ఏపీ కోకోరైతు సంఘ సహాయ కార్యదర్శి కొప్పిశెట్టి ఆనందవెంకటప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుగంటి భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అంబాజీపేటలో ఓ ప్రకటన విడుదల చేశారు. కోకో ధరల నిర్ణయ కమిటీ సమావేశం సోమవారం ఏలూరులో నిర్వహించారన్నారు. ఇందులో ఐయిలిసిస్, కోకో ప్రాసెసింగ్ సంస్థల ప్రతినిధులకు చోటు కల్పించారన్నారు. తాము కోకో గింజల ధరల పెంపు కోసం అనేక ఆందోళనలు, పోరాటాలు చేశామన్నారు. దీని ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో సాగుదారులకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై విచారం వ్యక్తం చేశారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

బ్రహ్మోత్సవాల్లో భక్తజన కోలాహలం

ఆలమూరు, న్యూస్‌టుడే: చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో మూడోరోజైన సోమవారం వసంతోత్సవం, గంధోత్సవం, వేంకటేశ్వరవ్రతం, ఆయుష్ హోమం, దోలోత్సవం నిర్వహించారు. వాహనసేవలో భాగంగా గజవాహనంపై యోగానందమూర్తిగా శ్రీనివాసుడు భక్తజన కోలాహలం మధ్య చింతలూరు, పెదపళ్ల సెంటర్, కొత్తూరు సెంటర్‌లో గ్రామోత్సవం నిర్వహించారు.

గజవాహనంపై శ్రీనివాసుడు

నగరంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి

వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

మామిడికుదురు: నియోజకవర్గంలోని పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పవన్న ఆరోగ్య భరోసా వైద్య శిబిరాలు కిమ్స్ వైద్య నిపుణుల సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని నగరం గ్రామంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పీహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సాధారణ వైద్య సేవలతో పాటు కంటికి సంబంధించిన పరీక్షలు చేయించి కళ్లజోళ్లు అందజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక సర్పంచి జాలెం రమణకుమారి, ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు జాలెం శ్రీనివాసరాజా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముకరమ్‌హుస్సేన్, ఈలి శ్రీనివాస్, బాబు పాల్గొన్నారు.

సర్వర్ పనిచేయక.. సర్వే ముందుకు సాగక

– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సమాచార సర్వే నత్తనడకన సాగుతోంది. గత వైకాపా ప్రభుత్వం గ్రామ వాలంటీర్ల ద్వారా నిర్వహించిన ఇంటింటా సర్వే మ్యాపింగ్‌లో పలు రకాల తప్పులు రావడంతో అర్హులైన వారు సంక్షేమ పథకాలను అందుకోలేక పోయారు. ఈ సమస్యను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం డిసెంబరులో సచివాలయ సిబ్బందితో సర్వే ప్రారంభించింది. సాంకేతిక లోపాలతో సర్వే ముందుకు సాగడం లేదు.

మండలం	సచివాలయాలు	కుటుంబాలు	సర్వే పూర్తయినవి
రావులపాలెం	23	29,642	13,361
ఆత్రేయపురం	20	21,831	9435
కొత్తపేట	20	25972	9715
ఆలమూరు	24	24984	11187

కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో మొత్తం 57 గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 87 సచివాలయాలు ఉండగా కుటుంబాలు 1,02,429 ఉన్నాయి. ఇప్పటివరకు 43,698 కుటుంబాలకు సర్వే పూర్తయ్యింది. ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్ విధానం ఇస్తే వివరాలు పూర్తి చేసుకుని సర్వర్ పనిచేసే సమయంలో వాటిని సబ్‌మిట్ కొట్టే అవకాశం ఉంటుందని అధికారులు కోరుతున్నారు.

రావులపాలెంలో సర్వే పనితీరును పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఉన్నతాధికారులకు నివేదించాం

సర్వర్ సమస్యలను, సిబ్బంది చెప్పే సూచనలను ఉన్నతాధికారులకు నివేదించాం. సచివాలయ సిబ్బంది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను తప్పకుండా పూర్తి చేయాలి. ప్రతీ రోజూ సర్వే పనితీరుపై పర్యవేక్షిస్తున్నాం. సర్వేను పూర్తి చేసి అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం.
– సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో, రావులపాలెం

ఘనంగా రజకుల బల్లల పండగ

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం రావులపాడులో ఈశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో బల్లల పండగను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

జగన్మోహినీ కేశవస్వామి సన్నిధిలో విజయేంద్రప్రసాద్

ర్యాలి(ఆత్రేయపురం),అంతర్వేది, న్యూస్‌టుడే: మండలంలోని ర్యాలి జగన్మోహినీ కేశవస్వామివారి ఆలయాన్ని సోమవారం ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ అర్యుల ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి, ఆశీర్వచనం గావించారు. ఆలయ ప్రతినిధి వీర్రాజు స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆయనను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ● అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారిని విజయేంద్రప్రసాద్ దర్శించుకున్నారు.

రేపు ఆంజనేయుని వార్షికోత్సవం

బొబ్బర్లంక(ఆత్రేయపురం): బొబ్బర్లంక బ్యారేజీ కూడలి వద్ద వేంచేసిన అభయ హస్త ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించేందుకు కోవెల కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. అర్చకులు చల్లా శ్రీనివాస శర్మ, వేదపండితుల నేతృత్వంలో గ్రామ ప్రదక్షిణ, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అగ్నిమథనం, మహాశాంతిహోమం గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం అన్నసమారాధన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని మగటపల్లి పరిధిలోని పాలెం గ్రామంలో చేపట్టిన రామాలయ పునర్నిర్మాణానికి జడ్పీ మాజీ వైర్మన్ నామన రాంబాబు కుమారుడు వినోద్ రూ.2 లక్షల విరాళాన్ని సోమవారం అందజేశారు. ఇటీవల అమెరికా నుంచి వచ్చిన ఆయన స్థానికంగా కమిటీ సభ్యులకు దీనిని అందజేశారు.

విరాళాన్ని అందజేస్తున్న డాక్టర్ వినోద్

గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పేరవరంలో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలంలోని మెర్లపాలెం, వాడపల్లి, లొల్ల, ఉచ్చిలి, వెలిచేరు, పేరవరం, బొబ్బర్లంక, వసంతవాడ, తాడిపూడి, నార్కెడుమిల్లి, అంకంపాలెం, ర్యాలి గ్రామాల్లో సోమవారం రూ.7.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు ఇతర సౌకర్యాలు ఉండేటట్లు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల తెదేపా అధ్యక్షుడు కనుపూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు ముళ్లపూడి భాస్కరరావు, ముత్యపల్లి రాము, పీరిశెట్ల పుల్లంరాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి సాయం

తాటిపాకలో బాధితుడికి సాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

రాజోలు, న్యూస్‌టుడే: ఐదేళ్ల కిందట ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజోలు మండలం తాటిపాకకు చెందిన బొంతు రమేష్‌కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థికసాయం అందించారు. ఆదివారం రాత్రి బాధితుని ఇంటికి వెళ్లి రూ.25 వేలు సాయం అందించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కేతా వెంకటలక్ష్మి, తెలుగు యువత నాయకుడు చిట్టూరి సంతోష్, దొంగ శ్రీను, కాండ్రేగుల రాము, గుబ్బల శ్రీను, కిట్టు, విక్రమ్, రామారావు ఉన్నారు.

జనసేనలో 60 మంది చేరిక

పార్టీలో చేరిన వైకాపా సర్పంచి, నాయకులతో ఎమ్మెల్యే దేవ

రాజోలు, న్యూస్‌టుడే: జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు మండలం, వేగివారిపాలెంకు చెందిన వైకాపా సర్పంచి పప్పొప్పుల వెంకటలక్ష్మి, సత్యసాయిరామ్‌తో సహా పంచాయతీ సభ్యులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన సుమారు 60 మంది సోమవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో జనసేనలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులకు భూమిపూజ

సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎంపీపీ వెంకటసత్యవాణి

మలికిపురం, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి అన్నారు. లక్కవరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మార్కెట్ నుంచి కాలువగట్టు వెంబడి సీసీ రహదారి నిర్మాణ పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. సర్పంచి కోట పుష్పకుమారి, ఉప సర్పంచి వులిశెట్టి లక్ష్మణరావు, మాజీ సర్పంచి మంగెన నరసింహారావు, ఏసురత్నం, వార్డు సభ్యులు, కార్యదర్శి మైథిలి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి మండలంలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లోని ఒకటో తరగతిలో ఉచిత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఎంఈవోలు కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరావులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్టీఈ చట్టం12(1) ప్రకారం వెనుకబడిన వర్గాల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరానికి ఉచిత అడ్మిషన్లు కల్పిస్తారని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలో 25శాతం సీట్లు ఉచితంగా ఇస్తారని, ఈ నెల 20 నుంచి మార్చి 10వరకు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 18004258599 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చునని ఎంఈవోలు చెప్పారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

• న్యాయం చేయాలని జనసేన కార్యాలయం ఎదుట గ్రామస్థుల ప్రదర్శన

మంగళగిరిలో ప్లకార్డులతో ప్రదర్శిస్తున్న కేశనపల్లి కార్యకర్తలు

మలికిపురం, న్యూస్‌టుడే: మలికిపురం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు మంగళగిరిలోని ఆపార్టీ కార్యాలయం ఎదుట సోమవారం 'అన్నయ్య మమ్మల్ని కాపాడు'.. 'దాడి చేసిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయండి' అంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఇటీవల విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఇద్దరు పార్టీ నాయకులు ఒక కార్యకర్తపై దాడి చేసి గాయపరచిన ఘటన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని వారు కోరారు. పవన్‌కల్యాణ్‌ను కలిసి గోడు విన్నవించుకోవడానికి కేశనపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది జనసేన పార్టీ కార్యకర్తలు మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. పవన్‌కల్యాణ్ అందుబాటులో లేకపోవడంతో వారు ఎమ్మెల్సీ, పార్టీ మీడియా ప్రతినిధి పి.హరిప్రసాద్‌ను కలిసి రాజోలు నియోజకవర్గంలో జరుగుతున్న దాడులు, పార్టీ కార్యకర్తల పట్ల అనుసరిస్తున్న వైఖరి గురించి తెలిపినట్లు కార్యకర్తలు చెప్పారు. దీనిపై స్పందించిన ఆయన విషయాన్ని పవన్‌కల్యాణ్ దృష్టిలో పెట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.

'ఇంటింటా అంబేడ్కర్'

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలని దళిత చైతన్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. వివిమెరకలో తాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గ స్థాయి ఇంటింటా అంబేడ్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మలుపులో బెర్మ్ వేయరూ..

గెద్దాడలో కొత్తగా వేసిన రహదారి మలుపు వద్ద బెర్మ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంచు కుంగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ అంచును పటిష్ఠం చేయాలని విన్నపాలు చేస్తున్నారు. నీరు నిలిచిపోకుండా డ్రెయిన్ సైతం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ర.భ.శాఖ ఏఈఈ సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా అంచును పటిష్ఠం చేసేందుకు గ్రావెల్ వేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

ప్రమాదకరంగా కల్వర్టు

ఆత్రేయపురం మండలం కట్టుంగ కాలువ రేవులోని కల్వర్టు ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల రెండు మూడు వాహనాలు ఈ ప్రాంతంలో ఒరిగిపోయి త్రుటిలో ప్రమాదాలు తప్పాయి. ఇరిగేషన్ ఏఈఈ వెన్నా సాయిమాధవ ప్రసన్న వద్ద ప్రస్తావించగా కొత్త కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వసతిగృహం.. ప్రహరీ లేక అవస్థలు

గంగలకుర్రుఅగ్రహారంలో రూ.3 కోట్లతో నిర్మించిన సమీకృత బాలుర సంక్షేమ వసతిగృహానికి ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. స్థానిక మెట్లకాలనీ సమీపంలో దీన్ని నిర్మించారు. సమీపంలోని పంటపొలాల నుంచి పాముల బెడద ఎక్కువగా ఉంది. స్థానికులు కొందరు పశువులను వదిలేస్తున్నారు. కొందరైతే ధాన్యం బస్తాలను వసతిగృహం చెంతనే ఉంచుతున్నారు. దీనిపై సంక్షేమాధికారి బి.ఎం.వి.సత్యనారాయణను వివరణ కోరగా ప్రతిపాదనలు తయారు చేయించి పంపుతామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

దాతల సహకారం.. 'పది' విద్యార్థులకు అల్పాహారం

– న్యూస్‌టుడే, రాజోలు, అంబాజీపేట

ఇసుకపూడి పాఠశాలలో దాతలు అందించిన అల్పాహారంతో పదో తరగతి విద్యార్థులు

అల్పాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉండడంతో పాటు మనిషిలో నూతనోత్తేజం కలుగుతుంది. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలకు సమాయత్తమవుతున్న జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు.. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో సుమారు 10 గంటల పాటు ఏకధాటిగా చదివి అలసిపోయి నీరసానికి గురవుతారు. వీరికి సాయంత్రం అల్పాహారం ఇవ్వడం అవసరం. ఈమేరకు అల్పాహారం అందించాలన్న ఆలోచనతో పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో ఆయా గ్రామాల దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందజేస్తున్నారు.

వివరాలు ఇలా..

● అంబాజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు పదోతరగతి విద్యార్థులకు గ్రామస్థులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్‌లు, వైస్‌ఛైర్మన్‌లు రోజుకు ఒకరు చొప్పున ఇక్కడ విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. విద్యార్థులకు స్నాక్స్, బ్రెడ్, చాక్లెట్లు, సమోసాలు వంటి అల్పాహారం అందిస్తున్నారు. ఒక్కో రోజు బజ్జీలు, ఉప్మా, పకోడీలు, అరటిపండ్లు కూడా సమకూర్చుతున్నారు. ● ఇసుకపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోజుకు ఒకరు చొప్పున అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. ● కె.పెదపూడిలో ఉపాధ్యాయులే విద్యార్థులకు ఏర్పాటుచేశారు. ● రాజోలు మండలం కడలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ ఛైర్మన్ వడ్లమూడి ప్రకాశరావు అల్పాహారం అందిస్తున్నారు. ● శివకోటి, రాజోలు బాలుర, బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆయా గ్రామాల దాతలు అల్పాహారం పంపిణీ చేస్తున్నారు.

వైభవంగా బోనాల పండగ

పి.గన్నవరం: యర్రంశెట్టివారిపాలెంలో సోమవారం వీరభద్రస్వామికి బోనాల పండగ వైభవంగా జరిగింది. భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

'ఊరి బడిని కాపాడుకుందాం'

మామిడికుదురు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఊరి బడిని అంతా కాపాడుకుందామంటూ యూటీఎఫ్ నాయకులు నినదించారు. దీనికి సంబంధించిన గోడ ప్రతులను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈవోలు ఓవీఎస్ఎస్ శ్రీనివాసరావు, మోకా వెంకన్నబాబు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. జిల్లా కోశాధికారి సీహెచ్ కేశవరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.నాగేంద్రప్రసాద్, ఎం.ఎం.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.అరుణజ్యోతి పాల్గొన్నారు.

అంతర్వేది శివాలయంలో అభిషేకాలు

అంతర్వేది: అంతర్వేది క్షేత్రపాలకుడు పార్వతీ నీలకంఠేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5, 8, 10 గంటలకు మూడు సార్లు పంచామృతాల అభిషేకం జరుగుతుందని ఆలయ ఏసీ నాగ వరప్రసాద్, ప్రధానార్చకులు కుమార్‌స్వామి తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వారపుసంత, రోజువారీ మార్కెట్ నిర్వహణకు ఏర్పాట్లు

పి.గన్నవరం: డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనకు మంగళవారం నుంచి మరమ్మతులు చేస్తున్న కారణంగా పి.గన్నవరంలో మంగళవారం నిర్వహించే వారపు సంతతో పాటు రోజువారీ మార్కెట్ నిర్వహణకు తాత్కాలికంగా స్థలాలు ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల సత్యనారాయణమూర్తి తెలిపారు. ఎంపీడీవో జి.మల్లికార్జునరావు సూచన మేరకు అక్విడక్టు అప్రోచ్ రోడ్డు వద్ద వారపుసంత, జలవనరుల శాఖకు చెందిన ఘాట్‌రోడ్డులో రోజువారీ మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు తెలియజేశామన్నారు.

అవీ ఇవీ అన్నీ

బ్రహ్మోత్సవాల్లో అన్నదానానికి విరాళం

ఆలమూరు: చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో అన్నదానం నిమిత్తం గ్రామానికి చెందిన దాసరి బాబూరావు(వెంకట్రావు), కుమారుడు గణేష్, కుటుంబసభ్యులు రూ.50వేలను గోపరంధామం, గోశాల అన్నదానం ట్రస్టుకు విరాళం అందించారు. దాతలకు అన్నదానం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అల్లంరాజు శివకుమారభరణి, భక్తబృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

11న విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక

ఆలమూరు: మండలంలో 33కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో వినియోగదారులకు ద్రాక్షారామలో ఈనెల 11న విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. వినియోగదారులకు సమస్యలు పరిష్కారవేదిక దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకూ ఇది కొనసాగుతుందని తెలిపారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

మలికిపురం: పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో పీఆర్టీయూ మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు మండల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి.సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకటాల చంద్రశేఖర్‌లు ఆవిర్భావ దినోత్సవ కేకును కోశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బాధ్యులు నిరంతరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రొయ్యల పరిశ్రమకు షోకాజ్ నోటీసు

అయినవిల్లి: పోతుకుర్రు గ్రామంలోని రొయ్యల పరిశ్రమ వ్యర్థాలు సమీప కొబ్బరి తోటలు, పంటపొలాల్లోకి వదిలేయడంతో తాగునీరు కలుషితం అవుతోందని, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 7న తనిఖీలు చేపట్టి నమూనాలను ల్యాబ్‌కు పంపారు. ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు తేలడంతో సోమవారం సదరు పరిశ్రమకు షోకాజ్ నోటీస్ ఇచ్చారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

ఓఎన్జీసీ నుంచి రెండు నీటి ట్యాంకులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం మండలానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కృషితో రెండు వాటర్ ట్యాంకులు సమకూరాయి. సుమారు రూ.20 లక్షల విలువైన ఈ వాహనాలను ఓఎన్జీసీ సంస్థ అందజేసిందని ఎంపీడీవో జి.మల్లికార్జునరావు సోమవారం తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు వీటిద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు అవకాశం ఏర్పడింది. గతంలో అద్దె ట్యాంకర్లను ఏర్పాటు చేసుకునేవారు. ఈ వేసవి నుంచి ఆ పరిస్థితి తలెత్తకుండా ట్యాంకర్లు ఎంతగానో ఉపకరిస్తాయి.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

రావులపాలెం పట్టణం: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన బండారు వెరియ్య(79) సోమవారం ఉదయం ఇంటి వద్ద నుంచి బయలుదేరి టీ తాగేందుకు సెంటర్‌కు వస్తుండగా కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి వద్దకు వచ్చేసరికి రావులపాలెం నుంచి ఆత్రేయపురం వైపు వెళ్తున్న లారీ ఢీ కొంది. దీంతో వెరియ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రమణారెడ్డి సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుని కుమారుడు బండారు వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భళా.. చిన్నారుల నాట్యకళ

కొత్తపేట, న్యూస్‌టుడే: ఒకవైపు చదువుకుంటూ, మరోవైపు నృత్య ప్రదర్శనలు చేస్తూ కూచిపూడి కళలో తమదైన ముద్రవేస్తున్నారు కొత్తపేటకు చెందిన పలువురు చిన్నారులు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రమశిక్షణతో సాధన చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చుననే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

35 ప్రదర్శనల్లో పాల్గొన్నా..

ర్యాలి బుల్లియ్యరేవుకు చెందిన చొల్లంగి గాయత్రి కొత్తపేట వికెవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మూడో సంవత్సరం చదువుతోంది. తల్లి దండ్రులు శ్రీనివాసరావు, వీరవేణి ప్రోత్సాహంతో కూచిపూడి నేర్చుకుంటోంది. రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా ఎలమంచిలి, అంతర్వేది, అప్పనపల్లి, రాజమహేంద్రవరం, ర్యాలీ, వేలంగి పుణ్యక్షేత్రాల్లో 35 కూచిపూడి ప్రదర్శనల్లో పాల్గొని అధికారుల నుంచి ప్రశంశలు, బహుమతులు అందుకున్నారు. 2019లో విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా డ్యాన్స్ ఫెస్టివల్‌లో తన ప్రతిభను ప్రదర్శించి జ్ఞాపికలను పొందింది. నాట్యంలో అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలివ్వాలన్నది తన ఆకాంక్ష అంటోంది.

చొల్లంగి గాయత్రి

నాట్య కళారత్న, నాట్యమయూరి అందుకున్నా..

కొత్తపేటకు చెందిన గండ్రోతు మనోహర్, రమ్యజ్యోతిల కుమార్తె గండ్రోతు లేఖన 7 సం॥ల ప్రాయంలోనే కూచిపూడి కళలో 16 జాతీయ ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో పురస్కారాలు కైవసం చేసుకుంది. తన నాట్య ప్రయాణంలో 2024 ఆగస్టులో విశాఖపట్నంలో అయోధ్య రామ బాల పురస్కారం, సెప్టెంబరులో జాతీయ నాట్య చంద్రిక పురస్కారం, అక్టోబరులో హైదరాబాద్ రవీంద్ర భారతిలో స్వర్ణనంది పురస్కారం, నవంబరులో రామోజీ ఫిల్మ్‌సిటీలో నాట్య మనోహరి అవార్డు, డిసెంబరులో స్వర్ణనంది పురస్కారం, 2025 ఆగస్టులో రాజమండ్రిలో జాతీయ నాట్య కళారత్న పురస్కారం, సెప్టెంబరులో నాట్యమయూరి పురస్కారాలను కైవసం చేసుకుని పెద్దల మన్ననలు పొందుతోంది. తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తన కోరిక అని తెలిపింది.

గండ్రోతు లేఖన

నాట్యంపై ఆశక్తితో..

కొత్తపేటకు చెందిన వి.శ్రావణి కొత్తపేట వికెవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చిన్ననాటి నుంచి కూచిపూడిపై ఉన్న ఇష్టంతో గత కొన్ని సంవత్సరాలుగా కూచిపూడిలో శిక్షణ పొందుతోంది. తల్లిదండ్రులు శ్రీనివాస్, లక్ష్మిల ప్రోత్సాహం, గురువుల శిక్షణతో రాష్ట్రంలో శ్రీశైలం, రాజమహేంద్రవరం, కాకినాడ, రామచంద్రాపురంలోనే కాక పలు చోట్ల 30కి పైగా ప్రదర్శనలు చేసింది. 2024లో అంతర్జాతీయ తెలుగు మహాసభలలో రాజమహేంద్రవరంలో తన ప్రదర్శనకు ప్రశంశాపత్రాన్ని పొందింది.

వి.శ్రావణి

క్రికెట్ విజేతకు జ్ఞాపిక అందజేత

అయినవిల్లి: క్రాప గ్రామంలో జరిగిన సత్తెమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన అమలాపురం జట్టుకు సోమవారం జిల్లా తెదేపా కార్యదర్శి గంధం పల్లంరాజు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపురాజు సత్యనారాయణరాజు, సరిపెల్ల సత్తిబాబురాజు, అంజి, భరత్ పాల్గొన్నారు.

చిన్నారులపై లైంగిక దాడులు అరికట్టాలి

అంబాజీపేట: సమాజంలో చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులపై అందరూ స్పందించి అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా మానసిక వైద్యనిపుణురాలు డాక్టర్ సౌమ్య, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బి.మమత అన్నారు. అంబాజీపేట మండల పరిషత్తు కార్యాలయంలో వైద్యాధికారి వి.గౌతమి అధ్యక్షతన 'చిన్నారులు-లైంగిక దాడులు' అనే అంశంపై అంగన్‌వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు కె.ఎన్.శ్రీనివాస్, ఎంఈవో మోకా ప్రకాష్, సీహెచ్‌వో రవికుమార్ పాల్గొన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

నీటి సరఫరా అడ్డుకుంటే చర్యలు

యానాం, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరాకు ఎవరైనా అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ హెచ్చరించారు. ప్రజాపనులశాఖ ఓచర్ పెయిడ్ సిబ్బంది ఆందోళన చేపట్టిన నేపథ్యంలో మంగళవారం నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రజాపనులశాఖ కార్యనిర్వాహక ఇంజినీరును ఆదేశించినట్లు అంకిత్‌కుమార్ తెలిపారు. వదంతులు ప్రచారం చేసిన వారిపైనా చర్యలు ఉంటాయన్నారు.

తెలుగు మహాసభల పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించి ఈ నెల 7న మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహించిన మండలస్థాయిలో పోటీపరీక్షల్లో రామచంద్రపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయిని కె.కుసుమ లక్ష్మీకుమారి తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని కె.శైలజ, సంగీతం శిక్షకురాలు ఎస్.మాధవిలను, ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని అభినందించారు. ఉపాధ్యాయులు డి.సి.అప్పారావు, వరలక్ష్మి, మైథిలి, అనిత, భవాని, మాణిక్యాంబ, అనూరాధ, రాఘవులు పాల్గొన్నారు.

కూటమితోనే కార్మికుల జీవితాల్లో వెలుగులు

మంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న కార్మికులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్ర భవన నిర్మాణ సమాఖ్య నాయకులు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. అమలులో ఉన్న పథకాలను వేగంగా కార్యాచరణలోకి తీసుకుని రావాలని.. గీత కార్మికులకు మద్యం షాపుల్లో, భవన నిర్మాణ కార్మికులకు ఇసుక ర్యాంపుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం వామపక్ష నాయకులతో కాకుండా నేరుగా భవన నిర్మాణ కార్మికులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఎమ్మెల్యే దాట్ల పుట్టినరోజు వేడుకలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు పుట్టిన రోజు వేడుకలు ముమ్మిడివరంలో సోమవారం నిర్వహించారు. తెదేపా నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి కేకు కోశారు. ప్రతిభ సెంటర్‌లో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్వీరాజ్, ఎస్సీ(మాల) కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లిడ అశోక్, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు, అర్ధాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద

కాట్రేనికోన: ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను కాట్రేనికోనలో కూటమి నాయకులు నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, దాట్ల పృథ్వీ ప్రారంభించారు. 53 కేజీల కేకును కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కాట్రేనికోన పీహెచ్‌సీలో పీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ భాగ్యశ్రీ, సుబ్బరాజు పాల్గొన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. బండారులంకలో రెండు వెల్‌నెస్ కేంద్రాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ అధికారి జయవెంకటలక్ష్మి, సర్పంచి పెనుమాల సునీత, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు పాల్గొన్నారు.

అల్లవరం: కూటమి పాలనలో పల్లెల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. సోమవారం ఎంట్రుకోనలో నూతనంగా నిర్మించిన కల్వర్టు, సీసీ రహదారిని ఆయన ప్రారంభించారు. డి.రావులపాలెంలో గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే ఆనందరావు భూమి పూజ నిర్వహించారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

వేదన వినాలి... సాంత్వన కలగాలి

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్: గ్రామాల్లోని సమస్యలను ఓర్పుతో విని తమకు సాంత్వన కలిగించాలని అర్జీదారులు వేడుకొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు తమ సమస్యలపై వినతులు అందజేశారు.

వక్ఫ్‌బోర్డు భూములను రక్షించాలి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్‌బోర్డులకు సంబంధించిన భూములను రక్షించాలి. గుంటూరు జిల్లా మంగళగిరిలో 77 ఎకరాలు వక్ఫ్‌బోర్డు భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించే విధంగా ఇచ్చిన ఆదేశాలను తక్షణం వెనక్కి తీసుకోవాలి. జిల్లాలో సర్వే చేయించాలి. –ముస్లిం ప్రతినిధులు

పథకాలు పునరుద్ధరించాలని..

గత ప్రభుత్వంలో రద్దు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రూ.40వేల కోట్లు కేటాయించాలి. షెడ్యూల్డ్ కులాలు, తెగల ఉపప్రణాళికా చట్టాన్ని అమలు చేయాలి. ఎస్సీలకు కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులతో దళిత వాడల్లోనే అభివృద్ధి పనులు చేయాలి. –దళిత సంఘాల నేతలు

మొగ ఆధునికీకరించాలి

మేమంతా ఉప్పలగుప్తం మండలం నుంచి వచ్చాం. పర్ర భూముల్లో వేట ఆధారంగా జీవనం సాగిస్తున్నాం. ఇటీవల కూనవరం స్ట్రెయిట్ కట్ పూర్తిగా మూసుకుపోవడం వల్ల సముద్రపు ఆటుపోట్లకు నీరు పర్ర భూముల్లోకి చేరడం లేదు. దీంతో చేపలు దొరక్క జీవనం భారంగా మారింది. అధికారులు తక్షణం స్పందించి మొగను పూర్తిగా ఆధునికీకరించాలి.

తాగునీరు కలుషితం

మేమంతా అల్లవరం మండలం గోపాయిలంకకు చెందిన వాళ్లం. ప్రధాన పంట కాలువలో వచ్చే నీరే జీవనాధారం. కొన్ని రోజులుగా ఈ కాలువలో పందులు, జంతు కళేబరాలు, ఇతర వ్యర్థాలను యథేచ్ఛగా పారబోస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ నీటినే సరఫరా చేస్తున్నారు. కళేబరాలు మా గ్రామంలోని లాకుల వద్ద అడ్డుపడి కుళ్లిపోయి దుర్గంధం వస్తోంది. వ్యర్థాలు కుమ్మరి కాలువ డ్రెయిన్‌లోకి మళ్లించే విధంగా లాకులకు ఎగువన సప్లయిర్ ఉంది. దానికి ఆనుకుని మెస్‌తో అడ్డుగా నిర్మాణం ఉంటే వ్యర్థాలు నేరుగా డ్రెయిన్‌లోకి మళ్లించవచ్చని చెప్పాం.

సురక్షిత తాగునీరు ఇప్పించండి

మేం అమలాపురం మండలం రోళ్లపాలెం నుంచి వచ్చాం. ఇప్పటి వరకు పేరూరు ప్రాజెక్టు నుంచి తాగునీటిని సరఫరా చేసేవారు. గ్రామంలో కొత్తగా నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంకును చిందాడగరువు ప్రాజెక్టుకు అనుసంధానం చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు నీళ్లు తాగేందుకు పనికి రాకుండా ఉంటాయి. ఇవి కేవలం రోజువారీ అవసరాలకు మాత్రమే వినియోగిస్తారు. పేరూరు ప్రాజెక్టు నుంచే నీటిని సరఫరా చేయాలి.

ఆధార్ సేవలు వినియోగించుకోవాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధార్ క్యాంపులను విద్యార్థులు వినియోగించుకోవాలని అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటిండెంట్ ఎస్.శ్రీధర్‌బాబు కోరారు. ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు సాగే ఆధార్ క్యాంపును సోమవారం ప్రారంభించారు. ఆధార్ బయోమెట్రిక్, మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

రేపు విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ విద్యుత్తు ఉపకేంద్రం ఆవరణలో బుధవారం విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి 1.30 వరకు సమావేశం జరుగుతుందన్నారు. సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు సులేఖరాణి, ఆర్థిక సభ్యులు ఎస్.సుబ్బారావు, స్వతంత్ర సభ్యులు మురళీకృష్ణ హాజరవుతారని తెలిపారు.

మంత్రి రూ.20వేలు ఆర్థిక సాయం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: వేగాయమ్మపేటకు చెందిన చొల్లంగి సుబ్రహ్మణ్యం కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసుకుని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం రామచంద్రపురం ఉమ్మడి పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్, ఐ.పోలవరం ఎస్సై రవీంద్రబాబులు పేర్కొన్నారు. ఐ.పోలవరం మండలం భైరవపాలెంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సైబర్‌మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పి.ధర్మారావు, మురళీకృష్ణ, తాతారావు, బాబూరావు, కాలహస్తి, రాము తదితరులు పాల్గొన్నారు.

రుత్వికులకు సన్మానం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: విలసవిల్లిలో నెల రోజులు పాటు మహా సౌరయాగాన్ని నిర్వహించిన బుత్వికులను సర్పంచి సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి దంపతులకు వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

ఐ.పోలవరం: ఈ నెల 12న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఐ.పోలవరంలో సమావేశం నిర్వహించారు. ఆటో, అంగన్‌వాడీ, ఆశ, దింపు, ఒలుపు, భవననిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాలువ నిండా వ్యర్థాలు

అమలాపురం ఈడబ్ల్యూఎస్ కాలనీ నుంచి ఈదరపల్లి బైపాస్ రోడ్డుకు వెళ్లేదారిలో కాలువలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. దిగువకు నీరు దిగని పరిస్థితి నెలకొంది. దీనివల్ల దుర్వాసన వస్తోంది, దోమలు పెరుగుతున్నాయి. ఆ ప్రాంతంలోనే తూడు, గడ్డి ఉండటంతో వాటి వద్ద వ్యర్థాలు నిల్వ చేరాయి. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సమాచారం.. కనిపించని వైనం

అమలాపురం మండలం తోట్లపాలెం నుంచి బోడసకుర్రు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన సూచిక బోర్డు అధ్వానంగా మారింది. కొన్ని అక్షరాలు, అంకెలు చెరిగిపోగా.. పైన తీగజాతి మొక్కలు వ్యాపించాయి. దీంతో ఏ ఊరుకు ఎంత దూరమో తెలియని పరిస్థితి ఏర్పడింది. –న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రాళ్ల దారిలో రాకపోకలు

ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువు నుంచి భట్లుపాలెం వెళ్లే రహదారి రాళ్లు తేలి గుంతలు పడటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. భీమనపల్లి, చెయ్యేరు, అనాతవరం జాతీయ రహదారికి చేరుకోవడానికి దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిని పునర్నిర్మించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

మంచినీటి ట్యాంకు, సంపు నిర్మాణానికి కృషి

గ్రామస్థులతో మాట్లాడుతున్న మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: తీర గ్రామం సావిత్రినగర్లో రూ.3కోట్లతో రక్షిత మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకు, నీటి సంపు మూడు నెలల్లో నిర్మించేలా కృషి చేస్తానని దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. సోమవారం గ్రామంలో పర్యటించారు.

● దరియాలతిప్పలో ఎంకేఆర్ టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ గిడ్ల చంద్రరావు, గూటం శివగణేష్, దంగేటి త్రిమూర్తులు, తిరుకోటి నాగేశ్వరరావు, పొలిమారి సత్యనారాయణ పాల్గొన్నారు.

వికసిత భారత్ యువత లక్ష్యం కావాలి

యానాం, న్యూస్‌టుడే: 2047 నాటికి అన్నిరంగాల్లో అగ్రగామిగా మారే వికసిత భారతదేశం ప్రతి యువత లక్ష్యం కావాలని వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సోమవారం వికసిత్ భారత్ యువ కనెక్ట్ కార్యక్రమాల్ని ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాస్, తాతారావు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్స్ డాక్టర్ శాంతకుమార్, బాలరాజుస్వామి, జాతీయ సేవాపథకం సమన్వకర్త చింతపల్లి కృష్ణ సుధాకర్, మైభారత్ యువజనాధికారి తిర్రి గోపి ప్రసంగించారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతినెలా 9న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేపట్టే ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం ఈసారి అమలాపురం లయన్స్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు సూదా గణపతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పేరూరుకు చెందిన 15 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. పేరి కామేశ్వరరావు, డాక్టర్ బి.రాకేష్, డాక్టర్ పి.ఎస్.శర్మ, ఆర్.శిల్ప, బూరగాయల శివరామకృష్ణ పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి వితరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన జె.రామారావు దంపతులు రూ.25116 అందజేశారు. వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు. ఆలయ పర్యవేక్షకుడు శ్రీనువాసరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేలా ఆదేశాలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్పీ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 33 మంది అర్జీలు అందజేశారు. వీటిని పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అర్జిదారు సమస్య వింటున్న డీఎస్పీ ప్రసాద్

పీజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు

రామచంద్రపురం: రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో డి.అఖిల తెలిపారు. వాటిలో భూ వివాదాలకు సంబంధించినవే అయిదు ఉన్నాయని వివరించారు. కె.గంగవరం మండలంలోనే తాళ్లపోడు గ్రామంలో ఇల్లు, వ్యవసాయ భూమి స్వాధీనం చేసుకున్న కుమారుడు తండ్రిని చంపుతానని బెదిరిస్తున్నాడని, సత్యవాడ గ్రామంలో ఆక్రమణలో ఉన్న ఇంటి స్థలం సమస్యను పరిష్కరించాలని, రామచంద్రపురం మండలం జగన్నాయకులపాలెం గ్రామంలో కుటుంబ సభ్యుల భూమి తగాదా వంటి పలు సమస్యలు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత తహసీల్దార్లు, పోలీసు శాఖల ద్వారా ఆయా సమస్యల పరిష్కంచేలా ఆదేశాలిచ్చినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

పామర్రు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలు పట్టణాలతో పోటీపడే విధంగా మౌలిక వసతులు, వనరులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె.గంగవరం మండలం దంగేరులో రూ.15.50లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు అంతర్గత సిమెంటు రహదారులకు సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడారు. రామచంద్రపురం మండలంలో ఏరుపల్లికి రూ.13.50లక్షలు, ఉట్రుమిల్లికి రూ.12.50లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, ఎంపీపీ పంపన నాగమణి, సొసైటీ అధ్యక్షుడు కోట తాతాబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

వేపచెట్టు అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం కల్వకొలనువీధిలోని వేపచెట్టు శ్రీఅమ్మవారి ఆలయ 33వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి భక్తులు, మహిళలు గణపతి హోమం, ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్లు యేడిద శ్రీను, మండేలా బాబి, బోణం సత్యవరప్రసాద్, మోకా సుబ్బారావు, కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

అవగాహనతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అవగాహనతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చని, అనుమానితులుగా గుర్తించిన వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యారోగ్య సిబ్బంది అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రాయుడువారిపాలెంలో ఎన్‌సీడీ 4.0లో భాగంగా క్యాన్సర్ ప్రధాన అంశంగా వైద్యారోగ్య సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. రక్తపోటు, మధుమేహం, ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు.

సార్వత్రిక సమ్మె నోటీసు

పామర్రు, న్యూస్‌టుడే: ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న సమ్మె చేస్తున్నామని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం, సీఐటీయూ ప్రతినిధులు ఎంఈవో అలజంగి నాగరాజుకు కె.గంగవరం మండల వనరుల కేంద్రంలో సోమవారం సమ్మె నోటీసు అందించారు.

సమస్యలు పరిష్కరించాలి

అమలాపురం కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిటీ నియమించి మధ్యంతర భృతి చెల్లించాలని కోరారు.

జేఏసీ రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా బాపూజీ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఏపీ రెవెన్యూ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా రామచంద్రపురానికి చెందిన మద్దాల బాపూజీ ఎన్నికైనట్లు ఆయన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి తెలిపారు. ఆదివారం విజయవాడ ఫిలిం ఛాంబర్‌లో రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక జరిగిందన్నారు. బాపూజీ ప్రస్తుతం జిల్లాకు చెందిన వీఆర్వోల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల గౌరవ అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

నంది నాటకోత్సవాలు నిర్వహించండి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నంది నాటకోత్సవాలు నిర్వహించేలా కృషి చేయాలని రాష్ట్ర తెలుగు నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణను సోమవారం ద్రాక్షారామ నాటక కళాపరిషత్ అధ్యక్షుడు నాగిరెడ్డి సతీష్‌రావు, ప్రముఖ రంగ స్థల టీవీ నటి ద్రాక్షారామ సరోజ, ప్రముఖ బుర్రకథ కళాకారుడు వేమవరపు రాంబాబు కలిసి వినతిపత్రం సమర్పించారు.

అయిదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మహాత్మాజ్యోతిబాపులె బీసీ గురుకుల పాఠశాలల్లో 2026-27 ఏడాదికి ఆంగ్ల మాధ్యమం అయిదో తరగతిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ డాక్టర్ వై.టి.ఎస్.రాజు ఓ ప్రకటనలో తెలిపారు. అమలాపురం(బాలురు) 80, రామచంద్రపురం(బాలికలు) 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వచ్చేనెల 4 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని డీఈవో పి.నాగేశ్వరరావు అన్నారు. కొంకాపల్లి ఎస్సీ వసతిగృహంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డీఈవో పి.నాగేశ్వరరావు, డీవైఈవో సూర్యప్రకాశం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లల్లో ఉత్సాహం నింపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చెయ్యేరు బ్రాంచ్, చెయ్యేరు, తూర్పుగోదావరి జిల్లా
స్వాధీనతా ప్రకటన
(చర మరియు స్థిరాస్తుల కోసం)
తేదీ : 04-02-2026
ప్రదేశం : అమలాపురం
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి

ద్రాక్షారామ: జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అంబటి భవాని అన్నారు. వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా సిబ్బంది ప్రోత్సహించాలని సూచించారు. వైద్యాధికారిణి డాక్టర్ రత్నసుధ, వెల్ల వైద్యాధికారులు స్వాతి భవాని, వి.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం అందజేత

కాట్రేనికోన: ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు వేడుకను పురస్కరించుకుని తెదేపా యువనేత పీఎస్ఎన్ రాజు కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులకు సోమవారం భోజనం అందించారు. నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

రామచంద్రపురం, న్యూస్‌టుడే:

రామచంద్రపురం మండలం, కాజులూరు మండలం, కె.గంగవరం మండలాల్లో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులపై మంత్రి సుభాష్ దృష్టి సారించారు. గత 15 రోజులుగా ప్రారంభోత్సవాల పండగ జరుగుతోంది. రామచంద్రపురం మండలం భీమక్రోసుపాలెంలో రూ.30 లక్షలు, నెలపర్తిపాడు గ్రామంలో రూ.16లక్షల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అన్నాయిపేటలో రూ.11.5లక్షలతో సీసీ రోడ్డు, ద్రాక్షారామ గ్రామంలో రూ.9.5లక్షలతో రెండు సీసీ రోడ్లు, అన్నాయిపేట గ్రామంలో రూ.11.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకుడు వాసంశెట్టి సత్యం

కె.గంగవరం మండలంలో...

సత్యవాడ గ్రామంలో రూ.50లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. దంగేరు గ్రామం లో సీసీ రోడ్డు రూ.10లక్షల నిధులతో చేపట్టినవి, పామర్రులో రూ.20లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మించారు. పాణింగిపల్లి గ్రామంలోను రూ.20లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మించారు.

అధికంగా కాజులూరు మండలంలో..

కాజులూరు మండలంలో అధికంగా రోడ్ల శంకుస్థాపన ప్రారంభోత్సవాలు జరిగాయి. పల్లెపాలెం గ్రామంలో రూ.84లక్షల నిధులతో రెండు కీలక రహదారులు, రూ.1.32కోట్లతో 9 అభివృద్ధి పనులు ప్రారంభించారు. తర్లంపూడిలో రూ.24లక్షల నిధులతో సీసీరోడ్డు, టి.మామిడాడలో రూ.4లక్షలు, చేదువాడలో రూ.21లక్షలతో పనులకు శ్రీకారం చుట్టారు. రూ.కోటి నిధులతో ఉప్పుమిల్లి-దుగ్గుదూరు గ్రామాల మధ్య సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును కూటమి పార్టీ నాయకులు ప్రారంభించారు.

దుగ్గుదూరు-ఉప్పుమిల్లి రోడ్డును ప్రారంభిస్తున్న నాయకులు

వాకర్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం దుడ్డువారి అగ్రహారం ఓసీక్లబ్‌లో వాకర్స్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఉప్పుగంటి భాస్కరరావు, కార్యదర్శిగా కుడుపూడి త్రినాధరావు, కోశాధికారిగా పడాల వెంకటేశ్వరరావు, మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా యర్రమిల్లి అనంతలక్ష్మి, కార్యదర్శిగా గోటేటి లక్ష్మి, కోశాధికారిగా కంకటాల విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

కాట్రేనికోన: ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజనలో భాగంగా కాట్రేనికోన, పల్లంకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం వైద్యులు డా.లిఖిత, నీలిమ గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. బీపీ, హెచ్‌బీ రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.

(c) eenadu

ఆర్థిక అక్షరాస్యతతో సమగ్ర ప్రగతి :కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమగ్ర ప్రగతికి ఆర్థిక అక్షరాస్యత కీలకమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) ఆధ్వర్యంలో 13 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ప్రచార గోడపత్రికలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించడం, పొదుపు అలవర్చుకోవడంతోపాటు ఆర్థిక మోసాల నుంచి రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఎస్పీ నరసింహ కిశోర్, జేసీ మేఘాస్వరూప్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్‌మీనా, డీఆర్వో సీతారామమూర్తి, ఎల్‌డీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన సహస్ర చండీయాగం

పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న శక్తిపంచాయతన పూర్వక సహస్ర చండీయాగము సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మంచం ఆంజనేయమూర్తి(చినబాబు) చిరంజీవి వేంకట సత్యరమ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.

తలసిరి స్థిరం.. సేవల్లో ప్రథమం

ప్రభుత్వం కేటాయించిన ర్యాంకుల్లో జిల్లా పరిస్థితి

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ: ప్రాథమిక, పారిశ్రామిక, సేవల రంగాల్లో జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ఆధారంగా కేటాయించిన ర్యాంకుల్లో కాకినాడ జిల్లా ఎ+ గ్రేడ్‌లో నిలిచింది. అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు ఒక్కో రంగంలో ఒక్కో గ్రేడ్‌లలో నిలిచి మిశ్రమ వృద్ధి కనబర్చాయి. పోలవరం జిల్లా అన్నింటా వెనుకబడి ఉంది. సోమవారం సీఎం చంద్రబాబు అమరావతిలో మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశాలను నివేదికలో పొందుపర్చారు. సేవల వారీ సూచికల్లో జిల్లాల ప్రగతి ఆధారంగా ఈ గ్రేడ్లు కేటాయించారు.

ప్రగతి పరుగులు ఇలా..

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

▮ కాకినాడ జిల్లాలో గ్రీన్ అమ్మోనియా తయారీ సంస్థకు ఇటీవల శంకుస్థాపన చేశారు. దేశంలో ఇక్కడే మొదట ఉత్పత్తితో పాటు జర్మనీకి ఎగుమతి జరగనుంది. జీఎస్‌డీపీతో పాటు రాష్ట్ర జీడీపీలోనూ గణనీయ వృద్ధికి ఆస్కారం ఉంది. ▮ కాకినాడ, కోనసీమల్లో సీప్లేన్ పర్యాటకానికి చర్యలు తీసుకుంటున్నారు. రాజమహేంద్రవరంలో అవసరమైన శిక్షణ ఇస్తారు. తద్వారా సేవల రంగంలో వృద్ధికి అవకాశం ఉంటుంది.

☛ జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో కాకినాడ, తూర్పుగోదావరిలు గతేడాదితో పోల్చితే ర్యాంకులు స్థిరంగా ఉన్నాయి. కోనసీమ రెండుస్థానాలు వెనుకబడింది.

☛ తలసరిలో కాకినాడ ఒక స్థానం మెరుగైంది. తూర్పు గతేడాది ర్యాంకింగ్‌నే నిలబెట్టుకోగా కోనసీమ వెనుకబడింది.

☛ వ్యవసాయానుబంధ రంగాల్లో కాకినాడ జిల్లా 41 సూచికల్లో 94 మార్కులతో రాష్ట్రంలోనే మొదటి స్థానం.. కోనసీమ 92 మార్కులతో 3, తూర్పు 84 మార్కులతో ఎ గ్రేడ్‌లో ఉంది.

☛ పరిశ్రమలరంగంలో కాకినాడ 92 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్..కోనసీమ 89, తూర్పు 76 మార్కులతో 'ఎ'లో నిలిచాయి.

☛ సేవల రంగంలో తూర్పు 95, కాకినాడ, కోనసీమలు 93 మార్కుల చొప్పున సాధించి ఎ+గ్రేడ్‌లో నిలవడం విశేషం.

జిల్లా	జీఎస్‌డీపీ (రూ.కోట్లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	తలసరి ఆదాయం (రూ.లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	వ్యవసాయ అనుబంధం (రూ.కోట్లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	పారిశ్రామిక రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	సేవల రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు
కాకినాడ	66,855	10	75,342	10	2,64,008	10	2,97,328	9	17,897	11	20,961	10	17,779	7	19,384	8	26,159	7	29,379	8
తూర్పు	63,962	12	70,512	12	2,54,004	14	2,81,510	14	21,779	7	23,109	8	11,297	11	12,275	11	26,083	8	29,618	7
కోనసీమ	41,920	21	44,859	23	2,41,139	15	2,57,126	17	15,972	16	17,155	14	9,963	12	9,716	16	12,837	22	14,483	22
పోలవరం	6,176	28	6,723	28	1,48,489	27	1,61,605	27	3004	28	3217	28	628	28	597	28	2,080	28	2,384	28

ఉత్తమ గ్రేడ్‌లలో మనవే 5

కాకినాడ నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

రామచంద్రపురం, పిఠాపురం, జగ్గంపేట, గోపాలపురానికి ఎ+లు

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, రామచంద్రపురం: రంగాల వారీగా జిల్లాలను ర్యాంకింగ్‌లు, గ్రేడ్లు ఇచ్చినట్లే వివిధ అంశాల్లో పనితీరు ఆధారంగా నియోజకవర్గాలకూ కేటాయించారు. 92 మార్కులతో కాకినాడ నగర నియోజకవర్గం రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. రంగాల వారీగా 69 నుంచి 141 సూచికల్లో (ఇండికేటర్స్‌) ఉత్తమ స్కోర్ సాధించిన మొదటి 15 నియోజకవర్గాల్లో ఉమ్మడి జిల్లా నుంచి 5 ఉన్నాయి.. కాకినాడ నగరం (మూడో స్థానం), 91 మార్కులతో పిఠాపురం.. రామచంద్రపురం, జగ్గంపేట, గోపాలపురం వరుసగా 10, 11, 12, 13 స్థానాల్లో నిలిచి ఎ+ గ్రేడులు సాధించాయి.

విజన్ ప్రణాళిక అమలులో..

నియోజకవర్గాల వారీగా స్వర్ణాంధ్రా 2047 విజన్ ప్రణాళిక ఇదివరకే తయారుచేశారు. ఇందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. వీటికి స్థానిక ఎమ్మెల్యేలు బాధ్యులుగా వ్యవహరిస్తున్నారు. ❖ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడలో ప్రత్యేక వాహనంతో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రచారం చేశారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల్లో పీ4 చేపట్టారు. ప్రజా దర్బారును వార్డుల్లో నిర్వహించారు. ❖ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వం వహించిన పిఠాపురం 91 మార్కులతో పదో స్థానంలో నిలిచి మంచి గ్రేడ్ సాధించింది. ఆక్వాపై ప్రత్యేక దృష్టి సారించారు. రంగాల వారీగా వృద్ధి నమోదులోనూ పనితీరు చూపింది. ❖ మంత్రి సుభాష్ నియోజకవర్గం రామచంద్రపురం 11వ స్థానం.. ఎమ్మెల్యే నెహ్రూ ప్రాతినిధ్యం వహిస్తున్న జగ్గంపేట 12.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గం గోపాలపురం 13వ స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్‌లలో నిలిచాయి.

ట్రేడ్ లైసెన్సు ఫీజు.. పది రెట్లు పెంపు

▪ లబోదిబోమంటున్న నిడదవోలులో వ్యాపారులు

న్యూస్‌టుడే, నిడదవోలు

పట్టణ ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు చట్టబద్ధంగా నిర్వహించడానికి పురపాలక సంఘానికి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఏటా కొంత మొత్తం పెంచుతుంటారు. నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో ఈ ఏడాది ఏకంగా పది రెట్లు పెంచుతూ నోటీసులు జారీ చేయడంతో వ్యాపారులు లబోదిబోమంటున్నారు.

గత ఏడాది అలా.. ఇప్పుడిలా..

రైల్వేస్టేషన్ రోడ్డులోని చెప్పుల దుకాణానికి(ట్రేడ్ లైసెన్స్) ఫీజు గతేడాది సుమారు రూ.150 చెల్లించగా.. ఈ ఏడాది రూ.3 వేలు చెల్లించాలని పురపాలక అధికారులు నోటీసులు జారీ చేశారు. ఒక హోటల్ యజమాని గతేడాది రూ.600 చెల్లించగా ప్రస్తుతం రూ.6 వేలు, ఒక లాడ్జి గతేడాది రూ.1000 ఉండగా ప్రస్తుతం రూ.7 వేలు చెల్లించాలని నోటీసులు ఇచ్చారు.

వ్యాపార స్థితిగతుల మేరకే..

నిడదవోలు పురపాలిక పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 2008 నుంచి పెంచలేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.దావీదురాజు తెలిపారు. ప్రస్తుతం ఏటా రూ.3.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు మాత్రమే ఆదాయం సమకూరుతోందని, ఇటువంటి పరిస్థితుల్లో ఉన్నతాధికారుల వచ్చిన ఆదేశాల మేరకు ఆదాయం పెంపు దిశగా ఫీజులు పెంచాల్సి వచ్చిందన్నారు.

నైపుణ్యాలు పెంచి..ఉపాధి చూపి..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో నిరుద్యోగ యువత, విద్యార్థులకు శిక్షణ అందించి వారిలో నైపుణ్యాన్ని(స్కిల్స్) పెంపొందించడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) ద్వారా కలెక్టరేట్ వద్ద నైపుణ్య కళాశాల(స్కిల్ కాలేజ్)తోపాటు ఆయా నియోజకవర్గాల్లోని స్కిల్‌హబ్‌ల్లో వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో 18 ఎంప్లాయిబులిటీ స్కిల్ సెంటర్లు(ఈఎస్‌సీ)లు ఏర్పాటు చేసి, 38 కోర్సుల్లో తర్ఫీదు ఇస్తున్నారు.

ప్రత్యేక యాప్

యువతకు శిక్షణ ఇవ్వడానికి 'నైపుణ్య యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటివరకు 5,756 మంది యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.జి.డి.మురళి తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో 49 ఉద్యోగమేళాలు నిర్వహించగా.. 7,306 మంది యువత ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు.

● నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 18 ఎంప్లాయిబులిటీ స్కిల్ సెంటర్ల(ఈఎస్‌సీ)ను ఆయా కళాశాలల్లో ఏర్పాటు చేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు, గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌కేఎస్ఎం, బీహెచ్ఎస్ఆర్-వీఎల్ఎం, ఆదిత్య, శశి, సంహిత, ఏబీఆర్, జీబీఆర్, కొల్ల వీరాస్వామి, రాజీవ్‌గాంధీ, శ్రీసాయి మాధవి, రాజమహేంద్రి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ డిగ్రీ కళాశాలల్లో ఈ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చారు.

నైపుణ్య యాప్ ద్వారా వివరాలు నమోదు చేసుకుంటున్న యువత

నేటి నుంచి ట్రాఫిక్ మళ్లింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులు నేటి (మంగళవారం) నుంచి మొదలు పెడతారు. దీనిపై పూర్తిగా ట్రాఫిక్‌ను నిలుపుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో దీని చెంతనే ఉన్న కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, చిన్నకార్లు వంటివి మాత్రమే అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలను అనుమతించేది లేదని జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికే వెల్లడించారు. దీనికి ఒక వైపున పిట్టగోడ ఉంది. సుమారు పది మీటర్ల మేర రెండున్నర దశాబ్దాల క్రితం ఒక ఆంగ్ల చిత్రం చిత్రీకరించేందుకు పగులకొట్టారు. అప్పటి నుంచి తిరిగి నిర్మించకుండా వదిలేశారు. ఈప్రదేశంలో ఎవరైనా అదుపుతప్పితే నేరుగా గోదావరి నదిలో పడిపోతారు. ఇక్కడ పిట్టగోడ నిర్మించడంతో పాటు భారీ వాహనాలు వెళ్లకుండా గడ్డర్లు ఏర్పాటు చేయాలి. 42 రోజుల పాటు ట్రాఫిక్‌ను మళ్లించే పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

ఉత్సాహంగా హాకీ పోటీలు

కాకినాడ డీఎస్ఏలో జరుగుతున్న కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నీ సెమీఫైనల్ దశకు చేరుకుంది. మహిళల సెమీ ఫైనల్స్ మంగళవారం జరగనున్నాయి. ఆరోరోజు సోమవారం పురుషుల విభాగంలో మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగాయి. సీసీఎస్‌సీ-11 జట్టుపై 9-1తో ఇండియన్ ఆర్మీ, తెలంగాణ- 11పై 3-1తో సెంట్రల్ సెక్రటరియేట్ జట్టు, రాయల్ క్లబ్ ఆంధ్ర జట్టుపై 3-2తో సీబీడీటీ జట్టు గెలుపొందాయి.

–న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

మరో పర్యాటక బోటుకు అనుమతి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్రకు వెళ్లడానికి కొత్త బోటుకు పర్యాటకశాఖ అధికారులు సోమవారం అనుమతి ఇచ్చారు. ఇప్పటివరకు అమ్మవారి ఆలయం వద్ద 14 ప్రైవేట్ బోట్లు ఉన్నాయి. కొత్తబోటుతో పాటు ఏపీటీడీసీ ఆధ్వర్యంలోని ఒక బోటుతో కలిపి మొత్తం బోట్ల సంఖ్య 16కు చేరింది. సోమవారం గండిపోశమ్మ వారి ఆలయం నుంచి నాలుగు పర్యాటక బోట్లలో 178 మంది పర్యాటకులు పాపికొండల విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

చూసుకో.. రాసుకో!

● ఒక్కో నర్సింగ్ కళాశాల నుంచి రూ.20 వేలు వసూలు..?

జీజీహెచ్‌లో జీఎన్ఎం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కేంద్రంగా జరుగుతున్న జీఎన్ఎం (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ) పరీక్షలు తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు కళాశాలల నుంచి పరీక్షలకు వస్తున్న విద్యార్థులు చూచిరాతకు వీలుగా ఇక్కడి అధికారులతోపాటు పరిశీలకులు సైతం సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి ఒక్కో కళాశాల యాజమాన్యం నుంచి రూ.20 వేల చొప్పున వసూలు చేసినట్లు సమాచారం.

6న రహస్య సమావేశం

రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగం పైఅంతస్తుల్లో ఈ నెల 5 నుంచి ప్రారంభమైన పరీక్షలు 13 వరకు జరగనున్నాయి. జిల్లాలోని 20 ప్రైవేటు నర్సింగ్ కళాశాలల నుంచి ఒకటి, రెండు, మూడో ఏడాది విద్యార్థులు సుమారు 900 మందికిపైగా పరీక్షలు రాస్తున్నారు. మాస్ కాపీయింగ్‌కు జీజీహెచ్‌లోని ఉన్నతాధికారులు సహకరిస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

ఈ నెల 6న లెక్చర్ గ్యాలరీలో ప్రైవేటు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలు, అసోసియేషన్ నాయకులతో జీజీహెచ్ అధికారులు రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. ఒక్కో కళాశాల నుంచి ఎంతెంత వసూలు చేయాలనే దానిపై స్పష్టతనిచ్చారని తెలుస్తోంది.

ప్రయోగ పరీక్షలదీ ఇదే దారి

నెల కిందట నర్సింగ్ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ ప్రయోగ పరీక్షలకు కాకినాడ కేంద్రంగా రూ.15 వేలు చొప్పున తీసుకున్నారని సమాచారం.

దీనిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీపీ సత్యనారాయణ స్పందిస్తూ..' ఈ విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి, నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని అన్నారు.

కొనసాగుతున్న ప్రయోగ పరీక్షలు

శ్యామలా సెంటర్: ఇంటర్మీడియేట్ పబ్లిక్ ప్రయోగ పరీక్షలు సోమవారం 26 కేంద్రాల్లో జరిగాయి. ఉదయం 747, మధ్యాహ్నం 860మంది హాజరయ్యారని ఆర్ఐఓ ఐ.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పనులు 216 అంచనాలు రూ.270.45 కోట్లు

● గోదావరి పుష్కరాలకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ప్రతిపాదనలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నిర్మాణాలు	పనులు	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
రహదారులు	199	255.10
భవనాలు	15	5.35
వంతెనలు	02	10.00

గోదావరి మహాపుష్కరాలు 2027కు జిల్లా పరిధిలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ (పీఆర్) శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను ఆ శాఖ అధికారులు సిద్ధం చేశారు. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, గోపాలపురం, అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో 17, గోకవరం మండలం కలిపి 18 మండలాల్లో రూ.270.45 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 216 పనులకు ప్రతిపాదించారు. 125 బీటీ, 63 సీసీ, 11 మెటల్ రహదారుల అభివృద్ధికి, 15 సామాజిక భవనాలు, రెండు చిన్న వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించినట్లు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్(ఈఈ) కె.బాలకృష్ణ తెలిపారు.

ఎక్కడెక్కడ ఏయే పనులు..

● రాజానగరం నియోజకవర్గం కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో రూ.62.42 కోట్ల అంచనాలతో 52 రహదారుల అభివృద్ధికి ప్రతిపాదించారు. సీతానగరం మండలంలో రూ.80 లక్షలతో రెండు భవనాలు, రూ.10 కోట్లతో రెండు వంతెనలు నిర్మించాలని భావిస్తున్నారు.

● గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం, నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లో 100 కి.మీ మేర 26 బీటీ, రెండు సీసీరోడ్లకు ప్రతిపాదించారు.

● రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం కడియం, రాజమహేంద్రవరం గ్రామీణ మండలాల్లో రూ.9.57 కోట్ల అంచనాలతో 9 సీసీరోడ్లు నిర్మించనున్నారు.

● అనపర్తి నియోజకవర్గం అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల్లో 20 కిమీ మేర 8 బీటీ, 2 సీసీ రహదారులు అభివృద్ధి చేయనున్నారు.

● నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు మండలాల్లో రూ.66.30 కోట్ల అంచనాలతో రహదారుల అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు పంపారు.

● కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో రూ.35.55 కోట్ల అంచనాతో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించారు.

● గోకవరం మండలంలో రూ.5.87 కోట్ల అంచనాలతో 7.31 కిమీ మేర 5 బీటీ రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదించారు.

పొగాకు క్యూరింగ్ పనులు ప్రారంభం

గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణం

జిల్లాలో 16.71 మిలియన్ కిలోల ఉత్పత్తికి అనుమతి

గోపాలపురం, న్యూస్‌టుడే: గడిచిన రెండేళ్లలో వర్జీనియా పొగాకుకు ఆశించిన స్థాయిలో ధర పలికింది. గత సీజన్‌లో గరిష్ఠ కిలో రూ.453 దక్కింది. దీంతో ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులు సైతం ఈ ఏడాది పొగాకు సాగు వైపు మళ్లారు. దీంతో 2025-26 సీజన్‌కు సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలోని ఉత్తరాంధ్ర తేలిక పాటి నేలలు(ఎన్ఎల్ఎస్), ఉత్తరాంధ్ర నల్ల రేగడి నేలలు(ఎన్‌బీఎస్)లో ఐదు వేలం కేంద్రాల్లో 15 మండలాలకు చెందిన రైతులు పొగాకు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం క్యూరింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఈ ఏడాది 26,890 హెక్టార్లలో..

2025-26 సీజన్‌కు సంబంధించి ఐదు వేలం కేంద్రాల పరిధిలో 11,855 మంది రైతులు 13,402 బ్యారన్లు రిజిస్ట్రేషన్ చేసుకుని 26,890 హెక్టార్లలో పంట సాగు చేస్తున్నారు. గత ఏడాది ఐదు వేలం కేంద్రాల పరిధిలో 61.27 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి బోర్డు అనుమతి ఇచ్చింది. రైతులు 84 మిలియన్ కిలోల వరకు పండించారు. 2025-26 సీజన్‌కు కేవలం 45.81మిలియన్ కిలోలకు మాత్రమే బోర్డు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం క్యూరింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

పొలాల్లో రంగు మారిన ఆకులు తీసుకొచ్చి బ్యారన్లలో క్యూరింగ్ చేసిన అనంతరం గ్రేడింగ్ చేసి బేళ్లుగా ఏర్పాటు చేసి అమ్మకానికి సిద్ధం చేస్తారు. ఏటా మార్చి నెలలో వేలం కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమై నవంబరు వరకు కొనసాగుతుంది. ప్రస్తుతం క్యూరింగ్ విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు చెబుతున్నారు. రంగు మారిన ఆకులను రెల్చి క్యూరింగ్ చేయాలని వేలం కేంద్రం నిర్వహణాధికారులు రైతులకు సూచిస్తున్నారు

పేరుకుపోతున్న మొండి బకాయిలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆయా పురపాలికల్లో పన్నుల బకాయిలు పెరిగిపోతున్నాయి. కొన్ని చోట్ల 50 శాతం కూడా వసూళ్లు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుంది. ఈ లోపు ఏ మేర దీనిని పూర్తి చేస్తానేది ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి స్వయం ప్రతిపత్తి కలిగిన పురపాలికల్లో అభివృద్ధికి పన్నులే కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు పేరుతో ఇచ్చే నిధులు వాటికి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. సాధారణ నిధులతోనే మౌలిక వసతులు కల్పిస్తారు.

బృందాలు ఏర్పాటు చేసినా

ప్రభుత్వం ఆయా పురపాలికలకు లక్ష్యాలను నిర్దేశించింది. బృందాలను ఏర్పాటు చేసి నిర్ణీత వ్యవధిలో కార్యాచరణ అమలు చేసినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. ఆస్తి, కుళాయి, ఖాళీ స్థలాల నుంచి నిర్దేశిత రాబడి రావడం లేదు. వాణిజ్య విభాగంలో వ్యాపార సంస్థలు భారీగా పన్నులు చెల్లించడం లేదు. పరిశ్రమలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, వ్యాపార విభాగాలు ఎగవేత జాబితాలో ఉన్నాయి. పదేళ్లకు పైగా చెల్లించని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. వారందరినీ గుర్తించి నోటీసులు జారీ చేయనున్నారు.

ఆయా పురపాలికల్లో పరిశీలిస్తే

పురపాలిక సంఘం	డిమాండ్ (రూ.కోట్లలో)	ఇప్పటి వరకూ వసూళ్లు
రాజమహేంద్రవరం	148.56	52.94
నిడదవోలు	9.66	3.75
మండపేట	9.20	4.90
కొవ్వూరు	5.10	2.99

ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే

"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".

ఇప్పుడే కాల్ చేయండి ✆ 9 613 613 613

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

(c) eenadu

విద్య.. మరో మెట్టు ఎక్కాల్సిందే

ప్రగతి సూచికల్లో వెనకబాటు

ఈనాడు, రాజమహేంద్రవరం

> ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పాఠశాల, ఇంటర్ విద్యపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది
> - ముఖ్యమంత్రి చంద్రబాబు

మంత్రులు, కార్యదర్శులతో సోమవారం జరిగిన సమీక్షలో విద్యా ప్రగతి సూచికల్లో ఇతర జిల్లాల కంటే వెనుకబాటు ఉండడంతో సీఎం పైవిధంగా స్పందించారు. కలెక్టర్లు కాస్త దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆ శాఖ కమిషనర్ కోన శశిధర్ పేర్కొన్నారు.

ఎఫ్ఎల్ఎన్‌లో కోనసీమ మెరుగు

పాఠశాలస్థాయిలో ఆంగ్లం, తెలుగు, గణితంపై విద్యార్థులు పట్టు సాధించేందుకు ఎఫ్ఎల్ఎన్ విధానం అమలు చేస్తున్నారు. 40 శాతం కంటే తక్కువ సామర్థ్యం ఉన్నవారిపై దృష్టి సారించాలని సదస్సులో సూచించారు. ఈ విధానంలో కోనసీమ జిల్లా మంచి ఫలితాలు నమోదు చేసింది.

వంద రోజుల ప్రణాళిక.. పరీక్షల్లో

● పదోతరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పరీక్షల్లో 35 శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కాకినాడ జిల్లాలో 3143 మంది (రాష్ట్రంలో నాలుగో స్థానం) ఉన్నారు. తూర్పు 2014 మందితో పర్వాలేదనిపించగా, కోనసీమలో కేవలం 604 మందితో మెరుగైన స్థానంలో ఉన్నారు. ● ఇంటర్ ప్రీఫైనల్ (రెండో ఏడాది) పరీక్షల ఉత్తీర్ణతలో కాకినాడ 7వ స్థానం (77.62 శాతం).. తూర్పు 20 (69.13 శాతం) ఉండగా కోనసీమ 22వ స్థానంలో (67.71 శాతం)తో వెనుకబాటులో ఉంది.

సమగ్ర శిక్షా నిధుల వినియోగంలో..

విద్యాలయాల్లో మౌలిక వసతులు, భవనాల నిర్మాణం తదితర పనులకు సమగ్ర శిక్షద్వారా నిధులు మంజూరైనా సకాలంలో వినియోగించడంలో జిల్లాలు వెనుకబడ్డాయి. మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉంది.. ● తూర్పులో 296 పనులకు రూ.18 కోట్లు మంజూరవగా 50 పనులు పూర్తయ్యాయి. 202 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 44 ప్రారంభానికి నోచుకోలేదు. ● కోనసీమలో 376 పనులకు రూ.21.48 కోట్లు కేటాయించారు. 93 పనులు పూర్తవగా 228 వివిధ దశల్లో ఉన్నాయి. 55 ప్రారంభించలేదు. ● కాకినాడ జిల్లాలో 374 పనులకు రూ.26.93 కోట్లు మంజూరవగా 115 పనులు పూర్తయ్యాయి. 166 పురోగతిలో ఉండగా 93 ప్రారంభించలేదు.

విద్యార్థుల్లో 40 శాతం కంటే తక్కువ సామర్థ్యాలను పరిశీలిస్తే..

జిల్లా	ఆంగ్లం	తెలుగు	గణితం
కాకినాడ	17	15	15
తూర్పుగోదావరి	21	18	15
కోనసీమ	14	10	10

(వరుసగా ఈ మూడు సబ్జెక్టులకు రాష్ట్ర సగటు శాతాలు 16, 12, 12 గా ఉండడం గమనార్హం)

భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు జగన్: గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వినియోగంతో హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దు జగన్ అంటూ మాజీ సీఎంపై రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కడియం గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల సభలో ఆయన సోమవారం మాట్లాడారు. ఏళ్ల తరబడి ఉన్న తితిదే ప్రతిష్టను అయిదేళ్ల వైకాపా పాలనతో నాశనం చేశారని దుయ్యబట్టారు. తితిదే లడ్డూలో నెయ్యికి బదులుగా హానికర రసాయనాలను వినియోగించి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశారని అన్నారు. వైకాపా పాలనలో కల్తీ మద్యం విక్రయించి కాసులు దండుకుని, కల్తీ నెయ్యితో తితిదే లడ్డూను అపవిత్రం చేశారని అన్నారు. కులాలు, మతాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడంలో జగన్ దిట్ట అని కొనియాడారు. దేశమంతటా జగన్ పేరు చెబితే ఛీకొడుతున్నారని అన్నారు. ప్రజాతీర్పులో పదకొండు సీట్లకు పరిమితమైనా గాని రప్పా రప్పా, తెగనరుకుతానంటూ ప్రకటించడంతో ప్రజలకు ఆయనపై జుగుప్స కలుగుతోందన్నారు. బాబాయ్ హత్య కేసు సాగదీతకు అసలు కారణం జగన్ అని విమర్శనాస్త్రాలు గుప్పించారు.

ఆన్‌లైన్‌లో వైద్య పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో వివిధ పోస్టులకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్‌ను ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. eastgodavari.ap.gov.in, kakinada.ap.gov.in, konaseema.ap.gov.in వెబ్‌సైట్లలోనూ జాబితా చూడవచ్చని చెప్పారు. అభ్యర్థులు అభ్యంతరాలు ఉంటే కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అందజేయవచ్చని చెప్పారు.

అంతర పంట.. ఆదాయమంట

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మామిడికుదురు

కొబ్బరి సాగులో ఎదురయ్యే ఒడుదొడుకులను అంతర పంటలతో వచ్చే అదనపు రాబడితో ఎదుర్కోవచ్చు. మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన రైతు పాటి గంగాసత్యనారాయణ ఇదే ఆలోచనతో తన కున్న రెండెకరాల కొబ్బరి తోటలో వక్క, ఎకరాలో అరటి పంటలను సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. ఎక్కడా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ విధానం అవలంబించడం విశేషం.

సేంద్రియ ఎరువు వినియోగం

దాదాపు నాలుగున్నరేళ్ల క్రితం రెండెకరాల్లో మొక్కల మధ్య ఏడు అడుగుల దూరంలో 700 వరకు వక్క మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇవన్నీ దిగుబడికి సిద్ధంగా ఉన్నాయి. కొబ్బరి తోటలో సరైన ఉష్ణోగ్రత, చల్లని వాతావరణం ఉండటంతో సాగుకు అన్నివిధాలా బాగుంది. భూగర్భ జలాలతో సాగునీటి సౌకర్యం కల్పించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, మురుగునీరు బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేశారు. అధిక ఉష్ణోగ్రత పడకుండా

కొబ్బరిలో అంతర పంట వక్క తోటలో రైతు గంగాసత్యనారాయణ

నేలపై కొబ్బరి ఆకులను ముక్కలుగా కోసి వేయడం ద్వారా మల్చింగ్ విధానం పాటిస్తున్నారు. ఒక్కో వక్క చెట్టు నుంచి సుమారుగా 20 కిలోల వరకు పచ్చికాయలు వచ్చాయి. మరో అంతర పంట అరటి సాగులోనూ మెలకువలు పాటిస్తున్నారు. ప్రతిచెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం, అరటిగెల తయారయ్యే సమయంలో పిలకలను కోసి వేయడం, గెలలు వాలిపోకుండా కర్రలతో ఊతమివ్వడం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. గెలలు కోసిన తర్వాత అరటి చెట్లను కూడా ముక్కలుగా కోసి భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడంతో మరింత సారవంతం చేస్తున్నారు.

నాణ్యమైన ఉత్పత్తుల దిగుబడి

కొబ్బరి పంట ద్వారా ఏడాదిలో ఎకరాకు రూ.80 వేల వరకు ఆదాయం వస్తోంది. అరటి నుంచి ఏడాదిలో రూ.లక్ష వస్తోంది. వక్క నుంచి సుమారు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాను. రసాయన ఎరువులను పూర్తిగా విడనాడి పచ్చిరొట్ట, పశువుల పెంట వేసి నేలను సారవంతం చేస్తున్నాను. నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతాం.

- పాటి గంగాసత్యనారాయణ, రైతు, పాశర్లపూడి

రైతేరాజు

పట్టు పురుగుల పెంపకంలో మెలకువలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వేసవిలో పట్టు పురుగులను పెంచి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శాస్త్రవేత్త భువనేశ్వరి సూచనలిచ్చారు.

● వేసవికి అనుకూలంగా ఉండే, అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే హైబ్రిడ్ పట్టు పురుగులను పెంచడం ద్వారా వంద గుడ్లకు 75 కేజీల పట్టుగూళ్ల దిగుబడి లభిస్తుంది.

పట్టు పురుగులు

● షెడ్లలో సరైన గాలి ప్రవాహం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. లోపల 26-28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉండేలా చూడాలి.

తెలుసుకుందాం..

● పురుగులను కిక్కిరిసి పెంచకుండా నిర్ణీత సంఖ్యలో ఉండేలా చూడాలి.

● తాజా మల్బరీ ఆకులను తగిన మోతాదులో మాత్రమే ఆహారంగా అందించాలి. మల్బరీ తోటకు నీటి యాజమాన్యం సక్రమంగా ఉంటే నాణ్యమైన ఆకు లభిస్తుంది. ● అధిక వేడి ఉండే సమయంలో షెడ్డు చుట్టూ గోనె సంచులు కట్టి తరచూ నీటితో తడుపుతూ ఉండాలి. నిరంతరం చల్లదనం ఉండేలా పర్యవేక్షించాలి. ● పురుగుల్లో రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే పట్టు శాఖ సిబ్బందిని సంప్రదించాలి.

వేరుసెనగలో చీడపీడలను గుర్తిద్దాం

గోపాలపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం వేరుసెనగ పూత దశలో ఉంది. ఆకుమచ్చ, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎదుగుదల, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సకాలంలో సస్యరక్షణ, సంరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తి పొందొచ్చని ఏవో ఏసుబాబు చెబుతున్నారు.

రెండు రకాలుగా..

వేరుసెనగను ముఖ్యంగా రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 25-40 రోజుల సమయంలో గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో ఎక్కువగా కనిపిస్తాయి. వాతావరణం అనుకూలించకపోతే మచ్చలు బాగా పెద్దవిగా మారి ఒకదానితో మరొకటి కలిసి ఆకంతా వ్యాప్తి చెంది ఎండిపోతుంది.

వేరుసెనగ పంట

మీ కోసం

దీని నివారణ కోసం కార్బండిజం+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. తుప్పు తెగులు ఒకేసారి ఆకు అంతాసోకి ఎండిపోయి రాలిపోతుంది. దీనిని ముందుగా గుర్తించి ఒక ఆకు నుంచి మరోదానికి విస్తరించక ముందే నివారణ కోసం క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వరిలో కలుపు నివారణతో మేలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సూర్యరశ్మి, నీరు, పోషకాలు, ఎరువుల వినియోగం కోసం కలుపు మొక్కలు ప్రధాన పంటతో పోటీపడటంతో దిగుబడులపై ప్రభావం చూపుతుంది. వరిపైరు జీవిత కాలంలో మొదటి వంత అంటే 40 నుంచి 50 రోజుల వ్యవధిలో కలుపును పూర్తిగా నివారించాలని అయినవిల్లి వ్యవసాయాధికారి శేఖ రైతులకు సూచించారు. నాట్లు వేసిన 20 రోజుల తరువాత కలుపు సమస్య అధికంగా ఉంటే బిస్‌పైరిబాక్ సోడియం

చేలో పెరుగుతున్న కలుపు మొక్కలు

అనే మందును 80 నుంచి 120 మి.లీ. 200 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఊద ఎక్కువగా ఉంటే సైహలోఫాప్ బ్యుటైల్ మందును 400 మి.లీ., వెడల్పాటి ఆకు ఉన్న కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే 2, 4డి సోడియం లవణం 400 గ్రాముల చొప్పున ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపు మొక్కలపై పిచికారీ చేయాలి. అక్కడక్కడా కలుపు కనిపిస్తే కూలీలతో ఏరివేయించడం ఉత్తమం.

పీఎంశ్రీ పాఠశాల.. ప్రతిభతో మెరిసేలా

కోర్సుల్లో నైపుణ్యాలతో..

న్యూస్‌టుడే, మామిడికుదురు

పీఎంశ్రీ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రయోగ, వార్షిక పరీక్షలు నిర్వహించి వారి అభివృద్ధికి బలమైన పునాది వేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. ఇందులో భాగంగా ఇంటర్న్‌షిప్, విజ్ఞానదాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోంది. ప్రతిభ చూపిన వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసి సాంకేతికంగా తీర్చిదిద్దుతున్నారు.

ఆటోమోటివ్, అగ్రికల్చర్, రిటైల్, ఐటీఈఎస్, కుట్లు, అల్లికలు, దుస్తుల తయారీ, హార్డ్‌వేర్, ఆహార సామగ్రి తయారీ, ఎలక్ట్రానిక్ తదితర వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. ఆయా కోర్సుల వారీగా ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. విజ్ఞాన, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలకు తీసుకెళ్లడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల వద్దకు తీసుకెళ్లి ప్రత్యక్ష సందర్శన ద్వారా ప్రావీణ్యాన్ని పెంచారు. సమగ్ర వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా తీర్చిదిద్దారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం

మామిడికుదురులో విద్యార్థులకు వృత్తివిద్య శిక్షణ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుర్తించిన 121 పీఎంశ్రీ పాఠశాలలు, కళాశాల్లో 9 రకాల వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. 9, 10 తరగతులతో పాటు ఇంటర్ విద్యార్థులకు వీటిని అమలు చేస్తున్నారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు 270 మంది శిక్షకులను నియమించారు. ఈ ఏడాది 12,701 మంది ప్రయోగ, వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి త్వరలో నిర్వహించే ప్రయోగ పరీక్షలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యవేక్షకుల సమక్షంలో జరగనున్నాయి. ప్రాక్టికల్స్‌కు 50, థియరీకి 30, 20 చొప్పున అంతర్గత మార్కులు ఉంటాయి.

జిల్లా	పీఎంశ్రీ పాఠశాలలు	పదోతరగతి	ఇంటర్
కోనసీమ	40	3,255	288
తూర్పుగోదావరి	37	3,106	170
కాకినాడ	44	5,150	732

అభివృద్ధికి పునాది

విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన నమూనా పరీక్షలు నిర్వహించాం. ఇంటర్న్‌షిప్, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. ప్రయోగశాలల ద్వారా నైపుణ్యాలు పెంచాం. త్వరలో జరిగే ప్రయోగ, వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది నుంచి వృత్తివిద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారి వివరాలను పదోతరగతి మార్కుల జాబితాల్లో నమోదు చేస్తారు.

- ఎం.ఎ.కె.భీమారావు, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్రశిక్షా, - కె.రమేష్, వృత్తివిద్య జిల్లా కోఆర్డినేటర్

జీజీయూలో మార్చి 6, 7న మైత్రీ యువజనోత్సవం

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ ఆధ్వర్యంలో మైత్రీ యువజనోత్సవం-2026 మార్చి 6, 7 తేదీలలో నిర్వహించనున్నట్లు ఛాన్సలర్ కె.వి.వి.సత్యనారాయణ రాజు తెలిపారు. సోమవారం జీజీయూ ప్రాంగణంలో ప్రో ఛాన్సలర్స్ కె.శశికిరణ్ వర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.లక్ష్మీశశివర్మతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. యువజనోత్సవం విద్యార్థులలో స్నేహభావం, ప్రతిభ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తుందని, సాంస్కృతిక, సాహిత్య, క్రీడాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఛాన్సలర్ తెలిపారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ రాజు తదితరులు

నిర్వహించే క్రీడల వివరాలు

పురుషులకు: వాలీబాల్, బాస్కెట్‌బాల్. మహిళలకు: త్రోబాల్, రంగోలి. ఇరువురికి: స్ప్రింట్స్ 100, 200, 400, 800 మీటర్లు, లాంగ్‌జంప్, హైజంప్, షార్ట్‌పుట్, డిస్కస్, జావలనిన్, రిలే 4 x 100 మీటర్లు, 4 x 400 మీటర్లు, చదరంగం, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, కబడ్డీ, ఖో ఖో.

● సాంస్కృతిక పోటీలు: మ్యూజిక్, డ్యాన్స్, స్కిట్, మిమిక్రీ, మైమ్, షార్ట్‌ఫిల్మ్‌లు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జీజీయూ, మైత్రీ వెబ్‌సైట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీసీ యు.చంద్రశేఖర్, ప్రొ. వీసీ కె.వి.బి.రాజు, డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, సతీష్‌కుమార్, జి.శైలేంద్ర, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా వైద్యం ఇప్పుడు మన రాజమండ్రిలో

డా॥ వి.కె.రాజు గారు
ప్రముఖ కంటివైద్య నిపుణులు
క్లినికల్ ప్రొఫెసర్
వెస్ట్ వర్జీనియా యూనివర్సిటీ
అడ్జంక్ట్ ప్రొఫెసర్
విల్మెర్ ఐ ఇనిస్టిట్యూట్
జాన్స్‌హాప్కిన్స్ యూనివర్సిటీ
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

12th ఫిబ్రవరి నుండి 6th మార్చి - 2026 వరకు మన హాస్పిటల్ నందు అందుబాటులో ఉంటారు



అపాయింట్‌మెంట్ కొరకు: ✆ 76800 71922
SEE FOR YOURSELF
గౌతమి నేత్రాలయము
ఆర్.వి.నగర్, కోరుకొండ రోడ్, రాజమండ్రి

పులిని బంధించడం అభినందనీయం

అటవీ శాఖకు ఉప ముఖ్యమంత్రి ప్రశంస

సిబ్బందితో మాట్లాడుతున్న సీసీఎఫ్

రాజానగరం: జిల్లాలో ఆరు రోజులు సంచరించిన పెద్దపులిని సురక్షితంగా బంధించినందుకు అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభినందనలు తెలుపుతూ పీసీసీఎఫ్ పీవీ చలపతిరావుకు లేఖ రాశారు. దివాన్‌చెరువు అభయారణ్యంలో గల రాష్ట్ర అటవీ అకాడమీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎస్ఎన్ మూర్తి ఆ లేఖ ప్రతిని ప్రకటించి తెరపై ప్రదర్శించారు. 'ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని బంధించడం అభినందనీయం. పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ బృందానికి అభినందనలు' తదితర వివరాలను ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై మూర్తి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

పెళ్లి చేసుకుంటానని మోసం

హోంగార్డుపై కేసు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని రాజమహేంద్రవరానికి చెందిన ఓ హోంగార్డుపై మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నగరంలోని పోలీసుశాఖలో పనిచేస్తున్న హోంగార్డు డి.రామకృష్ణ, రెవెన్యూ కాలనీకి చెందిన యువతి(32)ను 15 ఏళ్ల నుంచి పెళ్లి చేసుకుంటానని మోసగించి, ఇటీవల కట్నం కోసం మరో యువతితో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. దీనిపై బాధిత యువతి ఫిర్యాదు చేశారు. మూడోపట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై రేవతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు తప్పిన భారీ ప్రమాదం

● స్టీరింగ్ రాడ్ విరిగి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న ప్రైవేట్ కళాశాల బస్సు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలులో సోమవారం సాయంత్రం ఎస్ఎఫ్ఎస్ జూనియర్ కళాశాల బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. స్థానికుల వివరాల ప్రకారం.. కళాశాల వేళలు ముగిసిన తర్వాత సుమారు 30 మంది విద్యార్థులతో బస్సు నిడదవోలు నుంచి పంగిడి బయలుదేరింది. పట్టణ శివారులోని ఎఫ్‌సీఐ గోదాముల వద్దకు వచ్చేసరికి డ్రైవర్ ముందు వెళుతున్న ఆటోను అధిగమించే ప్రయత్నం చేశారు. రోడ్డుకు వారగా వెళ్లి ఆటో గుంతల కారణంగా ఒక్కసారిగా మధ్యలోకి రావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో డ్రైవర్ బ్రేక్ వేయడంతో బస్సు పక్కకు వెళ్లింది. అదే సమయంలో స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో అక్కడున్న 11 కేవీ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఆగిపోయింది. ఈ క్రమంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతోపాటు రెండు స్తంభాలు దెబ్బతిన్నాయి. పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులంతా సురక్షితంగా బయటపడ్డారు. క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు అరుపులు, కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు స్పందించి వారిని బస్సు నుంచి కిందకు దింపారు. మరో బస్సులో ఇళ్లకు పంపించారు. పట్టణ అదనపు ఎస్సై జయరాజు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఏపీఈపీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్ సిబ్బందితో స్తంభాలను సరి చేయించి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.

బస్సు ఢీకొట్టడంతో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభం, తీగలు

మంత్రి దుర్గేష్ ఆగ్రహం..

ప్రైవేట్ కళాశాల బస్సు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి గాయపడిన క్లీనర్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విద్యాసంస్థల బస్సులకు తక్షణమే సామర్థ్య పరీక్షలు నిర్వహించాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విద్యాసంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

విశ్రాంత వైద్యుడిపై దాడి

విజయవాడ: విజయవాడలోని కేదారేశ్వరపేటకు చెందిన విశ్రాంత వైద్యుడు సీహెచ్ హనుమంతరావుపై ఒక వ్యక్తి దాడి చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. హనుమంతరావు 2007-12 మధ్యకాలంలో రాజమహేంద్రవరంలోని వైద్య కళాశాల సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఆ సమయంలో అక్కడ ఒక పీజీ విద్యార్థినికి, మరో ప్రొఫెసర్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ పీజీ విద్యార్థినికి హనుమంతరావు సూచించారు. కొన్ని రోజులకు ఆయన అక్కడ నుంచి విజయవాడకు బదిలీ అయ్యారు. ఆ తరువాత పీజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. నాటి సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కోర్టులో విచారణ జరుగుతోంది. రాజమహేంద్రవరంలో పనిచేసే సమయంలో ఏం జరిగిందో చెప్పాలని పీజీ విద్యార్థిని తండ్రి భవానీశంకర్ ఆదివారం విజయవాడ వచ్చి, హనుమంతరావును ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి, భవానీశంకర్ తనపై దాడి చేశారంటూ హనుమంతరావు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dip) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. CK Ltd. ✆ 81066 30488

బంగారం బ్యాంకులో / పైనాన్సులో ఉన్నా తాకట్టులో ఉన్నా విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

కాకినాడ, మారుతినగర్, ఆర్యాపురం వద్ద 350 గజాల ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 9849138170.

JOBS

FEMALE TELECALLERS Needed NextStep Education Services Good Communication Skills Required. Contact: 90590 53337

WANTED ATTENDERS to work in School at Kakinada. Contact Cell: 98858 72666.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థనందు పనిచేయుటకు ★ సీనియర్ అకౌంటెంట్ (Male) కావలెను. Contact: 80991 91919.

HYDలో కేర్‌టేకర్స్ కావలెను. Contact Cell: 73823 15999, 73824 56539

హైదరాబాద్ కాలేజీ కేర్‌టేకర్ Tele-Callers కావలెను.

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గుడి దగ్గర Tally, కంప్యూటర్ అనుభవం గల అకౌంటెంట్, దివాణా బంధువుల కావలెను. ✆ 99998 76799.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు పనిచేయుటకు ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్ కావలెను. ✆ 99089 14279, 75692 02292, 82476 65336.

రాజమండ్రిలో మహిళల్స్ ... ✆ 99005 39944, 99124 01164

నెక్ సూచించిన కొడిగుడ్ల ధర
• For the information of Trade & Industry
తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
సంప్రదించుటకు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రకటించినందుకు బాధ్యత వహించదు. పాఠకులు ప్రకటనదారులతో లావాదేవీలు జరిపేముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి)	20,000-21,000
పచ్చి కాయ (వెయ్యింటికి)	18,000-19,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కొబ్బరి పాలు (కిలో)	350

గమనిక: ఇంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ఆధారంగా ఇవ్వబడినవి.

ఎన్‌ఈసీ చికెన్ ధర (కిలోకు రూ॥లలో)

ఫారంకోడి	120.00
లైవ్	147.00
డ్రెస్డ్	213.00
స్కిన్‌లెస్	243.00

జల్సాలకు బానిసలై మత్తు పదార్థాల విక్రయం

● పోలీసులకు చిక్కిన యువతి, ముగ్గురు యువకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యసనాలు, జల్సాలకు బానిసలై డబ్బుల కోసం మత్తు పదార్థాలు విక్రయిస్తూ ఒక యువతి, ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ వివరాల ప్రకారం.. బెంగళూరు నుంచి హైదరాబాద్ మీదుగా రాజమహేంద్రవరానికి మెథ్ అనే మత్తు పదార్థం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సీఐ పి.విశ్వం, ఎస్సై వంశీ అలెగ్జాండర్ సోమవారం గామన్ వంతెన టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. దొమ్మేరు వైపు సర్వీసు రోడ్డు వద్దకు విజయవాడ వైపు నుంచి ఓ కారు రాగా రాజమహేంద్రవరానికి చెందిన కొహిరి తేజ, మరొకరు మత్తుపదార్థం కోసం వచ్చి ఆగారు. ఆ సమయంలో దాడి చేయగా వారిద్దరూ పరారయ్యారు. కారులో ఉన్న 18.15 గ్రాముల మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని కాటూరి సూర్యకిషన్(కోలమూరు), ముమ్మిడి విజయలక్ష్మి(విశాఖపట్టణంలోని నాయుడుతోట), నొక్కు మహిదీప్ (అంబేడ్కర్ కాలనీ, కోరుకొండ), ఇసుకపట్ల వివేక్‌వర్ధన్(ధవళేశ్వరం పరిధి రాజవోలు)ను అదుపులోకి తీసుకుని, మూడు చరవాణులు, రూ.600 విలువ చేసే విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థం విలువ రూ.60 వేల వరకు చెబుతున్నా బయటి మార్కెట్లో రూ.లక్షల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రధాన నిందితుడు సూర్యకిషన్‌పై రెండు కేసులు ఉండగా బెయిల్‌పై తిరుగుతున్నాడు. మెథ్‌కు బానిసలైన వీరు విద్యార్థుకు అధిక ధరకు అమ్మి జల్సాలు చేస్తుంటారు. వీరు తెచ్చే మత్తు పదార్థాలను తరచూ కొనుగోలు చేసే పది మంది వివరాలు బయటపడ్డాయి. వీరికి కౌన్సెలింగ్ ఇస్తామని డీఎస్పీ తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజమహేంద్రవరం

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అత్యవసర సమావేశం

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఛాంబర్ అధ్యక్షుడు తవ్వా సూర్యనారాయణమూర్తి(రాజా) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ నెల 12న (గురువారం) మధ్యాహ్నం 12 గంటల వరకు రాజమహేంద్రవరంలో దుకాణాలు మూసివేసి బంద్ పాటించాలని తీర్మానించారు. బంద్ నుంచి పాలు, కూరగాయలు, ఔషధాల దుకాణాలు, హోటళ్లను మినహాయించామని ఛాంబర్ అధ్యక్ష, గౌరవ కార్యదర్శులు రాజా, శ్రీనివాస్ ఒక తెలిపారు.

'అపూర్వ' సేవలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంగళవారపుపేట వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంకాలం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయంకాలం అల్పాహార ఏర్పాట్లు చేశారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అల్పాహారం అందించారు.

పారిశుద్ధ్య సమస్యలతో సతమతమవుతున్నారా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎంహెచ్‌వో

ఫోన్ చేయాల్సిన తేదీ : ఫిబ్రవరి 11 (బుధవారం)
సమయం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు

మీ ఇంటి వద్ద కాలువల్లో పూడిక సక్రమంగా తొలగించడం లేదా..?, వీధుల్లో చెత్త సేకరణ జరగడం లేదా, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయా..వీటి పరిష్కారానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ ఎంహెచ్‌వో నిర్వహించనున్నారు. సమస్యలు ఆలకించి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారిణి వినూత్న పరిష్కార మార్గాలు చూపుతారు. – న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక తుమ్మలావ సాంబశివరావుపేట నాలుగో వీధిలో చెత్త తరలించడం లేదు. – కుమారస్వామి

సమస్య: గాంధీపురంలోని సాయికృష్ణ అవెన్యూ అపార్టుమెంట్ ఎదుట డ్రెయిన్ పూడికతో మూసుకుపోయి మురుగునీరు నిలిచిపోతోంది. – సాయినాథ్, స్థానికుడు

సమాధానం: సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – వినూత్న, ఎంహెచ్‌వో

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నైపుణ్య శిక్షణ ఉపాధికి నిచ్చెన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ప్రస్తుత కాలంలో చదువు పూర్తి చేసిన వెంటనే ఉపాధి పొందాలంటే అదనపు నైపుణ్యం తప్పనిసరి. ఈ నేపథ్యంలో విద్యతోపాటు ఉపాధి రంగాల్లోనూ శిక్షణ ఉండాలి. రాజమహేంద్రవరం నగరంలోని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. డిగ్రీ చదువుతున్న యువతులు రోజులో కొంత సమయం తర్ఫీదు పొందుతున్నారు.

బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ఏం నేర్పుతున్నారంటే

◆ టైలరింగ్, మగ్గం వర్కు, మిషన్‌పై అందంగా ఎంబ్రాయిడరీ చేయడం

◆ బ్యూటీపార్లర్ కోర్సు ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4గంటల వరకు డి.ఉమాచౌదరి తర్ఫీదు ఇస్తున్నారు.

భవితకు బాట వేసే విధంగా

చదువుతోపాటు ఇష్టమైన అంశాల్లో కళాశాలలోనే తర్ఫీదు ఇస్తున్నారు. దీని ద్వారా సొంతంగా మాకు నచ్చిన విధంగా దుస్తులు కుట్టుకునే నైపుణ్యం వస్తుంది. బ్యూటీపార్లర్‌కు పెట్టే ఖర్చు కలిసి వస్తుంది. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి దీనినే ఉపాధిగా మలుచుకునేందుకు అవకాశం ఉంటుంది. – ఎ.సంధ్యన, బీకామ్ విద్యార్థిని

చదువుతోపాటు..

చదువుతోపాటు టైలరింగ్ నేర్చుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా నచ్చిన మోడల్ దుస్తులు కుట్టించాలంటే చాలా ఖర్చు అవుతోంది. కుట్టడం తెలిస్తే నచ్చిన విధంగా దుస్తులు రూపొందించుకో వచ్చు. బ్లౌజులు, పంజాబీ డ్రెస్‌లు కుట్టడం నేర్పిస్తున్నారు. ఇష్టమైన కోర్సుల్లో తర్ఫీదు పొందడం ఆనందంగా ఉంది. - బి.మైనావతి

ఎంతో ఉపయుక్తం

ప్రస్తుత తరుణంలో బ్యూటీషియన్ కోర్సుకు ఎక్కువ ఆదరణ ఉంది. సౌందర్య పోషణకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీని కోసం పార్లర్‌కు వెళ్లి, చాలా ఖర్చు చేయాలి. అదే బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ పొందితే ఇంట్లోనే సొంతంగా పార్లర్ నిర్వహించుకో వచ్చు. ఒకవైపు చదువుకుంటూనే ఉపయోగకరమైన కోర్సుల్లో ఉచితంగా శిక్షణ పొందడం వల్ల ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. - వై.నవ్య

సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచండి

శ్యామలా సెంటర్: యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక లాలాచెరువు పాఠశాలలో 'ఊరిబడిని కాపాడుకుందాం' కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని యూటీఎఫ్ సంఘ నాయకులు గోపి అప్పారావు తెలిపారు.

పల్లకడియానికి సాగునీరు విడుదల

రాజానగరం: మండలంలోని శ్రీకృష్ణపట్నం పంపహౌస్ ద్వారా పల్లకడియం గ్రామానికి సాగునీటిని సోమవారం ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభించే అవకాశం ఉందన్నారు. కొత్తవెంకటనగరం పంపింగ్ స్కీంకి సంబంధించిన పంప్‌హౌస్‌ను శ్రీకృష్ణపట్నంలో ఇదివరకే సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

ఆటో ప్రచారాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి ఆటో ప్రచారాన్ని సోమవారం స్థానిక శ్యామలా సెంటర్ నుంచి ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, నాయకులు ఎస్.ఎస్.మూర్తి, పూర్ణిమరాజు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ రాంబాబు, నాయకులు కొండలరావు, నల్లారామారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మూడు డ్రెడ్జింగ్ బోట్లు స్వాధీనం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కాతేరులోని అఖండ గోదావరి ఎడమ గట్టు వద్ద అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు డ్రెడ్జింగ్ బోట్లు, 600 టన్నుల ఇసుకను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం, ఏఈఎల్‌బీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. దీనిపై మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

గతంలో ఇచ్చిన పట్టాల సంగతేంటి..?

పట్టాలు చూపుతూ నిరసన ప్రదర్శన చేస్తున్న బాధితులు, నాయకులు

టి.నగర్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పేదలకు అందించిన పట్టాలు ఏం చేస్తారంటూ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన పట్టాలతో కలిసి బాధితులు ధర్నాలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో పేదలను ఎంపిక చేసి పట్టాలు ఇచ్చారన్నారు. వాటిని క్షేత్ర స్థాయిలో భూములు ఇవ్వలేదన్నారు. బూరుగుపూడిలో నీటి ముంపు స్థలాలను ఇచ్చి మోసం చేశారన్నారు. ప్రస్తుతం ఈ పట్టాలు చెల్లుబాటు కావని అధికారులు చెబుతున్నారన్నారు. తక్షణం వాటిని రద్దు చేసి కొత్త పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కడలి సత్యనారాయణ, కర్నాటి శంకర్, వసంతకుమార్, ఏబీవీ సత్యనారాయణ, మార్గాన రాజేంద్రప్రసాద్, సింహాచలం, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాణంలో న్యాయవాదుల పాత్ర కీలకం : ఆదిరెడ్డి

సత్కారం పొందిన న్యాయవాదులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు

టి.నగర్, న్యూస్‌టుడే: బాధితులకు న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కోర్టు పీపీగా రాచపల్లి ప్రసాద్, ప్రభుత్వ ప్లీడర్‌గా సింగ్ సురేంద్రప్రసాద్, అయిదో అదనపు జిల్లా కోర్టుకు ఏపీ పీగా నామా సత్యనారాయణ, తొమ్మిదో అదనపు జిల్లా కోర్టుకు ఏపీపీగా కనక లింగేశ్వరరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ప్రసాద్, కాటం సునీల్ లియోనెల్, కుందేటి రాణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి సోమవారం సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో న్యాయవాదులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వైపు అడుగులు వేయండి

స్వయం మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తాడితోట అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం అసెట్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో మహిళలకు ఉచిత శిక్షణ, కుట్టుమిషన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాల్సి ఉందన్నారు. రాజరాజేశ్వరి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మీ మాట్లాడుతూ మూడు నెలల శిక్షణ తర్వాత కుట్టుమిషన్లు అందజేస్తారన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టైగర్ రెస్క్యూ పరికరాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న హేమరాజ్ సుక్వాల్

రాజానగరం: పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పులిని బంధించేందుకు అవసరమైన పరికరాలపై అటవీశాఖ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో సీనియర్ వన్యప్రాణి వైద్యుడు డా.హేమరాజ్ సుక్వాల్ గతంలో నిర్వహించిన వివిధ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. అనంతరం రెస్క్యూలో వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలో అటవీశాఖ సిబ్బందికి వివరించారు.

దూరవిద్య కేంద్రాన్ని కొనసాగించాలంటూ వినతి

పరిపాలనాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం(ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్)ను యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి(ఏవో) మక్బూద్ ఆలీకి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఏయూ దూరవిద్య కేంద్రం సిబ్బందిని విశాఖపట్టణానికి బదిలీ చేసి కొత్తగా ఎవరినీ నియమించలేదన్నారు. ప్రతి ఆదివారం తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస సమాచారం కూడా లేకుండా కేంద్రాన్ని మూసివేయడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. కనక, శివబాలాజీ, మౌళి, తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్గం..అధ్వానం

క్వారీ నుంచి లాలాచెరువు వెళ్లే మార్గంలో రహదారి దెబ్బతిని పెద్ద గుంత ఏర్పడింది. గతంలో చిన్నదిగా ఉన్న గుంత వాహనాల రద్దీకి పెద్దగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. దీనివల్ల రాత్రి పూట వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. వెంటనే గుంత పూడ్చి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

నిరీక్షణ.. తప్పని యాతన

నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ వద్ద నిత్యం బస్సుల కోసం పెద్దఎత్తున ప్రయాణికులు నిరీక్షిస్తుంటారు. స్వగ్రామాలకు వెళ్లడానికి వేకువజాము నుంచే బస్టాండ్ వద్ద పడిగాపులు కాస్తుంటారు. కానీ బస్సు షెల్టర్ నిర్వహణ అధ్వానంగా ఉండటంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో ఆటోలు నిలపడంతో నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మురుగునీటిలో మంచినీటి పైపులైను

స్థానిక కాతేరు నుంచి కొంతమూరు వెళ్లే మార్గంలో చర్చి సమీపంలోని మంచినీటి కుళాయి కాలువ పొంగిన సమయంలో రోడ్డుకు సమాంతరంగా ఉన్న కుళాయి పూర్తి మురుగులో ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు మురుగునీటిలో నుంచి కుళాయిని తొలగించి, మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పరిమితికి మించి ప్రయాణం

ద్విచక్ర వాహనంపై నిబంధనల ప్రకారం ఇద్దరు ప్రయాణించాలి. కానీ కొందరు ఒకే వాహనంపై నలుగురు, అయిదుగురు ప్రయాణిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరోవైపు చరవాణులు మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారు. సంబంధిత అధికారులు ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రాంగణ ఎంపికల్లో 38 మందికి ఉద్యోగాలు

ఎంపికలకు హాజరైన విద్యార్థులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం దివీస్ లేబొరేటరీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 51 మంది విద్యార్థులు హాజరుకాగా 38 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు. ఎంపికైన వారిలో 29 మంది తమ కళాశాలకు చెందిన వారే ఉన్నారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

కార్మికుడికి న్యాయం చేయాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విధినిర్వహణలో ప్రమాదానికి గురై గాయపడిన కార్మికుడికి పూర్తిస్థాయిలో వైద్యం అందించి, రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ, రైతుకూలీ సంఘం, పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి ఆలీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకుడు భీమశంకరం, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధూ తదితరులు మాట్లాడారు. రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామపరిధిలోని ఐశ్వర్య ఆగ్రో ఫుడ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు ఎస్.కె.కమల్‌బాషా విధినిర్వహణలో భాగంగా పరిశ్రమలో వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై గాయపడ్డారన్నారు. సంబంధిత యాజమాన్యం ఒక్క రూపాయి కూడా వైద్యానికి ఖర్చుచేయడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కార్మికుడికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, బాధితులు

ఎయిడెడ్ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

టి.నగర్, న్యూస్‌టుడే: ఎయిడెడ్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు గుర్తింపు పొందిన ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకరరావు , ప్రతినిధులు రామచంద్రరాజు, రవి చంద్రశేఖర్ మాట్లాడారు. విద్యాశాఖ అనుసరిస్తున్న విధానాలు వల్ల ఎయిడెడ్ వ్యవస్థకు నష్టం కలుగుతుందన్నారు. విద్యా సంస్థల నిర్వహణపై న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయడం లేదన్నారు. సంఘం ప్రతినిధులు రవీంద్రబాబు, వైడివిపిజే ప్రభాకరరావు, విజయమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

కోరుకొండ, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ 56వ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కోరుకొండ పీఆర్‌టీయూ భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సాంబశివరావు ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. 55 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంక్షేమ పోరాటాలు చేసిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్ల రాజారావు, యర్రా ఆగ్నేష్, శివన్నారాయణ, సాదే రాజు, అర్జునరావు, రహీమాబేగం తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగించండి

దానవాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రోడ్డు దుర్వాసన వెదజల్లుతోంది. రెండు రోజులుగా వీధిని శుభ్రం చేయకపోవటంతో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయింది. దీంతో పాఠశాలకు, గ్రంథాలయానికి వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల ముందు చెత్తను శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు.
–న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదురుగా పేరుకున్న చెత్త

అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు ఆమోదం

సాంబమూర్తినగర్(కాకినాడ): వైద్య విద్య పరిధిలో స్పెషాలిటీల వారీగా అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు స్క్రీనింగ్ కమిటీ సిఫార్సులకు వైద్య ఆరోగ్య శాఖ సోమవారం ఆమోదం తెలిపింది. డా.షాహిదా పర్వీన్(ఆర్ఎంసీ, కాకినాడ), డా.ఎం.రామారావు(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.డి.ఉషశ్రీ(ఆర్ఎంసీ, కాకినాడ), డా.ఆర్‌జీ మధు(ఆర్ఎంసీ, కాకినాడ), డా.వి.విజయ భాస్కరరావు(ఆర్ఎంసీ, కాకినాడ), డా.పి.కుసుమ లత(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.ఎన్.దుర్గాప్రసాద్(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.ఎం.ఇందిర(ఆర్ఎంసీ, కాకినాడ), డా.పి.శ్రీదేవి(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.రేమ నాయర్ సర్కార్(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.పి.సుశీల కుమారి(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.ఎస్.కృష్ణంరాజు(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.పి.ఫణికిరణ్(ఆర్ఎంసీ, కాకినాడ) జాబితాలో ఉన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

కోరుకొండ: స్థానిక ప్రభుత్వ రాజబాబు జూనియర్ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులకు సోమవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పీటీఎం 2.0లో భాగంగా కంటి పరీక్షలు చేసి పలువురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. సంబంధిత విద్యార్థులకు అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. పరీక్షల సమయంలో కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలని, ఒత్తిడికి గురికావద్దని సూచించారు.

రేపు ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ

బొమ్మూరు,(హుకుంపేట): హుకుంపేట మండల కార్యాలయంలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పింఛన్లు, ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. దీనిపై వచ్చిన అభ్యంతరాలపై ప్రజా వేదికలో చర్చిస్తారని పేర్కొన్నారు. గ్రామాల వారీగా చేసిన పనులపై సమీక్ష జరుగుతుందన్నారు. ప్రజా వేదికలో డ్వామా డైరెక్టర్ మహేశ్వరావు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రత్నకుమారి, పాల్గొంటారని తెలిపారు.

పాస్‌పోర్ట్ పోయినది

PILLI RAJASEKHAR, S/o Pilli Narayana Murthy (Late), D.No.17-4-2, వినయ్‌విహార్, పంతం వారి వీధి, సీతంపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, A.P. అనునాకు విశాఖపట్నం పాస్‌పోర్ట్ ఆఫీస్ వారు జారీ చేసిన పాస్‌పోర్ట్ నెం.R8506627ను తీసుకుని ది.5-2-2026న ఇంటి నుండి గోకవరం బస్టాండ్ వద్దకు జిరాక్స్ తీయించుటకు వెళ్తుండగా దారిలో పడిపోయినది. ఎంతవెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

Cell: 98660 03023

వెంటాడుతున్న ప్లాస్టిక్ భూతం..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ప్లాస్టిక్ నియంత్రణ అటకెక్కింది. గోదావరి పరిరక్షణలో భాగంగా నదీ తీర ప్రాంతాల్లో దీనిని నిషేధించినా.. క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. అధికారులు నామమాత్రపు తనిఖీల పేరుతో మమ అనిపిస్తున్నారు. వినియోగించిన ప్లాస్టిక్‌ను కాలువల్లో వేస్తుండటంతో గోదావరిలో కలుస్తున్నాయి. దీంతో నది కాలుష్యం పెరుగుతోంది. నగరపాలక సంస్థ అధికారులతో ప్రత్యేక పర్యవేక్షక బృందాలు ఏర్పాటు చేసినా ఉపయోగం లేని పరిస్థితి.

గోదావరి తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలు

సర్వే చేసినా..

గోదావరిలో ప్లాస్టిక్ వ్యర్థాలు కలిసిన నీటినే తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. దీంతో క్యాన్సర్ ముప్పు పెరిగేందుకు అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత పుష్కరాలకు జాతీయ కాలుష్య నియంత్రణ మండలి సర్వే చేపట్టి, వీటి వల్లే నీటి కాలుష్యం పెరిగిందని స్పష్టం చేసింది. ఉభయ గోదావరి జిల్లాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న నగరంలో ప్లాస్టిక్ హోల్‌సేల్ వ్యాపారం భారీ స్థాయిలో జరుగుతోంది. క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు, పార్శిల్ కవర్లు, తాగునీటి ప్యాకెట్ల వినియోగానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.

ప్రత్యామ్నాయంపై కొరవడిన దృష్టి

నగరంలో రోజూ 160 మెట్రిక్ టన్నుల చెత్త విడుదలవుతుంటే 40 మెట్రిక్ టన్నుల వరకూ ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. నగరంలో ఇంటింటా చెత్త సేకరణ ద్వారా తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాల్సి ఉంది. పొడి చెత్తలో వచ్చే వాటిని రీ సైక్లింగ్ చేయాలి. ఈ ప్రక్రియ ఆశించినంత జరగడం లేదు. గతంలో స్వచ్ఛంద సంస్థలు వీటితో టైల్స్, కుర్చీలు, బల్లలు, ఇతర ఆట వస్తువులను తయారు చేసేవి. దీనికి నగరపాలక సంస్థ స్వస్తి పలికింది. ప్రత్యామ్నాయంగా క్లాత్, జ్యూట్ వస్తువులు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. డ్వాక్రా మహిళలను ప్రోత్సహించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంది. నగరంలో సుమారు 6500 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. ఒక్కొక్క సంఘంలో సుమారు 10 మంది వరకూ సభ్యులు ఉన్నారు.

● ఎస్వీవీ మార్కెట్, మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, దేవీ చౌక్, కంబాలచెరువు ప్రాంతాల్లో హోల్‌సేల్ దుకాణాలు ఉన్నాయి. పెళ్లిళ్ల సీజన్‌లో ఎక్కువగా ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేటులు, కప్పులు రోజుకు వేలల్లో విక్రయాలు జరుగుతున్నాయి. యంత్రాంగం ప్రణాళికా బద్ధంగా అడ్డుకట్ట వేస్తే పుష్కరాల నాటికి కొలిక్కి వస్తుంది.

WANTED FACULTY

TO TEACH MATHS, PHYSICS, CHEMISTRY (JEE ADVANCED, JEE MAIN & EAPCET) & JL'S ALL SUBJECTS (MEN) & ADMINISTRATIVE OFFICER (MEN) COMP-OPET, BOARD CLERK, PRO'S (NO LIMIT FOR DESERVING CANDIDATES)

ADITYA JUNIOR COLLEGE
DANAVAIPETA, RAJAHMUNDRY
Cell: 9963376664

లింక్ డాక్యుమెంట్ పోయినది

సప్పా దుర్గా పావని, W/o వాక జగన్‌మోహన్, D.No: 36-8-24, ఆచంట వారి వీధి, ఇన్నీస్‌పేట, రాజమహేంద్రవరం నందు నివసిస్తున్నారు. వీరికి చెందిన రాజమండ్రి రూరల్, కోలమూరు శివారు కొంతమూరు గ్రామం తాలూకు RS No.378/1 మరియు 378/3లో Plot No.110కి చెందిన లింక్ డాక్యుమెంట్ నెం. 3828/1986 కలదు. వాటిని Xerox నిమిత్తం దానవాయిపేటలోని ఆనంద్ స్వీట్స్ సెంటర్ నుండి AVA రోడ్ రామాలయం సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

Cell: 98491 67899

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

ఎయిడెడ్ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

టి.నగర్, న్యూస్‌టుడే: ఎయిడెడ్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు గుర్తింపు పొందిన ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకరరావు , ప్రతినిధులు రామచంద్రరాజు, రవి చంద్రశేఖర్ మాట్లాడారు. విద్యాశాఖ అనుసరిస్తున్న విధానాలు వల్ల ఎయిడెడ్ వ్యవస్థకు నష్టం కలుగుతుందన్నారు. విద్యా సంస్థల నిర్వహణపై న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయడం లేదన్నారు. సంఘం ప్రతినిధులు రవీంద్ర బాబు, వైడీవిపిజే ప్రభాకరరావు, విజయ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సేవలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంగళవారపుపేట వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంకాలం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా నిర్వహిస్తున్న విధంగా విద్యార్థులకు సాయంకాలం అల్పాహార ఏర్పాట్లు చేశారు. సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ సోమవారం అల్పాహారం అందించారు. పదోతరగతి పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ప్రతి రోజు సాయంత్రం వేళల్లో అల్పాహారం అందిస్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	మోరంపూడి:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

నాలుగు రోజులుగా తాగునీరు లేక......

సమస్య: పిడింగొయ్యి పంచాయతీ బుచ్చయ్యనగర్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రావడం లేదు. పిల్లలు, వృద్ధులతో ఇబ్బంది పడుతున్నాం. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. - కె.సీత, స్థానికురాలు

సమస్య: కవలగొయ్యిలో తాగునీరు రావడం లేదు. నీళ్ల కోసం సమీపంలోని బోరు బావులు వద్ద నుంచి తెచ్చుకుంటున్నాం.

- దుర్గ, స్థానికురాలు

సమాధానం: గ్రామ పంచాయతీ పరిధిలో మూడు బోర్ల మోటార్లు పాడైపోయాయి. తాగునీటి కోసం మంచినీటి ట్యాంకర్లను తెప్పించి ప్రజలు ఇబ్బంది పడకుండా చేస్తున్నాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

- పి. నాగవేణి, పిడింగొయ్యి పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, హుకుంపేట

వీధి దీపం అవసరం

సమస్య: హుకుంపేట రైల్వే స్టేషన్ రోడ్డులో ఆటో జంక్షన్ వద్ద వీధి దీపం అవసరం. మలుపు వద్ద వాహనాలు వచ్చే దారిలో చీకటిగా ఉంటోంది. కొన్ని లైట్లు దూరంగా ఉన్నాయి. - రవీంద్ర, స్థానికుడు

సమాధానం: అవసరమైన ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - శ్రీదేవి, గ్రామకార్యదర్శి

– న్యూస్‌టుడే, బొమ్మూరు

గోకులం.. పాడి రైతులకు వరం

మోరంపూడి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, జీవాల సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్ల నిర్మాణానికి రాయితీలు అందిస్తోంది. 2014-2019 తెదేపా ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టింది. అనంతరం వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో వీటిని గాలి కొదిలేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే షెడ్ల నిర్మాణానికి మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గంలో ఉన్న రెండు మండలాలకు 2024-25 సంవత్సరంలో 55 గోకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా ఇప్పటికి 29 పూర్తయ్యాయి. 2025-26 సంవత్సరానికి గాను 25 పరిశీలనకు రాగా 9 షెడ్లు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయి. అర్హత ఉన్న రైతులు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలుపుతున్నారు.

ధవళేశ్వరంలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్డు

పథకానికి అర్హతలు

గోకులం పథకం కింద షెడ్ల నిర్మాణానికి పశువుల పెంపకందారులకు 90 శాతం, గొర్రెలు, మేకలు, కోళ్లు పెంచేవారికి 70 శాతం చొప్పున రాయితీలు అందిస్తారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు. సంబంధిత దరఖాస్తులు రైతు సేవా కేంద్ర, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, పశు వైద్యశాలల్లో అందుబాటులో ఉంటాయి. దాంతో పాటు ఆధార్, నిర్మాణం చేపట్టే భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు పాసు పుస్తకం నకలు సమర్పించాలి. మండలానికి 50 చొప్పున గోకులం యూనిట్లు మంజూరు చేసినట్లు పశు వైద్యాధికారులు తెలిపారు.

అందించే నిధుల వివరాలు ఇలా

రెండు పశువుల యూనిట్ విలువ 1.15 లక్షలు, రాయితీ 1,03,500 వస్తుంది. రైతు వాటాగా రూ. 11,500 చెల్లించాలి. 4 పశువుల యూనిట్ విలువ రూ. 1.85 లక్షలు, రాయితీ 1,66,500, రైతు రూ. 18,500, ఆరు కన్నా ఎక్కువ ఉంటే యూనిట్ విలువ రూ.2 లక్షలు, రాయితీ 1,80,000, రైతు 20 వేలు చెల్లించాలి.

మంజూరుకు చర్యలు తీసుకుంటాం

ఆసక్తి గల సన్న, చిన్నకారు రైతులు పాడి పశువుల సంరక్షణకు గోకులం షెడ్ల నిర్మాణానికి దరఖాస్తులు అందజేస్తే పరిశీలిస్తాం. వాటిని ఉపాధి హామీ పథకం ఉన్నతాధికారులకు పంపి మంజూరుకు కృషి చేస్తాం.

- పి.వెంకట్రావు, మండల పశు వైద్యాధికారి

గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు సత్కారం

రాజానగరం, న్యూస్‌టుడే: దేశరాజధాని దిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కవాతు చేసిన నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎం.హరిప్రియ, కె.వినయ్‌లను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అభినందించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో విద్యార్థులను సన్మానించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులంతా వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి.వెంకటేశ్వరరావు, ఎగ్జామినేషన్స్ డీన్ డి.కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

పల్లకడియానికి సాగునీరు విడుదల

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీకృష్ణపట్నం పంప్‌హౌస్ ద్వారా పల్లకడియం గ్రామానికి సాగునీటిని సోమవారం ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభించే అవకాశం ఉందన్నారు. కొత్తవెంకటనగరం పంపింగ్ స్కీంకి సంబంధించిన పంప్‌హౌస్‌ను శ్రీకృష్ణపట్నంలో ఇదివరకే సుమారు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించారు.

శ్రీకృష్ణపట్నం పంప్‌హౌస్ వద్ద స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల, తదితరులు

విద్యార్థుల సంఖ్యను పెంచండి

శ్యామలాసెంటర్: యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక లాలాచెరువు పాఠశాలలో 'ఊరిబడిని కాపాడుకుందాం' కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని యూటీఎఫ్ సంఘ నాయకులు గోపి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, మోటూరి మంగారాణి, మల్లిపూడి శివాజి, సత్తిబాబు, రమణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించండి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాజపా మద్దతునిచ్చిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బార్ సభ్యులు, న్యాయవాదులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. బార్ కౌన్సిల్‌కు పోటీచేస్తున్న జనపరెడ్డి పృధ్వీరాజు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, బ్రహ్మానందరెడ్డి, వజ్రాల చంద్రశేఖర్, పి.పద్మావతిలను గెలిపించాలని కోరారు. ఆర్టీసీకి చెందిన భవనంలో కోర్టు నడుస్తోందని, త్వరలోనే శాశ్వత భవనాన్ని కోర్టుకు కేటాయిస్తామని ప్రకటించారు. అలాగే కోర్టు స్థాయిని పెంచాలనే ప్రతిపాదన ఉందని, పూర్తిస్థాయిలో భవన నిర్మాణం చేపట్టిన తర్వాత ఇది కార్యరూపం దాల్చుతుందని చెప్పారు. విశాలమైన ప్రాంగణాన్ని బార్ అసోసియేషన్‌కు కేటాయించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 38 మందికి ఉద్యోగాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం దివీస్ లేబొరేటరీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 51 మంది విద్యార్థులు హాజరుకాగా 38 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే తెలిపారు. ఎంపికైన వారిలో 29 మంది తమ కళాశాలకు చెందిన వారే ఉన్నారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

కేంద్రాన్ని కొనసాగించాలని వినతి

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం(ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్)ను యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి(ఏవో) మక్సూద్ ఆలీకి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఏయూ దూరవిద్య కేంద్రం సిబ్బందిని విశాఖపట్టణానికి బదిలీ చేసి కొత్తగా ఎవరినీ నియమించలేదన్నారు. ప్రతి ఆదివారం తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస సమాచారం కూడా లేకుండా కేంద్రాన్ని మూసివేయడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. కనక, శివబాలాజీ, మౌళి, తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రహదారులకు మహర్దశ

కడియం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రాకతో గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మండల కేంద్రమైన కడియంలో రూ. 6.5కోట్లతో నిర్మించనున్న కడియం-దుళ్ల రహదారి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రూ. 2.60కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన కడియం-జేగురుపాడు కెనాల్ రహదారిని స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలో రూ.45కోట్లతో రహదారుల అభివృద్ధి, కడియపులంకలో పీహెచ్‌సీ నిర్మాణ పనులు వేగవంతం చేయడమే గాక పొట్టిలంక, వీరవరం, దుళ్ల, మురమండ గ్రామాల్లో ఆసుపత్రుల నిర్మాణానికి సుమారు రూ.52 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామస్థులు వేగవంతమైన మౌలికవసతుల రూపకల్పనలో భాగంగా ఆక్రమణలు తొలగించే చర్యలను స్వచ్ఛందంగా ప్రారంభించాలని సూచించారు. కడియపులంకలో రూ.5కోట్లతో తలపెట్టిన ఎకో-టూరిజం ప్రాజెక్టును అడ్డుకోవద్దని, అదే జరిగితే కేంద్రం నుంచి నిధుల వచ్చే అవకాశాలు తగ్గుతాయని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కడియంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

సమస్యల పరిష్కారం కోరుతూ సీఎంకు లేఖలు

రంగంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ లేఖాస్త్రాల ఉద్యమం చేపట్టింది. దీనిలో భాగంగా సోమవారం రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖలు రాశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, పింఛనుదారులకు బకాయిలు చెల్లించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పీఆర్సీకి ఛైర్మన్‌ను నియమించాలని లేఖల్లో ప్రధానంగా కోరారు. ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి, యూటీఎఫ్ నాయకుడు ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అత్యవసర సమావేశం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఛాంబర్ అధ్యక్షుడు తవ్వా సూర్యనారాయణమూర్తి(రాజా) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ నెల 12న (గురువారం) మధ్యాహ్నం 12 గంటల వరకు రాజమహేంద్రవరంలో దుకాణాలు మూసివేసి బంద్ పాటించాలని తీర్మానించారు. బంద్ నుంచి పాలు, కూరగాయలు, ఔషధాల దుకాణాలు, హోటళ్లను మినహాయించామని ఛాంబర్ అధ్యక్ష, కార్యదర్శులు రాజా, శ్రీనివాస్ తెలిపారు.

ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి

మండపేట, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు కోరారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్‌కార్డు జారీచేసే ప్రక్రియలో భాగంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వే పూర్తిచేసినవారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అర్హతలున్నవారందరికి సంక్షేమ పథకాలు అందిస్తారని వివరించారు.

అధ్వానం.. రాకపోకలకు అవరోధం

బొమ్మూరు జీపీఆర్ రోడ్డుకు వెళ్లే మార్గం గుంతలతో అధ్వానంగా ఉంది. ఇదే రోడ్డు నుంచి పాత బొమ్మూరుకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆ ప్రాంత సమీపంలో వీధి దీపాలు లేక నిర్మానుష్యంగా ఉండటంతో బయటకు రావాలంటే భయమేస్తోందని స్థానికులు వాపోతున్నారు. సచివాలయం-1కు వెళ్లే మార్గం అతుకుల బొంతలా ఉందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కార్యదర్శి కాశీ స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి అటవీ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం అటవీ సర్కిల్ సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి అన్నారు. దివాన్‌చెరువు రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో పుణె రెస్క్యూబృందంలోని ఐదుగురు సభ్యులతో స్థానిక అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎఫ్ మూర్తి మాట్లాడుతూ మన జిల్లాలో సైతం వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన రెస్క్యూ పరికరాలను సిద్ధం చేసుకుంటున్నామని, తమిళనాడు నుంచి ఈ నెలాఖరులోగా ఇందుకు సంబంధించిన పరికరాలు రానున్నాయని చెప్పారు. ఇక్కడ వైల్డ్‌లైఫ్ రెస్క్యూ సెంటర్, డిస్పెన్సరీ కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వోలు ప్రభాకరరావు, శివకుమార్, ఎన్టీసీఏ ప్రతినిధి రాజశేఖర్, క్షేత్రసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ మూర్తి

టైగర్ రెస్క్యూ పరికరాలపై సూచనలు

రాజానగరం: పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పులిని బంధించేందుకు అవసరమైన పరికరాలపై అటవీశాఖ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో సీనియర్ వన్యప్రాణి వైద్యుడు డా. హేమరాజ్ సుక్వాల్ గతంలో నిర్వహించిన వివిధ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. అనంతరం రెస్క్యూలో వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలో అటవీశాఖ సిబ్బందికి వివరించారు.

అవగాహన కల్పిస్తున్న డా.హేమరాజ్ సుక్వాల్

అలంకారప్రాయంగా సంపద కేంద్రాలు

శాటిలైట్ సిటీ గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఈ ఒక్క గ్రామంలోనే కాకుండా పలు గ్రామాల్లో కార్యకలాపాలు లేక అలంకారప్రాయంగా మిగిలాయి. దీంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. గ్రామాల్లో సేకరిస్తున్న తడి, పొడి చెత్తలో ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తుండటంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. గ్రామంలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయి, మురుగు కాలువల్లో చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

WANTED FACULTY
TO TEACH MATHS, PHYSICS, CHEMISTRY
(JEE ADVANCED, JEE MAIN & EAPCET) &
JL'S ALL SUBJECTS (MEN) &
ADMINISTRATIVE OFFICER (MEN)
COMP-OPET, BOARD CLERK, PRO'S
(NO LIMIT FOR DESERVING CANDIDATES)
ADITYA JUNIOR COLLEGE
DANAVAIPETA, RAJAHMUNDRY
Cell: 9963376664

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు

కోరుకొండ: పీఆర్‌టీయూ 56వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కోరుకొండ పీఆర్‌టీయూ భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సాంబశివరావు ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. 55 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంక్షేమ పోరాటాలు చేసిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్ల రాజారావు, యర్రా ఆగ్నేష్, శివన్నారాయణ, సాదే రాజు, అర్జునరావు, రహీమాబేగం తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ట్రాక్టర్లు ఎప్పుడు బాగుచేస్తారు..?

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట పంచాయతీలో మూడు ట్రాక్టర్లు కొన్ని నెలలుగా పని చేయడం లేదు. ఇంజిన్, బాడీ ప్రాంతాల్లో సమస్యలు ఎక్కువగా ఉండటంతో రెండు ట్రాక్టర్లు మాత్రమే చెత్తను సేకరిస్తున్నాయి. దీంతో గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పడటం లేదు. ట్రాక్టర్ల మరమ్మతులకు కనీసం రూ.3.50 లక్షలు అవసరమని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. నిధుల కొరత వల్ల చిన్న చిన్న మరమ్మతులు పెద్దగా మారుతున్నాయి. తక్కువ మొత్తంలో పరిష్కరించే సమస్యకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

హుకుంపేటలో మరమ్మతులకు నోచుకోని ట్రాక్టర్లు

మేకప్ చెరువు నిత్య దుర్గంధం

మేకప్ చెరువు ఎప్పుడు చూసినా రోడ్డుపై పారుతున్న కాలువతో, ఇరువైపులా నెలల తరబడి చెత్త పేరుకుపోయి కనిపిస్తోంది. పంచాయతీ కార్యాలయానికి సమీపంలో ఉన్నప్పటికి శుభ్రత మాత్రం కరవవుతోంది. పారిశుద్ధ్య నివారణకు అవసరమైన ట్రాక్టర్లు అందుబాటులో ఉంటే గ్రామంలో వ్యర్థాలతో సమస్య ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్యపై గ్రామకార్యదర్శి శ్రీదేవి ఉన్నతాధికారులతో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేపు సామాజిక తనిఖీ

బొమ్మూరు, (హుకుంపేట): హుకుంపేట మండల కార్యాలయంలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పింఛన్లు, ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో వచ్చిన అభ్యంతరాలపై ప్రజా వేదికలో చర్చిస్తారని పేర్కొన్నారు. గ్రామాల వారీగా ఇప్పటికే పూర్తిచేసిన పనులపై సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా వేదికలో డ్వామా డైరెక్టర్ మహేశ్వరావు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రత్నకుమారి, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు తూ॥గో॥జిల్లా, రంగంపేట మండలం, రంగంపేట గ్రామ కచేరి వీధి, ఇ.నెం. 3-2 కాపురస్తులు పెండ్యాల సత్యనారాయణ గారి కుమారుడు సుధీర్ (మొబైల్ నెం. 73823 72013) మరియు సుధీర్ గారి భార్య వియ్యూరి వైష్ణవి గార్లు మాకు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునదేమనగా,

మా క్లయింట్లు దిగువ షెడ్యూలు దాఖలా 1వ అయిటం ఆస్తిని కాకినాడ జిల్లా, శహపురం గ్రామ కాపురస్తులు గుబ్బల జోగి మహేశ్వరరావు మరియు 2వ అయిటము ఆస్తిని బాపట్ల జిల్లా, బాపట్ల పట్టణ కాపురస్తులు కొల్లిపర ప్రవజి గార్ల వద్ద నుండి కొనుగోలు చేయుచున్నారు. ఇందుకు సంబంధించి ఎట్టి అభ్యంతరములు ఉన్నను దిగువ ఉదహరించిన మాకు వారం రోజులలోగా లిఖితపూర్వకముగా తెలియపర్చవలెను. లేనియెడల సదరాస్తి నిర్వివాద నిష్చేచి ఆస్తిగా పరిగణించబడును.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబు రిజిస్ట్రీ, వెంకటాపురం రెవెన్యూ గ్రామం తాల్కు, స.నెం. 125/2A, ప్లాటు నెం.14, ఎల్.పి.ఎమ్. నెం.351.

అయిటం నెం.1 : విస్తీర్ణము 108 చ॥గ॥

హద్దులు: తూర్పు: 21 అడుగులు - ఇతరుల తాలూకు ఖాళీస్థలం, పడమర: 20 అడుగులు - ప్లాను దాఖలా 33 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 44 అడుగులు - ప్లాటు నెం.14 తాలూకు స్థలము, దక్షిణం: 51 అడుగులు - ప్లాను దాఖలా ప్లాటు నెం.13 తాలూకు స్థలము,

అయిటం నెం.2 : విస్తీర్ణము 94 చ॥గ॥

హద్దులు: తూర్పు: 21 అడుగులు - ఇతరుల తాలూకు ఖాళీస్థలం, పడమర: 20 అడుగులు - ప్లాను దాఖలా 33 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 38 అడుగుల 6 అంగుళాలు (ప్లాను ప్రకారం 39 అడుగుల 6 అంగుళాలు): ప్లాటు నెం.15 తాలూకు స్థలము, దక్షిణం: 44 అడుగులు - ప్లాటు నెం.14 తాలూకు స్థలము.

యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

గాదం సత్యప్రభాకరరావు, న్యాయవాది
కాకినాడ, డో.నెం. 67-1-43/3, అశోక్‌నగర్, కాకినాడ
09-02-2026. మొబైల్ నెంబర్: 94417 12729

మోతాదు మించితే.. ప్రమాదమే

రాజానగరం, న్యూస్‌టుడే: వ్యవసాయ, వాణిజ్య పంటల సాగులో మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని అధికారులు తెలియజేస్తున్నారు. కొన్ని నెలలుగా క్షేత్రస్థాయి నుంచే జిల్లా యంత్రాంగం యూరియా వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. అయితే అన్నదాతలు మాత్రం అధిక మొత్తంలో ఎరువుల వాడకానికే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు రాజానగరంలో సుమారు 2150 మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగించారు.

కరపత్రాలతో రైతులకు అవగాహన

✦ ప్రస్తుత సీజన్‌లో నియోజకవర్గం వ్యాప్తంగా 30 వేల ఎకరాలకు పైగా భూముల్లో రైతులు వివిధ పంటలను సాగుచేస్తున్నారనే అంచనాతో యంత్రాంగం ఆ మేరకు యూరియా ఆవసరాలను గుర్తిస్తూ చర్యలు చేపడుతోంది. దీనికి సంబంధించిన కరపత్రాలతో రైతులకు అవగాహన కల్పిస్తోంది. రైతుల భాగస్వామ్యంతోనే వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అదనపు యూరియా వద్దని భూమిని, సాగునీటిని, మొక్కలను, పర్యావరణాన్ని రక్షించే ధ్యేయంతో గ్రామాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది..

✦ యూరియా ఎక్కువ వాడకంతో భూమిలో ఆమ్లగుణం పెరిగి సూక్ష్మపోషకాల సమతుల్యత, స్థూలపోషకాల నిష్పత్తి తగ్గి భూసారం, పర్యావరణం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మొక్కల కాండం మెత్తపడటం, వ్యాధినిరోధక శక్తి తగ్గి చీడపీడల ఉధృతి పెరిగేందుకు కారణమవుతుంది. ఈ నేపథ్యంలో సమతుల, సమగ్ర పోషకాలతోనే రక్షణను రైతులు గుర్తించాలి.

✦ రాజానగరం మండలంలో ప్రస్తుత సీజన్లో వరి-9,600, పొగాకు-350, మామిడి, జీడిమామిడి, ఆయిల్ పామ్ తదితర ఉద్యాన పంటలన్నింటిని కలిపి సుమారు 28,000 ఎకరాల్లో పండిస్తున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ కె.సూర్యరమేష్

ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం..



అధిక యూరియా వాడకం మాత్రమే కాదు.. పంట అవశేషాలను కాల్చడం వంటి అంశాలను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం. సమతుల ఎరువు, సమగ్రపోషకాలతో కలిగే లాభాలను క్షేత్రస్థాయి నుంచి అధికారుల పరిశీలనల వరకు విన్నవిస్తున్నాం. గత సీజన్ కంటే ఈ సారి వరి విస్తీర్ణం కొంతవరకు పెరిగింది. అవసరం మేరకు యూరియాను రైతు సేవా కేంద్రాల్లో ఉంచుతున్నాం.

- ఎ.కళ్యాణ్ సూర్యకుమార్, మండల వ్యవసాయాధికారి, రాజానగరం

కళ్లద్దాలతో విద్యార్థులు, సిబ్బంది

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

కోరుకొండ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ రాజబాబు జూనియర్ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులకు సోమవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పీటీఎం 2.0లో భాగంగా కంటి పరీక్షలు చేసి పలువురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. సంబంధిత విద్యార్థులకు అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. పరీక్షల సమయంలో కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలని, ఒత్తిడికి గురికావద్దని సూచించారు. ప్రిన్సిపల్ డి.కృష్ణకిషోర్, రమతి తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మంచితనం, ప్రేమ, ఆప్యాయతలతో మా అందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటిదైవం శ్రీ ముంద్రు వీరరాఘవరావు గారి మృతి మాకు తీరని లోటు. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. ముంద్రు వీరరాఘవరావు గారు
జననం: 26-7-1945 మరణం: 30-01-2026
కోరుకొండ

భార్య: శ్రీమతి వెంకటలక్ష్మి
కుమారుడు: ముంద్రు హరికృష్ణ కోడలు: శ్రీమతి సత్య
కుమార్తె : పరిమి మాధురి అల్లుడు: రాధాకృష్ణ
మనుమలు, మనుమరాండ్రు: ముంద్రు లేఖ్య శ్రీరమ్య, ముంద్రు భాగ్యశ్రీలక్ష్మి, పరిమి రామానాయుడు, పొట్లూరి శ్రీశృతి - ధీరజ్
మునిమనుమడు : అరీవ్ కృష్ణ మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం : ది.11-02-2026 బుధవారం, కోరుకొండలో మా స్వగృహమునందు జరుపబడును.

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఉండ్రాజవరం : గర్భిణులు పండ్లు, పౌష్టికాహారం తీసుకోవటం వల్ల ప్రసవం సులభతరం అవుతుందని స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు ఆయేషా ఖాన్ తెలిపారు. ఉండ్రాజవరం పీహెచ్‌సీలో సుమారు 35 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఆర్.ఉషాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నిడదవోలు : స్థానిక గాంధీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ఈ కారణంగా పురపాలక సంఘ కార్యాలయ ప్రాంతం, రైల్వేస్టేషన్ రహదారిలో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నిడదవోలు : లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకుడు జువ్వల రాంబాబు కోరారు. రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని సోమవారం ఏపీ ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల రాష్ట్ర నాయకురాలు దిద్దే దయామణి ఆవిష్కరించారు. ● ఐఎఫ్‌టీయూ అనుబంధ కార్మిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్ సమావేశం నిర్వహించి గోడ పత్రిక ఆవిష్కరించారు. నాయకులు తీపర్తి వీర్రాజు, పామర్తి సత్యనారాయణ, రవ్వ సురేష్‌బాబు పాల్గొన్నారు.

వీరభద్రుని సంబరం

తాళ్లపూడి : వేగేశ్వరపురంలో సోమవారం సాయంత్రం వీరభద్రుని సంబరం ఘనంగా నిర్వహించారు. ఉదయం గోదావరి నది వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

స్పందనకు వందనం

శుభ్రం చేయించారు..

దేవరపల్లి : దేవరపల్లి మండలం త్యాజంపూడిలోని ఎస్సీ ప్రాంతంలో చెత్త చెదారం పేరుకుపోయి, మురుగు కాలువలు మూసుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను ఇన్‌ఛార్జి కార్యదర్శి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

నీటి వృథాకు అడ్డుకట్ట..

తాళ్లపూడి : అన్నదేవరపేట జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని గేట్‌వాల్వ్ లీకై తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి లీకులను సరిచేయించి తాగునీటి వృథా అరికట్టారు.

తుప్పలు తొలగించరూ..

సమస్య: గుడ్డిగూడెం బీసీ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి. పక్కనున్న మహిళా సమాఖ్య భవనంలో చుట్టూ మరీ దారుణంగా ఉంది. శుభ్రం చేయించాలని పంచాయతీ పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- నాగేశ్వరరావు, స్థానికుడు

సమాధానం: పంచాయతీ కార్యదర్శికి చెప్పి శుభ్రం చేయిస్తాం.

- రాజ్‌మనోహర్, ఎంపీడీవో

– న్యూస్‌టుడే, గోపాలపురం

సమస్య : తాళ్లపూడిలోని మాంటిస్సోరీ పాఠశాల వీధిలో డ్రెయిన్‌లో పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. మురుగు పారడం లేదు. ఇటుగా పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

-కె.శ్రీనివాసు, తాళ్లపూడి

సమాధానం : మురుగు కాలువలో పిచ్చిమొక్కల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

- సుభద్ర, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

మరమ్మతులు చేయరూ..

సమస్య : కొవ్వూరు రాజీవ్ కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. సాయంత్రమైతే దోమలు, రాత్రయితే చీకటితో ఇబ్బంది పడుతున్నాం.

- ఎం.శాంతమ్మ, స్థానికురాలు

సమాధానం : పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.

- సందీప్, మున్సిపల్ ఏఈ

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

ప్రచార ఆర్భాటం.. పనులు నామమాత్రం

పరిశీలన

● అసంపూర్తిగా రైతు భరోసా(సేవా) కేంద్రాలు

న్యూస్‌టుడే, దేవరపల్లి, గోపాలపురం

మాది రైతు ప్రభుత్వం.. వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామంటూ ప్రచారం చేసుకున్న వైకాపా సర్కార్ అట్టహాసంగా రైతు భరోసా (సేవా) కేంద్రాలను ప్రారంభించింది. గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో పలు గ్రామాల్లో భవనాలు పూర్తి కాలేదు. ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. రైతులు, వ్యవసాయశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది సభలు, సమావేశాలు పెట్టుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని 9 మండలాల్లో 176 రైతు సేవా కేంద్రాలకు 137 భవనాలు మాత్రమే వినియోగంలో ఉండగా 39 వివిధ దశల్లో నిలిచిపోయాయి.

డివిజన్‌లో ఇలా...

నియోజక వర్గం	రైతుసేవా కేంద్రాలు	పూర్తి కానివి
గోపాలపురం	61	13
కొవ్వూరు	53	16
నిడదవోలు	62	10

ఎక్కడెక్కడ అంటే..

దేవరపల్లి మండలంలోని బంధపురంలో భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాలేదు. ● యాదవోలు-1 సేవా కేంద్రం నిర్మాణం పూర్తయినా తలుపులు, కిటికీలు అమర్చలేదు. ● యాదవోలు-2 పునాది స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. ● లక్ష్మీపురం, త్యాజంపూడి గ్రామాల్లో భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. ● నల్లజర్ల మండలంలో అయ్యవరంలో భవన నిర్మాణం పూర్తయినా ప్రారంభించలేదు. ● గోపాలపురం మండలంలో పెద్దగూడెం, గోపవరం, హుక్కుంపేట, రాజంపాలెం, గోపాలపురం-2, ప్రాంతాల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. ● కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల్లో పలు ప్రాంతాల్లో భవనాలు సేవలకు దూరంగా ఉన్నాయి.

గోపాలపురం మండలం రాజంపాలెంలో 90 శాతం పనులు పూర్తయి నిరుపయోగంగా..

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

క్షేత్రస్థాయిలో భవనాలను పరిశీలిస్తాం. నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు నిర్మాణాల పూర్తికి చర్యలు తీసుకుంటాం. – ఎం.వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ, గోపాలపురం

సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ మూర్తి

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి అటవీ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం అటవీ సర్కిల్ సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి అన్నారు. దివాన్‌చెరువు రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో పుణె రెస్క్యూబృందంలోని ఐదుగురు సభ్యులతో స్థానిక అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎఫ్ మూర్తి మాట్లాడుతూ మన జిల్లాలో సైతం వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన రెస్క్యూ పరికరాలను సిద్ధం చేసుకుంటున్నామని, తమిళనాడు నుంచి ఈ నెలాఖరులోగా ఇందుకు సంబంధించిన పరికరాలు మనకు రానున్నాయని చెప్పారు. ఇక్కడ వైల్డ్‌లైఫ్ రెస్క్యూ సెంటర్, డిస్పెన్సరీ కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వోలు ప్రభాకరరావు, శివకుమార్, ఎన్‌టీసీఏ ప్రతినిధి రాజశేఖర్, క్షేత్రసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టైగర్ రెస్క్యూ పరికరాలపై..

పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పులిని బంధించేందుకు అవసరమైన పరికరాలపై అటవీశాఖ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో సీనియర్ వన్యప్రాణి వైద్యుడు డా. హేమరాజ్ సుక్వాల్ గతంలో నిర్వహించిన వివిధ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. అనంతరం రెస్క్యూలో వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలో అటవీశాఖ సిబ్బందికి వివరించారు.

ప్రమాద సమయంలో అండగా తెదేపా సభ్యత్వం

చాగల్లు : ప్రతి కార్యకర్తకు తెదేపా అండగా ఉంటుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. చాగల్లులో ఆధునికీకరించిన పీహెచ్‌సీ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఇందుకు నిధులు సమకూర్చిన స్థానికుడు కోడూరి వెంకట శ్రీనివాస్‌ను సత్కరించారు. ఇటీవల మృతి చెందిన దారవరానికి చెందిన తెదేపా కార్యకర్త ఎల్.సురేష్ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బీమా పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి

నల్లజర్ల, న్యూస్‌టుడే : సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని ఎమ్మెల్యే వెంకటరాజు పేర్కొన్నారు. ఇటీవల మృతి చెందిన పోతవరానికి చెందిన తెదేపా కార్యకర్త హేమలక్ష్మణ్ సింగ్ తివారీ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సోమవారం పరామర్శించి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జమ్ముల సతీష్, మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, పసుమర్తి ప్రభాకరరావు, రతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : సురక్షితమైన బ్యాంకు లావాదేవీలతో ఆర్థిక భద్రత పొందాలని వాడపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు అవినాష్ పేర్కొన్నారు. రిజర్వు బ్యాంక్ ఆర్థిక వారోత్సవాల సందర్భంగా సీతంపేటలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ విభాగం కొవ్వూరు కౌన్సిలర్ డి.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత-2026, రిజర్వుబ్యాంకు వారోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. అక్షరాస్యత కౌన్సిలర్ దేవి, అసిస్టెంట్ మేనేజరు ఉపేంద్ర, గ్రామ కార్యదర్శి, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బ్యాంకు అధికారులు

రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులకు సత్కారం

రాజానగరం, న్యూస్‌టుడే: దేశరాజధాని దిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కవాతు చేసిన నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎం.హరిప్రియ, కె.వినయ్‌లను వీసీ ఎస్.ప్రసన్నశ్రీ సోమవారం అభినందించారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులను సన్మానించారు. మిగిలిన విద్యార్థులంతా వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

రూ.లక్షలు వృథా.. ప్రయాణికులకు తప్పని అవస్థ

నల్లజర్ల, న్యూస్‌టుడే : ప్రయాణికుల మండలం అనంతపల్లి శివారులోని వీరవల్లి టోల్‌ప్లాజా నుంచి ఘంటావారిగూడెం వరకు 20 కి.మీ. పొడవునా జాతీయ రహదారి పక్కన ఏడు మరుగుదొడ్లు నిర్మించారు. తర్వాత కాలంలో వీటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారై, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.1.50 లక్షలు చొప్పున వెచ్చించారు. పర్యవేక్షణ లోపం కారణంగా ప్రారంభంలోనే పైపులు, బేసిన్లు ఇతర సామగ్రి చోరీకి గురయ్యాయి. మరికొన్నింట సామగ్రి దెబ్బతిన్నాయి. వెరసి నిరుపయోగంగా మారాయి. మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఎన్‌హెచ్ఏఐ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి, రక్షణ చర్యలు చేపడతామన్నారు.

నల్లజర్లలో నిరుపయోగంగా..

మూడు డ్రెడ్జింగ్ బోట్లు స్వాధీనం

కంబాలచెరువు : కాతేరులోని అఖండ గోదావరి ఎడమ గట్టు వద్ద అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు డ్రెడ్జింగ్ బోట్లు, 600 టన్నుల ఇసుకను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం, ఏజీఎల్‌బీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. దీనిపై మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

కల్వర్టుపై రక్షణ కరవు

మండలంలోని పాలంగి, జంగం చెరువు ప్రాంతంలో ప్రధాన రహదారిపై కల్వర్టు శిథిలావస్థకు చేరింది. తూర్పు భాగంగా గోడ పడిపోయింది. తణుకు నుంచి ఉండ్రాజవరం మీదుగా నిడదవోలు, రాజమహేంద్రవరం వైపునకు ఇటుగానే రావాల్సి ఉంటుంది. దీంతో వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. కల్వర్టుపై రక్షణ గోడ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయం ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

హడలెత్తిస్తున్న మలుపు

దేవరపల్లి మండలం యర్నగూడెం-యాదవోలు రహదారిలోని గ్రామ శివారులో ఉన్న మలుపు వాహనదారులను హడలెత్తిస్తోంది. నిడదవోలు నుంచి యర్నగూడెం మీదుగా పొంగుటూరు వెళ్లడానికి కీలకమైన మార్గం కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపులో సూచిక లేకపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోంది. ఈ విషయం ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి సూచిక ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.– న్యూస్‌టుడే, దేవరపల్లి

అడ్డ రోడ్డులో అవస్థలు

వాదాలకుంట నుంచి దేవరపల్లి వెళ్లే అడ్డ రోడ్డులో ప్రమాదకరమైన మలుపు ఉంది. అక్కడ రోడ్డు పక్కన నిర్మాణ వ్యర్థాలు, చెత్తచెదారం వేస్తున్నారు. అవి రహదారిపైకి వచ్చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో అటుగా వెళ్లేవారు ఏ మాత్రం మార్జిన్ దిగినా ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అక్కడ వేసిన వ్యర్థాలను ఇప్పటికే పలుమార్లు తొలగించామని, ఇకపై అక్కడ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, గోపాలపురం

ఎత్తిపోతల దస్త్రాలు స్వాధీనం

తాళ్లపూడి, న్యూస్‌టుడే : మండలంలోని వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకానికి సంబంధించి అందుబాటులో ఉన్న దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేకాధికారి దుర్గగురవయ్య తెలిపారు. దస్త్రాలు స్వాధీనం చేయాలని గత అధ్యక్షుడు కైగాల రాంబాబుకు సూచించినా గడువులోగా స్పందించకపోవడంతో తహసీల్దార్ లక్ష్మీలావణ్య, హెచ్‌సీ ముదాయ్ సమక్షంలో సోమవారం పథకానికి సంబంధించి గదికి వేసిన తాళాన్ని తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మిగిలిన దస్త్రాలను త్వరగా అందించకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కుక్క దాడిలో గాయాలు

పెరవలి : మండలం నడపల్లికోటలో కప్పల ఇజ్రాయేలు సోమవారం పిల్లలను పాఠశాలలో దింపి వస్తుండగా కుక్క దాడిచేసి ఎడమ కాలును గాయపరిచింది. ఆయనకు కానూరు పీహెచ్‌సీలో వైద్యులు ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి పంపారు.

ఖండన ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామం, డోర్.నెం.10-90, నివాసంగల పెనుమర్తి శ్రీనాథ్ గారి భార్య పెనుమర్తి సిరివెన్నెల గారి సంజాయిషీ మేరకు ఈ దిగువ ప్రకటన ఇవ్వడమైనది.

మా క్లయింటు అమ్మమ్మ గారు, కొరారు వీర్రాజు గారి భార్య రత్నం అనే సత్య వెంకట రమణరత్నం గారు మరియు మా క్లయింటు అమ్మమ్మ గారి తల్లి గారు కోడూరి (లేటు) చిన వెంకట్రావు గారి భార్య అప్పాయ్యమ్మ గారు ది.24-10-2025న ఈనాడు తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్‌లో వేసిన అసత్య సంగతులతో మా క్లయింటు ఆస్తులకు సంబంధించి ప్రచురించిన అసత్య ప్రకటనకు ఖండన ప్రకటన.

పైన పేర్కొన్న మా క్లయింటు అమ్మమ్మ గారు కొరారు రత్నం అనే సత్య వెంకట రమణరత్నం గారు మా క్లయింటు పేరిట చాగల్లు మండలం, మల్లవరం గ్రామం తాలూకు,రి.స.నెం.245-3, ఎల్.పి.నెం.771 తాలూకు య.0.4130 సెంట్లు భూమి దానా పట్టా, దస్తావేజు నెం.1442/2025 ద్వారా దఖలు పరిచి, సంపూర్ణ హక్కులతో, నాడే స్వాధీనం చేసియున్నారు.

మరియు పైన పేర్కొన్న మా క్లయింటు అమ్మమ్మ గారి తల్లి గారు కోడూరి అప్పాయ్యమ్మ గారు మా క్లయింటు పేరిట చాగల్లు మండలం, మల్లవరం గ్రామం తాలూకు, రి.సె.నం. 245/2బి, 245/2సి, 245/4ఎ, 245/4బి, 245/5, 245/6, ఎల్.పి.నెం.773 తాలూకు య.0.4190 ట్లు దానపట్టా, దస్తావేజు నెం.1443/2025 ద్వారా దఖలు పరిచి, సంపూర్ణ హక్కులతో నాడే స్వాధీనం చేసియున్నారు.

దరిమిలా మా క్లయింటు పైన పేర్కొన్న భూములకు రెవెన్యూ రికార్డులలో తన పేరు నమోదు చేయించు కొని, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నారు. పై ఆస్తులకు సంబంధించి మా క్లయింటుకు తప్ప, మరెవ్వరికీ ఎటువంటి హక్కులు, స్వాధీనం లేవు.

N.V.హయగ్రీవరావు, అడ్వకేట్
కాకినాడ. డో.నెం. 21-1-7, సాలిపేట,
ది.09-02-2026 కాకినాడ. సెల్: 98495 99091

దూరవిద్య కేంద్రాన్ని కొనసాగించాలంటూ వినతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం(ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్)ను యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారి(ఏవో) మక్బూద్ ఆలీకి వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఏయూ దూరవిద్య కేంద్రం సిబ్బందిని విశాఖపట్టణానికి బదిలీ చేసి కొత్తగా ఎవరినీ నియమించలేదన్నారు. ప్రతి ఆదివారం తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస సమాచారం కూడా లేకుండా కేంద్రాన్ని మూసివేయడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. కనక, శివబాలాజీ, మౌళి, తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆ రోడ్డులో దుమ్ము కొట్టుకుపోవాల్సిందే

నిడదవోలు-పెరవలి ర.భ.శాఖ రహదారిలో ప్రయాణమంటే దుమ్ము కొట్టుకుపోవాల్సిందేనని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఈ రహదారిపైకి వచ్చిన కొద్దిసేపటికే దుమ్ము, ధూళితో నిండిపోయి మనిషిని గుర్తించడమూ కష్టమేనంటున్నారు. ఈ కారణంగా పలువురు శ్వాసకోశ వ్యాధులకూ గురవుతున్నారన్నారు. ఈ రహదారి పక్కన ఇళ్లు ఉన్నవారి పాట్లు చెప్పనక్కర లేదని పేర్కొంటున్నారు. రహదారి పూర్తిగా గుంతలతో నిండి ఉండటంతో దుమ్ము, ధూళి రేగి ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం రహదారిని నిత్యం తడిపినా దుమ్ము, ధూళిని కొంత వరకు అరికట్టవచ్చునని పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

నైతిక విలువల పెంపు దిశగా బోధన

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : చదువుతో పాటు నైతిక విలువలు, సామాజిక దృక్పథం పెంపు దిశగా బోధన స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుందని నన్నయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జి.వెంకట్రావు అన్నారు. కుమారదేవంలోని శ్రీలక్ష్మీ శాంతి విద్యానికేతన్ పదో తరగతి విద్యార్థుల 40వ వీడ్కోలు వేడుక సోమవారం నిర్వహించారు. విద్యానికేతన్ డైరెక్టర్ మల్లిన ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత వహించగా వెంకట్రావు, ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు మధిర విజయ్‌కుమార్, పల్లవి, తెదేపా నాయకుడు వట్టికూటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎం.జ్యోతిక, ఇ.నందీశ్వర్‌కు నగదు ప్రోత్సాహం అందించారు. మెగా కళాశాల డైరెక్టర్ సీహెచ్ గంగాధరచౌదరి, గీతం పాఠశాల డైరెక్టర్ వీఎస్‌పీ చౌదరి, పద్మరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత

పల్లెల్లో పారిశుద్ధ్య పనులు

ఉండ్రాజవరం : కాల్దరి, వేలివెన్ను, ఉండ్రాజవరం, వడ్లూరు, కె.సావరం, మోర్తలో సోమవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించి, డ్రెయిన్లలో పూడికతీత చేపట్టారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఆంజనేయశర్మ, సర్పంచులు, కార్యదర్శులు పర్యవేక్షించారు.

నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలి

చాగల్లు : నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై కె.నరేంద్ర కోరారు. ఊనగట్లలో సోమవారం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి గ్రామంలో మద్యం నివారణ, జూదాల అదుపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ-పంట.. ఉండదు నష్టాల తంటా

20వ తేదీ వరకు నమోదుకు అవకాశం

న్యూస్‌టుడే, తాళ్లపూడి

ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టాల నుంచి బయటపడాలన్నా. పంట ఉత్పత్తులను అమ్ముకోవాలన్నా.. సంక్షేమ పథకాలు అందాలన్నా ఈ-పంట నమోదు తప్పని సరి. దీనిపై ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు రైతులు పండించిన పంటల వివరాల నమోదుకు చర్యలు చేపడుతోంది. ఈ ప్రక్రియ గడువులోగా పూర్తికాకపోవడంతో పెంచుతూ వస్తోంది. తాజాగా ఈ నెల 20వ తేదీలోగా అవకాశం కల్పించింది.

ఇప్పటి వరకు 55,863 ఎకరాలే.

కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో 88,142 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తుండగా ఇప్పటి వరకు ఈ-పంటలో 55,863 ఎకరాలకు సంబంధించిన వివరాలు మాత్రమే నమోదయ్యాయి. మిగిలిన భూములకు సంబంధించిన రైతులు వివరాల నమోదులో నిరాసక్తత ప్రదర్శిస్తున్నారు. దీనివల్ల పంట అమ్ముకునే సమయంలో ఇక్కట్లు ఎదురవుతాయి. ఇతర రైతుల పేరిట అమ్ముకోవాల్సి వస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందడానికి ఇబ్బందులు తప్పవు.

మండలం	సాగు విస్తీర్ణం	నమోదైంది
తాళ్లపూడి	8904	6132
కొవ్వూరు	11631	8060
చాగల్లు	8635	5935
నిడదవోలు	17971	10109
ఉండ్రాజవరం	12182	6732
పెరవలి	8556	6139
గోపాలపురం	5461	3182
నల్లజర్ల	7071	4299
దేవరపల్లి	7731	4975

రైతులే నమోదు చేసుకోవచ్చు..

చరవాణిలో గుగూల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ ఎంపిన్ సెట్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ఆధారంగా వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని భూముల వివరాలు ఈ యాప్‌లో కనిపిస్తాయి. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో కూడిన పొలంలో ఫొటో తీసుకోవాలి. ఇందుకు రైతు తప్పనిసరిగా తన పొలంలోనే ఉండాలి. ఇలా నమోదు చేసిన సమాచారం సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుడి ధ్రువీకరణకు వెళ్తోంది. పంట నమోదు స్థితిగతులపై ఆ రైతుకు వారు సమాచారం అందిస్తారు. ఈ యాప్ సహకారంతో రైతు సేవా కేంద్రం సహాయకుడు నమోదు చేసిన పంట వివరాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవచ్చు. అవి సరిగ్గా లేకపోతే ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు.

ప్రత్యేక యాప్ ఇదే

అవగాహన కల్పిస్తున్నాం..

ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి. క్షేత్రస్థాయిలో సిబ్బంది నమోదు చేస్తున్నారు. యాప్ వినియోగం పైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈనెల 20వ తేదీ వరకు పంట నమోదుకు అవకాశం ఉంది. – శ్రీనివాసు, ఏడీఏ, కొవ్వూరు

వేతనాలు పెంచి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

కొవ్వూరు పట్టణం : వేతనాలు పెంచి సంక్షేమ పథకాలు వర్తింపజేసి ఆదుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నాయకులు సోమవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ మాణిక్యాంబ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, ఏటా మే నెలంతా వేసవి సెలవులు ఇవ్వాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేసి మెనూ ఛార్జీలను పెంచాలని కోరారు. యూనియన్ నాయకులు కె.విజయకుమారి, గౌతమి, భవాని, శాంతికుమారి పాల్గొన్నారు.

నోటీసు

మా క్లయింట్స్ అయిన వివేక్ నగర్, కూకట్‌పల్లి-500072, మేడ్చల్ మల్కాజ్‌గిరి డిస్ట్రిక్ట్, హైదరాబాద్, తెలంగాణా స్టేట్, వాస్తవ్యులు శ్రీమతి జొన్నలగడ్డ జాహ్నవి దేవి. తండ్రి జొన్నలగడ్డ సూర్యారావు మరియు లక్ష్మీనగర్, అల్లాపూర్, బోరబండ, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణా స్టేట్ వాస్తవ్యులు శ్రీమతి జొన్నలగడ్డ లిఖిత, తండ్రి జొన్నలగడ్డ సూర్యారావు అను వారు ఇచ్చిన సంజాయిషీపై.

మా క్లయింట్స్ ఇరువురూ గోపాలపురం మండలం, వెదుళ్ళకుంట గ్రామస్తుడు ప్రస్తుతం దేవరపల్లిలో నివసిస్తున్న జొన్నలగడ్డ సూర్యారావు, తండ్రి సత్యనారాయణ కుమార్తెలు అయివున్నారు. మా క్లయింట్ల తండ్రి ఉమ్మడి ఆస్తిని విభజించకుండా మా క్లయింట్లుకు వాటా ఇవ్వకుండా వుండే ఉద్దేశముతో లాలూచీ అన్యాక్రాంతములు చేయు ప్రయత్నములు చేయుచున్నట్లుగా తెలియవచ్చినది. మా క్లయింట్లు ఇరువురూ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో వాటాల నిమిత్తం ఓ.యస్.నెం.3/2026 నెంబరున దావా దాఖలు చేసియున్నారు. దావా ఆస్తులు 1). దేవరపల్లి రెవెన్యూ లోని ఆర్.యస్. నెం.191లో య.8-78 సెంట్లు. 2). గోపాలపురం మండలం బీమోలు గ్రామంలో ఆర్.యస్. నెం.489 లో య.5-34 సెంట్లు మా క్లయింట్ల తల్లిగారిది అయి వున్నది. 3). వాదాలకుంట గ్రామంలో యల్.పి. నెం.548, 912, 799, 914లో య.0-68 సెంట్లు 4). వేళ్ళచింతలగూడెం గ్రామ పరిధిలోని బృందావనం అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం.403, సదరు ఆస్తులపై ఏవిధమైన లావాదేవీలు జరిపినా చెల్లవు అని సదరు ఆస్తులు మా క్లయింట్లు వారి తండ్రి గారి యొక్క ఉమ్మడి ఆస్తులు అయివున్నవి అని తెలియజేయడమైనది.

కొవ్వూరు. ఆత్కూరి సత్యనారాయణ, అడ్వకేట్
Date: 08-02-2026. కొవ్వూరు, తూ.గో. జిల్లా., ఆంధ్రప్రదేశ్.
మొబైల్ నెం: 98498 47197.

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

రెస్క్యూ పరికరాలపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: వారం రోజుల పాటు జిల్లాలో హడావుడి సృష్టించిన పులిని బంధించేందుకు పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉపయోగించిన పరికరాలపై అటవీ శాఖ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో సీనియర్ వన్యప్రాణి వైద్యుడు డా. హేమరాజ్ సుక్వాల్ గతంలో నిర్వహించిన వివిధ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. అనంతరం రెస్క్యూలో వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలో అటవీశాఖ సిబ్బందికి వివరించారు.

ఆలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

బిక్కవోలు, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకుని అధికారుల బృందం సోమవారం బిక్కవోలులోని గోలింగేశ్వర, చంద్రశేఖర, దేవాలయాలను సందర్శించింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే దేవాలయాల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు. తొక్కిసలాట జరిగే అవకాశాలు ఉన్నాయా, రక్షణ చర్యలు తదితర అంశాలను బృందం సభ్యులు పరిశీలించారు. ఇటీవల ఆలయాల్లో తొక్కిసలాటలు జరుగుతుండడంతో ముందస్తు చర్యగా ప్రభుత్వం అధికారిక బృందాలు ఏర్పాటుచేసింది. తహసీల్దారు కృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు బృందంగా ఆలయాలను సందర్శించి, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

దీపాలకు మరమ్మతులు

సమస్య: మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామం రామాలయం వీధిలో వీధి దీపాలు వెలగడంలేదు.
– పి.సుబ్రహ్మణ్యం, ఏడిద సీతానగరం

సమాధానం: సమస్యను పంచాయతీ కార్యదర్శి స్వామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

ఆస్తి పన్ను చెల్లింపులకు సెలవు రోజుల్లో కౌంటర్లు

మండపేట, న్యూస్‌టుడే: ఫిబ్రవరి నెలాఖరులోగా నూరు శాతం ఆస్తి పన్ను వసూలు లక్ష్యమని, ఈ విషయమై పట్టణ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు తెలిపారు. పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం సెలవు రోజుల్లో ప్రత్యేక కౌంటర్లు తెరిచి ఉంచుతామని పేర్కొన్నారు. సచివాలయ కార్యదర్శులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, ఇంటింటికి వెళ్లి పన్ను వసూలు చేస్తారని వివరించారు.

పుష్కర నిధులతో.. అభివృద్ధి పనులు

రూ.60.80 కోట్లతో మండపేటలో సౌకర్యాలు

మండపేట, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాల నాటికి మండపేట పట్టణంలో వసతులు మెరుగుపర్చి అభివృద్ధి పనులు పూర్తిచేయడానికి అధికారులు ప్రణాళిక తయారు చేశారు. వచ్చే సంవత్సరంలో ప్రారంభమయ్యే పుష్కరాల సందర్భంగా తరలివచ్చే యాత్రికులు, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆలయాల అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధంచేయగా పట్టణంలో సౌకర్యాల మెరుగుకు రూ.60.80 కోట్లతో ప్రణాళిక పంపిచారు. వీటిలో ముఖ్యంగా గోదావరి పంటకాలువలు, స్నాన ఘట్టాల అభివృద్ధి, వాటికి సమీపంలోని ఆలయాలతో పాటు వాటి పరిసరాల్లో సౌకర్యాలు కల్పించనున్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ఆలయాలు సందర్శించే భక్తుల సౌకర్యార్థం ప్రధాన రహదారులను మెరుగు పర్చనున్నారు. పుష్కరాల పేరుతో పనులు మంజూరైతే దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తవుతాయని పట్టణవాసులు అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధి చేయనున్న పెదకాలువ రోడ్డు

ప్రతిపాదించినవి ఇవే..

మండపేట పట్టణంలోని ఒకటో వార్డు పరిధి పెదకాలువ కెనాల్‌రోడ్డును రూ.2.60 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. మరో రూ.63 లక్షలతో పుష్కర స్నానాలు చేసేందుకు ఆరు ఘాట్లను నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే రాజమహేంద్రవరంతో పాటు తాతపూడి గోదావరి తీరం వరకు వెళ్లలేనివారు మండపేటలోనే పుష్కర పుణ్యస్నానాలు చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు రేవులు అందుబాటులోకి వస్తాయి.

● ఇసుకగరువు వంతెన నుంచి రాజరత్న సెంటరు వరకు రూ.3.90 కోట్లతో ఇందిరాగాంధీ బైపాస్ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయనున్నారు. ఇది పూర్తయితే కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాలతో పాటు మారేడుబాక పరిసర గ్రామాలకు చెందినవారు పట్టణంలోకి రావాల్సిన అవసరం లేకుండా బైపాస్ మీదుగా వెళ్లే అవకాశం ఏర్పడుతుంది.

● గుమ్మిలేరు సరిహద్దులోని జైన్ దేవాలయం నుంచి మండపేట ప్రభుత్వ ఆసుపత్రి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు రూ.46.32 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మండపేట మున్సిపల్ కార్యాలయం నుంచి బైపాస్ రోడ్డు వరకు సంగంపుంత రహదారి నిర్మాణానికి రూ.1.60 కోట్లు కేటాయించనున్నారు. దీంతో దశాబ్దాలుగా పట్టించుకునేవారు లేక అస్తవ్యస్తంగా మారిన ఈ రహదారికి మోక్షం కలుగుతుంది.

● సత్యశ్రీ థియేటర్ రోడ్డు నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3.15 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. సంగంకాలనీ నుంచి ఏడిద సంగమేశ్వరం ఆలయం వరకు రూ.1.05 కోట్లతో బీటీరోడ్డు వేయనున్నారు. ఇది పూర్తయితే పట్టణ ప్రజలు సంగమేశ్వరాలయాన్ని దర్శించుకునేందుకు ఏడిద గ్రామం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆలయానికి నేరుగా చేరుకునేలా రహదారి అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల విలువైన సమయం, ఇంధనం ఆదా అవుతుంది.

● రూ.63 లక్షలతో ఆనందనగర్ పంటకాలువ స్నానాల ఘాట్‌తో పాటు మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు నిర్మించనున్నారు.

● పట్టణంలో ఇరుకుగా ఉన్న కూడళ్లను అభివృద్ధి చేసేందుకు రూ.13.5 కోట్లతో పనులు ప్రతిపాదించారు.

త్వరలోనే నిధులు మంజూరు..

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2027 పుష్కరాల నేపథ్యంలో పలు అభివృద్ధి పనులతో పాటు సౌకర్యాలు మెరుగు పరిచేందుకు రూ.60.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. త్వరలోనే నిధులు మంజూరవుతాయి. ఆ వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తిచేసి పనులు ప్రారంభిస్తాం.
– టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. ద్వారపూడి గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రహదారులు, డ్రైనేజీలు, రూ.72 లక్షలతో నిర్మించే విలేజ్ హెల్త్ క్లీనిక్‌కు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మండపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చేకూరి రమేష్‌రాజు, యరగతపు బాబ్జి, చింతా దొరబాబు, కోన సత్యనారాయణ, కంకటాల మురళి, సత్తి సత్యనారాయణ, గోనం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

స్త్రీ విద్యకు బాటలు వేసిన అమ్మిరెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: స్త్రీ విద్యను ప్రోత్సహించాలనే గొలుగూరి బాపిరాజు సంకల్పానికి అప్పటి ఎమ్మెల్యేగా పడాల అమ్మిరెడ్డి అండగా నిలిచి అనపర్తిలో కళాశాల ఏర్పాటుకు కృషిచేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే అమ్మిరెడ్డి జయంతి సందర్భంగా జీబీఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కళాశాల ఏర్పాటుకు కృషిచేసిన ఆయన విగ్రహాన్ని కళాశాలలో ప్రతిష్ఠించేందుకు ఆయన కుమారుడు వెంకటరామారెడ్డి తీవ్రంగా కష్ట పడాల్సివచ్చిందన్నారు. గొలుగూరి బాపిరాజు, అమ్మిరెడ్డి విగ్రహాలను ఒకేసారి ఏర్పాటు చేయాల్సి ఉన్నా అలా చేయలేదన్నారు. ఎయిడెడ్ కళాశాలగా ఉన్న విద్యా సంస్థను ఎవరి హయాంలో ప్రైవేటుపరం చేశారో గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పడాల వెంకటరామారెడ్డి, తమలంపూడి సుధాకర్‌రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

జల్ జీవన్ మిషన్ ద్వారా గోదావరి నీరు

బిక్కవోలు: జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గానికి త్వరలో గోదావరి జలాలను రక్షితనీటిగా సరఫరా చేస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం బిక్కవోలులో రూ.11.7 కోట్లతో నిర్మించనున్న రక్షితనీటి పథకానికి ఆయన భూమిపూజ చేశారు. నియోజకవర్గానికి రూ.34.5 కోట్లు మంజూరయ్యాయని, ఇప్పటికే రూ.22.6 కోట్లతో వివిధ పనులు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ మేళవించి అభివృద్ధి పథంలో సాగుతున్నామని చెప్పారు. ఎంపీపీ తేతలి సుమ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ సూర్యకుమారి, మాజీ ఎంపీపీ బేరా వేణమ్మ, సర్పంచి సుమలత తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ సీఎంకు లేఖలు

రంగంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ లేఖాస్త్రాల ఉద్యమం చేపట్టింది. దీనిలో భాగంగా సోమవారం రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖలు రాశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, పింఛనుదారులకు బకాయిలు చెల్లించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పీఆర్సీకి ఛైర్మన్‌ను నియమించాలని లేఖల్లో ప్రధానంగా కోరారు. ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి, యూటీఎఫ్ నాయకుడు ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి

మండపేట, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు కోరారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్‌కార్డు జారీచేసే ప్రక్రియలో భాగంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వే పూర్తిచేసినవారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అర్హతలున్నవారందరికి సంక్షేమ పథకాలు అందిస్తారని వివరించారు.

ఎమ్మెల్సీ త్రిమూర్తులుకు ఎమ్మెల్యే పరామర్శ

మండపేట: సోదర వియోగంతో బాధపడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. వెంకటాయపాలెంలోని ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే తోటకు సానుభూతి తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, పలువురు కౌన్సిలర్లు సంతాపం తెలియజేశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: వేగుళ్ల

రాయవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని చెల్లూరులో రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్, కూర్మాపురంలో రూ.22 లక్షలతో నిర్మించే తాగునీటి ట్యాంక్ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి, సర్పంచి చౌటుపల్లి కృష్ణవేణి, తెదేపా గ్రామ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు, మతుకుమిల్లి ఉదయ్‌భాస్కర్, కో క్లస్టర్ గుణ్ణం పనసయ్య (చంటి), కోనసీమ జిల్లా తెదేపా అధికార ప్రతినిధి దేవు శ్రీను, మండల జనసేన అధ్యక్షుడు వల్లూరి సత్యప్రసాద్ మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కె.అపూర్వ, ఎంపీడీవో ఎన్.కీర్తిస్పందన పాల్గొన్నారు. ● మాచవరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన కర్రి ఈశ్వరరెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వేగుళ్ల సోమవారం పరామర్శించారు. సహకార సంఘం అధ్యక్షుడు మేడపాటి రవీంద్రారెడ్డి, తెదేపా నాయకులు సబ్బెళ్ల వెంకన్నబాబు, రిమ్మలపూడి సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పొడగట్లపల్లి బ్రహ్మాజీ, కర్రి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగర: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన కపిలేశ్వరపురం మండలం వెదురుమూడిలో ఓఎన్జీసీ సౌజన్యంతో రూ.9.76 లక్షలతో నిర్మించిన తాగునీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మించతలపెట్టిన విలేజ్ హెల్త్ క్లీనిక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు, బోణం నానిబాబు, చుండ్రు అచ్యుతరామారావు, చుండ్రు మురళీకృష్ణ, ఓఎన్జీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేశారు.. జాబితాలో పేరు లేదంటున్నారు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని గొల్లపుంత టిడ్కో గృహాల్లో రెండో విడతలో పెండింగ్ పనులు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియ ప్రారంభించారు. ఈ మేరకు లబ్ధిదారులకు సమాచారం అందించి వారి నుంచి వివరాలు సేకరించి ఇళ్లను కేటాయిస్తున్నారు. స్థానిక 27వ వార్డు పార్థసారథినగర్‌కు చెందిన సవర్ణపూడి ఆదిలక్ష్మికి 300 చదరపు అడుగుల అపార్టుమెంట్‌లో ఇంటిని కేటాయించి 2022 సంవత్సరంలో 5192 నంబరుతో రిజిస్ట్రేషన్ పూర్తిచేశారు. ఆ పత్రంతో టిడ్కో కార్యాలయానికి వెళ్లగా జాబితాలో పేరు లేదని సంబంధిత అధికారులు వెనక్కి పంపారని ఆమె వాపోయారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు. సమస్యను టిడ్కో ఏఈ వివేక్ దృష్టికి తీసుకువెళ్లగా వివిధ కారణాలతో కొందరి పేర్లు జాబితాల్లో లేవన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఆయా లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని పేర్కొన్నారు. పత్రాలను పరిశీలించి ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు.

ఇంటి పత్రం చూపుతున్న ఆదిలక్ష్మి

శునకాలకు వసతి భవనం

వీధి కుక్కల సమస్య నియంత్రణకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో మండపేట పట్టణంలో ఈ మేరకు చర్యలు చేపట్టారు. ఈ ప్రక్రియను నిరంతరం విజయవంతంగా నిర్వహించడానికి స్థానికంగా రూ.7.5 లక్షలతో షెల్టర్ నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు పట్టణంలో 482 శునకాలను పట్టుకుని కు.ని. శస్త్రచికిత్సలు నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు చెప్పారు. మిగిలిన వాటికి శస్త్రచికిత్సలు చేస్తామని వివరించారు.
– న్యూస్‌టుడే, మండపేట

ఆకట్టుకున్న నవదుర్గలు

పట్టణంలోని ఎంపీఎస్ పాఠశాల 26వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అలరించారు. జానపద నృత్యాలు, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో పాటు ఆధునిక నృత్యాలు, ఏకపాత్రాభినయం, దేశభక్తి గేయాలతో సందడి చేశారు. ఆపరేషన్ సిందూర్ ప్రదర్శనతో అందరిలో దేశభక్తిని పెంపొందించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు, ప్రిన్సిపల్ సిరిసిల్ల గణేశ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, మండపేట

ఆంజనేయస్వామికి అరటిపళ్ల అలంకరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: మెళ్లూరులోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారిని రోజుకో విధంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. ఆరో రోజు సోమవారం స్వామివారిని అరటిపళ్లతో అలంకరించారు. తలపై కిరీటంలా అరటి అత్తాన్ని అమర్చారు. వార్షికోత్సవ పూజలను 9 రోజుల పాటు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా శ్రీరామ సప్తాహ కార్యక్రమం కొనసాగుతోంది. ● పందలపాక కాశీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ పూజలు సోమవారం నిర్వహించారు. అర్చకులు గరిమెళ్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. సిందూరం, తమలపాకులతో అభిషేకించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

ఏడీబీ రోడ్డులో ప్రమాదం.. నలుగురికి గాయాలు

రంగంపేట, న్యూస్‌టుడే: ఏడీబీరోడ్డులో రంగంపేట మండలం చండ్రేడు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్ పైకి వెళ్లింది. డివైడర్ మధ్యలో ఇటీవల నిర్మించిన విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని అదే దిమ్మపై ఆగిపోయింది. అందులో ప్రయాణిస్తున్నవారికి గాయాలు కావడంతో 108 వాహనంలో ఎస్సై శివప్రసాద్ రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కారణంగా ఏడీబీరోడ్డులో ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో కానిస్టేబుల్ రియాజ్ ట్రాఫిక్‌ను సరిదిద్దారు.

ప్రమాదానికి గురైన కారు

ద్విచక్ర వాహనాలపై నిఘా

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో తరచుగా ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగంతో వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం రాత్రి కేపీరోడ్డులో ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతూ ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలైన విషయం విదితమే. వీరిలో ఓ యువకుడికి తీవ్ర గాయాలవగా కాకినాడలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు. పట్టణంలో ప్రమాదాలకు కారణమవుతున్న ద్విచక్ర వాహనాలపై నిఘా పెంచినట్లు మండపేట సీఐ సురేష్ చెప్పారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. చెవులు చిల్లులు పడేలా పెద్ద ధ్వనితో దూసుకుపోయేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వృద్ధురాలిని కాపాడిన పోలీసులు

అంగర, న్యూస్‌టుడే: గోదావరి నదిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వృద్ధురాలిని పోలీసులు సకాలంలో కాపాడిన ఘటన కపిలేశ్వరపురంలో చోటుచేసుకుంది. అంగర ఎస్సై హరీష్‌కుమార్ వివరాల ప్రకారం. . కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామానికి చెందిన కాదా వీరమ్మ (75) సోమవారం గోదావరిలో దిగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు అంగర పోలీసులకు సమాచారం అందించడంతో ఏఎస్సై సత్యనారాయణ వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఆమెను రక్షించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించారు. అనంతరం ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మహిళ అదృశ్యంపై కేసు..

బిక్కవోలు: కాపవరం గ్రామానికి చెందిన మహిళ గాజుల పాపరత్నం అదృశ్యమైనట్లు ఆమె సోదరి చక్రమ్మ బిక్కవోలు పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. పాపరత్నం భర్త మృతిచెందగా కాపవరంలోని అమ్మగారింట్లో ఒంటరిగా ఉంటోంది. మతి స్థిమితం సరిగా లేదని, గత నెల 17న ఉదయం ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

తడి, పొడిచెత్త సేకరణకు తోపుడుబళ్లు

బిక్కవోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి బాగుండాలని, గృహిణులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా పంచాయతీ వాహనం వచ్చినపుడు అందిస్తే వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇల్లపల్లి, ఆరికిరేవుల, మెళ్లూరు పంచాయతీలకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర పథకంలో మంజూరయిన వాహనాలను ఆయన కార్మికులకు అందించారు. పంచాయతీ సిబ్బంది రోజూ ఇంటింటా తిరిగి తడి పొడి చెత్త సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి సుమలత, ఎంపీపీ తేతలి సుమ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ సూర్యకుమారి, కూటమి నేతలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి అందించిన బళ్లు

ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించండి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాజపా మద్దతునిచ్చిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బార్ సభ్యులు, న్యాయవాదులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. బార్ కౌన్సిల్‌కు పోటీచేస్తున్న జనపరెడ్డి పృథ్వీరాజు, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, బ్రహ్మానందరెడ్డి, వజ్రాల చంద్రశేఖర్, పి.పద్మావతిలను గెలిపించాలని కోరారు. ఆర్టీసీకి చెందిన భవనంలో కోర్టు నడుస్తోందని, త్వరలోనే శాశ్వత భవనాన్ని కోర్టుకు కేటాయిస్తామని ప్రకటించారు. అలాగే కోర్టు స్థాయిని పెంచాలనే ప్రతిపాదన ఉందని, పూర్తిస్థాయిలో భవన నిర్మాణం చేపట్టిన తర్వాత ఇది కార్యరూపం దాల్చుతుందని చెప్పారు. విశాలమైన ప్రాంగణాన్ని బార్ అసోసియేషన్‌కు కేటాయించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

అనపర్తి గ్రామీణం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.11 లక్షలతో సమకూర్చిన లాప్రోస్కోపిక్ సర్జరీ కిట్, రెండు ట్యాబ్‌లను ఎమ్మెల్యే సోమవారం వైద్యులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

విద్యార్థులకు నీటిసీసాల అందజేత

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆర్థిక సౌజన్యంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నీటిసీసాలు పంపిణీ చేశారు. సర్పంచి వాసా కోటేశ్వరరావు చేతుల మీదుగా 100 సీసాలను అందించారు. ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగడం మంచిదికాదని, స్టీల్ బాటిళ్లు పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రాయుడు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచి యర్రా వీరన్న, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ గంగుమళ్ల జానకిరాముడు, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, వార్డుసభ్యులు ఆంజనేయులు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నీటిసీసా అందిస్తున్న సర్పంచి కోటేశ్వరరావు

గురుకులం పిలుస్తోంది..

● 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు ఆహ్వానం
● ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థుల పాలిట ఆశా కిరణాలుగా నిలుస్తున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన, కనీస సౌకర్యాలకు నోచుకోని నిరుపేదల కుటుంబాలకు ఉత్తమ విద్యా బోధన అందించేందుకు గురుకులాలు ప్రస్తుతం తలుపులు తెరిచాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ విద్యా బోధన అందిస్తున్నారు. విద్యార్థులకు బోధనతో పాటు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వసతి, పౌష్టికాహారం తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మెరుగైన విద్యతో పాటు పూర్తిస్థాయి వసతులు ఉండటంతో ఏటా వీటిలో ప్రవేశాలకు పోటీ నెలకొంటోంది.

అనపర్తి మండలంలోని అనపర్తి కొత్తూరులో ఇంటర్, లక్ష్మీనరసాపురంలో 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు తాజాగా దరఖాస్తులు కోరుతున్నారు. అర్హులైన విద్యార్థులు (బాలురు మాత్రమే) ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. రూ.100 రుసుంగా చెల్లించాలి. ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటో, విద్యా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్‌తో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు సంబంధిత గురుకుల పాఠశాలల అధ్యాపకులను సంప్రదించాలి.

వచ్చే (2026-27) విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 19లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయా గురుకులాల ప్రిన్సిపాళ్లు చెబుతున్నారు. లక్ష్మీనరసాపురంలోని గురుకులంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌తో పాటు 6, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. కొత్తూరులోని గురుకులంలో ఎంపీసీలో 80, బైపీసీలో 80 సీట్లు ఉన్నాయి. లక్ష్మీనరసాపురంలోని గురుకులంలో 5వ తరగతిలో 80 సీట్లు ఇంటర్మీడియట్ సీఈసీలో 40 సీట్లు, ఎంఈసీలో 40 చొప్పున సీట్లు ఉన్నాయి.

ఇవే అర్హతలు..

☛ 5వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులకు 11 ఏళ్లలోపు వయస్సు ఉండాలి. ప్రభుత్వ గుర్తింపుపొందిన పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తిచేసి ఉండాలి.

☛ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థి వయసు 17 సంవత్సరాలు మించకూడదు. 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలి. అలాగే తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1 లక్షకు మించకూడదు.

ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం దివీస్ లేబొరేటరీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 51 మంది విద్యార్థులు హాజరుకాగా 38 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే తెలిపారు. ఎంపికైన వారిలో 29 మంది తమ కళాశాలకు చెందిన వారే ఉన్నారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.

విద్యార్థినులకు గాయాలు

బిక్కవోలు: ఊలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. పాఠశాలకు సైకిల్‌పై వస్తున్న వీరిని ఎదురుగా వస్తున్న ట్రాక్టరు ఢీకొనడంతో విద్యార్థినులు గాయపడ్డారు. వీరిని పందలపాకలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన చిన్నారులు 4వ తరగతి చదువుతున్న అబిత, కోమలిగా గుర్తించారు. స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

(c) eenadu

▸ 'మా నాన్న టైలరింగ్ చేసేవారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకపోయినా మూత్రపిండాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ స్లాట్ దొరక్కపోవడంతో ప్రైవేట్‌గా డయాలసిస్ చేయించుకుంటున్నా. రవాణాకే నెలకు రూ.8 వేలు అవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తీసుకెళ్తే రవాణా ఖర్చులు మిగిలేవి. గతంలో ఇద్దరి పిల్లలను కార్పొరేట్ పాఠశాలలో చదివించేవాడిని. ఇప్పుడు ఖర్చులు పెరగడంతో ఒకర్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాను' అని మొగల్తూరుకు చెందిన చిరుద్యోగి కన్నీరు పెట్టుకున్నారు.

▸ నాలుగేళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నా. ఆసుపత్రికి వెళ్లాలంటే నాతో పాటు మరో ఇద్దరు తోడు వస్తారు. నెలకు రూ.6 వేల వరకు రవాణా ఛార్జీలు అయ్యేవి. కొంతకాలానికి 108 సేవలు వినియోగించుకోవచ్చనే విషయం తెలియడంతో మూడు నెలలు వెళ్లాం. ఇప్పుడు ఆ సేవలు నిలిపివేయడంతో ఆర్థికంగా భారమవుతుందని' కొత్తపాలెనికి బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉంది బతకాలని.. ఉందా బతికించాలని

డయాలసిస్ బాధితులకు 108 దూరం

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే

పాపం.. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ రక్త శుద్ధి (డయాలసిస్) చేయించుకుంటున్న బాధితుల బాధలు వర్ణనాతీతం. ఉమ్మడి జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, తణుకు, ఆకివీడు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఆసుపత్రుల్లో డయాలసిస్ సేవలు అందుతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవ ద్వారా భీమవరంలో రెండు, ఏలూరులో మూడు ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజూ సుమారు 440 మందికి డయాలసిస్ జరుగుతోంది. జీవన్‌దాన్‌లో సుమారు 2,350 మంది ఎదురుచూస్తున్నారు.

తణుకు డయాలసిస్ కేంద్రంలో రక్త శుద్ధి చేయించుకుంటున్న బాధితులు

జిల్లాలో స్లాట్‌లు అందుబాటులో లేని క్రమంలో రాజమహేంద్రవరం, విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు ప్రమాదాలు జరిగితే 108 వాహనాలు అందుబాటులో ఉండటం లేదని, అందువల్లే డయాలసిస్ బాధితులను తీసుకెళ్లడం కుదరడం లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో జీవన్‌దాన్‌లో నమోదు చేసుకున్న బాధితులు: సుమారు 2350 మంది

డయాలసిస్ పింఛను పొందుతున్న వారు పశ్చిమ 444, ఏలూరు 382

ఆర్థికంగానూ భారమే.. వ్యాధి తీవ్రతను బట్టి వారానికి రెండు నుంచి నాలుగుసార్లు డయాలసిస్ చేయించాలి. దీనికి తోడు ఒక ఇంజెక్షన్ ఖరీదు రూ.2 వేల వరకు ఉంది. పైగా ప్రైవేటు బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొనుగోలు చేసుకోవాలి. డయాలసిస్ చేయించే క్రమంలో రోగితో పాటు మరో ఇద్దరు తోడుండాలి. వైద్యానికి ఒకసారికి కనీసం రూ.8-12 వేల వరకు ఖర్చవుతోంది. దీనికి రవాణా ఛార్జీలు తోడవడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పౌష్టికాహారం, ఇతరత్రా వాటికి వినియోగించే సొమ్ములు రవాణాకు ఖర్చు చేయాల్సి వస్తోందని తణుకుకు చెందిన ఓ బాధితురాలు వాపోయింది. ఉన్నతాధికారులకు సమస్యను నివేదిస్తామని డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ తెలిపారు.

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో మార్చి 14న న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి తెలిపారు. మరిన్ని వివరాలకు 94409 01064 నంబరును సంప్రదించాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏడేళ్లకొస్తా.. ఏడుచోట్ల కొలువవుతా!

ఏలూరులో గంగానమ్మ జాతర సమాప్తం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో ఏడేళ్లకోసారి.. ఏడు చోట్ల.. మూణ్నెల్లపాటు అట్టహాసంగా కొనసాగే గంగానమ్మ జాతర సమాప్తమైంది. చివరిదైన తంగెళ్లమూడి ఉత్సవ అమ్మవారిని సోమవారం సాగనంపడంతో ముగిసింది. తొలుత కొలుపుల కమిటీ ఆధ్వర్యంలో మేడలోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆపై పసుపు, కుంకుమ, పూలమాలలు, వేప మండలు, గుమ్మడి కాయలతో కొర్లబండిని అలంకరించారు. పంబలిని అమ్మవారి వేషధారణలో బండిపై కూర్చోబెట్టి నగరోత్సవం నిర్వహించారు. మేడ వద్ద నుంచి వేణుగోపాలస్వామి ఆలయం, చెరువు గట్టు రోడ్డు, బీడీ కాలనీ, రాణీనగర్ మీదుగా నగర పొలిమేర వరకూ ఊరేగింపు సాగింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి.

అమ్మవారి వేషధారణలో పంబలి

ఆకట్టుకున్న యువతుల ప్రదర్శన

పోటెత్తిన భక్తులు

ముస్తాబు.. మూణ్నాళ్ల ముచ్చటే

నూజివీడు, ముదినేపల్లి న్యూస్‌టుడే: శుభ్రతే ఆరోగ్యం.. ఆరోగ్యమే ఆయుష్షు నినాదంతో కూటమి ప్రభుత్వం తలపెట్టిన ముస్తాబు కార్యక్రమం అమలు మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశాలున్నా పర్యవేక్షణ కొరవడింది. ముస్తాబులో వసతి గృహాల్లో ఈ కార్యక్రమం అమలుపై ఏఐ నిఘాతో ఫొటోలు, వీడియోలను పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు రప్పించుకుంటున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అమలవుతుందా? లేదా అని ఎవరూ పట్టించుకోవట్లేదు. పిల్లలు అపరిశుభ్రంగా బడికి వస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంపొందించి ఆరోగ్యాన్ని కాపాడేందుకు గతేడాది డిసెంబరు 20న ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే నెల 22 నుంచి బడులు, కళాశాలలు, వసతి గృహాల్లో అమల్లోకి తెచ్చారు. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా పాఠశాలల్లో కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు.

ఇవి చేయాలి.. ఏకరూప దుస్తులు ధరించడంతో పాటు తల దువ్వుకోవడం, ముఖం శుభ్రంగా ఉంచుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, చేతుల శుభ్రతను 'ముస్తాబు'లో పిల్లలకు నేర్పించాలి. ఇందుకు అద్దం, దువ్వెన, సబ్బు, పౌడర్, గోళ్ల కత్తిరించుకునే పరికరం, తువ్వాలుతో బడుల్లో ముస్తాబు కార్నర్‌లు నిర్వహించాలి. ఇవి పాఠశాలల్లో కనిపించడం లేదు. ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ పెంచుతామని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

జిల్లాలో పాఠశాలలు
ప్రభుత్వ 1705
ప్రైవేట్: 506
ఒకటి నుంచి 10 తరగతుల విద్యార్థులు: 2,49,784
ముస్తాబు బాట పట్టిన విద్యార్థుల శాతం: 20 నుంచి 30

సంతానలక్ష్మీ నమో నమః

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారు సోమవారం సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి సహస్ర నామ కుంకుమ పూజ, పంచ హారతులు ఇచ్చారు. మంగళవారం విజయలక్ష్మి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు.

జరిగాక.. తల పట్టుకుంటారు

శిరస్త్రాణం ధరించకుండానే 90 శాతం మంది ప్రయాణం

పరిశీలన

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

ఎంత దూరం.. కిలోమీటరే కదా.. శిరస్త్రాణం ఎందుకు బరువు.. వెంటనే వచ్చేస్తాను తండ్రికి చెప్పి వెళ్లిన కుమారుడు నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా మారాడు. వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడు. అండగా ఉంటాడనుకున్న ఒక్కగానొక్క కుమారుడు అర్థాంతరంగా తనువు చాలించడంతో ఆ తల్లి మనోవేదనతో ఇంటి నుంచి బయటకు రావడమే మానేసింది. ఇది ఓ తల్లి వేదన కాదు.. ఇలా ఎందరో పేగుబంధానికి దూరమై కుమిలిపోతున్నారు. జిల్లాలో ఎక్కడో చోట శిరస్త్రాణం ధరించక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

➤ పేరుపాలేనికి చెందిన ఓ యువకుడు పాలకొల్లులోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నాడు. రెండు నెలల కిందట విధులు ముగించుకుని ఇంటికొచ్చే క్రమంలో వాహనం అదుపు తప్పి పడిపోయాడు. తలకు బలమైన గాయాలవడంతో భీమవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

➤ ఇటీవల యలమంచిలి మండలం ఆర్యపేటకు చెందిన జి.వెంకట తాతాజీ (20), బి.కమలాకర్ మేడపాడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద శునకాన్ని తప్పించబోయి కింద పడిపోయారు. కమలాకర్ స్వల్ప గాయాలతో బయట పడగా తాతాజీ తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు.

పైడిపర్రు కూడలి వద్ద 15 మంది చోదకులు రాకపోకలు సాగిస్తుండగా ఒక్కరూ శిరస్త్రాణం ధరించలేదు.

➤ 216 జాతీయ రహదారిలో ముత్యాలపల్లి నుంచి మొగల్తూరు వరకు పరిశీలించగా సుమారు 832 మంది బైక్ వెళ్లగా కేవలం 64 మందే శిరస్త్రాణం ధరించారు.

➤ **భీమవరం** నుంచి తాడేపల్లిగూడెం మీదుగా 670 మంది వెళ్లగా 28 మందే తలపై పెట్టుకున్నారు.

జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, మొగల్తూరు ముఖ్యకూడళ్లలో శని, ఆదివారాలు 'ఈనాడు' పరిశీలించగా 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదు.

➤ **తణుకు పైడిపర్రు** కూడలి నుంచి తేతలి గ్రామ కూడలి వరకు 342 వాహనాలు రాకపోకలు సాగించగా 17 మందే శిరస్త్రాణం ధరిస్తే, 10 మంది ఉన్నా బండికి పక్కన తగిలించారు.

➤ **భీమవరం పోలీసుబొమ్మ** కూడలి నుంచి బుధవారం మార్కెట్ మీదుగా 240 వాహనాలు వెళ్లగా 32 మందే హెల్మెట్ పెట్టుకోగా.. 9 మంది పక్కన తగిలించారు.

విస్తుపోయే సమాధానం.. శిరస్త్రాణం ధరించని వారిని పోలీసులు ప్రశ్నిస్తే వేడికి జుట్టు ఊడిపోతుంది.. కొత్తగా హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నాను. మెడనొప్పి, జుట్టు పోతే అంటూ వింత సమాధానాలు ఇస్తున్నారు. రెండు మూడు కిలోమీటర్లే కదా అంటూ సమర్థించుకుంటున్నారు.

శని, ఆదివారాలు ఎక్కువ.. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే రోడ్డు ప్రమాదం జరిగినా 70 శాతం ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్లే. హెల్మెట్ పెట్టుకున్న వారు క్లిప్పులు సరిగా పెట్టుకోక ప్రమాద సమయంలో ఊడిపోయి తీవ్రంగా గాయపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల అధ్యయనం ప్రకారం సాధారణ రోజులతో పోలిస్తే శని, ఆదివారాలు.. అందులోనూ సాయంత్రం తర్వాత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

కొల్లేరు మత్స్యం.. మేలిమి ముత్యం

నల్లజాతి చేపకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు నల్లజాతి చేపలకు ఇతర రాష్ట్రాల్లో భారీగా డిమాండ్ పెరిగింది. భారీ స్థాయిలో సరస్సులోకి వరద నీరు వచ్చి చేరడంతో మత్స్య సంపద వృద్ధి చెందేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి. కొల్లేరు కొరమీను, నాటు గొరక, జెల్ల, వాలుగ, మలుగు పాము, తుళ్లు, మట్టగిడస, ఇంగిలాయి, తిలాపీ జాతులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి లాభాలను ఆర్జిస్తున్నారు.

డిమాండు ఉన్న కొరమీను

ఉమ్మడి జిల్లాలో కొల్లేరు 77,138 ఎకరాల్లో ఉంది. దీన్నే నమ్ముకుని 9 మండలాల్లోని 122 గ్రామాల్లో 4 లక్షల మంది వరకు మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారు. అయిదేళ్లలో అనుకున్న స్థాయిలో వరద నీరు రాకపోవడంతో ఉప్పు శాతం పెరిగిపోయి జనవరిలోనే కొల్లేరు పూర్తిగా ఎడారిలా మారిపోయేది. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున వరద నీరు రావడంతో చేపల ఉత్పత్తి బాగుందని మత్స్యశాఖ ఏడీఏ రాజ్‌కుమార్ తెలిపారు.

ఈ ఏడాది ఉత్పత్తి బాగుంది కొల్లేరు నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, దిల్లీ, ముంబయి, హైదరాబాద్‌కు నల్లజాతి చేపలు ఎగుమతి చేస్తున్నారు. ముఖ్యంగా రారాజుగా పిలిచే కొరమీను ఉత్పత్తి ఈ సంవత్సరం భారీగా ఉంది. ఏటా 2 వేల టన్నుల వరకు పంపుతుంటే ప్రస్తుతం 4 వేల టన్నుల వరకు ఉత్పత్తయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

స్థానిక మార్కెట్, ఇతర రాష్ట్రాల్లో కిలోకు ఇలా ఉన్నాయి.
కొరమీను300-500,
నాటుగొరక 150-250,
మట్టగిడస 200-300,
బొమ్మిడాయి 300-450
తుళ్లు 140-200 ఉంది.

కోకో అంటే ఏలూరే గుర్తుకు రావాలి

- క్లస్టర్‌ను అలా అభివృద్ధి చేయాలి
- కలెక్టర్, ఎస్పీల వర్చువల్ సమావేశంలో సీఎం

ఈనాడు-ఏలూరు: కాఫీకి అరకు ఎంత ప్రసిద్ధిగాంచిందో కోకో అంటే 'ఏలూరు' అనేలా దీనికో బ్రాండింగ్ తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఈసాగులో త్వరలోనే ఏలూరు ప్రపంచానికి హబ్‌గా మారనుంది. అత్యధిక పంట ఇక్కడ సాగవుతోంది. అందుకే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏలూరులో కోకో క్లస్టర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గింజల ప్రాసెసింగ్ నుంచి దాని ద్వారా వచ్చే పలు రకాల ఉత్పత్తులన్నింటికీ ఇది తయారీ కేంద్రంగా ఉండాలి. అలా క్లస్టర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి' అని కలెక్టర్ వెట్రిసెల్వికి సూచించారు. సోమవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో జిల్లా ప్రగతి, శాంతిభద్రతలపై సీఎం సమీక్షించారు.

పరిశ్రమల ఆదాయం తగ్గటంపై ఆరా.. 'వ్యవసాయ, దాని అనుబంధ రంగాలైన పశు, మత్స్యశాఖల నుంచి రాష్ట్రంలోకెల్లా ఏలూరు జిల్లాలో అత్యధిక ఆదాయం వస్తుంది. ఈ రంగంలో ముందంజలో ఉన్నా పరిశ్రమల రంగ ఆదాయానికి వచ్చే సరికి వెనకబడింది. దీనివల్ల జిల్లా ర్యాంకు తగ్గింది' అని సీఎం గుర్తు చేశారు. దీన్ని అధిగమిస్తే ర్యాంకు మెరుగుపడుతుందన్నారు. కొత్త పరిశ్రమల స్థాపనపై దృష్టి పెట్టాలి. వాటి స్థాపనకు ముందుకు వచ్చేవారికి సకాలంలో భూములు సేకరించి ఇవ్వటం.. వాటికి అనుమతులు జారీ చేయటం వంటి ప్రణాళికలు ఉండాలన్నారు. సగటు వ్యక్తి తలసరి ఆదాయమూ పెరగాలని సూచించారు.

హాజరైన వెట్రిసెల్వి, కేపీఎస్ కిశోర్, జేసీ అభిషేక్ గౌడ, హాజరైన అధికారులు

పీ4 అమలును విస్మరించొద్దు.. 'ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్ బాధ్యత తీసుకుని పక్కాగా అమలు చేయాలి. బంగారు కుటుంబాలను గుర్తించారు. వారికి అవసరమైన ఆయా సహాయ కార్యక్రమాలు మార్గదర్శకుల ద్వారా అందుతున్నాయా లేదా? లబ్ధిదారుల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలి. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వాటితో పాటు మార్గదర్శకుల ద్వారా సాయం అందితే వారు మరింత ఆర్థికంగా బలోపేతమవుతారు' అని చెప్పారు. శాంతిభద్రతలకు సంబంధించి డ్రోన్లు, సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నేరాలు కట్టడి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్, జేసీ అభిషేక్ గౌడ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చెత్త ఇచ్చేద్దాం.. సరకులు తెచ్చేద్దాం!

అయిదు మండలాలకు స్వచ్ఛ రథాలు

ఏలూరు ఆర్‌ఆర్ పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల నుంచి వ్యర్థాలు తీసుకొని.. వాటికి బదులుగా నిత్యావసర సరకులు/వస్తువులు అందించే వినూత్న కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు స్వచ్ఛ రథాలు తీసుకొచ్చింది. ఉంగుటూరు, ద్వారకాతిరుమల, దెందులూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు మండలాల్లో కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

గొల్లగూడెంలో సరకులు తీసుకొచ్చిన సిబ్బంది

నిర్దేశించిన తేదీల్లో.. పల్లెల్లో వీధులు, ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. దాంతో పారిశుద్ధ్యం లోపించి.. గ్రామీణులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇకపై ఇష్టానుసారం వ్యర్థాలు పడేయకుండా స్వచ్ఛ రథాలొచ్చినప్పుడు సిబ్బందికి అందజేస్తే.. వాటికి విలువ కట్టి.. వివిధ రకాల సరకులిస్తారు. ఇంట్లోని నిరుపయోగ ప్లాస్టిక్, ఇనుము, పేపర్లు తదితరాలకూ నిత్యావసరాలు పొందొచ్చు. స్వచ్ఛ రథం గుత్తేదారుకు ప్రభుత్వం ప్రతినెలా రూ.25 వేలు బాడుగ చెల్లిస్తుంది. నిర్దేశిత తేదీల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వచ్ఛ రథాలు తిరుగుతాయి.

ఇచ్చే ధర (కిలో.రూ.).. పుస్తకాలు, అట్ట పెట్టెలు-10, పేపర్లు -15, ఇనుము, ప్లాస్టిక్ సీసాలు-20, స్టీలు-40, అల్యూమినియం-120

ఏమేం ఇస్తారంటే.. కొబ్బరి నూనె, సర్ఫ్, టీ, కాఫీ పొడి ప్యాకెట్లు, పేస్ట్, షాంపూలు, టూత్ బ్రష్‌లు, ఉల్లిపాయలు, పెన్నులు, పెన్సిళ్లు, గోధుమ పిండి, వేరుశనగ గుళ్లు, మినప గుళ్లు, కందిపప్పు.

సై.. ఎన్నికల సంగ్రామానికి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. పుర, నగర పాలక సంస్థలు, గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో మార్చి 9 నాటికి ఓటర్ల ఫొటోలతో సహా తుది జాబితాను ప్రచురించాలని ఎస్‌ఈసీ నీలంసాహ్నీ ఈ నెల 7న కలెక్టర్లను ఆదేశించారు.

ఉమ్మడి జిల్లాలో 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్ 2తో పదవీకాలం ముగియనుంది. పుర, నగరపాలక సంస్థల పాలకవర్గాల పదవీకాలం మార్చి 17తో, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం సెప్టెంబరు 23, 24 తేదీల్లో అయిపోనుంది. ఈ ఏడాది జనవరిలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రక్రియ చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశించినా పలు కారణాలతో ముందడుగు పడలేదు. సాధారణ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారీగా విభజిస్తారు. ఎస్‌ఈసీ ఆదేశాలతో ఈ ఏడాది జనవరికి ఓటర్లుగా ఉన్న వారందరితో జాబితాలను సిద్ధం చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నరసాపురం, కొవ్వూరు డివిజన్లలో 2021 ఫిబ్రవరిలో 862 పంచాయతీలు, 9,660 వార్డు స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. 2020-21లో ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం, నరసాపురం, కొవ్వూరు, నిడదవోలు పురపాలికల పరిధిలో 161 వార్డులు ఉండగా 19 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. విలీన గ్రామాల అంశం కోర్టులో ఉండటంతో తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లులో ఎన్నికలు జరగలేదు. ఆకివీడు నగర పంచాయతీ కొత్తగా ఏర్పడటంతో ఎన్నికల నిర్వహణ వీలుకాలేదు. తర్వాత సెప్టెంబరులో 48 మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అనంతరం జిల్లాల పునర్విభజన జరిగింది.

అధికార యంత్రాంగం తలమునకలు.. ఓ పక్క ఏకీకృత కుటుంబ సర్వే.. మరో పక్క ఆస్తి (ఇంటి) పన్ను వసూళ్లలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు నిమగ్నమయ్యారు. తాజాగా ఓటర్ల జాబితా తయారీలో తలమునకలు కానున్నారు.

ప్రస్తుత జిల్లా సమాచారం
మండలాలు 27
పంచాయతీలు 543
వార్డులు 5,687
నగరపాలక సంస్థ: ఏలూరు
డివిజన్లు: 50
పురపాలికలు/వార్డులు:
జంగారెడ్డిగూడెం/29
నూజివీడు/32
నగర పంచాయతీ/వార్డులు:
చింతలపూడి 20/0

గోదావరికి అనూహ్యంగా వరద

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరిలో సోమవారం సాయంత్రం వరద ఆకస్మికంగా పెరిగింది. తొలుత పోలవరం వెనుక జలాలని జాలర్లు అనుకున్నారు. ఎగువ నుంచి వస్తున్నట్లు గమనించి, చాలా మంది తమ నివాసాలను ఖాళీ చేశారు. మిర్చికోతల కోసం ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన కూలీలు, నదిలో ఇసుక తిన్నెలపై గుడారాలు వేసుకొని తాత్కాలికంగా ఉంటున్నారు. ఆకస్మికంగా వరద పెరగడం, ఆ సమయంలో వారంతా మిర్చి తోటల్లో కోత పనుల్లో నిమగ్నమై ఉండటంతో ఆవాసాల చుట్టూ నీరు చేరి కనిపించింది. వారంతా దాచుకున్న బియ్యం, కూరగాయలు నీటిలో మునిగిపోయాయి. అప్పటికప్పుడు సామగ్రిని బయటకు తెచ్చుకొని, గుడారాలను ఒడ్డున వేసుకున్నారు. ఎగువ ప్రాంతంలో ఇసుక ర్యాంపుల వద్ద వేసిన అడ్డుకట్టలు తెగి, వరద ఒకేసారి కిందికి ప్రవహిస్తున్నట్లు జాలర్లు అభిప్రాయపడుతున్నారు. శివరాత్రి ముందు వరద పెరుగుతుండటం, శివాలయాలన్నీ గోదావరి ఒడ్డునే ఉండటంతో, అధికారులు అప్రమత్తమయ్యారు.

రోడ్డేసి.. అసంపూర్తిగా వదిలేసి..

తాడేపల్లిగూడెంలో ఇటీవల కొన్ని రహదారులు అభివృద్ధి చేశారు. వాటిలో కొన్నింటిని అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బాదంపూడి వద్ద పరిస్థితి ఇదీ. - **ఈనాడు, తాడేపల్లిగూడెం**

మోసిన భారం.. చేర్చింది కలల తీరం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆమె కలలు పెద్దవి.. పుట్టిందేమో పేద కుటుంబంలో. నాన్న దినసరి కూలీ. అమ్మ గృహిణి. రోజు గడవడమూ కష్టమే. చదువులో ముందుంటూ.. వెయిట్ లిఫ్టింగ్ క్రీడను కలల సాకారానికి ఆయుధంగా ఎంచుకొంది. 8 ఏళ్లుగా శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకుని.. జాతీయ స్థాయి పతకాలతో పాటు, రైల్వే కొలువును సాధించింది ఏలూరుకు చెందిన **మొగిలి దీప.**

సాధించిన మైలురాళ్లు..
- గోవాలో జరిగిన జాతీయ క్రీడల్లో కాంస్య పతకం.
- అఖిల భారత అంతర విశ్వవిద్యాలయ స్థాయిలో స్వర్ణం.
- జాతీయ స్థాయి పోటీల్లో జూనియర్ విభాగంలో రెండు సార్లు రజతాలు.
- సీనియర్ నేషనల్స్‌లో ఇంటర్ స్టేట్‌లో కాంస్యం.
- అండర్-19 జాతీయ స్థాయిలో రజతంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో 14 సార్లు రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచింది. 14 జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నది.

క్రీడా కోటాలో 2024లో పశ్చిమ రైల్వేలో ఉద్యోగం వచ్చింది. శ్రమిస్తే విజయం కష్టమేమీ కాదని దీప నిరూపిస్తోంది.

తనతో పాటు మిగిలిన వారు కూడా రాణించాలన్న ఉద్దేశంతో ఏలూరు ఇండోర్ స్టేడియంలోని వెయిట్ లిఫ్టింగ్ కేంద్రంలో పలువురికి శిక్షణ ఇస్తోంది.

(c) eenadu

దోచేస్తూ.. దాచేస్తూ!

వెల్లమిల్లిలో ఇప్పటికే రూ.89.29 లక్షల పక్కదారి

తాజాగా మరో 7.50 లక్షలు దుర్వినియోగం?

వెల్లమిల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే

ఉంగుటూరు మండలం వెల్లమిల్లి పంచాయతీలో నిధుల అవకతవకలు కొనసాగుతున్నాయి. గతంలో పంచాయతీ నిధులను సర్పంచి, పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై కాజేశారు. తాజాగా మరో రూ.7.50 లక్షలు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు

పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగమయ్యాయని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2024 మే 23న కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశారు. మూణ్నెల్ల తర్వాత ఆగస్టు 29న అప్పటి డీఎల్‌పీవో పూర్ణచంద్రశేఖర్‌రావు విచారణ చేపట్టారు. ఇంటి, కుళాయి పన్నులు, చెరువుల లీజు, కుళాయి అక్రమ కనెక్షన్లు, ఇతరత్రాలు కలిపి మొత్తం రూ.89,29,471 గోల్‌మాల్ చేసినట్లు నిగ్గు తేల్చారు. దాంతో సర్పంచి వస్కా కుమార్ రాజా చెక్ పవర్ రద్దు చేసి.. పంచాయతీ కార్యదర్శి బాలాజీని సస్పెండ్ చేశారు.

రెండు నెలలైనా..

బాలాజీ తర్వాత మరో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు బదిలీపై వెల్లమిల్లి వచ్చారు. ఈయన గతేడాది డిసెంబరులో బదిలీపై వెళ్లిపోయారు. మొదట నాచుగుంట పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల రెగ్యులర్ కార్యదర్శి బదిలీపై వెల్లమిల్లి వచ్చారు. సుబ్బారావు బదిలీపై వెళ్లి రెండు నెలలైనా నేటికీ ఛార్జ్ అప్పగించలేదు. ఇంటి, కుళాయి పన్నుల రూపంలో వసూలు చేసిన సుమారు రూ.7.50 లక్షలు పక్కదారి పట్టించడంతో.. ఛార్జ్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్లు భోగట్టా. ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా.. చర్యలకు ఉపక్రమించకపోవడం గమనార్హం.

17న చదరంగ క్రీడాకారుల ఎంపిక పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఇండోర్ స్టేడియంలోని వెయిట్ లిఫ్టింగ్ హాలులో ఈ నెల 17న అండర్- 13, 15, 17, 19 విభాగాల్లో జిల్లా స్థాయి చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో ఎస్.ఎ.అజీజ్ తెలిపారు. విజేతలు ఈ నెల 21, 22 తేదీల్లో తిరుపతి వేదికగా నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ★ స్థానిక ఇండోర్ స్టేడియంలో ఈ నెల 24న జూనియర్ అండర్-18 విభాగంలో బాలబాలికలకు జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అజీజ్ తెలిపారు. విజేతలు ఈ నెల 28 నుంచి మార్చి 1 వరకు విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఔత్సాహికులు https://sports.ap.gov.in/#/home/index వెబ్‌సైట్‌లో ముందస్తుగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 94406 47391, 90594 85538 నంబర్లను సంప్రదించాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

13 నుంచి క్రికెట్..

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 13, 14 తేదీల్లో అండర్-12 బాలుర విభాగంలో క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. 2013 నవంబరు 1 తర్వాత జన్మించిన వారు అర్హులని.. పుట్టిన తేదీ ధ్రువపత్రంతో ఎంపికలకు హాజరు కావాలని వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వెట్టి చాకిరీ నిర్మూలనకు కృషి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారపుపేటలో సోమవారం కార్మిక శాఖ ఆధ్వర్యాన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు.

గడువులోపు అర్జీల పరిష్కారం: డీఆర్వో

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'మీ కోసం'లో ప్రజలు అందజేసే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని డీఆర్వో విశ్వేశ్వరరావు ఆదేశించారు.

సిబ్బందితో అర్జీలు రాయించుకుంటున్న ప్రజలు

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం) నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తరలివచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. మీ కోసం అర్జీల పరిష్కారం శాతాన్ని పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని దిశానిర్దేశం చేశారు. శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీశ్, కేఆర్‌ఆర్‌సీ ఎస్‌డీసీ దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి పిలుపు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపునిచ్చారు. నగరంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన సోమవారం ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి.. నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం దుర్మార్గమన్నారు. మోదీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, బి.సోమయ్య, ఎర్రా శ్రీనివాసరావు, కన్నబాబు, అప్పలరాజు, నక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన ప్రదర్శనలో కార్మిక సంఘాల నాయకులు

అధికారుల పర్యవేక్షణ లోపం.. కార్మికులకు పీఎఫ్ ఎగనామం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ప్రసాదాలు తయారు చేసే కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సరిగా కట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సుమారు 11 నెలలుగా పీఎఫ్‌కు చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారని చెబుతున్నారు. ద్వారకాతిరుమల శ్రీవారి దేవస్థానంలో రవికృష్ణ మేన్ పవర్ ఏజెన్సీస్ 2024 ఏప్రిల్ 1 నుంచి ప్రసాదాల తయారీ కాంట్రాక్టు నిర్వహిస్తోంది. ఈ కాంట్రాక్టు గడువు వచ్చే నెల 31తో ముగియనుంది. అయితే ప్రతి నెల కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ కాంట్రాక్టరే కట్టాలి. ఈ సొమ్మును దేవస్థానం గుత్తేదారునకు ప్రతి నెల చెల్లిస్తోంది. కాంట్రాక్టర్ 11 నెలలు పాటు పీఎఫ్ చెల్లించలేదని తెలుస్తోంది. ఈ విషయంపై అధికారులు మాట్లాడుతూ మ్యాన్ పవర్ ఎంత మంది అనేది తమ టెండర్‌లో లేదని, ఎంత మందికి పీఎఫ్ కడితే అంతమందికే మేము కాంట్రాక్టర్ డబ్బులు చెల్లిస్తామని చెబుతున్నారు. ఇలా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారి పర్యవేక్షణ పూర్తిగా లోపించినట్లు తెలుస్తోంది. ఈ టెండర్ ముగియనున్న నేపథ్యంలో దేవస్థానం అధికారులు గత నెల 23న ప్రారంభించిన కొత్త టెండర్ ప్రక్రియ ఈ నెల 5తో ముగిసింది. విజయవాడకు చెందిన ఎం.విజయచంద్ సప్లయర్స్, జీకే మేన్ పవర్, ఎం.రవికుమార్, ద్వారకాతిరుమలకు చెందిన రవికృష్ణ మేన్ పవర్ ఏజెన్సీస్ టెండర్‌లో పాల్గొన్నారు. అయితే ఇందులో ఒక్కరు మాత్రమే క్వాలిఫై అయినట్లు తెలిసింది. దీంతో మళ్లీ టెండర్ పిలిచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు: ఏఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'మీ కోసం'లో అందజేస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం 'మీ కోసం' నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 37 ఫిర్యాదులు అందాయన్నారు. అందులో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీల ఫిర్యాదులు ఎక్కువ ఉన్నాయన్నారు. అర్జీల స్థితిని తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1100ను సంప్రదించాలని ఆయన సూచించారు.



బాధితులతో మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

వైవిధ్య సేద్యం.. ఆదాయ భాగ్యం

రైతేరాజు

సేంద్రియ పద్ధతిలో బహుళ పంటల సాగు

కొబ్బరి మొక్కల మధ్య వంగ, టమాటా, బొప్పాయి సాగు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో బహుళ పంటల సాగు చేపట్టి సత్ఫలితాలు సాధిస్తున్నారు కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన రైతు సుంకర సత్తిరాజు. తనకున్న రెండెకరాల భూమిలో ఒకే సమయంలో వేర్వేరు పంటలు పండిస్తూ ఏడాది పొడవునా ఆదాయం ఆర్జిస్తున్నారు.

పదేళ్ల నుంచి..

సత్తిరాజుది వ్యవసాయ కుటుంబం. ఆయన తండ్రి వరి, చెరకు, పొగాకు వంటి సంప్రదాయ పంటల సాగు చేసేవారు. అప్పట్లో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో సాగు వ్యయం పెరిగి రాబడి అంతంత మాత్రంగానే ఉండేది. ఈ నేపథ్యంలో సత్తిరాజు సేంద్రియ సేద్యంపై దృష్టి సారించారు. ఓ ఎకరంలో వరి సాగు చేస్తున్నారు. దీనికి ఆవు పేడ, మూత్రం, శెనగపిండి, పుట్టమన్ను, బెల్లంతో తయారు చేసిన ఘన, ద్రవ జీవామృతాలను మాత్రమే వినియోగిస్తూ ఎకరాకు 25-30 బస్తాల వరకు దిగుబడి సాధిస్తున్నారు.

రైతు సత్తిరాజు

★ మరో ఎకరంలో నాలుగేళ్ల కిందట 60 కొబ్బరి మొక్కలను నాటారు. అంతర పంటగా 280 వక్క, 200 వరకు బొప్పాయి మొక్కలు వేశారు. సాళ్ల మధ్య ఖాళీల్లో బీర, ఆనబ, వంగ, టమాటా వంటి కూరగాయలను పూర్తి సేంద్రియ పద్ధతుల్లో పండిస్తున్నారు. 'కొద్దిపాటి భూమిలోనూ ఒకదాని వెంట మరో పంట చేతికి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం చేస్తే అధిక ఆదాయం ఆర్జించవచ్చని.. తనకు ఎకరాకు ఖర్చులు పోను రూ.లక్ష వరకు ఆదాయం వస్తోందని సత్తిరాజు చెప్పారు.

తోటి రైతులకు అవగాహన కల్పిస్తూ..

సేంద్రియ సేద్యంపై తోటి రైతులకు అవగాహన కల్పించేందుకు సత్తిరాజు 'సాయికృష్ణ గోశాల ప్రకృతి ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని 2017లో నెలకొల్పారు. దీని ద్వారా కషాయాలు, జీవామృతం, సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను సైతం ఏర్పాటు చేస్తున్నారు.

చేపల సాగులో.. కొక్కెపు పురుగుతో తీవ్ర నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: చెరువుల్లో సాగు చేసే రోహు, కట్ల, పండుగప్ప చేపలకు యాంకర్ వార్మ్ (కొక్కెపు పురుగు) ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తగు యాజమాన్య పద్ధతులతో వీటిని నివారించవచ్చని భీమవరానికి చెందిన ఆక్వారంగ నిపుణుడు డాక్టర్ అడబాల గోపాలరావు తెలిపారు. వివరాలు ఇవీ..

యాంకర్ వార్మ్ ఆశించిన చేప

లక్షణాలు: కొక్కెపు పురుగులు చేపల రక్తాన్ని పీల్చేస్తాయి. దీంతో చేపల్లో ఎదుగుదల లోపించి బక్కచిక్కినట్లు తయారవుతాయి. శరీరంపై ఎర్రటి మచ్చలు ఏర్పడతాయి. దీంతో బ్యాక్టీరియా వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ. ఈ పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటే చెరువుల్లో రోజుకు పదుల నుంచి వందలలో సంఖ్యలో చేపలు మృత్యువాత పడుతుంటాయి.

నివారణ ఇలా: ఎకరా చెరువులో 50 కిలోల సముద్ర ఉప్పు, అగ్రికల్చర్ లైమ్ 25 కిలోల చొప్పున ఉదయం వేళ చల్లాలి. ఎక్టోక్యూర్ వంటి జలగ మందులను ఎకరాకు అర లీటరు నుంచి లీటరు వరకు ఒక రోజు చల్లాలి. రెండురోజుల అనంతరం ట్యాక్టిక్ వంటి పురుగు మందును ఎకరాకు 200 మి.లీ చొప్పున చల్లాలి. రెండు డోసుల అనంతరం చెరువులో చేపలను పరిశీలించాలి. వ్యాధి తగ్గకుంటే రెండు, మూడు పర్యాయాలు పురుగు మందులు చల్లుకోవాలి.

ప్రశ్న: జీడిమామిడిలో మాడు తెగులు, టి-దోమ నివారణ ఎలా?
- భుజంగరావు, జంగారెడ్డిగూడెం

సమాధానం: మాడు తెగులును బ్లోజమ్ బ్లైట్స్ లేదా కొమ్మ ఎండు తెగులు అని కూడా పిలుస్తారు. దీన్ని సకాలంలో నివారించకపోతే పిందెలపై మచ్చలు ఏర్పడి రాలిపోతాయి. కార్బండిజం ఒక గ్రాము మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో చెట్లపై పిచికారీ చేయాలి. టి-దోమ తల్లి, పిల్ల పురుగులు లేత చిగుళ్లు, పూత కొమ్మల నుంచి రసం పీల్చేస్తాయి. తెగులు ఉద్ధృతి ఎక్కువైతే చెట్టంతా మాడిపోయినట్లు అవుతుంది. దీని నివారణకు కొత్త చిగురు దశలో థయామిథాక్సం 0.3 గ్రాము, పూత దశలో క్లోరోపైరిఫాస్ 2 మి.లీ, పిందె దశలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త
కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

వరిలో పొడ తెగులు.. నివారణ పద్ధతులు

మార్టేరు, న్యూస్‌టుడే: వరిలో పాము పొడ తెగులు వ్యాప్తి సమస్యాత్మకంగా మారింది. పిలకలు తొడిగే దశ నుంచి కోత సమయం వరకు ఈ తెగులు సోకే అవకాశం ఉంటుంది. దీనిని ముందస్తుగా గుర్తించి తగిన సస్యరక్షణ చేపట్టడం ద్వారా నివారించవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ★ ఈ తెగులు సోకితే ఆకులపై పాము పొడ వంటి మచ్చలు ఏర్పడి క్రమేపీ ఒకదానితో ఒకటి కలిసి క్రమంగా ఆకులు, మొక్క ఎండిపోతాయి. తీవ్రత బట్టి 30 నుంచి 70 శాతం మేర పంటకు నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ★ దుబ్బుకు 5-10 శాతం నష్టం జరిగినప్పుడు, లేదా చదరపు మీటరు పరిధిలో 10 శాతం పిలకలు దెబ్బతిన్నప్పుడు లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ మందును వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి మందులను మార్చి ఉపయోగించాలి.



ఆకులపై ఏర్పడిన మచ్చలు

మామిడిలో తేనె మంచు పురుగు నష్టనివారణ

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: మామిడి సాగులో పూత, పిందె దశలో ఆశించే తేనెమంచు పురుగుతో దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టనివారణ సాధ్యమని ఉండి కేవీకే ఉద్యానశాఖ శాస్త్రవేత్త బిందుప్రవీణ తెలిపారు. తోటల్లో నీటి నిలువ ఉంటే వీటి ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. నీరు నిలిచిపోకుండా చూడాలి. లాంబ్డా సైహలోత్రిన్ 5ఇసీ 1-1.5మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 20ఇసి 2.5మి.లీ. లీటరు నీటిలో కలిపి పూత ప్రారంభ దశ, పిందె తయారయ్యే దశలో పూత, పిందె, ఆకులు, కాండం, చెట్టు మొదలు తడిచేలా పిచికారీ చేయాలి. పూత విచ్చుకోక ముందే ఆ రసాయనాలు పిచికారీ చేయాలి. మొగ్గదశలో తేనెమంచు పురుగు ఎక్కువగా ఉంటే బ్యూప్రొఫెజిన్ 25 ఎస్.సి 1.5మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 25%డబ్ల్యు.జి 0.3గ్రా. లేదా ఇమిడా క్లోప్రిడ్ 17.8% ఎస్.ఎల్ 0.3మి.లీ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా సమర్థంగా నివారించవచ్చు. పూత బాగా ఉన్నప్పుడు రసాయనం పిచికారీ చేస్తే పుప్పొడి రాలి పరాగసంపర్కం చేసే కీటకాలు నశిస్తాయి. తెల్లపూత ఉన్నప్పుడు వీలైనంత వరకూ రసాయనాలు పిచికారీ చేయకూడదని బిందుప్రవీణ సూచించారు.

అద్దెకిచ్చిన యజమాని ఇంటికే కన్నం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఇల్లు అద్దెకు ఇచ్చిన యజమాని ఇంటికే కన్నం వేశాడు ఆ దొంగ. బుద్ధిమంతుడిలా నటించి ఆనుపానులు చూసి విలువైన వస్తువులను దోచుకుపోయిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన వేమూరి వెంకట సుబ్రహ్మణ్యం తన భార్యతో కలిసి తన ఇంటి ఆవరణలో హోటల్ నడుపుతూ అందులోని పై అంతస్థులో నివాసముంటున్నాడు. కాగా జనవరి 18న పంచాయతీ ట్యాంకులు నిర్మించే కాంట్రాక్టర్‌నంటూ రవి అనే వ్యక్తి ఇల్లు అద్దెకు కావాలని వెంకటసుబ్రహ్మణ్యం వద్దకు వచ్చాడు. దీంతో వారికి స్థానికంగా ఉన్న మరో ఇంటిని రవికి అద్దెకు ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల కిందట తిరిగి యజమాని వద్దకు వచ్చిన రవి.. పని నిమిత్తం మిగతా కూలీలు వస్తున్నారని చెప్పి హోటల్ నడుపుతున్న ఇంటిపై భాగంలో ఉన్న గది అద్దెకు కావాలని చెప్పడంతో వెంకటసుబ్రహ్మణ్యం అంగీకరించి ఇచ్చారు. ఆదివారం వెంకట సుబ్రహ్మణ్యం వారు ఉండే ఇంటికి తాళం వేసుకుని హోటల్ వ్యాపారం చేసుకుంటుండగా రవి వచ్చి అద్దెకు తీసుకున్న గదిలోకి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. తిరిగి కొద్దిసేపటి తర్వాత బయటకు వెళ్లొస్తానని చెప్పి వెళ్లిపోయాడు. యజమాని అతడి భార్య హోటల్ వ్యాపారంలో తీరిక లేకుండా ఉండటాన్ని గుర్తించిన రవి.. ఇదే అదనుగా భావించి గుట్టుగా ఇంటి తలుపులు తీసుకుని గదిలోకి ప్రవేశించాడు. బీరువాలోని కాసున్నర బంగారం, రెండు కిలోల వెండి, రూ.70వేలు నగదు ఎత్తుకెళ్లాడు. హోటల్ పని ముగించుకుని ఇంటికి వెళ్లిన వెంకటసుబ్రహ్మణ్యం తలుపులు తెరచి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా.. దొంగలు దోచుకున్నట్లు గుర్తించారు. దీంతో బాధితుడు సోమవారం లక్కవరం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై జబీర్ కేసు నమోదు చేశారు.

సమగ్ర సస్యరక్షణ.. మేలైన యాజమాన్యం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో ఉద్యానశాఖాధికారి అమర్‌నాథ్ ఆధ్వర్యంలో మామిడి, జీడిమామిడిలో సమగ్ర సస్యరక్షణ, మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త చల్లా వెంకట నరసింహారావు హాజరై ఉద్యాన పంటల్లో ఎరువుల యాజమాన్యంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో రసం పీల్చే తామర పురుగులు, తేనె మంచు పురుగుల నివారణకు నవంబర్‌లో వేప నూనె 5 మి.లీ., కార్బన్‌డిజం 1గ్రాము, లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. డైమెథోయేట్ 2ఎంఎల్ లీటరు నీటికి కలిపి పూత మొదలయ్యే, పిందె తయారు అయ్యే సమయాల్లో పిచికారీ చేయాలని సూచించారు. మామిడి కాయలకు కవర్లు కట్టుకోవడం ద్వారా పండ్ల నాణ్యత పెరుగుతుందని వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు.



జీడి మామిడి తోట పరిశీలిస్తున్న శాస్త్రవేత్త వెంకట నరసింహారావు

పకడ్బందీగా సర్వీసు నిబంధనల అమలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలు పకడ్బందీగా, కచ్చితంగా అమలు చేయాలని ప్రాథమిక విద్య సంయుక్త సంచాలకుడు డి.సుబ్బారావు సూచించారు. నగరంలో సీసీఏ నిబంధనలపై సోమవారం కార్యశాల నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినా, సెలవుల మంజూరుకు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినా, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు సక్రమంగా అందజేయకున్నా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సర్వీసు నిబంధనల అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పాఠశాల విద్య ఆర్జేడీ నాగమణి, కమిషనరు కార్యాలయ పర్యవేక్షకుడు విజయ రాఘవన్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల విద్యా శాఖాధికారులు వెంకటలక్ష్మమ్మ, నారాయణ, సమగ్ర శిక్షా ఏపీసీలు పంకజ్ కుమార్, శ్యాంసుందర్, డీవైఈవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

యువతిపై కత్తితో దాడి

సన్నిహితంగా మెలగడానికి నిరాకరించడమే కారణం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తనతో సన్నిహితంగా మెలగడానికి నిరాకరించిందనే కారణంతో నూజివీడులో ఆదివారం సాయంత్రం ఓ యువతిపై.. ఒక వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగు చూసింది. పట్టణ ఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడు కొప్పుల వెలమపేటకు చెందిన యువతి ఆగిరిపల్లి మండలం మాదలవారిగూడెంలో బీఎస్సీ నర్సింగ్ చదువుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఆమెకు బండారు సురేశ్ కుమార్‌తో కొన్నేళ్లుగా పరిచయం ఉంది. ఇద్దరూ స్నేహంగా ఉండటంతో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం తనతో సన్నిహితంగా ఉండాలంటూ ఆమెను ఒత్తిడి చేసేవాడు. దీంతో తన తల్లితో కలిసి ఉంటున్న ఆమె అక్కడ అద్దె ఇల్లు ఖాళీ చేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. అయినప్పటికీ నువ్వంటే నాకిష్టం.. ఎవరితో మాట్లాడటానికి వీల్లేదంటూ ఇబ్బందులు పెట్టడంతో పెద్దల వద్ద పంచాయితీ జరిగింది. అయినప్పటికీ ఆ వ్యక్తి వేధింపులు మానలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆమె తన బంధువుల వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుంటే.. ఎక్కడికెళ్లి వస్తున్నావంటూ దుర్భాషలాడాడు. మన ఇద్దరి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానంటూ బెదిరించాడు. అనంతరం జేబులో నుంచి కత్తి తీసి పొడిచేందుకు ప్రయత్నించాడు. చేతిని అడ్డు పెట్టడంతో గాయమైంది. అనంతరం కాలుపై పొడిచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన ఆమెను వెంటనే నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారైన నిందితుడి కోసం సీఐ సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో గాలింపు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. సురేశ్‌కుమార్ వివాహితుడు కాగా.. ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బాధితురాలికి సీడీపీవో పరామర్శ

చికిత్స పొందుతున్న యువతిని నూజివీడు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సోమవారం నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో పరామర్శించారు. ఘటన జరగడానికి గల కారణాలను సీడీపీవో పి.విజయకుమారి బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు.

విపత్తుల నిర్వహణలో డ్రోన్ల పాత్ర కీలకం

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వైర్‌లెస్ కమ్యూనికేషన్, విపత్తుల నిర్వహణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తిరుపతి ఐఐటీ ఆచార్యుడు సర్వేంద్రనాథ్ తెలిపారు. ఏపీ నిట్‌లోని ఈసీఈ విభాగం, తిహన్ - ఐఐటీ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్, విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికత అనే అంశంపై ఎస్టీ విద్యార్థుల కోసం నిర్వహించిన ఐదు రోజుల కార్యశాలను సోమవారం ప్రారంభించారు. ఈసీఈ విభాగాధిపతి నరసింహారావు బనవతు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సర్వేంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయం, నిఘా, మ్యాపింగ్, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరుగుతోందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సర్వే చేయడం, కమ్యూనికేషన్ వ్యవస్థలను పునరుద్ధరించడం, శోధన, రక్షణ చర్యలకు సహాయపడటం వంటి పనులను డ్రోన్‌లు అత్యంత వేగంగా సమర్థంగా నిర్వహించి ప్రాణాలు కాపాడుతున్నాయని చెప్పారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో డ్రోన్లు పంపి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని వివరించారు. తిహన్ హబ్ కార్యనిర్వాహక అధికారి సంతోష్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యం, వాటి ప్రయోజనాలు, యూఏవీ కమ్యూనికేషన్ సిగ్నల్ ప్రాసెసింగ్, నియంత్రణ విధానాలు, విపత్తుల నిర్వహణ అప్లికేషన్ల గురించి తెలియజేశారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి, రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డీన్ జి.రవికిరణ్‌శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి కార్యశాలలు దోహదపడతాయని వివరించారు.

మాట్లాడుతున్న తిరుపతి ఐఐటీ ఆచార్యుడు సర్వేంద్రనాథ్

ఆర్థిక అక్షరాస్యత సాధిద్దాం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యతతో సురక్షిత బ్యాంకింగ్ విధానాలు అవలంబించవచ్చని డీఆర్వో విశ్వేశ్వరరావు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యాన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమ గోడపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పొదుపు అలవాట్లు, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడానికి ప్రతి ఒక్కరూ అవగాహన మెలగాలని కోరారు. ఆర్డీవో అచ్యుత అంబరీశ్, ఎస్‌డీసీ దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలకు 45 మంది గైర్హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 32 కేంద్రాల్లో నిర్వహించగా.. 1,155కి 1,135 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 38 కేంద్రాల్లో జరగ్గా.. 1,180కి 1,155 మంది పరీక్ష రాశారు. రెండు పూటలా కలిసి 45 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎక్కడా చూచిరాత కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

ఎల్ఈడీ దీపాలు వాడొద్దు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: చోదకులు తమ వాహనాలకు ఎల్ఈడీ, డాజలర్ దీపాలు వాడొద్దని మోటారు వాహన తనిఖీ అధికారి పి.రమేష్‌బాబు ఆదేశించారు. నగరంలో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. 50కి పైగా ఆటో రిక్షాలు, తేలికపాటి గూడ్స్ వాహనాలకు అమర్చిన 120 డాజలర్ దీపాలు తొలగించారు. అనంతరం చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. డాజలర్, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేసుకుంటే.. రాత్రివేళ ఎదురొచ్చే వాహనదారులకు రోడ్డు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఆ దీపాలను వాహనదారులు విధిగా తొలగించాలని సూచించారు. వాహన తనిఖీ అధికారులు ఎస్.జగదీశ్ బాబు, నెహ్రూ, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

చిగురుకోట వీఆర్వో సస్పెన్షన్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చిగురుకోట వీఆర్వో కిశోర్‌పై సస్పెన్షన్ విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహించినందుకు ఉన్నతాధికారులు ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈనెల 2న చినకామనపూడిలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో జేసీ అభిషేక్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన పంపిణీ చేసిన పుస్తకాల్లో అయిదింటిలో తప్పులుండటంతో పాటు సమగ్ర సమాచారం లేకపోవడంతో జేసీ అసహనం వ్యక్తం చేశారు. కొర్రగుంటపాలెం వీఆర్వో అయిన కిశోర్ డిప్యుటేషన్‌పై చిగురుకోటలో పనిచేస్తున్నారు. దీనిపై తహసీల్దారు లతీఫ్ పాషాను సంప్రదించగా పాస్ పుస్తకాల్లో తప్పులు రావడంతో కిశోర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు ఆదేశాలిచ్చారని చెప్పారు. మరో వీఆర్వోను చిగురుకోటకు ఇన్‌ఛార్జిగా నియమిస్తామని వివరించారు.

కంప్యూటర్ కోర్సులో ఉచిత శిక్షణ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్‌వేర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డీఎల్‌టీసీ సహాయ సంచాలకుడు డి.భూషణం తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాశ్ యోజన కింద ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటరింగ్, పెరిఫెరల్స్(కంప్యూటర్ హార్డ్‌వేర్) కోర్సుల్లో మూణ్నెల్లపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఇంటర్, ఆపై కోర్సుల్లో ఉత్తీర్ణులై, 15-35 ఏళ్లలోపు వయసున్నవారు అర్హులన్నారు. ఔత్సాహికులు ఈ నెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 94934 82414 నంబరును సంప్రదించాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెనెకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

EENADU e Classifieds

BUSINESS SERVICES

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000. to 16000. Ph: 91339 87779, 96526 74226.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

తాడేపల్లిగూడెం జ్యూస్ స్టాల్ నందు పనిచేయుటకు అనుభవం గల "జ్యూస్ మాస్టార్" కావలెను. సంప్ర: 96762 49036.

PERSONAL CLASSIFIEDS

TO LET

BIRTHDAY GREETINGS

పుట్టినరోజు వేడుక

COMMERCIAL

గమనిక

JOBS

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dip) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. GK Ltd. ✆ 81066 30488

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

పుటక చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ 5 - ఉ 7
ఈ-మార్నింగ్స్	ఉ 7 - ఉ 11
నువ్వా నేనా	ఉ 11 - మ 2
సత్యభామ	మ 2 - సా 5
లైట్ తీస్కో	సా 5 - రా 9
సరదాగా కాసేపు	రా 9 - రా 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా 12 - తె 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

చిత్రలేఖనం పోటీల్లో పతకాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా చోడవరంలో జవివేల నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సీహెచ్ లక్ష్మీమానస, జి.సాయి శ్రీనిధి, వి.దాలినాత్, ఎన్.ఆకాశ్ బంగారు పతకాలు సాధించారు. సీహెచ్ వైష్ణవి నగదు ప్రోత్సాహక బహుమతి అందుకుంది. శిక్షకుడు రజనీకాంత్, విద్యార్థులను సోమవారం ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు.

ముగిసిన పరిరక్షణ యాత్ర

పెదపాడు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని వ్యకాసం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.

భక్తిశ్రద్ధలతో అనఘాష్టమి వ్రతం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దొండపాడు శ్రీనం దత్త నాద క్షేత్రంలో అనఘాలక్ష్మి సమేత దత్తాత్రేయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకం, అర్చన, అష్టోత్తరం నిర్వహించి విశేషంగా అలంకరించారు. అనంతరం ఆలయావరణలో సామూహిక అనఘాష్టమి వ్రతం ఆచరించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నీరొదిలే నాటికి పనుల పూర్తి: బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రామకృష్ణాపురం నుంచి వంగాయగూడెం వైపు వెళ్లేందుకు కృష్ణా కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను ఎమ్మెల్యే బడేటి చంటి సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ కలుగుతున్న ఆటంకాలన్నింటినీ అధిగమించాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ, ర.భ.శా. అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కృష్ణా కాలువకు నీరొదిలే నాటికి వంతెన పనులను పూర్తిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట ఆర్జేటీ విజయవాడ ప్రాంతీయ డైరెక్టర్ అప్పలనాయుడు, తెదేపా నాయకులు ఆంజనేయులు, శివప్రసాద్, కె.శ్రీనివాస్, వెంకటరత్నం, పెదబాబు తదితరులున్నారు.

వంతెన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న చంటి తదితరులు

కొట్టేయ్.. కొట్టుపెట్టేయ్!

★ రాత్రికిరాత్రే వెలుస్తున్న దుకాణాలు ★ అమ్మేస్తూ.. అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం

పవరుపేట(ఏలూరు టూటౌన్), న్యూస్‌టుడే

నగరంలో ఆక్రమణలు నిత్యకృత్యంగా జరుగుతూనే ఉన్నా అడ్డుకట్ట పడటం లేదు. ఎవరో చేస్తారన్న ధీమాతో ఆక్రమించేసి వ్యాపార స్థావరంగా మార్చేస్తున్నారు. బహిరంగంగానే తంతు సాగుతున్నా.. అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. రాత్రికిరాత్రే చిన్న పాకలు, బడ్డీ కొట్లు పెట్టేసి.. తెల్లారేసరికి చిరువ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. పలితంగా ప్రధాన ప్రాంతాలు, కూడళ్లలోని ఖాళీ స్థలాలు ఆక్రమణల చెరలో చిక్కుకుంటున్నాయి.

ఏలూరు ఒకటో పట్టణం కెనాల్ రోడ్డు వెంబడి బడ్డీ దుకాణాలు వెలిసిన దృశ్యమిది. ఇక్కడ కాలువ గట్టు పక్కన ఖాళీ స్థలాన్ని చూసుకుని.. ముందు చిరు వ్యాపారం ప్రారంభిస్తారు. ఒకట్రెండు నెలల్లో బడ్డీ కొట్టు పెట్టేస్తారు. వ్యాపారం సజావుగా సాగుతుంటే అతడే ఆ స్థలం, కొట్టును రూ. లక్షన్నర నుంచి రూ.2 లక్షలకు విక్రయిస్తున్నారు. మరికొందరు ప్రభుత్వ స్థలాన్ని అద్దెకిచ్చి ప్రతి నెలా రూ.వేలు వసూలు చేస్తున్నారు.

ఒకటో పట్టణం కెనాల్ రోడ్డులోని గాంధీ మైదానం నుంచి పాత పురపాలక సంఘ కార్యాలయం, శాంతినగర్ బాడవ నుంచి సత్రంపాడు వంతెన వరకు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆర్ఆర్ పేట, ఎన్నెల ప్రధాన బ్యాంకు, గాంధీ మైదానం, వంగాయగూడెం, తూర్పువీధి తదితర ప్రాంతాల్లో అనుమతిలేకుండా దుకాణాలు వెలుస్తున్నాయి. కొందరైతే రాజకీయ నాయకుల పలుకుబడితో ఆయా స్థలాలను రూ.వేలకు అద్దెకిస్తున్నారు. స్థలాలు ఆక్రమించిన వారు.. తిరిగి అక్కడున్న అధికారులకు మొండికేస్తున్నారు.

రాజకీయ పలుకుబడి..

ట్రాఫిక్‌కు అంతరాయం..

ఇప్పటికే నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. దీనికితోడు ఇష్టానుసారంగా రోడ్లు అంచుల ఆక్రమించేస్తున్నారు. ఫలితంగా రహదారులు కుదించుకుపోయి వాహనాలు ముందుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. వారాంతాలు, పండగలు, ఇతర పర్వదినాల్లో సమస్య జటిలంగా మారుతోంది. కళ్లెదుటే ఆక్రమణలు కనిపిస్తున్నా.. వాటిని తొలగించేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నారు. నగరంలోని ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం' అని నగరపాలక సంస్థ ఉప కమిషనర్ శివారెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు (గ్రామీణ):	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొమడవోలు హమాలీ కాలనీలో దోమల బెడద ఎక్కువ ఉంటోంది. ఇక్కడి డ్రెయినును శుభ్రం చేయకపోవడంతో సమస్య నెలకొంది. - నాయుడు, స్థానికుడు

✓ కాలువల్లో పూడిక తీయిస్తాం. దోమల నివారణకు మందులు పిచికారీ చేయిస్తాం. - శ్రీనివాస్, అదనపు కమిషనర్

దెందులూరు, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెం ప్రధాన రహదారి శివారులో వీధి దీపాల సౌకర్యం లేదు. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. - నారాయణరావు

✓ గోపన్నపాలెం ప్రాంతం శివారులో వీధి దీపాల సౌకర్యం ఏర్పాటు చేయిస్తాం. - స్థానిక్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

ఎట్టకేలకు ముగురు తొలగింపు

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఆదవికొలను రోడ్డుపై నిలిచిపోయిన మురుగును ఎట్టకేలకు తొలగించారు. 'అంచున నిలిచి.. దోమలు పెరిగి శిథిలమైన' అనే శీర్షికన ఈ నెల 6న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి డిప్యూటీ ఎంపీడీవో స్వామి స్పందించారు. సిబ్బందిని పంపి కచ్చా డ్రెయినులో పూడిక తీయించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదపాడు, న్యూస్‌టుడే: ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా పెదపాడు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. వినియోగదారులు, రైతులు, సహకరించాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సక్రమంగా జీతాలు చెల్లించాలని వినతి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.కిశోర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక డీపీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారిణి కె.అనురాధకు సోమవారం సంఘ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అప్పలరాజు, బి.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

జనులు నిరీక్షించి.. జాతర తిలకించి!

ఏలూరు నగర జనజాతరను తలపించింది. తంగెళ్లమూడి గంగానమ్మ జాతర ముగింపు సందర్భంగా.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గంటల తరబడి నిరీక్షించి.. అమ్మవారిని దర్శించుకున్నారు. యువత పోస్టల్ కర్రబండి, ఊరేగింపు పొటోలు తీసేందుకు ఉత్సాహం చూపారు. కొందరు మిద్దెలు, చెట్లు, వాహనాలు ఎక్కి, క్రతువును తిలకించారు. అమ్మవారిని శివారుకు సాగనంపడంతో జాతర సమాప్తమైంది. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

ఘనంగా అమ్మవారిని సాగనంపే క్రతువు

కళాకారుల ప్రదర్శన

ఊరేగింపులో భక్తజన సందోహం

ఫొటోలు తీసుకుంటున్న యువతులు

రాజీమార్గంలో పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక న్యాయస్థానంలో మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి ఎస్. ప్రియదర్శిని నూతక్కి తెలిపారు. అపరిష్కృత కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని చెప్పారు. భీమడోలు, దెందులూరు, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అతివల అభ్యున్నతికి తోడ్పాటు: చింతమనేని

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: అతివల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో నియోజకవర్గంలోని పలువురు ప్రజలు చింతమనేని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళల ఉన్నతికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఎండ.. పడని నీడ..!

గణపవరం మండలం దాసుళ్ల కుముద వల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉరదాళ్ల పాలెం, కోమర్రు గ్రామాల నుంచి విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. పాఠశాలలో షెడ్డు లేకపోవడంతో.. ఆరుబయటే సైకిళ్లు ఉంచుతున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ సైకిళ్లు దెబ్బతింటున్నాయి. - న్యూస్‌టుడే, గణపవరం

ఆరోగ్య సేవ.. నిర్లక్ష్య తోవ

నిడమర్రు మండలం క్రొవ్విడిలో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య సేవా కేంద్ర భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత వైకాపా పాలకులు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో.. గుత్తేదారుకు చివరి దశలో పనులు ఆపేశారు. భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

దారిలా.. నడిచేదెలా

ఏలూరు అశోక్‌నగర్ నుంచి కండ్రిక గూడెం వెళ్లే మార్గంలో.. తమ్మిలేరుపై నిర్మించిన వైఎంహెచ్ఏ వైపుగా నడక దారులు దెబ్బతిన్నాయి. సిమెంట్ పలకలు విరిగిపోవడంతో.. రాకపోకలకు బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రోడ్డుపై నడుస్తూ ప్రమాదాల గురవుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

నీరు నిలవక.. వృథా ఆగక

పెదవేగి మండలం ముండూరులో పేదల కాలనీలో దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. వైపులు సైతం పగిలిపోయి తాగునీరు వృథా అవుతోంది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ముండూరు(పెదవేగి)

అంచులు.. తొలగని వ్యర్థాలు

నిడమర్రు మండలం ఆదవికొలను నుంచి బువ్వనపల్లి వెళ్లే మార్గంలో.. గ్రామ శివారు రోడ్డు అంచున చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇక్కడి దగ్గరలో అంగన్‌వాడీ కేంద్రం ఉండటంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	మన శంకర వరప్రసాద్ గారు
అంబిక మినీ	జగన్నాథ్
సాయి బాలాజీ	హానీ
బాలాజీ	ఆపరేషన్ పద్మ
సత్యనారాయణ 1	అనగనగా ఒక రాజు
సత్యనారాయణ 2	యుఫోరియా
సత్యనారాయణ 3	విత్ లవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సుమతీ శతకం
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	నారీ నారీ నడుమ మురారి
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

బాధలు వినండి.. భారం దించండి!

'మీ కోసం'లో బాధితుల వేడుకోలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే

'వృద్ధాప్యంతో జీవితాన్ని భారంగా గడుపుతున్నాం. ఒకరి సహకారం లేనిదే ఇంట్లో నుంచి అడుగు బయట పెట్టలేకున్నాం.. మా సమస్యలు పరిష్కారానికి తరచూ మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాం. ఎవరూ పట్టించుకోకపోవడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో జిల్లా కేంద్రానికొచ్చాం. ఇక్కడైనా పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నాం' అని పలువురు వేడుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'మీ కోసం'లో జిల్లా అధికారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

దీర్ఘకాల వ్యాధులతో..



నా పేరు మాదాసు సువర్ణ రాజు. లింగపాలెంలో నివాసముంటున్నా. 60 ఏళ్లు పైబడింది. వృద్ధాప్య పింఛను వస్తోంది. కిడ్నీలు, కాలేయం దెబ్బ తినడంతో చికిత్స పొందుతున్నా. నా భార్య అనారోగ్యంతో మంచానికే పరిమితమైంది. వైద్యానికి ప్రతినెలా రూ.వేలు ఖర్చు చేస్తున్నా. పింఛను సొమ్మును రూ. 4 వేలు నుంచి రూ. 15 వేలకు పెంచాలి.

భూమి ఆక్రమించేశారు

నా పేరు జయమంగళ ప్రహ్లాద్. నేను దివ్యాంగుడిని. మండవల్లి మండలం పెనుమాకలంకలో నివాసముంటున్నా. నాకున్న అయిదు సెంట్లలో.. సెంటు భూమిని సమీప నివాసితులు ఆక్రమించుకున్నారు. దీనిపై పోలీసు స్టేషన్, పంచాయతీ కార్యాలయంతోపాటు కలెక్టరేట్‌లోనూ అయిదుసార్లు ఫిర్యాదు చేశా. ఇప్పటికీ ఎవరూ స్పందించలేదు.

ఏడాదిగా ప్రదక్షిణలు

నా పేరు పెనుమాక ఏసురత్నం. ఉంగుటూరు మండలం నల్లమాడులో నివసిస్తున్నా. గతేడాది ఫిబ్రవరిలో కొందరు ఇంటిపై దాడి చేసి వస్తువులు అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశా. ఏడాదిగా స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. ఎవరూ స్పందించడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి.

మరికొన్ని ఫిర్యాదులిలా..

● టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని దెందులూరు మండలం గోపన్నపాలేనికి చెందిన భాజపా నేత విక్రమ్ కిశోర్ వినతిపత్రమిచ్చారు. ● ఓ ప్రైవేటు సంస్థలో విధులు నిర్వర్తించా. 61 ఏళ్లు పైబడటంతో పని చేయలేకున్నా. నాకు రావాల్సిన పీఎఫ్, ఇతర బకాయిలు మంజూరు చేయించాలని ఏలూరుకు చెందిన జీవీ సుబ్బారావు అర్జీ ఇచ్చారు.● కొల్లేరు ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ప్రతికోళ్లలంకకు చెందిన ఖ్యాతి పుష్ప వినతిపత్రం అందజేశారు.

సకాలంలో పన్నుల చెల్లింపు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజలు సకాలంలో ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఏలూరు డీఎల్‌పీవో అమ్మాజి సూచించారు. నారాయణపురం, చేబ్రోలు, కైకరంలో సోమవారం ఆమె పర్యటించారు. పన్ను వసూలు ప్రక్రియను పరిశీలించారు. ప్రజలకు పన్ను చెల్లింపులపై అవగాహన కల్పించారు.

కళాశాల బస్సును ఢీకొట్టిన లారీ

ఏలూరు గ్రామీణ, పెదవేగి, న్యూస్‌టుడే: ఏలూరు నుంచి దుగ్గిరాలకు వెళ్లే సర్వీసు రోడ్డులో ఓ కళాశాల బస్సును సోమవారం లారీ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఎత్తు పెంచి.. ప్రమాదం పొంచి!

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: వట్లూరు-ఏలూరు ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. వీటి ఎత్తు సైతం ఎక్కువ ఉండటంతో.. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళ దూరం నుంచి వేగ నిరోధకాలు కనిపించకపోవడం.. దగ్గరకొచ్చాక హఠాత్తుగా బ్రేకులు వేస్తుండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిపడి ఆసుపత్రి పాలవుతున్నారు.

వేగ నిరోధకాన్ని ప్రమాదకరంగా దాటుతున్న వాహనాలు

ఇసుక.. కంకరతో..వట్లూరు- ఏలూరు మార్గంలో కంకర, ఇసుక, మట్టి తరలించే టిప్పర్లు ఎక్కువగా తిరుగుతుంటాయి. వాటికి బరకాలు కప్పకపోవడంతో.. వేగనిరోధకాల ఎక్కిదిగేటప్పుడు కంకర, ఇసుక జారి పడిపోతున్నాయి. వాటిని తొలగించకపోవడంతో నడి రోడ్డుపై మేట వేస్తున్నాయి. వేగ నిరోధకాల వద్ద చోదకులు ఒక్కసారిగా వాహనాల వేగం తగ్గిస్తుండటంతో వెనుకొచ్చే వాహనదారులు ఢీకొంటున్నారు. ఈ తరహా ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. ఈ ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడిన సందర్భాలు కోకొల్లలు. 'వేగ నిరోధకాలు పరిశీలిస్తాం. నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం' అని ర.భ.శా. ఏఈ శేషు కుమార్ తెలిపారు.

లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకూ పోరాటం

భీమడోలు: నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం సాగిస్తామని వ్యకాసం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక అన్నే భవనంలో ఆయా సంఘాల ఆధ్వర్యాన సోమవారం సమ్మె గోడపత్రాలు ఆవిష్కరించారు.

ఉంగుటూరు: కార్మిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్. లింగరాజు పిలుపునిచ్చారు. చేబ్రోలు, గొల్లగూడెంలో ప్రచార జాతా నిర్వహించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ సీరా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ.. సరిపల్లె నుంచి గణపవరం, వరదరాజపురం మీదుగా పిప్పర వరకు ప్రజా సంఘాల నాయకులు ప్రచార యాత్ర చేపట్టారు. వ్యకాసం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, నాయకులు పిచ్చెట్టి నరసింహమూర్తి, ఎం. పెంటారావు పాల్గొన్నారు.

భీమడోలు: మండలంలో సీఐటీయూ నాయకులు జీపు జాతా నిర్వహించారు. పూళ్ల, అంబరుపేట, గుండుగొలను గ్రామాల్లో జాతా సాగింది. ఆయా గ్రామాల్లో గోడపత్రాలు ఆవిష్కరించారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానాచార్యుడు గిరిబాబు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్య, రెడ్ రోజ్ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు పెడల్ ఫర్ ఫ్రీడం పేరిట విజయవాడ నుంచి విశాఖపట్నం వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర సోమవారం ఏలూరుకు చేరుకుంది. అనంతరం సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు ముద్రించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. పెడల్ ఫర్ ఫ్రీడం సమన్వయకర్త క్రిస్టోలైట్, ఉప ప్రధానాచార్యుడు అజయ్‌కుమార్, ఈగల్ క్లబ్ సమన్వయకర్త ఉదయభాస్కర్, సీపీడీసీ సభ్యుడు ఎల్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు ఉత్తర్వు పత్రం ఇస్తున్న పంకజ్ కుమార్

బాధిత కుటుంబానికి చేయూత

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: భీమడోలు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మెసెంజర్‌గా పని చేస్తూ.. ఇటీవల మృతి చెందిన బాలిన రామకృష్ణారావు కుటుంబానికి ప్రభుత్వం చేయూతనిచ్చింది. స్థానిక సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో మృతుడి భార్య రాజ్యలక్ష్మి, కుమార్తె అక్షరకు ఏపీసీ పంకజ్ కుమార్ సోమవారం ఉత్తర్వు పత్రం, రూ.5 లక్షలు అందజేశారు.

గణపవరం: పిప్పరలో ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు మానవత సంస్థ సభ్యులు తోడ్పాటునిచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు తహసీల్దారు వైకేవీ అప్పారావు చేతులమీదుగా నిత్యావసరాలు, దుస్తులు, కూరగాయలు తదితర వస్తువులు అందజేశారు. బాధితులు ఇళ్లు నిర్మించుకునేందుకు సొంత నిధులు రూ.50 వేలు ఇస్తానని తహసీల్దార్ ప్రకటించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పెదపాడు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆర్.శ్రీను సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం చట్టాలపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 1930కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న శ్రీను

వ్యర్థాలు పడేసి.. చెత్త కాల్చేసి!

ఏలూరు జానంపేట రోడ్డులోని తమ్మిలేరులో చెత్తాచెదారం పారబోస్తున్నారు. వాటికి కొందరు ఆకతాయిలు నిప్పు పెడుతుండటంతో.. పరిసర ప్రాంతాలను పొగ కమ్మేస్తోంది. దీనికి తోడు గట్టుపై భవన నిర్మాణాల వ్యర్థాలు పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పరిశీలించి వ్యర్థాల నుంచి తమ్మిలేరును పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, ఏలూరు

నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగ

గట్టుపై పారబోశారిలా..

నారీ.. ఉపాధి దారి!

స్వశక్తితో డ్వాక్రా మహిళల ముందడుగు

రూ.25 వేలు ఆదాయం

నా పేరు నటరాజ జయ. మాది గణపవరం మండలం సరిపల్లి గ్రామం. పదేళ్లు స్వయం సహాయ సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్నా. స్త్రీనిధి నుంచి రూ.లక్ష, బ్యాంకు అనుసంధానం ద్వారా రూ.2 లక్షలు చొప్పున రుణాలు తీసుకున్నా. ఆ నగదుతో ఇంటి వద్దే తినుబండారాల తయారీ యూనిట్ నెలకొల్పా. ఉండి, గణపవరం, నిడమర్రు మండలాల్లోని పలు దుకాణాలకు సరఫరా చేస్తున్నా. ఖర్చులన్నీ పోను ప్రతినెలా రూ.25 వేలు మిగులుతోంది.

నిడమర్రు గ్రామీణం, గణపవరం-న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలు స్వశక్తితో ముందడుగు వేస్తున్నారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుంటూ. . చిరు వ్యాపారాలు సాగిస్తున్నారు. కుటుంబ పోషణకు తమవంతు తోడ్పాటునిస్తూ.. ప్రతినెలా ఠంచనుగా రుణ కంతులు తిరిగి చెల్లిస్తూ.. తమకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

మొత్తం రూ.1.27 కోట్లు.. ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 222 మంది సభ్యులు రూ. 1.27 కోట్ల ఉన్నతి రుణం తీసుకున్నారు. ఆ నిధులతో చిరు వ్యాపారాలు, పాడి పరిశ్రమ తదితర రంగాల్లో రాణిస్తున్నారు. పలువురు తాము ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి జీవనోపాధి చూపుతున్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో మరింత రుణాలు పొంది జీవితంలో ఉజ్వలంగా ఎదుగుతామని వారు పేర్కొంటున్నారు.

నియోజకవర్గ సమాచారమిలా..

మండలం	సభ్యులు	ఉన్నతి రుణం (రూ.లక్షల్లో)
నిడమర్రు	62	36
భీమడోలు	68	38
ఉంగుటూరు	36	25
గణపవరం	56	28

కుటుంబానికి ఆదరువు

నా పేరు సకినేటి చిన్ని. మాది నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామం. స్వయం సహాయక సంఘంలో ఎనిమిదేళ్లుగా సభ్యురాలిగా కొనసాగుతున్నా. ఉన్నతి ద్వారా రూ.లక్ష రుణం పొంది.. సెంట్రింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకున్నా. జీవనోపాధి పొందడంతోపాటు పలువురికి ఉపాధి కల్పిస్తున్నా. ఖర్చులన్నీ పోను నెలకు రూ. 10 వేలు సంపాదిస్తున్నా. బ్యాంకుకు రుణ కంతులు చెల్లిస్తూ.. కుటుంబ పోషణకు ఆదరువుగా ఉంటున్నా.

World Pulses Day
శ్రీ ఉషోదయ
చేనేత, హస్తకళా మేళా
అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్రప్రదర్శన & అమ్మకం
పోచంపల్లి, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల, కాటన్‌సిల్క్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్, ఖాదీ వస్త్రాలు, అలంకృత ఆభరణాలు మొ॥వి లభించును
EXHIBITION CUM SALE
వేదిక: పోలీస్ కళ్యాణ మండపం అమీనా పేట, ఏలూరు
తేదీ: 31-01-2026 నుండి 16-02-2026 వరకు
సమయం ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు
పాత పట్టు చీరలు కొనబడును.

(c) eenadu

మార్చి 14న మెగా లోక్ అదాలత్

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: మార్చి 14న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్. మధుబాబు అన్నారు. సోమవారం లోక్ అదాలత్‌పై బార్ అసోసియేషన్ సభ్యులతో కోర్టు ఆవరణలో జడ్జి మధుబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ చేసుకోదగ్గ కేసులను పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల కక్షిదారులకు సమయంతో పాటు డబ్బు కూడా వృథా అవుతుందని వెల్లడించారు.

పోలవరం

•పోలవరం •చింతలపూడి

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 10 ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. దొరసానిపాడు వ్యవసాయ ఫీడర్‌లోని విద్యుత్తు మోటార్లకు కూడా సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు.

22న రజక సమావేశం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు కోనేటి చంటి మాట్లాడుతూ.. ఈ నెల 22న నూజివీడు జరిగే రజక ఆత్మీయ సమావేశానికి జంగారెడ్డిగూడెం పట్టణం నుంచి రజకులు భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గోడ పత్రాలను ఆవిష్కరించారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం మొత్తం వీధుల్లో దోమలు విజృంభిస్తున్నాయి. పగలు, రాత్రి దోమల పోటుతో అల్లాడిపోతున్నాం. - అబ్దుల్‌రహీం, సాహెబ్‌పేట.
✔ దోమల నివారణకు మందు పిచికారీ చేసి సమస్య పరిష్కరిస్తాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.

కొత్త స్తంభం ఏర్పాటు.. పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ సచివాలయానికి వెళ్లే మార్గంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్తు స్తంభం పరిస్థితిపై పడితే అంతే శీర్షికతో ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై పోలవరం విద్యుత్తు ఉపకేంద్రం సబ్‌ఇంజినీర్ మోహనరావు స్పందించారు. వెంటనే కొత్త స్తంభం వేయించారు.

'విద్యార్థుల అస్వస్థత ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోండి'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గిరిజన సహకార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మడకం కన్నపరాజు కోరారు. కేఆర్‌పురంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రంపచోడవరం, మారేడుమిల్లిలోని గిరిజన సహకార సంస్థ గోదాములను ఇటీవల తాను సందర్శించానన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసేందుకు ఉంచిన సరకులను పరిశీలించి పాడైపోయి, నాణ్యత లేనట్లు గుర్తించానని తెలిపారు. వాటిని ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయవద్దని, కొత్త సరకులను మార్చాలని చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి చెడిపోయిన సరకులే కారణమని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పత్రాల అందజేత

పత్రాలు అందజేస్తున్న బొరగం శ్రీనివాసులు

పోలవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మండలానికి వచ్చిన చెక్కులను సోమవారం పోలవరంలో ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు నలుగురికి రూ.1.39లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

అడవి బిడ్డల ప్రాణాలకు ముప్పు : సీపీఐ

కుక్కునూరు, న్యూస్‌టుడే: రహదారులు, వైద్యం వంటి కనీస సదుపాయాలు లేక అడవుల్లో జీవిస్తున్న వలస ఆదివాసీలు ప్రాణాలు కోల్పోతున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. సోమవారం కుక్కునూరు మండలం జిన్నెలగూడెం ఆదివాసీ గ్రామంలో ఆ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్యలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

ఆరుబయట అగచాట్లు.. చెట్ల కింద పడిగాపులు..

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. నియోజకవర్గ కేంద్రం చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సౌకర్యాల లేమితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో చింతలపూడి, లింగపాలెం, టి.నరసాపురం మండలాలు ఉన్నాయి. స్థిరాస్తి, భూ అగ్రిమెంట్ల రిజిస్ట్రేషన్లు, స్టాంపుల కొనుగోళ్ల కోసం నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు. బ్రిటిష్ కాలం నాటి భవనం కావడం, వర్షానికి కారుతుండటంతో పదేళ్ల కిందట భవనంపై రేకులు వేశారు. లోపల ఒకే గది కావడంతో ఇరుకుగా మారి కార్యాలయ సిబ్బంది, వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తమ పనులు పూర్తయ్యే వరకు ఆరుబయట, చెట్ల నీడలో కాలం వెళ్లదీస్తున్నారు. ఎండకు ఎండుతూ. వానకు తడుస్తూ పడిగాపులు పడుతున్నారు. మహిళల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఆవరణలో ఉన్న మరుగుదొడ్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది.

చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు వేచి ఉన్న ప్రజలు

దారిపొడవునా లేఖర్లు...
నిబంధనలకు విరుద్ధంగా దారి పొడవునా ఉన్న దస్తావేజు లేఖరులు అమాయకుల నుంచి స్టాంప్ డ్యూటీ కంటే అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు దస్తావేజు లేఖర్లు కీలకంగా వ్యవహరిస్తున్నా.. వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

● చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తాం. స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులో ఉంచుతాం. - **మౌలానా, సబ్ రిజిస్ట్రార్, చింతలపూడి.**

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కుట్టుమిషన్ అందించిన కరాటం రాంబాబు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఇందిరానగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త వలవల తాతాజీ, మేరీ సుశీల దంపతుల ఆధ్వర్యంలో హోమాలు ఇతర పూజాదికాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. వేడుకల్లో భాగంగా వివిధ ఆసుపత్రుల సహకారంతో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన చేశారు. వారధి ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో విభిన్న ప్రతిభావంతురాలికి రూ.27 వేలు విలువైన విద్యుత్తు చోదక కుట్టుమిషన్‌ను డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు అందించారు.

వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: ఇంటి పైకప్పుపై సౌర విద్యుత్తు ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. పట్టణంలోని నియోజకవర్గ అభివృద్ధి కార్యాలయం(సీపీఏపీ) వద్ద డ్వాక్రా మహిళలతో సౌర విద్యుత్తు ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సమావేశంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు తాటి అప్పారావు, జనసేన మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు తదితరులు పాల్గొన్నారు. ✦ కొబ్బరి పీచు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని డ్వాక్రా మహిళలు కొబ్బరి పీచు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ఈ మేరకు సీపీఏపీ కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయండి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణ కోరారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెంలోని ధర్మన్న స్మారక భవనంలో ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ రంగ కార్మికుల డివిజన్ స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడారు.

చిన్నారులకు అభినందన

ఖురాన్ కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపిన చిన్నారులతో ప్రముఖులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: యునైటెడ్ ఫారమ్ ఫర్ ఖురాన్ స్టడీస్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖురాన్ కంఠస్థ పోటీల్లో జంగారెడ్డిగూడేనికి చెందిన పలువురు విద్యార్థులు విజయం సాధించారు. ఈ మేరకు పట్టణంలోని అసదుద్దీన్ అండ్ జామా ఇస్లామిక్ సెంటర్‌లో సోమవారం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన షేక్ సాదియా రూ.20 వేలు బహుమతి గెలుచుకోగా..వివిధ గ్రూపుల్లో ద్వితీయ స్థానం సాధించిన షేక్ రహమత్, షేక్ ఆయాషా, షీబా నూరైన్, షేక్ వాజిదాలు రూ.15వేలు చొప్పున బహుమతులు అందుకున్నారు.

క్యూలైన్ల పక్కన చంటిబిడ్డ తల్లులకు గది ఏర్పాటు: ఆర్‌జేసీ

పట్టిసీమ ఆలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ త్రినాథరావు

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తుల్లో చంటిబిడ్డ తల్లులు, పిల్లలకు పాలు పట్టించేందుకు క్యూలైన్‌ల పక్కన ప్రత్యేకంగా రూం ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వేండ్రా త్రినాథరావు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో ఈ నెల 14 నుంచి 16 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తొలుత ఆర్‌జేసీ వీరేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. ఆయన వెంట ధర్మకర్త కొచ్చర్ల కోట వీరభద్రరావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

కూల్చిన చోటే కొత్త భవనం నిర్మించాలని రాస్తారోకో

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో గిరిజన కళాశాల వసతిగృహం శిథిల భవనాన్ని కూల్చిన స్థలంలోనే కొత్తది నిర్మించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో చేశారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రదర్శనగా అక్కడికి చేరుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ పాత భవనాన్ని కూల్చిన ప్రదేశంలో దుకాణ సముదాయాన్ని నిర్మించడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐ గంగరాజుకు వినతిపత్రం అందజేశారు.

'మీకోసం'లో వినతుల వెల్లువ

వినతి ఇచ్చిన వారితో మాట్లాడుతున్న రమణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డివిజన్ నలుమూలల నుంచి అర్జీదారులు వచ్చి ఆర్డీవో ఎంవీ రమణకు వినతులు అందించారు. గ్రామంలో అక్రమ కట్టడాలను తొలగించాలని జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన వీరంకి రామారావు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. మైసన్నగూడెంలో తాతముత్తాతల నుంచి సంక్రమించిన 3.89 ఎకరాల భూమిలోకి పిల్లి గణపతిరావు మరికొంత మంది కలిసి అక్రమంగా ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అదే గ్రామానికి చెందిన మోదమర్రి నాగనరేంద్రరావు ఫిర్యాదు చేశారు. టి.నరసాపురం మండలం అప్పరాజుగూడెంలో ఉన్న 2400 ఎకరాల జిరాయితీ భూమి 2023లో జరిపిన రీసర్వే అనంతరం వెబ్‌ల్యాండ్‌లో ఈనాం భూములుగా వస్తోందని, ఆ పదాన్ని తొలగించి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని అదే గ్రామానికి చెందిన టి.రాంబాబు, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, బలరామమూర్తి అర్జీ అందించారు. కుల ధ్రువీకరణ పత్రం కోసం అచ్చియ్యపాలేనికి చెందిన కుంజా ప్రనీత వినతి అందించారు. రీసర్వే అనంతరం తగ్గిన భూమిని తిరిగి సర్వే చేయించి పాసుపుస్తకాల్లో నమోదు చేయాల్సిందిగా నరసన్నపాలెం పారేపల్లి నాగమణి కోరారు. వీటితో పాటు మరో ఏడుగురు అర్జీదారులు వివిధ సమస్యలపై ఆర్డీవోకు వినతులు సమర్పించారు. వాటిని సంబంధిత శాఖాధికారులకు బదలాయించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్డీవో ఎంవీ రమణ తెలిపారు.

నిండు కుండ.. నిండుకుంది..!

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏటా గోదావరి వరదల సమయంలో కట్కూరు సమీపంలోని ఎద్దు వాగు వంతెనపై నాలుగు నెలల పాటు వరద ఉద్ధృతి కొనసాగుతుంది. అలాంటి వాగు వేసవి రాకముందే చుక్క నీరు లేకుండా అడుగంటింది. దీంతో పంటను ఎలాగైనా కాపాడుకోవాలన్న తపనతో పరీవాహక కర్షకులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. వాగులో చెలమ గోతులు ఏర్పాటు చేసుకుని ఇంజిన్లతో నీటిని అందిస్తున్నారు. గంటకోసారి నీరు తగ్గుతూ...మళ్లీ నీరు ఊరుతుండటంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు.

దాటే వరకు దడే..!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలం వసంతవాడ-రుద్రంకోట గ్రామాల మధ్య మొండికాలువపై సుమారు 40 ఏళ్ల కిందట నిర్మించిన కాజ్‌వే గోదావరి, పెదవాగు వరదలకు దెబ్బతిని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రక్షణ గోడలు, పిల్లర్లు బీటలు వారి ప్రమాదకరంగా మారాయి. దీంతో అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం నుంచి రుద్రంకోట సమీపంలోని గోదావరి మీదుగా కూనవరం, వరరామచంద్రాపురం, చింతూరు మండలాలకు వెళ్లే వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు కొనసాగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బీ డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ.. వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

ఎండలో ఎదురుచూపులు..!

కామవరపుకోట, న్యూస్‌టుడే: రహదారుల విస్తరణ నేపథ్యంలో కామవరపుకోట చెక్‌పోస్టు సెంటరులో బస్ షెల్టరు, చెట్లు తొలగించారు. మళ్లీ కొత్తది ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు నిలువ నీడ లేక రోడ్డు పక్కన ఎండలో నిల్చొని బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. నిత్యం అటు జంగారెడ్డిగూడెం ఇటు ఏలూరు వెళ్లే ప్రయాణికులు బస్సు వచ్చే వరకు ఎండకు ఎండుతూ..వర్షానికి తడుస్తూ ఇక్కట్లు పడుతున్నారు. బస్సు షెల్టర్ నిర్మించాలని కోరుతున్నారు.

ఎటు చూసినా మురుగే..!

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: నాగులగూడెంలో మురుగు పారేందుకు డ్రెయినేజీ వ్యవస్థ లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఎటు చూసినా మురుగు నీటి కాలువలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారి పక్కన ఉన్న గృహాలు, పాత మంచినీళ్ల ట్యాంకు చుట్టూ మురుగు నీరు నిలిచిపోయి దోమలకు నిలయాలుగా ఉన్నాయి. తరచూ వ్యాధులు ప్రబలుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయిన్లు మంజూరు చేయాలని కోరారు. మురుగు నిలిచిపోయిన ప్రదేశాల్లో పంచాయతీ ద్వారా బ్లీచింగ్ చల్లించాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు అన్నారు. జంగారెడ్డిగూడెంలో పలు రద్దీ కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. అనంతరం పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని సీఐ క్రాంతి కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనదారులకు రహదారి భద్రతా ప్రమాణాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్నవారిని ఆపి వారికి హెల్మెట్‌లను అందించారు.

బాధిత కుటుంబానికి పీవో పరామర్శ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మెట్టగూడెంలో గుండెపోటుకు గురై శనివారం మృతి చెందిన ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, దొరమామిడి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొడియం గంగరాజు కుటుంబీకులను ఐటీడీఏ పీవో రాములు నాయక్ సోమవారం పరామర్శించారు. గంగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హుండీల ఆదాయం రూ.6.12 లక్షలు

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం హుండీలు తెరచి లెక్కించగా రూ.6.12లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.వెంకటలక్ష్మి చెప్పారు. వీరేశ్వరస్వామి ఆలయంలోని హుండీల ద్వారా రూ.5,73,460, భావన్నారాయణస్వామి ఆలయంలోని హుండీలు ద్వారా రూ.38,915 వేలు వచ్చిందని వెల్లడించారు.

కృత్రిమ మేధ.. అందివచ్చిన వేళ..!

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక ల్యాబ్

సీఎస్‌టీఎస్ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్లలో ఏఐ ద్వారా పలు అంశాలను నేర్చుకుంటున్న విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కృత్రిమ మేధను అవపోసన పట్టి చదువుకు ఊతంగా మార్చుకుంటున్నారు జంగారెడ్డిగూడెంలోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు. ఓఎన్‌జీసీ నిధులు రూ.24 లక్షలతో 20 కంప్యూటర్లు, ప్రొజెక్టర్, తెల్ల బోర్డు, సౌండ్ బాక్సులు, యూపీఎస్ సదుపాయాన్ని కల్పించారు. వీటిపై చదువుకు సంబంధించిన అంశాలతో పాటు ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలను విద్యార్థులు క్షుణ్నంగా తెలుసుకుంటున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ కె.ఉత్తమ్ సాగర్, జె.శ్రీకాంత్‌లు విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడంతోపాటు భవిష్యత్తు లక్ష్యాలపై దిశా నిర్దేశం చేస్తున్నారు.

చాలా నేర్చుకుంటున్నా..

ఏఐ శిక్షణలో భాగంగా మైక్రోసాఫ్ట్, ట్యాలీ వంటివి నేర్చుకుంటున్నా. ఏఐ ఉపయోగించి తెలియని అంశాలను సులువుగా తెలుసుకునేందుకు వీలుందని అర్థమైంది. వెబ్‌సైట్ డిజైనింగ్‌లో ఏఐను వాడి తక్కువ సమయంలోనే ఎలా చేయవచ్చో తెలిసింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలన్నది నా లక్ష్యం. - **పి.సబిత, బీకాం, రెండో సంవత్సరం**

చక్కగా అర్థమవుతున్నాయి...

ఎతికల్ ఏఐ నేర్చుకుంటున్నా. ఫైనాన్స్, ఎడ్యుకేషన్, డవలప్‌మెంట్ టెక్నాలజీపై అవగాహన వచ్చింది. పాఠాల్లో ఏఐ అంశాలు ఉండటంతో.. నిత్యం సాధన చేయడం వల్ల చక్కగా అర్థమవుతున్నాయి. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌పై స్పష్టత వచ్చింది. బ్యాంకు ఉద్యోగి కావాలనేది నా ఆశయం. - **కె.లీలాప్రసన్న లక్ష్మి, బీకాం, మొదటి సంవత్సరం**

ఆసక్తి పెరిగింది..

తరగతి గదిలో అర్థం కాని పాఠాలు ఏఐ సాయంతో సులువుగా అర్థం చేసుకోవచ్చు. ఆంగ్లంలో ఉన్నవాటిని తెలుగులో తర్జుమా చేయగలుగుతున్నాం. దీంతో కొత్త అంశాలను నేర్చుకోవాలనే ఆసక్తి పెరిగింది. వైద్య రంగంలో సాంకేతికత ఎలా ఉందో ఏఐ ద్వారా తెలిసింది. - **డి.కృష్ణలలిత, బీఎస్సీ, మొదటి సంవత్సరం**

ఆకట్టుకున్న లేగ దూడల అందాల పోటీ

విజేతైన దూడ యజమానికి బహుమతి అందిస్తున్న అధికారులు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పశు సంవర్ధక శాఖ, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కామయ్యపాలెంలో సోమవారం నిర్వహించిన లేగదూడల అందాల పోటీ ఆకట్టుకుంది. మొత్తం 35 దూడలు పోటీలో పాల్గొనగా, కొత్తపల్లి వెంకన్నబాబుకు చెందిన దూడ మొదటి, షేక్ మీరావలికి చెందిన దూడ ద్వితీయ, బండారు మంగరాజుకు చెందిన దూడ తృతీయ బహుమతులు సాధించినట్లు పశు సంవర్ధక శాఖ జీలుగుమిల్లి సహాయ సంచాలకుడు మల్లంపల్లి సాయిబుచ్చారావు తెలిపారు. విజేతలైన దూడల యజమానులకు ఈవో డీఎం నాయక్ తదితరులు బహుమతులను ప్రదానం చేశారు. ఇక్కడ నిర్వహించిన పశువైద్య శిబిరంలో 150 పశువులకు చికిత్సలు అందజేశారు. ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి శ్రీపాద సాయిరాం సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు సౌకర్యాలు కల్పించాలి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే హమాలీలకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకుడు గంపల వెంకటేశ్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

వ్యర్థాలు పడేసి.. చెత్త కాల్చేసి!

నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగ

ఏలూరు జానంపేట రోడ్డులోని తమ్మిలేరులో చెత్తాచెదారం పారబోస్తున్నారు. వాటికి కొందరు ఆకతాయిలు నిప్పుపెడుతుండటంతో.. పరిసర ప్రాంతాలను పొగ కమ్మేస్తోంది. దీనికితోడు గట్టుపై భవన నిర్మాణాల వ్యర్థాలు పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పరిశీలించి వ్యర్థాల నుంచి తమ్మిలేరును పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు. - **ఈనాడు, ఏలూరు**

రెండు వందల రోజుల పనిదినాలు కావాలి

కొయ్యలగూడెంలో వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

చింతలపూడి పట్టణం, కొయ్యలగూడెం, వేలేరుపాడు గ్రామీణ,టి.నరసాపురం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు చింతలపూడి ఏపీవో కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి 125 రోజులు పని దినాలు పెంచారన్నారు. పాత విధానాన్నే కొనసాగించి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. ● టి.నరసాపురం, కొయ్యలగూడెం, వేలేరుపాడు తదితర మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు.

26న బహిరంగ సభ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 26న ఏలూరులో జరిగే మందకృష్ణ మాదిగ బహిరంగ సభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు విస్సంపల్లి సిద్ధు మాదిగ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఇద్దరిపై బైండోవర్ కేసులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దాడులు చేసినట్లు సీఐ అశోక్ సోమవారం తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి మండలం పంతంగులగూడేనికి చెందిన శ్రీను, నాగలక్ష్మి అనే ఇద్దరు పాత నేరస్థులను తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారన్నారు. పోతురాజు అనే మరో నిందితుడు బైండోవర్ కేసు ఉల్లంఘించడంతో అతడికి రూ.4వేల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

పబ్లిక్ నోటీసు

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) వారు తెలియజేయునది ఏమనగా. ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, తాడువాయి గ్రామ పరిధిలో NH-516D ప్రక్కన సర్వే నెం. 101/2A లోని దక్షిణ వైపు NH-516D రహదారి తప్ప, మిగిలిన మూడు వైపులా ఒకే భూమి యజమాని: ఉపనూతుల పుల్లారావు గారికి చెందిన భూమి. ఈ సరిహద్దులు గల స్థలం యందు య. 0.30 ఎకరాలలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుచున్నాము. సదరు భూమి విషయములో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో తగిన ధృవీకరణ పత్రాలు తీసుకొని తమ కార్యాలయం నందు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి పది రోజులలోపు వచ్చి తెలియజేయ గలరు. లేనియెడల రిజిస్టర్ పోస్ట్ చేసి అక్నాలెడ్జ్‌మెంట్ (Acknowledgement) తీసుకోగలరు. పది రోజుల గడువు ముగిసిన తరువాత వచ్చిన అభ్యంతరాలు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు పరిగణలోనికి తీసుకొనబడరు.

ఇట్లు: టెరిటరీ మేనేజర్ (రిటైల్)
విజయవాడ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
సెల్: 94464 79076
కొండపల్లి (Top), పినపాక విలేజ్ అండ్ పోస్ట్, విజయవాడ - 521228
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

రామలింగేశ్వరుడి ఆలయానికి భక్తుల రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ముసునూరు మండలం బలివే రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. అర్చకులు అమరబాబు, భాస్కరరావు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఈవో పామర్తి సీతారామయ్య, ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు ఏర్పాట్లు చేశారు.

పరిమితికి మించి తరలిస్తే చర్యలు:సీఐ

ముసునూరు, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం ముసునూరు మండలం కాట్రేనిపాడులో పరిమితికి మించి కూలీలను తీసుకెళ్తున్న ఆటోలను నిలిపి జరిమానా విధించారు. డ్రైవర్లకు, కూలీలకు కౌన్సెలింగ్ ఇచ్చి మరో ఆటోలో కూలీలను ఎక్కించి పంపించారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

సాయిబాబా సేవలో మంత్రి

ముసునూరు, న్యూస్‌టుడే: మండలంలోని అక్కిరెడ్డిగూడెం శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా సోమవారం హాజరయ్యారు. బాబాకు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సాయిబాబా బోధనలు సమాజానికి మార్గదర్శకమని, భక్తి, సేవ, సమానత్వ భావనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఆలయ ఛైర్మన్ పోలవరపు నరసింహారావు ఆధ్వర్యంలో బాబాకు సంకీర్తనలు, కాగడ హారతి, సుప్రభాతం, అభిషేకాలు, మహామంగళ హారతులిచ్చారు. బాబాను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

రూ.13 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బంగారుగూడెంలో కూటమి ప్రభుత్వం రాకతో గ్రామంలో గత ఐదేళ్లు అధ్వానంగా ఉన్న రహదారులకు మహర్దశ ఏర్పడింది. మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో ఎస్సీ, బీసీ కాలనీల్లో మూడు రహదారుల నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులను సోమవారం తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు పాటిమీద హనుమంతరావు ప్రారంభించారు.

చేతిలో వాహనాలు.. గాల్లో ప్రాణాలు

వేగ నియంత్రణ పట్టని మైనర్లు

కైకలూరు, న్యూస్‌టుడే: రోడ్లపై రెప్పపాటులో దూసుకుపోయే ఎన్నో రకాల ద్విచక్ర వాహనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. పట్టణాల్లో పరిమితమైన వీటి వినియోగం కొన్నేళ్లుగా పల్లెలకు పాకింది. మైనర్ల చేతుల్లోనూ ఇవి ఉండటంతో తరచూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

తల్లిదండ్రులకు క్షోభ సినిమాలతో ప్రభావితం అవుతున్న యువత ద్విచక్ర వాహనం లేనిదే కాలాలు వెళ్లడం లేదు. ఆర్థికంగా భారమైనా తల్లిదండ్రులతో అప్పులు చేయించి మరీ కొనుగోలు చేయిస్తున్నారు. కాదంటే ప్రాణాలు విడిచేందుకు కూడా వెనుకాడటం లేదు. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలపై దూసుకుపోతున్నారు. పరిమితికి మించిన వేగంతో ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలకు గురై కన్నవారికి గర్భ శోకం మిగులుస్తున్నారు. వీరిలో 70 శాతం మంది మైనర్లు ఉంటున్నారు. గడిచిన ఏడాదిన్నర వ్యవధిలో నియోజకవర్గంలో ఐదుగురు మృతి చెందగా.. 30 మంది క్షతగాత్రులయ్యారు.

పెడచెవిన పెడుతూ.. ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లోనే ఎక్కువగా ప్రాణనష్టం ఉండటంతో రవాణా, పోలీసు శాఖలు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. అపరాధ రుసుము విధించకుండా శిరస్త్రాణాలు కొనుగోలు చేయిస్తున్నారు. అయినా కొందరు పోలీసుల సూచనలు పెడచెవిన పెడుతున్నారు. 90 నుంచి 100 కి.మీ. వేగంతో దూసుకుపోతూ పాదచారులు, వాహన దారులు, విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

➤ గత నెల ఉప్పుటేరు సమీపంలో ద్విచక్ర వాహనం వేగాన్ని నియంత్రించలేక జరిగిన ప్రమాదంలో బోదకుడైన మైనర్ అక్కడిక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.

➤ రెండు నెలల కిందట కైకలూరు తాలూకా కూడలి వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్నారని గమనించిన మైనర్లు వారికి చిక్కకూడదని వేగంగా దూసుకెళ్లి మసీదు కూడలిలో కారును ఢీ కొట్టారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీకాలేదు.

చర్యలు తప్పవు పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు ప్రమాదాలు, మైనర్లకు వాహనాలు ఇస్తే విధించే శిక్షలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదం జరిగిన అనంతరం బాధపడే కన్నా ముందుగానే తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలి. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు' అని గ్రామీణ ఎస్సై కైకలూరు రాంబాబు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు: 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు: 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి: 90594 84862	ముదినేపల్లి: 8008574693

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ? ఆగిరిపల్లి-విజయవాడ ప్రధాన రహదారిలో స్టేట్ బ్యాంక్ కూడలి బస్టాప్ ఎదురుగా నివాసిత ప్రాంతాల్లో మురుగు కదలక ప్రజలు అవస్థలు పడుతున్నారు. - రామకృష్ణ

✔ చర్యలు చేపడతాం. - బి.ఆనంద్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో, ఆగిరిపల్లి

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండిలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు ప్రధాన రహదారికి రెండు వైపులా అంచులపై ఇసుక పేరుకుపోవడంతో సైకిళ్లపై వెళ్తున్న విద్యార్థులు కింద పడిపోతున్నారంటూ ఓ విద్యార్థి తల్లి 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి కాలవ శ్రీనివాస్ స్పందించి అంచులపైకి చేరిన ఇసుకను తొలగింపజేశారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని శృంగవరప్పాడు నుంచి పందిరిపల్లెగూడెం వెళ్లే మార్గంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీనిపై స్థానికుడు హేమంత్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు.

చనుబండలో ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

వైద్య శిబిరానికి స్పందన

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. వైద్యులు కె.ప్రభుదాసు 109 మందికి పరీక్షలు చేసి వీరిలో 50 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో జె.రంగారెడ్డి, బీవీఎస్.సాయి, కె.రామశేషు కోట్కారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

కైకలూరు, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని సర్కారు కాలువ పెద్దింట్లమ్మ వారధి- పందిరిపల్లిగూడెం రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తన సొంత నిధులు రూ.7.50 లక్షలు అందించారు. గ్రామస్థులు రూ.4.20 లక్షలు విరాళాలు ఇచ్చి సహకరించారు. సోమవారం రోడ్డు నిర్మాణం పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెదేపా వడ్డి సాధికారక రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు, జనసేన నేత కొల్లి వరప్రసాద్ (బాబీ), గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండల స్థాయిలో అధికారులు 'మీకోసం' ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న సూచించారు. సోమవారం నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 47 సమస్యలను పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆమెకు విన్నవించారు.

సబ్‌కలెక్టర్ వినూత్నకు సమస్య వివరిస్తున్న బాధితుడు

➤ ఆగిరిపల్లికి చెందిన చాంద్ షేక్ చాన్‌బాషా మాట్లాడుతూ 'రీసర్వేలో భూమిని తగ్గించారని పక్క పొలం వారు నా భూమిని రిజిస్టర్ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు.

➤ అడవినెక్కలానికి చెందిన చలసాని సాంబశివరావు తనకు ఆర్ఎస్ నం.250-3లో 3.25 ఎకరాల భూమి ఉంటే అందులో కొందరు అక్రమంగా దారి వేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత విభాగాల అధికారులకు పంపించి పరిష్కారం చూపించాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

వాహన తనిఖీలు

మండవల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల బారిన పడి తమపై ఆధారపడిన కుటుంబాలను రోడ్డు పాలు చేయొద్దని మండవల్లి థాణా ఎస్సై రామచంద్రరావు వాహనదారులకు సూచించారు. సోమవారం మండలంలోని లోకుమూడి ప్రధాన కూడలిలో వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం ధరించకుండా ప్రయాణాలు చేస్తున్న పలువురికి అపరాధ రుసుము విధించకుండా శిరస్త్రాణాలు కొనుగోలు చేయించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాలలు తమ హక్కులను కోల్పోకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఆకాంక్షించారు. సోమవారం నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బాల్య వివాహ విముక్త రథాన్ని సంతకం చేసి ప్రారంభించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్(క్రాఫ్), జిల్లా చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో విజయకుమారి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పద్మ, పశుసంవర్థకశాఖ డీడీ రమేష్, అటవీశాఖ అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీవో 2 ఎస్.జమలయ్య తదితరులు సంతకాలు చేశారు.

బాల్య వివాహ విముక్త రథంపై సంతకాలు చేస్తున్న ఎంపీడీవో, అధికారులు

సైబర్ వలలో చిక్కితే చిత్తే..!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: అత్యాశకు పోయి సైబర్ వలకు చిక్కితే జీవితం నాశనమవుతుందని ఎస్సై కె.శుభశేఖర్ హెచ్చరించారు. ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, రుణ, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. అత్యవసర సేవలకు-112, సైబర్ నేరాల నివారణకు -1930, బాల్య వివాహాల నివారణకు-1098, ఏలూరు జిల్లా పోలీసు వాట్సప్ నంబర్-95503 51100లను సంప్రదించాలని సూచించారు. అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భాజపా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట ప్రోలు కృష్ణ పిలుపునిచ్చారు. గురజాలో సోమవారం పోలింగ్ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ శక్తికేంద్రాల పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. శక్తికేంద్రం ఇన్‌ఛార్జిగా కురిచేటి శ్రీనివాస్‌ను నియమించారు. అనంతరం రితిక ఫౌండేషన్ నుంచి నంది అవార్డు అందుకున్న పార్టీ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు వత్తుమిల్లి ప్రసాద్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. బూత్ అధ్యక్షుడు పసుపులేటి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణ

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

అడవినెక్కలం (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి, పౌరులకు సత్వర పారదర్శక సేవలే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో బి. భార్గవి తెలిపారు. ఆగిరిపల్లి మండలం వడ్లమానులో సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు, పలు సర్వేలు, ఇంటి పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. ★ అడవినెక్కలంలో డిప్యూటీ ఎంపీడీవో బి.ఆనంద్‌బాబు పన్ను వసూళ్ల పురోగతిని పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు.

సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎంపీడీవో భార్గవి

భయం తొలగేలా.. భరోసా కలిగేలా..!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రజల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర సేవలందిస్తూ.. ప్రజల్లో పోలీసులు అంటే ఉన్న భయాన్ని తొలగించి భరోసాతో కూడిన స్నేహబంధాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం నూగొండపల్లిలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కంకర పోసి.. వదిలేసి

ముసునూరు, న్యూస్‌టుడే: నూజివీడు నుంచి ఏలూరు వైపు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి గుంతలు పడి అధ్వానంగా తయారైంది. బలివే ఉత్సవాలకు రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా రహదారిపై పెద్ద కంకర రాళ్లు పోసి చదును చేయకుండా, తారు వేయకుండా అలాగే వదిలేశారు. ఈ దారిలో రాకపోకలు సాగించే క్రమంలో వాహనాలు అదుపు తప్పి గాయలపాలవుతున్నారు. సోమవారం ముసునూరుకు చెందిన ఓ వ్యక్తి నూజివీడు వైపు వెళ్తుండగా వాహనం అదుపుతప్పి కింద పడటంతో గాయపడ్డాడు. దీనిపై ఆర్అండ్‌బీ డీఈ బాబూరావును సంప్రదించగా మరమ్మతులు చేపడతామని తెలిపారు.

ముసురుతున్న దోమలు.. ప్రబలుతున్న జ్వరాలు

నూజివీడు, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించే దిశగా అధికారులు తీసుకున్న చర్యలు కానరావడం లేదు. డివిజన్‌లోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. మురుగు కాలువలు, గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. నియోజకవర్గంలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి పరిధిలోని 86 గ్రామ పంచాయతీల్లో 2,44,372 మంది ప్రజలు నివసిస్తున్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు దోమల దండయాత్రతో కంటి మీద కునుకు లేకుండా ఉంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లోనూ పంచాయతీల్లో సక్రమంగా ఫాగింగ్ చేయడం లేదు.

కనీస అవగాహన లేక .. గత వైకాపా ప్రభుత్వం రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు ఫాగింగ్ యంత్రాలను సమకూర్చింది. ఒక్కోదానికి సుమారు రూ.45 వేలు వెచ్చించారు. కొన్ని పంచాయతీల్లో వాటిని ఎలా వినియోగించాలో కనీస అవగాహన లేకపోవడంతో అటకెక్కించేశారు. మరికొన్నింటిలో రెండు మూడు సార్లు వినియోగించగానే మరమ్మతులకు గురై మూలకు చేరాయి.

మూలకు చేరిన ఫాగింగ్ యంత్రం

నిరుపయోగంగా సంపద తయారీ కేంద్రాలు.. పల్లెల్లో ఉత్పన్నమయ్యే చెత్త నుంచి సంపద సృష్టించేందుకు పంచాయతీకి ఒక ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని నిర్మించారు. వీటి నిర్మాణానికి ఒక్కోదానికి రూ.4 నుంచి 8 లక్షల వరకు వెచ్చించారు. మొదట్లో కొన్నిచోట్ల చెత్త నిర్వహణ సక్రమంగానే ఉన్నా.. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసింది. దీంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. కూటమి ప్రభుత్వంలోనైనా వీటిని అందుబాటులోకి తెచ్చి సంపద సృష్టించాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకొస్తాం ఆర్థిక భారమైనా గ్రామ పంచాయతీల్లో అవసరమైన మేరకు ఫాగింగ్ చేస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా దోమల నియంత్రణకు చర్యలు చేపడతాం. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తాం. **- జ్ఞాన సుందరి, డీఎల్పీవో, నూజివీడు**

ఆట వస్తువుల వితరణ

మండవల్లి, న్యూస్‌టుడే: భైరవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలకు కూటమి నేత సజ్జా సురేష్ బాబు (బాబీ) రూ.30 వేల విలువ చేసే ఆట వస్తువులు అందించారు. సోమవారం వీటిని ప్రధానోపాధ్యాయుడు వీబీ.సుబ్రమణ్యం, దాత కుటుంబ సభ్యులు సజ్జా దేవి దీపిక, చాపరాల సుదీప చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని హెచ్‌ఎం తెలిపారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

ముసునూరు, న్యూస్‌టుడే: మండలంలోని రమణక్కపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల్లేని నలుగురు విద్యార్థులు చదువుతున్నారు. వారికి సోమవారం కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, నారా లోకేశ్ విద్యామృతం కార్యక్రమంలో భాగంగా మంత్రి సొంత ఖర్చులతో ట్రస్టు కన్వీనర్ గోపికృష్ణ, నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, గ్రామ అధ్యక్షుడు రంగువాసు, జనసేన నియోజకవర్గ నాయకుడు పాశం నాగబాబు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారయత్నం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎవ్వరూ లేని సమయంలో ఓ వివాహిత ఇంటిలోకి వచ్చి ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడిన వైనమిది. రూరల్ హెచ్‌సీ అజయ్‌బాబు కథనం మేరకు.. నూజివీడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత ఇంట్లోకి అదే గ్రామానికి చెందిన మెరుగు రమేశ్ ఈ నెల 7వ తేదీ రాత్రి అక్రమంగా ప్రవేశించి అత్యాచార యత్నం చేశాడు. ఆమె చుట్టు పక్కల వారిని అప్రమత్తం చేయడంతో పారిపోయాడు. బాధితురాలు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

ఆస్పత్రిలో ఈ సేవలు ఉంటాయి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో వార్డులు, వైద్యులు అందించే చికిత్సలు తదితరాలతో కూడిన ఫ్లెక్సీ పూర్తిగా ధ్వంసం కావడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఏ విభాగం ఎక్కడ ఉందో తెలియక నానా అవస్థలు పడేవారు. మంత్రి కొలుసు పార్థసారథి సైతం ఆయా విభాగాల వద్ద బోర్డులు, నామఫలకాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి అధికారులు మాత్రం కాలయాపన చేస్తూ వచ్చారు. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో సూపరింటెండెంట్ పద్మజారాణి, ఆర్ఎంవో శ్రీనివాసులు స్పందించారు. ఆయా విభాగాలు, అందుతున్న వైద్యసేవలు తదితరాలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు.



పోస్టర్ల ఆవిష్కరణలో ఉపాధ్యాయులు

బడిని కాపాడాలంటూ ఉద్యమం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కాపాడాలంటూ ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు. సోమవారం నూజివీడు బాలికోన్నత పాఠశాలలో యూటీఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఊరి బడిని కాపాడాలంటూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత యూటీఎఫ్ తీసుకుంటుందని సంఘ మండల అధ్యక్షుడు పద్మకిశోర్, ప్రధాన కార్యదర్శి గుడిమెళ్ల రాంబాబు అన్నారు. సోమవారం ముసునూరు మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం. ఊరు బడిని కాపాడుకుందాం' కార్యక్రమం పోస్టరును ప్రధానోపాధ్యాయుడు అల్లాభక్షు చేతుల మీదుగా ఆవిష్కరించారు. 12వ పీఆర్సీ కమిషన్ అమలు చేయాలని, 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. శివతేజ, అబ్రహం, నారాయణ, యోగితా వింధ్య పాల్గొన్నారు.

'కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోదీ సర్కార్'

నూజివీడు రూరల్, కలిదిండి, ముసునూరు, న్యూస్‌టుడే: దేశంలోని మోదీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు విమర్శించారు. సోమవారం నూజివీడులోని సివిల్ సప్లై ముఠా కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12న నిర్వహించే జాతీయ సార్వత్రిక సమ్మె పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలన్నారు. నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సివిల్‌ముఠా వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు. * కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఈ నెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సీఐటీయూ మండల అధ్యక్షుడు జక్కుల మహేశ్ కోరారు. స్థానిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సమ్మె పుస్తకాలు ఆవిష్కరించారు. ★ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి వేముల బక్కయ్య అన్నారు. ముసునూరు మండలం గుళ్లపూడి, చెక్కపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించారు. ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

నూజివీడు: కార్మికులతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న రామారావు

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

కైకలూరు, న్యూస్‌టుడే: జీతాలు లేక అవస్థలు పడుతున్న తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని కైకలూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విధులు బహిష్కరించి పట్టణంలో భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళా కార్మికులు మాట్లాడుతూ ఏడాదిలో కేవలం 4 నెలలకే జీతాలు చెల్లించారని, ఇందులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రూ.8 లక్షలు సొంత నిధులు అందించారని తెలిపారు. ప్రశ్నిస్తే విధుల నుంచి తొలగిస్తామని అధికారులు బెదిరిస్తున్నారని వాపోయారు. అంతకు ముందు మండల పరిషత్తు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

భిక్షాటన చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

చాట్రాయి, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెం సహకార సంఘం తాళాలు పగులకొట్టి నగదు చోరీ చేసిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై డి.రామకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. గ్రామానికి చెందిన నక్క గంగాధరరావు సంఘం పరిధిలో తాత్కాలిక ప్రాతిపదికన పనులు చేస్తూ కార్యకలాపాలపై నిఘా పెట్టాడు. ఎరువులు, ఇతర వ్యాపారాల ద్వారా వచ్చిన నగదును బీరువాలో దాచి ఉంచడాన్ని గమనించాడు. రాత్రి సమయంలో తాళాలు పగులకొట్టి బీరువాలో దాచిన రూ.1.40 లక్షల నగదును చోరీ చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి గంగాధరరావును నిందితుడిగా గుర్తించారు. అతని నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు.

సంపదకు నిప్పంటించేస్తున్నారు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లోని తడి, పొడి చెత్తను వేరుచేసి సంపదను సృష్టించడానికి తెదేపా ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వైకాపా ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని బాగుచేయించి, రంగులు వేశారు. అయితే వాటిని మాత్రం క్షేత్రస్థాయిలో ఇప్పటికీ వినియోగంలోకి తీసుకురాలేకపోయారు. చినకామనపూడిలో కేంద్రం వద్దే చెత్తకు నిప్పంటిస్తున్నారు. సంపద సృష్టి జరగకపోగా బుగ్గిపాలు చేసి పర్యావరణానికి చేటు చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి డి.నాగరాజును సంప్రదించగా నిప్పంటించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చినకామనపూడి సంపదకేంద్రం సమీపంలో ఇలా..

పురపాలక స్థలం ఆక్రమణ

రియల్ ఎస్టేట్ వెంచర్‌కు రహదారి నిర్మాణం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం స్థానిక నాయకులతో కలిసి మంత్రాంగం నడిపేస్తోంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తానా అంటే తందానా అంటూ వంత పాడేస్తున్నారు. నూజివీడు పురపాలక సంఘంలోని ఎంప్లాయీస్ కాలనీలో ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఓ పార్కు స్థలాన్ని పురపాలక సంఘానికి అప్పగించారు. ఈ స్థలం పక్కనే రియల్ ఎస్టేట్ వెంచర్ వేసి స్థలాలను అమ్మిన ఒకరు ఏకంగా పార్కు స్థలంలో రహదారిని నిర్మించేశారు. అయినప్పటికీ అధికారులు అదేమని ప్రశ్నించిన దాఖలాలు లేవు. దీనిపై స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పార్కు స్థలాన్ని రక్షించాల్సిన పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారులు ఇవేవీ తమకు తెలియదన్నట్లు వ్యవహరించడం గమనార్హం. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఈ వ్యవహారాన్ని పరిశీలించి పార్కు స్థలం రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన రహదారి

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తొలగిస్తాం

పార్కు స్థలంలో రహదారి నిర్మాణం విషయం మాకు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తొలగిస్తాం. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళతా.

- కె.వెంకటేశ్వరరావు, టీపీవో, నూజివీడు

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	యుఫోరియా
సత్యనారాయణ మినీ	ఆరెంజ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మన శివశంకరవరప్రసాద్ గారు
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	నారీ నారీ నడుమ మురారి
మాగంటి సినిమాస్	ఓం శాంతి శాంతి శాంతి
శ్రీవెంకటరమణ సినిమాస్	మన శివశంకరవరప్రసాద్ గారు
ముదినేపల్లి: పూర్ణిమ	నారీ నారీ నడుమ మురారి

(c) eenadu

నాడు రంగుల ఆర్భాటం
నేడు సంక్షేమానికి ప్రాధాన్యం

గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే టిడ్కో గృహాల నిర్మాణం 90 శాతం పూర్తయినా, మిగిలిన 10 శాతం పనులు చేయకుండా లబ్ధిదారులకు ఇవ్వకుండా వైకాపా ప్రభుత్వం ముప్పుతిప్పలు పెట్టింది. తీరా ఎన్నికల సమయంలో సంబంధిత గృహ సముదాయాలకు వైకాపా రంగులను వేసి అదేదో అంతా తమ ఘనతే అనట్టు ఎన్నికల్లో ప్రచారం చేసుకొంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం టిడ్కో గృహాలను ఉగాది నాటికి అందించేందుకు శరవేగంగా పనులు చేస్తుంది. మరోవైపు పూర్తయిన ఇళ్లకు పార్టీతో సంబంధం లేకుండా రంగులను వేస్తూ లబ్ధిదారుల మన్ననలు పొందుతుంది. కాకినాడ నగరంలోని పర్లోవపేటలోని టిడ్కో గృహాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షణీయ రంగులతో సిద్ధం చేస్తోంది. ఇక్కడ 29 బ్లాకుల్లో 904 ఇళ్లను నిర్మిస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

కాకినాడ పర్లోవపేటలో సిద్ధమవుతున్న టిడ్కో గృహాలు

సహస్ర చండీయాగం.. సమాప్తం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న శక్తిపంచాయతన పూర్వక సహస్ర చండీయాగం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

అందివస్తారనుకుంటే..
అనంతలోకాలకు..
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఆ యువకులివి పేద కుటుంబాలు. వారి తండ్రులు చనిపోవడంతో ఇంటికి వారే పెద్ద దిక్కయ్యారు. చిన్నచిన్న పనులు చేసుకుంటూ ఇప్పుడిప్పుడే జీవితంతో స్థిరపడుతున్నారు. తల్లికి, కుటుంబసభ్యులకూ ఆసరాగా నిలుస్తున్నారు. అంతలోనే వారి ఆశలను రోడ్డు ప్రమాదం చిదిమేసింది. రెండు కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. కాకినాడలో సోమవారం తెల్లవారుజామున రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ రెండో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు.

మేడిశెట్టి సాయి, మోక గౌతమ్ (పాతచిత్రాలు)

సంఘటనా స్థలంలో గాయాలతో ఏఆర్ కానిస్టేబుల్ షేక్ అహ్మద్ రజా

పుట్టినరోజే చివరిరోజు

కాకినాడ గ్రామీణ మండలం వాకలపూడికి చెందిన మోక గౌతమ్(18) పుట్టినరోజు కావడంతో ఆదివారం రాత్రి స్నేహితులైన ఇంజరానికి చెందిన మేడిశెట్టి సాయి సత్య(26), సామర్లకోట మండలం ఉండూరుకి చెందిన ఏలేటి కార్తిక్(20) తదితరులకు పార్టీ ఇచ్చాడు. అర్ధరాత్రి దాటిన తరువాత ముగ్గురు కలిసి ఒకే వాహనంపై బయటకు వచ్చారు. మెయిన్‌రోడ్డులో ఏఆర్ కానిస్టేబుల్ షేక్ అహ్మద్ రజా విధులు ముగించుకుని బుల్లెట్‌పై వస్తున్నారు. అతివేగంతో రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. తలకు తీవ్రగాయాలై సాయి అక్కడికక్కడే మృతిచెందగా, గౌతమ్ చికిత్స పొందుతూ చనిపోయాడు. గాయపడిన కార్తిక్, ఏఆర్ కానిస్టేబుల్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

● గౌతమ్ ఇంటర్ వరకు చదువుకున్నాడు. తండ్రి మూడేళ్ల కిందట మృతిచెందాడు. తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అతనికి తమ్ముడు ఉన్నాడు. గౌతమ్ ఓ చికెన్‌షాప్‌లో పనిచేస్తున్నాడు. పార్టీ అనంతరం ఇంటికొచ్చిన అతను మళ్లీ బయటకు వెళ్లాడు. వద్దని చెప్పినా వినలేదని తల్లి రోదనలు మిన్నంటాయి.

● మేడిశెట్టి సాయి సత్య తండ్రి ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ చనిపోయారు. అతనికి ఓ అక్క ఉంది. ప్రస్తుతం కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. త్వరలో కారుణ్య నియామకం కింద తండ్రి ఉద్యోగం వస్తుందని ఆశిస్తుండగా, రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో విషాదం నింపింది. క్షతగాత్రుడు కార్తిక్ ఇంటర్ చదువుతూ మధ్యలో మానేశాడు. తండ్రి లేడు. తల్లి ఓ పాఠశాలలో ఆయా పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తోంది.

ర్యాంకుల్లో మెరుగు..
అభివృద్ధి పరుగు
అన్ని రంగాల్లో కాకినాడ జిల్లా ముందంజ

ఈనాడు, కాకినాడ, రాజమహేంద్రవరం: ప్రాథమిక, పారిశ్రామిక, సేవల రంగాల్లో జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ఆధారంగా కేటాయించిన ర్యాంకుల్లో కాకినాడ జిల్లా ఎ+ గ్రేడ్‌లో నిలిచింది. అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలు ఒక్కో రంగంలో ఒక్కో గ్రేడ్‌లో నిలిచి మిశ్రమ వృద్ధి కనబర్చాయి. పోలవరం జిల్లా అన్నింటా వెనుకబడి ఉంది. సోమవారం సీఎం చంద్రబాబు అమరావతిలో మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశాలను నివేదికలో పొందుపర్చారు. సేవల వారీ సూచికల్లో జిల్లాల ప్రగతి ఆధారంగా ఈ గ్రేడ్లు కేటాయించారు.

ముఖ్యమంత్రి సదస్సుకు వర్చువల్‌గా హాజరైన కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్

■ కాకినాడ జిల్లాలో గ్రీన్ అమ్మోనియా తయారీ సంస్థకు ఇటీవల శంకుస్థాపన చేశారు. దేశంలో ఇక్కడే మొదట ఉత్పత్తితో పాటు జర్మనీకి ఎగుమతి జరగనుంది. జీఎస్‌డీపీతో పాటు రాష్ట్ర జీడీపీలోనూ గణనీయ వృద్ధికి ఆస్కారం ఉంది.

ప్రగతి జాడలు ఇలా..

■ కాకినాడ జిల్లాలో సెజ్, పోర్టు అనుబంధంగా మరి కొన్ని పరిశ్రమలు పట్టాలెక్కనున్నందున ఉపాధి మెరుగై తలసరి ఆదాయం పెరగనుంది. ■ కాకినాడ, కోనసీమల్లో సీప్లేన్ పర్యాటకానికి చర్యలు తీసుకుంటున్నారు. రాజమహేంద్రవరంలో అవసరమైన శిక్షణ ఇస్తారు. తద్వారా సేవల రంగంలో వృద్ధికి అవకాశం ఉంటుంది.

☛ జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో కాకినాడ, తూర్పుగోదావరిలు గతేడాదితో పోల్చితే ర్యాంకులు స్థిరంగా ఉన్నాయి. కోనసీమ రెండుస్థానాలు వెనుకబడింది.

☛ తలసరిలో కాకినాడ ఒక స్థానం మెరుగైంది. తూర్పు గతేడాది ర్యాంకిగ్నే నిలబెట్టుకోగా కోనసీమ వెనుకబడింది.

☛ వ్యవసాయానుబంధ రంగాల్లో కాకినాడ జిల్లా 41 సూచికల్లో 94 మార్కులతో రాష్ట్రంలోనే మొదటి స్థానం.. కోనసీమ 92 మార్కులతో 3, తూర్పు 84 మార్కులతో ఎ గ్రేడ్‌లో ఉంది.

☛ పరిశ్రమలరంగంలో కాకినాడ 92 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్.. కోనసీమ 89, తూర్పు 76 మార్కులతో 'ఎ'లో నిలిచాయి.

☛ సేవల రంగంలో తూర్పు 95, కాకినాడ, కోనసీమలు 93 మార్కుల చొప్పున సాధించి ఎ+గ్రేడ్‌లో నిలవడం విశేషం.

	జీఎస్‌డీపీ (రూ.కోట్లలో)				తలసరి ఆదాయం (రూ.లలో)				వ్యవసాయ అనుబంధం (రూ.కోట్లలో)				పారిశ్రామిక రంగం				సేవల రంగం			
జిల్లా	2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు
కాకినాడ	66,855	10	75,342	10	2,64,008	10	2,97,328	9	17,897	11	20,961	10	17,779	7	19,384	8	26,159	7	29,379	8
తూర్పు	63,962	12	70,512	12	2,54,004	14	2,81,510	14	21,779	7	23,109	8	11,297	11	12,275	11	26,083	8	29,618	7
కోనసీమ	41,920	21	44,859	23	2,41,139	15	2,57,126	17	15,972	16	17,155	14	9,963	12	9,716	16	12,837	22	14,483	22
పోలవరం	6,176	28	6,723	28	1,48,489	27	1,61,605	27	3004	28	3217	28	628	28	597	28	2,080	28	2,384	28

భూమి ఉన్నా.. లేనట్లే!
న్యాయచిక్కులపై సరిగా స్పందించని యంత్రాంగం

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పారిశ్రామిక అవసరాలతో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వస్థలాలు ఎక్కడున్నాయో ఆరా తీయాలని సూచించింది. మండల కేంద్రాలకు 5 కి.మీ విస్తీర్ణంలో ఉన్నవాటిని గుర్తించాలని ఉత్తర్వులిచ్చింది. జిల్లాలో ఆ ప్రక్రియ చేపట్టగా.. కాకినాడ, పెద్దాపురం రెవెన్యూ డివిజన్లలో ఏవిధమైన ప్రభుత్వ భూములు ప్రస్తుతం అందుబాటులో లేవని నివేదిక ఇచ్చేశారు. తీరా లెక్కలు పరిశీలిస్తే వేల ఎకరాల భూములు అందుబాటులో ఉన్నా అవి వివాదాల్లో చిక్కినట్లు తేలింది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, వాటిని సొంతం చేసుకోవడానికి పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించి, లిటిగేషన్‌లో పెట్టేశారు. వీటిని స్వాధీనం చేసుకోడానికి అధికార యంత్రాంగం చర్యలు నామమాత్రంగా ఉండటంతో అక్రమార్కులకు వరంగా మారుతోంది. జిల్లాలో ఈ విధంగా 2,442 ఎకరాలు వివాదాల్లో ఉన్నట్లు తేలింది.

కాకినాడలో ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న స్థలాన్ని చూపుతున్న ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

మచ్చుకు కొన్ని పరిశీలిద్దాం

● కాకినాడ నగరం నడిబొడ్డున 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఏళ్ల తరబడి వివాదంలో ఉంది. స్థానిక ఆనంద నిలయం సంక్షేమ వసతి గృహానికి చెందిన ఈ భూమిని వేరొకరికి దఖలు పర్చేందుకు క్రతువు పూర్తి చేశారు. దీనిని స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు. ఇక్కడ 30 ఎకరాల భూమిని 1910లో పిఠాపురం మహారాజా ప్రభుత్వానికి ఇచ్చారని, కొంత రంగరాయ వైద్యకళాశాలకు ఇవ్వగా, మిగిలిన 19 ఎకరాలు అనాథ పిల్లల ఉచిత పోషణకు కేటాయించారని వెల్లడించారు. దీనిని కొందరు ప్రైవేటు వ్యక్తులు కొట్టేయాలని చూస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. అధికారులు సరైన పత్రాలు న్యాయస్థానాల్లో సమర్పించక ఈ పరిస్థితి వచ్చిందని ప్రభుత్వానికి నివేదిక పంపారు.

● కాకినాడ నగరపాలక సంస్థకు 2 ఎకరాల లే-ఔట్ ఓపెన్‌స్పేస్ భూమి రెండో డివిజన్‌లో ఉంది. అందులో కొంత భాగం తనదని ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. అధికారులు కౌంటర్ దాఖలు చేసి ఊరుకున్నారు.

● కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో 50 ఎకరాల చెరువు భూమి ప్రస్తుతం సాధారణ స్థలంగా ఉంది. దీనిని ప్రొహిబిషనరీ ఆర్డర్ బుక్(పీఓబీ) నుంచి తప్పిస్తే వినియోగానికి అవకాశమున్నా చర్యలు చేపట్టడం లేదు.

జిల్లాలో ఇలా (ఎకరాల్లో)

ప్రభుత్వ భూమి	- 1,53,176
ఇప్పటికే కేటాయించినవి	- 48,729
వివాదాల్లో ఉన్నవి	- 2,442
అభ్యంతరాలు ఉన్నవి	- 69,223

ఆహార వీధి.. ఏదీ?

పర్యాటకులను ఆకర్షించటంతో పాటు, చిరు వ్యాపారులకు ఊతమిచ్చేందుకు కాకినాడలోని ఎన్టీఆర్ బీచ్‌లో ఏర్పాటు చేసిన ఆహార వీధి(ఈట్ స్ట్రీట్) ఇది.. సంబంధిత పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు. దీంతో చిరువ్యాపారులు సముద్ర తీరంలో ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లు, టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు. పర్యాటకులు రాకపోకలు చేసే మార్గంలోనే వారు విక్రయాలు చేస్తుండటంతో ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా ఈట్ స్ట్రీట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సందర్శకులు కోరుతున్నారు. – ఈనాడు, కాకినాడ

వినియోగంలోకి రాని కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో ఈట్ స్ట్రీట్

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

12న వయోవృద్ధులకు నైపుణ్య కార్యశాల

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్ల నైపుణ్యాలపై ఈ నెల 12న కాకినాడలోని బోట్‌క్లబ్‌లో కార్యశాల నిర్వహించనున్నట్లు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకుడు ఏవై శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగీతం, క్రాఫ్ట్ తయారీ, చిత్రలేఖనం, పెయింటింగ్, పాటలు, చిన్న చిన్న కథలే రాయడం, కుండల తయారీ వంటి పోటీలు బుధవారం సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు వీటిని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వృద్ధులు ఈనెల 11 సాయంత్రం 5 గంటల్లోపు 98481 42238, 94401 76620 నంబర్లకు సమాచారం అందించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

కాకినాడ @ 3
● నగర నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రేడ్

ఈనాడు, కాకినాడ; న్యూస్‌టుడే, రామచంద్రపురం: రంగాల వారీగా జిల్లాలకు ర్యాంకింగ్‌లు, గ్రేడ్లు ఇచ్చినట్లే వివిధ అంశాల్లో పనితీరు ఆధారంగా నియోజకవర్గాలకు కూడా గ్రేడ్లు కేటాయించారు. 175 నియోజకవర్గాల్లో 92 మార్కులతో కాకినాడ నగర నియోజకవర్గం మూడో స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా రంగాల వారీగా 69 నుంచి 141 సూచికల్లో (ఇండికేటర్స్) ఉత్తమ స్కోర్ సాధించిన మొదటి 15 నియోజకవర్గాల్లో ఉమ్మడి జిల్లా నుంచి 5 నియోజకవర్గాలు ఉండడం విశేషం. కాకినాడ నగరం (మూడో స్థానం), 91 మార్కులతో పిఠాపురం.. రామచంద్రపురం, జగ్గంపేట, గోపాలపురం నియోజకవర్గాలు వరుసగా 10, 11, 12, 13 స్థానాల్లో నిలిచి ఎ+ గ్రేడులు సాధించాయి. దీంతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కూటమి నేతలు, అధికారులు అభినందనలతో ముంచెత్తారు.

విజన్ ప్రణాళిక అమలులో..

నియోజకవర్గాల వారీగా స్వర్ణాంధ్రా 2047 విజన్ ప్రణాళిక ఇదివరకే తయారుచేశారు. ఇందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. వీటికి స్థానిక ఎమ్మెల్యేలు కన్వీనర్లుగా వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యేలు చొరవ చూపారు. ● ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ నగర నియోజకవర్గంలో ప్రత్యేక వాహనంతో ప్రభుత్వ కార్యక్రమాలపై వార్డుల్లో ప్రచారం చేశారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో సమన్వయం చేసి పీ4 చేపట్టారు. సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బారును వార్డుల్లో నిర్వహించారు. ● ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వం వహించిన పిఠాపురం 91 మార్కులతో పదో స్థానంలో నిలిచి మంచి గ్రేడ్ సాధించింది. ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించారు. రంగాల వారీగా వృద్ధి నమోదులోను చక్కటి పనితీరు కనబరిచింది. ● మంత్రి వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గం రామచంద్రపురం 11వ స్థానం.. తితిదే బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రాతినిధ్యం వహిస్తున్న జగ్గంపేట 12వ స్థానం.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గం గోపాలపురం 13వ స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్‌లలో నిలిచాయి.

ఉత్సాహంగా హాకీ పోటీలు

కాకినాడ డీఎస్ఏలో జరుగుతున్న కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నీ సెమీఫైనల్ దశకు చేరుకుంది. మహిళల సెమీఫైనల్స్ మంగళవారం జరగనున్నాయి. ఆరోరోజు సోమవారం పురుషుల విభాగంలో మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగాయి. సీసీఎస్‌సీ-11 జట్టుపై 9-1తో ఇండియన్ ఆర్మీ, తెలంగాణ- 11పై 3-1తో సెంట్రల్ సెక్రటరియేట్ జట్టు, రాయల్ క్లబ్ ఆంధ్ర జట్టుపై 3-2తో సీబీడీటీ జట్టు గెలుపొందాయి. -న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

పారా అథ్లెట్లు.. పతకాల వీరులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వారు అందరిలా నడవలేరు.. చేతులతో పని చేయలేరు. కళ్లు సరిగా కనపడవు.. అయినా వారు కుంగిపోలేదు. వైకల్యమున్నా వారు నిరుత్సాహపడలేదు. వెనకడుగు వేయకుండా క్రీడలపై దృష్టిసారించారు. ఎంతో మంది మీకు ఆటలెందుకు అని హేళన చేసినా పట్టించుకోలేదు. తొలుత కష్టమైనా బెదిరిపోలేదు.. వైఫల్యాలను మెట్లుగా చేసుకుని విజయం వైపు దూసుకెళుతున్నారు. పలు పోటీల్లో పతకాలు సాధిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. జిల్లాకు చెందిన పలువురు పారా అథ్లెటిక్స్ క్రీడాకారులు ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు.

ఆటలెందుకు అన్నవారికి సమాధానం

మాది గొల్లప్రోలు మండలం కొడవలి. పోలియోతో చిన్నతనం నుంచి కాలు, చెయ్యి పనిచేయవు. ప్రస్తుతం ఓ ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నా. మీకెందుకు ఆటలు అనేవారికి సమాధానంగా గత ఆరేళ్ల నుంచి అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నా. పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల డిస్కస్‌త్రో విభాగంలో రజత పతకం సాధించా. జాతీయస్థాయిలోనూ సత్తా చాటుతాననే నమ్మకం ఉంది. - రాజబాబు

స్ఫూర్తి — వారి స్ఫూర్తితో ముందడుగు

నేను ఎంఏ పూర్తిచేసా. మాది తాళ్లరేవు మండలం సుంకరపాలెం. 2005లో చదువుకునే సమయంలో రోడ్డుప్రమాదానికి గురై వీల్‌ఛైర్‌కే పరిమితమయ్యా. వైకల్యం ఉన్నా చాలామంది పలు రంగాల్లో రాణిస్తున్నారు. వారి స్ఫూర్తితో గత అయిదేళ్లుగా అథ్లెటిక్స్‌లో సాధన చేస్తున్నా. పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటా. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని డిస్కస్‌త్రో విభాగంలో బంగారు పతకం సాధించా. దాంతో త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ప్రస్తుతం దివ్యాంగుల పాఠశాలలో పనిచేస్తున్నా. నాలాంటి వారికి సేవ చేస్తూ మంచి ఉద్యోగం సాధించాలనేది నా ధ్యేయం. -శ్రీనివాస్

కష్టమైనా.. పట్టుదలతో

మాది కె.గంగవరం మండలం. చిన్నతనం నుంచి కళ్లు సరిగా కనిపించవు(విజువల్లీ ఇంపెయిర్డ్). ప్రస్తుతం కాకినాడ జయప్రకాష్‌నగర్‌లో వార్డు అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శిగా పనిచేస్తున్నా. చిన్నతనం నుంచీ క్రీడలంటే ఇష్టం. పారా అథ్లెటిక్స్ సంఘ ప్రతినిధి నూకరాజు, పీఈటీ సురేష్‌ల ప్రోత్సాహంతో గత ఏడాదిగా జావెలిన్‌త్రో, రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో సాధన చేస్తున్నా. తొలుత కష్టంగా అనిపించినా పట్టుదలతో నేర్చుకున్నా. ఇటీవల జరిగిన పారా అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జావెలిన్‌త్రోలో బంగారు పతకం, 100మీ పరుగులో నాలుగో స్థానంలో నిలిచా. రోజూ డీఎస్ఏలో సాధన చేస్తున్నా. జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలనేది నా లక్ష్యం. - వెంకటదుర్గారావు

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సమగ్ర శిక్షా ఇన్‌ఛార్జి ఏపీసీ, డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, దారిద్ర్యరేఖ దిగువున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ అల్పాదాయ వర్గాల పిల్లలకు విద్యా హక్కు చట్టం కింద 25 శాతం సీట్లను ఆయా ప్రైవేటు పాఠశాలల్లో కేటాయిస్తారని తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు ఈ నెల 20 నుంచి మార్చి 10 లోపు నివాస ప్రాంతానికి సమీపంలోని పాఠశాలలకు www.cse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

చిక్కుముడి వీడి.. చక్కగా పంపిణీ
సత్ఫలితాలు ఇస్తున్న యూరియా కార్డులు

ఈనాడు, కాకినాడ:

గత ఖరీఫ్‌లో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌ల దగ్గర బారులుదీరేవారు. బయట మార్కెట్‌లో అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయాల్సి వచ్చేది. రబీ సీజన్‌లో ఆ కష్టాలు వీడాయి. ప్రతి రైతుకు యూరియా అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

కష్టాలకు తెర పడిందిలా..

● ఎరువుల పంపిణీకి ప్రత్యేకంగా కార్డులు పంపిణీ చేశారు. ● రైతు పేరు, భూమి విస్తీర్ణం, ఖాతా నంబర్, ఆధార్ వివరాలను కార్డులో నమోదు చేశారు. ● ఎన్ని బస్తాలు ఇచ్చింది.. ఇంకా ఎన్ని ఇవ్వాలో కూడా నమోదు చేస్తున్నారు. ● రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), ప్రైవేటు డీలర్లు ఎవరి దగ్గరకు వెళ్లినా యూరియా ఇస్తారు.

పండూరు రైతు సేవా కేంద్రంలో యూరియా కోసం నమోదు చేసుకుంటున్న రైతులు

ఎకరాకు మూడు బస్తాలు

ఎకరా మూడు బస్తాల చొప్పున మూడు దశలుగా అందిస్తున్నారు. మూడు ఎకరాలున్న తాను ఖరీఫ్‌లో ఒక్క బస్తా కూడా ఎరువు అందుకోలేకపోయానని, కొత్తగా ఇచ్చిన కార్డుతో రబీలో మూడు బస్తాలు తీసుకున్నానని పండూరు గ్రామానికి చెందిన యాళ్ల వెంకటరమణ ఆనందం వ్యక్తం చేశారు. కార్డుల విధానం అమలుచేసిన తర్వాత యూరియా చక్కగా పంపిణీ జరుగుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్‌కుమార్ చెప్పారు. ● రబీలో అన్ని పంటలకు కలిపి 35,576 టన్నుల యూరియా అవసరం. ఈ నెల వరకు 32,613 టన్నులు అవసరం కాగా 25,404 టన్నుల సరఫరా చేశారు.

నేటి నుంచి ట్రాఫిక్ మళ్లింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులు నేటి (మంగళవారం) నుంచి మొదలు పెడతారు. దీనిపై పూర్తిగా ట్రాఫిక్‌ను నిలుపుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో దీని చెంతనే ఉన్న కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై నుంచి ఆటోలు, ద్విచక్రవాహనాలు, చిన్నకార్లు వంటివి మాత్రమే అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలను అనుమతించేది లేదని జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికే వెల్లడించారు. దీనికి ఒక వైపున పిట్టగోడ ఉంది. సుమారు పది మీటర్ల మేర రెండున్నర దశాబ్దాల క్రితం ఒక ఆంగ్లచిత్రం చిత్రీకరించేందుకు పగులకొట్టారు. అప్పటి నుంచి తిరిగి నిర్మించకుండా వదిలేశారు. ఈప్రదేశంలో ఎవరైనా అదుపుతప్పితే నేరుగా గోదావరి నదిలో పడిపోతారు. ఇక్కడ పిట్టగోడ నిర్మించడంతో పాటు భారీ వాహనాలు వెళ్లకుండా గడ్డర్లు ఏర్పాటు చేయాలి. 42 రోజుల పాటు ట్రాఫిక్‌ను మళ్లించే పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

(c) eenadu

వైభవంగా శివపార్వతుల కల్యాణం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పూజలు తిలకిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం, తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్

శివకేశవ క్షేత్రంలో భక్తజనం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట మండలం ఇర్రిపాకలో తితిదే దత్తత క్షేత్రమైనశివకేశవుల ఆలయంలో శ్రీశైలవాసుని కల్యాణం అశేష భక్తజనానికి కనుల పండువ అయింది. సోమవారం ఆదిదంపతుల పరిణయవేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే నెహ్రూ దంపతులు ఏలేరు కాలువ చెంత గంగాపూజ నిర్వహించి హారతులిచ్చారు. కల్యాణ వేదికపై ఏర్పాటు చేసిన స్ఫటిక లింగానికి తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్, ఎమ్మెల్యే నెహ్రూ భక్తులతో కలిసి అభిషేకాలు చేశారు. అనంతరం భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మూర్తులుగా వేదికపై కొలువుదీరారు. నవీన్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీశైలం దేవస్థానం అర్చకస్వాములు శివపార్వతుల కల్యాణాన్ని జరిపించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ.. కోటిలింగేశ్వరుని ఈ క్షేత్రంలో ప్రతిష్ఠించడం ఆశయమన్నారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనిశా కేసు విచారణకు అధికారుల నియామకం

రమణయ్యపేట: కాకినాడ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన తమడి మురళిపై నమోదైన అనిశా(ఏసీబీ) కేసులో ఇప్పటికే ప్రాథమిక విచారణ జరగ్గా కొనసాగింపు నిమిత్తం రాజమహేంద్రవరం ఏసీబీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ డి.వాసుకృష్ణను ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా, ఈడీ ఏపీఐఐసీ లిమిటెడ్ ఇ.ప్రతాప్‌ను క్రమశిక్షణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎస్.యువరాజ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల ప్రకారం. . తమడి మురళి సర్పవరం పరిధి ఆటోనగర్‌కు చెందిన పెమ్మాడి శ్రీనివాస్ కుమార్ పరిశ్రమకు చెందిన ఓ పని నిమిత్తం రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశారని అప్పట్లో శ్రీనివాస్‌కుమార్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో అధికారులు 2024 మే 22న అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

పెద్దాపురం పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఒ.సి.నెం.745/2024-E1 తేది: 09-02-2026

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో LRS & BPS నిధులతో 5 పనులు మరియు సాధారణ నిధులతో 15 పనులను మొత్తం రూ.62,96,837/- లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. 2) ప్రజారోగ్య విభాగము నందు గల శానిటేషన్ నిమిత్తం కాంపెక్టర్లు-2, పెద్ద ట్రాక్టర్లు-3, చిన్న ట్రాక్టర్లు-2, ఆటోలు-8 యొక్క సంవత్సరపు నిర్వహణ మరియు మరమ్మతులు కొరకు సాధారణ నిధులతో రూ.10,00,000/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది. మరియు 3) JCB ఆపరేట్ చేయుటకు స్కిల్డ్ ఆపరేటర్‌ను 12 నెలలు సరఫరా చేయు పనికి అనుభవం కలిగిన రిజిస్టర్ సంస్థలు / ఏజెన్సీలు / స్వచ్ఛంద సంస్థల నుండి ఆసక్తి వ్యక్తీకరణ eoi (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) లను ఆహ్వానించుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) : ది.13-02-2026 సాయంత్రం 5.00 గంటల నుండి

బిడ్ దాఖలు ముగింపు తేదీ: ది.27-02-2026 సాయంత్రం 5.00 గంటల వరకు.

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in

Phone Nos. 9849905811, 9849907062

సం/- **కమిషనర్,** పెద్దాపురం పురపాలక సంఘం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్

డోర్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనం, చెంగల్రావుపేట, విశాఖపట్నం-530001

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ఋణగ్రహీతలు/హామీదారులు : 1) ఋణగ్రహీత : శ్రీ అద్దాల శ్రీనివాసరావు, తండ్రి : సూర్యప్రకాశరావు,** క్వార్టర్ నెం.జె4, ఆర్ & బి క్వార్టర్స్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. **2) హామీదారు : శ్రీ యాళంగి సత్యప్రసాద్, తండ్రి : కృష్ణమూర్తి,** ఇంటి నెం.64-14-7/3, ప్రతాప్‌నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. వారిని డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి **రూ.48,71,696.00 (అక్షరాలా నలభై ఎనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంటు ప్రకారం జమకూడు వడ్డీ చెల్లించమని కోరుతూ **తేది.18.10.2025** న డిమాండ్ నోటీసును జారిచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లింపుటలో ఋణగ్రహీత/హామీదారులు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **తేది.05.02.2026** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ 8 లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత/హామీదారులు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి **రూ.48,71,696.00 (అక్షరాలా నలభై ఎనిమిది లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ & ఖర్చులతో సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు

శ్రీ అద్దాల శ్రీనివాసరావు, తండ్రి : సూర్యప్రకాశరావు గారికి చెందిన ఆస్థి :

షెడ్యూలు-ఎ : కాకినాడ, ఫ్రేజర్‌పేట, పిండిప్రోలు వారి వీధి, శ్రీ వెంకటేశ్వర నివాస్, పాత ఎమ్‌సి నెం.3-12/297, బ్లాకు నెం.23, క్రొత్త వార్డు నెం.4, డి.నెం.23-6-16 వద్ద మొత్తం భూమి 172.33 చ.గ.లు విస్తీర్ణంలో 57.44 చ.గ.లు లేదా 48.02 చ.మీ.లు విస్తీరణం గల అవిభాజ్యపు మరియు అనిర్దష్టపు వాటా భూమి. మొత్తం భూమి 172.33 చ.గ.లు విస్తీర్ణం **హద్దులు : ఉత్తరం :** 22.00 అడుగులు లేదా 6.71 మీటర్లు : రోడ్డు, **తూర్పు :** 71.00 అడుగులు లేదా 21.65 మీటర్లు : డోర్ నెం.23-5-21/1తో పొట్నూరి రత్నమ్మ గారి ఇల్లు, **దక్షిణం :** 22.00 అడుగులు లేదా 6.71 మీటర్లు : పడాల హరగోపాలరెడ్డి గారి స్థలము, **పడమర :** 70.00 అడుగులు లేదా 21.34 మీటర్లు : మందపలి ప్రజల యొక్క ప్రహారీ గోడ.

షెడ్యూలు-బి : కాకినాడ, ఫ్రేజర్‌పేట, పిండిప్రోలు వారి వీధి, శ్రీ వెంకటేశ్వర నివాస్, పాత ఎమ్‌సి నెం.3-12/297, బ్లాకు నెం.23, క్రొత్త వార్డు నెం.4, డి.నెం.23-6-16, టి.యస్.నెం.504 లోని మొదటి అంతస్థులోని 900 చ.అ.లు విస్తీర్ణంతో గల నిర్మాణంలో ఉన్న మొత్తం ఆస్థి. మొదటి అంతస్థునకు హద్దులు : **ఉత్తరం :** కామన్ కారిడార్, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై.

ఓవర్ హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, మెట్లు, ఓపెన్ టెర్రాస్, పార్కింగ్ మొదలగు ఉమ్మడి సౌకర్యములు అందరి కొరకు గల అన్నిటితో సహా.

తేది : 05-02-2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : కాకినాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కనీస పింఛను చెల్లించాలని ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈపీఎఫ్-95 పెన్షనర్స్‌కు కనీస పింఛను రూ.9వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్-95 పెన్షనర్స్‌కు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10 వేలు అంత్యక్రియలకు మంజూరు చేయాలని, రైలు ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరించాలని కోరారు. పాత పింఛను విధానం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 12వ వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలు, అయిదు డీఏలను విడుదల చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు కె.బాబూరావు, యూఎస్ఎన్ రెడ్డి, జె.అప్పారావు, వై.త్రిమూర్తులు, ఎంవీవీ స్వామి తదితరులున్నారు.

కేంద్ర పథకాలతో ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం

ఎంపీ సానా సతీష్‌బాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పలు పథకాలు రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని ఎంపీ సానా సతీష్‌బాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలకు కేంద్రం ఇస్తోన్న ప్రోత్సాహకాలపై సోమవారం తాను అడిగిన పలు ప్రశ్నలకు కేంద్ర మంత్రులు సమాధానం ఇచ్చినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబు చిన్న పరిశ్రమలతో పాటు అన్ని రకాల పరిశ్రమలకు ప్రోత్సాహన్నిస్తున్నారని గుర్తుచేశారు. దీనిపై కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రి జీతన్ రామ్ మాంఝీ సమాధానమిస్తూ నాణ్యత, ఆవిష్కరణలు, మేథో సంపత్తి హక్కుల మద్దతుతో ఎంఎస్ఎంఈలను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారన్నారు.

ఏపీ పర్యాటక రంగ ప్రగతికి మరింత సహకారం

పార్లమెంట్‌లో ఎంపీ ఉదయ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులు

రమణయ్యపేట: రాష్ట్రంలో విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, 2024 నుంచి ఇప్పటివరకు 2,62,431 మంది వచ్చివెళ్లారని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో పర్యాటక రంగానికి కేంద్రం అందిస్తున్న నిధులపై ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటకశాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఎంపీ మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతం పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం వివిధ రకాల పథకాల ద్వారా నిధులు విడుదలచేసి సహకారం అందిస్తోందన్నారు. ఏపీకి స్వదేశీ దర్శన్ 1.0 ద్వారా హోప్‌ఐలాండ్, కోరింగ, కోటిపల్లి సర్క్యూట్‌కు రూ.67.83 కోట్లు మంజూరు చేయగా ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయన్నారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకంలో సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు రూ.97.52 కోట్లు ఇచ్చారన్నారు. భవిష్యత్తులో ఏపీ పర్యాటక రంగం అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి పేర్కొన్నారని ఎంపీ తెలిపారు.

రైతేరాజు

అంతర పంట.. ఆదాయమేనంట

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మామిడికుదురు

కొబ్బరి సాగులో ఎదురయ్యే ఒడుదొడుకులను అంతర పంటలతో వచ్చే అదనపు రాబడితో ఎదుర్కోవచ్చు. మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన రైతు పాటి గంగాసత్యనారాయణ ఇదే ఆలోచనతో తన కున్న రెండెకరాల కొబ్బరి తోటలో వక్క, ఎకరాలో అరటి పంటలను సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. ఎక్కడా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ విధానం అవలంబించడం విశేషం.

సేంద్రియ ఎరువు వినియోగం

దాదాపు నాలుగున్నరేళ్ల క్రితం రెండెకరాల్లో మొక్కల మధ్య ఏడు అడుగుల దూరంలో 700 వరకు వక్క మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇవన్నీ దిగుబడికి సిద్ధంగా ఉన్నాయి. కొబ్బరి తోటలో సరైన ఉష్ణోగ్రత, చల్లని వాతావరణం ఉండటంతో సాగుకు అన్నివిధాలా బాగుంది. భూగర్భ జలాలతో సాగునీటి సౌకర్యం కల్పించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, మురుగునీరు బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేశారు. అధిక ఉష్ణోగ్రత పడకుండా

కొబ్బరిలో అంతర పంట వక్క తోటలో రైతు గంగాసత్యనారాయణ

నేలపై కొబ్బరి ఆకులను ముక్కలుగా కోసి వేయడం ద్వారా మల్చింగ్ విధానం పాటిస్తున్నారు. ఒక్కో వక్క చెట్టు నుంచి సుమారుగా 20 కిలోల వరకు పచ్చికాయలు వచ్చాయి. మరో అంతర పంట అరటి సాగులోనూ మెలకువలు పాటిస్తున్నారు. ప్రతిచెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం, అరటిగెల తయారయ్యే సమయంలో పిలకలను కోసి వేయడం, గెలలు వాలిపోకుండా కర్రలతో ఊతమివ్వడం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. గెలలు కోసిన తర్వాత అరటి చెట్లను కూడా ముక్కలుగా కోసి భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడంతో మరింత సారవంతం చేస్తున్నారు.

నాణ్యమైన ఉత్పత్తుల దిగుబడి

కొబ్బరి పంట ద్వారా ఏడాదిలో ఎకరాకు రూ.80 వేల వరకు ఆదాయం వస్తోంది. అరటి నుంచి ఏడాదిలో రూ.లక్ష వస్తోంది. వక్క నుంచి సుమారు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాను. రసాయన ఎరువులను పూర్తిగా విడనాడి పచ్చిరొట్ట, పశువుల పెంట వేసి నేలను సారవంతం చేస్తున్నాను. నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతాం.

- పాటి గంగాసత్యనారాయణ, రైతు, పాశర్లపూడి

పట్టు పురుగుల పెంపకంలో మెలకువలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వేసవిలో పట్టు పురుగులను పెంచి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శాస్త్రవేత్త భువనేశ్వరి సూచనలిచ్చారు.

పట్టు పురుగులు

తెలుసుకుందాం..

- వేసవికి అనుకూలంగా ఉండే, అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే హైబ్రిడ్ పట్టు పురుగులను పెంచడం ద్వారా వంద గుడ్లకు 75 కేజీల పట్టుగూళ్ల దిగుబడి లభిస్తుంది.
- షెడ్లలో సరైన గాలి ప్రవాహం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. లోపల 26-28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉండేలా చూడాలి.
- పురుగులను కిక్కిరిసి పెంచకుండా నిర్ణీత సంఖ్యలో ఉండేలా చూడాలి.
- తాజా మల్బరీ ఆకులను తగిన మోతాదులో మాత్రమే ఆహారంగా అందించాలి. మల్బరీ తోటకు నీటి యాజమాన్యం సక్రమంగా ఉంటే నాణ్యమైన ఆకు లభిస్తుంది.
- అధిక వేడి ఉండే సమయంలో షెడ్డు చుట్టూ గోనె సంచులు కట్టి తరచూ నీటితో తడుపుతూ ఉండాలి. నిరంతరం చల్లదనం ఉండేలా పర్యవేక్షించాలి.
- పురుగుల్లో రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే పట్టు శాఖ సిబ్బందిని సంప్రదించాలి.

వేరుసెనగలో చీడపీడలను గుర్తిద్దాం

మీ కోసం

గోపాలపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం వేరుసెనగ పూత దశలో ఉంది. ఆకుమచ్చ, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎదుగుదల, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సకాలంలో సస్యరక్షణ, సంరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తి పొందొచ్చని ఏవో ఏసుబాబు చెబుతున్నారు.

రెండు రకాలుగా..

వేరుసెనగను ముఖ్యంగా రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 25-40 రోజుల సమయంలో గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో ఎక్కువగా కనిపిస్తాయి. వాతావరణం అనుకూలించకపోతే మచ్చలు బాగా పెద్దవిగా మారి ఒకదానితో మరొకటి కలిసి ఆకుంతా వ్యాప్తి చెంది ఎండిపోతుంది.


వేరుసెనగ పంట

దీని నివారణ కోసం కార్బండిజం+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. తుప్పు తెగులు ఒకేసారి ఆకు అంతాసోకి ఎండిపోయి రాలిపోతుంది. దీనిని ముందుగా గుర్తించి ఒక ఆకు నుంచి మరోదానికి విస్తరించక ముందే నివారణ కోసం క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వరిలో కలుపు నివారణతో మేలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సూర్యరశ్మి, నీరు, పోషకాలు, ఎరువుల వినియోగం కోసం కలుపు మొక్కలు ప్రధాన పంటతో పోటీపడటంతో దిగుబడులపై ప్రభావం చూపుతుంది. వరిపైరు జీవిత కాలంలో మూడోవంతు అంటే 40 నుంచి 50 రోజుల వ్యవధిలో కలుపును పూర్తిగా నివారించాలని అయినవిల్లి వ్యవసాయాధికారి శోభ రైతులకు సూచించారు. నాట్లు వేసిన 20 రోజుల తరువాత కలుపు సమస్య అధికంగా ఉంటే బాస్‌ఫైరిబాక్ సోడియం అనే మందును 80 నుంచి 120 మి.లీ. 200 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఊద ఎక్కువగా ఉంటే సైహలోఫాప్‌బ్యుటైల్ మందును 400 మి.లీ., వెడల్పాటి ఆకు ఉన్న కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే 2, 4డి సోడియం లవణం 400 గ్రాముల చొప్పున ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపు మొక్కలపై పిచికారీ చేయాలి. అక్కడక్కడా కలుపు కనిపిస్తే కూలీలతో ఏరివేయించడం ఉత్తమం.

చేలో పెరుగుతున్న కలుపు మొక్కలు

తాత్విక జ్ఞానంతో జ్ఞాననేత్రం

మాట్లాడుతున్న డా.ఉమర్ ఆలీషా, హాజరైన భక్తులు

పిఠాపురం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తాత్వాక జ్ఞానం పొందడం వల్ల జ్ఞాననేత్రం పొందుతారని పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా వివరించారు. సోమవారం పిఠాపురంలోని కాకినాడ రోడ్డులో ఉన్న శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో 98వ వార్షిక మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పీఠంలో వందల ఏళ్లుగా ఆధ్యాత్మిక, సామాజిక సేవలు, మతసామరస్య సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మానవులు మనసుని స్థిరంగా ఉంచుకుంటే ధైర్యంగా ఉండి జీవన విధానం సుఖమయంగా చేసుకోవచ్చన్నారు. ఉద్రేకం అనే అగ్నిని సహనం అనే నీటితో చల్లార్చుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 2026 నివేదికను, ఉమర్‌ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు కరదీపికను ఆవిష్కరించారు. 352 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు. రైల్వే బోర్డు సభ్యుడు నూర్ అహ్మద్, హుస్సేన్‌షా తదితరులు ప్రసంగించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాసరావు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రచయిత యామిజాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో వైద్య పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో వివిధ పోస్టులకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్‌ను ఎన్ఐసీ వెబ్‌సైట్లలో పొందుపరిచామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. eastgodavari.ap.gov.in, kakinada.ap.gov.in, konaseema.ap.gov.in వెబ్‌సైట్లలోనూ జాబితా చూడవచ్చని చెప్పారు. అభ్యర్థులు అభ్యంతరాలు ఉంటే కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అందజేయవచ్చని చెప్పారు.

జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన కారు

అయిదుగురికి గాయాలు

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం వన్నెపూడి-కొడవలి కూడలి దగ్గర 16వ నంబరు జాతీయ రహదారిపై సోమవారం ఉదయం కారు పల్టీలుకొట్టి నాలుగు చక్రాలు ఊడిపడి.. మళ్లీ రోడ్డుపైనే నిలిచింది. ఈ ప్రమాదంలో కిర్లంపూడి మండలం జె.బూరుగుపూడికి చెందిన పాటంశెట్టి మునినాగేంద్ర, కేసనకుర్తి శ్రీను, అజీష్, వీరశివ, చినవీర్రాజు గాయపడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి అక్కడ్నుంచి కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరశివకు తీవ్రగాయాలయ్యాయి. మునినాగేంద్ర ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. కిర్లంపూడి నుంచి విశాఖపట్నంలో వెడ్డింగ్ షూట్ నిమిత్తం తోటి ఫొటోగ్రాఫర్లు నలుగురితో కలిసి కారులో బయలుదేరినట్లు మునినాగేంద్ర ఫిర్యాదులో పేర్కొన్నారు. వన్నెపూడి-కొడవలి కూడలి దగ్గరకు వచ్చేసరికి ముందు వెళుతున్న కారును ఓవర్‌టేక్ చేస్తుండగా ప్రమాదం జరిగిందన్నారు. రెండు కార్లు ధ్వంసమయ్యాయి.

విద్య.. మరో మెట్టు ఎక్కాల్సిందే

ప్రగతి సూచికల్లో వెనకబాటు

ఈనాడు, రాజమహేంద్రవరం

> ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పాఠశాల, ఇంటర్ విద్యపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది
>
> **- ముఖ్యమంత్రి చంద్రబాబు**

మంత్రులు, కార్యదర్శులతో సోమవారం జరిగిన సమీక్షలో విద్యా ప్రగతి సూచికల్లో ఇతర జిల్లాల కంటే వెనుకబాటు ఉండడంతో సీఎం పైవిధంగా స్పందించారు. కలెక్టర్లు కాస్త దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆ శాఖ కమిషనర్ కోన శశిధర్ పేర్కొన్నారు.

ఎఫ్ఎల్ఎన్‌లో కోనసీమ మెరుగు

పాఠశాలస్థాయిలో ఆంగ్లం, తెలుగు, గణితంపై విద్యార్థులు పట్టు సాధించేందుకు ఎఫ్ఎల్ఎన్ విధానం అమలు చేస్తున్నారు. 40 శాతం కంటే తక్కువ సామర్థ్యం ఉన్నవారిపై దృష్టి సారించాలని సదస్సులో సూచించారు. ఈ విధానంలో కోనసీమ జిల్లా మంచి ఫలితాలు నమోదు చేసింది.

వంద రోజుల ప్రణాళిక.. పరీక్షల్లో

- పదోతరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పరీక్షల్లో 35 శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కాకినాడ జిల్లాలో 3143 మంది (రాష్ట్రంలో నాలుగో స్థానం) ఉన్నారు. తూర్పు 2014 మందితో ఫర్వాలేదనిపించగా, కోనసీమలో కేవలం 604 మందితో మెరుగైన స్థానంలో ఉన్నారు.
- ఇంటర్ ప్రీఫైనల్ (రెండో ఏడాది) పరీక్షల ఉత్తీర్ణతలో కాకినాడ 7వ స్థానం (77.62 శాతం).. తూర్పు 20 (69.13 శాతం) ఉండగా కోనసీమ 22వ స్థానంలో (67.71 శాతం)తో వెనుకబాటులో ఉంది.

సమగ్ర శిక్షా నిధుల వినియోగంలో..

విద్యాలయాల్లో మౌలిక వసతులు, భవనాల నిర్మాణం తదితర పనులకు సమగ్ర శిక్షద్వారా నిధులు మంజూరైనా సకాలంలో వినియోగించడంలో జిల్లాలు వెనుకబడ్డాయి. మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉంది..

- తూర్పులో 296 పనులకు రూ.18 కోట్లు మంజూరవగా 50 పనులు పూర్తయ్యాయి. 202 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 44 ప్రారంభానికి నోచుకోలేదు.
- కోనసీమలో 376 పనులకు రూ.21.48 కోట్లు కేటాయించారు. 93 పనులు పూర్తవగా 228 వివిధ దశల్లో ఉన్నాయి. 55 ప్రారంభించలేదు.
- కాకినాడ జిల్లాలో 374 పనులకు రూ.26.93 కోట్లు మంజూరవగా 115 పనులు పూర్తయ్యాయి. 166 పురోగతిలో ఉండగా 93 ప్రారంభించలేదు.

విద్యార్థుల్లో 40 శాతం కంటే తక్కువ సామర్థ్యాలను పరిశీలిస్తే..

జిల్లా	ఆంగ్లం	తెలుగు	గణితం
కాకినాడ	17	15	15
తూర్పుగోదావరి	21	18	15
కోనసీమ	14	10	10

(వరుసగా ఈ మూడు సబ్జెక్టులకు రాష్ట్ర సగటు శాతాలు 16, 12, 12 గా ఉండడం గమనార్హం)

విద్యుదాఘాతంతో భవనంపై నుంచి పడి మహిళ దుర్మరణం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: తాపీపనికి వెళ్లిన మహిళ విద్యుదాఘాతానికి గురై భవనంపై నుంచి పడి మృతిచెందిన సంఘటన సోమవారం కాకినాడలో చోటుచేసుకుంది. దీనిపై రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సంజయ్‌నగర్‌కి చెందిన దూడ కొండ(56) స్థానిక లచ్చిరాజువారివీధిలో నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు పనికి వెళ్లారు. మొదటి అంతస్తులో నిలుచుని సెంట్రింగ్ ఐరన్ పైపులను పై అంతస్తులో ఉన్న వ్యక్తికి అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆ పైపు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై భవనంపై నుంచి కిందపడిపోయింది. తీవ్రగాయాలై అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఆమె కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లడిల్లిన తల్లి హృదయం

ద్విచక్రవాహనం నుంచి రోడ్డుపై పడిపోయిన చిన్నారులు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరగడంతో తల్లిదండ్రులు, పిల్లలు రహదారిపై పడిపోయారు. తమ ఇద్దరు పిల్లలకు ఏం జరిగిందోనని ఆ తల్లి తల్లడిల్లిపోయింది. సోమవారం చినవలసల రహదారిపై జరిగిన ప్రమాదంలో నలుగురూ గాయాలతో బయటపడ్డారు. కాకినాడకు చెందిన భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. చినవలసల సమీపంలో వాహనానికి పక్కన తగిలించిన సంచి రహదారిపై ఉన్న వేగ నిరోధకానికి తగిలింది. అందులోని సీలింగ్ ఫ్యాన్ రాడ్డు చక్రం ఫోర్క్స్‌లోకి వెళ్లడంతో వాహనం బోల్తా పడింది. తల్లి ఒడిలోని పసికందుతో పాటు రెండేళ్ల బాలిక ఎగిరి కొంతదూరంలో పడ్డారు. బిడ్డలకు ఏమైందోననే భయంతో తల్లి ఘటనా స్థలం వద్ద గుండెలు బాదుకుంటూ విలపించిన తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. పసికందు తలపై రెండు చోట్ల, మరో బాలిక చెయి, కాలికి గాయాలయ్యాయి. ఆ సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న పాత్రికేయులు, వాహనచోదకులు వారికి సపర్యలు చేసి ఆసుపత్రికి పంపించారు. తల్లికి ధైర్యం చెప్పి ఓ మహిళ సాయంతో ఆటోలో తాళ్లరేవు సీహెచ్‌సీకి పంపించారు. అక్కడి వైద్యులు పసికందును పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ తీసుకెళ్లాలని సూచించారు. బాలిక చేతికి కట్టు వేశారు.

రోడ్డుపై పడిన పసికందును ఎత్తుకుని విలపిస్తున్న తల్లి

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

కాకినాడ, మారుతినగర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీ దగ్గర 350 చదరపు గజాల ఇంటి స్థలము అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: ✆ 9849138170.

JOBS

FEMALE TELECALLERS Needed NextStep Education Services Good Communication Skills Required. Contact: 90590 53337

WANTED ATTENDERS to work in School at Kakinada. Contact Cell: 98858 72666.

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dio) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. GK Ltd. ✆ 81066 30488

HYDలో కేర్‌టేకర్స్ కావలెను. జీతం 18-20వేలు, సం॥లోపు 22-25కి పెరిగే అవకాశం వయస్సు 20-45లోపు ఉచిత భోజన వసతి. ✆ 7680922316.

సైడా కాలేజీ పటవల, కాకినాడ యందు పని చేయుటకు Tele-Callers కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact Cell: 73823 15999, 73824 56539

Rjy, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 99898 76799.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

రాజమండ్రిలో మహాలక్ష్మి మార్కెట్ నందు పనిచేయుటకు అనుభవంగల ఎలక్ట్రీషియన్ కావలెను. మంచి జీతం, రెజ్యూమ్ వాట్సాప్: 99005 39944, 99124 01164

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థనందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) ★ సీనియర్ అకౌంటెంట్ (Male) కావలెను. Contact: 80991 91919.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-85** పైII

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 10, 12, వంకాయలు- 26, 30, 36, బెండకాయలు- 40, పచ్చిమిర్చి- 50, 52, 60, కాకరకాయ- 52, బీర- 35, 40, క్యాలీఫ్లవర్- 20, 25, క్యాబేజీ- 16, క్యారెట్- 20, దొండకాయలు- 46, 50, బంగాళాదుంపలు- 16, 20, ఉల్లి- 20, 26, దోసకాయలు- 36, చిక్కుళ్లు- 32, 36, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 20, కీరదోస- 32, బీన్స్‌కాయలు- 70, అల్లం- 70, క్యాప్సికం- 66, బొబ్బర్లు- 28, చిలకడదుంపలు- 38, ఒకటి పొట్లకాయలు- 15, 20, పొట్లకాయ- 25, 28, అరటికాయ- 6, 8, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్)- 30, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్- విత్ లవ్, ఎవ్రీబీర్, ఓం శాంతి శాంతి శాంతిః, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్- విత్ లవ్, హనీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, మన శంకరవరప్రసాద్ గారు, లక్ష్మి- యుఫోరియా, సత్యగౌరి - సుమతీ శతకం, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- 3, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - అరెంజ్(ఉ,మ), శ్రీచిదంబరం గారు, పద్మప్రియ- , అనగనగా ఒకరాజు, సూర్య1(వాకలపూడి) - భర్త మహాశయులకు విజ్ఞప్తి, సూర్య 2.- మన శంకరవరప్రసాద్ గారు.

పీఆర్ విద్యార్థినులకు కాంస్య పతకాలు

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఆంజనేయులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జోనల్ నిర్వహించిన క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలో పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బీకాం విద్యార్థులు జి.ఉదయలక్ష్మి, సోహాన్ అంజలి కాంస్య పతకాలను సాధించారు. మంగుళూరు విశ్వవిద్యాలయంలో జరిగే ఆలిండియా ఇంటర్ వర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ డా. కె.అంజనేయులు అభినందించారు. పీడీలు వర్మ, రమణ, దుర్గారావు పాల్గొన్నారు.

బాధితులు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ తగదు

జేసీ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేస్తున్న మత్స్యకార ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ సీపోర్టులో జెట్టీ విస్తరణతో నష్టపోయే బాధితులు లేకుండా ఏవిధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని మత్స్యకార ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో కాకినాడ నగర నియోజకవర్గం తెదేపా ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ ఆధ్వర్యంలో మత్స్యకార ప్రతినిధులు.. సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 6న ఏపీ మారిటైం బోర్డు కార్యాలయంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి మత్స్యకారులకు ఏ విధమైన సమాచారం అందించలేదని ఆరోపించారు. వారిని పిలవకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. దీనిపై సీఎం చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మారిటైం బోర్డు డైరెక్టర్, కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. తుమ్మల కొండలరావు, మూగు రాజు, దిబ్బల పెదబాబు, గంపల లక్ష్మణరావు, నొల్లు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక

శాంతిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ అనంతలక్ష్మి తదితరులు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థిని కె.శాంతి ఖేలో ఇండియా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ట్రైబల్ పోటీల్లో 100 మీటర్ల హర్డిల్స్‌లో ప్రతిభ చూపిందని, ఈ నెల 14, 15 తేదీల్లో రాంచీలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు పీడీ జి.ప్రమీలరాణి తెలిపారు. ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల, ఐక్యూఏసీ, యూజీసీ, జేకేసీ కోఆర్డినేటర్లు ఎం.వసంతలక్ష్మి, జి.అనిత, పి.సంజోత, ఇతర అధ్యాపకులు.. శాంతిని అభినందించారు.

రోడ్డు డాక్టర్ వచ్చింది.. చింత తీరుతోంది..

రోడ్ల మరమ్మతులపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టారు. నగర రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి 'రోడ్ డాక్టర్' పేరుతో ప్రత్యేక వాహనాలను కొనుగోలు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గుంత ఉన్న చోటుకు సిబ్బందితో ఈ వాహనం వెళ్లి వెంటనే మరమ్మతులు చేస్తున్నారు. కాకినాడ నగరపాలక సంస్థ రూ.1.50 కోట్ల వ్యయంతో గుంతలు పూడ్చే పాత్‌హోల్ బస్టర్స్ వాహనాన్ని కొనుగోలు చేసింది. ఈ వాహనంలో తారు, కంకర, తారును కరిగించే యంత్రం (హాట్ మిక్సర్), మినీ వైబ్రేట్ రోలర్ తదితర పరికరాలుంటాయి. వీటి సాయంతో అరగంటలో మరమ్మతులు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

రెండు నెలల్లో 150 ప్రాంతాల్లో..

ఈ యంత్రాన్ని రెండు నెలల కిందటే నగరపాలక సంస్థ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఆయా రోడ్లలో ప్రాధాన్యం క్రమాన్ని బట్టి పనులు చేపడుతున్నారు. ఇప్పటి వరకు మెయిన్‌రోడ్డు, అంబేడ్కర్ భవన్ రోడ్డు, మసీదు సెంటర్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం రోడ్డు, పీఆర్ కళాశాల రోడ్డు, రామారావుపేట సుబ్బయ్య హోటల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో 150కి పైగా గుంతలకు మరమ్మతులు చేశారు. గతంలో గుంతలు పూడ్చాలంటే అంచనాల నమోదు.. టెండర్లు పిలవటం.. ఎంపికైన గుత్తేదార్లతో మరమ్మతులు చేయించాల్సి వచ్చేది. ఇందుకు సుదీర్ఘ సమయం పట్టేది. కొన్నిసార్లు గిట్టుబాటు పేరుతో గుత్తేదార్లు కూడా ముందుకు వచ్చేవారు కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే వెళ్లి పూడ్చుతున్నారు.

అన్ని మార్గాల్లో మరమ్మతులు చేస్తాం

ప్రభుత్వ ఆదేశాల మేరకు 'రోడ్ డాక్టర్' వాహనాన్ని కొనుగోలు చేశాం. నగరపాలక సంస్థ ఇంజినీరింగు విభాగ పర్యవేక్షణలో వాహనంలో సిబ్బంది వెళ్లి గుంతలు పూడుస్తున్నారు. ఇప్పటి వరకు చాలా వరకు ప్రధాన రోడ్లలో పనులు చేశాం. మిగతా చోట్ల కూడా మరమ్మతులు చేస్తాం.

- ఎన్‌వీవీ సత్యనారాయణ ఇన్‌ఛార్జి కమిషనర్, నగరపాలక సంస్థ, కాకినాడ

కల్పవృక్ష వాహనంపై.. కమనీయ రూపంలో..

గాంధీనగర్, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం కింద ఉభయ దేవేరులతో వేంకటేశ్వరుడు ఊరేగారు. కాకినాడ రామకృష్ణారావుపేట కృష్ణమూర్తి వారి వీధిలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆలయ గౌరవాధ్యక్షుడు దారపు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లను కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ డివిజన్‌లో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో డ్రాఫ్ట్ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఆదేశించారు. సోమవారం ఆయన తహసీల్దార్లతో సమీక్షించారు. డ్రాఫ్ట్ పాసుపుస్తకాలను రైతులకు అందించి, వాటిలో తప్పులు ఉంటే సరిదిద్దాలని సూచించారు. అనంతరం తప్పుల్లేని డేటాతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల ముద్రణకు పంపించాలని ఆదేశించారు. తహసీల్దార్లు డీబీఏ ఛైనులు, వి.జితేంద్ర, ఎస్‌ఎల్‌ఎన్ కుమారి, ఠాగూర్, పీవీ సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపినవారికి జైలు, జరిమానా

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఒకటో పట్టణ పీఎస్ పరిధిలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామని కాకినాడ ఒకటో పట్టణ సీఐ ఎం.నాగదుర్గారావు సోమవారం తెలిపారు. ఏడుగురికి 2 రోజుల జైలు, ఆరుగురికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారని పేర్కొన్నారు.

18న మేజిస్టీరియల్ విచారణ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్‌లో మెట్టు భాస్కరరెడ్డి అనే వ్యక్తి.. 2025 నవంబరు 26న చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటనపై విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించారని ఆర్డీవో ఎస్.మల్లిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతని మృతికి దారితీసిన పరిస్థితులు, వాస్తవాలు, సంబంధిత అంశాలను నిర్ధారించడానికి ఈనెల 18న కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మేజిస్టీరియల్‌విచారణ నిర్వహించనున్నట్లు చెప్పారు. కేసుకు సంబంధం ఉన్న రక్త సంబంధీకులు, సాక్షులు, పోలీసులు అధికారులు, ఇతర వ్యక్తులు హాజరుకావాలని సూచించారు.

నియామక పత్రాల అందజేత

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జడ్పీ పరిధిలో కారుణ్య నియామకాల కింద ఐదుగురికి ఉద్యోగావకాశాలు కల్పించారు. సోమవారం జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, సీఈవో లక్ష్మణరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. డిప్యూటీ సీఈవో రామ్‌గోపాల్, ఆర్‌వీవీ రమేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేస్తే చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తాగునీటిని వృథా చేస్తే చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఉదయం ఆయన 6, 7 డివిజన్లలో పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. అక్కడి వీధుల్లో కొందరు కుళాయిలకు పైపులు తగిలించి రోడ్లను శుభ్రం చేయటాన్ని, కొందరు బట్టలు ఉతకటానికి, అంట్లు తోమటానికి తాగునీటిని వినియోగించటాన్ని ఆయన పరిశీలించి హెచ్చరికలు చేశారు. నీటిని శుద్ధి చేసి సరఫరా చేయటానికి రూ.కోట్లు వ్యయమవుతుందని, ఇటువంటి తరుణంలో తాగేందుకు వినియోగించాల్సిన నీటికి వృథా చేయడం సరికాదన్నారు. ఇకపై ఇటువంటి చర్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, తదితరులున్నారు.

పేదలకు చేయూతగా సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పేద రోగులకు వైద్య సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి అందించే ఆర్థిక సాయం వారికి ఎంతో చేయూతగా నిలుస్తోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. జగన్నాథపురంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో 48 మంది లబ్ధిదారులకు రూ.42.50 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో కొండబాబు అందజేశారు. నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఏఎంసీ ఛైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల సునీత, పలివెల లక్ష్మి, గుజ్జు బాబు, పిర్ల లక్ష్మీప్రసన్న, పొంగా సత్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించండి

సాంబమూర్తినగర్: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు, సిబ్బంది నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబును కోరారు. ఈమేరకు తెదేపా కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుంచి సిబ్బందికి వేతనాలు పెరగలేదన్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా అయినా వేతనాలు పెంచాలని కోరారు.

ఎమ్మెల్యే కొండబాబును అభినందిస్తున్న కమిషనర్ సత్యనారాయణ, ఉద్యోగులు

ఎమ్మెల్యేకు అధికారుల అభినందన

కాకినాడ నగరం: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అంశాల్లో కాకినాడ నగర నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు లభించింది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు, ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు, తదితర అంశాలపై నిర్వహించిన సర్వే ఫలితాలను ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. ఈ సర్వేలో కాకినాడ నగరం 92 మార్కులతో ఏప్లస్ గ్రేడ్ సాధించి మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, అదనపు కమిసనర్ కేటీ సుధాకర్, ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి అభినందించారు. ఆర్డీవో మల్లిబాబు, అర్బన్ తహసీల్దారు జితేంద్ర శుభాకాంక్షలు తెలిపారు. కొండబాబు మాట్లాడుతూ సమష్టి కృషితోనే నగరానికి ర్యాంకు దక్కిందని, ఇది మరింత బాధ్యతను పెంచిందన్నారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి అశోక్, ఏఎంసీ ఛైర్మన్ బచ్చు శేఖర్, గుత్తుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఇరుక్కుపోతే.. పడిపోయినట్టే

కాకినాడ శ్రీనగర్ ప్రధాన రహదారిపై కూడలి వద్ద స్లాబు రాయికి రంధ్రం పడి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, ఇతర వ్యాపార సముదాయాలున్న ప్రాంతం కావడంతో ఆ రహదారి మీదుగా ఎంతో మంది పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనాల చక్రాలు ఇరుక్కుపోతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

అడ్డుగా స్తంభం.. పారుదలకు ఆటంకం

కాకినాడ గొడారిగుంట సచివాలయం రహదారిలో విద్యుత్తు స్తంభాలు కాలువలకు అడ్డుగా దర్శనమిస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా వాటిని సరిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్తంభాల వల్ల మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

ఆగు.. ముఖం కడుగు.. వెళ్లు

వేగం తగ్గిస్తే మీ ప్రాణాలు, ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద సోమవారం తెల్లవారుజామున ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్, సిబ్బందితో వాహన తనిఖీలు, స్టాప్.. వాష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రాత్రిపూట, తెల్లవారుజామున డ్రైవింగ్ చేసే వాహనదారులు అలసట, నిద్ర మత్తుతో ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

రహదారే డంపింగ్ యార్డులా..

కాకినాడ నగరంలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవుతుంది.. రోజు చెత్తను తొలగించాల్సిన అధికారులు ఆ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొన్ని ప్రదేశాలు డంపింగ్ యార్డును తలపిస్తున్నాయి. నగరంలోని పర్లోవపేట టిడ్కో గృహ సముదాయాల వద్ద రహదారిపై చెల్లా చెదురుగా పడి ఉన్న ఈ వ్యర్థాలే అందుకు నిదర్శనం. దీంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుందని, దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

– ఈనాడు, కాకినాడ

ఘనంగా సుందరకాండ పారాయణం

రంగు రాళ్లతో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని మెయిన్‌రోడ్డులో సీతారామాలయంలో సోమవారం ఉదయం సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని పారాయణం చేశారు. అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామికి చందనం అద్ది వివిధ రకాల రంగుల రాళ్లతో అలంకరించారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యలపై చర్చించి వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. బాబి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మంత్రివర్గఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎం.వీరబాబు, నాగభూషణం, మెఖేల్, మధుబాబు, లోవరాజు, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని నిరసన

కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న విద్యార్థులు

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరాహార దీక్ష చేపట్టారు. బకాయిలు పేరుకుపోవడంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పరీక్షలకు అనుమతించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మంగళవారం చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు లోవరాజు, సంధ్య, గమానియేలు ప్రకటించారు.

జేఎన్‌టీయూకేలో బిజినెస్ అనలిటిక్స్ సదస్సు

జ్యోతి వెలిగిస్తున్న యూసీఈకే ప్రిన్సిపల్ మోహనరావు, రిసోర్స్‌పర్సన్ కృష్ణమోహన్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకేలో బిజినెస్ అనలిటిక్స్‌పై ఐదు రోజుల మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. యూసీఈకే ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు, రిసోర్స్ పర్సన్‌గా హాజరైన కామన్వెల్త్ యూనివర్శిటీ నార్త్ అమెరికా ప్రొఫెసర్ కృష్ణమోహన్, రిసోర్స్‌పర్సన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, ఫణికుమార్, హెచ్‌ఓడి మీరా సాహెబ్, పీవీవీ.సత్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ వ్యాపార సంస్థల్లో వివిధ డొమైన్ల ప్రాధాన్యాన్ని వివరించారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఏఐ, ఎంఎల్ వినియోగం మరింత పెరుగుతుందన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు నైపుణ్యాలు అవసరం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: చదువుతో పాటే నైపుణ్యాలనూ పెంచుకోవాలని ఐడియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.టి.సత్యనారాయణ పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.ప్రేమ్‌కుమార్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ గీతాంజలిదేవి, సహాయ ఆచార్యులు డా.కె.స్వామీజీ, ఎం.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో నేడు ఉద్యోగ మేళా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయంలో మంగళవారం ఉద్యోగ మేళా జరుగుతుందని ఆ శాఖ జిల్లా అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే మేళాకు పది, ఇంటర్, ఐటీఐ అర్హతలు గల పురుష అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రయోగ పరీక్షలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సరం బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులకు సంబంధించి ప్రయోగ పరీక్షలు సోమవారం జరిగాయి. జిల్లాలో 46 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలకు ఉదయం పూట 1523 మందికి 1496 మంది, మధ్యాహ్నం 1563 మందికి 1522 మంది హాజరయ్యారు.

అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు ఆమోదం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: వైద్య విద్య పరిధిలో స్పెషాలిటీల వారీగా అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు స్క్రీనింగ్ కమిటీ సిఫార్సులకు వైద్య ఆరోగ్య శాఖ సోమవారం ఆమోదం తెలిపింది. డా.షాహిదా పర్వీన్(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.ఎం.రామారావు(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.డి.ఉషశ్రీ(ఆర్ఎంసీ, కాకినాడ), డా.ఆర్‌జీ మధు(ఆర్ఎంసీ, కాకినాడ), డా.వి.విజయ భాస్కరరావు(ఆర్ఎంసీ, కాకినాడ), డా.పి.కుసుమలత(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.ఎన్.దుర్గాప్రసాద్(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.ఎం.ఇందిర(ఆర్ఎంసీ, కాకినాడ), డా.పి.శ్రీదేవి(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.రేమ నాయర్ సర్కార్(ఆర్ఎంఎసీ, కాకినాడ), డా.పి.సుశీల కుమారి(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.ఎస్.కృష్ణంరాజు(జీఎంసీ, రాజమహేంద్రవరం), డా.పి.ఫణికిరణ్(ఆర్ఎంసీ, కాకినాడ) జాబితాలో ఉన్నారు.

పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్: కాకినాడ గ్రామీణం తూరంగికి చెందిన బాలుడు(16) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇతను డిప్లొమా మొదటి ఏడాది చదువుతున్నాడు. కళాశాల అయిన తరువాత ఇంటికి ఆలస్యంగా రావడంతో బాలుడి తాత మందలించాడు. దీంతో మనస్తాపంతో బాలుడు సాయంత్రం కళాశాల బయట పురుగులమందు తాగాడు. అస్వస్థతకు గురవడంతో చికిత్సనిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు.

పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు

మసీదు సెంటర్: ద్విచక్రవాహనాల వల్ల జరిగే ప్రాణనష్టాలను నివారించాలనే లక్ష్యంతో ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన 60 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. చలానాలు విధించి మరోసారి వారి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, ఇస్తే బైక్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

యువకుల రక్తదానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: తమ స్నేహితుడి పుట్టినరోజు వేడుకను మిగిలిన స్నేహితులంతా రక్తదానానికి వేదికగా మార్చారు. కాకినాడ రూరల్‌కు చెందిన చవ్వాకుల సందీప్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మెయిన్ రోడ్డులోని గ్లాసహౌస్ సెంటర్‌లో శ్రీయువసేన బ్లడ్‌బ్యాంకులో రక్తదాన శిబిరం జరిగింది. రూరల్ ఎమ్మెల్యే తనయుడు పంతం సందీప్ సమక్షంలో కేక్‌కోసి వేడుకలు చేశారు. అనంతరం సుమారు నలభైమందికి పైగా యువకులు రక్తదానం చేశారు. శ్రీయువసేన అధ్యక్షుడు సతీష్, సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీలను కలిసిన డీఆర్వో తిప్పేనాయక్

కలెక్టర్ షాన్‌మోహన్‌కు మొక్క అందిస్తున్న డీఆర్వో తిప్పేనాయక్, చిత్రంలో ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారిగా(డీఆర్వో) బాధ్యతలు చేపట్టిన టి.తిప్పేనాయక్ సోమవారం కలెక్టర్, ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించారు. జిల్లా అధికారులను సమన్వయం చేసుకుని ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని ఆయన వివరించారు.

● కలెక్టరేట్‌లో సోమవారం డీఆర్వో టి.తిప్పేనాయక్‌ను కాకినాడ మున్సిపల్ కమిషనర్(ఇన్‌ఛార్జి) ఎన్‌వీవీ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. జేసీ అపూర్వభరత్‌ను డీఆర్వో మర్యాద పూర్వకంగా కలిశారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

ప్రచార కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న బేబీరాణి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈనెల 12న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార కార్యక్రమానికి సోమవారం కలెక్టరేట్ వద్ద సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి జెండా ఊపి ప్రారంభించారు. కార్మిక సంఘాల ప్రతినిధులు తాళ్లూరి రాజు, గుబ్బల ఆదినారాయణ, చెక్కల రాజ్‌కుమార్, తోకల అన్నవరం, వల్లూరి రాజబాబు, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పనులకు టెండర్లు పిలవరేం..?

పిఠాపురం: పిఠాపురం వార్డుల్లో అభివృద్ధికి సంబంధించి కౌన్సిల్ ఆమోదించిన పనులకు ఎందుకు టెండర్లు పిలవడం లేదని కమిషనర్ కనకారావును కౌన్సిలర్లు ప్రశ్నించారు. సోమవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం వైస్ ఛైర్‌పర్సన్ జ్యోతి అధ్యక్షతన, కమిషనర్ కనకారావు ఆధ్వర్యంలో జరిగింది. వైకాపా సభ్యులు సొమ్మును వార్డుల అభివృద్ధికి ఎందుకు కేటాయించడం లేదని కౌన్సిలర్లు దేవా, వెంకటేశ్వరరావు, బాబీ, రాజేష్ నిలదీశారు. అత్యవసర పనులకే వాడుతున్నట్లు ఉత్తర్వులున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇంతకుముందే వెల్లడించాలని కమిషనర్ అన్నారు. ఆ క్రమంలో కమిషనర్, పలువురు వైకాపా కౌన్సిలర్లు పరస్పరం దండాలు పెట్టుకున్నారు.

సామర్లకోటలో సినిమా షూటింగ్

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పట్టణంలో సినిమా షూటింగ్ సందడిగా సాగింది. సోమవారం సినీ నటి జీవిత, ఆమె కుమార్తె, హాస్య నటుడు ఆలీ స్థానిక మరం సెంటర్‌లో ఉదయం నుంచి షూటింగ్‌లో పాల్గొన్నారు. వివరాలు వెల్లడించేందుకు చిత్ర బృందం నిరాకరించింది. మరం సెంటర్ ఇరుకుగా ఉండటంతో చిత్రీకరణ సమయంలో వాహనాలు నిలిపివేయాయి.

భీమేశ్వరుడికి పూజలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో నీలకంఠం, ధర్మకర్తల మండలి ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో అభిషేకాలు జరిపించారు. స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

వైకాపాది 'కల్తీ'ల పాలన

కొత్తపల్లి: వైకాపా అయిదేళ్ల పాలనలో తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యితో రూ.కోట్లు దోచేశారని గోదావరి తూర్పు జిల్లా ఛైర్మన్ సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం కొండెవరం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదం అంటే కోట్లాది భక్తుల విశ్వాసమన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రావు అక్షయ్, దుర్గాప్రసాద్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సమస్య.. దోమల బాధ

పిఠాపురం: పురపాలికలోని వీధులన్నీ చెత్తతో అధ్వానంగా కనిపిస్తున్నాయని, ఇళ్లలో దోమల సమస్య పెరిగిందని అఖిలపక్ష నాయకుడు బంగారు రామకృష్ణ, కొండేపూడి శంకరరావు తదితరులు వాపోయారు. జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని సోమవారం నిరసన ప్రదర్శన చేశారు.

ఎంఈవో-2కు సన్మానం

గొల్లప్రోలు: గతేడాదిలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఎంఈవో-2 శివప్రసాద్‌ను గొల్లప్రోలులో డాక్టర్ ఎంవీఆర్ ప్రాథమిక పాఠశాల కమిటీ ప్రతినిధులు, డాక్టర్ మలిరెడ్డి వెంకట్రాజు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధులు సోమవారం సన్మానించారు. కుర్రా నారాయణరావు, మలిరెడ్డి నారాయణరావు, హెచ్ఎం రెహమాన్‌బీ పాల్గొన్నారు.

సప్తాహ మహోత్సవాలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివాలయంలో ఉమారామలింగేశ్వర సాయిదుర్గా ఆలయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యావేత్త కడారి తమ్మయ్యనాయుడు, సీతాదేవి దంపతులు కలశపూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి పెదబాబి, భజన గురువు కుంపట్ల బాపన్ననాయుడు, కమిటీ సభ్యులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

గొల్లప్రోలు: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, పీఆర్‌సీ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కోరారు. సోమవారం చేబ్రోలులో జనసేన నాయకుడు కిషోర్‌కు వినతిపత్రం ఇచ్చారు. శ్రీనివాసరావు, మధుసూదనరావు, సభ్యులు పాల్గొన్నారు.

బాలికలు.. మెరికలు

– న్యూస్‌టుడే, పిఠాపురం, సర్పవరం

ప్రస్తుతం మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ఈ కోవలో విద్య, ఉద్యోగాల్లో సులభంగా అవకాశాలు దక్కించుకుని, విజయాలు సాధిస్తున్నారు.

బాక్సింగ్‌లో భళా..

పిఠాపురానికి చెందిన పసుపులేటి రామ హంసిక మూడో తరగతి చదువుతోంది. రెండేళ్లుగా బాక్సింగ్‌లో తర్ఫీదు తీసుకుంటోంది. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించింది. ఆదివారం పిఠాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లోనూ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. సబ్ జూనియర్స్ విభాగంలో జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో నిత్యం సాధన చేస్తున్నానని చెబుతోంది.

లక్ష్యంపై గురి..

పిఠాపురానికి చెందిన జమ్ములమడక ఐశ్వర్య సూర్యదీపిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జనవరి 31న విజయవాడలో జరిగిన జోనల్ ఇండియా, అమరావతి సిటీ ఓపెన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తలపడింది. ఇండియన్ రౌండ్ విభాగంలో రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. గతంలో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, పిఠాపురంలలో పోటీల్లో బంగారు పతకాలు దక్కించుకుంది. భవిష్యత్తులో జాతీయస్థాయిలో తలపడేందుకు కోచ్ లక్ష్మణరావు మెలకువలతో ఆర్చరీలో రాణిస్తానని చెబుతోంది.

ఖోఖోలో పతకాల వేట..

కాకినాడ గ్రామీణంలోని ఏపీఎస్పీ ప్రాంతానికి చెందిన తడితల ప్రియ జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. రెండేళ్ల నుంచి ఖోఖోలో ప్రతిభ చాటుతోంది. ఒంగోలు, అనకాపల్లి, రాయలసీమ ప్రాంతంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించింది. ఝార్ఖండ్, రాజస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించింది. పాఠశాలలో వ్యాయామోపాధ్యాయుడు కిరణ్ సూచనలతో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు లక్ష్యమని చెబుతోంది.

రేషన్ సక్రమంగా అందించండి

కరప: ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర సరకులను లబ్ధిదారులకు సక్రమంగా అందించేలా రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య సూచించారు. వేళంగిలోని మండల స్థాయి నిల్వ కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ధనరాజ్, నాని, వీరప్రసాద్ గాంధీ, వెంకటేశ్వరరావు, మహావిష్ణు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో గ్రామస్థుల నిరసన

పిఠాపురం: వెల్దుర్తి సచివాలయ వద్ద గ్రామస్థులు సోమవారం నిరసన తెలిపారు. ఆదివారం తమ ఇళ్లలోని పురుషులు పనులకు వెళ్లిన తరువాత గ్రామ కార్యదర్శి, గుమస్తా వచ్చి పన్నులు చెల్లించాలని మహిళలను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణను వివరణకోరగా పన్ను వసూళ్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం కూడా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారన్నారు. నిరసనపై విచారణ చేస్తామన్నారు.

తెదేపా బలోపేతమే లక్ష్యం

వర్మను సత్కరిస్తున్న నాయకులు

పిఠాపురం: పార్టీ పదవులు పొందిన వారంతా తెదేపా బలోపేతం లక్ష్యంగా పని చేయాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు బత్తుల చైతన్యరాజేష్ తన వర్గీయులతో కలిసి వర్మను సత్కరించారు. తెదేపా జిల్లా పార్లమెంట్ కమిటీలో కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వర్మ వారికి సూచించారు. సత్యానందరెడ్డి, కటారి రాజుబాబు, రాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పుర ఎన్నికల్లో సత్తాచాటుదాం

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

పిఠాపురం, న్యూస్‌టుడే: రాబోయే పురపాలక సంఘ ఎన్నికల్లో భాజపా సత్తాచాటాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఓలేటి వెంకటేశ్వరరావు శ్రేణులను కోరారు. సోమవారం పిఠాపురం చెలికాని భావనరావు సభాసదన్‌లో భాజపా పట్టణ కమిటీ సమావేశం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కంబాల నాగేశ్వరరావు, బుర్రి మురళీకృష్ణ, లింగపల్లి రవీంద్రబాబు, గరగ వీరబాబు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు

తాళ్లరేవు: సుంకటరేవులో తెదేపా నాయకులు సతీష్, ప్రసాదబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు పుట్టిన రోజు వేడుకలు సోమవారం నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తాళ్లరేవులో వెంకటరమణ, త్రిమూర్తులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడం నిలుపుదల

సర్పవరం, న్యూస్‌టుడే: సర్పవరం ఎఫ్‌సీఐకాలనీలోని సామాజిక స్థలంలో అక్రమ నిర్మాణ పనులను డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సోమవారం అడ్డుకున్నారు. 'ఈనాడు'లో సామాజిక స్థలం ఆక్రమణ పేరుతో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. నిర్మాణ సామగ్రిని వాహనాల ద్వారా పంచాయతీ కార్యాలయానికి తరలించారు. సామాజిక స్థలంలో మరో రెండు ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు.

CHANGE OF NAME

I, THOTA BHUVANA CHANDRIKA, W/o Thota Narayana Murthy, Residing at H.No. 1-21, Shivalayam Street, Divili Village, Peddapuram Mandal, Kakinada District, Andhra Pradesh -533433. Do hereby inform the general public that I have changed my name from PIDUGU BHUVANA CHANDRIKA (Old Name) to **THOTA BHUVANA CHANDRIKA**(New Name). Henceforth I will be called as **THOTA BHUVANA CHANDRIKA** for all purposes.

అలనాటి తారలై అలరించారు..

మహిళలంతా పురుషులతో పోటీ పడుతున్నారు. ఎందులోనూ తక్కువ కాదని నిరూపిస్తున్నారని ఆర్యవైశ్య మహిళలు అన్నారు. పిఠాపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆర్యవైశ్య మహిళలు కిట్టీ పార్టీ నిర్వహించారు. తమ కిట్టీ పార్టీలు 25 ఏళ్లు అయినందున సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించామని తెలిపారు. పౌరాణిక, సాంఘిక నాటికలు, ప్రత్యేక వేషధారణలు, నృత్యం, సినిమా డైలాగ్‌లతో సందడి చేశారు. సినీనటులు సూర్యకాంతం, వాణిశ్రీ, కాంచన తదితరుల వేషధారణల్లో కొందరు అలరించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

చెందుర్తి విద్యార్థులకు బహుమతులు

విద్యార్థినికి ప్రశంసాపత్రం ఇస్తున్న గోవిందరాజులు తదితరులు

గొల్లప్రోలు: చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రామచంద్రపురంలో ఆదివారం నిర్వహించిన సైన్స్ ప్రయోగాలు, క్రాఫ్ట్ అంశాల పోటీల్లో ప్రోత్సాహక బహుమతులు పొందారు. 300 ప్రాజెక్టులు ప్రదర్శించగా 8 ఎంపికయ్యాయని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు తెలిపారు. దేవర వేణు, జగ్గారపు లక్ష్మీదుర్గ, సాహిత బహుమతులు పొందారన్నారు. పప్పెట్రీ ప్రదర్శనలో ఉపాధ్యాయుడు గోవిందరాజులు బహుమతి అందుకున్నారు. వారిని విద్యాశాఖాధికారులు, పాఠశాల హెచ్ఎం, విద్యాకమిటీ ప్రతినిధులు సోమవారం అభినందించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, గవర్నమెంట్ రాగంపేట కాపురస్తులు (లేటు) సిరిపురపు చినరామస్వామి గారి కుమార్లు సిరిపురపు శ్రీనివాసరావు, సిరిపురపు గోవిందు, సిరిపురపు వడ్డికాసులు ఇచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింట్లు చినతండ్రి గారైన లేటు సిరిపురపు సోమరాజు గారి వారసత్వపు ఆస్తి అయిఉన్నది. సదరు సోమరాజు గారు అనారోగ్యంతో ఇటీవల మరణించినారు. సదరు సోమరాజు గారికి భార్య సత్యవతి గారు తప్ప ఎటువంటి సంతానము కలగలేదు. ఆయన జీవిత కాలములో షెడ్యూలు దాఖలా ఆస్తులను ఆయన సోదరులు అయిన సిరిపురపు సత్తిరాజు, సిరిపురపు చినరామస్వామి గారి కుమారులను సమానంగా పంచుకొని అనుభవించమని చెప్పి మరణించినారు. కానీ ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా సత్తిరాజు కుమారుడు అయిన శ్రీనివాసు షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన దస్తావేజు సృష్టించి అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నం చేయుచున్నారని తెలియవచ్చినది. కావున షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపినను నష్టపోవుదురని తెలియపరచడమైనది.

షెడ్యూలు

ఐటెం నెం-1: కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట రిజిస్ట్రార్‌లో చేరిన సామర్లకోట గ్రామం, పట్టా నెం.3, సర్వే నెం.18, పూరా ఎ.10.19ట్లులో ఎ.0.50 సెంట్లు భూమికి హద్దులు: **తూర్పు:** కిలపర్తి పైడమ్మ, సిరిపురపు సత్తెమ్మ గార్ల భూమి, **పడమర:** గవర్నమెంట్ రాగంపేట సరిహద్దు, **ఉత్తరం:** తోలేటి నారాయణమూర్తి వగైరాల భూమి, **దక్షిణం:** ఆరుమిల్లి బుల్లిరాజు అనే అప్పన్న గారి భూమి.

ఐటెం నెం-2: కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట రిజిస్ట్రార్‌లో చేరిన వెంకటకృష్ణరాయపురం గ్రామం సర్వే నెం.195/3లో ఎ.0.50 సెంట్లు భూమి.

ఐటెం నెం-3: కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన గవర్నమెంట్ రాగంపేట గ్రామం సర్వే నెం.315/1Bలో ఎ.0.85 సెంట్లు భూమి.

వేదుల సుబ్రహ్మణ్యం, Advocate
Ramaraopeta, Peddapuram, Cell: 90526 99989

రక్షణ గోడల్లేక కలత

పెద్దాపురం మండలం జి.రాగంపేట నుంచి వడ్లమూరు వెళ్లే ఏలేరు కాలువ వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. కాకినాడ, ప్రత్తిపాడు మార్గాలకు దీని మీదుగా వాహనాల రద్దీ ఉంటుంది. అదుపుతప్పితే వాహనాలు ఏలేరు కాలువలోకి దూసుకుపోతాయి. డీఈఈ రాఘవరావు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

కల్వర్టు మధ్యలో గుంత

గొల్లప్రోలు రంగప్పచెరువు వీధి కూడలి కల్వర్టు మధ్యలో గుంతతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు మధ్యలో స్లాబురాయి లేకపోవడంతో రాత్రిపూట వాహన చోదకులు గమనించక పడిపోతున్నారు. సమస్య గురించి తెలుపగా కల్వర్టు మధ్యలో గుంత లేకుండా పనులు చేపడతామని నగర పంచాయతీ ఏఈ అలీషా తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

దారిపై మురుగుతో వెత

గొల్లప్రోలులోని రాయవరం రోడ్డు కూడలిలో మురుగు నిలిచి వాహనదారులు, వ్యాపారులు ఇబ్బందిపడుతున్నారు. వ్యర్థాలతో ప్రధాన డ్రెయిన్ మూసుకుపోయి మురుగునీరు రోడ్డుపైకొస్తుండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. సిబ్బందితో మురుగు నీరు ప్రవహించేలా చర్యలు చేపడతామని పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

వ్యర్థాలతో చింత

గొల్లప్రోలులోని ప్రధాన రహదారి పక్కన మండల పరిషత్ కార్యాలయం ఎదుట వ్యర్థాలతో ప్రధాన కాలువ మూసుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. దీంతో దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాల బారినపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రధాన కాలువలో మురుగు ప్రవహించేలా చేస్తామని పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

చోరీ కేసులో నిందితుడికి జైలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం చోరీ కేసు రుజువు కావడంతో ఇంటి సురేంద్ర అనే వ్యక్తికి నాలుగు నెలల 10 రోజుల జైలుశిక్ష విధిస్తూ సోమవారం పెద్దాపురం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ బుల్లమ్మ తీర్పునిచ్చారని ఎస్సై మౌనిక తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: స్థానిక కబడ్డీవీధిలో మురుగు కాలువ శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. చర్యలు తీసుకోవాలి. – రాజా

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులతో శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, పెద్దాపురం**

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో వ్యర్థాలతో డ్రెయిన్ మూసుకుపోయి మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. – స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

సమస్య: పిఠాపురంలోని కోట గుమ్మం సెంటర్ నుంచి ఉప్పాడ బస్టాండ్ వరకు రోడ్డు వెంట చెత్త కుప్పలున్నాయి. – రాంబాబు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో ఆ ప్రాంతాల్లో శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, పిఠాపురం**

సమస్య: పెనుగుదురు నుంచి కరప వచ్చే దారిలో దాబా వద్ద పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా అవుతోంది. – జె.సతీష్

పరిష్కారం: ఏఈ వర్ధన్‌కు చెప్పగా సిబ్బందిని పంపి పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, కరప**

సమస్య: కొత్తపల్లి పంచాయతీ రవీంద్రపురంలో రహదారి వెంట చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. – స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, కొత్తపల్లి**

నిరుపయోగ స్తంభాలు, తీగల తొలగింపు

స్పందనకు వందనం

గొల్లప్రోలు: చేబ్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల మీదుగా నిరుపయోగంగా ఉన్న 33 కేవీ విద్యుత్తు లైను తీగలు, స్తంభాలను ఎట్టకేలకు విద్యుత్తు పంపిణీ సంస్థ అధికారులు సోమవారం తొలగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో చేబ్రోలులోని 11, 12, 13, 14, 15 వార్డుల మీదుగా, ఉన్నత పాఠశాల భవనాలు, ఆట స్థలం మీదుగా ఉన్న స్తంభాలు, తీగల తొలగింపు పనులు చేపట్టారు. వార్డుల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అవీ ఇవీ అన్నీ

ప్రభుత్వ భూమిని కాపాడండి

కొత్తపల్లి: కొండెవరం పంచాయతీ శొంఠివారిపాకలులో కబ్జాకు గురైన 30 సెంట్ల భూమిని కాపాడాలని సీపీఐ నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేస్తూ సోమవారం ఆ స్థలం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

చట్టాలు, హక్కులు తెలుసుకోండి

సామర్లకోట: మహిళలు, చిన్న పిల్లల హక్కులు, చట్టాలపై ప్రజలు అవగాహన కలిగిఉండాలని సీఐ కృష్ణభగవాన్ అన్నారు. సోమవారం పట్టణంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

స్థలం కేటాయించాలని వినతి

పెద్దాపురం: పట్టణంలోని దమ్ముపేట శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సతీష్ కోరారు. సోమవారం ఆ ప్రాంతంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడిజిల్లా కార్యదర్శి అంజిబాబు, వీరబాబు, నాగరాజు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

తాళ్లరేవు: ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు తాళ్లరేవు పంచాయతీ కార్మికులు, ఉపాధి కూలీలు సోమవారం సంఘీభావం తెలిపారు. టేకుమూడి ఈశ్వరరావు, వార్డు సభ్యుడు సంగాడి శ్రీనివాస్, పంచాయతీ కార్మికులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య సేవలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు పీహెచ్‌సీలో గర్భిణులకు సోమవారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సుబ్బారావు, సునీత మెర్సీ గర్భిణులను పరీక్షించి మందులు అందజేశారు. గొల్లప్రోలు యూపీహెచ్‌సీలో డాక్టర్ షారోన్‌కీర్తన సేవలందించారు. చేబ్రోలు పీహెచ్‌సీలోనూ శిబిరం ఏర్పాటు చేశారు ● కరప: డా.కృష్ణవేణి సూచించారు. కరప పీహెచ్‌సీలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవకుడు పోలిశెట్టి నారయ్య అభ్యర్థనతో రాఘవ హాస్పిటల్ సమకూర్చిన పండ్లు, ఎండు ఫలాల కిట్‌లను పంపిణీ చేశారు. డా.ఏంజెలిన్, బొబ్బిలి శ్రీను, మంచాల శ్రీనివాస్, రాజ గోపాలరావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

రమణయ్యపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తే లక్ష్యాలు చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుందని ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఇన్‌ఛార్జి కమాండెంట్ దేవానందరావు తెలిపారు. సోమవారం బెటాలియన్ ఆవరణలో ఏపీఎస్పీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోపర్స్ హానర్ కార్యక్రమానికి దేవానందరావు, బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి గన్నమనేని చక్రవరి హాజరయ్యారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారులను అభినందించారు. అధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు, జిల్లా కార్యదర్శి మాణిక్యాలరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్మాణాలే కాదు.. ఆటలూ ఆగాయ్..!

– న్యూస్‌టుడే, పెద్దాపురం

కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం, లింగంపర్తిలో చేపట్టిన ఇండోర్ స్టేడియాలు నిధుల్లేక అసంపూర్తి నిర్మాణ పనులతో కనిపిస్తున్నాయి. 2018 ప్రాంతంలో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో క్రీడలను ప్రోత్సహించడానికి ఈ నిర్మాణాలు చేపట్టారు. పెద్దాపురం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం వెనక రూ.2 కోట్లతో నిర్మాణం చేపట్టారు. దీనికి అప్పటి క్రీడా శాఖమంత్రిగా కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారు. ప్రారంభంలో పనులు చురుగ్గా సాగాయి. తరవాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడం, నిధులు మంజూరు చేయకపోవడంతో నాలుగు ప్రాంతాల్లోనే నిర్మాణాలు నిలిచాయి. ఇటీవల కాకినాడ వచ్చిన శాప్ ఛైర్మన్ రవినాయుడు లింగంపర్తికి రూ.1.81 కోట్లు, పెద్దాపురానికి రూ.1.07 కోట్లు, పిఠాపురానికి రూ.76.80 లక్షలు, జగ్గంపేటకు రూ.71.50 లక్షలు కేటాయిస్తానని చెప్పారు. ఆ నిధులు విడుదలైతే నిర్మాణాలు పూర్తయి ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగపడతాయి. దీనిపై జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి సతీష్ మాట్లాడుతూ పైనాలుగు ప్రాంతాల్లోని స్టేడియాలకు నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, వెంటనే పనులు చేపట్టి త్వరలో ప్రారంభోత్సవాలు చేయిస్తామన్నారు.

అసంపూర్తిగా పెద్దాపురంలో ఇండోర్ స్టేడియం

90వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పెద్దాపురం శాఖ
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఖాతాదారులకు, రైతులకు విశిష్ట సేవలందిస్తూ... నేటితో 89 వసంతాలు పూర్తిచేసుకొని 90వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సీనియర్ మేనేజర్ శ్రీ D.మురళీధర్ గార్కి, బ్యాంక్ సిబ్బందికి మా శుభాకాంక్షలు.
శ్రీ సత్యసాయి పౌల్ట్రీ
మేదరమాటి వినోద్‌కుమార్, మేదరమాటి వంశీకృష్ణ
J.తిమ్మాపురం
శ్రీ విఘ్నేశ్వర పౌల్ట్రీ
జొన్నలగడ్డ ప్రవీణ్‌కుమార్, జొన్నలగడ్డ నవీన్‌కుమార్
J.తిమ్మాపురం
శ్రీ శివపార్వతి పౌల్ట్రీ
యిమ్మిణ్ణి సుబ్బారావు, యిమ్మిణ్ణి రామోజీరావు
యిమ్మిణ్ణి కీర్తి, J.తిమ్మాపురం

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

పాఠశాల నుంచి పొలం బడి

డి.పోలవరంలో పొలంబడిలో పాల్గొన్న విద్యార్థులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు, వ్యవసాయాధికారులు చొరవ చూపించారు. మండలంలోని డి.పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం బడి నుంచి పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియేజర్ విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం వల్ల చేకూరే లాభాలను వివరించారు. హెచ్‌ఎం మూర్తి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ప్రదర్శన

ప్రత్తిపాడు: సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, అనుబంధ సంఘాలు ప్రత్తిపాడులో సోమవారం ప్రదర్శన నిర్వహించాయి. ప్రధాన రహదారి మీదుగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు. ఉపాధి పథకంలో కూలీలకు రూ.600లు రోజువారీ వేతనం చెల్లించాలని, 200 పని దినాలు కల్పించాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. లిబరేషన్ నేతలు మానుకొండ లత్సబాబు, తాడి నాగేశ్వరరావు, ఇరటా సూర్యకుమారి నాయకత్వం వహించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తొండంగి: బెండపూడి ఫీడర్‌పై 11 కేవీ విద్యుత్తు లైను మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వీరభద్రరావు తెలిపారు. పంచాయతీ పరిధిలోని వినియోగదారులు సహకరించాలన్నారు.

తిరుమాలిలో శంకుస్థాపనలు

ఏలేశ్వరం: తిరుమాలిలో రూ.13లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సోమవారం ప్రారంభించారు. రూ.4లక్షలతో ఏర్పాటు చేసే బోర్లు పనులకు శ్రీకారం చుట్టారు.

12న దేశవ్యాప్త బంద్

తుని: లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 12న చేపట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు నక్కిళ్ల శ్రీనివాస్ కోరారు. ఉద్యోగ భద్రత, 8 గంటల పని, జీతాలు పెంపులని ఇతర పలు డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

పారిశ్రామిక సందర్శనలో విద్యార్థులు

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయ సీఎస్ఈ విద్యార్థులు పారిశ్రామిక సందర్శన చేసి పలు అంశాలను తెలుసుకున్నారు. విశాఖపట్నంలోని పెన్నెంట్ టెక్నాలజీస్‌ను ప్రైవేటు లిమిటెడ్‌కు వెళ్లిన విద్యార్థులు తాజా సాఫ్ట్‌వేర్ సాంకేతికలు, పరిశ్రమ పని విధానాలను తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి అధ్యాపక బృందం ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 — మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తీయించరూ..!

సమస్య: వీరవపేట నుంచి కొత్త సూరవరం వెళ్లే ప్రధాన డ్రైనేజీ పూడుకుపోవడంతో మురుగు కదలడం లేదు. తక్షణం శుభ్రం చేయించాలి. - శ్రీను, తుని

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - షేక్ సలీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, తుని

కాలువలు నిర్మించాలి

సమస్య: మండలంలోని ముదునూరు గ్రామంలో మురుగు పారేందుకు కాలువలు లేకపోవడంతో రహదారులపై మురుగునీరు పారుతుంది. - శివ, గ్రామస్థుడు

సమాధానం: గ్రామంలో కాలువల నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. తాత్కాలికంగా సమస్య లేకుండా చూస్తాం. - జగదీష్, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తుని,శంఖవరం.

ఓటర్ల జాబితాకు కసరత్తు

• క్షేత్రస్థాయిలో మొదలైన హడావుడి • తునిలో ఓటర్లు 43,305 మంది

న్యూస్‌టుడే – తుని

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మార్చి 9న పట్టణంలో ఉన్న ఓటర్ల జాబితా ఫొటోలతో సహా ప్రకటించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయసు నిండిన వారికి దీనిలో చోటు కల్పించనున్నారు. ప్రస్తుతం 30 వార్డుల్లో 39 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 43,305 మంది ఓటర్లు ఉన్నారని అంచనా. మరోపక్క తాజా ప్రకటనతో క్షేత్రస్థాయిలో ప్రధాన పార్టీలు, పోటీకి సిద్ధం అవుతున్న అభ్యర్థుల్లో హడావుడి మొదలైంది. గత రిజర్వేషన్లు, జయాపజయాలు అంచనాలు వేస్తూ రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

వార్డులు పెరుగుతాయని అంచనా

పట్టణంలోని వార్డుల పునర్విభజన ప్రక్రియ 2005లో జరగ్గా, అప్పుడు ఉన్న 24 వార్డులను జనాభా, ఓటర్ల ఆధారంగా 30కు పెంచారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం ఇప్పుడున్న వార్డుల సంఖ్య 35కు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అధికారులు సరిహద్దులు గుర్తించి, వార్డులను మార్చేందుకు కసరత్తు పూర్తి చేసి ఉంచారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ ఎ.వెంకటరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. దీంతో బరిలో దిగాలనుకునేవారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే ఎన్నికలకు ముందే ఈ ప్రక్రియ జరుగుతుందా? లేదా? అన్నది తేలాల్సి ఉంది.

మార్చి 18 నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోకి...

ప్రస్తుత పురపాలక పాలక కౌన్సిల్ పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. తర్వాత నుంచి పాలన ప్రత్యేకాధికారి చేతుల్లోకి వెళ్లనుంది. 1959లో పురపాలక సంఘం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటికి తొమ్మిది సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ వ్యవధిలో 10 మంది ఛైర్‌పర్సన్లుగా వ్యవహరించారు. కౌన్సిల్ లేని సమయంలో సుమారు 25 ఏళ్లు ప్రత్యేకాధికారులు పరిపాలించారు. వీరిలో అనేక మంది ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు చొరవచూపారు. రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రధానంగా దృష్టిసారించి ప్రజల మన్ననలు పొందారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రత్యేకాధికారుల పాలన ఎంతకాలం సాగుతుందో..? ఎన్నికలు ఎప్పుడు వస్తాయోనని.. అందరూ ఎదురుచూస్తున్నారు.

పంట కాలువ శుభ్రం చేశారు

స్పందనకు వందనం

గండేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని జడ్.రాగంపేట గ్రామంలో బావిచెట్టు చెరువు నుంచి పొలాలకు వెళ్లే పంటకాలువ గ్రామంలోని ఎస్సీకాలనీ మీదుగా ఉంది. ఈ కాలువలో ముళ్లు, చెత్తచెదారం ఉండడంతో గ్రామస్థులు గత కొన్ని నెలలుగా దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గ్రామ సర్పంచి కందుల చిట్టిబాబు, కార్యదర్శి తరంగిణి దృష్టికి తీసుకెళ్లడంతో సోమవారం యంత్రంతో మురుగు చెత్తను తీసి, ట్రాక్టర్లలో పోసి తరలించారు.

పేదల ఆకలితీర్చేందుకే అన్న క్యాంటీన్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నవరం దేవస్థానం మాజీ ఛైర్మన్ తుల రాముడు అన్నారు. స్థానిక మెయిన్‌రోడ్‌లో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద సోమవారం అన్నక్యాంటీన్‌లో పేదలకు, భోజనాలు వడ్డించారు. మల్లిసాల గ్రామానికి చెందిన కంపర్ల రామ్మూర్తి, సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సోమవారం శ్రీకారం చుట్టారు. వెంకటనగరం గ్రామంలో రూ.1లక్షతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. పెదశంకర్లపూడిలో ఉపాధి నిధులు రూ.66 లక్షలుతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పెదశంకర్లపూడి ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖాదీబోర్డు వైస్‌ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, జనసేన నియోజకవర్గ నాయకుడు మేడిశెట్టి సూర్యకిరణ్, సర్పంచులు అమరాది వెంకట్రావు, మంతిన వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

సుసంపన్నం.. శోభాయమానం

ఇర్రిపాకలో కల్యాణం

జగ్గంపేట గ్రామీణం: ఇర్రిపాకలో ఏలేరు తీరాన శివకేశవుల క్షేత్రంలో మహాసంబరం శివపార్వతుల కల్యాణంతో సోమవారం ముగిసింది. ప్రఖ్యాత దేవస్థానాలు తిరుమల, అన్నవరం, శ్రీశైలంలో స్వామివార్ల పరిణయ వేడుకలు వరుసగా మూడు రోజులు భక్తులను పులకింపజేశాయి. ఎమ్మెల్యే, తితిదే పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ తలపెట్టిన ఈ మహా క్రతువులు విజయవంతం అవ్వడంతో పాటు ఏలేరు తీరాన్ని శోభాయమానం చేశాయి. తిరుమలేశుడు, సత్యనారాయణుని కల్యాణాలు విష్ణుమానసంగా నిర్వహించగా శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జునుని పరిణయం కనులపండువగా జరిగింది. వేలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే ఏలేరు గంగమ్మకు పూజలు, హారతులు నిర్వహించారు.

స్ఫటిక లింగానికి అభిషేకాలు చేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్

ధర్మ పరిరక్షణతోనే మానవ వికాసం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: హిందూధర్మ ప్రచారంలో భాగంగా పట్నాలోని రామ్‌జానకీ పీఠానికి చెందిన అతిథి మహరాజ్ మండలంలో సోమవారం పర్యటించారు. రాచపల్లిలో శ్రీరమణసేవాశ్రమం, ప్రత్తిపాడులోని ఆంధ్రా భద్రాద్రిని దర్శించారు. పెదశంకర్లపూడి, లంపకలోవ తదితర గ్రామాల్లో ధర్మప్రచారంలో పాల్గొన్నారు. అయోధ్య నుంచి తెచ్చిన రామమాలలను భక్తులకు అందజేశారు. భక్తులను ఉద్దేశించి అతిథి మహరాజ్ మాట్లాడుతూ.. ధర్మ పరిరక్షణతోనే మానవ మనుగడ వికాసంగా సాగుతుందన్నారు. హిందూ ధర్మ రక్షాసమితి ప్రతినిధి కర్రి ధర్మరాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

అట్టహాసంగా రావులమ్మ సంబరాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పద్మనాభనగర్ శ్రీ దుర్గా రావులమ్మ సంబరం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారీ యంత్రాల్లో అమ్మవారిని అలంకరించి గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా కాలనీ వాసులు అమ్మవారికి నైవేద్యాలు, మొక్కులు చెల్లించి ఇంటిల్లిపాది జాతరలో పాల్గొన్నారు. అవతార్ చిత్రాన్ని వేషధారణలు ధరించి సందడి చేశారు. బాణాసంచా పేల్చి సందడి చేశారు.

రావులమ్మ సంబరాల్లో వేషధారణలు

కోటి తులసి పూజలపై గ్రామాల్లో ప్రచారం

కిర్లంపూడి, న్యూస్‌టుడే : సత్యదేవుని సన్నిధిలో ఈనెల 15 వరకు నిర్వహించే కోటి తులసి పూజలలో పాల్గొని సత్యదేవుని కృపకు పాత్రులు కావాలని ఆధ్యాత్మిక ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు కోరారు. చిల్లంగి, జగపతినగరం, వేలంక, గెద్దనాపల్లి గ్రామాల్లో అన్నవరంలో జరుగుతున్న కోటి తులసి పూజల్లో తులసి దళాలతో పాల్గొనాలని కోరారు.

క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

కోటనందూరు: గర్భిణులకు భోజనం సమకూరుస్తున్న సేవా కమిటీ సభ్యులు

రౌతులపూడి, తొండంగి, కోటనందూరు, న్యూస్‌టుడే: అమ్మ ఆరోగ్యంగా... శిశువు క్షేమంగా ఉండాలంటే గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రసూతి వైద్య నిపుణురాలు సౌమ్య అన్నారు. రౌతులపూడి సామాజిక ఆసుపత్రిలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో 140 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. గర్భిణులు, మహిళలకు కత్తిపూడి బుచ్చి సీతాయ్యమ్మ సత్రం తరపున భోజనం సమకూర్చారు. సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, వైద్యులు పావని, ఉమాదేవి, రఘురాం, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు భోజనాన్ని వడ్డించారు.

● తొండంగి, ఏవీనగరం, రావికంపాడు పీహెచ్‌సీలలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వైద్యులు శిరీష, అర్చన, భారతి, రవికుమార్ పాల్గొన్నారు. * కోటనందూరు పీహెచ్‌సీలో వైద్యులు యామిని, సుధాకర్‌లు సుమారు 40 మంది గర్భిణులకు పరీక్షలు చేసి తగిన సూచనలిచ్చారు. పోషకాహార ప్రాధాన్యాన్ని వివరించి, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం ఏర్పాటు చేసి, భోజనాన్ని సమకూర్చారు. వెలగా కృష్ణారావు, బాబ్జి, సుర్ల శ్రీను, సేవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితంగా వేట నుంచి రావాలి

తుని గ్రామీణం: మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి సురక్షితంగా తిరిగి రావాలని ఆ భగవంతుడుని రోజూ కోరుకుంటున్నానని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో తొండంగి మండలానికి చెందిన 11 మత్స్యకార గ్రామాలకు చెందిన వారికి సుమారు రూ.8.36 లక్షల విలువచేసే బోటు ఇంజిన్లు, వలలను రాయితీపై సుమారు 25 మందికి పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాలంలో మత్స్యకార గ్రామాల్లో రూ.11 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ బలసాగి రంగారావు, పార్టీ నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు బోట్ల ఇంజిన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

● రాయితీపై వలలు, ఇంజిన్లు అందజేత

న్యూస్‌టుడే, తొండంగి: మత్స్యకారుల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. అద్దరిపేట నుంచి పెరుమాళ్లపురం వరకు 18 కి.మీ. మేర సముద్రతీరం ఉంది. ఈ తీరంపై ఆధారపడి 2,800 మంది మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. మత్స్య సంపద పునరుద్ధరణకు ప్రభుత్వం ఏటా రెండు నెలల పాటు వేటను నిషేధిస్తుంది. ఈ నిషేధ సమయంలో వారికి పరిహారం అందజేస్తుంది. గత వైకాపా ప్రభుత్వం పరిహారాన్ని రూ.10 వేలు అందించేది. ఈ పరిహారం ఏమాత్రం సరిపోయేదికాదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిషేధ సమయానికి ముందే ప్రతి మత్స్యకారుడి బ్యాంకు ఖాతాలో కూటమి ప్రభుత్వం రూ.20 వేలు జమచేసింది. దీంతో పాటు 40 శాతం రాయితీపై వలలు, ఇంజిన్లు మంజూరు చేశారు.

హామీ నెరవేర్చిన ప్రభుత్వం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వేట నిషేధ పరిహారాన్ని రూ. 20 వేలకు పెంచుతామన్నారు. పెంచిన నగదును రూ. 20 వేలు పరిహారం మా బ్యాంకు ఖాతాలో జమ చేశారు. దాంతో పాటు రాయితీపై వలలు, ఇంజిన్లు ఇచ్చి మత్స్యకారులకు అండగా నిలిచారు. - ఎం.నాగరాజు, మత్స్యకారుడు.

దశలవారీగా అందరికీ అందజేస్తాం

రూ.21 లక్షల విలువ చేసే సామగ్రిని ప్రభుత్వం రాయితీపై అందించింది. వాటిని మొదటి విడతలో 25 మందికి అందించాం. దశలవారీగా అందరికీ అందేలా చూస్తాం. - సీహెచ్.ఉమామహేశ్వరరావు, తుని డివిజన్, ఎఫ్‌డీవో.

గోతులు.. ఘోరీలు

తవ్వకాలు జరిగాక మిగిలాయి

న్యూస్‌టుడే–ప్రత్తిపాడు, ఏలేశ్వరం

ప్రమాణాలు పాటించకుండా కొండలు, గుట్టలను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. నచ్చిన చోట తవ్వకుని వెళ్లాక భారీ కందకాలు ముప్పుగా మారుతున్నాయి. ఎక్కడికక్కడ క్వారీలు ఉన్న మెట్టలో ఈ పరిస్థితి నానాటికీ పెరిగిపోతోంది. కొండ తవ్వినా, మట్టి తరలించినా రెవెన్యూ, గనులశాఖ అనుమతి ఉండాలి. పర్యవేక్షించాలి. ఇవేమీ లేకుండానే అధికారం అండగా తోచినట్టు తవ్వుకోవడం సాధారణమైంది. నియోజకవర్గంలో కాంక్రీట్‌లో వాడే నల్లరాయి, నిర్మాణాలకు ఉపయోగించే ఎర్రరాయి, సిమెంటు తయారీ ముడిసరకుగా ఉండే లెటరైట్ క్వారీలు ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో 5 వేల హెక్టార్లలో విస్తరించి ఉన్నాయి. 50 లోపు అధికారిక క్వారీలు ఉండగా..గ్రావెల్ తవ్వకాలకు కొండలు చిల్లు పెడుతున్న పరిస్థితి ఇప్పటికిపుడు తనిఖీలు చేస్తే ప్రత్తిపాడు హైవే సమీప కొండల నుంచి 20 చోట్ల కనిపిస్తాయి.

చెరువు కాదు..ఒమ్మంగి సమీపాన గ్రావెల్ తవ్వాక చెరువులా కందకం

వీడని చింత..

క్వారీలు తవ్వుకుంటూ వెళ్లాక నేలను చదును చేసి సాగుకో, ఫలసాయాన్నిచ్చే చెట్ల పెంపకానికో అనువుగా మార్చాలనే నిబంధన ఎక్కడా అమలు కావట్లేదు. భూమిలో తవ్వకాలు జరిగే క్వారీలు పలు చోట్ల ఉన్నాయి. క్వారీయింగ్ జరిగాక ఏర్పడిన భారీ గోతులు, కందకాలను విధిగా పూడ్చాలి. ఇందులో వర్షం నీరు చేరి ప్రమాదకరంగా ఉంటున్నాయి. ఊళ్లకు చేరువగా ఉన్న క్వారీ గోతులు ప్రమాదకరంగా ప్రత్తిపాడుతో సహా పలుచోట్ల ఉన్నాయి. లెటరైట్ తవ్వకాలు జరిగిన వంతాడలోనూ భారీ కందకాలు కనిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వీటిని పూడ్చేసి ఆక్రమణలకు తెరతీస్తున్నారు.

మూగజీవాలకు ముప్పు..

చినశంకర్లపూడిలో నల్లరాయి క్వారీల్లో అర ఎకరం విస్తీర్ణం.. 20 అడుగుల లోతు ఉండే కందకాలు ఏళ్ల తరబడి నీళ్లతో ఉన్నాయి. వీటివల్ల పశువులు అందులోకి దిగితే తిరిగి రాని సందర్భాలు ఎన్నో! ఒమ్మంగి సమీపంలో 12 ఏళ్ల కిందట గ్రావెల్ తవ్వగా కొండను ఆనుకొని చెరువులా లోతు చిక్కని కందకాలు ఉన్నాయి. ఇలా నియోజకవర్గంలో 30 ప్రదేశాల్లో క్వారీల కందకాలు ముప్పుగా ఉన్నాయి. ప్రమాదాలు జరగకుండా క్వారీ గోతులు ఉన్నాయని తెలిసేలా అధికారులు సూచీలను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

పశువులకు బీమా.. మూడేళ్ల ధీమా

మీ కోసం

శంఖవరం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం వ్యవసాయం, అనుబంధ పాడి పరిశ్రమలకు చేసిన మేలు శూన్యం. కూటమి ప్రభుత్వం రాకతో పాడి పరిశ్రమ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టింది. ప్రధానమైనది బీమా పథకం. మూగ జీవాలకు ఒకసారి బీమా చెల్లిస్తే మూడేళ్ల పాటు ప్రమాదవశాత్తు నష్టపోయినా పరిహారం మంజూరవుతుంది. గ్రామాల్లోని సచివాలయం, పశువైద్యశాలలను సంప్రదించి రైతులు బీమా చేయించుకోవచ్చు.

పశువుల వివరాలివీ..

మండలం	శంఖవరం	రౌతులపూడి
ఆవులు	3546	4158
గేదెలు	8208	12337
మేకలు	10124	10994
గొర్రెలు	5492	9959

ఈ సందర్భాల్లో భరోసా..

● పశువులు మేతకు వెళ్లినపుడు పిడుగుపాటు, విద్యుదాఘాతం, ఊబిలో చిక్కుకుపోవడం, వేరే ఇతర కారణం చేతనైనా మృత్యువాత పడితే దాని నుంచి రైతులను అదుకునేందుకు ఈ బీమా ఉపయోగపడుతుంది. ● ఒక కుటుంబానికి గరిష్ఠంగా పది మూగ జీవాల వరకు ఈ పథకం వర్తిస్తుంది. ● పశువులకు చెవిపోగులు వేయించి బీమా చెల్లించాలి. ● ప్రభుత్వం రాయితీగా నాటు పశువులకు రూ.816, మేలు జాతి పశువులకు రూ.1632 చెల్లిస్తుంది.

రూ.లక్ష బీమా చేయించాలంటే కట్టాల్సిన ప్రీమియం (ఒకసారి చెల్లిస్తే..మూడేళ్లకు వర్తింపు) మొత్తం రూ.6,400.. ఇందులో రైతువాటాగా రూ.4,937 చెల్లిస్తేచాలు. మిగిలినది ప్రభుత్వం చెల్లిస్తుంది. ● గొర్రె, మేకలకు రైతు రూ.27 చెల్లిస్తే ప్రభుత్వం రూ.6 వేలు నష్టపరిహారంగా అందజేస్తుంది.

రైతులు వినియోగించుకోవాలి

పశు బీమా విధానంతో రైతులకు మేలు జరుగుతుంది. మండలానికి కొంత మేర మాత్రమే ప్రీమియం రాయితీ అవకాశం ఉంది.
– మనోజ్‌కుమార్, ఏడీఏ, శంఖవరం.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

శంఖవరం, న్యూస్‌టుడే: కత్తిపూడి భాష్యం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పిఠాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న వెంకట్, వినయ్, మోహన్‌సాయి, నిహార్ పసిడి పతకాలను, నిఖిల్, శ్రీనివాస్, వెంకట సూర్య రజత పతకాలను, పవన్, సూర్య సీతారాం, చాణక్య, లవరాజు కాంస్య పతకాలను సాధించారు. వారికి ఉపాధ్యాయులు, యాజమాన్యం అభినందనలు తెలిపారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు మండలంలో సీసీ రోడ్ల నిర్మాణాలు వేగవంతమవుతున్నాయి. ఉపాధి హామీ నిధులతో మూడో విడత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాకరాపల్లిలో రూ.7.5 లక్షలతో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. అల్లిపూడి, బిల్లనందూరు, కె.ఓ.అగ్రహారం తదితర గ్రామాల్లో రూ.కోటి వ్యయంతో ఈ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.

కాకరాపల్లిలో నిర్మాణంలో...

ఉచిత గ్యాస్‌తో పేదలకు ప్రయోజనం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం మంజూరుచేస్తున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల కృష్ణవర్మ పేర్కొన్నారు. భాజపా మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన 50 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందజేశారు.

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షను అందజేస్తున్న కృష్ణవర్మ తదితరులు

చోరీకి యత్నించిన నిందితుడికి బైండోవర్

తుని పట్టణం, న్యూస్‌టుడే: ఎస్బీఐ ఏటీఎంలో చోరీకి విఫలయత్నం చేసిన నిందితుడిని తహసీల్దారు ఎదుట సోమవారం బైండోవర్ చేశామని ఎస్సై పాపారావు తెలిపారు. మానసిక స్థితి సరిగాలేని, ఝార్ఖండ్‌కు చెందిన రంజిత్‌కుమార్ శనివారం అర్ధరాత్రి పట్టణంలోని శ్రీరామా థియేటర్ వద్ద ఉన్న ఏటీఎం సెంటర్లో చోరీకి ప్రయత్నించాడన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..!

జగ్గంపేట గ్రామీణ మండలం రాజపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీని ఆనుకుని ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక చుట్టూ రక్షణ కంచె లేక ప్రమాదాన్ని తలపిస్తోంది. పాఠశాలను ఆనుకుని ఉండడంతో విద్యార్థులు వెళ్లి వచ్చే సమయాల్లో, ఆటలాడే సమయాల్లో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. తక్షణమే సంబంధిత అధికారులు దృష్టిసారించి నియంత్రిక చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

వాహనం చిన్నది.. లోడు పెద్దది

అన్నవరం- తొండంగి ప్రధాన రహదారిలో సోమవారం పెద్ద లోడుతో చిన్న వాహనం వెళ్తోంది. దీన్ని చూస్తూ అటుగా వెళ్లే వాహనచోదకులు ఆందోళనకు గురయ్యారు. గాలికి అటూఇటూ ఊగుతూ, విద్యుత్తు తీగలకు తాకేలా ఈ చిన్న వాహనం సోమవారం కనిపించింది. ఇలాంటి వాహనాలు రద్దీ లేని సమయంలో రాకపోకలు సాగిస్తే ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదు.
– న్యూస్‌టుడే, తొండంగి

రోడ్డు వేయండి సారూ..!

తుని పట్టణంలోని పెంటకోట రోడ్డు నుంచి రామకృష్ణాకాలనీ మీదుగా ఉప్పరిగూడెం వెళ్లే మార్గం దుస్థితిలో ఉంది. రోడ్డు సౌకర్యం లేక అటుగా రాకపోకలు సాగించేవారు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తుని పట్టణం

కాలువలు నిర్మించరూ..!

రాజపూడి రావులమ్మగుడి సమీపంలో ఉన్న సీసీ రోడ్డు ఛిద్రమవుతోంది. రహదారి నిర్మాణ సమయంలో రోడ్డుకు ఇరువైపుల బెర్మలు ఏర్పాటు చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో రోడ్లు బీటలు వారి పాడవుతున్నాయి. రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన సీసీ రోడ్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పాడవుతున్నాయి. అధికారులు దృష్టిసారించి సీసీ రోడ్లకు ఇరువైపులా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

పోక్సో చట్టంపై అవగాహన

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో శివరామకృష్ణయ్య, జేఈలు గౌతంకుమార్, కాంచన, ఐసీడీయస్ పర్యవేక్షకురాలు నాగమణి ఆధ్వర్యంలో పడాల ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు ఉపాధి సిబ్బందికి చట్టంలోని పలు అంశాలను తెలియజేశారు. చట్టంలోని నిబంధనలు, ఫిర్యాదు విధానం, బాధితులకు లభించే చట్టపరమైన రక్షణ చర్యలను వివరించారు.

స్వీయ రక్షణ కిట్లతో అధికారులు

(c) eenadu

గొలుసు దొంగల దాడిలో గృహిణి విషాదాంతం

బెంగళూరు (గ్రామీణ, యలహంక), న్యూస్‌టుడే : గొలుసు దొంగల దాష్టీకానికి ఓ మహిళ బలైపోయింది. బంగారు తాళిబొట్టు గొలుసు లాక్కెళ్లే క్రమంలో ఆమె పెనుగులాడి, అదుపు తప్పి కిందపడి కన్నుమూసింది. బెంగళూరు శివారు మాదనాయకనహళ్లి ఠాణా పరిధి హోసూరు గ్రామానికి చెందిన జ్యోతి(45) అనే మహిళ జీవితం సోమవారం ఇలా విషాదాంతమైంది. తెల్లవారుజామునే ఆమె ఇంటి లోగిలిలో కళ్లాపి జల్లే పనిలో నిమగ్నమైన సమయంలో ఇద్దరు దుండగులు ద్విచక్రవాహనంపై వచ్చి ఆమెను అడ్డుకున్నారు. మెడలో ఉన్న 70 గ్రాముల బంగారు గొలుసును లాక్కున్నారు. ఒక్కసారిగా తేరుకున్న ఆమె వారిని పట్టుకునేందుకు అడుగు ముందుకేసి, అదుపు తప్పి కిందపడి, తల పగిలింది. ఇంట్లో వారు వెంటనే స్పందించి ఆమెను నెలమంగలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే కన్నుమూసిందని వైద్యులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి విషాదాంతం

బీదర్, న్యూస్‌టుడే : హుమ్నాబాద్ తాలూకా హళ్లిఖేడ్ (బి) పట్టణ శివార్లలో ఆదివారం రాత్రి సంభవించిన ప్రమాదంలో వెంకట రామారావు (40), ఆయన భార్య శిల్ప (35), కుమార్తె రక్షిత (11) అనే వారు మరణించారు. తీవ్రంగా గాయపడిన దంపతుల కుమారుడు రక్షిత్ దిగంబర్ (15)కు స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన చికిత్స కోసం బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తల తెగి.. బావిలో పడి..

ఉడుపి : అంబాగిలు వార్డు కక్కుంజెలో చేద బావి దూలానికి తలి వేసుకునే సమయంలో తల, మొండెం వేరై పురుషోత్తమ నాయక్ (52) అనే వ్యక్తి మరణించారు. నీరు తోడుకునేందుకు వచ్చిన వ్యక్తి బావిలో నీరు ఎర్రగా ఉండటాన్ని చూసి కుటుంబ సభ్యులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అర్చకుడు వాసుదేవ నాయక్ రెండో కుమారుడైన పురుషోత్తమ నాయక్ మణిపాల్‌లోని వ్యాలీ వ్యూ హోటల్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నారు.

భర్త పెళ్లి అడ్డుకున్న భార్య!

బెంగళూరు (గ్రామీణం) : తనకు విడాకులు ఇవ్వకుండా మరో వివాహం చేసుకుంటున్నట్లు గుర్తించిన భార్య ఆ వివాహాన్ని అడ్డుకుంది. మండపానికి వెళ్లి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కింది. మండ్య జిల్లా మళవళ్లి తాలూకా పుణ్యశ్రీ అనే యువతితో తన భర్త హరిప్రసాద్ చేసుకుంటున్న వివాహాన్ని అడ్డుకుంది. బెంగళూరు రాజరాజేశ్వరినగరకు చెందిన హరిప్రసాద్ పది కొండేళ్ల కిందట లేపాక్షిని ప్రేమించి వివాహం చేసుకున్నాడట. నాలుగుసార్లు ఆమెకు గర్భపాతం చేయించాడు. ఇప్పుడు మరో వివాహానికి సిద్ధమైన హరిప్రసాద్‌ను యడయూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు.

ఓ మంచి కాఫీలాంటి పండగ!

కన్నడనాట ఓ కాఫీ తోటలో గింజలను సేకరిస్తున్న యువతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగే 'ఇండియా ఇంటర్నేషనల్ కాఫీ ఫెస్టివల్' సందడి చేయనుంది. జయమహల్‌లోని 'చామర వజ్ర' వేదిక ఈ వేడుకకు ఆతిథ్యం ఇవ్వనుంది. భారతీయ కాఫీ సంఘం, భారతీయ కాఫీ బోర్డు, కాఫీ తయారీ సంస్థల సహకారంతో ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల ఉత్సవంలో 20 వేల మందికి పైగా సందర్శకులు ఉత్సవానికి వస్తారని భారతీయ కాఫీబోర్డు సీఈఓ ఎం.కూర్మారావు తెలిపారు. కాఫీ సాగుదారులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, రోస్టర్లు, పరికరాల తయారీదారులు, కేఫ్ బ్రాండ్లు, బారిస్టాలు, వినియోగదారులు ఉత్సవంలో పాల్గొంటారని చెప్పారు. దేశీయ కాఫీ రకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుండటంతో ఎగుమతుల్లోనూ వృద్ధి ఉందని తెలిపారు. కాఫీ తయారీ, కాఫీతో వంటకాల పోటీలను నిర్వహిస్తున్నారు. సన్నాహక కార్యక్రమాల పర్యవేక్షణ నిర్వాహక ప్రతినిధులు హంపిని అప్పుడప్పుడే తదితరులు పాల్గొన్నారు.

వన్యజీవుల రక్షణకు సంఘీభావం

- బండీపురలో విశ్వ సదస్సు
- 50 ఏళ్ల కార్యాచరణకు శ్రీకారం

పెద్దపులుల సంతతి మనుగడకు అన్నిరకాల వెన్నుదన్ను

ఈనాడు, బెంగళూరు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడేళ్ల కిందట (2023 ఏప్రిల్ 9న) మైసూరులో ప్రారంభించిన అంతర్జాతీయ పెద్ద పిల్లుల (వన్యమృగాల) సమ్మేళనం (ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్)- ఇబ్కా అర్ధ శతాబ్ద కార్యాచరణకు సోమవారం కీలక అడుగులు పడ్డాయి. ఇబ్కా ప్రారంభ సమ్మేళనం దిల్లీలో నిర్వహించినా.. సోమవారం రాష్ట్రంలో మొదలైన అంతర్జాతీయ సదస్సు వన్యజీవుల పరిరక్షణకు అనువైన నిర్ణయాలను తీసుకునేందుకు ఉపయోగపడనుంది. ఇటీవల కేంద్రం ప్రకటించిన 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన భారీ ప్రాజెక్టుల్లో ఇబ్కా సదస్సు ఒకటి. రష్యా వంటి పెద్ద దేశాలు భారత్ తలపెట్టిన వన్యజీవుల పరిరక్షణకు చేయి కలపటం విశేషం.

కర్ణాటకలోనే ఎందుకు?

తాజా జాతీయ పులుల గణన ప్రకారం అత్యధిక పులులున్న రాష్ట్రం మధ్యప్రదేశ్. కర్ణాటక 564 పులులతో రెండో స్థానంలో ఉంది. ఇందులోనూ బండీపుర పులి సంరక్షిత ప్రాంతంలో 190, నాగరహొళెలో 175 పులులున్నాయని తాజాగా అధికారులు ప్రకటించారు. ఒక్క అటవీ ప్రాంతంలోనే ఇన్నేసి పులులుండటం విశేషం. ఇక్కడి అడవుల పర్యావరణం పులుల జీవన ప్రమాణాలను పెంచేందుకు వీలుగా ఉంటుంది. ఎక్కువ జీవిత కాలం బతికే పులుల సంతతికి కర్ణాటక అడవులు కేంద్రంగా ఉన్నాయి.

ప్రత్యేకతలివీ..

- **సమ్మేళన వేదిక :** బండీపుర (9-10తేదీల్లో), నాగరహొళె (11-13 తేదీల్లో)
- **రక్షించే మృగాలు :** పులి, సింహం, చిరుత, మంచు చిరుత, చీతా, జాగ్వార్
- **పాల్గొన్న దేశాల సంఖ్య :** 23
- **ప్రతినిధులు:** 39 మంది
- **కార్యక్రమాలు :** చర్చాగోష్ఠి, ఒప్పందాలు, ఉమ్మడి కార్యాచరణపై తీర్మానాలు, వన్యధామాల సందర్శన, అధ్యయన పత్రాల సమర్పణ

బండీపుర పులుల సంరక్షణ కేంద్రం

ఇబ్కా సమ్మేళనానికి హాజరైన ప్రపంచ దేశాల ప్రతినిధులు

భారత నాయకత్వం

ప్రపంచ దేశాల పులుల పరిరక్షిత కార్యాచరణకు భారత్ నాయకత్వం వహిస్తుందని ఇబ్కా డైరెక్టర్ జనరల్ ఎస్పీ యాదవ్ ఈ సదస్సు ప్రారంభం సందర్భంగా అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పులుల సంఖ్యలో 70 శాతం పులులు భారత్‌లో ఉండగా, చిరుతల సంఖ్యలోనూ 35 శాతం అందులోనూ ఏడు జాతులు భారత అడవుల్లో ఉన్నాయన్నారు. ఇదే సందర్భంగా బండీపుర టైగర్ రిజర్వ్ డైరెక్టర్ ప్రభాకరన్ మాట్లాడుతూ ఈ సమ్మేళనం ప్రపంచ దేశాల వన్యజీవి పరిరక్షిత ప్రాంతాలపై అధ్యయనానికి వేదిక సృష్టించిందన్నారు. కేవలం పులులే కాకుండా ఏనుగుల రక్షణ కోసం కూడా తీర్మానాలు తీసుకోనున్నారు. ఈ సమ్మేళనంలో మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌నెస్ ఎవాల్యుయేషన్(ఎంఈఈ) తీర్మానం, మానవ, వన్యజీవుల సంఘర్షణ నియంత్రణ, చట్టాలు, వన్యధామాల పర్యాటకం వంటి అనుబంధ అంశాలపైనా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమ్మేళనంలో కర్ణాటక వైల్డ్‌లైఫ్ వార్డెన్ మాజీ అధ్యక్షుడు సుభాష్ మాల్కేడ్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు బిస్వాస్ మిశ్ర, ఎన్‌టీసీఏ డీఐజీ వైభవ్ మాథుర్ తదితరులు పాల్గొన్నారు. రష్యా, శ్రీలంక, నేపాల్, కెన్యా, మలేసియా, నమీబియా, కజకిస్థాన్, ఆస్ట్రేలియా తదితర దేశాలకు చెందిన 39 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇబ్కా విశేషాలు

ఈ ఐదు రోజుల సదస్సులో ఇబ్కా భాగస్వామ్య దేశాలన్నీ 50 సంవత్సరాల పాటు కొనసాగే పులుల రక్షణ కోసం ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేస్తాయి. మొత్తం ఏడు రకాల పెద్ద పిల్లుల (అంటే పులులే..) సంతతిని రక్షించేందుకు ఆయా దేశాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశీ వ్యవహారాల శాఖలు, అంతర్జాతీయ సాంకేతిక, ఆర్థిక సమన్వయ సమితులు, ప్రైవేటు ఏజెన్సీలతో కలిసి రూపొందించిన కార్యాచరణపై ఉమ్మడి తీర్మానం చేస్తారు. ప్రతి రోజూ చర్చల అనంతరం ప్రతినిధులు అటవీ ప్రాంతంలో పర్యటించి అధ్యయనం చేస్తారు. ఆపై అంతర్జాతీయ స్థాయిలో మాదిరి పరిరక్షణ విధానాలు రూపొందిస్తారు. ఈ విధానాలన్నీ దిల్లీలోని ఇబ్కా కేంద్ర కార్యాలయం నుంచి ఆమోదించి అమలు చేస్తారు.

గుడ్డిగా కేసులొద్దు

'సామాజిక' పోస్టులపై డీజీపీ

ఈనాడు, బెంగళూరు : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తెచ్చిన సామాజిక మాధ్యమ పోస్టులు, రాజకీయ ప్రసంగాల నియంత్రణ చట్టం అమలుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో కేసులు నమోదు చేసుకునే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర డీజీపీ డాక్టర్ ఎంఏ సలీమ్ ఆదేశించారు. ప్రతి కేసునూ ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైతే సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాల్లోని నిబంధనలను అధ్యయనం చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి ఆన్‌లైన్ పోస్టు, రాజకీయ ప్రసంగం ఈ చట్టం పరిధిలోనికి రాకపోవచ్చు.. తొందరపడి నమోదు చేసే కేసులు వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కల్గించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇమ్రాన్ ప్రతాప్‌గడి, గుజరాత్ రాష్ట్రం విచారణలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, తెలంగాణ సర్కారు నిబంధనలను అధ్యయనం చేయాలని సూచించారు.

'ద్వేష' బిల్లుపై గవర్నర్ వాదన

ఈనాడు, బెంగళూరు : విద్వేష ప్రసంగ నియంత్రణ బిల్లుపై ప్రభుత్వం- గవర్నర్ కార్యాలయాల మధ్య వాద, ప్రతివాదాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఆమోదించిన ఈ బిల్లును తిరస్కరించిన గవర్నర్ సుప్రీంకోర్టు పలు కేసుల్లో ఇచ్చిన 18 తీర్పులతో పాటు 1950 నాటి మద్రాస్ రాష్ట్రం- ఏకే గోపాలన్ కేసు తీర్పులను ఉటంకించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రెండు కేసులతో తన వాదనను వినిపించే ప్రయత్నం చేసింది. ఈ చట్టం వల్ల ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ఉల్లంఘనకు గురవుతుందని గవర్నర్ అన్నారు. హద్దుల్లేని భావ ప్రకటన స్వేచ్ఛ ప్రమాదకరమని ప్రభుత్వం హెచ్చరించింది.

మత్తెక్కించే కుట్ర భగ్నం

స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రేపటి భారతాన్ని భవ్యంగా తీర్చిదిద్దాల్సిన యువతను మత్తులో ముంచెత్తే కుట్రకు నగర పోలీసులు అడ్డుకట్ట వేశారు. విద్యాలయాల చుట్టుపక్కల ప్రాంతాలను అడ్డాగా మార్చుకుని వాటిని విక్రయించే వారిని అణచివేశారు. మాదక ద్రవ్యాల ఆటకట్టుకు బెంగళూరు కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) సోమవారం పెద్దఎత్తున దాడులు నిర్వహించింది. వివిధ పోలీసు ఠాణాల పరిధిలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న 24 మంది వ్యక్తులను అరెస్టు చేసి రూ. 2.8 కోట్ల విలువ చేసే హైడ్రో గంజాయి, గంజాయి, చరస్, ఎండీఎంఏ మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో ఐదుగురు ఇతర రాష్ట్రాల నిందితులున్నారని పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. సంబంధిత వివరాలను ఆయన సోమవారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో వివరించారు. నిందితుల నుంచి 1.230 కిలోల హైడ్రో గంజాయి, 76 కిలోల గంజాయి, 11 కిలోల చరస్, 121 గ్రాములు ఎండీఎంఏ బిళ్లలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుమారస్వామిలేఔట్, హెబ్బాళ, జేసీనగర, బసవనగుడి, గోవిందరాజనగర, చామరాజపేట పోలీసుఠాణాల పరిధిలో నిందితుల నివాసాలపై దాడులు చేశామన్నారు. కార్మికవాడలు, విద్యాసంస్థల వద్ద మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తేలడంతో ఈ దాడులు కొనసాగించామని తెలిపారు.

మాయదారి కూతురు

ఆ అమ్మకు ఎక్కడో ఏదో అనుమానం వెంటాడుతోంది. చక్కగా చదువుకొని, పైకెదగాలని కన్నకూతురుకు తరచుగా చెప్పే మంచి మాటలు రుచిస్తున్నాయా? లేదా? అనే అనుమానాలను పక్కన పెడితే.. సెల్‌ఫోన్‌తో ఆమె చేస్తున్నదేమిటనే ప్రశ్న ఆ తల్లిని తొలిచేసింది. ఫలితంగా కాసింత నిఘా పెడితే.. వాస్తవాలు తెలిసి పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీసింది! కన్న కూతురు ఉపయోగిస్తున్న ఆ సెల్‌ఫోతో ఆమె చేసిందేమిటో తెలుసుకుని బెంబేలెత్తిపోయింది. బ్యాటరాయన పుర ఠాణా పోలీసులు సోమవారం వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఆ యువతి చక్కగా చదువుకోవాల్సిన వయస్సు. చదువు అవసరాలకు ఆమె అమ్మ ఓ సెల్‌ఫోన్ తీసిచ్చింది. ఆ సెల్‌ఫోన్‌కు ఓ ప్రేమికుడు దొరికాడు. అతడి పేరు వరుణ్. వాడిది ఓ భయంకర కోరిక. ఆడవారి నగ్నచిత్రాలు, కదలికలు చూడాలని ఆశ. వాడి కోరిక ఆ యువతికి ఎంతో నచ్చిందట. వెంటనే కెమెరా ఎక్కుపెట్టింది. ఆడవారి కోసం ఎక్కడకైనా పోవడం ఎందుకని.. ఏకంగా ఇంట్లో వారిపైనే గురిపెట్టింది. ఇంట్లో మహిళలు నిద్రించే వేళ, స్నానాల గదిలో ఉన్నప్పుడు, దుస్తులు మార్చుకునే సమయంలో.. ఆ బొమ్మలు సెల్‌ఫోన్లోకి ఎక్కించింది. ప్రియుడికి ఎంచక్కా పంపించి.. ఎలా ఉన్నాయ్ గురూ అంటూ ఉత్సాహపరిచింది. కుమార్తె సెల్‌ఫోన్ ఓసారి చూద్దామని తల్లి చూసినప్పుడు.. లెక్కలేనన్ని చిత్రాలు, వాటిని ప్రియుడికి పంపిన దాఖలాలు వెలుగుచూశాయి. కన్నతల్లినీ 'నగ్న'కోణంలో చూసిన దారుణాలూ భయపెట్టాయి. ఆ యువకుడు వాటిని ఇంకెంత మందికి పంపాడో.. అనే భయంతో ఆ తల్లి ఠాణా మెట్లెక్కి సమస్యను ఎంతో కొంత అడ్డుకోవడం ప్రస్తావనార్హం. **-న్యూస్‌టుడే, యలహంక**

పరిహారం ఇవ్వలేరు.. నా తిథికైనా రండి


విశుకుమార్ (ఎడమ), ప్రింట్ చేయించిన పత్రం

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ విశుకుమార్ అనే రైతు తన తిథి, శ్రాద్ధ కార్యక్రమాలకు వచ్చి భోజనం తిని వెళ్లాలని పత్రాలను ముద్రించి కలకలం రేపారు. తన తిథి భోజనానికి వచ్చి తిని వెళ్లాలని అధికారులందరికీ ఆ పత్రాలను పంచిపెట్టారు. ఆయన ఈ వినూత్న నిరసనకు కారణాలూ లేకపోలేదు. అవేంటంటే.. కర్ణాటకలోని తరికెరె తాలూకాకు చెందిన విశుకుమార్ తన పొలంలో శ్రీగంధం, మామిడి, వేప, నిమ్మ, టేకు, సిల్వర్ ఓక్ సాగు చేస్తున్నారు. రహదారి విస్తరణ కోసం ఆయన భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. మామిడి చెట్టుకు రూ.63 వేలు, నిమ్మ చెట్టుకు రూ.3400, వేప చెట్టుకు రూ.2200 పరిహారం ప్రకటించిన అధికారులు శ్రీగంధం చెట్టుకు రూ.420 ధరను నిర్ణయించారు. నిజానికి శ్రీగంధానికి ఎంతో విలువ ఉంటుంది. కనీసం రూ.25 వేల పరిహారం ఇవ్వాలని సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోడంతో తన తిథి భోజనానికి రావాలని తానే పత్రాన్ని ప్రింట్ చేయించి, అందరికీ పంచి నిరసన వ్యక్తం చేశారు.

ఇదేమి పాలన.. 149 మందికి మంత్రి హోదానా?

విపక్షనేత అశోక్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : పొట్టకు పిండి (తిండి) లేదు. జుట్టుకు మల్లిగె (మల్లెలు) అన్నట్లు కాంగ్రెస్‌లో 134 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. 149 మంది మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నారని విపక్ష నేత ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. మంత్రి పదవులు దక్కని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియరు నాయకులకు మండలి, కార్పొరేషన్ అధ్యక్షులుగా పదవులు ఇచ్చి, ఇప్పుడు వారికి క్యాబినెట్ ర్యాంకు మంత్రి హోదా ఇచ్చారని విమర్శించారు. అత్యంత బలహీన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య మారారని విమర్శించారు. తన పదవికి త్వరగా రాజీనామా చేసి, కర్ణాటకను కాపాడాలని డిమాండ్ చేశారు.

మెట్రో వాకిట మెరుపు నిరసన

విధానసౌధ మెట్రో స్టేషన్ ముంగిట ఆందోళనలో పాల్గొన్న వాటాళ్‌పక్ష నేత వాటాళ్ నాగరాజు తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర సేవలకు ఉపకరించే 'నమ్మ మెట్రో' రైళ్లలో ప్రయాణ ఛార్జీల మోతపై వివిధ వర్గాలు నిరసనకు దిగాయి. ఛార్జీల పెంపును ఖండిస్తూ సోమవారం ఆర్‌వీరోడ్డులోని మెట్రోస్టేషన్ వద్ద ఖాళీ ట్రంకు పెట్టెతో నిరసన ప్రదర్శన చేపట్టిన ఎంపీ తేజస్వీసూర్య, ఎమ్మెల్యే రామమూర్తి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమీపంలో ఉన్న జయనగర పోలీసుఠాణాకు బస్సులో తరలించిన తరువాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సూర్య నాయకత్వంలో స్థానిక భాజపా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'ఖాళీ సర్కార్' అని ట్రంకు పెట్టెపై రాసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వ బెదిరింపులకే తలొగ్గకుండా పోరాటం చేశానని, నా నియోజకవర్గంలో తగ్గేదే లేదని ఉద్యమించినట్లు ప్రకటించారు. ఇక్కడ బెదిరించడం ఎవరితరం కాదని విరుచుకుపడ్డారు. నిరసన ప్రదర్శన చేపట్టకూడదని పోలీసులు తాఖీదులివ్వడాన్ని తప్పుబట్టారు. 'నేనేమీ ర్యాలీలు, ధర్నాలు, సమ్మె చేయడం లేదు. సామాన్య ప్రయాణికుడిగా మెట్రోలో సంచరించేందుకు ప్రయత్నిస్తే అడ్డుకున్నారు. ఈ పోరాటాన్ని కొనసాగిస్తా'నని హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో మెట్రో నిర్వహణకు నిధులు కేటాయించాలని పట్టుబట్టారు. కొత్తగా ఛార్జీల నిర్ణయ సమితి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఎంఆర్‌సీఎల్ దేశంలోనే అతి దుబారీ మెట్రో కాకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థ, ఉత్తమ మౌలిక సౌకర్యాలకు దూరమవుతున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ రవాణా వ్యవస్థ దిగువ, మధ్యతరగతి ప్రజలకు భారం కాకూడదని తేల్చిచెప్పారు.

- మెట్రో ఛార్జీల మోతను పలు కన్నడ సంఘాలు, వాటాళ్ పక్షం వ్యతిరేకించాయి. వాటాళ్ పక్ష నేత వాటాళ్ నాగరాజు ఆధ్వర్యంలో బెంగళూరు విధానసౌధ మెట్రో స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆయా సంఘాలు ఆందోళన తీవ్రం చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు.

ఆర్‌వీరోడ్డు మెట్రో స్టేషన్ వద్ద ఖాళీ ట్రంకు పెట్టెతో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఎంపీ తేజస్వి సూర్య

బెలూన్‌ను పరిశీలిస్తున్న జాగిలం

విమానాశ్రయ పరిధిలో గాలిబుడగ కలకలం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఒక ఎయిర్ బెలూన్ పడిపోయింది. హొసకోటెకు చెందిన ఒక నిర్మాణ సంస్థ ఎగురవేసిన బెలూన్ అదుపు తప్పి పడిందని గుర్తించారు. సీఎస్ఎఫ్ దళాలు బెలూన్‌ను పరీక్షించి, అది ప్రమాదకరమైనది కాదని గుర్తించారు. కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, దేవనహళ్లి ఠాణా పోలీసులు సంయుక్తంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డీజీసీఏ నియమాలకు అనుగుణంగా విమానాశ్రయం పరిధిలో డ్రోన్లు, బెలూన్లను ఎగురవేయడంపై నిషేధం ఉంది. ఆ నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో బెలూన్ పడిందా, సాంకేతిక సమస్యలతో పడిందా అని గుర్తించవలసి ఉందని అధికారులు తెలిపారు.

పట్నం బాట మాకొద్దురో..

గుజ్జనగెరె వాసులు ఆగ్రహంతో ఉద్యమించారు. వారి ఆగ్రహానికీ కారణం లేకపోలేదు. బెంగళూరు- మైసూరు ఎక్స్‌ప్రెస్ హైవేకు చేరువలోనే ఈ గ్రామం విస్తరించింది. పల్లెకు అల్లంత దూరంలో మద్దూరు పట్టణం విస్తరించింది. దాన్ని మరింతగా విస్తరించాలనే ఆకాంక్ష నాయకులది. అలా గ్రామాన్ని పట్టణంలో కలిపేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలా చేస్తే.. మా పల్లె జీవనం అతలాకుతలమవుతుందని, పన్నుల భారం భరించలేమంటూ ఆగ్రామవాసులంతా ఇదిగో.. ఇలా జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శనలతో సోమవారం హోరెత్తించారు. అధికారులను హడలెత్తించారు. **- న్యూస్‌టుడే, మండ్య**

రైల్వే రక్షకుల దొడ్డమనసు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక రైల్వేస్టేషన్‌లో దిగిన ఓ ప్రయాణికుడు మరచిపోయిన ఎరుపు రంగు సంచి రైల్వేరక్షక దళం (ఆర్‌పీఎఫ్) చేతికి చిక్కింది. సంబంధిత అధికారులు దాన్ని సురక్షితంగా బాధితుడికి సోమవారం అందించారు. ఆ సంచిలో రూ.17 లక్షల విలువ చేసే బంగారు నగలు, రూ.2 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. ఆ ప్రయాణికుడు ఆదివారం రాత్రి 8.35 గంటలకు రైల్వే స్టేషన్లో దిగారు. దాన్ని స్టేషన్లో మరచిపోయి వెళ్లాడు. ఇంటికెళ్లాక అంతర్జాల ఆధారంగా 'రైల్ మదద్'లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్‌పీఎఫ్ ఉద్యోగులు ఆ ప్రాంగణమంతా గాలించి, సంచిని గుర్తించారు. దాన్ని సురక్షితంగా బాధితుడికి అందించి ఊపిరి పీల్చుకున్నారు. వారి వేగవంత స్పందనకు నెటిజన్లు ఫిదా అయ్యారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

గనినాడులో .. ఖనిజం దోచేశారు..!

- 20 టన్నుల ముడి పదార్థం పట్టివేత
- వెలుగులోకి వస్తున్న అక్రమాలు

సండూరు(బళ్లారి), న్యూస్‌టుడే: కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని జాతీయ నవరత్న కంపెనీల్లో ఒక్కటైన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎం.డి.సి.) గనుల నుంచి వేల టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సండూరు ఎన్.ఎం.డి.సి గని సంఖ్య 1111 సీ బ్లాక్‌లో 60 నుంచి 62 గ్రేడ్ నాణ్యమైన 20 టన్నుల ఇనుప ఖనిజాన్ని లారీలో తరలిస్తుండగా జనవరి 16న పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక ఇనుప కర్మాగారంలో 1,000 టన్నులు, బళ్లారి శివార్లలోని ఒక కర్మాగారం నుంచి 1,500 టన్నుల ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి కర్మాగారం రాష్ట్ర అధికార పార్టీకి చెందిన నాయకుడి సంబంధించిందని గుర్తించినట్లు పోలీసులు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో గతంలో అరెస్టు చేసిన చోదకుడు తిప్పేస్వామి 250 టన్నులకు పైగా ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్లు చెబుతున్నారు. ఈ కేసులో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్లను ఫ్యాక్టరీలతో అనుసంధానించిన కింగ్‌పిన్ కోసం అన్వేషణ జరుగుతోంది. ఈ అక్రమం వెలుగులోకి వచ్చిన వెంటనే ఎన్.ఎం.డి.సి. పరిపాలన మార్పులు చేసిందని చెబుతున్నారు. 2011లో అక్రమ మైనింగ్ యుగం ముగిసిన తర్వాత సుప్రీం కోర్టు నియమించిన పర్యవేక్షణ అధికారి ప్రత్యక్ష తనిఖీలో ఇనుప ఖనిజం రవాణాలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని తేలింది. మైనింగ్ ప్రదేశం నుంచి లారీలు బయలుదేరడానికి ముందు ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారికి చూపించాలి. అనుమతులు, ట్రిప్‌షీట్లు పొందిన తర్వాతే ఖనిజాన్ని రవాణాకు అనుమతిస్తారు. ఎన్.ఎం.డి.సి. గనిలో గనులు, భూగర్భశాఖ అధికారులతో పాటు సీఐఎస్ఎఫ్ భద్రత ఉంది. అంత భద్రత ఉన్నా వేల టన్నుల ఖనిజాన్ని బయటకు రవాణా చేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముడి ఇనుప ఖనిజం అక్రమంగా తరలించే అవకాశం ఉందని విచారణలో అధికారులు గుర్తించారు. భారీ ప్రమాణంలో ముడి ఖనిజాన్ని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని జిల్లా పోలీస్ అధికారి డా. డి.సుమన్ పెన్నేకర్ పేర్కొన్నారు.

ఎన్.ఎం.డి.సిలో ఇనుప ఖనిజం గనులు

కొట్టూరు మీదుగా దావణగెరెకు ప్రత్యేక రైలు

హొసపేటె, న్యూస్‌టుడే: ఉత్తర కర్ణాటకలో ప్రసిద్ధిచెందిన కొట్టూరు గురుబసవేశ్వర జాతర మహోత్సవం సందర్భంగా ఈ నెల 10 నుంచి 15 వరకూ కొట్టూరు మీదుగా దావణగెరెకు ప్రత్యేక రైలును నడుపుతున్నామని నైరుతి రైల్వే హుబ్బళ్లి విభాగం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 నుంచి 13 వరకూ కొట్టూరు జాతర మహోత్సవం, 12న గురుబసవేశ్వర రథోత్సవం జరుగుతుంది. ఉదయం 11.30 గంటలకు హొసపేటె నుంచి బయల్దేరే ఈ రైలు మధ్యాహ్నం 1.30 గంటలకు కొట్టూరు, 2.30 గంటలకు దావణగెరె చేరుకుంటుంది. సాయంత్రం 5.40కి దావణగెరె నుంచి బయల్దేరి సాయంత్రం 7.20కి కొట్టూరు, రాత్రి 10 గంటలకు హొసపేటె చేరుకుంటుంది. టి.బి.డ్యాం, వాసకాలోని, మరియమ్మనహళ్లి, హంపాపట్టణ, హగరిబొమ్మనహళ్లి, మాల్వి, బెణ్ణిహళ్లి, తెలగి, హరపనహళ్లిలో ఈ రైలు ఆగుతుంది. కొట్టూరు జాతర సందర్భంగా ప్రత్యేక రైలును ప్రారంభించాలని విజయనగర రైల్వే వినియోగదారుల సలహా సమితి సభ్యులు ఎంపీ తుకారామ్‌కు కోరిన నేపథ్యంలో రైలు నడిపినట్లు సమితి ప్రముఖులు యమునేశ్, కుడతిని మహేశ్ తెలిపారు.

విద్యా సంస్థల్లోనే ధ్రువీకరణ పత్రాల జారీ

కె.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పాలనాధికారి

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, పంచాయతీ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా విద్యా సంస్థల్లోనే విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, 371(జె) ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడానికి కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. బళ్లారి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు విద్యా సంస్థల్లోనే కళాశాలలో చదువుతున్న ప్రథమ పీయూసీ, ద్వితీయ ఏడాది చదువుతున్న విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, 371(జె) పత్రాలను అందజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సౌకర్యాన్ని పొందడానికి విద్యార్థులు, తమ తల్లిదండ్రుల కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను సంబంధిత పాఠశాల, కళాశాలల్లో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత పాఠశాలలు, కళాశాలల ముఖ్య ఉపాధ్యాయులు, ప్రధాన ఆచార్యులు సహకారం అందించాలని డీసీ కోరారు.

సౌజన్య కేసులో సీబీఐకి తాఖీదులు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ధర్మస్థలకు చెందిన విద్యార్థిని సౌజన్య హత్యాచారం కేసులో దర్యాప్తు వివరాలు అందించాలని సీబీఐకి కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తాఖీదులు జారీ చేసింది. సౌజన్య తల్లి కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఎం శ్యామ్ ప్రసాద్ ఈ చర్యలు తీసుకున్నారు. చెన్నైలోని సీబీఐ శాఖ అధికారులు, హోం శాఖ, డీజీపీ, ఏడీజీపీ, దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీలకు తాఖీదులు జారీ చేసింది. దర్యాప్తులో పలు లోపాలు ఉన్నాయని, కొన్ని సమితుల ఏర్పాటుకు సంబంధించిన అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని న్యాయమూర్తి తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

విలాసాలకే మోసాల బాట

కార్వార, న్యూస్‌టుడే : హత్య కేసులో కారాగారం చేరిన జ్యోతిషుడు కమలాకర భట్, సుచిత్ర కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మహేశ్ నాయక్‌ను 20 ఏళ్ల కిందట ప్రేమించి వివాహం చేసుకున్న సుచిత్ర ఇద్దరు పిల్లలు పుట్టిన అనంతరం పలువురితో స్నేహాన్ని కొనసాగించింది. మూడేళ్ల పాటు కలబురగికి చెందిన శరణ బసప్ప అనే జమీందారుతో ప్రేమ వ్యవహారాలు నడిపింది. ఆరు నెలల నుంచి ఇద్దరు కుమార్తెలను తీసుకుని కమలాకర భట్‌తో సహ జీవనం ప్రారంభించింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ యువకులను రెచ్చగొడుతూ, సందేశాలు పంపించేదని దర్యాప్తు అధికారులు గుర్తించారు. తల్లిదండ్రులు నిరసిస్తూ ఆమె పెద్ద కుమార్తె తండ్రికి ఫోన్ చేసి, జరుగుతున్న విషయాలను వివరించింది. ఆమెకు ఫోన్ చేసి నా కుమార్తెలను తీసుకువెళ్లాలని ఆహ్వానిస్తున్నానని చెప్పి తన సోదరుడు వసంతనాయక్‌తో కలిసి వెళ్తున్న సమయంలో ఎదురై కత్తులతో దాడి జరిగింది. దాడిలో వసంత నాయక్ మరణించగా, మహేశ్‌నాయక్ కోలుకున్నాడు. తన జీవితాంతం సుచిత్రతోనే కలిసి ఉంటానని కమలాకర భట్ మరో వ్యక్తితో చరవాణిలో మాట్లాడిన మాటలను కూడా పోలీసులు గుర్తించారు. నిందితుల విచారణలో మరికొన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని సిద్ధాపుర ఠాణా పోలీసులు భావిస్తున్నారు.

సొంత డబ్బుతో స్వచ్ఛసేవ

సభ్యులను సత్కరిస్తున్న బీకే శివరాం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రానున్న శివరాత్రిని పురస్కరించుకుని కాడుమల్లేశ్వర ఆలయంలోని విగ్రహాలు, స్తంభాలు, శిల్పాలకు రంగులు వేసిన 'రంగ్ 4 కాజ్' సభ్యులను కాడు మల్లేశ్వర గెళెయర బళగ అధ్యక్షుడు బీకే శివరాం సోమవారం సత్కరించారు. తమ సొంత ఖర్చుతో 35 మంది సభ్యులు ఆలయానికి కొత్త రూపాన్ని తీసుకువచ్చారని శివరాం ప్రశంసించారు. టెకీలు, ఇతర వృత్తుల్లో ఉన్న 35 మంది సభ్యుల బృందానికి రాఘవ నేతృత్వం వహిస్తున్నారు. మూడు రోజులు శ్రమించి ఆలయంలో వీరు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

అభాగ్యురాలిపై అత్యాచారయత్నం

కలబురగి, న్యూస్‌టుడే : కలబురగి సబర్బన్ ఠాణా పరిధిలో చెత్త ఏరుకుని జీవనోపాధి కల్పించుకున్న ఒక మహిళను అపహరించిన కొందరు యువకులు, ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించారు. నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్లి, అత్యాచారానికి ప్రయత్నించగా.. ఆమె పెనుగులాడుతూ కేకలు వేసింది. స్థానికులు అక్కడకు చేరుకోవడాన్ని గుర్తించిన నిందితులు పరారయ్యారు. ఈ ఘటనలో గాయపడిన బాధితురాలిని చికిత్స కోసం జిమ్స్‌లో చేర్పించారు. సోమవారం ఆమె ఫిర్యాదుతో పరారీలో ఉన్న నిందితుల కోసం కలబురగి సబ్ అర్బన్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కూర్చుని మాట్లాడుకున్నా నగదు చెల్లించాల్సిందే..

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఆహార, పానీయాలను కొనుగోలు చేసుకోకుండా లాబీలో కూర్చుని మాట్లాడుకునేవారికి నగరంలోని కొన్ని పంచతారా హోటళ్లలో రుసుము వసూలు చేస్తున్నారు. బైటూ కాఫీ, టీ తాగి రెండు మూడు గంటల పాటు భూ వ్యవహారాలు, వివాహాలు, కేసులు, రాజకీయాలను మాట్లాడుకునే వారి సంఖ్య ఇటీవల ఎక్కువ అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పలు హోటళ్లలో 'ఇక్కడ ప్రశాంతంగా భోజనం చేసి వెళ్లండి. రాజకీయాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలను చర్చించి, టేబుల్ కోసం వేచి చూస్తున్న వారికి ఇబ్బంది పెట్టవద్దు' అని ప్రింట్ చేయించి, ఆ పోస్టర్లను వినియోగదారులకు కనిపించేలా అతికిస్తున్నారు. అలా సమావేశాలు చేసుకోవాలని ఉంటే, కనీస రుసుము రూ.300ను 'టేబుల్ ఛార్జ్'గా చెల్లించాలని కొందరు యజమానులు మౌఖికంగా కోరుతున్నారు. ఒక త్రీస్టార్ హోటల్‌లో అలా మాట్లాడుకోవాలంటే గంటకు రూ.వెయ్యి చెల్లించాలని బోర్డు పెట్టారు. నగరంలో అన్ని రకాల హోటళ్ల సంఖ్య 35 వేలు ఉండగా.. ఇకపై ఇలా మాట్లాడుకునే వారి నుంచి ప్రత్యేక రుసుము వసూలు చేసేలా నిబంధనలను మార్చుకునే అంశమై హోటళ్లు, రెస్టారెంట్ల యజమానుల సంఘం చర్చిస్తోంది.

క్షేత్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం: మంత్రి తంగడగి

శేషగిరి క్యాంపు వద్ద వంతెన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి శివరాజ్ తంగడగి

కారటగి, న్యూస్‌టుడే: కనకగిరి నియోజకవర్గ క్షేత్రంలోని రెండు తాలూకాల, గ్రామాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. తాలూకాలోని బూదగుంప సమీప శేషగిరి క్యాంపు వద్ద వంతెన నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తుంగభద్ర జలాశయ క్రస్ట్ గేట్ల ఏర్పాటు సకాలంలో పూర్తవుతుంది. ఇప్పటికే ఆరు గేట్లు సిద్ధమయ్యాయి. మార్చి 1లోపు 10 గేట్లు పూర్తవుతాయన్నారు. బూదగుంప, హుళ్కిహాళ్ గ్రామాల్లో తలా రూ.25 లక్షలు, యరడోణ గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సముదాయ భవనాల పనులకు భూమి పూజ చేశారు. పంచ గ్యారంటీ సమితి తాలూకా అధ్యక్షుడు దేవరాజ్ బావికట్టి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరణేగౌడ, నాయకులు పాల్గొన్నారు.

సిమెంటు పరిశ్రమకు ప్రాధాన్యం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల వృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యం నేపథ్యంలో సిమెంటు పరిశ్రమలకు మేలు చేకూరుతుందని సిమెంటు తయారీ పరిశ్రమల సంఘం పేర్కొంది. ప్రభుత్వ పెట్టుబడుల ఖర్చును రూ.11.2 లక్షల కోట్ల నుంచి వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.12.2 లక్షలకు పెంచడం ద్వారా మౌలిక సదుపాయాల వృద్ధి ఉంటుందని సిమెంటు తయారీదారుల సంఘం అధ్యక్షుడు పార్థ జిందాల్ తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ రాఘవపత్ సింఘానియా, ఇతర ప్రతినిధులతో కలిసి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణ, కోస్టల్ కార్గో ప్రమోషన్ స్కీమ్, ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించడంతో సిమెంటుతో పాటు 350కుపైగా పెట్టుబడుల కేంద్రిత వలయాలకు పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని అంచనా వేశామని వివరించారు.

సాంస్కృతిక ప్రజ్ఞతో ఉన్నతి సాధన

నంజుండస్వామిని సత్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

మండ్య, న్యూస్‌టుడే : విద్యార్థులకు సాంస్కృతిక ప్రజ్ఞ అవసరమని ప్రముఖ పర్యావరణవేత్త సంతోశ్ కౌలగి పేర్కొన్నారు. నాటకాలు, క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పర్యావరణంపై ప్రేమతో క్రియాశీలక జీవితాన్ని కొనసాగించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. మేలుకోటె ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం దృశ్య ట్రస్టు సోమవారం నిర్వహించిన నాటక కార్యశాలలో ఉపాధ్యాయుడు పీఎం నంజుండస్వామికి 'సుగ్గి రంగపుర'స్కారాన్ని ప్రదానం చేసి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు స్థానీకం సతానరామన్, మేలుకోటె గ్రామ పంచాయతీ ఉపాధ్యాయుడు జయరామేగౌడ, దృశ్య ట్రస్టు అధ్యక్షుడు గిరీశ్, పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు సి మహేశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతరకు కంప్లి ముస్తాబు

కంప్లి, న్యూస్‌టుడే: ఈనెల 11, 12 తేదీల్లో జరగనున్న ఉత్సవాలకు కంప్లి ముస్తాబవుతోంది. పట్టణంలోని ప్రధాన వీధులను రంగు, రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మధ్య మసీదు నుంచి అంబేడ్కర్ కూడలి, కొట్టాలు, గంగావతి, బళ్లారి, హొసపేటె బైపాస్, సణాపుర మార్గాలు విద్యుత్తు దీపాల కాంతులతో వెలుగుతున్నాయి. 11న రాత్రి జరగనున్న తుంగభద్ర హారతికి చారిత్రక సోమప్ప చెరువును శుభ్రం చేస్తున్నారు. జేసీబీ యంత్రాలతో పాటు కూలీలు, మత్స్యకారులు, పురసభ పౌర కార్మికులు, సిబ్బంది వంద మందికి పైగా చెరువు స్వచ్ఛతా పనులు చేస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో 12న జరిగే ఉత్సవ వేదిక పనులను ఎమ్మెల్యే గణేశ్ పరిశీలించారు.

కంప్లి అంబేడ్కర్ కూడలి నుంచి వాల్మీకి కూడలి వరకు విద్యుత్తు దీపాల అలంకరణ

కంప్లి ఉత్సవ లాంఛనం

- **హొసపేటె కళాకారుడి ప్రతిభ:** కంప్లి, కురుగోడు, హంపీ ఉత్సవాల లాంఛనం (లోగోను) హొసపేటె బాణదకేరి కళాకారుడు బి.దీపక్ రూపొందించారు. కంప్లి ఉత్సవ లాంఛనంలో కుమార రామ కోటను చిత్రించి దానిపై కంప్లి సోమనాథేశ్వర స్వామి మూర్తిని చిత్రించారు. ముందు భాగంలో వీర గల్లు, భరతనాట్య కళ, గండుగలి కుమారరామ చిత్రం లోగోలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

లోగో రూపకర్త బి.దీపక్

హంపీ ఉత్సవాలకు ఉచిత బస్సులు

ధ్వని,వెలుగు కార్యక్రమం కోసం సాధన చేస్తున్న కళాకారులు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాలకు వచ్చే ప్రజల కోసం మూడు రోజులు సుమారు 150 బస్సులను నడుపుతామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పేర్కొన్నారు. ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఆమె ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయనగర జిల్లాలోని ప్రతి తాలూకా నుంచి కనీసం 25 బస్సులను హంపీకి నడుపుతున్నాం. ఉదయం 9 నుంచి అర్ధరాత్రివరకూ ఉచిత బస్సు సేవలు ఉంటాయన్నారు. అన్ని వేదికల్లోనూ కళాకారులకు సమాన అవకాశం కల్పించామన్నారు. ఉత్సవాల చివరి రోజు 15న మహాశివరాత్రి నేపథ్యంలో విరూపాక్ష ఆలయ ఆవరణలో రాత్రంతా భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధాన వేదికకు మాజీ మంత్రి ఎం.పి. ప్రకాశ్, ఎదురుబసవణ్ణ వేదికకు కృష్ణదేవరాయ వేదిక అని పేరు ఖరారు చేశామన్నారు. ఉత్సవాల్లో మొత్తం 5వేల మంది కళాకారులు పాల్గొంటారని, మొదటిసారిగా సుమారు వెయ్యి డ్రోన్ కెమెరాలను వినియోగించి హంపీ ఉత్సవాలు, పరిసరాలను ఒకేచోట చూపించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డీసీ వివరించారు. 12న హంపీ బై స్కై కార్యక్రమం ప్రారంభమవుతుందని, హెలికాప్టర్‌లో హంపీని చూసేందుకు ఒకరికి రూ.3,500 టికెట్ ఖరారు చేశామన్నారు. మొదటి రోజు సాయంత్రం ఉత్సవాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభిస్తారు. చివరిరోజు పర్యాటక శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని వివరించారు. ఎస్పీ ఎస్.జాహ్నవి మాట్లాడుతూ.. ఉత్సవాల్లో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 8మంది ఎస్పీలు, 15 మంది డీఎస్పీలు, 60 సీఐలు, 120 మంది ఎస్సై, 1500 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. 250 చోట్ల నిఘా కెమెరాలను అమర్చుతున్నాం, 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు రోజులు కడ్డిరాంపుర నుంచి హంపీ, కమలాపుర మీదుగా ఒన్‌వే ట్రాఫిక్ నియమాలను అమల్లోకి తీసుకొస్తున్నామని పాలనాధికారి తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా, కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక సంచాలకుడు సిద్ధలింగేరంగణ్ణవర్ పాల్గొన్నారు. హొస మలపనగుడిలో నిర్మాణమవుతున్న కుస్తీ బరిని డీసీ పరిశీలించారు. 13 నుంచి ప్రారంభమయ్యే ధ్వని, వెలుగు కార్యక్రమం కోసం కళాకారులు సాధన చేపట్టారు.

హొస మలపనగుడి వద్ద కుస్తీ బరిని పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి, అధికారులు

ఆదిమానవుడి అస్థిపంజరం లభ్యం

తవ్వకాల వద్ద నిపుణుల పర్యవేక్షణ

తెక్కలకోట(బళ్లారి), న్యూస్‌టుడే: తెక్కలకోట గౌడ్రమూలే కొండల్లో తవ్వకాల్లో ఆదిమ మానవుని మరో అస్థిపంజరం బయటపడింది. ఇటీవల కనుగొన్న ఆదిమ మానవుని శిలాజంపై తవ్వకం పనులు కొనసాగుతుండగా మరొకటి కనిపించింది. ఛాతీపై పెద్ద రాయి ఉండటంతో దాన్ని తొలగిస్తే మొదటి శిలాజం దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే అలాగే వదిలేశారని అమెరికాలోని హార్ట్‌విక్ విశ్వవిద్యాలయ ఆచార్యులు, తవ్వకాల పనుల డైరెక్టర్ నమిత ఎస్.సుగంధి పేర్కొన్నారు. సుమారు క్రీ.పూ. 3.5 వేల ఏళ్ల నుంచి క్రీ.పూ. 5 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రదేశం అధ్యయనానికి అనుకూలంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో దాని పరిరక్షణ, మరింత అన్వేషణ అవసరమని చెప్పారు. లోయలేని జక్కేరు కొండ సమీపంలోని లోహయుగం నాటి బూడిద దిబ్బకు చెందిన పెద్ద అల ఉంది. సంరక్షించడానికి చర్యలు తీసుకుంటే అది అధ్యయనానికి అనుకూలంగా ఉంటుందన్నారు. తవ్వకాలు జరుగుతున్న గౌడ్రమూలే ఉత్తర కొండ ప్రాంతంలోని విశాలమైన మైదానంలో చారిత్రక ప్రదేశానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు.

చరిత్ర నిపుణుడు రవికోరి శెట్టర్ పరిశీలన

సుమారు 4 వేల సంవత్సరాల క్రితం ఉత్పత్తి స్థలంలో నివసించే శిలాయుగం నాటి మనిషి గురించి సమాచారం అందుబాటులో ఉందని చరిత్ర నిపుణుడు ఆచార్యుడు రవికోరిశెట్టర్ తెలిపారు. వారు వ్యవసాయ సమాజానికి చెందిన వారై ఉండవచ్చన్నారు. తెక్కలకోట పట్టణ సమీపంలోని రెండో అస్థిపంజరం కనుగొన్నట్లు చెప్పారు. నాటి సమాజంలో దహన సంస్కార పద్ధతి ప్రత్యేకంగా ఉంది. ఒక ప్రతిష్ఠాత్మక వ్యక్తి మరణిస్తే వారు ఇంటి నేలపై పెద్ద కుండలలో ఖననం చేసేవారు. ఇతరులు సాధారణ పద్ధతిలో చేసే ఖననమని రవి కోరి శెట్టర్ పేర్కొన్నారు. 1964-65లో నాగరాజరావు నిర్వహించిన తవ్వకాల్లో దొరికిన మృతదేహం, మట్టి కుండలు, ఇతర వస్తువులను పుణెలోని దక్కన్ కళాశాల మ్యూజియంలో నిల్వ చేసినట్లు వివరించారు. తాజా తవ్వకాల్లో దొరికిన ఆనవాళ్లపై సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తెక్కలకోట ప్రదేశంలో లభించే చరిత్ర పూర్వ, చరిత్ర తర్వాత తరానికి తెలియజేయడానికి ఇక్కడే వస్తువులను ఉంచడానికి మ్యూజియం ఏర్పాటు చేయాలని పలువురు చరిత్ర కారులు, భాజపా యువ మోర్చా అధ్యక్షుడు సిద్ధప్ప కోరుతున్నారు.

నమిత ఎస్.సుగంధి, డైరెక్టర్

బయటపడిన రెండో అస్థిపంజరం

నారీజగతికి సఖి వాహనాలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : యువతులు, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 'సఖి మహిళా ఆటో సర్వీస్' శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మహిళా డ్రైవర్లు నిత్యం ఉదయం ఆరు నుంచి అర్ధరాత్రి వరకు సేవలు కొనసాగిస్తారు. రానున్న రోజుల్లో 24 గంటల పాటు సేవలను అందిస్తామని సఖి సంస్థ పేర్కొంది. మొదటి రెండు కి.మీ. ప్రయాణానికి రూ.50, తదుపరి ప్రతి కి.మీ. ప్రయాణానికి రూ.20 ఛార్జీగా నిర్ణయించారు. వాట్సప్, వెబ్ ప్లాట్‌ఫారం ద్వారా ఆటోలను బుక్ చేసుకోవలసి ఉంటుంది. ఇప్పటికే 21-40 ఏళ్ల వయసున్న 50 మంది మహిళలను డ్రైవర్లుగా చేర్చుకున్నారు. ఔత్సాహిక యువతులను డ్రైవింగ్ శిక్షణ ఇప్పించి, ఆటోలను అందించేందుకు ఆ సంస్థ చర్యలు చేపట్టింది.

సందడి చేయనున్న సఖి ఆటోలు

ఎస్‌డీపీఐ నాయకుడి కారులో మంటలు

మడికేరి, న్యూస్‌టుడే : కుశాలనగర తాలూకా ఆనెకాడు సమీపంలో ఎస్‌డీపీఐ నాయకుడు అబ్దుల్ మజీద్ ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. మంటల్ని గుర్తించిన డ్రైవరు తక్షణమే కారును పక్కన నిలిపి, లగేజ్‌ను కిందకు దించారు. డ్రైవరు, అబ్దుల్ మజీద్ ఇద్దరూ మంటల్ని ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. సమాచారం అందుకుని కుశాలనగర నుంచి వాహనంతో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

భక్తిశ్రద్ధలతో బనశంకరి దేవి రథోత్సవం

బనశంకరి దేవి రథోత్సవంలో స్వామీజీలు, భక్తులు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: హెచ్.వీరాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం బనశంకరి దేవి రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బనశంకరి దేవిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రంలో గ్రామంలో రథోత్సవం నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి జడేశ తాత, వామదేవ శివాచార్య, సోమసముద్రం గ్రామ కొట్టూరు స్వామి మఠం సిద్ధలింగ శ్రీస్వామి పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన కాడుగొల్లల గింజల పండగ

యరబళ్లి గొల్లరహట్టిలోని కాటవీర స్వామి దేవాలయం

చెళ్లకెరె(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: గిరిజన సంస్కృతిని ఆచరించుకొని వస్తున్న కాడుగొల్ల సామాజిక వర్గం ప్రజలు సోమవారం ఎంతో భక్తిశ్రద్ధలతో కాపుకట్టు పర్వదినం (గింజల పండగ)ను జరుపుకొన్నారు. చిత్రదుర్గ, బళ్లారి, విజయనగర, తుమకూరు, దావణగెరె జిల్లాల్లోని గొల్లరహట్టిల్లో ఈ పర్వదినాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ఆరాధ్య దైవాలకు గంగ పూజలను నిర్వహించారు. కాపుకట్టు పర్వదినం సందర్భంగా ఎటువైపు సస్య శ్యామలమై పంటలు సమృద్ధిగా పండుతాయోనని దైవ వాక్కు చెప్పడంతో ప్రజలు గింజల పండగగా ఆచరిస్తూ వస్తున్నారు.

రాజేనహళ్లి అన్న దాసోహానికి 51 క్వింటాళ్ల బియ్యం

వాహనంలో బియ్యాన్ని రాజేనహళ్లికి తరలిస్తున్న భాజపా నాయకులు

కారటగి, న్యూస్‌టుడే: రాజేనహళ్లిలో జరుగుతున్న వాల్మీకి మహర్షి జాతర అన్న దాసోహానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే, భాజపా జిల్లా అధ్యక్షుడు బసన గౌడ బసవరాజ్ 51 క్వింటాళ్ల బియ్యం సోమవారం పంపించారు. జాతరకు వచ్చే వేలాది మంది భక్తుల అన్న దాసోహానికి తన వంతుగా బియ్యం పంపుతున్నానని బసవరాజ్ తెలిపారు. సిద్ధరామయ్య స్వామి హిరేమఠ, భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు మౌనేశ్ దడేసుగూరు, వాల్మీకి మహాసభ తాలూకా అధ్యక్షుడు బూది గిరియప్ప, భాజపా మండల మోర్చా అధ్యక్షుడు మంజునాథ మస్కి, భాజపా, వాల్మీకి సముదాయ నాయకులు పాల్గొన్నారు.

24న సిడిబండి రథోత్సవం

ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప, ఏసీ రాజేష్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఈనెల 24న జరగనున్న శ్రీకనకదుర్గమ్మ దేవస్థానం సిడిబండి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రథోత్సవంపై సోమవారం కనకదుర్గమ్మ ఆలయ ఆవరణలోని యాత్రికుల భవనంలో ఏర్పాటు చేసిన సమీక్షను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నగర దేవత ఉత్సవాన్ని సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలి. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖాధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు. సిడిబండి రథోత్సవానికి లక్షలది మంది భక్తులు కర్ణాటక నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నగరంలో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాలి. తగిన పోలీసు బలగాలను మోహరించాలన్నారు. సిడిబండి రథం ఆలయం చుట్టూ తిరిగే సమయంలో ఎక్కువ మంది రథం ఎక్కుతున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా కొంతమందికి మాత్రమే అనుమతించాలని అధికారులు, ఆలయ ధర్మకర్తలు, పూజారులు ఎమ్మెల్యే సూచించారు. సిడిబండి నిర్మించే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వారిని మాత్రమే అనుమతించాలన్నారు. కన్నడ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. మేయర్, ఆలయ పూజారి గాదెప్ప మాట్లాడుతూ భక్తుల ఆరోగ్యం కోసం వైద్య అధికారుల బృందం, తగిన అంబులెన్స్ ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక దళం సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఉత్సవ సమయంలో నిఘా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసులు, అధికారులకు మేయర్ సూచించారు. డీసీపీ చంద్రకాంత్ నందారెడ్డి మాట్లాడుతూ భక్తులు అమ్మవారి దర్శనం కోసం వరుసలో వచ్చేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలి. అధికారులు వెంకటేష్ ప్రసాద్, ఏసీ రాజేష్, కమిషనర్ మంజునాథ, హిందూ ధార్మిక శాఖ కమిషనర్ సవిత, వివిధశాఖాధికారులు, సిబ్బంది, ధర్మకర్తలు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ధర్మకర్తలు, సభ్యులు

పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్లాలి

సమావేశాన్ని ప్రారంభిస్తున్న శివశంకర్, శ్రీనివాసులు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి బి.డి.ఎ.ఎ. సభాభవనంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆల్ ఇండియా బ్లాక్ పార్టీ జిల్లా విభాగం సమావేశాన్ని రాష్ట్ర కార్యదర్శి జి.ఆర్.శివశంకర్ ప్రారంభించి మాట్లాడారు. పార్టీ గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సిద్ధం చేయాలి. సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా వైఫల్యాను ప్రజలకు వివరించాలన్నారు. కార్మికుల హక్కులు, రక్షణ, సంఘం పటిష్ఠం, సామాజిక న్యాయం, కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆనందప్ప తాత, టి.యు.సి.సి. ప్రధాన కార్యదర్శి అశోక్, సభ్యులు అహమ్మద్, సంపత్ కుమారి, శ్రీకాంత, బసవరాజు, శ్రీనివాస, రామాంజినేయులు, భాగ్య, వీరేశప్ప, గోపాలకృష్ణ, మురారి లక్ష్మి, తిరుమల గోనాళ్, సుగుణ పాల్గొన్నారు.

అదృశ్యంపై ఫిర్యాదులు

అదృశ్యమైన తల్లి సుష్మిత్, కుమారుడు సంజయ్

సండూరు (బళ్లారి), న్యూస్‌టుడే: బండ్రి గ్రామానికి చెందిన సుష్మిత (28), ఆమె కుమారుడు సంజయ్(2) అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు చోరునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన తల్లీ కుమారుడు తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బసవరాజ్

బళ్లారి: బళ్లారి గ్రామీణ పోలీస్ స్టేషన్ వ్యాప్తిలోని సిరివార గ్రామానికి చెందిన బసవరాజ్(35) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన బసవరాజ్ తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి: బళ్లారి నగర ఉప విభాగం-2 వ్యాప్తిలోని జిల్లా కోర్టు సంకీర్ణ భవనంలో విద్యుత్తు లైన్ పనులు జరుగుతుండటంతో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం వ్యాప్తిలోకి వచ్చే తాళూరు రహదారి, శ్రీనగర, రేణుకనగర, భగత్‌సింగ్ నగర, కన్నడ నగర, మహానంది కొట్టం, పార్వతినగర, వాల్మీకి కూడలి, శాస్త్రినగర, బ్యాంకు కాలనీ, బసవనకుంటె, సిరుగుప్ప రహదారి, రామనగర, హవంబావి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని పేర్కొన్నారు.

నేడు చిత్రకళా ప్రదర్శన

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 2025-26 ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం కింద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఉదయం 10 గంటలకు బళ్లారి నగరంలోని వాల్మీకి భవనంలో చిత్రకళా పోటీలను నిర్వహిస్తున్నట్లు నగర పాలికె కమిషనర్ మంజునాథ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు రంగులు, డ్రాయింగ్ షీట్లను వెంట తీసుకుని రావాలని సూచించారు.

బాధ్యులపై కఠిన చర్యలకు వినతి

ప్రదర్శనగా వస్తున్న విశ్వ హిందూ పరిషత్ సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం నాగలచెరువులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్లాస్టిక్ కవర్‌లో మాంసం ముక్కలు వేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విశ్వ హిందూ పరిషత్ నేతృత్వంలో సోమవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. ఈ నెల 6న తెల్లవారుజామున ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ కవర్‌లో మాంసం ముక్కలు వేశారు. దీనిపై స్థానిక కౌల్‌బజార్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. తక్షణమే మాంసం ముక్కలను వేసిన వారిని అరెస్టు చేసి, బళ్లారి శాంతిభద్రతలు కాపాడాలని కోరారు. పరిషత్ అధ్యక్షుడు అశోక్ చౌవ్హాన్, సభ్యుడు వినోద్, శంకర్‌రామ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ పురోహిత్, అశోక్ పాల్గొన్నారు.

21న బృహత్ ఉద్యోగ మేళా

హొసపేటె, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి సంస్థ, నైపుణ్యాభివృద్ధి శాఖ, జిల్లా వాణిజ్య, పారిశ్రామిక మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న పట్టణంలోని విజయనగర కళాశాలలో బృహత్ ఉద్యోగ మేళాను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సున్న డిగ్రీ, డిప్లొమా, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసినవారు ఉద్యోగ మేళాలో పాల్గొనే అవకాశం ఉంది.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.61	1614.42
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,490	7232
నీటి నిల్వ (టి.ఎం.సి)	25.087	47.059

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

మూర్ఛవ్యాధిపై అపోహలు వద్దు

కార్యక్రమంలో పాల్గొన్న డా.వసంత, డా.యల్లా రమేష్‌బాబు, డా.బసవరెడ్డి, డా. శ్రీధర్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: మూర్ఛ వ్యాధిపై అపోహలు, మూఢనమ్మకాలపై ప్రజలు తెలుసుకోవాలని బెంగళూరు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ వసంత సూచించారు. సోమవారం జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నిమ్హాన్స్, జిల్లా ఆసుపత్రి సంయుక్తంగా అంతర్జాతీయ మూర్ఛ వ్యాధి నివారణ దినోత్సవాన్ని డాక్టర్ వసంత ప్రారంభించి మాట్లాడారు. మూర్ఛ అనేది మెదడులోని నరాల్లో అసాధారణ కార్యకలాపాలతో కలిగే దీర్ఘకాలిక నాడీ సంబంధిత వ్యాధి, ఇది శరీర కదలిక, ప్రవర్తన, స్పృహలో తాత్కాలిక అంతరాయం కలిగిస్తుందన్నారు. ఇది పుట్టుకతో వచ్చే లోపాలు, తల గాయం, ఇన్ఫెక్షన్ కణితి లేదా స్ట్రోక్ వల్ల సంభవించవచ్చున్నారు. 70 శాతం కేసులను మందులతో నియంత్రించవచ్చని వసంత పేర్కొన్నారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు మాట్లాడుతూ మూర్ఛ అనేది అంటువ్యాధి కాదు. సరైన వైద్య చికిత్సతో రోగులు సాధారణ జీవితాన్ని గడపవచ్చన్నారు. జిల్లా ఆసుపత్రిలోని గది-5లో వైద్యులు మూర్ఛ వ్యాధికి సరైన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు వీరేంద్రకుమార్, విశ్వనాథ, శ్రీధర్ మద్దినేని, రాకేష్, ప్రియాంక ప్రసాద్, విమలక్ష్మి పాల్గొన్నారు.

యూజీసీ నిబంధనల అమలుకు డిమాండ్

డీసీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న దళిత సంఘర్ష సమితి సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: దళిత, గిరిజన వెనుకబడిన వర్గాల విద్యార్థుల సమానత్వం, ప్రోత్సాహం కోసం యూజీసీ రూపొందించిన 2026 కొత్త నిబంధనలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర దళిత సంఘర్ష సమితి నేతృత్వంలో సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. దళిత సంఘం రాష్ట్ర సంఘటన సంచాలకుడు ఎ. మానయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో దళిత, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఇప్పటికీ కుల వివక్ష ఉచ్చులో చిక్కుకున్నారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి ప్రతిభావంతులైన విద్యార్థులు హత్యకు గురికావడం ఆందోళనకరమన్నారు. దీన్ని నివారించడానికి యూజీసీ తీసుకువచ్చిన కఠినమైన నిబంధనలు అమలు అనివార్యమైందన్నారు. కొత్త యూజీసీ నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ జారీ చేయడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ స్టే ఆర్డర్‌ను తొలగించడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే దళిత, వెనుకబడిన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు. సభ్యులు గంగప్ప, దేవదాస్, ఆంజినేయ, మల్లయ్య, రమేష్, పంపాపతి పాల్గొన్నారు.

బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

మొక్కకు నీరుపోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగరను బాలకార్మిక రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖలవారు సమన్వయంతో పనిచేయాలని జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా పిలుపునిచ్చారు. సోమవారం ఇండోర్ స్టేడియంలో బాలకార్మిక పద్ధతి నిర్మూలనపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలకార్మిక పద్ధతి నిర్మూలనకు ప్రభుత్వం పలు చట్టాలను అమల్లోకి తీసుకొచ్చింది, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నేటికీ బాలకార్మికులు ఉన్నట్లు జిల్లాలో పలు కేసులు దాఖలవుతున్నాయి, వారిని పనిలోకి నియమించుకున్నవారు ఎంతటివారైనా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలకార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకోవడం దారుణం, ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి ఘటనలు జరగకుండా అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మంజునాథ్, కార్మికశాఖ అధికారి సూరప్ప డొంబరమత్తూరు, విద్యాశాఖ అధికారి శేఖరప్ప హొరపేటె పాల్గొన్నారు.

దళిత నేతలే దూరం పెడుతున్నారు

కార్యకర్తల నుంచి జ్ఞాపికను అందుకుంటున్న చలువాది నారాయణస్వామి

సింధనూరు, న్యూస్‌టుడే: తమ సమాజం పేరుతో ఉన్నతంగా ఎదిగిన కాంగ్రెస్‌లోని దళిత నేతలు..ఆ దళితులపై ప్రీతి, వాత్సల్యం చూపించరని రాష్ట్ర విధాన పరిషత్ ప్రతిపక్ష నేత, భాజపాలో ఎస్సీ మోర్చ నాయకుడు చలువాది నారాయణస్వామి విమర్శలు గుప్పించారు. ఆయన హుబ్బళ్లి నుంచి రాయచూరు సమీపంలోని శక్తినగర్ వెళ్తూ మార్గం మధ్యలో సోమవారం ఉదయం సింధనూరులో కొద్దిసేపు ఆగారు. భాజపాలో ఇలాంటి పద్ధతి లేదని సమర్థించుకున్నారు. సింధనూరు హొసళ్లిక్యాంపులో ఒకరు ఇటీవల తమ ఇంట్లో శుభకార్యానికి నన్ను ఆహ్వానించారు. ఆ సమయంలో వీలుకాలేదు. అందుకే ఈ రోజు వాళ్లను కలసి వచ్చానని నారాయణస్వామి తెలిపారు. అనంతరం ఆయన స్థానిక వ్యాపారవేత్త, భాజపా నాయకుడు రాజేశ్ హిరేమఠ్ గృహానికి విచ్చేసి వారి కుటుంబంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆపై ఐబీకి చేరుకుని కార్యకర్తలను కలిసి చర్చించారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ అనూహ్యంగా ఆర్థికంగా బలపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. పన్నెండేళ్ల కిందట మన దేశం ఆర్థికంగా ప్రపంచంలో 11వ స్థానంలో ఉండేది. ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకుంది. ఇదంతా మోదీ శ్రమకు ఫలితం తెలిపారు. అందుకే అందరూ మోదీకి మద్దతుగా నిలిస్తే వికసిత్ భారత్ ఆశలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

జేడీఎస్ జిల్లా అధ్యక్షుడిగా మీనళ్లి తాయణ్ణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: జేడీఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మీనళ్లి తాయణ్ణను ఆ పార్టీ అధినేత మాజీ ప్రధాని దేవేగౌడ నియమించారని నగర అధ్యక్షుడు వండ్రి తెలిపారు. తాయణ్ణ పార్టీకి అందించిన సేవలు గుర్తించి మరోమారు ఆయనకు జిల్లా పార్టీ బాధ్యతలు అందించారన్నారు. ఈ సందర్భంగా తాయణ్ణ హగరిబొమ్మనహళ్లి జేడీఎస్ శాసనసభ్యుడు నేమిరాజ్ నాయక్‌ను సత్కరించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధిపై చర్చించారు. తాయణ్ణ మాట్లాడుతూ రాబోయే జడ్పీ, టీపీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జేడీఎస్ సత్తా చాటుతామన్నారు. త్వరలోనే బూత్‌స్థాయి నుంచి నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. తాయణ్ణను పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

జేడీఎస్ శాసనసభ్యుడు నేమిరాజ్ నాయక్‌ను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు తాయణ్ణ తదితరులు

తంబ్రహళ్లిలో డిగ్రీ కళాశాల ప్రారంభించండి

విద్యాశాఖ సంయుక్త సంచాలకుడికి వినతిపత్రం సమర్పిస్తున్న తంబ్రహళ్లి ప్రముఖులు

హొసపేటె, న్యూస్‌టుడే: హగరిబొమ్మనహళ్లి తాలూకాలో పెద్ద ఫిర్కా కేంద్రమైన తంబ్రహళ్లిలో ఈ విద్యా ఏడాది నుంచి డిగ్రీ కళాశాల ప్రారంభించాలని తంబ్రహళ్లి ప్రముఖులు కోరారు. సోమవారం జడ్పీ మాజీ సభ్యుడు అక్కితోటేశ్ నేతృత్వంలో వారు కలబురగిలో కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు ఆచార్య గొళ్లె శివశరణను కలిసి ఇదే అంశంపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అక్కి తోటేశ్ మాట్లాడుతూ..పెద్ద రెవెన్యూ ఫిర్కా తంబ్రహళ్లిలో సుమారు 30 ఏళ్ల నుంచి పీయూ కళాశాల ఉంది. ఉత్తీర్ణులైన విద్యార్థులు తాలూకా కేంద్రమైన హగరిబొమ్మనహళ్లికి వెళ్లక అర్ధంతరంగా చదువు మానేస్తున్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జిల్లా మంత్రి కూడా సూచనలు ఇచ్చారు. ఇందుకోసం 3 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించాం. ఈ విద్యా ఏడాది నుంచైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖులు వెంకోబప్ప, సురేశ్ యళకప్పనవర్, విక్రమ్, మంజునాథ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం .. శ్రీనివాసుని కల్యాణం

బాలాజీక్యాంపులో శ్రీవారి కల్యాణంలో స్వామి, అమ్మవార్లను పూజిస్తూ..

రాయల్‌కాలనీ సంజీవరాయ, వేంకటేశ్వరునికి పుష్పాలంకరణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బాలాజీక్యాంపులో వెలసిన లక్ష్మీ బాలాజీ పద్మావతి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం కమనీయంగా జరిపారు. స్వామి, అమ్మవార్లకు నిత్యకైంకర్యాలు జరిపారు. ఉత్సవ విగ్రహాలను పరిణయ మండపంలో అలంకరించి వేదపండితులు కల్యాణతంతును నిర్వహించారు. ఉభయదేవేరుల సమేత శీనయ్యను పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. రాయల్‌కాలనీ సంజీవరాయ, వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకించి, పుష్పాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వి.రాధాప్రసాదు, క్యాంపువాసులు, అర్చకుడు లక్ష్మీనారాయణ ఆచార్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

'నందిని'తో లక్షల మందికి ఉపాధి

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నందిని పాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రఘుమూర్తి

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: దేశ ప్రసిద్ధి చెందిన నందిని సంస్థ రాష్ట్రంలో లక్షలాది మంది రైతులకు ఏడాదంతా ఉపాధిని కల్పించి ఆదాయాన్ని అందిస్తోందని ఎమ్మెల్యే టి.రఘుమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన చెళ్లకెర ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ, ఆదర్శ విద్యాలయం, నాయకనహట్టి క్రాస్‌లలో కొత్తగా నందిని పాల కేంద్రాలు ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కాలంలో యువకులు పాడి పరిశ్రమలో భాగస్వామ్యం కావడంతో పాల ఉత్పత్తి అంచనాలను మించి పెరిగిందన్నారు. రైతులకు స్థిరమైన మార్కెట్ సదుపాయం కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించడానికి నందిని సంస్థ కట్టుబడి ఉందన్నారు. శిమూల్ సంస్థ అధ్యక్షుడు విద్యాధర, డైరెక్టర్ శేఖరప్ప, ఎండీ ఎస్.జి. శేఖర్ పాల్గొన్నారు.

'స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయించాలి'

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రధాని మోదీ పేరు ఎప్‌స్టైన్ ఫైల్‌లో ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ డిమాండు చేసింది. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మరిస్వామి గట్టు నాయకత్వంలో సోమవారం నగరంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ప్రతినిధులు, కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు. మరిస్వామి ప్రసంగిస్తూ అత్యున్నతమైన పదవిలో కొనసాగుతున్న ప్రధానిపై ఆరోపణలు రావడంతో అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు వెలుగు చూసేందుకు కచ్చితమైన దర్యాప్తు అవసరమని పేర్కొన్నారు. వచ్చిన ఆరోపణలపై రాహుల్ సంధించిన ప్రశ్నలకు ప్రధాని స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఒత్తిడి చేశారు. తీవ్ర ఆరోపణలు ఉన్నందున మౌనంగా ఉండడం తగదని, సమాధానం ఇవ్వాలని కోరారు. అంతర్జాతీయ వేదికపై భారత్ నైతికతను పణంగా పెట్టేందుకు కాంగ్రెస్ అంగీకరించబోదన్నారు.

నేడు శరణుల జయంతి

రాయచూరు : జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రంగమందిరంలో కాయక శరణుల జయంతిని ఆచరిస్తారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం మొదలవుతుంది. యువ సాహితీవేత్త ఈరణ్ణ బెంగాలి శరణుల ఔన్నత్యం గురించి ఉపన్యసిస్తారు. ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించామని కన్నడ సంస్కృతిశాఖ సహాయ నిర్దేశకురాలు ఉత్తరాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

మన సాహిత్యం, సంగీతానికి ప్రపంచ ఖ్యాతి

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మహదేవయ్య స్వామి, ఇతర అతిథులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సాహిత్యం, సంగీతంతో భారతీయ సంస్కృతి ఖ్యాతి ప్రపంచమంతా వ్యాపించింది.. దీన్ని ఆదరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సంగీత అధ్యాపకుడు మహదేవయ్య స్వామి పేర్కొన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి నర్తనార్పణ నృత్యం, సంగీత పాఠశాల ప్రారంభోత్సవాన్ని ఇతర అతిథులతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. వేద, రామాయణ, మహాభారత కాలం నుంచి సంగీతానికి, నృత్యానికి ప్రాధాన్యం ఉందన్నారు. తర్వాత మహారాజులు, దాసులు, సాహితీవేత్తలు సంగీతం, నృత్యాన్ని ఆదరించి ప్రోత్సహించారన్నారు. ఈ కళలను మన పిల్లలకు నేర్పించి ప్రోత్సహిస్తే భావి తరాలకు అందించవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు భరతనాట్యం, కూచిపూడి, దశవతార నరసింహ, కాంతార సినీ పాటలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. తాలూకా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంయాచార్, హాస్య కళాకారుడు జె.నరసింహమూర్తి, సభ్యులు హనుమంత ఆచార్య, వెంకటరమణ ఆచారి, మాధవాచార్, పద్మ పాల్గొన్నారు.

భరతనాట్య నృత్యం చేస్తున్న విద్యార్థిని

పాలిటెక్నిక్ కళాశాల వద్ద బస్సులు ఆపాలంటూ ధర్నా

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న విద్యార్థిని

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద బస్సులు ఆపాలంటూ విద్యార్థులు అంబేడ్కర్ కూడలిలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.సప్తగిరి మాట్లాడుతూ పట్టణానికి దాదాపు మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న కళాశాలకు విద్యార్థులు వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. అక్కడ బస్సులు ఆగకపోవడంతో విద్యార్థులు సమయానికి కళాశాలకు వెళ్లలేకపోతున్నారు. గత సంవత్సరం ఫిబ్రవరి 19న కేఎస్ఆర్టీసీ అధికారి విద్యార్థుల సమస్యను గుర్తించి కళాశాల వద్ద బస్సులు ఆపాల్సిందిగా ఇక్కడి సిబ్బందికి సూచించారు. అయినా బస్సులు ఆగడం లేదు. ఇప్పటికైనా బస్సులు ఆపకపోతే పోరాటం తీవ్రం చేస్తామన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జగదీశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఏబీవీపీ నాయకులు భరత్ తళవార్, దిలీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

పరువు పోతుందని పరారీ

కార్వార, న్యూస్‌టుడే : వివాహానికి బంగారం కొనుగోలు చేసేందుకు తగిన మొత్తం లేదని, మర్యాదకు భయపడి జాకీర్ బేగ్ (33) అనే వరుడు ఇల్లు వదిలి పరారయ్యాడు. కుమటాకు చెందిన జాకీర్ దుబాయ్‌లో పని చేసేవాడు. అతనికి గత అక్టోబరు 18న వివాహం నిశ్చయమైంది. దుస్తులు, ఆభరణాల కొనుగోలుకు వెళ్లి వస్తానని భట్కళకు వచ్చి అతను మళ్లీ వెనక్కు తిరిగి వెళ్లలేదు. అతని వద్ద ఉన్న నగదు కోసం అపహరణ జరిగిందన్న అనుమానంతో జాకీర్ కుటుంబ సభ్యులు భట్కళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతను బంగారం కొనుగోలు చేసేందుకు చాలా ఖర్చు వస్తుందన్న భయంతో అందరికీ కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. తన చరవాణిని విక్రయించి, తుమకూరులో ఒక పరిశ్రమలో చేరాడు. మూడున్నర నెలల అనంతరం జాకీర్ తుమకూరులో ఉన్నట్లు సీఐ పీఎం దివాకర్, ఎస్సై నవీన నాయక గుర్తించారు. అతనికి బుద్ధి మాటలు చెప్పి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

చిన్నస్వామికి మంచి రోజులు!

చిన్నస్వామి ప్రాంగణం వాకిట అధికారులు (పాతచిత్రం)

బెంగళూరు, క్రీడలు, న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని చిన్నస్వామి మైదానంలో క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధిత వర్గాలు అడుగు ముందుకేశాయి. ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించేందుకు బుధవారం ప్రత్యేక చర్చలకు సిద్ధమైనట్లు హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. చిన్నస్వామి మైదానంలో ఐపీఎల్ పోటీల నిర్వహణకు ఉన్న అవకాశాలపై ఆయన సోమవారం సదాశివనగరలోని తన నివాసంలో స్పందించారు. కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ బృందంతో ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పోటీల నిర్వహణపై అధికారులు, నిపుణుల స్థాయి చర్చలు కీలకమన్నారు. వారి సూచనలు పరిగణనలోకి తీసుకున్నాకే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. బెంగళూరులో పోటీలు కొనసాగాలనే అభిమానులు కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భద్రత అంశాలనే కీలకంగా ఎంచుకుంటామన్నారు. గతంలో తొక్కిసలాట ఘటనను పరిగణనలోకి తీసుకునే భవిష్యత్తు నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డి.కున్హా సమితి ఇప్పటికే క్రికెట్ పోటీలపై నియమాలను సిద్ధం చేసిందని గుర్తుచేశారు. ఆ నిబంధనలు అనుసరిస్తూనే ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు, పాలికె ప్రముఖులు, పోలీస్ కమిషనరేట్ అధికారులతో ఓ సమితి సూచనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐపీఎల్ పోటీలు సమీపిస్తున్న తరుణంలో బుధవారం ప్రభుత్వం తరఫున తుది నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతున్న పరమేశ్వర్

మంత్రిని కలిసిన వెంకటేశ్‌ప్రసాద్, వినయ్ మృత్యుంజయ తదితరులు

● ఆర్‌సీబీ పోటీల నిర్వహణ కోసమే హోం మంత్రి పరమేశ్వర్‌ను కలిసి చర్చించినట్లు కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ సోమవారం ఇక్కడ వెల్లడించారు. రెండు రోజుల్లో మంచి వార్త అభిమానులకు అందిస్తామని వివరించారు. హోంమంత్రితో చర్చల్లో క్రికెట్ సంఘం ప్రముఖులు రాజేశ్ మెనెన్, వినయ్ మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

సౌజన్య కేసులో సీబీఐకి తాఖీదులు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ధర్మస్థలకు చెందిన విద్యార్థిని సౌజన్య హత్యాచారం కేసులో దర్యాప్తు వివరాలు అందించాలని సీబీఐకి కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తాఖీదులు జారీ చేసింది. సౌజన్య తల్లి కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఎం శ్యామ్ ప్రసాద్ ఈ చర్యలు తీసుకున్నారు. చెన్నైలోని సీబీఐ శాఖ అధికారులు, హోం శాఖ, డీజీపీ, ఏడీజీపీ, దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీలకు తాఖీదులు జారీ చేసింది. దర్యాప్తులో పలు లోపాలు ఉన్నాయని, కొన్ని సమితుల ఏర్పాటుకు సంబంధించి అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని న్యాయమూర్తి తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

విలాసాలకే మోసాల బాట

కార్వార, న్యూస్‌టుడే : హత్య కేసులో కారాగారం చేరిన జ్యోతిషుడు కమలాకర భట్, సుచిత్ర కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మహేశ్ నాయక్‌ను 20 ఏళ్ల కిందట ప్రేమించి వివాహం చేసుకున్న సుచిత్ర ఇద్దరు పిల్లలు పుట్టిన అనంతరం పలువురితో స్నేహాన్ని కొనసాగించింది. మూడేళ్ల పాటు కలబురగికి చెందిన శరణ బసప్ప అనే జమీందారుతో ప్రేమ వ్యవహారాలు నడిపింది. ఆరు నెలల నుంచి ఇద్దరు కుమార్తెలను తీసుకుని కమలాకర భట్‌తో సహా బెంగళూరుకు ప్రారంభించింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ యువకులను రెచ్చగొడుతూ, సందేశాలు పంపించేదని దర్యాప్తు అధికారులు గుర్తించారు. తల్లిప్రవర్తన నచ్చని ఆమె పెద్ద కుమార్తె తండ్రికి ఫోన్ చేసి, జరుగుతున్న విషయాలను వివరించింది. ఆమెకు ఫోన్ చేసి నా కుమార్తెలను తీసుకువెళ్లేందుకు వస్తున్నానని చెప్పి తన సోదరుడు వసంతనాయక్‌తో కలిసి వెళుతున్న సమయంలో కత్తులతో దాడి జరిగింది. దాడిలో వసంత నాయక్ మరణించగా, మహేశ్‌నాయక్ కోలుకున్నారు. తన జీవితాంతం సుచిత్రతోనే కలిసి ఉంటానని కమలాకర భట్ మరో వ్యక్తితో చరవాణిలో మాట్లాడిన మాటలను కూడా పోలీసులు గుర్తించారు. నిందితుల విచారణలో మరి కొన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని సిద్ధాపుర ఠాణా పోలీసులు భావిస్తున్నారు.

గనినాడులో.. ఖనిజం దోచేశారు..!

● 20 టన్నుల ముడి పదార్థం పట్టివేత ● వెలుగులోకి వస్తున్న అక్రమాలు

ఎన్.ఎం.డి.సిలో ఇనుప ఖనిజం గనులు

సండూరు(బళ్లారి), న్యూస్‌టుడే: కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని జాతీయ ఖనిజ సంపద కంపెనీల్లో ఒక్కటైన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎం.డి.సి.) గనుల నుంచి వేల టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సండూరు ఎన్.ఎం.డి.సి గని సంఖ్య 1111 సీ బ్లాక్‌లో 60 నుంచి 62 గ్రేడ్ నాణ్యమైన 20 టన్నుల ఇనుప ఖనిజాన్ని లారీలో తరలిస్తుండగా జనవరి 16న పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక ఇనుప కర్మాగారంలో 1,000 టన్నులు, బళ్లారి శివార్లలోని ఒక కర్మాగారం నుంచి 1,500 టన్నుల ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి కర్మాగారం రాష్ట్ర అధికార పార్టీకి చెందిన నాయకుడికి సంబంధించిందని గుర్తించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో గతంలో అరెస్టు చేసిన చోదకుడు తిప్పేస్వామి 250 టన్నులకు పైగా ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్టు చెబుతున్నారు. ఈ కేసులో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్లను ఫ్యాక్టరీలతో అనుసంధానించిన కింగ్‌పిన్ కోసం అన్వేషణ జరుగుతోంది. ఈ అక్రమం వెలుగులోకి వచ్చిన వెంటనే ఎన్.ఎం.డి.సి. పరిపాలన మార్పులు చేసిందని చెబుతున్నారు. 2011లో అక్రమ మైనింగ్ యుగం ముగిసిన తర్వాత సుప్రీం కోర్టు నియమించిన పర్యవేక్షణ అధికారి ప్రత్యక్ష తనిఖీలో ఇనుప ఖనిజం రవాణాలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని తెలిపింది. మైనింగ్ ప్రదేశం నుంచి లారీలు బయలుదేరడానికి ముందు ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారికి చూపించాలి. అనుమతులు, ట్రిప్‌షీట్లు పొందిన తర్వాతే ఖనిజాన్ని రవాణాకు అనుమతిస్తారు. ఎన్.ఎం.డి.సి. గనిలో గనులు, భూగర్భశాఖ అధికారులతో పాటు సీఐఎస్ఎఫ్ భద్రత ఉంది. అంత భద్రత ఉన్నా వేల టన్నుల ఖనిజాన్ని బయటకు రవాణా చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముడి ఇనుప ఖనిజం అక్రమంగా తరలించే అవకాశం ఉందని విచారణలో అధికారులు గుర్తించారు. భారీ ప్రమాణంలో ముడి ఖనిజాన్ని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్ పేర్కొన్నారు.

నారీజగతికి సఖి వాహనాలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : యువతులు, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 'సఖి మహిళా ఆటో సర్వీస్' శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మహిళా డ్రైవర్లు నిత్యం ఉదయం ఆరు నుంచి అర్ధరాత్రి వరకు సేవలు కొనసాగిస్తారు. రానున్న రోజుల్లో 24 గంటల పాటు సేవలను అందిస్తామని సఖి సంస్థ పేర్కొంది. మొదటి రెండు కి.మీ. ప్రయాణానికి రూ.50, తదుపరి ప్రతి కి.మీ. ప్రయాణానికి రూ.20 ఛార్జీగా నిర్ణయించారు. వాట్సప్, వెబ్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆటోలను బుక్ చేసుకోవలసి ఉంటుంది. ఇప్పటికే 21-40 ఏళ్ల వయసున్న 50 మంది మహిళలను డ్రైవర్లుగా చేర్చుకున్నారు. ఔత్సాహిక యువతులకు డ్రైవింగ్ శిక్షణ ఇప్పించి, ఆటోలను అందించేందుకు ఈ సంస్థ చర్యలు చేపట్టింది.

సందడి చేయనున్న సఖి ఆటోలు

ఎస్‌డీపీఐ నాయకుడి కారులో మంటలు

మడికేరి, న్యూస్‌టుడే : కుశాలనగర తాలూకా ఆనెకాడు సమీపంలో ఎస్‌డీపీఐ నాయకుడు అబ్దుల్ మజీద్ ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. మంటల్ని గుర్తించిన డ్రైవరు తక్షణమే కారును పక్కన నిలిపి, లగేజ్‌ను కిందకు దించారు. డ్రైవరు, అబ్దుల్ మజీద్ ఇద్దరూ మంటల్ని ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. సమాచారం అందుకుని కుశాలనగర నుంచి వాహనంతో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. ఇంజిన్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు.

అభాగ్యురాలిపై అత్యాచారయత్నం

కలబురగి, న్యూస్‌టుడే : కలబురగి సబర్బన్ ఠాణా పరిధిలో చెత్త ఏరుకుని జీవనోపాధి కల్పించుకున్న ఒక మహిళను అపహరించిన కొందరు యువకులు, ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించారు. నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్లి, అత్యాచారానికి ప్రయత్నించగా.. ఆమె పెనుగులాడుతూ కేకలు వేసింది. స్థానికులు అక్కడకు చేరుకోవడాన్ని గుర్తించిన నిందితులు పరారయ్యారు. ఈ ఘటనలో గాయపడిన బాధితురాలిని చికిత్స కోసం జిమ్స్‌లో చేర్పించారు. సోమవారం ఆమె ఫిర్యాదుతో పరారీలో ఉన్న నిందితుల కోసం కలబురగి సబ్ అర్బన్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సొంత డబ్బుతో స్వచ్ఛసేవ

సభ్యులను సత్కరిస్తున్న బీకే శివరాం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రానున్న శివరాత్రిని పురస్కరించుకుని కాడుమల్లేశ్వర ఆలయంలోని విగ్రహాలు, స్తంభాలు, శిల్పాలకు రంగులు వేసిన 'రంగ్ 4 కాజ్' సభ్యులను కాడు మల్లేశ్వర గెళెయర బళగ అధ్యక్షుడు బీకే శివరాం సోమవారం సత్కరించారు. తమ సొంత ఖర్చుతో 35 మంది సభ్యులు ఆలయానికి కొత్త రూపాన్ని తీసుకువచ్చారని శివరాం ప్రశంసించారు. టెకీలు, ఇతర వృత్తుల్లో ఉన్న 35 మంది సభ్యుల బృందానికి రాఘవ నేతృత్వం వహిస్తున్నారు. మూడు రోజులు శ్రమించి ఆలయంలో వీరు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

పీఈఎస్‌లో సాల్వ్‌కాన్-26

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై జ్ఞానతృష్ణను పెంచేందుకు సాల్వ్‌కాన్ 10వ ఎడిషన్‌ను పీఈఎస్ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 21న నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ప్రకటించారు. అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం, రోహిణి నీలేకణి ఫిలాంత్రొపీస్, టీచ్ ఫర్ ఇండియా తదితరాలతో కలిసి నిర్వహిస్తున్న సాల్వ్‌కాన్‌లో 80కు పైగా సంస్థలు, 1500కు పైగా యువత తమ ప్రాజెక్టులతో పాల్గొంటారని రీప్ బెనిఫిట్ సహ సంస్థాపకుడు కులదీప్ దంటేవాడియా తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులు కైలాశ్‌నాథ్, రోహిణి నీలేకణి, అశ్విని హిరేమఠ్, దీపక్ ధనుంజయ తదితరులు మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, సైన్సు, వాతావరణం, పౌరబాధ్యతలు తదితర అంశాలపై సమావేశంలో ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

హంపీ వేడుక.. ఉత్సాహ దీపిక!

ధ్వని,వెలుగు కార్యక్రమం కోసం సాధన చేస్తున్న కళాకారులు

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీ ఉత్సవాలకు వచ్చే ప్రజల కోసం మూడు రోజులు సుమారు 150 బస్సులను నడుపుతామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పేర్కొన్నారు. ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఆమె ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయనగర జిల్లాలోని ప్రతి తాలూకా నుంచి కనీసం 25 బస్సులను హంపీకి నడుపుతున్నాం. ఉదయం 9 నుంచి అర్ధరాత్రివరకూ ఉచిత బస్సు సేవలు ఉంటాయన్నారు. అన్ని వేదికల్లోనూ కళాకారులకు సమాన అవకాశం కల్పించామన్నారు. ఉత్సవాల చివరి రోజు 15న మహాశివరాత్రి నేపథ్యంలో విరూపాక్ష ఆలయ ఆవరణలో రాత్రంతా భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధాన వేదికకు మాజీ మంత్రి ఎం.పి.ప్రకాశ్, ఎదురుబసవణ్ణ వేదికకు కృష్ణదేవరాయ వేదిక అని పేరు ఖరారు చేశామన్నారు. ఉత్సవాల్లో మొత్తం 5వేల మంది కళాకారులు పాల్గొంటారని, మొదటిసారిగా సుమారు వెయ్యి డ్రోన్ కెమెరాలను వినియోగించి హంపీ ఉత్సవాలు, పరిసరాలను ఒకేచోటు చూపించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డీసీ వివరించారు. 12న హంపీ బై స్కై కార్యక్రమం ప్రారంభమవుతుందని, హెలికాప్టర్‌లో హంపీని చూసేందుకు ఒకరికి రూ.3,500 టికెట్ ఖరారు చేశామన్నారు. మొదటి రోజు సాయంత్రం ఉత్సవాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభిస్తారు. చివరిరోజు పర్యాటక శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని వివరించారు. ఎస్పీ ఎస్.జాహ్నవి మాట్లాడుతూ.. ఉత్సవాల్లో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 8మంది ఎస్పీలు, 15 మంది డీఎస్పీలు, 60 సీఐలు, 120 మంది ఎస్సైలు, 1500 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. 250 చోట్ల నిఘా కెమెరాలను అమర్చుతున్నాం, 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు రోజులు కడ్డిరాంపుర నుంచి హంపీ, కమలాపుర మీదుగా ఒన్‌వే ట్రాఫిక్ నియమాలను అమల్లోకి తీసుకొస్తున్నామని పాలనాధికారి తెలిపారు. జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా, కన్నడ, సాంస్కృతిక శాఖ సహాయక సంచాలకుడు సిద్ధలింగే రంగణ్ణవర్ పాల్గొన్నారు. హొస మలపనగుడిలో నిర్మాణమవుతున్న కుస్తీ బరిని డీసీ పరిశీలించారు. 13 నుంచి ప్రారంభమయ్యే ధ్వని, వెలుగు కార్యక్రమం కోసం కళాకారులు సాధన చేపట్టారు.

విరూపాక్షేశ్వర ఆలయానికి ప్రత్యేక అలంకరణలు

శిథిల సౌధాలకూ సింగారాలు

కూర్చుని మాట్లాడుకున్నా నగదు చెల్లించాల్సిందే..

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఆహార, పానీయాలను కొనుగోలు చేసుకోకుండా లాబీలో కూర్చుని మాట్లాడుకునేందుకు నగరంలోని కొన్ని పంచతారా హోటళ్లలో రుసుము వసూలు చేస్తున్నారు. బైటూ కాఫీ, టీ తాగి రెండు మూడు గంటల పాటు భూ వ్యవహారాలు, వివాహాలు, కేసులు, రాజకీయాలను మాట్లాడుకునే వారి సంఖ్య ఇటీవల ఎక్కువ అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పలు హోటళ్లలో 'ఇక్కడ ప్రశాంతంగా భోజనం చేసి వెళ్లండి. రాజకీయాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలను చర్చించి, టేబుల్ కోసం వేచి చూస్తున్న వారికి ఇబ్బంది పెట్టవద్దు' అని ప్రింట్ చేయించి, ఆ పోస్టర్లను వినియోగదారులకు కనిపించేలా అతికిస్తున్నారు. అలా సమావేశాలు చేసుకోవాలని అనుకుంటే, కనీస రుసుము రూ.300లను 'టేబుల్ ఛార్జ్'గా చెల్లించాలని కొందరు యజమానులు మౌఖికంగా కోరుతున్నారు. ఒక త్రీస్టార్ హోటల్‌లో అలా మాట్లాడుకోవాలంటే గంటకు రూ.వెయ్యి చెల్లించాలని బోర్డు పెట్టారు. నగరంలో అన్ని రకాల హోటళ్ల సంఖ్య 35 వేలు ఉండగా.. ఇకపై ఇలా మాట్లాడుకునే వారి నుంచి ప్రత్యేక రుసుము వసూలు చేసేలా నిబంధనలను మార్చుకునే అంశమై హోటళ్లు, రెస్టారెంట్ల యజమానుల సంఘం చర్చిస్తోంది.



బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	50
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కొటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	75
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	70
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

సత్కార గ్రహీతలపై పూల రేకులు చల్లుతున్న సిద్ధరామయ్య.. వాల్మీకి మహర్షి విగ్రహానికి నమస్కరిస్తున్న సీఎం

అసమానతల అంతానికి పంతం

దావణగెరె, న్యూస్‌టుడే : సమాజంలో అసమానతలు తొలగించేందుకు విద్య అత్యవసరమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. దళితుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తోందన్నారు. హరిహరలోని శ్రీమహర్షి వాల్మీకి గురుపీఠం రాజనహళ్లిలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జాతర-2026ను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. హక్కుల రక్షణకు విద్యాభ్యాసం తప్పనిసరి అని, కులవృత్తులకు ఇస్తున్న ప్రాధాన్యం విద్యకూ ఇవ్వాలని సూచించారు. కుల వ్యవస్థతోనే అసమానతలు పెరిగిపోతున్నాయని చెప్పారు. దీన్ని వెంటనే నిలువరించాలన్నారు ఐపీఎస్ అధికారి రవి చెన్నణ్ణనవర్, ఇతర సాధకులను ఇదే సందర్భంగా సత్కరించారు.

వేర్లతో కళారూపాలు భళా!

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : నంది బెట్టపై శ్రీ యోగ నందీశ్వరస్వామి ఆలయం అర్చకుడు టీఎన్ నాగరాజ్ ప్రవృత్తి రీత్యా కళాకారుడు. ఆయా ప్రాంతాల్లో భారీ వేర్లను సేకరించి, వాటిని కళారూపాలుగా తీర్చిదిద్దుతుంటారు. కాఫీ తోటలను తొలగిస్తున్న సమయంలో వాటి వేర్లను కొనుగోలు చేసుకుని తీరిక వేళల్లో వాటికి ఆకారాన్ని ఇస్తూ వచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గత నెల లాల్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన ఫలపుష్ప ప్రదర్శనలోనూ నాగరాజ్ తన కళారూపాలను ప్రదర్శనకు ఉంచగా, నాలుగు లక్షలకు పైగా ప్రజలు వాటిని వీక్షించారు. తన దారు శిల్పాలతో పాటు, వివిధ దేశాల నాణేలు, కరెన్సీ నోట్లను కూడా ఆయన చిక్కబళ్లాపుర, నందిలో ప్రదర్శిస్తూ వస్తున్నారు. ఉద్యాన శాఖతో పాటు, జిల్లాలోని వివిధ సంఘ, సంస్థలు కూడా నాగరాజ్‌ను వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించాయి.

9బిఎన్‌జి205, దారుశిల్పాలుగా మారిన వేర్లు

భర్త సతాయింపులు భరించలేక ఫిర్యాదు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రేమించి వివాహం చేసుకున్న తన భర్త విజయకుమార్ నిత్యం కట్నం కోసం వేధిస్తున్నాడని ఒక గృహిణి సూలిబెలె ఠాణాలో ఫిర్యాదు చేసింది. విజయకుమార్ వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. ఒంటిపై బొబ్బలు తేలేలా కొడుతున్నారని, అందరి ముందూ అనుచిత పదాలతో దూషిస్తున్నారని ఆమె సోమవారం తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసింది.

మైసూరు గోదాముల్లో అగ్నిప్రమాదం

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు- బెంగళూరు హైవే సమీపంలోని హాళె కెసరె గ్రామ పరిధిలోని 12 గోదాముల్లో మంటలు చెలరేగాయి. పాత సామగ్రిని నిలువ ఉంచిన ఒక గుజరీ గోదాములో సోమవారం వేకువజామున 3.30 గంటలకు మంటలు చెలరేగాయి. మంటల్ని గుర్తించి, స్థానికులు ఫిర్యాదు చేసే సరికి గంట ఆలస్యమైంది. కొన్ని వాహనాలతో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని ఆర్పేలోగా 12 దుకాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఎన్ఆర్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆధునికత దేనికి సంకేతం?

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ప్రపంచంలో కృత్రిమ మేధస్సుకు ప్రాధాన్యం పెరిగిపోతున్నకొద్దీ, ప్రజల్లో మూర్ఖత్వం అధికమవుతోందని వాసవి పీఠం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక ఆర్య వైశ్య ఛారిటబుల్ ట్రస్టు నిర్వహించిన వార్షిక ఉన్నత విద్య విద్యార్థి స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఆయన సోమవారం అర్హులకు నగదు ప్రోత్సాహకాలు అందించి మాట్లాడారు. ప్రపంచంలోని ఏ మూల జరిగిన ఘటన అయినా ప్రజలకు వేళ్ల చివర్లలోనే లభిస్తోందని గుర్తు చేశారు. విద్యాభ్యాసంతో పాటు ప్రతి ఒక్కరూ కౌశల్యాభివృద్ధి పెంచుకుంటూ, తోటి మనుషులు, ప్రాణుల పట్ల ప్రేమను చూపించాలని పిలుపునిచ్చారు. వాస్తవం ఏమిటి, భ్రమ ఏమిటని సరిగ్గా అర్థం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్త డీవీ మంజునాథ్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ సీఏఐ ప్రసాద్, సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయవాది సీఏకేఆర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారాలు అందుకున్న వారితో ట్రస్టు ప్రతినిధులు

సిమెంటు పరిశ్రమకు ప్రాధాన్యం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల వృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యం నేపథ్యంలో సిమెంటు పరిశ్రమలకు మేలు చేకూరుతుందని సిమెంటు తయారీ పరిశ్రమల సంఘం పేర్కొంది. ప్రభుత్వ పెట్టుబడుల ఖర్చును రూ.11.2 లక్షల కోట్ల నుంచి వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రూ.12.2 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక సదుపాయాల వృద్ధి ఉంటుందని సిమెంటు తయారీదారుల సంఘం అధ్యక్షుడు పార్థ్ జిందాల్ తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ రాఘవపత్ సింఘానియా, ఇతర ప్రతినిధులతో కలిసి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణ, కోస్టల్ కార్గో ప్రమోషన్ స్కీమ్, ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించడంతో సిమెంటుతో పాటు 350కు పైగా పెట్టుబడుల కేంద్రిత వలయాలకు పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని అంచనా వేశామని వివరించారు.

సాంస్కృతిక ప్రజ్ఞతో ఉన్నతి సాధన

మండ్య, న్యూస్‌టుడే : విద్యార్థులకు సాంస్కృతిక ప్రజ్ఞ అవసరమని ప్రముఖ పర్యావరణవేత్త సంతోశ్ కౌలగి పేర్కొన్నారు. నాటకాలు, క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పర్యావరణంపై ప్రేమతో క్రియాశీలక జీవితాన్ని కొనసాగించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. మేలుకోటె ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం దృశ్య ట్రస్టు సోమవారం నిర్వహించిన నాటక కార్యశాలలో ఉపాధ్యాయుడు పీఎం నంజుండస్వామికి 'సుగ్గి రంగపురస్కారాన్ని' ప్రదానం చేసి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు స్థానీకం సతానరామన్, మేలుకోటె గ్రామ పంచాయతీ ఉపాధ్యాయుడు జయరామేగౌడ, దృశ్య ట్రస్టు అధ్యక్షుడు గిరీశ్, పాఠశాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు సి మహేశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

పండిత్ వాగీశ్‌బట్, ప్రభురావ్ సొన్నను సత్కరిస్తున్న నిర్వాహకులు

సంగీతోత్సవం విజయవంతం

బెంగళూరు (సాంస్కృతికం) : నగరంలోని గురుగానలహరి సంగీత అకాడమీ నిర్వహించిన సంగీతోత్సవం విజయవంతంగా ముగిసింది. హిందుస్థానీ సంగీత విద్వాంసులు పండిత్ వాగీశ్‌భట్, విద్వాన్ ప్రభురావ్ సొన్నలను విశ్రాంత న్యాయమూర్తి సంతోశ్ హేగడే..పట్టశ్రీ సమ్మాన్ అవార్డుతో సత్కరించారు. తబలా వాద్యకళాకారుడు పండిత్ సతీశ్ హంపిహోళి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కథక్ కళాకారిణి పూర్ణా ఆచార్య తదితరులు పాల్గొన్నారు. విద్వాంసుల సంగీత కచేరీలు అభిమానులను అలరించాయి.

సురక్షత జాగృతి పరుగుకు స్పందన

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఎలివేటర్ల వినియోగంలో సురక్షత గురించి జాగృతి కల్పించేందుకు నిర్వహించిన ఎలివేటర్ సేఫ్టీ రన్ రెండో ఎడిషన్‌కు చక్కని స్పందన లభించింది. బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శన కేంద్రం పరిధిలో నిర్వహించిన 5 కి.మీ, పది కి.మీ పరుగులో మూడు వేల మందికి పైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. వివిధ పరిశ్రమల ప్రతినిధులు, ఎలివేటర్ల తయారీ సంస్థల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి పరుగులో పాల్గొన్నారు.

పరుగులో ఔత్సాహికులు

హోసూరు కబుర్లు

ప్రైవేటు గార్డులకు శిక్షణ

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట తాలూకాలోని ప్రైవేటు ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, పరిశ్రమల్లో పనిచేసే వాచ్‌మెన్లు, గార్డులకు అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలనే అంశాలపై 32 మంది గార్డులకు శిక్షణ ఇచ్చారు.

శిక్షణ ఇస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పారిశుద్ధ్య కార్మికులకు మధ్యాహ్న భోజనం

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : రాష్ట్రంలో మహానగరం, నగర, పట్టణ పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మధ్యాహ్న ఉచిత భోజన పథకాన్ని సోమవారం ప్రారంభించారు. కెలమంగలం పట్టణం పంచాయతీలో తళి ఎమ్మెల్యే రామచంద్రన్ భోజనం వడ్డించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్మికులను అభినందించి బహుమతులు అందజేశారు. పట్టణ పంచాయతీ అధ్యక్షుడు దేవరాజు, ఈఓ మంజునాథ్, పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షకుడు నాగేంద్ర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రన్

పావగడ ప్రకాశ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

పుణ్యపురుషులు నడయాడిన పుణ్యభూమి.. పావగడ

పావగడ : పూర్వం పావగడ ప్రాంతంలో పుణ్యపురుషులు, మహనీయులు నడయాడారని, అందుకే పుణ్యభూమిగా గుర్తింపు పొందిందని పండితుడు పావగడ ప్రకాశ్ పేర్కొన్నారు. పావగడ అధ్యక్షుడిగా వ్యవహరించిన మా తండ్రి మైసూరు రాజుల వద్ద విద్వాంసుడుగా పనిచేశారని, ఆయనకు విద్యా విశారద అని బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు. పట్టణంలోని కోటే ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బెంగళూరు అమృత మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో స్వామి భార్య కల్పనా రాణి, కుమారులు అలోక్‌రావు, అద్వైత్‌రావు, ప్రముఖులు ప్రణవ్, ఉమా అనిల్‌కుమార్, చెలువరాజన్, ప్రదీప్, విశ్వనాథ్, ఆనందరావు, సుబ్బనరసింహ, రమేశ్, హనుమంతరావు, రేణుకాప్రసాద్, నంజుండప్ప, ప్రసన్నమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'దురలవాట్లకు దూరంగా ఉండాలి'

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : పొగతాగడం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వినియోగం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఎస్‌జేఎం విద్యాపీఠ కళాశాల ప్రిన్సిపల్ తిప్పేస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. బృహన్మఠం పీయూ కళాశాల నుంచి ఈ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు బసవప్రభుస్వామి, సంయుక్త మేనేజ్ బీఈడీ కళాశాల ప్రధానాచార్యులు సంధ్య, ప్రియదర్శిని బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న తిప్పేస్వామి తదితరులు

జల సంరక్షణపై సమగ్ర ప్రణాళిక

బెంగళూరు, కెంగేరి, న్యూస్‌టుడే : బెంగళూరు మహానగరం జలక్షామాన్ని ఎదుర్కొంటోందని, జలనిర్వహణపై సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని బెంగళూరు నగర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రమేశ్ ప్రతిపాదించారు. సోమవారం సెంట్రల్ కళాశాల జ్ఞానజ్యోతి సభాప్రాంగణంలో జల, ఇంధన, పరిసరం, ఆరోగ్య సంరక్షణ-2026 సదస్సును రమేశ్, భారత సాంకేతిక శిక్షణ మండలి మాజీ అధ్యక్షుడు టి.జీ.సీతారామ్, మాజీ ఎమ్మెల్యే ఎ. నారాయణస్వామి తదితర ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు, సంరక్షణ, పొదుపు వంటి అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. పరిసర నిపుణుడు రాంపూర్ విశ్వనాథ్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న రమేశ్, నారాయణస్వామి, సీతారామ్

ఆధునిక యంత్రాలతో రహదారుల శుభ్రత

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : తరతరాల నుంచి చీపుర్లతో రహదారులను నేటి వరకు శుభ్రం చేస్తుండగా ఆధునిక సమాజంలో యంత్రాల సాయంతో రహదారులు, పాదచారిమార్గాలను అందంగా మార్చే రోజులొచ్చాయి. ఇక చీపుర్లను పక్కన పెట్టనున్నారు. బెంగళూరు ఉత్తర నగర పాలికె పరిధిలోని సహకార నగరలో యంత్రాల సాయంతో రహదారులు శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందు కోసం రూ.10 కోట్లతో రహదారులు శుభ్రం చేసే 33 యంత్రాలు, 14 బ్లోయర్ యంత్రాలు కొనుగోలు చేసినట్లు కమిషనర్ సునీల్‌కుమార్ తెలిపారు. యంత్రాల ద్వారా పోగు చేసిన చెత్తను ఎత్తి ట్ర్యాటీ డస్ట్ డబ్బాల్లో వేయడంతో పాటు దుమ్ము, దూళి, ఎండు ఆకులు తొలగించడానికి బ్లోయర్ యంత్రాలను పారిశుద్ధ్య కార్మికులు వినియోగిస్తారని వెల్లడించారు. యంత్రాల వినియోగం వల్ల రహదారులు, పాదచారిమార్గాలు మరింత శుభ్రపడతాయని ఆయన తెలిపారు. వాటితో పాటు వాననీరు ప్రవహించే మార్గాల శుభ్రతకు బ్లోయర్ యంత్రాలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక యంత్రాల ద్వారా చెత్త, అశుభ్రత తొలగించడం సులభమవుతుంది.

చెట్టును కొట్టివేస్తున్న కార్మికుడు

యంత్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్, తదితరులు

రహదారుల్లో ఎండుచెట్ల తొలగింపు

బెంగళూరు (యలహంక) : యలహంక ప్రాంతంలో ఎండి ప్రమాదకరమైన చెట్లను గుర్తించిన గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) సిబ్బంది వాటి తొలగించే పనులు చేపట్టారు. యలహంక, యలహంక ఉపనగర, అట్టూరు, కెంపేగౌడ లేఔట్ తదితర ప్రాంతాల్లో ఎండిన చెట్లను గుర్తించారు. వేసవి ప్రారంభం కావడంతో ఎండిన చెట్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. కొమ్మలు విరిగి రహదారిపై పడుతున్నాయి. ఆ సమయంలో వాహనాలు సంచరిస్తే ఊహించలేని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గతంలో అలాంటి సంఘటనలు జరిగి పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైన విషయం తెల్సిందే. పూర్తిగా ఎండిన చెట్లను గుర్తించి వాటిని తొలగిస్తున్నారు. యలహంక ఉపనగర ప్రాంతంలోని రహదారి పక్కన ఎండిన పదిచెట్లను తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఎండిన చెట్లను గుర్తించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. వేసవిలోగా వాటిని పూర్తిగా తొలగిస్తామన్నారు.

నూతన హోర్డింగ్ బైలాకు ఆమోదం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని ఇండోర్ మైదానంలో హోర్డింగులు ఏర్పాటు ప్రదర్శన అవకాశం కల్పించే విధంగా బీబీఎంపీ హోర్డింగ్ బైలా-2024కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానిస్తారు. అందుకు ముందస్తుగా రూ.5 లక్షల డిపాజిట్ చేయాలనే నిబంధన విధించారు. బైలాను గత ఏడాది జులైలో ప్రకటించి, అభ్యంతరాలు తెలియజేసేందుకు నెలరోజులు గడువు ఇచ్చారు. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న అధికారులు నిబంధనలను సవరించి కొత్త బైలాను సిద్ధం చేసి ప్రభుత్వం ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపించారు. ఇప్పుడు దానికి ఆమోదముద్ర వేశారు. హోర్డింగులు ఏర్పాటు మధ్య వంద మీటర్ల దూరం ఉండాలి. ఆటో, బస్సులపై ప్రదర్శించే ప్రకటనలకు రుసుం నిర్ణయించారు. విధానసౌధ, ఉన్నత న్యాయస్థానం, లోక్‌భవన్, సచివాలయం తదితర ప్రాంతాల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదనే నిబంధన విధించారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

బాలలకు పౌష్టికాహారం అందించాలి

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గం చిక్కసంద్ర వార్డులో సోమవారం నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు పూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, బాలలకు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సోమశేఖర్, బి.సురేశ్, మహిళలు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తాచాటిన చైత్రశ్రీ

బెంగళూరు, క్రీడలు, న్యూస్‌టుడే : నగరవాసి చైత్రశ్రీ ఐదో అంతర్జాతీయ కరాటే పోటీల్లో స్వర్ణపతకాలు సాధించి కర్ణాటక ఘనతను నిలబెట్టింది. మాస్టర్ శ్రీరాములు ఫౌండర్ ఆఫ్ ది న్యూడ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ-హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముగిసిన ఈ పోటీలో చైత్రశ్రీ సీనియర్స్ కటా విభాగంలో ట్రోఫీతో పాటు స్వర్ణ పతకం, కుముటే, వెపన్స్ కటా రెండూ విభాగాల్లో పసిడి పతకాలను సాధించి సత్తాను నిరూపించుకొంది. పతకాను సాధించిన ఆనందాన్ని చైత్రశ్రీ 'న్యూస్‌టుడే'తో పంచుకొంది.

బంగారు పతకం, జ్ఞాపిక అందుకుంటున్న చైత్రశ్రీ

గణేశ్ మైదానంలో మహాశివరాత్రి

బెంగళూరు, కెంగేరి, న్యూస్‌టుడే : యశ్వంతపుర విధానసభ కెంగేరి ఉపనగర గణేశ్ మైదానంలో ఈనెల 15న మహాశివరాత్రి వేడుకలను ఘనంగా ఆచరించాలని స్థానిక ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ తెలిపారు. శివరాత్రి వేడుకల నిర్వహణపై 17 గ్రామ పంచాయితీలు, 12 జీబీఏ పరిధిలోని ముఖ్యులతో సోమవారం ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ కేదారనాథలింగ స్వరూపంగా ప్రత్యేకంగా భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని, లింగప్రతిష్ఠ, మహారుద్రాభిషేకం, మహామంగళారతి పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సాయంత్రం కేథారనాథస్వామి దర్శనం, పార్వతిదేవి, వినాయకుడు, పన్నెండు ద్వాదశ లింగాల దర్శనం ఉంటుందన్నారు. సాయంత్రం గాయకుడు విజయ్‌ప్రకాశ్‌తో సంగీతకార్యక్రమం, సవితక్క బృందం శివసంగీత రజసంజె సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లు ఉంటాయని ఎమ్మెల్యే వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సోమశేఖర్

'బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి'

ముళబాగిలు, న్యూస్‌టుడే : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి అనేక చట్టాలను అమలు చేస్తున్నారని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.హరీశ్ పేర్కొన్నారు. ముళబాగిలు తాలూకా పంచాయతీ కార్యాలయంలో తాలూకా లీగల్ సర్వీసెస్ కమిటీ, బార్ అసోసియేషన్, తాలూకా పరిపాలన, కార్మికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బాలకార్మిక నిర్మూలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జి.హరీశ్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నివారణకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, బాలలు పరిశ్రమలు, గ్యారేజీల్లో పనిచేస్తుంటే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తాలూకా పంచాయతీ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.బాబు అధ్యక్షత వహించారు. తాలూకా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎన్.సతీశ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సి.వి.శ్రీనివాస్, తహసీల్దార్ గీత, కార్మికశాఖ అధికారిణి ఆశారాణి, న్యాయవాది సి.సుబ్రమణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి హరీశ్

విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలోని శ్రీకృష్ణా విద్యాసంస్థలో సోమవారం విద్యార్థులకు ఉపకారవేతనాలను పంపిణీ చేశారు. సంస్థ ఉపాధ్యక్షురాలు జలజాక్షమ్మ జయంత్యుత్సవంతో పాటు, నాల్గో ఏడాది వేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా బసవనగుడి ఎమ్మెల్యే రవిసుబ్రమణ్యం మాట్లాడుతూ జలజాక్షమ్మ జ్ఞాపకార్థం అబ్దుల్ కలాం, సాలుమరద తిమ్మక్క, కువెంపు పేర్లతో విద్యార్థులకు ప్రోత్సాహక ధనాన్ని ప్రదానం చేయటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. సంస్థ ఛైర్మన్ రుక్మాంగదనాయుడు మాట్లాడుతూ దాతలు ఎంతో ఉదారంగా ఇస్తున్న స్కాలర్‌షిప్పులను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత అధ్యయనానికి ఉపయోగించాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో దాతలు జాగర్లమూడి సామాజిక ట్రస్టు, హరిహరబాబు, యోగమూర్తి, నంద శెల్టర్స్, ఆచార్య వేణుగోపాల్, ఆచార్య మనోహర్, కమలా సుగంధి, ఎన్.ఉషాకుమారి, శాంతలా రవిశంకర్, పద్మా నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

పత్రం అందిస్తున్న రవిసుబ్రమణ్య, రుక్మాంగదనాయుడు తదితరులు

ఐదుగురు నిందితుల అరెస్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : పిస్టల్ చూపించి బెదిరించి బంగారు దుకాణంలో బంగారు నగలు దోచుకుని పరారైన రాజస్థాన్ జోద్‌పుర్ నివాసులు అంకితనాథ్(30), అనూప్‌సింగ్(30), రవి రావ్(28), అనూప్‌రామ్(23), అరుణ్(31)లను మాదనాయకనహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2.50 లక్షలు విలువైన తొమ్మిది గ్రాములు బంగారు నగలు, పిస్టల్, రెండు బుల్లెట్లు, ద్విచక్రవాహనం, చరవాణులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ సోమవారం ఇక్కడ విలేకర్లకు తెలిపారు. దాసనపురలో మానక్‌రామ్‌కు చెందిన దుకాణంలో గత నెల 27న నిందితులు అక్కడ ఉన్న సిబ్బందికి పిస్టల్ చూపించి బంగారు నగలు, రూ.50 వేలు నగదు దోచుకుని పరారయ్యారు. విచారణ చేపట్టిన పోలీసులు రాజస్థాన్‌కు వెళ్లి నిందితులను అరెస్టు చేసి నగరానికి తీసుకొచ్చారు.

విలేకర్లతో మాట్లాడుతున్న సీమంత్‌కుమార్‌సింగ్ తదితరులు

ఘరానా దొంగకు కటకటాలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కరోనా సమయంలో వ్యాపారంలో నష్టం రావడంతో దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులు కంటపడకుండా మాస్క్‌ధరించి సంచరిస్తున్న నిందితుడు చిక్కబాణవార నివాసి అబ్బిగెరె రాజ(43)ను బయ్యప్పనహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.1.84 కోట్ల విలువైన 1232గ్రాములు బంగారు నగలు, ద్విచక్రవాహనాలు, చరవాణులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ తెలిపారు. బయ్యప్పనహళ్లి, రామమూర్తినగర, కమ్మగుండనహళ్లి, హెచ్.ఎం.టి లేఅవుట్, అబ్బిగెరె, జాలహళ్లి తదితర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు విచారణ వేగవంతం చేశారు.

ఇద్దరు దారిదోపిడీ దొంగలు..

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే : దారి దోపిడీలకు పాల్పడుతున్న డీజేహళ్లి నివాసులు మహ్మద్ శబాజ్ ఖాన్(24), సూరజ్(40)లను గోవిందపుర పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2.96 లక్షల నగదుతో పాటు రూ.7.44 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ తెలిపారు.

మాజీ రౌడీషీటరు..

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : పోలీసుల విధులకు అడ్డుపడిన ఆరోపణలపై మాజీ రౌడీషీటరు యశస్విని గౌడ (47)ను సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. పారిశ్రామికవేత్త హెచ్‌వీ మనోజ్‌కుమార్‌ను అపహరించి, నగదు దోచుకున్న కేసులో గత ఆగస్టులో రాజేశ్, సీనా అలియాస్ బాంబే సీనా, లోకేశ్ కుమార్, నవీన్ కుమార్, సోమయ్య, యుకేశ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో రఘు అలియాస్ బేకరీ రఘు హస్తం ఉందని గుర్తించి అతన్ని కూడా ఇటీవల మండ్యలో అరెస్టు చేశారు. అతన్ని అరెస్టు చేసేందుకు వెళ్లిన సమయంలో యశస్విని గౌడ పోలీసులను అడ్డుకున్న ఆరోపణలపై మండ్య గ్రామీణ ఠాణాలో కేసు నమోదైంది.

రూ.9.24 లక్షల బంగారు నగలు స్వాధీనం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో దారి దోపిడీలకు పాల్పడుతున్న జేపీనగర నివాసులు అరుణ(33), గంగాధర్(26)లను హెబ్బాళ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9.24 లక్షల విలువైన 64.66 గ్రాముల బంగారు నగలు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

మైసూరు, న్యూస్‌టుడే : నంజనగూడు తాలూకా హనుమనపుర గేటు వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో చంద్రు (38), శీలా (35) మరణించారు. వీరిద్దరూ సంతేమరహళ్లి వైపు బైకులో వెళుతుండగా, మలుపులో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. వీరి పైనుంచి లారీ చక్రం వెళ్లడంతో ఇద్దరూ అక్కడికక్కడే కన్నుమూశారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కవలందె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ర్యాలీలో శ్రీరామచంద్రుడి రూపం

విజయవంతంగా హిందూ శోభాయాత్ర

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : యశ్వంతపురలోని బీకేనగరలో హిందూ సమాజోత్సవం విజయవంతమైంది. సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమానికి వివిధ హిందూ సంఘాల నేతలు హాజరయ్యారు. దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. వేషాలు ధరించిన బాలలు భారతమాత చిత్రపటంతో కలిసి ముందుకు కదిలారు. భారతమాత, శ్రీరామచంద్రుడు చిత్రపటాలతో కూడిన ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పువ్వులు చల్లి స్వాగతం పలికారు.

సాయంత్రం.. డిగ్రీ కళాశాల ప్రారంభం

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : ఉన్నత చదువులు చదువుకోవాలనే లక్ష్యం ఉన్నవారు సాయంత్రం డిగ్రీ కళాశాలకు వెళ్లి అభ్యసించవచ్చని ధన్వంతరి ఈవెనింగ్ డిగ్రీ కళాశాల సీఈవో ఆంథోని ఆరోగ్యప్ప సూచించారు. సోమవారం చిక్కబానువారలో కళాశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి అనుమతి పొందామని, డిగ్రీలో హెచ్‌ఈపీ, ఈఎస్‌పీ, వాణిజ్య విభాగాల్లో తరగతులను ప్రారంభించామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ మాట్లాడుతూ చిక్కబానువార, అబ్బిగిరి, దాసరహళ్లి, కమ్మగుండనహళ్లి, బాగలగుంట, హెసరఘట్ట తదితర ప్రాంతాల వారికి అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఆంథోని ఆరోగ్యప్ప, తదితరులు

కేటీ హళ్లిలో సమాజోత్సవం

పావగడ : తాలూకాలోని కేటీ హళ్లిలో సోమవారం హిందూ సమాజోత్సవం వైభవంగా సాగింది. ప్రధాన వీధుల్లో భరతమాత, వాల్మీకి మహర్షి, అంబేద్కర్, శివాజీ చిత్రపటాలను కళాకారుల విన్యాసాల నడుమ ఊరేగించారు. నిడిగల్లు వాల్మీకి మహర్షి ఆశ్రమం అధ్యక్షుడు సంజయ్‌కుమార్ స్వామీజీ నేతృత్వంలో శోభాయాత్ర అత్యంత ఘనంగా కొనసాగింది. కార్యక్రమంలో ప్రముఖులు చిదానందభారతి, తిమ్మరాయప్ప, గోపాల్, శివమ్మ, లోకేశ్, విశ్వనాథ్, మంజునాథ్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

స్వామీజీ నేతృత్వంలో సాగుతున్న రథయాత్ర

గ్రాసం లేక అల్లాడుతున్న పశువులు

ముళబాగిలు, న్యూస్‌టుడే : వేసవి ప్రారంభం కాకనే ముళబాగిలు తాలూకాలో పశువులకు మేత సమస్య ఏర్పడింది. స్థానిక డిమాండ్‌ను గమనించిన కొందరు వ్యాపారులు వరిగడ్డి అమ్మకాలను మొదలు పెట్టారు. ఇష్టారాజ్యంగా ధరలను పెంచేశారు. వ్యాపారులు ఏకమై అందరూ ఒకే ధరను పెట్టి పాడిరైతులను దోచుకుంటున్నారు. పశువుల మేత కోసం పశుసంవర్ధకశాఖ ఇప్పటి వరకు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదు. ఎండు గడ్డికి డిమాండ్ ఏర్పడింది. ముళబాగిలు తాలూకాలో చాలా మంది రైతులు పాల ఉత్పత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. తాలూకాలో లక్షా 30 వేల దాకా పశువులు ఉన్నాయి. హెచ్‌ఎఫ్ జాతి పశువులు ఎక్కువగా ఉన్న ముళబాగిలు ప్రాంతంలో పశువులకు మేత చిక్కని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎండుగడ్డిని బయట ప్రాంతల నుంచి తెచ్చే వ్యాపారుల నుంచి కొనాల్సివస్తోంది. ప్రభుత్వం పశుగ్రాసం గురించి ఆలోచించాలని, పశుసంవర్ధకశాఖ ద్వారా తక్కువ ధరకు పశుగ్రాసం సరఫరా చేసేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్తనూరు గ్రామానికి సరఫరా చేస్తున్న గడ్డి

మహారాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.35/23

షేక్ రెడ్డి పర్వీన్, భర్త ఎస్.మహబూబ్‌బాష, వయస్సు 51 సంIIలు, అలీమాబాద్ వీధి, రాయచోటి టౌన్ & మంII .. వాది

//వర్సస్//

D8) షేక్ మహమ్మద్ అజియాజ్ బాష, తండ్రి షేక్ అబ్దుల్ గఫార్, వయస్సు 42 సంIIలు, డోర్‌నెం.138, 19th స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, HSR లేఅవుట్ సెక్టార్7, బెంగుళూరు దక్షిణం, బెంగుళూరు, కర్నాటక. 8884404713. ..8వ ప్రతివాది

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో వాది, నీపైన మరియు ఇతర ప్రతివాదులపైన భాగపరిష్కారంనకు కోరి దావా దాఖలు చేసియున్నది. సదరు దావాలో మీరు 17.02.2026 తేదీన ఉదయం 10.30 గంIIలకు ఖుద్దున గాని వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు: శ్రీ షేక్ హిదయతుల్లా, వాది పరం అడ్వకేటు, రాయచోటి

(c) eenadu

వాణిజ్య ఒప్పందంతో తీవ్ర సంక్షోభం

వీరేశ్

రాయచూరు, న్యూస్‌టుడే : అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పంద వ్యవహారాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.జి.వీరేశ్ కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దిగుమతులకు ఎక్కువ రాయితీలు ఇవ్వరాదని, దీని వల్ల రాబోయే కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరించారు. అన్నదాతలకు ఇస్తున్న రాయితీలపై కోత విధిస్తారని తద్వారా మన రైతులు నష్టాల్లో కూరుకుపోతారన్నారు. రైతులు, కార్మికులు, సామాన్యులకు కీడు చేసేలా రూపొందించిన ఒప్పందాల నుంచి బయటకు రావాలని ఆయన సూచించారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

ఓ మంచి కాఫీలాంటి పండగ!

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగే 'ఇండియా ఇంటర్నేషనల్ కాఫీ ఫెస్టివల్' సందడి చేయనుంది. జయమహల్‌లోని 'చామర వజ్ర' వేదిక ఈ వేడుకకు ఆతిథ్యం ఇవ్వనుంది. భారతీయ కాఫీ సంఘం, భారతీయ కాఫీ బోర్డు, కాఫీ తయారీ సంస్థల సహకారంతో ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల ఉత్సవాల్లో 20 వేల మందికి పైగా సందర్శకులు ఉత్సవాలకు వస్తారని భారతీయ కాఫీబోర్డు సీఈఓ ఎం.కూర్మారావు తెలిపారు. దేశీయ కాఫీ రకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుండడంతో ఎగుమతుల్లోనూ వృద్ధి ఉందని తెలిపారు. కాఫీ తయారీ, కాఫీతో వంటకాల పోటీలను నిర్వహిస్తామన్నారు. సన్మాహక కార్యక్రమాల పర్యవేక్షణ నిర్వాహక ప్రతినిధులు హంసిని అప్పదురై తదితరులు పాల్గొన్నారు.

రాయచూరుకు రేపు సత్యసాయి రథయాత్ర

రాయచూరు, న్యూస్‌టుడే : సత్యసాయి బాబా (పుట్టపర్తి) సేవా సంస్థ దేశ వ్యాప్తంగా చేపట్టిన ప్రేమవాహిని రథయాత్ర తెలంగాణ మీదుగా ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు రాయచూరు తాలూకా దేవసూగూరుకు చేరుతుందని సత్యసాయి బాబా సేవా సంస్థ జిల్లా మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఆయన సోమవారం ఇక్కడి పత్రికా భవన్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. దేవసూగూరు వద్ద మన స్వాగతం పలుకుతామని, అక్కడి నుంచి రాయచూరులోని సియాతలాబ్ ఆశాపురి కల్యాణ మంటపం వరకు ఊరేగింపుగా వస్తామన్నారు. మంటపంలో సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువ విభాగం అధ్యక్షుడు శ్రీధరరెడ్డి, డాక్టర్ బసవరాజ్ మాట్లాడారు.

మాట్లాడుతున్న సుబ్రమణ్యం, ప్రతినిధులు

రాయచూరు తర్వాత మాన్వి, అమరేశ్వర క్యాంపు, సింధనూరు మీదుగా పగడదిన్ని క్యాంపునకు చేరుకుంటుందని చెప్పారు. మస్కి మల్లికార్జున క్యాంపులో 12వ తేదీ సాయంత్రం వరకు తిరిగి రాత్రికి పగడదిన్ని క్యాంపునకు వస్తుందని తెలిపారు. 13వ తేదీ ఉదయం పగడదిన్నిలో బయలుదేరి సింధనూరు, గీతా, దేవి, గోరేబాళ, గాంధీనగర క్యాంపు మీదుగా కొప్పళ జిల్లా కారటగికి రథయాత్ర ప్రవేశిస్తుందని వివరించారు.

సౌజన్య కేసులో సీబీఐకి తాఖీదులు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ధర్మస్థలకు చెందిన విద్యార్థిని సౌజన్య హత్యాచారం కేసులో దర్యాప్తు వివరాలు అందించాలని సీబీఐకి కర్ణాటక ఉన్నత న్యాయస్థానం తాఖీదులు జారీ చేసింది. సౌజన్య తల్లి కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఎం శ్యామ్ ప్రసాద్ ఈ చర్యలు తీసుకున్నారు. చెన్నైలోని సీబీఐ శాఖ అధికారులు, హోం శాఖ, డీజీపీ, ఏడీజీపీ, దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీలకు తాఖీదులు జారీ చేసింది. దర్యాప్తులో పలు లోపాలు ఉన్నాయని, కొన్ని సమితులు ఏర్పాటు చేసి సంబంధించి అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ కుసుమావతి వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని న్యాయమూర్తి తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

వేరుసెనగకు గిట్టుబాటు ధర

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల సమితి (ఏపీఎంసీ)లో వేరుసెనగకు ఆశాజనకమైన ధర లభిస్తోంది. కొన్ని రోజుల నుంచి రాయచూరు తాలూకా, తెలుగు రాష్ట్రాల్లోని గద్వాల్, మక్తల్, ఆదోని తాలూకా నుంచి మార్కెట్‌కు పంట వస్తోంది. సీజన్ ఆరంభంలోనే గిట్టుబాటు ధర ఉండటంతో అన్నదాతలు ఖుషీగా కన్పిస్తున్నారు. ఏపీఎంసీ అధికారులు విడుదల చేసిన వివరాల మేరకు సోమవారం 385 క్వింటాళ్లను కర్షకులు విక్రయించుకున్నారు. నాణ్యమైన కాయలు క్వింటాలుకు గరిష్ఠంగా రూ.9725, మాదిరి రూ.8885, సాధారణ రకం కనిష్ఠంగా రూ.5585 ధరకు అమ్ముడు పోయింది. నిరుడు ఇదే సమయంలో రూ.7 వేలకే అమ్మారు. ప్రస్తుతం రూ.1885 నుంచి రూ.2725 అదనంగా లభించడం మంచి పరిణామమని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. మరో నెల పాటు పంట మార్కెట్‌కు రానుంది. ధర ఇంకా పుంజుకునే అవకాశముందని వ్యాపార వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నాలుగు నెలలకు చేతికి దక్కే వేరుసెనగను జిల్లాలోని రాయచూరు తాలూకాలో అధికంగా, దేవదుర్గ, లింగసూగూరులో కొద్ది విస్తీర్ణంలో సాగు అవుతోంది.

రాయచూరు మార్కెట్‌లో అమ్మకానికి పంట

దిగుబడి పతనమైనందునే రేటు

గత కొన్నేళ్లుగా ఆశించినంత దిగుబడులు రానందునే రైతులు ప్రత్యామ్నాయ సాగుబడుల వైపు చూస్తున్నారు. దీంతో జిల్లాలో ఏటా వేరుసెనగ విస్తీర్ణం పడిపోతోంది. ఐదేళ్ల క్రితం ఎకరాకు 12 క్వింటాళ్లు పండేవి. ఇప్పుడు 7 క్వింటాళ్లే పరిమితమైంది. విత్తనం, మందుల, కూలీల ధరలు పెరుగుతున్నాయి. మార్కెట్‌లో నిలకడలేని ధరల కారణంగా నష్టపోతున్నందున మొగ్గు చూపడం లేదు. రాయచూరు విపణితో పోలిస్తే గద్వాల్‌లో రూ.200 ఎక్కువ చెల్లిస్తారు. ఇక్కడ వెంటనే సొమ్ము చెల్లిస్తున్నందున, వ్యాపారులతో ఉన్న సంబంధాల వల్ల తెలంగాణ రైతులు రాయచూరుకు తెస్తున్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.30 వేలు

ఎకరాకు 70 కిలోల విత్తనం చల్లాలి. ప్రభుత్వం రాయితీ ఇచ్చినా విత్తనాలకు రూ.10 వేలు, రసాయన ఎరువులకు, మందులకు రూ.5 వేలు, కూలీలు, యంత్రాలకు రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇప్పటి మార్కెట్ రేటు ప్రకారం ఏడు క్వింటాళ్లకు కనీసం రూ.56 వేలకు పైగా చేతికి అందుతుంది. రూ.26 వేలు ఆదాయం రావడం ఆనందమే. ఇదే ధర ఏటా ఉండటం లేదు. గిట్టుబాటు లభిస్తుందని గ్యారంటీ ఉంటే కొంత భూమిలోనైనా పండిస్తారు.

- లక్ష్మణగౌడ (జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు)

బెలూన్‌ను పరిశీలిస్తున్న జాగిలం

విమానాశ్రయం పరిధిలో
బెలూన్ కలకలం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఒక ఎయిర్ బెలూన్ పడిపోయింది. హొసకోటెకు చెందిన ఒక నిర్మాణ సంస్థ ఎగురవేసిన బెలూన్ అదుపు తప్పి పడిందని గుర్తించారు. సీఐఎస్ఎఫ్ దళాలు బెలూన్‌ను పరీక్షించింది, అది ప్రమాదకరమైనది కాదని గుర్తించారు. కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, దేవనహళ్లి రాణా పోలీసులు సంయుక్తంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డీజీసీఏ నియమాలను అనుసరించి విమానాశ్రయం పరిధిలో డ్రోన్లు, బెలూన్లను ఎగురవేయడంపై నిషేధం ఉంది. ఆ నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో బెలూన్ పడిందా, సాంకేతిక సమస్యలతో పడిందో అని గుర్తించవలసి ఉందని అధికారులు తెలిపారు.

'స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయించాలి'

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రధాని మోదీ పేరు ఎప్‌స్టీన్ ఫైల్‌లో ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ డిమాండు చేసింది. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మస్వామి గట్టు నాయకత్వంలో సోమవారం నగరంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ప్రతినిధులు, కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు. మస్వామి ప్రసంగిస్తూ అత్యున్నతమైన పదవిలో కొనసాగుతున్న ప్రధానిపై ఆరోపణలు రావడంతో అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు వెలుగు చూసేందుకు కచ్చితమైన దర్యాప్తు అవసరమని పేర్కొన్నారు. వచ్చిన ఆరోపణలపై రాహుల్ సంధించిన ప్రశ్నలకు ప్రధాని స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఒత్తిడి చేశారు. గంభీరమైన ఆరోపణలు ఉన్నా దీని మౌనం వ్యవహరించడం తగదని, తక్షణం కొంటుబడ సమాధానం ఇవ్వాలని కోరారు. దేశం కంటే వ్యక్తి గౌరవం గొప్ప కాదని చెబుతూ అంతర్జాతీయ వేదికలో భారత్ నైతికతను పణంగా పెట్టడం కాంగ్రెస్ అంగీకరించబోదన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ 12న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జిల్లాలో విజయవంతం చేయాలని సంయుక్త పోరాట కర్ణాటక రాష్ట్ర సంచాలకుడు చామరస్ మాలిపాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకున్నందున రైతులు నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పథకాన్ని మార్పులు చేయాల్సిన అవసరం లేదన్నారు. వందరోజుల పని దినాల్లో కూలీలకు 10 నుంచి 20 రోజులు పని చూపించారని, ఆ పథకంలో పని దినాలను పెంచడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సీఐటీయూ కార్యదర్శి శరణబసవ మాట్లాడుతూ రాయచూరు తాలూకా వడ్లూరు క్రాస్ వద్ద గురువారం ఉదయం రాస్తారోకో నిర్వహిస్తామని చెప్పారు. ఏఐయూటీయూసీ వీరేశ్ మాట్లాడుతూ సీఎం సిద్దరామయ్య ప్రతి విషయంపై కేంద్రాన్ని నిలదీస్తారని, కానీ రాష్ట్రంలో కార్మికులకు కీడు కలిగించే నూతన నాలుగు చట్టాలను జారీ చేయటానికి ఆసక్తి కనబరచడం శోచనీయమన్నారు. సమావేశంలో ఆహార సంఘాల నాయకులు కె.జి.వీరేశ్, హెచ్. పద్మ, ఆజీజ్ జాగీర్దార్, ఖాజా అస్లాం, మహేశ్, వీరేశబాబు పాల్గొన్నారు.

పాత్రికేయులకు వివరిస్తున్న చామరస్, ముఖ్యులు

దళిత నేతలే దూరం పెడుతున్నారు

సింధనూరు, న్యూస్‌టుడే: తమ సమాజం పేరుతో ఉన్నతంగా ఎదిగిన కాంగ్రెస్‌లోని దళిత నేతలు..ఆ దళితులపై ప్రీతి, వాత్సల్యం చూపించరని రాష్ట్ర విధాన పరిషత్ ప్రతిపక్ష నేత, భాజపా ఎమ్మెల్సీ చలవాది నారాయణస్వామి విమర్శలు గుప్పించారు. ఆయన హుబ్బళ్లి నుంచి రాయచూరు సమీపంలోని శక్తినగర్ వెళ్తూ మార్గం మధ్యలో సోమవారం ఉదయం సింధనూరులో కొద్దిసేపు ఆగారు. భాజపాలో ఇలాంటి విషయాల్లేవని సమర్థించుకున్నారు. సింధనూరు హొసళ్లిక్యాంపులో ఒకరు ఐదేళ్ల తమ ఇంట్లో శుభ కార్యానికి నన్ను ఆహ్వానించారు. ఆ సమయంలో వీలులేదు. అందుకే ఈ రోజు వాళ్లను కలిసి వచ్చానని నారాయణస్వామి తెలిపారు. అనంతరం ఆయన స్థానిక వ్యాపారవేత్త, భాజపా నాయకుడు రామకిశోర్ కాలనీలోని రాజేశ్ హిరేమఠ్ గృహానికి విచ్చేసి వారి కుటుంబంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ పై ఐబీకి చేరుకుని కార్యకర్తలను కలిసి చర్చించారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ అనూహ్యంగా ఆర్థికంగా బలపడుతోందని హర్షం వ్యక్తం చేశారు. పన్నెండేళ్ల క్రితం మన దేశం ఆర్థికంగా ప్రపంచంలో 11వ స్థానంలో ఉండేది. ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకుంది. ఇదంతా మోదీ శ్రమకు ఫలితం తెలిపారు. ఆయనకే అందరూ మోదీకి మద్దతుగా నిలిచి వికసిత్ భారత్ ఆశలు నెరవేర్చాలని పేర్కొన్నారు.

కార్యకర్తల నుంచి జ్ఞాపికను అందుకుంటున్న చలవాది నారాయణస్వామి

రైల్వే రక్షకుల దొడ్డమనసు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : యలహంక రైల్వేస్టేషన్‌లో దిగిన ఓ ప్రయాణికుడు మరచిపోయిన ఎరుపు రంగు సంచి రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్) చేతికి చిక్కింది. సంబంధిత అధికారులు దాన్ని సురక్షితంగా బాధితుడికి సోమవారం అందించారు. ఆ సంచిలో రూ.17 లక్షల విలువ చేసే బంగారు నగలు, రూ.2 లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. ఆ ప్రయాణికుడు ఆదివారం రాత్రి 8.35 గంటలకు రైల్వేస్టేషన్లో దిగారు. దాన్ని స్టేషన్లో మరచిపోయి వెళ్లాడు. ఇంటికెళ్లాక అంతర్జాల ఆధారంగా 'రైల్ మదద్'లో ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్‌పీఎఫ్ ఉద్యోగులు ఆ ప్రాంగణమంతా గాలించి, సంచిని గుర్తించారు. దాన్ని సురక్షితంగా బాధితుడికి అందించి ఊపిరి పీల్చుకున్నారు. వారి వేగవంత స్పందనకు నెటిజన్లు ఫిదా అయ్యారు.

శివాజీ జయంతిని ఘనంగా ఆచరిద్దాం

రాయచూరు, న్యూస్‌టుడే : ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ఈ నెల 19న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాయచూరు విభాగం సహాయక కమిషనర్ డాక్టర్ పంపణ్ణ సజ్జన్ అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి సభా భవనంలో సోమవారం సన్నాహక సమావేశం జరిగింది. అధ్యక్షత వహించిన సజ్జన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, కళాశాలల్లో తప్పక జయంతిని ఆచరించేలా సూచనలు ఇవ్వాలని నిర్దేశించారు. జయంతి రోజు నగరం ఖాస బావికి దగ్గర్లోని శివాజీ కూడలి వద్ద ఉదయం 9 గంటలకు చిత్రపటంతో ఊరేగింపు ప్రారంభించాలని.. జయంత్యుత్సవాల్లో జరిగే రంగమందిరం వద్దకు 11 గంటలకు చేరుకోవాలని సూచించారు. శివాజీ జీవిత చరిత్ర గురించి నిపుణులైన వక్తతో ఉపన్యాసం ఇప్పించాలని కోరారు. సమావేశానికి హాజరైన క్షత్రియ ఒక్కూట అధ్యక్షుడు అశోకకుమార్ మైదరకర్, ప్రతినిధులు శ్రీనివాస పతంగే, అంబాజీరావు, సూర్యారావు సలహాలిచ్చారు.

సలహాలు స్వీకరిస్తున్న పంపణ్ణ

నేడు శరణుల జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రంగమందిరంలో కాయక శరణుల జయంతిని ఆచరిస్తారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం మొదలవుతుంది. ఉదయ సాహితీవేత్త అజయ బెంగాలి శరణుల ఔన్నత్యం గురించి ఉపన్యసిస్తారు. ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించామని కన్నడ సాంస్కృతిక శాఖ సహాయ నిర్దేశకులు ఉత్తరాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

విలేకర్లతో మాట్లాడుతున్న అల్తాఫ్, ప్రతినిధులు

అంచనాలకు మించి ఉత్సవాలకు స్పందన

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా ఉత్సవాలను ఏటా జరపాలని రంగభూమి (నాటక) సీనియర్ కళాకారుడు అల్తాఫ్ రంగమిత్ర జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఆయన సోమవారం పత్రికా భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. రాయచూరు ఉత్సవాన్ని నిర్వహించాలని గత 22 ఏళ్లుగా జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయిందని, ప్రస్తుత మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్ చొరవతోనే సాధ్యపడిందని తెలిపారు. అంచనాలకు భిన్నంగా ప్రజల నుంచి దక్కిన అనూహ్య స్పందన జిల్లా చరిత్ర పుటల్లో చేరగలదని ఆకాంక్షించారు. ఉత్సవాల విజయవంతానికి అహర్నిశలు శ్రమించిన జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్రలను, అందరూ అభినందిస్తున్నారని తెలిపారు. ఈ ఉత్సవాల వల్ల కళాకారులకు చేతి నిండా పని లభించిందన్న సంతృప్తిని వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రతినిధులు ఈరణ్ణ శృతిల్యాబ్, శివానందగౌడ, చంద్రకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి విషాదాంతం

బీదర్, న్యూస్‌టుడే : హుమ్నాబాద్ తాలూకా హళ్లిఖేడ్ (బి) పట్టణ శివార్లలో ఆదివారం రాత్రి సంభవించిన ప్రమాదంలో వెంకట రామారావు (40), ఆయన భార్య శిల్ప (35), కుమార్తె రక్షిత (11) అనే వారు మరణించారు. తీవ్రంగా గాయపడిన దంపతుల కుమారుడు రత్నజీత దిగంబర్ (15)కు స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన చికిత్స కోసం బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హళ్లిఖేడ్ (బి) రాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

09-02-2026 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.61	1614.42
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,490	7,232
నీటి నిల్వ (టి.ఎం.సి)	25.087	47.059

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పరువు పోతుందని పరారీ

కార్వార, న్యూస్‌టుడే : వివాహానికి బంగారం కొనుగోలు చేసేందుకు తగిన మొత్తం లేదని, మర్యాదకు భయపడి జాకీర్ బేగ్ (33) అనే వరుడు ఇల్లు వదిలి పరారయ్యాడు. కుమటాకు చెందిన జాకీర్ దుబాయ్‌లో పని చేసేవాడు. అతనికి గత అక్టోబరు 18న వివాహం నిశ్చయమైంది. దుస్తులు, ఆభరణాల కొనుగోలుకు వెళ్లి వస్తానని భట్కళకు వచ్చి అతను మళ్లీ వెనక్కు తిరిగి వెళ్లలేదు. అతని వద్ద ఉన్న నగదు కోసం అపహరణ జరిగిందన్న అనుమానంతో జాకీర్ కుటుంబ సభ్యులు భట్కళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతను బంగారం కొనుగోలు చేసేందుకు చాలా ఖర్చు వస్తుందన్న భయంతో అందరికీ కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. తన చరవాణిని విక్రయించి, తుమకూరులో ఒక పరిశ్రమలో చేరాడు. మూడున్నర నెలల అనంతరం జాకీర్ తుమకూరులో ఉన్నట్లు సీఐ పీఎం దివాకర్, ఎస్సై నవీన నాయక గుర్తించారు. అతనికి బుద్ధి మాటలు చెప్పి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

చిన్నస్వామికి
మంచి రోజులు!

చిన్నస్వామి క్రికెట్ ప్రాంగణం వద్ద అధికారులు

బెంగళూరు, క్రీడలు, న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని చిన్నస్వామి మైదానంలో క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధిత వర్గాలు అడుగు ముందుకేశాయి. ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించేందుకు బుధవారం ప్రత్యేక చర్చలకు సిద్ధమైనట్లు హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. చిన్నస్వామి మైదానంలో ఐపీఎల్ పోటీల నిర్వహణకు ఉన్న అవకాశాలపై ఆయన సోమవారం సదాశివనగరలోని తన నివాసంలో స్పందించారు. కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ బృందంతో ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పోటీల నిర్వహణపై అధికారులు, నిపుణుల స్థాయి చర్చలు కీలకమన్నారు. వారి సూచనలు పరిగణనలోకి తీసుకున్నాకే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. బెంగళూరులో పోటీలు కొనసాగాలనే అభిమానులు కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భద్రత అంశాలనే కీలకంగా ఎంచుకుంటామన్నారు. గతంలో తొక్కిసలాట ఘటనను పరిగణనలోకి తీసుకునే భవిష్యత్తు నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డి.కున్హా సమితి ఇప్పటికే క్రికెట్ పోటీలపై నియమాలను సిద్ధం చేసిందని గుర్తుచేశారు. ఆ నిబంధనలు అనుసరిస్తూనే ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు, పాలికె ప్రముఖులు, పోలీస్ కమిషనరేట్ అధికారులతో ఓ సమితి సూచనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐపీఎల్ పోటీలు సమీపిస్తున్న తరుణంలో బుధవారం ప్రభుత్వం తరఫున తుది నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు.

విలేకరులతో మాట్లాడుతున్న పరమేశ్వర్



మంత్రిని కలిసిన వెంకటేశ్‌ప్రసాద్, వినయ్ మృత్యుంజయ తదితరులు

● ఆర్‌సీబీ పోటీల నిర్వహణ కోసమే హోం మంత్రి పరమేశ్వర్‌ను కలిసి చర్చించినట్లు కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ సోమవారం ఇక్కడ వెల్లడించారు. రెండు రోజుల్లో మంచి వార్త అభిమానులకు అందిస్తామని వివరించారు. హోంమంత్రితో చర్చల్లో క్రికెట్ సంఘం ప్రముఖులు రాజేశ్ మెనెన్, వినయ్ మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.డి.సిలో ఇనుప ఖనిజం గనులు

గనినాడులో..
ఖనిజం దోచేశారు..!

● 20 టన్నుల ముడి పదార్థం పట్టివేత ● వెలుగులోకి వస్తున్న అక్రమాలు

సందూరు(బళ్లారి), న్యూస్‌టుడే: కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ యాజమాన్యంలోని జాతీయ నవరత్న కంపెనీల్లో ఒక్కటైన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎం.డి.సి.) గనుల నుంచి వేల టన్నుల ముడి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సందూరు ఎన్.ఎం.డి.సి గని సంఖ్య 1111 సీ బ్లాక్‌లో 60 నుంచి 62 గ్రేడ్ నాణ్యమైన 20 టన్నుల ఇనుప ఖనిజాన్ని లారీలో తరలిస్తుండగా జనవరి 16న పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక ఇనుప కర్మాగారంలో 1,000 టన్నులు, బళ్లారి శివార్లలోని ఒక కర్మాగారం నుంచి 1,500 టన్నుల ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నారు. బళ్లారి కర్మాగారం రాష్ట్ర అధికార పార్టీకి చెందిన నాయకుడికి సంబంధించిందని గుర్తించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో గతంలో అరెస్టు చేసిన చోదకుడు తిప్పేస్వామి 250 టన్నులకు పైగా ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేసినట్లు చెబుతున్నారు. ఈ కేసులో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. లారీ డ్రైవర్లను ఫ్యాక్టరీలతో అనుసంధానించిన కింగ్‌పిన్ కోసం అన్వేషణ జరుగుతోంది. ఈ అక్రమం వెలుగులోకి వచ్చిన వెంటనే ఎన్.ఎం.డి.సి. పరిపాలన మార్పులు చేసిందని చెబుతున్నారు. 2011లో అక్రమ మైనింగ్ యుగం ముగిసిన తర్వాత సుప్రీం కోర్టు నియమించిన పర్యవేక్షణ అధికారి ప్రత్యక్ష తనిఖీలో ఇనుప ఖనిజం రవాణాలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని తేలింది. మైనింగ్ ప్రదేశం నుంచి లారీలు బయలుదేరడానికి ముందు ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారికి చూపించాలి. అనుమతులు, ట్రిప్‌షీట్లు పొందిన తర్వాతే ఖనిజాన్ని రవాణాకు అనుమతిస్తారు. ఎన్.ఎం.డి.సి. గనిలో గనులు, భూగర్భశాఖ అధికారులతో పాటు సీఐసీఎఫ్ భద్రత ఉంది. అంత భద్రత ఉన్నా వేల టన్నుల ఖనిజాన్ని బయటకు రవాణా చేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముడి ఇనుప ఖనిజం అక్రమంగా తరలించే అవకాశం ఉందని విచారణలో అధికారులు గుర్తించారు. భారీ ప్రమాణంలో ముడి ఖనిజాన్ని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్ పేర్కొన్నారు.

నారీజగతికి సఖి వాహనాలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : యువతులు, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 'సఖి మహిళా ఆటో సర్వీస్' శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మహిళా డ్రైవర్లు నిత్యం ఉదయం ఆరు నుంచి అర్ధరాత్రి వరకు సేవలు కొనసాగిస్తారు. రానున్న రోజుల్లో 24 గంటల పాటు సేవలను అందిస్తామని సఖి సంస్థ పేర్కొంది. మొదటి రెండు కి.మీ. ప్రయాణానికి రూ.50, తదుపరి ప్రతి కి.మీ. ప్రయాణానికి రూ.20 ఛార్జీగా నిర్ణయించారు. వాట్సప్, వెబ్ ప్లాట్‌ఫారం ద్వారా ఆటోలను బుక్ చేసుకోవలసి ఉంటుంది. ఇప్పటికే 21-40 ఏళ్ల వయసున్న 50 మంది మహిళలను డ్రైవర్లుగా చేర్చుకున్నారు. ఔత్సాహిక యువతులను డ్రైవింగ్ శిక్షణ ఇప్పించి, ఆటోలను అందించేందుకు ఆ సంస్థ చర్యలు చేపట్టింది.

సందడి చేయనున్న సఖి ఆటోలు

ఎస్‌డీపీఐ నాయకుడి కారులో మంటలు

మడికేరి, న్యూస్‌టుడే : కుశాలనగర తాలూకా ఆనెకాడు సమీపంలో ఎస్‌డీపీఐ నాయకుడు అబ్దుల్ మజీద్ ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. మంటల్ని గుర్తించిన డ్రైవరు తక్షణమే కారను పక్కన నిలిపి, లగేజ్‌ను కిందకు దించారు. డ్రైవరు, అబ్దుల్ మజీద్ ఇద్దరూ మంటల్ని ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. సమాచారం అందుకుని కుశాలనగర నుంచి వాహనంతో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. ఇంజిన్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

కొత్త పంచాయతీలు

■ ఉమ్మడి జిల్లా నుంచి 70 ప్రతిపాదనలు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. ఇదే సమయంలో చాలా ఏళ్ల నుంచి ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరింది. ఈమేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 70కి పైగా కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వెళ్లాయి. పంచాయతీ కేంద్రాలకు దూరంగా ఉన్న మజరా గ్రామాల ప్రజల నుంచి కొత్త పంచాయతీల డిమాండ్ ఎక్కువగా వస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధి పనులు జరగక.. మౌలిక వసతులు సమకూరక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. తమ పల్లెలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరుతున్నారు. ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటున్నారు.

బనగానపల్లి	14
ఆళ్లగడ్డ	5
శ్రీశైలం	2
డోన్	5
నందికొట్కూరు	10

● నియోజకవర్గం
● కొత్తవి ఏర్పాటుకు ప్రతిపాదనలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో... నేడు జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు

కర్నూలు కలెక్టరేట్ , న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు మంగళవారం జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. కర్నూలు నగరంలోని క్లస్టర్ విశ్వవిద్యాలయంలో ఉదయం 10.00 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. కర్నూలు, నంద్యాల, ఆత్మకూరు, పత్తికొండ, కోవెలకుంట్ల, ఎమ్మిగనూరు, నందికొట్కూరు, ఆదోని, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి, ఆదోని, బనగానపల్లి పట్టణాల్లోని 103 పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో నాలుగు నెలల పాటు పాఠశాల స్థాయిలో పోటీలు జరిగాయి. జిల్లా స్థాయికి మొత్తం 132 మంది ఎంపికయ్యారు. వారంతా ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలి. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇనాం భూమి కబ్జా

ఆదోని నేరవార్తలు, గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలయానికి సంబంధించిన రూ.లక్షల విలువ చేసే ఇనాం భూమిని కూటమికి చెందిన ఓ ప్రధాన నాయకుడు కబ్జా చేసిన ఘటన ఆదోని మండలం కడితోట గ్రామంలో వెలుగు చూసింది. గ్రామ సర్పంచి రవి, గ్రామస్థులు రాఘవేంద్ర, వీరేశ్, మంజునాథ్, నరసింహ, శ్రీనివాసులు తదితరులు ఆదోని తాలూకా పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని పోతురాజు ఆలయానికి సంబంధించి 70 సర్వే నంబరులోని సుమారు 7.51 ఎకరాల ఇనాం భూమిని గ్రామానికి చెందిన ఓ నాయకుడు 3.76 ఎకరాలు ఒకరి పేరుపై, మరో 3.76 ఎకరాలు మరొకరి పేరుపై ఆన్‌లైన్ అడంగల్‌లో నమోదు చేయించుకున్నట్లు గుర్తించారు. వారం రోజుల కిందట సదరు నాయకుడు పొలానికి కంచె వేయడంతో గ్రామస్థులకు అనుమానం వచ్చి ఆన్‌లైన్ అడంగల్‌లో పేర్లు పరిశీలించగా.. ఇనాం భూమి ఇద్దరి పేర్లపై కొనుగోలు చేసినట్లు చూపిస్తోందన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదోని తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' ఆదోని ఉప తహసీల్దారు బాబుతో ప్రస్తావించగా.. విచారణ చేస్తామని సమాధానం ఇచ్చారు.

వ్యాపారికి జాగా.. కర్షకునికి దగా

■ దళారులు, వ్యాపారుల ఆక్రమణలో షెడ్లు

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు, దళారుల ఆధిపత్యం కొనసాగుతోంది. అధికారులూ వారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. రైతుల పట్ల వివక్ష చూపుతున్నారు. అన్నదాతలు తెచ్చిన పంట ఉత్పత్తులను ఆరబోసుకునేందుకు.. నిల్వ చేసుకునేందుకు నిర్మించిన షెడ్లను వ్యాపారులు ఆక్రమించారు. కొన్న సరకును ఎప్పటికప్పుడు బయటికి తరలించాల్సి ఉన్నా.. నెలల తరబడి ఇక్కడే నిల్వ చేసుకుంటున్నారు. షెడ్లలో చోటు లేక రైతులు తమ పంట ఉత్పత్తులను నేలపైనే నిల్వ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

కర్నూలు వ్యవసాయ కమిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న జంబోషెడ్డులో ఓ వ్యాపారి గత శనివారం కొనుగోలు చేసిన కందులను బయటకు తరలించకుండా నిల్వ ఉంచారు. వ్యాపారులకు చెందిన వెయ్యి క్వింటాళ్లకు పైగా బస్తాలను నెట్‌వేశారు. దీంతో సోమవారం పంట ఉత్పత్తులను అమ్మకానికి తెచ్చిన రైతులకు వాటిని కుప్పలుగా పోసుకునేందుకు స్థలం కొరత ఏర్పడింది.

ఓ వ్యాపారి తన ఎండుమిర్చి సరకు ఆరబెట్టుకునేందుకు, నిల్వ చేసుకునేందుకు ఏకంగా ఒక షెడ్డునే ఆక్రమించారు. కొన్ని నెలలుగా దీన్ని తన ఆధీనంలోనే పెట్టుకుని ఇతరులను రానీయడం లేదు.

▸▸ జంబో షెడ్డులో వాము పొట్టు బస్తాలు కొద్దీ పేరుకుపోయింది. కొనుగోలు చేసిన వ్యాపారులు ఈ షెడ్డుతో పాటు కమీషన్ ఏజెంట్ల దుకాణాల ముందు వందలాది బస్తాలను కొన్ని వారాలుగా నిల్వ ఉంచారు.

▸▸ కూరగాయల మార్కెట్ గేటు ఎదురుగా ఉన్న ఓ షెడ్డును కూరగాయలు, కరివేపాకు, ఉల్లిగడ్డల వ్యాపారులు ఆక్రమించారు.

కొంటారు.. తరలించరు

● కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు పదిరోజుల నుంచి పంట ఉత్పత్తుల రాక పెరిగింది. రోజుకు వెయ్యి నుంచి 1500 లాట్ల సరకును రైతులు విక్రయానికి తీసుకొస్తున్నారు. ఈ లెక్కన రోజుకు 5- 8 వేల క్వింటాళ్లకు పైగా దిగుబడులు వస్తున్నాయి.

● రోజువారీ వ్యాపారులు కొనుగోలు చేసిన సరకును అదేరోజు రాత్రి నుంచి మరునాడు ఉదయం వరకు బయటకు తరలించేలా కమిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి. వారు దీనిపై దృష్టిపెట్టడం లేదు. దీంతో వ్యాపారుల తాము కొన్న సరకును షెడ్లలోనే అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. వారాల తరబడి నిల్వలు పేరుకుపోవడంతో మార్కెట్‌లో స్థల సమస్య తలెత్తుతోంది.

● కొందరు అనధికార వ్యక్తులూ మార్కెట్‌లోని షెడ్లలో తిష్ఠవేసి సరకును నిల్వ చేసుకున్నారు. వ్యాపారులు, దళారులు కొనుగోలు చేసిన సరకును బయటకు తరలించేలా చర్యలు తీసుకోవాల్సిన మార్కెట్ కమిటీ అధికారులు వారిచ్చే ముడుపులకు అలవాటుపడి ఇటువైపు చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

మిర్చియార్డులో సైతం..

▸▸ మిర్చి యార్డులో ఆరు షెడ్లు ఏడాది పొడవునా వ్యాపారుల గుప్పిట్లో ఉన్నాయి. అద్దెలు చెల్లించరు. అనధికారికంగా ఎండుమిర్చి, ఉల్లిగడ్డలు తదితర దిగుబడులను నిల్వ చేసుకుంటున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన షెడ్లను వ్యాపారులు ఆక్రమించేశారు.

▸▸ మిర్చి యార్డులోని ఒకటో నంబరు షెడ్డును వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు నిర్మించుకున్నారు. దాని ముందున్న షెడ్డును కూడా తమ ఆధీనంలో ఉంచుకున్నారు. రైతులను ఇటువైపు రానివ్వడం లేదు.

వాట్సప్ గవర్నెన్స్‌లో అగ్రస్థానం

■ జిల్లాల ప్రగతి సమీక్షలో వెల్లడి

ఈనాడు, కర్నూలు : వాట్సప్ గవర్నెన్స్‌లో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంది. వాట్సప్ నంబరు ద్వారా కర్నూలు జిల్లావాసులు వివిధ రకాల ప్రభుత్వ సేవలను వేగంగా పొందుతున్నారు. ప్రాథమిక గణితం, చదివే నైపుణ్యాలపై కర్నూలు జిల్లాలో రాష్ట్రస్థాయిలో అత్యధికంగా 1,12,969 మందికి శిక్షణ ఇస్తున్నారు. అమరావతిలో సోమవారం వివిధ శాఖలతోపాటు జిల్లాల ప్రగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు చేసుకున్నారని.. వీటిని సాధ్యమైనంత వేగంగా సాకారమయ్యేలా ఆయా జిల్లాల కలెక్టర్లు, పరిశ్రమలశాఖ అధికారులు మరింత చురుగ్గా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లాలో రూ.1,844 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఆయా పనులు పూర్తయ్యేలా అవసరమైన భూమి సేకరించి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

- వ్యవసాయ అనుబంధ రంగాల్లో 83 స్కోరుతో 19వ స్థానానికి పరిమితమైంది. పారిశ్రామిక రంగంలో 74 స్కోరుతో జిల్లా 21వ స్థానంలో, సేవా రంగంలో 84 స్కోరుతో 18 స్థానంలో నిలిచింది.
- హెచ్ఎన్ఎస్ఎస్ విస్తరించిన నేపథ్యంలో 603 చెరువులు పూర్తిగా నిండగా మరో 94 చెరువులను పాక్షికంగా నింపే అవకాశం కలిగిందని ప్రభుత్వం వెల్లడించింది. ఫిబ్రవరి నెలాఖరుకు మిగిలిన చెరువులు కూడా నిండనున్నాయని పేర్కొంది.
- కర్నూలులో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ ఏడాది అక్టోబరు నుంచి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటారు. దీంతోపాటు చెత్త నుంచి సంపద తయారుచేసే యూనిట్‌ను సైతం కర్నూలులో ఏర్పాటు చేయనున్నారు.
- కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ ఖాతాల్లో రూ.8.74 కోట్లు ఎలాంటి అవసరాలకు ఉపయోగించకుండా వదిలేశారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల్లో కర్నూలు జిల్లా ఇంకనూ రూ.7 కోట్లు వెచ్చించాల్సి ఉంది.
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆడపిల్లలకు చిన్నవయసులోనే వివాహాలు చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. నంద్యాల జిల్లాలో 10 నుంచి 12 శాతం మంది వరకు, కర్నూలు జిల్లాలో 13.50 శాతం మంది చిన్న వయసులోనే గర్భం దాలుస్తున్నారు.
- శ్రీశైలంలో రూ.83 కోట్లతో, మంత్రాలయంలో రూ.96.89 కోట్లతో శ్రీవెంకటేశ్వర లాడ్జి యజమానులు అధునాతన హోటళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. హిల్టన్ గార్డెన్ ఇన్ పేరుతో వీటిని నిర్వహించనున్నారని ప్రభుత్వం పేర్కొంది.

సేవలపై శివ గళం

■ క్యూలైన్లు విరగ్గొట్టిన భక్తులు

నిలిచిన గ్రామోత్సవం

పుష్కరిణి వైపు గేటు ఎక్కి ఆలయంలోకి వచ్చిన భక్తులు

కృష్ణదేవరాయ గోపుర ప్రాకారం వైపు విరిగిపోయిన తాత్కాలిక క్యూలైన్

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న శివదీక్షా భక్తులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మునుపెన్నడూ లేని విధంగా చుక్కెదురైంది. భక్తుల రద్దీని అంచనా వేయలేకపోవడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పాదయాత్రగా వస్తున్న భక్తులు ఒక వైపు, వాహనాల్లో వచ్చే భక్తుల రద్దీతో శ్రీగిరి కిటకిటలాడుతోంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అన్ని సవ్యంగా ఉన్నాయని భావించినా డొల్లతనం బయటపడింది. జ్యోతిర్ముడితో వచ్చిన శివదీక్షా భక్తులకు, సాధారణ భక్తులకు దర్శనాలు చేయించలేక ఆలయ యంత్రాంగం వైఫల్యం చెందడం భక్తులను నివ్వెర పరిచింది.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి లోపాలు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఈనెల 3న మంత్రుల బృందం ఆదేశించింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు పోలీసు, దేవస్థానం అధికారులు సమన్వయం చేసుకోలేకపోయారు.

శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు అత్యంత వైభవంగా జరగాల్సిన గ్రామోత్సవం సోమవారం నిలిచిపోయింది. భక్తుల రద్దీ కారణంగా ఆలయ ప్రాంగణంలోనే అర్చకులు పూజలు నిర్వహించారు. దర్శనాల కోసం క్యూలైన్లలో భక్తులు వేచి ఉండటం వల్ల రాజగోపురం నుంచి ఉత్సవమూర్తులు బయటకు వెళ్లలేని పరిస్థితి. అవాంఛనీయ సంఘటనల మధ్య గ్రామోత్సవాలను నిలిపివేయడం దేవస్థానం చరిత్రలో అరుదు. ద్వారకా తిరుమల నుంచి తీసుకువచ్చిన పట్టువస్త్రాలను కూడా స్వామిఅమ్మవార్లకు సమర్పించలేదు.

గంటలకొద్దీ నిరీక్షణ

బ్రహ్మోత్సవాల రెండో రోజు తెల్లవారుజాము నుంచి భక్తులు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనానికి తరలివచ్చారు. ఉదయం 4 గంటల నుంచి సాధారణ, శివదీక్షా భక్తులను విడతల వారీగా దర్శనాలకు అనుమతించారు. ఉదయం 9.30 గంటల వరకు దర్శనాలు సజావుగా జరిగినా, ఆ తర్వాత అదుపు చేయలేని పరిస్థితికి చేరుకుంది. చంద్రావతి కల్యాణమండపం నుంచి దర్శనానికి వచ్చే జ్యోతిర్ముడి కలిగిన శివదీక్షా భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించలేక అసహనానికి గురయ్యారు. క్యూలైన్ల మెష్‌లకు సందులు చేసి ఒక వైపు, గేట్లు ఎక్కి మరోవైపు ఆలయ తూర్పున ఉన్న కృష్ణదేవరాయగోపురం నుంచి తండోపతండాలుగా వచ్చారు. ప్రధాన ద్వారం నుంచి నేరుగా ఆలయంలోకి వెళ్లేందుకు భక్తులు దూసుకొచ్చారు. వారిని అదుపు చేయడానికి పోలీస్, దేవస్థానం అధికారులు, సిబ్బంది లేకపోవడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. ఒప్పంద సిబ్బంది ఉన్నప్పటికీ పరిస్థితి చేయిదాటి పోతోందని కొందరు దేవస్థానం ఉన్నతాధికారులకు తెలిసినా పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

అందని అధనం

■ సౌర విద్యుత్తు వినియోగదారులకు ఆగిన చెల్లింపులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో సౌర విద్యుత్తు వినియోగదారులకు 'మిగులు' చెల్లింపులు అందడం లేదు. సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకున్న వినియోగదారులు ప్రతి నెలా వారు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం తీసుకుంటుంది. దీనికి యూనిట్‌కు రూ.2.09ల చొప్పున చెల్లిస్తామని చెప్పింది. కానీ గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు ఈ చెల్లింపులు రెండు జిల్లాల్లో జరగలేదు. గత నెలలో మాత్రం 2025 మే నెలకు సంబంధించిన డబ్బులు కొంత మందికి పడ్డాయి. ఏడు నెలలుగా మిగులు విద్యుత్తు బిల్లులు రాకపోవడంతో వినియోగదారులు అధికారులను అడుగుతున్నారు. కానీ వారి నుంచి స్పష్టత రావడం లేదు.

రాయితీపై అందిస్తూ

● నంద్యాల జిల్లాలో 2,711, కర్నూలు జిల్లాలో 1923 సౌర విద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. 150 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు రెండు కిలోవాట్లు, 150 నుంచి 300 కిలోవాట్ల యూనిట్లలోపు ఉన్న వారికి 2-3 కిలోవాట్లు, 300 యూనిట్లపై బడి ఉన్న వినియోగదారులకు 3 కిలోవాట్లకు పైగా సామర్థ్యం ఉన్న పలకలను ఏర్పాటు చేశారు.

● ఇందుకు కనిష్ఠంగా రూ.30 వేల నుంచి గరిష్ఠంగా రూ.78 వేల వరకు రాయితీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే బీసీ విద్యుత్తు వినియోగదారులకు అదనంగా రూ.20 వేల రాయితీ ఇచ్చింది.

కానరాని స్పష్టత

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,634 మంది సౌర విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. వీరికి చెల్లించాల్సిన మొత్తం రూ.లక్షల్లోనే ఉంటుంది. మిగులు విద్యుత్తుకు సంబంధించిన నగదును నేరుగా వారి ఖాతాల్లోనే వేయాలని అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు వినియోగదారుల ఖాతా వివరాలను సంస్థ తీసుకుంది.

● గత ఏడాది వేసవి నుంచి 80 శాతం మంది వినియోగదారులు అయ్యారు. 98 శాతం మంది బ్యాంకుల నుంచి రుణం తీసుకుని సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకున్నారు. వీరు ఇప్పటికే ప్రతి నెలా కంతుల కింద రూ.3,500 వరకు చెల్లిస్తున్నారు.

● ప్రతి నెలా మిగులు విద్యుత్తు ఉంటుందని, ఆ మొత్తంతోనే కంతులు కడదామనే భావనతో వినియోగదారులుగా మారారు. కానీ నెలనెలా మాత్రం బిల్లులు రావడం లేదు. ఈ విషయంపై విద్యుత్తు అధికారుల వద్ద కూడా స్పష్టమైన సమాచారం లేదు.

● ఓ వైపు సౌర యూనిట్ల ఏర్పాటు వైపు వినియోగదారులను ప్రోత్సహిస్తున్న అధికారులు వారి మిగులు విద్యుత్తు బిల్లులపై మాత్రం సరైన సమాచారం ఇవ్వడం లేదు.

పది విద్యార్థులూ.. వివరాలు సరిదిద్దుకోండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరి జీవితంలో పదో తరగతి మార్కుల జాబితా ఎంతో కీలకమైంది. ఇందులో ఏ చిన్న పొరపాటు ఉన్నా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో.. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు.. పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఏమేం మార్చుకోవచ్చు

విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది. పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉంది. ఆయన్నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది 3 రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణ కోసం ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ఈ సమయం దాటిపోతే ఆ తర్వాత సవరణ చేసేందుకు వీలుండదు.

పురంలో ఎన్నికల కోలాహలం

■ మార్చి 17వ తేదీతో ముగియనున్న పాలక వర్గాల గడువు
■ ఓటరు జాబితా తయారీకి ఆదేశాలు

ఆదోని పురపాలకం, డోన్ పట్టణం, ఆత్మకూరు పట్టణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే: కార్పొరేషన్లు, పురపాలక పాలక వర్గాల గడువు మార్చి 17వ తేదీ ముగియనుంది.. 2021 మార్చి 10న ఎన్నికలు జరగ్గా.. అదే నెల 14న ఫలితాలు విడుదలయ్యాయి.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు తొమ్మిది మున్సిపాలిటీలు ఉన్నాయి.. వాటిల్లో 326 వార్డులున్నాయి. ఆత్మకూరు పట్టణంలో 2021లో 24 వార్డులు ఉండేవి. ఇటీవల నాలుగు పెంచారు. పాలక వర్గాల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర కమిషనర్ నీలం సాహ్ని ఈనెల 6న ఉత్తర్వులు జారీ చేశారు.

పురపాలిక	వార్డులు	ఓటర్లు
కర్నూలు	52	4,09,591
ఆదోని	42	1,64,597
ఎమ్మిగనూరు	34	80,319
గూడూరు	20	16,350

పది లక్షల మందికిపైగా..

▸▸ పది పట్టణాల్లో కలిపి పది లక్షలకు పైగా ఓటర్లు ఉన్నట్లు అంచనా.. గత ఎన్నికలతో పోల్చితే ఓటర్ల సంఖ్య 15 శాతం పెరిగిందని అంచనా. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితా ప్రక్రియే కీలకం.. ఈ నేపథ్యంలో పుర అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. తాజాగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు.. కమిషనర్లతో సమావేశమయ్యారు. పాలకవర్గాల గడువు ముగియకముందే కొత్త జాబితా తయారు చేయాలని నిర్ణయించారు.

▸▸ 2026 జనవరి 1వ తేదీనాటికి నమోదైన ఓటర్లనే ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోనుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించి చిత్రాలతో సహా మార్చి 9వ తేదీన ప్రచురించాలని ఆదేశించింది. ఆ తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది.

వీటిని సరిచేయకుంటే అవస్థలే

▸▸ ప్రతి మున్సిపాలిటీలో సగటున 15 వేల నుంచి 20 వేల మంది భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు రెండేసి పోలింగ్ కేంద్రాల్లో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య పెరిగిందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇతర కేంద్రాలకు బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా అడ్డదిడ్డంగా విభజన రేఖ గీశారు. ఇది ఓటు హక్కు వినియోగంపై తీవ్ర ప్రభావం చూపింది. దీనిని సరిచేయాల్సి ఉంది.

▸▸ " కర్నూలు నియోజకవర్గంలోని 22వ వార్డు బి.క్యాంపు పరిధిలోని ఓటర్లు.. 23వ వార్డులోని శ్రీరాంనగర్, సి.క్యాంపు క్వార్టర్స్ పరిధిలోకి, పాణ్యం నియోజకవర్గంలోని 21వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలోకి జంబ్లింగ్ చేశారు.

▸▸ కర్నూలు అసెంబ్లీ ఓటర్లు పాణ్యంలోకి... పాణ్యం నియోజకవర్గంలోని ఓటర్లు కర్నూలు నియోజకవర్గంలోకి.. ఇలా ప్రతి పోలింగ్ కేంద్రంలో 30-80 మంది ఓటర్ల వివరాలు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తారుమారయ్యాయి. వీటిని సరి చేయకపోతే ఓటుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

▸▸ నంద్యాల జిల్లా కేంద్రంలో 38వ వార్డులోని వైఎస్సార్ నగర్‌లో దొంగ ఓట్లకు చిరునామాగా మారింది. ఇక్కడ నాలుగు పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,550 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 15 శాతం మంది ఇతర ప్రాంతాలకు చెందినవారే కావడం గమనార్హం. అన్ని మున్సిపాలిటీల్లో స్థానికేతరులకు ఓటు హక్కు కల్పించారు. బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన చేస్తే తప్ప ఇలాంటివి వెలుగులోకి రావు.

యూరియాపై సందేహాలుంటే ఫోన్ చేయొచ్చు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రబీ సీజన్‌కు సంబంధించి ఈనెలాఖరు వరకు యూరియా అందుబాటులో ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5,740 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వెల్లడించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా లైసెన్సులు రద్దుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల లభ్యతపై సందేహాలు, సమస్యలుంటే 8341302863 నంబరుకు సంప్రదించాలని రైతులకు సూచించారు.

క్వాంటమ్ టెక్నాలజీపై శిక్షణ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు క్వాంటమ్ టెక్నాలజీపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు వీసీ వెంకటబసవరావు తెలిపారు. ఆర్‌యూలో సోమవారం అధ్యాపకులతో సమావేశమయ్యారు. క్వాంటమ్ సాంకేతికతలో మెలకువలు తెలుసుకుని విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు.

రైళ్లు తక్కువ.. రద్దీ ఎక్కువ

■ ప్రయాణం.. అవస్థలమయం ■ కిక్కిరిసిపోతున్న జనరల్ బోగీలు

డోన్ పట్టణం, ఆదోని విద్య, నంద్యాల రైతు నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నంద్యాల, ఆదోని రైల్వే స్టేషన్లు ప్రధానమైనవి. ఈ స్టేషన్ల మీదుగా రోజువారీ, వారంతంలో దాదాపు వందకు పైగా రైళ్లు, రోజుకు 20 వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టు జనరల్ బోగీలు లేకపోవడంతోనే అవస్థలు తప్పడం లేదు. రద్దీ కారణంగా కూర్చొనేందుకు సీట్లు దొరక్క గంటల తరబడి నిల్చొని ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో పాటు పండగలు, ఉత్సవాల సమయాల్లో బోగీలు మరింత కిక్కిరిసి పోతున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మరిన్ని జనరల్ బోగీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డోన్, కర్నూలు మీదుగా..

▸▸ డోన్ నుంచి నిత్యం 45 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. సుమారు 3 వేల మంది ప్రయాణిస్తుంటారు. రోజుకు రూ.2.50 లక్షల ఆదాయం వస్తుంది. డోన్, కర్నూలు, నంద్యాల మీదుగా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికులకు తగ్గట్టు జనరల్ బోగీలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

▸▸ కాచిగూడ- చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలుకు రాత్రి 8.38కి, డోన్‌కు రాత్రి 10.05కు వస్తుంది. దీనికి నాలుగు బోగీలు ఉన్నా కాలు తీసి కాలు పెట్టేందుకు స్థలం దొరకడం లేదు.

▸▸ డోన్, కర్నూలు, నంద్యాల మీదుగా వెళ్లే బెంగళూరు- భువనేశ్వర్, వెంకటాద్రి, అమరావతి, సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిత్యం కిటకిటలాడుతుంటాయి. ఆయా రైళ్లకు ఉండే నాలుగు జనరల్ బోగీల్లో ప్రయాణికులు ఆయా స్టేషన్లలో ఎక్కేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. అదనంగా బోగీలు ఏర్పాటు చేయాల్సి అవసరం ఉంది.

నంద్యాల వైపు..

▸▸ నంద్యాల మీదుగా రోజు 25 దాకా రైళ్లు తిరుగుతుంటాయి. 3 వేల మంది ప్రయాణిస్తుంటారు. రూ.3లక్షల వరకు ఆదాయం ఉంటుంది.

▸▸ మచిలీపట్నం- యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్‌కు ఐదు జనరల్ బోగీలు ఉంటాయి. బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు సీట్లు దొరక్క నిల్చొని వెళ్లాల్సిన పరిస్థితి.

▸▸ గుంటూరు- తిరుపతికి ఎక్స్‌ప్రెస్ రైలుకు నాలుగు బోగీలు ఉన్నా మరింత పెంచాలని జనాలు కోరుతున్నారు.

ఆదోని పరిధిలో..

▸▸ ఆదోని ప్రాంతం నుంచి వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు వివిధ ప్రాంతాలకు రైళ్లల్లో తిరుగుతుంటారు. రద్దీగా ఉండే ఆదోనిలో రైలులో సీటు కోసం జనాలు ఇక్కట్లు పడుతున్నారు.

▸▸ ఆదోని రైల్వేస్టేషన్ మీదుగా రోజు 24, వారాంతంలో 32 రైళ్లు తిరుగుతుంటాయి. నిత్యం 6 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. రోజుకు రూ.4.50 లక్షల ఆదాయం వస్తుంది.

▸▸ నాందేడ్- బెంగళూరు, న్యూఢిల్లీ- బెంగళూరు, కోయంబత్తూరు- ముంబయి, ముంబయి- చెన్నై, హైదరాబాద్- తిరుపతి, బెంగళూరు- దాదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆదోని మీదుగా వెళ్తుంటాయి. జనరల్ బోగీలు తక్కువ కారణంగా ఈ రైళ్లలో సీట్లు దొరకడం కష్టమవుతోంది.

(c) eenadu

సంతలో పశువుల కొనుగోలులో జాగ్రత్త

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పశువులను సంతలో కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆళ్లగడ్డ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు వరప్రసాద్ తెలిపారు. పశువులను నిశితంగా పరిశీలించి, ఆరోగ్యకరమైన పశువులను కొనుగోలు చేయాలి.

ఆరోగ్య పరిశీలన: పశువు కళ్లు ప్రకాశవంతంగా, నీరసం లేకుండా ఉండాలి. ముక్కు నుంచి కారడం, దగ్గు, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలి. జ్వరం, వాంతులు, విరేచనాలు, గాయాలతో బాధపడుతున్నవాటిని, చర్మంపై పుండ్లు, రింగు వార్మ్ లేదా చీము కారడం వంటివి ఉండకూడదు.

శారీరక లక్షణాలు: వయసు తనిఖీ చేయాలి (పళ్ల ఆధారంగా వయస్సు అంచనా వేయవచ్చు). కాళ్లు, కీళ్లు బలంగా ఉన్నాయా లేదా చూసుకోవాలి. నడక తడబడరాదు. పాలు ఇచ్చే పశువైతే పాల ఉత్పత్తి స్థితి, మాస్టైటిస్ వంటి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలి. బరువు, శరీరాకృతి సరిగా ఉండాలి.

పళ్ల ఆధారంగా వయస్సు అంచనా..

దూడలు(0-2) ఏళ్లు : పుట్టిన దూడలకు పాల పళ్లు ఉంటాయి. రెండేళ్ల వయసులో పాలపళ్లు పూర్తిగా కనిపిస్తాయి. మూడో సంవత్సరంలో రెండో జత శాశ్వత పళ్లు, నాలుగో ఏడాదిలో మూడో జత, ఐదో ఏడాదిలో నాలుగో (చివరి) జత పళ్లు వస్తాయి. పళ్ల మధ్య సందులు ఏర్పడతాయి. ఇలా పశువుల పళ్ల ఆధారంగా వయస్సు అంచనా వేయవచ్చు.

ఉత్పత్తి సామర్థ్యం: పాడి పశువైతే పాల ఉత్పత్తి వివరాలు యజమాని చెప్పింది నిజమా కాదా అని పరీక్షించుకోవాలి. గేదె, ఆవు దూడలు బలంగా ఉన్నాయో లేదో చూడాలి. దున్న అయితే బలం, పని సామర్థ్యం పరిశీలించాలి.

వ్యాధుల నివారణ: కొనుగోలు చేసే ముందు పశువు టీకాలు (ఎఫ్ఎండీ, హెచ్ఎస్, బీక్యూ, బ్రూసెల్లోసిస్) వేశారో లేదో తెలుసుకోవాలి. పశువుల సంత నుంచి ఇంటికి తీసుకెళ్లే ముందు తప్పనిసరిగా క్వారంటైన్ (కనీసం 15 రోజులు వేరుగా పెట్టి) చూసుకోవాలి. ఈ సమయంలో అంతర్గత వ్యాధులు ఉంటే బయటపడతాయి. పశువు శరీరంపై గోమార్లు లేకుండా చూసుకోవాలి.

పత్రాలు, హామీలు: పశువు అసలు యజమాని దగ్గరి నుంచే కొనుగోలు చేయాలి. మధ్యవర్తుల కారణంగా మోసాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పశువు ఎక్కడి నుంచి వచ్చింది.. వైద్య చరిత్ర ఏమిటి తదితర వివరాలు పూర్తిగా తెలుసుకోవాలి. గర్భంతో ఉన్న ఆవు, గేదె ఎన్ని నెలలు అయిందో కనుక్కోవాలి. అవసరమైతే తనిఖీ చేసి నిర్ధారించుకోవాలి.

మామిడిలో సస్యరక్షణ తప్పనిసరి

రైతేరాజు

మహానంది, న్యూస్‌టుడే: ప్రస్తుతం మామిడి తోటలు మొగ్గ, పూతదశలో ఉన్నాయి. ఈ దశల్లో పూత మాడిపోవటం, రాలిపోవడమేకాక, వివిధ రకాల పురుగులు, తెగుళ్లు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలుగజేస్తాయి. మామిడి రైతులు సమయానుకూలంగా వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మమిడి తోటలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని మహానందిఫారం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం ప్లాంట్ పథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ దీప్తి పేర్కొన్నారు.

● **తామర పురుగు** : మామిడి పూత, కాయల నుంచి రసాన్ని పీల్చి నష్టం కలగజేసే పురుగుల్లో అతి ముఖ్యమైనవి తామర పురుగులు. పిందె ఏర్పడే దశలో పైచర్మం బీటలువారి రాతి మంగు ఏర్పడి కాయ నాణ్యత దెబ్బతింటుంది.

● **నివారణ:** నీలిరంగు జిగురు అట్టలు ఎకరానికి 40-50 ప్రకారం ఏర్పాటు చేసుకోవాలి. పూత ప్రారంభ దశలో తప్పనిసరిగా 5 శాతం వేప గింజల కషాయం లీటరు నీటికి జిగురుతో కలిపి పిచికారీ చేయాలి. పొంగామియా సోపు 7.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే 1.5 గ్రాములు లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి 15-20 రోజుల వ్యవధిలో మందులను మార్చిమార్చి పిచికారీ చేస్తే ఉపయోగం ఉంటుంది.

● **మరిన్ని ఆశించే పురుగులు, తెగుళ్లు:** పిండినల్లి, పండు ఈగ, గొంగళి పురుగు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు, మసి తెగులు, బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు సోకుతాయి. వీటి నివారణకు మందుల వాడకాన్ని తెలుసుకొని ఆచరించి పంటను కాపాడుకోవాలి.

సందేహాలు సమాధానాలు

?: వేరు సెనగ పంటలో పరకలపై గోధుమ రంగు మచ్చలు వస్తున్నాయి. ఆకులు ఎండి పోయి కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి. **-రమణయ్య, పసుపుల**

✔: దీన్ని ఆకుముడత తెగులు, లేదా అగ్గి తెగులు అంటారు. పంట వేసిన 20 రోజులు దాటాక వస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆశించడంతో వస్తుంది. తల్లి పురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలిదశలో ఆకులపై గోధుమ రంగులో మచ్చలు వస్తాయి. ఆకుల లోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల ఉన్న పిల్ల పురుగులు దాగుంటాయి. ఇవి రెండు, మూడు ఆకులు కలిపి గూడు చేసి వాటిలో ఉండి పచ్చదనాన్ని తినేయడంతో ఆకులన్నీ ఎండిపోతాయి. దూరం నుంచి చూస్తే ఆకులు కాలిపోయినట్లు కనిపిస్తాయి. నివారణకు 200 లీటర్ల నీటిలో క్వినాల్‌ఫాస్ 400 మి.లీ, లేక మోనోక్రోటోఫాస్ 320 మి.లీ, లేదా క్లోర్‌పైరిఫాస్ 500 మి.లీ, లేదా నొవల్యూరాన్ 200 మి.లీ. కలిపి కి కలిపి పిచికారీ చేసి నివారించవచ్చు.

-న్యూస్‌టుడే, బనగానపల్లి

జి.ధనలక్ష్మి, శాస్త్రవేత్త, కేవీకే

శనగలో చీడపీడలు- నివారణ చర్యలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రబీలో సీజన్‌లో వర్షాధారంగా రైతులు అత్యధికంగా సాగు చేసే పంటల్లో శనగ ప్రధానమైంది. ఈ ఏడాది సుమారు లక్షా 40 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటను సాగు చేశారు. మొంథా తుపాను అనంతరం అధికంగా పంటను సాగు చేయడంతో ప్రస్తుతం పంట పూత, కాయ దశలో ఉంది. వాతావరణంలో మార్పులతో పంటను చీడపీడలు అధికంగా ఆశించి పంటను దెబ్బతీసి రైతులకు నష్టం కలిగిస్తాయి. రబ్బరు పురుగులు, శనగపచ్చ పురుగులు ఆశించడంతోపాటు ఎండుతెగుళ్లు, వేరుకుళ్ల తెగుళ్లు పంటకు నష్టాన్ని కలిగిస్తాయి. సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

పూత, కాయ దశలో శనగ పైరు

ఇలా చేయాలి.. ● రబ్బరు పురుగులను అరికట్టేందుకు ఇమామెక్టిన్ బెంజోయేట్‌ను నోవాల్యూరాన్ 1.6 మి.లీ, లేదా ఇండాక్సోకార్బ్‌ను నోవాల్యూరాన్ 1.6 మి.లీ. లీటరు నీటిలో కలిపి మొక్క తడిచేలా పిచికారీ చేయాలి. ● శనగపచ్చ పురుగులు అరికట్టేందుకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ, లేదా ల్యామ్డాసైహాలిత్రిన్ 1 మి.లీ, ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ● వేరుకుళ్ల నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పిచికారీ చేయాలి. ● ఎండుతెగుళ్ల నివారణకు స్లోకోరోజ్ 1.5 గ్రా.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేకుంటే టెబుకోనోజల్ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

శ్రీగిరి.. భక్త ఝరి

పంచాక్షరి మంత్రం జపిస్తూ.. భక్తుల నడక సాగింది. చెట్టూచేమ సైతం కదులుతూ.. వారికి స్వాగతం పలికాయి. దారిలో జలపాతాలు దాహం తీర్చాయి. సెలయేటి గలగలలు ఉపశమనం కలిగించాయి. నల్లమల అడవిలోని మహా వృక్షాలు భక్తుల సేద తీర్చాయి. శివనామ స్మరణతో అడుగులు శ్రీగిరి వైపే సాగాయి. కళాకారుల నృత్యాలు అలరించాయి. సాక్షి గణపతిని దర్శించుకున్న భక్తులు శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో గంటల తరబడి ఎదురుచూశారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం నంది సర్కిల్

నడక దారిలో ఓ భక్తురాలు

కంపార్టుమెంట్‌లో వేచి ఉన్న భక్తులు

వివిధ రాష్ట్రాల కళాకారుల నృత్య ప్రదర్శన

భృంగి వాహనంపై శ్రీశైల మల్లన్న

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల రెండో రోజు సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు భృంగి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భృంగి వాహనంపై అధిష్ఠింపజేసి, అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, సాంస్కృతిక కళాకారుల సందడి నడుమ శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. గంగాధర మండపం నుంచి నంది మండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం వైభవోపేతంగా జరిగింది.


భృంగి వాహనంపై విహరిస్తున్న స్వామి అమ్మవారు

సీఎం సహాయనిధి.. పేదలకు వరం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : పేదలు అనారోగ్యానికి గురైతే వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలోని రహదారులు, భవనాల శాఖ అతిథిగృహంలో సోమవారం 12 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి కింద నియోజకవర్గ పరిధిలో 188 మంది బాధితులకు రూ.1.59 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, మండల అధ్యక్షుడు కేటీ వెంకటేశు, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు ఉరుకుందయ్యశెట్టి, ఉపాధ్యక్షులు నరసప్ప, కాశీంవలి, తిరుపతయ్య నాయుడు, కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

బ్యాడిగ మిర్చి గరిష్ఠ ధర రూ.38,509

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం పంట ఉత్పత్తులు పోటెత్తాయి. అత్యధికంగా 1,531 క్వింటాళ్ల వాము దిగుబడులు రాగా.. క్వింటా కనిష్ఠ ధర రూ.2,009, మధ్యస్థం రూ.21,364, గరిష్ఠ ధర రూ.29,595 పలికింది. వాము పోటును క్వింటా రూ.10,309తో వ్యాపారులు కొనుగోలు చేశారు. 4 క్వింటాళ్ల బ్యాడిగ మిర్చి రాగా రికార్డు స్థాయిలో క్వింటా గరిష్ఠ ధర రూ.38,509 పలికింది. మిర్చి దేవనూరు డీలక్స్ రకం రూ.23 వేలు, మిర్చి-341 రకాలు రూ.22,619, సూపర్-10 రకాలు రూ.21,029తో అమ్ముడుపోయాయి. వేరుసెనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.11,009, పూల విత్తనాలు రూ.6,260, ఆముదాలు రూ.5,959, మొక్కజొన్నలు రూ.1,653, కందులు రూ.7,892, కందుల వడకలు రూ.5,058, శనగలు రూ.5,471, ఉల్లి రూ.1,445, కొర్రలు రూ.2,460, మినుములు రూ.8,680, సజ్జలను రూ.2,275తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మహిళకు ఏఆర్ కానిస్టేబుల్ వేధింపులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లా పోలీసుశాఖకు చెందిన ఓ ఏఆర్ కానిస్టేబుల్ నిర్వాకం వివాదాస్పదంగా మారింది. నగరంలోని ఓ పోలీసుస్టేషన్ సీఐ వాహన డ్రైవర్‌గా పనిచేసిన అతడు భర్తకు దూరమైన ఓ మహిళతో కొన్నేళ్లుగా సన్నిహితంగా ఉండేవాడు. ఆమె నుంచి కొంత డబ్బు తీసుకుని తిరిగివ్వకుండా వేధింపులకు గురిచేస్తుండటంతో బాధితురాలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసు అధికారులు ఆయనకు పలుమార్లు మంత్రణం చేసి హెచ్చరించారు. అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో అధికారులు ప్రస్తుతం అతన్ని డ్రైవర్ విధుల నుంచి తొలగించి ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయానికి పంపుతూ చర్యలు తీసుకున్నారు.

ఉరుకుందలో ప్రత్యేక పూజలు

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్నస్వామి ఆలయానికి భక్తులు సోమవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. సామూహిక అభిషేకాలు, హోమాల్లో పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు క్యూలైన్లలో బారులుదీరారు.


విశేష అలంకరణలో స్వామివారు

నంద్యాల- సి జట్టు విజయం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు డీసీఏ స్టేడియంలో జరుగుతున్న ఏసీఏ ఇస్సాక్ మెమోరియల్ అండర్-14 క్రికెట్ పోటీల్లో నంద్యాల- సి జట్టు 36 పరుగుల ఆధిక్యం సాధించింది. సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన నంద్యాల- సి జట్టు 9 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో కలిసి 316 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్‌లో 76 పరుగులు చేసిన కర్నూలు- సి జట్టు రెండో ఇన్నింగ్‌లో 115 పరుగులకే కుప్పకూలింది. 125 పరుగుల తేడాతో నంద్యాల-సి జట్టు విజయం సాధించింది. 71 పరుగులు చేయడంతో పాటు 5 వికెట్లు తీసిన వీరేంద్రనాథ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యాడు. 50 పరుగులు చేసి, 4 వికెట్లు తీయడంతో పాటు ఫీల్డింగ్‌లో రాణించిన ప్రశాంత్‌ను ఆల్ రౌండర్, 5 వికెట్లు తీసిన ధనుష్‌సాయిని ఉత్తమ బౌలర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు కేడీసీఏ మేనేజర్ రమేష్‌బాబు, శిక్షకుడు శేఖర్ ప్రకటించారు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న వీరేంద్రనాథ్

ఆల్ రౌండర్ అవార్డుకు ఎంపికైన ప్రశాంత్

ఉత్తమ బౌలర్‌గా ఎంపికైన ధనుష్‌సాయి

ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రారంభం

ఎ.క్యాంపులోని ఇందిరాగాంధీ మెమోరియల్ నగరపాలకోన్నత పాఠశాల కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో మూడు రోజుల పాటు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అటవీ, దేవాదాయ శాఖల్లో ఫారెస్టు బీట్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ మెయిన్స్, తండేల్ (ఫారెస్టు), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (గ్రేడ్-2 (ఎండోమెంట్) పోస్టుల భర్తీ కోసం ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎ.క్యాంపులోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని బిషప్ చర్చి ఆవరణలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను పరీక్షల సమన్వయ అధికారిణి, డీఆర్వో వెంకటనారాయణమ్మ పరిశీలించారు. మొదటిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో మొత్తం 4,024 మంది అభ్యర్థులకు గాను 2,990 మంది పరీక్షలకు హాజరయ్యారు.

నూతన వంగడాలతో మంచి దిగుబడులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల సాగులో రైతులు వైవిధ్యం పాటిస్తే లాభదాయకంగా ఉంటుందని మారుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా.సహదేవరెడ్డి, కేవీకే సమన్వయకర్త డా.రాఘవేంద్రచౌదరి అన్నారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పంటల మార్పిడి పాటించాలని చెప్పారు. సాగులో అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. ఏడీఏ ఎస్.మహమ్మద్ ఖాద్రీ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు చేయించుకొని వాటి ఆధారంగా ఎరువులు వాడడం ద్వారా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో శివశంకర్, శాస్త్రవేత్తలు శ్రీచందన, తేజకుమార్, ఏఈవో నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మారుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా.సహదేవరెడ్డి

పాఠశాలలో ఫ్యాను ఊడిపడి విద్యార్థులకు గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని మాధవీనగర్‌లో ఉన్న నారాయణ ఉన్నత పాఠశాలలో సోమవారం త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఏడో తరగతి గదిలో అకస్మాత్తుగా పైకప్పు పెచ్చులూడి ఫ్యాను కిందపడింది. అదే ప్రాంతంలో కూర్చున్న విద్యార్థి సాయిచరణ్ నుదిటికి గాయమైంది. మరో విద్యార్థిని భవ్యసాయిశ్రీ చేతికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పాఠశాల నిర్వాహకులు సాయిచరణ్‌కు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు మూడు కుట్లు వేసి చికిత్స చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

గాయపడిన సాయిచరణ్

గోరకల్లుకు రూ.59.50 లక్షలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే : గోరకల్లు జలాశయం నిర్వహణకు రూ.59.50 లక్షలు కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జలాశయం గేట్ల నిర్వహణకు సంబంధించి కర్నూలు సీఈ ప్రభుత్వానికి లేఖ పంపారు. రూ.59.50 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు తేదీ.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన కమీషనర్ తేదీ.07/02/2026 న M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సాలరాజు) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. ప్రజలు ఈ ఆస్తిలోకి అనధికారంగా ప్రవేశించవద్దని లేదా పైన పేర్కొన్న వేర్‌హౌస్ విషయంలో జోక్యం చేసుకోకూడదని దీని ద్వారా హెచ్చరించడమైనది, అలా చేస్తే అది నేరపూరిత చర్య అవుతుంది.

రైతులకు మరియు స్టాక్ యజమానులకు సూచన

భౌతికంగా స్వాధీనం చేసుకుంటున్నప్పుడు, వేర్‌హౌస్‌లో బస్తాల స్టాక్ ఉన్నట్లు కనుగొనబడింది. పైన పేర్కొన్న వేర్‌హౌస్‌లో తమ సరుకు నిల్వ చేసిన రైతులు లేదా ఇతర వ్యక్తులు ఈ క్రింది విధంగా చేయాలి:

వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.

సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).

కావలసిన డాక్యుమెంట్: మీ క్లెయిమ్‌ను నిరూపించడానికి ఒరిజినల్ వేర్‌హౌస్ రసీదును సమర్పించండి.

చివరి తేదీ: ఈ రోజు నుండి 3 రోజులలోపుగా తెలియజేయవలెను.

వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, కోటపాడు గ్రామం, శిరివెల్ల మండలం, నంద్యాల జిల్లా.

క్లెయిమ్ ప్రక్రియ మరియు వేలం నోటీసు

ఇలాంటి క్లెయిమ్‌లు అందిన తర్వాత, సంతృప్తికరమైన ఆధారాల ఆధారంగా అవి సరైనవని తేలితే, ఆ వ్యక్తులు తమ సరుకును ఖాళీ చేయడానికి ఒక తేదీ నిర్ణయించబడుతుంది. పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే, బ్యాంక్ ఆ సరుకును బహిరంగ వేలం వేయడానికి స్వేచ్ఛ కలిగి ఉంటుంది మరియు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంక్ వద్ద ఉంచుతుంది. తమ సరుకును నిల్వ చేసి, 3 రోజులలోపు క్లెయిమ్ చేయని అసలైన వ్యక్తులు, తాము నిల్వ చేసిన వస్తువులకు అనులోమానుపాతంలో ఉన్న మొత్తాన్ని తర్వాత పొందగలరు.

తేది : 09.02.2026
ప్రదేశం: తిరుపతి
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

ఇసుక ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే : మంత్రాలయం మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామ సమీపంలో తుంగభద్ర నది నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ రాఘవేంద్ర (22) అక్కడికక్కడే మృతి చెందారు. నది నుంచి ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. రాఘవేంద్రపై ట్రాక్టర్ ఇంజిన్ పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. అతనికి భార్య పద్మావతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తెలిపారు.

రాఘవేంద్ర (పాత చిత్రం)

నిద్రమత్తు ట్రాక్టర్ చోదకుడి ప్రాణం తీసింది

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో మండల పరిధిలో గంగన్నపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం చెందారు. గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు.. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జి.అగ్రహారం గ్రామానికి చెందిన కురవ హనుమంతు(41) రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి వచ్చి సుబాబుల్ కర్ర నుంచి వచ్చే వ్యర్థాలను ట్రాక్టర్‌లో వేసుకుని పెదనందిపాడు వద్ద ఉన్న కంపెనీకి తరలించే పనిచేసేవాడు. ఈ క్రమంలో పెదనందిపాడు వెళ్లి తిరిగి గంగన్నపాలెం పోలేరమ్మ గుడి ఎదురుగా వచ్చేసరికి నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో ట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. కిందపడిపోయిన హనుమంతుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆయనకు భార్య ఉలిశమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి..

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే : మంత్రాలయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి (43) చనిపోయారు. అతని చొక్కాపై బాషా టైలర్స్. గుంతకల్లు అని ఉందని ఎస్సై మల్లికార్జున తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే మంత్రాలయం పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

వాహనంలో రూ.4 లక్షల చోరీ

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరులో పశువుల సంతకు వచ్చిన ఓ వ్యాపారి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు రూ.4 లక్షలు చోరీ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బనగానపల్లికి చెందిన పశువుల వ్యాపారి అబ్దుల్ సలాం శనివారం రాత్రి వాహనం తీసుకొని ఎమ్మిగనూరుకు వచ్చారు. పశువుల సంత సమీపంలో వాహనం నిలబెట్టారు. ఆదివారం జరిగే సంతలో పశువులు కొనేందుకు రూ.4 లక్షలు తీసుకొచ్చారు. వాహనం క్యాబిన్‌లో నగదు పెట్టి తాళం వేసి నిద్రపోయారు. గుర్తుతెలియని వ్యక్తులు అద్దాలు పగులగొట్టి రూ.4 లక్షలతో ఉడాయించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. కర్నూలుకు చెందిన కటిక కాశీం (44) సోమవారం ద్విచక్ర వాహనంపై నంద్యాల నుంచి కర్నూలుకు వెళ్తూ కాల్వబుగ్గ వద్ద హుసేనాపురానికి చెందిన బసన్నను ఎక్కించుకున్నారు. హుసేనాపురం సమీపంలోకి రాగానే వీరు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన ఇద్దరినీ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో కాశీం మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

Wanted Nurse & PRO's Qualification: Inter, Any Degree, ANM, GNM & B.Sc Nursing. Contact: Vani Hospital. Dhone. ✆ 95155 59593.

Wanted B.Com/ M.Com/ MBA Finance to be Work as field Executive in Kurnool in a Reputed Audit firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail to kowthahr@gmail.com

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత, జీతం + కమీషన్. ✆ 99081 41706.

Wanted నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ హాస్టల్ నందు పని చేయుటకు మ్యాథ్స్ టీచర్స్, ట్యూటర్స్, వంట మనుషులు, వార్డెన్లు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

రీ-సర్వే ఎలా చేశారు..?

దస్త్రాలు పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్

హొళగుంద, న్యూస్‌టుడే: గతంలో భూ రీ-సర్వేలో ఎలా తప్పులు జరిగాయని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, రీ-సర్వేయర్ డీటీ ముకుంద రావు, గ్రామ సర్వేయర్‌పై మండి పడ్డారు. పెద్దగోనేహాళ్ గ్రామంలో సోమవారం పర్యటించారు. గ్రామంలో రీ సర్వేలో చేసిన తప్పులను సరి చేసి, రైతులకు మార్చిలోగా రాజముద్ర ఉన్న పుస్తకాలు పంపిణీ చేయాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు నిజాముద్దీన్‌ను ఆదేశించారు.

సీసీ రహదారుల పరిశీలన

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర, మదనంతపురం గ్రామాల్లో చేపట్టిన సీసీ రహదారులను నాణ్యత పరిశీలన డీఈ ధనిబాబు తనిఖీ చేశారు. యంత్రాల సాయంతో నిర్మాణం చేపట్టిన రోడ్డును అక్కడక్కడ తవ్వి నాణ్యత, ఇతర విషయాలు తెలుసుకున్నారు. నిబంధనల మేరకు పనులు చేపట్టకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

హొళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక పెద్దమసీదు కాలనీలో వారం రోజులుగా కుళాయిల్లో తాగునీరు రావడం లేదు. - **మల్లి, హొళగుంద** ✓: నీటి సరఫరా వాల్వ్‌ల వద్ద లీకేజీ మరమ్మతులు చేయిస్తున్నాం. పూర్తయిన వెంటనే సరఫరా చేస్తాం. - **రాజశేఖర్ గౌడ, పంచాయతీ అభివృద్ధి అధికారి, హొళగుంద**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణ శివారులోని దుబ్బగణపతి ఆలయం వెనుక భాగంలో చెత్త వేస్తున్నారు. - **అంజనయ్య, ఆదోని** ✓: ఆ ప్రాంతంలో పర్యటించి, స్వచ్ఛత పనులు చేయిస్తాం. - **నాసిర్‌హుసేన్, సహాయ కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: యాటకల్లు నుంచి తొగలగల్లు మీదుగా తుర్వగల్లు వరకు ఉన్న రహదారి గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉంది. - **ఓబులేసు, రంగన్న, తొగలగల్లు** ✓: గుంతల్లో మట్టి వేసి, పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - **అంజనయ్య, సర్పంచి, తొగలగల్లు**

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని కొండ వీధిలో కుళాయిలు రాక, పది రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. - **రామాంజనేయులు, చిప్పగిరి** ✓: పైపులైన్ పగిలి పోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. పైపులైన్ మరమ్మతు చేయించి, సరఫరా చేస్తాం. - **దాసరి గోవిందరాజులు, సర్పంచి, చిప్పగిరి**

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని రామనగర్ కాలనీలో మినీ ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. - **శ్రీరాములు, మద్దికెర** ✓: పరిశీలించి వెంటనే మరమ్మతు చేయిస్తాం. - **మయూర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర**

గ్రూప్ 2 విజేతకు సన్మానం

జి ఎర్రగుడి(తుగ్గలి), న్యూస్‌టుడే: జి ఎర్రగుడి గ్రామానికి చెందిన సుధీర్‌కుమార్ గ్రూప్-2 పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. గ్రామస్థులు సోమవారం ఆయనను సన్మానించారు. తెదేపా నాయకులు వెంకటస్వామి, చంద్రశేఖర్, వైకాపా నాయకులు నాగేష్, శ్రీరంగడు వేర్వేరుగా సన్మానించారు.

దేశవ్యాప్త సమ్మె 12న

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఈ నెల 12న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.ఎస్. గోపాల్, తిప్పన్న అన్నారు. ఆదోని పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన బ్యానర్లను ఆ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాసింగ్ విధానం.. పాత కష్టాలు యథాతథం

● ఆదోని మార్కెట్ యార్డులో మళ్లీ అమలు
● రైతులకు తప్పని పడిగాపులు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్నదాతలకు మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయి. వేరుసెనగ వ్యాపారాల్లో పాసింగ్ విధానం అమలవుతోంది. గతేడాది ఆగస్టులో ఈ విధానాన్ని స్వస్తి పలకాలని యార్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పది రోజుల పాటు యార్డులో వేరుసెనగ వ్యాపారాలు స్తంభించాయి. అధికారులు, వ్యాపారుల మధ్య చర్చల అనంతరం పాసింగ్ విధానం లేకుండా వేరుసెనగ కొనుగోళ్లకు ముందుకొచ్చారు. ప్రస్తుతం పాసింగ్ విధానం అమలవుతోంది.

ఆలస్యంగా తూకాలు

పాసింగ్ విధానం వల్ల అష్టకష్టాలు తప్పడం లేదు. ఉదయం వచ్చిన రైతులు సాయంత్రం వరకు పడిగాపులు కాయక తప్పడం లేదు. గ్రామాల నుంచి యార్డుకు తెచ్చిన దిగుబడులను రైతు ఈ-నామ్ టెండర్ కోసం కుప్పగా పోయాలి. సరకును బట్టి ధర చెప్పి, దక్కించుకున్న వ్యాపారి వెంటనే తరలించుకోవాలి. అలా కాకుండా, టెండర్ ధర ప్రకటించాక, దిగుబడులను ఆరబోసి.. ఆలస్యంగా తూకాలు వేస్తున్నారు. మార్కెట్ యార్డు చట్టాల్లోనే లేని విధానాన్ని అనధికారికంగా ఇక్కడి యార్డులో అమలు చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రెండు మూడు వేల బస్తాల మేర సరకు అమ్మకానికి వస్తోంది. అదే సీజన్ సమయంలో వేల సంచుల సరకు అమ్మకానికి వస్తుంది.

మారని తీరు

పాసింగ్ విధానం లేకుండా కొనుగోలు చేసిన వ్యాపారులు.. మళ్లీ పాత పాటే పాడుతున్నారు. వ్యాపారులు టెండర్ ప్రక్రియ అనంతరం ఆలస్యంగా సంచులివ్వడం, ఈ

గ్రేడింగ్ అనంతరం సరకును సంచుల్లో నింపుతున్న హమాలీలు

లోపు ప్రైవేటు కూలీలను పంపి, కుప్పగా ఉన్న వేరుసెనగ దిగుబడులను ఆరబెడతారు. తర్వాత శుభ్రం చేసి, సంచుల్లో నింపుతారు. టెండర్ వేసే సమయంలో సరకు నాణ్యతను పరిశీలించి ధర వేస్తారు.. తీరా దక్కించుకున్న సరకును పూర్తిగా శుభ్రం (గ్రేడింగ్) చేశాకే తూకాలు వేసి, తీసుకెళ్తున్నారు. దీని వల్ల రైతులకు సమయం వృథాతో పాటు చేసుకున్న గ్రేడింగ్ వల్ల రైతుకు అధిక ధర చెల్లిస్తారా? అంటే అదీ లేదు. వేసిన పాత ధరతోనే సరిపెడతారు. కూలీ ఖర్చులన్నీ రైతులే భరించాలి. కొన్న సరకుకు వెంటనే నగదు చెల్లించాలంటే.. నూటికి రెండు శాతం కమీషన్ కోత తప్పదు. ఇలా శ్రమ, సమయంతో పాటు ఆర్థికంగానూ నష్టపోక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. పాసింగ్ విధానం ఎక్కడా లేదని, పక్కన ఉన్న ఎమ్మిగనూరు యార్డులో సైతం వ్యాపారులు సరకు ఉన్నది ఉన్నట్లు కొనుగోలు చేస్తారన్నారు. ఆదోని యార్డులో మాత్రం కొర్రీలు వేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఆదోని యార్డుకు రావాల్సిన వేరుసెనగ దిగుబడులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయి. ఇలాగే కొనసాగితే, యార్డు ఉనికికే ప్రమాదం తప్పేలా లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యార్డు అధికార యంత్రాంగం, పాలకులు దీనిపై దృష్టి సారించి.. పాసింగ్ విధానం లేకుండా చేయాలని రైతులు కోరుతున్నారు.

అన్నివిధాలా నష్టపోతున్నాం

- సాధన్న, కొత్తపేట (హొళగుంద)

ఎకరాకు రూ.60 వేలు పెట్టుబడితో వేరుసెనగ సాగు చేశా. చేతికి 26 బస్తాల దిగుబడి వచ్చింది. వీటిని ఆదోని మార్కెట్ యార్డులో విక్రయించేందుకు తెచ్చా. క్వింటాలు రూ.7,481 పలికింది. టెండరైన వెంటనే సరకు తూకాలు వేయకుండా.. ఆరబోసి, శుభ్రం చేశాకే వేస్తున్నారు. దీని వల్ల మేము అన్ని విధాలా నష్టపోతున్నాం. ఏ యార్డులో లేని విధానం ఇక్కడ అమలు చేయడం సరికాదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి.. ఈ విధానానికి స్వస్తి పలికేలా చేయాలి.

జాతరలో జాగ్రత్తలు అవసరం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ జాతర సందర్భంగా వివిధ వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చే మహిళలు అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ సీఐ జయన్న సూచించారు. జాతరలో అధిక సంఖ్యలో కిక్కిరిసి వెళ్లే సమయంలో వారి విలువైన బంగారు ఆభరణాలు, ఇతర నగదు, చరవాణులు చోరీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అనుమానాస్పదంగా తిరుగున్న వారి వివరాలు పోలీసులకు తెలపాలన్నారు.

ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం సరికాదు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని భాజపా నియోజకవర్గ కో-కన్వీనర్ నాగరాజు గౌడ్ తెలిపారు. పట్టణంలో ఆలూరు వైపు రహదారిలో 167వ జాతీయ రహదారిని కొందరు ధ్వంసం చేసి, వాటికి అనుకూలంగా సీసీ కల్వర్టు నిర్మిస్తున్నారు. విషయం తెలిసి ఆ పార్టీ నాయకులు సోమవారం నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పంజాపోల్ ప్రాంతంలో మురుగు నీటి వంక రక్షణ గోడలు పెంచి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వెంకన్న, సత్యనారాయణ సురేష్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, మహాదేవ్, రవిశంకర్, మాబాషా, నాగార్జున, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యార్డు మాజీ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్ మృతి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్, తెదేపా సీనియర్ నాయకుడు ఫక్రుద్దీన్(75) అనారోగ్యంతో సోమవారం రాయచూరులో మృతిచెందారు. ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, భాస్కర్‌రెడ్డి, కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప సంతాపం తెలిపారు.

మట్కా నిర్వాహకుల బైండోవర్

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: మట్కా నిర్వహిస్తున్న ఐదుగురు మట్కా బీటర్లపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైన 'అంకెల గారడీ.. జీవితాలు చేజారి' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన సీఐ మట్కాబీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి బైండోవర్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించకుండా మరో ఆరుగురిపై సైతం బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. పట్టణంలో మట్కా, క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

పల్లె వీడి.. పట్టణాలకు పయనం

పశ్చిమ ప్రాంతం నుంచి కూలీలు వలసలు వెళ్తూనే ఉన్నారు. రాంపల్లి గ్రామం నుంచి కూలీలు మూటా ముల్లె సర్దుకొని పట్టణాలకు బయల్దేరారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లో మిరప కాయలు తీసేందుకు వెళ్తున్నట్లు కూలీలు తెలిపారు. ఈ ప్రాంతంలో ఏడాదిలో ఆరు నెలలే కూలీలకు పనులుంటాయి. వర్షాకాలం మాత్రమే ఇక్కడ కూలీలకు వ్యవసాయ పనులు ఉంటాయి. అప్పటి వరకు తెలంగాణ, గుంటూరు, రాయచూరు వంటి ప్రాంతాలకు ఏటా వలస వెళ్తుంటారు. వర్షాలు ప్రారంభం కాగానే తిరిగి గ్రామాలకు చేరుకొంటారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ, తుగ్గలి

భారీ వాహనం.. తప్పని అంతరాయం

ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదోని పట్టణ శివారులో జాతీయ బైపాస్ రహదారి-167 నిర్మించారు. గత నెలలో ఈ రహదారిని అందుబాటులోకి తెచ్చారు. కర్ణాటక ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే భారీ వాహనాలు మాత్రం బైపాస్ రహదారి మీదుగా కాకుండా పట్టణ దారుల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. ఫలితంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతూనే ఉంది. పోలీసు అధికారులు స్పందించి భారీ వాహనాలను పట్టణం మీదుగా వెళ్లకుండా నియంత్రించాలని పుర ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

ఎనిమిది నెలలుగా తిప్పుతున్నారు

◆ ఉప తహసీల్దారును నిలదీసిన బాధితులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని బైపాస్ రహదారి నిర్మాణంలో 30 చదరపు గజాల స్థలం పోయిందని, ఎనిమిది నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, ఇంతవరకు పరిహారం అందలేదని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆదోని మండలం గొనబావి గ్రామానికి చెందిన నరసమ్మ, లక్ష్మన్న, భాగ్యలక్ష్మి అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉప తహసీల్దారు కౌసర్ బానును కుటుంబ సభ్యులు నిలదీశారు. తమ సమస్యను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదోని- ఆలూరు బైపాస్ కోసం భూ సేకరణలో భాగంగా.. ఆదోని మండలం మండిగిరి గ్రామ పరిధిలో రాఘవేంద్ర ఎస్టేట్‌లో ప్లాట్ నెంబర్ 100లో 30 చదరపు గజాలు తీసుకున్నారు. పరిహారం కోసం పలుసార్లు విన్నవించినా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సబ్ కలెక్టర్‌ను మూడు సార్లు కలిసినా న్యాయం జరగడం లేదన్నారు. మా తండ్రి లక్ష్మన్నకు ఆరోగ్యం సరిగా లేదని, నడవటం కూడా కష్టంగా ఉందని కుమార్తె భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తాను తిరుపతిలో చదువుతున్నానని, పరిహారం కోసం వచ్చామన్నారు. అధికారులు మాత్రం తమ చేతుల్లో లేదని తప్పించుకుంటున్నారని వాపోయారు.

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పత్రాలు చూపుతున్న భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు

ఆదోని కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం కమిషనర్‌గా నయూమ్ అహ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న కృష్ణ అమరావతి సీఆర్‌డీఏ విభాగానికి బదిలీ అయ్యారు. నూతన కమిషనర్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

నయూమ్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నరసింహులు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: భాజపా కిసాన్ మోర్చా ఆదోని మండల అధ్యక్షుడిగా నరసింహులు ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాలతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్‌సింగ్, మండల ఉపాధ్యక్షులు నాగప్ప, కార్యదర్శి ఆంజనేయులు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తండ్రి, కుమారుడి అదృశ్యం

హొళగుంద, న్యూస్‌టుడే: పెద్దహ్యాట గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు అదృశ్యమైనట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్‌నాయక్ సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన హుసేని బసాపురం గ్రామానికి చెందిన ఉలిగమ్మతో ఆరు సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వీరి రెండేళ్ల కుమారుడు మల్లికార్జున ఉన్నాడు. ఈ నెల 7న భార్యతో గొడవ పడి, మనస్తాపం చెంది, ఎవరికీ చెప్పకుండా.. కుమారుడిని తీసుకొని హుసేని వెళ్లిపోయారు. భార్య, కుటుంబ సభ్యులు గాలించినా ఫలితం లేకపోయింది.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోనిలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టు ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వండ్లపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి వెంకటాద్రికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 20 రోజుల జైలు శిక్ష, అనంతపురం జిల్లా శింగనమల మండలం పెరవలి గ్రామానికి చెందిన చాకలి నాగేంద్రకు 15 రోజుల జైలు శిక్ష విధించారు. శిక్షపడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆదోని ప్రత్యేక ఉప కారాగారానికి తరలించారు.

పేదల పక్షాన కూటమి ప్రభుత్వం

ఆలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహ ఆవరణలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.49,14,467 మంజూరైందని చెప్పారు. పలు కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్, ఆలూరు మండల కన్వీనర్ కటారు కొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మంజూరు పత్రాలు అందిస్తున్న వైకుంఠం జ్యోతి

కీరా.. చిత్రం ఔరా!

చిత్రకారుడు ఎన్.కీరాను సన్మానిస్తున్న అతిథులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఎన్.కీరాకు గోల్డెన్ స్ట్రోక్ అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్ నగరంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళా విలువలు అనే అంశంపై నిర్వహించిన ఈ ప్రదర్శనలో 350 మంది చిత్రకారులు పాల్గొనగా.. 40 ఉత్తమ చిత్రాలు ఎంపిక చేసి ప్రదర్శనలో ఉంచారు. చిత్రాలను పరిశీలించిన అతిథులు రచయిత బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్, ఏపీ సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్మన్ తేజస్వి పొపాటి, దక్షిణకాళీ చిత్రం కథానాయకుడు సుబ్బు చంద్రగిరి, కవి సుబ్బు ఆర్.వి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

జల్లికట్టు చిత్రం

చోరీకి యత్నం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని డీఎస్పీ బంగ్లా సమీపంలో ఉంటున్న కృష్ణ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. గుర్తించిన స్థానికులు కేకలు వేయడంతో దొంగలు తప్పించుకెళ్లారన్నారు. కృష్ణ ఇంటి ప్రధాన ద్వారానికి వేసిన తాళం పగలగొట్టారని, ఆ తర్వాత లోపల ఉన్న మరో తలుపు తెరిచేందుకు ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు.

కంకర యంత్రం చోరీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు ఇస్వీ రహదారి సమీపంలో ఉంచిన కంకర యంత్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు ఒకటో పట్టణ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. కంకర యంత్రం యజమాని షరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

క్రైం కార్నర్

దేవనకొండ, న్యూస్‌టుడే: తెర్నేకల్ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మూడు ఇసుక టాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వీఆర్‌ఏ రాందాస్ మృతికి సంతాపం

శంకరబండ, (ఆస్పరి), న్యూస్‌టుడే: శంకరబండ గ్రామానికి చెందిన వీఆర్‌ఏ తలారి రాందాస్(58) మృతికి తహసీల్దారు రామేశ్వరరెడ్డి సంతాపం తెలిపారు. రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య రామలక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.25 వేలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు రంగస్వామి, వీఆర్వో మాబు, తదితరులు పాల్గొన్నారు.

నిద్రమత్తు వీడాలి.. క్షేమంగా గమ్యం చేరాలి

◆ ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో 'స్టాప్, వాష్ అండ్ గో'

రహదారి ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తూ.. ప్రాణాలు కోల్పోతున్నారు. మితిమీరిన వేగం, కనీస నిబంధనలు పాటించకపోవడం, ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం, గోతుల రహదారులు, నిర్లక్ష్యంగా చోదకం.. వెరసి ప్రాణాలను బలిగొంటున్నాయి. ఎదుటి వారి తప్పులకు నిండు ప్రాణాలు బలవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'స్టాప్, వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించింది. నిద్ర వచ్చినట్లు అనిపిస్తే.. అలాగే డ్రైవింగ్ కొనసాగించకుండా.. కచ్చితంగా వాహనం నిలిపి ముఖం కడుక్కోవాలన్నారు. ఆయా దారుల్లో ఎక్కువగా ప్రమాదాలు జరిగే సమయాల్లో వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు నిద్ర వచ్చిన సమయంలో వాహనాన్ని రహదారి పక్కన నిలిపి ముఖం కడుక్కోవాలని.. ప్రత్యక్షంగా కార్యక్రమం చేపట్టారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: సుదూర ప్రయాణాలు చేసే వాహన చోదకులు నిద్రమత్తులో వాహనాలు నడపరాదని ఆదోని ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ అన్నారు. ఆదోని పట్టణంలోని జాతీయ రహదారి-167పై కారు, లారీ చోదకులకు ముఖం కడిగించి, అవగాహన కల్పించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, హుబ్బళ్లి, ధార్వాడ, బళ్లారి, శివమొగ్గ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనం కోసం వందలాది కార్లు ఆదోని మీదుగా రాకపోకలు సాగిస్తాయి. శనివారం రాత్రంతా వాహనాలు నడిపి.. మళ్లీ ఆదివారం మధ్యాహ్నం నడపడంతో డ్రైవర్లు నిద్రమత్తులో ఉంటారు. వీరి ప్రయాణాలు సాఫీగా సాగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరులోని 167వ జాతీయ రహదారిలో లారీలు, బస్సుల చోదకులకు ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్సై మన్మథవిజయ్ ముఖాలు కడిగించారు. కార్యక్రమంలో సిబ్బంది నగేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి-44లోని అమకతాడు టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు నిలిపి, పోలీసు సిబ్బంది సహకారంతో చోదకుల ముఖాలు కడిగించారు.

జొన్నగిరి(తుగ్గలి), న్యూస్‌టుడే: గుత్తి- పత్తికొండ ప్రధాన రహదారిలో జొన్నగిరి ఎస్సై మల్లికార్జున, సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. అర్ధరాత్రి ఈ మార్గంలో బెంగళూరు నుంచి మంత్రాలయానికి నిత్యం బస్సులు, సొంత వాహనాల్లో భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులు, కార్లను ఆపి.. వాహన చోదకులకు ముఖం కడిగించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ

మూడో స్థానంలో నిలిచిన ఆదోని ఫిలిప్స్ కబడ్డీ జట్టు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: కోసిగి యల్లమ్మవ్వ జాతర పురస్కరించుకొని ఈ నెల 8, 9 తేదీల్లో కోసిగిలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఆదోని ఫిలిప్స్ జట్టు సభ్యులు మూడో స్థానంలో నిలిచినట్లు కబడ్డీ జిల్లా అసోసియేట్ సహాయ కార్యదర్శి అమర్‌ప్రకాశ్ తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతి గోనెగండ్ల జట్టు, రెండో బహుమతి జిహ్వేశ్వర జట్టు, మూడో బహుమతి ఆదోని ఫిలిప్స్ జట్లు నిలిచాయన్నారు. క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

టవర్ నిర్మాణ పనులు అడ్డగించిన రైతులు

రైతులతో మాట్లాడుతున్న పోలీసు, రెవెన్యూ అధికారులు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండలంలో 400 కేవీ విద్యుత్తు లైన్ కోసం ఏర్పాటు చేస్తున్న టవర్ నిర్మాణ పనులను రోళ్లపాడు తండా రైతులు సోమవారం అడ్డుకొన్నారు. పరిహారం సరిపోలేదని రైతులు పనులు అడ్డగిస్తున్నారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాలు మేరకు తహసీల్దారు రవి, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున సిబ్బంది రైతుల పొలాల వద్దకు వెళ్లారు. టవర్ నిర్మాణం చేస్తున్న పొలం యజమానికి ప్రభుత్వం సూచించిన పరిహారం కంటే ఎక్కువే చెల్లించామని, టవర్ నిర్మాణానికి ఒప్పందం చేసుకొని, పరిహారం తీసుకొని, సగం పనులు అయిన తరువాత అడ్డుకొంటున్నారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పడంతో కొందరు రైతులు టవర్ నిర్మాణానికి అంగీకరించారు.

(c) eenadu

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే దస్తగిరి

గూడూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సోమవారం ఆయన తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.4,82,741 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే దస్తగిరి, కేడీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

కార్మికులను రెగ్యులర్ చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు బస్సులను ఆర్టీసీ ద్వారా నడపాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ అనుబంధ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్‌బాషా డిమాండు చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పని విధానం ఉండేలా చూడాలన్నారు. తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. నేతలు అంజనేయులు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యుడికి సన్మానం

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శుక్లాల శస్త్రచికిత్సలు అధికంగా చేసి ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందిన చిరంజీవిని నోడల్ అధికారి బాలాజీ, తోటి వైద్యులు, సిబ్బంది సోమవారం సన్మానించారు. నోడల్ అధికారి మాట్లాడుతూ చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రిపై రోగుల్లో నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. ఇలాగే కొనసాగించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574313

?: నాగలదిన్నె కొత్త కాలనీలో కలుషిత నీరు సరఫరా అవుతోంది. నీరు శుద్ధి చేసి సరఫరా చేయాలి. - బాషా

✓: సంబంధిత అధికారులకు విషయం తెలియజేస్తాం. నీరు శుద్ధిచేసి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. - నాసన్న, పంచాయతీ కార్యదర్శి

?: నందవరంలోని పంపాపతి స్వామి దేవాలయం వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. తొలగించాలి. - విశ్వనాథ్

✓: త్వరలో సమస్యను పరిష్కరించేలా చూస్తాం. - సందీప్, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, నందవరం

?: కోసిగిలోని నాడిగేనిగేరిలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. మురుగు నిలిచి భరించరాని దుర్వాసన వస్తోంది. - మహేష్

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. - రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, కోసిగి

?: గాంధీనగర్‌లో కల్వర్టుకు రంధ్రం పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - రాజేంద్ర

✓: ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం - రాజునాయక్, డీఈ - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పోస్టు డబ్బాలో లేఖలు వేస్తున్న నాయకులు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరులో యూటీఎఫ్ నాయకులు సోమవారం పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల ఆర్థిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరుతూ కార్డులను పోస్టు డబ్బాల్లో వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య, ప్రశాంత్, భూపాల్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగమేళా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: యువతీయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో మెగా ఉద్యోగ మేళాను ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జాబ్‌మేళాకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగుల దృష్టిలో ఉంచుకొని వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రైతుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా నేత హనుమంతు ఆరోపించారు. పట్టణంలో సోమవారం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు, వ్యవసాయ రంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని డిమాండు చేశారు. సంఘం నేతలు రాఘవరెడ్డి, గోవిందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బడి వదిలి.. సుగ్గికి కదిలి

☛ చదువుకు విద్యార్థుల దూరం

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పశ్చిమాన వలసలు ఆగడం లేదు. ప్రకృతి సహకరించకపోవడంతోపాటు వ్యవసాయ పనులు అంతంతమాత్రంగానే ఉండటంతో చాలా మంది బతుకుదెరువు నిమిత్తం ఇతర ప్రాంతాలకు సుగ్గిబాట పడుతున్నారు.

హాల్వి: జడ్పీ పాఠశాలలో పాఠాలు వింటున్న విద్యార్థులు

పరిశీలన

70 వేల మందికిపైగా ...

మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఉపాధి నిమిత్తం గుంటూరు, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు వలస బాట పట్టారు. ఇప్పటికే 70 వేల మందికిపైగా వివిధ ప్రాంతాలకు పయనమయ్యారు. గతేడాది అతివృష్టి, అనావృష్టితో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రబీలో సాగునీరు సమృద్ధిగా అందుతుందని భావించినా దిగుబడులు రాక నిలిచిపోవడంతో జనానికి వలసే శరణ్యమైంది.

పాఠశాలలకు వెళ్లక

- కౌతాళం మండలంలోని హాల్వి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1,035 మంది విద్యార్థులుండగా.. వారం నుంచి 700-800 మంది మాత్రమే వస్తున్నారు. చాలామంది తమ తల్లిదండ్రుల వెంట వెళ్లిపోయారు.
- కౌతాళం మండలం చూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 254 మంది విద్యార్థులుండగా నిత్యం 195 మంది హాజరవుతున్నారు. 50 నుంచి 60 మంది వలసబాటలో ఉన్నారు.

గ్రామాలన్నీ ఖాళీ

- కోసిగి మండల పరిధిలోని కోసిగి, పల్లెపాడు, చింతకుంట, దొడ్డి బెళగల్, చిన్నభూంపల్లి, ఐరన్‌గల్ తదితర గ్రామాల నుంచి 40 వేల మంది వెళ్లారు.
- కౌతాళం మండలంలోని గోతులదొడ్డి, హాల్వి, గుడికంబాళి, వల్లూరు, పొదలకుంట, మదిరె, కాత్రికి తదితర ప్రాంతాల చెందిన సుమారు 20 వేల మంది వలసబాట పట్టారు.
- మంత్రాలయం మండలంలో సుమారు 3 వేల మంది సుగ్గిబాట పట్టడం గమనార్హం.

పది విద్యార్థుల గైర్హాజరు

పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంబళం ఉన్నత పాఠశాలలో 340 మంది విద్యార్థులు ఉండగా సోమవారం 227 మంది మాత్రమే హాజరయ్యారు. 113 మంది గైర్హాజరయ్యారు. వీరంతా వలసబాట పట్టినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. పదో తరగతిలో 55 మంది ఉండగా 12 మంది గైర్హాజరయ్యారు. వీరిలో ఆరుగురు వలస బాట పట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని ఏఐటీయూసీ నేత తిమ్మగురుడు అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. కొత్త కార్మిక కోడ్లు తీసుకురావడం దారుణమని, దీనిని నిరసిస్తూ 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఐటీయూ నేత రాముడు, ఐఎఫ్‌టీయూ నేత ప్రసాద్, సీపీఐ నేతలు భాస్కర్‌యాదవ్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, ఏఐటీయూసీ నేతలు సుధాకర్, గోపాల్, సీఐటీయూ నాయకుడు రాముడు తదితరులు సోమవారం కోసిగిలో పిలుపునిచ్చారు.

స్థలాన్ని సర్వే చేస్తాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో కోటలవద్ద చుట్టుపక్కల ఆక్రమణ చేసుకున్న దబ్బలను మున్సిపల్ అధికారులు ఖాళీచేయ తొలగించాలని.. ఈ స్థలం భక్త ఆంజనేయస్వామి ఆలయానికి చెందినదిగా (కోటబురుజు) వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కంచె ఏర్పాటు చేశారు. సర్వే నంబరు 321లో ఉన్న 32 సెంట్ల స్థలం దేవాలయానికి చెందిందని సభ్యులు సత్యనారాయణరెడ్డి తదితరులు తెలిపారు. కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ సర్వే చేయిస్తామని పేర్కొన్నారు.

అడుగు వేయలేక.. అడగలేక

బైలుప్పల గ్రామంలోని బీసీ కాలనీలో రెండేళ్ల కిందట కాల్వలు ఏర్పాటు చేయకుండానే రహదారి నిర్మించారు. ఫలితంగా మురుగు నీరు వెళ్లే దారి లేక రహదారిపైనే ప్రవహిస్తోంది. చివరికి జనం మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

ధర నేలచూపు.. రైతుల బేలచూపు

ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, కోసిగి, ఆస్పరి తదితర మండలాల్లో 100 ఎకరాలకు పైగా రైతులు వంకాయ సాగు చేసినట్లు అంచనా. ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం ధర లేకపోవడంతో రైతులు కుదేలవుతున్నారు. హనుమాపురానికి చెందిన ఈరన్న అనే రైతు వంకాయలు తెంపి అమ్మేందుకు మార్కెట్‌కు తీసుకెళ్తే కూలీ ఖర్చులు కూడా రాలేదు. దీంతో మేకలకు వదిలేశారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

మాదారి.. అడ్డొస్తే అంతేమరి

మండల పరిధిలోని హాల్వి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. జనాలపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా బడికి వెళ్లే పిల్లలను కరుస్తుండటంతో వారు భయాందోళన చెందుతున్నారు. అధికారులు సైతం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - మంత్రాలయం గ్రామీణం (కౌతాళం)

అమ్మకు పరీక్ష

ఎమ్మిగనూరులోని ప్రభుత్వ ఆసుపత్రి సోమవారం గర్భిణులతో కిటకిటలాడింది. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కింద గర్భిణులకు ఉచిత స్కానింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గర్భిణులు ఉదయం 9 గంటలకే ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు సుజిత, ఫాతిమా, శైలజలు గర్భిణులకు మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 555 మందికి స్కానింగ్ చేశారు. మార్నింగ్ వాకింగ్ క్లబ్ (ఫ్రెండ్స్) నిర్వాహకులు ఉచితంగా భోజనం పెట్టారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం

గూడూరు, గ్రామీణం, న్యూస్‌టుడే : పిల్లలు, గర్భిణులకు అవసరమైన పోషకాలు అందినప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారని సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి రఘు అన్నారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు షఫీయా బేగం, సుప్రియ, స్టాఫ్ నర్సు అంజలి తదితరులు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై ఫిర్యాదు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అల్వాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం భవనం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉప ఎంపీపీ వెంకట్రామిరెడ్డి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో 160 సర్వే నంబరులో వాగు పోరంబోకు స్థలం ఉందన్నారు. ఇందులో ఇదివరకే రైతుసేవా కేంద్రం, ఆరోగ్య కేంద్రం భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. గతంలో అంగన్‌వాడీ భవనం కోసం ఎనిమిది సెంట్ల స్థలాన్ని కేటాయించినట్లు పేర్కొన్నారు. కాశీంవలి అనే వ్యక్తికి గోకులం షెడ్డు నిర్మాణం కోసం ఇదే స్థలాన్ని చూపారని.. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయించామని పేర్కొన్నారు. ఖాళీ చేయించి అంగన్‌వాడీ భవన నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు.

12 నుంచి ఉత్సవాలు ప్రారంభం

నందవరం (పూలచింత), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూలచింత గ్రామంలో బండేగురుస్వామి ఉత్సవాలు ఈనెల 12న ప్రారంభమవుతాయని పీఠాధిపతి వరబండేగురుస్వామి సోమవారం తెలిపారు. గురువారం ఉదయం 6 నుంచి 8.30 వరకు ప్రత్యేక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆరాధనోత్సవం, సుప్రభాతసేవ, రుద్రాభిషేకం, రథోత్సవం తదితరాలు జరుగుతాయని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండల కేంద్రంలోని శివప్పనగర్‌లో కొరవంజమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప సోమవారం రూ.21 వేలు విరాళంగా అందజేశారు. ఆలయాల నిర్మాణాలకు చేయూత ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. తెదేపా నాయకులు కాశీవిశ్వనాథ్, రాజాబాబు, చిరంజీవి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం అండ

ఆలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహ ఆవరణలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

హ్యాకథాన్-2.0లో ప్రతిభ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2.0లో 25వ విభాగంలో

ముఖ్యమంత్రితో ఎర్రకోట కళాశాల విద్యార్థులు

ఎర్రకోట సెయింట్‌జాన్స్ విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వడం తమ కళాశాలకు ఎంతో గర్వంగా ఉందని ప్రిన్సిపల్ సుధాకర్ అన్నారు. ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను సోమవారం కళాశాలలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ ఫైనల్ రౌండ్‌ను విజయవాడ సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారని చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఎర్రకోట సెయింట్‌జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక ప్రతిభ చాటారని తెలిపారు. మరుసటి రోజు అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికను వివరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో బస్సు నడపాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే : మండలంలోని నెరుడుప్పల గ్రామానికి బస్సు సకాలంలో రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఆందోళన చేశారు. గ్రామం నుంచి సుమారు 40 మంది గోనెగండ్లలోని ఆదర్శ, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్నారని చెప్పారు. బస్సు ఆలస్యంగా వస్తుండటంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే సకాలంలో నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతరలో భక్తుల సందడి

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగిలో వెలసిన శ్రీ రేణుకా యల్లమ్మవ్వ జాతర నేపథ్యంలో మూడో రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. వివిధ సామగ్రి

గాజులు కొనుగోలు చేస్తున్న జనం

కొనుగోలుకు జనం బారులుదీరారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకున్నారు.

ఉపాధి పనులు చూపుతాం

సి.బెళగల్, న్యూస్‌టుడే : గ్రామాల నుంచి జనం వలస వెళ్లకుండా పలు గ్రామాల్లో ఉపాధి చూపుతామని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో ఏపీవో రామన్న అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. అందరికీ పనులు చూపాలని చెప్పారు. కూలీలకు చెల్లించాల్సిన ఉపాధి బిల్లుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో రాణెమ్మ

ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గురజాల రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 15న నిర్వహించే మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశించారు. పురపాలక సంఘం కార్యాలయంలో గురజాల, గంజహళ్లి అధికారులు, కమిటీ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుజాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్తు, ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. పండగ రోజు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా నాగలదిన్నె వద్ద పార్కింగ్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఈనెల 23న గంజహళ్లి బడేసాబ్‌స్వామి ఉరుసు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణ తప్పనిసరి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కల్లపరి ఉన్నత పాఠశాలలో కంటి చూపు

కంటి అద్దాలు అందుకున్న విద్యార్థులు

సమస్యతో బాధపడుతున్న పలువురు విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్ల అద్దాలు అందజేసిందని ప్రధానోపాధ్యాయుడు శాంతమూర్తి తెలిపారు. వైద్యుడు సంపత్‌కుమార్ సోమవారం పాఠశాలకు చేరుకుని వీటిని అందజేసినట్లు చెప్పారు. చరవాణులు, టీవీలను ఎక్కువగా చూడకూడదని పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని కల్లుకుంట గ్రామంలో సోమవారం ఉరుసు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ఉదయం ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకొన్నారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కల్లుకుంట గ్రామంలో ఉరుసు నేపథ్యంలో అన్నదానానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రూ.10 వేల విరాళం అందించినట్లు సర్పంచి ఇస్మాయిల్ తెలిపారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తహసీల్దారు లేకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారని రాయలసీమ విద్యార్థి సంఘం నేత ఖాజా ఆరోపించారు. ఆయన సోమవారం మాట్లాడుతూ రెగ్యులర్ అధికారి లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని అన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని తహసీల్దారు పి.రాజేశ్వరి అన్నారు. తిప్పనూరు గ్రామంలోని సచివాలయం వద్ద సోమవారం ప్రదర్శన జరిపారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రాఘవేంద్ర, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: రాత్రి వేళలో ఓ ఎద్దు కాలును గుర్తుతెలియని వ్యక్తులు నరికిన ఘటన కోసిగిలో ఆదివారం జరిగింది. 3వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన ప్రభాకర్‌కు రెండు ఎద్దులు ఉన్నాయి. ఒక ఎద్దు కాలును నరకడంతో నడవలేకపోతోందని.. వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోసిగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలకల్ (సి.బెళగల్) న్యూస్‌టుడే: మహిళలను వేధిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ఎస్సై వేణుగోపాల్‌రాజ పేర్కొన్నారు. పోలకల్ గ్రామంలో సోమవారం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని కోరారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరులోని రోడ్లు, భవనాల శాఖలో గతంలో పనిచేసిన డీఈ శంకర్‌రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో విచారణ అధికారిగా శశికుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన జక్కయ్య.. ఎమ్మిగనూరు మండలం సోగనూరులో చర్చి నిర్మాణానికి తనవంతు సాయంగా రూ.20 వేలు ఇచ్చారు.

కొత్తకోట (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోట గ్రామంలో పశువైద్యాధికారిగా పి.చంద్రశేఖరరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను పలువురు అభినందించారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: నిత్యం వ్యాయామం చేస్తే కండరాలు పటిష్టమవుతాయని ఫిజియోథెరపిస్టు వీరేశ్ పేర్కొన్నారు. సి.బెళగల్‌లోని భవిత కేంద్రంలో ఎంఈవో-2 ఆదామ్‌బాషా అధ్యక్షతన సోమవారం నిర్వహించిన శిబిరంలో పాల్గొన్నారు.

కృష్ణదొడ్డి (సి.బెళగల్), ,న్యూస్‌టుడే: కృష్ణదొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్‌ఏ-4 పరీక్షలను ఎంఈవో జ్యోతి సోమవారం పరిశీలించారు. విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు.

ప్రమాదాలు కప్పుపుచ్చారు

☛ దుకాణ సముదాయాలకు మరమ్మతులు కరవు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : ఎమ్మిగనూరు పట్టణంలో పురపాలక సంఘానికి సంబంధించి వందల సంఖ్యలో వాణిజ్య దుకాణాలు ఉన్నాయి. సోమప్ప కూడలి, కూరగాయల మార్కెట్, తపాలా కార్యాలయం, ఇండోర్ స్టేడియం, బాలికల ఉన్నత పాఠశాల తదితర ముఖ్య ప్రాంతాల్లో ఏళ్ల కిందట వీటిని నిర్మించారు. ఒక్కో దుకాణం నుంచి ఆదాయం లభిస్తోంది. వీటి నిర్వహణను అధికారులు మరిచిపోయారు. ఫలితంగా సమస్యలు నెలకొంటున్నాయి.

పట్టణంలోని పురపాలక దుకాణ సముదాయంపై కానరాని రక్షణ గోడ

మున్సిపల్ దుకాణాలు	281
ఏటా ఆదాయం	రూ.3 కోట్లు
బకాయిలు	రూ.32 లక్షలు

నిర్వహణ మరిచి..

- సోమప్ప సర్కిల్‌లో ఉన్న సి.బ్లాక్‌లో ఉన్న దుకాణాల పైకప్పు పెచ్చులూడాయి. పైన గోడలు కూలిపోయి కడ్డీలు తేలాయి. కొందరు వ్యాపారులు రేకుల షెడ్డు మాదిరిగా ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఈ వరుసలోని సుమారు 12 దుకాణాల పరిస్థితి ఇలానే ఉంది.
- మార్కెట్ పక్కనున్న క్యాంటీన్ నంబరు వన్ దుకాణం పైకప్పు పెచ్చులూడింది. అధికారులు పట్టించుకోకపోవడంతో చివరికి దుకాణదారులే మరమ్మతులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- మార్కెట్ పరిధిలో ఉన్న మూడు దుకాణాలకు సంబంధించిన పైకప్పులు దెబ్బతిన్నాయి. తారకరామారావు పార్కులో ఉన్న దుకాణాల సముదాయం నిర్వహణ అధ్వానంగా ఉంది.
- పాత సిటీ కేబుల్ సమీపంలో ఉన్న దుకాణాలకు సంబంధించి పిట్ట గోడలు శిథిలావస్థకు చేరడం గమనార్హం.

ఫిర్యాదులు.. బుట్టదాఖలు

- కొన్ని దుకాణాలకు సంబంధించి పెచ్చులూడి పడటంతో గతంలో పలువురు ప్రమాదాలబారిన సైతం పడ్డారు. అంతేకాక క్యాంటీన్ ప్రాంతంలోని దుకాణాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపై పలువురు పురపాలక అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు తీసుకున్న చర్యలు శూన్యమే.
- చాలా దుకాణాల్లో మూత్రశాలల వసతి కరవైంది. కొన్ని ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్‌కు స్థలం కానరావడం లేదు.

"మున్సిపల్ దుకాణాల పైకప్పులు దెబ్బతిన్న విషయం గతంలో మా దృష్టికి వచ్చింది. నిర్వహణ పనులు చేపడతాం. ప్రమాదకరంగా ఉన్న దుకాణాలను గుర్తించి మరమ్మతులు చేయిస్తాం" అని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి చెప్పారు.

10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కైరవాడి గ్రామంలో శ్రీ హజరత్ అల్లీసాహెబ్‌స్వామి ఉరుసు ఈనెల 11, 12 తేదీల్లో జరుగుతుందని కైరవాడి సేవా యూత్ సభ్యులు అజీజ్, అశోక్‌కుమార్, నజీర్‌అహ్మద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల జట్లు 10వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పాదయాత్ర భక్తులకు ఉచిత వైద్య శిబిరం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: శ్రీశైలానికి కాలినడక వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య విస్తరణ అధికారి కృష్ణమోహన్, శ్రీనివాస్ అన్నారు. కోడుమూరు పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి రఘు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ కాలినడక వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మందులు ఉచితంగా అందించాలని పేర్కొన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు కమాల్ సాహెబ్, ఉమాబాయి, ఆరోగ్య కార్యకర్త సుజాత, పద్మావతి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న వైద్యులు

నష్టం వివరాలు పంపుతాం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పనూరు గ్రామంలో పంట పొలాలను అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయని రైతులు ఫిర్యాదు చేయడంతో అటవీ, వ్యవసాయశాఖల అధికారులు బాలకృష్ణ, భాస్కర్, విష్ణు తదితరులు సోమవారం పంట పొలాలను పరిశీలించారు. మొక్కజొన్న పంటను రాత్రివేళలో అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయని అధికారులతో మొరపెట్టుకున్నారు. పంట నష్టం నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని వారు చెప్పారు.



(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌లో పతకాలు

పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : దిల్లీలో ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపారు. రింగ్‌ఫైట్ కిక్ విభాగంలో హరికల్యాణ్ కాంస్యం, జయకల్యాణ్ రజతం, గణపతిదేవ్‌జీ కిక్ లైట్‌లో రజతం, పాయింట్‌ఫైట్‌లో కాంస్య పతకాలు సాధించారు. శిక్షకుడు నరేంద్రాచారి ఆంధ్రప్రదేశ్ జట్టుకు సమన్వయకర్తగా వ్యవహరించారు.

బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. కర్నూలులో సోమవారం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆమె ఆవిష్కరించారు. ఆలయ ఛైర్మన్ నారాయణ, ఈవో మద్దిలేటి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ?: వీకర్ సెక్షన్ కాలనీలో మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - వెంకటేశ్ ?: విఠల్, దేవనగర్‌లలో దోమల బెడద ఉంది. - సునీల్ ?: సంతోష్‌నగర్‌లో మురుగు కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు.
✔: కాలువల్లో పూడిక తొలగింపజేస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. - నగరపాలక అధికారులు

వెట్టిచాకిరి తీవ్రమైన నేరం

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి తదితరులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : వెట్టిచాకిరి తీవ్రమైన నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి హెచ్చరించారు. వెట్టిచాకిరి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక న్యాయ సేవాసదన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చట్టంపై అవగాహన కల్పించారు. వెట్టిచాకిరి చేయించుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 గురించి వివరించారు. అనంతరం గోడపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కోర్టు నుంచి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఈడీఎస్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి దామోదర్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

కర్నూలుకు రైల్వే జీఎం రాక నేడు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ్ మంగళవారం కర్నూలు రైల్వేస్టేషన్‌ను సందర్శించనున్నారు. రైల్వే భద్రతపై సమీక్ష అనంతరం ఆయన హైదరాబాద్‌కు వెళ్తారని అధికారులు వెల్లడించారు.

అలసత్వం ఖరీదు రూ.2 కోట్లు

★ నత్తనడకన సాగుతున్న నూతన భవన నిర్మాణం
★ వాణిజ్య సముదాయంలోకి నగరపాలక కార్యాలయం తరలింపు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనులు.. నిధుల వ్యయానికి లెక్కాజమ లేకుండాపోతోంది. అధికారుల అలసత్వం.. ముందస్తు ప్రణాళిక లేని కారణంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. అనవసర పనులకు రూ.కోట్ల నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నగరపాలక కార్యాలయ నూతన భవన నిర్మాణమే ఇందుకు ఉదాహరణ. నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయకుండా.. కార్యాలయాన్ని తాత్కాలికంగా మరో భవనంలోకి తరలించేందుకు భారీగా నిధులు ఖర్చు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మూడున్న రేళ్లుగా అసంపూర్తే..

నగరపాలక సంస్థ కార్యాలయానికి నూతన భవనాన్ని రూ.28 కోట్లతో నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుత కార్యాలయ ఆవరణలోనే 2022 ఆగస్టు 1న నిర్మాణం ప్రారంభించారు. ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూడున్న రేళ్లు గడిచినా ఇంకా 50 శాతం కూడా పూర్తికాని పరిస్థితి. రూ.28 కోట్లు సరిపోవని అదనంగా నిధులు కేటాయించాలని కోరగా ఉన్నతాధికారులు ఇచ్చేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో కొన్ని నెలలుగా

నిర్మాణంలో ఉన్న భవనం

నిర్మాణం ముందుకు సాగడం లేదు.
❖ నూతన భవన సముదాయంలో కొంత భాగాన్ని సిద్ధం చేసి కార్యాలయాన్ని అందులోకి తరలించాలి. తర్వాత ప్రస్తుతం కార్యాలయం కొనసాగుతున్న పాత భవనాన్ని కూల్చివేయాల్సి ఉంది. పనులు ఆలస్యం కావడంతో ఇది సాధ్యం కాలేదు.

దుకాణ గదుల్లో కార్యకలాపాలు

నూతన భవనం సిద్ధం కాకపోవడంతో కార్యాలయాన్ని వెంకటరమణ కాలనీలోని మున్సిపల్ వాణిజ్య సముదాయం (ప్రైడ్‌ప్లాజా)లోకి తరలించి పాత భవనాన్ని కూల్చేయాలని నిర్ణయించారు. సోమవారం నుంచి నగరపాలక కార్యాలయం కార్యకలాపాలను ప్రైడ్‌ప్లాజాలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ అవసరమైన ఏర్పాట్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేశారు.
❖ రూ.8 కోట్లతో నిర్మించిన ప్రైడ్‌ప్లాజాలో దుకాణాలకు వేలం పాట నిర్వహించగా అంతగా స్పందన రాలేదు. ఖాళీగా ఉన్న దుకాణాలకు మళ్లీ వేలం నిర్వహించకుండా ప్రస్తుతం వాటిలో సుమారు 20 దుకాణాల్లో నగరపాలక కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. వీటిలో సౌకర్యాలు కల్పించేందుకు రూ.2 కోట్లు ఖర్చు చేయగా... 20 దుకాణాల అద్దె రూపంలో ప్రతినెలా రూ.లక్షల్లో నష్టపోవాల్సి వస్తోంది.

ప్రైడ్‌ప్లాజా దుకాణాల్లో కార్యాలయ నిర్వహణకు చేసిన ఏర్పాట్లు

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్యం, ఆరోగ్య విభాగాల అధికారులతో సోమవారం సమీక్షించారు. వివిధ కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న గుత్తేదారుల బిల్లుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మురుగు కాల్వల్లో ఉన్న పైపులైన్లను గుర్తించి తొలగించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి రుణ మేళాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భారీ లారీ.. మూసేసింది దారి

కర్నూలు రైల్వే స్టేషన్ గోదాములకు వచ్చిన సరకును తీసుకెళ్లేందుకు సోమవారం పలు లారీలు వచ్చాయి. మధ్యాహ్నం తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు దిగిన పలువురు ప్రయాణికులు ఆటోల్లో తమ గమ్యస్థానాలకు బయల్దేరారు. లారీలు, ఆటోలతో రైల్వేస్టేషన్ ముఖద్వారం వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. సుమారు 45 నిమిషాల పాటు వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రద్దీ సమయంలో లారీలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

వెలగని దీపాలు.. తొలగని చీకట్లు

నగరంలోని రైల్వేస్టేషన్ నుంచి ఆర్ఎస్ రోడ్డు వైపు వెళ్లే మార్గంలో కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నాలుగైదు రోజులుగా పలు వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రిళ్లు ఈ ప్రాంతంలో చీకటి అలుముకుంటోంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో వీధిదీపాలకు మరమ్మతులు చేయించాలని స్థానికులు, ఆటో డ్రైవర్లు నగరపాలక అధికారులను కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

కొమ్మచాటున ప్రమాదం

కల్లూరు చెన్నమ్మ కూడలి నుంచి చింతలముని నగర్ సుంకులమ్మగుడి వైపు వెళ్లే రహదారిలో విభాగినులపై పూలమొక్కలు పెంచుతున్నారు. వీటి కొమ్మలు ఏపుగా పెరిగి రోడ్డుపైకి వాలిపోయాయి. ద్విచక్ర వాహనదారుల కళ్లకు తగులుతున్నాయి. కొమ్మలను సకాలంలో కత్తిరించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి పూలమొక్కల కొమ్మలను కత్తిరింపజేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

ఎక్కడి చెత్త అక్కడే

నగరంలోని సీతారాంనగర్ సమీపంలో రహదారులపై చెత్త, వ్యర్థాలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది సకాలంలో వీటిని తొలగించడం లేదు. దీంతో ఈ ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోంది. అధికారులు స్పందించి ఏరోజుకారోజు వ్యర్థాలు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

వాహనదారులకు పొగబెడుతున్నారు

నగరంలో నిత్యం పలు ప్రాంతాల్లో చెత్తకు నిప్పు పెడుతున్నారు. రహదారులపై పేరుకుపోయిన వ్యర్థాలను తరలించకుండా ఎక్కడికక్కడే నిప్పు పెడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుంకేసుల రోడ్డులో చెత్త పోగేసి తరచూ నిప్పుపెడుతున్నారు. రహదారిని పొగ కమ్మేస్తోంది. దీంతో అటువైపు రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

భవిష్యత్తు క్వాంటమ్ సాంకేతికతదే

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : భవిష్యత్తు క్వాంటమ్ సాంకేతికతదేనని ప్రిన్సిపల్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 6న అమరావతిలో జరిగిన క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో

విద్యార్థినులతో అధ్యాపకులు

కర్నూలు కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గొని ప్రతిభ చూపారని చెప్పారు. స్థానిక కళాశాలలో సోమవారం వారికి అభినందన సభ నిర్వహించారు. భౌతికశాస్త్ర అధ్యాపకురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారిణి ప్రసూన పేర్కొన్నారు. స్థానిక బి.క్యాంపులోని బీసీ బాలికల కళాశాల వసతిగృహంలో సోమవారం మెడికవర్ ఆసుపత్రి, ఫార్మా మేనేజర్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. గైనిక్ వైద్యురాలు జ్యోత్స్న ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. వైద్యులు విద్యార్థినులను పరీక్షించారు. ఫార్మా మేనేజర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందించారు. మెడికవర్ వైద్యులు డాక్టర్ నిర్మల, హెడ్ మహేశ్వరరెడ్డి, ఏజీఎం ఖాదర్‌బాషా, ఫార్మా యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సంజీవ పాల్గొన్నారు.

విద్యార్థినులను పరీక్షిస్తున్న వైద్యురాలు

మాఘశుద్ధ సోమవారం పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : మాఘశుద్ధ సోమవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శివాలయాల్లో అభిషేకాలు జరిగాయి. సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన అనఘాష్టమి వ్రతంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
● స్థానిక పార్కురోడ్డులోని గోశాల కేంద్రంలో సోమవారం శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం పంచబ్రహ్మ రుద్రపాశుపత హోమం జరిపించారు. గోశాలలోని ఆవులకు పూజలు చేశారు.

14 నుంచి జగన్నాథగట్టుపై శివరాత్రి ఉత్సవాలు

ఆహ్వాన పత్రికలు విడుదల చేస్తున్న జగన్నాథగట్టు అభివృద్ధి సమితి ప్రతినిధులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : నగర శివారులోని జగన్నాథ గట్టుపై ఉన్న ఉమా సహిత రూపాల సంగమేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జగన్నాథ గట్టు అభివృద్ధి సమితి గౌరవాధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, అధ్యక్షుడు నరసింహారెడ్డి తెలిపారు. నగరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 15వ తేదీ రాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం, 3 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం ఉంటాయన్నారు. సోమవారం సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆహ్వాన పత్రాలు విడుదల చేశారు. ఈవో గుర్రెడ్డి, సమితి సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లో అంకితభావంతోనే గుర్తింపు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అంకితభావంతో విధులు నిర్వర్తించే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని 28వ ఆంధ్రా బెటాలియన్ కార్యనిర్వహణాధికారి శశికుమార్ పేర్కొన్నారు. 28వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కార్యాలయంలో పదోన్నతి పొందిన ఎన్‌సీసీ అధికారులకు సోమవారం ర్యాంక్ పిప్పింగ్ కార్యక్రమం నిర్వహించారు. పదోన్నతి పొందిన వారి భుజాలపై నూతన ర్యాంక్ స్టార్లను అలంకరించి అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తెదేపా సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న గౌరు వెంకటరెడ్డి

నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న అమిత క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. అమిత హాస్పిటల్ యాజమాన్యం వైద్య సేవలు అందించడంతో పాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎండీ కృష్ణమావి దాపే, టోర్నమెంట్ నిర్వాహకులు అర్జున్, నిరంజన్, శివకృష్ణ, విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం వాము, తదితర పంట ఉత్పత్తుల తూకాలను మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆర్.జయలక్ష్మి తనిఖీ చేశారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తూకాలు వేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాటాల్లో ఏమైనా వ్యత్యాసాలుంటే మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. తనిఖీల్లో సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాటాలను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ సెక్రెటరీ జయలక్ష్మి

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లతో పాటు నూతన విత్తన చట్టం, విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కేంద్ర ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బళ్లారి చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో అధిక లాభాలు

చిన్నటేకూరులో పొలాలు చూస్తున్న జర్మనీ జర్నలిస్టులు

తడకనపల్లె (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రకృతి సాగు విధానంతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాధురి పేర్కొన్నారు. కల్లూరు మండలం చిన్నటేకూరు, తడకనపల్లె గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులు సాగు చేసిన పంటలను జర్మనీకి చెందిన జర్నలిస్టులు లియోన్‌హార్డ్, బ్రిడ్జెట్ సోమవారం సందర్శించారు. ఘనజీవామృతం, ద్రవజీవామృతం, కషాయాల తయారీ విధానం తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆగ్రో ఫారెస్ట్ ప్రాక్టీషనర్ నరేష్, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సందీప్‌కుమార్, డీపీపీ శ్వేత, ఎన్ఎఫ్ఏ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మధు.. క్రీడల్లో తిరుగులేదు

★ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి కె.మధు షూటింగ్ బాల్ క్రీడలో అద్భుత ప్రతిభ చాటుతున్నాడు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ విద్యార్థి వ్యాయామోపాధ్యాయుల ప్రోత్సాహంతో నిత్యం సాధన చేస్తూ ప్రావీణ్యం సంపాదించాడు. పోటీల్లో రాణిస్తూ పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నాడు.
★ 2024 జులై 24న బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.
★ 2025 జులై 30న స్థానిక విఠల్‌నగర్‌లోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో జట్టుకు బంగారు పతకం అందించాడు. ★ 2025 సెప్టెంబరులో కర్నూలు ఆదర్శ పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేశాడు. ★ ఈనెల 6, 7 తేదీల్లో తిరుపతిలో జరిగిన దక్షిణ మండలం జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో సత్తాచాటి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ట్రోఫీ అందించాడు. ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపికై బంగారు పతకం అందుకున్నాడు.

పలువురు వైద్యులకు పదోన్నతులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న పలువురు వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించారు. కొందరిని బదిలీ చేయగా మరికొందరికి ఇక్కడే పోస్టులు ఇస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బుధవారపేట శాఖ (00531)
డో.నెం. 50/760-డి-17డి, మెయిన్ రోడ్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు - 518002
ఇమెయిల్ ఐడి: ubin0800538@unionbankofindia.bank.in
స్థిరాస్తుల అమ్మకం
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6)లోని అంశాలుతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం నోటీసు.
[illegible]
IFS CODE: UBIN0800538
[illegible]
https://baanknet.com
తేదీ: 03-02-2026 అధీకృత అధికారి
స్థలం: కర్నూలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రహదారుణంగా తవ్వేస్తూ.. ప్రమాదాల్లో నెట్టేస్తూ

● పైపులైన్ల ఏర్పాటు పేరుతో యథేచ్ఛగా సీసీరోడ్ల ధ్వంసం ● మరమ్మతులపై దృష్టిపెట్టని యంత్రాంగం

పరిశీలన

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని పలు కాలనీల్లో తాగు నీటి పైపులైన్లు వేస్తున్నారు. ఇందుకోసం సీసీ రహదారులను మధ్యలో తవ్వేస్తున్నారు. పైపులు వేసిన తర్వాత గుత్తేదారులు గుంతలను పైపైన మట్టితో పూడ్చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. మట్టిని సక్రమంగా చదునుచేసి కాంక్రీటు మిశ్రమంతో మరమ్మతులు చేయాల్సి ఉండగా ఆ మాటే విస్మరించారు. నగరపాలక అధికారులు ఇటు వైపు చూడకపోవడంతో రోడ్ల మధ్యలో మట్టి, రాళ్లను కుప్పగా పోసి వదిలేశారు. దీంతో ఆయా కాలనీల ప్రజలు గుంతలు.. మట్టి కుప్పల కారణంగా రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి సీసీరోడ్లకు కాంక్రీటు మిశ్రమంతో మరమ్మతులు చేయించాలని ఆయా కాలనీల ప్రజలు విన్నవిస్తున్నారు.

➤ పాత కంట్రోల్ రూం నుంచి కొత్తపేట వరకు గౌలిగేరిలో పక్షం రోజుల కిందట రోడ్డును తవ్వి కొత్త పైపులు వేశారు. తర్వాత గుంతలను సరిగా పూడ్చలేదు. ఇరుకైన రహదారి రోడ్డు పొడవునా మట్టికుప్పలు ఉండటంతో వాహనాలు ఎదురెదురుగా వస్తే ఇబ్బందులు తప్పడం లేదు.

● స్థానిక బళ్లారి రోడ్డులోని రాజీవ్ నగర్‌లో నెల రోజుల కిందట తాగునీటి పైపులైన్ వేశారు. ఇంతవరకు రహదారికి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో రోడ్డు మధ్యలో గుంతలు పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

➤ కొత్తపేటలో రెండు వారాల కిందట తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం సీసీ రోడ్డును నిలువునా తవ్వేశారు. పైపులైన్ వేశాక ఇలా మట్టిని కుప్పగాపోసి వదిలేశారు. రోడ్డు మధ్యలో మట్టి కుప్ప ఉండటంతో ఆటో, ఇతర వాహనాలు వెళ్లాలంటే కష్టంగా ఉంది.

➤ కల్లూరు అర్బన్ పరిధిలోని చింతలముని నగర్, అయ్యప్ప స్వామి నగర్ తదితర ప్రాంతాల్లో రెండు వారాల కిందట ప్రధాన రహదారిని ఓవైపు ఇలా ధ్వంసం చేశారు. రోడ్డు పొడవునా గుంతలను మట్టితో నింపేసి వెళ్లిపోయారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని కీర్తన అనాథాశ్రమంలో ఐటీడీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు గట్టు తిలక్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీపీ నగర అధ్యక్షుడు కిరణ్, సభ్యులు పాల్గొన్నారు.

కర్నూలు గ్రామీణ :ఉల్చాల గ్రామంలో కబ్జాకు గురైన ముస్లింల శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రామకృష్ణ, నాయకులు రాఘవేంద్ర, అబ్దుల్లా డిమాండ్ చేశారు. కర్నూలు రూరల్ తహసీల్దారు కార్యాలయం ముందు సోమవారం వారు ధర్నా నిర్వహించారు.

కర్నూలు బి.క్యాంపు: ఎన్నికల హామీ మేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని కోరుతూ ఏఐవైఎఫ్ నాయకులు సోమవారం కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఉన్న శ్రీదివ్య ఫ్యామిలీ రెస్టారెంట్‌లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : టాక్సీ డ్రైవర్లు, యజమానుల సమస్యలు పరిష్కరించడంలో రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. టాక్సీ డ్రైవర్లు, యజమానుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు పరిధిలో మద్యం మత్తులో వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన 95 మందిని సోమవారం స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగర శివారులోని దూపాడు సమీపంలో ఉన్న డా.కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో సోమవారం ఈ-ఆశ హెల్త్‌కేర్ యాప్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కళాశాల అధినేత డా.కేవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఈనాడు
మార్కాపురం
మంగళవారం 10 ఫిబ్రవరి 2026

అవినీతి నిరోధక శాఖ (అనిశా)... ఈ పేరు వింటేనే అవినీతి అధికారులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అవినీతి, అక్రమార్జనలో నిండా మునిగిన అధికారులపై అనిశా కొరడా ఝుళిపిస్తోంది. వరుస దాడులు, తనిఖీలతో ముచ్చెమటలు పట్టిస్తోంది. కేవలం పది రోజుల వ్యవధిలోనే అవినీతి పరులకు అరదండాలు వేసింది. కేవలం ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం) మాత్రమే కాకుండా అసెట్స్ (అక్రమార్జన, ఆదాయానికి మించిన ఆస్తులు), ఆకస్మిక తనిఖీలతో భయం పుట్టిస్తోంది. అనిశా ప్రదర్శిస్తున్న దూకుడుతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని అవినీతిపరులు హడలిపోతున్నారు. – న్యూస్‌టుడే, ఒంగోలు నేర విభాగం

దడ పుట్టిస్తున్న అనిశా

- పది రోజుల్లో మెరుపు దాడులు
- అవినీతిపరుల వెన్నులో వణుకు

గనులశాఖ సర్వేయర్ అబ్దుల్ ఆసిఫ్ నివాసంలో అనిశా అధికారుల సోదాలు

◗ ఫిబ్రవరి 1వ తేదీన దర్శి పురపాలక సంఘం కమిషనర్ మహేశ్వరరావు అక్రమాస్తులపై అనిశా దాడి చేసింది. దర్శి, వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట, గుంటూరు ప్రాంతాల్లో ఆరు బృందాలతో తనిఖీలు చేపట్టిన అధికారులు భారీగా అక్రమార్జనను గుర్తించారు. పలు చోట్ల ఆయనకు విలువైన భూములు, ఆస్థులు ఉన్నట్లు గుర్తించారు.

◗ ఈ నెల 6వ తేదీన గనులు, భూగర్భ వనరులశాఖ సర్వేయర్ షేక్ అబ్దుల్ ఆసిఫ్ అక్రమాస్తులపై గురిపెట్టింది అనిశా. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, విజయవాడల్లో ఆయన నివాసాలు, బంధువుల ఇళ్లలో దాడులు చేపట్టింది. కేవలం 13 ఏళ్ల సర్వీసులో రూ.ఆరు కోట్లకు పైగా అక్రమార్జనకు పాల్పడినట్లు గుర్తించింది. ఆయన పేరిట 22 ఎకరాల భూమితో పాటు భారీఎత్తున బంగారం, వెండిని గుర్తించి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపింది.

◗ తాజాగా కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెంలో పంచాయితీ కార్యదర్శి సంపత్‌కుమార్ శ్మశానవాటిక ప్రహరీ నిర్మించిన గుత్తేదారు జాజుల జాలారామ్ నుంచి రూ.55 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. కార్యదర్శి సంపత్‌కుమార్ అవినీతి వ్యవహారాలపై పక్కా సమాచారంతో కేసు నమోదు చేసిన అధికారులు అతను లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు.

◗ సుమారు రెండు నెలల ముందు ఒంగోలు రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో నిత్యం జరిగే లావాదేవీల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే సమాచారంతో రెండు రోజులపాటు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించింది. రికార్డులు పరిశీలించి అక్కడ జరుగుతున్న వ్యవహారాలను ప్రభుత్వానికి నివేదించింది. కేవలం పదిరోజుల వ్యవధిలోనే రెండు అక్రమాస్తుల కేసుల్లో అధికారులు పట్టుబడడంతో అనిశా తదుపరి చూపు ఎవరిపై అన్నది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

రైతేరాజు
విరులు.. జాగ్రత్తలతోనే సిరులు!
6లో..

వైభవం.. వేణుగోపాలుడి రథోత్సవం



తర్లుపాడులో నిర్వహిస్తున్న రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వారంతా ఊరేగింపులో పాల్గొన్నారు. కనిగిరి డీఎస్పీ సాయి యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

–న్యూస్‌టుడే, తర్లుపాడు

ట్రామాకేర్‌తోనే ఊపిరి!

- అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటుతోనే మరణాలకు అడ్డుకట్ట
- రహదారి ప్రమాదాల్లో చికిత్స అందక ఎంతోమంది మృత్యువాత

◗ మేదరమెట్ల వద్ద గతేడాది అక్టోబరులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారికి సకాలంలో వైద్యం అంది ఉంటే కాళ్లు తొలగించే పరిస్థితి ఉండేది కాదు. దీంతో వారు దివ్యాంగులుగా మారిపోయారు.

◗ కనిగిరి నుంచి చిన్నారికట్లకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి కనిగిరి దేవాంగనగర్ సమీపంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. తక్షణం అత్యవసర వైద్యం అందక పోవడంతో కోమాలోకి వెళ్లిపోయారు.

ఇటీవల మేదరమెట్ల వద్ద జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే బృందం

రహదారి ప్రమాదాల్లో సకాలంలో చికిత్స అందక ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రాణాలు నిలుపుకొనేందుకు వంద కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించాల్సి రావడంతో మార్గమధ్యలోనే తనువు చాలిస్తున్నారు. జిల్లాలో అందుబాటులో ట్రామాకేర్ కేంద్రాలు ఏర్పాటైతే ఊపిరి పోయవచ్చు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో పది వరకు జాతీయ రహదారులు వెళతాయి. వేగంగా దూసుకొచ్చే వాహనాలతో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు, రహదారి దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా సంఘటనల్లో తక్షణ వైద్యసేవలందక మృతి చెందుతున్నవారు ఎక్కువగా ఉంటున్నారు. అత్యవసర వైద్య సేవలు స్థానికంగా అందుబాటులో లేక ఒంగోలు, గుంటూరు, నరసరావుపేట, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లేలోగా మార్గమధ్యలో ప్రాణాలు విడుస్తున్నారు. రాత్రి పూట రవాణా సౌకర్యం అందుబాటులో లేక క్షతగాత్రుల వేదన అంతా ఇంతా కాదు. శ్రీశైలం, గిద్దలూరు ఘాట్‌రోడ్లలో ప్రమాదాలు జరిగితే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఒంగోలులో కేంద్ర ప్రభుత్వ నిధులతో ట్రామా కేర్ సెంటరును సిద్ధం చేశారు. మార్కాపురం, సింగరాయకొండ, మేదరమెట్ల ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

పశ్చిమ ప్రకాశంలో దయనీయం

గిద్దలూరులో ప్రమాదం జరిగితే క్షతగాత్రులను 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలుకు గానీ, 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాలకు గానీ వెళ్లాల్సి వస్తోంది. ఈలోగా రక్త స్రావం అధికమై ప్రాణాలు కోల్పోతున్నారు. శ్రీశైలానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారు ప్రమాదాల బారిన పడితే 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న నరసరావుపేటకు గానీ, 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలుకు గానీ వెళ్లాల్సి వస్తోంది. ఓవైపు తీవ్ర గాయాలతో బాధపడుతూ మరోవైపు బాధను భరించలేక నరకయాతన అనుభవిస్తున్నారు. మార్కాపురంలో ట్రామా కేర్ కేంద్రం అందుబాటులోకి వస్తే దాదాపు ఆరు జాతీయ రహదారులపై ప్రయాణించేవారు ఎవరు గాయపడినా తక్షణ వైద్యసేవలందించవచ్చు.

ప్రతిపాదనలకే పరిమితం

జిల్లాలోని 16వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల తాకిడి ఉన్నందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కరోనా సమయంలో మేదరమెట్ల వద్ద ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అనంతరం ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అడుగు ముందుకు పడలేదు. అద్దంకిలో ట్రామాకేర్ కేంద్రం ఆవశ్యకతపై గతేడాది బాపట్ల జిల్లా వైద్యాధికారి వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. మేదరమెట్ల వద్ద గానీ, అద్దంకిలో గానీ అందుబాటులోకి వస్తే నామ్ రహదారిపై బాధితులకు కూడా వైద్యసేవలు అందించవచ్చు. ఒంగోలు దాటిన అనంతరం నెల్లూరు వరకు ఎక్కడా ఆసుపత్రులు అందుబాటులో లేవు. సింగరాయకొండ ప్రాంతంలో ట్రామా కేర్ కేంద్రం ఏర్పాటైతే అటు కందుకూరు వైపు వెళ్లే జాతీయ రహదారిపై క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్యం అందుతుంది.


డీజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పదోతరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ప్రీపబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్ష నిర్వహించారు. జిల్లాలోని 364 ప్రభుత్వ పాఠశాలల్లో 16,954 మంది, 273 ప్రైవేటు పాఠశాలల్లోని 6,731 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ నెల 17వ తేదీతో ప్రధాన పరీక్షలు ముగియనుండగా, వృత్తివిద్య కోర్సుల విద్యార్థులకు ఈనెల 19వ తేదీతో ముగుస్తాయి. పరీక్షలను విద్యాశాఖాధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించారు.

వెనుక వరసలో మూడు నియోజకవర్గాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 'ఏ ప్లస్', ఏ, బీ, సీ గ్రేడ్లను కేటాయించింది. ప్రకాశం జిల్లాలోని ఆరు, మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు 'ఏ' గ్రేడ్‌లో ఉన్నాయి. అందులో లభించిన స్కోర్ ఆధారంగా మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే కొండపి (79), కందుకూరు (78), ఒంగోలు (77) వెనుక వరసలో ఉన్నాయి.

శరవేగంగా భూముల రీ సర్వే

సీఎస్‌పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే వేగవంతం చేసిన నేపథ్యంలో దశల వారీగా రాష్ట్ర మంతటా ప్రభుత్వ, పట్టా భూముల్లో రీసర్వే చేపడుతోంది. ఈ క్రమంలో నాలుగో విడతలో కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 16 గ్రామాల్లో రీ సర్వే నిర్వహణకు ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురం, పామూరు, కనిగిరి, పీసీపల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాల్లో 16 గ్రామాల్లో రీ సర్వే నిర్వహణకు రెవెన్యూ అధికార యంత్రాంగం కార్యాచరణ చేపట్టింది. సీఎస్ పురం మండలం ఆనికాలపల్లి, దర్శితిమ్మక్కపల్లి, హనుమంతునిపాడు మండలం విరగారెడ్డిపల్లి, పెదవెంకటాయపల్లి, కనిగిరి మండలం పేరంగుడిపల్లి, విశ్వనాథపురం, గానుగ పెంట, కలగట్ల, పామూరు మండలం అయ్యన్నకోట, గుమ్మలపాడు, తిరగలదిన్నె, పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి, పోతవరం, వెలిగండ్ల మండలం మనమడగు, గన్నవరం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో నాలుగో విడత రీ సర్వే జరుగుతోంది. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. రెవెన్యూశాఖాధికారులు క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మొత్తం 16 గ్రామాల్లో 19,264 ఎకరాల విస్తీర్ణంలో రీ సర్వే నిర్వహించాల్సి ఉంది. ఇందులో 13 వేల ఎకరాలకు పైగా అసైన్‌మెంట్ భూములు కాగా, 6 వేల ఎకరాల వరకు పట్టా భూములున్నాయి. సర్వే అధికారులు రోవర్లతో భూములను సర్వే చేసి పాత దస్త్రాలతో సరిపోల్చి హద్దులు ఖరారు చేయనున్నారు. రీ సర్వే అనంతరం ప్రతి సర్వే నంబరులోని భూమికి స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయడంతో పాటు భూదస్త్రాలను నవీకరించనున్నారు. ఈ విషయమై కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి, సర్వేశాఖ ఉప పరిశీలకుడు కె.రమణయ్య మాట్లాడుతూ భూముల రీ సర్వేతో వివాదాలకు అడ్డుకట్ట పడడంతో పాటు రైతులు తమ భూములపై పూర్తి స్పష్టత పొందే అవకాశం ఉంటుందన్నారు. సర్వే నంబర్లు, విస్తీర్ణంలో తేడాలున్నా వాటిని సరిచేసి ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి దస్త్రాలు నవీకరిస్తామన్నారు.

వెలిగండ్ల మండలం గన్నవరంలో సర్వే చేస్తున్న సిబ్బంది

కొండలను కొల్లగొడుతున్నారు

న్యూస్‌టుడే, బేస్తవారపేట

జిల్లాలోని బేస్తవారపేట, చెట్టిచర్ల, మోక్షగుండం తదితర ప్రాంతాల్లోని కొండలను నేతలు, అధికారుల అండదండలతో కొంత మంది అక్రమార్కులు అక్రమంగా తవ్వేస్తూ సొమ్ము చేసుకుంటూ జేబులు నింపుకొంటున్నారు. సెలవు రోజులు, రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో ఇష్టారీతిన తవ్వేస్తూ నిత్యం వందలాది ట్రాక్టర్లతో రూ.లక్షల విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ట్రాక్టరు మట్టిని దూరాన్ని బట్టి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు. దీంతోపాటు ప్రైవేటు సంస్థకు చెల్లించాల్సిన సీనరేజీ పన్నుల్లో భాగంగా వినియోగదారుడి నుంచి మరో రూ.350 వరకు వసూళ్లు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఇతర వ్యక్తులెవరైనా మట్టిని తరలిస్తే వారి ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేయిస్తున్నారు. మట్టి కొనుగోలుకు అధిక మొత్తం చెల్లించాల్సి రావడంతో గృహ నిర్మాణదారులు పడరాని పాట్లు పడుతున్నారు. పెంచికలపాడు కొత్త చెరువు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. నిత్యం వందల ట్రాక్టర్లతో కొమరోలు మండలం తాటిచర్ల మోటు, బేస్తవారపేట ప్రాంతాల్లోని ఇటుకల బట్టీలు, పొలాలకు తరలిస్తున్నారు. దీంతో చెరువులో లోతైన గుంతలేర్పడి ప్రమాదకరంగా మారాయని ఆయకట్టు రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బేస్తవారపేటలోని దరగా కొండను యంత్రాలతో తవ్వేయడంతో ఇలా...

స్మార్ట్‌ఫోనులో ఈ-కోర్టు సేవలు

ప్రతిఒక్కరికీ న్యాయసేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్టు యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కక్షిదారుల కేసుల పూర్వాపరాలతోపాటు తదుపరి వాయిదాల తేదీలు, వివరాలు, న్యాయస్థానం సెలవులు తెలుసుకునే వెసులుబాటు కల్పించింది. యాప్‌లో సీఎన్‌ఆర్, ఎఫ్ఐఆర్‌ల సంఖ్యలను నమోదు చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఏ కేసు ఏ న్యాయస్థానంలో విచారణ చేపడుతున్నారనే సమాచారంతో 30 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. కేసు సంఖ్య, ఫైలింగ్ సంఖ్య, న్యాయవాది పేరు, కక్షిదారుల వివరాలతోపాటు యాప్‌లో అడిగే సమాచారం నమోదు చేసి కేసు స్థితిని తెలుసుకోవచ్చు. చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు తీర్పులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. గూగుల్ ప్లేస్టోర్‌లో ఈ-కోర్టు సర్వీసెస్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలను పొందే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచితంగా న్యాయసేవలు అందుకోవచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సమాచారాన్ని ఈ యాప్ ద్వారా సాఫ్ట్ కాపీలను తీసుకునేవిధంగా రూపొందించారు.

–న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

ఉపాధి వేట.. ప్రమాదాల బాట

కనిగిరి వ్యవసాయ సబ్‌డివిజన్‌లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధానం కనిగిరి, పీసీపల్లి, వెలిగండ్ల తదితర మండలాల్లో వ్యవసాయ పనులకు పెద్దసంఖ్యలో మహిళా కూలీలు ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఆటో చోదకులు పరిమితికి మించి ఒక్కో ఆటోలో సుమారు 25 మంది వరకు తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని, ఇటువంటి ప్రమాదకరమైన ప్రయాణాలపై అధికారులు దృష్టిసారించాలని సర్వత్రా కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కనిగిరి

పదోతరగతి విద్యార్థులకు గురుకుల శిక్షణ

పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్‌కు సక్రమంగా రాని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల శిక్షణ ప్రారంభించారు. ముందుగా ఎంతమంది విద్యార్థులు వసతి గృహాల్లో ఉండడానికి ఇష్టపడతారో వారి పేర్లను ఎంఈవోలు, హెచ్.ఎం.ల ద్వారా సేకరించారు. తల్లిదండ్రుల ఆమోదంతో మొత్తం 317 మంది సుముఖత చూపగా, వారిలో 238 మంది అబ్బాయిలు, 79 మంది అమ్మాయిలు ఉన్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఆలకూరపాడులో శిక్షణకు హాజరైన విద్యార్థులు

కేంద్రాలివే...

బాలుర కోసం ఆలకూరపాడు, దర్శి, కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలతోపాటు సంతనూతలపాడు ఏపీఆర్ఎస్, గిద్దలూరు, మార్కాపురం బీసీ వసతి గృహాల్లో వసతి కల్పించారు. బాలికలకు మార్కాపురం ఏపీఎంఎస్, వెలిగండ్ల, పొదిలి, పొన్నలూరు, కొత్తపట్నం, దర్శి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలతోపాటు చీమకుర్తి ఏపీ సాంఘిక సంక్షేమ వసతి గృహం ఎంపిక చేశారు.

◗ పాఠశాలకు గైర్హాజరవుతున్నవారితోపాటు సి, డి గ్రేడ్లలో ఉన్నవారు, ఇళ్ల వద్ద చదువుకునే వసతి లేని వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బాలికలకు సమీప కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో వసతి కల్పించగా, బాలురకు ఆరు ఉన్నత పాఠశాలలు ఎంపిక చేసి అక్కడే భోజనం, వసతి కల్పించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం నుంచి శిక్షణ ప్రారంభించగా, 30 రోజులపాటు కొనసాగుతుంది. ఉదయం 5 గంటలకల్లా నిద్ర లేపి చదివించడం, కొంతసేపు యోగా, ధ్యానం చేయించడం, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు, కాసేపు ఆటలు ఇలా కమిషనర్ కార్యాలయం నుంచే రోజువారీ షెడ్యూలు విడుదల చేశారు.

◗ మొత్తం విద్యార్థుల్లో 15 శాతం మంది సక్రమంగా తరగతులకు హాజరు కావడంలేదని గుర్తించారు. స్టడీ అవర్స్ అనంతరం నిర్వహించిన స్లిప్‌టెస్ట్‌లో మార్కులు తక్కువగా వస్తున్నందున 30 రోజులపాటు సానపెట్టి ఉత్తీర్ణత సాధించడం ప్రధాన లక్ష్యం. ఆయా కేంద్రాల్లో విద్యార్థులకు బోధించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టారు. విద్యార్థులకు మంచి ఆహారం అందజేయాలని, ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని, బాలికల క్యాంపస్‌లో మహిళా సిబ్బందినే నియమించాలని మార్గ దర్శకాల్లో పేర్కొన్నారు. వీటిని పర్యవేక్షించే బాధ్యత ఎంఈవోలు, ఉప విద్యాశాఖాధికారులకు అప్పగించారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వేసవి దృష్ట్యా ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన వీక్షణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులపై కలెక్టర్ వివరించారు. ప్రతి గ్రామంలోని తాగునీటి వనరులకు పరీక్షలు నిర్వహించి జియోట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండి తాగడానికి అనువుగా లేని నీటిని ప్రజలు వినియోగించకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన మరమ్మతులతోపాటు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాకల ఖ్యాతి నలుదిశలా పాకాలని..

- ఈ నెల 14, 15వ తేదీల్లో బీచ్ పండగ
- అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం

పాకల తీరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, దామచర్ల సత్య, అధికారులు

జిల్లా వాసులు, పర్యాటకులకు పాకల తీరం మైమరపించే ఆతిథ్యం ఇవ్వనుంది. జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర పర్యాటక శాఖ, ఏపీ మారిటైం బోర్డు ఘనంగా వేడుకలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నెల 14, 15 రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. పండగకు సన్నద్ధతగా జిల్లాలో పలుచోట్ల మంగళవారం 2కే రన్ నిర్వహించనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై మంత్రి స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, కలెక్టర్ రాజాబాబు సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లు పరిశీలించారు. ప్రత్యేక ప్రచార రథాలు ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రచారం చేస్తున్నారు.

శరవేగంగా సన్నాహాలు...: పాకల తీరం వెంబడి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. విద్యుత్తు దీపాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల నిలుపుదలకు స్థలాల కేటాయించడంతో పాటు సందర్శకులకు తాగునీరు, వసతులు కల్పిస్తున్నారు. మహిళలు, చిన్నారులకు ప్రత్యేక స్నానపు గదులు, మరుగుదొడ్లు, సందర్శకులు సేద తీరేందుకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తున్నారు. పాకల సముద్ర తీరానికి చేరుకునేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు వేస్తున్నారు. సింగరాయకొండ-పాకల రహదారులకు మరమ్మతులు మొదలుపెట్టారు. పాకల బీచ్ గొప్పతనాన్ని అందరికి తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు.

ఫుడ్‌కోర్టులు... బందోబస్తు...

జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకత చాటుకున్న వంటకాలను పర్యాటకులకు అందించేందుకు ఫుడ్‌కోర్టును ఏర్పాటు చేస్తున్నారు. సుమారు వంద రకాల వంట కాలు అందుబాటులో ఉండనున్నాయి. బిర్యాని, రాగిముద్ద, సంగటి, సముద్ర వంటకాలు, ఊరగాయ పచ్చళ్లు, వివిధ కారాలు, ఇడ్లీ, దోశలు వంటివి అందుబాటులో ఉండనున్నాయి. రెండు రోజులపాటు నిర్వహించే బీచ్ పండగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ప్రమాదాలు జరగకుండా మెరైన్ పోలీసులు ప్రత్యేక బోట్లలో పర్యవేక్షించడంతోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ఆటపాటలతో సందడి

సముద్రంలో పర్యాటకులు విహరించేందుకు పారా రైడింగ్, సెయిలింగ్‌తోపాటు ఆకాశం నుంచి సముద్ర అందాలు తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. యువతను ఆకట్టుకునేందుకు బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ, బీచ్ త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. సందర్శకులకు ఆహ్లాదం అందించేందుకు భారీ ఎగ్జిబిషన్‌తోపాటు వినోద భరిత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పిల్లలు, పెద్దలు అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేందుకు ఫుడ్ స్టాల్స్, సెల్ఫీ పాయింట్లు, గేమ్ జోన్స్ విడివిడిగా పెడుతున్నారు. ప్రముఖ వ్యాఖ్యాతలు సుమ, రవి, జబర్దస్త్ ఫేం హైపర్ ఆది, రైజింగ్‌రాజు, అల్లరి నరేష్, ఆటో రాంప్రసాద్, దొరబాబు, వినోద్, శాంతిస్వరూప్ తరలిరానున్నారు. లేజర్ షో, లైటింగ్ షో వంటివి నిర్వహిస్తున్నారు

స్టార్ హాస్పిటల్స్ వైద్యనిపుణులను
ఇప్పుడు స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్,
ఒంగోలులో సంప్రదించగలరు
STAR HOSPITALS
Expertise • Excellence • Empathy
Hyderabad

డా. ప్రవీణ్ మెరెడ్డి
MBBS, MS (Ortho), DNB (Ortho), MRCS (Ed), M.Ch (Ortho), FRCS (Ortho)
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- జాయింట్ పెయిన్స్ (తుంటి, మోకాలు, భుజాలు, చిలమండ)
- అన్ని లిగమెంట్ టియర్స్‌తో సహా స్పోర్ట్స్ గాయాలు
- నాన్ హీలింగ్ ఫ్రాక్చర్స్

డా. శ్రీకాంత్ ఎర్రం
MBBS, MD, DM (JIPMER), Fellowship in Interventional Cardiology, UK
కన్సల్టెంట్ - ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- ఛాతి నొప్పి
- శ్వాస ఆడకపోవుట
- రాత్రిపూట దగ్గు
- గుండె దడ
- తిమ్మిరి
- మూర్ఛ
- స్పృహ కోల్పోవడం
- కాళ్ళ వాపు

11 ఫిబ్రవరి, 2026
(ప్రతి నెల 2వ బుధవారం అందుబాటులో కలరు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్
వేమూరి మెడికల్స్ వెనుక, సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
అపాయింట్‌మెంట్స్ కొరకు, కాల్ చేయండి:
9063 443 707 | 9849 133 956
స్టార్ హాస్పిటల్స్: నానక్‌రామ్‌గూడ । బంజారాహిల్స్

(c) eenadu

దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ శ్రీనివాసులు

మార్కాపురం, న్యూస్‌టుడే: మీ కోసంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీతో పాటు కనిగిరి ఇన్‌ఛార్జి ఆర్డీవో జాన్సన్ ఇతర అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అంతేకాకుండా సమస్యలపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి అధికారులతో పాటు సిబ్బందిని సమన్వయం చేసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం డీఏవో రవీంద్రారెడ్డి, కనిగిరి ఆర్డీవో కార్యాలయం డీఏవో బాలాజీ విశ్వనాథన్ అధికారులు పాల్గొన్నారు.

మీ కోసంలో 199 దరఖాస్తులు

మీ కోసం కార్యక్రమానికి మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో ఉన్న 21 మండలాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజేశారు. మొత్తం 199 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిల్లో 107 రెవెన్యూ సమస్యలపై, 92 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి.

ప్రతి ఫిర్యాదుపై నిశిత పరిశీలన

మార్కాపురం అర్బన్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 32 అర్జీలను డీఎస్పీ నాగరాజు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో మాట్లాడి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. అందిన ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి చట్ట ప్రకారం తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ నుంచి ఏ సమస్య ఉన్నా స్వేచ్ఛగా తెలియజేయవచ్చున్నారు. కార్యక్రమంలో త్రిపురాంతకం, గిద్దలూరు గ్రామీణం సీఐలు హసన్, రామకోటయ్యలు పాల్గొని అర్జీలను పరిశీలించారు.

సమస్యలు తెలుసుకుంటున్న పోలీసు అధికారులు

‘క్షయ వ్యాధిని తరిమేద్దాం’

మార్కాపురం, న్యూస్‌టుడే: టీబీ (క్షయ) వ్యాధిని ఏపీ నుంచి తరిమేయాలని మార్కాపురం సబ్ జైలు సూపరింటెండెంట్ ఎ.విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ జైల్లో టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో ఖైదీలకు టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాథీ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ప్రత్యూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ నిర్ధారణ అయితే సమీపంలోని టీబీ యూనిట్‌ను సంప్రదించి ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. టీబీ ఎస్‌టీఎస్ గోవింద రాజులు మాట్లాడుతూ వేములకోటలో టీబీ రోగుల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్‌రే కార్యక్రమాన్ని నిర్వహించి పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎలీషా, చీఫ్ వార్డర్ ఎ.వెంకటేష్, ఎంపీహెచ్ఏ స్వర్ణలత, లోకేశ, సుశీల, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఎక్స్‌రేను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ విజయ్‌కుమార్

అనిశా వలలో పంచాయతీ కార్యదర్శి

ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి సంపత్‌కుమార్

కొత్తపట్నం, న్యూస్‌టుడే: అనిశా వలకు మరో అవినీతి చేప చిక్కింది. సోమవారం కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జంగాల సంపత్ కుమార్ రూ.55 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. ఆయన కె.పల్లెపాలెం పంచాయతీ కార్యదర్శిగా, కొత్తపట్నం సచివాలయ-1కి ఇన్‌ఛార్జి కార్యదర్శిగాను విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్తపట్నానికి చెందిన గుత్తేదారుడు జాజుల జాలరామ్ గ్రామంలోని శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణంతో పాటు మరో పని, మొత్తం రెండు పనులకు సంబంధించి బిల్లులు రూ.4,71,928 పెట్టాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. దీంతో ఆయన రూ.55 వేలు లంచం డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చేందుకు ఇష్టపడని గుత్తేదారు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నెల్లూరు ఏసీబీ డీఎస్పీ పి.రామ్‌బాబు ఆధ్వర్యంలో పక్కా పథకం ప్రకారం, గుత్తేదారుడు నుంచి రూ.55 వేలు లంచం తీసుకుంటుండగా సంపత్‌కుమార్‌ని పట్టుకున్నారు.

నర్సింగ్ పరీక్షలకు పరిశీలకుల నియామకం

ఒంగోలు నగరం: ఒంగోలులోని జీజీహెచ్‌లో నిర్వహిస్తున్న జీఎన్ఎం నర్సింగ్ పరీక్షల్లో కాపీయింగ్‌ను నిరోధించేందుకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు ఉత్తర్వులిచ్చారు. ‘నర్సింగ్ పరీక్షల్లో చూచి రాతలు’ శీర్షికన ఇటీవల ‘ఈనాడు’లో వచ్చిన వార్తపై స్పందించిన డీఎంఈ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విరులు.. జాగ్రత్తలతోనే సిరులు!

న్యూస్‌టుడే, కంభం

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం పలు రకాలైన పువ్వుల సాగులో ఉన్నాయి. త్వరలో కనకాంబరాలు, మల్లె, బంతి పూలు దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. సస్య రక్షణ చర్యలు చేపడితే మేలైన దిగుబడులు సాధించవచ్చని కంభం, గిద్దలూరు ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత తెలిపారు.

▶ **కనకాంబరాలు...:** వీటికి త్రిప్స్ తెగులు వచ్చే అవకాశం ఉంది. ఆకులపై వెండి రంగు గీతలు ఏర్పడి, పువ్వులు తెరుచుకోవు, వంకరగా ఉంటాయి. పూల దిగుబడి తగ్గుతుంది. నివారణకు స్పైనోసాడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **తెల్లదోమ...:** ఆకులు పసుపు రంగులోకి మారుతాయి. మొక్క ఎదుగుదల తగ్గుతుంది. నివారణకు యెల్లో స్టిక్కీ (ట్రాప్స్) ఏర్పాటు చేయాలి. ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **వేరుకుళ్లు...:** మొక్క ఒక్కసారిగా వాడిపోతుంది. వేర్లు కుళ్లిపోతాయి. నివారణకు నీరు నిలిచి ఉండకుండా కాలువలు తీయించాలి. ట్రైకోడెర్మా 5 గ్రా. కిలో ఎరువు కలిపి మొక్కకు వేయాలి. కార్బెండజిమ్ 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **ఆకు మచ్చ తెగులు...:** ఆకులపై గోధుమ, నలుపు మచ్చలు ఏర్పడతాయి. ఆకులు రాలిపోతాయి. నివారణకు మాంకోజెబ్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి 7 నుంచి 10 రోజులకొకసారి పిచికారీ చేయాలి.

▶ **మల్లెలో మొగ్గతొలుచు పురుగు...:** ఇది మొగ్గ, లార్వా పువ్వు, మొగ్గల్లోకి చొచ్చుకుపోయి పూల భాగాలను తినేస్తుంది. నివారణకు మలాథియాన్ లేదా క్వినాల్‌ఫాస్ లీటర్ నీటికి 2 మి.లీ.కలిపి పిచికారీ చేయాలి.

▶ **నల్లి...:** ఆకు అడుగు భాగంలో చేరి రసాన్ని పీల్చుతాయి. అవి రంగుమారి రాలిపోతాయి. నివారణకు గంధకం పొడి ఎకరాకు 8 నుంచి 10 కిలోల చొప్పున చల్లుకోవాలి.

▶ **ఎండు తెగులు...:** తొలి దశలో మొక్క కింది భాగం ఆకులు ఎండిపోతాయి. నివారణకు మొక్కల చుట్టూ కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా.లీటర్ నీటికి కలిపి మొదళ్లు తడపాలి.

▶ **బంతిలో తామర పురుగులు...:** ఆకులపై తెల్లని మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఆశించిన పూ మొగ్గలు గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **నారుకుళ్లు...:** దీని నివారణకు నారుమళ్లను సోలరైజేషన్ (సూర్యరశ్మితో భూమిని వేడిచేయడం) చేయాలి. మడులను శుభ్రంగా ఉంచాలి. నేలను లీటర్ నీటికి 2 గ్రా. కాప్టాన్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన మందు ద్రావణంతో తడపాలి.

మీ కోసం

టీకా.. మూగజీవులకు రక్ష!

పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకంతో పాటు కోళ్లు పెంచే వారు సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవాలని పేర్నమిట్ట పశువైద్యాధికారి చిరంజీవి సూచిస్తున్నారు. వాటిలో కలుగునలుగా వచ్చే వివిధ వ్యాధులు, వాటి నివారణ గురించి వివరించారు. -న్యూస్‌టుడే, సంతనూతలపాడు

▶ **నాటుకోళ్లు...:** నాటుకోళ్లు ఆకస్మికంగా చనిపోతుంటాయి. వీటిలో కొక్కెర వంటి బ్యాక్టీరియల్, కొక్కెర తెగులు వంటి వైరల్ జబ్బులు ఎక్కువగా వస్తుంటాయి. కొక్కెర వ్యాధి రాకుండా ఆర్‌డీకే, ఆర్‌2బీ వంటి టీకాలు ముందస్తుగా వేయించాలి. కొక్కెరవంటి బ్యాక్టీరియల్ జబ్బు వచ్చిన వాటికి పశువైద్యాధికారులను సంప్రదించి ఎన్‌రోఫ్లాక్సిన్, బేయిస్‌పెన్ వంటి టీకాలను, రోగనిరోధక శక్తి ఉండే మందులు వాడుకోవాలి. జబ్బున పడిన కోళ్లను మిగతా కోళ్లకు దూరంగా ఉంచాలి.

▶ **పాడి పశువులు...:** గేదెల్లో పాలు పితికే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే పాల దిగుబడి తగ్గుతుంది. ఇలా జరిగినట్టయితే పాలు పిండే ముందు పొదుగును గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. పొదుగు కొంచెం వేడిగా అయిన తర్వాత పాలు పిండాల్సి ఉంటుంది.

▶ **గొర్రెలు, మేకలో...:** ఆరు నుంచి ఏడాదిలోపు గొర్రె పిల్లలు నోటి పుండు సమస్యతో చనిపోతుంటాయి. గొర్రెల్లో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాలు(పీపీఆర్) వైరల్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. నోటి పుండు రావడం, జబ్బు లక్షణాలతో అవి చనిపోతాయి. తప్పని సరిగా టీకాలు వేయించాలి. వ్యాధి సోకిన వాటిని మిగిలిన జీవాలకు దూరంగా ఉంచాలి.

సమస్య - పరిష్కారం

▶ **సమస్య:** మా పశువులు వేస్తున్న విరేచనాల్లో గాలి బుడగలు, జిగురు కలిగిన పేడ వస్తోంది. మేత సరిగా మేయడం లేదు. కారణం ఏమిటి? నివారణ చర్యలు సూచించండి.
– శ్రీనివాసులు, జంగంగుంట్ల

సమాధానం: పశువులకు పులిసిన లేదా వండిన ఆహారం పెట్టడంతో ఈ సమస్య వస్తుంది. దీనికి ఉపశమనం కోసం వంట సోడా తాపాలి.

▶ **సమస్య:** మా జీవాలు తరచూ రోగాల బారిన పడుతున్నాయి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
– నారాయణ, జంగంగుంట్ల

సమాధానం: నట్టల నివారణ మందులను జీవాలకు నెలకు ఒకసారి క్రమం తప్పకుండా తాపించాలి. అవి తాపే ముందు పేడ పరీక్ష చేయించాలి.

వీరనారాయణరెడ్డి, పశువైద్యాధికారి, జంగంగుంట్ల

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రైతేరాజు

రైతు సుబ్బారెడ్డి సాగు చేసిన పందిరి కాకర

సంప్రదాయ పంటల కంటే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి నిత్యం గిరాకీ ఉన్న పలు రకాల కూరగాయలను పండిస్తూ సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లెకి చెందిన రైతు అళ్ల సుబ్బారెడ్డి. ఆయన వ్యవసాయ క్షేత్రం ... ప్రధానంగా పందిరి కాకరలో ఆయన అనుసరించిన విధానాలు, ఇతర వివరాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం -న్యూస్‌టుడే, బేస్తవారపేట

కాకరతో లాభాల తీపి

▶ **అర ఎకరాలోనే...:** ‘గ్రామంలో సుమారు అర ఎకరా పొలంలో రెండు నెలల కిందట పందిరి కాకర సాగు చేపట్టా. మొదట పొలంలో రెండు నాగళ్లు వేసి గొర్రు తోలించి ట్రాక్టర్‌తో టిల్లర్ కొట్టించా. అనంతరం 150 పాతర్లు రాళ్లను ఒక్కొక్కటి రూ.300 చొప్పున రూ.45 వేలు వెచ్చించి తెప్పించా. రాయికి, రాయికి మధ్య 12 అడుగుల దూరం ఉండేలా వాటిని పాతించా. 400 కిలోల జే తీగను కేజీ రూ.135 చొప్పున రూ.54 వేలు ఖర్చు పెట్టి తెప్పించి పందిరి ఏర్పాటు చేయించాం. నాణ్యమైన పంట కోసం గుంటూరు నుంచి ఎఫ్1 హైబ్రిడ్ రకం కాకర విత్తనాలను 100 గ్రా. ప్యాకెట్లు ఒక్కొక్కటి రూ.840 చొప్పున రూ.6,720 వెచ్చించి కొనుగోలు చేసి తెప్పించాం. పశువుల ఎరువు రెండు ట్రాక్టర్లను తెప్పించి పొలమంతా చల్లించి సేంద్రియ పద్ధతి అనుసరించాం. నీటి తడులు అందించేందుకు రూ.6 వేలు వెచ్చించి డ్రిప్పు పైపులు ఏర్పాటు చేశాం. 40 రోజులకు కాకర మొక్క పందిరికి ఎక్కింది. 60 రోజులకు కాపు ప్రారంభమైంది. దీని పంట కాలం సుమారు ఆరు నెలల పాటు ఉంటుంది. వారానికి రెండుసార్లు కాయలు కోసుకోవచ్చు. మొత్తం 4 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. పంట కాలం మొత్తంగా 90 నుంచి 100 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం గిద్దలూరు మార్కెట్‌కి తరలిస్తున్నాం. అక్కడ కిలో కాకర రూ.25 చొప్పున విక్రయిస్తున్నాం. ఖర్చులన్నీ పోనూ రూ.1.50 లక్షలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉందని’ సుబ్బారెడ్డి వివరించారు.

పిల్లలు 21 మంది... హాజరు 75 మందికి!

☛ కనిగిరి బీసీ-2 వసతిగృహ సంక్షేమాధికారి సస్పెన్షన్

విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఉగ్ర, అధికారులు

కనిగిరి, న్యూస్‌టుడే: వసతి గృహ నిర్వహణ సరిగా లేకపోవడం, పిల్లల సంఖ్యను ఎక్కువగా చూపడం వంటి కారణాలతో కనిగిరిలోని బీసీ-2 బాలుర వసతి గృహం సంక్షేమాధికారి చెన్నయ్యను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఏబీసీడబ్ల్యూవో రవికుమార్‌కు సంజాయిషీ నోటీసు జారీ చేశారు. జేసీ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి... వసతిగృహాన్ని సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో 21 మంది విద్యార్థులే ఉన్నా.. . రికార్డుల్లో 75 మంది ఉన్నట్లు నమోదు చేయడాన్ని గుర్తించారు. మెనూ పాటించని విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్వహణను పూర్తిగా విస్మరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనం ఉన్నా నెలకు రూ. 35 వేలు అద్దె చెల్లించి... అరకొర వసతులున్న ప్రైవేటు భవనంలో పిల్లలను ఉంచడంపై ప్రశ్నించారు. ఈ కారణాలతో సంక్షేమాధికారి చెన్నయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏబీసీడబ్ల్యూవో రవికుమార్‌కు షోకాజ్ నోటీసు జారీచేశారు. వసతి గృహం బాధ్యతను మరో వార్డెన్ వెంకటేశ్వర్లుకు అప్పగించారు. ప్రభుత్వ భవనంలోకి పిల్లలను మార్చాలని ఆదేశించారు. మరో వారం రోజుల్లో మరోసారి తనిఖీ చేస్తామని తెలిపారు. తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించండి

మార్కాపురం: మార్కాపురం జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వి.వెంకటరెడ్డిలు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకను కోరారు. సోమవారం ఆమెను ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిసి సంఘం డైరీ, క్యాలెండర్‌తో పాటు పుష్పగుచ్ఛం అందజేసి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, అంజిరెడ్డి, ఎం.వి.రమణారెడ్డి, కృష్ణారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

డీఈవో రేణుకను కలిసి డైరీలు, క్యాలెండర్‌ను అందజేస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

వర్షాధార రైతులకు ప్రభుత్వం చేయూత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వర్షాధార ప్రాంత రైతులకు చేయూత అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి డి.బాలాజీనాయక్ అన్నారు. సోమవారం స్థానిక సహాయ సంచాలకుల కార్యాలయ ఆవరణలో వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం(ఆర్ఏడీ)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పాడి పరిశ్రమ, తేనెటీగలు, వానపాముల పెంపకం చేసుకొనే రైతులకు పెట్టుబడిసాయంతో పాటు అదనపు ఆదాయం సమకూరే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల ప్రతి రైతుకు రూ.30,000 వరకు రాయితీ వస్తుందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, తర్లుపాడు మండలాల పరిధిలోని 8 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికచేశామన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బాలాజీనాయక్

రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి నియామకం

పొదిలి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా పొదిలికి చెందిన బెల్లంకొండ విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈమె ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. పొదిలిలో బిట్స్ విద్యా సంస్థల సీఈవోగా కొనసాగుతున్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ భాజపా మహిళా మోర్చాలో రాష్ట్ర కార్యవర్గంలో స్థానం సాధించిన ఆమెను పలువురు అభినందించారు.

బి.విజయలక్ష్మి

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 120, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

బాలికతో అనుచిత ప్రవర్తన... పోక్సో కేసు నమోదు

కనిగిరి, న్యూస్‌టుడే: బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కనిగిరి పట్టణానికి చెందిన బాలిక ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతోంది. సోమవారం కళాశాలకు వెళ్తుండగా... చాకిరాల ఎస్సీకాలనీకి చెందిన ఓ యువకుడు ఆమె వెంట పడి వేధించాడు. చెప్పుల బజారు సమీపంలో అనుచితంగా ప్రవర్తించాడు. బాలిక ఏడుస్తుండడంతో స్థానికులు గమనించి ఆ యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. వారి నుంచి తప్పించుకుని పరారయ్యాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలేశాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. ద్విచక్రవాహనం ఆధారంగా ఘటనకు పాల్పడింది చాకిరాల ఎస్సీ కాలనీకి చెందిన యువకుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

కారు బోల్తా... యువకుడి మృతి

● తుంగూడు ఘాట్‌లో ప్రమాదం ● ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

విష్ణుభార్గవ్

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: డీజీపేట - తుంగూడు ఘాట్ రోడ్డులో కారు లోయలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై ఎం.వెంకటేశ్వర నాయక్ తెలిపిన వివరాల మేరకు... కురిచేడుకు చెందిన ఎల్లకర విష్ణుభార్గవ్ అనంతపురం జిల్లా తిమ్మంపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడిగా పని చేస్తున్నారు. గత నెల 17న బేస్తవారపేట మండలం కోనపల్లిలో జరిగిన తిరుమలనాథ స్వామి తిరునాళ్లకు వచ్చారు. తరువాతి రోజు ఉదయం కారులో తిరిగి వెళ్తూ... తుంగూడు ఘాట్‌లో అదుపుతప్పి వాహనంతో సహా లోయలోపడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఆదివారం సాయంత్రం అటుగా వెళ్లిన మేకల కాపరులు లోయలో పడిన కారు, మృతదేహాన్ని గుర్తించారు. విషయం తెలియడంతో సోమవారం ఉదయం... పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని వెలికితీసి కనిగిరి సామాజిక వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. విష్ణుభార్గవ్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నా దగ్గర తుపాకులున్నాయ్ కాల్చేస్తా..!

● రూ.1.20 కోట్ల నగదు, కిలో బంగారం ఇవ్వాలని డిమాండు ● పోలీసుల అదుపులో నిందితుడు

ఒంగోలు నేరవిభాగం, చీమకుర్తి, న్యూస్‌టుడే: ‘నాకు అర్జెంటుగా రూ.1.20 కోట్లు నగదు, కిలో బంగారం కావాలి. వాటిని ఓ బ్యాగులో పెట్టి ఒంగోలులో రైల్వే ఫ్లైఓవర్ కిందపెట్టి వెళ్లండి. లేదంటే నా దగ్గర ఏడు తుపాకులున్నాయ్.. వాటితో కాల్చేస్తా. యాసిడ్ కూడా ఉంది. దాంతోనైనా దాడిచేస్తా’.. అంటూ బంగారు వ్యాపారి కుటుంబానికి లేఖరాసి దాన్ని వారి ఇంటి వద్ద వదిలి ఆందోళనకు గురిచేశాడో ఆగంతకుడు. ఈ సంఘటన చీమకుర్తిలో ఆదివారం జరిగింది. సదరు కుటుంబీకులు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఎస్పీ ఆదేశాలతో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీసీఎస్ పోలీసులు సోమవారం రంగంలోకి దిగారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. సదరు వ్యక్తి తనను ఎవరూ గుర్తించని విధంగా నిండుగా జర్కిన్ ధరించాడు. తలను పూర్తిగా కప్పుకొని వచ్చి సదరు లేఖను అక్కడ పడేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడ్ని పట్టుకోవడానికి పలు వ్యూహాలు పన్నారు. చివరకు అతను వినియోగించిన వాహనం నంబరు ఆధారంగా గుర్తించారు. చీమకుర్తిలోనే అతను వీఆర్ఏగా పనిచేస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. క్రికెట్ బెట్టింగులు, ఇతర వ్యసనాలకు బానిసైన సదరు వ్యక్తి అప్పులపాలయ్యాడు. దాని నుంచి కోలుకోవాలంటే ఇంటి యజమాని మృతితో మహిళలే బంగారు వ్యాపారం చేస్తున్న కుటుంబాన్ని ఎంచుకున్నాడు. విచిత్రమేమిటంటే వారికి ఈపాటికే అతను రూ.అయిదు లక్షలు బకాయి ఉన్నాడు. మహిళలైతే బెదిరింపులతో ఆందోళనచెంది తాను అడిగిన మొత్తం ఇస్తారని చెప్పి పథకం రచించాడు. చివరకు అది వికటించి పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడ్ని పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking

యస్‌బియమ్‌సి బ్రాంచి
శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.
ఫోన్: 87792 17831, e-Mail ID: ubin0817830@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకము కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **“ఎక్కడ ఏది ఉన్నదో అది”, “ఎలా ఉన్నది అలా” మరియు “అక్కడ ఏది ఉంటే అది”** ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్ వారిచే ఇ-వేలం”** ద్వారా **ది.27.02.2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **రిజర్వుధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1. ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీకాంత్ ట్రెండ్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ దామ వెంకటనారాయణ, పార్టనర్ శ్రీ దామ శ్రీకాంత్, డోరు నెం.37-1-256, ట్రంక్ రోడ్, వార్డు నెం.5, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001, **బ్రాంచ్ అడ్రస్ :** 1వ స్టెప్, డి.నెం.13/3/40, దర్బార్ రోడ్, చీరాల-523155, **2) శ్రీ దామ వెంకటనారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లు,** కొత్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, **3) శ్రీ దామ శ్రీకాంత్, తండ్రి : వెంకట నారాయణ,** డి.నెం.13-11-23/2, కొత్రవారి వీధి, దర్శి కాంపౌండ్, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, **4) శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకట నారాయణ,** డి.నెం.23/2, కొత్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101.

బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి **రూ.1,01,68,658.64/- (అక్షరాల ఒక కోటి ఒక లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి -1 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, పాత కబేళా ఏరియా, కొత్రవారి వీధి, లొకాలిటి నెం.13, కొత్త వార్డు నెం.26, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-21/2కు ఉత్తరం వైపునగల **శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 96.80 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థలమునకు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** దర్శి నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలము, **తూర్పు:** 12 అడుగుల వెడల్పు గల ఉమ్మడి బజారు, **పడమర:** కొత్ర రామారావు యొక్క ఇంటి స్థలము, **దక్షిణం:** అభ్యర్థులు (దామ పుష్పలత) ఇల్లు.

రిజర్వు ధర(రూ) : **13,51,000/-** ధరావత్తు ధర(రూ) : **1,35,100/-** బిడ్ పెంపుదల : **13,510/-**

ఆస్తి -2 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, కొత్రవారి వీధి, లొకాటలిటి నెం.13, కొత్త వార్డు నెం.23, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-23/2కు ఎదురుగా గల **శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 100.22 చ॥గ॥ల యాడ్ విస్తీర్ణముగల ఖాళీస్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** దర్శి రామారావు యొక్క స్థలము, **తూర్పు:** ఉమ్మడి రోడ్డు, **పడమర:** కొత్ర రామారావు మరియు ఇతరుల యొక్క ఇంటి స్థలము, **దక్షిణం:** దర్శి వెంకటరమణ యొక్క మిగిలిన స్థలము.

రిజర్వు ధర(రూ) : **23,36,000/-** ధరావత్తు ధర(రూ) : **2,33,600/-** బిడ్ పెంపుదల : **23,360/-**

ఆస్తి -3 : గుంటూరు జిల్లా, తూర్పు బాపట్ల గ్రామము, మూర్తి రక్షణ నగరం, కొత్త వార్డు నెం.9, తూర్పు బ్లాక్ నెం.2, డి.నెం.716-12, సమీప డోరు నెం.2-5-60 నందు **శ్రీ దామ వెంకట నారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లుకు చెందిన 423.50 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థల యాడ్ మునకు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** వల్లగొర్ల శివయ్య మరియు ఇతరుల భూమి, **తూర్పు:** బోయిన కోటయ్య యొక్క భూమి, **పడమర:** దొడ్డక పూర్ణచంద్రరావు యొక్క భూమి, **దక్షిణం:** అమ్మకముదారుల యొక్క భూమి.

రిజర్వు ధర(రూ) : **24,94,000/-** ధరావత్తు ధర(రూ) : **2,49,400/-** బిడ్ పెంపుదల : **24,940/-**

వేలము తేది మరియు సమయం : 27.02.2026, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఈ- వేలం వెబ్‌సైట్ website- https://baanknet.com

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైటు : **www.unionbankofindia.co.in** మరియు ఇ-వేలం ప్రొవైడర్స్ వెబ్‌సైట్: **website https://baanknet.com.** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచ్ మేనేజర్ అయిన **శ్రీ సైదయ్య, బీమగణి మొబైల్ నెం.87792 17831, e-mail : ubin0817830@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 05.02.2026 సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌బియమ్‌సి బ్రాంచ్, ఒంగోలు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A(అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు ఆడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

JOBS

WANTED ENGLISH-Medium Teacher for English & Science classes IV-VIII. Salary: 15Kto20K Srivanividyanikethan, Karavadi Ongole. ✆99492 17836.

MSK సెక్యూరిటీలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, హౌస్‌కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్, కెప్టెన్స్, స్టీవర్డ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రూం+భోజనం ఫ్రీ ✆ 83283 64242.

చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ నందు పనిచేయుటకు టెలీకాలర్స్, PRO'S, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెంట్‌లు, హాస్టల్ వార్డెన్స్, కుకింగ్ మాస్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీ:12-30వేలు ✆9848061289, 9848473635

శ్రీరామ్‌చిట్స్ ఒంగోలు బ్రాంచీలో పనిచేయుటకు మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, లేడీటెలీకాలర్స్ కావలెను. జీ:16వేలు+ఇన్సెంటివ్స్. అ:ఏదైనాడిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ:32సం॥లోపు. ✆90306 89662

భవాని సోలార్ ఎనర్జీ సర్వీసెస్ సంస్థ నందు వివిధవిభాగాలలో పని చేయుటకు MBA/B.Tech ఎదైనా డిప్లొమో ఆసక్తిగల యువత కావలెను సంప్ర: రామ్‌నగర్ 2వలైన్ వార్డు సచివాలయం ఎదురు ఒంగోలు ✆98493 46116

విజయశ్రీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలులో పనిచేయుటకు అనుభవం ఉన్న స్త్రీ GNM-2, రిసెప్షనిస్ట్-2, ల్యాబ్‌టెక్నీషియన్-1, నైట్‌డ్యూటి GNM Boys-2, కావలెను. ✆ 98498 78129, 63057 88609.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

తెదేపాలో 83 కుటుంబాల చేరిక

వైకాపాను వీడి తెదేపాలో చేరిన వారితో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: త్వరలోనే వైకాపా పూర్తిగా ఖాళీ అవ్వడం ఖాయమని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సి.ఎస్.పురం మండలం డిజిపేటకు చెందిన 32 వైకాపా కుటుంబాలు, పామూరు మండలం అయ్యన్నకోట, బోదవాడకు చెందిన 51 కుటుంబాలు... సోమవారం తెదేపాలో చేరాయి. అమరావతి వైద్యనంలో వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా వారి తీరు మారలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నా... లేనిపోని అర్థంలేని సృష్టిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఆ 11 సీట్లూ ఉండవని ఎద్దేవా చేశారు. సీఎస్‌పురం, పామూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్య, వైద్య సదుపాయాల మెరుగుకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు మండలం రాజుపాలెంలోని కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను సోమవారం తనిఖీ చేశారు. కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులతో మాట్లాడారు. పిజ్జర్స్ గణిత బోధకులు లేని విషయాన్ని వారు తెలియజేశారు. ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంపై ప్రత్యేక అధికారి రోజ్ సులోచనను ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరు సరిగా లేని విషయాన్ని గుర్తించారు. ఈ అంశాలపై నివేదిక ఇవ్వాలని ఎంఈవో కావడి వెంకటేశ్వర్లను ఆదేశించారు. అనంతరం పీహెచ్‌సీని పరిశీలించారు. దివ్యాంగులను తరలించేందుకు వీల్‌ఛైర్ అవసరమని వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పడంతో... సొంత నిధులతో సమకూర్చారు. ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు గోడి ఓబుల్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కుప్పా రంగనాయకులు, గిద్దలూరు సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు బాలేశ్వరయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యం... రూ.4.67 లక్షల జరిమానా

పామూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆ శాఖ డీఈఈ టి. హైమావతి, కనిగిరి ఈఈ ఆర్.ఉమాకాంత్ హెచ్చరించారు. పామూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అధికారులు, సిబ్బంది 30 బృందాలుగా ఏర్పడి ఈ ప్రక్రియ చేపట్టారు. మొత్తం 806 సర్వీసులను పరిశీలించి... విద్యుత్తు చౌర్యం, అధిక లోడుకు సంబంధించి 37 కేసులు నమోదు చేసి... మొత్తంగా రూ. 4.67 లక్షల జరిమానా విధించారు. అధిక లోడు వినియోగించేవారు అవసరమైన డిపాజిట్ చెల్లించి సర్వీసును ఉన్నతీకరించుకోవాలని సూచించారు. తనిఖీల్లో డీఈఈ (ఓఎస్‌డీ) వి. కృష్ణారెడ్డి, డీఈఈ పి. సునీల్‌కుమార్, ఏఈ జిలానీ బాషా పాల్గొన్నారు.

పరివర్తకాల ధ్వంసం... రైతుల్లో కలవరం!

న్యూస్‌టుడే - కనిగిరి

ఇటీవల కాలంలో పరివర్తకాల ధ్వంసం ఘటనలు పెరుగుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఓసారి ఘటన చోటుచేసుకుంటే పంట కోల్పోవడంతో పాటు... మళ్లీ కొత్తది ఏర్పాటు చేయించేందుకు చుక్కలు చూడాల్సి వస్తోంది.

రాగి ధర పెరగడంతో...

గతంలో ఎన్నడు లేని విధంగా బహిరంగ మార్కెట్లో రాగి ధర పెరిగింది. కిలో రూ. 1300 పలుకుతోంది. దీంతో దొంగలు పొలాల్లో ఉన్న విద్యుత్తు పరివర్తకాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఉదయం వేళ రెక్కీ నిర్వహిస్తూ... రాత్రి వేళ వాటిని ధ్వంసం చేస్తున్నారు. 25 కేవీ పరివర్తకంలో 30 కిలోల వరకు రాగి తీగ ఉంటుంది. పంపుసెట్ల స్టార్టర్లలో రెండు నుంచి ఐదు కిలోల మేర ఉంటుంది. కొందరు స్క్రాప్ వ్యాపారులతో ఒప్పందం చేసుకుని వారికి ఈ తీగ విక్రయిస్తున్నట్లు సమాచారం. సగటున ప్రతి ఐదు పంపుసెట్లకు ఓ నియంత్రిక ఉంటుంది. కనిగిరి, పి.సి.పల్లి, పామూరు, వెలిగండ్ల, హనుమంతునిపాడు, సి.ఎస్.పురం మండలాలతో పాటు... గిద్దలూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గతంలో పరివర్తకాల ధ్వంసం ఘటనలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి.

పంట నష్టంతో పాటు తప్పని వ్యయప్రయాసలు

కనిగిరి వ్యవసాయ మార్కెట్ వద్ద దొంగలు ధ్వంసం చేసిన పరివర్తకం

అన్ని విధాలా అవస్థలే...

ఓ సారి పరివర్తకం ధ్వంసం చేశారంటే... ఆ పరిధిలోని రైతులు పంటపై ఆశ వదులుకోవాల్సి వస్తోంది. కొత్తది ఏర్పాటు చేయాలంటే... ఘటనపై ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా విద్యుత్తు అధికారులు ప్రతిపాదనలు పంపుతారు. అనుమతి లభించాక కొత్తది ఏర్పాటు చేస్తారు. అంతా పక్కాగా జరిగితే ఈ ప్రక్రియ పూర్తికి నెల రోజులు పడుతుంది. వివిధ చిక్కుల కారణంగా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఉండడం లేదు. అప్పటికే తడులు అందక రైతులు పంట కోల్పోతున్నారు. విద్యుత్తు శాఖ సైతం కొత్త పరివర్తకం ఏర్పాటుకు రూ.లక్షకు పైగా వెచ్చించాల్సి వస్తోంది. పరిస్థితి ఇలా ఉన్నా ఈ తరహా చోరీలపై దర్యాప్తు నామమాత్రంగానే ఉంటోంది.

కనిగిరి నియోజకవర్గంలో గత నాలుగు నెలల కాలంలో 13 చోట్ల పరివర్తకాల ధ్వంసంపై ఫిర్యాదులు అందినట్లు డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. ఈ ఘటనలకు పాల్పడిన వారిని అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కొమరోలు గ్రామీణం: కొమరోలులో ప్రధాన రహదారిపైనే వాహనాలు నిలిపేస్తుండడంతో... ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య చిక్కులు తలెత్తుతున్నాయి. – బాషా

✓: పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్య లేకుండా చూస్తాం. – నాగరాజు, ఎస్సై

?: అర్ధవీడు: వీరభద్రాపురం రామాలయం వీధిలో కాలువలు లేక మురుగంతా సీసీ రోడ్డు పైకి చేరుతోంది. – శ్రీను

✓: కాలవల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం.– శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి

?: అర్ధవీడు: నాగులవరం ఎస్సీ కాలనీలో పగలూ రాత్రన్న తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. – రంగబాబు

✓: మూడో లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆన్ ఆఫ్ స్విచ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.– అల్లూరయ్య, లైన్‌మెన్

?: కంభం: అర్బన్ కాలనీ చివరిలో పైపులైను పగిలి నీరంతా వృథాగా పోతోంది. – శ్రీనివాసులు

✓: మరమ్మతులు చేయించి వృథాను అరికడతాం. – నరసింహ, పంచాయతీ కార్యదర్శి

విద్యాంజలితో పాఠశాలలకు వసతులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రజల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చుకోగలుగుతామని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు, సభ్యులకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన శిక్షణలో వారు మాట్లాడారు. విద్యాంజలి కార్యక్రమంతో ప్రభుత్వ బడులకు అవసరమైన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు, వాలంటీర్ల నియామకం, తరగతి గదులు, తాగునీరు, కంప్యూటర్లు వంటి సదుపాయాల కల్పన జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాల అవసరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. దాతలు, సంస్థల సీఎస్ఆర్ నిధులతో వాటిని సమకూర్చుతారని వివరించారు. రిసోర్స్‌పర్సన్లు వెంకటేశ్వర్లు, జి. రామకృష్ణ శిక్షణ ఇచ్చారు.

పరీక్షల తీరు పరిశీలన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. చెట్టిచర్ల ప్రాథమిక పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ఫార్మేటివ్ అసెస్మెంట్-4 పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

పన్నుల ఆదాయంతో గ్రామాల అభివృద్ధి

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: ప్రజలు చెల్లించే పన్నులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఊతమిస్తాయని ఎంపీడీవో జీవీ కృష్ణారావు తెలిపారు. పి.సి.పల్లి, మారెళ్లలో ఇంటి పన్ను వసూళ్లను సోమవారం పర్యవేక్షించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీలకు సొంత ఆదాయం కీలమని పేర్కొన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

శివరాత్రి వేడుకలు ప్రారంభం

ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

పల్లకీ సేవలో ఆలయ ప్రతినిధులు, భక్తులు

సి.ఎస్.పురం: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి క్షేత్రంలో 68వ సప్తాహ్నిక మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, కలశస్థాపన, మహా మృత్యుంజయ హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు ఎం.శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు విశేష పూజలు జరిపారు. రాత్రి... స్వామి వారి పల్లకీ సేవ, గ్రామోత్సవం కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. పామూరుకు చెందిన గుత్తి వెంకటరాజా, బుజ్జమ్మ, అనిల్‌కుమార్, లక్ష్మీయశశ్వని ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈవో ఎస్.నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన్నఆదినారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆలయ ఆదాయం రూ.1,21,900

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం... వివిధ రూపాల్లో రూ. 1,21,900 ఆదాయం లభించినట్లు ఈవో ఎస్.నరసింహబాబు తెలిపారు. దర్శన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ. 42,560, లడ్డూ ప్రసాదం అమ్మకంతో రూ. 22,500, శాశ్వత అన్నదాన పథకానికి రూ. 27,580, పంచామృత అభిషేకాలకు రూ. 29,260 విరాళాలు వచ్చాయని వివరించారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

బడుల సంరక్షణకు కృషి

పామూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా 'ఊరి బడిని కాపాడుకుందాం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు. పామూరులో సోమవారం నిర్వహించిన పామూరు, సి.ఎస్.పురం మండలాల కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పీఆర్సీ సాధనకు విజయవాడలో ఈ నెల 17న చేపట్టనున్న ధర్నాలు ఉపాధ్యాయులంతా పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు షేక్ రహంతుల్లా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎం.రామారావు, తిరుపతిరెడ్డి, డి.ఉదయ్‌కుమార్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకట్రావు పాల్గొన్నారు.

12న విద్యుత్తు ఉద్యోగులకు వైద్య శిబిరం

పామూరు, న్యూస్‌టుడే: ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్తు ఉద్యోగుల కోసం ఈ నెల 12న ఒంగోలులో ఉచిత రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. సంబంధిత గోడ పత్రాలను కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. ఉమాకాంత్, ఇతర అధికారులు సోమవారం ఆవిష్కరించారు. ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.

పంట కోత ప్రయోగంతో ప్రయోజనం

కనిగిరి, న్యూస్‌టుడే: పంట కోత ప్రయోగంతో దిగుబడిని పక్కాగా అంచనా వేయొచ్చని కనిగిరి డివిజన్ ఉప గణాంక అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. చాకిరాలలో రైతు నరాల శ్రీనివాసరెడ్డి పొలంలో సోమవారం... పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఇలా గుర్తించిన దిగుబడి లెక్కల ఆధారంగానే ఫసల్ బీమా పరిహారం చెల్లింపు ఉంటుందన్నారు. మొత్తంగా పంట ఉత్పత్తి అంచనాలను బట్టి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందని రైతులకు వివరించారు. ఏడీఏ షేక్ జైనులుబ్దీన్, వీఏఏ శిరీష రైతులు పాల్గొన్నారు.

శనగ పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

ఆకలి గుర్తించి ...అల్పాహారం అందించి!

❖ దాతల తోడ్పాటుతో పది విద్యార్థులకు ఊరట

ముండ్లపాడు పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న దాత గంజి వీరయ్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం పాఠశాలకు వచ్చిన పిల్లలు... సాయంత్రం ఆరు గంటల వరకు బడిలోనే ఉండాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఆకలితో చదువుపై దృష్టి సారించలేని పరిస్థితి ఉంటోంది. విషయం గ్రహించిన ఉపాధ్యాయులు దాతల సహకారంతో వారికి అల్పాహారం అందజేసేందుకు కృషి చేస్తున్నారు. శనగలు, అలసందలు, పెసలు, బిస్కెట్లు, ఉప్మా, పొంగలి వంటివి అందజేస్తున్నారు. దీంతో స్టడీ అవర్స్‌లో పిల్లలు ఇబ్బంది లేకుండా చదువుపై దృష్టి సారిస్తున్నారు.

సహకరిస్తున్నారిలా... గిద్దలూరు మండలం ముండ్లపాడులోని గంజి భద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 92 మంది విద్యార్థులకు పాఠశాల స్థలదాత గంజి వీరయ్య సహకారంతో జనవరి నుంచి అల్పాహారం అందిస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చును ఆయన ఉపాధ్యాయులకు అందజేస్తున్నారు. సంజీవరాయునిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన పెళ్లూరి వెంకటసుబ్బారావు సహకారంతో అల్పాహారం సమకూరుస్తున్నారు. కొన్ని విద్యాలయాల్లో దాతలతో పాటు ఉపాధ్యాయులూ చేయూతనందిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా శాఖల అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ఆకట్టుకున్న అంబేడ్కర్ కళారూపం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఏబీఎం పాఠశాల ఆవరణలో సోమవారం రాత్రి పొదిలిలోని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్రను తెలియజేస్తూ నృత్య కళా రూప ప్రదర్శన నిర్వహించారు. హైదరాబాద్‌లోని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు నృత్య నాటిక ప్రదర్శించారు. ఆనాటి దుర్భర, ఆర్థిక, సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టేలా కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రదర్శనలోని ఓ సన్నివేశం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న జిల్లా పశుసంవర్ధక అధికారి రాఘవయ్య

మేలుజాతి దూడలతో పోషకులకు మేలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఏపీ పశుగణాభివృద్ధి శాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో నందనవనంలో సోమవారం... మేలుజాతి లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. మార్కాపురం జిల్లా పశుసంవర్ధక అధికారి రాఘవయ్య ప్రారంభించారు. మేలుజాతి దూడలతో పోషకులు ఆశించిన ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. పోషణ, పెంపకం తదితర అంశాలపై సూచనలు చేశారు. మొత్తం 56 లేగదూడలను ప్రదర్శించారు. కనిగిరి ఏడీఏ నరేంద్రరెడ్డి, పశువైద్యులు గోవిందరెడ్డి, మునీర్, శ్రీకాంత్‌రెడ్డి, తెదేపా నాయకులు తిరుపతిరెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: హెచ్‌ఎంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయంలోని 60 మంది విద్యార్థులకు సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో గతంలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి దృష్టి దోషాలున్న వారిని గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీభార్గవి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, అంజమ్మ పాల్గొన్నారు.

ప్రగతి పనుల పూర్తికి చర్యలు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం కలెక్టరేట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు ఎంత వరకు వచ్చాయి అనే అంశంపై అధికారులు, గుత్తేదారుడితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ వంద శాతం పనులు పూర్తి చేయడానికి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్‌ను సత్వరమే సిద్ధం చేయాలన్నారు. అన్ని గదుల్లో విద్యుత్తు ఏర్పాటు, ఫ్యాన్లు, ఇతర సౌకర్యాల కల్పన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉపాధి పథకానికి తూట్లు తగదు

బేస్తవారపేటలో ఏపీవో గురువరకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో మార్పులు చేయడం తగదని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పుల్లయ్య, సీపీఐ సహాయ కార్యదర్శి జోసెఫ్ పేర్కొన్నారు. ఈ మేరకు బేస్తవారపేటలోని ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. నూతన పథకంతో రాష్ట్రంపై అదనపు భారం పడడంతో పాటు కూలీలకూ పలు ప్రయోజనాలు దూరమవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఏపీవో గురువరకుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

సి.ఎస్.పురం: పాత ఉపాధి చట్టాన్నే కేంద్రం కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి పెదమస్తాన్ డిమాండ్ చేశారు. ఉపాధి కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో మాట్లాడారు. పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్రం మార్పులు తెచ్చిందని విమర్శించారు.

హనుమంతునిపాడు: ఉపాధి కూలీలకు నష్టం కలిగించేలా ఉన్న వీబీ జీ రామ్‌జీని రద్దు చేసి పాత పథకాన్నే కొనసాగించాలని హెచ్‌ఎంపాడులో నిరసన చేపట్టారు. సీపీఐ నాయకులు జి. బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో రంగసుబ్బారాయుడికు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజ్యం, రామయ్య, బాలయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

కంకర వేశారు... తారు మరిచారు!

రాచర్ల మండలం అనుములపల్లి బస్టాండ్ వద్ద పరిస్థితి ఇది. ఈ రహదారిపై భారీ గుంతలు ఏర్పడడంతో కంకర పోశారు. తరువాత తారు వేయకపోవడంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ రాంబాబు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాచర్ల

అసంపూర్తి నిర్మాణాలు..

తప్పని అవస్థలు

గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల (రైతు సేవా కేంద్రాలు) నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం ఆయా ప్రాంగణాలు చిల్లచెట్లతో నిండి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. సి.ఎస్. పురంలో పనులు మధ్యలో నిలిచిపోయాయి. కోవిలంపాడులోనూ ఇదే పరిస్థితి. నల్లమడుగడులలో నిర్మాణాలు పూర్తయినా కోర్టు కేసు కారణంగా ఉపయోగించడం లేదు. అంబవరం కొత్తపల్లిలో విద్యుత్తు కనెక్షన్, చిన్నపాటి పనులు పూర్తిచేస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు లేవు. సచివాలయాలకు రూ. 40 లక్షలు, రైతు కేంద్రాలకు రూ. 21.80 లక్షలు, హెల్త్ క్లినిక్‌లకు రూ. 17.50 లక్షలు చొప్పున గత వైకాపా ప్రభుత్వం కేటాయించింది. పనులకు ఘనంగా శంకుస్థాపన చేసినా... తరువాత బిల్లులు చెల్లించక చాలా వరకు అసంపూర్తిగా ఆగిపోయాయి. దీంతో చాలీచాలని అద్దె గదుల్లో సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వమైనా చొరవ చూపి వీటిని అందుబాటులోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఏఈఈ బ్రహ్మయ్య స్పందిస్తూ అసంపూర్తి నిర్మాణాల పూర్తికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపామన్నారు. అనుమతులు రాగానే పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, సి.ఎస్.పురం

సి.ఎస్.పురంలోని రైతు సేవా కేంద్రం పరిస్థితి ఇది

ఖాళీ స్థలం... వ్యర్థాల మయం

కనిగిరి పట్టణంలో రహదారి అంచులు, కాలువలు, చెరువు కట్టల వెంబడి గ్రానైట్ వ్యర్థాలు, ఖాళీ కొబ్బరిబొండాలు, ఇతర వ్యర్థాలు పారబోస్తున్నారు. అవి కుప్పలుగా పేరకుపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డంపింగ్ యార్డు ఉన్నా ప్రయోజనం లేకపోతోంది. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

ఉత్సవ ఏర్పాట్లపై నేడు సమావేశం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి క్షేత్రాల్లో మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి... మంగళవారం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈవోలు డి.వంశీకృష్ణారెడ్డి, ఎస్.నరసింహబాబు తెలిపారు. ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

CHANGE OF NAME

I, **PIKKILI SAILAJA** (Old Name), W/o. **PIKKILI GIRIDHAR**, R/o. H.No. 1-25, Valmiki Nagar, Papayapalli village, Bestavaripeta Mandal, Prakasam District, A.P.- 523334. have changed my name from **PIKKILI SAILAJA** to **NALLABOTHULA SAILAJA** as per affidavit dated 08-02-2026 before public Notary, Giddalur

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

నేడు పొదిలిలో 2కె రన్

పొదిలి, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా పోతల గ్రామం వద్ద ఈనెల 14, 15 తేదీల్లో జరిగే 'పోతల బీచ్ ఫెస్టివల్' అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పొదిలిలో 2కె రన్ నిర్వహించనున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చెప్పారు. సాయంత్రం నాలుగు గంటలకు కొత్తూరులోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి చిన్నబస్టాండ్ వరకు రన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, అన్నిశాఖల అధికారులు, జిల్లా తెదేపా నాయకులు పాల్గొంటారన్నారు. పొదిలి పట్టణ, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సర్వజన బదిలీలు ఆపండి

మార్కాపురం: మార్కాపురం వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు సర్వజన వైద్యశాలలో జరుగుతున్న బదిలీలను నిలుపుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నారు బాపనరెడ్డి, వైకాపా పట్టణ కన్వీనర్ షేక్ సలీం, నాయకులు చెంచిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని వినుకొండ రోడ్డు ఎస్సీ కాలనీలో నీటి కోసం పైపులైన్ వేయాలి. పైపులైన్ లేక నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వెంటనే సమస్య పరిష్కరించగలరు. - సుందర్, స్థానికుడు

✓: త్వరలో పైపులైన్ వేయిస్తాం. తాగు నీటికి ఇబ్బంది రాకుండా చూస్తాం. - రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని పీర్లచావిడి సమీపంలో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి వేళ తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. వెంటనే బాగు చేయించాలి. - సుబ్బయ్య, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించి ఇబ్బంది లేకుండా చూస్తాం. - రామసుబ్బయ్య, పీఎస్

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల మండలంలో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. వెలిగొండ ఆలయం, పాఠశాల ఆవరణలో తిరుగుతూ విద్యార్థులపై దాడి చేస్తున్నాయి. అలాగే చేతుల్లో ఉన్న వస్తువులను లాగేస్తున్నాయి. దీంతో భయపడుతున్నాం. - శ్రీనివాసులు, స్థానికులు

✓: సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. - శ్రీదేవి, ఈవోఆర్డీ

బోయలపల్లె బీసీ కాలనీలో తాగునీటికి వెత

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం: యర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లె బీసీ కాలనీలో సాగర్ పైపు విరిగిపోయి నెలరోజులవుతోంది. తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. అయినా అధికారులు ఈ సమస్య గురించి పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.

సమస్యను వివరిస్తున్న స్థానికులు

నెల రోజుల నుంచి రావడంలేదు

ప్రధాన బజారులో సాగర్ పైపులైన విరిగి పోవడంతో నెల రోజుల నుంచి సాగర్ నీరు రావడం లేదు. దీంతో తాగు నీటికి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు. పైపులైనకు ఎవరూ మరమ్మతులు చేపట్టడంలేదన్నారు. గ్రామంలో సాగర్ పైపులో కొన్ని చోట్ల లీకులున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి పైపులకు మరమ్మతులు చేసి నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జెన్నీనొవెల్‌ను సంప్రదించగా త్వరలో పైపులకు మరమ్మతులు చేసి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

వెలిగొండకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: వర్షాధారం తప్ప ఏమాత్రం నీటి ప్రత్యామ్నాయం లేని మార్కాపురం జిల్లా ప్రజానీకానికి వర ప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు తక్షణమే ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, అందె నాసరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా డిమాండ్ చేశారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్ వద్ద వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తే అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ బయట కార్యాలయం గేటు ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మీ కోసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ కాశిం, కాశయ్య, డి.కె.ఎం.రఫీ, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అఖిల పక్షం నాయకులు

ఆకట్టుకున్న అంబేడ్కర్ జీవిత చరిత్ర కళారూప ప్రదర్శన

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఏబీఎం పాఠశాల ఆవరణలో సోమవారం రాత్రి పొదిలిలోని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్రను తెలియజేస్తూ నృత్య కళా రూప ప్రదర్శన నిర్వహించారు. హైదరాబాద్‌లోని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు నృత్య నాటిక ప్రదర్శించారు. ఆనాటి దుర్భర, ఆర్థిక, సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టేలా కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రదర్శనలోని ఓ సన్నివేశం

అర్జీలు చూడండి.. న్యాయం చేయండి

❖ 'మీ కోసం'లో దరఖాస్తుదారుల వేడుకోలు

'కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. కాస్త కనికరించి అర్జీ పరిశీలించి సమస్యలు పరిష్కరించండి సారూ..' అంటూ 'మీకోసం'లో అధికారుల ముందు ప్రజలు వాపోయారు. మార్కాపురం కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ పులి శ్రీనివాసులు పర్యవేక్షణలో అధికారులు 'మీ కోసం' నిర్వహించగా అర్జీదారులు తమ విన్నపాలు వివరించారు. కొందరు బాధితుల గోడు ఇలా.. న్యూస్‌టుడే, మార్కాపురం

వృద్ధాప్య పింఛనువచ్చినా ఇవ్వలేదు

నా భర్త 2024 మార్చిలో చనిపోయాడు. ఆయనకు వస్తున్న వృద్ధాప్య పింఛను ఇవ్వాలని దరఖాస్తు చేస్తే వచ్చిందని సచివాలయ అధికారులు వేలి ముద్ర కూడా తీసుకున్నారు. తర్వాత నీకు మంజూరు కాలేదన్నారు. - బోగెం ఆదెమ్మ, తమ్మడపల్లె, యర్రగొండపాలెం

వాగుపోరంబోకు భూమి అంటున్నారు

వెలిగండ్ల మండలంలోని గండ్లో సీతారామపురం గ్రామంలో 2 ఎకరాలను 1996లో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేశారు. అధికారులు 2024లో ఆ భూమి వాగుపోరంబోకు భూమి అని చెప్పి వెబ్‌ల్యాండ్‌లో తొలగించారు. సమస్యను పరిష్కరించాలి. - గోన లక్ష్మయ్య, గండ్లో సీతారామపురం, వెలిగండ్ల

మా పొలం కాజేశారు

మార్కాపురం మండలంలోని బడేఖాన్‌పేట గ్రామంలో 3.80 ఎకరాల భూమి పూర్వీకుల నుంచి వచ్చింది. దీన్ని కొంత మంది దొంగ రికార్డులు సృష్టించి వారిపై వెబ్‌ల్యాండ్‌లో మార్చేశారు. - షేక్ మీరావలి, బడేఖాన్‌పేట, మార్కాపురం

రీ సర్వే చేశారు పాసుపుస్తకం ఇవ్వలేదు

త్రిపురాంతకం గ్రామంలో నాకు 5.51 ఎకరాల పట్టా భూమి ఉంది. ఈ భూమిపై రీ సర్వే పూర్తి చేశారు. నూతన పట్టాదారు పాసుపుస్తకాలు కూడా వచ్చాయి. అయితే వీఆర్వో పాసుపుస్తకాలు ఇవ్వమంటే ఇవ్వడం లేదు. - మోతే నాగరాజు, నాగరాజుకాలనీ, త్రిపురాంతకం

మా భూమిని మరొకరికి ఇచ్చారు

గోగులదిన్నె గ్రామంలో 2006లో అప్పటి రెవెన్యూ అధికారులు తనకు డీకే పట్టాతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారు. మాకు చెప్పకుండా వెబ్‌ల్యాండ్‌లో తొలగించి మరొకరి పేరు మీద ఆన్‌లైన్ చేశారు. - వసుపులేటి చెన్నలక్ష్మమ్మ, మార్కాపురం

ఆర్టీసి కండక్టర్ నిజాయతీ

పొదిలి, న్యూస్‌టుడే: బస్సులో మహిళ పోగొట్టుకున్న బంగారు తాళిబొట్టును ఆమెకు అందజేసి నిజాయతీ చాటుకున్నాడు... పొదిలి ఆర్టీసీ డిపో కండక్టర్ కె. రాముడు. పొదిలి ఆర్టీసీ డీఎం ఎం. శంకరరావు తెలిపిన వివరాల మేరకు ఆదివారం పొదిలి నుంచి గుంటూరుకు వెళ్లే బస్సులో కండక్టర్ కె.రాముడుకు బంగారు తాళిబొట్టు దొరికింది. రాత్రి డ్యూటీ దిగిన కండక్టర్ ఈ విషయాన్ని డిపో అధికారులకు తెలియజేసి దాన్ని డిపోలోని క్యాష్‌కౌంటర్‌లో అప్పగించాడు. ఇదే బస్సులో మార్కాపురం మండలం పుల్లలచెరువు గ్రామానికి చెందిన దామసాని తిరుపతమ్మ తన తాళిబొట్టు పోయిందని ఫిర్యాదు చేసింది. ఆమెను పొదిలి డిపోకు పిలిపించి బస్సులో దొరికిన తాళిబొట్టును అప్పగించారు. నిజాయతీ చాటుకున్న రాముడును డీఎం ఎం. శంకరరావు, అధికారులు సుబ్బయ్య, ముల్లా షరీఫ్, శేషయ్య, ఆచారి, ఇతర సిబ్బంది అభినందించారు. శాలువాతో సన్మానించారు.

కండక్టర్ రాముడును సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

ప్రగతి పనులు సత్వరం పూర్తి చేయండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం కలెక్టరేట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు ఎంత వరకు వచ్చాయి అనే అంశంపై అధికారులు, గుత్తేదారుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ శాతం పనులు పూర్తి చేయడానికి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్‌ను సత్వరమే సిద్ధం చేయాలన్నారు. అన్ని గదుల్లో విద్యుత్తు ఏర్పాటు, ఫ్యాన్లు, ఇతర సౌకర్యాల కల్పన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్నది వేసవి కాలం కావడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీంద్రారెడ్డి, తహసీల్దారు చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతికి సీఎం చంద్రబాబు కృషి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: మండలంలోని గొట్లగట్టు, కాట్రకుంట గ్రామాల్లో వైకాపాకు చెందిన 15 కుటుంబాలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో సోమవారం సాయంత్రం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి సుబ్బయ్య, పరిటాల సుబ్బయ్య, కొరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్తకు శాలువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఉపాధి హామీలో పాత చట్టాన్ని కొనసాగించాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టాన్ని తీసి పాత చట్టాన్ని ప్రవేశపెట్టాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. సోమవారం సీపీఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ కార్యాలయం నుంచి ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సర్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేవీ.కృష్ణగౌడ్, సాంబశివరావు, తిరుపతయ్య,శివయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇలా వెళ్లడం.. ప్రమాదం కాదా..!



రోజువారీ కూలీలు పనుల కోసం ఎంతదూరం అయినా ప్రయాణిస్తున్నారు. స్థానికంగా వారికి సరైన ఉపాధి లభించక పోతుండడంతో ఇళ్ల వద్ద తమ వృద్ధ తల్లిదండ్రులను.. పిల్లలను వదిలేసి పనుల కోసం వందల కిలోమీటర్లు లారీలు, ట్రక్కులు, ఆటోలు తదితర వాహనాల్లో వెళ్తున్నారు. ఈక్రమంలో ఒకేదాన్లో లెక్కకు మించి ఇరుక్కుని వెళ్లడం ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లు అవుతోంది. ప్రస్తుతం కర్నూలు, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వేల కుటుంబాలు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో జరుగుతున్న వ్యవసాయ పనుల కోసం వెళ్తున్నారు. మూడు నెలలు ముమ్మరంగా జరిగే వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి స్వస్థలాలకు చేరుకుంటారు. అందులో భాగంగా త్రిపురాంతకం మండలంలో గొల్లపల్లి వద్ద ఇరుగ్గా కూర్చున్న 15 కుటుంబాల వలస కూలీలతో వెళ్తున్న ఓ మినీ లారీ కనిపించింది. తమ రాకపోకలకు సరైన వసతి సౌకర్యం లేక ఇలా వెళ్లాల్సి వస్తోందని పలువురు తెలిపారు. -త్రిపురాంతకం, న్యూస్‌టుడే

నాటి గదులు.. నేటికీ పూర్తి కాలేదు

యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో గత వైకాపా ప్రభుత్వంలో అయిదు తరగతి గదులు చేపట్టారు. రెండో ఫ్లోర్ సగం నిర్మించి అసంపూర్తిగానే వదిలేశారు. 5 గదులకు తలుపులు, కిటికీలు, రంగులు, బండపరుపు వేయలేదు. విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. దీంతో ప్రభుత్వం మారినా గతంలో నిర్మించిన గదులు వినియోగంలోకి రాలేదు. 900 మంది విద్యార్థులు చదివే ఈ పాఠశాల్లో ఈ గదుల నిర్మాణంలో అధికారులు, గుత్తేదారు అలసత్వం వహించారని ప్రజలు విమర్శిస్తున్నారు. కనీసం వచ్చే విద్యా సంవత్సరానికైనా ఈ గదులు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాసీం మాట్లాడుతూ చిన్న పనులు మిగిలిపోయాయన్నారు. త్వరలో పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. -న్యూస్‌టుడే యర్రగొండపాలెం పట్టణం

గంగావతరణలో నిర్మమహేశ్వరుడు

పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి పిగిలిగొట్టు ఉత్సవం నిర్వహించారు. స్వామివారు గంగావతరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం ఛైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉభయదాతలు వెంకట సత్యనారాయణ, కొండా సుబ్రమణ్యం, వెంకట లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మేళతాళాలతో దేవాలయానికి తీసుకొచ్చారు. దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ధర్మకర్తలు ఎన్. హైమావతి, ఎన్.పార్వతి, కె. లక్ష్మీనారాయణ, కె.గీతాంజలి తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, పొదిలి

చిన్నారుల సేవా నిరతి

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యఖర్చులకు ఇబ్బంది పడుతోన్న కుటుంబానికి స్థానిక బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు అండగా నిలిచారు. విద్యార్థులందరూ తలోచేయి వేసి రూ.5,500లు పోగుచేశారు. ఈమొత్తాన్ని సోమవారం బాధితుడు శాంతినాయక్‌కు ప్రిన్సిపాల్ కుల్లాయప్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి అందించారు. -న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

ఏనుగుల పుల్లయ్య సేవలు చిరస్మరణీయం

మార్కాపురం, న్యూస్‌టుడే: నమ్ముకున్న సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు సీపీఎంలో కొనసాగిన ధన్యజీవి ఏనుగుల పుల్లయ్య సేవలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దగ్గుపాటి సోమయ్య అన్నారు. సోమవారం సీపీఎం నేత ఏనుగుల పుల్లయ్య 17వ వర్ధంతి సభను స్థానిక కోర్టు కూడలిలో విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే వ్యక్తి పుల్లయ్య అన్నారు.

మార్కాపురం: ఏనుగుల పుల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీపీఎం నాయకులు

రథోత్సవానికి ఇత్తడి గుర్రాల అందజేత

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి దేవస్థానానికి పొదిలికి చెందిన వైద్యులు డాక్టర్ కొండా నాగరాజు, డాక్టర్ సంగీత కుటుంబ సభ్యులు ఇత్తడి గుర్రాలను చేయించారు. గత ఏడాది స్వామివారి రథోత్సవం రోజు రథోత్సవంపై గుర్రాలు దెబ్బతిన్నాయని తెలియజేయగా తాను చేయిస్తానని డాక్టర్ నాగరాజు హామీ ఇచ్చారు. రూ.1.50 లక్షలతో తెనాలిలో ప్రత్యేకంగా గుర్రాలను తయారు చేయించి సోమవారం దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, కమిటీ సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు దాత ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించి ప్రత్యేక వాహనంలో ఇత్తడి గుర్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దారవీడు వసతి గృహంలో.. మెనూ దూరం

మార్కాపురం, న్యూస్‌టుడే: పెద్దారవీడు మండలంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని మార్కాపురం జిల్లా పీడీఎస్‌యూ అధ్యక్షుడు ఎం.రాజు, విద్యార్థులు మీ కోసంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సోమవారం అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. వసతి గృహంలో స్వయంగా విద్యార్థి సంఘం తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. స్పందించిన అధికారులు విచారణ చేయిస్తామని చెప్పారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోండి

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: భవిత కేంద్రం ద్వారా అందించే ఫిజియోథెరపీ సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలో వైద్యుడు అంకారావు ఆధ్వర్యంలో సోమవారం ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి పలు రకాల అలవెన్సులు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు నజీర్, బాల విజయ, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

హుస్సేన్‌సాగర్‌లో దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: భార్య వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన చావుకు భార్య, అత్తమామలే కారణమంటూ సెల్‌ఫోన్ స్టేటస్‌లో పెట్టుకొని హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్కాపురానికి చెందిన సీతారాం(36)కు నంద్యాలకు చెందిన యువతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. గత కొంతకాలంగా నగరంలోని బాచుపల్లిలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 24న భర్త వద్దే పిల్లలను వదిలి భార్య వెళ్లి పోవడంతో సీతారాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతని వద్దే ఉంటున్న అత్తమామలు ఇద్దరు పిల్లలను తీసుకుని నంద్యాలకు వెళ్లిపోయారు. దీంతో మనస్తాపానికి గురైన సీతారాం ఆదివారం సాయంత్రం తన ద్విచక్రవాహనంపై బయలుదేరి ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. అక్కడ వాహనాన్ని పార్కింగ్ చేసి హుస్సేన్‌సాగర్‌లో దూకాడు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రయాణికులు వెంటనే లేక్ పోలీసులకు తెలియజేయడంతో హైడ్రా డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు సోమవారం మృతదేహాన్ని బయటకు తీశారు. అతని వద్ద ప్లాస్టిక్ కవర్‌లో ఉంచిన సెల్‌ఫోన్ లభ్యమవడంతో దాని ద్వారా అతనిని సీతారాంగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారాన్ని తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శిరస్త్రాణం ధరించు.. ప్రాణం రక్షించు

❖ నాణ్యమైనవి వాడాలంటున్న అధికారులు

న్యూస్‌టుడే, పొదిలి:

ప్రస్తుతం జిల్లా అనే కాదు ఏ రోడ్డు, ఏ పల్లెటూరు తీసుకున్నా నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరగడం, పలువురు గాయపడటం, కొందరు చివరకు ప్రాణాలే కోల్పోవడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వీరిలో ఎక్కువగా ఉంటున్నారు. ఇలా పొదిలి పరిధిలో నెలలో కనీసం 25 మంది ఆసుపత్రి పాలవుతున్నారు. ద్విచక్ర వాహన చోదకులకు ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పించేది శిరస్త్రాణం ఒక్కటే. అందుకే దీన్ని వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ ధరించాలని జిల్లా పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. అవగాహన కల్పిస్తున్నారు.

రూ.లక్షలు వెచ్చించి వాహనం కొంటున్నారు

మార్కాపురం, పొదిలి, తర్లుపాడు, వైపాలెం తదితర ప్రాంతాల్లో యువత రూ. లక్షలు పోసి ద్విచక్ర, వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. కానీ వేయి రూపాయలు కూడా లేని హెల్మెట్ కొనేందుకు మాత్రం వెనుకాడుతున్నారు. ఎందుకని అడిగితే తలకు పెట్టుకోవడానికి భారం అంటున్నారు. ఇది కరెక్ట్ కాదని పోలీసులు సూచిస్తున్నారు.

లైసెన్సులు రద్దు చేస్తాం..

రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు శిరస్త్రాణం లేకపోవడానికి తోడు నాణ్యత లేనిది వాడటమూ ఓ కారణంగా అధికారులు చెబుతున్నారు. హెల్మెట్ లేకుండా నడిపితే జరిమానా, ఆపై కేసులు, డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని పోలీసు, రవాణా శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఐఎస్‌ఐ మార్కు హెల్మెట్ ధరించి వాహనం నడపడం శ్రేయస్కరమని పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ సూచిస్తున్నారు. వాహనం నడిపేవారితోపాటు వెనుక కూర్చున్నవారు సైతం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దర్శి ఎంవీఐ రవికుమార్ కోరుతున్నారు.

ఇటువంటివైతే మేలు...

భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) రూపొందించిన శిరస్త్రాణం ధరించడం శ్రేయస్కరం. రోజువారి వినియోగానికి ఫుల్ లోయర్ ఫేస్ కవరయ్యేలా ఉన్నవి మంచివి. సరైన పరిమాణం, బిగువైన చిన్ స్ట్రాప్ ఉండాలి. పగుళ్లున్నాయేమో చూసుకోవాలి. మహిళలు వివిధ వర్ణాల్లో ఉండే ఫుల్‌ఫేస్ కవరయ్యేవి, మగవారు ముఖం వరకు అద్దం ఉండి చుట్టూ నాణ్యమైన కవచం ఉండేవి వాడవచ్చు.

శిరస్త్రాణం ధరించే విధానంపై అవగాహన కల్పిస్తున్న దర్శి, పొదిలి ఎంవీఐ రవికుమార్

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

మార్కాపురం: మార్కాపురం మండలంలోని నరసింహాపురంలో ఉన్న 105 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మీ కోసంలో దరఖాస్తు అందజేశారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోమని కోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి అన్నారు.

ఎమ్మార్పీఎస్‌ను పటిష్ఠం చేయండి

మార్కాపురం, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్‌ను పటిష్ఠంగా అమలు చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాష్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా వర్గీకరణ ఫలాలను పొందే విధంగా తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. పార్టీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశీరావు, దేవప్రభాకర్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్

(c) eenadu

ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు అజెండా

☛ ప్లాట్లు వేసి విక్రయాలు ☛ అధికారులు బోర్డు పాతినా లెక్కలేని తనం

నంద్యాల న్యూస్‌టుడే: పట్టణాల్లో 'భూ' తాలు రెచ్చిపోతున్నాయి.. ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాల్లో వాలిపోతున్నాయి. బనగానపల్లి పట్టణ శివారులోని ప్రభుత్వ భూమిని కాజేశారు. అవుకు రహదారిలో ప్రభుత్వ భూమిని చదును చేసి ప్రైవేటు భూములుగా మార్చి ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టారు. దీని విలువ రూ.3 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇది ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. దాన్ని పక్కకు పడేసి చదును చేసి వెంచర్‌లో కలిపేశారు.

అవుకు రహదారి సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి పాతిన రాళ్లు

రూ.3 కోట్ల విలువ

■ జిల్లాలో బనగానపల్లి వేగంగా అభివృద్ధి చెందుతోంది. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.90 కోట్లు ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపడుతోంది. దీంతో స్థలాలకు రెక్కలొచ్చాయి. బనగానపల్లి నుంచి అవుకు, తాడిపత్రి పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన స్థలాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ సెంటు రూ.3 లక్షలకు పైగా పలుకుతోంది. దీంతో భూమాఫియా కన్ను ఖాళీ స్థలాలపై కన్నేశారు.

■ సర్వే నంబరు 372, 373లోని ఎకరా మేర ప్రభుత్వ భూమి ఉంది.. దీని పక్కనే ఉన్న సర్వే నంబరులో కలిపేసుకున్నారు. రాత్రికి రాత్రే చదును చేసి ఇంటి స్థలాలుగా మార్చి వేలం పెట్టారు. ఒక్కో ఇంటి స్థలాన్ని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు అమ్ముతున్నారు. ఇప్పటి వరకు ఐదు వరకు విక్రయించారు. పట్టపగలే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. "ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని" తహసీల్దారు నారాయణరెడ్డి తెలిపారు.

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో... నేడు జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మంగళవారం జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. కర్నూలు నగరంలోని క్లస్టర్ విశ్వవిద్యాలయంలో ఉదయం 10.00 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. కర్నూలు, నంద్యాల, ఆత్మకూరు, పత్తికొండ, కోవెలకుంట్ల, ఎమ్మిగనూరు, నందికొట్కూరు, ఆదోని, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి, ఆదోని, బనగానపల్లి పట్టణాల్లోని 103 పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో నాలుగు నెలల పాటు పాఠశాల స్థాయిలో పోటీలు జరిగాయి. జిల్లా స్థాయికి మొత్తం 132 మంది ఎంపికయ్యారు. వారంతా ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలి. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సేవలపై శివ గళం

దర్శనం ఆలస్యం కావడంతో క్యూలైన్ గోడలు ఎక్కి బయటకు వస్తున్న వృద్ధురాలు, భక్తులు

కృష్ణదేవరాయ గోపుర ప్రాకారం వైపు విరిగిపోయిన తాత్కాలిక క్యూలైన్

పుష్కరిణి వైపు గేటు ఎక్కి ఆలయంలోకి వచ్చిన భక్తులు

శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మునుపెన్నడూ లేని విధంగా చుక్కెదురైంది. భక్తుల రద్దీని అంచనా వేయలేకపోవడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పాదయాత్రగా వస్తున్న భక్తులు ఒక వైపు, వాహనాల్లో వచ్చే భక్తుల రద్దీతో శ్రీగిరి కిటకిటలాడుతోంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అన్ని సవ్యంగా ఉన్నాయని భావించినా, డొల్లతనం బయటపడింది. జ్యోతిర్ముడితో వచ్చిన శివదీక్షా భక్తులకు, సాధారణ భక్తులకు దర్శనాలు చేయించలేక ఆలయ యంత్రాంగం వైఫల్యం చెందడం భక్తులను నివ్వెర పరిచింది.

– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ

ఉదయం నుంచి రూ.200, రూ.500 టికెట్ల భక్తులతో పాటు ఉచిత దర్శనం భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లలో వచ్చిన సాధారణ, శివదీక్షా భక్తులు శ్రీకృష్ణదేవరాయ గోపురం నుంచి ప్రధానాలయంలోకి ప్రవేశిస్తారు. కానీ గంటల తరబడి నిరీక్షించాక.. శివ మాలధారులు మాత్రమే ఆలయం లోపలికి వెళ్లడం, సాధారణ భక్తులను నిలిపివేసిన పరిస్థితి కనిపించింది. చివరకు సాధారణ, శివ స్వాములతో ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద క్యూలైన్లలో ఇరుక్కుపోయారు. ముందుకు వెళ్లలేక, వెనక్కి వచ్చే పరిస్థితి లేక భక్తులు నరకం అనుభవించారు. మరో వైపు ఉచిత, రూ.200 కంపార్ట్‌మెంట్లలో భక్తులు శౌచాలయానికి గంటల తరబడి క్యూలైన్లలో అవస్థలు పడ్డారు. చాలా మంది ఆహారం లేక అలమటించారు. కొందరు భక్తులు కంపార్ట్‌మెంట్ సందుల నుంచి గోడలు ఎక్కి కృష్ణదేవరాయగోపురం గేటు నుంచి బయటకు వచ్చారు.

క్యూలైన్లు విరగ్గొట్టిన భక్తులు

బ్రహ్మోత్సవాల రెండో రోజు తెల్లవారుజాము నుంచి భక్తులు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనానికి తరలివచ్చారు. ఉదయం 4 గంటల నుంచి సాధారణ, శివదీక్షా భక్తులను విడతల వారీగా దర్శనాలకు అనుమతించారు. ఉదయం 9.30 గంటల వరకు దర్శనాలు సజావుగా జరిగినా, ఆ తర్వాత అదుపు చేయలేని పరిస్థితికి చేరుకుంది. చంద్రావతి కల్యాణమండపం నుంచి దర్శనానికి వచ్చే జ్యోతిర్ముడి కలిగిన శివదీక్షా భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించలేక అసహనానికి గురయ్యారు. క్యూలైన్ల మెష్‌లకు సందులు చేసి ఒక వైపు, గేట్లు ఎక్కి మరో వైపు ఆలయ తూర్పున ఉన్న కృష్ణదేవరాయగోపురం నుంచి తండోపతండాలుగా వచ్చారు. ప్రధాన ద్వారం నుంచి నేరుగా ఆలయంలోకి వెళ్లేందుకు భక్తులు దూసుకొచ్చారు. వారిని అదుపు చేయడానికి పోలీస్, దేవస్థానం అధికారులు, సిబ్బంది లేకపోవడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. ఒప్పంద సిబ్బంది ఉన్నప్పటికీ పరిస్థితి చేయి దాటి పోతోందని కొందరు దేవస్థానం ఉన్నతాధికారులకు తెలిసినా పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం.

మంత్రుల ఆదేశాలు తూచ్

■ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి చిన్న లోపాలు లేకుండా సంతృప్తికరమైన దర్శనం, సౌకర్యాలు కల్పించాలని ఈనెల 3న మంత్రుల బృందం దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల ఆరంభంలోనే దేవస్థానం ఇంజినీర్ల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. రద్దీని నియంత్రణ చేయడానికి స్థానిక పోలీస్ అధికారులు, దేవస్థానం అధికారులు సమన్వయం చేసుకోలేకపోయారు.

■ ఆలయ ప్రధాన ద్వారాలు, క్యూలైన్ల వద్ద సరిపడా పోలీస్ బందోబస్తు, సెక్యూరిటీ సిబ్బందిని నియమించలేదు. క్యూ కంపార్ట్‌మెంట్ల నుంచి అడ్డదారిలో వచ్చిన భక్తులను అడ్డుకోలేకపోయారు.

■ ఏర్పాట్లను సమన్వయం చేసుకోవడానికి గత నెల 21న జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8 నుంచి 18 వరకు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఎవరూ ప్రత్యేక విధులకు హాజరుకాలేదు.

నిలిచిన గ్రామోత్సవం

శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు అత్యంత వైభవంగా జరగాల్సిన గ్రామోత్సవం సోమవారం నిలిచిపోయింది. భక్తుల రద్దీ కారణంగా ఆలయ ప్రాంగణంలోనే అర్చకులు పూజలు నిర్వహించారు. దర్శనాల కోసం క్యూలైన్లలో భక్తులు వేచి ఉండటం వల్ల రాజగోపురం నుంచి ఉత్సవమూర్తులు బయటకు వెళ్లలేని పరిస్థితి. అవాంఛనీయ సంఘటనల మధ్య గ్రామోత్సవాలను నిలిపివేయడం దేవస్థానం చరిత్రలో అరుదు. ద్వారకా తిరుమల నుంచి తీసుకువచ్చిన పట్టువస్త్రాలను కూడా స్వామిఅమ్మవార్లకు సమర్పించలేదు. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్, ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఈవో ఎం.శ్రీనివాసరావు దగ్గరుండి భక్తులకు దర్శనాలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రికి అదుపులోకి వచ్చిన పరిస్థితి కనిపించింది.

పురంలో ఎన్నికల కోలాహలం

▶▶ మార్చి 17వ తేదీతో ముగియనున్న పాలక వర్గాల గడువు

▶▶ ఓటరు జాబితా తయారీకి ఆదేశాలు

ఆదోని పురపాలకం, డోన్ పట్టణం, ఆత్మకూరు పట్టణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే: కార్పొరేషన్లు, పురపాలక పాలక వర్గాల గడువు మార్చి 17వ తేదీ ముగియనుంది.. 2021 మార్చి 10న ఎన్నికలు జరగ్గా.. అదే నెల 14న ఫలితాలు విడుదల య్యాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతోపాటు తొమ్మిది మున్సిపాలిటీలు ఉన్నాయి.. వాటిల్లో 326 వార్డులున్నాయి. ఆత్మకూరు పట్టణంలో 2021లో 24 వార్డులు ఉండేవి. ఇటీవల నాలుగు పెంచారు. పాలక వర్గాల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం రాష్ట్ర కమిషనర్ నీలం సాహ్ని ఈనెల 6న ఉత్తర్వులు జారీ చేశారు.

పురపాలిక	వార్డులు	ఓటర్లు
నంద్యాల	42	1,86,832
ఆత్మకూరు	28	35,534
ఆళ్లగడ్డ	27	38,722
డోన్	32	53,208
నందికొట్కూరు	29	30,844
బేతంచెర్ల	20	29,665

పది లక్షల మందికి పైగా..

■ పది పట్టణాల్లో కలిపి పది లక్షలకు పైగా ఓటర్లు ఉన్నట్లు అంచనా.. గత ఎన్నికలతో పోల్చితే ఓటర్ల సంఖ్య 15 శాతం పెరిగిందని అంచనా. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితా ప్రక్రియే కీలకం.. ఈ నేపథ్యంలో పుర అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. తాజాగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు.. కమిషనర్లతో సమావేశమయ్యారు. పాలకవర్గాల గడువు ముగియకముందే కొత్త జాబితా తయారు చేయాలని నిర్ణయించారు.

■ 2026 జనవరి 1వ తేదీ నాటికి నమోదైన ఓటర్లనే ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోనుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించి చిత్రాలతో సహా మార్చి 9వ తేదీన ప్రచురించాలని ఆదేశించింది. ఆ తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది.

వీటిని సరిచేయకుంటే అవస్థలే

■ ప్రతి మున్సిపాలిటీలో సగటున 15 వేల నుంచి 20 వేల మంది భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు రెండేసి పోలింగ్ కేంద్రాల్లో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య పెరిగిందని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇతర కేంద్రాలకు బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా అడ్డదిడ్డంగా విభజన రేఖ గీశారు. ఇది ఓటు హక్కు వినియోగంపై తీవ్ర ప్రభావం చూపింది. దీనిని సరిచేయాల్సి ఉంది.

■ " కర్నూలు నియోజకవర్గంలోని 22వ వార్డు బి.క్యాంపు పరిధిలోని ఓటర్లు.. 23వ వార్డులోని శ్రీరాంనగర్, సి.క్యాంపు క్వార్టర్స్ పరిధిలోకి, పాణ్యం నియోజకవర్గంలోని 21వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలోకి జంబ్లింగ్ చేశారు.

■ కర్నూలు అసెంబ్లీ ఓటర్లు పాణ్యంలోకి... పాణ్యం నియోజకవర్గంలోని ఓటర్లు కర్నూలు నియోజకవర్గంలోకి.. ఇలా ప్రతి పోలింగ్ కేంద్రంలో 30-80 మంది ఓటర్ల వివరాలు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తారుమారయ్యాయి. వీటిని సరి చేయకపోతే ఓటుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

■ నంద్యాల జిల్లా కేంద్రంలో 38వ వార్డులోని వైఎస్సార్ నగర్‌లో దొంగ ఓట్లకు చిరునామాగా మారింది. ఇక్కడ నాలుగు పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,550 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 15 శాతం మంది ఇతర ప్రాంతాలకు చెందినవారే కావడం గమనార్హం. అన్ని మున్సిపాలిటీల్లో స్థానికేతరులకు ఓటు హక్కు కల్పించారు. బీఎల్‌వోలు ఇంటింటి పరిశీలన చేస్తే తప్ప ఇలాంటివి వెలుగులోకి రావు.

కొత్త పంచాయతీలు

☛ ఉమ్మడి జిల్లా నుంచి 70 ప్రతిపాదనలు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తం అవుతోంది. ఇదే సమయంలో చాలా ఏళ్ల నుంచి ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరింది. ఈమేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 70కి పైగా కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వెళ్లాయి. పంచాయతీ కేంద్రాలకు దూరంగా ఉన్న మజరా గ్రామాల ప్రజల నుంచి కొత్త పంచాయతీల డిమాండ్ ఎక్కువగా వస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధి పనులు జరగక.. మౌలిక వసతులు సమకూరక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. తమ పల్లెలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరుతున్నారు. ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటున్నారు.

బనగానపల్లి	14
ఆళ్లగడ్డ	5
శ్రీశైలం	2
డోన్	5
నందికొట్కూరు	10

అందని అధనం

■ సౌర విద్యుత్తు వినియోగదారులకు ఆగిన చెల్లింపులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో సౌర విద్యుత్తు వినియోగదారులకు 'మిగులు' చెల్లింపులు అందడం లేదు. సౌర ఫలకలు ఏర్పాటు చేసుకున్న వినియోగదారులు ప్రతి నెలా వారు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం తీసుకుంటుంది. దీనికి యూనిట్‌కు రూ.2.09ల చొప్పున చెల్లిస్తామని చెప్పింది. కానీ గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు ఈ చెల్లింపులు రెండు జిల్లాల్లో జరగలేదు. గత నెలలో మాత్రం 2025 మే నెలకు సంబంధించిన డబ్బులు కొంత మందికి పడ్డాయి. ఏడు నెలలుగా మిగులు విద్యుత్తు బిల్లులు రాకపోవడంతో వినియోగదారులు అధికారులను అడుగుతున్నారు. కానీ వారి నుంచి స్పష్టత రావడం లేదు.

రాయితీపై అందిస్తూ

● నంద్యాల జిల్లాలో 2,711, కర్నూలు జిల్లాలో 1923 సౌర విద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. 150 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు రెండు కిలోవాట్లు, 150 నుంచి 300 కిలోవాట్ల యూనిట్లలోపు ఉన్న వారికి 2-3 కిలోవాట్లు, 300 యూనిట్లపై బడి ఉన్న వినియోగదారులకు 3 కిలోవాట్లకు పైగా సామర్థ్యం ఉన్న ఫలకలను ఏర్పాటు చేశారు.

● ఇందుకు కనిష్ఠంగా రూ.30 వేల నుంచి గరిష్ఠంగా రూ.78 వేల వరకు రాయితీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే బీసీ విద్యుత్తు వినియోగదారులకు అదనంగా రూ.20 వేల రాయితీ ఇచ్చింది.

కానరాని స్పష్టత

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,634 మంది సౌర విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. వీరికి చెల్లించాల్సిన మొత్తం రూ. లక్షల్లోనే ఉంటుంది. మిగులు విద్యుత్తుకు సంబంధించిన నగదును నేరుగా వారి ఖాతాల్లోనే వేయాలని అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు వినియోగదారుల ఖాతా వివరాలను సంస్థ తీసుకుంది.

● గత ఏడాది వేసవి నుంచి 80శాతం వినియోగదారులు అయ్యారు. 98శాతం మంది బ్యాంకుల నుంచి రుణం తీసుకుని సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకున్నారు. వీరు ఇప్పటికే ప్రతి నెలా కంతుల కింద రూ.3,500 వరకు చెల్లిస్తున్నారు.

● ప్రతి నెలా మిగులు విద్యుత్తు ఉంటుందని, ఆ మొత్తంతోనే కంతులు కడదామనే భావనతో వినియోగదారులుగా మారారు. కానీ నెలనెలా మాత్రం బిల్లులు రావడం లేదు. ఈ విషయంపై విద్యుత్తు అధికారుల వద్ద కూడా స్పష్టమైన సమాచారం లేదు.

● ఓ వైపు సౌర యూనిట్ల ఏర్పాటు వైపు వినియోగదారులను ప్రోత్సహిస్తున్న అధికారులు వారి మిగులు విద్యుత్తు బిల్లులపై మాత్రం సరైన సమాచారం ఇవ్వడం లేదు.

పది విద్యార్థులూ.. వివరాలు సరిదిద్దుకోండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరి జీవితంలో పదో తరగతి మార్కుల జాబితా ఎంతో కీలకమైంది. ఇందులో ఏ చిన్న పొరపాటు ఉన్నా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో.. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు.. పాఠశాల రికార్డుల్లోని వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యూడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఏమేం మార్చుకోవచ్చు

విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది. పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉంది. ఆయన్నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది 3 రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణ కోసం ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. ఈ సమయం దాటిపోతే సవరణ చేసేందుకు వీలుండదు.

శుద్ధ అబద్ధం

▶▶ వసతి గృహాల్లో అందని స్వచ్ఛజలం

▶▶ మూలకు చేరిన ఆర్వో ప్లాంట్లు

జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం-1లో మూలకు చేరిన ఆర్వో ప్లాంటు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం సంక్షేమ గృహాలను ఏర్పాటు చేసింది. ఇందులో ఉండే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని వసతులు కల్పించింది. పర్యవేక్షించేందుకు వసతిగృహ సంక్షేమ అధికారులను నియమించింది. ప్రస్తుతం వేసవి కాలం సమీపిస్తోంది. చాలా చోట్ల వసతి గృహాల్లో విద్యార్థులు తాగడానికి శుద్ధజలం అందడం లేదు. ఎప్పుడో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు పాడై మూలకు చేరాయి. దీంతో విద్యార్థులు కుళాయి నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. కొందరు విద్యార్థులు శుద్ధజలాన్ని బయటి నుంచి కొనుగోలు చేసి తెచ్చుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ప్రారంభం అవుతున్నందున అధికారులు చర్యలు చేపట్టి ఆర్వో యంత్రాలకు మరమ్మతులు చేయించాలని, కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

అనారోగ్యం పాలవుతున్నాం - శివమణి, విద్యార్థి

వసతిగృహంలో తాగునీరు అపరిశుభ్రంగా ఉంటోంది. ఈ నీరు తాగడం వల్ల గొంతు నొప్పి, రోగాలు వస్తున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి.

బయట నీరు తాగుతూ..

■ నంద్యాల పట్టణంలో ఎస్సీ 5, బీసీ 4, ఎస్టీ 2, మైనార్టీ 1 వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో సుమారు 1500 మంది విద్యార్థులు ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు.

■ బొమ్మలసత్రం ఎస్సీ-1, ఎస్సీ-2 పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాల్లో 200 మంది విద్యార్థులు ఉంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్లు పాడై మూలకు చేరాయి. విద్యార్థులు నీరు తాగేందుకు బయట నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ ట్యాంకులో అడుగున మట్టి పేరుకుపోయింది. ఈ నీటిని తాగడం వల్ల అనారోగ్యం పాలవుతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. కొందరు ప్రమాదకరంగా రైలు పట్టాలను దాటుతూ సమీపంలోని బొమ్మల సత్రం నుంచి నీటిని కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు.

■ బొమ్మలసత్రం పోస్ట్‌మెట్రిక్ ఎస్టీ వసతిగృహంలో 90 మంది విద్యార్థులు ఉంటున్నారు. కుళాయి నీరు తాగడం వల్ల అనారోగ్యాలు వస్తుండటంతో వార్డెన్ సొంతంగా మినరల్ వాటర్‌ను తెప్పిస్తున్నారు.

■ సాయిబాబానగర్‌లోని బీసీ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహంలో సుమారు 120 మంది విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థులు రూ.20 వెచ్చించి శుద్ధజలాన్ని బయటి నుంచి కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు.

■ దేవనగర్‌లోని ప్రీమెట్రిక్ బీసీ వసతిగృహం సమీపంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంటు నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. నీరు అయిపోయాక కుళాయి నీటిని తాగుతున్నారు.

■ దేవనగర్‌లోని ప్రీ-మెట్రిక్ ఏసీ వసతిగృహంలో 70 మంది వరకు విద్యార్థులు ఉంటున్నారు. వీరు తాగడానికి కుళాయి నీటిని ట్యాంకులో నింపుతున్నారు. ఈ నీరు తాగడం వల్ల జలుబు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు.

నిర్లక్ష్య ప్రయాణం.. ఆదమరిస్తే ప్రమాదం

కోవెలకుంట్ల, బనగానపల్లి మండలాల్లో వ్యవసాయ కూలీలు.. ఎక్కడ పని దొరికితే అక్కడికి వెళ్తుంటారు. పని ప్రాంతాలకు చేరుకోవడానికి ట్రాక్టర్లు, ఆటోలను ఆశ్రయిస్తారు. బనగానపల్లి-కోవెలకుంట్ల రహదారిలో సోమవారం ఓ ఆటోలో కూలీలు లోపలా, పైనా అధిక సంఖ్యలో ప్రమాదకరంగా ప్రయాణించారు. ఏ మాత్రం పట్టు తప్పినా ప్రమాదం తప్పదు. ఇటువంటి ప్రయాణాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల పట్టణం

ఉన్నవి తక్కువ.. వాటిలో రద్దీ ఎక్కువ

☛ రైలు ప్రయాణం.. అవస్థలమయం

☛ కిక్కిరిసిపోతున్న జనరల్ బోగీలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నంద్యాల, ఆదోని రైల్వే స్టేషన్లు ప్రధానమైనవి. ఈ స్టేషన్ల మీదుగా రోజువారీ, వారంతంలో దాదాపు వందకు పైగా రైళ్లు, రోజుకు 20 వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టు జనరల్ బోగీలు లేకపోవడంతోనే అవస్థలు తప్పడం లేదు. రద్దీ కారణంగా కూర్చొనేందుకు సీట్లు దొరక్క గంటల తరబడి నిల్చొని ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో పాటు పండగలు, ఉత్సవాల సమయాల్లో బోగీలు మరింత కిక్కిరిసిపోతున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మరిన్ని జనరల్ బోగీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం, ఆదోని విద్య, నంద్యాల రైతు నగరం

డోన్, కర్నూలు మీదుగా..

● డోన్ నుంచి నిత్యం 45 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. సుమారు 3 వేల మంది ప్రయాణిస్తుంటారు. రోజుకు రూ.2.50 లక్షల ఆదాయం వస్తుంది. డోన్, కర్నూలు, నంద్యాల మీదుగా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికులకు తగ్గట్టు జనరల్ బోగీలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

● కాచిగూడ- చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలుకు రాత్రి 8.38కి, డోన్‌కు రాత్రి 10.05కు వస్తుంది. దీనికి నాలుగు బోగీలు ఉన్నా కాలు తీసి కాలు పెట్టేందుకు స్థలం దొరకడం లేదు.

● డోన్, కర్నూలు, నంద్యాల మీదుగా వెళ్లే బెంగళూరు- భువనేశ్వర్, వెంకటాద్రి, అమరావతి, సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిత్యం కిటకిటలాడుతుంటాయి.

నంద్యాల స్టేషన్‌లో..

● నంద్యాల మీదుగా రోజు 25 దాకా రైళ్లు తిరుగుతుంటాయి. 3 వేల మంది ప్రయాణిస్తుంటారు. రూ.3లక్షల వరకు ఆదాయం ఉంటుంది.

● మచిలీపట్నం-యశ్వంత్‌పుర్ ఎక్స్‌ప్రెస్‌కు ఐదు జనరల్ బోగీలు ఉంటాయి. బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు సీట్లు దొరక్క నిల్చొని వెళ్లాల్సిన పరిస్థితి.

● గుంటూరు- తిరుపతికి ఎక్స్‌ప్రెస్ రైలుకు నాలుగు బోగీలు ఉన్నా మరింత పెంచాలని జనాలు కోరుతున్నారు.

ఆదోనిలోనూ అంతే..

● ఆదోని ప్రాంతం నుంచి వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు వివిధ ప్రాంతాలకు రైళ్లల్లో తిరుగుతుంటారు. రద్దీగా ఉండే ఆదోనిలో రైలులో సీటు కోసం జనాలు ఇక్కట్లు పడుతున్నారు.

● ఆదోని రైల్వేస్టేషన్ మీదుగా రోజు 24, వారాంతంలో 32 రైళ్లు తిరుగుతుంటాయి. నిత్యం 6 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. రోజుకు రూ.4.50 లక్షల ఆదాయం వస్తుంది.

● నాందేడ్- బెంగళూరు, న్యూదిల్లీ- బెంగళూరు, కోయంబత్తూరు- ముంబయి, ముంబయి- చెన్నై, హైదరాబాద్- తిరుపతి, బెంగళూరు-దాదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆదోని మీదుగా వెళ్తుంటాయి. జనరల్ బోగీలు తక్కువ కారణంగా ఈ రైళ్లలో సీట్లు దొరకడం కష్టమవుతోంది.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభ్యున్నతికి వేసిన బాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు

కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

సంతలో పశువుల కొనుగోలులో జాగ్రత్త

పళ్ల ఆధారంగా వయస్సు అంచనా..

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పశువులను సంతలో కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆళ్లగడ్డ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు వరప్రసాద్ తెలిపారు. పశువులను నిశితంగా పరిశీలించి, ఆరోగ్యకరమైన పశువులను కొనుగోలు చేయాలి.

ఆరోగ్య పరిశీలన: పశువు కళ్లు ప్రకాశవంతంగా, నీరసం లేకుండా ఉండాలి. ముక్కు నుంచి కారడం, దగ్గు, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలి. జ్వరం, వాంతులు, విరేచనాలు, గాయాలతో బాధపడుతున్నవాటిని, చర్మంపై పుండ్లు, రింగు వార్మ్ లేదా చీము కారడం వంటివి ఉండకూడదు.

శారీరక లక్షణాలు: వయసు తనిఖీ చేయాలి (పళ్ల ఆధారంగా వయస్సు అంచనా వేయవచ్చు). కాళ్లు, కీళ్లు బలంగా ఉన్నాయా లేదా చూసుకోవాలి. నడక తడబడరాదు. పాలు ఇచ్చే పశువైతే పాల ఉత్పత్తి స్థితి, మాస్టైటిస్ వంటి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలి. బరువు, శరీరాకృతి సరిగా ఉండాలి.

ఉత్పత్తి సామర్థ్యం: పాడి పశువైతే పాల ఉత్పత్తి వివరాలు యజమాని చెప్పింది నిజమా కాదా అని పరీక్షించుకోవాలి. గేదె, ఆవు దూడలు బలంగా ఉన్నాయో లేదో చూడాలి. దున్న అయితే బలం, పని సామర్థ్యం పరిశీలించాలి.

దూడలు(0-2) ఏళ్లు : పుట్టిన దూడలకు పాల పళ్లు ఉంటాయి. రెండేళ్ల వయసులో పాలపళ్లు పూర్తిగా కనిపిస్తాయి. మూడో సంవత్సరంలో రెండో జత శాశ్వత పళ్లు, నాలుగో ఏడాదిలో మూడో జత, ఐదో ఏడాదిలో నాలుగో (చివరి) జత పళ్లు వస్తాయి. పళ్ల మధ్య సందులు ఏర్పడతాయి. ఇలా పశువుల పళ్ల ఆధారంగా వయస్సు అంచనా వేయవచ్చు.

వ్యాధుల నివారణ: కొనుగోలు చేసే ముందు పశువు టీకాలు (ఎఫ్ఎండీ, హెచ్ఎస్, బీక్యూ, బ్రూసెల్లోసిస్) వేశారో లేదో తెలుసుకోవాలి. పశువుల సంత నుంచి ఇంటికి తీసుకెళ్లే ముందు తప్పనిసరిగా క్వారంటైన్ (కనీసం 15 రోజులు వేరుగా పెట్టి) చూసుకోవాలి. ఈ సమయంలో అంతర్గత వ్యాధులు ఉంటే బయటపడతాయి. పశువు శరీరంపై గోమార్లు లేకుండా చూసుకోవాలి.

పత్రాలు, హామీలు: పశువు అసలు యజమాని దగ్గరి నుంచే కొనుగోలు చేయాలి. మధ్యవర్తుల కారణంగా మోసాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పశువు ఎక్కడి నుంచి వచ్చింది.. వైద్య చరిత్ర ఏమిటి తదితర వివరాలు పూర్తిగా తెలుసుకోవాలి. గర్భంతో ఉన్న ఆవు, గేదె ఎన్ని నెలలు అయిందో కనుక్కోవాలి. అవసరమైతే తనిఖీ చేసి నిర్ధారించుకోవాలి.

మామిడిలో సస్యరక్షణ తప్పనిసరి

రైతేరాజు

మహానంది, న్యూస్‌టుడే: ప్రస్తుతం మామిడి తోటలు మొగ్గ, పూతదశలో ఉన్నాయి. ఈ దశల్లో పూత మాడిపోవటం, రాలిపోవడమేకాక, వివిధ రకాల పురుగులు, తెగుళ్లు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలుగజేస్తాయి. మామిడి రైతులు సమయానుకూలంగా వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మమిడి తోటలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని మహానందిఫారం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం ప్లాంట్ పథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ దీప్తి పేర్కొన్నారు.

● **తామర పురుగు :** మామిడి పూత, కాయల నుంచి రసాన్ని పీల్చి నష్టం కలగజేసే పురుగుల్లో అతి ముఖ్యమైనవి తామర పురుగులు. పిందె ఏర్పడే దశలో పైచర్మం బీటలువారి రాతి మంగు ఏర్పడి కాయ నాణ్యత దెబ్బతింటుంది.

● **నివారణ:** నీలిరంగు జిగురు అట్టలు ఎకరానికి 40-50 ప్రకారం ఏర్పాటు చేసుకోవాలి. పూత ప్రారంభ దశలో తప్పనిసరిగా 5 శాతం వేప గింజల కషాయం లీటరు నీటికి జిగురుతో కలిపి పిచికారీ చేయాలి. పొంగామియా సోపు 7.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే 1.5 గ్రాములు లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి 15-20 రోజుల వ్యవధిలో మందులను మార్చిమార్చి పిచికారీ చేస్తే ఉపయోగం ఉంటుంది.

● **మరిన్ని ఆశించే పురుగులు, తెగుళ్లు:** పిండినల్లి, పండు ఈగ, గొంగళి పురుగు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు, మసీ తెగులు, బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు సోకుతాయి. వీటి నివారణకు మందుల వాడకాన్ని తెలుసుకొని ఆచరించి పంటను కాపాడుకోవాలి.

సందేహాలు సమాధానాలు

?: వేరు సెనగ పంటలో పరకలపై గోధుమ రంగు మచ్చలు వస్తున్నాయి. ఆకులు ఎండి పోయి కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి. **-రమణయ్య, పసుపుల**

✔: దీన్ని ఆకుముడత తెగులు, లేదా అగ్గి తెగులు అంటారు. పంట వేసిన 20 రోజులు దాటాక వస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆశించడంతో వస్తుంది. తల్లి పురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలిదశలో ఆకులపై గోధుమ రంగులో మచ్చలు వస్తాయి. ఆకుల లోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల ఉన్న పిల్ల పురుగులు దాగుంటాయి. ఇవి రెండు, మూడు ఆకులు కలిపి గూడు చేసి వాటిలో ఉండి పచ్చద నాన్ని తినేయడంతో ఆకులన్నీ ఎండిపోతాయి. దూరం నుంచి చూస్తే ఆకులు కాలిపోయినట్లు కనిపిస్తాయి. నివారణకు 200 లీటర్ల నీటిలో క్వినాలోఫాస్ 400 మి.లీ, లేక మోనోక్రోటోఫాస్ 320 మి.లీ, లేదా క్లోర్‌పైరిఫాస్ 500 మి.లీ, లేదా నొవల్యూరాన్ 200 మి.లీ. కలిపి కి కలిపి పిచికారీ చేసి నివారించవచ్చు.

-న్యూస్‌టుడే, బనగానపల్లి

శనగలో చీడపీడలు- నివారణ చర్యలు

పూత, కాయ దశలో శనగ పైరు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రబీలో సీజన్‌లో వర్షాధారంగా రైతులు అత్యధికంగా సాగు చేసే పంటల్లో శనగ ప్రధానమైంది. ఈ ఏడాది సుమారు లక్షా 40 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటను సాగు చేశారు. మొంథా తుపాను అనంతరం అధికంగా పంటను సాగు చేయడంతో ప్రస్తుతం పంట పూత, కాయ దశలో ఉంది. వాతావరణంలో మార్పులతో పంటను చీడపీడలు అధికంగా ఆశించి పంటను దెబ్బతీసి రైతులకు నష్టం కలిగిస్తాయి. రబ్బరు పురుగులు, శనగపచ్చ పరుగులు ఆశించడంతోపాటు ఎండుతెగుళ్లు, వేరుకుళ్లు తెగుళ్లు పంటకు నష్టాన్ని కలిగిస్తాయి. సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

ఇలా చేయాలి.. ● రబ్బరు పురుగులను అరికట్టేందుకు ఇమామెక్టిమ్ బెంజోయేట్‌ను నోవాల్యూరాన్ 1.6 మి.లీ, లేదా ఇండాక్సోకార్బ్‌ను నోవాల్యూరాన్ 1.6 మి.లీ. లీటరు నీటిలో కలిపి మొక్క తడిచేలా పిచికారీ చేయాలి. ●శనగపచ్చ పురుగులు అరికట్టేందుకు క్లోరాంట్రినిలిప్రోల్ 0.3 మి.లీ, లేదా ల్యామ్డాసైహాలిత్రిన్ 1 మి.లీ, ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ● వేరుకుళ్లు నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పిచికారీ చేయాలి. ●ఎండుతెగుళ్ల నివారణకు స్లోకోరోజ్ 1.5 గ్రా.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేకుంటే టెబుకోనోజల్ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

జి.ధనలక్ష్మి, శాస్త్రవేత్త, కేవీకే

శ్రీగిరి.. భక్త ఝరి

పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న భక్తులు

కిక్కిరిసిన మాడవీధులు

పంచాక్షరి మంత్రం జపిస్తూ.. భక్తుల నడక సాగింది. చెట్టూచేమ సైతం కదులుతూ.. వారికి స్వాగతం పలికాయి. దారిలో జలపాతాలు దాహం తీర్చాయి. సెలయేటి గలగలలు ఉపశమనం కలిగించాయి. నల్లమల అడవిలోని మహా వృక్షాలు భక్తుల సేద తీర్చాయి. శివనామ స్మరణతో అడుగులు శ్రీగిరి వైపే సాగాయి. కళాకారుల నృత్యాలు అలరించాయి. సాక్షి గణపతిని దర్శించుకున్న భక్తులు శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో గంటల తరబడి ఎదురుచూశారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం నంది సర్కిల్

నడక దారిలో ఓ భక్తురాలు

కంపార్టుమెంట్‌లో వేచిఉన్న భక్తులు

వివిధ రాష్ట్రాల కళాకారుల నృత్యప్రదర్శన

భృంగి వాహనంపై శ్రీశైల మల్లన్న

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల రెండో రోజు సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు భృంగి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భృంగి వాహనంపై అధిష్ఠింపజేసి, అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, సాంస్కృతిక కళాకారుల సందడి నడుమ శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. గంగాధర మండపం నుంచి నంది మండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం వైభవోపేతంగా జరిగింది.

భృంగి వాహనంపై విహరిస్తున్న స్వామి అమ్మవారు

కళాకారుల నృత్యార్చన

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల కోసం దేవస్థానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. నంద్యాలకు చెందిన శ్రీనాట్యాంజలి ఫైన్ ఆర్ట్, విజయవాడకు చెందిన పంచమ వేద నృత్యాలయం, అనంతపురానికి చెందిన నాగచరిత బృందం, నెల్లూరుకు చెందిన శ్రీవెంకటేశ్వర నాట్యమండలి, ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన శ్రీపట్టాభి రామస్వామి నాట్య కళాసమితి, శ్రీశైలం ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ, ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన జీవభక్తాంజనేయ నాటక కళామండలి వారు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయ, కూచిపూడి నృత్యాలు శ్రీకృష్ణతులాభారం, బ్రహ్మంగారి నాటకం, పార్వతి కల్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులను దేవస్థానం అధికారులు ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

నృత్య ప్రదర్శనలో కళాకారులు

తృప్తి క్యాంటీన్లను సమర్థంగా నిర్వహించాలి

భోజనం చేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఆవరణలోని తృప్తి క్యాంటీన్‌లో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌లు మధ్యాహ్న భోజనం చేశారు. సోమవారం వారు అధికారులు, ప్రజలతో కలిసి భోజనం చేశారు. అక్కడ అందిస్తున్న ఆహార పదార్థాలు, నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, ధరలు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు తక్కువ ధరకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంటీన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సీఎం సమావేశానికి కలెక్టర్ హాజరు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌లు హాజరయ్యారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో జిల్లా అధికారులతో కలిసి వీరు హాజరయ్యారు. వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు.

హజ్ యాత్రికలకు ప్రత్యేక వైద్య శిబిరం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: హజ్ యాత్రికులు ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. స్థానిక నేషనల్ డిగ్రీ కళాశాలలో సోమవారం హజ్-2026 యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించారు. రాష్ట్ర హజ్ కమిటీ, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, నేషనల్ విద్యా సంస్థల ఛైర్మన్ డా.ఎస్.ఇంతియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీఖాన్, ఈవో షేక్ మహ్మద్ గౌస్, డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.సి.సుదర్శన్‌బాబు, ప్రసన్నలక్ష్మీ, రఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు తేది.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన కమీషనర్ తేది.07/02/2026 న M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సాలరాజు) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. ప్రజలు ఈ ఆస్తిలోకి అనధికారంగా ప్రవేశించవద్దని లేదా పైన పేర్కొన్న వేర్‌హౌస్ విషయంలో జోక్యం చేసుకోకూడదని దీని ద్వారా హెచ్చరించడమైనది, అలా చేస్తే అది నేరపూరిత చర్య అవుతుంది.

రైతులకు మరియు స్టాక్ యజమానులకు సూచన
భౌతికంగా స్వాధీనం చేసుకుంటున్నప్పుడు, వేర్‌హౌస్‌లో బస్తాల స్టాక్ ఉన్నట్లు కనుగొనబడింది. పైన పేర్కొన్న వేర్‌హౌస్‌లో తమ సరుకు నిల్వ చేసిన రైతులు లేదా ఇతర వ్యక్తులు ఈ క్రింది విధంగా చేయాలి:
వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.
సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).
కావలసిన డాక్యుమెంట్: మీ క్లెయిమ్‌ను నిరూపించడానికి ఒరిజినల్ వేర్‌హౌస్ రసీదును సమర్పించండి.
చివరి తేదీ: ఈ రోజు నుండి 3 రోజులలోపుగా తెలియజేయవలెను.
వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, కోటపాడు గ్రామం, శిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా.
క్లెయిమ్ ప్రక్రియ మరియు వేలం నోటీసు
ఇలాంటి క్లెయిమ్‌లు అందిన తర్వాత, సంతృప్తికరమైన ఆధారాల ఆధారంగా అవి సరైనవని తేలితే, ఆ వ్యక్తులు తమ సరుకును ఖాళీ చేయడానికి ఒక తేదీ నిర్ణయించబడుతుంది. పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే, బ్యాంక్ ఆ సరుకును బహిరంగ వేలం వేయడానికి స్వేచ్ఛ కలిగి ఉంటుంది మరియు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంక్ వద్ద ఉంచుతుంది. తమ సరుకును నిల్వ చేసి, 3 రోజులలోపు క్లెయిమ్ చేయని అసలైన వ్యక్తులు, తాము నిల్వ చేసిన వస్తువులకు అనులోమానుపాతంలో ఉన్న మొత్తాన్ని తర్వాత పొందగలరు.

తేది : 09.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

వినతులను పరిశీలిస్తున్న డీఆర్వో

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డీఆర్వో డి.రామునాయక్ తెలిపారు. సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 278 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పోలీస్ పరిష్కార వేదికకు 72 ఫిర్యాదులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 72 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ సునీల్ షొరాణ్ తెలిపారు. ఫిర్యాదులను బాధితుల నుంచి ఎస్పీ స్వయంగా స్వీకరించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేయకుండా ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ పంచాయితీలు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హుస్సేన్‌సాగర్‌లో దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: భార్య వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన చావుకు భార్య, అత్తమామలే కారణమంటూ సెల్‌ఫోన్ స్టేటస్‌లో పెట్టుకొని హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్కాపురానికి చెందిన సీతారాం(36)కు నంద్యాలకు చెందిన యువతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. గత కొంతకాలంగా నగరంలోని బాచుపల్లిలో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 24న భర్త వద్దే పిల్లలను వదిలి భార్య వెళ్లి పోవడంతో సీతారాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇతని వద్దే ఉంటున్న అత్తమామలు ఇద్దరు పిల్లలను తీసుకుని నంద్యాలకు వెళ్లిపోయారు. దీంతో మనస్తాపానికి గురైన సీతారాం ఆదివారం సాయంత్రం తన ద్విచక్రవాహనంపై బయలుదేరి ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. అక్కడ వాహనాన్ని పార్కింగ్ చేసి హుస్సేన్‌సాగర్‌లో దూకాడు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రయాణికులు వెంటనే లేక్ పోలీసులకు తెలియజేయడంతో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు సోమవారం మృతదేహాన్ని బయటకు తీశారు. అతని వద్ద ప్లాస్టిక్ కవర్‌లో ఉంచిన సెల్‌ఫోన్ లభ్యమవడంతో దాని ద్వారా అతనిని సీతారాంగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారాన్ని తెలియజేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి దుర్మరణం

శశాంక్ (పాత చిత్రం)

ప్యాపిలి న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని వెంగళాంపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శంశాక్(5) అనే బాలుడు మృతి చెందగా, మరో నలుగురు గాయాలపాలైన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం పట్టణానికి చెందిన ధనుంజయ, చంద్రరేఖ దంపతులతో పాటు ధనుంజయ సోదరి యమున, ఆమె పిల్లలు శంశాక్, లాస్యశ్రీలతో కలిసి సొంత పని నిమిత్తం ఆదివారం హైదరాబాద్‌కు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి అనంతపురం వెళుతుండగా వెంగళాంపల్లి వద్ద వెనుక నుంచి వచ్చిన మినీ లారీ ఢీకొట్టి వెళ్లింది. ఈ ప్రమాదంలో కారు పల్టీలు కొట్టడంతో శశాంక్ కారు నుంచి బయట ఎగిరిపడి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురికి గాయాలు కావడంతో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో చంద్రరేఖ పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహానందీశునికి ప్రత్యేక పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన గంగాకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం రాత్రి వేదపండితులు శాంతారామ్ భట్, నాగేశ్వరశర్మ వేదోక్తంగా పూజలు చేశారు. అనంతరం అంతర ప్రాకారోత్సవాన్ని చేశారు.

మహానంది పల్లకి ఉత్సవంలో పండితులు, భక్తులు

నేత్రపర్వంగా పల్లకి సేవ

పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నేత్రపర్వంగా పల్లకిసేవ కార్యక్రమం ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచి మహేశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దాదాపుగా 3 నెలలకు సంబంధించి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.20,90,846 నగదు, 17 గ్రాముల బంగారం, 560 గ్రాముల వెండి కానుకలు వచ్చాయి. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి హరిశ్చంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న సిబ్బంది

గోరకల్లు జలాశయానికి రూ.59.50 లక్షలు

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: గోరకల్లు జలాశయం నిర్వహణకు రూ.59.50 లక్షలు కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26కు గాను జలాశయం గేట్ల నిర్వహణ ఇతర ఖర్చులకు సంబంధించి రూ.81.50 లక్షలు విడుదల చేయాలని కర్నూలు సీఈ ప్రభుత్వానికి లేఖ పంపారు. ఈ మేరకు రూ.59.50 లక్షలు మంజూరు చేస్తూ జల వనరులశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు.

మోసగాళ్ల మాటలు నమ్మవద్దు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు ఇప్పిస్తామని చెప్పి కొందరు వ్యక్తులు మోసం చేస్తున్నారని, వారి మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని ఉమ్మడి కర్నూలు జిల్లాల విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూకు హాజరైన దివ్యాంగుల్లో అర్హులకు మాత్రమే జేసీ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఫోన్ చేస్తే వారి మాటలు నమ్మవద్దన్నారు. వివరాలకు 08518-277864 నంబరును సంప్రదించాలన్నారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్టు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణ శివారు జగనన్న కాలనీ వద్ద ముగ్గురు గంజాయి విక్రేతలను అరెస్టు చేసినట్లు సీఐ వెంకటేశ్వరావు సోమవారం వెల్లడించారు. నంద్యాల పట్టణానికి చెందిన సి.మనోజ్‌కుమార్, బేతంచెర్ల మండలం గోర్లగుట్ట గ్రామానికి చెందిన వి.రత్నకుమార్, బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన జి.రామన్నలు గంజాయి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని 3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరికి గంజాయి సరఫరా చేసిన నంద్యాల పట్టణానికి చెందిన మహబూబ్‌బాషా పరారీలో ఉన్నాడన్నారు. అరెస్టులో కృషి చేసిన ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది గిరిబాబు, రాజునాయక్, సూర్యరామరాజు, శ్రీనివాస్, వెంకటేశ్‌లను సీఐ అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోట గ్రామ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న కంప చెట్ల మధ్యలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు గ్రామీణ ఎస్సై మమత తెలిపారు. మృతుడి వయస్సు 60 ఏళ్లు ఉంటుందని, మృతి చెంది చాలా రోజులైందని పేర్కొన్నారు. మృతుడు యాచకుడిగా ఉంటూ ఈ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉండేవాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. ద్రోణాచలం సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

Wanted Nurse & PRO's Qualification: Inter, Any Degree, ANM, GNM & B.Sc Nursing. Contact: Vani Hospital. Dhone. ✆ 95155 59593.

Wanted B.Com/ M.Com/ MBA Finance to be Work as field Executive in Kurnool in a Reputed Audit firm. Interested Persons (Male Only) ✆ 70135 11502 or mail to kowthahr@gmail.com

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత, జీతం + కమీషన్. ✆ 99081 41706.

Wanted నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రు హై స్కూల్ హాస్టల్ నందు పని చేయుటకు మ్యాథ్స్ టీచర్స్, ట్యూటర్స్, వంట మనుషులు, వార్డెన్లు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

వెలుగోడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రతి పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం బండిఆత్మకూరు మండలంలోని పెద్దదేవళాపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరికి రూ.35 వేల చెక్కును వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే అందజేశారు. తెదేపా నాయకుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో జమాల్‌వలి దర్గా ఉరుసు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం తిమ్మాపురం, బుక్కాపురం గ్రామాల పరిధిలోని హజరత్ జమా(లయ్య)ల్‌వలి దర్గా ఉరుసు ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహిస్తున్నామని ముల్లాలు తెలిపారు. సోమవారం ముల్లా ఖాదర్‌వలి, షేక్ జమాల్‌బాషా, ముల్లా జమాల్‌బాషా, షేక్ మాబాషా మాట్లాడారు. తొలిరోజు గంధం ఉత్సవం, రెండో రోజు ఉరుసు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

పాణ్యం గ్రామీణం : ?: మండలంలోని భూపనపాడు, కొండజూటూరు గ్రామాల్లో పొలాలకు వెళ్లే రహదార్లు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. - **రంగయ్య, ప్రదీప్** ✔: ఉపాధి పనుల ద్వారా మరమ్మతులు, నూతన రహదార్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం **-వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో, పాణ్యం**

ఆత్మకూరు పట్టణం: ?: ఇస్లాంపేటలో అగ్నిమాపక కేంద్రం పక్కగా ఉన్న మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. **-సలాం, స్థానికుడు.** ✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. - **జీవన్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.** ?: అర్బన్ కాలనీలో పాఠశాల మలుపు వద్ద ఉన్న వీధి దీపం వెలగడం లేదు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. - **కుమార్, స్థానికుడు.** ✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలో రోజకుంట, బొల్లెద్దుల వీధిలో కుక్కల బెడద అధికమైంది. **- హర్ష, గోపాల్, స్థానికులు.** ?:పట్టణంలోని సాయిబాబానగర్‌లో, ఈశ్వర్‌నగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికమైంది -మధు, విశ్వనాథ్, స్థానికులు ✔: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం **-లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఉపాధ్యాయుల సంక్షేమానికి పోరాటం

అనాథాశ్రమంలోని వృద్ధులతో ఉపాధ్యాయులు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పీఆర్‌టీయూ నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషా స్పష్టం చేశారు. పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కరివేన గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమంలో పండ్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, నూర్‌మహ్మద్, హుసేన్‌సాహెబ్, రామిరెడ్డి, రవి, చంద్రశేఖర్, ప్రదీప్ కుమార్, హనుమంతు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్సు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని అదనపు ఎస్పీ మంద జావళి ఆల్ఫోన్సు తెలిపారు. లారీ, బస్సు డ్రైవర్లకు సోమవారం పట్టణ శివారులోని లారీ యూనియన్ కార్యాలయంలో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే ఆధ్వర్యంలో మేకింగ్ ది డిఫరెన్సు ఎన్జీవో ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు, మందులు అందజేశారు. హైవే ప్రాజెక్టు అధికారి మదన్‌మోహన్, ఆర్టీసీ డిపో మేనేజరు మాధవీలత, ట్రాఫిక్ సీఐ చాంద్‌బాషా, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు కమిషనరుగా ఓబులేసుకు బాధ్యతలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో పర్యావరణ ఇంజినీరుగా విధులు నిర్వర్తిస్తున్న ఓబులేసుకు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీడీఎంఏ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు కమిషనరుగా పని చేసిన రమేష్‌బాబు ఈనెల 5వ తేదీన ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి అధికారుల ఉత్తర్వుల మేరకు ఓబులేసు బాధ్యతలు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ మున్సిపల్ ఇంజినీరు కార్యక్రమం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పురపాలక సహాయక ఇంజినీరు షాహీర్ బాషా పేర్కొన్నారు. సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ మున్సిపల్ ఇంజినీరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సాయిబాబానగర్, ఇందిరానగర్, స్వరాజ్‌నగర్, ఏకలవ్యనగర్, అక్కిరాజుకాలనీ, గరీబ్‌నగర్, లక్ష్మీనగర్, కోర్టు మార్గంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రహదారులు, కాల్వలు, వీధి దీపాలు, నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను కాలనీవాసులు ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

?: స్వరాజ్‌నగర్‌లో పురపాలక కార్మికుల వీధికి వెళ్లే మార్గంలో వీధి దీపం లేదు. పిచ్చి మొక్కలు ఉండటంతో పాములు తిరుగుతున్నాయి. కొత్త వీధి దీపం అమర్చాలి. **-నాగన్న, స్వరాజ్‌నగర్.**
✔:త్వరలోనే కొత్త వీధి దీపం అమరుస్తాం.

?: సాయిబాబా నగర్‌లో దేవాలయం వెళ్లే మార్గం అధ్వాన్నంగా ఉంది. రహదారి నిర్మించాలి. **-గురుమూర్తి, సాయిబాబానగర్.**
✔: త్వరలోనే సిమెంటు రహదారి నిర్మాణం చేపడతాం.

?: ఇందిరానగర్‌లో చర్చి పక్కగా ఉన్న మినీ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. వేసవి కాలం సమీపిస్తుండటంతో నీటి సమస్య తలెత్తుతుంది. మినీ ట్యాంకుకు నీళ్లు సరఫరా చేయాలి. **- రాజేష్, ఇందిరానగర్.**
✔: పైపులైను అమర్చి నీటి సరఫరా పునఃరుద్ధరిస్తాం.

?:ఇందిరానగర్‌లో నాలుగు రహదారులు కలిసే ప్రాంతంలో రాకపోకల సమయంలో ద్విచక్ర వాహనాలు ఢీకొంటున్నాయి. వేగ నియంత్రిక ఏర్పాటు చేయాలి. **- మనోహర్, ఇందిరానగర్.**
✔: డివైడర్ ఏర్పాటు చేస్తాం.

?:గరీబ్‌నగర్‌లో ప్రాథమిక పాఠశాల వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. సిమెంటు రహదారి నిర్మించాలి. **-మహబూబ్‌బాషా, గరీబ్‌నగర్.**
✔:సిమెంటు రహదారి నిర్మాణం పరిశీలిస్తాం.

ట్యాంకును పరిశీలిస్తున్న ఏఈ షాహీర్ బాషా

?:ఏకలవ్య నగర్‌లో కాల్వలు లేకపోవటంతో వర్షాకాలంలో వరదలకు కాలనీ ముంపునకు గురవుతోంది. కాల్వలు నిర్మించాలి. **-సుబ్బరాయుడు, ఏకలవ్యనగర్.**
✔:మురుగు కాల్వల నిర్మాణం పరిశీలిస్తాం.

?: వీరభద్ర థియేటరు వరుసలో లీకేజీ ఏర్పడటంతో గుంత తవ్వారు. గుంత పూడ్చక పోవడంతో చిన్న పిల్లలు, ద్విచక్ర వాహనదారులు గుంతలో పడే అవకాశం ఉంది. **-లక్ష్మీనారాయణ, వీరభద్ర థియేటరువీధి.**
✔:లీకేజీ గుంత పూడ్చి వేయిస్తాం.

?: ఆర్టీసీ బస్టాండు పక్కగా మురుగు కాల్వ ప్రమాదకరంగా ఉంది. మలుపు వద్ద ఉండటంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు కాల్వలో పడే అవకాశం ఉంది. **-శ్రీనివాసులు, వ్యాపారి.**
✔:మురుగు కాల్వ మూసుకు పోవటంతో కొత్తగా నిర్మించాల్సి ఉంది.

పులె విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణలోని కరీంనగర్ జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావ్ పులె విగ్రహంపై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పులె విగ్రహానికి పూలమాలలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, రమణయ్యగౌడ్, పులికొండన్న, ఏజెస్, రామచంద్రుడు., శ్రీనివాసులు, కృష్ణయ్య, శివకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తికి కూరగాయల వితరణ

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు నంద్యాల పట్టణానికి చెందిన మార్కెట్ ప్రసాద్ 40 టన్నుల కూరగాయలను వితరణ చేశారు. సోమవారం సాయంత్రం కూరగాయల లారీని శ్రీకాళహస్తికి పంపించారు.

అయోమయం.. అస్తవ్యస్తం

క్యూలైన్లలో తాగునీరు సరఫరా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న శివస్వాములు

మల్లన్న దర్శనం జరగకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ వెనుదిరిగిన ఉత్తరాంధ్ర భక్తులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్యూలైన్లలో గంటల కొద్దీ నిరీక్షించలేక ఆలయం వద్ద ఆందోళనకు దిగారు. మరోవైపు తిలకించేందుకు భక్తులు ఆర్టీసీ బస్సులు, కార్లలో భారీగా తరలివస్తున్నారు. దోర్నాల, మన్ననూరు ప్రాంతాల నల్లమల ఘాట్ రోడ్లన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. ట్రాఫిక్ సమస్య వల్ల వాహనచోదకులు సకాలంలో తమ గమ్యస్థానాలకు చేరుకోవడం లేదు. రాత్రి 9 గంటలకు దోర్నాల టోల్ గేటు దాటిన వాహనాలు శ్రీశైలం రావడానికి రాత్రి ఒంటి గంట సమయం పట్టింది. రాత్రి ప్రయాణం చేసి వచ్చిన ఆర్టీసీ డ్రైవర్లకు ఉదయాన్నే మళ్లీ బస్సులు నడపడం కష్టంగా మారింది.

అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న మహిళా భక్తులు

క్యూలైన్లలో తోపులాటలో అస్వస్థతకు గురైన భక్తుడికి సపర్యలు చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

రెవెన్యూ క్లినిక్‌లో 164 వినతుల స్వీకరణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: భూమి సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు డీఆర్వో రామునాయక్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన క్లినిక్‌ల ద్వారా 164 వినతులు స్వీకరించినట్లు వెల్లడించారు. వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి ఐదు, ఆధునిక సవరణలు 29, చుక్కల భూమి క్రమబద్ధీకరణ, 22-ఏ భూములకు సంబంధించినవి 16, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి 35, రెవెన్యూ కోర్టు వివాదాలు, ఆర్వోఆర్‌కు సంబంధించి 28, సర్వే, రీసర్వేకు సంబంధించి 42, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

క్లినిక్‌లలో అర్జీలు ఇస్తున్న ప్రజలు

అపరిశుభ్ర పరిసరాల్లో ఆరోగ్య కేంద్రం

బ్రహ్మోత్సవాలకు పాదయాత్రగా వచ్చే భక్తులకు జిల్లా ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. హఠకేశ్వరం వద్ద ఉన్న మెడికల్ క్యాంపులో చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉండటంతో ఎలా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బంది వాపోతున్నారు. సంబంధింత అధికారులు స్పందించి వెంటనే తొలగించాలని భక్తులు, ఆరోగ్యశాఖ సిబ్బంది కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

కాలం చెల్లిన బస్సులతో కష్టాలు

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నంద్యాల డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు బనగానపల్లె నుంచి నంద్యాలకు 30 మంది ప్రయాణికులతో వస్తోంది. శ్యామకాలకు సమీపంలో బస్సు షాఫ్ట్ విరిగిపోవడంతో నడిరోడ్డుపై నిలబడింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారిలో బస్సు ఆగిపోవడంతో అరగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

అడవిని తలపిస్తున్న గృహాలు



నంద్యాల పట్టణం ఎస్సార్బీసీ టిడ్కో గృహాల చుట్టూ కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. విషపురుగులు, పాములు సంచరిస్తుండటంతో స్థానికులు భయపడుతున్నారు. ఇక్కడ 3,904 గృహాలకు గాను 2,800 గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయి. సుమారు 150 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అధికారులు పిచ్చి మొక్కలు తొలగించి, మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

రోడ్డుపై నిలిచిన వృథా నీరు

బిజినవేముల గ్రామంలో ప్రధాన సెంటర్లో ట్యాంక్ నీరు రహదారిపై నిలుస్తోంది. దాంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంక్ నుంచి వచ్చే వృథా నీరు కిందకు పోకుండా దిమ్మెలు కట్టకపోవడంతో రహదారిపై నీరు పారుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు కోర్టు ఆవరణలో ఈనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి దివ్య అన్నారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సోమవారం సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి దివ్య మాట్లాడుతూ.. రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ తగాదాలలో ఇరుపక్షాలతో మాట్లాడి రాజీ అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరభయ్య, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి దివ్య

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు డిమాండ్ చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. ఈ ధర్నాలో మధు, పాములేటి, భాష తదితరులు పాల్గొన్నారు.

జనతా వారధితో సహకారం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు 'భాజపా జనతా వారధి' పనిచేస్తుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనతా వారధి కన్వీనర్ కశెట్టి చంద్రశేఖర్, కోకన్వీనర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సహకారం అందిస్తామన్నారు. భూరీసర్వేల సమస్యలపై డీఆర్వో రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు నాగేశ్వరరెడ్డి, నరేష్‌కుమార్, చాందిని, అరుణ, వంశీకృష్ణ, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చైతన్య పాఠశాల ఆర్ఐ కోటయ్యచౌదరి, ఏజీఎం సురేష్, ప్రిన్సిపల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఎల్లో బెల్టులు సాధించినట్లు తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డీన్ దస్తగిరి, వైస్ ప్రిన్సిపల్ రాధమ్మ, ఏవో జునైద్, మాస్టర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు. నంద్యాల పట్టణానికి చెందిన నెరవాటి ఇంగ్లీస్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థిని లక్ష్మీగీతిక చదరంగం పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.

బెల్టు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్లు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్లను ప్రతి రైతు వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఎ. కోడూరు గ్రామంలో యాప్ ద్వారా కిసాన్ డ్రోన్ల వినియోగాన్ని ఆయన పరిశీలించారు. వ్యవసాయ అవసరాలకోసం రైతులు డ్రోన్ సేవలు బుకింగ్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎ.కోడూరులో డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఏవో పవన్‌కుమార్

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

పుసులూరు (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పుసులూరు గ్రామం రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డుకు సోమవారం నంద్యాల పార్లమెంటు తెదేపా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంగోపాల్‌రెడ్డి, నాయకులు రాంక్రిష్టారెడ్డి, న్యాయవాది ప్రసాదరెడ్డి, విజయుడు, రవీంద్రరెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాపీఠం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఫరూక్‌నగర్‌లోని శ్రీశారదా విద్యాపీఠం విద్యార్థులకు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన పుస్తకాలతో ఫిరోజ్

కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిక్షా కార్మికులు, హమాలీలు, చెప్పులు కుట్టే వారికి, వలస కార్మికులకు పింఛను ఇవ్వాలని మహాజన రాష్ట్ర సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండు చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం మహాజన రాష్ట్ర సమితి నాయకులు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ చెప్పులు కుట్టే కార్మికులకు ప్రభుత్వ స్థలాల్లో రూములు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంజీవరాయుడు, మహేంద్ర, అనిల్, గౌరీశంకర్, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

పగిడ్యాల, న్యూస్‌టుడే: పగిడ్యాలలో ఈనెల 6న జరిగిన దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి 400 గ్రాముల వెండి ఆభరణాలను రికవరీ చేసినట్లు ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర తెలిపారు. శుక్రవారం పగిడ్యాల జగనన్న కాలనీలో మేకల శ్రీనివాసులు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఓర్వకల్లు మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన చుక్కబొట్ల ప్రవీణ్‌ను సోమవారం పాలమర్రి గ్రామం వద్ద అరెస్టు చేశారు. నిందితుడి నుంచి వెండి ఆభరణాలను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

అర్థించినా.. ఆదుకోరే

★ అర్జీలు ఇచ్చినా తీరని సమస్యలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఆపన్న హస్తం కోసం అనేక మంది ఎదురుచూస్తున్నారు. దివ్యాంగులు, వితంతువులను ఆదుకోవడానికి ప్రభుత్వం పింఛను అందిస్తున్నా.. కొన్ని కారణాలతో పలువురికి అందడం లేదు. పింఛను ఇచ్చి ఆదుకోవాలని ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగున్నా.. ఆదుకున్న వారే లేకుండా పోతున్నారు. అధికారులు పలు కారణాలు చెప్పి వెనక్కి పంపిస్తున్నారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పిస్తున్నారు.

గతంలో ఉన్నది తొలగించి

- నాగిబాయి, కొండమనాయునిపల్లి

మేము అవుకు మండలం కొండమనాయుని పల్లెలో నివాసం ఉంటున్నాం. భర్త మరణించడంతో వితంతు పింఛన్ వచ్చేది. 2022లో పక్షవాతం వచ్చింది. వైద్యం కోసం హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడి దగ్గరకు వెళ్లాను. కొన్ని నెలలు పింఛన్ తీసుకోకపోవడంతో తొలగించారు. అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. మళ్లీ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు. గతంలో ఉన్న పింఛన్‌ను పునరుద్ధరించాలి. పక్షవాతం కారణంగా నేను కార్యాలయాల చుట్టూ తిరగాలంటే ఇబ్బందిగా ఉంది.

దివ్యాంగ పింఛను రాక..

- రాముడు, పాణ్యం

నా కూతురు జగదీశ్వరి దివ్యాంగురాలు. 27 ఏళ్లు. పాణ్యంలో నివాసం ఉంటున్నాం. చిన్నప్పటి నుంచి మూగ, చెవుడు. ఎవరైనా ఒకరు ఆమెకు తోడుగా ఉండి పనుల చేయాలి. చాలా కాలంగా నా కుమార్తెకు దివ్యాంగుల పింఛన్ కోసం తిరుగుతున్నాం. నేను ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేసి 2008లో పదవీ విరమణ పొందాను. నాకు పింఛను వస్తున్నందున్న.. నా కుమార్తెకు రాదని అధికారులు చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

నాలుగేళ్లుగా తిరుగుతున్నా..

- నారాయణమ్మ, డబ్ల్యూ. కొత్తపల్లె

మాది దొర్నిపాడు మండలం డబ్ల్యూ.కొత్తపల్లె గ్రామం. నా వయసు 76 సంవత్సరాలు. భర్త నారాయణరెడ్డి 2022లో మరణించారు. అప్పటి నుంచి పింఛన్ కోసం దరఖాస్తు చేసి కార్యాలయాల చుట్టూ నేను, నా కుమారులు తిరుగున్నాం. గత నాలుగేళ్లుగా తిరుగుతున్నా అధికారులు పలు కారణాలు చెబుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నా. అధికారులు స్పందించి త్వరగా పింఛన్ వచ్చేలా చేయాలి.

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: సంజామల మండలంలోని పేరుసోముల, ఎస్ దత్తాపురం గ్రామాలకు చెందిన వంద ఎకరాల భూమిని ఓ వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని, విచారణ జరపాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు డిమాండు చేశారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో సీపీఐ నాయకులు డీఆర్వో రామునాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ఉపాధిహామీ కూలీలకు నష్టం కలిగించే వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దుచేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జీ రామ్‌జీ పేరు పెట్టడం తగదని సీపీఐ జిల్లా కార్యవర్గం సభ్యుడు రమేష్ అన్నారు. జూపాడుబంగ్లా తహసీల్దారు చంద్రశేఖర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం నాయకుడు నాగేశ్వరరావు అన్నారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఫక్కీర్ సాహెబ్ పిలుపునిచ్చారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సంజీవనగర్‌లో అగ్ని ప్రమాదంలో ఇళ్ల కాలిపోయిన బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ వడ్డెర సంఘం నాయకులు చల్లా వెంకటేష్ అన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా నడుపుతున్న హాస్టళ్లను సీజ్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్, వెంకటాద్రి కోరారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

కుస్తీ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

వివేకానంద

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డకు చెందిన విద్యార్థి వివేకానంద రాష్ట్ర స్థాయి రెజ్లింగ్(కుస్తీ)లో వెండి పతకం సాధించారు. ఈ విద్యార్థి చిత్తూరులో ఈ నెల 6 నుంచి 8వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. అద్భుత ప్రతిభ చూపుతూ తుదిపోరుకు చేరి వెండి పతకం సాధించారు. పతకం సాధించిన వివేకానంద, శిక్షకుడు సుబ్బరాయుడిని నంద్యాల జిల్లా వ్యాయామ అధ్యాపకుల అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్ అభినందించారు.

ఉద్యోగాలకు 126 మంది ఎంపిక

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 222 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా మదర్‌సన్, హెటిరో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఐసీఎస్ క్వాంటం నోవిస్, గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్, ఫోన్‌పే తదితర ప్రైవేటు సంస్థల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించారు. మొత్తం 126 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపిక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

అసత్య ప్రచారాలు మానుకోవాలి

బనగానపల్లి, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని తెదేపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య, ఎస్సార్బీసీ సాగునీటి సంఘం ఛైర్మన్ కాట్రెడ్డి రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ జరిగిందని సిట్ దర్యాప్తులో బయటపడినా కల్తీ జరగలేదని వైకాపా నాయకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైకాపా హయాంలో చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి భక్తులకు లడ్డూ ప్రసాదాలు సరఫరా చేశారని ఆరోపించారు. గతంలో తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే లడ్డూ తయారీపై అనుమానాలు వ్యక్తం చేశామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టంగుటూరి శీనయ్య తదితరులు

ఈ నెల 20 నుంచి బ్రహ్మోత్సవాలు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 20వ తేదీ నుంచి ఆరంభం కానున్నాయి. ఎగువ అహోబిలంలో 20వ తేదీ నుంచి మార్చి 3 వరకు, దిగువ అహోబిలంలో 21వ తేదీ నుంచి మార్చి 4 వరకు నిర్వహిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఎగువలో ఫిబ్రవరి 28న, దిగువలో మార్చి 1న కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని డోన్ అసిస్టెంట్ లేబర్ అధికారిణి నీలిమ హెచ్చరించారు. పట్టణంలో పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఎవ్వరైనా బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామన్నారు.

బిల్లులు రాక.. ఇళ్లు పూర్తికాక

ఆళ్లగడ్డ పట్టణంలో గృహ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న హౌసింగ్ అధికారి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రతి పేద, మధ్య తరగతి వారికి గూడు ఇవ్వాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలకు ఆర్థిక సాయం అందిస్తున్నాయి. 2014లో తెదేపా ప్రభుత్వ హయాంలోని ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులు, గత వైకాపా హయాంలో పీఎంఏవై 1.0లో ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు కష్టాలు తప్పడం లేదు. బిల్లులు అందక లబ్ధిదారుడి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

లబ్ధిదారుల అవస్థలు

● గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లో పీఎంఏవై 1.0 పేరుతో గృహ నిర్మాణాలను ప్రారంభించారు. ఆరు మండలాల్లో 11,292 ఇళ్లకు అనుమతులు రాగా ఇప్పటికి 6,970 గృహాలు పూర్తయ్యాయి. 4,322 నిర్మాణంలో ఉన్నాయి. 1.0లోనే ఇప్పటి వరకు 61.73 శాతం గృహాలే పూర్తయ్యాయి. పైగా లబ్ధిదారులకు ఇంకా రూ.5 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉంది. పీఎంఏవై 1.0లోనే గృహ నిర్మాణ శాఖ ఇంకా లక్ష్యానికి చేరుకోకముందే పీఎంఏవై 2.0 నిర్మాణాలకు గ్రామాల్లో సర్వే ప్రారంభించారు. బిల్లుల మంజూరు ఆలస్యం కారణంగా లబ్ధిదారులు నిర్మాణాలను వేగంగా పూర్తి చేయలేకున్నారు.

పట్టణ ప్రాంతాల్లోనూ అంతే..

పట్టణ ప్రాంతాల్లో గృహాలను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం చెప్పడంతో చాలా మంది ఇళ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ పథకం కింద ఆళ్లగడ్డ పురపాలికలో లబ్ధిదారులుగా 14 నెలల కిందట ఎంపికైన 78 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. నెలలుగా వారు బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. తెదేపా ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణాలను బట్టి ఆర్థిక సాయం జమ కాగా 2019లో వైకాపా అధికారంలోకి రాగానే బిల్లుల మంజూరులో నిర్లక్ష్యం చోటుచేసుకుంది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఆశలు చిగురించాయి. ప్రభుత్వం కూడా బిల్లులు రాని లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే పూర్తి చేసి నెలలు గడుస్తున్నా చెల్లింపులు మాత్రం జరగలేదు.

మండలం	లబ్ధిదారులు	రావాల్సిన బకాయిలు (రూ.లో)
ఆళ్లగడ్డ	482	1,66,44,914
చాగలమర్రి	605	2,28,04,787
దొర్నిపాడు	485	1,31,71,769
రుద్రవరం	992	3,53,93,670
శిరివెళ్ల	650	2,82,51,451
ఉయ్యాలవాడ	532	1,84,25,598

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

సంజామల, న్యూస్‌టుడే: ?: ఆకుమల్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు. - **వెంకటేశ్వర్లు.** ✔: త్వరలో భవనం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. **- సాల్మన్, ఎంపీడీవో, సంజామల.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గుంప్రమాన్‌దిన్నె బీసీ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. - **రాజేష్‌కుమార్.** ✔: నూతన ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. **- శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎంపీడీవో.**

అవుకు, న్యూస్‌టుడే: ?: పెద్దకొట్టాల సమీపంలో విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. **- జయరాముడు, పెద్దకొట్టాల.** ✔: పరిశీలించి తీగలను సరిచేస్తాం. **- పక్కీరయ్య, ఏఈ, అవుకు.**

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: చాగలమర్రి పట్టణంలోని మూడో వార్డులో పారిశుద్ధ్యం లోపించింది. - **ప్రతాప్, స్థానికుడు.** ✔: సిబ్బందితో పనులు చేయిస్తాం. **- తారకేశ్వరి, ఈవో.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: నెహ్రూనగర్‌లోని ప్రాథమిక పాఠశాల వీధిలో మురుగు కాల్వలు నిర్మించాలి. **- రాముడు, నెహ్రూనగర్.** ✔: త్వరలో కాల్వల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం. **- సురేష్, ఏఈ.**

?: సుందర్‌సింగ్ కాలనీలో గుంటూరు సుబ్బారావు ఇంటి సమీపంలో కల్వర్టు దెబ్బతింది. **- శ్రీను, కాలనీవాసి.** ✔: మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తాం. **- సురేష్, మున్సిపల్ ఏఈ.**

చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం

నగదు అందజేస్తున్న జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు

స్పందనకు వందనం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణం బేగర్ పేట కాలనీకి చెందిన ఆరేళ్ల చిన్నారి రిషిక శారీరక వైకల్యం కారణంగా కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైంది. ఆ చిన్నారి పోషణ కోసం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారు. డిసెంబరు 26న 'అమ్మా అనలేదు.. నాన్నతో ఆడుకోలేదు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు తిమ్మయ్య, ఆనంద్, పుల్లయ్య, ప్రసాద్, శివకృష్ణ తదితరులు తమవంతు సాయంగా రూ.20 వేల నగదును బాలిక అమ్మమ్మ మల్లేశ్వరికి అందజేశారు. కార్యక్రమంలో జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మందలూరులో మాధవుడు

మందలూరు (రుద్రవరం), న్యూస్‌టుడే: పార్వేటోత్సవాల్లో భాగంగా అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి వారి పల్లకి సోమవారం మందలూరు గ్రామానికి చేరుకుంది. వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. సోమవారం రాత్రి పల్లకి నక్కలదిన్నె గ్రామానికి చేరుకుంది.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని శారదానగరం సమీపంలో రహదారి పక్కన చెత్తను వేసి నిప్పు పెడుతున్నారు. పొగ వ్యాపిస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అహోబిలం ప్రధాన రహదారి కావడంతో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పొగ ధాటికి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. చెత్త సేకరణ సక్రమంగా లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం**

వేగ నిరోధకాలు లేక ఇక్కట్లు

బనగానపల్లి ఆర్టీసీ బస్టాండు నుంచి పెట్రోలు బంకు వెళ్లే ప్రధాన రహదారిలో వేగ నిరోధకాలు లేకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేసిన అధికారులు అవసరమైన చోట్ల వేగ నిరోధకాలు ఏర్పాటు చేయలేదు. పెట్రోలు బంకు వద్ద ఒకటి బస్టాండు ఎదురుగా బస్సులు లోనికి వెళ్లే చోట మాత్రమే నిర్మించారు. బస్సులు బస్టాండు నుంచి బయటకు వచ్చే మార్గంలో నిరోధకాలు ఏర్పాటు అవసరం ఉంది అధికారులు స్పందించి అవసరమైన చోట నిరోధకాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బనగానపల్లి**

అక్షర వేదిక.. ఆత్మీయ వేడుక

సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 1994-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, అరుణకుమారి, కుమారి, నిర్మల, ఉష, జోజమ్మ, సుశీల, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య దర్శనానికి దారి చూపండి

నిరసన తెలుపుతున్న అర్చకుడు, భక్తులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: హెచ్.కొట్టాల గ్రామ శివారులో ముచ్చట మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. హెచ్‌కొట్టాల శివారులో రైల్వే గేటు వద్ద అండర్ పాస్ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం సరైన సౌకర్యం కల్పించకుండా గుత్తేదారు దారి మూసేయడంతో సమస్య నెలకొంది. వరిహోస్ సమీపంలోని పొలాల నుంచి రైల్వే వంతెన కింద తాత్కాలిక రహదారి ఏర్పాటు చేసినా అనుకూలంగా లేకపోవడంతో సోమవారం భక్తులు నిరసన తెలిపారు. భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా దారి సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఏఈఈ రాజశేఖర్ తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ గ్రామీణం: అలంకరణలో స్వామి

పాతకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుకూరు గ్రామంలో కాలభైరవస్వామి ఆలయంలో అష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అర్చకులు కాలభైరవస్వామి, కాళికామాత అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గొర్విమానుపల్లెలో సోమవారం గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు మూలె రామేశ్వరరెడ్డి, నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

ఉత్సవ కరపత్రాల విడుదల

ఆధ్యాత్మికం

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం యాగంటి ఆలయ సమీపంలో ఉన్న మార్నీళ్ల చెలిమె శివాలయంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను బనగానపల్లి రూరల్ సీఐ మంజునాథ్‌రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఆలయంలో కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రామ్మోహన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నెల 10 నుంచి రద్దీకి అనుగుణంగా 10 అదనపు బస్సులు నడుపుతున్నామని ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా బనగానపల్లి ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 15 వరకు శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం శశిభూషణ్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు, 11 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు నడుపుతున్నట్లు తెలిపారు. యాగంటికి ఈ నెల 15, 16 తేదీల్లో ప్రతి పది నిముషాలకు ఒక బస్సు సర్వీసును నడుపుతామన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

హోంగార్డుకు రివార్డు అందిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

డోన్, న్యూస్‌టుడే: అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని డోన్ డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి బందోబస్తు, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో ప్రశంసలు పొందిన పలువురు హోంగార్డులు, పోలీసు సిబ్బందికి స్థానిక కార్యాలయంలో సోమవారం రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా చేసేందుకు సిబ్బంది చొరవ చూపాలన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: రహదారులపై మైనర్లు వాహనాలు నడపరాదని ఎస్సై మధుసూదన్ పేర్కొన్నారు. జాతీయ రహదారిలోని యర్రగుంట్ల వద్ద ఎస్సై తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. శిరస్త్రాణం ధరించని పలువురు ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. అనంతరం మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సూచికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: మండల పరిధి గ్రామాల్లో యూరియా కృత్రిమ కొరత సృష్టించి విక్రయాలు జరిపే దుకాణాలపై చర్యలు తప్పవని ఏవో సుధాకర్ సోమవారం డీలర్లకు సూచించారు. గ్రామంలోని పలు ఎరువుల దుకాణాలను ఏవో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. డీలర్లు ఎరువుల దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని, ఎరువుల నిల్వలు, అమ్మకాల ధరలను నోటీసు బోర్డులో విధిగా నమోదు చేయాలని తెలిపారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీ రమణయ్య ఆధ్వర్యంలో దినోత్సవాన్ని అన్ని మండలాల్లో నిర్వహించారు. పట్టణంలోని అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, రమేష్, లక్ష్మణరావు, మునీర్ బాషా, సుబ్రహ్మణ్యం, నరసింహ, బాబు, చెన్నయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బలిజలంతా సంఘటితం కావాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని బలిజలంతా సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధించవచ్చని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పిలుపు నిచ్చారు. పట్టణంలోని చాగలమ్మ దేవాలయ సమీపంలో మండలంలోని బలిజ సంఘం నాయకులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పొత్తులో భాగంగా జనసేనకు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా మైలేరి సురేఖను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మైలేరి మల్లయ్య

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ప్రసాద్‌గౌడ్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: వార్డుల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పురపాలక కమిషనర్ ప్రసాద్‌గౌడ్ పేర్కొన్నారు. 'కమిషనర్ ఎట్ యువర్ డోర్ స్టెప్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 16వ సచివాలయం పరిధిలోని ఇందిరానగర్‌లో సోమవారం ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. పలు వీధుల్లో కమిషనర్‌తో పాటు వార్డు కౌన్సిలర్ మేకల విమల, సచివాలయం అడ్మిన్ రామయ్య, సిబ్బంది తిరిగి సమస్యలపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు. వీధుల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

సర్వేలో పూర్తి వివరాలు సేకరించాలి

సంజామల, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహించే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో అధికారులు వివరాలు పూర్తిగా సేకరించి అప్‌లోడ్ చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామసుబ్బయ్య చెప్పారు. పేరుసోముల, వసంతాపురం, కమలపురి, గిద్దలూరు తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఆయన సోమవారం తనిఖీ చేశారు. అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను గుర్తించి రాత్రిబడి నిర్వహించాలని సూచించారు.

నిర్వహణకు నీళ్లొదిలేశారు

కొచ్చెర్వులో అపరిశుభ్రంగా నీటి తొట్టె

డోన్, బేతంచెర్ల, ప్యాపిలి, న్యూస్‌టుడే: వేసవి సమీపిస్తోంది. పల్లెల్లో తాగునీటి తీవ్రత అధికం కానుంది. బోర్లలో నీరు అడుగంటితే తాగునీటి కష్టాలు తప్పవు. మరోవైపు తాగునీటి ట్యాంకుల నిర్వహణ గ్రామాల్లో అధ్వానంగా మారిందని ప్రజలు పేర్కొంటున్నారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినీ నీటి తొట్టెల వద్ద అపరిశుభ్రత తాండవిస్తోంది. కొన్ని చోట్ల ఈ ట్యాంకులు నిండి నీరు వృథాగా పోతోంది. అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

సమస్య ఎక్కడెక్కడంటే..

❍ డోన్ మండలంలోని కామగానికుంట్ల గ్రామంలో ప్రవేశ మార్గంలోని ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ఈ ట్యాంకుకు నీరు సరఫరా అయ్యేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

❍ ఓబులాపురం గ్రామంలో మంచి నీటి మినీ ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది.

❍ బేతంచెర్ల మండలంలోని శంకలాపురం, ఎంబాయి గ్రామాల్లో నాలుగు నెలలవుతున్నా ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

❍ బేతంచెర్ల మండలంలోని ఆర్.బుక్కాపురం గ్రామంలో సుంకులమ్మ గుడి వెనుక ఉన్న నీటి తొట్టెలు పాచీ పట్టిపోయాయి. ఆరు నెలలుగా మద్దికుంట గ్రామంలో ట్యాంకు, మినీ నీటి తొట్టెలు శుభ్రం చేయడం లేదు.

❍ ప్యాపిలి మండలంలోని సీతమ్మతండా, రాచర్ల, మామిళ్లపల్లె, జక్కసానికుంట్ల తదితర గ్రామాల్లో ట్యాంకులు 15 రోజులకోసారి శుభ్రం చేయాల్సి ఉండగా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.

పట్టించుకోని పంచాయతీ అధికారులు

❍ డోన్ మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో 46 మజరా గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో తాగునీటి కోసం ఓవర్‌హెడ్ ట్యాంకులు, మినీ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. ఇందులో కొన్ని గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాల్సి ఉన్నా నెలల తరబడి శుభ్రం చేయటం లేదు. అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు హడావుడిగా క్లోరినేషన్ చేస్తున్నారు. మినీ ట్యాంకుల వద్ద అపరిశుభ్రత నెలకొంటున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం - వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో

గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలని సిబ్బందికి సూచించారు. ఎక్కడైనా ట్యాంకులు శుభ్రం చేయకపోతే వాటిని శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించేలా చూస్తాం. వేసవిలో నీటి ట్యాంకులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చూస్తాం.

ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించండి

ఆళ్లగడ్డ: ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

ఆళ్లగడ్డ, బేతంచెర్ల, బనగానపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. పాత విధానంలో ఉపాధి పనులు కొనసాగించాలన్నారు. కూలీల పని దినాలు పెంచాలని, అడిగిన వెంటనే పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో నూర్జహాన్‌కు అందించారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు సోమవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపం కారణంగానే పిల్లలకు కంటి సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈ మేరకు నేత్ర వైద్య సహాయకులు రమేష్ అర్హులైన విద్యార్థులకు స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు.

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని దొరపల్లి గ్రామంలో ఓ ఇంట్లో విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధమైన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కున్నూరు ఎల్లకృష్ణ ఇంట్లో విద్యుదాఘాతం కారణంగా విద్యుత్తు తీగలు అంటుకుని ఇంట్లో వస్తువులు, ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోయాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు.

సంక్షిప్త సమాచారం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: స్థానిక పాండురంగస్వామి ఆలయం వద్ద ఈనెల 12న ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నైరా నరసింహారెడ్డి నాటక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లి మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి సోమవారం తెలిపారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, ఆహారాన్ని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.రమణయ్య పంపిణీ చేశారు. నాగేశ్వరరావు, రవికుమార్, ఎన్.ఆదామ్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: అంకిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో చలసాని అజయ్‌కుమార్‌కు మద్దతుగా భారత న్యాయవాదుల సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగనాథ్, రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాముడు, సీనియర్ న్యాయవాది రామాంజనేయులు, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: యాపదిన్నె గ్రామంలో ప్రధాన రహదారి నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సీసీ రహదారి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ప్రస్తుతం రూ.15 లక్షలతో రహదారి పనులు చేపడుతున్నట్లు పీఆర్ ఏఈ నారాయణ తెలిపారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సోమవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఇందిరానగర్‌లో ఎస్కేపీ హైస్కూల్ వెనుక ఉన్న వీధుల్లో వసతి సౌకర్యాలు కల్పించాలని వార్డు కౌన్సిలర్ మేకల విమల, సరిత, లక్ష్మీదేవి తదితరులు కమిషనర్ ప్రసాద్‌గౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ నుంచి డోన్‌కు రైల్వే భద్రతా తనిఖీల్లో భాగంగా మంగళవారం రానున్నట్లు రైల్వే అధికారులు సోమవారం పేర్కొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నందిపాడు గ్రామానికి చెందిన రైతు చిన్న సూర్యనారాయణరెడ్డి సోమవారం తగిన నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో విద్యుత్తు స్తంభాల ఏర్పాటు పనులను అడ్డుకున్నారు. దీంతో గ్రిడ్ సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో ప్రసన్నకుమార్ అనే దివ్యాంగుడిని హత్యచేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని దివ్యాంగుల జిల్లా ఐకాస అధ్యక్షుడు అందనం దేవరాజ్, సీపీఎం నాయకులు సుధాకర్ డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు ఆళ్లగడ్డ

E.P.No. 59/2020 IN O.P.No.520/2002

ఎం.రామచంద్రారెడ్డి, వయసు 65 సం॥, తండ్రి లక్ష్మీరెడ్డి, రెడ్డిపల్లె గ్రామము, సంజామల మండలం, కర్నూలు జిల్లా, ప్రస్తుతం నంద్యాల జిల్లా. **- డిక్రీ హోల్డరు**

V/s

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A.O) S.R.B.C బనగానపల్లె ప్రస్తుతం నంద్యాల **- తీర్పు రుణగ్రస్తుడు**

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా డిక్రీ హోల్డరుకు, తీర్పు రుణగ్రస్తుడి నుండి డిక్రీ ప్రకారం తనకు రావలసిన భూమి నష్టపరిహారం మొత్తంను రాబట్టుకొనుటకు పై కోర్టులో షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలంనకు తెచ్చి ఉన్నాడు. పై కోర్టు వారి ఎదుట తేదీ. 27-02-2026 ఉదయం 10:30 గంటల నుండి పబ్లిక్ వేలం జరుపబడును. పై వేలంలో పాల్గొనుటకు ఇష్టమున్న వారు సదరు వేలంలో పాల్గొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి వేలం వేయబడును.

షెడ్యూల్: నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ మండలం, ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని ఆళ్లగడ్డ గ్రామంలో గల గవర్నమెంటువారి బయలు స్థలము. సర్వే నంబరు. 208/2

కొలతలు: తూర్పు-పడమర: 100 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 75 అడుగులు, (7500 చదరపు అడుగులు).

చెక్కుబంది: తూర్పు: గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు, **పడమర:** ఇదే సర్వే నంబర్లో మిగిలివున్న తహశీల్దార్ ఆఫీసుకు తూర్పు-ఉత్తర దిశలోనున్న గవర్నమెంటు వారి బయలు స్థలము, **ఉత్తరం:** గంగమ్మ గుడికి పోవు సిమెంటు రోడ్డు నుండి బోరుగుల బట్టీలకు పోవు సిమెంటు రోడ్డు, **దక్షిణం:** ఇదే సర్వే నంబర్లో మిగిలివున్న తహశీల్దార్ ఆఫీసుకు ఎదురుగా ఉన్న గవర్నమెంటు వారి బయలు స్థలము.

D.Hr: మదింపు విలువ: రూ. 10,00,000/-

అమీనా విలువ: రూ. 16,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వేలం తేదీ: 27-02-2026

కె.బాల వెంకటరెడ్డి, డిక్రీ హోల్డరు పరం న్యాయవాది, నంద్యాల జిల్లా. సెల్: 94412 92939.

ఈనాడు ఒడిశా
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

బిజదను వీడుతున్న నేతలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద పట్టు సడలుతోంది. ఆ పార్టీలో గుర్తింపున్న నేతలు భాజపాలో చేరుతున్నారు. పూరీ జిల్లా కృష్ణప్రసాద సమితి అధ్యక్షురాలు సరోజిని తరై క్రమశిక్షణ తప్పారంటూ బిజద అధినేత నవీన్ పట్నాయక్ ఆమెను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇంతలో సరోజిని సోమవారం భువనేశ్వర్‌లోని భాజపా కార్యాలయానికి తన మద్దతుదారులతో కలిసి వచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ సమక్షంలో కమలం కండువా ధరించారు. జగత్సింగ్‌పూర్ జిల్లా బిరిడి సమితి అధ్యక్షురాలు మమతా తరై సోమవారం తన ప్రాంత నాయకులతో కలిసి భాజపాలో చేరారు. ఈ సందర్భంగా సామల్ విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సమీపించిన తరుణంలో బిజద నుంచి భాజపాలోకి వలసలు ప్రారంభమయ్యాయని, ఇది పార్టీకి కలిసొచ్చే అంశమని చెప్పారు. మరి కొంతమంది బిజద అగ్రనేతలు భాజపాలో చేరడానికి తమతో సంప్రదిస్తున్నారని పేర్కొన్నారు.

భాజపాలో చేరిన బిజద సమితి అధ్యక్షులు, ఇతర నాయకులు

పట్టుబడ్డ ఎరువులు, పురుగు మందులు

● చోరీ కేసులో ఒకరి అరెస్టు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిద్నాపూర్ జిల్లా మోహన్‌పూర్ పరిధిలోని గోముండా ప్రాంతంలో ఒక దుండగుడు దుకాణం ముందున్న సీసీ టీవీ కెమెరాను విరగ్గొట్టి, షట్టర్ని తొలగించి లోపలికి ప్రవేశించాడు. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో స్థానికులు దొంగను పట్టుకొని చెట్టుకు కట్టి పోలీసులకు సమాచారం అందించారు. దుకాణంలో ఎరువులు, పురుగు మందులు దొంగలించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోహన్‌పూర్ పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారు.

విద్యతోనే సమగ్రాభివృద్ధి: గవర్నర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యా పరిమళాలతో రాష్ట్రం గుబాళించాలని, రాష్ట్రాభివృద్ధిలో చదువులు ప్రధాన పాత్ర పోషిస్తాయని, ప్రతిభకు రాణించాలని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. అనుగుల్ జిల్లా కనిహాలోని పవిత్ర మోహన్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్లాటినం జూబ్లీ వేడుకలు ఆదివారం సాయంత్రం జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, ఉన్నత విలువలకు బాటలు పడతాయన్నారు. హరేకృష్ణ మహతాబ్, పవిత్ర మోహన్ ప్రధాన్ వంటి మహనీయులు తీర్చిదిద్దిన ఈ విద్యాలయం రాష్ట్రానికి గర్వకారణమని, 75 వసంతాల వేడుకలో తాను పాల్గొనడం మధురానుభూతిగా గవర్నరు అభివర్ణించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, డెంకనాల్ ఎంపీ రుద్రనారాయణపాణి, ఎమ్మెల్యేలు అశోక్ కుమార్, అగస్తి బెహెర, బిభూతి భూషణ్ ప్రధాన్, బ్రజకిశోర్ ప్రధాన్ తదితర ప్రముఖులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచికను ఆవిష్కరించారు.

సంచిక ఆవిష్కరిస్తున్న హరిబాబు, ధర్మేంద్ర, రుద్రనారాయణ తదితరులు

మండీల్లో పరిస్థితి చక్కదిద్దండి

★ సీఎంకు నవీన్ లేఖ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మండీల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని విపక్షనేత నవీన్‌పట్నాయక్ సోమవారం ముఖ్యమంత్రి మోహన్ చరణ్‌మాఝికి లేఖ రాశారు. పరిస్థితి చక్కదిద్దాలని, స్వయంగా పరిశీలించాలని కోరారు. రైతులకు సకాలంలో టోకెన్లు ఇవ్వడం లేదని, తూనికలు, కొలతల్లో మోసాలు జరుగుతుండటంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని నవీన్ లేఖలో పేర్కొన్నారు.

గడపదాటని నేత మాకు చెబుతారా?

గడపదాటని విపక్షనేత నవీన్ పట్నాయక్ మండీల్లో అవ్యవస్థ, అక్రమాలు జరుగుతున్నాయని చెప్పడం హాస్యాస్పదమని, మండీల్లో విక్రయాల గురించి ఆయనకు ఏం తెలుసునని భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ ప్రశ్నించారు. సోమవారం సామల్ భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ అన్నదాతలకు ధాన్యం క్వింటాలుకు రూ.వెయ్యి ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తామన్న ఆయన తన పాలనా కాలంలో మాట నిలబెట్టుకోలేకపోయారన్నారు. భాజపా సర్కారు క్వింటాలుకు రూ.800లు చెల్లిస్తున్నందున ఓర్వలేక విమర్శలు చేస్తూ లేఖ రాశారన్నారు.

వినండి వేడుకోలు.. చేయండి కొనుగోలు

కలహండిలో రెండు నెలలుగా అమ్ముడుపోని 9,500 క్వింటాళ్లు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం మండీలకు పరిమితం కావడం అన్నదాతలకు శాపంగా మారుతోంది. రెండు నెలలుగా కొనుగోళ్లకు నోచుకోక మండీల వద్ద మగ్గుతుండడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఒకటిరెండు కాదు, ఏకంగా 9,500 క్వింటాళ్లు మూలుగుతున్నాయి. కలహండి జిల్లాలో ఎదురైన ఈ పరిస్థితి వల్ల దాదాపు 200 మంది అన్నదాతలు తల్లడిల్లుతున్నారు. కెసింగా సమితిలోని షిరోల్, బాల్సి, కందేల్ మండీల వద్ద ఈ దుస్థితి ఎదురైనట్లు రైతులు ఆరోపిస్తున్నారు. బాధిత రైతుల కథనం మేరకు.. కందేల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ(పీఏసీఎస్) పరిధిలో ఉన్న ఈ మూడు మండీల్లో 176 మందికి చెందిన 9,500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు నోచుకోలేదు. ధాన్యం సేకరణలో ఇబ్బందులపై గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా 8 గంటల రాస్తారోకో, బంద్ నిర్వహించినప్పటికీ ఫలితంలో ఎలాంటి మార్పు రాలేదు. రైతుల దయనీయ స్థితిని దృష్టిలో ఉంచుకొని ఐదు రైస్ మిల్లర్లకు ధాన్యం కొనుగోలు చేయాల్సిందిగా కలహండి జిల్లా యంత్రాంగం సూచించింది. క్వింటాలుకు 7 కిలోల చొప్పున మినహాయించి తీసుకుంటామని మిల్లర్లు చెప్పడంతో మళ్లీ కథ మొదటికి వచ్చిందని రైతులు నిట్టూరుస్తున్నారు.

మండీ వద్ద టార్పాలిన్ కప్పి ఉంచిన ధాన్యం బస్తాలు

మండీల వద్ద ధాన్యం, రైతుల వివరాలు ఇలా...

మండి	బాధిత రైతులు	ధాన్యం (క్వింటాళ్లలో)
బాల్సి	42	1600
షిరోల్	52	3,520
కందేల్	82	4,400

పది రోజుల్లోగా పరిష్కరిస్తాం

ఈ విషయమై కందేల్ పీపీఏస్ కార్యదర్శి జశోబంత్‌బాగ్ మాట్లాడుతూ సమస్యను 5 నుంచి 10 రోజుల్లోగా పరిష్కరిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ పూరీ

ద్వితీయ స్థానంలో ఖుర్దా

ఛాంపియన్ బహుమతి, పతకాలతో పూరీ క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో మూడు రోజులు నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఇందులో ఓవరాల్ ఛాంపియన్‌గా పూరీ జిల్లా, ద్వితీయస్థానంలో ఖుర్దా జిల్లా నిలిచాయి. ఒడిశా పారా క్రీడల సంఘం తరపున నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన రాష్ట్ర క్రీడాశాఖ ఉపకార్యదర్శి అమిత్ కుమార్ నాయక్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ త్రిపాఠి మొదటి, ద్వితీయ స్థానం సాధించిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు. మొత్తం పోటీల్లో పూరీ జిల్లా జట్టు 17 పసిడి, 7 రజత, 7 కాంస్య పతకాలు గెలుచుకోగా, ఖుర్దా జట్టు 11 పసిడి, 13 రజత, 7 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు నిర్వాహక క్రీడల సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ సోమవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఇందులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు ఎంపిక చేసి రానున్న రోజుల్లో జరగనున్న జాతీయ పోటీలకు పంపిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కమలకాంత్ రథ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ద్వితీయ స్థానం బహుమతి, పతకాలతో ఖుర్దా క్రీడాకారులు

వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించిన రాష్ట్ర మహిళా లిఫ్టర్లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: మోదీనగర్‌లో జరిగిన జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర మహిళా లిఫ్టర్లు పతకాలు సాధించారు. ఇందులో ఆదివారం నిర్వహించిన 63 కిలోల శరీరబరువు జూనియర్ కేటగిరీలో పోటీపడిన బిధుస్మిత భొయి పసిడి పతకం, సీనియర్ కేటగిరీలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకుంది. ఆమె స్నాచ్‌లో 89 కిలోలు, క్లీన్‌జర్క్‌లో 117 కిలోలు బరువులెత్తి ఆయా పతకాలు, అంతర్రాష్ట్ర వారీగా రజత పతకం కైవసం చేసుకున్నట్లు రాష్ట్ర సీనియర్ కోచ్ కె.రవికుమార్ సోమవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. 58 కిలోల యూత్ కేటగిరీలో అంకిత ప్రధాన్ తృతీయస్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు.

పతకాలతో బిధుస్మిత భొయి

కాంస్యంతో అంకిత ప్రధాన్

తండ్రి లేక... ఉద్యోగం రాక

● యువకుడి బలవన్మరణం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ జిల్లా బంక సమితిలోని ఒస్తియా గ్రామానికి చెందిన అమీయసింగ్ (30) ఉద్యోగం కోసం ఆరేళ్ల కాళ్లరిగేలా తిరిగి నిరాశ నిస్పృహలకు గురై బలవన్మరణం పొందాడు. ఉన్నత విద్యావంతుడైన సింగ్ ఉద్యోగం కోసం పలు కార్యాలయాలు తిరిగాడు. ఉద్యోగం రాలేదు. ఇంతలో తండ్రి కన్నుమూశాడు. తండ్రి లేక, ఉద్యోగం రాక మనస్తాపానికి గురై ఆత్మహత్యే శరణ్యమనుకున్నాడు. ఆదివారం రాత్రి తన గదిలో పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. విషయం తెలిసిన సోదరుడు, సమీప బంధువులు మంటలను ఆర్పి ఆయనను కటక్ ఎస్సీబీ వైద్య కళాశాల బర్నింగ్ యూనిట్‌లో చేర్చారు. 90 శాతం శరీరం కాలిపోవడంతో బతకడం కష్టమని ముందే వైద్యులు చెప్పారు. చికిత్సలు చేస్తుండగా సోమవారం ఉదయం మృతి చెందాడు.

సీఆర్‌పీఎఫ్ హవల్దారు ఆత్మహత్య

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రవ్‌ర్కెలా పోలీసు జిల్లా లట్టికొటా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌కి చెందిన హవల్దార్ సుభాష్ ప్రసాద్ (45) సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకోవడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ఆయన ఉత్తరప్రదేశ్‌కు చెందిన నందపూర్ పరిధిలోని బలియా ప్రాంతవాసి. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై అధికారులు సుభాష్ కుటుంబీకులకు తెలియపరిచారు. వారు వచ్చిన తర్వాత మృతదేహానికి పోస్టుమార్టం జరుగుతుందని అధికారులు తెలిపారు.

రూ.కోటి విలువైన గంజాయి స్వాధీనం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా కలిమెల పోలీసులు 1,250 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని ఖరీదు సుమారు కోటి రూపాయిలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనలో నిందితులు పరారీలో ఉన్నందుకు ఎవరిని అరెస్టు చేయలేదు. ఈ విషయంపై మల్కాన్‌గిరి ఎస్పీ వినోద పాటిల్ ప్రెస్ నోట్ జారీ చేసి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్కాన్‌గిరి జిల్లా కలిమెల ఠాణా బెజంగివాడ గ్రామం దగ్గర అడవిలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలుసుకొని పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులు వస్తున్న విషయం తెలుసుకొని నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరి కొన్ని బస్తాల్లో గంజాయి ఉండడం గమనించి స్వాధీనం చేసుకున్నారు. ఈ బస్తాల్లో మొత్తం 1,250 కేజీల గంజాయి ఉండగా దీని ఖరీదు సుమారు రూ. కోటి పైగా ఉంటుందని సూచనలు అందజేశారు. ఈ గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

'లింగరాజ్'లో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ప్రముఖ శైవక్షేత్రం లింగరాజ్‌లో ఈ నెల 15న శివరాత్రి వేడుకలు సజావుగా, అపశ్రుతులు లేకుండా ఏర్పాట్లు చేశామని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. సోమవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో మంత్రి అధ్యక్షతన లింగరాజ్ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలపై సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో భువనేశ్వర్-ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్, నగర మేయరు సులోచన్‌దాస్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం హరిచందన్ విలేకర్లతో మాట్లాడుతూ గతేడాది శివరాత్రి నేపథ్యంలో ముక్కంటి క్షేత్రంలో అవాంఛనీయ ఘటనలో జరిగాయని, ఈసారి ఆ పరిస్థితి ఉండదన్నారు. సేవాయత్‌లు నిర్ణీతవేళల్లో స్వామి సేవలు చేస్తారని, ఈమేరకు వారంతా లిఖితపూర్వకంగా (అండర్ టేకింగ్) తెలియజేశారని, అన్ని కార్యక్రమాలు సక్రమంగా జరుగుతాయన్నారు. మహాదీప ప్రజ్వలన, ఇతర సేవల వివరాలు ఆలయ యంత్రాంగం ప్రకటిస్తుందని చెప్పారు.

శివరాత్రి సన్నాహాలపై చర్చిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, మేయరు

ఐస్‌క్రీమ్ తిని 18 మంది చిన్నారులకు అస్వస్థత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఐస్‌క్రీమ్ తిని 18 మంది చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటన కటక్ జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం బంకి తహసీల్ పరిధి కుముసార గ్రామంలో అష్టప్రహరి అనే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఓ విక్రేత వద్ద చిన్నారులు ఐస్‌క్రీమ్ కొనుగోలు చేసి తిన్నారు. తిన్న కాసేపటికే చిన్నారుల నోట్లో అసౌకర్యంగా అనిపించడంతో పాటు అస్వస్థతకు గురయ్యారు. దీంతో బాధిత చిన్నారులను హుటాహుటిన బంకి సబ్ డివిజనల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామస్థులు ఐస్‌క్రీమ్ విక్రేతను అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరించి దర్యాప్తు మొదలెట్టారు.

ఘంటసాల గానం అజరామరం

● అలరించిన సినీ సంగీత విభావరి

గాయకులకు సత్కారం. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ఘంటసాల గానం అజరామరం. ఆనాటి మధుర గీతాలకు నేటికీ తరగని ఆదరణ ఉందనడానికి ప్రేక్షకులతో కిక్కిరిసిన ప్రకాశం హాలే నిదర్శనం' అని అతిథులన్నారు. ప్రముఖ తెలుగు సినీ నేపథ్య గాయకుడు ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి స్థానిక గిరి మార్కెట్ రోడ్డులోని ప్రకాశం హాల్లో 'ఘంటసాల సినీ సంగీత విభావరి' నిర్వహించారు. ఆయన అభిమానులు ఎన్.వి.రామకృష్ణారావు, కిశోర్ కుమార్ పట్నాయక్, సదానంద మహాపాత్ర్‌ల ఆధ్వర్యంలో ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం (బ్రహ్మపుర) సౌజన్యంతో ఇది ఏర్పాటైంది. పూడిపెద్ది సత్యనారాయణ (బాబు), బి.వి.సాయికుమార్ అతిథులుగా హాజరయ్యారు. మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల (విజయనగరం) విశ్రాంత వైస్ ప్రిన్సిపల్, ప్రముఖ గాయకుడు బి.ఎ.నారాయణ (విజయనగరం), మంగవేణి (శ్రీకాకుళం)లు ఆనాటి మధుర గీతాలతో అలరించారు. రాత్రి 10.30 గంటల వరకూ జరిగిన విభావరిలో ప్రేక్షకులు చప్పట్లతో గాయకులను ప్రోత్సహించారు. చివరిగా బి.ఎ.నారాయణ వివిధ పాటల పల్లవులు ఆలపించి విభావరిని మరింత రక్తి కట్టించారు. బండారు రమణమూర్తి బృందం (శ్రీకాకుళం) చక్కని వాద్య సహకారం అందించారు. చివరిగా గాయకులకు, వాద్య బృందానికి నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.ప్రకాష్ రావు దంపతులు, డాక్టర్ జమ్ముల నారాయణ, టి.వాసుదేవరావు పాల్గొన్నారు.

పుకార్లతో వణుకుతున్న ఝార్‌గ్రామ్ జిల్లా

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లాలో పలు ప్రాంతాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రాత్రి సమయాల్లో తలుపు తట్టిన శబ్దాలు వస్తున్నాయని పొరపాటున తీస్తే బెదిరించి ఇంట్లో నగదు, బంగారం దోచుకుంటారని పుకార్లు రావడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులంతా చీకటవ్వగానే కర్రలు పట్టుకొని ఇంటికి కాపాలా కాస్తున్నారు. పోలీసులు ఈ పుకార్లను నమ్మొద్దని తెలిపినా ఫలితం లేకపోయింది. దీంతో ఎస్డీపీఓ షమీ బిశ్వాస్, పోలీస్‌స్టేషన్ అధికారి కౌశిక్‌కుమార్ ప్రజలతో పాటు రాత్రంతా కాపలా కాస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా కొందరు పుకార్లు లేవనెత్తుతున్నారని పోలీసులు భావిస్తున్నారు.

కాపలా కాస్తున్న పోలీసు అధికారులు

డొంగిరియాలను ఒప్పించారు... కిందకు రప్పించారు

● నియమగిరిపై 1,200 అడుగుల ఎత్తులో ఎనిమిది కుటుంబాల నివాసం
● కలెక్టర్ చొరవతో కొండ దిగువన నిర్మించిన ఇళ్లల్లో నివాసానికి అంగీకారం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆదిమ గిరిజన తెగ(పీవీటీజీ)కు చెందిన డొంగిరియా ప్రజల దయనీయస్థితిని గట్టెక్కించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. నియమగిరిపై 1,200 అడుగుల ఎత్తులో నివాసముంటూ తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులకు నోచుకోక కొట్టుమిట్టాడుతున్న ఎనిమిది కుటుంబాలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. కలహండి జిల్లా లంజిగఢ్ సమితి త్రిలోచన్‌పూర్ పంచాయతీ కున్నాకడు గ్రామంలో ఎనిమిది డొంగిరియా కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ గ్రామానికి చేరుకోవాలంటే సుమారు 1,200 అడుగుల ఎత్తులో ఉన్న కొండపైకి కాలినడకన వెళ్లాల్సిందే. తాగునీటి కోసం రోజూ 900 అడుగుల మేర కిందకు దిగుతూ కొండల నుంచి జాలువారే జలాలను పట్టుకుంటారు. తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న గ్రామాన్ని వదిలి రావడం ఇష్టం లేక దయనీయస్థితిలోనే బతుకులీడ్చడం వారికి అలవాటుగా మారింది.

కొండపై డొంగిరియాలతో మాట్లాడుతున్న కలెక్టర్ సచిన్

కొత్తగా నిర్మించిన నివాసాలు పరిశీలించి వస్తున్న సచిన్, అధికార బృందం

కాలి నడకన చేరుకున్న కలెక్టర్

వీరి దయనీయ స్థితి తెలుసుకున్న కలహండి కలెక్టర్ సచిన్ పవార్ 1,200 అడుగుల ఎత్తులో ఉన్న కున్నాకడు గ్రామానికి కాలినడకన చేరుకున్నారు. డొంగిరియాలతో మాట్లాడి, వారిని కొండ దిగువన కొత్తగా నిర్మించిన నివాసాల్లో తలదాచుకునేందుకు ఒప్పించారు. ఇందుకోసం ప్రధానమంత్రి జన్‌మన్ యోజన కింద ఎనిమిది ఇళ్ల నిర్మాణానికి ఆయన గతంలో 2024, డిసెంబరు 4న భూమిపూజ నిర్వహించినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది. కొత్తగా నిర్మించిన నివాసాలకు విద్యుత్తు, తాగునీరు తదితర వసతులను సమకూరుస్తున్నారు. ఈ నేపథ్యంలో సచిన్, అధికారుల బృందంతో గ్రామానికి చేరుకొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండపైకెక్కి డొంగిరియాలతో కాసేపు ముచ్చటించారు. ఆయనతో పాటు ఐఏఎస్ శిక్షణ అధికారి అనిమేష్ ప్రధాన్, బీడీవో శశాంకపాత్ర్, జిల్లా గ్రామీణ గృహనిర్మాణ ప్రాజెక్టు సంచాలకుడు అమూల్య బౌల్, జేఈ కన్హుటుడు, పంచాయతీ ఈఓ తపస్‌సాహు తదితరులున్నారు.

శాస్త్రీయ నృత్య అలరింత

కళామతల్లికి సేవ చేయడం గొప్పవరం

కళింగ వేడుకల్లో ప్రముఖులకు గవర్నరు సన్మానం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కళామతల్లికి సేవలు చేయడం గొప్ప వరమని, కళల కాణాచి అయిన ఉత్కళ రాష్ట్రం ప్రతిభకు అద్దం పడుతూ గౌరవం చాటుకుంటోందని గవర్నరు కంభంపాటి హరిబాబు ప్రస్తుతించారు. భువనేశ్వర్‌లోని ధౌళి బౌద్ధ స్థూపం ఆవరణలో ఏర్పాటైన 'కళింగ మహోత్సవం-2026' మూడు రోజుల వేడుకలు ఆదివారం రాత్రి ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ యుద్ధ పిపాసి అశోకుడ్ని ధర్మమార్గం వైపునకు నడిపించి శాంతి సందేశమిచ్చిన కళింగ భూమి పవిత్రమైనదని, ఎంతోమంది మహనీయులకు జన్మనిచ్చిందన్నారు. వీరిలో కళామతల్లికి సేవలు చేస్తున్న కళాకారులను సత్కరించుకోవడం పుణ్యభూమికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా కళారంగంలో విశిష్ట సేవలందించిన అనంత మహాపాత్ర్‌ను 'బుద్ధ సమ్మాన్' అవార్డుతో సత్కరించారు. మరో కళాకారుడు లతిత్ మానసింగ్‌కు 'స్వర్ణస్మారకి సమ్మాన్' అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా పనులు, అబ్కారీ, న్యాయశాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బిజయ్‌కేతన్ ఉపాధ్యాయ, ఒడిశా డ్యాన్స్ అకాడమీ కార్యదర్శి డాక్టర్ అరుణామహంతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ధౌళి ముగింపు వేడుకల్లో ప్రదర్శించిన శాస్త్రీయ గానం, నృత్యాలు సందర్శకులను సమ్మోహనం చేశాయి.

మాన్‌సింగ్‌ను సత్కరిస్తున్న హరిబాబు. పక్కన మంత్రి హరిచందన్

దివ్యాంగుల వినతులకు ప్రాధాన్యం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోరుతున్నందున వారి వినతులు స్వయంగా వింటున్నామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. సోమవారం భువనేశ్వర్‌లో ఏర్పాటైన వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం అనంతరం విలేకర్లతో మాట్లాడారు. సోమవారం వెయ్యిమంది రిజిస్టర్ చేయించుకోగా, 700 మంది వచ్చారని, 94 శాతం పరిష్కరించామన్నారు. 30 మంది దివ్యాంగులు వచ్చారని, వారు ఇతర రుగ్మతలతో బాధపడుతున్నారని, అంతమందిని ఆసుపత్రుల్లో చేర్పించి ఉత్తమ వైద్యం అందించాలని ఆదేశించామన్నారు. వినతుల స్వీకరణ కార్యక్రమంలో అయిదుగురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

దివ్యాంగురాలి గురించి ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగతో మాట్లాడుతున్న సీఎం మోహన్

(c) eenadu

దేశభక్తి గీతాలు.. నృత్యాల ప్రదర్శన

దేశభక్తి నృత్యంతో అలరించిన బాలికలు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: అభినయ జగత్ పత్రిక, కళ, కళాకార్ ప్రతిష్ఠాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ఉత్కళాశ్రమం ఆవరణలోని ఓపెన్ ఆడిటోరియంలో 'తిరంగ' పేరిట దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు జరిగాయి. అంతర్జాతీయ వ్యాఖ్యాత హృషికేష్ పాణిగ్రహి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ సిద్ధార్థ శంకర పాడి, కాళీచరణ సాహు, శంకర్షణ సాబత్, డాక్టర్ మిహిర్ త్రిపాఠి, రబీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో వివిధ రంగాల ప్రముఖుల్ని సత్కరించారు. చివరిగా వివిధ పాఠశాలల బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి.

మధురగానంలో మైమరచిన సందర్శకులు

శాస్త్రీయ గీతాలాపన చేస్తున్న కళాకారులు

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, సందర్శకులు

గోపాలపూర్, న్యూస్టుడే: సందర్శకులకు ఆటవిడుపుగా నిలుస్తున్న గోపాల్‌పూర్ తీరంలో ఆదివారం రాత్రి స్థానిక 'స్వర్గం' శాస్త్రీయ సంగీత శిక్షణ సంస్థ 25 వసంతాల రజతోత్సవం ఘనంగా జరిగింది. కళాకారులు తమ మధురగానంతో యావన్మందిని పరవశింపజేశారు. హిందీ, ఒడియా, తెలుగు కీర్తనలు, గజల్స్, కర్ణాటక, హిందుస్థానీ రాగాలు ఆలపించి మైమరపించారు. సర్గం సంస్థ సంచాలకుడు ధీరేంద్రనాథ్ సభాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంగీత విభావరిలో స్థానిక ప్రముఖులంతా పాల్గొన్నారు.

రవుర్కెలాలో నేటి నుంచి ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీ మ్యాచులు

పోటీలకు వేదికైన బిర్సాముండా హాకీ మైదానం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్టుడే: రవుర్కెలాలోని బిర్సాముండా హాకీ మైదానంలో మంగళవారం నుంచి ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీ టోర్నీ నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర క్రీడాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 15 వరకు నిర్వహించనున్న మ్యాచుల్లో భారత్, అర్జెంటీనా, బెల్జియం జట్లు తలపడనున్నట్లు ఎన్ఐఎస్ కోచ్ కాలచరణ్ చౌదరి సోమవారం 'న్యూస్టుడే'కు చెప్పారు. తొలిరోజు రాత్రి బెల్జియం-అర్జెంటీనా జట్ల మధ్య ప్రారంభమ్యాచ్ జరగనుందని, రెండో రోజు భారత్-బెల్జియం జట్ల మధ్య మ్యాచు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తర్వాత నాలుగు రోజులు పోరు కొనసాగుతుందని వివరించారు.

ఈసారి జట్నీ నుంచి మళ్లీ పోటీ చేస్తా

సురేష్ రౌత్రాయి

భువనేశ్వర్, న్యూస్టుడే: సీనియర్ కాంగ్రెస్ నేత సురేష్ రౌత్రాయ్ రానున్న ఎన్నికల్లో మళ్లీ ఖుర్దా జిల్లా జట్నీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తానని సోమవారం పేర్కొన్నారు. భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన వయసు 83 ఏళ్లైనా ఉత్సాహంగా తిరుగుతున్నానని, అంగబలం, అర్థబలం పుష్కలంగా ఉన్నందున పోటీకి సన్నద్ధమవుతానని చెప్పారు. పార్టీ తనకు టిక్కెట్ కేటాయిస్తుందన్న ఆశాభావం ఉందన్నారు. తాను ప్రత్యక్ష రాజకీయాలకు స్వస్తి పలికానని గత ఎన్నికల్లో ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. తాను పోటీ చేయకుండా ఇద్దరు కుమారుల్ని రంగంలోకి దించారు. పెద్ద కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీకి, చిన్న కొడుకు బిజద తరఫున పార్లమెంటు స్థానానికి పోటీ చేసి పరాజయాలు చవిచూసిన సంగతి తెలిసిందే.

నదిలో దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విద్యార్థినిని రక్షిస్తున్న స్థానికులు

పర్లాఖెముండి, న్యూస్టుడే: తల్లి మందలించిందని మనస్తాపానికి గురై విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన ఘటన గజపతి జిల్లా పర్లాఖెముండి పట్టణ ఆదర్శ రాణా పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని మహేంద్ర తనయ నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని, ఈ ఘటనలో విద్యార్థినికి గాయాలైనట్లు వివరించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంతర్ వర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీలకు బ్రహ్మపుర జట్టు

వర్సిటీ జట్టు క్రీడాకారిణులు: చిత్రంలో కోచ్, మేనేజరు తదితరులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్టుడే: మేఘాలయలోని వర్సిటీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీలో ఈనెల 11 నుంచి 14 వరకు జరగనున్న తూర్పుజోన్ అంతర్ వర్సిటీ మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు బ్రహ్మపుర విశ్వవిద్యాలయం జట్టు సిద్ధమైంది. ఈ మేరకు జట్టు క్రీడాకారిణులు ఆదివారం రాత్రి మేఘాలయకు బయలుదేరి వెళ్లినట్లు క్రీడల మండలి నిర్వాహకులు సోమవారం 'న్యూస్టుడే'కు చెప్పారు. పోటీలకు వెళ్లిన జట్టులో బ్రహ్మపుర వర్సిటీ పీజీ విభాగం, ఎస్బీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, గాంధీ స్మారక, ఆర్ఎన్ కళాశాల (దురా)లకు చెందిన 12 మంది క్రీడాకారిణులు స్థానం పొందారు. కోచ్, మేనేజరుగా సుధాంశు ఆచార్య, మైత్రేయి దాస్‌లు వెళ్లారు. పోటీలకు వెళ్లేముందు క్రీడలమండలి ఉపకులపతి ఆచార్య గీతాంజలి దాస్, మండలి కార్యదర్శి ఆచార్య ధ్రువచరణ్ పండా, కోచ్ సందీప్ రథ్ తదితరులు జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

శౌచాలయాల నుంచి జరిమానా వసూళ్లు

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో శౌచాలయాలు ('పే అండ్ యూజ్') నిర్వహిస్తున్నవారు రైల్వే నిర్దేశించిన ధరకంటే అధికంగా ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందగా సంబంధిత అధికారులు మూడు శౌచాలయాల నుంచి మొత్తం రూ.1.25 లక్షల జరిమానాగా వసూలు చేశారు.

ఏనుగుల దాడిలో ఇద్దరికి గాయాలు

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: ఏనుగుల దాడిలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన పశ్చిమ మిద్నాపూర్ జిల్లా గడబెత్తలో చోటుచేసుకుంది. ఓ ఏనుగుల గుంపు గ్రామానికి చెందిన సునీల్ రామ్(55), హిమాన్సు సర్కార్(60)పై దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ ప్రాంతంలో ఏనుగుల సంచారం ఎక్కువగా ఉందని అటవీ శాఖ అధికారులు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

బంద్ విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు మోసెస్ సబర్, పక్కన తిరుపతి

పర్లాఖెముండి, న్యూస్టుడే: ఈనెల 12వ తేదీన జరగనున్న భారత్ బంద్ విజయవంతం చేయాలంటూ సోమవారం ఆల్ ఇండియా వ్యవసాయ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గుసాని సమితిలోని ఉప్పలాడ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి గమాంగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుర్ని కాపాడిన లైఫ్‌గార్డులు

గోపాలపూర్, న్యూస్టుడే: పశ్చిమ్‌బెంగాల్‌లోని కోల్‌కతాకు చెందిన ముగ్గురు పర్యాటకులు సోమవారం సాయంత్రం పూరీ మహోదధి తీర ఘాట్‌లో స్నానాలు చేస్తుండగా, బలమైన కెరటం వల్ల కొట్టుకుపోయారు. లైఫ్‌గార్డులు వెంటనే వారిని రక్షించి ఒడ్డుకు చేర్చి ఆసుపత్రిలో చేర్పించారు. వారంతా పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు.

బాలిక ప్రాణం తీసిన నిర్లక్ష్యం

గోపాలపూర్, న్యూస్టుడే: పూరీ జిల్లా బలంగా రాణా పరిధిలోని చంపాగడసాహికి చెందిన 12 ఏళ్ల బాలికకు విషపురుగు కుట్టింది. తల్లిదండ్రులు నిర్లక్ష్యంతో సకాలంలో చికిత్స చేయించలేదు. జ్వరం బారిన పడిన బాలిక ఒళ్లంతా ఎరుపుదేరింది. ఆలస్యంగా ఆసుపత్రికి తరలించారు. బ్రెయిన్ ఫీవర్ వచ్చిందని ధ్రువీకరించిన వైద్యులు తమవంతు ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. బాలిక సోమవారం మృతిచెందింది.

ఫిబ్రవరి 19 నుంచి పదోతరగతి పరీక్షలు

శ్రీకాంత్ తొరై

రాయగడ పట్టణం, న్యూస్టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 19 నుంచి పదోతరగతి పరీక్షలు మొదలుకానున్నట్లు సెకండరీ విద్యా బోర్డు(బీఎస్ఈ) సోమవారం ప్రకటించింది. బీఎస్ఈ అధ్యక్షుడు శ్రీకాంత్ తొరై ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తూ పూర్తి నిఘా మధ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

బాలిజాతర ప్రారంభం

నవరంగపూర్, న్యూస్టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితి డొంగ్రలో చారిత్రాత్మక బాలిజాతర సోమవారం ప్రారంభమైంది. వందేళ్లకోసారి జరుపుకునే ఈ జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని 'మా బుడి' అమ్మవారికి పూజలు నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పల్లకీలు, లారీలు, కుర్చీలు సమర్పించి మొక్కులుగా చెల్లిస్తారు. మూడు నెలల పాటు జరగనున్న జాతరకు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో పూజలు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

విజేత మయూర్‌భంజ్

విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న అధికారులు

భువనేశ్వర్, న్యూస్టుడే: కటక్‌లోని సత్యబ్రత స్టేడియంలో నిర్వహించిన ఆబ్కారీ శాఖ 51వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. అన్నిరంగాల్లో ప్రతిభ కనబరిచిన మయూర్‌భంజ్ జట్టు విజేతగా నిలిచింది. నవరంగపూర్ ద్వితీయస్థానంలో నిలిచింది. వ్యక్తిగతంగా సత్తా చాటిన గంజాం జిల్లా ఆబ్కారీ కానిస్టేబుల్ దిలీప్‌కుమార్ సామంత, మహిళల నుంచి నిఘా విభాగం కానిస్టేబుల్ రోజాలిన్ బెహరాలు ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. ఆబ్కారీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.అన్బళగన్, సంచాలకుడు దేవేంద్ర ప్రధాన్, ఇతర అధికారులు పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

పెంతియా-హల్వా సమాజ్ సమావేశం

జయపురం, న్యూస్టుడే: జయపురం సమితి సానకొడియా ప్రాంతంలో పెంతియా-హల్వా సమాజ్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం జరిగింది. అధ్యక్షుడు పీతాబస్ హల్వా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులు విద్య, ఆరోగ్యం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పరిషత్ నూతన భవన నిర్మాణం గురించి చర్చించారు.

సెంచూరియన్ వర్సిటీలో కృషి మేళ

పర్లాఖెముండి, న్యూస్టుడే: గజపతి జిల్లా గుసాని సమితి ఆర్.సీతాపురం వద్ద సెంచూరియన్ వర్సిటీలో ఈనెల 11, 12 తేదీల్లో 4వ ఉత్కళ కృషి మేళా 2026 నిర్వహించనున్నారు.

మల్కాన్‌గిరిలో ఆశ్రయం తీసుకున్న ఛత్తీస్‌గఢ్ ఎమ్మెల్యే

మల్కాన్‌గిరి, న్యూస్టుడే: ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లా సరిహద్దు ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లా కొంట ఎమ్మెల్యే మల్కాన్‌గిరిలో ఆశ్రయం తీసుకున్నారు. వివరాలు వస్తే.. ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కేసులో అక్కడి ఎమ్మెల్యే లచమా కవాసికి జైలు శిక్ష పడింది. ఈ సంఘటనలో ఛత్తీస్‌గఢ్ రాయపూర్ కేంద్ర కారాగారంలో చాలారోజుల నుంచి ఖైదీగా ఉండేవారు. అతనికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినా కేసు విచారణ కొనసాగుతుండటంతో ఆయన ఛత్తీస్‌గఢ్‌లో ఉండటానికి వీలు లేదని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో లచమా మల్కాన్‌గిరిలో ఆశ్రయం తీసుకున్నారు.

సరస్వతి శిశు విద్యామందిర్ వార్షికోత్సవం

సిమిలిగుడ, న్యూస్టుడే: సునాబెడ సరస్వతి శిశు విద్యామందిర్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా భాజపా జిల్లా అధ్యక్షుడు శివ ముదులి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మందిర్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

ఉచితంగా ఆరోగ్య పరీక్షల శిబిరం

శిబిరంలో రక్తపోటు పరీక్షిస్తున్న వైద్యుడు నకుల్ సాహు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: స్థానిక నీలకంఠనగర్ హౌసింగు బోర్డులోని హరిహర నగర్‌లో సోమవారం ఉచితంగా ఆరోగ్య పరీక్షల శిబిరం జరిగింది. వైద్యుడు నకుల్ సాహు పాల్గొని పలువురికి రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు తదితరాలు పరీక్షించారు. అవసరమయ్యే వారికి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. భరద్వాజ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో ఇది ఏర్పాటైంది.

ముగిసిన ఆధ్యాత్మిక సదస్సు

జయపురం, న్యూస్టుడే: పట్టణంలో జయనగర్‌లోని దివ్యజీవన సంఘంలో సోషల్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వచ్ఛసేవా సంస్థ స్వీయా తరఫున 18 నెలలుగా జరుగుతున్న ఆధ్యాత్మిక సదస్సు సోమవారం ముగిసింది. ఈ సదస్సులో సిటీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొనగా, ఉపాధ్యాయుడు ప్రతాప్ పట్నాయక్ పర్యవేక్షించారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

ప్రశాంతంగా ఉంటే సర్వం సాధ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజయోగిని వేదాంతి తదితరులు

నవరంగపూర్, న్యూస్టుడే: ఆందోళనకు గురవ్వకుండా ప్రశాంతంగా ఆలోచిస్తే సర్వం సాధ్యమని రాజయోగిని వేదాంతి అన్నారు. నవరంగపూర్ బ్రహ్మకుమారి ఆశ్రమంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

జయపురం, న్యూస్టుడే: రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పారాబెడ ఝుంకరదేవి ఆలయ పూజారి ధనుర్జయబౌత్ర అధ్యక్షతన దసరాపోడియా మైదానంలో హిందూ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఆర్.ఎస్.ఎస్ పట్టణ కార్యదర్శి డా.నిరంజన్ మిశ్ర, పట్టణ కార్యవర్గ సభ్యులు డా.మనోరంజన్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు

వేదికపై సాధుచరణ్ నేపక్, చంద్రశేఖర్ బాగ్, ప్రీతం సింగ్, పవిత్ర దేహురి తదితరులు

బరగఢ్, న్యూస్టుడే: రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బాపూజీ స్పెషల్ పాఠశాలలో పుష్పుని మీట్-అప్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం కార్యకర్తలు ఊరేగింపుగా బయలుదేరి, కోర్టు సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఠాకూర్ అనుకుల్ చంద్ర జయంతి

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, వేదికపై మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

నవరంగపూర్, న్యూస్టుడే: నవరంగపూర్ సత్సంగ విహార్‌లో ఠాకూర్ అనుకుల్‌చంద్ర 138వ జయంతి సోమవారం జరిగింది. కమిటీ అధ్యక్షుడు బృందావన్ భోల్ నేతృత్వంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో వేల సంఖ్యలో భక్తులు, సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

మంగయ్ ఆశ్రమ వార్షికోత్సవం

వేదికపై బాల కళాకారులు, అతిథులు

రాయగడ-గుణుపురం, న్యూస్టుడే: గుణుపురం సమీపంలోని సవర పండితుడు మంగయ్ సబర ఆశ్రమం 5వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘునాథ్ గమాంగో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

278 కేసులు నమోదు

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో పలు రైళ్లలో ప్రత్యేక తనిఖీలు టిక్కెట్ చెకింగ్ సిబ్బంది నిర్వహించింది. 278 కేసులు నమోదు చేసి, రూ. 1.76 లక్షలు వసూలు చేసినట్లు ఆదివారం రైల్వే ప్రకటించింది.

EENADU Classifieds
REAL ESTATE
CONSULTANCY
VZM, VSP, SKLM Surrounding for House Sites/ Lands/ Houses for Sale/ Purchase. Contact : 09949039539, 09440316862.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం

సిమిలిగుడ, న్యూస్టుడే: నాల్కో కర్మాగారానికి సంబంధించిన నిర్వాసిత గ్రామమైన డెంగజానీగుడ గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు అమరేంద్ర మిశ్ర హామీ ఇచ్చారు. లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత నేతృత్వంలో ఏడీఎం తపన్‌కుమార్ నాయక్, నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు మిశ్ర, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రూపక్ తురుక్ తదితరులు డెంగజానీగుడ గ్రామాన్ని సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు.

గ్రామంలో సందర్శించిన ఎమ్మెల్యే పవిత్ర, ఈడీ అమరేంద్ర

ఉత్సాహంగా మున్సిపాలిటీ క్రీడలు

జెండాను ఎగరవేస్తున్న సూర్యప్రకాశరావు, పక్కన రాజూ గుప్తా

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: పట్టణంలోని అన్ని వార్డుల్లో పురపాలక సంఘ నిధులతో క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఇందులో పిల్లల నుంచి సీనియర్ సిటిజన్స్ వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆదివారం 19వ వార్డులో క్రీడా పోటీలు వార్డు కౌన్సిలర్ రాజూ గుప్తా పర్యవేక్షణలో బి.ఎన్.ఆర్. మైదానంలో జరిగాయి.

స్వచ్ఛత కార్యక్రమం

జయపురం, న్యూస్టుడే: పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ సేవా సంస్థ తరఫున స్వామి నాథన్ ఫౌండేషన్ ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జాతీయ సేవా యోజన తరఫున జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డా.వివేకానంద సునా తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించరాదని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ద్రవరూప గంజాయి పట్టివేత

సీలేరు, న్యూస్టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరులో ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న ద్రవరూప గంజాయిని స్వాధీనం చేసుకుని.. ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్సై ఎండీ యాసీన్ తెలిపారు. సోమవారం ఉదయం తమకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో సీలేరు-చిత్రకొండ కూడలి వద్ద తనిఖీలు చేయగా.. 7 కిలోల లిక్విడ్ గంజాయి పట్టుబడిందని పేర్కొన్నారు. ఒడిశాలోని చిత్రకొండ సమీపంలోని డబుల్ పహాడ్ వద్ద కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి తరలిస్తుండగా పట్టుబడ్డారని పేర్కొన్నారు. డబుల్ పహాడ్‌కు చెందిన బికను, ధారకొండకు చెందిన బాలరాజు, రింతాడకు చెందిన వీరయ్యను అరెస్టు చేశామని పేర్కొన్నారు. ద్విచక్రవాహనాలు సీజ్ చేశామని వివరించారు.

ద్విచక్ర వాహనం నుంచి జారిపడి మహిళ దుర్మరణం

రాయగడ గ్రామీణం, న్యూస్టుడే: ద్విచక్ర వాహనం వెనుక చక్రంలో చీర కొంగు ఇరుక్కుపోయి వాహనం బోల్తా పడటంతో మహిళ జారి పడి మృతి చెందిన ఘటన ఒజరిగూడ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాయగడ జిల్లా కల్యాణసింగుపూర్ సమితి అలుజినగూడ గ్రామానికి చెందిన మహిళా ఆరోగ్య కార్యకర్త శాంతి వటక(45) శనివారం రాత్రి సమీప ఆసుపత్రిలో సమావేశానికి హాజరై అనంతరం మేనేల్లుడు జిత్తు వటకతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఆమె చీర కొంగు వాహనం వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో బైక్‌తో సహా బోల్తా పడింది. తీవ్ర గాయలైన శాంతిని కల్యాణసింగుపూర్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వాహనం బోల్తా పడి ఒకరు..

ఖరగ్‌పూర్, న్యూస్టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ ఆరో నెంబర్ జాతీయ రహదారి ఖేమాసూలీ వద్ద ఒక పికప్ వ్యాన్ సోమవారం బోల్తా పడింది. ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని, పదిమంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని మిద్నాపూర్ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ ఝూర్‌గ్రామ్ జిల్లా లోధాసులీ నుంచి ఖరగ్‌పూర్ వైపుకు వస్తోంది. వివరాలు పూర్తిగా తెలియలేదని పోలీసులు తెలిపారు కేసు దర్యాప్తులో ఉంది.

దేవ్‌మాలి పర్వతంపై యువకుడి మృత్యువాత

సిమిలిగుడ, న్యూస్టుడే: కొరాపుట్ జిల్లాలో ముఖ్య పర్యాటక కేంద్రమైన దేవ్‌మాలి పర్వతంపై సోమవారం తెల్లవారుజామున పర్యాటకుడు మృతి చెందినట్లు పొట్టంగి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన దినేష్, విక్రం లోహర్, నరేంద్ర, స్వరూప్ దేవగన్ అను స్నేహితులు ఆదివారం రాత్రి ఒక కారులో దేవ్‌మాలి పర్వతానికి విహారయాత్రకు వచ్చారు. రాత్రి అక్కడ బసచేయాలని భావించి ఇద్దరు అక్కడ టెంట్‌లో మరో ఇద్దరు కారులో నిద్రపోయారు. ఇంతలో కారులో నిద్రపోతున్న దినేష్ రాజ్‌పుట్(45)కు సోమవారం తెల్లవారుజామున శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురై తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే స్నేహితులు కుందిలి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే దినేష్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. చలి తీవ్రత కారణంగా మృతి చెందినట్లు వైద్యులు అనుమానిస్తున్నారు.

నలుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

మల్కాన్‌గిరి, న్యూస్టుడే: మల్కాన్‌గిరి జిల్లా చిత్రకొండ ఠాణా పోలీసులు ద్రవరూప గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయంపై మల్కాన్‌గిరి ఎస్పీ వినోద పాటిల్ సోమవారం విలేకర్ల సమావేశంలో చెప్పిన వివరాల ప్రకారం.. చిత్రకొండ ఠాణా బడపదడ్ గ్రామంలో ద్రవరూప గంజాయి తయారు చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న చిత్రకొండ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 2 కేజీల ద్రవంతో పాటు 30 కిలోల గంజాయి, ద్రవ గంజాయి తయారు చేసిన యంత్రం తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేయగా, అందులో ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని తెలిపారు. ఈ రెండు కేజీల ద్రవ గంజాయి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాధితులతో మాట్లాడుతున్న పోలీసులు

రాయగడ గ్రామీణం, న్యూస్టుడే: రాయగడ సమితి పితామహల్- తడమ- బైపాస్ రోడ్డులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఆయన దిశారిగూడ గ్రామానికి చెందిన సునీల్ హిమిరిగా పోలీసులు(40) గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సునీల్ ఇంటి నుంచి బయలుదేరి రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో తీవ్రగాయలైన సునిల్ హిమిరిక ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే ద్విచక్ర వాహనం చోదకుడు పరారయ్యాడు. ఈ ఘటనపై శేసికల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరో వైపు సోమవారం దిశారిగూడ వాసులు రాయగడ కెరడ ప్రధాన రహదారి పితామహల్ వద్ద రోడ్డుపై మృతదేహంతో రాస్తారోకో చేపట్టి. అందోళన చేసారు. దాంతో ఇరువైపుల వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదానికి కారణమైన వాహనదారుని అరెస్టు చేయాలని అలాగే మృతుని కుటుంబానికి ప్రభుత్వం అన్నివిదాల అదుకోవాలని డిమాండ్ చేసారు. ఆందోలనకారులతో పోలీసులు చర్చలు జరిపడంతో రాస్తరోకోని విరమించారు.

చోరీ ఘటనను 48 గంటల్లో ఛేదించిన పోలీసులు

అరెస్టయిన నిందితుడు (ముఖానికి ముసుగు), స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు, చిత్రంలో పోలీసులు

బ్రహ్మపుర నగరం, న్యూస్టుడే: ఝార్సుగుడ జిల్లాలో ఝార్సుగుడ పోలీసు స్టేషన్ పరిధిలో బెహరామాల్‌లోని మా తరిణి మందిరంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 48 గంటల్లో ఛేదించారు. నిందితుడు మనోజ్ నాయక్ (30)ను అరెస్టు చేసి ఆదివారం న్యాయస్థానానికి తరలించారు. ఆయన నుంచి రూ. 16,126ల చోరీ నగదు, తాళాలు విరిచేందుకు ఉపయోగించే పరికరాల్ని స్వాధీనం చేసుకున్నామని ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ అర్ధరాత్రి నిందితుడు నాయక్ మందిరం ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించి, తాళాలు విరిచి మందిరంలోని హుండీని తెరిచి అందులోని సొమ్ము చోరీ చేశాడని ఆయన పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితుడ్ని గుర్తించామని ఎస్పీ రాఘవేంద్ర పేర్కొన్నారు.

(c) eenadu

పొంచి ఉన్న ప్రమాదం...

పెద్దశ్రీరాంపురం కూడలి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కాలువపై కప్పు పాడై, ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎన్‌హెచ్ఏఐ సీనియర్ ఇంజినీర్ అనూషను వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

రోడ్లపైనే వ్యాపారాలు.. వాహనాలు

ఇచ్ఛాపురం రథంవీధిలో ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడం, అక్కడికి వచ్చేవారు వాహనాలను దారిలోనే నిలిపి వేస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారికి ప్రత్యామ్నాయంగా ఉన్న ఈ మార్గంలో కార్లు, ఆటోలు ఎక్కువగా తిరుగుతుంటాయి. పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ ఆక్రమణలు గుర్తించి, పోలీసుల సహకారంతో సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పూడిక తీయరు.. నీరు సాగనీయరు

వజ్రపుకొత్తూరు, సందిగాం మండలాలను కలుపుకొని ఉన్న వంశధార 60ఆర్ 9కి.మీ. కాలువ పూడికతో అధ్వానంగా మారింది. ప్రస్తుతం కాలువలో పనికిరాని మొక్కలు భారీగా పెరిగాయి. దీనికి తోడు ఎక్కడికక్కడ కాలువ పూడిపోయింది. పలు చోట్ల శిథిలమైంది. మదుములు, వంతెనలు పాడయ్యాయి. ఏళ్ల తరబడి కనీస మరమ్మతులకు నోచుకోలేదు. దీనిపై శాఖ ఏఈ భాస్కరరావును వివరణ కోరగా మరమ్మతులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

రక్షిత భవనంతో భయం భయం

కవిటి మండలం పుక్కళ్లపాలెంలో నిర్మించిన తుపాను రక్షిత భవనం శిథిలమైంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని పరిసర నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ ఎ.కృష్ణమూర్తిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నమ్మండి.. ఇది నీటి తొట్టె..

చిత్రంలో ఉన్నది కంపోస్టు తొట్టె అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇది మందస మండలం హంసరాలి పంచాయతీ టుబ్బూరు వద్ద గతేడాది నిర్మించిన నీటి తొట్టె. వేసవిలో మూగజీవాల దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేశారు. నిర్మించాక ఏనాడూ నీరు పెట్టిన దాఖలాలు లేవు. దీంతో ఓ రైతు పశువుల పెంట వేసుకునేందుకు వినియోగించుకుంటున్నారు. దీనిపై సర్పంచి జగదీష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మందస

ప్రమాణాలు మెరుగుపర్చండి

సిబ్బందికి సూచనలిస్తున్న డీసీహెచ్ఎస్ నాగభూషణరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రిలో జాతీయ స్థాయి ప్రమాణాలు అనుగుణంగా సౌకర్యాలు సమకూర్చాలని డీసీహెచ్ఎస్ జి.నాగభూషణరావు ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్చిలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్ క్వాస్) సంస్థ ప్రతినిధులు ఆసుపత్రిని సందర్శించనున్నారని తెలిపారు. ఎన్ క్వాస్ ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేశామన్నారు. ఏఏ విభాగాల్లో ఎలాంటి సౌకర్యాలు ఉండాలి, రోగులకు అందించే సమాచారం, మందులు, సిబ్బంది డ్రస్‌కోడ్ ఎలా సిద్ధం చేయాలో సిబ్బందికి సూచించారు.

వృద్ధుడి ఆధ్యాత్మిక సైకిల్ యాత్ర

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన 68 ఏళ్ల తిరుమలశెట్టి బాలాజీరావు ఆధ్యాత్మిక సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నారు. ఈయన గతేడాది డిసెంబరు 20న కావలిలో బయలుదేరి ఆదివారానికి ఇచ్ఛాపురం చేరుకున్నారు. ఆయనను ఇచ్ఛాపురం వ్యాపారులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు సాదరంగా స్వాగతం పలికి, భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా బాలాజీరావు మాట్లాడుతూ.. పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, దాక్షారామం, సామర్లకోట దర్శించానని, ఆపై కొండలేశ్వరం తదితర శైవ క్షేత్రాలను దర్శించుకుంటూ ఇచ్ఛాపురం వచ్చానన్నారు. ఇక్కడ నుంచి పూరీ జగన్నాథుని దర్శనం చేసుకుని, కోణార్క్, కోల్‌కతా, ఝార్ఖండ్, గువాహటి, గయ, సంబల్పూర్, భద్రాచలం, విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం అనంతరం ఇంటికి చేరుకుంటానని తెలిపారు. తనకు కుమారుడు, కుమార్తె ఉన్నారని, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారన్నారు. గతంలో శబరిమలకు 18 సార్లు, శిర్డీకి 3 సార్లు, కాశీక్షేత్రానికి 4 సార్లు సైకిల్ యాత్ర చేశానని తెలిపారు. 2024లో 12 జ్యోతిర్లింగాలను ఒకే యాత్రగా పూర్తి చేశానని, ధర్మ మార్గం, పర్యావరణ పరిరక్షణ అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా సాగుతున్నానని బాలాజీరావు తెలిపారు. కాదా వెంకటరమణ, వెచ్చా కృష్ణ, పి.శంకర్, బచ్చు జగన్నాథరెడ్డి, సురేంద్ర యాత్రికుడిని సత్కరించారు.

యాత్రికుడికితో ఇచ్ఛాపురం వ్యాపారులు

ఒడియా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడిని సన్మానిస్తున్న అపోటా సభ్యులు

మందస, న్యూస్‌టుడే: ఒడియా పాఠశాలల్లో ఆ భాష ఉపాధ్యాయుల నియామకానికి కృషి చేస్తామని, వాటితోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భరోసా ఇచ్చారు. మందసలో రాష్ట్ర ఒడియా ఉపాధ్యాయ సంఘం (అపోటా) వార్షికోత్సవం సందర్భంగా మేధా సమ్మాన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ఒడియా ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జీవో 117 రద్దుకు కృషి చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సత్కరించారు. జిల్లా, మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గతేడాది పదిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. డీఈవో రవిబాబు, డీఐ ఆసాంతం, బృందావన్ దొళాయి, దుర్గాప్రసాద్ పాణిగ్రహి, భాస్కర పాఢి, సత్యనారాయణ పాఢి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు పీరికట్ల విఠల్‌రావు పాల్గొన్నారు.

నెరవేరనున్న కల..!

● నౌపడ-గుణుపురం రైల్వే లైన్ పొడిగింపునకు నిధులు మంజూరు

న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

ఉత్తరాంధ్రుల దశాబ్దాల కల నెరవేరనుంది. 1990లో నౌపడ-గుణుపురం నేరోగేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చాలని పెద్దఎత్తున పోరాటం చేశారు. గుణుపురం నుంచి బిసంకటక్ వరకు మార్గాన్ని పొడిగించాలని కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులు, రైల్వే శాఖ అధికారులకు విన్నవిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. నౌపడ- గుణుపురం మార్గాన్ని రాయ్‌పూర్- తెరుబలి మార్గానికి అనుసంధానించే పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేసింది. బడ్జెట్‌లో రూ.935 కోట్లు ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఆయా పనులు వేగవంతమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రైల్వే అధికారులు సర్వే పూర్తి చేశారు.

రెండో లైన్ ఏర్పాటు

నౌపడ-గుణుపురం మార్గం ప్రస్తుతం సింగిల్ లైన్‌గా ఉంది. సరకు రవాణా, ప్రయాణికుల రైళ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో టెక్కలి, తెంబూరు, పాతపట్నం రైల్వేస్టేషన్ల వద్ద రెండో లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒడిశాలోని మూడు రైల్వే నిలయాల వద్ద రెండో లైన్ అందుబాటులోకి తీసుకొస్తారు. రైళ్ల పెరిగిన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రిస్తారు.

పెరగనున్న సరకు రవాణా

రైళ్లు: మూలపేటలో పోర్టు నిర్మాణంతో ఇక్కడి నుంచి ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు సరకు రవాణా కోసం రైల్వే మార్గం విస్తరణ తప్పనిసరి. రాయ్‌పూర్ నుంచి తెరుబలి వరకు ఉన్న రైల్వేలైన్‌ను గుణుపురం వరకు కలపడం ద్వారా మూలపేట నుంచి సరకు రవాణా సులభమవుతుంది. ప్రస్తుతం విజయనగరం నుంచి రాయ్‌పూర్ వరకు వెళ్తున్న రైళ్లు గుణుపురం మీదుగా వెళ్తే 808 కి.మీ. దూరం తగ్గుతుంది. సమయం, ట్రాఫిక్ కలిసొచ్చే అవకాశాలున్నాయి.

అవసరమైన చోట భూసేకరణ

డివిజన్ పరిధిలో నౌపడ-గుణుపురం మార్గానికి సంబంధించి మూడు చోట్ల రెండో లైన్ నిర్మించనున్నారు. అవసరమైన చోట భూసేకరణ ప్రక్రియ పూర్తి చేస్తున్నాం. ఈ లైన్ పూర్తయితే జిల్లా వాసులకు రైల్వే సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి.
– ఎం.కృష్ణమూర్తి, ఆర్డీవో, టెక్కలి

10 నెలలు.. 103 కేసులు!

కుష్ఠు వ్యాధి బాధితులు పెరుగుతుండటంతో ఆందోళన

న్యూస్‌టుడే, హిరమండలం

జిల్లాలో కుష్ఠు వ్యాధి కేసులు పెరుగుతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది ఏప్రిల్ నుంచి 2026 జనవరి నెలాఖరు (10 నెలలు) వరకు వివిధ మండలాల్లో వైద్యాధికారులు 103 కేసులను గుర్తించారు. ప్రజల్లో అవగాహన, చైతన్యం లేకపోవడమే దీని బారిన పడటానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు. వ్యాధిపై అపోహలు, భయం, సామాజిక ఇబ్బందులతో చాలా మంది లక్షణాలున్నా బయటకు తెలియనీయకుండా వ్యాప్తికి కారణమవుతున్నారు. ముందుగా గుర్తిస్తే అంగవైకల్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. గోడప్రతులు, కరపత్రాలతో గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు.

గ్రామ సభలతో చైతన్యం

గతేడాది ఏప్రిల్‌లో 13, మే 10, జూన్ 11, జులై 7, ఆగస్టు 8, సెప్టెంబరు 8, అక్టోబరు 12, నవంబరు 8, డిసెంబరు 22, 2026 జనవరిలో 4 కేసులు నమోదయ్యాయి. కుష్ఠు వ్యాధిగ్రస్థుల పట్ల వివక్ష లేకుండా చూడటం, వారి గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ఈ నెల 13 వరకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మందులు వాడితే నయం

జిల్లాలో ఇప్పటివరకు 1,015 మంది కుష్ఠు వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించాం. 6 నెలల నుంచి సంవత్సరం పాటు మందులు వాడితే నయమవుతుంది.
– తాడేల శ్రీకాంత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

కార్మికులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ జెనా

ఇటుకబట్టీలపై సబ్‌కలెక్టర్ దాడులు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: కలెక్టర్ అశుతోష్ కులకర్ణి ఆదేశాల మేరకు సబ్‌కలెక్టర్ రమేష్‌కుమార్ జెనా రాయగడ సమీపంలో బాకురగుడలోని ఇటుకబట్టీలపై సోమవారం దాడులు చేశారు. బట్టీల్లో పనిచేస్తున్న 11 మంది బాలకార్మికులను సంరక్షించారు. బలవంతంగా పనిలో పెట్టుకున్నందుకు ఇటుకబట్టీ యజమానులపై కేసులు నమోదు చేశారు. యజమానులపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని చందిలి పోలీసులకు ఆదేశించారు. ఇందులో జిల్లా కార్మిక శాఖ సహాయక అధికారి బిష్ణుచరణ్‌నాయక్‌తో పాటు బాలల సంరక్షణ అధికారులు పాల్గొన్నారు.

రాయితీతో సాగు.. లాభసాటిగా సాగు

– న్యూస్‌టుడే, కంచిలి/గ్రామీణం

కూరగాయల సాగు లాభసాటిగా మారుతుండటంతో రైతులు వాటిపై దృష్టిపెడుతున్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తోంది. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై వారికి సరైన అవగాహన లేకపోవడంతో ఇప్పటికీ సంప్రదాయ పద్ధతుల్లోనే సాగుచేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని సాంకేతికత వినియోగించడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు పొందొచ్చని ఉద్యాన శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సోంపేట మండలం బెంకిలిలో కాకర పాదులు

✤ పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో సుమారు 2,500 మంది రైతులు కూరగాయలు, పూల సాగు చేస్తున్నారు. సోంపేట, మందస, కంచిలి, వజ్రపుకొత్తూరు మండలాల్లో అధికంగా చేపడుతున్నారు. సోంపేట మండలం జింకిభద్ర, బెంకిలి, పలాసపురం, బారువ, లక్కవరం, కంచిలి మండలం ముండ్ల, డీజీపురం, కేబీనౌగాం, పోలేరు, బలియాపుట్టుగ, దాకరాపల్లి, చిన్నపాత్రపడ, పెద్దపాత్రపడ, మండపల్లి, కుత్తుమ, గోకర్ణపురం, శాసనాం, జలంత్రకోట ప్రాంతాల్లో పండించిన పంటలను రైతులు కంచిలి, సోంపేట మార్కెట్లలో విక్రయిస్తుంటారు.

సబ్సిడీ వివరాలు

✤ తీగజాతి పందిళ్ల ఏర్పాటుకు ఎకరాకు 181 స్తంభాలు అవసరం కాగా సుమారు 2 లక్షల వరకు ఖర్చవుతుంది. దీనికి ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుంది.

✤ రైతులు కోల్డ్ స్టోరేజీ, ప్యాక్ హౌస్‌లు ఏర్పాటు చేసుకుంటే వాటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50 శాతం ప్రభుత్వం భరిస్తుంది.

నియోజకవర్గాల్లో వివరాలు (ఎకరాల్లో)

మండలం	సాగు విస్తీర్ణం
ఇచ్ఛాపురం	40
సోంపేట	420
కంచిలి	120
కవిటి	03
పలాస	80
మందస	200
వజ్రపుకొత్తూరు	110

✤ పవర్ వీడర్స్, పవర్ టెల్లర్స్‌కు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తుంది.

✤ చిప్స్ తయారీ కోసం అవసరమయ్యే సోలార్ డ్రయర్స్ కొనుగోలు చేస్తే ప్రభుత్వం 50 శాతం తిరిగిస్తుంది.

✤ సోలార్ మోటార్ పంపులు ఏర్పాటుకు ఐదు ఎకరాలు ఉండే రైతులకు 50 శాతం రాయితీ ఇస్తుంది.

✤ ఐదెకరాలు అంతకంటే తక్కువ ఉండే రైతులు డ్రిప్, స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేసుకుంటే 90 శాతం తిరిగి చెల్లిస్తుంది.

✤ కూరగాయల సాగుకు ఎకరాకు రూ.10 వేలు, 2.5 ఎకరాలు దాటితే రూ.25 వేలు, పూల సాగుకు రూ.25 వేలు అందజేస్తుంది.

సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యాన పంటల్లో భాగంగా కూరగాయలు, పూల సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుంది. వీటిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రాయితీలతో అందించే పరికరాలతో ఆధునిక పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుంది.
– మాధవీలత, ఉద్యాన శాఖ అధికారిణి, సోంపేట

తోటపల్లిని సందర్శించిన కలెక్టరు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి శ్రీవేంకటేశ్వర కోదండ రామాలయం దేవస్థానాన్ని కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈవో పి.శ్రీనివాసరావు, ఛైర్మన్ ఎం.పకీరునాయుడు, అభివృద్ధి కమిటీ సభ్యుడు డి.పారినాయుడును సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సూచనలిచ్చారు. స్వామిని దర్శించుకున్నారు.

23 నుంచి చిన్నమ్మతల్లి పండగ

రామభద్రపురం: రామభద్రపురంలో ఈనెల 23 నుంచి చిన్నమ్మతల్లి గ్రామదేవత పండగ చేయడానికి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నిర్ణయించారు. 23న తోలేళ్లు, 24న అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహించనున్నారు. మూడు రోజులు పండగకు వేలాది మంది భక్తులు రానున్నారని తెలిపారు.

పెళ్లి సందడికి వేళాయె..!

● 19 నుంచి మోగనున్న బాజాలు

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

జిల్లావ్యాప్తంగా అతి త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. శుభ కార్యక్రమాలకు మాఘ మాసం అనువైన కాలం కావడంతో ఈ నెలలోనే ఎక్కువగా వేడుకలు నిర్వహించడానికి ఆసక్తి చూపుతారు. 19 నుంచి ముహూర్తాలు ఉండటంతో నిశ్చితార్థాలు, వివాహాలు, గృహప్రవేశాలు, ప్రారంభోత్సవాలు, భూమి అభివృద్ధి, గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు, దేవతామూర్తుల ప్రతిష్ఠలు నిర్వహించనున్నారు. ఇప్పటికే కల్యాణ మండపాలు, మంగళ వాయిద్య కళాకారులు, వేదిక అలంకరణ సంస్థలు, పురోహితులు, అద్దెకు సామగ్రి సమకూర్చే సంస్థలు, ఆభరణాల తయారీ.. ఇలా వివిధ క్రతువులు నిర్వహించే వారందరూ ముందస్తుగా సొమ్ము అందుకున్నారు. పూల దండల తయారీ, వంట కార్మికులు, ఇతర వృత్తిదారుల సేవలకు గిరాకీ ఏర్పడనుంది.

శుభ ముహూర్తాల తేదీలు

ఫిబ్రవరి: 19, 20, 21, 24, 26
మార్చి: 1, 3, 4, 7, 8, 9, 11, 12
ఏప్రిల్: 15, 20, 21, 25 నుంచి 29 వరకు
మే: 1, 3, 5, 6, 7, 8, 13, 14
జూన్: 3 నుంచి 7, 10, 11, 12, 21 నుంచి 27 వరకు, 29
జులై: 1, 6, 7, 11 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు తెలిపారు.

చక్రాలతో జారుతూ.. సరిహద్దులు దాటుతూ

జాతీయస్థాయి స్కేటింగ్‌లో సత్తా చాటిన చిన్నారులు

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

సిక్కోలు చిన్నారులు స్కేటింగ్‌లో సత్తా చాటుతున్నారు. జాతీయస్థాయిలో బంగారు పతకాలను కొల్లగొడుతున్నారు. శిక్షకురాలు బి.చంద్రావతి ఆధ్వర్యంలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నై(తమిళనాడు)లో జరిగిన జాతీయపోటీల్లో మరోమారు సత్తా చాటి పలు పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు.

స్వర్ణాలు ఒడిసి పడుతూ..

జక్కల తోషినీరాయ్: మూడో తరగతి చిన్నారి. పలాసకు చెందిన ఈ బాలిక స్కేటింగ్‌లో అండర్-8 విభాగంలో చెన్నై నేషనల్స్‌లో 200 మీటర్ల పోటీలో, డిసెంబరులో నాందేడ్ (మహారాష్ట్ర)లో జరిగిన ఓపెన్ నేషనల్స్‌లో స్వర్ణ పతకాలు సాధించింది. అంతకుముందు కోయంబత్తూరు జాతీయ స్థాయి పోటీల్లో 200, 400, 100 మీటర్లల్లోనూ పసిడినే అలంకరించుకుంది. గతేడాది మదురై నేషనల్స్‌లో 200, 400 మీటర్లలో బంగారు, రజత పతకాలు అందుకుంది. మూడు సార్లు తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణాలు సాధించి ఔరా అనిపించింది. గతేడాది గుంటూరులో జరిగిన ఐస్ స్కేటింగ్‌లో 500 మీటర్లలో బంగారు పతకాన్ని సాధించి దేహ్రాదూన్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది.

రాణించి.. సాధించి..

అట్టాడ అయాన్: మూడో తరగతి చదువుతున్నాడు. పలాసకు చెందిన ఈ బాలుడు అండర్-8 విభాగంలో చెన్నై నేషనల్స్‌లో 200 మీటర్లలో కాంస్య పతకాన్ని సాధించగా, అంతకుముందు మధురై జాతీయ స్థాయి పోటీల్లో కాంస్యాన్ని అందుకున్నాడు. ఈ రెండు నేషనల్స్ కోసం తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణాలు సాధించాడు. గుంటూరులో జరిగిన ఐస్ స్కేటింగ్‌లో 500 మీటర్ల విభాగంలో రజత పతకం సాధించాడు.

ప్రతి పోటీలో ప్రతిభ..

నారాయణశెట్టి పార్థు సాయి: మూడో తరగతి విద్యార్థి. పలాసకు చెందిన ఈ బాలుడు అండర్-8 విభాగంలో చెన్నై నేషనల్స్‌లో 200 మీటర్ల రిలేలో సిల్వర్ పతకం సాధించాడు. అంతకుముందు మధురై నేషనల్స్‌లో 200 మీటర్ల రిలేలో కాంస్యం అందుకున్నాడు. ఈ రెండు నేషనల్స్‌కు సంబంధించి తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు అలంకరించాడు.

రింక్‌లో దిగితే.. పతకమే..!

ఇప్పిలి శివశంకర్: పదో తరగతి విద్యార్థి. అండర్-14 విభాగంలో చెన్నై నేషనల్స్‌లో 200 మీటర్ల పోటీలో స్వర్ణం కైవసం చేసుకున్నాడు. అంతకుముందు కర్ణాటకలో జరిగిన జాతీయస్థాయి పోటీలోనూ 200 మీటర్లలో పసిడే సొంతం చేసుకున్నాడు. నర్సీపట్నం రాష్ట్ర స్థాయి పోటీల్లో 200 మీటర్లలో బంగారు, 1,500 మీటర్లలో కాంస్య పతకాలు సాధించాడు.

తొలిసారే పసిడి ముద్దాడి..

ముద్దాడ లలిత్ సాయి సూర్య: నరసన్నపేటకు చెందిన ఈ చిన్నారి యూకేజీ చదువుతున్నాడు. తొలిసారిగా నేషనల్స్‌లో పాల్గొని అండర్-6లో 200మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. ఇందుకు తిరుపతిలో జరిగిన రాష్ట్ర పోటీల్లో స్వర్ణం అందుకున్నాడు.

ఘనంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి కూడలి వద్ద వెలసిన ధనరాజ తులసమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఆంధ్రా, ఒడిశా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక నెయ్యి ఘటాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ✤ కవిటిలో చింతామణి అమ్మవారికి భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం, కవిటి గ్రామీణం

చింతామణి అమ్మవారు

ధనరాజ తులసమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

గిరిజనులకు భూ పట్టాలు అందించాలి

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా సాగు చేస్తున్న గిరిజనుల భూములకు పట్టాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండు చేశారు. ఈ మేరకు కేబీనౌగాంలో ఆదివారం కొనక, రంగోయి, సింకులి, సింగుపురం, తెంబురు, బాలిగాం, భువనపురం గ్రామాలకు చెందిన గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా గిరిజనులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణస్వామి, పుక్కల ఆరేలమ్మ, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రసవత్తరంగా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

ఇచ్ఛాపురం సురంగి రాజావారి మైదానంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర టీ20 క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కటక్‌పై పూరీ, నరసన్నపేటపై భీమవరం జట్లు గెలుపొందాయి. ఉదయం కటక్ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేయగా.. పూరీ జట్టు ఐదు వికెట్ల నష్టానికే లక్ష్యాన్ని ఛేదించింది. పూరీ క్రీడాకారుడు శుభమ్ 44 పరుగులు చేసి, ఉత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు.

మధ్యాహ్నం భీమవరం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేయగా.. నరసన్నపేట జట్టు 115 పరుగులకే ఆలౌటైంది. భీమవరం జట్టులో నాలుగు వికెట్లు తీసిన నాగేంద్ర ఉత్తమ ఆటగాడిగా నిలవగా.. నిర్వాహకులు కేశవరావు, దిలీప్, కృష్ణయ్య జ్ఞాపిక అందజేశారు. భానుతేజ, షేక్‌మున్నా పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నగరంపల్లి పంచాయతీ పరిధి గల్లీ గ్రామానికి చెందిన యువకుడు మామిడి జగదీష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. తనతో పదో తరగతి చదువుకున్న 2003 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.20,500 ఆర్థిక సాయాన్ని అందించారు. నెయ్యల సింహాచలం, బి.భాస్కరరావు, టి.కృష్ణవేణి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఏనుగుల బీభత్సం

సీతానగరం: ఏనుగులు పది రోజులుగా తామరకండి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నాయి. శనివారం రాత్రి ధాన్యం మిల్లు వద్ద నిల్వ చేసిన బస్తాలను చిందరవందర చేశాయి. పామాయిల్ తోటల్లోని పైపులైన్లు పాడు చేయగా, వాటి మరమ్మతులకు ఎవరూ ముందుకు రావడం లేదని వాపోతున్నారు. నీరు అందక పంట దిగుబడి తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనలపై జీఎస్టీ 5% అదనం
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609

సంక్షేమం మురవాలి.. ప్రగతి మెరవాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

సీఎం సమీక్షను వీక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఈనాడు, నరసరావుపేట: అంతా బాగుందనే నివేదికలే కాదు.. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. అమరావతి సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సోమవారం నిర్వహించిన సమీక్షల్లో కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ బి.కృష్ణారావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, అభివృద్ధిలో చొరవ చూపుతూ ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఆయన సూచనలు ఇలా..

విద్య.. ఆరు నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థుల నైపుణ్యం విషయంలో జిల్లా 18వ స్థానంలో ఉంది. బాల బాలికలు ఇంగ్లిష్, తెలుగు, గణితంలో వెనుకబడుతున్నారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ❖ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళిక సక్రమంగా అమలు చేయాలి. డీ గ్రేడ్ విద్యార్థులు 1,586 మంది ఉన్నారు. వారిని నెల రోజుల్లో మెరుగుపరచి, పరీక్షలకు సిద్ధం చేయాలి.

రోడ్లు.. జిల్లాలో ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు చేపడుతున్నారు. వీటికి సంబంధించి 92.60 హెక్టార్ల భూసేకరణ చేపట్టాల్సి ఉంది. 36 ఆర్‌ఓబీలకు 16వి మాత్రమే భూసేకరణ జరిగింది. ❖ రూ.650 కోట్ల వ్యయంతో నాగార్జునసాగర్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి టెండర్లు సిద్ధం చేశారు. ❖ పంచాయతీల పన్నుల వసూళ్లలో జిల్లా వెనుకబడి ఉంది. రూ.41.30 కోట్లు లక్ష్యం కాగా.. ఇంకా రూ.12.66 కోట్లు వసూలు చేయాల్సి ఉంది.

జిల్లాకు ఇలా..

రంగం	మార్కులు	గ్రేడ్
వైద్యం	99	ఏ ప్లస్
సేవ	92	ఏ ప్లస్
పారిశ్రామిక	86	ఏ

✦ కేంద్ర ప్రభుత్వ నిధులు అభివృద్ధి పనులకు ఖర్చు చేయడంలో (వంద శాతం) జిల్లా మొదటిస్థానంలో నిలిచింది.

డ్రోన్లతో నిఘా.. డ్రోన్ల వినియోగం ఆధారంగా పోలీసు శాఖ పనితీరును విశ్లేషించారు. జిల్లాలో నెల రోజుల్లో డ్రోన్లు 1,544 గంటలు గాలిలో తిరిగాయి. వాటితో నిఘా పెట్టి నేరాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో జిల్లా మూడో స్థానంలో ఉంది.

అంతర్జాతీయ స్థాయికి తెలుగు నాటకం

రష్యన్ నాటకంలోని సన్నివేశం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ రంగ్ మహోత్సవ్ - అంతర్జాతీయ నాటకోత్సవాలు నాలుగో రోజైన సోమవారం వైభవంగా జరిగాయి. ఉత్సవ సభకు వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ ముత్తవరపు భార్గవి చౌదరి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు నాటకం అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆనందదాయకమన్నారు. భారత్ రంగ్ మహోత్సవ్ ఈ విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 'ఏ వెరీ సింపుల్ స్టోరీ' అనే రష్యన్ నాటకం ప్రదర్శితమైంది. దర్శకుడు అలెక్సీ బ్లాకిన్ అద్భుత సృజనగా నాటకం నిలిచింది.

ఈనాడు పల్నాడు

మంగళవారం ఫిబ్రవరి 10, 2026 5

పల్నాడు పల్లెలకు సాగర్ జలాలు

రెండేళ్లలో వాటర్‌గ్రిడ్ మొదటి దశ పూర్తి

మొదటి విడతలో..

✦ మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో తొమ్మిది, పెదకూరపాడులోని బెల్లంకొండతో కలిపి పది మండలాల్లో పనులు పూర్తి చేస్తారు. ✦ నిర్మాణ వ్యయం రూ.1200 కోట్లు ✦ ఓవర్ ట్యాంక్ బ్యాలెన్స్ రిజర్వాయర్లు (ఓహెచ్ఆర్) 11, ఓవర్‌హెడ్ ట్యాంకులు (ఓహెచ్ఎస్ఆర్) 211 నిర్మిస్తారు ✦ పైపులైన్ల నిడివి వెయ్యి కిలో మీటర్లు ✦ ప్రయోజనం పొందే ఆవాస ప్రాంతాలు 211.

రెండో విడతలో..

✦ నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గాల్లోని 18 మండలాలు ✦ నిర్మాణ వ్యయం అంచనా రూ.2200కోట్లు ✦ ఓబీఆర్, ఓహెచ్ఎస్ఆర్‌లు 478 ✦ ఆవాస ప్రాంతాలు 677.

సాగర్ వద్ద ఇన్‌టేక్ వెల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ సత్యనారాయణ, అధికారులు

వినుకొండ, న్యూస్‌టుడే: జిల్లాలోని పల్లెల్లో ఇంటింటికీ కుళాయి నీరందించే బృహత్తర పథకం వాటర్‌గ్రిడ్ ఎట్టకేలకు పట్టాలెక్కింది. రెండు విడతల్లో 888 ఆవాస ప్రాంతాలకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కేంద్రం అమలు చేస్తున్న జల్‌జీవన్ మిషన్ నిధులు ఉపయోగించుకొని టెండర్ పిలిచి పనులు ప్రారంభించింది. తాజాగా ఫ్లోరోసిస్ పీడిత వినుకొండ నియోజకవర్గాన్ని మొదటి దశలోనే చేర్చాలన్న ప్రతిపాదనపై అంచనాలు సిద్ధం చేశారు. 2014-19 తెదేపా పాలనలో 'పల్నాడు వాటర్‌గ్రిడ్' తెరపైకి వచ్చింది. అప్పటి ఎంపీ రాయపాటి చొరవతో అంచనాలు సిద్ధం చేసినా నిధుల లభ్యత లేని కారణంగా కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోలేదు. నిర్మాణ అంచనాలు పెరిగినా కూటమి ప్రభుత్వం తిరిగి అమల్లోకి తేవడంతో మొదటి ఫేజ్ పనులను టెండర్ దక్కించుకున్న నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇప్పటి వరకు 10 శాతం పనులు పూర్తి చేసింది.

సాగర్ వద్దే డబ్ల్యూటీపీ నిర్మాణం

గ్రిడ్ పరిధిలోని అన్ని గ్రామాలకు నీరందించేందుకు నాగార్జునసాగర్ వద్ద ఇన్‌టేక్‌వెల్‌తోపాటు 160 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటి శుద్ధి ప్లాంటు నిర్మిస్తున్నారు. అక్కడి నుంచే పైపులైన్ల ద్వారా అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. అవసరమైన చోట్ల 700 పైచిలుకు ఓవర్ హెడ్ ట్యాంకులు, ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మిస్తారు. వీటి ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి తలసరి రోజుకు 55 లీటర్లు సరఫరా చేయనున్నారు.

2027 ఆఖరుకు.. ✦ వచ్చే 2027 చివరికి ఫేజ్-1 గ్రిడ్ పనులు పూర్తవుతాయని వాటర్‌గ్రిడ్ డీఈ కాశిరెడ్డి తెలిపారు. రెండోవిడత ప్రతిపాదనలకు ప్రభుత్వ అనుమతి రావాల్సి ఉందన్నారు. ✦ వినుకొండను మొదటి ఫేజ్‌లో చేర్చాలని శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరడంతో సర్వే పూర్తిచేసి రూ.300 కోట్లకు అంచనాలు సిద్ధం చేశామని వినుకొండ ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ డీఈఈ ఆర్‌వీఎస్‌హెచ్ కుమార్‌రాజు తెలిపారు. అనుమతి వస్తే మొదటి విడతలోనే పనులు చేపడతామన్నారు.

భూమికి ఆరోగ్యం.. అన్నదాతకు సౌభాగ్యం

భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణ

నరసరావుపేట, న్యూస్‌టుడే: రసాయనాలతో నిండిన ఆహార ఉత్పత్తులతో దీర్ఘకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలు ముప్పేట దాడి చేస్తున్నాయి. మూస పద్ధతిలో సాగు చేసే పంటల ఉత్పత్తులతో పోలిస్తే ప్రకృతి సేద్యంతో పండించిన ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంటుంది. రూపాయి ఎక్కువైనా సహజ పద్ధతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల్ని ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. రైతులు కూడా పెట్టుబడులు తగ్గించుకునేందుకు అటు వైపు మొగ్గు చూపిస్తున్నారు. ప్రకృతి సేద్యంతో భూమికి ఆరోగ్యంతో పాటు అన్నదాతకు మంచి ఆదాయం ఉంటుంది. ప్రకృతి వ్యవసాయంతో రైతులు నెలకు కనీసం రూ.25 వేల ఆదాయం పొందేలా చేయాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచన. ఏటీఎం విధానంతో ఏడాదంతా పొలంలో పంట ఉంటుంది. తద్వారా రైతుకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం లభిస్తుంది. అభ్యుదయ, విద్యావంతులైన రైతులు, మహిళలకు శిక్షణ ఇచ్చి వారితోనే గ్రామాల్లో మిగిలిన అన్నదాతలకు సాగులో మెలకువలు నేర్పించనున్నారు. ✦ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద సహజ సేద్యాన్ని జిల్లాలో ఈ ఏడాది గణనీయంగా విస్తరించనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన కార్యాచరణ మొదలైంది. ✦ సహజ వ్యవసాయానికి ఆసక్తి ఉన్న, ఇప్పటికే సాగు చేస్తున్న కర్షకుల పొలాల్లో తొలిసారి మట్టి నమునాల పరీక్షలు చేస్తున్నారు. పరీక్ష ఫలితాలకు అనుగుణంగా భూమి ఆరోగ్యాన్ని గుర్తించి విభిన్న పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు ప్రకృతి సేద్యం విభాగం జిల్లా పర్యవేక్షక అధికారి కె.అమలకుమారి 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

❖ జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు : 530
❖ ప్రస్తుతం ప్రకృతి సాగు చేస్తున్న గ్రామాలు : 132
❖ ఈ ఏడాది విస్తరణ లక్ష్యం : 398 గ్రామాలు (మూడు, నాలుగు గ్రామాలు కలిపి ఒక క్లస్టర్)
❖ ప్రస్తుతం సాగులో ఉన్నది : 66 వేల ఎకరాలు (రైతులు 32 వేల మంది)
❖ సాగు విస్తీర్ణం లక్ష్యం : 82 వేల ఎకరాలు (రైతులు 46 వేల మంది)
❖ మట్టి నమూనాల సేకరణ లక్ష్యం : 20 వేల హెక్టార్లు

ఏసీబీకి చిక్కిన మండల పరిషత్తు ఏఈ

రూ.24 వేలు తీసుకుంటుండగా పట్టివేత

సత్యనారాయణాచార్యులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండల పరిషత్తు ఏఈ పీవీఎన్ సత్యనారాయణాచార్యులు రూ.24 వేలు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించి ఏసీబీ (గుంటూరు) అదనపు ఎస్పీ మహేంద్ర మాతే తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట మండలం బొప్పూడి ఉన్నత పాఠశాలలో సీసీ రహదారి పనులను తెదేపా గ్రామ అధ్యక్షుడు దేరంగులు పెదమస్తానయ్య భార్యకు దక్కగా రూ.8 లక్షలు వెచ్చించి పూర్తిచేశారు. దీనికి సంబంధించి బిల్లులు మంజూరు చేసేందుకు ఏఈ సత్యనారాయణాచార్యులు రూ.24 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో మస్తానయ్య ఏసీబీ అధికారులను సంప్రదించారు. వారి సూచనల మేరకు చిలకలూరిపేట పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉన్న ఏఈకి నగదు ఇస్తుండగా ఏసీబీ అదనపు ఎస్పీ మహేంద్ర మాతే నేతృత్వంలో పట్టుకున్నారు. నగదు పట్టుకున్న చేతులను కెమికల్ నీటితో కడిగించారు. ఏఈని న్యాయస్థానంలో హాజరుపరుస్తామని మహేంద్ర తెలిపారు. అదనపు ఎస్పీ వెంట ఏసీబీ సీఐలు నాగరాజు, సుబ్బారావు, మన్మథరావు, సురేష్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

ప్రధాని మోదీతో మాట్లాడతారా?!

కేంద్ర బడ్జెట్‌పై క్విజ్ పోటీలు

నరసరావుపేట, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే సదవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. కేంద్ర బడ్జెట్‌-2026పై ప్రాథమిక అవగాహన, కేటాయింపులపై ప్రజల అభిప్రాయాల్ని క్విజ్ ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. వికసిత్ భారత్-2047 విజన్‌ను అర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి ప్రజల భాగస్వామ్యం పెంచడం, యువతలో నాయకత్వం పెంపొందించడం, బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు. ✦ మై భారత్ బడ్జెట్ క్వెస్ట్(క్విజ్)-2026 పోటీలో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదు. 15 నుంచి 29 ఏళ్ల వయసులోపు వారందరూ పాల్గొనవచ్చు. ✦ క్విజ్‌లో బహుళ-ఎంపిక ప్రశ్నలుంటాయి. 30 ప్రశ్నలకు 30 మార్కులుంటాయి. 15 నిమిషాల్లోపు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. 10 మార్చిలోపు అర్హులైనవారు పరీక్ష రాస్తారు. ఈ నెల 17లోపు ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో క్విజ్‌లో పాల్గొనవచ్చు. క్విజ్‌లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తారు. ❖ క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారితో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

❖ మై భారత్ వెబ్‌సైట్‌లో క్విజ్ వివరాలున్నాయి. నేరుగా క్విజ్‌లో పాల్గొనేందుకు https://mybharat.gov.in/quiz/quiz-dashboard/aDZUXhjy2zhL2wzaXNhofZwQko2QT09 క్లిక్ చేయాల్సి ఉంటుందని మైభారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా బాధ్యురాలు కిరణ్మయి తెలిపారు.

మహాశివరాత్రి ప్రత్యేక బస్సుల్లోనూ

స్త్రీశక్తి వర్తింపు

మాట్లాడుతున్న అజిత కుమారి

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పండగ సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లోనూ స్త్రీశక్తి పథకం అమలు చేయనున్నట్లు ప్రజా రవాణా అధికారిణి అజితకుమారి తెలిపారు. సాధారణ రోజుల్లో మాదిరిగానే మహిళలు రాకపోకలు సాగించవచ్చన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో సోమవారం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్లకు గత ఏడాదితో పోలిస్తే అదనంగా 70.. మొత్తం 618 బస్సులు నడపనున్నామన్నారు. రెండు వేల మంది సిబ్బందితో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. బస్సు ఛార్జీలు నరసరావుపేట నుంచి కొండ వరకు రూ.30, కొండ దిగువ నుంచి పైకి రూ.25గా నిర్ణయించినట్లు వివరించారు. వినుకొండ, అద్దంకి, చీరాల, సత్తెనపల్లి డిపోల నుంచి బస్సులు నడపనున్నట్లు తెలిపారు. కొండ నుంచి నరసరావుపేటకు తిరిగి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పెట్లూరివారిపాలెం వద్ద ఆర్టీసీ క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో దర్శన టికెట్లు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శనానికి టికెట్‌ను ఆన్‌లైన్‌లో తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు ఈవో చంద్రశేఖరరావు తెలిపారు. ఈ నెల 10వ తేదీ మంగళవారం నుంచి టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. మండప అభిషేకాలు రూ.500, వీఐపీ దర్శనాలు రూ.300, శీఘ్ర దర్శనం రూ.200, ప్రత్యేక దర్శనం రూ.100 టిక్కెట్లను ఆన్‌లైన్‌లో aptemples. ap.gov.in లాగిన్ అయి పొందవచ్చని తెలిపారు.

అమరేశ్వరాలయంలో డిజిటల్ చెల్లింపులు

ఈనాడు కథనానికి స్పందన

ఈనాడు, నరసరావుపేట: పంచారామ క్షేత్రం అమరావతి అమరేశ్వరాలయంలో సోమవారం నుంచి డిజిటల్ చెల్లింపులు ప్రారంభించారు. 'ఆలయాల్లో ఆన్‌లైన్ చెల్లింపులేవి?' శీర్షికన ఈ నెల 2న ప్రచురితమైన కథనానికి దేవాదాయ శాఖాధికారులు స్పందించారు. కోటప్పకొండపై సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నామని, పూర్తయ్యాక త్రికోటేశ్వరస్వామి ఆలయంలోనూ ప్రారంభిస్తామని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

యూపీఐ ద్వారా నగదు చెల్లిస్తున్న భక్తుడు

పీజీఆర్‌ఎస్‌లో పర్వాలేదు.. మ్యుటేషన్‌లో వెనుకబాటు

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఇదీ పరిస్థితి

ఈనాడు, నరసరావుపేట

రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో అధికారులు ఇంకా చొరవ చూపాలని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 3న రెవెన్యూ అధికారులు, జేసీలతో సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ర్యాంకులను వెల్లడించారు. రీసర్వే జరుగుతున్న తీరు, పీజీఆర్‌ఎస్‌లో సమస్యలు, మ్యుటేషన్ల దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై విభాగాల వారీగా జిల్లా పనితీరును ప్రకటించారు.

మ్యుటేషన్ చేయడంలో జిల్లా రెవెన్యూ అధికారుల పనితీరును 2024 జూన్ నుంచి ఫిబ్రవరి 2026 వరకు విశ్లేషించారు. ఇందులో 59,087 దరఖాస్తులు వస్తే 47,544 ఆమోదించారు. 9,749 తిరస్కరించారు. 1794 పెండింగులో పెట్టారు. కొత్త ఏడాది జనవరి నెలలో లెక్కలు తీస్తే.. 1333 దరఖాస్తులకు 369 మాత్రమే ఆమోదించారు. 17 తిరస్కరించగా.. 380 వివిధ దశల్లో.. 953 పెండింగులో ఉన్నాయి. కొత్త ఏడాదిలో మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయడంలో చివరి నుంచి రెండో స్థానంలో ఉన్నామని ముఖ్యమంత్రికి ఇచ్చిన నివేదికలో పొందుపరిచారు.

విభాగం	ర్యాంకులు
మ్యుటేషన్	19
రీసర్వే	8
పట్టాదారు పాసుపుస్తకాలు	12
పీజీఆర్ఎస్	4
వెబ్‌ల్యాండ్‌లో మార్పులు	17
కుల ధ్రువీకరణ పత్రాలు	16

✶ పీజీఆర్‌ఎస్‌లో వచ్చే అర్జీల పరిష్కారం విషయంలో జిల్లా మెరుగ్గానే ఉంది. మొత్తం 13,057 దరఖాస్తులు రాగా.. 10,012 పరిష్కరించారు. 1388 రీఓపెన్ చేశారు.

✶ కులధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్‌కు 5,40,783 దరఖాస్తులొస్తే 4,32,858 ఆమోదించారు. 1,07,925 పెండింగ్‌లో పెట్టారు.

✶ రీసర్వే ఫేజ్-3 దరఖాస్తులు వీఆర్వోలు, తహసీల్దార్ల లాగిన్‌ల వద్దే ఎక్కువగా పెండింగ్‌లో ఉంటున్నట్లు నివేదిక ద్వారా తెలిసింది.

✶ వెబ్‌ల్యాండ్‌లో మార్పులకు 26,282 సర్వే నంబర్లు వస్తే.. 24,315 సర్వే నంబర్లను విభజించి, ఇతరుల పేరిట నమోదు చేశారు.

అంచు దిగితే అంతే సంగతి

నియోజకవర్గంలో పొదిలి-మాచర్ల రహదారి అంచు కోసుకుపోయి ప్రమాదకరంగా మారింది. ఈపూరు మండలం బొమ్మరాజుపల్లె నుంచి జయంతిరామపురం మధ్య అటవీ ప్రాంతంలో కొండ దిగే వరకు సుమారు 2 కి.మీ. పొడవున తారుతో నిర్మించిన ప్రధాన రహదారికన్నా అంచు భాగం లోతుగా ఉంటుంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే రోడ్డు దిగి, ఎక్కడానికి చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు మట్టి కొట్టుకుపోయి రాళ్లు మొనదేలి ఉండటంతో అదుపు తప్పి కిందపడిపోతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ ఏఈఈ నవ్య దృష్టికి తీసుకెళ్లగా రహదారి మరమ్మతులకు అంచనాలు పంపించామని, నిధులు రాగానే బర్మ్‌లు నిర్మిస్తామని తెలిపారు. - **న్యూస్‌టుడే, వినుకొండ**

బీసీ గురుకులాలు పిలుస్తున్నాయ్

బాపట్ల జిల్లా నిజాంపట్నం బాలుర గురుకుల పాఠశాలలో 80, నక్షత్రానగర్ బాలికల పాఠశాలలో 40, వేటపాలెం బాలుర పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి.

ముప్పాళ్ల, పిడుగురాళ్ల, మాచర్ల న్యూస్‌టుడే: బీసీ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల సందడి మొదలైంది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మహాత్మా జ్యోతిబా పులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. గురుకులాల్లో అధునాతన విద్య బోధిస్తుండటంతో ప్రవేశాలకు విద్యార్థుల మధ్య పోటీ ఉంటుంది. ఐదో తరగతిలో చేరితే పదో తరగతి వరకు నిశ్చింతగా చదువుకునే అవకాశం వీలుంది. ఉచిత వసతి, పౌష్టికాహారం, ఆంగ్ల మాధ్యమంలో డిజిటల్ బోధన అందిస్తారు. పరీక్షలో ప్రతిభ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. బీసీ బాలబాలికలు ప్రవేశాలకు పోటీపడేందుకు ఇదే సరైన తరుణం.

❖ 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో https://mjpabcwreis.apcfss.in// ద్వారా మార్చి 4వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహిస్తారు. ❖ 6, 7, 8 తరగతుల బ్యాగ్‌లాగ్ అడ్మిషన్లకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వచ్చే నెల 4వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉంది. ఏప్రిల్ 19న పరీక్ష నిర్వహిస్తారు. ❖ పల్నాడు జిల్లా నరసరావుపేట మహాత్మా జ్యోతిబా పులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 40 సీట్లు, సత్తెనపల్లి (మాదల) బాలికల గురుకుల పాఠశాలలో 40, వినుకొండ, గురజాల బాలుర గురుకుల పాఠశాలల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయి.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
గుమ్మనంపాడు బ్రాంచ్, గుమ్మనంపాడు గ్రామం, పల్నాడు జిల్లా
నరసరావుపేట, సెల్: 97048 40030, 90529 64403

అద్దెకు/లీజుకు భవనము కావలెను

మా బ్యాంకు యొక్క గుమ్మనంపాడు శాఖ బదిలీ కొరకు గుమ్మనంపాడు మెయిన్ రోడ్ పరిధిలో అద్దె/లీజు కొరకు 2000 చ॥అ॥ల నుండి 2500 చ॥అ॥లు గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ కావలయును. గుమ్మనంపాడు ప్రాంతంలో ఆసక్తి వున్నవారు ఇతర వివరముల కొరకు పైన తెలిపిన బ్యాంకు చిరునామా నందు సంప్రదించగలరు.

తేది: 09-02-2026 రీజనల్ మేనేజర్, ఆర్.బి.ఓ.-IV నరసరావుపేట

మిర్చి యార్డు పాలకవర్గం ఖరారు

జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చి యార్డు పాలకవర్గం ఖరారైంది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికవర్గాల వారీగా సమతూకం పాటించి.. ఈ నెల 3న సీఎం కార్యాలయం నుంచి పాలకవర్గం ఛైర్మన్, వైస్‌ఛైర్‌పర్సన్, డైరెక్టర్ల పేర్లతో జాబితా మార్కెటింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శికి పంపించారు. అక్కడి నుంచి మార్కెటింగ్‌శాఖ కమిషనరేట్‌కు వివరాలు వచ్చాయి. కమిషనర్ ఆదేశాల మేరకు ఏడీఎం, మిర్చి యార్డు అధికారులు... జాబితాలోని పేర్లకు సంబంధించి సర్టిఫికెట్లు సేకరించి సీఎంవోకు పంపించారు. జాబితాను ఖరారు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

గౌరవ ఛైర్‌పర్సన్: గల్లా మాధవి, పశ్చిమ ఎమ్మెల్యే **ఛైర్మన్:** కుర్రా అప్పారావు

వైస్ ఛైర్‌పర్సన్: బిట్రగుంట మల్లిక

డైరెక్టర్లు: కొనకళ్ల వెంకట సత్యనారాయణ, ముడావత్ మంగాబాయ్, మహమ్మద్ హాఫీజ్, మేళం సైదయ్య, షేక్ ఖాదర్‌బీ, బత్తుల జాన్‌సైదా, దర్శనపు విజయమ్మ, ఇమ్మడి వెంకటలక్ష్మి, డక్కుమళ్ల భాగ్యారావు, కొత్తూరు శ్రావణకుమారి, కాటంశెట్టి విజయలక్ష్మి, చంద్రగిరి బాబు, నక్కల వంశీకృష్ణ.

సభ్యులు: డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, పశుసంవర్ధకశాఖ ఏడీ, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, మార్కెటింగ్‌శాఖ ఏడీ.

20న ప్రమాణ స్వీకారం

పాలకవర్గం ఈ నెల 20న స్తంభాలగరువులోని చేబ్రోలు చలమయ్య కంపెనీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవలందిస్తాం. అధికారులు, మిర్చి ఎగుమతి, దిగుమతి వ్యాపారులు, హమాలీలు అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం.

- **కుర్రా అప్పారావు, నూతన ఛైర్మన్**

నృసింహ సన్నిధికి మహర్దశ

'ప్రసాద్' పథకంలో అభివృద్ధికి ప్రణాళిక

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రసిద్ధ మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి మహర్దశ రానుంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 'ప్రసాద్' పథకంలో ఆలయ అభివృద్ధికి సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నారు. దాదాపు రూ.140 కోట్లతో ఈ పనులు చేపట్టాలని సంకల్పించారు. ఇందుకుగానూ దేవాదాయశాఖ కమిషనర్‌ను ప్రత్యేకాధికారిగా నియమించారు. ఈ పథకంలో సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, అమరావతి ఆలయాలను ఇప్పటికే చేర్చారు. వారసత్వ సంపదను, గత వైభవం దెబ్బతినకుండా ఉన్న ఆలయాలను అదే రీతిలో కొనసాగిస్తూ దేశం నలుమూలల నుంచి నృసింహుని దర్శించుకునే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు పలు అంశాలను పొందుపరిచారు. సంబంధిత సమాచారాన్ని కేంద్రానికి పంపారు. చిన్నచిన్న మార్పులతో డీపీఆర్ పూర్తిచేసి టెండర్లు ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.

ప్రతిపాదిత అంశాలు ఇలా..

❖ కొండ శిఖర భాగాన గండాలయస్వామి ఆలయ అభివృద్ధితో పాటు నేరుగా కొండపైకి వెళ్లేందుకు రోప్‌వే ❖ కొండపై పార్కింగ్, ఉద్యానవనాల ఏర్పాటు ❖ దిగువ భాగాన భక్తుల సౌకర్యార్థం వసతి గదుల నిర్మాణం, కొండపై శిఖరాన 18 అడుగుల ఎత్తులో 'మంగళగిరి' అనే పేరుతో అక్షరాలు. ❖ దేవాలయానికి వెళ్లే మార్గంలోని పోలీసులు క్వార్టర్స్ స్థలాన్ని ఆలయానికి తీసుకుని భక్తులు సౌకర్యార్థం అభివృద్ధి చేయడం ❖ ఆలయ ప్రాశస్త్యం, చారిత్రక అంశాలతో మ్యూజియం ❖ ఎయిమ్స్ రహదారి నుంచి పానకాలస్వామి కొండపైకి మరో ఘాట్‌రోడ్డు నిర్మాణం ❖ పడమర గాలిగోపురం నిర్మాణం పూర్తి చేయడం.

Sri Venkateswara Bala Kuteer, Guntur.
Brodiepet :: Syamalanagar :: Chowdavaram
Estd.1965

CBSE and State Schools - Staff Recruitment 2026

Are you a passionate and skilled educator looking for a new opportunity? We are currently seeking talented teachers / co-scholastic / support staff till **Senior Secondary** to join our team. As a Kuteerian, you'll have the chance to make a real difference in the lives of young learners and hence society.

How to Apply....
1. Please visit website for detailed notification with vacancies at **www.svbk.in** or **www.svbk.edu.in**
2. To Fill online form **scan QR** →
3. Submit filled form by hand at our 3rd Lane, Syamala Nagar School, Guntur or mail to **info@svbk.in**
4. For details contact **0863-2232405, 9390115480**

OFFICE TIMINGS : 9:30 am to 4:30 pm

Last Date to Apply : **18 February 2026**
Demo & Interviews from : **13 February 2026** onwards

- Secretary, Sri Venkateswara Bala Kuteer, Guntur.

(c) eenadu

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి అమరేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి 21 వరకు జరగనున్నాయి. 15న మహాశివరాత్రి, 17న దివ్య రథోత్సవానికి భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. 12న స్వామిని పెండ్లి కుమారుని చేయుట, 13న అంకురార్పణ, ధ్వజారోహణం, 14న రుద్రహోమం, పులివాహన సేవ, పల్లకి గ్రామోత్సవం, 15న ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్ధరాత్రి స్వామి ఎదురుకోలోత్సవం, తెల్లవారుజామున స్వామి కల్యాణం, 16న చిలుక, నంది, మిద్దె, రథ వాహన సేవలు, కీలుగుర్రంపై గ్రామోత్సవం, 17న దివ్య రథోత్సవం, 18న పూర్ణాహుతి, ధ్వజారోహణ, 19 నుంచి 21 వరకు స్వామివారి ఏకాంత సేవలు జరగనున్నాయి.

అమరేశ్వరుని సేవలకు సిద్ధం చేసిన వాహనాలు

వెట్టిచాకిరి నిర్మూలనకు చేతులు కలుపుదాం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనాసింహ అన్నారు. అంతర్జాతీయ వెట్టిచాకిరి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్మికశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం వెట్టిచాకిరి నిర్మూలనతోనే సాధ్యమన్నారు. వెట్టిచాకిరి సామాజిక దురాచారమని భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవనం, వ్యక్తిగత స్వేచ్ఛకు అవకాశం కల్పిస్తుందన్నారు. సహాయ కమిషనర్ మహబూబ్‌సుభాని, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు

ర్యాలీ ప్రారంభిస్తున్న జేసీ సంజనా సింహా

ప్రజల్లో ఆర్థిక అవగాహన పెరగాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రజల్లో ఆర్థిక అవగాహన పెరగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనాసింహ అన్నారు. ఈనెల 13వ తేదీ వరకూ భారత రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను కలెక్టరేట్‌లో ఆమె సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో అక్షరాస్యత అవగాహన అవసరమని తెలిపారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు, ఆర్థిక మోసాలకు గురి కాకుండా అవగాహన అవసరమని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా సమాజంలో అన్ని వర్గాలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన అవగాహన కల్పించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పింఛను పథకాల గురించి వివరిస్తారన్నారు. డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, ఎల్‌డీఎం రామప్రసాద్ ఉన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చి అధికారులకు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించి పరిష్కరించాలని కోరారు. మొత్తం 105 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో జాప్యం తగదని చెప్పారు. దరఖాస్తులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌పై ఆడిట్ నిర్వహించాలన్నారు. పెండింగ్ లేకుండా అర్జీలు పరిష్కారం కావాలని ఆదేశించారు. జేసీ సంజనాసింహ, అధికారులు ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

రెవెన్యూ క్లినిక్‌కు 37 దరఖాస్తులు

కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. డివిజన్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. అర్జీలతో రైతులు సమస్యలు తెలుసుకున్నారు. మొత్తం 37 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గురజాల 9, సత్తెనపల్లి 8, నరసరావుపేట 20 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

తల్లీ, కుమార్తె మధ్య ఏం జరిగింది?

మహిళ మృతి కేసులో మలుపు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో వితంతువు రమాదేవి మృతి కేసు మలుపు తిరిగింది. మృతదేహం పక్కనే పెట్రోలు డబ్బా ఉండటంతో ఆమె బలవన్మరణం చెందినట్లు పోలీసులు తొలుత భావించారు. ఇంట్లోని గోడకు విద్యుత్తు తీగ వేలాడుతూ ఉండటంతో షార్ట్ సర్క్యూట్‌తో మరణించి ఉండవచ్చని స్థానికులు అనుమానించారు. అయితే రమాదేవి ఇంటి సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులకు ఆశ్చర్యకర విషయం తెలిసింది. ఇంట్లో పొగలు కమ్ముకుంటున్న సమయంలో రమాదేవి కుమార్తె లక్ష్మి ఒక సంచి తీసుకుని బయటకు పరుగులు తీస్తుండటం సీసీ కెమెరాలో రికార్డు అయింది. దీంతో ఆ ఇంట్లో తల్లీ, కుమార్తె మధ్య ఏం జరిగి ఉంటుందని పోలీసులు విచారిస్తున్నారు. తల్లి చనిపోయిందనే సమాచారాన్ని పోలీసులు లక్ష్మికి తెలియజేసినా ఆమెకు తాను దూరంగా ఉన్నానని చెప్పడం, ఆ తర్వాత చరవాణి స్విచ్ఛాఫ్ చేయడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లక్ష్మిని విచారిస్తే ఏం జరిగిందో తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభల వద్ద అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లను పురస్కరించుకుని ప్రభల వద్ద అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయం వద్ద ప్రభ నిర్వాహకులు, ఈవెంట్ మేనేజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి విద్యుత్తు, విద్యుత్తుయేతర ప్రభలు 100కి పైగా వస్తాయని, పోలీసు సూచనల మేరకు ప్రభలను దారి మళ్లించాలన్నారు. విద్యుత్తు ప్రభల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం తాగినా, మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు పెట్టి రెచ్చగొట్టినా కేసులు నమోదు చేస్తామన్నారు. తిరునాళ్లలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లక్షల్లో భక్తులు వస్తారని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సీఐలు ప్రభాకర్, ఫిరోజ్, సుబ్బారావు, సుబ్బనాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశయం సమున్నతం.. అమలు నామమాత్రం

క్షేత్రస్థాయికి రాని వివిధ శాఖల అధికారులు

అరండల్‌పేట (నరసరావుపేట వ్యవసాయం), న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపి, మెరుగైన దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చింది. యాజమాన్య పద్ధతులు, పంటల సస్యరక్షణ చర్యల గురించి అన్నదాతలకు వివరించడం, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, యాంత్రీకరణతో లాభసాటి వ్యవసాయంపై అవగాహన కల్పించడం దీని లక్ష్యం. కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా ఆయా రోజుల్లో రెండు గ్రామాల్ని సందర్శించాల్సి ఉంటుంది. (ఈ కార్యక్రమాన్ని ఈనెల మూడో వారం వరకు నిర్వహించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.) అయితే వ్యవసాయశాఖ అధికారులు తప్ప అనుబంధ శాఖల సిబ్బంది క్షేత్రస్థాయికి రావడం లేదు.

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు

చైతన్యం నింపాల్సి ఉన్నా..

జిల్లాలో రబీ సీజన్లో పంటల సాగు సాధారణ విస్తీర్ణం 1,33,283 ఎకరాలు కాగా.. వరి 56,963, మొక్కజొన్న 68,617, శనగ 20 వేల ఎకరాల్లో వేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎరువులు, పురుగు మందుల వినియోగం, పంటల మార్కెటింగ్, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా కర్షకులకు క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలు అందించాలి. మద్దతు ధర పొందేలా.. దళారుల బారిన పడకుండా చైతన్యం కల్పించాలి కానీ అలా జరగడం లేదు.

కొరవడిన సమన్వయం

వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్, మత్స్యశాఖల అధికారులు విధిగా కార్యక్రమానికి హాజరు కావాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. దీనిని మండల, నియోజకవర్గ స్థాయి అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. వ్యవసాయ శాఖ సిబ్బంది తప్ప మిగిలిన వారు గ్రామాల్లో సమావేశాలకు హాజరు కావడం లేదు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావును సంప్రదించగా ఇకపై అన్ని శాఖల అధికారులు విధిగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో పాల్గొని రైతులకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రాప్ పెస్ట్ డయాగ్నోసిస్, క్రాప్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సర్టిఫికెట్ కోర్సులను యూజీ ప్రోగ్రాంలో ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయో రిసోర్సెస్ ఇంటర్నేషనల్ సంస్థ వెబినార్ సోమవారం జరిగింది. ఆ సంస్థ గ్లోబల్ లీడర్ డాక్టర్ మాళవిక చౌదరి, ప్రతినిధి డాక్టర్ మధు మంజరి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం కోసం మూక్స్ కోర్సు అనే అంశంపై వివరించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ విభాగాల డీన్లు చెరుకూరి శ్రీనివాసరావు, ఎ.మణి, పి.సాంబశివరావు, ఎ.వి.రమణ, లైబ్రేరియన్ జి.కరుణసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.సంపత్‌కుమార్, శాస్త్రవేత్తలు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార బయో ఉత్పత్తులపై విచారణ

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న పురుగు మందుల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు తెలిపారు. 'క్రిమినాశిని పేరుతో విక్రయాలు.. నష్టపోతున్న రైతులు' శీర్షికన ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. అనధికార బయో ఉత్పత్తులను ఇటీవల తనిఖీలు చేసి పట్టుకున్నామని, దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. మండలంలో ఎక్కడా అనధికార బయో ఉత్పత్తుల విక్రయం లేదని, ఎక్కడైనా హానికర పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

తిరునాళ్లలో విద్యుత్తుకు అంతరాయం రానీయొద్దు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్లలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి అధికారులకు సూచించారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు కోటప్పకొండ వద్ద తిరునాళ్లకు సంబంధించి జరుగుతున్న పనులను ఆయన సోమవారం పరిశీలించారు. పెట్లూరివారిపాలెం రోడ్డు నుంచి చిలకలూరిపేట రోడ్డులోని యూటీ వరకు, గురవాయపాలెం దారిలో జరుగుతున్న పనులను పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో జనరేటర్ సదుపాయం ఏర్పాటు చేయాలని సూచించారు. కొండ దిగువన వినాయకుడి గుడి సమీపం, గురవాయ పాలెం వెళ్లే మార్గంలో ముదిరాజుల సత్రం వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు, కొండ పైభాగంలోని ఆలయ ఆవరణలో జరుగుతున్న విద్యుత్తు పనులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా విద్యుత్తు శాఖాధికారి పి.విజయకుమార్, డీఈ రాంభొట్లు, ఏఈ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ పనులు పరిశీలించి సూచనలిస్తున్న సీఎండీ పుల్లారెడ్డి

భూవివాదాలపైనే ఎక్కువ ఫిర్యాదులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించనున్నట్లు డీఎస్పీ వెంకట రమణ తెలిపారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల గోడు ఆలకించి సత్వరమే పరిష్కారం చూపుతామన్నారు. భూవివాదాలు-27, ఆర్థిక లావాదేవీలు-24, భార్యాభర్తల గొడవలు-14, ఆస్తి తగాదాలు-11, ఉద్యోగాల పేరిట మోసాలు-04 ఇతరులు-19 మొత్తం 99 అర్జీలు అందినట్లు తెలిపారు.

అర్జీదారునితో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకట రమణ

రైల్వే ఉద్యోగం పేరిట రూ.32 లక్షలకు టోకరా...

పాలిటెక్నిక్ రెండో సంవత్సరం చదివి తన కుమారుడు ఇంటి వద్ద ఉంటున్నాడని, కడపకు చెందిన వ్యక్తి పరిచయమై తనకు రైల్వే శాఖలో పలుకుబడి ఉందని మీ పిల్లాడికి మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడని పెదకూరపాడు మండలం గారపాడుకు చెందిన వ్యక్తి తెలిపాడు. అతని మాటలు నమ్మి రూ.35.18 లక్షలు చెల్లించామని, అతను నగదు తీసుకుని మోసం చేశాడన్నారు. డబ్బు తిరిగివ్వాలని అడగ్గా 2025 ఫిబ్రవరిలో మొత్తం నగదు ఇచ్చేలా ఒప్పంద పత్ర రాసి రూ.3 లక్షలు ఇచ్చారని, మిగిలిన నగదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితుడు డీఎస్పీకి వివరించారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

లండన్ పంపుతామని..

సత్తెనపల్లి మండలం దీపాలదిన్నె గ్రామానికి చెందిన యువకుడు హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. 2024లో గుంటూరుకు చెందిన ఓ ప్రైవేటు హోటల్ సంస్థలో వ్యక్తి పరిచయమయ్యాడు. రూ.4 లక్షలు ఇస్తే లండన్‌లో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. నగదు తీసుకుని రెండేళ్లు దాటినా నిందితుడు నగదు ఇవ్వకుండా వేధిస్తున్నాడని బాధితుడు డీఎస్పీ ఎదుట వాపోయారు.

క్రికెట్‌లో సాతులూరు విద్యార్థిని సత్తా

సాతులూరు (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన గమిడి రాగచౌదరి జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్- 19 సెలక్షన్స్‌లో సెంచరీ సాధించడంతో పాటు స్కూల్ గేమ్స్‌లో ఓపెనర్‌గా అయిదు మ్యాచ్‌లలో 159 పరుగులు చేసి ప్రతిభ చాటి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళగిరి వీజే జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న తాను తన సోదరి, బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి నుంచి స్ఫూర్తి పొంది క్రికెట్‌లో సత్తా చాటాలనే ధ్యేయంతో శిక్షణ శిబిరానికి హాజరైనట్లు చెప్పారు. ఎమ్మెస్కే క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, కిసాన్ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రామకోటేశ్వరరావు నర్రా వెంకట్రావు, ఫిరంగిపురం డిప్యూటీ ఎంపీడీవో కొల్లి విష్ణువర్ధనరావు తదితరులు అభినందించారు.

గమిడి రాగచౌదరి

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఆ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 81422 92071.

వెల్లోలిన ప్రముఖ యూనివర్సిటీ నందు పనిచేయుటకు టెలీకాలర్స్, PRO'S, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెంట్స్, హాస్టల్ వార్డెన్స్, కుకింగ్ మాస్టర్స్ కావలెను. అర్హతలు:..., సమయం:..., ✆ 9848061289, 9848473635

REAL ESTATE

PLOT FOR SALE

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీ నందు పని చేయుటకు 10th/Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. ✆ 93944 47117, 92477 45046.

GENERAL

గ్రేటర్ గుంటూరుకు ఆనుకొని లాల్‌పురంలో ఇళ్లకు అనుకూలమైన ఇల్లు నిర్మించుకొను అనువైన 167 గజాల స్థలం అమ్మకానికి కలదు. సం|| 78938 61980.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు పాఠకులు వాటి విశ్వసనీయతను స్వయంగా విచారించుకోవాలి. ఈనాడు బాధ్యత వహించదు.

JOBS

Mirchi Godown Incharge. Must have Mirchi related Experience & Bike. Call: 9032431999.

LADY Staff Wanted. B.Tech / Degree Study Abroad Consultancy, Sal. upto 15k, Good Communication skills. Exp / Freshers ✆ 93819 85468.

తాడేపల్లిలో ఫస్ట్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు బిల్లింగ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. మంగళగిరి, తాడేపల్లి వారికి. ✆ 98568 83399 / 72878 83399

గుంటూరు, అమరావతి రోడ్డులోని హోటల్‌లో స్టీవర్డ్ / సెక్యూరిటీ కావలెను. కాంటాక్ట్: ✆ 73370 64784.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జీ.ఎస్.టి. అదనం

ట్రాక్టరు బోల్తా: రైతు మృతి

అమరావతి, న్యూస్‌టుడే: వ్యవసాయ పనుల కోసం ట్రాక్టరు తోలుకుంటూ వెళుతున్న రైతు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన ధరణికోటలో చోటు చేసుకుంది. ధరణికోటకు చెందిన దాములూరు వెంకటశివరావు(40) సోమవారం మధ్యాహ్నం ట్రాక్టరులో పొలానికి బయలుదేరారు. మార్గమధ్యలో కాలువ కట్ట రహదారిలోని గోతిలో ట్రాక్టరు దిగబడిపోయింది. దాన్ని బయటకు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. డ్రైవింగ్‌లో ఉన్న రైతు ట్రాక్టరు కింద పడ్డారు. స్థానికులు గుర్తించి వెంటనే రైతును బయటకు లాగి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రైతుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఫోన్‌లో పరామర్శించి, సానుభూతి తెలియజేశారు.

వెంకటశివరావు (పాత చిత్రం)

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పట్టణ పరిధిలో టిడ్కో గృహ సముదాయం ఎదురుగా సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందగా, యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగ్‌నగర్‌కు చెందిన షేక్ మహబూబి (51) పొలంలో గడ్డి కోసుకునేందుకు చెరువు వైపు వెళ్తుండగా అదే సమయంలో వెనుక వైపు వేగంగా వస్తున్న ద్విచక్రవాహనం ఆమెను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహబూబి, ద్విచక్రవాహనం నడుపుతున్న బాలకృష్ణను 108 వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గంమధ్యలో మహబూబి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన నిద్రమత్తు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో మండల పరిధిలో గంగన్నపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం చెందాడు. గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు.. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జి.అగ్రహారం గ్రామానికి చెందిన కురవ హనుమంతు (41) రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి వచ్చి సుబాబుల్ కర్ర నుంచి వచ్చే వ్యర్థాలను ట్రాక్టర్‌లో వేసుకుని పెదనందిపాడు వద్ద ఉన్న కంపెనీకి తరలించే పనిచేసేవాడు. ఈ క్రమంలో పెదనందిపాడు వెళ్లి తిరిగి గంగన్నపాలెం పోలేరమ్మ గుడి ఎదురుగా వచ్చే సరికి నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో ట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. కిందపడిపోయిన హనుమంతుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఉలిశమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

చేపల చెరువు లీజు పేరిట రూ.25 లక్షలకు మోసం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: చేపల చెరువు లీజు పేరిట రూ.25 లక్షలు కట్టించుకుని తమను మోసం చేశారని రొంపిచర్ల మండలం అలవాలకు చెందిన బాధితుడు వెన్నా రవీంద్రరెడ్డి ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2024-26 ఏడాదికి సంబంధించి రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని తిట్టెల చెరువును ఓ వ్యక్తి రూ.33.52 లక్షలకు వేలం పాడారు. నగదు చెల్లించే స్థోమత, చేపల చెరువు పండించే అనుభవం తనకు లేదని చేపలు వేసుకుని సాగు చేసుకోవాలని అతనితో పాటు, అప్పటి పంచాయతీ కార్యదర్శి సతీష్ తనను కోరారని బాధితుడు తెలిపాడు. చెరువు తీసుకున్న ఏడాదిలోనే మూడుసార్లుగా రూ.25 లక్షలు నగదు నేరుగా పంచాయతీ ఖాతాకు బదిలీ చేశారు. లీజు అగ్రిమెంట్ అధికారికంగా ముగిసినా నాలుగు నెలలు అదనంగా సాగు చేసుకోవచ్చని నమ్మించారు. రెండో ఏడాది పంట వేసే సమయానికి మరో రూ.నాలుగు లక్షలు కడితేనే చెరువులోకి రానిస్తామని, కట్టిన రూ.25 లక్షల తిరిగి ఇవ్వబోమని బెదిరిస్తున్నారు. చట్టప్రకారం దర్యాప్తు చేసి వారిద్దరిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

అన్న క్యాంటీన్లు మండలాలకూ విస్తరిస్తాం

వినుకొండ, న్యూస్‌టుడే: అన్నక్యాంటీన్లు ప్రజాదరణ పొందాయని రానున్న రోజుల్లో వాటిని మండలాల్లోనూ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. రైతుమిత్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటవీ రేంజి కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన రైతు భవన్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తోట ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సభలో చీఫ్ విప్ మాట్లాడుతూ రైతుల కోసం తక్కువ ధరకు భోజనం అందించడం అభినందనీయన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ అన్నపూర్ణ అయిన మన దేశం ఆకలి సూచికలో 105వ స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. ప్రజలకు ఆహార పదార్థాలు అందకుండా గోదాములలో దాయడం దీనికి కారణమన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్నకుమార్, జనసేన జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, డాక్టర్ గోగినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు భోజనశాలలో వడ్డిస్తున్న జీవీ ఆంజనేయులు

సహజీవనం చేసి.. ఆపై మోసగించి

రాజుపాలెం, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకొంటానని యువతిని ఓ వివాహితుడు నమ్మించి, అనంతరం మోసగించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నకరికల్లు మండలం గుండ్లపల్లికి చెందిన యువతికి, చేజర్లకు చెందిన సుధాకర్ ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. క్రోసూరు మండలం నాగవరంలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న అతడు అప్పటికే భార్యతో విడిపోయాడు.

ఈ క్రమంలో యువతిని నమ్మించి రాజుపాలెం పునరావాసకాలనీలో ఏడాదిపాటు సహజీవనం సాగించాడు. అనంతరం ఆమెను వదిలి వేరే మహిళను వివాహమాడాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా గ్రామీణ సీఐ కిరణ్ కేసు నమోదు చేసి సుధాకర్‌ను, అతడికి సహకరించిన గుండ్లపల్లికి చెందిన ఇమ్మానియేలును అరెస్టు చేసి సోమవారం సత్తెనపల్లి కోర్టులో హాజరుపరిచారు.

చౌక బియ్యం అక్రమ నిల్వలపై కేసు

ముప్పాళ్ల: దమ్మాలపాడులో శివశంకరరెడ్డికి చెందిన ఇంట్లో 550 కిలోల ప్రజాపంపిణీ బియ్యాన్ని కొన్నాళ్ల కిందట రెవెన్యూ ఉద్యోగులు పట్టుకున్నారు. బియ్యం అక్రమ నిల్వలపై తహసీల్దార్ నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

జిల్లాలో 25,563 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 25,563 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని సోమవారం తెలిపారు. 3,665 మంది రైతుల నుంచి రూ.60.34 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 82 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులుంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 8897798430ను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర అందిస్తోందని వివరించారు.

విద్యుదాఘాతానికి బలి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పొలం పనులకు వెళ్లిన కూలీ విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన సోమవారం గుత్తికొండ శివారులో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వేమగిరికి చెందిన నాయక్(30) మొక్కజొన్న పొలంలో పనికి వెళ్లాడు. పొలంలోని విద్యుత్తు తీగ తగిలి షాక్‌కు గురై మృతి చెందాడు. అతని వెంట వచ్చిన కూలీలు పడి చనిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

మీసేవా కేంద్రం యజమాని రూ.కోటికి ఐపీ

వినుకొండ: పట్టణంలో మీసేవా కేంద్రం యజమాని ఒకరు రూ.కోటికి ఐపీ పెట్టారు. అప్పులు ఇచ్చిన వారికి న్యాయవాది ద్వారా నోటీసులు పంపించడం చర్చనీయాంశమైంది. గత 15 ఏళ్లుగా ఇదే వ్యాపారం చేస్తున్న ఆయన అవసరాలకు అప్పు తీసుకొని తిరిగి ఇస్తుండటంతో నమ్మకం కుదిరింది. గత నెల 22 నుంచి దుకాణానికి తాళం వేసి ఊరు విడిచి వెళ్లడంతో రుణదాతలు లబోదిబోమంటున్నారు. అతను ఊరొదిలి వెళ్లే నాలుగు రోజుల ముందు వరకు అప్పులు చేశాడని తెలిసింది. చీటీలు పాడుకోవడంతో పాటు తనకున్న రెండు ఇళ్లను బ్యాంక్‌లకు తాకట్టు పెట్టి రుణం తీసుకున్నాడని సమాచారం.

మేలైన విధానాలతో సాగు ఖర్చులు తగ్గించొచ్చు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రైతులు పంటల సేద్యంలో పెట్టుబడి వ్యయం తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం సంచాలకుడు జి.శివనారాయణ అన్నారు. గుంటూరుకు సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలో సమగ్ర పోషక యాజమాన్యంపై నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. శివనారాయణ మాట్లాడుతూ కోర్సులో నేర్చుకున్న పాఠ్యాంశాల ఆధారంగా రైతులకు సాగు ఖర్చు తగ్గించి మేలైన విధానాలు పాటించేలా సూచనలు చేయాలన్నారు. శిక్షణ పూర్తి చేసిన ప్రతినిధులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లాంఫాం ఏడీఆర్ ఎస్.వి.సి.నాగభూషణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లైవ్ గ్రేడ్ ధర - 120, లైవ్ ధర - 147, లైవ్ స్కిన్‌లెస్ - 213, లైవ్ స్కిన్‌తో - 243. కృష్ణా జిల్లాలో: హోల్‌సేల్ ధర - 120, లైవ్ ధర 147, స్కిన్‌లెస్ - 213, స్కిన్‌తో - 243. (అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.) బ్రాయిలర్ ఫారం లైవ్ 120, 139, 150, స్కిన్‌లెస్ 213, స్కిన్‌తో - 248.

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 80085 10541 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఈతలో సత్తా చాటారు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: నరసరావుపేట మండలం కేసనపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించారని స్కూల్ ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్, డైరెక్టరు నాగోతు సబిత సోమవారం తెలిపారు. డి.అక్బర్‌అలీ, జి.సాయికుందన్‌రాజ్, ఆర్.వెంకట రామోజీ, ఆర్.జ్ఞానేశ్వర్, బి.లోహిత్ హర్షవర్ధన్, కె.కార్తికేయ, కె.ఆదిత్య ఈనెల 8న ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పతకాలు సొంతం చేసుకున్నారు. వీరిని స్కూల్ ప్రిన్సిపల్ రేఖపులేకర్, జీఎం రామరాజు, ఏజీఎం రఘుపతి, కోచ్ షేక్ షరీఫ్ తదితరులు అభినందించారు.

హుండీ ఆదాయం రూ.3,88,331

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో శ్రీనివాసనగర్‌లోని అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ వార్షిక ఆదాయాన్ని సేవాదళ్ సభ్యులు ఆదివారం లెక్కించారు. దేవాదాయ శాఖ నియమించిన ఈవో సీహెచ్ శివనాగిరెడ్డి సమక్షంలో నగదు రూ.3,88,331తో పాటు 9.94 గ్రాముల బంగారం ఉన్నట్లు లెక్క తేల్చారు. వాటిని నమోదు చేసి ఆలయ కమిటీ అధ్యక్షుడు రెడ్డి బంగారయ్య, కోశాధికారి కాళ్ల కోటేశ్వరరావుకు అప్పగించారు. దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ దద్దాల కోటేశ్వరరావు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు జమున ఇందుమతి మహదేవ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట వైఎస్సార్ కాలనీలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిచెట్లు మొలిచాయి. పాములకు ఆవాసంగా మారడమే కాక దోమలు వృద్ధి చెందుతున్నాయి. - **రవి**

✔ ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టి కాలనీ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **సునీత, పారిశుద్ధ్య అధికారిణి – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

? నరసరావుపేటలో శిశుమందిరం పాఠశాల ఎదురు వీధిలో డ్రెయినేజీలో పూడిక తీయడం లేదు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు కదలడం లేదు. దుర్వాసన వస్తోంది. **- శ్రీనివాసరావు, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాం. - **రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

? శావల్యాపురం పాత ఎస్సీ కాలనీ నుంచి కొత్తలూరు వెళ్లే మార్గంలో డ్రెయినేజీ పూడికతో నిండి మురుగునీరు రోడ్డుపై నిలబడింది. - **శ్రీనివాసరావు శావల్యాపురం**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, వెంటనే కాలువలో పూడిక తొలగిస్తాం. నీరు నిలవకుండా చూస్తాం. - **కె.మహేంద్ర, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, శావల్యాపురం – న్యూస్‌టుడే, శావల్యాపురం**

? తలార్లపల్లె తాగునీటి పథకం పనిచేయక ఏళ్లు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏడు గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. - **సత్యనారాయణ, గ్రామస్థుడు**

✔ పథకం మరమ్మతులకు గురికావడంతో నీటి సరఫరా ఆగింది. నిధులు అందుబాటులోకి వచ్చాయి. పనులు చేయించి తాగునీరు సరఫరా చేయిస్తాం.- **రత్నబాబు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ – న్యూస్‌టుడే, నూజండ్ల**

దేవా.. దారి చూపవా..!

★ శివరాత్రి వెలుగుల్లేని మన్నేపల్లి ఆలయం
★ భక్తుల రాకపోకలకు తప్పని అవస్థలు

తీగల్లేని విద్యుత్తు స్తంభాలు

బొల్లాపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే

పూర్వం రుషులు తపస్సు చేసిన ప్రాంతం.. మూడు జిల్లాల భక్తులు ప్రణమిల్లే కొండపై స్వయం భువుగా వెలసిన మన్నేపల్లి లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం. ఏటా మహాశివరాత్రి రోజు పల్నాడు, మార్కాపురం, నల్గొండ జిల్లాల నుంచి స్వామి దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఇంతటి నేపథ్యం ఉన్న ఆలయంలో శివరాత్రి సమీపిస్తున్నా ఏర్పాట్లు ప్రారంభం కాలేదు. భక్తుల రాకపోకలకు సరైన రహదారి లేదు. సుమారు 15 సంవత్సరాల క్రితం విద్యుత్తు స్తంభాలు పాతినా తీగలు లాగకుండా వదిలేశారు. ఇప్పటికీ విద్యుత్తు సౌకర్యం లేక రాత్రి వేళ ఆలయం అంధకారంలో ఉంటోంది.

అమ్మవారి ఆలయం శిథిలం: కొండపైన నిర్మించిన చెంచులక్ష్మి అమ్మవారి ఆలయం శిథిల దశకు చేరింది. గుడి ఎదురు ఏర్పాటు చేసిన ధ్వజ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉంది. ఏళ్లుగా ఆలయ అభివృద్ధికి అడుగులు పడటంలేదు. కొండపైన లక్ష్మీనరసింహస్వామి, అమ్మవారి ఆలయం వద్ద అభివృద్ధి పనులకు అటవీశాఖ సిబ్బంది అభ్యంతరాలు చెబుతున్నారు. విషయం తెలిసి గత ఏడాది ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, అప్పటి జిల్లా అటవీ అధికారి రామచంద్రరావులు గుడి ప్రాంతాన్ని సందర్శించారు. ఇరుకు దారి వెడల్పు చేయడంతో పాటు చెంచులక్ష్మి అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి అంగీకరించారు. కరెంట్ తీగలు లాగి విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు విద్యుత్తు వెలుగులు లేవు. శివరాత్రికి ఏర్పాట్లు కూడా చేపట్టలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొండలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి

శివరాత్రికి ఏర్పాట్లు చేస్తున్నాం

అనుమతిస్తే చెంచులక్ష్మి అమ్మవారి గుడి కట్టడానికి సిద్ధంగా ఉన్నాం. విరాళాలతో దారి ఏర్పాటు చేస్తాం. 2015లో సీజీఎఫ్ నిధులతో పాటు భక్తులు ఇచ్చిన డబ్బులు కలిపి మన్నేపల్లి లక్ష్మీనరసింహ స్వామి గుడిని పునర్నిర్మాణం చేశాం. శివరాత్రికి ముందు ప్రతి శనివారం భక్తులు వచ్చి పొంగళ్లు చేసుకొని మొక్కులు తీర్చుకొని వెళ్తున్నారు. శివరాత్రికి ఏర్పాట్లు చేస్తున్నాం. - **కొల్లిపార సాంబశివరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు**

అభివృద్ధికి కృషి

కొండపైన ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ద్వారా సమస్యలు పరిష్కరిస్తాం. పనులు చేపట్టడానికి అటవీ అధికారుల అనుమతి తీసుకుంటాం. చారిత్ర ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి, భక్తులకు సౌకర్యాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటాం. - **సీహెచ్ శివనాగిరెడ్డి, ఈవో**

ఘనంగా సిడిమాను గ్రామోత్సవం

సాతులూరు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం సాతులూరులో గ్రామదేవత ఆలయం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సిడిమాను గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి సిడిమానును ట్రాక్టర్‌పై అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బాణసంచా కాలుస్తూ మేళతాళాల నడుమ ఊరేగించారు. ఆలయ ధర్మకర్త గొట్టిపాటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

జోరుగా ప్రభల నిర్మాణం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభల నిర్మాణ పనుల్లో పల్లె ప్రజలు నిమగ్నమయ్యారు. కాకాని, పెట్లూరివారిపాలెం, ఉప్పలపాడు, గోనెపూడి, చింతలపాలెం, కొత్తపాలెం, గురవాయపాలెం, యల్లమంద గ్రామాల్లో ప్రభలు నిర్మిస్తున్నారు. తిరునాళ్లకు సమయం సమీపిస్తుండటంతో రాత్రింబవళ్లు ప్రభల నిర్మాణ పనులు చేస్తున్నారు. 13వ తేదీ నాటికి ప్రభలు నిలబెట్టి పూజలు నిర్వహించాలన్న సంకల్పంతో చురుగ్గా పనులు చేస్తున్నారు. 14న కొండకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉప్పలపాడులో ప్రభ నిర్మాణ పనుల్లో గ్రామస్థులు

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు

వినుకొండ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15న బొల్లాపల్లి మండలంలో నిర్వహించే మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్లకు తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు తాగునీటి సరఫరా, ట్రాఫిక్ నియంత్రణపై శ్రద్ధ పెట్టాలన్నారు. నిబంధనల పేరుతో భక్తులను ఇబ్బంది పెట్టొద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. అనంతరం తిరునాళ్ల గోడపత్రులను ఆయన విడుదల చేశారు. సమావేశంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సీహెచ్ శివనాగిరెడ్డి, బొల్లాపల్లి తహసీల్దార్ సుధాకర్, బండ్లమోటు ఎస్సై సమీర్‌బాషా, ఐడీసీ డైరెక్టర్ ఏమ్మినేని నాగేశ్వరరావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు కుర్చీల అందజేత

శావల్యాపురం, న్యూస్‌టుడే : స్థానిక పోలీస్‌స్టేషన్‌కు రూ.12 వేలు విలువైన కుర్చీలను శానంపూడి గ్రామ మాజీ సర్పంచి పొనుగుపాటి పెద ఆంజనేయులు జ్ఞాపకార్థం ఆయన సోదరుడు పొనుగుపాటి చిన ఆంజనేయులు అందజేశారని ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు సోమవారం తెలిపారు. వారితో పాటు మాజీ ఎంపీపీ అమృతపూడి కోటయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

తిరునాళ్ల ఏర్పాట్ల పరిశీలన

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండపై తిరునాళ్లకు జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే అరవిందబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండ పైన భక్తులు స్వామిని దర్శించుకునేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీకి తగినట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొండ దిగువన పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వినాయకుని గుడి సమీపంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. స్వయంగా చీపురు పట్టి చెత్త తొలగించారు. ఆయన వెంట కూటమి నాయకులు విశ్వేశ్వరరావు, కడియాల తాండవకృష్ణ, శివరామకృష్ణ తదితరులున్నారు.

వినాయకుడి ఆలయం సమీపంలో శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ట్రాఫిక్ సమస్య తలెత్తనీయం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: త్రికోటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ హనుమంతరావు పోలీసు, దేవాలయ అధికారులకు సూచించారు. సోమవారం రాత్రి ఆయన కొండపై తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపైన బస్టాండ్ వద్ద నుంచి దర్శనానికి వచ్చే మార్గం, దర్శనం అనంతరం తిరిగి బస్టాండ్‌కు చేరుకునేలా ఒక మార్గం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దర్శనానికి వెళ్లే వారికి, ముగించుకుని బయటకు వచ్చే వారికి ఎదురెదురు పడకుండా ఉంటే ట్రాఫిక్ సమస్య తలెత్తదనే ఉద్దేశంతో ఈ ఏడాది వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. ఆయన వెంట ఆలయ అధికారులు సుధాకరరెడ్డి, గ్రామీణ సీఐ సుబ్బారావు, ఎస్సై కిషోర్ తదితరులున్నారు.

ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న డీఎస్పీ హనుమంతరావు

కూటమి ప్రభుత్వ పాలనలో అన్నదాతకు అండ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రూ.కోట్లలో ప్రజాధనం దుర్వినియోగం చేసి గతంలో పాసు పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేసుకోవడంతో రైతులకు బ్యాంకుల్లో రుణాలు కూడా ఇవ్వని పరిస్థితి ఉండేదని, నేడు కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని జగన్, చంద్రబాబు మధ్య తేడాను ప్రజలు గమనించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం గోకనకొండలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీలో పాల్గొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారన్నారు. రూ.100 కే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్, సాదా బైనామా ఉన్న వారికి చట్టబద్ధ హక్కులు కల్పిస్తారన్నారు. పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే రైతులు రెవెన్యూ అధికారులకు తెలియజేస్తే సరిచేస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఆర్.శ్రీహరి, జనసేన నేత ఎన్.శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ మక్కెన ఏడుకొండలు, మాజీ ఎంపీపీ ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు, మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరెడ్డి, వీరగంధం ఆనంద్, మక్కెన కొండలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వంతెన పరిశీలిస్తున్న జీవీ ఆంజనేయులు, నేతలు

వంతెన పనులు పూర్తి చేయాలి

వినుకొండ మండలం గోకనకొండ నూజండ్ల మండలం పువ్వాడ గ్రామాల మధ్య గుండ్లకమ్మ నదిపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను రెండు మండలాల నాయకులతో కలిసి వెళ్లి ఎమ్మెల్యే ఆంజనేయులు పరిశీలించారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వంకాయలపాటి పేరయ్య, కాకాని వీరాంజనేయులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

స్తంభం ఒరిగె.. భయం పెరిగె..

మండలంలో కమ్మవారిపాలెం నుంచి యానాది కాలనీకి వస్తున్న విద్యుత్తు లైన్‌లో కొన్ని స్తంభాలు ఒరిగిపోవడంతో పాటు తీగలు కిందకు వేలాడుతున్నాయి. దీంతో గాలి వీచినప్పుడు ప్రమాదకరంగా మారాయి. తరచూ సరఫరా నిలిచిపోతుంది. భారీ గాలులు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమస్యను విద్యుత్తు శాఖ ఏఈ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఒరిగిన స్తంభాలు సరిచేయడంతో పాటు తీగలు వేలాడకుండా చూస్తామన్నారు. - **న్యూస్‌టుడే, నూజండ్ల**

ప్రమాదం దూసుకొస్తోంది

జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఏనుగుల బజార్ నుండి పాతూరు వైపు వెళ్లే మార్గంలో డ్రెయినేజీ కాలువపై వంతెన ప్రమాదకరంగా మారింది. రక్షణ గోడలు లేవు. వాహనచోదకులు ఏమాత్రం ఆదమరిస్తే కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. రాత్రిళ్లు చీకట్లో కాలువ కనబడటంలేదని ప్రమాదాలు జరగముందే కాలువకు రక్షణ గోడ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతిని అడగ్గా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. - **న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)**

ఇదేంటబ్బా.. చెత్త డబ్బా

చిలకలూరిపేట పట్టణంలో కందిమళ్ల ఆసుపత్రి సమీపంలో సర్వీసు రోడ్డు నుంచి డైక్‌మెన్ కాలనీకి వెళ్లే దారిలో రహదారిపైనే చెత్త డబ్బా ఉంచారు. ఇది రోడ్డును సగం ఆక్రమించింది. దీంతో రాకపోకలు చేయడానికి ఇబ్బందిగా ఉండటంతో పాటు చుట్టుపక్కల వారికి అసౌకర్యంగా ఉంది. సమస్యను పారిశుద్ధ్య అధికారి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా చెత్త డబ్బాను రోడ్డు పక్కగా పెట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తామని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తామని తెలిపారు. - **న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

పట్టు తప్పితే... ప్రాణాలు గాల్లోనే...

నరసరావుపేట మండలం కొండకావూరు, పమిడిమర్రు, అచ్చమ్మపాలెం, గురవాయపాలెం గ్రామాల నుంచి పదో తరగతి విద్యార్థులు కోటప్పకొండ వద్ద ఉన్న జడ్పీ పాఠశాలకు వస్తుంటారు. వీరు వచ్చే సమయానికి బస్సులు లేకపోవటంతో ప్రైవేటు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటో చోదకులు పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఎంవీఐ శివనాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా నిబంధనలు పాటించని ఆటోలను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. - **న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

ఆదమరిస్తే అపాయమే

రొంపిచర్ల - నరసరావుపేట ప్రధాన రహదారిలో అన్నవరం వద్ద ఓగేరు వాగు దాటిన తరువాత పెద్ద గుంత ఏర్పడింది. వాహనదారులు దగ్గరకు వచ్చే వరకు కనిపించక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దాని సమీపంలోనే రహదారి అంచు దెబ్బతింది. అధికారులు వెంటనే స్పందించి గుంత పూడ్చాలని, కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ ఏఈ రవీంద్రను సంప్రదించగా పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, రొంపిచర్ల**

సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బైక్ ర్యాలీ

వినుకొండ, న్యూస్‌టుడే: కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న తలపెట్టిన సమ్మెకు మద్దతుగా సోమవారం పట్టణంలో ప్రజాసంఘాలు, రైతు సంఘాలు సంయుక్తంగా బైక్ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తిరిగి పునరుద్ధరించే వరకు ఆందోళన ఆగదని హెచ్చరించారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. సమ్మెకు రైతులు, కార్మికులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, రాము, సీఐటీయూ నాయకులు హనుమంతరెడ్డి, రైతు సంఘం నాయకులు శివరామకృష్ణ, సురేష్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ తదితరులు

ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపుపై కోర్టుకు వెళ్తా: బొల్లా

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో పేదల కోసం తమ ప్రభుత్వ హయాంలో జాలలపాలెం వద్ద ఏర్పాటు చేసిన కాలనీ నుంచి ట్రాన్స్‌ఫార్మర్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని దీనిపై తాను కోర్టుకు వెళ్తానని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కాలనీలో ఉండే పేదలకు విద్యుత్తు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. వేల్పూరులో శీతల గిడ్డంగికి విద్యుత్తు సరఫరా చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో ఫ్లెక్సీల ఏర్పాటును నిరసిస్తూ తాను గుడికి వెళ్లి వస్తుంటే పోలీసులు తనతో పాటు 27 మందిపై కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రతిభావంతులకు అభినందన

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: కొండవీడు ఉత్సవాల్లో నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. చిత్రలేఖనం విభాగంలో ఏడో తరగతి విద్యార్థి ఆకునూరి మౌనిక మొదటి బహుమతి సాధించింది. పాటల పోటీల్లో ఏడో తరగతి విద్యార్థి దూదేకుల నాగూర్‌బాషా మొదటిస్థానం పొందాడు. వీరిని హెచ్.ఎం కృష్ణానాయక్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

కృష్ణవేణి విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో రాణించి ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ కళాశాలలో సోమవారం ఎంపిక ప్రక్రియ చేపట్టింది. 336 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 97 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు నియామకపత్రాలు అందజేశారు. ఈనెల 11వ తేదీ లోగా ఉద్యోగాల్లో చేరాలని సూచించారు. అపిటా జిల్లా మేనేజర్ రోసిరెడ్డి పర్యవేక్షణలో ఎంపికలు నిర్వహించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ నాసరయ్య, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ యోగేశ్వరరావు తదితరులు అభినందించారు.

అయిదుగురు జూదరుల అరెస్టు

మతుకుమల్లి(శావల్యాపురం), న్యూస్‌టుడే : మండలంలోని మతుకుమల్లిలో జూదం ఆడుతున్న అయిదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు సోమవారం తెలిపారు. వారి నుంచి కొంత నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఏఎస్సై బాజీ, రైటర్ సలీమ్, శ్రీనివాసరావు, బాబు తదితరులు ఉన్నారు.

కనమర్లపూడిలో చేతి పంపుల ఏర్పాటు

శావల్యాపురం, న్యూస్‌టుడే : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కనమర్లపూడి గ్రామంలో తాగునీటికి ఇబ్బందిగా ఉన్న ప్రాంతాల్లో చేతి బోరింగులు ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా మండల కన్వీనరు బోడెపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని తూర్పు బజారులో రెండు పంపులు వేయించామని, వాటికి త్వరలో విడిభాగాలను అమర్చి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చూస్తామన్నారు.

బంగారం వ్యాపారి మృతికి నివాళి

వినుకొండ, న్యూస్‌టుడే: బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పొత్తూరి జనార్దనరావు (61) గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఆయనకు ఛాతీనొప్పి రావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలిస్తుండగా మృతిచెందారు. మెయిన్ బజారులోని ఆయన నివాసంలో మృతదేహాన్ని సోమవారం పలువురు సందర్శించి నివాళి అర్పించారు. బంగారం దుకాణాలు మూసి వ్యాపారులు సంతాపం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు చేయూత

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జడ్పీ ఉన్నత పాఠశాలలో దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.50లక్షలతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే ప్రహరీ నిర్మాణం పూర్తయింది. పాఠశాల ప్రాంగణంలో కాంక్రీట్ పనులు కూడా చేపట్టారు. ఈ అభివృద్ధి పనుల్లో పీడీ మున్నంగి వెంకట సుబ్బారావు స్వయంగా పాల్గొంటున్నారు. క్యూరింగ్ పనులు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. హెచ్.ఎం కృష్ణానాయక్, గ్రామస్థులు వడ్లమూడి నాగేశ్వరరావు, మున్నంగి శ్రీనివాసరావు తమవంతు సహకారం అందిస్తున్నారు.

'మేదరి' చిత్రానికి గుర్తింపు

వినుకొండ, న్యూస్‌టుడే: హైదరాబాద్ జేఎన్‌టీయూ, నెహ్రూ ఆర్ట్ గ్యాలరీ క్రియేటివ్ హార్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మాస్టర్ స్ట్రోక్స్ జాతీయ చిత్రకళా ప్రదర్శనలో వజ్రగిరి జెస్టిస్ గీసిన 'మహేంద్రమాత మేదరి' చిత్రానికి గోల్డెన్ స్ట్రోక్ అవార్డు లభించింది. జాతీయ చిత్రకారులు దాకోజు శివప్రసాద్, నటుడు సుబ్బు తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.

నిబంధనలకు పాతర.. నియామకాల జాతర

స్తూపం సెంటర్ (వినుకొండ), న్యూస్‌టుడే: వినుకొండ పురపాలక సంఘంలో పాలకవర్గానికి తెలియకుండా అధికారులు అడ్డగోలుగా పొరుగు సేవల సిబ్బంది నియామకాలు చేశారు. పురపాలికకు ఆర్థికభారం అనే ఆలోచన లేకుండా ఇష్టానుసారం వ్యవహరించారు. దీంతో ఏడాదికి సుమారు రూ.కోటి పైగా అదనంగా ఖర్చవుతోంది. ఈ వ్యవహారంలో రూ.లక్షల్లో నగదు చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి. ఇందులో కీలకంగా వ్యవహరించిన ముఖ్య అధికారి బదిలీ కావడంతో గుట్టుచప్పుడు కాకుండా నడిచిన ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

ప్రభుత్వ అనుమతుల ఆసరాగా..

మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం, విద్యుత్తు, ఇంజినీరింగ్ విభాగాల్లో అవసరమైన సిబ్బందిని పొరుగు సేవల కింద నియమించేందుకు ప్రభుత్వం అనుమతించింది. వారికి ప్రతి నెలా వేతనాలను సాధారణ పద్దు (జనరల్‌ఫండ్)కింద చెల్లిస్తారు. ఆదాయం, అవసరాలను బేరీజు వేసుకొని అవసరాన్ని బట్టి కొత్త వారి నియామకానికి మున్సిపల్ పాలకవర్గం తీర్మానించిన తర్వాత జిల్లా కలెక్టర్ పరిశీలించి ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్ సర్వీసెస్(ఆప్కాస్)కు సిఫారసు చేస్తారు. ఈ నిబంధన వినుకొండలో పాటించలేదు.

పాలక వర్గానికి తెలియకుండానే..

పురపాలక సంఘం పాలకవర్గాన్ని తోసిరాజని నిబంధనల్లో ఉన్న వెసులుబాటును అవకాశంగా మలచుకుని మున్సిపాలిటీ కీలక అధికారి ఉన్నతస్థాయిలో చక్రం తిప్పారు. అక్కడ నుంచి ఆమోదం తెచ్చుకొని ఇష్టానుసారం నియామకాలకు తెరదీశారు. గత ఏడాదిలో మూడు విడతలలో 45

పురపాలికపై అదనపు భారం

మందిని కొత్తగా నియమించారు. దీంతో నెలకు రూ.9లక్షల వంతున అదనంగా ఏడాదికి రూ.1.08కోట్లు వేతన భారం పడుతుంది. వీరితో పాటు దినసరి వేతనం కింద మెప్మా ద్వారా టౌన్ లెవల్ ఫెడరేషన్ (టీఎల్‌ఎఫ్)కింద మరో 19 మందిని నియమించారు. ఇది చాలదన్నట్లు ఇటీవల మరో 35 మందిని కొత్తగా నియమించేందుకు దస్త్రం సిద్ధం చేయగా మున్సిపల్ ముఖ్యనేత చొరవతో ఆపేయించారు. ఇంతలో కీలక అధికారికి స్థానచలనం కలగడంతో లొసుగులు రచ్చకెక్కాయి.

కౌన్సిల్ తీర్మానం లేదు

ఈ విషయమై మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ కొత్త నియామకాలకు కౌన్సిల్ తీర్మానం లేదన్నారు. అన్ని అంశాలను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దృష్టికి తెచ్చి ఆయన సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అన్ని రోజులూ.. ఒకేలా ఉండవు

వినుకొండ: సెల్‌ఫోన్ మాట్లాడుతూ..

రహదారి భద్రత నిబంధనలు పాటించాలని, శిరస్త్రాణం ధరించి ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కొందరు పట్టించుకోవడం లేదు. కొందరు వాహనం నడుపుతూనే సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. నరసరావుపేటలో కొందరు బాలురు పరిమితికి మించి ద్విచక్ర వాహనంపై దూసుకెళుతున్నారు. అకస్మాత్తుగా బ్రేకులు వేసి విన్యాసాలు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. ఈ జోరులో అదుపుతప్పి ప్రాణాల మీదకు తెచ్చుకోవటమే కాక ఎదుటివారికి ముప్పుగా పరిణమిస్తున్నారు. ఈ విషయాన్ని నరసరావుపేట ఒకటో పట్టణ ఎస్సై అరుణ దృష్టికి తేగా వాహన తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, వినుకొండ, నరసరావుపేట టౌన్**

నరసరావుపేట: పరిమితికి మించి

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

శిరస్త్రాణంతో ప్రాణ రక్షణ

హెల్మెట్లు అందజేస్తున్న సీఐ అచ్చయ్య

అమరావతి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, అదే ప్రాణానికి రక్షణగా ఉంటుందని సీఐ అచ్చయ్య తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం అమరావతిలో ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. కొందరితో హెల్మెట్లు కొనుగోలు చేయించి, అందజేశారు. ఎస్సై రాజశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ పోల్‌రాజు పాల్గొన్నారు.

నృత్యంలో ప్రథమం

బహుమతి అందుకుంటున్న లక్ష్మీభార్గవి, గీతిక

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: కొండవీడు ఫెస్ట్-2026లో భాగంగా నిర్వహించిన నృత్య పోటీలో మండలంలోని మాదల మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు పి.లక్ష్మీభార్గవి, కె.గీతికలో ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని కలెక్టర్ కృతికా శుక్లా, జీసీడీవో రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీసునీత అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? వీధి దీపాలు నిరంతరంగా వెలుగుతుండటంతో కొన్ని రోజులకే వాటికి కాలం చెల్లిపోతోంది. - **సాంబశివరావు, ఇనిమెట్ల**

✔ ఆన్, ఆఫ్ చేసేలా రెండు బజార్లను కలిపి యూసీబీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తాం. - **వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, రాజుపాలెం.**

? పట్టణంలోని శ్రీరామపురం ప్రధాన రోడ్డులో చెత్త సేకరణ చేయడం లేదు. రోడ్డుకు ఇరువైపులా చెత్త పేరుకుపోతోంది. - **సుబ్బారావు, గురజాల**

✔ ఇరువైపులా చెత్త తొలగిస్తాం. బండి వచ్చిన సమయంలో కాలనీవాసులు చెత్త వేయాలి. - **శివన్నారాయణరావు, కమిషనరు - న్యూస్‌టుడే, గురజాల**

తాగునీటి కష్టాలు తీరనున్నాయ్

శివాలయం ఏరియా, బెల్లంకొండ డొంక, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వంలో లైమ్‌సిటీలోని తాగునీటి పథకానికి మంచిరోజులు రానున్నాయి. ఇంటింటికి తాగునీటి సరఫరాకు వివిధ గ్రాంటుల నుంచి రూ.205.44 కోట్లు మంజూరయ్యాయి. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు ఫండ్ రూ.177.67 కోట్లు, అమృత్-2 పథకం ద్వారా రూ.27.57 కోట్లు కేటాయించారు. టెండరు ప్రక్రియ పూర్తయింది. త్వరలో నిర్మాణం పనులు చేపట్టనున్నారు. గోవిందాపురం కృష్ణానది నుంచి పట్టణానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైనుకు పదేపదే లీకులు పడుతున్నాయి. నది నుంచి నీటిని ఎత్తిపోయడానికి విద్యుత్తు బిల్లులు తడిసిమోపెడు అవుతున్నాయి. దీంతో బుగ్గ వాగు నుంచి పట్టణానికి పైపులైను ఏర్పాటు చేసి, గ్రావిటీ ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు. గత వైకాపా ప్రభుత్వం పట్టణంలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకు పనులు చేపట్టినా పునాదుల్లోనే నిలిచిపోయాయి. కొంత భాగంలోనే కుళాయిలు ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తాగునీటి పథకానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చారు.

పునాదుల్లోనే నిలిచిన ఓవర్‌హెడ్ ట్యాంకు

ఏయే పనులు చేస్తున్నారంటే..

బుగ్గ వాగు వద్ద ఇన్‌టెక్‌వెల్ రూ.1.38 కోట్లతో, అక్కడి నుంచి పట్టణానికి గ్రావిటీ ద్వారా నీరు రావడానికి 250 కేఎల్ సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ ట్యాంకును రూ.1.96 కోట్లతో చేపట్టనున్నారు. వాగు నుంచి పంపింగ్ లైన్, గ్రావిటీ లైన్ రూ.74.99 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. పట్టణంలోని మార్కెట్‌యార్డు, రోడ్లు భవనాల అతిథి గృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓవర్‌హెడ్ ట్యాంకులు రూ.7.83 కోట్లతో నిర్మించనున్నారు. పట్టణంలో పంపింగ్ లైన్ రూ.2.64 కోట్లతో చేపట్టనున్నారు. ఎనిమిది జోన్లలో 24,729 మీటర్ల పరిధిలో సరఫరాకు పైపులైన్, ఇంటింటికి కుళాయిల ఏర్పాటుకు రూ.8 కోట్లు వచ్చాయి. ఇవి కాకుండా పంపుహౌస్‌లు, మోటార్లు, కాఫర్‌డామ్‌ల నిర్మాణం చేయనున్నారు. వీకర్స్‌కాలనీల్లో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయడానికి, టిడ్కో గృహాలకు తాగునీటి సరఫరాకు రూ.27.58 కోట్లతో పనులు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఖోఖో పోటీల్లో ప్రతిభ

విద్యార్థులతో ఉపాధ్యాయులు

కారంపూడి, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నకరికల్లు మండలం చల్లగుండ్లలో నిర్వహించిన కన్నెగంటి హనుమంతు స్మారక జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ఒప్పిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. బాలుర విభాగంలో తృతీయ స్థానం సాధించారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించి, పతకాలు, జ్ఞాపికలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు శౌరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.

పింఛను ఇప్పించండయ్యా

అర్జీ స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ వాణి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: తనకు పింఛను ఇప్పించాలంటూ గొబ్బూరి అప్పయ్య అనే వృద్ధుడు కోరారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికలో జమ్మలమడక గ్రామానికి చెందిన అప్పయ్య డిప్యూటీ తహసీల్దార్ వాణికి అర్జీ ఇచ్చారు. తనకు 70 ఏళ్లు వస్తున్నా పింఛను రావడం లేదని, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని విన్నవించారు. అలాగే పలువురు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టరు అనిల్ కుమార్, వీఆర్వోలు ఉమాదేవి, అనిత, అంజి పాల్గొన్నారు.

పోస్టు కార్డుల ఉద్యమం

పోస్టు కార్డులను బాక్స్‌లో వేస్తున్న యూటీఎఫ్ నాయకులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పన్నెండవ పీఆర్సీ, హామీల అమలు తదితర డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు యూటీఎఫ్ నాయకులు పోస్టు కార్డులు పంపారు. తమ సమస్యలను పోస్టు కార్డుపై రాసి, పట్టణంలోని తపాలా కార్యాలయంలోని బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాసింపీరా, శ్రీనివాసరావు, జమాల్, చంద్రశేఖర్, ప్రసాదరావు, దాసు, ప్రసాద్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నాయకులు శౌరిరెడ్డి, అహమ్మద్, పూర్ణచంద్రరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం అంధకారం

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రమేష్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు వినియోగిస్తే జీవితం అంధకారం అవుతుందని పట్టణ ఎస్సై రమేష్ తెలిపారు. సోమవారం పల్నాడు జూనియర్ కాలేజీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం అవుతుందని, శారీరక, మానసిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయొద్దన్నారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నాగూర్ వలి, ప్రిన్సిపల్ భాస్కర్ పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల పందేలు

దుర్గి: దుర్గిలో రెండోరోజు ఎడ్ల పందేలు హోరాహోరీగా సాగాయి. సోమవారం ఆరుపళ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఎంఈవో వీరయ్య చౌదరి ప్రారంభించారు. 8 జతల ఎడ్లు పాల్గొన్నాయి. న్యాయనిర్ణేతలుగా శ్రీను, బండ్ల ప్రసాద్, సుబ్బారెడ్డి వ్యవహరించారు.

మాచవరంలో నేటి నుంచి..

మాచవరం: మాచవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్యస్వామి కల్యాణోత్సవం పురస్కరించుకుని మంగళవారం నుంచి జాతీయ స్థాయి ఎడ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు.

మార్చి 8 నుంచి ఆకులగణపవరంలో..

ఆకులగణపవరం(రాజుపాలెం): ఆకులగణపవరంలోని ప్రసన్నాంజనేయస్వామి జయంత్యుత్సవాలను పురస్కరించుకుని మార్చి 8 నుంచి 11 వరకు జాతీయ స్థాయి ఎడ్లపందేలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

జోరుగా ప్రభల నిర్మాణం

నరసరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభల నిర్మాణ పనుల్లో ప్రజలు నిమగ్నమయ్యారు. కాకాని, పెట్లూరివారిపాలెం, ఉప్పలపాడు, గోనెపూడి, చింతలపాలెం, కొత్తపాలెం, గురవాయపాలెం, యల్లమంద గ్రామాల్లో ప్రభలు నిర్మిస్తున్నారు. 13వ తేదీ నాటికి ప్రభలు నిలబెట్టి పూజలు నిర్వహించాలన్న సంకల్పంతో చురుగ్గా పనులు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీతిరుపతమ్మ తిరునాళ్ల

పూజలు చేస్తున్న పండితులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గామాలపాడులో లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య ఆలయ తిరునాళ్ల సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి కల్యాణం కనుల పండువగా సాగింది. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్థుల సహకారంతో అన్నదానం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పల్లకిపై ఊరేగించారు.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

పిడుగురాళ్లలో వామపక్ష నాయకుల ప్రదర్శన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. రోడ్లు భవనాల అతిథిగృహం నుంచి మార్కెట్‌యార్డు దాకా ర్యాలీ చేశారు. సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాసరావు, రాంబాబు, చెన్నయ్య, బాలయ్య, వెంకటేశ్వర్లు, బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణం: ఈ నెల 12న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొమెర వెంకట్రావు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బెల్లంకొండ, న్యూస్‌టుడే: ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రవిబాబు, మండల కార్యదర్శి పుల్లారావు పిలుపునిచ్చారు. చంద్రాజుపాలెం పీహెచ్‌సీ పరిధిలోని ఆశ వర్కర్లు సమ్మెలో పాల్గొంటున్నట్లు వైద్యాధికారికి నోటీసు అందజేశారు.

అచ్చంపేట: స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు చిన్నప్రసాద్, చంద్రం, సీపీఐ, సీపీఎం నాయకులు మస్తాన్, హనుమంతరావు పాల్గొన్నారు.

సబ్ జైలులో తనిఖీలు

రికార్డులు పరిశీలిస్తున్న న్యాయమూర్తి జియాఉద్దీన్

గురజాల, న్యూస్‌టుడే: గురజాల సబ్ జైలును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జియాఉద్దీన్ సోమవారం తనిఖీ చేశారు. జైలులోని నిందితులతో మాట్లాడారు. న్యాయవాదుల అవసరం ఉందా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం, వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రవల్లిక, న్యాయవాది ప్రభుదాసు, జైలు సూపరింటెండెంట్ రామారావు పాల్గొన్నారు.

రైతన్నా.. నిర్లక్ష్యమేల?

విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రయోజనాలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాయితీలు, ప్రోత్సాహకాలు నేరుగా రైతులకే అందించేలా కేంద్ర ప్రభుత్వం విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వాలని సంకల్పించింది. ఆధార్, అపార్ తరహాలోనే అన్నదాతకో ప్రత్యేక గుర్తింపు దీనిద్వారా ఉంటుంది. రాబోయే రోజుల్లో ఫార్మర్ రిజిస్ట్రీతోనే సంక్షేమ ఫలాలు అందిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నాయి. కొందరు ఫార్మర్ రిజిస్ట్రీకి దూరంగా ఉన్నారు. దీనికి అవగాహనలేమి, నిర్లక్ష్యం కారణాలుగా ఉన్నాయి.

❖ ఫార్మర్ రిజిస్ట్రీతో రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఆ సంఖ్యతో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, ఉత్పత్తుల విక్రయం, బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు, అన్నిరకాల సంక్షేమ ఫలాల్ని అందజేస్తారు.

రిజిస్ట్రేషన్ సులువే..

గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. పాసుపుస్తకం లేదా భూమి హక్కు పత్రం, ఆధార్ కార్డు నంబరు, ఆధార్‌తో అనుసంధానమైన చరవాణి తీసుకెళ్తే సరిపోతుంది. నమోదైన వెంటనే రైతు చరవాణికి 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీ-సేవా కేంద్రాల్లో స్మార్ట్ కార్డు డౌన్‌లోడ్ చేయించుకోవచ్చు.

❖ జిల్లాలో అత్యల్పంగా రాజుపాలెం మండలంలో 9,285 మంది రైతులకు 6,191 మంది (66.7 శాతం), పిడుగురాళ్ల మండలంలో 1,2275 మందికి 8,194 (66.8 శాతం), కారంపూడిలో 8,345 మందికి 5,605 (67.2), దాచేపల్లి మండలంలో 11,176 మందికి 7,900 (70.7) శాతం మంది నమోదయ్యారు.

❖ అత్యధికంగా పెదకూరపాడు మండలంలో 10,196 మందికి 9,199 మంది (90.2 శాతం), ముప్పాళ్లలో 8,555 మందికి 7,575 (88.5 శాతం), రెంటచింతల మండలంలో 7,602 మందికి 6,721 (88.4 శాతం) నమోదయ్యారు. ఫార్మర్ రిజిస్ట్రీతో ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి శతశాతం నమోదు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు 'న్యూస్‌టుడే' బృందంతో చెప్పారు.

పరిమితుల్లేవు.. పైసలే ముఖ్యం

కృష్ణానది నుంచి రాత్రి పూట టిప్పర్లలో పరిమితికి మించి ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. 30 టన్నుల మేర తరలింపునకు అనుమతి తీసుకుని 40 నుంచి 45 టన్నులకు పైగా లోడ్ చేసి యథేచ్ఛగా తరలిస్తున్నారు. నిత్యం వందలాది టిప్పర్లు సత్తెనపల్లి-అమరావతి కాలచక్ర రహదారిలో తిరుగుతుండటంతో రహదారులు ధ్వంసమవుతున్నాయి. రవాణాశాఖ అధికారులు, పోలీసులు దృష్టి సారించి ఇసుక రవాణాలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పెదకూరపాడు**

పచ్చదనం.. ఆహ్లాదం

జలాశయాలు నిండి సాగర్ కాలువలకు నీరు పుష్కలంగా రావడంతో ఈ ఏడాది రబీలో వరి సాగు విస్తారంగా చేపట్టారు. పైర్లన్నీ ఏపుగా పెరిగి పచ్చదనంతో పల్లెసీమలు కళకళలాడుతున్నాయి. మాచర్ల-గుంటూరు మార్గంలో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే పైవంతెన నుంచి పచ్చగా.. ఆహ్లాదకరంగా కనిపిస్తున్న మాగాణి భూములివీ..

- **న్యూస్‌టుడే (కోటనెమలిపురి), రాజుపాలెం**

అయిదు తరగతులకు.. ఒక్కరే ఉపాధ్యాయుడు

గురజాల మండలం దైద ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 37 మంది విద్యార్థులు చదువుతున్నారు. మూడు గదులున్నాయి. అయితే అన్ని తరగతులకు ఒక్క ఉపాధ్యాయుడే పాఠాలు చెప్పాల్సి వస్తోంది. ఆయన సెలవు పెడితే ఇతర పాఠశాలల నుంచి సర్దుబాటు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు మరుగుదొడ్ల సమస్య ఉంది. ప్రహరీ లేకపోవడంతో చిన్నారులకు రక్షణ కరవైంది.

- **న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

వేతనాలు పెంచాల్సిందే

నిరసన తెలుపుతున్న కార్మికులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: గామాలపాడు గ్రామ పరిధిలోని ఆంధ్ర సిమెంట్స్ (సాగర్ గ్రూప్) పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వేతనాల పెంపు కోరుతూ సోమవారం ఆందోళన చేపట్టారు. మూడేళ్లుగా ఒకే వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో కుటుంబ పోషణ కష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలోని కాంట్రాక్ట్ కార్యాలయం ఎదుట కార్మికులు బైఠాయించి తమ సమస్యలను యాజమాన్యానికి వినిపించారు. కనీస వేతనాలతో పాటు అదనపు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కాంట్రాక్ట్ యజమాని రవీంద్రారెడ్డిని వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. అదనపు వేతనాలు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారమే బలం

గర్భిణికి పౌష్టికాహారం అందిస్తున్న జనచైతన్య సమితి ప్రతినిధులు

అమరావతి, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, అదే బలమని వైద్యుడు వీరాంజనేయులు అన్నారు. సోమవారం అమరావతిలోని కమ్యూనిటీ వైద్యశాలలో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని వారికి సూచించారు. సమితి ప్రతినిధులు పూర్ణ, సాంబశివరావు, బెన్నిబాబు, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెదకూరపాడు: వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. పెదకూరపాడు సీహెచ్‌సీ, 75త్యాళ్లూరు పీహెచ్‌సీలో పంపిణీ చేశారు. వైద్యుడు వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కిరణ్ పాల్గొన్నారు.

శనగకు కొమ్మకుళ్లు తెగులు

రెంటచింతలలో సాగైన పంట

రెంటచింతల, న్యూస్‌టుడే: పత్తి, మిర్చి పంటల సాగులో ఆర్థికంగా నష్టపోయిన అన్నదాతలు ప్రత్యామ్నాయ పంటగా కొన్నేళ్లుగా బుడ్డ శనగ పంటను సాగు చేస్తున్నారు. మండలంలో సుమారు 2 వేల ఎకరాల్లో ఈ ఏడాది సాగైంది. చాలామంది ప్రైవేట్ డీలర్ల నుంచి విత్తనం కొనుగోలు చేశారు. ఎకరాకు రూ.15 వేల చొప్పున కౌలుకు తీసుకున్నారు. ఇప్పటివరకు సుమారు రూ.40 వేల పెట్టుబడి పెట్టారు. కోత దశకు చేరిన పంటకు కొమ్మకుళ్లు తెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడిపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. రైతుల సమస్యను ఏవో లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా కొమ్మకుళ్లు తెగులు నివారణకు ఎకరాకు 2 కిలోల ట్రైకడెర్మావిరిడి, 100 కిలోల పశువుల ఎరువు కలిపి 7 రోజులపాటు మాగపెట్టి పొలంలో చల్లాలన్నారు. ఉద్ధృతి పెరిగితే లీటరు నీటికి 3 గ్రాముల బ్లైటెక్స్, 0.1 గ్రాము ప్లాంటోమైసిన్ కలిపి పిచికారీ చేస్తూ నివారించుకోవచ్చని సూచించారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తున్నారని, దీంతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ వేణుబాబు, తెదేపా నాయకులు సైదయ్య, నాగిరెడ్డి, అనిల్, సాయి పాల్గొన్నారు.

దాడి ఘటనలో అయిదుగురిపై కేసు

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరానికి చెందిన శ్రీనివాసరావుపై ఈనెల 7న దాడి జరిగింది. ఆయన రెస్టారెంటులో బిర్యాని పార్శిల్ చేయిస్తుండగా పాత కక్షలు మనసులో పెట్టుకుని, గ్రామానికే చెందిన మున్నా మరో నలుగురు కలిసి అతడిపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

శివారు.. పట్టించుకోరు!

గురజాల, మాచర్ల, పిడుగురాళ్ల, దాచేపల్లి, న్యూస్‌టుడే

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని శివారు కాలనీల్లో సమస్యలు తీరడం లేదు. కూటమి ప్రభుత్వం పట్టణాభివృద్ధిపై దృష్టి సారిస్తున్నా.. శివారు ప్రాంతాల గురించి పట్టించుకోవడం లేదు. పన్నులు చెల్లిస్తున్నా తమపై శీతకన్ను వేస్తున్నారని అక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ప్రధానంగా పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. రోడ్లు, మురుగు కాలువలు సక్రమంగా లేవు. చెత్త సేకరణ ఊసేలేదు. తాగునీటి సమస్య వెంటాడుతోంది. ఇళ్ల మధ్య, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిచెట్లు పెరిగి అపరిశుభ్రంగా మారింది. వీధి దీపాలు లేవు. విషపురుగుల సంచారంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు.

ఎక్కడెక్కడ.. ఏయే కాలనీలు.. ☛ మాచర్ల పట్టణంలో వినాయకుని గుట్ట, ఆజాద్‌నగర్, చెన్నకేశవుని నగర్, ఎరుకుల కాలనీ, కళాకారుల కాలనీ తదితర ప్రాంతాల్లో సమస్యలు ఉన్నాయి. కళాకారుల కాలనీలో 400 ఇళ్లు ఉన్నా, సరైన విద్యుత్తు సౌకర్యం లేదు. కొత్తపల్లి జంక్షన్‌లో 200 ఇళ్లు ఉన్నాయి. ఇక్కడ రోడ్డు సదుపాయం లేదు.

☛ గురజాల నగర పంచాయతీ పరిధిలోని మేదర కాలనీ, వికలాంగుల కాలనీ, చెరువు కట్ట ప్రాంతాల్లో రోడ్లు, వీధి దీపాలు, మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.

☛ దాచేపల్లిలోని దుర్గాభవాని కాలనీ, ఇరికేపల్లి ఎస్సీ కాలనీ, అంజనాపురం కాలనీ, చేపల గడ్డ బజారులో ఇబ్బందులు ఉన్నాయి. దుర్గాభవాని కాలనీలో రోడ్డు, మురుగు సమస్య ఉంది. గతంలో అంజనాపురం కాలనీలో తాగునీటి కలుషితంతో పలువురు అనారోగ్యానికి గురయ్యారు.

☛ పిడుగురాళ్లలోని సుందరయ్య కాలనీలో 200 పైగా ఇళ్లు ఉన్నాయి. రోడ్లు, తాగునీటి సమస్యలు తాండవిస్తున్నాయి. మంగళకుంటలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఉన్నాయి. ఆదర్శకాలనీలో 300 గృహాలు ఉన్నా సరైన వసతులు లేవు.

విద్యుత్తు సౌకర్యం లేని మాచర్ల కళాకారుల కాలనీ

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని ఓ ప్రేమ జంట మాచర్ల పట్టణ పోలీసులను ఆశ్రయించారు. సోమవారం పట్టణంలోని కోడెల శివప్రసాద్ కాలనీకి చెందిన యువతి, యువకుడు ప్రేమ వివాహం చేసుకుని, పోలీసులను ఆశ్రయించారు. దీంతో పట్టణ ఎస్సై రమేష్ ఇరువురి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ప్రథమ వర్ధంతి
(10-02-2026)
ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి దైవ సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... సదా మీ మధురస్మృతులను స్మరించుకుంటూ...

మరణం: 21-02-2025
కీ॥శే॥ ధరణికోట శేషవేణి గారు
W/o ధరణికోట సుబ్రహ్మణ్యం

కుమార్తెలు - అల్లుళ్ళు
Dr.ధరణికోట వకుళాదేవి B.Com, B.Ed, LLB, - పినపాల నాగరాజు B.A
ధరణికోట పద్మ B.Com, B.Ed - అళహరి వేణు
కుమారుడు - కోడలు
ధరణికోట బాలాజీ (లేటు) - మల్లేశ్వరి

డా॥ చదలవాడ అరవిందబాబు
శాసనసభ్యులు, నరసరావుపేట

ప్రథమ వర్ధంతి : ది. 10-02-2026, సత్తెనపల్లి వేణుగోపాలస్వామి గుడి దగ్గర శ్రీ మాడా విశ్వేశ్వర కళ్యాణ మండపము నందు జరుగును.

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

అమృతమూర్తికి శ్రద్ధాంజలి
మంచికి మారుపేరుగా, మానవత్వానికి పెన్నిధిగా, అందరి మన్ననలు పొంది, మా అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన మీరు స్వర్గస్తులైనందుకు మిక్కిలి చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో
భార్య: శ్రీమతి మిర్యాల లక్ష్మి
జననం: 01-07-1950 మరణం: 30-01-2026
కీ॥శే॥ మిర్యాల లక్ష్మునాయుడు గారు
రిటైర్డ్ శాండీ ఇన్‌స్పెక్టర్ (G.C.C.)
మజ్జిగౌరీ కోలనీ, వెంకంపేట (గ్రామం)
పార్వతీపురం (మండలం)
కుమారులు - కోడళ్లు - మనుమడు/మనుమరాలు
మిర్యాల రమేష్‌నాయుడు - శ్రీమతి లక్ష్మి - లక్ష్మీవెంకటపార్థవనాయుడు
మిర్యాల సురేష్‌నాయుడు - శ్రీమతి సరస్వతి - లాక్ష్యశ్రీ
కుమార్తె - అల్లుడు - మనుమడు
శ్రీమతి నాగిరెడ్డి సునీత - నాగిరెడ్డి ధనంజయనాయుడు - చతుర్ ఆదిత్యనాయుడు
మరియు కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: తే 10-02-2026 దీన మంగళవారం నాడు మజ్జిగౌరీకోలనీ, పాత శ్రీధర్ పబ్లిక్‌స్కూల్ రోడ్‌లో మా స్వగృహం నందు జరుగును.

నేడు పోలమాంబ మూడోవారం జాతర

మక్కువ, న్యూస్‌టుడే: గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శంబర పోలమాంబ అమ్మవారి మూడో వారం జాతర మంగళవారం జరగనుంది. వనంగుడి, చదురుగుడి ఆలయాల్లో భక్తులు దర్శించుకునేందుకు క్యూలైన్లతో పాటు ఉచిత ప్రసాదం, మంచినీళ్లు, చిన్నారులకు పాలు అందించే ఏర్పాట్లు చేసినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. పోలీసు బందోబస్తు ఉంటుందని ఎస్సై వెంకటరమణ తెలిపారు.

కాబోయే అమ్మ..
కడుపునిండా తినమ్మా

పులిహోరా.. పప్పన్నం.. పచ్చడి.. రెండు కూరలు.. వేరుసెనగ ఉండ.. అప్పడం.. ప్లేటు నిండా ఆహారం గర్భిణుల కడుపు నింపుతోంది. విషయం ఏమిటంటే.. ప్రతినెలా తొమ్మిదో తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజనలో భాగంగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులను పరీక్షిస్తున్నారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం సోమవారం 35 మంది గర్భిణులు వచ్చారు. వీరితోపాటు సహాయకులుగా వచ్చిన వారికి స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఇలా పౌష్టికాహారం అందించారు. బురదవెంకటాపురం గ్రామానికి చెందిన శ్రీహరి దంపతుల సహకారంతో గత 20 నెలల నుంచి ఇలా భోజనం పెడుతున్నారు.
– న్యూస్‌టుడే, గరుగుబిల్లి



వెలుగు వెనక చీకటి కోణం

- ఇళ్లు లేనిచోట విద్యుత్తు లైన్ల ఏర్పాటు
- గత ప్రభుత్వ నిర్వాకంతో రూ.కోట్ల వృథా

న్యూస్‌టుడే, సాలూరు

ఇళ్లు కాదు ఊళ్లు కడతామంటూ గొప్పలు చెప్పారు.. ఉన్న నిధులన్నీ ఊడ్చేశారు. గత వైకాపా ప్రభుత్వం అనాలోచిత పనులతో రూ.కోట్ల నిధులు వృథా అయ్యాయి. నిర్మాణానికి అనువుగా లేనిచోట స్థలాలు కేటాయించారు. అవసరమైన చోట కనీసం నీరు, రోడ్డు సౌకర్యం కల్పించలేదు. అవసరం లేకపోయినా మరికొన్నిచోట విద్యుత్తు సౌకర్యం కల్పించి ప్రజాధనం వృథా చేశారు. అయిదేళ్లు మాటలే తప్ప.. పేదలకు సొంత గూడు కల్పించలేకపోయారు.

నెలిపర్తి-3 లేఅవుట్‌లో ఇళ్లు లేనిచోట వేసిన స్తంభాలు, వెలుగుతున్న దీపాలు

సాలూరు పట్టణంలో ఎనిమిది లేఅవుట్లలో 2,680 ప్లాట్లు వేశారు. గుమడాం-1లో 53 ప్లాట్లలో నాలుగు, గుమడాం-3లో 51కి 40, గుమడాం-4లో 171 స్థలాలు కేటాయించగా పదిళ్లు నిర్మించారు. గుమడాం-5లో 1,337 స్థలాల్లో ఏడే నిర్మాణాలు జరిగాయి. మిగిలినవి పునాదుల్లోనే దర్శనమిస్తున్నాయి. లబ్ధిదారులెవరూ ఇక్కడ ఉండటం లేదు. ఇళ్లకు విద్యుత్తు పేరిట.. 404 విద్యుత్తు స్తంభాలు, 11 కేవీ విద్యుత్తు లైన్ 1,045 మీటర్లు వేశారు. 100, 63, 16 కేవీ నియంత్రికలు 9 అమర్చారు. 7,062 మీటర్ల పొడవున ఎల్‌టీ-3, 5 లైన్లు వేశారు. 184 విద్యుత్తు దీపాలు కూడా వేశారు.


పునాదులే లేని గుమడాం-5 లేఅవుట్‌లో వేసిన స్తంభాలు, లైన్లు

★ నెలిపర్తి-1, 2, 3, లేఅవుట్లలో 1,058 స్థలాలు కేటాయించారు. 223 స్తంభాలు, 547 మీటర్ల 11 కేవీఏ లైన్, 9 నియంత్రికలు, 2580 మీటర్లు ఎల్‌టీ లైన్, 112 దీపాలు వేశారు. వీధి దీపాలకు థర్డ్ లైన్ లేకపోవడంతో నిరంతరం వెలుగుతున్నాయి.

పూర్తయినవి 350.. నివాసం 77

పట్టణ పరిధిలో 8 లేఅవుట్లలో కేవలం 76 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నాయి. పదుల సంఖ్యలో స్లాబ్, గోడల నిర్మాణ పనులు కాగా, మిగిలినవన్నీ పునాదుల్లోనే ఉన్నాయి. వైకాపాకు చెందిన కీలక నేతలే గుత్తేదారులు. ప్రజలు లేనిచోట సుమారు రూ.4.50 కోట్లు నిధులు ఖర్చు చేసి విద్యుత్తు సరఫరా చేసేందుకు పనులు చేశారు. గత ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్తు శాఖ ప్రాజెక్ట్స్ పరిధిలో పనులు జరిగాయని ఆ శాఖ ఏడీఈ ప్రసన్నకుమార్ తెలిపారు.

భూ హక్కు.. డబ్బిస్తేనే దక్కు

మ్యుటేషన్ చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే

రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల అడ్డగోలు దోపిడీ

'పార్వతీపురం మండలంలోని ఓ గ్రామ పరిధిలో ఉన్న జిరాయితీ భూమి తండ్రి మరణానంతరం నలుగురు కుమారులకు వారసత్వంగా సంక్రమించింది. ఆస్తి పంపకం పూర్తయింది. వారే సాగులో ఉన్నారు. వివాదాల్లేవు. ఆ భూమిని తమ పేరిట దస్త్రాల్లో మార్చాలని మ్యుటేషన్‌కు దరఖాస్తు చేశారు. తగిన ధ్రువపత్రాలు జత చేశారు. జాప్యం జరుగుతోందని వీఆర్వోను కలిశారు. ఎంతోకొంత ఇస్తే వేగంగా చేసే స్తానని అతడు నగదు డిమాండు చేశారు'.
–ఈనాడు, పార్వతీపురం మన్యం

'గంట్యాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఏడు నెలల క్రితం మరో అన్నదాత వద్ద భూమి కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆటో మ్యుటేషన్ చేశారు. 1-బీలో రెవెన్యూ సిబ్బంది నమోదు చేయలేదు. ఆన్‌లైన్‌లో విక్రయించిన వ్యక్తి పేరిటే చూపిస్తోంది. అధికారులను కలిసినా స్పందించడం లేదని బాధితుడు గగ్గోలు పెడుతున్నారు.'

వీరే కాదు.. జిల్లాలో చాలామందిది ఇదే పరిస్థితి. ప్రతివారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. రెవెన్యూ క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారు. అయినప్పటికీ న్యాయం జరగడం లేదు. దస్త్రాల్లో పేరు మార్పునకు కొందరు రెవెన్యూ సిబ్బంది దండిగా దోచేస్తున్నారు. ఒకరి నుంచి మరొకరికి భూ మార్పిడి జరిగినప్పుడు ఆన్‌లైన్‌లో ఆ వివరాల నమోదును మ్యుటేషన్ అంటారు. దీనికి పెద్దఎత్తున వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

కిందిస్థాయి నుంచీ..

- వీఆర్వోల నుంచి తహసీల్దార్ల వరకు భూముల విలువను బట్టి ముడుపులు డిమాండు చేస్తున్నారు. గతేడాది ముగ్గురు వీఆర్వోలు అనిశాకు పట్టుబడ్డారు. ఓ తహసీల్దారుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. అయినా మార్పు కనిపించడం లేదు.
- దరఖాస్తుల తిరస్కరణలో విజయనగరం జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉంది.
- ఒక్క జనవరిలో 3,224 దరఖాస్తులు రాగా.. 813 మాత్రమే పరిష్కరించారు.
- మన్యంలో 607 దరఖాస్తులకు 259 వరకు పెండింగ్‌లో ఉన్నాయి.
- విజయనగరంలోని 12 గ్రామాల్లో 2,965 పట్టాదారు పాసు పుస్తకాలు అందించాల్సి ఉండగా.. 90 శాతం ఇచ్చారు. మన్యంలోని 8 గ్రామాల్లో 2,093 పుస్తకాలను ఒక్క గ్రామంలోనే ఇచ్చారు. తప్పులు ఉండడం, జాయింట్ ఎల్‌పీఎంలు తదితర కారణాలతో జాప్యం జరుగుతోంది.

గతేడాది జూన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఇలా..

జిల్లా	విజయనగరం	మన్యం
దరఖాస్తులు	1,96,265	38,206
పరిష్కారం	1,26,585	29,755
తిరస్కరణ	65,823	7,861
పెండింగ్	3,857	590

గురిపెట్టి నేర్చుకుంటే వృత్తి నైపుణ్యం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో ప్రతిఒక్కరూ వృత్తిపరమైన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పర్చుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఫైరింగ్ సాధన సోమవారం జరిగింది. పోలీసు అధికారులు ఫైరింగ్ నైపుణ్యం మెరుగుపర్చుకొనేందుకు ఏటా శిక్షణ అందిస్తారు. ఏకాగ్రత, లక్ష్య ఛేదనపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, రక్షణ చర్యలు చేపట్టడంలో ఫైరింగ్ సాధన ఉపయోగపడుతుందన్నారు.

రైతేరాజు 6లో

విద్యలో ప్రథమం.. తలసిరిలో అధమం

సీఎం సమీక్షలో కొన్నింటికి ప్రశంసలు

వివిధ రంగాల్లో జిల్లా ఇంకా వెనకబాటే

ఈనాడు, పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే, పార్వతీపురం

రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సమష్టిగా పనిచేస్తే స్వర్ణాంధ్ర సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నుంచి మంత్రులు, శాఖల వారీగా అధికారులు, కలెక్టర్లకు సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేశారు. జిల్లా నుంచి కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టరు వైశాలి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. మన్యం జిల్లాకు సంబంధించి కొన్ని అంశాల్లో ప్రశంసించిన సీఎం.. మరికొన్ని అంశాల్లో పరిస్థితి చక్కదిద్దాలని ఆదేశించారు.

జీడీడీపీలో 27వ స్థానం

★ స్థూల జిల్లా దేశీయోత్పత్తి(జీడీడీపీ) జిల్లాల ఆర్థిక ప్రగతిని పోల్చడానికి ఉపయోగించే కీలక సూచిక. నిర్ణీత కాల వ్యవధిలో ఉత్పత్తయిన వస్తువులు, సేవల మార్కెట్ విలువల అంచనా వివరాల విడుదలపై చర్చించారు. జిల్లా 2024-25లో 16,072 కోట్ల ఉత్పత్తులు, 1.01 శాతం వృద్ధిరేటుతో రాష్ట్రంలో 27వ, 2025-26లో రూ.17,271 కోట్లతో 7.46 శాతం వృద్ధి రేటుతో అదే స్థానంలో కొనసాగుతోంది.

వివిధ రంగాల వృద్ధిలో.. వ్యవసాయం-అనుబంధం, పరిశ్రమలు, సేవా రంగాల వృద్ధిలో 26వ స్థానం దక్కింది.

నైపుణ్యంలోనూ వెనకబటే.. యువతకు నైపుణ్యం అందించడంలోనూ వెనకంజలోనే ఉంది. 2,668 మంది రిజిస్ట్రేషన్లతో రాష్ట్రంలో 24వ స్థానంలో నిలిచింది

తలసరి ఆదాయం.. 2024-25లో రూ.1,46,063, 2025-26లో రూ.1,56977 లతో రాష్ట్రంలో 28వ ర్యాంకుతో అట్టడుగు స్థానంలో నిలిచింది.

దూరదృశ్య శ్రవణ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు, మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కేంద్ర నిధుల వినియోగంలో ఎందుకిలా?

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల వినియోగంలో కొన్ని జిల్లాలు వెనుకబడ్డాయని, అందులో ఉమ్మడి జిల్లా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. 2019-24 మధ్య కాలంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి రూ.1062 కోట్లు వినియోగించకుండా జిల్లా నష్టపోయిందన్న వివరాలు ఉన్నాయి. మన్యం జిల్లాలోనూ ఆ అయిదేళ్లు ఇదే పరిస్థితి కొనసాగింది. అందుబాటులో నిధులున్నా ఖర్చు పెట్టకపోతే ఎలా అని ఉన్నతాధికారులను సీఎం ప్రశ్నించారు.

వసతిగృహ సంక్షేమం.. మీదే బాధ్యత

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తితే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రులదే బాధ్యత అని పరోక్షంగా హెచ్చరించారు. మూడు రోజుల క్రితం మన్యం జిల్లా రేగిడి గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందింది. దీంతోపాటు రెండు నెలల క్రితం కురుపాం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ముగ్గురు పచ్చకామెర్లతో మృత్యువాతపడిన అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ప్రస్తావించారు.

★ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు తగ్గుతున్నాయని, వాటిని పెంచాలని సూచించారు. ఈ అంశంలో విజయనగరం జిల్లా కంటే పార్వతీపురం మన్యం జిల్లా ప్రగతి దిశగా పయనిస్తోంది. కాగితాలపై లెక్కలు రాసి చెప్పడం కాదు.. వాస్తవాలు వెల్లడించాలని పరోక్షంగా జిల్లాల అధికారులను హెచ్చరించారు.

★ పదో తరగతి విద్యార్థులకు నాలుగు గ్రేడ్ల విభజన.. వంద రోజుల ప్రణాళిక అమలులో మన్యం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రీఫైనల్ పరీక్షల్లోనూ 87.04 ఉత్తీర్ణతతో మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని సీఎం ప్రశంసించారు.

జలాలు ఉన్నా.. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భూగర్భ జలాలు ఆశాజనకంగా ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. వేసవిలోనూ మూడు మీటర్ల లోపు నీరు అందుతోంది. భూగర్భ జలాల పెంపు ద్వారా ఆయా జిల్లాలకు రూ.కోట్లలో ఆదా అవుతుందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

యువతా రండి.. పారిశ్రామికవేత్తగా ఎదగండి

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఈఎస్‌డీపీ) సోమవారం ఎంవీజీఆర్ ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని యువత కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవగాహన కల్పిస్తారు. బీటెక్ తుది ఏడాది చదువుతున్నవారు పాల్గొన్నారు. 20 రోజుల పాటు ఉచితంగా కొనసాగించనున్నారు.

30 మంది చొప్పున..

జేఎన్‌టీయూజీవీ పరిధిలో 27 ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. ఒక్కో విద్యాలయం నుంచి 30 మందికి శిక్షణ ఇస్తున్నారు. 28 రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి రోజు 12 వరకు ప్రారంభమయ్యాయి. మిగిలిన బ్యాచ్‌లకు దశలవారీగా తరగతులు సాగుతాయి.

ప్రయోగాత్మకంగా..

కొత్త వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువ ఔత్సాహికులకు, ఆవిష్కర్తలకు ఉపయోగకరం. వ్యాపార ప్రణాళిక, ఆర్థిక అవగాహన, మార్కెట్ విశ్లేషణతో పాటు ఐవోటీ, వెబ్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతికత అంశాలపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తాం. దీంతో స్టార్టప్‌లకు బలమైన పునాది ఏర్పడుతుంది.
- వి.వి.సుబ్బారావు ఉపకులపతి, జి.జయసుమ, రిజిస్ట్రార్, జేఎన్‌టీయూజీవీ

అమృతమూర్తికి శ్రద్ధాంజలి
మంచికి మారుపేరుగా, మానవత్వానికి పెన్నిధిగా, అందరి మన్ననలు పొంది, మా అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడిన మీరు స్వర్గస్తులైనందుకు మిక్కిలి చింతిస్తూ.. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...
భార్య : శ్రీమతి బొంగు అన్నపూర్ణమ్మ
కీ॥శే॥ బొంగు రామమూర్తి నాయుడు గారు
మేనేజింగ్ డైరెక్టర్ : BJN Shopping Mall, పార్వతీపురం
నివాసం : శివ్వాం గ్రామం, గరుగుబిల్లి మండలం
మరణం : 30-01-2026
కుమారుడు - కోడలు - మనుమరాలు - మనుమడు
బొంగు జోగినాయుడు (Teacher) - శ్రీమతి జ్యోతిలక్ష్మి (Teacher) - వర్ష (MBBS), శశాంత్ (Inter)
కుమార్తె - అల్లుడు - మనుమరాలు - మనుమడు
శ్రీమతి కళావతి - కోట రామకృష్ణ - భాగ్యశ్రీ (MBBS), అజయ్‌కుమార్ (IIT)
మరియు కుటుంబసభ్యులు
పెద్దకర్మ : తే 10-02-2026దీన మంగళవారం నాడు శివ్వాం గ్రామంలో గరుగుబిల్లి (మండలం) మా స్వగృహము నందు జరుగును.

పర్యవేక్షకులపై పర్యవేక్షణ!

గిరిజన సంక్షేమ పాఠశాలలపై మరింత దృష్టి

వరుస ఘటనల నేపథ్యంలో చర్యలు

న్యూస్‌టుడే, పార్వతీపురం

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో వరుసగా చోటుచేసుకుంటున్న క్రమశిక్షణ రహిత ఘటనలతో పాలనా యంత్రాంగం కళ్లు తెరిచింది. డిప్యూటీ వార్డెన్ల వ్యవస్థను సమూలంగా మార్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సోమవారం ఉదయం ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులతో 'వెబ్ మీట్' నిర్వహించారు. ఈ సమయంలో కొందరు ప్రధానోపాధ్యాయులు, గురుకులాల ప్రిన్సిపాళ్లు అప్పటికి పాఠశాలలకు చేరని స్థితిని పీవో గుర్తించారు. ఇటువంటివి ఉపేక్షించబోమని హెచ్చరించారు.

రాత్రి బస తప్పనిసరి

ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి కచ్చితంగా ఒకరిద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధన ఉంది. దీన్ని కొన్నిచోట్ల అమలు చేస్తున్నా పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా మారింది. ఇక నుంచి ఐటీడీఏ పీవోనే నేరుగా పర్యవేక్షించనున్నారు. రాత్రి 9 గంటలకు, అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారిన తర్వాత ఉపాధ్యాయులకు వీడియో కాల్ చేసి పరిశీలిస్తామని సమావేశంలో వెల్లడించినట్లు ఉపాధ్యాయ సంఘాల ద్వారా తెలిసింది.

డిప్యూటీ వార్డెన్ల మార్పు?

డిప్యూటీ వార్డెన్లుగా పనిచేస్తున్న వారిని మార్చి, కొత్త వారికి బాధ్యతలను అప్పగించాలని అధికారులు భావిస్తున్నారు. పలు పాఠశాలలకు డిప్యూటీ వార్డెన్లుగా పనిచేస్తున్న వారు ఇతర బడుల నుంచి డిప్యుటేషనుపై వచ్చారు. దీనికోసం గి.సం. కార్యాలయంలో పైరవీలు చేసుకుంటున్నారు. ఇప్పటికే పని చేస్తున్న వారి స్థానాన్ని కొత్తవారికి ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ప్రతి విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. నీలకంఠాపురం ఘటనపై మంత్రి లోకేశ్ స్పందించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పలువురు డిప్యూటీ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులను కార్యాలయానికి పిలిచి పీవో ప్రత్యేకంగా మాట్లాడారు.

హాజరు పరిశీలనకు 'బృంద చిత్రాలు'

ఉపాధ్యాయుల హాజరును పరిశీలించేందుకు ఇప్పటికే యాప్‌ల ఆధారంగా నమోదు చేసే ప్రక్రియ అమలవుతోంది. దీంతోపాటుగా పాఠశాల ప్రారంభమయ్యే సమయానికి, తరగతులు ముగిసేటప్పుడు ఉపాధ్యాయులంతా బృందంగా ఫొటో తీసుకుని వాట్సప్‌లో సమర్పించాలని ఆదేశించినట్లు చెబుతున్నారు.

మన్యం ముస్తాబవుతోంది..

ఊయల, బెంచీలు.. ఈ చిత్రం చూస్తే ఇదేదో ఉద్యానంలా ఉంది కదూ? కానే కాదండోయ్.. కలెక్టర్ ప్రభాకరరెడ్డి పిలుపు మేరకు ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమంలో ఇలా రూపుదిద్దుకుంటోంది. గుమ్మలక్ష్మీపురం మండలం నోంద్రుకోనలో గిరిజనులంతా ఏకమై శ్రమదానంతో గ్రామాన్ని ఇలా తీర్చిదిద్దుకుంటున్నారు. వెదురు కర్రలతో తయారు చేసిన బెంచీలు, కంచెలు, చెత్త బుట్టలు, ఊయలలు ఆకట్టుకుంటున్నాయి. చిన్న ఆలోచన గ్రామం రూపురేఖలే మార్చేసింది. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

నవమాసాలు మోసే తల్లికి నెలకోసారి పరీక్ష!

పీఎం సురక్షిత మాతృత్వ యోజనలో భాగంగా ప్రతి నెలా తొమ్మిదో తేదీన ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లావ్యాప్తంగా పలు ఆసుపత్రుల్లో పరిశీలించగా.. అక్కడక్కడ గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల వివిధ స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో పరీక్షలకు వచ్చేవారికి భోజనం పెడుతున్నా పలుచోట్ల ఆకలితోనే ఇంటి ముఖం పడుతున్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి పరిస్థితిని చక్కదిద్దితే కాబోయే అమ్మకు సాంత్వన లభిస్తుంది.

సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో వేచి ఉన్న గర్భిణులు

సీతంపేట : సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో టిఫా స్కానింగ్ లేకపోవడంతో గర్భిణులు అవస్థలు పడుతున్నారు. పలువురు శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి, పాలకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తున్నారు. సోమవారం 47 మందికి పరీక్షలు చేశారు. మండలాల నుంచి ఎక్కువగా వస్తుండడంతో సరిపడా కుర్చీలు లేవు. ఆసుపత్రి పర్యవేక్షకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందిస్తున్నామని, ఇన్ పేషెంట్లుగా చేరిన వారికి మాత్రమే భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

జియ్యమ్మవలస: జియ్యమ్మవలస పీహెచ్‌సీలో వైద్యురాలు సాయి ప్రసన్న ఆధ్వర్యంలో సుమారు నలభై మంది గర్భిణులకు పరీక్షలు చేశారు. వీరికి పీహెచ్‌సీలో స్కానింగ్ యంత్రాలు లేకపోవడంతో సాధారణ పరీక్షలు చేస్తున్నారు.

పార్వతీపురం గ్రామీణం: బందలుప్పి పీహెచ్‌సీలో 30మంది వరకు గర్భిణిలకు వైద్యాధికారి శంకరరావు ఒక్కరే పరీక్షలు నిర్వహించారు. రెండో వైద్యుడు డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ఇటువంటి సమయాల్లో ఇబ్బంది అవుతోంది. దూర ప్రాంతాల నుంచి పరీక్షలకు వచ్చిన తమకు భోజనాలు ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని కోరారు.

చక్రధరుడి చక్రస్నానం

విజయనగరంలోని అయ్యన్నపేట అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. నిత్యారాధన, పంచామృతాలతో అభిషేకాలు, బాలభోగం నిర్వహించారు. చూర్ణోత్సవం, అష్టోత్తర శత కలశాభిషేకం వేడుకగా చేపట్టారు. అనంతరం శ్రీచక్రస్నానం, పుష్ప యాగోత్సవం సాగాయి. భక్తులు తరలివచ్చి, వెంకన్న స్వామిని దర్శించారు.
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై ఇప్పుడే 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

రైతు సంక్షేమమే ధ్యేయం

మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి

విజయనగరం కంటోన్మెంట్, డెంకాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా భాజపా కిసాన్ మోర్చా పని చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. గిట్టుబాటు ధరలు, సాగు నీటి సమస్య, ఎరువులు, విత్తనాల లభ్యత తదితర అంశాలపై సానుకూల దృక్పథంతో ఉందని చెప్పారు. మోర్చా జిల్లా అధ్యక్షుడు లోకాభిరామకోటి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ, ఏపీఐడీసీ డైరెక్టర్ కోటగిరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. * డెంకాడ మండలంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. కొత్త పథకంపై అవగాహన కల్పించారు. జిల్లా కార్యదర్శి కె. కృష్ణ, జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వచ్చే నెల 11 వరకు సెక్షన్ 30 అమలు చేస్తున్నామని ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు. పోలీసు శాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమన్నారు. ముందస్తు సమాచారం లేకుండా కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

చెరువును కప్పేసిన.. నిర్లక్ష్యం

చిత్రం చూసి ఇదేదో కొండ అనుకుంటున్నారా.. కాదండోయ్ పాలకొండ నగర పంచాయతీలోని చెరువు దుస్థితి ఇది. డంపింగ్‌యార్డు లేక పట్టణంలో సేకరించిన చెత్తను ఓనీ రహదారిలో ఉన్న ఈ చెరువులో పడేస్తున్నారు. రోజూ 13 టన్నుల వరకు చెత్త ఉత్పత్తవుతుండటంతో ఇలా కొండలా తయారైంది. అటుగా వెళ్లేవారు చెరువు కనిపించక ముక్కున వేలేసుకుంటున్నారు. చెత్తకు నిప్పు పెడుతుండడంతో సమీపంలో ఉంటున్న ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శాశ్వత డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. డంపింగ్‌యార్డుకు స్థలం కోసం పరిశీలిస్తున్నామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, పాలకొండ

శ్మశానం ఆక్రమణకు యత్నం

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న బొద్దాం, పోరాం గ్రామస్థులు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం గ్రామంలోని శ్మశానవాటికను ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని వివిధ కులాల వారు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. సర్వే నంబర్ 43ఏలో 47 సెంట్ల స్థలానికి రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించినప్పటికీ జేసీబీలతో చదును చేస్తున్నారని చెప్పారు. అడిగితే బెదిరిస్తున్నారని, అడ్డుకోవాలని కోరారు.

రుణాలివ్వాలి..

మెంటాడ మండలం పోరాం రెవెన్యూ పరిధిలో నివసిస్తున్న ఎస్సీ వర్గానికి చెందిన 200 కుటుంబాలకు సంబంధిత కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, ఏళ్ల నుంచి సాగుచేస్తున్న భూమిని అప్పగించి, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అంబేడ్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ● జిల్లాలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు దీక్ష చేపట్టారు. సకాలంలో ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని, వెంటనే స్పందించాలని వారు కోరారు.

కొడిశలు గుర్తించు.. ప్రమాదాన్ని తప్పించు

రేగిడి, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పశువుల్లో కొడిశలు నిర్ధారించారు. ప్రధానంగా పశువుల్లో కొడిశలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తిస్తున్నారు. ఇవి ఒక రకమైన కీటకాలు. పశువులు వీటి బారిన పడితే పాడితగ్గడం, ఇతర ఇన్ఫెక్షన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో పాటు పశువులోవాలైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా వాటి ప్రాణాలకే ముప్పు. లక్షణాలు, నివారణ చర్యలను పశుసంవర్ధకశాఖ అధికారి దుర్గాప్రసాద్ వివరించారు.

పిడుదులు పట్టి నీరసించిన పశువు

నివారణ చర్యలు

★ కొడిశలు ఎక్కువగా పెంపకపువు, వీటికి ప్రదేశాల్లో గుడ్లు పెడతాయి. పశువుల పాకల సమీపంలో అవి లేకుండా చూసుకోవాలి. పాకల్లో వెలుతురు ఉండాలి. ★ వీటి నివారణకు లీటరు నీటిలో బ్యుటాక్స్ సైపర్‌మెత్రిన్ ఒక మి.లీ. ద్రావణాన్ని కలిపి పశువు శరీరంపై పూయాలి. తీవ్రత ఎక్కువుంటే ఐవర్‌మెక్టిన్ సూదిమందును 50 కిలోల బరువుకు ఒక మి.లీ చొప్పున చర్మానికి ఇవ్వాలి. ★ మందు వేసే ముందు శాలను శుభ్రం చేసుకోవాలి.

ఇవీ నష్టాలు..

★ కొడిశలు పశువు నుంచి రోజుకు 0.5 నుంచి 2 మి.లీ. రక్తాన్ని పీల్చేస్తాయి. ★ ఎక్కువగా వాటి చెవుల్లో జీవిస్తూ ఉండడం వల్ల తలను విదిలిస్తుంటాయి. ★ వీటితో చర్మం దురదగా మారడంతో శరీరాన్ని పాకల్లోని కొయ్యలకు, గోడలకు రుద్దుతుంటాయి. ★ చర్మంపై వెంట్రుకలు రాలిపోతాయి. ★ బలహీనపడి చురుకుదనం తగ్గిపోతుంది.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● పిచికారీ చేసే సమయంలో రైతులు పశువులకు తాకకుండా చేతులకు తొడుగులు, ముఖానికి మాస్క్ ధరించాలి. ● మందులు నిర్దేశిత మోతాదులో మాత్రమే వినియోగించాలి. ● మందు డబ్బాలను పిల్లలు, పశువులకు దూరంగా ఉంచాలి.

మిరపలో తామర పురుగు సోకితే..

పురుగు బారిన పడిన పంట

మిరప పంట వేసిన 30 రోజుల్లో తామర పురుగు ఆశించి తీవ్ర నష్టం చేస్తోందని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీనివాసరాజు తెలిపారు. నివారణకు వెంటనే చర్యలు తీసుకోకపోతే పూతలో తామర పురుగు చేరి నాశనం చేస్తుందన్నారు. నివారణకు వెంటనే పొలంలో ఎకరానికి 100 జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి. ఇందులో 40 పసుపు, 30 నీలం, 30 తెలుపు రంగు అట్టలు అతికిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి. లేదా ట్రైజొలా నీలిపురో మందును 1.2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా డైఫెన్ థయురాన్ 1.5 గ్రాములు పొడి మందును లీటరు నీటికి వారం, మరో వారం మందులు మార్చి పిచికారీ చేయాలి. వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

రైతేరాజు

సంరక్షణ, యాజమాన్య చర్యలతో లాభం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల సాగులో పురుగులు, తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆశించిన దిగుబడులు సాధించవచ్చని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త తేజేశ్వరరావు తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

? : ప్రశ్న: రెండు ఎకరాల్లో మిరప సాగు చేశాం. ఆకులు, కొమ్మలపై మచ్చలు ఏర్పడి క్రమంగా చెట్లు ఎండిపోతున్నాయి. ఈ తెగులు నివారణ ఎలా?

– వెంకటరమణ, కళ్లికోట

☛ : సమాధానం: మీరు చెప్పిన ఆనవాళ్లను బట్టి పంటకు కొమ్మకుళ్లు తెగులు ఆశించింది. దీని నివారణకు రైతులు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము చొప్పున 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

? : వేరుశనగలో లద్దె పురుగు నివారణకు సస్యరక్షణ చెప్పండి?

– అప్పారావు, వేపాడ

☛ : లద్దెపురుగు నివారణకు ఎకరాకు 200 లీటర్ల నీటికి 200 గ్రా. థయోడికార్బ్ లేదా 60 మి.లీ. క్లోరాంత్రానిలిప్రోల్‌ను కలిపి సాయంత్రం సమయంలో పంటకు వేయాలి.

? : కొబ్బరిలో పిందెలు రాలిపోతున్నాయి. ఎలా నియంత్రించాలి?

– గణపతి, విక్రంపురం

☛ : కొబ్బరిలో చాలా కారణాలతో పిందెలు రాలవచ్చు. పొటాష్ లోపం వల్ల, నీరు ఎక్కువైనా లేదా తక్కువైనా, శిలీంధ్రం ఆశించడం లేదా హార్మోన్ల లోపం వల్ల ఈ ప్రమాదం ఉంది. వీటి నివారణకు సిఫారసు చేసిన ఎరువుల మోతాదులో రెండున్నర కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కూడా వేయాలి. 100 లీటర్ల నీటికి 4.5 గ్రా., 2, 4-డిని కలిపి వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పత్రాలపై పిచికారీ చేయాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

చిరుధాన్యాల సాగు విధానంలో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు, విత్తన రకాల ఎంపిక, విత్తనాభివృద్ధి, పంటకోత తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాల కోసం 9110729198 నంబరును సంప్రదించాలని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త అనంతవిహారి తెలిపారు.

అరటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ..

సాగుచేస్తున్న అరటి పంట

అరటి పంటలో సూక్ష్మధాతు పోషక లోపాలను ఎరువులను సమపాళ్లలో వేసుకుంటే అధిగమించవచ్చు. పొటాషియం నైట్రేట్ లేదా సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములు లీటరు నీటికి 0.5 మి.లీ. జిగురుతో కలిపి ఆకుల మీద 4 నుంచి 5 సార్లు పిచికారీ చేయాలి. గెలలు వేసిన తోటల్లో ఆఖరి హస్తం విచ్చుకున్న తర్వాత ఒకసారి, అదే విధంగా 10 రోజుల తర్వాత మరో దఫా లీటరు నీటికి సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. అదే విధంగా అరటిలో బోరన్ ధాతువు లోపం వస్తుంది. నివారణకు జింకు సల్ఫేట్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. శీతాకాలంలో గెలలు సరిగ్గా వృద్ధి చెందకపోతే గెలలోని కాయలు పండుబారుతాయి. నివారణకు పొటాషియం ఆర్థోఫాస్ఫేట్ 5 గ్రాములు లీటరు నీటికి కలిపి గెల మీద వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. ఈ యాజమాన్య పద్ధతులను సమర్థంగా పాటిస్తే మంచి దిగుబడి పొందవచ్చని రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీనివాసరాజు సూచించారు.

– న్యూస్‌టుడే, కురుపాం

అధరహో ఆయిల్‌పామ్

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్లో ధర బాగుండటంతో క్రమంగా సాగు విస్తీర్ణం పెరుగుతోంది. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా కలిసి రావడంతో ఎక్కువ మంది అటువైపు మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంట మార్పిడి అవసరమంటున్న వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారుల సూచనలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. మెట్ట భూముల్లోనే కాకుండా మాగాణిలోనూ మంచి లాభాలు ఆర్జించే ఈ సాగు మరింత పెంచేందుకు ఉద్యాన శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఆయిల్‌పామ్ సాగు

ప్రస్తుతం ఆయిల్‌పామ్ టన్ను ధర రూ.20,680 పలుకుతోంది. ఈ లెక్కన ఎనిమిది టన్నుల దిగుబడి వస్తే రూ.1,65,440, తొమ్మిది టన్నులైతే రూ.1,86,120 వరకు ఆదాయం వస్తుంది. ఎకరాకు రూ.50వేలు మదుపులు అవుతున్నాయి. ఖర్చులు పోనూ రూ.1.15లక్షల నుంచి రూ.1.36లక్షలు లాభం ఉంటుంది. కొవిడ్ సమయంలో టన్ను రూ.15వేల లోపు పడిపోయింది. మార్కెట్ లేకపోవడం, ఎండ, వానల్లో శ్రమిస్తే మిగిలేది ఏమీలేక చాలా మంది ముఖం చాటేశారు. దీంతో గత రెండేళ్లు సాగు తగ్గింది. కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుండటం, మద్దతు ధర కల్పించడంతో ఎక్కువ మంది రైతులు దృష్టిసారిస్తున్నారు.

ప్రోత్సాహం ఇలా..

రైతులకు ప్రభుత్వమే మొక్కలు ఉచితంగా సరఫరా చేస్తోంది. ఎరువుల కోసం హెక్టారుకు రూ.5,250, అంతర పంటలు సాగుచేస్తే హెక్టారుకు మరో రూ.5,250 వార్షికంగా అందిస్తోంది. నేరుగా రైతుల ఖాతాకే నిధులు జమ చేస్తున్నారు. పంట కొనుగోలును సైతం ప్రభుత్వమే చేస్తోంది. ఒకసారి వేస్తే 25ఏళ్ల వరకు ఏటా రూ.లక్ష నుంచి రూ.1.30వేల వరకు నికర లాభం ఉంటుందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.

20 వేల ఎకరాల్లో..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 20 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోంది. పార్వతీపురం, సాలూరు, కొమరాడ, పాచిపెంట, మక్కువ, జియ్యమ్మవలస, సీతానగరం మండలాల్లో సాగు చేస్తున్నారు. గతంలో 13-14వేల ఎకరాల్లో ఉండేది. గతేడాది మూడు వేల ఎకరాలు, ఈ ఏడాది మరో మూడు వేల ఎకరాలకు పెరిగింది. తోటలకు పుష్కలంగా నీరు అందించేలా బోరు వేయించడం, ట్రాక్టర్, కట్టర్, నీటి కుంట, డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలు కల్పిస్తోంది. ఎకరాకు 8-10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

ముందుకొస్తున్నారు.. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు ముందుకొస్తున్నారు. ప్రభుత్వం రాయితీలు కల్పించడం, పంట కొనుగోలు, గిట్టుబాటు ధర ఇవ్వడంతో రైతుల్లో మార్పు వచ్చింది. కొవిడ్ ముందు టన్ను రూ.23వేల వరకు ఉండేది. ఇప్పుడు పెరిగింది.

– సత్యన్నారాయణ రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్ట్‌గేజ్ లోన్స్ బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు రైస్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్

Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician

మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు

R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM FOR APPOINTMENT : 63054 71147

REAL ESTATE

PLOT FOR SALE

Highway facing 261Sq.Y Site (VMRDA Approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Md. VZM Dist.for sale ✆ 9676743732

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

SHOP FOR SALE

VZM టౌన్ కంటోన్‌వీధి పట్నాయక్ హాస్పిటల్ దగ్గర బాలాజీ మార్కెట్ వెనుక 3 రోడ్ల జం|| (పా|| 37X29 వె) 2 షాపులు అమ్మకానికి కలవు ✆ 9492444480

WANTED

భూమి కావలెను విజయనగరం, శ్రీకాకుళం జిల్లా, APEPDC సబ్‌స్టేషన్ దగ్గరలో 20ఎకరముల భూమి కావలెను. ఓనర్స్ మాత్రమే. Pls.Cont: 9849363666.

TO LET

3BHK North facing 1st Flr House for rent at Kanapaka, Ayyappa Colony Nr Collector Office, VZM. Ph: 9479026765.

COMMERCIAL

Rent for Commercial Space 4200 SFt. (35x118) N/F & S/F at Vizianagaram Ring Road Beside Tipsy Topsy Showroom. ✆ 7995588192.

కమర్షియల్ స్పేస్ ఎత్తుబ్రిడ్జి డౌన్, మెయిన్‌రోడ్డు, R&B జం|| VZM, 2200 Sft. 1st ఫ్లోర్ అద్దెకు కలదు. Cell: 8497961518.

Hostels/PG Accommodation /Reading Rooms. Full Building with 3 Floors & 12 spacious rooms available Nr. Dasannapeta and Kota Jn., VZM ✆ 9985472200

JOBS

నో టెన్షన్, నో వర్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి సులువైన మార్గం ఈజీ ఎర్నింగ్ మనీ ✆ 94915 22769.

VZM ప్రముఖ హనెస్ట్ హోమ్స్ కంపెనీలో పనిచేయుటకు కస్టమర్‌కేర్ Tele(5)F ప్రాజెక్ట్ ప్రమోటర్స్ (10) M/F, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F, ప్రాజెక్ట్‌మేనేజర్ (3)M, బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ MBA (2), వంటమనిషి, హెల్పర్, అకౌంటెంట్ (M), డ్రైవర్ (M) ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును ✆ 8688796746.

పైడిభీమవరం, పరవాడ ఫార్మా కంపెనీలోకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, QC, QA, R&D, ఫైర్ & సేఫ్టీ. 10th- డిగ్రీ, MBA, B+M ఫార్మసీ, జీ: 18K to 28K. ✆ 9573635564, 9121044796.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటీగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తపై హత్యాయత్నం

సాలూరు, పాచిపెంట, న్యూస్‌టుడే: అక్రమ సంబంధానికి అడ్డు చెబుతున్నాడని భర్తను హతమార్చేందుకు ఓ భార్య పన్నాగం పన్నింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన పాచిపెంట మండలంలో జరిగింది. కేసు వివరాలను సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ సోమవారం వెల్లడించారు. పాచిపెంట మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన కిర్ల కుమార్‌కు రామభద్రపురం మండలం ఆరికతోటకు చెందిన ఈశ్వరమ్మతో 20 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాలుగేళ్ల కిందట ఈశ్వరమ్మ వరసకు అన్నయ్య అయిన తౌడునాయుడుతో అక్రమ సంబంధం పెట్టుకుంది. విషయం తెలిసిన ఆమె భర్త పలుమార్లు మందలించాడు. గ్రామ పెద్దలు చెప్పినా పట్టించుకోలేదు. అడ్డు వస్తున్నాడని పతిని హతమార్చాలని తమ్ముడు పాపారావు, ప్రియుడితో కలిసి వ్యూహం పన్నింది. ఈనెల 5న పొలానికి వెళ్లిన ఇద్దరూ ఈ విషయంలో గొడవ పడ్డారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఆమె తమ్ముడు, ప్రియుడు.. కుమార్ మెడకు తువ్వాలు చుట్టి కత్తితో దాడి చేశారు. వారి నుంచి తప్పించుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. మెడ, తల, ముక్కుపై తీవ్రగాయాలు కావడంతో సాలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు పాచిపెంట ఎస్సై అర్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నెల్లిమర్లలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల ప్రాంతానికి చెందిన బుడుమూరు రాము(35) వైద్యం కోసం మిమ్స్ ఆసుపత్రికి రైలు పట్టాల పైనుంచి వెళ్తుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటిపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాద సంఘటనపై రైల్వే పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.

ఉద్యోగం పేరిట మోసం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని చీటింగ్‌కు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.రమేష్‌బాబు సోమవారం పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మెళియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన లిమ్మక గోపాలకృష్ణకు సీతంపేటకు చెందిన కోరాడ సంతోష్‌కుమార్ పోలీస్ కానిస్టేబుల్‌గా పరిచయం చేసుకున్నాడు. ఉద్యోగం ఇప్పిస్తానని రూ.4 లక్షలు తీసుకుని మోసగించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబినాయన, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అప్పలస్వామి

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో కదిలిన నేతలు

బొబ్బిలి, బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని కృపావలస, అక్కేన, దీవెన, సియోను, రమనవలస గిరిజన గ్రామాల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల ఊరితాళ్లతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించాలని మొరపెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న పవన్‌కల్యాణ్ స్పందించారు. సమగ్ర నివేదిక పంపాలని అధికారులు, శ్రేణులకు ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఇటీవల సమస్యలను అధ్యయనం చేసింది. సోమవారం ఎమ్మెల్యే బేబినాయన, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి, జనసైనికులు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. అటవీ భూముల్లో ఉన్నందున విద్యుత్తు, రహదారి సౌకర్యం కల్పించడంలేదని, అటవీ అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్నారని గిరిజనులు చెప్పారు. ఇంతవరకు తొలగించిన చెట్ల స్థానంలో జీడి, మామిడి పంటలు వేసుకుని, ఫలసాయం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. సొంత నిధులతో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసి, దీపాలు వేస్తామని భరోసా ఇచ్చారు. తాగునీటి కోసం బోర్లు తీయిస్తామని హామీ ఇచ్చారు. రహదారి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయిదు గిరిజన గ్రామాలను ఏదో ఒక పంచాయతీలో విలీనం చేసేందుకు కసరత్తు ప్రారంభిస్తామని చెప్పారు. ● పట్టణంలోని పుల్లేరువలస గిరిజన గ్రామానికి రహదారి వేస్తామని బేబినాయన అన్నారు. గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

మా సంతకాలు ఫోర్జరీ

● పీజీఆర్ఎస్‌లో జిందాల్ రైతుల ఫిర్యాదు

కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన రైతులు

ఈనాడు, విజయనగరం: శృంగవరపుకోట మండలంలో జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు గతంలో సేకరించిన భూములు తిరిగి తమకు అప్పగించాలని కోరుతూ హైకోర్టులో తమ పేరిట ఎవరో కేసు వేశారని ఎస్.కోటకు చెందిన నలుగురు రైతులు పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. తమ సంతకాలు ఎవరో ఫోర్జరీ చేశారన్నారు. తమ అంగీకారం లేకుండా పిటిషనర్లుగా చేర్చినట్లు తెలుసుకొని ఆశ్చర్య పోయామన్నారు. ఎటువంటి పత్రాలపై తాము సంతకం చేయలేదని పేర్కొన్నారు. న్యాయం చేయాలని కోరారు.

వెట్టిచాకిరీ అంతమే లక్ష్యం

ప్రచారప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, కార్మికశాఖ ఏడీ సువర్ణ, జేసీ తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీని అంతం చేయడమే లక్ష్యంగా జిల్లాలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెట్టిచాకిరీ నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని కార్మికశాఖ ఆధ్వర్యంలో ప్రచారప్రతులు ఆవిష్కరించారు. వ్యక్తులను బలవంతంగా పనిలో పెట్టుకోవడం, తక్కువ వేతనంతో పని చేయించుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలనకు 1976లో చట్టం తీసుకువచ్చారని, ఈ ఏడాది స్వర్ణోత్సవాలు నిర్వహించి.. ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ఆపై స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, కార్మికశాఖ ఏడీ సువర్ణ, పుర కమిషనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

వాహన ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ.రమణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం విజయనగరంలోని కోట కూడలిలో ద్విచక్రవాహన ర్యాలీని ప్రారంభించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగే విధంగా కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. ఏపీసీసీటీయూ జిల్లా కన్వీనర్ ఎం.అప్పలరాజు, సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎ.జగన్‌మోహనరావు, ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి, యూఎస్.రవికుమార్, నగర కార్యదర్శి బి.రమణ, రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

సెలవుపై ఐసీడీఎస్ పీడీ

ఈనాడు, విజయనగరం: ఐసీడీఎస్ పీడీ విమలారాణి సెలవుపై వెళ్లిపోయారు. ఆరు నెలల పాటు సెలవు కావాలని ఉన్నతాధికారులను కోరినట్లు సమాచారం. గత జులైలో పీడీగా చేరినప్పటి నుంచి ఆమె పని తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మెరుగుపర్చుకోక పోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో సెలవు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఐసీడీఎస్ డీఎంసీగా వ్యవహరిస్తున్న భోగాపురం ఏసీడీపీవో సుజాతకు సోమవారం బాధ్యతలు అప్పగించారు. త్వరలో రెగ్యులర్ పీడీని నియమించనున్నట్లు అధికార వర్గాల సమాచారం.

భూమి నాది.. పేరు మరొకరిది

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో తన భూమిని.. వేరే వ్యక్తుల పేరిట ఆన్‌లైన్ చేశారని గరివిడి మండలం చినబంటుపల్లి గ్రామానికి చెందిన సన్యాసమ్మ వాపోయారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీ అందించారు. గతంలో రీసర్వే చేసి అక్రమంగా కొందరి పేర్లతో పాసు పుస్తకాలు ఇచ్చారన్నారు. తక్షణమే చర్యలు తీసుకుని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శిగా బాలకృష్ణారావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్.బాలకృష్ణారావు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు జిల్లా అధ్యక్షుడు ఎం.మహేష్ తెలిపారు. జిల్లా కార్యదర్శి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులుగా ఉన్న ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బాలకృష్ణారావు తెలిపారు. జిల్లా కార్యవర్గం సభ్యులు ఆయనను అభినందించారు.

(c) eenadu

శిలాఫలకంతో సరి.. రోడ్డు మరి?

పాచిపెంట మండలంలో జంట గిరిజన గ్రామాలు బొబ్బిలివలస, సీతంపేట రహదారి అవస్థలు తెచ్చిపెడుతోంది. గత వైకాపా హయాంలో పాచిపెంట, సాలూరు ప్రధాన రహదారి నుంచి ఈ గ్రామాలకు రోడ్డు వేసేందుకు రూ.60 లక్షలు మంజూరయ్యాయి. మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఒక్క అడుగు ముందుకు పడలేదు. మట్టిదారితో గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. జేఈ శంకరరావు మాట్లాడుతూ.. పీఎం జన్‌మన్ కింద నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపడతామని చెప్పారు.

– న్యూస్‌టుడే, పాచిపెంట

ఇలా ఉంటే.. నీరు పట్టేదెలా?

వీరఘట్టం మండలం గడగమ్మ పంచాయతీ ఎస్సీ కాలనీలో పరిస్థితి ఇది. చేతి బోరు వద్ద పరిసరాలు అధ్వానంగా మారాయి. దీంతో మహిళలు నీరు పట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నిర్వహణ లేక ఇలా తయారైందని చెబుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది స్పందించాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వసంత్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

ఆదమరిస్తే.. అంతే సంగతి

చినగుడబ-వల్లరిగుడబ మార్గంలో వంతెన రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. పార్వతీపురం నుంచి గరుగుబిల్లికి నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇరుకు రోడ్డు మలుపు వద్ద అదుపు తప్పితే జంఝావతి కాలువలో బోల్తాపడే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగక ముందే రక్షణగోడ బాగు చేయాలని ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు. త్వరలోనే మరమ్మతులకు కృషి చేస్తామని జేఈ సుశీల చెప్పారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

లీకులు.. సాగుకు తిప్పలు

రామవరం రెవెన్యూలోని వెంగళరాయసాగర్ 18ఎల్ కాలువపై ఉన్న డ్రాప్ట్ మరమ్మతులకు గురికావడంతో సాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. అంటిపేట నుంచి రామవరం వరకు ఉన్న రహదారిలో మలుపు వద్ద నీటిని దిగువకు మళ్లించేందుకు పైపు కల్వర్టు నిర్మించారు. వరదల సమయంలో పూర్తిస్థాయిలో దిగువకు వెళ్లక పొలాలు ముంపునకు గురవుతున్నాయి. దిగువ గోడలు బీటలు వారి నీరంతా పోతోంది. బాగుకు ప్రతిపాదనలు పంపించినట్లు ఏఈ సోమేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సీతానగరం

అదే నీరు.. మారని తీరు

పాలకొండ పట్టణంలో వీధి కుళాయిల ద్వారా ఇంకా రంగు మారిన నీరే సరఫరా అవుతోంది. సోమవారం సాయంత్రం ఆంజనేయనగర్, నీలమ్మకాలనీ, డిగ్రీ కళాశాల రోడ్, వడమ రోడ్డు తదితర ప్రాంతాల్లో నల్లటి నీరు రావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇదే సమస్య తలెత్తుతోందని, పరిష్కరించేదెప్పుడని ప్రశ్నిస్తున్నారు. నీరు లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. రక్షిత పథకాన్ని శుద్ధి చేశామని, ఏయే ప్రాంతాల్లో సమస్య ఉందో గుర్తించి పరిష్కరిస్తామని కమిషనర్ రత్నరాజ్ పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? గోపాలపురం ఎస్సీ కాలనీ కాలువల్లో పూడిక పేరుకుపోయింది. - రాజు ★ సచివాలయ కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - కె.సత్యం, ఎంపీడీవో – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? వెంగాపురం ఎస్సీ కాలనీ నుంచి తుమరాడ సచివాలయం వరకు సిమెంటు రోడ్డు పనులు ఆగాయి. - పి.రామకృష్ణ ★ ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతాను. - వెంకటినాయుడు, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, బలిజిపేట

? దయానిధిపురం సచివాలయం సమీపంలో రహదారిపై చెత్త పేరుకుపోయి దుర్గంధం వస్తోంది. - సింహాచలం ★ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - కుమారవర్మ, డిప్యూటీ ఎంపీడీవో – న్యూస్‌టుడే, సీతానగరం

? పెదగుడబ బీసీ కాలనీలో కాలువలు, రోడ్లు లేవు. వర్షం, వాడుకనీరు, ఇళ్లముందు నిలిచి దుర్వాసన వస్తోంది. - శంకరరావు ★ ప్రతిపాదనలు పంపిస్తాం. -గౌరీ శంకరరావు –న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

? మొండెంఖల్లులోని ప్రధాన రక్షిత తాగునీటి పథకం చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగాయి. క్లోరినేషన్ చేయకపోవడంతో నీరు కలుషితం అవుతోంది. - రామకృష్ణ ★ చర్యలు చేపడతాం. - వేణుగోపాల్, జేఈ – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? ఒడిశా నుంచి శ్రీకాకుళం జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న నడుకూరు సీఎస్పీ ప్రధాన రోడ్డులో సూచిక బోర్డుపై పేరు కనిపించడం లేదు. - స్థానికులు ★ చర్యలు తీసుకుంటాం. - కిరణ్‌కుమార్, జేఈ, ఆర్అండ్‌బీ –న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

తాగునీటి వృథాకు అడ్డుకట్ట

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగుమ్మిలో రక్షిత పథకం వద్ద లీకేజీని అధికారులు అరికట్టారు. ఇక్కడ నీరు వృథాగా పోవడంపై ఈనెల 6న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. సర్పంచి బాలారమణ, ఏఈ పర్యవేక్షణలో బాగు చేయించారు.

స్పందనకు వందనం

కాలువలు శుభ్రం

భామిని: లివిరి పంచాయతీలో ఎట్టకేలకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యను గ్రామస్థులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తీసుకురావడంతో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ కాలువలు శుభ్రం చేయించి, వ్యర్థాలు తొలగించారు.

గడువు సమీపిస్తోంది.. నిర్లక్ష్యం వీడకుంది

★ అసంపూర్తిగా ఉపాధి పనులు

వీరఘట్టం, భామిని, సీతంపేట, పాలకొండ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని సవరిస్తూ పలు మార్పులు తీసుకొచ్చింది. కొత్త చట్టం ఏప్రిల్ ఒకటి నుంచి వీబీజీ రామ్‌జీ పేరిట అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో 2025-26 ఆర్థిక ఏడాదికి సంబంధించి మంజూరైన నిధులు మార్చి 15లోగా ఖర్చు చేయాలి. ఇంకా 50 రోజులే సమయం ఉంది. ఆలోగా అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అధికారులు పరుగులు పెడుతున్నారు. చేసిన వాటికి సకాలంలో బిల్లుల చెల్లింపు జరగక పోవడంతో గుత్తేదారులు ఉదాసీనంగా ఉంటున్నారు. గడువులోగా పూర్తికాకుంటే నిధులు మురిగిపోయే పరిస్థితి ఉంది. పలు ప్రాంతాల్లో సీసీ, బీటీ రహదారులు, గోకులాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పంచాయతీ భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో దర్శనమిస్తున్నాయి. బిల్లులు చెల్లిస్తేనే లక్ష్యం చేరే అవకాశం ఉంది.

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి..

మండలం	పంచాయతీలు	మంజూరైన పనులు	నిధులు (రూ.లక్షల్లో)	పూర్తయినవి	వివిధ దశల్లో ఉన్నవి
వీరఘట్టం	34	2,149	1,951.01	767	1,382
భామిని	26	2,949	1,578.37	814	2,135
సీతంపేట	53	6,220	2,960.57	1,628	4,642
పాలకొండ	32	1,527	1,628.66	494	1,033

కంబరవలసలో పునాదులకే పరిమితమైన పంచాయతీ కార్యాలయ భవనం

వేగవంతానికి చర్యలు

ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేసిన వాటికి బిల్లులు అప్‌లోడ్ చేస్తాం. గుత్తేదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి.
– జి.సత్యంనాయుడు, ఏపీవో

భక్తజన జాతర

జాతరలో కోలాహలం

సీతంపేట, న్యూస్‌టుడే: పులిపుట్టి ముక్కిడి దేవత ఆలయ 47వ వార్షికోత్సవ యాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. రంగులరాట్నం, ట్రైన్, డ్రాగన్స్, ఎగ్జిబిషన్ తదితరాలు ఉండడంతో సందడి వాతావరణం నెలకొంది. రాత్రి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సవర ఈశ్వర బలింగం, జి.వరప్రసాద్ నాయుడు, సర్పంచులు బాబున్న, సుజాత పర్యవేక్షిస్తున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు, సంరక్షకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కేవీఎస్ పద్మావతి అన్నారు. సోమవారం మండలంలోని వసఅ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రతి నెలా విద్యార్థులకు చేస్తున్న ఆరోగ్య పరీక్షల వివరాలు, ముస్తాబు కార్యక్రమం, మెనూ అమలును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జియ్యమ్మవలస పీహెచ్‌సీని సందర్శించారు. ఓపీ రిజిస్టర్ పరిశీలించి, గర్భిణులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు సాయిప్రసన్న, జగదీష్, హెచ్ఎం అల్లు రవి ప్రసాద్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

గర్భిణులతో మాట్లాడుతున్న పద్మావతి

విద్యుత్తు ఇస్తేనే సంపద సృష్టి

పార్వతీపురం మండలంలోని పెదబొండపల్లి సచివాలయం పరిధిలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం విద్యుత్తు సరఫరా లేక నిరుపయోగంగా ఉంది. దీంతో విలువైన యంత్రాలు, చెత్త నిల్వ గదులు, తొట్టెలు పాడైపోతున్నాయి. రూ.30 లక్షలతో చెత్తశుద్ధి కేంద్రం, చెత్త నిల్వ గదులు నిర్మించారు. ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు, ఇతర వ్యర్థాలు కత్తిరించేందుకు రూ.8 లక్షల విలువైన రెండు యంత్రాలను కొనుగోలు చేసి.. ఉంచారు. అవి పని చేసేందుకు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా అవసరం. కేంద్రానికి ఆ వసతి కల్పించేందుకు రూ.3 లక్షలు కావాలని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. ఆ మేరకు పంచాయతీ వద్ద నిధులు లేక మిన్నకుండిపోయారు. ఈ విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉందని సచివాలయ ఇన్‌ఛార్జి కార్యదర్శి జగదీష్ అన్నారు. తగిన చర్యలకు నిధులు కోరుతూ ప్రతిపాదిస్తామని డీఎల్‌పీవో నాగభూషణం చెప్పారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

వృథాగా కుండీలు

అలంకారప్రాయంగా యంత్రాలు

ఎన్నాళ్లీ చెత్త పాట్లు..?

పాలకొండలో ఎక్కడికక్కడే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పట్టణంలో పూర్తిస్థాయిలో తొట్టెలు లేకపోవడంతో రహదారులు అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్నాయి. 20 తొట్లలో సగానికి పైగా పాడయ్యాయి. ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా రోజులు తరబడి రోడ్డుపై వ్యర్థాలు పోగులుగా పడి ఉన్నాయి. సామాజిక సంక్షేమ, బీసీ వసతి గృహాలు ఇక్కడే ఉండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అవస్థలు తప్పడం లేదు. శుభ్రం చేస్తామని, కొత్త తొట్టెలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

రేపు జేడీ శీలం రాక

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి జేడీ శీలం బుధవారం పార్వతీపురంలో పర్యటించనున్నట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బజారు వద్ద విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జరిగే సమావేశంలో ఆయనతోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు.

దినపత్రికలు వేయించండి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం చర్చివీధి గ్రంథాలయానికి ప్రముఖ దిన పత్రికలను సమకూర్చాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్ కుమార్ డిమాండు చేశారు. ఈనెల ప్రారంభం నుంచి పత్రికలు అందుబాటులో లేక పాఠకులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే పత్రికలను సమకూర్చేలా పుర అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

వీరఘట్టం, న్యూస్‌టుడే: పాఠశాల మనుగడ, అభివృద్ధి కోసం ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని చేపట్టామని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.రాజకుమారి తెలిపారు. మండల వనరుల కేంద్రం ప్రాంగణంలో యూటీఎఫ్ బాధ్యులు సోమవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సంఘం బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన

మక్కువ, న్యూస్‌టుడే: కోన గ్రామంలో సుమారు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, కాలువల పనులకు తెదేపా మండలాధ్యక్షుడు వేణుగోపాలనాయుడు, ఎంపీడీవో అర్జునరావు సోమవారం శంకుస్థాపన చేశారు. నాయకులు బి.కన్నంనాయుడు, శంకరరావు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాబోయే తల్లికి అసౌకర్యాల పలకరింపు

ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ పథకంలో భాగంగా ప్రతి నెలా 9వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తారు. గత సోమవారం ఆయా ఆసుపత్రులను 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని చోట్ల అసౌకర్యాలతో కాబోయే అమ్మ ఇబ్బందులు పడుతూ కనిపించింది. – న్యూస్‌టుడే, వీరఘట్టం, పార్వతీపురం గ్రామీణం, సీతానగరం, జియ్యమ్మవలస, పాచిపెంట

✦ వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 40 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ముగ్గురు స్టాఫ్ నర్సులకు ఇద్దరే ఉండటంతో సేవలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. ప్రత్యేక గది లేకపోవడంతో ఆసుపత్రి ప్రధాన హాలులోనే వేచి ఉండాల్సి వచ్చింది.

✦ సీతానగరం పీహెచ్‌సీకి 35 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు. శిథిల భవనంలోని వరండాలోనే వైద్య పరీక్షల కోసం గర్భిణులు వేచి ఉన్నారు. వారి పక్కనే స్ట్రెచర్లపై ప్రమాదకరంగా ఇనుప ... పెట్టారు. స్థలం లేక దాదాపు అన్ని గదులు స్టోర్ రూములుగా మారాయి.

✦ పాచిపెంట పీహెచ్‌సీలో వైద్యుడు రవివర్మ 155 మంది గర్భిణులకు 9 రకాల పరీక్షలు నిర్వహించారు. 12 హైరిస్కు కేసులు ఉన్నట్లు గుర్తించారు.

పార్వతీపురం మండలం పెదబొండపల్లి పీహెచ్‌సీలో ఓపీ గది కిటకిట.. తలుపులు లేక గర్భిణులు ఇబ్బందిపడ్డారు. మరోవైపు ఇక్కడి గర్భిణులకు సాయి భజన మండలి భోజనాలు అందించింది. బందలుప్పి, డోకిశీల పీహెచ్‌సీల్లో ఈ ఏర్పాట్లు లేవు.

పెదబొండపల్లిలో కిటకిట, తలుపులు లేని పీహెచ్‌సీ గదిలో గర్భిణులు

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జియ్యమ్మవలస మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గడబవలసకు చెందిన వి.శివ సరావు భార్య 20 ఏళ్ల క్రితం కుటుంబకలహాలతో వెళ్లిపోయింది. అప్పటినుంచి మద్యానికి బానిసయ్యాడు. జీవితంపై విరక్తి కలిగి గడ్డిమందు తాగాడు. కుటుంబీకులు బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

యువకుడికి తీవ్ర గాయాలు

పార్వతీపురం పట్టణం, పురపాలక: పట్టణంలోని బంగారు వీధికి చెందిన నిఖిల్ సోమవారం తన స్నేహితుడు సాహూ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. వెనుక కూర్చున్న నిఖిల్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఆపై మెరుగైన వైద్యం కోసం విశాఖకు రిఫర్ చేశారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

సాలూరు, న్యూస్‌టుడే: సాంకేతిక కళాశాలతో పాటు నైపుణ్యం మెరుగుపరుచుకుని, అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ ఐటీఐ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఐటీఐలో ఉద్యోగ మేళా నిర్వహించారు. 68 మంది హాజరవగా.. 24 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంప్లాయిమెంట్ కార్యాలయ సమన్వయకర్త అజయ్, ట్రైనింగ్ అధికారి శ్రీనివాసరావు, కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న కంపెనీల ప్రతినిధులు

ద్విచక్ర వాహన ర్యాలీ

బలిజిపేట, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండు చేస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 12న నిర్వహించనున్న సమ్మెను అందరూ విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మన్మథరావు కోరారు. సోమవారం సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బలిజిపేటలో ఎర్రజెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

★ పాలకొండ: రహదారి రంగ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమణారావు పేర్కొన్నారు. పాలకొండలో దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కరపత్రాలతో ప్రచారం చేశారు.

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు ప్రోత్సాహం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు ప్రోత్సహిస్తున్నామని జన కళ్యాణ సమాఖ్య క్షేత్ర సమన్వయకర్త ధనరాజు అన్నారు. రసూలుపేట, ఎగువదరబ, జక్కరవలస, దేవనాపురంలో మొక్కజొన్న, వరి రైతులకు సమాఖ్య-రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేప పిండి, వేప నూనె, గొయిది, దరబ పంచాయతీలో కూరగాయల విత్తనాలు అందజేశారు. రిసోర్సు పర్సన్ త్రివిక్రమ్, ఏఈవో నీలిమ, సర్పంచులు రమణమ్మ, మౌనిక పాల్గొన్నారు.

ఇంటింటికీ జలాభిషేకం

★ గడువు పెంపుతో సాగనున్న పనులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ రక్షితనీటిని అందించడమే లక్ష్యంగా కేంద్రం నిధులు మంజూరు చేసింది. అయితే ఈ పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా జరిగింది. గత ప్రభుత్వం బిల్లులు సక్రమంగా చెల్లించక కొన్నిచోట్ల అరకొరగా చేయగా.. మరికొన్ని చోట్ల మధ్యలోనే ఆగాయి. కాగా ఇటీవల ప్రభుత్వ పథకం అమలు గడువు 2028 వరకు పొడిగించింది. దీంతో మార్గం సుగమం అయ్యింది. కురుపాం నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో జేజేఎం పనుల పూర్తికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

కురుపాం నియోజకవర్గంలో మొత్తం 19,499 ఇంటింటికీ కుళాయిలకు.. 615 పనులకు గానూ రూ.6,506.80 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటివరకూ 256 మాత్రమే పూర్తి చేశారు. 102 వివిధ దశల్లో ఉన్నాయి. 69 పనులు టెండర్ వేయక నిలిచిపోగా, 189 ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.992.66 లక్షలు ఖర్చు చేయగా, రూ.205.14 లక్షల బిల్లులు పెండింగులో ఉన్నాయి. పీవీటీజీ గ్రామాల్లో త్వరగా పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నారు.

మండలం	మంజూరైన పనులు	కేటాయించిన నిధులు(రూ.లక్షల్లో)	పూర్తి	వివిధ దశల్లో..	ప్రారంభం కానివి	టెండర్‌లో..
గరుగుబిల్లి	33	523.80	33	0	0	0
జీఎల్‌పురం	116	1,493.60	19	16	0	81
జియ్యమ్మవలస	29	535.70	12	2	3	13
కొమరాడ	151	1,433.70	69	7	44	31
కురుపాం	286	2,520.00	123	77	22	64

చర్యలు చేపడతాం

కురుపాం నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో జేజేఎం పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటాం. పెండింగులో ఉన్న పనులు పూర్తి చేస్తాం. కొన్ని చోట్ల టెండర్ వేయక పనులు ప్రారంభం కాలేదు. టెండర్ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తాం. ఇంటింటికీ కుళాయి నీరు అందించేందుకు చర్యలు చేపడతాం.
– కె.నాగేశ్వరరావు, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కురుపాం

లబ్ధిదారుల ఎంపికే కీలకం

భామిని, న్యూస్‌టుడే: వాసన్ సంస్థ, వెలుగు శాఖల ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమాల్లో లబ్ధిదారుల ఎంపికే ప్రామాణికమని డీపీఎం రమణ, వాసన్ సంస్థ ప్రోగ్రాం అధికారి మనోజ్‌కుమార్ అన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో ఈ రెండు శాఖల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన రైతులకు, మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ నెల 19లోగా వీవోఏ తమ పరిధిలోని రైతులను గుర్తించి జాబితాలను అందజేయాలని కోరారు. సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడి మృతి

బలిజిపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దింపేట ఎంపీటీసీ సభ్యుడు ముదిలి సాంబమూర్తి(65) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ప్రస్తుతం ఎంపీటీసీగా ఉన్న ఆయన గతంలో సర్పంచిగా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే జోగారావు, పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

పరామర్శ: జియ్యమ్మవలస: చినమేరంగి గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త డి.వాసుదేవరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రామకృష్ణ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నర్సులకు న్యాయం చేయండి

జగదీశ్వరికి వినతి అందిస్తున్న స్టాఫ్ నర్సులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న స్టాఫ్ నర్సులకు న్యాయం చేయాలని కోరుతూ భద్రగిరి సీహెచ్‌సీ స్టాఫ్ నర్సులు రాజ్యలక్ష్మి, కమల, నీరజ, స్వాతి.. విప్ జగదీశ్వరికి వినతి అందించారు. జీవో 115ను సవరించాలని, పోస్టులకు అర్హత పొందిన, ఐఎన్‌సీ గుర్తింపు ఉన్న స్టాఫ్ నర్సులకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ★ గరుగుబిల్లికి చెందిన సొంటి నాగలక్ష్మి అనారోగ్యానికి గురవ్వడంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.48,376 చెక్కును జగదీశ్వరి అందించారు. నాయకులు మధుసూదనరావు, రాంబాబు, సింహాచలం ఉన్నారు.

ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి అన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. జంఝావతి ప్రాజెక్టు 48 ఏళ్లుగా ముందుకు సాగట్లేదన్నారు. పెద్దగెడ్డ, వనకాబడి గెడ్డ, జంపరకోట వద్ద మినీ రిజర్వాయరు ప్రాజెక్టులది కూడా ఇదే పరిస్థితి అన్నారు. తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులుగా మారిన బాసంగి గదబవలస గ్రామస్థులకు ఇంతవరకు పరిహారం అందించలేదన్నారు. రెడ్డి లక్ష్మునాయుడు, కె.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నాయకుల నిరసన

ఆశ్రమ పాఠశాల తనిఖీ

దస్త్రాలు పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్ఆర్‌బీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పాలకొండ డిప్యూటీ డీఈవో కృష్ణమూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, ముస్తాబు కార్యక్రమం అమలు తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శత శాతం ఫలితాలు సాధించాలన్నారు. పలు సూచనలు, సలహాలు అందించారు. ఎంఈవో-2 ఎం.శ్రీనివాసరావు, హెచ్ఎం తిరుపతిరావు, ఉపాధ్యాయులున్నారు.

అలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు

కురుపాం గ్రామీణం: ఇటీవల కురుపాం గురుకుల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా.. సిబ్బంది పర్యవేక్షణ చేపట్టాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామాల పరిధిలో మౌలిక వసతుల సమస్యలను చర్చించారు. ఏఎంసీ ఛైర్మన్ కడ్రక కళావతి, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పద్మావతి

శ్రమదానంతో చెరువు శుభ్రం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: భద్రగిరి ఆసుపత్రి పక్కనే ఉన్న చెరువును సుందరంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. సర్పంచి చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు శేఖర్, పలువురు అధికారులు, యువత సోమవారం శ్రమదానంతో చెరువులో తుప్పలు, వ్యర్థాలను తొలగించారు. మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

డెల్టాకు అదనంగా 3.8 టీఎంసీల సాగునీరు

డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి డెల్టా ఆయకట్టుకు నీరు

మోతుగూడెం: ఇప్పటి వరకు డొంకరాయి ప్రధాన ఆనకట్ట గేట్ల ద్వారా 3.8 టీఎంసీల నీటిని డెల్టాలో రబీ పంటలకు అదనంగా విడుదల చేసినట్లు సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు కె.వెంకటరాజారావు సోమవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో విద్యుదుత్పత్తి ద్వారా 4 వేలు, డొంకరాయి ప్రధాన ఆనకట్ట ద్వారా 3,500 చొప్పున మొత్తం 7,500 క్యూసెక్కుల నీటిని నిత్యం విడుదల చేస్తున్నామన్నారు. ఈ నెల 28 వరకు నీటి విడుదల కొనసాగుతుందన్నారు. బలిమెల జలాశయం నుంచి మన వాటాగా 6,500 క్యూసెక్కుల నీటిని రోజూ వాడుకుంటున్నామని తెలిపారు. సీలేరు కాంప్లెక్స్‌లో పొల్లూరు జలవిద్యుత్కేంద్రం ద్వారా 3.724, సీలేరు నుంచి 3.5, మాచ్‌ఖండ్ ద్వారా 2.6 మిలియన్ యూనిట్లు చొప్పున నిత్యం 8 నుంచి 9 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందని చెప్పారు. విజయవాడ విద్యుత్‌సౌధ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం సీలేరు బేసిన్‌లో 70 టీఎంసీల వరకు నీటి నిల్వలున్నాయని, రబీ పంటలకు అదనంగా నీటిని విడుదల చేసినా కాంప్లెక్స్‌లోని జలవిద్యుత్కేంద్రాల విద్యుదుత్పత్తికి వేసవిలో కొరత ఉండదన్నారు.

మరో పర్యాటక బోటుకు అనుమతి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్రకు వెళ్లడానికి కొత్త బోటుకు పర్యాటకశాఖ అధికారులు సోమవారం అనుమతి ఇచ్చారు. ఇప్పటివరకు అమ్మవారి ఆలయం వద్ద 14 ప్రైవేట్ బోట్లు ఉన్నాయి. కొత్తబోటుతో పాటు ఏపీటీడీసీ ఆధ్వర్యంలోని ఒక బోటుతో కలిపి మొత్తం బోట్ల సంఖ్య 16కు చేరింది. సోమవారం గండిపోశమ్మ వారి ఆలయం నుంచి నాలుగు పర్యాటక బోట్లలో 178 మంది పర్యాటకులు పాపికొండల విహారయాత్రకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

పర్యవేక్షణ లోపం.. విద్యార్థులకు శాపం

● ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది ఇష్టారాజ్యం

రంపచోడవరం, చింతూరు, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడంతో కొన్నిచోట్ల హెచ్‌ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడంలేదు. జీసీసీ నిత్యావసర సరకులు, ప్రభుత్వ గోదాముల నుంచి బియ్యం సరఫరా చేస్తుండగా, కూరగాయలు, అరటిపండ్లు, సాయంత్రం అందించే అల్పాహారం గుత్తేదారుల నుంచి తీసుకుంటున్నారు. సరకుల నాణ్యత, వాటి కాలపరిమితి గురించి పట్టించుకోవడం లేదు. మండలానికో ఏటీడబ్ల్యూవో, జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారులున్నా.. పర్యవేక్షణ కొరవడుతోంది.

రాజవొమ్మంగి ఆశ్రమ పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

దూరప్రాంతాల నుంచి విధులకు..

కొందరు ఉపాధ్యాయులు స్థానికంగా నివాసం ఉండకుండా రాజమహేంద్రవరం, కొంతమూరు, కోరుకొండ, గోకవరం ప్రాంతాల్లో ఉంటూ విధులకు వచ్చివెళ్తున్నారు. హెచ్‌ఎం, వార్డెన్లు ఉదయం నుంచి, ఉపాధ్యాయులు ఉదయం 9 గంటలలోపు పాఠశాలల్లో ఉండాలనే నిబంధనలనూ పాటించడం లేదు. ఉదయం 9 దాటిన తరువాత వచ్చి సాయంత్రం 4 గంటల్లోపే ఇళ్లకు వెళ్లిపోతున్నారు. రాత్రి వేళల్లో వాచ్‌మేన్లు, వంట మనుషులు ఉంటున్నారు.

ఎమ్మెల్యే తనిఖీ..

రాజవొమ్మంగిలోని ఆశ్రమ బాలికల పాఠశాల, ఏకలవ్య ఆదర్శ పాఠశాలను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల్లో నాణ్యత లేదని, రుచి లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయాలా.. మెనూలు జారీ చేసి చేతులు దులుపుకొన్నారు.

చర్యలు తీసుకుంటాం..

పాఠశాలలకు సమయానికి విధులకు హాజరుకాకపోయినా, మెనూ ప్రకారం భోజనం పెట్టకపోయినా చర్యలు తీసుకుంటాం. ఏటీడబ్ల్యూవోలతో పర్యవేక్షణ చేయిస్తాం.
- రుక్మాంగదయ్య, గిరిజన సంక్షేమశాఖ డీడీ, రంపచోడవరం

ఐదుగురే ఏఎన్‌ఎంలు..

ఇద్దర్లపల్లి, బోదులూరు, గంగవరం, యర్రగొండ, సింగంపల్లి ఆశ్రమ పాఠశాలల్లో మినహా ఎక్కడా ఏఎన్‌ఎంలు లేరు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలందరినీ విధుల నుంచి తొలగించింది.

జిల్లాలో వివరాలివీ..	పాఠశాలలు	విద్యార్థులు
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు	79	16,238
గిరిజన సంక్షేమ వసతిగృహాలు	15	1,281
గిరిజన ప్రాథమిక పాఠశాలలు	289	6,744
గురుకుల విద్యాలయాలు	15	5,738
ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు	6	2,128

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

▲ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ప్రసన్న వెంకటేశ్

మారేడుమిల్లి, రంపచోడవరం: పాఠశాలల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి.ప్రసన్నవెంకటేశ్ హెచ్చరించారు. సోమవారం పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్‌తో కలిసి ఆయన తనిఖీ చేశారు. అల్పాహారం తిని అస్వస్థతకు గురై, ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థులను పరామర్శించి, సంఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి సరితను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో వంటగది శుభ్రత, వంట చేస్తున్న తీరును పరిశీలించారు. వినియోగిస్తున్న కూరగాయలు, సరకుల నాణ్యతను తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితిని చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ఇచ్చే ఆహారం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అవకతవకలకు పాల్పడే సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరించారు.

చికిత్స పొంది పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రసన్నవెంకటేశ్, ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

సమస్యల ఏకరువు..

పాఠశాలను సందర్శించిన డైరెక్టర్ ప్రసన్నవెంకటేశ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్‌కు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. డైరెక్టర్ స్పందిస్తూ ఏఎన్‌ఎంల నియామకానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. విద్యార్థులను బయటకు పంపవద్దని, గేటు వద్ద రిజిస్టర్ పెట్టి నమోదు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, నీటి వసతి కల్పనకు చర్యలు చేపడతామన్నారు. ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రక్షిత తాగునీటి ప్లాంట్లకు నిర్వహణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఎంపీపీ లలితకుమారి, వైస్‌ఎంపీపీ రవికుమార్, సర్పంచి లచ్చిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్, ఈఈ శ్రీనివాసరావు, డీఈఈ చైతన్య, సీడీపీవో శాంతికుమారి, ఏటీడబ్ల్యూవో శంభుడు, ఎంఈవో ముత్యాలరావు, పాఠశాల హెచ్‌ఎంలు నాగేశ్వరరావు, లండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంకా 11 మంది ఆసుపత్రిలోనే..

రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు కోలుకోవడంతో వారిని దేవరపల్లి ఆశ్రమ పాఠశాలకు అంబులెన్సులో పంపించారు. ఇంకా 11 మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. వీరిని మంగళవారం పంపిస్తామని సూపరింటెండెంట్ డాక్టరు సూర్యప్రకాశ్ తెలిపారు. మారేడుమిల్లి పీహెచ్‌సీలో చికిత్స పొందిన వారందరినీ పాఠశాలకు పంపించారు. రంపచోడవరం ఆసుపత్రిలో ఇంకా చికిత్స పొందుతున్న 11 మంది విద్యార్థులను ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, డీడీ రుక్మాంగదయ్య పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంటు డాక్టరు సూర్యప్రకాశ్, డీఎంహెచ్‌వో సరితను ఆరా తీశారు.

రంపచోడవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో మెరుగైన వైద్యం

చింతూరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ అన్నారు. హుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ డివిజన్‌లోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులకు సాంకేతికతతో కూడిన వైద్య పరికరాలను సోమవారం చింతూరులో అందజేసింది. వీటిని పరిశీలించిన పీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలకుతోడు స్వచ్ఛంద సంస్థలు చేకూర్చే అదనపు వసతులతో మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ రెండు సంస్థల ఆధ్వర్యంలో రూ.30 లక్షల విలువైన పరికరాలు అందజేయడం సంతోషకరమన్నారు. గత ఐదేళ్లుగా సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ వైద్య పరికరాలు అందిస్తోందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుడు రామ్‌కుమార్, బోర్డు సభ్యుడు ఆర్వీ ప్రసాద్, హుందాయి కంపెనీ ప్రతినిధులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి, జిల్లా ఉప వైద్యాధికారి పులయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరికరాలను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో నోక్వాల్

పది పీహెచ్‌సీలకు..

చింతూరు డివిజన్‌లోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందులు నిల్వ చేసేందుకు రిఫ్రిజిరేటర్లు, మంచాలు, ఐవీ స్టాండ్లు, మందులు అమర్చడానికి సెల్ఫ్‌లు, స్టెతస్కోప్‌లు, థర్మోమీటర్లు, ఆక్సీమీటర్లు, కూనవరం ఏరియా ఆసుపత్రికి రక్త పరీక్షలకు ల్యాబ్ పరికరాలు అందజేశారు. మోతుగూడెం, తులసిపాక, ఏడుగురాళ్లపల్లి, కూటూరు, జీడిగుప్ప, రేకపల్లి, గౌరిదేవిపేట, లక్ష్మీపురం, నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు, మంచాలు, రిఫ్రిజిరేటర్లు అందజేశారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

రాజానగరం, న్యూస్‌టుడే: వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి అటవీ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని రాజమహేంద్రవరం అటవీ సర్కిల్ సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి అన్నారు. దివాన్‌చెరువు రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో పుణె రెస్క్యూ బృందంలోని ఐదుగురు సభ్యులతో స్థానిక అటవీ శాఖ అధికారులకు, సిబ్బందికి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూర్తి మాట్లాడుతూ మన జిల్లాలో సైతం వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన రెస్క్యూ పరికరాలను సిద్ధం చేసుకుంటున్నామని, తమిళనాడు నుంచి ఈ నెలాఖరులోగా ఇందుకు సంబంధించిన పరికరాలు మనకు రానున్నాయని చెప్పారు. ఇక్కడ వైల్డ్‌లైఫ్ రెస్క్యూ సెంటర్, డిస్పెన్సరీ కూడా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వోలు ప్రభాకరరావు, శివకుమార్, ఎన్‌టీసీఏ ప్రతినిధి రాజశేఖర్, క్షేత్రసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టైగర్ రెస్క్యూ పరికరాలపై..

పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పులిని బంధించేందుకు అవసరమైన పరికరాలపై అటవీశాఖ సిబ్బందికి సోమవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర అటవీ అకాడమీ కార్యాలయంలో సీనియర్ వన్యప్రాణి వైద్యుడు డా. హేమరాజ్ సుక్వాల్ గతంలో నిర్వహించిన వివిధ వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి సూచనలు, జాగ్రత్తలు వివరించారు. అనంతరం రెస్క్యూలో వాడే పరికరాలను ఎలా ఉపయోగించాలో అటవీశాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు.

రైతేరాజు — అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

ఉత్తమ రైతుకు అరుదైన సత్కారం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: అరటిలో గ్రాండ్‌నైన్ రకాన్ని కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన సంస్థ వారి టీఎస్‌పీ పథకంలో భాగంగా విజయవంతంగా సాగుచేసిన రాజవొమ్మంగి మండలం కింద్ర కాలనీకి చెందిన రైతు గంపా నాగరాజు 2026కి ఉత్తమ రైతుగా ఎంపికయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం పంత్‌నగర్‌లోని జీబీ పంత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (జీబీపీఏయూటీ)లో జరిగిన 13వ అఖిల భారత పండ్ల సమన్వయ పథకం వార్షిక సమూహ సమావేశంలో ఆయనను సత్కరించారు. నాగరాజు మాట్లాడుతూ అవార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు. టిష్యూ కల్చర్ అరటి మొక్కలు, ఎరువులు, సాగులో సాంకేతిక సలహాలు ఇచ్చి అధిక దిగుబడి రావడానికి, అవార్డు సాధించడానికి కారణమైన డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ ఏడీఆర్ డా.వెంకటస్వామి, డా.రామనందన్, వైఎస్ఆర్‌హెచ్‌యూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ధనుంజయరావు తదితరులు రైతును అభినందించారు. తొలుత రైతులు, శాస్త్రవేత్తలు డా.కె.రవీంద్ర కుమార్, డా.స్నేహలతరాణి, డా.బాబూరావు, డా.ఉదయశ్రీ తదితరులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్‌పాటిల్, నాగ్‌పూర్ సీఐసీఆర్ డైరెక్టర్ డాక్టర్ కె.ఘోష్, జీబీపీఏయూటి వైస్‌ఛాన్సలర్ డాక్టర్ మన్‌మోహన్ సింగ్, 150 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ నెల 12వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి.

రైతు నాగరాజును సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు

పోలవరం.. సాగాలి ప్రగతి పథం

ప్రభుత్వం కేటాయించిన ర్యాంకుల్లో జిల్లా వెనుకంజ

ఈనాడు, పోలవరం; కాకినాడ; రాజమహేంద్రవరం: ప్రాథమిక, పారిశ్రామిక, సేవల రంగాల్లో జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ఆధారంగా కేటాయించిన ర్యాంకుల్లో కాకినాడ జిల్లా ఎ+ గ్రేడ్‌లో నిలిచింది. అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు ఒక్కో రంగంలో ఒక్కో గ్రేడ్‌లలో నిలిచి మిశ్రమ వృద్ధి కనబర్చాయి. పోలవరం జిల్లా అన్నింటా వెనుకబడి ఉంది. సోమవారం సీఎం చంద్రబాబు అమరావతిలో మంత్రులు, ప్రభుత్వశాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశాలను నివేదికలో పొందుపర్చారు. సేవల వారీ సూచికల్లో జిల్లాల ప్రగతి ఆధారంగా ఈ గ్రేడ్లు కేటాయించారు.

సమావేశంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ శ్రీపూజ

ప్రగతి పరుగులు ఇలా..

▮ కాకినాడ జిల్లాలో గ్రీన్ అమ్మోనియా తయారీ సంస్థకు ఇటీవల శంకుస్థాపన చేశారు. దేశంలో ఇక్కడే మొదట ఉత్పత్తితో పాటు జర్మనీకి ఎగుమతి జరగనుంది. జీఎస్‌డీపీతో పాటు రాష్ట్ర జీడీపీలోనూ గణనీయ వృద్ధికి ఆస్కారం ఉంది. ▮ కాకినాడ జిల్లాలో సెజ్, పోర్టు అనుబంధంగా మరికొన్ని పరిశ్రమలు పట్టాలెక్కనున్నందున ఉపాధి మెరుగై తలసరి ఆదాయం పెరగనుంది. ▮ కాకినాడ, కోనసీమల్లో సీప్లేన్ పర్యాటకానికి చర్యలు తీసుకుంటున్నారు. రాజమహేంద్రవరంలో అవసరమైన శిక్షణ ఇస్తారు. తద్వారా సేవల రంగంలో వృద్ధికి అవకాశం ఉంటుంది.

☛ జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో కాకినాడ, తూర్పుగోదావరిలు గతేడాదితో పోల్చితే ర్యాంకులు స్థిరంగా ఉన్నాయి. కోనసీమ రెండుస్థానాలు వెనుకబడింది.

☛ తలసరిలో కాకినాడ ఒక స్థానం మెరుగైంది. తూర్పు గతేడాది ర్యాంకింగ్‌నే నిలబెట్టుకోగా కోనసీమ వెనుకబడింది.

☛ వ్యవసాయానుబంధ రంగాల్లో కాకినాడ జిల్లా 41 సూచికల్లో 94 మార్కులతో రాష్ట్రంలోనే మొదటి స్థానం.. కోనసీమ 92 మార్కులతో 3, తూర్పు 84 మార్కులతో ఎ గ్రేడ్‌లో ఉంది.

☛ పరిశ్రమలరంగంలో కాకినాడ 92 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచి ఎ+ గ్రేడ్..కోనసీమ 89, తూర్పు 76 మార్కులతో 'ఎ'లో నిలిచాయి.

☛ సేవల రంగంలో తూర్పు 95, కాకినాడ, కోనసీమలు 93 మార్కుల చొప్పున సాధించి ఎ+గ్రేడ్‌లో నిలవడం విశేషం.

జిల్లా	జీఎస్‌డీపీ (రూ.కోట్లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	తలసరి ఆదాయం (రూ.లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	వ్యవసాయ అనుబంధం (రూ.కోట్లలో) 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	పారిశ్రామిక రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు	సేవల రంగం 2024-25	ర్యాంకు	2025-26	ర్యాంకు
కాకినాడ	66,855	10	75,342	10	2,64,008	10	2,97,328	9	17,897	11	20,961	10	17,779	7	19,384	8	26,159	7	29,379	8
తూర్పు	63,962	12	70,512	12	2,54,004	14	2,81,510	14	21,779	7	23,109	8	11,297	11	12,275	11	26,083	8	29,618	7
కోనసీమ	41,920	21	44,859	23	2,41,139	15	2,57,126	17	15,972	16	17,155	14	9,963	12	9,716	16	12,837	22	14,483	22
పోలవరం	6,176	28	6,723	28	1,48,489	27	1,61,605	27	3004	28	3217	28	628	28	597	28	2,080	28	2,384	28

రాజవొమ్మంగి జాతీయ రహదారిపై..

ఎండ పెరుగుతున్నా.. వీడని మంచు

వాతావరణంలో మార్పులు వస్తూ మైదాన ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండ పెరుగుతోంది. కాని మన్యంలో ఇంకా చలి తీవ్రత తగ్గడం లేదు. రాజవొమ్మంగిలో సోమవారం 516-ఈ జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురిసింది. ఉదయం 8 గంటలు దాటినా మంచు తెరలు వీడలేదు. దీంతో వాహనదారులు ఉదయం 7 గంటల వరకు వాహనాల లైట్ల వెలుగులోనే రాకపోకలు సాగించారు. విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు, పాదచారులు చలికి వణికారు. తెల్లవారుజామునే పనుల్లోకి వెళ్లే ఉపాధి వేతనదారులకు ఇబ్బంది తప్పడం లేదు. - న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

హుకుంపేటలో 6.3 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. సోమవారం హుకుంపేటలో 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయ 6.7, ముంచంగిపుట్టు 7, పెదబయలు 7.7, చింతపల్లి 8.5, జి.మాడుగులలో 10.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి 'డయల్ యువర్ సీఎండీ'

పాడేరు: విద్యుత్తు సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పర్యవేక్షణ ఇంజినీరు జి.ఎన్.ప్రసాద్ తెలిపారు. అల్లూరి, పోలవరం జిల్లాల పరిధిలో వినియోగదారుల కోసం సోమవారం పాడేరులోని విద్యుత్తు కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 86884 00499 నంబరును సంప్రదించి.. ఫిర్యాదులను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు నిధులు

● జిల్లాలో 114 గుర్తింపు ● రూ.51 లక్షల విడుదల

న్యూస్‌టుడే-రంపచోడవరం

జిల్లాలో పంట పొలాలకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏజెన్సీలో ఏళ్లతరబడి మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్న చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో 114 చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులు, చెరువుల్లో పూడికతీత పనులకు రూ.51 లక్షలు మంజూరు చేసింది. త్వరలో ప్రత్యేక చిన్నతరహా నీటిపారుదల శాఖ (ఎస్‌ఎంఐ) ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఏజెన్సీలో కొన్ని చెక్‌డ్యామ్‌లు కొండవాగుల ఉద్ధృతికి కొట్టుకుపోయాయి. మరికొన్ని శిథిలావస్థకు చేరుకొన్నాయి. రైతులు ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారంతోనే పంటలు సాగు చేస్తున్నారు. రబీ సీజన్‌లో సాగునీరు లేక పంటలు వేయలేని పరిస్థితి నెలకొంటోంది. కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు పూర్తయితే సాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రస్తుతం రంపచోడవరం, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో మరమ్మతులు చేస్తారు. తరువాత మారేడుమిల్లి, దేవీపట్నం, గంగవరం, అడ్డతీగల మండలాల్లో చెక్‌డ్యామ్‌లను అభివృద్ధి చేస్తారు.

జిల్లాలో వనరుల వివరాలు..

మండలం	చెక్ డ్యామ్‌లు	సాగు (ఎకరాలు)
రంపచోడవరం	33	4,091
రాజవొమ్మంగి	16	4,343
వై.రామవరం	65	5,185
మారేడుమిల్లి	21	1,510
దేవీపట్నం	30	2,560
గంగవరం	32	3,083
అడ్డతీగల	13	1,126
మొత్తం	210	21,898

మడిచర్లలో మరమ్మతులకు గురైన చెక్‌డ్యామ్

త్వరలో పనులు మొదలుపెడతాం..

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రంపచోడవరం, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో చెక్‌డ్యామ్‌లకు రూ.51 లక్షలు విడుదలయ్యాయి. త్వరలో పనులు మొదలుపెడతాం. ఇతర మండలాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులను చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం.
- సుబ్బయ్య, ఈఈ, ప్రత్యేక చిన్నతరహా నీటిపారుదల శాఖ, రంపచోడవరం

కొనసాగుతున్న వైద్య శిబిరం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి ఆశ్రమోన్నత పాఠశాలలో మూడు రోజులుగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం సోమవారం కూడా కొనసాగింది. ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం కోలుకుని తిరిగి పాఠశాలకు చేరుకున్న విద్యార్థులను వైద్య సిబ్బంది పరీక్షిస్తూ, మందులు అందజేస్తున్నారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తంగా ఉన్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సరిత తెలిపారు. మంగంపాడు వైద్యాధికారి ఈక్షిత్, మారేడుమిల్లి పీహెచ్‌సీ సీహెచ్‌వో శకుంతల, ఏఎన్‌ఎం జయకుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లి పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఆన్‌లైన్‌లో వైద్య పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో వివిధ పోస్టులకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్‌ను ఎన్ఐసీ వెబ్‌సైట్లలో పొందుపరిచామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. eastgodavari.ap.gov.in, kakinada.ap.gov.in, konaseema.ap.gov.in వెబ్‌సైట్లలోనూ జాబితా చూడవచ్చని చెప్పారు. అభ్యర్థులు అభ్యంతరాలు ఉంటే కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అందజేయవచ్చని చెప్పారు.

పులిని బంధించడం అభినందనీయం

అటవీ శాఖకు ఉప ముఖ్యమంత్రి ప్రశంస

సిబ్బందితో మాట్లాడుతున్న సీసీఎఫ్

రాజానగరం: జిల్లాలో ఆరు రోజులు సంచరించిన పెద్దపులిని సురక్షితంగా బంధించినందుకు అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభినందనలు తెలుపుతూ పీసీసీఎఫ్ పీవీ చలపతిరావుకు లేఖ రాశారు. దివాన్‌చెరువు అభయారణ్యంలో గల రాష్ట్ర అటవీ అకాడమీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎస్ఎస్ మూర్తి ఆ లేఖ ప్రతిని ప్రకటించి తెరపై ప్రదర్శించారు. ‘ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని బంధించడం అభినందనీయం. పుణె నుంచి వచ్చిన రెస్క్యూ ఛారిటబుల్ ట్రస్ట్ బృందానికి అభినందనలు’ అని తదితర వివరాలను ఆ లేఖను పేర్కొన్నారు. దీనిపై బీఎస్ఎస్ మూర్తి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

అంతర పంట.. ఆదాయమంట

రైతేరాజు

స్ఫూర్తి

న్యూస్‌టుడే, మామిడికుదురు

కొబ్బరి సాగులో ఎదురయ్యే ఒడుదొడుకులను అంతర పంటలతో వచ్చే అదనపు రాబడితో ఎదుర్కోవచ్చు. మామిడికుదురు మండలం పాశర్లపూడికి చెందిన రైతు పాటి గంగాసత్యనారాయణ ఇదే ఆలోచనతో తనకున్న రెండెకరాల కొబ్బరి తోటలో వక్క, ఎకరాలో అరటి పంటలను సాగుచేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు. ఎక్కడా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ విధానం అవలంబించడం విశేషం.

సేంద్రియ ఎరువు వినియోగం

దాదాపు నాలుగున్నరేళ్ల క్రితం రెండెకరాల్లో మొక్కల మధ్య ఏడు అడుగుల దూరంలో 700 వరకు వక్క మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇవన్నీ దిగుబడికి సిద్ధంగా ఉన్నాయి. కొబ్బరి తోటలో సరైన ఉష్ణోగ్రత, చల్లని వాతావరణం ఉండటంతో సాగుకు అన్నివిధాలా బాగుంది. భూగర్భ జలాలతో సాగునీటి సౌకర్యం కల్పించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, మురుగునీరు బయటకు పోయేలా బోదెలు ఏర్పాటు చేశారు. అధిక ఉష్ణోగ్రత పడకుండా నేలపై కొబ్బరి ఆకులను ముక్కలుగా కోసి వేయడం ద్వారా మల్చింగ్ విధానం పాటిస్తున్నారు. ఒక్కో వక్క చెట్టు నుంచి సుమారుగా 20 కిలోల వరకు పచ్చికాయలు వచ్చాయి. మరో అంతర పంట అరటి సాగులోనూ మెలకువలు పాటిస్తున్నారు. ప్రతిచెట్టు చుట్టూ మట్టిని ఎగదోయడం, అరటిగెల తయారయ్యే సమయంలో పిలకలను కోసి వేయడం, గెలలు వాలిపోకుండా కర్రలతో ఊతమివ్వడం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. గెలలు కోసిన తర్వాత అరటి చెట్లను కూడా ముక్కలుగా కోసి భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడంతో మరింత సారవంతం చేస్తున్నారు.

కొబ్బరిలో అంతర పంట వక్క తోటలో రైతు గంగాసత్యనారాయణ

నాణ్యమైన ఉత్పత్తుల దిగుబడి

కొబ్బరి పంట ద్వారా ఏడాదిలో ఎకరాకు రూ.80 వేల వరకు ఆదాయం వస్తోంది. అరటి నుంచి ఏడాదిలో రూ.లక్ష వస్తోంది. వక్క నుంచి సుమారు 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాను. రసాయన ఎరువులను పూర్తిగా విడనాడి పచ్చిరొట్ట, పశువుల పెంట వేసి నేలను సారవంతం చేస్తున్నాను. నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతాం.

- పాటి గంగాసత్యనారాయణ, రైతు, పాశర్లపూడి

పీఎంశ్రీ పాఠశాల.. ప్రతిభతో మెరిసేలా

న్యూస్‌టుడే, మామిడికుదురు

పీఎంశ్రీ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రయోగ, వార్షిక పరీక్షలు నిర్వహించి వారి అభివృద్ధికి బలమైన పునాది వేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. ఇందులో భాగంగా ఇంటర్న్‌షిప్, విజ్ఞానదాయక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోంది. ప్రతిభ చూపిన వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసి సాంకేతికతతో తీర్చిదిద్దుతున్నారు.

మామిడికుదురులో విద్యార్థులకు వృత్తివిద్య శిక్షణ

కోర్సుల్లో నైపుణ్యాలతో..

ఆటోమోటివ్, అగ్రికల్చర్, రిటైల్, ఐటీఈఎస్, కుట్లు, అల్లికలు, దుస్తుల తయారీ, హార్డ్‌వేర్, ఆహార సామగ్రి తయారీ, ఎలక్ట్రానిక్ తదితర వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. ఆయా కోర్సుల వారీగా ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. విజ్ఞాన, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలకు సంబంధించి పలు చిన్న, మధ్యతరహా పరిశ్రమల వద్దకు తీసుకువెళ్లి ప్రత్యక్ష సందర్శన ద్వారా ప్రావీణ్యాన్ని పెంచారు. సమగ్ర వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా తీర్చిదిద్దారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గుర్తించిన 121 పీఎంశ్రీ పాఠశాలలు, కళాశాలల్లో 9 రకాలైన వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. 9, 10 తరగతులతో పాటు ఇంటర్ విద్యార్థులకు వీటిని అమలు చేస్తున్నారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు 270 మంది శిక్షకులను నియమించారు. ఈ ఏడాది 12,701 మంది ప్రయోగ, వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి త్వరలో నిర్వహించే ప్రయోగ పరీక్షలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యవేక్షకుల సమక్షంలో జరగనున్నాయి. ప్రాక్టికల్స్‌కు 50, థియరీకి 30, 20 చొప్పున అంతర్గత మార్కులు ఉంటాయి.

జిల్లా	పీఎంశ్రీ పాఠశాలలు	పదోతరగతి	ఇంటర్
కోనసీమ	40	3,255	288
తూర్పుగోదావరి	37	3,106	170
కాకినాడ	44	5,150	732

అభివృద్ధికి పునాది

నిర్దేశించుకున్న వృత్తివిద్యా కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన నమూనా పరీక్షలు నిర్వహించాం. ఇంటర్న్‌షిప్, పారిశ్రామిక సందర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. ప్రయోగశాలల ద్వారా నైపుణ్యాలు పెంచాం. త్వరలో జరిగే ప్రయోగ, వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది నుంచి వృత్తివిద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారి వివరాలను పదోతరగతి మార్కుల జాబితాల్లో నమోదు చేస్తారు.

- ఎం.ఎ.కె.భీమారావు, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్రశిక్షా, - కె.రమేష్, వృత్తివిద్య జిల్లా కోఆర్డినేటర్

పట్టు పురుగుల పెంపకంలో మెలకువలు

తెలుసుకుందాం..

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: వేసవిలో పట్టు పురుగులను పెంచి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై శాస్త్రవేత్త భువనేశ్వరి సూచనలిచ్చారు.

- వేసవికి అనుకూలంగా ఉండే, అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే హైబ్రిడ్ పట్టు పురుగులను పెంచడం ద్వారా వంద గుడ్లకు 75 కేజీల పట్టుగూళ్ల దిగుబడి లభిస్తుంది.
- షెడ్లలో సరైన గాలి ప్రవాహం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. లోపల 26-28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉండేలా చూడాలి.
- పురుగులను కిక్కిరిసి పెంచకుండా నిర్ణీత సంఖ్యలో ఉండేలా చూడాలి.
- తాజా మల్బరీ ఆకులను తగిన మోతాదులో మాత్రమే ఆహారంగా అందించాలి. మల్బరీ తోటకు నీటి యాజమాన్యం సక్రమంగా ఉంటే నాణ్యమైన ఆకు లభిస్తుంది.
- అధిక వేడి ఉండే సమయంలో షెడ్డు చుట్టూ గోనె సంచులు కట్టి తరచూ నీటితో తడుపుతూ ఉండాలి. నిరంతరం చల్లదనం ఉండేలా పర్యవేక్షించాలి.
- పురుగుల్లో రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే పట్టు శాఖ సిబ్బందిని సంప్రదించాలి.

పట్టు పురుగులు

వేరుశెనగలో చీడపీడలను గుర్తిద్దాం

మీ కోసం

గోపాలపురం, న్యూస్‌టుడే: ప్రస్తుతం వేరుశెనగ పూత దశలో ఉంది. ఆకుమచ్చ, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎదుగుదల, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సకాలంలో సస్యరక్షణ, సంరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన ఉత్పత్తి పొందొచ్చని ఏవో ఏసుబాబు చెబుతున్నారు.

రెండు రకాలుగా..

వేరుశెనగను ముఖ్యంగా రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 25-40 రోజుల సమయంలో గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో ఎక్కువగా కనిపిస్తాయి. వాతావరణం అనుకూలించకపోతే మచ్చలు బాగా పెద్దవిగా మారి ఒకదానితో మరొకటి కలిసి ఆకంతా వ్యాప్తి చెంది ఎండిపోతుంది. దీని నివారణ కోసం కార్బండిజం+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. తుప్పు తెగులు ఒకేసారి ఆకు అంతాసోకి ఎండిపోయి రాలిపోతుంది. దీనిని ముందుగా గుర్తించి ఒక ఆకు నుంచి మరోదానికి విస్తరించక ముందే నివారణ కోసం క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వేరుశెనగ పంట

వరిలో కలుపు నివారణతో మేలు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సూర్యరశ్మి, నీరు, పోషకాలు, ఎరువుల వినియోగం కోసం కలుపు మొక్కలు ప్రధాన పంటతో పోటీపడటంతో దిగుబడులపై ప్రభావం చూపుతుంది. వరిపైరు జీవిత కాలంలో మూడో వంతు అంటే 40 నుంచి 50 రోజుల వ్యవధిలో కలుపును పూర్తిగా నివారించాలని అయినవిల్లి వ్యవసాయాధికారి శోభ రైతులకు సూచించారు. నాట్లు వేసిన 20 రోజుల తరువాత కలుపు సమస్య అధికంగా ఉంటే బాస్‌ఫైరిబాక్ సోడియం అనే మందును 80 నుంచి 120 మి.లీ. 200 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఊద ఎక్కువగా ఉంటే సైహలోఫాప్‌బ్యుటైల్ మందును 400 మి.లీ., వెడల్పాటి ఆకులున్న కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటే 2, 4డీ సోడియం లవణం 400 గ్రాముల చొప్పున ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పొలంలో నీటిని తీసివేసి కలుపు మొక్కలపై పిచికారీ చేయాలి. అక్కడక్కడా కలుపు కనిపిస్తే కూలీలతో ఏరివేయించడం ఉత్తమం.

చేలో పెరుగుతున్న కలుపు మొక్కలు

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదు కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

1) **ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ,** హిందూ, వయస్సు: 64 సం॥, కొబ్బరికాయల వ్యాపారం, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ముత్యాల నాగలక్ష్మి, భర్త: ఆదినారాయణ,** హిందూ, వయస్సు: 58 సం॥, గృహిణి, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **గుబ్బల వెంకట వేణు జయప్రకాష్, తండ్రి: దక్షిణామూర్తి,** హిందూ, వయస్సు: 36 సం॥, **నివాస చిరునామా:** డి.నెం. 1-409, యర్రన్నరెడ్డి నగర్, రంపచోడవరం-533288, తూర్పు గోదావరి జిల్లా.

సర్/మేడమ్,

విషయం : SARFAESI చట్టం, 2002 కింద స్వాధీనం చేసుకున్న హామీ ఆస్తి నుండి చరాస్తులను తొలగించడం-విక్రయించాలనే ఉద్దేశంతో - గురించి.

సూచిక : లోన్ అగ్రిమెంట్ నెం.RAZOLTF1602180001, RAZOLTF1802280003.

పై రుణ ఒప్పందానికి సంబంధించి, మేము శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మా అధీకృత అధికారి ద్వారా బకాయిమొత్తాన్ని వసూలు చేయడానికి SARFAESI చర్యలను ప్రారంభించినాము. ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం తీసుకోవడానికి మేము గౌరవనీయ కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినాము. గౌరవనీయ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కమ్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు వారు, CRLMP నెం.449/2025 క్రింద 29-10-2025 నాటి తమ ఉత్తర్వుల ద్వారా అడ్వకేట్ కమిషనర్‌ను నియమించారు మరియు తదనుగుణంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అప్పగించేందుకు, క్రింద వివరించిన సెక్యూర్డ్ అసెట్ (హామీ ఆస్తి)ని విక్రయించే ఉద్దేశంతో 29-10-2025 నాడు అడ్వకేట్ కమిషనర్ స్వాధీనం చేసుకున్నారు:

ఆస్తి యొక్క షెడ్యూలు

RAZOLTF1602180001 & RAZOLTF1802280003 – మలికిపురం యస్ఆర్ఓ నందు డాక్యుమెంట్ నెం. 627/2016 & 760/2018 (MOD) ద్వారా ముత్యాల ఆదినారాయణ గారిచే తనఖావుంచబడిన స్థిరాస్తి యొక్క వివరములు

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజు లంక పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, అసెస్‌మెంట్ నెం.705, డి.నెం.5-152, ఆర్.యస్.నెం.160/17 నందు మొత్తం య॥ 0.52 సెంట్లలో య॥ 0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** యమ్.నాగేశ్వరరావు యొక్క స్థలము; **దక్షిణం:** యమ్.కృష్ణమూర్తి యొక్క స్థలము; **పడమర:** గవర్నమెంట్ పుంత; **ఉత్తరం:** యమ్.వెంకట నరసింహారావు యొక్క స్థలము.

సదరు ప్రాంగణంలో మీకు సంబంధించిన కొన్ని చరాస్తులు / వ్యక్తిగత వస్తువులు ఉన్నట్లు గమనించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి కేవలం హామీగా ఉన్న స్థిరాస్తిని మాత్రమే స్వాధీనం చేసుకున్నారు మరియు మీకు సంబంధించిన చరాస్తుల పైన ఎటువంటి హక్కు, టైటిల్ లేదా ఆసక్తిని క్లెయిమ్ చేయడం లేదు.

కావున, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి, ఈ లేఖ అందిన తేదీ నుండి 07 రోజులలోపు, కార్యాలయ వేళలలో దిగువ సంతకం చేసిన వారికి ముందుగా తెలియజేసి, సదరు ప్రాంగణం నుండి మీ చరాస్తులన్నింటినీ తొలగించుకోవలసిందిగా దీని ద్వారా మిమ్మల్ని కోరుతున్నాము.

దయచేసి గమనించగలరు, నిర్ణీత సమయంలోగా సదరు చరాస్తులను తొలగించడంలో మీరు విఫలమైన యెడల, అట్టి చరాస్తులను తొలగింపు నిమిత్తం, వాటికి వాటిల్లే ఏదైనా నష్టానికి లేదా డ్యామేజీకి ఎటువంటి బాధ్యత లేకుండా, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారి నిర్బంధించబడతారు.

SARFAESI చట్టం, దాని కింద ఉన్న నిబంధనలు మరియు ఇతర వాటి కింద సెక్యూర్డ్ క్రెడిటర్ అధీకృత అధికారికి అందుబాటులో ఉన్న హక్కులు మరియు పరిష్కార మార్గాలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఇది జారీ చేయబడింది.

ప్రదేశం: కాకినాడ, తేదీ: 31.01.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విద్యార్థులకు తప్పిన భారీ ప్రమాదం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలులో సోమవారం సాయంత్రం ఎస్ఎస్ జూనియర్ కళాశాల బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. స్థానికుల వివరాల ప్రకారం.. కళాశాల వేళలు ముగిసిన తర్వాత సుమారు 30 మంది విద్యార్థులతో బస్సు నిడదవోలు నుంచి బయలుదేరింది. పట్టణ శివారులోని రైల్వేగేట్ వద్దకు చేరుకోగానే డ్రైవర్ ముందు వెళుతున్న ఆటోను అధిగమించే ప్రయత్నం చేశారు. రోడ్డుకు వారగా వెళ్లే ఆటో గుంతల కారణంగా ఒక్కసారిగా మధ్యలోకి రావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో డ్రైవర్ బ్రేక్ వేయడంతో బస్సు పక్కకు వెళ్లింది. ఈ క్రమంలో బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో అక్కడున్న 11 కేవీ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఆగిపోయింది. ఈ క్రమంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతోపాటు రెండు స్తంభాలు దెబ్బతిన్నాయి. పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులంతా సురక్షితంగా బయటపడ్డారు. క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు అరుపులు, కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు స్పందించి వారిని బస్సు నుంచి కిందకు దింపారు. మరో బస్సులో ఇళ్లకు పంపించారు. పట్టణ అదనపు ఎస్సై జయరాజు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఏపీఈపీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్ సిబ్బందితో స్తంభాలను సరి చేయించి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.

జీజీయూలో మార్చి 6, 7న మైత్రీ యువజనోత్సవం

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ రాజు తదితరులు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ ఆధ్వర్యంలో మైత్రి యువజనోత్సవం-2026 మార్చి 6, 7 తేదీలలో నిర్వహించనున్నామని ఛాన్సలర్ కె.వి.వి. సత్యనారాయణ రాజు తెలిపారు. సోమవారం జీజీయూ ప్రాంగణంలో ప్రొ. ఛాన్సలర్స్ కె.శశికిరణ్ వర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.లక్ష్మీశశివర్మతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. యువజనోత్సవం విద్యార్థులలో స్నేహభావం, ప్రతిభ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తుందని, సాంస్కృతిక, సాహిత్య, క్రీడాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఛాన్సలర్ తెలిపారు.

నిర్వహించే క్రీడల వివరాలు

పురుషులకు: వాలీబాల్, బాస్కెట్‌బాల్. **మహిళలకు:** త్రోబాల్, రంగోలి. **ఇరువురికి:** స్ప్రింట్స్ 100, 200, 400, 800 మీటర్లు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్, జావలిన్, రిలే 4 x 100 మీటర్లు, 4 x 400 మీటర్లు, చదరంగం, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, కబడ్డీ, ఖో ఖో.

● **సాంస్కృతిక పోటీలు:** మ్యూజిక్, డ్యాన్స్, స్కిట్, మిమిక్రీ, మైమ్, షార్ట్‌ఫిల్మ్‌లు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జీజీయూ, మైత్రి వెబ్‌సైట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీసీ యు.చంద్రశేఖర్, ప్రొ. వీసీ కె.వి.బి.రాజు, డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, సతీష్‌కుమార్, జి.శైలేంద్ర, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం హోంగార్డుపై కేసు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని రాజమహేంద్రవరానికి చెందిన ఓ హోంగార్డుపై మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నగరంలోని పోలీసుశాఖలో పనిచేస్తున్న హోంగార్డు డి.రామకృష్ణ, రెవెన్యూ కాలనీకి చెందిన యువతి(32)ను 15 ఏళ్ల నుంచి పెళ్లి చేసుకుంటానని మోసగించి, ఇటీవల కట్నం కోసం మరో యువతితో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడు. దీనిపై బాధిత యువతి ఫిర్యాదు చేశారు. మూడోపట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై రేవతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత వైద్యుడిపై దాడి

విజయవాడ: విజయవాడలోని కేదారేశ్వరపేటకు చెందిన విశ్రాంత వైద్యుడు సీహెచ్ హనుమంతరావుపై ఒక వ్యక్తి దాడి చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. హనుమంతరావు 2007-12 మధ్యకాలంలో రాజమహేంద్రవరంలోని వైద్య కళాశాల సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఆ సమయంలో అక్కడ ఒక పీజీ విద్యార్థినికి, మరో ప్రొఫెసర్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ పీజీ విద్యార్థినికి హనుమంతరావు సూచించారు. కొన్ని రోజులకు ఆయన అక్కడ నుంచి విజయవాడకు బదిలీ అయ్యారు. ఆ తరువాత పీజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. నాటి సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కోర్టులో విచారణ జరుగుతోంది. రాజమహేంద్రవరంలో పనిచేసే సమయంలో ఏం జరిగిందో చెప్పాలని పీజీ విద్యార్థిని తండ్రి భవానీశంకర్ ఆదివారం విజయవాడ వచ్చి, హనుమంతరావును ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి, భవానీశంకర్ తనపై దాడి చేశారంటూ హనుమంతరావు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్య.. మరో మెట్టు ఎక్కాల్సిందే

ప్రగతి సూచికల్లో వెనకబాటు

ఈనాడు, రాజమహేంద్రవరం

> ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పాఠశాల, ఇంటర్ విద్యపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది
> - ముఖ్యమంత్రి చంద్రబాబు

మంత్రులు, కార్యదర్శులతో సోమవారం జరిగిన సమీక్షలో విద్యా ప్రగతి సూచికల్లో ఇతర జిల్లాల కంటే వెనుకబాటు ఉండడంతో సీఎం పైవిధంగా స్పందించారు. కలెక్టర్లు కాస్త దృష్టిసారిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆ శాఖ కమిషనర్ కోన శశిధర్ పేర్కొన్నారు.

ఎఫ్ఎల్ఎన్‌లో కోనసీమ మెరుగు

పాఠశాలస్థాయిలో ఆంగ్లం, తెలుగు, గణితంపై విద్యార్థులు పట్టు సాధించేందుకు ఎఫ్ఎల్ఎన్ విధానం అమలు చేస్తున్నారు. 40 శాతం కంటే తక్కువ సామర్థ్యం ఉన్నవారిపై దృష్టి సారించాలని సదస్సులో సూచించారు. ఈ విధానంలో కోనసీమ జిల్లా మంచి ఫలితాలు నమోదు చేసింది.

వంద రోజుల ప్రణాళిక.. పరీక్షల్లో

● పదోతరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పరీక్షల్లో 35 శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కాకినాడ జిల్లాలో 3143 మంది (రాష్ట్రంలో నాలుగో స్థానం) ఉన్నారు. తూర్పు 2014 మందితో ఫర్వాలేదనిపించగా, కోనసీమలో కేవలం 604 మందితో మెరుగైన స్థానంలో ఉన్నారు. ● ఇంటర్ ప్రీఫైనల్ (రెండో ఏడాది) పరీక్షల ఉత్తీర్ణతలో కాకినాడ 7వ స్థానం (77.62 శాతం).. తూర్పు 20 (69.13 శాతం) ఉండగా కోనసీమ 22వ స్థానంలో (67.71 శాతం)తో వెనుకబాటులో ఉంది.

విద్యార్థుల్లో 40 శాతం కంటే తక్కువ సామర్థ్యాలను పరిశీలిస్తే..

జిల్లా	ఆంగ్లం	తెలుగు	గణితం
కాకినాడ	17	15	15
తూర్పుగోదావరి	21	18	15
కోనసీమ	14	10	10

(వరుసగా ఈ మూడు సబ్జెక్టులకు రాష్ట్ర సగటు శాతాలు 16, 12, 12 గా ఉండడం గమనార్హం)

సమగ్ర శిక్షా నిధుల వినియోగంలో..

విద్యాలయాల్లో మౌలిక వసతులు, భవనాల నిర్మాణం తదితర పనులకు సమగ్ర శిక్షద్వారా నిధులు మంజూరైనా సకాలంలో వినియోగించడంలో జిల్లాలు వెనుకబడ్డాయి. మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉంది.. ● తూర్పులో 296 పనులకు రూ.18 కోట్లు మంజూరవగా 50 పనులు పూర్తయ్యాయి. 202 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 44 ప్రారంభానికి నోచుకోలేదు. ● కోనసీమలో 376 పనులకు రూ.21.48 కోట్లు కేటాయించారు. 93 పనులు పూర్తవగా 228 వివిధ దశల్లో ఉన్నాయి. 55 ప్రారంభించలేదు. ● కాకినాడ జిల్లాలో 374 పనులకు రూ.26.93 కోట్లు మంజూరవగా 115 పనులు పూర్తయ్యాయి. 166 పురోగతిలో ఉండగా 93 ప్రారంభించలేదు.

భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు జగన్: గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వినియోగంతో హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దు జగన్ అంటూ మాజీ సీఎంపై రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కడియం గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల సభలో ఆయన సోమవారం మాట్లాడారు. ఏళ్ల తరబడి ఉన్న తితిదే ప్రతిష్ఠను అయిదేళ్ల వైకాపా పాలనతో నాశనం చేశారని దుయ్యబట్టారు. తితిదే లడ్డూలో నెయ్యికి బదులుగా హానికర రసాయనాలను వినియోగించి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశారని అన్నారు. వైకాపా పాలనలో కల్తీ మద్యం విక్రయించి కాసులు దండుకుని, కల్తీ నెయ్యితో తితిదే లడ్డూను అపవిత్రం చేశారని అన్నారు. కులాలు, మతాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడంలో జగన్ దిట్ట అని కొనియాడారు. ప్రజాతీర్పులో పదకొండు సీట్లకు పరిమితమైనా గాని రప్పా రప్పా, తెగనరుకుతానంటూ ప్రకటించడంతో ప్రజలకు ఆయనపై జుగుప్స కలుగుతోందన్నారు. బాబాయ్ హత్య కేసు సాగదీతకు అసలు కారణం జగన్ అని విమర్శనాస్త్రాలు గుప్పించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్‌వారు మాత్రమే. ✆ 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ సంస్థనందు పనిచేయుటకు ★ రిసెప్షనిస్ట్ (Female) ★ సీనియర్ ఇంజినీర్ (Male) కావలెను. Contact: 80991 91919.

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dip) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. GK Ltd. ✆ 81066 30488

[illegible] ✆ 81422 92071.

HYDలో [illegible] ✆ 7680922316.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

[illegible] Tele-Callers [illegible] Contact Cell: 73823 15999, 73824 66539

Rjy, [illegible] Tally [illegible] ✆ 99898 76799.

[illegible] ✆ 9849138170.

[illegible] ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

[illegible] ✆ 99005 39944, 99124 01164

JOBS

FEMALE TELECALLERS Needed NextStep Education Services Good Communication Skills Required. Contact: 90590 53337

WANTED ATTENDERS to work in School at Kakinada. Contact Cell: 98858 72666.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర ★ For the Information of Trade & Industry [illegible] గేటు ధర రూ. 4-85 [illegible] 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక [illegible]

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్ట్	213-00
స్కిన్‌లెస్	243-00

జల్సాలకు బానిసలై మత్తు పదార్థాల విక్రయం

● పోలీసులకు చిక్కిన యువతి, ముగ్గురు యువకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యసనాలు, జల్సాలకు బానిసలై డబ్బుల కోసం మత్తు పదార్థాలు విక్రయిస్తూ ఒక యువతి, ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ వివరాల ప్రకారం.. బెంగళూరు నుంచి హైదరాబాద్ మీదుగా రాజమహేంద్రవరానికి మెథ్ అనే మత్తు పదార్థం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సీఐ పి.విశ్వం, ఎస్సై వంశీ అలెగ్జాండర్ సోమవారం గామన్ వంతెన టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. దొమ్మేరు వైపు సర్వీసు రోడ్డు వద్దకు విజయవాడ వైపు నుంచి ఓ కారు రాగా రాజమహేంద్రవరానికి చెందిన కోహిరి తేజ, మరొకరు మత్తుపదార్థం కోసం వచ్చి ఆగారు. ఆ సమయంలో దాడి చేయగా వారిద్దరూ పరారయ్యారు. కారులో ఉన్న 18.15 గ్రాముల మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని కాటూరి సూర్యకిషన్(కోలమూరు), ముమ్మిడి విజయలక్ష్మి(విశాఖపట్టణంలోని నాయుడుతోట), నొక్కు మహిదీప్ (అంబేడ్కర్ కాలనీ, కోరుకొండ), ఇసుకపట్ల వివేక్‌వర్ధన్(ధవళేశ్వరం పరిధి రాజవోలు)ను అదుపులోకి తీసుకుని, మూడు చరవాణులు, రూ.600 విలువ చేసే విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థం విలువ రూ.60 వేల వరకు చెబుతున్నా బయటి మార్కెట్లో రూ.లక్షల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రధాన నిందితుడు సూర్యకిషన్‌పై రెండు కేసులు ఉండగా బెయిల్‌పై తిరుగుతున్నాడు. మెథ్‌కు బానిసలైన వీరు విద్యార్థులకు అధిక ధరకు అమ్మి జల్సాలు చేస్తుంటారు. వీరు తెచ్చే మత్తు పదార్థాలను తరచూ కొనుగోలు చేసే పది మంది వివరాలు బయటపడ్డాయి. వీరికి కౌన్సెలింగ్ ఇస్తామని డీఎస్పీ తెలిపారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

పంట మార్పిడి వైపు మన్యం వాసుల చూపు

వరదలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విలీన మండలాల రైతులు పంట మార్పిడి వైపు చూస్తున్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన తేలికగా సాగు చేసుకునేందుకు వీలుండే పొద్దు తిరుగుడు పంటపై గిరిజనులు ఆసక్తి చూపుతున్నారు. వరదల కారణంగా ఈ ఏడాది లోతట్టు ప్రాంతాల రైతులు సాగుకు అవకాశం లేక బీడుగా భూములను వదిలేశారు. తుష్టివారిగూడెం వాగు పక్కన ఉన్న అడవి వెంకన్నగూడెం రైతులు పది ఎకరాల్లో పొద్దు తిరుగుడు సాగు చేస్తున్నారు. పంట మార్పిడి జరగడంతో దిగుబడులు బాగున్నట్లు రైతులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం**

పగలే వెలుగులు..

మండల కేంద్రమైన ఎటపాకతో పాటు పలు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజాధనం వృథాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' ఎటపాక ఎంపీడీఓ విజయదత్తును వివరణ కోరగా.. మండలంలోని ఆయా పంచాయతీలో పట్టపగలు వీధి దీపాలు వెగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయా పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, ఎటపాక

రాళ్లు తేలి.. అధ్వానంగా మారి

బడదనాంపల్లి పంచాయతీ లక్కవరప్పాడు నుంచి రాజుపేట, కంఠారం, బాలారం వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే నరకం చూడాల్సిందే. దారంతా గోతులు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

దారికి అడ్డంగా తీగ.. ప్రమాదమేగా..?

మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలో దారికి అడ్డుగా చెట్టుకొమ్మలా ఉండే తీగ వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రాంతంలో మలుపులు ఉండడంతో దగ్గరికి వచ్చేంత వరకు వాహనదారులు దీనిని గుర్తించలేకపోతున్నారు. దీంతో అదుపుతప్పి పడిపోతున్నారు. రాత్రిళ్లు పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. అంతర్రాష్ట్ర రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం అధికంగా వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, మారేడుమిల్లి**

గోధుమ పిండి.. గోదాముల వరకేనా..

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే: కార్డుదారులకు అందాల్సిన గోధుమ పిండి ఈనెల ఇప్పటికీ నిత్యావసర దుకాణాలకు చేరలేదు. దీంతో కార్డుదారులకు ఈనెల ఒక్క బియ్యం మాత్రమే అందుతోంది. కూటమి ప్రభుత్వం బియ్యం, పంచదారతోపాటు గోధుమ పిండిని గతనెల నుంచి సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 11,990 వరకూ ప్యాకెట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈసరకు ఇప్పటికే గోదాముల్లో అందుబాటులో ఉంది. గతనెలలో సంక్రాంతి కారణంగా ప్రతి రేషన్ దుకాణానికి నిల్వలను సకాలంలో అందించారు. ఈనెల ఇప్పటివరకూ గోధుమ పిండి నిల్వలు డిపోలకు చేరలేదు. దీనిపై పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. గోదాముల్లో గతనెల వచ్చిన సరకు పూర్తి స్థాయిలో ఉందని పేర్కొన్నారు. గోధుమ పిండి ఎక్కడ అందడం లేదో సమాచారం ఇస్తే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీ అధ్వానంగా ఉంది. శిథిలావస్థకు చేరడంతో పూడిక పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. - వెంకటేశ్వర్రావు

సమాధానం: చర్యలు చేపడతాం. - వెంకటరమణ, డీఈఈ, పంచాయతీరాజ్ శాఖ

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: టేకులబోరు చివరన ఉన్న రెండు వంతెనల వద్ద రహదారిని ఆనుకొని పెద్ద గుంతలు పడ్డాయి. - బొడ్డు వెంకటేశ్వర్లు

సమాధానం: గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరిస్తాం. - సిద్ధార్థ ర.భ.శాఖ, జేఈ

- న్యూస్‌టుడే, కూనవరం

కలల సాకారానికి.. ఎదురుచూపులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్‌లో 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న గుత్తేదారు కార్మికులు తమ కలల సాకారానికి ఎదురు చూస్తున్నారు. ఈ కాంప్లెక్స్‌లో 210 మంది గుత్తేదారు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. పొల్లూరు ప్రాజెక్టులో 128, డొంకరాయిలో 42, సీలేరులో 40 మంది ఉన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్నవారిలో కొంత మందిని గత ప్రభుత్వం పర్మినెంటు చేసింది. మిగిలినవారిని సైతం పర్మినెంటు చేసేందుకు వారంరోజుల క్రితం అమరావతి ఆర్థికశాఖ వివిధ ప్రభుత్వ శాఖాలకు మిగిలినవారి వివరాలు తెలియజేయమని ఆదేశాలు జారీ చేసింది. అయితే గతంలో విద్యుత్తు శాఖలో ఒక్కరినీ కూడా పర్మినెంట్ చేయలేదు.

● ఐటీఐ, టెక్నికల్ పని తెలిసినవారు చాలా మంది ఉన్నా.. గ్రేడ్ పెంచకుండా అందరినీ నైపుణ్యం లేని కార్మికులు చూపిస్తున్నారని పలువురు గుత్తేదారు కార్మికులు చెబుతున్నారు. నైపుణ్యం ఉన్నవారు నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తే ప్రయోజనాలు తమకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని వాపోతున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంస్థలో పనిచేస్తున్న 251 మందిని రెగ్యులర్ చేసిందని.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తమ కలల సాకారానికి కృషి చేస్తుందని.. ఆశగా ఎదురుచూస్తున్నామన్నారు.

డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి

కాంప్లెక్స్ సమీపంలో ఎక్కడా ఈఎస్‌ఐ ఆసుపత్రులు లేదు. ఆరోగ్య సమస్యలు వస్తే 150 కి.మీ దూరంలో ఉన్న రాజమహేంద్రవరం వెళ్లి చూపించుకునే స్తోమత లేక వెళ్లలేకపోతున్నాం. ఈఎస్‌ఐ సదుపాయాన్ని వినియోగించుకోలేకపోతున్నాం. డిస్పెన్సరీ ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. - మడకం సుశీల, మోతుగూడెం

జీవితాల్లో వెలుగులు నింపాలి

గతంలో కొంత మంది ఒప్పంద కార్మికులను మాత్రమే పర్మినెంట్ చేశారు. మిగిలిన వారిని కూడా పర్మినెంట్ చేయడానికి వారం రోజుల క్రితం రాష్ట్ర ఆర్థిక శాఖ ఆయా ప్రభుత్వ శాఖలకు వివరాలను కోరింది. విద్యుత్తు శాఖ మమ్మల్ని కూడా పర్మినెంట్ చేస్తుందని ఎదురుచూస్తున్నాం. - పొన్నాడు సన్యాసిరావు, మోతుగూడెం

రాష్ట్ర విభజనతో నష్టపోయాం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్‌లో గుత్తేదారు కార్మికులుగా చేరాను. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న గుత్తేదారు కార్మికులకు విద్యుత్తు సంస్థే డైరెక్టుగా వేతనాలు చెల్లిస్తోంది. మాకు మాత్రం ఇప్పటికీ గుత్తేదారులే వేతనాలు ఇస్తున్నారు. - పేపకాయల శ్రీను, పొల్లూరు

భాజపా బలోపేతానికి కృషి చేయాలి

సమావేశమైన జిల్లా ఓబీసీ మోర్చా కమిటీ ప్రతినిధులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మంగరౌతు వీరబాబు పిలుపునిచ్చారు. పోలవరం జిల్లాలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఓబీసీ మోర్చా కమిటీ సమావేశం సోమవారం స్థానిక భాజపా కార్యాలయంలో జరిగింది. జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శులుగా అడపా సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, గొల్లాని శ్రీను, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా బుద్ధ ప్రశాంత్, ఐటీ ఇన్‌ఛార్జ్‌గా కుంచె వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారిగా సింహాద్రి రామకృష్ణనుంజయులను నియమితులయ్యారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపుకోసం కూటమి తరఫున పోటీచేసే వారి విజయానికి పాటుపడాలని వీరబాబు అన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై నేడు సమీక్ష

వై.రామవరం, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధిపై మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాబ్జీ తెలిపారు. వ్యవసాయం, పట్టుపురుగులు, మత్స్య, ఉద్యానవన శాఖలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల సంబంధిత సిబ్బంది హాజరుకావాలని తెలిపారు.

మండల కేంద్రంలో ఆసుపత్రి మంజూరుకు సహకరించాలి

ఎటపాక: ఎటపాక, వరరామచంద్రాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారాసు సాయికృష్ణ, మేలకల సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను రాజానగరంలోని ఆయన స్వగృహంలో, రాజమహేంద్రవరం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను కలిశారు. ఎటపాక మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి మంజూరుకు సహకరించాలని కోరారు. గోదావరి వరదల సమయంలో మండలంలోని పలు గ్రామాలు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పోలవరం ముంపు జాబితాలో ఉన్న ఎటపాక మండలంలోని ఒక్క గ్రామాన్ని కూడా 41.5 కాంటూరులో చేర్చకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మండలంలోని చాలా గ్రామాలు నీట మునిగిపోతున్నాయని తెలిపారు. మండలం మొత్తాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి 41.5 కాంటూరులో చేర్చి స్థానికులకు పరిహారం, పునరావాసం కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. దీనికి వారు స్పందించి పార్టీ నియోజకవర్గ సమావేశం పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని, ఆయా సమస్యలను పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. నాయకులు కొమ్ము వెంకట్, గోవింద వెంకట్, తిరుపతయ్య, కొట్టే కృష్ణ, అంజన్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎట్టకేలకు శుభ్రత

దేవరపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పరిసరాల్లో ఎట్టకేలకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇటీవల ఈ పాఠశాల విద్యార్థులు పాఠశాల అల్పాహారం తినడంతో అస్వస్థత గురయ్యారు. దీంతో పాఠశాలలో కనీస పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో అపరిశుభ్రత నెలకొందని 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో పాఠశాల నిర్వహణపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో శుభ్రత పనులు చేపట్టి పాఠశాల పరిసరాల్లో బ్లీచింగ్ చల్లారు. **- న్యూస్‌టుడే, మారేడుమిల్లి**

ఈనాడు కథనాలకు స్పందన

విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలోని ఆశ్రమ పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణను మెరుగు పరిచేందుకు తక్షణమే చర్యలు చేపడతామని.. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రసన్నవెంకటేశ్ వెల్లడించారు. పోలవరం జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్‌తో కలిసి సోమవారం ఆయన మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ పరిధి దేవరపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాఠశాల మరుగుదొడ్ల దుస్థితిపై 'ఈనాడు'లో సోమవారం 'తలుపులు విరిగిపోయి.. బేసిన్లు పగిలిపోయి..!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. మరుగుదొడ్లను పరిశీలించి.. నీటి సరఫరా లేక నిర్వహణ కొరవడి అధ్వానంగా ఉండడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థులు కొండవాగులకు వెళ్లకుండా అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ప్రసన్నవెంకటేశ్

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

డీఎస్పీ సాయిప్రశాంత్‌ను సన్మానిస్తున్న జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్లు

రంపచోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని పాస్టర్లంతా ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని బిషప్ డాక్టర్ ఇర్లపాటి చంద్రపాల్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని స్థానిక లీప్ చర్చిలో నిర్వహించారు. చంద్రపాల్‌తో పాటు బిషఫ్ డాక్టరు సియోను మాట్లాడుతూ.. పాస్టర్లంతా ఐక్యంగా ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలను చేపడదామన్నారు. అనంతరం స్థానిక పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ సాయిప్రశాంత్‌ను, సీఐ సన్యాసినాయుడును, ఎస్సై వెంకటరావులను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు జోషఫ్‌పాల్, జాన్‌మహేష్, క్రిష్టాపర్, మనోజ్, ఆశీర్వాదం, కరుణరెడ్డి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

తులసిపాక పీహెచ్‌సీకి వైద్య పరికరాల వితరణ

మోతుగూడెం, న్యూస్‌టుడే: కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హ్యుందాయ్ సంస్థ సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ సహకారంతో తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య, ఆరోగ్య పరికరాలను అందించారు. వెర్టికల్ డీప్ ఫ్రిజ్, స్ట్రెచర్, అయిదు పడకలు, మెట్రస్‌లు, బెడ్‌సైడ్ క్యాబినెట్లు, స్టోరేజ్ రాక్స్, ఐవీ స్టాండ్స్ ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం ఆసుపత్రి వైద్యాధికారి ఉదయ్‌కుమార్ రెడ్డికి అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మన్యంలోని ఆరోగ్య సేవల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయా సంస్థల ప్రతినిధులతో వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి

పెరిగిన దిగుబడులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వరి పంటకు ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో అధిక దిగుబడులు వచ్చాయని మండల ఏవో వర్మ తెలిపారు. ఏటా ఎకరాకి 13 క్వింటాలు వస్తే ఈ సారి 16 క్వింటాలు వచ్చాయని పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన మూడు విక్రయ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. దాదాపు నాలుగు వేల ఎకరాల్లో వరి వేయగా.. 2874 మెట్రిక్ టన్నుల ధాన్యం 1340 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్

దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలోని ఆశ్రమ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండు చేశారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాల్లో విద్యార్థులకు అల్పాహారం వికటించి అస్వస్థతకు గురైన నేపథ్యంలో సోమవారం ఆ పార్టీ సభ్యులతో కలసి ఆయన పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లోతా రామారావు, బొప్పెన కిరణ్, పల్లపు వెంకట్, శాంతిరాజు, గిరిజనసంఘం నాయకులు సిరిమల్లిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ ఆ పార్టీ ప్రతినిధులతో కలసి పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్‌వాచ్ డైరెక్టర్ అక్కిస బాలు, పార్టీ ప్రతినిధులు దిమ్మల చక్రరావు, క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: దేవరపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ డివిజన్ కార్యదర్శి పల్లాల లచ్చిరెడ్డి, జిల్లా నాయకులు కుంజా దూలన్న డిమాండ్ చేశారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సోమవారం వారు పరామర్శించారు. పిల్లలకు ఉడకని అన్న పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

● జనసేన పార్టీ వీరమహిళ బి.విశాలాక్షి స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శించిన చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. పండ్లు, రొట్టెలు అందజేశారు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడంతో పాటు ఆరోగ్య విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చుప్పల రాజశేఖరరెడ్డి, దామల వీరపురెడ్డి, అన్నిక గంగరాజు పాల్గొన్నారు.

రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పరామర్శిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నేతలు లచ్చిరెడ్డి, కుంజా దూలన్న

పండ్లు, రొట్టెలు అందిస్తున్న జనసేన పార్టీ వీరమహిళ విశాలాక్షి

ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తుండగా పట్టివేత

ముగ్గురి అరెస్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గుర్తేడు మండలం ఎడ్లకొండ వద్ద గుర్తేడు పోలీసులు సోమవారం వాహన తనిఖీలు చేపట్టి సుమారు 23 కిలోల గంజాయి పట్టుకున్నారు. స్థానిక ఎస్సై ఎన్.రాజ్‌కోటి తెలిపిన వివరాల మేరకు.. వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ద్విచక్రవాహనాన్ని ఆపి పరిశీలించగా గంజాయి దొరికింది. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన పంది నాగయుగంధర్‌బాబు, మేరుగుమల భార్గవ్, తోట నాగనాని పెద్దిరాజు ఒడిశాలో కొనుగోలు చేసి గుడివాడకు అక్రమంగా తరలిస్తున్నారు. దీని విలువ సుమారు రు.1.15లక్షలు ఉంటుంది. ముగ్గురుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన నిందితులతో పోలీసులు

పునరావాస కాలనీ పనులు ప్రారంభం

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎట్టకేలకు పోలవరం పునరావాస కాలనీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దేవీపట్నం మండలం దామనల్లి గ్రామస్థులకు వెలగపల్లి వద్ద ఇచ్చిన పునరావాస కాలనీ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం చొరవతో రావడంతో గుత్తేదారుడు పనులు ప్రారంభించారు.

మూడు డ్రెడ్జింగ్ బోట్లు స్వాధీనం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కాతేరులోని అఖండ గోదావరి ఎడమ గట్టు వద్ద అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు డ్రెడ్జింగ్ బోట్లు, 600 టన్నుల ఇసుకను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం, ఏజీఎల్‌బీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. దీనిపై మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

సరైన ధ్రువపత్రాలు లేకుంటే చర్యలు

కూనవరం: వాహన చోదకులు విధిగా వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై రామకృష్ణ తెలిపారు. కూనవరంలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని పలువురి వాహనదారులకు సూచించారు. నిషేధిత వస్తువులు, పదార్థాలను రవాణా చేయడానికి యత్నిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాలు లేని కొందరికి అపరాధ రుసుములు విధించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి

వరరామచంద్రాపురం: ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు అర్హులైన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వర్మ సోమవారం తెలిపారు. పోలవరం పరిహారం పొందని రైతులు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఆన్‌లైన్ చేయించాలని సూచించారు.

సర్వేలను వేగవంతం చేయాలి

సూచనలిస్తున్న ఎంపీడీవో కుమార్

అడ్డతీగల: సిటిజన్ ఈ-కేవైసీ, కుటుంబ సమగ్ర సర్వేలను వేగవంతం చేయాలని అడ్డతీగల ఎంపీడీవో ఏవీవీ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధుల్లో అలసత్వం వహించరాదని తెలిపారు. సర్వే వేగవంతం చేయాలని సూచించారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వారం వారం తమ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఉద్యోగులు తమ హాజరు విషయంలో సమయపాలన చూపాలని ఆదేశించారు.

మండల అభివృద్ధికి పాటుపడాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: తెదేపా మండల అధ్యక్షులు బొర్రా నరేశ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఎంపీడీవో ఇమ్మానూయాల్‌ను సత్కరించి పూల మొక్కలను అందజేశారు. నరేశ్ మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూళ్లలో మెలకువలు పాటించి ఇటీవల పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మన్ననలు పొందారని.. అదే ఉత్సాహంతో పనిచేసి మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవోను కోరారు.

ఎంపీడీవోను సత్కరించిన తెదేపా నాయకులు

పదోతరగతి ప్రీఫైనల్ పరీక్షల పరిశీలన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రీఫైనల్, ఎఫ్ఏ-4 పరీక్షలను సోమవారం ఎంఈవో-1 సత్యనారాయణ దొర పరిశీలించారు. విద్యార్థులందరూ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

నిత్యావసరాల పంపిణీ

మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ రామన్నవలసలో ఇటీవల సూంట్రు బంగారయ్య ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరకులు, బియ్యం, ఇంటి నిర్మాణానికి అవసరమైన సామగ్రి అందించారు.

ఆంధ్రా కశ్మీరం.. కుంకుమపువ్వు సింగారం!

★ ప్రయోగాత్మక సాగులో మంచి ఫలితాలు ★ పీపీపీ విధానంలో సాగుపై ప్రభుత్వం ఆసక్తి

ఈనాడు డిజిటల్ - పాడేరు

ఆంధ్రా కశ్మీర్ లంబసింగిలో కుంకుమపువ్వు సాగు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఆచార్య ఎన్‌జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా చేసిన సాగు ప్రయత్నాల్లో మంచి ఫలితాలు వచ్చినట్లు శాస్త్రవేత్తలు అప్పట్లో గుర్తించారు. దీంతో లంబసింగిలో కుంకుమపువ్వు పంటను గిరిజనులకు పీపీపీ విధానంలో పరిచయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.

జిల్లాలోని లంబసింగి ప్రాంతంలో శీతాకాలంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. లంబసింగికి సమీపంలోని చింతపల్లిలోనూ అదేరకమైన వాతావరణం ఉంటుంది. దీంతో అత్యంత శీతల వాతావరణంలోనే కుంకుమపువ్వు పండుతుంది. దీంతో స్థానికంగా ఉన్న ఆచార్య ఎన్‌జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మూడేళ్ల క్రితం ఈ పంటపై పరిశోధనలు ప్రారంభించారు. వర్చువల్ స్ప్రింగ్స్ సంస్థ ప్రతినిధులు సాంకేతిక సహకారం అందించారు. దీంతో అప్పటి పరిశోధనా స్థానం సంచాలకురాలు డాక్టర్ ప్రశాంతి ఎదుట శాస్త్రవేత్తలు కుంకుమపువ్వు సాగుకు సంబంధించిన ప్రతిపాదనలు ఉంచారు. దీనిపై పైనుంచి అనుమతులు రావడం, నిధులు విడుదలవడంతో ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రయోగాత్మక సాగు కోసం కశ్మీర్ నుంచి దాదాపు 200 కేజీలో విత్తనాలను అప్పట్లో తీసుకొచ్చి నాటారు. 90 రోజుల వ్యవధిలోనే మంచి ఫలితాలు సాధించారు.

ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..

లంబసింగి, చింతపల్లి, ఆర్.వి.నగర్ ప్రాంతాలు కుంకుమపువ్వు సాగుకు అనుకూలం. ఈ మేరకు గతంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం చేసిన ప్రయోగాలు సత్ఫలితాలిచ్చాయి. వెయ్యి ఎకరాల్లో దీన్ని సాగు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నాం. దశలవారీగా సాగును పట్టాలెక్కిస్తాం.

- దినేష్ కుమార్, కలెక్టర్

గిరిజనుల ఆదాయం మెరుగు..

కుంకుమపువ్వు సాగుపై మూడు విధాలుగా పరిశోధనలు చేశారు. గ్లాస్ హౌస్, షెడ్‌నెట్, ఓపెన్ ఫీల్డ్‌లో అప్పట్లో నాట్లు వేశారు. దీంట్లో షెడ్‌నెట్‌లో నాటిన మొక్కలు ఏపుగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అల్లూరి జిల్లా కుంకుమపువ్వు సాగుకు అనుకూలమేనని అప్పటి పరిశోధన స్థానం ఏడీఆర్ ఎం.సురేష్ కుమార్ ప్రకటించారు. తాజాగా మంత్రులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు చేపట్టనున్నట్లు చెప్పడంతో.. సాగుకు అవసరమైన ప్రణాళికను జిల్లా యంత్రాంగం సిద్ధం చేస్తోంది. గిరిజన రైతులకు ఇందుకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రభుత్వమే అందించనుంది. ఎంతో విలువైన ఈ పంట గిరిజనులకు మరింత ఆదాయ వనరుగా మారనుంది.

(c) eenadu

ఈనాడు ప్రకాశం

మంగళవారం 10 ఫిబ్రవరి 2026

అవినీతి నిరోధక శాఖ (అనిశా)... ఈ పేరు వింటేనే అవినీతి అధికారులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అవినీతి, అక్రమార్జనలో నిండా మునిగిన అధికారులపై అనిశా కొరడా ఝుళిపిస్తోంది. వరుస దాడులు, తనిఖీలతో ముచ్చెమటలు పట్టిస్తోంది. కేవలం పది రోజుల వ్యవధిలోనే అవినీతి పరులకు అరదండాలు వేసింది. కేవలం ట్రాప్ కేసులు (లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం) మాత్రమే కాకుండా అసెట్స్ (అక్రమార్జన, ఆదాయానికి మించిన ఆస్తులు), ఆకస్మిక తనిఖీలతో భయం పుట్టిస్తోంది. అనిశా ప్రదర్శిస్తున్న దూకుడుతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని అవినీతిపరులు హడలిపోతున్నారు. – న్యూస్‌టుడే, ఒంగోలు నేర విభాగం

దడ పుట్టిస్తున్న అనిశా

▶ పది రోజుల్లో మెరుపు దాడులు ▶ అవినీతిపరుల వెన్నులో వణుకు

ఒంగోలు గనుల శాఖ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న అనిశా అధికారులు

▶ ఫిబ్రవరి 1వ తేదీన దర్శి పురపాలక సంఘం కమిషనర్ మహేశ్వరరావు అక్రమాస్తులపై అనిశా దాడి చేసింది. దర్శి, వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట, గుంటూరు ప్రాంతాల్లో ఆరు బృందాలతో తనిఖీలు చేపట్టిన అధికారులు భారీగా అక్రమార్జనను గుర్తించారు. పలు చోట్ల ఆయనకు విలువైన భూములు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.

▶ ఈ నెల 6వ తేదీన గనులు, భూగర్భ వనరులశాఖ సర్వేయర్ షేక్ అబ్దుల్ ఆసిఫ్ అక్రమాస్తులపై గురిపెట్టింది అనిశా. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, విజయవాడల్లో ఆయన నివాసాలు, బంధువుల ఇళ్లలో దాడులు చేపట్టింది. కేవలం 13 ఏళ్ల సర్వీసులో రూ.ఆరు కోట్లకు పైగా అక్రమార్జనకు పాల్పడినట్లు గుర్తించింది. ఆయన పేరిట 22 ఎకరాల భూమితో పాటు భారీఎత్తున బంగారం, వెండిని గుర్తించి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపింది.

▶ తాజాగా కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెంలో పంచాయితీ కార్యదర్శి సంపత్‌కుమార్ శ్మశానవాటిక ప్రహరీ నిర్మించిన గుత్తేదారు జాజుల జాలారామ్ నుంచి రూ.55 వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. కార్యదర్శి సంపత్‌కుమార్ అవినీతి వ్యవహారాలపై పక్కా సమాచారంతో కేసు నమోదు చేసిన అధికారులు అతను లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు.

▶ సుమారు రెండు నెలల ముందు ఒంగోలు రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో నిత్యం జరిగే లావాదేవీల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే సమాచారంతో రెండు రోజులపాటు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించింది. రికార్డులు పరిశీలించి అక్కడ జరుగుతున్న వ్యవహారాలను ప్రభుత్వానికి నివేదించింది. కేవలం పదిరోజుల వ్యవధిలోనే రెండు అక్రమాస్తుల కేసుల్లో అధికారులు పట్టుబడడంతో అనిశా తదుపరి చూపు ఎవరిపై అన్నది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

ఓబీసీ... చూడండి ఇటుకేసి!

ఒంగోలు బ్రాంచి కెనాల్ (ఓబీసీ) పరిధిలో సంతనూతలపాడు వద్ద కాలువపై నీటిని నియంత్రించే లాకుల దుస్థితి ఇది. గత ప్రభుత్వ హయాంలో సాగర్ కాలువల నిర్వహణ గాలికొదిలేయడంతో లాకులు పనిచేయక, దిమ్మెలు పగిలిపోయి అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం కాలువలకు నీరు వస్తున్నా లాకులు పనిచేయక పోవడంతో ప్రవాహాన్ని నియంత్రించ లేని పరిస్థితి నెలకొంది. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, ఎస్ఎన్‌పాడు

ట్రామాకేర్‌తోనే ఊపిరి!

● అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటుతోనే మరణాలకు అడ్డుకట్ట

● రహదారి ప్రమాదాల్లో చికిత్స అందక ఎంతోమంది మృత్యువాత

▶ మేదరమెట్ల వద్ద గతేడాది అక్టోబరులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారికి సకాలంలో వైద్యం అంది ఉంటే కాళ్లు తొలగించే పరిస్థితి ఉండేది కాదు. దీంతో వారు దివ్యాంగులుగా మారిపోయారు.

▶ కనిగిరి నుంచి చిన్నారికట్లకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి కనిగిరి దేవాంగనగర్ సమీపంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. తక్షణం అత్యవసర వైద్యం అందక పోవడంతో కోమాలోకి వెళ్లిపోయారు.

ఇటీవల మేదరమెట్ల వద్ద జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే బృందం

రహదారి ప్రమాదాల్లో సకాలంలో చికిత్స అందక ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రాణాలు నిలుపుకొనేందుకు వంద కిలో మీటర్ల దూరం వరకు ప్రయాణించాల్సి రావడంతో మార్గమధ్యలోనే తనువు చాలిస్తున్నారు. జిల్లాలో అందుబాటులో ట్రామాకేర్ కేంద్రాలు ఏర్పాటైతే ఊపిరి పోయవచ్చు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో పది వరకు జాతీయ రహదారులు వెళతాయి. వేగంగా దూసుకొచ్చే వాహనాలతో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు, రహదారి దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. చాలా సంఘటనల్లో తక్షణ వైద్యసేవలందక మృతి చెందుతున్నవారు ఎక్కువగా ఉంటున్నారు. అత్యవసర వైద్య సేవలు స్థానికంగా అందుబాటులో లేక ఒంగోలు, గుంటూరు, నరసరావుపేట, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లేలోగా మార్గమధ్యలో ప్రాణాలు విడుస్తున్నారు. రాత్రి పూట రవాణా సౌకర్యం అందుబాటులో లేక క్షతగాత్రుల వేదన అంతా ఇంతా కాదు. శ్రీశైలం, గిద్దలూరు ఘాట్‌రోడ్లలో ప్రమాదాలు జరిగితే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఒంగోలులో కేంద్ర ప్రభుత్వ నిధులతో ట్రామా కేర్ సెంటరును సిద్ధం చేశారు. మార్కాపురం, సింగరాయకొండ, మేదరమెట్ల ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

పశ్చిమ ప్రకాశంలో దయనీయం

గిద్దలూరులో ప్రమాదం జరిగితే క్షతగాత్రులను 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒంగోలుకు గానీ, 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాలకు గానీ వెళ్లాల్సి వస్తోంది. ఈలోగా రక్త స్రావం అధికమై ప్రాణాలు కోల్పోతున్నారు. శ్రీశైలానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారు ప్రమాదాల బారిన పడితే 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న నరసరావుపేటకు గానీ, 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలుకు గానీ వెళ్లాల్సి వస్తోంది. ఓవైపు తీవ్ర గాయాలతో బాధపడుతూ మరోవైపు బాధను భరించలేక నరకయాతన అనుభవిస్తున్నారు. మార్కాపురంలో ట్రామా కేర్ కేంద్రం అందుబాటులోకి వస్తే దాదాపు ఆరు జాతీయ రహదారులపై ప్రయాణించేవారు ఎవరు గాయపడినా తక్షణ వైద్యసేవలందించవచ్చు.

ప్రతిపాదనలకే పరిమితం

జిల్లాలోని 16వ నంబరు జాతీయ రహదారిపై వాహనాల తాకిడి ఉన్నందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కరోనా సమయంలో మేదరమెట్ల వద్ద ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అనంతరం ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అడుగు ముందుకు పడలేదు. అద్దంకిలో ట్రామాకేర్ కేంద్రం ఆవశ్యకతపై గతేడాది బాపట్ల జిల్లా వైద్యాధికారి వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. మేదరమెట్ల వద్ద గానీ, అద్దంకిలో గానీ అందుబాటులోకి వస్తే నామ్ రహదారిపై బాధితులకు కూడా వైద్యసేవలు అందించవచ్చు. ఒంగోలు దాటిన అనంతరం నెల్లూరు వరకు ఎక్కడా ఆసుపత్రులు అందుబాటులో లేవు. సింగరాయకొండ ప్రాంతంలో ట్రామా కేర్ కేంద్రం ఏర్పాటైతే అటు కందుకూరు వైపు వెళ్లే జాతీయ రహదారిపై క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్యం అందుతుంది.

విద్యుత్తు స్తంభాలు... నిర్లక్ష్యానికి ప్రతిబింబాలు

చిత్రంలో కనిపిస్తున్నవి కొండపి మండలం చోడవరం వద్ద పంట పొలాల్లో ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభాలు. ఇవి కొంతకాలంగా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నా విద్యుత్తుశాఖ అధికారులు సరిచేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. విద్యుత్తు తీగలు సైతం కిందకు వేలాడుతుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు.

-ఈనాడు, ప్రకాశం

వెనుక వరసలో మూడు నియోజకవర్గాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 'ఏ ప్లస్', ఏ, బీ, సీ గ్రేడ్లను కేటాయించింది. ప్రకాశం జిల్లాలోని ఆరు, మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు 'ఏ' గ్రేడ్‌లో ఉన్నాయి. అందులో లభించిన స్కోర్ ఆధారంగా మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే కొండపి (79), కందుకూరు (78), ఒంగోలు (77) వెనుక వరసలో ఉన్నాయి.

రైతేరాజు విరులు.. జాగ్రత్తలతోనే సిరులు! 6లో..

మత్స్యకారులకు భరోసా

▶ బీమా పరిహారం రూ.10 లక్షలకు పెంపు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద పరిహారాన్ని మత్స్యకారులతోపాటు లైసెన్సులు ఉన్న వారందరికీ వర్తింపజేయనున్నారు. వేట సమయంలో ప్రమాదవశాత్తూ మృతిచెందిన మత్స్యకారులకు ఇప్పటివరకు రూ.5 లక్షల చొప్పున బీమా పరిహారం అందించేవారు. తాజాగా ఈ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై తీర ప్రాంత సచివాలయాల్లోని సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో స్థానికులకు పథకం లబ్ధిపై అవగాహన కల్పిస్తున్నారు. మత్స్యకారులెవరైనా సాధారణ మరణంతోపాటు ఇతర ప్రదేశాల్లో మృతి చెందితే కార్మికశాఖ ద్వారా రూ.2 లక్షల చొప్పున బీమా పరిహారం ఇవ్వనున్నారు. ఈ-శ్రమ్ కార్డు తప్పనిసరిగా ఉండాలి.

ఏడు మండలాలు... 55 గ్రామాలు

జిల్లాలో సముద్ర తీర ప్రాంతం 77 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు మండలాల పరిధిలోని మొత్తం 55 గ్రామాల్లో సుమారు 40 వేల కుటుంబాలున్నాయి. మత్స్యకారులు సుమారు 1,800 బోట్లపై వేట సాగిస్తున్నారు. ఏటా వేసవిలో రెండు నెలలపాటు విరామం కొనసాగుతున్న నేపథ్యంలో నదులు, వాగులు, చెరువుల్లోని మత్స్య సంపదను పట్టుకునేందుకు మరో వెయ్యి కుటుంబాలు వాటిపై ఆధారపడుతున్నాయి. వీరందరికి కూడా పథకం లబ్ధి చేకూరనుంది.

అర్హులెవరంటే...?

మత్స్యకార సంఘంలో సభ్యులుగా ఉండాలి. చేపల వేట లైసెన్స్ ఉన్నవారికి పథకం అమలు చేస్తారు. చేపల వేట ప్రమాదంలో మరణించిన మత్స్యకారులకు మాత్రమే లబ్ధి చేకూరనుంది. ఆధార్‌కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ, శవపంచనామా పత్రం, మత్స్యకార సంఘం తీర్మాన పత్రం సమర్పించాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన కుటుంబ సభ్యులు తమ పూర్తి వివరాల ధ్రువీకరణ పత్రాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయం లేదా స్థానిక గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి అందజేయాలి. సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి, రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తారు. నిధులు మంజూరు కాగానే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు నిధులు జమ చేస్తారు.

సాగర్‌కు విముక్తి!

న్యూస్‌టుడే, అద్దంకి, దర్శి

ఆక్రమణలతో కనుమరుగైన సాగర్ కాలువకు విముక్తి కలగనుంది. మినీ బైపాస్ పేరుతో అద్దంకి పట్టణంలో ఇప్పటికే 1.5 కిలోమీటర్ల పొడవునా ఆక్రమణలు అధికారులు తొలగించారు. త్వరలో కాలువ ఆధునికీకరణ పనులు సైతం చేపట్టబోతున్నారు. పనులు పూర్తయిన అనంతరం మిగిలిన కాలువ ఆక్రమణలు తొలగించి చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలనే యోచనలో అధికారులు ఉన్నారు.

▶ మూడు దశాబ్దాలుగా...: అద్దంకి మేజరు కాలువ ఏబీసీ (అద్దంకి బ్రాంచి కాలువ) నుంచి ప్రారంభమవుతుంది. 0/0 నుంచి 22/0 మైలురాయి వరకు విస్తరించింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రపంచ బ్యాంకు నిధులతో 16/0 మైలురాయి వరకు ఆధునికీకరించారు. ఫలితంగా సాగర్ జలాలు అక్కడి వరకు ప్రవహిస్తున్నాయి. మిగిలిన ఆరు కిలోమీటర్లూ నీటిపారుదల లేకుండా పోయింది. ఇందులో అద్దంకి, వేలమూరిపాడు, కొంగపాడు, మణికేశ్వరం గ్రామాల భూములున్నాయి. మూడు దశాబ్దాల కిందట సాగర్ నీటితో సుమారు 2 వేల ఎకరాల్లో పంటలు సాగయ్యేవి. క్రమంగా సాగర్ జలాశయంలో నీరు లేకపోవడంతో ఆరు కిలోమీటర్ల సాగర్ కాలువ ఆక్రమణకు గురైంది.

ఆక్రమణల తొలగింపులో అధికార యంత్రాంగం

రామ్‌నగర్ పాఠశాల వద్ద సాగర్ కాలువ ఇలా..

▶ మినీ బైపాస్ రాకతో... : అద్దంకి పట్టణంలో మినీ బైపాస్ నిర్మాణంతో సాగర్ కాలువ ఆక్రమణ చెర నుంచి బయటపడింది. ఇందులో భాగంగా కీలకమైన 1.5 కిలో మీటర్ల పొడవునా సాగర్ కాలువ ఆధునికీకరణ పనులు చేపట్టనున్నారు. మినీ బైపాస్ నిర్మాణం పూర్తయిన అనంతరం చివరి ఆయకట్టుకు నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఎన్ఎస్‌పీ డీఈ కె.రామకృష్ణ మాట్లాడుతూ అద్దంకి మేజరు కాలువ చివరి భూములకు మూడు దశాబ్దాలుగా నీరందక పోవడం వాస్తవమేనన్నారు. తాజాగా మినీ బైపాస్ నిర్మాణంతో సాగర్ కాలువ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోనుందన్నారు. ఆక్రమణలు తొలగించి ఆయకట్టు రైతులకు నీరందించాలనే ఆలోచనలో ఉన్నామని వివరించారు.

స్మార్ట్‌ఫోనులో ఈ-కోర్టు సేవలు

ప్రతిఒక్కరికీ న్యాయసేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్టు యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కక్షిదారుల కేసుల పూర్వాపరాలతో పాటు తదుపరి వాయిదాల తేదీలు, వివరాలు, న్యాయస్థానం సెలవులు తెలుసుకునే వెసులుబాటు కల్పించింది. యాప్‌లో సీఎన్ఆర్, ఎఫ్ఐఆర్‌ల సంఖ్యలను నమోదు చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఏ కేసు ఏ న్యాయస్థానంలో విచారణ చేపడుతున్నారనే సమాచారంతో 30 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. కేసు సంఖ్య, ఫైలింగ్ సంఖ్య, న్యాయవాది పేరు, కక్షిదారుల వివరాలతోపాటు యాప్‌లో అడిగే సమాచారం నమోదు చేసి కేసు స్థితిని తెలుసుకోవచ్చు. చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు తీర్పులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. గూగుల్ ప్లేస్టోర్‌లో ఈ-కోర్టు సర్వీసెస్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలను పొందే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచితంగా న్యాయసేవలు అందుకోవచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సమాచారాన్ని ఈ యాప్ ద్వారా సాఫ్ట్ కాపీలను తీసుకునేవిధంగా రూపొందించారు.

–న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

ముగిసిన క్విస్ ఫెస్ట్!

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు రోజులపాటు జరిగిన క్విస్ ఫెస్ట్ సోమవారం సాయంత్రంతో ముగిసింది. కళాశాల అధినేత నిడమానూరి సూర్యకల్యాణ చక్రవర్తి, వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ గాయత్రీదేవి నేతృత్వంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకలకు ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు ఉపయోగపడతాయన్నారు. ఐటీ ఒక్కటే కాకుండా ఇతర రంగాల్లో కూడా అవకాశాలున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

పదోతరగతి విద్యార్థులకు గురుకుల శిక్షణ

పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్‌కు సక్రమంగా రాని, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల శిక్షణ ప్రారంభించారు. ముందుగా ఎంతమంది విద్యార్థులు వసతి గృహాల్లో ఉండడానికి ఇష్టపడతారో వారి పేర్లను ఎంఈవోలు, హెచ్.ఎం.ల ద్వారా సేకరించారు. తల్లిదండ్రుల ఆమోదంతో మొత్తం 317 మంది సుముఖత చూపగా, వారిలో 238 మంది అబ్బాయిలు, 79 మంది అమ్మాయిలు ఉన్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఆలకూరపాడులో శిక్షణకు హాజరైన విద్యార్థులు

కేంద్రాలివే...

బాలుర కోసం ఆలకూరపాడు, దర్శి, కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలతోపాటు సంతనూతలపాడు ఏపీఆర్ఎస్, గిద్దలూరు, మార్కాపురం బీసీ వసతి గృహాల్లో వసతి కల్పించారు. బాలికలకు మార్కాపురం ఏపీఎంఎస్, వెలిగండ్ల, పొదిలి, పొన్నలూరు, కొత్తపట్నం, దర్శి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలతోపాటు చీమకుర్తి ఏపీ సాంఘిక సంక్షేమ వసతి గృహం ఎంపిక చేశారు.

▶ పాఠశాలకు గైర్హాజరవుతున్నవారితోపాటు సి, డి గ్రేడ్లలో ఉన్నవారు, ఇళ్ల వద్ద చదువుకునే వసతి లేని వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బాలికలకు సమీప కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో వసతి కల్పించగా, బాలురకు ఆరు ఉన్నత పాఠశాలలు ఎంపిక చేసి అక్కడే భోజనం, వసతి కల్పించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం నుంచి శిక్షణ ప్రారంభించగా, 30 రోజులపాటు కొనసాగుతుంది. ఉదయం 5 గంటలకల్లా నిద్రలేపి చదివించడం, కొంతసేపు యోగా, ధ్యానం చేయించడం, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు, కాసేపు ఆటలు ఇలా కమిషనర్ కార్యాలయం నుంచే రోజువారీ షెడ్యూలు విడుదల చేశారు.

▶ మొత్తం విద్యార్థుల్లో 15 శాతం మంది సక్రమంగా తరగతులకు హాజరు కావడంలేదని గుర్తించారు. స్టడీ అవర్స్ అనంతరం నిర్వహించిన స్లిప్‌టెస్ట్‌లో మార్కులు తక్కువగా వస్తున్నందున 30 రోజులపాటు సానపెట్టి ఉత్తీర్ణత సాధించడం ప్రధాన లక్ష్యం. ఆయా కేంద్రాల్లో విద్యార్థులకు బోధించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టారు. విద్యార్థులకు మంచి ఆహారం అందజేయాలని, ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని, బాలికల క్యాంపస్‌లో మహిళా సిబ్బందినే నియమించాలని మార్గ దర్శకాల్లో పేర్కొన్నారు. వీటిని పర్యవేక్షించే బాధ్యత ఎంఈవోలు, ఉప విద్యాశాఖాధికారులకు అప్పగించారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వేసవి దృష్ట్యా ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన వీక్షణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులపై కలెక్టర్ వివరించారు. ప్రతి గ్రామంలోని తాగునీటి వనరులకు పరీక్షలు నిర్వహించి జియోట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండి తాగడానికి అనువుగా లేని నీటిని ప్రజలు వినియోగించకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన మరమ్మతులతోపాటు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాకల ఖ్యాతి నలుదిశలా పాకాలని..

▶ ఈ నెల 14, 15వ తేదీల్లో బీచ్ పండగ
▶ అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం

పాకల తీరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, దామచర్ల సత్య, అధికారులు

జిల్లా వాసులు, పర్యాటకులకు పాకల తీరం మైమరపించే ఆతిథ్యం ఇవ్వనుంది. జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర పర్యాటక శాఖ, ఏపీ మారిటైం బోర్డు ఘనంగా వేడుకలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నెల 14, 15 రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. పండగకు సన్నద్ధతగా జిల్లాలో పలుచోట్ల మంగళవారం 2కే రన్ నిర్వహించనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై మంత్రి స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, కలెక్టర్ రాజాబాబు సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లు పరిశీలించారు. ప్రత్యేక ప్రచార రథాలు ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రచారం చేస్తున్నారు.

శరవేగంగా సన్నాహాలు...: పాకల తీరం వెంబడి పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. విద్యుత్తు దీపాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల నిలుపుదలకు స్థలాల కేటాయించడంతో పాటు సందర్శకులకు తాగునీరు, వసతులు కల్పిస్తున్నారు. మహిళలు, చిన్నారులకు ప్రత్యేక స్నానపు గదులు, మరుగుదొడ్లు, సందర్శకులు సేద తీరేందుకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తున్నారు. పాకల సముద్ర తీరానికి చేరుకునేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు వేస్తున్నారు. సింగరాయకొండ-పాకల రహదారులకు మరమ్మతులు మొదలుపెట్టారు. పాకల బీచ్ గొప్పతనాన్ని అందరికి తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు.

ఫుడ్‌కోర్టులు... బందోబస్తు...

జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకత చాటుకున్న వంటకాలను పర్యాటకులకు అందించేందుకు ఫుడ్‌కోర్టును ఏర్పాటు చేస్తున్నారు. సుమారు వంద రకాల వంట కాలు అందుబాటులో ఉండనున్నాయి. బిర్యానీ, రాగిముద్ద, సంగటి, సముద్ర వంటకాలు, ఊరగాయ పచ్చళ్లు, వివిధ కారాలు, ఇడ్లీ, దోశలు వంటివి అందుబాటులో ఉండనున్నాయి. రెండు రోజులపాటు నిర్వహించే బీచ్ పండగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ప్రమాదాలు జరగకుండా మెరైన్ పోలీసులు ప్రత్యేక బోట్లలో పర్యవేక్షించడంతోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ఆటపాటలతో సందడి

సముద్రంలో పర్యాటకులు విహరించేందుకు పారా రైడింగ్, సెయిలింగ్‌తోపాటు ఆకాశం నుంచి సముద్ర అందాలు తిలకించేందుకు హెలికాప్టర్ రైడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. యువతను ఆకట్టుకునేందుకు బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ, బీచ్ త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. సందర్శకులకు ఆహ్లాదం అందించేందుకు భారీ ఎగ్జిబిషన్‌తోపాటు వినోద భరిత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పిల్లలు, పెద్దలు అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేందుకు ఫుడ్ స్టాల్స్, సెల్ఫీ పాయింట్లు, గేమ్ జోన్స్ విడివిడిగా పెడుతున్నారు. ప్రముఖ వ్యాఖ్యాతలు సుమ, రవి, జబర్దస్త్ ఫేం హైపర్ ఆది, రైజింగ్‌రాజు, అల్లరి నరేష్, ఆటో రాంప్రసాద్, దొరబాబు, వినోద్, శాంతిస్వరూప్ తరలిరానున్నారు. లేజర్ షో, లైటింగ్ షో వంటివి నిర్వహిస్తున్నారు

(c) eenadu

రెవెన్యూ పరమైన అర్జీలే 358

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారికి వినతిపత్రం సమర్పించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రభుత్వ రంగ సంస్థల్లో దీర్ఘకాలంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని విన్నవించారు. మొత్తం 513 అర్జీలురాగా, అందులో రెవెన్యూ సంబంధిత అంశాలపై 358 వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, ఎస్డీసీలు శ్రీధర్‌రెడ్డి, కళావతి, విజయజ్యోతి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న పింఛనుదారులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్. రాంబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పీఆర్సీని ప్రకటించడంతో పాటు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఐఆర్ 30 శాతాన్ని అమలు చేయడంతోపాటు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని కోరారు. రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వడంతోపాటు, డీఏ మంజూరు చేయాలని కోరారు. గ్రాట్యుటీని పెంచడంతోపాటు, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య, పలు సంఘాల నాయకులు ఎం.రమేష్, పేరయ్య, జి.నాగేశ్వరరావు, అజీజ్, ఎస్.రంగారావు, కె.వీరాస్వామి, కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

టంగుటూరు -2 బ్రాంచి
ఆర్టీసి బస్టాండ్ దగ్గర, టంగుటూరు ప్రకాశం జిల్లా-523274, ఫోన్: 93923 95111
E-Mail: ubin0809837@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకము కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టంగుటూరు -2** బ్రాంచి, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టంగుటూరు -2 బ్రాంచి వారిచే ఇ-వేలం"** ద్వారా **ది.27.02.2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **రిజర్వుధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1. ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్య, డి.నెం.1-113, రామాలయం గుడి దగ్గర, కాకుటూరివారిపాలెం గ్రామము, టంగుటూరు మండలం- 523274, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీమతి తానికొండ సంధ్య, భర్త : తానికొండ శ్రీనివాసరావు, డి.నెం.1-113, రామాలయం గుడి దగ్గర, కాకుటూరివారిపాలెం గ్రామము, టంగుటూరు మండలం- 523274, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీ నలదల రామారావు, తండ్రి : చెంచురామయ్య, డి.నెం.2-117ఎ, చిర్రికూరపాడు, జరుగుమల్లి మండలం-523271, ప్రకాశం జిల్లా.

బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి రూ.29,44,279/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నాలభై నాలుగు వేల రెండు వందల డెభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం. 1 : ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, అల్లూరు గ్రామము మరియు పంచాయతీ, ఒంగోలు టౌన్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దక్షిణం వైపు ఏరియా కొప్పోలు నుండి కొత్తపట్నం బస్‌రోడ్ గల అల్లూరు గ్రామము లోని సర్వే నెం.109/1, 110/1, 110/2, 110/3 మరియు 111/2, శ్రీ నక్షత్ర లేఅవుట్ వెంచర్, ప్లాట్ నెం.192 మరియు 193 లోని శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్యకు చెందిన 320 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన టైటిల్ డీడ్స్‌కు సంబంధించి యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.194, **పడమర** : ప్లాట్ నెం.188 & 189, **ఉత్తరం** : ప్లాట్ నెం.191. రిజిస్టర్డ్ సేల్ డీడ్ 3971/2010 తేదీ 23.03.2010 (అక్షాంశం: 15.4705 & రేఖాంశం :80.0968)

రిజర్వు ధర(రూ) : 5,21,000/- ధరావత్తు ధర(రూ) : 52,100/- బిడ్ పెంపుదల : 5,210/-

ఆస్తి నెం. 2 : ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, కాకుటూరివారిపాలెం (గ్రామము మరియు పంచాయతీ), రామాలయం వీధికి తూర్పు వైపు నుండి రామాలయం గుడికి దగ్గరలో, గ్రామకంఠం సర్వే నెం.521/2, డోర్ నెం.1-113 నందు శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్యకు చెందిన 52.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ భూమి మరియు అందులో నిర్మించిన గ్రౌండ్ మరియు 1వ అంతస్తులు గల సగం వాటా రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన టైటిల్ డీడ్స్‌కు సంబంధించి యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : కోడెల జాలమ్మ యొక్క స్థలము, **దక్షిణం** : తానికొండ వెంకట శేషయ్య ఇంటి యొక్క ఉమ్మడి గోడ, **పడమర** : గల్లీ, **ఉత్తరం** : కొమ్మినేని చలమయ్యకు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ (రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ 597/1972 తేది.15.05.1872) ప్రకారం సైట్ విస్తీర్ణం 52.00 చదరపు గజాలు కానీ భౌతిక కొలత ప్రకారం 50.55 చదరపు గజాలు, కాబట్టి రిజర్వ్ ధర 50.55 చదరపు గజాలకు మాత్రమే నిర్ణయించబడింది.

రిజర్వు ధర(రూ) : 5,31,000/- ధరావత్తు ధర(రూ) : 53,100/- బిడ్ పెంపుదల : 5,310/-

వేలము తేది మరియు సమయం : 27.02.2026, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఈ- వేలం వెబ్‌సైట్ website- https://baanknet.com

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైటు : **www.unionbankofindia.co.in** మరియు ఇ-వేలం ప్రొవైడర్స్ వెబ్‌సైట్: **website https://baanknet.com.** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచ్ మేనేజర్ అయిన **శ్రీ చిల్లా శ్రీనివాసరావు మొబైల్ నెం.93923 95111, e-mail : ubin0809837@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 05.02.2026 సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టంగుటూరు -2 బ్రాంచి, ఒంగోలు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు, కార్మికశాఖ అధికారులు

వెట్టిచాకిరీ చేయిస్తే యజమానులపై చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎవరినైనా వెట్టి చాకిరీకి గురిచేస్తే అందుకు బాధ్యులైన యాజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు హెచ్చరించారు. బాలల వెట్టి చాకిరీ నిర్మూలన దినం సందర్భంగా స్థానిక ప్రకాశం భవన్ వద్ద సోమవారం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వెట్టి చాకిరీ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేసి, సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ సహాయ కమిషనర్ కె.కనకదుర్గా భవానీ, కార్మిక అధికారి టి.మధుబాబు, డీసీపీవో దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరులు.. జాగ్రత్తలతోనే సిరులు!

న్యూస్‌టుడే, కంభం

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం పలు రకాలైన పువ్వుల సాగులో ఉన్నాయి. త్వరలో శుభకార్యాలు, మల్లె, బంతి పూల దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. సస్య రక్షణ చర్యలు చేపడితే మేలైన దిగుబడులు సాధించవచ్చని కంభం, గిద్దలూరు ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత తెలిపారు.

▶ **కనకాంబరాలు..:** వీటికి త్రిప్స్ తెగులు వచ్చే అవకాశం ఉంది. ఆకులపై వెండి రంగు గీతలు ఏర్పడి, పువ్వులు తెలుపుకారిపోతాయి, వంకరగా ఉంటాయి. పూల దిగుబడి తగ్గుతుంది. నివారణకు ఫైప్రోనిల్ 0.3 మి.లీ. లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **తెల్లదోమ..:** ఆకుల పసుపు రంగులోకి మారుతాయి. మొక్క ఎదుగుదల తగ్గుతుంది. నివారణకు యెల్లో స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి. ఆసెటామిప్రిడ్ 0.2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **వేరుకుళ్లు..:** మొక్క ఒక్కసారిగా వాడిపోతుంది. వేర్లు కుళ్లిపోతాయి. నివారణకు నీరు నిలిచి ఉండకుండా కాలువలు తీయించాలి. ట్రైకోడెర్మా 5 గ్రా. కిలో ఎరువు కలిపి మొక్క ...

ఒక వేయాలి. కార్బెండజిమ్ 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **ఆకు మచ్చ తెగులు..:** ఆకులపై గోధుమ, నలుపు మచ్చలు ఏర్పడతాయి. ఆకులు రాలిపోతాయి. నివారణకు మాంకోజెబ్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి 7 నుంచి 10 రోజులకొకసారి పిచికారీ చేయాలి.

▶ **మల్లెలో మొగ్గతొలిచే పురుగు..:** ఇది మొగ్గ, లార్వా, పువ్వు మొగ్గల్లోకి చొచ్చుకు పోయి పూల భాగాలను తినివేస్తుంది. నివారణకు మలాథియాన్ లేదా క్వినాల్‌ఫాస్ లీటర్ నీటికి 2 మి.లీ.కలిపి పిచికారీ చేయాలి.

▶ **నల్లి..:** ఆకు అడుగు భాగంలో చేరి రసాన్ని పీల్చుతాయి. ఆవి రంగుమారి రాలిపోతాయి. నివారణకు గంధకం పొడి ఎకరాకు 8 నుంచి 10 కిలోల చొప్పున చల్లుకోవాలి.

▶ **ఎండు తెగులు..:** తొలి దశలో మొక్క కింది భాగం ఆకులు ఎండిపోతాయి. నివారణకు మొక్కల చుట్టూ కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటర్ నీటికి కలిపి భూమిని తడపాలి.

▶ **బంతిలో తామర పురుగులు..:** ఆకులపై తెల్లని మచ్చలు కనిపిస్తాయి.ఇవి ఆకులను, పూ మొగ్గలను గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **నారుకుళ్లు..:** దీని నివారణకు వేసవిలో నారుకుళ్ల సోలరైజేషన్ (సూర్యరశ్మితో భూమిని వేడిచేయడం) చేయాలి. మడులను శుభ్రంగా ఉంచాలి. నేలను లీటర్ నీటికి 2 గ్రా. కాప్టాన్ లేదా 1 గ్రా. కార్బండిజమ్ కలిపిన మందు ద్రావణంతో తడపాలి.

మీ కోసం

టీకా.. మూగజీవులకు రక్ష!

పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకంతో పాటు కోళ్ల పెంపకం చేపట్టే వారు సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ చర్యలు చేపడితే నష్టాలు తగ్గించుకోవచ్చు. అలాగే పెంపకందారులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. వాటికి సోకే వివిధ వ్యాధులు, వాటి నివారణ గురించి వివరించారు. -న్యూస్‌టుడే, సంతనూతలపాడు

▶ **నాటుకోళ్లు..:** నాటుకోళ్లకు ఎక్కువగా చనిపోతుంటాయి. వీటిలో కొక్కెర వంటి బ్యాక్టీరియల్, కొక్కెర తెగులు వంటి వైరల్ జబ్బులు ఎక్కువగా వస్తుంటాయి. కొక్కెర వ్యాధి రాకుండా ఆర్‌డీకే, ఆర్‌డీవీకే వంటి టీకాలు ముందస్తుగా వేయించాలి. కొక్కెర వంటి బ్యాక్టీరియల్ జబ్బు వచ్చిన వాటికి సంబంధిత పశువైద్యాధికారుల సలహాలతో ఎన్‌రోఫ్లాక్సిన్, జోయిస్టానిక్ వంటి టీకాలను, రోగనిరోధక శక్తి పెంచే మందులను వాడుకోవాలి. జబ్బున పడిన కోళ్లను మిగతా కోళ్లకు దూరంగా ఉంచాలి.

▶ **పాడి పశువులు..:** గేదెల్లో పాల పితికే సమయంలో శుభ్రత పాటించకపోవడంతో పొదుగు వాపు వచ్చి పాల దిగుబడి తగ్గుతుంది. ఇలా జరగకుండా పాలు పితికే ముందు పొదుగును గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. పొదుగు కొంచెం వేడిగా ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలి.

▶ **గొర్రెలు, మేకల్లో..:** ఆరు నెలలు పైబడిన గొర్రె పిల్లలు నోటి పుండ్లు సమస్యతో చనిపోతుంటాయి. గొర్రెల్లో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాచు(పీపీఆర్) వైరల్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. నోటి పుండ్లు రావడం, జలుబు లక్షణాలతో అవి చనిపోతాయి. తప్పని సరిగా టీకాలు వేయించాలి. వ్యాధి సోకిన వాటిని మిగిలిన జీవాలకు దూరంగా ఉంచాలి.

సమస్య • పరిష్కారం

▶ **సమస్య:** మా పశువులు వేస్తున్న విరేచనాల్లో గాలి బుడగలు, జిగురు కలిగిన పేడ వస్తోంది. మేత సరిగా మేయడం లేదు. కారణం ఏమిటి? నివారణ చర్యలు సూచించండి.
– శ్రీనివాసులు, జంగంగుంట్ల

సమాధానం : పశువులకు పులిసిన లేదా వండిన ఆహారం పెట్టడంతో ఈ సమస్య వస్తుంది. దీనికి ఉపశమనం కోసం వంట సోడా తాపాలి.

▶ **సమస్య:** మా జీవాలు తరచూ రోగాల బారిన పడుతున్నాయి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
– నారాయణ, జంగంగుంట్ల

సమాధానం : నట్టల నివారణ మందులను పిల్ల జీవాలకు నెలకు ఒకసారి క్రమం తప్పకుండా తాపించాలి. అవి తాపే ముందు పేడ పరీక్ష చేయించాలి.

వీరనారాయణరెడ్డి, పశువైద్యాధికారి, జంగంగుంట్ల

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రైతేరాజు

సంప్రదాయ పంటల కంటే ప్రత్యామ్నాయ పంటలు మేలని భావించి నిత్యం గిరాకీ ఉన్న పలు రకాల కూరగాయలను పందిళ్లపై సాగు చేస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లికి చెందిన రైతు అక్కుల సుబ్బారెడ్డి. చుట్టుపక్కల గ్రామాల రైతులు సైతం ఆయన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి చైతన్యవంతులై ఆయన బాటలోనే సాగుతున్నారు. ప్రధానంగా పందిరి కాకరలో ఆయన అనుసరించిన విధానాలు, ఇతర వివరాలను ఆయన మాటల్లోనే తెలుసుకుందాం –న్యూస్‌టుడే, బేస్తవారపేట

రైతు సుబ్బారెడ్డి సాగు చేసిన పందిరి కాకర

కాకరతో లాభాల తీపి

▶ **అర ఎకరాలోనే..:** 'గ్రామంలో సుమారు అర ఎకరా పొలంలో రెండు నెలల కిందట పందిరి కాకర సాగు చేపట్టాం. మొదట పొలంలో రెండు నాగళ్లు వేసి గొర్రు తోలించి ట్రాక్టర్‌తో టిల్లర్ కొట్టించాం. అనంతరం 150 పాతుడు రాళ్లను ఒక్కొక్కటి రూ. 300 చొప్పున రూ.45 వేలు వెచ్చించి తెప్పించాం. రాయికి, రాయికి మధ్య 12 అడుగుల దూరం ఉండేలా వాటిని పాతించాం. 400 క్వింటాళ్ల ఇనుప తీగను కేజీ రూ.135 చొప్పున రూ.54 వేలు ఖర్చు పెట్టి తెప్పించి పందిరి ఏర్పాటు చేయించాం. నాణ్యమైన పంట కోసం గుంటూరు నుంచి ఎఫ్1 హైబ్రిడ్ రకం కాకర విత్తనాలను 100 గ్రా. ప్యాకెట్లు ఒక్కొక్కటి రూ.840 చొప్పున రూ.6,720 వెచ్చించి కొనుగోలు చేసి తెప్పించాం. పశువుల ఎరువు రెండు ట్రాక్టర్లను తెప్పించి పొలమంతా చల్లించి సేంద్రియ పద్ధతి అనుసరించాం. నీటి తడులు అందించేందుకు రూ.6 వేలు వెచ్చించి డ్రిప్పు పైపులను ఏర్పాటు చేశాం. 40 రోజులకు కాకర మొక్క పందిరికి ఎక్కగా 60 రోజులకు కాపు ప్రారంభమైంది. దీని పంట కాలం సుమారు ఆరు నెలల పాటు ఉంటుంది. వారానికి రెండుసార్లు కాయలు కోసుకోవచ్చు. మొత్తం 4 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. పంట కాలం మొత్తంగా 90 నుంచి 100 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం గిద్దలూరు మార్కెట్‌కి తరలిస్తున్నాం. అక్కడ కిలో కాకర రూ.25 చొప్పున విక్రయిస్తున్నాం. ఖర్చులన్నీ పోనూ రూ.1.50 లక్షలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉందని' సుబ్బారెడ్డి వివరించారు.

నా దగ్గర తుపాకులున్నాయ్.. కాల్చేస్తా..!

● రూ.1.20 కోట్ల నగదు, కిలో బంగారం ఇవ్వాలని డిమాండు ● పోలీసుల అదుపులో నిందితుడు

ఒంగోలు నేరవిభాగం, చీమకుర్తి, న్యూస్‌టుడే: 'నాకు అర్జెంటుగా రూ.1.20 కోట్లు నగదు, కిలో బంగారం కావాలి. వాటిని ఓ బ్యాగులో పెట్టి ఒంగోలులో రైల్వే ఫ్లైఓవర్ కిందపెట్టి వెళ్లండి. లేదంటే నా దగ్గర ఏడు తుపాకులున్నాయ్.. వాటితో కాల్చేస్తా. యాసిడ్ కూడా ఉంది. దాంతోనైనా దాడిచేస్తా'.. అంటూ బంగారు వ్యాపారి కుటుంబానికి లేఖరాసి దాన్ని వారి ఇంటి వద్ద వదిలి ఆందోళనకు గురిచేశాడో ఆగంతకుడు. ఈ సంఘటన చీమకుర్తిలో ఆదివారం జరిగింది. సదరు కుటుంబీకులు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఎస్పీ ఆదేశాలతో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీసీఎస్ పోలీసులు సోమవారం రంగంలోకి దిగారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. సదరు వ్యక్తి తనను ఎవరూ గుర్తించని విధంగా నిండుగా జర్కిన్ ధరించాడు. తలను పూర్తిగా కప్పుకొని వచ్చి సదరు లేఖను అక్కడ పడేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడ్ని పట్టుకోవడానికి పలు వ్యూహాలు పన్నారు. చివరకు అతను వినియోగించిన వాహనం నంబరు ఆధారంగా గుర్తించారు. చీమకుర్తిలోనే అతను వీఆర్ఏగా పనిచేస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. క్రికెట్ బెట్టింగులు, ఇతర వ్యసనాలకు బానిసైన సదరు వ్యక్తి అప్పులపాలయ్యాడు. దాని నుంచి కోలుకోవాలంటే ఇంటి యజమాని మృతితో మహిళలే బంగారు వ్యాపారం చేస్తున్న కుటుంబాన్ని ఎంచుకున్నాడు. విచిత్రమేమిటంటే వారికి ఈపాటికే అతను రూ.అయిదు లక్షలు బకాయి ఉన్నాడు. మహిళలైతే బెదిరింపులతో ఆందోళనచెంది తాను అడిగిన మొత్తం ఇస్తారని చెప్పి పథకం రచించాడు. చివరకు అది వికటించి పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడ్ని పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ర్యాలీ

ఒంగోలు కలెక్టరేట్: ఈ నెల 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐఎఫ్‌టీయూ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో సోమవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఈమనిపాలెం నుంచి బయలుదేరిన ర్యాలీ పోస్టాఫీసు, అంబేడ్కర్ విగ్రహం, చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం నాయకులు ఎం.ఎస్.సాయి మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయడంతోపాటు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి, నాయకులు కత్తి పేరయ్య, పరిటాల కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 120, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అనుష్యబాబు (పాతచిత్రం)

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తకోట వద్ద సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఈదుమూడి గ్రామానికి చెందిన కె.అనుష్యబాబు(20) గుండ్లాపల్లి పారిశ్రామికవాడలోని ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం స్వగ్రామం నుంచి తన ద్విచక్ర వాహనంపై విధులకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో కొత్తకోట సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారిపై పడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకొన్న ఎస్సై మహేంద్రనాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనిశా వలలో పంచాయతీ కార్యదర్శి

ఏసీబీకి చిక్కిన సంపత్‌కుమార్

కొత్తపట్నం, న్యూస్‌టుడే: అనిశా వలకు మరో అవినీతి చేప చిక్కింది. సోమవారం కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జంగాల సంపత్ కుమార్ రూ.55 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. ఆయన కె.పల్లెపాలెం పంచాయతీ కార్యదర్శిగా, కొత్తపట్నం సచివాలయం-1కి ఇన్‌ఛార్జి కార్యదర్శిగానూ విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్తపట్నానికి చెందిన గుత్తేదారుడు జాజుల జాలరామ్ గ్రామంలోని శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణంతో పాటు మరో పని, మొత్తం రెండు పనులకు సంబంధించి బిల్లులు రూ.4,71,928 పెట్టాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. దీంతో ఆయన రూ.55 వేలు లంచం డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చేందుకు ఇష్టపడని గుత్తేదారుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నెల్లూరు ఏసీబీ డీఎస్పీ పి.రామకృష్ణుడు ఆధ్వర్యంలో పక్కా పథకం ప్రకారం వల వేసి, గుత్తేదారుడు నుంచి రూ.55 వేలు లంచం తీసుకుంటుండగా సంపత్‌కుమార్‌ని పట్టుకున్నారు. అతడిని అరెస్టు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కులు చెల్లని కేసులో నిందితుడు తమిళనాడులోని వెల్లూరుకు చెందిన సుకుమార్ సెల్వరాజుకు ఒంగోలు మొబైల్ న్యాయస్థానం ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి. వెంకటేశ్వరరావు సోమవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు సెల్వరాజు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఎన్.శశి వరకుమార్ వద్ద రూ.16,42,000లు అప్పు తీసుకున్నారు. ఈ బాకీ చెల్లించే నిమిత్తం శశి వరకుమార్‌కు రూ.32 లక్షలకు చెక్కులు ఇచ్చారు. నిందితుడు ఇచ్చిన చెక్కులు చెల్లకపోవటంతో విషయాన్ని తెలియజేస్తూ లాయరు నోటీసు పంపించారు. అతడి నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి నిందితునిపై నేరారోపణలు రుజువైనందున రెండేళ్ల జైలు శిక్ష విధించారు. రూ. 63 లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ.62,90,000 ఫిర్యాదికి పరిహారంగా అందించాలని తీర్పు వెల్లడించారు.

దంపతులపై ఇనుప రాడ్‌తో దాడి

చక్రాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే : పొలంలో నీళ్ల విషయమై తలెత్తిన వివాదంలో ఓ రైతు దంపతులపై దాడి చేశాడు. ఈ సంఘటన చక్రాయపాలెంలో చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. చక్రాయపాలేనికి చెందిన ఎం.వెంకటేశ్వర్లు మాగాణి పొలం పక్కనే లింగయ్యకు చెందిన పొలం ఉంది. నీటి పంపిణీ విషయంలో వారి మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఇంటి వద్ద ఉన్న వెంకటేశ్వర్లు, జయలక్ష్మి దంపతులపై లింగయ్య ఇనుప రాడ్‌తో దాడి చేసి గాయపరిచాడు. క్షతగాత్రులను గ్రామస్థులు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జయలక్ష్మికి తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తీసుకెళ్లారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

యస్‌బియమ్‌సి బ్రాంచి
శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.
ఫోన్: 87792 17831, e-Mail ID: ubin0817830@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకము కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్,** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్ వారిచే ఇ-వేలం"** ద్వారా **ది.27.02.2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **రిజర్వుధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1. ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీకాంత్ ట్రెండ్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ దామ వెంకటనారాయణ, పార్టనర్ శ్రీ దామ శ్రీకాంత్, డోరు నెం.37-1-256, ట్రంక్ రోడ్, వార్డు నెం.5, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001, బ్రాంచ్ అడ్రస్ : 1వ స్టెప్, డి.నెం.13/3/40, దర్బార్ రోడ్, చీరాల-523155, **2) శ్రీ దామ వెంకటనారాయణ, తండ్రి :** వెంకటేశ్వర్లు, కొట్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, **3) శ్రీ దామ శ్రీకాంత్, తండ్రి : వెంకట నారాయణ,** డి.నెం.13-11-23/2, కొట్రవారి వీధి, దర్శి కాంపౌండ్, బాపట్ల, గుంటూరు జిల్లా-522101, **4) శ్రీమతి దామ పుష్పలత, భర్త :** వెంకట నారాయణ, డి.నెం.23/2, కొట్రవారి వీధి, దర్శి కంపటి, బాపట్ల, గుంటూరు జిల్లా-522101.

బకాయి మొత్తము : చెల్లించవలసిన బకాయి **రూ.1,01,68,658.64/- (అక్షరాల ఒక కోటి ఒక లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆస్తి -1 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, పాత కబేళా ఏరియా, కొట్రవారి వీధి, లొకాలిటీ నెం.13, కొత్త వార్డు నెం.26, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-21/2కు ఉత్తరం వైపునగల **శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 96.80 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థలమునకు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** దర్శి నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలము, **తూర్పు:** 12 అడుగుల వెడల్పు గల ఉమ్మడి బజారు, **పడమర:** కొట్ర రామారావు యొక్క ఇంటి స్థలము, **దక్షిణం:** అభ్యర్థులు (దామ పుష్పలత) ఇల్లు.

రిజర్వు ధర(రూ) : 13,51,000/- ధరావత్తు ధర(రూ) : 1,35,100/- బిడ్ పెంపుదల : 13,510/-

ఆస్తి -2 : గుంటూరు జిల్లా, బాపట్ల మున్సిపాలిటీ మరియు మండలం, పశ్చిమ బాపట్ల గ్రామము, దర్శి కాంపౌండ్, కొట్రవారి వీధి, లొకాలిటీ నెం.13, కొత్త వార్డు నెం.23, డి.నెం.535/5, ఇంటి డోరు నెం.13-11-23/2కు ఎదురుగా గల **శ్రీమతి దామ పుష్పలత, భర్త : వెంకటనారాయణకు చెందిన 100.22 చ॥గ॥ల యార్డ్ విస్తీర్ణముగల ఖాళీస్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** దర్శి రామారావు యొక్క స్థలము, **తూర్పు:** ఉమ్మడి రోడ్డు, **పడమర:** కొట్ర రామారావు మరియు ఇతరుల యొక్క ఇంటి స్థలము, **దక్షిణం:** దర్శి వెంకటరమణ యొక్క మిగిలిన స్థలము.

రిజర్వు ధర(రూ) : 23,36,000/- ధరావత్తు ధర(రూ) : 2,33,600/- బిడ్ పెంపుదల : 23,360/-

ఆస్తి -3 : గుంటూరు జిల్లా, తూర్పు బాపట్ల గ్రామము, మూర్తి రక్షణ నగరం, కొత్త వార్డు నెం.9, తూర్పు బ్లాక్ నెం.2, డి.నెం.716-12, సమీప డోరు నెం.2-5-60 నందు **శ్రీ దామ వెంకట నారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లుకు చెందిన 423.50 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీరెసిడెన్షియల్ స్థల యార్డ్ మునకు** సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** వల్లగొర్ల శివయ్య మరియు ఇతరుల భూమి, **తూర్పు:** బోయిన కోటయ్య యొక్క భూమి, **పడమర:** దొడ్డక పూర్ణచంద్రరావు యొక్క భూమి, **దక్షిణం:** అమ్మకముదారుల యొక్క భూమి.

రిజర్వు ధర(రూ) : 24,94,000/- ధరావత్తు ధర(రూ) : 2,49,400/- బిడ్ పెంపుదల : 24,940/-

వేలము తేది మరియు సమయం : 27.02.2026, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఈ- వేలం వెబ్‌సైట్ website- https://baanknet.com

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైటు : **www.unionbankofindia.co.in** మరియు ఇ-వేలం ప్రొవైడర్స్ వెబ్‌సైట్: **website https://baanknet.com.** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచ్ మేనేజర్ అయిన **శ్రీ సైదయ్య, బీమగని మొబైల్ నెం.87792 17831, e-mail : ubin0817830@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 05.02.2026 సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌బియమ్‌సి బ్రాంచ్, ఒంగోలు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A(అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

JOBS

WANTED ENGLISH-Medium Teacher for English & Science classes IV-VIII. Salary: 15Kto20K Srivanividyanikethan, Karavadi Ongole. ✆ 99492 17836.

MSK సెక్యూరిటీలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, హౌస్‌కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్, కెప్టెన్స్, స్టీవర్డ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రూం+భోజనం ఫ్రీ ✆ 83283 64242.

చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ నందు పనిచేయుటకు టెలీకాలర్స్, PRO'S, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కన్సల్టెంట్‌లు, హాస్టల్ వార్డెన్స్, కుకింగ్ మాస్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీ:12-30వేలు ✆ 9848061289, 9848473635

శ్రీరామ్‌చిట్స్ ఒంగోలు బ్రాంచీలో పనిచేయుటకు మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, లేడీటెలీకాలర్స్ కావలెను. జీ:16వేలు+ఇన్సెంటివ్స్. అ:ఏడిగ్రీ, టూవీలర్ తప్పనిసరి. వ:32సం||లోపు. ✆ 90306 89662

భవాని సోలార్ ఎనర్జీ సర్వీసెస్ సంస్థ నందు వివిధవిభాగాలలో పని చేయుటకు MBA/B.Tech ఎదైనా డిప్లొమో ఆసక్తిగల యువత కావలెను సంప్ర: రామ్‌నగర్ 2వలైన్ వార్డు సచివాలయం ఎదురు ఒంగోలు ✆ 98493 46116

విజయశ్రీ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఒంగోలులో పనిచేయుటకు అనుభవం ఉన్న స్త్రీ GNM-2, రిసెప్షనిస్ట్-2, ల్యాబ్‌టెక్నీషియన్-1, నైట్‌డ్యూటి GNM Boys-2, కావలెను. ✆ 98498 78129, 63057 88609.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

పాసు పుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

లింగసముద్రం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయటం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం లింగసముద్రం తహసీల్దారు కార్యాలయంలో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీసర్వేలో భూవివాదాలు తగ్గుతాయన్నారు. సర్వే జరుగుతున్న గ్రామాల్లోని రైతులకు అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గురునాథం, రంగయ్య, ప్రసాద్, మాల్యాద్రి, యశ్వంత్, శేషాద్రి, తహసీల్దారు హనుమంతరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

శారీరక దృఢత్వానికి ఆటలు దోహదం..

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాల మైదానంలో కందుకూరు ప్రీమియర్ లీగ్(కేపీఎల్) క్రికెట్ పోటీలను సోమవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న పోటీల్లో 24 జట్లు పోటీ పడుతున్నాయి. ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా కందుకూరులో క్రికెట్ మైదానం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు మల్లేశ్వరరావు, సలాం, మున్నా, ఫిరోజ్, ఖాదర్‌వలీ, నిర్వాహకులు చిరంజీవి, జలీల్, మస్తాన్‌వలీ, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

సాంకేతికతతోనే నాణ్యమైన దిగుబడి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలం వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివేకానంద్, జ్యోతి అన్నారు. టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు డ్రోన్ పైలెట్ శిక్షణ, భూసార పరీక్షల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన దిగుబడి సాధించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు పిచికారీ విధానం పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఐదు రోజుల పాటు శిక్షణ అందించి అనంతరం సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.వి.శ్రీహరి, జె.హనుమంతరావు, తిరుపతిస్వామి, కమల బాబు, కె.వి.పద్మావతి పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

'ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చిన కేంద్రం'

టంగుటూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరాద్రి డిమాండ్ చేశారు. టంగుటూరు ఏపీఎం కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం టంగుటూరు ఏపీవో మాచర్లకు వినతి పత్రాన్ని అందించారు.

టంగుటూరు ఏపీవోకు వినతి పత్రాన్ని అందిస్తున్న సీపీఐ నాయకులు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సీపీఐ నాయకులు కొండపిలో సోమవారం ధర్నా చేశారు. ముందుగా కొండపి సీపీఐ కార్యాలయం నుంచి మండల కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీపీఐ పార్టీ కొండపి నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా కొండపి ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుదర్శ, రావమ్మ, ఖాసీం, యలమంద, ఆశీర్వాదం, గోవిందమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు

•కందుకూరు •కొండపి

పౌష్టికాహారం తప్పనిసరి

గుడ్లూరు, న్యూస్‌టుడే: గర్భిణులకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారిణి ప్రియాంక సూచించారు. సోమవారం గుడ్లూరు పీహెచ్‌సీలో పీఎంఎస్‌ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బలహీనంగా ఉన్నవారికి ఇన్ఫ్యూజన్ ఇంజక్షన్ ఇచ్చారు. రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు రమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వదలని దోమలు.. వ్యాపిస్తున్న జ్వరాలు

న్యూస్‌టుడే, టంగుటూరు

ప్రస్తుతం పగటిపూట ఎండ వేడిమి పెరుగుతోంది. రాత్రి వేళ మాత్రం చలి తగ్గడం లేదు. మరోవైపు దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా ప్రజలు దోమ కాటుకు గురవుతున్నారు. నియోజకవర్గం కొండపితోపాటు, టంగుటూరు, సింగరాయకొండ తదితర మండలాల్లో సాయంత్రం ఆరు దాటితే ఇంటి ఆరుబయట ఉండలేక తలుపులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలు తీసుకోకపోగా.. ఫాగింగ్ ప్రక్రియ నామమాత్రంగానే చేపడుతుండటంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా కాలువలు..

కొండపి నియోజకవర్గంలోని మండల కేంద్రాలైన టంగుటూరు, కొండపి, సింగరాయకొండలలోని మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఏ గ్రామంలో చూసినా డ్రైనేజీల్లో మురుగునీరు ముందుకు కదలడం లేదు. ఏ వీధికెళ్లినా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో డ్రైనేజీల్లో దోమలు విజృంభిస్తున్నాయి. టంగుటూరు మండలంలోని ఎం.నిడమానూరు, జమ్ములపాలెం, కొణిజేడు, పొందూరు, జయవరం, మల్లవరపాడు, కందులూరు, మర్లపాడు, వల్లూరు, ఆలకూరపాడు గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థతో సమస్యలు ఉన్నాయి. సింగరాయకొండ, మూలగుంటపాడు, పాత సింగరాయకొండ, శానంపూడి, పాకల, ఊళ్లపాలెం, కొండపి మండలంలో కె.ఉప్పలపాడు, ముప్పవరం, పెరిదేపి గ్రామాల్లో డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయి.

పెరుగుతున్న జ్వర బాధితులు..

గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు దోమలకు ఆవాసాలుగా మారాయి. వీటి బారినపడి ప్రజలు రోగాలపాలవుతున్నారు. జ్వరం, ఒళ్లునొప్పులు, చలి, జలుబు, గొంతు నొప్పి, తలనొప్పి వంటి సమస్యలతో అనేక మంది సతమతమవుతున్నారు. ఈ క్రమంలో సాధారణ ప్రజలు ఆర్‌ఎంపీల వద్దకు పరుగులు తీస్తున్నారు. టంగుటూరు పుర సెంటర్, బొమ్మల బావిలోని మరో ఆర్‌ఎంపీ వద్దకు నిత్యం 20 నుంచి 30 మంది జ్వర బాధితులు వస్తున్నారు. కొండపిలోనూ ఓ ఆర్‌ఎంపీ వద్దకు నిత్యం 20 మంది వరకు జ్వర పీడితులు వస్తున్నారంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కాస్త ఆర్థికంగా ఉన్నవారు జిల్లా కేంద్రంలోని వైద్యశాలలకు వెళ్తున్నారు. దీంతో కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ చల్లి ఫాగింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై టంగుటూరు ఎంపీడీవో దేవసేన కుమారిని వివరణ కోరగా.. గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయిస్తున్నాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయించేలా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలిచ్చామని తెలిపారు.

ఎం.నిడమానూరులోని కాలువలో పేరుకుపోయిన మురుగు

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

చుండి మోడల్ పాఠశాలలో బాలికలకు అద్దాలను అందజేస్తున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్

వలేటివారి పాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు మెరుగైన ప్రతిభ సాధించేందుకు, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకుని లక్ష్యాల ప్రయాణం ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తున్నామని నేత్రవైద్య నిపుణుడు రావూరి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని చుండి మోడల్ పాఠశాల, కేజీబీవీ, వలేటివారిపాలెం, పోకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారి శివశిద్ధప్పనాయుడు ఆధ్వర్యంలో బాలికలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన బాలికలకు కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శివరామయ్య, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు ఉపకేంద్రం సందర్శన

కందుకూరు పట్టణం: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విద్యార్థులు సోమవారం పట్టణంలోని 132 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఏపీ ట్రాన్స్‌కో ఏఈ ఎం.శోభారాణి విద్యార్థులకు ఉపకేంద్రంలో ఉపయోగించే విద్యుత్ పరికరాలు, ప్రసరణ విధానం, రక్షణ వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెరుపుల నిరోధకాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వోల్టేజ్, బ్రేకర్లు, వివిధ రకాల కండక్టర్ల పనితీరును ప్రయోగాత్మకంగా వివరించారు. కళాశాల కరస్పాండెంట్ కె.విజయ్‌శ్రీనివాస్ మాట్లాడుతూ .. విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి మీరాషరీఫ్, అకడమిక్ ఇన్‌ఛార్జి మీరావలీ, అధ్యాపకులు ఎం. నిఖిల్, పాల్గొన్నారు.

మద్యం తాగితే కఠిన చర్యలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: సర్కిల్ పరిధిలో బహిరంగంగా మద్యపానం తాగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గుడ్లూరు సీఐ నరేష్‌బాబు హెచ్చరించారు. సోమవారం మండలంలోని చేవూరు చెరువు వద్ద ఇండోసోల్ సోలార్ కంపెనీ నీటి పైపులు తగలబడిన ప్రాంతంలో వ్యర్థాలను తొలగించారు. అక్కడ కొందరు రాత్రి సమయంలో మద్యం తాగుతున్నారని గ్రామస్థులు తెలపడంతో ఆ ప్రాంతాన్ని పొక్లయిన్‌తో సరిచేయించారు. ఈ ప్రాంతంలో మద్యం తాగకుండా నిఘా ఉంచుతామన్నారు. సీఐ వెంట ఎస్సై వెంకటరావు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే:

?: పోకూరు పంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించాలి. – కోటయ్య, స్థానికుడు

✓: వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాను. – వేణు, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే:

?: కాకర్ల బీసీ కాలనీలో బోరు పనిచేయక పోవటంతో నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – కోటేశ్వరరావు, స్థానికుడు

✓: బోరు మెకానిక్‌ను పంపించి వెంటనే బాగు చేయిస్తాం. నాగూర్‌వలీ, ఎంపీడీవో

లింగసముద్రం, న్యూస్‌టుడే:

?: లింగసముద్రంలో కుక్కల బెడద అధికంగాఉంది. – మహేష్, స్థానికుడు.

✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారానికి చర్యలు చేపడతాం. – మాధవరావు, పంచాయతీ కార్యదర్శి.

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

?: శ్రీరంగరాజపురం నుంచి కొండదగ్గరకు వెళ్లే రహదారి గోతులతో రాళ్లు లేచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – రమణారెడ్డి, శ్రీరంగరాజపురం.

✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – భరత్‌రెడ్డి, రభశా ఏఈ.

ఉలవపాడు, న్యూస్‌టుడే:

?: పెద్దపట్టపుపాలెంలోని చిల్లగుంట గ్రామంలో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. – గోవిందు, చిల్లగుంట.

✓: పరిశీలించి రెండు రోజుల్లో వీధిదీపాలు వెలిగించే ఏర్పాటు చేస్తాం. – వంశీ, పంచాయతీ కార్యదర్శి.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

?: సింగరాయకొండ మండలం పాతసింగరాయకొండ గ్రామ పరిధిలోని అయ్యప్పనగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యర్థాలు, పేడ దిబ్బలు నిల్వ చేయడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి... – బ్రహ్మయ్య, స్థానికుడు.

✓: గ్రామంలోని రహదారి వెంబడి వ్యర్థాలు నిల్వ చేసిన వారికి నోటీసులు అందించి తొలగిస్తాం. - శారద, పంచాయతీ కార్యదర్శి.

గుడ్లూరు, న్యూస్‌టుడే:

?: గుడ్లూరు ప్రధానవీధిలో రామమందిరం వద్ద మురుగునీరు సిమెంటు రహదారిపైకి వస్తోంది. - కె. అన్వేశ్

✓: పారిశుద్ధ్య కార్మికులకు చెప్పి మురుగుకాల్వను సరిచేయిస్తాను. - నరేశ్, పంచాయతీ కార్యదర్శి

తాగునీరు రోడ్డుపాలు

గుడ్లూరులో మిట్టపాలెం పోయే మార్గంలో వాల్వ్ నుంచి రెండు రోజులుగా తాగునీరు వృథాగా రోడ్డుపాలవుతున్నాయి. రాళ్లపాడుజలాశయం నుంచి మిట్టపాలెం ట్యాంకుకు నీరుసరఫరా అవుతోంది. గోతిలో ఉన్న వాల్వ్ లీకవటంతో బయట ఉన్న వ్యర్థాలు కలిసి నీరు కలుషితమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వాల్వ్ గుంతను సరిచేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గుడ్లూరు

నీటితొట్టెలు వెలవెల

పశువుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మించిన నీటితొట్టెలు నిరుపయోగంగా మారాయి. గుత్తేదారులు నిర్మాణం పూర్తిచేసినప్పటికి అధికారులు వాటిని నీటితో నింపకుండా వదిలివేయడంతో అవి శిథిలావస్థ చేరుతున్నాయి. రాబోయే కాలం ఎండాకాలం కావటంతో పశువులకు తాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. నీటితొట్టెలు ఖాళీగానే దర్శనమిస్తుండటంతో పశుపాలకులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పశువుల నీటితొట్టెలను నీటితో నింపి వినియోగంలోకి తీసుకురావాలని పశుపాలకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పొన్నలూరు

ఆగని మట్టి మాఫియా

ఉలవపాడు మండలంలోని వీరేపల్లి గ్రామంలో కాలువ గట్టు మట్టిని జేసీబీతో మట్టితోలుతున్నారు. మండలంలోని చెరువుల్లో నీరు ఉండటంతో కాలువ కట్టలనూ మట్టి మాఫియా వదలటం లేదు. ఈ కాలువ గట్టు గుడ్లూరు మండలం నుంచి ఉలవపాడు మండలం కృష్ణాపురం, చాగొల్లు, పెద్దపట్టపుపాలెం గుండా సముద్రంలో కలుస్తుంది. జాతీయ రహదారి వద్ద వీరేపల్లి, చాగొల్లు మధ్య క్రాస్ అయ్యేప్రాంతంలో రెండు రోజుల కిందట మట్టితీసేందుకు జేసీబీ కట్టపైనే ఉంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుపోవటంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, ఉలవపాడు

అండర్‌పాస్ నిర్మాణమెప్పుడో?

నిత్యం రద్దీగా ఉండే కేజీటీ రహదారి మీదుగా వెళ్తున్న ఎన్‌హెచ్ 167బీ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కొండముడుసుపాలెం గ్రామస్థులు ఆందోళన చేసినా నేటికి పనులు చేపట్టలేదు. ఈ జాతీయ రహదారిపై టోల్‌గేట్ వసూలు ప్రారంభించినా ఇక్కడ మాత్రం పనులు పూర్తి చేయలేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ఇక్కడ సర్వే నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని చెప్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించే సమయంలో అండర్‌పాస్ అవసరమని నిర్మాణం త్వరగా చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

బంగారం చోరీ

మర్రిపూడి: పదిసవర్ల బంగారు నగలు చోరీ జరిగిన సంఘటన మర్రిపూడిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మారెడ్డి నరేంద్ర ఇటీవల బ్యాంకులో రుణాన్ని చెల్లించి నగలు తీసుకొచ్చి ఇంటిలోని బీరువాలో భద్రపరిచారు. ఆదివారం బీరువా తీసి చూడగా బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. చోరీపై ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యుత్తు సమస్యలపై చర్యలు

ఒంగోలు గ్రామీణం: విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించాలని విద్యుత్తుశాఖ ఈఈ మాకినేని హరిబాబు సూచించారు. స్థానిక రామనగర్‌లోని విద్యుత్తు భవన్‌లో సోమవారం ఒంగోలు డివిజన్ పరిధిలోని డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే మరమ్మతులు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా లో ఓల్టేజీ సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

బాలుడి ప్రాణం తీసిన ఈత సరదా

నరాల మణిదీప్‌రెడ్డి (పాత చిత్రం)

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: స్నేహితులతో కలసి వెళ్లిన బాలుడి ఈత సరదా తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన నరాల మధుసూదన్ రెడ్డి కుమారుడు మణిదీప్‌రెడ్డి(14) కందుకూరు పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు చెందిన వసతిగృహంలోనే ఉంటూ చదువుకుంటున్నాడు. ఆదివారం సెలవు కావటంతో సాయంత్రం వసతిగృహంలో ఉండే సహచర విద్యార్థి, మరో ముగ్గురు విద్యార్థులతో మొత్తం అయిదుగురు పట్టణంలోని కోమటికుంటలో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో మణిదీప్‌రెడ్డి ప్రమాదవశాత్తూ లోతైన నీటి కుంటలో పడి కనిపించకుండా పోయాడు. దీంతో భయాందోళనకు గురైన మిగిలిన నలుగురు విద్యార్థులు విషయం బయటకు చెప్పకుండా ఎవరి పాటికి వారు ఇళ్లకు వెళ్లిపోయారు. మణిదీప్‌తో ఉన్న సహచర వసతిగృహ విద్యార్థి ఆదివారం సాయంత్రం వసతిగృహానికి వెళ్లకుండా సింగరాయకొండలోని తన ఇంటికి వెళ్లిపోయాడు. వసతిగృహ వార్డెన్ మణిదీప్ కనిపించకపోవటంతో సోమవారం ఉదయం మణిదీప్ తండ్రికి ఫోన్ చేసి మీ పిల్లాడు కనిపించడం లేదని చెప్పడంతో వారు పాఠశాల వద్దకు వచ్చారు. తోటి విద్యార్థులను ఆరా తీయగా.. అసలు విషయం బయట పడింది. దీంతో తల్లిదండ్రులు, బంధువులు కుంట వద్దకు వెళ్లి గాలించారు. కొద్దిసేపటికి బాలుడి మృతదేహం పైకి తేలడంతో బయటకు తీసుకువచ్చారు. విగతజీవిగా పడి ఉన్న కన్న బిడ్డను చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. పట్టణ ఎస్ఐ శివనాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు..

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపిలో విద్యార్థి అదృశ్యంపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన తన్నీరు మధు కిరణ్ అనే 15 ఏళ్ల బాలుడు, అనకర్లపూడి గ్రామం వద్ద ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో వసతి గృహంలో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 6వ తేదీన రాత్రి 8 గంటలకు గోడ దూకి పారిపోయాడు. ఈ విషయంపై యాజమాన్యం కుటుంబ సభ్యులకు తెలియజేశారు. విద్యార్థి తల్లి శోభిని తన కుటుంబ సభ్యులతో గాలించారు. ఎంత వెతికిన ఆచూకి తెలియకపోవడంతో సోమవారం కొండపి స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాలుడు ఆచూకి తెలిసిన వాళ్లు కొండపి స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

బాలోత్సవ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న విద్యాశాఖాధికారులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఒంగోలులో 8వ తేదీన జరిగిన బాలోత్సవ్-2026 ఉత్సవాల్లో పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు అభ్యుదయ గేయాల విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారని పాఠశాల సంగీత ఉపాధ్యాయుడు ఎం.ఖాసీం తెలిపారు. విద్యార్థినులు ఎ.గాయత్రి, శ్రుతిహాసన్, సుప్రజ్ఞ బృందం ఉత్తమ ప్రతిభ కనపరిచారని తెలిపారు. వీరిని డీఈవో బాలాజీరావు, ఎంఈవోలు సుబ్బారెడ్డి, నాగకుమారశర్మ, హెచ్‌ఎం ద్వారకారాణి విద్యార్థులను అభినందించారు.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి బాలోత్సవం పోటీల్లో సింగరాయకొండ మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. శ్రీ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన షేక్ మాహియా వక్తృత్వ, లోకేష్ చిత్రలేఖనం, షేక్ సుమియా అగ్రికల్చర్ ఇన్నోవేషన్స్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. మరో 7 మంది వివిధ విభాగాల్లో ద్వితీయ, తృతీయ స్థానం సాధించారు. స్మార్ట్‌జెన్ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని నృత్య ప్రదర్శన విభాగంలో అమూల్య ప్రథమ స్థానం సాధించింది. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ రేష్మా కథా రచన విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి నిర్వాహకులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులను సోమవారం అభినందించారు.

మహిళలు అప్రమత్తంగా ఉండండి

ముత్తరాజుపాలెంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

పొన్నలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముత్తరాజు పాలెం గ్రామంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలపై సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం పొన్నలూరు ఎస్సై పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బాధితులకు చట్టపరంగా లభించే రక్షణలపై వివరించారు.

వైభవంగా సహస్ర ఘటాభిషేకం



శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని స్కందపురి సోమేశ్వరాలయంలో సోమవారం సోమేశ్వర స్వామికి వైభవోపేతంగా సహస్ర ఘట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్చకులు స్వామి వారికి ఘట్టాభిషేకం చేశారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు ఘటాభిషేకం వీక్షించి పూజలు చేశారు. భక్తులకు అన్న వితరణ చేశారు. ఆలయ ఈవో రవికుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

టంగుటూరులో ద్విచక్ర వాహన ర్యాలీ చేస్తున్న సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు

టంగుటూరు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 12న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెలో ప్రజలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి.రాము కోరారు. సీఐటీయూ, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. 12న చేపడుతున్న సమ్మెకు పంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు ఉద్యోగులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మోజెస్, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకటరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా 12వ తేదీన చేపడుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. సమ్మెలో వామపక్షాలు, ప్రజా్రైతు సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బి.సురేష్‌బాబు కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం.లక్ష్మీనారాయణ, కె.రాము, పి.కోటేశ్వరరావు, మురళీ ఆనంద్‌మోహన్, బాలబ్రహ్మాచారి పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేసుకోవద్దు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.బాలాజీరావు అన్నారు. సోమవారం పట్టణంలోని జడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో జరుగుతున్న పదోతరగతి విద్యార్థులకు జరుగుతున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ చూపాలన్నారు. మోడల్ పేపర్లను విద్యార్థులచే క్షుణ్ణంగా సాధన చేయించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ ఉర్దూ పాఠశాలను పరిశీలించి దస్త్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి పి.పి. నరసింహారావు, ఎంఈవోలు కె.సుబ్బారెడ్డి, నాగకుమారశర్మ, సీఆర్పీ రమణారెడ్డి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s.Shriram Finance Ltd., Ongole-II, Branch, Prakasam District, issue the following notice to the general public,

My client intends to grant loan to the applicant **Kanamarlapudi Mounika, D/o. Late Srinivasulu,** Singarayakonda R.S. Village. Singarayakonda Mandal. Prakasam District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District, Singarayakonda Sub Registration, Singarayakonda Mandal, Old Singarayakonda Grama Panchayat and Village in Sy.No. 170/1 out of an extent of Ac.12.12 cents. in it an extent of 400.8 Sq.yds or 366.67 Sq.mtrs of vacant site boundedby:- **East:** 20 feet wide Bazar- 57 feet, **South:** 20 feet wide Bazar 59 feet, **West:** Site of Kunchala Achaiah and others- 78.6 feet, **North:** Alankara Manyam-47.6 feet.

Sd/- **M.S.S.PRASAD**

Advocate & Legal Advisor, AP/3706/2023

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd.. Ongole - 11 Branch. Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **KANAMARLAPUDI NIKHIL KUMAR, S/o Late SRINIVASULU,** Singarayakonda R.S. Village, Singarayakonda Mandal, Prakasam District. Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents.I have submitted my legal opinion as follows for the property as security by way of Registered mortgage. As such if anyone have any claims, charges. mortgages, sale agreements, court attachments, court disputes. etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District, Singarayakonda Sub-Registration, Singarayakonda Mandal Old Singarayakonda Grama Panchayat and Village in Sy.No. 170/1 out of an extent of Ac.12.12 Cents in it an extent of 809.6 Sq.Yds or 675.2Sq.Mtrs of vacant site bounded by:- **EASt :** 20 feet. wide Road - 129feet. **South :** NH-5 Bypass Road- 59 feet. **WEST :** Site of Kunchala Achaiah and others -118 feet. **NORTH:** Site of Mamidela Malakondaiah and others - 59 feet.

Sd/- **M.S.S.PRASAD**

Advocate & Legal Advisor, AP/3706/2023

(c) eenadu

అద్దంకి

•అద్దంకి •దర్శి

దాతల పెద్దమనసు

☛ రూ.3.20 లక్షలతో బడికి వసతులు

కోటపాడు పాఠశాలకు బిగించిన గ్రిల్స్

జె.పంగులూరు, న్యూస్‌టుడే: దాతల పెద్ద మనసుతో చదువుల బడికి అదనపు వసతులు సమకూరాయి. మండలంలోని కోటపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో రెండు బ్లాకులను వారు మెరుగుపర్చారు. దాతలు తాటి చిన్నసుబ్బారావు, మక్కెన హైమవతి, యనమండ్ర వరలక్ష్మి, పఠాన్ కాలేషావలీ ఖాన్ రూ.3.20 లక్షల వ్యయంతో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయించారు. అనంతరం రంగులు వేయించారు. దీంతో పాఠశాలలో బోధన తరగతులు నిర్వహణ, మధ్యాహ్న భోజనం చేయడానికి ఇబ్బందులు తీరాయని విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డమూడి వేణుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

చిట్టడవిలో పునరావాసం

గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం మణికేశ్వరం పునరావాస కాలని చిట్టడవిని తలపిస్తోంది. సుమారు పదిహేనేళ్ల క్రితం జలాశయం నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, సహకార భవనం, మంచి నీటి పథకాలు ఏర్పాటయ్యాయి. అయితే నిర్వాసితులు మాత్రం పాత ఊరిని వీడి పునరావాస కాలనీకి వచ్చేలా అధికారులు అవగాహన కల్పించలేదు. దీంతో కాలనీవ్యాప్తంగా చిల్లచెట్లు భారీగా పెరిగి చిట్టడవిలా మారింది. తక్షణం గృహ నిర్మాణాలు ప్రారంభించాలని పలువురు సూచిస్తున్నారు. **మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే**

గుండ్లకమ్మలో మీనోత్సవానికి ఏర్పాట్లు

మణికేశ్వరం(అద్దంకి), న్యూస్‌టుడే : గుండ్లకమ్మ జలాశయంలో 'మీనోత్సవం' నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవీంద్ర తెలిపారు. మణికేశ్వరం వద్ద మంగళవారం ఉదయం జరిగే కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ గుండ్లకమ్మ జలాశయం పరివాహకంలో బాపట్ల జిల్లా పరిధిలో 464 మంది మత్స్యకారులకు లైసెన్సులు ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం పరిధి ప్రకారం జిల్లాలోకి మారినందున లైసెన్సుల మత్స్యకారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన మద్దిపాడు మండలం చిన మల్లవరం వద్ద 20 లక్షల చేప పిల్లల్ని నదిలోకి వదిలామన్నారు. ఈసారి మణికేశ్వరంలో కేవలం 1.80 లక్షల చేపపిల్లల్ని మాత్రమే వదులుతున్నట్లు చెప్పారు. దీనికి గాను ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామస్థులు కోమట్ల, బలరామిరెడ్డితోపాటు మత్స్యకారస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గుంటుపల్లి వాసు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మణికేశ్వరం గ్రామస్థులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ అధికారి రవీంద్ర

పరివర్తకాలతో విద్యుత్తు సమస్యకు పరిష్కారం

బల్లికురవ, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రతి గ్రామంలో పరివర్తకాలు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్తు ఈఈ మస్తాన్‌రావు అన్నారు. సోమవారం సూరేపల్లి గ్రామంలో విద్యుత్తు లైన్ల పనులు పూర్తి చేసి కొత్త పరివర్తకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ గ్రామాల ప్రజలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో కొండెటి జగ్గయ్య, వెంకట్, పోగుల చంద్రశేఖర్, కృష్ణ, రావులపల్లి వంశీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సూరేపల్లిలో కొత్త పరివర్తకం వద్ద ఈఈ మస్తాన్‌రావు, తదితరులు

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

తాళ్లూరు, న్యూస్‌టుడే : బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 200 మంది విద్యార్థులకు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాటిని సమకూర్చారు. పదో తరగతి పరీక్షలకు పట్టుదలగా చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. సర్పంచి శ్యాంసన్, ఉపసర్పంచి పులి ప్రసాదరెడ్డి, వైకాపా నాయకులు బ్రహ్మారెడ్డి, రామిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి తదితరులు

నీటిచుక్కకూ నరకయాతన

● వారం రోజులుగా దాహం కేకలు ఈనాడు ఈటీవీ పరిశీలన

వేసవి రాకముందే గ్రామాల్లో దాహం కేకలు మిన్నంటుతున్నాయి. ముందుగా అప్రమత్తం కావాల్సిన యంత్రాంగం నిర్లిప్తంగా వ్యవహరించడంతో తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లోని పలు గ్రామాల్లో దాహార్తితో విలవిల్లాడుతున్నారు. అక్కడి కష్టాలు ఈనాడు-ఈటీవీ పరిశీలనలో వెలుగుచూశాయి. **- న్యూస్‌టుడే, తాళ్లూరు, ముండ్లమూరు**

దిక్కుతోచడం లేదు

ఉదయం, సాయంత్రం వేళల్లో ట్యాంకు వద్దకు క్యాన్లు తీసుకెళ్లి నీళ్లు లేక నిరాశగా వచ్చేస్తున్నా. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే తర్వాత పరిస్థితి ఏమిటన్నది దిక్కుతోచడం లేదు. అధికారులు తక్షణం స్పందించాలి. - **కోటేశ్వరరావు, స్థానికుడు**

నీటి ఎద్దడి ముప్పు పొంచి ఉందని ఇటీవల తాళ్లూరు మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు గ్రామీణ మంచి నీటి సరఫరా విభాగం అధికారులను అప్రమత్తం చేసినా ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. రామతీర్థం జలాశయం నుంచి తాళ్లూరు మండలంలోని గ్రామాలకు నీరు సరఫరా చేసేవారు. అయితే మండలకేంద్రం తాళ్లూరుకే వారం రోజుల నుంచి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులకు దిక్కు తోచడం లేదు. మండల కార్యాలయాల వద్ద ట్యాంకులో చుక్కనీరు లేకపోవడంతో కుళాయిలు వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి. దీంతో సుదూర ప్రాంతాలైన కొప్రపాటివారిపాలెం, పారువేటబజారు, ఎస్సీ, ఎస్టీ కాలనీల నుంచి వస్తున్న వారు నీరందక నిరాశతో వెనుదిరుగుతున్నారు. రామతీర్థం జలాశయంలోని రెండు మోటార్లలో ఒకటి పూర్తిగా పనిచేయడంలేదు. మరొకటి పనిచేసినా తగినంత ఒత్తిడి లేకపోవడంతో తాళ్లూరు వరకూ నీరు సరఫరా కావడంలేదు. ముండ్లమూరు మండలం వేంపాడు, పోలవరం, శంకరాపురం, నూజెళ్లపల్లి, భట్లపల్లి, సుంకరవారిపాలెం, శింగన్నపాలెం, తమ్మలూరు, పెద్ద రావిపాడు గ్రామాలకు సక్రమంగా నీరందడం లేదు. దర్శిలోని ఎన్‌ఏపీ పథకం ద్వారా ప్రతి రెండ్రోజులకోసారి రావాల్సి ఉండగా మూడు నాలుగు రోజులకు ఓ పర్యాయం వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.



తాళ్లూరులో నిరుపయోగంగా ఉన్న ట్యాంకు

మోటార్లు పనిచేయకే ఇబ్బంది

ఈ విషయమై గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ వాలీని సంప్రదించగా రామతీర్థ జలాశయం వద్ద మోటార్లు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. -ఏఈ వాలీ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704, దర్శి: 9848 671678, మేదరమెట్ల: 79933 00506

కురిచేడు, న్యూస్‌టుడే

?: మండలంలోని కల్లూరు గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాహనచోదకులు, మహిళలు, చిన్నారులు వీధుల్లో రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - యోగేశ్వరరావు, స్థానికుడు

✓: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తాం. - రామకృష్ణ, సర్పంచి

అద్దంకి, న్యూస్‌టుడే

?: దామావారిపాలెం వద్ద కలవకూరు రోడ్డు వెంట కొత్త విద్యుత్తు స్తంభాలు బిగించారు. అయితే దీపాలు మాత్రం సమకూర్చలేదు. దీంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తక్షణం వీధిదీపాలు అమర్చాలి. - దామావారిపాలెం వాసులు

✓: కొత్త వీధిదీపాలు ఏర్పాటుచేసి, సమస్య పరిష్కరిస్తాం. - జి.లోకేశ్, ఏఈ, అద్దంకి పురపాలక సంఘం

నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

బల్లికురవ, న్యూస్‌టుడే: నేడు రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం మండలంలో పర్యటించనున్నారు. కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

కొండమంజులూరులో..

జె.పంగులూరు: రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని కొండమంజులూరులో మంగళవారం పర్యటించనున్నారు. రూ.30 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఆయన ప్రారంభించనున్నట్లు గ్రామ పెద్ద, తెదేపా సీనియర్ నాయకులు చింతల సహదేవుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

కొండమంజులూరులో మంత్రి ప్రారంభించనున్న సామాజిక భవనం

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

అద్దంకి: దేశవ్యాప్తంగా ఈ నెల 12న కార్మికులు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఉదయం పుర కార్మికులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ కారణంగా కార్మికుల నష్టం కలుగుతుందన్నారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో అందరూ పాల్గొనాలన్నారు. ఆయన వెంట పెనుబాక ఆదాం, ఉసురుపాటి శామ్యూల్ తదితరులున్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అక్షర ఆంధ్ర నిర్వహణపై ఏపీఎం హనుమంతరావు అధ్యక్షతన మండలస్థాయి అధికారులు, వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. వయోజన విద్యా నియోజకవర్గ పర్యవేక్షకులు వై.వాడి రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు జనార్దన్, బుచ్చిబాబు, ఏఈవో సుబ్బారావు, కోటేశ్వరరావు, ఏఈలు వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో తిరుమలరావు, వీవోఏలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీదేవి, అధికారులు

బండి కాదు మొండి.. సాయంపట్టండి

అమరావతి-అనంతపురం జాతీయ రహదారి, నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి కలిసే పుట్టావారిపాలెం కూడలిలో ఓ లారీ ఆకస్మాత్తుగా నిలిచిపోయింది. వాహనచోదకుడు ఎంత ప్రయత్నించినా బండి ముందుకు కదలకపోవడంతో అక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో అక్కడే ఉన్న పోలీసు, స్థానికులు నెట్టడంతో లారీ ముందుకు కదిలింది. దీంతో వెనకున్న వాహనాలు సాఫీగా ముందుకు సాగాయి. **- న్యూస్‌టుడే, సంతమాగులూరు**

మానవా.. మారవా..

వేసవిలో మూగజీవాల దాహం తీర్చేందుకు ప్రభుత్వం నీటి ట్యాంకులు ఏర్పాటు చేసింది. కొన్ని చోట్ల ఇవి దాహార్తి తీర్చుతున్నాయి. అయితే కొందరు వాటినీ తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. బల్లికురవ మండలంలోని సూరేపల్లి శివార్లలో ఓ పశువుల నీటి ట్యాంకును పూడ్చేసి ఇలా తయారుచేశారు. దీనిపై స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, బల్లికురవ**

శింగరకొండ మండపానికి విరాళం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖ మండపం నిర్మాణానికి దాత అన్నాబత్తిన హనుమంతరావు రూ.1,01,116 విరాళం అందించారు. మండలంలోని ధేనువకొండకు చెందిన దాత తల్లిదండ్రులు దివంగత వెంకయ్య-సుబ్బాయమ్మ, పెద్దమ్మ పత్తిపాటి నారాయణమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లవేళల సాయం చేస్తానని ఆయన తెలిపారు. సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడుకు విరాళం చెక్కు అందించగా, రశీదు, స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందించారు. అనంతరం ఆలయంలో దాత ప్రత్యేక పూజలు చేశారు.

రావినూతల పాఠశాలకు..

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలకు దాతలు చేస్తున్న సహాయం మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి అన్నారు. కొరిశపాడు మండలం రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మోపర్తి లక్ష్మీనారాయణ రూ.20 వేల విలువ చేసే బీరువాను సోమవారం బహూకరించారు. తమ తల్లిదండ్రులైన హనుమంతరావు, హైమావతిల జ్ఞాపకార్థం అందించినట్లు దాత తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

దాతకు రశీదు అందిస్తున్న తిమ్మానాయుడు

గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూర్పుగంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టరు కె.మౌనిక తెలిపారు. అక్కడి పీహెచ్‌సీలో సోమవారం 26 మంది గర్భిణులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డాక్టరు సీహెచ్.శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈవో చంద్రశేఖర్, పీహెచ్ఎన్ రమణమ్మ పాల్గొన్నారు.

జాగ్రత్తలు వివరిస్తున్న వైద్యురాలు మౌనిక

ఉపాధ్యాయుని కుటుంబానికి యూటీఎఫ్ అండ

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మండల పోతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బలుమూర శ్రీనివాస్ శనివారం మృతి చెందారు. ఆయన యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ సభ్యుడిగా ఉన్నారు. దీంతో బాధిత కుటుంబానికి సంఘం తరఫున రూ.2 లక్షల చెక్కును సోమవారం సంఘ కార్యాలయంలో అందజేశారు. విజయ్‌కుమార్, మీనిగ శ్రీను, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, ఇతరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న సంఘ నాయకులు

బాధిత కుటుంబానికి చేయూత

దర్శి: దర్శి మండలం తూర్పు వీరాయపాలేనికి చెందిన ఆశా కార్యకర్త సామ్రాజ్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, సేవా సంస్థల సాయంతో రూ.50 వేలు సమకూర్చి బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. వైద్యులు డా.బ్లెస్సీ, డా.శ్రీనివాసులు, హెచ్ఈవో శ్రీనివాసరావు, ల్యాబ్ సహాయకులు వసంతకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థికసాయం చేస్తున్న వైద్య సిబ్బంది

'కార్పొరేట్'కు కొమ్ముకాస్తున్న మోదీ

దర్శి, న్యూస్‌టుడే: కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, కార్మికులు, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె గోడపత్రాలను దర్శి సరళాదేవి భవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కోటేశ్వరరావు, హనుమంతరావు, కరుణానిధి, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సేంద్రియ ఉత్పత్తులతో మేలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మోహనరావు అన్నారు. కళాశాల జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 100 లీటర్ల పరిమాణంలో ద్రవ జీవామృతం తయారుచేసే విధానాన్ని విద్యార్థులకు ప్రయోగాత్మకంగా తయారు చేసి చూపించారు. రసాయన ఎరువులతో కలిగే దుష్ప్రభావాలకు జీవామృతం చక్కటి సమాధానం కాగలదని అధ్యాపకులు పి.శ్రీనివాసరావు వివరించారు. భూసారం పెంచి, పంట ఉత్పత్తులను పెంచడంలో దీని పాత్ర గొప్పదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.రాజశేఖర్, డాక్టర్ ఎస్‌కే మస్తాన్‌వలీ, వీ రామకృష్ణ, డాక్టర్ బి.అశోక్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

జీవామృతం గురించి విద్యార్థులకు వివరిస్తున్న అధ్యాపకులు రాజశేఖర్

రైతులకు యూరియా పంపిణీ

తాళ్లూరు, న్యూస్‌టుడే : ఇటీవల కాలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో తాళ్లూరు ప్రాంత రైతుల అవసరాలను గుర్తించిన జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు శనివారం తూర్పుగంగవరంలోని నాగంబొట్లపాలెం సహకార సొసైటీకి సరఫరా చేశారు. దీంతో సోమవారం ఏవో ప్రసాదరావు, పలువురు సిబ్బంది స్వయంగా దగ్గరుండి ఒక్కో రైతుకు రెండు బస్తాలు వంతున 228 బస్తాలు పంపిణీ చేయించారు. మిగిలిన మరో 42 బస్తాలను మంగళవారం అందజేస్తామన్నారు. సొసైటీ కార్యదర్శి పి.శ్రీనివాసరెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా వసతి గృహం పనులు

కురిచేడు, న్యూస్‌టుడే: కురిచేడు గ్రామంలోని వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికల వసతి గృహం నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. దూర ప్రాంతాల నుంచి బాలికలు పాఠశాలకు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలికల తల్లిదండ్రులు గత కొన్నేళ్లుగా వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరుతూ వస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వసతిగృహ నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. వసతిగృహం అందుబాటులోకి వస్తే తొలివిడతగా వందమంది బాలికలకు అవకాశం ఉంటుంది. త్వరలోనే నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రానుండటంతో బాలికల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణంలో ఉన్న బాలికల వసతిగృహం

లారీ ఢీకొని తీవ్ర గాయాలు

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలో కొమ్మాలపాడు కూడలి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. నామ్ అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మాలపాడుకు చెందిని సైదావలీ కూడలి నుంచి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా లారీ అదుపు తప్పి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్రంగా గాయాలయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

క్షతగాత్రుడిని తరలిస్తున్న స్థానికులు

శిథిల వారధులు.. ఛిద్ర రహదారులు

దర్శి, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో శిథిల వంతెనలు..ఛిద్రమైన రహదారులతో ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. దర్శిలోని కురిచేడు రోడ్డులో సాగర్ ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో ఆ మార్గంలో ప్రయాణించే భయాందోళనలకు గురవుతున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన వారధి రక్షణ గోడ పాడవడంతో పాటు ఇనుప చువ్వలు బయటికొచ్చాయి. దర్శి-కురిచేడు ప్రధాన మార్గంలో ఉన్న ఈ వంతెనపై నుంచి నిత్యం వందలాది వాహనాలు పరుగులు తీస్తుంటాయి. అవి అదుపుతప్పితే కాలువలో పడే ప్రమాదముంది. వంతెన వద్ద లాకులు ఏర్పాటు చేశారు. వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సాగర్ ప్రధాన కాలువపై కురిచేడు రోడ్డులో దెబ్బతిన్న వంతెన

▶ **తాళ్లూరు:** బొద్దికూరపాడులోని రహదారులు అధ్వానంగా మారడంతో స్థానికులకు కష్టాలు తప్పడం లేదు. బస్టాండు నుంచి బీసీ కాలనీకి వెళ్లే మార్గంలో ఒరవకట్ట సెంటరు వద్ద మురుగునీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు దెబ్బతింటోందని, నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో అజితను సంప్రదించగా వెంటనే అక్కడి సమస్యపై విచారించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

ఒరవకట్ట సెంటరులో అధ్వానంగా రహదారి



(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా రూరల్ సెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ ఆదేశాల మేరకు సోమవారం నగర శివారు త్రోవగుంటలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వ్యక్తి కూడా కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఈ కేవైసీని మీకు దగ్గరలో ఉన్న బ్యాంకుల్లో ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి మ్యూల్ అకౌంట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 9 నుంచి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరికి కేవైసీ గురించి, మ్యూల్ ఖాతాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సెలర్లు ప్రవీణ్, రవి వర్మ, ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సెలర్ సాయి పాల్గొన్నారు.

ఇళ్లు కూల్చిన వారిని అరెస్టు చేయాలని డిమాండు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కార్మిక నగర్‌లో ఇళ్లను కూల్చిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారికి వినతిపత్రం అందజేశారు. ఒంగోలు మండలం ముక్తినూతలపాడు సర్వే నం.186/1లో 19 సంవత్సరాలుగా అక్కడివారు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. కొందరు అర్ధరాత్రి ప్రొక్లెయినర్లతో వంద మంది రౌడీమూకలు వచ్చి పేదల నివాసాలను కూల్చి వేశారని పేర్కొన్నారు. ఒంగోలుకు సమీపంలో జరిగిన వ్యవహారంపై ప్రభుత్వ అధికారులు, పోలీసులు వచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు ఆర్డీవో స్థలం పూర్వాపరాలు తెలుసుకోకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.వెంకటరావు, శ్రీరామ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువలు, రోడ్లు నిర్మించండి సారూ...

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని సుజాతనగర్ ప్రాంతంలోని ఒకటి నుంచి 10వ లైన్ వరకు సోనియా గాంధీ నగర్‌లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పర్యటించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు, అంతర్గత రహదారులు తదితర వాటి గురించి ప్రజలు వివరించారు. తక్షణమే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. మురుగు కాలువలు చాలా చోట్ల పూడుకుపోయి ఉన్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఆయన వెంట నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంహెచ్‌వో వైష్ణవి, తెదేపా నాయకులు బండారు మదన్, మేడికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

సమ్మెలో పాల్గొనాలని వినతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లతో ఈ నెల 12న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, నాయకురాలు పి.కల్పన కోరారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం చీమకుర్తి, గ్రానైట్ క్వారీల ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు పి.ఆంజనేయులు, బి.వీరాంజనేయులు, పి.ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

యువ ఇంజినీర్లు.. నవ ఆవిష్కరణలు

ఒంగోలు నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఫెస్ట్‌లో వివిధ కళాశాలలకు చెందిన ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఔరా అనిపిస్తున్నాయి. తమ మేధాశక్తిని వినియోగించి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రాజెక్టు ఎక్స్‌పోలో సుమారు 54 నమూనాలను ప్రదర్శించారు. జాతీయ స్థాయిలో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఆసక్తిగా వీటిని తిలకించారు. వాటిలో కొన్నింటిని గురించి తెలుసుకుందామిప్పుడు.

-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సెన్సార్‌తో గ్యాస్ సిలిండర్ వినియోగం

❖ ప్రాజెక్టుపేరు: టైమ్ డిపెండెంట్ రూల్ ఎగ్జిక్యూషన్ సిస్టం ఫర్ స్మార్ట్ కుకింగ్ కంట్రోల్

▼ విద్యార్థులు: షేక్ ముమీనా, జి.హరిప్రియ, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల, 3వ సంవత్సరం సీఎస్‌డీఎస్

✦ ప్రత్యేకత: అపార్ట్‌మెంట్‌లో ఉండే వారికి గ్యాస్ సిలిండర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో లేదా దూరంగా ఉంటుంది. అలాంటివారు ప్రమాదాలు జరగకుండా సెన్సార్ టైమర్ ద్వారా ఆన్ ఆఫ్ చేసుకోవచ్చు. గ్యాస్ లీకును వెంటనే పసిగట్టవచ్చు. దీనికోసం విద్యార్థులు ప్యానల్ కంట్రోలు తయారు చేసి గ్యాస్ పొయ్యి పక్కనే ఏర్పాటు చేశారు.

పొలంలో అన్ని పట్టెలకు సమానంగా నీరందేలా..

❖ పోర్టబుల్ మల్టీ జోన్ వాల్వ్ ఆపరేషన్ ఫర్ అటానమస్ ఇంజినీరింగ్

▼ షేక్ సొహెద్, షేక్ కరిముల్లా, మహబూబ్, క్విస్ ఇంజినీరింగ్ కాలేజీ, సీఎస్ఈ రెండో సంవత్సరం

✦ రైతు పొలంలో నీరు పెట్టే సమయంలో ఏ పట్టె ఎంత కలిసిందో అర్థం కాదు. దానికి పరిష్కారం కనుగొన్నారు. గట్టుపైన బోరు వద్ద ఏర్పాటు చేసే సెన్సార్ ద్వారా పైపుల నుంచి అన్ని పట్టెలకు ఏకకాలంలో నీరు వెళ్లే ఏర్పాటు చేయవచ్చు. పొలం మొత్తం తడిశాక ఆటోమేటిక్‌గా నీటి సరఫరా ఆగిపోతుంది.

కృత్రిమ అవయవాల వినియోగం సులభం..

❖ విస్సిస్ టెక్ హ్యాండ్

▼ కె.గణేష్, ఎన్.పార్థసాయి, ఆర్‌వీఆర్‌జేసీ, గుంటూరు, సీఎస్ఈ, 3వ సంవత్సరం

✦ ప్రమాదాల్లో చేయి, కాలు అవయవాలు కోల్పోయినవారు సులభంగా కృత్రిమ అవయవాలు వినియోగించేలా పరికరాలు రూపొందించారు. బ్యాటరీ ఛార్జింగ్ అవసరం లేకుండా సిలికాన్‌తో రూపొందించిన పరికరాలు వారి దైనందిన కార్యకలాపాలకు ఉపకరిస్తాయి.

గనుల్లో కార్మికుల భద్రతకు..

❖ హనుమ

▼ వెంకట్ గోపీనాయక్, పావని, లక్ష్మీశ్వరరావు, వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ, విజయవాడ, ఈసీఈ, మూడో సంవత్సరం

✦ గనుల్లో కార్మికుల భద్రతకు స్మార్ట్ హెల్మెట్ రూపొందించారు. విమానంలోని బ్లాక్‌బాక్స్ తరహాలో ఇది పనిచేస్తుంది. కార్మికునికి అనారోగ్యం కలిగినా, అగ్నిప్రమాదం జరిగినా హెల్మెట్‌కు ఉన్న సెన్సార్ల ద్వారా బయట ఉన్న ఈ ఎలక్ట్రానిక్ బాక్సులోకి సంకేతాలు వస్తాయి.

మామిడి టెంకలో విటమిన్

❖ విటమిన్ బి-12 ఉత్పత్తి

▼ మానస, జాహ్నవి, అరిషియా, హరిప్రియ, క్విస్ ఫార్మసీ కళాశాల

✦ మామిడి కాయ టెంకలో ఉన్న విత్తనాన్ని పడేస్తాం. దానిలో మానవదేహానికి పనికివచ్చే బి-12 విటమిన్ ఉన్నట్లు కనుగొన్నారు. దానిని పొడిచేసి తీసుకుంటే ఈ విటమిన్ లభిస్తుంది. సాధారణంగా మాంసాహారంలో బి-12 లభిస్తుంది. శాకాహారులు ఈ పొడి తీసుకోవడం ద్వారా సరిపోయినంత విటమిన్ లభిస్తుంది. అంతేకాక ఈ పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, డైజెస్టివ్ ఎంజైమ్, యాంటాసిడ్ లాంటివి లభిస్తాయని నిరూపించారు.

గ్రూప్స్ విజేతలు విద్యార్థులకు స్ఫూర్తి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని హర్షిణి డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం రాత్రి గ్రూప్-1, 2 విజేతలకు ఆత్మీయ సన్మానం జరిగింది. గ్రూప్-1లో పెండ్యాల వెంకట నవీన (డీఎస్పీ), వల్లభనేని జ్యోతి (ఏటీవో)తోపాటు, గ్రూప్-2 విజేతలైన మరో 8 మందికి సన్మానం చేశారు. హర్షిణి విద్యా సంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ.. విజేతలను స్ఫూర్తిగా తీసుకుని రానున్న రోజుల్లో మరింత మంది ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండువ మురళీకృష్ణ మాట్లాడుతూ.. సివిల్స్, గ్రూప్-1, 2 పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు సంఘం సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఆలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కోటపాటి కాశీరావు, మండువ సుబ్బారావు, మన్నం శ్రీనివాస్, రావుల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

◗ కొత్తపట్నం: గ్రూప్-1 ఫలితాల్లో కొత్తపట్నానికి చెందిన బేతాల శ్రుతి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణిగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామంలో శ్రుతి నివాసానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేరుకొని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

◗ ఒంగోలు గ్రామీణం: ఒంగోలులోని కమ్మపాలేనికి చెందిన పెండ్యాల వెంకట నవీన ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సోమవారం ఆమెను అభినందించారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ దాచర్ల రమణయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-1, 2లకు ఎంపికైన వారిని సన్మానిస్తున్న కమ్మవారి సేవా సంఘం నాయకులు

మధ్యాహ్న భోజన పథకంలో సహాయకులను నియమించాలి

డీఈవో రేణుకకు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి హెల్పర్‌ని నియమించాలని ఏపీటీఎఫ్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం డీఈవో సీవీ రేణుకను కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి బి.శేషారావు మాట్లాడుతూ.. సహాయకులు లేనందున విద్యార్థులకు సకాలంలో భోజనం వడ్డించడం కష్టమవుతుందన్నారు. నగరంలోని డీఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో డిప్యుటేషన్‌పై హిందీ టీచర్‌ని నియమించాలని కోరారు. దీనిపై స్పందించిన డీఈవో ఎంఈవోలు ప్రతిపాదనలు పంపితే హెల్పర్‌ని కేటాయిస్తామన్నారు. హిందీ టీచర్ నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సమగ్ర శిక్షా ఏపీసీ దాసరి అనిల్‌కుమార్‌ను కలిసి నాడు-నేడు కింద కేటాయించిన నిధులు వినియోగానికి అనుమతివ్వాలని కోరారు. ఎంఈవోలు ప్రతిపాదనలు పంపితే వెంటనే మంజూరు ఉత్తర్వులిస్తానని ఏపీసీ తెలిపారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం ప్రేరణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ శివరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ మనీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ శివరామ్ మాట్లాడుతూ.. విద్యార్థులు సృజనాత్మకత, కళలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన, గాన కచేరీ తదితర పోటీలు నిర్వహించారు. నూతన విద్యా విధానంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు 30 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

ఆర్థిక నేరాలపైనే ఎక్కువ అర్జీలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారంన నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి 124 వినతులు అందాయి. మహిళా పీఎస్ డీఎస్పీ వి.వి.రమణకుమార్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్, ఒంగోలు గ్రామీణం, సంతమాగులూరు, కొండపి సీఐలు ఎం.శేషగిరిరావు, కె.వెంకట్రావు, జి.సోమశేఖర్‌లు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూవివాదాలు, ఉద్యోగాల పేరిట మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు తదితర అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. కులాంతర వివాహం చేసుకున్న తమను గ్రామ బహిష్కరణకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన చెక్కా సాత్విక, రాకేష్ దంపతులు మీ కోసంలో ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయి అధికారులు సదరు సమస్యలను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

మంచినీటి సరఫరా పునరుద్ధరణ

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఎట్టకేలకు గుండ్లకమ్మ జలాశయం రక్షిత మంచి నీటి పథకం నుంచి సోమవారం నీటి సరఫరాను పునరుద్ధరించడంతో సుమారు 14 గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తొమ్మిది రోజుల నుంచి మంచి నీరు సరిగా రాక సదరు గ్రామాలవారు అవస్థలు పడుతున్నారు. వెల్లంపల్లి, మద్దిపాడు, సీతారామపురంతో పాటు ఒంగోలు మండలం త్రోవగుంట పరిసర ప్రాంతాలవారికి ఇక్కట్లు తప్పలేదు. వెల్లంపల్లి చిన్న బ్రిడ్జి సమీపంలో పైపులు లీకవడంతో వీటి ద్వారా నీరు అందుతున్న గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈ నెల 6న 'మరమ్మతులేనా.. శాశ్వత పరిష్కారం లేదా' అనే శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శని, ఆది వారాలు రెండు రోజుల పాటు రాత్రింబవళ్లు కష్టపడి మరమ్మతులు పూర్తి చేయించారు. సోమవారం ఉదయానికి పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఈత పోటీల విజేతకు అభినందన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 8న ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన 26వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీల్లో గెలుపు సాధించిన నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన కె.సీతారామయ్య (72)ను సోమవారం జేసీ కల్పనాకుమారి అభినందించారు. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన 5 వేల మీటర్ల నడక పోటీల్లో పతకం సాధించినట్లు జేసీకి వివరించారు.

17న నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 17న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించాలని జేసీ కల్పనాకుమారి సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రల పంపిణీ ద్వారా నులి పురుగులను సులభంగా నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, ఎస్‌డీసీలు శ్రీధర్‌రెడ్డి, మాధురి, విజయజ్యోతి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జేసీ కల్పనాకుమారి, ఇతర అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

- న్యూస్‌టుడే, మద్దిపాడు

?: మద్దిపాడులోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఇందిరమ్మ కాలనీకి నీరందించే పైపులైన్ లీకైంది. -కె.ప్రశాంతి గ్రామస్థురాలు

✓: పంచాయతీ సిబ్బందిని పంపించి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం.
-నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి

?: మద్దిపాడు మండలం గుండ్లాపల్లిలో 16వ జాతీయ రహదారి వంతెన వద్ద నడకదారిన వెళ్లేవారి కోసం ప్రత్యేకంగా అండర్‌పాస్ నిర్మించారు. అక్కడ డివైడర్‌ను పగలగొట్టి ద్విచక్ర వాహనదారులు దాటుతున్నారు. దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.
-టి.హరిబాబు, గ్రామస్థుడు

✓: కాలిబాట వారి కోసం నిర్మించిన అండర్‌పాస్‌లో ధ్వంసమైన డివైడర్ గోడను నిర్మిస్తాం. ఆ మార్గంలో వాహనాలు వెళ్లకుండా సిమెంట్ దిమ్మెలు అడ్డంగా పెడతాము.
-సురేష్, జాతీయ రహదారి సైట్ ఇంజినీర్

మరమ్మతులు చేసినా అవస్థలు తప్పలే!

సంతనూతలపాడు-మద్దులూరు రహదారి పూర్తిగా గుంతలమయమైంది. సంతనూతలపాడు, ఒడ్డెరపాలెం, పోలేరమ్మ దేవస్థానం, చంద్రపాలెం, గంగవరం ఇలా పలు గ్రామాల్లో రోడ్డు ఎక్కడికక్కడ దెబ్బతింది. పెద్ద పెద్ద గోతులతో బస్సులు, కార్లు, ఆటోల దగ్గర నుంచి ద్విచక్రవాహనాలు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డుపై ప్రయాణించాలంటే ఒళ్లు గుల్లవుతుందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రూ.5 లక్షలతో మరమ్మతులు చేపట్టినా.. మొంథా తుపాను ప్రభావంతో పాటు, గుత్తేదారు నిర్లక్ష్యంతో రోడ్డు బాగా దెబ్బతిందని వాహన చోదకులు చెబుతున్నారు. -న్యూస్‌టుడే, సంతనూతలపాడు

వేడుకగా పడి భజన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి ఇసుకవాగు సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం శివ స్వామి పడి భజన వేడుకగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన పడిపై ఉత్సవమూర్తులను ఉంచి భజనలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని 89 మంది లబ్ధిదారులకు రూ.64.11 లక్షల మేర ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు సదరు చెక్కులను స్థానిక గుంటూరు రోడ్డులోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర తెదేపా అధ్యక్షుడు బండారు మదన్, మండల పార్టీ అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ పరీక్షలకు పరిశీలకుల నియామకం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలులోని జీజీహెచ్‌లో నిర్వహిస్తున్న జీఎన్ఎం నర్సింగ్ పరీక్షల్లో కాపీయింగ్‌ను నిరోధించేందుకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు ఉత్తర్వులిచ్చారు. 'నర్సింగ్ పరీక్షల్లో చూచి రాతలు' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తపై స్పందించిన డీఎంఈ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమేరకు ఓబీజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ సంధ్యారాణి, జనరల్ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్‌లను పరిశీలకులుగా నియమించారు. ఈ నెల 5న ప్రారంభమైన పరీక్షలు 13వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకోసం సోమవారం స్థానిక జీజీహెచ్‌లో వ్యాక్సినేషన్, వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దీనిని ప్రారంభించారు. యాత్రకు వెళ్లే 60 మందికి వైద్యపరీక్షలు చేసి, వ్యాక్సినేషన్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యాత్రకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని, భద్రతకు కొన్ని సూచనలు చేశారు. మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, హజ్ స్టేట్ ఛైర్మన్ హుస్సేన్, తెదేపా మైనార్టీ విభాగం నాయకుడు కపిల్‌బాషా, డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, వైద్యులు పాల్గొన్నారు.

యూరియా అధిక విక్రయాలపై విచారణ

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరు సహకార సంఘం ద్వారా యూరియా అధికంగా అమ్మకాలు చేపట్టడంతో వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజనీకుమారి సోమవారం విచారణ చేపట్టారు. సహకార సంఘంలోని దస్త్రాలను పరిశీలించి స్థానిక రైతులను విచారించారు. మగాణి ఎక్కువగా ఉండడంతో ఈ ప్రాంతంలో పంటలు అధికంగా సాగు చేస్తుంటామని, భూములు ఎక్కువగా చినగంజాం రెవెన్యూ పరిధిలో ఉన్నాయని రైతులు తెలిపారు. ఈ ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తుంటారని చుట్టు పక్కల గ్రామాలైన మాచవరం, మట్టిగుంట, ఒమ్మెవరం తదితర గ్రామాల రైతులకు కూడా యూరియా అమ్మకాలు చేపట్టినట్లు సహకార సంఘం సీఈవో కోటేశ్వరరావు వివరించారు. రైతులు లిఖిత పూర్వకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్లను విచారణాధికారికి అందజేశారు. ఏవో వెంకట్రావు, సహకారం సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు, పెంట్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించాలని విద్యుత్తుశాఖ ఈఈ మాకినేని హరిబాబు సూచించారు. స్థానిక రామనగర్‌లోని విద్యుత్తు భవన్‌లో సోమవారం ఒంగోలు డివిజన్ పరిధిలోని డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యుత్తు సరఫరా పట్ల ప్రజల్లో సంతృప్తి శాతం పెరగాలని సూచించారు. వేసవి దృష్ట్యా లో ఓల్టేజీ సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయడంతోపాటు, వినియోగానికి అనుగుణంగా అదనపు లోడు పెంచాలని వివరించారు. ఈ సమావేశంలో డీఈలు పాండు రంగారావు, మోహనరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చౌక బియ్యం పట్టివేత

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి నుంచి మినీ వ్యానులో తాళ్లూరు మండలం గంగవరానికి తరలిస్తున్న 15 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. శనివారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పట్టుబడిన బియ్యాన్ని, వాహనాన్ని చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కూలీల ఆటో బోల్తా

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: పొగాకు గ్రేడింగ్ కూలీలతో వెళ్తున్న ఆటో సంతనూతలపాడు సమీపంలో బోల్తా పడగా పలువురికి గాయాలైన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పేర్నమిట్ట నుంచి సంతనూతలపాడులో పొగాకు గ్రేడింగ్‌కు ఆటోలో కూలీలు వస్తున్నారు. స్థానిక అయ్యప్ప ఇండియన్ గ్యాస్ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా కూలీలు గాయపడ్డారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు సహాయక చర్యలు చేపట్టారు. దగ్గరుండి క్షతగాత్రులను రెండు 108 అంబులెన్సుల్లో వైద్యశాలకు తరలించారు.

గాయపడిన వృద్ధురాలిని అంబులెన్సులోకి ఎక్కిస్తున్న ఎస్సై అజయ్‌బాబు

132 అంశాలతో మెగా అజెండా!

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

● నేడు నగరపాలక కౌన్సిల్ సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ అడుగులు వేస్తున్న తరుణంలో మంగళవారం జరగనున్న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. మార్చి 16తో ప్రస్తుత పాలకవర్గం గడువు ముగుస్తుంది. ఆ తరువాత పర్సన్ ఇన్‌ఛార్జిగా కలెక్టర్ వ్యవహరిస్తారని సమాచారం. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన సాధారణ కౌన్సిల్ సమావేశం ఈసారి ఆలస్యం కావడంతో అజెండాలో ఆమోదించాల్సిన అంశాలు పెరిగిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 132 అంశాలను అజెండాలో చేర్చారు. వీటిలో ఎక్కువ భాగం చేసిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన ప్రతిపాదనలు ఉన్నప్పటికీ కొన్ని కీలకాంశాలు కూడా చర్చకు పెట్టారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశం జరపాలని నిర్ణయించారు. ఒంగోలు, ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్‌లు హాజరవుతారు.

రోడ్ల విస్తరణ, ఆదాయం పెంపే లక్ష్యంగా...

పాత మార్కెట్ వద్ద గల విలువైన స్థలంలో పీపీపీ పద్ధతిలో దుకాణ సముదాయం నిర్మించడానికి దరఖాస్తులు ఆహ్వానించగా ఆరుగురు ముందుకొచ్చారు. వారు ఏ విధంగా నిర్మాణం చేస్తారు. ఒప్పందం ఏ విధంగా ఉండాలని కోరుకుంటున్నారు అనే అంశంపై ప్రతిపాదనలు సమర్పించారు. దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. అదే విధంగా కూరగాయల మార్కెట్ పక్కనగల ముస్లిం షాదీఖానా వినియోగానికి అద్దె నిర్ణయించి, కార్పొరేషన్ ద్వారా నడపాలనే ప్రతిపాదన పెట్టారు. మస్తాన్‌దర్గా వద్ద నుంచి కొత్తపట్నం బస్టాండ్ వరకు రహదారి విస్తరణ 80 అడుగులు చేయాలనే ప్రతిపాదన గత సమావేశంలో వాయిదా వేయగా.. మళ్లీ ఈ అజెండాలో పెట్టారు. ట్రంక్‌రోడ్డు విస్తరణకు సంబంధించి నష్టపరిహారం చెల్లించే విధానంపైనా చర్చిస్తారు. ఆస్తిపన్ను, కొళాయి పన్ను జాబితాలో కొన్ని డబుల్ ఎంట్రీలు ఉన్నందున వాటిని తొలగించడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదం కోసం ఉంచారు.

(c) eenadu

ప్రగతికిలా.. ప్రజలు మెచ్చేలా

వ్యవసాయ రంగంలో 5.. పారిశ్రామికంలో 7వ స్థానం

సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల

ఈనాడు, నెల్లూరు: 'జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో వృద్ధిరేటు కనిపిస్తున్నా.. మరింత పురోగతిపై దృష్టిసారించాలి. ప్రధానంగా ప్రగతి పనులపై శ్రద్ధపెట్టి.. అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది'ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించగా- కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్త సమీక్షలో భాగంగా జిల్లాల్లో వివిధ అంశాల్లో సాధించిన ప్రగతి, వెనుకబాటుకు కారణాలు, తీసుకోవాల్సిన చర్యలు ప్రస్తావనకు వచ్చాయి. వివిధ రంగాల వారీగా జిల్లా సాధించిన ప్రగతి, రాష్ట్రానికి జిల్లా నుంచి అందిస్తున్న వాటా తదితరాలను కలెక్టర్ నివేదించారు.

రంగాల వారీ.. ఇలా

◆ జీడీడీపీ(గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్)లో మంచి పురోగతి ఉంది. 2024-25లో రూ.77,223 కోట్లు ఉండగా- ప్రస్తుతం రూ. 85.444 కోట్లకు పెరిగింది. అప్పటితో పోల్చితే 10.65 శాతం పెరుగుదల నమోదైంది.

◆ తలసరి ఆదాయంలో జిల్లా పదో స్థానంలో నిలిచింది. గత ఏడాది రూ. 2,62,771 ఉండగా.. తాజాగా 10.43 శాతం వృద్ధిరేటుతో రూ.2,90,190కు చేరింది. ◆ వ్యవసాయ.. అనుబంధ రంగాల్లో జిల్లా అయిదో స్థానంలో నిలిచింది. గత ఏడాదితో పోల్చితే.. 10.20 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రానికి జిల్లా భాగస్వామ్యం 4.88 శాతంగా నిలిచింది. ◆ పారిశ్రామిక రంగంలో గత ఏడాది రూ.18,328 కోట్లు ఉండగా- ప్రస్తుతం రూ. 19,477 కోట్లుగా ఉంది. దీని ప్రకారం జిల్లా ఏడో స్థానంలో ఉండగా.. సేవల రంగంలో అయిదో స్థానంలో నిలిచింది. వృద్ధి రేటు 12.86 శాతం ఉంది.

ప్రాధాన్యంగా...

◆ సుమారు రూ. 288.80 కోట్ల అంచనాతో బోగోలు మండలంలో మొదలుపెట్టిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ దాదాపు 97.98 శాతం పూర్తయింది. ఈ ఏడాది మార్చిలోపు మొత్తం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హార్బర్‌లో మౌలిక వసతుల కల్పన, నిర్వహణ కోసం టెండర్లు పిలిచి గుత్తేదారును ఎంపిక చేశారు.

◆ పన్నులు సక్రమంగా వసూలు చేయకపోవడం.. స్వర్ణ పంచాయతీలపై ప్రభావం చూపుతోంది. జిల్లాలో పాత బకాయిలు, ప్రస్తుతం కలిపి రూ. 50.99 కోట్లు ఉండగా. . ఇప్పటి వరకు రూ. 15.14కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా 36.85 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. దాంతో ఈ విషయంలో జిల్లా రాష్ట్రంలో 21వ స్థానంలో ఉంది.

◆ దగదర్తి సమీపంలో రూ. 648 కోట్లతో చేపట్టనున్న విమానాశ్రయం కోసం మొత్తం 1379 ఎకరాలను గుర్తించగా.. ఇంకా 668 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీన్ని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు.

నంది వాహనంపై కామాక్షితాయి

జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవార్లు సోమవారం రాత్రి నంది వాహనంపై దర్శనమివ్వగా- భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. **- న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం**

కొత్త ఇంట్లోకి అప్పుడే!

బ్యాంకర్ల విముఖతతో సందిగ్ధంలో లబ్ధిదారులు

అల్లీపురంలో నిరుపయోగంగా టిడ్కో ఇళ్లు

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పట్టణ పేదల గృహాలు బ్యాంకు రుణాల కోసం నిరీక్షిస్తుండగా- మరోవైపు డిఫాల్టర్ల పేరుతో ఇచ్చేందుకు బ్యాంకులు విముఖత చూపుతున్నాయి. ఫలితంగా నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. నిధుల లేమితో మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. మరో రూ. వంద కోట్లు అందుబాటులోకి వస్తే.. టిడ్కో గృహాలు కొలిక్కి రావడంతో పాటు ప్రజల ఆకాంక్ష నెరవేరనున్నది.

రుణాలు ఇలా!

పట్టణం	మొత్తం గృహాలు	రుణం (రూ.కోట్లలో)	మంజూరు
వెంకటేశ్వరపురం-1	1376	48.644	23.442
అల్లీపురం	1008	34.632	16.83
అక్కచెరువుపాడు	624	22.056	7.14
కల్లూరుపల్లి	48	1.652	0.51
నెల్లూరు రూరల్	1680	58.34	24.48
కావలి	1408	47.07	24.50
ఆత్మకూరు	384	13.54	9.92
కందుకూరు	864	29.10	19.37

◗ టిడ్కో గృహాల పరిస్థితిపై ఆ సంస్థ ఈఈ మహేష్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర వ్యాప్తంగా రూ. నాలుగు వేల కోట్ల హడ్కో రుణం మంజూరైంది. దాంతో జిల్లాలోనూ పనులు ప్రారంభించాం. మే నెల చివరి నాటికి వాటిని పూర్తి చేస్తాం. దీంతో పాటు అన్ని చోట్ల సౌకర్యాలు కల్పించి.. లబ్ధిదారులకు అందిస్తాం' అన్నారు.

మూడు రకాలుగా...

జిల్లాలో మూడు రకాల(300, 365, 430 చ.అ. విస్తీర్ణం) ప్లాట్లు నిర్మిస్తున్నారు. తెదేపా హయాంలో భారీగానే గృహాలు మంజూరైనా.. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిలో కొన్ని రద్దు చేసింది. పునాదుల్లో ఉన్నవాటిని నిలిపివేసింది. 25 శాతం పూర్తయిన వాటికి రివర్స్ టెండర్లు పిలిచి.. అప్పగించింది. మొదటి రకానికి లబ్ధిదారు వాటా రూ. 1గా నిర్ణయించగా.. కేంద్రం, రాష్ట్రం తమ వాటా రూ. 3 లక్షల వరకు రాయితీ ఇస్తోంది. దాంతో ఇవి పూర్తి ఉచితంగా అందించనున్నారు. రెండో రకం యూనిట్ ధర రూ. 7.50 లక్షలు కాగా.. రూ. 25వేలు లబ్ధిదారువాటాగా నిర్ణయించారు. మూడో రకం యూనిట్ ధర రూ. 8.50 లక్షలు కాగా.. రూ. 50వేలు లబ్ధిదారు వాటా. ఈ రెండింటికి బ్యాంకు రుణం రూ. 3.15 లక్షలు, రూ. 3.65 లక్షల చొప్పున మంజూరు చేస్తారు.

ఇదీ సంగతి (రూ. కోట్లలో)

మొత్తం టిడ్కో గృహాలు	31,888
365, 430 చ.అడుగులవి	5,712
రావాల్సిన రుణం	196.51
నేటి వరకు ఇచ్చింది	101.71
ఇంకా ఇవ్వాల్సింది	94.80

అదే సమయంలో కేంద్రం నుంచి రూ. 1.50 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద, మిగిలింది రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుంది. ఇప్పటికే బిల్లులు పెండింగ్‌లో ఉండగా.. వ్యక్తిగత, డ్వాక్రా, ఇతర స్వయం ఉపాధి రుణాలు తీసుకున్న వారిలో ఎక్కువ మందికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. దాంతో పీటముడి పడింది. ఈ సమస్యలన్నీ కొలిక్కి వస్తేనే... గృహ ప్రవేశాలు సాకారమయ్యే అవకాశం ఉంది. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాల్సి ఉంది.

అయ్యో తాబేళ్లు!

ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరంలో సోమవారం ఆలివ్ రిడ్లీ తాబేళ్ల కళేబరాలు వెలుగు చూశాయి. కొరుటూరు-వెంకన్నపాళెం, కృష్ణాపురం గ్రామాల మధ్య 50కిపైగా మృతి చెంది.. ఒడ్డుకు కొట్టుకువచ్చాయి. అయిదు రోజులుగా పదుల సంఖ్యలో ఇలా ఒడ్డుకు కొట్టుకువస్తున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. దీనిపై డీఎఫ్‌వో మహబూబ్‌బాషాను వివరణ కోరగా.. మా దృష్టికి రాలేదన్నారు. తమిళనాడు జాలర్ల పెద్ద వలలకు చిక్కుకుని.. శ్వాస అందక చనిపోయి ఉండొచ్చన్నారు. ఓడల నుంచి చమురు పదార్థాలు లీకైనప్పుడూ ఇలా జరిగే అవకాశం ఉందన్నారు. విచారించి.. చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, ఇందుకూరుపేట**

రైతేరాజు
మొక్కజొన్న.. ఇలా సాగు 6లో

వైద్యమొక్కటీ.. అడగొద్దు!

సర్కారు ఆసుపత్రుల తీరు మారడం లేదు. వసతులు ఉన్నా.. వైద్యుల కొరత.. ఇతర సమస్యలతో అత్యవసర వైద్యం రోగులకు ఎండమావిగా మారుతోంది. దాంతో నగరానికి పరుగులు తీయాల్సి వస్తోంది. ఈ పరిస్థితి మారాలని కోరుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, కావలి, అల్లూరు, వింజమూరు, ఉదయగిరి**

సౌకర్యాలున్నా నిర్లక్ష్యమే!

ఆక్సిజన్ ప్లాంట్

కావలిలోని ప్రాంతీయ ఆసుపత్రికి నిత్యం 700 మంది వరకు వస్తుండగా- ఇన్‌పేషంట్లుగా 110 వరకు చేరుతుంటారు. వీరికి చికిత్స అందించేందుకు ప్రభుత్వం వసతులు కల్పించినా.. కొందరు సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులకు వెతలు తప్పడం లేదు. నాలుగున్నరేళ్లుగా ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగంగా ఉంది. దీంతో రూ. 1.7 కోట్లు వృథాగా మారాయి. రెండున్నరేళ్ల కిందట నూతన భవనం నిర్మించగా.. చాలా గదులు వాడుకలో లేవు. ట్రామా కేర్ విభాగం లేక.. ప్రమాద బాధితులకు చికిత్స అందడం లేదు. ఈ పరిస్థితిపై జిల్లా ఆసుపత్రుల కన్వీనరు పరిమళ మాట్లాడుతూ.. ఆక్సిజన్ ప్లాంట్‌ను బాగు చేయిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరించేలా చూస్తామన్నారు.

● తీర ప్రాంతంలోని పల్లెలకు ఆధారమైన అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ వర్షమొస్తే చెరువును తలపిస్తుంది. లోపలికి వెళ్లేందుకు వీలుకాదు. దశాబ్దాలుగా ఈ సమస్య ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక్కడికి విడవలూరు, కొడవలూరు, బోగోలు మండలాల నుంచి ప్రజలు చికిత్స కోసం వస్తుంటారు.

వైద్యులు లేక...

నిరుపయోగంగా ఫిజియోథెరపీ పరికరాలు

వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ సర్జన్ హుస్నా నవాజ్ రాజీనామా చేయగా.. మరో వైద్యుడు సద్దాం ఉద్యోగోన్నతిపై వెళ్లారు. ఏడాదిగా ఫిజియోథెరపిస్టు లేరు. రూ. 4.33 కోట్లతో నూతన భవనం నిర్మించారు. రోజుకు 100 నుంచి 150 వరకు ఓపీ ఉండగా.. 20 నుంచి 30 మంది వరకు ఇన్‌పేషంట్లుగా చేరుతుంటారు. పడకలపై పరుపులు చిరిగిపోయాయి. అత్యవసర సమయాల్లో వచ్చిన వారికి కిందిస్థాయి సిబ్బందే చికిత్స చేస్తుంటారు. ఇటీవల కోకావారిపాలేనికి చెందిన పల్లా అంకయ్య చేతికి గాయమై రాగా.. సెక్యూరిటీ సిబ్బంది కట్టుకట్టి మందులు ఇచ్చి పంపారు. రోగులకు అవసరమైన వసతులున్నాయని సీహెచ్‌సీ వైద్యుడు మధుమోహన్ తెలిపారు.

ప్రాథమిక చికిత్సకే పరిమితం

డాక్టర్ గది వద్ద బారులు తీరిన రోగులు

ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పది మంది వరకు వైద్యులు పనిచేయాల్సి ఉండగా... జనరల్ మెడిసిన్, సివిల్ అసిస్టెంట్ జనరల్ సర్జన్, అనస్థీషియా, చిన్న పిల్లల వైద్యుడు, గైనకాలజిస్టు, హెడ్‌నర్సు లేరు. ప్రాథమిక చికిత్స చేసి.. ఇతర ఆసుపత్రులకు పంపడం ఇక్కడ సాధారణం కాగా.. అంబులెన్స్‌లకు రూ.వేలు పెట్టుకుని నెల్లూరుకు పరుగులు తీయాల్సి వస్తోంది. స్తోమత లేని వారి పరిస్థితి వర్ణనాతీతం. డాక్టర్ సేవలందించే చోట ఒక గదిలో.. ఒక బెడ్‌పై అత్యవసర చికిత్స చేస్తున్నారు. మరొకరు వస్తే ఖాళీ చేయించి పక్క బెడ్‌కు మారుస్తున్నారు.

ప్రహరీతో సరి... భవనాలెన్నడో మరి!

⊸ అధ్యయన కేంద్రానికి నిధుల మంజూరులో జాప్యం

పూర్తయిన ప్రహరీ నిర్మాణం

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సొంత భవన నిర్మాణాలకు అడుగులు పడటం లేదు. కేంద్రం తరలివచ్చి ఆరేళ్లు.. స్థలం కేటాయింపులు జరిగి మూడేళ్లు గడిచినా.. ప్రహరీ నిర్మాణంతోనే సరిపెట్టారు. నిధుల మంజూరు కోరుతూ రెండున్నరేళ్ల కిందటే కేంద్ర ప్రభుత్వానికి అంచనాలు పంపినా.. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తాజా బడ్జెట్‌లోనూ పాత కథే పునరావృతమైంది.

2020లో జిల్లాకు...

మైసూర్‌లోని అధ్యయన కేంద్రం.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చొరవతో 2020లో జిల్లాకు తరలివచ్చింది. భవనాల లేమితో.. అద్దె లేకుండా ఆరేళ్లుగా స్వర్ణభారత్ ట్రస్టు భవనంలో నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కిందట సరస్వతీనగర్‌లో.. జాతీయ రహదారి పక్కన 5.05 ఎకరాలు కేటాయించగా.. కేంద్ర ప్రభుత్వం ప్రహరీ ఏర్పాటుకు రూ. కోటి, ఆర్చి, గార్డు గది నిర్మాణాలకు రూ. 50 లక్షలు మంజూరు చేసింది. దాంతో రెండేళ్ల కిందట ప్రహరీ, ఏడాదిన్నర కింద ఆర్చి నిర్మాణాలు పూర్తి చేశారు.

ప్రతిపాదనలే.. విడుదలేదీ?

సొంత భవనం ఉంటే.. స్వతంత్ర ప్రతిపత్తితో పాటు ఏటా నిధులు మంజూరవుతాయి. దాంతో రెండున్నరేళ్ల కిందట రూ. 50 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. భవనం, సెమినార్ హాల్, ల్యాబ్‌లు, వసతి, అతిథిగృహాలు, మ్యూజియం తదితర సౌకర్యాలు ఉండేలా ప్రణాళికలు చేసినా.. రెండేళ్లుగా ఎదురు చూపులే మిగిలాయి. తాజా బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపు జరగకపోవడంతో.. మరింత ఆలస్యమవుతుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు సొంత భవనాలు లేని కారణంగా.. కేంద్రం కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు.

● దీనిపై అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. రూ. 50 కోట్లతో భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం. దిల్లీకి వెళ్లి నేరుగా పత్రాలు అందించాం. ఇంకా నిధులు విడుదల కాలేదు. ఈ బడ్జెట్‌లోనూ కేటాయింపులు చేయలేదు. మరోసారి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రం అధికారుల దృష్టికి తీసుకువెళతా'మన్నారు.

ఒకరి తప్పు.. మరొకరికి ముప్పు

తప్పు.. ముప్పు.. అని చెబుతున్నా కొందరి తీరు మారడం లేదు. ఫలితంగా వాహనదారులంతా ఇబ్బంది పడాల్సి వస్తోంది. బిక్కుబిక్కుమంటూ ముందుకు సాగాల్సి వస్తోంది. అందుకు నిదర్శనం.. ఈ చిత్రం. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డులో.. వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద సోమవారం రోడ్డుకు ఇరువైపులా.. 20 డంపర్లను నిలిపి ఉంచారు. ఇవి ముత్తుకూరు మండలంలోని జెన్‌కో విద్యుదుత్పత్తి కేంద్రం యాష్ పాండ్ నుంచి బూడిదను బనగానపల్లితో పాటు చెన్నైలోని సిమెంట్ కర్మాగారాలకు తరలిస్తుంటాయి. నిబంధనల ప్రకారం రాత్రి 9 గంటల తర్వాతే హైవే నుంచి నగరంలోకి అనుమతి ఉండగా.. ముందే తెచ్చి ఇలా పెట్టి.. ఇతర వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, నెల్లూరు పద్మావతి**

ఇసుక.. ఇష్టారాజ్యం / పెన్నానదిలో యథేచ్ఛగా తవ్వకాలు



నెల్లూరు వెంకటేశ్వరపురం జాతీయ రహదారి పెన్నా వంతెన సమీపం నుంచి పెద్దఎత్తున ఇసుక అక్రమంగా తరలిపోతోంది. రోజుకు సుమారుగా 200 ట్రాక్టర్లకుపైనే తరలిస్తున్నా.. అధికారులు మిన్నకుండిపోతున్నారు. జాతీయ రహదారిపై తీసుకువెళుతున్న సమయంలోనూ పట్ట సైతం కప్పక పోవడంతో.. గాలికి ఇతర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పట్టపగలే ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకునే వారే కరవయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. **- న్యూస్‌టుడే, కోవూరు**

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

వార్డుల వారీగా విభజన

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్): రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ).. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతోంది. పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం త్వరలో ముగియనున్న నేపథ్యంలో.. మార్చి నెలాఖరులోగా ఎన్నికల క్రతువును పూర్తి చేసేలా కసరత్తు ప్రారంభించింది. ప్రాథమిక చర్యల్లో భాగంగా.. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. మార్చి 9న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించాలని ఆదేశించింది. దీంతో 2026 జనవరి 1 నాటికి నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్ల జాబితాను సేకరించి.. కొత్తగా సిద్ధం చేసేందుకు యంత్రాంగం కార్యాచరణ మొదలు పెట్టింది.

ఇదీ సంగతి

గ్రామ పంచాయతీలు:	720
జనాభా:	17,63,819
ఓటర్లు: సుమారు	12.50 లక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా 2021లో.. కొద్ది నెలల తేడాతో పంచాయతీలు, మండల పరిషత్తు, పురపాలక సంఘాల ఎన్నికలు జరిగాయి. సర్పంచులకు ఏప్రిల్ 2, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం సెప్టెంబరు 23, 24వ తేదీలతో ముగియనుంది. సాధారణ ఎన్నికల ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల వారీగా ఉంటుంది. దాంతో స్థానిక సంస్థలకు వార్డుల వారీగా విభజిస్తారు. దీంతో ఈ ఏడాది జనవరి 1 నాటికి ఓటర్లుగా ఉన్న వారందరితో జాబితాలను సిద్ధం చేయనున్నారు. జిల్లాలో నూతన పంచాయతీల ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందుకు సంబంధించి.. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకెళ్లాల్సి ఉండటంతో.. అనుకున్న సమయానికి 'స్థానిక' ఎన్నికలు జరిగితే.. నూతన పంచాయతీల ఏర్పాటు.. ఈలోపు జరగడం సాధ్యం కాకపోవచ్చు. 2021లో జరిగిన పంచాయతీలకే ఎన్నికలు జరుగుతాయి.

నేటి నుంచి సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి

నెల్లూరు(టౌన్) : నగరంలోని ఏడు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను సాంకేతిక కారణాలు, రోడ్డు విస్తరణ పనులతో అమలు చేయలేకపోయామని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. సోమవారం ఆయన ఇంజినీరింగ్, ట్రాఫిక్ విభాగం అధికారులు, ఎస్‌పీటీ నెట్ వర్క్స్, మాట్రిక్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. అడ్డంకులను అధిగమించి మంగళవారం నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

ఇన్విజిలేటర్ల నియామకంలో... నూతన విధానం

విద్యార్థులను ప్రత్యేక తరగతుల్లో చదివిస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేటర్ల నియామకంలో ఈ ఏడాది నుంచి కొత్త విధానం అమలుకానుంది. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలోనే ఈ ప్రక్రియ జరగ్గా.. ఇకపై రాష్ట్ర విద్యా శాఖ అధికారులే నియమించనున్నారు. గతంలో ఇన్విజిలేటర్లుగా నియమించినా. . కొందరు ఉపాధ్యాయులు ఏవో కారణాలు చెబుతూ విధులు రద్దు చేయించుకునేవారు. ఇకపై అలా చేయడానికి కుదరదు. టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(టిస్)లో నమోదు చేసిన వివరాల ప్రకారం ఈ విధులు కేటాయించనున్నారు. 60 ఏళ్లు నిండిన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను మినహాయిస్తారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీ పరీక్షలకు గణితం, సైన్స్, సోషల్ ఉపాధ్యాయులకు, సైన్స్, గణితం, సోషల్ పరీక్షలకు భాషోపాధ్యాయులకు ఇన్విజిలేటర్ విధులు కేటాయిస్తారు.

జిల్లాలో ఇలా...

- ⊸ పరీక్ష కేంద్రాలు: 174
- ⊸ రాస్తున్న వారు : 27,931
- ⊸ ఇన్విజిలేటర్లు : 1,900

షెడ్యూల్ సవరణ

మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనుండగా- రంజాన్ నేపథ్యంలో తొలుత ప్రకటించిన షెడ్యూల్‌ను సవరించారు. 20వ తేదీ పండగ ఉన్న కారణంగా.. ఇంగ్లిష్ పరీక్ష 21వ తేదీ జరగనుంది. పండగ రోజు సెలవు ఉంటుందని అధికారులు తెలిపారు.

రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: తీరుమారని రౌడీ షీటరుపై చిన్నబజారు పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు కోటమిట్టకు చెందిన షేక్ మసూద్ అలియాస్ మక్సూద్ అలియాస్ పెద్ద మసూద్‌పై చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో రౌడీ షీట్ ఉంది. అతనిపై హత్య కేసుతో పాటు పలు కేసులు ఉన్నాయి. కలెక్టరు అనుమతితో సోమవారం పీడీ యాక్ట్ నమోదు చేశారు.

అంత్యక్రియలు

జననం 12-10-1956
మరణం 09-02-2026

కీ॥శే॥ డాక్టర్ వంగల నాగేశ్వరరెడ్డి గారు

దేవి నర్సింగ్ హోమ్ పేరుతో ఎందరికో ఆరోగ్యాన్ని ప్రసాదించిన ఆచార్యులు 09-02-2026 సోమవారం విశ్రమించారు. సేవయే పరమావధిగా బ్రతికిన మీ స్మృతులు ఎప్పటికీ మా గుండెల్లో నిలిచి ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

అంతిమ యాత్ర : 10-02-2026 మంగళవారం నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాళెంలోని మా స్వగృహము నుండి ఉదయం 10.00 గంటలకు బయలుదేరును.

భార్య: డా॥ దేవసేన కుమార్తె: డా॥ విష్ణుప్రియ
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

కంప్యూటరీకరణ దస్త్రాల సంరక్షణ

ఈటీపీఎస్ పోర్టల్‌లో నమోదు

కంప్యూటరీకరణ చేస్తున్న ఉద్యోగులకు సూచనలు చేస్తున్న డీఆర్వో విజయకుమార్

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

ప్రభుత్వ కార్యాలయాల్లో దస్త్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడపడితే అక్కడ పేరుస్తున్నారు. కొన్ని చోట్ల మూటలుకట్టి నిల్వ ఉంచుతున్నారు. కొందరు సిబ్బంది ద్వారా దస్త్రాలను మాయం చేయడం, కొన్ని పేజీలు చించివేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రికార్డుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా దస్త్రాల కంప్యూటరీకరణ ప్రక్రియ చేపడుతున్నారు.

నిఘా కరవు చాలా కార్యాలయాల్లో విలువైన దస్త్రాలను సందర్శకులు వచ్చి వెళ్లే దారిలోనే ఉంచుతున్నారు. రెవెన్యూ, ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో సీసీ కెమెరాల నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంది. జిల్లా కేంద్రంలో సైతం కొన్ని చోట్ల మాత్రమే సీసీ కెమెరాలు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్, మండలం కేంద్రాల్లో చాలా కార్యాలయాల్లో నిఘా కొరవడింది. కార్యాలయాలకు ఎవరు వచ్చి వెళుతున్నారో. . తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో కొన్ని చోట్ల దస్త్రాలు మాయం కావడం, కొన్ని పేజీలు చిరిగిపోయి ఉన్నాయి. కొన్ని కార్యాలయాల్లో రికార్డు గదుల్లో ట్యాంపరింగ్ జరుగుతోంది. కార్యాలయాల్లో లేని దస్త్రాలను అప్పటికప్పుడు తెచ్చి పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈనేపథ్యంలో కంప్యూటరీకరణకు ప్రాధాన్యం సంతరించుకుంది.

డాక్యుమెంట్ల అప్‌లోడ్

జిల్లాలో ఈటీపీఎస్ పోర్టల్‌లో ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసే ప్రక్రియ సాగుతోంది. వివిధ శాఖలకు చెందిన లక్షల దస్త్రాలు చేయాల్సి ఉంది.

చెదలు పట్టి.. చిరిగిపోయి

నెల్లూరు కలెక్టరేట్‌తో పాటు జిల్లా రెవెన్యూశాఖ, రెవెన్యూ డివిజనల్, తహసీల్దారు కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఏ కార్యాలయానికి వెళ్లినా దస్త్రాలు కట్టలు ఉంటున్నాయి. కొన్ని మండలాల్లో ప్రత్యేకంగా రికార్డులు గదులుండగా.. మరికొన్ని చోట్ల బీరువాలు, అల్మారాలు, ర్యాక్‌లలో పేర్చారు. కొన్నింటికి చెదలు పట్టగా.. మరికొన్ని వర్షాలకు తడిసి, ఎలుకలు కొట్టివేయడం వల్ల చిరిగిపోయాయి.

మొత్తం రికార్డులు	: 17,31,320
కంప్యూటరీకరణ చేసినవి	: 11,15,725
పెండింగ్	: 6,15,595

మొక్కజొన్న.. ఇలా సాగు

న్యూస్‌టుడే, సీతారామపురం

మొక్కజొన్న సాగు చేసిన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే నష్టనివారణ తక్కువగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి పార్లపల్లి చెన్నారెడ్డి తెలిపారు. జిల్లాలో దీని సాగు బాగా పెరిగింది. తగిన జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు. ముందుగా పంటలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలి. కలుపు ఎక్కువగా ఉంటే పంటకు అందించే ఎరువులు కలుపు మొక్కలు తీసుకుంటాయి. అలాగే నీటియాజమాన్య పద్ధతులను సక్రమంగా అనుసరించాలి. పూతకు ముందు, పూతదశ, గింజ పాలు పోసుకునే దశలో నీరు బాగా అందించాలి. 40 రోజుల్లోపు ఉన్న లేత పైరుకు అధిక నీరు హానికరం. మొక్కజొన్న పంటకు ప్రధానంగా కత్తెర పురుగుతో ప్రమాదం ఎక్కువ. రైతులు నిత్యం గమనిస్తూ ఉండాలి. ప్రస్తుతం ఇది ఆశించింది.

కత్తెర పురుగు : కత్తెర పురుగును ఫాల్ ఆర్మీవార్మ్ అంటారు. మొదటి దశలో ఆకులపై తెల్లటి పొర, వరుస రంధ్రాలు కనిపిస్తాయి. పెద్ద దశలో ఆకులు కత్తిరించినట్లు పురుగులు తింటాయి. పురుగులు పగటి పూట ఆకుల మధ్య దాక్కుని రాత్రివేళ తింటాయి. రైతులు పంట ప్రాథమిక దశలో వేపనూనె పిచికారీ చేసుకోవాలి. ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి 0.5 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ మందుకలిపి పిచికారీ చేయాలి. వారం రోజుల వ్యవధిలో నువల్యూరాన్ లీటరు నీటిలో మి.లీ కలిపి పిచికారీ చేస్తే పురుగుల బెడద తగ్గుతుంది.

వేరుసెనగ.. పండిందిగా!

అల్లూరు, న్యూస్‌టుడే

వేరుసెనగ సాగులో మంచి లాభాలు సాధించారు రామతీర్థం ప్రాంతానికి చెందిన బాలకృష్ణ. ఆయనకున్న ఆరు ఎకరాల్లో వేయగా.. సుమారు రూ.3.30 లక్షల వరకు ఆదాయం వచ్చింది. ఇసుక నేలలు కావటం, స్ప్రింక్లర్ల ద్వారా నీరు పెట్టడంతో అధిక దిగుబడి సాధించారు. సాగుకు ముందుగా పొలాన్ని రెండు సార్లు రోటావేటర్‌తో సేద్యం చేశారు. దుక్కిలో రసాయన ఎరువులతో పాటు పశువుల ఎరువు వేసి కలియదున్నారు. మేలు రకం విత్తనాలను ఎంపిక చేసుకుని యంత్రం ద్వారా వెదపెట్టించారు. నిపుణుల సలహాలు తీసుకొని విత్తన శుద్ధి చేయడంతో తెగుళ్ల ఉద్ధృతి తక్కువగా ఉంది. విత్తిన మూడు రోజుల తరువాత కలుపు నివారణకు మందులను పిచికారీ చేశారు. పంటకు అవసరం అయ్యే సూక్ష్మ పోషకాలు అందించారు. వ్యవసాయ అధికారుల సూచనలతో తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టారు. దీంతో ఖర్చులు తగ్గాయి. పంట కోత దశలో అధిక దిగుబడుల కోసం ప్రత్యేక రసాయనాలు వినియోగించారు. ఎకరాకు దాదాపు 45 బస్తాల వరకు వచ్చాయి. బస్తా రూ.మూడు వేలు చొప్పున విక్రయించగా.. ఎకరాకు రూ.1.35 లక్షల చొప్పున రాబడి వచ్చింది. ఇందులో పెట్టుబడి రూ.80 వేలు పోగా, ఆదాయంగా రూ.55 వేలు మిగిలాయి. ఆరు ఎకరాలపై రూ.3.30 లక్షలు ఆదాయంగా వచ్చాయి. తోటకు అవసరం మేరకు మందులు, ఎరువులు వినియోగించాలని. . అదనంగా వినియోగిస్తే సమస్యలు వస్తాయని రైతు సూచించారు.

రైతేరాజు

సమస్య- సమాధానం

సమస్య: వరిలో కుళ్లు తెగులు నివారణకు వాలిడామైసిన్ మందు వాడుకోవచ్చా? – **బాబురావు, అల్లూరు**

పరిష్కారం : వాడుకోవచ్చు.

సమస్య: మామిపండు తెగులు రాకుండా ఏంచేయాలి? – **రంగయ్య, అల్లూరు**

పరిష్కారం : కంకి బయటకు వచ్చే సమయంలో ప్రొపికెనజోల్, కార్బండిజం మందు పిచికారీ చేసుకోవాలి.

సమస్య : దోమ నివారణ, కుళ్లు తెగులు మందులను కలిపి ఒకేసారి పిచికారీ చేసుకోవచ్చా? – **రాంబాబు, అల్లూరు**

పరిష్కారం : మందుల వివరాలు తెలుసుకొని స్థానిక వ్యవసాయ సిబ్బంది సలహాలు తీసుకోవాలి.

సమస్య : వరిలో ఉల్లికోడు నివారణకు ఏంచేయాలి? –**అనిల్, అల్లూరు**

పరిష్కారం : కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లాలి.

(రైతుల సందేహాలకు కావలి వ్యవసాయాధికారిణి లలిత సమాధానాలు ఇచ్చారు.)
– **న్యూస్‌టుడే, అల్లూరు**

జామ.. లాభాల కొమ్మ

న్యూస్‌టుడే, వరికుంటపాడు

అసలే మెట్ట ప్రాంతం.. సకాలంలో వర్షాలు పడవు.. ప్రకృతి సహకరించక పంటలు పండక భూములను బీళ్లుగా వదిలివేసి రైతులు వలసబాట పడుతున్నారు. ఈతరుణంలో తక్కువ పెట్టుబడితో జామ తోటపై అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాట పట్టారు మండలంలోని వేంపాడుకు చెందిన త్రోవగుంట నాయబ్‌రసూల్. ఆయనకున్న 1.20 ఎకరాల్లో జామ సాగు చేశారు. డ్రిప్ ద్వారా తక్కువ నీటిని అందిస్తూ సాగు చేయడంతో నాణ్యమైన ఉత్పత్తులు వస్తున్నాయి. ఆరేళ్ల కిందట రాజమహేంద్రవరం నుంచి మొక్కలను తెప్పించి నాటారు. ఏటా కలుపు నివారణకు దుక్కి దున్నకాలు, పేడ ఎరువు, చీడపీడల నివారణకు మందుల పిచికారీ, నాణ్యమైన కాయల దిగుబడికి సస్యరక్షణ చర్యలు వంటి వాటికి రూ. లక్ష వరకు పెట్టుబడి పెడుతున్నారు. సమీపంలోని పామూరులో నివాసం ఉంటూ అమ్మకాలకు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు. కొనుగోలుదారులు స్వయంగా తోట వద్దకు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. ఏడాదిలో రెండు దఫాలుగా పంట చేతి కొస్తోంది. సరైన సమయంలో కొమ్మ కత్తిరించి ఎరువులు అందించడంతో దాదాపు 15 టన్నుల వరకు దిగుబడి వస్తోంది. టన్ను రూ. 27 వేల వరకు ఉండటంతో పెట్టుబడి పోను రూ. 3 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు. నిత్యం తోటలోనే ఉంటూ ఉదయం, సాయంత్రం సమయాల్లో వ్యవసాయ మెలకువలు పాటిస్తూ అధిక ఆదాయం పొందడం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

జామ తోట

హత్య కేసులో నిందితుడి అరెస్టు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఇటీవల హత్యకు గురైన జయలక్ష్మి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నెల్లూరు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నగర ఏఎస్పీ దీక్ష సోమవారం నవాబుపేట ఇన్‌స్పెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. అల్లీపురానికి చెందిన జయలక్ష్మి(39), జగన్ దంపతులు. జయలక్ష్మి మేనల్లుడు టి. కుమార్ నెల్లూరు గ్రామీణ మండలం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో నివాసం ఉంటున్నారు. అతనికి తల్లిదండ్రులతో మనస్పర్థలు రావడంతో జయలక్ష్మి అతన్ని చేరదీసింది. కుమార్తెనిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అత్త, అల్లుడి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలిసి భర్త జయలక్ష్మిని వదిలివెళ్లిపోయాడు. కుమార్‌ను అతని కుటుంబ సభ్యులను కలవనీయకపోగా, తల్లి మృతి చెందినా వెళ్లకుండా జయలక్ష్మి అడ్డుపడింది. ఈ నెల 6వ తేదీ కుమార్ తన పెద్ద నాన్న ఇంటికి వెళ్లి వచ్చాడని జయలక్ష్మి గొడవ పడటంతో మద్యం మత్తులో ఉన్న కుమార్ ఆమెను హత్య చేసి పరారయ్యాడు. సోమవారం నిందితుడిని అరెస్టు చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య): విద్యా హక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచిత విద్యను అభ్యసించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ డి.వెంకటసుబ్బయ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన, బలహీన వర్గాలకు చెందిన జిల్లా విద్యార్థులు ఈ నెల 20 నుంచి మార్చి 10వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

భరోసా లేక బాధలు

ఆటో డ్రైవర్‌గా వృత్తిని కొనసాగిస్తూ సంతోషంగా జీవిస్తున్న ఆ కుటుంబాన్ని మధుమేహం చిన్నాభిన్నం చేసింది. వ్యాధి తీవ్రం కావడంతో ఇంటి పెద్దకు కుడి కాలు మోకాలి కింది వరకు తొలగించారు. ప్రభుత్వం నుంచి భరోసా లభించకపోవడంతో ఆ కుటుంబ కష్టాలు ఎదుర్కొంటోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం 31వ డివిజన్ కొత్తూరుకు చెందిన ఇరుగోయి భాగ్యరాజు ఆటో నడుపుతూ వచ్చిన డబ్బుతో ఇంటి అద్దె చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారు. షుగర్ వ్యాధి కారణంగా 2024లో ఒక కాలును తొలగించారు. అప్పటి నుంచి పోషణ కష్టంగా మారింది. సొంతిల్లు, ఆస్తులు లేవు. భార్య, 12 ఏళ్ల కుమార్తె ఉన్నారు. భార్య పాచి పనులు చేసి తనను, కుమార్తెను పోషిస్తోందని కన్నీటిపర్యంతమయ్యారు. మందులకు ఇబ్బందులు పడుతున్నానని, అధికారులు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ప్రాణాలైనా అర్పిస్తాం.. భూములివ్వం

రైతుల నిరసన

ఉదయగిరి, న్యూస్‌టుడే : వర్షాధారంగా పంటలు పండించి జీవనం సాగిస్తున్నాం... మాకిచ్చిన భూములను పరిశ్రమ పేరుతో బడా కంపెనీలకు కేటాయిస్తే చూస్తూ ఊరుకోమని రైతులు హెచ్చరించారు. ప్రాణాలు అర్పించైనా అడ్డుకుంటామని మండలంలోని పుల్లాయపల్లి పంచాయతీ ప్రజలు నినదించారు. పంచాయతీ పరిధిలో కొన్నేళ్ల క్రితం పేదలకిచ్చిన భూమిని ఓ ప్రైవేటు కంపెనీకి కేటాయించడాన్ని నిరసిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా సోమవారం ఉదయగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. రంగనాయకుల స్వామి ఆలయం నుంచి మెయిన్ బజార్ మీదుగా ప్రదర్శనగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న 312.24 ఎకరాలు 1992లో 242 మంది నిరుపేదలకు సీజేఎఫ్ఎస్ కింద ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. దీన్ని ప్రైవేటు కంపెనీకి అప్పగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈనిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన తీవ్రం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ, రైతు సంఘం నాయకుడు వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు కె.నరసింహారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు

మూగజీవాల ఆకలి కేకలపై జేసీకి ఫిర్యాదు

దుత్తలూరు, న్యూస్‌టుడే : నర్రవాడ వెంగమాంబ పేరంటాలు దేవస్థానానికి చెందిన గోశాలలో మేత లేక గోవులు అల్లాడుతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం నెల్లూరులో జరిగిన ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికలో జేసీ వెంకటేశ్వర్లుకు భాజపా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోవులకు సకాలంలో మేత వేయడంతో పాటు వాటి బాగోగులు చూసుకోవాల్సిన అధికారులు, సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనికి స్పందించిన జేసీ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి, నారాయణరెడ్డి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

జేసీ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేస్తున్న భాజపా నాయకులు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

(గ్రాముల రూ. 14,997	
(3 శాతం జీఎస్టీ కలిపిన ధర)	
సవర ధర:	రూ. 1,19,976
వెండి (గ్రాము :	రూ. 281.80

చికెన్ పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	126
లేయర్	90
బ్రాయిలర్	226
బ్రాయిలర్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	153

చిన్నబోయిన గుడ్డు

అంగన్‌వాడీలకు చిన్నవి సరఫరా

- మార్కెట్లో గుడ్ల ధరలు పెరిగాయి. ఈనేపథ్యంలో బాలలకు ఇచ్చే వాటిలో గుత్తేదారులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. తక్కువ ధరకు లభించే చిన్న గుడ్లు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు.
- ఇదివరకు ఉదయగిరిలో వీటిని ఇవ్వడంతో కార్యకర్తలు తీసుకోవడానికి విముఖత చూపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సరఫరా చేసే గుత్తేదారు వేరే వాటిని సరఫరా చేశారు.
- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ పరిమాణంలో ఉన్న వాటిని సరఫరా చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

చిన్న సైజు గుడ్లు

న్యూస్‌టుడే, దుత్తలూరు

జిల్లాలో 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 2,934 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు 62,782 మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు 46,182 మంది ఉన్నారు. గర్భిణులు 12,469, బాలింతలు 11,032 మంది చొప్పున ఉన్నారు.

ఏ పరిమాణంలో ఉండాలంటే..

గుడ్డు బరువు 45 నుంచి 52 గ్రాముల వరకు ఉండాలి. ఇలా 30 గుడ్లు ఉన్న అట్ట 1.5 కిలోల బరువు ఉండాలి.

ఇస్తున్నారిలా..

చాలా చోట్ల 1.2 కిలోల లోపే ఉంటుంది. ఒక్కొక్కటి 35 నుంచి 40 గ్రాముల లోపే ఉంటుంది. వీటిని సరఫరా చేసే గుత్తేదారు అట్టలపైన పెద్దవి.. కింద చిన్న వాటిని పెడుతున్నారు.

నాణ్యత పరీక్షలు మరిచిన అధికారులు

గుడ్లను సరఫరా చేసే ముందు నాణ్యత పరీక్షలు చేయాలి. కానీ, నాసిరకం వాటిని ఇవ్వకుండా చూడాలి. వీటిని ఎక్కడా పరిశీలించడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాలను ఉన్నతాధికారులతో పాటు క్షేత్రస్థాయిలోని అధికారులు, సూపర్‌వైజర్లు నిత్యం పర్యవేక్షించాలి. జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ఈవిషయమై ఐసీడీఎస్ పీడీ హేనాను జన్ మాట్లాడుతూ ఉదయగిరిలో ఇటీవల పరిమాణం తక్కువ ఉన్నవి ఇచ్చారన్న ఫిర్యాదుతో వెంటనే వేరే వాటిని సరఫరా చేయించామన్నారు. నిర్దేశించిన ప్రమాణాల్లోనే సరఫరా చేయాలి.. తక్కువ పరిమాణం ఉన్నవి ఇస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

విద్యుత్తు రీడింగ్ తీస్తూ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

నెల్లూరు(వేదాయపాలె): విద్యుత్తు రీడింగ్ తీస్తూ కాంట్రాక్టు ఉద్యోగి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం.. నెల్లూరుగ్రామీణ మండలంలోని నాలుగో మైలులో నివాసం ఉంటున్న అస్లాం(40)కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యుత్తు శాఖలో కాంట్రాక్టు కింద పనిచేస్తూ విద్యుత్తు మీటరులో రీడింగ్ తీస్తుంటారు. దొరతోపు కాలనీలోని ఓ ఇంట్లో రీడింగ్ తీసే క్రమంలో బల్లపై నుంచి కింద పడి తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు..

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని వరకవిపూడి సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని సౌత్‌ఆమలూరు కొత్తపాలెం గ్రామానికి చెందిన కె.శివకుమార్(35) ముత్తుకూరు మండలం నేలటూరులోని ఏపీజెన్‌కోలో పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

మహిళా కానిస్టేబుల్ సస్పెన్షన్

ఉదయగిరి: సీతారామపురం పోలీసు స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ జ్యోతిని సస్పెండ్ చేస్తూ ఎస్పీ అజిత వేజెండ్ల ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉదయగిరి ఎస్సై-2, సీతారామపురం ఇన్‌ఛార్జి ఎస్సై ఆల శ్రీను సోమవారం తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా విలేకరుల సమావేశం నిర్వహించి సీఐ వెంకట్రావుపై నిరాధార ఆరోపణలు చేయడంతో.. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. వీటిని ఆమెకు అందజేసినట్లు వివరించారు.

జగదీష్‌పై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్

నెల్లూరు(వేదాయపాలెం): గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు నెల్లూరు వేదాయపాలెం [illegible] జగదీష్ అలియాస్ పాల జగదీష్‌పై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్ నమోదుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతేడాది ఆగస్టు 24న జగదీష్, మరో ఇద్దరు గంజాయి తరలిస్తుండగా నెల్లూరు గ్రామీణ మండలం దొంతాలి వద్ద వేదాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 19 కేజీల 470 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదే ఏడాది సెప్టెంబరు 5న కారులో గంజాయిని తరలిస్తున్న పలువురిని దొంతాలి అడ్డరోడ్డు జంక్షన్ వద్ద వేదాయపాలెం పోలీసులు అరెస్టు చేసి.. 23 కేజీల 470 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో జగదీష్ పేరు వెల్లడి కావడంతో కేసు నమోదు చేశారు. పోలీసు అధికారుల నివేదిక ఆధారంగా నిందితుడిపై పిట్ ఎన్‌డీపీఎస్ యాక్ట్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

మోసాలపైనే ఫిర్యాదులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం తగదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి వినతులు పరిష్కరించాలని ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశించారు. సోమవారం పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 146 మంది తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష, నెల్లూరుగ్రామీణ డీఎస్పీ జి.శ్రీనివాస రావు, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాస రావు, న్యాయ సలహాదారు శ్రీనివాసులు రెడ్డి, పీసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్‌బీ-2 సీఐ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని..: ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నెల్లూరుకు చెందిన విజయ్ శాంసన్, ప్రతాప్, మధు రూ.15లక్షలు తీసుకుని మోసం చేశారని బాలాజీనగర్‌కు చెందిన పలువురు ఎస్పీకి తెలిపారు. దుబాయ్‌కి పంపించి ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాద్‌కు చెందిన కూటికొండ రామకృష్ణ రూ.4.50లక్షలు తీసుకుని మోసం చేశాడని కోటకు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. తాను తీయబోయే సినిమాలో హీరో పక్కన తమ్ముడి క్యారెక్టర్ ఇప్పిస్తానని చెప్పి చక్రధర్ రెడ్డి అనే వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రూ.1.06 లక్షలు తీసుకుని మోసం చేశాడని నెల్లూరుగ్రామీణ మండలానికి చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. తన కోడలు, మనవడు బాగా చూసుకుంటానని చెప్పి ఇల్లు, పొలం రాయించుకుని ఇంటి నుంచి గెంటేశారని, తనకు జీవనాధారం కష్టంగా ఉందని కలిగిరికి చెందిన ఓ వృద్ధురాలు ఫిర్యాదు చేశారు.

అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భూసమస్యలు, రెవెన్యూ అంశాలు, పింఛన్లకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, సర్వేల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కృష్ణకుమార్, డ్వామా పీడీ గంగాభవాని, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్ పోకుండా చూడాలని సూచించారు.

బీసీ వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వెంకటాచలం: జిల్లాలోని బీసీ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అయిదో తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్లో వచ్చే నెల నాలుగో తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అయిదో తరగతిలో బాలురకు దొరవారి సత్రం, కోట, వెంకటగిరి, వెంకటాచలం వద్ద, బాలికలకు గొలగమూడి, గూడూరు, నార్త్ ఆములూరు, ఆత్మకూరుల్లో పాఠశాలలున్నాయని, కోట, దొరవారిసత్రంలో బాలురకు జూనియర్ కళాశాలలు ఉన్నట్లు తెలిపారు.

పూడిపోతున్న కాలువలు మునుగుతున్న పొలాలు

- కోవూరు నియోజకవర్గంలో కనిగిరి రిజర్వాయర్ కాలువ నుంచి ప్రారంభమై బుచ్చి, కొడవలూరు, మండలాల మీదుగా విడవలూరు మండలం ఊటుకూరులోని సముద్రంలో కలిసే మలిదేవి డ్రెయిన్ ఇది. 42 కిలోమీటర్ల పొడవైన కాలువ దాదాపు 50 వేల ఎకరాల్లో నీటిని బయటకు పంపేందుకు ఉపయుక్తంగా ఉంది. కాగా పూడికతీతకు నోచుకోక ఇలా గుర్రపుడెక్క, ఇసుక మేటలతో నిండిపోయింది.

న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

పంట పొలాల నుంచి నీటిని తరలించే కాలువలు, ఊటకాలువలు ఏళ్లు గడుస్తున్నా పూడికతీతకు నోచుకోవడం లేదు. జమ్ము, పిచ్చిమొక్కలు, ఇసుక మేటలతో నిండిపోతున్నాయి. జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఉంది. ఏటా వచ్చే వర్షాలకు ప్రమాదకరంగా ప్రవహించి పంటలను ముంచేస్తున్నాయి. గత అయిదేళ్లలో మూడు సార్లు డ్రెయిన్‌లు పొంగడంతో జిల్లాలో వందల ఎకరాల వరి పంట నీట మునిగింది. అన్నదాతలకు నష్టాలు మిగిలాయి. పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగులో పంటలు మరోనెలలో పూర్తయ్యే అవకాశం ఉంది. వేసవి సమీపిస్తున్నందున అధికారులు స్పందించి డ్రెయిన్లకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

మోడేగుంట వద్ద గుర్రపుడెక్క ఇలా..

జిల్లాలో కాలువల వివరాలు

పైడేరు: 43 కి.మీ	మలిదేవి :42 కి.మీ
నక్కల కాలువ : 25 కి.మీ	
అల్లూరు స్వాంపు : 10.15 కి.మీ	
చిన్నతరహా ఊట కాలువలు : 111	
మధ్యతరహా ఊట కాలువలు : 22	

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank
దర్గామిట్ట-2 బ్రాంచ్, నెల్లూరు. ఫోన్: 6301097224
ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)
[illegible]
రిజర్వు ధర: రూ.1,38,50,000/- ధరావత్తు: 13,85,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,50,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 13-03-2026, ఉ. 12.00 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు
[illegible] https://baanknet.com [illegible] https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx [illegible]
తేదీ: 06.02.2026, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU e Classifieds

JOBS

BPO/ CALL CENTER

Wanted Female Tele-callers For Banking Process Sal 12K-15K, Age 20-30Y, Quli-Inter Above, Nellore. Ph: 70930 99919.

Looking for Accounts Executive with min. 2 years experience in Tally, day-to-day Accounting & Compliance work. 88854 23099

PRO's required for attending Admission work. Salary based on the Qualification & Experience. Contact Number : 92470 07000

Spices Company నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు. ✆ 97049 48491

నెల్లూరు జిల్లా గూడూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు అనుభవం ఉన్న ASO & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 hrs డ్యూటీ, జీతం + PF, ESI, ఫ్రీ రూమ్ & సబ్సిడీ ఫుడ్. ✆ 96189 71229

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే

జలదంకి, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రకటించారు. సోమవారం ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన గోపన పాలెం లింకు రోడ్డును ప్రారంభించారు. అనంతరం కావలి జాతీయ రహదారి నుంచి కమ్మపాలెంలోకి రూ 68.50 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా గ్రామాలకు తాగునీరు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు ఎం. తిరుమలరెడ్డి, నాయకులు పి.మధురెడ్డి, గంటా అశోక్, పొంకు మాల్యాద్రి పాల్గొన్నారు.

రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సురేష్

సమస్యలపై నివేదన.. పరిష్కరిస్తే సాంత్వన

కావలి: డివిజన్ పరిధిలోని గ్రామాల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు ఆర్డీవో కార్యాలయానికి సోమవారం తరలివచ్చారు. ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు బాధలు విన్నవించారు. అధికభాగం భూసంబంధ అంశాలపైనే విజ్ఞప్తులు వచ్చాయి. 75 రోజుల్లోగా పరిష్కరిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వండి: చలంచర్ల దళితులు

ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతోపాటు పక్కా గృహాల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని చలంచర్ల గ్రామ దళితులు మొరపెట్టుకున్నారు. గతంలో జాబితాలు సిద్ధం చేయడంతో పాటు ఏడుగురికి పట్టాలు కూడా ఇచ్చారన్నారు. అంతలో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రావడంతో మాకిచ్చిన ఇళ్ల స్థలాల అంశం మరుగున పడిందన్నారు. గతంలో మాకు కేటాయించిన స్థలాల్లో ఇప్పుడైనా పట్టాలు ఇవ్వడంతో పాటు గృహాలు నిర్మించుకునేలా సహకరించాలని కోరారు.

అక్రమ తవ్వకాలు అరికట్టండి: భాజపా

నియోజకవర్గ పరిధిలో అక్రమ స్థిరాస్తి వ్యాపారంతో పాటు గ్రావెల్ దోపిడీని అరికట్టాలని కావలి భాజపా నాయకులు డిమాండ్ చేశారు. అనుమతులు లేకున్నా యథేచ్ఛగా తవ్వి తరలించుకుపోవడం దారుణమన్నారు. ఆ పార్టీ తరపున జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు భరత్‌కుమార్, బ్రహ్మానందం, మందా కిరణ్, ముంగమూరు వెంకటరెడ్డి, వీరాల శ్రీనివాసులు, మేదరమెట్ల మణిదీప్, దేవండ్ల రాకేష్, వల్లెపు తిరుతపయ్య, పాల్గొన్నారు.

పాతూరులో తిరునాళ్లు ప్రారంభం

కావలి, న్యూస్‌టుడే : పట్టణంలోని పాతూరు శివాలయంలో కుంభ మాస తిరునాళ్లు సోమవారం అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి పల్లకి, రావణేశ్వర సేవలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్, ఈవో అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

జిల్లా జట్టుకు ఉప్పలపాడు విద్యార్థి ఎంపిక

అనంతసాగరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అంకయ్య షూటింగ్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఆదివారం బుచ్చిరెడ్డిపాలెంలోని డీఎల్ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి ఎంపికయ్యాడు. ఈ నెల 15, 16 తేదీల్లో పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడు.

నత్త నవ్వుతోంది

అధ్వానంగా బుచ్చి రహదారి

అసంపూర్తిగా రహదారి పనులు

న్యూస్‌టుడే, దగదర్తి

రహదారులు అభివృద్ధికి చిహ్నాలు. వాటి అభివృద్ధిపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిధులున్నా నిర్మాణంలో నత్తను మరిపిస్తున్నారు. ఫలితంగా అధ్వాన రహదారిపై ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారు. ఇదీ ఏళ్ల తరబడి నిర్మిస్తున్న ముంబయి జాతీయ రహదారికి అనుసంధానంగా బుచ్చి - దగదర్తి మార్గం.

కావలి డివిజన్‌లోని బుచ్చి - దగదర్తి రహదారిని రెండు వరుసలుగా విస్తరించడానికి అయిదేళ్ల క్రితం టెండర్లు పిలిచారు. రూ.40 కోట్ల ఎన్‌డీబీ నిధులతో 21.69 కి.మీ మేరకు విస్తరణ చేయాలని సంకల్పించారు. ఒప్పందం ప్రకారం 24 నెలల్లో పనులు పూర్తి చేయాలి. ఉపగుత్తేదారులకు ప్రధాన గుత్తేదారు పనులు అప్పగించగా.. అప్పటి వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని కొంతవరకు చేసి నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే డి. వి. కృష్ణారెడ్డి గుత్తేదారులతో మాట్లాడారు. ఆయన భరోసాతో 2024లో పనులు మొదలుపెట్టారు. అయినా అడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కు అన్నచందంగా సాగుతున్నాయి. దగదర్తి, చెన్నూరు సమీపంలో వాగులపై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్డు పనులను సక్రమంగా చేయక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

నిలిపేసిన వాటి మాటేమిటి?

దగదర్తి నుంచి డీఆర్ ఛానల్ కాలువ వంతెన వరకు 2 కి.మీ మేరకు కోర్టు కేసులంటూ నిలిపివేశారు. తురిమెర్ల సమీపంలో పైడేరు కాలువ వంతెన, రెడ్డిపాలెం శ్మశానవాటిక, పురంధపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము వద్ద అటవీ శాఖ అనుమతులు లేవని నిలిపారు. పురంధపురం, రెడ్డిపాలెంలో కాలువలపై వంతెనలకు నిధులు మంజూరు కాలేదని చేయలేదు. దీంతో అక్కడి దాకా రెండు వరుసల రహదారిపై వచ్చిన వారు వంతెనల వద్ద ఇబ్బందులు పడుతున్నారు.

పనులు జరుగుతున్నాయి

– భరత్, ర.భ. ఇంజినీర్

రహదారి పనులు జరుగుతున్నాయి. పలు కారణాలతో కొన్ని చోట్ల నిలిచిపోయాయి. అన్ని అనుమతులతో నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. వంతెనలను నిర్మించేలా చూస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: మా గ్రామంలో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. ఇంట్లోకి ప్రవేశించి బీభత్సం సృష్టిస్తున్నాయి. – రంగయ్య, దగదర్తి

సమాధానం: కోతులను పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం.– మయూరి, పంచాయతీ కార్యదర్శి –న్యూస్‌టుడే, దగదర్తి

? కలిగిరి నుంచి పెదఅన్నలూరు మార్గంలో ఇరువైపులా ముళ్ల చెట్లు పెరిగాయి. ఇవి తగిలి ఆటోలు, బైకులపై వెళ్లే వారు గాయపడుతున్నారు. – కొండయ్య, స్థానికుడు

✓పరిశీలించి వీలైనంత త్వరలో సమస్య పరిష్కరిస్తాం. – రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో – న్యూస్‌టుడే, కలిగిరి

? మాప్రాంతంలోని 20 అడుగుల రోడ్డులో ఇళ్ల ముందు మెట్లు నిర్మిస్తున్నారు. వాటి ముందు వాహనాలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. – చెన్నా వెంకట్రామయ్య, అలహరివారి వీధి

✓ ఈ విషయం పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – సన్నీవంశీకృష్ణ, ఆర్డీవో, ప్రత్యేకాధికారి, కావలి – న్యూస్‌టుడే, కావలి

? మర్రిపాడు సెంటర్‌లో దుకాణదారులు వ్యర్థాలను రోడ్డు పక్కన కుప్పగా పోస్తున్నారు. రోజుల తరబడి వ్యర్థాలు అక్కడే ఉండటంతో దుర్వాసన ఎక్కువైంది. – బాష, స్థానికుడు

✓ వ్యర్థాలను తొలగిస్తాం. – శ్రీలత, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, మర్రిపాడు

? సంగం కెనరా బ్యాంకు సమీపంలోని మురుగు కాలువల్లో చెట్లు పెరగడంతో పూడుకుపోయిది. నీరు పారక ఇబ్బందికరంగా ఉంది. వాటిని తొలగించి కాలువ బాగు చేయాలి. – శ్రీనివాసులు, సంగం

✓ పారిశుద్ధ్య సిబ్బందితో చెప్పి బాగు చేయిస్తాం. – ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరంలోని పూసల కాలనీ, ప్రభుత్వ లేఅవుట్లలో పలుచోట్ల వీధి దీపాలు, అంతర్గత రహదారులు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. –సలీం, గ్రామస్థుడు

✓ పరిశీలించి విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాస్తాం. అంతర్గత రహదారుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. –ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

వ్యవసాయ కళాశాలలో వర్మి కంపోస్టు యూనిట్

ఉదయగిరి, న్యూస్‌టుడే : గ్రామంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో వర్మి కంపోస్టు యూనిట్‌ను సోమవారం కళాశాల సీఈవో డాక్టర్ జి.కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న 14 మంది విద్యార్థులు నాలుగు నెలల పాటు శిక్షణ పొందుతూ బయోఫోర్టిఫైడ్ వర్మి కంపోస్టు తయారుచేసి విక్రయించనున్నారన్నారు. కార్యక్రమంలో ఎండీ రఘునాథరెడ్డి, మేనేజరు సూర్యకృష్ణ, లావణ్యకుమారి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యూనిట్‌ను ప్రారంభిస్తున్న సీఈవో డాక్టర్ కృష్ణారెడ్డి

విద్యార్థులకు ప్రేరణ ఉత్సవ్ పోటీలు

మర్రిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవరుచుకోవాలని ఎంఈవో-2 ధనలక్ష్మి సూచించారు. సోమవారం కృష్ణాపురం నవోదయ విద్యాలయంలో జరిగిన ప్రేరణ ఉత్సవ్‌లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 35 మంది విద్యార్థులను ఎంపిక చేసి వ్యాసరచన, కథన రచన, చిత్రలేఖనం, గానం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పార్వతి మాట్లాడుతూ జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చదివిన గుజరాత్‌లోని వాద్‌నగర్‌కు పంపిస్తామన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీలో చోటు

కావలి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ 257 యూనియన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా కావలికి చెందిన ఉపాధ్యాయుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

నియంత్రిక.. ప్రమాదమే!

గ్రామంలోని నేరేడుపల్లి రోడ్డు సమీపంలో ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ ముళ్లపొదలు పెరిగాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సిమెంట్ రోడ్డును కూడా కమ్మేయడంతో నియంత్రిక కనిపించడం లేదు. ఇటీవల వోల్టేజి హెచ్చుతగ్గులతో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. డిస్కం ఏఈ నాగూర్‌వలి మాట్లాడుతూ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, వింజమూరు

కాలువ.. కాలుష్య కాసారం

గ్రామంలో పంట కాలువలు కాలుష్య కాసారాలుగా మారాయి. వీటిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వస్తువులు వేయడంతో నీరు కలుషితమవుతోంది. దీన్నే పొలాలకు పెడుతున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై జల వనరుల శాఖ ఏఈ సుధీర్‌ను వివరణ అడగ్గా.. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు

ఈ రహదారిపై రాకపోకలెలా?

మండలంలోని బండ కిందపల్లి-నర్రవాడ మార్గం దారుణంగా ఉంది. అడుగు లోతు గుంతలతో ఆయా గ్రామాల ప్రజలు దీనిపై వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈవిషయమై పీఆర్ ఏఈ హజరత్‌ను వివరణ కోరగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

ప్రధాన మార్గం.. చెత్తమయం

గ్రామంలోని మెయిన్ రోడ్డుపై పశువైద్యశాల సమీపంలో వ్యర్థాలను కుక్కలు రోడ్డు మీదకు లాక్కొస్తున్నాయి. దీంతో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుంది. చెత్త వేసేందుకు కుండీలు ఏర్పాటు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం కలుగుతుందని స్థానికులు భావిస్తున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

పొలాలకు దారేది?

మండలంలోని చందలూరుపాడులో పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు అగచాట్లు పడుతున్నారు. సుమారు 200 ఎకరాల్లో వరి, జామాయిల్ తదితర పైర్లు సాగు చేశారు. వరి కోత యంత్రాలను తీసుకెళ్లేందుకు, పంట ఉత్పత్తులు తరలించేందుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

ఉచితంగా సిమెంటు, రేకులు

దగదర్తి,న్యూస్‌టుడే: అనంతవరంలోని 40 ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల నిర్మాణ నిమిత్తం ఉచితంగా సిమెంటు, రేకులు ఇస్తానని రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు మాజీ అధ్యక్షుడు మాలేపాటి రవీంద్రనాయుడు సోమవారం పేదలకు తెలిపారు. వారికి స్లిప్పులు ఇచ్చి వారి ఇంటికే వాటిని పంపిస్తానని చెప్పారు.

క్రికెట్‌లో ఉపాధ్యాయుడి ప్రతిభ

మర్రిపాడు, న్యూస్‌టుడే : మర్రిపాడు ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోలూరు నాగరాజు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో జరిగిన క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్, కీపర్‌గా జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సంగం, న్యూస్‌టుడే: సంగంలోని జీబీకేఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అపర్ణ, అర్చన, ఎం.సుమంత్ సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన పోటీల్లో ప్రతిభ చాటుకుని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 14న నరసరావుపేటలో జరిగే పోటీల్లో పాల్గొననున్నటు ఉపాధ్యాయులు తెలిపారు.

కాగితాల్లోనే దోమల నియంత్రణ

క్షేత్రంలో కనిపించని చర్యలు

న్యూస్‌టుడే, అల్లూరు

దోమల ఉత్పత్తి కేంద్రంగా అల్లూరు కలుజువాగు

మండలంలో దోమల నివారణ చర్యలు కాగితాలకే పరిమితమయ్యాయి. రూ.లక్షలాదిగా నిధులు ఖర్చు చేస్తున్నామని చూపుతున్నారు. ఈమేరకు ఎక్కడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రజలకు రాత్రిళ్ల కంటిమీద కునుకు కరవైంది. వీటి కాటుతో ప్రాణాంతక డెంగీ, గన్యా, మలేరియా తదితర వ్యాధులకు గురవుతున్నారు. ఆసుపత్రుల్లో చికిత్సకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.

మండలంలోని పంచాయతీల్లో నివారణ యంత్రాలు, రసాయనాలు పిచికారీ చేసే పంపులు లేకపోవడంతో దోమల నివారణ చర్యలు మొక్కుబడిగా చేస్తున్నారు. మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించే పనులు చిత్రాలతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అల్లూరు నగర పంచాయతీతో పాటు మండలంలో పది పంచాయతీలు ఉన్నాయి. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవడంతో దోమలు ముసురుతున్నాయి. వీటి నివారణకు అల్లూరు నగర పంచాయతీ బడ్జెట్‌లో రూ.రెండు లక్షలు కేటాయించారు. అదనంగా పెంచుకునే సదుపాయం ఉంది. ఇక్కడ ఫాగింగ్ యంత్రం లేదు. దీంతో మందుల పిచికారీ చేసిన పాపానపోలేదు. డంపింగ్ యార్డు కేంద్రాల నిర్వహణ గాలికి వదిలివేశారు. వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. కాలువల్లో పూడిక చేరడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ఈకారణంగా దోమల ఉద్ధృతి ఎక్కువైంది. అయినా అధికారులు నివారణ చర్యలు తీసుకోవడం లేదు. మరోవైపు ఈపనులు చేసినట్లు చెబుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రసన్నుడి ఆలయ ఛైర్మన్‌గా శ్రీరాం మాల్యాద్రి



బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా శ్రీరాం మాల్యాద్రి నియమితులయ్యారు. సోమవారం ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సూచనతో తనకు ఈ పదవి లభించినట్లు ఛైర్మన్ శ్రీరాం మాల్యాద్రి తెలిపారు. కారుమంచి కార్తీక్‌శర్మ, కొర్సపాటి భాగ్యలక్ష్మి, పసుపులేటి బాబురావు, వేలూరి అనసూయ, కావేరి మంగమ్మ, రావి రంగయ్య, పెనుబాక వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటనారాయణ, కత్తి ఆదిశేషమ్మ, గుంజి కామాక్షమ్మను సభ్యులుగా నియమించారు.

మిత్రుడికి చేయూత

సీతారామపురం, న్యూస్‌టుడే : అనారోగ్యానికి గురైన మిత్రుడికి స్నేహితులు బాసటగా నిలిచారు. మండలంలోని సింగారెడ్డిపల్లికి చెందిన మతకాల వెంకటరమణ ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై కోలుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అతని పదో తరగతి మిత్రులు పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబీకులకు ధైర్యం చెప్పారు.

ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

ఏజీపీగా బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని నేలటూరుకు చెందిన కె.తిరుపతయ్య పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తోటి న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రైతులందరికీ యూరియా అందేలా చూడాలి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులందరికీ యూరియా అందేలా చూడాలని భాజపా మండల కన్వీనర్ ఏనుగు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు సొసైటీ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయంలో సోమవారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోనేపల్లి అరుణారెడ్డి, గండిపాలెం అయిదో నంబరు కాలువ ప్రెసిడెంటు బొడ్డు శివారెడ్డి, కర్నాటి ఆదినారాయణనాయుడు, బాదం సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంకాళమ్మ ఆలయంలో చోరీ యత్నం

సీతారామపురం, న్యూస్‌టుడే : గ్రామదేవత అంకాళమ్మ ఆలయంలో చోరీకి యత్నించిన సంఘటన సోమవారం జరిగింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో దొంగ విద్యుత్తు సరఫరా నిలిపేసి ప్రధాన గేటు తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు. పెద్ద బీరువాను పగలకొట్టేందుకు యత్నించాడు. పక్కనే చీరలు ఉంచిన బీరువాను పగలగొట్టాడు. ఈసమయంలో దీపాలు ఆరిపోవడాన్ని గుర్తించిన స్థానికులు కేకలు వేయగా.. గోడ దూకి పరారయ్యాడని స్థానికులు తెలిపారు. పోలీసులు వచ్చి వివరాలు సేకరించారు.

క్రమశిక్షణ అవసరం: డీఎస్పీ

కావలి, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో పని చేసే వారు బాధ్యతగా, క్రమశిక్షణతో మెలగాలని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలే కానీ, బహిరంగ వ్యాఖ్యలు తగదన్నారు. ఉదయగిరి సీఐని ఉద్దేశించి సీతారామపురం స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ జ్యోతి చేసిన ప్రకటనను తప్పుబట్టారు. ఆమె ఎదుర్కొన్న సమస్య తెలిపితే పరిష్కారానికి ప్రయత్నించేవారమని తెలిపారు. క్రమశిక్షణ ధిక్కరించడంతో సస్పెండయ్యారని వివరించారు. రుద్రకోటలో నాలుగు రోజుల క్రితం జరిగిన రైల్వే ఉద్యోగి ఆరె నాగరాజు హత్య కేసులో ఆయన భార్య, కుమారుడ్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో కావలి గ్రామీణ స్టేషన్ సీఐ గుడి రాజేశ్వరరావు, ఎస్సై బాజీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండల జనసేన నాయకులు తిరుమలకు పాదయాత్రను చేపట్టారు. జనసేన నాయకులు చదలవాడ హరీష్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల క్షేత్ర గౌరవం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఈ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఆత్మకూరు నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

దుకాణాలపై విజిలెన్స్ దాడులు

నెల్లూరు (వేదాయపాలెం): బిల్లులు లేకుండా గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు విక్రయిస్తున్న దుకాణాలపై సోమవారం కావలిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ముసునూరులోని శ్రీవెంకటేశ్వర ఏజెన్సీస్‌లో బిల్లులు లేకుండా విక్రయిస్తున్న రూ.7.32లక్షల విలువ చేసే హాన్స్, రూ.5,11,875 విలువ చేసే మిరాజ్ ఖైనీలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ కె.నరసింహా రావు, డీసీటీవో కె.విష్ణు రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ శాంతిభూషణ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణ పాల్గొన్నారు.

11న డయిల్ యువర్ డీఎం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం డయిల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం శివకేష్‌యాదవ్ అన్నారు. ఉదయం 11 గంటల నుంచి 12గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రయాణికులు తమ సమస్యలు తెలపాలని సూచించారు.

అతివ.. సామాజిక సేవ

న్యూస్‌టుడే, కావలి

పట్టణానికి చెందిన పలువురు మహిళలు సామాజిక సేవల్లో తరిస్తున్నారు. సమూహంగా ఏర్పడి కొందరు, వ్యక్తిగతంగా ఇంకొందరు సేవలు చేస్తున్నారు. పేదల ఉన్నతికి పాటుపడుతున్నారు. కుటుంబ సభ్యుల జన్మదినాలు, పూర్వీకుల వర్ధంతులను వేదికలుగా చేసుకుంటున్నారు. వేసవిలో చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు. తోటివారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అత్త జ్ఞాపకార్థం

నిత్యావసరాల పంపిణీ చేస్తున్న డాక్టర్ ఉషారాణి

క్రిస్టియన్‌పేటకు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి **గోళ్ల ఉషారాణి** అత్తని అమ్మగా భావించారు. ఆమె జ్ఞాపకార్థం ఏటా జయంతి, వర్ధంతికి అన్న, వస్త్రదానాలు చేస్తున్నారు. మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. నర్సరీల నుంచి కొనుగోలు చేసి అందజేస్తున్నారు. సంయుక్త సేవా సంస్థ తరపున అనాథ పిల్లల దత్తతకు తోడ్పడుతున్నారు. తల్లి లేని బాలిక పోషణ బాధ్యత తీసుకున్నారు. ఈమె పేరుతో సుకన్య సమృద్ధి యోజనలో నగదు డిపాజిట్ చేస్తున్నారు.

అంధులకు వెలుగులివ్వాలని..

పట్టణంలోని కొత్తబజార్ ప్రాంతానికి చెందిన **దుగ్గిశెట్టి హేమలత** సేవలతో పాటు నేత్రదాన ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. సమాజంలో ఎంతో మంది అంధులు లోకాన్ని చూడలేకపోతున్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని నిర్ణయించుకున్నారు. నేత్ర దాన ఉద్యమాన్ని చేపట్టారు. మృతదేహంతో పాటు నేత్రాలను మట్టిలో కలపడం కంటే దానం చేస్తే ఇంకో ఇద్దరికి లోకాన్ని చూపొచ్చని ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా మృతి చెందితే నేత్రదానానికి కుటుంబ సభ్యులను ఒప్పిస్తున్నారు. ఇప్పటివరకు 30 మంది నుంచి సేకరించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి సుజాత ఇటీవల ఈమెను ప్రత్యేకంగా సత్కరించారు.

నేత్రదాన పత్రం అందజేస్తున్న హేమలత

పేదలకు సాయం చేస్తున్న మహిళలు

సంఘంగా..

వాసవి క్లబ్ పేరిట మహిళలు ఉత్సాహంగా సేవలందిస్తున్నారు. అయిదేళ్లుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటిస్తున్నారు. గతంలో విజయవాడ వరదల్లో నిరాశ్రయుల్ని ఆదుకునేందుకు కదిలారు. నిత్యావసర వస్తువులు, దుస్తులు అక్కడకు పంపించారు. వాసవి వనిత లెజెండ్స్ ఛైర్మన్ అనుమాలశెట్టి కామాక్షి మహిళల్ని సమీకరించి సేవలందిస్తున్నారు.

అంత్యక్రియలు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు,
మారుపేరైన మా ఇంటి వెలుగు
స్వర్గీయ శ్రీమతి అళహరి
రాధాకుమారి గారు
స్వర్గస్తులైనారని చింతిస్తూ..
తేది 11-02-2026 బుధవారం
ఉదయం కావలి కచ్చేరిమిట్టలోని
వెంకటేశ్వరస్వామి గుడి వెనుక వీధి
మా స్వగృహము నుండి
శాంతినగర్
హిందూ శ్మశాన వాటికకు
బయలుదేరును.
కావున తెలియజేయడమైనది.



స్వర్గీయ శ్రీమతి అళహరి రాధాకుమారి గారు
కావలి

భర్త : అళహరి రామకృష్ణ
మరియు కుటుంబసభ్యులు

గూడూరు

• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య: మండలంలోని గోనుపల్లిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాటి కారణంగా అనేకమంది గాయాల పాలవుతున్నారు.– స్థానికులు
సమాధానం : కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – భవాని, ఎంపీడీవో, రాపూరు

? గూడూరు పట్టణంలోని నరసింగరావుపేటలో రోడ్డుపై చెత్తాచెదారాలు పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. – సురేష్
✓ సిబ్బందిని పంపి వెంటనే తొలగిస్తాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు

? కోట మండలం శ్యాంసుందరపురంలో కొన్ని నెలలుగా విద్యుత్తు లోవోల్టేజ్ సమస్యతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. – ఎంఆర్‌కే, స్థానికుడు
✓ త్వరలోనే అదనపు విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేస్తాం. – అనంతరావు, ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం కొత్తపాలెం గ్రామంలో మురుగు కాలువలు అపరిశుభ్రంగా మారడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. – చంద్రశేఖర్, స్థానికుడు
✓ తగిన పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. – పద్మావతి, గ్రామ సర్పంచి

? తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం గ్రామం వద్ద దొరువు పక్కనే వ్యర్థాలను పడేస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. – మోహన్, స్థానికుడు
✓ పరిశీలించి నివారణ చర్యలు తీసుకుంటాం. – చైతన్య, గ్రామ సర్పంచి

? పొదలకూరు మండల పరిధిలో శిథిలావస్థకు చేరిన డేగపూడి వంతెనకు మరమ్మతులు చేపట్టాలి. ఏకవరుస రహదారి ఉండటంతో ఎదురు వచ్చే వాహనాలతో ఇబ్బందిగా ఉంది. – మోహన్‌రావు, స్థానికుడు
✓ నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం. – ర.భ ఏఈ శ్రీనివాసులు

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు ఏపీటీఎఫ్-257 ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఎల్. ప్రవీణ్‌కుమార్, గౌరవాధ్యక్షులుగా కాంతారావు, ఉపాధ్యక్షులుగా రఘురామిరెడ్డి, రామకృష్ణయ్య, జ్యోతి, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా దశరథరాములు, పరిశీలకులుగా జనార్దన్‌రావు వ్యవహరించారు.

మెరుగైన నైపుణ్యాలతో మంచి అవకాశాలు

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాసరావు

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో డేటా ఆధారిత నిర్ణయాలు కీలకమని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలను పొందవచ్చని వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. వీఎస్‌యూలో పర్యాటక నిర్వహణ, గణాంక విభాగాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించనున్న కార్యశాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పరిశోధన, పర్యాటక నిర్వహణ, వ్యాపార పరిపాలన వంటి అనేక రంగాల్లో ఎస్పీఎస్ఎస్ (స్టాటిస్టికల్ ప్యాకేజ్ ఫర్ ద సోషల్ సైన్సెస్) వినియోగం విస్తృతంగా పెరుగుతుందన్నారు. విద్యార్థులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సునీత, వరంగల్ ఎన్ఐటీ ఆచార్యులు అచింత్యరాయ్, కార్యక్రమ సమన్వయకర్త విజయానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణానికి నోచుకోక.. సాగు నీరందక

న్యూస్‌టుడే, పొదలకూరు

సుమారు 22,000 ఎకరాలకు సాగు నీరందించే కండలేరు జలాశయం ఎడమ కాలువ పనులు 2015లో ప్రారంభించగా.. పనులు పూర్తయ్యాయి. అయితే దీని పరిధిలోని 22 ఉపకాలువలు నిర్మించాల్సి ఉంది. కొన్నిచోట్ల భూసేకరణ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో నీరు వృథాగా పోతోంది.

18-ఆర్‌సీ నుంచి వృథాగా పోతున్న నీరు

వృథాగా తరలుతున్న జలాలు

ఎడమకాలువ పరిధిలో ఉన్న 18-ఆర్ ఉప కాలువ.. బిరదవోలు, పార్లపల్లి, చెర్లోపల్లి, కల్యాణపురం, ముత్యాలపేట గ్రామాల్లో సుమారు 4,800 ఎకరాలకు సాగునీరందించే విధంగా సంగం రోడ్డు వద్ద ఎడమ కాలువకు తూము ఏర్పాటు చేశారు. పొదలకూరు పట్టణం గుండా వెళ్లే విధంగా ఉపకాలువను రూపకల్పన చేశారు. అయితే ఇక్కడ భూముల విలువ ఎక్కువగా ఉండడంతో కాలువ తవ్వకానికి ఇచ్చేందుకు ఇష్టపడని రైతులు కోర్టును ఆశ్రయించారు. దీంతో పదేళ్లుగా పనులు నిలిచిపోయాయి. అప్పటికే అధికారులు ప్రధాన రహదారుల గుండా కాలువ నీరు పోయేవిధంగా వంతెనలు కూడా నిర్మించారు. ప్రస్తుతం అవి అధ్వానంగా తయారయ్యాయి. సీజన్లో నీరు వదిలే క్రమాన్ని బట్టి ఇష్టానుసారంగా మళ్లిస్తుండటంతో నీటి వృథా ఎక్కువ అవుతోంది. ● 18-ఆర్, 19-ఆర్ ఉప కాలువలకు వెళ్లే నీటిని ప్రస్తుతం నెల్లూరు ప్రధాన రహదారి పక్కనుంచి ఇళ్ల ప్లాట్ల గుండా తాత్కాలిక కాలువల ద్వారా పోట్లేళ్లవాగు నుంచి మళ్లిస్తున్నారు. అయినా చివరి ఆయకట్టుకు నీరు చేరడం కష్టంగా మారుతోందని రైతులు చెబుతున్నారు. పదేళ్ల నుంచి అరకొర నీటితోనే పంటలు పండించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.32 కోట్లతో అంచనాలు రూపొందిచాం
- అనిల్‌కుమార్‌రెడ్డి, తెలుగుగంగ ఈఈ

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి వచ్చింది. రూ.32 కోట్లతో అంచనాలు రూపొందించి పంపాం. త్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది.

దృష్టి మరల్చక.. నువ్వూ కావాలి విజేత

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం టీ20 క్రికెట్ ప్రపంచ కప్పు జరుగుతుంది. ఆపై ఐపీఎల్ ఉంది. మే వరకు నాన్‌స్టాప్ టోర్నమెంట్లు జరగనున్నాయి. మరోవైపు పది విద్యార్థులకు మార్చి నుంచి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఈనెల 23 నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో క్రికెట్ వైపు ఏమాత్రం దృష్టి మరల్చినా ఉత్తమ ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

● జిల్లాలో 50 వేల మంది వరకు విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయం పిల్లలకు సవాలుతో కూడిన వ్యవహారమే. చక్కగా చదువుకుందామని అనుకున్నా.. ఆ వెంటనే కొద్దిసేపు అయినా మ్యాచ్ చూద్దాం అనిపిస్తుంది. ఈ సంఘర్షణ నుంచి బయట పడాల్సిన సమయమిది. లేదంటే పరీక్షలు తప్పితే భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. ఆట ఈసారి కాకపోయినా మరోసారైనా ఆడొచ్చు చదువు మాత్రం అలా కాదు. ఏడాదంతా కష్టపడి చదువును చివరి దశకు వచ్చే సమయంలో ఏకగ్రాతతో లేకపోతే కష్టమంతా వృథా అవుతోంది. అలా కాకుండా ఉండాలంటే చదువుపై మనసు లగ్నం చేయాలి. ఈ ఏడాది నువ్వూ కావాలి విజేతవి.

తల్లిదండ్రులదే బాధ్యత

క్రికెట్ అంటే మన దేశంలో విద్యార్థులకే కాదు, తల్లిదండ్రులకూ మక్కువ. ఈ పరిస్థితుల్లో వారే బాధ్యతగా వ్యవహరించాలి. పరీక్షలు, క్రికెట్ పోటీలు రెండు ఒకే సమయంలో పిల్లలు క్రికెట్ వైపు ఆకర్షితులు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.. ఇందుకోసం వారు కఠినంగా వ్యవహరించాల్సిందే. క్రికెట్ చూడకుండా నియంత్రించుకోవాలి. విద్యార్థులకు ఇష్టమైన ఆహారం అందించడంతో పాటు స్వల్ప బహుమతులు ఇవ్వడం ద్వారా చదువుపై దృష్టిసారించేలా చూడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

హక్కుల సాధనకు పోరాటం

ఆటోజాత కార్యక్రమంలో నాయకులు

మనుబోలు, న్యూస్‌టుడే : కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మనుబోలులో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఈ నెల 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి చెముదుగుంట ఆదిశేషయ్య, సీపీఎం మండల కార్యదర్శి తలారి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు: నరుకూరులో ఆటోజాత కార్యక్రమాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీవీ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ విధానాలు నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు మారుబోయిన జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12వ తేదీ నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ ఆటో యూనియన్ నాయకుడు బివి రమణయ్య తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆదిశంకర డీమ్డ్ యూనివర్సిటీ ప్రాంతంలోని ఆటో స్టాండ్ వద్ద గోడ ప్రతులను ఆవిష్కరించారు. నాయకులు రమేష్, గోపి, లక్ష్మయ్య, సుధీర్‌రెడ్డి, కృష్ణ, రవి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు: తమ సమస్యల పరిష్కారానికై ఈ నెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వెల్లడించారు. సీఐటీయూ నాయకులు జోగి శివకుమార్, బీవీ రమణయ్యలతో కలిసి ఎంఈవో ఎండీ రవూఫ్‌కు సమ్మె నోటీసును అందజేశారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

పంటకోత ప్రయోగాలు పక్కాగా నిర్వహించాలి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: రబీ సీజనులో పంటకోత ప్రయోగాలు పక్కాగా నిర్వహించాలని ఏఎస్‌వో రాంప్రసాద్ సూచించారు. తోటపల్లిగూడూరులోని వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం పంట కోత ప్రయోగాలపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రయోగాల ఎంపిక, పంట ఉత్పత్తి, బీమా వివరాల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారిణి శిరీషారాణి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సకాలంలో సర్వేలు పూర్తి చేయండి

సైదాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన సర్వేలను సకాలంలో పూర్తిచేసే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామసాగరం సచివాలయం పరిధిలో జరుగుతున్న సర్వేల పురోగతిపై పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు అందించారు.

గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలో పలు ప్రాంతాల్లోని గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు పెంచలయ్య తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ చైతన్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన లేకపోవడంతో చాలాకాలంగా గిరిజనులు ఆధార్, రేషన్, ఇతర ప్రభుత్వ కార్డులకు దరఖాస్తు చేసుకోలేదన్నారు. అధికారులు స్పందించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నేతలు గురవయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలిక కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలంలో ఇటీవల మృతిచెందిన బాలిక కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పరామర్శించారు. అండగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో చిన్నారులు,మహిళలకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అరాచక శక్తులను ఏరిపారేయాలని పోలీసు అధికారులను కోరారు. బాలిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కోవూరు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు కొవ్వొత్తులు ప్రదర్శన నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ముగిసిన క్షేత్రస్థాయి పర్యటన

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరులోని వీఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపల్ డా.సుజాత సోమవారం తెలిపారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కలిసి విద్యా పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, శిల్ప కళా నైపుణ్యం, విజ్ఞానం మొదలగు విషయాలను పరిశీలించేందుకు అమరావతి, కోటప్పకొండ, ఉండవల్లి గుహలు, విజయవాడ పర్యటించామన్నారు. పర్యటనలో వైస్ ప్రిన్సిపల్ మధు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాపర్యటనలో విడవలూరు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

వీధి దీపాల్లేక ప్రజలకు అవస్థలు

కోవూరు పంచాయతీలోని గుమ్మళ్ల దిబ్బ ప్రాంతంలో వీధి దీపాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో విష పురుగులు, పాముల సంచారం ఎక్కువగా ఉందని బయట సంచరించలేకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

రోడ్డు మలుపు.. ప్రమాదాలకు పిలుపు

తోటపల్లిగూడూరు మండలం సాలిపేటకు వెళ్లే రోడ్డు మార్గంలో మాచర్లవారిపాళెం సమీపంలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకిరువైపులా కంపచెట్లు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్గంలో సూచిక బోర్డులు సైతం లేవు. అధికారులు స్పందించి కంపచెట్లను తొలగించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

కేంద్రం.. పునాదులకే పరిమితం

పొదలకూరులో ఒకటోసచివాలయం పక్కనే నిర్మించేందుకు ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రం పునాదులకే పరిమితమైంది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా సుమారు రూ.38 లక్షలతో భవనాన్ని మంజూరు చేశారు. నాలుగేళ్లుగా పునాదుల్లోనే నిలవడంతో కమ్మీలు తుప్పు పడుతున్నాయి. అధికారులు స్పందించి భవన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు

కాలువలు లేక.. మురుగు పారక

బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని మంగలికట్ట వద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌లో మురుగు కాలువలు లేక ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోతోంది. రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మౌలికవసతులు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

శిథిలావస్థలో పశువైద్యశాల

కొడవలూరు మండల కేంద్రంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకోవడంతో నిరుపయోగంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా భవనానికి మోక్షం కలగకపోవడంతో అధికారులు స్పందించి దీని స్థానంలో నూతన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కొడవలూరు

ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం

స్పందనకు వందనం

విడవలూరు, న్యూస్‌టుడే: వావిళ్ల ప్రధాన కూడలి నుంచి జడ్పీ హైస్కూల్ రోడ్డు మీదుగా ఎస్టీ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎట్టకేలకు చేపట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.40 లక్షలు నిధులు మంజూరు చేశారు. రెండు నెలల కిందట రోడ్డు పనులు ప్రారంభించి కంకర పరిచి ఆపేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంపై 'ఈనాడు'లో గత నెల 22న 'రోడ్డు వేయరు.. గుట్టలు తొలగించరు' శీర్షికతో కథనం ప్రచురించగా స్పందించిన అధికారులు పనులు తిరిగి ప్రారంభించారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోట ఎస్సీగురుకుల కళాశాలలో విజేతలతో అధ్యాపకులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి విలువిద్య పోటీల్లో తమ విద్యార్థి పల్లబోయిన సాయిశిశిరరెడ్డి బంగారుపతకాలు సాధించిందని రెయిన్‌బో పాఠశాల కరస్పాండెంటు చిట్టిబాబు అన్నారు. నెల్లూరులో జరిగిన పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పోటీపడి మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడంతో ఛాంపియన్ షిప్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిందన్నారు. తమ విద్యార్థులు భవన్ వర్ధతేజ్, శ్రీనిధిలు అండర్ 14 విభాగంలో ఐదోస్థానంలో నిలిచారని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి తెలిపారు. **కోట:** కోటలోని ఎస్సీ గురుకుల కళాశాలకు చెందిన 20మంది విద్యార్థులు చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొనగా పలువురు పతకాలు సాధించడంతోపాటు ఐదుమంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వ్యాయామ అధ్యాపకుడు రాజ్‌కుమార్ తెలిపారు. తమిళనాడులో త్వరలో పోటీలు జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం విజేతలను అభినందించారు.

మృతికి సంతాపం

రాపూరు,న్యూస్‌టుడే: కండలేరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి నువ్వుల శివ రామకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన నివాసానికి వచ్చి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

ఎస్ఈఐఎల్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డులు

అవార్డులు అందుకుంటున్న సంస్థ ప్రతినిధులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: ఎస్ఈఐఎల్ ఎనర్జీ సంస్థకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సీఈఈ నాలుగో నేషనల్ పవర్ జెన్ వాటర్ మేనేజ్‌మెంట్.. నేషనల్ వాటర్ ఎఫిషియంట్ ఐపీపీ కోల్ ప్లాంట్ ఆఫ్ ద ఇయర్, నేషనల్ ఇన్నోవేటివ్ వాటర్ కన్జర్వేషన్ ఆప్టిమైజేషన్ ప్రాక్టీసెస్ ప్లాంట్ ఆఫ్ ద ఇయర్, నేషనల్ ఎఫిషియంట్ యూనిట్ కోల్ మూడు అవార్డులు దక్కాయి. దిల్లీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, తిరు మురుగన్ కృష్ణన్‌లు ఈఅవార్డులు అందుకోగా.. సంస్థ సీఈవో జనమేజయ మహాపాత్ర హర్షం వ్యక్తం చేశారు.

CHANGE OF NAME

I, Pasala Kamakshi W/o Chittivarala David Krupakar (Old Name) Residing at Ponnavolu Village, Chillakur Mandal, SPSR Nellore, I Changed my name to P.Deevena W/o. CP David Gnana. Henceforth, I will be known as P.Deevena W/o. CP David Gnana (New Name)

CHANGE OF NAME

I, SARVEPALLI KONDALARAO (Old Name), has Changed my name to SARVEPALLI KONDALARAO ACHARY (New Name) S/o VEERASWAMY, Resident of 19-1-324, Kamati Street, Municipal School, ChinnaBazar, Nellore, SPSR Nellore Dt., AP

సర్వేపల్లిలో పంట పొలాల పరిశీలన

వెంకటాచలం, న్యూస్‌టుడే: సర్వేపల్లిలో కాలుష్యం బారిన పడి ఎండిపోయినట్లు మారిన పంట పొలాలను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సోమవారం పరిశీలించారు. పంచాయతీ పరిధి కుటిన్ చెరువు కింద పరిశ్రమల సమీపంలో సాగు చేసున్న సుమారు 55 ఎకరాల వరి పంట ఎండిపోవటంపై 'ఈనాడు'లో ఈ నెల4న 'కాలుష్యం.. సాగుదారులకు శరాఘాతం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు పరిశీలించి పంట ఎండిపోవటానికి కాలుష్యమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

పర్యావరణ అనుకూల వ్యవసాయానికి ప్రోత్సాహం

తోటపల్లిగూడూరు : పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని సీఎన్‌హెచ్ సంస్థ సీఎస్ఆర్ హెడ్ కవిత షా పేర్కొన్నారు. మల్లికార్జునపురంలో సోమవారం సుస్థిర పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక యంత్రాలు వాటి వినియోగం- వ్యవసాయం పద్ధతులపై అవగాహన కల్పించారు.

డెల్టాకు నీటి విడుదల పెంపు

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయం నుంచి 12వ క్రస్ట్‌గేట్ ద్వారా డెల్టాకు అదనంగా 1,600 క్యూసెక్కులు సోమవారం విడుదల చేశారు. ఈ గేట్ స్థితిగతులు తెలుసుకునేందుకు దీని ద్వారా నీరు వదిలినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇబ్బందులు తలెత్తలేదు. జలాశయానికి సోమవారం ఎగువ ప్రాంతాల నుంచి 3,514 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

కందలి గ్రామ పంచాయతీ, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా.

వేలం ప్రకటన తేది : 09-02-2026

కందలి గ్రామ పంచాయతీ పరిధిలోని కందలి గ్రామంలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంక్‌లోని మత్స్య సంపదను 1435వ ఫసలికి శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి గూడూరు వారి ఉత్తర్వులు మేరకు తేది 12/02/2026 గురువారం ఉదయం 11.00 గంటలకు కందలి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు

వ.సం	చెరువుపేరు	మద్దతు ధర	డిపాజిట్
1.	కందలి గ్రామ పంచాయతీ మైనర్ ఇరిగేషన్ ట్యాంక్	46000/-	11500/-

మద్దతు ధరలో నాలుగవ వంతు 1/4 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. అంతిమనిర్ణయం గ్రామ పంచాయతీకి కలదు. షరతులు వర్తిస్తాయి.

సం/- పంచాయతీ కార్యదర్శి, కందలి గ్రామపంచాయతీ
Cell No: 7780412236

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కోట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం కోట మండలం కేశవరం సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్ కుమార్ వివరాల మేరకు తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం శ్రీపురానికి చెందిన సుబ్బమ్మ(42)కు నలుగురు సంతానం. వారిలో ఇద్దరు నెల్లూరులో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో వారిని చూసేందుకని తన మరిదితో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కేశవరం సమీపంలో వంతెన వద్ద మరో ద్విచక్రవాహనం వారిని అధిగమించే క్రమంలో ఒక్కసారిగా అడ్డుగా వచ్చింది. దీంతో వాహనంపై ఉన్న సుబ్బమ్మ వంతెన రక్షణ గోడపై పడి తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోటలోని సీహెచ్‌సీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనచోదకుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

రేవును ముంచిన సునామీ.. కరవైన ఉపాధి

2004లో వచ్చిన సునామీ ధాటికి పల్లిపాలెంలో ఉన్న సహజరేవులో చేపలు పట్టుకుంటున్న 20 మంది మహిళల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకర ఘటన జిల్లా ప్రజలకు నేటికీ జ్ఞాపకమే. కాగా అనాటి ప్రకృతి విపత్తుకు పూడిపోయిన రేవు సజీవంగా సాక్ష్యంగా మిగలగా.. స్థానికులు ఉపాధి కోల్పోయారు.

న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం పంచాయతీ పరిధిలోని పల్లిపాలెంలో సహజ రేవు ప్రస్తుతం పూడికతో నిండిపోయింది. ఏళ్లుగా సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది.

పూడికతో నిండిన రేవు

హామీలకే పరిమితం

పల్లిపాలెంలో రెండు దశాబ్దాల క్రితం సునామీ సృష్టించిన బీభత్సాన్ని నాటి కేంద్ర మంత్రులు, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలించారు. ఆదుకుంటామని భరోసానిచ్చారు. సునామీ ధాటికి పూడిపోయిన రేవులో పూడిక తీసి గ్రామం చుట్టూ రక్షణగా కట్ట వేస్తామని హామీలు ఇచ్చారు. ఆపై విస్మరించారు. అప్పటి నుంచి పాలకులు మారుతున్నా నేటి వరకు ఎలాంటి పనులు మాత్రం కార్యరూపం దాల్చలేదు. దీంతో మత్స్యకారులు ఉపాధికి దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మూడు అడుగుల లోతుకు పరిమితం

సముద్ర జలాలతో మూడు వందల ఎకరాలకుపైగా విస్తరించి ఉన్న సహజరేవులో మత్స్య సంపద విరివిగా దొరికేది. 2004 వరకు మత్స్యకారులకు, మహిళలకు ఉపాధి లభించేది. 15-10 అడుగుల లోతు ఉండే ఈ రేవు.. ప్రస్తుతం మూడు,నాలుగు అడుగుల లోతు మాత్రమే ఉంది. దీంతో వేట ఆధారంగా చేసుకుని జీవనం సాగించే వారంతా ఉపాధి కోల్పోయారు. బయటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూడిక తీస్తే మత్స్య సంపద పుష్కలంగా లభించడమే కాకుండా మూడు వేల మందికి ఉపాధి దొరుకుతోంది. వచ్చిన మట్టిని గ్రామం చుట్టూ రక్షణ కట్టగా వేస్తే ముంపు బాధ తప్పుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పల్లిపాలెం వాసులు కోరుతున్నారు.

ఉత్తరక్రియలు

నా ధర్మపత్ని
శ్రీమతి పుట్టి శీనమ్మ గారు
తేది 30-01-2026న స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీమతి పుట్టి శీనమ్మ గారు

భర్త : పుట్టి గోపాల్‌నాయుడు
Ex.AMC, డైరెక్టర్
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
పగడాలపల్లి, గూడూరు (మండలం)
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : తేది 11-02-2026 బుధవారం ఉదయం 10 గం॥లకు పెద్దకర్మ (కర్మక్రతువులు) గూడూరు మండలం, పగడాలపల్లి గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

అనాథలకు ఆశ్రయ గృహాల ఏర్పాటుపై చర్చ

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కమిషనర్ వైవో నందన్ అధ్యక్షతన సోమవారం స్మైల్-75 చట్టం కింద భిక్షాటనలో ఉన్న వారు, అనాథల కోసం ఆశ్రయ గృహాల ఏర్పాటు అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు వివరాలను వివరించడంతో పాటు బెంగళూరు నగరంలో విజయవంతంగా అమలవుతున్న సెంట్రల్ రిలీఫ్ సెంటర్ మోడల్‌ను అధ్యయనం చేసి, నెల్లూరులో కూడా అమలు చేసే అంశంపై చర్చించారు. స్మైల్ ప్రాజెక్టు మేనేజర్ మదన్ మిశ్రా, టీపీఆర్‌వో వాసుబాబు, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ ఏపీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రవికుమార్, తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి గోస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరురూరల్ నియోజకవర్గం సౌత్‌మోపూరులో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నెల్లూరురూరల్ మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక సౌత్‌మోపూరు గ్రామాభివృద్ధికి రూ.2.30 కోట్లు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాపూరు చెంచయ్య, నాయకులు రామయ్య, అశోక్, విజయకుమార్, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్, అల్లాభక్షు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 32, 33, 34 డివిజన్లలో రూ.41.33 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. కార్పొరేటర్లు అవినాష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

సహకరిస్తే.. ప్లాస్టిక్ నిషేధం సాధ్యమే

న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నగరంలోని ఏసీ కూరగాయల మార్కెట్‌లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించేందుకు నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చర్యలు చేపట్టింది. ఇప్పటికే దుకాణదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. గుడ్డ, జూట్‌బ్యాగ్‌లను వినియోగించాలని ప్రచారం చేశారు. కొంత వరకు సఫలీకృతం అయినా ప్రస్తుతం మార్కెట్ ఆవరణలో నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం సగం తగ్గింది. పూర్తిస్థాయిలో అమలు కాలేదు.

అక్టోబర్ 2 నుంచి..

ఏసీ కూరగాయల మార్కెట్‌లో 18 హోల్‌సేల్, 106 రిటైల్ దుకాణాలున్నాయి. కోనేరు మార్కెట్‌లో 126 పండ్ల దుకాణాలు ఉండగా.. రెండు మార్కెట్ల ఆవరణాల్లో మరో 300 మంది వరకు గ్రామాల నుంచి రైతులు, చిరువ్యాపారులు ఆకుకూరలు, కూరగాయలు తెచ్చుకుని అమ్ముకుని సాగిస్తున్నారు. కూరగాయల మార్కెట్‌లో రోజు వారీ 30టన్నుల నుంచి 70 టన్నుల వరకు వ్యాపారం జరుగుతుంది. మార్కెట్ ఆవరణలో ఆకుకూరలు అమ్మకాలు సాగించే వారి నుంచి దుకాణాల్లో కూరగాయలు అమ్మే వారు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులనే గతంలో వినియోగించేవారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించింది. గడిచిన అక్టోబర్ 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువచ్చారు. మార్కెట్‌లో కూడా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చర్యలు చేపట్టింది. అయినా కొందరు వినియోగిస్తున్నారు. వ్యాపారులు, వినియోగదారులు సహకరిస్తే పూర్తిస్థాయిలో లక్ష్యం నెరవేరుతుంది.

కనిపించని ఎనీ టైం బ్యాగ్ యంత్రం

ఏటీఎం లాగే క్లాత్ బ్యాగ్ విక్రయ కేంద్రం ఎనీ టైం బ్యాగ్(ఏటీబీ)లను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏసీ కూరగాయల మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేశారు. రూ.10నోటును మిషన్‌లో వేస్తే వెంటనే గుడ్డ సంచి బయటికి వస్తుంది. కొద్ది రోజులే పనిచేసింది. మరమ్మతులు రావడంతో అక్కడి నుంచి తీసుకువెళ్లారు. మళ్లీ ఏర్పాటు జరగలేదు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగాన్ని తగ్గించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

స్వర్ణ లింగేశ్వరుడికి మహా శివరాత్రి ఉత్సవాలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నెల్లూరు చెరువు ఒడ్డున కొలువు దీరిన స్వర్ణలింగేశ్వరస్వామికి శివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం స్వామివారికి విశేష అభిషేకాలు చేసి కరపత్రాలు విడుదల చేశారు. స్వర్ణభారతి మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు విక్రమ సింహపురి గణేశ్ దీపోత్సవ సమితి సభ్యులు ప్రకటించారు. వారు మాట్లాడుతూ 14న వివిధ రకాల పూజలు, హోమాలు, మహాశివ రాత్రి సందర్భంగా 15న స్వామివారికి అభిషేకాలు, రుద్రహోమాలు, లింగోద్భవ పూజలు జరుగుతాయన్నారు. 16న శివపార్వతుల కల్యాణోత్సవం, నగరోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమితి సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సింహపురి గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలోని శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికలను సోమవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఆలయ సహాయ కమిషనర్, ఈవో జనార్దన్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు దొరబాబు, చంటి, శేఖర్, రాధాకుమారి, పెంచలయ్య, రాఘవేంద్ర, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆసుపత్రికి విరాళం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని పొదలకూరు రోడ్డు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యాలయానికి డాక్టర్ సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మిలు రూ.3 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో సోమవారం అందజేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో చెక్కును రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నాగేశ్వరరావుకు అందించారు.

హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, సూపరింటెండెంట్‌కి చెక్కు అందజేస్తున్న సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి

గిరిజన హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: గిరిజనుల హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కుప్పకూలక తప్పదని గిరిజన నేత బాపట్ల వెంకటపతి, అంబేడ్కర్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మణ, శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: చంద్రమౌళినగర్ ఆయిదు రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నాలుగో స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. వారం రోజులుగా చీకటి నెలకొంది. – ధనుంజయరెడ్డి

సమాధానం: విద్యుద్దీపం ఏర్పాటు చేస్తాం. – మూజాహిద్దీన్, నగరపాలకసంస్థ డీఈ

? హరనాథపురం రెండో వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధిలో గుంపులుగా చేరడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. – రత్నం

✓ సిబ్బందిని పంపి వెంటనే కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం బీవీ నగర్‌లోని కేఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఇటీవల చిత్తూరు జిల్లాలోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం విజయప్రకాష్ తెలిపారు. సోమవారం వీరిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9వ తరగతి విద్యార్థులు పి.సాయి శరత్, టి.గ్రీష్మా అండర్-17లో బ్రాంజి, పి.సాయి లక్ష్మి అండర్-17లో సిల్వర్, 8వ తరగతి చదివే ఎస్కే రేష్మ అండర్-17లో బ్రాంజి మెడల్స్ సాధించారు. ఎస్.రమ్య, జి.కీర్తన, వి.ఇందిర ఉత్తమ ఆటతీరును ప్రదర్శించారు. కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.శివ, ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ సుస్మిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్

విద్యార్థిని మృతికి కొవ్వొత్తులతో నిరసన

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: కోవూరులోని గుమ్మళదిబ్బలో విద్యార్థిని మృతిపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైన యువకులు చిన్నారి మరణానికి కారకులయ్యారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవీ రమణ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపుల లీకేజీ

నగరంలోని శ్రీహరినగర్ మొదటి వీధి దాబా వెనుక వైపు వెళ్లే ప్రధాన మార్గంలో మంచినీటి సరఫరా పైపుల నుంచి నీరు పెద్దఎత్తున లీకవుతోంది. దీంతో రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు చేరి రాకపోకల సమయంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. లీకేజీలను అరికట్టాలని, రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

నగరంలోని మద్రాసు బస్టాండు ఏసీ మార్కెట్ ఎదుట ప్రధాన రహదారిపై ఆటోలు, మినీలారీలు అడ్డదిడ్డంగా నిలపడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఉదయం పూట భారీగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రశ్నిస్తే గొడవలకు దిగుతున్నారని వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ఇవి కార్యాలయంలోని రోడ్డే

నగరంలోని కొత్తూరు వద్ద తెలుగు గంగ క్యాంపు కార్యాలయంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఇక్కడ సోమశిల స్వర్ణముఖి లింకు కెనాల్, స్వర్ణముఖి బ్యారేజ్ ఉప విభాగం, సోమశిల ప్రాజెక్టు 6వ డివిజన్ ఈఈ, నాణ్యత నియంత్రణ ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల కార్యాలయాలు ఉన్నాయి. రోడ్లు రాళ్లు తేలి దారుణంగా ఉన్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

భారీ యంత్రాలతో వంతెన పనులు

నగరంలోని పెన్నానది వెంట నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకున్నాయి. పాత చెక్‌పోస్టు వద్ద వంతెన ఏర్పాటు చేసే క్రమంలో అధికారులు భారీ యంత్రాలు ఉపయోగిస్తున్నారు. రోడ్డుకు బ్రిడ్జి ప్లాట్‌ఫాం అమర్చే క్రమంలో భారీ క్రేన్లు తీసుకొచ్చారు. పనుల సమయంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.

–న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

దోమల నివారణకు చర్యలు

పవర్ స్ప్రేయర్‌ను అందిస్తున్న కార్పొరేటర్ రామకృష్ణ

నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే: నగరంలోని 47వ డివిజన్‌లో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ తెలిపారు. సోమవారం సొంత నిధులతో కొనుగోలు చేసిన పవర్ స్ప్రే యంత్రాలను మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మంత్రి నారాయణ ఆదేశాల మేరకు యంత్రాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

నదీ తీరం.. జంతు కళేబరాలమయం

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

ముసురుతున్న ఈగలు.. ముక్కుపుటలు అదిరేలా దుర్వాసన.. ఎటుచూసిన చెత్తాచెదారాలు, వ్యర్థాల గుట్టలు.. వీటి మధ్యలో జంతువుల కళేబరాలు.. పెద్దసంఖ్యలో ఎముకల గూడులు.. ఇదీ తాగు, సాగు నీరు అందించే పెన్నానది పరిసరాల పరిస్థితి. నగర పరిధిలో రోటరీ పూండ్ల చెంచురెడ్డి కైలాస భూమి, బోడిగాడితోట ప్రాంతాలు ఆనుకుని నదిని కొందరు డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు. నదీ పరివాహకంలో చెత్తాచెదారాలు వేయకూడదని నిబంధనలు ఉన్నా.. కొందరు ఉల్లంఘిస్తూ నేరుగా బోడిగాడితోట వెనుక పెన్నాలోకి వేసుకున్న బాటల్లో తీసుకువచ్చి పోస్తున్నారు. ఎటుచూసినా చెత్తాచెదారాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా ఉంటున్నాయి.

మాంసం మాఫియా : చెత్తాచెదారాల మధ్య ఎటు చూసినా గేదెల అవశేషాలు పేరుకుపోతున్నాయి. నెల్లూరు కేంద్రంగా మాంసం మాఫియా కారణంగానే ఇక్కడ జంతు కళేబరాలు వెలుగు చూస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. రైళ్లు ఢీకొనో, రోడ్డు ప్రమాదాల్లో, వ్యాధులు, వృద్ధాప్యం బారిన పడిన గేదెలను తక్కువ ధరకు కొందరు కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకువచ్చి వధిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిరోజూ జరుగుతోందని అక్కడ కొందరు చెబుతున్నారు. ఇక్కడి నుంచి గేదెల మాంసం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. మాంసం తీసుకుని మిగతా వ్యర్థాలను ఇక్కడే వదిలేస్తున్నారు. ఈ ప్రాంతమంతా కుళ్లిన వ్యర్థాలతో నిండిపోయింది. కొన్నిసార్లు చెత్తాచెదారంలో వేసి దహనం చేస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో టన్నుల కొద్దీ మాంసాన్ని నిల్వ చేసిన గోదాములపై అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.

గేదెల కళేబరాలు

కాలుష్య కాసారం

ఇటు చెత్తాచెదారాలు అటు కళేబరాల వ్యర్థాలు వెరసి పెన్నానది కాలుష్యకాసారంగా మారుతోంది. భూగర్భ జలాలు, వాయు కాలుష్యం పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉంది. కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

నగరంలో 30 పోలీస్ యాక్ట్ అమలు

నెల్లూరు(వేదాయపాలెం) : నగరంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని నగర ఏఎస్పీ దీక్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా సబ్ డివిజన్ పోలీసు అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. అనుమతి లేకుండాసమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అవగాహనతోనే మూర్ఛను అరికట్టవచ్చు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: మూర్ఛవ్యాధిపై అవగాహన కల్పించి, నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఎపిలెప్సి డే సందర్భంగా నెల్లూరు రూరల్ నారాయణ మెడికల్ కళాశాలలో మూర్ఛ వ్యాధిపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. మూర్ఛవ్యాధిగ్రస్థుల కోసం నారాయణ ఆసుపత్రి టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు. **నెల్లూరు(నవాబుపేట):** నగరంలోని కిమ్స్ హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం జరిగింది. మూర్ఛవ్యాధి లక్షణాలు, చికిత్సా విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వైద్యులు తెలియజేశారు.

సంక్షిప్త సమాచారం

కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

నెల్లూరు(టౌన్) : నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 17వ డివిజన్ గుండ్లపాలెంలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను గుర్తించి టీపీబీవో, వార్డు ప్లానింగ్ కార్యదర్శులను వివరణ కోరారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

పిన్నెల్లి సోదరులకు మాజీ మంత్రి రజనీ పరామర్శ

నెల్లూరు(వేదాయపాలెం) : నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకట్రామిరెడ్డిలను మాజీ మంత్రి విడుదల రజనీ సోమవారం కలిశారు. ఆమెతో పాటు మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైకాపా నేతలు భయపడరని తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నెల్లూరు(సాంస్కృతికం) : నగరంలోని ఫత్తేఖాన్‌పేట రైతుబజార్ సమీపంలో కొలువుదీరిన శ్రీ రాజగణపతి దేవాలయంలో విశేషపూజలు, అభిషేకాలు జరిగాయి. అనంతరం మహా గణపతి హోమం నిర్వహించారు. ఆలయం నిర్మించి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం చేశారు.

వక్ఫ్‌బోర్డు స్థలాన్ని తీసుకోవడం తగదు

నెల్లూరు(కలెక్టరేట్) : గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలో వక్ఫ్‌బోర్డుకు చెందిన 71.57 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం లాక్కోవడం అన్యాయమని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మైనార్టీ నాయకులతో కలిసి జేసీ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు భూములపై కూటమి ప్రభుత్వానికి ఎందుకంత కక్కుర్తి అని విమర్శించారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలో బాలికపై దారుణం జరిగి మృతి చెందిందని.. కుటుంబ సభ్యులను తాను, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ వేర్వేరుగా పరామర్శించి మాట్లాడుతూ గంజాయి వల్లే ఈ దారుణం జరిగిందని ఇద్దరు అన్నప్పుడు కోవూరు పోలీసు స్టేషన్‌లో తన ఒక్కరి మీద కేసు ఎలా నమోదు చేస్తారన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

22న బీసీ గర్జన

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ నెల 22న బీసీ సింహగర్జన జరుగుతుందని బీసీవై పార్టీ జిల్లా కన్వీనర్ బాలాజీ తెలిపారు. నెల్లూరు మినీబైపాస్‌లోని జ్యోతిరావు పులే విగ్రహం వద్ద సింహగర్జన గోడ పత్రికలను సోమవారం ఆయన ఆవిష్కరించారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు..

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై శాంతియుతంగా జీవించాలని.. వారిని ఇబ్బంది పెట్టే విధానానికి దూరంగా ఉండాలని ట్రాన్స్‌జెండర్లకు నగర ఏఎస్పీ దీక్ష సూచించారు. సోమవారం స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నగరంలో ఉన్న హిజ్రాలతో ఆమె సమావేశమయ్యారు. మాట్లాడుతూ బెగ్గింగ్, దొంగతనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో డ్రోన్, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉందనీ, ఓపెన్ డ్రింకింగ్, గంజాయి క్రయ, విక్రయాలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో నగర ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వర రావు, కె.సాంబశివరావు, వైవీ సోమయ్య, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నగర ఏఎస్పీ దీక్ష

గంజాయి కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలుశిక్ష

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: చట్టవిరుద్ధంగా.. ఇళ్లలో గంజాయి దాచి ఉంచినట్లు నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితులకు ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.గీత సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. నెల్లూరు నగరం కపాడిపాలెం ఆరో వీధికి చెందిన అరవ రాజమ్మ, సురేఖలు ఇళ్లలో అక్రమంగా గంజాయి కలిగి ఉన్నారని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. 2022 డిసెంబర్ 13న స్పెషల్ ఎక్సైజ్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో ఇళ్లలో తనిఖీలు చేసి. . 6.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువైంది. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పిపి షేక్ రఫీమాలిక్ వాదించారు.

నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: జొన్నవాడ సమీపంలోని పెన్నానదిలో గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం లభ్యమైంది. నగరంలోని సర్వేపల్లి కాలువ కట్ట వద్ద నివాసం ఉంటున్న సంతోష్ (19) ఆదివారం స్నేహితులతో కలిసి నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతైన విషయం తెలిసిందే. నెల్లూరుగ్రామీణ పోలీసులు ఆదివారం రాత్రి నుంచి గజ ఈతగాళ్లతో గాలించారు. సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించి.. అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు.

మహిళ మెడలో బంగారు సరుడు చోరీ

నెల్లూరు(వేదాయపాలెం): నగరంలోని చైతన్యపురి కాలనీలో హరిత సోమవారం పిల్లలను సమీపంలోని ప్రైవేటు స్కూలు నుంచి తీసుకుని ఇంటికి వస్తుండగా.. గుర్తు తెలియని దుండగుడు బైక్‌పై వచ్చి మెడలోని మూడు సవర్ల రెండు గ్రాముల సరుడును తెంపుకెళ్లాడు. బాధితురాలు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కాళ్లరిగేలా తిరుగుతున్నా.. కనికరించరే!

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా.. సమస్యలు పరిష్కారం కావడం లేదు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అధికారులు స్పందించపోవడంతో సోమవారం జిల్లా కేంద్రానికి తరలివచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు అందించారు. నెలల తరబడి తిరుగుతున్నా. . పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు.

25 సెంట్ల భూమి ఆక్రమణ



జలదంకి మండలం చామదలకు చెందిన కట్టా వెంకట రమణమ్మ 1.71 ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నారు. విజయవాడలో ఉద్యోగం చేస్తున్న కుమారుడి వద్దకు వెళ్లి కొద్ది రోజుల తర్వాత గ్రామానికి రాగా.. కొందరు 25 సెంట్లు ఆక్రమించి పశువుల కొట్టాం వేశారు. కోర్టును ఆశ్రయించగా తీర్పు తనకు అనుకూలంగా ఇచ్చిందని.. అధికారులు స్పందించి విచారించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

నాలుగేళ్లుగా పట్టించుకోలేదు



ఇందుకూరుపేటకు చెందిన దుగ్గ చిన్నవెంకయ్యకు తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామంలో 1.45 ఎకరాల మాగాణి భూమి ఉంది. అడంగళ్‌లో దేవాదాయ భూమిగా నమోదైంది. విచారించి పొలానికి పట్టాదారు పాస్‌పుస్తకాలు నమోదు చేసుకునేందుకు ఎన్‌వోసీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. నాలుగేళ్లుగా అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు.

భూమి చెరువులో కలిసిపోయింది



మర్రిపాడు మండలం భీమవరానికి చెందిన బత్తల శ్రీనివాసులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం సీజేఎఫ్ఎస్ భూమి పట్టా కూడా మంజూరు చేసింది. ప్రస్తుతం ఆ భూమి చెరువులో కలిసిపోయింది. ప్రభుత్వం స్పందించి కొత్తగా భూమిని మంజూరు చేయాలని వేడుకున్నారు.

ఉచిత టిడ్కో గృహాలకు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలో అర్హులైన వారంతా 300 చ.అ. ఉచిత టిడ్కో గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. సోమవారం కార్యాలయంలోని సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా నగరవాసుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహాలకు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా స్వాధీనం పొందని టిడ్కో గృహాలను ఇతరులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా అందిస్తామన్నారు. నగరవ్యాప్తంగా రోడ్డు ఆక్రమణలను పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది తొలగించనున్నట్లు తెలిపారు. ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకుండా తోపుడు బండ్లపైన వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఇస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 42 వినతులను అందుకున్నామని, నిర్దేశించిన సమయంలోపు పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీప్లానర్ రఘునాథరావు, ఎస్ఈ రహంతుజానీ, ఆరోగ్యాధికారి డాక్టర్ దినేష్, మేనేజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ నందన్, అధికారులు

డయల్ యువర్ ఎస్ఈకి 6 ఫిర్యాదులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా సోమవారం ఏర్పాటుచేసిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి ఆరు సమస్యలు వచ్చాయి. ఎస్ఈ రాఘవేంద్రం మాట్లాడుతూ రీడింగ్, లోవోల్టేజ్, వ్యవసాయ, నూతన కనెక్షన్లు తదితర సమస్యలు వచ్చాయని. . వీటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈలు బాల చంద్ర, శ్రీధర్, డీఈఈలు మునీంద్ర, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Ist Addl. Senior Civil Judge : Nellore
I.A.No. 523 / 2025
O.S.No. 100 / 2022
Kolli Nageswara Rao - Petitioner / Plaintiff
Vs
Yedamana Rajeswari - Respondent / Defendant
Notice to Respondent
Yedamana Rajeswari
W/o Ravindra, D.No. 26/2/329, 1st Street, Jyothi Nagar, Nellore City.
పై నెంబరు కేసులో పిటిషనరు / వాది పై వారి కోర్టులో O.S. 100/2022 దావాను రెస్టోరు చేయమని IA 523/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది 3-3-2026న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.చంద్రశేఖర్ నాయుడు, MBA., LLM., అడ్వకేట్, నెల్లూరు

In The Court of The 1st Addl. Senior Civil Judge, Nellore.
I.A. No. 522/2025
O.S. No. 100/2022
Kolli Nageswara Rao - Petitioner / Plaintiff
Vs
Yedamana Rajeswari - Respondent / Defendant
NOTICE TO RESPONDENT
Yedamana Rajeswari
W/o. Ravindra, D.No. 26/2/329, 1st Street, Jyothi Nagar, Nellore City.
పై నెంబరు కేసులో పిటిషనరు / వాది పై వారి కోర్టులో డిస్మిస్ ఆర్డరును రద్దుపరచమని పిటిషన్ దాఖలు చేయుటలో ఆలస్యమును మన్నించమని IA 522 / 2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది. 3-3-2026న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వార గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
G.చంద్రశేఖర్ నాయుడు, MBA, LLM అడ్వకేటు, నెల్లూరు.

(c) eenadu

భూ సమస్యలు.. ముప్పుతిప్పలు

నల్లమాడ మండలం గోపేపల్లి పంచాయతీ, రాగానిపల్లికి చెందిన ఓ రైతు ఎల్‌పీ నంబరు 1331, 1339 భూమికి హద్దులు చూపమని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో గతేడాది అక్టోబరు 6న అర్జీ ఇచ్చారు. తరువాత సమస్య పరిష్కారమైనట్లు అదే ఏడాది డిసెంబరు 20న రైతుకు సమాచారం ఇచ్చారు. దీంతో రైతు అవాక్కయ్యారు. తాను శబరిమలలో ఉండగా సమస్య ఎలా పరిష్కారమవుతుందని ప్రశ్నించారు. తన స్థానంలో మరొకరితో ఫొటో తీసి సమస్య పరిష్కరించినట్లు మెసేజ్ వచ్చినట్లు రైతు చెబుతున్నారు. నేటికీ తిరుగుతూనే ఉన్నారు.

తొడిమర్రి మండలం ఏకపాదంపల్లికి చెందిన ధనుంజయ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. సర్వే 91లో మొత్తం 4.80 ఎకరాలు భూమి ఉంది. ఆన్‌లైన్‌లో సగం మాత్రమే ఉన్నట్లు చూపుతోంది. సమస్య పరిష్కరించాలని ఏడాదిగా తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలు, కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నారు. ఫైల్ అక్కడుంది.. ఇక్కడుందంటూ తిప్పుతున్నారని రైతు వాపోతున్నారు.

ఈనాడు, పుట్టపర్తి: రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రీసర్వేలో దొర్లిన తప్పిదాల వల్ల సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు వంటి అనేక సౌకర్యాలు కోల్పోతున్నామంటూ రైతులు వాపోతున్నారు. వాటి పరిష్కారం కోసం తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలు, కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. రీసర్వేలో తప్పిదాలున్నట్లు 2,264 ఫిర్యాదులు రాగా.. అన్నిటినీ పరిష్కరించినట్లు సర్వేశాఖ అధికారులు చెబుతుండటం గమనార్హం.

నాటి పాపం.. నేడు శాపం

వైకాపా హయాంలో భూసమస్యల పరిష్కారం కోసం రీసర్వే చేపట్టారు. ఎన్నికలకు ముందే 161 గ్రామాల్లో నాలుగు విడతల్లో 4,07,499 ఎకరాల్లో సర్వే చేశారు. ఈ ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. కొందరు నాయకులు దుర్వినియోగం చేశారు. దీంతో కుప్పలు తెప్పలుగా తప్పులు దొర్లాయి. నాడు జరిగిన దోషాలకు నేడు బాధితులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

రెవెన్యూ క్లినిక్‌లతో మెరుగుపడినా..

భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గతేడాది డిసెంబరు 12న రెవెన్యూ క్లినిక్‌లు ప్రారంభించారు. గత నెల 19వ తేదీ వరకు జిల్లా మొత్తం 779 ఫిర్యాదులు రాగా.. 282 పరిష్కరించారు. పీజీఆర్‌ఎస్ వరకు రాకుండా గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కారానికి సిబ్బంది కృషి చేయడం లేదని రైతులు వాపోతున్నారు.

■ సర్వే చేయకనే పరిష్కారమైనట్లు నమోదు

చేయి తడిపితేనే పని..

జిల్లాలో మొత్తం 461 రెవెన్యూ గ్రామాలున్నాయి. 355 మంది సర్వేయర్లున్నారు. ఇందులో 216 మంది ప్రస్తుతం 60 గ్రామాల్లో జరుగుతున్న నాలుగో విడత రీసర్వేలో పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయి రెవెన్యూ, సర్వే సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. తాతల కాలం నాటి నుంచి సాగు చేస్తున్న భూమికి పాసుపుస్తకం అందాలంటే చేతులు తడపాల్సిందేనని రైతులు ఆరోపిస్తున్నారు. బయటకు చెబితే మరింత ఇబ్బంది పెడతారని, కొలతల్లో తేడా వస్తే తీవ్రంగా నష్టపోతామని బాధితులు అడిగినంత ముట్టచెబుతున్నారు.

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న రీసర్వే వివరాలు

విడత	గ్రామాలు	ఎకరాలు
మొదటి	32	1,33,732
రెండో	23	67,348
మూడో	25	1,06,198
నాలుగో	60	3,23,723

రోవర్ల కొరతతో ఆలస్యం

- విజయశాంతిబాయి, సర్వే, భూదస్త్రాల నిర్వహణ శాఖ ఏడీ

రీసర్వే చేయడానికి, తప్పులు సరిదిద్దడానికి రోవర్ల కొరత ఎక్కువగా ఉంది. అందువల్ల కొంత ఆలస్యం జరుగుతోంది. సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. రెండుచోట్ల ఫిర్యాదులు రాగా విచారించి చర్యలు తీసుకున్నాం.

ప్రజావేదికలో 293 ఫిర్యాదులు

కలెక్టరేట్‌లో అర్జీలను పరిశీలిస్తున్న జేసీ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఫిర్యాదుదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేయాలని జేసీ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజాపరిష్కార వేదికలో డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డితో కలిసి 293 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జేసీ.. అధికారులతో మాట్లాడుతూ ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు తెప్పించారు... ఎండబెట్టారు

పట్టణంలో పచ్చదనం పెంచడానికి ఏడాది క్రితం అప్పటి అధికారులు రూ.లక్షలు వెచ్చించి మొక్కలు తెప్పించారు. వాటిని ఎక్కడా నాటకుండా మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఉంచి వదిలేశారు. మరోవైపు వాటి సంరక్షణ మరిచారు. దీంతో వాటిలో కొన్ని పూర్తిగా ఎండిపోగా, మరికొన్ని వాడిపోయాయి.

టెండర్లు పిలవకుండా, రికార్డుల్లో నమోదు చేయకుండా, గుత్తేదారుకు బిల్లు చెల్లించకుండా, అప్పుడు పని చేసిన ఇంజినీరింగ్ అధికారులు వదిలేశారని, దీంతో వాటిని తాము ఎందుకు పట్టించుకోవాలని ప్రస్తుత అధికారులు వదిలేసినట్లు ఉంది. ఇప్పటికైనా వాటిని ఉపయోగించుకోవడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-న్యూస్‌టుడే, హిందూపురం పట్టణం

మట్టి మాఫియా బరితెగింపు

● జలవనరులను కొల్లగొడుతున్న వైనం

“పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రకృతిని కాపాడుకుంటే మానవాళికి ఎంతో ప్రయోజనం.. కొందరు స్వార్థపరులు మాత్రం విధ్వంసానికి పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వనరులను కొల్లగొడుతున్నారు. పెనుకొండ నియోజకవర్గం పరిధిలో నూతన పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో సమీపాన పలు నిర్మాణాలు జోరందుకున్నాయి. ప్రధానంగా భవన నిర్మాణానికి ప్రధానంగా అవసరమైన ఎర్రమట్టిని చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా తవ్వేసి.. దోచేస్తున్నారు. ముఖ్యంగా సోమందేపల్లి, పరిగి, రొద్దం, గోరంట్ల మండలాల్లో మట్టిమాఫియా రెచ్చిపోతోంది.”

★ మట్టికి డిమాండ్ పెరగడంతో సోమందేపల్లి మండలం కొత్తపల్లి, చాలకూరు, సోమందేపల్లి చెరువు, పరిగి మండలంలోని పరిగి, ఎర్రగుంట గ్రామాల చెరువులను తవ్వేసి అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ దందా యథేచ్ఛగా సాగిపోతోంది.

కొత్తపల్లి, చాలకూరులో తవ్వింది సోమందేపల్లి మండలంలో... పరిగి నుంచి హిందూపురానికి అక్రమ రవాణా చేస్తున్నారు.

కొత్తపల్లి చెరువు దుస్థితి

రోజూ వందల్లో...: అక్రమార్కులు ట్రాక్టర్ మట్టిని రూ.1,000 నుంచి 1,200 వరకు, టిప్పర్ అయితే రూ.6 వేల నుంచి 7 వేలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. నిత్యం ట్రాక్టర్లలో వందకుపైగా ట్రిప్పులు.. టిప్పర్లలో 70 నుంచి 80 పైగా ట్రిప్పుల్లో రవాణా చేస్తున్నారు.

★ కొందరు ప్రజాప్రతినిధులు, నాయకుల కనుసన్నల్లోనే మట్టి దందా సాగుతోంది. దీంతో మాఫియా బరితెగిస్తోంది. మరోవైపు కొందరు అధికారులు మట్టిమాఫియాతో కుమ్మక్కై మరింత రెచ్చిపోతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల హిందూపురం రోడ్డు పక్కన ఉన్న ఓ గ్రామంలో మట్టి తరలిస్తున్న వాహనాలను అధికారులు జప్తు చేసినా.. రాజకీయ ఒత్తిడి కారణంగా మార్గమధ్యలోనే వదిలిపెట్టి వెళ్లిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అక్రమంగా తరలిస్తే ఉపేక్షించం

-ఆనంద్‌కుమార్, ఆర్డీవో, పెనుకొండ

అనుమతులు లేకుండా ఎవ్వరైనా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించం. మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయడానికి రెవెన్యూ, పోలీసు, జలవనరుల శాఖ అధికారులను సమన్వయం చేసి చర్యలు తీసుకుంటాం. అక్రమంగా మట్టి తరలించే వాహనాలను జప్తు చేస్తాం.

11న ధర్మవరంలో జాబ్‌మేళా

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 11న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏర్పాటు చేయిస్తున్నారని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

12న గుత్తి మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈనెల 12న కాచిగూడ నుంచి తిరుపతికి గుత్తి, తాడిపత్రి మీదుగా ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు డివిజన్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు కాచిగూడలో (07511) రాత్రి 10.40కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు కర్నూలు, డోన్ మీదుగా వెళ్తుంది.

అలంకరణలో ఉత్సవమూర్తి

వైభవంగా వీరనారాయణస్వామి పరస

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అప్రాచెరువులో మూడు రోజుల పాటు నిర్వహించిన వీరనారాయణస్వామి పరస వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి ఎలవ గంపను గ్రామంలో ఊరేగించారు. సోమవారం సాయంత్రం స్వామిని పల్లకీలో కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. చిత్రావతి నది ఒడ్డున వీరనారాయణస్వామి జలధి ఉత్సవం నిర్వహించారు. స్వామి వేడుకలు చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. పలువురు మొక్కులు చెల్లించుకున్నారు.

అక్షర లక్ష్యం.. ఆత్మవిశ్వాసమే ధ్యేయం

■ వయోజనులకు 'ఉల్లాస్ అక్షర ఆంధ్ర'

గుర్తింపు ఇలా..

మహిళా సమాఖ్య, ఉపాధి హామీ పథకాల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి పది మంది వయోజనులకు ఒక వాలంటీర్ ద్వారా శిక్షణ ఇచ్చే ఏర్పాటు.

ఎప్పుడు ప్రారంభించారంటే..

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సెప్టెంబరు 8వ తేదీన.

ఎంత మందిని గుర్తించారు : 93,886

శిక్షణ : గ్రామాల్లో చదువు రాని వారిని గుర్తించి 100 గంటల పాటు నిర్దేశించిన అంశాలపై ఫిబ్రవరి చివరి దాకా శిక్షణ ఇస్తారు. నిరక్షరాస్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి నేర్చుకున్న అంశాలపై మార్చి 4వ ఆదివారంలో పరీక్ష నిర్వహించి ధ్రువపత్రాలు అందజేస్తారు.

లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యతే లక్ష్యంగా ప్రతి ఒక్కరిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం 'ఉల్లాస్ అక్షర ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో వయోజన విద్యను ప్రోత్సహిస్తోంది. కలెక్టర్ ఆధ్వర్యంలో డీఆర్డీఏ, మెప్మా, డ్వామా డిపార్ట్‌మెంట్ సహకారంతో వయోజన విద్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

వయోజన శిక్షణ ఇస్తున్న అధికారులు

పేదరికం లేని సమాజం కోసం..

దేశంలో ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో 29వ స్థానంలో అట్టడుగున ఉంది. దీనిపై విద్యామంత్రి లోకేశ్ దృష్టిసారించి 'ఉల్లాస్ అక్షర ఆంధ్ర'గా నామకరణం చేసి 2029 నాటికి రాష్ట్రాన్ని అక్షరాస్యతలో అగ్రగామిగా లేదా ఒకటి నుంచి మూడు స్థానాల్లో నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.

ఎవరు శిక్షణ ఇస్తారంటే..

మహిళా సమాఖ్య యానిమేటర్లు సాయంతో వెలుగు గ్రూపు సభ్యులు గుర్తించిన వయోజనులకు పాఠాలు చెబుతారు. ప్రాథమిక అక్షరాస్యత, డిజిటల్ విద్య, ఆర్థిక విద్య, జీవన నైపుణ్యాలపై తరగతులను నిర్వహిస్తారు.

క్షేత్రస్థాయిలో తర్ఫీదు - జనార్దన్‌గౌడ్, వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి, పుట్టపర్తి

శ్రీసత్యసాయి జిల్లాలో ఈ ఏడాది 93,886 మంది వయోజనులను గుర్తించాం. వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తున్నాం. వయోజన విద్య పర్యవేక్షణలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు కలిసి సాయంత్రం తమ పరిధిలో జరుగుతున్న తరగతులను పరిశీలిస్తూ సలహాలు, సూచనలు ఇస్తారు. అక్షరాస్యతలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం.

పది విద్యార్థులకు అల్పాహారం

గోరంట్ల మండలంలో ప్రారంభం

విద్యార్థులకు గుగ్గిళ్లు అందజేస్తున్న డీవైఈవో, హెచ్ఎం

గోరంట్ల, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల నుంచి ఉదయమే ఇంటినుంచి వస్తున్న పదోతరగతి విద్యార్థులు సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వారి పరిస్థితిని గుర్తించిన స్థానిక ఎంఈవో, పెనుకొండ ఇన్‌ఛార్జి డీవైఈవో జాన్‌రెడ్డెప్ప ఉచితంగా అల్పాహారం పంపిణీకి చర్యలు తీసుకున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో గోరంట్ల మండలంలోని 11 ప్రభుత్వ బడుల్లో సోమవారం నుంచి అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఈశ్వరప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. వానవోలు పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. రోజుకు ఒక రకమైన అల్పాహారం ఇవ్వనున్నారు. ఈమేరకు మెనూ సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. తొలి రోజు గుగ్గిళ్లను అందజేశారు.

బండ్లు షెడ్లలో.. చెత్త రోడ్లలో

'స్వచ్ఛ' లక్ష్యానికి తూట్లు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ధర్మవరం, కదిరి, పుట్టపర్తి పురపాలికలు స్వచ్ఛ లక్ష్య సాధనలో వెనకబడుతున్నాయి. తగినన్ని చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మూడు పురపాలికల్లో ప్రస్తుతం వ్యర్థాల సేకరణకు వినియోగిస్తున్న వాహనాలు దశాబ్దాల క్రితం కొన్నవి. వాటిలో కొన్ని మూలకు చేరడంతో పారిశుద్ధ్యంపై ప్రభావం పడుతోంది. ఈ మూడు పురపాలికలు వేగంగా విస్తరిస్తున్నాయి. పన్నుల రూపంలో రూ.కోట్ల ఆదాయం వస్తున్నా, అందుకు తగ్గట్టు అభివృద్ధి చెందడం లేదని ఆయా పట్టణవాసులు మండిపడుతున్నారు.

క్లాప్ ఆటోలు లేక ఇబ్బందులు

గత వైకాపా ప్రభుత్వ హయాంలో క్లాప్ ఆటోలు ఇచ్చారు. వీటికి ప్రతి నెలా ఏజెన్సీ నిర్వాహకులకు రూ.50 వేలకుపైగా మున్సిపాల్టీలు అద్దె చెల్లించేవి. ఆ వాహనాలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలను ఏజెన్సీ నిర్వాహకులు చెల్లించకపోవడంతో పలుచోట్ల అధికారులు గతేడాది స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనాల చోదకులకు ఏజెన్సీ వేతనాలు ఎగ్గొట్టింది. ఫలితంగా చెత్త సేకరణ వాహనాల సంఖ్య బాగా తగ్గిపోయింది. అద్దె రూపంలోనైనా తీసుకుందామంటే కౌన్సిల్ సమావేశాల్లో ఈ అంశంపై కౌన్సిలర్లు, అధికారులకు సయోధ్య కుదరడం లేదు. ఈ అంశంపై పురపాలిక ఆర్డీ నాగరాజు మాట్లాడుతూ రెండు రోజుల్లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. చెత్త సేకరణ తీరు, వాహనాలపై చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పుట్టపర్తిలో పాడైన కంపాక్టర్ వాహనం

పురపాలికల్లో పరిస్థితి..

పురపాలిక	వాహనాలు	పాడైనవి	రోజూ చెత్త ఉత్పత్తి (టన్నుల్లో)
పుట్టపర్తి	14	8	12
కదిరి	18	4	34
ధర్మవరం	10	4	72

దూరం తగ్గాలని.. ప్రమాదాలకు దగ్గరవకు

రాంగ్‌రూట్‌లో వస్తున్న జీపు అనంతపురం రోడ్డులో కలవడానికి ప్రయత్నిస్తుండగా, తాడిపత్రి నుంచి వస్తున్న కారు శింగనమల వైపు వెళ్లేందుకు యూటర్న్ తీసుకుంటోంది. అవి రెండూ ఒకదానికొకటి ఢీకొట్టే పరిస్థితి. త్రుటిలో బ్రేకు వేయడంతో ప్రమాదం తప్పింది

అనంతపురం-అమరావతి రహదారిలో శింగనమల క్రాస్ వద్ద పలు వాహనాలు సుమారు పావు కిలోమీటరు అపసవ్య (రాంగ్ రూట్) మార్గంలో వస్తున్నాయి. అనంతరం అక్కడున్న యూటర్న్‌లో అనంతపురం వెళ్లే రోడ్డుకు మళ్లుతున్నాయి. అనంతపురం-అమరావతి జాతీయ మార్గం కావడంతో అటువైపుగా సాగే వాహనాలు చాలా వేగంగా వస్తుంటాయి. ఈక్రమంలో ప్రమాదాలకు దారితీసే అవకాశం పొంచి ఉంది. శింగనమల నుంచి వచ్చే దాదాపు ప్రతి వాహనం ఇలా రాంగ్‌రూట్‌లో వస్తున్నాయి. యూటర్న్ చేరుకోవడానికి దగ్గరగా ఉంటుందని చోదకులు ఇలా చేస్తున్నారు. ఇది తప్పు కదా అని అడిగితే అటువైపుగా కిలోమీటరు వెళ్లి యూటర్న్ తీసుకొని మళ్లీ కిలోమీటరు రావాలి కదా అని సమాధానం ఇస్తుండటం గమనార్హం.

- ఈనాడు, అనంతపురం

శింగనమల నుంచి అనంతపురం వెళ్లే ఆర్టీసీ బస్సు అనంతపురం-అమరావతి మార్గంలో రాంగ్ రూట్‌లో వస్తోంది. అదే సమయంలో సవ్య దిశలో లారీ వస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే 1033 నంబర్‌కు ఫోన్ చేయండని రాసి ఉన్న సూచిక కనిపిస్తోంది.

ఫలరాజుపై ఆశలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో రాత్రిళ్లు చల్లగా ఉండటం.. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో మామిడి తోటలకు అనుకూల వాతావరణం కారణంగా పూత విరగ్గాసింది. ఆకులు కనిపించని స్థాయిలో పూత పట్టింది. ఈసారి భారీగా దిగుబడులు వస్తాయని అన్నదాతల్లో ఆశలు రేకెత్తాయి. ఇప్పటికే పూత, పిందె నిలబడేందుకు పలు యాజమాన్య పద్ధతులు ఆచరిస్తున్నారు. డిసెంబరులో వచ్చే పూత నిలబడి... ఏప్రిల్‌లో పంటకొతకు వస్తుంది. ఉమ్మడి జిల్లాలో 85,026 ఎకరాల్లో మామిడి సాగులో ఉంది. అందులో సుమారు 75 వేల ఎకరాల్లో కాతకొచ్చింది. బేనిషా, తోతాపురి, అల్ఫాన్సో, మల్లిక, చిన్న, పెద్ద రసాలు వంటి రకాలు ఎక్కువగా సాగు చేశారు. వంద పువ్వుల్లో రెండు శాతం పూత నిలిచినా కాయలు వస్తాయి.

రాయితీ పట్టు రైతన్న..

● మల్బరీ సాగుకు ప్రోత్సాహం

మడకశిర, హిందూపురం, న్యూస్‌టుడే : మల్బరీ రైతులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యమైన పట్టుపరిశ్రమను కూటమి ప్రభుత్వం జవసత్వాలు అందిస్తోంది. పట్టు రైతులకు రాయితీపై సాగు యంత్ర పరికరాలతో పాటు మందులు కూడా అందిస్తూ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

మడకశిరలో ఎక్కువ..

రాష్ట్రంలోనే పట్టు గూళ్ల ఉత్పత్తిలో మడకశిర నియోజకవర్గం రెండవ స్థానంలో ఉంది. 5 మండలాల్లో 3150మంది రైతులు 6వేల ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తూ ప్రతి నెలా ఒక్క ఈ నియోజకవర్గంలోనే 450 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లను ఉత్పత్తి చేస్తున్నారు.

రైతు పండించిన పట్టుగూళ్లను విడిపిస్తున్న కూలీలు

నెరవేరిన సీఎం హామీ..

ముఖ్యమంత్రి చంద్రబాబు గుండుమల పర్యటనకు వచ్చినప్పుడు మల్బరీ షెడ్డు, పట్టుగూళ్ల పెంపకాన్ని పరిశీలించారు. అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాయితీలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన పట్టు రైతులకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు నెరవేర్చారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయితీలు ఇలా..

కొత్తగా సాగు చేసేవారికి..(రూ.లలో)
యూనిట్(ఎకరా) ధర : 30,000
రాయితీ : ఎస్సీ, ఎస్టీలకు.. 27,000
ఇతరులకు.. 22,500

పట్టు పురుగుల పెంపకానికి

షెడ్డు-1 నిర్మాణానికి (రూ.లో)
యూనిట్ ధర : 4,50,000
రాయితీ : ఎస్సీ, ఎస్టీలకు 4,05,000
ఇతరులకు 3,37,500

షెడ్డు-2 నిర్మాణానికి (రూ.లో)

ఒక్కో దానికి : 3,25,000
రాయితీ: ఎస్సీ ఎస్టీలకు 2,92,500
ఇతరులకు: 2,43,750

పరికరాలు సైతం..

పవర్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, పవర్ టిల్లర్లు అందజేస్తోంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 90శాతం, ఇతర రైతులకు రూ.50శాతం రాయితీ ఇస్తోంది. మొదటి విడతగా 200 యూనిట్లు మంజూరైనట్లు పట్టు పరిశ్రమ శాఖ ఏడీ హనుమంతనాయక్ తెలిపారు.

మందులూ ఇస్తున్నారు

పంట తెగుళ్ల బారిన పడకుండా రోగ నిరోధక మందులనూ రాయితీపై ఇస్తున్నారు. విజేత, బ్లీచింగ్, సున్నం, హస్త్ర, సరిపోషణ్ మందులు రూ. 5020 కాగా ఎస్సీ, ఎస్టీలు రూ.502, ఇతరులు రూ. 1270 కడితే ఇస్తున్నారు. ప్రస్తుతం మడకశిర 1600 యూనిట్లు, హిందూపురం నియోజకవర్గంలో 1180 యూనిట్లు మంజూరయ్యాయి.

జనఔషధికి తప్పని నిరీక్షణ

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకే కాకుండా ఇతరులకు నాణ్యమైన మందులను తక్కువ ధరలకు అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో 'ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి' యోజన రూపొందింది. ఇందులో భాగంగా అనంతపురం, గుంతకల్లు రైల్వేస్టేషన్లలో నాలుగు నెలల క్రితమే మందుల దుకాణాలకు ఏర్పాట్లు చేశారు. నాణ్యమైన మందులతో పాటు శస్త్రచికిత్సలకు అవసరమైన సామగ్రిని మార్కెట్ ధరలకన్నా 50 నుంచి 90 శాతం తక్కువకు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈక్రమంలో రైల్వే వాణిజ్య అధికారులు గుంతకల్లు జంక్షన్‌లో ఓ గదిని కేటాయించారు. రైళ్ల ప్రయాణికులు అస్వస్థతకు గురైతే ఆయా స్టేషన్లలో మందులు అందుబాటులో ఉంటూ ప్రాణాపాయం నుంచి బయటపడటానికి ఇవి దోహదం చేస్తాయి. వీటి గురించి కమర్షియల్ విభాగానికి చెందిన అధికారులను అడగ్గా, గుంతకల్లు మందుల దుకాణానికి టెండరు వేసిన గుత్తేదారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదన్నారు. అందుకే ప్రారంభించడంలో జాప్యం జరుగుతోందన్నారు. ప్రస్తుతం అనంతపురం రైల్వేస్టేషన్‌లో గది అందుబాటులోకి వచ్చిందన్నారు. గుంతకల్లు, అనంతపురం మందుల దుకాణాల నిర్వహణకు సంబంధించి ప్రస్తుతం టెండరు ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వివరించారు.

గుంతకల్లు జంక్షన్‌లో తెరుచుకోని మందుల దుకాణం

(c) eenadu

సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు వేళాయె!

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో వెలసిన సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధమవుతోంది. ఏటా ఫిబ్రవరి నెల 13, 14, 15వ తేదీల్లో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ కావడంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆయన భక్తులు పెద్ద ఎత్తున సేవాఘడ్‌కు తరలివస్తారు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు విశేషంగా తరలివస్తారు.

అలంకరణలో సేవాలాల్ మహరాజ్

జయంతి కార్యక్రమాలు ఇలా..

13న సేవాలాల్ ఆలయంలో జయంతి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. సేవాలాల్, మాతా జగదాంబ దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 14న ఉదయం నుంచి సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, మహామంగళ హారతి ఇస్తారు.

● మాతా జగదాంబ దేవి ఆలయంలో హోమం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం సేవాలాల్ మహరాజ్ ప్రతిమను తోలు గుర్రంపై కొలువుదీర్చి కాళో కుండ్ చుట్టూ ఊరేగిస్తారు. బంజారాల మహిళలు సంప్రదాయ వేషధారణతో నృత్యాలు చేస్తారు. రాత్రి 7గంటలకు సేవాలాల్ మాలధారులు ఆలయంలో ప్రత్యేక భజనలు చేస్తారు. రాత్రి 8గంటలకు ఆలయ ప్రాంగణం వద్ద వేలాది మంది భక్తుల సమక్షంలో జ్యోతిని వెలిగిస్తారు. 15న ఉదయం 6 నుంచి 8 గంటల వరకు 101 మంది బాలికలతో కలశ ప్రదర్శన ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు మహాభోగ్ వద్ద యాగం నిర్వహిస్తారు.

సేవాఘడ్‌లో ఆలయం

పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా పూజారి రెడ్డెప్ప

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా హిందూపురానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు పూజారిరెడ్డెప్ప ఎన్నికయ్యారు. సోమవారం కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో నిర్వహించిన జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎర్రిస్వామి పాల్గొని ఈ మేరకు ప్రకటించారు. ఈ నియామకం పట్ల హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల పండిత్ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

అశ్వర్థ ఆలయ హుండీ ఆదాయం రూ. 14.76 లక్షలు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మండలంలోని ప్రసిద్ధి చెందిన అశ్వర్థ ఆలయంలో మాఘమాసం మూడో ఆదివారం సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ కానుకలను అధికారులు సోమవారం లెక్కించారు. అశ్వర్థనారాయణ స్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వామి ఆలయాల్లోని హుండీల ద్వారా రూ. 14,76,240 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. గతేడాది కంటే రూ.1,41,859 ఆదాయం ఎక్కువ వచ్చిందన్నారు. ఆలయ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

జాతీయ జట్టుకు ఎస్కేయూ విద్యార్థినుల ఎంపిక

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు జాతీయ మహిళల బాల్‌బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యారు. సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న దీపిక, స్నేహ, జ్యోతి జాతీయ జట్టుకు ఎంపికైన వారిలో ఉన్నారు. చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరిగే బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వీరు పాల్గొననున్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు రామచంద్ర, బాలసుబ్రహ్మణ్యం, బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తిమ్మప్ప, వ్యాయామ అధ్యాపకులు శివానంద విద్యార్థినులను అభినందించారు.

విద్యార్థినులతో ప్రిన్సిపాళ్లు రామచంద్ర, బాలసుబ్రహ్మణ్యం తదితరులు

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 1285 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని 25 కళాశాలల్లో సోమవారం జరిగిన ఇంటర్ జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలకు 1285 మంది హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ వెల్లడించారు. ఉదయం 615 మందికి గాను 602 మంది, మధ్యాహ్నం 717 మందికి గాను 683 మంది హాజరయ్యారని, ఉదయం 13 మంది, మధ్యాహ్నం 34 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఐఈవో తెలిపారు.

ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికై జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 90 ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వీకరించారు. అనంతరం బాధితుల సమస్యలను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఫిర్యాదులను ఇవ్వడానికి జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు సమీపంలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల్లో అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సలహాదారు సాయినాథరెడ్డి, ఎస్సీ, ఎస్టీసెల్ సీఐ ఇస్మాయిల్, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, డీటీఆర్బీ సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదిదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ అంకితా సురానా

పెళ్లి పేరుతో మహిళ మోసం

పెళ్లి పేరుతో మహిళ తమను మోసం చేసిందని ఇద్దరు వ్యక్తులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉన్న పెనుకొండకు చెందిన సుబ్బారావు మధ్యవర్తుల ద్వారా నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన మహాలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. ఇది వరకే వివాహమై ఒక కుమార్తె ఉన్న ఆమె మొదటి భర్తతో విడాకులు తీసుకుని ఒంటరిగా ఉన్నానని సుబ్బారావుని నమ్మించి పెళ్లి చేసుకుంది. పెళ్లైన మూడు నెలల తరువాత ఇంట్లో ఉన్న ముప్పై తులాల బంగారు, ఆస్తిపత్రాలు, రూ.1,21,000 నగదు తీసుకుని ఉడాయించింది. దీంతో ఆమె గురించి ఆత్మకూరులో విచారించిన సుబ్బారావు ఆమె మొదటి భర్తను కూడా ఇలాగే విడాకులు ఇవ్వకుండా మోసం చేసిందని తెలుసుకున్నాడు. దీంతో మొదటి భర్త పట్నం రమేష్‌తో కలసి సుబ్బారావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

> ముదిగుబ్బ, న్యూస్‌టుడే : ముదిగుబ్బ మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి అరటి సాగుతో లాభాలు గడిస్తున్నారు. ఐదేళ్లుగా అరటి సాగు చేస్తూ తెగుళ్ల నియంత్రణ, పోషక యాజమాన్యంలో మంచి పట్టుసాధించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరించి రూ. లక్షల్లో లాభాలు గడిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు.

అరటి కలిసొచ్చింది!

■ ఆశాజనకంగా ధరలు, దిగుబడులు

హైదరాబాద్ నుంచి మొక్కల కొనుగోలు

అరటి సాగులో ముందుగా గొర్రె పెంట వేసి రెండు మడకలతో ఒకటిన్నరలోతు దున్నించారు. తర్వాత ఐదు మడకలతో ఇరుసాళ్లు దున్ని రోటావేటర్‌తో చదును చేశారు. తెలిసిన రైతుల ద్వారా హైదరాబాద్ నుంచి ఏసీ రకానికి చెందిన అరటి మొక్క రూ. 15తో 4వేల మొక్క కొనుగోలు చేశారు. ఎకరానికి 1300 మొక్కల చొప్పున మూడు ఎకరాల్లో 5.5*5.5 దూరంతో బిందుసేద్యం పద్ధతిలో గతేడాది మార్చిలో సాగు చేశారు. రెండు నెలల తర్వాత పేడ ఎరువులు మొక్క మొదల్లో చల్లించడంతో మొక్క ఎదుగుదల బాగొచ్చింది.

అరటి గెల చూపుతున్న వెంకటరెడ్డి

తెగుళ్లను నివారించి...

అరటిలో సిగటోక, ఆకుపై నల్లమచ్చ, ఆకులు ఎండిపోవడం వంటివి గుర్తించి వెంటనే మందులు పిచికారీ చేశారు. అరటి గెల ఏర్పడి తర్వాత కాయపై గార రావడం, కాయ కుళ్లు తెగుళ్లు సోకకుండా లక్షణాలు కనిపించిన వెంటనే మందులను డ్రిప్పుద్వారా వదలడం, పిచికారీ చేసి తెగుళ్లను నివారించారు. మొక్క కొనుగోలు నుంచి కోత కోసే వరకు కూలీ, సేద్యం, మందులు, ఇతరత్రా పెట్టుబడికి రూ. 2లక్షలు ఖర్చు చేశారు.

11 నెలలకు కోత...

ఎర్రనేలలో సాగు చేయడం, ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో అరటి గెల పొడవుతోపాటు కాయ నాణ్యత బాగా పెరిగింది. సాగు చేసిన 11నెలలకు పంట కోతకొచ్చింది. మొదటి కోతలో 23 టన్నులు, రెండో కోతలో 20 టన్నుల దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో ధరలు బాగుండటంతో కలిసొచ్చింది. టన్ను రూ. 18వేలతో పులివెందుల వ్యాపారులకు తోట దగ్గరే కొనుగోలు చేయగా రూ. 7 లక్షలు వచ్చింది. అందులో పెట్టుబడి ఖర్చులుపోయి రూ. 5లక్షలు లాభం మిగిలింది. ఇంకా 10-12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని, ధర ఇలానే ఉంటే మరో రెండు లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

సమస్య- సమాధానం

రైతేరాజు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : రాగి పంట 30 రోజుల దశలో ఉంది. పంటకు అగ్గి తెగులు వ్యాపించింది. ఈ తెగులు నివారణకు మార్గం తెలపండి.- నాగేంద్ర, గార్లదిన్నె

సమాధానం : రాగిపంటలో అగ్గి తెగులు నివారణకు రైతులు కార్బండిజిమ్ ఒక గ్రాము, సైకలాజోల్ ఒక గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

సమస్య : టమాటా పంటకు ఆకుమాడు తెగులు ఆశించింది. తెగులు నివారణకు ఎలాంటి సస్యరక్షణ చేపట్టాలి.-ఏసయ్య, జంతులూరు

సమాధానం : టమాటా పంటలో ఆకుమాడు తెగులు నివారణకు స్పైనోసాయిడ్ 0.3 మి.లీ, ఇండాక్సాకార్బ్ 0.2 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

శనగపంటకు పచ్చపురుగులా?

చిట్కా

నార్పల, న్యూస్‌టుడే : రబీలో శనగ పంట సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందాలంటే సస్యరక్షణ చర్యలు అవసరమని రెడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. శనగ పంటను ప్రధానంగా పచ్చ పురుగులు పంట ఆకులు, పూతపై గుడ్లు పెట్టి తినేయడం వల్ల తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. దీంతో పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. ప్రారంభంలోనే పురుగులు గుర్తించి మొక్కలు తొలగించి కాల్చివేయాలన్నారు. తెగులు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ, ఎసిఫేట్ 0.3 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే తెగులు ఉద్ధృతి తగ్గుతుందని శాస్త్రవేత్త తెలిపారు.

పంటకు ఆశించిన పచ్చపురుగు

కనకాంబరం, లిల్లీ సాగు.. రాబడి బాగు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గానికి చెందిన లోకేశ్ తన వ్యవసాయ క్షేత్రంలో కనకాంబరం, లిల్లీ పంటలు సాగు చేస్తూ దిగుబడులతో పాటు ఆదాయాన్ని పొందుతున్నారు. రెండేళ్ల నుంచి పూల సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.

కనకాంబరం పంట..

అర ఎకరాలో కనకాంబరం పూల సాగు చేశారు. ఒక్కో మొక్క రూ. 2లతో కర్ణాటకలోని రైతుల నుంచి కొనుగోలు చేశారు. 6వేల మొక్కలకు రూ. 12 వేలు వెచ్చించారు. పురుగు మందులు, కూలీల కోసం నెలకు రూ. 15వేలు ఖర్చు చేశారు. ఏడాది కిందట పూల సాగు చేపట్టగా, మూడు నెలలకు పంట కోతకొచ్చింది. రోజూ 2 కిలోల వంతున దిగుబడి వస్తోంది. ప్రస్తుతం కిలో రూ. 400 ధర పలుకుతోంది. నెలకు రూ. 12 వేల నుంచి రనూ. 14వేల వరకు ఆదాయం వస్తోంది. రెండేళ్ల వరకు పంట కాలం ఉంటుంది.

కనకాంబరం, లిల్లీ పూల సాగు

లోకేశ్, రైతు

లిల్లీ పంట ..: ఆరు నెలల కిందట అర ఎకరాలో లిల్లీ పూల సాగు చేపట్టారు. మూడు నెలల తరువాత పంట చేతికొచ్చింది. రోజూ 4-6 కిలో వంతున దిగుబడి వస్తోంది. రూ.50-80 వరకు ధర ఉంటోంది. ఇప్పటి వరకు 60 కిలోల వరకు దిగుబడి, రూ. 15వేల వరకు ఆదాయం వచ్చింది. మూడు సంవత్సరాల వరకు పంట కాలం ఉంటుంది.

తెగుళ్ల నివారణ.. జాగ్రత్తలు

కనకాంబరం, లిల్లీ పంటల సాగు సమయం నుంచి సస్యరక్షణ చర్యలు పాటిస్తున్నారు. పశువుల ఎరువులు రెండు ట్రాక్టర్లు, జీవామృతం, వేపనూనె స్ప్రే, పురుగు మందులకు రూ. 4వేలు, కూలీలకు నెలకు రూ. 8 వేలు వెచ్చించారు. నెలలో రెండు సార్లు జీవామృతం, పురుగు దశను బట్టి పిచికారీ చేశారు.

కడప ఆర్టీసీ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ జోనల్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్ (అనంతపురం), జోనల్ కార్యదర్శిగా ఎన్.రాజశేఖర్ (కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం), కోశాధికారిగా పీఎన్‌పీ రెడ్డి, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడిగా సి.మధు, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, ప్రచార కార్యదర్శిగా ఓబుల్‌రత్నంతో పాటు 20 మంది జోనల్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరందరిని యూనియన్ నాయకులు సన్మానించారు.

ఆర్టీసీ ఈయూ జోనల్ నూతన కమిటీ సభ్యులు

'ఆర్డీటీపై ఆంక్షలు విధిస్తే ఊరుకోం' కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్డీటీ సంస్థపై ఆంక్షలు విధించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజాగ్రహన్ని చవిచూడాల్సి ఉంటుందని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ తీవ్రస్థాయిలో ఆక్షేపించింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ రెన్యూవల్ చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. జేఏసీ సారథ్యంలో సోమవారం కలెక్టరేట్ ప్రధాన గేటు ముందు నిరసనకు దిగారు. తొలుత అక్కడికి సమీపంలో ఉన్న ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలతో హోరెత్తించారు. దివ్యాంగులు, పలు రాజకీయ, ప్రజా సంఘాల నేతలు నిరసనలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్‌కు వినతిపత్రం అందజేశారు. జేఏసీ కన్వీనర్ సాకే హరి, సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి రమణయ్య, ఆశ్రయ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ ఇమామ్, టీవీరెడ్డి, మహబూబ్ బాషా, అల్లీపీరా, ఈశ్వరయ్య, రామకృష్ణ, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దివ్యాంగులు, ప్రజాసంఘాల నాయకులు

అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరవేయాల్సిన బాధ్యత అధికారులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన సోమవారం సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి నిర్వహించిన వర్చువల్ సమావేశంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ మౌర్యభరద్వాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నెలవారీగా అధికారులతో సమీక్షలు జరిపి జిల్లాను పురోగతి దిశగా తీసుకెళతామని కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలిపారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ మౌర్యభరద్వాజ్

ఆర్థిక అక్షరాస్యత అవసరం..

ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక లక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన కలెక్టరేట్లో ఆర్‌బీఐ ఆధ్వర్యంలో 9 నుంచి 13 వరకు చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం గోడపత్రులను ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా అధికారులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీల నిర్వహణ, పొదుపు, ఆర్థిక మోసాలు తదితరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్, పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీఎఫ్‌వో చక్రపాణి, డ్వామా పీడీ విజయ ప్రసాద్, డీపీవో సమత, ఐసీడీఎస్ పీడీ ప్రమీలా, లీడ్ బ్యాంకు మేనేజర్ రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం మంగళవారం ఉదయం 6 నుంచి 6.45గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7గంటల నుంచి 9గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు ఉంటాయి. తర్వాత 9గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. రాత్రి 7.30 గంటలకు స్వామివారి వెండిరథ ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల అరెస్టు

పెనుకొండ, న్యూస్‌టుడే: ఎనిమిదేళ్లుగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకు తిరుగుతున్న ఓ హత్య కేసులో నిందితులను సాంకేతిక పరిజ్ఞానంతో పెనుకొండ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఎస్సై కథనం మేరకు 2018 ఆగస్టు 5న పెనుకొండ మండలంలోని దుద్దేబండ శివారులోని పెద్దమ్మగుడి వద్ద లేబర్‌షెడ్డులో జరిగిన గొడవలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని నాడియా జిల్లా గచ్చా గ్రామానికి చెందిన రంజింత్‌మండల్(24) మృతి చెందాడు. ఈ కేసులో నిందితులైన పశ్చిమబెంగాల్ వాసులు రాకెట్‌రాజ్వర్, తప్పన్‌రాజ్వర్‌లు ఎనిమిదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులు సత్యవేడులో ఓ ప్రైవేటు పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో సోమవారం అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై రవికుమార్ వివరించారు.

బాలిక అపహరణకు యత్నం

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(13)ను ముగ్గురు యువకులు అపహరణకు యత్నించిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బాలిక గ్రామంలోని తమ దుకాణం నుంచి ఇంటికి వెళుతుండగా, యువకులు ద్విచక్రవాహనంలో ఆమెను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా కేకలు వేసింది. సమీపంలో కొందరు వ్యక్తులు మద్యం తాగుతుండటం గమనించిన యువకులు దొరికిపోతామని భయపడి బాలికను వదిలేసి పారిపోయారు. ఇంటికి చేరుకున్న బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పీఈటీల రాష్ట్ర త్రోబాల్ ట్రోఫీ అనంతకే

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో వ్యాయామ ఉపాధ్యాయులకు సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో జిల్లా మహిళల జట్టు విజేతగా నిలిచింది. మహిళా పీఈటీలు అద్భుతమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి ట్రోఫీని అందుకున్నారు. ఫైనల్లో అనంతపురం జట్టు ఏలూరు జట్టుపై 25-19, 17-25, 15-9తో సంచలన విజయం సాధించింది.

ఒంటరితనం భరించలేక యువతి బలవన్మరణం

తనకల్లు, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు పదేళ్ల క్రితమే మృతిచెందగా పిన తల్లి సంరక్షణలో పెరిగింది. ఆమె కూడా మరణించడంతో ఒంటరితనం భరించలేక రెడ్డిప్రసన్న(21) అనే యువతి ఇంట్లో ఉరివేసుకొని మరణించిన ఘటన సోమవారం తనకల్లులోని ఇందిరానగర్‌లో జరిగింది. హైదరాబాద్‌లో వెటర్నరీ అసిస్టెంట్ చదివిన యువతి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండేది. తాజాగా పిన తల్లి మరణించడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతికి గల కారణాలు ఆరా తీశారు. పెదనాన్న ఆదెప్ప ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రేమే ఉరితాడైంది! భర్త వేధింపులతో వివాహిత ఆత్మహత్య

> నువ్వంటే ఇష్టం.. నీవు లేని జీవితం వ్యర్థం.. ఎన్ని కష్టాలొచ్చినా చేయి వదలనంటూ నమ్మబలికాడు. అమ్మ తర్వాత అంత ప్రేమను చూపించిన వ్యక్తి మరొకరు ఉండరనుకుంది. తల్లి వారించినా ప్రేమించిన వ్యక్తే సర్వస్వం అనుకొని వెళ్లింది. పెళ్లితో ఇద్దరూ ఒక్కటయ్యారు. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చాక నచ్చలేదంటూ నరకం చూపించాడు. చావమన్నాడు.. రెండో పెళ్లి చేసుకుంటానని సూటిపోటి మాటలతో జీవితాన్ని విడిచి వెళ్లేలా చేశాడు.

రుక్సార్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులోని భాగ్యనగర్‌లో దండుమిట్టకు చెందిన షేక్ భాను కుమార్తె షేక్ రుక్సార్‌ను అనంతపురానికి చెందిన సయ్యద్ షాహీర్ 8ఏళ్ల కిందట ప్రేమవివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం. ఏడాది కిందటే అనంతపురం నుంచి గుంతకల్లుకు వచ్చి భాగ్యనగర్ దండుమిట్ట వద్ద అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సయ్యద్ షాహీర్ ఆటో నడిపేవాడు. కొన్ని రోజుల నుంచి పిల్లల బాగోగులు, సంసారం గురించి పట్టించుకోకుండా వ్యసనాలకు బానిసయ్యాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి నువ్వంటే నాకు ఇష్టం లేదు, నీవు చచ్చిపో నేను రెండో పెళ్లి చేసుకుంటానని ఆత్మహత్యకు ప్రేరేపించాడు. తీవ్ర మనోవేదనకు గురైన ఆమె ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

REAL ESTATE

PLOT FOR SALE

Contact: 9440944517

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రకటనదారుల బాధ్యత. ప్రకటనలో ఇచ్చిన అంశాలపై ఈనాడు యాజమాన్యానికి ఎటువంటి బాధ్యత లేదు.

వివరాలకు: 8008709784

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ... M/s PPS రాజేష్‌వర్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ ...

వేర్‌హౌస్ వివరాలు: M/S PPS రాజేశ్వర్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, ...

తేది : 09.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ కె.ఎస్.ఎ.ఆర్ గఫూర్ హాస్పిటల్స్

Founder & Chairman

M.B.B.S., F.I.C.C

పూర్తి సమయం అందుబాటులో వైద్య నిపుణులు

24 గంటల ఎమర్జెన్సీ సేవలు

M.B.B.S, Clinical Trails-Diabetes

K.S. Abdul Jabbar (HYD)

డా॥ అబ్దుల్ రజాక్ గఫూర్

ఫోన్: 08554-239123/24, సెల్: 9440063212, 9000162427

అందరికి అందుబాటులో నాణ్యమైన వైద్యసేవలు

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

హిందూపురం సాంస్కృతికం: హిందూపురంలోని రోడ్ల పక్కన, రైల్వేస్టేషన్, బస్టాండు తదితర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న 84మంది నిరాశ్రయులకు సోమవారం రోటరీ క్లబ్ సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కల్యాణ్‌కుమార్, కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, జిల్లా సహాయ గవర్నర్ నంబూరిసుమంత్, సభ్యులు డా.అప్తాబ్, వరదరాజు, శ్రీనివాసులు, గిరధర్‌లు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీపై సర్వే

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని అలుకూరు గ్రామంలో సోమవారం కేంద్ర బృందం సభ్యులు చౌకదుకాణాల ద్వారా నిత్యావసరాలు కార్డుదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని సర్వే చేశారు. కేంద్ర బృందం సభ్యులు రామాంజనేయులు, సీఎస్‌డీటీ నవీన్‌కుమార్‌లతో కలిసి కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ఎంపిక చేసిన 15 మంది కార్డుదారుల ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. సకాలంలో నిత్యావసరాల పంపిణీ జరుగుతుందా లేదా తూకం సరిగా ఇస్తున్నారా రాగులు, జొన్నలు, చెక్కర అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హిందూపురం పట్టణంలోని మోడల్‌కాలనీలో ఉన్న ఉద్యానవనం పక్క వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. **-సుభాష్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్య: గొడనకుంట ఐందమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-నాగరాజు**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం. **-యోగానంద, కార్యదర్శి, తమ్మడేపల్లి.**

సమస్య: పులికుంట ఆంజనేయస్వామి ఆలయం పక్కన మురుగు కదలడం లేదు. **-తిప్పేస్వామి**
సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తా. **-గోవిందప్ప, సర్పంచి, మద్దికుంట.**

సమస్య: గుణేమోరుబాగల్ బీసీ కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బందిగా ఉంది. **-నాగభూషణ్**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-నారాయణప్ప, సర్పంచి, గుణేమోరుబాగల్**

సమస్య: ఎన్‌ఆర్‌రొప్పం గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. తీర్చగలరు. **-అక్కమ్మ**
సమాధానం: వెంటనే పరిష్కరిస్తాం. **-లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి**
-న్యూస్‌టుడే, అమరాపురం, గుడిబండ

సమస్యల పరిష్కారం

స్పందనకు వందనం

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురించడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ స్పందించారు. పట్టణంలోని ఆర్టీసీ రహదారిలో ఉన్న శ్రీనివాస థియేటర్ పక్కన ఉన్న వీధిలో కాలువలు శుభ్రం చేయించారు.

హిందూపురం గ్రామీణం: కిరికెర పంచాయతీ కె.బసవనపల్లిలోని కురుబవీధిలో మురుగు కాలువలను సర్పంచి భాగ్యమ్మ స్పందించి శుభ్రం చేయించారు.

సంకల్పసిద్ధి లక్ష్యం.. వంద రోజుల ప్రత్యేకం

పదో తరగతి విద్యార్థులపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి

డివిజన్: పెనుకొండ	మండలాలు: 13
ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు:	165
పది పరీక్షలు రాయనున్న విద్యార్థులు:	8,485
పబ్లిక్ పరీక్షల ప్రారంభ తేదీ:	మార్చి 16 నుంచి 31 వరకు

గోరంట్ల, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పబ్లిక్ పరీక్షలు రాసే మొదటి అడుగు కావడంతో ఇక్కడ మంచి మార్కులతో ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని, ఆ దిశగా వారిని సంసిద్ధులను చేయాలన్న సంకల్పంతో వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రారంభించింది. మూడేళ్ల క్రితం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అప్పటి కలెక్టర్ చొరవతో ఈకార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టితో ఎన్నోమార్పులతో పక్కాగా అమలు చేయడానికి చర్యలు తీసుకున్నారు.

పులేరు పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న ఉపాధ్యాయులు

● **నిత్యం చదివించడం, వెంటనే పరీక్ష:** ఈ కార్యక్రమం డిసెంబరు ఆరో తేదీ నుంచి ప్రారంభించారు. ఉదయం, మధ్యాహ్నం పాఠ్యాంశాలను చదివించడం, ఆదేరోజు పరీక్ష నిర్వహించడం జరుగుతోంది. తద్వారా విద్యార్థి సామర్థ్యం గుర్తించి సీ, డీ గ్రేడ్‌లో ఉన్న వారిని ఏ, బీ గ్రేడ్ తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు జరుగుతోంది. ఇప్పటికే పరీక్షలు, ప్రీఫైనల్ గ్రాండ్ టెస్టు పెట్టడంతో ఉత్తీర్ణులు పూర్తయ్యాయి. సోమవారం నుంచి ప్రీఫైనల్ ప్రారంభమైంది.

● **సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు రెసిడెన్షియల్ తరగతులు:** తాజాగా ప్రభుత్వం కొత్త ఆలోచన చేసినట్లు ఉపాధ్యాయులు అంటున్నారు. సీ, డీ గ్రేడ్‌లో ఉన్న విద్యార్థుల సామర్థ్యాలను మరింత మెరుగు పరచడానికి 30 రోజులు రెసిడెన్షియల్ (అన్ని వసతులతో) తరగతులు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇవి ఏర్పాటైతే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

విద్యార్థి సామర్థ్యాలు నేరుగా కమిషనర్ కార్యాలయానికి..

ప్రభుత్వం ఉన్నతాశయంతో ఈకార్యక్రమం చేపట్టింది. చదివిన విషయం పరీక్ష రాయడంతో విద్యార్థి సామర్థ్యం సులభంగా తెలుసుకోగలుగుతున్నాం. అంతే కాదు పరీక్ష నిర్వహించడమే కాదు, ప్రతివిద్యార్థి సాధించిన మార్కులను సదరు ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అదేరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. అంటే అతని సామర్థ్యం నేరుగా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి చేరుతుంది. **-గోపాల్, హెచ్‌ఎం, పులేరు ఉన్నత పాఠశాల, గోరంట్ల మండలం**

ఆలయ సభ్యులకు విరాళాలు అందిస్తున్న దాతలు

22న ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠాపన

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 22న(ఆదివారం) ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులందరికీ అన్నప్రసాదం కోసం సోమవారం బుస ఫ్యామిలీ(సడ్లపల్లి) రూ.3,01,116 విరాళాన్ని అందించారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి బీసీ ప్రదీప్, బీసీ కిరణ్‌లు 1,05,555లు విరాళాన్ని ఆలయ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శివారెడ్డి వెంకటేశ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లింగారెడ్డి, గోవిందరెడ్డి, క్రాంతి, శ్రీనాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిలమత్తూరు, న్యూస్‌టుడే: 33కేవీ అత్యవసర మరమ్మతుల కారణంగా మండలంలో మధ్యాహ్నం 1 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణస్వామి తెలిపారు. చిలమత్తూరు, అప్పన్నపల్లి, చేనేపల్లి, మదిగిరిపల్లి, కొత్తచామలపల్లి, సంజీవరాయనపల్లి, లాలేపల్లి, చినాన్నపల్లి, మరవకొత్తపల్లి, పాతచామలపల్లి, వీరాపురం, లక్ష్మీపురం, తుమ్మలకుంట, వడ్డిపల్లి, ఆరుమాకులపల్లి, నల్లబొమ్మనపల్లి, కంబాలపల్లి, వెంకటాపురం, టేకులోడు తదితర గ్రామాల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనుమతులు లేని వైద్యం చేస్తే చర్యలు

క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

లేపాక్షి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆర్‌ఎంపీ వైద్యులు ప్రభుత్వ అనుమతులు లేకుండానే వైద్యం అందిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సౌజన్యలక్ష్మి హెచ్చరించారు. సోమవారం లేపాక్షిలో కంచిసముద్రం రహదారిలో ఉన్న ఓ క్లినిక్‌ను వైద్యాధికారులు వెంకట చిరంజీవి, రాజ్‌కుమార్, ఎస్సై నరేంద్రతో కలిసి ఆమె తనిఖీ చేశారు. ప్రభుత్వ నిర్దేశిత అనుమతులు, విద్యార్హతలు లేకుండా క్లినిక్‌ను ఏర్పాటు చేసి సూది మందులు వాడటం వంటివి వారు గుర్తించారు. ఆర్‌ఎంపీ వైద్యుడు నారాయణస్వామికి షోకాజ్ నోటీసులు అందించారు. మండల వ్యాప్తంగా క్లినిక్‌లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు వారు వివరించారు. వారి వెంట ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

'పట్టు రైతులకు పూర్వ వైభవం'

రాయితీ పరికరం అందిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, అధికారులు

మడకశిర, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో పూర్తిగా నిర్వీర్యమైన పట్టు పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్వ వైభవం తీసుకువస్తోందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. పట్టణంలోని స్థానిక సెరికల్చర్ శాఖ కార్యాలయంలో పట్టు రైతులకు మంజూరైన రాయితీ పరికరాలు, మందులను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. మడకశిరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సమయంలో పట్టు రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రాయితీలు మంజూరు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సెరికల్చర్ ఏడీ హనుమంతనాయక్, మండల కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణం

భూమిపూజలో పాల్గొన్న తెదేపా నాయకులు

లేపాక్షి, న్యూస్‌టుడే: త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో బీటీ రహదారులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్, ఎస్సీ కమిషన్ డైరెక్టర్లు జయప్ప, రామాంజినమ్మలు తెలిపారు. మండలంలోని గలిబిపల్లి నుంచి కుర్లపల్లి వరకు ఉపాధి హామీ పథకం నిధులు రూ.75లక్షలతో చేపట్టే రహదారి నిర్మాణ పనులను సోమవారం మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో వారు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గతంలో కుర్లపల్లికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నిధుల మంజూరుకు కృషి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు బాలాజీ, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, నాయకులు శివశంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు ఇలా.. దారి ఎలా?

పిల్లిగుండ్ల గొల్లహట్టిలో రక్షిత తాగునీటి ట్యాంకు చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందిగా మారింది. ట్యాంకుకు నీరు సక్రమంగా వదలకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి కుళాయిలు సైతం కనిపించకుండా మారింది. ఈ విషయంపై సర్పంచి అనిత మాట్లాడుతూ త్వరలో ట్యాంకు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి సక్రమంగా నీటిని అందిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, రొళ్ల**

తొట్టెలో కట్టెలు.. నీటికి కష్టాలు

దిన్నేహట్టిలో నిర్మించిన పశువుల నీటి తొట్టి కట్టెలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. పశువుల దాహం తీర్చేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నీరు నింపి పశువుల దాహార్తిని తీర్చాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్ మాట్లాడుతూ పరిశీలించి నీరు నింపుతామని తెలిపారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

పైపులైన్ లీకేజీతో అపరిశుభ్రత

కొనతట్టుపల్లిలో శుద్ధజలం మినీ ట్యాంకు పక్కనే తాగునీటి పైపులైన్ దెబ్బతిని అపరిశుభ్రంగా మారింది. నీటి సరఫరా సమయంలో ఇక్కడ నీరు వృథా అవుతుండటంతో కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ దృష్టికి తీసికెళ్లగా వెంటనే మరమ్మతులు చేయించాలని కార్యదర్శి నరసింహామూర్తికి ఆదేశిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, సోమందేపల్లి**

కుండీ నిండింది.. చెత్త రోడ్డెక్కింది

పెనుకొండ పట్టణంలోని వజ్రాలపేట ప్రధాన రోడ్డు పక్కన కుండీ నిండి చెత్త రోడ్డు మీదికి చేరుతోంది. చెత్తను కోతులు, ఆవులు రోడ్డు మీదకు పడేస్తున్నాయి. వీధిలో నడిచేందుకు పాదచారులు అవస్థలు పడుతున్నారు. విషయాన్ని కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పెనుకొండ**

కంపచెట్లు.. ప్రయాణానికి ఇక్కట్లు

ముతుకూరు ఇతికేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మలుపుల్లో వాహనాలు ఎదురెదురుగా వస్తే కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కేశవరెడ్డిని వివరణ కోరగా కంపచెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

చేతిపంపు వినియోగంలోకి..

ఈనాడు కథనానికి స్పందన

గోరంట్ల, న్యూస్‌టుడే: వడిగేపల్లి పంచాయతీ బుడ్డపల్లి క్రాస్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిరుపయోగంగా ఉన్న చేతిపంపుపై 'ఈనాడు'లో ఆదివారం 'వేసవి వస్తోంది.. మరమ్మతు చేయండి' శీర్షికన చిత్రవార్త ప్రచురితం కావడంతో అధికారులు వెంటనే స్పందించారు. పంచాయతీ కార్యదర్శి నాగార్జునరెడ్డి పర్యవేక్షణలో సోమవారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

15న అభయ-నిస్వార్థ ప్రవేశ అర్హత పరీక్ష

హిందూపురం, న్యూస్‌టుడే: ఈ నెల 15న అభయ-నిస్వార్థ ప్రవేశ అర్హత పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజశేఖర్‌రెడ్డి, సిద్దగిరిశ్రీనివాస్, నాగరాజులు తెలిపారు. పదోతరగతి పూర్తి చేసిన పేద విద్యార్థులకు వివిధ పోటీపరీక్షల్లో అభయ- నిస్వార్థ ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఈ అర్హత పరీక్షకు హిందూపురం నుంచి 361 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొన్నారన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారికి 60 రోజులు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్, ఆర్‌డీటీ సెట్, అగ్రికల్చర్ సెట్ తదితర ప్రవేశపరీక్షలకు రెసిడెన్షియల్ తరహాలో అనంతపురం సమీపంలోని అభయ- నిస్వార్థ క్యాంపస్‌లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు అల్పాహారం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లకు సోమవారం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు పరందామ అల్పాహారం అందజేశారు. ఉదయం అల్పాహారం లేకుండా గ్రామాల నుంచి పాఠశాలకు చేరుకొన్న క్యాడెట్లు ఎన్‌సీసీ డ్రిల్ అనంతరం తరగతులకు హాజరవుతున్న విషయాన్ని అధికారి రమేశ్ ద్వారా పరందామ తెలుసుకొన్నారు. ఈమేరకు ఆయన ఏర్పాటు చేశారు.

సర్పంచులకు నిధులు మంజూరు చేయాలని నిరసన

పెనుకొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సర్పంచులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు ఖర్చు చేసిన నిధులు చెల్లించాలని కోరుతూ సోమవారం వైకాపా శ్రేణులు స్థానిక ఆర్డీవో ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సర్పంచులు, వైకాపా శ్రేణులు

నేత్రదానంతో జీవితానికి వెలుగు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం వెంకటాపురంలో ఉన్న అనంతలక్ష్మి(90) అనారోగ్య సమస్యలతో సోమవారం మృతి చెందారు. ఆమె నేత్రాలను ఇతరులకు దానం చేస్తే మరొకరి కళ్లల్లో వెలుగు చూడవచ్చన్న మంచి సంకల్పంతో కుటుంబసభ్యులు 'పురం' శ్రీనివాసమూర్తి ఫౌండేషన్ నిర్వాహకురాలు జయంతి, సులేఖలకు సమాచారం అందించారు. వారు వెంటనే నేత్రాలను సేకరించి బెంగళూరు డా.రాజ్‌కుమార్ నేత్రాలయానికి అందజేశారు.

ఎల్లోటిలో చిరుత సంచారం

భయాందోళనలో ప్రజలు

జింక కళేబరాన్ని దహనం చేస్తున్న అటవీశాఖ ఎఫ్‌బీఓ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్లోటి గ్రామ చెరువు ప్రాంతంలో నాలుగు రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ పొలిమేరలో ఆదివారం రాత్రి జింకను తినేసి కళేబరాన్ని వదిలేసి పోవడంతో గ్రామ ప్రజల్లో భయాందోళన నెలకొంది. అటవీ ప్రాంతంలో నీరు, ఆహారం దొరకక పోవడం, ఇటీవల అటవీ, కొండ ప్రాంతాలకు నిప్పు పెడుతుండడంతో చిరుతలు, ఎలుగుబంట్లు చీకటి పడితే గ్రామాల వైపు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరుత సంచారంతో ఎప్పుడు ఎవరిపై దాడిచేస్తుందోనని, రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లాలంటే జంకుతున్నారు. చిరుత నుంచి కాపాడాలని కోరుతున్నారు.

గ్రామంలో గస్తీ నిర్వహిస్తాం

ఎల్లోటి చెరువు ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. పొలిమేరలో జింకను చంపేసింది. దాని కళేబరాన్ని దహనం చేశాం. చిరుత పాదముద్రలను గుర్తించాం. సోమవారం రాత్రికి గ్రామంలో గస్తీ నిర్వహించి ప్రజలను అవగాహన కల్పించి వారిని అప్రమత్తం చేస్తాం. **-దివాకర్, అటవీశాఖ బీట్ ఆఫీసర్**

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గోరంట్ల: స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో అయిదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ చంద్రకళ సోమవారం ప్రకటనలో తెలిపారు. 31 సీట్లు భర్తీ కావాల్సి ఉందని, ఇందులో 78 శాతం గిరిజనులకు, బీసీలకు 5 శాతం, ఓసీ, ఎస్సీలకు రెండుశాతం, ప్రత్యేక కేటగిరికి మూడుశాతం ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 83285 46454, 79816 60921 చరవాణుల నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

కోడూరుతోపు(చిలమత్తూరు): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రద్రం చేయాలని సీఐటీయూ నాయకులు రామచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం చిలమత్తూరు మండల కోడూరు టెక్స్‌పోర్ట్ సిండికేట్ దుస్తుల తయారీ కేంద్రం కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

ప్రకృతి సాగు పద్ధతులపై క్షేత్ర సందర్శన

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: జర్మనీకి చెందిన సంబోధి రిసెర్చ్ కమ్యూనికేషన్స్ సంస్థ నియమించిన విజయవాడ బృందం సభ్యులు నవీన్, నరేశ్, ప్రసాద్‌లు సోమవారం హరేసముద్రం గ్రామంలో రైతులు సాగుచేసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్(ఏపీసీఎన్‌ఎఫ్) ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. సాగు పద్ధతులను పరిశీలించి సమగ్ర నివేదికను జర్మనీలోని కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుకు సమర్పించనున్నట్లు ఎంటీ.రమేశ్ తెలిపారు.

గ్రాసం అగ్గిపాలు.. ఆకలితో పశువులు

న్యూస్‌టుడే: మడకశిర గ్రామీణం

వేసవి సమీపిస్తున్న తరుణంలో పాడి పశువులు, మూగజీవాలకు మేత, నీళ్ల సమస్య తలెత్తుతోంది. బీడు భూముల్లో ఎండిపోయిన గడ్డికి ఆకతాయిలు నిప్పంటిస్తుండడంతో గడ్డి కాలిపోయి సమస్య తలెత్తుతోంది. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 70వేల ఎకరాల్లో ఖరీఫ్ పంట సాగుచేస్తారు. పదేళ్ల కాలంలో తెగుళ్లు, వర్షాభావం, సాగు ఖర్చులు అధికం కావడంతో దాదాపు 20 వేల ఎకరా భూముల్లో పంటలు పెట్టక బీడు పడ్డాయి. ప్రస్తుతం ఆ భూముల్లోనూ ఎండుగడ్డి విపరీతంగా పెరిగింది. ఒక చోట నిప్పంటిస్తే వందల ఎకరాల్లో కాలిబూడిదవుతోంది.

ఆకాశాన్నంటుతున్న మేత ధరలు

ఖరీఫ్‌లో సాగుచేసిన కంది, ఉలవ, అలసంద, వేరుసెనగ కట్టె దిగుబడి సక్రమంగా రాకపోవడంతో అరకొరగా ఉన్న గ్రాసం ధరలు విపరీతంగా చెబుతున్నారు. ఒక ట్రాక్టరు లోడు సెనగకట్టె రూ.10వేలు, వరిగడ్డి రూ.10వేలు, మొక్కజొన్న సొప్ప రూ.6వేలు చెబుతుండడంతో పశువులున్న రైతులు సమకూర్చుకునేందుకు అవస్థలు పడుతున్నారు

ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం

అడవులకు నిప్పంటించడం వలన కలిగే నష్టాలపై ప్రజలకు తెలియజేస్తున్నాం. ఎక్కడైనా నిప్పు పడితే అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను ఆర్పేదిశగా వెళ్తున్నాం. అడవులకు నిప్పటించే ఆకతాయిలపై గట్టి నిఘా ఉంచాం. అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. **- చాంప్లానాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మడకశిర**

మేత కోసం కొండ ప్రాంతానికి వెళ్తున్న మూగజీవాలు

పాడి పెంపకమే జీవనాధారం

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పాడిపశువులు, మేకలు, గొర్రెల పెంపకం అధికంగా ఉంది. ఈ ఐదు మండలాల్లో 5 లక్షలకు పైగా మూగజీవాలు, 70వేలకు పైగా పాడి ఆవులు, గేదెలు ఉన్నాయి. ప్రతి రోజు అడవి, కొండ ప్రాంతానికి, బీడు భూముల్లోకి తీసుకువెళ్లి మేపుకొస్తున్నారు. నెల రోజుల్లో ఎటు చూసినా కొండలు, గుట్టలు, బీడు భూముల్లోని ఎండుగడ్డికి నిప్పంటిస్తుండడంతో గ్రాసం కాలిపోతోందని కాపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆకతాయిల నిప్పు.. కాలిన మామిడి చెట్లు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గుడిపల్లి పొలాల పక్కన కొండలో పెరిగిన బోద గడ్డికి ఆకతాయిలు సోమవారం మధ్యాహ్నం నిప్పు పెట్టారు. దీంతో రైతు ఎస్‌ఆర్ సజ్జప్ప పొలంలో మామిడి చెట్లకు మంటలు వ్యాపించి 35 వరకు కాలిపోయాయి. ఇటీవల తమ పొలం చుట్టూ మంటలు వ్యాపించకుండా బోద గడ్డిని కాల్చివేసినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

అటవీ ప్రాంతంలో మంటలు..

పెనుకొండ: గోనిపేట అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు నిప్పు రాజేయడంతో మంటలు చెలరేగాయి. సోమవారం సాయంత్రం విషయం తెలుసుకున్న డీఆర్వో చాంప్లానాయక్ సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకుని 15మంది గ్రామస్థులతో కలిసి మంటలు ఆర్పివేశారు.

వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

మడకశిర గ్రామీణం : గౌరీపురం వద్ద పావగడ, మధుగిరి రహదారిపై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని 40 ఏళ్ల మహిళ దుర్మరణం పాలైంది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతురాలు ఏ ప్రాంతానికి చెందినదో పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

దైవదర్శనానికి వెళ్లి వచ్చేలోపు చోరీ

గోరంట్ల, న్యూస్‌టుడే: శెట్టిచిన్నయపల్లికి చెందిన రాము అనే రైతు ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళంవేసి శనివారం శ్రీకాళహస్తికి వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తలుపు పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.63వేల నగదు, రెండుతులాలు బంగారు (రెండు జతలకమ్మలు, మాటీలు) ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతు తెలిపారు.

లేపాక్షి ఎంపీడీవోగా నరసింహులు



లేపాక్షి: లేపాక్షి ఎంపీడీవో నరసింహులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో స్వర్ణాలు

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

హిందూపురం: హైదరాబాద్‌లో రెండు రోజుల కిందట నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో స్థానిక ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సీఎం ఐశ్వర్య, ఐ.దుర్గా, హెచ్.వెన్నెల, ఎస్.నిఖిత ప్రతిభ కనబరిచి స్వర్ణాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ప్రగతి తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ రామచంద్రను శాలువాతో సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఎన్‌సీసీ ఆఫీసర్ సరస్వతి, సీనియర్ సహాయకులు నరసింహులు పాల్గొన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ ఆత్మహత్య

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌గా పనిచేస్తున్న చంద్రమౌళి(35) విషద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముర్తిపల్లిలో నివాసం ఉండే చంద్రమౌళి సోమవారం పని ఉందంటూ కుటుంబ సభ్యులకు చెప్పి కదిరికి వచ్చాడు. విష ద్రావణం తాగి ఇంటికి వెళ్లి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు అడగటంతో తాగిన విషయం తెలిపాడు. వెంటనే కదిరి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. భార్య బోరున విలపించింది. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

అరకొర భోజనాన్ని వడ్డిస్తే సహించేది లేదు

విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ అరుణమ్మ

కనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అరకొర భోజనాన్ని వడ్డిస్తే సహించేది లేదని ఎంఈఓ అరుణ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. కొందరు విద్యార్థులకు కోడిగుడ్లు ఇవ్వలేదని, ఎంఈఓ నిరసమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు.

ముగిసిన హజరత్ మస్తాన్‌వలి ఉరుసు

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ముతవలి మాణిక్యం బాబా

కొత్తచెరువు: కొత్తచెరువులో హజరత్ మస్తాన్‌వలి ఉరుసు ఉత్సవాలు సోమవారం జియారత్ కార్యక్రమంతో ముగిసినట్లు ముతవలి మాణిక్యం బాబా తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముతవలి, స్థానిక నాయకులతో కలిసి దర్గాలో మస్తాన్‌వలి సమాధి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి దర్గాపై జెండా ఏర్పాటుతో ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

అచ్చామియాపల్లిలో..

ఓబులదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని అచ్చామియాపల్లిలో రెండు రోజులుగా జరుగుతున్న ఉరుసు ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లింలు పెద్దఎత్తున హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి నిర్వహించిన ఖవ్వాలి ఆకట్టుకుంది.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

పుట్టపర్తి: ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి, రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని రజక సంఘం నాయకులు, పల్లె రఘునాథరెడ్డిని కోరారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీలో 30లక్షల మంది రజకులు ఉన్నారని, విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయాల్లో వెనుకబడి ఉన్నారని వివరించారు.

ప్రభుత్వ పాలకేంద్రంలో సామగ్రి మాయం

అయినా పట్టించుకోని అధికారులు

నిరుపయోగంగా పాలశీతలీకరణ యంత్రం

తలుపుల, న్యూస్‌టుడే: కుమ్మరపేట సెంటర్లో భవనంలో ఏర్పాటు చేసిన పాలశీతలీకరణ కేంద్రం నిరుపయోగంగా మారింది. రైతులు ప్రైవేటు డెయిరీ వల్ల నష్టపోతున్నారని అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2008లో ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభంలో లాభాలతో నడిచింది. తరువాత పాలు పూర్తిగా పోయాయి, నీళ్లు కలిపోస్తున్నారని సాకులతో సకాలంలో డబ్బులు చెల్లించలేదు. దీంతో రైతులు పాలు పోయడం మానేశారు. క్రమంగా డెయిరీ మూతపడింది. అందులోని విలువైన సామగ్రిని ఆ భవనంలోనే ఉంచి తాళాలు వేశారు. ఈ మధ్య తలుపులు తెరిచి చూడగా.. విలువైన సామగ్రి కనిపించడం లేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిర్వహణ బాధ్యత మహిళలకే..

మహిళలు అయితే పాలడెయిరీని లాభాల్లో నడుపుతారని భావించిన ప్రభుత్వం, జీవన జ్యోతి మండల సమాఖ్య(వెలుగు) మహిళలకు అప్పగించారు. వారి పర్యవేక్షణలో ప్రారంభంలో బాగా నడిచినా అనంతరం మూతపడింది.

కిలోమీటరు దూరంలో..

తలుపులకు కిలోమీటరు దూరంలో ప్రధాన రోడ్డుకు దాదాపు వందమీటర్ల లోపలికి ఉండటం, ముళ్ల చెట్లతో అడవిని తలపించేలా పరిసర ప్రాంతం ఉండటంతో రాత్రిళ్లు దుండగులు తాళాలు పగులగొట్టి అందులోని పంకాలు, బ్యాటరీలు, విద్యుత్తు కూలింగ్ పరికరాలు లాంటివి ఎత్తుకెళ్లారు.

సామగ్రి బాధ్యత మాదికాదు

డెయిరీ నిర్వహణ వరకే మా బాధ్యత, సామగ్రికి తాము బాధ్యులం కాదు. డెయిరీకి ఉన్న విద్యుత్తు బకాయి రూ. 18వేలు సమాఖ్య నుంచి చెల్లించాం. అందుకు ప్రతిఫలంగా అందులోని కొన్ని కుర్చీలు, ఒక బీరువాను కార్యాలయానికి తీసుకెళ్లాం. మిగిలినవి అక్కడే ఉంచాం. ఈ విషయాన్ని అప్పట్లో సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేశాం. - రమణమ్మ వెలుగు ఏపీఎం తలుపుల

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: న్యామద్దల వెళ్లే దారిలో చెరువు కట్ట ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామం వరకు రహదారిపై తారు చెదిరి గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దారి బాగు చేయగలరు. - మంజునాథ్

సమాధానం: ఉన్నతాధికారులకు నివేదించాం. అనుమతులు రాగానే బాగు చేస్తాం. - అబ్దుల్ ఖాదర్, మండల ఇన్‌ఛార్జి ఏఈ, పంచాయతీరాజ్

సమస్య: దామాజిపల్లిలో బీసీ కాలనీలో నీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత పేరుకుపోయి, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పరిశుభ్రత చర్యలు తీసుకోగలరు. - కిష్టప్ప

సమాధానం: అపరిశుభ్రతను తొలగిస్తాం. - మారుతి, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

'జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలి'

ధర్మవరం పట్టణం, బత్తలపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉపాధి హామీని నీరుగార్చేలా తీసుకొచ్చిన జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ నెల 11 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో నూతన చట్టాన్ని రద్దు తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు నాయకులు అధికారులకు వినతులు అందజేశారు.

దుకాణాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

చెన్నేకొత్తపల్లి: గ్రామాల్లో నిర్వహించే ఏ దుకాణానికైనా పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఈఓఆర్డీ అశోక్‌నాయక్ పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లిలోని పలు దుకాణాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఏ ఒక్క దుకాణానికి కూడా నిర్వహణ అనుమతులు లేకపోవడంతో నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

బాల్యవివాహాల నివారణ అందరి బాధ్యత

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో వీవీఎస్ శర్మ, డీఎస్పీ శివనారాయణస్వామి, అధికారులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: బాల్యవివాహాల నివారణ అందరి బాధ్యత, దీనిపై అవగాహన కల్పించాలని కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ అన్నారు. సమత స్వచ్ఛంద సంస్థ రూపొందించిన బాల్యవివాహ విముక్తి ప్రచార రథాన్ని సోమవారం ఆయన డీఎస్పీతో కలిసి ప్రారంభించారు. భారత్‌లో 2030నాటికి బాల్యవివాహాలు లేని దేశంగా చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్య అనుగుణంగా పనిచేద్దామన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక, సమత సంస్థ సమన్వయకర్త శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిషన్, ఇతర ఆర్థిక సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి 2.0 చేపడుతున్నామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల్లో రణభేరి 2.0 గోడ ప్రతులు, కరపత్రాలను విడుదల చేసి ఈ నెల 17న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందన్నారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణనాయక్, నాయకులు నారాయణరెడ్డి, మేరీవరకుమారి, హరికృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'నేతన్న భరోసా వెంటనే అమలు చేయాలి'

ఏవో ఖతిజున్‌కుబ్రాకు వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: గత ఏడాది ఆగస్టు 7న తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులందరికీ నేతన్న భరోసా పథకాన్ని అమలు చేసి రూ.25,000ను నగదు జమ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఏమైందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ ప్రశ్నించారు. చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సోమవారం ఆ సంఘం నాయకులు ఆర్డీవో కార్యాలయంలోని ఏవో ఖతిజున్‌కుబ్రాకు వినతిపత్రం అందజేశారు. 200 యూనిట్లను ఉచితంగా అందజేస్తామని, చేనేత జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్న హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు విజయ్‌భాస్కర్, శ్రీనివాసులు, శ్రీధర్, రాజ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు తొలగించారు

స్పందన వందనం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కూరాకుల వీధి నామాలదొడ్డి నుంచి మొహియార్ నగర్ వరకు వ్యర్థాలతో నిండిపోయిన కాలువను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. 'ప్రజావసం కాలువ పాట్లు' శీర్షికన సోమవారం ఈనాడులో ప్రచురితమైన చిత్ర కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. వ్యర్థాలను కాలువలో వేయకుండా దుకాణ యజమానులకు సూచించాలని కమిషనర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

జాతీయ రహదారికి మరమ్మతులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని మలకవేముల క్రాస్ దగ్గర 42వ జాతీయ రహదారిపై ఎట్టకేలకు అధికారులు మరమ్మతులు చేశారు. ఇటీవల రోడ్డుపై గుంతలు పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వీటిపై ఈనాడులో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ఎన్‌ఎచ్‌ఏఈ నరసయ్య సోమవారం మరమ్మతులు చేయించారు.

ప్రహరీ నిర్మించరూ..!

నల్లమాడ మండలంలో సి.బడవాండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉన్న ప్రహరీ శిథిలావస్థకు చేరింది. పాఠశాల ముందు భాగం ధ్వంసమైంది. గేటు సరిగా లేదు. అలాగే చుట్టూ ముళ్లపొదలు ఉండటం, విష సర్పాలు, పశువులు ప్రవేశించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ వేమనారాయణను దృష్టికి తీసుకెళ్లగా ఇది వరకే ప్రహరీ నిర్మించడానికి సర్వ శిక్షా అభియాన్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. -న్యూస్‌టుడే, నల్లమాడ

అల్లుకున్న నిర్లక్ష్యం..

కదిరి పట్టణం బోయరామన్నపల్లి సమీపంలో పచ్చని మొక్కల తీగలు విద్యుత్తు స్తంభానికి అల్లుకున్నాయి. పక్కన సౌర విద్యుత్తు టవర్ ఆనుకుని ఉంది. దగ్గరలోనే నివాసాలు ఇలా ఉంటే సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. పరిసరాల్లో మూగజీవులు, పిల్లలు తిరుగుతుంటారని అధికారులు స్పందించి వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్తుశాఖ ఏఈ చెన్నకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్యను సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగిస్తామన్నారు.
-న్యూస్‌టుడే, కదిరి పట్టణం

మలుపు ప్రమాదానికి పిలుపు

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని బోయరామన్నపల్లి వద్ద రహదారి అధ్వానంగా మారింది. మలుపులో చోదకులు ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. అక్కడే ఉన్న తాగునీటి ట్యాంకు నుంచి వృథా నీరు చేరడంతో గుంతలు, మరోవైపు రోడ్డులో కంకర తేలింది. ఎదురుగా వచ్చే వాహనాలను గమనించకుండా ఏమరుపాటున వస్తే ప్రమాదం జరుగుతుంది. దీనిపై మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. -న్యూస్‌టుడే, కదిరి పట్టణం

నిర్మించారు.. నీరు వదలడం మరిచారు

కదిరి మండల పరిధిలోని జౌకల గ్రామంలో నిర్మించిన పశువుల నీటి తొట్టి నీరు లేక నిరుపయోగంగా ఉండటంతో అంతా చెత్త పేరుకుపోయింది. వేసవిలో పాడి పశువుల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ నిధులతో ఒక్కోదానికి సుమారు రూ. 37 వేల వ్యయంతో కూటమి ప్రభుత్వం నిర్మించింది. కుళాయి ఏర్పాటు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో పోలప్ప దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. -న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

వృథాను అరికట్టండి

తలుపుల మేజర్ పంచాయతీ కొరుగుట్టపల్లిలో సోమవారం విద్యుత్తు శాఖ అధికారులు స్తంభాన్ని నాటారు. భూమిలో ఉన్న పైపులైన్‌ను గుర్తించకుండా పగులగొట్టారు. దీంతో తాగునీరంతా వృథాగా పోతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మతు చేపట్టి తాగునీటిని ఎప్పటిలా సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడు దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతు చేపడతామన్నారు. -న్యూస్‌టుడే, తలుపుల

పూల వ్యాపారి అదృశ్యంపై ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న పూల వ్యాపారి ఖాదర్‌బాషా ఈనెల 7 నుంచి కనిపించడంలేదని అతడి భార్య సిరన్ తాజ్ ధర్మవరం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మద్యానికి అలవాటు పడ్డ అతడిని ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యం పొందుతూ ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఒకటో పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలని రూరల్ సీఐ నాగేంద్ర తెలిపారు. మండలంలోని వంకమద్ది రోడ్డు వద్ద చోదకులకు అవగాహన కల్పించారు. శిరస్త్రాణం తప్పక ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై క్రిష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శిరస్త్రాణంపై చోదకులకు అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ నాగేంద్ర

సమ్మె విజయవంతానికి పిలుపు

ద్విచక్ర వాహన ర్యాలీ చేస్తున్న సంఘాల నాయకులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా చట్టాలను అమలు చేస్తోందని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ, మున్సిపాలిటీ కార్మిక, అంగన్‌వాడీ యూనియన్ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సోమవారం ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్‌ఖాన్, పెద్దన్న, మారుతి, నాగరాజు, అరుణ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

కోర్టు సముదాయ స్థల పరిశీలన

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి కోర్టు సముదాయం కోసం సీనియర్ సివిల్‌జడ్జి జయలక్ష్మి, న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. బాహ్యవలయ రహదారికి సమీపంలోని కదిరి రెవెన్యూ గ్రామం సర్వేనంబరు 01లో భూమిని న్యాయవాదులు, రెవెన్యూ అధికారులతో కలిసి న్యాయమూర్తి పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌడప్ప, సురేంద్ర, న్యాయవాదులు, తహసీల్దార్ రెడ్డిశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల సలహాలు పాటించాలి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలని వైద్యాధికారి బాలాజీ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమంలో భాగంగా 58 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు చేయగా, 15 మందికి మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగలక్ష్మి, పీహెచ్ఎన్ రామతులసి, సూపర్‌వైజర్ రాధమ్మ, ల్యాబ్‌టెక్నీషియన్ విజయ్‌కుమార్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మమాంబ ఉత్సవాల ఏర్పాట్లు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: తిమ్మమాంబ మహాశివరాత్రి జాగరణ మహోత్సవాల ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే ఆలయ పరిసర ప్రాంతాలలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నారు. బస్సుల కోసం గుట్టలను తొలగించి చదును చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

రెవెన్యూ క్లినిక్‌లో 26 అర్జీలు

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ ఏవో ఖతిజున్‌కుబ్రా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు 6, ఇతర సమస్యలపై 20 అర్జీలు వచ్చాయన్నారు. రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన ఆరు రెవెన్యూ సమస్యల్లో మూడింటిని వెంటనే పరిష్కరించామని ఆర్డీవో మహేశ్ తెలిపారు.

శాంతిభద్రతలపై దృష్టి సారించాలి: సీఐ

బుక్కపట్నం: గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలపై దృష్టి సారించాలని సీఐ సురేష్ తెలిపారు. బుక్కపట్నం పోలీసు స్టేషన్‌ను సోమవారం సాయంత్రం సీఐ ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఎవరెవరు ఉన్నారని ఆరా తీసి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలిచ్చారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా పర్యటించాలన్నారు. సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలపాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగ సమస్యలు అసెంబ్లీలో చర్చించాలి'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలని, ఎన్నికల హామీ మేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి రాజా డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలోని ఏవో ఖతిజున్‌కుబ్రాకు ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలని, నిరోద్యగ భృతి రూ.3,000లను వెంటనే చెల్లించాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎంపిక

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గం కమిటీ అధ్యక్షుడిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ప్రధానకార్యదర్శిగా ముబారక్, ఉపాధ్యక్షుడిగా రెడ్డి భాస్కర్, గౌరవాధ్యక్షుడిగా రాంప్రసాద్, ట్రెజరీగా అనిల్‌లను, మహిళా సెక్రటరీగా జాస్మిన్‌ను నియమించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు అలీ, ధనుంజయ, అంజినేయులు, ద్వారకా తదితరులు పాల్గొన్నారు.

యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

తాడిమర్రి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతుల పంట పొలాలకు ఎంతగానో ఉపయోగపడే ఉబలైజేషన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శేఖర్‌నాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో యాప్‌పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ విధానంలో కూలీల కొరతను పూర్తిగా నివారించవచ్చన్నారు.

నకిలీ పాసుపోర్టుపై డీఎస్పీకి ఫిర్యాదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ప్రాంతంలో నకిలీ పాసుపోర్టులు తయారు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అభ్యుదయ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ ఫోరమ్ ఛైర్మన్ రామాంజనమ్మ సోమవారం కదిరి డీఎస్పీ శివనారాయణస్వామికి ఫిర్యాదు చేశారు. గుంటూరుకు చెందిన ఓ మహిళ నల్లచెరువు మండలవాసిగా ఆధార్, రేషన్‌కార్డుల ఆధారంగా చిరునామాలు సృష్టించి నకిలీ పాస్‌పోర్టును తయారుచేసినట్లు డీఎస్పీకి తెలియజేశారు.

ఆగిన మట్టి తవ్వకం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నానికి సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద కొండలో మట్టితవ్వకాలను ఆపేశారు. ఈనాడులో సోమవారం 'కొండలో మట్టి దొంగలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై తహసీల్దార్ నరసింహులు స్పందించి అక్కడికి వెళ్లి పరిశీలించారు. మట్టి తవ్వకం జరిగిందని, తాము వెళ్లేటప్పటికి కొండవద్ద ఎలాంటి వాహనాలు లేవన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

పొదుపు సంఘం... ఉపాధికి ఊతం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలు మహిళల ఉపాధికి ఊతంగా నిలుస్తున్నాయి. ఇంటిపనులకే పరిమితమైన గృహిణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కుటుంబ భారాన్ని మోయడంలోనూ భాగస్వాములు అవుతున్నారు. పొదుపు సంఘంలో సభ్యులుగా చేరిన అతివలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.

మరికొందరికి పని కల్పిస్తా..

మాది గజ్జల రెడ్డిపల్లి. మొదట్లో భర్త శివకు వ్యాపారంలో తోడుగా ఉన్నా. సంఘంలో చేరిన తరువాత సొంతంగా వ్యాపారం చేయాలన్న ఆలోచన కలిగింది. ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ నినాదంతో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమం ఆకట్టుకుంది. దీంతో జనపనారతో తయారుచేసే సంచుల గురించి తెలుసుకొని తునిలో 20 రోజులపాటు శిక్షణ పొందాను. ఇతర ప్రాంతాల నుంచి ముడిసరకు కొనుగోలు చేసి ఆరునెలల నుంచి కదిరిలో తయారీ ప్రారంభించాను. వీటి పట్ల ఇటీవల జనం ఆసక్తిని చూపుతున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో సగానికిపైగా విక్రయించాం. వీటికి మంచి డిమాండు ఉండటంతో కదిరిలో వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పించవచ్చు అని నమ్మకం ఏర్పడింది. - సరళ, గజ్జలరెడ్డిపల్లి

వ్యాపారాన్ని విస్తరించా..

మాది కుటాగుళ్ల. నేను బి.కాం. పూర్తి చేశాను. వ్యవసాయ ఆధారిత కుటుంబం. భర్త సేద్యంతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేస్తారు. ఇంటిపనులు చేసుకుంటూ పొదుపు సంఘంలో చేరిన వెంటనే రూ. 5వేల అప్పుతో దుస్తుల వ్యాపారం మొదలుపెట్టాను. వ్యాపారాన్ని క్రమంగా విస్తరించుకుంటూ ప్రత్యేకంగా గదిని నిర్మించుకుని, రెండు లక్షల రూపాయల దుస్తులను సమకూర్చుకున్నాను. కుటుంబ పోషణలో భర్తకు తోడుగా నిలుస్తూ ముగ్గురు కుమార్తెల చదువుకు ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నాను. ఉద్యోగం కంటే ఇంటి వద్దే ఉపాధిని పొందేందుకు సంఘం దోహదపడింది.
- నాగరత్న, కుటాగుళ్ల

జాతీయస్థాయి కరాటేలో కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటినట్లు మాస్టర్ షేక్షావలి వెల్లడించారు. ఈనెల 8న మక్తల్‌లో జరిగిన పోటీల్లో అండర్-14 విభాగంలో సత్తాచాటి విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. వైట్‌బెల్ట్ విభాగంలో బ్లూమూన్ పాఠశాల విద్యార్థి విష్ణువర్ధన్, వైట్, బ్రౌన్, బ్లాక్ బెల్టుల విభాగాల్లో వరుసగా డింబుశ్రీ, యశ్వంత్, రాజేష్‌లు, బ్లాక్‌బెల్టు విభాగంలో నారాయణ పాఠశాల విద్యార్థి ప్రజ్ఞేష్ విజయం సాధించారు. ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని హారికశ్రీజ ప్రతిభ చాటింది.

● హైదరాబాదు ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటేలో కదిరి విద్యార్థులు 9ఏళ్ల కటాస్ విభాగంలో అసద్ బంగారుపతకం, 12ఏళ్ల విభాగంలో భవిష్య, ఏడేళ్ల విభాగంలో ప్రేక్ష, 13ఏళ్ల విభాగంలో లక్ష్మీప్రసన్న, భవ్యశ్రీ బంగారు పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ అక్బర్‌వలి తెలిపారు.

పతకాలను చూపుతున్న విజేతలు

ధర్మవరం విద్యార్థి..

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 8వ తేదీన హైదారాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 5వ ఇంటర్‌నేషనల్ కరాటే పోటీల్లో ధర్మవరానికి శశికుమార్‌రెడ్డి అనే విద్యార్థి రెండు విభాగాల్లో స్వర్ణ, వెండి పతకాలను కైవసం చేసుకున్నట్లు సోమవారం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ సీవీ శేషు వెల్లడించారు.

కుటుంబ సర్వే సక్రమంగా చేపట్టాలి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కుటుంబ సర్వేను సక్రమంగా చేయాలని తహసీల్దార్ నరసింహులు వెల్లడించారు. బుక్కపట్నం ఎస్సీ కాలనీలో సోమవారం సాయంత్రం సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టగా, తహసీల్దార్ పర్యవేక్షించారు. అంశాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని తహసీల్దార్ సూచించారు. ఒక్కో కుటుంబానికి సంబంధించి 38 అంశాలను సర్వేలో నమోదు చేస్తున్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నరసింహులు

ఈనాడు శ్రీకాకుళం

మంగళవారం ఫిబ్రవరి 10, 2026

కంచిలి మండలం మండపల్లి వద్ద సిద్ధమైన తేనె ఫ్రేమును చూపుతున్న రైతు

ఉద్దానంలో తేనెలూరు..!

కొబ్బరి, జీడితోటల్లో అంతర పంటగా సాగు

న్యూస్‌టుడే, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలో యువత తేనె సాగుపై దృష్టి సారించారు. ఉద్దానం, గిరిజన, మైదాన ప్రాంతాల్లో నిరుద్యోగం కారణంగా ఎక్కువ మంది దీనిపై ఆధారపడుతున్నారు. ఉద్దానంలోని కొబ్బరి, జీడి తోటల్లో తేనె పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే అదనపు ఆదాయం సమకూరుతోంది. దీనికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తోంది.

భలే గిరాకీ

- మహేంద్రగిరులు, ఉద్దానంలోని కొబ్బరి తోటల మధ్య జీడి, మామిడి, చింత, కుంకుడు ఇతర పంటల పూత సమయంలో తేనె దిగుబడి ఎక్కువగా ఉంటుంది. నవంబరు నుంచి మార్చి వరకు అధికంగా లభిస్తుందని పెంపకందారులు తెలిపారు. పెట్టెల నుంచి వారానికి ఒకసారి సేకరిస్తారు.
- త్రికోణాకారపు పెట్టెల నుంచి కిలో వరకు.. శ్లాబు మాదిరిగా ఉండే వాటి నుంచి ఒకటిన్నర కిలోల వరకు లభిస్తోంది. ఎకరం తోటలో పదికి పైగా పెట్టెలు పెట్టుకునే అవకాశం ఉంది. నెలకు సుమారు 40 నుంచి 60 కిలోల వరకు తేనె లభిస్తోంది.
- స్థానికంగా కిలో రూ.1,600 నుంచి 1,800 వరకు ధర పలుకుతోంది. కుంకుడు తేనె రూ.2 వేలకు పైగా అమ్ముడుపోతోంది. నెలకు 50 కిలోల చొప్పున విక్రయిస్తే రూ.90 వేల వరకు అదనపు ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. కుంకుడు తేనె లభిస్తే మరింత సొమ్ము ఆర్జించొచ్చు. దీన్ని ఆయుర్వేద మందులు, ఆరోగ్యం కోసం ఎక్కువగా వినియోగిస్తారు.

అదనపు ఆదాయం.. మా సోదరులతో కలిసి వ్యవసాయం చేస్తున్నా. పదేళ్లకు పైగా తేనె సాగులో అనుభవం ఉంది. పంట పొలాల్లో పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే అదనంగా ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వం నుంచి శిక్షణ తీసుకున్నా. రాయితీలు ఉపయోగించుకుంటున్నాం. – దిక్కల పార్వతీశం, మండపల్లి

యువత, మహిళలకు మేలు..

ఎకరా పొలంలో తేనె సాగుకు 8 పెట్టెలు ఇస్తున్నాం. ఒక పెట్టె ఖరీదు రూ.2 వేలు కాగా 40 శాతం రాయితీపై రూ.800కు అందజేస్తున్నాం. రాణి, ఇతర ఈగల్ని అంతే మొత్తానికి సమకూరుస్తున్నాం. యువత, మహిళలు, సన్నకారు రైతులు అదనపు ఆదాయం కోసం సద్వినియోగం చేసుకోవాలి.

– రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి, శ్రీకాకుళం

వైభవం.. వాసుదేవుని బ్రహ్మోత్సవం

మందసలో వాసుదేవ పెరుమాళ్ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. యాగశాలలో సోమవారం అగ్ని ప్రతిష్ఠ చేశారు. దేవదేవుడి కల్యాణ కబురు దేవతలకు చెప్పడానికి గరుత్మంతుడిని దేవలోకాలకు పంపించే ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. గరుడ పూజ అనంతరం హనుమద్వాహనంపై వాసుదేవుడు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం శేషవాహనంపై ఊరేగించారు. సంగీత విభావరి అలరించింది. – న్యూస్‌టుడే, మందస

వంశధార కుడి కాలువకు నీటి విడుదల

వేసవి ప్రారంభంలో చెరువులు నింపడానికి.. పశువుల తాగునీటి అవసరాలు తీర్చడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. వంశధార జలాశయం నుంచి అనుసంధాన కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద ఒక గేటు ఎత్తి కుడి ప్రధాన కాలువలోకి సోమవారం నీరు విడుదల చేశారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం 3.67 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డెడ్ స్టోరేజీ 2.67 టీఎంసీలు కాగా ఎస్‌ఈ రామచంద్రరావు ఆదేశాల మేరకు ఒక టీఎంసీ నీరు విడిచిపెట్టనున్నట్లు హిరమండలం వంశధార కన్‌స్ట్రక్షన్ డివిజన్ ఈఈ బి.రవీంద్ర తెలిపారు. – న్యూస్‌టుడే, హిరమండలం

ఊరెళ్లాలంటే.. రాళ్ల పరీక్ష దాటాలి..!

లావేరు మండలం వేణుగోపాలపురం నుంచి రణస్థలం వెళ్లే రోడ్డు ఇది.. దశాబ్దాలుగా మట్టి రోడ్డులోనే గ్రామస్థులు రాకపోకలు సాగించారు. వీరి కష్టాలను చూసిన కూటమి ప్రభుత్వం 2.20 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. 2024 డిసెంబరులో పనులు ప్రారంభించారు. గతేడాది మార్చిలో మెటల్ వేశారు. గుత్తేదారుకు బిల్లులు రాక సగంలోనే పనులు నిలిపేశారు. రోడ్డంతా రాళ్లు తేలి కనీసం నడిచేందుకు వీలులేకుండా పోయింది. ద్విచక్ర వాహనాలు పాడవుతున్నాయని వాపోతున్నారు. పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్‌శాఖ ఏఈఈ పోలినాయుడు వద్ద తెలిపారు. – న్యూస్‌టుడే, లావేరు

రైతేరాజు

- లాభసాటి పంట..సారికంద
- కొక్కెర వ్యాధి..నాటుకోడికి ప్రాణగండం
- చోడి సాగుకు ఇదే అనుకూలం

6లో

కావాలి.. రైజింగ్ స్టార్లు

రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమంలో క్రమశిక్షణతో చదివి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని డీఈవో రవిబాబు సూచించారు. గారలోని సమీకృత సంక్షేమ వసతి గృహంలో సోమవారం రైజింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకాకుళం, గార, ఎచ్చెర్ల, పొందూరు, లావేరు, పోలాకి, రణస్థలం, సరుబుజ్జిలి, జి.సిగడాం మండలాల పరిధిలోని 27 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో వెనకబడిన 180 మంది డి-గ్రేడ్ విద్యార్థులను ఇక్కడికి తీసుకొచ్చారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదివిస్తారు. 30 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. – న్యూస్‌టుడే, గార

ఉద్యోగ క్యాలెండర్‌పై శాసనసభలో చర్చించాలి

ఉద్యోగ క్యాలెండర్‌పై శాసనసభ సమావేశాల్లో చర్చించాలని.. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి ఇస్తామని ప్రకటన చేసి విస్మరించారని ఆక్షేపించారు. హామీలు నెరవేర్చకుంటే మంత్రులు, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)

సిక్కోలు ప్రగతి పయనం..

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

సిక్కోలు ప్రగతి పయనం కొన్ని రంగాల్లో ముందుకు, మరికొన్ని అంశాల్లో వెనక్కి అన్నట్లు సాగుతోంది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వనరుల్ని సద్వినియోగం చేసుకుంటూ పురోగతి కనిపిస్తున్నా.. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం వంటి అంశాల్లో ఆశించిన ఫలితాలు రావడం లేదు. పరిష్కార మార్గాలున్నా అధిగమించలేని పరిస్థితి నెలకొంది. అమరావతిలో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెనకబాటు రూపుమాపేలా పని చేయాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.



వ్యవసాయంలో 'ఏ' ప్లస్

- వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 90 స్కోరుతో 'ఏ' ప్లస్ గ్రేడ్, రాష్ట్రంలో ఐదో స్థానం

కారణం: జిల్లాలో సాగునీటి వనరుల్ని సక్రమంగా వినియోగించడం, సుదీర్ఘ తీరంలో చేపల వేట, ఆక్వా సాగులో ప్రగతి.

ఇలా చేయాలి: జిల్లా రైతాంగం వాణిజ్య, ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలి. చేపల వేటకు ఆధునిక జెట్టీలు, హార్బర్లు నిర్మించాలి. వ్యవసాయ ఉత్పత్తుల్లో ఎగుమతులు పెరగాలి.

నైపుణ్యంలో నంబర్ వన్..

- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాల కల్పనలో మొదటి స్థానం

కారణం: నిరుద్యోగ యువతకు నిపుణులతో నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఎలక్ట్రికల్, నిర్మాణ రంగం, హ్యాండ్ క్రాఫ్ట్, ప్లంబింగ్, టెలికాం, రవాణా రంగాల్లో 32 సెక్టార్లలో ప్రగతి మెరుగ్గా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6,412 మంది నమోదు చేసుకున్నారు.

ఇలా చేయాలి: నిరుద్యోగులకు మెరుగైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలి. స్థానికంగా ఉపాధి కల్పిస్తే ఆర్థికంగా స్థిరపడగలరు.

సేవలు అందేలా..

- సేవా రంగంలో 92 స్కోర్‌తో 'ఏ' ప్లస్ గ్రేడ్ కలిగి 13వ స్థానం.

కారణం: జిల్లా పరిధిలో 16వ నంబరు జాతీయ రహదారి, రైల్వే స్టేషన్లు ఉండటంతో రవాణా బాగుంది. ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలు ఇందుకు దోహదపడుతున్నాయి.

ఇలా చేయాలి: ఆధ్యాత్మిక కేంద్రాలకు రవాణా సౌకర్యం అనుసంధానించాలి. బీచ్‌లు, శాలిహుండం, తేలుకుంచి, తేలినీలాపురం పక్షుల విడిది తదితర పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి.

అడుగులు పరిశ్రమల వైపు..

- పారిశ్రామిక రంగంలో 85 స్కోర్‌తో 'ఏ' గ్రేడ్‌తో పదో స్థానం

కారణం: పైడి భీమవరం పారిశ్రామిక వాడ నుంచి భారీగా ఎగుమతులు, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు

ఇలా చేయాలి: మూలపేట పోర్టుకు అనుబంధంగా ఉన్న ఐదు వేల ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించాలి. ఔత్సాహికులకు ప్రోత్సాహకాలివ్వాలి. మిగులు భూముల్లో మౌలిక వసతులు కల్పిస్తే పారిశ్రామికంగా ఉపాధి పుంజుకుంటుంది.

వీటిలో వెనకబాటు..

- **జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ):** 19 నుంచి 20వ ర్యాంకుకు పడిపోయింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.43,403 కోట్లతో ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.47,663 కోట్లతో 20వ ర్యాంకు వచ్చింది.
- **తలసరి ఆదాయం:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,66,921 కలిగి 26వ ర్యాంకులో నిలవగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1,80,971 అదే ర్యాంకులో కొనసాగుతోంది. రాష్ట్రంలో అట్టడుగు నుంచి మూడో స్థానంలో నిలిచింది.
- **అక్షరాంధ్ర కార్యక్రమం:** పథకం అమల్లో జిల్లా వెనకబడి 22వ స్థానంలో నిలిచింది. 729 సచివాలయాల పరిధిలో 11,207 వాలంటీర్లు లక్ష్యంగా వీటిలో 9,709 రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 1,12,071 అక్షరాస్యులను చేయాలని నిర్దేశించుకోగా 87,092 మందే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

చెట్టూ.. చెట్టూ.. షాక్ కొట్టకే..

ఓ చింతచెట్టుకు అమర్చిన విద్యుత్తు మీటరును చూడండి.. మందస మండలం బూరుసాయి గ్రామంలో తాగునీటి బావిలో మోటారుకు విద్యుత్తు సరఫరా కోసమని ఇలా అమర్చి వదిలేశారు. వర్షాలు పడినప్పుడు, చిన్నపిల్లలు చెట్టును తాకితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా స్పందన లేదు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. మీటరు ఏర్పాటుకు ప్రత్యామ్నాయం లేక చెట్టుకు అమర్చామని ఏఈ వెంకటరమణ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

ఉగ్గబెట్టుకోవాల్సిందే..!

అక్కరకు రాని సామూహిక మరుగుదొడ్లు

న్యూస్‌టుడే పరిశీలన

న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, ఆమదాలవలస పట్టణం, శ్రీకాకుళం నగరం

ఆరుబయట మలమూత్ర విసర్జన నివారించడం.. స్వచ్ఛతే లక్ష్యంగా పురపాలక సంఘాల్లో చేపట్టిన కార్యాచరణ ఫలితమివ్వడం లేదు. పట్టణాల్లో సామూహిక మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అక్కడి పరిసరాలు అధ్వానంగా ఉన్నా పట్టించుకునే వారు కరవయ్యారు. పలాస, ఇచ్ఛాపురం, ఆమదాలవలస, శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ పనులపై వచ్చేవారు కాలకృత్యాలు తీర్చుకోవడానికి అవస్థలు తప్పడం లేదు.

పలాసలో నిరుపయోగంగా సామూహిక మరుగుదొడ్లు

సూచిక: ➡ పురపాలక సంఘం ▼ వార్డులు ● సామూహిక మరుగుదొడ్లు

నిర్వహణ కరవు

➡ పలాస-కాశీబుగ్గ ▼ 31 ● 2

2015-16లో కాశీబుగ్గలో శ్మశానవాటిక పక్కన, పలాసలో ఎర్రచెరువు సమీపంలో స్వచ్ఛాంధ్ర మిషన్ నిధులు రూ.8 లక్షలతో నాలుగు చొప్పున సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. నీటి సదుపాయం కల్పించకపోవడం, నిర్వహణ బాధ్యత ఎవరికీ అప్పగించకపోవడంతో ప్రారంభించిన కొద్ది రోజులకే మూతపడ్డాయి. సామూహిక మరుగుదొడ్లను పరిశీలించి వినియోగించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఇ.శ్రీనివాసులు తెలిపారు.

స్వచ్ఛత కనుమరుగు

ఇచ్ఛాపురం పట్టణంలో 8 చెరువు గట్లు, కస్పా వీధి, ఏఎస్‌పేట, బెల్లుపడ కాలనీ, రత్తకన్న, లాలాపేట, గాంధీనగర్, కొండపోలమ్మ కాలనీ ప్రాంతాల్లో ఆరుబయట మలవిసర్జన కొనసాగుతోంది. స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తామని కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు.

➡ ఇచ్ఛాపురం ▼ 23 ● 01

ప్రారంభమెప్పుడో ?

➡ శ్రీకాకుళం ▼ 50 ● 25

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి డే అండ్ నైట్ కూడలి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద మహిళల కోసం రూ.10 లక్షలతో పింక్ టాయిలెట్లు నిర్మించారు. వినియోగంలోకి తీసుకురాకపోవడంతో వృథాగా ఉన్నాయి. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆయా ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన కొనసాగుతోంది.

వినియోగానికి దూరం

➡ ఆమదాలవలస ▼ 23 ● 16

కొన్ని వార్డుల్లో సామూహిక మరుగుదొడ్ల నిర్వహణను వైకాపా పాలనలో పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. పంతులుపేట, ఊసవానిపేట, చింతా, వెంకయ్యపేట, లెప్రసీ కాలనీ, కాంద్రపేట, మెట్టక్కివలస ప్రాంతాల్లో పూర్తిగా పాడయ్యాయి. మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ టి.రవి తెలిపారు.

కన్ను పడితే కొండ మాయం..!

ఖజానాకు తూట్లు పడుతున్నా చర్యలు శూన్యం

న్యూస్‌టుడే, బూర్జ

అక్రమార్కుల కన్ను పడితే కొండలు, గుట్టలు, సాగునీటి కాలువ గట్లు మాయమవుతున్నాయి. అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలు జరుగుతున్నా అధికారులకు పట్టడం లేదు. ప్రకృతి వనరులు ధ్వంసమవుతున్నా చూస్తూ ఉండటం చర్చనీయాంశంగా మారింది.

బూర్జ మండలం అప్పలపేట పంచాయతీ పరిధి బూర్జమానుగూడ వద్ద కొండ, గోపీదేవిపేట సమీపంలో ఓనిగెడ్డ ఆనకట్ట గట్టు, చీడివలస వెనక కొండ దిగువ, కొల్లివలస గురుకులాన్ని ఆనుకుని కాలువ గట్టు, ఉప్పినివలస, వైకుంఠపురం, కొరగాం, కటకమయ్యపేట పరిధిలో కొండల్ని కొందరు యంత్రాలతో తవ్వేస్తున్నారు. గ్రావెల్‌ను ట్రాక్టర్లలో తరలిస్తూ ఖజానాకు గండి కొడుతున్నారు. అక్రమార్కులు రూ.లక్షలు ఆర్జిస్తున్నారు.

బూర్జమానుగూడ వద్ద అక్రమ తవ్వకాలతో రూపు కోల్పోయిన కొండ

పర్యావరణానికి విఘాతం

బూర్జమానుగూడ చేరుకునే రహదారిని ఆనుకుని రాత్రి, పగలు తేడా లేకుండా గనులు, అనుమతులున్నాయంటూ గ్రావెల్ తరలిస్తున్నారు. కొండ పరిసరాల్లో మొక్కల్ని అడ్డగోలుగా తొలగిస్తూ పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. కొల్లివలస, చీడివలస రెవెన్యూ పరిధిలో వంశధార-నాగావళి నదుల అనుసంధాన కాలువ గట్టునీ వదలడం లేదు. ఉప్పినివలస, వైకుంఠపురం, కొరగాం, తమ్మినాయుడుపేట పరిధిలో కొండల్ని కొల్లగొడుతున్నారు.

నిబంధనల ఉల్లంఘన

డొంకలపర్త, తుడ్డలి, అప్పలపేట, టీఆర్‌రాజుపేట, కొల్లివలస, తదితర గ్రామాల పరిధిలో లేఅవుట్ల కోసం పంట పొలాలకు నీరందించే సాగునీటి పిల్ల కాలువలను కప్పేస్తున్నారు. కాలువలు, చెరువులు, ప్రభుత్వ భూముల్లో మట్టిని యంత్రాలతో తవ్వేసి ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ట్రాక్టర్ మట్టి రూ.800 నుంచి రూ.వెయ్యి, గ్రావెల్ రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. బహిరంగంగా దందా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

అనుమతులు ఇవ్వలేదు..

గ్రావెల్, మట్టి, ఇసుక తరలించడానికి అనుమతులు ఇవ్వలేదు. ఇటీవల వైకాపా కార్యకర్తలు అనుమతులు కోరగా నిరాకరించాం. రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ భవనాలు, ఆలయాల నిర్మాణానికి అనుమతి మేరకు తీసుకెళ్లొచ్చు. అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకుంటాం. వాహనాలను సీజ్ చేస్తాం.

– వైవీ పద్మావతి, తహసీల్దారు, బూర్జ

పునరుద్ధరణ పనులకు రూ.2.03 కోట్లు మంజూరు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని అరసవల్లిలో రహదారులు, సీసీ కాలువల పునరుద్ధరణకు రూ.2.03 కోట్ల నిధులను ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పనులు ప్రారంభిస్తామని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకర్ తెలిపారు.

నైపుణ్యం.. బంగారు భవితకు శ్రీకారం

న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థుల నైపుణ్యాల మెరుగుకు వృత్తి విద్యా కోర్సులు దోహదపడుతున్నాయి. 2017లో తెదేపా హయాంలో ఈ పథకం ప్రవేశపెట్టినా వైకాపా పాలనలో అంతగా ప్రాధాన్యమివ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల్లో మళ్లీ ఈ కోర్సులు నడిపిస్తున్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రశ్నపత్రాలు ఇచ్చి ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేస్తున్నారు. ఈ ఏడాది ఆరు నుంచి 10వ తరగతి వరకు వృత్తి విద్యాకోర్సులు ప్రవేశపెట్టి శిక్షణ ఇస్తున్నారు.

- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జిల్లాలో 41 జడ్పీ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. వాటితోపాటు కేజీబీవీలు, ఆదర్శ బడులు కలిపి మొత్తం 70 పాఠశాలల్లో వృత్తి విద్యా బోధన అందిస్తున్నారు. ఆరోగ్య విద్య, బ్యూటీనెస్, హ్యాండ్ ఎంబ్రాయిడింగ్, కుట్టు మిషన్, అల్లికలు, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇతర 14 ట్రేడుల్లో కోర్సులు అమలు చేస్తున్నారు. 9 వేల మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

'పాఠశాలల్లో వివిధ వృత్తి విద్యా కోర్సులు బోధించడం మంచి పరిణామం. 9, 10 తరగతిలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ ట్రేడ్‌లో శిక్షణ తీసుకున్నాను. ఇంటర్మీడియట్‌లో కూడా ఇదే కోర్సులో జాయిన్ అవ్వాలని అనుకుంటున్నాను' అని కరకవలస జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రావ్య తెలిపింది.

'విద్యార్థినులు కోర్సులను శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. వారి భవితకు ఈ నైపుణ్యాలు ఎంతగానో తోడ్పాటును అందిస్తాయి' అని సమగ్ర శిక్షా ఏఎంవో సుధాకర్ తెలిపారు.

(c) eenadu

విన్నారు.. పరిష్కారానికి హామీ ఇచ్చారు

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీ కోసం'లో డీఆర్వో లక్ష్మణ మూర్తి, ఎస్‌డీసీ జయదేవి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖల నుంచి 145 వినతులు అందాయి.

సమస్య తెలుసుకుంటున్న డీఆర్వో లక్ష్మణమూర్తి

● దివ్యాంగ కోటాలో జిల్లా గ్రంథాలయంలో ఖాళీగా ఉన్న వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు మూగ, చెవిటి సంఘ నాయకులు కోరారు.

● శ్రీకాకుళం నగర కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పనివేళల్లో మార్పులు చేయడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులు కె.సోమసుందరరావు, ప్రసాదరావు కార్యక్రమంలో వినతి అందించారు. జనవరి 21 నుంచి కనీస సమాచారం లేకుండా పనివేళలు మార్చారని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

● దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగ క్షేత్రంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సమస్యలు లేకుండా చూడాలని శ్రీముఖలింగేశ్వర దేవస్థాన అర్చక సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు నాయుడుగారి రాజశేఖర్ కోరారు. లింగోద్భవ సమయంలో శాశ్వత ధర్మకర్త మహారాణి కల్యాణి గజపతి వచ్చే సమయంలో గుంపులు గుంపులుగా భక్తులు ప్రవేశించి నిబంధనలు అతిక్రమిస్తున్నారని తెలిపారు. చక్రతీర్థ స్నానాలకు వెళ్లే రహదారి ఆక్రమణకు గురి కావడంతో తొక్కిసలాట జరిగే సంభవించే అవకాశం ఉందన్నారు.

● వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు ఎస్పీ కె.వి.రమణ హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొని 53 అర్జీలు స్వీకరించారు. నేరుగా సంబంధిత స్టేషన్ అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

దృష్టి సారించండి.. పనులు పూర్తి చేయండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను సమయానికి సాధించేందుకు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్‌తో పాటు ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎంఎస్ఎంఈ పార్కుతో సహ ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ వంద రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలకు సంబంధించి జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

వీసీలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

జీజీహెచ్‌లో దంత వైద్య నిపుణుడి నియామకం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దంత వైద్య విభాగానికి మోక్సిల్లో ఫేషియల్ సర్జన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈనాడులో చేసే'దంత' వైద్యమే' శీర్షికన ప్రచురించిన కథనానికి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. జీజీహెచ్‌లో సంబంధిత సర్జన్ లేకపోవడంతో

స్పందనకు వందనం

కేసులను విశాఖపట్నం కేజీహెచ్‌కు సిఫార్సు చేసేవారు. ప్రస్తుతం సర్జన్‌ను డిప్యూటేషన్‌పై ప్రభుత్వం నియమించడంతో దంత సర్జరీలు అందుబాటులోకి రానున్నాయి. సోమవారం విధుల్లో చేరిన డా.రమేష్‌నాయుడిని సూపరింటెండెంట్ ప్రొ.లుకలాపు ప్రసన్నకుమార్ తదితరులు అభినందించారు.

డా.బలగ రమేష్‌నాయుడు

నేవీ విశ్రాంత అధికారి ఇంట్లో చోరీ

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని పీఎన్‌కాలనీ రెండో లైనులో భారీ చోరీ జరిగింది. విశ్రాంత నేవీ అధికారి ఏపీ రత్నం ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు ఐదు తులాల బంగారం, అరకిలో వెండితోపాటు ఎలక్ట్రానిక్ వస్తువులు ఎత్తుకెళ్లారు. రెండోపట్టణ ఎస్సై లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి యజమాని రత్నం కుటుంబసభ్యులతో కలిసి గత నెల 24న బెంగళూరులో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్లారు. గుర్తించిన దొంగలు కిటికీ గ్రిల్స్ ద్వారా లోపలికి ప్రవేశించి బీరువాలోని సొత్తును కాజేశారు. పక్క ఇంట్లో నివాసముంటున్న శ్రీనివాసరావు సోమవారం ఉదయం గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు అక్కడి నుంచే ఇంటి యజమానికి ఫోన్లో సమాచారం ఇచ్చారు. బాధితులు బెంగళూరు నుంచి వచ్చిన తరువాత ఎంత చోరీకి గురైందో వెల్లడిస్తామని తెలిపారు.

ఇంట్లో చిందరవందరగా పడేసిన వస్తువులు

నిద్రమాత్రలిచ్చి దొంగతనం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాసకు చెందిన ఎం.ప్రేమకుమారి అనే వృద్ధురాలికి నిద్ర మాత్రలిచ్చి నగదు, బంగారం చోరీ చేసిన కేసులో పలాస మండలం శాసనాం గ్రామానికి చెందిన ఎం.గణేష్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ సోమవారం వెల్లడించారు. ప్రేమకుమారి ఒంటరిగా ఉంటుంది. ఆమె వద్ద నగదు, బంగారం ఉందని తెలుసుకొని అదే ప్రాంతంలో ఉంటున్న ఇద్దరు బాల నేరస్థులతో కలిసి గణేష్ పథకం వేశాడు. అందులో భాగంగా ఈ నెల 7న ఆమెకు శీతల పానీయంలో నిద్ర మాత్రలు కలిపి ఇచ్చారు. ఆమె మత్తులో ఉండటంతో ఇంట్లోని పెట్టెల్లో ఉన్న రూ.2.50 లక్షల నగదు, రూ.30 వేలు విలువ చేసే బంగారం ఆభరణాలు చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. కాశీబుగ్గ సీఐ రామకృష్ణ పాల్గొన్నారు.

లాభసాటి పంట.. సారికంద..!

శ్రీముఖలింగంలో నాటేందుకు సిద్ధంగా ఉన్న సారికంద విత్తనాలు

జలుమూరు, న్యూస్‌టుడే: దుంప జాతి పంటల్లో ఎక్కువగా వాడేది సారికంద ఒకటి. జిల్లాలోని జలుమూరు మండలం శ్రీముఖలింగంలో అధికంగా పండిస్తారు. చల్లని వాతావరణంలో నాట్లు వేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని రైతు రమేష్ పండా పేర్కొన్నారు. 15 ఏళ్లుగా సాగుచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 60 సెంట్ల విస్తీర్ణంలో వేశామన్నారు. బరంపురం, అక్కురాపల్లి తదితర ప్రాంతాల నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తామన్నారు. ● పొలం మెత్తగా దుక్కిచేయడం, బోదులు తయారు చేయడం, విత్తనాలు నాటడం, ఎరువులు, పంట చేతికి అందేవరకు ఎకరాకు రూ.50 వేలు వరకు పెట్టుబడి అవుతుంది. మే చివరినాటికి పంట చేతికి అందుతుంది. 60 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కిలో రూ.20 చొప్పున విక్రయిస్తే. రూ.1.20 లక్షల వరకు ఆదాయం వస్తుంది. పెట్టుబడి మినహా రూ.70 వరకు ఆదాయం వస్తుందన్నారు. ● జిల్లాలో 450 ఎకరాల వరకు పంట సాగు చేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ● పొలం పలుమార్లు దుక్కిచేయాలి. నీరు నిల్వలేకుండా చిన్నకాలువలు తయారు చేయాలి. విత్తనం నాటే ముందు కార్బండైజం ద్రావణంలో 15 నిమిషాలు విత్తనం నానబెట్టి తీసి కొద్దిసమయం ఆరవేయాలి. రెండో పర్యాయం మోనోక్రోటోపాస్ ద్రావణంలో 15 నిమిషాలు నానబెట్టి ఆరబెడితే విత్తనం నాటేందుకు బాగుంటుంది. మొక్కకు మొక్కకు 12 సెంటీమీటర్లు దూరం ఉండేలా చూడాలి. తెగుళ్ల రక్షణ కోసం ఒక టన్ను పశువుల ఎరువులో 10 కిలోల ట్రైకోడెర్మా విరిడి పొడరు, 100 కిలోల వేప పిండి చొప్పున, ఎకరాకు నాలుగు టన్నుల ఎరువు వేయాలి. దాంతో ఆకుమచ్చ తెగులు, దుంప కుళ్లు తెగులు రాకుండా నివారించొచ్చని ఉద్యాన శాఖ అధికారిణి కత్తిరి సునీత తెలిపారు.

వారసత్వంగా పండిస్తున్నాం

సారికంద పంట మా కుటుంబాలకు వారసత్వంగా వస్తుంది. ఖరీఫ్‌లో తేలిక రకం వరి పండిస్తాం. పొలం బాగా దుక్కి చేసి జనవరి మొదటి వారంలో పంట వేస్తాం. జూన్ మొదటి వారం పంట చేతికి అందుతుంది. దళారులు వచ్చి పొలం వద్ద నేరుగా కొనుగోలు చేస్తే క్వింటా రూ.2 వేలు పలుకుతుంది. గ్రామాలకు తరలించి విక్రయిస్తే మరింత ఆదాయం వస్తుంది. రబీలో వేసే ఆరుతడి పంటల్లో సారికంద లాభదాయకం. - **రమేష్ పండా, రైతు శ్రీముఖలింగం**

రైతేరాజు

బూడిద తెగులుతో మామిడికి నష్టం

డాక్టర్ వి.హరికుమార్

గ్రామాల్లో రైతులు పండించే జీడి, మామిడి, ఆయిల్‌పామ్ సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమదాలవలస కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి.హరికుమార్ అన్నారు. పురుగు, తెగుళ్ల ఆశించి నష్టపోతున్న రైతుల ప్రశ్నలకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ప్రశ్న: పూత దశలో ఉన్న మామిడి పంటను బూడిద తెగులు నాశనం చేస్తోంది. **-పి.గోవిందరావు, రణస్థలం**

సమాధానం: పూత సమయంలో ఏ మందులు పిచికారీ చేసినా.. రాలిపోయే అవకాశం ఉంది. పిందె దశలో ఉన్నప్పుడు హెక్సాకొనజోల్ 2 మి.లీ 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: జీడి మామిడిలో పూత కాడలు ఎండిపోతున్నాయి. **- కె.రామారావు, పెద్దసవలాపురం**

సమాధానం: పొగ మంచు, తేమ వల్ల పూత దశలో బ్లైటో తెగులు సోకుతుంది. నివారణకు కార్బండిజమ్ 1 గ్రాము 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయొచ్చు.

ప్రశ్న: ఆయిల్‌పామ్ తోట వేసి 3 సంవత్సరాలు అవుతోంది. ఎలాంటి ఎరువులు వినియోగిస్తే అభివృద్ధిలోకి వస్తుంది. **- పి.కామేశ్వరరావు, ఎల్.ఎన్.పేట**

సమాధానం: ఆయిల్‌పామ్‌లో నాలుగు దఫాలుగా 3 నెలలకు ఒకసారి శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన ఎరువులు వేసుకోవాలి. రెండో సంవత్సరం ఆయిల్‌పామ్ ఒక్కో చెట్టుకు 2,610 గ్రాముల యూరియా, సింగిల్ సూపర్ పాస్ఫెట్ 3,750 గ్రాములు, మ్యూరెట్‌ఆఫ్‌పొటాష్ 2000 గ్రాములు, మెగ్నీషియమ్ సల్ఫేట్ 500 గ్రాములు, బోరాన్ 100 గ్రాములు మొక్కల మొదళ్ల చుట్టూ వేసి మట్టితో కప్పాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు
సాగులో చీడపీడలు అరికట్టేందుకు చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలపై కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కిరణ్... 8500274985 చరవాణి నంబరులో సంప్రదించాలి.

కొక్కెర వ్యాధి.. నాటు కోడికి ప్రాణగండం

- న్యూస్‌టుడే, జలుమూరు: కొక్కెర వ్యాధిని గుర్తించకపోతే నాటు కోళ్లు మృతి చెందే అవకాశాలు ఉన్నాయని అచ్యుతాపురం పశువైద్యాధికారి ముద్దాడ దీప్తి పేర్కొన్నారు. వ్యాధి సోకకుండా లాసోటో (మందు) వాడాలన్నారు. కోడి పిల్ల 7 రోజుల దశలోను, అక్కడ నుంచి 21 రోజుల తరువాత ఈ మందును కంటిలో, ముక్కులో వేస్తే వ్యాధి రాకుండా ఉంటుంది. అలాగే ప్రతి 30 రోజులకు ఒక పర్యాయం వేసుకోవాలి. కోడి ముఖంపై కుండలు వచ్చే అవకాశం ఉంది. నివారణకు పాల్‌పాక్స్ అనే మందులో కోడి రెక్క వెంట్రుక తీసి ద్రావణంలో ముంచి కోడి రెక్కకు అదే ప్రాంతంలో పెట్టినట్లు అయితే వ్యాధి చాలా వరకు నివారించవచ్చు. 3 నుంచి 4 నెలలు వయస్సు ఉన్న 1 కిలో కోడికి పైపర్‌జోన్ అనే మందు 1 మి.లీ చొప్పున వేయాలి. కోడి పెరుగుదలకు విటమిన్స్, మినరల్ మందులు వాడుకుంటే మంచిదని దీప్తి తెలిపారు.

చోడి సాగుకు ఇదే అనుకూలం

సారవకోట, న్యూస్‌టుడే: వేసవిలో చోడి పంటకు ఫిబ్రవరి నెల అనుకూలమని ఏవో వెంకటరావు తెలిపారు. రాగులులో కాల్షియం, పీచు పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. నారు కోసం 2.5 కిలోలు, వెద రూపంలో సాగుకు 4 కిలోల విత్తనాలు అవసరమన్నారు. చివరి దమ్ములో 25 కిలోల డీఏపీ, 15 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ ఎరువు వేసుకొని నాటుకోవాలి. నాటిన 25 రోజులకు పైపాటుగా 25 కిలోల యూరియా, 55 రోజులకు 20 కిలోల యూరియా వేయాలని సూచించారు. పీక పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటిలో లేదా కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 2గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రా. లీటరు నీరు చొప్పున కలిపి పిచికారీ చేస్తే నివారించ వచ్చన్నారు. పై విధంగా సాగు చేస్తే ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా.
ఫోన్: 08942 - 270919.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల 15 రోజుల అమ్మకం ప్రకటన

[illegible]

1 అరసవిల్లి శ్రీకాకుళం బ్రాంచ్, శ్రీకాకుళం ఫోన్: 9321822726
[illegible]
రిజర్వు ధర: రూ.25.00 లక్షలు — ధరావత్తు: రిజర్వు ధరలో 10% — బిడ్ పెంపుదల మొత్తం: రూ.30,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.137.00 లక్షలు — ధరావత్తు: రిజర్వు ధరలో 10% — బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,40,000/-
[illegible]

2 కొత్తూరు బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్: 08946-258068
[illegible]
రిజర్వు ధర: రూ.3.90 లక్షలు — ధరావత్తు: రిజర్వు ధరలో 10% — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.7.70 లక్షలు — ధరావత్తు: రిజర్వు ధరలో 10% — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

3 బారువ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్: 9321822726
[illegible]
రిజర్వు ధర: రూ.7.20 లక్షలు — ధరావత్తు: రిజర్వు ధరలో 10% — బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 27-02-2026, ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
[illegible] https://baanknet.com [illegible] www.unionbankofindia.co.in [illegible]
తేదీ : 09.02.2026
స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

మరో కేసులో ఇద్దరి అరెస్టు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలో ఈ నెల 7న జరిగిన చోరీకి సంబంధించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కేసు వివరాలు వెల్లడించారు. రోటరీ నగర్‌లో నివశిస్తున్న సునీతా పాత్ర్ తన ఇంటికి తాళం వేసి స్థానికంగా చెప్పుల దుకాణంలో విధులు నిర్వహించేందుకు వెళ్లింది. ఈ క్రమంలో మేదర వీధికి చెందిన దీనబంధు, పలాస ఉదయపురానికి చెందిన నాగరాజు ఆ ఇంటి తాళాలు తీసి బీరువాలో ఉండే రూ.7.50 లక్షల విలువ చేసే బంగారం ఆభరణాలు దొంగలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ పేర్కొన్నారు. సీఐ వై.రామకృష్ణ పాల్గొన్నారు.

21 నుంచి జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సుమిత్ర కళాసమితి, కొన్నా చిన్నారావు, చిన్నమ్మడు స్మారక ట్రస్టు సంయుక్త నిర్వహణలో మూడు రోజుల పాటు జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నారు. నగరంలో బాపూజీకళా మందిరంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో నాటిక పోటీలు జరుగుతాయని సభ్యులు తెలిపారు.

పింఛను చెల్లించాలి.. రైల్వే రాయితీ పునరుద్ధరించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం): పింఛనుదారులకు కనీసవేతనం రూ.9 వేలతోపాటు కరవు భత్యం చెల్లించాలని ఆల్ పెన్షనర్ల, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు ఆదినారాయణ మూర్తి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయ సమీపంలోని జ్యోతిరావు పులే పార్కు వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు మేరకు అధిక పింఛను చెల్లించాలన్నారు. నిత్యావసర సరకులకు చౌక ధరల్లో ఇవ్వాలని, రైల్వే రాయితీ పునరుద్ధరించాలని, ఈపీఎస్ నిధుల రక్షణకు మదుపు విధానంలో ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వివిధ సంస్థల పింఛనుదారులు సుధాకర్, జనార్దన్, వాసుదేవరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పులే పార్కు వద్ద నిరసన తెలుపుతున్న పింఛనుదారులు

ఆటలతో ఆరోగ్యకరమైన జీవనం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఆరోగ్యకరమైన జీవన విధానం ఆటలతో సాధ్యమవుతుందని వైద్యులు గూడేన సోమేశ్వరరావు అన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం శాంతినగర్ కాలనీ ఇండోర్ స్టేడియంలో సోమవారం కే.ఎస్. సైపుల్లా మెమోరియల్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో 35+, 40+, 45+, 50+, 55+, 60+ వయోవిభాగాల్లో రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ జట్టును ఎంపిక చేశారు. విజయనగరంలో ఈ నెల 28 నుంచి జరగనున్న పోటీల్లో రాణించి జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు జ్ఞాపికలను ముఖ్య అతిథులు అందించారు.


జ్ఞాపికలు అందజేత కార్యక్రమంలో డా. గూడేన సోమేశ్వరరావు, అతిథులు

లాడ్జిలో బిహార్ వాసి అనుమానాస్పద మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: పైడిభీమవరంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో బిహార్‌కు చెందిన రాకేష్‌కుమార్ (47) మృతి చెందాడు. బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఓ పరిశ్రమకు ఇంటర్వ్యూ కోసం వచ్చి అక్కడే పరిచయమయ్యారు. 6న సాయంత్రం లాడ్జిలో ఇద్దరూ రెండు గదులు తీసుకున్నారు. ఆదివారం ఉదయం పరిశ్రమకు వెళ్లి వచ్చిన అనంతరం విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రం 7.30 సమయంలో రెండో వ్యక్తి రాకేష్‌కుమార్ గదికి వెళ్లి చూడగా మృతిచెందినట్లు గుర్తించి లాడ్జి సిబ్బందికి తెలియజేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నేడు మాజీ మంత్రి పర్యటన

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మంగళవారం జిల్లాకు వస్తున్నారని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఇందిరా విజ్ఞాన భవనంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అనంతరం పత్రిక సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

REAL ESTATE

WANTED

భూమి కావలెను విజయనగరం, శ్రీకాకుళం జిల్లా, APEPDC సబ్‌స్టేషన్ దగ్గరలో 20ఎకరముల భూమి కావలెను. ఓనర్స్ మాత్రమే. Pls.Cont: 9849363666.

JOBS

పైడిభీమవరం, పరవాడ ఫార్మా కంపెనీలోకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, QC, QA, R&D, ఫైర్ & సేఫ్టీ, 10th- డిగ్రీ, MBA, B+M ఫార్మశి, జీ: 18K to 28K. ✆ 9573635564, 9121044796.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటిగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం: 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

భక్తిశ్రద్ధలతో శ్రీనివాస కల్యాణ మహోత్సవం

ఆకట్టుకున్న మహిళల నృత్య ప్రదర్శన

టి.బరంపురంలోని రామాలయం ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం శ్రీనివాస కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు, డి.కామేశ్వరరావు, తిప్పన ధనంజయరెడ్డి పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అవకతవకలపై విచారణ చేపట్టాలని వినతి

డీపీవో భారతీ సౌజన్యకు వినతిపత్రం అందజేస్తున్న కూటమి నాయకులు

కవిటి గ్రామీణం, పలాస, న్యూస్‌టుడే: కపాసుకుద్ది పంచాయతీలో వైకాపా హయాంలో తప్పుడు తీర్మానాలతో నిధులు దుర్వినియోగం చేశారని కూటమి నాయకులు సోమవారం శ్రీకాకుళంలో నిర్వహించిన 'మీకోసం'లో డీపీవో భారతీ సౌజన్యకు ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో ఫిర్యాదు చేస్తే డీఎల్‌పీవో తూతూమంత్రంగా విచారణ చేపట్టి వెళ్లిపోయారని, వాటి నివేదిక కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. తెదేపా మండల ఉపాధ్యక్షుడు గురుమూర్తి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రామకృష్ణ, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు డిల్లేశు, తదితరులు పాల్గొన్నారు. ★ ఇద్దివానిపాలెంలో 30 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన ప్రస్తుతం బీటలు వారి ప్రమాదకరంగా మారిందని, గ్రామంలో వైద్య సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక యువకులు డీపీవోకు వినతిపత్రం అందజేశారు. వారధి పురుషోత్తం, కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని 19వ వార్డులో రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, అధికారులు స్పందించి పూర్తి చేయాలని స్థానికులు విన్నవించారు. పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు వినతులు స్వీకరించారు.

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు **హరిశంకర్:** హనీ (మార్నింగ్, ఫస్ట్ షో), యుఫోరియా (మ్యాట్నీ, సెకండ్ షో)
ఇచ్ఛాపురంలో.. పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు
సోంపేటలో.. ఎస్ఎస్ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: నారీ నారీ నడుమ మురారి
– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: పంజావీధి నుంచి బ్రాహ్మణవీధికి వెళ్లే మార్గంలో వీధి దీపాలు కొన్ని వెలగడం లేదు. - పి.సుందరరావు, ఇచ్ఛాపురం
సమాధానం: పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. - ఐ.కిశోర్, ఏఈ, ఇచ్ఛాపురం
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం
సమస్య: కంట్రగాడ కాలనీలో కాలువలు నిర్మించాలి. - **స్థానికులు** **సమాధానం:** పరిశీలించి, కాలువల నిర్మాణానికి కృషి చేస్తాం. - **సద్గుణ, పంచాయతీ కార్యదర్శి, రెంటికోట**
– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

నీరు.. తాగాలంటే బెదురు

తాత్కాలిక ఉద్యోగులే పర్యవేక్షకులు కావడంతో అవస్థలు

– న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం

పురపాలక సంఘాల్లో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తున్నామని అధికారులు ప్రకటిస్తున్నా.. మురుగు కాలువలు, వ్యర్థాల నడుమ ఏర్పాటు చేసిన పైపులైన్ల నుంచి సరఫరా అవుతున్న నీటిని తాగాలంటేనే జనం బెదిరిపోతున్నారు. పలాస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల పరిధిలో పలుచోట్ల ఈ పరిస్థితి నెలకొంది. కాశీబుగ్గ నెహ్రూనగర్ కూడలి వద్ద పవర్ బోరు నుంచి పక్కవీధికి వేసిన పైపులైనుకు రంధ్రం పడటంతో సిబ్బంది తాత్కాలికంగా రబ్బరు చుట్టి వదిలేశారు. దీంతో ఆ నీటిని తాగేందుకు ప్రజలు వెనుకంజ వేస్తున్నారు.

పలాస ముత్యాలమ్మ కోనేరు పక్కన మురుగునీటిలో పైపులైను

పలాస-కాశీబుగ్గ	
31	1,452

పలాస-కాశీబుగ్గ పుర పరిధిలో పైపులైన్ల లీకులు, కలుషిత నీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో కాశీబుగ్గ డెంకివీధి, పలాస హడ్కోకాలనీ ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. పైపులైన్ల కాలపరిమితి పూర్తవ్వడం, సింధూర జలసిరి ద్వారా వస్తున్న నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక కాశీబుగ్గ పెట్రోల్ బంకు నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు పైపులు లీకవుతున్నాయి. పవర్‌బోర్లకు ఉండే ట్యాంకులు సైతం శుభ్రం చేయకపోవడంతో నాచు, పిట్టల వ్యర్థాలతో నిండిన నీటినే వార్డుల్లో వినియోగిస్తున్నారు. సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా కలుషిత నీటిని గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఇ.శ్రీనివాసులు తెలిపారు.

పురపాలక సంఘం: ఇచ్ఛాపురం	
వార్డులు	23
ఇంటింటి కుళాయిలు	1,359

ఇచ్ఛాపురం పుర పరిధిలో తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు కొన్ని కాలువల్లో ఉన్నాయి. బందరు రోడ్డు, బస్టాండ్ కూడలి, గాంధీపార్కు, డబ్బూరి వీధి, స్వేచ్ఛావతి రోడ్డు ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. పర్యవేక్షణ సిబ్బంది లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. వార్డుల్లో పైపులైన్ల నిర్మాణాలకు స్థలం లేక కాలువల పక్కనే పైపులు వేశారు. సమీపంలో ఉండే ప్రజలంతా అక్కడే చెత్త పడేస్తుండటంతో పైపులు చెత్త, కాలువల మధ్యలో దర్శనమిస్తున్నాయి. పైపుల అతుకుల వద్ద శుభ్రం చేయాల్సి ఉన్నా అందుకు తగ్గ యంత్రాలు, సామగ్రి లేకపోవడంతో క్లోరినేషన్‌తోనే సరిపెడుతున్నారు. కాలువల వద్ద ఉండే పైపులు తొలగించామని, ఎక్కడైనా ఉంటే పరిశీలిస్తామని పుర కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు.

గుంతలు పూడ్చి.. పొదల తొలగింపు

నగరంపల్లి నుంచి పెద్దబాడం మధ్య రహదారి పాడవ్వడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై తరచూ 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. గుంతలు పూడ్చి, పొదల తొలగింపు పనులు చేపట్టారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వెతలు తీరాయి..

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజికాసుపత్రిలో రోగుల దాహార్తిని తీర్చుకునేందుకు ఏర్పాటు చేసిన యంత్రపరికరం పాడైంది. ఈ సమస్య 'ఈనాడు'లో గత ఆదివారం 'యంత్రానికి చికిత్స చేయండి' శీర్షికన వచ్చిన కథనానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పాతిర్ల దేవేంద్ర రెడ్డి స్పందించారు. యంత్రానికి మరమ్మతు చేయించి, నీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పైకి వెళ్లేదెలా.. శుభ్రం చేసేదెలా..!

బుడ్డెపుపేటలో ఏర్పాటు చేసిన ఆర్‌డబ్ల్యూఎస్ రక్షిత తాగు నీటి పథకం చాలా కాలంగా మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో పైకి ఎక్కేందుకు వీలు లేకుండా పోయింది. ట్యాంకు శుభ్రత ప్రశ్నార్థకమైంది. ఈ విషయమై గ్రామీణ నీటి పారుదల శాఖాధికారి విష్ణుమూర్తిని వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

19న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: లండారిపుట్టుగ గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈ నెల 19న జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. వీటిలో పాల్గొనడానికి 3, 4, 5 తరగతుల విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి 2 బృందాలు మాత్రమే హాజరై, ఒక్కో బృందంలో నలుగురికి మించకూడదన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 15లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

సోంపేట, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఆర్థిక సంబంధమైన అంశాలతోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూ రాష్ట్ర బాధ్యులు నగిరి శరత్, బాలరాజు, సోమేశ్, సాంబమూర్తి డిమాండు చేశారు. సంఘం 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోంపేటలో సోమవారం నిర్వహించారు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాలిబందు, మాధవరావు, నీలకంఠం, తారక, శంకర్, వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ సాధనకు కృషి చేయాలని తీర్మానించారు. మూడు మండలాల ప్రతినిధులు, ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీకి అనువైన కేసులన్నీ పరిష్కారమవ్వాలి

సమావేశంలో పాల్గొన్న ఆరో అదనపు జిల్లా జడ్జి కిశోర్‌బాబు, చిత్రంలో ఇతర అధికారులు

సోంపేట, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌లో రాజీకి అనువుగా ఉన్న కేసులన్నీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరో అదనపు జిల్లా జడ్జి కోడూరు కిశోర్‌బాబు సూచించారు. సోమవారం కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో సమావేశమై స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకున్నారు. పరిష్కరించేందుకు అవకాశం ఉన్న కేసుల గురించి చర్చించారు. ఎక్సైజ్ కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సి చర్యలపై సూచనలు చేశారు. మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో గతంలో కంటే ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కక్షిదారులకు అవగాహన కలిగించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, ఏపీపీ జగన్నాయకులు, సోంపేట సీఐ మంగరాజు, సోంపేట, బారువ, కంచిలి ఎస్సైలు మోహిని, హరిబాబు, టి.రామారావు పాల్గొన్నారు.

ఎందుకీ నిర్మాణం..?

తోటల్లో ఆకులు, ఇతర చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి పలు గ్రామాల్లోని తోటల్లో ఉపాధి హామీ పథకంలో తొట్టెలు నిర్మించారు. ప్రస్తుతం ఆ తొట్టెలు నిరుపయోగంగా మారాయి. వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో చాలా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏపీవో మోహన్ వివరణ కోరగా సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించి వినియోగంలోకి తెస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రహరీ లేక పాట్లు

గోవిందపురం ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు ప్రహరీ సౌకర్యం లేకపోవడంతో ఇక్కడ పెంచే మొక్కలను పశువులు ధ్వంసం చేస్తున్నాయి. గతంలో ఉన్న రక్షణ గోడ తిత్లీ తుపాను సమయంలో శిథిలమైంది. అప్పటి నుంచి నిర్మించలేదు. కొత్తది మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించలేదు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు హరిబాబును వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

విశ్రాంత సైనికుడికి ఘన సత్కారం

సైన్యంలో 26 ఏళ్లపాటు విశేష సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన బచ్చలవానిపేటకు చెందిన విశ్రాంత సైనికుడు బచ్చల బాలరాజును స్థానిక మాజీ సైనికులు, గ్రామస్థులు సోమవారం ఘనంగా సత్కరించారు. బాలరాజు దేశ సరిహద్దుల్లో సుదీర్ఘ సేవలందించడంతోపాటు వారి కవల సోదరులైన రాము, లక్ష్మణ్ సైన్యంలో చేసి సేవలందించడంతో గ్రామస్థులు వారి సేవలను కొనియాడారు. మాజీ ఎంపీపీ వసంతరావు, మాజీ సైనికుడు బచ్చల వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

విద్యాశాఖ ఆదేశాలు పాటిద్దాం.. ప్రగతి సాధిద్దాం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: విద్యాశాఖ సూచనలు అమలు చేయడంతోపాటు ఉత్తమ విద్యను విద్యార్థులకు చేరేలా సమన్వయంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) జిల్లా అధ్యక్షుడు అప్పలాచార్యులు పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని సభ్యులకు పలు సూచనలు చేశారు. సమష్టిగా విద్యాలయాలను కాపాడుకుందామని, అదే సమయంలో పేదలకూ విద్యను అందిద్దామన్నారు. ప్రభుత్వ నిర్దేశం మేరకు పేదల చేరికలను చేపట్టాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామన్నారు. సంఘ కార్యదర్శి భాస్కరరావు, పీఆర్‌వో శ్రీరామ్మూర్తి, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు డి.కృష్ణమూర్తిరెడ్డి, ఇచ్ఛాపురం నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు చాట్ల తులసీదాస్, కార్యదర్శి కోట రామారావు, పట్టణ సంఘ అధ్యక్షుడు పి.చిరంజీవి, కార్యదర్శి మార్కండేయులు, నాలుగు మండలాల ప్రతినిధులు వెంకటరమణ, ఆదినారాయణ, వాసుదేవరావు, కేవీ రమేష్‌బాబు, ప్రసాద్, వల్లభరావు, బాలు, రమేష్ పాల్గొన్నారు.

సంఘ కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా సంఘ ప్రతినిధులు, ఇచ్ఛాపురం సభ్యులు

కప్పేసి.. కనిపించకుండా చేసి

కంచిలి ప్రధాన రహదారి, స్థానిక జేఎంజే పాఠశాల మధ్యనున్న కాలువలో నిర్మాణ, ఇతర వ్యర్థాలతో పూడ్చేశారు. దీంతో భారీ వర్షాల సమయంలో వరద నీరు రోడ్డు మీదుగానే ప్రవహిస్తోంది. పూడికతీత చేసి కాలువను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రాంబాబును వివరణ కోరగా పరిశీలించి, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

మురుగు వ్యవస్థ లేక అవస్థ

ఇచ్ఛాపురం బెల్లుపడకాలనీలో నాల్గో లైనులో వాడుకనీరు పోయే మార్గం లేదు. ఎవరికి వారు సొంతంగా గొట్టాలు అమర్చుకుని, మరో వీధిలోని కాలువకు అనుసంధానం చేసుకున్నారు. అలా చేయలేనివారు రోడ్డుపైకే నీరు వదిలిపెడుతుండటంతో ఆ ప్రాంతం అధ్వానంగా దర్శనమిస్తోంది. దీనిపై పుర కమిషనర్ నల్లి రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి పరిష్కార చర్యలకు ప్రతిపాదిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సేవా దృక్పథం అలవడాలి

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని స్ఫూర్తి సేవాసంస్థ అధ్యక్షుడు కెంగువ రాంబాబు అన్నారు. గోవిందపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు సేవాసంస్థ తరఫున రూ.20 వేలు విలువ చేసే ప్రింటర్‌ను సంఘ సభ్యులు పాఠశాలకు సోమవారం అందించారు. మరో సభ్యుడు బాలరాజు విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సంఘ సభ్యులు సీతారాం, పీఎంసీ ఛైర్మన్ శ్రీను, ఉపాధ్యాయులు ఉదయ్‌కుమార్, శారద, శరత్, మహేశ్ పాల్గొన్నారు.

చట్టాలు, రాజ్యాంగంపై అవగాహన పెంచుకుందాం

సోంపేట: చట్టాలు, రాజ్యాంగం, ఇతర పత్రికా నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాసు సూచించారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోంపేటలో నిర్వహిస్తున్న జిల్లా గ్రామీణ విలేకరుల పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ రిపోర్టింగ్‌లో మెలకువలు వివరించారు. సీనియర్ పాత్రికేయుడు బి.కృష్ణారావు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కార్యదర్శి డి.సోమశేఖర్, ఐజేయూ కార్యవర్గ సభ్యుడు ఎన్.ధర్మారావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అకాడమీ ఛైర్మన్ శిక్షణ పొందిన విలేకరులకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సీహెచ్.జగదీష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి నూకరాజు పాల్గొన్నారు.

పూర్తి చేస్తారా.. వదిలేస్తారా!

ఇచ్ఛాపురం మండలం ఇన్నేసుపేటలో రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు ఏళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది. పునాదులు పగుళ్లు వచ్చి శిథిలావస్థకు చేరుతోంది. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు

ఇచ్ఛాపురం బీసీ వసతిగృహంలో విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి వసతితో కూడిన విద్యా బోధనను నెల రోజుల పాటు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇచ్ఛాపురం వెనకబడిన తరగతుల వసతిగృహానికి నందిగాం, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురంలోని పలు పాఠశాలలకు చెందిన 38 మంది బాలురను తీసుకొచ్చారు. ఇక్కడే ఉపాధ్యాయులతో వారికి స్టడీ అవర్స్ నిర్వహిస్తామని ఎంఈవోలు అప్పారావు, ఎస్.విశ్వనాథం తెలిపారు. ఇచ్ఛాపురం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఏడుగురు బాలికలను చేర్పించారు.

తీర గ్రామాలకు చేరిన సోలార్ దీపాలు

దోకులపాడులో దించుతున్న పరికరాలు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సాగరమాల పథకం కింద కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో వజ్రపుకొత్తూరు మండలంలోని అన్ని సముద్ర తీర గ్రామాలకు సోలార్ ఎల్ఈడీ వీధి దీపాలు అందజేశారు. సోమవారం దోకులపాడులో 48 సోలార్ దీపాలకు సంబంధించిన పరికరాలు దించారు. ఈ మేరకు మత్స్యకారులు కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

చెట్లు తొలగించి స్తంభాలు పాతడం సరికాదు

విద్యుత్తు స్తంభాలు మార్చడానికి చెట్లు తొలగించడం సరికాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీన డిల్లీరావు మండిపడ్డారు. పాత జాతీయరహదారి- సోంపేట - బారువల మధ్య 66 అడుగుల రహదారిలో ఆక్రమణలు తొలగించకుండా 18 అడుగుల బీటీ రోడ్డు పక్కనే ఉన్న 53 చెట్లు సగానికి పైగా నరికి స్తంభాలు వేయడం తగదన్నారు. ఈ విషయమై హైకోర్టు రిజిస్టర్‌తోపాటు వాల్టా చట్టం కమిటీ ఛైర్మన్, ఇతర పెద్దలకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు సోమవారం ఉపతహసీల్దార్ మహేష్‌కు బీసీ సంక్షేమ సంఘం, పర్యావరణ పరిరక్షణ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. –న్యూస్‌టుడే, సోంపేట

గాలిగోపురాల నిర్మాణానికి ఇటుకల వితరణ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటిలోని బీచ్ రోడ్డులో దాతల సహకారంతో నిర్మిస్తున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం స్వామివారి గర్భాలయంపై రెండు గాలిగోపురాల నిర్మాణానికి అవసరమైన రూ.25 వేలు విలువ చేసే 3,000 ఇటుకలను బొర్ర పుట్టుగ గ్రామానికి చెందిన బొర్ర షణ్ముఖరావు, తిరుపతమ్మ దంపతులు సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.. కాశీబుగ్గ, న్యూస్‌టుడే: నువ్వలరేవుకు చెందిన మువ్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పలాస పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు డి.శ్రీధర్ పేర్కొన్నారు. నగేష్ ఇంజినీరింగ్ కళాశాలలో అనుమానాస్పదంగా మృతి చెంది 5 ఏళ్లు అవుతున్నప్పటికీ ఆ కుటుంబానికి న్యాయం జరుగలేదన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని పేర్కొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి.. వజ్రపుకొత్తూరు: సంపూర్ణ అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి సాధ్యమని ఎంపీడీవో రమేశ్‌నాయుడు పేర్కొన్నారు. గుణుపల్లిలో అక్షరాంధ్ర కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఏపీఎం ప్రసాదరావు, ఎంఎస్ అధ్యక్షురాలు సరస్వతి, వీవోఏ రాజేశ్వరి పాల్గొన్నారు.

రైతు సేవలన్నీ ఒకే యాప్‌లో

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలూ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. అన్నదాతకు ప్రభుత్వానికి మధ్య నేరుగా అనుసంధానం ఏర్పడేలా దీన్ని రూపొందించింది. దీని ద్వారా రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని తగ్గడంతోపాటు మొబైల్ ద్వారానే అనేక సేవలు పొందొచ్చు. దీని ద్వారా పథకాల అమలులో పారదర్శకత మెరుగుపడే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

నియోజకవర్గం	రైతులు
పలాస	29,748
ఇచ్ఛాపురం	30,462

వివరాలిలా.. ★ చరవాణిలో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ★ ఆధార్ నంబరుతో నమోదవ్వాలి. ★ ఆధార్‌కు లింకైన చరవాణి నంబరుకు ఓటీపీ వస్తుంది. ఎంటర్ చేయాలి. ★ రైతుకు సంబంధించిన చిరునామా వివరాలు కనిపిస్తాయి. ★ వాటిని ధ్రువీకరించి చరవాణి నంబరు ఇస్తే మరో ఓటీపీ వస్తుంది. ★ అది ఎంటర్ చేశాక సొంతంగా పిన్ నంబరు పెట్టుకోవాలి. ★ నమోదు పూర్తయ్యాక ఆధార్, పిన్ నంబర్లతో లాగిన్ అవ్వాలి. ★ రైతుకు ఎంత భూమి ఉంది, ఏ ఏ సర్వే నంబర్లున్నాయి. ఏ పంట సాగు చేస్తున్నారు తదితర వివరాలు కనిపిస్తాయి. ★ రైతుకు ఒక ఐడీ నంబరు కేటాయిస్తారు. ★ వ్యవసాయ సూచనలు, ముందస్తు చీడపీడల సమాచార వివరాలు, మార్కెట్‌లో పంట ధరలు, వార్తలు, ప్రకటనలు, ముఖ్యమైన అధికారుల వివరాలు, పంట నష్టం, మీ అభిప్రాయం, సర్వే, ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు తెలుసుకోవచ్చు. ★ రైతులే స్వయంగా పంటలు కూడా నమోదు చేసుకునే వెసులుబాటు ఉంది.

సేవలు వినియోగించుకోవాలి

ఈ యాప్ వల్ల రైతు చేతిలోనే అన్ని వివరాలుంటాయి. పంటకు సంబంధించిన చీడపీడల నివారణకు సూచనలు వెంటనే అందుతాయి. ఆ మందులు వాడి పెట్టుబడి తగ్గించుకోవచ్చు. ఆ పంటకు సంబంధించి మార్కెట్ ధరలు ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయని తెలుసుకుని ఎక్కువ ధర ఉన్న చోట అమ్ముకోవచ్చు. పంట నమోదు కూడా సరైన సమయానికే చేసుకోవచ్చు. రైతులు ఈ సేవలు వినియోగించుకోవాలి. – ఎం.రామారావు, ఏడీఏ, పలాస

పూరీపై భీమవరం విజయం

ఉత్తమ ఆటగాడు మోజెస్‌కు జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో జరుగుతున్న వెచ్చా జయంతి స్మారక అంతర్రాష్ట్ర టీ20 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది. సోమవారం పూరీ, భీమవరం జట్ల మధ్య మ్యాచ్ జరగగా.. భీమవరం విజయం సాధించింది. విజేత జట్టులో ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన మోజెస్‌కు నిర్వాహకులు ఉత్తమ ఆటగాడి జ్ఞాపిక అందజేశారు.

BEFORE THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT PALASA
E.P. No. 6/2024 IN O.S 85/2010

Between:
Patnana Kumari Decree Holder/Plantiff/Petitioner
And:
Kanithi Gangadharam Judgement/Debtor/ Defendant/ Respondent
To
Kanithi Gangadharam S/o **Late Rajanna,** at present aged 67 years, hindu, Cultivation resident of Gopivallabhapuram village Tekkalipatnam post, Via Brahmanatarla, Palasa Mandal, Srikakulam District.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై నెంబర్ అవార్డు సొమ్ము రాబట్టే నిమిత్తము పట్నాన కుమారి భర్త శ్రీనివాసరావు మురికింటిభద్ర గ్రామం. వాస్తవ్యులు వారు E.P అమలుపరిచియున్నారు. పై కోర్టు వారు అమలు నిమిత్తము దిగువ గల షెడ్యూల్ ఆస్తినకు బహిరంగముగా వేలం వేయబడును. పై కోర్టులో తేది 11-02-2026 ఉ॥ 10:30 ని॥ల నుండి సా॥ 5:00 గంటల మధ్య కాలంలో బహిరంగముగా వేలం వేయబడును. కావున ఆసక్తిగల ఆసాములు బహిరంగముగా వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTIES OF JDR

Schedule -"A": District: Srikakulam, S.R.O: Kasibugga, Mandalam Palasa, Village: Gopivallabhapuram, survey No: 89/6 khata No:41 AC.0.76 Cents (0.304HEC) following Boundaries East: Lands of Bammidi Ratnam & Kanithi Vykunta Rao, South: Lands of Kanithi Purushotham & Pyla Bhageeradha, West: Water flowing channel/batti and Land of Kanithi Papa Rao North: Lands of pyla Deva Raju and kaviti Balusu.
Schedule-"B": District: Srikakulam, S.R.O: Kasibugga, Srikakulam, Mandalam: Palasa, Village: Gopivallabhapuram, survey No: 85/2/A khata No:41 AC. 0.22 Cents (0.88HEC) following Boundaries East: Land of pyla Bhageeradha.South: land of Ronanki Lakshmana Rao. West: Maddu Janaki Rao North : Land of Kanithi Gangadharam/J.Dr.
Schedule -"C": District: Srikakulam, S.R.O: Kasibugga, Mandalam Palasa, Village: Gopivallabhapuram, survey No: 88/11 khata No:41 AC.0.32 Cents (0.128 Hec.) East: Land of Ronanki Dandasi, South Land of Kanithi Chiranjeevulu, West: Water flowing channel/Batti, North: Land of Kanithi Duryodhana.

G.PRABHAKARA RAO M.A. B.Ed. B.L **PYLA CHITTIBABU** B.S.C. L.L.B.
ADVOCATES - PALASA CELL No: 9440801238, 8897048201

BEFORE THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT PALASA
E.P. No. 7/2024 IN O.S 83/2010

Between:
Kondala Chandrakala Decree Holder/Plantiff/Petitioner
And:
Kanithi Gangadharam Judgement/Debtor/Defendant/ Respondent
To
Kanithi Gangadharam S/o Late Rajanna, at present aged 67 years, hindu, Cultivation Resident of Gopivallabhapuram village Tekkalipatnam Post, Via Brahmanatarla, Palasa Mandal, Srikakulam District.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై నెంబర్ అవార్డు సొమ్ము రాబట్టే నిమిత్తము [illegible] కోర్టువారు [illegible] 11-02-2026 [illegible] కావున [illegible]

SCHEDULE OF THE IMMOVABLE PROPERTIES OF JDR

Schedule-"A": District: Srikakulam, S.R.O: Kasibugga, Mandalam Palasa, Village: Gopivallabhapuram, survey No: 89/6 khata No: 41 AC 0.76 Cents (0.304HEC) following Boundaries East: Lands of Bammidi Ratnam & Kanithi Vykunta Rao, South: Lands of Kanithi Purushotham & Pyla Bhageeradha, West: Water flowing channel/batti and Land of Kanithi Papa Rao North: Lands of pyla Deva Raju and kaviti Balusu.
Schedule-"B": District: Srikakulam, S.R.O: Kasibugga, Mandalam Palasa, Village: Gopivallabhapuram, survey No: 85/2/A khata No:41 AC. 0.22 Cents (0.88HEC) following Boundaries East: Land of pyla Bhageeradha, South: land of Ronanki Lakshmana Rao, West: Maddu Janaki Rao North: Land of Kanithi Gangadharam/J.Dr.
Schedule-"C": District: Srikakulam, S.R.O: Kasibugga, Mandalam Palasa, Village: Gopivallabhapuram, survey No: 88/11 khata No:41 AC.0.32 Cents (0.128 Hec.) East: Land of Ronanki Dandasi, South: Land of kanithi Chiranjeevulu, West: water flowing channel/Batti, North: Land of Kanithi Duryodhana.

G.PRABHAKARA RAO M.A. B.Ed. B.L **PYLA CHITTIBABU** B.S.C. L.L.B.
ADVOCATES - PALASA CELL No: 9440801238, 8897048201

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

ఎల్‌ఎన్‌పేట, కొత్తూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి శివ్వాల కిశోర్‌బాబు పేర్కొన్నారు. రూ.12 కోట్లతో ఎల్‌ఎన్‌పేట మండలంలో ఏబీ రహదారి నుంచి కె.గార్లపాడు, ముంగెన్నపాడుతో పాటు మరో ఎనిమిది రహదారుల నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ★ తెదేపాతోనే పల్లెల ప్రగతి సాధ్యమని ఉప ఎంపీపీ తులసీవర ప్రసాద్, సర్పంచి పి.అప్పారావు, తెదేపా నాయకురాలు పొగిరి పార్వతి అన్నారు. కొత్తూరు, కర్లెమ్మ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పంచాయతీల్లో రూ.12 లక్షల నిధులతో సీసీ రహదారులు, కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించండి

సారవకోట, న్యూస్‌టుడే: ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ఉద్యాన శాఖ ఏడీ సీహెచ్.చంద్రశేఖరరావు సూచించారు. మండలంలోని చీడిపూడి, లక్ష్మీపురం గ్రామాల్లో సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుచేసే రైతులకు ఉచితంగా మొక్కలు, 90 శాతం రాయితీపై బిందు సేద్య పరికరాలు అందిస్తామన్నారు. అనంతరం లక్ష్మీపురం రైతు పొదిలాపు వెంకటేశ్వరరావు 3 ఎకరాల్లో సాగు చేసిన పంటను పరిశీలించారు. సర్పంచి పి.కృష్ణారావు, మండల ఉద్యానవన శాఖాధికారిణి మంగమ్మ పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న ఏడీ చంద్రశేఖరరావు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నరసన్నపేట గ్రామీణం, కొత్తూరు, న్యూస్‌టుడే: శిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం ఉర్లాంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహదాత, ప్రతిష్ఠకర్త రాడ ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులతో రుత్వికులు బంకుపల్లి కుమారమ్మ, కృష్ణమాచార్యుడు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ★ కొత్తూరులోని బలద గ్రామంలో చెవిటమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఘటాలతో ఊరేగింపు చేపట్టి అమ్మవారికి ముడ్రాటలను చెల్లించుకున్నారు.

కొత్తూరు: బలదలో ఘటాల ఊరేగింపు

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం..!

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.రమేష్‌బాబు సోమవారం పేర్కొన్నారు. మెళియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన లిమ్మక గోపాలకృష్ణకు సీతంపేటకు చెందిన సంతోష్‌కుమార్ ఉద్యోగం ఇప్పిస్తామని విడతలవారీగా రూ.4 లక్షలు తీసుకొని మోసగించాడు. నిందితుడు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

వీబీజీ రామ్‌జీపై అవగాహన ముఖ్యం

పోలాకి, న్యూస్‌టుడే: వీబీజీ-రామ్‌జీ పథకంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏపీడీ లోకేశ్ సూచించారు. పిరువాడలో నిర్మాణంలోఉన్న పశువుల శాలను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కొత్తగా నిర్మించాలని ఆసక్తి ఉన్నవారు క్షేత్ర సహాయకులను సంప్రదించాలన్నారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా సరస్వతి.. జలుమూరు: ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా దవళ సరస్వతి ఎంపికయ్యారు. ఈనెల 7, 8న విజయవాడలో జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం జలుమూరు మండలం తిమడాం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, నరసన్నపేట
బహిరంగ వేలం నోటీసు

రేఖా నెం.40/2026-బి — తే: 07-02-2026ది

శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలం, నరసన్నపేట గ్రామ పంచాయతీ నందు దిగువనుదహరించిన షెడ్యూలు-1లో చూపబడిన గుత్తలు, మార్కెటు లీజులు, IDSMT మొదటి అంతస్తు షాపు గదులు 2026-2027 సం.నకు (తే: 01-04-2026ది నుండి తే: 31-03-2027ది వరకు) మరియు గ్రామ పంచాయతీ కళ్యాణ మండపం IDSMT 2026-2027 సం.నకు (తే: 01-04-2026ది నుండి తే: 31-03-2027ది వరకు) బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇచ్చుటకు **తే: 18-02-2026ది నుండి ఉదయం గం. 11-00 నుండి** నరసన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును మరియు బహిరంగ వేలం పాటలలో పాల్గొనదలచినవారు గుత్త వివరమునకు ఎదురుగా చూపిన ఏక మొత్తమునకు గల సాల్వెన్సి ధృవపత్రం దాఖలు చేసి, షాపుల రోస్టరు కేటగిరీ మేరకు కుల ధృవీకరణ పత్రం, వేలం ధరావత్తు చెల్లించి వేలం షరతులకు లోబడి వేలం పాటలలో పాల్గొనవలెను మరియు వేలం ఖరారు అనంతరము 12 నెలల కిస్తీకి సంబంధించి జాతీయ బ్యాంకునకు చెందిన 12 ఖాళీ బ్యాంకు చెక్కులు లీజుదారు సంతకము చేసి దాఖలు చేయవలెను.

షెడ్యూలు-1

వ. నెం.	లీజు వివరములు	లీజు కాలము	ధరావత్తు	సాల్వెన్సి ధృవపత్రం విలువ
1)	రోజువారి మార్కెట్	2026-2027 సం॥నకు	రూ. 1,50,000/-	రూ. 3,00,000/-
2)	వారపు సంత	2026-2027 సం॥నకు	రూ. 70,000/-	రూ. 1,00,000/-
3)	కార్టు & బస్టాండ్	2026-2027 సం॥నకు	రూ. 70,000/-	రూ. 1,50,000/-
4)	చేపల మార్కెట్	2026-2027 సం॥నకు	రూ. 40,000/-	రూ. 1,00,000/-
5)	పాత వార్తా పత్రికలు	2025-2026 సం॥నకు	రూ. 500/-	
6)	PWS & PH వేస్ట్ సామగ్రి	2025-2026 సం॥నకు	రూ. 500/-	
7)	గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందుగల షాపు నెం. 01 నుండి 15 (రోస్టర్ కేటగిరి ప్రకారం)	2026-2027 సం॥నకు	రూ. 1,000/-	రూ. 50,000/-
8)	గ్రామ పంచాయతీ కళ్యాణ మండపం (IDSMT)	2026-2027 సం॥నకు	రూ. 50,000/-	రూ. 1,00,000/-

బహిరంగ వేలం పాటలను, టెండర్లను గ్రామ పంచాయతీ ఎట్టి కారణము చూపి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుట గాని, రద్దుపరుచుట గాని, ఆమోదించుట గాని, లేదా నిరాకరించుట గాని, పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీకి, అందులకు సంబంధించిన అధికారులదై యుండును. షాపుల రోస్టర్ కేటగిరి యీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అతికించడమైనది. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం/- పల్లి ద్రాక్షాయణి
కార్యనిర్వహణాధికారి (పంచాయతీ కార్యదర్శి), నరసన్నపేట

బాలుడి పేగులో పిన్నీసు

● బయటకు తీసిన వైద్యులు

పేగులో ఇరుక్కున్న పిన్నీసు / బయటకు తీశాక..

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బాలుడి పేగులోకి చేరిన పిన్నీసును వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బయటకు తీశారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పెద్ద అంబడిపూడికి చెందిన బాలుడు రిత్విక్ (5) సోమవారం ఉదయం ఆడుకుంటూ నోట్లో పిన్నీసు పెట్టుకున్నాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో నుంచి లోపలకు జారిపోయింది. వెంటనే తల్లిదండ్రులు నరసరావుపేటలోని యశ్వర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ నిఖిలేష్ యలమూరి బాలుడి ఉదర భాగంలో ఎక్స్‌రే తీసి పిన్నీసు పేగు లోపల ఇరుక్కుపోయిందని గుర్తించారు. అధునాతన పద్ధతిలో ఎండోస్కోపీ సాయంతో దానిని బయటకు తీసి బాలుణ్ని కాపాడారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. నిఖిలేశ్ సూచించారు.

స్వర్ణ కార్యాలయాలపై నిరంతర పర్యవేక్షణ

- అమల్లోకి మూడంచెల వ్యవస్థ
- డిప్యుటేషన్లపై 2,778 మంది అధికారుల నియామకం
- విధులు, బాధ్యతలపై మార్గదర్శకాలు విడుదల

ఈనాడు, అమరావతి: స్వర్ణ గ్రామ, వార్డు శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన మూడంచెల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో ఈ కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారుల నియామక ప్రక్రియ పూర్తిచేసిన ఆ శాఖ.. వారికి సంబంధించిన విధులు, బాధ్యతలపై సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ/వార్డు సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పలు ఇబ్బందులు తలెత్తడంతో కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాటిని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలుగా పేరు మార్చడంతో పాటు పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం డిప్యుటేషన్లపై ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 2,778 మంది అధికారులను నియమించింది.

జిల్లాస్థాయి అధికారుల విధులు

● జిల్లాలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలి ● ప్రజలకు నిర్దేశిత కాల వ్యవధిలో సేవలందేలా చూడాలి ● కార్యాలయాల తనిఖీలు చేసి లోపాలు సరిదిద్దాలి ● స్వర్ణ గ్రామ, వార్డు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగులు ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై వెళ్లకుండా చూడాలి ● హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల బయోమెట్రిక్ నమోదు చేయాలి ● ప్రజలకు అందించే సేవలపై వసూలు చేసే రుసుములు అదే రోజు, తప్పనిసరి పరిస్థితుల్లో మరుసటి రోజు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలి ● ఉద్యోగులపై ఫిర్యాదులు, అక్రమాలపై విచారణ చేసి.. క్రమశిక్షణ చర్యల కోసం కలెక్టర్, రాష్ట్ర స్వర్ణ గ్రామ, వార్డు శాఖకు నివేదికలు పంపి, వారి నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయాలి.

మండల, పట్టణ స్థాయిలో ఇలా..

● మండల, పట్టణ స్థాయి పర్యవేక్షణ అధికారులు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన, ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి ● ఐటీ సేవల పరంగా పరికరాలు (కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్) సరిగ్గా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి ● ఆధార్ కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలి. ప్రతి ఆరు నెలలకు ఒక ఆధార్ కేంద్రం తనిఖీ చేయాలి ● ప్రతి పౌరుడూ ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలి ● ఆధార్ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాలి.

యూరప్ పర్యటనకు ఇద్దరు మహిళా రైతులు

నరసమ్మ, జ్యోతి

ఈనాడు, అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా దురుబిలికి చెందిన ఆరిక నరసమ్మ, అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సంతపాలెనికి చెందిన లాలం జ్యోతి అనే ఇద్దరు మహిళా రైతులకు యూరప్‌లో పర్యటించే అరుదైన అవకాశం దక్కింది. వీరు జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోలాండ్, బెల్జియం సహా ఏడు దేశాల్లో 30 రోజుల పాటు పర్యటించనున్నారు. ఆయా దేశాల్లోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్గానిక్ ట్రేడ్ ఫెయిర్‌లను సందర్శిస్తారు. అక్కడ అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ ఇద్దరు రైతులను ఎంపిక చేసినట్లు రైతు సాధికార సంస్థ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రైతులతో పాటు అధికారులు యర్రకొండ సుధాకర్, స్వాతి మంగళవారం యూరప్ బయల్దేరనున్నారు. బెర్లిన్‌కు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ఈ పర్యటన నిర్వహిస్తోంది.

శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన

- ఆలస్యంగా స్పర్శ దర్శనాలకు అనుమతించడంతో ఆగ్రహం
- గేట్లు ఎక్కి ప్రధాన ద్వారం వైపు చొచ్చుకెళ్లిన వైనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. సాధారణ, శివదీక్షా భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనానికి శివదీక్షా భక్తులు తెల్లవారుజామున 2 గంటల నుంచి చంద్రావతి కల్యాణ మండపంలో గంటల తరబడి ఎదురుచూశారు. ఉదయం 10 గంటలైనా దర్శనం జరగకపోవడం, క్యూలైన్లు నిలిచిపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. చంద్రావతి కల్యాణ మండపం వైపు క్యూలైన్ల నుంచి శివదీక్షా భక్తులు, పుష్కరిణి ఇనుప గేటు వద్ద సాధారణ భక్తులు గేటుపైకి ఎక్కి నేరుగా కృష్ణదేవరాయ గోపురం వైపు ఒకేసారి రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. వందల సంఖ్యలో భక్తులు ఇనుప గేటును బలవంతంగా నెట్టేసి ఆలయంలోకి చొచ్చుకెళ్లారు. వీరిని యంత్రాంగం కట్టడి చేయలేకపోయింది. సాయంత్రం 5 గంటల వరకు పరిస్థితి అదుపులోకి రాకపోవడం గమనార్హం. కొందరు భక్తులు గోపురం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దేవస్థానం ఈవో, ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏర్పాట్లు కరవు: బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ తరఫున ఉత్సవాల ప్రత్యేక అధికారిగా రీజినల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమించారు. ఆయన ధ్వజారోహణంలో పాల్గొన్న తర్వాత తిరుగుముఖం పట్టారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నప్పటికీ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అందుబాటులో లేరు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయం వద్దకు వచ్చి రద్దీని చక్కదిద్దే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఆలయ పరిసరాల్లో సరిపడా పోలీస్ అధికారులు, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం, క్యూలైన్లు, ఇంజినీరింగ్ అధికారులు ఆలయం వైపు గేట్లను సక్రమంగా నిర్మించక పోవడం వంటి లోపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కృష్ణదేవరాయగోపురం ఎదుట నిరసన తెలుపుతున్న శివదీక్షా భక్తులు

శివభక్తులపై ఏఎస్పీ లాఠీఛార్జి

స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుండడంతో శివదీక్షా భక్తులు నిరసన వ్యక్తం చేస్తూ గోపురం వద్దకు చేరుకోగా, ఉమామహేశ్వరం మీద తన సిబ్బందితో సాయంత్రం అక్కడికి వచ్చిన ఏఎస్పీ యుగంధర్‌బాబు శివదీక్షా భక్తులపై లాఠీ ఛార్జ్ చేశారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. దీంతో భక్తులు అక్కడే బైఠాయించి ఏఎస్పీ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న భక్తులపై దాడి చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శివదీక్షా భక్తులపై లాఠీఛార్జి చేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా పటిష్ఠ చర్యలు

● ప్రజలు ఆందోళన చెందొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

ఈనాడు, అమరావతి: బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ఠమైన నియంత్రణ చర్యలు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. 'అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారిపల్లెలో బర్డ్ ఫ్లూని గుర్తించిన వెంటనే అప్రమత్తమై అవసరమైన సహాయ బృందాలను మోహరించాం. వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకున్నాం. సదుం మండలంలోని మరో గ్రామం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం నుంచీ నమూనాలను భోపాల్ ప్రయోగశాలకు పంపాం, వాటిపై నివేదికలు రావాల్సి ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోని కోళ్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పశువైద్యులు సూచనలిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ సంచాలకులు దామోదర్‌నాయుడు కార్వేటినగరం మండలంలో పర్యటించి, ఫ్లూ నియంత్రణకు పాటించాల్సిన చర్యలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు' అని మంత్రి తెలిపారు. 'ఈ ఫ్లూ పక్షులకు మాత్రమే సంబంధించినది. బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్ల వినియోగం సురక్షితమే. కోళ్ల పెంపకందారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలి. వాటిలో ఏవైనా అసాధారణ మరణాలు గమనిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులకు సమాచారం అందించాలి' అని మంత్రి నిర్దేశించారు.

గతి లేదని వస్తే గెంటేస్తామన్నారు!

ఒకరి భుజంపై ఒకరు చేయి వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ కార్యాలయం మెట్లు ఎక్కుతున్న వీరంతా అంధులు. తిరుపతిలోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో వసతి పొందుతున్నారు. హాస్టల్‌లో సౌకర్యాల లేమి, నాసి రకం భోజనంపై ఫిర్యాదు చేయడానికి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రయాసపడి వచ్చినా ఇక్కడి సిబ్బంది తమ సమస్యలను పట్టించుకోలేదని, శరణాలయం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని కార్యాలయం నుంచి తిరిగి వెళిపోతూ వాపోయారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ-ప్యాంట్రీ సేవలకు శ్రీకారం

దిల్లీ: రైల్లో నుంచే ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు ఈ-ప్యాంట్రీ సేవలను ఐఆర్‌సీటీసీ ప్రవేశపెట్టింది. తొలుత వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రారంభించగా.. 25 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో విశాఖపట్నం నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ ఉంది. ప్యాంట్రీ కారు కలిగిన ఎంపిక చేసిన రైళ్లలో ఈ సేవలను పొందొచ్చు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ 'టికెట్ హిస్టరీ' సెక్షన్‌లో ఈ-ప్యాంట్రీ మీల్ ఆప్షన్ కనిపిస్తుంది. మీల్ బుక్ చేసుకున్నాక వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాన్ని డెలివరీ సమయంలో చూపించాలి.

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం

మేరీమాత విగ్రహంతో వేదిక వద్దకు వస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు తదితర గురువులు

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడలో ప్రసిద్ధ క్రైస్తవ క్షేత్రం గుణదల కొండపై మేరీమాత మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ముఖ్యఅతిథులుగా జూబిలేరియన్ ఫాదర్ నేలటూరి ఫ్రాన్సిస్, సిల్వర్ జూబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసఫ్ హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మత పెద్దలు ప్రారంభ పవిత్ర సమష్టి దివ్యపూజాబలి సమర్పించి, భక్తులకు దివ్య సత్ప్రసాదం అందజేశారు. సాయంత్రం గుణదల వీధుల్లో మేరీమాత స్వరూపాన్ని ఊరేగించారు. కొండ కింద ఉన్న బిషప్ గ్రాసీ పాఠశాల మైదానంలో పూజా వేదికపై మేరీమాతను ప్రతిష్ఠించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా విశ్వాసులు తరలివచ్చారు.

వేడుకలకు హాజరైన విశ్వాసులు

టెక్కలిలో రేపు మెగా ఉద్యోగ మేళా

టెక్కలి పట్టణం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11న టెక్కలి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ టి. గోవిందమ్మ తెలిపారు. పదోతరగతి, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా విద్యార్హత కలిగి 18-35 ఏళ్ల వయసున్న అభ్యర్థులు నేరుగా ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొత్తూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం సహాయ నిధి రూ.4.16 లక్షల చెక్కులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. పాతపట్నం తెదేపా కార్యాలయంలో ఈ చెక్కులను ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

యూరేకా సైన్స్ ఎక్స్‌పో విజయవంతం చేయండి

టెక్కలి పట్టణం: యూరేకా సైన్స్ ఎక్స్‌పో-2026 విజయవంతం చేయాలని జన విజ్ఞానవేదిక రాష్ట్ర బాధ్యుడు గొంటి మురళీధర్ కోరారు. స్థానిక మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఈమేరకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఇన్నోవేషన్ టెక్నాలజీ, పర్యావరణం, వ్యవసాయరంగం, అపోహలు శాస్త్రీయ దృక్పథం అనే అంశాలపై 8, 9, 10 తరగతుల విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి, వీడియోగా చిత్రీకరించి మార్చి 8వ తేదీలోగా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండలంలో అనారోగ్యంతో మృతి చెంది, ప్రమాదాల్లో గాయపడిన వైకాపా కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి పరామర్శించారు. మండలంలోని పెద్దపద్మాపురం, చాపర, హీరాపురం, పరశురాంపురం గ్రామాలలో ఆమె పర్యటించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కొత్తూరు: అప్రమత్తతంగా ఉంటే సైబర్ నేరాల కట్టడి చేయొచ్చని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ స్పష్టం చేశారు. వసప కేజీబీవీ బాలికల వసతిగృహ ఆవరణలో నారీశక్తిపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

విద్యుత్తు వృథా..

సారవకోట మండలం పెద్దలంబ పంచాయతీ నారాయణపురంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యుత్తు వృథాతోపాటు దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాపోతున్నారు. రాత్రి వేళల్లో మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శి ప్రవీణ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సారవకోట

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి, హిరమండలం

పర్యవేక్షణ కరవు.. అక్రమాలు ఆగవు..!

ఏఎంసీ కేంద్రాల వద్ద సిబ్బంది లేమితో ఆదాయానికి గండి

రాష్ట్ర సరిహద్దులో ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ తనిఖీ కేంద్రాలను దాటుకొంటూ ఒడిశా నుంచి వాణిజ్య ఉత్పత్తుల రవాణా యథేచ్ఛగా సాగుతోంది. దీనికి తార్కాణమే ఇటీవల ఒడిశా నుంచి అనుమతులు లేని ధాన్యం లారీ తరలిపోతూ పట్టుబడిన సంఘటన. ముఖ్యంగా పాతపట్నం, హిరమండలం ఏఎంసీల పరిధిలో సిబ్బంది లేమితో పర్యవేక్షణ కొరవడింది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాణిజ్య ఉత్పత్తుల రవాణాపై వసూళ్ల పరంగా ఆదాయానికి గండి పడుతోంది.

మెళియాపుట్టిలో సిబ్బంది లేక తెరచుకోని ఏఎంసీ కార్యాలయం. పక్కనే వాహనంలో తరలుతున్న ధాన్యం

✤ పాతపట్నం ఏఎంసీ కార్యాలయంలో శాశ్వత ప్రాతిపదికగా 8 మంది సిబ్బంది ఉండాలి. కానీ ఒకరు కూడా ఈ ప్రాతిపదికన లేరు. గతేడాది పాతపట్నం ఏఎంసీ కార్యదర్శి బదిలీ కావడంతో కంచిలి ఏఎంసీ నుంచి సూపర్‌వైజర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

✤ హిరమండలం ఏఎంసీ కార్యాలయంలో 9 మంది నియమించాలి. వీరిలో కార్యదర్శి, సూపర్‌వైజర్లు శాశ్వత ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు.

✤ సీధి, మెళియాపుట్టి, కొత్తూరు, బొర్రంపేట తనిఖీ కేంద్రాల్లో (రోజుకి 8గంటలు చొప్పున) 12 మంది గార్డులు ఉండాల్సి ఉన్నా అయిదుగురు మాత్రమే ఉన్నారు.

✤ 2025-26 గాను పాతపట్నం ఏఎంసీకి వార్షిక ఆదాయం సుమారు రూ.1.36 కోట్లు, హిరమండలం ఏఎంసీకి రూ.1.74 కోట్లు వసూలు లక్ష్యం (మొత్తంగా రూ.3.10 కోట్లు) కాగా ఇప్పటి వరకు రూ.1.12 కోట్లు ఆదాయం వచ్చింది. రాష్ట్రంలో పౌర సరఫరాల విభాగం నుంచి రావాల్సిన సుమారు రూ.2 కోట్లు వస్తే. లక్ష్యాలు పూర్తయినట్లే.

✤ ఒడిశా నుంచి జిల్లాలోకి కొత్తూరు(మూడు రోడ్లు), పాతపట్నం(సీధి), మెళియాపుట్టి, ప్రాంతాల్లో ప్రధాన రహదారుల నుంచి రవాణా అయ్యే వాణిజ్య ఉత్పత్తులకు మాత్రమే పన్నులు వసూలు అవుతుంటాయి. కొన్నిసార్లు ఇక్కడ కూడా సిబ్బంది లేమితో అక్రమ వ్యాపారులపాలిట వరంగా మారింది. జిల్లాలోకి ప్రవేశించే గొప్పిలి, తెంబూరు, పట్టుపురం, మాతల, నివగాం అడ్డదారులు రాచబాటలుగా మారుతున్నాయి.

నియామకానికి ప్రతిపాదనలు..

పాతపట్నం ఏఎంసీ పరిధిలో సిబ్బంది వేతనాలు చెల్లింపునకు తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరిస్తాం. తగినంత సిబ్బంది నియామకానికి అధికారులకు ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే సమస్యను పరిష్కరించి అభివృద్ధి బాట పట్టిస్తాం.

– చిన్నింటి గౌరమ్మ, ఛైర్మన్, ఏఎంసీ, పాతపట్నం. ఎస్‌కే అసీన్, ఏఎంసీ కార్యదర్శి హిరమండలం

ఆలయాల హుండీల లెక్కింపు

టెక్కలి పట్టణం: స్థానిక లక్ష్మీనృసింహస్వామి, సంతోషిమాత దేవస్థానాల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో 475 రోజులకుగాను రూ.41,851 ఆదాయం, సంతోషిమాత ఆలయంలో 125 రోజులకు రూ.20,336 ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నరసన్నపేట, హిరమండలం, జలుమూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూ అండగా పీఆర్‌టీయూ నిలుస్తోందని ఆ సంఘ ప్రతినిధులు అన్నారు. నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా సోమవారం పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు.

సుప్రీం తీర్పు హర్షణీయం

నరసన్నపేట: కొన్నేళ్లుగా అభద్రతాభావంతో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు సుప్రీం కోర్టు తీర్పు కొండంత అండగా నిలిచిందని ఆ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఎల్వీ రమణ అన్నారు. పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సదుపాయాలు కల్పించాలని తీర్పు ఇవ్వడం హర్షణీయమన్నారు.

ఐతమ్‌లో చదరంగం ఎంపికలు

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూజీవీ పరిధిలోని కళాశాలల చదరంగం జట్ల ఎంపికలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ జట్టు ప్రతినిధుల కోసం నిర్వహిస్తున్న ప్రక్రియలో 30 కళాశాలల నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియను డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

గ్రూప్-I విజేతకు సత్కారం

నరసన్నపేట, న్యూస్‌టుడే: గ్రూప్-1 విజేత పైల సుందరరావును వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ సత్కరించారు. ఈ మేరకు మబగాం క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసిన సుందరరావును అభినందించారు.

భద్రాద్రికి గోటి తలంబ్రాలు

నరసన్నపేట: భద్రాచలంలోని సీతారాముల కల్యాణోత్సవానికి రూపొందించిన గోటి తలంబ్రాలను 15 రోజులుగా స్థానిక కొత్తవీధి-నాయుడువీధిలోని వినాయక ఉత్సవ ప్రాంగణంలో మహిళలు గోటితో తొలిచారు. ప్రత్యేక పూజలు చేసి భద్రాచలానికి వాటిని పంపించారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

జలుమూరు: శ్రీముఖలింగంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులను ఆహ్వానించారు. పాలకమండలి అధ్యక్షుడు శివప్రసాద్ పాడి, ఈవో ఏడుకొండలు, సర్పంచి టి.సతీష్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తర్ర బలరాం తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం పెరిగింది..

కొత్తూరుకు ఆనుకుని పాలకొండ రహదారిలోని హడ్డుబంగి గెడ్డ వ్యవస్థలో భాగంగా వంశధార వరద కాలువపై ఉన్న ప్రత్యామ్నాయ మార్గంలో పనికిరాని మొక్కలు, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో దిగువనున్న భూములకు సాగునీరు అందడం లేదు. దీని నిర్వహణ పనులను గాలికొదిలేయడంతో తాము ఇబ్బంది పడుతున్నామని రైతులు వాపోతున్నారు. నీటిపారుదల శాఖ ఏఈ కృష్ణప్రసాద్ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

రాష్ట్ర రగ్బీ పోటీలకు ఎంపిక

రాష్ట్ర రగ్బీపోటీలకు హరిశ్చంద్రపురం ఉన్నతపాఠశాల విద్యార్థులు కె.రమణ, ఎం.ప్రసాద్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నూక లక్ష్మణరావు సోమవారం తెలిపారు. టెక్కలిలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. – న్యూస్‌టుడే, ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి)

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

కోటబొమ్మాళి, పోలాకి, న్యూస్‌టుడే: పదోతరగతిలో వెనకబడిన బాలికలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులకు ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్, ఎంఈవో డబీరు గోవిందరావు సూచించారు. కోటబొమ్మాళి కేజీబీవీను వారు సందర్శించారు. టెక్కలి నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు నెలరోజుల పాటు ఇక్కడ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. ● ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలాకి మండలంలో 13 ఉన్నత పాఠశాలల నుంచి 28 మంది వెనకబడిన విద్యార్థులను గుర్తించామని ఎంఈవో-2 శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వైభవంగా స్వయంభువేశ్వర కల్యాణం

నరసన్నపేట, న్యూస్‌టుడే: గుండివిల్లిపేటలోని ఉమా సహిత స్వయంభువేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని జరిగిన వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

వైద్యశిబిరానికి స్పందన

పాతపట్నం: కొరసవాడలో సత్యశ్రీ మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ ఆసుపత్రి సహకారంతో జనరల్ ఎమర్జెన్సీ ఫిజీషియన్ బాలసూర్యప్రకాశ్, జనరల్ సర్జరీ, మినిమల్ ఇన్వాసిస్ సర్జరీ నిపుణులు మనోజ్‌కుమార్, కోటేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహించారు.

సేవలకు తాళం..

జలుమూరు మండలం చల్లవానిపేట స్టేట్ బ్యాంకు ఏటీఎంకు కొన్ని రోజులుగా తాళం వేయడంతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుంచి నగదు కోసం ఏటీఎం వద్దకు వచ్చిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై బ్రాంచి మేనేజరు ఆర్.వెంకట శ్రీను వద్ద ప్రస్తావించగా నగదు అందుబాటులో లేదని, పైనుంచి వచ్చేవాటిని బ్యాంకులో ఖాతాదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, జలుమూరు

లడ్డూ ప్రసాదంపై రాజకీయం తగదు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీపై రాజకీయం చెయొద్దని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్తీ నెయ్యి వాడారని, అందులో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు.

మొబైల్ దుకాణంలో చోరీకి యత్నం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక కచేరిరోడ్డులో గణేష్‌మొబైల్స్ దుకాణంలో సోమవారం తెల్లవారుజామున ఓ దుండగుడు చోరీకి యత్నించాడు. దుకాణం వెనకనున్న తలుపు పగలగొట్టిన దుండగుడు లోపలికి వెళ్లే ప్రయత్నం చేసే సమయంలో పైభాగంలో నివాసం ఉంటున్న భవన యజమాని కేకలు వేయడంతో నిందితుడు పరారైనట్లు స్థానికులు తెలిపారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చెరువు ఆక్రమణ పరిశీలన

సారవకోట, న్యూస్‌టుడే: పెద్దలంబ పంచాయతీ నారాయణపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 364-3లో చీడిచెట్ల బంద ఆక్రమణలకు గురవుతోందని స్థానికులు, వీఆర్వో జె.బాలరాజుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే ఆ స్థలాన్ని పరిశీలించారు. బందలో మట్టి వేయొద్దని సూచించినట్లు తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

కోటబొమ్మాళి : ఆస్తి తగాదాల నేపథ్యంలో ముగ్గురిపై కేసునమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు ఏఎస్సై ఎం.చిరంజీవరావు తెలిపారు. కొత్తపేటకు చెందిన రాంపాత్రుని జ్యోతి ఫిర్యాదు మేరకు దాట్ల కనకరత్నం, గిన్ని శాంతకుమారి, గిన్ని అప్పారావులపై కేసు నమోదు చేశామన్నారు.

వాహనం బోల్తా

జలుమూరు: మండలంలోని చల్లవానిపేట వద్ద మురుగు కాలువపై పలకలు విరిగి ట్రాక్టరు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కళింగపట్నం - పాతపట్నం జాతీయ రహదారిలో చల్లవానిపేట వద్ద ఇరువైపులా మురుగు కాలువలపై ఉన్న పలకలు పావడటంతో కావడంతో మట్టి లోడుతో వెళ్లిన ట్రాక్టరు దిగబడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు పేర్కొన్నారు.

గడ్డి ట్రాక్టరులో ఆకస్మిక మంటలు

కొత్తూరు, న్యూస్‌టుడే: మెట్టూరు కూడలికి సమీపంలో సోమవారం గడ్డితో వెళ్తున్న ట్రాక్టర్‌లో ఆకస్మిక మంటలు వ్యాపించాయి. పాలకొండ నుంచి బర్రిపేటకు రైతులు ట్రాక్టరులో గడ్డిని తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై ఇంజిన్‌ను వేరుచేయడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న కొత్తూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

(c) eenadu

సీఎం చంద్రబాబుకు క్వాంటమ్ వ్యాలీ చిత్రపటాన్ని అందజేస్తున్న ఎంపీ

దిల్లీలో చంద్రబాబుకు స్వాగతం పలికిన కలిశెట్టి

రణస్థలం, న్యూస్‌టుడే: దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అక్కడి విమానాశ్రయంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్వాగతం పలికారు. సహచర ఎంపీలతో కలిసి అమరావతిలో శంకుస్థాపన చేసిన క్వాంటం వ్యాలీ చిత్రపటాన్ని సీఎంకు అందించారు. అనంతరం ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ తెందూల్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

తెరపై ఈనాడు

● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ● మారుతి: సుమతీ శతకం, హసీ ● కిన్నెర: విత్ లవ్ ● కీర్తన: భర్త మహాశయులకు విజ్ఞప్తి ● కీర్తి: నారీ నారీ నడుమ మురారి ● సూర్య: అనగనగా ఒక రాజు ● సన్‌మ్యాక్స్: యుఫోరియా, 3 ● సరస్వతి: ఆరెంజ్ (2010) – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

శ్రీకాంత్‌కు గంగాధర్ ప్రధాన్ స్మారక పురస్కారం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కూచిపూడి నాట్యంలో విశేష కృషి చేసిన శివశ్రీ నృత్య కళానికేతన్ అధినేత నాట్యాచార్యుడు డా.రఘుపాత్రుని శ్రీకాంత్‌కు గురు గంగాధర్ ప్రధాన్ స్మారక పురస్కారం లభించింది. ఒడిశాలోని గజపతి జిల్లా పర్లాఖెముండిలో పదామృత నృత్యాభినయన నాట్య సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయనను సత్కరించారు.

ఎమ్మెల్యే రవికుమార్‌కు సత్కారం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాయ్‌లో కళింగ భవన్‌లో నిర్వహించిన కళింగ ఆత్మీయ సమావేశంలో సోమవారం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన బిలాయ్, దుర్గ్ ఎమ్మెల్యేలు రాజేష్‌షిండే దోమన్‌లాల్, లలిత్‌చంద్రశేఖర్ రవికుమార్‌ను సత్కరించారు. బిలాయ్ కళింగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎ.గౌరీశంకర్, కళింగ సంక్షేమ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు పి.సూర్యం తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

కోదండరామాలయంలో లక్ష్మీనారాయణేష్టి హోమ పూజలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో పాలకొండరోడ్డులో కోదండరామాలయంలో సుదర్శనేష్టి, లక్ష్మీనారాయణేష్టి సహిత మహాకుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా సోమవారం తిరువారాధన, లక్ష్మీనారాయణేష్టి హోమ పూజలు జరిగాయి. ఎమ్మెల్యే గొండు శంకర్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

అతివల విజయానికి.. పీఎం అజయ్

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాల్లోని ఎస్సీ మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన(పీఎం అజయ్)లో భాగంగా డీఆర్‌డీఏ, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అర్హులైన మహిళలను గుర్తించి వారికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందించనున్నారు. ఇందులో రూ.50 వేలు రాయితీ కల్పిస్తారు. ఎలక్ట్రిక్ ఆటో మంజూరుకు మాత్రమే గరిష్ఠంగా రూ.4.50 లక్షల వరకు రుణం ఇస్తారు.

ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తున్న లబ్ధిదారు

ఏ యూనిట్లకు రుణం ఇస్తారంటే..

వ్యక్తిగతంగా రూ.లక్షలు రుణం ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో పీఎం అజయ్ పథకం కింద సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్వయం ఉపాధిని పెంచుకోవచ్చు. మొక్కలు, పుట్టగొడుగుల పెంపకం, కూరగాయల సాగు, వేప పిండి, నూనె విక్రయాలు, వర్మీ కంపోస్టు యూనిట్ల ద్వారా ఉపాధి పొందేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కిరాణా దుకాణాలు, హోటళ్లు, పూల వ్యాపారం, చీరల దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. చిన్న తరహా పరిశ్రమల విభాగంలో పేపర్ ప్లేట్ల తయారీ, పిండి మరలు, అగరబత్తీలు, పచ్చళ్ల తదితర యూనిట్లను నెలకొల్పొచ్చు.

పథకం అమలు ఇలా..

ఆమదాలవలస నియోజకవర్గంలో పట్టణంతో పాటు సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండల కేంద్రాల్లో ఎస్సీ జనాభాకు అనుగుణంగా లబ్ధిదారుల సంఖ్యను ఖరారు చేసి వారికి రుణం అందిస్తున్నారు. ఈ మేరకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. సంఘాల్లోని ఎస్సీ మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు కల్పన, తద్వారా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించడం ఈ పథకం ఉద్దేశం.

లబ్ధిదారుల వివరాలు

పొందూరు మండలంలో 16 సంఘాలకు గాను 26 మంది సభ్యులకు మొత్తం రూ.14,50,000 ఇచ్చారు. ఈ మొత్తంతో జీవనోపాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పొందూరు పట్టణానికి చెందిన లింగాల స్వాతి, మంగమ్మ ఇద్దరూ చెరో రూ.లక్ష రుణం తీసుకొని ఫ్యాన్సీ స్టోర్, కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. మరి కొందరు వ్యవసాయ పరికరాలు, కొబ్బరి కాయల వ్యాపారం, టీ కొట్టు, కూరగాయల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అర్హత కలిగిన వారు ఈ రకమైన జీవనోపాధికి రుణాలు పొందగలరని వెలుగు ఏపీఎంలు రామ్మూర్తి, శ్యామలరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

?: బీఆర్‌నగర్‌లోని వీధుల్లో కాలువలు లేక లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నాం. **జనార్దనరావు, స్థానికుడు**

●: పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. **టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస**

?: సప్తపురాల్లో నేటికీ మట్టి రహదారులే ఉన్నాయి. వాసు, స్థానికుడు

●: అన్ని వార్డుల్లో సీసీ రహదారులు నిర్మిస్తాం. **జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస.**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ధ్యాన విద్యార్థి అవగాహన శిబిరం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో చైతన్య సహకార కళాశాలలో సోమవారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధ్యాన విద్యార్థి అవగాహన శిబిరం జరిగింది. కళాశాల విద్యార్థులకు ఏకాగ్రత, పరీక్షల భయం నుంచి ఉపశమనం, మానసిక ప్రశాంతత వంటి అంశాలపై అవగాహన కల్పించాలి.

నిర్లక్ష్యానికి పునాదులే సాక్ష్యం

జి.సిగడాం మండలం జాడలోని పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలో సరైన వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు ఇళ్లను పునాదులకే పరిమితం చేశారు. తాగునీరు, విద్యుత్తు, సీసీ రహదారులు వంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు సుముఖత చూపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాలనీలో వసతులు కల్పించడంతో పాటు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని గృహనిర్మాణ శాఖ ఏఈ యువరాజ్ అన్నారు.

– న్యూస్‌టుడే, జి.సిగడాం

స్పందించండి.. నీరు అందించండి

పొందూరు మండలం కృష్ణాపురంలో గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా తాగునీటి పథకం నిర్మాణం ప్రారంభించారు. ప్రభుత్వం మారడంతో పనులు మధ్యలోనే ఆపేశారు. తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా నిర్మాణం పూర్తి చేసి, తాగునీటి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

అధ్వాన దారిలో అవస్థలమయం

సరుబుజ్జిలి మండలంలోని అమృత లింగానగరం రహదారి రాళ్లుతేలి అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ కూర్మనాథరావు వద్ద ప్రస్తావించగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

మురుగు పోదు.. సమస్య తీరదు

ఎచ్చెర్ల మండలం ధర్మవరం పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగు కదలడం లేదని, దీంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుమలత మాట్లాడుతూ పరిశీలించి, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఇదేనా చెత్త నిర్వహణ..?

పొన్నాంపేట వద్ద రహదారి పక్కనే చెత్త పేరుకు పోవడంతో ప్రయాణికులు, గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను రహదారి పక్కనే పడేస్తున్నారని దుర్వాసన వెదజల్లుతోందని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెత్త నిల్వ లేకుండా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని కోరుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

స్మార్ట్ మీటర్లపై అవగాహన

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు అత్యాధునిక సాంకేతిక సేవలు, ప్రీపెయిడ్ మీటర్ల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షక ఇంజినీర్ ఎన్.కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నుంచి ఈ నెల 23 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇన్‌స్టాలేషన్ కేంద్రాల నిర్వహణ, స్మార్ట్ మీటర్ల పనితీరు, ప్రత్యక్ష ప్రదర్శనలు ఉంటాయన్నారు. సందేహాలను నివృత్తి చేసుకునేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'జనతా వారధి'

వినతులు పరిశీలిస్తున్న భాజపా జిల్లా నేతలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి 'జనతా వారధి' కార్యక్రమం ఉపయోగపడుతుందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం అన్నారు. సోమవారం జిల్లా పరిషత్తు కార్యాలయం ఆవరణలోని భాజపా జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 5వ విడత ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై మొత్తం 25 వినతులను స్వీకరించి జిల్లా పార్టీ తరపున అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, చింతు పాపారావు, ఎర్రగుంట్ల జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న గొండు జగన్నాథరావు

సింగుపురం(శ్రీకాకుళం గ్రామీణం), బలగ, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం కిష్టప్పపేట గ్రామంలో పార్వతీ సమేత కైలాసేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, శ్రీకాకుళం గ్రామీణ మండలం మాజీ అధ్యక్షుడు గొండు జగన్నాథరావు(జగపతి) అన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 12 నుంచి 16 వరకు వివిధ పూజా కార్యక్రమాలు, శాంతి హోమం, పూర్ణాహుతి, తెప్పోత్సవం, వేద ఆశీర్వచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆమదాలవలసకు చెందిన వై.వి.ప్రసాద్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘ బలోపేతం, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ప్రసాద్ తెలిపారు. దీనిపై డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం.గణేష్, డీటీఎఫ్ శాఖ నాయకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

నందికొండలో లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న కూన ప్రమీల

ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి ప్రజలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఈ సందర్భంగా మండలంలో పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. తెదేపా నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, పీవీకే రాజు, తమ్మినేని అమర్‌నాథ్, నాని, అన్నెపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ★ సరుబుజ్జిలి మండలంలోని నందికొండ కాలనీ, రొట్టవలస, మర్రిపాడు, గ్రామాల్లో బాధిత కుటుంబాలకు డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కూన ప్రమీల చెక్కులు అందించారు. అంబళ్ల రాంబాబు, దవళ సింహాచలం, ఎస్సీ విభాగ అధ్యక్షుడు ప్రభాకరరావు పాల్గొన్నారు.

నిత్య నగర సంకీర్తన

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని కొండ్రగూడెం గ్రామంలో నిత్య నగర సంకీర్తన నిర్వహిస్తున్నారు. దీనిని రోజూ వేకువజామున చేస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

గోడప్రతులు ప్రదర్శిస్తున్న సీఐటీయూ నాయకులు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

పొందూరు, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దుచేసి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.అమ్మన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం పొందూరు పట్టణంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కన్వీనర్ పేడాడ అప్పలనాయుడు, రాంబాబు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని పిలుపు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న చేపడుతున్న సమ్మె విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పలు ప్రధాన కూడళ్లలో సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయండి

డీఆర్‌వోకు వినతిపత్రం అందిస్తున్న సురాజ్య భారత కన్వీనరు ఆదినారాయణ

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని సురాజ్య భారత కన్వీనరు దుక్క ఆదినారాయణ శ్రీకాకుళంలోని ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో డీఆర్‌వోకు సోమవారం వినతిపత్రం అందించారు. ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఉందని ఇక్కడ మాత్రం ఆ సదుపాయం లేదని విన్నవించుకున్నారు.

శివస్వాముల భిక్షాటన

జి.సిగడాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా జి.సిగడాం మండలం పాలకండ్యాం గ్రామంలో చల్లా జగదీ ఆధ్వర్యంలో సోమవారం 60 మంది శివమాలలు ధరించారు. శివస్వాములు శరీరమంతా విబూది రాసుకొని పాలకండ్యాం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జోలపట్టి భిక్షాటన చేశారు.

ప్రథమ చికిత్స ప్రాణాలకు రక్షణ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రథమచికిత్స అత్యవసర సమయాల్లో ప్రాణాలకు రక్షణగా నిలుస్తుందని శ్రీకాకుళం రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు స్పష్టం చేశారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రథమ చికిత్సపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ ఈ శిక్షణ అవసరమన్నారు. శిక్షణార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తామని వివరించారు. వీటి ద్వారా ప్రైవేటు ఆసుపత్రులు, కర్మాగారాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

ప్రథమచికిత్సపై అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు

శ్రీకాంత్ సేవలు చిరస్మరణీయం

శ్రీకాంత్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధర్మాన

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురు శ్రీకాంత్ అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సోమవారం నగరంలోని రైస్ మిల్లర్సు హాల్లో శ్రీకాంత్ సంస్మరణ సభలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆరోగ్యకేంద్రం.. తీసుకెళ్లాలంటే భయం

కళ్లేపల్లి పీహెచ్‌సీలో వేధిస్తున్న సమస్యలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శ్రీకాకుళం గ్రామీణ మండలం కళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమితో అత్యవసర పరిస్థితుల్లో రోగులను శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించాల్సి వస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ఈ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్య అధికారులకు ఒకరిని ఇటీవల గార మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యుటేషన్‌పై పంపారు. ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్‌వో, ఎఫ్‌ఎన్‌వో, ఫార్మాసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసుపత్రిలో కనీసం రోగులు విశ్రాంతి తీసుకునేందుకు మంచాలు కూడా లేవు. అత్యవసర చికిత్సకు కావాల్సిన వైద్య పరికరాలు లేకపోవడంతో ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సి వస్తోంది.

వసతుల లేమి కారణంగా ఖాళీగా దర్శనమిస్తున్న ఆసుపత్రి ప్రాంగణం

సిబ్బంది	అధికారులు	ల్యాబ్ టెక్నీషియన్	సహాయకులు	స్టాఫ్ నర్సులు	ఇతరులు
ఉండాల్సింది	14	02	02	04	03
ఉన్నవారు	8	01	0	03	02

● ఈ కేంద్రం పరిధిలోని పెద్దపాడు-1, 2, వప్పంగి, సానివాడ గ్రామాలకు 104 వాహనంతో పాటు ఆసుపత్రి విధుల్లో ఉన్న వైద్యులు నేరుగా వెళ్లి గర్భిణులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు సేవలు అందిస్తున్నారు. రోజూ 100 నుంచి 150 వరకు వివిధ రకాల చికిత్సను పొందుతున్నారు. నెలకు 100కు పైగా కుక్కకాటు కేసులు నమోదవుతుండటం గమనార్హం.

ఉన్నతాధికారులకు నివేదించాం.. సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల గురించి ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రజలకు అవసరమైన వైద్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. – బి.నమ్రత ప్రియ, వైద్యాధికారిణి, కళ్లేపల్లి పీహెచ్‌సీ

ఫీజు బకాయిలు విడుదల చేయండి

ఎమ్మెల్యే గొండు శంకర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, ఖగేష్‌లు కోరారు. ఎమ్మెల్యే గొండు శంకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సమావేశాల్లో బకాయిలపై చర్చించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థులు రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఆయన నేత్రాలు సజీవం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నగరంలోని బలిజాపల్లి వారివీధికి చెందిన **దుర్గమహంతి శ్రీనివాసరావు**(93) ఆదివారం మృతి చెందారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు ఆయన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో కార్నియాలు దానం చేసేందుకు ముందుకొచ్చారు. మగటపల్లి నేత్రసేకరణ కేంద్రం సాంకేతిక నిపుణులు పూతిక సుజాత, నంది ఉమాశంకర్‌లు సేకరించి విశాఖపట్నం నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు.

(c) eenadu

13 వరకు 14 జిల్లాల్లో పొగమంచు ప్రభావం

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై, సేలం మొదలైన 14 జిల్లాల్లో 13వ తేదీ వరకు పొగమంచు ప్రభావం ఉంటుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. చెన్నై, చెంగల్పట్టు, వేలూర్ తదితర జిల్లాల్లో గత రెండు రోజులుగా తెల్లవారుజామున పొగమంచు తీవ్రత అధికంగా ఉంది. దీంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో వేలూర్, రాణిపేట, తిరుప్పత్తూర్, కృష్ణగిరి, ధర్మపురి, నీలగిరి, తేని జిల్లాల్లో తెల్లవారుజామున మోస్తరుగా పొగమంచు కురుస్తుందని, చెన్నై, తిరువళ్లూరు, కాంచిపురం, చెంగల్పట్టు, సేలం, ఈరోడు, దిండుగల్ జిల్లాల్లో తేలికపాటి పొగమంచు పడుతుందని, 12, 13 తేదీల్లో వేలూర్, రాణిపేట, తిరుప్పత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, ఈరోడు, దిండుగల్, నీలగిరి, తేని జిల్లాల్లో మోస్తరుగా, చెన్నై, తిరువళ్లూరు, కాంచిపురం, చెంగల్పట్టు జిల్లాల్లో తేలికపాటి పొగమంచు పడుతుందని పేర్కొంది. రాష్ట్రంలో 15వ తేదీ వరకు పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది.

సింహ వాహనంపై శక్తిరూపిణి

సింహవాహనంపై అమ్మవారు

టీనగర్, న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలో చెన్నై టీనగర్ జీఎన్ శెట్టి రోడ్‌లోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో రోజైన సోమవారం ఉదయం అమ్మవారు ముత్యపు పందిరి వాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహనంపై అభయమిచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం అమ్మవారికి ప్రత్యేక స్నపన తిరుమంజనం నిర్వహించారు. ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సంగీత కచేరీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యుత్‌దీపాలంకరణతో ఆలయ ప్రాంగణం వెలుగులీనింది. తితిదే తమిళనాడు విభాగ ఏఈఓ ధనుంజయ, ఆలయ సూపరింటెండెంట్ పుష్పలత ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ముత్యపుపందిరి వాహనంలో ..

టీఎన్‌పీఎస్‌సీ పరీక్షల రద్దు

ఎగ్జామినేషన్ కంట్రోలర్ మార్పు



షణ్ముగ సుందరం

వెంకటప్రియ

చెన్నై, న్యూస్‌టుడే: పరీక్షా కేంద్రాల కేటాయింపులో ఏర్పడిన గందరగోళం, కొన్నింటికి ప్రశ్నాపత్రాలు ఆలస్యంగా వెళ్లడంవంటి సాంకేతిక, నిర్వహణ కారణాల దృష్ట్యా ఆదివారం జరగాల్సిన టీఎన్‌పీఎస్‌సీ గ్రూపు-2, 2ఏ పరీక్షలు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో ఎగ్జామినేషన్ కంట్రోలర్‌ను ప్రభుత్వం మార్చింది. ఈ పరీక్షలు నిర్వహించే కొత్త తేదీ, కేంద్రాల వివరాలను 15 రోజులకు ముందుగానే అభ్యర్థులకు ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ ద్వారా తెలియజేయనున్నట్లు టీఎన్‌పీఎస్‌సీ వెల్లడించింది. ఈనెల 22న జరగాల్సిన ఇతర పరీక్షలు యథాతథంగా కొనసాగుతాయని ప్రకటించింది. హాల్‌టికెట్లను 13 నుంచి అందించనున్నట్లు తెలిపింది. ఆదివారం నాటి పరీక్షలు అకస్మాత్తుగా రద్దు కావడాన్ని పలువురు రాజకీయ నేతలు ఖండించారు. సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎగ్జామినేషన్ కంట్రోలర్ షణ్ముగ సుందరాన్ని ఆ బాధ్యతలు నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించి కొత్త కంట్రోలర్‌గా వెంకటప్రియను నియమించింది.

మార్చి 15న గ్రూప్-2 మెయిన్ పరీక్షలు

ఆర్కేనగర్: వివిధ కారణాలతో ఆదివారం జరగాల్సిన గ్రూప్-2, 2ఏ మెయిన్ పరీక్షలు ఆకస్మికంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పరీక్షలు మార్చి 15వ తేదీ జరుగుతాయని టీఎన్‌పీఎస్‌సీ ప్రకటించింది. అందుకు సంబంధించి హాల్‌టికెట్లను ఫిబ్రవరి 28వ తేదీ నాటికి కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని, అభ్యర్థులు ఓటీఆర్ నంబర్ ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది.

చదువులు చల్లగా..

❖ రాష్ట్రవ్యాప్తంగా 300 హరిత పాఠశాలలు ❖ ఆవరణల్లో వేడి ప్రభావం లేకుండా ఏర్పాట్లు

ఈనాడు-చెన్నై

వాతావరణ పరిస్థితులకు తట్టుకునేలా, పాఠశాలలో వేడిని తగ్గించే ఆధునిక 'చల్లని పైకప్పులు' తేవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఏకంగా 300 పాఠశాలల్ని రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసింది. ఒక్కో విడతలో 25 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టేలా తాజాగా ప్రాజెక్టును యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యూఎన్‌ఈపీ)తో కలిసి ప్రారంభించింది. ఈ బడుల్ని 'హరిత పాఠశాల'లుగా పిలుస్తున్నారు.

ఆరోగ్యం.. చురుకైన జ్ఞానం

❖ తరగతి గదుల్లో వేడిని తగ్గించడం ద్వారా విద్యార్థుల్ని చురుకైనవారిగా మార్చాలని, వారు మరింత సౌకర్యంగా పాఠశాలలో ఉంటూ విద్యలో ప్రతిభ కనబరిచేలా చేయాలని ప్రతిపాదించారు.

❖ వేడి ప్రభావంతో నీరసం, తలనొప్పి, డీహైడ్రేషన్, వడదెబ్బలాంటి సమస్యల్ని దూరం చేయడం ప్రధాన లక్ష్యంగా ఉంది.

❖ ఉష్ణోగ్రతల్ని తగ్గించి విద్యార్థుల్ని చికాకు లేని గదుల్లో ఉండేలా చూసి.. తద్వారా చదువుపై ధ్యాసను, మార్కుల్లో 10 శాతం మెరుగుదల సాధించాలని చూస్తున్నారు.

❖ పాఠశాలల్లో చేపడుతున్న చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించి.. వారు తమ నిత్య జీవితంలోనూ, ఇళ్లలోనూ ఈ విధానాల్ని ఆచరించేలా చేయాలనేది మరో ఆలోచనగా ఉంది.

8 డిగ్రీల వరకు వేడి తగ్గేలా..

బడిలో పిల్లలు వేడికి తట్టుకోలేక విలవిల్లాడే పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. ప్రస్తుతం తరగతి గదులు సగటున 38-40 డిగ్రీల సెల్సియస్ వేడిని ఇస్తున్నాయి. ఈ ఉష్ణోగ్రతల్లో పిల్లలు అసౌకర్యానికి గురవుతున్నట్లు విద్యాశాఖ పరిశీలనలో తేలింది. తాజా ప్రాజెక్టుతో వేడిని 8 డిగ్రీలకు తగ్గించి.. 30-32 డిగ్రీలదాకా ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు.

91 శాతం విద్యుత్తు ఆదా

ఎంపిక చేసిన పాఠశాలల్లో సౌరవిద్యుత్తు ప్యానళ్లు అమర్చనున్నారు. ఇలా ఒక్కో హరిత పాఠశాల ఏడాదికి 3,572 కిలోవాట్ అవర్ విద్యుత్తును ఆదా చేసేలా చర్యలు చేపట్టనున్నారు. 300 పాఠశాలల్లో పూర్తయ్యాక.. రాష్ట్రవ్యాప్తంగా 45వేల ప్రభుత్వ బడుల్లోనూ ఈ ప్రాజెక్టు తేనున్నారు. అన్నిచోట్లా విజయవంతమైతే 91శాతం విద్యుత్తును ఆదా చేయొచ్చని అధికారులు అంచనాలు వేస్తున్నారు. తాజాగా ఎంపికైన హరిత పాఠశాలల్లో సౌరవిద్యుత్తు మోటారు పంపులు అమర్చనున్నారు.

తోటలు.. ఎరువులు..

● వేడికి తట్టుకోలేక ఏసీ, కూలర్లు లాంటివి తేకుండా.. సహజ మార్పుల ద్వారా చక్కటి గాలిని పాఠశాలలోకి, తరగతి గదిలోకి చొరబడేలా చేయాలనేది మరో ఆలోచనగా ఉంది. తద్వారా విద్యుత్తు ఆదా, ఖర్చు తగ్గించడం, వేడిని అదుపుచేయడంలాంటి లాభాల్ని పొందాలని చూస్తున్నారు.

● పాఠశాలల్లోఅనువైన చోట్ల మొక్కల పెంపకంతో పాటు గాలి చొరబడేలా కిటికీలు ఏర్పాట్లు చేయనున్నారు. మినీ అడవుల్ని ఏర్పాటు చేయడంతో పాటు వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంకుడుగుంతల్ని తవ్వనున్నారు.

● ఆవరణలో కూరగాయల తోటలు వేయనున్నారు. అక్కడే వర్మీ కంపోస్టు ఎరువులూ తయారు చేయనున్నారు. పాఠశాలల్లో ప్లాస్టిక్‌ను నిషేధించడం, ఘనవ్యర్థాల నిర్వహణ చర్యల్ని తీసుకురావడం లక్ష్యంగా ఉంది.

అంబత్తూరులోని పాఠశాల పైకప్పునకు తెల్లటి కూల్‌పెయింట్ వేసిన దృశ్యం

పైలట్ ప్రాజెక్టు భళా..

చెన్నై అంబత్తూరులోని పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రయోగాత్మకంగా అత్యాధునిక చల్లని పైకప్పు తెచ్చారు. పాఠశాల పైకప్పునకు ఆధునిక కూల్‌పెయింట్ వాడి తరగతి గదుల్లో 3-4డిగ్రీలు, పైకప్పుపై 4-5డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్ని తగ్గించారు. పాఠశాల ఆవరణలో ఉష్ణోగ్రత 27డిగ్రీల సెల్సియస్‌కు తగ్గింది.

క్లైమేట్ అంబాసిడర్లు

ఈ 300 పాఠశాలల్లో పిల్లలకు, సమాజానికి వాతావరణ పరిస్థితులు, అప్రమత్తంగా ఉండాల్సిన విషయాలు, చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు 4వేల మంది ఉపాధ్యాయుల్ని ఎంపికచేశారు. వారికి ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 'వాలంటీర్ క్లైమేట్ అంబాసిడర్'లుగా వారిని ప్రకటించారు.

ప్లస్‌టూ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

ప్రాక్టికల్ పరీక్షను పరిశీలిస్తున్న మంత్రి అన్బిల్ మహేష్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠ్యాంశాల కింద చదువుతున్న ప్లస్‌టూ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్లస్‌వన్, ప్లస్‌టూ తరగతులకు తమిళం, ఆంగ్లం లాంగ్వేజ్‌లకు తప్ప మిగిలిన 28 పాఠ్యాంశాలకు ప్రాక్టికల్ పరీక్షలు రాష్ట్రంలో నిర్వహిస్తారు. ఈ ఏడాది 12వ తరగతి విద్యార్థులకు రానున్న మార్చి 2 నుంచి 26 వరకు పబ్లిక్ పరీక్ష జరగనుంది. పాఠశాలలో చదివే 7,99,892 మంది విద్యార్థులు, 26,441మంది ప్రత్యేక అభ్యర్థులు రాయనున్నారు. పబ్లిక్ పరీక్ష నిమిత్తం ప్రాక్టికల్ పరీక్ష(రసాయనశాస్త్ర) సోమవారం ప్రారంభమైంది. 14వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ సూచనల మేరకు జిల్లా ప్రధాన విద్యాధికారులు తమ జిల్లాలోని పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్యను అనుసరించి రెండు విడతలుగా పరీక్ష నిర్వహిస్తున్నారు. చెన్నై నందనం ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో మంత్రి అన్బిల్ మహేష్ ప్రాక్టికల్ పరీక్షను పరిశీలించారు.

తగ్గిన ప్రసూతి మరణాల రేటు

పట్టా అందజేస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రసూతి మరణాల రేటు తగ్గిందని ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. చెన్నైలోని తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ వైద్య విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన స్నాతకోత్సవంలో నర్సింగ్ విద్యార్థులకు మంత్రి పట్టాలు అందించారు. అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డీఎంకే అధికారంలోకి రాకముందు తమిళనాడులో లక్ష జననాలకు ప్రసూతి మరణాల రేటు 90గా ఉండేదన్నారు. అది ప్రస్తుతం 39.5కి తగ్గిందన్నారు. ప్రసూతి మరణాల రేటు సగానికి తగ్గించడం పెద్ద విజయమని చెప్పారు. ఇందులో నర్సుల సహకారం చాలా కీలమని గుర్తు చేశారు. గతంలో వెయ్యి జననాలకు 10.4గా ఉన్న శిశు మరణాల రేటు ఇప్పుడు 7.7కి తగ్గిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, శిక్షణ పొందినవారికి ఉద్యోగవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నెల్లై, ధర్మపురి, తిరుచ్చి, ఈరోడ్, వేలూర్, తిరువణ్ణామలై జిల్లాలో నర్సింగ్ కళాశాలలు ప్రారంభించనున్నామని తెలిపారు. 13వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 719 మంది ఉద్యోగ ఉత్తర్వులు అందుకోనున్నారని పేర్కొన్నారు.

డీఎంకే కూటమిలో పార్టీలకు గౌరవం లేదు

మాట్లాడుతున్న ఆదవ్ అర్జున

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్ సహా ఇతర పార్టీలకు తగిన గౌరవం లభించడం లేదని టీవీకే ప్రచార ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున ఆరోపించారు. పార్టీ కోయంబత్తూరు దక్షిణ జిల్లా సర్వసభ్య సమావేశం మలుమిచ్చంపట్టిలో జరిగింది. టీవీకే కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు సెంగోయ్యన్ మాట్లాడుతూ.. డీఎంకే పాలనలో హత్యలు, దోపిడీలు పెరిగాయని, మహిళలకు భద్రత కొరవడిందని ఆరోపించారు. విజయ్ మాత్రమే ఆ పరిస్థితి మార్చగలరని తెలిపారు. తమ కుటుంబం మాత్రమే అధికారంలోకి రావాలని డీఎంకే భావిస్తోందని, అభివృద్ధి శూన్యమని ఆదవ్ అర్జున విమర్శించారు. రాష్ట్రంలో టీవీకేకు మహిళల మద్దతు పెరుగుతోందని చెప్పారు.

కృత్రిమ ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించిన కేంద్రం

☛ ఆ పరిస్థితుల్లోనూ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాం ☛ జాక్టో-జియో మహానాడులో ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కృత్రిమ ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించిన పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిమాండ్లను ద్రావిడ మోడల్ ప్రభుత్వం నెరవేర్చిందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. పాత పింఛను పథకంలోని ప్రయోజనాలు వర్తింపచేసేలా తమిళనాడు అస్యూర్డ్ పెన్షన్ స్కీమ్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు జాక్టో-జియో తరపున నగరంలో కృతజ్ఞతలు తెలిపే మహానాడును ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి రాజదండాన్ని, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ ప్రసంగిస్తూ.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం డీఎంకే ప్రభుత్వం పలు పథకాలు, రాయితీలు అందించిందని వెల్లడించారు. ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు కారణంగానే నేడు పాఠశాల విద్యలో దేశంలోనే రెండో రాష్ట్రంగా తమిళనాడు ఉందన్నారు. ద్రావిడ మోడల్ ప్రభుత్వం దేశానికే ఆదర్శవంతమైన పలు ఐకానిక్ పథకాలను అమలు చేస్తోందంటూ వాటి పేర్లను వెల్లడించారు. ఈ పథకాల కారణంగా తమ ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి ప్రభుత్వ ఉద్యోగులే కారణమన్నారు. ఏటా పన్నులవాటాను, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు నిధులను కేంద్రం తగ్గిస్తూనే ఉందని, జీఎస్టీ మార్పులతో రాష్ట్ర పన్నుల ఆదాయం తగ్గుతూనే ఉందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ అన్ని శాఖల్లో సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి ఉందన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువనేది తమ పరిస్థితి అని, కృత్రిమంగా ఈ ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని ఆరోపించారు. రాజకీయంగా మాత్రమే కాక పాలనాపరంగానూ కేంద్ర ప్రభుత్వాన్ని తట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చినట్లు పేర్కొన్నారు. పాత పింఛన్ పథకం అన్నాడీఎంకే హయాంలో రద్దయిందని, దాని ప్రయోజనాలను వర్తింపచేసేలా తమిళనాడు అస్యూర్డ్ పెన్షన్ పథకాన్ని తమ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. ఈ పథకం ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా రూ.13వేల కోట్లు అదనపు వ్యయం కానుందన్నారు. కార్యక్రమంలో మంత్రులు వేలు, మా.సుబ్రమణియన్, అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, జాక్టో-జియో రాష్ట్ర కో-ఆర్డినేటర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి రాజదండం బహూకరిస్తున్న దృశ్యం

తిరుప్పరంకుండ్రం కొండపై దర్గాలో

బక్రీద్, రంజాన్ సమయాల్లో మాత్రమే ప్రార్థనలు

హైకోర్టు ఉత్తర్వులను సమర్థించిన సుప్రీంకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపై సికందర్ దర్గాలో బక్రీద్, రంజాన్ సమయాల్లో మాత్రమే ప్రార్థనలకు అనుమతి అన్న హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది. దర్గాలో ప్రార్థనలు, బలి ఇవ్వడానికి సంబంధించిన కేసులో గతేడాది జూన్‌లో ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పు ఇచ్చింది. అనంతరం ప్రధాన న్యాయమూర్తి తుది తీర్పు కోసం మూడో న్యాయమూర్తికి బదిలీ చేశారు. రంజాన్, బక్రీద్ సమయాల్లో మాత్రమే ప్రార్థనలు చేయాలని ఆయన ఉత్తర్వులిచ్చారు. బలికి సంబంధించి సివిల్ కోర్టు నిర్ణయించే వరకు ఇవ్వకూడదని, మాంసాహారాన్ని వండటం, తీసుకెళ్లడానికి నిషేధం విధించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. దర్గా ఉన్న నెల్లితోప్పు ప్రాంతంలోని స్థలం ముస్లింలకు చెందినదని, ప్రార్థనలతో ఆ ప్రాంతంలో శాంతిభద్రతల సమస్య రాలేదని పిటిషనర్ తరపున వాదించారు. శాంతిభద్రతల సమస్యల లేకుంటే శాంతి కమిటీ సమావేశం జరిగేది కాదని, హైకోర్టు ఉత్తర్వులు సరైనదేనని తెలుస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ వ్యాఖ్యానించారు. మరొక న్యాయమూర్తి జస్టిస్ పి.పి.వరలే దానిని ఆమోదించారు. ఈ ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోదలచుకోలేదని హైకోర్టు ఉత్తర్వులను సమర్థిస్తూ తీర్పు ఇచ్చారు.

అన్బుమణే పీఎంకే అధ్యక్షుడు

కోర్టులో ఎన్నికల కమిషన్ వివరణ

ప్యారిస్, న్యూస్‌టుడే: పత్రాల ప్రాతిపదికన అన్బుమణే పీఎంకే అధ్యక్షుడని ఎన్నికల కమిషన్ దిల్లీ హైకోర్టులో వివరణ ఇచ్చింది. పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి మధ్య విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ ఎవరికి సొంతమనే విషయమై వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామదాస్ తరఫున దిల్లీ హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. అప్పుడు ఎన్నికల కమిషన్ తరపున ఇదివరకే పీఎంకే ఇచ్చిన పత్రాల ఆధారంగా పీఎంకే అధ్యక్షుడు అన్బుమణే అని వివరణ ఇచ్చింది. పీఎంకే అధ్యక్షుడు, నిర్వాహకులు ఎవరనే విషయమై ఎలాంటి నిషేధం లేదన్న ఎన్నికల కమిషన్ వాదనను నమోదు చేసుకుంటున్నట్లు దిల్లీ హైకోర్టు తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వ్యవహారంలో కోర్టు ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు ఇష్టపడలేదని తెలిపి రివ్యూ పిటిషన్‌ను ముగించేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

సమావేశంలో పాల్గొన్న నయినార్ నాగేంద్రన్, పి.ఎల్.సంతోష్, జిల్లా నిర్వాహకులు

ఏప్రిల్ 2వ వారంలో శాసనసభ ఎన్నికలు: భాజపా

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏప్రిల్ 2వ వారంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని భాజపా జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఎల్.సంతోష్ సంకేతాలిచ్చారు. సోమవారం చెన్నైలో పార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. పి.ఎల్.సంతోష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు 65 రోజులు మాత్రమే గడువుందని, ఏప్రిల్‌లో మొదటి దశలో జరిగే అవకాశం ఉందన్నారు. భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జులు వారికి కేటాయించే నియోజకవర్గాల్లో ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, తమిళిసై సౌందరరాజన్ తదితరులు పాల్గొన్నారు. అన్నామలై సమావేశానికి హాజరుకాలేదు.

రాజకీయ పార్టీల జెండా స్తంభాలు తొలగించాలి

కలెక్టర్లు జవాబివ్వాలన్న హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: రాజకీయ పార్టీల జెండా స్తంభాలను తొలగించాలని దాఖలైన పిటిషన్‌పై కలెక్టర్లు జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. శివగంగైకి చెందిన రాధాకృష్ణన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. బహిరంగ ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల జెండా స్తంభాలను తొలగించాలని కోరారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. విచారణ జరిపిన మదురై ధర్మాసనం మదురై, తిరునెల్వేలి, తేని తదితర 13 జిల్లాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన జెండా స్తంభాలను తొలగించడంపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు నాలుగు వారాల్లో జవాబివ్వాలని ఉత్తర్వులు ఇచ్చింది.

రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి నుంచి కశ్మీర్‌కు వెళ్లే రైతులయాత్ర కమిటీ పుదుచ్చేరిలో ముఖ్యమంత్రి రంగసామిని సోమవారం కలిసింది. రాజకీయేతర ఐక్య రైతు సంఘం తరపున ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను నెరవేర్చాలని, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతుల యాత్ర ఫిబ్రవరి 7న కన్నియాకుమరి నుంచి ప్రారంభమైంది. సోమవారం రంగసామిని కలిసింది. జాతీయ సమన్వయకర్త జగ్జీత్‌సింగ్ తల్లేవాల్, రాష్ట్ర రైతుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పీఆర్ పాండియన్, అయ్యాకన్ను యాత్ర గురించి ఆయనకు వివరించారు. అనంతరం పీఆర్ పాండియన్ విలేకరులతో మాట్లాడుతూ.. ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టాన్ని ప్రవేశపెట్టాలని, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలన్నారు.

సీఎం రంగసామితో మాట్లాడుతున్న పీఆర్ పాండియన్, అయ్యాకన్ను తదితరులు

జిల్లా కార్యదర్శులతో విజయ్ సమాలోచన నేడు

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే జిల్లా కార్యదర్శులతో పార్టీ అధ్యక్షుడు విజయ్ మంగళవారం సమాలోచన నిర్వహించనున్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో టీవీకే తరపున పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులకు దరఖాస్తుల పంపిణీని పార్టీ అధిష్ఠానం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కార్యదర్శులతో విజయ్ మంగళవారం సమాలోచన నిర్వహించనున్నట్లు పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధానకార్యదర్శి ఆదవ్ అర్జున తెలిపారు. జూమ్ మీటింగ్ ద్వారా ఈ సమాలోచన ఉంటుందని వెల్లడించారు.

బలంగా అన్నాడీఎంకే కూటమి

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే కూటమి బలంగా ఉందని భాజపా అఖిల భారత కార్యదర్శి అనిల్ ఆంటోని తెలిపారు. నాగర్‌కోవిల్‌లోని భాజపా కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. దేశ అభివృద్ధిలో తమిళనాడు ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి మద్దతుగా ఉందన్నారు. డీఎంకే, కాంగ్రెస్ కూటమిపై ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. డీఎంకే పాలనలో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.

నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీయే నిరసన

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాల అడ్డుకట్టకు ఎలాంటి చర్యలు తీసుకోని డీఎంకే ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా మంగళవారం ఆర్డీఓ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టనున్నామని భాజపా జాతీయ మహిళా అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్ తెలిపారు. చెన్నై శివానంద సాలైలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే నిరసన కార్యక్రమంలో తాను పాల్గొంటానని సోమవారం ఆమె ప్రకటన విడుదల చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం

పథకాన్ని ప్రారంభించిన సీఎం స్టాలిన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ, పట్టణ పంచాయతీల్లో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక స్వపరిపాలనా శాఖ ఆధ్వర్యంలో అల్పాహార పథకం ప్రవేశపెట్టారు. పథకాన్ని తిరువళ్లూర్ జిల్లా కడంబత్తూరు సమీపం పోళివాక్కంలో సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు గృహ సముదాయాలు నిర్మిస్తామని, కార్మికుల పిల్లల ఉన్నతవిద్య ఖర్చు ప్రభుత్వమే భరించనుందని ప్రకటించారు. వారు స్వయం వృత్తులు చేపట్టేందుకు రాయితీతో బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేస్తామని వెల్లడించారు. 25 కార్పొరేషన్లు, 145 మున్సిపాలిటీ, 479 పట్టణ పంచాయతీల్లో పని చేసే 1,29,689 మంది పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం అందజేసే పథకానికి రూ.213.73 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు అందజేశారు.

పారిశుద్ధ్య కార్మికులతో కరచాలనం చేస్తున్న ముఖ్యమంత్రి

కొనసాగిన అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో సమ్మె చేస్తున్న పోషకాహార, అంగన్వాడీ ఉద్యోగులకు మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి మద్దతు పలికారు. వివిధ డిమాండ్ల కోసం దక్షిణ తాలూకా కార్యాలయం వద్ద ఉద్యోగులు సోమవారం ఏడో రోజు సమ్మె కొసాగించారు. అనంతరం ఎస్పీ వేలుమణి విలేకరులతో మాట్లాడుతూ.. విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు ఎడప్పాడి పళనిసామి దృష్టికి తీసుకెళ్లి శాసనసభ సమావేశంలో తీర్మానం చేయాలని అభ్యర్థిస్తామన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎస్పీ వేలుమణి

(c) eenadu

కార్యక్రమంలో డైరెక్టర్ వి.కామకోటి తదితరులు

ఐఐటీఎంలో 'బీఎస్' డిగ్రీ కోర్సు ప్రారంభానికి సన్నాహాలు

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ 'ఏరోనాటిక్స్ అంతరిక్ష సాంకేతికత'లో కొత్తగా యూజీ బీఎస్ కోర్సును ప్రారంభించనుంది. ఆన్‌లైన్ విధానంలో అందించే కోర్సుకు 12వ తరగతి లేదా తత్సమానం, డిప్లొమా చదివిన వారు అర్హులు. పేర్ల నమోదుకు ఎలాంటి పరిమితి, ఐఐటీ జేఈఈ ఉత్తీర్ణత అవసరం లేదు. ఐఐటీ డైరెక్టర్ వి.కామకోటి కోర్సు గురించి సోమవారం మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న రంగాలకు కొత్తగా ప్రారంభించనున్న కోర్సు ఉపయోగపడుతుందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ సెంటర్ ఫర్ ఔట్‌రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్(సీవోడీఈ) ద్వారా ప్లేస్‌మెంట్, ఇంటర్న్‌షిప్ సహకారం కూడా ఉంటుంది. ఈ కోర్సు ఏరోనాటిక్స్, స్పేస్ టెక్నాలజీ, ఇంధన రంగాలలో మంచి నాణ్యతగల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల డిమాండ్లను తీర్చగలదని ఐఐటీ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు, కోర్సు కోఆర్డినేటర్ హెచ్ఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు.

చండై మేళం ప్రదర్శన తిలకిస్తున్న సందర్శకులు

మెరినా బీచ్‌లో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మెరినా బీచ్‌లో ఉన్న అన్నా ఈత కొలను వద్ద బ్లూఫ్లాగ్ బీచ్‌ని అభివృద్ధి చేసి ప్రతి ఆదివారం సాయంత్రం నుంచి తమిళ సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను చెన్నై మహానగర పాలకసంస్థ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆ మేరకు ఆదివారం జరిగిన కార్యక్రమాల్లో చెన్నై మిరుదు కలశమతి కళా బృందం చండై మేళం, చెన్నై నిత్యాలయ నాట్య పాఠశాల కళాబృందం తరఫున నృత్య కార్యక్రమాలు, తిరుచ్చి ప్రభాకరన్ కళాబృందం తరఫున సంగీత వాయిద్యం, తిరుపత్తూర్ బెల్లికుల సాంస్కృతిక కేంద్రం కళాబృందం వారి కురుమన్స్ సేవైయాట్టం, పంజాబీ బంగ్రా డోల్, బీట్ బాక్సింగ్, గానా పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 70 మందికిపైగా కళాకారులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. బీచ్‌కు వచ్చిన సందర్శకులు వీక్షించి ఆనందించారు.

టీఎన్‌పీఎస్సీ నిర్ణయాన్ని తప్పు పట్టలేం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గ్రూప్-2 మెయిన్ పరీక్షల వాయిదా ప్రకటనపై టీఎన్‌పీఎస్సీ నిర్ణయాన్ని తప్పుపట్టలేమని మంత్రి పెరియసామి తెలిపారు. దిండుగల్ జిల్లా ఆత్తూర్ సమీపం అగరం గ్రామంలో కొత్తగా ఏర్పాటైన రేషన్ దుకాణాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టీఎన్‌పీఎస్సీకి ఓ ఛైర్మన్, సభ్యులు ఉన్నారని, వారి నిర్ణయం ప్రకారం పరీక్షలను వాయిదా వేశారని తెలిపారు. డీఎంకే బలమైన కూటమి అని, కాంగ్రెస్, వీసీకే తదితర పార్టీలు ఉన్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో ఎవరు కూటమిలోకి వచ్చినా వదులుకోమని చెప్పారు.

ఆవడిలో అత్యాధునిక చేపల మార్కెట్

● రూ.6 కోట్లతో నిర్మాణానికి ప్రతిపాదనలు

ఆవడి, న్యూస్‌టుడే: ఆవడి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో ఉన్న చేపల మార్కెట్‌లోని ఇబ్బందుల గురించి తెలియనివారుండరు. ఇరుకు ప్రాంతం, వారాంతం, సెలవుల్లో రద్దీ, మార్కెట్ లోపల తిరిగేందుకు వీల్లేకుండా దుకాణాలు.. దీనికి తోడు చుట్టూ ఆక్రమణలు. ఫలితంగా మార్కెట్‌కు వచ్చేవారికి, అటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా ఆవడి కార్పొరేషన్ అధునాతన మార్కెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసింది. ప్రస్తుతం ఉన్న చోట కాకుండా పట్టాభిరాం దగ్గర్లోని తండురైలో స్థలం కేటాయించింది.

ప్రస్తుత మార్కెట్

200 దుకాణాలతో..

కొత్తగా నిర్మించనున్న చేపల మార్కెట్‌లో వసతులపై కార్పొరేషన్ కమిషనర్ ఆర్.శరణ్య కీలక ప్రకటన చేశారు. అధునాతన సౌకర్యాలతో రూ.6కోట్ల వ్యయంతో నిర్మించనున్నామని, లోపల 200 విక్రయ దుకాణాలుంటాయని, చేపల నిల్వకు శీతల గిడ్డంగి ఉంటుందని, లోపల కొనుగోలుదారులు స్వేచ్ఛగా తిరిగేలా, బయట ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాలకు పార్కింగ్ స్థలాన్ని కేటాయించనున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాగానే టెండర్లు ఆహ్వానిస్తామని, ఏడాదిలోగా పనులు పూర్తవుతాయని వెల్లడించారు.

విక్రయదారులకు గుర్తింపు కార్డులు

మార్కెట్‌లోని విక్రయదారులతోపాటు ఆవడిలోని విక్రయదారులకు అధికారిక గుర్తింపు ఇచ్చేలా కార్పొరేషన్ చర్యలు చేపడుతోంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వారికి గుర్తింపు కార్డులు ఇవ్వనుంది. తమిళనాడు ప్రగతిశీల వినియోగదారుల సంక్షేమ సంఘం కార్యదర్శి జె.జయకుమార్ మాట్లాడుతూ.. కొత్త మార్కెట్ నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కొత్త మార్కెట్ నిర్మాణం పూర్తయ్యేదాకా ఇప్పుడున్న మార్కెట్‌ను ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేసేలా చర్చలు జరుపుతున్నామని వివరించారు.

'మన మరుగుదొడ్డి మన బాధ్యత'పై సమావేశాలు

చెన్నై, న్యూస్‌టుడే: నగరంలో 437 ప్రాంతాల్లో ఉచిత 'రెస్ట్ రూమ్'లు ఏర్పాటు చేసిన నేపథ్యంలో నమ్ కళిప్పరై నమ్ పొరుప్పు(మన మరుగుదొడ్డి మన బాధ్యత) పేరిట ప్రజా సమావేశాలను చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) యంత్రాంగం నిర్వహించింది. మరుగుదొడ్డి హక్కు, బాధ్యత, రెస్ట్ రూమ్‌కు బయట భద్రత కోసం ఏర్పాటు చేసిన నిఘా కెమెరా, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, నిర్వహణ, మరమ్మతు పనులు, పరిశుభ్రంగా నిర్వహించడం, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు మరుగుదొడ్లు, క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదులు, అభిప్రాయాలను వెల్లడించడం వంటి అంశాలపైన చర్చించారు. ప్రజా ప్రతినిధులు, జీసీసీ అధికారులు, వాలంటీర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చిదంబరం శివకామి అమ్మవారికి బంగారు కాసుల దండ కానుక

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చిదంబరంలోని ప్రసిద్ధ నటరాజస్వామి ఆలయంలో కొలువైన శివకామి అమ్మవారికి చెన్నైకు చెందిన సుబ్రమణియన్ అనే భక్తుడు రూ.45 లక్షల విలువైన 50 బంగారు కాసులతో తయారు చేయించిన దండను సోమవారం కానుకగా అందజేశారు. ఆలయ దీక్షితులు అమ్మవారికి కాసుల దండను అలంకరించారు.



కానుకగా అందజేసిన కాసుల దండ

స్వల్పకాలిక టెండర్లతో విద్యుత్తు కొనుగోలుకు అనుమతి

వడపళని, న్యూస్‌టుడే: మరి కొద్ది రోజుల్లో వేసవి, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(టీఎన్ఈఆర్సీ) మే 15వ తేదీ వరకు స్వల్పకాలిక టెండర్ల ద్వారా విద్యుత్తు కొనుగోలుకు తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్)కు అనుమతి ఇచ్చింది. స్వల్పకాలిక కొనుగోలు కింద ఒక రోజు నుంచి ఏడాది వరకు ఉంటుంది. ఫిబ్రవరిలో 24 గంటలు విద్యుత్తు కోసం 420 మెగావాట్ల విద్యుత్తును యూనిట్ రూ.5.4తో కొనుగోలు చేయడానికి, రద్దీ సమయంలో యూనిట్ రూ.8.49కి కొనుగోలు చేసేందుకు టీఎన్ఈఆర్సీ అనుమతించింది. అదేవిధంగా మార్చి నెలలో 24 గంటలపాటు 862 మెగావాట్ల విద్యుత్తు సేకరణకు రూ.5.42తో కొనుగోలు చేయడానికి, రద్దీ వేళలో 568 మెగావాట్లకు యూనిట్‌కు రూ.8.9తో కొనేందుకు అంగీకరించింది. ఏప్రిల్‌లో 627 మెగావాట్ల కోసం యూనిట్ రూ.6.35, రద్దీ సమయంలో 376 మెగావాట్ల ఉత్పత్తికి యూనిట్ రూ.9.50 కొనుగోలుకు అంగీకరించింది. మే నెలలో 567 మెగావాట్ల కోసం యూనిట్‌కు రూ.6.35, రద్దీ సమయంలో 340 మెగావాట్ల విద్యుత్తు కోసం యూనిట్ రూ.9.50కి అనుమతించింది. త్వరలోనే టెండర్లను ఆహ్వానించనున్నామని టీఎన్‌పీడీసీఎల్ అధికారి చెప్పారు.

వరి ఎండిపోతుందన్న ఈపీఎస్ వ్యాఖ్యలు అవాస్తవం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్‌లో వరి ఎండిపోతుందన్న ఎడప్పాడి పళనిసామి వ్యాఖ్యలు అవాస్తమని మంత్రి గోవి చెళియన్ పేర్కొన్నారు. ఆయన సోమవారం తంజావూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. .. పళనిసామి ఆదివారం తంజావూర్‌లో పర్యటించి నీరందక వరి పంటలు ఎండిపోతున్నాయని చెప్పడం అవాస్తవం అన్నారు. డీఎంకే అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి ఎంత విస్తీర్ణంలో వరి సాగవుతుందో లెక్కలు చూస్తే తంజావూర్ జిల్లా అపారమైన వృద్ధిని సాధించిందని తెలిపారు. వరి ఉత్పత్తిలో రికార్డు సృష్టించినట్లు తెలుస్తోందన్నారు.

పెళ్లితో ఒక్కటైన కెనడా యువతి, మదురై యువకుడు

ప్యారిస్, న్యూస్‌టుడే: విశ్రాంత పోలీసు అధికారి మణివణ్ణన్ ప్రస్తుతం మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఆయన కుమారుడు తామరై సెల్వన్ ఇంజినీరింగ్ పూర్తి చేసి కెనడా దేశంలోని సిడ్నీలో ఉన్న వాల్‌మార్ట్ సంస్థలో మేనేజరుగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా అక్కడ పోలీసు అధికారిగా పని చేస్తున్న స్టీఫన్ కోక్రన్, ఉపాధ్యాయిని మేరీ కోక్రన్ కుమార్తె కెల్సీ కోక్రన్‌తో ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల సమ్మతితో ఇద్దరి వివాహం ఆదివారం మదురై పసుమలైలో ఘనంగా జరిగింది.

వధువు నుదుటిపై బొట్టు పెడుతున్న తామరై సెల్వన్

వంతెన పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శేఖర్‌బాబు

కొరుక్కుపేట్టై పైవంతెన పనుల పరిశీలన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ తరఫున కొరుక్కుపేట్టైలోని రైల్వే 2బీ లెవల్ క్రాసింగ్ వద్ద రూ.96.04 కోట్ల వ్యయంతో పైవంతెన నిర్మించారు. దీనిని ఈ నెల 12న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న సన్నాహాలను మంత్రి పి.కె.శేఖర్‌బాబు సోమవారం పరిశీలించారు. 2ఏ లెవల్ క్రాసింగ్ వద్ద రూ.75కోట్ల వ్యయంతో నిర్మించనున్న పైవంతెన పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడ చేపట్టనున్న పనుల గురించి అధికారులతో చర్చించారు. వెంట మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు ఎబినేజర్ (ఆర్కేనగర్), శేఖర్ (పెరంబూర్), కార్పొరేషన్ కమిషనరు కుమరగురుభరన్, పలువురు అధికారులు ఉన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న అధికారులు

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి చెన్నైలో ఎన్నికల సంఘం తరఫున సోమవారం ర్యాలీ ఏర్పాటైంది. అన్నానగర్‌లోని కందసామి నాయుడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి ఆ కళాశాల సహా 8 కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులను పాల్గొన్నారు.

పళనిసామిని పలకరిస్తున్న జగన్

ఈపీఎస్‌తో జగన్ మాటామంతీ

చెన్నై, న్యూస్‌టుడే: తన సమీప బంధువు వివాహ కార్యక్రమానికి హాజరైన అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. జగన్‌మోహన్‌రెడ్డి సమీప బంధువు వైఎస్ సునీల్‌రెడ్డి కుమారుడు సాహిల్-వేదిక వివాహ కార్యక్రమం చెన్నైలో ఆదివారం జరిగింది. ఇందులో తెలుగు, తమిళ చిత్రపరిశ్రమలకు చెందిన పలువురు సినీ ప్రముఖులు, ముఖ్యమంత్రి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. ఎడప్పాడి పళనిసామిని జగన్ ఆప్యాయంగా పలకరించి మాటామంతీ కొనసాగించిన ఫొటోలను వైకాపా తన అధికార 'ఎక్స్' ఖాతాలో పంచుకుంది.

ఫొటోలు పంచుకున్న ఉదయనిధి

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జగన్‌మోహన్ రెడ్డితో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కాసేపు సరదాగా ముచ్చటించారు. అందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన 'ఎక్స్' పేజీలో పంచుకున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అడయార్, పూందమల్లి, అయ్యప్పన్‌తాంగల్, కల్‌మండపం, రాయపురం ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. **పెరియపాళ్యం:** తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెరియపాళ్యం, బండికావనూరు, పాలవాక్కం, తండలం, వెంగల్, కన్నిగైపేర్, నెల్వాయ్, ఎ.పాక్కం, తుంబాక్కం, వడమదురై, ఎర్రాంకుప్పం, అత్తింగికావనూరు, కల్పట్టు, నైవేలి, పనపాక్కం, అత్తివాక్కం, ఏనంబాక్కం, తొళవేడు తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

50 పరోటాలు తింటే రూ.5001 బహుమతి

ఓ ప్రైవేటు హోటల్‌లో పోటీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుకోట్టై జిల్లా తిలగర్ తిడల్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ హోటల్ యజమాని తన అమ్మకాలు పెంచుకునేందుకు ప్రత్యేక పోటీ పెట్టాడు. 50 పరోటాలు తింటే రూ.5001 బహుమతి, రూ.500 బోనస్‌గా అందిస్తామని బోర్డు పెట్టాడు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 30 మంది ఆదివారం పోటీలో పాల్గొన్నారు. కొందరు 5, మరికొందరు 10 కంటే ఎక్కువ పరోటాలు తినలేకపోయారు. ముత్తు అనే వ్యక్తి 40 పరోటాలు తిన్నాడు. 50 పూర్తి చేయలేకపోవడంతో 40 పరోటాలకు బిల్లు కట్టి వెళ్లిపోయాడు. దుకాణం ముందు ఆ బోర్డు అలాగే ఉంచడంతో రోడ్డుపై వెళ్లేవారు ఆశ్చర్యంతో చూస్తున్నారు.

పరోటాలు తింటున్న స్థానికులు

5వేల మందికే అనుమతి

సేలం టీవీకే సభకు పోలీసుల నిబంధనలు

సేలం, న్యూస్‌టుడే: తమిళగ వెట్రి కళగం తరఫున ఈనెల 13వ తేదీ సేలం జిల్లా శీలనాయకన్‌పట్టి బైపాస్ సమీపంలోని తాళముత్తు నటరాజన్ మైదానంలో బహిరంగ సభ జరగనుంది. ఇందుకు సంబంధించి సేలం పోలీసులు 51 కఠిన నిబంధనలతో అనుమతిచ్చారు. ఆ మేరకు 5వేల మందే పాల్గొనాలని, హాజరయ్యే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పార్టీ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 3 గంటలలోగా కార్యక్రమం ముగించాలని సూచించారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులకు అనుమతి లేదని, మైదానంలో తాగునీరు, మరుగుదొడ్లు, అంబులెన్స్ సౌకర్యాలను నిర్వాహకులే ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. దీనిపై టీవీకే జిల్లా కార్యదర్శి పార్థిబన్ మాట్లాడుతూ.. పోలీసుల నిబంధనలన్నీ తాము పాటిస్తామని తెలిపారు. సభ కోసం 10 అంబులెన్స్‌లు, 10మంది వైద్యులు, 25 మంది నర్సులతో కూడిన బృందాన్ని సిద్ధం చేశామని, కార్యక్రమం సజావుగా జరిగేలా 500 మంది వాలంటీర్లు పనిచేస్తారని, సాధారణ ప్రజలు, అభిమానులు సభా ప్రాంగణానికి రావద్దని, విజయ్ ప్రసంగాన్ని ఇంట్లోనే టీవీల్లో వీక్షించాలని కోరారు.

బర్డ్‌ఫ్లూ వ్యాప్తి అడ్డుకట్టకు చర్యలు

వేలూర్, న్యూస్‌టుడే: జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి అడ్డుకోవడానికి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రతి బ్లాక్‌కు మూడు బృందాలు, అన్ని బ్లాకులకు కలిపి ప్రత్యేక నిఘా బృందం ఏర్పాటు చేశామన్నారు. కాకులు, కోళ్లు, ఏదైనా పక్షి చనిపోయినట్లు కనిపిస్తే వట్టి చేతులతో తాకకూడదన్నారు. చేతులకు తొడుగులు ధరించాలని, చనిపోయిన పక్షులను కాల్చాలి లేదా 8 అడుగుల లోతు గుంతతీసి సున్నంచల్లి పాతిపెట్టాలని సూచించారు. కాళ్లు, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని జ్వరం, జలుబు, దగ్గు వంటివి ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలన్నారు.

విజేతలతో సుగుణాసింగ్ తదితరులు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పౌర విమానయానశాఖ భద్రతా విభాగ రీజినల్ డైరెక్టర్ సుగణాసింగ్ సూచించారు. తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం కవరప్పేటలోని ఆర్ఎంకే పాఠశాల 12వ స్పోర్ట్స్ డే కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆర్ఎంకే విద్యా సంస్థల అధినేత ఆర్ఎస్ మునిరత్నం అధ్యక్షతన సుగుణాసింగ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉప ఛైర్మన్ కిశోర్, కార్యదర్శి ప్రదీప్, ప్రిన్సిపల్ చంద్రిక ప్రసాద్ పాల్గొన్నారు.

చెన్నై తిరువల్లిక్కేణి పార్థసారథి ఆలయ స్థలంలో ఆలయ సిబ్బందికి కొత్తగా నివాస భవనాలు నిర్మించారు. వాటిని ఆదివారం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ లబ్ధిదారులకు ఉత్తర్వు పత్రాలను అందజేశారు. చిత్రంలో మంత్రి శేఖర్‌బాబు, జీసీసీ మేయర్ ప్రియ, ఎంపీ దయానిధి మారన్ తదితరులు ఉన్నారు.
– వేళచ్చేరి, న్యూస్‌టుడే

తిరువణ్ణామలై: కలశాలపై పవిత్రజలం పోస్తున్న శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ● రెడ్‌హిల్స్: కోదండరామస్వామి ఊరేగింపు

వైభవంగా మహా కుంభాభిషేకం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయ తూర్పు భాగంలో ఉన్న జ్ఞానాంబిక సమేత అరుణగిరినాథర్ ఆలయ మహా కుంభాభిషేకం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పవిత్ర జలమున్న కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి, చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వాములు సమక్షంలో కుంభాభిషేకం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

● **రెడ్‌హిల్స్:** తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం ఎరుమైవెట్టిపాళ్యంలోని కోదండరామస్వామి ఆలయం శిథిలావస్థకు చేరింది. భక్తుల విరాళాలతో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు పూర్తవడంతో సోమవారం కుంభాభిషేకం నిర్వహించారు. ముందుగా పవిత్ర జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విమాన కలశాలపై అభిషేకించారు. దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ అనిత, డిప్యూటీ కమిషనర్ శివజ్ఞానం, ఈవో మాధవన్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ● **అరక్కోణం:** రాణిపేట జిల్లా వాలాజాపేట సమీపం ఆనమలై కొండపై ఉన్న అనంతనాథేశ్వరాలయ కుంభాభిషేకం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుణ్య జలాలను గోపుర కలశాలపై అభిషేకించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అరక్కోణం: అనంతనాథేశ్వరాలయంలో...

ఏలగిరికి పోటెత్తిన పర్యాటకులు

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట యూనియన్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఏలగిరి కొండల సందర్శనకు ఆదివారం పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రభుత్వ బోట్ హౌస్ వద్ద గంటల తరబడి వేచి ఉండి పడవ షికారు చేశారు. అక్కడి ప్రకృతి అందాలను, కొండల వెనుక ఉన్న జలకంబరై జలపాతం, సహజ లింగాకారంలో ఉన్న మురుగన్ ఆలయం, జవాదుమలై ప్రాంతాల్లో రద్దీ కనిపించింది.

దశలవారీగా 'యూటీఎస్' యాప్ సేవలు నిలిపివేత

వడపళని, న్యూస్‌టుడే: యూటీఎస్ యాప్ సేవలు మార్చి 1వ తేదీ నుంచి దశల వారీగా నిలిపేయనున్నట్లు దక్షిణ రైల్వే సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. యూటీఎస్ యాప్ తాజా వెర్షన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి లేదా అప్‌డేట్ చేసి ప్లాట్‌ఫామ్ టికెట్లు బుక్ చేసుకోవడానికి లేదా ఆర్ వాలెట్ రీఛార్జి చేయడానికి వీలుకాదని స్పష్టం చేసింది. ఇప్పటివరకు యాప్‌లో ఉన్న ఆర్ వాలెట్ బ్యాలెన్స్ భద్రంగానే ఉంటుందని, దాన్ని రైల్‌వన్ యాప్‌లో ఉపయోగించుకునే వీలుంటుందని తెలిపింది.

తమిళ సేవా అవార్డుల ప్రదానం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తమిళనాడు సామాజిక, సాంస్కృతిక, సంస్థాగత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు రాజస్థానీ అసోసియేషన్ తరఫున తమిళనాడు రాజస్థానీ-తమిళ సేవా అవార్డులు ప్రదానం చేశారు. ఈ ఏడాది తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ మెడికల్ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి సుధా శేషయ్యన్, వెస్ట్ మాంబళం పబ్లిక్ హెల్త్ సెంటర్ ఛైర్మన్ సామినాథన్, మైలాపూర్ చీఫ్ ఆరేటర్ స్వామినాథన్, మైలాపూర్ కపాలీశ్వర ఆలయ ప్రధానవక్త సద్గురు నాథన్ ఆదివారం సాయంత్రం చెన్నైలో అవార్డులు అందుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.మహదేవన్ అవార్డు గ్రహీతలకు రూ.2 లక్షల చెక్కు అందించారు. రాజస్థానీ అసోసియేషన్ తమిళనాడు అధ్యక్షుడు నరేంద్ర శ్రీశ్రీమల్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న సుధా శేషయ్యన్ తదితరులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

40 నిమిషాల్లో 4 క్రీడలు

రికార్డు నెలకొల్పిన విద్యార్థులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ క్రీడలు ఆడి కొత్త రికార్డు సృష్టించారు. అరియలూరు జిల్లా జయంకొండం వద్ద తళ్తాళైమేడు ప్రైవేటు పాఠశాలలో వివిధ జిల్లాల నుంచి 200 మందికి పైగా విద్యార్థులు ఒకేసారి 40 నిమిషాల పాటు సిలంబం, కరాటే, స్కేటింగ్, యోగా పోటీల్లో పాల్గొన్నారు. మునుపటి 30 నిమిషాల రికార్డు బద్దలు కొట్టి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. అందరికీ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

ఆటోలోంచి వృద్ధ దంపతులను తోసేసి దాడి

● డ్రైవర్‌పై చర్యలకు నెటిజన్ల డిమాండ్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ ఉక్కడం బస్టాండు వద్ద వృద్ధ దంపతులను ఆటోలోంచి డ్రైవరు తోసేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఉక్కడం బస్టాండుకు సోమవారం ఉదయం వచ్చిన వృద్ధ దంపతులు వేరే ప్రాంతానికి వెళ్లడానికి ఆటో ఎక్కారు. ఛార్జీ విషయంలో డ్రైవరుతో గొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన ఆటో డ్రైవర్ వృద్ధ దంపతులను వాహనంలోంచి కిందకు తోసి దాడి చేశాడు. ఈ ఘటనను అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి సామాజిక మాధ్యమంలో పోస్టు చేయడంతో నెటిజన్లు ఆటో డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతనిపై చర్యలు చేపట్టాలని పోలీసులను కోరుతున్నారు.

వృద్ధ జంటతో వాగ్వాదం చేస్తున్న డ్రైవరు

(c) eenadu

వేదికపై చిత్రబృందం

పూకీ సినిమా కథ బాధ పెట్టింది: అజయ్ దీషన్

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు, సంగీత దర్శకుడు విజయ్ ఆంటోని అక్క కుమారుడు అజయ్ దీషన్ కథానాయకుడిగా పరిచయమవుతున్న 'పూకీ' చిత్రం ఈ నెల 13న విడుదల కానున్న నేపథ్యంలో విలేకరులతో చిత్రబృందం ముచ్చటించింది. చిత్ర నిర్మాత, నటుడు విజయ్ ఆంటోని మాట్లాడుతూ... ఈ చిత్ర దర్శకుడు గణేశ్ చంద్రను ఛాయాగ్రాహకుడిగా తానే పరిచయం చేశానని, ఇప్పుడు దర్శకుడిగా పరిచయం చేస్తున్నానని తెలిపారు. మలయాళ సినీ పరిశ్రమ తరహాలో తమిళ సినిమాలోనూ కథా రచయితలకు ప్రాధాన్యత రావాలన్నారు. నటుడు అజయ్ దీషన్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఊహించని పలు విషయాలు ఈ చిత్రం ద్వారా జరిగాయని, వాస్తవ అనుభవాల ద్వారా రూపొందిన ఈ కథ తనను బాగా బాధ పెట్టిందని తెలిపారు. దర్శకుడు గణేశ్ చంద్రతో మరిన్ని సినిమాలు చేయాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. నటి దనుష మాట్లాడుతూ.. నాయికగా ఇది తనకు తొలి చిత్రమన్నారు. ఇలాంటి పెద్ద చిత్రంలో నటించడానికి అవకాశం లభించడం ఆశీర్వాదమని తెలిపారు. కథా రచయిత పుదియ పరిది మాట్లాడుతూ... స్క్రిప్టును చదివిన రెండు రోజుల్లోనే సినిమా తీయడాన్ని దర్శకుడు ధ్రువీకరించారని తెలిపారు. స్క్రిప్టులో మార్పులు చేయకుండా ఉన్నది ఉన్నట్లు తీయడానికి దర్శకుడు, నిర్మాతలు అండగా నిలవడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ఇళయరాజా బయోపిక్ నుంచి తప్పుకున్న అరుణ్ మాతేశ్వరన్?

ధనుష్, అరుణ్ మాతేశ్వరన్

చెన్నై: ప్రసిద్ధ సంగీత దర్శకుడు ఇళయరాజా బయోపిక్‌లో ధనుష్ నటించనున్నట్లు, ఈ చిత్రాన్ని అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వం వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్రం నుంచి అరుణ్ మాతేశ్వరన్ తప్పుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. దీనికి ధనుష్ మేనేజర్ తన 'ఎక్స్'లో వివరణ ఇచ్చారు. ధనుష్ నటిస్తున్న ఇళయరాజా బయోపిక్ చిత్రం నుంచి అరుణ్ మాతేశ్వరన్ తప్పుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఆయన 'డీసీ' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న నేపథ్యంలో ఆ చిత్రం విడుదల తర్వాత ఇళయరాజా బయోపిక్ చిత్రం పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రాజెక్టు గురించి ఇతర వివరాలను త్వరలో ప్రకటిస్తారని వెల్లడించారు.

మౌనం పేసియదే మళ్లీ చూడాలనుంది: సూర్య

వీడియోలో మాట్లాడుతున్న సూర్య

చెన్నై: సూర్య కథానాయకుడిగా నటించి 2002లో విడుదలైన 'మౌనం పేసియదే' చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సూర్య విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో... 'మౌనం పేసియదే' చిత్రంలోని తాను నటించిన క్యారెక్టరు సంభాషణలను ఇంకా వాట్సాప్ స్టేటస్‌లు, రీల్స్, షార్ట్స్‌గా చూస్తున్నానని తెలిపారు. 20ఏళ్ల కిందట విడుదలైన ఈ చిత్రం ఇంకా పలువురికి ఫేవరేట్‌గా ఉందని, తన ఉత్తమ చిత్రాల్లో ఇదీ ఒకటని పేర్కొన్నారు. త్రిష, లైలా, నేహ అంటూ ముగ్గురు నాయికలు ఉన్నా ఎవరినీ కౌగిలించుకోలేదని, అద్భుతమైన ప్రేమకథ అని తెలిపారు. యువన్ శంకర్‌రాజా సంగీతంలోని పాటలు తన ఫేవరేట్ పాటల్లో భాగమన్నారు. 20ఏళ్ల తర్వాత మళ్లీ విడుదలయ్యే ఈ చిత్రాన్ని ఒక షో అయినా చూడాలని ఉందని తెలిపారు.

25ఏళ్ల తర్వాత మిన్నలే 13న రీరిలీజ్

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై: గౌతమ్ వాసుదేవ్ మేనన్ దర్శకత్వంలో మాధవన్, రీమాసేన్ నటించి 2001 ఫిబ్రవరిలో విడుదలైన చిత్రం 'మిన్నలే'. సీ టీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డాక్టర్ మురళీ మనోహర్ నిర్మించిన ఈ చిత్రానికి హారిశ్ జయరాజ్ సంగీతం అందించారు. ఈ చిత్రం కథ, పాటలు అప్పట్లో సినీ ప్రియులను విశేషంగా అలరించాయి. ఇది గౌతమ్ వాసుదేవ్ మేనన్‌కు తొలిచిత్రం కావడం, 'అలైపాయుదే' హిట్ తర్వాత మాధవన్ ఈ చిత్రంలో నటించడం గమనార్హం. 25ఏళ్ల తర్వాత ఈ చిత్రాన్ని ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న రీరిలీజ్ చేయనున్నారు. చిత్రాన్ని రోమియో పిక్చర్స్ పతాకం తరఫున నిర్మాత రాహుల్ రీ రిలీజ్ చేస్తున్నారు.

మై లార్డ్ అర్థవంతమైన చిత్రం

మారి సెల్వరాజ్

చెన్నై: శశికుమార్, చైత్ర ఆచార్ జంటగా నటించిన 'మై లార్డ్' ఈ నెల 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మారి సెల్వరాజ్ తన 'ఎక్స్'లో.. .. ఈ చిత్రాన్ని చూశానని, తనపై బలమైన ప్రభావాన్ని చూపించిందని పేర్కొన్నారు. ఇదో అర్థవంతమైన, లోతైన సామాజిక సందేశాన్ని కలిగిన సరైన కమర్షియల్ చిత్రమని తెలిపారు. 'నందన్', 'అయోత్తి', 'టూరిస్ట్ ఫ్యామిలీ' వరుసలో ఈ చిత్రం కూడా మన సమాజానికి విలువైన భాగస్వామ్యాన్ని అందించే మరో నాణ్యమైన చిత్రంగా ఉందని పేర్కొన్నారు. పాత్రికేయుడి నుంచి దర్శకుడిగా మారిన రాజు మురుగన్ కీలకమైన వాస్తవ జీవిత సమస్యలను ముందుకు తీసుకొస్తున్నారని, పలు వాస్తవాలను సాధారణ కథాపాత్రల ద్వారా బయటకు తీసుకొస్తున్నారని తెలిపారు.



విత్ లవ్‌కు 3 రోజుల్లో రూ.11 కోట్ల కలెక్షన్లు

చెన్నై: వర్ధమాన దర్శకుడు మదన్ దర్శకత్వంలో 'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అభిషన్ జీవింత్, అనస్వర రాజన్ జంటగా నటించిన 'విత్ లవ్' ఈ నెల 6న విడుదలైన విషయం తెలిసిందే. పాఠశాల రోజుల్లోని కథ, హాస్యభరితమైన ప్రేమ కథతో రూపొందిన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభించింది. ఈ చిత్రం తొలి మూడు రోజుల్లో రూ.11 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.

వలస కార్మికులపై వేధింపులను ఖండించిన అన్నామలై

అన్నానగర్, న్యూస్‌టుడే: ఈరోడ్ కంచికోవిల్ ప్రాంతంలోని ఓ హోటల్‌లో పని చేసే ఉత్తరాది కార్మికుడిపై పోలీసుల దాడిని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై ఖండించారు. పోలీసులకు చట్టాన్ని కాపాడే అధికారం ఉండే తప్ప వేధించే, అవమానించే, దాడిచేసే అధికారం లేదని ప్రకటనలో పేర్కొన్నారు. డీఎంకే పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వలస కార్మికులు శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నారని తెలిపారు.

భాజపా ఎన్నికల కమిటీ సమావేశం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నైలోని కమలాలయంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిటీ బాధ్యుల సమావేశం నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో తమిళిసై సౌందరరాజన్, అరవింద్ మేనన్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై చర్చించారు.

విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా వందవాసిలోని అబిలాండేశ్వరి బాలికల కళాశాలలో ప్రభుత్వం తరఫున ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కళాశాల అధ్యక్షుడు ఎం.రమణన్ అధ్యక్షతన ఎంపీ ధరణివేందన్, ఎమ్మెల్యే అంబేత్‌కుమార్ అతిథులుగా విచ్చేసి 450 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు.

వేళచ్చేరి: చెన్నై టీనగర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకున్న కడలూరు జిల్లా చిదంబరం సబ్ కలెక్టర్ దినేష్ కుమార్‌కు షీల్డు, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న మంత్రి సి.వి.గణేశన్

'బీఎస్‌ఎన్‌ఎల్' సేవలు మెరుగుపరచాలి

✦ మహీంద్రా వరల్డ్ సిటీ నివాసుల డిమాండ్

వడపళని, న్యూస్‌టుడే: ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్, పారిశ్రామిక కేంద్రంగా పేరున్న మహీంద్రా వరల్డ్ సిటీ నివాసులు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్‌ఎన్‌ఎల్) మొబైల్ నెట్‌వర్క్, 'ఎఫ్‌టీటీహెచ్' సేవల కవరేజీని పునరుద్ధరించాలని, సామర్థ్యాన్ని పెంచాలని డిమాండు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 1,000 కుటుంబాలున్నాయి. స్థానికంగా ఉంటున్న వృత్తి రీత్యా ఉన్నత హోదాలో ఉన్న శ్రీరాగ్ అనే వ్యక్తి మాట్లాడుతూ.. బీఎస్‌ఎన్‌ఎల్ మొబైల్ నెట్‌వర్క్ కవరేజీ పూర్తిగా అందుబాటులో లేదని, దీనిపై మాజీ టెలికాం అడ్వైజరీ సభ్యుడు వి.సతీయావిజాన్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు లేఖ కూడా రాశామని, నాలుగు నెలల క్రితం చెన్నై సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఫిర్యాదు కూడా చేరిందని తెలిపారు. అనంతరం ఎంపీ, బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులు మహీంద్రా వరల్డ్ సిటీ ప్రాంతాన్ని సందర్శించి సిగ్నల్ పరీక్షలు నిర్వహించిన తర్వాత ఇక్కడ బీఎస్‌ఎన్‌ఎల్ సిగ్నల్ కవరేజీ లేదని, తక్షణ చర్యలు చేపడతామని హామీ కూడా ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని చెప్పారు. ఈ క్రమంలో అనేక మంది ప్రయివేటు టెలికాం నెట్‌వర్క్‌లకు మొగ్గుతున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహార పథకం ప్రారంభం

వేలూరు: కార్మికురాలికి అల్పాహార సంచి అందజేస్తున్న ఎమ్మెల్యే కార్తికేయన్

టీనగర్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అల్పాహార పథకాన్ని సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా సేలం జిల్లా ఓమలూరు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో డీఎంకే జిల్లా తూర్పు యూనియన్ కార్యదర్శి రమేష్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాణి, వైస్ ఛైర్మన్ పుష్ప, డీఎంకే పట్టణ కార్యదర్శి రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు. వేలూర్: వేలూర్ మున్సిపల్ కార్పొరేషన్ వేలప్పాడి ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్తికేయన్ పాల్గొని శుభ్రతా కార్మికులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో మేయర్ సుజాత, కమిషనర్ లక్ష్మణ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కాంచీపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం కార్మికులకు అల్పాహారం వడ్డిస్తున్న కలెక్టర్ కలైసెల్వి – కాంచీపురం, న్యూస్‌టుడే

ఈపీఎస్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ఎడప్పాడి పళనిసామిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే తమ లక్ష్యమని పురట్చి భారతం కట్చి రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మూర్తి పేర్కొన్నారు. పార్టీ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరువళ్లూర్ జిల్లా [illegible] ప్రాంతంలో ఆదివారం రాత్రి భారీ బహిరంగ సభ నిర్వహించారు. అధ్యక్షత వహించిన జగన్‌మూర్తి మాట్లాడుతూ... నాలుగున్నరేళ్ల డీఎంకే పాలనలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజల చూపు ప్రస్తుతం అన్నాడీఎంకే కూటమి వైపు మళ్లిందన్నారు. ఈపీఎస్ మళ్లీ ముఖ్యమంత్రి కావడాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన అన్నాడీఎంకే మాజీ మంత్రి ఎస్పీ వేలుమణికి జగన్‌మూర్తి జ్ఞాపిక అందజేశారు.

ఎస్పీ వేలుమణికి జ్ఞాపిక అందజేస్తున్న జగన్‌మూర్తి

టీవీకే కార్యదర్శి, నిర్వాహకులపై కేసు నమోదు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తేనిలో నామ్ తమిళర్ కట్చి(ఎన్టీకే) బహిరంగ సమావేశాన్ని అడ్డుకున్నందుకు టీవీకే జిల్లా కార్యదర్శితో సహా నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి జరిగిన ఎన్టీకే బహిరంగ సభలో పార్టీ ప్రచార కార్యదర్శి దుర్గైమురుగన్ టీవీకే నాయకుడు, నటుడు విజయ్‌ను విమర్శించారు. అనంతరం ఆయన వెళ్తున్నప్పుడు తర్వాత టీవీకే కార్యకర్తలు, నిర్వాహకులు కార్లలో అక్కడికి చేరుకుని ఎన్టీకే శ్రేణులతో వాగ్వాదానికి దిగి కారు అద్దాలు పగులగొట్టారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు మేరకు టీవీకే తేని దక్షిణ జిల్లా కార్యదర్శి లెఫ్ట్ పాండి, చిన్నమనూరు మహ్మద్ సలాం, గౌతమ్, ధనవేందన్ తదితరులపై సోమవారం కేసు నమోదైంది.

జన నాయగన్ సెన్సార్ సర్టిఫికెట్ పిటిషన్ ఉపసంహరించుకున్న నిర్మాణ సంస్థ

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళ నటుడు విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు నిర్మాణ సంస్థ తరఫున న్యాయవాది విజయన్ సుబ్రహ్మణ్యం మద్రాసు హైకోర్టులో లేఖ దాఖలు చేశారు. ముందుగా సినిమా పొంగల్ సందర్భంగా జనవరి 9వ తేదీ విడుదల కానున్నట్లు ప్రకటించారు. కానీ అందులో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కొన్ని సన్నివేశాలు ఉన్నాయని పేర్కొంటూ సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ జారీ చేయకుండా రివైజింగ్ కమిటీ పరిశీలనకు పంపింది. అనంతరం సినిమా నిర్మాణ సంస్థ అయిన కేవీఎన్ ప్రొడక్షన్స్ తరఫున.. వెంటనే సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చేలా బోర్డును ఆదేశించాలని కోరుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారించిన జస్టిస్ ఆశ.. సినిమాను రివైజింగ్ కమిటీకి సిఫారసు చేసిన సెన్సార్ బోర్డు ఛైర్మన్ ఉత్తర్వులను రద్దు చేసి, వెంటనే సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సెన్సార్ బోర్డు తరఫున మద్రాసు హైకోర్టులో అప్పీల్ దాఖలైంది. విచారించిన ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేసి, మళ్లీ విచారణ జరపాలని ఉత్తర్వు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సినిమాను రివైజింగ్ కమిటీ పరిశీలనకు పంపేందుకు సినిమా బృందం నిర్ణయించుకోవడంతో కోర్టులో వేసిన పిటిషన్‌ను నిర్మాణ సంస్థ వెనక్కి తీసుకుంది.

డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై చింతించనవసరం లేదు

❖ మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై ఎవరూ చింతించనవసరం లేదని గనులశాఖ మంత్రి రఘుపతి తెలిపారు. పుదుకోట్టైలో పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం అందించే పథకాన్ని మంత్రి రఘుపతి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టీవీకేకు 42శాతం ఓటు బ్యాంకు ఉందంటున్నారని, ఆ పార్టీ నేత సెంగోట్టైయ్యన్‌కు రాజకీయ గణాంకాలు తెలియవన్నారు. డీఎంకే, కాంగ్రెస్ కూటమి విడిపోతుందనే ఎడప్పాడి పళనిసామి కల నెరవేరదన్నారు. దేశ ఆర్థికవ్యవస్థలో తమిళనాడు అత్యుత్తమ పురోగతి సాధించిందన్నారు.

విష పురుగు కుట్టి బాలిక మృతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా తిరుచెంగోడు సమీపం కవుండంపాళ్యం గ్రామానికి చెందిన మాదేశ్వరన్-ధనలక్ష్మి దంపతుల కుమార్తె రక్షిత(8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. రక్షిత డ్యాన్స్ చేస్తుండగా తలపై ఓ పురుగు కుట్టింది. కాసేపటికి బాలిక స్పృహకోల్పోవడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. తిరుచెంగోడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎద్దు దాడిలో గాయపడిన 17ఏళ్ల బాలుడు...

చిన్నయ్య (పాతచిత్రం)

ఆర్కేనగర్: జల్లికట్టు పోటీలో ఎద్దు పొడవడంతో 17ఏళ్ల బాలుడు చికిత్స పొందుతూ మరణించిన ఘటన పుదుకోట్టైలో చోటుచేసుకుంది. పుదుకోట్టై జిల్లా కులమంగళం మలైకోవిల్ ప్రాంతంలో ఈనెల 2వ తేదీ తైపూస ఉత్సవాల్లో భాగంగా జల్లికట్టు పోటీ నిర్వహించారు. పోటీ వీక్షిస్తున్న ఇలంబట్టి గ్రామానికి చెందిన 17ఏళ్ల చిన్నయ్య అనే బాలుడిని ఎద్దు పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతన్ని పుదుకోట్టై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం తంజావూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు.

రైల్లోంచి దూకిన ఉత్తరాది వ్యక్తి...

పొన్నేరి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి-చెన్నై మార్గంలో నడిచే సబర్బన్ రైళ్లలో అధికారులు ఈనెల 4న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వారిని చూసి టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణించిన ఝార్ఖండ్‌కు చెందిన కుమార్(30) రైల్లోంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడటంతో స్థానికులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కొరుక్కుపేట రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్లస్‌టూ విద్యార్థి...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం కరికాలన్ నగర్‌కు చెందిన రితీష్(17) కవరప్పేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ప్లస్‌టూ చదువుతున్నాడు. ఇతను తన స్నేహితుడు నరేష్‌తో కలిసి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై పెరియపాళ్యానికి బయలుదేరాడు. జనపన్‌సత్రం కూడలి రోడ్డులో పొన్నేరికి చెందిన పరశురామన్ అనే వ్యక్తి నడుపుకుంటూ వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఘటనలో రితీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ పరశురామన్‌ను స్థానికులు రెడ్‌హిల్స్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై నారావారికుప్పం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సినీ నిర్మాణ సంస్థను మోసగించిన వ్యవహారం
ఈవీపీ గ్రూప్ నిర్వాహకుడు, మేనేజర్ అరెస్టు

సంతోష్ రెడ్డి, వినోద్

మామల్లపురం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ నుంచి రూ.21.75 కోట్లు తీసుకుని మోసానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు... ఈవీపీ గ్రూపునకు చెందిన సంతోష్ రెడ్డి, సంస్థ యాజమాన్యం చెమ్మంగళం గ్రామంలో 34 ఎకరాల భూమి, ఓ సినిమా థియేటర్ల కాంప్లెక్స్ కలిగి ఉంది. ఈ ఆస్తులను సినీ నిర్మాణ సంస్థ అయిన వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ లీజుకు తీసుకుని ఈవీపీ గ్రూపునకు రూ.15 కోట్లు చెల్లించింది. తర్వాత ఆ ఆస్తిపై ఈవీపీ గ్రూపు రుణం తీసుకుంది. అక్కడ అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణానికి సంతోష్ రెడ్డి వేల్స్ సంస్థ నుంచి రూ.6 కోట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సంతోష్ రెడ్డి ఎలాంటి పత్రాలు ఇవ్వకపోవడంతో వేల్స్ సంస్థ స్థలంలో పనులు ప్రారంభించడానికి ఆటంకం ఏర్పడింది. అంతేకాకుండా సినీ నిర్మాణ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వారికి తెలియకుండా సంతోష్ రెడ్డి రద్దు చేశారు. దీంతో ఒప్పందం మేరకు తీసుకున్న రూ.21.75 కోట్లను తిరిగి వ్వాలని వేల్స్ సంస్థ సంతోష్ రెడ్డి, ఈవీపీ గ్రూప్ యాజమాన్యానికి సూచించింది. దీంతో సంతోష్ రెడ్డి, ఆయన మేనేజర్లు వినోద్ కుమార్, కిరణ్‌రాజ్ హత్య చేస్తామని సినీ నిర్మాణ సంస్థ యాజమాన్యాన్ని బెదిరించడంతో మేనేజర్ గుణశేఖరన్ తాంబరం పోలీస్ కమిషనర్ అమల్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు తాంబరం సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అజ్ఞాతంలోకి వెళ్లిన సంతోష్ రెడ్డి, ఆయన మేనేజర్ వినోద్ కుమార్ కోసం గాలించారు. సోమవారం చెన్నై వేళచ్చేరి ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ఇద్దరిని అరెస్టు చేసి తాంబరం కోర్టులో హాజరుపరచి 15 రోజుల రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో మేనేజర్ కిరణ్‌రాజ్ కోసం గాలిస్తున్నారు.

అత్తను హత్య చేసిన అల్లుడి అరెస్టు

ప్యారిస్: తూత్తుకుడి జిల్లా అత్తిమరప్పట్టికి చెందిన పాప్పా(75) అనే మహిళకు నలుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. అందరికి వివాహాలై వేర్వేరుగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా నాలుగో కుమార్తె సుబ్బురాణి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె భర్త లింగదురై.. పాప్పా వద్ద ఉన్న తన భార్య బంగారు నగలు ఇవ్వాలని గొడవపడ్డాడు. ఆమె ఇవ్వకపోవడంతో దాడిచేసి గొంతునులిమి హత్య చేశాడు. పోలీసులు ఆదివారం లింగదురైని అరెస్టు చేశారు.

చోరీ కేసులో నలుగురు...

వేలూర్: తిరుపత్తూరు జిల్లా నాట్రాంపల్లి సమీపం అతిరాంబలూరు రామకృష్ణాపురం ప్రాంతానికి చెందిన విజయకుమార్(46) కుటుంబంతో కలిసి గత నెల 17న అత్తవారింటికి వెళ్లారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో 10 సవర్ల బంగారు నగల చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు నాట్రాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారని, విజయకుమార్ ఇంట్లో చోరీకి పాల్పడింది వారేనని తేలింది. దీంతో రామ్‌నాథ్(47), పృథ్వీ(28), మంజునాథ్(28), విక్టోల్(23)ను అరెస్టు చేసి 10 సవర్ల నగలను స్వాధీనం చేసుకున్నారు.

పిన్నితో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడు..

నిందితుడు సంతోష్

అన్నానగర్: చెన్నై టీబీ చత్తిరం ప్రాంతంలో నివాసం ఉంటున్న పరమశివం ఈత కొలను వద్ద పనిచేస్తుంటాడు. ఇతని కుటుంబానికి, నలుగురు అన్నల కుటుంబాల మధ్య ఆస్తి గొడవలున్నాయి. ఇదిలా ఉండగా గురువారం రాత్రి రాణిపేట జిల్లాలోని స్వగ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న పరమశివంపై అతని అన్న కుమారుడు సంతోష్ కత్తితో దాడికి యత్నించాడు. పరమశివం భార్య, కుమార్తె అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు పరమశివం భార్య చీర లాగి అసభ్య పదజాలంతో దూషించాడు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు టీబీ చత్తిరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నిందితుడిని ఆదివారం అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించినట్లు పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

69 సవర్ల నగలు కాజేసిన వ్యక్తి...

నిందితుడు ఆనంద్

అన్నానగర్: చెన్నై తరమణి ప్రాంతానికి చెందిన జయప్రద అనే మహిళ ఇంటికి తాళం వేసి పని మీద బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న 69 సవర్ల బంగారు నగలు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తరమణి పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు ఆనంద్‌ను ఆదివారం అరెస్టు చేశారు. దర్యాప్తులో తిరువాన్మియూర్ ప్రాంతంలోనూ ఇదే తరహాలో చోరీకి పాల్పడినట్లు తెలిసింది. అతని నుంచి 54 సవర్ల బంగారు నగలు, రూ.7.5 లక్షల నగదు, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

చెల్లెలు తిట్టిందని 12ఏళ్ల బాలుడి ఆత్మహత్య

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం ఆత్తూరుకు చెందిన వెంకటేశన్ ప్రైవేటు కంపెనీ ఉద్యోగి. ఈయన కుమారుడు మోనిష్(12) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. బాలుడు ఆదివారం రాత్రి తన చెల్లెలు విష్ణుప్రియతో కలిసి ఇంట్లో ఆడుకుంటుండగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. చెల్లెలు దుర్భాషలాడటంతో మనస్తాపానికి గురైన మోనిష్ పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చోళవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి మందలించడంతో బాలిక...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా పూందమల్లి సమీపం లక్ష్మీనగర్‌కు చెందిన ఓ మహిళ కుటుంబ కలహాలతో భర్తతో విడిపోయి 18ఏళ్ల కుమార్తెతో జీవిస్తోంది. బాలిక ఆదివారం రాత్రి ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన బాలిక పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పూందమల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

చెట్టును ఢీకొన్న కారు.. ఇన్‌స్పెక్టర్, డ్రైవరుకు గాయాలు

వేలూర్, న్యూస్‌టుడే: వేలూర్ జిల్లా కాట్పాడి సమీపం బ్రహ్మపురం పోలీసు స్టేషన్లో ఏలుమలై ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన వద్ద మణికంఠన్ డ్రైవర్‌గా ఉన్నారు. ఇద్దరూ సోమవారం తెల్లవారుజామున పోలీసు వాహనంలో పట్రోలింగ్ చేస్తుండగా కరణంపట్టు వంతెన సమీపంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. అటుగా వెళ్తున్నవారు అడుకంపాలై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

5 కిలోల గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ బస్టాండ్ వద్ద పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకుని సోదా చేశారు. అతని వద్ద 5 కిలోల గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. చెన్నై మణలి ప్రాంతానికి చెందిన 18 ఏళ్ల బాలుడిని అరెస్టు చేశారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

వేలూర్: తిరుపత్తూరు జిల్లా ఆంబూరులోని విజయ వినాయకుడి ఆలయ కుంభాభిషేకం ఆదివారం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆంబూరు సమీపం సాంద్రోరుకుప్పంకు చెందిన రత్నమ్మాళ్(65) ఆలయం బయట ప్రసాదం తీసుకుంటుండగా ఆమె మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు గొలుసును వెనుక నుంచి గుర్తు తెలియని వ్యక్తులు లాక్కున్నారు. వెంటనే అక్కడ భద్రతా విధుల్లో ఉన్న పోలీసులకు బాధితురాలు చెప్పింది. అక్కడకు చేరుకున్న ఆంబూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులపై దాడికి పాల్పడిన ఐదుగురు...

అరెస్టయిన నిందితులు

వేలూర్: తిరుపత్తూరు జిల్లా గుడియాత్తం సమీపం మునాబ్ డిపో ప్రాంతానికి చెందిన అక్బర్ బాషా(29) కొన్ని రోజుల క్రితం వస్తువులు కొనడానికి గుడియాత్తం చిత్తూరు గేట్ ప్రాంతంలోని ఓ దుకాణానికి వెళ్లారు. అప్పుడు అదే ప్రాంతానికి చెందిన ఇస్మాయిల్(21) అనే యువకుడు దుకాణదారుడితో వాగ్వాదం చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్బర్ బాషా తన ఇంటికి ఫోన్ చేశారు. దీంతో ఇస్మాయిల్ విషయాన్ని ఎవరికో చెబుతున్నాడని ఆగ్రహించి అక్బర్ బాషాపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా ఆయన నివాసం ఉంటున్న మునాబ్ డిపో ప్రాంతానికి తన నలుగురు స్నేహితులతో వెళ్లి అక్బర్ బాషాపై దాడికి యత్నించాడు. అడ్డుకోబోయిన ఆయన స్నేహితుడు అర్షద్(29)పై ఇనుపరాడ్లతో దాడిచేశారు. గాయపడిన అర్షద్, అక్బర్‌బాషాను స్థానికులు గుడియాత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గుడియాత్తం పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇస్మాయిల్, అతని స్నేహితులు ఖాదర్‌పేట ప్రాంతంలో ఉన్నారని సమాచారం అందడంతో ఎస్సై సిలంబరసన్, హెడ్ కానిస్టేబుల్ కేశవన్ అక్కడకు వెళ్లారు. అప్పుడు ఇస్మాయిల్ సహా అతని స్నేహితులు ఐదుగురు కలిసి పోలీసులపై దాడికి పాల్పడ్డారు. అనంతరం పోలీసులు ఇస్మాయిల్(21), సలీం(22), అజయ్(27), హుస్సేన్(21), మెహబూబ్ బాషా(21)ని ఆదివారం అరెస్టు చేశారు.

ఘర్షణ కేసులో ఐదుగురు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం తన్నీర్‌కుళానికి చెందిన కార్తిక్ కిశోర్, విగ్నేష్‌కుమార్, గోకులకృష్ణన్ వ్యవసాయ కూలీలు. వీరు ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తుంటారు. అదేవిధంగా చెన్నై ఓట్టేరికి చెందిన సంజయ్, పెరంబూరుకు చెందిన శక్తివేల్ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ పోస్టు చేస్తుంటారు. ఈ ఐదుగురు తిరువళ్లూర్ రైల్వేస్టేషన్ వద్ద సోమవారం కలుసుకున్నారు. రీల్స్‌కు సంబంధించి వారి మధ్య గొడవ ఏర్పడి ఘర్షణకు దారితీసింది. ఐదుగురూ గాయపడ్డారు. ఇరు వర్గాలు తిరువళ్లూర్ టౌన్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశాయి. పోలీసులు ఐదుగురినీ అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు
తిరుపతి
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

రాయంచ తేజసం.. వీణాపాణి రాజసం

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం చిన్న శేషవాహనంపై శ్రీవేణుగోపాలస్వామి రూపంతో, రాత్రి హంస వాహనంపై వీణాపాణిగా శ్రీహరి తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం విశేష అలంకరణలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు ఊంజల్‌సేవలో భక్తులను తన్మయపరిచారు. రాత్రి సరస్వతీదేవి రూపంలో హంస వాహనంపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చారు. మంగళవారం ఉదయం సింహవాహన సేవ, సాయంత్రం ఊంజలసేవ, రాత్రికి ముత్యపు పందిరి వాహనసేవ జరగనుంది.

సూర్య, చంద్రప్రభ.. ఆధ్యాత్మిక శోభ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై పురవీధుల్లో ఊరేగుతూ హారతులు అందుకుంటూ భక్తులను కటాక్షించారు. భజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవలు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం సూర్యప్రభ వాహనం అనంతరం సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది.



సూర్యప్రభ వాహనంపై శ్రీ కపిలేశ్వర స్వామి

అందెల రవళి..

జాతీయ సంస్కృత వర్సిటీలో సోమవారం నిర్వహించిన అఖిల భారతీయ సంస్కృత విద్యార్థుల సాంస్కృతిక యువ మహోత్సవంలో పద్మ విభూషణ్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం నాట్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. నాట్యశాస్త్రంలోని విశేషాలను అనుసరిస్తూ, భారతీయ సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. భగవద్గీతలోని విశేషాలను అభినయించారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

కరి.. కట్టడిపై ఏదీ గురి

- జనావాసాల్లోకి ఏనుగులు
- నియంత్రణ ప్రకటనలకే పరిమితం

● 2012-13 నుంచి 2025 వరకు జిల్లాలో 6,989.63 ఎకరాల్లో పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. 9,483 మంది రైతులు పంటలను నష్టపోయారు. రూ.6.21 కోట్లు పరిహారం చెల్లించారు.

● అటవీ ప్రాంతం చుట్టూ కందకాలు, సౌర విద్యుత్తు కంచె, నీటి వసతి, ఆహార సౌకర్యాలు కల్పించేందుకు రూ.17 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటివరకు పలమనేరు, కుప్పం ప్రాంతాల్లో 18 కి.మీ. మేర మాత్రమే సౌర కంచెను ఏర్పాటు చేశారు.

● 2007లో 28 ఏనుగులుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 150-160కి చేరింది.

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాలో ఏనుగుల దాడులు నిత్యకృత్యమయ్యాయి. ఆహారం, నీటి కోసం అడవులను వీడి పంట పొలాలు, జనావాసాల్లోకి వస్తున్నాయి. పంటలు, వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేస్తున్నాయి. పాడి పశువులు, అడ్డొస్తే మనుషుల ప్రాణాలను సైతం బలిగొంటున్నాయి. ఈ క్రమంలోనే చీకట్లో విద్యుదాఘాతంతో ఏనుగులూ మృత్యువాత పడుతున్నాయి.

పలమనేరు ప్రాంతంలో తవ్విన కందకాలు, సౌర కంచె

ఏనుగులు, మనుషుల మృతుల వివరాలిలా..

సంవత్సరం	మనుషులు	ఏనుగులు
2021	5	4
2022	7	5
2023	9	10
2024	4	5
2025	5	3

తమిళనాడులో తరుముతుండటంతో..

జిల్లాలో 1905 చదరపు కి.మీ. విస్తీర్ణంలో అడవులున్నాయి. తమిళనాడులో అటవీ ప్రాంతాల్లో చింత చెట్లు, అటవీ ఉత్పత్తుల కాంట్రాక్టు పొందిన వారు, స్థానికులు ఏనుగులపై దాడులు చేస్తున్నారు. తారుముద్దలకు నిప్పటించి విసరడంతో మంటలకు అల్లాడిపోతాయని, అలాగే నాటు తుపాకుల్లో రవ్వలు వేసి ఏనుగులపై కాల్పులు జరపడంతో అవి నొప్పిని తాళలేక జిల్లాలోకి ప్రవేశిస్తున్నట్లు అటవీశాఖ అధికారులంటున్నారు. కర్ణాటక, తమిళనాడుల్లో ఏనుగుల సంతతి ఎక్కువ కావడంతో వాటిని ఇటుగా పంపేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో కౌండిన్య ప్రాంతంలో ఏనుగుల సంతతి పెరగడం, వలస వచ్చే ఏనుగులతో ఏటా వాటి సంఖ్య గణనీయంగా పెరిగిపోతోంది.

వేసవిలో ఎక్కువ...

వేసవి ప్రారంభం కానుంది. అడవుల్లో నీటి ఎద్దడి ఆహార కొరత ఏర్పడితే ఏనుగులు పంట పొలాలు, జనావాసాల్లోకి వస్తాయి. జిల్లాలో వరి, మామిడి, అరటి, కొబ్బరి పంటలుండటంతో కరి కదలికలు పంట పొలాల్లో ఎక్కువ కానున్నాయి. జిల్లాలో కుప్పం, రామకుప్పం, పలమనేరు, పెద్దపంజాణి, బంగారుపాళ్యం, యాదమరి, గుడిపాల, ఐరాల, తవణంపల్లి, పులిచెర్ల మండలాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి.

రేడియో కాలర్ ఎక్కడ..?

జిల్లాలోని ఆరు ఏనుగులకు రేడియో కాలర్ అమర్చడానికి కేంద్ర అటవీశాఖ అనుమతినిచ్చినా, మత్తు ఇచ్చేందుకు అవసరమైన డ్రగ్ కొనుగోలుకు ఇంకా అనుమతి రాలేదు.

కట్టడి చేయలేకున్న కుంకీలు

ఏనుగుల కట్టడికి కూటమి ప్రభుత్వం కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులకు తెప్పించి పలమనేరు సమీపంలోని ముసలిమడుగు క్యాంపులో ఉంచారు. ఎక్కడైనా ఏనుగులున్నట్లు గుర్తించి కుంకీలను రప్పించేలోపే అక్కడి ఏనుగులు దిశను మార్చుకుని మరో ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్నాయి. సౌర కంచె, కందకాల తవ్వకానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలున్నాయని.. పలమనేరులో 18 కి.మీ మేర సౌర కంచె ఏర్పాటు చేశామని.. అడవుల నుంచి ఏనుగులు వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌వో సుబ్బరాజ్ తెలిపారు.

అదిరె నృత్యకేళి!

ఎస్వీయూలో మూడురోజులపాటు జరిగిన న్యాయోత్సవం-2026 అట్టహాసంగా ముగిసింది. వివిధ కళాశాలలకు చెందిన న్యాయ విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతినాయుడు, రెక్టార్ అప్పారావు, డీన్ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుల సోమవారం బహుమతులు అందజేశారు. అంతకుముందు విద్యార్థుల నాటక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో శ్రీనివాస ఆడిటోరియం హోరెత్తింది. - **ఈనాడు, తిరుపతి**

వృద్ధులకు అటల్ ప్రయోజనం



పుత్తూరు, న్యూస్‌టుడే: అటల్ పింఛను యోజనను కేంద్ర ప్రభుత్వం మరో ఐదేళ్లు కొనసాగించేందుకు నిర్ణయం చిందింది. అసంఘటిత రంగ కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంతో వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. వృద్ధాప్యంలో వారికి, అనంతరం వారి కుటుంబసభ్యులకు ఆర్థిక భరోసా లభించనుంది.

ఇవీ వివరాలు

● ఆదాయపు పన్ను చెల్లించేవారు మినహా 18-40 ఏళ్ల లోపు వయసు వారు అర్హులు. ● 18 ఏళ్ల వయసు వారు నెలకు రూ.210 చొప్పున చెల్లిస్తే 60 ఏళ్ల అనంతరం రూ.5 వేల వరకు పింఛను పొందవచ్చు. ● 39 సంవత్సరాల వయసు వారైతే రూ.1318 వరకు చెల్లించాలి. ● అన్ని తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖల్లో ఖాతా ఉన్న వారు దరఖాస్తు సమర్పించాలి. ● చందాదారు మరణిస్తే నామినీకి అదే మొత్తం పింఛనుతో పాటు నిధి మొత్తాన్ని చెల్లిస్తారు. ఏక మొత్తం కింద రూ.8.5 లక్షల వరకు నామినీకి చెల్లించే వెసులుబాటు ఉంది. ● ఎంచుకున్న ప్రకారం నెలవారీ, మూడు, ఆరు నెలలో వాయిదా సొమ్ము బ్యాంకు లేదా తపాలా ఖాతా నుంచి పింఛను పథకంలోకి వెళ్తాయి. ఇలా చెల్లించిన సొమ్ము ఆధారంగా ప్రతి నెల రూ.1000 నుంచి రూ.5 వేల వరకు పింఛను పొందొచ్చు.

'సాంకేతికత'.. నకిలీల కలత

నోయిడా కేంద్రంగా దందా

సాంకేతికత పెరుగుతున్న కొద్దీ అందుకు తగ్గట్లుగా అక్రమాలు విస్తరిస్తున్నాయి. తాజాగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి ఆన్‌లైన్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు ఇస్తామని భక్తులను మోసాలకు గురిచేసిన నకిలీ వెబ్‌సైట్‌ను ఇక్కడి అధికారులు గుర్తించారు. ఇక్కడి టికెట్ స్కానింగ్ యంత్రంతో ఈ విషయం బహిర్గతమైంది. ఈ మోసంపై ఆలయ సీఐఎస్ ఫిర్యాదుతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు సైబర్‌క్రైమ్ పోలీసుల విచారణలో ఇక్కడి ఈ లాగిన్ అక్రమాల డొంక నోయిడాలో తేలింది. **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ఆలయంలో నకిలీ పత్రాలను పరిశీలిస్తున్న స్కానింగ్ యంత్రం

అప్రమత్తత అవసరం..

ప్రస్తుతం ఆన్‌లైన్ కంటే ఆఫ్‌లైన్ టికెట్లు తీసుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ తరహా సాంకేతిక అక్రమాలకు అవకాశాలు లేకుండా పకడ్బందీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. నకిలీ వెబ్‌సైట్లతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు.

'శివరాత్రి'తో.. గుట్టు రట్టు..: దేశవ్యాప్తంగా అన్నీ క్షేత్రాలకు సంబంధించి ప్రాశస్త్యం, అక్కడి విశేషాలతో కొందరు https://devdham.com నకిలీ వెబ్‌సైట్, యాప్ నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇక్కడి ఆలయంలో దర్శనం, పూజా టికెట్లు ఇస్తామని నమ్మబలకడంతో భక్తులకు అనుమానం వచ్చి ఈ అంశాన్ని ఆలయ అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఈ మోసం గుట్టురట్టు యింది.

అధికారిక వెబ్‌సైట్
https://www.aptemples.ap.gov.in

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం 81,894 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.91 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీటికి మంగళవారం వేకువ జామున మూడు నుంచి రాత్రి పది గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

ఓపిక పట్టాల్సిందే

ఈ చిత్రం చూడండి.. తిరుపతి రుయా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పరిస్థితి ఇది. ఓపీ కోసం ఉదయం 6 గంటల నుంచే రోగులు, వారి సహాయకులు నిరీక్షిస్తున్న కనిపించారు. ప్రతి సోమవారం ఓపీ 2 వేల వరకు ఉంటుంది. ఆలస్యంగా వస్తే క్యూలైన్ చాంతాండ ఉంటుందని.. ఉదయమే వచ్చి ఇలా పడిగాపులు కాస్తున్నారు. - **ఈనాడు, తిరుపతి**

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు వేళాయె

భక్తులు భూకైలాసంగా భావించే శ్రీకాళహస్తి శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. 10న భక్తకన్నప్ప కొండపై ధ్వజారోహణం, 11న దేవరాత్రి ముక్కంటి ఆలయంలో ధ్వజారోహణం, 12న భూతరాత్రి భూత, శుక వాహన సేవలు, 13న గంధర్వరాత్రి రావణ, మయూర వాహన సేవలు, 14న నాగరాత్రి శేష, యాళి వాహన సేవలు, 15న మహాశివరాత్రి నంది, సింహ వాహన సేవలు, 16న బ్రహ్మరాత్రి ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 17న స్కందరాత్రి స్వామి, అమ్మవార్ల కల్యాణం, గజ, సింహ వాహన సేవలు, 18న [illegible] నటరాజస్వామి కల్యాణం, 19న రుషిరాత్రి కైలాసగిరి ప్రదక్షిణ, అశ్వ, సింహ వాహనసేవలు, 20న దేవరాత్రి వసంతోత్సవం, ధ్వజావరోహణం, 21న పల్లకీరాత్రి పల్లకీసేవ మహోత్సవం, 22న శయనరాత్రి.. శయనోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

నేటి కార్యక్రమాలు.. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఆర్జిత సేవలన్నీ రద్దు. అభిషేక సేవలు అన్నీ ఏకాంతం. మంగళవారం మాఘ బహుళ అష్టమి సందర్భంగా భక్తకన్నప్ప ధ్వజారోహణం జరుగుతుంది. స్థానిక బోయకులస్థులు ఉభయదాతలుగా వ్యవహరిస్తారు.

మధ్యాహ్నం: ■ 3.00: కన్నప్ప కొండమీదకు ఉత్సవమూర్తి ఊరేగింపు ■ 4.15: శ్రీభక్తకన్నప్ప ధ్వజారోహణం ■ 8.00: మృత్సంగ్రహణం, అంకురార్పణ, వాస్తుశాంతి 9.30: పల్లియర పూజ

సువర్ణముఖీ తీరంలో విద్యుత్తుకాంతులతో శోభిల్లుతున్న ముక్కంటి ఆలయం

ప్రైవేటులో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జి.గోపీశంకర్ రావు సోమవారం ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు 12(1) సీ చట్టప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద, వెనకబడిన వర్గాల పిల్లలకు ఒకటో తరగతిలో 25 శాతం ప్రవేశం కల్పిస్తామని, ఈనెల 20 నుంచి మార్చి 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉగాదికి పాలు పొంగిద్దాం

- పండగ నాడు టిడ్కో గృహాలు అప్పగించేందుకు కసరత్తు
- వేగంగా మౌలిక వసతుల కల్పన

శ్రీకాళహస్తి, వెంకటగిరి, చిత్తూరులో పూర్తి

టిడ్కో గృహాలకు నీరందించడానికి పైప్‌లైన్ పనులు

ఈనాడు- తిరుపతి: సొంతిల్లు.. ప్రతి పేద, మధ్య తరగతి ప్రజల కల. 2014- 19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేగంగా గృహ నిర్మాణాలు సాగాయి. పట్టణ ప్రాంతాల్లోని వ్యక్తుల కోసం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. 25 శాతం లోపు జరిగిన నిర్మాణాలు ఏకంగా రద్దు చేశారు. 2024 ఎన్నికలకు ముందు కొన్నిచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా లబ్ధిదారులకు తాళాలు అప్పగించారు. ప్రస్తుతం ఇక్కడ పెండింగ్ పనుల పూర్తితోపాటు మిగతాచోట్ల అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టారు. ఉగాది నాటికి రెండు జిల్లాల్లో 12,604 గృహాలు పూర్తి చేసి.. పండుగ రోజు వారికి అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. గుత్తేదారులకు పాత బిల్లులు చెల్లించారు. రోడ్లు, డ్రైనేజీ, ఉపరితల ట్యాంకులు, విద్యుత్తు, తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. శ్రీకాళహస్తి, వెంకటగిరి మున్సిపాలిటీలతోపాటు చిత్తూరులో పెండింగ్ పనులు 95 శాతం పూర్తయ్యాయి. ఈ మూడుచోట్ల కలిపి ఇప్పటికే 5,120 గృహాలు అందుబాటులోకి వచ్చినట్టయ్యింది. చిత్తూరులో ఈఎల్ఆర్ఎస్ పనులే మిగిలాయి. పుత్తూరు పురపాలికలోనూ అంతర్గత రహదారులు, విద్యుత్తు, ఇతర సదుపాయాలు పూర్తయ్యాయి.

మిగతాచోట్లా త్వరగా చేయాలని లక్ష్యం

శ్రీకాళహస్తి- 2లో దాదాపు పనులు జరిగాయి. శ్రీకాళహస్తి- 1తోపాటు నాయుడుపేట, సూళ్లూరుపేటలోనూ త్వరగా పెండింగ్ నిర్మాణాలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. గత వారం తిరుపతి కలెక్టరేట్‌లో టిడ్కో ఎండీ, కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ కూడా వేగంగా చేయాలని ఆదేశించారు. కొన్నిచోట్ల గుత్తేదారులు.. కార్మికుల కొరత ఉందని చెప్పారు. ఈనేపథ్యంలో టిడ్కో అధికారులు.. ఈ సమస్యను పరిష్కరించడానికి కసరత్తు చేస్తున్నారు.

మాటలు కలిపి.. మాయం చేసి

శ్రీవారి భక్తులకు దొంగల టోకరా

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వస్తుంటారు. లక్షలమందితో ఆలయం వెలుపల, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్ల పరిధిలో రద్దీ అధికంగా ఉంటుంది. ఇదే అదనుగా దొంగలు వారిలో కలిసిపోయి చోరీలకు పాల్పడుతున్నారు.

అలాంటి వారే లక్ష్యం..

దొంగలు తాము శ్రీవారి దర్శనానికి వచ్చినట్లు నటిస్తూ ఒంటరిగా, అమాయకంగా ఉన్నవారిని ఎంపిక చేసుకుంటారు. వారితో పరిచయం పెంచుకుని వారికి తితిదే ఉచితంగా ఇచ్చే అన్నప్రసాదాలు, పాలు, నీరు వంటివి తెచ్చిచ్చే నెపంతో అందులో మత్తుమందు కలిపి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు చోరీ చేస్తుంటారు.

● అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే 112కు లేదా సమీపంలోని పోలీసులకు, తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలి.

● తలనీలాలు సమర్పించడం, స్నానాల గదులకు వెళ్లేక్రమంలో కొందరు లగేజీ భద్రపరుచుకునేందుకు ఇబ్బంది పడుతుంటారు. అటువంటి వారి దగ్గర చేరి బ్యాగులు తమవద్ద భద్రంగా ఉంచుకుంటామని చెప్పి నమ్మించి వారు అటు వెళ్లగానే ఉడాయిస్తున్నారు. ● కొందరు సర్వదర్శనం క్యూలైన్‌లోని రద్దీని ఆసరాగా చేసుకుని జేబులు, పర్సు దొంగతనాలకు పాల్పడుతున్నారు.

కొన్ని ఘటనలు పరిశీలిస్తే..

కర్ణాటకకు చెందిన నాగరత్నమ్మ(45) సర్వదర్శనానికి వెళ్తున్న ఓ వృద్ధురాలికి మాయమాటలు చెప్పి మత్తుమందు ఇచ్చాక ఆమె మెడలోని బంగారు గొలుసును చోరీ చేసింది. ● తెలంగాణలోని జనగామ జిల్లాకు చెందిన కొండ బాలకృష్ణ, హనుమకొండకు చెందిన మంద నవీన్‌లు ఓ భక్తుడితో పరిచయం పెంచుకుని బ్యాగులు చోరీ చేశారు.

బోధనాసుపత్రుల వైద్యులకు ఆచార్యులుగా ఉద్యోగోన్నతి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బోధనాస్పత్రుల్లోని అసోసియేట్ ప్రొఫెసర్లకు ఉద్యోగోన్నతులు లభించాయి. సోమవారం ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్వీ వైద్య కళాశాలలో అనస్థీషియా విభాగం నుంచి ఎస్.శ్రీనివాసరావు, వి.రవిశంకర్, కె.మైథిలి, బి.శ్రీనివాసులు, గైనకాలజీ నుంచి బి.నిర్మలాదేవి, లక్ష్మీనారాయణమ్మ, కె.సునీత, సీహెచ్ రమకు ఉద్యోగోన్నతి లభించింది. ఈఎస్‌టీ విభాగానికి చెందిన జి.శ్రీనివాస్, ఆర్థో విభాగంలో ఆర్.వెంకట్, పీడియాట్రిక్ విభాగంలో బి.శశికుమార్, రేడియో డయాగ్నోస్టిక్స్ నుంచి శ్రీధర్‌బాబు, జనరల్ సర్జరీ నుంచి బి.శారద, పి.షబిత, ఫిజియాలజీ విభాగం నుంచి ఐ.దేవసేన, బయోకెమిస్ట్రీ నుంచి హిలినా రాజకుమారి, సి.సుజాత, మైక్రోబయాలజీ నుంచి జి.రాజ్యలక్ష్మి, డి.వాణిశ్రీకి ఆచార్యులుగా ఉద్యోగోన్నతి లభించింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ఐదేళ్లుగా తాళం.. అయినా తలుపుతీయం

గ్రామంలోని కమ్యూనిటీ గదిలో చిన్నారులు

గత పాలకుల నిర్లక్ష్యంతో అంగన్‌వాడీ భవనం ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుతోంది. దోర్నకంబాల పంచాయతీ నాగలచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐదేళ్ల కిందట రూ.5 లక్షల వ్యయంతో కేంద్రం నిర్మించారు. గుత్తేదారుకు మొదటి బిల్లులు మాత్రమే ఇచ్చిన పాలకులు తరవాత పట్టించుకోకపోవడంతో ఆయన ఈ కేంద్రానికి తాళం వేశారు. తరవాత అధికారులను పలు మార్లు కలిసినా స్పందన లేకపోవడంతో మిన్నకుండిపోయారు. ప్రస్తుతం గ్రామంలోని కమ్యూనిటీ గదిలో నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో ఎనిమిది మంది చిన్నారులు విద్యాభ్యాసం చేస్తున్నారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, త్వరలో కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఐసీడీఎస్ సీడీపీవో ప్రదీప 'న్యూస్‌టుడే'కు తెలిపారు. - **న్యూస్‌టుడే, చంద్రగిరి**

నాగలచెరువులో తాళం వేసిన కేంద్రం

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ఆందోళనకరంగా టీనేజర్ల గర్భధారణ

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 10 నుంచి 12 శాతానికి

ఈనాడు- తిరుపతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో టీనేజర్ల గర్భధారణ ఆందోళనకరంగా ఉంది. రెండు జిల్లాల్లో 10 నుంచి 12 శాతం మధ్యలో ఇలాంటి గర్భం దాలుస్తున్నారు. ఈ అంశంలో రాష్ట్ర సగటు 8.8 శాతం కాగా కుప్పంలో ఏకంగా 14.9 శాతంగా ఉంది. సంతానోత్పత్తిని పెంచడానికి కుప్పంలో 'మాతృత్వ' పేరుతో పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు. సోమవారం జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. అంగన్వాడీ, ఏఎన్ఎంలు.. దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

వర్చువల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, పాల్గొన్న కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ గోవిందరావు

■ గత ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయంలో చిత్తూరు జిల్లా 20వ స్థానంలో ఉండగా ప్రస్తుతం ఇది 18వ స్థానానికి చేరింది. 2024- 25లో తలసరి ఆదాయం రూ.2,16,603గా ఉండగా 2025- 26లో తలసరి ఆదాయం రూ.2,52,077గా పెరిగింది. ■ తిరుపతి జిల్లా తలసరి ఆదాయంలో యథాతథంగా 5వ స్థానంలో ఉంది. తిరుపతి జిల్లాలో 2024- 25లో తలసరి ఆదాయం రూ.3,18,036గా ఉండగా ప్రస్తుతం రూ.3,53,351కు చేరింది. ■ కుప్పం నియోజకవర్గంలో కేర్ అండ్ గ్రో ప్రాజెక్టు సమర్థంగా అమలవుతోందని.. తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారని సీఎం అధికారులకు చెప్పారు. తిరుపతి జిల్లాలో గో ఆధార్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి సత్ఫలితాలు సాధించామని పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. ■ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను మార్చి 15 లోపు ఖర్చు చేస్తామని చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్.. వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.

(c) eenadu

భక్తికి నిర్వచనం.. కన్నప్ప

- నేడు కైలాసనాథుని ధ్వజారోహణం
- బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భక్తితో పూజించిన వెంటనే పరవశించిపోయే ఆదిదేవునికి రెండు కళ్లు సమర్పించి నిస్వార్థ భక్తికి సంపూర్ణ నిర్వచనమయ్యాడు భక్తకన్నప్ప. మహాశివ రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల అంకురార్పణగా.. భక్తకన్నప్ప నేతృత్వంలో కైలాసనాథస్వామికి నిర్వహించే ధ్వజారోహణ ఘట్టంతో ఉత్సవాలు ప్రారంభించడం శ్రీకాళహస్తి ప్రత్యేకం. అందుకే ఇక్కడి క్షేత్రం భూతల కైలాసంగా దినదిన ప్రవర్ధమానం చెందుతోంది. అందుకే బ్రహ్మోత్సవాల్లో తొలి రోజున ఇక్కడి కైలాసనాథునికి భక్తకన్నప్ప నేతృత్వంలో ధ్వజారోహణం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.

కన్నులిచ్చి.. కన్నప్పగా..: ఎందరో శివభక్తులున్నా తిన్నడిది అగ్రస్థానం. ద్వాపర యుగంలో అర్జునుడే తరువాత జన్మలో బోయవానిగా జన్మించి తిన్నడయ్యాడు. దైవంపై నమ్మకం లేని తిన్నడు ఇక్కడి శివలింగాకృతికి ఆకర్షితుడై అపరభక్తుడయ్యాడు. అతని భక్తిని పరీక్షించేందుకు శివుడు శివలింగాకృతి నుంచి రక్తధారను రప్పించడం, అది చూసి భరించలేని తిన్నడు కన్నుకు కన్నే మందని తన కళ్లను తీసి శివునికి అర్పించి శివసాయిజ్యాన్ని పొందాడు. రెండు కళ్లను శివయ్యకు దానం ఇచ్చి భక్తకన్నప్పగా ఇక్కడి క్షేత్రంలో పూజలందుకుంటున్నాడు. ఇప్పటికి ఇక్కడి క్షేత్రంలో తొలి పూజ భక్తకన్నప్పకే. రోజూ సుప్రభాతం పూర్తయ్యాక గర్భాలయంలో కొలువుదీరిన భక్తకన్నప్పకు తొలి పూజ నిర్వహించి రోజువారి ఆర్జిత సేవలు ప్రారంభిస్తుంటారు. అర్చకులు ఆటవికులు ధరించే విధంగా మోకాళ్ల వరకు వస్త్రధారణతో పూజలు నిర్వహించడం ఇక్కడి సంప్రదాయంగా వస్తోంది.

కైలాసగిరుల్లో విహంగ వీక్షణం

మెట్లోత్సవం.. భక్తోత్సవం

మెట్లపూజలో పాల్గొన్న భక్తులు, భజన మండళ్ల సభ్యులు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. తెల్లవారు జామున అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపం వద్ద తితిదే దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి పి.ఆర్.ఆనందతీర్థాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల భజంత్రీలు, శ్రీహరి నామస్మరణలు మిన్నంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సుమారు మూడువేల మందికిపైగా భజన మండళ్ల సభ్యులు తిరుమల గిరులను అధిరోహించారు.

మౌలిక వసతుల కల్పనకు రూ.కోటి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మౌలిక వసతుల కల్పనకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌కు చెందిన మీనాక్షి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత కె.శ్రీనివాసరావు రూ.కోటి విరాళాన్ని సోమవారం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ఆలయ ఈవో పెంచల కిశోర్‌కు అందించారు. ఆలయాధికారుల సూచన మేరకు పనులు ప్రారంభిస్తామని దాత ప్రకటించారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంగీకారపత్రాన్ని ఈవో పెంచల కిశోర్‌కు అందజేస్తున్న దాత శ్రీనివాసరావు

మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్‌తో ఐసర్ ఒప్పందం

ప్రొఫెసర్ ముత్తుపాండియన్ అశోక్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఐసర్ డైరెక్టర్ భట్టాచార్య

ఏర్పేడు, న్యూస్‌టుడే: సంయుక్త పరిశోధనలు, ఉన్నత విద్యా సహకారానికి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్.. తిరుపతి భారతీయ విజ్ఞాన శిక్షణ పరిశోధన సంస్థ(ఐసర్)తో ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్ దిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ ముత్తు పాండియన్ అశోక్ కుమార్ ఐసర్‌కు చేరుకుని డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ భట్టాచార్యతో చర్చలు జరిపారు. ఉత్తమ పరిశోధనలు ప్రపంచస్థాయికి విస్తరించడానికి విద్యా సహకారం, పీహెచ్‌డీ స్కాలర్లు, అంతర్జాతీయ పరిశోధనలకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. విద్య, పరిశోధనలు మరింతగా విస్తరించి ఆదర్శవంతంగా నిలిచేందుకు చర్యలు చేపడతామని భట్టాచార్య పేర్కొన్నారు.

మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణ

స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈవోలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామికి శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి దంపతులు పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఇక్కడి ఆలయం తరపున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అక్కడి ట్రస్టుబోర్డు ఛైర్మన్, సభ్యులతో పాటు అధికారులకు అందజేశారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our TIRUPATI Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT T	50	10,000	5,00,000
LT X	50	20,000	10,00,000
FT D	40	50,000	20,00,000

Please Contact Branch Manager **Mr. C. KESAVULU NAIDU** for further details.
Mobile Nos. **80080-01815, 91549-87874** Landline: **0877-2224700.**

'ఫంకీ' సందడి

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: హీరో విశ్వక్‌సేన్ సోమవారం నగర సమీపంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో సందడి చేశారు. ఆయన నటించిన కొత్త సినిమా 'ఫంకీ' సినిమాలోని యమా.. యమా అనే పాటను విడుదల చేశారు. అనుదీప్ దర్శకత్వంలో సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రం ఈనెల 13న విడుదలవుతోందని వెల్లడించారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులు ఏదోక క్రీడలో సాధన చేయాలి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నిత్యం భక్తుల సేవలో తీరికలేకుండా పనిచేసే తితిదే ఉద్యోగులు ఒత్తిడిని క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. ఉద్యోగుల వార్షిక క్రీడల పోటీలు సోమవారం ఎస్వీ భవనం కవాతు మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు ఈవో తొలుత ఉద్యోగులతో క్రీడాప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయా విభాగాల్లో ఉద్యోగులు తలపడ్డారు. వ్యాఖ్యాతగా పీఆర్వో నీలిమ వ్యవహరించారు. వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.ఆనంద రాజు, డిప్యూటీ ఈవోలు వి.ఆర్.శాంతి, సెల్వం, రాజేంద్ర కుమార్, సీపీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు పశువైద్య కళాశాలలో కిసాన్ మేళా

తిరుపతి (పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ కళాశాలలో మంగళవారం ఐసీఏఆర్ జాతీయ మాంస పరిశోధన సంస్థ సహకారంతో కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా.పి.జగపతి రామయ్య తెలిపారు. 600 మందికి జనజీవనం తిలకంగా అందజేస్తామని వివరించారు.

శైవక్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు

తిరుపతి(ఆర్టీసీ): శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ జిల్లా డిప్యూటీ చీఫ్ మేనేజర్ ఇంజినీర్ (సీటీఎం) విశ్వనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి- తలకోన, గుడిమల్లం, జీవకోన, కపిలతీర్థం, కోడూరు- తలకోన, ముక్కోటి- తిరుపతి, రాజంపేట- గుండ్లకోన, శ్రీకాళహస్తి- తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, తడ, గుడిమల్లం, పుత్తూరు- సదాశివకోన, కైలసకోన, మూలకోన, ఉతుకోట- సదాశివకోన, వరదయ్యపాలెం- అవంతి, నాయుడుపేట- యకసిరితిప్ప మీదుగా ఈనెల 15, 16వ తేదీల్లో 435 బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. దిగుబడులు అధికం

రైతేరాజు

చిన్నమండెం, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం(ఏపీసీఎన్ఎఫ్) జిల్లాలో విస్తారంగా అమలు చేస్తున్నారు. రబీలో 180 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం అమలవుతోంది. ముఖ్యంగా మహిళా రైతులే ఇందులో భాగస్వాములై పంటల సాగులో రాణిస్తూ ఆర్థికంగా అడుగులు వేస్తున్నారు. నవధాన్యాల సాగు, ఏటీఎం, ఏ గ్రేడు, ఘనజీవామృతం, కషాయాల తయారీ వంటి వాటిల్లో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కువగా కూరగాయలు, ఏడు రకాల ఆకు కూరలు, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, అలసంద, అనప, బీర, కాకర, సొరతో పాటు సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జ సాగు చేస్తున్నారు. ఏడాది పొడవునా పంటలు ఉండేటట్లుగా రైతులు దృష్టి సారిస్తున్నారు. దీంతో ప్రతి నెలా సాగు చేసిన కుటుంబానికి రూ.10వేల వరకు ఆదాయం లభిస్తోంది. వీరికి ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ కుటుంబాలకు తమ వంతు సాయ పడుతున్నారు. పండించిన దిగుబడులను చిన్నమండెంలో సోమ, బుధ, గురు వారాల్లో పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజలకు అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. పశువుల ఆసుపత్రి ఎదురుగా ప్రతి రోజు కూరగాయలను, ఇతర ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రజలు వీటివైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ చిత్రంలో ముల్లంగి గడ్డలు చూపుతున్న మహిళా రైతు చిన్నమండెంకు చెందిన ఎం.వినీత. ఆమె ఏటీఎం పద్ధతిలో 20 సెంట్ల విస్తీర్ణంలో గడ్డజాతి, తీగజాతి, ఆకు కూరలతో పాటు కూరగాయలను పండిస్తున్నారు. 2025 నవంబరు రెండో వారంలో సాగు చేశారు. మొదట ఆకు కూరలు, తర్వాత కాయగూరలు, ముల్లంగి, క్యారెట్, బీర, కాకర, సొర తదితరాలన్నీ వరుసగా దిగుబడులు వస్తున్నాయి. సాగు ఖర్చు రూ.2500 రాగా ఇప్పటి వరకు ఇంటి అవసరాలు పోను విక్రయం ద్వారా రూ.15వేలు ఆదాయం లభించింది. ఇంకా దిగుబడులు వస్తున్నాయి. నెలకు రూ.10వేల ఆదాయం ఉంటుందని వినీత తెలిపారు.

క్యారెట్‌తో ఉన్న మహిళా రైతు దేవగుడిపల్లెకు చెందిన వసుంధర. మూడు నెలల కిందట 20 సెంట్లలో ఏటీఎం, ఎకరా విస్తీర్ణంలో ఏ గ్రేడు పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేసింది. రెండు పంటలకు రూ.ఐదు వేలు ఖర్చు అయినట్లు తెలిపింది. భర్త చలపతినాయుడు ప్రకృతి వ్యవసాయ శాఖలో పని చేస్తుండడంతో ఏడాది పొడవునా పంటల సాగు చేస్తున్నట్లు వివరించింది. ఎలాంటి రసాయనిక మందులు వాడకుండా కేవలం ప్రకృతి వ్యవసాయ పద్ధతులనే పాటిస్తున్నట్లు చెప్పారు. స్టాల్స్‌కు, హోటళ్లకు విక్రయిస్తున్నారు. రూ.50వేల వరకు ఆదాయం వచ్చిందని పెట్టుబడి పోను రూ.45వేలు మిగిలినట్లు తెలిపారు.

కుక్క కాటు.. అలక్ష్యం వద్దు

పుంగనూరు, న్యూస్‌టుడే: పిచ్చి కుక్క కాటుతో పాడి ఆవులు, జీవాల్లో వచ్చే రేబిస్ వ్యాధిపై పశుపోషకులు అలక్ష్యం చేయరాదని పుంగనూరు పశువైద్య సహాయ సంచాలకులు మనోహర్ తెలిపారు. కుక్క కాటుకు గురైన పశువు గాయాలను సబ్బుతో పది సార్లు శుభ్రంగా కడిగి సకాలంలో ప్రథమ చికిత్స అందించాలన్నారు. వెంటనే సమీపంలోని పశు వైద్యుడిచే టీకాలు వేయించాలని సూచించారు.

రేబిస్ లక్షణాలు.. కుక్కకాటుకు గురైన పశువు లేదా జీవాల్లో తీవ్ర జ్వరం ఉంటుంది. నోటి నుంచి జల్లు కార్చడం, ఆహారం తీసుకోక పోవడం, నీటిని చూసి భయ పడుతోంది. శరీరం అదరడం, కన్నులు పెద్దవి చేసి చూడడం, పళ్లు కొరకడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. యజమానిని గుర్తించకపోగా రాత్రింబవళ్లు అరవడం, కుక్కలను చూస్తే పొడి చేందుకు ప్రయత్నిస్తుంది.

చికిత్స ఇలా.. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యం అందించాలి. మొదటి రోజుతో పాటు 3, 7, 14, 28, 90 రోజుల్లో వరుసగా ఆరు డోసులు టీకాలు వేయించాలి. గాయమైన చోట కుట్లు వేయకుండా చికిత్స అందించాలి. చిన్న దూడల పట్ల అప్రమత్తత అవసరం. వీలైనంత వరకు పెంపుడు కుక్కలను పశువుల్లో ఉండకుండా చూడాలి. ఏటా జులై ఆరవ తేదీ ప్రపంచ సునోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి. పశువైద్యశాలల్లో రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. దీనిపై అవగాహన కల్పిస్తున్నామని పశువైద్యశాఖ ఏడీ తెలిపారు.

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే

ప్రశ్న : నేను వరి సాగు చేస్తున్నాను. పంట కోతకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చా? **- ధనం జయ, రైతు, గాజులమండ్యం**

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ని రూపొందించింది. ఇందులో స్వయంగా రైతు తనకు నచ్చిన హార్వెస్టరుని ఎంచుకుని పంట కోత సమయాన్ని నమోదు చేసి ఫోన్ నంబర్‌లో సంభాషించి ధరను తెలుసుకుని బుక్ చేసుకోవచ్చు. ఈ విధంగా రైతే తన పంట కోత కోసుకునే యంత్రాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కలుగచేసింది. **- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట**

మామిడిపూత దశలో సస్యరక్షణ

పుత్తూరు : మామిడి పూత దశల్లో రైతులు తగిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పుత్తూరు ఉద్యానశాఖాధికారిణి వెంకటసౌజన్య సూచించారు. పూత వచ్చిన అనంతరం ప్రతి 10-15 రోజుల కొకసారి భూమిలో తేమను బట్టి క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి. చలి వాతావరణం ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి పది గ్రాములు మల్టి-కె(పొటాషియం నైట్రేట్)కి ఐదు గ్రాములు యూరియా కలిపి కొమ్మలు బాగా తడిసేటట్లు పిచికారీ చేయాలి. పూత బాగా రావడానికి, అధికంగా పిందె కట్టడానికి, కాయలు మంచి పరిమాణంలో నాణ్యంగా ఎదగడానికి ఇది దోహదం చేస్తుంది. పూత దశలో తెగులు కనిపిస్తే హెక్సాకోనజోల్ 2మి.లీ. లేదా ప్రొపికోనజోల్ ఒక మి.లీ లేదా డిపోకాఫ్ కానీ ట్రైడిమాల్స్ ఒక మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొగమంచు అధికంగా ఉన్నప్పుడు ఆకుపచ్చ, పూత మాడు, నల్లమచ్చ తెగుళ్లు ఆశిస్తే ఆకుల మీద గోధుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేపీ పెరిగి ఆకులు, పూలగుత్తులు, పూలు మాడిపోయి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక శాతం బోర్డో మిశ్రమం కలిపి పిచికారీ చేయాలి. పచ్చిపూత మీద ఒక గ్రాము కార్బండిజిమ్, ఒక గ్రాము థయోపినేట్‌మిథైల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పిందె దశలో లీటరు నీటికి 2.5గ్రాముల మండో జెల్ లేదా రెండు గ్రాముల ఆంట్రాకాల్ కలిపి పిచికారీ చేయాలి.

భరద్వాజ తీర్థంలో చేపల మృత్యుఘోష

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా, కైలాసగిరుల్లో సహజసిద్ధంగా ఏర్పాటైన భరద్వాజతీర్థానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇక్కడి పుష్కరిణిలో ఏళ్లుగా చేపలు వృద్ధి చెందుతున్నాయి. అయితే గత మూడు రోజులుగా వేల సంఖ్యలో చేపలు మృత్యువాత పడటం చర్చనీయాంశంగా మారింది. ఇన్నాళ్లు ఇలాంటి పరిస్థితి తలెత్తకపోయినా ఉన్నట్టుండి ఇలా జరగడం పట్ల పలువురు తీవ్ర ఆశ్చర్యానికి గురవుతున్నారు. వేల సంఖ్యలో మృతి చెంది నీళ్లపై తేలియాడటం, తద్వారా వచ్చే దుర్గంధంతో అక్కడ వ్యాయామానికి వెళ్లిన వారు ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు వాటిని ప్రత్యేక సిబ్బందితో తొలగించారు.

సర్వత్రా అనుమానాలు.. ఎన్నడూ లేని విధంగా ఉన్నట్టుండి బ్రహ్మోత్సవాల ప్రారంభ సమయంలో భరద్వాజతీర్థంలోని చేపలు మృతి చెందడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కారణాలపై అధికారులు అన్వేషిస్తున్నారు. అయితే నీళ్లపై చమురులాగా కాడిన తెట్టు తేలియాడుతుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కొందరైతే గోశాల నుంచి వెళ్లే వ్యర్థాలు లీకేజీలతో పుష్కరిణిలోకి చేరడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఏదీ ఏమైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

మృతి చెందిన చేపలను తొలగిస్తున్న సిబ్బంది

శ్రీసిటీ పారిశ్రామిక పురోగతిపై ఎస్పీఎంజీ సమీక్ష

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: ముఖ్యప్రాజెక్టుల పర్యవేక్షణ, వేగవంతం చేసేందుకు సీఎం అధ్యక్షతన ఏర్పాటైన ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్(ఎస్పీఎంజీ) అధికారుల బృందం సోమవారం శ్రీసిటీని సందర్శించింది. బృంద సభ్యులు హర్షద్ పోలాకి నేతృత్వంలో శ్రీసిటీలో పర్యటించి ప్రధాన ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించారు. అక్విలెంట్ ఫార్మా, పెప్సికో ఫుడ్స్, అపోలో టైర్స్, టీటీ పరిశ్రమల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. బృందం పరిశీలన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు దోహదపడుతుందని శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి ప్రశంసించారు.

ఆర్థిక అక్షరాస్యత కీలకం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో ఈనెల 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ గోవిందరావుతో కలిసి వారోత్సవాల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలు ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ జి.రవికుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు పీడీ శోభన్ బాబు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూపై ఆందోళన అక్కర్లేదు

తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: బర్డ్‌ఫ్లూ వ్యాధి ఇప్పుడు సామాన్యులను సైతం కలవరపెడుతోంది. మందులు లేని ఈ వ్యాధిని అవగాహనతో ఎదుర్కోవచ్చని, కోళ్లరైతులు, మాంసం వినియోగదారులు అప్రమత్తంగా ఉంటేచాలని తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీలోని ఆ విభాగం హెడ్ డా.షకీలా బేగం వెల్లడించారు. కోడి మాంసం, గుడ్లను నిర్భయంగా వినియోగించవచ్చన్నారు. మాంసం 75-80 సెంటీగ్రేడ్ వద్ద, గుడ్లు 5-10 నిమిషాలు ఉడికిస్తే వైరస్ చనిపోతుందని, పచ్చిమాంసాన్ని తినడం, పచ్చి గుడ్లను తాగడం వంటి అలవాటు ఉన్నవారు ప్రస్తుతానికి ఆపాలన్నారు. మాంసం, గుడ్లను కడిగే సమయంలో చేతికి గ్లౌజులు ధరించడం మంచిదన్నారు.

డా.షకీలా

నియంత్రణకు సూచనలు ఇలా..

- కోళ్లలో జ్వరం, జలుబు, దగ్గు, కంటి నుంచి నీరు కారడం, గుడ్ల ఉత్పత్తి తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధి నాటుకోళ్లకు కూడా సోకుతుంది. కొక్కెర వ్యాధి లక్షణాలు పోలి ఉంటుంది.
- కోళ్లఫారాలు వాటి పరిసరాలకు వలస పక్షులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మేత, నీటితొట్టెలు, ఇతర పరికరాలను క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.
- కోళ్ల ఫారాల్లోకి ఇతరుల రాకపోకల్ని నిషేధించాలి.
- పరిసరాల్లో బాతులు, టర్కీ కోళ్లు, పందుల ఫారాలు ఉండకూడదు.
- సిబ్బంది వ్యక్తిగత శుభ్రతతోపాటు ఫారం పరిశుభ్రతకు సంబంధించి బయో సెక్యూరిటీ అంటే ఫుట్‌పాత్ ఏర్పాటు చేయడం, కోళ్ల రెట్టలను తొలగించడం, వాటిని కాల్చివేసి శుభ్రం చేయడం వంటి జాగ్రత్తలు పాటించాలి.
- వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంలో భాగంగా కి.మీ. పరిధిలోని ఫారాల నుంచి గుడ్లను, కోళ్లను, నిల్వ చేసిన మేతను, పరికరాల తరలించడం నిషేధం.
- క్రిమిసంహారక మందులను (2 శాతం సోడియం హైపోక్లోరేట్ లేదా 4 శాతం ఫార్మాలీన్) తరచుగా పిచికారి చేయాలి.
- మాంసం విక్రయ కేంద్రాల్లోనూ ఉదయం, రాత్రి క్రిమిసంహారక మందులు వినియోగించి శుభ్రం చేయాలి.
- కోళ్లను వ్రైనింగ్ చేసిన తరువాత ఈకలు, ఇతర వ్యర్థాలను కాల్చివేయాలి.

Union Bank of India — అసెట్ రికవరీ శాఖ - తిరుపతి
1వ అంతస్తు, ఎస్వీ క్యాంపస్ శాఖ, ఎస్వీ విశ్వవిద్యాలయ పాలనా భవనం వెనుక, ఎస్వీ విశ్వవిద్యాలయం, తిరుపతి
ఇ-మెయిల్: arb.tirupathi@unionbankofindia.bank ఫోన్: 8328565422

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే **భౌతిక/ సంభావిత స్వాధీనత** చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, దిగువ **తెలిపిన రుణగ్రహీత(లు) & గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** రావల్సిన దిగువ తెలుపబడిన విధంగా బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" స్థితిలో విక్రయించబడును. రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదలలు దిగువ తెలుపబడినవి:

1) **రుణగ్రహీత/కో-ఆబ్లిగెంట్/తనఖారుణగ్రస్తులు/గ్యారంటర్లు: 1. శ్రీ నాగేంద్రబాబు వై తండ్రి స్వర్గీయ సత్యనారాయణ,** ఇంటి నెం.10-124, ప్లాట్ నెం.71, న్యూపేట్, చంద్రగిరి, తిరుపతి జిల్లా, పిన్‌కోడ్-517101. **2. శ్రీమతి రాణి ప్రమీల వై భర్త నాగేంద్రబాబు,** ఇంటి నెం.10-124, ప్లాట్ నెం.71, న్యూపేట్, చంద్రగిరి, తిరుపతి జిల్లా. పిన్‌కోడ్-517101.
హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీగల రుణం: 31-01-2026 నాటికి రూ.41,12,473.87 తోపాటు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు.
విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ అసెట్స్ వివరం:
తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, చంద్రగిరి నుండి శ్రీనివాస మంగాపురం రోడ్ సమీపాన, భారతీనగర్ సమీపాన, ప్రశాంతి నగర్, సర్వే నెం.140-2 వద్ద ఉన్న 31.42 చ.గజాల అవిభాజ్యవాటా భూమితోపాటు 1012.71 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన ఆంజని హోమ్స్ అపార్ట్‌మెంట్, 10వ వార్డు మరియు 10వ బ్లాక్, ప్లాట్ నెం.12 (ఉత్తరం వైపు భాగం), 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.06, శ్రీమతి రాణి ప్రమీలకి చెందిన నివాస ఫ్లాట్ యావత్తు. **అపార్ట్‌మెంట్‌కి సరిహద్దులు:** తూర్పు: 33 అ. వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.లు 34 మరియు 35, ఉత్తరం: టి.రామమూర్తి నాయుడు భూమి, దక్షిణం: ప్లాట్ నెం.12. **ఫ్లాట్‌కి సరిహద్దులు:** తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ. **స్వాధీనత రకం: భౌతిక**
రిజర్వు ధర: రూ.12,60,000/-, ఇఎండి: రూ.1,26,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

2) **రుణగ్రహీత/కో-ఆబ్లిగెంట్/ తనఖాదారులు/ గ్యారంటర్లు: (1) (ఎ) శ్రీ సి.రత్నకుమార్, తండ్రి సి.రత్నం,** 18-6-424, 3వ క్రాస్ రైల్వే కాలనీ, సుందరయ్య నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా.
(1) (బి) శ్రీమతి సి.సత్యనాగమణి, భర్త సి.రత్నకుమార్, 18-6-424, 3వ క్రాస్ రైల్వే కాలనీ, సుందరయ్య నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా.
(2) శ్రీ వై.నాగేంద్రబాబు, తండ్రి వై.సత్యనారాయణ, D.No. 10-24, ప్రశాంతినగర్, న్యూపేట్, శ్రీనివాస మంగాపురం రోడ్ దగ్గర, చంద్రగిరి, తిరుపతి జిల్లా.
హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీ గల రుణం 31-01-2026 నాటికి రూ. 52,36,919.66 తో పాటు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు.
విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ అసెట్స్ వివరం:
తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామం & గ్రామ పంచాయత్, చంద్రగిరి నుండి శ్రీనివాస మంగాపురం రోడ్‌కు సమీపాన, బ్లాకు నం.10, వార్డు నం.10, కొత్తపేట, భారతీనగర్ దగ్గర, ప్రశాంతినగర్, సర్వే నం.140/2, ప్లాటు నం.12 (ఉత్తరం వైపు భాగం). అంజని హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 31.42 చ॥గజాల విభజించబడని విస్తీర్ణంతో 1072 చ॥ అడుగుల సూపర్ బిల్ట్ ఏరియా కల్గి 3వ అంతస్తులో (పడమర ముఖం గల) ఫ్లాట్ నం.7 గల సి.సత్యనాగమణికి చెందిన నివాస ఫ్లాట్ యావత్తు. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నంబర్లు: 34 & 35, ఉత్తరం: టి.రామమూర్తి నాయుడు భూమి, దక్షిణం: ప్లాటు నం.12. **ఫ్లాట్‌కు సరిహద్దులు:** [illegible] **స్వాధీనత రకం: భౌతిక**
రిజర్వు ధర: రూ.14,40,000/-, ఇఎండి: రూ.1,44,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

3) [illegible] 31-1-2026 నాటికి రూ.41,56,552.27 [illegible]
రిజర్వు ధర: రూ.30,00,000/-, ఇఎండి: రూ.3,00,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.30,000/-

4) [illegible] 31-1-2026 నాటికి రూ.44,21,440.52 [illegible]
రిజర్వు ధర: రూ.75,60,000/-, ఇఎండి: రూ.7,56,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.80,000/-

ఇ - వేలం తేదీ మరియు సమయము: 27.2.2026 శుక్రవారం మ.12.00 గం నుండి సా.05.00 గం. వరకు.
[illegible]
తేది: 9-2-2026 ప్రదేశం: తిరుపతి
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

AP-39-WD-9883 MAKE: Leyland 3525, 12Tyre Tiper, Model-2025 Vehicle For Sale. Sundaram Finance LTD, TPT. ✆ 94409 09784, 94409 09785.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ విఘ్నేశ్వర్ స్వామి ఇంటీరియర్ డిజైనర్స్ కబోర్డ్స్, డబుల్‌కాట్ విండోస్ ద్వారాలు అల్యూమినియం వర్క్ మరియు అపార్ట్‌మెంట్ వర్క్ ప్లానింగ్ మిషన్‌తో పాటు వర్క్స్ చేయబడును. ✆ 95812 56014.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ Opp: తుడా అప్రూవల్ లేఔట్‌లో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు. 1 sq.ft 1500 రూ. సంప్ర:99660 66111.

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొని ఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS

WANTED MALE Process Associates Qual: Degree/ Diploma with Typing Skills of 25 NWPM, Sal: 14K to 18K. Mob: 80967 30137.

Wanted B.Com/ M.Com/ MBA Finance to be work as Field Executive in Chittor/ Tirupati in a Reputed Audit Firm Interested persons (Male Only) Cont.70135 11502 or mail to: kowthahr@gmail.com

గూడ్స్ ఆటో డ్రైవర్ -1 no. (టౌన్‌లో డెలివరీ చేయుటకు) Tally బిల్లింగ్ person-1no. సేల్స్ పర్సన్స్ -2 no's కావలెను. Cont: 97034 02722

MGB బజాజ్ టూవీలర్ షోరూమ్ కలికిరికి టెక్నీషియన్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పీలేరు& మదనపల్లె నుండి కూడా రాగలరు. ✆ 92467 77131.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీ 12-15వేలు, 8గం॥లు ✆ 9701437166.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

బ్యూటీషియన్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ తీసుకునే మహిళలకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్టు అసోసియేట్ చైతన్య పేర్కొన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో వెంకటపతినగర్‌లోని మహిళలకు 15 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. సోమవారం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బ్యూటీషియన్లకు నేడు ఎంతో డిమాండ్ ఉందన్నారు. మహిళలు సొంతంగా పార్లర్లు నిర్వహించుకునేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షకులు నిరోషా, కేంద్రం సిబ్బంది ఇంద్రాణి, మహిళలు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని సినీనటి శ్రీలీల, సంగీత దర్శకుడు తమన్, గాయకులు శ్రీకృష్ణ, సాకేత్, సాహితీ చాగంటి, శృతిరంజని, సినీహీరో తేజ సజ్జ తదితరులు దర్శించుకున్నారు. శ్రీపద్మావతీ అమ్మవారిని సంగీత దర్శకుడు తమన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద సూపరింటెండెంట్ రమేష్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. పలువురు సినీ నేపథ్య గాయకులతో కలిసి దర్శించుకున్నారు.

శ్రీవారి ఆలయం ఎదుట సినీనటి శ్రీలీల

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

నగరపాలిక: 80080 20003, తిరుపతి (విద్య, తితిదే): 93936 28003
తిరుచానూరు: 80082 30008, మంగళం-జీవకోన: 80080 40005
తిరుపతి గ్రామీణ: 80085 74564, చంద్రగిరి: 80085 74561

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:

సమస్య: 50 వార్డు పరిధిలోని కరకంబాడి మార్గంలోని డిమార్ట్ వద్ద వాహనాలు వేగంగా రాకపోకలు సాగిస్తున్నాయి. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి – **కార్తీక్, మంగళం**

సమాధానం: పరిశీలించి వేగ నిరోధకాల్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతాం – **శ్యాంసుందర్, ఎస్‌ఈ, నగరపాలిక**

సమస్య: జీవకోనలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద చిరువ్యాపారులు రోడ్డును పూర్తిగా ఆక్రమించారు. వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు. – **నీలకంఠం, జీవకోన**

సమాధానం: సంబంధిత ప్రణాళిక కార్యదర్శిని ఆదేశించి ఆక్రమణదారులను తరలించేందుకు చర్యలు చేపడుతాం.– **ఖాన్, డీసీపీ, నగరపాలిక**

సమస్య: రేణిగుంట రోడ్డులోని అంకురా ఆసుపత్రి సమీపంలో చెత్తకుప్పలు ఎక్కువగా ఉన్నాయి. – **మునిరెడ్డి, రేణిగుంట రోడ్డు**

సమాధానం: పరిశీలించి చెత్తకుప్పల్ని తరలించడంతో పాటు రోడ్లను శుభ్రం చేయిస్తాము. – **డా.యువ అన్వేష్, వైద్యాధికారి, నగరపాలిక.**

చంద్రగిరి, భాకరాపేట, రామచంద్రాపురం, న్యూస్‌టుడే:

సమస్య: చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి పంచాయతీ ఎగువరెడ్డివారిపల్లి నుంచి రామిరెడ్డిపల్లి పంచాయతీ ఆంజనేయపురానికి వెళ్లే మార్గంలో వీధిదీపాలు సమక్రమంగా వెలగడంలేదు. – **సురేంద్ర, స్థానికులు**

● భాకరపేట మోడల్‌కాలనీలో దీపాలు వెలగడం లేదు. – **బాలాజీ**

సమాధానం: పాడైపోయినవి తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. – **మీన, రామ్మోహన్, రెడ్డివారిపల్లి, భాకరపేట కార్యదర్శులు**

సమస్య: కుప్పం బాదూరు పంచాయతీ ఒడ్డుకాలువ గ్రామంలో ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన వేగనిరోధక కట్టలు ఎత్తుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – **గుణ, వాహన చోదకుడు**

పరిష్కారం: క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **–శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో**

గుంతలకు తారు

ఈనాడు, తిరుపతి : నగరంలోని ప్రకాశం పార్కు వెనుకవైపు సప్తగిరి కాలనీలోని గంగమ్మ గుడి ఆలయ వీధిలో ప్రజల కష్టాలు తీరాయి. రహదారి రాళ్లు తేలి గుంతలతో ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఈనెల 6 తేదీ 'రాళ్లు ఇలా.. ప్రయాణమెలా..?' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించి మరమ్మతు చేయించారు.

స్పందనకు వందనం

మురుగు తొలగింది

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: అవిలాల వాణినగర్ సమీపంలోని మ్యాన్‌హోల్‌కు పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు మరమ్మతు చేయించారు. రాయలచెరువు ప్రధాన రహదారి పక్కనే మ్యాన్‌హోల్ నుంచి మురుగు రోడ్డుమీదకు రావడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. సమస్య 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికన వార్త వెలువడింది.

శెట్టిపల్లె రోడ్డు విస్తరణకు మోక్షం

తిరుపతి (మంగళం),న్యూస్‌టుడే: చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల పరిధిలోని మంగళం-శెట్టిపల్లె మార్గం పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. నిధుల మంజూరు కాక మూడేళ్లుగా కొనసాగిన పనులను పూర్తి చేసేందుకు తితిదే సుముఖత వ్యక్తం చేసింది. దాదాపు 50 శాతం పనులు పూరైన తర్వాత నిలిచింది. తాజా నిర్ణయంతో పెండింగ్ పనులు పూర్తి కానున్నాయి.

ప్రధాన మార్గాల అనుసంధానం

తిరుపతి-కరకంబాడి, రేణిగుంట-తిరుపతి, నాయుడుపేట-పూతలపట్టు ప్రధాన మార్గాలను కలుపుతూ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి అనుసంధానం చేసేలా ఈ రహదారిని తితిదే నిధులతో నిర్మించేందుకు 2023లో పనులు ప్రారంభించారు. తిరుమల, తిరుపతి పర్యటనకు వచ్చే భక్తులకు ప్రయాణ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేయాలని అప్పటి పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. రెండు దశల్లో పనులు పూర్తి చేయాలని మొదటగా మంగళం-శెట్టిపల్లె మార్గాన్ని, రెండో దశలో రేణిగుంట-తిరుపతి మార్గం నుంచి పూతలపట్టు-నాయుడుపేట రోడ్డుమీదుగా పద్మావతి అమ్మవారి ఆలయం వరకు రోడ్డు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే రెండోదశను 2024లోనే పూర్తి చేశారు.

☛ కానీ మొదటి దశలో చేపట్టిన మంగళం-శెట్టిపల్లె మార్గం పనుల్లో మాత్రం పురోగతి కనిపించ లేదు. రోడ్డుకు అడుగు భాగంలోని తెలుగు గంగ పైపులు మార్చిడికి నిధులు ఇవ్వలేదని, అసలు ఆ రోడ్డు నిర్మాణంతో ప్రయోజనమే లేదన్న రాజకీయకోణంలోని అభ్యంతరాలు తలెత్తిన నేపథ్యంలో మూడేళ్లుగా రోడ్డు పనుల్లో అంతరాయాలు కలుగుతూనే వచ్చాయి. శెట్టిపల్లె భూముల అభివృద్ధికి ప్రభుత్వం పచ్చజెండా ఊపిన నేపథ్యంలోనైనా రోడ్డు నిర్మాణం పనుల్లో కదలిక వచ్చేనా అని స్థానికులు ఎదురు చూశారు. ఎట్టకేలకు రోడ్డు పనులు పూర్తి చేయడానికి తితిదే ముందుకు రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అధ్వానంగా శెట్టిపల్లె- మంగళం రోడ్డు

తితిదే నుంచి రూ. 22.80 కోట్ల నిధులు

నిధులు ఇలా.. మంగళం ఆర్టీఏ కూడలి నుంచి శెట్టిపల్లె రైల్వే గేటు వరకు 4 కిలోమీటర్ల పొడవునా నాలుగు లేన్లుగా 80 అడుగులతో రోడ్డు నిర్మిస్తారు. ఇందుకోసం రూ.20 కోట్లు కేటాయించారు. తెలుగు గంగ పైపులైన్లు మార్చేందుకు రూ.2.80 కోట్లు ఇచ్చారు. త్వరలోనే పనులు తిరిగి ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

విజిలెన్స్ వేధింపులు నియంత్రించండి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో తనిఖీల పేరుతో వ్యాపారులను విజిలెన్స్ విభాగం వేధింపులకు గురిచేస్తోందని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కూటమి నాయకుడు జేబీ శ్రీనివాస్ సోమవారం ఫిర్యాదు చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్‌ను వ్యాపారులతో కలిసిన ఆయన పలు ఘటనలు ప్రస్తావించారు. అధికారికంగా ఉన్న తట్టలు, షాపుల్లో తనిఖీలు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తెదేపా సానుభూతిపరులైన వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో అక్రమ, అనధికార తట్టలు పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని విన్నవించారు.

తితిదే ఛైర్మన్‌కు ఫిర్యాదు అందిస్తున్న జేబీ శ్రీనివాస్, వ్యాపారులు

'కల్తీ జరిగిందని ఒప్పుకొని నాటకాలా?'

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడి రూ.కోట్లు మూటగట్టుకున్న వైకాపా నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డిలు ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు తాము నిర్దోషులమని పేర్కొనడం దారుణమని, గతంలోనే నెయ్యిలో కల్తీ జరిగిందని ఒప్పుకొన్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ నెయ్యి కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకొంటే కరుణాకరరెడ్డి జరగలేదని అబద్ధాలు చెబుతూనే మరోవైపు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి వేరే నెయ్యితో లడ్డూలు చేయించి పంపామని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. వారి అభిప్రాయాలు బేరీజు వేస్తూ తాను మాట్లాడిన మాటలను వైకాపా నాయకులు, సాక్షి పత్రిక, టీవీలో వక్రీకరించారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డా.పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ఛైర్మన్ల నియామకం

కొండా రాజమోహన్, వినోద్ రాయల్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరంలో అతి పురాతనమైన రెండు ఆలయాలకు జనసేన నేతలను ఛైర్మన్లుగా నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాత తిరుచానూరు రోడ్డులోని అంకాళమ్మ దేవస్థానం ఆలయ ఛైర్మన్‌గా కొండా రాజమోహన్, కొత్త వీధిలోని శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయ ఛైర్మన్‌గా పాలవెల్లి వినోద్ రాయల్‌ను నియమించారు. వీరికి సోమవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నియామక పత్రాలు అందించి అభినందించారు.

రూ.1.55 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీల అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే పులివర్తి నాని విమర్శించారు. చిగురువాడ, మల్లంగుంట పంచాయతీల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. నియోజకవర్గంలో పలు పంచాయతీలు అభివృద్ధికి నోచుకోక, మౌలిక వసతుల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం రాకతో అభివృది ఏంటో చేసి చూపిస్తున్నామన్నారు. మల్లంగుంటలో రూ.1.50 కోట్లతో, చిగురువాడలో రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, సర్పంచి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, మునికృష్ణారెడ్డి, దిలీప్ యాదవ్, వార్తాల శ్రీనివాసులు, హేమసుందర్, పొట్టేలి మునస్వామి, కె.గోపాల్, సోమశేఖర్, ధనంజయరెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాని

పాకాలలో ఇండోర్ స్టేడియం

పాకాల, న్యూస్‌టుడే: యువత, క్రీడాభిలాషుల ప్రయోజనమే లక్ష్యంగా మండల కేంద్రం పాకాలలో ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం రెవెన్యూ అధికారులతో కలిసి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాల సముదాయం పక్కనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. వెంటనే సర్వే చేసి వివరాలు సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. తిమ్మినాయుడుపాలెంలోని రెడ్డిభవన్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

22న చేనేత గర్జన

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: చేనేత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 22న ఉదయం 10 గంటలకు మంగళగిరిలో తలపెట్టిన చేనేత గర్జన కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఆకుల వాసు, కుప్పయ్య శెట్టి కోరారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు.

In the Court of the 1st Addl. Junior Civil Judge: Tirupati
O.E.P.No. 51/2022, O.S. No. 154/2010
B.Padmavathamma ...D.Hr
Vs
P.Krishnamma (Died) & Others ...J.Drs
Order 21 Rule 35 Notice to the J.Dr No.2 and 3
2) P.Prasad S/o Chinnaiah
3) P.Gopi S/o Chinnaiah
D.No.19-4-25, STV Nagar, Tirupati
పై కనిన EP లో J.Dr 2 and 3 నోటీసు నిమిత్తం తేది. 23.02.2026న ఉదయం 10.30 గం॥లకు పై కనిన J.Dr 2 and 3 లు పై కనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టువారు వాయిదా వేసి యున్నారు. రానియెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 23.02.2026
N.SRINIVASA RAO
Advocate, Tirupati

IN THE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 30 of 2025
Between: K.Narayana Prasad ..Plaintiff
//And//
N. Nagaraju .. Defendant
SUIT SUMMONS TO THE DEFENDANT
N. Nagaraju, S/o Late N. Govindaswamy D.No.10-11-383, Jagannadhapuram (Doddapuram Street), Tirupati, Tirupati District.
Plaintiff filed suit against you for recovery of loan amount of Rs.18,37,000/- with interest and the case is stands posted to 19-02-2026 for your appearance. You shall appear on 19-02-2026 at 10-30 a.m., either in person or through advocate, failing which the matter will be decided in your absence.
N.MANOHAR, M.A.,B.L.,
Advocate, Tirupati

కుండీ నిండి.. వీధిన పడి

తిరుపతి రైల్వేకాలనీ వద్ద హరిశ్చంద్ర శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో చెత్తాచెదారం పేరుకుపోతోంది. సమస్య పరిష్కారంలో భాగంగా నగరపాలక సంస్థ సిబ్బంది మొక్కల కుండీలు ఏర్పాటు చేసి.. వ్యర్థాలు వేయరాదంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. చివరకు కుండీల్లో సైతం చెత్త పేరుకుపోవడంపై వాహనచోదకులు, పాదచారుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

-ఈనాడు, తిరుపతి

ఆగి.. బారులు తీరి

శ్రీవారి దర్శనార్థం వచ్చే ప్రైవేటు వాహనాలు, ఆర్టీసీ బస్సులు సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో గరుడ కూడలి వరకు బారులుతీరాయి. ప్రత్యేక రోజులు.. పర్వదినాలు.. వరుస సెలవులను తలపిస్తూ వాహనాలు బారులు తీరడంతో అలిపిరి పాదాల మండపం వద్దకు వచ్చిన భక్తులు.. నడక మార్గంలో వెళ్లే భక్తులు.. స్థానికులు కాసేపు ఇబ్బందులు పడుతూ వచ్చారు. **- ఈనాడు, తిరుపతి**



కుంగడానికి సిద్ధం

స్థానిక అన్నమయ్య కూడలి సమీపంలోని హంథీరాంజీ కాలనీకి వెళ్లే ప్రవేశ మార్గంలో భూగర్భ డ్రైనేజీ ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. మూత దెబ్బతిన్నడంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలిక అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (గాంధీరోడ్డు)**

సాంస్కృతిక సందడి

శ్రీకపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థుల కార్యక్రమాలు భక్తులను అలరించాయి. **- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)**

సంకల్ప యాత్రకు స్వాగతం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ చేపట్టిన సంకల్ప యాత్ర సోమవారం తిరుపతికి చేరింది. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత తదితరులు స్వాగతం పలికి అభినందించారు. సినీహీరో విశ్వక్‌సేన్ ఆయనకు మద్దతుగా పాదయాత్ర చేశారు.

బండ్ల గణేష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నాని, ఆర్సీ మునికృష్ణ, అన్నా అనిత

అంధత్వ నివారణకు ఒప్పందం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్, అరవింద్ కంటి ఆసుపత్రుల మధ్య నేత్ర దాన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. సోమవారం స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్, అరవింద్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.అశోక్ వర్ధన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అవసరమైనవారు స్విమ్స్ 94400 23503, అరవింద్ హాస్పిటల్ 93983 58828 నంబర్లను సంప్రదించాలని కోరారు. వైద్యులు రమ్యదీప్తి, బిశ్వజిత్ బరల్, శిల్ప కడియాల, రామ్, ప్రభంజన్‌కుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు మార్చుకుంటున్న స్విమ్స్, అరవింద్ ఆసుపత్రి వైద్యులు

నూతన విద్యా విధానాలు అవలంబించాలి

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో డీన్ వాణి, అతిథులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఎన్‌ఈపీ-2020లోని నూతన విద్యా విధానాలను అవలంబించాలని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య వాణి పేర్కొన్నారు. వర్సిటీ పీఎం ఉష కార్యక్రమంలో భాగంగా 'నేషనల్ క్రెడిట్ ఫ్రేంవర్క్ - మల్టిపుల్ ఎంట్రీ మల్టిపుల్ ఎగ్జిట్' అంశంపై సోమవారం ఫ్యాకల్టీ డెవలెప్‌మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ఉన్నత విద్యలో అమలు చేయనున్న పాఠ్య ప్రణాళికలపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఆచార్య వెంకటకృష్ణ, గాంధీగ్రామ్ సంస్థ ఆచార్యులు కళావతి, ఐక్వాక్ సంచాలకులు మహాలింగం తదితరులు మాట్లాడారు. అధ్యాపకులు ముత్తులక్ష్మి, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.NO. 693 OF 2024
O.S.NO. 63 OF 2024
Between:
E. Jayachandra Naidu. ... Petitioner/plaintiff.
And :
M. Manohar ...Respondent/defendant.
NOTICE TO THE RESPONDENT
To
M. Manohar, S/o Doraswamy Naidu, Vootlavaripalle village, Pakala post and mandal, Chittoor District.
Please take notice that I.A.No.693 of 2024 in suit O.S.No.63 of 2024is filed by the Plaintiff for amendment of the plaint and the same is stands posted to 03.03.2026 for your appearance. If you do not appear on 03.03.2026 at 10.30 a.m. before this Hon'ble Court either in person or through an Advocate the matter will be decided on ex-parte.
Sd/-P.RAMAMURTHY NAIDU
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 09-02-2026

ఏపీఎంసీ ఎన్నికల్లో వైద్యుల ఓటింగ్

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) కార్యవర్గ ఎంపిక నిమిత్తం 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో వైద్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 84 వేల మంది వైద్యులు ఆన్‌లైన్ విధానం ద్వారా ఓటు వినియోగించుకుంటున్నారు. నాలుగు ప్యానళ్లు పోటీ పడటంతో రుయాలోని వైద్యులు మొబైల్ ద్వారా ఓటు వేశారు. వైద్యులు 13 మందిని ఎన్నుకోనున్నారు.

ఆన్‌లైన్‌లో చరవాణి ద్వారా ఓటు వేస్తున్న రుయా వైద్యులు

ముగిసిన న్యాయోత్సవం

ఈనాడు, తిరుపతి: ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో మూడురోజుల పాటు జరిగిన న్యాయోత్సవం కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. న్యాయ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతినాయుడు, రెక్టార్ అప్పారావు, డీన్ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుల బహుమతులు ప్రదానం చేశారు.

క్రికెట్ విజేత ఎస్వీయూ లా కళాశాల విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న రిజిస్ట్రార్, రెక్టార్, డీన్

పురస్కారం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని ప్రభుత్వ యువజన వసతిగృహం మేనేజర్‌గా మోహన్‌రెడ్డి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా 'జాతీయ ఉత్తమ సేవా పురస్కారం' లభించింది. శ్రీపతి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్.నరసింహయ్య స్థానిక వసతిగృహంలోని కార్యాలయంలో పురస్కారంతో సత్కరించారు.

మట్టిపెల్లలు పడి నిర్మాణ కార్మికుడి మృతి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మట్టి పెల్లలు పడి భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వేదాంతపురం గ్రామ పంచాయతీలో ప్రసాద్ అనే యజమాని ఇంటి వద్ద సెప్టిక్ ట్యాంక్ పనులు చేస్తుండగా ఘటన జరిగింది. లోపలకు దిగిన రేణిగుంట మండలం భగత్‌సింగ్ కాలనీకి చెందిన వీరేష్ (25) పైన మట్టిపెల్లలు పడిపోవడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కార్మిక నేతలు మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ డిమాండు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు తిరుచానూరు ఎస్సై అరుణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ప్రయాణికుడు..

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఐతేపల్లి సమీపంలో జాతీయ రహదారిపై విషాదం చోటుచేసుకుంది. వైజాగ్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ప్రైవేట్ స్లీపర్‌కోచ్ బస్సులో ప్రయాణికుడు జేడీ చంద్రశేఖర్(48) నిద్రలోనే హఠార్మణం చెందినట్లు ఎస్సై ప్రవల్లిక తెలిపారు. కర్ణాటకకు చెందిన అతను విశాఖపట్నంలో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నారు. స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది.

హామీలు అమలు చేయాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 12న జరిగే అసెంబ్లీ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు. విక్రం, పూర్ణ, నాగరాజు, మోహన్, అశోక్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

తిరుపతి(నేర విభాగం), న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసులు తెలిపారు. డీపీవోలో సోమవారం 87 ఫిర్యాదులు అందాయి.

21 వ వర్ధంతి



జననం: 15.08.1937
మరణం: 10.02.2005

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః॥
సయత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే॥

ఉత్తమాదర్శాలు కలవారు ఎలా ప్రవర్తిస్తారో దాన్నే లోకమంతా అనుసరిస్తుంది.
జీవన విధానంలో వారు ఏర్పాటు చేసిన ప్రమాణాన్నే జనసామాన్యం అనువర్తిస్తుంది.

కీ॥శే॥ వల్లేటి వెంకటకృష్ణారెడ్డి
అశోక్‌నగర్, తిరుపతి.

ఇట్లు
కుటుంబ సభ్యులు

(c) eenadu

సమష్టిగా అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలాన్ని సమష్టిగా అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. మండలంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఉన్నత పాఠశాల ప్రహరీ, శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధానమార్గం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టేందుకు రూ. 10 లక్షల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్ తనూజ, ఈవోపీఆర్డీ తరుణాకృష్ణారెడ్డి, ఎస్‌ఐ ఓబయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు నియోజకవర్గంలోని బాధితులకు అండగా ఉండేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి అన్నారు. రూ.7 లక్షల విలువైన పది చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందించారు. వాసుదేవరెడ్డి, తిరుపాలు, శివయ్యనాయుడు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పుల్లంపేట: రెడ్డిపాక జగజ్జీవన్‌రావు కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెదేపా చెల్ల మురళీ తెలిపారు. రెడ్డిపల్లెకు చెందిన జగజ్జీవన్‌రావు(40) గుండెపోటుతో మృతి చెందారు. పేద కుటుంబం కావడంతో ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

కొలువుదీరనున్న దక్షిణామూర్తికి మెరుగులు దిద్దుతున్న సాంకేతిక నిపుణులు

భూకైలాసం.. బ్రహ్మోత్సవ సమారంభం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంచభూత క్షేత్రాల్లో వాయులింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి దగద్ధాయమైన విద్యుత్తు వెలుగులు, ఆకట్టుకునే పుష్ప పరిమళాలు, అరటిస్తంభాలు, మామిడితోరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆదిదంపతులు శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం, పట్టణంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తకన్నప్ప నేతృత్వంలో ప్రారంభమయ్యే వైభవోత్సవాలకు శ్రీకాళహస్తి వేదికగా మారింది.

సిద్ధమవుతున్న కళా ప్రాంగణం..

బ్రహ్మోత్సవాలకు దూర్జటి కళా ప్రాంగణం ముస్తాబవుతోంది. ఈ దఫా ధ్యానముద్రలో ఉన్న మహాదృంద దివ్యజ్ఞానాన్ని పంచే ధ్యానముద్రలో ఉన్న దక్షిణామూర్తిని సిద్ధం చేస్తున్నారు. సాంస్కృతిక ఉత్సవాలకు దక్షిణామూర్తి సెట్టింగ్ మరింతగా ఆకట్టుకోనుంది.

ఉత్సవర్లకు పట్టువస్త్రాల వితరణ

బ్రహ్మోత్సవాల్లో ఉత్సవమూర్తులకు అలంకరించే పట్టువస్త్రాలను చెన్నైకు చెందిన వ్యాపారవేత్త సయ్యపురెడ్డి నాగరాజన్ వితరణగా ఇచ్చారు. పట్టుచీరలు, పంచెలను సోమవారం దాత మేనేజరు నాగేంద్రరావు వీటిని ఆలయ ఈవో బాపిరెడ్డి దంపతులకు వితరణగా అందజేశారు. ఆలయ డీప్యూ గురుదత్ రాజేష్, సురేష్, నిరంజన్‌తో పాటు సూపరింటెండెంట్ నాగభూషణం పాల్గొన్నారు.

పట్టువస్త్రాలను వితరణగా అందజేస్తున్న చెన్నైకు చెందిన వ్యాపారి

అన్నదానానికి విరాళం

బ్రహ్మోత్సవాల్లో అన్నదాన నిర్వహణకు హైదరాబాద్ డీజీ కాలనీకి చెందిన సాయి రామమూర్తి రూ.1.02 లక్షల నగదును విరాళంగా ఇచ్చారు. శివరాత్రికి రూ.51 వేలు, నవరాత్రి ఉత్సవాలకు రూ.51 వేల వంతున నగదు చెక్కులను ఆలయ ప్రొటోకాల్ ఏఈవో మోహన్, ట్రస్టుబోర్డు సభ్యులు గోపీనాథ్‌కు అందజేశారు.

విరాళాన్ని అందజేస్తున్న హైదరాబాదుకు చెందిన సాయిరామమూర్తి

సాంస్కృతిక కార్యక్రమాల్లో ఈనాడు

6.00: దర్శకుల అనిల్ రావిపూడితో ధూర్జటి కళా ప్రాంగణం ప్రారంభం 6.30: హైదరాబాద్‌కు చెందిన హిమబిందు నృత్య ప్రదర్శన 7.30: శ్రీకాళహస్తికి చెందిన బొజ్జ భవ్యసాహితీ నృత్యం 8.00: కడపకు చెందిన మహతీ మస్సుల సంగీతం 9.00: శ్రీకాళహస్తికి చెందిన హేమశ్రీ భరతనాట్యం 9.30: శ్రీకాళహస్తికి చెందిన లలిత కూచిపూడి ప్రదర్శన 10.00: శ్రీకాళహస్తికి చెందిన జోషిత సాయి భరతనాట్యం 10.30: ప్రకాశం జిల్లా అద్దంకి దుర్గాప్రసాద్ తోలుబొమ్మలాట 11.00: నెల్లూరుకు చెందిన బృందంతో మోహినీభస్మాసుర నాటకం 12.00: కొడవలూరుకు కళాకారులతో గిరిజన మహత్యం నాటకం

చంద్రప్రభపై చంద్రశేఖరుడి చిద్విలాసం

నాగలాపురం, న్యూస్‌టుడే: చంద్రప్రభ వాహనంపై చంద్రశేఖరుడైన వాల్మీకేశ్వరుడు సోమవారం సురుటుపల్లి వీధుల్లో దివ్యసంచారం చేశారు. పల్లి కొండేశ్వరాలయ వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్యకైంకర్యానంతరం ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. సాయంత్రం ప్రదోష సమయంలో వాల్మీకేశ్వరుడిని చంద్రప్రభ వాహనం, మరగదాంబికాదేవిని తిరుచ్చిపై ఆసీనులను చేసి మేళతాళాలు, కోలాటాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ భక్తులకు నయనానందకరంగా ఊరేగించారు. ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, ప్రధానార్చకులు కార్తికేయన్ పర్యవేక్షించారు.

విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం రామినాయుడు, ఉపాధ్యాయులు

జాతీయస్థాయికి ఆరె విద్యార్థి ఎంపిక

కేవీబీపురం, న్యూస్‌టుడే: షూటింగ్‌బాల్ జాతీయస్థాయి జట్టుకి మండల పరిధిలోని ఆరె ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కావేరి ఎంపికైనట్లు హెచ్ఎం రామినాయుడు సోమవారం తెలిపారు. గతేడాది డిసెంబరులో మదనపల్లెలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ జనవరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తమిళనాడు, కర్ణాటక జట్లతో పోటీ పడి విజేతగా నిలిచారు. ఈనెల 14, 15 తేదీల్లో గుంటూరులో జరగనున్న జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొననుంది. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని, పీడీ శివప్రసాద్‌ను ఉపాధ్యాయులతో కలిసి హెచ్ఎం అభినందించారు.

బండ్ల గణేష్‌కు బ్రహ్మోత్సవ ఆహ్వానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు స్థానిక తెదేపా నేతలు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రిక అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనతో సంకల్పయాత్రలో భాగంగా తిరుపతి చేరుకున్న ఆయన్ను సోమవారం కలసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. దిలీప్, హరి, విజయ్, గాంధీ పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరణ.. రేణిగుంట: రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, లేబర్ కోడ్స్‌ను తిప్పికొట్టాలని ఈ నెల 12న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేస్తామని సీఐటీయూ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రేణిగుంటలో ప్రదర్శన నిర్వహించారు. **సత్యవేడు:** సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణాచలం, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

సువర్ణముఖికి మంచిరోజులు

• ప్రక్షాళన దిశగా అడుగులు

మురుగు వెళ్లేందుకు వీలుగా పైప్‌లైన్ల ఏర్పాటు

నదిలో వ్యర్థాలు తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

పురాణ ప్రాశస్త్యం కలిగిన సువర్ణముఖి నది ప్రక్షాళన దిశగా అడుగులు పడ్డాయి. ప్రధానంగా ముక్కంటి ఆలయ పరిసర ప్రాంతాల్లో నదీ పైభాగానికి ఇబ్బందులు రాకుండా ఉండేలా పనులు జరుగుతున్నాయి. ఎగువ సన్నిధివీధి నుంచి మురుగు నిరంతరం సువర్ణముఖి నదిలో కలవడం, నది పవిత్రతకు విఘాతం కలుగుతుంది. అయితే మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల దృష్ట్యా సువర్ణముఖి సుందరీకరణపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రద్ధ కనబరిచారు. పురపాలక, జలవనరులు, ముక్కంటి ఆలయ సంయుక్త సహకారంతో మురుగు నీళ్లను నదిలో కలవనీయకుండా ప్రత్యేక పైప్‌లైన్లు అమర్చుతున్నారు. ఇప్పటికే నదీ తీర ప్రాంతాలను రూ. 20 లక్షలతో శుభ్రం చేయించారు. వ్యర్థాలు అవకాశం లేకుండా వాటిని తొలగించే పనులు జరుగుతున్నాయి. చెత్త, చెదారాలు పడేయకుండా ఉండేలా ఇనుప కంచె ఏర్పాటు చేస్తారు. ఏపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సువర్ణముఖి తీరం సుందరంగా ఉండటంతో ప్రజలు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తుండటం విశేషం. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక పంచాయతీ పరిధిలోని తాగునీటి కుళాయి నుంచి నీరు లీకై మురుగుమయంగా మారింది. **- ఉమామహేశ్వర్, స్థానికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **-బసిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక రోడ్లు, కాల్వలు లేక అవస్థలు పడుతున్నాం. మురుగునీరంతా రోడ్లపైకి చేరుతుంది. **- చంద్రశేఖర్, దక్షిణ కైలాసనగర్**

సమాధానం: రోడ్లు, కాల్వల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేస్తాం **- భవానీప్రసాద్, పుర కమిషనర్**

పెచ్చుల తొలగింపు చర్యలు

పట్టణంలోని నెహ్రూవీధి, దిగువ సన్నిధి వీధిని కలుపుతూ వేసిన రోడ్డును ఆనుకుని ఉన్న పుష్కరిణి మఠం భవనానికి ప్రమాదకరంగా ఉన్న పెచ్చులు తొలగింపు చర్యలు ప్రారంభమయ్యాయి. పెచ్చులూడుతుండటంపై 'ఊడుతున్న పెచ్చులు' శీర్షిక 'ఈనాడు'లో ఈనెల 1న కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పురపాలక అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: కోతలు లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని విద్యుత్తు శాఖ జిల్లా ఎస్ఈ చంద్రశేఖర్‌రావు తెలిపారు. మండలంలోని బండారుపల్లిలో సోమవారం 11కేవీ 24 గంటల త్రీఫేజ్ బ్రేకర్ ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అత్యాధునిక బ్రేకర్ ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటివి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈఈ బాలాజీ, డీఈఈ సతీష్, ఏఈఈ రవిచంద్రబాబు, చిన్నరెడ్డప్ప పాల్గొన్నారు.

11కేవీ బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ చంద్రశేఖర్‌రావు

ఓబనపల్లె రైతుకు సత్కారం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓబనపల్లె గ్రామానికి చెందిన కూని విశ్వనాథం ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్నట్లు ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కేఎం యువరాజు సోమవారం తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని జీబీ పంత్ వ్యవసాయ సాంకేతిక విశ్వవిద్యాలయంలో జరిగిన ఫల పరిశోధన పథకం వార్షిక సమావేశంలో ఈ అవార్డు అందించారు. శాస్త్రీయ విధానాలతో బొప్పాయిలో అధిక దిగుబడులు సాధించినందుకు అవార్డు ఇచ్చినట్లు తెలిపారు.

శాస్త్రవేత్తల నుంచి ఉత్తమ రైతుగా పురస్కారం అందుకుంటున్న కూని విశ్వనాథం

నేత్ర వైద్యశిబిరం.. పుల్లంపేట: ఓ ప్రైవేట్ నేత్రవైద్యశాల వైద్యబృందం నిర్వహించిన ఉచిత శిబిరానికి విశేష స్పందన లభించింది. పుత్తనవారిపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నిర్వహించిన శిబిరంలో 101 మందికి పరీక్షలు నిర్వహించి 15 మందిని శస్త్రచికిత్సల నిమిత్తం తరలించారు. కంటి వైద్యులు అశ్వని, విష్ణు పాల్గొన్నారు.

సంపద నిండలే.. నీళ్లు చేరాయ్..!

మండల పరిధిలోని పూడి సంపద తయారీ కేంద్రం ఇది. చెత్త నుంచి సంపద సృష్టించాలనే ప్రభుత్వ మహోన్నత లక్ష్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెత్తతో నిండాల్సిన తొట్టెలు పీకల్లోతు నీటితో మునిగితేలుతున్నాయి. వర్షాలు ఆగిపోయి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా నేటికీ సాధారణ స్థితికి రాలేదు. వర్షాల్లో కేంద్రం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. చెరువులో నిర్మించడంతో ఏటా ఇదే దుస్థితి. రూ. లక్షలు వెచ్చించినా తొట్టెలు పగుళ్లు తీసి పాడయ్యాయి. చెత్త కాల్చుతూ అధికారులు, పాలకులు చేతులు దులిపేసుకుంటున్నారు. **- న్యూస్‌టుడే,**

కూతవేటు దూరంలోనే మార్గమా..?

నాగలాపురం: మండలంలోని కారణి గ్రామంలోని ఆరణియార్ పరివాహక కాలువలో ఇసుక రవాణాకు కొందరు వ్యక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆరణియార్‌లో రహదారుల నిర్మాణంపై నిషేధం ఉన్నా.. తమకు నిబంధనలు వర్తించవన్న ధీమాతో వారు నదిలో యంత్రంతో రహదారిని సిద్ధం చేశారు. తమిళనాడులోని ఊత్తుకోటకు 2 కి.మీల దూరంలోనే ఉన్న ఈ ప్రాంతం నుంచి ఇసుక సులువుగా పక్క రాష్ట్రానికి తరలించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. దూరప్రాంతాల నుంచి తమిళనాడుకు ఇసుకను తరలించడం కష్టంగా ఉందనుకున్నారు కాబోలు ఇదుగో ఇలా.. తమిళనాడుకు కూతవేటు దూరంలోనే ఇసుక తవ్వకాలకు రహదారులు సిద్ధం చేసుకున్నారు. నదిలో అక్రమ తవ్వకాలు, రహదారి ఏర్పాటు జరుగుతున్నా.. అడ్డుకునే దిశగా రెవెన్యూ, గనుల శాఖ, పోలీసులు ఎవరూ కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

కారణి వద్ద ఆరణియార్‌లో రహదారి ఏర్పాటు చేస్తున్న అక్రమార్కులు

లీకులు.. కలుషిత బాకులు

స్థానిక పీహెచ్‌సీ వద్ద తాగునీటి పైపులైనకు లీకులు ఏర్పడ్డాయి. పైపులైన్లలో మురుగు కలుస్తూ తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. చర్మవ్యాధులు, దురద వంటి సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా పరిశీలించి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

పాత చీరలే రక్షణ

బాలల కేంద్రాలకు ప్రహరీ లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన అంగన్వాడీ పెరటి తోట రక్షణ కోసం నానా తంటాలు పడుతున్నారు. వేసిన ఆకుకూరలు, కాయగూరల చుట్టూ పాత చీరలు ప్రహరీలా కట్టుకున్నారు. చిన్న పిల్లలు ఆడుకుంటూ బయటకు పోతున్నారు. మండల పరిధిలోని కోనేయగారిపల్లె అంగన్వాడీ కేంద్రంలోనిది ఈ పరిస్థితి. అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రైల్వేకోడూరు సీడీపీవో రేణుక మాట్లాడుతూ నిధులు రాగానే ఏర్పాటు చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పుల్లంపేట**

చీరల పంపిణీ

శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు): శ్రీ సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వేడాం చిన్నమిట్టకండ్రిగ గిరిజన కాలనీలో సోమవారం చీరలు పంపిణీ చేశారు. సాయిబాబా జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కాలనీల్లో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ సంస్థ సభ్యులు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పాండురంగయ్య, చెంగయ్య, లలితమ్మ, పూర్ణిమ, మంజుల పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నాగలాపురం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో సిమెంటు రహదారికి భూమిపూజ చేసి పనులు చేయకుండా విస్మరించిన వినోభానగర్ రహదారి నిర్మాణానికి తెదేపా నేతలు సోమవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి నుంచి వినోభానగర్ గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో రూ.49 లక్షలు మంజూరు చేయించారు. ఎంపీటీసీ సభ్యురాలు ప్రేమ భూమిపూజ చేశారు. అరణియార్ నల్లచెరువు అధ్యక్షుడు సెల్వకుమార్, ఎంపీడీవో గుణశేఖర్‌రాజు పాల్గొన్నారు.

హిజ్రాలపై ఫిర్యాదు

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని బీరకుప్పం వద్ద గ్రావెల్ క్వారీ నిర్వాహకులను కొందరు హిజ్రాలు సోమవారం డబ్బులు ఇవ్వాలంటూ వేధించారు. తాము జాతరకు వెళ్లాలని తమకు రూ.50 వేల నగదు ఇవ్వాలని వారు పట్టుబట్టి విసిగించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు హిజ్రాలను స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు.

వెలుగు.. అక్రమాల లోగిళ్లు..!

✦ నకిలీ సీళ్లతో నిధుల స్వాహా ✦ సంఘమిత్ర చేతివాటం

రాయపేడులో డ్వాక్రా మహిళలను విచారిస్తున్న జిల్లా అధికారులు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండల వెలుగు కార్యాలయం అక్రమాలకు నిలయమైంది. ఆరుగాలం శ్రమించి బ్యాంకు రుణాలు తీర్చేందుకు చెల్లించిన మహిళల సొమ్మును అధికారుల చొరవతో అక్కడి సిబ్బంది కాజేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం.. అక్రమాలకు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. మండలంలోని రాయపేడు వీవో పరిధిలో రాయపేడు, రాయపేడు ఎస్సీ, వగత్తూరు, వగత్తూరు ఎస్సీ, వగత్తూరు ఎస్టీకాలనీ గ్రామాలున్నాయి. ఇందులో 40కి పైగా స్వయం సహాయ సంఘాల్లో 400 మంది సభ్యులున్నారు. వారు రుణం తీసుకుని ఎప్పటికప్పుడు చెల్లిస్తూ వస్తున్నారు. కానీ సభ్యుల నిరక్షరాస్యత, నిస్సహాయతలను సంఘమిత్ర అదునుగా భావించి సుమారు రూ. 15 లక్షల వరకు సీఐఎఫ్ నిధులు, రుణం నగదు స్వాహా చేసినట్లు అధికారులు తేల్చారు.

నకిలీ బ్యాంకు సీళ్లతో..

రుణం కిస్తీలను ప్రతి నెలా సంఘ సభ్యుల్లో ఒకరు బ్యాంకులో జమ చేయాలి. కానీ సభ్యులు, వివిధ కారణాలతో ఆ పనిని సంఘమిత్రకు అప్పగించేవారు. దీనిని అదునుగా చేసుకుని 2020 నుంచే అవినీతికి పాల్పడుతున్నారు. అధికారుల అండతో 2025 వరకు తన దందా సాగించారు. బ్యాంకు రుణం, పొదుపు నగదును నెలనెలా కష్టపడి చెల్లించిన నగదును నకిలీ బ్యాంకు సీళ్లతో ఓచర్లు సృష్టించి దానిని గ్రూపు సభ్యులకు అందించి కాజేసిన మొత్తాన్ని అవినీతి పరులు అనుభవిస్తూ వస్తున్నారు.

సీఐఎఫ్ నిధుల్లోనూ గోల్‌మాల్

పొదుపు, రుణాల చెల్లింపుల్లో అవినీతికి పాల్పడిన వెలుగు సిబ్బంది సీఐఎఫ్ నిధుల వినియోగంలోనూ సంఘమిత్ర తమ చేతివాటాన్ని ప్రదర్శించింది. వెలుగు ఏపీఎంగా ఏడాది కిందట ఇన్‌ఛార్జిగా పనిచేసిన ప్రస్తుత సీసీ సహకారంతో రాయపేడు వీవో పరిధిలో సంఘమిత్ర తమకు తోచిన వారికి సీఐఎఫ్ నిధులను అడ్డగోలుగా అందించి తన భక్తిని చాటుకుంది. ఇదే వీవో పరిధిలో పలువురు మహిళలు చికెన్ దుకాణం, కుమార్తె వివాహం చేసేందుకు సీఐఎఫ్ నిధుల్లో రుణం కావాలని అడిగినా కనీసం కనికరం చూపని అధికారులు నేతలకు మాత్రం నిబంధనలు తుంగలో తొక్కి అప్పనంగా అందించడంపై బాధిత మహిళలు అధికారులపై మండిపడుతున్నారు.

మిగిలిన చోట్ల భద్రమేనా..?

మండలంలో యానాది వీవోతో పాటు మొత్తం 44 వీవోలున్నాయి. వీటి పరిధిలో 33 మంది సంఘమిత్రలు పనిచేస్తున్నారు. గతంలో కొంతమంది సంఘమిత్రలు తప్పిదాలకు పాల్పడి అవినీతి మరకలు అంటించుకున్నారు. నాడు వైకాపాతో అంటకాగి వెలుగు కార్యాలయాన్ని రాజ్యమేలిన వ్యక్తులే నేడు కూడా కొనసాగుతూ నేడు అవినీతికి పాల్పడిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘమిత్రలపై చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈసమస్య ఉండేది కాదని బాధిత మహిళలు వాపోతున్నారు.

విచారణ సాగుతోంది..

అక్రమాలపై జిల్లా అధికారులతో విచారణ జరుగుతోంది. మోసపోయిన మహిళలను దృష్టిలో ఉంచుకుని సమగ్రంగా విచారిస్తున్నాం. పేదల సొమ్ము ఎవరు తిన్నా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం. **- ఇందిర, ఏపీఎం**

క్రైం కార్నర్

గాయపడిన వృద్ధురాలి మృతి.. ఏర్పేడు: రోడ్డుప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని పంగూరులో జరిగింది. ఎస్టీకాలనీకి చెందిన రామక్క(65) ఈనెల 7న ఏర్పేడు- వెంకటగిరి ప్రధాన రహదారి దాటుతుండగా లారీ ఢీ కొట్టింది. ఆమె శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

డివైడర్‌ని ఢీకొని ప్రైవేటు మినీ బస్సు బోల్తా .. తొట్టంబేడు: అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనార్థం వెళ్లి వస్తున్న భక్త బృందానికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన పెద్దకన్నలి వద్ద రేణిగుంట-నాయుడుపేట జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. తిరుపతికి చెందిన 15 మంది ప్రైవేటు మినీ బస్సులో అన్నవరం వెళ్లారు. తిరిగి వస్తుండగా సోమవారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. డ్రైవర్‌తో సహా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిద్రమత్తే కారణమంటూ కొందరు అతనిపై దాడి చేశారు.

టైరు పేలి ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు.. తొట్టంబేడు: కారు టైరు పేలి ట్రాక్టర్ను ఢీకొని ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ఘటన తొట్టంబేడు మండలం మల్లిగుంట క్రాస్ వద్ద రేణిగుంట-నాయుడుపేట ప్రధాన రహదారిపై సోమవారం జరిగింది. చెన్నైకు చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో తిరుపతికి వెళ్తున్నారు. మార్గమధ్యలో మల్లిగుంట సమీపంలో ప్రమాదం జరిగింది. వారికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రైవేటు బస్సు బోల్తా... భక్తులకు గాయాలు .. జమ్మలమడుగు గ్రామీణ: వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు-కన్యతీర్థం ప్రధాన రహదారిపై ప్రమాదం తప్పింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నుంచి సోమవారం ప్రైవేటు బస్సులో 40 మంది భక్తులు కన్యతీర్థం సందర్శించారు. మధ్యాహ్నం ఆలూరు రంగనాయకుల కోనకు బయలుదేరారు. కొత్తగుంటపల్లె సమీపంలోని మలుపులో బస్సు స్టీరింగ్ పనిచేయక బోల్తా పడింది. 9 మంది గాయపడగా వారిని 108 వాహనంలో జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఒకరి అరెస్టు.. పుల్లంపేట: తాగిన మైకంలో పోలీసు చేతి వేలు కొరికిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు. ఆదివారం రాత్రి పుల్లంపేట బైపాస్‌లో తిమ్మారెడ్డి బావమరిది మల్లికార్జునరెడ్డి తాగి బావ ఇంటి వద్ద గొడవ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అతన్ని అదుపులోకి తీసుకునే క్రమంలో కానిస్టేబుల్ సుబ్బరాజు చేతి వేలును కొరికి గాయపరిచాడు. కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

గర్భిణిపై దాడికి యత్నం .. ఏర్పేడు : గర్భిణిపై దాడికి యత్నించిన ఘటన మునిలిపేడులో ఆదివారం జరిగింది. బాధితురాలు సోమవారం ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అసభ్య పదజాలంతో దూషించి, గొంతు నొక్కి కడుపుపై రాయితో దాడికి యత్నించిన హేమకుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో యువకుడి దుర్మరణం

నితిన్ (పాతచిత్రం)

వరదయ్యపాళెం : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని రామిరెడ్డిపాళెంనకు చెందిన నితిన్(25) వీఆర్ఏగా పనిచేస్తున్న తన తల్లి స్థానంలో తహసీల్దారు కార్యాలయంలో విధులకు వెళ్లాడు. ఆదివారం రాత్రి బీఎన్‌కండ్రిగ మండలం తలారివెట్టు వైపు వెళుతుండగా, శ్రీకాళహస్తి-తడ రహదారి పక్కనే ధాన్యం బస్తాలను నింపుతున్న లారీని చీకట్లో గుర్తించలేక వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య, ఇద్దరు పిల్లలున్న నితిన్ మృతితో ఆ కుటుంబం వీధిన పడిందంటూ గ్రామంలో విషాదం నెలకొంది.

అగ్నిప్రమాదంలో కోళ్లఫారం దగ్ధం

బీఎన్‌కండ్రిగ: గాజులపెళ్లూరులో ఓ కోళ్లఫారం అగ్నిప్రమాదంలో సోమవారం దగ్ధమైంది. ఓ చోట విద్యుదాఘాతం జరిగి మంటలు చెలరేగి భారీ షెడ్లకు విస్తరించాయి. అక్కడ పనిచేసే వారు మంటలు ఆర్పేందుకు యత్నించి విఫలమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటకు చెందిన అగ్నిమాపక శకటాలతో సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అదుపుచేశారు. అదృష్టవశాత్తు ఫారంలో కోళ్లు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

ఎరువుల దుకాణం .. నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలోని భారత్ ఆగ్రో ట్రేడర్స్ ఎరువుల దుకాణం సోమవారం రాత్రి దగ్ధమైంది. విద్యుదాఘాతం జరిగి మంటలు చెలరేగాయి. అవి విస్తరించి దుకాణంలోని విలువైన వ్యవసాయ ఉత్పత్తులు అగ్నికి ఆహుతి అయినట్లు దుకాణ నిర్వాహకుడు అబ్దుల్ వాపోయారు.

గిట్టుబాటు ధరలు కల్పించాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని రైతు సంఘం కార్యాలయ ఆవరణలో సోమవారం జిల్లా సమితి సమావేశం జరిగింది. సంఘం నేతలు పలువురు మాట్లాడుతూ ధాన్యం క్వింటాల్‌కు రూ.2500 గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. టార్పాలిన్ పట్టలు, గోనెసంచులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, మునిరత్నం, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు

సూళ్లూరుపేట
• సూళ్లూరుపేట • వెంకటగిరి

ఉపాధ్యాయుడి వైద్యానికి చేయూత

తడ, న్యూస్‌టుడే: సహచర ఉపాధ్యాయుడి వైద్య ఖర్చులకు యూటీఎఫ్ మండల శాఖ చేయూత అందించింది. ప్రస్తుతం బాలాయపల్లి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వీరభద్రయ్యకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చెన్నైలో చికిత్స పొందుతున్నాడు. ఖర్చులకు రూ.52,500లు సేకరించి ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. యూటీఎఫ్ నాయకులు సుధాకర్, నవీన్‌కుమార్, సుహాస్ కుమార్ ఉన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు విరాళాలు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు సోమవారం తెదేపా నాయకులు విరాళాలు అందించినట్లు మండల తెదేపా అధ్యక్షుడు రాయి సత్యనారాయణ తెలిపారు. భైరవరం పీఏసీఎస్ అధ్యక్షుడు దాసరి ప్రభాకర్‌నాయుడు రూ.1.50లక్షలు, దాసరి రాజగోపాల్‌నాయుడు, కృష్ణమనాయుడు రూ.50 వేలు చొప్పున, మన్నూరు, బొల్లవారిపాళెంకు చెందిన ఇద్దరు నాయకులు రూ.పాతిక వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

మహిళామోర్చా రాష్ట్ర కమిటీలో దేవికా చౌదరి

బాలాయపల్లి, న్యూస్‌టుడే: స్థానిక భాజపా మహిళా నేత రాయి దేవికా చౌదరిని రాష్ట్ర భాజపా మహిళా మోర్చా ట్రెజరర్‌గా నియమిస్తూ మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొత్తం 30 మందితో నియమించిన ఈ కమిటీలో తిరుపతి జిల్లా నుంచి ఆమెకు స్థానం లభించింది. బాలాయపల్లికి చెందిన దివంగత తెదేపా నేత రాయి వెంకటయ్య చౌదరి కోడలు అయిన దేవికా చౌదరి గతంలో వైకాపా మహిళా అధికార ప్రతినిధిగా ఉన్నారు. 2024 ఎన్నికల అనంతరం భాజపాలో చేరారు.

తెదేపాలో చేరిక శుభపరిణామం

తెదేపాలో చేరిన వైకాపా నాయకులతో ఎమ్మెల్యే సునీల్‌కుమార్

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలో వైకాపా నేతలు తెదేపాలో చేరడం శుభ పరిణామమని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని దుగరాజపట్నం ఎంపీటీసీ సభ్యుడు సన్నారెడ్డి శైలజ, సర్పంచి వైలం గారి శ్రావణి, కొండూరుకు చెందిన వైకాపా నేతలు చంద్రభూషణ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మహేంద్ర, వారి అనుచరులు, కల్లూరు కొత్తపాలెంకు చెందిన కొందరు వైకాపా నేతలు తెదేపాలో చేరారు. వీరందరికీ సోమవారం వాకాడులోని షాదీమంజిల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెదేపా క్రమశిక్షణ ఉన్న పార్టీ అని ఇందులో అందరూ క్రమ శిక్షణ కల్గిన నేతలు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ పేదల కొరకు పని చేసేందుకు వచ్చారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ప్రమీల, సహకార సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, అధికార ప్రతినిధి కుంచం దయాకర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మనోజ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధురెడ్డి, కృష్ణమూర్తి, నేతలు విజయశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మోహన్‌నాయుడు, హరీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.4 కోట్లతో త్రీఫేజ్ విద్యుత్తు: మండలంలో రూ.4 కోట్ల అంచనాలతో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా అన్ని గ్రామాలకు 24 గంటల త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాను కూటమి ప్రభుత్వంలో ఇవ్వడం సంతోషమని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం వాకాడులో విద్యుత్తు ఉప కేంద్రం వద్ద ఆర్డీఎస్ఎస్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. రూ.12 లక్షలతో వాకాడు ప్రత్యేక ఫీడర్‌ను అందించారు. డిస్కం ఈఈ నరేంద్రరెడ్డి, డీఈలు చిన్నయ్య, ముని రవిచంద్ర, ఏఈ విజయలక్ష్మి, తహసీల్దార్ జక్రుల్, ఎంపీడీవో సాయిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులు చేపట్టి.. వెలుగులు నింపి

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పల్లెల్లో 24 గంటలు విద్యుత్తు వెలుగులు ఉండేలా త్రీఫేజ్ విద్యుత్తులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం వ్యవసాయానికి మాత్రమే పల్లెల్లో తొమ్మిది గంటలు త్రీఫేజ్ విద్యుత్తు అందిస్తున్నారు. మిగిలిన సమయంలో సింగిల్ ఫేజ్‌తోనే సరఫరా చేస్తుండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇందుకు ఆర్డీఎస్ఎస్(రీవ్యాప్డ్ డ్రిస్టిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) కింద గ్రామాలన్నింటికీ ప్రత్యేకంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటుచేసి త్రీఫేజ్ విద్యుత్తు అందించేందుకు సూళ్లూరుపేట సబ్ డివిజన్ పరిధిలో గతేడాది పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఆ పనులు నత్తనడక సాగుతున్నాయి.

మొత్తం గ్రామాల్లో..

● సూళ్లూరుపేట సబ్ డివిజన్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ 20 ఫీడర్ల పరిధిలో 150 గ్రామాలకు విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులను గతేడాది ప్రారంభించారు. కొన్ని గ్రామాల్లో స్తంభాలు మాత్రమే ఏర్పాటు చేశారు. మరికొన్ని గ్రామాల్లో స్తంభాలు వేయలేదు. స్తంభాలు వేసిన గ్రామాల్లో విద్యుత్తులైన్ల ఏర్పాటు పనులు మందకొడిగా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే ఈ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే త్వరితగతిన పల్లెలకు 24 గంటల విద్యుత్తు సరఫరా అవుతుందని వినియోగదారులు ఆశిస్తున్నారు.

ఏర్పాటైతే కోతలు ఉండవు

● కొన్నేళ్ల క్రితం పల్లెలకు ఏర్పాటు చేసిన విద్యుత్తులైన్ల ద్వారానే వ్యవసాయానికి, గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. దీంతో వ్యవసాయానికి ప్రత్యేకంగా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసినప్పుడు మాత్రమే గ్రామాల్లో త్రీఫేజ్ ఉంటుంది. విద్యుత్తు సరఫరాకు ఏఅంతరాయం వచ్చినా గ్రామాలతో పాటు వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా నిలిపి వేసే పరిస్థితి ఉండేది.

● త్రీఫేజ్ విద్యుత్తులైన్ల ఏర్పాటుతో సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. దీంతో వ్యవసాయానికి ఎంత విద్యుత్తు ఉపయోగిస్తున్నారనే లెక్కలు తెలుస్తాయి.

తనియాలి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన స్తంభాలు

త్వరలో పూర్తి చేస్తాం

గ్రామాల్లో విద్యుత్తులైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో చాలా వరకు పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయి. కొంత మేరకు సిబ్బంది కొరత వలన ఆలస్యం జరుగుతోంది. త్వరలోనే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.
- పి.మునిరవిచంద్ర, డీఈఈ, సూళ్లూరుపేట

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని 16వ వార్డు తాజ్‌మహల్ సందు నుంచి తూర్పువీధికి వచ్చే మార్గంలోని చేతి పంపు వద్ద చెత్త పేరుకు పోయింది. నీరు పట్టుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. చెత్త తొలగించి కుండీ ఏర్పాటు చేయాలి. **- కోటేశ్వరరావు, వెంకటగిరి**
సమాధానం: చెత్త నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. చెత్త కుండీలు ప్రస్తుతం లేవు.
- రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట లోతువానిగుంట ప్రధాన రోడ్డు ఆనుకుని ఆక్రమణలు పెచ్చుమీరుతున్నాయి. తొలగించాలి. **- స్థానికులు**
సమాధానం: రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగిస్తాం.
- ఫజులుల్లా, కమిషనర్

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని రాఘవయ్యపేట సమీపంలోని నేతాజీ వీధిలో రహదారి పక్కన చెత్త పేరుకు పోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**
సమాధానం: చెత్తను సిబ్బందితో వెంటనే తొలిగించేలా చర్యలు తీసుకుంటాం. **- చిన్నయ్య, కమిషనర్**

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట అగ్రహారపేట ప్రధాన వీధిలో మురుగు చేరి అపరిశుభ్రంగా ఉంటోంది. **- సుమతి**
సమాధానం: సైడుకాల్వలో పూడిక తీయిస్తాం.
- ఫజులుల్లా, కమిషనర్

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట అగ్రహారపేటలో విద్యాసంస్థలు ఎదురుగా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను అమర్చారు. తొలగించాలి. **- విద్యార్థులు**
సమాధానం: వెంటనే ఫ్లెక్సీలను తొలగిస్తాం.
- ఫజులుల్లా, కమిషనర్

సూళ్లూరుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట పట్టణంలోని సాయినగర్ సాయిబాబా ఆలయం ముందు డ్రైనేజీ కాలువలో పూడిక తీయక నీరు ముందుకు సాగడంలేదు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- మునస్వామి, స్థానికుడు**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- కె.చిన్నయ్య, కమిషనర్

గుంతల పూడ్చివేత

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ఎల్ఏసాగరం వద్ద సిమెంటు రోడ్డు మధ్యలోని రెండు గుంతల్ని పూడ్చి వేశారు. ఈనాడు కథనానికి స్పందించి సిమెంటు మిశ్రమంతో పూడ్చి వాహనాల రాకపోకలకు అనువుగా చేశారు. గ్యాస్ పైపు లైన్ల ఏర్పాటుకు గుంతలేర్పడి మండలంలోని మేనకూరు సెజ్‌కు వెళ్లే వాహనాలతో పెద్దవిగా మారాయి. తాగునీటి పైపులైన్లు దెబ్బతిన్నాయి. అధికారులు గుంతల్ని పూడ్చి చర్యలు చేపట్టారు.

కుస్తీలో రోసనూరు విద్యార్థుల ప్రతిభ

పెళ్లకూరు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం చిత్తూరు క్రీడా మైదానంలో ఈనెల ఆరు నుంచి ఎనిమిది వరకు జరిగిన జిల్లా స్థాయి అండర్ 17, 15 విభాగాల కుస్తీ పోటీల్లో పెళ్లకూరు మండలం రోసనూరు రాజుపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. కె.ముత్యాలయ్య, పి.హరి, ఎం.చరణ్ కాంస్య పతకాలు సాధించగా, బాలికల విభాగంలో పి.సిరివెన్నెల సిల్వర్ పతకాన్ని కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రెజ్లింగ్ కోచ్ ఉదయ్‌కుమార్, పీఈటీ చంద్రయ్యలు విద్యార్థులను అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాళ్లు పరిచారు.. గాలికి వదిలేశారు

మండలంలోని మనవాలి మీదుగా నెమళ్లపూడి పంచాయతీరాజ్ రోడ్డుపై రాళ్లు పరిచి వదిలేశారు. కూటమి ప్రభుత్వం ఈ రోడ్డుకు కోటి నలభై లక్షల నిధులు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారులు జనవరిలో రోడ్డుపై మెటల్ పరిచి వదిలేశారు. ఈరోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపిస్తుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
- న్యూస్‌టుడే, ఓజిలి

అడుగడుగునా గుంతలే

నాయుడుపేట-మల్లాం జాతీయ రహదారి మలుపులోని గుంతలతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ, ద్విచక్ర వాహనాలు గుంతల్లో ఇరుక్కు పోతున్నాయి. ద్విచక్ర వాహనదారులు బోల్తా పడి, వాహనాలు ఢీకొని ఇద్దరు, ముగ్గురు మృతి చెందారు. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి కనిపించడంలేదు. వందలాది వాహనాలు తిరిగే రోడ్డును శాశ్వతంగా మరమ్మతులు చేయాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంగయ్య కోరారు. సోమవారం డిపో మేనేజర్ రామకృష్ణకు పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పంద కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో 12వ తేదీ చేపట్టే సమ్మె నోటీసును అందించారు. కార్యక్రమంలో నేతలు రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు సమ్మె నోటీసు అందిస్తున్న సీఐటీయూ నేతలు

చెత్త సంపద కుండీల అందజేత

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో పనిచేసే మెప్మా ఆర్పీలకు చెత్త సంపద కుండీలను సోమవారం పుర కమిషనర్ సాంబశివయ్య అందించారు. ఈ సందర్భంగా పుర కమిషనర్ మాట్లాడుతూ తొలి విడతగా మెప్మా ఆర్పీలకు ఈ కుండీలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్పీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణంలోని ప్రజలకు వీటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం దుర్గేష్, సీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు చెత్త సంపద కుండీలను అందిస్తున్న కమిషనర్ సాంబశివయ్య

విద్యుత్తు సమస్యలా.. ఈ నంబర్లకు ఫోన్ చేయండి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విద్యుత్తు డివిజన్ పరిధిలో ఎక్కడైనా విద్యుత్తు నియంత్రిక పని చేయక, ఇతర సమస్యలతో సరఫరా ఆగిపోయిందా? సమాచారం అధికారులకు తెలిపి సమస్య పరిష్కారం చేసేలా ప్రయత్నం చేయండి. స్థానిక సిబ్బంది అందుబాటులో లేక పోతే వెంటనే మండల స్థాయి అధికారులకు సమస్యను వివరించేలా ఆ శాఖ అధికారులు సెల్‌ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచారు. పురపాలక సంఘాల పరిధిలో ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయాల్లో నెంబర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెంబర్లకు సమాచారం తెలపలేని పక్షంలో మండల ఏఈలకు సమాచారం చేర వేసే అవకాశముంది.

నాయుడుపేట ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయం : 94943 00282
సూళ్లూరుపేట ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయం 85006 33722
వెంకటగిరి ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయం
ఏపీఎస్పీడీసీఎల్ టోల్ ఫ్రీ: 1912

మండల ఏఈల సెల్‌ఫోన్ నెంబర్లు

నాయుడుపేట పట్టణ	94408 12047
నాయుడుపేటగ్రామీణ	94408 12048
ఓజిలి మండల	94408 12049
పెళ్లకూరు మండల	94406 12050
సూళ్లూరుపేట పట్టణ	94408 12051
సూళ్లూరుపేట గ్రామీణ	94408 12052
దొరవారిసత్రం మండల	94408 12053
తడ మండల	94408 12054
వెంకటగిరి పట్టణం	94408 12044
వెంకటగిరి గ్రామీణ	94408 12045
బాలాయపల్లి మండల	94408 12046
డక్కిలి మండల	94408 14288

'కార్యకర్తలకు అండగా ఉంటాం'

వెంకటగిరి, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం బంగారుపేటలో ఇటీవల మృతి చెందిన కార్యకర్త బాలాజీ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్త కుటుంబానికి పార్టీ తరపున రూ.ఐదు లక్షల చెక్కును అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త బాలాజీ తెలుగుగంగ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా ఈ నగదు అందించామన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట శ్రీనివాసులు, నాగార్జున, గిరి నేతలు పాల్గొన్నారు.

బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

పక్కా ప్రణాళిక - నూరు శాతం ఉత్తీర్ణత

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట మండలంలో ప్రతి విద్యార్థి పక్కా ప్రణాళికతో చదివి ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాశాఖ అధికారులు నూతన విధానాలను అమలు చేస్తోంది. మార్చి 16వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ప్రతి పాఠశాల నుంచి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాశాఖ ప్రత్యేక కసరత్తు చేస్తోంది.

తరగతులను పర్యవేక్షిస్తున్న ఎంఈవోలు సునీల, శీనయ్య

ప్రత్యేక శిక్షణ తరగతులు: పాఠశాలలో నిర్వహిస్తున్న రోజువారీ, వారాంతపు, నెలవారీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వేర్వేరుగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.

నేటి నుంచి ప్రీఫైనల్: విద్యార్థులకు నేటి నుంచి ప్రీఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సూచించారు.

ప్రస్తుత పరిస్థితి: సూళ్లూరుపేట మండల పరిధిలో తొమ్మిది పాఠశాలలు ఉండగా, ఈ ఏడాది 568 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల ఎంపిక, వసతులపై విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. అవసరమైన చర్యలు తీసుకున్నారు. గతం కంటే మెరుగైన ఉత్తీర్ణతా శాతం సాధిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.

రాత్రివేళ రైల్వేగేట్ మూసివేత

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రైల్వే ఎల్‌సీ గేట్‌ను మూడు రోజులు పాటు రాత్రి వేళల్లో మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు నోటీస్ జారీ చేశారు. మరమ్మతుల కారణంగా ఫిబ్రవరి 9 నుంచి 11వ తేదీ వరకు ప్రతి రోజు రాత్రి 8 నుంచి ఉదయం 3 గంటల వరకు రైల్వే గేట్‌ను మూసివేయనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గంలో రాకపోకలు సాగించాలని రైల్వే అధికారులు తెలిపారు.

గర్భిణులకు వైద్య సేవలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పలువురు గర్భిణులకు వైద్య సేవలందించారు. పీఎం సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, కాన్పులు, అత్యవసర సమయాల్లో 108, 104 సేవలు వినియోగించుకోవాలని, ప్రభుత్వాసుపత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని వైద్యాధికారి చైతన్య సూచించారు. పలువురు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులపై అవగాహన

బాలాయపల్లి, న్యూస్‌టుడే: నాణ్యతగల ఆహార ఉత్పత్తుల తయారీపై వెలుగు కార్యాలయంలో సోమవారం వీవోఏలు, లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో రూ.40 వేలు చొప్పున ఎన్ఆర్ఎల్ఎం పథకంలో రుణాలు తీసుకుని పెరిమిడి, మేల్చూరు, గొట్టికాడు, పల్లిపాడు తదితర గ్రామాల్లో వివిధ వంటకాలు తయారు చేస్తున్నవారు పాల్గొన్నారు. పురోగతి సాధిస్తే కొత్తగా రుణాలు పెంచి ఇవ్వనున్నట్లు ఏపీఎం కిరణ్ తెలిపారు. జిల్లా, కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్లుగా చంద్రబాబు, లక్ష్మి వ్యవహరించారు.

అదుపులో విద్యుత్తు తీగల దొంగ: నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట శ్రీకాళహస్తి రోడ్డుపై సోమవారం పది కేజీల విద్యుత్తు తీగను తీసుకెళ్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తీగలు ఎక్కడి నుంచి తెచ్చారనే దానిపై విచారిస్తున్నారు.

పది మందిపై కేసు: బాలాయపల్లి, న్యూస్‌టుడే: వెంగమాంబాపురానికి చెందిన సాధనాల పద్మ ఫిర్యాదు మేరకు ఎస్.వెంకటేశ్వర్లు మరో తొమ్మిది మందిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. నిందితులు ఆదివారం రాత్రి ఇంటిపైకి వచ్చి దౌర్జన్యం చేసినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

పెరటికోళ్లు మృత్యువాత: చిట్టమూరు, న్యూస్‌టుడే: ఎలసిరి గ్రామ సమీపంలో పెరటికోళ్ల పెంపకం కింద కొనుగోలు చేసిన రెండు యూనిట్లలోని 18 కోళ్లు మృతి చెందాయి. వారం రోజులుగా వరుసగా మృతి చెందుతున్నాయి. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

గోకులకృష్ణ కళాశాలలో ప్లేస్‌మెంట్

ఎంపికైన విద్యార్థులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గోకులకృష్ణ కళాశాలలో నోవోహమో టెక్నాలజీస్ చెన్నై వారిచే జావా మరియు పైథాన్ డెవలపర్ ఉద్యోగ మరియు ఇంటర్న్‌షిప్‌లకు ఇంజినీరింగ్ మూడో సంవత్సర విద్యార్థులకు ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికను కంపెనీ ఎండీ హరిత, హెచ్‌ఆర్ అభిషా నిర్వహించారు. 12 మంది విద్యార్థులను ఉద్యోగాలకు మరియు ఇంటర్న్‌షిప్‌లకు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ జి.బ్రహ్మయ్య, ప్రిన్సిపల్ యం.సురేష్, ఏవో జి.యనోహర్ అభినందించారు.

నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలి

వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్ఐ నాగరాజు

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగుంట కూడలి వద్ద వ్యాపారులతో సోమవారం ఎస్ఐ నాగరాజు సమావేశమయ్యారు. వ్యాపార కూడలి కావడంతో ప్రతి వ్యాపారుడు దుకాణం వద్ద నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకు పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు. చోరీలు, అనుమానిత వ్యక్తులు సంచారం సమయంలో కెమెరాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం వైకాపా లక్ష్యం

వెంకటగిరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడమే వైకాపా లక్ష్యమని మాజీ ఏఎంసీ ఛైర్మన్ పుల్లుకొల్లు రాజేశ్వరరావు అన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను తెదేపా పాలనలో చేపడితే వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత రివర్స్ టెండర్ పేరుతో పథకాన్ని మూలన పడేశారన్నారు. వైకాపా ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎప్పటికీ స్థానికుడు కాలేడన్నారు. గత వైకాపా పాలనలో మున్సిపాలిటీలో కేవలం రూ.22 కోట్లతో అభివృద్ధి చేస్తే, కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.131 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణాధ్యక్షుడు అవ్వారు సత్యనారాయణ, పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, నేతలు ఆనంద్, చంద్రమౌళిరెడ్డి, రామకృష్ణ, బాబు, స్వప్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా పట్టణాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సుబ్బమ్మ (పాతచిత్రం)

కోట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోట మండలం కేశవరం సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్ కుమార్ వివరాల మేరకు తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం శ్రీపురానికి చెందిన సుబ్బమ్మ(42)కు నలుగురు సంతానం. వారిలో ఇద్దరు నెల్లూరులో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో వారిని చూసేందుకని తన మరిదితో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కేశవరం సమీపంలో వంతెన వద్ద మరో ద్విచక్రవాహనం వారిని అధిగమించే క్రమంలో అడ్డుగా రావడంతో వాహనంపై ఉన్న సుబ్బమ్మ వంతెన రక్షణ గోడపై పడి తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోటలోని సీహెచ్‌సీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహనచోదకుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

క్రైం కార్నర్

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో కానూరులో గత నెలల్లో ప్రేమ వ్యవహారంలో ఆత్మహత్యకు పాల్పపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బత్తల చందు(23) సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత నెల 19వ తేదీన పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి తమిళనాడులోని వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అక్కడ కుదుట పడటంతో శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కుమారుడిని కొందరు బెదిరించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు పోలీసుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

నిందితుడి అరెస్టు

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని కర్రబల్లువోలు గ్రామానికి చెందిన యనమల ఈశ్వరమ్మపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి దాడిచేసి తీవ్రంగా గాయ పరిచాడు. మహిళను గాయ పరిచిన వేవళ్ల నవీన్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు.

సమస్యలు యథాతథం.. పురమిత్రలో పరిష్కారం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పురమిత్ర యాప్‌ను అమలు చేస్తోంది. ప్రజా ఫిర్యాదులపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తోంది. అయితే నాయుడుపేట పుర అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా నడుస్తున్నారు. సమస్యలను పరిష్కరించకనే పరిష్కరించినట్లుగా తప్పుడు సమాచారం యాప్‌లో నమోదు చేస్తున్నారు. సమస్యపై ఫిర్యాదు చేసిన స్థానికులపై అధికారులు ఒత్తిడి తెచ్చి మరీ సంతకాలు తీసుకుని యాప్‌లోనూ నమోదు చేస్తున్నారు.

బీఎంఆర్‌నగర్‌లోని మురుగునీటి చెరువు

సమస్యతో ఇబ్బందులు:

నాయుడుపేట లోతువానిగుంట ప్రధాన రహదారిని ఆనుకుని బీఎంఆర్ నగర్‌లో పెద్ద మురుగునీటి చెరువు ఉంది. ఈ ప్రాంతంలోని మురుగంతా రహదారి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలోకి చేరుతోంది. కొన్నేళ్లుగా ఇలాగే ఉండటంతో స్థానికులు పుర మిత్రయాప్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పురపాలక శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించి వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానిక పుర అధికారులకు సూచించారు.

మురుగుతో తిప్పలు:

ఇక్కడి మురుగునీటి చెరువుతో స్థానికంగా ప్రతినిత్యం తిప్పలు పడుతున్నారు. నారాయణ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉదయం సాయంత్రం ఈ చెరువు ఆనుకుని రాకపోకలు సాగిస్తున్నారు. దోమలతో నానా అగచాట్లు పడుతున్నారు. మరో మూడు ప్రభుత్వ బాలికల వసతి గృహాలు, జడ్పీ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. కొన్ని వందల మంది ప్రజలు వస్తూ పోతున్నారు.

పనులు చేయని గుత్తేదారు:

మురుగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.20లక్షలు ప్రభుత్వం నిధులు కేటాయించింది. రోడ్డుపై కల్వర్టు కట్టాల్సి ఉంది. లోతువానిగుంట సైడుకాల్వ ఎత్తు పెంచాల్సి ఉంది. పనులు దక్కించుకున్న గుత్తేదారు పనులు చేయడంలేదు.

సమస్యల్లేవు: పట్టణంలో సమస్యల్లేవని అధికారులు ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజా ఫిర్యాదుల వేదికకు తెలపడం లేదని అంటున్నారు. పట్టణ పరిధిలో మురుగునీటి చెరువులతో పారిశుద్ధ్యం దెబ్బతింది. దోమల స్వైర విహారం చేస్తున్నాయి. వీధి దీపాలు వెలగడం లేదు. తాగునీటి సమస్యలు పేరుకున్నాయి. అధికారులు మాత్రం అన్నీ బాగున్నాయని తప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు చేరవేస్తున్నారు.

● ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ కోరగా పురపాలక సంఘం నుంచి ప్రధాన సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు తక్కువగా చేస్తున్నారు. బీఎంఆర్ నగర్‌లో మురుగు నిల్వకుండా చేస్తాం.

ప్రగతి పథంలో విశాఖ

సేవా, పారిశ్రామిక రంగాల్లో జోరు

ఈనాడు, విశాఖపట్నం: జిల్లా స్థూల ఉత్పత్తితో పాటు తలసరి ఆదాయంలో రాష్ట్రంలో మిగిలిన జిల్లాల కన్నా విశాఖ అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా సేవా, పారిశ్రామిక రంగాల్లో మిగిలిన వాటికన్నా చాలా ముందుంది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి కన్నా మరింత వేగంగా ముందుకు వెళ్తోంది. సోమవారం మంత్రులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై అమరావతిలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల ప్రగతి నివేదికలను, అంచనాలను విడుదల చేశారు.

» జిల్లా స్థూల ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,44,192 కోట్లుగా ఉంది. అయితే.. 2025-26లో రూ.1,60,771 కోట్లకు పెరగనుందని అంచనా వేశారు.

» 13.50 శాతం వృద్ధితో తలసరి ఆదాయం 2025-26లో రూ.6,58,091లుగా ఉంది. విశాఖ జిల్లానే మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో ఉన్న జిల్లాలో తలసరి ఆదాయం రూ.4.8 లక్షలుగా ఉంది.

» వ్యవసాయరంగంలో... జిల్లాల జాబితాలో ఆఖరు నుంచి రెండో స్థానంలో విశాఖ నిలిచింది. ఈ రంగం నుంచి జిల్లాకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.4,272 కోట్ల ఆదాయం వస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4,984 కోట్లు వచ్చింది. » పారిశ్రామిక రంగంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ముందు నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.49,648 కోట్ల ఆదాయం సమకూరితే ఈ ఏడాది రూ.54,253 కోట్ల ఆదాయం వచ్చింది.

జిల్లాలో..
★ పెద్ద పరిశ్రమలు: 53
★ పెట్టుబడి: రూ.63,461.55 కోట్లు
★ ఉపాధి: 51,957 మందికి

ఎంఎస్ఎంఈలు
యూనిట్లు: 20,510
పెట్టుబడి: రూ.1,044 కోట్లు
ఉపాధి: 1,56,437 మందికి

» సేవా రంగంలోనూ మిగిలిన జిల్లాలతో పోలిస్తే అగ్రస్థానంలో నిలిచింది. 2024-25లో రూ. 79,445 కోట్లు సమకూరితే, ఈ ఏడాది రూ.88,971 కోట్లు విశాఖ సాధించింది.

ఆశల అంతస్తులు!!

విశాఖపట్నంలోని రుషికొండ, ఐటీ కొండల చెంత కనిపించే పలు భారీ భవనాలు నగర అభివృద్ధిని తెలియజేస్తున్నాయి. ఇక్కడే కాదు... విశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో ఇదే రీతిలో నిర్మితమవుతున్నాయి. మహానగరానికి, సమీప ప్రాంతాల్లో ఐటీ కంపెనీలు, పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. పొరుగునే ఉన్న విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో అందుబాటులోకి రానుంది. పలు ఐటీ పరిశ్రమల నిర్మాణాలు వేగమందుకున్నాయి. దీంతో ఈ తరహా నిర్మాణాలకు డిమాండ్ ఏర్పడిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. –ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, పీఎంపాలెం

అయిన వారే ఆయువు తీస్తున్నారు!!

★ హత్య కేసుల అధ్యయనం ★ నిందితుల్లో ఎక్కువ మంది వయసు 19-39 ఏళ్ల లోపే

ఈనాడు, విశాఖపట్నం

ఆస్తి కోసం అన్నను హతమార్చిన తమ్ముడు
ప్రియుడితో కలిసి భర్త ప్రాణం తీసిన భార్య
మద్యం మత్తులో అత్తను చంపిన అల్లుడు..

ఇలాంటి కేసులు తరచూ వినిపిస్తుండటంతో విశాఖలోని ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ)లోని ఫోరెన్సిక్ విభాగం ప్రొఫెసర్లు వాటిపై అధ్యయనం చేపట్టారు. విశాఖ పరిధిలో రెండేళ్లలో జరిగిన కేసులను పూర్తిగా విశ్లేషించారు. ఈ అధ్యయనంలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ముఖ్యంగా అయినవారి మధ్య అనుబంధాలు ముక్కలై ఆయువు తీసేలా మారుతున్నాయని తేలింది. ఎక్కువ కేసుల్లో రక్త సంబంధీకులు, స్నేహితులు, బంధువులే నిందితులవడం గమనార్హం.

44 కేసుల విశ్లేషణ : జనవరి 2023 నుంచి డిసెంబరు 2024 వరకు జరిగిన హత్యలపై ప్రొఫెసర్లు అధ్యయనం చేశారు. ఇందుకు కేజీహెచ్‌లోని శవపరీక్షల ఆధారంగా.. విశాఖ నగరం, పరిసర ప్రాంతాల్లోని హత్యల ధోరణి తెలుసుకోవడమే లక్ష్యంగా అధ్యయనం సాగింది.

నేర చరిత్ర లేనివారే అధికం..

రెండేళ్లలో 3,779 పోస్టుమార్టాలు చేయగా .. అందులో మొత్తం 44 హత్యలుగా తెలుసుకొని, వాటి పోలీసు నివేదికలను విశ్లేషించారు. ఈ అధ్యయనాన్ని ఏఎంసీలోని ఇన్‌స్టిట్యూషనల్ ఎథిక్స్ కమిటీ ఆమోదించింది. తాజాగా నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్-జర్నల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ప్రచురితమైంది.

➤ 31 మంది పురుషులు, 13 మంది మహిళల హత్యల ఘటనల్లో 14 కేసుల నిందితులు, మృతులు ఒకే ప్రాంతానికి చెందినవారు.

➤ హతుల్లో 31.82 % మంది 30-39 ఏళ్ల వారు కాగా.. 22.73 % మంది 20-29 ఏళ్ల వారు. అధిక శాతం రైతులు, సేల్స్ పర్సన్లు, భవన నిర్మాణ, పారిశుద్ధ్య కూలీలు, డ్రైవర్లు, గృహిణులు, ఇతర చిన్నపాటి పనులు చేసుకునే వారే.

➤ విశ్లేషణ చేపట్టే నాటికి 31 మంది నిందితులను గుర్తించగా ..వారందరూ 10 నుంచి 59 ఏళ్ల లోపు వారే. వారిలో 19 మంది వయసు 39 ఏళ్ల లోపే ఉంది 30 మంది నిందితులకు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదు.

కుటుంబ గొడవలే ప్రధాన కారణాలు..

★ కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాలు: 16 కేసులు. ★ అనుమానం, వివాహేతర సంబంధాలు: 13. ★ భూ వివాదాలు: 4; ★ దోపిడీ: 2.

★ వరకట్న వేధింపులు, ర్యాగింగ్, బెదిరింపులు, మానసిక ఆరోగ్యం బాగా లేకపోవడమూ కారణాలయ్యాయి.

➤ ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఎక్కువ హత్యలు జరిగాయి. వీటిలోనూ తలకు గాయమై ఎక్కువ మంది చనిపోయారు.

➤ బహిరంగ ప్రదేశాల్లో 32 మంది, ఇళ్లలో 12 మంది హత్యకు గురయ్యారు. రాత్రి సమయాల్లో 18, సాయంత్రం వేళల్లో 9 హత్యలు జరిగాయి.

నిరంతర పరిశోధనలు అవసరం..

'ఈ ధోరణులను అర్థం చేసుకొని, సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలి. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయాలి. బాధితులు, నిందితుల లక్షణాలు, మానసిక సమస్యలు తదితర అంశాలపై నిరంతర పరిశోధనలు అవసరం. కోపం, ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సెలింగ్ ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చు' అని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇలా మూసినా... పట్టించుకోరు చూసినా!

వివిధ సమస్యలు చెప్పుకొనేందుకు దూరప్రాంతాల నుంచి **కలెక్టరేట్‌కు** నిత్యం ఎంతో మంది ఫిర్యాదుదారులు వస్తుంటారు. వీరి కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు వినియోగించుకునేందుకు అనుకూలంగా లేవు. దీంతో చాలా మంది చెప్పుకోలేని ఇబ్బందితో ఆపసోపాలు పడుతున్నారు. కొన్నింటికి తలుపులు విరిగిపోయాయి. గెడలు ఊడిపోయాయి. కొన్నింటి లోపల సామగ్రి ఉంచారు. అధికారులు దృష్టిసారించి వినియోగానికి అనుకూలంగా మార్చాలని పలువురు కోరుతున్నారు. **– ఈనాడు, విశాఖపట్నం**

'వీరగాథ'లో విజయమాల

జాతీయ స్థాయిలో సత్తా చాటిన జాహ్నవి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీకి చెందిన సాలాపు జాహ్నవి జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటింది. దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలను కీర్తిస్తూ గీసిన చిత్రం నిర్వాహకుల ప్రశంసలు అందుకుంది. 'వీరగాథ 5.0' పేరిట నిర్వహించిన పోటీల్లో చిత్రలేఖన విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

భారత రక్షణ, మానవ వనరుల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 2021 నుంచి 'వీరగాథ 5.0' పేరిట పోటీలు జరుగుతున్నాయి. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల గాథలపై చిత్రలేఖనం, కవితలు, వ్యాసాలు, వీడియోల రూపంలో పోటీలు ఉంటాయి. 3 నుంచి 12వ తరగతి విద్యార్థులు దీనికి అర్హులు. ఇందులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 100 మంది విజేతలను ఎంపిక చేస్తారు.

జాహ్నవి బహుమతి పొందిన చిత్రం

▶▶ అంతర్జాలంలో దరఖాస్తు: జీవీఎంసీ 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెంలోని ఏబీఎస్ పబ్లిక్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జాహ్నవికి చిత్రలేఖనంలో మంచి ప్రతిభ ఉండటంతో ఉపాధ్యాయులు ఆమె చేత అంతర్జాలంలో దరఖాస్తు చేయించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మొత్తం 1.92 కోట్ల మంది విద్యార్థులు ఈ ఏడాది పోటీ పడగా.. చిత్రలేఖన విభాగంలో జాహ్నవి గీసిన చిత్రం ప్రథమ స్థానానికి ఎంపికైంది. దీంతో ఇటీవల కేంద్రమంత్రులు సంజయ్ సేథ్, జయంత్ చౌదరిల చేతుల మీదుగా రూ. 10వేల నగదుతో పాటు పతకాలు, ధ్రువపత్రం అందించారు. ఈ సందర్భంగా జాహ్నవిని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు అభినందించారు.

సైనికుల త్యాగాలతో ప్రజలకు రక్షణ: భారత దేశ రక్షణకు, ప్రజల స్వేచ్ఛా జీవనానికి సైనికులు ఎన్నో త్యాగాలు చేస్తున్నారు. నా దృష్టిలో నిజమైన హీరోలు సైనికులే. దేశంపై ప్రేమతో వారు అందిస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకుని చిత్రం గీశాను. ప్రథమ స్థానం దక్కడం ఆనందంగా ఉంది.
– సాలాపు జాహ్నవి

ఫీజులు చెల్లించి.. ప్రవేశాలకు ఎదురుచూపులు..!

ఏయూ దూరవిద్య ఆన్‌లైన్ ఎంబీఏ కోర్సు తీరిది..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ దూరవిద్య ఆన్‌లైన్ ఎంబీఏ కోర్సులో ప్రవేశాల (అడ్మిషన్లు)పై సందిగ్ధత నెలకొంది. అక్టోబరు 15వ తేదీతో ప్రవేశాల గడువు ముగిసింది. కానీ,ఇంతవరకు ప్రవేశాలు జరగకపోవడం గమనార్హం. ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య, ఆన్‌లైన్ కేంద్రంలో ఎంబీఏ చదివేందుకు 106మంది దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో విద్యార్థి సుమారు రూ.60వేల వరకు ఫీజు చెల్లించారు. నాలుగు నెలలైనా ఇంత వరకు వీరికి ప్రవేశాలు కల్పించలేదు. యూజీసీలోని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డు(డెబ్) వీరిని చేర్చుకోలేదు. ఇప్పటికే తరగతులు ప్రారంభమై ఏప్రిల్ లేదా మే నెలలో మొదటి సెమిస్టర్ పరీక్షలు జరగాల్సి ఉంది. ఇప్పటికీ ప్రవేశాలు జరగక పోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఇద్దరు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించలేదని తెలిసింది. ఈ విషయమై ఏయూ దూరవిద్య, ఆన్‌లైన్ కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడిని సంప్రదించగా యూజీసీ, డెబ్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వారం, పది రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. విద్యార్థులు ఎవరైనా వెనక్కి వెళ్లాలనుకుంటే చెల్లించిన ఫీజు మొత్తం తిరిగి ఇచ్చేస్తామని వివరించారు.

ఈ బండికి దూకుడెక్కువ!!

అదుపు చేయలేని స్థాయిలో వేగం
ప్రమాదాల బారిన చోదకులు

ఈనాడు–విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యం వల్లే అని అధికారులు గుర్తించారు. భారీ వాహనాలను అధిగమించటానికి (ఓవర్‌టేక్) ద్విచక్ర వాహన చోదకులు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళుతూ అదుపు తప్పి డివైడర్లను ఢీకొని మృతి చెందిన ఘటనలూ ఎక్కువే ఉన్నాయి.

» 2025లో జరిగిన ప్రమాదాలు: 1,086
» అతివేగం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్, నిబంధనల ఉల్లంఘనలతో జరిగినవి: 143
» 2023 ఘటనలపై విశ్లేషణ: అతివేగంతో 270 మంది మృతి చెందగా, 976 మంది గాయపడ్డారు
» ప్రమాదాల్లో చనిపోయిన వారిలో పాదచారులు: దాదాపు 17 శాతం మంది.

రద్దీ సమయంలో భారీ వాహనాలు, బస్సులను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కిందపడుతున్నవారి మీదుగా వాహనాలు వెళ్లి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనలు నగరంలో ఏటా పదుల సంఖ్యలో జరుగుతున్నాయి. 'బీఆర్‌టీఎస్'లో బస్సులు వెళ్లాల్సిన మధ్య దారిలో కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించడమే కాకుండా, బస్సులను ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. లంకెలపాలెం నుంచి గాజువాక-షీలానగర్-ఎన్ఏడీ మధ్య పోర్టు లారీలు, పరిశ్రమలకు వెళ్లే వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. బొగ్గు, రాళ్లు పడిన చోట.. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రద్దీలో లోడు లారీలను ఓవర్‌టేక్ చేస్తూ ద్విచక్ర వాహనాల హ్యాండిళ్లు లారీలను తాకి అదుపు తప్పుతున్నారు. కొందరు టైర్ల కింద పడిపోయిన ఘటనలూ గతేడాది జరిగాయి.

అంచనా వేయలేక

సిగ్నల్స్ వద్ద 'గ్రీన్ లైట్' పడగానే అతివేగంతో ద్విచక్ర వాహనాలను దూకిస్తూ కొందరు నడుపుతున్నారు. దీంతో ఇతర వాహనాలు ఢీకొంటున్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్, పోలీసులు ఉండని నగరంలోని అంతర్గత కూడళ్ల వద్ద కార్ల ముందుకెళుతున్న ద్విచక్ర వాహన చోదకులు ఒక్కసారిగా మలుపు తిరుగుతున్నారు. అతివేగంతో ప్రయాణించే సమయంలో ముందున్న వాహనాలు ఆపినప్పుడో, సిగ్నల్స్ వేయకుండా లేన్ క్రాస్‌చేసినప్పుడో, రోడ్లపై గుంతలు ఉన్నప్పుడో అంచనా వేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా బీచ్ రోడ్డులో పలు చోట్ల మలుపులు గుర్తించక, చీకట్లో వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్స్) గమనించక ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పుతున్నారు. ఎన్ఏడీ-గాజువాక మధ్య కొన్ని చోట్ల సెల్ఫ్ ప్రమాదాలు (కంటైనర్లు జారిపోవడం), లోడు వాహనాల బ్రేకులు ఫెయిల్ కావడం, వేగం అదుపు చేయలేక ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనపై కసరత్తు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలనే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు. 98 వార్డుల్లో జనవరి 2026 వరకు నమోదైన ఓటర్ల జాబితాను కలెక్టర్ కార్యాలయం నుంచి తీసుకోనున్నారు. మార్చి 9 తరువాత ఆయా జాబితాలను వార్డుల్లోనూ, ముఖ్యమైన కార్యాలయాల వద్ద ప్రదర్శించనున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి తెలిపారు.

★ **కదలని విలీన ప్రక్రియ:** మహా విశాఖ నగరపాలక సంస్థలో ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లోని 64 పంచాయతీలను విలీనం చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వం నుంచి జీవీఎంసీకి చేరింది. దీనికి సంబంధిత ధ్రువీకరణపత్రాలు అందజేయాలని పంచాయతీరాజ్‌శాఖకు మహా విశాఖ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికాధికారులు కలెక్టర్ హరేంధిరప్రసాద్ ద్వారా లేఖ పంపారు. అయితే ఇప్పటి వరకు ఆ శాఖ నుంచి ఎటువంటి స్పందనలేదు. జీవీఎంసీలో పంచాయతీలు విలీనం చేయాలంటే అక్కడి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలి. అభ్యంతరాలుంటే స్వీకరించాలి. అనంతరం వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ వంటివి జరగాల్సి ఉంది. కానీ, ఇప్పటి వరకు పంచాయతీరాజ్ శాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ అంశం కొలిక్కి వస్తే జీవీఎంసీ ఎన్నికలపై స్పష్టత వస్తుంది.

చెత్త నిల్వ కేంద్రం తరలించాలని ఆందోళన

గాజువాక, న్యూస్‌టుడే: స్వతంత్రనగర్‌లోని చెత్త నిల్వ కేంద్రాన్ని తరలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం డంపింగ్ యార్డు పోరాట కమిటీ ఆధ్వర్యంలో నివాసితులు మహా ధర్నా నిర్వహించారు. జీవీఎంసీ అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినదించారు. గేటు ముందు బైఠాయించి చెత్త సేకరణ బళ్లు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. పోర్టురోడ్డులో రాస్తారోకో చేపట్టారు. స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు రంగంలోకి దిగారు. చెత్త నిల్వవల్ల 16 కాలనీలవాసులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారని నినాదాల హోరెత్తించారు. మంగళవారం నుంచి రిలే దీక్షలు కొనసాగుతాయని ప్రకటించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయం ఆలోచించాలని కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, అఖిలపక్ష నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, ఎం.రాంబాబు, ఎం.శంకర నారాయణ డిమాండ్ చేశారు. పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నారాయణరావు, డి.రమణ, నాయుడు, మూర్తి, సతీష్‌లు పాల్గొన్నారు.

యార్డు గేటు వద్ద ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు, స్థానికులు

పాఠశాలల ప్రగతిలో మీరు సైతం

'విద్యాంజలి' కార్యక్రమంతో అవకాశం

ఈనాడు, విశాఖపట్నం: ''సమాజంలో పొగాకు, మాదకద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం వల్ల కలిగే అనర్థాలపై మా విద్యార్థులకు అవగాహన కల్పించాలి'- 'విద్యాంజలి' వెబ్‌సైట్‌లో మల్కాపురంలోని ఓ పాఠశాల నుంచి వచ్చిన అభ్యర్థన ఇది...ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎవరైనా ముందుకు రావొచ్చు. డబ్బు కాకుండా.. ఇతర వస్తువులు, సేవల రూపంలో సహకారం అందించొచ్చు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'విద్యాంజలి' కార్యక్రమాన్ని ఇందుకు వినియోగించుకోవచ్చు. జిల్లాలో 500కుపైగా పాఠశాలలు సహకారం కావాలని ఈ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నాయి.

ఏమేం చేయొచ్చంటే..

» మొత్తం 5 విభాగాల్లో 15 రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించొచ్చు.

» నర్సరీ నుంచి ఇంటర్ వరకు బోధించొచ్చు. కథలు చెప్పడంతోపాటు పిల్లల్లో సృజనాత్మకత, చదవడం, రాయడంలో నైపుణ్యాలు పెంపొందించడం.

ఈ విభాగాల్లో...
★ విద్యా సహాయం
★ కళలు, నైపుణ్యాలు
★ ఆరోగ్యం, క్రీడలు
★ మార్గనిర్దేశనం
★ సామాజిక బాధ్యత

» కళలు, వృత్తి నైపుణ్యాలు నేర్పడం ద్వారా సృజనాత్మకతను వెలికితీసి, జీవనోపాధికి మార్గం చూపడం. » క్రీడల్లో శిక్షణ, పొగాకు, మాదక ద్రవ్యాలతో అనర్థాలపై అవగాహన కల్పించడంతోపాటు మధ్యాహ్న భోజనానికి అదనంగా పౌష్టికాహారం అందించొచ్చు.

» ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి సలహాలు, సూచనలు అందించడంతోపాటు భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవాలని మార్గనిర్దేశం చేయొచ్చు.

» సామాజిక బాధ్యత కింద దివ్యాంగులకు సేవలు, వయోజన విద్య, పాఠశాలల్లో పరిశుభ్రతకు సహకారం ఇవ్వడం. » పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, భోజన సదుపాయాలు, మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యాలు, పాడైన వాటికి మరమ్మతులు, నిర్వహణకు సహాయం.

» తరగతి గదికి అవసరమైన బల్లలు, కుర్చీలు, బోర్డులు, సైన్స్, మ్యాథ్స్ కిట్లు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, సాంకేతిక విద్యకు అవసరమైన స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, క్రీడా పరికరాలు ఇవ్వడం.

నమోదు ఎలాగంటే...

vidyanjali.education.gov.in వెబ్‌సైట్‌లో వాలంటీరుగా నమోదు చేసుకోవాలి. సమీపంలోని పాఠశాల, ఆసక్తి ఉన్న సేవా రంగాన్ని ఎంచుకోవచ్చు.

➤ **స్వచ్ఛందంగా చేయొచ్చు:** వాలంటీర్లు స్వచ్ఛందంగా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, తమకు నచ్చిన పాఠశాలకు సహకారం అందించొచ్చు. ఆ పాఠశాలల నుంచి వారికి పారితోషికం ఇవ్వరు. వారి సేవలు కొనసాగించడం, నిలిపివేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే. **– ప్రేమకుమార్, డీఈవో, విశాఖపట్నం**

'డయల్ యువర్ సీఎండీ'కి సమస్యల వెల్లువ

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలకు సత్వరం పరిష్కారం చూపేందుకు సోమవారం ప్రారంభించిన 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు తమ సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడిలో జాప్యం, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల అంచనాలు, లైన్ల మార్పు, బిల్లులు, స్తంభాల మార్పిడి వంటి వాటిపై ఫిర్యాదులు వచ్చాయి. సంస్థ డైరెక్టర్లు టీవీ సూర్యప్రకాశ్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎం వి.విజయలలిత, జీఎం ఎం.ఝాన్సీ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సీఎండీ పృథ్వీతేజ్, అధికారులు

(c) eenadu

రైతులతో మాట్లాడుతున్న జేసీ విద్యాధరి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు

రైతుబజారులో జేసీ ఆకస్మిక తనిఖీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: నరసింహనగర్ రైతుబజారులో పరిమితికి మించి అదనంగా ఉన్న రెండు డ్వాక్రా దుకాణాలను తక్షణమే తొలగించాలని జాయింట్ కలెక్టర్ విద్యాధరి మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నరసింహనగర్ రైతుబజార్‌ను సోమవారం సాయంత్రం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమంది రైతులు, ఎన్ని దుకాణాలు ఉన్నాయో అడిగి తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ఈ బజార్‌కు కొత్తగా కేటాయించిన రెండు డ్వాక్రా దుకాణాల వల్ల గతంలో ఉన్న నలుగురు డ్వాక్రా దుకాణ యజమానులు నష్టపోతున్నారని ఫిర్యాదులు అందడంతో కొత్త దుకాణాలను తొలగించాలని ఆదేశించామన్నారు. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్, ఏడీ కిశోర్ బజార్ ఈవో కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

'ముద్ర' వేద్దాం.. 'పరీక్ష'లో గెలుద్దాం..!

విద్యార్థులకు యోగా నిపుణుల సూచనలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

రాబోయేది విద్యార్థులకు 'పరీక్ష' కాలం.. ఏడాదిపాటు చదివింది ఒక ఎత్తు..చదివిన దాన్ని పరీక్షల్లో రాయడం మరొక ఎత్తు.. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్ విద్యార్థులపై మార్కుల ఒత్తిడి అధికంగా ఉంది. దీన్ని తట్టుకోలేని కొందరు నీరసించిపోతుంటారు. చదువుపై దృష్టి పెట్టలేకపోవడం, చదివింది జ్ఞాపకం ఉండకపోవడం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి వారికి యోగ ముద్రలు చక్కటి ఔషధంలా పనిచేస్తాయని చెబుతున్నారు యోగాచార్యులు బుడ్డిగ సత్యనారాయణమూర్తి. ఆయా ముద్రలతో విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరిస్తున్నారు.

■ **సాధన సమయం:** ఉదయం లేదా సాయంత్రం

■ **ఎన్నిరోజులు:** కనీసం 21 రోజులు

ముద్రల గురించి వివరిస్తున్న ఆచార్య బుడ్డిగ సత్యనారాయణ మూర్తి

1 **జ్ఞాన ముద్ర:** పద్మాసనంలో కూర్చుని రెండు చేతులు మోకాళ్లపై ఉంచి బొటన వేలు, చూపుడు వేలు చివరలను కలిపి మిగతా వేళ్లను నిలువుగా ఉంచాలి. ఇలా 5 నుంచి 10 నిమిషాలు సాధన చేయాలి.
■ **ప్రయోజనాలు:** నేర్చుకునే వేగం పెరుగుతుంది. మెదడు, శరీరం మధ్య సమన్వయం పెరిగి చురుకుదనం అలవడుతుంది. తొందరగా అలసిపోకుండా ఉంటారు.

2 **ధ్యానముద్ర:** పద్మాసనం లేదా సుఖాసనం వేసుకుని ఎడమచేయిపైన కుడిచేయి పెట్టి బొటనవేళ్లు ఒకదానితో ఒకటి తాకేలా చూడాలి. శ్వాసపై ధ్యాస పెట్టి 10 నిమిషాలు సాధన చేయాలి.
■ **ప్రయోజనాలు:** మనసు స్థిరంగా ఉంటుంది. ఏకాగ్రత పెరిగి చదివింది గుర్తుంటుంది. ఒత్తిడి తగ్గి చురుకుదనం పెరుగుతుంది.

3 **ప్రాణముద్ర:** పద్మాసనంలో కూర్చుని రెండు చేతుల బొటన, ఉంగరం, చిన్నవేళ్లు కలపాలి. ఉదయం పాఠశాలకు వెళ్లే ముందు 10నిమిషాలు దీన్ని సాధన చేయాలి.
■ **ప్రయోజనాలు:** అలసట తగ్గుతుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఎక్కువ సేపు ఏకాగ్రత నిలుస్తుంది.

4 **హాకినీ ముద్ర:** పద్మాసనంలో కూర్చుని రెండు చేతుల వేళ్లు ఒకదానిలోకి ఒకటి కలపాలి. చదవడానికి ముందు 5 నిమిషాలు సాధన చేయాలి. ■ **ప్రయోజనాలు:** చిన్నమెదడు, పెద్ద మెదడు మధ్య సమన్వయం పెరుగుతుంది. ఆలోచనల్లో స్పష్టత వస్తుంది. నేర్చుకున్న అంశాలు ఎక్కువ కాలం గుర్తుంటాయి.

5 **శూని ముద్ర:** పద్మాసనంలో కూర్చుని రెండు అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచాలి. ఉదయం 5 నుంచి 10 నిమిషాలు ప్రశాంత వాతావరణంలో సాధన చేయాలి. ■ **ప్రయోజనాలు:** ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఏకాగ్రత అలవడుతుంది. నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది.

విద్యాలయం ప్రాంగణ అపరిశుభ్రతపై గంటా అసహనం

భోజనశాల సమీపంలో నిలిచిన మురుగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయం (కొమ్మాది)లో భోజనశాలలో అపరిశుభ్రత, ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచి ఉండటంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురవడంపై స్పందించిన ఎమ్మెల్యే సోమవారం విద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ప్రాంగణంలోని ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినులను పరామర్శించి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అనంతరం అస్వస్థత నుంచి కోలుకున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. అందరూ ఒకేసారి అనారోగ్యం బారిన పడటానికి కారణాలు అడిగారు. ఏదైనా తినడం వల్లా, తాగునీటి సమస్యా, దోమల నివారణకు చేసిన ఫాగింగా అంటూ ప్రశ్నించారు. దీంతో విద్యార్థులు ఫాగింగ్ వల్ల వచ్చిన పొగను పీల్చడంతో వాంతులు, తల తిరగడం, నీరసించి పోవడం వంటి లక్షణాలతో ఇబ్బంది పడినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం విద్యార్థుల భోజనశాల, ఆహార తయారీ కేంద్రాన్ని పరిశీలించి అపరిశుభ్రతగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే శుభ్రత చర్యలు చేపట్టి బ్లీచింగ్ పిచికారి చేయాలని అధికారులను ఆదేశించారు. నివేదిక వస్తే ఫాగింగా, నీటి సమస్యా అనే విషయంపై పూర్తి సమాచారం వస్తుందని వైద్యాధికారులు తెలిపారు. నవోదయ విద్యార్థుల చేతిలో జగనన్న విద్యాకానుక, నాడు-నేడు పుస్తకాలు కనిపించడంపై ఎమ్మెల్యే ఆరా తీశారు.

★ **డయేరియా లక్షణాలుగా అనుమానం..:** పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం, వాంతులు, విరోచనాలు, తల తిరగడం లాంటి లక్షణాలు డయేరియాను సూచించే విధంగా ఉన్నాయని బక్కన్నపాలెం యూపీహెచ్‌సీ వైద్యాధికారి సోలోమాన్‌రాజు అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి సూచన మేరకు తాగునీటి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. సంబంధిత నివేదిక వచ్చేందుకు రెండు రోజుల సమయం పడుతుందన్నారు. సోమవారం మరో ఇద్దరు విద్యార్థులకు అలాంటి లక్షణాలు కనిపించడంతో విద్యాలయం ఆరోగ్యకేంద్రంలో చికిత్స అందించడంతో ఆరోగ్యం మెరుగు పడిందన్నారు. ల్యాబ్ నివేదిక వచ్చాక ఘటనకు కారణాలు తెలుస్తాయన్నారు.

శిక్షణ ఐఏఎస్‌లు పోర్టు సందర్శన

శిక్షణ ఐఏఎస్‌లతో పోర్టు అధికారులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: శిక్షణ ఐఏఎస్‌లు సోమవారం విశాఖపట్నం పోర్టులో పర్యటించారు. పోర్టు అధికారులు వారికి స్వాగతం పలికి, పోర్టులోని ఆధునిక మౌలిక వసతులు, నిర్వహణ సామర్థ్యాల గురించి వివరించారు. కార్గో హ్యాండ్లింగ్, ఆధునిక యంత్రాలు, సోలార్ పవర్‌ప్లాంట్ తదితర వాటితోపాటు పోర్టు ద్వారా ఎగుమతి, దిగుమతి జరుగుతున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ ఐఏఎస్‌లు పోర్టు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

'యుఫోరియా' అందరూ చూడాల్సిన సినిమా: సీపీ

థియేటర్ వద్ద సీపీ శంఖబ్రత బాగ్చీ, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల ఎదురయ్యే సమస్యలపై చిత్రీకరించిన 'యుఫోరియా' అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా అని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. నగరంలో ఓ థియేటర్‌లో సోమవారం సీపీ చిత్రాన్ని వీక్షించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల యువతి జీవితం ఏ విధంగా నరకప్రాయం అయ్యిందో, ధనవంతులైన నిందితుల్ని పోలీసులు ఏ విధంగా అరెస్ట్ చేశారో చిత్రంలో చూపించారన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి సారించాలని సూచించారు.

దివ్యాంగులకు ఉచితంగా మోటారు వాహనాలు | 11న జేసీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

జిల్లాలోని దివ్యాంగులకు ఈనెల 11న మోటారు వాహనాలను పంపిణీ చేయనున్నామని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు(ఏడీ) కె.కవిత తెలిపారు. సోమవారం ఆమె 'ఈనాడు'తో మాట్లాడుతూ ఇప్పటికే వాటి కోసం దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఒక్కో బైక్ ధర రూ.1.25 లక్షలని, ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 50 శాతం మహిళలకు కేటాయించనున్నట్లు చెప్పారు.

అర్హతలు ఇలా..: ★ అభ్యర్థుల వయసు 25-45ఏళ్ల లోపు ఉండాలి ★ కాళ్లలో 70 శాతం దివ్యాంగత్వం ఉన్నట్లు సదరం ధ్రువపత్రం ఉండాలి ★ కుటుంబ సభ్యుల వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉండాలి ★ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ★ గతంలో మోటారు వాహనం పొంది ఉండకూడదు. ★ సహాయ పరికరం లేకుండా నడవాల్సి ఉంటుంది.

★ **ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక:** మోటారు వాహనాల పంపిణీకి ఈనెల 11న జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఏడీ తెలిపారు. విశాఖ జిల్లాకు 60 బైకులు మంజూరు కాగా 76 దరఖాస్తులు, అల్లూరి సీతారామరాజు (ఏ.ఎస్.ఆర్.) జిల్లాకు 30 బైకులు మంజూరు కాగా 66 దరఖాస్తులు వచ్చాయన్నారు. జేసీ విద్యాధరి, డీఆర్డీఏ పీడీ, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, ఎముకల వైద్యులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైనవారికి మోటారు వాహనాలు ఉచితంగా అందజేస్తారన్నారు.

విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ కవిత

★ **ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం:** ఉపకరణాలు అవసరమైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఏడీ కవిత తెలిపారు. వినికిడి యంత్రాలు, చంక కర్రలు, మూడు చక్రాల వాహనాలు, కృత్రిమ కాలు, లింబ్స్ అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు 6, టచ్ ఫోన్లు 42 అందజేశామన్నారు. ఇతర వివరాలకు 0891 2952585 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

మలేసియా పర్యాటకానికి విశాఖ కీలకం

మాట్లాడుతున్న మలేసియా టూరిజం చెన్నై డైరెక్టర్ హిషాముద్దీన్ ముస్తఫా

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని రాడిసన్‌బ్లూ రిసార్టులో 'మలేసియా సేల్స్ మిషన్-2026' పేరుతో ప్రత్యేక సదస్సు సోమవారం నిర్వహించారు. మలేసియా టూరిజం ఛైర్మన్ దతు కమనోహరన్ పెరియసామి మాట్లాడుతూ.. మలేసియాను సందర్శించే భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోందని, 2026 నాటికి 2.1 మిలియన్ల పర్యాటకులు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. వివాహ వేడుకలు, విహార యాత్రలు, వ్యాపార నిమిత్తం వచ్చే వారికి ప్రత్యేక ప్రాధాన్యత, ప్యాకేజీలు కల్పిస్తున్నామన్నారు. మలేసియా టూరిజం చెన్నై(సౌత్ ఇండియా, శ్రీలంక) డైరెక్టర్ హిషాముద్దీన్ ముస్తఫా మాట్లాడుతూ.. దక్షిణ భారత్‌లో విశాఖ తమకు అత్యంత కీలకమైన మార్కెట్ అన్నారు. భారతీయ వాణిజ్య భాగస్వాములతో దీర్ఘకాలిక సంబంధాలను బలోపేతం చేయడమే సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు, ప్యాకేజీ అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రమోషన్ (ఆసియా, ఆఫ్రికా) సీనియర్ డైరెక్టర్ ఎండీఏం నువాల్ ఎడుయం బింటికుఅజ్మీ, ఇన్‌బౌండ్ అండ్ డొమెస్టిక్ ఆఫ్ ది మలేసియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ అండ్ ట్రావెల్ ఏజెంట్స్ (ఎంఏటీటీఏ) ఉపాధ్యక్షుడు గణేశ్‌రామా, పలువురు మలేసియా ప్రతినిధులు, ట్రావెల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డీసీపీలకు అంతర్గత బదిలీలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలోని ఉప నగర ప్రణాళికాధికారులకు అంతర్గత బదిలీలు చేస్తూ కమిషనర్ కేతన్‌గార్గ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ వివరాలు.. టీజీ రామ్మోహన్ (ప్రస్తుతం: ఉత్తర, పశ్చిమ, పెందుర్తి జోన్లు)ను పశ్చిమ, పెందుర్తి జోన్లకు; కె.హరిదాసు (మధురవాడ, దక్షిణ జోన్లు)ను తూర్పు, దక్షిణం, ఉత్తరం జోన్లకు; సీహెచ్.మధుసూదనరావు (తూర్పు, అనకాపల్లి జోన్లు)ను గాజువాక, అగనంపూడి, అనకాపల్లి జోన్లకు; కె.వెంకటేశ్వరరావు (భీమిలి, గాజువాక, అగనంపూడి జోన్లు)ను భీమిలి, మధురవాడ జోన్లకు బదిలీ చేశారు. ★ తూర్పు జోన్ ఇన్‌ఛార్జి ఏసీపీ బాధ్యతల నుంచి మధుసూదనరావును తప్పించి, సంబంధిత విధులను హరిదాసుకు అప్పగించారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ANAKAPALLI
E.P.94/2023 in O.S.944/2021
Between:
D.V.R.R.N. Guptha ...D.Hr
And:
Smt. Peela Venkata Vijaya Lakshmi and others ..J.Drs

వేలం ప్రకటన

పై నెంబర్ డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాది- J. Drకు హక్కు అనుభవములు గల ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని శ్రీ కోర్టు వారు తే.27-02-2026దిని పగలు గం.10:30నిలకు లగాయతు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుదురు. గావున కావలసినవారు వేలం రోజున పై కోర్టుకు హాజరు అయి వేలంపాట పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

SCHEDULE
Survey No. 158/11, extent of 338 sq.yds Site, Desapatrunipalem, Parawada Mandal, Visakhapatnam-21, ward no.55, being un devided and un specified share with residence. Boundaries by: EAST: Karri Satya Rao, Seeramsetty Narayana's Land; SOUTH : Peela Appala Surya Siva Satya Rao's Land; WEST : Peela Appala Surya Siva Satya Rao's Land; NORTH Road
D.Hr value : 30,00,000/-
Amin Value: 50,00,000/-
Market Value: 33,88,500/-
// By Court Order //
RAPETI GOVINDA RAJU
Advocate, Anakapalle
Anakapalle
09-02-2026
Cell: 9247236244

ఫిర్యాదులు స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ విద్యాధరి

పట్టణ ప్రణాళిక విభాగంపై కలెక్టర్ అసంతృప్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా వినతులను పరిష్కరించడంలో పట్టణ ప్రణాళిక విభాగం వ్యవహరిస్తున్న తీరును కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తప్పుపట్టారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ఆయన మాట్లాడుతూ ప్రణాళికాధికారులు పనితీరు మార్చుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహించిన టీపీఓ-6కు ఛార్జ్‌మెమో జారీ చేయాలని, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ వెళ్లడంతో సంయుక్త కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు, అదనపు కమిషనర్ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 383 వినతులు రాగా, వాటిలో రెవెన్యూకు 94, జీవీఎంసీ 106, పోలీసు 25 ఇతర శాఖలకు 158 ఫిర్యాదులున్నాయి.

పోలీస్ పీజీఆర్ఎస్‌కు 105 ఫిర్యాదులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 105 ఫిర్యాదులు వచ్చాయని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. బాధితుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులతో సీపీ నేరుగా మాట్లాడారు. తక్షణమే ఈ ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భార్యభర్తల గొడవలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని సీపీ పేర్కొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

జీవీఎంసీలో 95 వినతులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 95 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని కమిషనర్ కేతన్‌గార్గ్, ఏడీసీలు పల్లి నల్లనయ్య, రమణమూర్తి స్వీకరించారు. వాటిలో భీమిలి జోన్‌కు 1, మధురవాడకు 12, తూర్పునకు 15, పశ్చిమానికి 7, ఉత్తరానికి 22, దక్షిణానికి 10, పెందుర్తికి 2, గాజువాక జోన్‌కు 13, ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయి. వాటిలో పరిపాలనకు 6, రెవెన్యూకు 11, ప్రజారోగ్యానికి 9, ప్రణాళికకు 52, ఇంజినీరింగ్‌కు 13, ఉద్యానవన విభాగానికి 2, యూసీడీకి 2 ఫిర్యాదులు ఉన్నాయి.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, ఏడీసీలు

పెదగంట్యాడ బర్మాకాలనీకి చెందిన **బి.భువనేశ్** కాళ్లు, చేతులు పని చేయవు. దివ్యాంగుల పింఛను కోసం గత కొన్నాళ్లుగా కార్యాలయాల చుట్టూ కుటుంబీకులు తిరుగుతున్నారు. సోమవారం కలెక్టర్‌ను కలిసేందుకు వచ్చారు.

నెహ్రూ నగర్‌కు చెందిన **ఎం. భువనేశ్‌కు** రెండుకాళ్లు, ఒకచేయి పనిచేయదు. పింఛను కోరుతూ తొలిసారి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు.

– ఈనాడు, విశాఖపట్నం

విద్యార్థుల సేవాభావం అభినందనీయం

రూ.10 లక్షల వితరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతున్న పాఠశాలలకు రుషికొండలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 'కాయిన్స్ ఫర్ ద కంట్రీ' పేరిట రూ.10 లక్షలను వితరణగా అందజేశారు. సోమవారం రుషికొండలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత సమక్షంలో విజయనగరం జిల్లా జామి మండలం విజినిగిరిలోని 'రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రిన్సిపల్ సీతారామయ్య తదితర ప్రతినిధులకు రూ.7 లక్షలు, సీబీఎం కాంపౌండ్ (విశాఖ)లోని ఎబోడ్ ఆఫ్ పీస్ ఎన్‌జీవో సంస్థ నిర్వాహకులకు రూ.3 లక్షలు అందజేశారు. స్కూల్ విద్యార్థులు (2025-26) విద్యాసంవత్సరంలో తమ పుట్టినరోజు, రోజువారీ ఖర్చుల నిమిత్తం తల్లిదండ్రులు ఇచ్చిన నగదును దాచుకుని సామాజిక బాధ్యతగా ఈ తరహా వితరణ చేపట్టడం అభినందనీయమన్నారు.

నమూనా చెక్కుతో సిల్వర్‌ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత, రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ సీతారామయ్య తదితరులు

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేశ్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

అద్భుత అవకాశం:పెట్టుబడిలేకుండా నచ్చినటైమ్‌లో మీబిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందండి. అనుభవం, అర్హత అవసరంలేదు. 9705877799,8096225555

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు పేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

NH-5 కు అతిదగ్గరలో Bhogapuram Airport ఆనుకొని ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 9014367399.

TO LET

COMMERCIAL

PENDURTHI

Commercial Space for Rent Banks/ Shops/ Stores Sree Challapalli Enclave, Pendurthi, Pulagavanipalem Road. 2934 Sft. Contact: 8886672207, 6281261043.

JOBS

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

Urgent Requirement for Civil engineers Exp. 3-5 Yrs to work on site in & Around Vizag for Company Located at Yendada. Cont: 8977458111.

WALK-IN-INTERVIEW
A multi crore org. starts new projects & new groups. Urgently wanted staff for main office, Seethammadhara, Vizag.
❖PROJECT MANAGERS: 5 Posts (M/F)
❖ASST. GENERAL MANAGERS: 10 Posts (M/F)
❖PRO'S: 5 Posts (M/F)
❖BRANCH DEVELOPMENT OFFICERS: 2 Posts (M/F)
❖CLIENT SUPPORTING MANAGER: 1 Post (Only Female)
Qlf: Working/Retd. at State/ Central/ Pvt. Organisations from any dept.
Monthly Package: Rs. 80,000/- to 2,40,000/- (As per Norms)
Decide above posts & packages depend on previous experience.
Interviews@Office recruitment board on 10th, 11th & 12th Feb 2026
Con: VISWESWARA RAO, DGM
✆ 9985461280 9014559021

HYDలో కేర్‌టేకర్స్ కావలెను. జీతం 18-20వేలు, సం॥లోపు 22-25కి పెరిగే అవకాశం వయస్సు 20-45లోపు ఉచిత భోజన వసతి. ✆ 7680922316.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్ మరియు టెలీకాలర్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Con: 9030542929.

ప్రముఖ కంపెనీలో క్యాషియర్, అకౌంటెంట్, డేటాఎంట్రీ, రిసెప్షనిస్టు, టెలికాలర్స్, కౌన్సెలర్స్, సూపర్‌వైజర్స్, స్టోర్‌మేనేజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీ (18K-26K). 8341177761.

మెస్‌లో పనిచేయుటకు స్త్రీ పురుషులు, క్లీనింగ్, సప్లయింగ్‌కు వెజిటబుల్ కటింగ్స్ అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 8500675462.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీలో అన్ని ప్రాంతాల్లో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్స్, ఆఫీస్ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం: 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రాచీన విజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్య జి.ఎ.శర్మ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ ప్రాచీన విజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలని ఏయూ సంస్కృత విభాగ విశ్రాంత ఆచార్యులు జీఏ శర్మ కోరారు. ఏయూ మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఇంటిగ్రేషన్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్(ఐకేఎస్) ఇన్ కరిక్యులం అంశంపై చేపట్టిన కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ఏయూ ప్రాంగణంలోని ఐఏఎం భవనంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సత్యాన్ని తెలుసుకోవడమే జ్ఞానమన్నారు. సంస్కృతంలో ఉన్న అనేక శాస్త్రీయ అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో భారతీయ జ్ఞాన సంపదపై అందరికీ గౌరవం పెరుగుతుందన్నారు. యూజీసీ ఆర్థిక సలహాదారు సుదీప్ సింఘ్ జైన్ మాట్లాడుతూ 2023 సంవత్సరం నుంచి భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకొచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 8వేల మంది ఉపాధ్యాయులు, 200మంది మాస్టర్ ట్రైనర్లు, వెయ్యి మంది పరిశోధకులకు శిక్షణ అందించామన్నారు. ఇప్పటివరకు 64 పరిశోధన ప్రాజెక్టులు పూర్తి చేశామని, ఒక్కో ప్రాజెక్టుకు రూ. 5లక్షల నుంచి రూ.25లక్షలు అందించామన్నారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ వేద గణితంలోని సూత్రాల గురించి వివరించారు. కార్యక్రమంలో మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం(ఎంఎంటీటీ) సంచాలకులు ఆచార్య కె.ఈశ్వర్ కుమార్, సమన్వయకర్త ఆచార్య పి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు బస్సు ఢీకొని తెదేపా నేత దుర్మరణం

తమ్మినేని మోహనరావు (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ప్రయివేటు బస్సు ఢీకొని తెదేపా నేత దుర్మరణం చెందిన ఘటన సోమవారం ఉదయం జూపార్కు వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని బర్మాక్యాంపు ప్రాంతానికి చెందిన తమ్మినేని మోహన్‌రావు (45) సోమవారం ఉదయం జూపార్కు వద్దకు బయలుదేరారు. జాతీయరహదారిపై కంబాలకొండ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా ఎండాడ నుంచి వేగంగా వస్తున్న ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో 10 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. తలకు గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. బస్సును స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి భార్య భారతి ఫిర్యాదు మేరకు సీఐ మల్లేశ్వరరావు కేసు నమోదు చేశారు. వారికి ఇంజినీరింగ్ చదువుతున్న ఇద్దరు పిల్లలున్నారు. శ్రీకాకుళం జిల్లా నందిగాం ప్రాంతం నుంచి 30ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చి కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో సభ్యుడిగా ఉన్నారు.

ఉక్కులో నిర్వహణ పనులకు టెండర్ల ఆహ్వానం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో సీపీపీ థర్మల్ పవర్ ప్లాంటులోని కోల్ హ్యాండ్లింగ్ విభాగంలో సమగ్ర సాంకేతిక నిర్వహణ పనుల కోసం టెండర్లను ఆహ్వానిస్తూ సోమవారం ప్రకటన విడుదలయ్యింది. రూ.83.52 కోట్లు అంచనా విలువ కలిగి, 24 నెలల వ్యవధి కల ఈ కాంట్రాక్టు పనులకు టెండరు సమర్పించేందుకు ఈనెల 26 వరకు గడువు ఉందన్నారు.

ఆధ్యాత్మిక సేవకు ముందుకు రావాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణకు హిందువులు ముందుకు రావాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు రాధా మనోహర్ దాస్ కోరారు. అనకాపల్లిలో వేద సంస్కృతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి సమీపంలో నిర్మిస్తున్న రాజ రాజేశ్వరి, వారాహి, రాజశ్యామలా దేవి ఆలయాల ప్రాంగణాన్ని సోమవారం ఆయన సందర్శించారు.

ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

గురుద్వారా, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి రూ.లక్షలు వసూలు చేసిన మోసగాడిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక సీఐ ఉమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన చెల్లుబోయిన లోచన్‌కుమార్ పోలీస్‌శాఖలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నానని ఎస్సై ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురు బాధితుల నుంచి సుమారు రూ.11 లక్షల వరకు వసూలు చేశాడు. ఎప్పటికీ ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై గతంలో ఎంవీపీ, మల్కాపురం, నాలుగో పట్టణం, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదై జైలు శిక్ష అనుభవించి బెయిల్‌పై విడుదలయ్యాడన్నారు. ఇటీవల డీఎస్పీ ఉద్యోగం వచ్చిందని ప్రజలకు తప్పుదోవ పట్టించాడన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	విత్‌స్కిన్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: శ్రీ చిదంబరం గారు
స్క్రీన్-2: మన శంకర వరప్రసాద్ గారు

విద్యార్థులకు అభినందన

ఆర్.ఆర్.వెంకటాపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఆళ్వార్‌దాస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మద్రాస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ సంస్థ చేపట్టిన ఉద్యోగ మేళాలో అర్హత సాధించిన 50మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం సోమవారం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకిరి రాహుల్, క్యాంపస్ కోఆర్డినేటర్ భగవాన్, ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

వేపగుంట-పినగాడి రోడ్డు పనుల పురోగతిపై ఎమ్మెల్యే ఆరా..

పెందుర్తి, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన రహదారి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. విద్యుత్తు స్తంభాల మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కల్వర్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి రహదారి నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పెందుర్తి జోన్ ఈఈ దిలీప్, డీఈ పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 95వవార్డు చింతలగ్రహారం కాలనీలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -నారాయణరావు ✓: కాలువలను సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. -రమణమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ తహసీల్దార్ కార్యాలయ సమీప కల్వర్టు రక్షణగోడలు దెబ్బతినడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. -రమణ, పరవాడ ✓: త్వరలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -లలిత, ఏఈ, ఆర్అండ్‌బీ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం చింతలనగర్‌లో వారం రోజులుగా వ్యర్థాలు తరలించడం లేదు. -ఎం.వెంకటేశ్, సబ్బవరం ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: మల్లునాయుడుపాలెం ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -కోటన రామునాయుడు, మల్లునాయుడుపాలెం ✓: వెంటనే పరిశీలించి సిబ్బందితో శుభ్రత పనులు చేయిస్తాం. -చైతన్య, మండల వార్డు సచివాలయాధికారి, సబ్బవరం

స్వచ్ఛతకు ప్రాధాన్యం.. పర్యావరణ పరిరక్షణ..

లంకెలపాలెం పాఠశాలకు 'ఎస్‌హెచ్‌వీఆర్' గుర్తింపు

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2025 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్) అవార్డును సొంతం చేసుకుంది. భారత విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక వినూత్న కార్యక్రమం ఇది. ఎస్‌హెచ్‌వీఆర్ కార్యక్రమంలో మంచి పనితీరు కనబరిచినందుకు సంబంధించి విద్యాలయానికి ఇది వరించింది. ఈ మేరకు గతంలో డిసెంబరులో పురస్కారానికి ఎంపిక కాగా నెలలో అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు చేతులమీదుగా పాఠశాల నిర్వాహకులు సంబంధిత అవార్డు అందుకున్నారు.

పాఠశాలలో మొక్క నాటుతున్న విద్యార్థులు

ఈ పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు 462 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 21మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. గురువుల పర్యవేక్షణలో ఇక్కడి బాల బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారు. ఇక్కడి పదో తరగతి విద్యార్థులు ఏటా 90శాతానికి పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నారు. గడచిన ఐదేళ్లలో 14 మంది ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా మరో 8మంది ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి అర్హత సాధించారు.

అవార్డు రావడానికి తోడ్పడిన అంశాలేమిటంటే..: పాఠశాలలోని విద్యార్థులకు ఆర్వో ప్లాంటు ద్వారా సురక్షిత తాగునీటి సరఫరా, ఆరుబయటి మరుగుదొడ్లు, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, వ్యర్థాల తొలగింపు, వాడుక నీటిని ఇంకుడు గుంతల్లో ఇంకించి భూగర్భ జలవనరుల వృద్ధికి పాటు పడటం, సక్రమంగా పారిశుద్ధ్య నిర్వహణ, విశాలమైన క్రీడా మైదానం, తరగతి గదులు, భోజనం చేసే పరిసరాల శుభ్రత ఉంచడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, ఆహ్లాదకర వాతావరణం, 'గ్రీన్ పాస్‌పోర్టు'లో మొక్కల ఎదుగుదల వివరాలు నమోదు చేయడం వంటివి పరిగణించడంతో ఈ అవార్డు సొంతమైంది.

పాఠశాలకు ఎస్‌హెచ్‌వీఆర్ అవార్డు రావడం మా బాధ్యతను మరింత పెంచింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. రాష్ట్రంలో 20 పాఠశాలలు ఈ పురస్కారాన్ని దక్కించుకోగా అందులో మా విద్యాలయం కూడా ఉండడం సంతోషాన్ని ఇచ్చింది. రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపికైనందున మా పాఠశాలను జాతీయస్థాయికి నామినేట్ చేశారు. త్వరలో కేంద్ర బృందం పాఠశాలను సందర్శించనుంది. జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నాం.


-రౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రహ్లాదపురం (వేపగుంట), న్యూస్‌టుడే: ప్రహ్లాదపురం సత్యసాయి కృపాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. భక్తులు ఉదయాన్నే చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం నారాయణసేవ నిర్వహించారు. కన్వీనర్ రాజు, బృంద సభ్యులు ముత్యాలనాయుడు, సమితి పెద్దలు రామారావు, ప్రకాశరావు, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాంలోని శ్రీవినాయక ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, సర్పంచి కస్తూరు దేవి, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఐదవాడ శివారు గవరపాలెంలో సోమవారం సంపత్ వినాయకుని జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ రేసుపాక రమణ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారి ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గణపతికి పంచామృతాభిషేకం

సింహపురికాలనీ (వేపగుంట), న్యూస్‌టుడే: సింహపురికాలనీ సీతారామాలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ప్రాంగణంలోని గణపతి ఉపాలయంలో పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

రైతులకు గుర్తింపు కార్డులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని రైతులంతా ఏపీఎఫ్ఆర్ పోర్టల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు) కార్డులను వ్యవసాయశాఖ ద్వారా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఎం.రమాదేవి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. రైతులంతా ఆధార్‌కార్డు, భూమి ఖాతా నంబరు, భూమి లింక్డ్ ఫోన్ నెంబరు తీసుకుని మండల వ్యవసాయ కార్యాలయానికి లేదా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి గుర్తింపు కార్డులు పొందాలన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ పథకాలు పొందాలంటే సంబంధిత కార్డుల అవసరం ఎంతైనా ఉంటుందని, అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● 58 ఏళ్ల తరువాత కలయిక ● దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

విజయవాడ, న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికీ ఇప్పటికీ చోటుచేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, ఢిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పొడి వ్యర్థాలకు నిత్యావసర వస్తువులు

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో మన వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ప్రతి మండలంలో స్వచ్ఛరథాల పేరిట వాహనాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఇళ్లలోని పొడి వ్యర్థాలను సేకరిస్తారు. వివిధ రకాల వ్యర్థాలకు కిలోల చొప్పున ధర నిర్ణయించి దానికి సమానమైన విలువైన వస్తువులను అందజేస్తారు. ఈ మేరకు పెందుర్తి మండలంలో స్వచ్ఛరథం సేవలకు శ్రీకారం చుట్టారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛరథం సేవలను ప్రారంభించారు. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్న సంకల్పంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛరథాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్లాస్టిక్‌తో పాటు ఇతర పొడి వ్యర్థాలకు వివిధ రకాల వస్తువులు అందిస్తారన్నారు. తద్వారా పరిసరాల శుభ్రత మెరుగుపడి ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు.

పెందుర్తి మండలంలో స్వచ్ఛరథం సేవలకు శ్రీకారం

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ

■ **రోజుకో గ్రామంలో..:** పెందుర్తి మండలంలోని 15గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని గ్రామాల్లో ఈ రథం సంచరిస్తుందని ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. ప్రజలు పొడి వ్యర్థాలను తొట్టెల్లో నిల్వ చేయాలని ఇప్పటికే అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో వారంలో రెండుసార్లు వ్యర్థాలు సేకరించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

■ **తూకానికి తగ వస్తువులు:** ప్రజలు అందించిన వ్యర్థాలను తూకం వేసి నిర్ణయించిన ధరకు సమాన విలువ గల వస్తువులను అందజేస్తారు. ఇంట్లో నిత్యావసరాలైన పప్పులు, సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూలు, డిటర్జెంట్ పౌడర్లు, తదితర వస్తువులను ప్రజలు తీసుకోవచ్చు. డబ్బుతో పని లేకుండా వస్తు మార్పిడి తరహా విధానాన్ని అమలు చేస్తున్నారు.

■ ప్రజల నుంచి సేకరించే పొడి వ్యర్థాలకు నిర్ణయించిన కిలో ధర పరిశీలిస్తే.. ఇనుము-రూ. 20, పేపర్లు-రూ. 15, పుస్తకాలు-రూ. 10, అట్టపెట్టెలు-రూ. 10, ప్లాస్టిక్ సీసాలు-రూ. 20, గాజు సీసాలు- రూ. 2, స్టీల్ వస్తువులు-రూ. 40, అల్యూమినియం-రూ. 120.

కూటమి ఖాతాలోకి పెందుర్తి మండలాధ్యక్ష పీఠం

ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ అధ్యక్షురాలు మధుపాడ నాగమణిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బలపరీక్ష జరిగింది. విశాఖ ఆర్డీవో సుధాసాగర్ ఈ ప్రక్రియ చేపట్టారు. మండలంలోని తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులకు గాను మండలాధ్యక్షురాలు నాగమణితో కలిపి ఎనిమిది మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. పినగాడి ఎంపీటీసీ సభ్యురాలు, ఉపాధ్యక్షురాలు దాడి వరలక్ష్మి గైర్హాజరయ్యారు. బలపరీక్షలో పాల్గొన్న వారిలో ఏడుగురు ప్రాదేశిక సభ్యులు ఎంపీపీకి వ్యతిరేకంగా చేతులెత్తడంతో ఆర్డీవో సుధాసాగర్ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం ఆర్డీవో విలేకరులకు సంబంధిత వివరాలు వెల్లడించారు. ఏడుగురు సభ్యులు ఎంపీపీపై వ్యతిరేకత వ్యక్తం చేసినందున అవిశ్వాసాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ఈ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. అక్కడి నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చాక కొత్త మండలాధ్యక్ష ఎన్నిక జరుగుతుందన్నారు. కొత్త అధ్యక్ష ఎన్నిక జరిగే వరకు ప్రస్తుత ఎంపీపీ కొనసాగుతారని, దీనిపై జిల్లా పరిషత్ ఛైర్మన్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మాన ఘట్టంలో ఎంపీటీసీ సభ్యులు చిరికి దేముడు(గొరపల్లి), నందవరపు అప్పలరాజు (పెదగాడి), ముదపాక దేవి(రాజయ్యపేట), గండి హిమబిందు(రాంపురం), గొల్లవిల్లి రమణ(సరిపల్లి), సయ్యపురాజు స్వప్న(వాలిమెరక), గండ్రెడ్డి మాలతి(గుర్రమ్మపాలెం) పాల్గొన్నారు. పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పెందుర్తి మండల ఉప తహసీల్దార్ కిశోర్ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు.

సత్కారం పొందిన ఎంపీటీసీ సభ్యులతో ఎమ్మెల్యే పంచకర్ల, గండి బాబ్జీ తదితరులు

★ **వైకాపాకు బుద్ధి చెప్పాలనే.. :** అభివృద్ధికి సహకరించాలని కోరినా ప్రజల అవసరాలను పక్కన పెట్టి రాజకీయాలు చేయాలని చూసిన వైకాపాకు బుద్ధి చెప్పాలన్న ఉద్దేశంతోనే ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పార్టీలకతీతంగా ఎంతో అభివృద్ధి చేశానని, ఈ ప్రక్రియలో సహకరించిన ఎంపీటీసీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గండి బాబ్జీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాలకవర్గం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్‌లో మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యులను ఎమ్మెల్యే రమేశ్‌బాబు, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ తదితరులు ఘనంగా సత్కరించారు.

రామచంద్రమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పరిసర 14 గ్రామాల ఆరాధ్య దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి దర్శనాలు, ప్రత్యేక పూజలు ప్రారంభం కానున్నాయి. జాతరకు భారీఎత్తున భక్తులు తరలి రానుండడంతో ప్రత్యేక క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. ఆలయ ముఖద్వారాన్ని పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఉచిత ప్రసాదం, మజ్జిగ, తాగునీరు సమకూర్చుతామని, అన్నసమారాధన ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రి 7 గంటలకు బాణసంచా కాల్పుల పోటీలు, రాత్రి 8 గంటల నుంచి భారీ వేదికలపై ప్రదర్శనలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అమ్మవారి ఆలయ ముఖద్వారానికి పుష్పాలంకరణ

అందరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

పరవాడ, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. ఈ.బోనంగి ఇండస్ట్రియల్ పార్కులోని వెసువియస్ కంపెనీలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నియంత్రణ తదితర వాటిపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రహదారి నిబంధనలు పాటించి రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టు తదితర ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితిలోనూ వాహనాలు ఇవ్వరాదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, యూనిట్ హెడ్ బిశ్వజిత్‌సేన్, హెచ్ఆర్ హెడ్ సీతారాం రెడ్డి, సీనియర్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

డీఆర్ బకాయి విడుదలకు సహకరించాలి

ఏటీవో తారక రామారావును సత్కరిస్తున్న పింఛనుదారుల సంఘం ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సీతమ్మధారలోని సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తారక రామారావును ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. డీఆర్ బకాయిల విడుదలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు, అసోసియేట్ అధ్యక్షుడు ఎంవీఎస్ఎస్ఎస్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఆరుగురు చిన్నారులు ఎంపికైనట్లు పెందుర్తికి చెందిన శారదా అబాకస్ సంస్థ నిర్వాహకురాలు క్రాంతిసుధ తెలిపారు. ఈ నెల 8న స్టీల్ ప్లాంటు సమీప ఉక్కునగర్ క్లబ్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో వీరు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థులను ఆమె అభినందించారు.

ధ్రువపత్రాలు అందుకున్న బాలలతో నిర్వాహకులు

రహదారి నిర్మించి.. వ్యర్థాలు వదిలేశారు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి రత్నగిరినగర్ ప్రధాన మార్గంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. సుజాతనగర్ ప్రధాన రహదారి నుంచి రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఇటీవల అధికారులు బీటీ రహదారి నిర్మించారు. ఈ క్రమంలో కాలువల్లో రాళ్లు, మట్టి వంటివి ఎక్కడికక్కడ పడిపోయాయి. ఈ మార్గంలోని సాయి బాలాజీ టవర్స్ వద్ద కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి నీరు ప్రవహించని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ మార్గంలోని కాలువలను శుభ్రం చేయించాలని నివాసితులు కోరుతున్నారు.

కాలువలో పేరుకుపోయిన మట్టి, రాళ్లు

జిల్లా స్థాయి కోలాటం ప్రదర్శన పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లాస్థాయి మహిళా కోలాటం ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు వీటిని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలను, కళలను కాపాడుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని పలు కోలాటం బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. సర్పంచి శివలంక లక్ష్మి, ఉపసర్పంచి కూండ్రపు శ్రీను, రమణమూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వినతుల స్వీకరణ

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ శంకరరావు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జోనల్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సోమవారం జరిగింది. జోనల్ కమిషనర్ శంకరరావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణరాయపురంలో కాలువలు నిర్మించాలని, ప్రహ్లాదపురంలో కాలువలపై దుకాణాలు ఉన్నందున రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, దొగ్గవానిపాలెంలో వేగనిరోధకాలు వేయాలని, వేపగుంట బీసీ కాలనీలో రహదారులు నిర్మించాలని, శ్రీసాయినగర్‌లో రోడ్లు, కాల్వలు నిర్మించాలని పలువురు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల పక్వాడా

సబ్బవరం, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్ సోమవారం నుంచి స్మార్ట్ మీటర్ల పక్వాడా కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఆధునిక ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ప్రయోజనం గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లను అమర్చడంలో ఏపీఈపీడీసీఎల్ సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని కశింకోట ఆపరేషన్ డివిజన్ ఈఈ పి.మురళీకృష్ణ కోరారు.

'ఏపీఐఐసీకి మా భూములివ్వం'

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం రాయపుర అగ్రహారం గ్రామంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు భూ సర్వే చేపట్టడం తగదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ఏపీఐఐసీ ద్వారా తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తాము భూములిచ్చేందుకు సుముఖంగా లేమని, సర్వే ప్రక్రియ నిలుపుదల చేయాలని అన్నారు. ఈ మేరకు సబ్బవరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ అప్పారావుకు వినతిపత్రం అందించారు. సర్పంచి పిల్లల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ **గొబ్బిళ్ల విద్యాధరి** అన్నారు. ఇంటర్‌నెట్ సురక్షిత దినం పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రాథమిక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కృత్రిమ మేధ వినియోగంలో జాగ్రత్తలు అవసరమని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, వీడియోలు, చిత్రాలు నిర్లక్ష్యంగా అప్‌లోడ్ చేయకూడదని అన్నారు. ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపుల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

ప్రణాళిక విభాగం డైరీ ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం డైరీ, క్యాలెండరును జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. ఈ మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్యల్లేని నగరాన్ని రూపొందించడంలో ప్రణాళిక విభాగం ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి భవనం ప్రణాళిక మేరకు నిర్మించడం ద్వారా అందమైన నగరాన్ని రూపొందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, డీసీపీ కె.వెంకటేశ్వరరావు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, అదనపు కమిషనర్లు నల్లనయ్య, రమణమూర్తి, డీసీపీలు మధుసూదనరావు, రామ్మోహనరావు, అసోసియేషన్ సభ్యుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

వ్యసనాలు, జల్సాలకు బానిసలై మత్తు పదార్థాల విక్రయం

❑ పోలీసులకు చిక్కిన యువతి, ముగ్గురు యువకులు ❑ 18.15 గ్రాముల మెథ్ స్వాధీనం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యసనాలు, జల్సాలకు బానిసలై డబ్బుల కోసం మత్తు పదార్థాలు విక్రయిస్తూ ఒక యువతి, ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ వివరాల ప్రకారం. . బెంగళూరు నుంచి హైదరాబాద్ మీదుగా రాజమహేంద్రవరానికి మెథ్ (మెథంపెటమిన్) అనే మత్తు పదార్థం కారులో తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పట్టణ సీఐ పి.విశ్వం, ఎస్సై వంశీ అలెగ్జాండర్ సోమవారం మధ్యాహ్నం గామన్ వంతెన టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు. దొమ్మేరు వైపు సర్వీసు రోడ్డు వద్దకు విజయవాడ వైపు నుంచి ఓ కారు రాగా రాజమహేంద్రవరానికి చెందిన కొహిరి తేజ, మరొకరు మత్తుపదార్థం కోసం వచ్చి ఆగారు. ఆ సమయంలో దాడి చేయగా వారిద్దరూ పరారయ్యారు. కారులో ఉన్న 18.15 గ్రాముల మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని కాటూరి సూర్యకిషన్(కోలమూరు), ముమ్మిడి విజయలక్ష్మి (విశాఖలోని నాయుడుతోట), నొక్కు మహిదీప్ (అంబేడ్కర్ కాలనీ, కోరుకొండ), ఇసుకపట్ల వివేక్‌వర్ధన్(ధవళేశ్వరం పరిధి రాజవోలు)ను అదుపులోకి తీసుకుని, మూడు చరవాణులు, రూ.600 విలువ చేసే విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు తరలించారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థం విలువ రూ.60 వేల వరకు చెబుతున్నా బయటి మార్కెట్లో రూ. లక్షల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రధాన నిందితుడు సూర్యకిషన్‌పై గతంలో రెండు కేసులు ఉండగా బెయిల్‌పై తిరుగుతున్నాడు. బెంగళూరు, గోవా తదితర ప్రాంతాల్లో గ్రాము మెథ్ రూ.2 వేల లోపు కొనుగోలు చేసి రాజమహేంద్రవరం, తణుకుతో పాటు పరిసర ప్రాంతాల్లో రూ.4 వేల వరకు వీరంతా అమ్ముతుంటారు. మెథ్‌కు బానిసలైన వీరు విద్యార్థులకు అధిక ధరకు అమ్మి జల్సాలు చేస్తుంటారన్నారు. ఒక గ్రాము మత్తు పదార్థం ఒక్కసారి పీలిస్తే మూడు రోజులపాటు ఆ ప్రభావం ఉంటుందన్నారు. వీరు తెచ్చే మత్తు పదార్థాలను తరచూ కొనుగోలు చేసే పది మంది వివరాలు బయటపడ్డాయి. వీరికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు, అవసరమైతే డీ అడిక్షన్ సెంటర్లకు పంపించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని డీఎస్పీ తెలిపారు.

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
E.P. 33/2023 IN O.S. 234/2015
పెదిశెట్టి వెంకట సత్యారావు ...D.Hr.
VS
బుద్ధరాజు సన్యాసిరాజు ...J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **D.Hr.**కు చెల్లించవలసిన అమలు బాకీ **J.Dr.** చెల్లించకపోవుటచే, **J.Dr.** యొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని **10-03-2026 వ తేదీన ఉ॥ గం॥ 10:30 ని॥ నుండి సాయంత్రం 5.00 గంటల లోపు** వేలం వేయిపించాలని పై కోర్టు వారు నిర్ణయించుకున్నారు. కావున వేలం పాటలో పాల్గొనేవారు కోర్టువారి ఇస్తిహార్ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తి వివరములు:

Anakapalli District, Lankalapalem Sub Register, Parawada Mandal, Bharnikam Village, vacant site of extent of 275.33 Sq.Yards covered under S.No. 72 bounded by: **East:** R&B Road leading from Parawada to Anakapalle. **South:** Site belongs to Siruvuri Narayanaraju, **West:** Site belongs to Siruvuri People, **North:** R&B Road leading from Parawada to Anakapalle.

D.Hr. Value : **Rs. 3,00,000/-**
J.Dr. Value : **Not Submitted**
Amin Value : **Rs. 3,00,000/-**
Market Value : **Rs. 2,48,500/-**
EP Claim Amount is **Rs. 4,75,205/-**

P.V. RAMANARAO
ADVOCATE, ANAKAPALLE.
Cell: 9848456859

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు

రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి

తాతా - చిదంబరం గారు

సప్తగిరి - విత్‌లవ్

రేపు రగ్బీ పోటీలకు ఎంపికలు

కొమ్మాది, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో జరగనున్న అండర్ -12 బాలుర, బాలికల రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనే విశాఖ జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియకు చంద్రంపాలెం ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదిక కానుంది. ఈ నెల 11న సాయంత్రం 4 గంటల నుంచి ఎంపికలు జరుగుతాయని జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు లలిత్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 2013, 2014, 2015 సంవత్సరాల్లో పుట్టిన వారై ఉండాలని, ఆధార్ ధ్రువపత్రం అందించాలన్నారు.

ఏ విద్యార్థి నష్టపోకూడదు

పద్మనాభం, న్యూస్‌టుడే: ఏ విద్యార్థి విద్యా సంవత్సరం నష్టపోకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని డీఈవో ఎన్.ప్రేమకుమార్ అన్నారు. దీర్ఘకాలంగా పాఠశాలలకు గైర్హాజరైన విద్యార్థుల చదువును కొనసాగించడానికి వీలుగా పాఠశాల విద్యాశాఖ ఎస్ఎస్‌సీ 30 రోజుల కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మండల వ్యాప్తంగా దీర్ఘకాలంగా పాఠశాలలకు గైర్హాజరైన 14 మంది విద్యార్థులను గుర్తించి పద్మనాభం కస్తూర్బా గాంధీ విద్యాలయం కేటాయించారు. సంబంధిత విద్యార్థుల పురోగతిని డీఈవో సోమవారం పరిశీలించారు. ఎంఈవోలు పి.రమణ, ఎస్.బాబూలాల్, జీసీడీవో శ్రీదేవి, ఎంపీ.కృష్ణకుమార్, ప్రిన్సిపల్ కె.గ్రేసిలిల్లీ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వరాహగిరినగర్ (ఎండాడ)లో డీపాల్ భవనం వద్ద మంచినీటి పైపు లీకై మంచినీరు వృథాగాపోతోంది. – కాలనీవాసులు ✓: పరిశీలించి నీటి వృథాను అరికడతాం. – సురేష్, ఏఈ

?: వివేకానందనగర్ (ఎండాడ) ప్రధాన దారిలో పలుచోట్ల విద్యుద్దీపాలు వెలగక నిత్యం అంధకారం నెలకొంటోంది. – స్థానికుడు ✓:విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపడతాం. – సాయిరాం, ఏఈ

?: పీఎంపాలెంలో బాబా కళాశాల రోడ్డులో శ్మశానవాటికలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. – పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – సాయికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: కృష్ణా లేఅవుట్ (రుషికొండ)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. – వెంకట్రావు ✓: త్వరలో తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

వసతిగృహంలో 'పచ్చని సంకల్పం'

మధురవాడ, న్యూస్‌టుడే: సాధారణంగా సెలవు వస్తే ఆటపాటల్లో మునిగిపోయే వయసు వారిది. కానీ దేవాలయం లాంటి తమ వసతిగృహాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచేందుకు పోటీ పడుతున్నారు. ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో పెరటి మొక్కల మధ్య స్వచ్ఛ భారత్ పాటిస్తూ నందనవనంలా తీర్చిదిద్దుతున్నారు ఆ విద్యార్థులు. వార్డెన్ ప్రోత్సాహంతో పెరటి మొక్కల పెంపకాన్ని ఇష్టంగా మలుచుకున్నారు. దీంతో అక్కడ అడుగు పెడితే పచ్చని మొక్కలు స్వాగతం పలుకుతాయి. ఇదంతా మధురవాడ ప్రభుత్వ బీసీ బాలుర సంక్షేమ వసతిగృహంలో కనిపిస్తుంది.

మధురవాడ బీసీ సంక్షేమ బాలుర వసతిగృహంలో పెరటి తోటను సంరక్షిస్తున్న విద్యార్థులు

✦ భవనం ప్రధాన గేటు నుంచి లోపలకు అడుగు పెట్టిన వెంటనే ప్రాంగణంలో ఇరువైపులా పచ్చదనంతో వివిధ రకాల మొక్కలు కనువిందు చేస్తున్నాయి. కూరగాయలు, పండ్లతో పాటు అరటి చెట్లు, పూలు, క్వార్టన్ మొక్కలతో పెరటి తోట అందంగా కనిపిస్తుంది. ప్రతి ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో విద్యార్థులు కొంత సమయం మొక్కల సంరక్షణకు కేటాయిస్తున్నారు. చెట్లకు నీరు పోయడం, కలుపు మొక్కలు తొలగించడం, చెట్ల మొదళ్లలో పాదులు పెంపకం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం టమాటా, అరటి, దానిమ్మ, వంకాయ, జామ తదితర చెట్లు ఫలాలు అందిస్తున్నాయి.

✦ **విద్యార్థులకు మొక్కల దత్తత..:** విద్యార్థులకు ఒక్కో మొక్కను దత్తత ఇచ్చి వాటిని పెంచేలా వార్డెన్ రమేష్ ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పెరటి తోట పెంపకంలో భాగస్వాములవుతున్నారు. ఫలితంగా వసతిగృహం ఆవరణం నందనవనాన్ని తలపిస్తోంది. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి పర్యావరణం, ప్రకృతి సమతుల్యత పట్ల అవగాహన కల్పిస్తే ఆరోగ్యకర సమాజం సాధ్యమవుతుంది. తోటల పెంపకం ద్వారా పర్యావరణంపై ఆసక్తి పెరగడంతో పాటు శ్రమ విలువ తెలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

● **ప్రకృతిని ప్రేమించేలా..:** విద్యార్థులు చిన్ననాటి నుంచి ప్రకృతిని గౌరవించడం నేర్చుకోవాలి. వసతి గృహం ఆవరణలో వారు పెంచుతున్న పెరటి తోట వారిలో మానసిక ఉల్లాసాన్ని

నింపడమే కాకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతుంది. అందుకే మొక్కల పెంపకం పట్ల వారు శ్రద్ధ కనబరిచేలా ప్రోత్సహిస్తున్నాం. – ఎస్.రమేష్ (ప్రభుత్వ బాలుర వసతిగృహం వార్డెన్)

డిజిటల్ మార్కెటింగ్‌పై కార్యశాల

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్‌పై కార్యశాల సోమవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కార్పొరేషన్ పర్యవేక్షణలో యువత, యువ విద్యార్థుల్లో సాంకేతిక వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా 20 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో కెరీర్ కౌన్సిలరు నక్కా సునీల్‌కుమార్, ప్రిన్సిపల్ డా.మురళీకృష్ణ, డైరెక్టర్లు ఎ.చంద్రశేఖర్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు. దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాలలో రిసోర్స్‌పర్సన్ దినేశ్‌కుమార్ సాంకేతిక, వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్ విజయ్ కుమార్, విభాగాధిపతులు శరత్‌కుమార్, శ్రీనాథరాజు, సత్యనారాయణ, ఏవో అశోక్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సహాయకుడు సూర్యనారాయణకు చెక్కు అందిస్తున్న దాతలు

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని డాబాగార్డెన్స్ ప్రాంతానికి చెందిన తాయి సాయిప్రసాద్ రూ.2,01,116, సీతమ్మధార ప్రాంతానికి చెందిన పి.సుబ్రహ్మణ్య శాస్త్రి, శైలజ దంపతులు రూ.లక్ష సోమవారం విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్కు, నగదు రూపంలో ప్రొటోకాల్ విభాగం సీనియర్ సహాయకుడు సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాతకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న దృశ్యం

రూ.28 కోట్లతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్

నేడు ఎమ్మెల్యే శంకుస్థాపన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ సమీపంలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌కు అనుకుని ఉన్న 1.42 ఎకరాల ప్రభుత్వ భూమిలో 'వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్' నిర్మించనున్నారు. రూ.28 కోట్లతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన చేయనున్నారు. బహిరంగ మార్కెట్ ప్రకారం రూ.5 కోట్లు విలువ చేసే ఈ భూమిపై కొందరు కబ్జాదారుల కన్ను పడింది. దీంతో జిల్లా 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ, జీవీఎంసీ యంత్రాంగం స్థలాన్ని కబ్జా నుంచి విముక్తి చేసి 'వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్' భవన నిర్మాణానికి కేటాయించారు. ఈ నేపథ్యంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణానికి కేటాయించిన స్థలం ఇదే..

కల్యాణోత్సవాల విజయవంతానికి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో రాజు

పద్మనాభం, న్యూస్‌టుడే: శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఈవో వీవీఎస్.రాజు కోరారు. ఈ నెల 26 నుంచి మార్చి 4 వరకు జరగనున్న స్వామి వారి కల్యాణోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై కొండ దిగువ ఉన్న కుంతీమాధవ స్వామి ఆలయంలో ఈవో నేతృత్వంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఏర్పాట్లపై చర్చించారు. 26న పట్టు బంగారం తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఎంపీపీ కె.రాంబాబు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె.నగేష్‌కుమార్, కె.ఎర్రయ్యదు, టి.పద్మ, ఎం.సన్నిబాబు, నారాయణరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

వీబీ జీ రామ్‌జీతో ఉపాధికి భరోసా

ఆనందపురం, న్యూస్‌టుడే: వీబీ-జీ రామ్‌జీ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతు, కూలీలకు మరింత ఉపాధి లభించనుందని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్‌స్వామి అన్నారు. సోమవారం ఆనందపురం మండలం బంటుబిల్లి వారి కల్లాలు రోడ్డులో భీమిలి నియోజకవర్గం భాజపా కిసాన్ మోర్చా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వీబీ-జీరామ్‌జీ పథకం ద్వారా 125 పని రోజులు లభిస్తాయన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, జిల్లా భాజపా అధ్యక్షుడు ఎం.ఎన్.పరశురామరాజు, కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి అప్పలఉమామహేశ్వరరావు, పొట్నూరు కృష్ణారావు, జీరు కైలాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా భాజపా, కిసాన్ మోర్చా నాయకులు

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

పీఎంపాలెం, సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రం అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సింహాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు స్వీకరించిన జె.వెంకటరావు సోమవారం గంటాను ఎంవీపీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంటా ఈవోకు పలు సూచనలు చేశారు. సింహాచలం క్షేత్రాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వేద పండితులు గంటాను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో వెంకటరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో తిరుమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గంటాకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో వెంకటరావు

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఆనందపురం, న్యూస్‌టుడే: బంటుబిల్లి వారి కల్లాలు పంచాయతీలో రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులతో వేయనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బంటుబిల్లి గోవిందరావు, వేములవలస పీఏసీఎస్ ఛైర్మన్ రౌతు నాగరాజు, కోరాడ అమ్మత రాంబాబు, కోన శ్రీను, గుడిలోవ ఛానల్ కాలువ ఛైర్మన్ కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు.

యువతికి ఆర్థిక తోడ్పాటు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు గాయపడ్డ యువతికి సోమవారం భీమిలికి చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) రూ.10 వేల నగదుతో పాటు నిత్యావసరాలను అందించారు. భీమిలి తోటవీధికి చెందిన కర్రి అనిత అనే యువతి తాను పని చేస్తున్న దుకాణంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆమె వేదికన్ను గుర్తించిన ఫాబ్ ప్రతినిధులు కొల్లి సన్ని, ముసునూరి సూర్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధితురాలికి వితరణ చేశారు.

భీమిలిలో ఆకట్టుకున్న కళాజాత

భీమునిపట్నం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలోకి చేరిన తల్లిదండ్రులను పిల్లలు ప్రేమాభిమానాలతో సంరక్షించాలని కోరుతూ విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమాజాన్ని చైతన్య పరుస్తూ భీమిలిలో సోమవారం కళాజాతను ప్రదర్శించారు. ఎస్.కె.రూరల్ మీడియా ఆధ్వర్యంలో కళాకారుల బృందం వి.సతీష్‌కుమార్, నూకరాజు, సాయికుమార్ ఆధ్వర్యంలో స్థానిక గంటస్తంభం కూడలి వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు.

నవోదయ ఘటనపై విచారణ జరపాలి

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాదిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన విద్యార్థుల అస్వస్థత ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి ఒ.జగన్ నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం సంబంధిత విద్యాలయాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శేఖర్, ఉపాధ్యక్షుడు అభిషేక్, కంజీర తదితరులు పాల్గొన్నారు.

జోన్-2 పీజీఆర్ఎస్‌కు 17 వినతులు

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ జోన్-2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి 17 వినతులు జెడ్సీ ఒ.అయ్యప్పనాయుడు స్వీకరించారు. పీఎంపాలెం ఆటోనిస్టాండ్ సమీపంలోని యోగాభిమాన్యకు మరింతగా అభివృద్ధి చేయాలని అసోసియేషన్ కార్యదర్శి డి.అరుణ్‌కుమార్, కొమ్మాది స్వయంకృషినగర్ రోడ్డు నిర్మాణ సమస్యను పరిష్కరించాలని స్థానికులు టి.శారదాతో కలిసి సీపీఎం నాయకులు డి.అప్పలరాజు, ఏడో వార్డు ఎన్టీఆర్ హుద్‌హుద్ కాలనీలో తాగునీటి సరఫరా, 8వ వార్డు మిధిలాపురి వుడా కాలనీలో అసంపూర్తి కాలువల పనులు పూర్తి చేయాలని ఆర్.రవికుమార్, ఎండాడ బీసీ కాలనీలో 3వ వీధిలో కాలువలు, రోడ్లకు మరమ్మతులు కోసం పి.గంగమ్మ, నగరంపాలెం దరి ఆదిత్యనగర్‌లో రోడ్డు నిర్మించాలని ఎం.వెంకట్రావు, సాయిరాం కాలనీలో కొత్తగా వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఎం.పాపారావు తదితరులు వినతులు అందించారు.

✦ మధురవాడ జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి పలు విభాగాల అధికారులు డుమ్మా కొట్టారు. వారంలో ఒక రోజు జరిగే ఈ ప్రక్రియలో కనీసం రెండు గంటలు కూర్చోకపోవడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా వినతుల సత్వర పరిష్కారానికి కృషి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. భీమిలి జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భీమిలి జోన్ పరిధిలోని ఐదు నుంచి నాలుగు వార్డుల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తాగునీటి సరఫరాతో పాటు రోడ్లు, కాలువల వంటి సమస్యలపై వస్తున్న వినతులను స్వయంగా పరిశీలించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులులేకుండా చూడాలని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ టి.నాగేంద్రకుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గంటా, చిత్రంలో జెడ్సీ టి.నాగేంద్రకుమార్

✦ నేపథ్యంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి ఈత పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన తగరపువలసకు చెందిన దివ్యాంగుడు సత్యనారాయణను ఎమ్మెల్యే గంటా సత్కరించారు. కూటమి నాయకులు జి.నూకరాజు, ఎస్.జోగారావు, కె.సునీత, జి.నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జీవీఎంసీ రెండో వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బివానిపేట, దొరతోట, డెక్కతిపాలెం, సంగివలస, రాజలింగంపేట, కుమ్మరివీధి, తదితర ప్రాంతాల్లో రూ.4.15 కోట్ల నిధులతో రోడ్లు, కాలువలు నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, జోనల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ఈఈ వెంకటవాసు, ఏఈ సురేశ్, నాయకులు కొప్పల రమేశ్, తమ్మిన సూరిబాబు, పాసి నర్సింగరావు, సబ్బి రామునాయుడు పాల్గొన్నారు.

విద్యాలయమా.. మురుగు నిలయమా!

కొమ్మాది నవోదయలో ఎక్కడికక్కడ అపరిశుభ్రత

మధురవాడ, న్యూస్‌టుడే: కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. విద్యార్థులు వాడుతున్న నీరు కలుషితం కావడమే కాకుండా, ప్రాంగణంలో ఎక్కడ చూసినా మురుగు నిల్వలు ఆందోళనకరంగా మారాయి. ఇక్కడ విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జీవీఎంసీ మధురవాడ జోన్ జెడ్సీ ఒ.అయ్యప్పనాయుడు ఆదేశాలతో సహాయ వైద్యాధికారి రాజారవికుమార్ ఆదివారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ క్రమంలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. విద్యార్థుల వాడుక నీరు నిల్వ ఉండే భూగర్భ ట్యాంకులో నీరు పూర్తిగా ఎరుపు రంగులోకి మారి బురదమయంగా దర్శనమిచ్చింది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటం, ఎప్పటికప్పుడు ట్యాంకు శుభ్రం చేయకపోవడం ఈ పరిస్థితికి

విద్యాలయంలో కాలువలో నిలిచిన మురుగు వ్యర్థాలు

భూగర్భ ట్యాంకు నుంచి బురదనీటిని బయటకు తోడుతున్న జీవీఎంసీ సిబ్బంది

కారణమని అధికారులు భావిస్తున్నారు. ఈ నీటిని ఎలా వినియోగిస్తున్నారని విద్యాలయం నిర్వాహకులను జీవీఎంసీ అధికారులు ప్రశ్నించినా వారి నుంచి సరైన సమాధానాలు రాకపోవడం గమనార్హం. దీంతో తక్షణమే స్పందించి మోటారు సాయంతో కలుషిత నీటిని బయటకు తోడించారు. అనంతరం ట్యాంకును బ్లీచింగ్‌తో శుభ్రపరిచారు. బురదనీటితో స్నానాలు చేయడం వల్ల విద్యార్థులు చర్మవ్యాధుల బారినపడే

✦ **ఆందోళనలో తల్లిదండ్రులు..:** విద్యాలయంలో అధ్వాన నిర్వహణ, అపరిశుద్ధ్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడటంతో తమ పిల్లలకు ఏం జరిగిందోనని భయంతో పలువురు విద్యాలయానికి విచ్చేసి ఆరా తీస్తున్నారు. ఈ విషయంలో నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, సమస్యలు మెరుగుపర్చాలని కోరుతున్నారు. త్వరలో జరగనున్న పది, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతున్న వేళ ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం విద్యార్థులను కుంగదీస్తోంది.

ప్రమాదం ఉందని వైద్యాధికారి పేర్కొన్నారు.

✦ కేవలం నీరే కాకుండా విద్యాలయ వాతావరణం కూడా అత్యంత అధ్వానంగా తయారైంది. విద్యార్థులు భోజనం చేసే చోట కాలువలు పూడికలతో నిండుకుని మురుగునీరు నిలిచిపోయింది. అలాగే వసతి సముదాయాల సమీపంలోనూ ఇదే పరిస్థితి. ఇప్పటికే ఒక విద్యార్థిలో మలేరియా లక్షణాలు బయటపడ్డాయి. ఎక్కడికక్కడ నిలిచిన నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో శుభ్రత చర్యలు పక్కన పెట్టి దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారని తెలుస్తోంది. వందలాది మంది ఉండే విద్యాలయంలో నిర్వహణ గాలికొదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలి

సింహాచలం, న్యూస్‌టుడే: దేవస్థానంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి రాబోయే రోజుల్లో జరగబోయే ఉత్సవాలను విజయవంతం చేయాలని సింహాచలం ఈవో జె.వెంకటరావు సూచించారు. సోమవారం ఆయన కొండ దిగువన పరిపాలన భవనంలో దేవస్థానం విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 20న జరగబోయే చందనోత్సవానికి ఇప్పటి నుంచే సన్నాహాలు చేయాలన్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, తాత్కాలిక షెడ్ల నిర్మాణం వంటివి సకాలంలో పూర్తి చేయాలన్నారు. దేవస్థానం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, ప్రసాదం పంపిణీలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఆలయ భద్రత, భక్తులకు రవాణా సదుపాయాలు వంటి అంశాలపై సమీక్షించారు. ఉద్యోగులంతా సమన్వయంతో కలిసికట్టుగా పని చేస్తే ఉత్సవాలు విజయవంతంగా జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూపరిరక్షణ విభాగం ఎస్‌డీసీ గీతాంజలి, డిప్యూటీ ఈవో రాధ, ఏఈవోలు రమణమూర్తి, తిరుమలేశ్వరరావు, పిళ్లా శ్రీనివాసరావు, ఈఈలు సీహెచ్.రమణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విభాగాధిపతులతో సమావేశమైన ఈవో వెంకటరావు

పది విద్యార్థులకు రెసిడెన్షియల్ శిక్షణ

కొమ్మాది, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి రెసిడెన్షియల్ తరహాలో 30 రోజుల ప్రత్యేక శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చినగదిలి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-1) సీహెచ్ రవీంద్రబాబు అన్నారు. మండలం పరిధిలో 3 కేంద్రాల్లో మార్చి 10వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఎంపీయూపీ పాఠశాల (సింహాచలం), ఏపీటీడబ్ల్యూ గురుకులం (శ్రీకృష్ణాపురం), ఏపీటీడబ్ల్యూఆర్ ఉన్నత పాఠశాల (మారికవలస) కేంద్రాలను ఎంపిక చేశామని, ఒక్కో కేంద్రానికి 30 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామన్నారు. వీరికి సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇచ్చేందుకు ఉన్నత

మారికవలస ఏపీడబ్ల్యూఆర్ పాఠశాలలో శిక్షణ తరగతుల్లో విద్యార్థులు

పాఠశాలల నుంచి 7 మంది ఉపాధ్యాయులను, యోగా, వ్యాయామం కోసం ముగ్గురు పీఈటీలను నియమించామన్నారు. రెసిడెన్షియల్ శిక్షణ తీసుకుంటున్న వారికి భోజన సౌకర్యం, వసతి ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ సమకూరుస్తుందన్నారు.

త్వరితగతిన యూఎఫ్ సర్వే పూర్తి చేయాలి

సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో రూపేష్

పద్మనాభం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ (యూఎఫ్) సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీవో కింతాడ రూపేష్ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. మద్ది గ్రామంలో సర్వే ప్రక్రియను సోమవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా 17,072 కుటుంబాలు ఉండగా 8,992 కుటుంబాలకు సర్వే పూర్తయిందన్నారు. కృష్ణాపురం పంచాయతీ పరిధిలో శతశాతం సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన పంచాయతీలు సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఆర్‌కే.నాయుడు, గ్రామ కార్యదర్శి పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

సంగివలస(తగరపువలస), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నుంచి నగరానికి ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్సు ప్రమాదవశాత్తు తగరపువలస జాతీయరహదారిపై సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. తగరపువలస కూడలి దాటాక సంగివలస చెరువు సమీపంలో రోడ్డు మధ్య డివైడర్‌పైకి దూసుకెళ్లింది. డ్రైవర్‌కి నిద్ర రావడంతోనే ఇలా జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇందులో డ్రైవరు, మరో ఇద్దరికి చిన్నపాటి గాయాలైనట్లు పోలీసులు చెప్పారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సు మధ్యలో ఆగిపోవడంతో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఫ్లైఓవర్‌పై నుంచి కింద పడితే ఊహించని నష్టం జరిగేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. భీమిలి సీఐ తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తగరపువలస జాతీయరహదారిపై ప్రమాదానికి గురైన బస్సు

స్కూల్ బస్సును ఢీకొట్టిన కారు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: విశాఖ నుంచి విజయనగరం వెళ్లే మార్గంలో తాళ్లవలస జాతీయరహదారి సర్వీసురోడ్డులో ముందువెళ్తున్న ఓ ప్రైవేటు పాఠశాల బస్సును కారు సోమవారం ఉదయం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం, బస్సు వెనుక భాగం దెబ్బతిన్నాయి. ప్రమాద సమయంలో బస్సులో ఎక్కువ మంది విద్యార్థులు లేరు. వెనుక కూడా ఎవరూ కూర్చోకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. దీనిపై ఇంకా ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు కాలేదని పోలీసులు చెప్పారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: సంగివలస వద్ద జాతీయరహదారి సర్వీసురోడ్డులో గుర్తుతెలియని ఆటో ఢీకొని అర్జున్‌రావు (35) అనే ద్విచక్రవాహనదారుడు సోమవారం గాయపడినట్లు భీమిలి పోలీసులు చెప్పారు. క్షతగాత్రుడు సమీపంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు వాసవీమాత ఆలయ వార్షికోత్సవం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం కూడలి సమీపంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 108 కలశాల పవిత్ర జలాలతో అభిషేకం, 108 జంటల చేత కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఉంటుందన్నారు.

PUBLIC NOTICE

My client Sri. Bhandari Arvind S/o. Munnilal, residing at D.No. 18-95-3/20, Kotha Salipeta, Sambhav Towers, Maharanipeta, Visakhapatnam (Urban) Visakhapatnam-530002.
My client instructed me to issue this general notice informing the public that, My client intends to purchase the Schedule property from Smt. Chundi Madhuri @ Mandava Madhuri.
She acquired the property under a Regd. Sale Deed vide Doc. No.447/1995 dated 17-02-1995 Registered at SRO Madhurawada from Sri. Chettupalli Appala Raju and 27 others rep by their GPA Holder Sri. Upplapati Kasi Viswanadha Rao and ever since she has been uninterrupted possession and enjoyment of the property.
Hence any person having objections, claim, interest over the below said property may inform me or my client within 10 days from the date of this publication, failing which, my client will treat that there are no objections and proceed with the sale transaction.

SCHEDULE OF THE PROPERTY

All that vacant site measuring an extent of 534 Sq.yds or 444.99 Sq.mts. bearing Plot No. 63, 64 in the Layout approved by VUDA vide B.L.P.No. 22/94 and L.P.No. 19/94, covered by S.No. 66/1G, 66/1M, 66/1N of Yendada Village and Panchayat, Chinagadila Mandal, Visakhapatnam District and bounded by: **Boundaries of the Site: East:** 33 Feet Wide Road, **South:** Plot No. 65, **West:** Plot Nos. 51,52, **North:** Plot No.62

B. ANANTHA LAKSHMI, ADVOCATE
Opp. Sowndarya Shoppee, Carshed Jn., Madhurawada, Visakhapatnam-41, **Mobile: 9963234888**

(c) eenadu

విశాఖ తూర్పు

కార్మిక సంఘాల ర్యాలీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ అన్నారు. ఈ నెల 12న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి చేపట్టిన ద్విచక్రవాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్రం స్టీల్‌ప్లాంటును ప్రయివేటీకరించి, విలువైన ఆస్తులను ప్రయివేటు వ్యక్తుల పరం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఆయా విధానాలకు వ్యతిరేకంగా చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు అంబేడ్కర్‌నగర్, మయూరినగర్‌లలో కాలువలు శుభ్రం చేయడంలేదు. దోమలు వృద్ధి చెంది ఇబ్బంది పడుతున్నాం. – రామారావు, అంబేడ్కర్ నగర్ ✓: సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగిస్తాం. – అబ్దుల్ మీరా, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు హెచ్‌బీకాలనీ సింహాద్రిపురంకాలనీ ప్రాంతం కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసనతోపాటు దోమలు వృద్ధి చెందాయి. – మన్మథరావు, సింహాద్రిపురం. ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: పదో వార్డు రవీంద్రనగర్ కెనరా బ్యాంకు వెనుక వీధిలో కాలువలు శిథిలమయ్యాయి. మురుగు పారుదలగాక దోమలు వృద్ధి చెందుతున్నాయి. – కన్నాం గణపతిరావు, ఎస్ఐజీనగర్. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – చంద్రమౌళి, డీఈ

సుందర్‌నగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: వివేకానందనగర్ సంపత్‌వినాయక ఆలయానికి ఎదురుగా పార్కుగోడకు ఆనుకుని వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అక్కడ మలుపు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – కాయి రమణ, సుందర్‌నగర్. ✓: వాహనాల యజమానులకు అవగాహన కల్పించి పార్కింగ్ చేయకుండా చూస్తాం. – ధర్మేంద్ర, ట్రాఫిక్ ఎస్సై

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు మంగాపురంకాలనీ రహదారిపై వ్యర్థాలు ఉన్నాయని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పాత డెయిరీ ఫారం కూడలిలో ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడంతో వాహనచోదకులు ఇష్టారీతిన వెళ్తున్నారని సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర స్పందించారు. సిబ్బందిని నియమించి సమస్య లేకుండా చూశారు.

వచ్చారా మధ్యదారిలోకి.. వెళతారు యమపురికి..!

హనుమంతువాక నుంచి అడివివరం వరకు బీఆర్టీఎస్ మధ్య మార్గం ప్రమాదభరితంగా మారింది. ఈ మార్గంలో బస్సులు తప్ప ఇతర వాహనాలకు అనుమతి లేదు. ఒక వేళ వెళ్తే రూ.2వేల అపరాధ రుసుం వసూలు చేయాలి. అయితే ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో మధ్యదారిలో వాహనాలు అతివేగంతో పరుగులు తీస్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు పాదచారులు, వాహనచోదకులు ప్రాణాలు కోల్పోతున్నారు. – ఆరిలోవ, న్యూస్‌టుడే

బీఆర్టీఎస్ రోడ్డులో తరచూ ప్రమాదాలు
ఏడాదిలో ఆరుగురు మృత్యువాత

■ **ఇటీవలి ఘటనలు:** ★ శనివారం బీఆర్టీఎస్ మధ్య మార్గంలో వేగంగా వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. కారు డ్రైవరు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ★ గతేడాది ఇంజినీరింగ్ విద్యార్థి ద్విచక్రవాహనంపై అతి వేగంగా వెళ్తూ ముడసర్లోవ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టి మృతి చెందాడు. ★ కేంద్ర కారాగారం ఎదురుగా బీఆర్టీఎస్ మధ్య మార్గంలో ఓ ద్విచక్ర వాహన చోదకుడు అతి వేగంగా వెళ్తూ రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టాడు. ఆమె ప్రమాద స్థలంలోనే చనిపోగా, చోదకునికి తీవ్ర గాయాలయ్యాయి. ★ ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి హెల్త్‌సిటీ వద్ద రోడ్డు దాటుతుండగా మధ్యమార్గంలో అతి వేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతో చనిపోయారు.

■ **వేగంగా దూసుకెళ్తూ..** గత ఏడాది బీఆర్టీఎస్ రహదారిలో జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. తొందరగా వెళ్లాలన్న ఆతృతతో వాహనదారులు మధ్య మార్గం ఎంచుకుంటున్నారు. అతి వేగంగా వెళ్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కుటుంబీకులకు తీవ్ర ఆవేదన మిగులుస్తున్నారు.

చినగదిలి బీఆర్టీఎస్ మధ్య మార్గంలో వెళ్తున్న కార్లు

■ **కారణాలు ఇవీ..:** ★ హనుమంతువాక నుంచి ధారపాలెం వరకు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం. ★ ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లేకపోవడం. ★ గత ఏడాది నుంచి ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోవడం. ★ ఎన్ఏడీ, ఎయిర్‌పోర్టు, గాజువాక తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు విజయనగరం, శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాల నుంచి వస్తున్న వాహనదారులు వేగంగా దూసుకెళ్లడం.

■ **బారికేడ్లతో మూసివేస్తున్నాం:** బీఆర్టీఎస్ మధ్యమార్గంలో ఇతర వాహనాలు వెళ్తుండటంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. జనవరి నుంచి రాత్రి సమయంలో మధ్య రోడ్డును బారికేడ్లతో మూసివేస్తున్నాం. పగలు పోలీసుల పర్యవేక్షణ పెంచుతాం. మధ్య రోడ్డులో వెళ్లే ఇతర వాహనాలకు రూ.2వేల జరిమానా విధిస్తాం. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. – హెచ్.మల్లేశ్వరరావు, ఆరిలోవ సీఐ

రూ.69లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డులో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భూమిపూజ చేశారు. సుమారు రూ. 69 లక్షల వ్యయంతో అంబేడ్కర్‌కాలనీ, రజకవీధి, హెచ్‌బీకాలనీ ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు, తారు రోడ్లు, గెడ్డలకు రక్షణ గోడలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. తెదేపా నాయకులు పల్లా ఉమారాణి, ముగడ వాసు, కార్పొరేటర్ ఎం.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

జీవ వైవిధ్య పరిరక్షణకు కృషి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం అన్నారు. సోమవారం ఎంవీపీకాలనీ సమతా డిగ్రీకళాశాలలో జీవ వైవిధ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ హరిత సైనికులుగా మారాలని కోరారు. అడవులను సంరక్షించాలని, వన్య ప్రాణులను కాపాడాలని సూచించారు. అనంతరం కార్యక్రమంపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ సరాబంది, వైస్ ప్రిన్సిపల్ శిల్ప, అధ్యాపకులు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అన్నారు. ఇంటర్‌నెట్ సురక్షిత దినం పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రాథమిక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కృత్రిమ మేధ వినియోగంలో జాగ్రత్తలు అవసరమని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, వీడియోలు, చిత్రాలు నిర్లక్ష్యంగా అప్‌లోడ్ చేయకూడదని అన్నారు. ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపుల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

నాయకత్వ లక్షణాలతో ఉన్నతావకాశాలు

విద్యార్థులతో ఐఐపీఎం డైరెక్టర్ ఎస్.పి.రవీంద్ర తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకుని భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఐఐపీఎం డీన్, డైరెక్టర్ ఎస్.పి.రవీంద్ర సూచించారు. సోమవారం ఎంవీపీకాలనీలోని కళాశాలలో విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారడం, స్టార్టప్‌లు ప్రారంభించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్టార్టప్స్‌లో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధతోపాటు, సాంకేతిక మార్పులను అందిపుచ్చుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని కోరారు. డైరెక్టర్ జనరల్ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానం.. ఆరోగ్య నగరి కాలువలు

ఆరిలోవ ఆరోగ్య నగరం (హెల్త్‌సిటీ)లోని కాలువలు వ్యర్థాలతో నిండిపోయి మురుగు నిలిచిపోయింది. దీంతో కాలువలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోయాయి. ఆసుపత్రుల నుంచి వచ్చే వ్యర్థాలను సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా పారిశుద్ధ్య అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.
– ఆరిలోవ, న్యూస్‌టుడే

మరుగుదొడ్డికి చేరుకునే దారేది?

పాతడెయిరీఫారం కూడలి నాటుకోళ్ల సంతకు ఎదురుగా ఉన్న సామాజిక మరుగుదొడ్డికి స్థానికులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ రహదారిని ఆక్రమించి అద్దె వాహనాలు, భూగర్భ కేబుల్ బండిల్స్ పెట్టేశారు. దీంతో చాలా మంది రహదారి పక్కనే మల,మూత్ర విసర్జన చేస్తున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రణాళిక విభాగ అధికారులు స్పందించి ఆ ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేయకుండా నిలువరించాలని స్థానికులు కోరుతున్నారు.
– ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే

ఇక్కడ.. జాగ్రత్తగా వెళ్లండి..!

కైలాసగిరిపైకి వెళ్లే రహదారిపై వేసిన బీటీ లేయర్ పలుచోట్ల లేచిపోయింది. రాత్రుళ్లు ఈ మార్గంలో విద్యుత్తు వెలుగులు లేకపోవడంతో పలుమార్లు ద్విచక్రవాహన చోదకులు పడిపోతున్నారు. దీంతో అధికారులు అక్కడ ఎర్రటి వస్త్రం ఏర్పాటు చేశారు. అయినా ప్రమాదాలు ఆగడం లేదు. తక్షణం రోడ్డును బాగు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.
– విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

వస్తే ఒకేసారి... లేదంటే అరగంటకోసారి..!

పెదవాల్తేరు రవీంద్రనగర్ చివరి బస్‌స్టాప్‌నకు వస్తే ఒకేసారి ఒకదాని వెనుక ఒక ఆర్టీసీ బస్సు వస్తోంది. లేదంటే అరగంటైనా రావడం లేదు. ఉదయం 8 నుంచి 10గంటల మధ్యలో ఈ విధంగా బస్సులు సమయపాలన లేకుండా వస్తుండటంతో చిరుద్యోగులు, విద్యార్థులు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సుల సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

కల్వర్టు బాగుంది..పూడిక తొలగనంది..!

జాతీయ రహదారి ఇసుకతోట పెట్రోల్ బంకు గెడ్డ వద్ద ఇటీవల నూతనంగా కల్వర్టు నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉంది. కల్వర్టు నిర్మించిన గెడ్డలో పూడిక తొలగించకుండా వదిలేశారు. నెలల తరబడి నిల్వ ఉండిపోవడంతో కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.
– మద్దిలపాలెం, న్యూస్‌టుడే

నేడు ఉద్యోగ మేళా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధికారి చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గాజువాక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9 గంటలకు మేళా ప్రారంభమవుతుందన్నారు. 15 ప్రముఖ కంపెనీలు పాల్గొని 1000 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తాయన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన విద్యార్థులు అర్హులన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, డిప్లమో అభ్యర్థులకు ఏడాదికి రూ.1.8 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖ, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

గ్రంథాలయం అభివృద్ధికి వితరణ

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: వార్డులో గ్రంథాలయం అభివృద్ధికి 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ తన నెలవారీ జీతాన్ని వితరణగా ఇచ్చారు. 20నెలల వేతనానికి సంబంధించి రూ.1.20 లక్షల చెక్కును ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా శ్రీకృష్ణ యువజన సంఘం, పీతలవానిపాలెం గ్రామ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 99.25శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 5614మందికి 5572(99.25శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు. ఉదయం 76 కేంద్రాలు, మధ్యాహ్నం 78 కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు జరిగాయన్నారు. నగరంలోని పలు కేంద్రాలను తనిఖీ చేసినట్టు పేర్కొన్నారు.

ప్రణాళిక విభాగం దైనందిని ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం డైరీ, క్యాలెండరును జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. ఈ మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్యల్లేని నగరాన్ని రూపొందించడంలో ప్రణాళిక విభాగం ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి భవనం ప్రణాళిక మేరకు నిర్మించడం ద్వారా అందమైన నగరాన్ని రూపొందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, డీసీపీ కె.వెంకటేశ్వరరావు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, అదనపు కమిషనర్లు నల్లనయ్య, రమణమూర్తి, డీసీపీలు మధుసూదనరావు, రామ్మోహనరావు, అసోసియేషన్ సభ్యుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

ఆకట్టుకున్న పౌరాణిక పద్యనాటకాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కళలను బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. సోమవారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పౌరాణిక పద్యనాటక ఘట్టాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కళాకారులకు పుట్టినిల్లు వంటిందన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన పలువురు కళాకారులు దుర్యోధనుడు, అర్జునుడు, భీముడు, సత్యహరిశ్చంద్రుడి పాత్రలను సమర్థంగా పోషించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. అనంతరం నిర్వాహకులు పలువురు కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో వంకాయల మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను సత్కరిస్తున్న జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య తదితరులు

విరిగిన పరికరాలు.. కానరాని పచ్చదనం..!

నియోజకవర్గంలోని పార్కుల దుస్థితిది

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జీవీఎంసీ ఏర్పాటు చేసిన పలు పార్కులు నిర్వహణ లేక కళా విహీనంగా మారుతున్నాయి. ఎంవీపీకాలనీ సమతా కళాశాల కూడలి సమీపంలోని ఎలిఫెంట్ పార్కులో చిన్నారుల ఆట పరికరాలు విరిగిపోయాయి. ఏనుగు బొమ్మ దుమ్ము పట్టి అధ్వానంగా ఉంది. పార్కులో వ్యర్థాలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. 15వ వార్డులోని ఉక్కు కళావేదిక పార్కుకు ప్రహరీ లేదు. దీంతో రాత్రుళ్లు ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. సీఎంఆర్ ప్రాథమిక పాఠశాల సమీపంలోని అబ్దుల్‌కలాం పార్కులో వాకింగ్ ట్రాక్‌పై టైల్స్ లేచిపోయాయి. పార్కులో గేదెలు కట్టేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట దీపాలు పని చేయడంలేదని పలువురు వాకర్స్ తెలిపారు. రామరాజునగర్ పార్కులో ఆటవస్తువులు, వ్యాయామ పరికరాలు మూలకు చేరాయి. ఈ కారణంగా చిన్నారులు, వాకర్స్ పార్కులకు రావడానికి ఆసక్తి చూపడం లేదని స్థానికులు చెబుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి పార్కుల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎలిఫెంట్ పార్కులో తెగిన ఊయల

రంగు వెలిసిన ఏనుగు బొమ్మ

వీఎంఆర్డీఏ కార్యాలయానికి 11 అర్జీలు

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ఎన్.తేజ్ భరత్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 11 అర్జీలు అందాయి. అందులో ప్రణాళికా విభాగానికి 5, సాంకేతిక విభాగానికి 1, పరిపాలన విభాగానికి 5 వచ్చాయి. నిర్దేశిత కాలపరిమితిలోగా ఫిర్యాదులను పరిష్కరించాలని కమిషనర్ విభాగాధిపతులకు సూచించారు.

అర్జీలను పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

తూర్పు జోన్ కార్యాలయానికి 15 వినతులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: తూర్పు జోన్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జోన్‌కు మొత్తం 15 వినతులు వచ్చాయన్నారు. వాటిలో రెవెన్యూ 2, ప్రజారోగ్యం 1, పట్టణప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 1, యూసీడీకి 1 వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులను కోరారు.

ఆర్థిక అంశాలపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆర్థిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం బ్యాంకు అధికారులు, ఎల్‌డీఎం శ్రీనివాసరావుతో కలిసి లిటరసీ వీక్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు ప్రాముఖ్యత, బాధ్యతాయుత రుణ వినియోగం, డిజిటల్ లావాదేవీల భద్రత, సైబర్ మోసాల నివారణ తదితర అంశాలపై వివరించారు.

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

• 58 ఏళ్ల తరువాత కలయిక • దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికీ ఇప్పటికీ చోటుచేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, దిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ రైతుబజారు పక్కన చేపలబజారు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రామకృష్ణబాబు, కార్పొరేటర్ రామలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జీవీఎంసీ నిధులు రూ.60 లక్షల అంచనా వ్యయంతో చేపల మార్కెట్, అనుసంధాన మార్గంలో సిమెంటు రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు జి.అప్పలనాయుడు, కార్యదర్శి వి.వెంకటరావు, నాయకులు ఎం.రాజేష్, ఒమ్మి పోలారావు, బుడమూరు గోవిందు, ఒమ్మి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు

పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు చేపట్టాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాలు పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు చేయాలని గ్లోబల్ సెమికాన్ నిపుణులు, ఇండియన్ డిజైన్, సెమీకండక్టర్, ప్యాకేజింగ్ అండ్ సిస్ట్స్(ఐడీఎస్‌పీఎస్) ఛైర్మన్ డాక్టర్ రావు తుమ్మల అన్నారు. సోమవారం ఆయన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపాళ్లు, డీన్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు పరిశోధనలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. తయారీ రంగంలో భారత్ కంటే చిన్న దేశాలు ముందుంటున్నాయని, దీనికి కారణాలను వివరిస్తూ భవిష్యత్తులో భారత్ సెమీకండక్టర్ రంగంలో మెరుగైన ప్రగతి చూపడానికి ఉన్న అవకాశాలను వివరించారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూలో పూర్వ విద్యార్థుల సహకారంతో సెమీకండక్టర్ ల్యాబ్, రీసెర్చ్, పీజీ కోర్సులను నిర్వహించడానికి ఇటీవల అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రావు తుమ్మల 'ఎమర్జెన్స్ ఆఫ్ ఇండియన్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ ద రోల్ ఆఫ్ ఎకడమియా' అంశంపై ప్రసంగించారు.

డాక్టర్ రావు తుమ్మలను సత్కరిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, ఆచార్యులు

మాల్ ప్రాక్టీస్ చేస్తూ చిక్కిన విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఎస్.కోట శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ ముగ్గురు విద్యార్థులు చిక్కారు. సోమవారం ఏయూ ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు ఆచార్య పి.వి.లక్ష్మీనారాయణ, గోపాల కృష్ణ కళాశాలను తనిఖీ చేసి చూసిరాతకు పాల్పడుతున్న ముగ్గురు విద్యార్థులను పట్టుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం విషయాన్ని విశ్వవిద్యాలయ అధికారులకు నివేదించినట్లు ఏయూ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

ఏయూ సమాచారం

మాజీ ఫుట్‌బాల్ కోచ్ మృతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం మాజీ ఫుట్‌బాల్ కోచ్ ఎస్.మల్లికార్జునరావు (85) సోమవారం పెదవాల్తేరులోని తన నివాసంలో మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలు ఈనెల 10న విశాఖలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యాయామవిద్య మాజీ సంచాలకులు పి.ఆర్.నారాయణ స్వామి, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయ మోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, పలువురు క్రీడాకారులు నివాళి అర్పించారు.

కృత్రిమ మేధకు అనుగుణంగా మారాల్సిందే..!

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ(మైటీ) శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఇండియా ఏఐ సమ్మిట్ (ఫిబ్రవరి 16-20)కు సన్నాహకంగా, వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ప్రీ ఏఐ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించారు. 'స్థిరత్వం, ఆవిష్కరణ, సామర్థ్యం' అంశంపై విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు చర్చించారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.శశి, ఐఏసీ అధ్యక్షులు ఆచార్య జి.ఎం.జె రాజు, ఆచార్య కె.రామ సుధ, ఆచార్య డి.లలిత భాస్కరి తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ దీపక్ శ్రీనివాస్ మదాల మాట్లాడుతూ విద్యా సంస్థలు కృత్రిమే మేధ(ఏఐ)కు అనుగుణంగా మారాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

కార్యక్రమంలో డాక్టర్ దీపక్ శ్రీనివాస్ మదాల, వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

హిందీ క్విజ్ పోటీల్లో తూ.కో.రైల్వేకి 3వ స్థానం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఇటీవల సికింద్రాబాద్ ఐఆర్ఐఎఫ్ఎంలోని దేశస్థాయిలో నిర్వహించిన అఖిల రైల్ హిందీ క్విజ్-2025 పోటీల్లో తూర్పుకోస్తా రైల్వే బృందానికి 3వ స్థానం లభించినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జోన్ల నుంచి 28 జట్లు 120 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ చూపి జోన్‌కు కీర్తి తెచ్చిన బృందాన్ని రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం రాజ భాషను ప్రోత్సహించడంలో జోన్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గెలుపొందిన రైల్వే బృందాలకు రెల్వే బోర్డు అదనపు మెంబర్ వి.జి భూమా బహుమతులు ప్రదానం చేశారు.

యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది. కీర్తనలు 116:15

ఆదరణ కూడిక

స్నేహశీలి, నిగర్వి, కార్యసాధకుడు, కార్యనిర్వాహకుడు, నిర్మల హృదయుడు, శుద్ధ మనస్కుడు, ప్రముఖ విద్యావేత్త, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా తన సేవలను ప్రారంభించి ప్రొఫెసర్, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్‌గా, అకడమిక్ నిర్వాహకునిగా, ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచిన శ్రీ ఐట్టు గంగారావు గారి ఆకస్మిక మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ.. కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ ప్రొఫెసర్ ఐట్టు గంగారావు గారు
జననం: 13-01-1959 మరణం: 02-02-2026
M.Pharm, Ph.D (India), Ph.D (U.K)
Postdoc (Australia)
Former Registrar: Adikavi Nannaya University Rajahmundry and Principal: Andhra University, Vishakapatnam

ఆదరణ కూడిక: 12-02-2026 గురువారం ఉదయం 10 గంటలకు ఆఫీసర్స్ క్లబ్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం నందు జరుగును.

(c) eenadu

ఇంటి నుంచి వెళ్లిన యువకుడు.. కుటుంబ సభ్యులకు అప్పగింత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి అలిగి వెళ్లిపోయిన యువకుడిని పోలీసులు వెతికి తల్లికి అప్పగించారు. మహారాణిపేట సీఐ దివాకర్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాణిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఎన్.చైతన్య(23) రెండు రోజుల క్రితం తన తల్లి విషయంలో ఇంట్లో గొడవలు జరిగాయి. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు చనిపోతానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో మహారాణిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి గాలించారు. కొన్నిరోజులు తరువాత తిరుపతిలో ఉన్నాడని విషయం తెలుసుకుని పోలీసులు అక్కడకు వెళ్లారు. చైతన్యను నగరానికి తీసుకొచ్చి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి సోమవారం తల్లికి అప్పగించారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

పింఛనుదారుల ఆందోళన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈపీఎస్-95 పింఛనుదారులకు డీఏతో కలిపి కనీస పింఛను రూ.9వేలు పెంచాలని, రైల్వేలో 40శాతం ప్రయాణ రాయితీ కల్పించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.హుస్సేన్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ★ 73వ వార్డులో ఓ దళిత మహిళకు చెందిన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయం వెనుక మార్గం ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఆటంకంగా ఉంది. - శాంతారావు ✓: మరమ్మతులు జరిపిస్తాం. - శ్రీనివాస్, జీవీఎంసీ ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రాజీవనగర్‌లో చెత్త కుండీ వ్యర్థాలతో నిండి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇబ్బందిగా ఉంది. - పి.అప్పారావు ✓: మా సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

తీర ప్రాంతాన్ని పరిరక్షించండి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కోస్తా రాష్ట్రాలను 2026-27 బడ్జెట్‌లో రేర్ ఎర్త్ మినరల్ కారిడార్‌గా గుర్తించడం ద్వారా మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ అన్నారు. రేర్ ఎర్త్ మినరల్ కారిడార్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీని వల్ల మత్స్యవేటపై జీవనం సాగిస్తున్న మత్స్యకారులతో పాటు, సముద్ర జీవవైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

మత్స్యకారులకు అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: చేపల వేటలో 250 మీటర్ల లోతున ఉన్న చేపలను ఏ విధంగా పట్టుకోవాలన్న అంశంపై ఎంపెడా ఆధ్వర్యంలో మత్స్యశాఖ కార్యాలయంలో సోమవారం మత్స్యకారులకు, సంబంధిత బోట్ల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్స్యశాఖ సంయుక్త సంచాలకుడు పి.లక్ష్మణరావు మాట్లాడుతూ చేపల నాణ్యత పెంపు, ఎగుమతిపై కొత్తగా చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టుపై వివరించారు. ఈ కార్యక్రమంలో బోటు ఆపరేటర్ సీహెచ్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడికక్కడ చెత్త వేస్తే చర్యలు

అల్లిపురం, న్యూస్‌టుడే: ఎక్కడికక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు పేర్కొన్నారు. 32, 33, 34 వార్డుల్లో అధికారులతో కలిసి ఆయన సోమవారం పర్యటించారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పర్యవేక్షించాలన్నారు. లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 34వ వార్డులో రోడ్లపై చెత్త వేసిన దుకాణదారులకు అపరాధ రుసుం విధించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నాజీరావు, మీనాకుమారి, కీర్తి పలువురు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ర్యాలీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ అన్నారు. ఈ నెల 12న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి చేపట్టిన ద్విచక్రవాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ కేంద్రం స్టీల్‌ప్లాంటును ప్రయివేటీకరించి, విలువైన ఆస్తులను ప్రయివేటు వ్యక్తుల పరం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఆయా విధానాలకు వ్యతిరేకంగా చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పూర్ణమార్కెట్ (అల్లిపురం), న్యూస్‌టుడే: నగరంలోని వెలంపేట సమీప దుర్గాలమ్మవారి దేవస్థాన జాతర మహోత్సవం పురస్కరించుకుని అమ్మవారు నాగవల్లి దళార్చన అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చోరీ కథ కంచికేనా..

ఆగని చిల్లర దొంగతనాలు..

■ 15 డిసెంబరు 2020 అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిలో కిరాణా వ్యాపారి జలుమూరి బంగార్రాజు ఇంట్లో తాళం పగులగొట్టి బీరువాలోని 1.5 కేజీల వెండి, 45 తులాల బంగారం చోరీ చేశారు. పోలీసుల అంచనా ప్రకారం అప్పట్లో వీటి విలువ సుమారు రూ.12 లక్షలు.

■ 8 జూన్ 2021లో అక్కయ్యపాలెం జగన్నాథపురంలో కె.శ్రీనివాసరావు ఇంటి వెనుక కిటికీలో నుంచి దొంగలు చొరబడి సుమారు 26 తులాల బంగారం, రూ.3.5 లక్షల నగదు దొంగిలించారు. పోలీసుల అంచనా ప్రకారం బంగారం అప్పటి విలువ రూ.5 లక్షలు.

– న్యూస్‌టుడే, గురుద్వారా

నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ చోరీల కేసుల్లో పురోగతి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారుతోంది. ఏళ్లు గడుస్తున్నా ఫలితం శూన్యం. దర్యాప్తులో భాగంగా ఆధారాల సేకరణ పేరుతో పోలీస్ రికార్డులు నిండుతున్నాయే తప్ప దొంగల జాడ మాత్రం కనిపెట్టలేకపోతున్నారు. ఆర్కేల కొండ, అక్కయ్యపాలెం, జగన్నాథపురం ప్రాంతాల్లో రూ.లక్షలు విలువ చేసే బంగారం, వెండి నగల దొంగతనాలు సుమారు మూడు వరకు జరిగాయి. వీటన్నింటిలో ఏ ఒక్క కేసు ఇప్పటివరకు ఛేదించలేదు. బాధితులు పలుమార్లు తమ కేసు ఏమైందని వచ్చి అడుగుతుంటే పోలీసులు ఏదో ఒకటి చెప్పి పంపిస్తున్నారే తప్ప తేల్చడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్రైం పోలీసులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రత్యేక దృష్టిసారించడం లేదనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చోరీల్లో లక్షలాది రూపాయలు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు పోగొట్టుకుని బాధితులు ఆర్థికంగా చితికిపోయారు. తాము కష్టపడి దాచుకున్న సొత్తు ఎప్పుడు తిరిగొస్తుందోనని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

స్టేషన్ పరిధిలో చిల్లర దొంగతనాలు అధికమయ్యాయి. ఇళ్లు, దుకాణాల బయట చిన్నచిన్న వస్తువులు, వాహనాల్లో చమురు ఎత్తుకెళ్లడం వంటివి జోరుగా సాగుతున్నాయి. పాత నేరస్థులు, జైలు నుంచి వచ్చిన వారిపై ఐడీ బృందం నిఘా పెట్టి ఎలాంటి నేరాలు జరగకుండా చూసుకోవాలి. అందుకు భిన్నంగా విధులు నిర్వర్తిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలపై జులుం ప్రదర్శించి దురుసుగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. సాధారణంగా స్టేషన్‌లో ఐదేళ్ల పాటు పని చేసే సిబ్బందికి బదిలీ తప్పనిసరి అయినప్పటికీ ఇక్కడే పాతుకుపోయారు. స్టేషన్ అధికారి కంటే కీలకంగా మారుతున్నారు. ఉన్నతాధికారులు చోరీ ఘటనలపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 45, 55వ వార్డుల్లోని గ్రీన్‌బెల్ట్, జ్ఞానాపురంనగర్, హైవే సర్వీస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు జీవీఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ఇక్కడ రూ.3.6 కోట్లతో చేపట్టిన రెండు సామాజిక భవనాలు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. కార్పొరేటర్లు శశికళ, కూనా హరికా, జెడ్సీ రాము, ఈఈ పద్మావతి, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు పైలా ముత్యాలనాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

మాధవధార, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 47వ వార్డు నుంచి 53వ వార్డుల వరకు పలు ప్రాంతాల్లో కార్మికులతో సోమవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. సమ్మె ద్వారా సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు కూన వెంకటరావు, ఎస్.శ్రావణ్‌కుమార్, రాంబాబు, సంతోష్, సన్యాసిరావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్‌ఎస్‌తో వేగంగా సమస్యల పరిష్కారం

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, చిత్రంలో జెడ్సీ బి.రాము

మాధవధార, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు సులభంగా, వేగంగా పరిష్కారం లభిస్తోందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ ఉత్తర జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో ఆయన పాల్గొని వినతులు స్వీకరించారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు, కుక్కల బెడద, భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం, ఇంటి పన్ను, పింఛను తదితర సమస్యలపై 11 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్సీ బి.రాము, ఈఈ పద్మావతి, ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఏసీపీ తిరుపతిరావు, ఏపీడీఎం పుణ్యవతి, శ్రీనివాస్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన కూరగాయలు విక్రయించాలి

కంచరపాలెం, న్యూస్‌టుడే: రైతుబజారులో నాణ్యమైన కూరగాయలు మాత్రమే విక్రయించాలని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ తెలిపారు. కంచరపాలెం రైతు బజారును సోమవారం ఆయన పరిశీలించారు. అన్ని స్టాల్స్ వద్దకు వెళ్లి కూరగాయలను పరిశీలించారు. అనంతరం టమాటా స్టాక్ అనుకున్న స్థాయిలో ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్, రైతుబజారు ఎస్టేట్ అధికారి పి.జగదీశ్వరరావు తదితరులు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ జేడీ సుధాకర్ తదితరులు

జీవీఎంసీ ఉన్నతాధికారులకు వినతి అందజేస్తున్న కాలనీవాసులు

రోడ్డు నిర్మించాలని వినతి

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు సీతన్న గార్డెన్స్ నుంచి కొలిగానగర్ వెళ్లే మార్గంలో తారు రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేయడానికి ప్రతి ఒక్కరి నుంచి రూ.లక్షల్లో జీవీఎంసీకి నగదు చెల్లించారని అంతే కాకుండా అన్ని రకాల పన్నులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామన్నారు. గత కొన్నేళ్లుగా రాళ్లు తేలిన రోడ్డు తప్ప ఎటువంటి తారు రోడ్డును నిర్మించలేదని వాపోయారు.

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

★ 58 ఏళ్ల తరువాత కలయిక ★ దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తరువాత ఒక వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికి ఇప్పటికీ చోటుచేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, ఢిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ జాతరకు భక్తులు సహకరించాలి

మాట్లాడుతున్న ఆలయ ఈవో సురేష్‌బాబా, చిత్రంలో సీఐలు ఉమాకాంత్, రమణ, డీటీ జిలాని తదితరులు

అక్కయ్యపాలెం(దొండపర్తి), న్యూస్‌టుడే: భక్తులు సహకరిస్తేనే ఎరుకుమాంబ జాతర సజావుగా సాగుతుందని డిప్యూటీ తహసీల్దారు జిలాని, శాంతిభద్రతలు, అగ్నిమాపక సీఐలు సీహెచ్.ఉమాకాంత్, ఎ.వి.రమణ పేర్కొన్నారు. దొండపర్తిలోని ఎరుకుమాంబ ఆలయంలో సోమవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15న శివరాత్రి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏటా మాదిరిగానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. ఆ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. శివరాత్రి రోజున సంగం ఆఫీసు కూడలి నుంచి శంకరమఠం ద్వారా ట్రాఫిక్‌కు మళ్లిస్తామన్నారు. సమావేశంలో ఆలయం ఈవో సురేష్‌బాబా, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, ఎస్సైలు డి.అశ్విని, ఎం.సుదర్శనరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించండి

సీతంపేట, న్యూస్‌టుడే: ఒప్పంద ఆరోగ్య సహాయకులు(హెల్త్ అసిస్టెంట్లు) తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును సీతంపేటలోని ఆయన నివాసం వద్ద సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమను ఒప్పంద ఉద్యోగులుగా ప్రభుత్వం పునర్నియామకం చేసినందుకు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను 14 నెలలు క్రితం బాధ్యతల నుంచి తొలగించారని మరలా ప్రభుత్వం పునర్నియమించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఒప్పంద ఉద్యోగులు

మనోవిజ్ఞానం పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణలో పాల్గొన్న కవులు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-13 భరద్వాజ క్షేత్రంలో సోమవారం సాయంత్రం అమరావతి విశ్వసాహితి సంస్థ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ దేవులపల్లి పద్మజ హాజరయ్యారు. కవి బి.వెంకటేశ్వరరావు రచించిన ది జర్నీ విత్‌ఇన్(మనోవిజ్ఞానం) పుస్తకాన్ని ఆవిష్కరించారు. కోశాధికారి పి.ఎల్వీ ప్రసాద్ సభను నిర్వహించగా సభాధ్యక్షులుగా సి.హెచ్.చినసూర్యనారాయణ వ్యవహరించారు. ఎం.ఆనంద్‌శర్మ, పి.నిర్మలరాజు పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో కవులు రామతాత, అడబాల సత్యనారాయణ, శివాజీ పట్నాయక్, పిల్లా అర్జునుడు, పి.సెల్వరాజు, చల్లా రాంబాబు, జి.సత్యనారాయణ, బి.వి.రమణమూర్తి, కె.కృష్ణ, ఆర్.దుర్గాప్రసన్న, బి.దివ్య పాల్గొన్నారు.

వెలగని దీపాలు.. అంధకారంలో వీధులు..

దర్పణం

గురుద్వారా, న్యూస్‌టుడే

పోర్టు స్టేడియం వెనుక ద్వారం ఎదురు రహదారి ఎడమవైపు గణేశ్‌నగర్‌లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. వెలుగులు అంతంతమాత్రంగా ఉండటంతో చీకటి అలముకుంటోంది. కొండవాలు ప్రాంతం కావడంతో రాత్రి సమయాల్లో బయటకు రావడానికి భయాందోళనకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని పట్టించుకునే వారే కరవయ్యారని నివాసితులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా దీపాలకు మరమ్మతులు జరిపి వెలుగులు నింపాలని కోరుతున్నారు.

పూడిక తొలగించి.. రహదారిపై వదిలేసి..

గురుద్వారా, న్యూస్‌టుడే

జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం వెనుక నున్న కాలువల్లో పూడికలు తొలగించి వాటిని రహదారిపై కుప్పలుగా పోశారు. వాటిని తరలించకపోవడంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. పది రోజుల నుంచి కుప్పలను అలాగే వదిలేయండంతో ప్రయాణాలకు ఆటంకం ఏర్పడుతోంది. పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని వీటిని తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వెట్టిచాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి

అవగాహన సదస్సులో పాల్గొన్న కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఎం.రామారావు, ఉప కమిషనర్ కె.దినేష్‌కుమార్

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: వెట్టి చాకిరి నిర్మూలన చట్టం-1976కు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పౌర గ్రంథాలయం వద్ద నేచర్ స్వచ్ఛంద సంస్థ, వెట్టి విమోచన కమిటీ(వీసీసీ) సౌజన్యంతో సోమవారం సాయంత్రం సదస్సు జరిపారు. కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఎం.రామారావు, ఉప కమిషనర్ కె.దినేష్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. వెట్టి చాకిరి రహిత జిల్లాగా విశాఖను తీర్చిదిద్దడానికి నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లైన్ డిపార్టుమెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ నేచర్, స్ఫూర్తి ఎన్‌జీవో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 99.25శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 5614మందికి 5572(99.25 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు. ఉదయం 76 కేంద్రాలు, మధ్యాహ్నం 78 కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు జరిగాయన్నారు. పలు కేంద్రాలను తనిఖీ చేసినట్టు పేర్కొన్నారు.

ప్రణాళిక విభాగం దైనందిని ఆవిష్కరణ

డైరీని ఆవిష్కరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం డైరీ, క్యాలెండరును జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆవిష్కరించారు. ఈ మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమస్యల్లేని నగరాన్ని రూపొందించడంలో ప్రణాళిక విభాగం ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి భవనం ప్రణాళిక మేరకు నిర్మించడం ద్వారా అందమైన నగరాన్ని రూపొందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, డీసీపీ కె.వెంకటేశ్వరరావు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, అదనపు కమిషనర్లు నల్లనయ్య, రమణమూర్తి, డీసీపీలు మధుసూదనరావు, రామ్మోహనరావు, అసోసియేషన్ సభ్యుడు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆర్థిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం బ్యాంకు అధికారులు, ఎల్‌డీఎం శ్రీనివాసరావుతో కలిసి లిటరసీ వీక్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు ప్రాముఖ్యత, బాధ్యతాయుత రుణ వినియోగం, డిజిటల్ లావాదేవీల భద్రత, సైబర్ మోసాల నివారణ తదితర అంశాలపై వివరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తదితరులు

పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు జరగాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాలు పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు చేయాలని గ్లోబల్ సెమికాన్ నిపుణులు, ఇండియన్ డిజైన్, సెమీకండక్టర్, ప్యాకేజింగ్ అండ్ సిస్ట్స్(ఐడీఎస్‌పీఎస్) ఛైర్మన్ డాక్టర్ రావు తుమ్మల అన్నారు. సోమవారం ఆయన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపాళ్లు, డీన్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడంతోపాటు పరిశోధనలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. తయారీ రంగంలో భారత్ కంటే చిన్న దేశాలు ముందుంటున్నాయని, దీనికి కారణాలను వివరిస్తూ భవిష్యత్తులో భారత్ సెమీకండక్టర్ రంగంలో మెరుగైన ప్రగతి చూపడానికి ఉన్న అవకాశాలను వివరించారు.

వీఎంఆర్డీఏ కార్యాలయానికి 11 అర్జీలు

సిరిపురం (ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: సిరిపురం వీఎంఆర్డీఏ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ఎన్.తేజ్ భరత్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 11 అర్జీలు అందాయి. అందులో ప్రణాళికా విభాగానికి 5, సాంకేతిక విభాగానికి 1, పరిపాలన విభాగానికి 5 వచ్చాయి.

అన్నప్రసాద పథకానికి విరాళాల అందజేత

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న సీనియర్ సహాయకుడు సూర్యనారాయణ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య అన్నప్రసాద పథకానికి డాబాగార్డెన్స్ ప్రాంతానికి చెందిన తాయి సాయిప్రసాద్ రూ.2,01,116, సీతమ్మధార ప్రాంతానికి చెందిన పి.సుబ్రహ్మణ్యశాస్త్రి, శైలజ దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ విభాగం సీనియర్ సహాయకుడు సూర్యనారాయణకు అందజేశారు. దాతలకు పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఆకట్టుకున్న పౌరాణిక పద్యనాటకాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కళలను బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. సోమవారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరాణిక పద్యనాటక ఘట్టాలు ఆకట్టుకున్నాయి.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న జేసీ విద్యాధరి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అన్నారు. ఇంటర్‌నెట్ సురక్షిత దినం పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రాథమిక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కృత్రిమ మేధ వినియోగంలో జాగ్రత్తలు అవసరమని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, వీడియోలు, చిత్రాలు నిర్లక్ష్యంగా అప్‌లోడ్ చేయకూడదని అన్నారు. ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపుల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

హిందీ క్విజ్ పోటీల్లో తూ.కో.రైల్వేకి 3వ స్థానం

తూ.కో.రైల్వే బృందానికి బహుమతులు అందిస్తున్న రైల్వే బోర్డు అదనపు మెంబర్ వి.జి.భూమా తదితరులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఇటీవల సికింద్రాబాద్ ఐఆర్ఐఎఫ్ఎంలోని దేశస్థాయిలో నిర్వహించిన అఖిల రైల్ హిందీ క్విజ్-2025 పోటీల్లో తూ.కో.(తూర్పు కోస్తా) రైల్వే బృందానికి 3వ స్థానం లభించినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జోన్ల నుంచి 28 జట్లు 120 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రతిభ చూపి జోన్‌కు కీర్తి తెచ్చిన బృందాన్ని రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం రాజ భాషను ప్రోత్సహించడంలో జోన్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గెలుపొందిన రైల్వే బృందాలకు రెల్వే బోర్డు అదనపు మెంబర్ వి.జి భూమా బహుమతులు ప్రదానం చేశారు.

మహారాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No. 35/23
షేక్ రెడ్డి పర్వీన్, భర్త ఎస్.మహబుబ్ బాష, వయస్సు 51 సం॥లు, అలీమాబాద్ వీధి, రాయచోటి టౌన్ & మండలం - వాది
Vs
D7) షేక్ మహమ్మద్ గయాస్ బాష, తండ్రి అబ్దుల్ గఫార్, ముస్లిం, వయస్సు 44 సం॥లు, డి.నెం. 43-5-38, రైల్వే కొత్త కాలనీ, విశాఖపట్నం, అక్కయ్యపాలెం, A.P. - 7వ ప్రతివాది
నోటీసు ప్రకటన
పై నెంబరు దావాలో వాది, నీపైన మరియు ఇతర ప్రతివాదులపైన భాగపరిష్కారమునకు కోరి దావా దాఖలు చేసియున్నది. సదరు దావాలో మీరు 17.02.2026 తేదీన ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.
ఇట్లు : శ్రీ షేక్ హిదయతుల్లా
వాది పరం అడ్వకేటు, రాయచోటి.

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెం రామాలయం వీధిలో దీపాలు వెలగడం లేదు. – అమ్మాజీ, ఎల్లపువానిపాలెం ✓: దీపాలకు మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకుడు

?: జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా ఉన్నాయి. – లక్ష్మి, ఇందిరానగర్ ✓: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – గోపి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ?: ఇంటి పన్నులు ఆన్‌లైన్లో కడుతున్నాం. అయితే బకాయిలు చెల్లించినట్లు అవసరమైన రసీదులు రావడం లేదు. పలుమార్లు జీవీఎంసీ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. – పురుషోత్తంరెడ్డి, గాజువాక ✓: విభాగం అధికారుల దృష్టికి సమస్య తీసుకెళతాం. –సింహాచలం, ఆర్ఐ

?: చినగంట్యాడ, గొంతెనాపాలెంలో కాలువలు శుభ్రం చేయాలి. –జగన్నాథం, చినగంట్యాడ ✓: ప్రత్యేక శుభ్రత పనులు చేపడతాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

రేపు నీటి సరఫరాకు అంతరాయం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని 2000 ఎంఎల్ సామర్థ్యంగల నిర్మిత కణితి ఓవర్ హెడ్ ట్యాంకు శుభ్రం చేయడంతో పాటు లీకవుతున్న వాల్వ్ స్థానంలో కొత్తది అమర్చే పనుల నిమిత్తం బుధవారం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కేదారినాథ్ తెలిపారు. కుళాయిదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నీటి సరఫరా సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఘనంగా హరిహరక్షేత్ర తీర్థం

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో శ్రీసీతారామ సహిత విశాలాక్షి విశ్వేశ్వర విజయగణపతి ఆలయం(హరిహర క్షేత్రం) తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉత్సవమూర్తులకు పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం ఆలయప్రాంగణంలో భారీ పరస జరిగింది.

పట్టుబడితే తుప్పు పట్టడమే..!

పీఎస్‌లో గుట్టలుగా వాహనాలు

పోలీసుస్టేషన్ ఆవరణలో పాత వాహనాలు

గాజువాక, న్యూస్‌టుడే : ఏటికేడు వివిధ కేసుల్లో పట్టుబడ్డ మోటార్ వాహనాలతో గాజువాక పోలీసుస్టేషన్ ఆవరణ స్క్రాప్ యార్డుగా మారుతోంది. వీటికి త్వరలో మోక్షం కలిగిస్తామని పోలీసుశాఖ అధికారులు ప్రకటించినా నేటికీ సమస్యను కొలిక్కి తేలేకపోతున్నారు. వివిధ పనుల మీద పీఎస్‌కు వచ్చే ప్రజలు తుప్పలు తెప్పలుగా పడున్న వాహనాలను చూసి విస్తుపోతున్నారు. సౌత్ సబ్‌డివిజన్ పరిధిలోని గాజువాక శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీసుస్టేషన్ కాంపౌండు వద్ద ఏ మూలన చూసినా తుప్పుపట్టి, మట్టిలో కలిసిన వాహనాలే దర్శనమిస్తున్నాయి. లెక్కలేనన్ని ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, జీపులు, లారీలు, టిప్పర్లు ఆవరణలో మూలుగుతున్నాయి.

ప్రత్యామ్నాయం ఏదీ..?

★ ఏనాడో క్రితం కోర్టు ఆదేశాల మేరకు కొన్ని వాహనాలను ఆక్షన్ ద్వారా వదిలించుకున్నా ఇంకా లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. వాహనాల గుట్టలను తరలించడానికి గత ఏడాది పోలీసు, రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యామ్నాయాలపై సమీక్షించారు. ఎట్టకేలకు కుర్మన్నపాలెం శివారు కాపుజగ్గరాజుపేటలో 3.4 ఎకరాల స్థలం కేటాయించడానికి రెవెన్యూ అధికారులు నిర్ణయించి సర్వే చేశారు. తీరా జిల్లా యంత్రాంగం నుంచి దీనికి ఆమోదం లభించక ఆగిపోయారు. గాజువాక, స్టీల్‌ప్లాంటు, దువ్వాడ, పెందుర్తి, గోపాలపట్నం పీఎస్‌లలోనూ పట్టుబడ్డ వాహనాలను ఇక్కడికే తరలించాలని ప్రతిపాదించినా ఫలితం కనిపించలేదు. ఉన్నతాధికారులకు పరిస్థితిని నివేదించినట్లు గాజువాక సీఐ ఆశాకిరణ్ పార్థసారథి ఈ సందర్భంగా తెలిపారు.

రూ.230 కోట్లతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే పల్లా

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.230 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం 71వ వార్డు శ్రీనగర్‌లో రూ.2.24 కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు ఆధునికీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కూటమి నాయకులు పప్పు రాజారావు, కరణం కనకారావు, పప్పుశంకరరావు, ఆర్.నాయుడు, రామచంద్రరావు, సుబ్బరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక కల్యాణ మండపం ప్రారంభం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 76వ వార్డులో సుమారు రూ.80 లక్షలతో రామచంద్రనగర్‌లో మినీ కల్యాణ మండపం, బీజీ నగర్, అమరావతి పార్కులో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు జుత్తుక రాజు, కూన వెంకటరావు, కాలనీ సంఘాల ప్రతినిధులు కారికాడ పెంటారావు, రాజేశ్, అసిరెడ్డి రమణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

● వాణిజ్య సముదాయం సీజ్

గాజువాక, న్యూస్‌టుడే : శ్రీనగర్‌లోని ప్రముఖ వాణిజ్య సముదాయం జీవీఎంసీ గాజువాక రెవెన్యూ సిబ్బంది సోమవారం సీజ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాపర్టీ ట్యాక్స్ కింద రూ.11లక్షలు చెల్లించాల్సి ఉండగా స్థల యజమాని పట్టించుకోకపోవడంతో రెవెన్యూ అధికారి రామానాయుడు, ఆర్ఐ, ట్యాక్స్ కలెక్టర్లు రంగంలోకి దిగి గేటుకు తాళాలు వేసి సీజ్ చేశారు. జనవరి 24న డిమాండ్ నోటీసు ఇచ్చినా స్పందన లేకపోవడంతో జీవీఎంసీ కమిషనర్, డీసీఆర్, జెడ్సీ ఇచ్చిన ఆదేశాల మేరకు సీజ్ చేసామని ఆర్ఓ రామానారాయణ తెలిపారు.

● సంగీత కళాకారుడికి సత్కారం

గాజువాక, న్యూస్‌టుడే : ప్రసిద్ధ ఆలయాల్లో ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాల ద్వారా తనదైన గుర్తింపు తెచ్చుకున్న దుర్గామల్లేశ్వర ప్రస్థ గీతాంజలి వ్యవస్థాపకులు లాలా దుర్గాప్రసాద్‌ను సోమవారం సత్కరించారు. హౌసింగ్‌బోర్డుకాలనీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సంగీత మాధురి ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భక్తిగాన వసంత బిరుదుతో సత్కరించారు. అన్నమాచార్య కీర్తనలతో దుర్గాప్రసాద్ అలరించారు.

● మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రోహిణి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా గాజువాకకు చెందిన రోహిణి ఉత్సవాలు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మాధవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిశితరాజు ఉత్తర్వులు జారీచేశారు. పదేళ్లుగా పార్టీకి విశేష సేవలందిస్తున్నందుకు ఈ పదవి లభించినట్లు ఆమె పేర్కొన్నారు.

● పేద కుటుంబానికి సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి దొంకాడ కాలనీలో క్యాన్సర్‌తో బాధపడుతున్న అల్లు గోవింద్ కుటుంబానికి సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసరాలు, రూ. 5 వేలు నగదు అందించారు. దాతలు పట్టా రామఅప్పారావు, మరిశా రామచంద్రరావు, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, సాలాపు సూరిబాబు, ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీలగజేంద్రరావు, ప్రతినిధులు ఎం. మస్తాన్ రెడ్డి, ఎన్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 99.25శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్సు గ్రూపు విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 5614మందికి 5572(99.25శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు.

● నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి దరి ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని జీవీఎంసీ 85వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరిని కోరారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. నిర్వాసితులకు ఫార్మా పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేజర్లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు.

● చిన్నారి శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం అందజేత

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: గాజువాక హైస్కూలు 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఓ చిన్నారికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించి ఆర్థిక సాయం అందించారు. తమ బ్యాచ్‌కు చెందిన వారి నుంచి రూ.18,600 సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

● మర్యాదపూర్వక కలయిక

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : సింహాచలం దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా జె. వెంకట్రావు నియమితులైన సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబును సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేకి ఈవో స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

● కొత్తపాలెం రోడ్డుకు మోక్షం

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో స్థానిక రైల్వే అండర్‌పాస్ నుంచి నాగేంద్రకాలనీ కూడలి మీదుగా భగత్‌సింగ్‌నగర్ వరకు 60 అడుగుల రహదారి విస్తరణకు మోక్షం కలిగింది. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో పనుల విభాగం, టౌన్‌ప్లానింగ్ అధికారులతో దగ్గరుండి రోడ్డు విస్తరణకు కొలతలు తీయించారు. సుమారు రూ.కోటితో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్సీ హైమావతి, కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకట రమేశ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే : ఈనెల 12న జరగనున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెకు గాజువాక పారిశ్రామిక ప్రాంత ఆటో కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. సోమవారం గాజువాకలో 86 ఆటోస్టాండ్ యూనియన్ అధ్యక్షుడు గొలగాని నాయుడు ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఆటో కార్మిక సంఘం ప్రతినిధులు

ఘనంగా నాట్య కళా అకాడమీ వార్షికోత్సవం

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : సమతానగర్‌లోని జగదీశ్వర నాట్యకళా అకాడమీ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కూచిపూడి, భరతనాట్యంతో అలరించారు. వేడుకలను కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ కేక్ కోసి ప్రారంభించారు. బాల్యం నుంచే చిన్నారులు నాట్య కళలో రాణించాలని ఆయన కోరారు. సభ్యులు లోక్య వర్షిణి, శ్రీధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : వచ్చే పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు కోరారు. సోమవారం ఆయన అగనంపూడి పరిధి పిసినాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అప్పారావునాయుడు

● మహా శివునికి రుద్రాభిషేకం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు పరిధి జూబిలీహిల్స్ కాలనీలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో చేసిన పూజల్లో ఉక్కు పునరావాస కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● 'సమ్మెను జయప్రదం చేద్దాం'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 12వ తేదీన జరుపతలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. మంగళవారం బీసీ గేటువద్ద బహిరంగ సభ, బుధవారం మెయిన్‌గేటు వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, పి.వి.రమణమూర్తి, జె.అయోధ్యరామ్, డి.అప్పారావు, రమణ, రామస్వామి, వి.ప్రసాద్, జె.రామకృష్ణ, బి.అప్పారావు, టి.ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవలో మంగళవారం ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న 'దేశవ్యాప్త సమ్మె' గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, కామేశ్వరరావు, కనకరాజు, గోపి, అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

లేబర్ కోడ్ ఉత్తర్వులు రద్దుకు డిమాండ్

సింధియా, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని జిల్లా ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బోగవల్లి నాగభూషణం డిమాండు చేశారు. సోమవారం హెచ్‌పీసీఎల్ రిఫైనరీ గేటు వద్ద నిర్వహించిన అఖిలపక్ష కార్మిక సంఘాల ధర్నాలో ఆయన మాట్లాడారు. ఐక్య కార్యాచరణ ధర్నాలో పలు సంఘాల నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె. సత్యాంజనేయ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

రిఫైనరీ వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల ధర్నా

ఆటోడ్రైవర్ నుంచి డబ్బులు తీసుకొని పరార్

సింధియా, న్యూస్‌టుడే : ములగాడ కాలనీలో ఉన్న కంప్యూటర్లు తీసుకురావాలని ఓ యువకుడు నగరంలోని ఇండస్ ఆసుపత్రి సమీపంలో ఆటోను కిరాయికి మాట్లాడుకున్నాడు. ఆటో కాలనీలోని రైతుబజారుకు చేరుకున్నాక.. కంప్యూటర్ అతనికి డబ్బులు ఇవ్వాల్సి ఉందని. . తిరిగి నగరానికి చేరుకున్నాక మొత్తం ఇస్తానని నమ్మించి ఆటోడ్రైవర్ అప్పారావు నుంచి రూ. 2,535 తీసుకుని ఆటో దిగాడు. ఎంతసేపటికి తిరిగి రాలేదు. ఎక్కడ చూసినా ఫలితం లేకపోవడంతో ఆటోడ్రైవర్ గాజువాక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

కేబుల్ లైన్ పనుల పరిశీలన

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నంలోని ఇందిరానగర్, లక్ష్మీనగర్‌లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో డిజైన్ గురించి విద్యుత్తు, జీవీఎంసీ అధికారుల సమన్వయం లేకపోవడంతో భూగర్భ విద్యుత్ కేబుల్ లైనుకి సంబంధించిన ఆర్ఎంయూ ఏర్పాటుకు ప్రింత్‌లను రోడ్డు మధ్యలో నిర్మించారు. దీనిపై ఈనెల 6న 'ఈనాడు'లో 'ఆ నిర్లక్ష్యాన్ని పూడ్చలేరా.' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు స్పందించారు. జీవీఎంసీ, విద్యుత్తు శాఖాధికారులతో కలిసి కేబుల్ లైను పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. గోపాలపట్నంలోని రోడ్డు విస్తరణ, వివిధ రోడ్లకి అడ్డంగా ఈపీడీసీఎల్ నిర్మించిన ఆర్ఎంయూ ప్రింత్‌లను తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

రోడ్డు విస్తరణలో భాగంగా ఈపీడీసీఎల్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

త్వరితగతిన పూర్తిచేయాలి..

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఇందిరానగర్ నుంచి లక్ష్మీనగర్ మీదుగా ఎన్ఎస్‌టీఎల్ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. సోమవారం జీవీఎంసీ 92వ వార్డులోని రోడ్డు విస్తరణ పనులను జీవీఎంసీ, విద్యుత్తు శాఖాధికారులతో కలిసి పర్యటించారు.

కుండీలు ఇక్కడ.. మొక్కల జాడెక్కడ..?

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: పచ్చదనంతో కళకళలాడాల్సిన రహదారి మధ్యలోని డివైడర్లు మొక్కల్లేక బిక్కుబిక్కుమంటున్నాయి. సిమెంటు కుండీలు ఉన్నా అవి నిరుపయోగమయ్యాయి. చినగంట్యాడ జగ్గు సెంటర్ నుంచి భరత్‌నగర్, చినగంట్యాడ, పోర్టు వై.జంక్షన్‌కు వెళ్లే దారిలో ఎండిన మొక్కలు బేల చూపులు చూస్తున్నాయి. అసలే భారీ వాహనాల రాకపోకలతో కాలుష్యమయంగా మారిన ఈ ప్రాంతంలో జీవీఎంసీ ఉద్యాన విభాగం సిబ్బంది మొక్కల వంక కన్నెత్తయినా చూడటం లేదు. పగిలిన కుండీలను కొందరు చెత్తతో నింపేస్తున్నారు. నీడనిచ్చే మొక్కలు నాటాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

చినగంట్యాడ డివైడర్‌పై మొక్కలేని కుండీ

పూర్వ వైద్య విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

58 ఏళ్ల తరువాత కలయిక

దేశ, విదేశాల నుంచి పలువురు హాజరు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 1968 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని డాక్టర్ తాతా సాంబశివరావు, ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పూర్వ విద్యార్థులంతా 58 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వైద్య రంగంలో అప్పటికీ ఇప్పటికీ చోటుచేసుకున్న మార్పులపై చర్చించుకున్నారు. 75 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తమ అనుభవాలు, అనుభూతులను పంచుకొని సరదాగా గడిపారు. అనంతరం కృష్ణా నది అలలపై బోటు షికారు చేశారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, మైసూర్, దిల్లీ, మలేసియా, సౌత్ ఆఫ్రికా, అమెరికా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

తీగల కోసం 'పొగ'పెట్టారు...!

దర్పణం

పాతటైర్లకు నిప్పుపెట్టిన దృశ్యం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: కొందరు తుక్కు వ్యాపారులు ఎక్కడెక్కడి నుంచో పాత టైర్లు, రసాయన డబ్బాలకు నిప్పుపెట్టి కాలుష్య సమస్యను పెంచి పోషిస్తున్నారు. సోమవారం పోర్టు రోడ్డు శ్మశానం ఎదురుగా బ్రిడ్జి వద్ద పాత సైకిల్, లారీ టైర్లు, విద్యుత్తు కేబుళ్లను తగలబెట్టి వాటి నుంచి వచ్చే రాగి, ఇనుప తీగలను తుక్కు దుకాణాల్లో అమ్మడానికి కొందరు నిప్పు పెడుతున్నారు. పెద్ద పెద్ద మంటలు, నింగినంటే నల్లటి పొగ పరిసర ప్రాంతవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇలాంటి చర్యలకు జీవీఎంసీ అధికారులు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్య

సింధియా, న్యూస్‌టుడే : భర్త వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మల్కాపురం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుల్లలపాలెం వుడా కాలనీ ఎంఐజీ-2ఎలో ఉంటున్న జయ(29)ను భర్త తరచూ అనుమానిస్తూ.. మద్యం తాగి వేధిస్తున్నాడు. ఈనెల 8న భర్తతో చిన్నపాటి గొడవ కూడా జరిగింది. దీంతో విసిగిపోయిన జయ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ఒక పాప, బాబు ఉన్నారు. మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో సిబ్బంది కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● ఆకస్మికంగా పర్యటించి.. సేవలపై ఆరాతీసి..

మల్కాపురం, న్యూస్‌టుడే : పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సోమవారం 40వ వార్డు పరిధిలోని ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కార్మికులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫణీంద్రని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో సేవా లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై పశ్చిమ సీపీఐ కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై గణబాబు సానుకూలంగా స్పందించి, సమస్యను సూపరింటెండెంట్ ఫణీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ఎంవో శ్రీధర్, వైద్యాధికారులు, 40వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా, నగరాల రాష్ట్ర సంక్షేమ డైరెక్టరు మజ్జి సోమేష్, రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, వార్డు అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైద్యసేవలపై ఆరా తీస్తున్న ప్రభుత్వ విప్ గణబాబు, సూపరింటెండెంట్ ఫణీంద్ర

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యం

అతిథిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ అరుంధతి, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ డీన్ మనేంద్రసాయి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని ప్రముఖ వక్త కొవ్వూరి నాగిరెడ్డి అన్నారు. సోమవారం కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 'స్వీయ అవగాహన, బృంద పనితనం శక్తి' అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, నాయకత్వ లక్షణాలు, బృంద పనితనాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వక్తను కళాశాల ప్రిన్సిపల్ బి.అరుంధతి, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ డీన్ మనేంద్రసాయి సత్కరించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గతుకుల రహదారుల నుంచి మోక్షం

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే : గోపాలపట్నం లోని పలు ప్రాంతాల రోడ్లు గతంలో కురిసిన వర్షాలకు దెబ్బతినగా.. వాటికి మరమ్మతులు చేశారు. ఇందులో భాగంగా భగత్‌సింగ్‌నగర్ నుంచి నరవ రోడ్డు, గోపాలపట్నం బీఆర్టీఎస్‌రోడ్డు, శ్రీరామ్‌నగర్ రోడ్డు, వెంకటాపురం ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తంచేశారు.

కొత్తపాలెం-నరవ రోడ్డులోని గుంతలను పూడుస్తున్న దృశ్యం

స్పందించారు.. స్తంభాన్ని సరిచేశారు

స్పందనకు వందనం

పనులు చేస్తున్న విద్యుత్తు సిబ్బంది

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలి దరి బుచ్చిరాజుపాలెం బీఆర్టీఎస్ రోడ్డులో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలి ఉండగా.. దీనిపై 'ఈనాడు'లో 'తస్మాత్.. జాగ్రత్త' శీర్షికన సోమవారం వార్త ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించారు. స్తంభాన్ని సరిచేశారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client **DOGGA VIJAYA, W/o DOGGA CHIRANJEEVI,** Aged 36 years, Residing at; Dr.no 3-9-14/2, Rajeevnagar, Mindi, BHPV post, Gajuwaka, Visakhapatnam -530012, is intending to purchase the below mentioned schedule of property from its owner **Smt. PANDURI BHAGYA LAKSHMI, W/o PANDURI SANYASI RAO,** aged 48 years, H.no 3-92, Ankupalem Road, Govindamma Colony, Chodavaram, Pakirsahebpela, Anankapalli.

If any body is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections /claims/details of dispute's within TEN (10) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the Schedule property and thereafter no claims/objections /disputes will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that piece or parcel of land **31.11 Sq.yds or 26.02 Sq.mtrs side out of 350 Sq.yds covered by S.No 161/12 at Chinagantyada Village, Patta.no 444, Gajuwaka Mandal, Greater Visakha Municipal Limits, Pedagantyada Sub Registrar Office of Visakhapatnam District** and bounded by: Boundaries: **EAST:** Land Belongs to Nellimarla Ramana; **SOUTH:** Road; **WEST:** Land belongs to M, Venkata Ramana; **NORTH:** Land belongs to Tamarapali Gopi Santhosh Kumar and Pasumurthi Anush

Measurements: **East:** 20 feet or 6.09 mts; **South:** 14 feet or 4.26 mts; **West:** 20 feet or 6.09 mts; **North:** 14 feet or 4.26 mts

Sd/- **Mr. S.KIRAN KUMAR,** Advocate.
Dr.no 12-60-38, Seetharam nagar, B.C.Road, Gajuwaka, Visakhapatnam - 530026, Cell: **7036614108**

(c) eenadu

ఈనాడు, విజయనగరం

నైపుణ్య శిక్షణలో అదుర్స్..
నీటి వినియోగం అంతంతే..!

● ఇదీ వివిధ అంశాల్లో జిల్లా ప్రగతి ● సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి

రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సమష్టిగా పనిచేస్తే స్వర్ణాంధ్ర సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అమరావతి నుంచి మంత్రులు, ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. శాఖల వారీగా ప్రగతిని రాష్ట్ర అధికారులు, జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. విజయనగరం జిల్లా పలు అంశాల్లో ఏయే స్థానాల్లో నిలిచిందంటే..

జీడీడీపీ వృద్ధిలో 22

స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ) వివిధ జిల్లాల ఆర్థిక ప్రగతిని పోల్చడానికి ఉపయోగించే కీలక సూచిక. నిర్ణీత కాల వ్యవధిలో ఉత్పత్తయిన వస్తువులు, సేవల మార్కెట్ విలువల అంచనా వివరాల విడుదలపై చర్చించారు. 2024-25లో రూ.40,932 కోట్ల ఉత్పత్తులు, 10.20 శాతం వృద్ధిరేటుతో రాష్ట్రంలో 22వ స్థానంలో, 2025-26లో రూ.45,085 కోట్లతో 10.15 శాతం వృద్ధి రేటుతో అదే స్థానంలో జిల్లా కొనసాగుతోంది.

నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్రంలో జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. వ్యవసాయం, బ్యాంకింగ్, ఎలక్ట్రికల్, నిర్మాణ రంగం, హ్యాండ్‌క్రాఫ్ట్, ప్లంబింగ్, రవాణా వంటి 32 రంగాలు పరిశీలన చేయగా ఈ స్థానం దక్కించుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పట్నుంచి నేటి వరకు 5,771 మంది నైపుణ్యంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా నివేదికలో పేర్కొన్నారు.

విద్యలో 8.. 16

పదో తరగతి విద్యార్థులకు నాలుగు గ్రేడ్ల విభజన.. వంద రోజుల ప్రణాళిక అమలులో జిల్లా 16వ స్థానంలో, ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన ప్రీఫైనల్ పరీక్షల్లో 8వ స్థానంలో నిలిచిందని సీఎం చెప్పారు.

తలసరి ఆదాయంలో 25

2024-25లో రూ.1,76,856, 2025-26లో రూ.1,94,660లతో రాష్ట్రంలో 25వ ర్యాంకుతో జిల్లా వెనకబడింది.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, జేసీ సేధుమాధవన్

వ్యవసాయంలో చివరి నుంచి మూడు

వ్యవసాయ, దాని అనుబంధ రంగాల వృద్ధిలో 21వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్కోర్‌తో పరిశీలిస్తే 78 పాయింట్లతో చివరి మూడో స్థానాల్లో నిలిచింది. పరిశ్రమల రంగం వృద్ధిలో 19, సేవల రంగం వృద్ధిలో 15వ స్థానం దక్కాయి.

నిధుల వినియోగంలో ఎందుకిలా?

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల వినియోగంలో కొన్ని జిల్లాలు వెనుకబడ్డాయని, అందులో విజయనగరం జిల్లా ఉందని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు.

జలమున్నా వినియోగమేదీ?

విజయనగరం జిల్లాలో భూగర్భ జలాలు ఆశాజనకంగా ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని సీఎం చెప్పారు. వేసవిలోనూ మూడు మీటర్ల లోపు నీరు అందుతోంది. భూగర్భ జలాల పెంపు ద్వారా జిల్లాకు రూ. కోట్లలో ఆదా అవుతుందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

★ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు తగ్గుతున్నాయని, వాటిని పెంచాలని సూచించారు. ఈ అంశంలో విజయనగరం జిల్లా కంటే పార్వతీపురం మన్యం జిల్లా ప్రగతి దిశగా పయనిస్తోంది.

చేతుల్లో ఆశ.. తిరిగొచ్చే శ్వాస

ప్రతిఒక్కరికీ సీపీఆర్‌పై అవగాహన అవసరమని ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు. సుశిక్షిత ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందికి సోమవారం నిపుణుల సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏ ప్రమాదం జరిగినా వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. ఘటనాస్థలాలకు వెళ్లినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించాలని సూచించారు. ఆసుపత్రి వైద్యులు పీఎస్‌పీ రామారావు, ఏఆర్ డీఎస్పీ ఎన్.గోపాలనాయుడు, రమేష్‌కుమార్, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

రైతేరాజు 6లో

పెంటయ్య

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: అతనికి రెండు కాళ్లు లేవు. కనీసం నడవలేడు. కళ్లెదుటే కనిపిస్తున్నా వైద్యులకు మాత్రం అదేమీ కనిపించలేదు. పాక్షిక వైకల్యమని నిర్ధారించారు. సదరం ధ్రువపత్రాల జారీలో వైద్యుల నిర్లక్ష్య వైఖరికి ఈ ఘటన అద్దం పడుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తవలసకు చెందిన గొలజాపు పెంటయ్య రోజు కూలీ. రెండేళ్ల క్రితం రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయారు. అప్పటి నుంచి మూడు చక్రాల సైకిలే పరిమితమయ్యారు. పింఛను వస్తే కొంత ఆసరాగా ఉంటుందని దివ్యాంగ ధ్రువపత్రం కోసం సదరంలో స్లాట్ బుక్ చేసుకున్నారు. ఎస్.కోట ప్రాంతీయాసుపత్రికి వెళ్తే 70 శాతమే అంగవైకల్యం ఉన్నట్లు నిర్ధారించారు. ఒక కాలే పోయింది. ఇంకొకటి ఉన్నట్లుగా చూపారని కుటుంబ సభ్యులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

కళ్లెదుటే ఉన్నా ఒక కాలే పోయిందని నిర్ధారణ

సదరంలో ధ్రువపత్రాల జారీ తీరిది

ఈయనకు కాళ్లు లేవు..
వారికి కళ్లు లేవు

మీ సేవలు బాగు..

నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో సేవలు, వైద్యులను అభినందిస్తూ గుర్ల మండలానికి చెందిన కర్రోతు పైడినాయుడు సోమవారం అధికారులకు అర్జీ అందజేశారు. పురిటినొప్పులతో బాధపడుతున్న తన భార్య అరుణను గతనెల 29న సీహెచ్‌సీకి తీసుకెళ్తే.. సాధారణ కాన్పు చేశారని తెలిపారు. బిడ్డ బరువు తక్కువగా ఉండడంతో ఘోషాసుపత్రికి తరలించి చికిత్స అందించారని పేర్కొన్నారు.

ఆదుకోవాలి..

సాగులో ఉన్న భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలని నెల్లిమర్ల మండలం సారిపల్లి పంచాయతీ నీలంరాజుపేట గిరిజనులు కోరారు. సర్వే నంబరు 96లో 7.50 ఎకరాల భూమిని 1988లో ఇచ్చారని, పట్టాలు మంజూరు చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.

260 వినతులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 260 వినతులు వచ్చాయి. రెవెన్యూశాఖకు అత్యధికంగా 186, రెవెన్యూ క్లినిక్‌కు 74 అర్జీలు అందాయి. డీఆర్వో ఇ.మురళీ, ఉప కలెక్టర్లు వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, బి.శాంతి, నూకరాజు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

'పార్వతీపురం మండలంలోని ఓ గ్రామ పరిధిలో ఉన్న జిరాయితీ భూమి తండ్రి మరణానంతరం నలుగురు కుమారులకు వారసత్వంగా సంక్రమించింది. వివాదాల్లేవు. ఆ భూమిని తమ పేరిట దస్త్రాల్లో మార్చాలని మ్యుటేషన్‌కు దరఖాస్తు చేశారు. జాప్యం జరుగుతోందని వీఆర్వోను కలిశారు. ఎంతోకొంత ఇస్తే వేగంగా చేసేస్తానని అతడు నగదు డిమాండు చేశారు' - ఈనాడు, విజయనగరం

భూ పత్రాలపై ముడుపుల ముద్ర

మ్యుటేషన్ చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే

రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల అడ్డగోలు దోపిడీ

'గంట్యాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఏడు నెలల క్రితం మరో అన్నదాత వద్ద భూమి కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆటో మ్యుటేషన్ చేశారు. 1-బిలో రెవెన్యూ సిబ్బంది నమోదు చేయలేదు. ఆన్‌లైన్‌లో విక్రయించిన వ్యక్తి పేరిటే చూపిస్తోంది. అధికారులను కలిసినా స్పందించడం లేదని బాధితుడు గగ్గోలు పెడుతున్నారు.'

వీరే కాదు.. జిల్లాలో చాలామందిది ఇదే పరిస్థితి. ప్రతివారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. రెవెన్యూ క్లినిక్‌లను ఆశ్రయిస్తున్నారు. అయినప్పటికీ న్యాయం జరగడం లేదు. దస్త్రాల్లో పేరు మార్పునకు కొందరు రెవెన్యూ సిబ్బంది దండిగా దోచేస్తున్నారు. ఒకరి నుంచి మరొకరికి భూ మార్పిడి జరిగినప్పుడు ఆన్‌లైన్‌లో ఆ వివరాల నమోదును మ్యుటేషన్ అంటారు. దీనికి పెద్దఎత్తున వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

కిందిస్థాయి నుంచీ..

◆ వీఆర్వోల నుంచి తహసీల్దార్ల వరకు భూముల విలువను బట్టి ముడుపులు డిమాండు చేస్తున్నారు. గతేడాది ముగ్గురు వీఆర్వోలు అనిశాకు పట్టుబడ్డారు. ఓ తహసీల్దారుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. అయినా మార్పు కనిపించడం లేదు.

◆ ఒక్క జనవరిలో 3,224 దరఖాస్తులు రాగా.. 813 మాత్రమే పరిష్కరించారు.

◆ మన్యంలో 607 దరఖాస్తులకు 259 వరకు పెండింగ్‌లో ఉన్నాయి.

◆ విజయనగరంలోని 12 గ్రామాల్లో 2,965 పట్టాదారు పాసు పుస్తకాలు అందించాల్సి ఉండగా.. 90 శాతం ఇచ్చారు. మన్యంలోని 8 గ్రామాల్లో 2,093 పుస్తకాలను ఒక్క గ్రామంలోనే ఇచ్చారు. తప్పులు ఉండడం, జాయింట్ ఎల్‌పీఎంలు తదితర కారణాలతో జాప్యం జరుగుతోంది.

◆ దరఖాస్తుల తిరస్కరణలో విజయనగరం జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉంది.

గతేడాది జూన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఇలా..

జిల్లా	విజయనగరం	మన్యం
దరఖాస్తులు	1,96,265	38,206
పరిష్కారం	1,26,585	29,755
తిరస్కరణ	65,823	7,861
పెండింగ్	3,857	590

చక్రధరుడి చక్రస్నానం

విజయనగరంలోని అయ్యన్నపేట అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. నిత్యారాధన, పంచామృతాలతో అభిషేకాలు, బాలభోగం నిర్వహించారు. చూర్ణోత్సవం, అష్టోత్తర శత కలశాభిషేకం వేడుకగా చేపట్టారు. అనంతరం శ్రీచక్రస్నానం, పుష్ప యాగోత్సవం సాగాయి. భక్తులు తరలివచ్చి, వెంకన్న స్వామిని దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

వెంకన్న దర్శనమన్నారు..
విదేశాలకు చెక్కేశారు!

వేపాడ తహసీల్దారుపై చర్యలకు సిఫార్సు

ఈనాడు, విజయనగరం: వేపాడ తహసీల్దారు జె.రాములమ్మ తిరుమల వెంకన్న దర్శనానికి వెళ్తానని సెలవు పెట్టి విదేశీ పర్యటనకు వెళ్లారు. అనుమతి లేకుండా వెళ్లడంతో ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు. గతేడాది డిసెంబరు 21 నుంచి 24 వరకు సెలవులు మంజూరు చేయాలని విజయనగరం ఆర్డీవో కీర్తికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. 25న క్రిస్మస్ సెలవు కావడంతో 26న విధులకు హాజరవుతానని పేర్కొన్నారు. అనంతరం ఆమె కొలంబోకు వెళ్లారు. దీంతో అదే మండలం సింగరాయి గ్రామానికి చెందిన రిక్కి అప్పారావు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులతో కుమ్మక్కై మ్యుటేషన్ చేసి, వారికి లబ్ధి కలిగేలా భూ దస్త్రాలు మార్చారని ఆరోపించారు. వారిచ్చిన ముడుపులతో శ్రీలంక వెళ్లారని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్డీవో విచారణ..: తహసీల్దారుపై ఆరోపణలు చేసిన ఫిర్యాదుదారుతో ఆర్డీవో మాట్లాడారు. వీఆర్వో, ఆర్ఐ సిఫార్సులు లేకుండా మ్యుటేషన్ చేశారని సదరు వ్యక్తి ఆధారాలు చూపించారు. రాములమ్మ విమాన ప్రయాణ టికెట్ల నకళ్లను అందించారు. దీంతో శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సిఫార్సు చేస్తూ విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపించారు. పరిశీలిస్తామని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి 'ఈనాడు'కు తెలిపారు.

న్యూస్‌టుడే, పూసపాటిరేగ

కుర్చీ.. బెంచీ..
అంతా పర్యావరణహితమే

● కొప్పెర్లలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ● దివ్యాంగ యువతకు ఉపాధి బాట

ప్లాస్టిక్ వ్యర్థాల పోగులు అక్కడ కుర్చీలు.. బెంచీలుగా మారిపోతాయి. కాలుష్యానికి అడ్డుకట్ట వేసి.. పర్యావరణ పరిరక్షణకు ఆ ప్రాంగణంలో నిత్యం కృషి జరుగుతోంది. ఓవైపు ప్రకృతిని కాపాడుతూ.. మరోవైపు దివ్యాంగ యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి, ఉపాధి బాట వేస్తున్నారు పూసపాటిరేగ మండలంలోని 'క్యాంపస్ ఛాలెంజ్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నెదర్లాండ్‌కు చెందిన అన్నే లాగెలాండ్.

ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారు చేసిన కుర్చీలు

గ్రీన్ ప్లాస్టిక్ రీసైక్లింగ్ (ప్లాస్టిక్ వ్యర్థాలను పర్యావరణహిత పద్ధతులతో గృహోపయోగ ఉత్పత్తులు తయారు చేసే ప్రక్రియ.) యూనిట్‌ను పూసపాటిరేగ మండలం కొత్తకొప్పెర్ల గ్రామంలో గత ఏడాది ఏర్పాటు చేశారు. దివ్యాంగ యువత సమాజంలో వెనుకబడిపోకూడదని, వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి స్వయం సమర్థులుగా తీర్చిదిద్దాలనేది ఆమె లక్ష్యం. అంతర్జాతీయ రోటరీ సంస్థ సహకారంతో కొప్పెర్లలో దీన్ని ఏర్పాటుచేశారు.

ఉత్పత్తులతో తయారీ ఇలా..

సేకరించిన ప్లాస్టిక్‌ను వాహనాల ద్వారా కేంద్రానికి తీసుకొస్తారు. దీంతోపాటు పంచాయతీల నుంచి కిలో రూ.7 నుంచి రూ.14 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. శిక్షణ పొందిన యువత వాటిని ప్రాసెసింగ్ చేసి, గార్డెన్ టైల్స్, కాంపౌండ్ గోడలు, పూల కుండీలు, కాఫీ టేబుళ్లు, కుర్చీలు తదితర గృహోపకరణ వస్తువులను తయారు చేస్తున్నారు. వీటిని విక్రయించగా వచ్చిన మొత్తాన్ని నిర్వహణకు వినియోగిస్తున్నారు.

యువతకు శిక్షణ

వివిధ ప్రతిభావంతులకు వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్, పునరుత్పత్తుల తయారీ, అమ్మకంలో శిక్షణ ఇచ్చి, యూనిట్‌లో ఉపాధి కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా 14 మందిని నియమించి, గతేడాది నెదర్లాండ్ పంపించి శిక్షణ ఇప్పించారు. వేతనంగా వారికి రూ.12 వేలు నుంచి రూ.15 వేలు చొప్పున అందిస్తున్నారు.

విద్యార్థుల భాగస్వామ్యం..

గుర్తించిన పది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ క్రతువులో భాగస్వాములుగా చేశారు. వీరు గ్రామాల్లో పెద్దలకు ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలల్లో డబ్బాలు పెట్టి, గ్రామస్థులే వ్యర్థాలను అందులో వేసేలా చైతన్యం కల్పిస్తున్నారు. పిల్లల్లో పర్యావరణంపై బాధ్యత పెరగాలన్నది వీరి లక్ష్యం.

సమాజం.. పర్యావరణం.. ఉపాధి

ఇది కేవలం పరిశ్రమ కాదు. సమాజం, పర్యావరణం, ఉపాధి ఈ మూడు అంశాలను కలిపిన సమగ్ర కార్యక్రమం. ప్రజల సహకారం పెరిగితే మరిన్ని గ్రామాలకు విస్తరిస్తాం. ఇప్పటి వరకు 20 టన్నుల వ్యర్థాలు ప్రాసెస్ చేసి ఉత్పత్తులు తయారు చేశాం.

–ఆర్.ఎల్.ఎన్.శర్మ, పరిశ్రమ ఇన్‌ఛార్జి

కూలితే ప్రమాదం..
కూలేంత వరకు నిర్లక్ష్యం

ఎస్.కోట నుంచి జామి మీదుగా విజయనగరం వెళ్లే మార్గంలో లక్ష్మీపురం రోడ్డు వద్ద జాగరం గెడ్డపై గల వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలని 20 ఏళ్ల క్రితం ఇంజినీరింగు నిపుణుల బృందం నివేదిక ఇచ్చింది. దీని మీదుగా ఆర్టీసీ బస్సులు, స్కూలు పిల్లలతో ఆటోలు, భారీ వాహనాలు వెళ్తుంటాయి. ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ మండలాల వారు విజయనగరం, జామి రావడానికి ఈ మార్గాన్నే ఉపయోగిస్తారు. దీనికి సమీపంలోనే రాయపూర్-విశాఖపట్నం జాతీయ రహదారి ఉంది. అయితే ప్రస్తుతం ఈ వంతెన గోడలు శిథిలావస్థకు చేరి, దీని చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ముప్పు వాటిల్లుతుందోనని వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. కొత్త వంతెన నిర్మించాలని కోరుతున్నారు. సమస్యను ఆర్అండ్‌బీ ఏఈ ఉదయ్ వద్ద ప్రస్తావించగా కొత్త వంతెన నిర్మాణానికి రూ.5.5 కోట్లతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈలోపు కొంతమేర మరమ్మతులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జామి

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం, డెంకాడ

యువతా రండి..
పారిశ్రామికవేత్తగా ఎదగండి

● ఇంజినీరింగ్ విద్యార్థులకు జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఈఎస్‌డీపీ) సోమవారం ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని యువత కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవగాహన కల్పిస్తారు. బీటెక్ తుది సంవత్సరం చదువుతున్నవారు పాల్గొన్నారు. 20 రోజుల పాటు ఉచితంగా కొనసాగించనున్నారు.

జేఎన్‌టీయూజీవీ పరిధిలో 27 ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. ఒక్కో విద్యాలయం నుంచి 30 మందికి శిక్షణ ఇస్తున్నారు. 28 రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి రోజు 12 వరకు ప్రారంభమయ్యాయి. మిగిలిన బ్యాచ్‌లకు దశలవారీగా తరగతులు సాగుతాయి.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూ వీసీ సుబ్బారావు

టాటా హబ్‌తో అనుసంధానం

ఈఎస్‌డీపీ కార్యక్రమం ఉత్తర కోస్తాలో అధికారికంగా ప్రారంభమైంది. విద్యార్థులను కొత్త తరహా ఆలోచనల వైపు మళ్లించడమే దీని ప్రాథమిక లక్ష్యం. నూతన ఆవిష్కరణలపై దృష్టి, నైపుణ్యాల పెంపు తదితర అంశాల్లో నిపుణులు అవగాహన కల్పిస్తారు. బ్యాచ్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించనున్నాం. ఈ ప్రాంతాన్ని ఎంఎస్ఎంఈ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుస్తాం. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి

ప్రయోగాత్మకంగా..: కొత్త వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువ ఔత్సాహికులకు, ఆవిష్కర్తలకు ఉపయోగకరం. వ్యాపార ప్రణాళిక, ఆర్థిక అవగాహన, మార్కెట్ విశ్లేషణతో పాటు ఐవోటీ, వెబ్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతికత అంశాలపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తాం. దీంతో స్టార్టప్‌లకు బలమైన పునాది ఏర్పడుతుంది.

- వి.వి.సుబ్బారావు ఉపకులపతి, జి.జయసుమ, రిజిస్ట్రార్, జేఎన్‌టీయూజీవీ

కాబోయే అమ్మ..
కష్టం ఇదమ్మా..

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజనలో భాగంగా ప్రతినెలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు పరీక్షలకు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం 'న్యూస్‌టుడే' బృందం పరిశీలించగా కొన్నిచోట్ల ఇబ్బందులు కనిపించాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి అవస్థలు తీర్చాలని గర్భిణులు కోరుతున్నారు.

పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం): గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ ఆసుపత్రిలో ప్రసవాలకు అనుకూలంగా ఉన్నా విజయనగరం వెళుతున్నారని, ఇక్కడే డెలివరీ చేయించుకునేలా అవగాహన పెంచుతున్నామని వైద్యులు తెలిపారు.

మరుగుదొడ్లు లేక

దత్తిరాజేరు : దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 30 మంది వచ్చారు. మరుగుదొడ్లు లేకపోవడంతో గర్భిణులు, వారి సహాయకులు అవస్థలు పడ్డారు. ఆసుపత్రి లోపల రెండు మరుగుదొడ్లు ఉన్నా, వాటిని వినియోగించే వీలు లేదని అత్యవసరమైతే బయటకెళ్లాల్సి వస్తోందని వాపోయారు.

ఒకటే వాహనంతో ఇబ్బంది

రేగిడి: బూరాడ పీహెచ్‌సీకి సుమారు 13 సచివాలయాల పరిధిలోని గ్రామాల నుంచి వస్తుంటారు. ఇక్కడకు వచ్చేందుకు సమయానికి ఆటోలు, బస్సులు ఉండవు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వినియోగించుకునే వీలున్నా.. మండలంలోని రెండు పీహెచ్‌సీలకు ఒకటే వాహనం ఉండడంతో ఇబ్బంది ఎదురవుతోంది. విజయనగరం-పాలకొండ ప్రధాన రహదారిలో దిగి.. కొంతదూరం నడిచి రావాల్సిందే. సోమవారం సుమారు 20 మంది పరీక్షల కోసం వచ్చారు.

నెల్లిమర్ల: నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రి వద్ద గర్భిణులు పడిగాపులు కాశారు. ఒక్కసారిగా ఎక్కువ మంది రావడంతో కూర్చొనేందుకు కుర్చీలు, సరైన స్థలం, సౌకర్యాలు లేక బయట నిరీక్షించారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట..
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది..
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

5% తగ్గింపు
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు
యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
9000866020, 8008597609

(c) eenadu

ఖండన ప్రకటన

మా క్లయింట్ అయిన విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో ఉన్న కె. యల్ . పురం , రాజుల కోలని డోర్ నెం 1-46 కాపురస్తులు శిరువూరి లేట్ సీతారామ రాజు గారు మరియు శ్రీమతి శిరువూరి సూరిదమ్మ దంపతుల కుమార్తె శ్రీ గొట్టిముక్కల రామభద్రరాజు గారి భార్య శ్రీమతి గొట్టిముక్కల నాగమణి గారు యిచ్చిన భోగట్టా మేరకు ఈ ఖండన ప్రకటన జారీ చేయడమైనది.

మా క్లయింట్ తండ్రి గారైన శిరువూరి లేట్ సీతారామ రాజు గారికి విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కర్ణాం గ్రామము నందు సర్వే నెం 48-12 విస్తీర్ణం ఎ 0-33 సెంట్లు, సర్వే నెం 48-4 విస్తీర్ణం ఎ 0-12 సెంట్లు, సర్వే నెం 50-37 విస్తీర్ణం ఎ 0-38 సెంట్లు, సర్వే నెం 50-5 విస్తీర్ణం ఎ 0-19 సెంట్లు, సర్వే నెం 76-17 విస్తీర్ణం ఎ 0-05 సెంట్లు, సర్వే నెం 76-22 విస్తీర్ణం ఎ 0-66 సెంట్లు, సర్వే నెం 76-42 విస్తీర్ణం ఎ 0-66 సెంట్లు, సర్వే నెం 83-3 విస్తీర్ణం ఎ 0-27 సెంట్లు మెట్టు భూములు పిత్రియముగా దఖలు పడి వారి పేరున రెవిన్యూ రికార్డు లయిన సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ మరియు F.C.O. మరియు సాగుబడి అడంగల్ (1-B) రిజిస్టర్ లలో వారి పేరున నమోదు కాబడి వారి జీవిత కాలములో వారి సంపూర్ణ స్వాధీన హక్కు అనుభవములలో నుండి వారి తదనంతరం వారి భార్య అయిన శ్రీమతి శిరువూరి సూరిదమ్మ పేరున రెవిన్యూ రికార్డ్ లలో మ్యూటేషన్ కాబడి వారి స్వాధీన హక్కు అనుభవములోనున్న పై భూమి శ్రీమతి శిరువూరి సూరిదమ్మగారు వారి కుమార్తె అయిన నా క్లయింట్ శ్రీమతి గొట్టిముక్కల నాగమణి గారికి తే 5-9-2024 ది న రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తా వేజు నెం 7692/2024 పైన వివరించిన ఆస్థి దఖలు పరిచియున్నారు. ఆ వెంటనే నా క్లయింట్ సదరు ఆస్తిని స్వాధీన పరుచుకొని పై భూమిని వారి పేరున రెవిన్యూ రికార్డు లో మ్యూటేషన్ చేయించుకొని వారి పేరు మీదుగా సాగుబడి 1-బి అడంగల్ మరియు యితర రెవిన్యూ రికార్డు పొంది యున్నారు, కాగ కర్ణాం గ్రామమునకు చెందిన 1. కొమ్మన పైడమ్మ కుమారులు కొమ్మన వీరభద్రుడు మరియు యితని సోదరుడు 2. గవరయ్య. శనపతి గరికమ్మ కుమారులు 3. సూర్య నారాయణ 4. మల్లేశ్వరరావు మరియు బాలి పాపి నాయుడు కుమారులు 5. రామినాయుడు 6. అప్పారావు అను ఆసాములు కొంత మంది రాజకీయ నాయకుల ప్రోద్బలానికి లోను అయ్యి తప్పుడు కాగితములుతో క్రయము పొందినామని చెప్పుతూ తే 8-2-2026, 9-2-2026 ఆంధ్రజ్యోతి మరియు సాక్షి డైలీ న్యూస్ పత్రికలలో NEWS ITEM ప్రచురించి యున్నారు. అంతే కాక వారు విజయనగరం కలెక్టర్ గారికి మరియు చీపురుపల్లి R.D.O. చీపురుపల్లి తహసీల్దార్ గారికి ఫిర్యాదు చేసినట్టు, ఆంధ్రజ్యోతి, సాక్షి పత్రికాముఖముగా ప్రకటన ఇచ్చినది సదరు NEWS ITEM లో ఉన్న అంశములు పూర్తి నిరాధారమైన అసత్య దూరమని ఈ ప్రకటన ద్వారా ఖండించుచున్నాము. మా క్లయింట్ యొక్క భూములు పైన భవిష్యత్తులో ఆసాములు దురుద్దేశపూర్వకముగా అక్రమముగా పొందుటకు చేస్తున్న కుటిల ప్రయత్నమని మా క్లయింట్ పై భూముల విషయమై చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు సిద్ధముగా యున్నారని ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

శ్రీ పెంటపలి జానకి రామ జగన్నాథు,
Advocate, Sri PNR Law Chamber, Potturuvari Street, Vizianagaram, Cell No. 94407 54396

శ్రద్ధాంజలి

కీ.శే. శ్రీమతి పిన్నింటి సూర్యకుమారి
తేది: 01-02-2026
భర్త: శ్రీ పిన్నింటి సూర్యనారాయణ Rtd.Spl.Gr.Junior Assistant, PR.Dept
కీ.శే. పి.రామశేఖర్ నాయుడు - శ్రీదేవి
Asst. Manager APSRTC Uppal, HYD
మనుమలు: రఘువర్ధన్, హర్షవర్ధన్
పి.ఎం.రవికుమార్ - శ్రీలలిత
Dy.MPDO (GSWS) MPP, Nellimarla
మనుమడు, మనుమరాలు: మహీధర్, అక్షయ
Dy.Collector, Dist. Revenue Officer, Visakhapatnam
మనుమరాలు, మనుమడు నివేదితప్రియదర్శిని, శ్రీచరణ్‌శైలేంద్రకుమార్
పెద్దకర్మ : తేది 11-02 2026 బుధవారం, శ్రీసత్య వెంకటేశ్వర కళ్యాణమండపం, బాలపార్వతమ్మ గుడి దగ్గర, పూల్‌బాగ్ రోడ్, విజయనగరం నందు జరుపబడును. Cell: 9490301019

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్టుగేజ్ లోన్స్ బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు రైస్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX కాంప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

REAL ESTATE

PLOT FOR SALE

Highway facing 261Sq.Y Site (VMRDA Approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Md. VZM Dist.for sale ✆ 9676743732

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

SHOP FOR SALE

VZM టౌన్ కాంబోవీధి పట్నాయక్ హాస్పిటల్ దగ్గర బాలాజీ మార్కెట్ వెనుక 3 రోడ్లు జం|| (పొ|| 37X29 వె) 2 షాపులు అమ్మకానికి కలవు ✆ 9492444480

WANTED

భూమి కావలెను విజయనగరం, శ్రీకాకుళం జిల్లా, APEPDC సబ్‌స్టేషన్ దగ్గరలో 20ఎకరముల భూమి కావలెను. ఓనర్స్ మాత్రమే. Pls.Cont: 9849363666.

TO LET

3BHK North facing 1st Flr House for rent at Kanapaka, Ayyappa Colony Nr Collector Office, VZM. Ph: 9479026765.

COMMERCIAL

Rent for Commercial Space 4200 SFt. (35x118) N/F & S/F at Vizianagaram Ring Road Beside Tipsy Topsy Showroom. ✆ 7995588192.

కమర్షియల్ స్పేస్ ఎత్తుబ్రిడ్జి డౌన్, మెయిన్‌రోడ్డు, R&B జం|| VZM, 2200 Sft. 1st ఫ్లోర్ అద్దెకు కలదు. Cell: 8497961518.

Hostels/PG Accommodation /Reading Rooms. Full Building with 3 Floors & 12 spacious rooms available Nr. Dasannapeta and Kota Jn., VZM ✆ 9985472200

JOBS

నో టెన్షన్, నో వర్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి సులువైన మార్గం ఈజీ ఎర్నింగ్ మనీ ✆ 94915 22769.

VZM ప్రముఖ హనెస్ట్ హోమ్స్ కంపెనీలో పనిచేయుటకు కస్టమర్‌కేర్ Tele(5)F ప్రొజెక్ట్ ప్రమోటర్స్ (10) M/F, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F, ప్రొజెక్ట్‌మేనేజర్ (3)M, బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ MBA (2), వంటమనిషి, హెల్పర్, అకౌంటెంట్ (M), డ్రైవర్ (M) ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును ✆ 8688796746.

పైడిభీమవరం, పరవాడ ఫార్మా కంపెనీలోకి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, OC, OA, R&D, ఫైర్ & సేఫ్టీ. 10th- డిగ్రీ, MBA, B+M ఫార్మసీ, జీ: 18K to 28K. ✆ 9573635564, 9121044796.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పనికొరకు సెక్యూరిటీగార్డ్స్, రూమ్, భోజనం, PF, ESI కలదు. జీతం: 20 వేలు, 36 వేలు. Ph.: 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విద్యార్థుల సేవాభావం అభినందనీయం

● వితరణగా రూ.10 లక్షలు

నమూనా చెక్కుతో సిల్వర్‌ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత, రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ సీతారామయ్య

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతున్న పాఠశాలలకు రుషికొండలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 'కాయిన్స్ ఫర్ ద కంట్రీ' పేరిట రూ.10 లక్షలను వితరణగా అందజేశారు. సోమవారం రుషికొండలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత సమక్షంలో విజయనగరం జిల్లా జామి మండలం విజినిగిరిలోని రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ సీతారామయ్య తదితర ప్రతినిధులకు రూ.7లక్షలు, సీబీఎం కాంపౌండ్ (విశాఖ)లోని ఎబోడ్ ఆఫ్ పీస్ ఎన్‌జీవో సంస్థ నిర్వాహకులకు రూ.3 లక్షలు అందజేశారు. స్కూల్ విద్యార్థులు 2025-26లో తమ పుట్టినరోజు, రోజువారీ ఖర్చుల నిమిత్తం తల్లిదండ్రులు ఇచ్చిన నగదును దాచుకుని సామాజిక బాధ్యతగా వితరణ చేయడం, ఇటువంటి సామాజిక సేవా కార్యకలాపాలు 2017 నుంచి ఏటా నిర్వహిస్తుండటం అభినందనీయమని డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

శ్మశానం ఆక్రమణకు యత్నం

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న బొద్దాం, పోరాం గ్రామస్థులు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం గ్రామంలోని శ్మశానవాటికను ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని వివిధ కులాల వారు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్‌ఎస్‌లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. సర్వే నంబర్ 43ఎలో 47 సెంట్ల స్థలానికి రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించినప్పటికీ జేసీబీలతో చదును చేస్తున్నారని చెప్పారు. అడిగితే బెదిరిస్తున్నారని, అడ్డుకోవాలని కోరారు.

రుణాలివ్వాలి..

మెంటాడ మండలం పోరాం రెవెన్యూ పరిధిలో నివసిస్తున్న ఎస్సీ వర్గానికి చెందిన 200 కుటుంబాలకు సంబంధిత కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, ఏళ్ల నుంచి సాగుచేస్తున్న భూమిని అప్పగించి, పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అంబేడ్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ● జిల్లాలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ధర్నా చేపట్టారు. సకాలంలో ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని, వెంటనే స్పందించాలని వారు కోరారు.

సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వచ్చే నెల 11 వరకు సెక్షన్ 30 అమలు చేస్తున్నామని పట్టణ డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. పోలీసు శాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమన్నారు. ముందస్తు సమాచారం లేకుండా కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి

విజయనగరం కంటోన్మెంట్, డెంకాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా భాజపా కిసాన్ మోర్చా పని చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. దేశానికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందన్నారు. గిట్టుబాటు ధరలు, సాగునీటి సమస్య, ఎరువులు, విత్తనాల లభ్యతపై సానుకూల దృక్పథంతో ఉందన్నారు. మోర్చా జిల్లా అధ్యక్షుడు లోకాభిరామకోటి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేశ్ వర్మ, ఏపీఐడీసీ డైరెక్టర్ కోటగిరి నారాయణరావుపాల్గొన్నారు. ● డెంకాడలో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. కొత్త పథకంపై అవగాహన కల్పించారు. జిల్లా కార్యదర్శి కె. కృష్ణ,జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తపై హత్యాయత్నం

సాలూరు, పాచిపెంట, న్యూస్‌టుడే: అక్రమ సంబంధానికి అడ్డు చెబుతున్నాడని భర్తను హతమార్చేందుకు ఓ భార్య పన్నాగం పన్నింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన పాచిపెంట మండలంలో జరిగింది. కేసు వివరాలను సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ సోమవారం వెల్లడించారు. పాచిపెంట మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన కిర్ల కుమార్‌కు రామభద్రపురం మండలం ఆరికతోటకు చెందిన ఈశ్వరమ్మతో 20 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాలుగేళ్ల కిందట ఈశ్వరమ్మ వరసకు అన్నయ్య అయిన తౌడునాయుడుతో అక్రమ సంబంధం పెట్టుకుంది. విషయం తెలిసిన ఆమె భర్త పలుమార్లు మందలించాడు. గ్రామ పెద్దలు చెప్పినా పట్టించుకోలేదు. అడ్డు వస్తున్నాడని పతిని హతమార్చాలని తమ్ముడు పాపారావు, ప్రియుడితో కలిసి వ్యూహం పన్నింది. ఈనెల 5న పొలానికి వెళ్లిన ఇద్దరూ ఈ విషయంలో గొడవ పడ్డారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఆమె తమ్ముడు, ప్రియుడు.. కుమార్ మెడకు తువ్వాలు చుట్టి కత్తితో దాడి చేశారు. వారి నుంచి తప్పించుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. మెడ, తల, ముక్కుపై తీవ్రగాయాలు కావడంతో సాలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు పాచిపెంట ఎస్సై అర్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నెల్లిమర్లలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల ప్రాంతానికి చెందిన బుడుమూరు రాము(35) వైద్యం కోసం మిమ్స్ ఆసుపత్రికి రైలు పట్టాల పైనుంచి వెళ్తుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటిపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాద సంఘటనపై రైల్వే పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.

ఉద్యోగం పేరిట మోసం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని చీటింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.రమేష్‌బాబు సోమవారం పేర్కొన్నారు. మెళియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన లిమ్మక గోపాలకృష్ణకు సీతంపేటకు చెందిన కోరాడ సంతోష్‌కుమార్ పోలీస్ కానిస్టేబుల్‌గా పరిచయం చేసుకున్నాడు. ఉద్యోగం ఇప్పిస్తానని రూ.4 లక్షలు తీసుకుని మోసగించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

కొడిశలు గుర్తించు.. ప్రమాదాన్ని తప్పించు

రేగిడి, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రధానంగా పశువుల్లో కొడిశలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తిస్తున్నారు. ఇవి ఓ రకమైన కీటకాలు. పశువులు వీటి బారిన పడితే పాడితగ్గడం, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో పాటు పక్కవాటిపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా వాటి ప్రాణాలకే ముప్పు. లక్షణాలు, నివారణ చర్యలను పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ వివరించారు.

పిడుదులు పట్టి నీరశించిన పశువు

ఇవీ నష్టాలు..

★ కొడిశలు పశువు నుంచి రోజుకు 0.5 నుంచి 2 మి.లీ. రక్తాన్ని పీల్చేస్తాయి. ★ ఎక్కువగా వాటి చెవుల్లో జీవిస్తూ ఉండడం వల్ల తలను విదిలిస్తుంటాయి. ★ వీటితో చర్మం దురదగా మారడంతో శరీరాన్ని పాకల్లోని కొయ్యలకు, గోడలకు రుద్దుతుంటాయి. ★ చర్మంపై వెంట్రుకలు రాలిపోతాయి. ★ బలహీనపడి చురుకుదనం తగ్గిపోతుంది.

నివారణ చర్యలు

★ కొడిశలు ఎక్కువగా పెంటకుప్పలు, చీకటి ప్రదేశాల్లో గుడ్లు పెడతాయి. పశువుల పాకల సమీపంలో అవి లేకుండా చూసుకోవాలి. పాకల్లో వెలుతురు ఉండాలి. ★ వీటి నివారణకు లీటరు నీటిలో బ్యూటాక్స్ సైపర్‌మెత్రిన్ ఒక మి.లీ. ద్రావణాన్ని కలిసి పశువు శరీరంపై పూయాలి. తీవ్రత ఎక్కువుంటే ఐవర్‌మిక్టిన్ సూదిమందును 50 కిలోల బరువుకు ఒక మి.లీ చొప్పున చర్మానికి ఇవ్వాలి.★ మందు వేసే ముందు శాలను శుభ్రం చేసుకోవాలి.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● పిచికారీ చేసే సమయంలో రైతులు పశువులను తాకకుండా చేతులకు తొడుగులు, ముఖానికి మాస్క్ ధరించాలి. ● మందులు నిర్దేశిత మోతాదులో మాత్రమే వినియోగించాలి. ● మందు డబ్బాలను పిల్లలు, పశువులకు దూరంగా ఉంచాలి.

మిరపలో తామర పురుగు సోకితే..

పురుగు బారిన పడిన పంట

మిరప పంట వేసిన 30 రోజుల్లో తామర పురుగు ఆశించి తీవ్ర నష్టం చేస్తోందని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీనివాసరాజు తెలిపారు. నివారణకు వెంటనే చర్యలు తీసుకోకపోతే పూతలో తామర పురుగు చేరి నాశనం చేస్తుందన్నారు. నివారణకు వెంటనే పొలంలో ఎకరానికి 100 జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి. ఇందులో 40 పసుపు, 30 నీలం, 30 తెలుపు రంగు అట్టలు అతికిస్తే మెరుగైన ఫలితాలు ఇస్తాయి. లేదా ట్రైన్‌ట్రా నీలిబ్రోల్ మందును 1.2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా డైపెన్ ఫయురాన్ 1.5 గ్రాములు పొడి మందును లీటరు నీటికి వారం, మరో వారం మందులు మార్చి పిచికారీ చేయాలి. వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

రైతేరాజు

సంరక్షణ, యాజమాన్య చర్యలతో లాభం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల సాగులో పురుగులు, తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆశించిన దిగుబడులు సాధించవచ్చని విజయనగరం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త తేజేశ్వరరావు తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

?: ప్రశ్న: రెండు ఎకరాల్లో మిరప సాగు చేశాం. ఆకులు, కొమ్మలపై మచ్చలు ఏర్పడి క్రమంగా చెట్లు ఎండిపోతున్నాయి. ఈ తెగులు నివారణ ఎలా?

– వెంకటరమణ, కళ్లికోట

☛ : సమాధానం: మీరు చెప్పిన ఆనవాళ్లను బట్టి పంటకు కొమ్ముకుళ్లు తెగులు ఆశించింది. దీని నివారణకు రైతులు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము చొప్పున 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.

?: వేరుశనగలో లద్దె పురుగు నివారణకు సస్యరక్షణ చెప్పండి?

– అప్పారావు, వేపాడ

☛ : లద్దెపురుగు నివారణకు ఎకరాకు 200 లీటర్ల నీటికి 200 గ్రా. థయోడికార్బ్ లేదా 60 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్‌ను కలిపి సాయంత్రం సమయంలో పంటకు వేయాలి.

?: కొబ్బరిలో పిందెలు రాలిపోతున్నాయి. ఎలా నియంత్రించాలి?

– గణపతి, విక్రంపురం

☛ : కొబ్బరిలో చాలా కారణాలతో పిందెలు రాలవచ్చు. పొటాష్ లోపం వల్ల, నీరు ఎక్కువైనా లేదా తక్కువైనా, శిలీంధ్రం ఆశించడం లేదా హార్మోన్ల లోపం వల్ల ఈ ప్రమాదం ఉంది. వీటి నివారణకు సిఫారసు చేసిన ఎరువుల మోతాదులో రెండున్నర కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కూడా వేయాలి. 100 లీటర్ల నీటికి 4.5 గ్రా., 2, 4-డిని కలిపి వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పత్రాలపై పిచికారీ చేయాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

చిరుధాన్యాల సాగు విధానంలో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు, విత్తన రకాల ఎంపిక, విత్తనాభివృద్ధి, పంటకోత తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాల కోసం 9110729198 నంబరును సంప్రదించాలని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త అనంతవిహారి తెలిపారు.

అరటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ..

సాగుచేస్తున్న అరటి పంట

అరటి పంటలో సూక్ష్మధాతు పోషక లోపాలను ఎరువులను సమపాళ్లలో వేసుకుంటే అధిగమించవచ్చు. పొటాషియం నైట్రేట్ లేదా సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములు లీటరు నీటికి 0.5 మి.లీ. జిగురుతో కలిపి ఆకుల మీద 4 నుంచి 5 సార్లు పిచికారీ చేయాలి. గెలలు వేసిన తోటల్లో ఆఖరి హస్తం విచ్చుకున్న తర్వాత ఒకసారి, అదే విధంగా 10 రోజుల తర్వాత మరో దఫా లీటరు నీటికి సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. అదే విధంగా అరటిలో బోరన్ ధాతువు లోపం వస్తుంది. నివారణకు జింకు సల్ఫేట్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.శీతాకాలంలో గెలలు సరిగ్గా వృద్ధి చెందకపోతే గెలలోని కాయలు పండుబారుతాయి. నివారణకు పొటాషియం ఆర్థోపాస్ఫేట్ 5 గ్రాములు లీటరు నీటికి కలిపి గెల మీద వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. ఈ యాజమాన్య పద్ధతులను సమర్థంగా పాటిస్తే మంచి దిగుబడి పొందవచ్చని రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసరాజు సూచించారు.

– న్యూస్‌టుడే, కురుపాం

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబినాయన, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అప్పలస్వామి

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో కదిలిన నేతలు

బొబ్బిలి, బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలంలోని కృపావలస, అక్కేన, దీవెన, సియోను, రమనవలస గిరిజన గ్రామాల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల ఊరితాళ్లతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించాలని మొరపెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న పవన్‌కల్యాణ్ స్పందించారు. సమగ్ర నివేదిక పంపాలని అధికారులు, శ్రేణులకు ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఇటీవల సమస్యలను అధ్యయనం చేసింది. సోమవారం ఎమ్మెల్యే బేబినాయన, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి, జనసైనికులు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. అటవీ భూముల్లో ఉన్నందున విద్యుత్తు, రహదారి సౌకర్యం కల్పించడంలేదని, అటవీ అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్నారని గిరిజనులు చెప్పారు. ఇంతవరకు తొలగించిన చెట్ల స్థానంలో జీడి, మామిడి పంటలు వేసుకుని, ఫలసాయం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. సొంత నిధులతో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసి, దీపాలు వేస్తామని భరోసా ఇచ్చారు. తాగునీటి కోసం బోర్లు తీయిస్తామని హామీ ఇచ్చారు. రహదారి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయిదు గిరిజన గ్రామాలను ఏదో ఒక పంచాయతీలో విలీనం చేసేందుకు కసరత్తు ప్రారంభిస్తామని చెప్పారు. ● పట్టణంలోని పుల్లేరువలస గిరిజన గ్రామానికి రహదారి వేస్తామని బేబినాయన అన్నారు. గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

మా సంతకాలు ఫోర్జరీ

● పీజీఆర్‌ఎస్‌లో జిందాల్ రైతుల ఫిర్యాదు

కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన రైతులు

ఈనాడు, విజయనగరం: శృంగవరపుకోట మండలంలో జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు గతంలో సేకరించిన భూములు తిరిగి తమకు అప్పగించాలని కోరుతూ హైకోర్టులో తమ పేరిట ఎవరో కేసు వేశారని ఎస్.కోటకు చెందిన నలుగురు రైతులు పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. తమ సంతకాలు ఎవరో ఫోర్జరీ చేశారన్నారు. తమ అంగీకారం లేకుండా పిటిషనర్లుగా చేర్చినట్లు తెలుసుకొని ఆశ్చర్య పోయామన్నారు. ఎటువంటి పత్రాలపై తాము సంతకం చేయలేదని పేర్కొన్నారు. న్యాయం చేయాలని కోరారు.

వెట్టిచాకిరీ అంతమే లక్ష్యం

ప్రచారప్రతులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, కార్మికశాఖ ఏడీ సువర్ణ, జేసీ తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీని అంతం చేయడమే లక్ష్యంగా జిల్లాలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెట్టిచాకిరీ నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని కార్మికశాఖ ఆధ్వర్యంలో ప్రచారప్రతులు ఆవిష్కరించారు. వ్యక్తులను బలవంతంగా పనిలో పెట్టుకోవడం, తక్కువ వేతనంతో పని చేయించుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలనకు 1976లో చట్టం తీసుకువచ్చారని, ఈ ఏడాది స్వర్ణోత్సవాలు నిర్వహించి.. ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. ఆపై స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, కార్మికశాఖ ఏడీ సువర్ణ, పుర కమిషనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

వాహన ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ.రమణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం విజయనగరంలోని కోట కూడలిలో ద్విచక్రవాహన ర్యాలీని ప్రారంభించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగే విధంగా కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. ఏఐసీసీటీయూ జిల్లా కన్వీనర్ ఎం.అప్పలరాజు, సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎ.జగన్‌మోహనరావు, ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి, యూఎస్. రవికుమార్, నగర కార్యదర్శి బి.రమణ, రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

సెలవుపై ఐసీడీఎస్ పీడీ

ఈనాడు, విజయనగరం: ఐసీడీఎస్ పీడీ విమలారాణి సెలవుపై వెళ్లిపోయారు. ఆరు నెలల పాటు సెలవు కావాలని ఉన్నతాధికారులను కోరినట్లు సమాచారం. గత జులైలో పీడీగా చేరినప్పటి నుంచి ఆమె పని తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మెరుగుపర్చుకోక పోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో సెలవు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఐసీడీఎస్ డీఎంసీగా వ్యవహరిస్తున్న భోగాపురం ఏసీడీపీవో సుజాతకు సోమవారం బాధ్యతలు అప్పగించారు. త్వరలో రెగ్యులర్ పీడీని నియమించనున్నట్లు అధికార వర్గాల సమాచారం.

భూమి నాది.. పేరు మరొకరిది

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో తన భూమిని.. వేరే వ్యక్తుల పేరిట ఆన్‌లైన్ చేశారని గరివిడి మండలం చినబంటుపల్లి గ్రామానికి చెందిన సన్యాసమ్మ వాపోయారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీ అందించారు. గతంలో రీసర్వే చేసి అక్రమంగా కొందరి పేర్లతో పాసు పుస్తకాలు ఇచ్చారన్నారు. తక్షణమే చర్యలు తీసుకుని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శిగా బాలకృష్ణారావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్.బాలకృష్ణారావు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు జిల్లా అధ్యక్షుడు ఎం.మహేష్ తెలిపారు. జిల్లా కార్యదర్శి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులుగా ఉన్న ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బాలకృష్ణారావు తెలిపారు. జిల్లా కార్యవర్గం సభ్యులు ఆయనను అభినందించారు.

(c) eenadu

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

?: సోంపురంలోని కాలువలు మురికికూపంలా మారాయి. - **స్థానికులు** ★ మురుగు తొలగింపు చర్యలు తీసుకుంటాం. - **బాలకృష్ణ, కార్యదర్శి** – న్యూస్‌టుడే, రామభద్రపురం

?: పొనుగుటివలస వార్డు పరిధిలోని పాఠశాల వద్ద కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ తొలగిస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

?: నరవ మీదుగా జగ్గాపురం వెళ్లే రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

?: రాజుల రామచంద్రపురం- దత్తి దారిలో గుంత ప్రమాదకరంగా ఉంది. - **గ్రామస్థులు** ★ గుంత పూడ్చివేస్తాం. - **కిశోర్‌కుమార్, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

?: గొల్లాదిలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. - **స్థానికులు** ★ సమస్య పరిష్కరిస్తాం. - **శివశంకర్, ఏఈ** – బాడంగి

మురుగు తొలగింపు

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లి ప్రధానవీధుల్లో కాలువలు వ్యర్థాలతో నిండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వార్త ప్రచురించడంతో అధికారులు సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.. వంగర: మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వరం స్నానాల రేవు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్సై షేక్‌శంకర్ అన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనంద్‌రావు, ఈవో శ్యామలరావుతో మాట్లాడారు.

రాజాంలో ఉచిత యోగా శిక్షణ

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి పది రోజులపాటు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు యోగా గురువు టీటీవీ రమణమూర్తి సోమవారం తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి 6.30 వరకు విద్యానికేతన్ పాఠశాల, సాయంత్రం 5 గంటల నుంచి 6.30 వరకు మల్లికార్జున కాలనీలో కొనసాగుతాయని, పట్టణవాసులు వినియోగించుకోవాలన్నారు.

వంతెనలు శిథిలం.. కూలుతాయనే భయం

● ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే – సంతకవిటి, రాజాం గ్రామీణం, బొబ్బిలి గ్రామీణం

విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలను కలిపే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారులతో పాటు మండలాలను, గ్రామాలను కలిపే ప్రధాన రహదారులపై ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఎప్పుడు కూలిపోతాయో తెలియక బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

సంతకవిటి: పీజే పేట - నారాయణపురం గ్రామాల మధ్య నారాయణపురం ఎడమ ప్రధాన కాలువపై కూలేందుకు సిద్ధంగా వంతెన

60 ఏళ్ల కిందట నిర్మాణం..

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను కలిపే సంతకవిటి- పొందూరు, సంతకవిటి- బూర్జ మండలాల మధ్య ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారులు ఉన్నాయి. సంతకవిటి- పొందూరు మండలాల మధ్య సిరిపురం గ్రామం సమీపంలో 60 ఏళ్ల కిందట రెల్లిగెడ్డపై నిర్మించిన వంతెన పైకప్పు దెబ్బతింది. సంతకవిటి- బూర్జ మండలాల మధ్య.. పీజే పేట- నారాయణపురం గ్రామాల మధ్య.. వాసుదేవపట్నం వద్ద.. సాయన్నగెడ్డపై వంతెనలు కూలేలా ఉన్నాయి. రాకపోకలకు భయపడుతున్నారు.

భయపెడుతున్నాయ్.. రాజాం- శ్రీకాకుళం ప్రధాన దారిలో అంతకాపల్లి సమీపంలో వంతెన పూర్తిగా శిథిలమైంది. నిత్యం వందలాది వాహనాలతో పాటు, వేలాది మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. కంచరాం- అగూరు, మొగిలివలస- రాజాం, సారధి- రామానుజంపేట, రాజాం- పెనుబాక గ్రామాల మధ్య వంతెనలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. ● వంగర- పార్వతీపురం దారిలో కొప్పరవలస వద్ద తోటపల్లి కాలువపై.. మడ్డువలస- వంగర గ్రామాల మధ్య వంతెనలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

● సంతకవిటి మండలం కొండగూడెం- ఖండ్యాం రహదారిలో సాయన్నగెడ్డపై 60 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన పూర్తిగా కూలిపోయే స్థితికి చేరింది. అధికారులు పట్టించుకోలేదు. ఇటీవల ఇసుక లారీ దానిమీదుగా వెళ్తుండగా కూలిపోయింది. ఎటువంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఊచలు ఊడుతున్నాయ్.. బొబ్బిలి మండలం కొత్తపెంట ముందు పారాది సాగునీటి కాలువ మీద నిర్మించిన వంతెన ఊచలు తుప్పుపట్టి పడిపోతున్నాయి. గోడలు కూలిపోయాయి. ఎడ్ల బళ్లు తప్ప ఇతర వాహనాలు వెళ్లడం లేదు. వేరేచోట వంతెన నిర్మించడానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు.

ప్రభుత్వానికి పంపించాం.. సంతకవిటి, రాజాం, వంగర, రేగిడి మండలాల్లోని ఆర్‌అండ్‌బీ దారులపై శిథిలావస్థకు చేరిన వంతెనల స్థానంలో కొత్తవి నిర్మించడానికి అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించాం. నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. – **సతీష్‌కుమార్, నాగభూషణం, ర.భ. శాఖ ఏఈలు, సంతకవిటి, రాజాం**

కేసుల పరిష్కారమే లోక్ అదాలత్ లక్ష్యం

మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోత్స్న

రాజాం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి (ఎఫ్ఏసీ) బి.జ్యోత్స్న అన్నారు. సోమవారం రాజాంలోని కోర్టులో అబ్కారీ, పోలీసుశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్చి 14న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అబ్కారీ సీఐ జైభీమ్, రాజాం, రేగిడి, సంతకవిటి ఎస్సైలు డి.చంద్ర, వి.బాలకృష్ణ, ఆర్.గోపాలరావు పాల్గొన్నారు.

బొబ్బిలిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పౌరుషానికి ప్రతీకగా నిలిచిన బొబ్బిలి తాండ్రపాపారాయ విగ్రహం చుట్టూ సుందరీకరణ, విద్యుత్తు వెలుగుల పనులు రూ.15 లక్షలతో చేశారు. వీటిని సోమవారం రాత్రి ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. తాండ్రపాపారాయ, గాంధీ విగ్రహాల చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టామని, బొబ్బిలిని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేశామని ఎమ్మెల్యే అన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, ఉపాధ్యక్షుడు చెలికాని మురళీకృష్ణారావు, కమిషనర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వీయరక్షణ చర్యలు పాటించాలి

మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: అమ్మాయిలు స్వీయ రక్షణ చర్యలు పాటిస్తూ.. అనుమానిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. సోమవారం చీపురుపల్లి బీసీ బాలికల వసతిగృహ విద్యార్థినులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. కెరియర్‌పై దృష్టి సారించాలన్నారు. సీఐ జి.శంకరరావు, ఎస్సై ఎల్.దామోదరరావు, వార్డెన్ పద్మిని ఉన్నారు.

ధ్యానంతో ప్రశాంత జీవనం

కేకు కోస్తున్న బ్రహ్మకుమారీలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ధ్యానంతో ప్రశాంత జీవనం లభిస్తుందని బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రాల ఉమ్మడి విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జి రాజయోగిని బీకే అన్నపూర్ణ అన్నారు. చీపురుపల్లి బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రంలో సోమవారం ముందస్తు శివజయంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజయోగిని మాట్లాడారు. నిత్యం కొంత సమయం ధ్యానం చేస్తే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు. చీపురుపల్లి కేంద్రం ఇన్‌ఛార్జి బీకే శాంతి, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

‘దేవుడితో ఆటలు మంచిది కాదు’

చీపురుపల్లి, న్యూస్‌టుడే: హిందువుల ఆరాధ్యదైవం రామతీర్థంలో రాముని విగ్రహం తలను ధ్వంసం చేసిన వైకాపా నాయకులకు తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం పెద్ద విషయం కాదని తెదేపా విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున విమర్శించారు. సోమవారం చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. కల్తీ నెయ్యితో తిరుపతి లడ్డూలు చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీశారన్నారు. వైకాపా హయాంలో ఆ పార్టీ ముఖ్యనేతల సిఫార్సులతో తితిదేలో టెండర్ల నిబంధనలను ఇష్టానుసారంగా మార్చేశారని ఆరోపించారు. దీనిపై జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎందుకు స్పందించడంలేదని నిలదీశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబినాయన హామీ ఇచ్చారు. సోమవారం పీహెచ్‌సీని పరిశీలించారు. పరీక్షలకు వచ్చిన గర్భిణులతో మాట్లాడారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పరిశీలించారు. గోడలపై బీటలు ఉన్నాయని, బాగుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన భవనం నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఆరుబయట గతంలో నిర్మించిన తాటాకుల షెడ్డు పాడైందని, మరో షెడ్డు నిర్మించాలని సిబ్బంది కోరారు. ✦ **బొబ్బిలి:** బొబ్బిలి పట్టణంలోని బజారు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం దక్కింది. రామమందిరం నుంచి బజారు కూడలి వరకు సుమారు రూ.18.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే బేబినాయన భూమిపూజ చేశారు. పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, తెదేపా పట్టణాధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, సుంకరి సాయి రమేష్, కమిషనర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనులు చేపట్టేందుకు సహకరించండి

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరంలో జాతీయ రహదారి నుంచి రైల్వే గేటు వరకు మెంటాడ రోడ్డుకు ఇరువైపులా మంజూరు చేసిన డ్రైనేజీ పనులు రెండు రోజుల్లో ప్రారంభిస్తామని, అధికారులు గుర్తించిన ప్రాప్తికి రహదారి పక్కన ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలని మండల ఇంజినీరింగు అధికారి అప్పలనాయుడు కోరారు. ఇరువైపులా ఉన్న విద్యుత్తు స్తంభాలు మార్చేందుకు విద్యుత్తుశాఖ ఏఈ కృష్ణ సోమవారం పరిశీలించారు. ఆర్అండ్‌బీ ఏఈ అజయ్‌భార్గవ్, అధికారులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

‘ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు’.. బొబ్బిలి, తెర్లాం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, పురపాలిక మాజీ అధ్యక్షుడు సావు మురళీకృష్ణారావు విమర్శించారు. సోమవారం బొబ్బిలిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. తెర్లాంలో మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడారు.

అందని నీరు.. ఇదేం తీరు

గంట్యాడ మండలం రావివలసలో తాగునీటి కుళాయిలు భూమికి అర అడుగు ఎత్తులో ఉండటంతో నీరు పట్టుకోలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే ఇళ్లల్లోకి నీరు చేరుతోందని, తాగునీరు కలుషితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోని నేలబావుల నుంచి నీరు తెచ్చుకుంటున్నామంటున్నారు. కుళాయిల మార్పునకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో పూర్తిచేస్తామని గంట్యాడ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నానిబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

పాముకాటుతో ఒకరి మృతి

సంతకవిటి: పాముకాటుతో వ్యక్తి మృతిచెందిన ఘటన సంతకవిటి మండలంలో చోటుచేసుకుంది. సిరిపురం పంచాయతీ పరిధి యాగాటిపేటకు చెందిన సీర ఆనందరావు (52) వ్యవసాయంతో పాటు చిన్న దుకాణం పెట్టి జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం పొలంలో మినుము పంటను తలపై తీసుకొస్తుండగా మూటలో ఉన్న పాము తలపై కాటు వేసింది. వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చారు. వాళ్లు వెళ్లేసరికి స్పృహ తప్పి పడిఉన్నారు. 108 వాహనంలో శ్రీకాకుళం తరలిస్తుండగా.. మార్గం మధ్యలో మృతి చెందారు. ఆనందరావుకు భార్య సత్యవతి, కుమారులు సతీష్, సాయికిషోర్ ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు పొందూరు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

జి.టి.పేటలో అగ్నిప్రమాదం

మెంటాడ: జి.టి.పేట గ్రామంలో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గజపతినగరం అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. గ్రామానికి చెందిన మన్యాల అక్కయ్యకు చెందిన సుమారు నాలుగు ట్రాక్టర్ల గడ్డివాములు, సమీపంలోని టేకు తోటలో కొన్ని చెట్లు కాలిపోయాయి. రూ.30 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉందన్నారు.

మంత్రికి సత్కారం

గజపతినగరం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు అమెరికా ప్రెసిడెన్షియల్ పురస్కారం లభించినందుకు గజపతినగరం వర్తక సంఘ నేతలు సత్కరించారు. సంఘ నేతలు సాంబమూర్తి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

‘పథకాలు ఇవ్వకుండా మోసగిస్తున్నారు’

గజపతినగరం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. సోమవారం వైకాపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తిరుపతి లడ్డూ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దేవుడితో ఆటలు ఆడుతున్నందుకు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.

వేతనదారులకు సౌకర్యాలు కల్పించాలి

రామభద్రపురం: ఉపాధి పనుల వద్ద వేతనదారులకు సౌకర్యాలు కల్పించాలని జిల్లా సీపీఐ నాయకుడు అలమండ ఆనందరావు డిమాండు చేశారు. సోమవారం రామభద్రపురంలో కార్మికులతో కలిసి రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ చట్టం పేరు మార్పు తగదన్నారు. ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. సీపీఎం నాయకుడు బలస శ్రీను తదితరులు ఉన్నారు.

కాలువలు కనపడవు.. కష్టాలు వినపడవు

బొబ్బిలి మండలం కృష్ణాపురంలో కాలువలు లేకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై మురుగు నిలిచిపోతోందని, దోమల బెడద ఎక్కువై అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. సమస్యను ఏఈ రాజశేఖర్ వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

వేచిఉండడమే పెద్ద పరీక్ష

దత్తిరాజేరు పీహెచ్‌సీలో నిరీక్షిస్తున్న గర్భిణులు

న్యూస్‌టుడే బృందం: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ భాగంగా గర్భిణులకు ప్రతి నెలా 9న ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. సోమవారం చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రికి 60 మంది గర్భిణులు వైద్యపరీక్షల నిమిత్తం వచ్చారు. పేరుకే వంద పడకల ఆసుపత్రి. కేవలం 30 పడకల వైద్యానికి అవసరమైన వసతులే ఉన్నాయి. ఒకే గదిలో స్కానింగ్, వైద్య పరీక్షలు చేయాల్సి రావడంతో నిరీక్షణ తప్పలేదు. కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలున్నప్పటికీ పట్టణానికి దూరంగా ఉండడంతో దేవరపాదిలాం, నిమ్మలవలస, పత్తికాయవలస, మెట్టపల్లి, అలజంగి తదితర గ్రామాలకు చెందిన గర్భిణులు 15 కి.మీలు ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. ✦ గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ యంత్రం లేకపోవడంతో స్కానింగ్ కోసం గర్భిణులు విజయనగరం ఘోషాసుపత్రికి వెళ్లాల్సిన దుస్థితి. ✦ గజపతినగరంలోని ప్రాంతీయాసుపత్రిలో ఉదయం 9 గంటలకు వచ్చి రెండు గంటల పాటు రక్త పరీక్షల కోసం నిరీక్షించామని, సాధారణ రోగులతో పాటు చూడడంతో కొంత ఇబ్బంది పడ్డామని గర్భిణులు తెలిపారు. ✦ బొబ్బిలి మండలం పక్కిలో వైద్యురాలు ఒక్కరే ఉండడంతో ఇబ్బంది ఎదురవుతోంది. ✦ తెర్లాం, పెరుమాళిలో వేచి ఉండేందుకు ఏర్పాట్లు లేక ఇబ్బంది పడుతున్నారు.

వీడని యూరియా కొరత

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ మండలంలో రబీలో వివిధ పంటలు సాగుచేసుకుంటున్న రైతులకు ఎరువుల కొరత వేధిస్తోంది. ప్రస్తుతం వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం మండలంలోని 13 క్లస్టర్ల పరిధిలో సుమారుగా 350 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో వరి, 2600 ఎకరాలలో అపరాలు, 60 ఎకరాల్లో కూరగాయలు, రెండేసి ఎకరాల చొప్పున రాగులు, చెరకు, 1500 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంటలు సాగుచేస్తున్నారు. అయితే వీటిని సాగుచేసేందుకు అవసరమైన యూరియా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఏవో గోకులకృష్ణ వద్ద ప్రస్తావించగా.. ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ‘సురక్షిత బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు’ కార్యక్రమం సోమవారం చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగింది. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎం.సూరిబాబు మాట్లాడారు. సైబర్ నేరాలు, కేవైసీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చరవాణులకు వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయొద్దన్నారు. ప్రధానాచార్యుడు ఏడీఎన్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్య శిక్షణ.. గరివిడి: విజయనగరం జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈ సంస్థ ద్వారా గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సాంకేతిక నైపుణ్యాల పెంపుపై శిక్షణ ప్రారంభించారు. 20 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ జె.బాలభాస్కరరావు తెలిపారు. ఆధునిక డేటా సైన్స్‌పై శిక్షణ ఉంటుందని శిక్షకుడు టి.బాల నాగేందర్ అన్నారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ బి.వెంకటరమణ, ఏవో అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు.. గజపతినగరం, న్యూస్‌టుడే: రైతులు ఆర్థికంగా వృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఈ ఏడాది అదనంగా పదివేల ఎకరాల్లో ఉద్యానపంటల సాగు విస్తీర్ణం పెంచి, రాయితీలు అందిస్తున్నట్లు రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం మరుపల్లి గ్రామంలో మామిడితోటలు, కూరగాయల పంటలను పరిశీలించి రైతులకు సస్య రక్షణ చర్యలు వివరించారు. ✦ **రామభద్రపురం:** కొండకెంగువ రైతు సేవా కేంద్రంలో మామిడి, జీడిమామిడి, బొప్పాయి రైతులకు అవగాహన కల్పించారు.

డీపట్టా భూమి ఆక్రమణ అడ్డగింత

బొబ్బిలి గ్రామీణం: డొంగురువలస రెవెన్యూ పరిధిలోని మోసూరువలసలో దీసరి గంగయ్యకు ప్రభుత్వం చాలాఏళ్ల కిందట 70 సెంట్లు డీపట్టా భూమి ఇచ్చింది. పక్కనే ఉన్న జిరాయితీలో కలిపేందుకు ఓ వ్యక్తి పొక్లెయిన్‌తో చదును చేశాడు. విషయం తెలుసుకున్న గంగయ్య రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం వీఆర్వో సుధాకర్ వెళ్లి అడ్డుకున్నారు. పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. భూమి హక్కు పత్రాలు పట్టుకుని తహసీల్దారు కార్యాలయానికి రావాలని, గంగయ్య, ఆక్రమించిన వ్యక్తిని కోరారు.

నేటి నుంచి డీఈసీ మాత్రల పంపిణీ.. గుర్ల: గుర్ల, తెట్టంగి పీహెచ్‌సీల పరిధిలో 140 బోద కేసులు ఉన్నాయి. అధికారులు బూత్‌స్థాయిలో మంగళవారం నుంచి మూడురోజుల పాటు డీఈసీ మాత్రలు పంపిణీ చేపడతారు. కొన్ని అవగాహన కరపత్రాలను గ్రామాలకు పంపించామని, మాత్రలు పంపిణీ చేస్తామని వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు.







తెరపై ఈనాడు

✦ ఎస్వీఎస్: **యుఫోరియా** ✦ శ్రీకృష్ణ: **అనగనగా ఒక రాజు** ✦ ఆదిత్య: **నారీ నారీ నడుమ మురారి** ✦ లీలామహల్: **బరాబర్ ప్రేమిస్తా** ✦ రంజనీ స్క్రీన్- 1: **మన శంకరవర ప్రసాద్‌గారు** ✦ శివరంజనీ స్క్రీన్-2: **ఆపరేషన్ పద్మ, యుఫోరియా, బరాబర్ ప్రేమిస్తా** ✦ హిమగిరి: **మన శంకరవరప్రసాద్‌గారు** ✦ సప్తగిరి: **విత్ లవ్** – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఉత్సవ కమిటీ ఏర్పాటు

ఎస్.కోట, న్యూస్‌టుడే: ధర్మవరం పంచాయతీ సన్యాసయ్యపాలెంలో కొలువుదీరిన సన్యాసేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 15న మహా శివరాత్రి జాతర జరగనుంది. ఈమేరకు ఉత్సవ కమిటీ సభ్యులుగా జి.కొండబాబు, పి.గోవింద, బి.గోవిందరావు, పి.సన్యాసమ్మ, బి.రమణమ్మ, కె.రమేష్, జి.ఈశ్వరమ్మ, యు.సరోజినిని నియమిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

?: జరజాపుపేటలో వ్యర్థాలు కాల్చుతుండడంతో పొగ కమ్ముస్తోంది. - ప్రసాద్, స్థానికుడు
● కాల్చకుండా డంపింగ్ యార్డుకు తరలిస్తాం. - ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
?: నెల్లిమర్ల ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - కె.దుర్గారావు, స్థానికుడు
● మరమ్మతులు చేయిస్తాం. - శివకుమార్, ఏఈ, నగర పంచాయతీ - న్యూస్‌టుడే, నెల్లిమర్ల
?: రాజీదులో చేతిపంపులు పనిచేయడం లేదు. - స్థానికులు, రాకోడు
● సిబ్బందితో బాగు చేయిస్తాం. - సి.హెచ్.ప్రవీణ్‌కుమార్, ఏఈఈ - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

మీతో మాట్లాడాలని... మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం : 80089 02900
విజయనగరం గ్రామీణం : 80085 74317
ఎస్.కోట : 8008574326
భోగాపురం : 70959 54646

సహాయనిధి.. పేదల పెన్నిధి

విజయనగరం నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న 13 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచింది. సంబంధిత కుటుంబ సభ్యులకు మంజూరైన రూ.10.27 లక్షల విలువైన చెక్కులను సోమవారం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అందించారు. ★ తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడును అదితి పరామర్శించారు. – న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే అదితి

మన బంగారు కొండ

పతకంతో గురునాయుడు

నెల్లిమర్ల మండలంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన శనపతి గురునాయుడు జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటాడు. ఈనెల 3న దిల్లీలో ప్రారంభమైన టోర్నీలో రెండు విభాగాల్లో 265 కిలోల బరువులెత్తిన ఈ యువకుడు బంగారు, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్థులు, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ నాయకులు, క్రీడాకారులు అభినందించారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

అదే మాకు పదివేలు

శృంగవరపుకోట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు నెలల పాటు పొరుగు సేవల పద్ధతిలో పనిచేసిన 22 మందికి రూ.2,06,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్థానిక కోఆపరేటివ్ సొసైటీలో సోమవారం అందించారు. పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్ నాయుడు, తెదేపా నాయకులు అచ్చింనాయుడు, ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

తస్మాత్ జాగ్రత్త

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా ప్రజలను చైతన్య పర్చాలని జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈనెల 13 వరకు జరగనున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. లీడ్‌బ్యాంకు ప్రబంధకుడు రమణమూర్తి, ఎస్‌బీఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ప్రబంధకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డీఆర్వో మురళి, ఎల్‌డీఎం తదితరులు

దుర్గమాంబ ఉత్సవం

లక్కవరపుకోట మండలంలోని సంతపేటలో కొలువుదీరిన దుర్గమాంబ ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. భక్తులు వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారు అలంకరణలో దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ.రామ్‌ప్రసాద్, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ మల్లునాయుడు తదితరులు దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

ఇక్కడ పనిచేయదు.. విజయనగరం వెళ్లండి

శృంగవరపుకోట మండలం కేంద్రంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో స్కానింగు యంత్రాలు పనిచేయక మూలన మూలుగుతున్నాయి. దీంతో గర్భిణులకు అవస్థలు తప్పడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లి స్కానింగ్ చేయించుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక్కడి గైనకాలజిస్టులు విజయనగరంలోని ఘోష, మహారాజా ఆసుపత్రులకు వెళ్లి తనిఖీలు చేసుకోవాలని సూచిస్తున్నారని పలువురు చెబుతున్నారు. అంత దూరం వెళ్లి కష్టాలు పడే కంటే రూ.800 నుంచి రూ.1000 ఖర్చుతో ప్రైవేటు ఆసుపత్రుల్లో అయిపోతుండడంతో వాటినే ఆశ్రయిస్తున్నారు. అయితే టిఫా స్కాన్‌కు రూ.2,500 తీసుకోవడంతో అంత ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం పరిశీలించినపుడు ఈ సమస్య బయటపడింది.

న్యూస్‌టుడే పరిశీలన

50 మంది గర్భిణులకు తనిఖీలు..

ఈ ఆసుపత్రిలో ఆరుగురు కంటే ఎక్కువ మంది గర్భిణులు కూర్చునేందుకు బెంచీలు లేవు. వీరి కోసం పక్కనే బెంచీలు వేసినా సాధారణ రోగులు కూర్చుంటున్నారు. ఇరుకు గదిలోనే పరీక్షలు సాగుతున్నాయి. తనిఖీలకు సైతం వరుసలో నిలబడాల్సి వస్తోంది. కొత్త భవనం ఈనెల 2న ప్రారంభమైనా ఇంకా వినియోగంలోకి రాకపోవడంతో అరకొర వసతుల మధ్యే తనిఖీలు సాగుతున్నాయి. సోమవారం 50 మంది గర్భిణులు తనిఖీలకు వచ్చారు. సమస్యను గైనకాలజిస్టు డాక్టరు జ్యోతి వద్ద ప్రస్తావించగా గత మూడు నెలలుగా స్కానింగు యంత్రం పనిచేయకపోవడంతో విజయనగరం ఆసుపత్రికి రాస్తున్నామన్నారు.

– న్యూస్‌టుడే, ఎస్.కోట

పనిచేయని స్కానింగు యంత్రం

మెరుపై సాగారు.. మదిలో నిలిచారు

ఎన్‌సీసీ క్యాడెట్ల సత్తా

రాష్ట్ర, జాతీయస్థాయి పరేడ్లకు ఎంపిక

వారంతా ఎన్‌సీసీ క్యాడెట్లు.. క్షేత్రస్థాయిలో తీసుకున్న శిక్షణ.. అందిపుచ్చుకున్న నైపుణ్యాలను వెలికి తీసి సత్తా చాటారు.. ఒకరు జాతీయస్థాయిలో నిర్వహించిన అడ్వెంచర్ క్యాంపును పూర్తిచేయగా.. మరికొందరు పరేడ్లలో పాల్గొని ప్రతిభ చూపారు.. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రశంసలు అందుకుని జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు విజయనగరంలోని మహారాజా స్వయం ప్రతిపత్తి కళాశాలకు చెందిన విద్యార్థులు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

మిలటరీ అధికారులతో..

జి.అజిత్ కుమార్ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కార్పొరల్‌గా సేవలు అందిస్తూ తొలిసారిగా గణతంత్ర వేడుకల కవాతులో పాల్గొన్నాడు. ఇండియా మిలటరీ అకాడమీ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ పొందాడు. ఆయుధ డ్రిల్‌పై అవగాహన కల్పించారని, పది బృందాల్లో మాకు రెండో స్థానం దక్కిందని వెల్లడించాడు.

ఉత్తర కాశీ శిబిరంలో..

బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న **ఎ.మనో విలాస్ కార్తీక్** ఎన్‌సీసీలో సీనియర్ అండర్ ఆఫీసర్‌గా ఉన్నాడు. గత నెలలో ఉత్తర కాశీ ఎన్ఐఎం(నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్)లో నిర్వహించిన అడ్వెంచర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశాడు. ఇది దేశంలో ప్రముఖ ప్రాచీన పర్వతారోహణ శిక్షణ కేంద్రం. నైపుణ్యాలు, క్రమశిక్షణ, శారీరక, మానసిక దృఢత్వం తదితర అంశాల్లో తానేంటో నిరూపించాడు. రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, సర్వైవల్ విభాగాల్లో ఔరా అనిపించాడు.. త్రివిధ దళాల్లోకి వెళ్లడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

కల నెరవేరిందిలా..

'దిల్లీ పరేడ్ నా కల. ఒక సారి ఫెయిలయ్యా. రెండో ప్రయత్నంలో అవకాశం వచ్చింది' జూనియర్ అండర్ ఆఫీసర్ **ముద్దాడ రాకేశ్** పేర్కొన్నాడు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థి దేశ రాజధానిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో తెలుగు రాష్ట్రాల తరఫున పాల్గొన్నాడు. 'తెలంగాణలో 14 రోజుల శిక్షణ అనంతరం దిల్లీ వెళ్లా.. జనవరి 14 నుంచి 28 వరకు ఉన్నాను. ఎంతో సంతోషాన్నిచ్చింది. భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన వచ్చింది' అని తెలిపాడు.

ఆ.. అవకాశం రావాలని..

నమ్మి రేణుక ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రెండో ఆంధ్రా బెటాలియన్(బాలికలు) తరఫున కవాతు చేసింది. ఎంపిక కావడం తన అదృష్టమని పేర్కొంది. ఇండియన్ ఆర్మీ కంటింజెంట్‌కు మహిళా విభాగాధిపతిగా వ్యవహరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

బెటాలియన్ నుంచి..

కార్పొరల్ అయిన **సారా ఈశ్వరరావు** డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అమరావతి పరేడ్‌లో తొలిసారిగా పాల్గొన్నాడు. విశాఖలో జరిగిన బెటాలియన్‌కు హాజరవడంతో ఈ అవకాశం దక్కింది. మంచి నడవడిక అలవర్చుకున్నట్లు తెలిపాడు.

పన్నులు చెల్లిస్తేనే నగరాభివృద్ధి

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అప్పలరాజు తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కె.అప్పలరాజు కోరారు. సోమవారం విజయనగరం నగరపాలక సంస్థలోని 18, 19, 20 సచివాలయాల పరిధిలో పర్యటించారు. వివిధ రకాల బకాయిలున్న ఇళ్లకు వెళ్లి ఆరా తీశారు. స్పందించకుంటే కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు తొలగిస్తామన్నారు. ★ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కమిషనర్ కె.అప్పలరాజు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. అర్జీలను సకాలంలో పరిష్కరిస్తామని చెప్పారు.

రాజకీయాలు తగవు

ఎస్పీతో మాట్లాడుతున్న బాధితులు

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: భోగాపురం మండలం ముంజేరులో కాలువ నిర్మాణం వల్ల గ్రామస్థులకు నష్టం లేదని, కొంతమంది వ్యక్తులు తమ స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన సీహెచ్.నూకాలమ్మ వాపోయారు. సోమవారం ఎస్పీ దామోదర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కొందరు దుర్భాషలాడుతున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారన్నారు. విచారణ చేపట్టాలని డీఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం సీఐ కె.దుర్గాప్రసాద్‌ను ఆదేశించినట్లు ఎస్పీ వెల్లడించారు.

వైకాపా నిర్లక్ష్యం.. ఈ పునాదులే సాక్ష్యం

దేవుని కొల్లాం కాలనీలో మధ్యలో ఆగిపోయిన పనులు

గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాలనీల పరిస్థితి దయనీయంగా మారింది. తామే ఇళ్లు నిర్మించి అందిస్తామని అప్పట్లో నేతలు గొప్పలు చెప్పారు. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. డెంకాడలోని కాలనీలో 195 మందికి ఇళ్లు మంజూరు చేశారు. 50 వరకు పూర్తిచేయగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. అంతర్గత రహదారులు లేకపోవడం, లోతట్టు ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికే ఈ ప్రాంతమంతా ముంపునకు గురవుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ★ దేవుని కొల్లాం పంచాయతీలో 58 గృహాలు మంజూరు చేయగా, 14 సొంత స్థలాల్లో నిర్మించుకునేందుకు అధికారులు ఆమోదించారు. మిగతా 44 గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించారు. మౌలిక సదుపాయాల కొరతతో నిర్మాణాలకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. ప్రారంభించినా పునాది దశ వద్దే ఆపేస్తున్నారు. మండలంలో చొల్లంగిపేట, అమకాం, వెదుళ్లవలస పంచాయతీల్లో ఒక్క గృహం కూడా పూర్తిగా నిర్మించలేదు. నిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని గృహనిర్మాణ శాఖ పీడీ మురళీధరరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, డెంకాడ

ఇక ఆటల సందడే

వేపాడ మండలంలోని జాకేరు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సందడిది. అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి కె.నారాయణరావు సోమవారం వివిధ రకాల ఆట వస్తువులను అందజేయడంతో మురిసిపోయారు. వాటినిలా చూపిస్తూ సంబరపడ్డారు. ప్రధానోపాధ్యాయురాలు డి.సత్యవతి, ఉపాధ్యాయురాలు పి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, వేపాడ

పీఆర్టీయూ ఆవిర్భావ వేడుకలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం సోమవారం జరిగింది. సంఘం జెండాను ఆవిష్కరించి ప్రాంతీయాసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అశోక్‌రాజు, మోహనరాజు పాల్గొన్నారు.

శవ పేటికతో నిరసన

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలంలోని జాకేరు గ్రామానికి చెందిన మీరాబీ, రెహమాన్ దంపతుల కుమార్తె షేక్ అమీదా(7) చోడవరం మండలంలోని తన తాతగారి ఊరైన చెట్టుపల్లిలో ఆదివారం ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మరణించింది. ఆమె మృతదేహాన్ని అదే రోజు రాత్రి స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఊర్లో శ్మశానవాటికి లేకపోవడంతో మత పెద్దలు షేక్ అబ్దుల్లా, మదీనా తదితరుల సమక్షంలో శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని సోంపురం- జాకేరు రోడ్డులో సోమవారం శవ పేటికతో నిరసన వ్యక్తం చేశారు. పరిశీలించి స్థలం కేటాయిస్తామని తహసీల్దారు జె.రాములమ్మ చరవాణిలో హామీ ఇవ్వడంతో పంట పొలాల్లో ఖననం చేశారు.

శవపేటిక వద్ద ముస్లిం మత పెద్దలు, స్థానికులు

చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఉపాధిహామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య నాయకులు డిమాండు చేశారు. సోమవారం ఉదయం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఏవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు.

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. సోమవారం నెల్లిమర్ల జూట్‌మిల్లు వద్ద మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పింఛను ఇవ్వాలన్నారు.

సంక్షిప్త సమాచారం

అప్రమత్తత అవసరం

శృంగవరపుకోట: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ నారాయణమూర్తి విద్యార్థినులకు సూచించారు. పట్టణంలో ఎస్సీ, ఎస్టీ బాలికల కళాశాల వసతిగృహాల్లో సోమవారం అవగాహన కల్పించారు. శక్తి యాప్ గురించి వివరించారు. ఎస్సై చంద్రశేఖర్ ఉన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

జామి: జామి యల్లారమ్మ జాతర ఈనెల 23, 24, 25వ తేదీలలో జరగనుంది. సంబంధిత ఏర్పాట్లను ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు పరిశీలించారు. ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై జనార్దనరావు, ఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాకే పనులు

శృంగవరపుకోట: కార్మికుల వేతనాలు చెల్లించాకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ సభ్యులు కోరారు. సర్పంచి సంతోషికుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తామని ప్రతిపాదించగా సభ్యులు కలగజేసుకుని తీర్మానాన్ని తిరస్కరించారు. ఉప సర్పంచి మోపాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తులను ఆదరించాలి

జామి, న్యూస్‌టుడే: విశాఖ డెయిరీ ఉత్పత్తులను ఆదరించాలని ఆ సంస్థ ఛైర్మన్ ఆడారి ఆనందకుమార్ అన్నారు. జామి మెయిన్ రోడ్డులో డెయిరీ రూరల్ మార్కెటింగ్ పార్లర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటరును ప్రారంభించారు. ఏరియా డైరెక్టర్ కాటమయ్య, తెదేపా మండలాధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌బాబు పుట్టిన రోజు వేడుక

విజయనగరం గ్రామీణం: తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి, జొన్నవలస ఎంపీటీసీ సభ్యుడు పూసపాటి రాజేష్‌బాబు పుట్టిన రోజు వేడుక సోమవారం జరిగింది. నాయకులు గంటా రవి, కోరాడ వెంకటరావు, గంటా పోలినాయుడు, పి.అప్పలనాయుడు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారుకు ఆటో అందజేత

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని రామలింగాపురానికి చెందిన వై.గణపతికి పీఎంఈజీపీలో భాగంగా మంజూరైన ఆటోను వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్తవలస గ్రామీణ బ్యాంకు ఆవరణలో అందజేశారు. రాయితీ పోగా మిగిలిన సొమ్మును వాయిదాల పద్ధతిలో చెల్లించాలని బ్యాంకు క్షేత్ర అధికారి రామకృష్ణ తెలిపారు.

విద్యార్థులకు శిక్షణ

కొత్తవలస/వేపాడ: వియ్యంపేట సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర వసతి గృహం పదో తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ శిక్షణను సోమవారం ప్రారంభించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్లు ఎంఈవోలు జి.శ్రీదేవి, బి.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, పి.బాల బాస్కరరావు తెలిపారు.

గురుకులం పరిశీలన

కొత్తవలస/వేపాడ, న్యూస్‌టుడే: గురుకులాల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల అస్వస్థత నేపథ్యంలో వియ్యంపేట అంబేడ్కర్ బాలికల గురుకులాన్ని పీహెచ్‌సీ సిబ్బంది సోమవారం పరిశీలించారు. వంటగది, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఐటీఐలో ఉద్యోగ మేళా

విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరం అరకాలగెడ్డ వీధిలో ఉన్న టాట్ ఐటీఐలో మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రధానాచార్యుడు వెంకటేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐలో ఉత్తీర్ణులైన 18 నుంచి 23 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులన్నారు.

తాగునీటి సమస్యలేకుండా చూడాలి

వినతిపత్రం ఇస్తున్న రామారావు తదితరులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధి జరజాపుపేట ప్రాంతంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనరు ఎస్.జనార్దనరావుకు సోమవారం వినతిపత్రాన్ని వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు అందజేశారు. బీసీ కాలనీలో తాగునీటి బావికి మరమ్మతులు చేయించాలని కోరారు. ఆయన వెంట ఎన్.శ్రీను, టి.నారాయణమూర్తి, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

గుంతల దారిలో గుండె జారుతోంది

లక్కవరపుకోట మండలంలోని మార్లాపల్లి, లింగంపేట, పూడివానిపాలెం తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. అయిదు కిలోమీటర్లున్న ఈ మార్గం మీదుగా ప్రయాణం నరకప్రాయంగా ఉంటోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. సమస్యను సహాయ ఇంజినీరు ఐశ్వర్య వద్ద ప్రస్తావించగా నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

మురుగు ఇలా.. వెళ్లేదెలా?

శృంగవరపుకోట పట్టణ శివారులోని సీతంపేట ఎరుకులపేటకు వెళ్లే దారిలో కాలువ నిండిపోవడంతో మురుగు రోడ్డుపైకి వస్తోంది. కాలువ రోడ్డు కంటే ఎత్తులో ఉండడంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దోమలు విజృంభిస్తున్నాయని, దుర్గంధం వ్యాపించి అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవని ఆరోపిస్తున్నారు. కాలువను వెంటనే శుభ్రం చేయించి మురుగు పారేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఉన్నాయంతే.. వెలగవు

జామి ప్రధాన రహదారిలోని హైమాక్స్ విద్యుత్తు దీపాలు పనిచేయడం లేదు. 6 నెలలుగా ఇదే పరిస్థితి ఉండడంతో రాత్రి వేళల్లో అంధకారం నెలకొంటోంది. ఇటువైపుగా రాకపోకలు సాగించాలంటే భయంగా ఉంటోందని మహిళలు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే యల్లారమ్మ జాతరకు అయినా ఇబ్బందులు కలగకుండా వీటిని బాగు చేయాలని కోరుతున్నారు. సమస్యను గ్రామ ఈవో ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ పాలకవర్గం ఆమోదంతో కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, జామి

పనిచేయని దీపాలు

నిధుల్లేక.. పనులు కదలక

డెంకాడ మండలంలోని రఘుమండ లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం దుస్థితి ఇది. ఏళ్లు గడుస్తున్నా పనుల్లో కదలిక లేదు. నిధులు లేకపోవడంతో ఇలా చివరిలో వదిలేశారు. దీంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ జేఈ సూర్యకుమార్‌ను వివరణ కోరగా ప్రభుత్వానికి నివేదించామని, అనుమతులు రాగానే పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

ప్రాణదాతకు నీడ కరవు

వేపాడ పీహెచ్‌సీ ఆవరణలో

వేపాడ మండలంలోని బొద్దాం, వేపాడ పీహెచ్‌సీల పరిధిలోని 108, 104 వాహనాలకు నీడ కరవైంది. అత్యవసర సమయాల్లో హుటాహుటిన వెళ్లి ప్రాణాలను నిలుపుతున్న ఈ వాహనాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నాయి. చెట్ల కింద, భవనాల నీడలోనూ నిలుపుకోవాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు, పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ సభ్యులు స్పందించి షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మండలవాసులు, వైద్యం కోసం వచ్చినవారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వేపాడ

(c) eenadu

ఉంది బతకాలని.. ఉందా బతికించాలని

తణుకు డయాలసిస్ కేంద్రంలో రక్త శుద్ధి చేయించుకుంటున్న బాధితులు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే

పాపం.. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ రక్త శుద్ధి (డయాలసిస్) చేయించుకుంటున్న బాధితుల బాధలు వర్ణనాతీతం. ఉమ్మడి జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, తణుకు, ఆకివీడు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఆసుపత్రుల్లో డయాలసిస్ సేవలు అందుతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవ ద్వారా భీమవరంలో రెండు, ఏలూరులో మూడు ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజూ సుమారు 440 మందికి డయాలసిస్ జరుగుతోంది. జీవన్‌దాన్‌లో సుమారు 2,350 మంది ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో స్లాట్లు అందుబాటులో లేని క్రమంలో రాజమహేంద్రవరం, విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు ప్రమాదాలు జరిగితే 108 వాహనాలు అందుబాటులో ఉండటం లేదని, అందువల్లే డయాలసిస్ బాధితులను తీసుకెళ్లడం కుదరడం లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి.

> ఉమ్మడి జిల్లాలో జీవన్‌దాన్‌లో నమోదు చేసుకున్న బాధితులు: సుమారు 2350 మంది
>
> డయాలసిస్ పింఛను పొందుతున్న వారు
> పశ్చిమ 444, ఏలూరు 382

▶ 'మా నాన్న టైలరింగ్ చేసేవారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకపోయినా మూత్రపిండాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ స్లాట్ దొరక్కపోవడంతో ప్రైవేట్‌గా డయాలసిస్ చేయించుకుంటున్నా. రవాణాకే నెలకు రూ.8 వేలు అవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తీసుకెళ్తే రవాణా ఖర్చులు మిగిలేవి. గతంలో ఇద్దరి పిల్లలను కార్పొరేట్ పాఠశాలలో చదివించేవాడిని. ఇప్పుడు ఖర్చులు పెరగడంతో ఒకర్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాను' అని మొగల్తూరుకు చెందిన చిరుద్యోగి కన్నీరు పెట్టుకున్నారు.

▶ నాలుగేళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నా. ఆసుపత్రికి వెళ్లాలంటే నాతో పాటు మరో ఇద్దరు తోడు వస్తారు. నెలకు రూ.6 వేల వరకు రవాణా ఛార్జీలు అయ్యేవి. కొంతకాలానికి 108 సేవలు వినియోగించుకోవచ్చనే విషయం తెలియడంతో మూడు నెలలు వెళ్లాం. ఇప్పుడు ఆ సేవలు నిలిపివేయడంతో ఆర్థికంగా భారమవుతుందని కొత్తపాలేనికి బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

డయాలసిస్ బాధితులకు 108 దూరం

ఆర్థికంగానూ భారమే.. వ్యాధి తీవ్రతను బట్టి వారానికి రెండు నుంచి నాలుగుసార్లు డయాలసిస్ చేయించాలి. దీనికి తోడు ఒక ఇంజెక్షన్ ఖరీదు రూ.2 వేల వరకు ఉంది. పైగా ప్రైవేటు బ్లడ్ బ్యాంకుల్లో రక్తం కొనుగోలు చేసుకోవాలి. డయాలసిస్ చేయించే క్రమంలో రోగితో పాటు మరో ఇద్దరు తోడుండాలి. వైద్యానికి ఒకసారికి కనీసం రూ.8-12 వేల వరకు ఖర్చవుతోంది. దీనికి రవాణా ఛార్జీలు తోడవడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పౌష్టికాహారం, ఇతరత్రా వాటికి వినియోగించే సొమ్ములు రవాణాకు ఖర్చు చేయాల్సి వస్తోందని తణుకుకు చెందిన ఓ బాధితురాలు వాపోయింది. ఉన్నతాధికారులకు సమస్యను నివేదిస్తామని డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ తెలిపారు.

సంతానలక్ష్మీ నమో నమః

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారు సోమవారం సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజ, పంచ హారతులు ఇచ్చారు. మంగళవారం విజయలక్ష్మి అలంకరణలో దర్శనం ఇవ్వనున్నారు.

ఏడేళ్లకొస్తా.. ఏడుచోట్ల కొలువవుతా!

ఏలూరులో గంగానమ్మ జాతర సమాప్తం

అమ్మవారి వేషధారణలో పంబలి

ఆకట్టుకున్న యువతుల ప్రదర్శన

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో ఏడేళ్లకోసారి.. ఏడు చోట్ల.. మూణ్నెల్లపాటు అట్టహాసంగా కొనసాగే గంగానమ్మ జాతర సమాప్తమైంది. చివరిదైన తంగెళ్లమూడి ఉత్సవ అమ్మవారిని సోమవారం సాగనంపడంతో ముగిసింది. తొలుత కొలుపుల కమిటీ ఆధ్వర్యంలో మేడలోని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆపై పసుపు, కుంకుమ, పూలమాలలు, వేప మండలు, గుమ్మడి కాయలతో కొర్లబండిని అలంకరించారు. పంబలిని అమ్మవారి వేషధారణలో బండిపై కూర్చోబెట్టి నగరోత్సవం నిర్వహించారు. మేడ వద్ద నుంచి వేణుగోపాలస్వామి ఆలయం, చెరువు గట్టు రోడ్డు, బీడీ కాలనీ, రాణీనగర్ మీదుగా నగర పొలిమేర వరకూ ఊరేగింపు సాగింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి.

పోటెత్తిన భక్తులు

ఎన్నైనా చెప్పండి.. పక్కనెడతాం.. హెల్మెట్ కూడా

తలపై ధరించకుండానే 90 శాతం మంది ప్రయాణం

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే

ఎంత దూరం.. కిలోమీటరే కదా.. శిరస్త్రాణం ఎందుకు బరువు.. వెంటనే వచ్చేస్తానని తండ్రికి చెప్పి వెళ్లిన కుమారుడు నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా మారాడు. వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడు. అండగా ఉంటాడనుకున్న ఒక్కగానొక్క కుమారుడు అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆ తల్లి మనోవేదనతో ఇంటి నుంచి బయటకు రావడమే మానేసింది.

పరిశీలన

ఇది ఓ తల్లి వేదన కాదు.. ఇలా ఎందరో పేగుబంధానికి దూరమై కుమిలిపోతున్నారు. జిల్లాలో ఎక్కడో చోట శిరస్త్రాణం ధరించక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

➤ పేరుపాలేనికి చెందిన ఓ యువకుడు పాలకొల్లులోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నాడు. రెండు నెలల కిందట విధులు ముగించుకుని ఇంటికొచ్చే క్రమంలో వాహనం అదుపు తప్పి పడిపోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో భీమవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

➤ ఇటీవల యలమంచిలి మండలం ఆర్యపేటకు చెందిన జి.వెంకట తాతాజీ (20), బి.కమలాకర్ మేడపాడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద శునకాన్ని తప్పించబోయి కింద పడిపోయారు. కమలాకర్ స్వల్ప గాయాలతో బయట పడగా తాతాజీ తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు.

పైడిపర్రు కూడలి వద్ద 15 మంది చోదకులు రాకపోకలు సాగిస్తుండగా ఒక్కరూ శిరస్త్రాణం ధరించలేదు.

➤ 216 జాతీయ రహదారిలో ముత్యాలపల్లి నుంచి మొగల్తూరు వరకు పరిశీలించగా సుమారు 832 మంది చోదకుల్లో కేవలం 64 మందే శిరస్త్రాణం ధరించారు.

➤ భీమవరం నుంచి తాడేపల్లిగూడెం మీదుగా 670 మంది వెళ్లగా 28 మందే తలపై పెట్టుకున్నారు.

జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, మొగల్తూరు ముఖ్యకూడళ్లలో శని, ఆదివారాలు 'ఈనాడు' పరిశీలించగా 90 శాతం మంది ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం లేదు.

➤ తణుకు పైడిపర్రు కూడలి నుంచి తేతలి గ్రామ కూడలి వరకు 342 వాహనాలు రాకపోకలు సాగించగా 17 మందే శిరస్త్రాణం ధరిస్తే, 10 మందికి ఉన్నా బండికి పక్కన తగిలించారు.

➤ భీమవరం పోలీసుబొమ్మ కూడలి నుంచి బుధవారం మార్కెట్ మీదుగా 240 వాహనాలు వెళ్లగా 32 మందే హెల్మెట్ పెట్టుకోగా.. 9 మంది పక్కన తగిలించారు.

విస్తుపోయే సమాధానం..

శిరస్త్రాణం ధరించని వారిని పోలీసులు ప్రశ్నిస్తే వేడికి జుట్టు ఊడిపోతుందని.. కొత్తగా హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్నామని.. మెడనొప్పి, ఉక్కపోత అంటూ వింత సమాధానాలు ఇస్తున్నారు. రెండు మూడు కిలోమీటర్లే కదా అంటూ సమర్థించుకుంటున్నారు.

శని, ఆదివారాలు ఎక్కువ.. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే రోడ్డు ప్రమాదం జరిగినా 70 శాతం ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్లే. హెల్మెట్ పెట్టుకున్న వారు క్లిప్పులు సరిగా పెట్టుకోక ప్రమాద సమయంలో ఊడిపోయి తీవ్రంగా గాయపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల అధ్యయనం ప్రకారం సాధారణ రోజులతో పోలిస్తే శని, ఆదివారాలు.. అందులోనూ సాయంత్రం తర్వాత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

ముఖ్యమంత్రి సమావేశాన్ని వర్చువల్‌గా వీక్షిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయింఅస్మి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

సంక్షేమం.. అభివృద్ధికి ప్రాధాన్యం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంక్షేమం.. అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన సోమవారం వర్చువల్‌గా నిర్వహించిన సమావేశాన్ని కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయింఅస్మి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తదితరులు వీక్షించారు. సూపర్‌సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని, కోస్తాలో ఆక్వా హబ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాంతి భద్రతలపై ఎస్పీలతో సమీక్ష జరిపారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

సుజలం.. ఇక సుఫలం!

జల్‌జీవన్ మిషన్ గడువు పెంపుతో ఊరట

ఆచంట, న్యూస్‌టుడే: చెంతనే గోదావరి నది ఉన్నా జిల్లాలో అనేక గ్రామాలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేని పరిస్థితి నెలకొంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రజలు ప్రైవేటు ఆర్వో ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే దిశగా గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన జల్‌జీవన్ మిషన్‌లో జిల్లా వ్యాప్తంగా రూ.వందల కోట్ల విలువైన పనులు చేపట్టారు. గత వైకాపా సర్కారు వైఫల్యాలతో ఈ పనులు అక్కడికక్కడ నిలిచిపోయాయి. తాజాగా ఈ పథకం గడువును కేంద్రం 2028 వరకు పొడిగించడంతో పెండింగ్ పనులకు మోక్షం లభించనుంది.

☛ ఆచంట మండలం కొడమంచిలిలో పైపులైన్ల పనులు జరగకపోవడంతో వృథాగా మారిన తాగునీటి ట్యాంకు ఇది. ఆచంట నియోజకవర్గ పరిధిలో 51 పైపులైన్ల పనులకు జల్‌జీవన్ మిషన్‌లో రూ.6 కోట్లు మంజూరయ్యాయి. గత వైకాపా సర్కారు నిర్లక్ష్యంతో రూ.4.80 కోట్ల విలువైన పనులు ఆగిపోయాయి. మరి కొన్ని అసంపూర్తిగా మిగిలాయి.

రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించక.. ఈ పథకం ద్వారా జిల్లాలో అనేక పనులకు 2024కు ముందు ప్రతిపాదనలు చేశారు. నాటి వైకాపా సర్కారు నిర్ణీత గడువు లోపు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. కొన్ని పనులు టెండర్ల దశ కూడా దాటలేదు. తాజాగా 2028 వరకు ఈ పథకాన్ని కొనసాగించాలని కేంద్రం నిర్ణయించడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.80 కోట్ల విలువైన పెండింగ్ పనులు పట్టాలెక్కనున్నాయి. పంచాయతీల పరిధిలో నిర్మించిన ట్యాంకులకు పైపులైన్లను అనుసంధానం చేసి వినియోగంలోకి తెచ్చే వెసులుబాటు లభించింది.

అదనంగా మరికొన్ని.. ఇప్పటికే నిర్మించిన ట్యాంకులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి జలనిధి ప్రాజెక్టుకు అనుసంధానం చేస్తారు. రూ.1400 కోట్లతో చేపట్టిన జలనిధి ప్రాజెక్టులో భాగంగా కొత్తగా ఓహెచ్‌బీఆర్ ట్యాంకులు నిర్మించనున్నారు. ఆచంట నియోజకవర్గంలో 33, తణుకులో 14 నిర్మిస్తున్నారు. ఆచంటలో ఇప్పటికే ఉన్న 2 ట్యాంకులకు అదనంగా మరో ఆరు నిర్మించి.. వాటి ద్వారా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రక్షిత నీటిని సరఫరా చేస్తారు. గడువు పెంపుతో పెండింగ్ పనులకు మళ్లీ టెండర్లు పిలిచి పూర్తి చేసే వెసులుబాటు లభించిందని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ధనానంద్ తెలిపారు.

రైతన్నా మేలుకో.. లబ్ధి అందుకో

సమీపిస్తున్న ఈ-పంట, ఫార్మర్ రిజిస్ట్రీ గడువు

ఈ - పంట నమోదు

వీరవాసరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. ప్రతి రైతు ఈ-పంట, ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుంటే ఆధార్ తరహాలో ఇచ్చే 11 అంకెల విశిష్ట సంఖ్య ద్వారా ప్రయోజనాలు పొందవచ్చు.

ఈ పంట 20వ తేదీ, ఫార్మర్ రిజిస్ట్రీ ఈ నెలాఖరుకు ముగియనుంది. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది రబీలో 2.25 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ప్రతి సాగుదారుడు ఈ-పంట, ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలి. దీంతో పాటు ఈకేవైసీ చేయించుకుంటేనే ఈ-కర్షక్ పోర్టల్‌లో నమోదవుతుంది. ఈ ఏడాది సాగు చేయని భూముల వివరాలు కూడా ల్యాండ్ పార్సిల్ పేరిట పొందుపర్చాలి. రైతులంతా తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు తెలిపారు.

✦ రైతులే ఈ-పంటను స్వయంగా నమోదు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎంపీఏఎంఎస్ 2.0 యాప్‌ను చరవాణిలో డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్ సంఖ్య, పేరు, పొలం, ఇతర వివరాలు నమోదు చేశాక వ్యవసాయ క్షేత్రం వద్ద నిలబడి ఫొటో తీసుకుని సబ్‌మిట్ చేయాలి. ఈ-పంట నమోదులో లోపాలను www.karshak.ap.gov.in, www.agriculture.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆధార్ సంఖ్య ద్వారా పరిశీలించుకుని సరిచూసుకోవచ్చు.

నమోదు ఇలా.. (ఎకరాల్లో)	వరి సాగు విస్తీర్ణం	నాట్లు పూర్తి	ఈ-పంట నమోదు	ల్యాండ్ పార్సిల్	నమోదు చేసింది
	2.25 లక్షలు	2.15 లక్షలు	1.40 లక్షలు	3,98,114	1,93,998

ఇవీ ప్రయోజనాలు

✪ **ఈ-పంట:** ప్రకృతి విపత్తులు, ఇతర కారణాలతో పంట నష్టపోయిన రైతులు పరిహారం, ఉచిత పంటల బీమా, పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ పొందవచ్చు.

✪ **ఫార్మర్ రిజిస్ట్రీ:** పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట విక్రయాలు, బ్యాంకు రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుంది.

ఫార్మర్ రిజిస్ట్రీ	
● లక్ష్యం 1,64,138	● నమోదు 1,14,116
	● చేయాల్సింది 5,00,22

రైతేరాజు: వైవిధ్య సేద్యం.. ఆదాయ భాగ్యం 6లో కార్మికులకు పీఎఫ్ ఎగనామం

చేనేతకు తీపి కబురు

ఏప్రిల్ నుంచి ఉచిత విద్యుత్తు పథకం అమలు

చీర నేస్తున్న చేనేతలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : చేనేతకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తామని ఇటీవల చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ప్రకటించారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చేనేత కార్మికుల ఇళ్లకు 200, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు చొప్పున ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నారు.

నిబంధనల సడలింపు గతంలో ఇళ్లకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా చేసేవారు. 101 యూనిట్లు వస్తే మొత్తం బిల్లు చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడా విధానాన్ని మార్చి ఉచిత పరిమితి దాటి అదనంగా వచ్చిన యూనిట్లకు మాత్రమే చెల్లించేలా అమలు చేయనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

తగ్గనున్న భారం చాలామంది నేతన్నలు తమ ఇళ్లల్లోనే మగ్గాలతో నేస్తారు. ఆ సమయంలో మగ్గం వద్ద ఒక బల్బు వెలుగుతూ ఉండాలి. వారికి విద్యుత్తు బిల్లులు మరింత భారమయ్యేవి. ప్రభుత్వ నిర్ణయంతో నేతన్నలకు ఉపశమనం కలగనుంది. కూటమి అధికారంలోకి వచ్చాక చేనేతకారుల పింఛను సైతం రూ.2,750 నుంచి రూ.4 వేలకు పెంచడం ఊరటనిచ్చింది.

> జిల్లాలో లెక్కలివి...
>
> చేనేతలు 6 వేల మందిపైనే
>
> సంఘాలు : 23
>
> మొత్తం కుటుంబాలు 4,600
>
> ఉచిత విద్యుత్తుకు అర్హులు : 3,266

➡ ఈ పథకానికి గతంలో లబ్ధిదారులంతా అర్హులేనని.. కొత్తగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని జౌళి శాఖ అధికారులు తెలిపారు. అర్హులైన వారంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డేసి.. అసంపూర్తిగా వదిలేసి..

తాడేపల్లిగూడెంలో ఇటీవల కొన్ని రహదారులు అభివృద్ధి చేశారు. వాటిలో కొన్నింటిని అసంపూర్తిగా వదిలేశారు. మరికొన్ని చోట్ల సక్రమంగా అనుసంధానం చేయలేదు. విభాగినులు మొదలైన చోట ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదు. అయ్యప్పస్వామి గుడి నుంచి వంతెన దిగువనున్న రహదారిని బాగు చేయలేదు. దీంతో వాహనదారులంతా వంతెనపై రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు పరిశీలించి వీటన్నింటినీ బాగు చేయాలని స్థానికులు, వాహన చోదకులు కోరుతున్నారు. **- ఈనాడు, తాడేపల్లిగూడెం**

పడుతుంటాం.. భయపెడుతుంటాం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఇది భీమవరం తహసీల్దార్ కార్యాలయం. బయట నుంచి బాగానే కనిపిస్తుంది. లోపలికెళ్లి చూస్తే తెలుస్తుంది అసలు రూపం. పెచ్చులూడిన గోడలు, శ్లాబ్ నుంచి బయటకొచ్చిన ఇనుపచువ్వలు భయం కలిగించేలా ఉంటాయి. సగ భాగాన్ని ఉన్నంతలో తాత్కాలిక మరమ్మతులు చేయించుకుని ఉద్యోగులుంటున్నారు.

కొల్లేరు మత్స్యం.. మేలిమి ముత్యం

నల్లజాతి చేపకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్

డిమాండు ఉన్న కొరమీను

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు నల్లజాతి చేపలకు ఇతర రాష్ట్రాల్లో భారీగా డిమాండ్ పెరిగింది. భారీ స్థాయిలో సరస్సులోకి వరద నీరు వచ్చి చేరడంతో మత్స్య సంపద వృద్ధి చెందేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి. కొల్లేరు కొరమీను, నాటు గొరక, జెల్ల, వాలుగ, మలుగు పాము, తుళ్లు, మట్టగిడస, ఇంగిలాయి, తిలాపీ జాతులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి లాభాలను ఆర్జిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో కొల్లేరు 77,138 ఎకరాల్లో ఉంది. దీన్నే నమ్ముకుని 9 మండలాల్లోని 122 గ్రామాల్లో 4 లక్షల మంది వరకు మత్స్యకారులు ఆధారపడి జీవిస్తున్నారు. అయిదేళ్లలో అనుకున్న స్థాయిలో వరద నీరు రాకపోవడంతో ఉప్పు శాతం పెరిగిపోయి జనవరిలోనే కొల్లేరు పూర్తిగా ఎడారిలా మారిపోయేది. ఈ సంవత్సరం పెద్దఎత్తున వరద నీరు రావడంతో చేపల ఉత్పత్తి బాగుందని మత్స్యశాఖ ఏడీ రాజ్‌కుమార్ తెలిపారు.

> స్థానిక మార్కెట్, ఇతర రాష్ట్రాల్లో కిలోకు ఇలా ఉన్నాయి. కొరమీను 300-500, నాటుగొరక 150-250, మట్టగిడస 200-300, బొమ్మిడాయి 300-450 తుళ్లు 140-200 ఉంది.

ఈ ఏడాది ఉత్పత్తి బాగుంది.. కొల్లేరు నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, దిల్లీ, ముంబయి, హైదరాబాద్‌కు నల్లజాతి చేపలు ఎగుమతి చేస్తున్నారు. ముఖ్యంగా రారాజుగా పిలిచే కొరమీను ఉత్పత్తి ఈ సంవత్సరం భారీగా ఉంది. ఏటా 2 వేల టన్నుల వరకు పంపుతుంటే ప్రస్తుతం 4 వేల టన్నుల వరకు ఉత్పత్తయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో మార్చి 14న న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి తెలిపారు. మరిన్ని వివరాలకు 94409 01064 నంబరును సంప్రదించాలని ఆమె సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇక మరింత వేగంగా.. తప్పులు లేకుండా

జిల్లా అధికారులకు పాస్‌పుస్తకాల పంపిణీ పర్యవేక్షణ బాధ్యత

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు 14,529 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయగా మిగిలిన వాటిని వేగంగా అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిపై సోమవారం రాత్రి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 10 నుంచి 15 వరకు జిల్లా, డివిజన్ అధికారులు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించనున్నారు. జేసీ, డీఆర్వో, ముగ్గురు ఆర్డీవోలు ఒక్కొక్కరూ రెండేసి గ్రామాల చొప్పున మొత్తం పదింటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. అవసరమైతే ఆయా తహసీల్దార్లు రాత్రి నిద్ర చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

14,529 పంపిణీ.. జిల్లాకు 75,192 పుస్తకాలు రాగా వాటిలో పంపిణీకి అనువుగా 49,570 ఉన్నట్లు గుర్తించారు. గ్రామసభలు నిర్వహించి తర్వాత రైతుల నుంచి ఈకేవైసీ తీసుకుని పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది రైతులు ఎక్కడెక్కడో ఉండటంతో ఆ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో సంబంధిత రైతు కుటుంబ సభ్యులకు ఇచ్చే అవకాశాన్ని కల్పించారు. ఫిబ్రవరి 9న సాయంత్రం వరకు 14,529 పుస్తకాలు పంపిణీ చేయగా వాటిలో నేరుగా రైతులకు ఇచ్చినవి 4,266, కుటుంబ సభ్యులకు ఇచ్చినవి 10,263 ఉన్నాయి. ప్రస్తుతానికి 29.31 శాతం పూర్తయింది. మార్చి 2 నుంచి 10 వరకు మరో 16 గ్రామాల్లో పాసుపుస్తకాల పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన వాటికి మార్చి 15 తర్వాత తప్పొప్పులను సరిచేసి ఏప్రిల్‌లో పంపిణీ చేయనున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను తప్పుల్లేకుండా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డీఆర్వో శివన్నారాయణరెడ్డి తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

బాలలు.. క్రీడా.. సాంస్కృతికంలో ప్రత్యేకం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఆటలు, సంగీత, నృత్య, సాంస్కృతిక పోటీల్లో సత్తాచాటుతున్నారు. జిల్లాస్థాయి పోటీల్లో సాధించిన పతకాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. విభిన్న ప్రతిభావంతులైన చిన్నారుల్లో దాగిన ప్రతిభ గుర్తించడానికి జిల్లాస్థాయిలో పోటీలను భీమవరం డీఎన్నార్ రామకృష్ణా సభాభవనంలో ఇటీవల నిర్వహించారు. పాటలు, చిత్రలేఖనం, నృత్యం, ఫ్యాన్సీ డ్రస్ విభాగాల్లో 80 మందికి పైగా పాల్గొన్నారు.

అవగాహన శక్తితో..

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను తీర్చిదిద్దుతూ వారిలో సృజనాత్మకత, సామాజిక భాగస్వామ్యం పెంపొందించే లక్ష్యంగా నిర్వహించే పోటీలు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి. ఒకచోటకు పిల్లల్ని తీసుకొచ్చి వేడుక నిర్వహించడంతో వారిలో కొత్త ఆలోచనలు వెలుగుచూస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారంటున్నారు.

చిత్రలేఖనంలో..

చిత్రలేఖనంలో పాల్గొన్న నరసాపురానికి చెందిన జ్యోత్స్న, ఆదర్శిని

బొమ్మలు గీయడం, వాటికి రంగులు వేయడం ఒక్కసారి చెబితే ఇట్టే పట్టేస్తారు. జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా గతంలో కూడా బహుమతులు అందుకున్నారు. వీళ్లను చూసి మరికొందరు ఉత్సాహం చూపుతున్నారని నరసాపురానికి చెందిన జ్యోత్స్న, ఆదర్శినికి బోధించే ఉపాధ్యాయినులు తెలిపారు.

నృత్యంలో భళా

పాఠశాలలో నిర్వహించే పోటీల్లో విద్యార్థులు చేసే నృత్యాలు, ఇతర పోటీలను ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలు చూస్తుంటారు. వాళ్లలా చేయాలని చెబితే ఠక్కున అవగాహన పెంపొందించుకుంటారని పెంటపాడు పోస్ట్ బేసిక్ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయిని సాయి స్వరూప తెలిపారు. ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థినులు నృత్యంలో ప్రథమంలో నిలిచారు.

బృంద నృత్యంలో పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాల బాలికలు

బోసి బాల్ పోటీల్లో..

పెంటపాడుకు చెందిన సత్తి తన్మయ శ్రీదేవి భీమవరంలో గతేడాది జరిగిన జిల్లాస్థాయి బోసి బాల్ స్లో పోటీల్లో ఆడి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. తర్వాత జాతీయస్థాయిలో ప్రతిభతో చైనాలో 2027లో జరిగే ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఇచ్చే శిక్షణలో పాల్గొంటుంది. బిలాస్‌పూర్, గ్వాలియర్‌లో జరిగిన శిబిరాల్లో శిక్షణ పూర్తి చేసుకుంది.

బోసి బాల్ ఆడుతున్న సత్తి తన్మయ శ్రీదేవి

వైవిధ్య సేద్యం.. ఆదాయ భాగ్యం

రైతేరాజు

సేంద్రియ పద్ధతిలో బహుళ పంటల సాగు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో బహుళ పంటల సాగు చేపట్టి సత్ఫలితాలు సాధిస్తున్నారు కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన రైతు సుంకర సత్తిరాజు. తనకున్న రెండెకరాల భూమిలో ఒకే సమయంలో వేర్వేరు పంటలు పండిస్తూ ఏడాది పొడవునా ఆదాయం ఆర్జిస్తున్నారు.

కొబ్బరి మొక్కల మధ్య వంగ, టమాటా, బొప్పాయి సాగు

పదేళ్ల నుంచి..

సత్తిరాజుది వ్యవసాయ కుటుంబం. ఆయన తండ్రి వరి, చెరకు, పొగాకు వంటి సంప్రదాయ పంటల సాగు చేసేవారు. అప్పట్లో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో సాగు వ్యయం పెరిగి రాబడి అంతంత మాత్రంగానే ఉండేది. ఈ నేపథ్యంలో సత్తిరాజు సేంద్రియ సేద్యంపై దృష్టి సారించారు. ఓ ఎకరంలో వరి సాగు చేస్తున్నారు. దీనికి ఆవు పేడ, మూత్రం, శెనగపిండి, పుట్టమన్ను, బెల్లంతో తయారు చేసిన ఘన, ద్రవ జీవామృతాలను మాత్రమే వినియోగిస్తూ ఎకరాకు 25-30 బస్తాల వరకు దిగుబడి సాధిస్తున్నారు.

రైతు సత్తిరాజు

★ మరో ఎకరంలో నాలుగేళ్ల కిందట 60 కొబ్బరి మొక్కలను నాటారు. అంతర పంటగా 280 వక్క, 200 వరకు బొప్పాయి మొక్కలు వేశారు. సాళ్ల మధ్య ఖాళీల్లో బీర, ఆనబ, వంగ, టమాటా వంటి కూరగాయలను పూర్తి సేంద్రియ పద్ధతుల్లో పండిస్తున్నారు. 'కొద్దిపాటి భూమిలోనూ ఒకదాని వెంట మరో పంట చేతికి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం చేస్తే అధిక ఆదాయం ఆర్జించవచ్చని.. తనకు ఎకరాకు ఖర్చులు పోను రూ.లక్ష వరకు ఆదాయం వస్తోందని సత్తిరాజు చెప్పారు.

తోటి రైతులకు అవగాహన కల్పిస్తూ..

సేంద్రియ సేద్యంపై తోటి రైతులకు అవగాహన కల్పించేందుకు సత్తిరాజు 'సాయికృష్ణ గోశాల ప్రకృతి ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని 2017లో నెలకొల్పారు. దీని ద్వారా కషాయాలు, జీవామృతం, సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను సైతం ఏర్పాటు చేస్తున్నారు.

చేపల సాగులో.. కొక్కెపు పురుగుతో తీవ్ర నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: చెరువుల్లో సాగు చేసే రోహు, కట్ల, పండుగప్ప చేపలకు యాంకర్ వార్మ్ (కొక్కెపు పురుగు) ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తగు యాజమాన్య పద్ధతులతో వీటిని నివారించవచ్చని భీమవరానికి చెందిన ఆక్వారంగ నిపుణుడు డాక్టర్ అడబాల గోపాలరావు తెలిపారు. వివరాలు ఇవీ..

యాంకర్ వార్మ్ ఆశించిన చేప

లక్షణాలు: కొక్కెపు పురుగులు చేపల రక్తాన్ని పీల్చేస్తాయి. దీంతో చేపల్లో ఎదుగుదల లోపించి బక్కచిక్కినట్లు తయారవుతాయి. శరీరంపై ఎర్రటి మచ్చలు ఏర్పడతాయి. దీంతో బ్యాక్టీరియా వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ. ఈ పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటే చెరువుల్లో రోజుకు పదుల నుంచి వందలలో సంఖ్యలో చేపలు మృత్యువాత పడుతుంటాయి.

నివారణ ఇలా: ఎకరా చెరువులో 50 కిలోల సముద్ర ఉప్పు, అగ్రికల్చర్ లైమ్ 25 కిలోల చొప్పున ఉదయం వేళ చల్లాలి. ఎక్టోక్యూర్ వంటి జలగ మందులను ఎకరాకు అర లీటరు నుంచి లీటరు వరకు ఒక రోజు చల్లాలి. రెండురోజుల అనంతరం ట్యాక్టిక్ వంటి పురుగు మందును ఎకరాకు 200 మి.లీ చొప్పున చల్లాలి. రెండు దోసుల అనంతరం చెరువులో చేపలను పరిశీలించాలి. వ్యాధి తగ్గకుంటే రెండు, మూడు పర్యాయాలు పురుగు మందులు చల్లుకోవాలి.

ప్రశ్న: జీడిమామిడిలో మాడు తెగులు, టి-దోమ నివారణ ఎలా?
- భుజంగరావు, జంగారెడ్డిగూడెం

సమాధానం: మాడు తెగులను బ్లోజమ్ బ్లైట్స్ లేదా కొమ్మ ఎండు తెగులు అని కూడా పిలుస్తారు. దీన్ని సకాలంలో నివారించకపోతే పిందెలపై మచ్చలు ఏర్పడి రాలిపోతాయి. కార్బెండిజం ఒక గ్రాము మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో చెట్లపై పిచికారీ చేయాలి. టి-దోమ తల్లి, పిల్ల పురుగులు లేత చిగుళ్లు, పూత కొమ్మల నుంచి రసం పీల్చేస్తాయి. తెగులు ఉద్ధృతి ఎక్కువైతే చెట్టంతా మాడిపోయినట్లు అవుతుంది. దీని నివారణకు కొత్త చిరుగు దశలో థయామిథాక్సం 0.3 గ్రాము, పూత దశలో క్లోరోపైరిఫాస్ 2 మి.లీ, పిందె దశలో ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

వరిలో పొడ తెగులు.. నివారణ పద్ధతులు

మార్టేరు, న్యూస్‌టుడే: వరిలో పాము పొడ తెగులు వ్యాప్తి సమస్యాత్మకంగా మారింది. పిలకలు తొడిగే దశ నుంచి కోత సమయం వరకు ఈ తెగులు సోకే అవకాశం ఉంటుంది. దీనిని ముందస్తుగా గుర్తించి తగిన సస్యరక్షణ చేపట్టడం ద్వారా నివారించవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ★ ఈ తెగులు సోకితే ఆకులపై పాము పొడ వంటి మచ్చలు ఏర్పడి క్రమేపీ ఒకదానితో ఒకటి కలిసి క్రమంగా ఆకులు, మొక్క ఎండిపోతాయి. తీవ్రత బట్టి 30 నుంచి 70 శాతం మేర పంటకు నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ★ దుబ్బుకు 5-10 శాతం నష్టం జరిగినప్పుడు, లేదా చదరపు మీటరు పరిధిలో 10 శాతం పిలకలు దెబ్బతిన్నప్పుడు లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా వాలిడామైసిన్ 2 మి.లీ మందును వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి మందులను మార్చి ఉపయోగించాలి.

ఆకులపై ఏర్పడిన మచ్చలు

మామిడిలో తేనెమంచు పురుగు నష్టనివారణ

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: మామిడి సాగులో పూత, పిందె దశలో ఆశించే తేనెమంచు పురుగుతో దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టనివారణ సాధ్యమని ఉండి కేవీకే ఉద్యానశాఖ శాస్త్రవేత్త బిందుప్రవీణ తెలిపారు. తోటల్లో నీటి నిలువ ఉంటే వీటి ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. నీరు నిలిచిపోకుండా చూడాలి. లాంబ్డా సైహలోత్రిన్ 5ఇసీ 1-1.5మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 20ఇసి 2.5మి.లీ. లీటరు నీటిలో కలిపి పూత ప్రారంభ దశ, పిందె తయారయ్యే దశలో పూత, పిందె, ఆకులు, కాండం, చెట్టు మొదలు తడిచేలా పిచికారీ చేయాలి. పూత విచ్చుకోక ముందే ఆ రసాయనాలు పిచికారీ చేయాలి. మొగ్గదశలో తేనెమంచు పురుగు ఎక్కువగా ఉంటే బ్యూప్రొఫెజిన్ 25 ఎస్.సి 1.5మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 25%డబ్ల్యు.జి 0.3గ్రా. లేదా ఇమిడా క్లోప్రిడ్ 17.8% ఎస్.ఎల్ 0.3మి.లీ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా సమర్థంగా నివారించవచ్చు. పూత బాగా ఉన్నప్పుడు రసాయనం పిచికారీ చేస్తే పుప్పొడి రాలి పరాగసంపర్కం చేసే కీటకాలు నశిస్తాయి. తెల్లపూత ఉన్నప్పుడు వీలైనంత వరకూ రసాయనాలు పిచికారీ చేయకూడదని బిందుప్రవీణ సూచించారు.

వెట్టిచాకిరీ లేని జిల్లాగా చేయాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీ నిర్మూలన చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. ఆ తరహా చాకిరీ లేని జిల్లాగా పశ్చిమను మార్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన వ్యవస్థ ఏర్పడి యాభై ఏళ్లు అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. దానికి సంబంధించి గోడపత్రాన్ని మిగిలిన అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధికారిణి లక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పద్మ వర్మ

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పాలకొల్లు పట్టణానికి చెందిన అల్లూరి పద్మ వర్మ ఎంపికయ్యారు. ఈ వివరాలను ఆమె సోమవారం వెల్లడించారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టపరిధిలో పరిష్కరించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్టపరిధిలో పరిష్కరించి ఆ వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని అదనపు ఎస్పీ వి.భీమారావు అన్నారు. భీమవరం ఒకటోపట్టణ ఆవరణలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులు, అధిక వడ్డీలు, ప్రేమపేరుతో మోసం తదితర 18 ఫిర్యాదులు వచ్చాయి. ఒకసారి వచ్చిన ఫిర్యాదు పదేపదే రాకుండా పరిష్కరించాలని సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులను ఆదేశించారు.

వచ్చే నెలలో వైఎస్ షర్మిల పర్యటన

భీమవరం టూటౌన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలో పర్యటిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంకెం సీతారామ్ తెలిపారు. సోమవారం భీమవరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లాలోని పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుస్తారని ఆయన తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, రోజు వారి వేతనం రూ.600 చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గంజాల సుబ్రహ్మణ్యం, సాయికుమార్, వెంకటరామరాజు, బల్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువత ఆశయాలకు తగ్గట్టుగా గ్రంథాలయాల అభివృద్ధి

ఉండి, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత ఆశయాలకు తగ్గట్టుగా జిల్లాలో గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు తెలిపారు. ఉండి శాఖా గ్రంథాలయాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. గ్రంథాలయ పాలకుడు జేవీ కృష్ణమూర్తితో పాటు పాఠకుల అభిప్రాయాలు సేకరించారు. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాలకు ఏలూరు కార్పొరేషన్, భీమవరంతో పాటు పలు పురపాలికల నుంచి రూ.19 కోట్ల విలువైన సెస్ వసూలు కావాల్సి ఉందన్నారు. వీటిని వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన ఉండిలో అన్ని హంగులతో కూడిన డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటుతో గ్రూపు-1, 2 పరీక్షలకు యువత ముందుకొచ్చేలా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయ పాలకుడు ముదునూరి మహంకాళిరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపం.. కార్మికులకు పీఎఫ్ ఎగనామం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ప్రసాదాలు తయారు చేసే కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సరిగా కట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సుమారు 11 నెలలుగా పీఎఫ్‌కు చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారని చెబుతున్నారు. ద్వారకాతిరుమల శ్రీవారి దేవస్థానంలో రవికృష్ణ మేన్ పవర్ ఏజెన్సీస్ 2024 ఏప్రిల్ 1 నుంచి ప్రసాదాల తయారీ కాంట్రాక్టు నిర్వహిస్తోంది. ఈ కాంట్రాక్టు గడువు వచ్చే నెల 31తో ముగియనుంది. అయితే ప్రతి నెల కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ కాంట్రాక్టరే కట్టాలి. ఈ సొమ్మును దేవస్థానం గుత్తేదారునకు ప్రతి నెల చెల్లిస్తోంది. కాంట్రాక్టర్ 11 నెలలు పాటు పీఎఫ్ చెల్లించలేదని తెలుస్తోంది. ఈ విషయంపై అధికారులు మాట్లాడుతూ మ్యాన్ పవర్ ఎంత మంది అనేది తమ టెండర్‌లో లేదని, ఎంత మందికి పీఎఫ్ కడితే అంతమందికే మేము కాంట్రాక్టర్ డబ్బులు చెల్లిస్తామని చెబుతున్నారు. ఇలా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారి పర్యవేక్షణ పూర్తిగా లోపించినట్లు తెలుస్తోంది. ఈ టెండర్ ముగియనున్న నేపథ్యంలో దేవస్థానం అధికారులు గత నెల 23న ప్రారంభించిన కొత్త టెండర్ ప్రక్రియ ఈ నెల 5తో ముగిసింది. విజయవాడకు చెందిన ఎం.విజయచంద్ సప్లయర్స్, జీకే మేన్ పవర్, ఎం.రవికుమార్, ద్వారకాతిరుమలకు చెందిన రవికృష్ణ మేన్ పవర్ ఏజెన్సీస్ టెండర్‌లో పాల్గొన్నారు. అయితే ఇందులో ఒక్కరు మాత్రమే క్వాలిఫై అయినట్లు తెలిసింది. దీంతో మళ్లీ టెండర్ పిలిచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.

చెరువు తవ్వుకో.. మట్టి అమ్ముకో..

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పరిధిలోని దొరగారి, కొండయ్య చెరువుల్లో మట్టి పూడికతీత పనులు ప్రహసనంగా మారాయి. ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ చెరువులను వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా చెరువులు తవ్వి స్థానిక అవసరాలు తీరిన తర్వాత కొంత మేర మట్టిని బయటకు తరలించుకునేలా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. ఈ ముసుగులో ఇష్టానుసారంగా తవ్వేసి మొత్తం మట్టిని విక్రయించుకుంటూ అక్రమార్జనకు తెగబడుతున్నారు.

కొండయ్య చెరువులో మట్టిని ట్రాక్టర్‌లోకి ఎగుమతి చేస్తున్న యంత్రం

గుల్లచేసి.. వదిలేసి

ఆకివీడు నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే 5 ఎకరాల దొరగారి చెరువు అసలే ఆక్రమణలకు గురై కుచించుకుపోయింది. గత ఏడాది సుమారు 5 నెలల పాటు అధ్వానంగా సాగిన తవ్వకం పనులతో మరికొంత పోగా సుమారు 2 ఎకరాలు లోపే మిగిలింది. చెరువును లోతుగా తవ్వేశారు. చుట్టూ ఉన్న బలమైన గట్టు జారి పోతుందని, చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పాత చెరువు గట్టును ఆనుకొని మళ్లీ కొత్తగా గట్టు వేసి గత డిసెంబరులో హడావిడిగా పనులు ముగించారు. ప్రస్తుతం చెరువులో కలుషిత ఊటనీరు చేరుతోంది.

అసలే ఆక్రమణలు.. ఆపై తవ్వకాలు

కొండయ్య చెరువు విస్తీర్ణం 6.20 ఎకరాలు. పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు నిర్ణయించారు. చుట్టూ సుమారు 2 ఎకరాలకుపైగా ఆక్రమణకు గురైంది. ఆక్రమిత భూమిలో కంకర రోడ్లు, వరి, కొబ్బరి సాగు చేస్తున్నారని అధికారులు గుర్తించారు. గతేడాది ఆగస్టు 6న చెరువు తవ్వకం పనులకు ఉపసభాపతి రఘురామకృష్ణరాజు శ్రీకారం చుట్టారు. ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మట్టిని బయటకు తరలించేందుకు చూపించే శ్రద్ధ తవ్వకం పనులు పూర్తి చేయడానికి చూపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ ఆక్రమణల తొలగింపు దిశగా పనులు జరగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వేసవిలో కూడా ఈ చెరువు అందుబాటులోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనిపై నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పనులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే అంతిమ లక్ష్యం: ఉపసభాపతి

పాలకోడేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే అంతిమ లక్ష్యమని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. సోమవారం పాలకోడేరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.2 కోట్లతో అభివృద్ధి చేయనున్న అండలూరు-కొండేపూడి ఆర్అండ్‌బీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. శృంగవృక్షం, విస్సాకోడేరులో కొత్తగా నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొరగనమూడిలో రూ.30 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలో రూ.98.26 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి పథకం, మైక్రోఫిల్టర్లు, పంపు హౌస్‌ను ప్రారంభించారు. ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. మోగల్లు, పెన్నాడ, గొరగనమూడి మంచినీటి చెరువులు కలుషితం కాకుండా వేండ్ర కెనాల్ నుంచి నేరుగా పైపులైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి బాబు, సొసైటీ అధ్యక్షుడు కలిదిండి బుజ్జి, సర్పంచులు గొట్టుముక్కల శివాజీరాజు, బొల్లా శ్రీనివాస్, సూరిబాబు, నాయకులు సందీప్‌వర్మ, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు

సర్వమంగళాదేవికి రూ.3 లక్షలు విలువైన పుస్తెలతాడు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక చిన్న వంతెన వద్ద గల కంచికామకోటి పీఠంలోని సర్వమంగళ అమ్మవారికి విశాఖపట్నానికి చెందిన ఒక అజ్ఞాత భక్తుడు బంగారు పుస్తెల తాడు, మంగళ సూత్రాలు సమర్పించారని ఆలయ ప్రధాన అర్చకులు రామం తెలిపారు. దీని విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందన్నారు.

ఎస్టీయూ ధర్నా 13కు వాయిదా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక అంశాల సాధన పోరాటంలో భాగంగా కలెక్టరేట్ దగ్గర ఈ నెల 13న ఎస్టీయూ తలపెట్టిన ధర్నా 13కు వాయిదా వేసినట్లు జిల్లా అధ్యక్షుడు పి.సాయివర్మ తెలిపారు. విద్యార్థులకు ఎఫ్ఏ4 పరీక్షలు జరుగుతున్నందున పరీక్షలు అనంతరం ధర్నా నిర్వహించేలా షెడ్యూలు మార్చామని ప్రకటనలో తెలిపారు.

30 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 30 మంది గైర్హాజరయ్యారని డీఐఈవో జి.ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షకు 1052కు 1036, మధ్యాహ్నం 981కు 967 మంది హాజరయ్యారన్నారు.

ధ్రువపత్రానికి లంచం డిమాండ్.. వీఆర్వో సరెండర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను మొగల్తూరు తహసీల్దారు నరసాపురం ఆర్డీవో కార్యాలయానికి సరెండర్ చేశారు. తహసీల్దారు రాజకిశోర్ తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురానికి చెందిన విశ్రాంత సైనికోద్యోగి పత్తి రాధాకృష్ణకు మోళ్లపర్రులో ఆక్వా చెరువులు ఉన్నాయి. వీటిలో సాగుకు అనుమతి పొందేందుకు నిరభ్యంతర పత్రం కోసం ఆయన స్థానిక వీఆర్వో దుర్గారావుకు దరఖాస్తు చేశారు. దీనికి రూ.3 వేలు లంచం ఇవ్వాలని డిమాండు వీఆర్వో చేశారు. దీనిపై రాధాకృష్ణ తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం దుర్గారావును ఆర్డీవో కార్యాలయానికి సరెండర్ చేస్తూ తహసీల్దారు ఉత్తర్వులు జారీ చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213 చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

యువతిపై కత్తితో దాడి

సన్నిహితంగా మెలగడానికి నిరాకరించడమే కారణం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తనతో సన్నిహితంగా మెలగడానికి నిరాకరించిందనే కారణంతో నూజివీడులో ఆదివారం సాయంత్రం ఓ యువతిపై.. ఒక వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా సోమవారం వెలుగు చూసింది. పట్టణ ఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడు కొప్పుల వెలమపేటకు చెందిన యువతి ఆగిరిపల్లి మండలం మాదలవారిగూడెంలో బీఎస్సీ నర్సింగ్ చదువుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఆమెకు బండారు సురేశ్ కుమార్‌తో కొన్నేళ్లుగా పరిచయం ఉంది. ఇద్దరూ స్నేహంగా ఉండటంతో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం తనతో సన్నిహితంగా ఉండాలంటూ ఆమెను ఒత్తిడి చేసేవాడు. దీంతో తన తల్లితో కలిసి ఉంటున్న ఆమె అక్కడ అద్దె ఇల్లు ఖాళీ చేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. అయినప్పటికీ నువ్వంటే నాకిష్టం.. ఎవరితో మాట్లాడటానికి వీల్లేదంటూ ఇబ్బందులు పెట్టడంతో పెద్దల వద్ద పంచాయితీ జరిగింది. అయినప్పటికీ ఆ వ్యక్తి వేధింపులు మానలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆమె తన బంధువుల వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుంటే.. ఎక్కడికెళ్లి వస్తున్నావంటూ దుర్భాషలాడాడు. మన ఇద్దరి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానంటూ బెదిరించాడు. అనంతరం జేబులో నుంచి కత్తి తీసి పొడిచేందుకు ప్రయత్నించాడు. చేతిని అడ్డు పెట్టడంతో గాయమైంది. అనంతరం కాలుపై పొడిచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన ఆమెను వెంటనే నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారైన నిందితుడి కోసం సీఐ సత్యశ్రీనివాస్ పర్యవేక్షణలో గాలింపు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. సురేశ్‌కుమార్ వివాహితుడు కాగా.. ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బాధితురాలికి సీడీపీవో పరామర్శ.. చికిత్స పొందుతున్న యువతిని నూజివీడు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సోమవారం నూజివీడు ప్రభుత్వ ఆస్పత్రిలో పరామర్శించారు. ఘటన జరగడానికి గల కారణాలను సీడీపీవో పి.విజయకుమారి బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు.

విపత్తుల నిర్వహణలో డ్రోన్ల పాత్ర కీలకం

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: వైర్‌లెస్ కమ్యూనికేషన్, విపత్తుల నిర్వహణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తిరుపతి ఐఐటీ ఆచార్యుడు సర్వేంద్రనాథ్ తెలిపారు. ఏపీ నిట్‌లోని ఈసీఈ విభాగం, తిహన్ - ఐఐటీ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో వైర్‌లెస్ కమ్యూనికేషన్, విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికత అనే అంశంపై ఎస్టీ విద్యార్థుల కోసం నిర్వహించిన ఐదు రోజుల కార్యశాలను సోమవారం ప్రారంభించారు. ఈసీఈ విభాగాధిపతి నరసింహారావు బనవతు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సర్వేంద్రనాథ్ మాట్లాడుతూ వ్యవసాయం, నిఘా, మ్యాపింగ్, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరుగుతోందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సర్వే చేయడం, కమ్యూనికేషన్ వ్యవస్థలను పునరుద్ధరించడం, శోధన, రక్షణ చర్యలకు సహాయపడటం వంటి పనులను డ్రోన్‌లు అత్యంత వేగంగా సమర్థంగా నిర్వహించి ప్రాణాలు కాపాడుతున్నాయని చెప్పారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో డ్రోన్లు పంపి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని వివరించారు. తిహన్ హబ్ కార్యనిర్వాహక అధికారి సంతోష్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యం, వాటి ప్రయోజనాలు, యూఏవీ కమ్యూనికేషన్ సిగ్నల్ ప్రాసెసింగ్, నియంత్రణ విధానాలు, విపత్తుల నిర్వహణ అప్లికేషన్ల గురించి తెలియజేశారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి, రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డీన్ జి.రవికిరణ్‌శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి కార్యశాలలు దోహదపడతాయని వివరించారు.

మాట్లాడుతున్న తిరుపతి ఐఐటీ ఆచార్యుడు సర్వేంద్రనాథ్

త్వరలో జిల్లాలో యూనిసెఫ్ బృందం పర్యటన

ఈనాడు డిజిటల్, భీమవరం: జిల్లాలోని ఆకివీడు మండలం పెదకాపవరంలో యూనిసెఫ్ బృందం పర్యటించనుంది. మొదట ఈనెల 13న అనుకున్నా ఖరారు కాకపోవడంతో ఎప్పుడనేది తెలియాల్సి ఉంది. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీయనున్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రక్షిత నీటి పథకాలను పరిశీలించి డాక్యుమెంటరీ రూపొందించనున్నారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల తీరును సేకరించనున్నారు. ఇప్పటికే గ్రామంలోని రక్షిత మంచినీటి పథకాలను ఆధునికీకరించడంతో పాటు ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని, పరిశీలనకు అన్ని ఏర్పాట్లు చేశామని డీఎల్‌డీవో దోసిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

13 నుంచి క్రికెట్ ఎంపికలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ కళాశాల మైదానంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 13, 14 తేదీల్లో అండర్-12 బాలుర విభాగంలో క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. 2013 నవంబరు 1 తర్వాత జన్మించిన వారు అర్హులని.. పుట్టిన తేదీ ధ్రువపత్రంతో ఎంపికలకు హాజరు కావాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). ✆ 81422 92071.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ: 14000. to 16000. Ph: 91339 87779, 96526 74226.

తాడేపల్లిగూడెం జ్యూస్ స్టాల్ నందు పనిచేయుటకు అనుభవం గల "జ్యూస్ మాస్టార్" కావలెను. సంప్ర: 96762 49036.

PERSONAL CLASSIFIEDS

TO LET

BIRTHDAY GREETINGS

COMMERCIAL

పుట్టినరోజు వేడుక

మా ముద్దుల గారాల హీరో చి॥ గౌతమ్ రామ్ రెండవ పుట్టినరోజు శుభాకాంక్షలు
నాన్న: లంక రూపమణికంఠ (స్వామి)
అమ్మ: దుర్గా జయవాణి
తాతయ్య-నానమ్మ: వెంకటరమణ - నాగమణి
తాతమ్మ: గంగమ్మ, అత్త - పద్మ
తాతయ్య-అమ్మమ్మ: రామతులసి (రాము) - శ్రీదేవి
మావయ్య: సూర్యతేజ

ఏలూరు శ్రీరామ్‌నగర్ 7వ రోడ్ ఎదురుగా దేవి సూపర్‌బజార్ రోడ్డున G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) బ్యాంకులకు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలకు, హాస్టళ్ళు, పాఠశాలలకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 94401 87995, 76808 32325.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

JOBS

Req. Fresh/Exp. any (ITI/ B.Tech/Dip) Production, MCA, MBA, Manager, M.Sc, B.Sc, Chemist, B.Com, B.A. Sal: 94000. GK Ltd. ✆ 81066 30488

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

భీమవరం

● భీమవరం ● ఉండి

గ్రామాల అభివృద్ధే కూటమి ధ్యేయం

అండలూరులో సీసీ రహదారిని ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు, రామాంజనేయులు

అండలూరు, కొనితివాడ(వీరవాసరం), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. రూ.2 కోట్లతో చేపట్టిన అండలూరు-కొండేపూడి ఆర్‌అండ్‌బీ రహదారికి సోమవారం వీరు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అండలూరు గ్రామ దేవతలు ముత్యాలమ్మ, దండు గంగమ్మ, మారెమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం కొనితివాడలో ఎస్‌ఎస్ నిధులు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాస్మోపాలిటన్ సహకారంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మన్నే శ్రీనివాస్, సర్పంచి పోతగాలను బోగేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవానీ, ఏఎంసీ ఛైర్మన్ కోలిపించి సుజాత, ఎంపీటీసీ సభ్యులు బొల్లింపల్లి శ్రీనివాసరావు చౌదరి, యాళ్లబండి ఇందిర, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు పేరిరాజు, రాయకుదురు సొసైటీ అధ్యక్షుడు తోట బుజ్జి, నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకుల లీలాకృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మార్చి నెలాఖరుకి మంచినీటి చెరువు పనులు పూర్తి

మహదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే: మార్చి నెలాఖరుకి మంచినీటి చెరువు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఉపసభాపతి కనుమూరు రఘు రామకృష్ణరాజు తెలిపారు. మహదేవపట్నంలో మంచినీటి చెరువు ప్రక్షాళన పనులను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. రామచంద్రపురంలో ఆక్వా ఉప కేంద్ర నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. మైక్రో ఫిల్టర్లతో స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామని వివరించారు. అభివృద్ధి పనులతో మహదేవపట్నాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ జక్కిరెడ్డి నాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, మండల తెదేపా అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, శివాలయం ఛైర్మన్ శివ రామరాజు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి వనిమా శ్రీనివాస్, తెదేపా గ్రామ అధ్యక్షుడు వనిమా మురళీకృష్ణ, ఉపసర్పంచి ముదునూరి సుబ్బరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ నాగార్జున, గ్రామ కార్యదర్శి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరేశ్వరలింగమ్మ ఆలయాభివృద్ధికి కృషి చేయండి.. ఉండి, న్యూస్‌టుడే: వెలివర్రులోని వీరేశ్వరలింగమ్మ ఆలయాభివృద్ధికి నూతన పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఉపసభాపతి కనుమూరు రఘు రామకృష్ణరాజు తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి పాలకవర్గ ఛైర్మన్ క్షేపల్లి నరసింహా, పాలకవర్గ సభ్యులు రఘురామకృష్ణరాజును సోమవారం రాత్రి కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో పాలకవర్గ ఛైర్మన్‌గా క్షేపల్లి సతీష్‌రావు, సభ్యులుగా విరుదుకేట శ్రీనివాసరావు, బండారు వెంకట సుబ్బారావు, కడిపుడి మణి, శనివారపు శారదాదేవి, ముత్యాలపల్లి విజయలక్ష్మి, బాలం కృష్ణబాబు, కన్నెటి ఉమాదేవి, పెద్దింటి ఉమా గౌరీ, అల్లూరి అంజనేయరాజు ప్రమాణ స్వీకారం చేశారని ఆలయ కార్య నిర్వహణాధికారి తోట శ్రీనివాసరావు తెలిపారు.

ఆన్‌లైన్ మార్కెటింగ్‌తో మంచి ఫలితాలు

ఉండిలో శిక్షణ పొందిన యువతతో కేవీకే శాస్త్రవేత్తలు

ఉండి, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మార్కెటింగ్‌తో తేనెటీగల పెంపకంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. ఉండి కేవీకేలో తేనెటీగల పెంపకంపై వారం రోజుల పాటు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. స్థానిక ప్రధాన శాస్త్రవేత్త ఎస్.దయాకర్ అధ్యక్షత వహించిన ముగింపు సభలో శాస్త్రవేత్తలు జె.దయాళ్ ప్రసాద్, ఎన్.జెబోరా మెస్సియానా, ఆర్.విజయ ప్రదీప, తాడేపల్లిగూడెం ఉద్యానవర్సిటీ శ్రీలక్ష్మి, దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడారు. శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు.

స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేయాలి : ఆర్డీవో

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే సహించేది లేదని ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో ఆయన సోమవారం ఛాంబర్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డివిజన్‌లో ఉన్న స్కానింగ్ కేంద్రాల్లో తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. పీఎంఓ సీహెచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించి తీరాలన్నారు. సమావేశంలో సత్యాదేవి, భీమారావు, విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: లోసరిలో కొత్తగా నిర్మిస్తున్న విద్యుత్తు ఉపకేంద్రానికి లైన్లు ఏర్పాటు నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. లోసరి, గరవళ్లదిబ్బ, బర్రెవానిపేట, దెయ్యాలతిప్ప, నాగేంద్రపురం, తోకతిప్ప గ్రామాలతో పాటు ఆక్వా చెరువులకు సరఫరా ఉండదని వివరించారు.

చెక్కు అందజేత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు 16వ వార్డు పుచ్చలదిబ్బ ప్రాంతానికి చెందిన పొందూరి గోపాలం కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.53,900 మంజూరైంది. దీనికి సంబంధించి చెక్కును తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా, వార్డు ఇన్‌ఛార్జి వేగేశ్న రామరాజు సోమవారం బాధితుడికి అందజేశారు. కేవీఆర్ బాబు, బెల్లపు సుబ్రహ్మణ్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? నర్సింహపురం పంచాయతీ ఎస్సీ పేటలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. **- ప్రసాద్**

✔ పరిష్కారానికి చర్యలు చేపడతాం **- భార్గవ్, పంచాయతీ కార్యదర్శి**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? పతంజలి యోగా కేంద్రానికి వెళ్లే రహదారిలో చెత్త కుప్పగా పెరిగిపోయింది. **- గుండా సుందరరామనాయుడు**

✔ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఉండి, న్యూస్‌టుడే: * ? చిలుకూరు పంట కాలువలో గుర్రపుడెక్క అల్లుకుపోయి శివారు ప్రాంతాలకు సాగునీరు సకాలంలో చేరడం లేదు. **- సత్యనారాయణ, చిలుకూరు.**

✔ త్వరితగతిన ప్రక్షాళన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. **-ప్రసాదరాజు, ఏఈ, జలవనరులశాఖ, యండగండి.**

తేనెతో ఆదాయాల మకరందం

ఉండి, న్యూస్‌టుడే: ఆరోగ్యంతో పాటు అదనపు ఆదాయాన్ని సాధించే దిశ తేనెటీగల పెంపకం యువతకు రాచబాట వేస్తోంది. పంట దిగుబడులు పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అనువైన స్థలం, మేలురకం తేనెటీగల సేకరణ, సరైన పరికరాలు సమకూర్చుకుంటే మహిళలు సైతం ఈ రంగంలో రాణించొచ్చని ఉండి కేవీకే శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ఉండిలో నిర్వహిస్తున్న తరగతులకు వేర్వేరు జిల్లాల నుంచి ఔత్సాహికులు తరలివస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

అదనపు ఆదాయం కోసం!

డిగ్రీ చదివా. మూడెకరాల్లో జామతోట వేశా. మా వైపు ఉద్యాన పంటలెక్కువ. అదనపు ఆదాయం తేనెటీగల పెంపకంతో సాధ్యమని గ్రహించా. **- అప్పలనాయుడు, శ్రీకాకుళం**

ఉపయోగాలు..

తేనెలో ఫ్రక్టోజ్ 38 శాతం, గ్లూకోజ్ 31 శాతం, నీరు 17 శాతం, ఇతర చక్కెరలు 9 శాతం, సుక్రోజ్ ఒక శాతం ఉంటాయి. విటమిన్ ఏ, కాల్షియం, ఐరన్, మాంగనీస్, ఫాస్పరస్, జింక్, సోడియం వంటి ఖనిజాలతో పాటు విటమిన్లు, ప్రోటీన్లు, అమినో యాసిడ్లు ఉంటాయి.

యూనిట్ ఏర్పాటుచేస్తా

ఐటీఐ చదివా. ఆరెకరాల్లో బొప్పాయి సాగు చేస్తున్నా. తేనెటీగల పెంపకంతో వ్యవసాయ పంటల్లో దిగుబడి పెరుగుతోందని శిక్షణతో తెలుసుకున్నా. యూనిట్ ఏర్పాటు చేస్తా. **- లక్ష్మీనారాయణ, ఉండ్రాజవరం**

దిగుబడి పెంచేందుకు

మాకున్న పొలంలో దిగుబడి పెంచేందుకు ప్రభుత్వ సహకారం యూనిట్ ఏర్పాటుచేయాలని ఆలోచన ఉంది. శిక్షణ అనుభవాలు పది మందికి తెలియజేస్తా. **- జి.చిన్న, విజయవాడ**

నేత్రపర్వంగా సోమేశ్వరస్వామికి అభిషేకాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దన స్వామి ఆలయంలో మాఘ మాసం సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్వామికి వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, సహస్ర నామ పూజలు, అమ్మవార్లకు సహస్ర నామ కుంకుమార్చనలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం

నవుదూరు(వీరవాసరం), న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందామంటూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నవుదూరు జంక్షన్‌లో సీపీఎం, సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు కార్మిక హక్కుల రక్షణతో కలిగే లబ్ధిని వివరించే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం.ఆంజనేయులు, సీపీఎం జిల్లా నాయకుడు జుత్తిగ నరసింహమూర్తి, నాయకులు అశ్రియ, ఇంజేటి శ్రీనివాస్, జ్యోతిబసు, అలమహారాజు, మృత్యుంజయ, నారాయణమూర్తి, కడలి సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉండి, న్యూస్‌టుడే: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ అన్ని ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల యాత్ర నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చెరుకువాడలో ద్విచక్ర వాహనాల యాత్రను ప్రారంభించి అర్తమూరు, ఉప్పుగుంట, ఉండి, ఎన్నార్పీ అగ్రహారం, పాములపర్రు, కోలమూరు, ఆరేడు, పాందువ్వ గ్రామాల్లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. చీర్ల శేషు, కిల్లారి తవిటినాయుడు, వీరవల్లి మాధవ పాల్గొన్నారు.

నవుదూరు జంక్షన్‌లో సమ్మె ప్రయోజనాలు వివరిస్తున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఐక్య పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారామ్మోహన్‌రాయ్ పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల సాధన, ఉపాధి పథకం అమలు కోసం ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన యాత్రను సోమవారం ప్రారంభించారు. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు రంగారావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ పరిశ్రమలు కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు బి. వాసుదేవరావు, డి.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సాంబ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపురసుందరికి 100 గ్రాముల వెండి

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : మెంటేవారితోటలో ఉన్న బాలాత్రిపురసుందరి ఆలయంలో అమ్మవారి వెండి పీఠం నిమిత్తం ఇరువురు భక్తులు 100 గ్రాములు వెండి సమర్పించారు. సోమవారం అమ్మవారి సన్నిధిలో పట్టణానికి చెందిన పి.చైతన్యకుమార్‌రాజు దంపతులు 50 గ్రాములు, ఎం.శ్రీనివాస సుబ్బరాజు దంపతులు 50 గ్రాములు అందించినట్లు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

వాకర్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం మారుతీనగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా పావిరాల రామమోహనరావు, కార్యదర్శిగా వలవల నరసింహారావు, కోశాధికారిగా కొత్తల కృష్ణబాబుతో పాటు సభ్యులతో డిస్ట్రిక్ట్ 201 గవర్నర్ వడుపు గోపి ప్రమాణం చేయించారని ప్రకటనలో తెలిపారు.

నేత్ర వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఉణుదుర్రు(ఉండి), న్యూస్‌టుడే: నేత్ర వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో మెలగాలని ఉణుదుర్రు కేశవస్వామి ఆలయ ఛైర్మన్ వాసాభక్తుల రామభద్రరావు తెలిపారు. ఉణుదుర్రులోని శివాలయంలో గణపవరంలోని ప్రసిద్ధ మీనాక్షి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. సుమారు 100 మందిని పరీక్షించి 30 మందికి కళ్లజోళ్లు అవసరమని తేల్చారు.

రహదారిపై మురుగుతో అవస్థలు

వీరవాసరం, న్యూస్‌టుడే: 165వ నెంబరు జాతీయ రహదారి వెంబడి వీరవాసరంలో ఎక్కడ చూసినా మురుగు దర్శనమిస్తోంది. ముఖ్యంగా ఇండియన్ బ్యాంకు, తూర్పు చెరువు సెంటర్, మార్కెట్ ప్రాంతాల్లో మురుగునీరు రహదారిపైకి రావడంతో పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో డ్రెయిను సౌకర్యం లేకపోవడంతో ఇళ్లలోని మురుగు ఇలా బయటకు వస్తోంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ డ్రెయిను సౌకర్యం లేని ప్రాంతాల్లోని గృహ యజమానులకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. మురుగు నిలిచిపోతున్న ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. వీరవాసరం ఇండియన్ బ్యాంకు వద్ద రహదారి వెంబడి నిలిచిపోయిన మురుగు ఇది.

నగదు అందజేస్తున్న దాత వెంకటేశ్వరరావు దంపతులు

రామాలయ నిర్మాణానికి రూ.2,11,116 విరాళం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ అగ్రహారంలో నిర్మిస్తున్న సీతారామాలయం నిర్మాణం కోసం కరోతు రామకృష్ణ కుమారుడు వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులు రూ.2,11,116 విరాళాన్ని ప్రకటించారు. సోమవారం గ్రామ పెద్దలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్థులు అభినందించారు.

అవి ఇవి అన్నీ

అంతర్ విశ్వవిద్యాలయ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్ విశ్వవిద్యాలయస్థాయి నెట్‌బాల్ పోటీలకు భీమవరం సీఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం.ఎస్తేరు రాణి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు విజయవాడలోని స్టెల్లా కళాశాల ఆవరణలో జరిగే పోటీల్లో నన్నయ విశ్వవిద్యాలయ జట్టులో ఆడనున్న ఎస్తేరును కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ చీడే సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారని ప్రకటనలో తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి.. దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా సోమవారం దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె.సుజాత విద్యార్థులకు బ్యాంకు ఖాతాల నిర్వహణ, వాటి భద్రత, సైబర్ నేరాలు, రుణాలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికాంశాలపై అవగాహన.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో ఆర్థిక అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ నాగరాణి అధికారులకు సూచించారు. ఆ కార్యక్రమ గోడపత్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్పీ అద్నాన్ నయీంఅస్మి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులను కాపాడాలని వినతి.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా మంగళగిరిలో ఉన్న 72 ఎకరాల వక్ఫ్ భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనుకోవడం బాధాకరమని వైకాపా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌జహంగీర్ అన్నారు. పలువురు ముస్లిం నాయకులు, పార్టీ ప్రతినిధులతో కలిసి ఆయన సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీఆర్వో శివన్నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్ నౌషాద్ మొహిద్దీన్, మెహర్‌అన్సారీ, ఫహీమా, షేక్ బాజీ, జిలానీ, సిద్ధిక్, రషీద్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా సమస్యల పరిష్కారం.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమష్టిగా ఉద్యోగ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బి.త్రినాథ్ అన్నారు. సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని భీమవరంలో సోమవారం నిర్వహించారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రిలోని రోగులకు, వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు పండ్లు, రొట్టెలు ఇచ్చారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.ఎ.రవికిరణ్, జిల్లా కార్యదర్శి గ్రంధి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం అట్టహాసం.. పనుల తీరు పరిహాసం

పెన్నాడలో కలుషిత నీరే సరఫరా

ఫిల్టర్‌బెడ్‌లో రంగుమారిన నీరు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యానికి ఆదిలోనే గండి పడింది. ఆక్వా కలుషిత జలాల నుంచి నాగుల చెరువు(మంచినీటి చెరువు)ను కాపాడాలనే ఉద్దేశంతో రూ.61.30 లక్షల వ్యయంతో వేండ్ర జీఅండ్‌వీ మెయిన్ కెనాల్ నుంచి పైపులైన్ ఏర్పాటు చేశారు. గత నెల 10న ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. కాని నెల రోజులు గడవక ముందే చెరువు సమీపంలోని పంట కాలువ వద్ద పైపులైన్ లీకేజీకి గురైంది. దీంతో పాత పద్ధతిలో ఇంజిన్ల ద్వారా సమీప పంట కాలువలోని కలుషిత నీటితో చెరువును నింపుతున్నారు. ఫిల్టర్‌బెడ్‌కి మళ్లిస్తున్న నీరు రంగు మారి కలుషిత నీరుగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శుభ్రత అంతంత మాత్రమే

మంచినీటి పథకం వద్ద ప్రస్తుతం మూడు ఫిల్టర్ బెడ్‌లు అందుబాటులో ఉండగా ప్రస్తుతం ఒకటే వినియోగిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం వరకూ ట్యాంక్ సిబ్బంది విధులను బహిష్కరించడంతో ఫిల్టర్‌బెడ్‌ను శుభ్రం చేయకుండానే నీటి సరఫరా చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పంపుహౌస్, సంపు మరమ్మతులకు గురైనా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం మైక్రోఫిల్టర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, పైపులైన్ల లీకేజీ మరమ్మతుల పనులు చేపట్టామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.హరినాథరాజు తెలిపారు.

క్వాంటం వ్యాలీ హ్యాక్‌థాన్‌లో ప్రథమస్థానం

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాక్‌థాన్ పోటీల్లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రెండు విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచారని కళాశాల తాత్కాలిక ప్రిన్సిపల్ బి.హెచ్.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ నెల 6న పోటీల్లో డీకోడింగ్ సూపర్ డేన్స్ కోడింగ్, క్వాంటం పవర్ ఎడాప్ట్ లెర్నింగ్ ఏజెంట్స్ ఫర్ స్టాక్ మార్కెట్ అనే అంశాల్లో ఒక్కో ప్రాజెక్టు రూ.50 వేలు చొప్పున బహుమతులను సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా అందుకున్నాయన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు ఎస్.వి.రంగరాజు, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎన్.గోపాలకృష్ణమూర్తి తదితరులు విద్యార్థులను అభినందించారని ఒక ప్రకటనలో తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఒకటోపట్టణ పోలీసులు తెలిపారు. బేతపూడి గ్రామానికి చెందిన ఆర్.త్రిమూర్తులు(56) గత అయిదేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 3న కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లోంచి బయటకు వచ్చాడు. బుధవారం మార్కెట్‌లోని రైల్వే అండర్‌పాస్ దగ్గర రోడ్డుపక్కన పడి ఉండటంతో చికిత్సకు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ వై.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

సిమెంట్ రాయితో కొట్టిన ఘటనపై కేసు

ఉండి, న్యూస్‌టుడే: గోరింతోటలో శనివారం ఒక మహిళను ఇద్దరు మహిళలు సిమెంట్ రాయితో కొట్టిన ఘటనపై సోమవారం కేసు నమోదైందని పోలీసులు తెలిపారు. బాధితుల వివరాల మేరకు.. ఉండి గోరింతోటలోని నల్లి జోషి రత్నావళికి, అదే ప్రాంతానికి చెందిన నేతల సువార్తమ్మ, చొప్పల కాంతమ్మకు మధ్య పాత వివాదాలున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం రత్నావళి ఇంట్లో పనిచేస్తున్న రాంబాబును సువార్తమ్మ, కాంతమ్మలు దూషించారని, ప్రశ్నించిన తనపై మహిళలిద్దరూ సిమెంట్ రాయితో కొట్టారని చికిత్స పొందుతున్న రత్నావళి ఫిర్యాదుచేశారు. ఈ ఘటనపై ఏఎస్సై మోహనరావు కేసు నమోదు చేశారు.

ఎటు వెళ్దామన్నా ట్రాఫిక్ ఇబ్బందులు

తొలగని చెత్త, కదలని మురుగు

21 వార్డు నివేదన

జనాభా- 3800

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో ఖరీదైన ప్రాంతాలతో కలిసి ఉన్న వార్డుల్లో ఇదొకటి. మావుళ్లమ్మగుడి వీధి, రెస్ట్‌హౌస్‌రోడ్డు గుండువారి కాంప్లెక్స్, కురిశేటివారి వీధి, వెంకట్రామా థియేటర్ రోడ్డు, ప్రకాశంచౌక్ తదితర ప్రాంతాల సమ్మిళితం. అలాంటి ప్రాంతంలో రోజూ ట్రాఫిక్ ఇబ్బందులే. ఇది ఏ ఒక్క వీధికో పరిమితం కాలేదంటే చక్రబంధనం పరిస్థితి అర్థం చేసుకోవచ్చని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రెస్ట్‌హౌస్‌రోడ్డు కూడలిలో ట్రాఫిక్ ఇబ్బందులు

ప్రధాన సమస్యలు ఇవీ

- రహదారులకు ఇరువైపులా ఉన్న దుకాణాల డ్రెయిన్లను దాటి శాశ్వత నిర్మాణాలు చేశారు. సరకులు కొనుగోలు చేసేందుకు వచ్చేవారంతా వాహనాలను రహదారిపై నిలపడంతో దారులు ఇరుకైపోయాయి.
- డ్రెయిన్లను కప్పేయడంతో మురుగుకు అడ్డంకులతో దుర్వాసన, దోమల తీవ్రత ఎక్కువగా ఉంటుంది.
- జాతీయ రహదారి నుంచి పలు అంతర్గత దారుల్లో చెత్త గుట్టలు, పైపులైను మరమ్మతులకు తవ్విన గుంతలతో ప్రయాణికులు, పాదచారులకు ఇబ్బందులున్నాయి.

ఆక్రమణలు తొలగిస్తాం

పలుచోట్ల ఉన్న ఆక్రమణలు తొలగించామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ఉద్యోగులు, సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని, ట్రాఫిక్ విషయమై పోలీసుశాఖతో మాట్లాడతానన్నారు.



నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నేడు శోభాయాత్ర

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట కవేరి కూడలిలో ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. మేళ తాళాలు, విచిత్ర వేషధారణ కళాకారుల నృత్యాలతో గ్రామ వీధుల్లో యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

డ్రోన్ నిర్వహణపై విద్యార్థులకు శిక్షణ

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డ్రోన్ నిర్వహణ, భూసార పరీక్షల మెళకువలపై శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. అనంతపురం జిల్లా గుంతకల్లులోని ఎస్‌కేపీ కళాశాల సౌజన్యంతో పీఎం-ఉష పథకంలో భాగంగా యువతులకు ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు క్యాన్సర్ పరీక్షల శిబిరం

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని టేలర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న రాజేంద్ర లయన్స్ సేవా కేంద్రంలో మంగళవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ సభ్యులు తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొని ప్రాథమిక పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. 30 ఏళ్లు దాటిన మహిళలు, పొగాకు నమిలే అలవాటు ఉన్నవారు, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్న వారు ఈ శిబిరానికి హాజరై ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

మల్లేశ్వరుడికి బిల్వార్చన

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని కపిల మల్లేశ్వర స్వామి, కామాక్షి సమేత ఏకాంబరేశ్వర, పార్వతీ బసవేశ్వర, అమరేశ్వర, విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం బిల్వార్చన, పంచామృతాభిషేకాలు చేసి పంచహారతులు ఇచ్చారు.

అంతా చేశారు.. అంచులు మరిచారు!

ప్రమాదకరంగా రోడ్డు మార్జిన్లు

పాలకొల్లు, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. కోట్లు వెచ్చించి పట్టణాలు, పల్లెల్లో పంట కాలి రహదారులను అభివృద్ధి చేసింది. మధ్యలో కొంత విరామం వచ్చినా గత దాదాపు డిసెంబరు నుంచి అన్ని ప్రాంతాల్లో పనులు జోరందుకున్నాయి. అవసరాన్ని బట్టి సీసీ, బీటీ రహదారులను నిండుగా వేసినా అంచులను మాత్రం పూడ్చకుండా వదిలేశారు. కొత్త రహదారుల్లో దూసుకుపోతున్న వాహనదారులకు ఇది మరింత ప్రమాదకరంగా మారింది. అదుపు తప్పి బండి మార్జిన్ కిందకు దిగితే మళ్లీ పైకి ఎక్కించడానికి ఆపసోపాలు తప్పడం లేదు. అంచులు సక్రమంగా లేకపోవడంతో రోడ్డు కూడా త్వరగా దెబ్బతినే అవకాశముందని ఆయా ప్రాంతాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

నెలల తరబడి జాప్యం.. ఏ రహదారి నిర్మించినా అక్కడి పరిస్థితిని బట్టి రెండు అడుగుల నుంచి మీటరు వెడల్పున అంచులను గ్రావెల్‌తో పటిష్టపరచాల్సి ఉంటుంది. ఈ పనిని కూడా ప్రతిపాదనల్లో కలిపి చూపుతారు. కొత్తగా రహదారి నిర్మాణ సమయంలోనే అంచుల్లో పిచ్చిమొక్కలు, మట్టి ఉంటే తొలగించాల్సి ఉంటుంది. అంచులను కూడా రహదారితో సమాంతరంగా.. లేదా ఒకటి రెండు రోజుల తేడాలో నిర్మించాల్సి ఉంటుంది. జిల్లాలో ఎక్కడా అలా జరగడం లేదు. రోడ్లు వేసి నెలలు గడుస్తున్నా అంచులను మాత్రం పట్టించుకోవడం లేదు. వాసవీ పెనుగొండ- దేవ రహదారిని ఎనిమిది కిలోమీటర్ల మేర ఇటీవల నిర్మించారు. కొన్ని గ్రామాల పరిధిలో సీసీ రోడ్లు వేయగా అంచులను ఇప్పటి వరకు నిర్మించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పాలకొల్లు పట్టణ పరిధిలోని యడ్లబజారు- బ్రాడీపేట బైపాస్ ప్రధాన మార్గాన్ని నెల రోజుల కిందట నిర్మించారు. ఇప్పటికీ అంచులను పూడ్చలేదు. అక్కడక్కడా గ్రావెల్ దిగుమతి చేసినా పనులు చేయలేదు. ఈ మార్గం వెంబడి ఉన్న దుకాణదారులు కొందరు సొంత సొమ్ముతో కంకర చిప్స్ తెచ్చుకుని అంచులను సరిచేయించుకున్నారు.

మండల కేంద్రమైన ఆచంట నుంచి ఎ.వేమవరం వెళ్లే ప్రధాన రహదారి ఇది. రెండు నెలల కిందట దీనిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయగా అంచులను మాత్రం పట్టించుకోలేదు. వాహనదారులు ఏ మాత్రం అదుపుతప్పినా పక్కనే ఉన్న డ్రెయిన్‌లోకి దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	వాసవి పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? కోవెల గుడి వెనుక వీధిలో చెత్తను తొలగించడం లేదు. **- కోటేశ్వరరావు**
✔ చర్యలు తీసుకుంటాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాలకొల్లు (గ్రామీణ), న్యూస్‌టుడే: ? పూలపల్లి పరిధి చినపేటలో డ్రెయిను పూడిపోయి మురుగు రహదారిపై నిలిచిపోతోంది. **- విక్రమ్, స్థానికుడు**
✔ పూడిక తీయిస్తాం. **- శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? ఎల్ఐసీపేటలో కొద్ది రోజులుగా డ్రెయినును శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- ప్రకాశ్, పాలకొల్లు**
✔ శుభ్రం చేయిస్తాం. **- లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? ఇంజేటివారిపాలెంలో పరివర్తకానికి పాదులు అల్లుకున్నాయి. **- సూర్యనారాయణ, మొగల్తూరు**
✔ తొలగించేలా చర్యలు చేపడతాం. **- ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ**

వాసవీమాతకు కుంకుమ పూజలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక వాసవీశాంతిధాం సోమవారం తమిళనాడు రాష్ట్రం చెన్నై నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. అర్చకుడు శిష్ఠా మణికంఠ వారితో గోమాత పూజలు, సంకల్ప మందిరంలో వాసవీమాత మరకత ప్రతిమకు కుంకుమ పూజలు చేశారు.

18 నుంచి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి గ్రామ దేవత మూలస్థానేశ్వరి దేవి నూతన ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాస్(బుజ్జి) తెలిపారు. కాళ్లకూరి దుర్గాప్రసాద్ శర్మ, యలమంచిలి నరేంద్రశర్మ బ్రహ్మత్వంలో మూడు రోజుల పాటు ఆలయ బింబ, యంత్ర, శిఖర, విగ్రహ ప్రతిష్ఠాపనలు జరుగుతాయన్నారు.

జుత్తిగ క్షేత్రంలో మృత్యుంజయ హోమం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలోని శ్రీఉమావాసుకీ రవి సోమేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం, అష్టమి తిథిని పురస్కరించుకుని మృత్యుంజయ హోమం, అభిషేకాలు నిర్వహించారు. పార్వతీదేవికి సహస్రనామార్చనలు, సూర్యనారాయణ మూర్తి, కాలభైరవ స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు.

మురుగు మళ్లింపుతో తొలగిన ముంపు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పాత నవరపురం- వైవీ లంక గ్రామాల సరిహద్దులో కాజ డ్రెయిన్‌పై వంతెన నిర్మాణం చేపట్టారు. దీంతో డ్రెయిన్లో నీరు నిలిచిపోయి చుట్టుపక్కల గ్రామాల్లో పొలాలు, చెరువులు ముంపు బారిన పడ్డాయి. ఈ సమస్యను రైతులు, స్థానికులు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు దృష్టికి సోమవారం తీసుకువెళ్లారు. దీంతో ఆయన క్షేత్ర పరిశీలన చేసి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం సమీప రైతులు, భూ యజమానులతో మాట్లాడి మురుగు మళ్లింపునకు మరో కాలువ తవ్వించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ముంపు సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు నాగిడి రాంబాబు, నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

క్షేత్ర పరిశీలనలో రామరాజు, నాయకులు

ఈడబ్ల్యూఎస్ కోటాలో..కాపు కులాలకు 5 శాతం ఇవ్వండి

మాజీ ఎంపీ హరిరామ జోగయ్య

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు(ఈడబ్ల్యూఎస్) ఉన్న 10 శాతం కోటాలో 5 శాతం కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్థులకు కేటాయించాలని మాజీ ఎంపీ, రాష్ట్రీయ జన సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి వెంకటహరిరామ జోగయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పాలకొల్లులో సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైకోర్టులో విచారణలో ఉన్న కాపు రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత ప్రభుత్వ తీరు ఏమిటో తెలియజేయాలని ఈ నెల 4న న్యాయస్థానం కోరిన నేపథ్యంలో గతంలో సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. కాపులకు ఈడబ్ల్యూఎస్‌లో 5 శాతం రిజర్వేషన్ వర్తింపచేలా సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు.

మాదకద్రవ్యాలతో సమాజానికి చేటు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ర్యాగింగ్, మాదక ద్రవ్యాలతో సమాజానికి చేటని ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ర్యాగింగ్, మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకురావాలన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న గోపీమూర్తి

పాఠశాలలకు ఆదర్శం..

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక మోడల్ ప్రాథమిక పాఠశాల పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ గోపీమూర్తి అన్నారు. నరసాపురం స్టీమర్ రోడ్డులోని పురపాలక మోడల్ ప్రాథమిక పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గోపీమూర్తి పాల్గొని ప్రధానోపాధ్యాయుడు మేదూరి సుధీర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సింధు, మోహన్, రమేశ్, పాఠశాల ఆయాలకు అభినందనలు తెలిపి సత్కరించారు.

పోటీతత్వంతోనే ఉన్నతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవరుచుకొంటనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని వక్తలు పేర్కొన్నారు. నరసాపురం పట్టణ పరిధి రాయపేట వద్ద హైవే ఇన్ కల్యాణ మండపంలో యంగ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గోడి జాన్‌రత్నం, ఛైర్మన్ వై. జాన్ కుమార్, పలు విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు చేశారు.

విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులంతా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని.. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలు పొందవచ్చని ఏవో ఎ.జ్యోషిల పేర్కొన్నారు. ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెల విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) కేటాయించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతులు తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఆర్థికాంశాలపై అవగాహన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో ఆర్థిక అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ నాగరాణి అధికారులకు సూచించారు. ఆ కార్యక్రమ గోడపత్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.

సమష్టిగా సమస్యల పరిష్కారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమష్టిగా ఉద్యోగ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బి.త్రినాథ్ అన్నారు. సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని భీమవరంలో సోమవారం నిర్వహించారు.

‘ఉపాధి హామీ’లో మార్పులు సరికాదు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ ఆరోపించారు. 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, ఇతర సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీ సోమవారం మండలంలోని సోమరాజు ఇల్లింద్రపర్రు, మల్లిపూడి, జుత్తిగ, వెలగలవారిపాలెం, భట్లమగుటూరు, పెనుమంట్ర, గరువు, మాముడూరు గ్రామాల్లో కొనసాగింది. పలు ప్రాంతాల్లో గోపాలన్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ప్రజా సమస్యలపై ఈ నెల 12న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మద్దతు కోరుతూ ఎమ్మెల్సీకి వినతి

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బీజీబీఎస్ మహిళా కళాశాలలో సమస్యలపై తాము చేపట్టిన న్యాయ పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ పలువురు అధ్యాపకులు, సిబ్బంది సోమవారం ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తికి వినతిపత్రం అందించారు. తమ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి నిజనిర్ధారణ కమిటీని నియమించేలా కృషిచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

ప్రజా సమస్యలను పట్టించుకోకుంటే ఎలా?

మండల సమావేశంలో సభ్యుల అసహనం

ఆచంట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా.. పట్టించుకోపోతే ఎలా అని.. ఎంపీపీ డి.సూర్యకుమారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆచంట మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. కోడేరు నుంచి ఆచంట మీదుగా జిల్లా కేంద్రం భీమవరానికి ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలని అనేకసార్లు తీర్మానాలు చేసిన పట్టించుకోలేదంటూ పలువురు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. తాగునీరు, విద్యుత్తు, డ్రెయిన్లు, రోడ్లు, కాలువల్లో పూడికల సమస్యలను ప్రస్తావించారు. వైస్ ఎంపీపీలు టి.శ్రీనివాసరావు, వై.నాగరాజు తదితరులు మాట్లాడారు.

సరఫరా లోపాలను అరికడతాం

‘ఈనాడు’ ఫోన్‌ఇన్‌లో విద్యుత్తు ఏడీఈ

పాలకొల్లు మార్కెట్, పాలకొల్లు, న్యూస్‌టుడే: విద్యుత్తు అంతరాయాలకు అవకాశం లేకుండా సరఫరా లోపాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామని ఏడీఈ సీహెచ్ రామకృష్ణ పేర్కొన్నారు. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. పాలకొల్లు పట్టణంతో పాటు పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల్లో పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను చరవాణి ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత ఏఈలు షేక్ బాబ్జీ, ఎల్.శ్రీనివాస్, వి.చండీ కిరణ్, వీవీ సత్యనారాయణలకు ఆదేశాలు జారీ చేశారు.

? **సమస్య:** పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధి చిత్రాయి చెరువు గట్టు ప్రాంతంలో లోవోల్టేజీ సమస్యతో రాత్రి వేళ ఫ్యాన్లు తిరగడం లేదు. తరచూ మోటార్లు, గృహోపకరణాలు కాలిపోతున్నాయి. **- కె.గోపాలం, పి.సురేశ్, ఆర్.అప్పారావు, కె.అయ్యప్ప, ఆర్.రాధ(చిత్రాయిచెరువు గట్టు)**
☛ **సమాధానం:** ఆ ప్రాంతంలో స్థలం సేకరించి కొత్త పరివర్తకం ఏర్పాటు చేయిస్తాం.

? నా ఆధార్ నంబరుకు ఇతరుల విద్యుత్తు సర్వీసు అనుసంధాం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. **- పి.ఆనంద్, నాగరాజుపేట**
☛ సర్వీసు నంబరు, ఇతర వివరాలతో వెంటనే స్థానిక ఏఈకి లేఖ ఇవ్వండి. పరిశీలించి పరిష్కరిస్తారు.

సమస్య తెలుసుకుంటున్న రామకృష్ణ, పాల్గొన్న ఏఈలు

? అరట్లకట్టలో చర్చి సమీపాన విద్యుత్తు తీగలు దిగువకు వేలాడుతున్నాయి. **- పి.వెంకటకృష్ణ, అరట్లకట్ట**
☛ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

? యలమంచిలి పరిధి గొల్లపేర చెరువు వద్ద కొత్తగా నిర్మించిన రహదారి వెంబడి స్తంభాలు, వీధి దీపాలు లేవు. **- కేవీ సత్యనారాయణ, యలమంచిలి**
☛ వీధిదీపాల ఏర్పాటుకు పంచాయతీ అధికారులకు అర్జీ పెట్టండి. వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

? యలమంచిలి మండలం దొడ్డిపట్ల, కనకాయలంక గ్రామాల్లో పొలాల వద్ద పరివర్తకాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. **- సీహెచ్ఎస్ స్వామినాయుడు, దొడ్డిపట్ల**
☛ వాటిని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.

? పాలకొల్లు మండలం గోరింటాడ రైల్వే గేటు సమీపాన గృహానికి ఆనుకుని ఉన్న స్తంభానికి వేసిన తీగలు దిగువకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. **- బి.సత్యనారాయణ, గోరింటాడ**
☛ క్షేత్ర పరిశీలన చేయించి.. తీగలు సరిచేయిస్తాం.

? ఏపీఎస్ కాలనీ పార్కు వద్ద విద్యుత్తు తీగలు దిగువకు వేలాడుతుండటంతో తాత్కాలికంగా ఓ చెట్టుకు కట్టారు. గాలి వీచినప్పుడు తీగల రాపిడికి మంటలు వస్తున్నాయి. **- ఎ.రాజేశ్వరి, విజయదుర్గ, పాలకొల్లు**
☛ పరిశీలించి తీగలను సరిచేయిస్తాం.

మద్యం తాగిన చోదకులకు జరిమానా

నరసాపురం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి న్యాయస్థానం జరిమానా విధించింది. కోర్టు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం పట్టణ పోలీసులు వాహన తనిఖీలు చేశారు. నలుగురు చోదకులు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. వారిని సోమవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎన్.శంకర్ ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన అయిదుగురిని సోమవారం తణుకు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ 10 వేల చొప్పున జరిమానా విధించారని ఎస్సై స్వామి తెలిపారు.

కాలువ గట్టుపై చెట్లకు నిప్పు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మాముడూరులో రేలంగి కాలువ గట్టు వెంబడి ఉన్న చెట్లకు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం నిప్పు పెట్టారు. ఉపాధి హామీ పథకం కింద ఇక్కడ నాటిన చెట్లలో కొన్నింటిని గతంలో నరికేయగా ఇప్పుడు మిగిలిన వాటిలో చాలా వరకు కాలిపోయాయి. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

తాటాకిల్లు దగ్ధం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం పరిధి లంకపేటలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్న తాటాకిల్లు దగ్ధమైంది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనలో 1.50 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు.

హతవిధీ.. తప్పదు మరి!

శిథిలావస్థలో పశు వైద్యశాలలు

మార్టేరు, పాలకొల్లు మార్కెట్, పోడూరు, వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పశు సంపదను వృద్ధి చేయాలనే సంకల్పంతో పూర్వం నిర్మించిన పశు వైద్యశాలల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఏళ్ల తరబడి కనీస నిర్వహణ లేకపోవడంతో ఈ భవనాలు శిథిలావస్థకు చేరాయి. దీంతో ఉద్యోగులు, సిబ్బంది దేవుడిపై భారం వేసి బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని భవనాల శ్లాబులు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. శిథిల భవనాలతో ఏ క్షణనా ఏ ముప్పు ముంచుకొస్తుందోనని సిబ్బందితో పాటు పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క చాలా చోట్ల తలుపులు, కిటికీలు దెబ్బతినడంతో పాటు ప్రహరీలు లేకపోవడంతో మందులు, వైద్య, ఇతర పరికరాలకు భద్రత కరవైంది.

పోడూరులో పశు వైద్యశాల భవనం శ్లాబు దెబ్బ తినగా దాని లోనే వైద్యులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఈ భవనం ప్రాంగణంలో పల్లంగా ఉండటంతో కొద్దిపాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోతోంది. జిన్నూరులోనూ నిర్వహణ లేక భవనం శిథిలావస్థకు చేరింది.

పాలకొల్లులో ప్రాంతీయ పశు వైద్యశాల భవనం శ్లాబు శిథిలమై ఇలా పెచ్చులూడి పడుతున్నాయి. ఇక్కడ విధుల నిర్వహణ దినదిన గండంగా మారిందని సిబ్బంది వాపోతున్నారు. దగ్గులూరులోనూ పశు వైద్యశాల భవనం శిథిలమైంది.

➤ పెనుమంట్ర మండలంలో 11 గ్రామాలకు సేవలందించే బ్రాహ్మణచెరువు పశువైద్యశాల పూర్తిగా శిథిలమైంది. దీని ముందుభాగంలో పిల్లర్లు దెబ్బతిని ఊచలు బయట కొచ్చాయి. గదుల్లో గోడలు ఎక్కడికక్కడ బీటలు తీశాయి. తలుపులు, కిటికీలు సైతం దెబ్బతినడంతో పాములు, విష కీటకాలు లోపలికి చేరుతున్నాయి. భవనం వెనుక భాగంలో సన్‌షేడ్ దెబ్బతింది.

➤ మొగల్తూరులో భవనం పదేళ్ల కిత్రమే శిథిలమైంది. తర్వాత మరమ్మతులు చేసినా వర్షం కురిసినప్పుడు శ్లాబు నుంచి నీరు కారుతోంది. ఇలాంటి సమయంలో కనీసం మందులు భద్రపరచడానికి అవకాశం ఉద్యోగులు నరకం చూస్తున్నారు.

స్వచ్ఛ పల్లెల సాధనే లక్ష్యం

పోడూరు, న్యూస్‌టుడే: పల్లెలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ సూచించారు. పోడూరు మండల పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన తోపుడు బండ్లు, చెత్త బుట్టలు, ట్రాక్టరు ట్రక్కును పంచాయతీల అధికారులకు అందజేశారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు, ఉపసర్పంచి సీహెచ్ జయరామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పితాని వెంకట్, ప్రజా ప్రతినిధులు

పెయింటర్ల సంఘం భవన నిర్మాణానికి విరాళం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులో పెయింటర్ల సంఘం భవన నిర్మాణానికి ఏఎంసీ మాజీ ఛైర్మన్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గాంధీభగవాన్‌రాజు విరాళం ఇచ్చారు. కాస్మో క్లబ్ తరపున రూ. లక్ష, సొంతంగా మరో రూ.50 వేలు కలిపి సంఘ సభ్యులకు సోమవారం అందజేశారు.

చిన్నారుల ప్రవేశాలు పెరిగేలా కృషి

మొగల్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ప్రవేశాలు పెరిగేలా కృషిచేయాలని సీడీపీవో బి.ఊర్మిళ కార్యకర్తలకు సూచించారు. మొగల్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో సీడీపీవో మాట్లాడారు.

జంతు కొవ్వు లేదని తేల్చినా దుష్ప్రచారం: శ్రీరంగనాథరాజు

పోడూరు, న్యూస్‌టుడే: శ్రీవారి లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సిట్ తేల్చి చెప్పినా సీఎం చంద్రబాబు, కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, వైకాపా ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరంగనాథరాజు విమర్శించారు. తూర్పుపాలెంలోని వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

వైకాపా మండల సమావేశం.. మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులో వైకాపా మండల స్థాయి సమావేశం సోమవారం జరిగింది. జడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, పార్టీ మండల అధ్యక్షుడు రేవు నారాయణరాజు తదితరులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

రహదారిపై గుంపులుగా..!

పాలకొల్లు- భీమవరం రహదారి(పూలపల్లి బైపాస్) వెంబడి చిరు వ్యాపారులు కూరగాలయలు, పండ్ల వ్యర్థాలను వేస్తున్నారు. వాటిని తినేందుకు వచ్చే పశువులు గుంపులుగా రోడ్డు పైనే తిష్ఠ వేస్తుండటంతో ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పశువుల యాజమానులకు నోటీసులు జారీ చేస్తామని ఎంపీడీవో ఎన్.ఉమామహేశ్వరరావు తెలిపారు.

- న్యూస్‌టుడే, పాలకొల్లు గ్రామీణ

చెత్త చేరి.. దారి మారి!

నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో శ్మశాన వాటిక మార్గంపై ఇలా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దహన సంస్కారాలు నిర్వహించేందుకు వెళ్లేవారు, సమీప పొలాల రైతులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఆ ప్రాంతంలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతామని పంచాయతీ విస్తరణాధికారి కె.నాగేంద్రకుమార్ తెలిపారు.

- న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ

నిర్వహణ లేక.. అస్తవ్యస్తం!

ఆచంట వేమవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం ఇది. ఇక్కడి పాత భవనాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరాయి. ఉద్యోగుల గృహ సముదాయం, పాత భవనాల చుట్టూ పొదలు, చెట్లు పెరిగిపోయాయి. ప్రహరీ లేకపోవడంతో కుక్కలు సంచరిస్తున్నాయి. ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహిస్తున్న గదితో పాటు, రోగుల వార్డులో శ్లాబు దెబ్బతిని పెచ్చులు ఊడుతున్నాయి. ఇక్కడ నూతన భవన నిర్మాణం అయిదేళ్లుగా కొనసాగుతూనే ఉంది.

- న్యూస్‌టుడే, ఆచంట

గట్టు జారి.. కాలువలోకి చేరి!

పోడూరు మండల పరిధిలో భగ్గేశ్వరం డ్రెయిన్ గట్టు పలు చోట్ల కుంగిపోయి కాలువలోకి జారిపోయింది. కొందరు డ్రెయిన్ గట్టుని ఆక్రమించి ఆక్వా చెరువులు తవ్వడమే దీనికి కారణమని స్థానిక రైతులు చెబుతున్నారు. దీంతో ఏటా వర్షాకాలంలో మురుగు నీరు లాగక పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 6వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు డ్రెయిన్ల శాఖ ఏఈ సతీశ్ తెలిపారు.

- న్యూస్‌టుడే, పోడూరు

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 99498 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402
అత్తిలి : 91548 46774

తణుకులో రూ.12.95 కోట్లతో అభివృద్ధి పనులు

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తణుకు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. ప్రస్తుతం రోడ్లు, డ్రెయినేజీలు, పార్కులతోపాటు పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం తదితర 42 పనులు రూ.12.95 కోట్లతో కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రూ.1.28 కోట్లతో 3 ప్రభుత్వ భవనాలు, రూ.2.71 కోట్లతో 11 డ్రెయినేజీలు, రూ.4.98 కోట్లతో 13 పార్కుల అభివృద్ధి, రూ.2.76కోట్లతో 10 రోడ్ల నిర్మాణం, రూ.3.65 కోట్లతో 3 నీటి సరఫరా పనులు, రూ.5.51 కోట్లతో పారిశుద్ధ్య నిర్వహణ, మరో రూ.2.78 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్లాస్టిక్‌రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని రాధాకృష్ణ కోరారు.

భవిత కేంద్రం నిర్మాణానికి రూ.29.30 లక్షలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలానికి సంబంధించి ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వివిధ్య ప్రతిభావంతుల(భవిత కేంద్రం) భవన నిర్మాణం అత్తిలి జెడ్పీహైస్కూల్‌ ప్రాంగణంలో ప్రారంభిస్తున్నట్లు జిల్లా సర్వ శిక్షా ఏపీ శ్రీనివాస్‌ తెలిపారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కృషితో ఈ భవన నిర్మాణానికి రూ.29.30 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. సోమవారం సర్వ శిక్షా ఏపీ శ్రీనివాస్‌, మండల విద్యాశాఖాధికారులు రమేశ్‌, ప్రసాద్‌ స్థలాన్ని పరిశీలించి పనులు ప్రారంభించారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్స్‌లో విజయం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గ్రూప్స్‌లో విజయం సాధించి సాంఘిక సంక్షేమ శాఖలో ఉద్యోగం సంపాదించినట్లు అత్తిలికి చెందిన కొత్తల లోక హర్షిత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం అత్తిలి తెదేపా మండల కార్యాలయంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ ఆధ్వర్యంలో హర్షితను సత్కరించారు. అత్తిలి కాలువ నీటి సంఘం పంపిణీ కమిటీ ఛైర్మన్‌ నల్లూరి సురేష్‌, పట్టణ తెదేపా అధ్యక్షుడు కొరిపల్లి ప్రసాద్‌, కొనకళ్ల కాంతారావు, దాసరి నాగరాజు తదితరులు అభినందించారు.

హర్షితను అభినందిస్తున్న కూటమి నాయకులు

12న మండల పరిషత్తు సమావేశం

అత్తిలి (గ్రామీణ), న్యూస్‌టుడే: ఈ నెల 12న అత్తిలి మండల సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షుడు మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శామ్యూల్‌ తెలిపారు. సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌, న్యూస్‌టుడే: ? కడకట్ల రామాలయం ఎదురు రహదారిలో మురుగు బోదె పొంగిపోయి భరించలేని దుర్వాసన వస్తోంది. - సత్తిబాబు

✔ పూడిక తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌

? తాడేపల్లి వెరువు ఏరియాలో మురుగు కదలక దోమలు వృద్ధిచెంది స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - విక్రమ్‌, స్థానికుడు

✔ ఫాగింగ్‌ చేసి దోమలు అరికడతాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్‌

తణుకు, న్యూస్‌టుడే: ? పట్టణంలోని పైడిపర్రు బస్టాండు సమీపంలోని డ్రెయినేజీలో మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - స్థానికులు

✔ మురుగు సక్రమంగా పారేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌

? వేల్పూరులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. - శ్రీనివాసు

✔ వీధి కుక్కల్ని నియంత్రిస్తాం. - మూర్తి, ఉప ఎంపీడీవో

నిబంధనలకు నీళ్లు

గ్రామాల్లో విచ్చలవిడిగా ఆర్వో ప్లాంట్ల నిర్వహణ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న ప్రైవేటు యజమానులు నిబంధనలకు నీళ్లొదిలి తాగునీటిని సరఫరా చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఆరోగ్యం నేటి జనం గొంతుల్లో గరళం నింపుతున్నారు. నీటి శుద్ధి ప్రక్రియ విస్మరిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇష్టం వచ్చిన్నట్లు ఏర్పాటు చేస్తున్న ప్లాంట్లపై అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పలు చోట్ల బోర్లు జిల్లా బోరు నుంచే నీటిని తోడి శుద్ధి చేస్తున్నారు. ఇంటి బోరుని వాణిజ్య అవసరాలకు వినియోగించుకోవడానికి వీల్లేదు. వినియోగిస్తే చుట్టు పక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయి. ఈ కేంద్రాల వద్ద రేయింబవళ్లు బోరు నుంచి నీటిని తోడుతున్నారు. వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ, మండల అభివృద్ధి అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.

ప్రతి లీటర్ నీటిలో..

నాణ్యత ప్రమాణాల ప్రకారం లీటరు నీటిలో నిర్ణీత మోతాదులో రసాయనాలు, ఖనిజాలు లేకపోతే నాణ్యత లోపించినట్లేనని నిపుణులు సూచిస్తున్నారు. రసాయన శాస్త్రంలోని పీహెచ్‌ విలువలతో కనీసం డిగ్రీ పట్టా ఉన్నవారు రోజూ ఉదయం, సాయంత్రం నీటిని పరీక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నీషియం ఉందో గమనించాలి. ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల వద్ద ఇవేమీ కనిపించడంలేదు. కెమిస్ట్‌ల జాడ అసలే ఉండదు.

అనుమతులున్నా, దాఖలాలు లేవు

రివర్స్‌ ఆస్మోసిస్‌ ద్వారా నీటిలో బ్యాక్టీరియా నిర్మూలించే వ్యవస్థ ఉండాలి. యూవీ ట్రీట్‌మెంటు జరిగిన మైక్రాన్‌ ఫిల్టరైజేషన్‌లో వడపోయిన నీటిలో బ్యాక్టీరియాను బయటకు పంపాలి. ఆ తర్వాత బయోకెమికల్‌, బ్యాక్టీరియా పరీక్షలు జరపాల్సి ఉన్నా ఇవేమీ లేకుండా నీటిని శుద్ధి చేస్తున్నారు. తణుకు నియోజకవర్గ పరిధిలో సుమారు 95 వరకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో చాలా కేంద్రాలకు అనుమతులు కూడా లేవు.

చర్యలు తీసుకుంటాం

నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు తగిన ధ్రువీకరణ పత్రాలతో అనుమతులు తీసుకోవాలి. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేసిన కేంద్రాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాం. - శామ్యూల్‌, ఎంపీడీవో, అత్తిలి

మద్యం మత్తులో వాహనాలు నడిపినవారికి జరిమానా

తణుకు, న్యూస్‌టుడే: పెనుమంట్ర పోలీసు స్టేషన్‌కు సంబంధించి డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురు నిందితులకు తణుకు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్‌ రెండో అదనపు మెజిస్ట్రేట్‌ గుత్తుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి సోమవారం రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

అయోధ్య ధనుస్సును దర్శించిన భక్తులు

తాడేపల్లిగూడెం అర్బన్‌, న్యూస్‌టుడే: అయోధ్య నుంచి సువర్ణ ధనుస్సు తీసుకొచ్చి పట్టణంలోని డి.ఎస్‌.చెరువు వద్ద గల సత్య సాయి సేవా సమితి వద్ద సోమవారం మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు భక్తుల దర్శనార్థం ఉంచారు. అయోధ్యలో సరయు తీరంలో నిర్మిస్తున్న 108 అడుగుల కల్యాణ రాముడి దేవాలయానికి ఈ ధనుస్సును సమర్పిస్తారు. ఈ ధనుస్సు కంచి పీఠంలో విజయేంద్ర సరస్వతి స్వామి, శృంగేరి భారతీ తీర్థస్వామి పూజలు అందుకొని ఇక్కడికి తీసుకొచ్చినట్లు సమితి సభ్యులు తెలిపారు.

వీరేశ్వరస్వామికి విశేష అలంకరణ

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌), న్యూస్‌టుడే: కొండ్రుప్రోలు గ్రామంలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామిని సోమవారం విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

బలుసులమ్మ జాతరకు రూ.5 లక్షల విరాళం

గణేష్‌నగర్‌(తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌), న్యూస్‌టుడే: పెదతాడేపల్లిలోని వాసవీ ఇంజినీరింగ్‌ కళాశాల యాజమాన్యం బలుసులమ్మవారి జాతరకు రూ.5 లక్షల విరాళం అందించారు. కళాశాల అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణ బృందం ఎమ్మెల్యే బొలిశెట్టి చేతుల మీదుగా ఆలయ ఛైర్మన్‌ శ్రీరంగం అంజిబాబుకు సోమవారం ఆలయ వద్ద కార్యాలయంలో అందించారు. అనంతరం సిపాయి పేటలోని తాడేపల్లిగూడెం ప్రాంతీయ తాపీ, వడ్రంగి, సెంట్రింగ్‌, రాడ్‌ బెండింగ్‌ కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్‌ మాట్లాడుతూ సంఘంలో సుమారు 5 వేల మంది సభ్యులున్నారు.. వారికి శాశ్వత భవనం లేదని తెలిపారు. సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం పిరాపురంలోని విజ్ఞాన విద్య, ఆధ్యాత్మిక పీఠం 98వ వార్షిక మహాసభలో పాల్గొన్నారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నగదు అందజేస్తున్న గ్రంధి సత్యనారాయణ తదితరులు

కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి

భాగ్యలక్ష్మి పేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్‌ వలవల బాబ్జీ అన్నారు. అందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. సోమవారం సాయంత్రం తెదేపా కార్యాలయంలో భవన నిర్మాణ సమాఖ్య ప్రతినిధుల నుంచి వినతి పత్రం అందుకున్నారు. ముందుగా ఈ నెల 14, 15 తేదీల్లో ప్రతిపాదిత ఎన్‌కేఆర్‌ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ఇస్లాం ధార్మిక రాష్ట్ర మహా సభల గోడ పత్రికలను ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్‌ ఉపాధ్యక్షుడు షేక్‌ బాజీ, వ్యవసాయ మార్కెట్‌ ఉపాధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, ఖాదర్‌ షరీఫ్‌, షేక్‌ మీరా, ఎండీ షాజహాన్‌ తదితరులు పాల్గొన్నారు.

బాబ్జీకి వినతి పత్రం అందిస్తున్న ప్రతినిధులు

పక్కా ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రెండు రోజుల్లో ప్రీ ఫైనల్‌, మరో 35 రోజుల్లో పది పరీక్షలు జరగనున్నాయి. ప్రతి విద్యార్థి పక్కా ప్రణాళికతో చదివి ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాశాఖ నూతన విధానాలు అమలు చేస్తోంది. ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణతకు విద్యాశాఖ ప్రత్యేక అధికారులను నియమించింది.

ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారుల నియామకం

ప్రతి మండలంలో తొమ్మిది, పది ఉన్నత పాఠశాలలున్నాయి. గతంలో మాదిరిగా వంద రోజుల కార్యాచరణతో పాటు ఈ ఏడాది ఒక్కో పాఠశాలకు ఒక్కొక్కరిని ప్రత్యేక అధికారులుగా మండల అధికారులను నియమిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. అత్తిలి మండలంలో ఆరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉప ఎంపీడీవో, అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తహసీల్దార్‌, మంచిలి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉప ఎంపీడీవో (జీవీఎస్‌డబ్ల్యూఏఎస్‌) జడ్పీ కొమ్మరకు ఎంపీడీవో, జడ్పీ వరిఘేడుకు అగ్రికల్చర్‌ ఏవో, జడ్పీ లక్ష్మీనారాయణపురం ఏఈ హౌసింగ్‌, జడ్పీ ఈడూరు ఎంఈవో (వెలుగు), జడ్పీ కంచుమర్రు, ఏఈఈ ఇరిగేషన్‌, జడ్పీ పాలి ఏఈ పీఆర్‌ఐ, జడ్పీ బాలికోన్నత అత్తిలి డీపీహెచ్‌వో, జడ్పీ బల్లిపాడుకు ఏవో పీఆర్‌లను నియమించారు.

రెండు, మూడు సార్లు పరిశీలిస్తున్నాం

ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు పెడుతున్నారా లేదా, స్లిప్‌ టెస్టులు నిర్వహిస్తున్నారా, కార్యాచరణలో భాగంగా సిలబస్‌ చెబుతున్నారా అనేది పరిశీలిస్తున్నాం. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం. తరగతులను వారంలో రెండు సార్లు పరిశీలిస్తున్నాం. - శామ్యూల్‌, ఎంపీడీవో

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్‌ ఏసుబాబు

ఏకీకృత కుటుంబ సర్వే వంద శాతం సాధించాలి

తాడేపల్లిగూడెం అర్బన్‌, న్యూస్‌టుడే: పట్టణంలో ఏకీకృత కుటుంబ సర్వే 88 శాతం అయ్యిందని.. ఒకటి, రెండు రోజుల్లో పూర్తి చేస్తామని మున్సిపల్‌ కమిషనర్‌ ఎం.ఏసుబాబు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన పట్టణంలోని 11, 18 వార్డులను సందర్శించారు. త్వరితగతిన పూర్తి చేయడానికి అదనపు సిబ్బంది పంపిస్తున్నామని ఆయన తెలిపారు. ఏకీకృత సర్వే వల్ల ప్రభుత్వ పథకాలు అర్హులకు త్వరిత గతిన అందుతాయన్నారు.

రంగులు త్వరగా వేయండి: పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లకు వేస్తున్న రంగులను పరిశీలించారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కార్మికులను ఆదేశించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌ అవార్డు సాధించాలి: 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షణ్‌ అవార్డును తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సాధించాలనే పట్టుదలతో ఉందని కమిషనర్‌ ఏసుబాబు అన్నారు. మధ్యాహ్నం ఆయన ఛాంబర్‌లో మున్సిపల్‌ అధికారులు, కార్మికులతో సమావేశమయ్యారు. ఈ దిశగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

పెంటపాడు(తాడేపల్లిగూడెం టౌన్‌), న్యూస్‌టుడే: ప్రజల సమష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దామని పెంటపాడు సర్పంచి తాడేపల్లి సూర్యకళ పిలుపునిచ్చారు. బేటీ బచావో బేటీ పఢావో లో భాగంగా గ్రామ సచివాలయంలో ఎంపీటీసీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు ఐసీడీఎస్‌ తాడేపల్లిగూడెం ప్రాజెక్ట్‌ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. పెంటపాడు సెక్టార్‌ సూపర్‌వైజర్‌ కె.సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు ఘనం.. నేడు కళావిహీనం

తాడేపల్లిగూడెం అర్బన్‌, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ప్రజలకు ఒకప్పుడు ఎంతో ఆహ్లాదాన్ని పంచిన శ్రీచైతన్య పాఠశాల పక్కనే ఉన్న మున్సిపల్‌ పార్కు నేడు అధ్వానస్థితికి చేరింది. గతంలో మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడికి వచ్చి సేద తీరేవారు. విద్యార్థులు ఆటలాడుతూ సందడి చేసేవారు. అనంతరం నిర్వహణ కొరవడటంతో పార్కులో ఆహ్లాదం క్రమేపీ ఆవిరైపోతోంది. ఇటీవల రెండు గేట్లలో ఒకటి విరిగిపోయింది. విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయని పచ్చని చెట్ల కొమ్మలను కొట్టేసి అక్కడే వదిలేశారు. రాత్రుళ్లు పార్కులో దీపాలు లేక అంధకారం రాజ్యమేలుతోంది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

దీనికితోడు లోపలికి కుక్కలు, పందులు చొరబడి ప్రజలను భయపెడుతున్నాయి. 'మున్సిపాలిటీలో నిధుల కొరతతో పార్కులు నిర్వహణ కష్టంగా ఉంది. దాతలు ముందుకు వస్తే కొంత నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తాం' అని కమిషనర్‌ ఏసుబాబు తెలిపారు.

రక్షణ లేని విద్యుత్తు పరికరాలు, పాడైన గేటు

పశు వైద్యానికి రక్షణ కరవు

పశువులకు వైద్యం చేసే బోనులు (ట్రవిస్‌) ఎలాంటి రక్షణ లేకుండా ఊరికి దూరంగా ఆరుబయటే ఉంటున్నాయి. మండలంలో 21 గ్రామాలుండగా నాలుగు చోట్ల పశువైద్య కేంద్రాలున్నాయి. 12 గ్రామాల్లో బోనులు ఏర్పాటు చేశారు. కె.కుముదవల్లి, ఏలేటిపాడు, కె.ఇల్లిందలపర్రు, కాకిలేరు, యర్రాయి చెరువు గ్రామాల్లో అవి కూడా లేవు. కొన్ని తుప్పుపట్టగా, మరికొన్ని చోట్ల వాటి ఇనుప కమ్మెలు చోరీకి గురయ్యాయి. రైతు సేవా కేంద్రాల సమీపంలో షెడ్లు వేసి బోనులు ఏర్పాటు చేయాలని రైతులు చెబుతున్నారు. దీనిపై మండల పశువైద్యాధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా ట్రవిస్‌ లేని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. - న్యూస్‌టుడే, ఇరగవరం

ఎనిమిదేళ్లుగా.. అసంపూర్తిగా

తాడేపల్లిగూడెం తహసీల్దారు కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నవంబరు 19, 2018న నాటి మంత్రి పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. రూ.90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. దీనికి ఎదురుగా ఉన్న పురాతన భవనం శిథిలావస్థలో ఉంది. దీంతో పక్కనున్న మరో భవనంలో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. దీనిపై తహసీల్దారు టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ తాను ఇటీవలే విధుల్లో చేరానని.. దస్త్రాలు పరిశీలించి భవన నిర్మాణంపై దృష్టి సారిస్తానన్నారు. - ఈనాడు, తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్‌



సగంలో ఆగిన నిర్మాణం

శిథిలావస్థలో పురాతన భవనం

ఈ-క్రాప్‌ నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో రబీ సాగు 14,050 ఎకరాలుండగా ఇప్పటి వరకు 7 వేల ఎకరాల్లో ఈ-క్రాప్‌ నమోదు చేశామని వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు సోమవారం చెప్పారు. రైతులంతా గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల వద్దకు వెళ్లి తప్పని సరిగా ఈకేవైసీ చేసిన తర్వాత ధ్రువీకరించుకోవాలన్నారు. ఈ నెల 20 నాటికల్లా ఈ-క్రాప్‌ పూర్తి చేయాల్సి ఉందన్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం వితరణ

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి ఉన్నత పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం అల్పాహారం అందించారు. 103 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతున్నారు. వారికి వరదా కాంతారావు బిస్కెట్లు, శీతల పానీయాలు అందించగా, ముప్పిడి వెంకటేశ్వరరావు 60 కిలోల సెనగలు అందించినట్లు ప్రధానోపాధ్యాయిని ఆర్‌. మణి భారతి తెలిపారు.

సమ్మె విజయవంతం చేయాలని ప్రదర్శన

తాడేపల్లిగూడెం అర్బన్‌, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిగూడెం పట్టణంలో మోటార్‌ సైకిల్‌ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఎస్‌వీఆర్‌ కూడలి నుంచి పెంటపాడు వరకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎస్‌టీయూ, ఐఎన్‌టీయూసీ ఉమ్మడి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు ఒ.వి.రాజు, మామిడి దానవరప్రసాద్‌, సిరపరపు రంగారావు, కళింగ లక్ష్మణరావు తదిరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్‌, న్యూస్‌టుడే : ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు పెనుగంటి దుర్గారావు, రైతు సంఘం నాయకుడు పాలుపూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బస్టాండు దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఆటో ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ చినతాడేపల్లి, కడియద్ద, కృష్ణాపురం, నీలాద్రిపురం, కొమ్ముగూడెం తదితర గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగింది. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కండెల్లి రమేష్‌బాబు, పెట్ల కృష్ణారావు, వీరాబత్తుల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన

కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన 4లేబర్‌ కోడ్స్‌ రద్దు చేసి 29 కార్మిక చట్టాలను యథాతథంగా అమలు చేయాలని కోరుతూ 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్‌ పిలుపునిచ్చారు. సమ్మె విజయవంతం కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో బైక్‌ ర్యాలీ నిర్వహించి వారు మాట్లాడారు. కార్మికుల మనుగడ, హక్కుల రక్షణ కోసం చేపట్టిన సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాగరాజు, అజయకుమారి, పుష్పకుమారి పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

మురుగు పారదు.. సమస్య వీడదు..

12వ వార్డు నివేదన

తణుకు గ్రామీణం,న్యూస్‌టుడే: తణుకు పట్టణం పన్నెండో వార్డులో పారిశుద్ధ్య సమస్య ప్రజల్ని వేధిస్తోంది. ముఖ్యంగా ఇరగవరం కాలనీలోని డ్రెయిన్లు పూడిక తీత సక్రమంగా లేక మురుగు ముందుకు సాగక దుర్వాసన వెదజల్లుతోంది. కొందరు స్థానికులు, వ్యాపారులు వ్యర్థాలను రోడ్ల అంచుల్లో, పంట కాలువల్లో వేస్తుండడంతో పారిశుద్ధ్య నిర్వహణ కష్టమవుతోందని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. మురుగు రోజుల తరబడి నివాసాల మధ్య నిల్వ ఉంటూ దోమలు విజృంభించి తరచూ జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై తణుకు మున్సిపల్‌ కమిషనర్‌ టి.రామ్‌కుమార్‌ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఆయా ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు చేపడతామన్నారు.

జనాభా: 2,411

ప్రాంతాలు: సోషల్‌ వెల్ఫేర్‌ లేఅవుట్‌ రోడ్డు నంబర్‌ 1, 2, 3, మైత్రి గార్డెన్స్‌, డీఎల్‌కే రోడ్డు, శివ బాలాజీనగర్‌ రోడ్డు నంబర్‌ 1, 2, 3, 4, 5, 6, 7, కొమరవరం రోడ్డు

ఇరగవరం రోడ్డులో వ్యర్థాలతో పూడుకుపోయిన పంట కాలువ

SBI స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా | SME తాడేపల్లిగూడెం బ్రాంచి

ఎన్‌.కె. గ్రానైట్‌ బిల్డింగ్‌, భీమవరం మినీ బైపాస్‌ రోడ్‌, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా-534102

ఈ-వేలం ద్వారా వాహనములు అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంక్‌ నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యములను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమముగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనము చేసుకొని "యధాతధ స్థితిలో" ఈ వేలం ద్వారా తేది.16.02.2026న అమ్మటకు నిర్ణయించినారు. వాహనముల లోను తాలూకా అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఈ క్రింది తెలిపిన వాహనములను ఇ-వేలమునకు బిడ్స్‌ ఆహ్వానించడమైనది.

వ. నెం.	ఖాతా నెం. & ఋణగ్రహీత పేరు	వాహనములు & మోడల్‌ కె.ఎం.	వాహనముల నెం., కలర్‌, ఆస్తి ఐడి & ఆక్షన్‌ ఐడి	రిజర్వు ధర & ధరావత్తు
1	ఖాతా నెం.41251565797 బొల్లిపో తరుణ్‌ తేజ	Super Luxry Bus's EICHER 6016 NCWC Km-.: Model : 2022	AP 39 UK 2001 Colour : White & Orange SBIN200067581208228165	రూ.8,10,000/- రూ.81,000/-
2	ఖాతా నెం.41251565797 బొల్లిపో తరుణ్‌ తేజ	Super Luxry Bus's EICHER 6016 CWC Km-.: 26297	AP 39 UK 1997 Colour : White & Orange SBIN200067581162228166	రూ.14,58,000/- రూ.1,45,800/-

ఇ-వేలం తేది మరియు సమయం : ది.16-02-2026, ఉ॥ గం॥ 11.00 నుండి మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు (అపరిమిత పొడిగింపు)
బిడ్స్‌ సమర్పించు కొనుటకు ఆఖరు తేది మరియు సమయం ది.16-02-2026న ఉ॥ 11.00 గం॥లలోపు.
కనీస బిడ్‌ పెంపుదల మొత్తం : రూ.5,000/-.

నియమ నిబంధనలు : (1) రిజర్వ్‌ ధర కన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకం ధరలో కనీసం 25% (10+15%) తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్ము 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసులు లేకుండా అప్పటి వరకు చెల్లించిన సొమ్మును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దుపరుచుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. (4) వాహనములను బ్యాంక్‌ పనిదినములలో తనిఖీ చేసుకోగలరు. వాహనముల తనిఖీ కొరకు సంప్రదించవలసిన వారు, రికవరీ ఏజెంట్‌, మెస్సర్స్‌ సూర్యాంశ్‌ అసోసియేట్స్‌, మొబైల్‌ నెం.80966 96191. (5) వాహనములు రిజిస్ట్రేషన్‌ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్‌ పేరు మారిన తరువాత మాత్రమే వాహనములు ఇవ్వబడును. (6) మరిన్ని వివరాలకొరకు అసిస్టెంట్‌ జనరల్‌ మేనేజర్‌, స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్‌, తాడేపల్లిగూడెం, మొబైల్‌ నెం.9000 94888, 76610 35133 వారిని సంప్రదించగలరు. (7) ఈ-వేలం కొరకు వెబ్‌ పోర్టల్‌ https://baanknet.com అమ్మకం వివరముల కొరకు https://baanknet.com లింక్‌ను పరిశీలించగలరు. (8) అవసరమైతే, వేలం సమయాన్ని అపరిమితంగా 10 నిమిషాల పొడిగించవచ్చు.
గమనిక : యార్డ్‌ అద్దెను మరియు ఇతర ఖర్చులను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది : 09.02.2026
ప్రదేశం : తాడేపల్లిగూడెం

సం/- అసిస్టెంట్‌ జనరల్‌ మేనేజర్‌
స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా, SME తాడేపల్లిగూడెం బ్రాంచ్‌

దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌), న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో భీమవరం డీఎన్‌ఆర్‌ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కళలు, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ చూపి పెంటపాడు పోస్ట్‌బేసిక్‌ ఉన్నత పాఠశాల, గోయెంకా కళాశాలలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు బహుమతులు అందుకున్నారని పాఠశాల ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయిని సాయి స్వరూప సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రుద్రమదేవి, పోలీసు, రైతు బిడ్డ, భరతమాత, న్యాయవాది వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయని వివరించారు. జిల్లా విద్యాధికారి నారాయణ, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త పి.శ్యాంసుందర్‌ చేతుల మీదుగా బహుమతులు, ధ్రువపత్రాలు అందుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారని తెలిపారు.

మట్టి తవ్వకాలపై విజిలెన్స్‌ దాడులు

ఆరుగొలను(తాడేపల్లిగూడెం వన్‌టౌన్‌), న్యూస్‌టుడే: ఆరుగొలను గ్రామ క్వారీల్లో అనుమతులు లేకుండా చేస్తున్న మట్టి తవ్వకాలపై సోమవారం సాయంత్రం ఏలూరు విజిలెన్స్‌ అధికారులు దాడులు నిర్వహించారు. 5 లారీలు, 2 పొక్లెయిన్లు సీజ్‌ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్‌ ఎస్సై సీతారాం మాట్లాడుతూ గురుకుల పాఠశాల సమీపంలో 50 అడుగులకు మించి తవ్వుతున్నట్లు గుర్తించి విజిలెన్స్‌ ఎస్పీ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు.

లారీలు ఆపుతున్న అధికారి

ఆన్‌లైన్‌ మార్కెటింగ్‌తో మంచి ఫలితాలు

ఉండి, న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌ మార్కెటింగ్‌తో తేనెటీగల పెంపకంతో మంచి ఆదాయాన్ని పొందొచ్చని కేవీకే ప్రధాన శాస్త్రవేత్త ఎన్‌.మల్లికార్జునరావు తెలిపారు. ఉండి కేవీకేలో తేనెటీగల పెంపకంపై వారం రోజుల పాటు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. మార్టేరు వరి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎస్‌.దయాకర్‌ అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో శాస్త్రవేత్తలు జె.దయాల్‌ ప్రసాద్‌, ఎన్‌. డెబోరా మెస్సియానా, ఆర్‌.బిందు ప్రవీణ, తాడేపల్లిగూడెం ఉద్యానాధికారి శ్రీలక్ష్మి, దుర్గాప్రసాద్‌ తదితరులు మాట్లాడారు. శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు.

ఉండిలో శిక్షణ పొందిన యువతతో కేవీకే శాస్త్రవేత్తలు

(c) eenadu

కైలాస వాసి.. వేంపల్లె మురిసి

శివరాత్రిని పురస్కరించుకుని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వేంపల్లె ఓం శాంతి భవనంలో సోమవారం రాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడితో పాటు దేవతా మూర్తుల వేషధారణలో అలరించారు. - న్యూస్‌టుడే, చక్రాయపేట(వేంపల్లె)

అందం.. మహిమాన్వితం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: అందాల పోటీల్లో జిల్లా యువతి కిరీటం దక్కించుకుంది. వైద్య విద్య అభ్యసిస్తూనే తనకిష్టమైన రంగంలో సత్తా చాటుకుంది. ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాసులు, రమ్యశ్రీ దంపతుల కుమార్తె బొడగల మహిమాన్విత. నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలో దంత వైద్యంలో చివరి సంవత్సరం చదువుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన మిస్ గ్రాండ్- ఆంధ్రప్రదేశ్ 2026 అందాల పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది. ఈ కార్యక్రమానికి మన రాష్ట్రం నుంచి పలువురు యువతులు పోటీ పడ్డారు. వారందరినీ వెనక్కి నెట్టి రన్నరప్‌గా నిలిచింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఇష్టమైన రంగంలో అభిరుచిని చాటుకుంటున్నట్లు మహిమాన్విత తెలిపారు.

బరువనుకోవద్దు.. కన్నీరు మిగల్చొద్దు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే

● 2025 డిసెంబరు 14

దువ్వూరు వద్ద బొలెరో వాహనం- ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వీరిద్దరూ శిరస్త్రాణం లేకపోవడంతో తలలకు బలమైన గాయాలై ప్రాణాలు విడిచారు.

● 2026 ఫిబ్రవరి 3

కడప రామకృష్ణనగర్‌కు చెందిన గోవర్ధన్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి ద్విచక్ర వాహనంపై స్నేహితునితో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. గోవర్ధన్ తల రహదారిని బలంగా తాకడంతో ప్రాణాలు కోల్పోయాడు. తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చాడు.

సంవత్సరం	కేసులు	జరిమానాలు (రూ.లలో)
2022	2,61,379	7,28,26,128
2023	1,64,803	4,06,54,135
2024	38,335	1,20,99,050
2025	77,899	2,06,82,743

● 2025లో మొత్తం 351 రోడ్డు ప్రమాదాల కారణంగా మృతిచెందారు. వీరిలో 179 మంది ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం శోచనీయం.

● జిల్లాలో దాదాపు 10 లక్షల ద్విచక్ర వాహనాలు, ఈవీలు సుమారు లక్ష వరకు ఉన్నాయి. ఈ సంఖ్యతో పాటే చోదకుల్లోనూ నిర్లక్ష్యం పెరుగుతోంది. మరీ ముఖ్యంగా శిరస్త్రాణం ధరించడాన్ని విస్మరిస్తున్నారు. రవాణా అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. పోలీసులు తనిఖీలు చేపడుతున్నా కొందరి తీరులో మార్పు రావడం లేదు. బాధ్యతగా గుర్తెరిగి తలకెత్తుకోవడం లేదు. ఫలితంగా ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు మృత్యువుకు చిక్కుతున్నారు.

శిరస్త్రాణం ధరించక మృతి చెందిన యువకుడి వద్ద రోదిస్తున్న బంధువులు

కార్యాలయం నుంచే అమలు

జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ తప్పక శిరస్త్రాణం ధరించి రావాలి. ఈ మేరకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశాం. జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలి. నగరంతో పాటు ఇతర రహదారుల పైనా ఇదే విధానం కొనసాగించాలి. శిరస్త్రాణం ధరించడాన్ని బరువుగా కాకుండా బాధ్యతగా గుర్తెరగాలి. - నచికేత్ విశ్వనాథ్, ఎస్పీ, కడప

గత నాలుగేళ్లలో కడపలో ద్విచక్ర వాహన ప్రమాద మృతుల వివరాలు...

సంవత్సరం	2022	2023	2024	2025
మృతులు	65	81	90	179

బతుకుల్లో దుమ్ము కొడుతున్నారు

ఆ గ్రామ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేశారు. విరగ్గాసిన దిగుబడిని విక్రయించుకోలేకున్నారు. కొందరు జీవాలకు మేతగా.. మరి కొందరు పొలాల్లోనే వదిలేస్తున్నారు. కారణం.. జాతీయ రహదారి 167బి విస్తరణ పనులు. కేశలింగాయపల్లె సమీపంలో జాతీయ రహదారి పక్కన రైతులు టమాట సాగు చేశారు. రహదారి విస్తరణ పనులతో అటుగా వాహనాలు అధిక బరువుతో తిరుగుతున్నాయి. వీటి ధాటికి రహదారులు ఛిద్రమై దుమ్ము ఎగసి పడుతోంది. నీళ్లు చల్లించకపోవడంతో పంటలను కప్పేసింది. దీంతో పెట్టుబడులు మట్టిపాలు కావాల్సిన దుస్థితి తలెత్తింది. ఈ విషయమై తహసీల్దార్ రాజసింహ నరేంద్ర మాట్లాడుతూ.. నష్టంపై ఆరా తీస్తామన్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు

సమయం లేదు అధికారులూ..!

● మార్చిలోపు నిధులన్నీ చేయాలి వ్యయం

● జిల్లా యంత్రాంగానికి సీఎం చంద్రబాబు ఆదేశం

సమీక్షకు వర్చువల్‌గా హాజరైన కలెక్టర్ శ్రీధర్, జేసీ నిధి మీనా, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

ఈనాడు, కడప: కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు మురిగిపోకుండా మార్చిలోపు ఖర్చు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. శాఖలవారీగా ఖాతాల్లో ఉన్న నిధుల్ని పరిశీలించి ప్రజోపయోగ పనులకు వెచ్చించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉన్న వేళ వినియోగించకపోవడం సమంజసం కాదని హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం సాగిన సమావేశానికి. . వర్చువల్‌గా జిల్లా నుంచి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జేసీ నిధి మీనా, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. సమీక్షలో ప్రస్తావనకు వచ్చిన అంశాలివీ..!

● మొత్తం 36 కీలక పనితీరు సూచికల్లో జిల్లా ఏ గ్రేడ్ దక్కించుకుంది. పంటల సాగు, ఉత్పత్తి పరంగా లక్ష్యాల సాధన సంతృప్తికరంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. పశు సంవర్ధక రంగంలో వెనుకబడింది. అటవీ ఉత్పత్తుల నుంచి ఆశించిన ఆదాయం రాలేదు. ● పరిశ్రమల రంగంలో బి గ్రేడ్, సేవా రంగంలో ఏ గ్రేడ్‌లో నిలిచింది. పర్యాటకం, రవాణా, వాణిజ్యం వంటి రంగాల్లో ముందడుగు వేసింది. ● ఆరోగ్యం, సంక్షేమ రంగంలో ఏ గ్రేడ్‌లో నిలిచినా.. మరింత మెరుగుదల అవసరమని విశ్లేషించింది. ● విద్యారంగంలో బోధనా నాణ్యత మెరుగుదల, డ్రాప్ అవుట్స్ తగ్గింపుపై ప్రత్యేక దృష్టి అవసరమని సూచించింది. ● ఇంటర్ 'సంకల్ప్' ప్రీ- ఫైనల్ పరీక్షల ఫలితాల్లో చిట్టచివరి స్థానానికి పడిపోయింది. మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ● పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో 22వ స్థానానికి పరిమితమైంది. ● కేసుల శోధనలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా పోలీసు శాఖ.. సీఎం నుంచి ప్రశంసలు అందుకుంది.

సర్వేజనా.. నత్తనడకన

గోపవరం న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన(హౌస్ హోల్డ్ సర్వే) చేపట్టి మ్యాపింగ్ చేశారు. ఈ ప్రక్రియలో పెద్ద ఎత్తున పొరపాట్లు దొర్లడంతో అర్హులు పథకాల లబ్ధి అందుకోలేక అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో తప్పిదాలను సరిచేసేందుకు కూటమి సర్కారు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఎఫ్‌బీఎంఎస్)కు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ఏకీకృత సర్వే(యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025) ప్రారంభించింది. ఈ ప్రక్రియ సాంకేతిక చిక్కులతో ఇంకా నత్తనడకన సాగుతోంది.

స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలు:	715
వీటిలో మొత్తం ఉద్యోగులు:	6,273
మొత్తం కుటుంబాలు:	7,21,723
ఇప్పటి వరకు సర్వే పూర్తి:	2,47,702
ముందు వరుసలోని మండలం:	అట్లూరు (54.88 శాతం)
సర్వేలో చివరలో ఉన్నది:	టి.సుండుపల్లె (15.00 శాతం)
మొదటిస్థానంలో అర్బన్ మండలం:	బద్వేలు (51.78 శాతం)
చివరి వరుసలో నిలిచినది:	పులివెందుల (22.55 శాతం)

34.30 శాతం మాత్రమే పూర్తి

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలన్నీ సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. జిల్లాలోని అన్ని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గతేడాది డిసెంబరు 20న సర్వే ప్రారంభించారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 12న పూర్తి కావాల్సి ఉంది. ఇబ్బందుల దృష్ట్యా ఫిబ్రవరి 10 వరకు గడువు పొడిగించారు. అయినా ఇప్పటి వరకు 34.30 శాతం మాత్రమే పూర్తయింది.

గోపవరం మండలం రామాపురంలో వివరాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

అప్పుడే చేకూరేది లబ్ధి

పింఛన్లు, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార భృతి తదితర సంక్షేమ పథకాలు వేర్వేరు ప్రభుత్వ శాఖల పరిధిలో అమలవుతున్నాయి. సర్వే పూర్తయితే వీటన్నింటినీ క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందిస్తారు. తర్వాత వాటి ఆధారంగా వారికి ఏయే పథకాలు అందించాలన్నది ప్రణాళికలు తయారుచేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. సర్వే నెమ్మదితో ఈ ఉద్దేశం ఆలస్యమవుతోంది.

గుండె గూటికి ఉగాది పండగ

పంపిణీకి 5,456 టిడ్కో ఇళ్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు తీపి కబురందించారు. టిడ్కో ఇళ్లను ఉగాది పర్వదినానికి లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా జిల్లాలో 5,456 ఇళ్లను పంపిణీకి సిద్ధం చేయనున్నారు. ● కడప నగరంలో రెండు ప్రాంతాలు, జమ్మలమడుగులో గత వైకాపా ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయకుండా వదిలేసింది. ● కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రత్యేక దృష్టిసారించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసింది. ● కడప నగరంలోని చలమారెడ్డిపల్లె మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందించేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టింది. ● వంటగది, మరుగుదొడ్డి, అన్ని గదులకు నీటి సౌకర్యం, విద్యుత్తు, వెంటిలేషన్ వంటి పనులు వేగంగా అధికారులు చేయిస్తున్నారు. ప్రాంగణాలను సుందరంగా తయారు చేయిస్తున్నారు. ● సిమెంట్ రహదారులు, విద్యుత్తు, తాగునీటి సరఫరా వంటి సౌకర్యాలు సమకూరుస్తున్నారు.

సాగు నీటిపై నిర్లక్ష్యం.. ఇదిగో నిదర్శనం

ఎత్తిపోయని గత వైకాపా ప్రభుత్వం

నిరుపయోగంగా ఉన్న పైపులు

వేముల, న్యూస్‌టుడే: వేముల, వేంపల్లె మండలాల్లోని పదమూడు వేల ఎకరాలకు సాగునీరు అందించాలని గత వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. గాలేరు- నగరి సుజల స్రవంతి కాలువ నుంచి పులివెందుల బ్రాంచి కెనాల్(పీబీసీ)కు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు ప్రచారం చేసుకుంది. అందుకుగాను రూ. 45 కోట్ల వ్యయంతో 2022లో పనులు ప్రారంభించింది. 2023 జూన్ నాటికే పూర్తిచేయాల్సి ఉన్నా.. బిల్లుల మంజూరులో జాప్యంతో అసంపూర్తిగా మిగిల్చింది.

*** కూటమిలోనైనా పనులు సాగేనా!:** వేంపల్లె మండలం అలవలపాడు సమీపంలో ఎత్తిపోతల పథకం పనులు చేపట్టారు. మొత్తం ఏడు కిలో మీటర్ల వరకు పైపులైను నిర్మించాల్సి ఉంది. గొట్టాల నిర్మాణానికి 21 ఎకరాలు సేకరించాల్సి ఉండగా.. 19.50 ఎకరాలు పూర్తి చేసి 5.03 కిలో మీటర్ల వరకు మాత్రమే ఏర్పాటుచేశారు. ఇంకా ఒకటిన్నర ఎకరా భూమిని సేకరించాల్సి ఉంది. భూసేకరణతో పాటు రహదారుల వద్ద కలిపి 1.07 కిలో మీటర్ల మేర గొట్టాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అలవలపాడు, పెండ్లూరు చెరువులకు నీటిని నింపేందుకు అవసరమయ్యే పనులను చేపట్టనేలేదు. ఇంతవరకు రూ. 30 కోట్ల మేర పనులు చేసి రూ. 23 కోట్ల బిల్లులు చేసుకున్నారు. మిగిలిన మొత్తానికి బిల్లుల జాప్యంతో గుత్తేదారు పనులు నిలిపేసినట్లు విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా పనులు పూర్తిచేసి సాగు నీరు అందిస్తారని రైతులు ఆశిస్తున్నారు.

అటవీ చట్టంతో చెలగాటమొద్దు

సిద్దవటం, న్యూస్‌టుడే: జిల్లా అడవులు జీవ వైవిధ్యానికి నెలవు. ఇందులో అరుదైన వృక్షాలతో పాటు అనేక రకాల జంతువులు సంచరిస్తున్నాయి. ముఖ్యంగా చిరుత, ఎలుగుబంటి, రేసుకుక్కలు, కణుజు, హనీబాడ్జర్, పొదడుపులు, చిరుతా, గడ్డి జింక, తోడేళ్లు, నక్కలు, మరికొన్ని రకాల ఆవాసాన్ని ఏర్పరుచుకున్నాయి. వీటితో పాటు అటవీ ప్రాంతంలో ఆది మానవుల, ఇతర పురాతన కాలం నాటి రేఖా చిత్రాలతో పాటు శాసనాలు, దేవతామూర్తుల విగ్రహాలు, గుడి నిర్మాణాలు, మరికొన్ని రకాల ఆనవాళ్లు ఉన్నాయి. అడవుల్లోకి ఇష్టారీతిన ప్రవేశించకూడదు. చరిత్ర వివరాలు, శాసనాల పరిశీలన, అధ్యయనం, వన్యప్రాణులను తిలకించాలంటే అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలి. లేకుంటే చట్టపరంగా శిక్షకు గురికావాల్సి ఉంటుంది.

ఏం చేయొచ్చు.. ఏమేం చేయకూడదు

● అనుమతించిన అటవీ ప్రాంతం పరిధిలోనే సంచారం చేయాలి. ● ఉదయం ఏనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల్లోపు మాత్రమే ఆ ప్రాంతంలో ఉండాలి. ● రాత్రివేళ అక్కడ బస చేయకూడదు. ● వంట కోసం వన సంపదకు సంబంధించిన కలప వినియోగించకూడదు. ● అగ్గిపెట్టె, అపాయకర వస్తువులు, పాలిథిన్ సంచులు, హానికర, నష్టదాయక వస్తువులను తీసుకెళ్లకూడదు. ● చెట్లను నరికి నిప్పు పెట్టే పనులు, ఎలాంటి తవ్వకాలు తగవు. ● వన్యప్రాణుల సంరక్షణ ప్రాంతంలో శిలల వంటి దుర్భర పనులకు పాల్పడకూడదు. ● జంతువులు, పక్షి జాతులపై ఎలాంటి దాడులు చేయకూడదు. ● నియమాలను ఉల్లంఘించినా, అతిక్రమించినా వన్యప్రాణుల సంరక్షణ చట్టం- 1972, ఇతర అటవీ చట్టాల ప్రకారం చర్యలుంటాయి.

లంకమలలో సంచరిస్తున్న చిరుత

ప్చ్.. కడపలో లెక్కా పద్దు లేదు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: ఏ సంస్థకైనా.. పరిపాలనకైనా బడ్జెట్ ముఖ్యం. కడప కార్పొరేషన్‌లో ఈ ఊసే లేదు. మంది బలం మెండుగా ఉంటే లెక్కా పద్దూ చెప్పాల్సిన అవసరం లేదని వైకాపా పాలకులు భావించినట్టున్నారు. 2025 జనవరిలో నిర్వహించాల్సిన వాటిని 2026 ఫిబ్రవరిలో చేపడుతున్నారు. పుణ్యకాలం గడిచిన తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో ఇప్పుడు ఆమోదం తెలపనున్నారు. ఈ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ, నగరాభివృద్ధి, ఆర్థిక మాల కట్టడిపై పాలకవర్గానికి ఉన్న నిబద్ధతను పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఏడాది ఆలస్యంగా బడ్జెట్ సమావేశం

నిర్వహణకు రూ. 306 కోట్లు మూల్యం

● **చెల్లింపులు ఇష్టారాజ్యం:** 2024-25లో కన్సల్టెన్సీ, క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీకి రూ. కోటి ఖర్చవుతుందని అంచనా వేసి రూ. 2.89 కోట్లు చెల్లించారు. పందులు ఇతర జంతువులకు రూ. 1.74 కోట్లు ఖర్చు పెట్టారు. సచివాలయాల అద్దెకు రూ. 78 లక్షలిచ్చారు. కుక్కల నియంత్రణకు రూ. 42 లక్షలు ఖర్చు చూపారు. ప్రజామరుగుదొడ్ల నిర్వహణకు రూ. 22 లక్షలు ఇచ్చారు. వాహనాల మరమ్మతులు, అద్దె చెల్లింపులకు, పెట్రోలు, డీజిల్ చెల్లింపుకు ఏకంగా రూ. 6 కోట్లు ఖర్చు చూపారు. పంపుసెట్ల మరమ్మతులకు రూ. 1.19 కోట్లు, పైపులైన్ల మరమ్మతులకు రూ. 56 లక్షలు, అద్దె ట్రాక్టర్లకు రూ. 26లక్షలు ఇచ్చారు. ముఖ్య పెంపకానికి రూ. 1.09 కోట్లు ఖర్చు చూపారు. వీటన్నింటిని నిబంధనల ప్రకారమే ఖర్చు చేశారా లేదా అని నిగ్గు తేల్చాల్సి ఉంది.

విఫలమైన పాలకవర్గం

2024-25 బడ్జెట్‌ను రూ. 575 కోట్లు అంచనాతో రూపొందించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ. 229 కోట్లకు కుదించారు. తేడాపై సరైన సమయంలో చర్చ చేపట్టే అవకాశం లేక నగర వాసులు తీవ్రంగా నష్టపోయారు. ● 2025-26లో రూ. 514 కోట్లకు బడ్జెట్ రూపొందించారు. ప్రత్యక్ష పన్నుల ద్వారా వచ్చే రెవెన్యూ ఆదాయాన్ని 2024-25లో రూ. 153.90 కోట్లు అంచనా వేయగా.. రూ. 113.50 కోట్లు సాధించారు. 15వ ఆర్థిక సంఘం, స్వచ్ఛాంధ్ర, అమృత్, ఇతర మార్గాల ద్వారా సమకూరే క్యాపిటల్ జమలను రూ. 355 కోట్లు అని అంచనా వేయగా.. కేవలం రూ. 49 కోట్లే వచ్చింది. నిధుల సాధనలో పాలకవర్గం ఘోరంగా విఫలమైంది. ఫలితంగా రూ. 306 కోట్ల మేర నిధులను కోల్పోవాల్సి వచ్చింది.

రూ. 6 కోట్ల ఉక్కుకు తుప్పు!

ఈనాడు, కడప: గృహ నిర్మాణ సంస్థ పరంగా గత వైకాపా ప్రభుత్వ పాపాలు కడుక్కోలేనంతగా పేరుకుపోయాయి. ఆ పార్టీ హయాంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు ఇప్పటికీ పాలనాపరంగా పట్టి పీడిస్తూనే ఉన్నాయి. గృహ నిర్మాణ సంస్థలో అవసరానికి మించి కొనుగోలు చేసిన ఉక్కు ఇప్పుడు తుక్కుగా మారడం ఇందుకు ఓ నిదర్శనం.

● టన్ను రూ.60 వేలకు పైగా వెచ్చించి గత వైకాపా ప్రభుత్వం ఉక్కును కొనుగోలు చేసి భారీగా నిల్వ చేసింది. అప్పట్లో ఇళ్ల నిర్మాణం సాగక జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గోదాముల్లో రూ. 6 కోట్ల విలువైన 963 టన్నుల వరకు నిల్వ ఉంది.

ప్రొద్దుటూరు గోదాములో నిల్వ ఉన్న గృహ నిర్మాణ సంస్థ స్టీల్

● మిగిలిన ఉక్కును ఐచ్ఛికం-3 కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లకు వినియోగించాలని రాష్ట్ర స్థాయి నుంచి ఉన్నతాధికారులు ఆదేశించారు. పీఎంఏవై-1.0 పథకం రానున్న సెప్టెంబరుతో ముగియనున్న నేపథ్యంలో ఉన్న స్టీల్‌ను అదే పథకంలో వినియోగించాలని పేర్కొన్నారు. అవసరమైతే పీఎంఏవై అర్బన్/ గ్రామీణ పథకాల ఇళ్లకు కూడా వాడటానికి అనుమతిచ్చారు. మార్చిలోపు వినియోగించకుంటే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందనే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

● దాదాపు మూడేళ్లకు పైగా నిల్వ ఉండటంతో తుప్పు పట్టిన ఉక్కును తీసుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. నిల్వ ఉన్న ఉక్కు ఇళ్ల నిర్మాణానికి పనికి రాదని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇంజినీరింగ్ అధికారులూ చెబుతున్నారు. అయితే ఉన్నతస్థాయి నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఏంచేయాలో పాలుపోని పరిస్థితిలో పడ్డారు.

పది విద్యార్థుల వివరాలు మార్చుకోవచ్చు

కడప విద్య, న్యూస్‌టుడే: మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల డేటాలో కొన్ని మార్పులకు యూడైస్ ప్లస్ పోర్టల్‌లో అవకాశం కల్పించినట్లు డీఈవో షంషుద్దీన్ తెలిపారు. తల్లి, తండ్రి పేరు, కులం, ఉప కులం, ఫొటో, సంతకం, గుర్తింపు చిహ్నాల(పుట్టుమచ్చలు) వివరాల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విషయంలో ఎటువంటి మార్పులకు అవకాశం లేదని, ఇతరులు ఈ నెల 12వ తేదీలోగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

పల్లె పోరుకు కసరత్తు

మార్చి 9 లోపు ఓటరు జాబితా సిద్ధం

ఒంటిమిట్ట, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పల్లె పోరు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఉత్తర్వులందడంతో జిల్లా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పంచాయతీ, వార్డుల వారీగా వచ్చే నెల(మార్చి) 9 లోపు ఓటరు జాబితా సిద్ధం చేసేలా యంత్రాంగం కసరత్తు సాగిస్తోంది. జిల్లాలో 2021 ఫిబ్రవరిలో నాలుగు విడతలుగా ఎన్నికలు సాగాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న సర్పంచుల పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రక్రియ పూర్తికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఓటర్ల జాబితా తయారీకి పంచాయతీ, వార్డులు, పోలింగ్ కేంద్రాల వారీగా సమాచారాన్ని సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. అనంతరం రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

జిల్లాలో పంచాయతీలు, ఓటర్ల సమాచారం...

పంచాయతీ డివిజన్లు: 05

పంచాయతీలు: 619

వార్డులు: 6,006

పోలింగ్ కేంద్రాలు: 6,127

మొత్తం ఓటర్లు: 11,19,796

ఓటరు జాబితా

ఈ విషయమై డీపీవో జి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నామన్నారు. వచ్చే నెల 9న తుది జాబితా ప్రకటిస్తామని, ఆ తర్వాత ఎస్ఈసీ ఉత్తర్వులను అనుసరించి పల్లె పోరు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

డివిజన్	మండలాలు	పంచాయతీలు	వార్డులు	పోలింగ్ కేంద్రాలు	ఓటర్లు
రాజంపేట	04	62	656	656	1,36,984
బద్వేలు	09	110	1,106	1,106	2,12,775
కడప	08	126	1,240	1,260	2,28,814
పులివెందుల	08	131	1,196	1,236	1,94,923
జమ్మలమడుగు	10	190	1,808	1,869	3,46,300



'తిరుమలను అపవిత్రం చేసే ప్రయత్నం చేశారు'

పులివెందుల, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరుమలను అపవిత్రం చేసే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుమలకు 7 కొండలు కాదు, రెండు కొండలు అని గతంలో రాజశేఖర్‌రెడ్డి జీవో తీసుకొచ్చారని, ప్రజల వ్యతిరేకతతో దానిని విరమించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం జగన్ కూడా స్వామివారి లడ్డూను కల్తీ చేసి అపచారం చేశారని విమర్శించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA
E.P. No: 85/2019
O.S. No: 628/2018

R.Ramesh Babu, S/o R.Santenna, Hindu, aged 55 years, Business, Devuni Kadapa, Kadapa City. ...Decree Holder

Vs

K.Sreenivasulu, K.Radha Krishnaiah, Hindu, aged 42 years, Radha Krishna Jewellers, Residing at Old D.No:6/137, New Door No:41-131-9-1, Sankarapuram, Kadapa City. ...Judgement Debtor

స్థిరాస్తి వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడము ఏమనగా పై రాజశ్రీ కోర్టు నందు డిక్రీ హోల్డరు తమ బాకీ మొత్తము వసూలు నిమిత్తము పై E.P దాఖలు చేసి పై ప్రతివాది స్వాధీన అనుభవములో ఉన్న క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలము ద్వారా అమ్మి తమ బాకీ డబ్బులు వసూలు చేయవలసినదిగా ఆశ్రయించగా సదరు పై కోర్టు వారు ఈ క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 13.03.2026వ తేదీన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో Sale Proclamation ద్వారా వేలము వేయబడునని నిర్ధారించి వేలములో పాల్గొన దలచినవారు పై కోర్టులో 13.03.2026వ తేదీన హాజరయి వేలము పాట పాడుకొనవచ్చునని తెలిపి ఉన్నారు. వేలము పాటలో ఎక్కువ పాడిన వారిని వేలము పాటదారునిగా నిర్ధారించబడును. తరువాత వేలము పాటదారుడు వేలము మొత్తములో 1/4 వంతు కోర్టు నందు డిపాజిట్ చేయవలయును.

SCHEDULE

Kadapa Division, Kadapa Sub-Division, in Municipal Corporation, Chinna Chowk, Sankarapuram, Bharathi Bar Street, D.No:6/137-2-D, Ru, R.C.C, Building House, Mahadi Building, Vacant site, etc., Chinna Chowk fields:
Sarkaru Punji D.No:55/A-1 Ru, Ya 3.82 Cents up, Ya 0.05 Cents up, Ya $0.02^{1/2}$ Cents or 0.010 Hectars site.
Boundaries:- **East:** Road, **West:** Shaik Pyarijan and others sale house, **North:** D.No: 6/137-2C, Ru, House, **South:** D.No: 6/137-2 C, Ru, House of Polisetti Tirupalayya with joint wall.
In East-West 100 links or 20.12 meters, North-South 24 links or 5.03 meters, Measurements 121 square yards as site situated in site R.C.C building house measurements East-West 50 feets or 15.23 meters, North-South $15^{1/2}$ feets or 4.72 meters, Measurements 775 square feet R.C.C house building situated in up East-West 50 feets or 15.23 meters, North-South $15^{1/2}$ feets or 4.72 meters, measurements 775 square feet R.C.C. First floor Mahadi building house, such building in up East-West 23 feets or 7.00 meters, North-South $15^{1/2}$ feets or 4.72 meters, measurements 365.5 square feet, R.C.C second floor Mahadi house building feet site, vacant site, doors, door frames, current meter, wiring, bulbs, watertap. The house of southern side half of the right in wall and entire rights in other side walls and belongs to entire house easement rights and property only.
Market value: Rs. 80,00,000/-
Field Assistant value Rs. 50,00,000/-

G.NARASIMHA RAJU, B.A, B.L,
ADVOCATE FOR DHR, KADAPA, CELL No: 9885386886.

చెరిగిపోతున్నది తెలుగు చరిత్ర సాక్ష్యం

● పరిరక్షిస్తే భావితరాలకు వారసత్వ ఆస్తి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: దేశభాషలందు తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. అలాంటి తియ్యనైనా అమ్మభాషకు గుర్తింపు తెచ్చిన తొలి తెలుగు శాసనం ఎర్రగుంట్ల మండలం కలమల్లలో ఉంది. భాష ఉనికి చాటే తొలి తెలుగుశాసనం నిర్లక్ష్యానికి గురవుతోంది. తెలుగుభాష వారసత్వ కీర్తిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

చరిత్ర ఇలా..

కలమల్లలో చెన్నకేశవ స్వామి ఆలయంలో తొలి తెలుగుశాసనాన్ని గుర్తించారు. క్రీ.శ 575లో ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు ఈ శాసనాన్ని వేయించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ శాసనం గొప్పతనం తెలియని కలమల్ల గ్రామస్థులు దీనిని ఒక బండరాయిగా భావించి కత్తులు, గొడ్డలి పదును చేసేందుకే ఉపయోగించేవారు. ఈ క్రమంలో 5 అడుగుల 6 అంగుళాలు ఎత్తు గల ఈ శాసనం ప్రస్తుతం 4 అడుగులే మిగిలింది. తొలి తెలుగుశాసనం బ్రాహ్మి లిపి నుంచి నేటి తెలుగు భాష పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది.

శాసనంపై మాయమవుతున్న అక్షరాలు


రేనాటి చోళరాజుల రాజముద్ర

వెలుగులోకి వచ్చిందిలా..

మొదటగా 1904 సంవత్సరంలో మద్రాస్ శాసన పరిశోధన విభాగం వారు ఈ శాసనాన్ని తొలి తెలుగు శాసనంగా గుర్తించినప్పటికీ ఆనవాళ్లు కనుగొనలేదు. తర్వాత 1947-48 సంవత్సరంలో ఆచార్య కె.నీలకంఠశాస్త్రి, ఎం. వెంకటరామయ్య ఈ శాసనాన్ని ప్రచురించినా ప్రాముఖ్యత లభించలేదు. ఈ క్రమంలో కనుమరుగైన తొలి తెలుగు శాసనాన్ని 2022 జనవరిలో కలమల్ల చెన్నకేశవ స్వామి ఆలయంలో గుర్తించి వెలుగులోకి తీసుకొచ్చారు. రేనాటి చోళరాజు ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు కట్టించిన 101 దేవాలయాలు, శాసనాలు అభివృద్ధి పథంలో ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నిర్మించిన తొలి తెలుగు శాసనం, దేవాలయం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. అధికారులు చొరవ చూపి పరిరక్షించకపోతే భవిష్యత్తు తరాలకు అవశేషంగా మిగిలిన బండరాయినే చూపించాల్సిన దుస్థితి నెలకొంది.

నేలపై భోజనాలు.. ఎన్నాళ్లీ కష్టాలు

వందేళ్ల చరిత్ర ఉన్న జమ్మలమడుగు పతంగే రామన్నరావు (పీఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భోజనాలు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. భోజనం తినేందుకు గదులు లేకపోవడంతో ప్రతి రోజూ మధ్యాహ్నం చెట్ల కింద నేలపై కూర్చొని తింటున్నారు. ప్రస్తుతం 306 మంది విద్యార్థులుండగా 14 మంది ఉపాధ్యాయులు, మరో నలుగురు నాన్ టీచింగ్ స్టాఫ్ పని చేస్తున్నారు. చెట్ల కింద కూర్చొని తినే సమయంలో భోజనంలో ఆకులు, చీమలు పడుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. డైనింగ్ హాల్ ఉంటే సౌకర్యంగా ఉండనుంది. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

భూ ఆక్రమణలపై విచారణకు 8 ప్రత్యేక కమిటీలు

● నేటి నుంచి రంగంలోకి బృందాలు

ఈనాడు, కడప: కాశినాయన మండలం మూలపల్లి పరిసరాల్లో ప్రభుత్వ భూములు భారీగా ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సర్వే నంబరు-1లోని ప్రభుత్వ భూమి అక్రమ వినియోగంలో ఉన్నట్లు ఇప్పటికే నిర్ధారించి కేసు నమోదు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు మధ్యంతర నివేదిక సమర్పించారు. ఈ భూదందాపై సమగ్ర విచారణకు 8 ప్రత్యేక కమిటీలను నియమిస్తూ బద్వేలు ఆర్డీవో ఎ.చంద్రమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ బృందాలు మంగళవారం ఉదయం 7 గంటలకు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ పూర్తయ్యే వరకు కొనసాగించాలని అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కాశినాయన పోలీసుస్టేషన్‌లో 13 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

నేటి నుంచి లూర్దుమాత మహోత్సవాలు

మారుతీనగర్, న్యూస్‌టుడే: లూర్దుమాత విశ్వాసులుగా మనమంతా ఆ తల్లి అడుగుజాడల్లో నడిచి సమాజంలో మంచిని పెంపొందించాలని ఫాదర్ సల్లా మనోహర్ తెలిపారు. లూర్దుమాత నవదిన పూజల్లో భాగంగా మరియాపురం పాత చర్చిలో సోమవారం ఫాదర్ జంపంగి రవిరాజ్ దివ్యబలి పూజ సమర్పించగా ఫాదర్ సల్లా మనోహర్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లోకానికి వెలుగైన ఏసుక్రీస్తు బిడ్డలుగా మనం నడచుకోవాలని హితవు పలికారు. మరియాపురంలో వెలసిన పవిత్ర లూర్దుమాత ఉత్సవాలు నేటి నుంచి రెండు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ లూర్దు మరియన్న, సహాయ గురువులు సుధాకర్, ఫాదర్లు ఎండీ ప్రసాదరావు, సిప్రియన్, రవిప్రకాష్, ఆరోగ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

దివ్యబలిపూజ సమర్పిస్తున్న ఫాదర్ జంపంగి రవిరాజ్

స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా సురేష్‌బాబు

రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలం దనాసి పల్లి గ్రామానికి చెందిన దనాసి సురేష్ బాబు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా కడప జిల్లా కోర్టులో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కడపలోని బసవతారకం మెమోరియల్ లా కళాశాలలో న్యాయవిద్య పూర్తి చేశారు. రాజంపేట బార్ అసోసియేషన్‌లో సభ్యుడిగా చేరి న్యాయ వృత్తిలో సేవలందించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

ఒంటిమిట్ట : విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉన్న ప్రభుత్వ బడులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కాపాడాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు అన్నారు. మండలంలోని పెన్నపేరూరులో గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసయ్య, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం అందజేత

కాశినాయన, న్యూస్‌టుడే : మండలంలోని వివేకానంద సేవాశ్రమానికి బద్వేలుకు చెందిన పి.ఎన్.ఆర్. ఫౌండేషన్ అధినేత పెసల నాగరాజు రూ.లక్ష నగదు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో నిస్వార్థంగా రామకృష్ణారెడ్డి అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకుడు ఆయన్ను సన్మానించారు.


వివేకానంద సేవాశ్రమానికి విరాళాన్ని అందిస్తున్న పెసల నాగరాజు

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT–II రికవరీ ఆఫీసర్ జారీచేసిన ఆదేశాల ప్రకారం తేది.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన రిసీవర్ తేది.07/02/2026 న M/s PPS రాజేశ్వరి ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సౌలరాజా) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. [illegible]

డిపాజిటర్లు మరియు స్టాక్ యజమానులకు సూచన

[illegible]

వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.
సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).
[illegible]
వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజేశ్వరి ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, [illegible]
[illegible]

తేది : 09.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

ఉమ్మడి కడప జిల్లాలో సీఐల బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన వారందరూ వారికి కేటాయించిన స్థానాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి.

సీఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
ఎం.రియాజ్‌అహమ్మద్	ఫ్యాక్షన్ జోన్ ప్రొద్దుటూరు	ఫ్యాక్షన్ జోన్ నంద్యాల
ఎం.గోవిందరెడ్డి	వీఆర్ కడప	ఫ్యాక్షన్ జోన్ ప్రొద్దుటూరు
కె.దస్తగిరి	వీఆర్ కడప	ఎస్పీ సెల్ అన్నమయ్య
జె.ప్రసాద్‌బాబు	మన్నూరు	ఎర్రచందనం అన్నమయ్య
ఎస్.లింగప్ప	బద్వేలు	మన్నూరు
బి.రామకృష్ణ	వీఆర్ సత్యసాయి	బద్వేలు

విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిపై విచారణ

బ్రహ్మంగారిమఠం: బి.మఠం పీహెచ్‌సీలో ఆదివారం సకాలంలో వైద్యమందక భక్తుడు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం జిల్లా వైద్యాధికారి నాగరాజు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని విచారించారు. రోగులకు సకాలంలో వైద్యం అందేలా చూడాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మల్లేష్ పాల్గొన్నారు.

విచారిస్తున్న జిల్లా వైద్యాధికారి నాగరాజు

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ప్రొద్దుటూరులోని ఏవీఆర్ హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులుగా కేసీ బాదుల్లా, అధ్యక్షురాలిగా ప్రభావతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాణి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మంజుల, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.మల్లేశ్వరి, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రభావతి

మంజుల

ప్రైవేటు బస్సు బోల్తా... భక్తులకు గాయాలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు-కర్నూలు ప్రధాన రహదారిపై పెను ప్రమాదం తప్పింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నుంచి సోమవారం ప్రైవేటు బస్సులో 40 మంది భక్తులు జమ్మలమడుగు మండలం కన్యతీర్థం సందర్శించారు. మధ్యాహ్నం భోజనం తిన్నాక అనంతపురం జిల్లా తాడిపత్రి వద్ద ఉన్న ఆలూరు రంగనాయకుల కోనకు బయలుదేరారు. ఈ క్రమంలో కొత్తగుంటపల్లె సమీపంలోని మలుపు వద్ద బస్సు స్టీరింగ్ పనిచేయక బోల్తా పడింది. ప్రమాదంలో రైల్వేకోడూరుకు చెందిన 9 మంది గాయపడగా వారిని 108 వాహనంలో జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

సుండుపల్లిలో దొంగలు

సుండుపల్లి: సుండుపల్లిలో పోలీసుస్టేషన్ పక్కవీధిలో బాబురెడ్డి బుల్లెట్ వాహనం బ్యాటరీ ఆదివారం చోరీకి గురైంది. సుండుపల్లి పీలేరు మార్గం ప్రధాన రహదారి పక్కన పోలీసు స్టేషన్ సమీపంలో మరో వాహనం చోరీకి యత్నించారు. వాహనం వైర్లు కత్తిరించి తీసుకెళ్లే ప్రయత్నిస్తుండగా అప్పుడే ఇంటి యజమాని భార్య బయటకు రావడంతో చోరులు పారిపోయారు.

అనుమానాస్పదంగా విద్యార్థి మృతి

ఇమ్మానియేల్ (పాత చిత్రం)

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : కలసపాడు మండలం ముద్దవారిపల్లికి చెందిన ఇమ్మానియేల్ (18) మృతదేహాన్ని సోమవారం అనుమానాస్పద స్థితిలో రెడ్డికత్తువ చెరువులో స్థానికులు గుర్తించారు. అతను వసతిగృహంలో ఉంటూ పోరుమామిళ్లలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 6వ తేదీన కళాశాలలో జరిగిన వీడ్కోలు కార్యక్రమానికి హాజరయ్యాడు. కళాశాల టాపర్‌గా ఉన్న ఈ విద్యార్థి ప్రతిభకు గుర్తింపుగా యాజమాన్యం అవార్డు అందజేసింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 470కి 460 మార్కులు సాధించాడు. వీడ్కోలు కార్యక్రమం అనంతరం విద్యార్థి కనిపించకుండా పోయాడు. వీడ్కోలు కార్యక్రమానికి మద్యం తాగి కళాశాలకు ఇమ్మానియేల్ వచ్చినట్లు అధ్యాపకులు గుర్తించి అతని తండ్రి దృష్టికి తీసుకెళ్లారు. తాను మద్యం తాగిన విషయం ఇంట్లో తెలిసిందని మనస్తాపంతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని తండ్రి భాస్కర్ ఫిర్యాదులో తెలిపినట్లు ఎస్ఐ హనుమంతు పేర్కొన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అరుణ్ (పాత చిత్రం)

కూడేరు (ఉరవకొండ), కొండాపురం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం వెళ్లిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన అనంతపురం జిల్లా కూడేరు మండలంలో చోటు చేసుకుంది. సీఐ రాజు కథనం మేరకు కొండాపురం మండలం వెంకయ్యకాల్వ గ్రామానికి చెందిన గువ్వల చంద్రకళ, ఆంజనేయుల దంపతుల కుమారుడు గువ్వల అరుణ్(18) ఇటీవల తమ గ్రామానికి చెందిన మరో యువకుడు శివయ్య వెంట పొక్లెయిన్‌కు సహాయకుడిగా కూడేరు పరిసరాలకు వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం యంత్రానికి గ్రీస్‌తోపాటు తమకు భోజనాలు తీసుకు రావడానికి ఇద్దరూ ద్విచక్ర వాహనంపై అనంతపురం వెళ్లి తిరిగి వస్తుండగా బ్రాహ్మణపల్లి వద్ద ఎదురుగా వచ్చిన కారు వారి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అరుణ్ అక్కడికక్కడే మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన కొడుకు తిరిగి వస్తాడని అనుకుంటే... ఇలా కానిరాని లోకాలకు పోతివా అంటూ తల్లి కన్నీరు మున్నీరుగా విలపించారు. గాయపడిన శివయ్యను చికిత్స కోసం అనంతపురం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. ప్రమాద సమయంలో కారు అదుపు తప్పి, రహదారి పక్కన ఖాళీగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టింది. కారులో ఎయిర్ బెలూన్‌లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారికి ఏమీ కాలేదు.

EENADU Classifieds

AUTO JOBS

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd., Vehicle for sale, Bharat Benz 2826C model 2023, Registration Number: AP-39-VC-0022. Contact Number: 8500667214 & 9440909893.

Sundaram Finance Ltd., Vehicle for sale, Toyota Glanza Car model 2023, Registration Number: AP-39-VS-8662. Contact Number: 8500667214 & 9440909893.

APPLE Digital Printing Press కు పని చేయుటకు యువతీ యువకులు కావలెను. Y.జంక్షన్, కడప. సెల్: 9000934897.

ప్రొద్దుటూరులో మార్కెటింగ్ చేయుటకు బాయ్స్ కావలెను. వయస్సు 20నుండి30 సం॥, టూవీలర్ కలిగి ఉండాలి. జీతం :8 వేల నుండి10 వేలు.. ✆ 9515101099.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే
Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
[illegible] కడప - 5160032 & శాఖ కార్యాలయం :కడప -1

కడప ఎస్.ఆర్.ఓ. (ఆర్.ఓ.)లో రిజిస్టర్డు కాబడిన పత్రం నం. 5338/2023లోని శ్రీ ఖాదర్ నియాజ్ షేక్ గారికి చెందిన

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] 17.12.2025 [illegible] 09.06.2025 [illegible] రూ.96,36,354/- [illegible] 10.06.2025 [illegible] 09.06.2025 [illegible] 25.03.2026 [illegible]

రుణ ఖాతా నెం.: **CUDP2TF2306010015:** [illegible]

షెడ్యూల్-1: [illegible] రిజర్వు ధర: రూ.11,70,000/- ధరావత్తు: రూ.1,17,000/-

షెడ్యూల్-2: [illegible] రిజర్వు ధర: రూ.13,50,000/- ధరావత్తు: రూ.1,35,000/-

షెడ్యూల్-3: [illegible] రిజర్వు ధర: రూ.47,00,000/- ధరావత్తు: రూ.4,70,000/-
తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంట్ నంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది
CUDP2TF 2306010015	1)11,70,000/- షెడ్యూల్-1 2)13,50,000/- షెడ్యూల్-2 3)47,00,000/- షెడ్యూల్-3	1)1,17,000/- షెడ్యూల్-1 2)1,35,000/- షెడ్యూల్-2 3)4,70,000/- షెడ్యూల్-3	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.10000/- ఒక్కొక్క షెడ్యూలు	25.03.2026	24.03.2026	23.03.2026

[illegible] సెల్: 9833922941, ఈమెయిల్: gaurav.n@samil.in [illegible] +91 9959463246 [illegible] https://eauctions.Samil.in/home [illegible] https://www.shriramfinance.in/auction [illegible] 30.11.2022 [illegible]

ప్రదేశము: కడప, తేది: 09.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్
కడప బ్రాంచ్, 20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప, కడప జిల్లా

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్, (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్‌కు చెల్లించ వలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.11.03.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

రుణగ్రహీత : మెస్సర్స్ అంజలి అసోసియేట్స్ (ప్రొప్రయిటర్ పి.వి.మహేష్ కుమార్, తండ్రి : వెంకట రమణ)
చిరునామా : 41/1148-2, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర.- 516002
హామీదారులు : 1) పి కమలమ్మ, భర్త : వెంకట రమణ, చిరునామా : 6/1128, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర-516002
2) పి.వి. మహేష్ కుమార్ తండ్రి : వెంకట రమణ (పి కమలమ్మ గారి చట్టబద్ధమైన వారసులు),
చిరునామా 1 : 41/1148-2, శంకరాపురం, కడప, చిన్నచౌక్, ఆం.ప్ర.- 516002 చిరునామా 2 : డి.నెం.23-8-68, ఆర్‌సి రోడ్, తిరుపతి- 517501
3) శ్రీ పి.వి.నాగముని రావు, తండ్రి : వెంకట రమణ, (పి కమలమ్మ గారి చట్టబద్ధమైన వారసులు), చిరునామా : 6/1128, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర.-516002.
బకాయి మొత్తం: తేది.06-02-2026 నాటికి: రూ.8,54,030/-+ మరియు తేది.07-02-2026 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు: డాక్యుమెంట్ నెం.1863/1976, తేది.29-03-1976 ప్రకారం
వైయస్‌ఆర్ కడప జిల్లా, కడప గ్రామపాలెం, చిన్న చౌక్, శంకరాపురం, వార్డు నెం.41, డోర్ నెం.41/1148-2 లోని స్థలము సందలి నివాస ఇల్లు ఆస్తి భవనం (క్రింద అంతస్తు+మొదటి అంతస్తు).
హద్దులు : తూర్పు: 16' వెడల్పు రోడ్డు, పడమర: డి.నెం.41/1123 ఇల్లు, ఉత్తరం: డి.నెం. 41/1115 & 41/1116 ఇల్లు, దక్షిణం: డి.నెం.41/1148, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి. కడప సబ్ జిల్లా, కడప రిజిస్ట్రేషన్, వైయస్‌ఆర్ కడప లోని 2.62 సెంట్లు లో గల ఇంటి భూసము శ్రీమతి పి.కమలమ్మ, భర్త : శ్రీ పి.వెంకట రమణ గారికి చెందినది.
రిజర్వు ధర : రూ.45,67,500/- ధరావతు : రూ.4,56,750/- బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6320062153

పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారాలు: లేవు

ఇ-వేలం తేది & సమయం: 11-03-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00 వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనదానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com)ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : - support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు.
PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి. బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, బ్రాంచ్ మేనేజర్: శ్రీ ఆయుష్ కుమార్, ఫోన్: 94906 90257

తేది: 07.02.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

ఉపాధి హామీ పథకం కొనసాగించాలి

పోరుమామిళ్ల: ఎటువంటి మార్పులు లేకుండా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు సంయుక్తంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. నాయకులు రవికుమార్, షాహిద, సఫా, విశ్వమ్మ పాల్గొన్నారు.

వలస నివారణ చర్యలు అవసరం

సిద్దవటం: గ్రామీణ ప్రాంతాల్లో పేదల వలసలను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనిదినాలు పెంచి, పథకాన్ని పటిష్టంగా చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిద్దవటంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారంపై సదస్సు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జగదయ్య, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో పునాది రాళ్ల తొలగింపు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామస్వామినగర్ సమీపంలో ప్రభుత్వ భూమి సర్వే సంఖ్య 192-12లో ఆక్రమణకు యత్నించిన స్థలాన్ని సోమవారం తహసీల్దారు పరిశీలించారు. అక్కడ వేసిన పునాది రాళ్లను పొక్లెయిన్‌తో తొలగించారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి వివరాలు... ఒంటిమిట్టకు చెందిన ఓ నాయకుడు ఇక్కడ నిర్మాణాలను చేపట్టేందుకు మూడు రోజుల కిందట పునాది రాళ్లను తెప్పించి వదిలారు. రెవెన్యూ సిబ్బంది వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేసినా నాయకుడి అనుచరులు ప్రతిఘటించారు. సిబ్బంది ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆక్రమిత భూమిలో వేసిన పునాది రాళ్లను పొక్లెయిన్‌తో తొలగించామని చెప్పారు. అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆయనతో పాటు ఆర్.ఐ భాస్కర్‌రెడ్డి, వీఆర్వో అంజయ్య, వీఆర్ఏలు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM) రాజంపేట: 9441872651 బద్వేలు గ్రామీణ: 8008573493

?: బద్వేలు ఎన్జీవో కాలనీలో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. అయితే రోడ్డుపై అడ్డంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించలేదు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - ఎన్జీవో కాలనీ వాసులు, బద్వేలు

✓: రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగిస్తాం. రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటాం. - కుళాయప్ప, ట్రాన్స్‌కో ఏడీఈ, బద్వేలు

?: పట్టణంలో వీధికుక్కల బెడద అధికంగా ఉంది. వీధుల్లో తిరుగుతూ దాడి చేస్తున్నాయి. వీటి నియంత్రణ చర్యలు పూర్తి స్థాయిలో తీసుకోవడం లేదు. - పుర ప్రజలు, బద్వేలు

✓: పట్టణంలో ఇప్పటికే వీధి కుక్కలను కుటుంబ నియంత్రణ పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించాం. మిగిలిన వాటిని కూడా తరలించేందుకు చర్యలు చేపడతాం. - నరసింహారెడ్డి, కమిషనర్ బద్వేలు, - న్యూస్‌టుడే, బద్వేలు

రోడ్లపై నడక సాగదు.. కాలువల్లో మురుగు పారదు..

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలికలో అనేక సమస్యలు పుర జనులను వెంటాడుతున్నాయి. రహదారులు, మురుగు కాలువల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. శివారు వార్డులైన బంకపాళెం, రూపారాం పేట, భావనారాయణ నగర్, విద్యానగర్, మహబూబ్ నగర్, భాకరాపేట, వల్లెలవారిపల్లె, జాంబవంతనగర్ తదితర ప్రాంతాల్లో సరైన రహదారులు, మురుగు కాలువలు లేవు. గతంలో నిర్మించిన రహదారులు, కాలువలు దెబ్బతిన్నాయి. కనీసం నడవడానికి వీలుకాని దుస్థితిలో రోడ్లు మారాయి. ఏ వార్డులో చూసినా కాలువలు అధ్వానంగా ఉన్నాయి. పూడిక తీతకు నోచకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచింది. వ్యర్థాలు పేరుకుపోయాయి. కాలువలు దోమలకు ఆవాసంగా మారాయి. రాత్రి వేళల్లో దాడిచేసి ప్రమాదకరమైన వ్యాధులు కలుగజేస్తున్నాయి. చాలా వార్డుల్లో డ్రైనేజీలు సక్రమంగా లేవు.

బద్వేలు పోలీసు స్టేషన్ ముందు పూడికతీతకు నోచని కాలువ

- పాలకులు, అధికారులకు సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని అనేక పర్యాయాలు ప్రజలు విజ్ఞప్తి చేశారు. నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారే కాని ఇంత వరకు చేసింది లేదని పట్టణ పౌరులు మండిపడుతున్నారు.
- బద్వేలు పట్టణ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న కాలువ చాలా నెలలుగా పూడికతీతకు నోచుకోలేదు. దుర్గంధం వెదజల్లుతోంది. పోలీసు స్టేషన్‌కు ఉన్నతాధికారులు తరచూ వస్తుంటారు. అవసరమైన కేసుల నిమిత్తం బాధితులు వస్తుంటారు. ఇప్పటికీ రావాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.

బద్వేలు పురపాలకలోని బంకపాళెం రహదారి దుస్థితి

రూ.30 కోట్లు మంజూరు

పురపాలికలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ నరసింహారెడ్డి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలో టెండర్లు నిర్వహించి పనులు గుత్తేదారులకు అప్పచెబుతామన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

పురపాలక : బద్వేలు
వార్డులు : 35
జనాభా : లక్షా పదివేలు
బాధిస్తున్న సమస్యలు : రోడ్లు, మురుగు కాలువలు

రజకులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలి

మాట్లాడుతున్న ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రజకులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. సోమవారం బద్వేలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికీ సమాజంలో వెనుకబడిన తరగతుల ప్రజలపై కులవివక్ష వివిధ రూపాల్లో కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 20వ తేదీ తాడేపల్లిలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌లో రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు నిధులు అధికంగా కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సుభాన్‌బీ, శ్రీనివాసులు, రమణ, చంద్రమోహన్, సుబ్బరాయుడు, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, నాయకులు, ఆలయ అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హత్యరాల త్రేతేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు అధికారులు, స్థానిక ప్రజలు కలిసి విజయవంతంగా నిర్వహించాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. హత్యరాల ఆలయ ఛైర్మన్ నాగమణి, ఆలయ అధికారులతో సోమవారం ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఆవరణలో భక్తులకు తాగు నీరు, చలువ పందిళ్లు, విద్యుత్తు దీపాల అలంకరణ, క్యూలైన్ ఏర్పాటు, బహుదా నది చెంతన స్నానాలు చేస్తున్న ఏర్పాట్లు, పార్కింగ్, విద్యుత్తు సరఫరా వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు, ఉత్సవాలకు సంబంధించిన ప్రచార గోడ పత్రాలు విడుదల చేశారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ సుబ్బనరసయ్యనాయుడు, ఆలయ మాజీ ఛైర్మన్లు నరసింహులు, సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై సర్వేకు చర్యలు

మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రమోహన్

కాశినాయన, న్యూస్‌టుడే: మండలంలోని మూలపల్లె రెవెన్యూ పొలంలో అధికారికంగా పట్టాలు పొందిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని ఆర్డీవో చంద్రమోహన్ పేర్కొన్నారు. సోమవారం కాశినాయన మండల తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడారు. లబ్ధిదారులు, కబ్జాదారులను గుర్తించేందుకు మంగళవారం 8 బృందాలచే సమగ్ర సర్వే చేస్తున్నామన్నారు. పట్టాదారులు ఎవరైనా ఉంటే వారు తమ వద్ద ఉన్న ఆధారాలు చూపించాలన్నారు. భారీ యంత్రాలతో మట్టి తోలి భూములు చదును చేసిన 13 మందిపై తహసీల్దారు నివేదిక ఇచ్చిన తరువాతనే కేసు నమోదు చేశామన్నారు. అనంతరం పలువురి వద్ద వినతులు స్వీకరించారు. తమ భూములు చూపించాలని 30 మందికి పైగా మిద్దెల గ్రామం ఎస్సీ కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు.

కేసు నమోదు చేయడం దారుణం

కాశినాయన: కబ్జాలు చేశారని, మట్టి తోలారని తనతోపాటు 12 మందిపై కేసు నమోదు చేయడం చాలా దారుణమని బద్వేలు మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం కాశినాయన మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆయన నిరసన వ్యక్తం చేశారు. తనకున్న రెండు ఎకరాల పొలంలో అరటి పంట వేశానే తప్ప తాను ఎటువంటి కబ్జా చేయలేదన్నారు. తాను తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టుకార్డులను ప్రదర్శిస్తున్న యూటీఫ్ నాయకులు

రాజంపేట: ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపడుతున్నామని, లక్షకుపైగా పోస్టుకార్డులను సీఎం చంద్రబాబుకు పంపించాలని నిర్ణయించినట్లు యూటీఫ్ జిల్లా కార్యదర్శులు పి.వెంకటసుబ్బయ్య, రమణమూర్తి తెలిపారు. స్థానిక డీఆర్సీలో పోస్టుకార్డులను చూపుతూ సోమవారం వారు నిరసన వ్యక్తం చేశారు. కొత్త పీఆర్సీని వేయాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్ల బకాయిల చెల్లింపునకు రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, 2004కి ముందు నియామకం జరిగిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నాగేంద్ర, సాంబ శివరావు, రవిచంద్రప్రసాద్, శివకుమార్, సుబ్బరాయుడు, సూర్యారావు, వెంకట సుబ్బయ్య, ఈశ్వర్‌రాజు, చంద్రారెడ్డి, భాస్కర్, వెంటరమణ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

సుండుపల్లి: సుండుపల్లి పంచాయతీ సిద్ధారెడ్డిగారిపల్లి నుంచి మండల కేంద్రానికి వచ్చే మార్గంలో ఉన్న వంకపై పైపులు వేసి కల్వర్టు నిర్మాణ పనులు మండల పరిషత్తు నిధులతో ప్రారంభించారు. మండల పరిషత్తు అధ్యక్షురాలు ఎం.రాజమ్మ ప్రతిపాదన మేరకు రూ.3.10 లక్షలు నిధులు మంజూరు చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు సి.రమేశ్‌నాయుడు ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు. కల్వర్టు నిర్మాణంతోపాటు సిద్ధారెడ్డిగారిపల్లి నుంచి మండల కేంద్రానికి వచ్చే మార్గంలో ఉన్న రహదారి పక్కల పెరిగిన కంపచెట్లను తొలగిస్తున్నామని ఆయన తెలిపారు.

వీరబ్రహ్మేంద్రుడికి అభిషేకాలు

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవారు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రుడికి సోమవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, నవగ్రహ పూజలు నిర్వహించి స్వామి వారిని అలంకరించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

శివరాత్రి ఏర్పాట్లపై సమావేశం

గోపవరం: ఈ నెల 15న మల్లెంకొండలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని గోపవరం తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో సభా మందిరంలో సోమవారం మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తమ శాఖల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గోపవరం ఎంపీడీవో సురేశ్‌బాబు, బద్వేలు రూరల్ సీఐ కృష్ణయ్య, బద్వేలు ఎఫ్ఆర్వో నయీం అలీ, మెడికల్ ఆఫీర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందలూరు వాసికి రాష్ట్ర గౌరవ్ పురస్కారం

నందలూరు: సామాజిక సేవలు, మానవ హక్కుల పరిరక్షణలో విశేష కృషి చేసిన సయ్యద్ జుల్ఫీకర్‌కు ఆంధ్ర రాష్ట్ర గౌరవ్ అవార్డు లభించింది. కడపలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంఆర్ అన్సారీ, రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

సమ్మెలో పాల్గొంటున్నాం.. విధులకు హాజరుకాలేం

తహసీల్దారు పీరుమున్నీకి సమ్మె నోటీసును అందజేస్తున్న సీఐటీయూ, వీఆర్ఏ సంఘ నాయకులు

రాజంపేట, గ్రామీణ న్యూస్‌టుడే: ఈనెల 12న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మె కారణంగా తాము సమ్మెలో పాల్గొంటున్నామని, విధులకు హాజరు కాలేమంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో వీఆర్ఏ సంఘ నాయకులు సోమవారం తహసీల్దారు పీరుమున్నీకి సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్, పట్టణ కన్వీనర్ పి.వి.రమణ, వీఆర్ఏ సంఘ నాయకులు వెంకటేష్, రమణయ్య, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12 తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పోరుమామిళ్లలోని ఆ యూనియన్ కార్యాలయంలో దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రజని, రంగయ్య, నారాయణస్వామి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో స్వయం ఉపాధికి అవకాశం

మాట్లాడుతున్న ఎస్ఐ హనుమంతు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: డ్రోన్ టెక్నాలజీ వినియోగం నేర్చుకుంటే ఉపాధి పొందొచ్చని ఎస్ఐ హనుమంతు విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రోన్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో ఉచిత శిక్షణ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ శిక్షణను వినియోగించుకుని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రకాశ్‌రావు, అధ్యాపకులు శ్రీధర్‌మూర్తి, సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటీఐతో ఉద్యోగ అవకాశాలు మెండు

ప్రసంగిసున్న జాన్‌దీర్ సంస్థ జిల్లా మేనేజర్ రమేష్‌బాబు

రాజంపేట, న్యూస్‌టుడే: ఐటీఐ పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పకుండా అప్రెంటిషిప్ చేయాలని, తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జాన్‌దీర్ సంస్థ జిల్లా మేనేజర్ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సోమవారం అప్రెంటిషిప్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీఐ పూర్తి కాగానే ఉద్యోగాల అన్వేషణ కంటే అప్రెంటిషిప్ చేస్తే జీవితంలో మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు. మేళాకు 56 మంది విద్యార్థులు హాజరుకాగా 8 మంది శిక్షణకు అర్హత సాధించారని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రామ్మూర్తి తెలిపారు. టాటా పవర్ సొల్యూషన్స్ మేనేజర్ ప్రవీణ్ పలు విషయాలను విద్యార్థులకు వివరించారు.

తైక్వాండో పోటీల్లో సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

సిద్దవటం, న్యూస్‌టుడే: పట్టణంలోని భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇద్దరు తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఈనెల 8న జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ పోటీల్లో ఆరో తరగతి విద్యార్థులు భవనాశి సుశాంత్, ఈశ్వర్‌రెడ్డి ప్రతిభ కనబరిచారు. ముఖ్య అతిథిగా వచ్చిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకున్నారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం నిర్మలాదేవి, ప్రతినిధి వెంకటసుబ్బారెడ్డి, కోచ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వేకు సహకరించండి

వీరబల్లి: మండలంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో జవహర్‌బాబు కోరారు. ఈ సర్వేతో ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు అందజేస్తారని, దాని ద్వారానే పథకాలు అందుతాయన్నారు. సిబ్బంది అడిగిన సమాచారం తెలియజేయాలని కోరారు.

సిద్దవటం ఎస్ఐకు సత్కారం

సిద్దవటం: పట్టణానికి నూతన ఎస్సైగా విధుల్లో చేరిన హారికను సోమవారం తెదేపా నాయకులు సత్కరించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నా తమకు సమాచారం తెలపాలని ఆమె కోరారు. వెంకటసుబ్బయ్య, రాజానాయుడు, చెంచయ్య నాయుడు, బాలకృష్ణ, సుబ్బరాయుడు, జ్యోతి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నాడు గాలికొదిలేశారు.. నేడు రోడ్డు వేశారు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్వహణను గాలికొదిలేశారు. ఫలితంగా రహదారులు రూపం కోల్పోయాయి. రాజంపేట మండలంలోని హత్యరాల గ్రామం నుంచి రాజంపేట, చిట్వేలికి వేరువేరుగా చేరుకునే రోడ్లు అధ్వానంగా మారాయి. దీనికితోడు ఇసుక టిప్పర్ల రాకపోకలతో రోడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు పడరానిపాట్లు పడ్డారు. రోడ్డు ప్రమాదాలూ చోటుచేసుకున్నాయి.

భక్తుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన తారు రోడ్డు

బ్రహ్మోత్సవాలు దృష్టిలో పెట్టుకుని..

ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రూ.4 కోట్లతో మొత్తం 3.840 కిలో మీటర్ల రహదారి నిర్మాణం చేపట్టారు. హత్యరాలలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో రోడ్డు నిర్మాణ పనులు వేగంగా చేపట్టి ఇటీవలే పూర్తి చేశారు. దీంతో ప్రయాణం సాఫీగా సాగుతోంది. గతంలో ఈ రోడ్లపై వాహనాలు నడపాలంటే నరకంగా ఉండేదని, ఎక్కడ చూసినా గుంతలే కనిపించేవని చోదకులు పేర్కొంటున్నారు. నూతనంగా రోడ్లు నిర్మించడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు రాకపోకలు సాగించడానికి అనువుగా మారింది.

భక్తుల ఆనందం

అన్నమాచార్యులు స్వగ్రామం తాళ్లపాక నుంచి హత్యరాలకు వచ్చే మరో ప్రధాన రహదారి మారో రూ.2 కోట్లతో నిర్మించారు. రాజంపేట మండలంలోని పుణ్యక్షేత్రాలను కలుపుతూ నూతనంగా రోడ్లు నిర్మించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాల నాటికల్లా పనులు పూర్తి చేయాలనే లక్ష్యం చేపట్టామని రోడ్లు భవనాల శాఖ మండల ఏఈ కుమార్‌బాబు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: హై రిస్క్ గర్భిణులను గుర్తించి మాతృ మరణాలు నివారించాలని బద్వేలు మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం బద్వేలు మండలంలోని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత బారినపడకుండా పోషకాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్త్రీ వ్యాధి నిపుణురాలు శివలలిత, వైద్య సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు. **కలసపాడు:** స్థానిక ప్రాథమిక ఆర్యోగ కేంద్రంలో సోమవారం గర్భిణులకు వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి సాయితేజ, పోరుమామిళ్ల రామ్మోహన్‌రెడ్డి ఆసుపత్రి వైద్యురాలు అఖిల పరీక్షలు చేసి గర్భిణులకు పలు సూచనలు చేశారు.

స్వచ్ఛంద సేవలకు గుర్తింపు

కలసపాడు: మండలానికి చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచరు బి.ఎస్. నారాయణరెడ్డి సమాజానికి అందిస్తున్న సేవలకు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారం-2026కు ఎంపికయ్యారు. ఆయన స్వచ్ఛందంగా అనాథ శవాలకు అంత్యక్రియలు, పేదలకు అన్నదానం చేయడం వంటి సేవా కార్యక్రమలు నిర్వహిస్తుండటంతో గుర్తింపు వచ్చింది. ఈ నెల 11న విజయవాడలో సినీ ప్రముఖులచే ఈ పురస్కారం అందుకోనున్నారు.

ఆకట్టుకున్న బండ లాగుడు ప్రదర్శన

వృషభాల బండలాగుడు ప్రదర్శన ప్రారంభిస్తున్న సుబ్బరాయుడు

నందలూరు, న్యూస్‌టుడే: మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీ నీలిపల్లెలో గుర్రప్ప స్వామి తిరునాల్లో భాగంగా సోమవారం దాసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృషభాల బండలాగుడు ప్రదర్శన ఆకట్టుకుంది. ఆర్టీసీ రీజినల్ మాజీ ఛైర్మన్ సుబ్బరాయుడు ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.50 వేలు ఓబులవారిపల్లెకి చెందిన సతీష్‌కుమార్‌రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.40 వేలు బాలయ్యగారిపల్లెకి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తృతీయ బహుమతి రూ.30 వేలు రంగూరిపల్లెకి చెందిన మహేందర్, నాల్గో బహుమతి రూ.20 వేలు రామ్‌చరణ్, లక్ష్మీదేవి, ఐదో బహుమతి రూ.10 వేలు సిరిగిరెడ్డి రామ్మోహన్, ఆరో బహుమతి రూ.5 వేలు ఆర్.ఎస్. కొండాపురం చెందిన శ్రీప్రణయ ఎద్దులు గెలుపొందాయి. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, రాము, నీటి సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, రెడ్డెయ్య, సుధీర్ పాల్గొన్నారు.

3వ వార్షికోత్సవం

రాజంపేట ప్రజల ఆశీర్వాదాలతో
3 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసి, ఈ రోజు 3వ వార్షికోత్సవాన్ని డా. క్రిష్టాస్ లైఫ్ హాస్పిటల్ గర్వంగా జరుపుకుంటోంది.
ఈ విజయానికి కారణమైన మా వైద్యులు, సిబ్బంది మరియు మాపై నమ్మకం ఉంచిన రాజంపేట, పరిసర ప్రాంత ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

డా. క్రిష్టాస్ లైఫ్ హాస్పిటల్
అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపిక్ & లాపరోస్కోపిక్ సెంటర్
50 BEDDED HOSPITAL
24/7 SERVICE
97774 18887 08565 - 293341.

డా. శ్రీ క్రిష్ణా మాలెపాటి
M.S., (Gen.Surgery), FMAS, FIAGES
(General Endoscopic & Laparoscopic Surgeon)

డా. విన్ని జి
M.S., ENT
ENT, Head & Neck Surgeon

మా ప్రత్యేకతలు

3 Anniversary

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: దొరసానిపల్లె ఎస్టేట్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల వైపు కాలువపై వంతెన శిథిలమైంది. - రాజశేఖర్, స్థానికుడు

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాంబశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, దొరసానిపల్లె

?: రాజుపాలెం మండలం గాదెగూడూరు బీసీ కాలనీలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి. - బాషా, గాదెగూడూరు

✓: విద్యుత్తు తీగలు కిందకు వేలాడకుండా చర్యలు తీసుకుంటాం. - కె.వేణుగోపాల్ ఏఈ, రాజుపాలెం

?: ప్రొద్దుటూరు సరస్వతీ విద్యామందిరం వీధిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - సన్ని, స్థానికుడు

✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సురేంద్రనాథ్‌రెడ్డి, ఏఈ, పురపాలక సంఘం - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

స్పందించారు.. పరిష్కరించారు

● ముద్దనూరు మీసేవా కాలనీలో ఇళ్ల మధ్యలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని ఈ నెల 6న మేమున్నాం మీకుతోడుగా ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసులరెడ్డి కాలనీలో తీగలను సరిచేసేలా చర్యలు తీసుకున్నారు. ● యానాది కాలనీలో రోడ్డుకిరువైపులా కంప చెట్లు ఉన్నాయని ఈ నెల 6న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా కథనం ప్రచురితమైంది. స్పందించిన ఈవోపీఆర్డీ వీరభద్రుడు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ముద్దనూరు

● రాజుపాళెం మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంపై ఈ నెల 9న 'పడకేసిన పారిశుద్ధ్యం.. ప్రమాదంలో ప్రజారోగ్యం' శీర్షికన ఈనాడులో ప్రచురించారు. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీఖాన్ శుభ్రత పనులు చేయించారు. - న్యూస్‌టుడే, రాజుపాళెం

మండల సర్వసభ్య సమావేశం నేడు

మైలవరం, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు. వివిధ శాఖల పురోగతిపై సమీక్ష ఉంటుందని వివరించారు.

జమ్మలమడుగు.. చక్రం కదలదు

జమ్మలమడుగులో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. భారీ వాహనాల రాకపోకలతో పాత బస్టాండ్‌లోని గాంధీ కూడలిలో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ప్రొద్దుటూరు నుంచి ముద్దనూరు మీదుగా వెళ్లేందుకు భారీ వాహనాలు రావడంతో సోమవారం రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గాంధీ కూడలిలోని నడక దారులు ఆక్రమణకు గురయ్యాయి. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు

అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి!

◆ ప్రొద్దుటూరు పురపాలక అభివృద్ధి తీరిది ◆ నేడు పట్టణ పురోగతిపై కలెక్టర్ సమావేశం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో అభివృద్ధి పనులు ఒక అడుగు ముందుకు పడితే రెండు అడుగులు వెనక్కి పడుతున్నాయి. గతంలో కలెక్టర్ చేపట్టిన సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాల్లో పురోగతి కనిపించడం లేదు. 9 నెలల కిందట పట్టణాభివృద్ధిపై కమిషనర్, అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అయినా పనుల్లో మార్పు కనిపించడం లేదు.

● శివాలయం కూడలి వద్ద నూతన కూరగాయల మార్కెట్, వాణిజ్యసముదాయాల నిర్మాణాలకు గత వైకాపా హయాంలో రెండున్నర ఎకరాల్లో రూ.50.90 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 2023 నవంబరు నాటికి రూ.20 కోట్ల పనులను కాంట్రాక్టర్ చేయగా కేవలం రూ.5.80 కోట్ల బిల్లులకు నిధులు మంజూరయ్యాయి. గుత్తేదారుడు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ఆగిపోయాయి. ప్రభుత్వం వద్ద నిధులు లేవని పురపాలక సంస్థ నిధులను సేకరించాలని కలెక్టర్ సూచించారు. పబ్లిక్ బిడ్డను పిలవాలని భావించినా ఒక్క అడుగు ముందుకు పడలేదు.

శివాలయం కూడలి వద్ద నిలిచిపోయిన పురపాలక కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు

● భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా తన వంతు కృషి చేస్తానని గత సమావేశంలో కలెక్టర్ చెప్పారు. భూగర్భ కాలువల నిర్మాణం కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించి పనులు పూర్తయిన అనంతరం మిగిలిన ప్రాంతాల్లో నిర్మించాలని చేసిన ప్రతిపాదనలు అటకెక్కాయి.

● పట్టణంలో ప్రధాన కాలువలపై ఆక్రమణలు తొలగించి మురుగు పారడంతో పాటు కాలువల ఆధునికీకరణ పనులపై ఎమ్మెల్యే దృష్టిసారించారు. ప్రొద్దుటూరు-1, దొరసానిపల్లె కాలువలపై ఆక్రమణలు తొలగించి వాటిపై రోడ్డు నిర్మించడంతో రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. కొద్ది రోజుల నుంచి ఆక్రమణల తొలగింపు పనులు ప్రారంభమైనా వేగం పుంజుకోలేదు. అధికారుల మధ్య సమన్వయలోపంతో పనుల్లో జాప్యం జరుగుతోంది.

● పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

హంస వాహనంపై ఊరేగిన వీరభద్రుడు

హంస వాహనంపై వీరభద్రస్వామి.. పాల్గొన్న భక్తులు

చాపాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అల్లాడుపల్లెలో భద్రకాళీసమేత వీరభద్రస్వామి హంస వాహనంపై దర్శనమిచ్చారు. ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా త్యాగరాజ స్వామి గ్రామోత్సవం

ఊరేగింపులో పాల్గొన్న నాయీ బ్రాహ్మణులు

ఖాజీపేట, న్యూస్‌టుడే: త్యాగరాజ స్వామి గ్రామోత్సవం ఖాజీపేట మండల నాయీబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ ఊరేగింపు సాగింది. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగేంద్ర ముదిరాజ్, గురుబ్రహ్మం, పాల్గొన్నారు.

భాజపా పట్టణ కమిటీ నియామకం

ప్రొద్దుటూరు విద్య : భాజపా ప్రొద్దుటూరు పట్టణం-1 నూతన కమిటీని పట్టణాధ్యక్షుడు నరేంద్ర ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఓబులయ్య, కోశాధికారిగా మురళీకృష్ణ, కార్యదర్శులుగా సురేంద్రబాబు, సరోజ, మోహన్‌కృష్ణ, కార్యవర్గ సభ్యుడిగా ఓబుల్‌రెడ్డిని నియమించినట్లు తెలిపారు.

క్రైస్తవుల అభ్యున్నతికి కృషి

మాట్లాడుతున్న తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, చిత్రంలో నాయకులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: క్రైస్తవులకు ఎల్లప్పుడూ తెదేపా అండగా ఉంటుందని ఆ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎర్రగుంట్ల పార్టీ కార్యాలయంలో పలువురు పాస్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో పాస్టర్లకు 12 నెలల గౌరవవేతనం విడుదలైందని వివరించారు. సమావేశంలో తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, పాస్టర్ శామ్యూల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

భద్రిపల్లెలో డీఎల్‌పీవో పర్యటన

చాపాడు: గ్రామపంచాయతీకి చెల్లించే పన్నులతో ఊరి అభివృద్ధి చేసుకోవచ్చని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని డీఎల్‌పీవో నూర్జహాన్ కార్యదర్శులకు సూచించారు. సోమవారం డీఎల్‌పీవో భద్రిపల్లెలో పర్యటించారు. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు విషయమై సిమెంటు రోడ్డును ఆమె పరిశీలించారు. డివిజన్ పరిధిలో మైలవరం, పెద్దముడియం మండలాలు పన్నుల వసూలులో ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. చివరి స్థానంలో ఉన్న ప్రొద్దుటూరు నుంచి రూ.6 కోట్ల పన్నులు రావాల్సి ఉందన్నారు. చాపాడులో 81 శాతం పన్నులు కాగా, పల్లవోలు పంచాయతీలో రూ. 3 లక్షలు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ ఎంపీడీవో హరినాథ్, కార్యదర్శులు చంద్రశేఖర్, సుమలత పాల్గొన్నారు.

గీత ప్రచారకుడికి సత్కారం

గంగాధర్‌శాస్త్రికి జాతిక అందజేస్తున్న జింకా సుబ్రహ్మణ్యం, రామాంజనేయులురెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు వచ్చిన ప్రముఖ గాయకుడు, భగవద్గీత ప్రచారకుడు ఎల్వీ గంగాధర శాస్త్రిని సోమవారం ఘనంగా సత్కరించారు. ఆయనను సేవ్ గర్ల్స్, ఛైల్డ్ పథకం ప్రచారకుడు, కారుడు తుపాకుల రామాంజనేయులురెడ్డి, సేవ్ ట్రీస్, ప్లాంట్ సంస్థ నిర్వాహకురాలు కొడవలూరి ప్రసన్న, ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీయ చిత్రాన్ని బహూకరించి అభినందించారు.

In the Court of the Hon'ble Vth A.D.J: Rayachoti
I.A.No.1042/2024
O.S.No.27/2023

అంబటి రెడ్డి సునీల్, S/o Late ... పిటీషనర్/వాది
Vs
4) అంబటి వెంకటలక్ష్మి, W/o ...
5) అంబటి లక్ష్మీదేవి W/o ... (Tailor), ... R.T.P.P. ... (Electrical Dept.), ...
... Respondants/D4 and D5

నోటీసు

... D4 and D5 ... 13-2-2026వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై రాజశ్రీ కోర్టులో హాజరై మీ యొక్క అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానం చేయబడును.
(By order of the Hon'ble Court)
ఇట్లు
రాయచోటి ఆనంద్ కుమార్,
పిటీషనర్/వాది తరఫున న్యాయవాది,
రాయచోటి, అన్నమయ్య జిల్లా.

ఆదమరిస్తే అంతే సంగతి

ప్రొద్దుటూరు నుంచి రాజుపాళెం- చాగలమర్రి దారిలో గోపాయపల్లె సమీపంలో కేసీ కాలువ ఉంది. దీనికి రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. ఆదమరిస్తే కాలువలోకి పడే అవకాశం ఉంది. ఈ దారిలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. - న్యూస్‌టుడే, రాజుపాళెం

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

ప్రొద్దుటూరు శ్రీనివాసనగర్‌లో మదూరుకాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. ముళ్లకంపలు తొలగించలేదు. కాలువలోనూ పూడిక తొలగించకపోవడంతో మురుగు పారడం లేదు. దీంతో దుర్వాసన, దోమలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఆ ప్రాంత కౌన్సిలర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

రహదారి ఛిద్రం.. చోదకులకు భయం

కొత్తగా వేసిన రహదారి.. మైదుకూరు పరిధిలో హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డుపై రయ్‌మని వెళ్దామనుకుంటే ఇరుకునపడినట్లే. గడ్డంవారిపల్లె పారిశ్రామికవాడ సమీపంలో సర్వీస్‌రోడ్డు ప్రారంభంలోనూ, రాయప్పగారిపల్లె నుంచి శివపురం దారివరకు పలుచోట్ల రహదారి దెబ్బతింది. ద్విచక్ర వాహనదారులు ఏమరుపాటుగా ప్రయాణిస్తే ప్రమాదానికి గురికాక తప్పదు. - న్యూస్‌టుడే, మైదుకూరు

నేలవాలింది.. చీకటి అలుముకుంది

ప్రొద్దుటూరు శివారులోని పీఎస్ఆర్ కాలనీ, భారాబాద్ గ్రామాల్లోకి వెళ్లేందుకు మలుపు ఉన్న దాయికి వెళ్లడం ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద విద్యుత్ స్తంభం పడిపోవడంతో రాత్రివేళ చీకటిగా మారింది. స్తంభాన్ని సరిచేయాలని స్థానికులు ఫిర్యాదు చేసినా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టలేదు. ఈ విషయమై డీఈ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వీధిదీపం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ఆహ్వానం

రాజుపాళెం, న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవోలు రామస్వామిరెడ్డి, ప్రసాదు తెలిపారు. 2026-27లో విద్యాసంవత్సరానికి మండల పరిధిలోని పిల్లలు ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు ప్రభుత్వం ఉచితంగా కేటాయించింది. ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 25న లాటరీ విధానంలో సీట్లు కేటాయిస్తామన్నారు.

యాప్‌లతో రైతులకు మేలు

ముద్దనూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ పథకాల గురించి రైతులు ఇంటి వద్ద నుంచే సెల్‌ఫోన్‌లో యాప్ ద్వారా తెలుసుకోవచ్చని ఏవో మారెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. రైతులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ద్వారా ప్రయోజనం ఉందన్నారు. ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా రైతులు పంట కోత యంత్రాలు, ట్రాక్టర్ పరికరాలను అద్దె ప్రతిపదికన బుక్ చేసుకోవచ్చన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి యాప్‌ల గురించి అవగాహన పొందాలన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కమిషనర్ రవిచంద్రారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి బిన్‌లో ఉన్న చెత్తను తొలగించాలన్నారు. రోడ్లపై ఉన్న చెత్తను తొలగించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో సహాయ కమిషనర్ మంజునాథగౌడ్, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులతో మాట్లాడుతున్న పుర కమిషనర్ రవిచంద్రారెడ్డి

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లేపల్లె గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు, మల్లేపల్లె ఆయకట్టు ఛైర్మన్ శేగినేని గురువయ్య ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఈ మేరకు సోమవారం కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి గాలి కరుణాకర్‌రెడ్డి ఇక్కడికి వచ్చి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు శేగినేని పోతులూరయ్యను మాజీ మంత్రి పరామర్శించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మాజీ సీనియర్ పాత్రికేయుడు వెల్లాల కృష్ణయ్య (94) సోమవారం మృతి చెందారు. 25 ఏళ్ల పాటు పాత్రికేయుడిగా పని చేశారు. ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సంతాపం తెలిపారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులపై చర్యలకు డిమాండ్

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంసాగర్ కాలువలో పడి యువకులు మృతి చెందిన ఘటనపై అనుమానాలున్నాయని బాధిత కుటుంబసభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి పార్కులో సమావేశమయ్యారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్, రాజు, సుభాష్, నారాయణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హక్కులపై పోరాటం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ-రామ్‌జీ చట్టంతో ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరుగుతుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ నాయకులు నిరసన తెలియజేశారు. అనంతరం ఏపీవో పద్మావతికి వినతిపత్రం అందించారు. నాయకులు శంకర్, నాగార్జున, హరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డినరీ సర్వీసులుగా మార్చాలని వినతి

డిపో మేనేజరు సుబ్బమ్మకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు-ప్రొద్దుటూరు మధ్య నడిచే నాన్‌స్టాప్ బస్సులను ఆర్డినరీ సర్వీసులుగా మార్చాలని ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి ఎంజీసీవో రెడ్డి, ఉపాధ్యక్షుడు కాంతయ్య, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎంవలీ కోరారు. ఈ మేరకు సోమవారం డీఎం సుబ్బమ్మకు వినతిపత్రం అందజేశారు. తాడిపత్రి రూట్‌లో అదనంగా బస్సులు నడపాలన్నారు. డిపోలో అక్రమంగా విధించిన శిక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 7, 8 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఈ ఎన్నిక జరిగింది. ఈయన 2009 సంవత్సరం నుంచి ఏపీ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వరుసగా 12వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

SRI VENKATESWARA VETERINARY UNIVERSITY
College of Veterinary Science :: Proddatur
C.No.3714 / Admn.II / 2017 Dated : 09.02.2026

CANTEEN CONTRACTOR REQUIRED

Sealed tenders are invited from the interested parties to run the Students Canteen in the College premises for two years. Tender schedule can be obtained at the O/o the Associate Dean, CVSc., Proddatur with last date 25.02.2026. For more details visit website www.svvu.edu.in.

Contact No.94415 23433 CVSc., Proddatur

మాతా శిశు మరణాల నివారణే ధ్యేయం

ఖాజీపేట, న్యూస్‌టుడే: మాతా శిశు మరణాలను నివారించాలంటే హైరిస్క్ గర్భిణులను గుర్తించి సమయానికి సరైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందని మండల వైద్యాధికారి ఇలియా రాణి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలింత సంరక్షణ, కుటుంబ సంక్షేమ సేవలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి నాగుభూషణం, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

దుమ్ముతో పంటలకు నష్టం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెంచయ్యగారిపల్లె సమీపంలోని కంకర మిల్లుతో పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలకు దుమ్ముతో నష్టం జరుగుతోందని రైతులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కంకర పరిశ్రమ వద్ద పనులను వారు అడ్డుకున్నారు. అనంతరం యజమాని వారితో మట్లాడి రహదారి వెంబడి నీరు పట్టించి పంటపొలాలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

గర్భిణులకు అన్నదానం

బ్ర.మఠం : స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం గర్భిణులకు అన్నదానం నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రిస్వామి ఆదేశాల మేరకు ప్రతి నెల 9న గర్భిణులకు పోషకాహారంతో పాటు అన్నదానం చేస్తామని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు.

గ్రంథాలయం.. విద్యార్థులకు వరం

ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాల పంపిణీ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్మార్ట్ ఫోన్లు వచ్చాక విద్యార్థుల్లో పుస్తక పఠనం సామర్థ్యం తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ పుస్తక పఠనంపై ప్రత్యేక దృష్టిసారించింది. ప్రాథమిక పాఠశాల నుంచి ప్లస్ టూ వరకు ఏటా వివిధ రకాల పుస్తకాలను సరఫరా చేస్తోంది. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లల్లో వాక్య నిర్మాణం, సంభాషణ, రచన, భాషా సామర్థ్యాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

● జమ్మలమడుగు నియోజకవర్గంలో 242 ప్రాథమిక, 10 ప్రాథమికోన్నత, 48 ఉన్నత పాఠశాలలున్నాయి. 20,600 మంది విద్యార్థులున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ వరకు ఉపయోగపడేలా జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో తెలుగు, ఆంగ్లం, హిందీ, ఉర్దూ భాషల్లో పుస్తకాలు సరఫరా చేసింది. జమ్మలమడుగు పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయానికి ఒక గదిని కేటాయించి పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ విద్యార్థులో పుస్తకాలను చదివిస్తున్నారు. పాఠ్య పుస్తకాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆత్మకథలు, విజ్ఞాన విషయాలు తెలియజేసే పుస్తకాలను అందుబాటులో ఉంచారు. జమ్మలమడుగు మండలంలోని ప్రతి స్కూల్‌లో 500పైగా పుస్తకాలున్నాయని, ఏటా 50 నుంచి 60 పుస్తకాలను పాఠశాలలోని గ్రంథాలయాలకు పంపిస్తున్నట్లు ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు.

పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థులు

జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన

నాకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలంటే బాగా ఇష్టం. అందుకే గ్రంథాలయానికి వెళ్లినప్పుడు ఈ పుస్తకాలనే చదువుతున్నాను. జమ్మలమడుగు పీఆర్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. - యశ్వంత్‌రెడ్డి

గాంధీజీ ఆత్మకథ చదివాను

జమ్మలమడుగు పీఆర్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. వీలున్న సమయంలో లైబ్రరీకి వెళ్తున్నాను. ఇటీవల గాంధీజీ ఆత్మకథ పుస్తకం చదివాను. - హిమ రాఘవి

పబ్లిక్ నోటీసు

నా కక్షిదారుడైన కీ॥శే॥ సరాల సుబ్బారెడ్డి కుమారుడు సరాల చిన్న సుబ్బారెడ్డి, సాకిన్, డి.నెం.1-19, ప్రస్తుతం 1/70, బొల్లవరం గ్రామం, ప్రొద్దుటూరు టౌన్ & మండలం, వై.ఎస్.ఆర్. కడప జిల్లా గారి నుండి సరియైన ఇన్‌స్ట్రక్షన్ తీసుకొని ఇచ్చు పబ్లిక్ నోటీసు ఏమనగా రాజశ్రీ ప్రొద్దుటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారు 06.01.2026వ తేదీన C.M.A. No.05/2025 నందు ఇచ్చిన ఆర్డరు ప్రకారం ప్రొద్దుటూరుకు చెందిన తలారి మత్తేసు అలియాస్ మత్తేష్ కుమార్తెయైన తలారి ప్రియాంక అలియాస్ బి.ప్రియాంక, భర్త నవీన్ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మకూడదని ఇంజంక్షన్ ఇచ్చి ఉన్నారు. కాబట్టి పబ్లిక్‌కు తెలియజేయడమేమనగా షెడ్యూలు ఆస్తిని పైన తెలియజేసిన వారి నుంచి కొనడం, అమ్మడం, ఇతరత్రా బదలాంయిపులు, అన్యాక్రాంతములు, ఆస్తి హక్కు బదలీలు మరియు ఇతరములు చేయకూడదు. అలా చేస్తే అవి చెల్లనేరవు. పై కోర్టు తీర్పునకు లోబడి ఉంటాయి.

SCHEDULE
(COVERED UNDER UN REGISTERED EQUITABLE MORTGAGE DEED WITH DEPOSIT OF TITLE DEED)
Kadapa District, Proddatur Sub District, Proddatur Town, Municipality Area, Vasanthapeta, Harijanawada Street, Interior part of Weaker Section Area, Previously Madras Terraced (Penkutillu) House with Old D.No.27/99, new D.No.27/199, at present R.C.C. Mahadi Midde House bounded as follows:
East : Rasta, West : House of Talari Chinna Pullanna bearing D.No.27/198, North : Midde House of Dorasanipalle John,
South : Kaluva(Canal)
Within these boundaries Site admeasuring East-West: 25 feet or 7.62 meters and North-South: 52 feet or 15.850 meters. Within this Site, R.C.C.Midde House with the above said measurements with the above said door number. Above the said R.C.C.Midde House, R.C.C. Roof Mahadi House with the above said measurements along with roof, doors, doorways, current meters, meters deposits with all easement rights.

SCHEDULE
(COVERED UNDER REGISTERED RELINQUISHMENT DEED DT: 11-06-2024 VIDE DOC.NO.27477/2024 OF THE OFFICE OF JOINT SUB REGISTRAR, PRODDATUR)
Y.S.R. Kadapa District, Proddatur Sub District, Proddatur Town, Municipality Area, Vasanthapeta Street, Harijanawada, R.C.C. Mahadi Midde and Asbestas Sheets House with old D.No.27/99 and present D.No.27/199 with Assessment No:1014002280 bounded as follows:
East : Varasandu and then Church
West : Varasandu Site, House of Prakasam and others
North : Road
South : House with D.No.27/199-A and Site of Talari Ankamma
Within these boundaries Site admeasuring East-West:30 feet or 9.144 meters and North-South: 60 feet or 18.288 meters. Within this Site, R.C.C. Midde House admeasuring 25 X 27 feet and above the same R.C.C. Mahadi House admeasuring 25 X 27 feet and Rekula House admeasuring 25 X 30 along with roof, doors, doorways, current wiring meters, meters deposits, water tap, tap deposit along with vara sandu having own walls on east and west sides and Rasta Site to go to the Rasta on the northern side of the house with all easement rights. This property is not assigned by the Govt. of A.P and does not belongs to either Endowment Department or Wakf Board. This property is situated in Sy.No.460 of Rameswaram Village Fields.

Total Property	2/3rd share property
Site of property: 200 Sq.yards	: 133.33 Sq. Yards
Extent of House Construction: 675(G.F) + 675(1st F) : 1350 Sq. Feet(R.C.C)	: 900 Sq. Feet
Extent of house construction:750 Sq. Feet (Rekulu)	: 500 Sq. Feet
Age of the House: About 20 years	: About 20 years

ఇట్లు : విశ్వనాథం రమేష్‌బాబు, అడ్వకేట్, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు.

(c) eenadu

23 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 23 నుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు టైలరింగ్ (31 రోజులు), బ్యూటీపార్లర్ (35 రోజులు)లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయసు కలిగిన మహిళలకు శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 నంబర్లను సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA
E.P. No: 85/2019
O.S. No: 628/2018

R.Ramesh Babu, S/o R.Santenna, Hindu, aged 55 years, Business, Devuni Kadapa, Kadapa City. ...Decree Holder
Vs
K.Sreenivasulu, K.Radha Krishnaiah, Hindu, aged 42 years, Radha Krishna Jewellers, Residing at Old D.No:6/137, New Door No:41-131-9-1, Sankarapuram, Kadapa City. ...Judgement Debtor

స్థిరాస్తి వేలం ప్రకటన

[illegible] 13.03.2026 [illegible] 10-30 గంటలకు [illegible] Sale Proclamation [illegible] 13.03.2026 [illegible]

SCHEDULE

Kadapa Division, Kadapa Sub-Division, in Municipal Corporation, China Chowk, Sankarapuram, Bharathi Bar Street, D.No:6/137-2-D, Ru, R.C.C. Building House, Mahadi Building, Vacant site, etc., Chinna Chowk fields: Sarkaru Punji D.No:55/A-1 Ru, Ya 3.82 Cents up, Ya 0.05 Cents up, Ya 0.02 1/2 Cents or 0.010 Hectares site.

Boundaries:- East: Road, West: Shaik Pyarjan and others sale house, North: D.No: 6/137-2C, Ru, House, South: D.No: 6/137-2 C, Ru, House of Polisetti Tirupalayya with joint wall.

In East-West 100 links or 20.12 meters, North-South 24 links or 5.03 meters, Measurements 121 square yards as site situated in site R.C.C building house measurements East-West 50 feets or 15.23 meters, North-South 15 1/2 feets or 4.72 meters, Measurements 775 square feet R.C.C house building situated in up East-West 50 feets or 15.23 meters, North-South 15 1/2 feets or 4.72 meters, measurements 775 square feet R.C.C First floor Mahadi building house, such building in up East-West 23 feets or 7.00 meters, North-South 15 1/2 feets or 4.72 meters, measurements 365.5 square feet, R.C.C second floor Mahadi house building feet site, vacant site, doors, door frames, current meter, wiring, bulbs, watertap. The house of southern side half of the right in wall and entire rights in other side walls and belongs to entire house easement rights and property only.

Market value: Rs. 80,00,000/-
Field Assistant value Rs. 50,00,000/-

G.NARASIMHA RAJU, B.A, B.L,
ADVOCATE FOR DHR, KADAPA, CELL No: 9885386886.

చెరిగిపోతున్నది తెలుగు చరిత్ర సాక్ష్యం

● పరిరక్షిస్తే భావితరాలకు వారసత్వ ఆస్తి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: దేశభాషలందు తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. అలాంటి తియ్యనైన అమ్మభాషకు గుర్తింపు తెచ్చిన తొలి తెలుగు శాసనం ఎర్రగుంట్ల మండలం కలమల్లలో ఉంది. భాష ఉనికి చాటే తొలి తెలుగుశాసనం నిర్లక్ష్యానికి గురవుతోంది. తెలుగుభాష వారసత్వ కీర్తిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

చరిత్ర ఇలా.. కలమల్లలో చెన్నకేశవ స్వామి ఆలయంలో తొలి తెలుగుశాసనాన్ని గుర్తించారు. క్రీ.శ 575లో ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు ఈ శాసనాన్ని వేయించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ శాసనం గొప్పతనం తెలియని కలమల్ల గ్రామస్థులు దీనిని ఒక బండరాయిగా భావించి కత్తులు, గొడ్డలి పదును చేసేందుకు ఉపయోగించేవారు. ఈ క్రమంలో 5 అడుగుల 6 అంగుళాలు ఎత్తు గల ఈ శాసనం ప్రస్తుతం 4 అడుగులే మిగిలింది. తొలి తెలుగుశాసనం బ్రాహ్మీ లిపి నుంచి నేటి తెలుగు భాష పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది.

శాసనంపై మాయమవుతున్న అక్షరాలు


రేనాటి చోళరాజుల రాజముద్ర

వెలుగులోకి వచ్చిందిలా.. మొదటగా 1904 సంవత్సరంలో మద్రాస్ శాసన పరిశోధన విభాగం వారు ఈ శాసనాన్ని తొలి తెలుగు శాసనంగా గుర్తించినప్పటికీ ఆనవాళ్లు కనుగొనలేదు. తర్వాత 1947-48 సంవత్సరంలో ఆచార్య కె.నీలకంఠశాస్త్రి, ఎం.వెంకటరామయ్య ఈ శాసనాన్ని ప్రచురించినా ప్రాముఖ్యత లభించలేదు. ఈ క్రమంలో కనుమరుగైన తొలి తెలుగు శాసనాన్ని 2022 జనవరిలో కలమల్ల చెన్నకేశవ స్వామి ఆలయంలో గుర్తించి వెలుగులోకి తీసుకొచ్చారు. రేనాటి చోళరాజు ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు కట్టించిన 101 దేవాలయాలు, శాసనాలు అభివృద్ధి పథంలో ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నిర్మించిన తొలి తెలుగు శాసనం, దేవాలయం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. అధికారులు చొరవ చూపి పరిరక్షించకపోతే భవిష్యత్తు తరాలకు ఆనవాళ్లుగా మిగిలిన బండరాయిని చూపించాల్సిన దుస్థితి నెలకొంది.

భూ ఆక్రమణలపై విచారణకు 8 ప్రత్యేక కమిటీలు

● నేటి నుంచి రంగంలోకి బృందాలు

ఈనాడు, కడప: కాశినాయన మండలం మూలపల్లి పరిసరాల్లో ప్రభుత్వ భూములు భారీగా ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సర్వే నంబరు-1లోని ప్రభుత్వ భూమి ఆక్రమ వినియోగంలో ఉన్నట్లు ఇప్పటికే నిర్ధారించి కేసు నమోదు చేశారు. ఈ మేరకు కలెక్టరు మధ్యంతర నివేదిక సమర్పించారు. ఈ భూదందాపై సమగ్ర విచారణకు 8 ప్రత్యేక కమిటీలను నియమిస్తూ బద్వేలు ఆర్డీవో ఎ.చంద్రమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ బృందాలు మంగళవారం ఉదయం 7 గంటలకు క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ పూర్తయ్యే వరకు కొనసాగించాలని అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కాశినాయన పోలీసుస్టేషన్‌లో 13 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

కడప జోన్‌కు రానున్న ఎక్సైజ్ ఎస్సైలు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప జోన్ (రాయలసీమ) పరిధిలో 42 మంది ఎక్సైజ్ ఎస్సైలు రానున్నారు. ఏడాది కిందట ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో పలువురు ఎక్సైజ్ ఎస్సైలుగా ఎంపికయ్యారు. వీరంతా కర్నూలు డీజీ కార్యాలయంలో రిపోర్టు చేసి కడప జోన్‌కు రానున్నారని చెప్పారు. వీరిలో కడప జిల్లాకు 12 మంది రానున్నారు. వారందరికీ ఇక్కడే శిక్షణ ఇవ్వనున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన అజెండా

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులంతా భాగస్వాములను చేయడమే ప్రధాన అజెండా అని జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీపీవో రాజ్యలక్ష్మి అన్నారు. కడప జడ్పీలోని డీపీఆర్‌సీ భవన్‌లో గ్రేడ్-4, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు సోమవారం రెసిడెన్షియల్ శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీపీవో రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ... రూల్స్ పొజిషన్ తెలుసుకున్నప్పుడే విధుల్లో మెరుగ్గా రాణించగలరన్నారు. గ్రామీణులకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడడమే కాకుండా ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా పనిచేయాలన్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం, కడప డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి మైథిలి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవోలు వెంగమునిరెడ్డి, వీరకిశోర్, దివిజ, డీపీఆర్‌సీ కోఆర్డినేటర్ రమణారెడ్డి, పరిపాలనాధికారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీకి 89 అర్జీల అందజేత

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బాధితుల ఫిర్యాదులపై పోలీస్ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఏఎస్పీ ప్రకాష్ బాబు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల-పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 89 ఫిర్యాదులొచ్చాయి. బాధితుల ఫిర్యాదులను ఏఎస్పీ పరిశీలించి వాటిని సంబంధిత పోలీసు స్టేషన్లకు బదలాయించారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో బందోబస్తు పెంచి ప్రజలకు రక్షణ కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

బాధితుల సమస్య తెలుసుకుంటున్న ఏఎస్పీ ప్రకాష్‌బాబు

'తిరుమలను అపవిత్రం చేసేందుకు యత్నించిన వైకాపా'

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమలను అపవిత్రం చేసే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుమలకు 7 కొండలు కాదు, రెండు కొండలు అని గతంలో రాజశేఖర్‌రెడ్డి జీవో తీసుకొచ్చారని.. ప్రజల వ్యతిరేకతతో దానిని విరమించుకున్నారని తెలిపారు. ఇప్పుడు జగన్ కూడా స్వామివారి లడ్డూను కల్తీ చేసి అపచారం చేశారని విమర్శించారు. విచారణ సంస్థలు నిర్ధారిస్తున్నా.. లడ్డూ కల్తీ కాలేదని వైకాపా శ్రేణులు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. తెదేపా హయాంలోనే రాయలసీమకు హంద్రీనీవా, గాలేరు నగరి, సుజల స్రవంతి కాలువలు ప్రారంభమైన విషయాన్ని గుర్తించుకోవాలని విమర్శించారు. పులివెందులకు కృష్ణానీరు వచ్చేలా చేసింది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలిపారు.

ఆర్టీసీలో 64 మందికి ఉద్యోగోన్నతులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తున్న 64 మంది డ్రైవర్లు, కండక్టర్లకు ఏడీసీలుగా ఉద్యోగోన్నతి లభించిందని ఆర్టీసీ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ
A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

వేర్‌హౌస్ స్టాక్ తొలగించాలని కోరుతూ జారీచేయబడిన నోటీసు

పత్రికా ప్రకటన : వేర్‌హౌస్ భౌతిక స్వాధీనం

O.A. నెం.312/2021 లో RP నెం. 328/2024 కేసులో హైదరాబాద్ DRT-II రికవరీ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం మరియు తేది.01/09/2025 నాటి వారెంట్ నిబంధనల మేరకు, కోర్టు నియమించిన కమీషనర్ తేది.07/02/2026 న M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ (ప్రొప్రయిటర్ : కె. సాలరాజు) యొక్క వేర్‌హౌస్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ప్రస్తుతం ఆ వేర్‌హౌస్ కెనరా బ్యాంక్ వారి స్వాధీనంలో ఉంది. ప్రజలు ఈ ఆస్తిలోకి అనధికారంగా ప్రవేశించవద్దని లేదా పైన పేర్కొన్న వేర్‌హౌస్ విషయంలో జోక్యం చేసుకోకూడదని దీని ద్వారా హెచ్చరించడమైనది, అలా చేస్తే అది నేరపూరిత చర్య అవుతుంది.

రైతులకు మరియు స్టాక్ యజమానులకు సూచన
భౌతికంగా స్వాధీనం చేసుకుంటున్నప్పుడు, వేర్‌హౌస్‌లో బస్తాల స్టాక్ ఉన్నట్లు కనుగొనబడింది. పైన పేర్కొన్న వేర్‌హౌస్‌లో తమ సరుకు నిల్వ చేసిన రైతులు లేదా ఇతర వ్యక్తులు ఈ క్రింది విధంగా చేయాలి:
వెంటనే సంప్రదించండి: కెనరా బ్యాంక్, యల్లూరు బ్రాంచ్.
సంప్రదించవలసిన వ్యక్తి: మేనేజర్ (మొబైల్ నెం: 94409 05417).
కావలసిన డాక్యుమెంట్: మీ క్లెయిమ్‌ను నిరూపించడానికి ఒరిజినల్ వేర్‌హౌస్ రశీదును సమర్పించండి.
చివరి తేదీ: ఈ రోజు నుండి 3 రోజులలోపుగా తెలియజేయవలెను.
వేర్‌హౌస్ వివరాలు: M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్, సర్వే నెం.259, కోటపాడు గ్రామం, శిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా.

క్లెయిమ్ ప్రక్రియ మరియు వేలం నోటీసు
ఇలాంటి క్లెయిమ్‌లు అందిన తర్వాత, సంతృప్తికరమైన ఆధారాల ఆధారంగా అవి సరైనవని తేలితే, ఆ వ్యక్తులు తమ సరుకును ఖాళీ చేయడానికి ఒక తేదీ నిర్ణయించబడుతుంది. పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు అందకపోతే, బ్యాంక్ ఆ సరుకును బహిరంగ వేలం వేయడానికి స్వేచ్ఛ కలిగి ఉంటుంది మరియు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంక్ వద్ద ఉంచుతుంది. తమ సరుకును నిల్వ చేసి, 3 రోజులలోపు క్లెయిమ్ చేయని అసలైన వ్యక్తులు, తాము నిల్వ చేసిన వస్తువులకు అనులోమానుపాతంలో ఉన్న మొత్తాన్ని తర్వాత పొందగలరు.

తేది : 09.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

ఉమ్మడి కడప జిల్లాలో సీఐల బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన వారందరూ వారికి కేటాయించిన ఠాణాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి.

సీఐ పేరు	ప్రస్తుతం	బదిలీ
ఎం. రియాజ్‌అహమ్మద్	ఫ్యాక్షన్ జోన్ ప్రొద్దుటూరు	ఫ్యాక్షన్ జోన్ నంద్యాల
ఎం. గోవిందరెడ్డి	వీఆర్ కడప	ఫ్యాక్షన్ జోన్ ప్రొద్దుటూరు
కె. దస్తగిరి	వీఆర్ కడప	ఎస్సీ, ఎస్టీ సెల్ అన్నమయ్య
జె. ప్రసాద్‌బాబు	మన్నూరు	ఎర్రచందనం అన్నమయ్య
ఎస్. లింగప్ప	బద్వేలు	మన్నూరు
బి. రామకృష్ణ	వీఆర్ సత్యసాయి	బద్వేలు

భార్యను మోసగించిన కేసులో భర్తకు జైలు

రాయచోటి, సంబేపల్లె, న్యూస్‌టుడే: భార్యను మోసం చేసి రెండో వివాహం చేసుకుని కులం పేరుతో వేధించిన కేసులో ఓ వ్యక్తికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.4 వేలు జరిమానా విధిస్తూ కడప నాలుగో అదనపు జిల్లా కోర్టు(స్పెషల్ ఎస్సీ, ఎస్టీ కోర్టు) న్యాయమూర్తి జి.దీనాబాబు తీర్పు చెప్పారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామానికి చెందిన దేవరింటి రాధను వివాహం చేసుకున్న వెంకటేశ్వర్లు.. ఆమెకు తెలియకుండా రెండో వివాహం చేసుకున్నాడు. అదనపు కట్నం కోసం వేధిస్తూ కులం పేరుతో అసభ్యకరంగా దూషిస్తున్నాడని బాధితురాలు 2018 జనవరి 6న సంబేపల్లె పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాయచోటి డీఎస్పీ, దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో సోమవారం సాక్ష్యాధారాలతో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

రైలు ఢీకొని.. ద్విచక్ర వాహనం దగ్ధం

కమలాపురం, న్యూస్‌టుడే: ఓ యువకుడు ద్విచక్రవాహనంతో రైల్వే ట్రాక్ దాటుతుండగా ఒక్కసారిగా రైలు రావడంతో పక్కకు దూకేశాడు. దాంతో వాహనం దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామం వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన రామసాయి ఆర్టీపీపీలో పనిచేస్తుంటారు. ఈ మేరకు విధులకు బయలుదేరారు. స్థానిక రైల్వే లోలెవల్ వంతెనలో నీరు ఉండటంతో.. వాహనంతో ట్రాక్‌పై దాటబోయాడు. ఇంతలో రైలు రావడంతో బైక్‌ను వదిలి పారిపోయాడు. దాంతో వాహనం నుజ్జు నుజ్జై దగ్ధమైంది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రైలుకింద పడి నుజ్జయిన ద్విచక్ర వాహనం

ముగిసిన రంగనాథుని బ్రహ్మోత్సవాలు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని రంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లు ఉదయం ప్రత్యేక పూజల అనంతరం రథంపైన భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి హంస వాహనంపైన కొలువుదీరి పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, భక్తుల 'జై శ్రీరంగ.. జైజై శ్రీరంగా' అనే నామ స్మరణల మధ్య ఊరేగింపుగా వెళ్లారు.


హంసవాహనంపై రంగడు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తుపాకుల రాజ
(పాత చిత్రం)

లింగాల, న్యూస్‌టుడే: లింగాలకు చెందిన టి.రాజా (32) బొలెరో చోదకుడు. ఈ నెల 6న కడప నుంచి అరటికాయల లోడుతో చిత్తూరు జిల్లాలోని కుప్పం వెళ్లాడు. తిరిగి వస్తుండగా అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం బసినికొండ కూడలిలో లారీ ఢీకొట్టింది. తీవ్రగాయాలైన ఆయన్ను తిరుపతి తరలించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. తల్లిదండ్రులు, భార్య సుదీనా, పిల్లలు రషీదాభాను, ఫరీదా, జుబేదా ఉన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్ర గాయాలు

చింతకొమ్మదిన్నె: సీకేదిన్నె పరిధిలోని కడప-రాయచోటి రహదారిపై సోమవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఏఎల్ కాలనీకి చెందిన తల్లీకూతుర్లు.. మరో మహిళ మూలవంక సమీపంలో కాలిబాటన వెళ్తుండగా వెళుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకరమ్మ, ఆమె కుమార్తె విద్యశ్రీతో పాటు పద్మలు గాయపడ్డారు. మరో సంఘటనలో సీకేదిన్నె పరిధిలోని కొత్త రోడ్డు వద్ద రామకృష్ణ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతూ ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ఆయన గాయపడ్డారు.

విదేశాల్లో ఉద్యోగావకాశాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాయలసీమలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఏపీ, నేషన్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సంయుక్త సంస్థల ఆధ్వర్యంలో విదేశాల్లో నిర్మాణ రంగం, వెల్డింగ్‌లలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 12న పులివెందులలోని న్యాక్ సెంటర్‌లో ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ చదివిన వారు సదస్సుకు హాజరుకావాలన్నారు.

చోరీ కేసులో ఇరువురికి జైలు

తొండూరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో ఇరువురికి కోర్టు సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు మండల పరిధి మల్లేలలోని మీనా మసీదులోని హుండీ తాళం పగులగొట్టి షేక్ జిన్నాభిగారి హిదాయతుల్లా, షేక్ గైబుసాలు రూ.30 వేల నగదు దొంగతనం చేశారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి నగదు రికవరీ చేశారు. అనంతరం ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, విచారణానంతరం నిందితులకు కోర్టు శిక్ష విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: కడప పెద్ద దర్గాను ప్రముఖ హాస్యనటుడు అలీ సతీమణి జుబేదా అలీ సోమవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముజావర్లు వారికి స్వాగతం పలికి దర్గా విశిష్టతను వివరించారు.

ప్రార్థనలు చేస్తున్న జుబేదా అలీ

కొనసాగుతున్న ప్రయోగ పరీక్షలు

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా సోమవారం ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు కొనసాగాయి. ఉదయం 37 పరీక్ష కేంద్రాలలో 1,179 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 29 మంది, మధ్యాహ్నం 36 పరీక్ష కేంద్రాలలో 1,036 మంది హాజరుకావాల్సి ఉండగా 14 మంది గైర్హాజరయ్యారు.

EENADU Classifieds

AUTO JOBS

VEHICLES FOR SALE

Sundaram Finance Ltd., Vehicle for sale, Bharat Benz 2826C model 2023, Registration Number: AP-39-VC-0022. Contact Number: 8500667214 & 9440909893.

Sundaram Finance Ltd., Vehicle for sale, Toyota Glanza Car model 2023, Registration Number: AP-39-VS-8662. Contact Number: 8500667214 & 9440909893.

APPLE Digital Printing Press నందు పని చేయుటకు యువతీ యువకులు కావలెను. Y.జంక్షన్, కడప. సెల్: 9000934897.

ప్రొద్దుటూరులో మార్కెటింగ్ చేయుటకు బాయ్స్ కావలెను. వయస్సు 20నుండి30 సం||, టూవీలర్ కలిగి ఉండాలి. జీతం :8 వేల నుండి10 వేలు. ✆ 9515101099.

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చటపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 330/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం :కడప -1

కడప ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ)లో రిజిష్టర్డు కాబడిన పత్రం నెం. 5338/2023లోని శ్రీ ఖాదర్ నియాజ్ షేక్ గారికి చెందిన
స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం తేది: 17.12.2025న జారీ చేసిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: 09.06.2025 నాటికి రూ.96,36,354/- లను + తేది:10.06.2025 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది 09.06.2025 న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 25.03.2026 ఉదయం 11.గం||లకు నుండి మ.1.00 గం||ల మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: CUDP2TF2306010015: రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా :-1) ఎస్.ఎస్.ట్రేడర్స్, ప్రొప్రయిటర్ ఖాదర్ నియాజ్ షేక్, డి.నెం.12/245, పొట్టిశ్రీరాములు వీధి, కడప 2) ఖాదర్ నియాజ్ షేక్, తండ్రి షేక్ మొహమ్మద్ యూసఫ్, డి.నెం. 9/566, అగాడి వీధి, కడప 3) షేక్ మహమ్మద్ యూసఫ్ తండ్రి షేక్ రహమతు, డి.నెం. 9/566, అగాడి వీధి, కడప 4) తాహిర్ బేగ్ మొగల్ తండ్రి షంషీర్ బేగ్, డి.నెం.8/118-బి, సవాయిపుర, కడప

స్థిరాస్తుల యొక్క వివరణ: :-
షెడ్యూలు-1: పత్రం నెం.207/2022 ప్రకారం: వై.యస్.ఆర్. కడప జిల్లా, కడప రూరల్ సబ్‌జిల్లా, కడప సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గూడూరు గ్రామలెక్కదాఖలా సర్కారు డి.నెం.464/1లో ఎ.0.63 సెంట్లు(రాజ్ విద్యా కేంద్రానికి ఎ.0.20 సెంట్లు బహుమతిగా ఇచ్చిన అనంతరం) ఎ.0.43 సెంట్లు, సర్కారు డి.నెం.464/3 లో ఎ.0.41 సెంట్లు, సర్కారు డి.నెం.465/1 లో ఎ.0.47 సెంట్లు మరియు సర్కారు డి.నెం.455/2 లో ఎ.0.28 సెంట్లలో ఎ.0.14 సెంట్లు. వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్ల భూమిని మార్పు చేసి వేసిన ఇంట్ల ప్లాట్ల లేఔట్ లో ప్లాటు నెం.6 యొక్క విస్తీర్ణం ఎ.0.01 సెంట్లు మరియు 721 చ. లింకులు లేదా 0.007హెక్టార్ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాటు నెం.5, దక్షిణం ప్లాటు నెం.7 లోని స్థలం. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 37.5 అ. లేదా 11.43మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.10మీ. వెరశి మొత్తం ఎ.0.01 సెంట్లు మరియు 721 చ.లింకులు లేదా 83.29 చ.గల ఖాళీ స్థలం, తూర్పు వైపునున్న దారిలోని దారి హక్కులు మరియు ఈజ్‌మెంటరీ హక్కులతోసహా.
రిజర్వు ధర రూ.:11,70,000/- ధరావత్తు రూ.1,17,000/-

షెడ్యూలు-2: పత్రం నెం.206/2022 ప్రకారం: వై.యస్.ఆర్. కడప జిల్లా, కడప రూరల్ సబ్‌జిల్లా, కడప సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గూడూరు గ్రామలెక్కదాఖలా సర్కారు డి.నెం.464/1లో ఎ.0.63 సెంట్లు(రాజ్ విద్యా కేంద్రానికి ఎ.0.20 సెంట్లు బహుమతిగా ఇచ్చిన అనంతరం) ఎ.0.43 సెంట్లు, సర్కారు డి.నెం.464/3 లో ఎ.0.41 సెంట్లు, సర్కారు డి.నెం.465/1 లో ఎ.0.47 సెంట్లు మరియు సర్కారు డి.నెం.465/2 లో ఎ.0.28 సెంట్లలో ఎ.0.14 సెంట్లు. వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్ల భూమిని మార్పు చేసి వేసిన ఇంట్ల ప్లాట్ల లేఔట్ లో ప్లాటు నెం.15 యొక్క విస్తీర్ణం ఎ.0.02 సెంట్లు మరియు 108 చ.లింకులు లేదా 0.008 1/2 హెక్టార్ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: 20అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి దక్షిణం: ప్లాటు నెం.14లోని స్థలం. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు : 39 1/4 అ. లేదా 11.97 మీ. మరియు దక్షిణం వైపు: 38 1/2అ. లేదా 11.74మీ. ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 20 3/4అ. లేదా 6.32మీ. పడమర వైపు: 26 1/2అ. లేదా 8.08మీ. వెరశి మొత్తం ఎ.0.02 సెంట్లు మరియు 108చ.లింకులు లేదా 102.2చ.గ.ల ఖాళీ స్థలం. పడమర వైపునున్న దారిలోని దారి హక్కులు మరియు ఈజ్‌మెంటరీ హక్కులతోసహా.
రిజర్వు ధర రూ.:13,50,000/- ధరావత్తు రూ.1,35,000/-

షెడ్యూలు-3: పత్రం నెం.9535/2022 ప్రకారం: వై.యస్.ఆర్. కడప జిల్లా, కడప రూరల్ సబ్‌జిల్లా, కడప సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రామరాజుపల్లి గ్రామలెక్కదాఖలా, పట్టానెం.151 సర్కారు మెట్ట డి.నెం.116/1 లో ఎ.7.98 సెంట్లు మరియు ఇందున వున్న ఎ.2.40 సెంట్లభూమిని మార్పు చేసి 'శ్రీరామాంజనేయ నగర్-2" పేరున వేసిన ఇంటి ప్లాట్లలో ప్లాటు నెం.43 యొక్క విస్తీర్ణం ఎ.0.02 సెంట్లు మరియు 789 చ.లింకుల స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.76/231-43 గల ఆర్.సి.సి. బిల్డింగ్ అసెస్‌మెంట్ నెం.1013098903 హద్దులు: తూర్పు: కాంపౌండ్ గోడ, పడమర: 30అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.44 లోని స్థలం, దక్షిణం:ప్లాటు నెం.42లోని స్థలం. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 40.6అ. లేదా 12.38మీ. ఉత్తరం నుండి దక్షిణం: 30అ. లేదా 9.15 మీ. వెరశి మొత్తం ఎ.0.02 సెంట్లు మరియు 789 చ.లింకులు లేదా 135 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి బిల్డింగ్, దానికి అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంలోని పడమరవైపునున్న దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.
రిజర్వు ధర రూ.:47,00,000/- ధరావత్తు రూ.4,70,000/-
తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
CUDP2TF 2306010015	1)11,70,000- షెడ్యూలు-1 2)13,50,000- షెడ్యూలు-2 3)47,00,000- షెడ్యూలు-3	1)1,17,000- షెడ్యూలు-1 2)1,35,000- షెడ్యూలు-2 3)4,70,000- షెడ్యూలు-3	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.10000/- ఒక్కొక్క షెడ్యూలుకు	25.03.2026	24.03.2026	23.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941, ఈమెయిల్ <gaurav.n@samil.in> మరియు ఆస్తి సంబంధిత వివరాలకై అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.ఎం.గంగాధర, సెల్: +91 9959463246 సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ మరియు వేలము కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు. గమనిక: ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము: కడప, తేది: 09.02.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

इंडियन बैंक Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
కడప బ్రాంచ్. 20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప, కడప జిల్లా

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్, (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకుకు చెల్లించ వలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.11.03.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : మెస్సర్స్ అంజలి అసోసియేట్స్ (ప్రొప్రయిటర్ పి.వి.మహేష్ కుమార్, తండ్రి : వెంకట రమణ)
చిరునామా : 41/1148-2, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర.- 516002
హామీదారులు : 1) పి కమలమ్మ, భర్త : వెంకట రమణ, చిరునామా : 6/1128, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర-516002
2) పి.వి. మహేష్ కుమార్ తండ్రి : వెంకట రమణ (పి కమలమ్మ గారి చట్టబద్ధమైన వారసులు),
చిరునామా 1: 41/1148-2, శంకరాపురం, కడప, చిన్నచౌక్, ఆం.ప్ర.- 516002 చిరునామా 2: డి.నెం.23-8-68, ఆర్‌సి రోడ్, తిరుపతి- 517501
3) శ్రీ పి.వి.నాగముని రావు, తండ్రి : వెంకట రమణ, (పి కమలమ్మ గారి చట్టబద్ధమైన వారసులు), చిరునామా : 6/1128, శంకరాపురం, చిన్నచౌక్, కడప, ఆం.ప్ర.-516002.
బకాయి మొత్తం: తేది. 06-02-2026 నాటికి: రూ.8,54,030/-+ మరియు తేది.07-02-2026 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు: డాక్యుమెంట్ నెం.1863/1976, తేది.29-03-1976 ప్రకారం
వైయస్ఆర్ కడప జిల్లా, కడప గ్రామపొలం, చిన్న చౌక్, శంకరాపురం, వార్డు నెం.41, డోర్ నెం.41/1148-2 లోని స్థలము నందలి నివాస ఇల్లు ఆస్తి భవనం (క్రింద అంతస్తు+మొదటి అంతస్తు).
హద్దులు : తూర్పు: 16' వెడల్పు రోడ్డు, పడమర: డి.నెం.41/1123 ఇల్లు, ఉత్తరం: డి.నెం. 41/1115 & 41/1116 ఇల్లు, దక్షిణం: డి.నెం.41/1148, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి. కడప సబ్ జిల్లా, కడప రిజిస్ట్రేషన్, వైయస్ఆర్ కడప లోని 2.62 సెంట్లు లో గల ఇంటి భవనము శ్రీమతి పి.కమలమ్మ, భర్త : శ్రీ పి.వెంకట రమణ గారికి చెందినది.
రిజర్వు ధర : రూ.45,67,500/- ధరావతు : రూ.4,56,750/- బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- ఆస్తి ఐడి నెం.: IDIB6320062153
పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారాలు: లేవు

ఇ-వేలం తేది & సమయం: 11-03-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00 వరకు

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : - support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు.
PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి.
బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, బ్రాంచ్ మేనేజర్: శ్రీ ఆయుష్ కుమార్, ఫోన్: 94906 90257
తేది: 07.02.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

12న సార్వత్రిక సమ్మె జయప్రదానికి వినతి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కడప రైల్వే గూడ్స్‌షెడ్ హమాలీ యూనియన్ నాయకులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాలు ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కడప రైల్వే గూడ్స్‌షెడ్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు బాదుల్లా కోరారు. ఈ మేరకు కడప రైల్వేస్టేషన్‌లోని గూడ్స్‌షెడ్ కార్యాలయంలో సోమవారం సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. రైల్వేగూడ్స్ షెడ్ హమాలీ యూనియన్ నాయకులు చిన్నఓబులేసు, శ్రీను, నాగేంద్ర, గంగయ్య, సూరి, సుబ్బారావు, మల్లి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE, KADAPA

E.P. No.93/2023
O.S. No.102/2012

1. Ramanjula Reddy, S/o Narasimha Reddy, Hindu, aged about 49 years, Residing at D.No.1/1560, Y.M. Palli, Kadapa City and District and others

...Petitioner/ D.Hrs

Vs

5. Radha, W/o Sreedhar Reddy, Hindu, aged about 50 years, Home maker, Residing at Singapore Township, Kadapa City & District.

...Respondent No.5 / J.Dr. No.5

నోటీసు

పైన తెలిపిన పిటీషనర్స్ / D.Hrs వారికి రావలసిన బాకీ మొత్తం రాబట్టుకొనుటకు గాను పైన తెలిపిన E.P. దాఖలు చేసియున్నారు. తన బాకీ మొత్తం క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తుల వేలం వేసి వారి బాకీ రాబట్టమని రాజశ్రీ కోర్టు వారిని కోరియున్నారు. ఆ E.P. షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం వేయుటలో J.Dr. No.5కు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల వాయిదా తేదీ **19.02.2026**వ తేదీ ఉ॥ 10.30 గం॥లకు హాజరై మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం వేయుటలో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని పై పిటీషన్ మీకు పరోక్షముగా తీర్మానించబడును.

SCHEDULE

Item No.1: Kadapa District, Kadapa Sub District, Putlampalli Village fields, land in;

Sl.No.	S.No.	Extent
1.	56-5	Ac. 0.38 cents (full)
2.	46-3	Ac. 0.10 cents (full)
3.	45-4	Ac. 0.23 cents (full)
4.	45/9A	Ac. 0.03 cents (full)
5.	44-7	Ac. 0.70 cents (full)
6.	43-16	Ac. 0.42 cents (full)
7.	43-10	Ac. 0.66 cents (full)
8.	39-2	Ac. 1.71 cents (full)
9.	68-1	Ac. 0.51 cents (full)
10.	62-8	Ac. 0.21 cents (full)
11.	61-13	Ac. 0.31 cents (full)
12.	61-12	Ac. 0.28 cents (full)
13.	61-11	Ac. 0.56 cents (full)
14.	61/5	Ac. 0.20 cents (full)
15.	60-7	Ac. 0.19 cents (full)
16.	60-6	Ac. 0.01 cents (full)
	58-3	Ac. 1.73 cents (full)
	58-2	Ac. 0.30 cents (full)
	35/7	Ac. 2.51 cents (full)

Item No.2: Kadapa District, Kamalapuram Mandal, Pandillapalli Village fields land in Sy.No.262-2 to an extent of Ac.4.05 cents.

D.Aravindh,
T.Mohana Krishna
Advocates, Kadapa.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్క నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు

కమలాపురం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నాగశిల్పాదేవి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీడీ, రెడ్డికాలనీల్లో పర్యటించి మొక్కలు నాటారు. చెట్లు పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి కీలకమని స్థానికులకు వివరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్ ఎయిడెడ్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

చెన్నూరు, న్యూస్‌టుడే: అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో గంగిరెడ్డి తెలిపారు. చెన్నూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 2021 మార్చి లోపు జన్మించిన, కుటుంబ ఆదాయం లక్షన్నర లోపు ఉన్నవారు, ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న చిన్నారులు అర్హులన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆధార్, రేషన్‌కార్డు తదితర ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఈవో2 సుజాత, సీఆర్పీలు రవి తదితరులు పాల్గొన్నారు.



రహదారుల నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవి శ్రీకారం చుట్టారు. కడప నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని ఎలక్ట్రికల్ కాలనీ, సాగర్‌కాలనీ, 50వ డివిజన్ పరిధిలోని పాలెంపల్లి, బచ్చుంపల్లె ప్రాంతాల్లో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డితో కలిసి సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. అంతకుముందు విశ్వప్రగతినగర్‌లో సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం నగరంలోని నకాష్‌లో ఫాతిమా వైద్య కళాశాల ఆధ్వర్యం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నాయకులు మన్సూర్‌అలీఖాన్, నజీముద్దీన్, ఆరీఫ్, వల్లీ, జావిద్, రాఘవ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఏఐదే భవిష్యత్తు

సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ(ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతోందని దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌సాంగ్ జాతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం పలు సాంకేతిక అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సుబ్బారెడ్డిని సత్కరించారు.

20, 21 తేదీల్లో ప్రతిభా పోటీలు

కడప విద్య, న్యూస్‌టుడే: అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) ఆధ్వర్యంలో జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 20, 21 తేదీల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నామని ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు సగిలి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక కాగితాలపెంటలోని ఏఐఎస్‌బీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు చదువులో ముందుండాలనే ఉద్దేశంతో ఈ టెస్ట్ జరుపుతున్నామన్నారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలంటే భయం పోగొట్టే విధంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయని.. ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుందన్నారు.

ఆర్ఎస్‌యూ నగర కమిటీ ఎన్నిక

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడప నగరంలోని ఆర్ఎస్‌యూ కార్యాలయంలో సోమవారం నగర ప్లీనరీ సమావేశాన్ని ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు కొండయ్య అధ్యక్షతన చేపట్టారు. ఆర్ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గురుమోహన్, కొండయ్య ఆధ్వర్యంలో నగర కమిటీని ఎన్నుకున్నారు. ఆర్ఎస్‌యూ కడప నగర అధ్యక్షుడిగా రాఘవేంద్ర, కార్యదర్శిగా జశ్వంత్, ఉపాధ్యక్షుడిగా ముజాహిద్‌బాషా, సహాయ కార్యదర్శిగా వంశీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నగరస్థాయిలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు.

గండి పాలకమండలికి దరఖాస్తుల ఆహ్వానం

చక్రాయపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని గండి వీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యుల నియామకానికి జీవో జారీ చేసినట్లు దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 26 లోగా దరఖాస్తులు జిల్లా దేవాదాయశాఖ కార్యాలయానికి పంపాలని కోరారు. వివరాలకు గండి ఈవో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

పార్నపల్లెలో ఆధార్ ప్రత్యేక శిబిరం

లింగాల, న్యూస్‌టుడే: పార్నపల్లె తపాలా శాఖలో గురువారం నుంచి శనివారం వరకు ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ పులివెందుల ఇన్‌స్పెక్టర్ అభిషేక్ సోమవారం తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు, చరవాణి నంబరు నమోదుతో పాటు అయిదేళ్లలోపు చిన్నారులకు నూతన కార్డుల వంటి సేవలు అందిస్తారన్నారు. గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కడప ప్రధాన శాఖ (00830), స్వాధీన ప్రకటన, (నిబంధన 8 (I) (స్థిరాస్తికి))

1. శ్రీమతి సయ్యద్ ఆయేషా, భర్త సయ్యద్ మస్తాన్ వలి, 2. సయ్యద్ మస్తాన్ వలి, డి.నెం.9/144-6-4, వార్డు నెం.9, సాయిపేట, కడప జిల్లా.

క్రింది సంతకదారుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 3తో చదువుకొనేలా సెక్షను 13 (12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తులగు (1) శ్రీమతి సయ్యద్ ఆయేషా, భర్త సయ్యద్ మస్తాన్ వలి, (2) సయ్యద్ మస్తాన్ వలి, డి.నెం. 9/144-6-4, సాయిపేట, కడప జిల్లా వార్లను తేదీ **04.12.2025** నాటికి గల తెలిపిన బకాయి మొత్తం **రూ.34,09,615 (రూపాయలు ముప్పైనాల్గు లక్షల తొమ్మిది వేల ఆరు వందల పదిహేను మాత్రమే)** మరియు **05.12.2025** నుంచి అయిన వడ్డీ మొత్తంలను సదరు నోటీసు చేరిన తేదీ నుంచి గల 60 రోజుల లోగా చెల్లించమంటూ తేదీ **04.12.2025**లో డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. రుణగ్రస్తులు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించనందున క్రింది సంతకదారుడు సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందులో వివరించిన ఆస్తిని తేదీ **06.02.2026**న స్వాధీనం చేసుకొన్నట్లు తెలుపుతూ రుణగ్రస్తుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎవ్వరూ ఏలాంటి వ్యవహారం చేయరాదని మరియు సదరు ఆస్తితో ఎవ్వరైనా వ్యవహారం చేసినచో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేదీ **04.12.2025** వరకు గల బకాయి మొత్తం **రూ.34,09,615/- (రూపాయలు ముప్పైనాల్గు లక్షల తొమ్మిది వేల ఆరు వందల పదిహేను మాత్రమే)** మరియు దానిపై అయిన ఖర్చులు మొ॥ వాటిపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని, ముఖ్యంగా రుణగ్రస్తులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుటకు లభించే సమయంపై చట్టంలోని సెక్షన్ 13లో ఉప-సెక్షను (8)లో గల అంశాలపై రుణగ్రస్తులు శ్రద్ధ వహించాలని కోరడమైనది. **స్థిరాస్తి వివరాలు:** భూమి ఆస్తి మొత్తం గ్రౌండ్ ఫ్లోరు మరియు మొదటి అంతస్తు నివాస భవనం, విస్తీర్ణం ఎక. 0.02 1/2 సెంట్లు, ప్లాటు నెం. 3 & 4 ఉన్న చోటు: సర్వే నెం. 441/3 & 441/4, వార్డు నెం.9, డి.నెం.9/144-6-4, సాయిపేట, కడప పట్టణం భూములు, కడప మండలం, ప్రస్తుత కడప మున్సిపల్ కార్పొరేషన్. శ్రీమతి సయ్యద్ ఆయేషా, భర్త సయ్యద్ మస్తాన్ వలి పేరిట యుండి రిజిష్టర్డు సేల్ డీడ్ పత్రం నెం. 9993/2024- తేదీ 09.02.2024 క్రింద కడప జాయింట్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం, కడప జిల్లా కార్యాలయంలో రిజిష్టరైనది. **దీని హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 5, **పడమర:** ప్లాట్ నెం.2లో ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఎక. 0.02 1/2 విస్తీర్ణంతో అదే ప్లాటులోని ఖాళీ స్థలం, **దక్షిణం:** 29 అడుగుల వెడల్పు రోడ్డు.

తేదీ: 06.02.2026, స్థలం: కడప.
అధీకృత అధికారి

(c) eenadu

బాలుడి పేగులో పిన్నీసు

● బయటకు తీసిన వైద్యులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: బాలుడి పేగులోకి చేరిన పిన్నీసును వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో బయటకు తీశారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పెద్ద అంబడిపూడికి చెందిన బాలుడు రెహాన్ (5) సోమవారం ఉదయం ఆడుకుంటూ నోట్లో పిన్నీసు పెట్టుకున్నాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో నుంచి లోపలికి జారిపోయింది. వెంటనే తల్లిదండ్రులు నరసరావుపేటలోని యశ్వర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ నిఖిలేష్ యండమూరి బాలుడి ఉదర భాగంలో ఎక్స్‌రే తీసి పిన్నీసు పేగు లోపల ఇరుక్కుపోయిందని గుర్తించారు. అధునాతన పద్ధతిలో ఎండోస్కోపీ సాయంతో దానిని బయటకు తీసి బాలుణ్ని కాపాడారు. ఇలాంటి సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డా.నిఖిలేష్ సూచించారు.

పేగులో ఇరుక్కున్న పిన్నీసు / బయటకు తీశాక..

స్వర్ణ కార్యాలయాలపై నిరంతర పర్యవేక్షణ

- అమల్లోకి మూడంచెల వ్యవస్థ
- డిప్యుటేషన్‌పై 2,778 మంది అధికారుల నియామకం
- విధులు, బాధ్యతలపై మార్గదర్శకాలు విడుదల

ఈనాడు, అమరావతి: స్వర్ణ గ్రామ, వార్డు శాఖలో కొత్తగా ప్రవేశపెట్టిన మూడంచెల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జిల్లా, మండల, పట్టణ స్థాయిలో ఈ కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారుల నియామక ప్రక్రియను పూర్తిచేసిన ఆ శాఖ.. వారికి సంబంధించిన విధులు, బాధ్యతలపై సోమవారం మార్గదర్శకాలు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో గ్రామ/వార్డు సచివాలయాలపై సరైన పర్యవేక్షణ లేని కారణంగా పలు ఇబ్బందులు తలెత్తడంతో కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాటిని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలుగా పేరు మార్చడంతో పాటు పర్యవేక్షణ కోసం మూడంచెల వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం డిప్యుటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 2,778 మంది అధికారులను నియమించింది.

జిల్లాస్థాయి అధికారుల విధులు

● జిల్లాలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను పర్యవేక్షించాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత తీసుకోవాలి ● ప్రజలకు నిర్దేశిత కాల వ్యవధిలో సేవలందేలా చూడాలి ● కార్యాలయాల తనిఖీలు చేసి లోపాలు సరిదిద్దాలి ● స్వర్ణ గ్రామ, వార్డు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్‌పై వెళ్లకుండా చూడాలి ● హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల బయోమెట్రిక్ నమోదు చేయాలి ● ప్రజలకు అందించే సేవలపై వసూలు చేసే రుసుములు అదే రోజు, తప్పనిసరి పరిస్థితుల్లో మరుసటి రోజు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలి ● ఉద్యోగులపై ఫిర్యాదులు, అక్రమాలపై విచారణ చేసి.. క్రమశిక్షణ చర్యల కోసం కలెక్టర్, రాష్ట్ర స్వర్ణ గ్రామ, వార్డు శాఖ నిర్దేశకులకు పంపి, వారి నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయాలి.

మండల, పట్టణ స్థాయిలో ఇలా..

● మండల, పట్టణ స్థాయి పర్యవేక్షణ అధికారులు ఆయా కార్యాలయాల్లో మౌలిక వసతుల పరంగా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి ● ఐటీ సేవల పరంగా పరికరాలు (కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్) సరిగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి ● ఆధార్ కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలి. ప్రతి ఆరు నెలలకు ఒక ఆధార్ కేంద్రం తనిఖీ చేయాలి ● ప్రతి పౌరుడు ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలి ● ఆధార్ ప్రత్యేక శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి ● ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాలి.

యూరప్ పర్యటనకు ఇద్దరు మహిళా రైతులు

నరసమ్మ, జ్యోతి

ఈనాడు, అమరావతి: పార్వతీపురం మన్యం జిల్లా దురుబిలికి చెందిన ఆరిక నరసమ్మ, అనకాపల్లి జిల్లా రావికమతం మండలం సంతపాలేనికి చెందిన లాలం జ్యోతి అనే ఇద్దరు మహిళా రైతులకు యూరప్‌లో పర్యటించే అరుదైన అవకాశం దక్కింది. వీరు జర్మనీ, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోలాండ్, బెల్జియం సహా ఏడు దేశాల్లో 30 రోజుల పాటు పర్యటించనున్నారు. ఆయా దేశాల్లోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఆర్గానిక్ ట్రేడ్ ఫెయిర్లను సందర్శిస్తారు. అక్కడ అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ ఇద్దరు రైతులను ఎంపిక చేసినట్లు రైతు సాధికార సంస్థ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైతులతో పాటు అధికారులు యర్రకొండ సుధాకర్, స్వాతి మంగళవారం యూరప్ బయల్దేరనున్నారు. బెల్జియంకు చెందిన ఫౌండేషన్ ఆఫ్ ఫ్యూచర్ ఫార్మింగ్ సంస్థ ఈ పర్యటన నిర్వహిస్తోంది.

బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా పటిష్ఠ చర్యలు

● ప్రజలు ఆందోళన చెందొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

ఈనాడు, అమరావతి: బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ఠమైన నియంత్రణ చర్యలు చేపట్టామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 'అన్నమయ్య జిల్లా సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారిపల్లెల్లో బర్డ్ ఫ్లూని గుర్తించిన వెంటనే అప్రమత్తమై అవసరమైన సహాయ బృందాలను మోహరించాం. వ్యాధి వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకున్నాం. సదుం మండలంలోని మరో గ్రామం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం నుంచి నమూనాలను భోపాల్ ప్రయోగశాలకు పంపాం, వాటిపై నివేదికలు రావాల్సి ఉంది. వ్యాధి ప్రభావిత ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోనూ కోళ్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పశువైద్యులు సూచనలిస్తున్నారు. పశు సంవర్ధకశాఖ సంచాలకుడు దామోదర్‌నాయుడు కార్వేటినగరం మండలంలో పర్యటించి, ఫ్లూ నియంత్రణకు పాటించాల్సిన చర్యలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు' అని మంత్రి తెలిపారు. 'ఈ ఫ్లూ పక్షులకు మాత్రమే సంబంధించినది. బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్ల వినియోగం సురక్షితమే. కోళ్ల పెంపకందారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలి. వాటిలో ఏవైనా అసాధారణ మరణాలు గమనిస్తే వెంటనే సమీప పశువైద్యాధికారులకు సమాచారం అందించాలి' అని మంత్రి నిర్దేశించారు.

శ్రీశైలంలో శివస్వాముల ఆందోళన

- ఆలస్యంగా స్పర్శ దర్శనాలకు అనుమతించడంతో ఆగ్రహం
- గేట్లు ఎక్కి ప్రధాన ద్వారం వైపు చొచ్చుకెళ్లిన వైనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. సాధారణ, శివదీక్ష భక్తులతో ఆలయ క్యూ కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. మల్లికార్జునస్వామి స్పర్శదర్శనానికి శివదీక్ష భక్తులు తెల్లవారుజామున 2 గంటల నుంచి చంద్రావతి కల్యాణ మండపంలో గంటల తరబడి ఎదురుచూశారు. ఉదయం 10 గంటలైనా దర్శనం జరగకపోవడం, క్యూలైన్లు నిలిచిపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. చంద్రావతి కల్యాణ మండపం వైపు క్యూలైన్ల నుంచి శివదీక్షా భక్తులు, పుష్కరిణి ఇనుప గేటు వద్ద సాధారణ భక్తులు గేటుపైకి ఎక్కి నేరుగా కృష్ణదేవరాయ గోపురం వైపు ఒకేసారి రావడంతో పరిస్థితి అదుపు తప్పింది. వందల సంఖ్యలో భక్తులు ఇనుప గేటును బలవంతంగా నెట్టేసి ఆలయంలోకి చొచ్చుకువెళ్లారు. వీరిని యంత్రాంగం కట్టడి చేయలేకపోయింది. సాయంత్రం 5 గంటల వరకు పరిస్థితి అదుపులోకి రాకపోవడం గమనార్హం. కొందరు భక్తులు గోపురం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. దేవస్థానం ఈవో, ఛైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏర్పాట్లు కరవు: బ్రహ్మోత్సవాల దేవాదాయశాఖ తరఫున ఉత్సవాల ప్రత్యేక అధికారిగా రీజినల్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌ను నియమించారు. ఆయన ధ్వజారోహణంలో పాల్గొన్న తర్వాత తిరుగుముఖం పట్టారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉన్నప్పటికీ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అందుబాటులో లేరు. ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయం వద్దకు వచ్చి రద్దీని చక్కదిద్దే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఆలయ పరిసరాల్లో సరిపడా పోలీస్ అధికారులు, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం, క్యూలైన్లు, ఇంజినీరింగ్ అధికారులు ఆలయం వైపు గేట్లను సక్రమంగా నిర్మించకపోవడం వంటి లోపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

కృష్ణదేవరాయగోపురం ఎదుట నిరసన తెలుపుతున్న శివదీక్ష భక్తులు

శివభక్తులపై ఏఎస్పీ లాఠీఛార్జ్

స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుండడంతో శివదీక్ష భక్తులు నిరసన వ్యక్తం చేస్తూ గోపురం వద్దకు చేరుకున్నారు. ఉమామహేశ్వర మీద తన సిబ్బందితో గోపురం వద్దకు వచ్చిన ఏఎస్పీ యుగంధర్‌బాబు శివదీక్ష భక్తులపై లాఠీఛార్జ్ చేశారు. దీంతో భక్తులు అక్కడే బైఠాయించి ఏఎస్పీ తీరుపట్ల ఆందోళన చేశారు. దీక్షలో ఉన్న భక్తులపై దాడి చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శివదీక్ష భక్తులపై లాఠీఛార్జ్ చేస్తున్న ఏఎస్పీ యుగంధర్‌బాబు

గుణదల మేరీమాత ఉత్సవాలు ప్రారంభం

గుణదల, న్యూస్‌టుడే: విజయవాడలో ప్రసిద్ధ క్రైస్తవ క్షేత్రం గుణదల కొండపై మేరీమాత మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ మేకాల గాబ్రియేలు, గుణదల పుణ్యక్షేత్ర రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి వెలిగించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ముఖ్యఅతిథులుగా జూబిలేరియన్ ఫాదర్ నేలటూరి ఫ్రాన్సిస్, సిల్వర్ జూబిలేరియన్ ఫాదర్ మద్దాల జోసెఫ్ హాజరై భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మత పెద్దలు ప్రారంభ పవిత్ర సమష్టి దివ్యపూజాబలి సమర్పించారు. భక్తులు దివ్య సత్ప్రసాదం అందుకొన్నారు. సాయంత్రం గుణదల వీధుల్లో మేరీమాత స్వరూపాన్ని ఊరేగించారు. కొండ కింద ఉన్న బిషప్ గ్రాసి పాఠశాల మైదానంలో పూజా వేదికపై మేరీమాతను ప్రతిష్ఠించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా విశ్వాసులు తరలివచ్చారు.

మేరీమాత విగ్రహంతో వేదిక వద్దకు వస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు తదితర గురువులు

వేడుకలకు హాజరైన విశ్వాసులు

గతి లేదని వస్తే గెంటేస్తామన్నారు!

ఒకరి భుజంపై ఒకరు చేయి వేసుకుని అడుగులో అడుగు వేసుకుంటూ కార్యాలయం మెట్లు ఎక్కుతున్న వీరంతా అంధులు. తిరుపతిలోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో వసతి పొందుతున్నారు. హాస్టల్‌లో సౌకర్యాల లేమి, నాసి రకం భోజనంపై ఫిర్యాదు చేయడానికి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రయాసపడి వచ్చినా ఇక్కడి సిబ్బంది తమ సమస్యలను పట్టించుకోలేదని, శరణాలయం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని కార్యాలయం నుంచి తిరిగి వెళిపోతూ వాపోయారు.

– న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ-ప్యాంట్రీ సేవలకు శ్రీకారం

దిల్లీ: రైల్లో నుంచే ఆహారాన్ని ఆర్డర్ చేసేందుకు ఈ-ప్యాంట్రీ సేవలను ఐఆర్‌సీటీసీ ప్రవేశపెట్టింది. తొలుత వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సేవలను ప్రారంభించగా.. 25 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తాజాగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో విశాఖపట్నం నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ ఉంది. ప్యాంట్రీ కారు కలిగిన ఎంపిక చేసిన రైళ్లలో ఈ సేవలను పొందొచ్చు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ 'టికెట్ హిస్టరీ' సెక్షన్‌లో ఈ-ప్యాంట్రీ మీల్ ఆప్షన్ కనిపిస్తుంది. మీల్ బుక్ చేసుకున్నాక వెరిఫికేషన్ కోడ్ వస్తుంది. దాన్ని డెలివరీ సమయంలో చూపించాలి.

నేటి నుంచి లూర్దుమాత మహోత్సవాలు

మారుతీనగర్: లూర్దుమాత విశ్వాసులుగా మనమంతా ఆ తల్లి అడుగుజాడల్లో నడిచి సమాజంలో మంచిని పెంపొందించాలని ఫాదర్ సల్లా మనోహర్ తెలిపారు. లూర్దుమాత నవదిన పూజల్లో భాగంగా మరియాపురం పాత చర్చిలో సోమవారం ఫాదర్ జంపంగి రవిరాజ్ దివ్యబలి పూజ సమర్పించగా ఫాదర్ సల్లా మనోహర్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లోకానికి వెలుగైన ఏసుక్రీస్తు బిడ్డలుగా మనం నడచుకోవాలని హితవు పలికారు. మరియాపురంలో వెలసిన పవిత్ర లూర్దుమాత ఉత్సవాలు నేటి నుంచి రెండు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయని తెలిపారు.

దివ్యబలిపూజ సమర్పిస్తున్న ఫాదర్ జంపంగి రవిరాజ్

ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 7, 8 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఈ ఎన్నిక జరిగింది. ఈయన 2009 సంవత్సరం నుంచి ఏపీ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వరుసగా 12వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

బీజేఎంఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుష్మ

చక్రాయపేట, (వేంపల్లె), న్యూస్‌టుడే: భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన పి. సుష్మ నియమితులయ్యారు. పార్టీలో దీర్ఘకాలికంగా కొనసాగుతూ, అభివృద్ధికి కృషి చేయడంతో రాష్ట్ర పధాన కార్యదర్శిగా ఎంపిక చేశారని సోమవారం ఆమె స్థానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత కల్పించినందుకు రాష్ట్ర, జిల్లా, స్థానిక పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

శ్మశాన వాటిక పనులు ప్రారంభం

కమలాపురం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పాపఘ్ని నది సమీపంలో క్రైస్తవులకు సంబంధించిన బరియల్ గ్రౌండ్ ఏర్పాటుకు సోమవారం పనులు ప్రారంభించారు. కమలాపురం పాస్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి సూచనల మేరకు నిర్మాణ పనులు స్థానిక తెదేపా నాయకులు ప్రారంభించారు. పాస్టర్ల సంఘం అధ్యక్షుడు ప్రభుకుమార్‌తో పాటు పలు చర్చిల పాస్టర్లు ముందుగా పూజలు చేశారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం నగర పంచాయతీలోని 15వ వార్డు కౌన్సిలర్ చవ్వారెడ్డి సంధ్యారాణి(51) అనారోగ్యం కారణంగా సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, వీరశివారెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, ఎస్‌ఈసీ సభ్యుడు సత్యసాయినాథ్‌శర్మలు వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత ప్రచారం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. కడప కలెక్టరేట్‌లో భారతీయ రిజర్వ్‌బ్యాంకు ఆధ్వర్యంలో 13వ తేదీ వరకు జరిగే ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన గోడపత్రాలను జేసీ నిధిమీనా, ఎస్పీ విశ్వనాథ్ నచికేత్‌లతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరికీ సురక్షిత బ్యాంకింగ్ విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు తదితర అంశాలపై అలవాటయ్యేలా ఆర్థిక మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎల్డీఎం జనార్దన్ పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో జేసీ నిధిమీనా, ఎస్పీ విశ్వనాథ్ నచికేత్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

15 నుంచి ఈ-ఆఫీస్ ప్రారంభం

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల 15వ తేదీ నుంచి ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం యూరియా అధికంగా ఉపయోగించవద్దని రూపొందిస్తూ ఏర్పాటు చేసిన గోడపత్రాలను డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, వ్యవసాయశాఖ జేడీ చంద్రానాయక్‌లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ మనోజ్‌రెడ్డి, సీపీవో హజరత్తయ్య, జడ్పీ సీఈవో ఓబులమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైవిధ్య భరితం.. కుంకుమ వనం నాటకం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మూల మల్లికార్జునరెడ్డి

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఎస్‌డీవీ అజీజ్ రూపకల్పన చేసిన కుంకుమవనం ప్రణయగాథలతో వైవిధ్యభరితంగా ఉంటుందని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రసిద్ధ నాటకకర్త ఎస్‌డీవీ అజీజ్ రచించిన కుంకుమవనం చారిత్రక నాటకాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారు ఆలపర్తి పిచ్చయ్య, ఉపాధ్యక్షుడు చింతకుంట శివారెడ్డి, పూర్వ సభ్యులు తవ్వా వెంకటయ్య, కోశాధికారి డాక్టర్ రెడ్డిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

రెవెన్యూ క్లినిక్‌లో పాల్గొన్న ఆర్డీవో జాన్ ఇర్విన్

చింతకొమ్మదిన్నె: భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. తహసీల్దార్లు నాగేశ్వరరావు, శివరామిరెడ్డి, తిరుమలరావు పాల్గొన్నారు.

కడప ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్

ఆర్టీసీ ఈయూ జోనల్ నూతన కమిటీ సభ్యులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఆర్టీసీ ఈయూ జోనల్ అధ్యక్షుడిగా పీఎస్ ఖాన్ (అనంతపురం), జోనల్ కార్యదర్శిగా ఎన్.రాజశేఖర్ (కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం), కోశాధికారిగా పీఎస్‌పీ రెడ్డి, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడిగా సి.మధు, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, ప్రచార కార్యదర్శిగా ఓబుల్‌రత్నంతో పాటు 20 మంది జోనల్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరందరిని యూనియన్ నాయకులు సన్మానించారు.

ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రసాద్‌యాదవ్

రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌తో పాటు సత్కారం అందుకుంటున్న ప్రసాద్‌యాదవ్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో రాష్ట్ర కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో జిల్లాకు చెందిన ప్రసాద్‌యాదవ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. విజయవాడలో ఆదివారం జరిగిన ఎన్నికలకు జిల్లా నుంచి ఎన్జీవోలు తరలి వెళ్లారు. గతంలో ఉపాధ్యక్షుడిగా ప్రసాద్‌యాదవ్ పనిచేశారు. తిరిగి ఆయన్ను కొనసాగిస్తూ ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి తిరిగి తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని ఉద్యోగుల సమస్యల కోసం నిత్యం కృషి చేస్తానని ప్రసాద్‌యాదవ్ తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఉన్నారు.

గుంతల మార్గం.. రాకపోకలకు ఆటంకం

గుంతలమయమైన పులివెందుల-కదిరి రహదారి

పులివెందుల, న్యూస్‌టుడే: సురక్షిత ప్రయాణానికి నిబంధనల పాటింపు ఎంత ముఖ్యమో.. గుంతలు లేని రహదారులు అంతే అవసరం. అలాంటి రహదారులు పులివెందుల నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలు సాగించాలంటే స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● పులివెందులలోని కదిరి రింగ్‌రోడ్డు దాటిన తర్వాత సత్యసాయి జిల్లా బండమీద కొత్తపల్లె వరకు సుమారు 15 కి.మీ మేర గుంతలమయంగా ఉంది. మరోవైపు విజయవాడ-బెంగళూరు జాతీయ రహదారి పనులు జరుగుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. గుంతలు తప్పించే క్రమంలో వాహనాలు అదుపు తప్పుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● పులివెందుల నుంచి ముద్దనూరుకి సుమారు 37 కి.మీ దూరం ఉంటుంది. ఈ మార్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్ తుమ్మలపల్లె నుంచి ముద్దనూరుకి బస్సులో వెళ్లాలంటే గతంలో గంట సమయం పట్టేది. ప్రస్తుతం గుంతలతో ఏ వాహనంలో వెళ్లినా గంటన్నర సమయం పడుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులయినా చేయించాలని పులివెందుల వాసులు కోరుతున్నారు.

నరకయాతన అనుభవిస్తున్నాం

ముద్దనూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నా. పులివెందుల నుంచి ఆఫీస్‌కు వెళ్లాలంటే రహదారి గుంతలతో నరకయాతనగా ఉంది. జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసే వరకు రోడ్డు గుంతలు అయినా పూడ్చించాలి.

- కిషోర్‌కుమార్, పులివెందుల

మరమ్మతులు చేయిస్తాం

పులివెందుల - ముద్దనూరు మార్గంలోను, పులివెందుల - కదిరి మార్గంలో ఏర్పడిన గుంతలు పూడ్చివేయిస్తాం. జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నందున సమస్య ఏర్పడుతోంది. అయినా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- విశ్వనాథ్, నేషనల్ హైవే ఏఈఈ

వెట్టిచాకిరీ నిర్మూలనకు చర్యలు

ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ, భవన నిర్మాణ కార్మికులు తదితరులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలనకు తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఉప కార్మిక కమిషనర్ డీవీ రంగరాజు తెలిపారు. వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం ఏర్పాటై 50 ఏళ్లయిన సందర్భంగా సోమవారం కడపలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుంచి ప్రారంభమై నగరంలోని పలు వీధుల్లో తిరిగారు. ఆయన మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం అమలుకు కార్మిక శాఖను నోడల్ శాఖగా ప్రభుత్వం 2025 జూన్‌లో ప్రకటించిందన్నారు. కార్మికశాఖ అన్ని శాఖలు వివిధ సంఘాల నాయకులు, ఎన్జీవో ప్రతినిధులతో సమన్వయం చేసుకుని వెట్టిచాకిరీ నిర్మూలనకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సిబ్బంది, సీఐటీయూ నగర కమిటీ సభ్యులు, ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మిక సంస్థ కార్మికులు, కార్పెంటర్స్ సంఘం ప్రతినిధులు, జిల్లా న్యాయ సేవ సంస్థ ప్రతినిధులతో పాటు వివిధ రంగాల కార్మికులు హాజరయ్యారు.

విద్యుత్తు టవర్ల ఏర్పాటుపై నిరసన

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: విలువైన భూముల్లో విద్యుత్తు టవర్లు ఏర్పాటు చేయవద్దంటూ మండలంలోని బుసిరెడ్డిపల్లె రైతులు నిరసన తెలిపారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక పొలాల్లో సోమవారం ఆందోళన చేశారు. నగరానికి కూతవేటు దూరంలోని విలువైన భూముల్లో విద్యుత్తు టవర్లు, విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేయడంతో వాటి విలువ తగ్గుతుందన్నారు.

ప్రతిఘటించేందుకు సిద్ధం కావాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ, బెంగళూరు రైల్వే పనులపై దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న నిర్లక్ష్యంపై ప్రతిఘటించేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ఆవరణలో సోమవారం ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు బైక్ జాతాకి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో జమ్మలమడుగు నుంచి మొదలై కన్యతీర్థం, ముద్దనూరు మీదుగా పులివెందుల మెడికల్ కళాశాల, కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులు ఆగిన పెండ్లిమర్రి వరకు ఉంటుందని.. ఆ తరువాత కడప నగరంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

రహదారుల విస్తరణ పూర్తికి డిమాండ్

మాట్లాడుతున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి, నాయకులు

చక్రాయపేట, (వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లె, చాగలమర్రి రహదారి విస్తరణను పూర్తి చేయాలని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లెలోని తన నివాసంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. వేంపల్లె, యర్రగుంట్ల, ప్రొద్దుటూరు, చాగలమర్రి రోడ్డు విస్తరణ పనులు మంజూరై రెండేళ్లు అవుతున్నా.. ప్రారంభానికి నోచుకోలేదన్నారు. సుమారు రూ. 1321 కోట్ల వ్యయంతో టెండరు దక్కించుకున్నా కంపెనీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. దీనిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu